ఆంధ్ర మహాభారత నిఘంటువు

రచన :

అబ్బరాజు సూర్యనారాయణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాదు

హైదరాబాదు 4

ప్రథమ ముద్రణ :
జనవరి, 1979

ప్రతులు :
1,000

వెల : రు. 35·00

Paper used for the printing of this book was made available by the Govt. of India at concessional rate.

ముద్రణ :
మురళీ పవర్ ప్రెస్,
కుత్బిగూడ, హైదరాబాదు - 500 027.

ముందు మాట

ఆయా యుగాల భాషావ్యవస్థ అవగాహన చేసుకోవడానికి ఆయాకవుల గ్రంథాలే ముఖ్యంగా శరణ్యాలు. ఆ గ్రంథాలు అధ్యయనం చేసినంత మాత్రాన వారు ఉపయోగించిన పలుకుబడుల వైవిధ్యం, వాటి విపరిణామాలు మనస్సులో నిలువవు. ఏ కవి ఏ పదం- ఏ ప్రత్యయం ఏ కాలంలో ఎలా ఉపయోగించినాడో, వాటి స్వరూపస్వభావాలు, ఆయా పదాలు భిన్న భిన్న యుగాలలో పొందుతూ వచ్చిన పరిణామాలు అసందిగ్ధంగా కళ్లకు గట్టినట్టు కన్పించాలె. అప్పుడుగాని సమగ్ర నిఘంటు రచనకు దారి దొరకదు. ఏ పదమూ నిఘంటువులోకి ఎక్కకుండా తప్పిపోయే ఏమరుపాటూ ఉండదు. ఈ దృష్టితోనే ప్రసిద్ధ కవుల కావ్యాలకు పద ప్రయోగ సూచికలు తయారుచేసే కార్యక్రమం అకాడమీ చేపట్టింది. ఇప్పటికే నన్నయ, తిక్కన, శ్రీనాథ, నన్నెచోడ పద ప్రయోగకోశాలు ప్రకటింపబడ్డవి.

ఏ పలుకుబడికి గాని, ఏ ప్రయోగ వైశిష్ట్యానికిగాని భారతం పరమ ప్రామాణికంగా గ్రహింపబడడం అనూచానంగా వస్తున్న ఆచారం. పూర్వం ఉండే సాహిత్యంలో స్థిరపడ్డ రూపాలు గ్రహిస్తూనే సమకాలీన మాండలిక రూపాలను కూడా వాడుకోవడంలో నన్నయ్య కంటె తిక్కన ఘనుడనిపిస్తాడు. పాతబడ్డ మాటలతోనైనా కొత్త పదబంధాలు సృష్టించడం, సంస్కృతంలో మాత్రమే ఒదుగుతాయనే భావాలు తెలుగు నుడికారంతో ఉదాత్తంగా చెప్పగలగడం తిక్కన విశిష్టత.

ఈ దృష్టితోనే శ్రీ అబ్బరాజు సూర్యనారాయణగారు ప్రధానంగా తిక్కన ప్రయోగాలు ప్రాతిపదిక చేసుకుని ఈ భారత

నిఘంటువు సిద్ధపరిచినారు. అయితే తిక్కన వాడని కేవలం నన్నయ ప్రయోగాలు, తిక్కన, నన్నయ వాడకుండా కేవలం ఎఱ్ఱాప్రగడ ప్రయోగించిన పదాలుకూడా ఆరోపాలుగా గ్రహించడంవల్ల ఈ నిఘంటువుకు సమగ్రత ఏర్పడింది. పదప్రయోగ కోశాలలో దేశ్య వైకృత పదాలకు సంస్కృత సమానాలలో క్రియలకూ మాత్రమే ఆరోపాలు గ్రహింపబడ్డవి. ఈ భారత నిఘంటువులో దేశ్యాలు, తత్సమాలతోపాటు సంస్కృత పదాలుకూడా అంటే కవిత్రయం వారు భారతంలో ఉపయోగించిన అన్ని పదాలూ ఇంచుమించు ఆరోపాలుగా గ్రహింపబడ్డవి. ఆరోపాలకు వివిధాలైన అర్థచ్ఛాయలు వివరించి వాటికి ఉదాహరణలు చూపబడ్డవి. పాఠ, పాఠాంతరాలు గ్రహించటంలో ఇప్పటికి ప్రచురితములైన భారత ప్రతులు, సంస్కృత మూల గ్రంథాలుకూడా పరిశీలించడం జరిగింది.

ఇంతటి బృహత్తరమైన సారస్వతకృషి చేపట్టి ఒంటిచేత కడముట్ట నిర్వహించిన శ్రీ అబ్బరాజు సూర్యనారాయణగారు అభినందనీయులు. ఈ సంపుటంలో అ నుంచి ఔ వరకు పదాలు చేర్చబడ్డవి. హల్లులకు సంబంధించిన తర్వాత సంపుటం త్వరలో ప్రకటింప బడగలదని ఆశిస్తున్నాము.

28, జనవరి 1979.

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

ప రి చ య ము

తొలుదొల్త భారతనిఘంటు రచనోద్దేశమును రచనా విధానమును గుఱించి ఆంధ్ర ప్రపంచమున కెఱుక చేసికొనుట కొంత యుక్తమని తలఁచి తెలుపుకొను చున్నాను. గతానుగతికముగా నా స్వవిషయమును కొంత యిందు రావచ్చును. పండితలోకము నన్ను మన్నింతురుగాక ! జననకాల విశేషమేమోగాని నాకును నా రెండవ అన్నగారగు వీరరాఘవయ్యగారికిని ఎనలేని అనుబంధము ఏర్పడినది. నా కూహ తెలిసియు తెలియని పూర్వమునుంచి ఆయనను శ్రీరామచంద్రుఁడు వలెఁ జూచుకొనుచుండెడి వాఁడను. నన్ను ఆయన శ్రీరామచంద్రుఁడు లక్ష్మణుని జూచు కొనునట్లు చూచుకొనెడివాఁడు. నన్ను లక్ష్మణా అని పిలిచి కౌఁగిలించుకొనెడి వాఁడు. ఆయనకు నేను నిత్యము పాదాభివందనముచేసి పాదధూళి నా శిరస్సునఁ దాల్చెడివాఁడను. కవితా గోష్ఠియందు సాహిత్య పరిశ్రమయందు ఆశుకవిత్వావధాన నిర్వహణమునందు ఇరువరకు అత్యంత సాన్నిహిత్య మేర్పడినది. కాని ఎన్నఁడును ఆయన ఎదుట పుస్తకముపట్టి శిష్యత్వము వహించినవాఁడను గాను. ఆయనది సహజ పాండిత్యము. నాదియు సహజ పాండిత్యము కావలెననునదియే నా పట్టుదల.

అది 1936వ సంవత్సరము. మా అన్నగారు ఉభయభాషా ప్రవీణ బిరుద మంది బాపట్ల ఉన్నత పాఠశాలలో ప్రధానాంధ్రోపాధ్యాయులుగా నుండిరి. నేనును ఉభయ భాషాప్రవీణ, ఆయుర్వేద వైద్య విద్వాన్, ఆయుర్వేద విశారద పరీక్షల యందు త్తీర్ణతనంది స్వగ్రామమైన ఆదిపూడిలో వైద్యవృత్తియం దుంటిని. కుటుంబపుఁ జిక్కులకులోనై నేను ఆంధ్రోపాధ్యాయోద్యోగమునకై వెమకుచు ఒక సంవత్సరకాలము స్వగ్రామము వదలి యుండవలసి వచ్చినది. ఆ సంవత్సరము బాపట్లలో మా అన్నగారి సన్నిధియం దుంటిని. ఒకనాఁడు మే మిర్వురము సాయం కాలము ఇంటి పంచలో గూర్చుండి సాహిత్యగోష్ఠి జరుపుచుండఁగా

సోదరుడు :- (నాతో) షేక్స్పియర్ డిక్షనరి అని ఒకటి యున్నది చూచినావా ? అనెను.

నేను :- చూడలేదుగాని విన్నాను.

సోద :- షేక్స్పియరు 20 వేల పదాలు వాడినాడట. అందువలన ఆయనను ప్రపంచ కవి (World Poet) అన్నారు.

నేను :- అట్లైన మన తిక్కనగారు 15 పర్వాలు వ్రాసినాడే ఎన్నిపదాలు వాడి యుండవచ్చును?

సోద : షేక్స్పియరుకన్న ఎక్కువయే వాడి యుండవచ్చును.

నేను :- నిస్సందేహము. లెక్కపెట్టెదము. మన ఆంధ్రకవి తిక్కన ప్రపంచకవి యని నిర్ధారణ చేసెదము.

సోద :- మంచిది. అట్లే చేసెదము.

అనుకొన్న పని నెరవేర్చుట నెఱవేర్చకపోవుట నిర్ణయించుకొనువఱకు నాకు నిద్రపట్టదు. నెరవేఱనిచో ఖేదపడుటయు లేదు. అప్పుడప్పుడే బజారునకు వెళ్లి తెల్లకాగితాలు తెచ్చి పుస్తకాలుకట్టి రూళ్లువేసినాఁడను. అప్పుడే పదము లేఱుట ఆరంభించినారము. కొన్ని పర్వాలు నేను తీసుకొన్నాను. కొన్ని పర్వాలు ఆయన తీసుకొన్నాఁడు. పదము లేఱినాము. తర్వాత ఒకరి పర్వాలొకరు మార్చుకొని మరల పదాలు ఏఱినాము. ఇర్వురి జాబితాలు దగ్గరుంచుకొని ఒక ప్రతి తయారు చేసినాము. ఇది రెండవచిత్తు. తిక్కనగారి పదాలు సుమారు 26 వేలకు తేలినవి. అంత మాకు ఉత్సాహము రెట్టించినది. ఇట్లు గాదనుకొని వానిని అక్షరాది క్రమములో కూర్చితిమి. ఇది మూఁడవచిత్తు. విశ్రాంతిగా నుండుటచే ఎక్కువ పని భారము నామీఁద బడెడిది. ఒకనాఁడు....

నేను :- భారత విమర్శనము చేసినవా రెవరేని తిక్కనగారు తెలుఁగు పదాలు ఎక్కువగా వాడినారు. నన్నయగారు సంస్కృతపదాలు ఎక్కువగా వాడినారు ఎఱ్ఱనగారు రెండు సమానముగా వాడినారని ఠోకటిపాట పాడుదురు. తిక్కనగారు వాడిన తెలుగు పదాలకు మించి నన్నయగారు వాడలేదా? నన్నయగారి సంస్కృత పదాలనుమించి తిక్కనగారు వాడలేదా? ఇరువురవి గాని పదాలు ఎఱ్ఱనగారు వాడలేదా?

సోద :- అట్లైన నన్నయ ఎఱ్ఱనగారి పదాలుకూడ ఏఱుదము. అప్పుడు భారతము లోని మొత్తము పదాలుతేలును. అంతకుముందు తిక్కనగారి పదాలేమైన వదలినా మేమో మఱల భారతము చదివి రూఢి చేసికొందము.

నేను :- సరే అట్లే చేయుదము

అని బజారునకు వెళ్లి తెల్ల కాగితాలు తెచ్చి వాల్యూములుగాఁ గుట్టి గుడ్డబైండు చేసినాఁడను. ఎడమపుట రెండు కాలములుగా సగమునకు నిలువు గీతను కుడివైపు పుటకు అట్లే రెండు కాలములు మొత్తము నాల్గు కాలములు. రెండు పుటలకు ఒక్కొక్కటి రెండు అంగుళముల దూరములో గళ్ళుగా అడ్డ గీతలు గీచినాఁడను. ఇంతవఱకు ఏఱిన తిక్కన పదాలను మొదటి కాలము లోను సరిచూచునపుడు తేలిన పెచ్చు పదాలను రెండవ కాలములోను నన్నయగారి పదాలు మూడవ కాలములోను ఎఱ్ఱనగారి పదాలు నాల్గవ కాలములోను గడి కొక పదము చొప్పున తీర్చినాఁడను. వాల్యూములో 1. అ.ఆ 2. ఇ ఔ 3. క-త 4. దధన 5. పఫ 6. బభమ 7. యరలవ 8. శషసహ. ఇది నాల్గవ చిత్తు. భారత నిఘంటువు అనుట తోడనే భారతమునకు ప్రత్యేకముగా నిఘంటువు ఎందుకు? తెలుఁగు పదాలకు తెలుగు నిఘంటువులు సంస్కృత పదాలకు సంస్కృత నిఘంటువులు సమగ్రముగా నున్నవి. అని ఎవరు పట్టినను చటుక్కున అనుట మొదలు పెట్టినారు. మేము ఏఱిన పదాలన్నియు నిఘంటువుల కెక్కిన వేమో చూచితిమి. కుప్పతిప్పలుగా తెలుగు పదాలు లేవు. సంస్కృత పదాలు లేవు. భారతార్థా లున్న వేమో చూచితిమి. అవియు పెక్కులు లేవు. ఇఁక ఏఱినపదాలకు అర్థాలు వ్రాయుట మంచిదని పోయినది. తిక్కన వాడని నన్నయ పదాలు నన్నయ తిక్కన వాడని ఎఱ్ఱన పదాలు అర్థాలు మాత్రమే గుర్తించుటవలన నిఘంటువునకు తిక్కనగారి పదాలు ప్రాతిపదిక యైనవి. ఇంతటిలో నిఘంటువునకు నిద్రావస్థ వచ్చినది. నా దోవన నేను బాపట్ల వదలి ఉద్యోగరీత్యా వేటపాలెము చేరితిని. ఇంతవఱకు గల చిత్తులన్ని మా అన్నగారియొద్దనే డాఁగియున్నవి. 1954 లో ఒక్కసారి యిర్వు రము కలిసితిమి. నిఘంటువు ఇర్వురు కలసి వ్రాయుట అసంభవము. ఒక్కరు పూర్తిచేయగల్గుట అంతకంటె అసంభవము. కాన చెఱిసగము వేర్వేఱ ప్రయత్నింతము. తర్వాత ఇర్వురము కలిసి సరిచూచుకొందమని మా అన్నగారు 5 సంపుటములు నేను 3 సంపుటములు చివరిచిత్తు తీసికొంటిమి. కాని ఎవరము అందు గీత

జూపు భాగ్యము నాకు లేకయే ఈ లోకము వదిలిపోయినది. నా ఆత్మపత్ని వేంకట రాఘవమ్మ నన్ను ఎక్కువగా మీరు వ్రాయగలరు వ్రాయండి అని స్తుతి పాఠములతోఁ బ్రోత్సహించినది. ఆమెయు 1965లో పరమపదము చేరినది. కవిత్రయము వారి శబ్దముల ఛేదించి అర్థనిర్ణయము చేయఁజాలను అని నానాటికి భువ పడుచు వచ్చినది. పని కొన్నినెలలు మూతపడినది, కాని నా పట్టుదల వదలలేదు. "ఆరంభింపరు నీచమానవులు" అను భర్తృహరి సూక్తి జ్ఞప్తికి వచ్చినది. నాచేత వ్రాయించునది భగవంతుఁడుగదా నాకేమి యని ధైర్యము దెచ్చుకొంటిని.

తే.గీ. శ్రీ రఘూత్తమ దివ్యపాదారవింద
వితత మకరంద మొకట కవిత్రయంపు
గావ్య పీయూష పూర మొక్కటను గ్రోలి
భవలతాలవిత్రంబును బడయఁగలను.

తే.గీ. అన్న నీ యాత్మబలమునా కందియిమ్ము
భారతనిఘంటు విరచనభారమునను
సాహసింతును నీ పదాబ్జముల కెరఁగి
వీర రాఘవాచార్య సుధీరవర్య!

అప్పటినుండి ప్రతిదినము పై విధమున ధ్యానము చేయనిది నిఘంటువు ముందు కూర్చుండను. వ్రాయ మొదలిడుట తోడనే కొన్ని సందేహాలు పుట్టినవి. ఉదా :- విందానువిందులు మూఁడు జతలున్నారు. అన్నిచోట్ల అన్నదమ్ములే-వచ్చి మఱల వచ్చినారా? అనిపించును. వికర్ణుఁడు దుర్యోధనుని తమ్ముఁడా? కర్ణుని కొడుకా? ఇవన్నియూ దేల్చనిది నిఘంటువు పరిపూర్తి కాదని తోఁచినది. నాపని మఱల మొదటికి వచ్చినది ఈ యుద్దేశము పెట్టుకొని 18 పర్వాలు మరల ఒకసారి చదివి తోడవలసివచ్చినది. ఇంతలో అకాడమీవారి పదప్రయోగకోశాలు వచ్చినవి. అందలి పీఠికలో నిఘంటువు లెట్లుండ వలసినది ఏయే పదముల కేయే యర్థములు నిర్ణయింప వలసినది పండితులు వివరించిరి. తొలుత మా యుద్దేశము కాకులసంఖ్య వలె పదములసంఖ్య లెక్కపెట్టుటయే గదా, ఉదా :- పలుకు అను పదమున్నదను కొనుడు. ఆ పదము వచ్చినదా? లేదా? అనునదే మాకు కావలసినది. ఆ పదము విశేష్యముగా ఎన్ని అర్థాలలో ప్రయోగించినారు? విశేషణముగా ఎన్ని అర్థాలలో ప్రయోగించినారు? క్రియగా అర్థములు ఎన్ని అని గమనించు తలంపులేదు. మఱల

పెట్టలేదు. ఎవరిని సంసారలంపటం అందు కలము దూర్చనీయలేదు. 1955 సంవత్సరము అది కాలప్రభావమో, గ్రహచారబలమో, దైవచిత్రమో కాని కంచుకోట వంటి మా అన్నదమ్ముల అనురాగమునకు విఘాత మేర్పడినది. మొత్తము నిఘంటు సంపుటములు తనయొద్దకుచేర్చి యుంచుకొనవలెనని మా అన్నగారికి అభిప్రాయము గల్గినది. నన్ను నిర్బంధించినాఁడు. నీ దగ్గఱ ఉన్నవానిని పూర్తి చేయుము తర్వాత నా దగ్గఱ నున్నవాని నిచ్చెదను అని నేను, అది నీ కనవసరము నేనేమి చేసికొన్న నీ కనవసరము. మొత్తము రికార్డు వ్రాసినను, వ్రాయకున్నను నా స్వాధీనములో ఉండవలసినదేనని ఆయన. నాల్గు దినములుకూడ ఒకరి నొకరు చూచుకొననిది నిల్చియుండలేనివారము నాల్గు సంవత్సరము లెడమొగము పెడమొగముతో గడపితిమి, ఈ లోపల నేను ఒంటరిగా నాయొద్ద లేని అక్షరాలకు పదాలను కూర్చుకొని మొత్తము 6 సంపుటములుగాఁ గూర్చుకొంటిని. అవి 1. అచ్చులు. 2. కచట వర్గములు. 3. త వర్గము. 4. ప వర్గము. 5. య ర ల వ. 6. శ ష స హ. ఈ సంపుటములే ఇప్పటి ముద్రితప్రతికి మాతృకలు. మా అన్నగారు మాత్రము తనయొద్దగల నిఘంటు సమాచారమునంతయు చెఱయం దుంచెను.

గీ. రామలక్ష్మణులవలె వేర్పఱుపరాక
తనరితిమి ఆదిపూడి సోదరకవు లన
రాఘవుఁ డతండు సూర్యనారాయణుండ
నేను, ఆఱువధానాల నేర్పుగలదు.

అని చెప్పుకొన్న మాకు దాదాపు అయిదేండ్లు ఉత్తర దక్షిణ ధ్రువములకున్న దూరమయ్యెను. 1960 లో తిరిగి కలిసినారము. తఱచు కలిసినారము. పూర్వమువలె అన్యోన్యానురాగము కనఁబఱచు కొనుచున్నామేకాని ఒక్కనాఁడు భారతనిఘంటు ప్రసక్తి ఆయన తేలేదు. నేనును తేలేదు. నిష్కళంక సౌభ్రాతము జరుగుచునే వచ్చినది. 1962 సెప్టెంబరులో ఆయన పరమపదించినారు. నేను నిఘంటువులను చదలపాలు గాకుండఁ గాపాడ గల్గినాఁడనేగాని అక్షరము పెట్టలేకపోయితిని. కారణము కవిత్రయమువారి ప్రయోగములకు అర్థవివరణము చేయఁగల శక్తి నాకు లేదనియే నా దృఢ విశ్వాసము మా అమ్మగారు జానకమ్మగారు నన్ను 'భారత నిఘంటువు పూర్తిచేయరా అదేరా మనకు పేరు తెచ్చెడిది' అని పదే పదే హెచ్చరించెడిది. మౌనమే నేను దానికిచ్చు సమాధానము. ఆమెగారికి ఈ రూపమున దీనిని

జూపు భాగ్యము నాకు లేకయే ఈ లోకము వదిలిపోయినది. నా ఆత్మపత్ని వేంకట రాఘవమ్మ నన్ను ఎక్కువగా మీరు వ్రాయగలరు వ్రాయండి అని స్తుతి పాఠములతోఁ బ్రోత్సహించినది. ఆమెయు 1965లో పరమపదము చేరినది. కవి త్రయము వారి శబ్దముల ఛేదించి అర్థనిర్ణయము చేయఁజాలను అని నానాటికి భ్రమ పడుచు వచ్చినది. పని కొన్నినెలలు మూతపడినది. కాని నా పట్టుదల వదలలేదు. "ఆరంభింపరు నీచమానవులు" అను భర్తృహరి సూక్తి జ్ఞప్తికి వచ్చినది. నాచేత వ్రాయించునది భగవంతుఁడుగదా నాకేమి యని ధైర్యము దెచ్చుకొంటిని.

తే.గీ. శ్రీ రఘూత్తమ దివ్యపాదారవింద
విశత మకరంద మొకట కవిత్రయంపు
గావ్య పీయూష పూర మొక్కటను గ్రోలి
భవలతాలవిత్రంబును బడయఁగలను.

తే.గీ. అన్న నీ యాత్మబలమునా కందియిమ్ము
భారతనిఘంటు విరచనభారమునను
సాహసింతును నీ పదాబ్జముల కెరఁగి
వీర రాఘవాచార్య సుధీరవర్య!

అప్పటినుండి ప్రతిదినము పై విధమున ధ్యానము చేయనిది నిఘంటువు ముందు కూర్చుండను. వ్రాయ మొదలిడుట తోడనే కొన్ని సందేహాలు పుట్టినవి. ఉదా :- విందానువిందులు మూఁడు జతలున్నారు. అన్నిచోట్ల అన్నదమ్ములే-చచ్చి మఱల వచ్చినారా? అనిపించును. వికర్ణుఁడు దుర్యోధనుని తమ్ముఁడా? కర్ణుని కొడుకా? ఇవన్నియూ దేల్చనిది నిఘంటువు పరిపూర్తి కాదని తోఁచినది. నాపని మఱల మొదటికి వచ్చినది ఈ యుద్దేశము పెట్టుకొని 18 పర్వాలు మరల ఒకసారి చదివి తోడవలసివచ్చినది. ఇంతలో అకాడమీవారి పదప్రయోగకోశాలు వచ్చినవి. అందలి పీఠికలో నిఘంటువు లెట్లుండ వలసినది ఏయే పదముల కేయే యర్థములు నిర్ణయింప వలసినది పండితులు వివరించిరి. తొలుత మా యుద్దేశము కాకులసంఖ్య వలె పదములసంఖ్య లెక్కపెట్టుటయే గదా. ఉదా :- పలుకు అను పదమున్నదను కొనుడు. ఆ పదము వచ్చినదా? లేదా? అనునదే మాకు కావలసినది. ఆ పదము విశేష్యముగా ఎన్ని అర్థాలలో ప్రయోగించినారు? విశేషణముగా ఎన్ని అర్థాలలో ప్రయోగించినారు? క్రియగా అర్థములు ఎన్ని అని గమనించు తలంపులేదు. మఱల

పెట్టలేదు. ఎవరిని సంసారలంపటం అందు కలము దూర్చనీయలేదు. 1955 సంవత్సరము అది కాలప్రభావమో, గ్రహచారబలమో, దైవచిత్రమో కాని కంచుకోట వంటి మా అన్నదమ్ముల అనురాగమునకు విఘాత మేర్పడినది. మొత్తము నిఘంటు సంపుటములు తనయొద్దకుచేర్చి యుంచుకొనవలెనని మా అన్నగారికి అభిప్రాయము గల్గినది. నన్ను నిర్బంధించినాఁడు. నీ దగ్గఱ ఉన్నవానిని పూర్తి చేయుము తర్వాత నా దగ్గఱ నున్నవాని నిచ్చెదను అని నేను, అది నీ కనవసరము నేనేమి చేసికొన్న నీ కనవసరము. మొత్తము రికార్డు వ్రాసినను, వ్రాయకున్నను నా స్వాధీనములో ఉండవలసినదేనని ఆయన. నాల్గు దినములుకూడ ఒకరి నొకరు చూచుకొననిది నిల్చియుండలేనివారము నాల్గు సంవత్సరము లెడమొగము పెడమొగముతో గడపితిమి. ఈ లోపల నేను ఒంటరిగా నాయొద్ద లేని అక్షరాలకు పదాలను కూర్చుకొని మొత్తము 6 సంపుటములుగాఁ గూర్చుకొంటిని. అవి 1. అచ్చులు. 2. కచట వర్గములు. 3. త వర్గము. 4. ప వర్గము. 5. య ర ల వ. 6. శ ష స హ. ఈ సంపుటములే ఇప్పటి ముద్రితప్రతికి మాతృకలు. మా అన్నగారు మాత్రము తనయొద్దగల నిఘంటు సమాచారమునంతయు చెఱయం దుంచెను.

గీ. రామలక్ష్మణులవలె వేర్పఱుపరాక
తనరితిమి ఆదిపూడి సోదరకవు లన
రాఘవుఁ డతండు సూర్యనారాయణుండ
నేను, ఆశువధానాల నేర్పుగలదు.

అని చెప్పుకొన్న మాకు దాదాపు అయిదేండ్లు ఉత్తర దక్షిణ ధ్రువములకున్న దూరమయ్యెను. 1960 లో తిరిగి కలిసినారము. తఱచు కలిసినారము. పూర్వమువలె అన్యోన్యానురాగము కనఁబఱచు కొనుచున్నామేకాని ఒక్కనాఁడు భారతనిఘంటు ప్రసక్తి ఆయన తేలేదు. నేనును తేలేదు. నిష్కళంక సౌభ్రాతము జరుగుచునే వచ్చినది. 1962 సెప్టెంబరులో ఆయన పరమపదించినారు. నేను నిఘంటువులను చెదలపాలు గాకుండఁ గాపాడ గల్గినాఁడనేగాని అక్షరము పెట్టలేకపోయితిని. కారణము కవిత్రయమువారి ప్రయోగములకు అర్థవివరణము చేయఁగల శక్తి నాకు లేదనియే నా దృఢ విశ్వాసము మా అమ్మగారు జానకమ్మగారు నన్ను 'భారత నిఘంటువు పూర్తిచేయరా అదేరా మనకు పేరు తెచ్చెడిది' అని పదే పదే హెచ్చరించెడిది. మౌనమే నేను దానికిచ్చు సమాధానము. ఆమెగారికి ఈ రూపమున దీనిని

జూపు భాగ్యము నాకు లేకయే ఈ లోకము వదిలిపోయినది. నా ఆత్మపత్ని వేంకట రాఘవమ్మ నన్ను ఎక్కువగా మీరు వ్రాయగలరు వ్రాయండి అని స్తుతి పాఠములతోఁ ప్రోత్సహించినది. ఆమెయు 1965లో పరమపదము చేరినది. కవి త్రయము వారి శబ్దముల ఛేదించి అర్థనిర్ణయము చేయఁజాలను అని నానాటికి ఋధువ పడుచు వచ్చినది. పని కొన్నినెలలు మూతపడినది, కాని నా పట్టుదల వదలలేదు. "అరంభింపరు నీచమానవులు" అను భర్తృహరి సూక్తి జ్ఞప్తికి వచ్చినది. నాచేత వ్రాయించునది భగవంతుఁడుగదా నాకేమి యని ధైర్యము దెచ్చుకొంటిని.

తే.గీ. శ్రీ రఘూత్తమ దివ్యపాదారవింద
వితత మకరంద మొకట కవిత్రయంపు
గావ్య పీయూష పూర మొక్కటను గ్రోలి
భవలతాలవిత్రంబును బడయఁగలను.

తే.గీ. అన్న నీ యాత్మబలమునా కందియిమ్మ
భారతనిఘంటు విరచనభారముననుు
సాహసింతును నీ పదాబ్జముల కెరఁగి
వీర రాఘవాచార్య సుధీరవర్య!

అప్పటినుండి ప్రతిదినము పై విధమున ధ్యానము చేయనిది నిఘంటువు ముందు కూర్చుండను. వ్రాయ మొదలిడుట తోడనే కొన్ని సందేహాలు పుట్టినవి. ఉదా :- విందానువిందులు మూఁడు జతలున్నారు. అన్నిచోట్ల అన్నదమ్ములే-వచ్చి మఱల వచ్చినారా? అనిపించును. వికర్ణుఁడు దుర్యోధనుని తమ్ముఁడా? కర్ణుని కొడుకా? ఇవన్నియూ దేల్చనిది నిఘంటువు పరిపూర్తి కాదని తోఁచినది. నాపని మఱల మొదటికి వచ్చినది ఈ యుద్దేశము పెట్టుకొని 18 పర్వాలు మరల ఒకసారి చదివి తోడవలసివచ్చినది. ఇంతలో అకాడమీవారి పదప్రయోగకోశాలు వచ్చినవి. అందలి పీఠికలో నిఘంటువు లెట్లుండ వలసినది ఏయే పదముల కేయే యర్థములు నిర్ణయింప వలసినది పండితులు వివరించిరి. తొలుత మా యుద్దేశము కాకులసంఖ్య వలె పదములసంఖ్య లెక్కపెట్టుటయే గదా. ఉదా :- పలుకు అను పదమున్నదను కొనుడు. ఆ పదము వచ్చినదా? లేదా? అనునదే మాకు కావలసినది. ఆ పదము విశేష్యముగా ఎన్ని అర్థాలలో ప్రయోగించినారు? విశేషణముగా ఎన్ని అర్థాలలో ప్రయోగించినారు? క్రియగా అర్థములు ఎన్ని అని గమనించు తలంపులేదు. మఱల

నావని మొదటికి వచ్చినది. ఈ యుద్దేశముతో 18 పర్వాలు మఱొకసారి చదివి పదములు పదార్థములపై దృష్టితో గుర్తించవలసి వచ్చినది. ఇవన్ని కలసియే చివరి చిత్తు అయిదు సంపుటములైనవి. ఎట్లో పిక్కి 'అల్లుఁడు' అనుశబ్దము వఱకు అర్థ నిర్ణయము చేసినాఁడను. శబ్దవ్యుత్పత్తి శబ్దచరిత్ర ప్రకృతి వికృతి నిర్ణయము కొంతవఱకు వివరించినాఁడనుగాని అది బహు ప్రయాసకరము వివాదాంశము అసాధ్యము అని తోఁచుటచే దాని జోలికి బోనైతిని. అప్పటికి నేను కందుకూరి తాలూకా పెద్దపవనిలో ఉద్యోగరీత్యా ఉన్న నా నాలవ కుమారునియొద్ద నున్నాను. అంతటితో నా కృషి మరల అడుగునఁ బడినది. వేటపాలెమున చేరిన నాయనిపల్లి గ్రామ నివాసి చి. బందా వేంకట వీరరాఘవేంద్రరావు నాకు జాబు వ్రాసినాఁడు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తిమ్మసముద్రము పోవుచు ది. 8-3-1974న వేటపాలెము సారస్వతనికేతనమునకు వత్తురనియు భారతనిఘంటుప్రతులు తీసుకొని రమ్మనియు వారికి చూపించెదమనియు వ్రాసెను. శ్రీ గోపాలరెడ్డిగారేమిటి ? నాబోటి బడుగు అనామకపండితుని ఆదరించుట ఏమిటి? అని కొంచెము తటపటాయించితిమి. ఇది దైవాజ్ఞయేమో అనుకొని అక్కడనున్న పిల్లవాని తోడు తీసికొని వేటపాలెము ఆ దినమునకు జేరితిమి. శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావు పంతులుగారు నన్ను రెడ్డిగారికి పరిచయముచేసిరి. శ్రీ రెడ్డిగారిముందు నానిఘంటువును బెట్టితిని. వారు సునిశితముగాఁ బరిశీలించి కొన్ని ప్రశ్నలు వేసిరి. అప్పటికి నాతోఁచిన సమాధానములు చెప్పితిని. వారు నాశ్రమను అభినందించి "మీరు అకాడమి కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికి మీ నిఘంటు రచనోద్దేశము దెల్పుచు వ్రాయండి. నాకుఁ జూపించినట్లు నేను వ్రాయమన్నట్లు వ్రాయండి" అని సెలవిచ్చిరి. తిరిగి పెద్దపవని చేరితిని. మఱల వ్రాత ప్రారంభించినాఁడను. నాడక్కు వదలలేదేమఱి! కవిత్రయము వారు గ్రహించిన సంస్కృతమూలము చిక్కించుకొనవలయునని పోయినది. నిర్ణయసాగర్‌వారి ప్రతి సంపాదించితిని. పూనావారిప్రతి, దక్షిణాదివారి సంశోధితప్రతి, వావిళ్లవారి తెలుగులిపి ప్రతి సంపాదించితిని. అందేఒకటి కవిత్రయమువారి మూలముకానట్లు తోఁచినది. శ్రీపాదవా రెట్లు వ్రాసిరో అని శ్రీకృష్ణభారతమును వచన భారతములను గూడ ముందుంచుకొంటిని. ఒక్కొక్క ఘట్టమును ఈ అన్ని ప్రతులయందు చదువుచు అర్థనిర్ణయముచేయఁ బూనితిని. ఒక పెద్దకొండనుండి ఒక పెద్దబండను విఱదీసి పిండికొట్టవచ్చునుగాని కవిత్రయమువారి శబ్దములు ఛేదించి అర్థ నిర్ణయముచేయుట కష్టమని తోఁచినది. కొన్ని నెలలుకూడ సంపుట

ములు మూఁతవేసి యుంచితిని. కాని నా పట్టుదల సడలలేదు. నాచేత వ్రాయించు నది భగవంతుడుగదా. నిఘంటువును వ్రాయలేకపోయినను భారతామృతమును గ్రోలిన ఫలితము ఎక్కడికిఁ బోవును? అని తోఁచినది. ఇప్పట్టున మా అన్నగారు లేకపోయిరే అని విచారము కల్గినది. అప్పు డీక్రింది విధమునఁ జెప్పుకొంటిని.

తే.గీ. శ్రీ రఘూత్తము దివ్య పాదారవింద
వితత మకరంద మొకటి కవిత్రయంబు
గావ్య పీయూషపూర మొక్కటను గ్రోలి
భవలతాలవిత్రంబును బడయఁగలను.

తే.గీ. అన్న నీ ఆత్మబలము నా కందిఁయిమ్ము
భారత నిఘంటు విరచన భారమునకు
సాహసింతును నీ పదాబ్జముల కెరఁగి
వీరరాఘవాచార్య సుధీరవర్య!

అప్పటినుండి ప్రతిదినము పై విధాన ధ్యానము చేయనిది నిఘంటువు ముందు కూర్చుండను. గౌ. గోపాలరెడ్డిగారి ఆదేశానుసారము అకాడమీవారికి వ్రాసినాఁడను. నాస్థితి

క. విను డెబ్బది యేండ్లగుడాఁ
కను మానవులకు గ్రహోపఘాతంబులు గ
ల్గ ననంతరంబ గ్రహముల
పవి వలవదు ముదిమి యెల్లపనులకు వలయున్. భార. ఆర. 5-258

అన్నట్లున్నది. అయినను నే నూరకొనక గడియారము దగ్గఱ పెట్టుకొని దినమునకు 20గంటలు కృషిచేయుచునే యున్నాను. దయతో నా యీ గ్రంథమును స్వీకరించి ఈ ప్రథమ సంపుటము ముద్రించినందులకు ఆంధ్రప్రదేశ్ అకాడమి వారికి నా కృతజ్ఞతాపూర్వ కానేక నమోవాకము లర్పించుకొనుచున్నాను. ఇఁక ముందు గ్రంథ భవిష్యత్తు ఎట్లుండునో పక్షపాతవ్యాధి గ్రస్తుండనై ఇప్పటికి ఆఱు మాసాలపై కాలమునుండి మంచమునం దున్నాను.

నా శక్తి సామర్థ్యాలు తెలుపుకొన్నాను. ఒక మహాసంస్థ చేయఁదగిన పనికి భగవానుఁడు మందప్రజ్ఞుఁడనగు నన్ను సాహసింప జేసినాఁడు. ఇందుఁగల మెఱుఁగంతయు భగవంతునిది. లోపమంతయు నాయది. కాన విమర్శకులు విషయము గ్రహించి నన్ను కనికరించి సద్హృదయముతో దీనిని బరిశీలించి నన్ను

మన్నించి లోపములు తెల్పిన గ్రంథాంతమున అనుబంధ రూపమున దెల్పుకొనుచు కృతజ్ఞత దెల్పుకొందును.

ఇప్పటికి వచ్చిన నిఘంటువులలో సూర్యరాయాంధ్ర నిఘంటువులోని పదములు వారా పదములకిచ్చిన వేర్వేఱర్థములు భారతమునందు ఎత్తి చూపవలయుననుటయే నా ప్రధానోద్దేశము. కాన అర్థముల వరుసక్రమము సూర్యరాయాంధ్ర నిఘంటువు శబ్దరత్నాకరమును బోలి యుండును. ఆ రచయితలకుఁ గృతజ్ఞుఁడను.

ఈ రచనకు నన్నుఁ బ్రోత్సహించినవారిని చివరికొకసారి స్మరించి విరమింతును.

1, చి. బందా వేంకట వీరరాఘవేంద్రరావు. యమ్. ఏ. బి. యిడి. వేటపాలెము, బం బాపయ్య జూనియర్ కాలేజి ఆంధ్రోపన్యాసకులు. 2. బి. బూదరాజు రాధాకృ , యమ్. ఏ. పిహెచ్.డి. డిప్యూటీ డైరెక్టరు, తెలుఁగు అకాడమి. యూనివర్సిటీ డ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్. 3. శ్రీ బొడ్డుపల్లి పురుషో ముగారు, నాగార్జున యూనివర్సిటీ ఆం ధభాషా శాఖలో ఆచార్యులు. 4. చి. గు నాగేశ్వరరావు వేటపాలెము, రావూరిపేట, గ్రామాధికారి. 5. శ్రీమాన్ బిరు రాజు రామరాజుగారు ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్రభాషా శాఖాధ్యక్షులు.

చివరకు నే నీ గ్రంథమును ఇంతవఱకు నిర్విచారముగా వ్రాయుటకు నాకు గల సుకృతమునుగూడ దెల్పెదను. 1968 లో ఉన్నత పాఠశాల ప్రధానాంధ్రోపాధ్యాయ పదవినుండి విరమణ పొందితిని. అప్పటినుండి నాకొఱకుగాని నా కుటుంబము కొఱకుగాని నేను ప్రాకులాడ నవసరము లేకుండ నాకుమారులు సర్వభారము వహించిరి. వారికన్న మిన్నగ కోడండ్రు నన్ను అత్యంత గౌరవాదరాభిమానములతోఁ బరికించుచుండిరి. ఇఁక నాకు ఏ విషయమున విచారము లేకపోయినది. ఇంతవఱకు ప్రశాంతముగ రచనము కొనసాగింపఁ గల్గినాఁడను. 75 వ ఏటనున్నాను. వ్యాధిగ్రస్తుఁడను. ఇకముందు భగవదాజ్ఞ ఎట్లుండునో !

నా జీవితమున మూడు వంతులు వేటపాలెము గ్రామమున గడచినది. స్వగ్రామాభిమానము నాకు వేటపాలెము పైననే గలదు. నాఁడు నేఁడు వేటపాలెము పౌరులు నన్ను తోడిపౌరునిగనే భావించుచున్నారు. ఈ నిఘంటు రచనా గౌరవము వేటపాలెమునకే దక్కవలయునని నా అభిలాష.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇట్లు
బుధజన విధేయుఁడు
అబ్బరాజు సూర్యనారాయణ

వేటపాలెము
జనవరి 1979

ఆంధ్ర
మహాభారత నిఘంటువు

అ

అ[1] ఉభ, దేశ్యము

1. సమాస పూర్వపదముగా నున్న తచ్ఛబ్దార్థకమగు 'ఆ' అనుదానికి కొన్నిచోట్ల ఆదేశముగా వచ్చును.

   వ. అక్కవివరుం డిట్లనియె. ఆది. 1-18

   వ. అవ్వలనుఁ గలయం గనుఁగొనునప్పుడు విరా. 1-11

2. వ్యతిరేకార్థక ప్రత్యయపరమగునపుడు ధాతువుల తుది ఉకారమునకు ఆదేశముగా వచ్చును.

   క. పీనుఁగు నంటఁగ నగునే, భూనాథతనూజుఁడనక పురిలోఁడకన
   న్నీనీచపుఁ బనిఁ బనుపం, గా నీకుం దగునె పాపకర్మము గాదే
   విరా 4-109

   వ. వెడంగులగుటం గార్యవచనంబు లెఱుంగరు. ఉద్యో. 3-285

3. ఔపవిభక్తికముల సప్తమికి ఆదేశముగా వచ్చును.

   ఆ.వె. అందు నకులుఁ డిట్టు లను దేవ తమ తమ, నేర్పువనుల వెంట
   నెగడి బ్రదుక, వలయుఁ గాక నగరఁ దలను దప్పిన మెలం,
   కువల కొల్వు లియ్యకొనుట తగునె. విరా. 1-266
   (నగరఁ = నగరమునందు)

4. యుష్మదస్మద్విశేషణంబుల తుది ఉకారమునకు క్రమముగా "వు, యు, ను, ము" వర్ణంబులు పరమగునపుడు ఆదేశముగా వచ్చును.

   ఉ. ధర్మజు పాటిగా రనఁగ ధాత్రిఁ బ్రసిద్ధుఁడవైనయట్టి నీ
   పేర్మికి నీదె- విరా. 1-50

   గీ. ఏను వంటలవాఁడనై యా నరేంద్రుఁ గొలిచి విరా 1-25

5. అనంతర్యార్థమును దెలుపును.

సీ... అతఁడు మాణిభద్రుని ధనదభృత్యు, నియతిఁ దలంప సన్నిధిసేసె
నయ్యతుడు   శాంతి. 5-347

6. ఆక్షేపమును తెలుపును.

క. నహుషుండు పనుచువాఁడటె, విహితానుష్ఠానపరులు వీరలె పో
లోకహితంబలె మనకున్, మహనీయమ కాక యెట్లు మానఁగ
వచ్చున్.   ఉద్యో. 1-159

7. అంగీకారమును సూచించును.

చ. అదియెల్ల నీ పలికి నట్టిద ధర్మువు లట్లయుండి బోధను లరయంగ
వచ్చిన నధర్మములై చెడు   ఉద్యో. 1-384

8. రూఢాభిప్రాయమును దెలుపును.

చ. అది సభయె ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని
ఉద్యో. 2-20

అ[2] ప్ర.

విశేష్యరూపములు సిద్ధించుటకై కొన్ని ధాతువులపై వచ్చును.

ఆ. అధికరయము మెఱయ నది పెక్కుతునియలు, చేసె నంతరమున
శితశరముల.   విరా. 5-101

అ[3] అవ్య

1. అవధారణార్థకము

సీ. కామించియున్నఁ దత్కామరాగంబున యతిరేకమునఁజేసె
యాతుణంబ- గీ. తనకు శుక్లపాతంబైన   ఆది. 5-195

చ... కులప్రయుక్తమగుచున్న సనాతన ధర్మమిత్తె అం,గ దహన
కర్మమెల్ల మదిగా నిదిగా మును నిశ్చయించి   విరా. 1-179

2. నిశ్చయమును దెలుపును.

క. తిరిగి తిరిగి లోకోత్తర, చరితుఁడు సుజనుండు మత్స్య జనవి
భుఁడు యుధిష్ఠిరు నట్ల యనఁగ విను నిన్నుఁ, గరమనురాగమునఁ
గొలువఁగా నియ్యెడకున్.   విరా. 1-269

3. మధ్యమపురుష 'ము, డుఁ'లమీఁద వైకల్పికముగా ననుప్రయుక్తమగును.

సీ. జూదంబు కార్యంబె చెపుమ సభా. 2-157

తే... ఏకాగ్రచిత్తవృత్తి, వగుమ... అను. 4-317

సీ... ఆసవ్యసాచి, దన మేనమఱదలి ధవళాక్షిఁ దోడ్కొని, చనియె నాతని కది చనదె చెపుఁడ ఆది. 8-208

4. స్వయముగా-పరాపేక్షలేమి తెలుపును.

క... ఆయ్యరగ దౌహిత్రుం, డొక్కఁడ మనసైన్యంబు, ల్నక్కడఁ చుచు నున్నవాఁ డలంబున కంటే భీష్మ.3-68

5. అవశ్యకమైనది, తప్పనిది యను నర్థము సూచించును.

తే...అమ్మహివిభుఁడు ధర్మవంతు డఁగుఁగాక చంపన వలయుఁ గృష్ణ కర్ణ. 3-99

6. బొత్తుగ-ఎంతమాత్రము అను నర్థములఁ దెలుపును.

చ...పెక్కుభంగుల బురికొల్వ నెవ్వరును గోత్రల సేయర యేమి సెప్పుదున్ ద్రోణ. 2-59

(ఈ యర్థమున క్రియల వ్యతిరేకార్థక రూపములకే యనుప్రయుక్తమగును)

7. ఏ వార్థకము.

వ. మత్పతి శైలూషుండ కాదు కితవుండుమ. వి. 2-158

(శైలూషుండు మాత్రమే కాదు. కితవుండునుగూడ నగును)

అ. సం. అవ్య.

1. వ్యతిరేకార్థమును సూచించును. ఇయ్యది నఞ్‌కు బదులుగా విశేష్యములకు, విశేషణములకు అవ్యయములకు క్రియలకు ముందుఁజేర్పఁబడుమ. ఇది అచ్చు ఆదియందు గల పదములు పరమగునపుడు 'అన్' గా మాఱును. 'ఖు' కారము పరమైనపుడు 'అన్' వైకల్పికముగా వచ్చును. నఞ్ అర్థము లాఱువిధములు—

"శ్లో. తత్సాదృశ్యమభావశ్చ తదన్యత్వం తదల్పతా,
అప్రాశస్త్యం విరోధశ్చ నఞర్థాః షట్ప్రకీర్తితాః"

(క) సాదృశ్యము (పోలిక)

అనార్యుఁడు - ఆర్యుడు కానివాఁడు. ఆర్యుఁడై యుండియు ఆర్యుఁడుకానివాఁడు, ఆర్యుని బోలి యుండు వాఁడు.

ఉ...మా దెస ననార్యుఁడు కార్యమునందు ధార్తరా, ష్ట్రాగ్రజుఁడు
విరా. 5-15

(చ) అభావము (లేకపోవుట)

అజ్ఞానము (జ్ఞానము లేకపోవుట)

వ. పూర్వాచార్యులచేత నభినందితంబులగు మంత్రంబులు నిందించుట యజ్ఞానంబని వివాదంబు సేసిన నతండు కోపించి ఉద్యో. 1-201

(ట) భేదము (వేఱుపాటు)

అదాసి (దాసికంటె వేఱైనది)

అ. ధన్యులార! యే నదాసినే దాసినే, యెఱుఁగఁ జెప్పి పనుపుఁ డెల్లదాని సభా. 2-244

(త) అల్పము (కొంచెము)

అదూరము (కొంచెము దూరము—సమీపము)

ఉదాహరణము మృగ్యము

(ప) అప్రాశస్త్యము (అయోగ్యత-అనర్హత)

అకాలము (అనర్హకాలము)

వ. కలయం గెంపుసొంపు సంపాదించి యకాలసంధ్య నావహించిన
విరా. 5-60

అకార్యము (అయోగ్యమైన కార్యము—చేయరానిపని)

వ ఇతఁడు ధర్మాధర్మాదులకు గురుండు కార్యాకార్యనిరూపకులకు శిక్షకుండు ఉద్యో. 1-335

అనర్హము (తగనిది)

తే. వినుము దుర్యోధనుండు సేసిన యనర్హ. మొక్కటియు లేదు
ఆశ్ర. 1-98

(గ) విరోధము (వ్యతిరేకము-విరుద్ధము)

అనీతి (నీతికి వ్యతిరేకమైనది—దుర్ణయము)

క. వినత గడుస్ వేగిరపడి, యనీతి నొ యడ మవియ నడిచె నరేం దా నుం 1-16 కల్య 2-299

అసితము— ద్రో 8-1 4 స్త్రీ 1-47

2. విశేషణములకు ముందు.

అ ష్టము- అష్టమునకు వ్యతిరే మై . ప్రియ

సీ. ఆ. నిష్టంబు ద్రోవను నిష్టంబు దేయు నడచుడు గర్భాచరణం బోనర్చు శాంతి. 4-172

3. అవ్యయములకు ముందు

అనంతరము (పిమ్మట)

వ. అని యిత్తెఱంగున నయ్యుత్తరుండు వానిం గోపాలురకు నప్పగించి పుచ్చిన యనంతరంబ నకులుండు విరా. 1-255

అచిరము (చిరముగానిది-అశాశ్వతమైనది-కొలంది కాలముండునది)

క. రమణీవర్గ త్రయ ధర్మము లిచ్చు సుఖములు దుఃఖమయము అచిరములు — శాంతి. 5-223

అంకతలము సం. వి. అ. న.

అంక ప్రదేశము.

వ. అప్పాలంతిం దన యంకతలంబున నునిచికొని. ఉద్యో. 4-288

అంకము సం. వి. అ. పుం.

1. చిహ్నము, గుఱుతు.

శా. ...వాహన పరిష్కారాంక సంభావ్య సం, పత్కల్యాణునిం జేసి...... విరా. 1-235.

2. పేరు.

క. కంకుఁడు ధర్మసుతుఁడు, వలలాంకుఁడు భీముండు విరా. 4-184

3. ఒడి, తొడ

ఆ. కొడుకుఁ గూఁతు నెత్తికొని నలుండు, హర్షపులకితంబులయిన నిజాంకంబులందు వారి నునిచి యాదరమున అర. 2-198

వ. అత్తపోధనుండు మదీయాంకతలంబున నొరగి నిద్రించుచుండ కర్ణ. 2-189

4. బిరుదు.

క...వీ, రాంకోక్తులు నిస్సాణజ, ధాంకృతులును గలసి యుద్భటంబుగఁ జెలఁగెన్ భీష్మ. 2-133

5. వక్షము

క. నారాయణాంకకౌ తలమున, శ్రీ రాజిల్లంగఁజూచి అను-1-288

ఈ అర్థము సూ. ఆ.ని. వారిచ్చిరిగాని యుదాహరణ మీయలేదు

శ. ర; అమరమునం దీ యర్థము కానరాదు. మూలమునందును "శ్లో. నారాయణస్యాంకగతాం జ్వలంతీం, దృష్ట్వా శ్రియం పద్మసమాన వర్ణామ్" అని అంకశబ్దమే కలదు.

పురుషోత్తమ కవీయము—వికృతిరూపచంద్రిక:

ప్రకృతి అంక; వికృతి అక్కు—టీక వక్షము.

విద్యార్థి కల్పతరువు:

వికృతి అక్కు; ప్రకృతిః అఙ్కము; అర్థము వక్షస్థలము

శబ్దార్థ కల్పతరువు : అఙ్కః = భుజాంతరే-అక్కు, ఱొమ్ము.

నరసింహ పట్టాభిరామ రూపములందుఁ దప్ప నారాయణస్వరూపమునందు లక్ష్మి తొడపైనుండుట గానరాదు. వక్షస్థలమునందును వామభాగమునను ఒక్కపారిగనే ద్యోతిత యగుచుండును.

అంకించు దే. స. క్రి. ప్రే.

ఆడించు, జళిపించు

వ. మన యోధు లాయుధంబు లంకించుచు నొండొరులతో బిరుదులు వలుకుచు ద్రోణ. 3-31

అంకితము సం. విణ (అ.ఆ.అ)

1. చిహ్నితము చేయఁబడినది-గుర్తింపఁబడినది. గుఱు తిడఁబడినది.

వ. ఆ సూతసూనుండు నిజనామాంకితంబులగు నారాచంబుల

విరా. 5-118

2. కలిగినది.

చ. అనిమిషనాథుఁడుం బ్రచలితాంగద తుంగ భుజాయుగంబునం, దనయునిఁ గౌఁగిలించుకొని తత్క్షణ జాత నితాంత సమ్మదం, బునఁ బులకాంకితాంగుఁడయి. అర-1-355

అంకిలి దే. వి.

కలఁత, సంక్షోభము

వ. అచ్చెలువయుం దన నిద్రించునెడకుం బోయి పర్యంక భాగంబునం దనువువైచి యంకిలిదేఱని డెందంబునఁ గొందలంబు తోడి నిశ్చ

యంబు నిద్రంబోరయని కమద్భోయి మొగిడ్చియుండె
విరా. 2-285; స్త్రీ. 1-28 మాస. 164.

అంకిలి దేర్చు దే. స. క్రి. ప్రే

కలతపాపు, ప్రసన్నత బొందించు.

వ. పుండరీకాక్షుండు శోకోపశమనవచనంబులు సెప్పి యంకిలిదేర్చి
శాంతి. 1-268

అంకిలి దేఱు దే. అ. క్రి

కలతవాయు, ప్రసన్నతనొందు, చిత్తస్వాస్థ్యమును బడయు.

క. అనుచరులలోని భూసురు, లనునయవచనములఁ దేర్ప నతఁ
డంకిలిదే, ఱిన మతితో... మాస. 168

వ...ధైర్యంబుచిక్కఁబట్టి యంకిలిదేఱిన యవ్విభు నాలోకించి
స్త్రీ. 1-23

క. అని యూఱడిలఁగఁ బలికిన, విని యంకిలి దేఱు చిత్తవృత్తి
గలుగ నం, గన యేడ్పుడిగెన్ ఉద్యో. 8-125
(అంకిలి అను వ్యస్తప్రయోగము గానరాదు)

అంకురము సం. వి. అ. న.

మొలక, మోసు.

క...ఘనత్వగాఢ, యగు నవిద్య భూమిస్థమై బహుకర్మ బీజముల
కంకురాది శక్తులొసఁగు శాంతి. 4-344

అంకురమొత్తు అ. క్రి. సమ. ధా

తలచూపు-కలుగు

ఉ...బాంధవం, బంకురమొత్త మావలన నక్కటికం బొలయంగ
మమ్ము నే, వంకకుఁ బోవనీక గరువంబు జగంబు ప్రశంస
సేయఁగన్ ఉద్యో. 1-326

అంకురించు సం. అ. క్రి (నామధా)

1. కలుగు-ఒదవు

వ. వేగుఁ బోకట నంకురించు మదంబున గెంపు గదురుట నిద్రలేమి.

నని శంకింపక యింపుసం గదియు విదగ్ధవిటజనంబుల మనంబులం దిగుచు లలనాలోచనంబులును విరా. 2-240

2. మొలకెత్తు, కార్యోన్ముఖమగు

తే. ధార్తరాష్ట్రి గడంగి, మమ్ముం బఱచిన పాటులు మానసమున ...యంకురింపక చెడిపోయె. ఉద్యో. 3-76

అంకుశము సం. వి. అ. పుం. న

ఏనుగును వశపఱచుకొను ఆయుధము. దీనితో నేనుఁగు కుంభస్థలమును బొడుచుదురు.

వ. అను పలుకు లంకుశంబున క్రియాంగుదియించిన. విరా. 3-209

(దీనిచేత ఏనుఁగునకు గుర్తుపడును గాన నిది అంకుశము' అనఁబడును. అంక్-లక్షణే)

అంగకము సం. వి. అ. న

1. అవయవము

సీ. కరచరణాద్యంగకంబు లెలకొ రత్న, భూషణ ప్రకరంబు పొందు దొలఁగె. విరా. 1-186

2. శరీరము, దేహము

మ. ప్రవర్ధన దశావిర్భావసంభావితాంగకుఁడు విరా. 3-24

(వ్యు) అంగమేవాంగకమ్-స్వార్థే కన్. అంగము-అంగకము సమానార్థములు.

అంగజన్ముఁడు సం. వి. అ. పుం.

మన్మథుఁడు (శరీరమునుండి పుట్టినవాడు)

ఆ. తెరువులన్నియును మూసి శిశ్నంబుమూయ కంగజన్మరిపుఁడు.

శాంతి. 5-472

అంగజుఁడు సం. వి. అ. పుం

మన్మథుఁడు (శరీరమునుండి పుట్టినవాడు)

శా...ఉద్వృత్తాంగజోన్మాదుఁడై. విరా. 2-380

అంగడి[1] వై. వి. (ప్ర. అంగ్గణము. అంగనము)

1 కొలువుకూటము-రచ్చ-సభ-న్యాయసభ.

క. పవనజు గదయును, నీ గాండీవమును నెటఁబోటు నంగడికిఁ

గొంచాలిరే, దివిచికొనివచ్చునెడ. ఉద్యో. 4-199

అంగడి[2] దే. వి.

1. ఆపణము, దుకాణము

సీ. అందంబులగు మేటి యంగళ్ల నెల్ల వస్తువులును శోభిల్ల

శాంతి 2-332

చ...పచరించు రంగడులఁ గోమటు లప్పరి సిద్ధరత్నముల్ ఆది. 8-73

2. అంగడి వీథి-వీథి

సీ. మలయజ మృగమదావిల సలిలంబుల, నిమ్ముగా నార్ద్రీకృతంబు

లయిన-తే. యంగళులనొప్పెఁ గర్పూరరంగవల్లులు. ఆది. 6-148

శబ్దచరిత్రము :

ఈ శబ్దము శ.ర.లోఁ గేవల దేశ్యముగానే చెప్పబడినది. సూ. ఆ. ని. లోఁ గేవలము వికృతిగానే వ్రాయఁబడినది. శబ్దమును శబ్దార్థమును బరిశీలింప అంగడి[1]లో నియ్యది వైకృతముగాను, అంగడి2లో నియ్యది దేశ్యముగాను కనఁబడుచున్నది.

అమ్మెడు + గడి = అంగడి.

గడి = నాల్గుగీతలకు మధ్యగల స్థానము. సీమల మధ్యప్రదేశము-చదరంగపు టాటలయందు గళ్ల నుపయోగించుట గమనించునది. గళ్లచీర-గడి కదలనీయను-అను లోకమునందలి వాడుకలను విచారింపవలయును- కావున అమ్ముచోటు-అమ్మెడు + గడి-ఇచట లుప్త శేషంబునకు, బూర్ణబిందువు గలిగి అంగడియైనది. - అంగడిగలది అంగడివీథి - అంగడియైనది. అగసాలెవాని దుకాణము వంటును వివిధ వస్తువుల విక్రయము నిలుచుట. గేలుదు గాన నదియు అంగడి యనఁబడినది. 'దుకాణము' అను ప్రకృతి వ్యవహారము గూడ దానికి గలుగుట విశదము.

అంగణము సం. వి. అ. న. (వై. అంగడి)

1. కొలువుకూటమందు జెట్టులు పోరాడు రంగము.

వ. అని మెత్తన యయ్యశ్వంబు వ్రక్కణించి గజాలన్యంబున నంగ్రణంబుం దెచ్చి భూపాలుని ముందట భుజాస్ఫాలనంబు సేసి విరా. 2-14

2. (యుద్ధ)రంగము

ఉ. వేదండ ఘటావిపాటన విదగ్ధతఁ బొల్చె రణాంగణంబునన్. విరా. 3-175

3. విశాలప్రదేశము

చ. బాణజాలనం, వృతగగనాంగణంబగు నవీన మహాహవ విభ్రమంబు నన్. విరా. 5-125

4. ముంగిలి, ముందుప్రదేశము.

వ. ఒకప్పుడు సముద్రోపాంతమున నొక్క గిరిగహ్వరంబున యంగణంబున వైరోచనుండగు బలిం గని శాంతి. 4-422

5. చోటు, ప్రదేశము

వ. పుర బహిరంగణంబునఁ బటకుటీరప్రకరంబుల వసియించి రట్టియెడ. ఆశ్ర. 2-169

అంగత్రాణము సం. వి. అ. న. సమ.

అనుపచొక్కాయ, కవచము, యుద్ధవీరులు యుద్ధమునందుఁ దొడిగికొను అనుపచొక్కాయ.

క. వారలు బహు ప్రకారాకారులు... కృష్ణారుణసితపీత ఘనతరాంగత్రాణుల్. ఆది. 2-89

అంగద దే. వి.

1. కోపము.

చ. ఇటు లద్భుత సంగరమైన చోట న, య్యనిమిషనాథుఁ బట్టుకొని యంగద వృత్రుఁడు మ్రింగె. ఉద్యో. 1-128

శ్లో. తతో జగ్రాహ దేవేంద్రం వృత్రోవీరశ్శతక్రతుమ్.
అపావృత్యాతిపద్యక్తే శక్రం కోపసమన్వితః.

సం. భా. ఉద్యో. 8-63 (వావిళ్ల)

2. ఆఁకలి, తిండిమీఁది యత్యాశ

1౬. ఉ. అంగదనాథు మ్రింగిన వృకావళి దన్ వెసముట్టి కొన్న సర్వాంగములుం జలింప వెగడందుచు దిక్కులు సూచుచున్న సా, రంగియ పోలె ద్రో. 1-17

3. ఉత్సాహము, కుతూహలము

సీ. ...అం, గదఁగొని మెదలు లగల్చికొనుచు...ఉన్న సృగాలములును స్త్రీ. 2-9

దీనికి మూలధాతువు 'అగలు' (వికలమగు, భేదిల్లు; దీనినుండి) 'అంగ-అంగద' అను రూపములేర్పడినవి. అంగలార్చు—అంగలార్పు అను శబ్దములం దిది రూఢిపడుచున్నది. అంగలార్చు-దుఃఖించు; అంగలార్పు-దుఃఖము 'వానికేమి అంగా? బెంగా?' అను లోకమునందలి వాడుక గమనింపవలసియున్నది. కెడ-కెడను; నెఱి-నెఱిక; వఱ్ఱు-వఱద లోవలె 'అంగ'పైన స్వార్థమున 'న' చేరినది. ఈ పదమునకు దుఃఖము, మనోవ్యథ, ఉపద్రవము-అను నర్థము లితర కావ్యములందుఁ గలవు.

అంగదము సం. వి. అ. న.

కేయూరము, భుజకీర్తి

క. ...కిరీటకంకణ, కనదంగదములను దాలుచుగా ధర, దొరఁగెన్.. భీమ. 2-184

సీ. ఉరగాత్మకములైన, యుపవీతములు హారములు నంగదంబులుఁ బోలుపు మిగుల. సౌప్తి. 1-95

అంగదుఁడు సం. వి. అ. పుం

వాలికి తార యను భార్యవలనఁ బుట్టినవాఁడు.

సీ. మధువనం బిదె నేఁడు మన యంగదుఁడును, హనుమంతుఁడును మొదలైనవారు, బలువిడిఁ జూఱాడి ఫలములానెదరు.

అర. 7-9 చూ. అర. 7-60 వెు. 67వ.

ధృతరాష్ట్రుని పుత్రులలో నొకఁడని మూ.ఆ.నిలో గలదు. కాని ఆంధ్ర సంస్కృత భారతముల ధృతరాష్ట్రుని పుత్రుల నామములు

చెప్పవట్లు ఈ పేరు గానరాదు. ఆది. 5-197
(సం. భా. ఆది. 118-2 మొ 15 శ్లో)
చూ. కురుకుమారుఁడు.

అంగదేశము సం. వి. అ. పుం.

భరతఖండములోని యొక దేశము. ఇది గిరివ్రజమునకుఁ దూర్పున మోదాగ్నికిఁ బశ్చిమమున నున్నది. (సం. భా సభా 31.17 మొ 22 శ్లో) । వస్తుతముఁ బెంగాలు, అనఁగను వంగదేశములో భాగల్పుర పరిసర ప్రదేశమని యాధునికులు చెప్పుచున్నారు.

వ. కర్ణాట గౌళాంగ వంగ మరాట లాట... జనపదంబులు.
చూ. అంగరాజు భీష్మ. 1-40.

అంగన సం. వి. అ. స్త్రీ.

ఆఁడుది.

చ. ...జనమాన్య అంగనా, సహితముగాఁగ విరా. 1-44

అంగనాకారుఁడు సం. వి. అ. పుం. సమ.

ఆఁడుదాని యాకారమువంటి యాకారము గలవాఁడు.

వ నేను నంగనల నంగనాపూర్వుల నంగనాభిధానుల నంగనాకారు లను వధియింపకుండ వ్రతంబు పూనినవాఁడ. ఉద్యో: 4-400

అంగనాపూర్వుఁడు సం. వి. అ. పుం. సమ.

మొదట ఆఁడుదై తర్వాత మగవాఁడైనవాఁడు
చూ. అంగనాకారుఁడు. చూ. శిఖండి

అంగనాభిధానుఁడు సం. వి. అ. పుం. సమ

ఆఁడుదాని పేరుగలవాఁడు.
చూ. అంగనాకారుఁడు.
ఉదా:- అంకమ్మ, పేరంటాలు మొ.

అంగము సం. వి. అ. నపుం

1. అవయవము, శరీరమునందలి భాగము. కరచరణాదికము.

వ. సర్వాంగాలింగితము హితలంబగు నమస్కారంబు చేసిన.

విరా. 1-22

2. శరీరము.

సీ. కంచుక మంగంబు కాంతికి మాటుగా. విరా 1-228

క. అని చెప్పి గంటి నూపిన, ననిలతనూభవుడు గనలి యా దుష్టాత్మున్, దనయాదబంధుసహితము, ననిచెవజము ప్రోలికనయె నంగము వోంగన్. విరా 5-310

3. వేదభాగము - వేదాంగము - వేదము యొక్క యర్థమును దెలిసికొనుటకు సాధ్యమైనది.

ఉ. వేదములుం దదంగములు వింతలుగా నొక కొంత నేర్తు

ద్రోణ 1-73; శాంతి 5-188

ఇవి యాఱు 1) శిక్ష 2) కల్పము 3) వ్యాకరణము 4) నిరుక్తము 5) ఛందస్సు 6) జ్యోతిషము.

1. శిక్ష:- వేదము యొక్క స్పష్టోచ్చారణమును స్వరగతిని దెల్పు శాస్త్రము.
2. కల్పము:- వైదిక కర్మానుష్ఠాన విధిని దెల్పు శాస్త్రము.
3. వ్యాకరణము:- శబ్దముల నియమించు శాస్త్రము.
4. నిరుక్తము:- వ్యుత్పత్త్యర్థములలోఁ గఠినమైన వైదిక శబ్దములను నిర్వచించు శాస్త్రము.
5 ఛందస్సు:- లక్షణ శాస్త్రము.
6 జ్యోతిషము:- గ్రహ తారకా మండలమును గుఱించిన శాస్త్రము.

4 ప్రాంగములలో నొకటి.

సీ. ప్రాంగములయందుఁ జిత్తంబు మెలఁగుచుండ శాంతి. 6-200

ప్రాంగములు:- 1) స్వామి 2) అమాత్యుఁడు 3) సుహృత్తు 4) కోశము 5) రాష్ట్రము 6) దుర్గము 7) బలము.

5. అష్టాంగములలో నొకటి.

యమనియమాద్యష్టాంగ, క్రమాభ్యాసన నిర్మథిత వికారసుచేతః, మలా మోహమయాత్మా. శాంతి. 2-448

అష్టాంగములు:- 1) యమము 2) నియమము 3) ప్రాణాయామము 4) ప్రత్యాహారము 5) ధ్యానము 6) ధారణము 7) మననము 8) సమాధి

6. చతురంగములలో నొకటి.

సీ. చతురంగబల మతిసాంద్రతఁ గవిసిన- విరా. 4-62.

చతురంగములు:- 1) రథము 2) గజము 3) తురగము 4) కాల్బలము.

7. యజ్ఞషడంగములలో నొకటి

వ. షడంగ సమృద్ధంబయి...రాజసూయం బతిరమణీయంబయిన సభా. 1-294

రాజసూయ యజ్ఞాంగములు 6

1) సౌమాపౌష్ణము (ఏకాదశకపాలము) 2) ఇంద్రాపౌష్ణము (చరువు) 3) పౌష్ణము (చరువు) ఇవి మూఁడు శ్యామదక్షిణ యనబడును.

1) అగ్నావైష్ణవము (ఏకాదశకపాలము) ఇంద్రావైష్ణవము (చరువు) వైష్ణవము (త్రికపాలము)

8. మనస్సు

ఉ. సంగవిదూరితాకలిత శాంతరసస్ఫుట రోహదిద్ధ బో, ధాంగస మాశ్రితా కల్యా. 1-403

9. (పుం) ఒకదేశము.

ఆ. కురునరేశ్వరుండు పురికొల్పఁ బ్రాచ్యక. లింగదాక్షిణాత్యులంగ బలము, మ్లేచ్ఛతతియు బెరయ మెయికొని తాఁకిరి.

ద్రోణ. 3-97. చూ. అంగదేశము

అంగరాగము సం. వి. అ. పుం. సమ.

మేనికిసలఁదు[2] చందనాదికము, మైపూఁత-చందనాదుల మేనికిఁబూయుట.

వ...అంగరాగమాల్యాభరణంబుల నలంకృతులం జేసిన. విరా. 3-155

అంగరాజు సం. వి, అ. పుం.

1. అంగదేశమునకు రాజు, కర్ణుఁడు

వ. మున్ననగల మానిసియగుట నంగరాజునకు సంగరపాటవంబు

మాటలు దగుంగాక, మాన్యుల నధఃకరింపనగునే.

విరా, 4-220

2, బలియను రాజునకు భార్యయగు సుదేష్ణకు దీర్ఘతముని (మామతేయుని) వలనఁ బుట్టిన రాజర్షి

వ. అనిన నబ్బలి సంతానార్థి గావున వెండియు నమ్మునిం బ్రార్థించి తత్ప్రసాదంబు వడసి సుదేష్ణనియోగించిన దీర్ఘతముండును దాని యంగంబులెల్ల నంటి చూచి వంశకరుండును మహాసత్త్వుండును నయ్యెడు కొడుకు నీకుం బుట్టునని యనుగ్రహించిన దానికి నంగ రాజను రాజర్షి పుట్టెను. ఆది. 4-286

మూలమున వీరైదుగురు పుట్టినట్లు గలదు.

శ్లో. అంగో వంగః కళింగశ్చ పుండ్రః సుహ్మశ్చ తే సుతాః తేషాం దేశాః సమాఖ్యాతాః స్వనామకథితా భువి. సం. భా. అది 88-56

అంగవంచనము సం. వి. న. ఆ. స్త్రీ. సమ

శరీరభ్రమణము-దేహమును మెలకువతోఁ ద్రిప్పుటలు

వ. ఆలుఁగుల నొడ్డనంబుల నంగవంచనంబులను వేటుపోటుల సవదరింపకుండం గాచికొని నోజ మెఱయుచుండు. ద్రోణ. 4-263

అంగవిక్షేపము సం. వి. అ. పుం. సమ.

అవయవములను విదుర్చుట - శరీరమును విదుర్చుట. అవయవచాలనము, శరీరచాలనము.

వ. నిదాఘసమయ మధ్యందిన దినకర మూర్తియుంబోలె దుర్నిరీక్ష్యయయి యంగవిక్షేపంబున నంగారవృష్టి గురియుచు.

ఆది. 7-106

అంగవైకల్యము సం. వి. అ. న. సమ,

అవయవలోపము-కుంటితనము, గ్రుడ్డితనము. మొ.

వ. బలంబుగలిగియు నం-గవైకల్యంబునం బరచక్రంబులకుం బ్రతివ్యూహంబులు రచింప నేరమింజేసి రాజ్యంబునకుఁ దగకున్న-

ఆది. 6-123

అంగశోధనము సం. వి. అ. న. సమ.

శరీరమును శుద్ధిచేసుకొనుట-దేహమును శుభ్రముచేయుట బాహ్య శౌచములలో నొకటి.

సీ. అభ్యంతరము విను మాహారశుద్ధియు, నంగశోధనము బాహ్యంబు.
అను. 5-181

అంగసంధి:- సం. వి. ఇ. పుం. సమ..

కీలు, వెలను.

ఆ. అంగసంధి వికలమగుటయుఁ బోరుపా, లించి యతఁడు గారవించి.
శాంతి. 1-38

అంగసప్తకము:- సం. వి. అ. న.సమ.

ఏడు అంగములు.

వ. అవధానంబుతో రాజ్యాంగ, సప్తకం బరయుం డని చెప్పి.
శాంతి. 1-895

చూ. అంగము-సప్తాంగములు.

అంగాదంగాత్సంభవసి-

వ. పురుషుఁడు భార్యయందుఁ బ్రవేశించి గర్భమునఁ బుత్రుండై తాన యుద్భవిల్లు గావునఁ అఙ్గాదఙ్గాత్సంభవసిఁ యనునది యాదిగాఁ గల వేదవచనంబుల యందును జనకుండును బుత్రుండును నను భేదంబు లేదు— ఆది. 4- 85

అంగాదంగాత్సంభవసి - హృదయాదధిజాయసే, ఆత్మావై పుత్రనామాసి సజీవశరదశ్శతమ్ - ఉపజిఘ్రన్తి పితరో మూర్ధ్ని తేజానేనమూర్ధని-
సం. భా. ఆది. 98-66

"అంగాదంగాత్" అను వైమంత్రముచే, దండ్రి తనయుని మూర్ధము నాఘ్రాణించునని సంస్కృత భారతమునుండి తెలియుచున్నది.

సూ. ఉత్తరాభ్యామభిమంత్రణం మూర్ధన్యవఘ్రాణం దక్షిణకర్ణే జాపః నక్షత్ర నామ చ నిర్దిశతి-ఆపస్తంబ గృహ్యసూత్రము.

అను సూత్రమును ననుసరించి యభిమంత్రణ మూర్ధాఘ్రాణ జపములు మూడును రెండుమంత్రములతో జరగవలసియున్నది. కావున నాచారమునందు మంత్రద్వయాంత వేదనలుచఁబడుచున్నది.

ఈ మంత్రములు జాతకర్మమందుఁ దండ్రి బిడ్డను అభిమంత్రించు నపుడు మూర్ధాఘ్రాణము చేయునపుడు దక్షిణ కర్ణమునందు జపించు నపుడు వినియోగపడుచున్నవి.

మంత్రములు:-

అంగాదంగా త్సంభవసి - హృదయా దధిజాయసే - ఆత్మా వై పుత్ర నామాసి సజీవ శరదశ్శతమ్.

అశ్మా భవ, పరశుర్భవ, హిరణ్యమస్తృతం భవ, పశూనాం త్వా హింకారేణాభిజిఘ్రామ్యసౌ.

మంత్రార్థములు:-

"అంగాదంగాత్ - అనుటచేఁ బ్రత్యవయవమునుండి యని యర్థము. స్త్రీ సంభోగమునందు బలవత్ప్రయత్నముచే సర్వాంగవ్యాప్త మగు రేతస్సు (శుక్రం సర్వశరీరగమ్ - అని సుశ్రుతుఁడు) విడువబడుచున్నది. హృదయము కామమున కధిష్ఠానము. అందునుండియుఁ బుట్టువు చెప్పఁబడుచున్నది. కాన

"ఓపుత్ర ! నీవు నాయొక్క ప్రత్యవయవమునుండి జన్మించితివి. ఇట్టి నీవు పుత్రుఁడను పేరుగల నేనే యగుచున్నావు. నూఱేండ్లు జీవింపుము. "పాషాణమువలె స్థిరుఁడవు కమ్ము. పరశువలె దురాసదుఁడవు కమ్ము. అనాచ్ఛాదితమలమగు హిరణ్యము వలె రూపము గలవాఁడ వగుము. వాత్సల్యాతిశయముచే గోవు తన వత్సమును హింకారము చేయుచు మూచూచునటుల నేనును నట్టి పశుహింకారముతో నీ మూర్ధము నాఘ్రాణించుచున్నాఁడను.'' సమూత్రైకాగ్నికాండమంత్ర భాష్యము, ద్వితీయ ప్రశ్నము. 11-12 ఖండములు.

పక్షాంతరమున నీ రెండు మంత్రములనే గాక దక్షిణకర్ణ జపమునకు నీ మంత్రముల పిమ్మటిదగు మూఁడవ మంత్ర జపమునుగూడ జేయుట గలదు.

అంగారకారుఁడు సం. వి. అ. పుం.

1. కుజుఁడు- నవగ్రహములలో నొకఁడు- ద్వాదశ రాసులలో మేష

వృశ్చికములకు అధిపతి.

వ. ఆచార్యుండు అశ్వత్థామ సహితుండై విముక్త జలద జాల వియన్మ ధ్యంబున నంగారక సహితుండైన యాదిత్యుండునుంబోలె

ఆది. 6-9

సంచరించువాఁడు, శరీరములను పీడించువాఁడు, అంగార (బొగ్గు) వర్ణము గలవాఁడు కాబట్టి అంగారకుఁ డను పేరు వచ్చెను.

2. సౌవీరకుమారులు పన్నిరువురలో నితఁడు మొదటివాఁడు.

వ. అంగారకుండును, గుంజరుండును ... బలాఢ్యుండును సౌవీర కుమారులు పన్నిరువురు. అర. 6-282

భారత కాలమున సింధుసౌవీరములు రెండు జయద్రథుని పాలనమున నుండెను. జయద్రథుఁడే సైంధవుఁడనియు సౌవీరుఁడనియుఁ బిలువఁ బడెను.

"సౌవీర కులప్రసూతులము" అర. 6-182 అని ద్రౌపదితో సైంధ వుఁడు పలుకుటంజేసి వారు జయద్రథుని జ్ఞాతులయి యుండనోపు. సోదరులనుటకు బలాహకానీక- విదారణాదు లతని తమ్ము లని కోటి కాస్యుఁడు ద్రౌపది కెఱింగించెను. ఈ పన్నిరువురు ద్రౌపదిని సైంధవుఁ డెత్తికొనిపోవునపుడు వెన్నాడిన పాండవులతోఁ బోరాడి యం దర్జునునిచే వధింపఁబడిరి.

అంగారపర్ణత్వము సం. వి. అ. న.

అంగారపర్ణుఁడుగా నుండుట.

మ... నా యంగారపర్ణత్వమిఁక,నమ దాల్పన్ మది నంత నిస్త్రపుఁడనే.

ఆది. 7-50

అంగారపర్ణము సం. వి. అ. న.

1. అంగారపర్ణుని వనమునుండి ప్రవహించు భాగీరథీ తీరప్రాంతమునకుఁ గల నామము. దీనికి సోమశ్రవము అనియుఁ బేరు.

వ. ఇవ్వనంబును గంగాతీరంబును నంగారపర్ణంబులు నా జగద్విది తంబులు. ఆది. 7-39

2. భాగీరథీ తీరమునందుఁ గల అంగారపర్ణుని వనము. గంగానదియొక్క

సోమశ్రవ తీర్థ మిందే గలదు. ఇది ఏకచక్రపురమునుండి దక్షిణ పాంచాలమునకుఁ బోవు దోవలోఁ దగులును. ఇందలి చెట్లు ఆకులు అంగారముల వలె నుండును.

వ. ఇవ్వనంబును గంగాతీరంబును నంగారవర్ణంబులు నా జగద్విదితములు. ఆది. 7-39

అంగారపర్ణుఁడు సం. వి. అ. పుం.

గంగానదీ తీరమునఁ గల అంగారపర్ణము అను వనమునం దుండు గంధర్వుఁడు. కుబేరుని సఖుఁడు.

వ. అంగార పర్ణుండను గంధర్వుం డంగనా సహితంబు గంగకు నంత పొద్దు జలక్రీడార్థంబు ఆది 7—38

వ. ఏనంగారపర్ణుం డను గంధర్వుండఁ గుబేరు సఖుండ. ఆది. 7-38

వ. ఏకచక్రపురమునుండి సోదరులతో దక్షిణ పాంచాలమునకుఁ బోవు నర్జునునితో నోడిపోయి గంధర్వమాయచే చిత్రరథంబు నడసి చిత్రరథుఁ డను పేరుగలవాఁ డయ్యెను. ఆది. 7-51

అంగారము సం. వి. అ. పుం. న

1. బొగ్గు

ఆ...నదికి యంగారములు సేయు, భంగిబైన శాంతి.2-300

2. నిప్పు

వ. నందినియుఁ దన వత్సంబుఁ బట్టికొనవచ్చిన జనుల కలిగి చిందులు రేఁగి...యంగ విశేషంబున నంగారవృష్టిఁ గురియుచు ...

ఆది. 7-106

అంగారవృష్టి సం. వి. ఇ. స్త్రీ. సమ

నిప్పుల వాన.

వ. నందినియు... నంగారవృష్టి గురియుచు ఆది. 7-106; ఆది. 2-79

అంగిరసుఁడు సం. వి. స్. పుం.

1. సుధన్వుఁ డను బ్రాహ్మణ యువకుని తండ్రి.

వ. తొల్లి ప్రహ్లాదుండు దైత్యజాతిసంభవుం డయ్యును దన కొడుకు విరోచనుండును నంగిరసుఁడను విప్రుకొడుకు సుధన్వుండును దమ తమ ప్రాణంబు లొడ్డుగా నొడ్డి యొక్క ధర్మసందేహంబునకుఁ బన్నిదంబు సఱచి తన్నడిగిన నితండుఁగొడు కింతడులాఁతి యని తలం పక మధ్యస్థుండై సుధన్వు గెలిపించి యతనిచేత నిజతనయుని జీవి తంబు దానంబుగాఁ గొని వాని బ్రదికించె. ఉద్యో. 2-68

చూ. వివరము. సభా. 2-239 నుండి 243 వరకు

2. ఒక ముని. బృహస్పతికి సంవర్తునకుఁ దండ్రి. ద్రోణ. 3-116; అశ్వ. 1-42.

3. త్రిపుర సంహారము సేయఁబోవు శంకరుని రథచక్ర రక్షకుఁడు. కర్ణ. 1-292.

4. బ్రహ్మమానసపుత్రుఁడు శాంతి. 4-206 శాంతి. 6-359 మొ 410; అర. 5. 170.

5. ఒక బ్రాహ్మణుఁడు అను, 3-68

అంగిరసుని నామము అంద అనేక విధములఁ బలుకు చున్నారు. అంగిరస, అంగీరస, ఆంగిరస, ఆంగీరస అను పేర్లతో విచక్షణలేకుండఁ బల్కుటచే నెవ రెవరో తెలియకున్నది. అందుచే మహర్షులు వివాహ విషయమున అంగిరస ఋషి కలిసినను వివాహము చేయవచ్చునని శాసించిరి.

అంగీకరించు సం. స. క్రి.

1. నియమించు, పనుచు, ఆజ్ఞాపించు.

వ. కాలోచితకృత్యంబు లాచరించి యొక్క సారథి నంగీకరించి యరదంబు పూన్పించి సన్నద్ధుండనై. ఉద్యో. 4—340

2. సమ్మతించు, ఒప్పుకొను.

వ. ఆమ్మానిని శాపభీతిని దన్ను నధర్మంబు వొందదను మాటను దన్ని యోగం బంగీకరించె. ద్రో. 2—175.

3. పొందు, అనుభవించు.

క. గంగాతరంగశీకర, సంగత మగు మారుతమున సద్యస్స్వర్శం, బంగీకరించు నెవ్వఁడు. అను. 2-109

4. స్వీకరించు, వహించు

వ. పావకుండు సకల భూతంబులుఁ జూచుచుండ నంబుధి వెలువడివచ్చి నిఖిల లోకహితార్థంబుగా నెప్పటియట్ల హవ్యవాహనత్వంబు నంగీకరించె. అర. 5-174

శ్లో. అవహాతః సర్వభూతానాం హవ్యం వహతి సర్వదా.

సం. భా. అర. 221-21 (వావిళ్ళ)

అంగీకారము సం. వి. అ. పుం.

సమ్మతి, ఒప్పుదల.

తే...మర్దన మిది యని వీనిలోన,నొకటియందు నంగీకార మొలయదు. అశ్వ. 2-91

అంగీకృతము సం. విణ. అ. ఆ. అ.

1. అరపఁబడినది, కబళింపఁబడినది, తనలో నిముడ్చుకొనఁబడినది.

క...దేవదత్తం బంగీ, కృతసకలతూర్యనాదో, ద్గతియగుచుఁ జెలంగఁ గ్రీడి గడు నొప్పారెన్. భీష్మ.1-107

2. అవలంబింపఁబడినది.

వ...అను నీతివాక్యంబులు విందు నంగీకృత క్షత్రధర్మం డగువానికి నిట్టివి కర్తవ్యంబులు, సౌప్తి. 1-26 శాంతి. 2-159

3. కలిగింపఁబడినది. పొందఁబడినది.

వ. అంగీకృత పూర్వోత్తరప్లవంబును. ఆది.6-4

4. స్వీకరింపఁబడినది, గ్రహింపఁబడినది. తన వశము చేసికొనఁబడినది.

వ. అట్లఖాతశత్రుండు సమ్యగంగీకృతసామ్రాజ్యం డయి. అను. 5-449

అంగుఁడు సం. వి. అ. పుం

1. షోడశమహారాజులలో నొకఁడు. ద్రోణ. 2-199

షోడశమహారాజులు : 1) మరుత్తుఁడు 2) సుహోత్రుఁడు 3) అంగుఁడు 4) శిబి 5) శ్రీరాముఁడు 6) భగీరథుఁడు 7) దిలీపుఁడు 8) మాంధాతృఁడు 9) యయాతి 10) అంబరీషుఁడు 11) శశిబిందుఁడు 12) గయుఁడు 13) రంతిదేవుఁడు 14) భరతుఁడు 15) పృథుఁడు 16) జామదగ్న్యుఁడు.

2. దివిరథుని కొడుకైన దధివాహనుని కొడుకు.

వ. గంగా కూలమునమన్న గౌతమాశ్రమముఁ జేరి యా మహర్షి చే రక్షింపఁబడి పరశురామునిచేఁ జావక నిలిచెను. శాంతి. 2-92

అంగుటము వై. వి. (సం. అంగుష్ఠః)

బొటనవ్రేలు, ఉంగటము.

వ. తన యంగుటంబు వ్రేలం గీటిన నందు భస్మంబుగాలీన- కల్యా. 2-161

అంగుష్ఠము సం. వి. అ. పుం.

1. చేతి బొటనవ్రేలు.

వ. ఆ పురుషుం డంగుష్ఠప్రమాణమూర్తి. అను. 1-318

2. కాలి బొటనవ్రేలు.

కం. అంగుష్ఠ మొకటి మోపి మృతఘనుఁడు నూఱేండ్లు సేసెఁ దపము అను. 1-98

(వ్యు) అంగౌ పాణౌ ప్రాధాన్యేన తిష్ఠతి. అంగు- స్థా.
పాణిని అష్టాధ్యాయి viii 3-97

అంగు = హస్తము. అని అంగుష్ఠశబ్దము వ్యుత్పత్తిని బట్టి హస్తమునందలి ప్రధానాంగుళినే తెల్పుచుండఁ బ్రయోగమునఁ గాలి బొటనవ్రేలుగూడఁ దెల్పుచున్నది.

అంగుళము; అంగులము సం. వి. అ. పుం.

1. వ్రేలు

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి కెమ్మోవియాని మొక్కలంత్తుఁ గాయ్యు. విరా. 2-310

2. ఎనిమిది యవోదరముల పరిమాణము. అంగుళిలో 12వ భాగము.

వ. జలజాక్షుండు గని వంచాగ్రాంగుళమాత్రము దర్భము ధరణిన్ర్గుచ్చ నదుముడున్. కర్ణ. 8-319

యవలనఁగా ఒక రకమైన ధాన్యము. బార్లీగింజ అని కొందఱు. దీనికిఁ బ్రత్యామ్నాయముగా ఆంధ్రదేశమున గోధుమలు వాడుచున్నారు. యవోదర మనఁగా యవగింజయొక్క నడిమివెడల్పు ప్రదేశము.

8 యవోదరములు = 1 అంగుళము: 12 అంగుళములు = 1 వితస్తి; 24 అంగుళములు లేక 2 వితస్తులు = ఒక హస్తము.

అంగే పాణౌ లీయత ఇతి అంగులిః - అని చేతివ్రేలికే వ్యుత్పత్తి పరిమితమైనను కాలివ్రేలికిని వ్యవహారము గలదు.

అంగులి సం. వి. ఇ. ఈ. (స్త్రీ)

వ్రేలు

చ. ..కరాంగుళులం గపోల మిం, పుగఁ బుడుకుం. విరా.1-247

చూ. అంగుళము.

పుంలింగముగా కాళిదాసు ప్రయోగము గలదు.

సంవృతాధరోష్ఠమంగులినేతి... శాకుంతలము

అంగులిత్రాణము సం. వి. అ. న

అంగుళి కవచము. వింటినారి దెబ్బతగులకుండుటకై ఉడుము తోలుతోఁ గుట్టి చేతికిఁ దొడిగికొను కవచము.

శా...దృఢహస్తుల్ బద్ధగోధాంగుళి, త్రాణుల్ ఆది. 8-10

అంగులీయకము సం. వి. అ. న.

ఉంగరము

వ. అంగులీయకరుచు లడర నెఱిం బాఁగి పడియున్న బాహుదండంబుల వలన. విరా. 3-286

అంఘ్రి సం. వి. ఇ. పుం

కాలు, పాదము

సీ. అఖిల లోక నమస్కృతాంఘ్రి సరోరుహ. కాంచి. 2-50

అంఘ్రితలము సం. వి. అ. పుం. నపుం

పాదము, పాదము యొక్క అడుగు భాగము.

సీ. నెత్తమ్మి రేకుల మెత్తదనము దెచ్చి యచ్చునఁ బెట్టిన ట్లుండ మొంది
యంఘ్రితలములు విరా. 2-52

అంచత్ సం. శత్ర

ఒప్పుచున్న, ప్రకాశించుచున్న.

మాలిని...జనాంచద్భక్తి విక్రీతమూర్తీ విరా. 4-277

అంచలము సం. వి. అ. పుం. న

1. వస్త్రపుఁ జెఱఁగు, బట్టకొంగు.

వ. ఆందోళిత రక్తాంబరయుగళాంచలంబును, విరా. 4-78

2. కొన, చివర, తుద

ఉ... తేరితోర నలపినుఁగు నీడిచికొంచుఁ బాఱె నేనాంచల భూమి
కిం బెలుచ నత్తురగఁబులు విహ్వలంబులై. ద్రోణ. 2-74

ఈ శబ్దము సూర్యరాయాంధ్ర నిఘంటువునందు నపుంసక లింగ
ముఁగా జెప్పబడి యున్నది. వాచస్పత్య శబ్దరత్నాకరములందుఁ
బుంలింగముగాఁ జెప్పఁబడినది. వామన శివరామ ఆప్టే సంస్కృత
నిఘంటువునందుఁ బుం నపుంసక లింగముగాఁ జెప్పఁబడినది.

"వస్త్రస్యాంతో మతోంచలః" హలాయుధ నిఘంటువు
"కుచాంచలమివ పీన స్తన జఘనాయాః" ఉద్భటుఁడు.

అంచితము సం. విశ (అ. ఆ. ఆ)

1. అందమైనది. విలాసవంతము.

గీ. పాండు తనయ మహిషి యంచితగతిఁ జనఁగ రాజవీధిఁ...
విరా. 1-294

2. పొదుగఁబడినది, కూర్పఁబడినది, ఖచితము

వ. అతనిం బట్టి పాండవులు రాజయోగ్యంబులయి రత్నాంచితంబులగు

రత్నంబు లెక్క. ఆది. 7-238

అంచితుఁడు సం. విశే. అ. పుం

పూజింపఁబడినవాడు, గౌరవింపఁబడినవాఁడు.

క. అతఁ డతి ప్రీతుండై, కాంచనమును రత్నంబులు, నంచితుఁగాఁ జేసి యిచ్చు నప్పుడ నీకున్. శాంతి.3-487

అంచ వై. వి (సం. హంస)

హంస.

సీ. లలితంబులగు మట్టియలచప్పు డింపార, నంచకైవడి నడ నల్ల వచ్చి విరా. 2-68

అంచపిండు వై. వి

హంసల సమూహము

వ. ప్రోవులు గొనియున్న ప్రేవులపలన లావుగల యంచపిండు పేరాఁకలి నతిముఖిం బెటికిన. విరా. 3-236

అంచసిడము మిశ్ర (వై + దే)

హంస చిహ్నముగల ధ్వజము.

చ. మదిఁ గొనియాడి యా రిపునిమర్దముఁ డంచసిడంబు ద్రుంచి అశ్వ. 4-59

అంచు[1] దే. వి

1. అగ్రము, కొన

సీ. ఎనిమిది యంచుల నెసఁగు మెఱుంగుల దారుణంబగు గదా దండ ముగ్ర-లే. రేఖ సారించి కల్యా.1-168

2. ఇచట కాలావయవ రూపమైన ఋతువు చెప్పఁబడుచున్నది. బండి కండె తొలి-చక్రనాభి. అంచు = బండికంటి యాకు అని యన్ని యాంధ్ర నిఘంటువులయందు గలదు, కాని యిచట నియ్యది యర్థభేదమును సూచించు చున్నది. వేలయన.

క. విను మాఅంచులు బంద్రెం, డనుపమ ధారలుమస్తై నిజాస్యము విశ్వంబును బొదువం దిరుగు కాలం, బనుచక్రము మూర్ఖులెరుగ మది యడంగు గుహన్, శాంతి, 5-152

శ్లో॥ అవర్తమాన మజరం వివర్తనం
షణ్ణాభికం ద్వాదశారం సుపర్వ
యస్యేద మాస్యేపరి యాతి విశ్వం
తత్కాలచక్రం నిహితం గుహాయాం. సం. భా. శాంతి 246-32

ఇచట తిక్కన సోమయాజి 'షణ్ణాభికం' అను పదమును 'ఆఱంచులు' అని చెప్పి యుండుటచే 'నాభి' 'అంచు' సమానార్థకములగు చున్నవి. అప్పుడు,

అంచు = తొలి (రంధ్రము) ధార = బంతికంటి [illegible] చున్నవి.

వ. ద్వాదశారచక్రంబుం బరివర్తింపించుచున్నవారి వార్యురంగుమారుల ఆది. 1-108

"యదపి తచ్చక్రం ద్వాదశారం యద్వై కుమారాః పరివర్తయంతి తేఽపి షడృతవః సంవత్సరశ్చక్రమ్. సం. భా. ఆది. 3-160

అని యుండుటచే పన్నెండును బంతికంటి యాకు అనియే తేలు చున్నది. నన్నయ మహాకవి యిచట మూలమునే ప్రయోగించు టచే నర్థవిశేషము సాధింప వలనుపడినది కాదు.

కాని యిచ్చట కవిబ్రహ్మకును బమ్మెర పోతరాజు మహాకవికిని భాషాంతరీకరణమున భావభేదము గానవచ్చుచున్నది.

"పంద్రెం డంచులు నాఱు గమ్ములును మూఁడు దొలులుం గలిగి సంవత్సరాత్మకం బయి యేకచక్రం బయిన సూర్యుని రథము. భాగ. 5-281

"యస్యైకంచక్రం ద్వాదశారం షణ్ణేమి త్రినాభి" సం. భాగ. 5-21-11

అరము- అంచుగా నాశ్రీకరింపఁబడినది.

నాభి- అంచుగాఁ జెప్పఁబడెను తిక్కన.

సమస్తాంధ్ర నిఘంటుకారులును 'అమ్ముకొనలంటికంటియాకు' - అని చెప్పుటకు తిక్కనగారి యీ పద్యమే ప్రమాణముగ నుదాహరించి యున్నారు. ప్రయోగాంతరమును జూపరైరి. భారతము నందలి యీ 'అంచు' శబ్దమును సమానమైన సంస్కృత భారత శ్లోకముతోఁ బోల్చి చూడరైరి.

మఱియు ఈ క్రింది పద్యశ్లోకముల గమనింపునది.

ఆ. వ్యక్తసూత్రధార మవ్యక్తనాభిఁ బు,షోడశక వికార సుపరిమండ,
లంబు ధ్రువ మధిష్ఠితంబాత్మచేతఁ జ,క్రంబు తిరుగుచుండుఁ గాల
వశత, శాంతి. 4-279

శ్లో. అవ్యక్తనాభం వ్యక్తారం వికారపరిమణ్డలమ్
క్షేత్రజ్ఞాధిష్ఠితం చక్రం స్నిగ్ధాక్షం వర్తతే ధ్రువమ్.

సం. భా. శాంతి. 218—10

ఇచటను తిక్కన మహాకవి 'అర' శబ్దమును ధారగానే యను వదించి యున్నాఁడు. కావున 'వినుమూ అంచు' అను పద్యము నందు మూలములోని నాభిని విడిచి యరము తీసికొని యథేచ్ఛ గలికి యుండుననియు నియ్యది స్వాతంత్ర్యప్రభావం బనియుఁ చెప్పుట పొసఁగదు.

కవిబ్రహ్మమతమున-

నాభి = అంచు }
అరము = ధార } సమానార్థకములుగానే గ్రహింపక తప్పదు.

కావున అంచు = బండికంటి తొలి.

ఈ 'అంచు' శబ్దము ఆంధ్రనిఘంటుకారులు వైకృత మనియు దీనికి ప్రకృతి 'అంచల' అను పదమనియు చెప్పియున్నారు. కాని యిది దేశ్యముగానే కనిపించుచున్నది.

అంచు = పీడించు, వేధించు, గాయపఱచు.

"చ. కమకనిఁ దొల్లి తాలిచెనఁ గన్నులఁ జూచిన వాని సేయునా,
మనసిజుఁ డంచుఁ గోయిలలు మట్టునలుల్ సవయించుఁ దెమ్మెరల్

గనుకని నిన్ను విప్పి డిదిగన్నులఁ జూచిన దాని నేసె నా,
మనసిజుఁడంచెఁ గోయిలలు మట్టె నలుల్ నవయించెఁ దెమ్మెరల్''

కోయిలలు అంచునది ముక్కుతోఁ బొడుచుట మూలముననఁ గదా! అప్పుడు పడునవి గాయములు—బెజ్జములు గదా! కాన, అంచునకు తొలి-రంధ్రము అను నర్థములు తిక్కనకాలమున వ్యాప్తిలో నుండి యుండవచ్చును. తరువాత ధాత్వర్థము నశించినది. కృదంతభావము మఱుఁగు పడినది. ఇంకను,

అనుచు = పంపు, పోవునటులఁ జేయు — ఉద్యో. 4-276

ఒకదాని లోనికి మఱొకదానిని చొప్పింప సాధనమైనది తొలి (రంధ్రము) యే గదా! దీనిని బట్టియు తిక్కన కాలము నాఁటికి అంచు = తొలి, రంధ్రము అనునర్థము ప్రచారములో నుండి యుండును,

అంచు² దే. స. క్రి. శత్ర

1. అనుచు, అని పలుకుచు (అను ధాతువుయొక్క శత్రర్థక రూపము)

చ. పాముజమున్ వెస నేయఁ డంచు జోదులకును జేయివీచి. భీష్మ. 2-250

2. అని తలఁచుచు. చూ. అను.

చ...ప తలఁపు వచ్చునో యీతని కంచుఁ జూడ్కి సు, రముగ. రా. 1-12

అంచు నందు దే. వి. సమ

కొనయందలి ఎడము

వ. పట్టావృతనయన యగునప్పతివ్రతదృష్టి పట్టంబు నంచునందునం జని యజ్ఞనపతి నఖంబులం జెందిన నవి గందిన. స్త్రీ. 1-175

అంజనపర్వుఁడు సం: వి. అ. పుం

ఘటోత్కచుని కొడుకు. అశ్వత్థామచే సంహరింపఁబడెను.

వ. అర్జునుజతనయుం డంజనపర్వుం డశ్వత్థామం దలపడి. ద్రోణ. 5-72

అంజనము[1] సం. వి. అ. పుం

పశ్చిమ దిగ్గజము (పడమటి దిక్కునందలి మగ ఏనుగు)

వ. అంజన వామనాది దిగ్గజంబు లెక్కెట్టివి యని.

భీష్మ. -246

అంజనము[2] సం. వి. అ. పుం

ఒక కొండ, కాటుక కొండ.

వ. అచ్యుతుం డడ్డము నొచ్చి దీర్ఘ వృత్త పీనంబు లగు బాహువుల హలాయుధుఁ బట్టి కైలాసశైలంబు గదిసిన యంజనమహీధరంబు మాడ్కి.

శల్య. 2-297

అంజనము[3] సం. వి. అ. న

1. మాలిన్యము.

క...అంజన రహిత, త్వాతిశయ మెసఁగ వెలిఁగెడు. అను.4-194

2. పాపము.

మ...దూరాంజనా. అను. 4-449

అంజన రహితత్వము సం. వి. అ. న

పాపము లేనితనము, నిర్మలత్వము.

క...అంజనరహిత, త్వాతిశయ మెసఁగ వెలిఁగెడు. అను. 4-194

అంజన రహితుఁడు సం. విశ. అ. ఆ. అ.

పాపము లేనివాఁడు. నిర్మలుఁడు.

క...అంజన రహిత, త్వాతిశయ మెసఁగ వెలిఁగెడు. అను. 4-194

అంజలి సం. వి. ఇ. పుం.

చేతులు జోడించుట, దోసిలి.

తే...నారద మునీంద్రుఁ డంజలి నమితమైన, మస్తకముఁ జేర్చి.

శాంతి. 4-209

అంజలికము సం. వి. అ. పుం.

1. ఒక విధమైన బాణము. దీనిని అభిమన్యుడు శత్రుసైన్యముపైఁ ప్రయోగించెను.

   వ. భల్లాంజలిక క్షురప్రకారర్ధ సఖర ప్రభృతి బాణ వేణికా వితానంబుల వెగడుపఱచిన. ద్రోణ. 2-39

2. అర్జునుఁడు కర్ణునిపైఁ బ్రయోగించి తలద్రుంచిన స్వకీయాస్త్రము.

   మ...క్రూరంపు టొప్పారు నంజలికంబైన మహాస్త్రముం దొడి వికర్షం బుబ్బురం జేయుచున్. కర్ణ. 3-358

   సంస్కృత భారతమున దీనిని గుఱించి యిట్లు చెప్పబడినది.

   1) సూర్యుని కాంతివంటి కాంతి గలది. 2) మర్మముల భేదించునది. 3) రక్తమాంసముల దూసికొని పోవునది. 4) అగ్ని సూర్యులతో సమానమైనది. 5) అమూల్యమైనది. 6) నరాశ్వ నాగాసురుల హరించుటలో శ్రేష్ఠమైనది. 7) ఉగ్రవేగము గలది. 8) కులిశశక్తి గలది. 9) ఆఁకలిగొని తెఱచికొనివచ్చు కాలుని నోటివలె నతి ఘోరమైనది. 10) శివుని శూలముతోడను విష్ణువు చక్రముతోడను సమానమైనది. 11) భయంకరమైనది. 12) జీవకోట్లను నాశనము చేయునది. 12) దేవసంఘములకును దుర్నివార్యమైనది. 14) స్వకీయమైనది.

   సం. భా. కర్ణ. 92-41, 42, 43

అంజలిపుటము సం. వి. అ. పుం. న.

చేతులు రెండు కలిపి పట్టుటచే నేర్పడిన దోనె, దొప్పవంటి దోసిలి.

   వ. లలాటోపరిభాగంబున నంజలిపుటంబు ఘటించి విరా. 1-18

అంజ దే. వి.

అడుగు, పాదము.

   ఇది 'హజ్జ' పదమునకుఁ బాఠాంతరము.

   సీ. పనుంగు హజ్జ (అంజ) లో నెల్ల సత్వంబుల హజ్జలు నడఁగిన

యట్ల పోలె. శాంతి. 2-289

అంజు దే. అ. క్రి.

వెఱచు, భయపడు, వెనుకాడు. సందేహించు.

ఉ...ఇంతట సంతసింపరా, దెప్పుడు నంత కంజు నట యొక్కఁడుగోరినఁ జాలకుండదే. ఉద్యో. 1-371

శ్లో. రాజ్యే రాన్ స్థాపయిత్వాఽగ్రే మోపేక్షిర్వినశిష్యతః
సర్వమప్యేత దేతస్య పాలం సంజయ కస్యచిత్
తాత సంహృత్య జీవామో ద్విషతాం మావశంగమః
సం. భా. ఉద్యో. 30-67

స్థాపయిత్వాఽగ్రే నోపేక్ష్యస్వ వినశ్యతః- (నిర్ణయ)

అంతు దే. వి.

అనుట.

ఉ. నీ విటు లంట వారు మ, మ్మిరసమెత్తి కిడ్పుఱచి యింతలు సేసిన దాన. ఉద్యో. 3-74

అను ధాతువుయొక్క కృదంతము. చూ. అను.

అంటుంగట్టు; అంటుఁగట్టు దే. సక్రి. స. ధా.

1. ఆరోపించు, మోపు, నేరము నిలుపు

క...ఇ ట్లంటంగట్టం దగునే, యంటకు నని బోయ యిట్టు లనియె నరేంద్రా. అను. 1-28

2. కదలకుండు లాగున నొకదానితో నొకటి బంధించు.

క. ఆ పవనజు నతిఘనరతి, కాపాశావలుల నంటగట్టించి ఆది. 5-171

అంటుందాఁకు; అంటుఁదాఁకు దే. స. క్రి. స. ధా

మిక్కిలి వెంబడించు.

వ. ఆ సూతనందనుం డల్లేచి యార్చి యంటందాఁకి విశిఖిఖలు నిగిడించుచు. కర్ణ. 8-15

ఉ. సుభగు లొక్క మొగిన్ వెస నంటదాఁకి. విరా. 5-88

అంటఁగట్టించు దే. స. క్రి. ప్రేర

కదలకుండులాగున ఒకదానితోనొకటి బంధింపఁజేయు

క. ఆ పవనజు నతిఘనలతి, కాపాశావలుల నంటఁగట్టించి.

ఆది. 5-171

అంటఁగట్టు దే. స. క్రి. స. ధా

కదలకుండ నుండునట్లును కదిసియుండునట్లును గట్టిగాఁ బట్టుకొను.

సీ. నట్టులనైనను నలుమైన వెరవున, ముట్టియుంటఁగఁబట్టి కట్టి విడువ.

విరా. 1-101

అంటఁబట్టు దే. స. క్రి. స. ధా.

గట్టిగా బంధించు

వ. అంతకు కింకరు లంటఁబట్టి కట్టి కొనిపోయి కోసియు.

అను. 4-288

అంటనార్చు దే. అ. క్రి. స. ధా

బిగ్గఱగా నఱచు, బొబ్బలిడు

వ. పెక్కండ్రతోడం బెనంగు పుత్త్రుం గనుంగొని యర్జునుం డంటనార్చి యదరి యందఱుకన్నిరూపులై. భీష్మ. 1-282; భీష్మ. 2-118

అంటనిది దే. విశ√ అంటు = స్పృశించు, తాఁకు.

తాఁకరానిది. ఋతుస్నానముచేయని స్త్రీ-ముట్టుత.

క...పతిత నంటనిదాని నగ్నఁ జూడం జనదు. అను. 4-115

శ్లో. న దివా మైథునం గచ్ఛే న్న కన్యాం న చ బంధకీమ్

న చాస్నాతాం స్త్రియం గచ్ఛేత్ తథాయు ర్విందతే మహత్.

సం. భా. అను 161-118 (నిర్ణయ)

అంటరానిది దే. విశ

అంటనిది, ముట్టుత.

తే...సభ కట్లు పాంచాలి, నంటరానిదాని నొంటిచీర, తోన యున్న ...సాధ్వి

కల్యా. 2-288

అంటసిలఁబడు దే. కర్మణి √ అంటసిలు

నేలకుఁ దగులునట్లు కూలఁబడు

క. గురుని రథచక్రము లంకాకాలంబున సమరజయ శ్రీలోపము దెలియ నంటసిలఁబడియె నృపా. ద్రోణ. 5-317

శ్లో. తస్య పూర్వరథం పృథ్వ్యాశ్చతురంగుళమున్నతః
బభూవైవం తు తేనోక్తే తస్య వాహో౽స్పృశన్ మహీమ్.
సం. భా. ద్రోణ. 191-58 (నిర్ణ)

అంటసిలు దే. స. క్రి.

నేలకుఁ దగులునట్లు తాఁకు.

చూ. అంటసిలఁబడు

అంటు[1] దే. స. క్రి.

1. తాఁకు, స్పృశించు, ముట్టుకొను.

క. పిన్నుఁగు నంటఁగనగునే విరా. 4-109

వ. నేనును దానిం గరతలంబున నంటుచు ధరణీతలంబునఁ గూర్చుండి. ఉద్యో. 2-121

చ. ఇంతకును మాన్యభవచ్చరణంబు లంటెదన్ శాంతి 3-359

2. ధరించు, వహించు, అమర్చు

చ. కటకట ! నా పరాక్రమము గానిగఁ జక్రముచేత నంటితే
భీష్మ. 2-161. చూ భీష్మ. 2-154

3. నీటితోఁ దాఁకు, నీటితోఁదుడుచు

సీ...నయనంబు లంటిన నలినహితుఁడు-తే-సమ్మదంబునఁ దేలు.
అను. 2-285

4. భుజించు, కుడుచు ఆహరించు

చ. పగలును రేయుఁ గుడ్చి జలపానములోనుగఁ గుడ్చు నప్ష తుష్టిగ
నొనరించి మర్త్యుఁ డొకటిన్ నడుమన్ మఱి యొప్పు నంట కే
మిగతిని అను. 4-164

అంటు[2] దే. అ. క్రి.

1. హత్తు, తగులు, అతుకు, కఱచుకొను

సీ. ప్రస్వేదమునఁ దోఁగి ఫాలంబుతో నంటి, యుగ్మలి నీకుఱు లొప్పు గదె. విరా. 2-156

2. పట్టు, ఆక్రమించు

చ. ..ని, ష్షును జెద లంటుకొన్కా. మౌస. 157

3. ఒదవు, పొదవు, క్రమ్ము, అలముకొను.

క. మృణాళంబున నంటిన రొంపి జలంబుల్గం గడిగి నను బ్రెడఁబాసిన క్రియ. శాంతి. 5-538

4. నశించు.

తే. బొగ్గులకుఁ బోలె మొదలంటఁ బొడువఁ జనదు. ఉద్యో. 3-52

5. కలుగు.

సీ...అతఁడు దొడ్డ, వారసమున వాని నదరంట నేపిన

ద్రోణ. 2-76 (ఇది పాఠాంతరము)

దీని తుమున్నంతమునకు ఇతర ధాతువు అనుప్రయుక్తము అగునపుడు 1. బిగ్గఱగా (అంటనార్చు) 2 గట్టిగా (అంటఁబట్టు) 3. కదలనీయకుండ (అంటఁగట్టు) 4. మిక్కిలి (అంటఁదాఁకు) అను నర్థములు గలుగును.

అంటుట క్రి. వి. √ అంటు

1. తాఁకుట.

తే. నిర్గతప్రాణు రాధేయు నిజకరములఁ, గరుణ పెంపున నంటుట కారణముగఁ, బావనస్నాన మొనరింపఁ బోవునట్టు, లపరజలనిధిలోనికి నరిగె నినుఁడు, కర్ణ. 8-369

2. రతి జరపుట

సీ. ఆధిప రజస్వల నంటుట కల్మష, మాచరితస్నాన యైన సతిఁ జతుర్థ దినంబున దోషాసమయమునఁ జెందంగఁ దగు నండ్రు కొంద రార్యులు. అను. 4-128

అంటేని సమ. అవ్య.

అనిన యెడల

వ. ఇంతయేమిటి కంటేని — ఉద్యో. 2-128

వ. అది యెట్లంటేనిఁ గృత్రిమకిరాతుండైన పశుపతి మెచ్చి — ఉద్యో. 4-425

వ. అది యెట్లంటేని నాకర్ణింపుము — అశ్వ. 4-88

అండ దే. వి.

ప్రాపు. ఆధారము, ఆశ్రయము.

చ. ఈతని నొక భంగి నండఁగొని తప్పదుఁ గావున కంచును. — ఉద్యో. 4-208

అండఁగొను దే. స. క్రి. స. దా.

ప్రాపుసేసికొను, రక్షణము సేసికొను. ఆశ్రయించు, మఱుఁగు సేసికొను చూ. అండ. — ఉద్యో. 4-208

అండజము[1] సం. వి. అ. పుం.

పక్షి.

వ. అండజంబులు పండిన వృక్షంబు నుపజీవించు చందంబున. — ద్రోణ. 1-51

అండజము[2] సం. విణ (అ. ఆ. అ)

1. గ్రుడ్డునుండి పుట్టినది.

ఆ...అఖిలేంద్రియోపేత, మగు జరాయుజంబు నండజంబు నువిద నోఁకు, సెఱుఁగు. — అను. 5-144

2. బ్రహ్మాండాంతరావిర్భూతము.

తే. అవనిఁ బొందదు దివమున నప్రమేయ, మండజంబు హిరణ్మయ మండమధ్యమున వెలుంగు. — శాంతి. 5-151

అండము సం. వి. అ. పుం. న

1. గ్రుడ్డు

వ. జరాయువు నండఁబును నుద్భిదంబును స్వేదంబును నను జనక విశేషంబుల జనియించి. శాంతి. 5-99; శాంతి. 5—224

2 హృదయము.

తే. అవనిఁబొందదు దివమున నప్రమేయ, మండజంబు హిరణ్మయ మండమధ్య, మున వెలుంగు నుజ్జ్వల పతుఘనత దాని, నెఱుఁగు సంతత యోగసమేతుఁ డనఘ. శాంతి. 5-151

3. బ్రహ్మాండము-వాసనామయము.

సీ. ఉపధికల్పన మొనరించు దానికై, హైరణ్యమైన మహాండమున విధాతఁ బుట్టించు. శాంతి. 6—82

అండేని సమ. అవ్య

అంటేని, అనిన యెడల.

క. ఎట్లండేని లింగములకు నఖండజ్ఞానప్రదత్వకలనము గలదే.

శాంతి. 6-178

అంత దేశ్య. సర్వ. ఔప. అనౌప.

1. సమస్తము, ఆమూలాగ్రము.

చ...ఆ పరుమూఁడగు నేడు మత్పితామహులు చరించి రంతయుఁ గ్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా విరా. 1—44

2. తచ్ఛబ్దార్థకము—కొన్నివిభక్తులలో మాత్రమే యుపయోగింపఁబడును.

క. అంతిపురము నుట్టటికం, బెంతయుఁ గీ డంతకంటె నెగ్గు తదీయో, పాంతచరకుబ్జవామన, కాంతాదులతోడి పొందు, కలిమి భటు వకున్, విరా. 1—131

కం...ఇంక నుద్ధురుఁడగు మద్రేశుం గూల్పు మంతతోడఁ దెగుం గురుపతిపని యయ్యంబు గొనుము కడంకన్. శల్య. 1-94

క...వివేకశూన్యులకడ నుండెదు నంతకంటెఁ గష్టముగలదే.

ఆది. 8-149

చ...నా, యెఱిఁగిన యంతనుండి సతి సిట్టి లతాలలితాంగిఁ జూచి యే నెఱుఁగ ఆది. 7-74

క. తన కిమ్మగు నంతకు దు,ర్జనుఁ డిఁట్టడపోలె నుండి సర్పమపోలెం,
దన కిమ్మగుడును గఱచును. ఆది. 6-118

తే. ..నీ తెగునంతకుఁ గలన నిలువ, నాయుధంబులు విడిచితి.
ఉద్యో. 2-289

3. పరిమాణార్థకము. ఉద్దేశించినంత.

క. నీ వెఱుఁగకుండ గర్వము,తో విజయుం డా సుభద్రఁ దోడ్కొని
బలిమిం బోవఁగ నంత సమర్థుఁడె. ఆది. 8-207

అంత ప్రు. అవ్య.

1. తర్వాత—అటుమీఁద.

వ. ఇట్లు మత్స్యమహీవల్లభుం డతనిం గలిసికొని పరివారంబును
దానును దదీయ సంభావనాతత్పరుండై యుండె నంత.
విరా. 1-210.

2. అప్పుడు, ఆసమయము.

క. ..దుర్వ్యాలాసం, బొడలికి నొడఁగూర్చుచుండ నుగ్రాలి యంతన్
వ. తత్ప్రదేశంబునకుం జని. విరా. 2-114, 115

3. ఎక్కువగా, మిక్కిలిగా, అత్యధికము.

క. గోఁతికి నంత వెఱవ మీ, కంత వెఱవ దైవతమునకు నంత వెఱవ న,
త్యంతకలుషాత్మ విరటుని, కాంతకు నే వెఱతుఁ బనులు గావించు
నెడన్. విరా. 2-185.

4. కాలము, సమయము.

ఆ. పుట్టినంతనుండి యిట్టివి యెన్నఁడుఁ గాన నెందు.
విరా. 5-118.

5. రెట్టింపు, రెట్టి, మడుఁగు.

వ.. జంబూద్వీప విష్కంభంబు కొలఁది, యొకబదివేలు నాలునూఱు
యోజనంబులు దీని రెండంతలు దొడఁగి లవణేక్షురససురాఘృత
దధిక్షీరశుద్ధజలమయంబులు. భీష్మ 1-27.

6. వెంటవే, తత్క్షణము.

క. కౌరవులు సేయు నవమతి, కారణముగఁ గోపమెత్తుఁ గర్ణుని
వదనాం, భోరుహాముం గనుగొన శమ, మారున్ నా వశముగాక
యంతన బుద్ధిన్. శాంతి. 1-18.

7. ఆత్మార్థకముతోఁ జేరి 'అన్యాపేక్షలేమి, స్వయముగా' అను
నర్థములఁ దెల్పును.

వ. అట్టియెడ నాశ్రమపరిసరంబున నొక్కచోఁ దన యంతన లాఘ
వాభ్యాసంబు సేయుచుండి. శాంతి. 1-20

8. ఆ కొలఁది, ఆపాటిది, అట్టి శక్తి కలది, అట్టి శక్తిగల,
ఆ...నయమువిక్రక, మంచు నడపునంత మానిసిపై యుండి కుచ్చితంపుఁ
బ్రదుకు కోరఁ దగునె. విరా. 1-282
ఉ...అట్లంతలు రాజులెల్ల సమయం గని. శల్య. 1-352

9. ఏకకాలికవ్యాపారములను దెలుపుటకు నుపయోగించును. సంస్కృ
తము నందలి 'సతి సప్తమి' ప్రయోగము వంటిది,

వ. విషవైద్యుల నొద్దఁ బెట్టుకొని పరీక్షితుం డుండు నంత నట తక్ష
కుండు విప్రవచనప్రబోధితుండయి పరీక్షితు నొద్దకు నెవ్విధంబునఁ
బోవనగునో యని చింతించుచుండి. ఆది 2-183.

10 దీనికి బహువచన రూపమును గలదు.

ఉ... అట్లంతలు రాజులెల్ల... శల్య. 1-352.
సీ...అంతలు నేసిన యట్టివారి. ఉద్యో. 1-331

అంతంత ద్రు. అవ్య. ఔ. అనౌ.

1. కొంచెము దూరము, సమీపము: దాపు, దగ్గఱ.

వ. అనుచు నంతంతం జేరి. విరా. 1-296

వ అన్సరపతి పరివారం బెల్లను గౌతుకంబునం జనుదెంచి యంతంత
ప్రమొక్కుచుం జూచుచుండ. శాంతి. 6—268

2. దవు దవ్వుల, దూరముగా

తే. సమద వారణపతి గమనమున మత్స్య, ధరణి పల్లభు సభచేర నరు

గుటయును,

వ. అంతట్సంతం గనుంగొని. విరా. 1-211,212

అంతంతకు ద్రు. అవ్య. ఔ. అనౌ.

అప్పటికప్పటికి, క్రమక్రమముగా.

సీ. నెగసినకొనలేచి నింగి యంతంతకు, నవులఁద్రోవఁగఁ దనరారు దాని. విరా. 1—162

క. మృదుభాషణముల దుర్జను హృదయములు ప్రసన్నతా మహత్మ్యక బొంమనె యొల్లిదముగఁ గొని యంతంతకు మద మెక్కుంగాక దురభిమానము పేర్మిన్. ఉద్యో.1—34

అంతంతట ద్రుత. అవ్య. ఔ. అనౌ.

దరిదాపు, సమీపము, అంతంత.

స్రగ్ధర. ఓబిట్టాలోకింపంగ నుగ్రంబగు జలనిధి నంతటం గంటి మంతన్. అర. 7—16

అంతంతియ (అంత + అంతియ) కళా. అవ్య

ఆమాత్రమ్ము, అంతంత మాత్రము.

క ఎంతెంత మేలుసేసిన, నంతంతియు కులము నెక్కుడై సమకూరుం. అను 5—92

అంతఃకరణ చతుష్టయము సం. వి. అ. న. సమ.

అంతఃకరణములయొక్క నాల్గింటి సముదాయము.

క. అంతఃకరణ చతుష్టయ, శాంతి సముద్యద్వివేక సంపద్వేద్యా. విరా. 4-276.

1. మనస్సు 2. బుద్ధి 3. చిత్తము 4. అహంకారము అనునవి నాలుగు అంతఃకరణ చతుష్టయము.

అంతఃకరణము సం. వి. అ. న

లోపలి యింద్రియము. జ్ఞానసుఖాదిసాధన మైనది. ఒక్కటియైన అంతఃకరణము వృత్తిభేదమును బట్టి పైనఁ జెప్పిన 1) మనస్సు

2) బుద్ధి 3) చిత్తము 4) అహంకారము అను నాల్గు విధముల ద్యోతమానమగుచున్నది.

శ్లో. మనోబుద్ధిరహంకారశ్చిత్త మిత్యంతరాత్మకమ్
చతుర్ధా లక్ష్యతే భేదో వృత్త్యా లక్షణరూపయా.

సం. భాగ 3-26-15

సంకల్పరూపము మనస్సు, అధ్యవసాయరూపము బుద్ధి, అభిమానరూపము చిత్తము, చింతారూపము అహంకారము.

క. శంతన నందనుఁ డపరది,గంత ప్రాప్త రవియట్టిఁడయ్యె నితఁడు
లో, కాంతరగతుఁ డగుటకు ము, న్నంతఃకరణముల నంశయము వాయంగన్.

వ. సకల ధర్మప్రకారంబు నడిగి తెలిసి కొండనిన.

శాంతి. 2-140, 141

వ. తత్ప్రసాదాసాదిత కవిత్వ తత్వ నిరతిశయానుభావానంద భరితాంతఃకరణుండ. విరా. 1-2

అంతఃపద్మము సం. వి. అ. న.

హృదయమను కమలము.

మాలిని. భరిత వికసనాంతః పద్మని శ్రేణికా సం, చరణ

శల్య. 2-422.

(అంతః పద్మినీ శ్రేణికా - అని పాఠాంతరము)

అంతఃపరివారము సం. వి. అ. పుం.

అభ్యంతర పరిజనము, పురస్సరజనము- ఎల్లప్పుడు రాజునకు ముందు నడచు పరిజనము.

వ. సైనికుల రానీకు మంతః పరివారంబు వచ్చు టుడుపుము.

శాంతి. 2-129.

శ్లో. న సైనికైశ్చ యాతవ్యం యస్యామో వయమేవహి,
నతపీడయితవ్యో మే భీష్మో ధర్మభృతాంవరః
అంతఃపురః సరశ్చాపి నివర్తంతు ధనంజయ.

సం. భా. శాం. 52-15,16.

అంతఃపురకాంత సం. వి. అ. (స్త్రీ)

అంతిపురము నందుండు స్త్రీ, రాజుభార్య మొ.

వ. వివేకహీనుండగు విరాటుండు నిన్నుం బోధించునప్పుడు నిజాంతఃపురకాంతలకు వినోదంబు సేయు వారల రావించిన నేనును సుదేష్ణతో నగుగుదెంచి చూచుచుండుదు. విరా. 2-198.

అంతఃపురము సం. వి. అ. న

రాణివాసవు స్త్రీలుండు చోటు, రాణివాసము.

క. బృహన్నల, యను నామముతోడఁ గన్యకాంతఃపురవర్తన మొనరించుచు. విరా. 1—89.

(వికృతి = అంతిపురము)

అంతఃపురవర్తి సం. విణ. న్. ఈ. న్.

అంతిపురమున సంచరించు పరిచారకుఁడు.

[(స్త్రీ) అంతఃపురవర్తిని]

వ. విరాటుఁ డంతఃపుర వర్తులం బిలిచి యంతయు సుదేష్ణ కెఱిఁగింపం బనిచి. విరా. 5-343

అంతఃపురవర్తులు సం. విణ. న్. బహు.

అంతిపురమున మెలఁగు స్త్రీలు, పురుషులు.

వ. విరాటుం డంతఃపురవర్తులం బిలిచి యంతయు సుదేష్ణ కెఱిఁగింపం బనిచి. విరా. 5-343

అంతఁబోక దే. అవ్య. కళ

అంతటితో మానక, అంతటితో నూరకుండక, అంతమాత్రముతో విరమింపక.

క. అని పీడఁగఁ బల్కిన న, మ్మనుజాధముఁ డంతబోక మదనోన్మాదం, బునఁ దన్ను నెదిరి నెఱుఁగక, వనితకు నిట్లనియె విరా. 2-51

అంతఁబోవక దే. అవ్య. కళ

చూ. అంతఁ బోక.

తే. అంతఁ బోవక హేమమయత్వ, మహిత, యజ్ఞవాట భాండాది పదార్థములను, బ్రాహ్మణాళి కిచ్చె. ఆశ్వ. 1-106.

అంతకంటె దే. స. వం. విభ. ద్రు

అంతకు ముందు.

వ. మను బోంట్లెల్లఁ బోక పెనంగినం బోరు భరంబైనం బ్రాణంబుల పై వచ్చు నంతకంటెను బరమదయాపరుండైన పాండవాగ్రజు మఱువు సొచ్చి బ్రదుకుం డనుము. ఉద్యో. 2-244

అంతకంతకు దే. అవ్య. ద్రుత

క్రమక్రమముగా.

తే. బెగ్గలం బంతకంతకు నగ్గలింప. విరా. 2-37

తే. అడవి సొచ్చి యంత కంతకు నవులకు, నతికుతూహలమున నరిగి యరిగి, చూచుచుండునట్లు సూవె సంసార కాననమునందుఁ దిరుగు జనుల నడపు. శాంతి. 4-285

అంతకము సం. వి. అ. పుం

మృత్యువు.

వ. గార్గ్య గౌతమ కాత్యాయనాదులు దీనఁజేసి దీప్తబోధు లయి వీతాంతకులును, విజ్వరులును, నిర్లేపులును, నిర్భయానందులు నై రని చెప్పి వెండియు నిట్లనియె. అను. 4-237

అంతకహరుఁడు సం. విశ. త్రి (అ.ఆ; ఈ.అ)

మృత్యువును జయించినవాఁడు. మృత్యుంజయుఁడు. శివుఁడు (యముని హరించిన వాఁడు)

వ. త్రిపురాంతకు నంతకహరుం బరమేశ్వరుం. సభా. 1-158

అంతకాంతకుఁడు సం. విశ. త్రి (అ.ఆ.ఈ.అ)

మృత్యువును నాశనము చేసినవాఁడు, మృత్యుంజయుఁడు. శివుఁడు

(యముని నాశనము చేసినవాఁడు)

సీ శంకరుని నంతకాంతకు. అశ్వ 1-62

అంతకాలయము సం. వి. అ. పుం

యముని మందిరము, యమునిస్థానము.

వ...జలసంధు నంతకాలయంబున కనిచి. భీష్మ. 2-236

అంతకు దే. ద్రు. అవ్య

1. అంతదనుక, అంతవఱకు.

వ. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకుని సైంధవ ప్రముఖంబగు దుష్ట లోకంబు నధోలోకంబున కనుచునంత మదీయాంతరంగంబు చింతాపరభుగ్నంబును.... వేగిరపడుచున్నయది. విరా. 2-265

2. క్రమముగా

క. కిరణంబు లడఁగి యంతకు, నరుణత్వము మెఱయఁ దరణి యపరాద్రి శిరః స్ఫురణను నధికరణాలం, కరణం బొనరించుటయును గాంగేయుఁ డెడన్. భీష్మ. 2-389

3. అప్పటికి, ఆసమయమునకు

వ. విరాటుండును బనిచినం గాలరులు వేగునంతకు వీటికిం జని. విరా. 3-237

అంతకుఁడు సం. వి. అ. పుం.

యముఁడు

ఉ. అంతకవిక్రముండు మహిమాస్పదమూర్తి...కిరీటి తనూభవుండు మహోగ్రదంతంబు ధరించి, తిరుగు నొక్కొక చోటను దృశ్యుఁ డగుచు నంతకుం డిదె. మౌస. 17.

విశే. అ. ఆ. అ

నాశనము చేయుఁవాఁడు

చూ. అంతకాంతకుఁడు.

అంతకుమున్న దే. కళ. అవ్య. సమ

ఆసమయమునకుఁబూర్వము

వ. అంతకుమున్న తమ వెనుక నడవులం దిరుగుచు.

విరా. 1-46

అంతట దే. అవ్య. ద్రు.

1. ఆటుపిమ్మట

క. అని యంతట నిలువక విరా. ౬-268

2. అప్పుడు, ఆసమయమునందు

వ. అప్పాంచాల వరుండు

తే. ఎగిరె నగ్గురు తేరిపై కేపుమెఱయ.

వ. అంతటం దెలిసి యాచార్యుండు

ద్రోణ. 4-100,101, 102

3. ఆపనితో, దానితో.

వ. పాండవులకు దిగులు పుట్టింత మంతటఁ దెగక యెత్తి వచ్చిరే

నియు నిర్ణింపవచ్చు. ఉద్యో. 3-391

అంతటన అవ్య. (అంతటన్ + అ)

అంతమాత్రమున

క. కాలుఁడు ప్రేరేపఁగ నిటు, ప్రేలిన యంతటన నిన్నుఁ బెద్దగఁ

దలఁపం, బోలునె ఉద్యో. 2-270

అంతటను అవ్య. ద్రు.

ఎల్లను, సమస్తము

మ...దీప్తికలాపంబులు లోకమంతటను విస్తీర్ణంబులై

విరా. 5-42

అంతటి కళ

అమాత్రపు

తే. రిత్తవాం డ్రను జంపు టరయ, మీరు గొనియాడు నంతటి

పౌరుషంబె స్వా. ప్వి. 1-204

ద్రు

సమస్తమును

చ. పాండుభూపసుతవర్గము నంతటినేర్పుఁగాని సౌప్తి. 2-78

అంతటిలో ఔ. సర్వ.

మొత్తములో

చ. ఇది యొక పెద్దగట్టిమొన యీ మొన ముందట గోగణంబులో,
నదె యొక యల్పసైన్య మట యాళల వేలొక కొంతసేన య,
ల్లదె యిటు పంచిపెట్టఁజను నంతటిలోన వృథాభిమానదు, ర్మదబహు
భాషియైన కురురా జెచటం జనుచున్నవాఁడొకో విరా. 4-245

అంతదాఁక అవ్య. కళ.

అంతవఱకు, అంతదనుక

తే. అమరతటినీతనూజుపై యలుకఁ జేసి, యనికిఁ జొరవలె యట్లైన
నతఁడుసచ్చు, నంతదాఁకఁ బాండవులకై కొంత సమర, కేలి వేడుక
బలుపుట వోలదొక్కొ. భీష్మ. 1—16

అంతనంత అవ్య. ద్రు.

1. కొంచెము దూరము, సమీపము

చ. అనవుడు నంత నంత ద్రుపదాత్మజ సేరివినీతి నిల్చినన్.
విరా. 1-810

2. అక్కడక్కడ

తే. సభవారందఱు నంతనంత, నల్లనల్లన గుజగుజ లాడుచుండిరి.
విరా 1-146.

3. దూరదూరమున

తే ఆరుగుదెంచు బృహన్నల నంతనంతఁ, గని నృపాలసుతుం డను
గారవమున. విరా. 4-38

శ్లో. దూరాదేవ తు తాం ప్రేక్ష్య రాజపుత్రోఽభ్యభాషత.
సం. భా. విరా. 82—17,

(రూపాం) అంతంత.

అంతమీఁద ద్రు. అవ్య

1. తరువాత అటు తరువాత.

తే. నీ తెగునంతకుఁ గలన నిలువ, నాయుధంబులు విడిచితి నంత
మీఁద, మెఱసి బల విక్రమంబులు నెఱపునాఁడ. ఉద్యో. 2-289

అంతము సం. వి. అ. పుం. (నపుం. అనికూడ అమరకోశము)

1. మృత్యువు, మరణము.

క. ప్రణుతస్థియ... నమో నాథా, యజాయ య నఘ రాశి నంత
ప్రాప్తి, క్ష మునజిహ్వకుఁ దెచ్చిరిఁ బ్రణవాం బైన పదముఁ
బఠయుదు నరుల్. అను. 4-372

2. ఆదియు మధ్యము నంతము, నా దేవేశునకు లేమి నవ్యయుఁ డతఁడు
శాంతి. 4-198

3. నాశము.

తే. ఆద్యంతగతులు నీవ, యొక్కరుడై వెలిఁగెదు. శాంతి. 2-10

4. స్వభావము.

తే. విషయములు నంత విరసతా వేక్షణమున. శాంతి. 5-370

5. అంచు, ఒడ్డు, పారము

వ. నిజాజ్ఞావిధేయ చతురంత మహీతల బ్రహ్మక్షత్త్రాది వర్ణముఖ్యుల
నెల్ల రావించి ఆది. 3-195

6. మనస్సు.

మాలిని...భరిత వికసనాంతః పద్మనిర్భృణికాసం, చరణ

శల్య. 2-422

అంతర్ సం. అవ్య.

1. మధ్యము

క. పారాశర్య ప్రముఖో, దారమునీంద్రాంతరంగ ధామాంత ర్వి,
స్ఫార ప్రభాపటల వి,స్తారోజ్జ్వల దీపరూపతా స్తవనీయా

భీష్మ. 2-409

2. లోపల

ఇంద్రవజ్ర. అంతఃపరితాపము నార్పఁజాలున్. స్త్రీ. 1-29
దీనికి తెలుఁగున వ్యస్తప్రయోగము లేదు.

అంతరంగము సం. వి. అ. న

హృదయము, మనస్సు

వ. అని పలికి కౌంతేయాగ్రజు నత్యంత సంతుష్టాంతరంగు జేసి.
విరా. 1-203

అంతరము[1] సం. వి. అ. న

1. భేదము. తారతమ్యము

క. నీ, కే వినిపించెదఁ దెలియంగా విను వారలకు నీకుఁగల యంతరముల్. ద్రోణ. 5-415

2. లోపలి ప్రదేశము.

మ. సింగంబొకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి.
విరా. 4-65

3. భూమ్యాకాశములమధ్య ప్రదేశము.

చ. ఆ స్ఫురిత మహాయుధోగ్ర రుచిపుంజ విజృంభణ ఘోరమయ్యె నం,తరము సహస్రనేత్రముఖ దైవతమండల దుర్నిరీక్ష్యమై.
విరా. 5-16

4. నడుము . మధ్య

ఆ. సవ్యసాచియు ..., నధికరయము మెఱయనది పెక్కుదునియలు, చేసె నంతరమున శితశరముల విరా. 5-101

5. మనస్సు.

తే ...ఇట్లంతరమున నొనర్చు, యాగమున వీతకల్మషుఁడై వెలుంగు.
శాంతి. 5-149

6. అవధి, మేర

తే. అంతరిక్షంబువలన దిగంతరములు, వెలుఁగ ఆది. 2-212

7. ఆకాశము, సమయము

వ. భీమున కపాయంబు సేయ సమకట్టి యంతరం బన్వేషించు

చున్నంత ఆది. 5-169

8. రంధ్రము, ఛిద్రము, దోషము.

వ...నలుండు సేయుచున్న యశ్వమేధాది కానేక భూరి దక్షిణమహా క్రతువులయు...గారణంబునం జోర నవసరంబు గానక యంతరం బన్వేషించుచు...పాద శౌచంబు సేయ మఱచి సంధ్యోపాసనంబు సేసిన ఆర. 2-58

అంతరము సం. విణ. (అ. ఆ. అ)

ఆన్యము. వేఱైనది

ఈ యర్థమున నిది సమాసాంతమునఁ బ్రయోగింపఁబడును.

వ, చెలిమిసేసి కొందఱు గోమట్లు బేహారంబు వెంట దేశాంతరంబునకుం జన. శాంతి. 2-478

అంతరాత్మ సం. వి. న్. పుం

1. జవుఁడు

తే...విషయములు నింద్రియములు మనసును గ్రమసాధనములు గాఁగ, నంతరాత్మ ప్రదర్శియై యనుభవించి, తత్కృతములగు మోద ఖేదములఁబొందు. శాంతి. 5-61

2. హృదయాంతర్వాసి

క. వినుము నివాతస్థానంబునఁ గంపనరహితదీపము వెలింగెడు చాఁడ్పున నంతరాత్మ వెలుగుచు, మునికి ప్రసాదంబు భంగి.

శాంతి. 5-256

3. ఆత్మకంటె భిన్నమైనది. (ఆత్మ-బుద్ధి)

చ. తన కుసుమంబులన్ ఫలవితానము మూర్కొన నాన మ్రానునేరని క్రియఁగా ననేరదు పరంబగుతత్త్వము నైజభంగి విన్నునువున నంతరాత్మ గను నైష్ఠికతంగను మింతవట్టు. శాంతి. 5-188

శ్లో. ఏవ మాత్మా న జానీతే క్వ గమిష్యే కుత స్త్వహం
అన్యోహ్యస్యాంతరాత్మాఽస్తి యః సర్వమనుపశ్యతి,

సం. భా. శాంతి. 250-9

అంతరాత్ముఁడు సం. వి. న్. పుం.

1. అంతరాత్మ.

క. వెలయు దీప్తి యగువాని నిరంజను నంతరాత్మునిం బాటింతున్. శాంతి. 4-280

2. పురుషుఁడు, క్షేత్రజ్ఞుఁడు.

తే. పొందు సత్త్వరజస్తమంబులు విశుద్ధు, నంతరాత్ముఁ బాంసువ్రాత
మనిలుఁ జెందునట్లు శాంతి. 4-281

తే. తలఁచు మనమందు నిశ్చయదశ యొనర్చు, బుద్ధి సర్వైకసాక్షి
త్వమున వెలుఁగు, నంతరాత్ముండు క్షేత్రజ్ఞుఁ డనఁగ వాని,
మెఱపు సత్త్వాది గుణములై మెఱయు వత్స శాంతి. 5-166

అంతరాళము సం. వి. అ. న.

మధ్యప్రదేశము.

ఉ...వి,భ్రాజిత శుభ్రకీర్తి పరిపాండుర సర్వదిగంతరాళ. ఆది. 1-161

ఉ...మౌర్వీరవ కంపిత సర్వదిగంతరాళుఁడై. అర. 7-399

అంతరించు సం. అ. క్రి. నామధాతువు

నశించు, చెడు

తరలము...ఏ,ననఘ కన్యకఁ గన్యకావ్రత మంతరించిన నెట్లు మ,జ్జనకు
నింటికిఁ బోవనేర్తు. ఆది. 3-40

అంతరిక్షచరుఁడు సం. విశే. అ. ఈ. అ.

ఆకాశమునందు సంచరించువాఁడు. యక్ష కిన్నర సిద్ధ సాధ్యాది జాతికిఁ
జెందినవాఁడు. రాక్షస కింకరుఁడు.

వ. (మయుండు) అపూర్వ సభాభవనంబుఁ బదునాల్గు నెలలు నిర్మించి
దాని నెనిమిది వేల రాక్షస కింకరుల మహాకాయుల మహాజవ
సత్త్వసంపన్నుల నంతరిక్షచరులం బనిచి మోపించుకొని వచ్చి
ధర్మజున కిచ్చి. సభా. 1-18

అంతరిక్షము సం. వి. అ. న

స్వర్గమునకు భూమికిని మధ్యనుండు ప్రదేశము — ఆకాశము, వాయు మండలము. (రూపాం) అంతరిక్షము.

వ. అయ్యిరువురుఁ బెల్లేయు సాయకంబు లంతరిక్షంబున దళంబై సంతమసంబు గలిగి యునికి. విరా. 5-133

అంతరా ద్యావాపృథివ్యోః క్షంతం అవస్థితం భవతి అంతరిక్షమ్.

అంతరితము సం. విశే. (అ. ఆ. అ.)

మఱుఁగుపడినది.

వ. ఒక్కబాణంబు తృణలతాంతరిత దేహుండైన మునివరు నొక్కరుం దాఁకిన. అర. 5-131

అంతరితుఁడు సం. విశే. అ. పుం (అ. ఆ. అ.)

1. చాటునకుఁ బోయినవాఁడు (అస్తమించినవాఁడు)

వ. అరుణ గభస్తి యస్తగిరి మస్తకాంతరితుం డయ్యె. భీ. 2-166

2. పొదలు మొదలగు వానిచే మాటువడినవాఁడు. కనబడకుండఁ బోయిన వాఁడు.

వ. అతండు గుల్మాంతరితుం డగుచుం దోఁచుచుఁ బోవంబోవ. ఆశ్ర. 2-69

అంతర్గత సం. విశే. ఆ. స్త్రీ

లోపలిభాగమును బొందినది. లోపలనున్నది.

వ. దారువుల నగ్నియున్న చందంబున సర్వజంతువుల యందును నంతర్గతయై సిద్ధియున్నది. అశ్వ. 2-96

అంతర్గతము సం. విశే. (అ. ఆ. అ.)

1. మనస్సు

వ. ఇట్లతని రూపాతిశయంబున కోటువడి చూచుచు నిజాంతర్గతంబున విరా. 1-214

2. నడుమఁ జొచ్చినది, లోపలఁ జేరినది.

వ. ఆప్పాండ వాగ్రజుండు జలాంతర్గతుండై యున్న భవన్నందను నుద్దేశించి, కల్యా. 2-58

3. లోపల జిక్కుకొనినది.

వ. తత్కంఠపార్శ్వంబునందు శూలశేషం బంతర్గతంబై యుండె. ఆది. 5-267

అంతర్గతుఁడు సం. విశ. అ. పుం.

నడుమఁ జొచ్చినవాఁడు, లోపలఁ జేరినవాఁడు

వ. అప్పాండ వాగ్రజుండు జలాంతర్గతుండై యున్న భవన్నందను నుద్దేశించి, కల్యా. 2—58

అంతర్గిరి సం. అవ్యా. ఇ.

పర్వతము లోపల నున్నది (రాష్ట్రము)

క. అతుల చతురంగ సేనా,యుతుఁ డంతర్గిరి బహిర్గిరోపగిరుల భూ, పతుల ననినోర్చి... సభా. 1-234

(రూపాం) అంతర్గిరము

అంతర్దళము సం. వి అ. పుం. న.

లోపలరేకు, లోపలియాకు

సీ. అరుణాంబుజంబుల యంతర్దళంబుల తళతళలకు జిగి దళముకొల్పి ఉద్యో. 2-114

అంతర్ద్వీపము సం. వి. అ. పుం. నపుం.

లోపలనున్నలంక, సముద్రములోపలి లంక

వ. దివ్యపురుషుండు పురుషోత్తముండు...బలదేవాదు లెఱుంగకుండ సుభద్రార్జునుల వివాహంబుసేయ సమకట్టి తమ నిశ్చయం బయ్యిరువురకుం జెప్పి పశుపతి పూజావ్యాజంబున నఖిల యాదవభోజాంధక వృష్ణివరులతో నంతర్ద్వీపంబునకుం జని. ఆది, 8-190

ద్వారక సమీపమున సముద్రములోనున్న యొకానొక ద్వీపము. దీనియందుఁ బర్వతములు, కాననములు పుష్కరిణులు గలవు.

విహారమున కనుకూలముగా నుండును. సుభద్రా వివాహ నిమిత్తమై బలరామున కాయుదంత మెఱుకపడనీయ కుండుటకై సమస్త యాదవులను మహేశ్వరీపూజా వ్యాజమునఁ గృష్ణుఁ డంత ర్ద్వీపమునకు వెడలించెను. ద్వారక నుండి పడవలపై పయనించి యీ ద్వీపమును జేరవలయును.

సం. భా. ఆది. 241 అధ్యా.

అంతర్ధానము సం. వి. అ. నపుం.

1. మఱుఁగుపడుట, కనఁబడకుండఁ బోవుట.

వ. కపిధ్వజ దేవదత్త కిరీటాది దివ్యపరికరంబుల సవినయంబుగాఁ బ్రార్థించి యంతర్ధానంబు సేయించి. విరా. 5—281

2. యోగులు పొందుస్మృతి,

చూ. అంతర్ధ్యానము.

అంతర్ధ్యానము సం. వి. అ. న.

మనోజపము, మనస్సునందు ధ్యానము చేయుట.

తే...శ్యామాశ్రమమున నొక్క, పక్షమున్న నంతర్ధ్యానఫలము గలుగు. అను. 2—80

ఇచట పాఠాంతరమగు "అంతర్ధానము" యుక్తము. ఆపాఠాంతరము నందును 'అంతర్ధాన పదము' అని గాక 'అంతర్ధాన ఫలము' అని యుండవలెను.

శ్యామాశ్రమమున నొక్క, పక్షమున్ననంతర్ధాన ఫలముగలుగు— అనునది సరియైన పాఠము.

"శ్యామా యస్యాశ్రమం గత్వా ఉషిత్వా చాభిషిచ్యత,
ఏక పక్షం నిరాహార స్త్వంతర్ధాన ఫలం లభేత్. సం. అను. 64-30

అప్పుడు 'యోగులు స్మృతినొంది పొందు ఫలము గలుగు' — అని యర్థము చెప్పవలయును.

అంతర్నాడి సం. వి. ఇ. పుం. ఈ. (స్త్రీ).

మధ్యనాడి—ఇళ పింగళలకు నడుమ నున్నది, సుషుమ్న

క. విను మంతర్యాగదీక్షా ... ణ్నాడిం జనఁ, బనుపడి పవనంబు బ్రహ్మపద మొందఁగ
శాంతి నిరూఢమైన చిత్తము. శాంతి. 4-128

అంతర్మదము సం. విణ. (అ. ఆ. అ.)

హృదయమునందలి పొగరు

ఉ. ఆ, ధర్మసుతుండు...యాతఁడెప్డు నం, తర్మద దుష్టుడు.
సౌప్తి. 1–221

అంతర్యాగము సం. వి. అ. పుం.

1. మానసిక యజ్ఞము

వ. ఇం దే విధంబున నేనియు జీవాత్మం దుపద్రష్టగా నంతర్యాగంబు నడపు యోగి జనంబులు జనన మరణ విముక్తు లగుదురు.
అశ్వ. 2–18 (చూ. వివరము)

2. మానసిక పూజ

మాలిని. అకలుషహృదయాంతర్యాగసంసిద్ధమూర్తీ. అను. 2—478

మానసికయజ్ఞము :— బాహ్యద్రవ్యములచేఁ గాక మనస్సుచేఁ గల్పించుకొనిన యజ్ఞపదార్థములతో మనస్సునందే చేయు యజ్ఞము. ఇందు బహిర్యజ్ఞము నందువలె "స్వాహా" శబ్దపూర్వకముగా మనస్సుచే హోమము స్మరింపఁబడు చుండును. జ్ఞానాగ్నియందు విశ్వహోమము చేసి శుద్ధజ్ఞానస్వరూపమును బొందుటయే దీని యుద్దేశము.

మానసికపూజ — ఇది ద్వివిధము.

1. బాహ్యపూజయందువలెనే పరమాత్మని తన హృదయపంకజమునందు నిల్పుకొని (అధోముఖమైన హృదయమును ఊర్ధ్వముఖముగా త్రిప్పి వికసింపఁ జేసికొని) సమస్త పూజా పదార్థంబులను మనస్సుచేఁ గల్పించుకొని సక్రమముగా నంతరాత్మ సన్నిధానమునఁ దాను గూర్చుండి షోడశోపచారములఁ బూజించు చున్నటుల భావించుకొనుట. యోగు లిట్లే యావజ్జీవమును గడుపుచుందురు. ప్రాణాయామమును సాధించి యాత్మావలోకన మొనరించువారును, భక్తులు

నిల్లే యభ్యసింతురు. మూర్తామూర్తంబని యియ్యది ద్వివిధంబగు.

2. అహింసాది విషయపుష్పములచేఁ బరమాత్ముని నారాధించుట.

అనఁగా అహింసాది విషయములను బొంది విరుద్ధ వ్యాపారముల మజ్జగించి సంతత జ్ఞాననిష్ఠ యందుండుట.

అహింసాది విషయములు :

1. అసూయ 2. అనహంకారము 3. అరాగము 4. అగదము (మౌనము) 5. అమోహకము 6. అదంభము 7. అనింధన 8. అక్షోభము 9. అమాత్సర్యము 10. అలోభము 11. అహింస 12. ఇంద్రియనిగ్రహము 13. దయ 14. క్షమ 15. జ్ఞానము.

ఈ పదునైదు విషయము లను పుష్పములచేఁ బరమాత్మ నారాధింప వలెను. అనఁగా నీ గుణముల నలవఱచుకొని జితేంద్రియుండై సంతత ధ్యాన నిమగ్నుఁడు గావలయును.

బాహ్యపూజకంటె ఈ యంతర్యాగ మెన్నిమడుంగులో యెక్కువ యని శ్రీమతాచార్యుల యభిప్రాయము. అట్లని బాహ్యపూజ త్యాజ్య మెన్నటికిఁ గాదు.

అంతర్వర్తి సం. విణ. (న్. నీ. న్.)

లోపల మెలఁగునది. వెలుపలికిఁ బ్రసరింపనిది.

క. తన యెఱిఁగిన తెరువున నెమ్మన మంతర్వర్తిఁ జేసి మఱి బాహ్య
గతిం, జననీకుండఁగ నది యొం,దనువునఁబడు నిలుపవలయు నచ్చట
దానిన్. అశ్వ. 1-214

అంతర్హితము సం. విణ. (అ. ఆ. అ.)

అదృశ్యమైనది. కనఁబడకుండఁ బోయినది.

తే. శార్దూలమై యుఱికి వార,ణేంద్ర సమయాను నమ్మానవేంద్ర
తనయు వచ్చి యంతర్హితంబయ్యె. శాంతి. 1-269

అంతర్హితుఁడు సం. విణ. అ. పుం.

1. అదృశ్యమైనవాఁడు, కనఁబడకుండ పోయినవాఁడు.

క...దా, నచ్చట నంతర్హితుఁడై, యిచ్చఁ జనియెఁ దోఁచు నేఁటి

యెల్లిటితోనన్. విరా. 5-301

2. కనఁబడకుండ నుండువాఁడు, మఱుఁగుపడి యుండువాఁడు.

...శమమున్, బాఁతియుఁ గల జనములుగను, నతర్క్యితుఁగొలుతు జలశయను యోగాత్మున్. శాంతి. 2-29

అంతలంతలు దేశ్య. వి. బహు.

అంతటి ఘోరావమానములు—అట్టి బన్నములు.

చ. అలిగిన భీమ ఫల్గునుల కడ్డము లేమి యెఱుంగు దంతలం, తలువడి వాని నీఁగవలదా? ఉద్యో. 3-201

తే. ధార్తరాష్ట్రు లున్మత్తులు దగిన పలుకు, లేల విని సంధిసేయుట కిచ్చగింతు రెదిరిఁ దమ్మను నెఱిఁగిరయేని వారు, లంతలంతలు సేయుదు రయ్య నాఁడు. ఉద్యో. 4-78

అంతలంతలుదప్పులు దే. సమ. వి. బహు.

అంతటి ఘోరమైన తప్పిదములు. మనస్సులో నుద్దేశించినంత పాటి దప్పిదములు.

వ. అంతలంతలు దప్పులు సేసితిమని తలంక వలవదు. ఉద్యో. 2-244

అంతలంతలు మాటలు దే. సమ. వి. బహు

మిక్కిలి హితమైన మాటలు, మనస్సులో నుద్దేశించినంత హితమైన పలుకులు.

వ. అట్లు హితార్థులై యంతలంతలు మాటలాడిరి. స్త్రీ 1-11

అంతలంతలు మానసులు దే. సమ. వి. బహు

అంతటి గొప్పవారైన మనుష్యులు. మనస్సులో నుద్దేశించినంత గొప్పవారగు మనుష్యులు.

వ. అంతలంతలు మానుసులు మడిసిరి గాని పుడమి నిత్యులై యుండం బడరు. ద్రోణ. 2-182

అంతలంతలు మేటి మగలు

ఇది 'ఇంతలింతలు' అను దానికిఁ బాఠాంతరము.

చూ. ఇంతలింతలు కర్ణ. 8-880

అంతలవారు దే. వి. సమ. బహు

సమానమైనవారు; సరితూగువారు

క. చెలిమియు, సంభాషణమును, బలిమి వివాదంబు ద్రోపుఁ బాడియుఁ దమయం, తలవారితోన తగు. ఉద్యో. 3-46

అంతలు దే. వి. బహు

1. అంతటి ఘోర కార్యములు, అంతటి ఘోరాపరాధములు.

సీ. దుర్ణయవృత్తి దుర్వ్యాళంబు పుట్టించి, యంతలు సేసిన యట్టివారి. ఉద్యో. 1-381

ఉ. అంతలు సేసి పోనడఁచి యక్కట సంజయుచేతఁ జెప్పిపు, త్రెంతురె. ఉద్యో. 3-101

2. రెట్లు, మడుగులు

వ. దీని రెండంతలు దొడంగి భీష్మ. 1-27

3 సమానమైనవి

క. అని పలికి యిరుసులంతలు, సునిశిత బాణమ్ము వేయుచుం దలిమిన. ద్రోణ. 5-78

4. అట్టి ఘోరావమానములు

ఉ...సతి నంతలు సేసి నమం గృపారతిం, దక్కక తండ్రి పాలదిగె ధర్మజుఁడు. శల్య. 2-321

5. అట్టి పరిస్థితులు

తే. నేర్చి యలజడిఁబడిన వాణిజ్య విధులఁ, బడసి వైశ్యుఁ డన్న విపడయు సుగతి, చచ్చు నంతలు వడి సిరి దెచ్చికొని చ, లన్నంబు వెట్టి కాంతురు దివంబు. అను. 4-2

6. సమానములు

క. విను పృథివియును సరస్వతి, యును గోవును దానవిధికి నొక్కంతలుగా, వినియుండుదు వీనింబో, లిన దాతవ్యములు నొండు లేవని పింమన్. అను. 2-111

7. మనస్సులో నుద్దేశించినంత పరిపాటిగలది.

సీ...దురోధనాదుల దుష్కృతములు, నా మదిలో నిల్పనే మును

వారును, విధిమోహమునసైన విరసభావ, మావహిల్లినఁ బుట్టెవం
తలు పనులు. ఆ|శ. 1-34

అంతలుసేయు దే. క్రి. స. క

అంతటి ఘోర కార్యము లొనరించు

చూ. అంతలు

అంతవంతము సం. విణ. (త్. తి. త్.)

1. నాశము గలది, నశించునది

ఆ. అఖిల కర్మఫలము నంతవంతంబు మ,నభక్తులకు ననంతపదము
గలుగు. శాంతి- 4-254

2. తుది గలది, చివర గలది

వ. కర్మంబు లాద్యంతవంత బులు శరీరంబు గర్మబంధన కరంబు.
ఆశ్వ. 2-96

అంతవట్టు దే. విణ (అంత+పట్టు)

1. ఆ పరిమాణము కలది. ఆ కొలఁదిది. (చేసికొన్న దానికి చేసికొన్నంత)

సీ. కురురాజుఁ జెలుపన తిరిగితి, నిఖల రాజులఁ దదనీకములను —
ఆ.నామ మదచి తెల్లభూములుఁ బాడయ్యె, నంతవట్టు ఫలము నను
భవింపు, మేపడంగ నిన్ను శాపానల జ్వాల, దగ్ధమూర్తిఁజేయు
దాన వినుము. స్త్రీ. 2-159

(ఈ క్రింది యర్థముల సముచ్చయ సహితమై కన్పట్టుచున్నది.)

2. అందలు

వ తాను మున్ను త్రిగర్తేశు రథంబుకడ నిలువ నియోగించియున్న
తమ్ములం గూర్చుకొని తమ యంశవట్టును నొక్కట విరాటునకుం
బొడసూపిన. విరా. 3-219

3. అంతయు, సమస్తము

క. ఈ యెడ నిట్లమ్మహానీ, యాయుధములువెట్టి యెచటి కరిగిరి మన
కాం,తేయులు బృహన్నలా తగ, నీ యెఱిఁగన యంతవట్టు

నిక్కము సెప్పుమా. విరా. 4-128

4. ఎల్లరు

ఆ. సవ్యసాచి తనయు సరిగాఁగ, యమ్మహాపీఁఠ్యంతవట్టు గొంతిపుత్ర

భీష్మ. 2-181

5. అన్నియు

తే. అవరంబున నగ్గోవు లంతవట్టుఁ, గూడి యట్లను బ్రాహ్మణునకి గురువరేణ్య

అను. 3-116

శ్లో. సంమానస్య సహితాః సర్వాః శ్రియ మూచుర్నరాధిప

సం. అను. 228—33 (నిర్ణయ)

అంతవట్టునుం గూడుకొను
అంతవట్టును గూడకొను } దే. క్రి. సమ. ధా. అక.

ఎల్లరను గలిసికొను, అందఱతోఁ జేరు

వ. తమతమ యంతవట్టునుం గూడుకొని సూతకృత్యంబులకుం దార్ఱఁ జాలి రథంబులు దోలికొని చనుదెంచిరి. విరా. 3-155

వ. కౌంతేయాగ్రజుండు సంతసిల్లి తమ యంతవట్టునుం గూడుకొని

విరా. 8-211

అంతవట్టువారు దే. సర్వ. బహు.

ఎల్లరు

సీ...అవ్విరాటుండును నంతవట్టు

తే వారలకుఁ దత్తదుచిత ప్రకారములఁ బ్రియంబు దలకొన సంవిధానంబుసేసె. విరా. 5-380

ఆ...తమ్ము, దాఁకిన, బెట్టుచంపె నంతవట్టు వారి. సౌప్తి. 2-8

'అంతవట్టు' శబ్దముపై 'వారు' అను సర్వనామ తచ్ఛబ్దమను ప్రయుక్తమయినది. ఈ యనుప్రయుక్తత నర్థవిశేషమును సాధింపఁ గలుగుట లేదు. 'అంతవట్టు' అను శబ్దమునకే 'ఎల్లరు-అందఱు-అన్నియు' అను నర్థములు గానవచ్చుచున్నవి చూ. అంతవట్టు.

అంతవునంతకు దే. జాతీయము.

1. ఆ గడువు పూర్తియగు వఱకు.

చ. అనిన నుదేష్ణ యిట్లనియె నంతవునంతకు మద్గృహంబునం, దునికికి సమ్మతించితి. విరా. 3-67

2. ఆ కాలము గడచువఱకు.

క. అంతవునంతకు నీవ్వదు, కాంతారూపంబు నేను గైకొనియెద ని, శ్చింతమున మగుడఁ జనుమని, యింతికిఁ బురుషత్వమిచ్చె నెంతయు వేడ్కన్. ఉద్యో. 4-338

అంతశ్చరము సం. విణ (అ. ఆ. అ)

లోపల సంచరించునది.

క. అంతశ్చర మారుతములు, శాంతములుగఁ జేసి. శాంతి. 2-29

అంతశ్శత్రువు సం. వి. ఉ. పుం.

లోపలనున్న విరోధి—కామము, క్రోధము, లోభము, మోహము, మదము మాత్సర్యము—వీనినే అరిషడ్వర్గ మని పేర్కొందురు.

సీ...అంతశ్శత్రుకులమైన కామాది, వర్గంబు నోర్చి. అను. 3-272

అంతసేపు దే. వి.

అంతకాలము. ఉద్దేశించి నంత కాలము.

వ. నాచేత నాయుధంబు లున్నంతసేపు నన్నుఁ జంప నెట్టివారికి నశక్యంబు. భీ. 1-191; ద్రో. 1-229

అంతస్తాపము సం. వి. అ. పుం

మనోవ్యథ, లోపలి పరితాపము.

వ. అంతఃపురమునకుం జని యంతస్తాపం బేర్పడకుండ నుండునంత. ఆది. 8-17

అంతస్సన్నిధి సం. వి. ఇ. పుం

హృదయమునందు నిలవుకొనుట—మనస్సు గోచరము చేసికొనుట-హృద

యమునందుఁ గనబడుట.

వ. ఏను విన్నపంబుసేయు తెఱంగుగా నంతస్సన్నిధిం గలిగించుకొని.

విరా. 1-37

అంతస్సారము సం. వి. అ. పుం.

లోపల సారము గలది.

క. నాదాంతస్సారకరణ నైష్ఠికచరణా ద్రో. 1-396

అంతస్స్మితము సం. వి. అ. న.

తనలోఁ దాను నవ్వుకొనుట, ముసిముసి నగవు

వ. బలసూదనసూను పలుకులు విని పాంచాలి యంతస్స్మిత కమనీయ కపోల యగుచు నిట్లనియె. విరా. 3-52

అంతికము సం. వి. అ. న

సమీపము, సామీప్యము, దగ్గఱ

క. దూరాంతిక దుర్గమ విస్తార సుగమ సన్నివేశ భావదచలస్వర్గారంభక. శీ. 1-305

అంతిపురంబు నింతులు వై. సమ

రాణివాసపు స్త్రీలు

వ. చిక్కని మల్లులులేని తఱి నంతిపురంబు నింతులు సూడ నయ్యవనీ కాంతుండు పోరింప శార్దూల శుండాలాదులతోడ నీడంబోక పెనంగి భంగంబునకుం దెచ్చి మెచ్చించుచుండు. విరా. 2-20

అంతిపురము వై. వి (సం. అంతఃపురము) (రూపాం)

అంతిపురి

1. అంతఃపురము, రాణివాసము, రాజు భార్యలుండు చోటు

ఆ. అంతిపురము చరిత కలపద మెలఁగుచు, నుండె నవ్విరాటి యును ముదమున. విరా. 1-330

2. అంతఃపుర జనము

చూ. అంతిపురము చుట్టఱికము.

అంతిపురము చుట్టుటికము జాతీయము

రాణివాసపు స్త్రీలతోడి సంబంధము, రాజుగారి భార్యలతో వ్యభిచరించుట

క. అంతిపురము చుట్టటికం, బెంతయుఁ గీడంతకంటె నెగ్గు తదీయో,
పాంతచరకుబ్జ వామన, కాంతాదులతోడి పొందుకలిమి భటునకున్
విరా. 1—131.

అంతిపురి వై. వి (రూపాం) అంతిపురము

అంతఃపురము, రాణివాసము

వ. అంతిపురి కోటకు లోనగు నొక్క సౌమ్యమందిరమున కమ్మనిం
గొనుచు...ఏగిరి. శాంతి. 6—266.

అంతిపురికోట వై. వి.

అంతఃపురమునందలి కోట

చూ. అంతిపురి

అంతిమము సం. విణ (అ. ఆ. అ)

చివరయైనది, కడపటిది, చరమము

ఆ. అట్లుగాక పతుల యంతిమ సమయంబు,నందుఁ జింతదక్కి యను
మరణము, సేసిరేవి సుగతి సిద్ధించుఁ బతిసమేతంబుగాఁగ నన్నితం
బినులకు- అను 5-301

అంతియ దే. విణ

1. అంతే, ఆ మాత్రమే

ఆ. ఉన్నరూప పలుకు నన్నరులెక్కడఁ గలరు. తోఁచినట్లు పలుకు
పలుకనైన ఛలదమ్మయ్యె నంతియ కాకంత, వట్టుపట్టి చూడఁ
గలరె యెట్టివారు. విరా. 1—191

2. మాత్రము

వ. తాను నిజసహోదరులయట్లపోలె వేష్యాంతరంబుదాల్చిన యంతియ

కాక యూర్వశి యిచ్చిన శాపం బనుభవించుటకు శరీరాంతర పరి
గ్రహంబు చేయుటంజేసి విరా. 3-52

3. దానితో సమానము—సమానము.

వ. నీ బలంబున నాలవ పాలుగొని మహీపాలుండు సత్వరంబుగా
ముందర పోవలయు, నంతియనేన తదనంతరంబు కదుపులంబొదివి
కొని చనవలయు. విరా. 4-237

అంతె దే

అంతియ, మాత్రము

తే. అంగములలోన మేలుత్తమాంగ మందు, నుత్తమంబులు గన్నులు
యుర్వ్విజనుల, కట్టి కన్నులు లేవను టంతెకాక. ఆది. 5—11

అంతేవాసి సం. వి. న్. పుం. అలుక్సమాసము

శిష్యుఁడు

క...మార్కండేయుం డను మునినాథుం డంతేవాసిగణముతోఁ జను
దెంచెన్ అర. 1-202

అంత్యకాలము సం. వి. అ. పుం

ప్రలయసమయము

మ. గద సారించుచు, నంత్యకాల విచలత్కాలాకృతిన్ భీముడు.
ఉద్యో. 2-138

అంత్యజాతి సం. వి. ఇ. స్త్రీ

కడపటి కులము

క. శునకంబు రజస్వలయగు, వనిత పతితుఁ డంత్యజాతివాఁ డాక్రియ
పట్టున కేడిరువులఁ జేరక చనఁ జేయుట నుగ్గడించి సంభావించెన్.
అను. 8—190

అంత్యజాతివాఁడు మిశ్ర. పుం.

కడపటి కులమువాఁడు.

చూ. అంత్యజాతి.

అంత్యజుండు సం. వి. అ. పుం. (స్త్రీ. అంత్యజా)

కడపటి కులమునఁ బుట్టినవాడు.

చ. అనుటయు నంత్యజుండు నగి యట్టి విధం బధమంబు గాక.
శాంతి. 3-294

అంత్యము సం. విశే. (అ. ఆ. అ.)

కడపటిది. చివరది.

వ. అకాలంబున నీవు షండరూపంబునఁ బ్రచ్ఛన్నుండవై రాజకన్యలకు నృత్యంబు గఱపుచుండి తదంత్యంబున శాపమోక్షంబు వడయుము. అర. 1-368

అందంద దే. అవ్య. (అందున్ + అందున్ + అ)

1. అక్కడక్కడ, అచ్చటచ్చట, అప్పుడప్పుడు

సీ. మట్టియ లొండొంటి బిట్టు దాఁకఁగఁ జేల, నందంద మువిగాళ్ళ నప్పళించు. విరా. 2-250

2. మిక్కిలి, మిగుల, అత్యధికము.

సీ. అందంద కదిలెడు కొండలపాటుచేఁ దలఁకుచు నునికికి నిలుకడ యును విరా. 2-315

3. వెంటనే, తత్క్షణము

సీ. పొడిచిన వెస బీఱువోవక యొండొరు, నందంద పొడుచుచు నవనిఁ బెట్టి. విరా. 2-347

4. మఱిమఱి, మాటిమాటికి, తఱచుగా, వెంటవెంటనే.

ఉ. అందలి వారలెల్లను జయంబునఁ బొంగుచుఁ బేరెలుంగులం, దండ చెలంగఁగాఁ బలుక నార్వఁగ నొత్తిలి నవ్వ నాకసం, బందిన యట్టి మ్రోఁత విని. సౌప్తి. 1-5

క. అందంద మెడయుఁ దలయు న, మందాటోపమునఁ బెక్కుమాఱు లడిచి. శాంతి. 3-498

వ. ఇమ్మద్దియ...పాణితలంబున నందంద నెమ్మొగ మడిచికొనుచు
స్త్రీ. 2-45

అందని ద్రాఁకుల పండ్లుగోయు దే. జాతి

సాధ్యముగాని పదార్థములకుఁ బ్రయత్నముచేయు, అలవిగాని దాని నొనరింపఁ బూనుకొను.

క. చను చనదని చూడక యం,దని ద్రాకులపండ్లు గోయఁ దలఁచుట హిత వే, మును చెడిన రావణాదుల, విని యెఱుఁగవె యెన్నఁడును వివేకవిహీనా... విశ్వా. 2-58

వాడుక—అందని పండ్ల కట్టులు చాచుట (ప్రాంశు లభ్యే ఫలే లోభా దుద్బాహురివ వామనః – కాళిదాసు)

అందము[1] వై. వి. (సం. అంతః=రమ్యము)

1. చక్కఁదనము, సౌందర్యము

సీ. హారముల్ మెఱయ నొయ్యారంబుగా గ్రుచ్చి, యందంబు వింతగా నలవరింతు. విరా. 1-107

సీ. కాళ్ళయొప్పిద మాఁడుకట్ట నుజ్జ్వలము చే,యంగ సంకుల బాహు లంద మెడల. విరా. 1-228

2. విధము, రీతి

ఉ...పూర్ణశశి చెన్నునఁ బూర్వ మహీధరంబు కాం,తింగడచన్న యందము ప్రతీతముగాఁగ నటించు చాడ్పునన్. కర్ణ. 3-327

3. ఒప్పిదము, యుక్తమగు విధము

తే....అంద మొంద, నరసికుడుపుఁడు కట్టుఁ డిచ్చానురూప, వస్తువులు గైకొనుఁడు దురవస్థ దెలిపి, పాపికొనుఁడు. ఆశ్వ 4-176

అందము[2] దే. స. క్రి. అను ధాతువుయొక్క తద్ధర్మార్థకము.

(అను+దు+ము=అందుము, అందము)

అని పలుకుదము.

క...ఏమందము దోస్సార నిశాంతోజ్జ్వలుఁ డగు, నా రాధేయుండు నచ్చె నర్జును చేతన్. కర్ణ. 1-28

అందఱు స. బహు

ఎల్లరు, ఎల్లవారు

వ. వారందఱు మహోద్భుతంబంద. విరా. 1-184

వ. భీష్ముని పలుకులు విని యందఱు సమ్మతించిరి. విరా. 1-374

క. అందఱు రథికులు పఱవఁగ, నిందేటికి మున్ను వచ్చి రిస్సీ యని సం, క్రందనసుతు మార్కొనియె. విరా. 5-78

ఇది అంత శబ్దముయొక్క మహన్మహత్యార్థకరూపము.

అందలము వై. వి (సం. అందోళము-అందోళిక)

1. శిబిక (మేనా), చుట్టును కప్పు లేక లోపల కుర్చీవలెఁ గూర్చుండుటకు పీటైనది. దీనిని పురుషులు ప్రయాణము చేయుట కుపయోగింతురు.

ఆ...నీకు, సమ్మదంబుగాఁగ సప్తర్షిగణము నా, యందలంబు మోవ నరుగు దెంతు ఉద్యో. 1-180

2. శిబిక (మేనా) చుట్టును కప్పుండి స్త్రీలు ప్రయాణము చేయుట కుపయోగించునది.

వ. విదురుండు కుంతీ ప్రముఖ కురు స్త్రీజనంబుల నందలంబుల నిడికొని. శాంతి. 1-35

క. సుందరులకు బాలురకును, నందలములు వేసడములు, నాయితములుగాఁ గందక కుందక చనువిధ, మొందఁగ సమకట్టెఁడు. మౌస. 137

సామాన్యముగా నేఁటికాలమున 'పల్లకి' యనఁబడు వాహన విశేషమును వివాహకాలమునం దుపయోగించుట అక్కడక్కడ గలదేమో. పూర్వము బాల్యవివాహములు జరుగు సమయములందు ఈ పల్లకిని నూతనవధూవరు లెక్కి యూరేఁగెడివారు. ఇప్పుడు వీని స్థానము కారు లాక్రమించినవి. మున్ను పల్లకిని వివాహకాలమందే యుపయోగించెడివారు. మేనా యనునది ప్రక్కలు, తలుపులతో మూయఁబడి యుండును గాన దీనిని స్త్రీలే యెక్కు

వగాఁ బ్రయాణసాధనముగా నుపయోగించెడివారు. అందలములు వాడుకలోనుండి తొలఁగినవి. కాని యవి మేనాకంటె నెత్తుగా నుండి ప్రక్కలు తలుపులతో మూయఁబడక యొక రకము, మూయఁబడి యొక రకము రెండు విధములుగానుండి లోపలఁ గూర్చుండు ఒక కుర్చీవలె నేర్పాటు చేయఁబడి యుండును. ప్రస్తుతపు పల్లకీలే తిక్కన చెప్పియుండెననిన నట్టివాని యందు రాచస్త్రీలు పయనించుట యసంభవము. కావున మేనా వంటివే భారతకాలమునాఁటి యందలములు కావచ్చును. కనుక 'అందలము' అనిన 'మేనా' అనుట చెల్లునుగాని నేఁటికాంపుల పల్లకీ మాత్రము చెల్లుట పొసఁగదు.

ప్రస్తుతపు జీపులవంటివి పురుషు లెక్కు అందలములు. కారుల వంటివి స్త్రీలెక్కు అందలములు.

స్త్రీ లుపయోగించు అందలములలో భార్యాభర్తలు పయనించుటయు గలదు.

వ. పాండవాగ్రజుఁడు పాండురాజాగ్రజు నతని దేవిం బ్రభూతాందోళికారూఢులంజేసి పురస్కరించుకొని. శాంతి. 1-౪౮0

అందలి దే. విశ (అందులనుండి యేర్పడిన విశేషణము) అందున్న

వ. అందలి విప్రు లెదురువచ్చి కాంచి. ఉద్యో. ౩—147

వ. ఇందలి యందలి బంధుమిత్త్రసహాయ జనంబులు గలసి.

ఉద్యో. 1—377

వ. గంధమాదనమందలి కొలనికిం జని ఆది. 1-38

అందాఁక దే. అవ్య.

అంతవనుక, అంతవఱకు

తే. ధరణి యెందాఁక నుండు సుస్థిరత నీదు, కీర్తి యందాఁక నతుల యస్ఫూర్తి దాల్చి, శాంతి. 2-148

అందించు దే. క్రి. సక. ప్రేర

కలిగించు, కలుఁగజేయు

వ. ఇట్లు ప్రచండమూర్తియై మధ్యందిన మార్తాండుడుంబోలె వెలింగి విహ్వన్నుండు వియచ్చరుల కచ్చెరువందించె. ద్రోణ. 4-302

క. విను పౌరుషమును దైవము, నన రెండును గార్యఫలము నందింపంగ నెట్టన కారణములు గావున, జననాయక సదృశములు విచారింపంగన్. అను. 1-142

అందిచ్చు దే. స. క్రి.

అందించు, పొందించు, చేర్చు, ఇచ్చు, అందఁజేయు.

క...జమ్మివెసం బ్రాఁకి విడిచి చావము నా కందిమ్మనుడు. విరా. 4-112

అందియ వై. వి. (సం. అందుకః) (రూపాం) అందె

అందె, స్త్రీల కాలి నగ.

తే. అందియల మొరవంబున కరెగుదెంచి, పోది రాయంచ రయమునఁ బోవు నవ్విధంబు విరా. 4-26

అందియిచ్చు దే. స. క్రి.

1. చేతికిచ్చు

వ. అప్పొలతి హర్షముఁబొందుచు నందియిచ్చు కాంచన చషకంబు పుచ్చుకొని విరా. 2-102

2. తీసికొని చేతికిచ్చు

వ. ఆంబికేయుండు ప్రసన్నవదనుండగుచుం బ్రతిష్ఠితంబులయిన కలశంబులలో నుజ్జ్వలంబగు నొక్కటి ధౌమ్యుండందియీ నెత్తి యాభూపోత్తము నభిషేకించె. శాంతి. 1-375

అందు[1] అవ్య. ద్రు

1. దానియందు

ఉ. ఆదరణీయసార వివిధార్థగతి స్ఫురణంబు గల్గి యష్టాదశ పర్వ నిర్వహణ సంభృతమై పెనుపొందియుండ నం, దాది దొడంగి మూఁడు కృతులు. విరా. 1-6

2. వానియందు

క. విను సుమతి విషయములం దనురక్తి గలిగెనేనిఁ బొందఁడు దుదకం
బులఁ బొంతని విసరుహపత్రము చాడ్పున. శాంతి. 5-527

3. వారియందు

వ. ఇరువురయందు భోగేచ్ఛ సలిపి,
సీ...అయ్యిరువురయందు భోగేచ్ఛ సలిపి, యం ధపత్యంబు వడ
యుదు నని తలంచి. సభా. 1-135

4. వానిలో

సీ. విబుధుల పండ్రెండు వేలేండ్లు సనునంత, నాలుగుయుగములు నోలి
నడచు, గృతయుగంబున కందుఁ జతురంశకములు.
శాంతి 5—46

5. వారిలో

వ. నేన పెద్ద నేన పెద్ద నని తమలో నిద్దఱును వివాదంబుసేసి ప్రహ్లా
దుపాలికిం జని రందు సుధన్వుండు ప్రహ్లాదున కిట్లనియె.
సభా 2—289

6. ఆ ప్రదేశమునందు - అచ్చోట

ఉ. తమ్ములు ధౌమ్యుఁడున్ సతియుఁ దా నరదంబులతోడఁ గ్రోశ
మాత్ర మెక్కి చోటి కల్లఁ జని ధర్మతనూభవుఁ డందు నాఁటిరే,
యిమ్ములఁ జల్పి వేగుటయు విరా. 1-68

7. అక్కడకు, అచ్చోటికి

వ. అట్లు గాన కదా యే నందు రా నని పలికి మఱియును.
ఉద్యో. 4—51

8. దెస, వైపున, పక్షమున

వ. అప్పుడు నీయందుఁ జేయంగల సైనికులు సూచి తత్తేజోవిశేషం
బునం జూడ్కులు మిఱుమిట్లు గొన వెలవఱచి. కర్ణ. 8-207

9. సప్తమీ విభక్తి ప్రత్యయము

వ॰ నిషధాద్రియం దనిమిషపతి ప్రచ్ఛన్నసంచరణమున వర్తించుట యును. విరా. 1-54

10. వలన - పంచమీ విభక్తికి బదులు

వ...వాని యిచ్చు ధనంబుకంటె వాయం బధికధనంబు గొనిపొమ్ము. ఆది. 2-192

11. చేత - హేత్వర్థమునఁ దృతీయకు బదులు

క. ఇందీవర లోచనస్త్రీయం దే నభినందితాత్మనైనట్టులు, నందనుల యందుఁ బౌత్రుల, యందును నభివంద్యవగుమ యని దీవించెన్. ఆది. 8-6

12. ఒద్ద, సమీపమున

వ. ఇవ్వర్షాకాలంబు మాయొద్దనుండి చాతుర్మాస్యంబు సేసి మమ్ముం గృతార్థులం జేయుండు. ఆది. 8-180

వ. ఆ పర్ణాదులవలన నిన్నెఱింగిన దానవై నిన్నిట రావించు నుపాయంబు దలంచి యెల్లి దమయంతీ ద్వితీయ స్వయంవరం బగునని ఋతుపర్ణునందుఁ బ్రకాశింప సుదేవుం డను బ్రాహ్మణుం బుత్తెంచితి. అర. 2-213

13. నిర్ధారణ షష్ఠి—లో

మత్తకోకిలము...ఈతని బుద్ధి మీ, రేవగింపక చేకొనుం డిది యెల్ల యందును ధర్మనిర్ధారణ మొక్కని కేర్పరింపఁగ బ్రహ్మకైనను బోలునే. సభా. 2-236

14. తచ్ఛబ్దార్థకము

(అది - అవి - వాఁడు - వారు - ఆమె మొ. వానిని దెలుపును)

ఇది ఈ సందర్భమున సర్వనామముగానయి విభక్తి ప్రత్యయము లను దీసికొనును.

క. అని భీష్ముఁడు వెండియు నిట్లను నా పన్నిరువురును ధరాధిప యోగ్యత్వ నిరూఢులెల్ల కర్మంబున కొరసుఁ డందులోన ముఖ్యం డరయన్. అను. 2-255

15. క్రియాజన్య విశేషణ పూర్వకముగా నుండును.

క. దొరకొననిదానిఁ గోరక, దొరకొనినందును మమత్వతుష్ట హృదయతం, బొరయక- అను. 4-244

(దొరకొనినందు : లభించిన దానియందు)

క. వినఁ జూడంబడునం దెల్లను సమతం బరముఁ గనుచు.

శాంతి. 6-285

(చూడంబడునందు : చూడఁబడుదానియందు)

అందు[2] దే. స. క్రి.

1. పొందు.

వ. వానియందు మీకుం జాడం బోలినయెడఁ దగిన చందంబున నిలుచువారముగాక యనినం బ్రియమంది ధర్మనందనుం డిట్లనియె,

విరా. 1-62

2. అనుభవించు

సీ. చ్యవనుని వాంఛకు సంయాతినందన, యిడుమలఁ గుడవదె యడవిలోన, రాఘవుతోడ నరణ్యవాసము సేసి సంతాప మందదె జనకతనయ.

విరా. 2-234

3. కలుగు, ఒదవు.

ఉ...అ సమి,త్కేళి వియచ్చర ప్రతతికిన్ వెఱఁగందఁగఁ జేసె నెంతయున్.

విరా. 3-184

4. అంటు, తాఁకు, స్పృశించు.

మ. అటమిన్నందిన యట్టివాని పొడ వెంతన్నట్లు ఫాలాక్షు నె,క్కటికయ్యంబున.

ఉద్యో. 2-174

అక. క్రి.

5. చేతికిఁజిక్కు, చేతికి నందుఁబాటులో నుండు.

క. చనుఁ జనదని చూడక యం,దని మ్రాకుల పండ్లు గోయఁ దలఁచుట హితమే.

విరా. 2-58

6. ప్రాప్తించు-లభించు-సిద్ధించు.

తే. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య,సారమూర్తి దమము దమ

సార మనఘు,లార మోతు మీ పరిపాటి గారవమున నాదరించు జనఁబుల కందు ముక్తి. శాంతి. 5-560

ఉ... లో,ధానుగతిన్ విమోక్షపద మందదు సంగముఁ కల్మి నెమ్మె యన్. శాంతి 5-560

7. గ్రహించు, తీసికొను, స్వీకరించు.

తే. గ్రాసమాచ్ఛాదనంబు దక్కంగ నెవ్వఁ డర్థి నెయ్యది యిచ్చినే నంది లేక, వారధోటి యగుచు నమస్కార సఖ్య నుతి నిరాకృతి రహితుండై యతి వెలుంగు. అశ్వ. 2-172

శ్లో. గ్రాసాదాచ్ఛాదనా దన్యన్న గృహ్ణీయా త్కథంచన.
యావదాహారయేత్తావ త్ప్రతిగృహ్ణీత నాధికమ్.
సం. భా. అశ్వ. 46-88 (నిర్ణయ)

అందుల దే. అవ్య.

1. అందు (సప్తమీ విభక్తి ప్రత్యయము)

2. ఆ చోటు

చ. అనవుడు నక్కిరీటి దగ నయ్యదువంశవరేణ్యుతోడ నిట్లను నటులేనిఁ బోవలయు హస్తిపురంబున కిత్తెఱంగు నెప్పిన నిను ధర్మనందనుఁడు ప్రీతిగ నందుల కన్చిపుచ్చు. అశ్వ. 3-4.

క. ఏ నెఱుఁగ నిన్ను నెక్కడి, దానవు మిన్నకయ యనుచితంబులు పలుకం,గా నేల యరుగు మంబురుహానన, యెందుండివచ్చి తిందులకు వదిన్. ఆది. 4-76

అందోలు సర్వ. బహు.

అందఱు

క... భీము నకు నం,దోలుఁ గీడ్పడఁదొరఁగి రుద్ధతులు రాజసుతుల్.
ఆది. 5-164

సీ. కూరులు ధృతరాష్ట్రసుతులు దుర్యోధనాదులు దురాధర్షులం దోలును మనకు. అర. 1-269

ఆ. అన్యథాకరింప నలవిదయే యనిన నం,దొఱకు నిట్టు లనియె ద్రుపద
విభుఁడు, ఆది. 7-252

అంధకారము సం. వి. అ. పుం.

చీకటి

వ. అవులవులం ఱను నంధకారబు దూరంబులయందును లేకునికి. విరా. 2-240

అంధకారాతి సం. వి. ఇ. పుం.

శివుఁడు. అంధకుఁడకు రాఘసునకు శత్రువైనవాఁడు.

వ. అంధకారాతి యిట్లనియె. అను. 5—161

అంధకారి సం. వి. ఇ. పుం.

శివుఁడు. అంధకుఁడను రాక్షసునకు శత్రువైనవాఁడు.

తే... వేఁట నెపంబున నంధకారి, గదలె. అర. 1-300

అంధకాసురుఁడు సం. వి. అ. పుం.

అంధకుఁడను పేరుగల రాక్షసుఁడు. చూ. అంధకుఁడు.

వ. అయ్యంధకాసురభంజను కతంబునం గడింది పగ అడంసుదురు. ద్రోణ. 5-428

అంధకుఁడు1 సం. వి. అ. పుం.

ఒక యాదవుఁడు. ఇతని పేర అంధకవంశమని యొకానొక యాదవుల తెగకుఁ బేరు వచ్చినది.

వ. ఇతని వంశునంగాదె యదు భోజాంధక వృష్ణి సంజయ కేకయ ప్రభృతి భూపతి ప్రకరంబు ప్రశస్తపథంబునం బ్రవర్తిల్లు చున్న యది. ఉద్యో 1-335

ఇతఁడు యుధాజిత్తుపుత్రుఁడు. క్రోష్టునకుఁ బౌత్రుఁడు. అంధక వంశమునకు మూలపురుషుఁడని అప్పు నిఘంటువునందును సూర్య రాయాంధ్ర నిఘంటువునందును గలదు.

భాగవత విష్ణుపురాణ హరివంశాదులను బట్టి చూడ క్రోష్టుకు యుధాజిత్తను తనయుఁ డున్నటుల, నతనికొడుకే అంధకుఁ డైన టులఁ గానరాదు. పైఁగా క్రోష్టునకు అంధకునకు మధ్య నెన్నిహో తరములు గడచియుండ క్రోష్టుపౌత్రత్వ మంధకున కెట్లొసంగిరో తెలియదు. అంధకుని తండ్రి సత్త్వతుఁ డని పై సాత్త్వికపురాణ వచనముల వలన విశదమగుచున్నది.

అంధకుఁడు

- కుకురుపు
  - ధృష్టుడు
    - కపోతరోముఁడు
      - తైత్తిరుఁడు
        - పునర్వసుఁడు
          - అభిజిత్తు
            - ఆహుకుఁడు (భార్య కాశీరాజాత్మజ)
              - దేవకుఁడు
                - 1. దేవవంతుఁడు
                - 2 సుదేవుఁడు
                - 3. ఉపదేవుఁడు
                - 4. దేవరక్షితుఁడు
                - 5. దేవకి
                - 6. శాంతి
                - 7. దేవ
                - 8. సుదేవ
                - 9. దేవరక్షిత
                - 10. వృకదేవి
                - 11. ఉపదేవి

                  (5–11) ఈ యేడ్వురు వసుదేవుని భార్యలు
              - ఉగ్రసేనుఁడు
                - 1. కంసుఁడు
                - 2. న్యగ్రోధనుఁడు
                - 3. సునాముఁడు
                - 4. గుహ్యుఁడు
                - 5 శంకుఁడు
                - 6. భూమిపుఁడు
                - 7. రాష్ట్రిలుఁడు
                - 8. సుతనుఁడు
                - 9. అనాధృష్టుఁడు
                - 10. సారసుఁడు
                - 11. పుష్టిమంతుఁడు
                - 12. కంస
                - 13 కంసపల
                - 14 సుతనువు
                - 15. రాష్ట్రి
                - 16 గుహ్యా
                - 17 పాలిక

                  (12–17) ఈ యార్వురు వసుదేవుని తమ్ముని భార్యలు
            - ఆహుకి (అవంతీశ్వరు భార్య)
- భజమానుఁడు (ఇతని కుటుంబము కృతవర్మకు సంబంధించినది)
- శుచి
- కంబళబర్హిషుడు

అంధకుని నుండి యాహుకుని వఱకుఁ జెప్పఁబడినది సంక్షిప్త క్రమమని పురాణములు పలుకుటచే, బెక్కుతరములు గడచి యుండవచ్చును. ప్రధాన పురుషులనే పురాణములు పేర్కొనియుండవచ్చును.

అంధకుఁడు[2] సం. వి. అ. పుం. ఒక రాక్షసుఁడు.

వ...అంధకారాతి యిట్లనియె. అను. 5-191

అంధుఁడు, ఆంధకుఁడు దైత్యులు, ఇంద్రునిచే నిర్జింపఁబడిన పుత్రులు గల దితి శోకసంలగ్నమానసయై కశ్యపుని దేవతలకు అవధ్యుండగు నొక తనయుని బ్రసాదింపుమని ప్రార్థించెను. అప్పుడు కశ్యపుఁడు దితికి నీతనయుఁడు రుద్రునిచేఁ దక్క తదితర దేవతలచేఁ జావఁడని వరమిచ్చెను. దితి యంగుళ్యోదరదేశమునుండి పుత్రుఁడు జన్మించెను. అతనికి వేయిచేతులు వేయితలలు రెండువేలకన్నులు రెండు వేల పాదములు గలవు. గ్రుడ్డివాఁడు గాకుండినను గ్రుడ్డివానివలె నతఁడు నడుచుటచే అంధకుఁడని పిలువఁబడెను.

శ్లో- సుప్రజ్ఞ త్యాంధవద్యస్మా దనంధోఽపి హి భారత,
తమంధకోఽయం నామ్నేతి ప్రోచు స్తత్ర నివాసినః.

హరివంశము 145 అధ్యాయము.

ఎవ్వరిచేఁ జావనని గర్వముతో నెవ్వరిని లెక్కచేయక సుందరులగు స్త్రీ లెక్కడనున్న నక్కడనుండి పట్టి తెప్పించుచుండెను. ఇతరుల ధనమపహరించుచుండెను. అతఁడు స్వర్గమునుండి పారిజాత వృక్షమును హరించికొని పోవుచుండ శివుఁ డీతని జంపెను. మత్స్యపురాణమును బట్టి అంధకుఁడు కామాంధుఁడై భూమికే తెంచిన పార్వతి విహరింప బోఁగా శివుఁడు త్రిశూలముచేఁ జీల్చివైచెననియు మరణసమయమున నతఁడు శివునియెడఁ బ్రపత్తిచేయుటచే శివుఁ డాతనికి గణస్థాన మొసఁగె ననియుఁ దెలియుచున్నది.

అంధత సం. వి. ఆ. స్త్రీ

గ్రుడ్డితనము, కన్నులు గానరాకపోవుట.

క. ఆ ధృష్టద్యుమ్నాదులు, క్రోధాంధత నడరి. కర్ణ. 2-846

అంధతమసము సం. వి. అ. న

దట్టమైన చీఁకటి.

క. గంధర్వులను వెసఁబున, సంధతమనగూఢవృత్తి ననిల సుతుఁడు గ ర్వాంధమతి యైన సూతు స,బాంధవముగఁ జంపెఁగాక పరులకు వశమే! విరా. 3—116

అంధము సం, విణ. (అ. ఆ. అ)

1. గ్రుడ్డిది, కన్నులు కనఁబడకుండఁ జేయునది, వివేకము తొలఁగినది.

క, బంధు శతంబులు శౌర్యమ,దాంధము లై విరా. 1—325

శా. గర్వాంధప్రతివీరనిర్మథన విద్యాపారగుల్ విరా. 2—55

సం. వి. అ. న.

క...అంధమయ్యె జగంబుల్ అర. 3—25

అంధీభూతము
అంధీభూతుఁడు } సం. విణ (అ.ఆ.అ)

గ్రుడ్డియైనవాఁడు, గ్రుడ్డితనముఁ బొందినవాఁడు.

శా...బం,తేపో తమ్ముఁ గపిధ్వజప్రభల యంధీభూతులం జేయవే

ఉద్యో. 1-321.

శా. త్రేతాద్వాపరసంధి నుద్ధత మదాంధీభూత విద్వేషి జీ,. మూతో గ్రత్వసనుండు రాముఁ డలుకన్ ఆది. 1-28

అంధుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. గ్రుడ్డివాఁడు

చ...అంధుఁడు దీనుఁడు వృద్ధు నైన యీ, నృపు నరయంగఁ బాండ వులు నీవును ముక్తులుగారె యొమ్మెయిన్ శల్య. 2—323

విణ

2. వివేకము లేనివాఁడు, వివేకము లేనితనము గలది.

వ- పీ, డిప్పుడు పాండవాగ్రజుని బాధించినం గ్రోధాంధుండవై యది మఱచితి కర్ణ. 2-214

ఉ. వచ్చు మదాంధవృత్తి ననివారణ నొక్కఁడు నాట్యశాలికిం.
విరా. 2-279

అంధ్యము సం. విణ (అ. ఆ. అ)

గ్రుడ్డియైనది. వివేకము కోల్పోయినది.

కం. వింధ్యాద్రి వోలె నాప్రతి,వింధ్యుఁ డచరితోగ్రమూర్తి వెలయ నిలిచి ద,ర్పాంధ్యమతి నడరి దీప్తాఁవంధ్యాస్త్రము లక్కుమారు పై గిలిపెన్
ద్రోణ. 5-170

వి. అ. న.

అంధత్వము. కన్నులు తెలియకుండుట

ఉ...కృష్ణ నీ,విక్కడ కేల వచ్చితివి హీనవివేకుఁడు దుర్మదాంధ్యముం, దక్కనె... సుయోధను డుర్వి యిచ్చునే
శల్య. 1-357

వ. చాపాచార్యనందనుండు మేనెత్తుట జూత్రిల్లి మోహాంధ్యం బుతోఁ గలసి యునికిం జేసి.
సౌప్తి. 1-202

అంపకోల దేశ్య. వి. సమ. (అమ్ము+కోల=అంపకోల)

బాణ విశేషము అమ్మసీ నకును కోలకును ప్రత్యేకముగా బాణమను నర్థమునఁ బ్రయోగములు గలవు.

అమ్ము : సీ. పల్వింట మంటలు గ్రమ్మ నమ్మెయుటయున్
కర్ణ. 1-118

కోల: క...పదియుఁ బదేను నుచ్చిపోయెం గోలన్
విరా. 5-82.

అంపకోల విశేషమేమో విచారింపవలసి యున్నది.

కోల పొడవైనది (గడవలె)

పొడవై సునిశితమైన బాణము—అంపకోల యని చెప్పవచ్చును (కోలవంటి యమ్ము అని యర్థమిచ్చును)

క. అవ్వీరుని వాలంపలు, క్రొవ్వు నడఁచి తనదు నంపకోల లడ

రఁగా, నవ్వసుధాధిపుఁ డల్లని, నవ్వాలయుఁగ మూలుకొనె ఘృణా

రహితుండై శల్య. 1-248

ఇందున వాలంపఱకుఁ బ్రతిగా నంపకోలలు చెప్పంబడినవి. కావున అంపకోల వాలమ్ము అనియే నిర్ధారింపఁదగినది.

అంపకాలువ దే. వి. సమ.

బాణముల ప్రవాహము

సీ...అన్నరుఁడు వా,లంప కాలువ లోలి నడరించుటయు.

భీష్మ. 3-234

అంపతాఁకు దే. వి.

బాణము తగులుట

సీ...ఒక్క, యాఁబెయ్య యుటికి నా యజ్ఞానమున నంప, తాఁకునఁ గూలుడు. కర్ణ. 2-90

అంపపాన్పు దే. వి. సమ.

బాణములతో నేర్పడిన శయ్య

క. రవిఁ గొల్చి యుత్తరాయణ, మవువంతకు నంపపాన్పునం దిట్లు మహో,త్సవ లీల నిలుతు. భీష్మ. 3-423

అంపవెట్టు దే. వి. సమ.

బాణముపోవునంత పరిమితిగల దూరము

వ...పతిత శేషఁబగు వబ్బలం బిరుగెలంకులం దోలఁగి యంపవెట్టు నేం కవుల సని చూచుచుండె. ద్రోణ. 4-228

అంపపొది దే. వి. సమ.

1. అంబుల పొది — తూణీరము

ఆ. అంపపొదుల నిగుడు నంబు వితానఁబు, దీప్రమరకతముల దీధితులుఁగ, దాటిమియును బెఁపుఁ దనకు నైజములుగ, విజయు రోష తా।ది వెడలి వెలిగె. భీష్మ. 1-106

2. బాణముల కట్ట

వ. జమదగ్ని మహాముని క్రీడార్థియై శరాసనంబు ధరించి రేణుకాదేవి బాణంబుల కట్టఁగొని తనతోడం జనుదేర నివాసంబు వెడలి యొక్క బయల నయ్యంప పొది నిలువవైపించి దూరాపాతనం బాచరింప నక్కుసుమ కోమలి యమ్ము లేఱుకొని వచ్చి యిచ్చు చుండు. ఆను. 3—255

3. బాణముల సమూహము

తే. పలక పఱియలుగాఁ జేసి యలుఁగు దునిమి, యొడల వాలంపపొది నింప నొల్లఁబోక. భీష్మ. 3–28

అంపబలువు దే. వి. సమ.

బాణములయొక్క శక్తి — బాణాధిక్యము

సీ...అర్ధానవేంద్రుని యంపబలువు, చేత నతండు మూర్ఛిల్లి.
ద్రోణ. 3—259

అంపమూడమంచు దే. వి. సమ.

బాణముల సమూహముచే నేర్పడిన దట్టమైన మంచు.

తే. అర్జునుఁడు గవియించిన యంపమూడ,మంచు దళముగఁ గప్పిన మార్గణాంశు,జాలముల వెస విరియించె శాంతనవ ప,తంగుఁ డుద్ద్యోతమాన ప్రతాపలీల. విరా. 5-169

(మూడు మంచు — అని పాఠాం)

అంప మూడుమంచు - బాణములచే నేర్పడు (కలుగు) మంచు.

అంపమొత్తము దే. వి. సమ.

బాణముల సమూహము

మ...స,త్వరుఁడై యేసి రథంబుగూడఁ బొదివెన్ వాలంపమొ,త్తం బునన్. భీష్మ. 3–254

అంపఱ దే. వి

బాణసమూహము

తే- భీష్మునంపఱ కోర్వక వెల్లగిల్లి — భీష్మ. 1-287

క. గురుసుతు బెడిదపుటంపఱ, నరనారాయణులు నొచ్చినన్. — భీష్మ. 2—305

"అంపఱయనంగ శరసమూహంబు దనరు"- — ఆంధ్ర భాషార్ణవము. 2—218

అంపవాన దే. వి. సమ

బాణ వర్షము

ఆ. అతఁడు గాండివమున నడ్డసాళులు వైవ, దురుల నంపవాన గురి యుఁగాని — విరా. 4—197

అంపవెలి దే. వి. సమ.

బాణప్రవాహము

క. కవిసినఁ గడంగి యేనును, గవియించితి నంపవెల్లిఁ గడుఁగ్రూరత — ఉద్యో. 4—342.

అంపవెల్లువ దే. వి. సమ.

బాణప్రవాహము.

సీ. అర్జునుం డడరి ద్రోణాచార్యు మూఁడునా, రసముల నేసియు గ్రంపుటంప, వెల్లువ వఱపిన, — భీష్మ. 8—218

అంపసెల దే. వి. సమ

బాణముల సెలయేఱు

క. ఆతతబలుఁ డగు భీష్ముని, చేతిబలువు ద్రోణు నంపసెల లవియు టయు, జూతు రటు రందు. — ఉద్యో. 4—192

అంపసోన దే. వి. సమ

బాణవర్షము

క. విజయుం డను శైలము గల, శజధారాధరము గప్పె శరవృష్టి మహా, ద్విజు నతఁ డేయక కడున, క్కజముగ నయ్యంపసోన గ్రక్కున మాన్పెన్ — ద్రోణ. 2—76

అంపు దే. స క్రి.

పంపు - అనుచు - పనుచు - సాగనంపు

చ. అడవికి నేఁడు నాఁడు మము నంపఁగనెంతయు దవ్వు వచ్చిన,ప్పుడు
ఉద్యో. 3-185

అంబ[1] సం. వి. ఆ. స్త్రీ.

1. తల్లి, జనని

క. నాతోడి ప్రేముడింగడు, నాతురయై యెదురుచూచు నంబకుఁ
జేతు, ప్రీతిగఁ జని. విరా. 4-81

ఆ. వచ్చి పోయి చూచువాఁడుగా కిదుమలఁ, బడుసె తల్లివోలెఁ బట్టి
తోడ, దండ్రి చెప్పు నిట్లు ధర్మశాస్త్రంబులు, నంబ గౌరవమున
నధికయగుట. శాంతి. 5-274

2. గౌరవార్థకమునందు స్త్రీ ప్రత్యయంబగు 'అమ్మ' పై ననుప్రయుక్తం
బగు.

సీ. మజ్జనకుండు సమ్మాన్య గౌతమ గోత్ర, మహితుండు భాస్కర
మంత్రి తనయుఁ, డన్నమాంబాపతి. విరా. 1-10
(అన్నమ్మ—అన్నమ + అంబ = అన్నమాంబ)

3. పార్వతి

ఉ...అం,బా దయితుండు దృఙ్మహిత ఫాలుఁడు లోలుఁడు భక్తి
యుక్తికిన్. ద్రోణ. 5-425

4. ఒక నది - మత్స్యదేశమునఁ బ్రవహించునది.

వ. (భాగీరథి శాపమువలన అంబ) ... ఒక్కవాఁడు నిజవ్రత ఫలం
బులో సగంబున నంబయను పేర నదియై యమ్మండలంబునం బరఁగి
ఉద్యో. 4-364

అంబ[2] సం. వి. ఆ. స్త్రీ.

కాశిరాజు కూఁతులలోఁ బెద్దది, అంబిక, అంబాలిక ఈమె చెల్లెండ్రు.
ఈ అంబా చరిత్రము సంస్కృతాంధ్ర భారతములలో రెండు
తావులఁ గలదు. ఒకటి ఆదిపర్వమున భీష్ముఁడు తన సోదరునికి

వివాహము సేయు సందర్భమున — రెండవది యుద్యోగ పర్వమున. కృష్ణ దౌత్యానంతరము శిఖండితోఁ దాను బోరకుండుటకుఁ గల కారణమును భీష్ముఁడు దుర్యోధనున కెఱింగించు వట్లను—

కాశీరాజు తన కూతురైన అంబ, అంబిక, అంబాలిక అను వారలకు స్వయంవరము చాటించుట, భీష్ముఁడది యెఱింగి బలాత్కారముగా వారి ముప్పురను తోడితెచ్చుట — ఎదురైన సాళ్వాదుల నందఱ నోడించుట — అంబ తాను సాళ్వుని వరించితినని చెప్ప భీష్ముఁడామెను సాళ్వునియొద్దకుఁ బంపుట సాళ్వుఁడామెను బరిగ్రహింప నిరాకరించుట. అంబ భీష్మునిపైఁ బగసాధింపఁ దలచి తపస్సుచేసి, శంకరుని వరప్రభావమువలన ద్రుపదునకు శిఖండియై పుట్టుట యను నవి రెంట భేదము లేని కథాంశములు.

తెలుఁగు భారతమున ఆదిపర్వమునందు అంబ కోరికపై భీష్ముఁడంబను వదలివైచినంత వఱకే గలదు వావిళ్ళవారు వేసిన సంస్కృత భారత ప్రతియందును నంతమాత్రమే కలదు. బహుశః నన్నయగా రాంధ్రీకరించిన ప్రతి వావిళ్ళవారు వేసిన ప్రతిగాని దానివంటి ప్రతిగాని యైయుండునేమో. దాక్షిణాత్య ప్రతియని ముద్రింపఁబడిన సంస్కృత భారతప్రతిలో ఆదిపర్వమున ఉద్యోగపర్వ కథలో లేని విశేషాంశమున్నది. అది యేదన—

భీష్మునిచేఁ బంపఁబడిన యంబ సాళ్వుఁజేరి యతనిచే నిరాకరింపఁబడి విచిత్రవీర్యునకుఁ బెండ్లి సేయుమని భీష్ముని బ్రార్థింప మఱల వచ్చినది. భీష్ముఁ డామెకుఁ గాదని చెప్పి పంపెను. ఆమె మఱల సాళ్వునిజేరి గ్రహింపుమని ప్రార్థించెను. సాళ్వుఁడు మఱల నామెను దిరస్కరించి పంపెను. ఆమె మఱల వచ్చి భీష్మునే పెండ్లాడుమని ప్రార్థించెను. భీష్ముఁడు కూడదనెను. ఇట్లు తిరుగుటలో ఆఱు సంవత్సరములు గడచినవి.

అప్పటికి అంబకు విసుఁగు జనించి 'బాహుదా' నదీతీరమున ఘోరనిష్ఠతోఁ బది రెండు సంవత్సరములు తపము చేసినది. అప్పుడు

కార్తికేయుఁడు (కుమారస్వామి) ప్రత్యక్షమయి యొక పుష్కర మాలికనొసఁగి 'అంబా! దీని ధరించినవారు భీష్ముని నిర్జింతురు. పొ' మ్మని పంపెను. అంత నామె 'యేనృపు డామాలిక ధరించి భీష్ముని వధించునో వాని భర్తగా వరింతు' నని యెల్లదేశము లైదు సంవత్సరముల కాలము త్రిమ్మరి యెందును రక్షకునిగానక పాంచాల దేశమున కరిగి ద్రుపదుని శరణుఁ జొచ్చినది. ద్రుపదుఁడును గాంగేయు భుజబలంబునకు వెఱచి యంబను రక్షింప నియ్యకొనకుండుటచే నామె యా మాలిక నాతని మందిరద్వారమున వైచి పరువెత్తఁబోయెను. ద్రుపదు డద్దానిగొని 'అమ్మా, తీసికొని పొమ్ము మాలిక'నని వెంబడించెను. ఆమె 'ఇది తీసికొని పాఱవైచితిని భీష్ముని తోడి విరోధము తప్పదని కార్తికేయుని యాజ్ఞ' యని పలికి యెటకేనిం జనియెను. ద్రుపదుఁ డనివార్యమైన భీష్మ వైరమునకుఁ గుందుచు శంకరుఁ గూర్చి తపముసేసి భీష్మవధకు గారణుఁడగు శిఖండిని గనియెను.

ఈ కథాంశమంతయు ఆ భారత ప్రతియందు సైతము ఉద్యోగ పర్వమునఁ గానరాదు.

అన్ని సంస్కృత భారత ప్రతులయందును ఉద్యోగ పర్వమునఁ గల విశేష కథాంశమేమన :— అంబ పరశురాముని శరణుఁ జొచ్చుట, భీష్మ పరశురాముల యుద్ధము—పరశురామ పరాజయము, వసువులు శాంతి గలిగించుట, అంబ తపోవనమునకు వెడలుట. తపస్సు చేయు నంబకు జాహ్నవి, యేఱయిపొమ్మని శపించుట.

(చూ. ఆంధ్రభార. ఉద్యో. 4-343, 346)

తన తపఃప్రభావమున సగమేఱయి యంబయను నదిపేర నంబ మత్స్య దేశమునఁ బ్రవహించుట, శివప్రసాదమున నంబ శిఖండియై జనించి భీష్ముని జంప వరము పొందుట. అంబ దేహత్యాగము సేసికొనుట.

యథామూలముగాఁ దిక్కన యుద్యోగ పర్వాంతర్గత కథాంశములను దెనిఁగించెను. నన్నయాంధ్రీకృతాది పర్వాంతర్గత కథాభాగమునఁ బై యంశము లేకపోవుటవలన ఉద్యోగపర్వమందుఁ జెప్పబడిన—

"అట్టియెడ ద్రుపదుఁ డనపత్యయగు తన మహిషి విషాదంబుల దీర్పం దివురుటను గాంగేయుతోడి రోషంబునను శివుని నుద్దేశించి తపంబుచేసిన" — ఉద్యో. 4-369 – అను వచనంబున కాకరంబు తెలుఁగు భారతంబునఁ గానరాకున్నందున కేవల తెలుఁగు భారతము చదువువారికి ద్రుపదునకు భీష్మునిపై రోషమెందుకా యని సందేహము కల్గును.

తిక్కనగారు పుష్కరమాలికా వృత్తాంతము చూచి యుండరేమో చూచిన అంగీకరించి యుందువారే.

ఆది ఉద్యోగపర్వములఁ గల విరుద్ధాంశములు :—

1) ఉద్యోగపర్వమున "బిభేమి భీష్మాత్సుశ్రోణి త్వం చ భీష్మపరిగ్రహః". సం. భా. 145-24 (వావిళ్ళ) అనుదానిబట్టి సాళ్వుఁడు అంబను నిరాకరించుట భీష్మునివలన భయపడియా యని సంశయము గల్గుచున్నది. కాని ఆంధ్రమునఁ గాని, సంస్కృతమున నాదిపర్వమును బట్టిగాని యిది కానరాదు.

2) అంబ తమ్ము సాళ్వుఁడు వరించినట్లును అది తండ్రి కిష్టమైనట్లును ఆదిపర్వమునఁ గలదు.

ఆ. వరఁగ నన్ను సాల్వపతి వరియించినఁ, దండ్రిచేత, బూర్వదత్తనైతి. ఆది. 4-213

శ్లో. మయా సాళ్వపతిః పూర్వం మనసా హి వృతః పతిః
తేన చాస్మి వృతా పూర్వ మేష కామశ్చ మే పితుః
మయా వరయితవ్యోఽభూ త్సాల్వ స్తస్మిన్ స్వయంవరే.
సం. భా. ఆది. 103—56, 57, 58 (వావిళ్ళ)

ఉద్యోగపర్వమున అంబ తన వరణము తండ్రియెఱుఁగక తనకు స్వయంవరము ప్రకటించెనని కలదు.

"మా తండ్రి యెఱుంగక స్వయంవరాలంకారంబు నాకుం జేయించిన కతంబున నింతపుట్టె. ఉద్యో. 4-281

శ్లో. మయా సాళ్వపతిః పూర్వం మనసాఽభివృతో వరః
తేన చాస్మి వృతా పూర్వం రహస్యవిదితే పితుః.
సం. భా. ఉద్యో. 174-6 (వావిళ్ళ)

అథవా పితరం మూఢం యో మేఽకార్షీ

సం. భా. ఉద్యో

సంస్కృతమును బోల్చి చూడని విమర్శకులు స
తిక్కన చూచి యుండఁడని చెప్పుట కీ విరుద్ధ
వచ్చునని యింతగా మూలములతో వ్రాయవల

సమన్వయము :— అంబ రహస్యముగానే సా
వచ్చును. వరించిన పిదప నామె తండ్రి కా
యుండవచ్చును. ఎటఁగియు 'రహస్యవృత్త
కులపరంపరాగతమగు మర్యాదకు భంగములే
ననే వరింపవలయు'నని యాతఁ డామెకు స
యుండవచ్చును. సాల్వుని స్వయంవరమున కా
ఇయ్యది 'మయా వరయితవ్యః' అను మాటచేత
మూఢం' అను తండ్రి తెలివితక్కువదనమున
వరింపవలయునని పట్టుదల పట్టుటచే) నిందిం
తెలుఁగఁబడు చున్నది. కావున కాశిరాజు తెలి
దగు చున్నాఁడు.

అంబకము సం. వి. అ. న

1. కన్ను

స్రగ్ధర. శ్మాపాలశ్రేణీ విశాలాంబక కుముద
చంద్ర, శ్రీలీలా గాఢకాంతి స్మితవదన రుచిస్ఫీతు

సీ... నా యంబకము - తే - నీవు మూయంగఁ ది
చయముఁ గప్పిన భూతముల్ భయముఁ బొందె.

2. బాణము

వ. ఇంద్రాగ్ని వాయు వరుణ దైవత్యంబులగు
దేసిన నరుండును దత్తద్దేవతాకంబులగు నంబ
ములు వేయుచు వచ్చె.

అంబరచరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆకాశమునందు సంచరించువాఁడు.

చ. అనిమిషదానవాంబరచరాదికజాతులనెల్ల. విరా. 1-167

అంబరతలము సం. వి. అ. పుం. న

ఆకాశము, ఆకాశప్రదేశము

తే. వేగుటయుఁ జుక్కలన్నియు విరిసి విశదభాతిఁ జెలువొందెఁ
బూడ నంబరతలంబు. విరా. 2-289

ఇక్కడ 'తలము' శబ్దార్థము చే సూచించును.

అంబరమణి సం. వి. ఇ. పుం

సూర్యుఁడు

వ. తదవసరంబున నంబరమణి యపరరత్నాకరంబు సొచ్చె.
భీష్మ. 8-417

అంబరము సం. వి. అ. న

1. వస్త్రము

చ. అం,బరమునఁ బుట్టినట్టి మలపంకము గారములోన నద్దఁగా,
విరిపిన యట్లు నమ్మిము. శాంతి. 8-864

2. ఆకాశము

వ. వాఁడునుం బనిపూని యంబరతలంబున నదృశ్యాకారుండై వచ్చి
నిలిచె. (తలము స్వార్థమునఁ జేరి శబ్దార్థమునే సూచించును)
విరా. 2-111

3 సున్న, శూన్యము (గణితము)

సీ. అంబర యుగ్మ వసు వార్ధి పరిమితములు. శాంతి. 5-46

4. జగత్కారణము (ఆకాశమువలె అసంగతమైనది కావున 'అంబరము'
అనంబడును)

తే క్షమ యనఁగ నంబరం బనఁగా ధ్రువంబు, నావ నామయ మన
నొప్పి లీనరూప, బుద్ధి నంప్రాప్యమగు తత్త్వమునకు వేద, మానిత
బ్రాహ్మణులకు నమస్కరింతు.' శాంతి. 5-345

అంబరయుగ్మవసువార్ధులు సం. వి. సమ. బహు

4820 అను సంఖ్యను దెల్పునది,

(అంబర = 0; యుగ్మ = 2; వసు = 8; వార్ధి = 4 — కుడి నుండి ఎడమకు లెక్క) శాంతి. 5–46

అంబరవర్తి సం. విశ. న్ (న్. నీ. న్)

ఆకాశమున సంచరించువాఁడు

చ. అంబవర్తివైనఁ గని. విరా. 1–183

అంబరీష గీతలు సం. వి. అ. స్త్రీ. బహు

అంబరీషుఁడు చెప్పిన ధర్మసూక్తులు చూ. అశ్వ. 2–84, 85,86

అంబరీషుఁడు సం. వి అ. పుం

సూర్యవంశపు రాజులలో నొక్కఁడు. ఇతఁడు షోడశ మహారాజులలో నొక్కఁడుగా లెక్కింపఁబడుచున్నాఁడు.

మనువు తనయుఁడు నభగుఁడు నభగుని కొడుకు నాభాగుఁడు, నాభాగుని తనయుఁడు అంబరీషుఁడు.

ద్రోణ. 2-206; సం. భా. ద్రోణ. 6–4

అంబష్ఠము సం. వి. అ. న

దేశవిశేషము. ఇది ప్రస్తుతము లాహోరు జిల్లా గల ప్రాంతమునఁ బూర్వము గలదు. భారతకాలమున నిది యొక స్వతంత్ర దేశము. దీనిని కర్ణుఁడు జయించి కౌరవసామ్రాజ్యాంతర్గత మొనరించెను. అప్పటినుండి అంబష్ఠ దేశాధిపతి కౌరవ సామంతుఁడయి యుండెను.

ద్రోణ. 1-51

అంబాజన్మము సం. వి. అ. పుం. న. న్. న

ఇది యొక తీర్థప్రదేశము. నారదతీర్థ మని పిలువఁబడును. ఇందుఁ బ్రాణత్యాగము చేసినవారు స్వర్గలోకమును బడయుదురు.

అర. 2-268

అంబాలిక సం. వి. అ. స్త్రీ

కాశీరాజు మూఁడవ కూతురు

భీష్ముఁ డీమె స్వయంవరకాలమున నీమె సోదరులతోఁగూడ బలవంత ముగాఁ దెచ్చి యీమెను యీమె యప్పయగు అంబికను దన తమ్ముఁడైన విచిత్రవీర్యునకు వివాహము చేసెను. ఈమె గర్భమున వ్యాసుని యనుగ్రహమువలన పాండురాజు జనించెను.

ఉద్యో. 4-274

అంబిక సం. వి. ఆ. (స్త్రీ)

1. కాశీరాజు రెండవ కూఁతురు. విచిత్రవీర్యుని భార్య. చూ. అంబాలిక. వ్యాసుని ప్రసాదమున ఈమె గర్భమున ధృతరాష్ట్రుఁడు జన్మించెను.

ఉద్యో. 4-274

2. పార్వతి

తే. అంబికానాథుఁ డిట్లను సతనితోడ కర్ణ. 1-801

3. 'అంబ' అను పదమువలెనే స్త్రీప్రత్యయమగు 'అమ్మ' పైనిప్రయుక్త మయి గౌరవము సూచించును.

సీ. సూర,నార్యునకును బోతమాంబికకును నంద,నుండు

(పోత + అమ్మ = పోత + అమ + అంబిక) అర. 7-469

అంబుకశిక సం. వి. ఆ. (స్త్రీ)

నీటిబొట్టు

సీ. తల్లడం బొందినఁ దన్వికి నవయవం, బులనెల్ల ఘర్మాంబుకశిక లెసఁగె. విరా. 2-106

అంబుజగర్భుఁడు సం. వి. అ. పుం

బ్రహ్మ (పద్మమునుండి యుద్భవించినవాఁడు)

చ. ఆతనికి వత్సలుండగుట నంబుజగర్భుఁడు వెన్నపై వయిన్, వితత ముగాఁగ జిహ్వాలకు ద్రేఁగగునట్లుగఁ జాలవైచినం. అను. 1-258

అంబుజనాభుఁడు సం. వి. అ. పుం.

కృష్ణుఁడు. నాభియందుఁ గమలము గలవాఁడు, విష్ణువు.

చ. అనుటయుఁ జిన్నినవ్వు నగి, యంబుజనాభుఁడు పల్కె

ఉద్యో. 8—52

అంబుజము సం. వి. అ. న.

పద్మము (నీటియందుఁ బుట్టినది)

మ...మన యర్జునద్విపము క్రోధావేశ దుర్దాంత దర్పవిలాసోద్భట భంగి నేపడరి కౌరవ్యాంబుజ శ్రేణి, జిక్కువడం జేయదె.

విరా. 1-56

అంబుజవదన సం. వి. ఆ. స్త్రీ.

కమలమువంటి మోము గలది—స్త్రీ

క...సారథ్యవిధం బోకఁడనఁగనేల యంబుజవదనా. విరా. 4-31

అంబుజాక్షి సం. వి. ఇ. స్త్రీ.

కమలములవంటి కన్నులు గలది—స్త్రీ

తే...ఎవ్వరుగానకుండు, నట్లుగాఁ జనుదెంచితె యంబుజాక్షి, యనిన నయ్యింతి యిట్లను నతని తోడ. విరా. 2-167

అంబుజాక్షుఁడు సం. వి. అ. పుం.

కృష్ణుడు

(విణ) కమలములవంటి కన్నులు గలవాఁడు.

తే. అంకురింపక చెడిపోయె నంబుజాక్ష. ఉద్యో. 3-76

అంబుజానన సం. వి. ఆ. స్త్రీ.

కమలము వంటి మోము గలది-స్త్రీ

చ. అని నడిప న్నయే_కైబ బృహన్నలకుం గల దంబుజాననా.

విరా. 4-15

అంబుజాప్తుఁడు సం. వి. అ. పుం.

కమలములకు హితుఁడు—సూర్యుడు

సీ. సౌదామనీ చారుజలద మంబుజాప్తుని తనువున కడ్డమైయుండి వాతాహతంబై పాయునట్టు వోలెఁ కర్ణ. 2-188

అంబుజాసనుఁడు సం. వి. అ. పుం.

బ్రహ్మ. తామరగద్దియగాఁ గలవాఁడు.

వ. నాకుంగా లోకంబులం గరుణాలోకంబున నాదరింపుమనిన విని
యంబుజాసనుండు. ద్రోణ. 2-163

అంబుజోదరుఁడు సం. వి. అ. పుం.

విష్ణువు, కృష్ణుఁడు. ఉదరమునందుఁ గమలము గలవాఁడు.

ఉ. బుద్ధి విహీనులు వానిఁ దక్కని, స్నేహపుఁగూటి కియ్యకొని దీనతఁ
బొందుదు రంబుజోదరా. ఉద్యో. 4-14

అంబుదము సం. వి. అ. పుం

మేఘము.

విణ (అ. ఆ. అ)

నీటినిచ్చునది.

అర్జునాంబుదంబు విరా. 5-105

అంబుధరము సం. వి. అ. పుం.

మేఘము – నీటిని ధరించునది.

సీ ...ఇంద్రుపంచిన మహా, దారుణాంబుధరశతంబు చేత.
ఆది. 8—288

అంబుధి సం. వి. ఇ. పుం.

1. సముద్రము

ఉ. ప్రమదాంబుధి నోలలార్చెదన్. విరా. 1—298

అంబునిధి సం. వి. ఇ. పుం.

సముద్రము.

పశ్చిమాంబునిధి కర్ణ. 3-325

అంబుపూరము సం. వి. అ. పుం. సమ.

జలప్రవాహము.

ఉ. వీరరసాంబుపూరము...భీష్ముఁడను సాగరము. భీష్మ. 1—54

అంబురాశి సం. వి. ఇ. పుం.

సముద్రము, జలరాశి

అథవా పితరం మూఢం యో మేఽకార్షీ త్స్వయంవరమ్
సం. భా. ఉద్యో. 175-39 (వావిళ్ళ)

సంస్కృతమును బోల్చి చూడని విమర్శకులు నన్నయ భారతమును తిక్కన చూచి యుండఁడని చెప్పుట కి విరుద్ధకథనము నుదాహరింప వచ్చునని యింతగా మూలములతో వ్రాయవలసి వచ్చెను.

సమన్వయము :— అంబ రహస్యముగానే సాల్వుని వరించి యుండ వచ్చును. వరించిన పిదప నామె తండ్రి కా వృత్తాంత మెఱుకపడి యుండవచ్చును. ఎఱిఁగియు 'రహస్యవృత్తము నే నంగీకరింపను. కులపరంపరాగతమగు మర్యాదకు భంగములేకుండ స్వయంవరము ననే వరింపవలయు'నని యాతఁ డామెకు స్వయంవరము విధించి యుండవచ్చును. సాల్వుని స్వయంవరమున కాహ్వానించి యుండెను. ఇయ్యది 'మయా వరయితవ్యః' అను మాటచేతను 'అథవా పితరం మూఢం' అను తండ్రి తెలివితక్కువదనమున (స్వయంవరమునందే వరింపవలయునని పట్టుదల పట్టుటచే) నిందించు వాక్యములచేతను నెఱుఁగఁబడు చున్నది. కావున కాశీరాజు తెలిసియు తెలియనివాఁ డగు చున్నాఁడు.

అంబకము సం. వి. అ. న

1. కన్ను

స్రగ్ధర. ఙ్మాపాలశ్రేణీ విశాలాంబక కుముదవనీ బాంధవాయత్త చంద్ర, శ్రీలీలా గాఢకాంతి స్మితవదన రుచిస్ఫీతు నాగేంద్రకేతున్.
విరా. 3-77

సీ...నా యంబకము-తే - నీవు మూయంగఁ దిమిరంబు నిఖిలలోక, చయముఁ గప్పిన భూతముల్ భయముఁ బొందె. అను- 4-422

2. బాణము

వ. ఇంద్రాగ్ని వాయు వరుణ దైవత్యంబులగు శరంబులు గురుం డేసిన నరుండును దత్తద్దేవతాకంబులగు నంబకంబులఁ బ్రతిహతం బులు సేయును వచ్చె. విరా. 5-138

వ. మదీయ విద్యావిశేష సంస్తంభితాంభోదుర్గంబున నిర్భయుండనై యుండెద. కల్యా. 2-45

అంభోధరము సం. వి. అ. పుం.

మేఘము (నీటిని ధరించునది)

మ. ప్రళయాంభోధరముక్తసాంద్రవిసరత్పాషాణవర్షంబు.

విరా. 5-84

అంభోధి సం. వి. ఇ. పుం.

సముద్రము (నీటికి నిలువచోటు)

భక్తాంభోధి సుధాకర. ద్రోణ 2-1

అంభోనిధి సం. వి. ఇ. పుం.

సముద్రము (నీటికి నిలువచోటు)

తే. రెండు గడలు నంభోనిధి గదిసియుండు. భీష్మ. 1-21

అంభోభృత్తు సం. వి. త్. పుం.

మేఘము (నీటిని వహించునది)

శా. అపూర్ణంబయ్యెఁ దదీయబాణతతి నంభోభృత్పథంబెల్ల.

ఆది. 7-196

అంభోరాశి సం. వి. ఇ. పుం.

సముద్రము (నీటికుప్ప)

క. గాంధార బలాంభోరాశిఁ దఱియఁజొచ్చిరి, వీరాగ్రణి సాత్యకియును విజయసుతుండున్. భీష్మ. 2-106

అంభోరుహము సం. వి. అ. న.

తామర—(నీటియందుఁ బుట్టినది)

క...కుంతీ చరణాంభోరుహములకెఱఁగి వినయభూషణుఁ డగుచున్.

ఉద్యో. 4-?

అంశకము సం. వి. అ. పుం.

భాగము

సీ. కృతయుగంబున కందుఁ జతురంశకములు

శాంతి. 5–46; అను. 2–237

అంశకృతి సం. వి. ఇ. స్త్రీ.

భాగము నేర్పఱచుట, భాగము నిర్ణయించుట.

ఆ...ఏమిజాతులవారి, కయిన నిట్లు దెలియు మంశకృతులు.

అను. 2—237

అంశము సం. వి. అ. పుం.

1. భాగము, పాలు, వంతు.

వ. అనిమిషులు నహుషుని...ఇంద్ర పదవిఁ బరిపాలించుటకుం బ్రార్థించిన నతడు దాను హీనబలుండనని శంకించినందమతమ తేజంబుల యంశంబు లతని కొసంగి శక్తిమంతుంగావించి యభిషిక్తుం జేసిన.

ఉద్యో. 1—194

తే. ఆ సుయోధనుతోడి పోరాట దక్కి, యనుభవింతుము మాయంశ మగు ధరిత్రి

ఉద్యో. 3-7

2. ఖండము, ముక్క, తునుక.

క. వింశతి శరముల నేసె వి,వింశతి ననిలజుఁ డతండు వీఁక నగుచుఁ ద,త్త్వాంశు ధనుర్దండము రెండంశములుగ నేసె వెడఁదయమ్మునఁ బెలుచన్.

ద్రోణ. 1—162

అంశుఁడు సం. వి. అ. పుం.

అదితి కశ్యపులకుఁ బుట్టినవాఁడు – ద్వాదశాదిత్యులలో నొకఁడు.

ఆది. 3-61

అంశుకము సం. వి. అ. న.

సన్నని వస్త్రము, వస్త్రము.

వ. సమీచీనాంశుక విరచిత స్తంభవేష్టనంబును

ఆది. 7-21

అంశుమంతుఁడు సం. వి. త్. పుం.

1. సూర్యుఁడు.

వ. అంత నంశుమంతుండు శాంతుండగుచు వచ్చె.

భీష్మ. 3—411

2. ఉష్మవులలో నొకఁడు. అను. 3-192

3. అసమంజసుని కొడుకు. దిలీపుని తండ్రి - భగీరథుని తాత.
చూ. అర. 3-67 మొ 72 వ.

అంశువు సం. వి. ఉ. పుం.

1. కాంతి

మాలిని...రత్నాంశు వీచిస్ఫురణ సుభగ పాదాంభోజ సంచారకేళీ
విరా. 2-365

చ. అనిలతనూభవుండు దవనాంశునిభంబగు తోమరంబు వైచిన
కర్ణ. 1-81

2. కిరణము

తే...సూర్యదత్తాహ్వయుండు, సమదసైనిక నానాస్త్ర శస్త్ర బహుళ,
దీప్తి జాల క్రపతికపహత దినకరాంశురాజియై చను దెంచె
విరా. 3-147

అంసము సం. వి. అ. పుం.

మూఁపు, భుజశిరస్సు.

ఉ...పంకజనాభుని వైచె వాతఁ డా,భీలగదం దదంసమునఁ బెట్టిన
నూతన పుష్పమాలయుం, బోలి వెలింగె ద్రోణ 3-89

అంహస్సు సం. వి. స్. న.

పాపము

శా. అంహోమర్దనుఁ డా జనార్దనుడు భీష్మ. 2-156

అకంటకము సం. విశే. (అ. ఆ. అ)

1. శత్రువులు లేనిది.

ఉ. అమహానీయ చాపమున నర్జును దర్ప మడంచి నేఁడు సంగ్రామ
ము నుజ్జగించెద నకంటక సుస్థితి గల్గ మేటినై భూమి యమర్చెదం
గొనుము. కర్ణ. 1-284

2. ముండ్లు లేనిది.

ఆ. కంపు రూపు దెలుపు గలిగి యకంటక, ఘూకపోదులందుఁ బుట్టినట్టి
పుష్పములఁ బ్రియంబుఁ బొంది కైకొంద్రు నిర్జరులు పూజనములఁ
గురుపరేణ్య! అను. 4—5

అకంపనుఁడు సం. వి. అ. పుం.

ఒకరాజు

ఈతని చరిత్రము భారతమున రెండు చోట్ల గలదు.

1. అభిమన్యుని మరణమునకు దుఃఖించు ధర్మరాజును వ్యాసుఁ డూరార్చుపట్ల ద్రోణ. 2-158

2 భీష్ముఁడు ధర్మరాజునకు మృత్యుదేవత తెఱం గెఱింగించుపట్ల శాంతి. 5-202

పైని ఒకటవ సందర్భములో నితని కొడుకు 'హరి'యని పాఠము నందును 'ధృతి' యని పాఠాంతరమునందును గలదు. 'హరి' యనునదియే సరియైన పాఠము.

శ్లో. పురాకృతయుగే తాత హ్యాసీ ద్రాజా హ్యకంపనః,
స శత్రువశమాపన్నో మధ్యే సంగ్రామమూర్ధని,
తస్య పుత్రో హరిర్నామ నారాయణసమో బలే.
సం. భా. ద్రోణ. 52-27-28

రెండవ సందర్భములో 'అకంపనుఁ' డని పాఠము నందును 'అనుకంపకుం'డని పాఠాంతరమునందును గలదు. అకంపనుఁడే సరియైన పాఠము.

అకంపితము సం. విణ (అ. ఆ. అ)

చలింపఁబడనిది, స్థిరమైనది.

చ. గదఁగొని నన్ను నియ్యెడ నకంపితసుస్థితి నిల్పి,యుంచి పెట్టిద
ముగఁ జొచ్చె నాహవపటిష్ఠుఁడు భీముఁడు వారి సైన్యమున్.
భీష్మ. 2-367

అకంపితుఁడు

చలింపఁబడనివాఁడు

చ...భీష్మ నక్కజముగఁ దాఁకి యద్దెస నకంపితులై నడతెంచు

శల్య కుంభజ కురురాజు లచ్చెరువుపాటు భయంబును బొందc
జేయుమీ. భీష్మ. 2–33

అకంపుఁడు సం. విశే. అ. పుం.

చలింపనివాఁడు

చ...దాc జలితంబుగాని వార్ధిదళ నతం డకంపుఁడగు ధీపరివృత్తులు
గల్గె నేనియున్. శాంతి. 6-119

అకట దే. అవ్య

1- అయ్యో (సంతాపమును దెల్పును)

సీ. అకట మాతో మీరు నడవుల నిడుములc బొందితిరి. విరా. 1-47

2. అహహ (ఆశ్చర్యమును దెలుపును)

చ. అకట యజాతశత్రుc డను నప్పలు కిప్పుడు నిక్కమయ్యె వానికిc
గురునాథ యిట్టు లతనిం దెగcజూచుట కోర కాతిc బట్టికొనుట
గోరితి. ద్రోణ. 1-109

చ. పలుకక వేగపొ మ్మకట పాఱుఁడు సంగడికాఁడె యెందునన్.
ఆది. 5-203

అకటకట దే. అవ్య (అకట + అకట)

అయ్యయ్యో

క. అకటకట యుత్తరుఁడు గొంధుక కాంభోజుండునుం గడున్
బాలుఁడు వాలిక కైదువులాడిన నేలకొలగి యొప్పి రభిమన్యు
లక్ష్మణుల క్రియన్. స్త్రీ. 2-84

అకటకటా దే. అవ్య (అకట + అకటా)

అయ్యయ్యో

క. ప్రాయోపవేశమున, నిక్కాయంబు దొఱంగు తలఁపు గదిరెడి
సంతాపాయత్తచిత్తు నకటకటా యని పోనిందు నమ్మధృఢవ్రత
యుక్తిన్. శాంతి. 1–203, అను. 4-52

అకటా దే. అవ్య

అయ్యో

క. ఈ నరపతి యాస్థానము,లో నొక్కరుఁడైన...పలుకంగఁజాలఁ
డయ్యెడు నకటా! విరా. 2-141

అకరణీయము సం. విణ. (అ. ఆ. అ)

చేయరానిది, చేయఁదగనిది

వ. మృతులయిన నరపతుల సుతులు శిశువులును శోకాక్రాంతులుఁ
గావున వారలవలన ధనాహరణం బత్యంతాకరణీయంబు.
అశ్వ, 1—14

అకర్కరుఁడు సం. వి. అ. పుం

కద్రువ కొడుకు, సర్పజాతివాఁడు. ఆది. 3-4

అకర్త సం. విణ. బు. పుం (స్త్రీ. అకర్త్రి)

క. హేతురహితుఁడ వకర్తవు, భూతస్రష్టవు...నీవ ముకుందా.
శాంతి. 4—241

అకర్తవ్యము సం. వి. (అ. ఆ. అ)

చేయఁదగనిది, చేయరానిది

వ. ఇది కర్తవ్యం బిది యకర్తవ్యం బని మనల శాసింప వాసుదేవుండు
గలండు. ఉద్యో. 1-335

అకర్దమము సం. విణ. (అ. ఆ. అ)

కర్దమము లేనిది, బురద (అడుసు) లేనిది

అ. నగములెల్లఁ బుణ్యనగములు నదులెల్లఁ, బుణ్యనదులు వినుము
భూసురాగ్రగణ్య యకలుషం బకర్దమ మనఁజాలు, నాత్మతీర్థ
మెలుఁగు నకలుషునకు శాంతి. 5—236

అకలంకము సం. విణ. (అ. ఆ. అ)

కలుషముకానిది, నిష్కలంకము

క...పురుషుఁ డుగ్రద్యాభ్రాజిష్ణు సత్యనిత్యావ్యాజ మహిమ వెలుఁగు-
చుండు నకలంకమతిన్. శాంతి. 5-468

అకలంకుఁడు సం. విణ. (అ. ఆ. అ)
కలంకము లేనివాడు, కలుషరహితుఁడు
క. అనఘా సుకృతముల నీవు దకలంకుఁ డగున్. శాంతి. 5-418

అకలుషము సం. విణ. (అ. ఆ. అ)
కలుషములేనిది, నిర్మలము
మాలిని. అకలుషహృదయాభివ్యక్తసర్వోపయుక్తా. సౌప్తి. 2-186

అకలుషుఁడు సం. వి. ఇ. పుం.
కలహము లేనివాడు, నిర్మలుఁడు.
ఆ. ఆశ్మతీర్థమెఱుఁగు నకలుషునకు. శాంతి. 5-286

అకల్మషము సం. విణ. (అ. ఆ. అ)
కల్మషములేనిది, నిర్మలమైనది, పాపములేనిది
ఉ. కయ్యము సేయ నేనని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ, వియ్యెడఁ
దప్పితేని జగమేమను. భీష్మ. 3-268

అకల్మషుఁడు సం. విణ. అ. పుం
పాపరహితుఁడు, కల్మషము లేనివాఁడు
క...దీనిఁ బ్రయోగించుట, గలిగెనె మానవులపై నకల్మషులారా.
శాంతి. 2-65

అకాండము సం. విణ. (అ. ఆ. అ)
కాలమునకు ఉచితముగానిది
తే...అకాండ మృత్యుముఖము నుగ్రభావము దోఁచు మొనయు వీర
సమితిఁ దెగటార్చునప్పు డా శల్యునందు. శల్య. 1-232

2. జలములేనిది
వ. జనమేజయు సర్పయాగంబున సర్వభక్షకుండైన యగ్నియందు
సర్పంబులకెల్ల నకాండప్రళయంబైన దాని. ఆది. 1-128
(కాలముగాని కాలమున సంభవించిన ప్రళయమనియుఁ జెప్ప
వచ్చును).

3. ఆకస్మికము - ఆకస్మికముగాఁ గలిగినది - ఉన్నట్టుండి కలిగినది.
మ. పాండవకౌరవవ్యగదావిఘట్టన మకాండప్రోద్ధమై. ఆది. 6-14

అకామము సం. విణ. (అ. ఆ. అ)

నిష్కామము, కోరికలేనిది

ప. బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులు లేక వేదక్రియా యోగ్యులై యకామఫలసంయోగంబునఁ బుణ్యలోకంబులు వడయుదురు.

ఆర. 3-388

అకాముఁడు సం. విణ. అ. పుం.

కోర్కెలేనివాఁడు, నిష్కాముఁడు

చ. ...గతశోకుఁ డకాముఁ డనఙ్గశీలుఁ డాతని క్షవియెల్ల నేటికి.

శాంతి. 5-310

అకారణము సం. విణ. (అ. ఆ. అ.)

కారణములేనిది, తనంతటనే కలిగినది

వి. అ. న. పుం

కారణములేమి

క్రి. విణ

కారణములేక, వ్యర్థముగా

ఉ. అకారణంబు మని నెవ్వగ లేటికిఁ బట్టుకొల్పఁగన్. ఉద్యో. 2-240

ఉ. అకటః కులం బకారణము యంతయు నాశమునొందె.

శల్య. 2-368

ఆ. తల్లిఁదండ్రిఁ బాయఁదగ దకారణమునఁ, బాసెనేని వాఁడు పతితుఁడు.

శాంతి. 3-440

అకార్యము సం. విణ (అ. ఆ. అ)

అయుక్తము, చేయరానిది

వి. న. పుం

చేయఁదగని పని, చెడ్డపని.

వ...వాసుదేవుండు గలండు...కార్యాకార్యనిరూపకులకు శిక్షకుండు.

ఉద్యో. 1-385

అకాలకౌముది సం. వి. ఈ. స్త్రీ

ఒకానొక యుత్సవము.

ఈ యుత్సవమునందు దేశమువం దంతటఁ బండుగు చేసి దీపములతో వెలిగింతురు. ఈ యుత్సవమును జగద్విజయకాంతు సుందోపసుందు

౩ లొనరించిరి. ఆది. 8-99

అకాలము సం. వి. అ. పుం

అయుక్తకాలము, అనర్హమైన కాలము.

వ. కలయం గెంపుసొంపు సంపాదించి యకాలసంధ్య నావహించిన

విరా. 5-60

క. చెలులుం జుట్టలును సహాయులు విభవము వెంప కాలయుక్తి నవస్థం, దొలఁగించుట గలదె? శాంతి. 4-428

అకించనభావము సం. వి. అ. పుం.

ఏ కొంచెమైనను లేనితనము, తనకున్న సర్వస్వము భగవదర్పణముచేసి తనది యేమియు నెంతమాత్రము లేదని తలఁచుట, దారిద్ర్యము.

చ. కినియమి సంగవర్జన మకించనభావము దాల్మి...యతిధర్మములే.

అను. 5-16

అకించనుఁడు సం. విశే. అ. పుం

ఏ కొంచెమైనను లేనివాఁడు, తనకున్న సర్వస్వము భగవదర్పణముచేసి తనది యేమియు నెంతమాత్రము లేదని తలఁచువాఁడు - దరిద్రుఁడు.

చ. కినియమి సంగవర్జన మకించనభావము దాల్మి...యతిధర్మములే.

అను. 5-16

అకిల్బిషము సం. విశే (అ. ఆ. అ)

పాపములేనిది, పుణ్యమైనది.

క...వారల నెఱుఁగు దే యకిల్బిషచరితా. అను. 2-211

అకుంఠము సం. విశే (అ. ఆ. అ)

అడ్డులేనిది, ప్రతిబంధము లేనిది.

చ...ఆ శిశు వకుంఠగతిం దన తేరు మీఁదవో వ్వెడు ఘనశర ప్రకరముంగని
ద్రోణ. 2-112

అకుంఠితము సం. విణ. (అ. ఆ. అ)

1. అడ్డులేకుండఁ జేయఁబడినది, ప్రతిబంధలేనిది
చ...సుయోధనుం గని యకుంఠిత నిశ్చయమై యతండు ప్రావిన
దెస ప్రాలకుండిన, బలే! మముబోంట్లకుం ప్రియంబగున్.
ఉద్యో. 2-97

2. మొక్కవోవనిది, వ్యర్థముగావింపఁబడనిది.
క. తలఁపఁగ రిపులకు నిమ్మగు, కొలఁదిఁ గడచివచ్చితిమి యకుంఠిత
శాహో బలము నెఱవఁ దఱియయ్యెను. విరా. 4-93

అకుంఠితుఁడు సం. విణ. అ. పుం.

అనివార్యుఁడు, అడ్డగింపఁబడనివాఁడు.
చ. ఆ నృపాలుఁడు వకుంఠితుడై పదునాల్గుతూపుల, న్నరపతి మేన
గ్రుచ్చి— శల్య. 1-186

అకుటిలము సం. విణ. (అ. ఆ. అ.)

వంకరగానిది, అవక్రమము, కపటములేనిది.
క. ఒక శక్తివైవ నటికిలి, నకుటిలముగ శక్తిదళక మడరించిన స్రుక్కక
త్రుంచితి— ఉద్యో. 4-332
క. నకులుఁడు పశ్చిమదిక్కున, నకుటిలశౌర్యంబు మెఱయ నరిగి—
సభా. 1-264

అకుప్యము సం. వి. అ. న. పుం.

1. బంగారము, వెండి (కుప్యముగానిది. 'కుప్యము' అనగా వెండి బంగారములకంటె నితరమైన రాగి, కంచు మొదలైన లోహము)
చ...తెచ్చెఁ గురుముఖ్యుఁ డకుప్యధనమ్ము లిమ్ములన్. ఆది. 5-39

అకూపారుఁడు సం. వి. అ. పుం

ఇంద్రద్యుమ్నమను కొలనియందు నివసించుచున్న యొక తాఁబేలు.
అర. 4-364

అకృత సం. వి. ఆ. స్త్రీ.

అన్ని ప్రకృతులకును మొదటిదైన ప్రకృతి. ఇది పురుష రూపిణియై వికృతిఁబొందకుండును. శివప్రకృతి. అను. 1-311

ఇచట పాఠాంతరము 'ఆకృతి'యనునది యుక్తమైనదిగాదు.

శ్లో. నిత్యాం తు ప్రకృతీ మాహ ర్యూసా ప్రపవధర్మిణీ
అరూపిణీ మనిర్దేశ్యా మకృతాం పురుషాతిగామ్.

సం, భా. అను 32—8

అకృతకము సం. విశ (అ. ఆ. అ)

కృత్రిమముగానిది - అపౌరుషేయము. మనుష్యులచేఁ జెప్పఁబడనిది.

మాలిని - అకృతకమధురోక్తివ్యాప్తసంధీప్తసారా. స్వర్గ. 1-97

అకృతము సం. విశ (అ. ఆ. అ.)

1. చేయఁబడనిది.

అకృత వివాహుండును. ద్రోణ. 2-322

2. శిక్షింపఁబడనిది.

సీ. వ్యామిశ్రమతి యగు నతనికి నకృతాత్ముఁడైనవానికి నవధాన రహిత,చేతస్కునకు నిధి సెప్పఁగాదు. ఆశ్వ. 1—226

అకృతవ్రణుఁడు సం. వి. అ. పుం.

ఒక మహాముని, ఇతఁడు పరశురాముని శిష్యుఁడు. పరశురామునితోఁ గూడ మహేంద్రపర్వతమున నివసించుచుండును. పురాణములను సూతునుండి గ్రహించెను. పరశురాముఁ డెక్కడ నుండుపదియు నెప్పుడు దర్శనమిచ్చునదియు నితఁడెఱుఁగును. ఇతఁడు ధర్మరాజునకుఁ బరశురాముని చరిత్రము చెప్పెను. అర. 8-126; ఉద్యో. 4—232

అకృతాత్ముఁడు సం. విశ. (న్. ఆ. న్.)

1. శిక్షింపఁబడని బుద్ధిగలవాఁడు. 2. ప్రజ్ఞాహీనుఁడు 3. మూర్ఖుఁడు.

వ. అకృతాత్ములకుం గడవరానియట్టి లోకవాహిని సత్యతీర్థంబున నుత్తరించి. శాంతి. 5-184

అకృతాస్త్రుఁడు సం. విణ. (అ. ఆ. అ)

అస్త్రవిద్యయందుఁ బరిశ్రమ చేయనివాఁడు.

క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గాఁ, గర్మక విద్యాప్రౌఢిమై నిరూఢు లయిన... యోధవీరుల కెదురే. విరా. 4-53

అకృత్యము సం. విణ. (అ. ఆ. అ)

1. చేయరానిది.

సీ. వధము ధర్మంబుగా బుధులు సెప్పుదు రని యనుశాసనము సేయు జనకుతోడ, సత్యవంతుఁడు హింస కృత్యకర్మంబగు నేని నకృత్య మింకేది యనుడు. శాంతి. 5-294

2. అకార్యము, దుష్కృతి.

వ. అకృత్యంబని యనుమానింపక కృత్యార్థనంబున నెల్లభంగుల నివ్విధం బనుష్ఠింపవలయు. ఉద్యో. 1-110

అకృత్రిమము సం. విణ. (అ. ఆ. అ)

1. కపటముగానిది. మనుష్యులచేఁ జేయఁబడనిది.

వ. అకృత్రిమసమరశీలి యగు నగ్గుణశాలిం గృత్రిమసమరంబునం గూర్చి క్రమ్మఱ నమ్మహాత్ముమొగంబు సూచి నామధర్మంబు లుపదేశింపవేయని యడుగ నేర్తునే. శాంతి. 1-84

2. యథార్థమైనది, సత్యమైనది.

క. ప్రకృతియనఁ బురుషుఁడనఁగా, వికృతులనం బరఁగుచున్న వీనికి నెల్లన్. సకలాత్మక నీవిభవము, యకృత్రిమాధారభూతమై యుండు శివా. ద్రోణ. 2-366

అకృపుఁడు సం. వి. అ. పుం.

దయలేనివాఁడు, నిర్దయుఁడు.

తే. నీ విం,కకటా యెక్కడఁ జేరెదఁ, వకృపులు వచ్చెదరు చంప. అను. 3-85

అకోపనుడు సం. విణ. (అ. ఆ. అ.)

కోపములేనివాఁడు.

వ. నీవు గర్వంబువిడిచి యకోపనుండవై పరమ శాంతులైన రైభ్యు కొడుకులతోడ నిర్మత్సరుండవయి యుండుము. ఆర. 3-261

అక్క దే. వి.

అప్ప. తనకంటె ముందుఁబుట్టినది.

వ. నీవే కన్నులంజూచితే యక్కయొక్క డిదినల్ల. ఆది, 2-31

అక్కజము దే. విణ.

1. అధికము, హెచ్చైనది

చ. అక్కజమైన చెల్వమున నాత్మకు బ్రేఁగయి పొల్చు పొత్తివై విరా. 2-28

తే. భీమసేనునికై మన భీష్ముఁ డలుక,నడరె వక్కురుముఖ్యుల యస్త్ర శస్త్ర కౌశలంబులుసూడ నక్కజములైన, నచ్చెరువునొంది సేనలు పిచ్చలింప. భీష్మ. 1-259

2. శక్తిమీఱినది, అశక్యము

సీ ..ఘోరబృంహిత బృహద్ఘోషణముల, నివి ఘనబృందంబు లివి గజ యూథంబు,లని విచారింపంగ నక్కజంబులై లలితోత్తుంగ శైల కుంజంబులఁ, ద్రిమ్మరు జలధరద్విరదతతుల. ఆర. 3-355

3. ఆశ్చర్యకరము

చ...భీతమృగేక్షణ భీముఁ డాయఁగాఁ,జని కడు నక్కజంబయిన చందమునం బడియున్న పీనుఁగున్.

విరా. 2-355; శాంతి. 2-155

(వి)

4. వింత, ఆశ్చర్యము

తే. సూర్యువలనన బీజంబు ధార్యమాణ,మగుఁ జరాచరధారణియైన ధరణి,చేత నంతకు మిగులఁ జర్చింప నక్క,జంబు లెందునుగలవె నిష్ఠానిరూఢ. శాంతి. 6-601

అక్కజుఁడు దే. విణ

అధికుఁడు, మిక్కిలి బలవంతుఁడు

సీ. దంపె నాగాయుతసత్త్వు జరాసంధు, నెక్కటి యోర్చిన యక్క
 జుండు. అర. 1-102

శ్లో. తం భీమ స్సమరశ్లాఘీ బలేన బలినాం వరః
 సం. భా. అర. 10-24 (వావిళ్ళ)

అక్కటు దే. అవ్య

అకట

క. లక్కయిలు గాలినదిమొద,లక్కట మాతల్లి మాకునై నెవ్వగతోఁ,
 బెక్కిడుమలఁబడుచున్నది — (సంతాపము) ఉద్యో. 3-188

చ. అనవుడు భీష్ముఁ డిట్లనియె నక్కట భాగ్యముగాదె పాండునం,దను
 లోక యాపదం జెడక ధర్మగతిం దగ నందఱున్ సుహృజ్జనులను
 గృష్ణునిం గలసి సమ్మదమొందుట (ఆశ్చర్యము). ఉద్యో. 1-242

అక్కటకట దే. అవ్య.

అకట

తే. పాండుసుతులు...వినుత శౌర్యగాన కరిబృంహితముల మేల్కాంచు
 నట్టివార్లు...పులుఁగు మెకము, లఱవ మేల్కనుచుండిరే యక్క
 టకట (సంతాపము) ఉద్యో. 3-188

తే. సకలధరణికి నాథుఁడై సంపదలకు,నెల్ల భాజనమగు కౌరవేంద్రుఁ
 డనద,తనము దోఁపంగ గదఁ జేతఁగొని వినిశ్చయమునఁ దో59
 నమరెనే యక్కటకట (ఆశ్చర్యము). శల్య. 2-286

అక్కటా దే. అవ్య.

అకట

తే. ఆయుధిష్ఠిరుఁ డెచ్చట నడఁగియున్న, వాఁడో భీముని పార్థుని
 వర్తనంబు, వెయ్యేదల నేమిచందంబు లయ్యె నక్కటా విధా
 తృండ కవలెందు డాఁగిరొకో (సంతాపము). విరా. 4-129

వ. అక్కటా ! యీ భూపాలుం డింత వేలయగునే, యుధిష్ఠిరుం
 డెవ్వరిఁగొని యెత్తి వచ్చువాఁడని యడుగుచున్నవాఁడు (ఆశ్చ
 ర్యము). ఉద్యో. 2-169

వ. అక్కటా యిది యొక్క పువ్వయయ్యె నపూర్వంబై మనోనయ
నానందకరంబైనది (ఆశ్చర్యము). అర. 3-311

అక్కటికము దే. వి.

కనికరము, దయ

చ. అనుఁడు విరాటుఁ డుల్లమున నక్కటికంబొలయంగ నంగనం,
గనుఁగొని. విరా. 2-144

ఉ...ఈదురాత్మకుం, డక్కటికంబు లేక సతి నంగలు సేసినను కృపా
రతిం, దక్కక తండ్రిపా లడిగె ధర్మజుఁడు. శల్య. 2-321

అక్కటికంపుఁజూపు దే. వి.

జాలిగలిగిన చూపు, దయార్ద్రదృష్టి

సీ. తండ్రి,లేని యీ శిశువుపై మానితంబైన నీ, యక్కటికంపుఁజూ
పడరఁజేయుము. అశ్వ. 4-47

అక్కడ దే. వి.

1. ఆవల, అటువైపు (వ్యతి) ఇక్కడ

వ. హిమవంతంబున నక్కడయు నిక్కడయు నొప్పిన కింపురుషవర్షం
బును భారతవర్షంబును ననం బెంపారు. భీష్మ. 1-26

2. ఆవైపు - ఆచోటు (అ + కడ = అక్కడ)

వ...పాంచజన్యధ్వని విని యధిష్ఠిరుం డక్కడ నాలించి గాండీవగుణ
ఘోషంబు గర్ణగోచరంబు గామికి మనంబుగలంగ నెలుంగు గుత్తు
కం దగుల సాత్యకితో నిట్లనియె. ద్రోణ. 3-278

వృత్తియం దియ్యది ఔపవిభక్తికముగా నగును.

అక్కడివారు. ఉద్యో. 1-17

అక్కఱ దే. వి.

1. ఆవశ్యకమైన కార్యము, కావలసిన పని

వ. వారు నీ కింకరులు, నీకునైన యక్కఱ దీర్చుట వారి కర్త
కృత్యంబు... అర. 6-30

2. కోరిక, అపేక్ష

మ...పురికల్ సెలఁగొందఁ నిన్ గ్రుచ్చి యక్కఱదీఱం బోరి నకుల
నం గరము వీఁకం జేర్చ నీ కిమ్మెయిన్, వఱదం ద్రోవఁగఁ జేసెనే
యకట దైవంబు ? ఆర. 7-343

3. కష్టము, ఇబ్బంది

చ. ఇది యొకఁ డేల నీవు మది నెయ్యదిగోరినఁ జేయువాఁడనా,
దదయత సూతసూతి సభ వాడిన మాటకుఁ జాలనొచ్చి మా హృద
యములెల్ల నీవలన నెంతయుఁ బతుము సేయు నక్కటా, యది
యనుగాక మీపడిన యక్కఱ లెవ్వరి నొవ్వఁజేయనే.

ఉద్యో. 1—114

ఇచ్చట "అక్కఱ" అనునది పాఠాంతరము — 'మీ పడిన యాపద లెవ్వరి నొవ్వఁజేయవే' అని పాఠము. పాఠము సరియైనదిగాని పాఠాంతరము సరియైనది గాదు.

శ్లో. యచ్చాన్యదపి శక్ష్యామి తత్కరిష్యామి తే ప్రియమ్
యద్యద్దుఃఖం త్వయా ప్రాప్తం ద్యూతే వై కృష్ణయా సహ.

సం. భా. ఉద్యో. 7-50

అక్కఱదీర్చు దే. స క్రి.

కావలసిన కార్యము నెరవేర్చు

వ...కౌంతేయులు నీ దేశంబుననుండి నీయాజ్ఞవలనం గృతారంభులై
యున్నవారగుటం జేసి వారు నీకింకరులు నీకునైన యక్కఱ
దీర్చుట వారి కర్హకృత్యము. ఆర. 6-80

అక్కఱపడు దే. అ. క్రి.

ఆశపడు, కావలయునని అపేక్షించు, పనిపడు

చ...ఇట్టి నిన్నుఱమఁగ నేను వేఁడుకొన యుక్తుఁడఁగాక మొఱంగి
నన్ను నక్కఱపడి నీవు వేఁడుటిది గర్జమె నిర్జితదైత్య చెప్పుమా.
ఆర. 7—367

అక్కిలి దే. వి.

ఇది పాఠాంతరమునఁ జూపఁబడిన అధికపదము—పాఠము. "ఒక కరంబు మలంచి కౌఁగిలించుకొని"—అనునదియే సరియైన పాఠము.

శ్లో. పితేవ పుత్రం గాంగేయః పరిరభ్యైకపాణినా. భీష్మ. 124-7

అక్కు వై. వి. (సం. అఙ్కము)

రొమ్ము, వక్షస్థ్సలము

వ. వైచిత్రవీర్యుం డతనిఁ దిగిచికొని యక్కునం జేర్చుకొనియె. స్త్రీ. 1—150

క...ఆసుదతి మస్తకముం, దన యక్కునఁ జేర్చి. అశ్వ. 4—48

అక్కుఁజేర్చు వై. మిశ్ర. స. క్రి.

వక్షమునఁ గదియించు, కౌఁగిలించు

సీ...అద్దేవి వారలఁ నక్కుఁ జేర్చి దీవించె. ఆశ్ర. 2-148

అక్కుసేర్చు వై. మిశ్ర. స. క్రి.

కౌఁగిలించు, వక్షమున గదియించు

ఆ...ద్రోణతనయు నక్కుసేర్చి, కొంటినమును. ఉద్యో. 1—366

అక్కునఁజేర్చు, అక్కునంజేర్చు వై. మిశ్ర. స. క్రి.

కౌఁగిలించు. వక్షమునఁ గదియించు

ఉ. చక్కఁగఁ జాగి మ్రొక్కుకుటయుఁ జయ్యనయెత్తి మనంబెలర్పఁగా, నక్కునఁజేర్చి యిట్లనియె. శాంతి. 5-358; స్త్రీ. 1—150

అక్తము సం. విశే. (అ. ఆ. అ)

పూయఁబడినది

క...సంగ్రామతలము రక్తాక్తం,బై మెఱయు. కర్ణ. 3-288

అక్రమము సం, వి. అ. పుం.

అధర్మము, అన్యాయము

ఉ. అక్రమవృత్తి గీడుతెరువై ఫలియింపదె ద్రోణసూతి దు,ర్వ్యక్రమ నింద కర్హుఁడె. సౌప్తి. 1—107

అక్రియము సం. విణ. (అ. ఆ. అ.)

వ్యవహార రహితమైనది, వ్యాపార శూన్యమైనది

ఆ...అయ్యవ్యక్తమణువు నిత్య మేక మక్రియం బహైతుకంబు చతు రాదుల కగ్రాహ్య, మది ప్రధానమనఁగ నతిశయిల్లు. అను. 5-245

అక్రూరత సం. వి. ఆ. (స్త్రీ).

క్రౌర్యములేమి, క్రూరత్వము లేకుండుట

స్రగ్ధర...తుచ్ఛా, రాతివ్యాపార దుర్వారతఁ దెగియెఁ గుమారవ్రజం బక్కటా ని,ర్ఘాతంద్రా వ్యాప్తి నక్రూరతఁ బోలని భుజాప్రౌఢి వమ్మయ్యెఁ జుమ్మీ. సౌప్తి. 2-16

అక్రూరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. క్రూరుఁడు కానివాఁడు, కఠినుఁడు కానివాఁడు, వాక్పారుష్యము దండపారుష్యము లేనివాఁడు.

సీ...కార్యజ్ఞుఁడును ధైర్యశౌర్యఘనుఁడు, నక్రూరుఁడును విశుద్ధా త్ముండు...నైన విశాలబుద్ధి గావలయు మంత్రిముఖ్యుండు గౌర వేంద్ర. శాంతి 2-369

2. సం. వి. అ. పుం.

యదువీరుఁడు

వ. వాసుదేవుండు...రుక్మిండును నక్రూరుండును — కొల్చిరా.

విరా. 5—375

సీ—అక్రూరు భార్యల నాత్మజులను, వజ్రునకు నప్పగించె. మౌస. 193

ఇతఁడు హరివంశమునుబట్టి చూడ సాత్వత తనయుండగు మహాభోజుని వంశమునఁబుట్టిన శ్వఫల్కుని కుమారుఁడని తెలియుచున్నది. భాగవత విష్ణుపురాణములనుబట్టి వృష్ణివంశ సంజాతుఁడగు శ్వఫల్కుని తనయుఁ డుగాఁ దెలియుచున్నది. ఈయన తల్లి కాశీరాజు కూతురు 'గాందినీ' ఈతఁ డున్నచోట జామాది పీడలుండవు. ఇతఁడు శ్రీకృష్ణునియం

దధికశక్తిగలవాఁడు. ఇతనికి దేవలుఁడు, ఉపదేవుఁడు నను పుత్రులు గలరు.

అక్రోధనుఁడు సం. విణ. (అ. ఆ. అ)

1. కోపములేనివాఁడు

మ...అక్రోధనుం, దరి నొవ్వంగొనఁడ శ్వాగద్ధుఁ గను రాజత్వాంత దీప్తుండగున్. శాంతి. 2–298

సం. వి. అ. పుం.

ఒకరాజు

వ. అయుతానీకుండు పుట్టె వానికిం బృథుశ్రవసుని పుత్త్రియైన కామకు నక్రోధనుండు పుట్టె. ఆది. 4-2

అక్రోధము సం. వి. అ. పుం.

కోపములేకుండుట.

సీ. శౌచ మక్రోధంబు సంతోష మార్జవ, మనసూయ. ... తే. ఇంద్రియగ్రామజయ మివియెల్ల దమము నాకృతులు.

శాంతి. 4-864

అక్లేశము సం. విణ. (అ. ఆ. అ)

1. ఆయాసములేనిది

సీ. అక్లేశవృత్తి రాజ్యము చవిగొన్నవా, రేం యిత్తురు నీకుఁ జాలు సెపుమ. ఉద్యో. 3-35

2, సం వి. అ. పుం.

ఆయాసము లేకుండుట. అనాయాసము.

క. వాఁడు దురితం, బను దుర్గము నిస్తరించు నక్లేశమునన్.

శాంతి. 3—50

అక్షజయము సం. విణ. (అ. ఆ. అ)

ఇంద్రియములను జయించుట.

సీ. ఆర్జవ మక్షజయము సత్యంబును శమము శౌచ. మను నివి యొద నిల్పునది. ఆది. 3–206

అక్షజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. త్రి)

ద్యూతశాస్త్రము నెఱిఁగిన వాఁడు

క. జూదం, బునకుం బ్రియుఁడవు దక్షుఁడ, వన విద్యయు నిన్నుఁ బ్రీతి
నక్షజ్ఞులచేన్. సభా. 2-164

అక్షత సం. వి. ఆ. (స్త్రీ)

కట్టుకొన్న భర్తవలన రతి ఎఱుఁగనిది.

తే. విభునిఁ దాను, దొలంగిన వెలఁది విభుఁడు, విడచినట్టి సుమధ్యమ
విధవ యక్షతాత్వ దశ నెవ్వనికి గనుఁ దనయుఁ, డాతఁ డతనికి
కొడుక పౌనర్భవుండన్నఁగ, బరఁగు. అను. 2-252

అక్షతము సం. విశే. (అ. ఆ. త్రి)

1. విఱువఁబడనిది 2. నొప్పింపఁబడనిది 3. గాయపఱుపఁబడనిది.

తే. అక్షతధ్వజసూతహయత్వ లసద, ఫల్గురథవల్గనుండగు ఫల్గునుండు
విరా. 5-35

అక్షతములు సం. వి. అ. పుం. బ. (ఇది చరిత్రాదులలోఁ జేరినది)

1. అక్షతలు, అతింతలు, నీటితోఁ దడిపిన నడుము విఱుగని బియ్యము. ఇవి మూడు రకములు—1) శ్వేతాక్షతములు (శుభమున కెక్కువగా నుపయోగింతురు 2) హరిద్రాక్షతలు (పసుపు గలపిన బియ్యము) వీనిని పూజించునప్పుడును, ఆశీర్వదించునప్పుడును ఉపయోగింతురు. కొన్నిపట్ల బొట్టుగాఁగూడఁ బెట్టుకొందురు. 3) రక్తాక్షతలు (పసుపు సున్నము గలిపిన బియ్యము).

సీ. వివిధాన్నపానములును నక్షత గంధములును బుష్పంబులు,
గావించుకొని. మౌస. 29

క. లలితాక్షతములఁగు సుమంబులఁ బూజితుఁ జేసి యర్ఘ్యమును
గోవును నక్కులపతికి నిచ్చె. శాంతి. 6-267

క. మౌక్తికవిమిశ్రలలితాక్షతవృష్టిం గురిసిరి విప్రులఁ బుణ్యాంగ
నలును భద్రవాక్యయంబుల తోడన్. విరా. 5-268

2. శేసఁబ్రాలు - తలఁబ్రాలు

తే. ఒండొరుల దోయిళుల నిను పొందఁజేయు, నక్షత ప్రకరంబు
లన్యోన్యమస్తకములఁ బోసిరి మందారకల్పలతలు, విరులగముల
నొండొంటిపైఁ గుర్సియుట్లు. విరా. 5-397

అక్షతుఁడు సం. విణ. (అ. ఆ. అ)
గాయపఱుపఁబడనివాఁడు.
చ. దృఢుఁడైన మత్పృథావితతధనుర్విముక్త శరవేగము పోర సహించి
యిట్టులక్షతుఁడు, నమూర్ఛితుండు నయి కంపముఁబొందకయుండ
నేర్చునే. అర. 1-312

అక్షమ సం. వి. ఆ. స్త్రీ.
ఓర్పులేకుండుట
క. పరితాప మనభితోషము, నరేశ్వరా శోచనము జనవ్యాపారా,
దర మక్షమ యనియెడునివి, యరయంగా రాజసంబులగు భావంబుల్
శాంతి. 4-351

అక్షము సం. వి. అ. పుం.
1. పాచిక
[విభీతక (తాఁడి) వృక్షము యొక్క విత్తనములను పాచికలుగా
నుపయోగింతురు].
వ. అతండు (ధర్మరాజు) నానావిధంబులగు నక్షంబుల ముడి కక్షం
బున నిడుకొని చనిదైవయోగంబున విరాటుండు వెడలవచ్చి బయలి
కొలువిచ్చుటంచేసి తదాస్థానంబు సేరంబోవునప్పుడు.
విరా. 1-184

2. బండిచక్రము.
వ. బద్ధపరికరకూబరాక్షయుగాద్యవయవంబును బ్రతికల్పిత తురం
గంబును...నైన రథం బెక్కి. విరా. 3-144

3. ఇరుసు
సీ. సామర్థ్యమొప్ప విశ్వంభరా చక్రంబు, రథముగఁజేసి చంద్రముని
నుష్ణకరునిఁ జక్రంబులుగాఁ బెట్టి వారిధి నక్షమొనర్చి—
కర్ణ. 1-282

4. బండి కన్ను.

వ. యుగాక్షరథాంగకూబరంబులును. ద్రో॰. 1-341

5. ద్యూతము, సప్తవ్యసనములలో నొకటి

క. కామజంబులగు నక్ష మృగయా స్త్రీ పానార్థదూషణంబులును క్రోధజంబులగు వాక్పారుష్య దండపారుష్యంబులును నైన సప్తవ్యసనంబులం దగులక శాం॰. 2-285

6. ఆత్మ, ఆత్మజ్ఞానము

వ. నారాయణ ప్రణీతంబై యక్షప్రదర్శకంబైన యిత్తెఱంగుఁ జిత్తంబున నలవరింపుమని దేవవ్రతుండు ధర్మనందనునకుం జెప్పె. శాం॰. 5-629

7. (నపుం)

ఇంద్రియము

తే. అప్రమేయ మవిజ్ఞేయ మచల మాదివిరహితంబు నిరంతంబు విమల మవ్యయంబు పుండరీకాక్షు మనక్షవిషయ మచ్యుతము సదసత్పరమైక్యభావి...(న + అక్షము = అనక్షము) అను. 4-190

అక్షముఁడు సం. విణ. (అ. ఆ. అ)

ఓర్పులేనివాఁడు

క. వగపుఁ దేజోహీనుం డగు, నాత్మహిత క్రియలకు నక్షముఁ డగు. అర. 5-142

అక్షయము సం. విణ. (అ. అ. అ)

1. క్షయములేనిది. తఱుగనిది, 2. నశింపనిది.

వ. తన తూణీరంబు లక్షయబాణంబు లగుటం జేసి. విరా. 5-144

క. అమరారిమర్దనుఁడు చక్రము గ్రక్కున నేయ రాహు కంఠము దెగి దేహము ధరణిఁబడియెఁ దన్ముఖ మమృత స్పర్శమున నక్షయంబై నిలచెన్. ఆది. 3-19

అక్షయవటము సం. వి. అ. పుం.

గయలోనున్న మఱ్ఱిచెట్టు

ఈ ప్రదేశమున హవ్యకవ్యంబు లొనరించినవారి పితృదేవతలు
అక్షయసుఖంబు లనుభవింతురు.

వ. పాండవు లరిగి...గయయందు నక్షయవటంబున నాార్షేయంబైన
విధానంబునం జాతుర్మాస్యక్రతువులు చేసి... అర. 2-317

అక్షయుఁడు సం. విణ (అ. ఆ. అ)

నాశము పొందనివాఁడు

వ. ఇట్లు దుర్యోధను చేయు నపాయంబులవలనం బాయుచుఁ బాండ
వులు లాక్షాగృహదాహంబువలన నక్షయులై... ఆది. 8-15

అక్షయ్యము సం. విణ. (అ. ఆ. అ)

క్షయింపఁజేయుటకు శక్యముగానిది

వ. ప్రతిపక్షసంక్షయకరంబులయిన యక్షయ్యశరధులును...

అర్జునునకిచ్చి ఆది. 8-254

'అక్షయ్య'—అని ఆనందవారి పాఠము. ఇతర ప్రతులలో 'అక్షయ'
అని పాఠము.

అక్షరము సం. విణ. (అ. ఆ. అ)

1. నశింపనిది

ఆ. క్షరములైన భూతసంఘంబులం దెల్ల, నక్షర స్వరూపుఁడై వెలుంగు.
శాంతి. 2-49

వి. అ. న

2. అక్కరము, వర్ణన

వ. కురుపతి ... సాంత్వన స్వరంబున మధురాక్షర విన్యాసంబుగా
నతనితో ... నా యభిప్రాయంబు వినుము.

3. బ్రహ్మము

తే. క్షరము నక్షరమును నీవ కర్తయును వి,కర్తయును నీవ యాద్యంత

గతులు నీవ, యొక్కఁడై వెలిగెదు పురుషోత్తమాభిధాన వాచ్య
వినమ్ర వాత్సల్యకల్య— శాంతి. 2—10

4. అవినాశి చైతన్యము

తే. క్షరము నక్షరమును ననఁ గలవు రెండు, మూర్తు లాత్మకళంభూత
ములను బూర్వ, మొలయు మ్మూలమన దవమున నుండు నవ్యృత,
మనఁగ నవరంబు రెంటిని గను బుధుండు. శాంతి. 5—111

5. హిరణ్యగర్భుఁడు, సూత్రాత్ముఁడు, సర్వైశ్వర్యసంపన్నుఁడు నైన భగవత్తత్త్వము.

క. నయనముఖపాణిపాదము, లయమహిమాయెందుఁగలిగి యాద్యంత
పరిక్షయ వృద్ధిరహితమై నిర్ద్వయమగు తత్త్వంబు నక్షరంబంద్రు
బుధుల్. శాంతి. 6-5

6. ఓంకారము

ఆ. వినుము దేవతలును మునులును బరమేష్ఠి, యొద్ద కరిగి మాకు
నెద్ది హితమొ, యనిన నా విధాత యక్షరోపాసన, మనియె గాన
దుర్గమబల కడతు. అశ్వ. 2-58

చూ: క్షరము

అక్షరశిక్ష సం. వి. ఆ. (స్త్రీ).

అక్షరాభ్యాసము

వ. ఇట్లు పుట్టిన బిడ్డకుఁ బుత్రప్రకారంబున జాతకర్మాదికృత్యంబులు
నిర్వర్తించి, శిఖండి యను పేరుపెట్టి...యక్షరశిక్షాదు లాచరించి.
ఉద్యో. 4—873

అక్షరుఁడు సం. విణ. అ. పుం

1. విష్ణువు 2. బ్రహ్మము

తే. పరము నక్షరు విష్ణునిఁ బ్రస్తుతించి, నారద మునీంద్రుఁడు.
శాంతి- 4-209; శాంతి. 4-216

విణ నాశనము లేనివాఁడు

సీ. గ్రహామక్షరుఁడు......తే...అధ్వరమయాత్ముఁడైన విష్ణుఁడు.
శాంతి. 8-110

అక్షరోపాసనము సం. వి. అ. న

ప్రణవోపాసనము

ఆ. వినుము దేవతలును మునులను బరమేష్ఠి,యొద్ద కరిగి మాకు నెద్ది హితమొ, యనిన వా విధాత యక్షరోపాసన, మనియెఁ గాన దుర్గ మబల కదతు. అశ్వ. 2-53

అక్షరోపాస్తి సం. వి. ఇ. స్త్రీ

అక్షరోపాసనము

తే. అజుఁడు మొదలుగ నక్షరోపాస్తియందుఁ, జేయుదురు శాంతి నింద్రియ జిత్త్వమొంది. అశ్వ. 2-8

అక్షవతి సం. వి. ఈ. స్త్రీ

జూదము, పాచికలాట

సీ...మందాత్ముఁ డా ధార్తరాష్ట్రుండు గాంధారరాజతనయు, వచనముల్ విని యక్షవతి నెపంబున వానిఁ గష్టుఁడై కొన సమకట్టి మనల, మగుడింపఁగా దుష్టమతిఁజేసి విదురుఁ బుత్తెంచె.

అర. 5—55

అక్షవిద్య సం. వి. ఆ. స్త్రీ

వ. అతఁ డక్షవిద్యా పాటవంబు దనకు మిగుల లేమింజేసియు—

ఉద్యో. 1—22

అక్షశిల్పము సం. వి. అ. న

జూదమాడు విద్య

క. మృదు,ద్యూతంబునఁ గ్రీడింతుం, జేతోముద మొదవ నక్షశిల్ప ప్రౌఢిన్. విరా. 1-71

అక్షశిక్ష సం. వి. ఆ. స్త్రీ

అక్షరశిల్పమునకు మాఱుగాఁ గొన్ని ప్రతులయందీపద ముపయోగింపఁ బడినది. అర్థమునకై చూ. అక్షరశిల్పము విరా. 1-71

అక్షహృదయము సం. వి. అ. న

అధికసంఖ్యాకములగు వస్తువులను లెక్కింపకయే చూచి మొత్తమును జెప్పు విద్య ఈ విద్యవలన జూదమునందలి రహస్యము నెఱుఁగవచ్చును.

మధ్యాక్కర—ఇలఁ బ్రసిద్ధుఁడు ఋతుపర్ణుఁ డనెడు మహీశుఁ డిక్ష్వాకు, కులజుండు ... అతనికి నశ్వహృదయ మనెడి విద్యయిచ్చి, వెలయ నతనిచేత నక్షహృదయమ న్విద్యఁ జేకొనుము.

ఆర. 2—128; అర. 2—176

అక్షి సం. వి. ఇ. న

చ. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షి నె, మ్మొగము మొగంబునన్ గదియమోపు. విరా. 1-247

వ.ధర్మనందనునకుం దోఁచు దక్షిణాక్షిస్పందనాది శుభసూచకంబులకు మెఱుంగువెట్టిన చందంబున. భీష్మ. 1-120

అక్షిశబ్దము అవ్యయీభావములోను బహువ్రీహిలోను ఉత్తరపద మైనపుడుఅకారాంతమగును.

ఉదా : సమక్షము ఆది. 4-169;కమలాక్షుఁడు కర్ణ 1-252; స్త్రీలింగ మున కమలాక్షి విరా. 2—296

అక్షిస్పందనము సం. వి. అ. న. సమ

కన్ను అదరుట. చూ. అక్షి

అక్షీణము సం. విశే (అ. ఆ. అ)

అధికము, క్షీణముకానిది

తే. కలుగు నక్షీణపుణ్యదోహలుఁడు ధర్మసూనుఁ డున్న దేశంబున మానవులకు. విరా. 8-102

అక్షుఁడు సం. వి. అ. పుం

ఆత్మ

వ. నారాయణ ప్రణీతంబై యక్షప్రదర్శకంబైన యిత్తెఱంగుఁ జిత్తంబున నలవరింపుము. శాంతి. 5-289

అక్షుద్రము సం. విణ. (అ. ఆ. అ)

అధికము, తక్కువకానిది

వ. అతండు రుద్రవరానుభావంబునం జేసి యక్షుద్రబలుం డగుట నే
మతని మిగులంజాలక చిక్కితిమి. ద్రోణ. 2-278

అక్షుభితము సం. విణ. (అ. ఆ. అ)

కలత పెట్టఁబడనిది, కలఁత నొందింపఁబడనిది

క. ఉభయ బలంబులుఁ బురికొని, యిభ రథ తురగ భట తతి మహిం
గూలఁగ నక్షుభితములై పోరాడెం, బ్రభువులు వెనుదన్ని చూడఁ
బార్థివముఖ్యా. ద్రోణ. 1—385

అక్షుభితుఁడు సం. విణ. అ. పుం.

కలఁత నొందింపఁబడనివాఁడు.

అక్షుభితుండగు వృషసేనుఁడు ద్రోణ 2—78

అక్షోభ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కలత పెట్టఁదగనివాఁడు; జయింపఁదగనివాఁడు.

శా. దేవా, యేను సమస్తదేవపితృ రుద్రైతేయాహిగంధర్వర,క్షోవిద్యాధర
యక్షజాతుల కునక్షోభ్యుండఁగా...ఈవే నాపుడు వాని కవ్వర మఖం
డిచ్చెం గృపాలోలుఁడై. అర.6-280

అక్షోహిణి సం. వి. ఈ. (స్త్రీ)

అక్షౌహిణి — సేనా విశేషము.

క. బాహుబలఘనుఁడు భీముఁడు, సాహసరసికాత్ముఁడయిన సాత్య
యు మహో,గ్రాహవభూమి సహస్రాక్షోహిణు లట్లగుట మీరు
నూడరె యోఁదున్. ఉద్యో. 1-285

మ...తా,నొక యక్షోహిణి తోడఁ బాండవ బలం బుల్లాసముంబొంద
సాత్యకి...బాహాబల గర్వనిర్వహణ విద్యాప్రౌఢిసంరూఢుఁడై.
ఉద్యో. 1-218

చూ. అక్షౌహిణి

అక్షౌహిణి సం. వి. ఈ. స్త్రీ.

ఆక్షోహిణి—సేనావిశేషము.

వ. దుర్యోధనుండు కృతవర్మపాలికిం జని యాతం డొక యక్షౌహిణి తోడం దన్నుం గలయవచ్చువాఁడయి యూఁడంబలికినం బ్రియంబంది. ఉద్యో 1-34, ఆది 1-81

ఈ "ఆక్షోహిణి," "అక్షౌహిణి" శబ్దములు ముద్రితప్రతులలో తాఱుమాఱుగాం (అనఁగా ఒక ప్రతిలో ఆక్షోహిణి యున్నచోట నింకొక ప్రతిలో అక్షౌహిణిగా) గనఁబడుచున్నవి.

1 రథము + 1 ఏనుఁగు + 3 గుఱ్ఱములు + 5 కాల్బురు = 1 పత్తి 3 పత్తులు = 1 సేనాముఖము; 3 సేనాముఖములు = 1 గుల్మము 3 గుల్మములు = 1 గణము; 3 గణములు = వాహిని; 3 వాహినులు = 1 పృతన; 3 పృతనలు = 1 చమువు; 3 చమువులు = 1 అనీకిని; 10 అనీకులు = 1 ఆక్షోహిణి లేక అక్షౌహిణి. 109350 కాల్బురు గలిసిన మొత్తము సేనకు అక్షోహిణి అని పేరు.

ఊహః సమూహః సంవికల్పజ్ఞానం వాస్తోఽస్యామస్తి ఇని అక్షాణాం రథానాం సర్వేషా మింద్రియాణాం వా ఊహినీ,ణత్వం వృద్ధిశ్చ (పాణిని 6–189 వార్తికము) (21870 రథములు; 21870 ఏనుఁగులు; 65610 గుఱ్ఱములు; 109350 పదాతులు కలిగిన సేన అక్షౌహిణి.)

అక్షౌహిణీకము సం. వి. అ. పుం. న

అక్షౌహిణులు గలది.

సప్తసంఖ్యాక్షౌహిణీకమనీకము. ఆశ్వ 3-122

అఖండము సం. విణ. (అ. ఆ. అ)

1. అధికము—అవిచ్ఛిన్నము—ఎడతెగనిది.

క. పారాశర్యుని కృతియయి, భారతమను పేరఁబరఁగు పంచమవేదం.
బారాధ్యము జనులకుఁ దద్గౌరవమూహించి నీ వఖండితభక్తిన్
విరా. 1-16

2. అకుంఠితము, తక్కువపఱుపఁబడనిది.

క. కెలఁకులఁ బిఱిందిదెసయుం, గలయంబరికించి తన యఖండిత
బాహా, బలగర్వమ యిచ్చట ముంగలిగా మదమత్త భద్రగజసదృశ
గతిన్. విరా. 2-326

అఖర్వము సం. విణ. (అ. ఆ. అ)

అధికము

క. సీఘ్రమతి నన్ను నెవ్వఁడు, సూచిననా రాత్రిలోనఁ జూతురు దెగఁ
డా,రాచపలు హరిహరాదులు, గాచిన బలవిక్రమము లఖర్వము
లైనన్. విరా. 1-324

అఖిలము సం. విణ. (అ. ఆ. అ)

1. సమస్తము, 2. సమగ్రము

క. వేదములకు నఖిలస్మృతి,వాదములకు విరా 1-4

అఖిలాండము సం. వి. అ. పుం. న

బ్రహ్మాండము

క. అరయనచ్చెరువు గాదె యఖిలాండపతి విరా 1-20

అగజ సం. వి. అ. స్త్రీ.

పార్వతి. హిమవంతునకుఁ బుట్టినది.

సీ...అగజయెపుడు, మాయనివెలపట్టుదోయిని శల్య 2-184

అగణితము సం. విణ. (అ. ఆ. అ)

1. వర్ణింపనలవికానిది. ఊహింప శక్యముగానిది

క ... భూగగనదిగంతరమంతయు, నగణిత మూర్తిభవన్మయంత్రై
తోచెన్. భీష్మ. 1-212

2. ఎంచ శక్యముగానిది; లెక్కింప శక్యముగానిది

క. తగవా కురువృద్ధునకు వ్యాసగెనాఁటికి దివ్యదృష్టి పాత్యవతేయుం
కగణితతపఃప్రభావం, బగని యధికవిస్మయంబుఁ బొందఁగ
జనముల్. ఆశ్ర. 2–121

అగణ్యము సం. విణ. (అ. ఆ. అ)

1. లెక్కింపశక్యగానిది.

ఉ...పుణ్యు నగణ్యపరాక్రమున్ హరి,గేవలమర్త్యుఁగాఁ దలఁచి—
ఉద్యో. 3–198

2. అధికము, విస్తారము

క. పుణ్యాశ్రమదేశముల న,గణ్యంబగు తపము సేయఁగా—
ఉద్యో. 4–365

అగణ్యుఁడు సం. విణ. అ. పుం.

అధికుఁడు, లెక్కింప శక్యముగానివాఁడు.

మ...అవ్వీరుఁడు ...పవనతోఁదుల్యుం డగణ్యుండు సం,గరసంక్రీడం
యందు— కర్ణ. 3–29

అగతి దే. వి. ఇ. (స్త్రీ)

నరకలోకప్రాప్తి—పునర్జన్మమును బొందుట.

తే. అనఘ, యుత్తరదక్షిణాయనము లమ్మ,హాత్మ లగ్నియు
ధూమంబు నంద్రు మఱియు, విమము శుక్లంబుఁ గృష్ణంబు ననుట
గలుగు,సుగతిగతికి హేతువులగుటఁజేసి... శాంతి. 5–43

అగదము సం. వి. అ. పుం

ఔషధము, మందు.

తే...జలనిధి తార, మొదలుగాఁ, దారకంబులు మూఁటునగద,కార్య
ఫలములు. అను.1–169

శ్లో. నక్షత్రే వారుణే కుర్వన్ భిషక్సిద్ధి మవాప్నుయాత్.
సం. భా. అను 186–12

(ఆయుర్వేదమున,విషచికిత్సను దెల్పుమ—అగద తంత్రము)

అగపడు దే. అ. క్రి

1. తెలియవచ్చు, ఎఱుకపడు.

సీ. బంధులకగపడ్డఁ బాయుననన్వయములు,కలకమైచెమటలు క్రమ్మదేఱ
విరా. 2–70

2. కనఁబడు, కంటికిఁగానవచ్చు.

వ. మాకుంజూడఁ బాండవులు పొడవడంగి లేకపోయిరిగాని యీ లోకంబున మనికి గలిగిన నగపడకుండనేర రది యిక్కార్యంబు నున్నరూపు—
విరా. 3–87

3. లభ్యమగు, ప్రాపించు.

క. అనవుడు ననిమిషపతి యే, యనువున నీశాంతి నీకు నగపడియె మహా,జనపూజ్య చెప్పవే. శాంతి. 4—382; ద్రోణ. 1–287

శ్లో. యేనైషా లభ్యతే ప్రజ్ఞా యేన శాంతిరివాప్యతే ।
ప్రబ్రూహి తముపాయం మే సమ్యక్ ప్రహ్లాద పృచ్ఛతః
సంభా. శాంతి. 222–33

4. చిక్కువడు (వలలోఁదగులొ్కను)

సీ...సంటకడ నిత్యమును మృగంబుల కురు,లొడ్డిదేకువవచ్చి యొక్క మాలఁ డగపడ్డ వానిఁ గొంచరుగునొకప్డు డాపొరంబునకుఁ బిల్లి యచటఁ దిరుగ,బోయి. శాంతి. 3–208

5. అధీనమగు, వశమగు

వ. ఇట్లు బహుప్రకారంబులగు మన్మథవికారంబున కగపడి నైగడంటి
విరా. 2-302

అగ్గము + పడు = అగపడు—చూ. అగ్గము.

అగపాటు దే. వి.అగపడు

1. ఎఱుక పడుట-తెలియుట-వెల్లడియగుట

వ. మన శస్త్రాస్త్రంబులు దక్కిన యవి యొకతంగి పీటికిని గాండివముం, గొనిపోయితిమేని సుయోధనునకు నగపాటు నిశ్చితం బూహింపన్.
విరా. 1-158

శ్లో. గాండీవం హి నరవ్యాఘ్ర త్రిషు లోకేషు విశ్రుతం,
కథం నావిష్కృతాఽస్మాకమో ధార్తరాష్ట్రస్య మారిష.
సం. భా. విరా. 47—3

2. చే జిక్కుట, లోఁబడుట

వ. నాకు నొండుమెయి నెట్లునుం బగతు నగపాటు లేక తక్కెపే నవ్విధం బాచరింతు గాక. శల్య 2-273, విరా. 3-181

అగమనము సం. వి. అ. న.

అజ్ఞానము

గమనాగమన నిరసనా. కర్ణ 2-400, శాంతి. 4-248

అగమనుఁడు సం. వి. అ. పుం

భగవంతుఁడు (గమనము లేనివాఁడు)

క. అగమనునిం బాంధు నఖిల,జగద్భరణపరు నమూర్తి సాగరనిభ బోధగరిష్ఠు బంచకాల, జ్ఞు గుణాత్మకు నిర్గుణత్వశోభితుఁ గొలుతున్.
శాంతి. 4—224

అగము సం. వి. అ. పుం.

కొండ

ఆ. అగతనూజు నాత్మఁ బొగడి. అను. 5—207

అగమ్యత సం. వి. ఆ. స్త్రీ.

తెలియమి, అజ్ఞానము

క. సౌమ్యు లసౌమ్యుల భంగి న,సౌమ్యులు సౌమ్యుల విధమున నన వరచిత్తా,గమ్యత దోఁతురు. శాంతి. 3—52

అగమ్యము సం. విశ. (అ. ఆ. అ)

1. పోరానిది

మ...విశ్వవ్యాప్తమై యున్న నీ కొకచో నెట్టు లగమ్యమయ్యె.
ఉద్యో. 1-186

2. పొందశక్యముగానిది

క. శక్తి సుగమ మగమ్యం, బవ్యయము త్రిలోచన సీ, దివ్యమహిమ
యోగమోపదేశము రుద్రా. ద్రోణ 2-387 శాంతి. 4-199

3. తెలియరానిది
వైకృతాగమ్యశీలా. శాంతి. 3-531

4. నడపశక్యము గానిది
ఆ. దానిఁ జూచి దండధరుఁడు నీవిల్లేల, వచ్చెదవు లతాంగి వలదు
నిలువు, మింతి నీకగమ్య మిటమీఁది తెరువెల్ల ననిన నతనికిట్టు
లనియెఁ బోలఁతి. అర. 8-230

అగరువు సం. వి. ఉ. న

1. పరిమళ ద్రవ్యము
సీ. అగరుకస్తూరికా, చందనాద్యనులేపశాలి యిపుడు. స్త్రీ. 2-69

2. పరిమళద్రవ్యము నిచ్చు చెట్టు, అగరుచెట్టు
లయగ్రాహి. చందనతమాల లతలందు నగరుద్రుమము లందుఁ
గదళీవనములందు. ఆది. 5-13

అగలు దే. అ. క్రి.

1. వెల్లగిలు-ఉన్మూలమగు
క. వగ ముట్టికొనినఁ జిత్తము, వెగడొందఁగ మేను గలఁక తెమ్మెఁ
ధృతిపాత్ర గల నొకతీవ యిఁటికి, దగియుండెడు చంద్రకాంత
తల్పము పేలెన్. విరా. 2-308

2. తగులు-భేదిల్లు
తే. ఆతపత్రంబు దునిమిన నతని మకుట, మతఁడు ఘనతోషరంబున
నగలఁజేయు. ద్రోణ 1-318

3. విఱుఁగు-తునియు
వ. ఒకవైరి దాపలించి తిరిగినం బెరిగిన యీరసంబున నుల్లా
సితుండై యా భూవల్లభుం డతని యెముక లగల వ్రేసిన.
శల్య. 2-167

అగలు[2] దే. వి.

అగరు. పరిమళద్రవ్యము

గీ. పల్లకీజాతనిర్యాసమెల్ల దేవతలకు మేలంతకంటె గుగ్గిలము లెస్సఁ
యగలు గంధర్వ యక్షోరగాదులకుఁ బ్రియంబు ధూపదానము
నెడ నధిపవర్య. అను. 4-12

క. మలయజము నగలు మఱియుం, గలుగు సురభివస్తువులు.
అను. 4—12

అగల్చు దే. స. క్రి.

1. ఉన్మూలించు, పెఱుకు, పెల్లగించు

సీ. ప్రేవులు గండలు పెఱికి పేటాడి, యంగడదఁగొని మెదళు లగల్చి
కొనుచు. స్త్రీ. 2—9

2. పగులఁగొట్టు. భేదించు
సిల్లి తల నగల్చి చంపె. శాంతి. 3-285 (పాఠాం)

అగస్తి సం. వి. ఇ. పుం

అగస్త్యుఁడు అను ఒకముని

ఉ. దీని నగస్తినాఁబరగు దివ్యమునీంద్రుఁడు. ఆది. 6-98

అగస్త్యవటము సం. వి. అ. పుం

ఒకానొక తీర్థప్రదేశము

ఇది హిమవత్పర్వతప్రాంతమునఁ గలదు. ఈ తీర్థమున స్నానముచేసిన
వారికి అశ్వమేధఫలము దక్కును. దీనికిఁ దూర్పున భృగుశృంగము
హిరణ్యబిందువు అను తీర్థంబులు గలవు. ఆది. 8-185

అగస్త్యసరము సం. వి. స్. న

ఒకానొక తీర్థప్రదేశము. హిమవత్పర్వతప్రాంతమునఁ గలదు.
అర. 2—248

అగస్త్యాశ్రమము సం. వి. అ. పుం.

అగస్త్యమహాముని ఆశ్రమము. ఇది భారతకాలమున గయకు సమీపమ్మున
గలదు. అర. 2-319

అగస్త్యుఁడు సం. వి. అ. పుం.

అగస్త్యుఁడు అను పేరుగల ఒకముని.

ఈతని చరిత్రమునకై చూ. అర. 2-320 మొ అర. 3—46 వఱకు అను. 5—34[5]

అగాధము సం. విశ (అ. ఆ. అ)

1. మిక్కిలి లోఁతుగలది

చ...కామమా యిడుమలందఁగఁజేయుదు నిఁడుచేమిటం, గలుగదు నీకు నీతెఱఁ గగాధరసాతలభంగి. శాంతి. 4—51

2. అధికము, దురవగాహము, తెలియరానిది

క. తగియొడు శిష్యుల కొసఁగెను, జగతీశ్వర యిట్టులది ప్రశస్తంబై యి,జ్జగములను గలిగె విను మ,య్యగాధ ధర్మంబు దుష్కృతా ప్రాప్యమగున్. శాంతి. 6—496

అగారము సం. వి. అ. న. పుం

1. మందిరము, ఇల్లు

క. ఉచిత విహారప్రకార యోగ్యాగార,ప్రచయము సుందరగణికా, నిచయము చూప్పించువాఁడ నీకుం దరుణీ. విరా. 2-12[8]

2. శాల

వ. అనర్తనాగారంబు ముఖ భాగస్థలంబు చేరి. విరా. 2—32[5]

3. నివాసగృహము

వ. అప్పుడు కురువీరాగారంబులయందు హాహాకారంబు లెసంగె. స్త్రీ. 1—104

4. ప్రదేశము, స్థలము

మ. అవనీచక్రము పాదఘాదహతి నల్లాడంగ నత్యుగ్రకై,రవ హుంకారరవంబునన్ వియదగారంబెల్ల భేదిల్ల. ఆది. 6-14

అగు దే. అ. క్రి

1. పర్వడు

వ. ఈ యయిదింటన కాదె జగంబులు స్థావరంబులునైన యవి.
శాంతి. 4–87

2. కలిగియుండు

క. ఉమియింపు మనుడు నతఁ డుప,శమమొందినఁ గర్ణుఁడుం బ్రకా
తుండై వి,క్రమ కేలిసలుపఁ బ్రతిసైన్యము వెఁ్రమొగమయ్యెఁ బటు
గుణధ్వని సెలఁగన్. ద్రోణ. 5–112

3. బడవు – కలుగు

ఆ. విను మసత్యలోభమున సిరియగునె యాఁ,కొని మునింది దినినఁ
గ్రొవ్వులావుఁ, గలుగునయ్య. ఉద్యో. 3–383

క. ప్రస్తుత ఫణిస త్తి భయ,త్రస్తాత్ములమైన యస్మదాదుల కెల్లన్‌
స్వ స్తియొనర్పఁగ నవసర,మాస్తీకున కయ్యె నిప్పు డంబుజనేత్రా.
ఆది. 2–219

4. ప్రాప్తించు, సిద్ధించు

మ. నన్నుఁ గుటిలాలాపంబులన్ వెఱ్ఱిఁజేసిన నీకై నదియేమి
యగాశ్రిత గుణశ్రేష్ఠుడు వంచించునే. ద్రోణ. 1–388

వ. రణధర్మంబు దప్పక పెనంగినట్టి ధర్మాత్ముండైన దుర్యోధనునకు
నుత్తమలోకంబయ్యెడు మనుచు. శల్య 2–307

క. అఱయగ విషయము లెంతయు, దుర్గంతములు వానియందుఁ
దొడరినఁ జేటుం, బొరయుదురుదొడరకున్నం, బరమపదవి యమ్మ
హానుభావులక్షు న్నగున్. శాంతి. 4–310

5. (i) పొందు

సీ. అదితి గర్భంబున నవతారమై వామ,నాకారమున హరి యడగు
టయును. విరా. 1–54

(ii) కలవాఁడగు

క. ఆలును బిడ్డలు బంధులు, నై లీలఁ బరించుచును గృహస్థుఁడు
దత్త,ల్లోలత్వరహిత చిత్తత, మేలుగనలవఱుపవలయు మీఁదెఱిఁగి
నృపా. శాంతి 1–327

6. శక్యపడు—అలవియగు

ఉ...తగం గురువర్గముతోడిసంధి మీ,కైన తెలుంగునన్ వలచినట్లుల చేయఁడు నేర్పుతేర్పడన్. ఉద్యో. 3–105

7. నిజమగు, యథార్థమగు

క. అగునది యట్టిద దైవముఁ, దగనిచ్చిన యవ్వరంబు దప్పునె మన కున్, విగతభయవాసయోగ్యం,బుగ నొక్కెడ నెప్పు డిపుడ పోవఁగవలయున్. విరా. 1-64

క. అదియగు నైనను నసుఁబెం, పొదవఁగ గాచికొని యిచటనుండుట కంటెన్, మది నధికంబై తోఁచిన,యదినీ వర్జునునిపాలి కరుగుము నాకున్. ద్రోణ. 3-296

8. తటస్థించు, పంభవించు

క. చనువానిచేయు కార్యం, బున కడ్డము నొచ్చి నేరుపున మెలఁగు చుఁడా,నును బయిఁబూసికొనుటఁదన,ము ను మెలఁగిన మెలఁకువ కును ముప్పగుఁ బిదపన్. విరా. 1–125

9. తగు, యుక్తమగు

చ. అనవుడుఁ గీచకుండు హృదయంబునఁబొంగి లతాంగితోడ నిట్లను ధృతిఁ గోలుపుచ్చెఁ గుసుమాయుధుఁటిఁదే విచార మిట్టులేఁవనగునె యైన నీదయిన పంపెవఁగ్గైకొని చేయువాఁడ... విరా 2-263

తే. అనిన సహదేవుఁ డిట్లను నధిప పుత్ర, పౌత్ర సోదరవంతుండు బాహువీర్య, ఘనుఁడు మన కాశ్రయంబయి మనిచె మత్స్యదేశ పతిగాడె సేనాపతిత్వమునకు. ఉద్యో 4–98

సీ. యొరుఁడు వెట్ట-ఆ-గుడువ నృపతిమాత్రకునకును గాదన్న, గౌరవాన్వయాగ్రగణ్యుఁడైన, నీకుఁ దగునె విడువు శోకంబు వ్రజన, న్నిభము గాదె నృపుల నెమ్మనంబు. శాంతి. 1-112

10. ఉండు

క. గోవులకు వెనుకనైయె వెసఁబోవుచునున్నారు. విరా. 3-188

క. ఎక్కడఁ జూచినఁ దానై, యక్కజమగుమకడికలిమి నరి సేనఁ గరం

బుక్కుఱ దంత్రిపాలుం, డొక్కఁడ పాలియించె.

విరా. 3-231; ఉద్యో. 1-287

11. వడువలె అనుప్రయుక్తమగు

క. ఇతఁడెవ్వఁడొక్కొ రూపు నిరతిశయమై మనమునకు, ప్రియం బొసఁగెడుఁ జూఁచితిరే చిత్తంబు నుదాత్తత గానఁగనయ్యెడున్ వదనమున భంగిన్. విరా. 1-258

12. అమోఘమగు

వ. నేనగునని కైకొనిన యాఁబోతు సంచితంబు మూర్కొని నను బైగాలి వీచినను గొడ్డునకైనం జూలు నిలుచు. విరా. 1-286

13. పనికివచ్చు, ఉపయోగపడు

వ. ఉంగిడి యదురుఁ ద్రిక్క యనువానికి నాపేరు సెప్పినం జాలు మఱియును బసికివలయు తెఱంగులెల్ల నెఱుంగుదు వేఱొక్క పనికిం గాను గాని యే నీ వెంట నీ మనసును వదయం జాలుదు.

విరా. 1-286

14. వరాభవము పొందు

ఉ. మీసుభటత్వమున్ బలము మిన్నక పోవఁగ దుస్ససేనుఁ డట్లా సభ లోన నన్ బట్టిచెనంతియ కాక జయద్రథుండుసంత్రాసభరంబు లేక నుచితం బొనరించినఁ జెల్లిపోయె నేఁ, డీ సభికుల్ గనుంగొనఁగ నిట్లయిటిన్ వగ వాకు వింతయే. విరా. 2-176

15. ద్యోతమగు, స్ఫురించు, తోఁచు

సీ. పొడసూపినట్లైన వడిఁబట్టకట్టి, వరికించి కానక బిమ్మరించు, మెల గిన యట్లైనఁ బలికింపఁదలఁచి నిరూపించిలేమి నక్కులు వహించుఁ, గదిసిన యట్లైనఁ గౌఁగిలింపఁ గడంగి, యా రసి బొంకైన నలఁత పొందు; నొడబడ్డ యట్లైన నదరిపైకొనఁజూచి, చెన్నది యగుట నిశ్చేష్టఁబొరయు—తే— లలిత వివిధ విహారంబులకు లతాంగి, యెలసి పొలసి నట్లైన నెలమిఁగలసి, యభిమతక్రీడ సలుపంగ నప్ప ళించి, వెదకి రిత్తబయల్ గని విహ్వాలించు. విరా. 2-301

16. అనుకూలపడు, వీలుకలుగు

ఉ. మానవకోటి నిట్టి విసుమానపుఁబీనుఁగులైనవారి నెం, దైనను
గంటిమే యకట యాఁబడి వమ్మయిపోయె దుర్గయం, బైన
బలంబు గానితెరువై తన కీర్తిఁ దోడుగాద యు,క్కినిమనంబు
గీడుపరికించునె క్రొవ్విఁ జేటుదప్పునే. విరా. 3-2.
(కాని = అనుకూలపడని)

క. అరయఁగ నయ్యేడు తెలుఁగుల, నరయుట కార్యంబు హరి నాల
స్యములే, కరయునది- విరా. 8-105

17. జరుగు-ఒదఁగూడు

వ. అతనివయి నెత్తిపోయి తదీయ గోధనంబుల గ్రహించిన ధర్మ
తనయుండును దమ్ములు నడ్డపడం బఱతెంతు రయ్యవసరంబున
మనము సమయభంగంబు చెప్పి వారల గ్రమ్మఱం బండ్రెండు
వత్సరంబులు వనవాసంబు సలుపం బుత్తుఁ మట్టైన నప్రతిహతం
బుగాఁ జతురంత భూచక్రం బాక్రమించి కీర్తనీయులమై వర్తిల్లు
దుము, విరా. 8-117

చ. అనవుడు వాసుకి ప్రభృతు లక్కట ధర్మవు గాదు నీవు మా,
చిన తెరు వట్టి గెల్పు శుభసిద్ధి యొనర్పునె యిట్లుఁగాక య,వ్వని
తయుఁ దల్లిగాదె గరువంపుఁదనంబున జూడ మాకు ని,ట్లనఁదగు
నమ్మ యెట్లయిననయ్యేను బాపము సేయవచ్చునే. ఆను 1-194

18. సంబంధించు

ఉ. భంగముతోడ నున్న ననుఁ బంపు విరాటునిమీఁద భూమికిం,
జెంగటనుండు నాదయిన జీతపుటూళ్లు సంతతంబు వా,నిం గడు
గానిసేయు నతనిం జెఱుపం దలఁచియయ్యెఁ. విరా: 8-119

నాదయిన = నాకు సంబంధించిన

19. కనఁబడు

చ. హయ రథ దంతి సంతతి నిరంతర దుర్గమలీలఁ జేర్చి నే,ల యేపసి
మఱాఁగినట్లగు బలంబులతోడఁ బ్రదిగర్తు లెంతయున్.
విరా. 8-136

తే. అయ్యుధిష్ఠిరుఁ డెచ్చట నడఁగియున్నవాఁడు. విరా. 4-129

సీ. నీచదశకు వచ్చి నిషధాచలంబున, కరిగి సురవరేణ్యుఁ డడఁగి యుండె. ఉద్యో. 1-142

7 వృథయగు - కొఱఁగాకుండు.

వ. అప్పులవలన నగ్నియు బ్రాహ్మణుల వలన క్షత్రియ జాతియు నశ్మంబుల వలన లోహంబును నుద్భవించె వాని వాడిమి యెల్ల యెడలనుం జెల్లుఁ దమ తమ జన్మస్థానంబులం దడంగుఁగావున. ఉద్యో. 1-185

8. నిర్జింపబడు, ఓడు.

క. సమరంబున నీ వోడుట, సముద్ర మింకుట జయించె సాత్యకి గురుఁ గ్రయ్యమున నని యెసఁగు జనవార్త మేలుగఁ దలఁచి తొక్కొ ధనురాచార్యా.

క. ఈ భంగి నీవడంగుట, మా భాగ్యముగాక యిఁక మాటలు వలదీ, క్షోభం బెట్టఁలుడుగు జెపు,మా భవదీయ బలశౌర్య మతులకుఁ దగఁగాన్. ద్రోణ. 4-164, 165

9. నిస్తేజముగా నుండు, పరాక్రమాదులు ప్రకటింపకుండు, శాంతముతో నుండు, లొంగు, లోకువయగు.

తే. జ్ఞాతి నాశనమునఁగాదె సకల దేవతలు ప్రవర్ధన మొందుట ధనము లడిచి, పొడిచి యొప్పనివారిచేఁ బుచ్చికొనక, యడఁగి యుండంగఁ జేరునే యంద్రు బుధులు. శాంతి. 1-54

10. ఇముడు, అంతర్గతమగు, అంతర్భూతమగు.

సీ. ఏనుంగు హజ్జలో నెల్ల సత్త్వంబుల హజ్జలు నడఁగిన యట్లపోలె. శాంతి. 2-239

సీ. జంతు పదములెల్ల దంతిపదంబులో, నడఁగుక్రియ నహింసయందు సకల ధర్మములు నడంగు. శాంతి. 5-145

11. ఉండు.

క. విను మాఱంచులుఁ బండ్రెం, డనుపమ ధారలును నైదు నిజాస్యము విశ్వంబును బొదువఁ దిరుగు కాలంబను చక్రము దురవబోధ

లమునం దా ధృతరాష్ట్రజాధములనెల్లం జంపి భూచక్రరాజ్యము
నేకొందుము కౌరవేంద్ర మురజిత్సఖ్య ప్రసాదంబునన్
అర. 1-394

(విజయుండు నేనును నయి = విజయుడు, నేను ఏకమయి)

ఉ. గాండివి నొవ్వఁ బల్కి తిటు గర్ణుని జంపక వచ్చితేని త,మ్మొండవు
గావు నాకు నని మూర్ఖత సోదరఘాతినైనక,ష్టుండ మనంబునం
బెలుగు శోకము నెట్లు సహింతుఁ దప్పె వా,తండును నేమునైన
విబుధపరికరంబును మాకు నడ్డమే. శాంతి. 1-14

25. ఆధారమగు, ప్రాపగు

ఆ. అధిక తాపతప్తమైనది నా చిత్త,మొనర నతని తోడ నొకటనునికి
యెన్నఁడొక్కొ మనకు నిండఁ అకగునాతఁ, డేల మసలెనొక్కొ
యిన్ని యేండ్లు. అర. 3-290

"సర్వేషామాశ్రయోఽస్మాకం రణేఽరీణాం ప్రమర్దితా"
సం. భా. అర. 141-16 (వావిళ్ల)

26. జయించు

వ. ...అవినీతులైన నీ కొడుకులు పుడమి యెల్లను దార యేలు
టీవుఁజూచెదరుగాని తమ పొలిసిపోవటం గానరు. వీర లర్జునుతోడం
బెనంగి మానప్రాణంబులు దక్కించుకొనువారె యట్లుంగాక సమ
బలులైననుం గయ్యంబునఁ గదా వీరౌదురు వారౌదు రనవచ్చు
నది యేల నీలోనికి ధర్మనందనుం దెచ్చికొనుటయ నీకుఁ గర్తవ్యం
బనిన. ఉద్యో. 2-279

27. జీవించు

వ. తమకింపుచుందుము. నీకు రాసయిచ్చి పెద్ద కాలంబయ్యె నేడు
రణభూమియందు నర్జునుండొండెఁ ద్రిగర్తులొండెం గావలయు
నేమతనిఁ బెద్దకయ్యంబులోనం బాపికొనిపోవుట నీచిత్తంబునకు
వచ్చునకాదె. ద్రోణ. 1-220

శ్లో. అద్యాస్తన్యనర్జునా భూమి రత్రిగర్తాథ వా పునః,
సత్యం తే ప్రతిజానీమో నైతన్మిథ్యా భవిష్యతి
సం. భా. ద్రోణ. 17-16 (వావిళ్ల)

28. నిలువఁగలుగు

వ. అంతం బతంగుండు పశ్చిమాచలంబునవులకుం జనిన ... పాండవ బలంబు సమయ సముచితంబగు సమరవిరామంబునకు నున్ముఖం బగుట యెఱింగియు మున్ను సవ్యసాచి యురవడికింగాక తమ మొన దెరలుచునికిం జేసియు నదియమెయిగా నాచార్యుండ దొరలకుం జెప్పి సేనలఁ దివియ నియోగించెఁ బాండవసైన్యంబు లును మరలె. ద్రోణ. 1-386

(ఉరవడికింగాక = ఉరవడికి నిలువఁజాలక)

29. చెల్లు

క. మనమున ఖేదము మోదముఁ, బెనఁగొనియెడు మద్బలంబుఁ బిడిం చెడునా, మనుమఁడని వినికి నాతని, యని పని యటమీఁద నెట్టు లయ్యెం జెపుమా. ద్రోణ. 2-40

30. సమీపించు

క. కాలంబై సం బోవక, యీ లోకమునందు నిలువ నెవ్వరికి వశమి, శ్లేల యవివేకజనములు, పోలిక శోకానలమునఁ బొగులుచు నుండన్. ద్రోణ. 2-327

31. తోడ్పడు

క. నాలో సగ మర్జునుఁడే, నాలమునం దతని కగుట యరుదేయెమ్మె, ప్రాలెదనో కిరివు లెట్టులు, గూలెదరో చూడు నాకుఁ గురుబల మెదురే. ద్రోణ-2-350

32. అక్కఱపడు, వలయు

క. నరుఁడు దన తేరు వోయెడు, తెరువునకైనంత సేనఁ దివ్యాస్త్రము లన్, ధరఁగూల్పఁగ నయ్యెడ న, య్యరదముఁ గృష్ణుండు వలపు బద్భుతమయ్యెన్. ద్రోణ. 3-141

సీ. గంధంబు ఘ్రాణంబు గాని తక్కినయవి, నధిగమింపఁగనోప
వధిగమించు, రసము జిహ్వాయు యితరము లా పనికిఁగావు,
రూపంబు చక్షుస్సె యొప్ప నెఱుఁగ. ఆశ్వ. 2-29.

33. నెరవేఱు

వ. అట్టివి యద్దేవదేవుని దివ్యలీల లతండు కోపించిన భువనంబు లస్వాస్థ్యంబును బ్రసన్నుండైన సుఖత్వంబును గను నా భూతనాథుండు గురుసుతునకు సన్నిహితుఁడయ్యెఁ గావున నయ్యోధవరుం డొక్కరుండ శిబిరంబు ప్రవేశించి యిత్తెఱఁగు పరాక్రమం బొనరించెఁగాని యివ్విశేషం బా రథికవరుని శక్తినైనది గాదది చిత్తంబున నిడం బనిలేదు. సౌప్తి. 2-131

ఉ. కావనినట్లయుండి యవు గార్యములు. ఉద్యో. 3-23

34. పరిణమించు, మాఱు.

తే. ఓరి ధాత్రీసురాధమ క్రూరకర్మ, కపటధార్మిక యత్యంత కల్మ
షాత్మ, యుక్తి బోయిన రేయి మహోగ్రవృత్తిఁ, దగిలి తెంత వేగి
రమునఁ దపసివైతి. సౌప్తి. 2-52

35. (పెండ్లి) చేసికొను

శా. శాపప్రాప్తికి నోర్చి తానడిగి యాచంద్రాస్య నన్నారదుం, డా
పృథ్వీపతి యీఁ బ్రియంబున వివాహం బయ్యె. శాంతి. 1-264

వ. సవినయంబునఁ దన శక్తితో గురునకు దక్షిణ యిచ్చి యాతండ వనుపఁగా, సమావర్తనకార్యంబు నడపి వివాహమై. శాంతి. 5-189

36. వర్తించు

ఆ. మనసు నింద్రియములఁ బనిగొని పురుషుండు, [illegible]పచరశిక్ష లేని
రథ్యసమితి, నడపు గతికు మాడ్కి నడపడినవి యీడ్చి, నట్టులైన
నశుభ మావహిల్లు. శాంతి. 5-153

37. మేలగు

క. పలుకువడి నతనిఁ బాసం,బులు విడుచు బలికిన నతనిఁ బొందును

పాపంబులు నోరు పాపము దనపై, నొలయింపఁగ నేల నింద యుడిగినఁగాదే. శాంతి. 5-553

38. రూపము ధరించు

వ. ఇట్లు లబ్ధవరుం డగుచు సత్యవతీసుతుం డగ్నికార్యపరుండై యరణి పుచ్చుకొని మథింపందొడంగిన ఘృతాచియను నప్సరో వనిత లోచనగోచరంబగుటయుఁ దానునం గామగోచరత్వంబు నొందిన నయ్యెందువదన యమ్మునిఁ దెలిసి వంచనం జిలుక యయి యుండె. శాంతి. 6-250

39. చేయఁబడు

క. పారావతములు శుకములు, శారికలును బుష్పలతలు జనవర పసిఁడిం, దారమున నైన ముట్టులు, నారయ గృహమంగళంబు లాదర్శములున్. అను. 4-118

40. జనించు, పుట్టు

వ. ఈశ్వరుండు వానికి వైదర్భియం దఱువదివేవురు గొడుకులు శైబ్యయం దొక్క కొడుకుంగా వరంబిచ్చి...యదృశ్యుండయ్యెన. అర. 3-51

41. ఉదాహరణంబుగానగు

వ. గోదాన ఫలవిశేషం బింకను వినవలతుం జెప్పవే యనుటయు ననిమిషనదీనందనుం డివ్విషయంబున నైనది యొక్క యితి హాసంబు గలదు... అను. 2-445

42. సంఖ్యావాచకముల మీఁద పూరణార్థకమున వచ్చు 'అవ' కుఁ దొల్లిటిరూపము.

చ. ...ఆ పదుమూఁడగు నేఁడు మత్పితామహులు చరించిరంతయుఁ గ్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా. విరా. 1-44

చ. పుడమిధనంబు నాకము విభూతియుఁ జేరిన యేని నల్లన, వ్వెడు నభిమన్యు నెమ్మొగము వేయగు పాలును బోలనేర్చునే. ద్రోణ. 2-145

43. వ్యతిరేక క్రియలపై ననుప్రయుక్తంబై రూఢిని దెలియఁజేయును.

తే. దొరలు దలపడ్డ సాహవదోహలమున, నుభయబలములు దమ
కించి యోర్వలేక, కలయబెరసి భూరేణువు కతన రాత్రి, గాక
యున్న యొండొరువులఁ గానరైరి. విరా. 3-190

44. వ్యతిరేకార్థమునందు నర్థము లేకయే యనుప్రయుక్తంబగు.

క. కేకయసాల్వులు దోడుగ, నాకీచకుఁడాజి నన్ను నపజితుఁజేసెం,
జాకుండమున్న యొకపరి, నాకాతనితోడ ఖండనము లేదయ్యెన్.
విరా. 3-118

వ. ...వారికెవ్వరికిని నాకలోకనివాసంబు లేక తక్కెనేని సోదర
సహిత స్వర్గంబునందు స్వర్గత్వబుద్ధి పుట్టదయ్యెడు. స్వర్గా-15

45. వ్యవహితంబులగు విశేషణ విశేష్యంబులకు మధ్య చేరును.

క. ఖండనమున నిరుగేలను, గాండీవము దివియ నేర్పు గలిగిన నందు
ద్దండమగు సవ్యకరము ప్రచండతఁ బరఁగుదును సవ్యసాచియ
నంగన్. విరా. 4-145

క. గురుఁడవు గాక పగతుఁడవె, దురమునఁ గుపితుఁడగు నిన్నెదు
ర్కొననా కొక్కరునకు శక్యమె యాపురహరున కగుంగాక
యనుచు నరుగుచునుండెన్. ద్రోణ. 3-23

46. పండు, ఫలించు

సీ. వలనేర్పడఁగదున్నఁ బొలములోనైన వర్షంబు లేకున్న ధాన్యంబు
లగునె. సాక్షి. 1-81

(వ్యవ—ఈ సంవత్సరము మీచేలో ధాన్యమెంత అయినది. మా చేలో
ఈ సంవత్సరము చేరెడు గింజలు కాలేదు.)

అగుఁగాక
అగుఁగాత } దే. అవ్య (రూపాం) అవుఁగాక; అవుఁగాత

కానిమ్ము-సరియే. అంగీకారమును దెలుపును.

క. అగుఁగాక కర్మఫలములు, దగఁ గుడువక పోవపశమై. అర. 5-338

వ. అద్దేవుం డట్లయగుంగాక యని యానతిచ్చి యంతర్హితుండయ్యె. ద్రోణ. 4-275

క. ...గో,మహనీయ మూర్తిమన్మతి,సహిత యగుంగాత మకుట సంపద లొసఁగున్. అను. 3-39

అగుఁగామి దే. వి.

అగుటయుఁ గాకుండుటయు

వ. ...ఆతండు ముక్తుం డగుఁగామి గని కొను తలంపున నిజాను భావంబున నతని చిత్తంబు ప్రవేశించి మారవికారంబు భావించి. శాంతి. 6-171

అగుఁబొమ్మ దే. అవ్య. (రూపాం) అవ్వుఁబొమ్మ; సరే

క. అని చెప్పిన విని యగుఁ బొమ్మని కైకొని ధర్మతనయుఁ డందఱ మును నిట్లనపాయత వర్తిల్లుద, మని తమ్ములతోడ నిశ్చయం బుగఁ బలికెన్. విరా. 1-114

అగుచువచ్చు దే. అ. క్రి.

కానుండు, కావచ్చు

వ. ...మౌహూర్తికాది శిష్టజనులు పరివేష్టింప నుండి లగ్నం బాసన్నం బగుచు వచ్చెనని ధర్మతనయుని కెఱింగింపంబనిచిన, విరా. 5-389

(కొన్ని ప్రతులయం దిది పాఠాంతరము)

అగుకంచె దే - ద్రు

అగుటకంచె (ట వర్ణము లోపించిన రూపము)

దుఃఖభారవహుఁ డగుటకంచెన్- శాంతి. 3-464

అగుట దే - క్రి

'అగు' అర్థములఁ గలిగియుండును. చూ. అగు

సీ. ఈ సుందరి సైరంధ్రియగుటెట్లొకో- విరా. 2-146

అగుణము సం. వి. అ. పుం.

1. దోషము 2. చెడుగు, తప్పు

అపార గుణాగుణ దోషవర్జితా ద్రోణ. 2-364

విణ (ఌ. ఆ. అ)

త్రిగుణములు లేనిది. గుణరహితము

క. అగుణంబయ్యును నిమ్మెయిఁ, బ్రగుణతఁ బ్రాపించు నక్షర మహదహంకార,స్థ గుణంబులాఁదిన విడచినఁ, దెగు నన్నియు నిర్వికార దీప్తంబునగున్- శాంతి. 6-15

అగుదెంచు దే. అ. క్రి.

1, గతించు, కదచు

చ. తడ వగుదెంచె జమ్మికిఁ బ్రదక్షిణ వృత్తిగఁ దేరువోవనిమ్ము. విరా. 4-171

మధ్యాక్కర. ఏనేడు లగుదెంచె నర్జునుం డేగి అర. 4-3

2. అగు

వ. కణ్వమహామునియు నక్కుమారు నుదార తేజో రూప విక్రమ గుణంబులకు సంతసిల్లి వీఁ డఖిలభువన యౌవరాజ్యాభిషేకమ్మును నకు సమర్థుం డగుదెంచెనని విచారించి యొక్కనాఁడు గూఁతున కిట్లనియె. ఆది. 4-65

('అరుగుదెంచె' నని కొన్ని ప్రతులు)

అగునగు దే. అ. క్రి

ఔనౌను

చ. అగునగు మేలుమేలు మనుజాధిపుఁడుస్ మహి యేలు ద్రోణ. 5-99

అగోచరము సం. విణ (అ. ఆ. అ)

1. తెలియనిది

వ. వేదాంత వేద్యంబులగు నర్థంబులు నా కగోచరంబులు
ఉద్యో. 2-102

2. కనఁబడనిది

సీ. ఒకమరి దవ్వయ్యు నొకమరి దృష్టి కగోచరంబయ్యును
శాంతి. 3-151

3. ఇంద్రియములకు విషయము కానిది

ఆ. కనుట వినుట యాదిగాఁగల యింద్రియంబుల కగోచరంబు బుద్ధి దీప, రూపగాఁగఁ దోఁచు రూపశబ్దాది గుణత్వ రహితమైన తత్త్వ మనఘ.
శాంతి. 5-108

4 వశముగానిది

వ. అనుభవము ద్రుంగు శాంతిం, గనునది నిర్భేదసత్ప్రకాశంబది దా, విను తలఁపురకును బలుకున,కు నగమ్యము గర్మముల కగోచర మనఘా.
శాంతి 4-199

5. అగమ్యము, పోరానిది, పొంద శక్యముగానిది.

ఆ. ఉన్నత ప్రతాప యుత్తరకురుభూము, లందు జనులు వీని నవని చరుల, కివి యగోచరంబు లిందు సాధించి యెద్దియును గొనఁగ లేదు శివిరి నీకు.
సభా. 1-236

అగోచరుఁడు సం. విణ. అ. పుం.

కనబడనివాఁడు, అందనివాడు, వశము గానివాఁడు

క. యోగీంద్రచిత్తకమలా,భోగ మధుపవిభుఁడు ప్రకృతి పురుషాత్ముఁడు ని,రోగ స్వరూపుఁ డవ్య,క్తాగోచరు, డధిక సులభుఁ డమలాత్ములకున్.
ద్రోణ. 5-426

అగ్గము దే - విణ.

1. అనుకూలము

ఆ. వినవె యిట్లు పడిన పగలు వదపడి, తమకు నగ్గమైన శక్తి జయింప, రెట్లు ప్రబలి రిపుల నీవును నాపద, కోర్చి భంగపాటు దీర్చికొనుము.
విరా. 1-54

2. వశము, అధీనము

అనుచు వలరాజు వారికి నగ్గమయ్యె   విరా. 2-86

క. నరసుతున కగ్గమయ్యెం, గురుధరణీవల్లభుం డకుంఠితగతి మీ, రరుగుం డేయుం డడ్డము, చొరుడు వెరవు లావు నెఱయ శూరత మెఱయన్.   ద్రోణ. 2—21

3. అధికము

తే. జరయు మరణంబు మర్త్యుని జన్మమాది, గాఁగ వెనువెంటఁ దగులు నగ్గంబువేచి, యెల్లి సేసెద ననక మే లిప్పుడు చేయు, తనయ వార్చునే మృత్యువు జనులపనులు.   శాంతి. 6-234

(అంగంబు—అని పాఠాంతరము)

4. సమీపించునది, అందుపాటులో నున్నది.

సీ. హైహయుండు సుమిత్రుఁడను రాజు వేటవో, యిన చోటఁ దన చేత నేటువడిన, మృగ మమ్ముతోఁ బాఱఁ దగిలె వెన్వెంటన, యది యున్న నొకమరి యగ్గమయ్యు, నొకమరి దవ్వయ్యు నొకమరి దృష్టి కగోచరంబయ్యును ఖురపదంబు,   శాంతి. 3—151

5. దుర్భరము, దుస్సహము

క. ఈ యెడ ననుఁగని వారణ, సేయుఁడు నితఁ డగ్గమైన చిచ్చుఁబిడుగై, పోయి పయిఁ బడుదు నీ వర, వాయించుకొలేక పఱప వలయు రథంబున్.   విరా. 5—14

(ఈయన ననుఁ గని సైరణ, నేయం డితఁ డగ్గమైన, చిచ్చుఁబిడుగై — అని కొన్ని ప్రతులు)

(ఈ శబ్దమునకు మూలధాతువు 'అగు' అయియుండవచ్చును. 'అగు క్రింద 6,16,30 అర్థములఁ బరిశీలించునది)

అగ్గలము దే. విణ.

1. అధికమైనది, అతిశయించినది. ఎక్కువయైనది.

సీ. అనిలదయమ్మునఁ బ్రాణమగ్ర్యము ఛంద,ములకు గాయత్రి యగ్గలము పశువు, ఆశ్వ 2—161; స్త్రీ. 2—111

తే. ...... ఆత్మరతుకు నగ్గలంబు, ధర్మరతుయ యుత్తమ ధార్మికులకు. ఆది. 6-217

వి.

అధికము, ఆధిక్యము

సీ. కుంతీమహాదేవి కొడంద్రలోపల, నగ్గలంబునఁ గొనియాడఁ బరఁగి. విరా. 2-216

క. విలువిద్య నొరులు నీ క,గ్గలముగ లేకుండ నిన్నుఁ గఅవుదునని ఆది. 5—289

క్రి. విశ

అధికముగా

క. పనుల యెడ మేలుగాంచిన, మనుగడ యగ్గలము చేసి మన్నింపుము. ఆశ్ర. 1-64

దీనికిని మూలధాతువు 'అగు'- అగ్గము- అగ్గలము. స్వార్థమున 'ల' వచ్చినది.

అగ్గలించు : దే. అ. క్రి. (నామధాతువు)√అగ్గలము.

1, విజృంభించు

తే. నేల నాలుగు నెఱఁగుల నృపుల కొలువు, లందు నేను వర్తించితి నవనినాథ, యగ్గలించి నా యెదుర బాహాస్ఫాలించి, కడఁగఁ జాలెడు మల్లుఁడు గాన నెందు. విరా. 2—7

2. ఉత్సహించు,

చ. అని యని యుగ్గడించు ధృతి యల్లల నాడిన దల్లడించుఁ బై, కొనుతలఁ బోరగించు మది గోర్కులు పేర్చిన నప్పళించు నె,ట్టన తెగ నగ్గలించు. విరా. 2-31

3. అధికమగు, ఎక్కువగు, అతిశయించు.

తే. తెగ్గలం బంతకంతకు నగ్గలింప. విరా. 2-37

తే. అనుచుఁ గొందఱు పడుకోర్కు లగ్గలించి. విరా. 2-85

అగ్గలిక దే. వి (రూపాం) అగ్గలికము

1. ఉత్సాహము, పూనిక

తే. జెట్టి తంతంబు తోడఁ జేపట్టి పొంతకారి విఱిచిన యట్టు లగ్గలిక విఱుచు. విరా. 1-81

సీ. దళము దళంబుతోఁ దాకి యగ్గలికమై, నీడఁ బోవక ప్రేటులాడు నెడలు. విరా. 5-165

2. ఆధిక్యము, పెంపు, అతిశయము.

ఉ. అచ్చెరువైన విక్రమము నగ్గలికన్ సమరంబు గోరి యీ, వచ్చుచు నున్నవాఁడు బలవద్రిపుభీషణబాహుఁడైన వి,వ్యచ్ఛుఁడ.

విరా. 4-181

3. తలంపు, ఊహ, భావము

క. నను నెవ్వ రాశ్రయించిన, ధన మొనఁగుదు రాజ్యమిత్తుఁ దద్దురితములం, దునుముదు నను నగ్గలికలు, మనమున జనియింపఁ బొచ్చె మనుజాధీశా. శాంతి. 5-355

అగ్గలికము దే. వి.

1. విజృంభణము, అతిశయము

సీ. చతురంగబల మతిసాంద్రతఁ గవిసిన, యగ్గలికమునకు బెగ్గడిలక

విరా. 4-62

సీ. . . . . . ఫాల భాగంబున నాల్గు, తోమరములు నొనిపి నెత్తురులు వఱపి, యార్చినఁ బేర్చిన యగ్గలికంబున కర్ణ. 2-191

అగ్గలము, అగ్గలిక, అగ్గలికము- రూపాంతరములు.

అగ్గి వి. ప్రాకృతసమము (అగ్నిః - అగ్గీ - అగ్గి)

వ. వివిధ దేశాధీశులును నాతోడి సుఖదుఃఖముల కియ్యకొని యగ్గలికమై నగ్గిమైన నడుకను సముద్రంబైన నీఁదను డెంపు సేసి.

ఉద్యో. 2-214

అగ్గించు దే. స. క్రి. నామధాతువు√అగ్గము

స్తుతించు, పొగడు, కొనియాడు

సీ. తన బంటుతన మాజిఁ గనిన మార్తురకైనఁ బలుమాఱు నగ్గింప వలయువాఁడు. విరా. 2-208

అగ్ని సం. వి. ఇ. పుం.

1. నిప్పు

క. విను యోగయుక్తునకు శ. స్త్రనిహతి జలబాధ యగ్నిదాహము మొదలై, చను నవ్వికారములు తే,వనఘ యతఁడుగోరఁ దైంద్రమగు పదమైనన్ అశ్వ. 1-211

2. అగ్నిహోత్రము - నిప్పు (ఇది పవిత్రాగ్ని)

ఆ. అతఁడు నియతితోడ నగ్ని సముజ్జ్వలంబుగ నొవర్చి విరా. 1-146

3. ధ్యాపతన్మాత్రము

తే. అతని తలఁపునఁ బ్రతిఫలించె నాకసంబు, దానియందు జలంబు లుద్భవము నొందె, సలిలమువ నగ్ని మారుతజనన మొనరె, ననల పవన యోగమున మేదిని జనించె. శాంతి. 4-82

దీనికి-తే. అతని తలఁపున బ్రభవించె నాకసంబు,వాని వలనను మారుతో ద్భవమునయ్యె, వానివలనను తేజంబు వానివలన,సలిల మాసలిలం బున నిల జనించె - అని పాఠాంతరము గలదు. ఈ పాఠము 'ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అపః పృథివీ'- అను ఉపనిషద్వాక్యానుసారముగానున్నది. కాని పై పద్యము మూలమున కనుగుణముగ నున్నది.

శ్లో॥ ఆకాశాదభవద్వారి సలిలాదగ్నిమారుతౌ । అగ్నిమారుతసంయోగాత్తతః సమభవన్మహీ, సం. భా. శాం. 183-14, 15 శ్లో- (వావిళ్ళ)

4. త్రేతాగ్నులు- (అగ్నిత్రయము, మూఁడగ్నులు)

1. ఆహవనీయము 2. దక్షిణాగ్ని 3. గార్హపత్యము శాంతి-8-43

"శ్లో. పితా వై గార్హపత్యోఽగ్ని ర్మాతాగ్ని ర్దక్షిణస్స్మృతః
గురు రాహవనీయస్తు సాగ్ని త్రేతాగరీయసీ-" మనుస్మృతి. 2-231

రూపత్రయాత్మకంబగు నీయగ్నిని బ్రాహ్మణుఁడు శాశ్వతముగాఁ గాపాడుచుండును. తండ్రి నుండి కుమారునకుఁ గుమారుని నుండి మనుమనికి నిట్లు వంశపారంపర్యముగా నీయగ్ని గృహస్థునిచే గృహమున రక్షింపఁబడి సంక్రమించుచుండును.

1. గార్హపత్యము :- వేదాధికారికి వివాహములో నీయగ్ని యేర్పడును. ఈ యగ్నియందు యజమానుఁడు పుంసవన సీమంత జాతకర్మ చౌలోపనయనాది కర్మములును దర్శపూర్ణిమా, స్థాలీపాకములును పితరుల కొనరించు ఔర్ధ్వదైహిక క్రియలను పొనరించును.

2. దక్షిణాగ్ని :- ఇది యజమానుఁడు చయనము చేసినప్పుడు గార్హపత్యము నుండి వేఱుసేయఁబడును. ఇందు సర్వాభిచారిక క్రియలు నిర్వర్తింపఁబడును.

(అభిచారిక క్రియలు = శత్రుహింసార్థము చేయు క్రియలు. పిశాచములను వదలించుకొనుటకై చేయు క్రియలు)

3. ఆహవనీయాగ్ని :- ఇదియు దక్షిణాగ్నివలె యజమానుఁడు చయనము చేసినపుడు గార్హపత్యము నుండి వేఱుసేయఁబడును. ఇష్టులు మొదలగు యాగక్రియలు నిర్వర్తింపఁబడును. చయనము చేసిన వారిత్రేతాగ్నులను యావజ్జీవము గాపాడుచుందురు. కేవల గృహస్థులు గార్హపత్యాగ్నినే రక్షించుచుందురు.

భార్యలేనివాని కియగ్నులు లేవు.

5. పంచాగ్నులు

పంచాగ్ని మధ్యంబున నిల్చి యొక్కయేడు- ఆది. 8-201

మండు వేసవి పంచాగ్ని మధ్యమున- అర. 6-277

1. అన్వాహార్య వచనము లేక దక్షిణాగ్ని, 2. గార్హపత్యము, 3. ఆహవనీయము, 4. సభ్యము, 5. ఆవసథ్యము.

ఆవసథ్యము = లౌకికాగ్ని.

(పంచాగ్ని మధ్యమునఁ దపమొనరించె నను చోట నియ్యవియా ?– వేరుగలవా?– విచార్యము.)

సామాన్యాగ్ని భేదములు నాల్గు మాత్రమే గలవు.

1. అనలము = జఠరాగ్ని, 2. కుకూలము = కుమ్ముల నిప్పు, 3. శకలము = పిడుక నిప్పు, 4. వత్సలము = తృణాగ్ని.

6. భానుం డను వహ్నికి సోమపుత్రియైన బృహద్భానయందుఁబుట్టిన యార్వురిలో నైదవవాఁడు– చూ. అర. 5–167

2. అపుఁడను వహ్నికి ముదితయను తరుణియందుఁబుట్టినవాఁడు. ఇతఁడే హవ్యవాహనుఁడు, చూ. అర. 5–167

ఈ యగ్ని బ్రహ్మమానసపుత్రుఁడు. బ్రహ్మచే నియమింపఁబడి లోకమున వెలుఁగుచుండును అని విష్ణుపురాణమునఁగలదు. ఈయన భార్య స్వాహాదేవి.

వ. అష్టవసువులలో నాఁలవవాఁడు - ప్రజాపతికిఁగల యేడ్వురు భార్యలలో నాఁలవ భార్యయగు శాండిలికి 'అగ్ని'యను నాతఁడు జనించెను. ఇతనికిఁ గుమారస్వామి పుత్రుఁడయ్యెను. చూ. ఆది. 8–67

అగ్నికార్యము సం. వి. అ. న.

1. హోమము

వ. దేవార్చనంబు దీర్చి యగ్నికార్యంబు నిర్వర్తించి. ద్రోణ. 3–7

2. శరీరమును దహించుట. అగ్నిసంస్కారము. దహనక్రియ.

తే. పుత్రులకు బాంధవులకును మిత్రతతికి, నగ్నికార్యంబు వొఁగులుచు నాచరించి, యొక్కచోట నాసీనుడై యుండె ద్రుపద, తనయ వచ్చుట వార్చి నెమ్మనము దలర. సౌప్తి. 2–23

అగ్నికుండము సం. వి. అ. న.

1. అగ్ని నుంచుటకై యేర్పఱచిన కుండము (గుంట). హోమకుండము.

సీ. ...అగ్నికుండమున ద్రోణాచార్యునకు నాశ, మొనరించు దానికై యుద్భవించె, ఉద్యో. 4–101

2. ఒక నరకము.

నరకము లన్నింటి నైదు సమూహములుగా విభజించినపు డయ్యది నాల్గవ నరకసమూహ మగుచున్నది. నరక మైదు విధములుగ విభజించినటుల మహాభారతమునుండి తెలియుచున్నది. గ్రంథాంతరముల విభజింపఁబడిన నరక భేదములన్నియు నీ యైదింటిలోనే చేరును.

చూ. అను. 5-170.

అగ్నికృత్యము సం. వి. అ. న.

అగ్ని కార్యము.

క. తదనంతరంబ యప్పతి, విదుర శవము ప్రాను సెంది వికృత రహితమై, నిదుర మెయి నొదిగియున్న ప్రగిది నుండం జూచి యగ్నికృత్యము నడపన్- ఆశ్ర. 2-62

అగ్నిచయనము సం. వి. అ. పుం.(రూపాం) అగ్నిచయము

అగ్నినిఁ బ్రతిష్ఠించుట.

పక్షుల యాకారముతోఁ గుండముల నేర్పఱచి యందు మంత్రములతో నగ్నులను బ్రతిష్ఠించుటయే యగ్నిచయనం బొనరించుట యగును. చూ. అర. 5-163

అగ్నితీర్థము సం. వి. అ. న.

ఒక తీర్థప్రదేశము. శల్య. 2-194

అగ్నిత్రయము సం. వి. అ. న.

మూఁడగ్నులు. చూ. అగ్ని. శాంతి. 3-48

అగ్నిదాహము సం. వి. అ. పుం.

అగ్నివలన దహించుట, నిప్పువలనఁ దగులఁబడుట.

క. విను యోగయుక్తునకు శస్త్రనిహతి జలబాధ యగ్నిదాహము మొదలై, చనున న్వికారములు లేవు... అశ్వ. 1-211

అగ్నిదేవుఁడు సం. వి. అ. పుం.

అగ్ని

వ. అగ్నిదేవుండు బృహస్పతి కిచ్చె. ఆది. 7-45

అగ్నిదైవత్యము సం. వి. అ. న.

కృత్తికా నక్షత్రము. అర. 5-245

అగ్నిధార సం. వి. ఆ. స్త్రీ.

ఒకనది. తీర్థప్రదేశము అర. 2-276

అగ్నిప్రవేశము సం. వి. అ. పుం.

నిప్పులోఁ బడుట. ప్రాణత్యాగము చేయ నిశ్చయించి యగ్నిఁ జొచ్చుట.

సీ. ఇప్పుడు నారదుం డెందున్న వాఁడని, యడిగిన యక్లైన నతఁడు నాకుఁ,గిన్నెఱంగించి యగ్ని ప్రవేశముసేసె ననుము. అశ్వ. 1-46

అగ్నిభట్టారకుఁడు సం. వి. అ. పుం.

అగ్ని— ఇచ్చట భట్టారక శబ్దము పూజ్యవాచకము

వ. కందమూలఫలాశనుండై వన్యంబులయిన ఫలంబుల హవ్యకవ్యం బుల నగ్నిభట్టారకుం బితృదేవతలం దనుపుచు. ఆది. 3-201

అగ్నిభవుఁడు సం. వి. అ. పుం.

కార్తికేయుఁడు, కుమారస్వామి

వ. అమ్మహాధ్వని విని కలుషించి యైరావత ప్రతీకంబులను దిగ్గజంబు లయ్యగ్నిభవుమీఁదం బఱతెంచిన. అర. 5-207

అగ్నిమాంద్యము సం. వి. అ. న.

అజీర్ణము, ఆఁకలి మందగించుట

వ. నిరంతర ఘృతధారాకారణంబున నగ్నిదేవుండు తన కగ్ని మాంద్యంబును దేజోహీనతయు దప్పియునైన. ఆది. 8-247

అగ్నిముఖము సం. వి. అ. న.

1. ప్రధానహోమములకుముందు నగ్నిని ప్రతిష్ఠించుకొనుట మొదలుగాఁ గల పూర్వమునందుఁ జేయఁబడు ఆంగిక కర్మసముదాయమునకు అగ్నిముఖ మనిపేరు. ఇయ్యది హోమమునకుఁ బూర్వాంగక్రియ. జయాది హోమము, ప్రధాన హోమము అయిన తదుపరి జరుపఁ బడును గాన నయ్యది యుత్తరాంగిక క్రియ యగును. ఉద్దేశములను

బట్టి ప్రధాన హోమములు మాఱుచుండును. గాని పూర్వోత్తరాంగ కర్మలు మాత్ర మన్నింటికి నొకటే.

చ. ...... నిష్ఠమెయి నగ్నిముఖం బొనరించి వేలిమిం, దనయు స్మృజించి లోకవిదితంబుగ వృత్తసమాఖ్య యిచ్చి ఉద్యో. 1-122

2. అగ్ని

తే. అప్పటికి వారు లేకున్న నగ్ర మగ్ని,ముఖముననైన నిడునది సఖుల బంధు,జనుల నతిథుల గురుల భోజన విధాన, తృప్తులుగఁ జేసి బలివిధిఁ దీర్పవలయు. అను. 3-339

శ్లో. ఏవంకృత్వా బలిం సమ్యగ్దద్యాద్భిక్షాం ద్విజాయవై,
అలాభేబ్రహ్మణస్యాగ్నావగ్రముద్ధృత్య నిక్షిపేత్.

సం. భా అను. 154-15

3. అగ్నిద్వారకము

క. ఆతని యజ్ఞంబునఁ బురు,హూతపురస్సరమరుద్గణోత్తము లధిక ప్రీతిఁ జనుదెంచి హవ్యము, లాతత హస్తములఁ గొందు రగ్ని ముఖమునన్. ఆది. 5-79

అగ్నిముఖము సేసికొను స. క్రి.

అగ్ని సంధానము (కూర్చుకొనుట) సేసికొను.

సీ. ...అభిరామమైన పాంచాలిఁ దద్వామపార్శ్వమున సహాస, మాసీనఁ గావించి యగ్నిముఖము సేసి,కొని హోమతంత్రవర్తన మొనర్చె. శాంతి. 1-374

అగ్నియిచ్చు స. క్రి.

1. నిప్పు ముట్టించు, దహించు

వ. అనాథవంతులైన భూకాంతు లనేకసహస్రసంఖ్యలం బ్రోవులుగాఁ బెట్టించి సమగ్రదారుసముదయంబు లమర్చి యగ్ని యిచ్చిరి. స్త్రీ 2-172

2. దహన సంస్కారము సేయు

క. పురపురఁ బొక్కుచు బకపతి,కరంకముం దేరఁ బనిచి గారవమున నె, య్యురు, దాను నగ్ని యిచ్చి య,సురపతి యున్నంత వచ్చె సురపతి నెమ్మిన్. శాంతి. 3-512

అగ్నియేర్చు స. క్రి.

అగ్ని సంస్కారము సేయు

ఉ. మాతులు దాని కియ్యకొనుచుం దన యన్నకు నగ్ని యేర్చు
వా,రై. విరా. 3-11

అగ్నిర్మిత్రో యోనిః

దీని నెక్కినవారు వీర్యవంతు లగుదు రీ మంత్రంబున దీని నెక్కుండు, పెఱనాఁడిది దాపీక సముద్రంబు సొచ్చునని "యగ్నిర్మిత్రో యోని" యనునివి యాదిగాఁ గల మంత్రంబు లుపదేశించిన, అర 3-122

"అగ్నిర్మిత్రో యోని రాపో౽థ దేవ్యో విష్ణోరేత స్త్వమృతస్య నాభిః" ఏవం బ్రువన్ పాండవస్సత్యవాక్యం నేదమిమాం త్వం తరసాధిరోహి. సం.భా. అర. 115-17 (నిర్ణయ)

మంత్రార్థము : ఓ విష్ణూ, నీకు అగ్ని మిత్రుఁడు. దేదీప్యమానములైన జలములు నీకు స్థానము- నీవే మోక్షమునకుఁ గారణమైనవాఁడవు.

అగ్నివక్త్రుఁడు సం. వి. అ. పుం.

శంకరుఁడు (ముఖమునందు అగ్ని నేత్రముగాఁ గలవాఁడు)

సీ. శ్రీకంఠు రుద్రుని శివు... నజు నగ్నివక్త్రుని నభవు భవుని, భక్తిఁ
బ్రస్తుతించి. అశ్వ. 1-69

అగ్నివటము సం. వి. అ. పుం.

ఒక తీర్థప్రదేశము. అర. 2-259

అగ్నివేశ్యుఁడు సం. వి. అ. పుం.

ఒకముని- ద్రోణుని ధనుర్విద్యాగురువు. ఆది. 5-197

అగ్నిష్టోమము సం.వి. అ పుం.

1. అగ్నిష్టోమ మనునది అగ్నిని గురించిన స్తోత్రము. అగ్నిష్టోమనామము చివరగాఁ గల యజ్ఞము అగ్నిష్టోమ మనబడును. దీనిని గుఱించి తాండ్యమహాబ్రాహ్మణము ద్వాదశాధ్యాయమునందు విపులముగాఁ జెప్పబడినది. ద్వాదశ స్తోత్రాత్మకమైనది అగ్నిష్టోమము.

వసంతకాలమందుఁ జేయఁబడు నొక యాగము (ఇది జ్యోతిష్టోమ సంస్థలలో మొదటిది అని సూ. ఆ. ని.

సీ. ...అగ్నిష్టోమ, హయమేధవాజపేయాతిరాత్ర, పౌండరీకములనఁ బరఁగిన యధ్వరంబు లనేకములు సేసి... యయాతి నెగడె

ద్రోణ. 2 206

2. అగ్నులయొక్క సమూహము.

క. నీ మహిమ వొగడఁ గొలఁదియె, దామోదర విశ్వసంవిధాతవు భవదీ,యామలతేజము యగ్నిష్టోమము గాలాత్మకత్వశోభి కృష్ణా. అశ్వ. 3-7

శ్లో. త్వత్తేజ సంభవో నిత్యం హుతాశో మధుసూదన

సం. భా. అశ్వ. 52-9 (నిర్ణయ)

అగ్నిసంభవుఁడు సం. వి. అ. పుం.

కుమారస్వామి అను. 8-151

అగ్ని సంస్కారము సం. వి. అ. పుం.

1. దహనక్రియ, శవదహనక్రియ.

వ. అట్లగ్నిసంస్కారములుసేసి నీవు వచ్చిన యనంతరంబ తచ్చితా సమీపంబున. శాంతి. 3-516

వ. బంధుశవంబులకుఁ గాలోచితాచారసహితంబుగా నగ్నిసంస్కారంబు సేయుం డని పనిచి. స్త్రీ. 2-10

అగ్నిసాక్షికము సం. విశే. (అ. ఆ. అ)

అగ్ని యెదుట జరిగినది, అగ్నియే సాక్షిగాఁ గలది.

చ. అంబురుహానన యగ్నిసాక్షికంబునఁ బరిణీతయైన సతిఁ బొల్పుగ నొక్కతఁగాని యన్యులన్, మనమునననేనియుం దలఁప.

ఆది. 4-188

అగ్నిసూక్తము సం. వి. అ. న.

అగ్నిని గుఱించిన వేద మంత్రములతోఁ జేయు స్తోత్రము.

వ. ఖాండవదహనోద్యతుండై వచ్చుచున్న యగ్నిభట్టారకుం గని యగ్ని సూక్తంబుల స్తుతియించి యిట్లనియె. ఆది. 8-300

అగ్నిహోత్రము సం. వి. అ. పుం.

1. అగ్ని, ధార్యాగ్ని

వ. అంతకుమున్న తమ వెనుక నడవులం దిరుగుచు నగ్నిహోత్రం బులం దోడఁకొని వర్తిల్లు భూసురోత్తములు దమ్ముం బరివేష్టించి యుండ. విరా. 1-46

2. నపుం.

హోమము-

ఆ. అగ్నిహోత్రపరులు నాఁడు బిట్టుదికి, నడుగుపెట్టక తెగి నడచు వారు...... దురితదుర్గముల్ నిస్తరింతురు. శాంతి. 3-48

అగ్నిహోత్రి సం. వి. న్. పుం.

అగ్నిహోత్రము గలవాఁడు, అగ్నిహోత్రమును జేయువాఁడు, ధార్యాగ్నిని గలవాఁడు

సీ. ఆహార ముడిగి మహాశ్రమంబున నగ్నిహోత్రియై యొక మాస ముండి. అను. 2-76

అగ్నిషోములు సం. వి. ద్వివ. (అగ్ని + సోముఁడు)

అగ్నియు సోముఁడును. వీరే సూర్యచంద్రమసులు పరమేశ్వరుని నేత్రములనుండి పుట్టినవారు

క. అగ్నిషోములు, చిత్త్రిస్థితి వెలుగుదురు ప్రసిద్ధాకృతులన్. శాంతి 6-427

అగ్రగణ్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

శ్రేష్ఠుఁడు- మొదటిదిగా నెన్నఁదగినవాఁడు- ముఖ్యుఁడు.

ఆ. అహికులాగ్రగణ్యుఁడైన వాసుకి. మౌస 76

అగ్రజన్ముఁడు సం. వి. న్. పుం.

1. అన్న.

క. ...దుశ్శాసనుఁ డేమియు సరకుగొనక సమదవిలాసా,నునుఁడై నిజాగ్రజన్మునిఁ, గనుఁగొని యిట్లనియె గాఢగర్వస్ఫూర్తిన్. విరా. 3-95

2, ముందు జనించినవాఁడు

తే. ...అత్తెలంగు, బ్రస్ఫుటంబుగఁ జెప్పెదఁ బాండవాగ్ర,జన్మ-
శాంతి. 6. 8

3. బ్రాహ్మణుఁడు

ఆ. భూమిదానవిధులు భూవర యొకమాత్ర నంబికాతనూజుఁ డాచరింప, నందఁబోక యూళు లగ్రజన్ములకు నీ, నతని బనిచెఁ బాండవాగ్రజుండు. ఆశ్ర. 1-138

అగ్రజుఁడు సం. విశ. అ. పుం.

1. ముందుఁ బుట్టినవాఁడు

వ. ఎక్కుడించినఁ బాండవాగ్రజుండు. విరా. 1-169

2. వి. అ. పుం.

అన్న (సోదరులలోఁ బెద్దవాఁడు)

తే. ...సమీరణ పుత్రుఁ డగ్రజుండు వోయిన దెసఁ దప్ప నొండు వలన, సమదవారణపతిగమనమున మత్స్యధరణీవల్లభు సభచేర నరుగఁటయును. విరా. 1-211

అగ్రణి సం. విశ. (ఈ. ఈ. ఇ.)

1. ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు, సేనాపతి.

తే. మద్రవిభుఁ డగ్రణిగ నేచి మనము నడచి, కడిఁది పగఱ జయింతము. శల్య. 1-80

2. ముందువాఁడు, మొదటివాఁడు, అన్న.

ఆ. అప్పుడు శనివరుండు ననిలపుత్రుఁడుఁ జేదిబలము శల్యుఁ దీవ్రశంగిఁ బొదువ, నాతఁ డా ధనంజయాగ్రణిఁ బటుశర, పంచమార్గణముల నొంచె నధిప. శల్య 1-188

అగ్రతలము సం. వి. అ. పుం. న.

ముందు ప్రదేశము, ముందర, ఎదుట

క. ఒక్కయెడ నగ్నిదేశ్యుం, డక్కౌరవవంశవరుల యగ్రతలమునన్. మౌస. 27

అగ్రతీర్థుఁడు సం.వి.అ.పుం.

క్రోధవశగణాంశ సంభవుఁడు, భారత యుద్ధమున దుర్యోధనుని పక్షమునఁ బోరి మరణించిన వీరుఁడు లేక, కృష్ణ విరోధులతోఁ జేరి పోరాడి చచ్చినవాఁడు. ఆది. 3-80

అగ్రనందనుఁడు సం. వి. అ. పుం.

పెద్దకొడుకు

ఉ. ...తీవ్రగతిం జనుదెంచె మత్స్య భూవల్లభు నగ్రనందనుఁడు,
విరా. 3-148

అగ్రపుస్తకము సం. వి. అ. న.

పెద్ద పుస్తకము

ఆ. అగ్రపుస్తకంబు లర్చించి చూచుచు. ద్రోణ. 2-345

భాగవతము, శ్రీమద్రామాయణము, మహాభారతము, శ్రీవిష్ణుపురాణము అనువానికి పెద్దపుస్తకములని ఆంధ్రదేశమున వాడుక గలదు. వీథిబడి (పల్లెకూటము) చదువులలో మా వానికి పెద్దపుస్తకము పట్టించినారము. పెద్దపుస్తకము పట్టించునప్పుడు పంతులుగారికి ధోవతుల చాపుపెట్టుట మామూలు. "అబ్బాయీ, నీవేమైన పెద్దపుస్తకము చదువఁగలవా?" అను వాడుక మాటలు నిన్న మొన్నటిదాఁక గలవు. పిల్లవానికి పిల్ల నిచ్చుచున్నప్పుడు వాని శక్తి పరీక్షించుటకై పెద్దపుస్తకము చదివించు నాచారముగూడ నుండెడిది. నేఁడు వీథిబడులన్నియు మార్పుఁ జెందిన పాఠ్యక్రమముగలవే యగుటచే ఆ విద్యాపద్ధతి నశించినది. గ్రంథమునకుఁ గల పూజ్యతనుబట్టియు గ్రంథ విస్తారమును బట్టియు నియ్యవి పెద్దపుస్తకములుఁగా బ్రసిద్ధి గాంచినవి. వీనిని నిత్యముపాధ్యాయులు సాయంకాలము విద్యార్థులచేఁ జదివించెడివారు.

అగ్రపుస్తకము లర్చించి చూచు జాతీయము

పెద్దపుస్తకములగు శ్రీమద్భాగవత, శ్రీమద్రామాయణ, శ్రీమన్మహాభారతాదులను బూజించియు, ధ్యానించియు వాంఛితార్థము సిద్ధిం

చునా లేదా యని మనస్సులోఁ బ్రశ్నించుకొని యొక సన్నని పుడక దీసికొని మూసిన గ్రంథమునందలి పుటలలో నొక్కెడ దూర్చి గ్రంథమును దెఱచి యా పుడక స్పృశించిన పంక్తులను జదివికొని యందలి విషయమును బట్టి ఫలాఫలములు నిర్ణయించుకొను.

ఆ. అగ్రపుస్తకము లర్చించి చూచుచుఁ, బగమనియతిమై నుపశ్రుతు
లకుఁ, బోవుచు శకునంబు లావహించుటఁ గాంచి, చెలఁగి
యొండొరులకు జెప్పికొనుచు. ద్రోణ. 2-345

ఈ యాచార మీ దేశమున నిప్పటికిని గలదు.

అగ్రపూజ్యుఁడు సం. విణ. అ. పుం.

మొదట పూజింపఁదగినవాఁడు

వ. అమ్మౌని వచనం బమోఘంబు గావున నీవు సర్వజ్ఞుండయ్యు
మాలో నగ్రపూజ్యుండవని యొసంబఱిచి. శల్య. 2-195

అగ్రప్రదాయి సం. విణ. న్. ఈ. న్.

అన్నము పెట్టువాఁడు, అన్నదాత

క. అగ్రప్రదాయి వర్ణసమగ్రుఁడు బలయుతుఁడు బుద్ధిమంతుఁడు
లోకానుగ్రహపాత్రము శాత్రవ, నిగ్రహశక్తుండుఁ దత్త్వ
నిష్ఠుఁడు నగున్. చూ. అగ్రము అను. 4-32

అగ్రభాగము సం. వి. అ. పుం.

ముందు ప్రదేశము

వ. కౌరవేశ్వరుడును నశని ముందటఁ గరిఘటాగ్రభాగవర్తియై
బహుల చతురంగంబులతోడ శకునియు నిలుచునట్లుగా నొనర్చె.
శల్య. 1-113

అగ్రభానితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రథమమునఁ బ్రకాశింపఁబడినది.

తే. అనఘ బ్రహ్మంబు దేజోమయంబు శుక్ల, మగ్రభాసిత మెద్దాని
యతులసార, రసము విశ్వంబు నది యమార్త్మహితకాల, బుద్ధమై
చేయు బహువిధభూతసృష్టి. శాంతి. 5-57

అగ్రమహిషి సం. వి. ఈ. స్త్రీ.

పెద్దరాణి - పట్టపుదేవి

క. పనిగొనునెడఁ బాం, డుని యగ్రమహిషి కొంకుచుఁ, బని గలిపెడు
చందమునన పనుచు తెలుఁగవే. విరా. 2-219

అగ్రము సం. విణ. (అ. ఆ. అ.)

1. మొదటిది, ప్రథమము
చూ. అగ్రపూజ్యుఁడు శల్య. 2-195, అగ్రశాసితము శాంతి. 5-57
2. ప్రధానము, ముఖ్యము
ఇతఁడు మదీయాగ్రపురోహితుఁడు. ఉద్యో. 1-33
3. మిక్కుటము, అధికము
క. దేవతలకు నగ్రపుసం,భావన నువహారమిచ్చి, పదపడి కుడువం,
గావలయు. అను. 4-24

వి. అ. న.

1. కొన, చివర
క. అమలినతరదర్భన్యాసములెందును దక్షిణంబు సాఁగ నిడిన యగ్ర,
ములు గలిగియుండుట. అను. 3-188
2 పై భాగము
వ కరిమకరనికరాఘాతజాతవాతోద్ధూత తుంగతరంగాగ్ర సముచ్ఛల
జ్జలకణాసారచ్ఛటాచ్ఛాదితగగనతలంబైనదాని .. ఆది. 2-27
3. పురోభాగము, ముందు
వ. ఇట్లు గనుంగొని మధ్య దక్షిణ వామాగ్ర పశ్చిమోత్తర భాగం
బుల నిట్టిట్టి వారలు నడచుచున్నారని సారథితో నేర్పడం బలికి.
విరా. 4-250
4. శిఖరము (కొండ) కొన
క. నగాగ్రగతుఁడు మహావారలఁ జూచు తెలుఁగుక శాంతి. 5-185
5. ఉత్కర్షము
శా....ని, త్రైలోక్యత్వ నిరంజనాగ్ర విహృతీ. శాంతి 5-360
6. అన్నము

ఆ. బలివిధానములకు బ్రాహ్మణాతిథులకు, నన్నకాంతులైన యధ్వగు
లకు, నగ్రమిందుఁబుచ్చి యాయగ్రశేషంబుఁ, జెలువ రెండుపాళ్లు
సేయుమొనగ. ఆది. 7-228

తే. అప్పటికి వారు లేకున్న నగ్ర మగ్నిముఖమునందైన నిడునది.
అను. 8-339

"అలాభే బ్రాహ్మణస్యాగ్నావగ్ర ముద్ధృత్య నిక్షిపేత్"
సం. భా. అను. 154-15 (ఉత్తర ప్రతి)

"అలాభే బ్రాహ్మణస్యాగ్నావగ్రముద్ధృత్య నిక్షిపేత్"
సం. భా. అను. 154-15 (నిర్ణయ)

నీలకంఠ వ్యాఖ్యలో అగ్రమునకు అన్నము అని చెప్పఁబడినది.
అగ్రము అన నాలుగు కబళముల భిక్ష అని సూ. ఆ. ని. నందును
"గ్రాసప్రమాణం భిక్షా స్యాదగ్రం గ్రాసచతుష్టయమ్." అని అమర
కోశమునందును గలదు. కాని ఆ యర్థము ఇక్కడ చాలదు.

సమాసంబుల నియ్యది ప్రథమ పదముగాఁజేరుచో సామాన్యముగా
ముందు భాగము. ముందు మొదటిది- అనియు చివర పదముగా
నున్నచో చివర భాగము, చివర యనియు నర్థము లిచ్చుచుండును.

అగ్రయాయి సం. వి. ఇ. పుం.

ధృతరాష్ట్రుని నూర్గురు కొడుకులలో ఒక్కడు. ఆది. 5-107

అగ్రవర్ణుఁడు సం. వి. అ. పుం.

బ్రాహ్మణుఁడు

సీ. అగ్రవర్ణులఁ గాంచి యాదరింపకయుండు కంటెను గీడొండు గలుగ
దరయ. అను. 1-161

అగ్రసరము సం. విణ. (అ. ఈ. అ.)

ముందు నడచునది

మ. పురుహూతాగ్రసరప్రభూత బలసంభూతాస్త్ర నిర్ఘాతమై
అర. 5-274

అగ్రహారము సం. వి. అ. పుం.

తే. గుళ్లుఁ జెఱువులుఁ గట్టించుఁ గోరి యూళ్లు, అగ్రహారముల్

గావించునాఁబికేయుఁ, దధిప ధర్మతనూజఁ దత్యంతహర్ష,
చిత్తవృత్తియై యనుమతి సేయుచుండ. ఆశ్ర. 1-7

పండిన ధాన్యాదికము నుండి బ్రాహ్మణుల భోజన నిమిత్తమై గురుకుల వాసులగు బ్రహ్మచారుల నిమిత్తమై కొంత భాగమును ముందుగా నెత్తి యుంచుచు వచ్చిరి ధాన్యాదికము నుండి యేటేట నిచ్చుట క్రమముగాఁ దోఁచి కాఁబోలు కొంత భూమి యిచ్చుచు వచ్చిరి. అధరాతిశయముచే నొకయూరి పొలిమేరలో నున్న క్షేత్రమంతయు నొసఁగుచు వచ్చిరి. ఇట్లు సేయుటచే అగ్రహారమను శబ్దము పదార్థద్యోతకమై తరువాత భూపర్యాయమై తర్వాత గ్రామపర్యాయమయినది. రానురాను అగ్రహారమన నొకసామాన్య గ్రామమే అగుచున్నది.

"స కశ్చిదగ్రహారే కాలీం నామైకస్యేతి"- దశకుమార చరిత్ర- ఇప్పటికిని అగ్రహారమన ఒకప్పుడు బ్రాహ్మణులెక్కువగా నుండిన యూరని అర్థము.

అగ్రాహ్యము సం. విశ. (అ. ఆ. అ.)

1. తెలియఁదగనిది

క. లోకంబంతయు నెవ్వం, డేకాంశంబునన నిర్వహించుచు నగ్రా,
హ్యాకారుండై వెలుఁగు ద,యాకరు నప్పద్మనాభు నభివర్ణింతున్. శాంతి. 4-227

2. తెలిసికొన శక్యముగానిది

ఆ. ...చక్షురాదుల కగ్రాహ్య, మది ప్రధానమనఁగ నతిశయిల్లు.
అను. 5-245

అగ్రాహ్యుఁడు సం. విశ. అ. పుం.

తెలిసికొన శక్యము గానివాఁడు – పరబ్రహ్మము.

క. తనుఁదనయంద నిలిపి పే, రనువున బుద్ధి కడ వెలుఁగు నచ్యుతుని
సనాతను నగ్రాహ్యునిఁ జిన్మయు, ననుస్మరించునది యప్పునరా
వృత్తికినై శాంతి. 4-247

అగ్రిమము సం. విశే. (అ. ఆ. అ.)

1. ముందటిది

క. సరుఖల్లఁబుల నగ్రిమ, చరణంబులు రెస్సి మొగ్గుజవనాశ్వంబుల్
విరా. 5-51

1 మొదటిది (రూపాం) అగ్రియము

క. అరుదంతకంచె గలదె యగ్రిమవర్ణా. శాంతి. 6-602; సహా. 36.

అగ్రియము సం. విశే. (అ. ఆ. అ.)

1. చివరదైనది - కొన - అగ్రము - కొట్టకొనదైనది

మ. విలసద్ధర్మ విశుద్ధ వృత్తులు వయోవృద్ధుల్ కళాగ్రియబుద్ధులు
మధ్యస్థులు. (రూపాం) అగ్రియము అగ్రిమము ఆది. 8-35

అగ్రేసరము సం. విశే. (అ. ఈ. అ.)

1. ముందు నడచునది

క. ఆ వాక్యము లెల్ల వినుచు, భావమలర నర్జునుండు భాసురమగు న,
మ్మామ్నాగ్రేసరముగ య, జ్ఞావాసంబునకు వచ్చెనంచితలీలన్.
అశ్వ. 4-166

2. ముందుండునది

సీ. ఆ రాజు... అగ్నిహోత్రంబుగొని యాజకోత్కరం బగ్రేస, రం
బయిపో నిజాశ్రమము విడిచి. ఆశ్ర. 2-143

అగ్రేసరుఁడు సం. విశే. అ. పుం.

1. శ్రేష్ఠుఁడు

శా. యోధాగ్రేసరుఁ డిద్ధతేజుఁడు... విరా. 5-11

2. నాయకుఁడు

వ. పాండవులు మూఁడు మొగంబులుగా మోహరించిరి. ధృష్టద్యుమ్న
శిఖండి సాత్యకు లగ్రేసరులుగా భీమార్జును లగ్రభాగంబున శోభిల్లి.
శల్య. 1-113

3. ముందు నడచువాఁడు

వ. పాండవాగ్రజుండు పాండునృపాగ్రజు నగ్రేసరుం గావించుకొని
అశ్వ. 1-188

అగ్ర్యము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రధానమైనది, శ్రేష్ఠమైనది, మొదటిది

సీ. అనిలచయమ్మునఁ బ్రాణ మగ్ర్యము ఛందముల కు గాయత్రి యగ్గలము అశ్వ. 2-161

అఘటమానము సం. విణ. (అ. ఆ. అ.)

చేయుటకు నలవిగానిది - సంభవింప వీలుగానిది

వ. మన గూఢభావంబు మేరువు నిగూఢభావంబునుంబోలె నఘట మానంబు అర. 1-266

అఘమర్షణము సం. వి. అ. న.

గురుతల్పగమన బ్రహ్మహత్యాది మహాపాప పరిహారార్థము జపించు మంత్రము.

అఘము నశింపఁజేయునది గాన అఘమర్షణమని చెప్పబడుచున్నది.

1 ద్రుపదాదివ ముంచతు, 2. ఋతం చ సత్యం చ, 3. ఆపోహిష్ఠా మయోభువః అను మూఁడును గలిసి అఘమర్షణమంత్ర మనఁబడును జలములందుండి ప్రాణాయామ మొనరించి మునింగి యీ మంత్రము మువ్మారు జపింపవలయు నని సకల స్మృతికర్తలు శాసించుచున్నారు. క్రతురాజంబైన అశ్వమేధంబువోలె సర్వపాప ప్రణాశన సమర్థంబైనది యీ యఘమర్షణ సూక్తము. ఇయ్యది ఋగ్వేదమున 190 వ సూక్తముగాఁ జెప్పఁబడుచున్నది. ఈ యఘమర్షణ మంత్రజపముతోఁ జేయఁబడు స్నాన మఘమర్షణస్నాన మనఁబడుచున్నది. "అఘమర్షణస్నాన మాచరించి" అని మనుచరిత్ర.

తే. కుల్యయందుఁ ద్రిరాత్రమ్ము గుడుపు దక్కి, శౌచియై యఘ మర్షణ జపము చేసి. అను. 2-87

అఘము సం. వి. అ. న.

పాపము

సీ. .. గురుతల్పగుం డనలప్రతప్తమైన - ఆ - ఆయసాంగనాంగ ఘాలింగనము సేసి, ఘైనఁగోసి కరమునందు ఘేహ్యానము ధరించి

యంబరముఁ జూచు చరిగొడ్డె,నియను జచ్చి యఘము నిస్త
రించు. శాంతి. 1-807

అఘోషిణి సం. విశే. (స్త్రీ. సి. స్త్రీ)

శబ్దరహితమైన వాక్కు.

సీ. ఘోషిణి నాఁగ నఘోషిణి యన రెండు,దెఱఁగులు గలిగి వాగ్దేవి
వరఁగు, నం దఘోషిణి గరియసి. అశ్వ. 2-27

అచపలత్వము సం. వి. అ. న.

చాంచల్యము లేకుండుట, మనస్థ్సిరత్వము - మనస్సు విషయములందుఁ
జలింపకుండుట.

ఆ. హింస లేక యునికి యింద్రియజయము నైరాశ్య మచపలత్వ
మనుగుణములు, వాల్గు గలుగునట్టి నరునకుఁ గరతలామలక మగు
రాత్మమహిమ యెల్ల. శాంతి. 6-815

అచపలము సం. వి. అ. న.

అచాపలము, చంచలత్వము లేకుండుట - మనస్థ్సైర్యము.

సీ. శక్త్యనుగుణ దానశీలియు నచపలేంద్రియుఁడును శుచియు
మైత్రీపరుండు. అశ్వ. 2-169

అచరము సం. విశే. (అ. ఈ. అ.)

కదలనిది, స్థావరము

తే. అచరములును జరఁబులు నైన భూతనముదయంబులు
శాంతి. 4-210

అచలత్వము సం. వి. అ. న.

కదలకుండుట, కదలికలేమి - చలనము లేకుండుట.

వ. వివిధాయుధ వ్యాపార ఘోరవిచేష్టిత విగళిత రక్తసిక్తంబులగు
నంగంబుల యచలత్వంబున గైరికగిరిద్వయ బు చందంబున
నొప్పిరి. ద్రోణ. 5-207

అచలము సం విణ. (అ. ఆ. అ.)

1. చలింపనిది, స్థిరము, శాశ్వతము

తే. ఉడుగవలయు, వీనినై దీంటి నచలావధానవృత్తి. శాంతి. 5-115

2. వి. అ. పుం.

కొండ

క. గురుముఖ ఒహురథికశరో,త్కరములచేనైన క్రొత్తగంట్లను సుమనో,భరిత నవకర్ణికార స్ఫురితాచలయుగము భంగిఁ బొలిచిరి చూడన్. ద్రోణ. 3-177

వి. అ. న.

పురుషుఁడు, బ్రహ్మము

వ. విద్యావిద్యలు, వేద్యావేద్యంబులుం జలాచలంబులు ననునవి వేదోది తంబులు వానిం దేటపఱుపవే యని యడిగిన, శాంతి. 6-140

అచలవ్యూహము సం. వి. అ. పుం.

పర్వతాకారముగాఁ బన్నిన సైన్యసముదాయము.

చూ. వ్యూహము భీష్మ. 1-130

అచలిత సం. విణ. ఆ. స్త్రీ.

భయము లేనిది, భయము లేని యాఁడుది

వ. వారుత్తమక్షత్రియులు వారలు సమ్యక్పరిపాలనంబున నన్నరయు వారుగా ననుగ్రహించిన నచలితనై యుండెన. శాంతి. 2-92

అచలితము సం. విణ. అ. న.

కదలనిది, జాఱనిది, తొలఁగనిది

చ. ఘనతర కోపవేగమునఁ గంపమునొందు నిజాంగకంబులం, దన ధృతి పెంపునొం పచలితంబులఁజేయ.. . . విరా. 2-382

అచలితుఁడు సం. విణ. అ. పుం.

భయము తొలఁగినవాఁడు - స్థిరుఁడు, స్థైర్యము గలవాఁడు.

క. ...కుంతీ, తనయుఁడు వెఱవాపుటయు నతం డచలితుఁడై.

విరా. 4-117

అచలుఁడు సం. విణ. అ. పుం.

1. చలింపనివాఁడు, తొట్రుపాటు లేనివాఁడు, స్థిరుఁడు

వ. ఆ శినివంశవరుం డచలుండై యైంద్రాస్త్ర ప్రయోగంబున నమ్మాయ మాయించి. భీష్మ. 3-28

వి. అ. పుం.

1. పురుషోత్తముఁడు, నారాయణుఁడు.

తే. అచలు సూక్ష్ము శరణ్యు సహస్రశీర్షు, నభయకారి నశీర్షు నారాయణుని. శాంతి. 4-217

2. గాంధారదేశపు రాజకుమారుఁడు, ధృతరాష్ట్రుని బావమఱఁది- వృషకుని అన్న. ఉద్యో 4-233

కొన్ని ప్రతులలో వృతుండును నచలుండును- అనియున్నది. వృషుండు అన్న అచలుండు తమ్ముఁడు అని యా ప్రతులఁబట్టి తెలియుచున్నది. కాని

'అచలో వృషకశ్చైవ సహితౌ భ్రాతరావుభౌ' సం. భా. ఉద్యో. 167-1 యందు వృషకుఁడుగానే చెప్పఁబడినది. ఇంకను వీరిని గుఱించి సంస్కృత భారతమున-

అచలుఁడు వృషకుఁడు అనువారిద్ద అన్నదమ్ములు. వీరు ఒకరిని విడిచి ఒకరుండువారుగారు. దర్శనీయులైన తరుణ వయస్కులు. బాహుపరాక్రమము గలవారు. యుద్ధమునఁ బంతము పట్టుదలగలవారు. సమరథులు. మందిగలవారు. సం.భా. ఉద్యో. 167-1, 2, 3 శ్లో (వావిళ్ల)

అచాపుఁడు సం. విణ. అ. పుం.

చాపములేనివాఁడు.

కం. విరథుండు నచాపుఁడు వర్మరహిత గాత్రుండు నైన మద్ర విభుఁడు. శల్య. 1-270

అచింతనుఁడు సం. విణ. అ. పుం.

చింత లేనివాఁడు, దుఃఖింపనివాఁడు

ఇంద్రవజ్ర. కీడుం, జింతింపఁ డార్యాత్మ దచింతనుఁడై, యంతః పరితాపము నార్పుఁజాలున్. స్త్రీ. 1-29

అచింత్యము సం. విణ. (అ. ఆ. అ.)

విచారింప శక్యముగానిది, తలంపరానిది.

తే. పుత్ర వినుము నవద్వార పుణ్యపురము,నం దచింత్య సంవ్యాప కుఁడై శయించు, నీ సమస్త భావంబుల నెనసియట్లు, లగుటఁ బురుషుండు నాఁజను నవ్విభుండు. శాంతి. 4-275

అచిత్తము సం. విణ. (అ. ఆ. అ.)

1. చిత్తములేనిది, మనస్సు లేనిది. 2. తెలివిలేనిది, వివేకశూన్యమయినది.

చ. పరమ తపంబు గాఢపరిపాకము నొందినఁ జిత్సుఖాత్మకాక్షర మున చిత్తభూత గుణజాలతనున్ క్షరమున్ వివేకితా, పరిణతిఁ బాపి చూచి యనపాయసుఖస్థితి నూఁది పొల్లఁగం, బొరయక త్రోపు హింసయను బుద్ధి విమూఢతగాక బోధమే. ఆశ్వ. 2-74

అచిత్తు సం. వి. త్. స్త్రీ.

1. ప్రకృతి, 2. అజ్ఞానము, 3. అనాత్మ.

చ. ...చిదచిద్ద్వయమున్ విభజించి దాన హింసనము నొకింతయుం బొరయ జన్మము సేయుదు మేలు నొందుదున్. ఆశ్వ. 2-75

అచిరకాలము సం. వి. అ. పుం.

కొద్దికాలము

తే. అచిరకాలంబునన యమ్మహాత్ముఁ డిట్లు, యోగసిద్ధిఁ బ్రాపించునె. శాంతి. 6-329

అచిరము సం. విణ. (అ. ఆ. అ.)

1. అప్పటికప్పు డగునది, త్వరితము, శీఘ్రమైనది.

క. చిరమో కార్యసమీక్ష య,చిరమో వలయునది కరుణఁ జెప్పు మనవుడున్. శాంతి. 5-260

క. వినుమచిర ప్రవృత్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ బశ్చాత్తాపంబు. శాంతి. 5-292

2. అశాశ్వతమైనది. కొలదికాల ముండునది.

క. రమణీ వర్గ త్రయ ధర్మము లిచ్చు సుఖములు దుఃఖమయము లచిరముఁ న్. ఆను. 5-228

అచేష్టత సం. వి. ఆ. (స్త్రీ).

నిశ్చేష్టత.

చ. ...సుతున్ హతుఁడయ్యె ననంగ విన్నయం,తన యితఁడా యుధంబు డిగఁ ద్రావి యచేష్టతఁ బొందు. ద్రోణ. 5-305

అచ్చెరుపడు వై. అ. క్రి.

ఆశ్చర్యమును బొందు-

వ. ...విజయుండు ధనుస్సమీపంబున కరిగిన నాతని యుత్సాహంబున కచ్చెరువడి కొందఱు బ్రాహ్మణులు దమలో నిట్లనిరి. ఆది. 7-178

వ. కని దాని యపూర్వరామణీయకసమృద్ధి కచ్చెరుపడి. సభా.1-173

(ఈ రెండు తావుల 'అచ్చెరువడి' అని కొన్ని ప్రతులు)

(ఆర. 3-83 లో, పాఠాంతరము)

అచ్చెరుపాటు వై. వి.

ఆశ్చర్యము, వింత

చ. ...వీరవర్గమున్, నటికెదఁ జూచు ఖేచరగణంబుల కచ్చెరుపాటొనర్చెదన్. శల్య. 1-86

అచ్చెరువు + పాటు = అచ్చెరువుపాటు, అచ్చెరుపాటు— 'వు' వర్ణకంబునకు లోపము- పాటు స్వార్థమునందుఁ బ్రయోగము)

అచ్చెరువందు వై. అ. క్రి.

అచ్చెరువు పొందు, ఆశ్చర్యమునుబొందు.

సీ. సురసిద్ధ ఖేచరవరుల్ కావచ్చి యచ్చెరువంది చూడంగ.

(అచ్చెరుపడి పాఠాం) ఆర. 3-88

అచ్చెరువడు వై. అ. క్రి.

అచ్చెరుపడు, ఆశ్చర్యమునుజెందు

క. ఇచ్చటి బంధులు నీవును, నచ్చెరువడి వినుచునుండ నయిదూళ్లను
మా, కిచ్చినను జాలునంటిని. ఉద్యో. 3-11; శాంతి. 3-361

అచ్చెరువాటు వై. వి.

ఆచ్చెరువునాటు, అచ్చెరువుపాటు, అచ్చెరుపాటు

క. ...ఉత్కటమగు న,చ్చెరువాటుఁ గౌతుకంబు న,డరగ నూరకయుండె
నయ్యెడం గురుసేనల్. విరా. 5-83

అచ్చెరువు వై. వి. (సం. ఆశ్చర్యము. ప్రా. అచ్ఛేరమ్)

ఆశ్చర్యము, వింత

క. అరయ నచ్చెరువు గాదె యఖిలాండపతీ. విరా. 1-20

అచ్చెరువుపాటు వై. వి.

ఆశ్చర్యము

చ. భీష్ము న,కర్ణజముగఁ దాఁకి యద్దెస నకంపితులై నడతెంచు శల్య
కుం,భజ కురురాజు లచ్చెరువుపాటు భయంబును బొంద జేయుమా.
భీష్మ. 2-38

అచ్ఛము సం. విణ. (అ. ఆ. అ.)

నిర్మలమైనది — స్వచ్ఛము

సీ. ...డి, గంబరుండును మలినాంగుండు నగువాఁడు, దోఁచె నచ్ఛ
జలంబు దొరఁగుచుండు, మేనితో. ఆశ్వ. 3-56

అచ్ఛావాకుఁడు సం. వి. అ. పుం.

సోమయాగమునందు హోతకు సహాయకారిగా నుండి శంసనకర్తగా
నుండు ఋత్విజుఁడు. సభా. 1-242

అచ్ఛిద్రము సం, విణ. (అ. ఆ. అ.)

1. సందులేనిది, ఎడములేనిది

మ. ...వీరులై తాఁకి యే,సిరి దేవవ్రతుపై నభోవలయ మచ్ఛిద్రంబుగా
నమ,ర్షన్. ఆది. 4-200

2. బెజ్జములు లేనిది

వ. ...కడుపు నిండ నీళ్లు ద్రావి యచ్ఛిద్రకమల వర్తి పుటికల నీళ్లు గొని భీముండు గ్రమ్మఱి వచ్చునంత. ఆది. 6-173

అచ్ఛిన్నము సం. విణ. (అ. ఆ. అ.)

భేదింపఁబడనిది, ఛేదింపఁబడనిది

మాలిని- నిజతను విభవతోర్వీస్మిల నాచ్ఛిన్న నాదా విరా. 3-239

అచ్యుతము సం. విణ. (అ. ఆ. అ.)

1. స్థిరమయినది

క. అమృతం బచ్యుత మమలంబు...అవ్వేలుఁగు. శాంతి. 4-201

2. తొలఁగనిది, స్వస్వరూపమునుండి వేఱుపడనిది.

మ- ...అ,చ్యుత ధర్మజ్ఞ మహాత్మ... ఆది. 3-118

అచ్యుతుఁడు సం. వి. అ. పుం.

1. శ్రీమహావిష్ణువు

సీ. ...హృషీకేశ వరద నారాయణ...యచ్యుత యమృతరూప. శాంతి. 2-50

2. కృష్ణుఁడు

శా. ...సరకుసేయం డచ్యుతున్ (సుయోధనుఁడు) ఉద్యో. 2-145

3. శాశ్వతుఁడు

ఆ. అమృతు నచ్యుతుని ననంతు. శాంతి. 4-216

4. చ్యుతము లేనివాఁడు, స్వస్వరూపము నుండి వేఱుపడనివాఁడు. స్థిరుఁడు (అవతారములందును స్వస్వరూపముతో నుండువాఁడు)

తే. చ్యుతము లేకున్కిఁ జేసి యచ్యుతుఁడ. శాంతి. 6-434

అచటు దే. నిర్దేశక స్థలవాచకావ్యయము

ఆ+చోటు – నిర్దేశక సర్వనామమగు 'ఆ' పై స్థలవాచకమగు 'చోటు' శబ్దము పరంబయి యనేక విధంబులగు రూపంబుల నొందుచున్నది.

అ + చోటు = ఆ చోటు, ఆచ్చోటు, ఆచోటు, అచ్చొటు, అచొటు, అచ్చటు, అచటు-

ద్విరుక్తంబగు హల్లుపరంబగునపుడును యాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వము వచ్చుననుట నిత్యము గాదనియు ఆద్విరుక్తంబగు దీర్ఘంబునకు హ్రస్వము వచ్చుననియు నీరూపముల వలనఁ దెలిసికొననగును.

ఇది ఔపవిభక్తిక ప్రత్యయమైన ఇకారము తీసికొని దానిపై షష్ఠికిన్ పంచమి నుండి ప్రత్యయములు తీసికొనియు, సప్తమి అను ప్రత్యయము తీసికొనియు స్థలవాచక విశేషణముగను వాడఁబడును.

అచటు ఆ ప్రదేశము

అశ్వైనేకుఁ డచటు గడచి చనియెన్. ద్రోణ. 4-18

అచట (ద్రు) ఆ ప్రదేశమునందు

అచట దానికి మనసెట్టు నిలుచు. విరా. 2-297

అచట నచట విరా. 5-95; అచట నచ్చట మౌస-190

అచట నుండి శల్య. 2-202; అచటికి వి. 2-91

అచటి బయలు సౌప్తి. 1-16; అచోటు స్వర్గ. 1-19

అచ్చట విరా. 1-148; అచ్చటచ్చట- స్త్రీ-1-101;

అచ్చట నుండి కర్ణ. 2-61; అచ్చటికాకులు కర్ణ. 2-81;

అచ్చటికి ఉద్యో. 3-134; అచ్చటియందటు ద్రో. 5-306

అచ్చటు ద్రోణ. 4-76 అచ్చోటు విరా. 1-180

అచ్చతెలుపు వై. దే. మి. వి.

స్వచ్ఛమైన తెలుపు రంగు; నిర్మలమైన తెలుపురంగు

సీ. అచ్చ తెల్పునఁ గడు నభిరామమగు నొక్క, యశ్వంబుఁ గాంచితిమి.

అను. 1-198

అచ్ఛము + తెల్పు = అచ్ఛతెల్పు - అచ్ఛమునకు వృత్తియందు 'ము' వర్ణలోపము.

వ్యవ: (1) అచ్ఛతెలుఁగు, (2) ఈ దినము అచ్ఛపచ్ఛడితో భోజన మైనది.

అచ్ఛము వై. విశే. (సం. అచ్ఛమ్)

1, స్వచ్ఛమైనది, నిర్మలమైనది

ఉ. అచ్ఛపు భక్తికిన్ మతిఁ బ్రియంబున నొందిన ఫాలలోచనుం, డిచ్చిన — శల్య. 1-277

తే. ...పదంబు, లచ్ఛమైన తపంబున నచ్చుఁబడయ — ఆశ్వ. 2-208

2. కేవలము - మిశ్రముగానిది

చూ. అచ్ఛతెల్పు

అచ్చర వై. వి.

అప్సరస, దేవవేశ్య

సీ. ...అచ్చరతెఅవల మనములు గలఁచి యాడుదుగాక — స్త్రీ. 2-81

వ. పంచచూడ యను నచ్చరలేమ యొక్కెడఁగాంచి — అను. 2-166

అచ్ఛలము దే. వి.

1. పూనిక, ప్రయత్నము

క. బలహీనులైనవారలు, బలవంతుల నొడుచునపుడు బహుమాయల నచ్ఛలమునఁ జేయుట యెందును, గలయదియ జయంబకాదె కర్తవ్యమిలన్. — సభా. 2-170

2. పట్టుదల

చ. అచ్ఛలమున నా సుయోధనుని చామన కోర్చుటగాదె యెంత యున్. — ఉద్యో. 2-287

చ. ...అచ్ఛలమొ ఫలంబొ యింకయిన సంధియొనర్చుట మేలు వారితోన్ — కర్ణ. 3-270

అచ్చు దే. వి.

1. పోలిక, సాదృశ్యము, ఆదర్శము, దృష్టాంతము

కవిరాజ విరాజితము...సుదుస్తరమైన భవంబున కచ్చగు నీ యతి హాసము... శ్రీ. 1-51

శ్లో. ఉపమాన మిదం రాజన మోతద్విద్ధి రుదాహృతమ్ సం. భా. శ్రీ 6-4 శ్లో.

2. కరువు పోఁతపోయుటకు మొదట నేర్పఱచిన మృత్తికాది వికార రూపము.

సీ. నెత్తమ్మి రేకుల మెత్తదనము దెచ్చి, యచ్చునఁ బెట్టిన ట్లుండ మొంది. విరా-2-52

3. ఒప్పిదము, ఒప్పు.

వ. ఇచ్చునది ధనము పాత్రున, కచ్చుగ నొరు వేడకుండునది ఆది. 8-204

4. గుర్తు, చిహ్నము

సీ. ...దోషంబు సేయ నుదుట, నచ్చొత్తి వెడలంగ నడుచు విప్రుని నైన, భూవరుండిది మెచ్చు దేవకోటి. శాంతి. 1-94

ఈ అచ్చు శబ్దము దేశ్యముగాను వైకృతముగాను బూర్వనిఘంటువుల యందుఁ జెప్పఁబడినది. కొన్ని యర్థములందు 'అక్ష' శబ్దభవము గాను మఱికొన్నిట 'అచ్ఛమ్' శబ్ద భవముగాను జెప్పుదురు. కాని యీ శబ్ద మన్ని యర్థములందును దేశ్యమనుట సమంజసము.

అచ్చు :- అ-క్రియ = అప్పువడు, ఋణపడు.

అచ్చు :- స-క్రియ = ఇచ్చు అమనర్థములు గలవు.

వీనినిబట్టి పై యర్థములు నిరూపింప వీలగును.

అచ్చుపడు దే. అ. క్రి.

1. సార్థకమగు

తే. ...అమరు లక్ష్మి, ననిమిషత్వంబు దమకప్పు డచ్చుపడఁగ విరా, 5-165

2. మిక్కిలి ఫలించు

క. చిచ్చునకుఁదోడు కఱువలి, వచ్చుగతిన్ భీము దుర్నివార విహారం, బచ్చుపడఁగఁ గ్రొవ్వై విదివ్వచ్చుఁడు వెస వచ్చు గాండివంబును దాననన్. ఉద్యో. 2-191

3. అనుకూలపడు, సాధ్యమగు

ఉ. ...శత్రు సంతయము మేకొని చేసెదఁగాక వేఱొకం, డచ్చు పడంగ నేర్చునె దురాత్ములు కౌరవు లుర్వియిత్తురే.
ఉద్యో. 3-120

4. తేటపడు, స్పష్టపడు

క. వచ్చినఁ గనుఁగొని నీదెసఁ, బొచ్చెము లే దిట్లు మగిడి పొమ్మది విధి నీ, కిచ్చిన రూపని గుహ్యకుఁ డచ్చుపడం బలికి...
ఉద్యో. 4-397

4. సంభవించు, ఒదవు

తే. ముచ్చిమియకాదె యిది పాప మచ్చుపడియె, నృపతిచే దండితుండవై నీఁగికొనుము. శాంతి. 1-160

6. ప్రకాశించు

ఉ. వచ్చిన సంభ్రమంబు గరువంబు చెలర్చున నల్లసిల్లి మే, నచ్చుపడంగఁ జేయ. శాంతి. 6-574

7. ఏర్పడు, వర్తిల్లు

క. ...పోదిఁ,ట్లచ్చుపడ నేటికని విదివ్వచ్చుఁడు గ్రేడించి యొండువలనికి నడచెన్. భీష్మ. 2-307

8. రూపొందు, మూర్తిభవించు

క. నెచ్చెలులు దన్నుఁగొలువఁగఁ, బచ్చవిలుతు కలిమియెల్లఁ బద్మాననయై, యచ్చుపడినట్లు మెఱయుచు, వచ్చటి కేతెంచె భూవరాత్మజ నెమ్మిన్. అర. 7-174

అచ్చుపఱుచు దే. స. క్రి.

1. నియమించు, నియోగించు

క ...తగువాఁ, డిచ్చోటఁ లేమి నాతం, డచ్చు పఱువఁడయ్యె నీ క్రియకు నొండొకనిన్. విరా. 4-28

2. ప్రాపింపఁజేయు, కలిగించు

క. విచ్చలవిడి నింద్రియముల, నెచ్చటకైనను జనంగనిచ్చిన నరకం, బచ్చపటుచుఁ గుదియించినఁ, దెచ్చుసుగతి నరున కది సతీమౌళి మణీ. ఆను. 5-284

అచ్చుపాటు దే. వి.

స్పష్టత

క. ...అవ్విచిత్ర వీర్యనందనుండు

ఆ. అసఘ వశముగాదు మనసు గోడంద్ర మీ, వదినెఁ జుట్టములను సదనములకుఁ, బుచ్చుమనియెఁ బలుకు లచ్చుపాటడఁచు గద్గదిక దైన్య మొసఁగ విదురుతోడ. శల్య. 1-11

అచ్చువడు దే. వి.

అచ్చువడు.

తనమే నచ్చువడు భావనకుం... విరా. 1-292

అచ్చొత్తు దే. స. క్రి.

గుర్తుపెట్టు, ముద్రవేయు

సీ. ...దోషంబుసేయ నుదుట, నచ్చొత్తి వెడలంగ నడుచు విప్రుని నైన, భూవరుఁడిది మెచ్చు దేవకోటి. శాంతి. 1-94

అచ్చొత్తినయట్లు - జాతీయము

మిక్కిలి స్పష్టముగా, మచ్చునకు మచ్చుదీసి చూపించిన విధముగా (అచ్చువేసినటుల మిక్కిలి స్పష్టముగాఁ గనఁబడుచో నచ్చొత్తినయట్లం దురు.)

ఉ. చిత్రముమెచ్చి నావలనఁ జిక్కఁగ వెండియు నాలతాఁగి యచ్చొత్తిన యట్లు నాకుఁ దన యుల్లము తెల్లము సేయుకున్కి. విరా. 2-84

అచ్చోటు దే. వి. ఆ ప్రదేశము

చూ. అచటు విరా. 1-180

అచ్చో దే. వి.

అచ్చోటు - ఆ చోటు

అచ్చోవెలపు దక్కి. కర్ణ. 3-54

అజగరము సం. వి. అ. పుం.

మేఁకల మ్రింగునది - కొండచిలువ, పెనుఁబాము

వ. ...ఇట్లరుగుచున్న దమయంతి నంతిక వ్యస్తచరణయైన దాని నాహారార్థియయి యొక్క యజగరంబు పట్టుకొనిన నక్కోమలి మెదలనేరక. అర. 3-86

అజగర వ్రతము సం. వి. అ. పుం. న.

అయత్నముచేత జీవించు వ్రతము-అజగర స్వభావమును బురస్కరించుకొని దీనికి పేరు వచ్చియుండును.

సంచారమును మానవలయును. పుట్టువును చావును లెక్కచేయరాదు. ఆహారమునకై ప్రాకులాడువారి నపహసింపవలెను. కలిమిని లేమిని లెక్కింపరాదు. నిత్య సంతోషముతో నుండవలయును. విధి సమకూర్చిన ఆహార విహారములచే జీవితము గడుపవలయును. ఆత్మపోషణభారము మనస్సునం దేమాత్రము పూనరాదు. నిత్యతృప్తి, శౌచము, శాంతి, సమత్వము బొంది యాత్మజ్ఞానముఁగలిగిన సుఖానుభవమును బ్రకటించుచుండవలయును. ఇవి అజగర వ్రత లక్షణములు. ఇట్టి యజగర వ్రతము నడుపు వారికి అరిషడ్వర్గ జయముగలిగి మోక్షము కరతలామలకమగును. శాంతి. 4-62, 63, 64

అజగరము ఎప్పుడు మేలుకొని యుండి యాహారమునకై వెదకికొనక తనదాఁపునకు వచ్చిన మేకలను మ్రింగి పొట్టనింపుకొనుచుండును ఆ స్వభావమును బురస్కరించుకొని ఈ వ్రతమునకు 'అజగర వ్రతము' అని పేరు వచ్చినది. అజం ఛాగం గిరతీత్యజగరః. గౄ నిగరణే-(మేకను మ్రింగునది) నజాగర్తీత్యజగరః, జాగృ నిద్రాక్షయే (ఎప్పుడును మేలుకొనునది)

అజగరుఁడు సం. వి. అ. పుం.

ఒకానొక బ్రాహ్మణుఁడు, అజగర వ్రతముచే జీవించువాఁడు.
శాంతి. 4-54

అజగవము సం. వి. అ. న.

శివుని విల్లు – పినాకము
అజగవ శార్ఙ్గాలంకృత. విరా. 1-89

అజనము సం. విణ. (అ. ఆ. అ.)

జనులు లేనిది, విజనము
తే. ...శుచియు, నజనమును నగుచోట మృద్వ్యాసనమునఁ, గాయ
మున కార్జవము శంగిఁ గలుగ నుండి అను. 5-256

అజపము సం. వి. అ. పుం.

మంత్రావృత్తి లేనిది, జపము కానిది.
జపమునవొక మంత్రమును నిర్దిష్ట సంఖ్యతో జపించుట. అట్లు గాక అహరహము లెక్కయుఁ బరిమితియు లేకుండ జపించుట.
చ. ...నిర్జపా, జపమహి తవ్రతైక పరసంగ ధురాధిక లౌల్య.
అను. 3-345

అజపాదుఁడు సం. వి. అ. పుం.

ఏకాదశ రుద్రులలోనొకఁడు. అను. 3-58
చూ. ఏకాదశరుద్రులు.

అజమీఢుఁడు సం. వి. అ. పుం.

వికుంఠుని కొడుకు, భరత వంశజాతుఁడు. ఆది. 4-110, 111

అజము సం. వి. అ. పుం.

1. మేఁకపోఁతు, లేక గొఱ్ఱెపోఁతు.
అజతీత్యజః (అజాయునియు) అజగతి క్షేపణయోః, తిరుగునది.
అజంబులకుఁ జిత్తభ్రమణంబు – (జ్వరము) శాంతి. 5-448
వ. అజంబుల వెనుకొను వృకంబు విధంబున. భీష్మ. 3-161

2. ఉపధి.

వ. వాకలోకంబున సురముని గోష్ఠియందు సుర లధ్వరంబుల నజం బుల విశసింపవలయునని పలికిన మును లజంబులన్నంతన యెల్ల యుగంబులను భాగంబులఁగాఁ గొనరాదు కృతయుగ విషయం బుగా వేదంబు లజంబు లోషధులని చెప్పెంగాన యనిరి.
శాంతి. 6-372

(దీనిని ఉపరిచర వసువు పూర్వపక్షము చేసెను.)

క. భాగము విశసనయోగ్యము, యాగంబుల నెల్లయుగములందును ననియెం, దా గీర్వాణుల పక్షం, బై గెపలుడి యపుడు వారి కగుటకు నధిపా.
శాంతి. 6-373

3. పుట్టనిది, పుట్టువులేనిది, ప్రకృతి, పురుషుఁడు.

ఆ. అజముని ప్రణంబు లక్షయంబు లతీంద్రియములు ప్రకృతి పురు షులనఁగబరఁగు.
శాంతి. 6-141

అజయ్యము సం. విణ. (అ. ఆ. అ.)

జయింప శక్యముగానిది.

అజయ్య విక్రమోదగ్రుఁడు.
విరా. 5-15

అజయ్యుఁడు సం. విణ. అ. పుం.

అజయ్యుఁడవు నీవ.
ఉద్యో. 1-188

అజరము సం. విణ. (అ. ఆ. అ.)

1. ముసలితనము లేనిది.

క. అమృతము, నభవము, నజరము, నమలమునగు తన్ను
శాంతి. 6-18

2. కాలముచే మార్పునొందనిది.

క. ...పొందె శిష్యుం, డనామయుం బజర మమృతమనియెడు పద మున్.
అశ్వ 2-220

3. శిథిలముగానిది.

వ. ...ఈయభేద్య కవచంబు నిచ్చి యజరంబయిన యగ్గానయంబు గాండీవంబునం దానయోజించి.
అర. 4-56

అజరామరము సం. విశే. (అ. ఆ. అ.)

1. చావుపుట్టుకలు లేనిది.

క. జననీజనకులచేనగు, జననం బాగమము తను విషయమని చెప్పన్,
వినుమాచార్యు వలననొం,దిన పుట్టు జరామరంబు దివ్యంబు నగున్
అను. 4-140

అజరామరుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

జరామరణములు లేనివాఁడు. (ముసలితనము, చావు లేనివాఁడు)

సీ. ...నారాయణుం డవ్యయుం డనంతుండు భూత,సృజనంబు దలఁచి
మున్ సృజియించెఁ దనదు సహస్రాంశకమున నవ్యక్తుఁడనఁగ, తే-
మనసున యజరామరు ననుపమాను... శాంతి. 4-81

అజరుఁడు సం. విశే. అ. పుం.

(శరీర ధర్మమగు) ముసలితనము లేనివాఁడు.

అమరుం డవ్యయుఁ డజరుండు. శాంతి. 4-276

అజస్రము సం. క్రి. విశే. అ. న.

ఎల్లప్పుడు, అనవరతము.

మరి నజస్రము నమ్మక శాంతి. 3-269

సం. విశే. (అ. ఆ. అ.)

తెంపులేనిది, ఎడతెగనిది.

మ. జనులెల్లం గడు సంభ్రమింపఁగ నజస్రంబై భుజాస్ఫాలన,ధ్వని శైల
ప్రకరంబుపైఁబడు మహాదంభోళి శబ్దంబయో, యన వీతెంచిన.
ఆది. 6-28

అజహ్నుఁడు సం. వి. అ. పుం.

జహ్నుని కొడుకు, కుశిక వంశమునకు మూలపురుషుఁడు.

జహ్నుని కొడుకు అజహ్నుడు, అతని సుతుఁడు పల్లవుడు, అతని పుత్రుఁడు కుశికుఁడు, అతని తనయుఁడు గాధి. అతని కొడుకు విశ్వామిత్రుఁడు. శాంతి. 2-68, 69

(సంస్కృత భారతమున భేదము గన్పించుచున్నది)

జహ్నుని కొడుకు అజుఁడు, అతని తనయుఁడు బలాకాశ్వుఁడు, అతని సుతుఁడు కుశికుఁడు, అతని కుమారుఁడు గాధి, అతని పుత్రుడు విశ్వామిత్రుఁడు.

శ్లో. జహ్నోరజస్తు తనయో బలాకాశ్వస్తు తత్సుతః
కుశికో నామ ధర్మజ్ఞ స్తస్య పుత్రో మహీపతే
గాధిర్నామా భవత్పుత్రః కౌశికః పాకశాసనః
... ...
విశ్వామిత్రం చ దాయాదం గాధిః కుశికనందనః
యం ప్రాప బ్రహ్మసమితం విశ్వైర్బ్రహ్మగుణై ర్యుతమ్.
సం. భా. శాంతి. 49 3, 6, 31 శ్లో.

(ఈ భేదము పుత్రులు అని చెప్పినవారు నేరుగా పుత్రులుగాక వారి వారి నడుమ కొన్ని యంతరములుండునేమో)

అజాతము సం. విణ (అ. ఆ. అ.)

పుట్టనిది.
తనయుల నజాతపతుల. ఆది. 8-308

అజాతవైరి సం. వి, న్. పుం.

యుధిష్ఠిరుఁడు, ధర్మరాజు, తనకు శత్రువులు లేనివాడు.
విరా. 1-91

అజాతశత్రుఁడు సం. వి. ఉ. పుం.

యుధిష్ఠిరుఁడు, తనకు విరోధులు లేనివాఁడు (ఎవ్వరియందున తాను శత్రుత్వము భావింపనివాఁడు. విరా. 1-178

అజావికము సం. వి. అ. న.

మేఁకల యొక్కయు, గొఱ్ఱెల యొక్కయు సమూహము.
సీ. ...ఊర్జి, తాంగక విలస దజావికంబులు గణనాతీతములు గన్య లప్రమేయలు. ద్రోణ. 2-199

అజిత సం. వి. ఆ. స్త్రీ.

ఒక స్త్రీ.

ఈమె శౌశీనరపతి కూఁతురు. వితంతుఁడను రాజర్షి కొడుకులైన (1) సార్వేయుఁడు, (2) శూరసేనుఁడు, (3) శ్రుతసేనుఁడు, (4) బిందుసారుఁడు, (5) అతిసారుఁడు అను నైదుగుర నొక్కసారిగ స్వయంవరమున వివాహమాడెను. ఐదుగురకు వేర్వేఱ సంతానమును బడసెను. ఈమె ద్రౌపదికి పూర్వమందున్న స్త్రీ. ఆది. 7-277

అజితము సం. విశే. (అ. ఆ. అ.)

గెలువఁబడనిది, అనివారితము.

చ. ...అతి కేళియం, దజితవిలాసమున్ మెఱయ విరా. 1-174

అజితుఁడు సం. విశే. అ. పుం.

గెలువఁబడనివాఁడు.

చ. ...జనమేజయుఁడన్ జనపాలుఁ డుత్తమ, స్తుతమతి దీర్ఘసత్త్రి
మజితుం డొనరించె శుభాభికాంక్షియై. ఆది. 1-82

అజినము సం. వి. అ. న.

లేఁడి మున్నగువాని చర్మము, తోలు.

సీ. ...బహువర్ణ, చిత్రితాజినము పైచీరగాఁగ. విరా. 1-211

అజిహ్మము సం. విశే. (అ. ఆ. అ.)

కపటము లేనిది.

క. ...బ్రహ్మఋత్త్రిము లొంది యజిహ్మములై కృత్యములు విశి
ష్టత నడపన్. శాంతి. 2-212

అజిహ్వ సం. వి. ఆ. స్త్రీ.

లంకయందున్న సీతాదేవికిఁ గాపుగాఁబెట్టఁబడిన రాక్షస స్త్రీలలో నొకతె. అర. 6-390

అజీర్ణము సం. విశే. (అ. ఆ. అ.)

జీర్ణముకానిది, శిథిలముగానిది, చినుఁగనిది (ఆకు, వస్త్రము, దొప్ప, మొ.) ఆది. 3-28

అజీర్ణి సం. వి. ఇ. స్త్రీ.

అజీర్ణ రోగము, తినిన పదార్థము జీర్ణముకాని రోగము.

సీ. వారట్లుశాకని బోరన నరిగి వృద్ధజునిఁగాంచి యజీర్ణదశయెఱుంగ
తే. విన్నవించిన. అను. 3-196

అజుఁడు సం. వి. అ. పుం.

1. పాండవ పక్షమున్నఁ బోరుటకు వచ్చిన యొకరాజు.
అతఁడు భీష్మునిచే మహారథుఁడుగాఁ బేర్కొనఁబడెను. ఉద్యో. 4-264
2. బ్రహ్మ.
వ. అజుండు మెలవుతో మృత్యువ మృత్యువ యెటపోయెదని
ద్రో. 2-167
3. శంకరుఁడు.
అజుని శంకరుఁ ద్రినేత్రు సౌ. 1-111
4. భగవంతుఁడు, శ్రీమహావిష్ణువు.
(అర్జునినితో శ్రీకృష్ణుఁడు)
తే. సాత్త్వికంబైన నాకు జాతత్వవికృతి, లేమి నజుఁడనియును
శాంతి. 6-432
5. ఏకాదశ రుద్రులలో నొకఁడు చూ. ఆది. 3-69
చూ. ఏకాదశరుద్రులు.
6. ఇక్ష్వాకు వంశపు రాజు, దశరథుని తండ్రి.
క. విను మిక్ష్వాకు కులంబున, ఆనియించె నజుండునాఁ బ్రశస్తచరి
తుఁ డాతని కొడుకు దశరథుఁడు అర. 6-268

అజేయము సం. విశ. (అ. ఆ. అ.)

గెలువఁదగనిది.
క. వృజినభయ మనుష్యలోకము, లజేయములు గావు. శాంతి. 4-66

అజేయుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

గెలువఁదగనివాఁడు, గెలువశక్యము గానివాఁడు.
ఆ. అమరులకు నజేయులగు కాలకేయుల, నొక్కరుండ కాఁడె
యొడిచెఁ గర్ణ. విరా, 4-210

సం. వి. అ. పుం.

ఒక సర్పశ్రేష్ఠుఁడు.

బలరాముఁడు దేహత్యాగము సేసినపుడు బలరాముని వదనము నుండి వెలువడి పాలసముద్రమునకు నరుగుచున్న మహాభుజంగమున కెదురు వచ్చిన సర్పశ్రేష్ఠులలో నొకఁడు. మౌస. 77

అజ్జ దే. వి.

సమయము, అదను.

తే. అజ్జ పాటించి మది వెఱ యుజ్జగించి, రయము మెఱయ నప్పొం
చాల రాజసుతుఁడు, గదిసి యెగసి కుంభస్థలి గదఁ బగుల్పఁ,
గొండగూలిన ట్లక్కరి గూలె నధిప. శల్య. 1-320

అజ్ఞాతము సం. విశ. (అ. ఆ. అ.)

తెలియఁబడనిది-

సీ. ధేను శరీర విలీనుఁడై యజ్ఞాత, చర్య మార్తాండుండు సలుపుట
యును. విరా. 1-54

అజ్ఞాతవాసము సం. వి. అ. పుం.

ఇతరు లెఱుంగకుండ నుండుట.

వ. అజ్ఞాత వాస సమయమునకు భంగముగాకుండ. విరా. 1-46

అజ్ఞానము సం, వి. అ న.

1. అవివేకము, తెలివితేమి.

వ. పూర్వాచార్యులచేత నభివందితంబులగు మంత్రంబులు నిందించుట
యజ్ఞానంబు. ఉద్యో. 1-201

2. రోషము, శోకము, రాగము, ద్వేషము, అభిమానము, దర్పము,
వేగము, ఆలస్యము, ఆశ్లేషము అను వానియొక్క కూడిక.
శాంతి. 3-401

అజ్ఞాని సం. విశ. (న్-నీ-న్)

తెలియనివాఁడు, అవివేకి, అజ్ఞాని.

ఆ. అజ్ఞులైన మమ్ము నాపత్పయోనిధి, మునుఁగకుండఁ గాచి తనఘ
మూర్తి. కర్ణ. 3-106

అఁట దే. అవ్య.

(కవిత్రయము వారి ప్రయోగములందు ఈ 'అఁట' రూపము లేదనియే యూహింపఁదగియున్నది. వారు 'అటె' 'అట్టె' అనియే ప్రయోగించియున్నారు. ఈ 'అఁట'కు అవి మూలరూపములేమోయనుటకు 'అటె' అను దానియందు బిందువు గానరాదు. తర్వాతి కవుల యందు 'అఁట' ప్రయోగము కనఁబడుచున్నది. పూర్వముద్రిత భారత ప్రతులందు 'అఁట' కనఁబడకున్నది. కాని యిటీవల ముద్రితములైన ప్రతులలో నాల్గుతావుల విరా. 4-20; ఉద్యో. 3-99 (ఇందు మూఁడు తావులు) అఁట కన్పించుచున్నది. ఈ తావుల పూర్వముద్రిత ప్రతుల 'అటె' కన్పించుచున్నది. కొన్నిచోట్ల పాఠాంతరముగఁ గన్పించు చున్నది. ఉద్యో. 1-240. నిర్వచనోత్తర రామాయణమున 'అఁట' ప్రయోగము నాల్గైదు తావులం దున్నటులఁ గానవచ్చుటచే ఏమనుటకు సాహసము చాలకున్నది, ఇది విచార్యము. 'అఁట' అనునది 'అనుట' 'అంట' నుండి యేర్పడినదై యుండవచ్చును.) చూ. అటె

అటు దే. అవ్య. ద్రు.

1. ఆటు తరువాత, పిమ్మట, అనంతరము.

మ. నావారసాభ్యుదయోల్లాసి విరాటపర్వమట నుద్యోగాదులున్.
విరా. 1-7

క. దేవవ్రతుండు గిర్వాణావాసంబునకుఁ జనినయట కురునికరం, బేవాని నడిగి తెలియునొకో విశ్రుత ధర్మసంప్రయోగ విధం
బున్. స్త్రీ. 2-117

2. ఆవల, ఆ ప్రదేశము తరువాత.

సీ. హిమాచలమును నావల హేమకూటంబును నట నిషధంబు నొప్పు.
భీష్మ. 1-21

3. మఱి.

చ. ....నరుఁడ కాఁడట వాసవుడైన నేమి నా, బలముఁ బలంబు నేరి
మియు బంటుతనంబును నీవ చూడుమీ, విరా. 5-25

దే. వి. ఏక.

1. అప్పుడు, ఆ సమయము.

సీ. బెగ డంతకంతకు మిగిలిన నింతికిఁ, బదముల నట్టుఁ దొట్రుపాటు
బెరసె. విరా. 2-106

2. తచ్ఛబ్దార్థకము,

ఉ. ...ఇంతట సంతసింపరా,దెప్పుడు నంతకంజ నట యెక్కుడు గోరినఁ
జాలకుండదే. ఉద్యో. 1-371

3. అర్థ విశేషము లేకయే కొన్నిపట్ల ప్రయోగింపఁబడును.

సీ, వినవయ్య నహుషుఁడన్ జనపతి నేను మీ,పూర్వజులకు నట పూర్వ
జుండ. అర, 4-119

చ. (కీచకుఁడు) సూడ న,చ్చెరువగు చావు సచ్చె నటు నేసిన వారట
యెట్టివీరులో. విరా. 3-70

(వారలె-అని ఆనందవారి ప్రతి)

4. ఆవలి వృత్తాంతము, పిమ్మటి విషయము.

వ. ఇవ్విధంబునఁ గార్యంబు నిర్ణయించి...వీరెల్లను దమ్మెవ్వరైన
మనవార్త లడిగిరేని ద్వైతవనంబున మమ్ము విడిచిపోయి రట
యెఱుంగ మనం గలవారని చెప్పి. విరా. 1-115

అటుమీఁద అవ్య. ద్రు.

ఆ పిమ్మట, ఆ తరువాత.

వ, అనిన విని వారలవర్తనం బటమీఁదఁ జెల్లిన తెఱం గెఱింగింపుమని
యడిగిన. విరా. 1-332

వ. జనమేజయుం డటమీఁది వృత్తాంతం బెఱింగింపు మని యడుగు
టయు. శల్య. 2-419

అటుమును అవ్య.

అంతకుముందు.

క, ...వల,దనుమానము సమయకాల మటమును కడచెన్.
విరా. 5-377

అటమున్న అవ్య.

అంతకుముందు, అటమును.

వ. పదంపడి పద్మినీ ప్రమోద సంపత్కరుండగు నరుణకిరణుం డద యించె నటమున్న పాంచాలి సచేలస్నానంబు సేసి. విరా. 3-35

అటవి సం. వి. ఇ. ఈ. స్త్రీ.

అటవి, అరణ్యము.

వ. ఘోరాటవీ భాగంబునుం బోలె. విరా. 2-325

అటు దే. అవ్య.

1. ఆ ప్రకారముగా.

చ. ....అది వినం బనిలే దటుగాక యున్న రూ, పెటువంటిగియు నేన చెప్ప విన నిష్టము గల్గుట చాల లెస్స, విరా. 2-169

చ. ....అటుసేసిన వారట యెట్టి వీరులో. విరా. 3-70

2. ప్రక్కవైపుగా.

క. సారథి లేమిని సాత్యకి, తేరిట్టెం దురంగమములు వేరటువాఱన్, ఘోరమణ ధర్మనందను, వారు వోదివి రంపగముల పడి గురు తనయున్, కర్ణ. 2-259

3. ఆ వైపుగా.

చ. ఒడలను బ్రాణమున్ గలుగ నూరక యుండుదురే త్రిగర్తులి, ప్పుడ నుఱుమాడిపోద మటు వోవంగ నిమ్ము రథమ్ము. ద్రోణ. 1-248

అటుగాక అవ్య.

ఆ విధముగాని యెడల.

క. అటుగా, కిది యది యన కూరకునికి యెంతయు నొప్పున్. ఉద్యో. 2-59

క. నా వలపటుగాక తక్కనను వలదుసుమీ. విరా. 2-287

అటుగావున అవ్య. ద్రు. (అటు + అగును + కావున)

అందుచేత, కాబట్టి.

క. విను ధర్మంబున ధనమగు, ధనమున సిద్ధించుఁ గామ తంత్రం బటుగా,వున మధ్యమంబు నధమము, ధనకామము లుత్తమంబు ధర్మం బధిపా. శాంతి. 3-458

అటులు దే. అవ్య.

ఆ ప్రకారము.

చ. అని యుచితంబుగాఁబలికి యంగన హస్తముఁబట్టి తత్కరంబున గదియించి నీ గురువుఁ బొత్తి తగంగొనియాడు మెట్లు సెప్పెనటుల శక్తిమై నడవు పెంపెసలారఁగఁ గూడుగూర చందన గుసుమాదులున్ నడపి తప్పక యారసి గారవింపుమీ. విరా. 1-252

అటులుండగఁనిచ్చు జాతీయము.

ఆ విషయప్రసక్తిని విడిచిపెట్టు.

ఉ. కావున నాకలోకపు సుఖం బటులుండఁగ నిమ్ము దేవ, నీ భావము నిల్పు నాదెస.... మహా. 59

అటులేని అవ్య. ద్రు. క.

ఆ విధముగానైన యెడల.

చ. ....అటులేనిఁ బోదుమె దయాపరశైలముడిగ్గి. శాంతి. 6-300

అటువోవు దే. అ. క్రి.

ఆ ప్రకారముగా జరుగు.

చ. చిఱుతఁదనంబునం దగవు చిత్తమునం దలపోయలేక ముందఱ యటపోవనిచ్చితి. ఉద్యో. 3-361

అటుసూచు దే. స, క్రి.

1. విశ్వసించు, నమ్ము.

క. అనుడు బృహన్నల యిట్లను, జనపాలక నందనుండు జయలక్ష్మిం జేకొనునటె చీరెలు దెచ్చుట, పనియే యటుసూడుఁ డెల్లభంగులఁదెత్తున్. విరా. 4-48

వ. నేను దపంబుపెంపున భీష్ముని వధించెద జన్మాంతరంబుననైన నుం జలంబు సాధ్యంబు సేయుదు నటుసూడు మని పలికి పోయె. ఉద్యో. 4-360

2. విచారించు.

వ నీవు నిక్కం బలుగవుగాక నీవలిగిన నెవ్వ రెట్లయ్యెదరో యటు. సూడుము. ఉద్యో. 4-425

ఈ జాతీయ మెచ్చటనైనను మధ్యమ పురుషమునందే కానవచ్చుచున్నది. (అటుసూడు - అని)

అకె దే. అవ్య.

1. ఆశ్చర్యమును సూచించును.

ఉ. ....కీచకుం, డెందును నెట్టియంగనల నెవ్వరుఁజేయనియట్లు సేయఁగాఁ, గొందఱకైన నిప్డు కృపకుం దఱి గాదకె యేమిసెప్పుదున్. విరా. 2-148

వ. ....పగవారి నడిగికొనం బోవుట యుచితంబకె, కయ్యంబు కర్జంబుగాదకె, భంగంబు నీఁగికొనం దగదకె. ఉద్యో. 3-99

2. అతిశయమును సూచించును.

చ. కురుబల మేఁగుదెంచెనకె గోవుల బిట్టఱఁబట్ట. విరా. 4-20

3. సంతాపమును దెలుపును.

తే. నీవు సృజియించితకె నన్ను దేవదేవ, యేను గ్రూరకర్మమునక్కు నెట్టులోర్తు. ద్రోణ. 2-168

సీ. భీమసేనుండును బీభత్సుఁడును దనకడుపునఁబుట్టిన కొడుకులట్టె-గీ, యెగ్గతంబునఁ దానుఁ గారగ్గిగాతె, నకె యనాథయై దీనికి నంతరంగ,మలదురక తల్లడిల్లక యారటమున, నుడుక కలమటఁ బడక యెట్లుండుఁ జెపుమ. ఆశ్ర. 2-168

4 ఆక్షేపమును, పరిహాసమును సూచించును.

క. అనిన విని దరహసిత వదనుండగుచుఁ బురుహూత పురోహితుండు.

క. నహుషుండు పనుచువాఁడకె, విహితానుష్ఠానపరులు వీరకె తాలో,కహితంబకె యిది మనకున్ మహనీయముగాక యెట్లు మానఁగవచ్చున్. ఉద్యో. 1-169

క. అనుడు బృహన్నల యిట్లను, జనపాలకనందనుండు జయలక్ష్మిం జే,కొనునకె చీరెలు దెచ్చుట, పనియే యటుసూడుఁ దెల్లభంగులఁ దెత్తున్. విరా. 4-48

5. ఇట్లు జరగెనని కథాంశమును దెల్పును.

క. మనుజేంద్ర దీని తీరం,బున నృగుఁడను రాజు యజ్ఞములఁ జేసిన నం, దనిమిషపతి తృప్తుండై, దనుజుల నోర్చెనఱె ఘోరతరశస్త్ర ములన్. అర. 3-172

అఱెపో జాతీయము.

అని యనుకొనుము, తలఁపుము.

క. వారలు వేరఱెపో వెఱ, వారలఁ దగు భంగి మనకు వశ్యులఁ జేయున్. విరా. 3-111

(వేరటపో - అని కొన్ని ప్రతులు)

అఱే అవ్య.

నిశ్చయమును సూచించును.

చ. తం, డ్రి యముని చందమై తెగితఱే శినివీరుఁడ యంచు నేయుఁ డున్. కర్ణ. 3-188

(ఇది పాఠాంతరము-"తెగితిరే శినివీరుఁడ యంచు పాఠము)

అట్ట దే. వి.

కబంధము, మొండెము. తల తెగి కొనప్రాణముతోనున్న శరీరము.

ఆ. అర్జునాస్త్ర ఖండితాతపత్రధ్వజ, చామరములు గాలిఁ జదలఁ దూలఁ, జిహ్నముల విభూతిఁ జెందంగఁ గడు వొప్పె, నవ్వ డాడు చున్న యట్ట లచట. విరా. 5-54

(ఆడుచున్నయట్టులు - అని కొన్ని ప్రతులు)

వ. ఇవ్విధంబున నాలుగు దివసంబులు నొక్కరాత్రియు నేనగు దివ సంబులో నిరువది గడియలు నిరువదివే లట్టలాడ ఖండనంబు సేసి పాండవబలంబుల నుఱుమాడి (ద్రోణుఁడు)

ద్రోణ. 5-321; కర్ణ. 2-227; భీష్మ. 2-394

2. మొండెము, తలక్రింది భాగము.

క. ....అతని తల, యట్టకుఁ బాయంగఁ జేసి యార్చెం చున్.

ోణ. 5-204

3. ప్రాణము పూర్తిగాలేని మొండెము - చచ్చిపడియున్న మొండెము.

సీ. అట్టలకడ నుత్తమాంగముల్ గానక, యలమట నలుగడ లరయు వారు. స్త్రీ. 2-22

అట్టకము సం. వి. అ. పుం.

వాకిటి మండపము మీఁదఁగాని కొత్తళము మీఁదఁగాని యుద్ధముచేయు వారు నిలిచి కూఁతలు పెట్టుచు నాయుధములు ప్రయోగించి శత్రువు లను హింసించు స్థలము.

దీనిని బట్టియే 'అటక' అను పదము (నిఘంటువులలోఁ గానరాదు) వాడుకలోనికి వచ్చియుండును. "అటకమీఁదఁ బెట్టుకొని కావలసినప్పుడు తీసికొనవచ్చును." (వ్యవ) ఇంటి గోడలపైన నేర్పాటు చేసిన మంచె - మిద్దెపై భాగమునకును 'అటక' యని వాడుటగూడ కొన్నిచోట్ల గలదు నిఘంటుకారు లిచ్చిన మేడమీఁది గది, నగరు అను నర్థము లిక్కడ చాలవు.

మత్తకోకిలము: సమున్నమ, త్కూట తోరణ యంత్ర కేతన గోపు రాట్టక సంహతుల్, వీటఁతాటమునేసి రక్కసివీరు లొక్కట మాత్రలోన్. అర. 7-66

అట్టహాసము సం. వి. అ. పుం.

పెద్ద నవ్వు.

సీ. అనవుడు రాక్షసుం డట్టహాసంబుతో, నెట్టెట్టు భీముండె యీతఁ డేమి, పుణ్యమో వీని నెప్పుడు సంపఁగాంతునో,యని యున్నచోఁ దాన యరుగుదెంచె. అర. 1-116

అట్టాలకము సం. వి. అ. పుం.

అట్టకము.

వ. వీరయోధారూఢ విశాలాట్టాలకంబులును. అర. 1-158

అట్టి దే. విణ.

1. పోలిక, సాదృశ్యము.

సీ. ....శృంగి యన్వాఁడు కార్చిచ్చునట్టి, శాపంబు నీకిచ్చె. ఆది. 2-180

2. క్రియాజన్య విశేషణములకు నొకానొకప్పు డర్థవిశేషంబు లేకయే యనుప్రయుక్తంబగును. (అటువంటి)

సీ. ...బాలార్కబోధిత పద్మజాత, యైనట్టిదాన శ్రీయన లక్ష్మివా ఘూతి, యనఁగ వెలుంగుదు. శాంతి. 5-8

వ. తన దివ్యచిత్తంబునంగల యకార్కారుణ్యంబు తెలం గెలుంగునట్టి శక్తిఁ బ్రసాదించి..., విరా. 1-11

3. వెనుక చెప్పిన దానిని సూచించును.

తే. కేవల మర్త్యుఁడె ధర్మసుతుఁడు.

ఉ. అట్టి మహాత్ముఁడొక్కనికి నాశ్రితుఁడై. విరా. 2-191, 192

వ. అట్టి సమయంబున. విరా. 3-161

అట్టిండు దే. సర్వ.

అట్టిఁడు.

క. ...బభ్రువాహనుఁ, డణుమాత్రముఁ గీడుతేని యట్టిం డెందున్. అశ్వ. 4-149

అట్టిఁడు దే. సర్వ. (మహాద్వాచకము)

(అట్టిరు మహన్మహతీవాచక బహువచనము)

1. అట్టివాఁడు, ఆటువంటివాఁడు.

క. నీ వట్టిఁడవగు వెలుఁగవు. శాంతి. 6-289

క. ...ఆదివిజారి యట్టిఁడ. శాంతి. 4-403

చ. అమరనదీ తనూభవుఁడు నస్త్రగురుండును గర్ణుడుం బరాక్రమ మహనీయు లాహవధురంధరు లట్టిర తక్కఁగల్గు ఘూరమణులు. శల్య 1-44

2. సదృశుఁడు, సమానుఁడు.

చ, ...గఁరునట్టిఁడ యీతఁ డనంగవచ్చు. సౌప్తి. 1-64

క. విమల తపోవిభవంబునఁ, గమలజు నట్టిండ విగత కల్మషుఁ డాస్తీకమహాముని. ఆది. 2-219

సీ. ...శూరులెందు, నీయట్టిరే కురునృపవీర. సభా. 1-286

చ. ...లతాలలనల్ మృదు లానిలాపవర్తిత కుసుమాక్షతావళులు సేసలువెట్టిన యట్టిరైరి. ఆది. 4-17

అట్టిచో అవ్య. ద్రు.

ఆ సమయమునందు, అప్పుడు.

ఉ. బుద్ధులుసెప్పు వాక్యములం బోలవినం డననేల యట్టిచో, బద్ధునిఁ జేయఁజూచె నను బట్టి సుయోధనుఁడు. ఉద్యో. 4-88

వ. ఆహారంబులు దొరకొనని యట్టిచో ద్విజాతు లేమిభంగిం బ్రాణంబులు రక్షించుకొనువారు. శాంతి. 3-278

అట్టిట్టి దే. విశే.

ఆ ఈ – అట్లు ఇట్లు (ఏదో యొక విధమున)

క. నియమింపుఁడు నగరిసరకు, లయినవి యట్టి భంగి నక్షీణములై, యొయిదంగల వారలఁ గని, పయనము తెఱఁగు సమకట్టు పని మఱవకుఁడీ. మౌస. 186

(ఇట్టట్టు – అని కొన్ని ప్రతులు)

అట్టిది దే. సర్వ. (మహతి అమహద్వాచకముల ఏకవచనము. మహత్తు అట్టిఁడు.)

అటువంటిది.

ఆ. ...అస్త్రశస్త్ర సంచయంబుగాని, శవముగాదు మత్స్య జనపాల పుత్ర యే, నట్టి దైన్యఁ బనుతునయ్య నిన్ను. విరా. 4-111

వ. పగఱకు నీకడంక చీఁకటికి సూర్యునుదయం బెట్టిదయ్యెడుం గాక... కర్ణ. 1-54

అట్టివి దే. సర్వ. (అమహద్బహు)

అటువంటివి.

వ. తత్సమయంబునఁ బుట్టినట్టి మాట లుగ్గడించునట్టివి గావు. ఉద్యో. 1-362

అట్టియెడ దే. సమ.

అప్పుడు.

వ. అనిన నిది కార్యంబని మధ్యమపాండవుం డా సువర్ణ నౌకా శీతల సికతాతలంబున డించెఁ దక్కినవారలు నట్ల చేయుదమని నిలిచి

20. వచ్చు

తే. దొరలు దలపడ్డ సాహసదోహలమున, నుభయబలములు దమకించి యోర్వలేక, కలయఁబెరసి ధూళిరేణువు కతన రాత్రి, గాకమున్న యొండొరులఁ గానరైరి. (రాత్రిగాకమున్న = రాత్రి వచ్చుటకుఁబూర్వము) విరా. 3-190

21. విధ్యర్థకము, వలయు

క. మానముఁ బ్రాణముఁ గాచితి, దీనికి సరిగాఁగ నీ మదికిఁ బ్రియమెసఁగం, గా నాకుఁ జేయనయ్యెడు, దాని నెఱుఁగఁ గాన మత్సదము గైకొనవే. విరా. 3-222

22. ఒనరించు, చేయు

చ. మనుజపరేణ్య నావలని మన్నన యట్టిదకాదె శత్రుమర్దన మొనరించి మత్స్యనగరంబున కుత్సవముల్లసిల్ల నీ. చనుటయు నాకుఁ దేజమును సంపదయున్ గరిమంబుగాక యిట్లనఁదగునయ్య యే నిచటనైనది యేటిది యింత యేటికిన్- విరా. 3-226

క. మానవ నాయక యగ్రజుఁడైనను ననుజన్ముఁడేని నన్యాయంబుం బూని సహోదరులకుఁ గీడైన నతఁడు దండ్యుఁడందు రవనీపతికిన్. (కీడైన = కీడు చేసిన) అను. 4-186

23. చాలు, సమర్థమగు

వ. మన బృహన్నలకు సారథ్యంబు సేయు సామర్థ్యంబు గలదు. తొల్లి ఖాండవ దహనంబునం బాండవమధ్యమునకు సారథియై యతని చిత్తంబువడసె మఱియుఁ బెక్కెడలం దదీయంబగు రథంబు గడపఁ దానైయుండు నేనెఱుంగుదు. విరా. 4-14

క. పరిచారకులై యుండుదు, రరివర్గ వ్యతికరమున కగుదురు వీరిన్, సరిఁ దన కొడుకులు మెలఁగిన, తెరువున మెలఁగింపవలదె ధృతరాష్ట్రునకున్. ఉద్యో. 1-359

24. ఏకమగు, కూడు

మ. సమయాబ్దంబులకంటె ముందర మహోత్సాహంబునన్ బాహువిక్రమమొప్పన్ విజయుండు నేను నయి సంగ్రామంబులో నేకకా,

యుల్లసిల్లు నొక్కరుని కివి యొల్లను విక్రమమట్టె, యెందుఁగలుగునె
యర్జును నీడువాఁడు. విరా. 2-204

3. ఉత్కర్షమును దెలుపును.

చ. ...లావు బలంబును జూపఁబూని యుద్ధ్యే నర్థిగెదనట్టె- (చూ.
అంట) విరా. 4-20

ఉ. వాసవుఁడట్టె నన్నడుగవచ్చుఁ బ్రియంపడి. అర. 7-290

4. విచారమును దెలుపును.

సీ. భీమసేనుండును బీభత్సుఁడును దన, కడుపునఁబుట్టిన కొడుకులట్టె,
-తే- యొగ్గతంబునఁ దానుఁ గారగ్గిఁగా వె, నలె. ఆశ్ర. 2-168

5. వృత్తాంత కథనమును దెలుపును,

ఉ. వీఁడొక మంత్రసిద్ధుఁ డగు విప్రుఁ డసాధ్యబలున్ బకాసురున్,
నేఁ డనిఁ జంపెనట్టె యతనిం జని చూతమ. ఆది. 6-809

6. ఆక్షేపమును దెలుపును.

ఉ. ఇమ్మదివెట్టి వీనిఁ బరమేశ్వరుఁగాఁ గొనియాడె ధర్మజ,
త్త్వమ్ములు పాండవేయులును దానునుగాని యెఱుంగరట్టె.
సభా. 2-39

7. ప్రశ్నమును దెలుపును.

క. అడవులు నేఱులునవి నీ,పడసినయవియట్టె. ఆది. 7-40

అట్లుకాక జాతి.

1. సరియే, ఆ ప్రకారమేయగుఁగాక.

వ. ఎల్లభంగుల రాజరక్షణార్థంబుగా నీకుం బోవలయును బరాక్రమ
ధుర్యుండగు నాచార్యు ప్రతిన యెఱుంగవే యనుటయు నట్ల
కాకయని యతండు ధర్మనందనుపాలికిం జనియె. ద్రోణ. 3-28

శ్లో. తథేత్యుక్త్వాఽగమత్తత్ర యత్ర రాజా యుధిష్ఠిరః.
సం. భా. ద్రోణ. 84-36

అట్లుపోలెన్ దే. ద్రు. అవ్య.

1. వలె, మాడ్కి.

వ. అనితాను నిజసహోదరుల యట్లపోలె వేషాంతరంబు దాల్చిన యంతియకాక. విరా. 3-52

అట్లు దే. అవ్య.

1. ఆ ప్రకారము, 2. వలె.

ఉ. ...అం[ఘ్రి]ధావలి మోదముం బొరయునట్లుగ. విరా. 1-30

సీ. తెవులు గొంటులకైనఁ దీర్చి సంకటమున, కోపి ముందటియట్ల రూపుసేయ. విరా. 1-101

క. ...మత్స్య జనవిభుఁడు యుధిష్ఠిరు నట్లయనఁగ విని వినుఁ, గర మనురాగమునఁ గొలువఁగా నియ్యోడకున్. విరా. 1-269

అట్లుంగాక; అట్లుఁగాక అవ్య.

అదియునుంగాక, మఱియు.

క. ద్యూతజ్ఞుల దెసఁ గొండొక, ప్రీతియుఁ గల దట్లుఁగాక పెద్దలరగు మీఁరే తెఱఁగున విహరించినఁ, జేతోమోదంబు దగ వసింపుఁడు నెమ్మిన్. విరా. 1-207

వ. అట్లుంగాక. విరా. 1-52

అట్లుండు క్రి - జాతి

ఆ ప్రకారమగు.

వ. విరాటుఁటు పగతుండు గావునఁ దదీయ వ్యసనం బెఱింగింప వలయునని విన్నవించితి మదియట్లుండెఁ బాండవుల నన్వేషించు పని యిట మీఁదం జిత్తగించు తెఱం గానతిచ్చునది. విరా. 3-89

అట్లుగాదిట్లు జాతి.

ఆ దిక్కుగా దీ దిక్కు.

క. విను మనుచరు లాతనిమో, మునఁ దోఁచు విషాద భావముం గని వెగడొందిన కతన నట్లుగా దిట్లని చనియెదు వంకసాల కై రెఱిఁగింపన్. మౌస. 1-159

అట్లైని ద్రు. క. అవ్య.

ఆ ప్రకారమైన యెడల

వ. అయ్యసురు లల్లేని మాకు ముప్పురకు మూఁడు పురంబులు.
కర్ణ. 1-261

అడంకువ; అడఁకువ దే. వి.

1. వినయము, విధేయత.

క. ...వేడ్కలు సలువంగ వలయు భటుఁ డడంకువతోడన్.
విరా. 1-140

తే. కౌరవాన్వయ జాతులై గారవముచఁ, బెరిగినట్టి మీ రొండొక
నరుని గొలిచి, మసలి వర్తిల్లి మానావమానములకు, నోర్చి
యడఁకువతోడి యునికి యరిది. విరా. 1-118

2. పైకిఁ బొంగకుండుట.

క. మగ లడఁకువ నుండక తమ,తగులము పాటింతు రెట్టి తగులంబైనన్
మగువల యెడలన యడఁగుం, దగవు విడిచి యడచి పడరు
ధైర్యము పేర్మిన్. విరా. 2-261

3. మఱుఁగుపాటు, తెలియఁబడమి.

వ. ఒండు ముఖంబునని వ్వార్త నగరు నొరకుండునట్లుగా సంవిధానంబు
సేయవలయు. నీవు దుర్యోధను ప్రియాజనంబులను ద్రదఘకులను
దోడ్కొని భవదీయ మందిరంబునకుం జనుము. తక్కటి వారి
నంతంత నడఁకువతో నిలువ నియమింపవలయు. కల్యా. 2-26

3. అదృశ్యము.

క. అనిన విని యొకటిసెప్పెద, వినుఁ డాతనితోడ నమర విభునకుఁ
దగఁ బొందొనరింపుఁ డొక్క సమయంబున నడఁకువఁ గులిశధారఁ
బొందెద నేనున్. ఉద్యో. 1-181

శ్లో. అదృశ్యశ్చ ప్రవేక్ష్యామి వజ్రే హ్యస్యాయుధోత్తమే,
సం. భా. ఉ. 9-13

అడఁగు (ధాతువు) అడఁకువ (కృదంతము)

అడంగించు
అడఁగించు దే. స. క్రి. ప్రే. అణంగించు, అణఁగించు

1. నివారింపఁజేయు.

క. విను పర్యాయంబున సుఖ,మును దుఃఖమున రెండు జనులఁ బురు
షుఁడు ధైర్యం,బున గర్వంబు విషాదం,బు నడంగింపఁదగునండ్రు
బుధు లది నిజమే. శాంతి. 4-428

2. అడఁచు, అణఁగించు.

చ. ...దేవి నీ వెడ,న్వగ్ర అడఁగింపనున్న భువనంబుల నింకిట యెవ్వ
రోర్చువారు. ఉద్యో. 3-203

3. ఛేదించు, నరకు.

ఉ. సంధికి నేగి కార్యము పొసంగక కృష్ణుఁడు రాకయున్ సుహృ,
ద్బాంధవ సంఘయుక్తముగఁ బాండవకౌరవవీరు లష్టది, క్సంధుర
కంధరంబు లడఁగించు బలంబుల వెల్లుతోడ గ,ర్వాంధత నాజి కెత్తు
టయు నా బలభద్రుఁడు విన్కి వార్తుఁడై. ఉద్యో. 4-165

4. నశింపఁజేయు.

ఉ. ...ఇట్టిది భీష్మమహాద్రి మెట్లుడం,గించెనొకో శిఖండి యను కృత్రిమ
వాయువు దాఁకి దైవమా. భీష్మ. 1-52

క. అనఘా ! దుఃఖాత్మకమగు, నన్నృతం బడగించుటకుఁ బ్రయత్న
మున సుధీ, జను లాచరింతు రనిశం,బును మోహావిఘాతి నియమ
ములు నిష్ఠమెయిన్. శాంతి. 4-102

5. నొప్పించు, స్రుక్కించు, నిర్జించు.

సీ. నకులుని నైదుసాయకముల స్రుక్కించి, సహదేవునేఁడింట సాధుఁ
జేసి, నవవిశిఖముల మాత్స్యవరేణ్యు నడఁగించి, యేడింట సాత్యకి
యేపుమాపి. ద్రోణ. 1-205

అడంగిపోవు దే. అ. క్రి.

రూపఱు, నశించు, అడంగు, నామరూపములు లేకుండఁబోవు.

వ. ధర్మతనయాది పాండవేయులును....నిఖిల దండనాయకులును
నాబారింబడి మున్నీరు సొచ్చిన యేఱుల చందంబున నడంగి
పోవుట యవధరించెదుగాక. ఉద్యో. 2-265

అడంగు; అడఁగు దే. అ. క్రి.

1. లేవకుండు, అణఁగు.

ఉ. దానినెఱింగి యెంతయు నుదగ్రత నాజకవైరి గ్రక్కునన్, వాని నడంగఁబట్టి పదవైచి మహోగ్రత నాక్రమించె. విరా. 2-350

2. తెలియఁబడకుండు.

సీ. అతిథి గర్భంబున నవతారమై వామనాకారమున హరియడఁగు. టయును. విరా. 1-54.

3. లోబడు, వశమగు.

ఉ. దానినెఱింగి యెంతయు నుదగ్రత నాజకవైరి గ్రక్కునన్ వాని నడంగఁబట్టి పదవైచి మహోగ్రత నాక్రమించె. విరా. 2-350

సీ. వగతు రకంపనుపై నెత్తివచ్చి కయ్యముసేసి యాతని నడఁగఁబట్టి కొనుటయు. ద్రోణ. 2-154

4. ఇంకు, ఆఱిపోవు.

వ. ...చతురంగంబులును బెరయఁ బెరంగు నుల్లాసంబున శోణితం. బడంగ మట్టవిసి రేణువు లెగసిన. కర్ణ. 2-227

సీ. ఎవ్వని వాకిట నిభమదపంకంబు, రాజభూషణ రజోరాజి నడఁగు. విరా. 2-191

5. నిరోధింపఁబడు, నిరుద్ధమగు, అడ్డగింపఁబడు.

క. మగ లడఁకువ నుండక తమ, తగులము పాటింతు రెట్టి తగులంబైనన్, మగువల యెడలన యడఁగుం, దగవు విడిచి యడిచిపడరు ధైర్యము పేర్మిన్. విరా. 2-261

క. రవిదీప్తులు సొరనేరమి, గవిసెం జీఁకట్లు పవను గమనం బడఁగెన్. విరా. 5-92

6. దాఁగు, మఱుఁగుపడు.

సీ. మన కీచకులకెల్ల మారియై పుట్టిన సుదతివో యెడు నని చూచు. వారు, నద్దిరా నీకుఁ గ్రొవ్వరుగదేఁ జూతుగా, కని తలసూపక యడఁగువారు. విరా. 3-36

రట్టి యెడం బాండవాగ్రజుండు గాండివి చేతి విల్లుపలతించి.
విరా. 1-157

అట్టు అవ్య.

1. ప్రకారము, విధము, మాడ్కి.

తే. జెట్టితండంబుతోడఁ జేపట్టి హాంత, కారి విఱిచినయట్టు నగ్గలిక విఱుతు. విరా. 1-81

2. అ ప్రకారము, అ విధము.

క. కుండలములుఁ గవచము న, ట్టుండఁగని మ్మనఘ వేఁడు మొండు ధనంబుల్. అర. 7-367

అట్టు దే. వి.

భక్ష్య విశేషము.

క. పులగముఁ బాయసమట్టులుఁ, బలలము నర్చనకుఁగాక పక్వము లయినం, గలుగు నభోజ్యత్వము వి, చ్చలవిడి వంటకము నేసి చనదు భుజింపన్. శాంతి. 1-324

అట్టులు అవ్య. (అట్టు)

1. ఆ ప్రకారము.

అనవుడు నట్టుల చేసెదము. విరా. 1-144

2. కొన్ని యెడల వీనిపై 'కైవడి, పోలె' మొదలగునవి అర్థ విశేషము లేకయె ప్రయుక్తమగును.

ఆ. అతని మేను కుంతియట్టుల కైవడి యరయ. శాంతి. 1-12

ఆదిలేని యట్టుల పోలెన్. శాంతి. 4-186

అట్టె దే. అవ్య (రూపాం) అటె

1. ఆశ్చర్యమును దెలుపును.

క. ...జను, అచ్చెరువును సందియంబు నడరెడు మతితో, నిచ్చెలువ కడుపు కూటికి, నెచ్చటనే నిలుచునట్టె యిది పలుకగునే.
విరా, 1-299

2. నిశ్చయమును దెలుపును.

తే. శార్యవైభవ ప్రాభవ శాచములకు, నొరులకైనఁ గైవారమ్మె

మదియడఁగు గుహన్. శాంతి. 5-152

శ్లో. ఆవర్తమానమజరం వివర్తనం, షణ్ణాభికం ద్వాదశారం సుపర్వ యస్యేదమాస్యోపరి యాతి విశ్వం, తత్కాలచక్రం నిహితం గుహాయామ్. సం. భా. శాం. 246-32 (వావిళ్ల)

12. అదృశ్యమగు, మాయమగు, అంతర్ధానమగు.

క అదియు వృథయైనఁ బార్థుఁడు, వదలక వృక్షముల రాలవైచెను రణదుర్మదు వనచరు నవి యెల్లం, దదంగముల నడఁగె నద్భుతం బుగ నంతన్. అర. 1-317

13. నశించు, చెడు.

క. మన్నన కుబ్బక యవమతి, దన్నొందిన స్రుక్కఁబడక ధరణీశు కడన్, మున్నున్నయట్ల మెలఁగిన, యన్నరునకు శుభములొదవు నాపద లడఁగున్. విరా. 1-183

సీ. అరు లడంగిరి యుధిష్ఠిరుఁ డాదియగు భవద్భ్రాతలు నీ పరిపాలనమున, నుల్లసిల్లిరి. శల్య. 1-368

14. నీచత్వమును బొందు.

సీ. వారు ద్రోణ, భీష్ములు గలరని బిరుదులై యున్న వారగునె రాజన్యుల కడఁగి కుడువ, ఉద్యో. 3-37

15. (ప్రకృతియందు) లయించు, లీనమగు.

క. భూతము లన్నియు నడఁగిన, యాతఱిఁ దనుఁదాప కనుచు నంజన రహితత్వాతిశయ మెసఁగ వెలిఁగెడు, నా తెలి వాతత్త్వమునకు నమరు మహేశా. అను. 4-194

అడంచు, అడఁచు దే. స. క్రి. ప్రేర.

1. మఱుఁగుపఱచు, బహిర్గతముగానీకుండు, దాఁచు, కప్పిపుచ్చు.

క. దేవతలకైన నొక్కొకఁ, చో వలయునకాదె శత్రుసూదనవిధి కా, లావాప్తికి మును దమ సద్భావంబు లడంచి యడుగఁబడియుండం గన్. విరా. 1-53

క. నీవేమియు ననకుము సహదేవుని నేమఱక యరయు దినకరసుతు

సిన్, శాపమునఁ దలఁపు మేనా, దేవసముని పుట్టువడఁచితిం గపట మునన్. ఆ|శ. 1-152

2. అణఁచు, వారించు.

వ. ...తత్కాల జనితంబయిన ఖేదంబునం దొరఁగ సమకట్టు బాష్ప జలంబులు మగుడ నింకించుచు నిట్టూర్పు లడంచి ధైర్యంబవలం బించి యిట్లనియె. విరా. 1-78

3. పోఁగొట్టు, నశింపఁజేయు, చెఱుచు, నాశనముచేయు.

ఉ. ...స్వప్తాంగముఁ జూఱఁదెచ్చెద నహంకృతి యెల్ల నడంచి వచ్చె దన్. విరా. 3-119

క. తలఁపునన వాసుదేవుఁడు, గలిగింపను నిలుప నడఁపఁగా నోపు జగంబుల మఱియును క్రీడార్థము, పలువోకలఁ బుచ్చుచుండుఁ బౌరవనాథా. ఉ. 2-316

4. త్రుంచు.

చ. విజయుఁడు వారినెల్ల నొకవ్రేల్మిడిఁ ద్రుంచియు భీష్మసాయక వ్రజము నడంచియున్. విరా. 5-174

5. ఉపసంహరించు, ఉపశమింపఁజేయు.

చ. ...మహాత్మ యడంపుము క్రోధ మీతఁడుం, దనదు ప్రతిజ్ఞకై రిపు గదాహతుఁ జేసె నధర్మమేలగున్. శల్య. 2-304

6. వెడలు, 'పో' మొదలగు వానితోఁజేరి ప్రేరణార్థమయి 'కొట్టు-తఱుము' అను నర్థముల సూచించును.

క. కరుణఁబుగ నేడ్చు తలో,దరిఁ బోపొమ్మిచట నింకఁ దడయకుమని మందిరము వెడలంగ నడచిన, నరిగె నదియు నార్తచిత్తయై విరుల గతిన్. ఉ. 4-282

7. నివారించు, ఉడుపు, మాన్పు.

ప్రహరణవృత్తము- ఇది యిటులగుట దెలిసెఁగి పలికెనా, విదురుఁడు సభఁగోవిదులు వొగడఁగా, నది వినియును నేనడఁపన దురితం, బొదవెఁగలఁకసే టొలయ కుడుగునే. స్త్రీ. 1-185

8. ముడుచు, సంకోచించు.

క. అవయవములెట్లు కూర్మము, నివిడించుచు లోనికడఁచు నెఱి నట్టులు ఘూ, తవితతి ఘూతాత్ముండును, ప్రవర్తన నివర్తనముల పాల్పడఁ జేయున్. శాంతి. 5-162

శ్లో. ప్రసార్యేహ యథాంగాని కూర్మస్సంహరతే పునః.

సం. భా శాం. 257-4

అడఁగి మడఁగు దే. జాతి.

మిక్కిలి అణఁకువతో మనోనిగ్రహము గలిగియుండు.

ఆ. ...ఈవత్సర, మకట యెట్టులయిన నడఁగి మడఁగి, సంకటముల కోర్చి చరియించి యావద, నిస్తరించి పిదప నెగడవలయు.

విరా. 1-148

ఇది పాఠాంతరము. చూ. ఒదిగి మడుగు.

వ్యవహారమునందు ఎక్కువగా "అడఁగి మడఁగి (అణఁగి మణఁగి) పడి యుండవలెను"- అనియే కన్పించుచున్నది. కాని 'ఒదిగి మడుగు' ప్రయోగమే ఇందు విరివిగాఁ గన్పించుచున్నది.

అడఁచికొను దే. స. క్రి.

అపహరించు.

సీ. క్రయ విక్రయంబులఁ గపటంబు దఱచగుఁ, గడఁగి యిల్లడ సొమ్ము లడఁచికొంద్రు. అర. 4-294

అడజడి దే. వి.

శోకము, దుఃఖము, అలజడి, అడలడి,

చ. అడజడిఁ బొందఁగాఁ దగని యట్టిది ద్రోపది. శాంతి. 1-202

('అడలడి'కిఁ బాఠాంతరము)

అడరించు దే. స. క్రి. ప్రేర.

1. కలిగించు.

సీ. గగనభాగంబెల్లఁ గప్పిక్రాలుచు బెగ, డడరించె నుగ్రపుఁబడగ పటువు. విరా. 4-180

2. వ్యాపింపఁజేయు.

సీ. అరవిరి నెత్తావి నడరించు నున్నిద్ర,విట పీటి సౌరభవితతివోఁదల. ఉద్యో. 2-112

3. పరగించు, ప్రయోగించు.

ఆ. అంత తెలిసి రాముఁ డతికుపితాత్ముఁడై, యేఱువాఱు తెంచు నెసక మెసఁగ, నప్రమేయశరము లడరించె నవి సత్వ,రముగ నేను బ్రతిహతములు సేసి. ఉద్యో. 4-324

4. పుట్టించు, సృష్టించు.

వ. ...పోరిపోరి రాధేయుఁడొక్క దివ్యాస్త్రంబు ప్రయోగించిన నది భైమసేని ప్రత్యస్త్రంబున నడంచి మాయసైన్యం బడరించిన నమ్మాయా సైన్యంబు. ద్రోణ. 5-207

5. ప్రసారించు (చూపులోనగునవి)

సీ. చూడు మిమ్ముద్దియ సుతుఁజూచి వదన మ్ముల్లార్చుచుఁ బ్రాణేశు నాననంబు, పైఁజూడ్కి యడరించి పాణితలంబున, నందంద నెమ్మొగ మదచికొనుచు. స్త్రీ. 2-45

6. వర్తింపఁజేయు, విషయములందు వ్యాపింపఁజేయు.

సీ. అన్ని యింద్రియముల నడరింప మగుడఁ జే,యంగ మనసు సాలు నవియు నదియు. అను. 5-251

అదరిపడు దే. అ. క్రి.

విజృంభించు.

క. అదరిపడి రథ చతుష్కృతి, పొడిసేసి పరాక్రమం బపూర్వంబై యో ర్పడ. విరా. 3-174

అదరు దే. అ. క్రి.

1. ఎదుర్కొను, మార్కొను, కవియు.

సీ. అప్పాటఁ బ్రబలు జటాసురు నదరి దం,డితుఁజేసి మనలఁబెట్టించు కొనియె. విరా. 1-74

2. కలుగు, పుట్టు.

క. వచ్చితి ననవుడు విని జను, లచ్చెరువును సందియంబు నడరెడు మదితో, నిచ్చెలువ కడువు కూటికి, నెచ్చటనే నిలుచునట్టి యిది వలుకగునే. విరా. 1-293

ఉ. ఇంద్రపుత్రుండును చాల నొవ్వడరి తూగెను, భీష్మ. 2-147

క. అచ్చటి బలములుఁ బ్రభువులు, నచ్చెరువును భయము మనములం దడరంగా, విచ్చిన. ద్రోణ. 3-93

3. ప్రసరించు, వ్యాపించు, పర్వు, క్రమ్ము.

సీ. నానార్ధచంద్రబాణవ్రాత మడరినఁ, దునియలై మేదిని దొరఁగు కరులు. ద్రోణ. 3-168

సీ ఉరవడి సేనలు దెరలఁబై దోఁతెంచు, ధూళి పెల్లడిరినఁ దూఁబోక విరా. 4-62

సీ. అంగంబు ననుఁగాంతి యడరిన గోడలు, వేదులు మణిమయ విధమునొంద. విరా. 1-308

4. అతిశయించు.

తే. ...ఇంతి, నెమ్మొగంబున దృష్టులు నిలిపి తమక, మడర నిట్లను నా కీచకాధముండు. విరా. 2-116

సీ. ఆదట నవకరణావలి వెడవెడ యాదరించుట రాగమడరి, దొడరి విరా. 2-238

5. వృద్ధిపొందు

క. ఇంతకు మూలము దృష్ణా, తంతులతయ వత్స వినుము దానికి నడరం, గాంతాజనంబు దొలుప్రాఁకింత యెటిఁగి తృష్ణదొలఁగు టిచ్చు విముక్తిన్. శాంతి. 4-293

6. విజృంభించు.

సీ. ప్రబల బిడాలంబు కాలశారికమీఁద, నడరి సత్వరముగ నరుగు మాడ్కి. విరా. 2-128

మ. మదిరాక్షుండు గడంగి...గర్ణదశోపాంతము వింతసేయ నడ రెన్ రౌద్రంబు శోభిల్లఁగన్. విరా. 3-178

7. లంఘించు.

సీ. పాసి క్రమ్మఱఁజేరు బలువిడివాడు పై,నదరిన జరగక యవని
గ్రుంగి. విరా. 2-15

8. సంతోషించు, అలరు.

సీ. ఒడఁబడ్డ యట్లైన నదరి పైకొనఁజూచి, చెన్నటి యగుట నిశ్చేష్టఁ
బొరయ విరా. 2-301

9 ప్రకాశించు, శోభిల్లు.

సీ. లలి నుల్లసిల్లుచు లలితలోచనదీప్తు లదర నంకించిన నాఁగియాఁగి.
విరా. 3-55

10. పైకొను, చేతఁదాల్చు, ధరించు.

సీ. రథ్యముల్ వద్దవి రథులయ్యు నసిముద్గరాదుల నదరి పోరాడు
వారు. విరా. 3-169

11. వెంబడించు, వెన్నాడు.

చ. అతిరభసంబుమై నదరి యాతనిఁబట్టి సుశర్మ వెల్చునార్చి తన
రథఁబుపై నిడి. విరా. 3-201

శ్లో. ప్రమథ్య జిత్వా చ ప్రసహ్య మత్స్యం
విరాట మోజస్వివ మభ్యధావత్. సం. భా. విరా. 33-7
(ఇచ్చట 'అభి'కి 'అను' అర్థము)

12. పడు, పతనమగు.

తే. అట్లు వచ్చునా గదఁ గని యచటి యోధు,లలికి తమ తమ మీఁదన
యడరుననియుఁ, దలఁచి యొసిగిరి రాజాజుఁ దలఁపరై రి.
భీష్మ. 3-58

శ్లో. విహాయ సర్వే తవపుత్రముగ్రం
పాతం గదాయాః పరిహార్తుకామాః. సం. భా. భీష్మ. 86-35

13. వీచు.

క. వటుతులు మనచేరువఁ బెల్లఱచుట బెట్టుదురు గాలి యడరుట
గ్రద్దల్, తఱచయి యాడుట వికృతవు, టఱపులతో రేఁగి కాకు
లఱచుటఁ గంటె. కర్ణ. 2-116

14. సంచరించు, తిరుగు.

చ. కరిపతి నీరు ద్రావుటకుఁగాఁ జనుదెంచినఁ గూర్మరాజు సంగర
మొనరించు చుండి తమకంబున నీళ్లలఁ బాసి వీఁక మై, దరి నడరంగఁ
బట్టునది తత్సమయంబున రెంటిఁగూడ. అను. 1-227

15 సిద్ధపడు, పూను.

క. మీ రాఁకలి పెల్లున నాహారంబుగ శవముగొనుట కడరితి రిట్లే
లా రండిచ్చెద మీ కాహారంబులు వలసినట్టివని తా మఱియున్.
అను. 3-212

16. గర్వించు.

తే. ఇంక నెన్నఁడు రక్కసు లిద్ధరాత్మ,నట్లు మనుజులఁ దినకుండుఁ
డడరి మనుజ, భక్షణముసేసితర యేని బకుని యట్లు, చత్తురని
రక్కసులకెల్లఁ జాటె వినఁగ. ఆది. 6-307

17. ఒప్పు, యుక్తమగు.

చ. అడరఁగ ధర్మనందనుఁ డహార్పతిచేత వరంబు పేర్మితోఁ, బడసి
మహీసురోత్తముల భవ్యులఁ బల్వుర నిర్వహించె. అర. 1-44

స. క్రి.

అలముకొను.

క. విడియం బలుకఁగ వెండియు, నుడుగక కీచకుఁడు మన్మథోన్మా
దము దన్నడరిన నన్నడుగుటకుం, దొడరినఁ గోపించి వానితో
నిట్లంటిన్. విరా. 2-171

అడలడి దే. వి.

శోకము, దుఃఖము, అలజడి.

చ. అడలడిఁ బొందఁగాఁ దగని యట్టిది ద్రోవది మేరుకల్పుం, గొడు
కుల నేవురన్ జముఁడు గొన్న నలందురఁజూడనేర్తురే. (అడజడి
అని పాఠాంతరము) శాంతి. 1-202

క. అడలడిఁ బడఁగా మమ్మును, పడిచితి. ఆశ్ర. 1-99

(ఇది పాఠాంతరము - 'అడవెడఁబడఁగా' - అని పాఠము)

క. చిత్తం, బడలడిఁ జిక్కువడ నిట్టులను నర్జునుతోన్.

(ఇదియుఁ బాఠాంతరమే. 'చిత్తం బడలునఁ జిక్కువడ'- అని పాఠము.
శాంతి. 1-56

అడలు=దుఃఖించు ధాతువుయొక్క కృదంతరూపమిది. అడలు+అడి= అడలడి — అడలుపై 'ఉ' చేరియు అడలు+ఉ=అడలు అనియుఁ గృదంతమగును.

అడలు దే. వి.

1. దుఃఖము, శోకము.

చ. కడు వెస వచ్చి రూపటిన కాయము నున్న తెఱంగుఁ జూచి వి,
ట్టడలు మనంబులం గదిరి హా, యనువారలు. విరా. 3-5

క. అడలెడఁబడఁగా మమ్మును, విడిచితి గురువైన శోక వేదనయేమిం,
కుడిపికొను నప్పటికిఁ దోడ్పడు నీవగు సద్గుణములు బంధులు
వోలెన్. ఆశ్ర. 1-98

శ్లో. త్యక్తా వయం తు భవతా దుఃఖశోకపరాయణాః
భవిష్యామ శ్చిరం రాజన్ భవద్గుణశతైర్హృతాః.
సం. భా. ఆశ్ర. 11-18

2. భయము.

క. అనికడు నడలుగఁ బలికిన. సభా. 2-128

దే. అ. క్రి.

దుఃఖించు, శోకించు, ఏడ్చు.

క. కాలంబగుటయు నృపులకు, నాలము సమకూరె దీని కడంకు మది.
భీష్మ. 1-6

సీ ఉభయ సార్శ్వంబుల నురిపోసిన ట్లవి వ్రేలి చచ్చినఁజూచి విప్రుఁ
డడలి...నిర్వేద మొందె. శాంతి. 4-40

అడవి వై. వి. (సం. అటవి)

అరణ్యము, అటవి.

వ. ...తమ వెనుక నడవులం దిరుగుచు నగ్నిహోత్రంబుఁ దోడనకొని వర్తిల్లు భూసుర్తోత్తములు. విరా. 1-46

అడవిఁగలయు దే. వై. జాతీయము.

1. చీలిపోవు, పాఱిపోవు.

గీ. పాండుసుతులు శిఖండియుఁ జేఁడశక్తి, మెఱయ నొక్కటఁ బైఁ బడ్డ వెఱచి తాత, విడిచి నా పుత్రులందఱు పాఱిగి యడవిఁ, గలసి రొకో యాతనికిఁ బడవలసె నకట. భీష్మ. 1-58

2. ఆడవికిఁజేరు, భయముతోఁ దలఁదాఁచుకొనుటకు అడవికిఁజేరు.

వ. మనస్విని వైన నీకుపశమించుట కర్తవ్యంబు శోకంబు దక్కు మశ్వత్థామ యొనర్చిన పరాభవంబునఁబుట్టిన యలుక వాని సమయింపక పోదని చెప్పుటయ కాదు. నా తలంపును నిట్లు వాఁడడవిం గలసినవాఁడుగానోపు. సౌప్తి. 2-36

శ్లో. సకల్యాణి వనం దుర్గం దూరం ద్రౌణిరితో గతః.

సం. భా. సౌ. 11-19

3. అడవిలో లీనమగు. అడవిలోఁ గనఁబడకుండఁబోవు.

క. ఆపాసల వచ్చితినను, గాసింబెట్టి యది యడవిఁగలసెను మృగయా, వ్యాసక్తుఁడు వగచుం దన, యేసిన మృగమను ఘతప్పయేఁగుటకుఁ గడున్. శాంతి. 3-158

4. ఆడవిలో నివసించు, ఆడవిలోఁ బడియుండు.

సీ. ధర్మపుత్రాదు లందఱు నొక్కచోనుండి, ధృతరాష్ట్రి నాతని దేవిఁ బేరు,కొని వారి కొడుకులెల్లరు ద్రుంగిరని వార, లతివృద్ధులెమ్మెయి నడవిఁ గలసి, యున్నారరనియు నింకనెన్నాళ్లు లుండెడి, గొంతి వనంబునఁ గూర దినుచు. ఆశ్ర. 2-15

శ్లో. కథం న రాజా వృద్ధః సవనే వసునిర్జనే
గాంధారీచ మహాభాగా సా చ కుంతీ పృథా కథమ్.

సం. భా. ఆశ్ర. 28-3; ఆశ్ర. 1-118

అడవి చిచ్చు వై. వి.

దావాగ్ని, కారుచిచ్చు.

సీ. ...అడవిచిచ్చు-తే-వఱనఁదెగటాఱ నేమనఁగలదు. అ౹ర. 2-161

అడవి మునగ వై. దే. మి. వి.

ఒక విధమైనమునఁగ, వనశిగ్రువు.

ఆ. మునగయుఁల్లి యడవిమున...ప్రవర్జనీయ కోటి యగుట.

అను. 8-189

అడి విశే. (దీనికి వ్యస్తముగాఁ బ్రయోగములేదు)

1. వట్టిది, వ్యర్థము, 2. అల్పము,

చూ. అడిబీరము, అడియాస.

అడిగికొను దే. స. క్రి. ఆత్మనే.

యాచించు.

వ. పగవారి నడిగికొనంబోవుట యుచితంబె. ఉ. 3-99

అడిగిచూచు దే. స. క్రి.

అడిగి తెలిసికొను.

ఆ. రెండు పక్షములకుఁ బ్రియము హితంబును, నాత్మఁ గోరువారి నడిగి చూడు. ఉద్యో. 1-300

అడిచిపడు దే. అ. క్రి.

1. ఉద్రేకించు, పైకి పొంగు.

క. మగలడఁకువ నుండక తమ, తగులము పాటింతురెట్ట తగులం బైనన్, మగువల యెడలన యడగుం, దగవు విడిచి యడిచి పడరు ధైర్యము పేర్మిన్. విరా. 2-261

2. త్వరపడు, తొందఱపడు.

వ. ఎట్లు పొరలినను దైవోపహతంబులగు కార్యంబులు సిద్ధి బొందునె యడచి పడవలవదు విచారించి కొందము. సౌప్తి. 1-44

క. జడనిధి చందంబున నిమ్మడు వొప్పఁగ నిప్పుడేమి మాఁడెనె యిమైత్రి, నడచిపడ రిత్తనెవ్వగ, లుడుగుఁడు మఱి చూచికొంద మొయ్యన తఱితోన్. శాంతి. 3-189

3. మిట్టిపడు, మిడిసిపడు, త్రుళ్లిపడు, ఎగిరిపడు.

క. విడు విడు మాతం డిమ్మెయి, నడచిపడఁగ నేల 'పట్టె దవనీశ్వర
నీ,వుడిపెడు తెలుఁగున నా బిరు, దుడుగునె నా చేయి దాఁకి
యుడిగిన భంగిన్. ద్రోణ. 5-108.

ఆ. తిండిపోత, నీకు ఖండనం బేటికిఁ, గరవజేరి మనసు శాంతుదీఱ,
నోపుకొలఁది మ్రింగి యూరక నీ, వింటికడన యుండు మింక
నడచిపడక. ద్రోణ. 4-289; కర్ణ. 2-262

4. సంరంభించు, ఆటోపించు.

సీ. ...బ్రాహ్మణుఁడు దపము, దమమును గల్గువ ర్తనమున నుండుఁగాక,
కనిసేయునే యెంత యడచి పడినఁ.

ఆ. బిడితిగాని యడ్డపడలేవు కౌరవ, కులమునెల్ల భంగి గెలుతు మేము.
కర్ణ. 2-262

అడిచిపాటు దే. వి.

1. తొట్రుపాటు, సంభ్రమము.

సీ. అడఁగంగఁ దొటివిన నడచ్చి పాటించుక,యును లేక పీఁక నొండొ
రుల నడరి. విరా. 2-347

2. విజృంభణము.

సీ. సమర ముపేతించి శాంతిమై నుండేవె, నడచి పాటేటికి నరగ
వెలిఁగి. భీష్మ. 3-395

3. సంరంభము, కోపము.

ఆ. అట్టియెడ నృపాలుఁ డాచార్యు పాలికిఁ, జనియెఁ దేరు దోలికొని
రయమున.

వ. ..చని యడిచిపాటు గదుర నతనితో నిట్లనియె.
ద్రోణ. 4-161, 162

శ్లో. తూర్ణమభ్యద్రవ ద్ద్రోణం మనోమారుతవేగవాన్,
ఉవాచైనం పుత్ర స్తే సంరంభా ద్రక్తలోచనః.
సం. భా. ద్రోణ. 130-8.

అడిచిపొడిచి దే. జాతీయము.

చావఁగొట్టి.

తే. జ్ఞాతి నాశనమునఁగాదె సకల దేవతలు ప్రవర్తన మొందుట ధనము లడిచి, పొడిచి యొవ్వని వారిచేఁ బుచ్చికొనక, యడఁగి యుండంగఁ జేరునే యంద్రు బుధులు. శాంతి. 1-54

అడిదము దే. వి.

ఖడ్గము, కత్తి.

క. అడిదముఁ బలకయునుంగొని, చిడిముడి వడ కపుడు చిత్రసేనుం డుఱికెం, బుడమికి. భీష్మ. 3-59

(అడుచు + ఇదము = అడిదము, బెడియు + ఇదము = బెడిదమువలె.)

అడిబీరపుఁదులువ దే. వి. సమ.

శౌర్యము లేకుండియు నున్నట్లు డంబములు పల్కెడు అధముఁడు, డంబాల రాయఁడు.

క. అడిబీరపుఁదులువ గెలుచునఁటె పాండవులన్. ద్రోణ. 4-184

అడిబీరము దే. వి. సమ.

వృథాపౌరుషము, వట్టిశౌర్యము, దంభము.

క. తొడరెడు కొలఁదియె వానికి, వదముడి భుజవిక్రమంబు వారల మన మెప్పుడు వినమె కర్ణ వినమో, యడిబీరపుఁదులువ గెలుచు నఁటె పాండవులన్. ద్రోణ. 4-184

చ. ...మారుత సురాధిప సూనులలోన నల్లనొక్కరు దెసకై రథంబు దొలఁగంగొని పొమ్మడిబీరమేటికిన్. కర్ణ. 1-158

అడియరి దే. వి.

1. మూర్ఖుఁడు, మోటకు.

ఆ. తండ్రి పాలుమాకుఁదగునంచు నడయరి, తనము నేసి రాక తప్పుఁ గాక. ఉద్యో. 1-250

2. పాదసేవకుఁడు.

చూ. అడియరితనము.

(క. త. అడి = పాదము, అరి తద్ధిత ప్రత్యయము)

అడి + అరి = అడియరి - పాదములను సేవించువాఁడు అయి పాదసేవకుఁడు కింకరుఁడు అను నర్థము నిచ్చుచున్నది. ఇచ్చట అడి = అడుగు శబ్దము నీచార్థద్యోతకము.

అడియరితనము దే. వి.

మౌర్ఖ్యము.

ఆ. దీన నేమి తప్పు కానకునేఁగిన, యతఁడు సమయవృత్తి నాక్రమించి,
తండ్రిపాలు మాకుఁ దగునంచు నడయరి, తనము సేసిరాక తప్పుఁ
గాక. ఉద్యో. 1-250

శ్లో. నతం సమయ మాదృత్య రాజ్య మిచ్ఛంతి పైతృకం,
బలమాశ్రిత్య మత్స్యానాం పాంచాలానాంచ మూర్ఖవత్.
సం. భా. ఉద్యో. 21-11

2. కింకరత్వము, పాదసేవకత్వము.

సీ. ...ఇంక, నడయరి తనమున నప్పాండవుల నాశ్రయింపఁగఁజాలనే,
నెక్కుడేనిఁ, -ఆ- బోదుఁగాక. ఉద్యో. 1-250

శ్లో. కథం రాజ్ఞః పితా భూత్వా స్వయం రాజా చ సంజయ,
ప్రేష్యభూతః ప్రవర్తేయం పాండవేయస్య శాసనాత్.
సం. భా. సౌ. 1-112

అడియాలము దే. వి.

1. గుఱుతు (రాజ ధ్వజాదులపై నుండు చిహ్నము)

వ బిరుదులతోడి గొడుగులును నడియాలంబుల తోడి సిడంబులును
వైపించుకొని. విరా. 5-221

2. గుఱుతు.

వ. మన యరదం బాయితంబు సేసికొని యెల్లి గయ్యంబునకుం గొని
రమ్మని చెప్పె నప్పు డెట్టి యడియాలంబులతోఁ బాంచజన్యంబు
పూరింపం గలవాఁడై పలికె. ద్రోణ. 4-277

3. (రాజ)ధ్వజము.

వ. అండఅకు సంజ్ఞలు నడియాలంబులుం గల్పించి దొరలదెసం గనుం గొని. భీష్మ. 1-122

అడ+అలము; అడ=చిహ్నము - ఆకృతి - ఒక విధమైె గుర్తునకు స్థానమైనది. అడయాలమ్ (అలము=స్థానార్థకము) అడయాలము అను పదమే అడియాలము అయినది. కావుననే తమిళ కర్ణాటకములందు ఈ పదము. అడయాళమ్ - అడయాలమ్ - అని యున్నది.

అడియాస దే. వై. వి.

1. వట్టియాస, ముందు కాలమునందు మేలుగలుగునను కోర్కి.

ఉ. అక్కట మోసపోయి యడియాసలఁ జావకయున్నదాన.

విరా. 2-226

2. పేరాస.

ఆ. అనుచు సంచరించు నడియాసఁ గ్రమ్మఱఁ జాపఁ దలఁచి

విరా. 2-299

ఇచ్చటను అడి - నీచార్థద్యోతకము— అప్పుడు నీచమైన యాశ - పనికి మాలిన ఆశ. వట్టి ఆస. పేరాస- ఫలింపని దాని కాస అనునర్థముల కాకరమగును. అడి దేశ్యము. ఆస-వై (సం. ఆశ)

అడుకులు దే. వి. బ. (రూపాం) అటుకులు.

నానఁబోసిన పడ్లు (కొత్తవి) వేయించి కొట్టి చెఱుఁగఁగా వచ్చినవి. అటుకులు - పృథుకములు.

క. అడుగులు దిన్నట్లగునే, కడుపునఁ గుట్టెత్తినపుడు గడుఁబఱచితి నా, డొడ లెఱుఁగక. ద్రోణ. 4-89

అడుకులు దిన్నట్లగునే కడుపునఁ గుట్టెత్తినపుడు.

లోకోక్తి

కడుపులో నొప్పియున్నపుడు మధురముగానున్నవి గదా యని యడుకులు దిన్నచో అవి మేలుచేయక పోవుట యట్లుంచి కడుపు నొప్పి యెక్కువచేసి శరీరమునకే ముప్పు తెచ్చును. సాగుచున్నది గదా యని

యొడ తెలుంగక చేయరాని పని చేసి దాని ఫలితము అనుభవించుచున్న ప్పుడు ఈ లోకోక్తి పలుకుదురు.

క. అడుగులు దిన్నట్లగునే, కడుపునఁ గుట్టై తినపుడు గడఁబఱచితి నాఁ, డొడ తెలుఁగక పాండుసుతుల, నుడిగి మడుగవలసె నిప్పు డొక సాత్యకిచేన్. ద్రోణ 4-89

అడుగు దే. స. క్రి.

1. వేఁడికొను, ప్రార్థించు,

చ. అహితుల కప్రభేద్యమగు నా పదమూఁడగు నేఁడు మత్పితా మహులు చరించిరంతయుఁ గ్రమంబున నా కెఱుఁగంగఁ జెప్పుమీ.

క. అని యడగిన వైశంపాయనుఁ డమ్మనుజేంద్ర చంద్రు నధికా త్సుకత్వంబున కలిమికి......నిట్లనియె. విరా. 1-44, 45

క. ... కార్యం, బీరెఱఁగింపవలయుననిం, కౌరవ పతి నన్ను నడిగెఁ గాన యితనికిన్. విరా. 3-101

వ. శివుఁడు ప్రత్యక్షమై యభీష్ట మడుగు మనిన. శాంతి. 6-247

2. ప్రశ్నించు.

వ. ...అయ్యుర్వీశ్వరుండు మత్పూర్వవర్తనం బడిగెనేనియు ధర్మ పుత్రులతోడి మైత్రిం దగిలి యతని పాల వసియింతు ననంగల వాఁడ. విరా. 1-78

3. వాంఛించు, కోరు, అభిలషించు,

తే. కత్తి గొడ్డలి యడుగ నే కట్టియలకు. విరా. 1-78

సీ. అతఁడు త్రైలోక్యంగ మడిగినఁ బతి గమ్మ నూనియ దెప్పించి మేను శిరము, నభ్యక్తములు సేయ. అను. 2-308

4. యాచించు.

చ. అడిగిన నిచ్చుకంటెను నయాచకుఁ గాఁగ నెఱింగియిచ్చు టెక్కుడు ఫలమిచ్చు... అను. 2-343

5. సంగమమునకు (రతికేళికి) రమ్మని పిలుచు

తే. చనునె యిమ్మాటలాడ సజ్జనుల కాఁడుఁ,బుట్టువులతోడ నీవును

బుట్టినాఁడ, వట్లుఁగాకయు హీనవంశాభిజాతుఁనైన పతిపత్నినగు నన్ను నడుగఁ దగునె. విరా. 2-50

క. విడియం బలుకఁగ వెండియు, నడుగక కీచకుఁడు మన్మథోన్మాదము దన్నడరిన నన్నడుగుటకుం, దొడరినఁ గోపించి వానితో నిట్లంటిన్. విరా. 2-171

అడుగు దే. వి. (రూపాం) అడ్గు √అడి

1. ఒక యడుగు దూరము. అడుగు పరిమాణము.

ఉ. ఇప్పటి భంగి నొక్కఁడుగు నేఁగెడు దానికి నోర్వ నెమ్మెయిన్. విరా. 1-148

క. ఎనిమిది యడుగుల కొలఁదిని, వెనువెనుకకుఁ బోయి నిగిడి వేగంబునఁ గిట్టిన తగళుల కైవడిఁ దాఁకు నగంబుల భంగి దోఁచు గురుకులముఖ్యా. శల్య. 1-178

2. పాదము, కాలు.

సీ. తిగిచిన నడుగులు దెరలక యొఁడొరుఁ గ్రమ్మఱఁ దిగుచుచుఁ గడిమి మెఱయ. విరా. 2-347

3. క్రిందిభాగము-దిగువ-మొదలు-మూలము.

వ. అతండు కేతనంబునకుం గుదురుగాఁ బెనుపొనరం గావించిన పీఠంబు నడుగున నొదింగిన. ద్రోణ. 4-286

సీ. అడవిలో నొక మఱ్ఱి యడుగున లాఁగలఁ, బలితుండు నా నొక్క యెలుక యుండు. శాంతి. 3-203

అడుగు మాలిపోవు దే. అ. క్రి.

మొదలంట నశించు.

తే. అనుజ తనుజులుఁ జెలులు వియ్యములు నడుగు, మాలిపోదురు నీకుఁగా మనుజనాథ. ఉద్యో. 3-341

అడుగుల పైఁబడు దే. అ. క్రి. జాతీయము.

బతిమాలు, కాళ్ళమీఁదఁబడి వేఁడికొను.

క. విను మడుగుల పైఁబడియైనను నెంగిలి గుడిచియైన నరులకుఁ

బగలోఁ, గొని యరుల కినుపడఁచి బ్రదు,కనవలయు నిహమ్ముఁ
బరముఁ గలుగునె చెడినన్. ద్రోణ. 4-248

అడుచు దే. స. క్రి.

1. తఱుము

తే. రాజు నొచ్చిన విఱిగిరి రథికవరులు, విభుఁడు దోఁడన తిరిగె న
వ్వీరుఁ డవుడు, దోలి యా చిక్కు మూఁకల తోడఁగూడ, నతని
దవ్వుల నడవికి నడిచి మగిడె. విరా. 5-298

2. కనఁబఱచు, ప్రకటించు.

క. ఎదిరిం దమ యట్టులకా, మదిఁ దలఁచినఁ బోనఁగుఁగాక మాకుం
గుడుమిం,డిదె మీరె ప్రక్క గొనుఁ డని, చదురడిచిన మనసు
పొందు చక్కంబడునే. ఉద్యో. 1-312

3. కొట్టు, ప్రేటువేయు, మోదు, తాడించు.

తే. కవిసి ప్రేసిన గ్రక్కున గదయమర్చి, యాఁగి వజ్రప్రహారంబు
ననుకరింప, ద్రుపదనందను డడిచివఁ దునియలయ్యె. భీష్మ. 2-194

వ. జనమేజయుతమ్ముండ్రలు శ్రుతసేనుండును నుగ్రసేనుండును నను
వార లా సారమేయు నడిచిన నది యఱచుచుం బఱతెంచి.
ఆది. 1-83

4. విఱుగఁగొట్టు, ముక్కలుసేయు.

చ. విజయుఁడు వారినెల్ల నొకప్రేల్మిడిఁ ద్రుంచియు భీష్మసాయక,
ధ్వజము నడంచియున్ రథము వాజుల నొంచియు.
విరా. 5-174

5. చంపు, కొట్టిచంపు.

క. ...ఒక పోకకుఁబోవని కుక్కయందు దానిఁ నడిచి తెచ్చి వండి
తిను నీచపు మాలని యందు. శాంతి. 5-109

క. తనసతి కపకారము సేసిన పాముల కలిగి బాధసేయుదునని
చిక్కని దండముఁగొని పాములఁ, గనినప్పుడ యడువఁ దొడఁగె
గహాసములోనన్. ఆది. 1-155

6. అదలించు.

సీ. ...కాకులు మగల తనువు, లెక్కియున్నను జేష్టలు దక్కి కొండ,
అడుపఁ జేయాడకున్న వా రంబుజాక్ష. స్త్రీ. 2-11

7. ప్రాఁకు, వేలలో గ్రుచ్చు, గ్రుచ్చు.

సీ. ...మార్గముఁ గ్రంప నడిచి కొయ్యలు ప్రాఁకి, చెఱచుట నర
కంబుసేయు నంద్రు. అను 2-62

8. వెడలు-పోవు ధాతువులకు అవ్యవహితంబుగాఁ బ్రయుక్తమయి ప్రేర
ణార్థకమును దెల్పును.

తే. సమయ సముచిత కృత్యంబు చక్కఁజేసి, పాండవులు రాజ్యమున
కాసపడకయున్న, యరసి యెఱిఁగి యరణ్యంబునందుఁ దోంటి,
యట్ల యిడుములఁ గుడువఁబో నడువవలయు. విరా. 3-90

సీ. బాహు బలాఢ్యుల బలహీనులక్రియ నెడలంగ నడిచిన వెట్టితనము.
ఉద్యో. 1-376

క. గురుతల్పగు భ్రూణహనున్, నరేంద్ర విద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ
బెలుచున్, ధరణి వెడల నడుపవలయు, శరీర నిగ్రహముసేయఁ
జన దెయ్యెడలన్. శాంతి. 2-176

(వ్యవహితముగాఁగూడ శారతేతరకపుల ప్రయోగములు గలవు)

9. పీడించు, బాధించు.

సీ. ...ఆర్థుల కొసరి తిండియు ధనగుప్తిమీది,
తే. భరముఁ దమలో విరోధులై పట్టి మనసుఁ, జిక్కువఱుపంగఁ
బెక్కండ్రు సిరికి నడువఁ, బరిహరించుచు బహుదుఃఖపరులు నల్పు
సౌఖ్యులును నగుచునికి రాజ్యంబు తెఱఁగు. శాంతి. 6-200

అడ్డపడు దే. అ. క్రి.

1. నిరోధము గలిగించు, ఆటంకము గలిగించు.

వ. సకల సుర నికరంబు లడ్డపడినం, బుండరీకాక్ష సహాయుండనై
ఖాండవ వనం బేర్చినప్పుడు విరా. 4-149

క. వాపుడు మదాత్మ బ్రాహ్మణ, తావిద్వత్తాస్పదంబు దీనికిఁగా నే,
నీ విధి యొనరించుట పాపావేశములేమ దీనికడ్డపడకులే.
శాంతి. 3-297

ఆ. ...ఎంత యడిచిపడినఁ, బడితిగాని యడ్డపడలేవు కౌరవ, కులము
నెల్ల భంగి గెలుతు మేము. కర్ణ. 2-262

2 అడ్డముగా వచ్చు,
సీ. అనవుడు నెగవెక్కి యాబిడ్డ వైచి పోఁ,యెదు వారలకు నడ్డ
పడుచు నక్క. శాంతి. 3-377
ఉ. ...వేగ నా, తే రటఁ దోలి యడ్డపడి తీవ్రశరంబుల నబ్బలంబు
దు,ర్వారరయంబు మాన్చి పశువర్గము నిద్దెస వెల్చె నార్చుచున్.
విరా. 5-288

3, ప్రాణమును రక్షింప నడ్డముగా నిలఁబడు.
తే ఎల్లి యెల్ల విధంబుల నెందుఁజొచ్చె,నేని నా ధర్మ తనయుండు
తానవచ్చి, యడ్డపడెనేని నీవ పెంపారుకరుణఁ, గాచితేని నాచేఁ
బడు కీచకుండు. విరా. 2-282

4. ఎదుర్కొను, మార్కొను.
వ. కౌరవపతి యలంబుసుతో నిట్లనియె. వీఁడు రెండవ యర్జునుండై
మన బలంబులఁ గలంచుచున్నవాఁ డర్జుననందను నెదుర్కొన
నీవకాని మాఱు లే రేము పాండవుల కడ్డపడియెదము. నీవు వీనిం
బొదివి భంజింపుము. భీష్మ. 3-195

అడ్డపాటు దే. వి.

అడ్డపడుట, రక్షణము, కాపాడుట.
చ. నడికెడు వాఁడుగాఁడు గురునందనుఁ డక్కట తండ్రి చావు
న,ప్పుడు మొగ తప్పి యొండుగడఁబోరుచు నుండెనో యడ్డపాటు
గ,వ్వడి కతనన్ ఫలింపమి నవారణ నా ద్రుపదాత్మజుండు
బె, ట్టడరి వధింపఁగా వికలుఁడై దురపిల్లుచుఁ జూచుచుండెనో.
ద్రోణ. 1-92

అడ్డమాడు దే. అ. క్రి. జాతీయము.

ఎదురుచెప్పు, ప్రతి వచనము పలుకు.
తే. అనిన నాతని మాటకు నడ్డమాడ, వెఱచినట్టి తెఱంగు భావించి.
విరా. 4-38

వ. అలసి డస్సి యెప్పుడేని మీర లడ్డమాడుదు రప్పుడ శపింతు.
అను. 2-331

అడ్డము దే. వి. (క. అడ్డ. త. అడ్డి.) √ అడ్డు.

1. ఆటంకము, నిరోధము.

చ. అలిగిన భీమఫల్గునుల కడ్డములేమి యెఱుంగుదు. ఉద్యో. 3-201

2. రక్షణము, కాపు.

క. ఏ విధము కాంతనైనం, దా విహరణమునకు నెపుడు దార్పఁడు తనయం, దావిష్టము భార్యావ్రత, మావెర వడ్డం బుపస్థ మను వాకిటికిన్. శాంతి. 5-320

శ్లో. భార్యావ్రతం హ్యాత్మని ధారయీత తథాఽన్యోపస్థ ద్వార గుప్తి ర్భవేత. సం. భా. శాం. 269-27

3. తిర్యగ్గతి, నిలువునకు వ్యతిరేకము (నిలువు × అడ్డము)

క. అనుటయు విరాట తనయుఁడు, మొనకడ్డము గాఁగఁ దూర్పు మొగమై రథముం, గొని కట్టెదిరికిఁ బోయిన. విరా. 4-264

4. వైపరీత్యము, ప్రాతికూల్యము, వైరుద్ధ్యము, వేఱుపాటు.

క. ...ఏ, మనఁగలదు విధాతచేత కడ్డముగలదే. మౌస.-158

విణ

1. నిరోధకము, ప్రతిబంధకము, నిరోధించునది.

క. జ్ఞానమునకు సద్గుణ సంతానం బడ్డంబుగాన తత్ప్రీతిహతికై, పూని మును సాత్త్వికమునను, మానస మూన్పంగవలయు మహనీయ ధృతిన్. శాంతి. 4-299

క. సాహసమున మద్బాహుగ, దాహతి దుర్యోధనాదులగు రిపుల జగ, ద్ద్రోహులఁ జంపుదు నత్యు, గ్రాహవమున హరిహరాదు లడ్డంబైనన్. సభా. 2-295

2. మఱుఁగు పఱచునది. చాటు చేయునది.

క. వినుమాఁటది వోలెం దన, తనువున కడ్డంబుగాఁగఁ దగిలిచికొన్నాఁడు, దనఘ యిటులైన నెట్లగు, నని యెఱుఁగఁడు దీని విధములన్నియుఁ దెలియున్, ద్రోణ. 3-201.

3. విరుద్ధము, వ్యతిరిక్తమయినది, ప్రతికూలము

క. ఐనను నొక పలు కడ్డము,గా నుడివెద దాని లెస్సఁగా విని యది మే,లైనను జేసెద, గాదేని, మానెద వేర్పడఁగ వినుము మనుజాధీశా. కల్యా 1-48

అడ్డముండు దే. అ. క్రి.

రక్షణముగా నిలుచు.

తే, సైంధవున కడ్డమున్న రాజవ్రజంబు, పార్థునకు వెలవెలఁ బాఱఁ జొచ్చె. ద్రోణ 3-110.

అడ్డము గదల్చు స. క్రి. ప్రే.

అంగీకారము లేమిని దెల్పుటకై ముఖమును (తిర్యక్కు) గా, ద్రిప్పుట (ఆడించుట)

క. అనుటయు మోఱకుచందం,బున మోమడ్డము గదల్చి భూవిభుఁడు. విరా. 1-221

అడ్డముసెప్పు అ. క్రి.

మాఱుపలుకు, వ్యతిరేకముగాఁ బలుకు.

శా. పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీ పంపెల్లనుం జేయఁగా, నోపం డడ్డము సెప్ప రెవ్వరును. ఉద్యో. 3-45.

అడ్డమునొచ్చు అ. క్రి.

1. అడ్డము పోవు, లేని జోక్యము గల్గించుకొను.

క. చనువాని చేయు కార్యం,బున కడ్డము నొచ్చి నేరుపున మెలఁగుచుఁ దా,నును బయిఁబూసికొనుట దన,మును మెలఁగిన మెఱుఁగుప కును ముప్పగుఁ బిదపన్. విరా. 1-125.

2. అడ్డువచ్చు, ప్రతిబంధమును గలిగించు.

ఉ. ...తా, నత్తఱిఁ గ్రొత్తకాన్పగుట నడ్డము నొచ్చిన సిగ్గుపెంపు, న, న్నుత్తలమందఁ జేయుటకునో తలపోసి యెఱుంగ నయ్యెడున్. విరా. 2-84.

3. నడుమఁజేరు.

ఉ. అట్టి యెడం గనుంగొని జయద్రథుఁడున్ ద్రుపదుండు వచ్చి
యాఁకట్టు పఱాసు లిద్దఱకు గ్రక్కున నడ్డముసొచ్చి యొండొ
రున్, తెట్టగఁ దాఁకి తీవ్రతరపీడితదేహులఁ జేసిరి.
భీష్మ. 1-260

అడ్డసాళులు; అడ్డసాళ్లు దే. వి. బ.

పాచికలు, సారెలు.

సీ. మణిమయమ్ములుఁ గలధౌతమయములును సువర్ణమయములు
నాదిగావలయునట్టి, యడ్డసాళులు గలవు నా కభిమతముగ,
వానిఁ గొనిపోయి చూవుదు వరుసతోడ. విరా. 1-72

ఆ. అతఁడు గాండివమున నడ్డసాళులు వైవ, ఢురుల నంపవానఁ
గురియుఁగాని. విరా. 4-197

వ. సుయోధనుండు శకుని యడ్డసాళ్లను బలకయు నమ్మండపంబును
దలంపవలయు. కర్ణ. 3-131

(అడ్డము + సారెలు) అడ్డములోని 'ము' వృత్తియందు లోపించి అడ్డ
సారెలు అగును. ఉదా :- అడ్డపడు మొదలగు వానియందువలె నిచట
అడ్డు ధాతువునకు 'ప్రతిఘటించు'- అని యర్థము.

అణిమ(ము) సం. వి. న్. పుం.

అష్టైశ్వర్యములలో నొకటి.

క. పొదలుదు రణిమాదిచయ విభూతి పదమునన్. అను. 4-212

ఈ యైశ్వర్యము వలన సూక్ష్మాకారత నొంది సర్వత్ర సంచరించుటకు
శక్తిగలుగును. ఇవి యెనిమిది. 1. అణిమ, 2. మహిమ. 3. గరిమ,
4. లఘిమ, 5. ప్రాప్తి, 6. ప్రాకామ్యము, 7. ఈశత్వము, 8. వశిత్వము.

అణుత్వము సం. వి. అ. న.

సూక్ష్మత్వము, అణుభావము.

మ. ......సర్వసంవసనవ్యాప్తి నణుత్వభంగిని మహత్త్వస్ఫూర్తిఁ

జను: ప్రత్ప్రత్యసఘాలంబితఁ దేజరిల్లు పరమాత్మాఖ్యంబు.
అను. 5-245

అణువు సం. వి. ఉ. పుం.

1. నలుసు.
అ. ...అయ్యవ్యక్త, మణువు నిత్య మేక మక్రియంబు. అను. 5-245

2. విణ (ఉ-ఉ-త్వో-ఉ.)

అత్యల్పము, మిక్కిలి చిన్నది.
చ. క్వణ దణుకింకిణీ కలిత కాంచన కాంచికలాపమున్.
ఆది. 8-178

అతండు; అతఁడు దే. సర్వ.

వాఁడు, ఆతఁడు.
తే. అతఁడు పేరోలగంబున్న యవసరమున. ఉద్యో. 1-270
వ. అతండు ప్రార్థించిన తెఱంగును. ఉద్యో. 1-108

అతగుఁడు దే. విణ.

దుర్బలుఁడు, హీనుఁడు, నీచుఁడు.
క. అతగులచే ద్రుపదుఁ డనవ,హితుఁడై పట్టువడ నంత హీనుఁడె.
ఆది. 6-68

అతత్త్వము సం. వి. అ. న.

అగుణము.
వ. అతత్త్వంబై తత్త్వము నగుదు. శాంతి. 4-241

అతథ్యము సం. విణ. అ. న.

అసత్యమైనది, తథ్యము కానిది.
క. తథ్యములైనను దలఁప న,తథ్యములైనను సభక్తి తాత్పర్యమునై,
తథ్యంబుఁ బొరయకుండఁగ. శాంతి. 1-87

అతనువు సం. విణ. (ఉ. ఉ. ఉ.)

అధికము.

చ. కవిసి ఖరంబులైన మునికాళ్లను వ్రేయఁగ సాము నీరిలోను
వెడలకుండి కూర్మమతనుస్థిర తీవ్ర నఖంబులం బదాగ్ర విదళ
నంబు సేయఁగ. అను. 1-232

అతర్క్యము సం. విశ. (అ. అ. అ.)

విచారింప సాధ్యముగానిది, తర్కింప నలవి గానిది.

క. అతర్క్య వైభవుఁ దలంతు నప్పరమాత్మున్. శాంతి. 4-229

అతలము సం. వి. అ. న.

సప్తపాతాళములలో నొకటి.

సప్తపాతాళములు :- అతలము, వితలము, సుతలము, తలాతలము, మహాతలము, రసాతలము, పాతాళము.

క. మీఁదయితా నతలగతంబైన నిగమచయముఁ దెచ్చి.
శాంతి. 2-39

అతసి సం. వి. ఈ. (స్త్రీ).

మానె యగిసె.

సీ. ...అతసీ కుసుమవర్ణ పీతాంబరము ధరించి. శాంతి. 2-50

అతి సం. అవ్య.

1. విశేషణములకు మొదట నుండునపుడు 'అత్యంతము-ఎక్కువగా' అను నర్థములను దెల్పును.
క. మేనతి చంచలము. విరా. 1-193

2. విశేషములకుఁ బూర్వముననుండి 'అధికము, ఎక్కువ' అనునర్థములను దెలియఁజేయును.
ఆ. ...మమ్మునింక నతిరహస్య వృత్తిమై నిరస్తవిఘ్నులరై చరి,
యింపుఁడని యనుగ్రహింపవలయు. విరా. 1-47

3. ప్రాది సమాసమున 'అతిక్రాంతము, అతిక్రమించినది' అను నర్థమును తెలియఁజేయును.
మ. ...రాజన్య మాన్యప్రియాం, గనలందెల్లఁ బొగడ్తగంటి నతిలోకం
బైన మీమన్ననన్. విరా. 2-217

అతికామి సం. విశే. (న్. నీ. న్.)

మిక్కిలి యిచ్ఛ గలవాఁడు.

వ. సంగ్రామాతికామియుం గోపాటోప ఘూర్ణమాన మానసుం డును. విరా. 5-221

అతిక్రమణము సం. వి. అ. న.

అతిక్రమించుట, అతిక్రమము, ఉల్లంఘించుట దాఁటుట.

వ. విభాండకుండు గొడుకుం జూచియిట్లేల చింతాపరుండ వై యగ్ని హోత్రంబు వేల్వక కాలాతిక్రమణంబుసేసె దనినఁ దం|డికి ఋశ్యశృంగుం డిట్లనియె. అర. 3-102

అతిక్రమము సం. వి. అ. పుం.

ఉల్లంఘనము, దాఁటుట, అతిక్రమణము.

క. ..సౌత్రాత్ర స్నేహమునకు విచ్ఛేదముగా, సమయాతిక్రమము సేయ సమకట్టరుగా. అర. 1-92

అతిక్రమించు సం. స. క్రి.

1. దాఁటిచను. తలకడచు, మీఱు.

వ ఇవ్విధంబున గుంభసంభవుండు విజృంభించిన వివ్వచ్ఛుం డలిగి సవ్యసాచనుండై యా ధనురాచార్యుఁ బటు బాణ వినర వేగం బున నతిక్రమించి కెలంకుల బలంబుల నాక్రమించిన. ద్రోణ. 3-61

2. మించు, అతిశయించు.

వ. ...అయ్యిరువురుం గొఱవిఁ గొఱవి దాఁకిన తెఱంగునం దలఁపడి యొండొరులపైఁ బ్రచండ బాణంబులు వఱగించుచుం బోరుచోట జనార్దనానుజుండు హార్దిక్యు నతిక్రమించి. ద్రోణ. 4-44

3. ఉల్లంఘించు, అవదాఁటు, మేరమీఱు.

వ. దుహితృ స్నేహంబునం జేసి యద్దేవయాని పలుకులు శుక్రుం డతిక్రమింపండు గావున... ఆది. 3-107

4. తిరస్కరించు, అనాదరము సేయు.

వ. అని పలుకుచున్న భీష్మభీముల నతిక్రమించి శిశుపాలుఁడు జనార్ద
నున కభిముఖుండై యిట్లనియె. సభా. 2-62

ఆ గురుల ధర్మపరుల, గోపించి ధీరు లతిక్రమింతురే తదీయ నిత్య
ధర్మగౌరవంబు. సభా. 2-224

అ. క్రి.

గతించు (కాలము) కడచు.

సీ. గురుపత్ని నేఁడ యక్కుండలంబులు దొడ్గు, దివస మీ దివస మతి
క్రమింపకుండఁగఁ బోక యెట్లోడగూడు. ఆది. 1-114.

అతిక్రాంతము సం. విశే. (అ. ఆ. అ.)

1. అతిక్రమించునది, కడచినది 2. అతిక్రమింపఁబడినది.

వ. భూతక్షయావహం బగు కాలం బతిక్రాంతం బగుచున్నయది.
శాంతి. 4-20

అతిక్రామి సం. విశే. (న్. సీ. న్.)

అతిక్రమించువాఁడు

క. వామన రూపంబున నుద్దామబలున్ బలి నడంచి త్రైలోక్యాతి
క్రామితఁ జేర్చిన యద్భుత కామున్. శాంతి. 2-48

అతిక్రామిత సం. వి. ఆ. స్త్రీ.

అతిక్రమించువానితనము, అతిక్రమించుట.

క. వామనరూపంబున నుద్దామబలున్ బలి నడంచి త్రైలోక్యాతి
క్రామితఁ జేర్చిన యద్భుత కామున్, శాంతి. 2-48

అతిచంచలము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి అస్థిరమైనది.

క. నానావిధ భూతమయము, మే నతిచంచలము.

విరా. 1 - 188

అతిదారుణము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి భయంకరమైనది.

చ. తలిమి సుశర్మఁ గిట్టి యతి దారుణ భంగి రణంబుసేయ,
విరా. 3-213

అతిదీనము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి జాలి కలిగించునది.

చ. అరయ నతండు మానధను, డక్కట రంగమునందు నిల్చి సుంద
రులకు నాట నూపెడు విధం బతి దీనము. విరా. 2-206

అతిథి సం. వి. ఇ. పుం.

1. తిథి పర్వోత్సవాది నియమము లేకుండ భోజనమునకు వచ్చువాఁడు
అభ్యాగతునికంటె వేఱైనవాఁడు,

సీ. ఇరువది వేవురు పరిణత పాలకు లభ్యాగతులకును నతిథులకును.
ద్రోణ. 2-209

2. భోజన సమయమునకు వచ్చినవాఁడు. బాటసారి,

వ. ఆ కుంచెడు పేలపిండియుఁ జెలిమా నెందు బంచుకొని యుపయో
గించుకొనువారై యున్న సమయంబున.

తే. అతిథియొక్క ధరామరుం డరుగుదెంచె. అశ్వ. 4-222

3. స్వర్గలోకమునకుఁ బోవువాఁడు. మృతుడు.

వ. ఇది యెట్లు ధర్మ పరిపాలనపరులై వీరులై రణ నిహతులైన
రాజు లక్షయలోక సుఖంబు లనుభవింప నతిథులై యిందులకు
నింత కాలంబయ్యు రాని కారణం బేమి? ఆర. 2-30

అతిథి యనఁగా-

1. శ్లో. తిథి పర్వోత్సవాస్సర్వే త్యక్తా యేన మహాత్మనా, సోఽతిథి స్సర్వ
భూతానాం శేషా నభ్యాగతాన్ విదుః. మన్వాద యుగాది ప్రభృ
తిషు తిథి విశేషేషు ద్రవ్యలాభముద్దిశ్య యే అభ్యాగచ్ఛంతి
తేఽభ్యాగతాః, తాదృశం తిథి విశేష మనపేక్ష్య యదాకదాచిత్

క్షుత్తృష్ణాది పరిపీడయోపగతో౽తిథిః.

పరా. 1. అ. 42 శ్లో. వ్యాఖ్య.

అని యుండుటచే 'తిథిపర్వోత్సవాది నియమములు లేకుండ అన్నార్థియై వచ్చువాఁడు అను నర్థము వచ్చుచున్నది. దీనిని బట్టి 'తిథి పర్వోత్సవ నియమములతో వచ్చువాఁడు' అభ్యాగతుఁడు అగుచున్నాఁడు. నిత్యము అతిథ్యభ్యాగత పూజ లొనరించుచున్నటులఁ జెప్పఁబడు సందర్భములయందు ఈ పై నిర్వచనము సరిపడుట లేదు.

సీ. ఇరువది వేవురు పరిణత పాచకు, లభ్యాగతులకును నతిథులకును,
వాటించి క్రొత్తగాఁ బవలును రేలును, వలయు నన్నములిడి
వెలసె. ద్రోణ. 2-209

2. అతతి-గచ్ఛతి-న తిష్ఠతి-అత్-ఇథిన్-ఉణాది. 4-2 శబ్దార్థము-ప్రయాణికుఁడు, బాటసారి.

శ్లో. ఏకరాత్రం తు నివసన్నతిథిః బ్రాహ్మణ స్మృతః
అనిత్యం హి స్థితో యస్మాత్ తస్మాదతిథి రుచ్యతే.

అను మనుస్మృతి నిర్వచనమును బట్టి నిలుకడగా నొకచోట నొక దినముకంటె నెక్కువ నిలువనివాఁడు అతిథి యగుచున్నాఁడు ఇట్టివాఁడు సామాన్యముగా, గ్రామాంతర వ్యాపృతుండగు పథికుఁడే (బాటసారి)యై యుండవచ్చును.

అతిథ్యభ్యాగతు లిర్వురు చెప్పఁబడినప్పుడు అతిథియన ప్రయాణికుఁడు బాటసారి (ఒక్క దినమునకన్న నెక్కువగా నొకచోట నిలువనివాఁడు) అనియు అభ్యాగతుఁడు అన వేళ చూచుకొని భోజనమునకు వచ్చువాఁడు అనియు గ్రహింపవలెను.

(ఈ విధమున నభ్యాగత సేవా పరతంత్ర సకల జీవనుఁడై భూదేవ కుమారుఁడుండఁగా...మను చరిత్ర. 1-58)

ఈ అతిథి, అభ్యాగత శబ్దములకు కవులు వాడుక యందెక్కువ భేదము గమనించినట్లు కన్పింపదు.

వ్యవ- గౌరవనీయులు తమ యింట విడిది చేసినపుడు వారిని అతిథి యనియుఁ బిలుచుచున్నారు.

"ఈ దినము మా యింట మంత్రిగారు అతిథులుగ విచ్చేసిరి"

అతిపక్వము సం. విశే. (అ. ఆ. అ.)

ఎక్కువగాఁ బండినది, మిక్కిలి పండినది.

క. కంధరములు దెగి తలలు వసుంధర నతిపక్వతాల సుభగ ఫలాళా,
బంధురత రాలు దామగ్రంథి పగఱమీఁద గినిసి కవిసిన యెడలన్.
విరా. 3-229

అతిబలుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. గొప్పబలము గలవాఁడు.

సీ. నివ్వెఱపడిన యానృప నందనునితోడ, నయ్యతిబలుఁడు మాయన్న
యొకని, ప్రాణంబునకును దప్పకుమయ్య యనియాన, తిచ్చిన.
అశ్వ. 4-108

2. త్రపుఁడు అను నగ్నియొక్క పదునైదుగురు పుత్రులలోఁ ప్రథమ పంచకమునందు నైదవవాఁడు. చూ. అర. 5-168

అతిభారపు మానిసి తత్స. తద్భ. మి. సమ.

మిక్కిలి భూభారము గలిగించు మనుష్యుఁడు, భూమికి బరువైనవాఁడు, మిక్కిలి దుర్మార్గుఁడు.

చ. ...వీని వెనుకంజని లేమి తలంచిరొ్యో మహీపతులును వీరు
గొంద అతిభారపు మానిసు లేమి సేయుదున్. ఉద్యో. 3-376

అతిభారము సం. వి. అ. పుం.

మిక్కిలి బరువు, దుస్సాధ్యము.

క. వారల నోర్వఁగ మనకతి, భారమ దుర్వారవీర్య బలయుతు
లగుటన్. ఆది. 8-108

అతిభీమము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి భయంకరమైనది.

వ. అయ్యవసరంబునం దక్కిన దొరలును దలపడి యతిభీమంబుగా
సంగ్రామంబు సేయం దొడంగిన. విరా. 3-179

అతిభీముఁడు సం. వి. అ. పుం.

'క్రతువుఁడు' అను నగ్నియొక్క కొడుకులలో మొదటి యైదుగురలో
రెండవవాఁడు. చూ. అర. 5-163

అతిభీషణము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి భయంకరము.

శా. జ్యాఘోషం బతి భీషణంబయి ధరాచక్రంబునిండన్. విరా.4-202

అతిమాత్రము సం. విణ. (అ. ఆ. అ.)

కొలఁదికి మించినది, అధికము.

చ. ...భవదీయమై భోజన మతిమాత్రము. మహా. 44

అతిమానము సం. వి. అ. పుం.

గొప్పదనము, పెద్దఱికము, సాత్త్వికభేదము.

సీ. స్తంభాతిమాన హర్షంబులు సాత్త్వికములు. అశ్వ. 2-88
శ్లో. హర్షః స్తంభోతిమానశ్చ త్రయస్తే సాత్త్వికాగుణాః
సం. భా. అశ్వ. 32-1

అతిమానుషము సం. విణ. (అ. ఆ. అ.)

మనుష్యశక్తికి మించినది, దివ్యమైనది.

చ. ...అతిమానుష విక్రమశాలి వీని నెవ్వని కెదురంగరాదు.
ద్రోణ. 5-348

అతిరథికుఁడు సం. వి. అ. పుం.

అతిరథుఁడు, చూ. అతిరథుడు.

వ. అయ్యిరువు రతిరథికులకుఁ బ్రకట ప్రథనంబయ్యె. కర్ణ. 1-191

అతిరథుఁడు సం. వి. అ. పుం.

1. అనేక రథికులతో నొక్కఁడే పోరాడఁగలవాడు.

వ ఇవ్విధంబున సన్నద్ధుండై యతిరథశ్రేష్ఠుండు రథంబెక్కి.
విరా. 4-168

2. కర్ణుని పెంపుడు తండ్రి. అధిరథుడు.

ఇతఁడు సూతకులమువాఁడు. ధృతరాష్ట్రునకు స్నేహితుఁడు. ఇతని భార్య యతిలోక సుందరి. రాధ యను నామె. వీరిరువు రొకనాఁడు గంగానదికేగి స్నానము చేయుచుండఁగాఁ బ్రవాహవశమునఁ గొట్టుకొని వచ్చిన యొక మంజూషలో కర్ణుఁడు లభించెను. తర్వాత వారికి ఔరస సంతానము గల్గెను. అర. 2-349, మొ. 864.

అతిరాత్రము సం. వి. అ. పుం.

జ్యోతిష్టోమము నందలి ఒక భాగమగు యజ్ఞము.

వ. అగ్నిష్టోమ, హయమేధ, వాజపేయాతిరాత్ర పౌండరీకములనఁ బరఁగిన యధ్వరంబు లనేకములుసేసి. ద్రోణ. 2-205

అతిరావము సం. వి. అ. పుం.

ఎక్కువ ధ్వని.

క. ...ఇట్లని, యతిరావముగా నొనర్చె నాక్రందనమున్.
విరా. 3-18

అతిరిక్తము సం. విణ. (అ. ఆ. అ.)

మితిమీఱినది, మీఁదు మిక్కిలియైనది.

ఉ. ...ఉ, ర్వీవరు, డాత్మశక్తి కతిరిక్తములైన సముద్యమంబులం,
దావలియం దలంచి సముదగ్రత నైకొనుటొప్పదు.
శాంతి. 3-172

అతిరేకము సం. వి. అ. పుం.

హెచ్చు, అతిశయము, ఆధిక్యము.

వ మదీయ పరిభవాతిరేకంబునకు నీవుద్రేకించిన జనంబులు మనం భేదింతురు.
విరా. 2-208

అతిలోకము సం. విశే. (అ. ఆ. అ.)

లోకాతీతము, లోకము నతిక్రమించినది, అమానుషము.

శా. ...రాజన్యమాన్య ప్రియాంగనలం దెల్లఁ బొగడ్త గంటి నతి
లోకంబైన నీ మన్ననన్. వి రా. 2-217

అతిలోకుఁడు సం. విశే. అ. పుం.

లోకము నతిక్రమించినవాఁడు, అసామాన్యుఁడు.

వ. నయవిక్రమంబుల నతిలోకుం డగు నతని నెవ్వనికేనియుం బొగడ
వలయు. వి రా. 4—195

అతివ దే. వి.

1. స్త్రీ.

క. అతివ తగునమ్మ నీ గృహ, మతి నిర్మల చరిత భరిత మని యీ
యెడ మత్పతుల యసన్నిధినైనను, మతి నూఱడియున్నచోట
మన్నన దప్పన్. వి రా. 2-94

2. భార్య

సీ. ధృతరాష్ట్రి సఖుఁడైన యతిరథుండను సూతుఁ డతివలు
దానును నతివిభూతి. అర. 7-350

అతివర్తించు సం. స. క్రి.

అతిక్రమించు, దాఁటు, మీఱు,

క. సమదృష్టివి జూయియుఁ గన, కముఁ జూచుచు నత్సమాధిగలితం
బగు వృత్తము నడపిన శబ్దబ్రహ్మము షణ్మాసముల యోగి
యతివర్తించున్. శాంతి. 5-122

అతివాదము సం. వి. అ. పుం.

లౌకిక విషయ సంభాషణము, అధిక ప్రసంగము.

సీ. ...దురభిమానరాహిత్య, మతివాద వర్జన మఖిల భూతదయ...
తే...వీని నల పుణ్యుఁ డభయుఁ డైహికముల వలనను నాముష్మి
కముల వలన. శాంతి. 4-264

అతివాయువు సం. వి. అ. పుం.

మహావాయువు, ప్రచండ వాయువు.

సీ. ప్రదర వేగమున నరాతులఁగూల్చు పార్థాతివాయువునకు నచల
మగును. కర్ణ. 2-95

అతిశయము సం. వి. అ. పుం.

1. ఆధిక్యము, ఎక్కువ.

ఉ. ఆ కమలాక్షి రూపమహిమాతిశయంబు మనోహరంబు.
విరా. 3-32

2. గొప్పదనము.

క. నిష్పాపుఁడైన ధరామరుండు, నెపుడు విజయ ప్రదుకగునేని నట్టి
యతఁడు దైవ పిత్ర్యములకు నతిశయంబు, గల్గుపాత్రంబులగు
దురు కౌరవేంద్ర. అను. 2-59

అతిశయవంతము సం. విశే. త్. (అ-తీ-అ)

అధిక్యము గలది, గొప్పదనము గలది.

సీ. శ్రుతము నాచారంబు నతిశయవంతంబు లెడ నహంకార మొక్కింత
యేని లేదు. శాంతి. 5-32

అతిశయితము సం. విశే. (అ. ఆ. అ.)

1. మీఱినది, మిక్కిలియైనది.

క. అతిశయిత పుణ్యదీప్తులు. శాంతి. 3-302

2. మీఱఁబడినది, అతిక్రమింపఁబడినది.

చ ఆతిశయితామరోత్తముఁ డహర్పతితేజుఁ డజాతశత్రుఁడు.
అర. 1-51

అతిశయిల్లు సం. అ. క్రి.

అధికమగు.

తే. అర్థిగలవచ్చి వాత్సల్య మతిశయిల్ల. విరా. 1-10

2 విజృంభించు.

తే. ప్రళయకాలానలమున, గండరించిన రూపంబు కరణి భీముఁ, డతి భయంకరాకారత నలరెయుల్లె. విరా. 2-184

3. ప్రసిద్ధికెక్కు.

సీ. నిఖిల ధర్మాధర్మ నిపుణంబులైన శుద్ధాంతరంగంబుల నతిశయిల్లి విరా. 2-140

వ. కావున మునివరుల నృపవరుల వలనం గలిగిన జన్మంబులెల్లను బీజ ప్రధానంబులై యతిశయిల్లు. అను. 2-28

4. పెంపొందు.

తే. సహజమైన యలంకార మహిమ నతిశయిల్లి మహనీయ వైభవ మెసక మెసఁగ, వఱలు నరపతి మందిర ద్వారభూమి. విరా. 3-74

అతిసారము సం. వి. అ. పుం.

విరేచనములు మిక్కుటముగా నగు రోగము.

చ. జ్వరమున గుల్మపీడ, నతిసారమునన్ బలుపుండురన్. అను. 5-108

అతిసారుఁడు సం. వి. అ. పుం.

నితంతువు కొడుకు. ఔశీనరపతి కొమరితయగు అజితయను దానిని స్వయంవరమున వివాహమైన యయిదుగు రన్నదమ్ములలో నైదవ వాఁడు. ఆది. 7-277

చూ. అజిత.

అతిస్ఫుటము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి దృఢమైనది.

ఉ. సారథిఁజూచి నీవు రథసంబునఁ బూన్పుము ఘోటకంబులన్, దేరిఁ దదీయ వర్మము లతిస్ఫుటబంధము గాఁగఁబెట్టు. విరా. 8-149

అతిస్ఫురణ(ము) సం. వి. అ. న.

(ఇది చరిత్రాదులలోఁ జేరినందువలన 'ము' వర్ణమునకు లోపము బహుళము)

దురూహా, దురాలోచనము.

తే. ...భీముఁ డీతఁ, డొంటి యగపడ్డ చోటన యుక్కడంగఁ, బోదివి చఁపుద మని యతిస్ఫురణసేసి. భీష్మ 2-357

అతిహీనము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి నీచమైనది.

క. ...చెప్పకు తద్విధాతిహీనవచనముల్. విరా. 1-327

అతీంద్రియము సం. విణ. (అ. ఆ. అ.)

ఇంద్రియముల కందనిది, ఇంద్రియముల కప్రాప్యము.

క. అనుపమ మజర మతీంద్రియ మనామయము. శాంతి. 6-27

అతీతము సం. విణ. (అ. ఆ. అ.)

1, అతిక్రమించినది.

మాలిని. పరిచయకలనా లబ్ధవ్యయాతీత సౌఖ్యోత్తర మునిజన హృన్మాద్యన్మరాళ ప్రతానా. విరా. 2-365

2. కడవఁబడినది, అతిక్రమింపబడినది.

వ. అతండు నజ్ఞాతవత్సరం బతీతంబగుట నిరూపించి. విరా. 4-14

3 కడచినది, గతించినది.

వ. అతీత కల్పాంత సమయంబున. అర. 4-251

4. కడచిన కాలము, భూతకాలము.

వ. అతీతానాగత వర్తమానంబు లెల్లను దెల్లంబుగా నెఱుంగుదు. ఆది. 6-219

అతీతుఁడు సం. విణ. అ. పుం.

1. చచ్చినవాఁడు.

వ. మఱియు నతీతానాగతులైన నిజవంశంబుల రాజులకెల్ల వంశకర్త యయ్యె. ఆది. 4-110

2. అందనివాఁడు-

వ. అప్రమేయ ప్రభావ భావనాతీతుం డయ్యును నప్పరమేశ్వరుం

డాశ్రితులకు నత్యంత సులభుండు. విరా. 1-19.

అతులము సం. విశ. (అ. ఆ. అ.)

సాటిలేనిది,

తే. ...నా యతుల బాహుబలముఁ దెనయంగ భవదీయపతుల కారు, మూఁడు లోకంబులందు నెవ్వాఁడు లేడు. విరా. 2-56.

అతులితము సం. విశ. (అ. ఆ. అ.)

సాటిలేనిది, నిరుపమానమైనది.

క. మన చూడ్కికి బ్రేవు గయి యీతని యతులితమూర్తి యత్యుదాత్తతఁ గడు నొప్పినయది. విరా. 4-257

అతృప్తుఁడు సం. విశ. అ. పుం.

తృప్తిలేనివాఁడు.

వ. పలుమారు రాజుల నెల్లను బొరిగొని పరశురాముం డతృప్తుండై. శల్య. 2-199

అతృష్ణుఁడు సం. విశ. అ. పుం.

తృష్ణ లేనివాఁడు. ఆశ లేనివాఁడు.

క. అనహంకారుఁడు నక్రోధనుఁడు నతృష్ణుండు నై నతఁడు శుభ మశుభం బను భేదముఁ బొరయఁడు, శాంతి. 5-327

అత్త దే. వి.

1. మగని తల్లి.

క. చెలులైనఁ జూడఁ బయ్యెద, దొలఁగుటకును సిగ్గువడు వధూ జనత తి యత్తల యెదుర నేకవస్త్రంబులతో నంగములు వికృతిఁ బొందగఁ నడచెన్. స్త్రీ. 1-99.

క. సతతంబు నత్తదూఱుటఁ, బతియెడ దుశ్చిత్తయగుటఁ బరమాన్నము నొక్కత సేవించుట నగు దుర్గతి విసములు డాఁచికొన్న కష్టకుఁ గలుగున్. అను. 3-244; ఆశ్ర. 2-143

2. పితృ సోదరి.

వ. మా యత్త సాత్వతి నన్నుం బ్రార్థించుటంజేసి యిద్దురాత్ముండు సేసిన యపరాధశతంబు సహించితి. సభా. 2-68.

దీనికి మూలము 'అత్తు' ధాతువు; అత్తు = సంబంధించు, కలియు, కూడు- సన్నిహిత సంబంధము గలది గావున అత్తయను కృదంతరూపము దీనినుండి యుత్పన్నమగుచున్నది (అత్తునది అత్త) అందును ఒక వ్యక్తికిని మఱొక వ్యక్తికిని మధ్య సంబంధమును గల్పునది గావున ఈ పదము భార్య యొక్కయు భర్తయొక్కయు తల్లులయందే రూఢికెక్కి తత్సంబంధమునకు అనుకూలమైన వారగు తండ్రి యప్పచెల్లెలు, మేనమామ భార్య అను వారి యందును బర్యవసించుచున్నది. కావున ఇది దేశ్యము.

అత్తమిల్లు దే. అ. క్రి. √అత్తు - అత్తము, అత్తమిల్లు

ఒరగు, వాలు.

వ. విదురుండును మణిమయ పీఠంబునఁ గృష్ణుని వెనుకదెసఁ దదీయోన్నత పీఠంబునఁ గరం బత్తమిల్లియుండె. ఉద్యో. 3-253

అత్తల దే. వి.

ఆతల, అవల.

క. వాయువుల నియతవృత్తి మ,నోయంత్రణ బోమల నడుమ నూల్కొలిపి విచేష్టాయిత శరీరుఁడై మూ,ర్ధాయోజితములుగఁ జేసి యత్తలఁ జేర్చున్. శాంతి. 4-165.

అత్తళము దే. వి.

ప్రాసము, ఈటె, బల్లెము.

క. పెనుఁగడఁత దొడ్డయత్తళ,మున వైచిన నతఁడు మహార్భ మునిఁగి రథము మీఁ,దన పడినఁ గనలి యప్పా,వని పొదివెను గౌరవేంద్ర వాహిని కడఁకన్ కల్య. 1-381

శ్లో. ఏతస్మిన్నంతరే శూర స్సౌబలేయః ప్రతాపవాన్
ప్రాసేన సహదేవస్య శిరసి ప్రాహరద్భృశమ్.
సం. భా. శల్య. 29-16

అత్తు దే. అ. క్రి.

అసక్తిగొను.

లయగ్రాహి :- రిత్తలగు దుర్వచన వృత్తులను నొండొరుల నెత్తికొని మాంసం, బత్తి తినుటన్. స్త్రీ. 2-8

అత్యంతము సం. విశే. (అ. ఆ. అ.) (అతి + అంతము)

1. అధికము.

వ. అప్పరమేశ్వరుం డాశ్రితులకు నత్యంత సులభుండు. విరా. 1-19

2. తుదలేనిది, శాశ్వతము.

ఉ. నీకు నుదారసౌఖ్య మత్యంతము నవ్యయంబునగు నందలి మాన్యులు సంస్తుతింపఁగన్. మహా. 66

అత్యతీతము సం. విశే. (అ. ఆ. అ.) (అతి + అతీతము)

1. మిక్కిలి వేఱైనది.

క. అగు నీ తత్త్వము సత్త్వాదిగుణత్రయ వికృతి కత్యతీతంబై. శాంతి. 4-94

అత్యధికము సం. విశే. (అ. ఆ. అ.) (అతి + అధికము)

మిక్కిలి యెక్కువయైనది.

చ. ...నన్ను నత్యధిక మనోజరాగమతియై కనుగొంచు. విరా. 2-170

అత్యయము సం. వి. అ. పుం.

1. ప్రళయము, ప్రళయ కాలము.

మ. ...అత్యయకాలజ్వలనోద్ధతిం గవిసి యేకాక్షౌహిణిం ద్రుంపఁగన్. ద్రోణ. 5-400

అత్యయ సమవర్తి చాడ్పున. కర్ణ. 1-120

2. నాశము.

క. అత్యంత ప్రబలంబులు, పైత్య వికారములు రేఁగి ప్రాణములకు శీఘ్రమాత్యయముం జేయు మహాద్ధత్యంబున నెలవు వెడలఁదఱిమి

సుచరితా. ఆశ్వ 1-169

3. హాని, కీడు.

క. చను బొంకఁగఁ బ్రాణాత్యయ,మున సర్వధనాపహరణమున. ఆది. 3-178

అత్యుగ్రము సం. విణ. (అ. ఆ. అ.) (అతి + ఉగ్రము)

మిక్కిలి క్రూరమైనది. మిక్కిలి భయంకరమైనది.

శా. ...శస్త్రాస్త్రవ్రజా, లోపమ్మస్ఫార చతుర్విధోజ్జ్వల బలాత్యుగ్రంబు. విరా. 4-52

అత్యుదగ్రము సం. విణ. (అ. ఆ. అ.) (అతి + ఉత్ + అగ్రము)

మిక్కిలి భయంకరమైనది.

క. తరణియు దుఃఖితయగు నుత్తరుణిం గాచుటకు నత్యుదగ్ర భుజా
విస్ఫురణాఢ్యు నొక్కరక్కసుఁ, గరుణార్ద్రమనస్కుఁ డగుచు
గ్రక్కునఁ బనిచెన్. విరా. 2-110

అత్యుదగ్రుఁడు సం. విణ. అ. పుం.

మిక్కిలి భయంకరమైనవాఁడు.

తే. సింహబలుఁ డత్యుదగ్రుఁడై చిగురుఁబోఁడి, పట్టఁ గడువడిఁ దగిలి
కోపంబు గదుర, నొడిచి తలపట్టి తిగిచి మహోగ్రవృత్తిఁ, గొంకు
కొసరించుకయు లేక కూలఁ దాఁచె. విరా. 2-128

అత్యుదగ్రత సం. వి. ఆ. స్త్రీ.

మిక్కిలి భయంకరత్వము.

తే సింహబలుఁ డత్యుదగ్రతఁ జిగురుఁబోఁడి. విరా. 2-128

(సం-ము; అశా-ప్రతిపాఠము)

అత్యుష్ణము సం. విణ. (అ. ఆ. అ.) (అతి + ఉష్ణము)

మిక్కిలి వేఁడియైనది.

క. ...దవదహనా,త్యుష్ణ ప్రతాపదీప్తులు, కృష్ణానోపరులుఁ దలఁ
పఁ గేవలులె నృపా. ఉద్యో. 2-178

అత్రి సం. వి. ఇ. పుం.

1. సప్తర్షులలో నొకఋషి.. ద్రోణ. 5-308 చూ. సప్తర్షులు

2. బ్రహ్మమానస పుత్రులలో నొకఁడు. (విష్ణువు)

తే. ...భవ్య, తల్పగతుఁడైన నాభిఁ బద్మంబుదోఁచె, నం దజుఁడు పుట్టి సృజియించె నందనుల మనంబునన సప్తసంఖ్యుల నరవరేణ్య.

వ. మరీచియు నత్రియు నంగిరసుండును బులస్త్యుండును బులహుం డును గ్రతువును దక్షుండు ననం బరఁగువారలు.

శాంతి. 4-205, 206; శాంతి. 6-41

ఈ అత్రియే సప్తర్షులలో నొకఁడై యుండవచ్చును.

ఈతఁడు శుక్లము ఇంద్ర దైవత్యము అని జనులకుఁ దెలిపెను. అది కారణముగ శుక్లమునకు 'ఇంద్రియము' అను పేరు వచ్చెను. శాంతి. 4-307 ఈతఁడు మరీచ్యాదులతోఁ గలిసి విష్ణు నుద్దేశించి తపస్సుచేసి తన చేతఁ బ్రణీతంబై సకల జగంబులకు హితంబును మర్యాదా ప్రవర్తకంబునై శాస్త్రంబు వెలుంగునటుల వరము వడసెను. శాంతి. 6-359

3. ఒక బ్రాహ్మణుఁడు.

చ. వినుతచరిత్రుఁ డత్రి యను విప్రవరుండు తపంబొనర్పగా.

చూ. వివరము - అర. 4-193; మొ 205 వ.

పరికించి చూడఁగా ఈ ముగ్గురు నొక్కరుగానే కనిపించుచున్నారు. ఈ అత్రిని లెక్కతావుల మిగిలిన బ్రహ్మమానస పుత్రులార్వురి తోడను గల్పియే చెప్పుచున్నారు. ఈ బ్రహ్మమానస పుత్రులు ఏడ్వురిలో శాంతి పర్వము చతుర్థాశ్వాసమునకును షష్ఠాశ్వాసమునకును భేదము గన్పించు చున్నది. వరుసలో భేదమట్లుంచి చతుర్థాశ్వాసమునఁ జెప్పఁబడిన యేడవ వాఁడను దక్షునకు మాఱుగా షష్ఠాశ్వాసమున వసిష్ఠుఁడు చెప్పఁబడి నాఁడు. మూలమును దీనికనుకూలముగనే కన్పించుచున్నది.

శ్లో. బ్రహ్మమనస్సృతే పుత్రా న్మానసాన్ దశసప్తమాన్,
మరీచిమత్ర్యంగిరసౌ పులస్త్యం పులహం క్రతుమ్.

శ్లో. మరీచిం కాశ్యపం తాత పుత్రమగ్రజమగ్రజః,
మానసం జనయామాస తైజసం బ్రహ్మవిత్తమమ్.
సం. భా. శాంతి. 207, 17, 18.

చూ. ఋషి.

అధర్వణము సం. వి. అ. పుం.

నాల్గవ వేదము.

ఆ. .... అవి క్రమముగ ఋగ్వేదమును యజుస్సు సామము
నధర్వణమ్మనను సారభూత భవ్య సంభాషణము సేత. అను. 1-162

ఇది వేదములలో నాలవది ఇందు శత్రు వినాశకములును, పాపనిబర్హణములును, అపాయ నివర్తకములును, సౌఖ్యాపాదకములును నగు పెక్కువిధములైన మంత్ర భాగములు కలవు. మఱియుఁ దక్కిన వేదములందు వలెనే వైదిక క్రియల యందు ఇంద్రాద్యధిదేవతాకములగు మంత్రములు గలవు. ఇవి తొమ్మిది శాఖలును అయిదు కల్పములును గలిగి యిరువది కాండలయందుఁ గలదు. ఇందు ముఖ్య బ్రాహ్మణము గోపథ బ్రాహ్మణము. ఈ వేద సంబంధమైన యుపనిషత్తులు ఏఁబదిరెండు అని చెప్పుదురు. మఱికొందఱి లెక్కన ముప్పదియొకటియే యగుచున్నవి.

అధర్వము సం. వి. అ. పుం.

అధర్వణ వేదము. చూ. అధర్వణము.

క. అరుణంబులును సకంటక, తరుభవములఁ గటుక గంధధామములు
వొనర్తురు శాత్రవాభిచారిక, కరణమున నధర్వ మాంత్రికతఁ
గుసుమంబుల్. అను. 4-7

అధర్యుఁడు సం. వి. అ. పుం.

1. ఒకానొక అగ్ని. చూ. అర. 5-169 మొగలు 174.

2. త్రిపురాసుర సంహారము సేయఁబోవు శివుని రథమునకు చక్రరక్షకుఁడు.

వ. అశ్వేశాశ్వంబులం బఱప నధర్వాంగిరసులు చక్రరక్షకులయి
చనుదేర. కర్ణ. 1-292

అదండ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

శిక్షింపఁబడఁదగినవాఁడు.

సీ. అదండ్యులు ధరణిదివిజులు... శాంతి. 2-219

అదక్షము సం. విణ. (అ. ఆ. అ.)

సమర్థము గానిది.

మ. ...అన్యసాధనఖిదాదక్షంబునై సర్వలోక మనోజ్ఞంబయి దివ్యమై వెనుఁగు నగ్గాండీవమన్ చాప రత్నము నిచ్చెన్ వరుణుఁడు పార్థునకు. ఆది. 8-258

అదత్తము సం. విణ. (అ. ఆ. అ.)

ఈయఁబడనిది.

వానికి నదత్త ప్రతివచనుండైన. సభా. 2-210

అదను దే. వి.

సమయము, తఱి.

తే. అదను నెఱిఁగించి నా కడ కనుపు నొక్క. విరా. 2-295

ఆ. అదను దప్పకుండ నమ్మహాత్ముల నెమ్మిఁ, బిలువఁబంచి.
ఉద్యో. 1-241

అదయత సం. వి. ఆ. (స్త్రీ).

దయలేమి.

చ. ...నాఁ, డదయత సూతసూతి సభ నాడిన మాటకుఁ జాల నొచ్చి. ఉద్యో. 1-114

అదయము సం. విణ. (అ. ఆ. అ.)

దయ లేనిది.

క. ఇదియెల్లను నొకతల యీ, పదమూఁడేడులును నాకు బావ కొడుకుచే, నదయమగు కూడు గుడుచుట,యదియొక్కల యయ్యె, నేమి యనఁ గల దనఘా. ఉద్యో. 3-192

అదయుఁడు సం. విణ. అ. పుం.

దయలేనివాఁడు.

క. అ,య్యదయుని ముట్టుకొని నామమడచుట దక్కన్. సౌ. ప్తి. 2-32

అదరిపడు దే. అ. క్రి.

1. కోపముచే మిట్టిపడు- మిడిసిపడు- ఎగిరిపడు- ఉద్రేకించు.

క. గోవులకు వెనుకనైు వెసఁ, బోవుచునున్నారు గడవఁ బోవక యుండం, బోవలయు నడ్డపడియెదు, దీవస మెదఁ గలిగెనేని దేవర కడకున్. వ. అనిన విని విరాటుఁ డదరిపడి. విరా. 3-188-189

2 భయపడు, ఉలికిపడు.

మ. అదె కౌరవ్యు లశక్తదుర్జనత సేయంబూని పైఁ బాఱుఁ జూ,చెదరమైన్మదమచేతఁ దీఱునె జయశ్రీ కాంతు దైత్యాంతకుఁ, బోదువం దారు దలంచునెల్ల ననలంబుం జీర బంధింపఁగా, మది నూహించిన యట్ల కాక తమ దుర్మంత్రంబులం బోవునే,

వ. అనిన విని విదురుం డదరిపడి వైచిత్రవీర్యున కిట్లనియె.

ఉద్యో 3-366-367

3. సంభ్రమము నొందు, అచ్చెరుపాటు నొందు.

ఆ. ఇతఁ డపూర్వ మనుజుఁ డెందుండి వచ్చెనో, యనుచు నదరిపడి లతాంగులెల్ల, నాసనములు డిగ్గి యప్పుడభ్యుద్గత, వైరి మనములందు హర్ష మెసఁగ. అర. 2-39

శ్లో. తతస్తా నైషధం దృష్ట్వా సంభ్రాంతాః పరమాంగనాః

సం. భా. అర. 55-15

అదరు దే. అ. క్రి.

1. వడఁకు, చలించు.

సీ. హృదయంబు తటతట నదరంగ బెలుకుఱు. విరా. 4-80

అదరులు దే. వి. బ.

మిడుగురులు, నిప్పుకణములు.

క్త్రైదవుల నదరు తెగయంగాన్. భీష్మ. 2-171

చరల నదరు తెగయ. అర. 5-181

అదర్శనము సం. వి. అ. న.

1. కనఁబడకుండుట, మఱుఁగుపాటు.

వ. భీమసేను శారింబడిన సుదర్శనుండు దదీయ శరజాలంబుల నదర్శ నగనతుండై పదంపడి తచ్ఛరవిఖండితకంఠుండైన. శల్య. 1-380

2. అజ్ఞానము, ప్రకృతి.

వ. ఇది యతురతుర వివేకంగ బేకం బనేకంబు దర్శనం బదర్శనంబు నిస్తత్త్వంబు ద త్త్వంబు. శాంతి. 6-84

అదలించు దే. స. క్రి. ప్రే.

బెదరించు, తర్జించు, గద్దించు, జడిపించు.

వ. అప్పు డశ్వత్థామ యఱువదినాల్గు నారసంబుల నొప్పించిన నన్న రుండు నిలునిలుమని యదలించినం దెరలి యతండు కరుల గమిం జొచ్చె. ద్రోణ. 4-246

అదలుచు దే. స. క్రి. ప్రే. (రూపాం) అదల్చు-స్వార్థము అదలు

గద్దించు, భర్జించు.

క. బవరము గిడని యెఱుఁగుదు, నవినీతుండైన కొడుకు నదలిచి యుడుపం దివిరియు నోరాడమిదై,వ వశం బప్పునికి మనకు వగ పిఁకేలా. ఉద్యో. 4-183

క. దుర్యోధనుఁ డదలిచి సర్వసైన్యతతిఁ బురికొల్పెన్. భీష్మ. 2 - 216

అదలుపు దే. వి. (రూపాం) అదల్పు

గద్దింపు, బెదరింపు.

డే. ..... ఈఱ శాఱ, యదలుపుల వాహనంబులు సెదరి పఱచె. ద్రోణ. 3-48

అదల్చు దే. స. క్రి. ప్రే.

వదలించు, తొలగించు, తప్పించు, (జుట్టు) విదల్చు

మ. అనుచున్ గ్రక్కున లేచి రోష కఠినంబౌ హాస మా సూతు
నె,మ్మనమున ముద్వేగముఁ బొందఁజేయ బలసామగ్రి సముజ్జృంభణం,
బున వానిం దలపట్టి వంచుటయు నేవుం జేవయుం దోఁప వాఁ, డవ
మానింపక శెట్టథల్చికొని కోపాటోపదీప్తాంగుఁడై. విరా. 2-340

శ్లో సకేశేషు పరామృష్టో బలేన బలినాంవరః, ఆక్షిప్య కేశాన్ వేగేన
బాహ్వోర్జగ్రాహ పాండవమ్ సం.భా. విరా. 22-54

2. కోపముచే మందలించు.

వ. తదవసరంబున శిఖండి దేవవ్రతున కెదిర్చిన నొండుసేయ నొల్లమి
నాతండు కోదండంబుఁ దుండంబులు సేసి పిలుసనఁ జేయుటయుఁ
బాండవాగ్రజుండు వాని ప్రతిజ్ఞావచనంబు లెత్తి చెప్పి మొగ
మోడక యదల్చినం బురికొని యప్పాంచాలపతి సూనుండు సుర
నదీసూను మాఱ్కొనుటయు. భీష్మ. 3-55

3. వెడలఁగొట్టు, తఱిమివేయు.

ఆ నిరువట్టు శ్రమముఁ గూరిన నీమీఁది కరుణ వచ్చినాఁడఁ గాదు
నా కృయర్థిఁ ద్రావు టొప్పు ననియె నా చండాలు, నలుక మెయి
నదలల్చె నత్తపస్వి.

వ. అదల్చిన నతండు సారమేయంబులుం దాను నంతర్ధానంబుసేసె.
అశ్వ. 3-55, 56

శ్లో. సతథానిశ్చయాత్తేన ప్రత్యాఖ్యాతోమహాత్మనా,
శ్వభిః సహామహారాజ తత్రైవాంతరధీయత. సం.భా.అశ్వ. 55-26

4. తర్జించు. గర్జించు, కూడదని గట్టిగాఁ జెప్పు.

ఆ. ధర్మజుండు భీముఁ దగు వచనములఁ నదల్చె నరుఁడు మఱియుఁ
దగడె పూజ, కాంబి కేయుఁ డిట్టు లనకుము. ఆశ్ర. 1-118

శ్లో. తమేవం వాదినం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః, ఉవాచ వచనం
ధీమాఞ్జోషమాస్స్వేతి భర్త్సయన్. సం. భా. ఆశ్ర. 12-24

అదల్పు దే. వి.

అదలువు.

క. హుంకారములు నదల్పులు, జంకెలు ధిక్కరణములును సంస్తుత ములును పీ,రాంకోక్తులు నిస్సాణజ,ఢాంకృతులును గలసి యుద్ధ ఘటంబుగఁ బెటిగెన్. భీష్మ. 2-133

అదాసి సం. వి. ఈ. (స్త్రీ).

దాసికానిది (అదాసి × దాసి)

ఆ. ధన్యులార, యే నదాసినే దాసినే, యెఱుఁగఁ జెప్పి పనుపుఁ డెల్ల దాని. సభా. 2-244

అది దే. సర్వ. మహతి, అమహత్

1. ఆమె, (స్త్రీ).

క. తన భార్యకు రాధకు ని,చ్చిన నదియును గరము సంతసిల్లి.

ఆది. 5-32

క. బల విక్రమసంపన్నులు, గలరేవురు దాని పతులు గంధర్వులు.

విరా. 2-72

2. తచ్ఛబ్దార్థకము, అమహత్తు.

వ. వైశంపాయను వలన వినిన కథ యగుటం జేసి తత్ప్రకారంబున నడపె నది యెట్లనిన. విరా. 1-48

తే. ఎల్లయందును దా వసియించు నెల్ల యదియుఁ దనయందు వసి యించుటం్రదు. ఉద్యో. 2-326

క. ఇన్నగమునందు గాండివమున్నది యదిగాని. విరా. 4-105

3. సంబంధార్థమునందు పదముల కనుప్రయుక్తమగును.

ఆ. ఏది కులము నామ మెయ్యది యెవ్వరి దానవు. విరా. 1-312

(ఎవ్వరి దానవు- ఎవ్వరికి సంబంధించిన దానవు. స్వామిస్వామ్య సంబంధము)

తే. ...నీవరుగు మార్య,వర్య యెవ్వరి దూతవు వారి కడకు.

స్వర్గ. 27

ఆ. ఏ నెలుఁగ నిన్ను నెక్కడిదానవు. ఆది. 4–76

(ఎక్కడి దానవు = నీవుండ నాధారమైన స్థల మెద్ది?)
(ఆధారాధేయ భావము)

4. క్రియలపై వచ్చి విధి ప్రార్థనాశీరాద్యర్థకములఁ దెలుపును.

అందుఁ గొండొక కాలం బుండి వచ్చునది యనిపంచిన.
(విధి) ఆది. 6–137

విష్ణుని దివ్య వచనంబుల చొప్పున నడచునది. (విధి) శాంతి. 6–416

ఇట్లుగా దట్లని చక్కం బెట్టునది. (ప్రార్థన) ఉద్యో. 3–272

నీవు నాకు నాగ్నేయాస్త్రం బిచ్చునది (ప్రార్థన) ఆది. 7–51

యుష్మదన్వయంబు భార్గవ కుల సంబంధంబున జన శ్లాఘనీయం బయి వెలయం గలయది. (ఆశీస్సు) అను. 2–331

5. నిశ్చయమును దెలుపును.

మీ మీ కడనున్న బ్రహ్మ హత్య ప్రవేశింపఁగలయది.
శాంతి. 5–432

నీ కెట్లు ప్రియం బట్లు కాఁగలయది. శాంతి. 2–71

6. క్రియాజన్య విశేషణముల మీఁద వచ్చి భావార్థమును దెలుపును.

శ్రమమున నింద్రియములు లీనమగు నది నిద్ర. శాంతి. 4–324
(లీనమగునది = లీనమగుట)

క. అహితుల నెల్ల విధంబుల, విహతులఁగాఁ జేయునది వివేకము
(చేయునది = చేయుట) సభా. 2–271

తమ హావిర్భావములు గొనుదాని కనిన. శాంతి. 5–432
(కొనుదానికి = కొనుటకు)

7. క్రియాజన్య విశేషణములకు విభక్తి వివక్షించునపుడు అనుప్రయుక్త మగును.

చేయునదిలేక చింతిల్లుచున్న దాన. విరా. 3–216

శాకి యనుదానికి నులూకంబులు పుట్టె. ఆది. 3–71

నా వేఁడిన దాని నిమ్మనిన. ఆది. 4-176

8 క్రియాజన్య విశేషణముల మీఁద అనుప్రయుక్తమై క్రియార్థమును బూర్తిచేయును.

కోపించి గాంధారి శాపమిచ్చిన యది. మౌస. 191

మది కఠినంబై తోఁచినయది. ద్రోణ. 3-296

పాపత్వంబు బొరయకున్నయది. శాంతి. 1-320

క. అసంఖ్యకవిధమై పరఁగుచుండునది మనుజేంద్రా. శాంతి. 6-96

9. ప్రాధాన్యము దెల్పుటకై భావార్థకము మొదలగువానిపై నుప యోగింపఁబడును.

వేఁడఁగాఁ బడుటది పెద్దసావు. అను. 2-348

విద్య యనునది యెట్టిది ఉద్యో. 2-320

ఆశ యనునది అనంతమైయుండు. శాంతి. 3-150

10. పాదపూరణముగా నుపయోగింపఁబడును.

హస్తిపురం బది రాజధానిగాన్. ఆది. 5-6

నీ దగుకోర్కి దీర్చు టది నాకు వ్రతంబు. ఉద్యో. 1-89

మనః ప్రీతిదమగుచు నాదిపర్వంబది వినఁగా నొప్పు భారతాఖ్యం బగుచున్. ఆది. 1-35

అదిగాక దే. జాతి.

అదియునుగాక.

క. మాటలు పెక్కాడితి వీపోటు మగలు వినఁగ నిటఁ బోవుట దగ దెప్పాటన నదిగాక తమ్మునిఁ బాటును గన్నారఁ గంటి పాటకు మింకన్. ద్రోణ. 1-304

అదితి సం. వి. ఇ. (స్త్రీ).

కశ్యపుని భార్య. దేవతల తల్లి.

(శ్రీమన్నారాయణుఁ డా యా యవతారము లెత్తినున్నపుడెల్ల నీ యదితి కశ్యపులు నుద్భవించి శ్రీమన్నారాయణుని గనుచుందురు)

విరా. 1-54

అదితితార సం. వి. ఆ. స్త్రీ. అ. న.

పునర్వసు నక్షత్రము.

ఈ నక్షత్రమునందు పులగము దానము చేసిన నుత్తమ ఫలము గల్గును. అను. 2-378

ఈ నక్షత్రమునందుఁ జేసిన కృషి చక్కఁగా ఫలించును.
అను. 3-168

అదిమికొను దే. స. క్రి.

ఒత్తిపట్టుకొను, కౌఁగలించు.

క. అని దాని చేతికిచ్చినఁ, గొని యురమున నదియు నదిమికొనియె.
అర. 7-353

అదియటులుండె; అదియట్టులుండె దే. జాతి.

ఆ విషయ మట్లుండనిమ్ము- అది యంతియే- దాని యందేమి లోపము లేదు. కాని

సీ. అన విని బలి దేవతాధీశుతో నీకు, నా విభవంబు గానంగరాదు,
గుప్తమైయున్నది గుహాయందు నా కిచ్చ,వుట్టిన నిప్పుడ పొలిచి
తోఁచు, నది యటులుండె నీ వధికుండ వల్పుల, యెదుర రజ్జుల
వల్కు టేటిపెంపు. శాంతి. 4-392

క. అది యట్టులుండె నీతోఁ, బదరం బనిలేదు నాకు. శాంతి. 4-409

అదియుంగాక; అదియుఁగాక; అదియునుంగాక; అదియునుగాక దే. జాతి.

మఱియు, అంతేగాక.

నా మదికిం జూడ మేత్తైయుండ దదియుం గాక. సౌప్తి. 1-48

సీ. వగతు నదియుఁగాక తగవేది యమ్మత్స్య,మేదినీశ్వరుఁడు వినో
దమునకు. విరా. 2-195

అదియునుంగాక. విరా. 1-117

చ. అదియునుగాక కోలుపులినైనను, విరా. 1-88

అదీనము సం. విణ. (అ. ఆ. అ.)

ఉదారమైనది, దీనము గానిది.

వ. అనిన విని వృత్రుం డదీనంబులు నమృత స్వరూపంబులు నగు భవదీయ వచనంబులు వినికిం జేసి విశుద్ధుండనైతి. శాంతి. 5-422

అదీనుఁడు సం. విణ. అ. పుం.

ఉదారుఁడు, దీనత్వము లేనివాఁడు.

క. ...అతఁ డదీనుండై యతని శత్రుదేశం బేసెన్. ద్రోణ. 1-168

అదీపిత సం. వి. అ. స్త్రీ.

అప్రకాశత్వము, వెలుఁగొందకుండుట.

క. స్వాపావస్థం బ్రకృతి కదీపిత వాటిల్లునపుడుఁ దెలివెడలక. శాంతి. 4-828

అదీర్ఘసూత్రము సం. విణ. (అ. ఆ. అ.)

దీర్ఘసూత్రము కానిది, చిరకాలము చేయుటలేనిది, తొందరగా నిర్వహించుట గలది.

వ. ఈ యుపాయంబులలో నెయ్యది యుచితంబును నవగత దోషంబును నదీర్ఘసూత్రంబును నగు నట్టి దానిం జెచ్చెర ననుష్ఠించునది. ఆది. 8-24

అదుము దే. స. క్రి.

1. నొక్కుఁ, క్రిందికిఁ ద్రొక్కిపట్టు.

క. జలజాతుఁడు గని పంచాంగుళ మాత్రము రథము ధరణిఁ గ్రుంగ నదుముడున్. కర్ణ. 3-319

2. కప్పు, ఆచ్ఛాదించు.

వ. అని పయిచీరచెఱంగు మొగంబున నదిమికొని యేడ్చినఁ గృష్ణుండు వివిధ వాక్యంబుల నద్దేవిం దేర్చి. శల్య. 2-374

శ్లో. ఏవ ముక్త్వా తు వచనం ముఖం ప్రచ్ఛాద్య వాససా

పుత్రశోకాభిసంతప్తా గాంధారీ ప్రరురోదహ.

సం. భా. శల్య. 68-69

3. అదల్చు-గద్దించు- మందలించు.

ఆ. ధర్మజుండు భీము దగువచనముల నదల్చె నరుఁడు మరియుఁ దగఁడె పూజ, కాంబికేయుఁ డిట్టు లనకుము మనకు నగ్రజుని బనుపు సేఁత వ్రతముగాదె.

క. అని భీము నదిమి విదురునిఁ, గనుగొని. ఆశ్ర. 1-119

4. అడఁచు, నివారించు, పోగొట్టు.

క. ద్రౌపదియు సుభద్రయు సంతాపం బందుదురు పాండుతనయులు దలరన్, భూపాల భవజ్జనకుని, చూపందఱ మానసముల శోకము నదుమున్. ఆశ్ర. 2-18

5. లోఁబఱచుకొను, నిర్జించు.

సీ. నిజమహీమండల ప్రజఁ బ్రీతిఁ బెంచుచుఁ, బరమండలంబుల ధరణి పతుల, నదిమి కప్పంబులు ముదముతోఁ గొనుచును.

ఆది. 1-7; ఆది. 6-125

6. ఒత్తిపట్టు,

అ. ఎత్తికొని చనంగ నిమ్మగునట్లుగా, మెదలుచున్న వ్రయ్య లదిమి రెంటిఁ, గూడబట్టి నవియుఁ గూడి యొండొంటితోఁ, జక్క నంటి రెండు నొక్కఁడయ్యె. సభా. 1-147

అదురుఁద్రిక్కు దే. వి.

పశురోగ విశేషము

వ. ఉంగిడి యదురు ద్రిక్కు యగువానికి నా పేరు సెప్పినం జాలు.

విరా. 1-286

అదుర్చు దే. అ. క్రి.

అదరుచు- వడఁకు- చలించు,

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె మార్తాండుండు గుంటీభవ, త్కిర

ణుం డయ్యె దిశావితానము వడంకెన్ మిన్నదర్చెన్ మహీధర
సంతానములోలి గ్రక్కదరె. ద్రోణ. 4-377

అదూష్యము సం. విణ. (అ. ఆ. అ.)

నిందింపఁదగినది.

తే. ...మహాత్ములు దక్క నున్మాద్రచరుల, దండితులఁ జేత వినమె
యధర్మమడఁగు, ధర్మమెసఁగు దండము ననర్థంబు గామ,మును
నదూష్యంబులై సిద్ధిఁ బొందు నధిప. శాంతి. 1-108

అదృశ్య సం. విణ. ఆ.

కనఁబడకుండఁ బోయినది, తిరోహితమైనది (స్త్రీ)

వ. అదియు నట్లచేయుదునని యదృశ్యయయ్యె. ఆది. 4-138

అదృశ్యంతి సం. వి. ఇ. స్త్రీ.

శక్తిభార్య, వసిష్ఠుని కోడలు- పరాశరమహర్షి తల్లి. ఆది. 7-128

అదృశ్యము సం. విణ. (అ. ఆ. అ.)

మఱుఁగుపడినది, తిరోధానమైనది, తిరోహితమైనది.

వ. ఇంద్రాణియుం దోడన చని తదీయ తంతు మధ్యంబున సూక్ష్మ
రూపంబున నున్న సురపతిం గన్నంత నయ్యువప్రుతి నదృశ్యం
బగుటయు. ఉద్యో. 1-171; అను. 2-323

(అదృశ్య-అని సం. మః. అకా. ప్ర-పాఠము)

2. కనఁబడనిది.

వ. వాఁడునుం బనిపూని యంబరతలంబున నదృశ్యాకారుండై వచ్చి
నిలిచె. విరా. 2-111

అదృశ్యుఁడు సం. విణ. అ. పుం.

తిరోహితమైనవాఁడు, కంటికిఁ గనఁబడకుండ నున్నవాఁడు.

రథ సమేతంబుగా నా ఘటోత్కచుం డదృశ్యుండైన.

ద్రోణ. 5-225

అదృష్టము సం. విశ. (అ. ఆ. అ.)

1. చూడఁబడనిది-కనఁబడనిది.

వ. ప్రమథగణంబు లదృష్టాకారంబులై యమ్మహాత్ముని బరమాత్ముఁ గొలుచు చందంబున. సౌ ప్తి. 1-134

2. ఆముష్మికము.

వ. అదృష్టపూర్వంబైన భవదీయ రూపంబు గనుంగొనం బడయుటం బ్రమోదంబును. భీష్మ. 1-219

వ. కుమ విడిచి నీవు దృష్టాదృష్ట విరుద్ధంబైన క్రోధంబుఁ జేకొని సకల కుమారకుండైన పరీక్షితునకుం బరీక్షింపక శాపం బిచ్చి చెట్టచేసితివి. ఆది. 2-175

అదృష్టిగోచరము సం. విశ. (అ. ఆ. అ.)

కంటికిఁ గనఁబడనిది.

స్వప్నలబ్ధ పదార్థంబునుంబోలె నదృష్టి గోచరంబును. విరా. 2-295

అదె దే. అవ్య.

అదిగో, అల్లదె.

అదె పట్టువడియె ధర్మజుఁడు.

ద్రోణ. 1-210, ద్రోణ. 5-320 ఆశ్ర, 2-82.

అదేహుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

1. దేహము లేనివాఁడు. 2 ప్రకృతి రహితుఁడు.

తే. ఆతఁ డబీజుం డదేహుం డనింద్రియుండు, వీత మానసుఁ డని యాత్మవిధము సెప్ప, వేదములు భవదుఃఖ కర్మాదిగములు నాతనికి లేవు నిర్గుణుం డగుటఁ జేసి. శాంతి. 6-81; శాంతి. 4-237

అద్వైవము సం. వి. అ. న.

ద్వైవము గానిది.

క, ద్వైవంబు నద్వైవముగ నద్వైవము ద్వైవముగఁ జేయ ధరణి దివి

జుల్, భూవరశక్తులు వినుమా, రేవానికిఁ గూర్తు రతఁ డధీశత
నొందున్. అను. 2-141

అదోషము సం. విణ. (అ. ఆ. అ.)

దోషము గానిది.

ఆ. మనము మోసపోయి యనిమిష పతి సూతి, తోడఁ బోడిచితిమి
యదోషవృత్తి, నతఁడు సమయకాలమంతయుఁ గడచిన, వచ్చెనో
యెఱుంగవలయు నిజము. విరా. 5-372

అద్దము వై. (సం. ఆదర్శః-ప్రా. అద్దాఓ-త. అద్దం)

ముఖము చూచుకొనెడు గాజుబిళ్ళ, గాజుబిళ్ళ, దర్పణము.

క. పాపక్షయమున బోధం, బాపాదింపఁబడి మెఱుఁగు టద్దము
కరణిం, జూపునకు వచ్చు దనుఁదా, నా పురుషుఁడు గాంచుపనికినై
తన్మయతన్. శాంతి. 4-178

అదిరా దే. అవ్య.

కోపమును సూచించును.

సీ. అద్దిరా నీకు గ్రొవ్వెఱుఁగదేఁ జూతుఁగా, కని తలనూపక యడఁగు
వారు. విరా. 3-36

అద్దు దే. స. క్రి.

ముంచు.

చ. ...అంబరమునఁ బట్టినట్టి మలపంకము గారములోన నద్దఁగా,
విరిసినయట్లు, శాంతి. 3-364

అద్భుతము సం. వి. అ. పుం. న.

1. ఆశ్చర్యము.

వ. అయ్యవసరంబున వారందఱు మహాద్భుతంబు బొంద. విరా. 1-184

విణ. (అ. ఆ. అ.)

2. ఆశ్చర్యకరము, వింతయైనది.

ఉ. అక్కజమైన శౌర్యమును నద్భుత సంపద నొందు శక్తులుం.
విరా. 3-168

సం. వి. అ. పుం.

3. ఒకరసము (నవరసములలో నొకటి)
తే. ...అచ్చర హృదయములకు. నద్భుతంబు బీభత్సంబు నావహింప,
సంగరాంగణ మతిఘోర భంగియయ్యె. కర్ణ. 1-177

అద్భుతుఁడు సం. వి. అ. పుం.

అద్భుతుఁ డను పేరుగల యొక అగ్ని– ఇతఁడు ఆపుఁ డనువానికి ముదిత యను కాంతయందు జనించినవాఁడు. అర. 5-168

అద్యతనము సం. విణ. (అ. ఈ. అ.)

నేఁటి కాలపుది.
ఉ. భావి పురాతనాద్యతన పార్థివ లక్ష్ములు పాండవేయు లక్ష్మి
విభవంబుతోడ నుపమింప సమంబులు గావు. సభా. 2-114

అద్యతనుఁడు సం. విణ. అ. పుం.

నేఁటి కాలపువాఁడు.
క. విద్యామయ షడ్వంశుఁడు, విద్యావిద్యావిభేద విరహితుఁ డజరుం
డార్యుఁ డనంతుఁ డచ్యుతుఁ, డద్యతనుఁ డనాది కేవలాత్మకుఁ
డరయన్. అను. 4-229

అద్రి సం. వి. ఇ. పుం.

కొండ.
సీ. రథఘోషమునఁ బ్రతిరవ మిచ్చు నద్రులు, భయమున వాపోవు
భంగినుండఁ... విరా. 3-156

అద్రిక సం. వి. ఆ. స్త్రీ.

ఒకానొక అప్సరస, చూ. వివరము. ఆది. 8-31, 32, 38

అద్రిధరుఁడు సం. వి. అ. పుం.

వాసుదేవుఁడు, శ్రీమన్నారాయణుఁడు, మందరగిరిని దాల్చినవాఁడు.

గోవర్ధన పర్వతమెత్తినవాఁడు.

క. వినుతత్రివర్గనిరతులు...నమస్కార్యు లద్రిధర విను వాకున్.
అను. 2-134

అద్రుచు దే. అ. క్రి.

అదురుచు, కంపించు, వడఁకు.

తే. తాను మున్నుగ శాత్రవసేన మీఁద, రథము లొక్కటఁ బఱపిరి పృథివి యద్రువ.
విరా. 3-211

అద్రోహము సం. వి. అ. పుం.

అహింస.

క. కోపంబులేమి సత్యాలాపము నిజదార పరవిలాసము శుచితా, గోపన మద్రోహం బవనీ పాలక సర్వవర్ణ నియత గుణంబుల్.
శాంతి. 2-221

అద్రోహుఁడు సం. విశే. అ. పుం.

కీడు చేయనివాఁడు (మేలు చేసిన వానికిఁ గీడుచేయనివాఁడు).

క. తగునే యిట్లు కృతార్థుఁడ, వగు నీ కురిగొలుక కిట్టు లాలస్యము నేఁ, తగదా కృతఘ్నతకు నెం,వగు టొప్పునె కొలుకు కడఁక నద్రోహుఁడవై.
శాంతి. 3-212

అద్వయుఁడు సం. వి. అ. పుం.

శ్రీమన్నారాయణుఁడు, తనతో సమానమైన రెండవవాఁడు లేనివాఁడు, అసమానుఁడు.

క. పరముండు నిరంజనుఁ డ,తురుఁ డజరుం డద్వయుండు శాశ్వతుఁ డగు.
శాంతి. 6-602; అను. 1-336

అద్వారము సం. వి. అ. న.

ద్వార వ్యతిరిక్త ప్రదేశము, ద్వారముగాని చోటు.

వ. ద్వారంబున మిత్రనివాసంబును, నద్వారంబున నమిత్ర నివాసంబును జొచ్చుట యిది బాహువీర్య సంపన్నులయిన క్షత్రియులకుం

గర్తవ్యంబు. సభా. 1-184

అద్వైతము సం. విణ. (అ. ఆ. అ.)

1. రెండు విధములు కానిది, ఒక్క రూపైనది

శా. ...కృష్ణ ద్వైపాయను నీవెఱుంగుము విభున్ నారాయణుంగా ...ధర్మాద్వైతుండు తద్వ్యాచ్యుఁడే. శాంతి. 6-476

2. భేదము లేనిది.

శా. కృష్ణ ద్వైపాయనుఁ డర్థిలోకహిత నిష్ఠంబూని కావించె ధర్మా ద్వైతస్థితి భారతాఖ్యమగు లేఖ్యంబైన యామ్నాయమున్. విరా. 1-3

అధఃకరించు సం. స. క్రి.

తిరస్కరించు, నిందించు, అవమానపఱచు.

వ. మన్నవగల మానిసి యగుట నంగరాజునకు సంగర పాటవంబు మాటలు దగుఁగాక మాన్యుల నధఃకరింప నగునె. విరా. 4-220, ఉద్యో. 1-192

అధఃపాతము సం. వి, అ. పుం.

అధోగతి, కిడ్పాటు, నరకము.

వ. అతండు (ఉపరిచర వసువు) దేవతా పక్షపాతంబునఁ బశు విశసనంబు గర్తవ్యం బని పలికి యధఃపాతంబు ప్రాపించెం గావున హింసారహితంబయిన యజనంబు పూజనీయంబు.. అశ్వ. 4-258

అధనత సం. వి. ఆ. స్త్రీ.

దారిద్ర్యము.

క. ధనవత్త్వము దుఃఖకరం, బని కని తత్కాంతు విడుచు నతని కధనతా, జనితాత్మాధీనత్వం, బనుపమ సౌఖ్యంబు సేయు నతిఁఁడము గవ్. శాంతి. 4-38

అధనుఁడు సం. విణ. అ. పుం.

దరిద్రుఁడు. డబ్బు లేనివాఁడు.

జగంబున ధనవంతులు నధనులుం గలిగి యుందురు. శాంతి. 4-82

అధమత్వము సం. వి. అ. న.

నీచత్వము, నైచ్యము.

వ విదురునిం దమ్ములను పలంతించి ధర్మార్థకామంబులయం దుత్త మాధమత్వ నిరూపణంబు సేయుఁడు చూతమని. శాంతి. 3-452

అధమము సం. విశ. (అ. ఆ. అ.)

తక్కువైనది – నీచము.

చ. అనుటయు నంత్యజుండు నగి యట్టి విధం బధమంబు గాక నెట్టన యది ధర్మమే శాంతి. 3-294

అధముఁడు సం. విశ. అ. పుం.

1. నీచుఁడు, తక్కువవాఁడు.

క. నా యనుచరులం దెవ్వఁడు, మీయెడ భయభక్తిలేక మిగిలి మెలఁగెనే, నా యధముని దండితుఁగాఁ, జేయుదు నతఁడెంతయుం బ్రసిద్ధుఁ డయినన్. విరా. 1-201; కర్ణ 2-112

2. ద్రోహి.

వ భవదీయ రాజ్యలక్ష్మి మధురభంగి యయ్యును, నధములగు వారి యుక్తుల వలనం జోరజన సంవృతంబైన కావేరియుం బోలె నుపయోగ్య గాకునికి. శాంతి. 2-368

అధరము సం. విశ. (అ. ఆ. అ.)

క్రిందిది.

వ. జగజ్జన సంత్రాసన వ్యగ్ర సంచలనంబైన దీర్ఘజిహ్వా నధరోష్ఠ పుటంబు వాకుచు. అర. 3-195

అధరితము సం. విశ. (అ. ఆ. అ.)

క్రిందు పఱుపఁబడినది, తక్కువ పఱుపఁబడినది. ఆది. 5-15

అధరోష్ఠము సం. వి. అ. పుం.

క్రింది పెదవి. చూ. అధరము.

అధర్మజ్ఞుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

ధర్మము తెలియనివాఁడు.

వ. విను నీ తనయులు దుర్యోధనాదు లవినీతిపరు లధర్మజ్ఞులు.
అను. 5-459

అధర్మత సం. వి. ఆ. స్త్రీ.

ధర్మము లేకుండుట.

ఉ. ...అభిమన్యు బాలుని నధర్మతఁ బ్రౌఢు లనేక యోధు లొ,క్కం
డన కెట్లు చంపిరి. శల్య. 2-108

అధర్మము సం. వి. అ. పుం.

1. అన్యాయము, అవినీతి, ధర్మవ్యతిరిక్తమైనది.

వ. చంద్రుండు...రోహిణి రూపాతిశయవతి యగుటం జేసి తదా
సక్తుండైన, దక్కటివారు వగనొంది తండ్రి కడకుం జని చంద్రుని
యన్యాయం బెఱింగించిన నా ప్రజాపతి చంద్రునితో నుగ్గడించి
యిది చాల నధర్మం బింక నిట్లు సేసితేని శపింతు. శల్య. 2-148

2. దోషము, పాపము.

క. జననిందితమయి నీయం,దనపత్యతయను నధర్మమది యుండఁగ.
సభా. 2-43

అధర్ముఁడు సం. వి. అ. పుం.

వరుణుని కూఁతురైన సురయను దాని కొడుకు. ఆది. 8-71

అధర్మువు సం. వి. అ. పుం. న.

అధర్మము.

తే. ...నీవు భ్రాతృత్వ సౌహృ,దమునఁ గర్మంబు విడుచుట ధర్మ
వనిన. శాంతి. 1-139

అధశ్శయనము సం. వి. అ. న.

నేలపైఁ బరుండుట, క్రింద బండుకొనుట.

వ. బ్రహ్మచర్యంబునై యథశ్శయన మాచరించుచు.

శాంతి. 1-304

అధస్, అధః సం. అవ్య.

క్రింద, దిగువ. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

క. బ్రహ్మచర్యంబునై యధశ్శయన మాచరించుచు. శాంతి. 1-304

అధార్మికుఁడు సం. వి. అ. పుం.

ధార్మికుఁడు గానివాఁడు, అవినీతి గలవాఁడు, ధర్మము ప్రకారము నడువనివాఁడు.

క. ధర్మంబు కలఁకఁగాంచి య,ధార్మికులం బొలియఁజేసి.

అశ్వ. 3-43

అధి సం. అవ్య.

తెలుఁగునందు దీనికి వ్యస్తప్రయోగము లేదు. ఇది క్రియలకును విశేష్యములకును ముందుఁజేరి యీ యర్థములిచ్చును.

1. అధికము.

అధీశ్వరుఁడు విరా. 3-151; అధిరాజ్యము అను. 5-484; అధికమతి అర. 1-59.

2. ముఖ్యము, సర్వోన్నతి.

అధిదేవత విరా. 4-183; అధిదైవతము విరా. 1-175.

3. మీఁద, పైని.

1. అధికారము శాంతి. 1-378; 2. అధిరోహణము కర్ణ. 1-75.

4. శబ్దార్థమునే రూఢి పఱచును.

1. అధివాసము అను. 2-359; 2. అధిష్ఠానము ద్రోణ. 5-417.

5. సంబంధమును దెలుపును.

1. అధ్యాత్మము ఉద్యో. 2-106; అధిగమము అశ్వ. 2-184.

అధిక సం. విశే. (అ. ఆ. అ.)

అధికురాలు, ఎక్కువైన స్త్రీ.

ఆ. అంబ గౌరవమున నధిక యగుట. శాంతి. 5-274

అధికత సం. వి. ఆ. స్త్రీ.

ఆధిక్యము, గొప్పదనము.

క. భీముని సుయోధనుని సం,గ్రామంబు తెలుంగుఁ జూడఁగా నెవ్వఁడి
యం,దే మేన నధికతఁ దోఁచెడి. శల్య. 2-268

అధికత్వము సం. వి. అ. న.

గొప్పదనము, ఆధిక్యము.

క. ...అధిక,త్వ మ్మెఱిఁగి యెఱిఁగి తొడరుదు,రిమ్మొఱుఁగని యట్టి
వార లిభపురనాథా. ఉద్యో. 2-84

అధికమతి సం. వి. ఇ. పుం.

గొప్ప మనస్సు గలవాఁడు, బుద్ధిమంతుఁడు.

ఆ. కార్యగతుల తెఱఁగు కల రూపుసెప్పిన, నధికమతులు దాని
నాదరింతురు. అర. 1-59

అధికము సం. విశే. (అ. ఆ. అ.)

1. ఆదనము, ఎక్కువ.

ఉ. పావనిమెఱులాపు పెద్ద కురువల్లభుఁ డారయఁ గౌరవంబు
పెం,పు నధికుండు దత్పరతఁ బూని శ్రమం బధికంబు సేయుటల్-
శల్య. 2-269

2. ఎక్కువయైనది.

క. ...అమ్మనుజేంద్ర చంద్రు నధికౌత్సుక్యం,బున కలిమికి.
విరా. 1-45

అధికరణము సం. వి. అ. న.

ఒకచే విషయమును జర్చించి నిర్ణయించు వేదాంత విషయ భాగము- ఒకచే విషయమునకు సంబంధించిన విషయ విభాగము- మీమాంసక మతము ననుసరించి యది యైదు అంతర్విభాగములు గలది. (అంతర్విభాగము అవయవ మనఁబడును)

తే. ఏకాధికరణ, మస్ఖలితముగ మదినది యలవరించి. అను. 5-224

అధికరణావయవములు :

1. విషయము = వివరింపఁ దగిన యంశము 2. విషయము లేక సంశయము = ఆసంశయముపై గలుగు ననుమానములేక ప్రశ్నము 3. పూర్వపక్షము = సిద్ధాంతమునకు వ్యతిరేకమగు మొదటి పాదము. విషయ నిర్ణయమున కడ్డువచ్చు మొదటి పాదము. 4. ఉత్తరపక్షము = పూర్వపక్ష వాదమునకుఁ బ్రత్యుత్తరము. 5. సిద్ధాంతము లేక నిర్ణయము విషయముయొక్క ఫలితాంశము.

వేదాంతుల మతమున కధికరణ భాగములు 1. విషయము 2. సందేహము 3. సంగతి 4. పూర్వపక్షము 5. సిద్ధాంతము.

అధికార పురుషుఁడు సం. వి. అ. పుం.

రాజకీయోద్యోగి.

వ. ...వంచకులైన యధికార పురుషులకు నేర్పుమైఁ బ్రశమంబునఁ బరస్పర విరోధంబు గలిగించి సంప్రీతి సెఱిచి నీ వలసిన ట్లొకనొకని దండింపుమని. శాంతి. 2-366

అధికారము సం. వి. అ. పుం.

1. అధ్యక్షత- పై యధికారిగానుండి చూచుట.-పెత్తనము.

వ. ... మఱియుం గరణీయంబులగు నధికారంబుల నెల్లను గల్పించి వారల మీఁదన పెట్టి. శాంతి. 1-378

2. దొరతనము, రాజకీయ పదవి.

ప్రజా సంహారంబు సేయ నధికారంబు పూనె. శాంతి. 1-213

3. విధ్యుక్త ధర్మము.

ప్రజ్ఞ యుత్తమాధికారంబని విని ధర్మ తనయుండు. శాంతి. 4-69

అధికారి సం. విణ. (న్-ణీ-న్)

1. అధికారము గలవాఁడు మఱి సంబంధమైన కార్యముల నిర్వహించుట యందు యోగ్యత గలవాఁడు.

క. ...అర్చితంబగు నగ్నిన్, దాని యధికారి ధౌమ్యుం, దాను బ్రదక్షిణ విధాయతం గొలిచి తగన్ అశ్వ. 3-140

2. రాజకీయోద్యోగి.

క. ఆ రాత్రి యవ్విభుని యధికారులు సంపి రొక భంగిఁ గాకము
శాంతి. 2-365.

అధికుఁడు సం. విణ. అ. పుం.

గొప్పవాఁడు, మించినవాఁడు.

అధికుండగు నప్పాండవ మధ్యముం గనుగొని. విరా. 5-144.

తే. ఉమయు గంగయు నుండ నన్నుఁ, గారవంబున నధికునిఁగాఁ దలంచి. శల్య. 2-179.

అధికృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అధికారమునం దేర్పఱుపఁ బడినవాఁడు.

వ. అర్థంబులయం దధికృతులైనవారలు ధనంబు లపహరించి దర్పంబు సూపుదురు. ఆర. 1-218.

అధికృత్యము సం. వి. అ. న.

అధికారము.

నిత్యాధికృత్యా. శాంతి. 6-624.

అధిక్షేపించు సం. స. క్రి.

1. ఆక్షేపించు, తూలనాడు.

వ. దుర్మదంబున ద్రోణాచార్యుల నధిక్షేపింపవచ్చు నంతియ కాక దేవదానవులకయినను దుర్జయుండగు నర్జుననకుం దలసూప వచ్చునే. విరా. 4-196.

2. ధిక్కరించు, తృణీకరించు.

వ విశ్వామిత్రు పౌత్రుండైన పరావసు పను రాజు దుర్వినీతుండై గర్వోద్రేకంబునం బరశురాము నధిక్షేపించి రాజులకు వెఱచి డాఁగి యున్నవాఁడవని. శాంతి. 2-84.

అధిగతము సం. విణ. (అ. ఆ. అ.)

ఎఱుఁగఁబడినది, తెలుసుకొనఁబడినది.

వ. సత్యవతీ సుతుండు సాంఖ్యయోగశాస్త్రంబు లతనికి నధిగతంబులు గావించె. శాంతి. 6-256

అధిగమము సం. వి. అ. పుం.

పొందుట, పడయుట.

తే. ... నిత్య వస్తు, సమ్యగధిగమ సిద్ధికి సంయమ ప్రసిద్ధు లాగమ తంత్ర ప్రసిద్ధులార. అశ్వ. 2-184

అధిగమించు సం. స. క్రి.

1 నేర్చు.

వ. ఆ గ్రంథం బధిగమించి. శాంతి. 2-203

(అధికరించి- అని పాఠాంతరము)

2. పొందు.

వ. ఒక ముని యనుగ్రహింప ద్రోణుం డధిగమించి కృపున కిచ్చె. శాంతి 3-449

3. తెలిసికొను.

సీ. ...సర్వంబునందును నా తత్త్వ మధిగమింప, నగు. అను. 1-378

సీ. గంధంబు ఘ్రాణంబ కాని తక్కిన యాఱు నధిగమింపఁగ నోప వధిగమించు, రసము జిహ్వయ. అశ్వ. 2-29

అధిజ్యము సం. విణ. (అ. ఆ. అ.)

మోపెట్టినది, ఎక్కిడినది.

ఉ. ఆ సహుపాక్రముండగు యయాతి యధిజ్య ధనుస్సహాయుఁడై. ఆది. 3-139

అధిదేవత సం. వి. ఆ. స్త్రీ.

అధిదైవము, అధిష్ఠించియుండు దేవత.

వ. అమహాత్ముండు నియతాత్ముండయి యధిదేవతలకుం బ్రణమిల్లి. విరా. 4-163

వ. నిస్త్రింశంబునకు నక్షత్రంబు కృత్తిక యగ్ని యధిదేవత గురుండు రుద్రుండు. శాంతి. 3-449

అధిదైవతము సం. వి. అ. న.

అధిదైవము, అధిష్ఠించియుండు దేవత.

తే. ...ఒక్క, విపులశాఖ నాయుధములు వ్రేలఁగట్టి.

వ. ఇట్లు గట్టి తదీయాధిదైవతంబుల నుద్దేశించి నమస్కరించి. విరా. 1-174, 175

అధిదైవము సం. వి. అ. న.

1. అధిష్ఠించియుండు దేవత.

సీ. అధిభూతములు వాని కధిదైవములు వరుసన విష్ణుమిత్ర ప్రజాపతులును. శాంతి. 6-90

2. సర్వాధిపతియగు పరమేశ్వరుఁడు.

వ. ఆత్మజ్ఞు లధికులు వారలు సర్వధర్మవిదులు సత్యసంకల్పులు నధిభూతాధిదైవ వేదులు. శాంతి. 5-99

అధినాథుఁడు సం. వి. అ. పుం.

1. అధిపతి, భర్త.

క. అని రచనా కౌతుకమున, మనమలరఁగ నీ ప్రబంధమండలి కధినాథుసఁగా నే పురుషునిఁ బేర్కొనువాఁడనొ యను తలంపు గూడిన మదిలోన్. విరా. 1-8

2 ప్రభువు, సర్వాధికారి.

చ. అమరాపగాతనయుతోఁడి రణంబునకున్ దిశాధినాథులు నటు మంగఁజాలరని తోఁచుచునున్నది నా మనంబునన్. భీష్మ. 2-6

అధిపతి సం. విశే. ఇ. పుం. (స్త్రీ. ఇ. త్రి-నపుం-ఇ.)

ప్రభువు

సీ. అనుదినంబును నంతకంతకు బెరిగెడి, యధిపతి మన్నన యప్పుడీర్ప. విరా. 4-205

అధిపాలుఁడు సం. వి. అ. పుం.

ప్రభువు.

ఉ. పావకుఁ డాదిగా దిగధిపాలురు. ఉద్యో. 1-205

అధిపుఁడు సం. వి. అ. పుం.

ఏలిక, ప్రభువు.

ఆ. అట్టి నీవు విరటు నెట్టి చందంబున, ననుచరించువాఁడ వధిప
చెపుమ. విరా. 1-67

అధిభూతము సం. వి. అ. న.

సర్వభూతముల యందుండు పరమాత్మ.

వ. వారలు సర్వధర్మవిదులు, సత్యసంకల్పులు నధిభూతాధిదైవఁ
వేదులు నగుదురు. శాంతి. 5-89

అధిమాసము సం. వి. అ. పుం.

అధిక మాసము, సంక్రాంతి శూన్యమగు మాసము.

చాంద్రమానమునందు (చైత్రాది మాసములందు) ఏ మాసము సూర్యునియొక్క సంక్రమణము లేకయున్నదో అనఁగా సౌరమానము (మేషాది మాసములు) ప్రారంభము కానేరదో అనఁగా శుక్లపాడ్యమి మొదలు అమావాస్యవఱకు సూర్యుఁడున్న రాశికి చలనము లేదో ఆ మాసము అధికమాస మనఁబడును.

లోఁగడ వచ్చిన అధిక మాసము మొదలు ముప్పది మాసములకు పైన 8 వ మాసముగాని 9 వ మాసముగాని అధికమాసముగా వచ్చును. ఇది మూఁడు సంవత్సరముల కొక పర్యాయము (మూడవ సంవత్సరమున) వచ్చుట సంభవించును.

సీ. రెండవయేట నొక్కండ డధిమాస మిక్కెక్కిన యన్నెల లెల్లఁ
గూర్చి, కొనఁ బదమూఁడు హాయనములు దప్పక నిన్నటి తోడన
నిండె. విరా. 4-232

అధిరథుఁడు సం. వి. అ. పుం.

కర్ణుని పెంపుడు తండ్రి, సూతుఁడు, అతిరథుఁడు. చూ. అతిరథుఁడు.

వ. రాధయు నధిరథుండును నాకు జాతకర్మాది సమస్త సంస్కారం
బులు నిజకులోచితంబుగా నాచరించిరి. ఉద్యో. 4-86

అధిరాజ్యము సం. వి. అ. న.

గొప్పరాజ్యము, చక్రవర్తిత్వము.

మాలిని. మంత్ర గీతాధిరాజ్యా, అను. 5—484

అధిరూఢుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. వృద్ధిపొందినవాఁడు.

తే. వినుము ప్రజ్ఞాధిరూఢుండవై వనట దక్కి, సంసృతి క్లేశపరుల
భూస్థలిఁ జరించు, వారి నచలంబుమై నున్నవాఁడు సూచు, నట్ల
చూచుట సూవె నే ర్పమలహృదయ. శాంతి. 1-129

2 ఎక్కినవాఁడు.

ఉ. అంచిత వాహనాకలిత యానముఁ దేరఁగఁబంచి నన్ను నెక్కించి
సహాధిరూఢుఁడయి కేల్ దనకేల నమర్చి. అను, 2-456

అధిరోహణము సం. వి. అ. న.

ఎక్కుట.

ఉ. దంతిఘటల్ మహోగ్ర సముదగ్రతతో నడతేర దర్ప దుర్దాంత
గజాధిరోహణ నితాంత సముజ్జ్వల భంగి. కర్ణ. 1-75

అధివాసము సం. వి. అ. పుం.

నివాసము, ఉనికిపట్టు.

చ. ఇతరుల దాని మేనిఁ దమ యీగియ యేనిని నన్ను మార్తురే,
మతి నరకాధివాసగతి మాన్పఁదలంచుట గల్గినన్. అను. 2-359

అధిష్ఠాత సం. విణ. (బు-త్రీ-బు)

అధ్యక్షుడు, నియామకుఁడు, నియమించువాఁడు.

సీ. ...ధర్మాత్మజుం, డేరి కధిష్ఠాత వారు ధర్మ-తే-పథము దప్ప
దు రే. విరా. 4-232

అధిష్ఠానము సం. వి. అ. న.

1. ఉనికిపట్టు, వాసస్థానము.

క. వారలు లింగాధిష్ఠానారూఢుంగా నొనర్చి యర్చించిరి. ద్రోణ. 5-417

2. ఆశ్రయము, ఆస్పదము.

తే. గోపులకు బ్రాహ్మణులకును గులమొకండ, కమలజుఁడు రెండు
దెఱఁగులగా నొనర్చె, హవికిఁ బూర్వంబు గారణ మఖిల మంత్ర
ముల కధిష్ఠాన మపరంబు భూపవర్య. అను. 2-278

3. స్థానము.

తే. వినుము ఘ్రాణాదికములైదు, మనసుబుద్ధి, యొక యధిష్ఠానమున
నుండియును నెఱుంగ, వబల యొండొంటి విషయంబు నలమి
కొనఁగ, ననిన వివరింపు మా తెఱం గనియె నింతి అశ్వ. 2-27

4. నియమము.

తే. ఎదురులేక దివ్యాస్త్రంబు లిట్లు నీకుఁ బాడియే ప్రయోగింపఁ
బాండుపుత్త్రి, సిద్ధమిది యధిష్ఠానవర్జితము లయ్యెనేని మూఁడు
లోకములు దహించు మాత్ర. అర. 4-96

అధిష్ఠించు సం. స. క్రి.

అధివసించు, నివాసము చేసికొనియుండు.

చతుర్వింశతి తత్త్వంబుల నధిష్ఠించియుండు తత్త్వంబు.
అను. 4-179। అశ్వ. 8-146

అధిష్ఠితము సం. విశే. (అ. ఆ. అ.)

1. నియంత్రితము, కూర్పఁబడినది.

వ. దైవాధిష్ఠితంబైన సంతానంబు నీకు ధర్మానిలశక్రాశ్వినుల
వరంబున నగు. ఆది. 5-76

2. అవలంబింపఁబడినది, పూనఁబడినది.

వ. అని పునర్వనవాసకరణంబు దోఁపనాడిన నవ్వి యధిష్ఠిత సత్య

ప్రవతుండయిన యుధిష్ఠిరు డతని కిట్లనియె. విరా. 5-369

3. ఆశ్రయింపఁబడినది. నివాసముగాఁ జేసికొనఁబడినది.

అ. వ్యక్తసప్తధార మవ్యక్తనాభంబు, షోడశకవికార సుపరిమండ, లంబు ధ్రువ మధిష్ఠితం బాత్మచేతఁ జక్రకంబు దిరుగుచుండుఁ గాలవశత. శాంతి. 4-279

4. నిలువఁబడినది- ఉంచబడినది.

వ. నాకు నుదృవిల్లెడు పుత్రుండు పక్షి కులంబున కెల్ల నింద్రుం డయ్యెడు మని కశ్యపుండు వారల నొడఁబఱిచి నీ యింద్రత్వం బేకాధిష్ఠితఁబు సేసె ఆది. 2-88

వ. ఇక్కుమారులు కురుకుల నిస్తారకులు దేవమూర్తులు యుధిష్ఠిర భీమార్జుననకులసహదేవు లనంగా దేవాధిష్ఠిత నామంబులు దాల్చి ఆది. 5-156

5. గ్రహింపఁబడినది, అధీతమైనది.

ఏను భవదధిష్ఠిత విద్యాప్రభావంబున. అర. 4-52

అధిష్ఠితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అధిష్ఠింపఁబడినవాఁడు, ఆశ్రయింపఁబడినవాఁడు.

వ. అయ్యహంకారాధిష్ఠిత పురుషుండు గబళించు నయ్యహంకృతి నవ్యక్తంబు లోఁగొను. శాంతి 6-88

అధీతి సం. వి. ఇ. (స్త్రీ).

చదువుట, అధ్యయనము.

సీ. ...వేదాధీతి తపముల నాచరించె-అ-నేని మఱియు లోకహీనా త్ముఁడగు. అను. 3-272

అధీనత్వము సం. వి. అ. న.

వశము,

క. ధనవత్త్వము దుఃఖకరం, బని కని తత్కాంతు విడుచు నతని కథ నతా, జనితాత్మాధీనత్వం, బనుపమ సౌఖ్యంబు సేయు నక్షీణము గన్. శాంతి 4-38

అధీనము సం. విణ. (అ. ఆ. అ.)

1. వశమైనది.

ఉ. ...కర్ణ సౌ బలాధీనము కార్య నిశ్చయము. ఉద్యో. 2-8

వ. అంతకు మున్న దుశ్శాసన రక్తపాన కౌతుకాధీన మానసుండైన యా భీమసేనుపై నెవ్వరు గదంగుదురో యని కన్నిడియుండి. కర్ణ. 3-228

2. స్వాధీనమందున్నది.

క యముని యధీనం బిది దుఃఖముల ననేకముల, జేయఁగానోపు. స్త్రీ. 1-60

అధీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. బద్ధుఁడు, కట్టబడినవాఁడు.

క. ...ఏ నపుడు ధర్మపాశాధీనుఁడనై. విరా. 5-91

2. వశమైనవాఁడు, లోబడినవాఁడు.

వ. మదంబు మిగిలి మన్మథాధీనుండై వర్తిల్లు సమయంబున. ఉద్యో. 1-148

క. ...అజ్ఞానంబున, యవిరతి విరతుల యధీనుఁ డగు టాత్మనకున్. శాంతి. 4-184

అధీయానుఁడు సం. వి. అ. పుం.

అధ్యయనము చేయువాఁడు. చదువుకొనువాఁడు.

క. అనధీయానుండితఁ డనఁ,జను ఋత్విజునట్ల చూవె సంరక్షా కల్పన హీనుఁడైన నృపుఁడని, మనువు పలికెఁగాదె. శాంతి. 2-192

అధీరత సం. వి. ఆ. స్త్రీ.

ధీరత్వము లేకపోవుట.

ఉ. ...నీ విటుల ధీరతఁ బూనికి దప్పినన్. భీష్మ. 2-160

అధీరత్వము సం. వి. అ. న.

ధీరత్వములేమి.

మ. ...పౌరుషముమైఁ జూపొందెఁ గెల్పొందెఁ గాక యధీరత్వము నాకు నీడె. కల్య. 2-61

అధీరుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

పిఱికివాఁడు.

ఉ. ...నీ యట్టి దురాత్ములుం గలరె యంత యధీరులె ధారుణీ పతుల్. సభా. 2-40

అధీశత సం. వి. ఆ. స్త్రీ.

అధిపత్యము.

క. దైవంబు నదైవము గన, దైవము దైవముగఁ జేయ ధరణీ దివి జుల్, భూవర శక్తులు వినువా, రేవానికిఁ గూర్తు రతఁ డధీశత నొందున్. అను. 2-141

అధీశుఁడు సం. వి. అ. పుం.

1. ప్రభువు.

సీ. మత్స్యదేశాధీశు మఱఁదిఁ గీచకుని. విరా. 3-88

2. అగ్రణి, సేనాపతి.

తే. కార్తికేయుం డధీశుఁడుగా నమర్త్య, వెలమిఁ బురికొని దైత్యుల గెలుచుకరణి. కల్య. 1-80

అధీశ్వరుఁడు సం. వి. అ. పుం.

ప్రభువు.

మ. దివిజాధీశ్వరు పాలికిం జని. ఉద్యో. 1-189

అధృతి సం. వి. ఇ. స్త్రీ.

అధైర్యము.

క. స్నేహార్ణవ మగ్నుండయి, దేహి మహాదుఃఖముల నధృతిఁబొందును అర. 1-23

అధోక్షజుఁడు సం. వి. అ. పుం.

చావు పుట్టుకలు లేనివాఁడు, విష్ణువు.

క. తా_త్వికంబైన నాకు జాతత్వ వికృతి, లేమి నజుఁడనియును నది లేకపోయి,నపుడు తదనంతరక్షయమందకునికి, బుధు లధోక్షుజుఁడనియుఁ జెప్పుదురు నన్ను. శాంతి. 6-432

అధోగతి సం. వి. ఇ. స్త్రీ.

1. పాపలోకము, నరకము.

వ. ఆ పాపాత్ములు దమలోనం గలహించి యొండొరుల వధియించి యందఱు నధోగతిం జెందిరి. ద్రోణ. 2-194; అను. 2-62

అధోగతుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

నరకమును బొందినవాఁడు.

వ. దిలీపుండును దనపితామహులైన సాగరు లధోగతులు కాకుండ. అర. 3-73

అధోనీవి సం. వి. ఈ. స్త్రీ.

ముట్టుత, రజస్వల (క్రిందికి పోకముడి లేక అవిక ముడివేసిన స్త్రీ.)

వ. ...అక్కోమలి ప్రాతికామి పిఱుంద నేక వస్త్రయు నధోనీవియు నగుచు సభకుం జనుదెంచి. సభా. 2-212

అధోముఖము సం. విశ. (అ. ఆ, ఈ. అ.)

క్రింది వైపు ముఖము గలది, తలక్రిందైనది, వ్యత్యస్తము.

సీ. .....తమం బెఱుఁగలి యధికంబైన, స్రోతస్సధోముఖస్రుతి రజస్సు -అ- పెరిఁగినపుడు మధ్యసరణి సత్త్వము వృద్ధిఁ బొంద నూర్ధ్వవృత్తిఁ బొందు. అశ్వ. 2-125

అధోముఖుఁడు సం. విశ. అ. పుం.

క్రిందివైపు ముఖము పెట్టినవాఁడు, తలక్రిందుగా వ్రేలాడువాఁడు.

వ. వాఁ (అగస్త్యుఁడు) డొక్క నల్లకి పల్లవంబున నధోముఖులయి వ్రేలుచున్న తన పితరులం జూచి యివ్విధంబున మీకున్న కారణం బేమి యని యడిగినఁ బితరు లిట్లనిరి. అర 2-321

అధోలోకము సం. వి. అ. పుం.

పాతాళలోకము, భూలోకమునకుఁ గ్రింది లోకము.

వ. దుర్యోధన దుశ్శాసన కర్ణశకుని సైంధవ ప్రముఖులగు దుష్ట లోకంబు నధోలోకంబున కనుచు నంతకు. విరా. 2-235

అధోలోకమున కనుచు జాతి.

పాతాళ లోకమునకుఁ బంపు, చంపు, సంహరించు.

చూ. అధోలోకము.

అధ్యక్షము సం. వి. అ. న.

ప్రత్యక్ష జ్ఞానము, పరిపాలించుట, ఆధిపత్యము.

సీ. ఆయుధాగార ధనాధ్యక్షముల యందు, వరవాజి వారణావళులం యందు, బండారముల యందుఁ బరమవిశ్వాసుల, భక్తులఁ బంచి తయ్య. సభా. 1-46

అధ్యక్షుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. పనులు గనిపెట్టి చూచువాఁడు.

వ. భూపతి ప్రేయసీ జనంబుల కధ్యక్షులగు వృద్ధకంచుకులం గలసి. కల్య. 2-22

సం. వి. అ. పుం.

2. అధిపతి, నియంత.

సీ. ...అవ్విష్ణు నధ్యక్షునెల్ల -ఆ- లోకములకు. అను. 5-320

అధ్యయనము సం. వి. అ. న.

1. వేదమును జదువుట, గురుముఖమున వేదమును జదువుట.

ఆ. బ్రాహ్మణునకు దమము పరమ ధర్మంబవశ్యంబుఁ గృత్య మధ్య యనము దాన, సర్వకర్మములును శాసితంబులు వాని, నడవ వలయు నిష్ఠ యెడపక తఁడు. శాంతి. 2-222; ఆది 8-84

వ. విప్రుండు...ఆచార్యుపాల నధ్యయనంబు చేసి. శాంతి. 5-80

2 చదువుట.

చ. అనుడు దయార్ద్రచిత్తుఁడగు నప్పరమేశ్వరుఁ డక్కిరీటి కిట్లనుఁ దపమాచరించి నిగమాధ్యయనం బొనరించి కానరా, దనఘ మదీయ దివ్యపరమాకృతి. భీష్మ. 1-220

అధ్యయనశూరుఁడు సం. వి. అ. పుం.

వేదమును జదువుటయందుఁ బ్రౌఢుఁడు.

వ ఇట్లు మాతుల భాగినేయు లిద్దఱు సవయస్కులై పెరిఁగి పంద్రెం డేండ్లొక్కట నుద్దాలకుతోఁ జదివి యధ్యయన శూరులై రందు.

అధ్యవసాయి సం. విశే. (న్-నీ-న్)

పూనిక గలవాఁడు.

చ. ఆయనయ సంగ్రహుండు, వినయాధ్యవసాయి. అర. 6-218

(వినయ వ్యవసాయి అని కొన్ని ప్రతులు)

అధ్యాత్మకము సం. అవ్య. అ. న.

ఆత్మ సంబంధమైనది.

వ. అప్పౌరవోత్తముం డయ్యుత్తమ బోధనిధికి నమస్కరించి యధ్యాత్మక విద్యాబోధక ప్రకారంబులగు వాక్యసంచయంబులు.

అను. 4-165

అధ్యాత్మ దర్శనము సం. వి. అ. న.

ఆత్మజ్ఞానమునకు సంబంధించిన శాస్త్రము, చతుర్వింశతి తత్త్వావలోకనము. అశ్వ. 2-110

అధ్యాత్మము సం. అవ్య. అ. న.

1. ఆత్మ సంబంధమైన జ్ఞానము.

మ. అతి గుహ్యంబిది నీవు భూరికృప నీయధ్యాత్మముం గానఁ జే,సితి నాకిమ్మెయి విన్కిఁగొంత భ్రమవాసెన్. భీష్మ. 1-206

2. ఆత్మస్థ స్వభావము, (బహు) సంబంధియున్న స్వస్వభావము.

సీ. పాదపాయూపస్థ పాణివాక్కులు విను మధ్యాత్మములు దత్క

మానుయుక్తి, గంతవ్యములు నిసర్గంబు నానందంబు...చదువు జిహ్వాయు ఘ్రాణంబుఁ ద్వక్కు శ్రోత్రంబుఁజూవె - తే - యనఘ యధ్యాత్మములు రూపమును రసంబు. శాంతి. 6-90

అధ్యాత్మవిత్త్వము సం. వి. అ. న.

ఆత్మ సంబంధమైన జ్ఞానమును దెలిసికొనుట.

వ. నాలుగాశ్రమంబులకు సామాన్యంబ యధ్యాత్మ విత్త్వంబు పర తత్త్వంబు నొందరామి. అశ్వ. 2-110

అధ్యాత్మ విదుఁడు సం. వి. త్. పుం.

ఆత్మజ్ఞానము తెలిసినవాఁడు.

క. విను మాత్మతీర్థసంసే, వనము తెలంగెఱుఁగునట్టి వానికిఁ దిరుగం, జనవలయునె పెఱచోటుల, కని చెప్పుదు రాశ్రితులకు నధ్యాత్మ విదున్. శాంతి. 5-150

అధ్యాత్మ విద్య సం. వి. ఆ. స్త్రీ.

బ్రహ్మజ్ఞానము, బ్రహ్మజ్ఞానమును బోధించు శాస్త్రము.

వ. అనిన విని యుధిష్ఠిరుం డధ్యాత్మ విద్య వినవలతుం జెప్పవే యనిన నతనికి దేవవ్రతుం డిట్లనియె. శాంతి. 4-120

అధ్యాపకుఁడు సం. విణ. (అ-పికా-అ)

చదువు చెప్పువాఁడు, వేదమును జెప్పువాఁడు, గురువు.

క. శాంతుఁడు సువ్రతశీలుఁడు, దాంతుం డధ్యాపకుండు దయగల వాఁ డత్యంత ప్రబోధ సంప, ద్వంతుఁడు పావనులు భూపవర పంక్తులకున్. అను. 2-179

అధ్యాపనము సం. వి. అ. న.

వేదమును నేర్పుట - చదువు చెప్పుట.

క. తనరిరి తద్దేశంబున, ననవరతము యజనయాజనాధ్యయ నాధ్యా, పన దానములు, ప్రతిగ్రహ,మును నను షట్కర్మములును భూసుర వంశ్యన్. ఆది, 8.84

అధ్యాయము సం. వి. అ. పుం.

సంస్కృత గ్రంథమునందలి ఒక భాగము.

వ. అమ్మహనీయ తంత్రంబు సంక్షేప రూపంబునం బదివే లధ్యాయం బుల వై శాలాక్షుంబన నిర్మించె. **శాంతి. 2-203**

అధ్రువము సం. విశే. (అ. ఆ. అ.)

అస్థిరము. అశాశ్వతము.

క. క్షమలేని తపసి తనమును, బ్రమత్తు సంపదయు ధర్మబాహ్య ప్రభురాజ్యము భిన్నకుంభమున తోయములట్టుల యధ్రువంబు లగు నవి యెల్లన్. **ఆది. 2-178**

అధ్వగుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

బాటసారి, తెరువరి.

(కుంతి ద్రౌపదితో)

సీ ...అన్నకాంక్షులైన అధ్వగులకు నగ్రమిందుఁ బుచ్చి. **ఆది. 7-221**

అధ్వపరిశ్రాంతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

మార్గాయాసముచే మిక్కిలి అలసినవాఁడు.

సీ. అధ్వపరిశ్రాంతుఁడగు వింతవానికి, నన్నంబిడిన ఫలము. **అను. 1-143**

అధ్వము సం. వి. న్. పుం.

మార్గము, త్రోవ. చూ, అధ్వపరిశ్రాంతుఁడు.

అధ్వరము సం. వి. అ. పుం.

యజ్ఞము.

రాజసూయ మహాధ్వరము గోరిచేయంగ. **విరా. 2-189**

అధ్వర్యుఁడు సం. వి. ఉ. పుం.

యజ్ఞమునందు యజుర్వేద తంత్రము నడపువాఁడు, యజ్ఞము చేయించు వాఁడు

వ. ఒక్కయెడ నధ్వర్యునకు యతికిం గలిగిన సంవాదంబు సెప్పెదనా కర్ణింపు మధ్వరుండు పశువుం బ్రోక్షించుచుండ యతి నిరీక్షించి యిది హింసగాదే యనిన నతండు. ఆశ్వ 2-65

పింగళుం డధ్వర్యుండుగా. ఆది. 2-210

అన[1] దే. వి.

1. అన్న, అగ్రజుండు (ఈ యర్థము వృత్తియందే కానబడియెడి)

క. అనజుం డొకండు వెంగళియై, నను దప్పెడుఁగాని పెద్దనకుఁ గార్య జ్ఞానని రూఢిలేక తక్కిన, ననుజన్ములు సిక్కువడుదు రవనీనాథా. అను. 4-133

2 పురుష నామముల కనుప్రయుక్తమగును.

సీ. .....కేతన, మల్లన సిద్ధనామాత్యవరుల, కూరిమి తమ్ముండు గుంటూరి విభుఁడు, కొమ్మనదండనాథుండు. విరా. 1-10

అన[2] అవ్య. ద్రు. (అనఁగ-అనఁగా) నా, నాఁగ, నాఁగా.

అను ధాతువు యొక్క తుమున్నాద్యర్థక రూపము.

1. అనుటకు, అనఁగా మొ.

ఉ. ...ప్రాణములు దీపనమున్ వినవే బృహన్నలా. విరా. 4-55

క. అన విని ఆ గుమాటల నా,తని కొందలపాటు పాండు తనయుండు క్రమం,బున డిందుపఱచి. విరా. 4-178

క. క్షీరోదక గతిఁ బాండవ, కౌరవు లొడఁగూడి మనికి కార్యంబదినీ, వారసి నడవుము వారన, వీరనఁ గురుముఖ్య నీకు వేఱుం గలదే (ఇచట నిర్దేశమును దెల్పును) ఉద్యో. 3-258

2. ఉత్ప్రేక్షా వాచకముగాను, ఉత్ప్రేక్షా వాచకమునకు అనుప్రయుక్తముగాను ఉపయోగింపఁబడును.

మ. పెలుచన్ గోతులనొత్తి యగ్గజము తాఁ బేలున్ వసంబేడిమూ,ర్ఛల జొందన్ వెసనెత్తి మేఘయుగళీసక్తోల్లసద్గైరికా,చల వైహాయసి కేళిమోయన. అను. 1-235

ఉ. ...భాస్వదసితోత్పల వర్ణుఁడు సేంద్రచాప శంపారుచి మేఘ
మోయనఁగఁ దాండవ మధ్యముఁ డొప్పె. ఆది. 6–16

3. కొన్నిచోట్ల ఉపమా వాచకముగాఁ గూడ నుపయోగింపఁబడును.

మ. దాని మగలన్ వజ్రాహతింగూలు శైలనికాయంబన మద్భుజా
సమదలీలన్ గీటడంగించెదన్, విరా. 2–75

చ. ...కూలె వాఁడు వజ్రనిహతిఁ గూలు శైలమన సారథికేతు
యుతంబుగా నిలన్. భీష్మ. 2–68

అనంగతంత్రము సం. వి. అ. న.

మన్మథ వ్యాపారము, సురతము.

ఉ. ...అజ్ఞాననఁ బట్టి తెచ్చి హృదయం బలరఁగ ననంగ తంత్ర
విద్యావిపుణత్వ మేర్పఱిచెదం బ్రమదాంబుధి నోల లార్చెదన్.
విరా 2–298

అనంగీకృతము సం. విణ. (అ. ఆ. ఆ.)

అంగీకరింపఁబడనిది. అవలంబింపఁడనినది.

క. వ్యాకులతఁ బొందిరూపఱు, లోకస్థితి తొంటి రాజలోకము
చే నంగీకృతమగు ధర్మ మనంగీకృతమగునేని వీతకిల్బిష చరితా.
శాంతి. 2–159

అనంగుఁడు సం. వి. అ. పుం.

1. మన్మథుఁడు.

తే. ...ఆ సింహబలుఁ డనంగు, పట్టియాడెడు జంత్రంబు పగిదినుండె.
విరా. 2–87

2. కర్దముని కొడుకు, వేనుని తాత. చూ. వివరము. శాంతి. 2–205

అనంత సం. వి. ఆ. స్త్రీ.

1. పూరుని కుమారుఁడైన జనమేజయుని భార్య – ప్రాచీనుని తల్లి.
ఆది. 4-2

2 అంతము లేనిది. (విశ)

ఆశ యనునది యనంతమైయుండు. శాంతి. 3-150

అనంతత్వము సం. వి. అ. న.

1. నిత్యత్వము, అంతము లేకుండుట.

క. సత్యత్వానంతత్వని, రత్యయ శుభసారమయ సమగ్ర వికాసా.
ప్రా. 1-188

ఆదిశేషత్వము

వ. కృష్ణుని పరమానంద ప్రాప్తియు, బలభద్రుని యనంతత్వసిద్ధియు, సకల యాదవ మౌసలాహవ ప్రకారంబును నెఱింగి. మహా. 2

అనంతము సం. విశ. (అ. ఆ. అ.)

1. అపరిమితము, అపారము.

వ. కశ్యపుండును దన దివ్యజ్ఞానంబున నట్లకా నెఱింగి తత్తుకుచేత ననంతంబైన యర్థంబుగొని క్రమ్మఱి చనియె. ఆది. 2-191

2. తుదిలేనిది, సమాప్తిలేనిది

ఉ. ఆలము సేసి నాతగుల మాఱడి పుచ్చఁగనేల బేల న, న్నేలి యనంత భోగముల నిచ్చమెయిన్ విహరింపు విరా. 2-252

3. అంతము లేనిది, మేరలేనిది.

ఇ ట్లనంతాత్మకుం డగువాఁడు విష్ణుండు. శాంతి. 4-88

4. నాశము లేనిది. శాశ్వతము, నిత్యము.

ఆ. అఖిల కర్మఫలము నంతవంతంబు ముముక్షులకు ననంతపదము గలుగు. శాంతి. 4-254

అనంతరము సం. క్రి. విశ.

పిమ్మట.

వ. అని యిత్తెఱంగున నయ్యైరువుర నొండొరులకు నప్పగించి పుచ్చిన యనంతరంబ నకులుండు. విరా. 1-255

అనంత విజయము సం. వి. అ. పుం.

యుధిష్ఠిరుని శంఖము.

వ. అప్పుడు కృష్ణార్జునులు పాంచజన్య దేవదత్తంబులును భీమసేనుండు పౌండ్రమును యుధిష్ఠిరుండనంత విజయంబును నకుల సహదేవులు సుఘోషమణిపుష్పకంబులును...బూరించిన. భీష్మ. 1-176

అనంతశయనుఁడు సం. వి. అ. పుం.

శ్రీకృష్ణుఁడు.

వ. అనంతశయనుండు శిశుపాలు సంస్కరింపం బంచి వాని కొడుకుం జేదిరాజ్యమున కభిషిక్తుం జేసె. సభా. 2-72

అనంతుఁడు సం. వి. అ. పుం.

1. శ్రీమహావిష్ణువు (అంతము లేనివాఁడు)

తే. ఆది మధ్యాంతములు నాకు నరయలేమి,నై యనాది యమధ్యుం డనంతుఁ డనఁగఁ జెల్లు. శాంతి. 6-436

అనఁగి పెనఁగు దే. అ. క్రి. (అనఁగు + పెనఁగు)

కలసి మెలసి యుండు.

ఆ. ఆ నితంబిని మక్కువ ననఁగిపెనఁగి, యింపు పొంపిరివోవ నన్నేలి కొనఁగఁ, దలఁచి పొందిన నది జన్మఫలముగాదె. విరా. 2—86

సీ. కౌరవ కోటియు మీరుఁ బెద్దయుఁగాల, మనఁగి పెనంగి యన్యోన్య సంభృతాధిక స్నేహులరై ప్రవర్తించితి రనఘవర్తనులార వినుఁడు ఆశ్ర. 1-85

అనఁటి దే. వి.

అరఁటి, కదళి.

క. ఈ లోకము నిస్సారం, బాలోకింపంగ ననఁటి యట్టుల. స్త్రీ. 1-32

క. ...అవ్వనిత యిలఁ ద్రెళ్లె నఱకిన యనఁటి క్రియన్. స్త్రీ. 2-25

అనఁటికంబము దే. వై. సమ. వి.

అరఁటిచెట్టువోలెఁ బె.

సీ. అనఁటి కంబమునట్లు యనిరి నిస్సారత సంసార మనఁగ నిస్సం
ప్రబుద్ధులు. శాంతి. 1-139

అనక దే. అవ్య. (అను ధాతువుయొక్క వ్యతిరేకక్త్వార్థక రూపము)

1. (వాక) లక్ష్యము సేయక.

క. కరిఘటలు దురగముల దళ, మరదంబుల మొత్త మనక యడరి
వడిం గ్రాల్వురు మ్రగ్గఁజేయుచును మ,గ్గిరి. ద్రోణ. 1-272

2. ఎంచక, తలఁపక.

వ. పగతురఁ దెగటార్చునెడ నన్యాయంబనక యుపాయం బెయ్యది
దొరకొనిన దాన నుత్సహింప వలయుట శాస్త్రసిద్ధంబు కాదె.
సౌప్తి. 1-24

3. (మాత్రమే కాక అను తాత్పర్య మిచ్చును)

తే. సేన దమకును గంవారు లేనివారు, ననక తగువారిఁ జెప్పెద
నఖిల సమర,పండితుల నేర్చి వారి నీ బలము లేదు, నడపఁజాలించి
యభిషేచనం బొనర్పు. ఉద్యో. 4-107

అనక్షము సం. వి. అ. న.

అనింద్రియము, ఇంద్రియము కానిది.

తే. అప్రమేయ మవిజ్ఞేయ మచల మాది, విరహితంబు నితాంతంబు
విమల మవ్యయంబు పుండరీకాక్ష మనక్ష విషయ, మచ్యుతము
సదసత్పర మైకభాసి. అను. 4-190

అనగ్ని సం. వి. ఇ. పుం.

అగ్నిహోత్రము లేనివాఁడు, గార్హపత్యము, దక్షిణాగ్ని, ఆహవనీయము
అను మూఁడు విధములగు అగ్నులు లేనివాఁడు. చూ. అగ్ని.

ఆ. వడ్డికిచ్చి కుడుచువాఁడు ననగ్నియుఁ, బ్రాణివిక్రయమున బ్రదుకు
నతఁడు, దైవపిత్ర్యములకుఁ దగరు సంధ్యోపాసనములు లేని
వారు నరవరేణ్య. అను. 2-67

అనఘము సం. విశ. (అ. ఆ. అ.)

పాపరహితమైనది, పవిత్రము.

క. మునినాథ నీవు చెప్పఁగ, ననఘంబగు నీసమంచితాఖ్యానం బే విని. ద్రోణ. 2-180

అనఘుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

పాపరహితుఁడు, (అఘము లేనివాఁడు)

సీ. .... అనఘులు కేతన, మల్లన సిద్ధనామాత్యవరుల కూరిమి తమ్ముండు. విరా 1-10

అనడ్వాహము సం. వి. హ్. పుం.

ఎద్దు, వృషభము (బండిని వహించునది)

వ. అగ్నిహోత్రంబులు ననడ్వాహంబులు నతిథి బాంధవ విద్వజ్జన గురు మిత్ర కామినీ నివహంబు లపూజితంబులై యెగ్గు సేయును. అర. 1-31

అనతిక్రమణీయము సం. విశ. (అ. ఆ. అ.)

అతిక్రమింపరానిది, కడవరానిది, దాఁటరానిది.

క. మనుజులకు నెవ్విధంబున, ననతిక్రమణీయమైన యాపద్విషయం, బున సంతాపింపఁగఁ జన, దని యెఱిఁగియు నగునె యెట్టులని శోకింపన్. ఆది. 6-251

అనతిదూరము సం. విశ. (అ. ఆ. అ.)

కొంచెము దూరము, సమీపము (అతిదూరము కానిది)

వ. విరాటు నగరంబున కనతిదూరంబగు కాంతారంబున.

విరా. 1-147

అనద వై. విశ. √పుం అనాథః (స్త్రీ) అనాథా.

1. దిక్కులేనిది, రక్షకుఁడు లేనిది, నాథుఁడు లేనిది.

ఆ. వీరపత్నినయ్యు వీరసహోదరి,నయ్యు నీకుఁ జూడ ననదనైతి,

నున్నదాన నెట్టులున్నను నాకు నిన్, దెలుపనేల పలుకు తియ్యమేల.
అర. 6-184

ఆ. అనదనైతి నిచట నాలికుయ్యాలింపఁ, దకట మీరు గలుగ నాక్ర మించి, నన్నుఁ గట్టి సూతనందను లిమ్మెయి వెఱపు లేక భంగ పఱుచువారు. విరా. 3-19

2. అశక్తుఁడు, దుర్బలుఁడు, అల్పుఁడు.

ఆ. కలహమగుట లక్ష్మిఁ గారించుఁ బ్రాణ హానియును జేయు నింత నిక్కువంబు, పలువు రొకని కోడి పొఱుట బల్లిదు, లనదచేతఁ జెడుటయును ఘటించు. ఉద్యో. 3-17

సీ. ...భూవరులు మేర, దప్పి లోకములోని ధాన్యముల్ గొన నర్థ, ర్మం బంతకంతకుఁ బ్రబ్బ నధికు, లనదలఁ జెఱుపంగ.
శాంతి. 3-280

అనదతనము వై. వి. √అనద.

1. అనాథత్వము, అశక్తత.

తే. కౌరవేంద్రుఁ డనదతనము దోఁపంగ గదఁ జేతఁగొని వినిశ్చయ మునఁ బోరికి నమరెనే యక్కటకట. శల్య. 2-286

ఆ. అతఁడు పూజనీయుఁ డగు నేనెఱుంగుదు,నైన ధనము లేగ ననద తనము, వచ్చుఁ బెచ్చుపెరిగి వైరులు గర్వింతు, రేల పగ యడంగు నిట్టులైన. ఉద్యో. 3-164

2 దైన్యము, హైన్యము.

క. అనదతనంబును బెడిదపుఁ,దనమును లేకుండఁ బరఁగి దరియొత్తెదు న్నేలనుబోలె నొత్తవలయును, మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా. శాంతి. 3-24

అనధికము సం. విశే. (అ. ఆ. అ.)

ఎక్కువ కానిది, సూక్ష్మము.

వ. అని తలంచి యపునర్భవకారియు ననధికంబును నచలంబు నగు ధర్మంబును గోరుచుండు. అను. 3-309

అనధీతము సం. విణ (అ. ఆ. అ.)

చదువఁబడనిది.

క. అనధీతాధ్యయనుం డనఁ, జను ఋత్విజు నట్లచూవె సంరక్షా
కల్పన హీనుఁడైన నృపుఁ డని, మనువు పలికె. **శాంతి. 2-192**
(పాఠాంతరము)

అనధీయానుఁడు సం. వి. అ. పుం.

చదువనివాఁడు, వేదాధ్యయనము చేయనివాఁడు.

క. అనధీయానుం డితఁ డనఁ. జను ఋత్విజునట్ల చూవె సంరక్షా
కల్పన హీనుఁడైన నృపుఁ డని, మనువు పలికె. **శాంతి. 2-192**

అనధ్యయనము సం. వి. అ. న.

1. అధ్యయనము సేయకుండుట.

వ. అవ్విశేషజ్ఞుండు పుత్రుతో ననధ్యయనసమయం బగుట సెప్పి.
శాంతి. 6-307

2. అధ్యయనము సేయరాని దినము లేక సమయము.

తే. మొదవుఁ దన్నుట రవి యభిముఖత దనకుఁ, గలుగ మూత్ర
పురీష మోక్షణము సేఁత, యధ్యయన మనధ్యయనమునందు
నడపుటగు బిసంబులు ద్రుచ్చిలినట్లులైన. **అను. 3-226**

అననుపస్థలము సం. వి. అ. పుం.

లోపభూయిష్ఠమైన తావు, అపాయముగల చోటు.

ఆ. పలుఁగు రాల కుడ్యముల రుచుల్ గప్పిన, జలములున్న యెడలు
వెలయఁజూచి, యననుపస్థలంబు లని జను లెఱుఁగక, యుండు
నట్లుగా మయుండు సేసె. సభా. 1-12

అనురూపము సం. విణ. (అ. ఆ. అ.)

అనుగుణము గానిది, తగనిది, యుక్తముగానిది.

క. అను పలుకులకును భీష్ముండును ద్రోణుఁడు ద్రోణ సూనుఁడును
గృపుఁడును మేలని యియ్యకొనిరి హృదయాననురూపములైన
తెలివ లాస్యముఁ బొందన్. విరా. 4-103

అనన్యము సం. విశే. (అ. ఆ. అ.)

ఇతరము కానిది, వేఱుకానిది, అన్యము కానిది.

మఱియొకనికిఁ జెందనిది.

వ. ఇది అనన్య సామాన్య కరణం బగు పరమ ధర్మప్రకారంబు

విరా. 1-29

అనన్య సామాన్యము సం. విశే. (అ. ఆ. అ.)

అసాధారణము, ఇతరులకు సాధారణము కానిది, ఇతరులకు లేనిది.

ఆ. అర్జునాంబుదం బనన్య సామాన్య స్యముద్యమమున ముఖపయో రుహముల కాంతి దఱఁగి యపుడు కౌరవసేనా స్సరోవరంబు దీన భావ మొంద. విరా. 5-105

అనపజయము సం. వి. అ. పుం.

అపజయములేమి, పరాజయము లేకుండుట.

క. నానాత్వైకత్వము లజ్ఞానజ్ఞానజముల నపజయమంద్రు బుధుల్ వానిం నవిద్యయు విద్యయుఁ, గా నివి విను పంచవింశకస్థావస్థల్. అను. 4-228

అనపత్య సం. విశే. ఆ. స్త్రీ.

బిడ్డలు లేనిది.

వ. అట్టియెడ, ద్రుపదుం డనపత్య యగు తన మహిషి విషాదంబు దీర్పం దివురుటయు. ఉద్యో. 4-369

అనపత్యత సం. వి. ఆ. స్త్రీ.

బిడ్డలు లేకపోవుట, సంతానము లేమి

క. జన నిందితమయి నీయం, దనపత్యత యను నధర్మమది యుండఁగ ధర్మనివృత్తచరిత్రక నీ, యనుశాసన మెట్లు నమ్మనగు జనము లకున్. సభా. 8-43

అనపత్యుఁడు సం. విశే. అ. పుం.

బిడ్డలు లేనివాఁడు.

నీవన పత్యుఁడవగు మని ప్రతిశాపం బిచ్చిన. ఆది 1-99

అనపరాధుఁడు సం. విణ. అ. పుం.

తప్పు చేయనివాఁడు, అపరాధము సేయనివాఁడు, అపరాధము లేని వాఁడు, నిర్దోషి.

తే. అనపరాధుఁ దపోనిధి నధికశాంతి, యుక్తుఁ జంపిన పాపాత్ము నుఱక పట్టి, మ్రింగఁజాలెడువాని నుత్తుంగదేహు, నేను సృజియింతుఁ జూడుఁడీ యాతుఁడంబ. ఉద్యో. 1-12, 18; మహా. 58

అనపహార్యము సం. విణ. (అ. ఆ. అ.)

హరింప శక్యముగానిది.

తే. అనపహార్యంబు తేజోమయంబు సర్వ,గుణములకు నలంకారంబు గురుతరంబు, భామలకుఁ బతిభక్తియ. అర. 2-142

అనపాయత సం. వి. ఆ. స్త్రీ.

అపాయములేమి, ఎడబాటులేమి.

క. ...ధర్మ తనయుఁ డందఱమును నిట్లనపాయత వర్తిల్లుద, మని తమ్ములతోడ నిశ్చయంబుగఁ బలికెన్. విరా. 1-114

అనపాయము సం. విణ. (అ. ఆ. అ.)

1. అపాయము లేనిది, హానిలేనిది, చెఱుపులేనిది, నాశము లేనిది

క. కను బ్రమసిన తెరువరి తన, కనపాయంబైన మార్గ మరసి తగ నెఱిఁగిన వారు సెప్పఁగాఁ గైకొనని కరణిఁ దగిన వెంటకుం జొర వకటా, ఉద్యో. 2-280

2. ఎడబాటులేనిది.

మ. ...మునీంద్రా రండు నీవున్ భవత్తనయుం డీకరియున్ నితాంత సుఖ నిత్యంబైన నాకంబువం, దనపాయస్థితి మత్ప్రభుత్వమునఁ బెంపారం బ్రవర్తింపఁగన్. అను. 4-78

3. తొలఁగనిది.

అనపాయమగు నుపాయమున ముక్తివడయు. శాంతి 5-365

అనపాయమగు నుపాయము జాతీయము.

సురక్షితమైన సాధనము, ముక్తిసాధనము, అపాయములేని ఉపాయము, తొలఁగని ఉపాయము.

తే. హృద్గత ద్వంద్వములనెల్ల నెడల విడుచు, ననఘ యనపాయమగు నుపాయమున ముక్తి,వడయుఁ బడపడి.

తే. అనుడు ననపాయ మగు నుపాయం బనంగఁ జెప్పి యొక్కటి మోక్షంబుఁ జెందు తెఱఁగు. శాంతి. 5-366

తే. తాను క్రోధాదు లెడలించుఁ గాని ముక్తి,దెచ్చి యీ దొక భంగి ముక్తికిఁ బథంబు, నగుట ననపాయమగు నుపాయంబనంగఁ, వలసె నీనేర్పు వే రిందువంశవర్య. శాంతి. 5-371

శ్లో. తతో మోక్షాయ యతత తేనానుపాయాదుపాయతః
సం. భా. శాంతి. 273-21

శ్లో. మోక్షః పితామహేనోక్త ఉపాయాన్నానుపాయతః
తముపాయం యథాన్యాయం శ్రోతు మిచ్ఛామి భారత.
శాంతి. 274-1

వ్యాఖ్య :- నానుపాయాదుపాయా వనుష్ఠానాత్ కింతూపాయత ఏవ. అనపాయమగు నుపాయము భగవంతుడే, భగవంతునే యుపాయము గాఁగొని భగవంతుని యనుగ్రహముతో భగవంతునిఁ జేరఁదగునని భక్తి యోగము.

అనపాయుఁడు సం. విశే. అ. పుం.

విధవనివాఁడు.

క. అనపాయుం డగు నెవ్వం,డును నను బాధింపఁజాలఁడు.
అశ్వ 1-127

అనపాశ్రయ సం. విశే. (అ. ఆ. అ.)

దిక్కులేనిది.

క. అవనీతల సామ్రాజ్యోత్సవమునకు యోగ్యయైన సతి ద్రౌపది పాండవ ధర్మపత్ని నీకం, తవమానము సేయ నేమి యనపాశ్రయయే సభా. 2-208

అనపేక్షితము సం. విణ. (అ. ఆ. అ.)

కోరఁబడనిది.

వ. తత్సుతుండు కర్దముండు ననపేక్షితరాజ్యుండై. శాంతి. 2-205

అనపేతము సం. విణ. (అ. ఆ. అ.)

తొలఁగనిది, వీడనిది.

సీ. వరుసఁ బ్రాణాపాను లిరువురు నయ్యగ్ని, వెలిగించు రనపేత
వృత్తులగుచు. అర. 5-101

అనభిగమ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పొందశక్యము గానివాఁడు.

చ. ...వి, స్తర మహనీయ తార్కిక వచః కలనానభిగమ్య.

శాంతి. 4-455

అనభిజ్ఞాతము సం. విణ. (అ. ఆ. అ.)

తెలియఁబడనిది, ఎఱుఁగఁబడనిది.

వ. నీ యజ్ఞంబు నిర్వర్తితంబయిన నే నరిగి బలభగ్నీకృత పాదప వనం
బుల దాని ననభిజ్ఞాత ద్వారదేశంబుల దాని....ద్వారవతిం జూచి.
అర. 1-179

అనభితోషము సం. వి. అ. పుం.

సంతోషము లేకుండుట.

క. పరితాప మనభితోషము...రాజసంబులగు భావంబుల్.

శాంతి. 4-351

అనభిమతము సం. విణ. (అ. ఆ. అ.)

అయుక్తము, అసమ్మతము.

వంశనాశ మనభిమతము. ఉద్యో. 3-15

అనభివ్యక్తము సం. విణ. (అ. ఆ. అ.)

తెలియఁబడనిది.

అపగతమైన శబ్దమై, యనభివ్యక్తమార్గమై. ఆర 7-406

అనభిషిక్తుఁడు సం విశ. అ. పుం.

తడుపఁబడనివాఁడు, సంబంధము లేనివాఁడు.

సదసదనభిషిక్తా. స్త్రీ 1-189

అనభ్యస్తము సం. విశ. (అ. ఆ. అ.)

అభ్యసింపఁబడనిది, నేరువఁబడనిది.

అనభ్యస్త శాస్త్రంబునుం బోలె దుర్గమంబును. విరా. 2-326

అనయము దే. అవ్య. క్రియ.

1. అత్యంతము, మిక్కిలి.

క. అనిన విని యనుచితంబున, కనయము శంకించియును లతాంగి మదిం ద,మ్మని వలవంత దలఁచి యి,ట్లనియెం బాంచాలితోడ సాదర వృత్తిన్. విరా. 2-97

చ. అనయము నొచ్చుచున్న యవి యంగములెల్లను వేగవచ్చుటన్. ఉద్యో. 2-15

2. సంతతము, ఎల్లప్పుడు.

క. అని పలికి పిల్లిపొదిగిటఁ, ననయము నిశ్శంకవృత్తి నయ్యెలుక వసించిన. భీష్మ. 1-177

క. అనయముఁ గొంచెపు వెలకుం, గొనవచ్చును సారభూత గోవును దానం,బున ఫల మధికము దానము, గొని నాతఁడు సుఖము దానఁ గొనుఁ జేసేతన్. అను. 2-418

3. మఱిమఱి, మాటిమాటికి.

చ. మన మురియాడుచుండ ననుమానముతోన సుదేష్ణఁజూచి నీ, వన యముఁ గోరినట్టి పని యర్థిమెయిం బని చేయుదాన. విరా 2-102

అనయము సం. వి. అ. పుం.

దుర్నయము, అవినీతి, నీతిలేమి.

చ. అనయము పుట్టె జూదమున యప్పుడ యెంతయుఁ జిచ్చు వెట్టి కాల్చిన యది నీయుపేక్షయ. ఉద్యో. 2-14

అనర్గళము సం. విణ. (అ. ఆ. అ.)

నిరాఘాటము, ఆడ్డులేనిది.

తే. అతఁడు నానాప్రకార శస్త్రాస్త్రనిహతి, నతుల విక్రమ విభవ మనర్గళముగ, యోధసారథి యుగ్యసంయుతము గాఁగ, నూఱు రథములు వ్రేల్మిడి నుగ్గుచేసె. విరా. 3-172

అనర్గళుఁడు సం. విణ. అ. పుం.

అడ్డులేనివాఁడు.

ఉ. ...రాముని కులాంగన జానకి నేను నన్ను మోహావిలుఁ డొక్క రక్కసుఁ డనర్గళుఁడై కొనిపోయెడుఁ గృపం, గావరె. అర. 6-343

అనర్ఘము సం. విణ. (అ. ఆ. అ.)

అమూల్యము, అధికమగు వెలగలది

క. శరణాగత సంశ్రిత భయహారణా సురనికర శేఖరానర్ఘ మణి, స్ఫురణా పరిచయ రంజిత చరణా. విరా. 1-38

అనర్థకము సం. విణ. (అ. ఆ. అ.)

సంబంధము లేనిది, అన్వయము కుదురనిది, పొందిక లేనిది.

అర్థంబులం దనర్థక చింత. సభా. 1-55

అనర్థజ్ఞుఁడు సం. విణ. అ. పుం.

కార్యస్థితి నెఱుఁగనివాఁడు, అర్థజ్ఞుడు గానివాఁడు.

అనర్థజ్ఞులతోడి చింతనంబు...రాజదోషంబు. సభా. 1-55

అనర్థభాషి సం. విణ. (న్-ణీ-న్)

అవాచ్యములగు మాటలాడు వాఁడు, అప్రయోజక వాక్యముల్లు మాట్లాడు వాఁడు.

క. విను మలసుండును గర్వియుఁ, నవర్థ భాషియును మత్సరాలీఢుఁడుఁ

క్రోధనుఁడును గావలదు శ, క్త్యనురూపతఁ జేయ వలయు నాతిథ్యంబున్. శాంతి. 5-454

అనర్థము సం. వి. అ. పుం.

1. కీడు.

వ. అర్థానర్థంబులు, బలాబలంబులు మొదలైన సకలావస్థలును. శాంతి. 3-111

2 దారిద్ర్యము, పేదఱికము.

క. పొరి నర్థంబు ననర్థము, మరణము, జీవితము సుఖసమాగమమును దు, స్తర దుఃఖ సంగమంబును, దొరకొను నే నెపుడు సమతతోడన నిలుతున్. శాంతి. 4-394

అనర్హము సం. విశ. (అ. ఆ. అ.)

అర్హము గానిది, అయుక్తము, తగనిది.

తే. వినుము దుర్యోధనుండు సేసిన యనర్హ, మొక్కటియు లేదు. ఆశ్ర. 1-98

అనర్హుఁడు సం. విశ. అ. పుం.

అర్హుఁడు కానివాఁడు, అపాత్రుఁడు, తగనివాఁడు.

క. విను మర్హుఁడగు ననర్హుం, డనఘా విష్ణుస్తుతి క్రియం. శాంతి. 5-486

చ. ...అనర్హు నర్హుఁ డని యచ్యుతు నర్చితుఁజేయఁ జూడియే సభా. 2-10

అనల సం. వి. ఆ. స్త్రీ.

క్రోధునకు జనించిన సురభికిఁ బుట్టినది. దీనికి గిరివృత లతాగుల్మము పుట్టెను. ఆది. 3-71

అనలము సం. వి. అ. పుం.

1. అగ్ని.

తే. ...ప్రళయ కాలానలమున, గండరించిన రూపంబు కరణి భీముఁ,

దతి భయంకరాకారత నతిశయిల్లె. విరా. 2-134

2. అగ్నితత్త్వము.

ఆ. విను మహాన్మనో గగనపవనానల, సలిల భూములవఁగ సంభవించు, మహిత విభవములు గ్రమంబున నేడు రూపములు జన్యజనక భావమొందె. శాంతి. 5-59

అనలసత్త్వము సం. వి. అ. న.

మాంద్యములేమి, జాగరూకత.

క. అంతశ్చర మారుతములు, శాంతములుగఁ జేసి యనల సత్వము శమమున్, దాంతియుఁ గల జనములు. శాంతి. 2-29

అనలసుఁడు సం. విశ. అ. పుం.

జాగరూకత గలవాఁడు, అప్రమత్తుడు.

క. అనఘ యిది యోగపథ మిం, దనలసుఁడై చనఁగఁ జాలు నతఁడు కృతార్థుండు. శాంతి. 6-122

అనలాస్త్రము సం. వి. అ. న.

ఆగ్నేయాస్త్రము, అగ్ని అధిష్ఠాన దేవతగాఁగల మంత్రపూరిత బాణము.

వ. మద్రనాథుం డెడ సొచ్చి మహానలాస్త్రంబు ప్రయోగించిన. భీష్మ. 3-51

సీ. అమ్మహాత్ముండు నాకతి దయ నిచ్చె నియ్యనలాస్త్రము. ఆది. 7-44

అనలుఁడు సం. వి. అ. పుం.

అగ్ని దేవుఁడు.

చ. అనలుఁడు భాస్కరుండును సుధాంశుఁడు. కర్ణ. 3-397

అనల్పము సం. విశ. (అ. ఆ. అ.)

తక్కువగానిది, అధికము.

మ. వలలుం డెక్కడఁ జూచె....ననల్ప ప్రీతి సంధించుచున్....యీ భూజము వంట కట్టియలకై ఖండింపఁగా నేటికిన్. విరా. 2-136

అనవద్యత సం. వి. ఆ. స్త్రీ.

అనింద్యత, పూజ్యత.

చ. ...భూవర యతఁ డేమి పూని యనవద్యతఁ బొందు నెఱుంగఁ జెప్పుమీ. అర. 7-444

అనవద్యము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఉత్తమము, పాపరహితము.

చ. ...నీతి నిర్మలాత్మకుఁ డనవద్యశీలుఁడు సధర్ముఁడు దాంతుఁడు గొంతి ముద్దుసేయు కొడుకు. విరా. 1-98

2. పూజ్యము, అనింద్యము.

సీ. వాద్య నైపుణ మనవద్య శిక్షావిధి, నలవరించుచు బృహన్నల యనంగ. విరా. 5-338; స్వర్గ. 86

3. నిరాఘాటము, అడ్డులేనిది.

క. అనవద్య హృద్యనాదంబున మ్రోసెను దేవదుందుభులు. అశ్వ. 4-241

అనవద్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. పూజ్యుఁడు.

మూలవిద్యానవద్యా. ద్రోణ. 2-388

2. పాపరహితుఁడు.

క. తనువై స్పర్శము గైకొను, నవవద్య బుద్ధి యాత్మయందు నిలుచుచున్. శాంతి. 5-169

అనవధానము వి. అ. న.

ప్రమాదము, ఏమఱుట.

తే. ఎన్నికొనుచుండఁ జనుచుండ నేండ్లు లివ్విధమున నాయువు దొడ్డోడఁ దఱిఁగి జీవహాని వాటిల్లఁగాఁ బుత్ర యనవధాన నిద్ర మోహితుఁడై యున్కి నీకుఁ దగునె. శాంతి. 6-224

అనవధానుఁడు సం. విణ. అ. పుం.

ఏమఱుపాటు గలవాఁడు.

తే. పనుల యెడ మాఱుపలుకక యనవధామ,డై న పతిఁ దలపించి
ఆను. 5-291

అనవరతము సం. విణ. (అ. ఆ. అ.)

నిరంతరము, తెంపులేనిది

క. అని ధరణి నుండి పొగడెదు, జనుల నిరంతర రవంబు జలధర
మార్గం,బున నుండి పొగడు దివ్యుల, యనవరత రవంబు నొక్కఁ
టయి కడు నొప్పున్. ఆది. 7-185

సం. క్రి. విణ. అ. న.

ఎల్లప్పుడు.

ఆ. ...ఎంత బోధ మెక్కుడయ్యె, నంత శాంతుఁ డగుచు ననవరతం
బును, గురుని గొలిచి మేలు పురుషుఁ డొందు. ఆను. 3-321

అనవశేషము సం. వి. అ. పుం.

మిగులులేనిది, సమాప్తము.

తే. ...పగలు, ననవశేషంబుగాఁ దెగటార్చె నితఁడె. శాంతి 1-357

అనవసరము సం. వి. అ. పుం.

వేళగానిది, అదనుగానిది, తగని సమయము.

తే. అరయు, మిది కోపమునకు ననవసరంబు. అర. 1-396

అనవహితుఁడు సం. విణ. అ. పుం.

ఏమఱుపాటు గలవాఁడు.

క. అతఁగులచే ద్రుపదుఁ డనవ,హితుఁడై పట్టువడనంత హీనుఁడె.
ఆది. 6-68

అనవిత్త్వము సం. వి. ఇ. న.

జ్ఞానము.

క. సత్త్వాశ్రయమునఁ బురుషుఁడు, దత్త్వాశ్రయమునను సత్త్వతత్త్వ
ములు వివేకిత్వాలేపత్వము లన, విత్త్వము జిత్త్వంబులు వొద్దు
విశ్వాధారా. ఆను. 4-217

అనవుడు దే. అవ్య. ద్రు.

నావుడు, అనుడు, అనిన పిమ్మట.

(అను ధాతువు యొక్క అనంతర్యార్థక రూపము)

క. అనవుడు నప్పలుకులు విని, తన చిత్తము కలఁకదేఱి ధర్మతనూ.
జుండు. విరా. 1-55.

అనశనము సం. వి. అ. న.

ఉపవాసము, పస్తు.

చ. అనశన నిష్ఠఁజేసి సురలాది మునుల్ మహానుభావులై ,రి.
అను. 4-156.

అనశనుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఆహారము తీసికొననివాఁడు.

క. మునివరుఁడు......తపమ్మొనరించె ననశనుం డ,య్యును బహు.
కాలంబు ప్రాణయుక్తుం డగుచున్. ఆది. 4-265.

అనశ్వరము సం. విశే. (అ. ఈ. అ.)

నశింపనిది, శాశ్వతమైనది.

క. తత్త్వ మనశ్వర మశరీ,రత్త్వంబునఁ బరఁగు భూతరాశి.
అశ్వ. 1-121.

అనశ్వరుఁడు సం. విశే. అ. పుం.

నాశనము లేనివాఁడు.

క. హరియందేనును నాయం,దరయంగా హరియుఁ గలము హరి.
నాకును నా, హరి కేను ననశ్వరులము, హరిప్రసాదోదయము
మహత్త్వర మహిమన్. శాంతి. 4-244.

(అధీశ్వరులము అని పాఠాం)

అనశ్వుఁడు సం. వి. అ. పుం.

విదూరథుని కొడుకు, తల్లి మాధవియయిన సంప్రియ. తండ్రి కురువు.

ఈతని వంశమువాఁడే భీష్ముని తండ్రియైన శంతనుఁడు. ఆది. 4-113

అనసూయ సం. వి. ఆ. స్త్రీ.

సద్గుణములయందు ఈర్ష్య లేకుండుట.

క. ....అనసూ యార్జవశౌచములు నహింసా దాన, క్షమా త్యజన సూనృతములు సత్యము మూర్తుల్. శాంతి. 3-417

అనసూయత సం. వి. ఆ. స్త్రీ.

అసూయ లేకుండుట, ఈర్ష్యలేమి.

చ. అగు సంధి యెట్లు ననసూయత నూల్కొని చేయు మిత్త్రతన్. శల్య. 1-61

అనహంకారము సం. వి. అ. పుం.

'నేను' అనెడి యభిమానమును గర్వమును లేకపోవుట; అహంకారములేమి

క. అనహంకారము నప్రార్థనమును విషయములఁ బెద్ద తగులమి యును మే, లనఘా. శాంతి. 5-453

ఇతఁ డనహంకారుఁ డెపుడు. మౌస. 36

అనా దే. వి.

ప్రార్థనార్థమున క్రియలకు అనుప్రయుక్తముగా వచ్చును.

క. ...నీ, వీ జన్మంబున నమ్మనిశ, రాజికి వెఱఁగను తపశ్చరణ మొందవనా. అను. 4-335

క. ...శావాహ, శ్రీవిశ్రుత కృష్ణ పనుపు సెల్లింపవనా. మౌస. 123

క. ...నిన్నుం దోడ్కొని, పోవచ్చినవారు గినుకఁ బోవిడువవనా. స్వర్గ. 36

అనాకాంక్షిత్వము సం. వి. అ. న. పుం.

కోర్కె లేకపోవుట.

వ. సర్వ సమతా సముపహితంబైన యనాకాంక్షిత్వంబు ధర్మోత్తమంబు నిరతిశయానందమునకు నిధానంబు. శాంతి. 6-619

అనాకారము సం. విశే. (అ. ఆ. అ.)

నశించినది.

క. ఆరయఁ గామముఁ గ్రోధము, వైరులు ముక్తి కవి రెండు వారిం
చిన సంసార మనాకారంబగు, నేరిమి యొండేల ముక్తి నెలవు
గనుటకున్. శాంతి. 6-312

అనాకులము సం. విశే. (అ. ఆ. అ.)

సంక్షుభితము గానిది, చెడనిది, నశింపనిది.

క. నీ కారణమున వంశ మ,నాకులమై నిలుచుటయున్. ఆది. 4-245

అనాకులుఁడు సం. విశే. అ. పుం.

వ్యాకులత్వము లేనివాఁడు, కలఁతఁ జెందనివాఁడు.

చ. .... వినయంబును భక్తియుఁ దోఁప నయ్యనా,కులు నట పుచ్చి
యొక్కెడ నకుంఠిత నిర్ణయశాంతచిత్తుఁడై. మౌస. 35

అనాగతము సం. విశే. (అ. ఆ. అ.)

1. రాఁబోవునది, భవిష్యత్తు.

చ. అరసి యనాగతం బెఱుఁగు నట్టి మనంబులు గల్గు పాండు
భూవరసుత బంధు మిత్ర కురువర్గ సుహృజ్జన కోటులు.
శల్య. 1-115

2. రానిది, జరుగనిది.

క. గతమునకును వగవ కనాగతమునకును నోరు దెఱచి కడుఁగోరక
దీనతఁ బొందక దైవం బేగతిఁబుచ్చిన దానఁ బోదుగా కనవల
యున్. శాంతి. 3-30

అనాగతుఁడు సం. విశే. అ. పుం.

రాఁబోవువాఁడు.

వ. మఱియు నతీతానాగతులైన నిజవంశంబున రాజులకెల్ల వంశ
కర్త యయ్యె నట్టి భరతునకు. ఆది. 4-110

అనాగసుఁడు సం. విశే. (స్)

పాపము లేనివాఁడు, అపరాధము లేనివాఁడు.

చ. అనఘు ననాతతాయి గరుణాత్ముఁ బ్రశాంతు ననాగసున్ మహా-
మునివరుఁ జూచి చూచి యధముల్ వధియించిరి. అర. 3-154

ఇది ఆనందవారి పాఠము. ఇది సం.మున పాఠాంతరముగాఁ గూడ లేదు. 'నిరాగసున్' అని పాఠాంతరము గలదు. 'ప్రశాంతుని దాంతు నిమ్మహా,మునివరు' అనునది. సం.ము; అకా. ప్రతిపాఠములు. మూలమును బట్టి చూడ 'అనాగస' శబ్దమే యుక్తముగాఁ గన్పించుచున్నది.

శ్లో. ధర్మజ్ఞస్య కథం తాత వర్తమానస్య సత్పథే,
మృత్యురేవంవిధో యుక్తః సర్వభూతేష్వనాగసః.
సం. భా. అర. 117-2 శ్లో. (వావిళ్ల)

అనాచారము సం. వి. అ. పుం.

ఆచారములేమి, అయోగ్యవర్తనము (విహితముల ననుష్ఠింపకుండుట- నిషిద్ధముల ననుష్ఠించుట.)

వ. వారి యనాచారంబులు వారింపమింజేసి యాకల్మషంబు లెల్లను
నిన్నుం బొందు. కర్ణ. 2-109

అనాతంకము సం. విశే. (అ. ఆ. అ.)

సందేహము లేనిది.

క. పంకజ సన్నిభుఁ డఘపంకక్షాళన మహాతపస్సలిలుఁ డనాతంక
మతి పైలశిష్యుఁ డుదంకుం డను మునివరుండు దద్దయు భక్తిన్.
ఆది. 1-91

అనాతంకుఁడు సం. విశే. అ. పుం.

భయము లేనివాఁడు.

ఉ. శంకర సన్నిభుండు, జనశంకరుఁడున్, గరుణాకరుం, డనాతంకుఁ
డుదంకుఁ డన్ముని వ్రతస్థితుఁడై మరుభూమియందు నిశ్శంక
మతిన్ వసించి. అర. 4-374

అనాతతాయి సం. విశే. (న్-నీ-న్)

చంప నుద్యుక్తుఁడు గానివాడు, ఆతతాయి కానివాఁడు, అనపరాధి, చూ. ఆతతాయి.

చ. అనఘు ననాతతాయిఁ గరుణాత్ముఁ, బ్రశాంతు, ననాగసున్, మహా,మునివరుఁ జూచి చూచి యధముల్ వధియించిరి.

ఆర. 3-154

ఇది ఆనందవారి పాఠము, అకాడమివారి పాఠమును, సం-మువారి పాఠము 'అనఘుని వీతరాగు'; పాఠాంతరము అనాతతాయి. మూలము నకు 'అనాతతాయి' శబ్దమే దాపుగ నున్నది.

శ్లో॥ ధర్మజ్ఞస్య కథం తాత వర్తమానస్య సత్పథే
మృత్యురేవంవిధోయుక్తః సర్వభూతేష్వనాగసః."

సం. భా. ఆర. 117-2 శ్లో. (వావిళ్ల)

అనాతురత సం. వి. ఆ. స్త్రీ.

ఆతురత లేకుండుట, వేగిరపాటు లేకుండుట.

క. ఈ తెరువున వేదవిదుఁడు, వీతామ్నాయుండు ధర్మవేదియుఁ బాప,స్ఫీతుఁడు సరియై కడతు ర,నాతురత జరామరణమహాంభో రాశిన్.

శాంతి. 5-91

అనాత్మజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆత్మజ్ఞానము లేనివాఁడు, తన్నుఁదా నెఱుంగనివాఁడు, బుద్ధిహీనుఁడు.

వ. నీ వనాత్మజ్ఞుండ వూరకుండుము.

కర్ణ. 2-115

అనాథ సం. విణ. ఆ. స్త్రీ.

నాథుఁడు లేనిది, దిక్కులేనిది.

సీ. ...మదలోలంనాథను బాలవృద్ధఁ -తే- దాపసిని భీత వంచనఁ దలరఁ జే,యుట...నిరయహేతువులు.

అను. 2-61

అనాథత్వము సం. వి. అ. న.

నాథుఁడులేనితనము, దిక్కులేనితనము.

సీ. నానాజనములకు నాథుఁడై శోభిల్లు దొర యనాథత్వంబు బొరసె నేఁడు.

ద్రోణ. 2-349

అనాథవంతుఁడు సం. విణ. త్-పుం. (త్-తీ-త్)

నాథుఁడు లేనివాఁడు, దిక్కు లేనివాఁడు.

వ. ధర్మనందనుఁడు....మీరు భరతకులులకుం దక్కు ననాథవంతు లైన వారలకు విధ్యుక్తంబుగా నగ్ని సంస్కారంబు సేయుండని పనిచి. స్త్రీ. 2-172

అనాథుఁడు సం. విణ. అ. పుం.

నాథుఁడు లేనివాఁడు, దిక్కు లేనివాఁడు.

వ. అమ్మానవనాథుండు నలుదిక్కులకు మొగంబుద్రిప్పి విదుర నుద్దేశించి పుత్రహీనుండ ననాథుఁడ నగుట యెఱింగితి. శల్య. 1-10

అనాదరణము సం. వి. అ. పుం.

ఆదరములేమి, తిరస్కారము, లెక్కసేయకుండుట.

చ. గురుఁడని నన్నెఱుంగు దనఘుండవు నావనంబునం దనాదరణము సేసి తెన్నియొ విధంబులఁ బల్కెదు భక్తితోడ. ఉద్యో. 4-307

అనాదరము సం. వి. అ. పుం.

ఉపేక్ష, లక్ష్యముసేయమి

వ. అమ్మాటదెస ననాదరంబుసేసి యతండు వెండియుఁ దొంటి యట్ల వర్తించిన. శల్య. 2-148

అనాది సం. విణ. (ఇ)

1. ఆదిలేనిది, మొదలు లేనిది.

క. ఆ దేవదేవుఁడు...అనాది నిరవసాన నిజపదస్థితుఁ డయ్యెన్. మౌస. 1-93

2. ఆది లేనివాఁడు, మొదలు లేనివాఁడు, పుట్టువు లేనివాఁడు.

తే. ఆదిమధ్యాంతములు నాకు నరయ లేమి, నైయనాది యమధ్యుఁడనంతుఁ డనఁగఁ, జెల్లు పేళ్లులు. శాంతి. 6-486

అనాది నిధనుఁడు సం. విణ. అ. పుం.

పుట్టుకచావులు లేనివాఁడు.

వ ఆ లోకపితామహు లలాటంబున నానాదినిధనుండును విశ్వజగ
త్కర్తయు, సర్వభూతాత్మకుండును, సనాతనుండును నగు విరూ
పాక్షుండు విశాలాక్షు డను నామంబున నావిర్భవించి
శాంతి. 2-203

అనాదృతము సం. విశ. (అ. ఆ. అ.)

ఆదరము చేయఁబడనిది, తిరస్కరింపబడినది.

క. జూదమునఁ గయ్యమున నీ, కేదురితంబులు నితాంత హృదయ
క్లేశా, పాదములు వాటిల్లె న,నాదృతములు సేయు వాని కన్నిటి
ననఘా. స్వర్గ. 9

అనాద్యంతుఁడు సం. విశ. అ. పుం.

మొదలును చివరయు లేనివాఁడు, శాశ్వతుఁడు.

సీ. అనాద్యంతు నవిష్ణు...నమిత్ర భక్తి, గొలిచి సర్వదుఃఖంబులు
దొలఁగఁ ద్రోచు. అను. 5-320

అనాధృష్యుఁడు సం. వి. అ. పుం.

కురుకుమారుఁడు, ఇతఁడు గాంధారి కొడుకులైన దుర్యోధనాదులలో
నొకఁడయినవాఁడు. మహాభారత యుద్ధమున ఎనిమిదవనాఁడు భీమునిచే
మరణించెను. భీష్మ. 3-161

అనామయత సం. వి. ఆ. స్త్రీ.

దుఃఖరాహిత్యము.

క. విను మనఘ యింక సుకృతం,బునకుం జొరదుష్కృతంబు పొం
తకుఁ బోనే, ననుపము నచ్యుతు నవ్యయు ననంతుఁజెందెద ననా
మయత నవిష్ణున్. శాంతి. 5-406

అనామయము సం. వి. అ. న.

1. దుఃఖ రాహిత్యమునకును సుఖస్ఫూర్తికిని హేతువు.

తే. ...ధ్రువంబు, నా ననామయ మన నొప్పి లీనరూప,బుద్ధి సంప్రా
ప్యమగు తత్త్వమునకు వేద,మానిత బ్రాహ్మణులకు నమస్కరింతు.
శాంతి. 5-845

2. దుఃఖము లేమి.

క. అనుపమ మజర మతీంద్రియ, మనామయ మనంత మమల మన
వెలుఁగు నొకం, డని వేదశాస్త్రములచే, విని యుండుదు దానిఁ
దెలుపవే కృప నాకున్. శాంతి. 6-27

3. ఆరోగ్యము, కుశలము.

చ స్థిరమతులైన పార్థులకు సేమము; నీకు ననామయంబె భూవర
తగ విందవైతి కురుముఖ్యుల యిఁటికి. అర. 6-160

అనాయాసము సం. వి. అ. పుం.

1. ఆయాసము లేమి, అశ్రమము.

వ. పాశుపత మహాస్త్రంబు నా కిచ్చె; నది నాయందు సన్నిహితంబయి
యున్నది గావున శత్రునిరాసం బనాయాసంబై యుండు.
ఉద్యో. 4-425; అశ్వ. 2-219

2. అవలీల, చులకన.

వ. మదీయ తేజో విశేషంబున నప్పురుహూతున కుత్సాహంబు సంభ
వింపం గలదియ, యప్పు డనాయాసంబునఁ బగతు వధియింపనగు.
ఉద్యో. 1-132

అనాయుధుఁడు సం. విశే. అ. పుం.

ఆయుధము లేనివాఁడు.

క. గురుఁ డశ్వంబులఁ గూల్చెను, సరభసముగఁ గృపుఁడు సంపె సారథి
నమ్మెశ్రం, నరసుతుఁ డనాయుధుండును, విరథుండును నగుట
నూచి వెఱపేది వడిన్. ద్రోణ. 2-108

అనాయువు సం. వి. ఉ. స్త్రీ.

1. బ్రహ్మ దక్షిణాంగుష్ఠమునఁ బుట్టిన దక్షునకును వామాంగుష్ఠమునఁ
బుట్టిన ధరణియను స్త్రీకిని కూఁతురు. ఈమెను దక్షప్రజాపతి కశ్యపు
నకు భార్యగా నిచ్చెను. ఆది. 3-61

సం. వి. ఉ. పుం.

2. ఊర్వశీ పురూరవుల కొడుకు, నహుషుని తండ్రి. ఆది. 3-92

అనారంభకుఁడు సం. విణ. అ. పుం. (అ-భి కా-అ)

నిష్కర్ముఁడు.

సీ. అల్పభోజనులు ననారంభకులు నయ్యు, నత్యంత సంతోషులైన వారు. అర. 2-241

అనారంభుఁడు సం. విణ. అ. పుం.

ప్రయత్నము లేనివాఁడు.

వ. దుష్కృత్యంబులయం దనారంభు లయ్యును జనులు దుర్జన దర్శన స్పర్శన సంభాషణ సహాసనంబులం జేసి ధర్మవిహీనులగుదురు. అర. 1-7

అనారతము సం. క్రి. విణ. అ. న.

ఎల్లప్పుడు, ఎడతెగకుండ, అనవరతము.

ఉ. సీరి యనారతంబు దన శిష్యుల లోపల నెల్ల నిన్ను దు,ర్వారపరాక్రమాఢ్యుఁడని వర్ణన సేయుట గేలిచేసి యా,మారితికిన్ జయంబొసఁగె మాల విధాతృఁడు. సౌప్తి. 1-218

అనారబ్ధుఁడు సం. విణ. అ. పుం.

ఆరంభింపనివాఁడు, ప్రయత్నింపనివాఁడు.

వ. యదువృష్ణి భోజాంధకులు కృష్ణానుమతంబున సజ్యకర్మంబునం దనారబ్ధులై యున్నకుండిరి. ఆది. 7-178

(అనారంభులు అని కొన్ని ప్రతులు)

అనార్జవము సం. వి. అ. న.

వక్రత, కుటిలత, కాపట్యము.

వ. సంతతోత్సాహవంతుఁడై శత్రుకోటి, నార్జవంబున నైన ననార్జవమున, నైనఁ జెరుపనవలయు. శాంతి. 2-194

అనార్యము సం. విణ. (అ. ఆ. అ.)

దుష్టమైనది.

తే. ...అనార్యవృత్తిఁ, గాని తెరవున నడచుచున్నని గురుని,నైన

శాసింపఁగా దగు నండ్రు బుధులు. శాంతి. 3-275

2. నింద్యము.

క. ఆర్యులుఁ బ్రవృత్తి లక్షణ, కార్యంబుల చేతఁజేసి గ్రాహ్యము నగు తద్ధుర్యత్వమందు విడువ ర,నార్యము లగు మదనమద భయక్రోధాదుల్. శాంతి. 4-288

అనార్యుఁడు సం. విణ. అ. పుం.

ఆర్యుఁడు కానివాఁడు, అవినీతుఁడు.

ఉ. ...సమగ్ర కో,పాగ్రహబుద్ధి మాదెస ననార్యుఁడు కార్యమునందు ధార్తరాష్ట్రాగ్రజుఁడు. విరా. 5-15; శాంతి. 5-288

అనాలస్యము సం. వి. అ. న.

చుఱుకుఁదనము, సోమరితనము లేమి.

వ. ...అప్పరమసాధ్వి దన యగ్రతనయుం డాదేశించిన తెఱఁగూహించి రెండవ యండబున జనియించిన తనూజుం దలంచుచు నాసపాటు గదిరిన హృదయంబుతో దాస్య మనాలస్యంబున నడపుచుండ. అను. 1-202

అనాలస్యుఁడు సం. విణ. అ. పుం.

ఆలస్యము లేనివాఁడు, జాగరూకత గలవాఁడు, ఏమఱుపాటు లేనివాఁడు.

వ. నీ వనాలస్యుండవును సహాయసంపన్నుండవును నై నెగడుము. శాంతి. 3-85

అనావర్షము సం. వి. అ. పుం. న.

వర్షము లేకపోవుట, అనావృష్టి.

తే. విమల వంశంబునను బుణ్యవృత్తమునను, వఱలు నీతని రక్షంబు వసుమతీశ, ధరణిపై నెన్ని బిందువుల్ దొరఁగె నన్ని, వర్షములు గల్గు నిం దనావర్ష భయము. విరా. 5-261

అనావృత సం. విణ. ఆ. స్త్రీ.

అడ్డు పెట్టఁబడనిది, నియమింపఁబడనిది (అందఱచేఁ జూడఁబడఁదగినది - స్వైరిణి)

వ. ...తొల్లి స్త్రీలు పురుషులచేత ననావృతలయి స్వతంత్రవృత్తి నఖలప్రాణి సాధారణంబైన ధర్మంబునం దమతమ వర్ణంబులందు ఋతుకాలంబు దప్పక నియతానియత పురుషలయి ప్రవర్తిల్లు చున్న. ఆది. 5-81

శ్లో. అనావృతాః కిల పురా స్త్రియ ఆసన్ వరాననే
కామచార విహారిణ్యః స్వతంత్రా శ్చారుహాసిని
అనావృతాః సర్వైర్ద్రిష్టుం యోగ్యాః. సం. భా. ఆది. 128-4

అనావృష్టి సం. వి. ఇ. స్త్రీ.

వానలు లేకపోవుట-వఱపు (ఈతిబాధలలో నొకటి)

వ. ఇక్ష్వాకుమారుండు నీపేర సారస్వతుం డనం బరఁగుఁ బదంపడి పంద్రెండేం డ్లనావృష్టియైన నయ్యాపదఁ బొందకుండఁ బెక్కంద్రు మునుల రక్షించి వేదాధ్యయనంబులు సేయించు నని చెప్పి యొప్ప గించిన సరస్వతి ప్రీతియై తనయుం గొని చనియె. శల్య. 2-203

అనాశము సం. విణ. (అ. ఆ. ఆ.)

నాశము లేనిది

క. ఆ శౌర్యం బా సత్త్వం, బా శీలం బా పరాక్రమాఖిలత్వం, బా శుద్ధవ్రత మెందు ననాశము లని భీష్ముఁ బెద్ద నమ్మితిమిగదే. భీష్మ 1-56

అనాశ్రయము సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయము లేనిది.

వ. అతఁడ స్తమించిన ధాత్రి య స్తమితసుధాగభస్తియగు రాత్రియుం బోలె నగు సకల జ్ఞానంబులు ననాశ్రయంబులై పొనుంగువడు. శాంతి 2-15

అనాహారము సం. వి. అ. పుం.

ఆహారము లేకుండుట, ఉపవాసము, పస్తు.

క. భాగీరథి యెచట నుద,గ్భాగమునను శివుని నెలవు ప్రాంతమునం జనున్, ధీగణ్య యచట నెలకు స,మాగతులగు సురలఁగం డ్రనా హారవిధిన్. అను 2-75

అనాహారి సం. విణ. న్. పుం. (న్-ణీ-న్)

ఆహారము లేనివాఁడు, పస్తుండువాఁడు, ఉపవాసి.

వ. నియద్వీథిం జని యమ్ముని కనక నగంబునందు నియతాత్ముం డయి యుండి దుగ్ధార్ణవంబు నుత్తరంబు చేరువ నున్న శ్వేతద్వీపం బునం దనాహారులు నింద్రియ వృత్తిరహితులు నస్వేదులు సుగంధి శ్వేతాంగులు నగు పురుషులం గాంచె. శాంతి. 6-358

అనాహితాగ్ని సం. వి. ఇ. పుం.

ఆహితాగ్ని కానివాఁడు. చూ. ఆహితాగ్ని.

వ. మఱియు ననాహితాగ్నులకు ... చోర నవిషయంబు.
ఆర. 1-350

అని[1] దే. వి.

యుద్ధము.

క. ఈ నలువుర భుజశక్తుల,తో నెనయఁగఁ జాలునట్టి దోర్బల మెందుం, గానము గావున వీరల,లోనన యొండొరుల కని గెలుపు సమకూరున్. విరా. 3-114

అని[2] అన్ని

సీ. పేర్చు పురాణంబు లనియును నొక విద్య. శాంతి. 3-119

అని[3] దే. అవ్య. అను ధాతువుయొక్క క్త్వార్థకరూపము.

1. ఇట్లు అను నర్థమును దెల్పును. ఇత్యర్థకము.

ఉ. ...విష్ణు రూ,పాయ నమశ్శివాయ యని పల్కెడు భక్తజనంబు వైదిక,ధ్యాయిత కిచ్చుమెచ్చు పరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధి కిన్. వ అని సకలబ్రహ్మ ప్రార్థనంబు సేసి. విరా. 1-12

2. ఛాపించి అను నర్థమును దెల్పును

ఉ. ...మహా కవిత్వ దీ,క్షావిధి నొంది పద్యముల గద్యములన్ రచి యించెదం గృతుల్ -వ- అని పూని యావృశంబులగు పుణ్య ప్రబంధంబులు. విరా. 1-30, 31

'ధర్మో జయతి' అని యుండువాఁడు. ఉద్యో. 2-60

3. చెప్పి అను నర్థమును దెల్పును.

తే. ...అరసి దస్సి, నొచ్చియైనను నేమఱ కిచ్చఁ దలఁచి, తడమి నా చేత దీవన వడయుమమ్మ- అని యప్పగించె. విరా. 2-214, 215

4. పలికి అను నర్థమును దెల్పును.

వ. అనిన నిది కార్యం బని మధ్యమ పాండవుం డా సుమధ్య నొక్క-శీతల సికతాతలంబున డించె; తక్కిన వారలు నట్ల చేయుదమని నిలిచిరి. విరా. 1-157

5. ఉద్దేశమును దెల్పును.

క. తన కనిపెట్టిన మణిమయ, కనకోన్నత పీఠమునఁ బ్రకాశఁబున నిల్చినయెడఁ, ఉద్యో. 3-250

క. మునులార నన్ను విధి య్యేమని మును పుట్టించె నట్టులయ్యేడుఁ గాక్, వినఁ జవిగాని పలుకులకుఁ, బనిగలదే యుడుగుఁ డింక బహుభాషణముల్. ఉద్యో. 3-325

6. హేత్వర్థము (కారణము) ను దెల్పును.

చ. కొడుకని చెప్పి యిట్లగునె కూఁతు వివాహముసేయ, దీన నీ,పడసిన లాభమేమి నగుఁబాటగు. ఉద్యో 4-376

తే. ఎత్తి విడిసిన వారని యెల్లతప్పుఁ, బాండవుల మీఁదఁ బెట్టిన బ్రదుకుగలదె. ఉద్యో. 3-369

7. వాక్యార్థమును సూచించును.

వ. తమవార లెదిరివార లని నిరూపింప నశక్యంబగుటయు.

ద్రోణ 1-213

వ. రేపకడయ వచ్చునంతకు మున్న యింతయుఁ గావింపవలయునని పనిచి. ఉద్యో. 3-155

8. ప్రాతిపదికార్థమును సూచించును.

వ. పవురపేళ్లను గ్రమంబున జయుండును జయంతుండును విజయుం

డును జయత్సేనుండును జయద్బలుండు నని సంకేతించుకొని.

విరా. 1-180

వ. నిను సర్జునుండని యెఱింగిన యంతన పాసె నెల్ల కిల్బిషములు.

విరా. 4-159

9. ధ్వన్యనుకరణమును సూచించును.

క. ...గాంధారేయులు వెస నొక్కపెట్ట రేఁగి యతనిపైఁ, గోయని కవిసిన, భీష్మ. 2-100

అనిందితము సం. విణ. (అ. ఆ. అ)

దూషింపఁబడనిది.

వ. ఈ లోకంబున వనితలు బురుషులు విచ్చలవిడిఁ గ్రీడింతు రిచ్చటి కిది యనిందితంబైన యాచారంబు. ఆర. 1-368

అనింద్య సం. విణ. ఆ. (స్త్రీ).

ఉత్తమురాలు, నిందింపఁదగనిది.

క. నీ తోడి పరిచయము లేదే తలపోయఁగ ననింద్య యెందును నీవి, ట్లాతుర వగుట కె నామది నేతాపము లేదు నైజమెఱుఁగవు గంటే.

విరా. 3-51

అనింద్యము సం. విణ. (అ. ఆ. అ.)

దూషింపఁదగనిది, నిందింపఁదగనిది, ఉత్తమమైనది.

ఉ. నీవిభవం బహింసయు ననింద్యచరిత్రము కాక యన్యమే.

ఉద్యో. 1-328

అనింద్యుఁడు సం. విణ. అ. పుం.

నిందింపఁదగనివాఁడు, పూజ్యుఁడు, అర్హుఁడు.

క. ...దివ్య బోధంబున నలవడు నట్టి పెంపుఁ బొందు మనింద్యా.

శాంతి. 2-124

అనింద్రియుఁడు సం. వి. అ. పుం.

ఇంద్రియములు లేనివాఁడు.

తే. ఇతఁ డబీజుం డదేహుం డనింద్రియుండు. శాంతి. 6-31

అనింధనము సం. విణ. (అ. ఆ. అ)

కట్టెలేనిది, రగుల్చుట లేనిది.

తే. ...వితతోజ్జ్వలాగ్ని, యద్భుతముగ ననింధనమై వెలుంగ.
ఆను. 1-355

అనికేతనుఁడు సం. విణ. అ. పుం.

1. నియమితమైన నివాస గృహము లేనివాఁడు.

సీ ఆత్మయందు దన్ని సమారోపణము సేసి యజన మాంతరముగ నకృత సంధి, విగ్రహుండగుచుఁ బరిగ్రహ విముఖుఁడై మునుండు నని కేతనుండువృక్షమూలవాసియు...గాఁగవలయు.
శాంతి. 5-142

2. స్థిరనివాసము లేనివాఁడు.

వ. అంతన ండియు నమ్మహానుభావు నేకవస్తుని ననికేతను నన్వేషించుచు సైరంధ్రీ వృత్తంబు నేకొని...బరిభ్రమించితి. అర. 2-118

అనికొను దే. స. క్రి.

తలఁచు, భావించు.

చ. ...శరంబులం, గురియుచుఁ జంపినాఁడ ననికొందు జయంబు సముద్భటంబుగన్. ద్రోణ. 5-422

అనిచిపుచ్చు దే. స. క్రి.

పంపివేయు, వీడ్కొలుపు.

క. పోయెదఁ బనులు గల వనిచి పుచ్చుము నన్నున్. అను. 2-24

అనితరము సం. విణ. (అ. ఆ. అ)

అన్యము కానిది, మఱియొకనికిఁ జెందనిది.

క. అనితర సులభోద్యమమున, ధనంజయుం డిట్టులను నతనితో మఱి యున్. విరా. 5-115

అనితల దే. వి.

యుద్ధరంగము.

చ. అనితల నీవు పాండుతనయావలి కెప్పుడు మేలుచేయు నాతన
యులకుం బరాక్రమును దక్కువయుం బ్రకటింప విందు.
భీష్మ. 2-258

అనిత్యత సం. వి. ఆ. స్త్రీ.

అశాశ్వతము, అస్థిరత్వము.

తే. నరుఁ డనిత్యత యూహించు టరయ నురవు. శాంతి. 1-218

అనిత్యత్వము సం. వి. అ. న.

అశాశ్వతము, స్థిరము గాకుండుట.

క. భూశానిత్యత్వ మదియ పుచ్చును వగలన్. స్త్రీ. 1-67

అనిత్యము సం. వి. అ. న.

1 ప్రకృతి, మాయ.

శా. నిత్యానిత్య వివేక వైభవ సమున్నిద్రాంతరంగస్ఫుట, ప్రత్యహా.
ఉద్యో. 2-382

సం. విణ. (అ. ఆ. అ.)

2. నిలుకడ లేనిది, చంచలము.

తే. యౌవనంబును రూపంబు జీవితంబు, ద్రవ్య సంచయములు నని
త్యములుగా వె. స్త్రీ. 1-27

3. శాశ్వతము కానిది, నశ్వరము.

తే. నిత్యు, డాత్మందు దేహ మనిత్యము. అను. 5-125

4. అవిద్యాకల్పితమగుటచే నిత్యము గానిది.

క. అనిమిత్తము భూతంబుల, జననం బవి రూపు సెడుట సంపన్నములై
యునికి విషాదము మోదం,బును జేయఁగలే వనిత్యములుగ నెఱిఁ
గినన్. శాంతి. 4-55

అనిపించు దే. స. క్రి. ప్రే.

అనునట్లుచేయు, అన్పించు.

క. కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించుఁ గలిమియ శౌర్యోజ్జ్వలుఁ డనిపించుం గలిమియ పలువురు సద్బుద్ధి యనఁగఁ బరఁగంజేయున్. శాంతి. 1-51

అనిమిత్తము సం. వి. అ. న.

1. కారణము లేమి, నిష్కారణము.

క. అక్కట నా హృదయము గడు, నక్కటికము లేనిదయ్యె ననిమిత్తమ యీ, కొక్కెర నిటు సేసితి, నా కెక్కుడి శాంతి యని వికల హృదయుండగుచున్. ఆర. 5-8

2. కారణము లేనిది. సజాతీయ విజాతీయ స్వగత భేదశూన్యమైన ఏకరసాత్మకమైన వస్తువునుండి జగత్తుయొక్క పుట్టుక చెప్పఁబడుచున్నది. అవిద్యాకల్పిత మగుటచే ఇయ్యది అనిమిత్తమని చెప్పఁబడినది.

క. అనిమిత్తము భూతంబులు, జననం బవి రూపు సెడుట సంపన్నములై, యునికి విషాదము మోదంబును జేయఁగలే వనిత్యములుగ నెఱిఁగినన్. శాంతి. 4-55

"స దేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమేవాద్వితీయం
తదైక్షత బహుస్యాం ప్రజాయేయ- శ్రుతిః."

అనిమిషగురుఁడు సం. వి. ఉ. పుం.

దేవతలకు ఆచార్యుఁడు బృహస్పతి.

శోకం బడరఁగ ననిమిషగురుఁ జూచి, ఉద్యో. 1-157

అనిమిషగురుతార సం. వి. ఆ. స్త్రీ. అ. నపుం.

పుష్యమి, అశ్వని మొదలగు నక్షత్రములలో ఎనిమిదవది. ఇది మంచి పుష్టిని గలిగించును.

అనిమిష గురుతార సృష్టి. అను. 3-168

అనిమిషత్వము సం. వి. అ. న.

ఱెప్ప వాల్పకుండుట.

తే. చూచి రమరు లక్ష్మి, ననిమిషత్త్వంబు దమ కప్పు డచ్చుపడఁగ.
విరా. 5-165

అనిమిషపతి సం. వి. ఇ. పుం.

దేవేంద్రుఁడు. దేవతలకుఁ బ్రభువు.

సీ. నిషధాద్రియం దనిమిషపతి ప్రచ్ఛన్న, సంచరణమున వర్తించుట యును.
విరా. 1-54

అనిమిషము సం. విశే. (అ. ఆ. అ)

ఱెప్పపాటు లేనిది, వికసించినది.

క. అయ్యనిమిష చారువిలోచన, యనురూప విధాన నిరతయై యుండంగన్.
విరా. 2-246

అనిమిషుఁడు సం. వి. అ. పుం.

1. దేవత.

చ. అనిమిష దానవాంబర చరాదిక జాతుల నెల్ల.
విరా. 1-168

2. అనిమిషులు- ఇంద్రియములు.

ఆ. బుద్ధిఁగొని మనంబు వోనీక నిలిపి మనోభియుక్తి నింద్రియముల నాఁగి, విషయ సమితి వెడల విడిచినవానికి, ననిమిషులు ప్రసన్ను లగుదు రనఘ.
శాంతి. 4-314

(దేవతా పర్యాయ శబ్దములన్నియు ఇంద్రియములకుఁ జెల్లును)

అనిమీలత్ సం. శత్ర.

మూసికొనుచున్న.

లయగ్రాహి. ...అనిమీలదరవింద సరసీవనములందు... ఆది.5-189

అనియతము సం. విశే. (అ. ఆ. అ)

1. ఏర్పాటులేనిది, కట్టుబాటు లేనిది. 2. నిలుకడలేనిది. 3. అనిశ్చితము.

ఆ. అనియతంబులైన యాహార విహరణ శయనముల విధాతృసంప్రయుక్త, భంగిఁ బరఁగు నంతరంగ నిర్భరవర్తనము కలిమి యజగర వ్రతంబు.
శాంతి 4-68

అనియతుఁడు సం. విణ. అ. పుం.

నిశ్చితుఁడు గానివాఁడు, నియమము లేనివాఁడు.

వ. తొల్లి స్త్రీలు పురుషులచేత ననావృతలయి స్వతంత్ర వృత్తి నఖిల ప్రాణి సాధారణంబైన ధర్మంబునం దమతమ వర్ణంబులయందు ఋతుకాలంబు దప్పక నియతానియత పురుషులయి ప్రవర్తిల్లు చున్న. అది. 5-84

అనియు దే. క్రియ.

అని చెప్పఁబడుచున్నదనియు వాక్యాంతర సంయోజకము.

ఆ. స్వప్నమనఁగ సుప్తజనము మనశ్చేష్ట. యనియుఁ గాంచు మన మనాగతములఁ, గాన కలలు సూచకములగు భావిశుభాశుభోద యముల కనియుఁ జెప్పె. అను. 5-153

శ్లో. సుప్తానాం తు మనశ్చేష్టా స్వప్న ఇత్యభిధీయతే
అనాగతమతిక్రాంతం పశ్యతే సంచరన్మనః.

సం. భార. అను. 227-40 (నిర్ణయ)

సం.ము "అదియుఁ గాంచు" అని ఆనందప్రతిలో ఈయబడిన పాఠాంతరము పాఠముగా నీయఁబడినది. పై మూలమును బట్టి "అనియు" అనుటయే యుక్తమేమో అనిపించుచున్నది.

అనిరతము సం. విణ. (అ. ఆ. అ)

ఆసక్తిలేనిది.

ఉ. ...మానవనాథుఁడు తాల్మిఁ జేసి బద్ధానిరతాత్ముడై యరిగెః మహా. 42

అనిరుద్ధుఁడు సం. వి. అ. పుం.

1. నారాయణుని చతుర్వ్యూహములలో నొకటి.

వ. అద్దేవుండు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధాత్మంబులగు చతుర్విధ దివ్యస్వరూపంబులు గలిగి. శాంతి. 4-206

2. శ్రీవిష్ణువు.

సీ. క్షేత్రజ్ఞుఁ డాతండు జీవుండు వాసుదేవుండును సంకర్షణుండుఁ

జూచె, వారు మనం బహంకారంబు వరుసఁ బ్రద్యుమ్నానిరుద్ధ నామోపహితము. -తే- వింతయును మన్మయంబు... పరమ పురుషుఁడనియు నాపేరు మఱి పర మరయ లేదు. శాంతి. 6-381

3. ప్రద్యుమ్నుని కొడుకు.

వ అక్రూర సారణ సాత్యకి సాంబ సంరక్షణ ప్రద్యుమ్న కృష్ణ కృత వర్మానిరుద్ధ యుయుధాన ప్రముఖులైన యదు వృష్ణి భోజాంధక వరులను. ఆది. 7-170

అనిరూపణీయము సం. విశ. (అ. ఆ. అ)

నిరూపింపఁబడనిది.

క. వనితలు మాయావినులై, యనిరూపిత చిత్తవృత్తి నంచితరతుం, బనుపడకుండుదురైనను, వినినది కథ యొకటి నీకు వినిపింతుఁ దగన్. అను. 2-181

అనిరూప్యము సం. విశ. (అ. ఆ. అ)

నిరూపింప సాధ్యముగ్గానిది.

క. చని రస వశమే యద్భుత, మనిరూప్యం బప్రతర్క్య మది శ్రీ రమణా. అను. 5-309

అనిర్జేయుఁడు సం. విశ. అ. పుం.

జయింప శక్యము గానివాఁడు.

హంస డింభకు లనువార లనిర్జేయులు. సభా. 1-111

అనిర్దేశము సం. వి. అ. పుం.

నిర్దేశము లేమి.

క. ...పురుషుఁడు నిశ్లేపుఁ డనిర్దేశముం గలిగి వెలుగొందున్. శాంతి. 5-64

అనిర్వచనము సం. విశ. (అ. ఆ. అ)

అర్థ వివరణముచేసి చెప్పరానిది.

విష్ణునామంబు లనిర్వచనంబులు. శాంతి. 6-418

అనిర్వాచ్యము సం. విణ. (అ. ఆ. అ)

నిర్వచింపరానిది.

క. వ్యక్త మనిర్వాచ్యం బవ్యక్తము సుస్థిరము ధ్రువము వ్యాపిత్వ ధురా,యుక్తము కలిత గుణత్రయ, శక్తి నవద్వారపుర మసాధ్యముసుండీ. అశ్వ. 2-114

అనిలజుఁడు సం. వి. అ. పుం.

భీముఁడు., పాండురాజు రెండవ కుమారుఁడు. వాయుదేవుని వలనఁ బుట్టినవాఁడు.

తే. అని నిగూఢభాషణముల నయ్యజాత, శత్రుఁ డనిలజుకోపరసంబు పేర్మి, సెటిచె. విరా. 2-187

అనిలతనయుఁడు సం. వి. అ. పుం.

అనిలజుఁడు.

వ. అనిల తనయు నిరీక్షించి తత్కాలజనితంబైన ఖేదంబున. విరా. 1-78

అనిలతార సం. వి. ఆ. స్త్రీ.

స్వాతి యను నక్షత్రము, అశ్వని మొదలగు నక్షత్రములలోఁ బదునైదవది.

తే. అనిలతార వాణిజ్య వర్ధనము గలుగు. అను. 3-168

అనిలము సం. వి. అ. పుం.

వాయువు.

వ. ప్రజ్వల జ్వాలాభీలంబగు నయ్యనలం బనిలంబుచేతం బెడు. శాంతి. 6-88

అనిలసుతుఁడు సం. వి. అ. పుం.

వాయుదేవుని కొడుకు-భీముడు.

క. ...ధర్మతనూజుం, డను జన్మలఁదెసఁ జూచిన, ననిలసుతుం డిట్టు లనియె నాతనితోడన్. విరా. 1-55

అనిలాస్త్రము సం. వి. అ. న.

వాయవ్యాస్త్రము.

అనిలాస్త్రంబు ప్రయోగించిన. ద్రోణ. 264

అనిలుఁడు సం. వి. అ. పుం.

1. వాయుదేవుడు. చూ. అనిలసుతుఁడు,

2. అష్టవసువులలో నైదవవాఁడు. ఆది. 8-67

అనివర్తనము సం. విణ. (అ. ఆ. అ)

వెనుకకుఁ దిరుగనిది, వెనుదీయనిది, తొలఁగిపోనిది.

క. అని వర్తన మతిఁ గవయఁగ, ననిశ్చీదగు తనువు సునిశితాయుధ
ములు దాఁకిన నొవ్వదు. కర్ణ. 1-304

సం. వి. అ. న.

వెనుకకుఁ దిరుగకుండుట, వెనుదీయకుండుట.

సీ. ...రాజులు బ్రాహ్మణారాధనంబు, జన్నముల్ సేఁతయు సమ
రానివర్తన వ్రతమును గలదు. శాంతి. 2-341

అనివర్తి సం. విణ. న్. పుం. (న్. నీ. న్.)

మఱలనివాఁడు. వెనుదీయనివాఁడు.

వ. భవదీయ జ్ఞాతులు సమరంబున ననివర్తులై యూర్ధ్వలోకవర్తులైరి.
అశ్వ. 1-7

అనివారణ సం. వి. ఆ. (స్త్రీ)

క. మీరేమి సేయుదురు దై,వారంభముగాక శుభము నశుభంబును
సంసారులఁ దన తన తటినని, వారణఁ బొందంగ మాన్పవచ్చునె
వానిన్. విరా. 2-227

అనివారితము సం. విణ. (అ. ఆ. అ)

నివారింపఁబడినది.

సీ. వారిధారల నని వారిత నిర్గళ,ద్దానధారలఁ దటిద్దామములమ.
అర. 3-355

అనివార్యము సం. విణ. (అ. ఆ. అ.)

నివారింపఁబడినది.

చ. ...శల్యుఁ డెగటార్చెద నాకిది కృత్య మీ సమ, ద్యమ మనివా ర్యమై నెగడునట్టి తెఱంగు వినుఁడు చెప్పెదన్. శల్య. 1-234

అనిశము క్రి. విణ.

ఎల్లప్పుడు.

సీ మదిఁ దల్లిదండ్రుల మాఱుగాఁ గొని జను, లనిశంబు భక్తి సేయంగ నెగడె. విరా. 2-216

అనిశ్చయము సం. విణ. (అ. ఆ. అ.)

నిశ్చయము గానిది.

వ. ధర్మంబు లనేక విధంబులు వీనిలో నెవ్వం డెయ్యది యవలం బించె నదియ వాఁడు మేలను నే మన్నింటి మీఁదనుం బరఁగిన బుద్ధులు గలిగి యనిశ్చయ దర్శనులమయియుండుదు మిది ప్రధా నానుష్ఠేయం బని యుపదేశింపవలయు. అశ్వ. 2—187

అనిష్టము సం. విణ. (అ. ఆ. అ.)

సమ్మతము గానిది, అప్రియము.

వ. అట్టివి దైవకృతంబులు గావున నిష్టానిష్టప్రాప్తులకుం గారణంబులు గసి గొనలేవు. శాంతి. 1-217

సీ. ...అనిష్టంబు ద్రోవను నిష్టంబు దేరను, నరుఁడు గర్మాచరణం బొనర్చు. శాంతి. 4-172

వి. అ. న.

కీడు, ఆపద.

వ. వ్యాధిశ్రమానిష్ట సంస్పర్శనేష్ట వివర్జనంబులను నాల్గిటం బుట్టు శారీరదుఃఖంబు లౌషధక్రియాది ప్రతిప్రయోగంబుల నుపశమిల్లు. అర, 1-22

అనిష్టుఁడు సం. విణ. అ. పుం.

ఇష్టము గానివాఁడు, అప్రియుఁడు.

క. ఖలు నసుర నోర్వనోపెడు, బలయుతుఁగా నెఱిఁగి కొడుకుఁ బంచితిఁగా కి,మ్మన్మల శతపుత్త్రిలుగల ధ,న్యులకైన ననిష్టుఁ డగు తనూజుఁడు గలఁడే. ఆది. 6-274

వి. అ. పుం.

విరోధి, అహితుఁడు

క. కుపథప్రవృత్తుఁ డయి వీఁ, డపనయమున నీ కనిష్టుఁ డయినను గరుణా, నిపుణుఁడవై నీ మఱఁదికి, నపరాధశతంబు సైపు మయ్య యుపేంద్రా. సభా. 2-59

అనీకము సం. వి. అ. పుం. న.

1. సేన,

శా. ...శతా, నీకుం డుద్ధతి నేఁగుదెంచె నఖిలానీకంబు నుప్పొంగఁగన్. విరా. 3-146

చ. ...కూడి నిల్చిన యనీకము నంగడ నుంచి యోధులం, గలయఁగ. శాంతి. 3-7

2. సమూహము.

వ. ఇట్లు దివిజానీకంబును, మునిలోకంబును బాకశాసనుం బురస్కరించుకొని. ఉద్యో. 1-129

అనీకిని సం. వి. ఈ. స్త్రీ.

1. సైన్యము.

ఉ. నీకుఁ బ్రియంబుగా భవ దనీకినికిం బతి నయ్యెదన్. అర 5-231

2. చమువునకు మూఁడురెట్లు సైన్యభాగము.

అక్షౌహిణిలోఁ బదియవపాలు. (2187 రథములు, 2187 ఏనుఁగులు, 6561 గుఱ్ఱములు, 10935 కాల్బురుగల సేనావిభాగము) ఆది. 1-80

చూ. అక్షౌహిణి

అనీతి సం. వి. ఇ. స్త్రీ.

దుర్ణయము, నీతిలేమి.

క. తన సవతియైన కద్రువఁ, గని వగపును మత్సరంబుఁ గదిరెడు మదితో, వినత గడున్ వేగిరపడి,యనీతినొక యందఁ మఱియ నడిచె నరేంద్రా. కల్యా. 2—299

అనీలుఁడు సం. వి. అ. పుం.

కద్రువకుఁ బుట్టిన వేయి కొడుకులలో నొకఁడు, ఆది. 2–4

అనీశ్వరము సం. విణ. (అ. ఆ. అ.)

ఈశ్వరము కానిది, ప్రభువు కానిది, స్వాతంత్ర్యము లేనిది.

తే. అన్ని తత్త్వంబులకు నమృతార్థతత్త్వ,మెక్క డది యీశ్వరంబు, ననీశ్వరంబు, సత్యపాకంబు నతిరహస్యంబు దానిఁ గనిన మృత్యుజాలము చిక్క గడవవచ్చు. అను. 4–188

అనీహ సం. వి. ఆ. స్త్రీ.

ఉత్సాహములేమి, ప్రయత్నములేమి,

వ. అనీహామానుఁడయి దైవపరుండయినవాఁడు నీటిలోని యాన పాత్రంబునుంబోలె నవసన్నుండగు. అర. 1-236

అనీహామానుఁడు సం. విణ. అ. పుం.

ఉత్సాహము లేనివాఁడు, ప్రయత్నము లేనివాఁడు.

చూ. అనీహ. అర. 1-236

అను[1] దే. స. క్రి.

(కొన్ని యెడల అన్వయమునకై దీనికిఁ బూర్వము ఇత్యర్థకమగు అని అనునది కల్పుకొనవలయును.)

1. చెప్పు, పలుకు.

వ. ...నన్ను నాకర్షించి కొలిపించికొని వీఁడె విజయం చేయుచున్నవాఁడనుచుం జూపుటయు. విరా. 1–11

క. నలువురు నాలుగు వేద,మ్ముల మంత్రంబులను బ్రహ్మముఖములు పోలెన్, వెలయంగ సంస్తుతించుచు, నలఘులు మాకభయ మభయ మని రయ్యనలున్. ఆది. 8-311

(అభయ మభయ మనిరి = అభయ మభయ మని పలికిరి)

2. ఒక వస్తువును మఱొక వస్తువుగా నిరూపించుట (రూపకము)

సీ, వచన బాణాసన వ్యక్తముక్తములైన, పలుకుల నక్కడు వాఁడి బాణతతుల. ఆది. 8-206

(తద్ధర్మార్థక విశేషణ రూపమగు 'అను' నకు హల్లు పరమైనపుడు ఉత్త్వః లోపమును గలదు)

3. నామనిర్దేశమును దెల్పును.

ఉ. శ్రీయన గౌరినాఁ బరఁగు చెల్వకుఁ జిత్తము పల్లవింప. విరా 1-1

క. ...పూర్వార్థతను సహితుఁ డరుణుఁ డనం,గా నుదయించె సుతుండు, మ,హానీతియుతుండు తల్లి కప్రియ మెసఁగన్. ఆది. 2-6

ఉ. అలును దాసియున్ సుతుఁడు నన్నవి వాయని ధర్మముల్ మహిన్. ఆది. 3-174

4. అడుగు, ప్రశ్నించు.

వ. ...తదీయ ప్రియ శిష్యుండయిన వైశంపాయను వలన వినిన కథ యగుటంజేసి తత్ప్రకారంబున నడిపెద నది యెట్లనిన. విరా. 1-43

(ఎట్లనిన = ఎట్లని ప్రశ్నించిన)

5. ప్రత్యుత్తరమిచ్చు, సమాధానమిచ్చు.

క. అని యడిగిన వైశంపా,యనుఁ డిమ్మనుజేంద్రచంద్రు నధికౌత్సు,క్యం,బున కలిమికిఁ దన హృదయం,బున గాఢాదరము భరిత ముగ నిట్లనియెన్. విరా. 1-45

(ఇట్లనియెన్ = ఇట్లు సమాధానమిచ్చెను)

6. బాంధవ్యమును పరిగణించు

క. పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రుల నరు రాజు లాజ్ఞ మిగిలిన చోటన్, శత్రులకాఁ దమ యలుకకుఁ, బాత్రము సేయుదురు నిజ శుభస్థితి పొంటెన్. విరా. 1-124

7. సందేహించు.

క. మన యింట నిచ్చ టచ్చో,టన కెచ్చటనైన నీ బృహన్నల మెలఁగం

జనియెడు మానిసితనమన్యమున కిమ్మగునట్టి చరితమున వర్తించున్. విరా. 1-254

చ. ఇది యుచితంబు గాదనక యిక్కురుముఖ్యులు సూచుచుండ దుర్మదుఁడయి వీఁడు నన్ను నవమానితఁ జేసెడి. సభా. 2-219
(ఉచితంబు గాదనక = తగదని సందేహింపక)

8. తెలిసికొను.

క. పెనుమిత్తిది పల్లంబిది, యనకుండఁగ నోలమును బయలు నొక్కటిగాఁ, గనువిచ్చుటయును మోడ్చుటయును సరిగాఁ దమము పర్వె నరిఁ దోడ్తోన్. విరా. 2-321

9. వివరించు

ఆ. అట్లుగాక యింత యననేల నీమది, తెలుఁగు గొంత యేను నెఱుఁగకున్న, దానఁగాను. విరా. 3-53

10. ఆలోచన చెప్పు.

క. బరవసముమైఁ ద్రిగర్తేశ్వరుఁ డిట్లను టుచిత మింక జననాయకుఁ డెప్పరుసున నానతి యిచ్చెను, దొర లేమని రట్ల చేయఁ దుదికార్యమగున్. విరా. 3-122

11. ప్రశంసించు.

చ. .. యి, ట్లనఁదగునయ్య యే నిచటనైనది యేటిది యింత యేటికిన్. విరా. 3-225

12. నిర్దేశించు.

క. భవదీయ ప్రార్థనచేఁ దివిరి పరమ దుష్కరములు దీర్చియయిన నుత్సవ మొనరించెద సారథ్య విధం బొకఁడనఁగ నేల యంబుజవదనా. విరా. 4-31

13. గౌరవముంచు, లక్ష్యముంచు,

క. పీనుఁగు నంటఁగ నగునే, భూనాథ తనూజుఁ డనక పుయిలోడకనన్నీ నీచవుఁబనిఁబనుపం, గా నీకుం దగునె పాపకర్మముగాదే. విరా. 4-109

14. నిందించు, ఆక్షేపించు.

క. నిన్నెఱుఁగక యేనేమే, నన్న పలుకులెల్ల మఱచి యాశ్రితరక్షా, సన్నద్ధభావ మేర్పడ, నన్నుం గృపజూడవే సనాథుఁడ నగుదున్. విరా. 4-151

క. ఒంటిమెయిఁ దాఁక నా ముక్కంటికి వశమగునె కృష్ణగాండీవుల నిట్లంటు యుడిగి తగు రథికుల, జంట గొని రణమ్ము సలుపు శత్రులు దలఁకన్. కర్ణ. 2-85

సీ. ఇట్టి క్రూరుల యింటి కిచ్చిన మునవారి నందుఁగా కట్లు దా ననుట మేలె. ఉద్యో. 3-195

15. బోధించు, తెలుపు.

తే జ్ఞాన విజ్ఞాన దృష్టి శాశ్వతిక తత్త్వఁడయ్యె నేనియు విడువరా దాశ్రమములఁ, గ్రమసమారూఢి యనునె వేసములు దీర్చి, దెలియఁజెప్పవె మోక్షవిత్తిలకజన్మ. శాంతి. 6-275

16. ఎంచు, భావించు, తలఁచు.

చ. వినుము సుయోధనాదులగు వీరు సధర్ములు గాక కార్యము, ల్గొనక మహార్థసిద్ధి యెడలుం దమ కిట్లన కన్వయంబు వర్తనమిది గాదునాక బెడిదంపుఁదనంబున బంధుకోటికి, న్మనములు నొవ్వఁగా నవగుణంబులకుం బుయిలోడ రేమియిన్. ఉద్యో. 3-261

(నాక అనక = అనితలఁపక)

చ ధరణిపు చక్కఁగట్టెదురు దక్కిపిలుందను గానియట్లుగా, నిరుగెలనం దగం గొలిచి యేమనునోయెటు సూచునొక్కొ యెవ్వరి దెస నెప్పుడేతలఁపు వచ్చునో యాతని కంచుఁ జూడ్కిసుస్థిరముగఁ దన్ముఖంబునన చేర్చుచు నుండుట నీతి కొల్వునన్. విరా. 1-129

17. మేలమాడు, పరిహాసమాడు.

క. వెఱ పెట్టిడియో యెన్నఁడు, నెఱుఁగని సీయట్టివాని కెవ్వరొకో యీ,పిఱికితన మింత యలవడఁ, గఱపిన వారనుచు శౌరి కలకల నవ్వెన. ఉద్యో. 3-57

18. దుఃఖించు.

చ. అనుచు నెలుంగు రాలుపడ నేడ్చెన. ఉద్యో. 3-119

అను² సం. అవ్య.

సమాస పూర్వకముగా నుండి తఱచు నీ క్రింది యర్థముల నిచ్చును.

1. అనంతరము, తరువాత.

అనుజన్ముఁడు (తరువాత బుట్టినవాఁడు- తమ్ముఁడు) విరా. 1-55

2. ఆశ్రయము, ప్రాపు.

అనుజీవి (ఒకరి నాశ్రయించి జీవించువాఁడు) అను. 1-152

3. సహార్థము.

అనుచరుఁడు (తోడఁ దిరుగువాఁడు. వెంట సంచరించువాఁడు) భీష్మ. 3-120

4. అనుకూల్యము.

అనువర్తనము (తగిన నడవడి) విరా. 3-41

5. వీప్సార్థము.

అనుదినము (దినదినము, ప్రతిదినము) విరా. 1-94

6. అనుగతము, ప్రాప్తము.

అన్వర్థాభిధానుఁడు (అన్వర్థము = పొందిన అర్థకము గలది) భీష్మ. 1-396

7. పునరర్థకము.

అనువచనము (అనువాదము. మఱలఁ జెప్పుట) శాంతి. 4-225

అనుద్యూతము (మఱల ద్యూతము) సభా. 2-274

8, కొన్నిచోట్ల నిరర్థకముగాఁ బ్రయోగింపఁబడును.

అనులేపనము (లేపనము, పూఁత) విరా. 3-2

అనుశాసనము (శాసనము) అర. 6-311; ఆది, 5-3

అనుంగు; అనుఁగు వై. విశే. (సం. అనుగః. త. అణుక్కన్ = దగ్గఱవాఁడు)

1. ప్రియము,

చ. కొడుకులకంటె నయ్యనుఁగుఁ గోడలి కెక్కుడు గూర్తు.
ఉద్యో. 3-187

2. ప్రియుఁడు, ఇష్టుఁడు అనురక్తుఁడు.

క. నరుఁ డనుఁగు బంటు గావునఁ బోరిగొనఁ బోర వీవు.
ద్రోణ. 5-26

చ. పతికి ననుంగులైన తగు బంధుల మిత్రుల భోజనాది సత్కృత ముల నాదరించుచు సత్ప్రతిమభక్తి విశేషసంతతో, త్థితమతివై చరింపుము.
అర. 5-319

3. ప్రియురాలు, ననుపుకత్తె.

వ, ఏను వంద యను నప్సరసఁ గుబేరుననుంగ వా సఖులు సౌరభే యియు, సమీచియు, బుద్బుదయు, లతయు ననువారలు.
ఆది. 8-153

వి.

4. మిత్రుఁడు, స్నేహితుఁడు, ఆప్తుఁడు.

వ. ఇవి మీ యన్న వోయిన పోకు లిట్లు దుర్యోధనునకు ననుంగై యుండం గళింగపతి యగు చిత్రాంగదుండు శుభాంగియను నిజ పుత్రికి స్వయంవరమహోత్సవంబు సేయించువాఁడై చాటించిన.
శాంతి. 1-28

సీ. సభ కేకవస్త్ర రజస్వల యనక నన్ తలపట్టి యీడ్చిన తప్పుఁ దనదు -తే- కొడలు సూపిన తప్పును దుష్టకష్ట,తర వచనములఁ బలికిన తప్పు ననుజు,నందు దుర్యోధనుని యందు ననుఁగునందుఁ, గాంచి దండించి తిట్టిది కల్మషంబె.
శాంతి. 1-94

(కర్ణునందు దుర్యోధనునియందు ననుజునందు- అను పాఠాంతరము సరియైనది కాదు. తలపట్టి యీడ్చినవాఁడు అనుజుఁడు దుశ్శాసనుఁడు గాని కర్ణుఁడుగాదు. దుష్టకష్టతర వచనములు పల్కినవాఁడు కర్ణుఁడు గాని అనుజుఁడు దుశ్శాసనుఁడు కాదు)

అనుఁబో దే. జాతి.

అనును బొమ్మ (నిశ్చయార్థమును దెల్పును)

క. ...పాండురాజసుతులను నిమ్మె, దిని వారి సగపాలిందగు, నమం
    బో యే నీనుగాని యది యట్లుండెన్. ఉద్యో. 3-168

అనుకంప సం. వి. ఆ. స్త్రీ.

దయ, కనికరము.

క, అనుకంపాతిశయంబునం, దన దక్షిణ నేత్రమును సుధారోచియకా,
    నను వింతలేక చూచి వదనమునం దరహాసరసము దళుకొత్తంగన్.
    ఉద్యో. 3-10

అనుకంపనము సం. వి. అ. న.

చ. ...శరణాగతానుకంపనులనంగాం బ్రసిద్ధులగు భారతవీరుల.
    ఆది. 3-10

అనుకంపనీయ సం. విశ. ఆ. స్త్రీ.

దయచూపందగినది.

వ. ఇది మదనుజీవిత యనియును, ననువ్రత యనియును, ననుకంప
    నీయ యనియుం నన్ను విడువక, నాయనుగమనంబున కొడంబడు
    మనిన. అర. 2-75

అనుకరించు సం. స. క్రి.

1. ఒకరు చేసినట్లు చేయు.

   వ. ...మొగిడియు జనంబు సంధ్యాంజలిపుటకరణంబుల ననుకరించు
       విధంబునం దర్శనీయంబులగు కుముదవదనంబులును. విరా.2-240

2. ఒకరు చెప్పినట్లు చెప్పు.

   వ. దాని నన్వేషించి యెందునుం గానక ప్రలాపించినం దత్ప్రలాపం
       బేను ననుకరించితి. అర. 2-187

3. పోలు, సాటివచ్చు, పురుడించు.

   తే. కవిసి వేసిన గక్కువ గద యమర్చి, యాంగి వజ్రప్రహారంబు
       ననుకరింప, ద్రుపదనందనుం డడిచిన, దునియ లయ్యెం, బలక
       రెండవ వాటునం బగిలె శిరము. భీష్మ. 2-194

వ. అస్త్రశస్త్రపాతంబులం గ్రమ్మ్మరుధిరమ్ముల గైరికనిర్ఘరంబుల తోడి ధరాధరంబుల ననుకరించు నవియు. కర్ణ. 2-227

వ. అంగుళీయక రుచులడర నెఱిం జాఁగిపడియున్న బాహుదండంబుల పలన నురగ నివాసంబుల ననుకరించు తలంబులును. విరా. 3-236

అనుకర్మ్మఁడు సం. వి. ఉ. పుం.

ఉష్మపులలో నొకఁడు దేవతలయందు పితరులుగా నిర్దేశింపఁబడిన వారిలో నొకఁడు. అను. 8-192

అనుకారము సం. వి. అ. పుం.

అనుకరించుట, సామ్యము, పోలిక.

వ. తరణి కిరణానుకార పారంగతంబులగు నారాచంబులు తదీయాంగఁబుల నిలుపం దొడంగిన, విరా. 5-148

వ. భీముఁడు వాని హీనసత్త్వంగా నెఱింగి సురహస్తిహస్తానుకారంబులైన సవ్యదక్షిణ హస్తంబుల నమ్మనుజకంఠకు కంఠప్రదేశంబులు వట్టికొని, ఆది. 6-301

అనుకారి సం. విశ. న్. న. (న్-ణీ-న్)

అనుకరించునది, పోలునది.

ఆ. ... తేజరిల్లు దివిజనగము, గమలకర్ణికానుకారియై కాంచన, మణిమయత్వమహిమ మహితమగుచు. భీష్మ. 1-21

అనుకీర్తనము సం. వి. అ. న.

కీర్తనము, చెప్పుట.

వ. రాజవంశానుకీర్తనంబును భారత వంశానుకీర్తనంబును. ఆది.1-32

అనుకూలత సం. వి. ఆ. స్త్రీ.

హితము, ఇష్టము,

చ. ...యతెఱంగున నెఱి నెఱుంగఁజెప్ప ననుకూలత వారలయందుఁ దద్దగ,ల్గిపఁ దెలి వగ్గలింప నెఱిఁగించె. మౌస. 7

అనుకూలము సం. విణ. (అ. ఆ. అ.)

1. సహాయమైనది.

వ. మీ తలంపునకు దైవం బనుకూలంబు గావుత. విరా. 1-57

2. అనుగుణమైనది, సరిపడునది.

ఆ. హరుల హేషితములు ననుకూల వాయు సం,చారములును మనకు జయము కలిమిఁ దెలుపుచున్నయవి, విరా. 4-188

3. హితము, ఇష్టము.

క. తన వచ్చిన కార్యము మన, మనుకూలము సేయకున్న హరి యలుక మెయిన్. ఉద్యో. 4-134

(అనుకూలత- అని కొన్ని ప్రతులు)

అనుకూలుఁడు సం. విణ. అ. పుం.

1. సహాయుఁడు, తోడ్పడువాఁడు.

వ. శాంతుండుగాని విప్రుండును, తేజస్విగాని రాజును, దక్షుండుగాని వైశ్యుండును, త్రివర్ణానుకూలుండుగాని శూద్రుండును నిందం బడయుదురు. సౌప్తి. 1-48

2. తగినవాఁడు.

తే. కోరి జనపతి దన కూర్మి కూఁతుఁ జూచి, గుణవయోరూపములఁ గనుకూలుఁడైన, భర్త నెమ్మెయి దీనికిఁ బడయువాఁడ, నొక్కొ యని. అర. 7-178

3. ఇష్టుఁడు.

వ. పాండవాగ్రజు తలంపున కనుకూలుండై యాఖండలుండు. స్వర్గ. 2

అనుకృతి సం. వి. ఇ. స్త్రీ.

అనుకరణము, పోలిక.

చ. భ్రుకుటి లలాట దేశమునఁ బొల్చెఁ ద్రికూటతటి త్రిమార్గగా,నుకృతి. సభా. 2-51

అనుక్రమణిత సం. వి. ఆ. స్త్రీ.

విషయసూచిక.

వ. ఆదిపర్వంబున ననుక్రమణికయును. ఆది. 1-164

అనుక్రోశము సం. వి. అ. పుం.

దయ, కనికరము, జాలి.

వ. పౌరజనానుక్రోశంబునం దనుక్రోశపరుండనై వాని విడిచితి
అర. 3-67

అనుగతము సం. విశ. (అ. ఆ. అ.)

1. అనుసరింపఁబడినది, వెంబడింపబడినది.

శా. ఆరూపం బవికార మాభుజబలం బత్యంత నిర్గర్వ మా, శూరత్వం బు దయారసానుగతము. విరా. 2-209

2. పొందఁబడినది.

క. ధని యధనుఁడు రూపసి యౌవ్వనివాఁడు వివేకి మూఢభావుఁ డరోగుం, డనుగతరోగుఁ డనక యంగన పతిఁ బాటింపవలయుఁ గామధ్వంసీ... అను. 5-295

క. సత్య క్షమాదమంబులు, నిత్యపదంబునకు నెక్కు నిచ్చెన యవి సంగత్యనుగతములు సత్సాంగత్యం బటుగాన ముఖ్య కార్యము సుండీ. శాంతి. 5-556

అనుగతి సం. వి. ఇ. స్త్రీ.

1. అనుకరించుట, వెంబడించుట.

క. మీ యనుగతి మాకు నభిప్రాయము. అర. 1-8

2. పొందుట, ప్రాప్తి.

ఉ. ...మిత్రకోటి లోకానుగతిన్ విమోహపద మందదు.
శాంతి. 5-560

అనుగతుఁడు సం. విశ. అ. పుం.

1. అనుసరింపఁబడినవాఁడు, వెంబడింపఁబడినవాఁడు.

వ. అజ్ఞాతశత్రుం డనుజవర్గానుగతుండై మరలె. భీష్మ. 1-161

2. అనుసరించువాఁడు, వెంటనుండువాఁడు.

క. అనుగతుఁ డగు శిష్యునకుం, దన సుతునకు....దగ నెఱిఁగించు నది. అను. 2-95

అనుగమనము సం. వి. అ. న.

వెంబడించుట (కూడఁబోవుట) వెంటవచ్చుట,

క. వినయముతో గేల్మొగుచుచు, నమగమనం బుడుగ శరుగ నాతం డును నిర్జనమగు ప్రదేశమునకుం, జని యొక వటవిటపి నీడఁ జదికిలబడియెన్. అశ్వ. 1-48

క. కావునఁ బతి యనుగమనం, బే విధమున విధువఁ దగవె యొత్తె నను మోహావేశముఁ బొందక ధర్మావస్థితి సలుపవలదె యవ హిత బుద్ధిన్. అర. 7-288

వ. మా యనుగమనంబున కొడంబడవలయు. అర. 1-7

అనుగమము సం. వి. అ. పుం.

అనుసరణము.

ఉ. ...దేవ మంత్రి మంత్రానుగమం బొనర్పఁగఁ బ్రియం బెసలార వరించెఁ జారుపద్మానన దేవసేనఁ గరియానఁ గరగ్రహణ ప్రయుక్తితోన్. అర. 5-287

అనుగమించు సం. స. క్రి.

1. అనుసరించు, వెంబడించు.

తే. అక్రూరాతుండు సన వాని ననుగమించి, వెన్ను రుచిర దేహము పడియున్న చోటు, సేరి తెలియంగఁ జూచి మూర్ఛిల్లి పుడమిఁ, బడియెఁ గవ్వడి యనుచరు లడలుపొంద. మౌస. 162

2. కూడఁబోవు, సహగమనము సేయు.

వ. అన్నిలింపవందనీయుండు దానును జొచ్చి యచ్చటనుండి పతుల ననుగమింపవలసిన యంగనలు గంగాతోయంబులం గ్రుంకుటకు రండనిన. ఆశ్ర. 2-127

వ. కావున నీవును బ్రియాసంగమంబయిన యప్పుడ పంచత్వం బొందెదుమని నీ ప్రియయు నిన్ను ననుగమించునని పాండురాజు నకు శాపంబిచ్చి. ఆది. 5-52

3. పొందు,

వ. గరుడుని గతి నన్య విహంగంబు లనుగమింప నోపని యట్లు మాన వులు వీని వీర్యంబు ననుగమింప నోపరు. సభా. 1-157

శ్లో. అస్య వీర్యవతో వీర్యం నానుయాస్యంతి పార్థివాః,
పతతో వైనతేయస్య గతి మన్యే యథా ఖగాః,సం.భా. సభా.19-8

అనుగమ్యమానుఁడు సం. విణ. అ. పుం.

వెంబడింపఁదగుచున్నవాఁడు, వెంబడింపఁబడినవాఁడు.

వ. గరుడుండు తనకు నురగ భోజనత్వంబు సురపతి చేతం బడసి తదనుగమ్యమానుండై యురగుల యొద్దకు వచ్చి. ఆది. 2-118

అనుగలము వై. విణ. (సం. అనుకూలము)

1. ఇష్టము, అనుకూలము.

క. అని యప్పురి దెస సెప్పినఁ, జని యాతం డతనిఁ గాంచి సముచిత భంగిన్, వినిపించె రాజధర్మున, కనుగలమగు సఖుఁడ నని యు నతని పనుపునన్. శాంతి. 3-438

అనుగీత సం. వి. ఆ. (స్త్రీ).

ఉత్తర గీతలు, తరువాతఁ జెప్పిన గీతలు.

వ. భీష్ముని మరణానంతరము ధర్మజుఁడు రాజ్య మేలుచుండ శ్రీకృష్ణుఁ డర్జునున కెఱిఁగించిన యధ్యాత్మ విద్యావిషయము లగు వాక్యములు. ఆది. 1-32

అనుగుణము సం. విణ. (అ. ఆ. అ.)

తగినది, అనుకూలమైనది.

వ. అయ్యవసరంబున వారందఱు మహోద్భుతంబంద వారి వారికి నయ్యై వేషంబుల కనుగుణంబులగు నంబరాభరణ మాల్యా ద్యుపకరణం బులు సన్నిహితంబులయినం జూచి సంతసిల్లి. విరా. 1-184

అనుగృహీతము సం. విణ. (అ. ఆ. అ.)

అనుగ్రహింపఁబడినది; ఉపదేశింపఁబడినది.

వ. ఆమ్మనుజపతి యమ్మునిపతితో మహాత్మా. భవదనుగృహీతంబు లైన యివ్వాక్యంబులు హర్షంబు నావహించె శాంతి. 1-335

అనుగోప్త సం. వి. ఋ. పుం.

ఉపప్లవులలో నొకఁడు, దేవతలయందు పితరులుగా నిర్దేశింపఁబడిన వారిలో నొకఁడు. అను. 3-192

అనుగ్రహము సం. వి. అ. పుం.

అనుగ్రహించుట, దయచూపుట. ప్రసాదించుట (అహితమును దొలఁగించి హితమును జేకూర్చుట)

వ. తదనుగ్రహంబునఁ బాండవాగ్రజుం డున్న యునికిన సన్న్యాసి రూపం బలవడి ధాతుపట దండకమండలు కలితమూర్తియయ్యె. విరా. 1-184

అనుగ్రహించు సం. స. క్రి.

1. ప్రసాదించు. దయతో నిచ్చు, దయతో నుపదేశించు.

వ. ఆ భరత వంశంబునందు ఖడ్గ సంప్రదాయంబు గలిగివచ్చె నొక ముని యనుగ్రహింప ద్రోణుం డధిగమించి కృపున కిచ్చె. శాంతి. 3-449

వ. మన్మథ మథనుండు మంత్ర స్వరూపం బనుగ్రహించె. ద్రోణ. 2-374; శాంతి. 5-160; అశ్వ. 2-96.

2. దయతోఁ జూచు.

ఆ. తలఁపఁ బాండవులును ధార్తరాష్ట్రులు నీకు, నొక్కరూప భక్తి యుక్తిఁ జాల, నీవు నన్ను మాననీయుఁడు గాఁగ ననుగ్రహించి తగఁ బరిగ్రహింపు. ఉద్యో. 1-96

వ. అని శాపంబిచ్చి పదంపడి యనుగ్రహించి భవదీయ వంశజాతుం డయి యజాతశత్రుండను పెంపు గలిగి యుధిష్ఠిర నామధేయుం డైన యొక్క సత్పురుషుని సందర్శనంబున దురితంబులఁ బాసి పుణ్యలోకంబు వడయువాఁడ వనిన. ఉద్యో. 1-201

అనుచరణము సం. వి. అ. న.

1. ఆచరించుట, ఒనరించుట.

సీ. పురుషోత్తముం డెల్ల భువనంబులును దాన, యఖల భూతాత్మకుండై విహార, లీల విచేష్టించు నీ లోకముల మాయ, దొట్టియొక్కొకమరి పుట్టి పెరిగి, కర్మానుచరణముల్ గైకొని వర్తించు. ఉద్యో. 2-318

2. అనుసరించుట.

వ. వాసుదేవానుచరణ పరాయణులగుచు వర్తించిన సాత్యకి కృతవర్మాది యాదవుల నవలోకింపుము. స్వర్గ. 59

అనుచరత్వము సం. వి. అ. న.

సేవ.

ఆ. ...భూమి, సుర నృపాల వైశ్య శూద్రులకును, నధ్యయనము బలసమగ్రత వాణిజ్య, మనుచరత్వ మధికధనము లరయ
అను. 3-272

అనుచరించు సం. స. క్రి.

కొల్చు, సేవించు.

ఆ. ఒరులఁ గొల్చి తిరుగ వెరవులేని, యట్టి నీవు విరటు నెట్టి చందంబున, ననుచరించువాఁడ వధిప చెపుము. విరా. 1-67

ఆ. మత్స్య విషయ రాజ్య మహిమకు యుక్తుఁడు, గాఁ దలంచెనేని గారవమున, నట్లచేసి భక్తి ననుచరింతు నమాత్య, సుత సుహృద్భటార్యయుతము గాఁగ. విరా. 1-188

అనుచరుఁడు సం. విణ. అ. పుం. (అ. ఈ. అ.)

1. సహాయుఁడు.

వ. గురుకృపాశ్వత్థామ... వికర్ణులు నేకోద్యోగంబునం దను తమయనుచరులైన యోధవీర సహస్రంబులతో రథంబులు దోలికొనిచని. భీష్మ. 3-120

2 భృత్యుఁడు.

క. నా యనుచరులం దెవ్వఁడు, మీ యెడ భయభక్తి లేక మిగిలి మెలఁగెనే, నా యధముని దండితుఁగాఁ, జేయుదు నతఁ డెంతయుం బ్రసిద్ధుం డయినన్. విరా. 1-201

అనుచారిక సం. విణ. స్త్రీ. (అ. రికా. అ)

పరిచారిక.

క. తన తలసీర యరసి య, వ్వనితారత్నంబు వినయ వైభవము సతీ, తనువొందిన చందంబునఁ, జనియెం గేకయసుతానుచారి కలబడిన్. విరా. 1-306

అనుచారిణి సం. విణ. ఈ. స్త్రీ.

పరిచారిక.

క. మును నీ వెచ్చో నిలుతే, పని మెయి వర్తిల్లు దనినఁ బాంచాలిక నే, ననుచారిణినై తగఁ బంచిన గరువపుఁ బనులు నేర్చి చేయుదు నందున్. విరా. 1-108

అనుచితము సం. విణ. (అ. ఆ. అ.)

ఉచితము కానిది, కూడనిది, అయుక్తము.

క. నీకుఁ దగు పదవి యిచ్చెద... హయశిక్షకుఁడవగు, నా కొలఁదియె యిట్లు పలుకు టనుచిత మరయన్ విరా. 1-265

అనుచు దే. స. క్రి. (అంచు, అన్చు, అనుపు, అన్పు, అంపు)

1. పోవునట్లుచేయు, పంపు.

వ దుర్యోధన దుశ్శాసన కర్ణ శకుని సైంధవ ప్రముఖం బగు దుష్టలోకంబు నధోలోకంబున కనుచు నంతకు మదీయాంతరంగంబు చింతాభర భుగ్నంబును నవమాన పంకమగ్నంబును గోపోద్విగ్నంబును నై వేగిరపడుచున్నయది. విరా. 2-235

క. ...వృద్ధాంగవలం దోడుగ నప్పుడ, పనిచి యనిచితివి జనంబుఁ బ్రస్తుతి సేయన్. ఉద్యో. 4-276

2 సాఁగనంపు.

చ. ...దారుక సారథియైన దివ్య కాంచన రథమెక్కి యాతుణము సాత్త్వత కుంజరుఁ డేగె భక్తి నాతని ననిచెన్ యుధిష్ఠిరుఁడు దమ్ములు దానును బాదచారులై. సభా. 2-28

(అరుగు = ప్రేర అనుచు)

అనుజ సం. వి. ఆ. స్త్రీ.

చెల్లెలు- తన తర్వాత బుట్టినది.

అ. ...కొంద, అకట సింధురాజు ననుజ మగనిఁ, దునిమి తేటి రాజ్య మని పల్కుదురు. స్త్రీ. 1-121

అనుజన్మ సం. వి. న్. పుం.

తమ్ముఁడు- తరువాతఁ బుట్టినవాఁడు.

చ. ...అచ్యుతానుజన్ముని దలపడ్డ నాతనికి మించి వృకోదరుఁ డన్నరేంద్రు నేసిన... ద్రోణ. 5-90

(జన్మని ... ముంచి వృకోదరు- అని పాఠాంతరము)

అనుజన్ముఁడు సం. వి. న్. పుం.

తమ్ముఁడు- తరువాత బుట్టినవాఁడు.

క. ...ధర్మతనూజుం, దనుజన్ముల దెసఁ జూచిన, ననిలసుతుం డిట్ల నియె నాతని తోడన్. విరా 1-55

అనుజాతుఁడు సం. వి. అ. పుం.

తమ్ముఁడు- తరువాతఁ బుట్టినవాఁడు.

వ. యుధిష్ఠిరానుజాత సిష్ఠురభల్లభజ్యమాన బలవదరాతి ఖరాస్త్రనిస్వనంబుల వలనను. విరా. 5-60

(అనుజాతి- అపపాఠము- 'అనుజు' అని కొన్ని ప్రతులు)

అనుజీవి సం. విణ. (న్. నీ. న్)

1. ఆశ్రయించి జీవించువాఁడు.

క. అది తరువు విడిచి పోవక, హృదయంబున భక్తి పేర్మి నెండను

గాలిన్, బెదరక ధృతివై నయ్యెడఁ, గదలకయుండె ననుజీవి
గౌరవ మెసఁగన్. ఆను. 1-152

వి. న్. పుం.

2. సేవకుఁడు, భృత్యుఁడు.

చ. ... మాటల చందము సూడ మీరు డస్సిన యటు లున్నవార
లను జీవులు లేరు తొలంగి నేటి మాత్ర నిలువుఁ డెల్లి పైకొని
యరాతుల గెల్తుము లావు వచ్చినన్. కల్యా. 2-83; ఆశ్ర. 2-84

అనుజీవిత సం. వి. ఆ. (స్త్రీ).

ఆశ్రయించుకొని జీవించునది.

వ. కావున నిది "మదనుజీవిత యనియును, ననువ్రత యనియు,
ననుకంపనీయయనియు నన్ను విడువక, వా యనుగమనంబున,
కొడంబడు" మనిన నట్ల చేయుదుఁ; బ్రాణ సమానవైన నిన్నేల
విడుతు, నోడకుండుమని నలుఁడు తన దేవి నాశ్వాసించుచు.
అర. 2-75

అనుజుఁడు సం. వి. అ. పుం. (అ. ఆ. అ.)

తమ్ముఁడు, తరువాతఁ బుట్టినవాఁడు

క. అను పలుకులు కర్ణ రసాయనము లగుడు నయ్యుధిష్ఠి రానుజుఁడు
ముదంబున దేలి. విరా. 2-361; సభా. 2-102

అనుజ్జ్వలము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశింపనిది, అప్రకాశమైనది.

సీ. కాళ్ళఱొప్పిద మాఁడుకట్ట నుజ్జ్వలము చేయంగ. విరా. 1-228

అనుజ్ఞ సం. వి. ఆ. (స్త్రీ).

అనుమతి, ఇయ్యకోలు.

ఆ. ఎవ్వరేని యింటి కెద్దియే నొకటికి, నన్నుఁ బంపఁ దగునె నిన్ను
నాఁడ, కొలుచు నెడ ననుజ్ఞ గొనవె నీచములగు, పనుల కేను
జాల కునికి సెప్పి. విరా. 2-96

అనుజ్ఞాతుఁడు సం. విశే. అ. పుం.

అనుమతి యీయఁబడినవాఁడు.

వ. అనిన విని సంజయుండు... భీమార్జున నకుల సహదేవ సాత్యకి ద్రుపద విరాటుల నీక్షించి "మీ యందఱచేత ననుజ్ఞాతుండనకదా పోయి వచ్చెద..." యనుటయు. ఉద్యో. 1-361; అను. 5-468

అనుజ్ఞానము సం. వి. అ. న.

సమ్మతి, అంగీకారము.

క. దీనికి ధృతరాష్ట్రు ననుజ్ఞానము వడయుదును మనకు సమకూరు ధరిత్రీనాథ భవదభిప్రాయానుగుణైశ్వర్య మతిశయంబునఁ బ్రీతిన్. సభా. 2-100

అనుతాపము సం. వి. అ. పుం.

1. తాను చేసినది తప్పని యెఱింగి దాని గూర్చి పిదప వగచుట, పశ్చాత్తాపము.

వ. అనిన ధృతరాష్ట్రుండు... బలవంతుల తోడి విగ్రహంబు పరిహరించుట లగ్గు నా వచనంబు ధర్మోపేతంబు దీని నతిక్రమించి యనుతాపంబు సేయక యిప్పుడు జూదం బుడిగి యెప్పటియట్ల యుండుట కార్యం బనిన విని దుర్యోధనుం డతని కిట్లనియె. సభా. 2-148

2. పరితాపము, పరివేదనము.

ఆ. నీకు వృద్ధసేవ లేకున్కి యిప్పుడు, నాకు, దెల్లమయ్యెఁ బ్రాకటముగఁ, గోపమును మనోనుతాపంబుఁ బొందుచో, ధీరు డవుడ యుడుపనేరవలదె. అర. 6-33

అనుత్తమము సం. విశే. (అ. ఆ. అ.)

1. మిక్కిలి యుత్తమము, దేనికంటె శ్రేష్ఠము లేదో అది.

క. అనుత్తమంబయిన యిమ్మహోత్సవము పఠించిన వినినవను వ్రాసిన శ్రీయును నాయువుఁ బెంపుఁ బేరు నొసఁగు జనులకున్. శాంతి. 2-59

2. ముఖ్యము, అవశ్యాచరణీయము.

క. అన విని గృహస్థునకు నే,షని ముఖ్యం బనియె గిరిజ పశుపతి నీ,జన కారాధన మతనికి, ననుత్తమంబైన ధర్మమని నిరూపించెన్.
అను. 5-85

అనుత్తరము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి శ్రేష్ఠము.

క, గురు శుశ్రూషకులును సత్యరతులు శమ దమ వినిర్మలాత్ములు దుర్భృత్య రహితులును నిల్తు రనుత్తరమగు నచ్చోట గోప్రధాన పరులతోన్.
అను. 2-467

అనుత్సాహము సం. వి. అ. పుం.

ఉత్సాహము లేమి.

మధ్యాక్కర...తత్సిద్ధి, యలయక యుత్సాహవంతుఁడు వడయు నట్ల నుత్సాహ, మొలసి దైవపరుఁ డడి వడయంగను నోపునె యెందు.
అర. 1-234

అనుత్సాహి సం. విశే. న్. పుం. (న్-సీ-న్)

ఉత్సాహము లేనివాఁడు.

తే. నేను కయ్యపు శకునంబు లెన్నియేనిఁ, గంటి నీవనుత్సాహివి గాఁగవలదు.
ఉద్యో. 3-41

అనుదాత్తత సం. వి. అ. (స్త్రీ).

నైచ్యము, నీచభావము.

ఉ. ఖాండవ మేర్చె...మహానుభావుఁ డీ,తం డొక మర్త్యుఁ జేరి యనుదాత్తత నెమ్మెయిఁ గొల్చువాఁడొకో.
విరా. 1-85

అనుదాత్తము సం. వి. అ. పుం.

నీచైస్స్వరము, ఉదాత్తానుదాత్త స్వరితములలో రెండవది. ఉచ్చారణసాధనములగు తాల్వాది స్థానముల యధోభాగమున ఉత్పన్నమగు అచ్చు.

వ. ఒక్కనాఁడు బలి యను రాజు గంగాభిషేకార్థంబు వచ్చిన వా డయ్యింధన బంధనంబున నుండియు యుదాత్తానుదాత్తస్వరిత ప్రచండ స్వర భేదంబు లేర్పడ సలక్షణంబుగా వేదంబులం జదువుచుఁ దరంగఘట్టనంబునం దన యున్న దరిం జేరవచ్చిన వానిఁ దీరంబుఁ జేర్చి. ఆది. 4-230

"నీచై రనుదాత్తః" - పాణిని అష్టాధ్యాయి.

శ్లో. "ఉదాత్త శ్చానుదాత్తశ్చ స్వరితశ్చ త్రయః స్వరాః"

ప్రయత్న ప్రేరితో వాయు ర్యత్రోర్ధ్వ భాగే ప్రతిహతో౽చం నిష్పాదయతి స ఉదాత్తః. ఏవ మధో నిష్పన్నో౽చ్ అనుదాత్తః, తాల్వాదిషు సభాగేషు స్థానేషు నిష్పన్నో౽చ్ అనుదాత్తః" సిద్ధాంత కౌముది.

అనుదినము సం. వి. అ. న.

ప్రత్యహము. ప్రతిదినము

ఆ. ...గుత్తములకు వలయు, తెలుఁగు లెల్లఁ జాల నెఱుఁగుదు రూపుగా నరయ నేర్తు వాని ననుదినంబు. విరా. 1-94

అనుదీప్తము సం. విశ. (అ. ఆ. అ.)

వెలిగింపఁబడినది.

వ దీపమున ననేకములగు దీపములు పరంపరానుదీప్తాకృతులై వ్యాపించు చందమున. శాంతి. 6-97

అనుద్యూతము సం. వి. అ. న.

రెండవ జూదము, పునర్ద్యూతము.

వ. కావున వారల ననుద్యూతంబునఁ బరాజితులం గావించి విరళదేశ నిర్వాసితులం జేయుట కార్యంబనిన ధృతరాష్ట్రుం డొడంబడి యప్పుడ యనుద్యూతార్థంబు ధర్మనందనుం దోడి తేరం బ్రాతి కామిం బంచిన. సభా. 2-274

అనుద్వేగము సం. వి. అ. పుం.

అవ్యాకుల చిత్తత, మనస్స్వాస్థ్యము.

క. స్వాగతమే మీ యిద్దఱ, యాగమనంబునకు హేతు వగు కోర్కి-
యను,ద్వేగఁబున నెఱిఁగింపుఁడు, వేగమ యొడఁగూర్తు నెల్ల-
విధముల దానిన్. ద్రోణ. 2-362

అనుధావ్యమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

తఱుమఁబడుచున్నవాఁడు.

వ. అన్నగరంబు రాజునర్థంబు ముచ్చిలికొని ముచ్చులారెకుల చేత
ననుధావ్యమానులై మాండవ్య సమీపంబునం బాఱి యయ్యాశ్ర-
మంబులో డాఁగిన. ఆది. 4-261

అనునయము సం. వి. అ. పుం.

1. ఓదార్పు, ఊఱడించుట.

ఉ. ఖేదము దక్కు మీఁతుణమ కీచకు దండితుఁజేసి నీకు నా,హ్లాద
మొనర్తు నేనని నయంబునఁ గేకయ రాజపుత్త్రి య,త్యాదర
వృత్తితో ననునయం బొనరించిన నయ్యసత్యసం,వాదిని పూన్కి
పాండుసుత వల్లభ యాలము సేసి యిట్లనున్. విరా. 2-160

2. ప్రార్థనము, బతిమాలుట.

వ. అర్ధశౌర్ణపతికి విందు పెట్టి కట్నంబు లిచ్చి యతని యనునయా
లాపంబులు గైకొని యనిచి పుచ్చిన. ఉద్యో. 4-391

వ. తానును శత్రుఘ్నుఁడును రామానునయార్థంబు చిత్రకూట
శైలంబున కరిగి. అర. 6-308

3. విన్నపము, విజ్ఞాపనము.

చ. కినుకయు మాను మేలె మునికిం గుపితత్వము శాంతవృత్తి నా,
యనునయ మాదరింపు వినుమల్పతపంబులచేతఁ గోలుపోదు నె.
ఆశ్వ. 3-85

అనునయించు సం. స. క్రి.

1. ఊఱడించు.

చ. భీమసేను దెస మరలి చూచి సాంత్వన వచన సమేతంబుగా
నతనిం గౌఁగటం జేర్చి యనునయించి. విరా 1-178

2. బతిమాలు.

వ. అని మఱియు ననేక ప్రకారంబుల దివాకరు ననునయించి యెట్లును గ్రమ్మఱింపనేరక. అర. 7-334

తే. అనిన ధృతరాష్ట్రుఁ డాపగాతనయు భక్తి ననునయించి రాధే యునిఁ గినిసి... ఉద్యో. 1-255

3. సంభావించు, ఆదరించు.

వ. ఆ భుజంగపతి బాంధవులు దదీయ పత్నీ పుత్ర సహితంబుగా నమ్మహీసురవరు పాలికిం జనుదెంచి మృదుమధుర వాక్యంబుల ననునయించి. శాంతి. 6-568

అనునీతుఁడు సం. విణ. అ. పుం. (అ. ఆ. అ.)

అనునయింపఁబడినవాఁడు.

చ. ...అజాతశత్రుఁ డూర్జితుఁ డజితుండు నీ సుతులు సేసిన యెగ్గు దలంప డాతనిన్, ధృతి ననునీతుఁ జేయుము. అర. 1-51

అనుపగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పొందనివాఁడు.

మ. నవతాదూర పురాణతానుపగతావానాత్వ సంశోభితా-
విరా. 4-275

అనుపము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపమానము లేనిది, సాటిలేనిది

క. వినుఁ కొడుకు గొన్న వేఁదుల కొని కొట్టిన తిండి కాఁడు కటిలుం డతఁ డా, జనపతి చందము ధర్మజు, ననుపమశీలంబు నెఱుఁగు దది యట్లుండెన్. ఉద్యో. 1-56

అనుపమానము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపమానము లేనిది, సాటిలేనిది.

తే అనుపమాన భోగములకు నాస్పదంబు. విరా. 2-52

అనుపమానుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

సాటిలేనివాఁడు, అద్వితీయుఁడు.

సీ. నారాయణుం డవ్యయుఁడు...యజరామరు ననుపమాను,
శాంతి. 4-81

సం. విణ. (అ. ఆ. అ.)

పోల్పఁబడనిది, సాటిలేనిది.

చ. అనినఁ బతివ్రతాతిలక మాతని కిట్లను నయ్య మత్ప్రియుం, డనుపమితక్షుధాచలితుఁడై చనుదెంచిన. అర. 5-14

అనుపముఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అద్వితీయుఁడు, సాటిలేనివాఁడు.

క. విను మనఘ యింక సుకృతంబునకుం జోరదుష్కృతంబు పొంతకుఁబోనే, ననుపము నచ్యుతు నవ్యయు, ననంతుఁ గొందెద ననామయత నవ్విష్ణున్. శాంతి. 5-405

అనుపమేయము సం. విణ. (అ. ఆ. అ.)

పోల్పరానిది, సాటిలేనిది.

ఆ. తనదు బాలబింబ మనుపమేయ ప్రభా, పటల జటిల గగన భాగ మగుచు, నుల్లసిల్లి జగము లెల్లను విలసిల్లఁ బూర్వశిఖరి మీఁదఁ బొడిచె నినుఁడు. ఉద్యో. 2-114

అనుపయోగ్యము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపయోగింపఁదగనిది, ఉపయోగమునకు రానిది, అనుభవింపఁదగనిది.

వ. కాపురుష లక్ష్మీవిలాసంబునుంబోలె ననుపయోగ్యంబును.
విరా. 2-325

అనుపాధికము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపాధిరహితమైనది.

క. నలునకును రవికిని శశాంకునకును గ్రహతారకములకును తేజం బెవ్వని వలన నావహిల్లెడు, ననుపాధిక తేజుఁ గొల్తు నవ్విశ్వాత్మున్. శాంతి. 4-221

అనుపాల్యము సం. విణ. (అ. ఆ. అ.)

పాలింపఁదగినది.

మ. ఈ త్రిలోకములు నస్మద్బాహువజ్రానుపా,ల్యము తే నింద్రుఁడ ఆది. 7-278

అనుపు దే. స. క్రి. అన్పు

1. అనుచు, పంపు.

క. అనుటయు ననఘా తెలియ, న్వినుమ మిది నా తోడ సాళ్వవిభునకు నేఁ గూ,ర్చినదాన నతని పాలికి, ననుపుము నన్ననినఁ గాదె యని చిఱి మగుడన్. ఉద్యో. 4-303

ఆ. సమర మరణ మొండె విమల తపమునకుఁ, జొచ్చి యందు నిలిచి చచ్చుటొండె,వలయు నస్మదీయ కుల ముఖ్యు లిట్టుల, నడపి రనుపు నన్ను నడవి కవఘ. ఆశ్ర. 1-27

2. వీడ్కొలుపు.

తే. అతని దీవించి నీవు పొమ్మ చటి కేము, నరుగుదెంచెదమని ప్రీతి ననుప నరిగి ఉద్యో. 3—146

3. సాగనంపు

క. మును పాంచాల విభుని వీ,డ్కొని ధర్మజు భీము నరు నకులు సహాదేవుం, గని యనుమతుఁడై యందఱు, ననుపఁగ మన్ననలు వడసి యరిగెం బ్రీతిన్, ఉద్యో. 1-61

తే. నీవు చక్కనిదానవు నెలఁత ధైర్య, రహితచిత్తులు మగవారు రాజు దీనిఁ, దలఁచి భయమంది నిన్ను నీ వలచునెడకు, నరుగు నట్లుగఁ బ్రార్థించి యనుపు మనియె. విరా 3-59; ఉద్యో. 1-47

అనుపూర్వము సం. అవ్య.

అనుక్రమము, వరుస (ఒకరి తర్వాత నొకరు)

శా. ...రంగ మధ్యమున నంతన్ నిల్చి రుదగ్రద్యుణ, శ్రేణీరమ్యులు ధర్మజ ప్రముఖులై జ్యేష్ఠానుపూర్వంబుగన్. ఆది. 6-10

అనుపేక్ష సం. వి. ఆ. స్త్రీ.

ఉపేక్ష లేకపోవుట.

గాథసర్వానుపేతా-. సౌ. ప్తి. 1-240

అనుపోష్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పోషింపఁబడువాఁడు, ఒకని యాధారముచే జీవించువాఁడు, ఆశ్రయించి బ్రదుకువాఁడు.

క. అనఘా నీ ప్రస్తవమున, నని నీల్గిన వీరభటుల యనుపోష్యుల నెల్లను బ్రోతె భోజనాచ్ఛాదనముల వారలకు నెమ్మి దఱుఁగక యుండన్. సభా. 1-40

అనుప్రమోది సం. విణ. (న్. నీ. న్)

సంతోషించువాఁడు.

మాలిని. మదవదసురభేదీ మానసానుప్రమోదీ· స్త్రీ. 1-189

అనుబంధము సం. వి. అ. పుం.

1. సంబంధము.

వ. వారలు దూరంబు సని యొక్క విపులవటముఁ బొంత విశ్రాంతి వొంది నీ నందనువలనికిం జనిన హృదయంబులతోఁ దదీయ కార్య చింతాభరంబు పట్టుకొనఁ దదనుబంధ సంభాషణంబులు సేయు చుండి రక్కడ. కల్య 2-46

2. కట్టు, బంధము.

ఆ. మూత్రమునఁ బురీషమున నూనుచును గర్భమునఁ బ్రవర్ధనమ్ముఁ బొంది వెడలి, సంతతానుబంధ సంసార దుఃఖనిర్మగ్నుఁ డగుచు నుండు మానవుండు. శాంతి. 4-292

3. సంసార బంధము.

క. ఆ పూర్ణ తేజు డపగత, పాపుఁ డపాకృత భవానుబంధుఁడు. ఆది. 2-161

4. యోగము, కూడిక.

చ. వినుము జరానుబంధమున వెంద్రుక తండముఁ బండ్లు వీనులుం, గనుఁ

గవయున్ జరం బొరయుఁగాని యొకప్పుడుఁ దృష్ణ జీర్ణగాదు.
అను. 1-147

క. అది సర్వదోషముల కాస్పద మది దురిత క్రియానుబంధంబుల కున్, మొదలు. అర. 1-25

అనుబంధించు సం. అ క్రి.

అవ్యవధానముగాఁ జేరు, అనుస్యూతమగు.

వ. వేలులను బంధించు మేలు లట్ల కీళ్ళును ననుస్యూతంబులై తొడరు నాకర్ణింపుము, శాంతి. 4-71

అనుబద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

1. లగ్నమైనది, ఆసక్తిగలది.

ఆ వినుము దీర్ఘవైర వృత్తియుఁ గ్రోధ చింతనము లేక వాక్కు మనము నొక్క చందమగుట సకల జనముల కనుబద్ధసంపదాప్తి పరమ సాధనంబు. ఆశ్ర. 2-75

2. సంబంధించినది.

ఉ. ఆ ధృతరాష్ట్రి చేసిన యనర్థ మణిప్రకరానుబద్ధ శోభాధృతి నొప్పుచున్న సభ. సభా. 2-182

అనుభవము సం. వి. అ. పుం.

1, ఉపయోగము.

సీ. ఎడనెడఁ గొనివచ్చి యిచ్చిన వానినెల్లను వేడ్క ననుభవించిన విధంబు. —తే- సలిపి యనుభవ మొల్లక చనఁగ. ఉద్యో. 3-178

2. భోగము.

క. తనవారుఁ దానుఁ గూడఁగ, ననుభవ సుఖమందఁ డేని యది రాజ్యమె రాజునకు భవత్పరిజనములు, ననుజన్ములు బ్రదికి రేలు మఖిల ధరిత్రిన్. శల్య 2-70

ఆ అన్నమిడిన మణిమయావాస శయ్యాసనములు నమృత భోజ నంబు హృద్యమాల్య లేపనములు మహనీయ మహితానుభవము భరత నొందు దినము నందు, అను. 2-376

3. సుఖదుఃఖ రూపకమైన కర్మఫలము పొందుట.

క. అనుభవము క్రింగు శాంతిం, గనునది నిర్వేద సత్త్వకాళం బది దా, విను తలఁపునకును బలుకున,కు నగమ్యము గర్మముల కగోచర మనఘా. శాంతి. 4-199

వ. సంసారంబున మాతృపితృ సోదర దారపుత్ర సహస్రంబు లనుభవ గోచరంబులయ్యె నందెవ్వరికి వగచెద వని. స్త్రీ 1-26

4. స్మృతి భిన్నజ్ఞానము, ప్రత్యక్షాదిజ్ఞానము.

చ. మనసును దాన వాయువును మానిని గూడి వెలార్చు వాక్కు నా, త్మని వలనన్ భవద్వచనమున్ జనతానుభవంబు చొప్పరై,నను విను కార్యమున్ గుఱిచినం దగ వాగనువర్తనంబు సేయనవలె నెన్ మనంబునకు నమ్మెయి గల్గుట నట్లు సెప్పితిన్. ఆశ్వ. 2-17

తే. అవ్విధంబున కా రాజు నంగవయును, మనము లద్భుతరసమున మునుఁగుచుండఁ, గల యొకో యిది నిక్కమ కానివాఁడు, మిగుల ననుభవ గోచర మగునె యిట్లు. అను. 2-320

అనుభవించు సం. స. క్రి.

1. ఉపయోగించు.

సీ. ఎడ నెడఁ గొనివచ్చి యిచ్చిన వాని నెల్లను వేడ్క ననుభవించిన విధంబు. -తే- సలిపి యనుభవ మొల్లక చనఁగ. ఉద్యో. 3-173

2. తిను, భుజించు, ఆరగించు.

తే. యోగి యెట్టి ఆహారంబు లుడగవలయు, నాతఁ డెబ్బంగి భోజ్యంబు లనుభవించి, బలము వడయువాఁ డిది నాకుఁ దెలియఁ జెప్పు,వే జనస్తవనీయ సమిద్ధబుద్ధి. శాంతి. 5-591

తే. తల్లి చన్నుల పాలేను ద్రావ నెట్టు, లాననే పలు తెఱఁగుల తేని యలును, ఖండశర్కరతోడి దుగ్ధంబు లనుభవింపఁ బడవె యన్నియు నిఱత యింపు గావు. కర్ణ. 3—216

3. భోగించు, రమించు.

ఆ. అట్టులున్నఁ జూచి యత్తన్వి మగవారు, భోగపరులు ధార్మి

పొలఁతు లందుఁ, గలుగు నవ్విధంబు గాక యేఁ గోరంగ, ననుభ
వింప కునికి యగునె నీకు. అను. 2-15

4. పొందు.

వ. పాణిగ్రహణ మహోత్సవంబు ననుభవింపుమని పలికిన. అను. 2-21

తే ...సల్లాపరసము ననుభవించుచు నల్లనల్లన లతాంగి, యరిగె
నర్తన మండపోపాంతమునకు. విరా. 8-42

వ. రాజ్యాభిషేక శోభనం బనుభవింపుమని. శాంతి. 1-871

5. సుఖదుఃఖములను పొందు.

వ. ఈ శాపఫలంబు భవదజ్ఞాతవాస వత్సరంబున ననుభవించి తదనంత
రంబ శాప మోక్షంబు వడయుము. విరా. 1-87

ఆ. తగిలి జరయు రుజయు దైవవశంబున, నయ్యొనేని వాని ననుభ
వింత్రు గాక. ఆది 3-193

అనుభావము సం. వి. అ. పుం.

1. ప్రభావము, మహిమ.

తే. అతఁ డతిభక్తి దలఁచె దేవానుచరుని, నపుడ యక్కుండధారుఁడు
నరుగుదెంచె, నరుగుదెంచిన నతఁడు నిజానుభావ, జనిత గంధ
పుష్పములఁ బూజన మొనర్చి. శాంతి. 5-357

వ. త్రిపురంబులు సంగతంబులు గాకున్న నసాధ్యంబులై వెలయ
వలయునని పల్కిన నద్దేవుండు మీరు పురత్రయంబును సంపాదించు
కొనుం డే నమ్మహానుభావంబులం బొందునట్లుగా నిచ్చితి నని నిజ
స్థానంబునకుం జనియె. కర్ణ. 1-261

2. అనుభవము, పొందుట.

వ. సూర్యతనయ పవననందనాదుల నరక దుఃఖానుభావంబులు మా
చేసిన వెడ మాయంబులగుట నీకుఁ దెలిసె. స్వర్గ. 49

అనుభావ్యము సం. విశే. (అ. ఆ. అ.)

అనుభవింపఁదగినది.

వ. రాజులకు జయాపజయంబు లనుభావ్యంబులు- మద విషాదంబు

లనాదరణీయంబులు. శాంతి. 3-37

అనుభావ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అనుభవింపఁదగువాఁడు.

మాలిని. భరిత భువన తేజో భవ్య యోగానుభావ్యా. భీష్మ. 1-306

అనుభుక్తి సం. వి. ఇ. స్త్రీ.

అనుభవము.

సీ ...నీఁదగు పుణ్య జలముల సగరసుతులు సిక్తులై స్వర్గానుభుక్తిఁ
బ్రాపింతురు, గావున దేవి యిద్దేవపథము, నందుండి వసుమతి
కొందంగఁ జనుదేర,వలయు. అర. 3-30

అనుభూతము సం. విణ. (అ. ఆ. అ.)

అనుభవింపఁబడినది.

వ. ప్రేతపత్యనుభూతోజ్ఝితంబైన యాపాన భూభాగంబు నవుక
రించు కురుక్షేత్రంబు దఱియు సమయంబున. శాంతి. 2-64

అనుభూతి సం. వి. ఇ. స్త్రీ.

అనుభవము.

తే. ...తత్క్రియాపరత లేని, యట్టివానికి నరుఁడు హేమాదులిచ్చి,
పొరయుఁ బది యేండ్లు నరకానుభూతి ననఘ. అను. 2-36

అనుభోగము సం. వి. అ. పుం.

అనుభవము.

క. అనుభోగ యోగ్యములుగా, ధనరాసులు భూషణములు దాసీ
నివహం,బును గాంచనమయ శయ్యా,సనములు ముని కిచ్చె
హృదయ సంతోషముగాన్. అర. 3-115

అనుమతము సం. విణ. (అ. ఆ. అ.)

1. సమ్మతింపఁబడినది, అంగీకరింపఁబడినది.

క. వారలు లేరని పో పెఱ, వారలఁ దగు భంగి మనకు వశ్యులఁ
జేయన్, భూరిబలయుతుల మగుటయ, కారణమను టనుమతంబు

గాదే మనకున్. విరా. 3-112

వి. అ. న.

1. సమ్మతి, అనుమోదము.

క. తగు పని కుద్యోగించుచుఁ, దగ వెఱిఁగెడు హితుల కనుమతంబుగఁ జేయన్, జగతీ సురవర కార్యము, లగు వారికిఁ గలుగు విధి సహాయత్వంబున్. సౌప్తి. 1-33

2. అనుజ్ఞ.

క. ధనధాన్యంబులుఁ గూర్చుట, జనపతి యనుమతము లేక చన దతనికి ద్దాన ని రూఢి శ్రద్ధ గలిగినఁ, జనునది సుపవిత్రయగుట జగతీనాథా. శాంతి. 2-227

అనుమతి సం. వి. ఇ. (స్త్రీ).

సమ్మతి, ఇష్టము.

వ. అనిన నతఁడు వికసిల్లుచు, నను నమ్మియె నేలికొనిన నలినాననవీ, యనుమతి సేయనె యొక్కఁడఁ, జను దెంచెద నేఁటి రాత్రి సమ్మదలీలన్. విరా. 2-266

2. అనుజ్ఞ.

వ. వారలం గలయం గనుంగొని, యట్లగాక మీకుం బోలిన తెఱంగు సేయుం డనిన నదియ యనుమతిఁ గైకొని సరభసంబునం జనుదెంచి. విరా. 3-16

అనుమతించు సం. స. క్రి.

సెలవిచ్చి పంపు.

చ. ...ఏను భవదీయ సమాగతిఁ జేసి ధర్మసంస్థితమతి నైతి నన్ననుమతింపు గుణాకర పోయివచ్చెదన్.

వ. అని వానికిం బ్రదక్షిణంబు సేసి వీడ్కొని చని కౌశికుఁడు. అర. 5-144, 145

మిశ్ర. స. క్రి.

అంగీకారమును బొందు.

వ. అమ్మహీసురవరేణ్యు ననుమతి వడసి పాండవులు పాంచాలిం బురస్కరించుకొని. విరా. 1-147

అనుమతిసేయు మి|శ. స. |క్రి.

1. అంగీకరించు.

వ. నన్ను విరాటుండు మున్ను నీవెందుండు దని నిరూపించెనేని యుధిష్ఠిరు గోష్ఠంబుల కధిష్ఠాతనై యుండుదు ననియెద నని పలికినఁ గౌంతేయా|గజుం డిది యుక్తం బగునని యనుమతిసేసి పాంచాలి నాలోకించి. విరా. 1-103

2 ఆజ్ఞ యిచ్చు.

సీ. అని|క్రమంబున వారలంగఁ బు విందులు పెంపెసలార వేర్వేఱ పొగడి, -అ- గొనయసులు వదల్ప ననుమతి సేయుఁడు వారు నట్లచేసి తేర. విరా. 1-172

వ. దీన మజ్జనంబు సేయుఁ డని యనుమతి సేసిన. శల్య. 2-172

3. ఇష్ట |ప్రకారము నడచు.

క. అనిన నలఁడు వికసిల్లుచు, నను నమ్మేయి నేలుకొనిన నలినానన నీ యనుమతి సేయనె. విరా. 2-266

అనుమతుఁడు సం. విశే. (అ. ఆ. అ)

1. అంగీకరించినవాఁడు.

వ. నన్ను విడువక నా యనుగమనంబునకు ననుమతుండవు గమ్ము. అర. 2-75

2 అనుజ్ఞ పొందినవాఁడు, అంగీకారమును బొందినవాఁడు.

వ. అది సేయుటకై యమ్మహాత్మునకు విజ్ఞాపనంబు సేసి.

క. అనుమతుఁడై విజయుం డాతనిమీఁద నిశాత విశిఖతతి వఱపి. |ద్రోణ. 3-52;53

అనుమరణము సం. వి. అ. న.

సహగమనము, భార్యభర్తతోఁ గూడఁ జితిఁ జొచ్చుట.

క. తేని యనుమరణమునఁ దన, మేను విడిచినట్టి కాంత మేలి పదవికిం, దాను నతండును నరిగి య,నూనస్థిర సుఖము లందుచుండుట వింటున్. శాంతి. 3-334

ఆ. అట్లుగాక పతుల యంతిమ సమయంబు,నందుఁ జింతదక్కి యనుసరణము, సేసిరేని సుగతి సిద్ధించుఁ బతి సమే,తంబు గాఁగ నన్నితంబినులకు. అను. 5-301

అనుమానము దే. వి.

1. సందేహము, సంశయము.

క. చనుదెంచి కాంచి నాన్నేర్చిన తెలుఁగున విన్నపంబుసేసితి నన్నుం, బనిగొనఁ దలఁచిన నేలెడి, దనుమానము గలిగేనేని నరిగెద నధిపా. విరా. 1-270

క. జననీ వధంబు చేసిన, ననుమానమె నరకమగుట. శాంతి. 5-267

2. ఎవ్వరు కందురో ఎవ్వరు విందురో యన్న యళుకు.

క. మన మియ్యెడఁ బెద్దయుఁ బ్రో,ద్దనుమానము లేక మాటలాడుట దగ దీ,వును బో మ్మేనును నా దగు, పని సేసెద ననియెఁ గమల పత్రేక్షణయున్. విరా. 2-268

(ఇది తెలుఁగు పదమని అ. శే. 32. సంస్కృత పదముగాఁ గొందఱు చేర్చిరి. కాని సంస్కృతమునఁ బై యర్థములు గాన రావు. తెనుఁగున మాత్రమే కలవు.)

అనుమానించు దే. అ. క్రి.

1. జంకు, వెనుదీయు.

మ. ...వానిం దలపట్టి వంచుటయు నేవుం జేవయుం దోఁప వాఁ, డనుమానింపక బెట్టదల్చికొని కోపాటోప దీప్తాంగుఁడై. విరా. 2-340

2. సందేహించు.

మ. అనుమానింపకు తోడఁ బుట్టువులు గారా తున్మితూటాడి నెం,దును గ్రొన్నెత్తురు లేఱులై పఱవ నింద్రుం డుగ్రతన్ దైత్యులన్. శాంతి. 1-287

అనుమృతి సం. వి. ఇ. స్త్రీ.

సహగమనము.

సీ. ...అనుమృతి కలనకు నమరియున్న, యా బలదేవ ము రాంతక మహిషులకు.... మౌస. 204

అనుమోదము సం. వి. అ. పుం.

1. సంతోషము,

క. ...పటుతురగగతి, స్ఫురణానుమోద లీలా,ఖరితుఁ డగుచు వేగి రంపుఁ బయనముల దగన్. ఉద్యో. 1-68

2. అంగీకారము, సమ్మతి.

సీ. ...మానిని త్రివిధముతో మానసవాచిక, కాయికంబులఁ జాత కంబులందుఁ, బరధనాపేక్షణ పాపానుమోద ధర్మద్వేషముఖ ములు మానసములు. అను. 5-174

అనుమోది సం. విణ. (న్. సీ. న్.)

1. సంతోషించువాఁడు.

స్రగ్ధర-స్ఫాయచ్చేతః ప్రసాద ప్రసృమర విమల ప్రౌఢ బోధాను మోదీ. సౌప్తి. 2-184

2. అనుగుణమైనది. యుక్తమైనది, ఒప్పినమైనది.

తే, ...అహింసానుమోది, క్రోధరహితంబు, నిర్మల బోధయుతము ...మైన చిత్తంబు గల నియతాత్మకులరు. అను. 1-378

అనుమోదించు సం. అ. క్రి.

1. సంతోషించు.

క. మనుమని జయప్రయాణం, బనుమోదింపంగ నా సుధాంశుఁడు సనుదెంచిన కరణి గొడుగు కుంతీ, తన యాగ్రజు మోల నతిసిత ప్రభ నొప్పెన్. ఉద్యో. 4-121

క. విప్రవరుఁడు మునిజనములు పూజనము లొనరింప ఖేచరు, లను మోదింప విహరించె నప్రతిహతుఁడై. శాంతి. 5-361

స. క్రి. సమ్మతించు, అంగీకరించు.

క. ఏవాఁ డెమ్మెయిఁ జెప్పిన, నా వసుధాధిపుఁడు దాని ననుమోదించున్, భావము సంతోషశ్రీ, భావితమగుచుండఁ గురు నృపాల ప్రవరా. శాంతి. 4-341

అనుయాతి సం. విణ. (న్. నీ. ని.)

వెంబడించువాఁడు, అనుయాయి.

మాలిని. అపరిమిత విభూతీ యప్రమత్తానుయాతీ. ఆశ్ర. 1-188

అనుయానము సం. వి. అ. న.

వ. మన మలరంగ నిల్చి జనమాన్యునిఁగా వను జేసి ప్రీతి నే, ననుపఁగ వచ్చి చేయు మనుయానము యజ్ఞతురంగ రక్షకై. అశ్వ. 4-94

అనుయాయి సం. విణ. (న్. నీ. న్.)

వెంబడించువాఁడు, అనుచరుఁడు.

ఉ. అమ్మెయి నూరకుండ ననుయాయి జన్మములు పెక్కు లాడి చిత్తమ్ము కలంకదేర్చి. మౌస. 167

అనుయుక్తము సం. విణ. (అ. ఆ. అ)

అడుగఁబడినది.

క. ....జగతీశ్వర నీ, వినుతోపదేశమున భవదనుయుక్తము లెల్ల నడచు నవికలభంగిన్. ఆశ్ర. 2-51

అనుయుక్తి సం. వి. ఇ. స్త్రీ

ప్రాప్తి, పొందిక, యోగము.

సీ. పాదపాయూపస్థ పాణి వాక్కులు విను, మధ్యాత్మములు తత్క్రమానుయుక్తి, గంతవ్యమునునిసర్గంబు నానందంబు, గర్తవ్యవక్తవ్యకములు నయ్యె. శాంతి. 6-90

అనుయోగము సం. వి. అ. పుం.

ప్రశ్నము.

తే. భక్తి మనకునై పూజించి బంధుజనుల నందఱను దత్తదౌచిత్య

మభినుతముగ, నాదరించి వారల కుశలానుయోగ, విధము నస్మ
త్కృతమ్ముగ విస్తరించి. అశ్వ. 3-18

అనురంజనము సం. వి. అ. న.

సంతోషపెట్టుట.

తే. ఇట్లు దమతమ వర్తిల్లు నెడల సకల, జనములకు హృదయాను
రంజన మొనర్చి. విరా. 2-8

అనురక్తము సం. విణ. (అ. ఆ. అ)

3. అనురాగము గలది.

ఉ. ...నీవు పాండవుల్, సజ్యతఁ దండ్రి చిత్తము ప్రసన్నతఁ
బొందఁగఁ గొల్చి యున్కి, సామ్రాజ్యముగాఁ దలంతు రనురక్త
మతిం దమకున్ ధరాధిపా. ఉద్యో. 3-342

అనురక్తి సం. వి. ఇ. (స్త్రీ).

అనురాగము, ప్రేమ,

సీ. ...ఆపార్థపౌత్రుని జూపి మా యేవురఁ మాఱుగా మీ రిక్కు
మారవరునిఁ, గైకొని తగనెల్ల కార్యజాతంబును, నడపుచు నను
రక్తి నాఁడు వాఁటి, కెక్కుడగుచు నుండ నీతని యుల్లంబు,
రంజిల్ల సమ్యగారాధనంబు, నందు సంప్రవణుల రగుడయ్య.
మహా. 18

ఆ. ...కీచకాధముఁడు నిజానురక్తి దెలుప వప్పళించు. విరా. 2-45

అనురక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ)

1. అనురాగము గలవాఁడు, ఇష్టుఁడు.

వ. ఇట్లు సన్నద్ధులై వెలి వీడు విడిసి తమకు ననురక్తులైన రాజుల
పాలికిం దగు దూతలం బుచ్చిరి. ఉద్యో. 1-50

ఉ. రాజులు భక్తిఁగొల్వఁగ ధరావలయం బఖిలంబు దర్పవిభ్రాజిత
వృత్తి నేలి యనురక్తులఁ బ్రోచుచు. శల్య. 1-67

2. సంతుష్టుఁడు.

వ. తాను (యుధిష్ఠిరుఁడు) మఱియు ననేక దేశాగతులైన జనంబుల

నన్నపానంబులం గనక వస్త్రాదిదానంబుల ననురక్తులం గావించి.
ఆశ్వ. 4-212

అనురతి సం. వి. ఇ. స్త్రీ.

అనురాగము, ఆసక్తి.

తే. ...దివంబు, రాత్రియును యోగసేవానురతి నివాత, దీపమును బోలె వెలుఁగు నాత్మీయమూర్తిఁ గనుచు. శాంతి. 6-38

అనురాగము సం. వి. అ. పుం.

ప్రేమ.

క. ...నిమఁగర, మనురాగమునఁ గొలువఁగా నియ్యెడకున్.
విరా. 1-269

అనురాగించు సం. అ. క్రి.

ప్రేమ చూపు, అనురాగము చూపు.

వ. అట్టియెడ రెండు బలంబులవారును పాండవులు తొల్లి పడిన పాట్లు సెప్పికొని వగచుచు వారు సంధికై చేసిన యత్నంబు వాక్రుచ్చి మెచ్చుచు నప్పుడు గురుజనంబులయెడఁ బాటించిన వినయంబు వర్ణించి యనురాగించుచుండిరని చెప్పిన. భీష్మ 1-170

అనురాగిల్లు సం. అ. క్రి.

1. అనురక్తినొందు, ప్రేమగలిగియుండు.

క. ప్రభువుల నుపచారంబుల, విభుఁ డనురాగిల్లఁజేసి వెసగొనుఁ గాఁవుల్, సభయులు గాకుండ ధనం, బుభయజగత్సిద్ధి పొందు నుర్వీనాథా. శాంతి. 2-387; అర. 5-220

2. సంతోషించు.

క. తరుణ ప్రదేశములు మాత్సరముగ వారలు యయాతి శర్మిష్ఠలఁ జూపిరి తండ్రియుఁ దల్లియు నని, కర మనురాగిల్లెఁ గన్యకానివహంబుల్. ఆది. 3-184

అనురాధ సం. వి. అ. స్త్రీ. అనూరాధ

అశ్వని మొదలగు ఇరువదేడు నక్షత్రములలో పదునేడవది అనూ

రాధ- రాధ అనఁగా విశాఖ దానితర్వాత వచ్చునది అనురాధ-గొడుగు ఆకారముగా మూఁడేసి నక్షత్రములతోఁ ప్రకాశించునది. (ఇది అ. పుం. బ. అని కొందఱు చెప్పుదురు) ఈ నక్షత్రమున పై యుత్తరీయమును దానము చేయుట ముఖ్యము. అను. 2-878

ఇది రాజాధికారమిచ్చును. చూ. అనూరాధ.

అనురుద్ధుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చుట్టఁబడినవాఁడు, కట్టఁబడినవాఁడు.

తే. ...వర్గత్రయానరుద్ధులైన జనుల కెంతయు నొప్పు నప్పురంబు. ఆది. 8-74

(అవిరుద్ధులు - అని కొన్ని ప్రతులు)

అనురూప సం. విణ. (అ. ఆ. అ.)

తగినది.

తరువోజ - ...వివాహంబుగా జరత్కారుఁ, డనఘుండు దన కోర్కి కనురూపమైన యట్టి కన్యకఁ గొనదయ్యె మర్త్యమున. ఆది. 2-151

అనురూపత సం. వి. ఆ. (స్త్రీ).

అనుగుణత్వము, తగిన విధము.

క. ....శ,క్త్యనురూపతఁ జేయవలయు నాతిథ్యంబున్. శాంతి. 5-454

అనురూపము సం. విణ. (అ. ఆ. అ)

1. అనుగుణము, తగినది.

వ. మీకు నంపఱకుం జూడఁబోలునేని దీని కనురూపంబగు నద్యోగంబు సేయుండు. విరా 8-117

ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునం దొకనాఁడుఁ గీడుపల్కు క్కటి లేదు; నీ కొడుకు లొండొరు మీఱి నికృష్టవాక్యముల్, పెక్కులు పెక్కు భంగులను బ్రేలుచు నుండఁగ, నీవు దానికిన్, బ్రక్కక పించునుండెదు దన రూఃమె నీకిది కౌరవేశ్వరా. ఉద్యో. 2-68

2. ప్రకారము. విధము.

వ. అప్పురుషుం డక్లేని నీ యశ్వకర్ణరంధ్రధ్యానంబు సేయు మనిన వల్లెయని తద్వచనానురూపంబుసేయుఁడు. ఆది. 1-110

అనురూపుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అనుగుణుఁడు, తగినవాఁడు

తే. రూపగుణ శీలముల ననురూపుఁడైన, వరున కిఁ కన్నియఁ దన వలసినట్లు, తగనివానికి నిచ్చుట ధర్మదేవ,తా తనూభవ బ్రహ్మ హాత్యా సమంబు. అను. 2-70

అనులాపము సం. వి. అ. పుం.

ముహుర్భాషణము, మాటిమాటికిఁ బలుకుట.

చ. ...మర్త్యుని యాగము నొజ్జఁగాఁగ జా,ల నిది నిజంబ యింక నను లాప మొనర్పక పొమ్మ వేఱయొ,క్కని నుపదర్శనంబునకుఁ గైకొను మారని నీవు నావుడున్. ఆశ్వ. 1-41

అనులిప్తము సం. విణ. (అ. ఆ. అ)

పూయఁబడినది.

దండకము. లలాటేక్షణోగ్రాగ్ని భస్మీకృతానంగ భస్మానులిప్తాంగ. అర. 1—325

అనులేపనము సం. వి. అ. న.

1. చందనాదుల పూఁత.

వ. అనులేపనంబున నస్రుగ్గంధం బుడిపికొని. విరా. 3-2

2. పూఁత.

వ. రుధిరానులేపనంబున నాభీలంబగు నసిపట్టిక ఘోరాకారమైన రాక్షసి పగతుఁ గీటడంగించుటకుఁ దనకుం దోడు వచ్చిన తెఱంగున మెఱయ. సౌప్తి. 1-177

అనులేపము సం. వి. అ. పుం.

అనులేపనము.

క. ఏనుఁగుల మదము తావియు, సైనిక నికరానులేప సౌరభ్యము లుం, దా నుపలాలించుచుఁ బవమానుం డనుకూల మృదు గమన మునఁ బొలసెన్. భీష్మ. 1-121

అనులోమము సం. విణ. (అ. ఆ. అ.) (వ్యతి-విలోమము-ప్రతి లోమము)

1. అనుకూలమైనది.

క. మృగములు పతులు ననులోమగతిం జరియించు. శాంతి. 3-13

2. క్రమము ననుసరించియున్నది.

ఆ. ...ఆర్యవర్యు, లాత్మకర్మ మెదలి యనులోమవృత్తి నె, జ్ఞాతి సొచ్చు నన్యజాతి పనికి, దాని కట్టిభఁగి దలకొనుఁ జెక్కులు, పనులఁజేసి జారతనము వచ్చు. శాంతి. 4-97

అనువచస్సు సం. వి. స్. న.

అనువాదము, చెప్పినది మరలఁ జెప్పుట.

క. వ్యక్తమునకుఁ బ్రభవం బవ్యక్తం బా తత్త్వమునకు నవుల యను వచో, యుక్తికిఁ బరాయణం బగు, భక్తపరాధీను భవ్యభావ్యు నుతింతున్. శాంతి. 4-225

అనువయించు సం. స. క్రి.

నేయు.

వ. అని యిట్లు నాగకులంబు నెల్ల స్తుతియించి యందు సితాసిత తంతు సంతాన పటంబు ననువయించుచున్న వారి నిద్దఱ స్త్రీలను. ఆది. 1-108

అనువరి దే. విణ.

ఉపాయశాలి, నేర్పరి.

చ. ...పురుషోత్తముఁ డింత యొప్పఁ బల్కునె మఱుమాటలాడ నయకోవిదుఁ డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁ డిం, దనువరి యెవ్వఁ డంచు నచలాకృతులై నెటి మూరకుండఁగన్. ఉద్యో. 3-285

అనువర్ణించు సం. స. క్రి.

క్రమముగా వర్ణించు, వివరించు.

క. ...జంబూ ద్వీపమ్మున జనపదములు విను, మమ్మహిశాంశములు
దెలియ ననువర్ణింతున్. భీష్మ. 1-24

అనువర్తనము సం. వి. అ. న.

అనుసరించి నడచుకొనుట.

తే. అవ్విభుఁడు వోయివత్తుగా కనక పోను, మేనుఁ బ్రాణంబుఁ దన
యులు మిత్త్రగణము, బంధులును నర్థచయము నప్పార్థివేంద్రు;
సొమ్ము తదనువర్తనము వ్రతమ్ము నాకు. అశ్వ. 1-148

అనువర్తి సం. విణ. (న్-నీ-న్)

అనుసరించి మెలఁగునది.

తే. కనియెఁ బవమాన వివిధ వర్తన కళానువర్తిఁగాక ఘూకా రవ
స్ఫూర్తిజాత, భీతపరివర్తి నాభీల భుజగ, చండమూర్తి శమీతరు
చక్రవర్తి. విరా. 1-162

అనువర్తించు సం. స. క్రి.

అనుసరించి నడచు.

క. ఎఱుఁగవె యజాతశత్రుని, నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు
మిము నెత్తెఱఁగున ననువర్తించెనో, యెఱుఁగవె తగుచేవ గలుగు
టెఱుఁగవె యధిపా. ఉద్యో. 3-278

అనువాదిత సం. వి. అ. స్త్రీ.

అనువదించి చెప్పుట, వివరించుట.

క. నిను నెవ్వఁ డెఱిఁగె నాతఁడు, నను నెఱిఁగినవాఁడ నిన్ను నమ్మిగ
సేవించిన నదియ నన్నుఁ గొల్చుట, యనువాదిత లేదు భేద మర
యఁగ మనకున్. శాంతి. 6-451

అనువాసన సం. వి. అ. స్త్రీ.

అనుగతమగు గంధము, అనుసరించి వచ్చిన పరిమళము.

మ. ఘనధూమధ్వజ దహ్యమాన లవలీ కర్పూర తక్కోల చందన
కాలాగరు సల్లకీతరుల యుద్యద్ధూమ ధూపానువాసన నొప్పెన్
సురభీకృతంబులగుచున్ సంక్రీడమానామృతాశన విద్యాధర
సద్విమాన వితతుల్ సావిత్ర వర్త్మంబునన్. ఆది. 8-262

అనువిందుఁడు సం. వి. అ. పుం.

1. కురు కుమారుఁడు- ఇతఁడు గాంధారీ ధృతరాష్ట్రుల తొమ్మిదవ కొడుకు. విందుని తర్వాతివాడు. ఇతఁడు ద్రోణుని నాలవ నాఁటి యుద్ధమున విందునితోపాటు భీమునిచేఁ జచ్చెను.

ఆది. 5-107; ద్రోణ. 4-142, 143

2. అవంతీశ్వరుఁడు. ఇతఁడు విందుని తమ్ముఁడు. విందుఁడు అనువిందుడు అను వారిద్ద్వరు అవంతీశ్వరులు. ఇందు అనువిందుఁడు అన్నయగు విందునితోపాటు ఒకయక్షౌహిణిఁ దీసికొని భారత యుద్ధారంభకాలమున దుర్యోధనుం జేరి యుద్ధమున సాయపడెను.

ద్రోణుని నాలవనాఁటి యుద్ధమున అర్జునుఁడు కౌరవ వ్యూహము సొచ్చి సైంధవుఁడున్న దిక్కునకుఁబోవ ఈ యనువిందుఁ డాతని నెదిరించి యతనిచే నన్నయగు విందునితోపాటు హతుఁడయ్యెను.

ఉద్యో. 1-225; ద్రోణ. 3-143 మొ. 148 వరకు

ఈ విందానువిందులు శ్రీకృష్ణునకు మేనత్తయుఁ బాండవుల తల్లియగు కుంతికిఁ జెల్లెలు నగు రాజాధిదేవికి అవంతీశ్వరుఁడైన జయత్సేనుఁడు అను వానివలన జన్మించిరి. వీరు దుర్యోధనునకు వశులై శిశుపాలాదులకు వలె శ్రీకృష్ణుని విరోధకోటిలోఁ జేరిరి. వీరి చెల్లెలు మిత్రవింద. ఈమెను శ్రీకృష్ణుఁడు వివాహమాడెను. (శ్రీభాగవతము)

3. కైకేయుఁడు. విందుఁడు అనువిందుఁడు అను వారిద్ద్వరు అన్నదమ్ములు. కేకయ దేశపు రాజులు. వీరు మహాభారత యుద్ధమున దుర్యోధను పక్షమునఁ బోరాడిరి.

కర్ణుని మొదటినాఁటి యుద్ధమున ఈ విందానువిందులు సాత్యకి నెదిరించి యతనిచే హతులైరి. కర్ణ. 1-89, 97, 98

అనువు దే. వి.

1. విధము, పద్ధతి, రీతి.

తే. ...అతఁడు, పెక్కు పాములు వొదివినఁ బెనఁగు గరుడు, ననువు దోఁపఁగఁ బోరాడె మనుజనాథ. కర్ణ 2-278

క. ఇనుమును గనకము నిందయు, వినుతియు సమములుగఁ గొనుచు వివిధాంగకముల్, దనలోన నడఁచు కమఠము, ననువున నింద్రియము లడయ నతఁడు గను శివున్. శాంతి. 6-286

2. ఉపాయము, నేర్పు.

క. తనువున విఱిగిన యలుగుల, ననువునఁ బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్, మనమున నాటిన మాటలు, విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా. ఉద్యో. 2-62

తే. అప్పటికిఁ దోఁచినట్టులు దప్పకుండ, ననువుతో ధృతిగల్గి కార్యంబు నడపు, నతఁడు ప్రాప్తకాలజ్ఞాఖ్యు నట్లపోలెఁ, బరమ సంశయ మయ్యెడు బ్రదుకుఁ గాంచు. శాంతి. 3-200

3. శక్తి, సామర్థ్యము.

తే. దారుణాస్త్ర జాలాంశుల వైరిసైన్య, శాప మొనరించి యా సూతతనయ తరణి, పార్థ దుస్తరకాల వైభవము గడవ, ననువు లేమి నవ్విధమున నస్తమించె. కర్ణ. 3-366; ద్రోణ. 2-126

4. శక్యము, సాధ్యము.

క. పెలుకుటి తాళంబీ మదిఁ, దలఁచి యనువుగాక ధరణితలము గరతలంబుల నప్పళించె వాఁడక్కొలు వార్వఁగ విడిచి మెఱసెఁ గుంతీసుతుఁడున్. విరా. 2-19

5. అవకాశము, వీలు.

క. అని చెప్పి హర్ష సంభ్రమమున నజ్జననాయకుండు మునుఁగుట నది యేమని యడుగఁ దలంపమిఁ దన, కనువై కార్యము ఘటించి యతనిం బుచ్చెన్. విరా. 5-270

చ. అనవ్వుడు భీముఁ డాది యతఁ డాతని కిట్లను నట్టి వాఁడ కా, కనిలంబుఁ

డల్పెఁ డెట్లు సమరాగ్రమునన్ భవదుక్తి యిట్ల యింతనువగునే
కిరీటిఁ దెగటార్పఁగ నీతని నొంపఁజంపఁ దాఁ, గని వెసవచ్చు
నాతఁ డధికంబగు మగ్నల మప్పు నూడుమీ. కర్ణ. 2-206

6. ఆనుకూల్యము.

వ. .....సంక్రందన నందను నురవడికిం దెరలక యేకరథస్థులగు
నయ్యిరువురుం బరాక్రమించిన.

తే. చేరియుండుట నరువైనవారి నొక్క,నా రసంబున నేసె నరుఁడు.
ద్రోణ. 1-360

7. ఒప్పు, ఒప్పిదము, బాగు.

సీ. కలపంబు లభినవ గంధంబులుగఁ గూర్చి, తనువున నలఁదుదు
ననువుగాఁగ. విరా. 1-307

క. తలుగుల పొది యొకదెసఁ, బెయ్యల దామెన యొక్కవలన
ననువై యుండన్, మొలమోపి పెక్కుచుట్లన్, బలుద్రాటం
జుట్టి గోపభావం బలరన్. విరా. 1-275

విణ.

1. అనుకూలమైనది, వీలైనది.

క. అను మాటలు విని సంక్రందన నందనుఁ డిట్టులనియె దైవంబు
కతంబున నాకు నొక్కచందఁ, బనువై యున్నయది దీని నొఁగా
దనుఁడా. విరా. 1-88

2. అయితము, సిద్ధము.

ఆ. పాండవాగ్రజుండు పవనాత్మజుని గూడి, తఱిమి సాత్యకియును
దాను గవిసె, నంత మూఁగ్చదేటి హైడింబు డొక్కతే, రనువు
గాఁగఁ జేసికొని కదంగె. ద్రోణ. 5-85; విరా. 4-6

3. వశమైనది, స్వాధీనము.

తే. ఆయుపాయముల్ మూఁటికి ననువుగాని, యట్టి పగతుని యెడ
భేద మాచరింపవలయు. శాంతి. 2-416

అనువుదప్పు దే. అ. క్రి.

అవకాశము చెడు.

సీ. పరసేన భేదింపఁ బనిచితి నేను సౌభద్రుని వాఁడు నబ్బలము
చొచ్చె, వెనుక నేముఁను జొచ్చి చనఁగ సైంధవుఁడు మమ్మాఁగిన
దొడ్డపడ ననువు దప్పె. ద్రోణ. 2-147

అనువుసేయు దే. స. క్రి.

సిద్ధపఱచు, ఆయత్తపఱచు.

క. మొనలో నప్పగఁ దీర్చికొనుఁడు, దనతన వాహనము లాయుధము
లెల్ల జనఁ,బును ననువుసేసికొనుఁ డో,పిన యంతయుఁ గాచి
కొనుఁడు బెదరక పనులన్. విరా. 4-89

క. కురుపతి పడవాళ్లందగు, దొరలకడకు సత్వరముగ దురముఁనకు
భటో,త్కరము ననువు సేయుటకై, బరవసము దలిర్పఁ బనిచెఁ
బార్థివముఖ్యా. శల్య. 1-98

అనువృత్తము సం. వి. అ. న.

అనుసరణము, అనువర్తనము.

సీ. సంయమివరులార సత్త్వరజస్తమో, నామరూఢములు గుణంబు
లవియు, నన్యోన్య మిథునత్వ మన్యోన్య సంశ్రయ మన్యోన్య
సంకలితానువృత్త, భావ మన్యోన్యోపజీవనాచరణంబు గలిగి.
అశ్వ. 2-116

అనువృత్తి సం. వి. ఇ. స్త్రీ.

అనుగుణము, అనువర్తనము.

సీ. ....అలలన మీరు, మద్గురుకురులరు మహిత శుశ్రూషకుఁగా దె
ప్రాణములు నంగముఁలుఁ గలిమి, -తే- విహిత మిటుసేఁత నా
కనువృత్తి శీలఁ.గాఁగఁ జేయుండు నన్ను మీ కరుణయలర, ననిన.
అశ్వ. 4-287

అనువ్రత సం. విశ. (అ. ఆ. అ.)

అనుసరించునది, అనుకూల వర్తనము గలది.

వ. కావునం బతికి ననువ్రతయగుట గృహిణికి ధర్మం బని పలికి.
అను. 5-289; అర. 2-206

అనువ్రతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అనుకూలుఁడు, అనుసరించి వర్తించువాఁడు.

వ. నన్ను ననురక్తు. ననువ్రతుఁ, దలంపక యన్యాపేక్షుఁబున స్వయంవరంబు రచియించుట యిది కులస్త్రీధర్మంబు గాదు. అర. 2-210

అనుశాసకుఁడు సం. విణ. (అ. సికా. అ.)

శాసించువాఁడు, నియమించువాఁడు.

వ. మఱియు బృహస్పతికి మహేంద్ర భరద్వాజ ప్రముఖులగు రాజ ధర్మానుశాసకులు రాజత్వ మూలకారణంబు ప్రజాసంరక్షయ యనిరి. శాంతి 2-193

అనుశాసనమున సం. వి. అ న.

1. ఆజ్ఞ.

సీ. అమరాపగాసుతు ననుశాసనంబునఁ గౌరవ రాజ్యంబు గడు వెలింగి. ఆది. 5-3

2 ఉపదేశము.

క. జననిందితమయి నీయం, దనపత్యత యను నధర్మ మది యుండఁగ ధర్మనివృత్త చరిత్రక నీ, యనశాసన మెట్లు నమ్మనగు జన ములకున్. సభా, 2-43

వ. దేవర్షియైన రోమశుండు ధర్మరాజునకు ధర్మానుశాసంబు సేసి దివం బున కరిగె. అర. 4-100

3. నియోగము. విధి

వ. ఇట్లు జూదంబున నయ్యోడు దోసం బెఱింగియు దైవానుశాసనం బున ధర్మజుడు దాని కభిముఖుండయి సభా. 2-178

4. నిరూపణము, నిర్ణయము.

సీ అట్లుగా దిట్లని యనుశాసనము సేయఁ గడు నేర్పు శిష్యుల కడకుఁ బోయి. అశ్వ. 2-88

సీ. వధము ధర్మంబుగా బుధులు సెప్పుదు రని యనుశాసనము సేయ
జనకుతోడ. శాంతి. 5-294

5. పాలనము.

క. ఆయ్యుదాత్త చరితుఁ జెప్పరుసున నొడఁబడఁడయ్యెను, సరస
మహీరాజ్య సమనుశాసనమునకున్. ఆర. 6-311

అనుశాసించు సం. స. క్రి.

1. బోధించు, కఱపు.

క. అనఘుఁడు మైత్రేయుం డను, మునినాథుఁడు వచ్చి ధర్మమున
నాతని దా, ననుశాసించునుఁ దిరముగ నని చెప్పుచు నప్పరాశరా
త్మజుఁ డరిగెన్. ఆర. 1-90

2. ఆజ్ఞాపించు.

క. ఈసున దుర్యోధన దు,శ్శాసను లా పాండవులను సభలో నెగ్గుల్
సేసిన విని వారల ననుశాసింపఁగ వలవ దనఁగఁ జనదే నీకున్.
ఆర. 1-383

వ. యముండు ధర్మజు ననుశాసించుటయు. ఆది. 1-88

3. పాలించు

వ. దేవా సకల సామ్రాజ్య ధురీణుండవై మమ్మందఱ ననుశాసింపవే
యని యర్థిజన హితంబుగా నతని బ్రార్థించిన. ఆర. 6-310

అనుశాసితుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

ఉపదేశింపఁబడినవాఁడు.

వ. వినీతుండయి విప్రులచేత ననుశాసితుండయిన రాజునకు నలబ్ధలా
భాది త్రితయంబు సంపన్నంబగు. ఆర. 1-207

అనుషంగము సం. వి. అ. పుం.

1. కలయిక, కూడిక.

సీ. సర్వభూత దయానుషంగంబు గలిగి య,తీతవస్తువులఁ జింతింపక.
అశ్వ 2-172

2. విషయము, ప్రసంగము.

క. ...నిర్భర వేదవ్యాస,సానేక వచోనుషంగ హరిహరనాథా.

స్వర్గా. 76

అనుషక్తి సం. వి. ఇ. స్త్రీ.

కూడిక, కలయిక.

క. వినుఁ డా గుణంబు లన్నిటిఁ, గని కొని తత్తదనుషక్తి గలుగని వాఁ డప్పనిచే భుజింపఁగాఁ బడుఁ, డనఘాత్మకులార ప్రమింగు నత డా రాశిన్. అశ్వ. 2-123

అనుషక్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అసక్తి గలవాఁడు.

క. ...పరమ నైష్ఠికత్వ, వ్యాపార పరానుషక్త హరిహరనాథా.

కర్ణ. 1-1

అనుష్ఠాత సం. విశే. (ఋ-స్త్రీ-ఋ)

అనుష్ఠించువాఁడు, ఆచరించువాఁడు.

వ. విహితానుష్ఠానాసక్తులయిన యనుష్ఠాతలకును అది. 4-22

అనుష్ఠానము సం. వి. అ. న.

1. చేయుట, ఆచరణము.

వ. వారల వనవాస సమ్యగనుష్ఠానంబు సవిస్తరంబుగా విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. విరా. 1-43

2. కర్మ నాచరించుట. క్రియ జరుపుట.

క. నహుషుండు పనుచు వాఁడటె, విహితానుష్ఠానపరులు వీరటె తా లోకహితంబటె యిది మనకున్, మహనీయమ కాక యెట్లు మానఁగవచ్చున్. ఉద్యో. 1-169

అనుష్ఠించు సం. స. క్రి.

1. ఆచరించు, ఒనరించు.

వ. పాండవులు వనవాసంబు సముచితంబుగా జరిపి...తా రనుష్ఠింపం

బూనిన పని వారక కెఱింగింపఁ దలఁచి. విరా. 1-46

అనుష్ఠితము సం. విణ. (అ. ఆ. అ.)

అనుష్ఠింపఁబడినది, ఆచరింపఁబడినది.

క. సత్యాకృతులగు గుణములు, నిత్యానుష్ఠిత సమగ్ర నిర్మల యోగ, స్థిత్యభిముఖునకు సులభము, లత్యంత సుఖప్రదంబు లవి కార్యంబుల్. శాంతి. 3-418

క. తన తన వెరవున కర్మం, బనుష్ఠితంబైన మేల. శాంతి. 5-256

అనుష్ఠేయము సం. విణ. (అ. ఆ. అ.)

క, సత్యప్రకార ధర్మము, నిత్యానుష్ఠేయము.

శాంతి. 3-112; 4-267

అనుష్ణము సం. విణ. (అ. ఆ. అ.)

వేఁడిలేనిది, చల్లనిది.

క. ఓంకార వాచ్యమది, యనహంకార నిరూఢ భావనారాధ్యము నిష్పంక మశీత మనుష్ణము, శంకరమఖిలంబునకుఁ దృపాహారము శివా. అను. 4-189

అనుసంధానము సం. వి. అ. న.

విచారము, సమ్యగ్నిరీక్షణము, చింతనము.

వ. ...లోకంబుతోడి పాటిమై యాత్మానుసంధానంబు సేయలేక మెలంగుచున్నం జూచి. శాంతి. 6-257

2. పరిపాలనము.

వ. భరతుండును రాముచేతఁ బ్రత్యాఖ్యాతుండై తదీయ పాదుకంబులు గొని చని వాని నర్చించుచు నందిగ్రామంబునందు వసియించి రాజ్యామసంధానంబు సేయుచుండె. అర, 6-312

శ్లో. విసర్జితః స రామేణ పితుర్వచనకారిణా
నందిగ్రామేఽకరోద్రాజ్యం పురస్కృత్యాస్య పాదుకే.

సం. భా. వన. 178-45

అనుసంధించు సం. స. క్రి.

1. మననము సేయు, చింతనము సేయు.

 వ. ...అమ్మహాత్మునందు దన మధుర వాక్యంబుల నుపదేశింప నత్యంత గుహ్యంబైన యోగప్రకారంబు విశదంబుగా ననుసంధించితి. భీష్మ 1-259

 క. ...నిత్యము నీ యధ్యాత్మము ననుసంధింపు పాసెదవు దురితములన్. ఆశ్వ 2-228

2. సమీక్షించు, పరికించిచూచు.

 వ. ...మిమ్ము నిందఱను జూచుటకును నా శిష్యుల గదాయుద్ధం బనుసంధించుటకును వచ్చితి ననియె. శల్య. 2-141

 శ్లో. శిష్యయోశ్చ గదాయుద్ధం ద్రష్టుకామోఽస్మి మాధవ. సం. భా. శల్య. 34-6

3. చూచు.

 వ. అప్పుడు దమకు విజయప్రదంబులును గౌరవులకు విపరీతంబులు నైన గంధవాహాది నానానిమిత్తంబు లనుసంధించి యా సవ్యసాచి సాత్యకితో నిట్లనియె

 శ్లో. దృష్ట్వాఽర్జునో నిమిత్తాని విజయాయ ప్రదక్షిణం
 యుయుధానం మహేష్వాస మిదం వచన మబ్రవీత్.
 యుయుధానాద్య యుద్ధే మే దృశ్యతే విజయో ధ్రువః
 యుయుధ హీమాని లింగాని దృశ్యంతే శినిపుంగవ.
 సం. భా. ద్రోణ. 85-16,17

4. నియమించు, పనుచు.

 ఆ. ఇంతి నీ కధర్మ మేలయ్యెడు నాదు, పనుపుసేయు నిన్నుఁ, బరమధర్మ, మొందు విమల కీర్తియును జెందునట్లుగా, వరము లిత్తు మేను హరుఁడు నీకు.

 వ. ఏ మనుసంధించిన పనికి నీకు భయంబేల. ద్రోణ. 2-174, 175

5. ప్రత్యక్షముగా నెఱుఁగు.

 వ. అంబికేయుండు సంజయుతో నీ వింక సంగరంబుఁ జూడం బొమ్మని

సముచితంబుగ వీడుకొలిపినం బోయి భారత రణ ప్రకారం బను
సంధించి యతండు కతిపయ దినంబులకుం జనుదెంచి, భీష్మ. 1-44

శ్లో. అథ గావల్గణి ర్విద్వాన్ సంయుగాదేత్య భారత
ప్రత్యక్షదర్శీ సర్వస్య భూతభవ్యభవిష్యవిత్ సం. భా. భీష్మ. 14-1

6. తెలిసికొను, గ్రహించు.

వ. అయ్యోషధినాథుండు నానాటికిఁ గృశుం డయ్యె నట్లాతెవులు
చేత నతండు పోడిమి మాలిన నోషధులు పస చెడియె, దానఁ
బ్రజలు దయ్యం జొచ్చి రది చంద్ర కార్శ్య హేతుకంబగుట యను
సంధించి. శల్య. 2-148

7. నియమించు, శాసించు.

వ. అట్లు పావకక్రియాకలాపం బనుసంధించి యాసంయమివరుండు.
అను. 3-186

అనుసంభవుఁడు సం. వి. అ. పుం.

తమ్ముఁడు (తర్వాతఁ బుట్టినవాఁడు)

ఆ. పాండవాగ్రజుండుఁ బవనపుత్రుఁడు నకులుండుఁ దదనుసంభ
వుండుఁ, బట్టునవి కుమార యగ్గవాజికోశము;హోశరంబు పార్థు
నదియ చూవె. విరా. 4-128

అనుసరణము సం. వి. అ. న.

అనుసరించుట, అనువర్తించుట.

క. వినుసత్త్వరజస్తమముల, యనుసరణము వలవ వివిధమగు యోని
గణంబున వెలసిన యాతత్త్వము, దనఁ జూడఁగలేక యవియ
తా నని యుండున్, శాంతి. 6-12

అనుసరిత సం. వి. ఆ. స్త్రీ.

అనుసరణము, అనుసరించుట.

క. నరవర యేర్పడ విను మత్తురగంబుల పటురయంబుతో నను
సరతం, దిరుగు పురుషుండు సంసృతిఁ బరువడి భ్రమియించు నవ
శభావవ్యాప్తిన్. స్త్రీ. 1-58

అనుసరించు సం. స. క్రి.

1. వెంబడించు, వెంటఁబోవు.

వ. ...అప్పరమ తురంగంబు ధరణిం బ్రదక్షిణరూపంబునం దిరిగి యుత్తరాభిముఖంబై యల్లనల్లన యరుగుచుండ నర్జునుం డనుస రించి పాలనపరుం డగుచుఁ బ్రవర్తింప, అశ్వ. 4-4

2. పరికించు, కనిపెట్టియుండు.

వ. ...నేనును వనవాస కాలంబున నా నేర్చు విధంబున మీకునెల్లను గారామైన తమ్ముని నమ్మెయిం బరికించుకొని వచ్చితి నిపు డజ్ఞాత వాసాయాసితుండగు నతని ననుసరింప వెరవు గామింజేసి చేయు నది లేక చింతిల్లుచున్నదాన. విరా. 2-215

3. అనువర్తించు.

తే. కూటికై ద్రోణభీష్ములు గుమతి యనక, యనుసరింతురు ధృత రాష్ట్రుఁడును దనూజు, తృష్ణ నూనినవాఁడు రాధేయుఁబోటి, తులువ లెల్లరు నతని సద్బుద్ధియండ్రు. ఉద్యో. 1-36

శ్లో. అనువర్త్స్యతి తంచాపి ధృతరాష్ట్రః సుతప్రియః
భీష్మద్రోణౌ చ కార్పణ్యాన్మౌర్ఖ్యాద్రాధేయసౌబలౌ.
సం. భా. ఉద్యో. 4-2

4. గౌరవించు, పూజించు.

వ. ఇట్లు నిలువరించి నిటలంబున నారాచంబు నాటించి యక్కుంభ సంభవుండు దన మనంబున వీఁడు విద్యచ్చు నట్ల నన్ననుసరింపఁ గలవాఁడని తలంచి యప్పవనతనయు నుద్దేశించి. ద్రోణ. 4-145

శ్లో. సమన్యమానస్త్వాచార్యో మామయం ఫల్గునో యథా
భీమః కరిష్యతే పూజామిత్యువాచ వృకోదరమ్.
సం. భా. ద్రోణ. 127-43,44 (వావిళ్ళ)

5. సరిపోలు.

సీ. అవధరింపుము సాంఖ్య మనుసరించును యోగ,తంత్రంబు నది యను దాని తెరువు, నొందుఁగావున సాంఖ్య యోగంబు లేకంబ.
శాంతి. 6-29

అనుసారము సం. వి. అ. పుం.

1. అనుసరణము, అనువర్తించుట.

క. జనవర శుక్లము లోహిత,మును గృష్ణము నైన వర్ణములఁ జతుర
మొందును సత్త్వరజస్తమములఁ, యనుసారంబున నవర్ణమయ్యె
వికృతమై. శాంతి. 6-14

2. అనుగుణము.

సీ. ప్రణవవీణావేణు రణితానుసారమై, రస గీతరవ మెల్ల దెసల
నెసఁగె. ఆది. 7-172

అనుసారి సం. విణ. (న్. ణి. న్)

1 అనుసరించువాఁడు, వెంబడించువాఁడు.

వ. అయ్యనిమిషసుతుండును గ్రతువిషయంబులయి వఱయు ననుష్ఠానం
బులు విధివంతంబునుగాఁ జలుపుచుఁ దురగంబు వెనుకం దారా
మృగానుసారి యయిన పినాకపాణియుంబోలెఁ బోవుచుండ.
అశ్వ. 4-49

అనుస్మరించు సం. స. క్రి.

ధ్యానించు.

క. తనుఁ దనయంద నిలిపి పేరనువున బుద్ధి కడ వెలుఁగు నచ్యుతుని
సనాతను నగ్రాహ్యునిఁ జిన్మయు, ననుస్మరించునది యపునరా
వృత్తికినై. శాంతి. 4-247

అనుస్మృతి సం. వి. ఇ. స్త్రీ.

అనుస్మరణము. అనుస్మృతి యను పేరు గల్గిన విష్ణుధ్యానము.
చూ. శాంతి. 4-212

ఈ యనుస్మృతిని నారదునకు శ్రీ మహావిష్ణు వుపదేశించిన విధంబున భీష్ముఁడు ధర్మరాజున కెఱింగించెను తొలుత వాసుదేవ ద్వాదశాక్షరని (ప్రణవము తర్వాత నమశ్శబ్దము తర్వాత చతుర్థితో భగవచ్ఛబ్దము ఆ పిమ్మట చతుర్థితో వాసుదేవ శబ్దము కలిసియున్న మంత్రము) జపించి పిదప దీనిని జపింపవలయును.

ఈ యనుస్మృతి ఔత్తరాహ సంస్కృత భారత ప్రతుల యందుఁ గొన్నిటఁ గానరాదు

అనుస్యూతము సం. విశ. (అ. ఆ. అ.)

అనుబంధించినది, అవ్యవధానముగాఁ జేరినది.

వ. అనుటయు దేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లను మేలులను బంధించు మేలు లట్ల కీళ్లును ననుస్యూతంబులయి తొడరు.

శాంతి, 4-71

అనుహ్లాదుఁడు సం. వి. అ. పుం.

హిరణ్యకశిపుని మూఁడవ కొడుకు. ఆది 3-63

ఇతని భార్య సూర్మి-కుమారులు బాష్కలుఁడు, మహిషుఁడు (భాగ)

అనూదరుఁడు సం. వి. అ. పుం.

కురుకుమారుఁడు, ధృతరాష్ట్రుని నూర్గురు కొడుకులలో నేఁబది యెన్మిదవవాఁడు. ఆది. 5—107

అనూనత సం. వి. ఆ. స్త్రీ.

తక్కువగానితనము, నిండుదనము, పూర్ణత్వము.

క. మనము బలశౌర్యఘనుఁ గర్ణుని సేనాముఖము సేసి నూల్కొని యరిమర్దన మొనరింత మితనియం, దనూనతం బొల్చు సద్గుణావలియు నృపా. కర్ణ. 1-50

అనూనత్వము సం. వి. అ. న.

అనూనత.

క. కాన తపంబును విద్యయు, దానౌదాత్త్య ప్రవర్ధితంబులు విద్యానూనత్వం బచ్యుతుఁగను, దానికి దీపంబు సద్వ్రత ప్రవణులకున్.

అను. 4-352

అనూనము సం. విశ. (అ. ఆ. అ.)

1. తక్కువగానిది, నిండైనది, పూర్ణము.

ఉ. ...మీ, పూనిక దీర్చి మీ కెలమిఁ బొందుట యెల్లను బుణ్య

దేవతా, నూనజయాసమృద్ధి నను నొందుటగా దెసు రేంద్రనందనా.
విరా. 5-346

2. లోపము లేనిది.

క. అని పలికిన విని క్రమ్మఱం, జను దెంచితి మేము విష్ణుచందంబిది నీ, కనఘా యలుగం బనిలేదనూనములుగాంగనడపు మధ్వరవిధులన్.
శాంతి. 6-371

ఆ మీ యనుగ్రహమునం జేయంగం గడంగితి, నిమ్మహాధ్వరంబు నెమ్మితోడ, దీని నిందఱును ననూనంబుగాం బూని పెంపుమెఱసి నిర్వహింపవలయు.
సభా. 1-286

అనూనయించు సం. స. క్రి.

మన్నించు, ఆదరించు.

వ. ఏ నెట్లును సత్యభంగంబు సేయుట కొడంబడనోప నని ధర్మతన యుం డనుజు ననూనయించె.
అర. 1-398

అనూనుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అధికుఁడు, తక్కువ గానివాఁడు.

క. అనిన ముకుందుఁడు దుర్యోధనుతో నిట్లనియె విమలతర వంశ మునన్, జనియించి తెల్లగుణముల, ననూనుఁడవు నీకు నీదురాగ్ర హ మగునే,
ఉద్యో. 3-331

అనూపము సం. విణ. (అ. ఆ. అ.)

1. జలసమృద్ధి గల నేల, 2 జలసమృద్ధి గల దేశము, 3. నదీపర్వతముల సమీపము, 4. ఒకానొక దేశము.

వ. ఇట్లు శబరసాగరానూపవాసులైన యోధవీరులతోం బన్ని.
సభా. 1-229; భీష్మ. 1-40

అనూరాధ సం. వి. ఆ. స్త్రీ. అనురాధ

చూ. అనురాధ

అనూరాధ రాజాధికారము,
అను. 3-169

అనూరుఁడు సం. విశే. అ. పుం.

వినతకు కశ్యపుని వలనఁ బుట్టినవాఁడు, గరుత్మంతుని అన్న. సూర్యుని సారథి ఇతని భార్య శ్యేని, సంపాతి జటాయువు అను వారలు ఇతని పుత్రులు. వినత తన సవతియగు కద్రువకు వేయిసర్పములు పుట్టుటయుఁ దనకుఁ గలిగిన రెండు గ్రుడ్లు పొదుగఁబడకుండుటయుఁ జూచి యోర్వలేక యొక యండమును బగులఁగొట్టెను. ఆ యండము నుండి పూర్వాంగము మాత్రము గల్గిన యనూరుఁడు పుట్టెను. ఇతఁడు తల్లి యవినీతికిఁ గోపించి సవతికి దాసి యగునటుల శపించెను. అను. 1-168 మొ 172 వ, 178 ఆది. 3-65. అర. 2-169.

ఆనృణత్వము సం. వి. అ. న.

ఋణవిముక్తిత్వము.

వ. ఇట్లు సకల బాంధవ సుహృజ్జనంబులకుం బారలౌకిక క్రియలు సేసి యనృణత్వంబున వెలింగి. శాంతి. 1-385

అనృతత్వము సం. వి. అ. న.

అసత్యము.

క. కలుగునె యమోఘుఁడగు నీ, పలుకున కనృతత్వ మేను బని విని యెద నన్నలఘు కృపఁ జూడుము. అను. 1-131

అనృతము సం. విశే (అ. ఆ. అ.)

1. అసత్యమైనది, కల్లయైనది.

క. అనవుఁడు శోకం బడరఁగ, ననిమిషగురుఁ జూచి యిట్టు లను శచి యిటు వు,చ్చిన దూఱు రాదె నను శుచి,యని మీ కొనియాడు టెల్ల ననృతముగాదే. ఉద్యో. 1-156

సం. వి. అ. న.

2. అసత్యము, కల్ల

వ. అనవుడు నజాతశత్రుండు గంగాపుత్రునితో సత్యానృతంబులు జగంబులం బరఁగియుండఁ బురుషుండు వానియెడ నెట్లుఁగి వాఁడై ధర్మపరుఁడగు, శాంతి, 3-44

3. యథేష్టానుచరణము. ఇచ్ఛవచ్చినట్లు చేయుట.

క. సత్యమ బ్రహ్మము దపమును, సత్యమ ప్రజలను సృజించు సత్యమ లోకస్థిత్యాధానముఁ జేయును, సత్యం బనృతంబు చేత సంపిహితమగున్. శాంతి. 4-100

4. 1) అధర్మము 2) తమము 3) అజ్ఞానము 4) నరకము 5) దుఃఖము.

వ ధర్మాధర్మంబులనఁ బ్రకాశతమంబులన బోధాజ్ఞానంబులన స్వర్గ నరకంబులన సుఖదుఃఖంబులనఁ బరఁగు బుధజనవ్యావహారిక శబ్దంబులకు నర్థంబై సత్యానృతంబులు ప్రవర్తిల్లుం గావున. శాంతి. 4-101

5. కపటము, మోసము.

క. ఈ యనృతవర్తన లేలా యున్న నిజంబు నీ తలంపును నిన్నుం, దోయజలోచన చెప్పుము, పోయెదఁ బనులుగల వనిచిపుచ్చుము నన్నున్. అను. 2-24

అనృతవాది సం. విణ. (న్. నీ. న్.)

అసత్యమాడువాఁడు.

వ. మఱియు నాహితాగ్నులకు నతీర్థసేవకులకును ననృతవాదులకు .. జొర నశిపయంబును...నైన దాని నమరావతిఁ జొచ్చి. ఆర 1-150

అనృతాత్ముఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అసత్యమాడువాఁడు.

ఆ. మనల నింక నమ్మ రనృతాత్ములన్యాయపరులు గర్వు లనుచు... ఉద్యో. 1-234

అనేకకాలము సం. విణ. అ. పుం.

చాలకాలము.

వ. ఉదంకుం డనేక కాలంబు దపంబు సేసె. ఆది. 1-120

అనేకత్వము సం. వి. అ. న.

1. పెక్కండ్రుగా నుండుట.

క. ఏకత్వం బన్యత్వ మ,నేకత్వము గలుగు నీ మహిమ చందం బా,లో
కింప నిపుణులగు సు,శ్లోకులకుం బరమ పదము సులభము శార్ఙ్గీ.
శాంతి. 4-289

2. భిన్నత్వము.

క. నానాశాస్త్రంబుల న,ర్థానేకత్వంబు గనుచు న,ప్రాప్తసువి,జ్ఞాన
పరినిష్ఠమగు మ,న్మానసముం దేర్పవే సమగ్రవివేకా.
శాంతి. 5-448

అనేకనికేతనుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఒకచోట నియతముగా నుండక పెక్కుచోట్ల నుండువాఁడు

వ. కామక్రోధాదులం బొరయక శౌచాచార క్రియారతులయి సర్వ
ద్వంద్వంబులు నోడిచి సర్వసంగ వివర్జితులయిన యతులను,
ఆది. 3-221

అనేకపము సం. వి. అ. పుం.

ద్విపము, ఏనుఁగు.

క. ...ఉ,గ్రానేకప శార్దూల భ,యానక వనవాస మర్హ మగునే
మీకున్. విరా. 1-14

అనేకభంగి సం. వి. ఇ. ఈ. (స్త్రీ).

వివిధము.

ఆ. ...అనేక భంగి వాశ్విక సేనలు, బొమ్మలాడినట్లు పోరుచుండె.
విరా. 3-164

అనేకము సం. విణ. (అ. ఆ. అ.)

1. పెక్కు, ఒక్కటిగానిది.

క. ...అతండు గడుఁ బ్రియమున న,ర్థములొసఁగె వారికి ననే,కములు
వహింపంగఁ గొలఁది గాకుండంగన్. శల్య. 2-40

2. బహురము, పెక్కు రూపములు గలది.

వ. ఇది యక్షరక్షర వివేకం భేకం బనేకంబు దర్శనం బదర్శనంబు

నిస్తత్త్వఁబు దత్త్వం బపవర్గంబు వర్గం బని యక్షరక్షరంబుల
పర్యాయ నిర్దేశంబులు. శాంతి. 6–34

అనేకాగ్రత సం. వి. ఆ. స్త్రీ.

వ్యగ్రత. ఒక విషయమందే చిత్తము నెలకొల్పకుండుట.

క. నా కెఱింగింపుము దీని న,నేకాగ్రతఁ బొందనేల యే నుండఁగ
న,వ్యాకుల భవత్ప్రతాప నిరాకృతులు ధరిత్రిలోని రాజులు
సీకున్. సభా. 2–93

శ్లో. అనేకాగ్రం తు తం దృష్ట్వా శకునిః ప్రత్యభాషత.
సంభా. సభా. 74–21

పాఠాంతరము అనేకార్తత యుక్తము గాదు.

అనేకులు సం. విశే. అ. పుం. (బహు)

పెక్కండ్రు.

ఆ. నిఖిల దిశలయందు నిపుణవృత్తి, నెఱుఁగు వట్లుగా ననేకులఁ
బుచ్చిన, నెల్లి నేఁటి లోన నెఱుఁగఁబడరె, విరా. 3–94

అనేకసుఁడు సం. వి. అ. పుం.

1. నహుషుని తమ్ముఁడు. ఊర్వశీ పురూరవుల కొడుకైన ఆయువునకు
స్వర్భానవి యను దానియందుఁ బుట్టిన నల్వురలో నాలవవాఁడు.
ఆది. 3–92

2. కకుత్స్థుని కొడుకు, ఇక్ష్వాకుని ప్రపౌత్రుఁడు. అర. 4–380

అన్చిపుచ్చు దే. స. క్రి.

పంపివేయు.

చ. ...ఇత్తెఱంగు సెప్పిన నిను ధర్మనందనుఁడు ప్రీతిగ నందుల కన్చి
పుచ్చు. అశ్వ. 3–4

అన్చు దే. స. క్రి.

అనుచు, పంపు.

చ. క్రీడి త్రిగర్తుని చాపదండ కేతనములు ద్రుంచి పైపడిన తమ్ముల

నంతకు ప్రోలి కన్చి. ద్రోణ. 1-844

అన్న[1] దే. వి. (ఓ. క. మ. అణ్ణ; త-అణ్ణన్; తు. అణ్ణె)

(సం. జనకః; ప్రా-జణ్ణ అను శబ్దములనుండి ఇది పుట్టినదనియుఁ గాన వైకృత మనియుఁ గొందఱందురు ఈ వాదము కృతకముగాఁ గన్పించును.)

('జనకుఁడు' అను నర్థము ఈ పదమునకు భారతమునఁ గానరాదు. వాడుకలోని 'నాయన' నా + అన; నాన్న = నా + అన్న అని విడఁదీసి అన్నకు జనకుఁ డను నర్థము కల్పింతురు, ఏమైనను జనకార్థము భారతమునఁ గానరాదు గాన ఇది దేశ్యమే యగును)

1. అగ్రజుఁడు, జ్యేష్ఠ సోదరుఁడు.

ఆ. అన్న పతితుఁడైన నటుగాక సన్న్యాసి, యయ్యెనేని తమ్ముఁ డాతఁ డుండ, దారసంగ్రహంబుఁ దాఁ జేసి పాపంబుఁ, బొరయుఁ డండ్రు బుధులు కురువరేణ్య. శాంతి 1-301; ఆది. 6-202

2. పురుషుల నుద్దేశించిన ప్రార్థనమందు క్రియల కనుప్రయుక్తమగును.

చ. వెలవకు మన్న పోటు కురువీరులతోడ నశక్యమేని న త్తెఱఁగది యేల నీ కుడుగు తేరికి సారథిగమ్ము. విరా. 4-88

ఉ. వెన్నుఁడు ప్రీతిఁ జెప్పిన సవిస్తర వాక్ప్రచయంబు త్రోవఁబోవన్న ఉద్యో 8-348

3. వాత్సల్యము ను దెలుపును.

సీ. ...అన్న నీ వింతేల, యదలెదు కాల విర్యాయము నుడువ, వశమె యెవ్వరికిని. మౌస. 197

క. నాయన్న కాము దలఁపక, యీయొడ లీచీర యిట్టి యేవపుఁ జందం, బోయన్న మదనవికృతిం జేయుననుట యెంతయును నిషిద్ధముగాదే. విరా. 2-49.

సీ. కద్రువ కొడుకులకడ కేగి యేను మిమ్మందఱ వేఁడెద నన్నలార ఆది. 2-84; అర. 3-228

అన్న[2] అవ్య. ద్రు.

అనిన (అను ధాతువు యొక్క చేదర్థకరూపము) అనినప్పటికిని, అనిన యెడల.

చ. అన విని యాకురుప్రవరుఁ డమ్మునివల్లభు మోముఁ జూచి యిట్లను మహితాత్మ మాకు గురుఁడన్నను ధర్మవిధోపదేష్టయన్నను బర దైవమన్నను మనఃప్రియకార్యకలాపకర్తయన్నను విను నీవ నీదు వచనంబున కడ్డము పల్కువాఁడనే. ఆశ్ర. 1-47

(గురుఁడన్నన్ = గురుఁడు ఎవరు అన్న యెడల ఇట్లే యాయాతావుల సందర్భానుసారముగా అర్థములు గ్రహించునది.)

సీ. వేఁడము వరమన్న వేడ్కతోఁ బతిదాన మని. ఆది. 7-87

అన్నదానము సం. వి. అ. న.

అన్నము పెట్టుట.

సీ. ...గృహస్థుఁ డెల్ల వారికి నన్నంబు గారుణ్యమునఁ బెట్టు నన్న దానము సేత యధిక ధర్మము. శాంతి. 1-183

అన్నపాకము సం. వి. అ. పుం.

అన్నము వండుట.

వ. ఆత్మార్థంబుగా నన్నపాకంబును, నసాక్షిక భోజనంబును, వృథా పశుఘాతంబును బాపహేతువులు. అర. 1-31

అన్నప్రదుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అన్నము నిచ్చువాఁడు, ఆహారము పెట్టువాఁడు.

క. అత్యున్నతి నెసఁగు నాతఁ డన్నప్రదుఁడై. శాంతి. 3-112

అన్నమయము సం. వి. అ. పుం.

అన్నమయకోశము, పంచకోశములలో మొదటిది స్థూలశరీరము.

క. అన్నమయత్వాది విరామోన్నత వాఙ్మనసదూర. విరా. 1-334

అన్నమయత్వము సం. వి. అ. న.

అన్నమయకోశత్వము. చూ. అన్నమయము.

అన్నమాంబ సం. వి. ఆ. స్త్రీ.

తిక్కన తల్లి, కొమ్మన భార్య. విరా. 1-10

అన్నము సం. వి. అ. న.

ఓగిరము, కూడు, ఆహార పదార్థము.

క. పాలిక కౌరవులకు దుశ్శీలతఁ జెడఁ బలఁ బిరేఁ, జెప్పెద రుధిరా, శీలాన్నంబున కంటెను, మేలగు భిక్షాన్నమైన మీ సడవడికిన్. ఉద్యో 1-329

అన్నవిక్రయము సం. విశే. అ. పుం.

అన్నమును అమ్ముట, డబ్బు తీసికొని భోజనము పెట్టుట, పూఁటకూలి పెట్టుట.

తే. అన్న విక్రయ మొనరింతు రఖిలజనులు. అర. 4-308

అన్నసంస్కారము సం. వి. అ. పుం.

వంట చేయుట.

వ. (నలుఁడు) ఋతుపర్ణునొద్ద నశ్వాధ్యక్షుండయి దుష్టాశ్వంబు లవశఁబుల వశంబుఁ జేయుచు, నశ్వారోహకుల నారోహణంబుల శిక్షించుచు, రసవంతంబులుగ నన్నసంస్కారంబులు సేయుచు. అర 3-129

అన్నసాధకుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అన్నము సిద్ధము చేయువాఁడు, వంటలవాఁడు.

వ. అయ్యర్జును తోడి విద్యామత్సరంబునఁ జీఁకటి నాతం డేయనేర కుండ వలయునని తలంచి యశ్వత్థామ రహస్యంబున నన్నసాధకుం బిలిచి యెన్నండును నరునకు నంధకారంబునఁ గుడువం బెట్టకుమీ యని పంచిన. ఆది. 5-227

అన్ని సర్వ. ఔ. అని[2]

(అంత శబ్దముయొక్క అమహదర్థక బహువచన రూపము. ఇది ప్రథమా విభక్తియందు తఱచుగా సముచ్చయార్థకమగు 'ఉన్' తోఁ జేరి యుండును)

1. సమస్తము, సర్వము.

వ. పదార్థంబులన్నియు నన్నల వశంబుసేయుచు. విరా. 2-2

క. నన్నూఱుబు మున్నూఱులు, నిన్నూఱులు నూఱులును మహిత వర్షము ల,య్యన్ని యుగములకును గ్రమ్మా,సన్నత సంధ్యలును వాని సంధ్యాంశములున్. శాంతి. 5-50

2. అన్ని మాటలు.

వ. పాపాత్మురాలైన సుదేష్ణ తనకు మదిరారసంబుదేరం గీచక నివాసంబునకు నన్నుం బనిచినం బోవుట కొడంబడక యెన్ని చెప్పిన నన్నింటికి నన్నిచెప్పి నిర్బంధించినం బెద్దపెనంగ నొల్లక నా మనంబున నన్నెవ్వరికి నేమిసేయ వచ్చునని. విరా. 2-178

అన్ను దే. అ. క్రి.

1. మత్తుగొను, చొక్కు, పరవశమగు.

సీ. అలరుఁ దేనియ గ్రోలి యన్ను సోలంబుల, మఱియు తేఁటుల నను గ్రమ్మోఁత యింపు. ఆను. 1-181

ఏ.

2. అహంకృతి. గర్వము.

ఉ. ఎన్నఁడు నిట్టిసాహసము లింక నొనర్పకుమయ్య దుర్జనుం, డన్నన సాహసక్రియలయందు గడంగి నశించుఁ గావునన్. అర. 5-434

3. పారవశ్యము, ఒడలు తెలియమి.

ఉ. కన్నుల నిద్రదేఱఁగ నకంపితుఁడై యతఁ డెంత సేసినం, దన్నెఱుంగ కొక్కమొగిఁ దత్కపిసైన్యచయంబుఁ బోరఁ బేరన్నున గ్రమింగఁబొచ్చె. అర. 2-99

4. అఁడుది.

క. కన్ను మనంబును దనిసినఁ, గన్నియ యెవ్వానిఁ గోరు గాంధర్వం బా,యన్ను నతని కిచ్చుట వెల, వన్నుట యాసురము సూవె పౌరవముఖ్యా. ఆప. 2-223

అన్నువ దే. విణ.

1. అల్పము, సన్నము.

సీ అన్నువ కౌఁదీఁగ యందంబు మది నిల్పు, జఘనచక్రంబుపైఁ జలుపు దృష్టి. ఆది. 3-88

క. అన్నగమునందు గాండివ, మున్నది యదిగాని మద్భుజోద్రేక విలా,సోన్నతి కోర్వవు పెద్దయు, నన్నువ లీవిండ్లు గుఱుచ లంఁతి బలంబుల్. విరా. 4-105

2. సుందరము.

ఉ. ...అ,య్యన్నువ బ్రహ్మచారి ముఖ మంబురుహంబు సమంబు సూడఁగన. అర. 3-107

అన్నువు దే. వి.

కాంతి, శోభ.

సీ. నలువ చెందొవల ఱేకులకు నన్నువుపెట్టఁ, గోరి గావించిన గుళిక యనఁగ. ద్రోణ 1-275

అన్పు దే. స. క్రి.

అనుపు వీడ్కొలుపు, సాగనంపు.

ఉ. (జరానుబంధము) అనయముఁ జేర్చి ప్రాణముల నన్పఁ పోదది రోగ మల్పబు,ద్ధి నరులు ద్రోవలేరది మదిం జొరనీరు సుఖార్థులై బుధుల్. అను. 1-147

అన్య సం. వి. ఆ. స్త్రీ.

వేఱు స్త్రీ, ఇతర కాంత (అవివాహిత లేక మఱొకరి భార్య)

చ. .. అగ్ని సాక్షికం,బునఁ బరిణీతయైన సతిఁ బొల్పుగ నొక్కతఁగాని యన్యలన్, మనముననేనియుం దలఁప. ఆది. 4-187

అన్యత్వము సం. వి. అ. న.

వేఱుగా నుండుట.

క. ఏకత్వం బన్యత్వ మనేకత్వము గలుగు నీ మహిమ చందం బాలో

కింప నిపుణులగు సుశ్లోకులకుం బరమ పదము సులభము శార్ఙ్గీ.
శాంతి. 4-239

అన్యథా సం. అవ్య.

వేఱు, మఱియొక విధముగా.

తే. నీవు ధర్మవిదుఁడవు మావివాద, మెఱిఁగి తీర్పు గుణశ్రేష్ఠుఁ
డితఁడొ నేనొ, చెప్పు మన్యథా బుద్ధివై చెప్పితేని, మఘవు కులి
శంబు వ్రచ్చు నీ మస్తకంబు. సభా. 2-240
(దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగములు గానిపింపవు)

అన్యథాకరించు సం. స. క్రి.

వేఱుచేయు, చేయవలసినట్లు చేయక భిన్నముగాఁజేయు, మీఱు, అతిక్ర
మించు.

ఆ. గురులలోనఁ బరమ గురువు తల్లియ యట్టి, తల్లి వచనమును
విధాతృకృతము, నన్యథాకరింప నలవియే యనిన నం,దొఱకు
నిట్టులనియె ద్రుపదవిభుఁడు. ఆది. 7-252

అన్యథాత్వము సం. వి. అ. న.

వేఱుపాటు, భిన్నప్రకారము.

ఆ ధర్మములకు సంజ్ఞ దద్వేదులగు మహాత్ములు దగంగఁ జెప్పుదురు
నరేంద్ర, వినుము కాలపాకమున నది యన్యథాత్వంబు గలిగి
యవిశదత్వ మొందు. అను. 5-407

అన్యథాబుద్ధి సం. వి. ఇ. స్త్రీ.

ఉండవలసిన విధముగాఁ గాక మరియొక విధముగా నున్న బుద్ధి.

చూ. అన్యథా. సభా. 2-240

అన్యము సం. విశే. (అ. ఆ. అ.)

భిన్నము, ఇతరము, మఱియొకటి.

ఉ. నీ విభవం బహింసయు ననింద్య చరితము గాక యన్యమే.
ఉద్యో. 1-328

అన్యవర్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ)

ఇతరకులమువాఁడు.

తే. అన్యవర్ణుండు దీనుఁ డీయనకు నెట్లు, గూఁతు నీవచ్చునని మదిఁ గుత్సవుట్టి, యీఁడ ప్రార్థన మఫలమై యేఁగి యజ్ఞ, సమయమున నగ్ని దనమూర్తి సంహరించె. అను. 1-55

అన్యాయము సం. వి. అ. పుం.

1. న్యాయములేమి, అధర్మము.

వ. ...తక్కటివారు వగనొంది తండ్రి కడకుం జని చంద్రుని యన్యాయం బెఱింగించిన నా ప్రజాపతి చంద్రునితో నగ్గడించి యిది చాల నధర్మం బింక నిట్లు సేసితేని శపింతుఁ జుమ్మీ సముఁడవై వర్తింపు మనుటయు. శల్య. 2-148

2. పాపము.

తే. నీవు రుచిఁ గాచు నప్పటి నిపుణవృత్తి, వాకు నెఱిఁగింప కునికి యన్యాయముగఁ దలంచిరో కాక దానిఁ గల్మషము గాఁగ, నేను దలఁచిన శాప మీ నెట్లు నీకు.

వ. అప్పని పాపంబు గాకుండ వరం బిచ్చితి. అను. 2-212; 213

అన్యాయ్యము సం. విణ. (అ. ఆ. అ)

న్యాయము కానిది.

శా. ...నా కన్యాయ్య వృత్తంబుగాఁ దీ తంత్రంబున కీవ సాఁచియని తా నేతెఁచె నిన్ గావఁగన్. అశ్వ. 3-65

అన్యుఁడు సం. విణ. (అ. ఆ. అ)

1. ఇతరుఁడు.

ఉ. ...ఎట్లితం, డవ్వురి సంచరించునొకో యన్యు లెఱుంగకయుండు నట్లుగన్. విరా. 1-92

2. శత్రువు, విరోధి.

చ. విరటు నుఱంది కీచకుఁడు విక్రమ దుర్దముఁ డన్యసైన్యభీకర

మహనీయమూర్తి. విరా. 3-69

3. ఒకానొకఁడు, ఒక వ్యక్తి.

క. అవనీశ యశ్వమేధము, నవభృథమున నీరఁ గ్రుంకి యన్యుఁడు శుద్ధుం, డవు బాపుఁడైనఁ దత్కర్త విశేషము లోకపూజితం బగు టరుదే. శాంతి. 1-305

అన్యోన్యము సం. విణ. (అ. ఆ. అ.)

పరస్పరము, ఇతరేతరము.

వ. గోగణ నివర్తనంబును రణప్రవర్తనంబును నన్యోన్య విదితంబైన యనంతరంబ యగ్రజు నుద్దేశించి బీభత్సుండు భీమసేనున కిట్లనియె. విరా. 5-305

అన్వయము సం. వి. అ. పుం.

1. పదములకుఁగాని పదార్థములకుఁగాని పరస్పరముగల సంబంధము.

తే. అతఁడు మఱియును బ్రహ్మవిద్యాన్వయమునఁ దనకు, సందిగ్ధమైనట్టిదాని నెల్ల. నడుగఁగా నమ్మహాత్ముఁ డత్యంత కరుణఁ, దెలియఁ జెప్పుచు హృదయ సంచలత మాన్చె. భీష్మ. 1-222

2. కులము, వంశము, సంతతి.

తే. కౌరవాన్వయజాతులై గారవమునఁ, బెరిఁగినట్టి మీరు. విరా. 1-118

అన్వర్థత సం. వి. అ. స్త్రీ.

1. పొసఁగిన యర్థము గల్గియుండుట, సార్థకత.

క. ఇవి యన్నియు నాశ్చర్యముఁ, లవుఁ దెరువున నాకుఁ జూపి తన్వర్థత నొప్పు వివిధ శబ్దంబుల బోధవరేణ్యా పోయి వచ్చెదం బ్రియమొందన్. శాంతి. 6-611

అన్వర్థము సం. విణ. (అ. ఆ. అ.)

పొసఁగిన యర్థము గలది, సార్థకము.

వ. అంత నరుణకిరణుఁ డన్వర్థాభిధానుం డగుచు వచ్చిన. భీష్మ. 2-386

అన్వితము సం. విణ. (అ. ఆ. అ.)

సహితము, కూడినది.

క. ...బంధురమూర్తి పరాక్రమాన్వితుఁడు గానోపున్. విరా. 1 - 259

సత్యభామాన్వితముఁగ. అర. 4-152

అన్వితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

సహితుఁడు, కూడినవాఁడు.

క. కృత మెఱుఁగుదు రుపకార, వ్రతమున వర్తింతు రెవుడు వదలరు కరుణాన్వితు లీ నరపతికి శుభ, ప్రతిపాదకు లగుదురేమి భంగుల నైనన్. విరా. 3-64

అన్వేషణము సం. వి. అ. న.

వెదకుట.

సీ. నిక్కమ కాలంబు నీకుఁ గొంతగలట్లు పలికెదు నీవు గర్భంబు సొచ్చినప్పటినుండియు నన్వేషణము సేయుఁ గొనిపోవుటకు మృత్యు వని యెఱుంగు. శాంతి. 4-23

అన్వేషి సం. విణ. (న్. ణీ. న్.)

వెదకువాఁడు, రోయువాఁడు.

సీ. ...వినవె యవింధ్యుఁడు వా నొక్క వృద్ధ దైత్యుఁ, డన ఘుండు రామహితాన్వేషియై నీకు, నాశ్వాస మొనరింప నబల నన్నుఁ, బనిచెను. శాంతి. 6-394

అన్వేషించు సం. స. క్రి.

వెదకు.

వ. ...పాండవుల నన్వేషించు పని యిటమీఁదం జిత్తగించు టెఱుంగానతిచ్చునది యనిన. విరా. 3-89

అప[1] సం. అవ్య.

సమాసమునఁ బూర్వపదముగా నుండి యీ క్రింది యర్థముల నిచ్చును.

1. వ్యతిరేకము, విపరీతము.

ఆ. ఏను నర్జునుండు నెక్క చెక్కటి తల,పడకయున్న నగరె పుడమి జనము, లందు నాదు వచ్చు టతనికి నపకీర్తి యనిన నాకు వేఱ యడుగనేల. (అపకీర్తి = విపరీత కీర్తి, దుష్కీర్తి) ఉద్యో 4-41

2. తొలఁగినది, అపగతము.

వ. ...యయాతికి నీకు నయిన, యీ వివాహంబునం దపక్రమ దోషంబు లేకుండెడు మని వరంబిచ్చి. ఆది. 3-168

(అపక్రమము = క్రమము తొలఁగినది. క్రమ భంగము)

3. చెడ్డది.

వ. వడిగల తురంగబులం బూనిన రథం బెక్కి యింద్రప్రస్థపురంబు నకుం జని యిందులకు ధర్మనందనుం దోడ్కొని రమ్మని విదురుం బంచిన నాతండును నాపగేయున కంతయు నెఱింగించి యిది యప కర్మం బనుచుండె. (అపకర్మము = చెడ్డపని) సభా. 2-134

4. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును.

చ, ...లతాలలనల్ మృదులానిలాపవర్జిత కుసుమాక్షతావళులు సేసలు వెట్టిన యట్లరైరి. (అపవర్జితము = వర్జితము) ఆది. 4-17

అప[2] దే. వి.

అప్ప. చూ. అప్ప.

ఆ. ...మత్యమరాధిపాచార్యు సుజను నన్నపార్యుఁ జూచి. ఆది.1-9

అపకర్మము సం. వి. న్. న.

చెడ్డకార్యము. చూ. అప[1] – 3.

అపకర్షణము సం. వి. అ. న.

తొలఁగించుట, ప్రక్కకు లాగుట.

క. కర్షిత రిపు లన్యోన్యాకర్షణ సంరబ్ధ దాపకర్షణముల సామర్షులయి పెనఁగి రా హవహర్షంబున బవనసుత బృహద్రథపుత్రుల్. సభా. 1-203

అపకర్షత్వము సం. వి. అ. న.

తక్కువతనము.

వ. అనిన విని జనకుండు వర్ణంబుల యుత్కర్షాపకర్షత్వంబులకు మూలం బెయ్యది దానిన దా నపుత్రుండై జన్మించునం ద్రదియు సంశయంబగుట నెఱింగింపవే యనుటయుం బరాశరుం డిట్లనియె.
శాంతి. 5-503

అపకర్షము సం. వి. అ. పుం.

తగ్గుట, అవమానము.

క. హర్షంబును మానంబు న,మర్షము నపరాధమును సమద భావము నుత్కర్షాపకర్ష చింతలు, నార్ష సమాచారమున నిరస్తగుణం బుల్.
శాంతి. 5-24

అపకారము సం. వి. అ. పుం.

అపకృతి, కీడు, ద్రోహము, చెడ్డపని.

వ. అప్పుడు గాంగేయుం డాంబికేయున కిట్లను నీ కొడుకు ప్రాణ గొడ్డంబైన కార్యంబు సేయం దలంచె దామోదరు నిట్లు సేయం జూచెనేనిం దానును బ్రధానులును వినాశంబుం బొందు నింతియ యిది సేసిరేమి సేయరై రేమి యమ్మహాత్ము నెడ నీ యపకారంబు విచారించిన దుష్టాత్ములు నష్టాత్ముల కాక యని పలికె.
ఉద్యో. 3-172

(అపరాధము అని కొన్ని ప్రతులు)

వ. తొల్లి వేదాధ్యయనంబు సేయుచు బాలకేళీ వినోదంబున నున్న కాలంబునం బ్రమాణ కోటియందు సుప్తుండయిన భీమసేను నంటం గట్టి మడువునం ద్రోపించియు... ననేకంబులైన యపకారంబులు సేసి.
అర. 1-140

అపకారి సం. విశ. (స్. ణీ. న్.)

అపకారము చేయువాఁడు.

క. క్రూరాకారుల జగ దప,కారులఁ బన్నగులఁ ధాల్పఁగా నోపని

యిద్ధారుణికి. ఆది. 2-186

అపకీర్తి సం. వి. ఇ. (స్త్రీ).

దుర్యశము, చెడ్డపేరు. చూ. అప. ఉద్యో. 4-41

అపకృష్ట సం. విణ. (అ. ఆ. అ.)

లాగఁబడినది.

వ. ఇట్లు వాతావధూతంబైన పతాకయుంబోలె దుశ్శాసనాప
కృష్టయై ద్రౌపది వికీర్ణకేశయు వివర్ణవదనయునై. సభా 2-217

అపక్రమణము సం. వి. అ. న.

పాఱిపోవుట, తప్పించుకొనుట.

వ. జతుగృహదాహంబును, విదురోపదిష్ట ద్వారంబునఁ బాండవాప
క్రమణంబును, హిడింబాదర్శనంబును. ఆది. 1-34

అపక్రమము సం. విణ. (అ. ఆ. అ.)

క్రమభంగమైనది, అక్రమము. చూ. అప. ఆది. 3-169

అపక్రాంతము సం. విణ. (అ. ఆ. అ)

తొలఁగినది.

వ. ఇవ్విధంబున యజ్ఞం బపక్రాంతం బగుటయు నిర్జరులు నిశ్చేతను
లైరి. సౌప్తి. 2-122

శ్లో. అపక్రాంతే తతో యజ్ఞే సంజ్ఞా న ప్రత్యభాత్సురాన్,
నష్ట సంజ్ఞేషు దేవేషు న ప్రాజ్ఞాయత కించన.
సం. భా. సౌప్తి. 18-15

(యజ్ఞంబు ప్రశాంతం బగుట-అను పాఠాంతరము నిరాకరము)

అపక్రాంతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. తప్పించుకొని పోయినవాఁడు.

సీ. విదురోపదిష్ట భూవివరంబునం దపక్రాంతులై బ్రదికి నిశ్చింతు
లయిరి. ఆది. 3-14

2. తొలఁగినవాఁడు, వెనుకకుఁ బోయినవాఁడు (యుద్ధాదులనుండి)

క. విక్రమము విడిచి సమరాపక్రాంతుఁడ నయిన నన్ను బలదేవుఁ డునుం, జక్రధరుఁడుఁ గుమారులు, నక్రూరాదులును నేమి యని నగరె సభన్. ఆర. 1-171

అపక్వము సం. విణ. (అ. ఆ. అ.)

పక్వముగానిది, ఉడుకనిది.

సీ. గతకాలమును నపక్వంబును గురుదుష్ట విషము విరుద్ధము విపుల రసము -తే- నైన యన్నము దా నరయక భుజించుట. ఆశ్వ. 1-166

అపక్షత్రము సం. విణ. (అ. ఆ. అ.)

తొలఁగిన క్షత్రియులు గలది. క్షత్రియులు లేకుండఁ జేయఁబడినది.

వ. ఇరువదియొక్కమాఱు ధాత్రీతలం బపక్షత్రంబు సేసిన. ఆది. 3-51

అపగతక్షత్రము సం. విణ. (అ. ఆ. అ.)

క్షత్రియులు లేకుండఁ జేయఁబడినది.

వ తొల్లి జమదగ్ని సుతుండయిన రామునిచేత ధాత్రి యపగత క్షత్రంబయిన. సభా. 1-110

అపగతము సం. విణ. (అ. ఆ. అ.)

1. తొలఁగినది, పోయినది.

సీ. భూవర యమ్మెయిఁ బోవఁగ సహదేవుఁ, డపగత ప్రాణుఁడై యవనిఁ బడినఁ. మహా. 36

2. మోఘమైనది, వ్యర్థమైనది.

క. కుపితుఁడగువాని వ్రతమును, జపమును దేవార్చనంబు శ్రద్ధా క్రియయుం, దపమును దానము యజనము, నపగతములు గాఁగఁ జేయుఁ నంతకుఁ దలుకన్. శాంతి. 5-554

సం. వి. అ. న.

భినాశము,

తే. ఇవ్విధంబున ధర్మంబు లెల్ల నపగతమునఁ బడ జనులెల్లను దల్లడిల్లె.

అపగమనము సం. వి. అ. న.

అపగమము.

వ. శిశిరాపగమన సమయ కమలంబు ననుకరించు నాననంబుతో.

శాంతి. 1-345

అపగమము తొలఁగుట, పోవుట.

సీ. మత్సరాహంకారమానదంభాగమంబును బ్రహ్మచర్యముఁ గలిగి -తే- జపము సెల్లించు పురుషుఁడు. శాంతి. 4-130

క. వినురేఖామాత్రపుఁ జంద్రుని యట్టుల జీవుఁ డతని దుష్కృతముఁ బోలిన యజ్ఞానము నపగమమున బోధానంద సాంద్రపూర్ణతఁ బొలుచున్. శాంతి. 5-180

అపఘనము సం. వి. అ. పుం.

శరీరావయవము, శరీరము.

మ. జనితామర్షణుఁ డంతఁ బార్థుపయిఁ బర్జన్యాస్త్ర మర్కర్షుఁడేసె నపారంబయి భూనభోంతరముఁ దజ్జీమూతయూథంబు గప్పినఁ దద్ధ్వాంత తిరోహితాపఘనుఁడై బీభత్సుఁ డుండెన్. ఆది. 8-39

శ్లో. మేఘచ్ఛాయోపగూఢస్తు తతో౽ దృశ్యత ఫల్గుణః

సం. భా. ఆది. 146-26

సీ. కాంచనవర్ణాపఘనుఁడై మహోన్నత కార్ముకహస్తుఁడై కాలకంఠు. అర. 1-300

అపచయము సం. వి. అ. పుం.

పుష్పాదులు కోయుట.

సీ. సృంజయుండు... కుసుమాపచయ ముఖ బహువిధకేళి తత్పరత నొంది. శాంతి. 1-269

అపచరించు సం. స. క్రి.

అపకారము చేయు, కీడొనరించు, అవమానించు.

క. అన్యతోపచార కలనం, బునఁ బుట్టిన పాతకంబు వోవుం దానె, వ్వని నపచరించెఁ దగ నాతనిఁ బ్రీతుం జేయు ధర్మతత్త్వప్రవణా. శాంతి. 1-310

అపచారము సం. వి. అ. పుం.

అపరాధము, పెద్దల యెడఁ జేయు తప్పు. తప్పు, అపథ్యము.

క. వీరలయెడఁ గొడుకా యపచారంబులు పలుకుదునె విచారము విడు మే, నేరూపంబున నిలువన, గారవమున నిది వ్రతంబుగాఁ గైకొంటిన్. ఆశ్ర. 1-150

అపచారి సం. విణ. (న్. జీ. న్.)

అపచారము చేయువాఁడు, అపరాధి.

తే. పాపశాలి సజ్జన సతతాపచారి. స్వర్గ. 10

అపజయము సం. వి. అ. పుం.

ఓటమి, పరాజయము.

చ. అఖిల జనక్షయంబయి, జయాపజయంబులు రెండునుం దుదిన్, సుఖములుగాని యీ పనికిఁ జొత్తురె. ఉద్యో. 1-298

అపజితము సం. విణ. (అ. ఆ. అ.)

ఓడింపఁబడినది, జయింపబడినది.

చ. ద్రుపద తనూజులన్ గెలిచి దోర్బల సంపద నుల్లసిల్లి మిమ్మప జిత దర్పహీను లగునట్లుగఁ జేసి. శల్య. 2-69

అపజితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

జయింపఁబడినవాఁడు.

క. కేకయ సాల్వులు తోడుగ, నా కీచకుఁ డాజి నన్ను నపజితుఁ జేసెం, జారుండ మున్న యొకపరి, నా కాతనితోడ ఖండనము లేదయ్యెన్. విరా. 3-119

అపతిత్వము సం. వి. అ. న.

నాథుఁడు లేనితనము.

ఉ. ...పతుల్ విజృంభిత, శ్రీ విలసిల్లు కామినులు సేద్పడి రిట్లప
తిత్వ దీనతన్. కర్ణ. 8-224

అపత్యము సం. వి. అ. న.

సంతానము, బిడ్డ (కొడుకుగాని, కూతురుగాని)

సీ. వానికి నిట్లనఁ దండ్రియాలును నపత్యంబుఁ గలుగు తెలుఁగు
నడపి,... -అ-కాననమున కేగి, సౌమ్యవృత్తి ముక్తి సాధించి.
శాంతి. 4-21

అపథము సం. విశే. (అ. ఆ. అ.)

అవినయమైనది, అధర్మమైనది, నీతిబాహ్యమైనది.

తే. కామముననైన విపులార్థ కారణమున,నైన భయముననైనను నపథ
వర్తనంబునకుఁ జొరఁ డెవ్వాఁడు నన్ను నేమి, యడుగఁ దలఁచె
నా ధర్మజుం డడుగుఁగాక. శాంతి. 2-151

అపథ్యము దే. విశే. (అ. ఆ. అ.)

1. హితము కానిది.

తే. కాని తెరువునఁ బోయిన గలుగునయ్య, బ్రదుకు చవి యెంత
యైన నపథ్యములకు, వేడ్క సేయు దురయ్య వివేకులు.
విరా. 2-28

2. శరీరమునకు సరిపడని యాహారము.

క. తనలావున కధికమయిన, పని సేయుట యుక్తమును నపథ్యము నగు
భోజనములు హరించు నాయువు. అను. 5-137

అపధూమము సం. విశే. (అ. ఆ. అ.)

పొగ లేనిది.

క. ...తానఁ దెలివినొంది నిరంజనత్వ సిద్ధిం, గని యపధూమాన
లంబు కరణి వెలుంగున్. శాంతి. 5-120

(గతధూమ అని పాఠాంతరము)

అపధ్వని సం. విశే. (ఇ. ఈ. ఇ.)

చెడ్డ మ్రోత గలది, విపరీతపు నాదము గలది.

క. మూసె నభోమణి నక్కలు, గూసెం గలయంగ దెసలకుం బలు
సాయల్, నేసెం బఱమొయిళు లడరి, మ్రోసెం దమయంతి
దూర్యము లపధ్వనులై, విరా. 4-86

అపనయనము సం. వి. అ. న.

1. తొలంగించుట.

క. నిగమ విరోధి,స్థిత్యపనయనోన్ముఖ చిత్సత్యాత్మక భక్తలోక
దౌర్గత్యహారా. కర్ణ. 1-271

2. తొలంగుట.

వ. శ్వావిల్లోమాపహంబగు తీర్థంబునం దేకాదశ తీర్థంబులు గల
వందుఁ బ్రాణాయామంబు సేసిన విప్రులకు స్వలోమాపనయనం
బగు. అర. 2-264

అపనయము సం. వి. ఉ. పుం.

1. తొలంగించుట.

వ. నీవు సంయమిలోక సురలోక బ్రహ్మలోక ప్రఖ్యాత ప్రజ్ఞాన
సంభావనీయుండవు మదీయ సందేహాపనయంబు సేయవే యను
టయు. శాంతి 6-148

2. దుర్ణయము, దుర్మార్గము, అపకారము.

క. కుపథ ప్రవృత్తుఁడయి వీఁ, డపనయమున నీ కనిష్టుఁ డయినను
గరుణా,నిపుణుఁడవై నీ మఱఁదికి, నపరాధశతంబు సైఁపుమయ్య
యుపేంద్రా. సభా. 2-59

అపనయించు సం. స. క్రి.

పోఁగొట్టు, నివారించు.

వ. పాండవులు గంగాతీరంబున నశుచిత్వం బపనయించుటకయి
యొక్క సమస్థలంబునం బటకుటీర సంవిధానంబు సేయించి.
శాంతి. 1-2

వ. మదీయ తపోవిశేషంబున నీదయిన కీటత్వం బపనయించెద.
అను. 2-326

ఆ. ...మేలు గాక నీ దారిద్ర్య, మపనయింతుఁ జింత యపనయింపు
(అపనయింతున్-పోగొట్టుదును) శాంతి, 3-482

2. తొలఁగించు, తీసివేయు.

వ. ...అగస్త్యుండు లోపాముద్రం బరిగ్రహించి దాని దివ్యాంబరాభ
రణంబు లపనయించి వల్కలాజినధారిణిం జేసి. అర. 2-380

3. పీడు, మాను.

వ. ...విషాదం బపనయింపుము, తపోబలంబును గడచిన బలంబులుం
గలవే మనుష్య జన్మంబు నొంది మేలొనర్చెద నను కోర్కి నీకుం
బుట్టుట మేలు. అను. 4-326

ఆ. ...మేలుగాక నీ దారిద్ర్య, మపనయింతుఁ జింత యపనయింపు
(అపనయింపు = మానుము, పీడుము) శాంతి 3-482

4. కడపు.

వ. దశరథాగ్రనందనుండు... ఘన సమయ దివసంబులు నెట్టకేనియుం
గడపి... అతిదీర్ఘ యామంబులునైన శారదయామిను లపన
యింప నోపక. అర. 7-2

అపనీతము సం. విణ. (అ. ఆ. అ.)

తొలఁగింపఁబడినది, ఊడఁదీయఁబడినది.

సీ. దుశ్శాసనుండు, నెట్టన ద్రౌపది గట్టిన పుట్టంబు, సభలోన విడ్చె
నాశంక లేక, యూడుగక యొలువంగఁబడియు మున్నపనీత,మైన
తద్వస్త్రంబు నట్టి వలువ, లలితాంగి జఘన మండలమునఁబాయక
యొప్పుచున్న. సభా. 2-281

అపనోదనము సం. విణ. (అ. ఆ. అ.)

1. తొలఁగించునది, పోఁగొట్టునది.

క. మనుజేంద్ర సర్వమాయాపనోదనంబయిన యగ్నిబాణంబున.
అర. 1-189

సం. వి. అ. న.

2. తొలఁగించుట, పోగొట్టుట, నివారించుట,

వ. సింహబలుఁడు... మనోవేదనాపనోదనార్థంబు మందిరారామ
భూమికిం జని. విరా. 2-302

అపనోదము సం. వి. అ. పుం.

తొలఁగించుట, పోఁగొట్టుట.

వ. (ధర్మనందనుండు) డగ్గుత్తిక పెట్టి దుఃఖపరవశుం డగుటయుఁ...
తత్పార్శ్వంబున నున్న ధౌమ్యుండు తదీయ విషాదాపనోదంబు
సేయం దలంచి యిట్లనియె. విరా. 1-50

అపనోది సం. విశే. (న్. నీ. న్.)

తొలఁగించువాఁడు.

క. శోకాపనోదిఁ బుణ్య, శ్లోకుని నలు రోయఁ బనుపు. అర. 2-151

అపమృత్యువు సం. వి. ఉ. పుం. (స్త్రీ).

1. అకాల మరణము, ఆకస్మికముగాఁ గలుగు చావు.

క. నమ్మమి మృత్యువు పెద్దయు, నమ్ముట యపమృత్యు వగుట నర
పతి నమ్మి, నమ్మక పని గొనునది ని,త్యమ్మును సూక్ష్మమతిఁ
దాను నరయఁగ వలయున్. శాంతి. 2-351

శ్లో. ఏకాంతేన హి విశ్వాసః కృత్స్నో ధర్మార్థనాశకః,
అవిశ్వాసశ్చ సర్వత్ర మృత్యునా చ విశిష్యతే.
అకాలమృత్యు ర్విశ్వాసో విశ్వసన్ హి విపద్యతే
యస్మిన్ కరోతి విశ్వాసమిచ్ఛత స్తస్య జీవతి
తస్మాద్విశ్వసితవ్యం చ శంకితవ్యం చ కేషుచిత్.
ఏషా నీతిగతిస్తాత లక్ష్యా చైవ సనాతనీ.
సం. భా. శాం. 80-10,11,12

కావున "నమ్మినమ్మక" అను పాఠమే సరియైనది గాని పాఠాంతరములు
యుక్తములు గావు.

అపమేఘము సం. విశే. (అ. ఆ. అ.)

మేఘము లేనిది,

సీ. అప్రదక్షిణముగా నయ్యె నుల్కాపాత మపమేఘమై యున్న

యంబరమున. సభా. 2-299

అపర సం. వి. ఆ. స్త్రీ.

జరాయువు, మావి.

క. రాగపరిలిప్త మానస, యోగంబున నింద్రియంబు లుల్లసితములై,
భోగులగుట యుడిపిన నపరా, గత సంసార దుర్విరామ సేయున్.
శాంతి. 4-296

అపరక్త సం. విణ. (అ. ఆ. అ.)

అనురాగము లేనిది.

ఆ. ఒక్క సతికిఁ బతులు పెక్కండ్రు రగు టిది, సతుల కోర్కిగాన
యతివ కృష్ణ, సుందరాంగి వారియం దేల యపరక్తయగు మనో
ముదంబుఁ దగులుఁ గాక. ఆది. 8-25

అపరగిరి సం. వి. ఇ. స్త్రీ.

అస్తమయ పర్వతము.

వ. అంత నినుం డపరగిరి గడచనినం గాలోచితకృత్యంబు లాచరించె.
అను. 2-299

అపరఘటిక సం. వి. ఆ. స్త్రీ.

మఱుగడియ, తర్వాతి గడియ.

సీ. అతఁడు త్రైలాభ్యంగ మడిగినఁ బలి గమ్మ, నూనియ దెప్పించి
మేను శిరము, నభ్యక్తములు సేయ నమ్మని సెడనాడి యంత
ప్తాతుం డయ్యె నపరఘటికఁ, దోఁచి వికారంబు దొడరక
యున్న రాజును దేవులను గని సముఖుఁ డగుచు. అను. 2-308

అపరజన్మము సం. వి. అ. న్. న.

తరువాతి పుట్టువు.

తే. ...అన్నాతి పలుకఁ, దద్ద యవమాన పడితి శాంతనవుచేత, నపర
జన్మంబునందైన నతనిఁ జంప, నేను జాలుటకై యిట్టిదాననైతి.
ఉద్యో. 4-363

అపరదినము సం. వి. అ. న.

మఱునాఁడు.

సీ. ...అపరదినము,సం దగ్నిదత్తంబు నబ్జచ భంబును,నైన కృష్ణుని
చక్ర మద్భుతముగ, -అ- నెగసి యఖిల జనులు నీక్షింప దివ
మున, కరిగె. మౌస 25

అపరదివసము సం. వి. అ. పుం. న.

మఱునాఁడు.

ఆ. అట్లు నిశ్చయించి యాదవనివహము,యంబు దివ్య బుద్ధి నరసి
యపర, దివసకలిత మగుటఁ దెల్లంబుగాఁ గని, కొని య తంతు
పెద్ద కొలువులోన. మౌస. 23

అపరనంద సం. వి. ఆ. స్త్రీ.

ఒక నది. అర్జునుఁడు తీర్థయాత్రకుఁ బోయినపు డీ నదిని దర్శించెను.
ఆది. 8-136

అపరపక్షము సం. వి. అ. పుం.

కృష్ణ పక్షము, బహుళ పక్షము.

తే. కాకులును, గ్రద్దలును దిన్నఁ గడును ద్రెస్సి, యపరపక్ష చతుర్దశి
యమృతకరుని, కరణి నొప్పెడు కర్ణు మొగంబుమీఁద, వనిత
యందంద మోపెడుఁ దన మొగంబు, స్త్రీ. 2-92

అపరభవము సం. వి. అ. పుం.

పునర్జన్మము.

క. భూసురధనాపహరణము, సేసినఁ గులనాశమగుట సిద్ధము దానం,
జేసి యగును జండాలత్వాసంగమున పరభవము నందు నరేంద్రా.
అను. 4-44

అపరభాగము సం. వి. అ. పుం.

పృష్ఠభాగము, వెనుక ప్రదేశము, వెనుక భాగము.

సీ. గాండివ తూణ యుగ్మములు పూర్వాపర,భాగంబులకు ననాభరణ
ములుగఁ. ఉద్యో. 4-125

అపరము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఇతరము, అన్యము, వేఱైనది.

క. మనుజులపై బ్రహ్మశిరం,బను నస్త్రంబేసితేని నశుభం బొలయున్.
విను మెన్ని యాపదలు వచ్చిన నపరోపాయముల న చెఱుపుము
పుత్రా. సౌప్తి. 2-45

2. వెనుకది, తర్వాతది.

వ. ఈ కథ పూర్వాపర వాక్యముల యందలి తాత్పర్యంబు నిరూ
పించి. శాంతి. 3-80

3. రెండవది.

తే. గోవులకును బ్రాహ్మణులకును గుల మొకండ, కమలజుఁడు
రెండు తెఱఁగులు గా నొనర్చె, హావికిఁ బూర్వంబు గారణ మఖల
మంత్రముల కధిష్ఠాన మపరంబు భూపవర్య. అను. 2-278

4. పడమటిది; పశ్చిమము.

వ. ...అరుణకిరణుం డపరమహీధరంబు మౌళికి సరసీరుహ శేఖరంబై
చెలువార. ద్రోణ. 2-187

వి. అ. న.

5. అచిత్తు.

చ. ...ఏనచూపె యపరంబు పరంబనఁ గల్గు తత్త్వముల్. ఆశ్వ 3-33

అపరరాత్రము సం. వి. అ. పుం.

రాత్రి కడపటి భాగము, రాత్రి నాలవ జాము.

సీ. ఇమ్ముల నపరరాత్రమ్ములం దెప్పుడుఁ జింతించె నిజబుద్ధి, జేయఁ
దగిన, రాజకృత్యముల. సభా. 1-26

అపరాంగము సం. వి. అ. న.

వెనుక భాగము, పృష్ఠము, వెనుక దెస.

క. విని కద్రువ యపరాంగం,బున నీలిమ దోఁచె ననియె భూప
వరేణ్యా. అను. 1-185

అపరాగతము సం. వి. అ. న.

మావిని బొందినది.

క. రాగపరిలిప్త మానస, యోగంబున నింద్రియంబు లుల్లసితములై, భోగులగుట యుడిపిన నపరాగత సంసార దుర్విరామము సేయున్. శాంతి. 4-293

అపరాజితము సం. విశే. (అ. ఆ. అ.)

ఓడింపఁబడినది.

ఉ. ... అపరాజిత భూరిభుజాకృపాణధారాజిత శాంత శాత్రవ పరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్. ఆది. 1-3

అపరాజితుఁడు సం. వి. అ. పుం.

1. కురుకుమారుఁడు. గాంధారీ ధృతరాష్ట్రుల నూర్వురి పుత్రులలో నొకఁడు. ఇతఁడు కాలాపుత్రుని యంశమున జన్మించెను. ఇతఁడు భీమునిచేత భీష్ముని యష్టమదివస యుద్ధమునఁ జంపఁబడెను. ఆది 5-107; ఆది. 8-80; భీష్మ. 3-78

2. కద్రువ కొడుకు.

కశ్యప ప్రజాపతి పుత్రకామేష్టి యొనరింపఁగా కద్రువకు వేవురు సర్పజాతివారు జన్మించిరి అందు నీ యపరాజితుఁ డొకఁడు. ఆది. 2-4

విశే (అ. ఆ. అ)

ఇతరులచే జయింపఁబడనివాఁడు.

క. నిఖిలాస్త్రశస్త్ర విద్యాసఖుఁ డపరాజిత యశోవిశాలుఁడు విష్ణుం, డఖిలేశ్వరుఁ డతనికిఁ బ్రియ, సఖుఁడవై యప్పిరు గెల్వ శక్యమె నీకున్. అర. 6-259

అపరాద్రి సం. వి. ఇ. పుం.

అస్తమయ పర్వతము, పడమటి కొండ.

క. కిరణంబు లడఁగి యంతకు, నరుణత్వము మెఱయఁ దరణి యప

రాద్రిశిరః, స్ఫురణను నధికరణాలం,కరణం బొనరించుటయును
గాంగేయుఁ డెడన్. భీష్మ. 2-339

అపరాద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

తప్పు చేసినవాఁడు, అపకారము చేసినవాఁడు.

చ. విరహిత సత్త్వుఁడయ్యెఁ బ్రబతివీరుఁడు వీని నశేషధారుణీశ్వర
నికరాపరాద్ధు నతిసాహసికున్ వధియించి. సభా. 1-207

(నికరాపరాధు—అని కొన్ని ప్రతులు)

అపరాధత సం. వి. ఆ. స్త్రీ.

అపరాధము గలిగియుండుట.

చ. ...అట్టి విధము సాపరాధతను డెందము లూఁటఁ బొంది
యుండ,నేరవు మన కట్లు గానఁ దగఁ బ్రార్థన సేయుట యుక్త
మిత్తఱిన్. విరా. 5-351

అపరాధము సం. వి. అ. పుం.

నేరము, తప్పు.

సీ. ...అపరాధగతి యెఱింగి, దండించు నృపతికి రెండు లోకంబులు
జేకుఱు... శాంతి. 1-94

క. హర్షంబును మానంబు న,మర్షము నపరాధమును సమదభావము
ను,త్కర్షాపకర్ష చింతలు, వార్ష సమాచారమున నిరస్తగుణంబుల్.
శాంతి. 5-24

అపరాధి సం. విశే. (న్. నీ. న్.)

అపరాధము గలవాఁడు. తప్పు చేసినవాఁడు.

తే. ...అనపరాధియైన యతని, తనువు నొంచుట నూహింప ధరణి
పతికి. అను. 5-66

అపరార్ధము సం. వి. అ. న.

ఒకదానిని రెండు సమభాగములు చేయఁగా రెండవ సమభాగము,

క. దినమున మూఁడవ యామం,బున యపరార్ధంబు యోగ్యముగ

సాహారంబునకుం గల్పించిరి నా. కనిమిషు లటుగాన మాన
నాఁకలిపుట్టున్. అశ్వ. 3-92

అపరాహ్ణము సం. వి. అ. న.

పగటిని మూఁడు భాగములు చేసినప్పుడు కడపటి భాగము. ఇది పితృ
పూజకుఁ దగిన కాలము.

క. నృపవరపూర్వాహ్ణంబును, నపరాహ్ణము దేవపితృ సమారాధనవి
ధ్యుపదిష్ట కాలములు మధ్యపు సమయము మానుషార్చనం
బరయన్. అను. 2-54

వ. అంత నపరాహ్ణంబయ్యె నట్టియెడ. భీష్మ. 1-289

అపరిగ్రహము సం. వి. అ. పుం.

ఏమియును దీసికొనకుండుట.

అపరిగ్రహంబు నొక్కటన శుద్ధుం డయ్యెద. శాంతి. 1-47

అపరిచయుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఎఱుకలేనివాఁడు.

క. పురుష విశేషవివేకా, పరిచయులగు ధరణిపతుల పాలికిఁ బోవం,
బరులందు దుష్ప్రతిగ్రహా, భర మెవలో రోసి ధర్మపథమున
నున్నన్. ఆది. 5-215

అపరిచ్యుతి సం. వి. ఇ. స్త్రీ.

తొలఁగుట, లేకుండుట,

ఉ. ...ప్రాణసంయమప్రాక్షీణత దేహ మధ్యశిఖిఁ జిమ్మఁగఁ దత్త్రియ
మొందిది మూర్ధపారిణతఁ గోర్కి సల్పు నపరిచ్యుతిఁ దద్గతుఁడైన
యోగికిన్. అను. 5-260

అపరిజ్ఞాతము సం. విశే. (అ. ఆ. అ.)

ఎఱుఁగనిది, తెలియనిది.

వ. శాంతనపుండా శతానందునకు నపరిజ్ఞాతంబును గలదే యతని
గొలువ వచ్చినట్టి సిద్ధసాధ్యాదులకు వినిపించెదంగాక,

శాంతి. 6-390

అపరిమితము సం. విణ (అ. ఆ. అ.)

పరిమితము కానిది, మితము లేనిది, విస్తారము.

క. ...ఆయుశ్శ్రీ, లపరిమితము లొందింది యమరు లగుదురు పిదపన్. అను. 4-368

అపరిమితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పరిమితి లేనివాఁడు. ఇంత యని చెప్పుటకు వీలు లేనివాఁడు.

చ. ...ఇద్దెసఁ దక్కఁగఁ గల్గు వా, రపరిమితుల్ గొనందు ద్రుపదా
త్మజుఁ డగ్గురుఁ బోరఁ జీరికిన్. ద్రోణ. 3-298

అపరిమేయము సం. విణ. (అ. ఆ. అ.)

పరిమితము తెలుప శక్యము గానిది. అమితము, అత్యధికము,

తే. ...అయ్యపరిమేయ, తేజుఁ డాత్మ తేజమున నాద్యబ్జుమ్మహేంద్రి,
యములు మనసులు సమ్మోహితములు సేసి, యిపుడు తనయుండు
పుట్టెడు మసియెఁ బిదప. ఆశ్ర. 2-101

అపరిశ్రాంతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అలసట పొందనివాఁడు.

శా. శ్రాంతిం బొందినవాఁడు పార్థుఁ డపరిశ్రాంతుండు గర్ణుండు.
కర్ణ. 3-275

అపరిక్షితము సం. విణ. (అ. ఆ. అ.)

పరీక్షింపఁబడనిది.

వ. ఉపంకుండు గడుచుచో నన్నంబు కేశదుంబైన రోసి కరం బలిగి
యిట్లపరిక్షితంబైన యశుద్ధాన్నంబు పెట్టినవాఁడ వంధుండవగు
మని శాపంబిచ్చిన నల్గి యల్పదోషంబు నాకు శాపంబిచ్చిన
వాఁడవు నీ వనపత్యుండ వగుమని శాపం బిచ్చిన. ఆది. 1-99

అపర్ణ సం. వి. ఆ. స్త్రీ.

పార్వతి (తపసి పర్ణానామప్యనశనా దపర్ణా- ఆకులైన (పర్ణములు)
తినక తపస్సు చేయునది)

వ. ఆవర్ణాదివి వర్ణంబుల కర్మంబులు పాకంబుఁ బొందు ప్రకారంబు సెప్పుమని యప్పరమేశ్వరు నడిగిన యతం డిట్లనియె.

అను. 5-80

అపర్యాప్తము సం. విణ. (అ. ఆ. అ.)

చాలనిది, సరిపోవనిది.

వ. అనిన నతండా జలచరంబు గైకొని పోయి యొక్క బావియందు విడిచిన నది యెప్పటి యట్ల యక్కజంబుగాఁ బొదలి తనకు నవ్వాపియందు నవకాశం బర్యాప్తం బగుటం జెప్పె. అర. 4-222

అపలాపము సం. వి. అ. పుం.

మఱుఁగు పుచ్చి చెప్పుట, కప్పిపుచ్చి చెప్పుట.

వ. అనిన విని వేదార్థాపలాపంబునకుం గోపంబు నొందిన మునుల శాపంబున నతండు భూవివరపతితుండయి యుండ నమరు లేతెంచి.

శాంతి. 6-374

అపలాపించు సం. స. క్రి.

నిరసించు.

మ విపరీత స్థితి నొంది ఘోరవిపి నోర్వీవాసులై నిత్య దుఃఖ పరాధీనతఁ దూలి రంచు మనలన్ గర్వాంధిక స్వాంతుఁడై, యపలాపింపఁగ వచ్చి దుర్ణయపరుం డా ధార్తరాష్ట్రుఁడు దోషపరీతాత్ముండు తత్ఫలంబు గుడిచెన్ సత్యంబు సామాత్యుఁడై.

అర. 5-406

అపవర్గము సం. వి. అ. పుం.

1. మోక్షము.

వ. కర్మహీనత్వం బపవర్గకరంబు. శాంతి. 1-70

2. చతుర్వింశతి వర్గములకు వెలియైనది. శాంతి. 6-34; చూ. వర్గము

అపవర్జితము సం. విణ. (అ. ఆ. అ.)

విడువఁబడినది, తొలగింపఁబడినది.

చ ...అవ్వనంబున లతాలలనల్ మృదులానిలాప వర్జిత కుసుమా

తుతాపళులు సేసలు వెట్టిన యట్టిరైరి. ఆది. 4-17

అపవాదము సం. వి. అ. పుం.

నింద, దూఱు

తే. అన్య లెఱుఁగమిఁజేసి లోకాపవాద, భీతినెఱిఁగియు నిత్తన్విఁ బ్రీతిదప్పి యెఱుఁగనఁటిని. ఆది. 4-108; అర. 5-210

అపవిత్రుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

పవిత్రము కానివాఁడు, అనాచారుఁడు.

క. అపవ్యాప్తకమండలుఁడై, యపవిత్రుం డగుటఁజేసి యధిక తపోవీర్యపరిక్షయమనుగుడును నా, తపస్విసుతు రాక్షసుండు తడయక తాఁకెన్. అర. 3-269

అపవిద్ధుఁడు సం. వి. అ. పుం.

ద్వాదశ విధ పుత్రులలో నొకఁడు, తల్లిదండ్రులు విడువఁగా మఱొకరిచేఁ బుత్రుఁడుగాఁ జేకొనఁబడినవాఁడు. చూ. అను. 2-249

అపశదుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

నీచుఁడు

ఉ ఆవనజాననం గురుకలాపశదుండు...శిరోజములం దెమల్చి పాపావహుఁ డీడ్చి తెచ్చె సభకు. సభా. 2-216

అపసవ్యము సం. విశే. (అ. ఆ. అ.)

కుడివైపు నున్నది, దక్షిణము.

వ. ఆమ్మల్లవరులడు నును—అనిల సుతుండునుం బరస్పరమూర్తుల నవలోకించి...యున్నతంబులగు నపసవ్య కరంబుల నాకుంచిత సవ్యబాహుతలంబుల నప్పళించు చప్పుళ్లుగలసి యొక్కరుఁడ మల్లసఱచిన చందంబున వీతేర. విరా. 2-14; ఆది. 6-12

వ. అతండు కై నేయు విడిచి యపసవ్యకరంబున శరంబులు వఱుచుకొని ప్రాయోపవేశనమతి నుండి ప్రాణాయామ పరాయణుండై యోగయుక్తుం డయ్యె. ద్రోణ. 4-278

ఇక్కడ 'అపసవ్యము' అనుటకు 'ఎడమ' అని యర్థము చెప్పవలయును అది పొసఁగదు. కావున ఇది అపపాఠము. భూరిశ్రవుని కుడిచేయి అర్జునుఁడు నఱికెను. ఇఁక కుడి చేతితో దర్భలు పఱచుకొనుట అసంభవము. ఎడమ చేతితోనే పఱచుకొనెను. తాళపత్ర ప్రతులందు 'అప' కానరానప్పుడు పరిష్కర్తలెందుకు 'అప' చేర్చిరో బోధపడకున్నది. మూలమునందును 'సవ్య' శబ్దమే ప్రయోగింపఁబడినది.

శ్లో. శరినా స్తీర్య సవ్యేణ పాణినా పుణ్యలక్షణః.

సం. భా. ద్రోణ. 143-35

3. ప్రతికూలమైనది, క్రమభంగమైనది.

వ. కృపి మున్నగ శిష్యులు నొంద,యపసవ్యముగాఁగఁ దిరిగి యరిగిరి. స్త్రీ. 2-124; అను. 5-473

(అపసవ్యముగాఁ దిరుగు = కుడి ప్రక్కనుండి ఎడమ ప్రక్కకుఁ దిరుగు = అప్రదక్షిణముగాఁ తిరుగు)

అపస్మారి సం. విణ. (న్. ఈ. న్)

అపస్మార రోగము గలవాఁడు, మోహదుఃఖాదులచేఁ గలిగెడి యావేశము గలవాఁడు, స్మృతి దప్పినవాఁడు.

అపస్మారము—చీఁకటి ప్రవేశించినటులఁ దోఁచుట. వికారముగ కన్నులు త్రిప్పుచు కాళ్లుచేతులు విదిలించుట దోషప్రాబల్యము వలన జ్ఞానము నశించుట. ఇవి సాధారణాపస్మార లక్షణములు. పలుమాఱు వణఁకులు, శరీరము కృశించుట, కనుబొమ లెగురవేయుట, నేత్రములను వికారముగఁ ద్రిప్పుట అనునవి అసాధ్యాపస్మార లక్షణములు.

తే. క్లీబుఁ గుష్ఠి...నపస్మారి...వేదవిక్రయు విడువవలయు.

అను. 2-58

అపహతము సం. విణ. (అ. ఆ. అ.)

కొట్టఁబడినది.

వ. ఏను గార్పణ్యదోషాపహత స్వభావుండగు ధర్మసమ్మూఢ చేతస్కుండను. భీష్మ. 1-194

అపహము సం. విణ. (అ. ఆ. అ.) (ఇది తత్పురుష సమాసోత్తర పదముగానే యుండును.)

అపహరించునది, పోఁగొట్టునది, తొలఁగించునది, నాశనము చేయునది.

వ. మహాభారతంబు సమస్తదురితాపహంబు. విరా. 1-48

అపహరణము సం. వి. అ. న.

1 దొంగిలించుట

వ. అర్జునుఁ జంపుదు మతని కోడిరిమేని గోవధఁబును వనితావధంబు .. పరధనాపహరణంబు ..జనులకెట్టి గతులఁ బుచ్చునట్టి గతులు వాఁడిలు. ద్రోణ. 1-201

2. అపహరించుట, నాశము చేయుట.

వ. ..సరస్వతి యత్తపస్వి తన చేరువ నొకప్పుడు జపయుక్తుఁడై యుండం గూలాపహరణంబు సేసి వఱుత సమ్మోహాత్మం గొని పోయిన నతం డాంగిరస మంత్రంబుల నత్తరంగిణిం బ్రబుతించె. శల్య. 2-170

3. బలాత్కారముగఁ దీసికొనిపోవుట

క. పవెనఁ గరేగి యట్లు,ప్పాపాత్మకమగు కిరాతబలము సమగ్రాటోప ముసఁ గవిసి వివిధ ధ,నాపహరణ మాచరింప నారంభించెన్. మాన. 1-184

అపహరత్వము సం. వి. అ. న. పుం.

అపహరించుట.

క. మహాసుర, గర్వాపహరత్వ సంప్రకాశైకరణా. విరా. 5-406

అపహరించు సం. స. క్రి.

1. దొంగిలించుట, కాఁజేయుట.

వ. కావునఁ జండాల ధనంబగు సారమేయ మాంసం బపహరించి ప్రాణహాని పరిహరించికొందు. శాంతి. 3-288

క. కృష్ణుని గోరికొనియె విజయుం డెల్లమిన్.

ఆ. దాని కాత్మఁ బొంగి ధార్తరాష్ట్రుఁడు వారి, నపహరించికొనిన
యట్లకాఁగఁ, దలఁచి చెన్నుమీఱి బలముల గైకొని, చనియెఁ
బ్రీతి రాము సదనమునకు. ఉద్యో. 1-76, 77

2. నశింపఁజేయు.

క. భీరుఁడు శూరుఁడు జడుఁడు వి,శారదుఁ డబలాత్మకుండు సబలుం
డనకే, దేరినయిన మృత్యువు దు,ర్వారంబై యపహరించు వైదిక
వర్యా. శాంతి. 4-24

తే. ఆయురైశ్వర్య కీర్తుల నపహరించు, పరసతీ సంగమము.
విరా. 2-69

3. నివారించు, మాన్చు, పోఁగొట్టు.

సీ. వారట్లు కాకని బోరన నరిగి పద్మజుని గాంచి యజీర్ణదశ
యెఱుంగ -తే- విన్నవించినఁ దనయొద్ద వెలుఁగుచున్న యగ్నిఁ
జూపి యిక్కి డితఁ డపహరించు ననిన. అను. 3-196

4. క్షయింపఁజేయు, తగ్గించు.

క. మేలివి గిడివియని భూపాలక యే,ఱెప్పినట్టి వను లెఱుఁగుము నీ
సోలిన యాయువుఁ బెనుపం, జాలుననియు నపహరింప శక్తము
లనియున్. అను. 4-95

5. మోసముచేసి తీసికొను, కపటముచేఁ దీసికొను.

సీ. కపటంపు జూదంబు ఘటియించి ధర్మాత్ముఁ డగు ధర్మసుతు సిరి
యపహరించి. కర్ణ. 3-356

6. బలాత్కారముగాఁ దీసికొనిపోవు.

వ. గ్రస్తుండను పేరంబరఁగు నొక్కరుండ భృగుపత్ని నపహరించి
తదీయ శాపంబునం గిటంబనైయుండి భవదీయ విలోకనామృత
సేకంబున సుఖినైతి. శాంతి. 1-24

అపహారుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అపహరించువాఁడు.

క. సురారికాంతా విలాస శోభాపహారా. సౌప్తి. 2-185

అపహసించు సం. స. క్రి.

గేలిసేయు, పరిహాసముసేయు.

తే. బహువిధంబులం బలుకు నా పలుకులెల్లం, జీదకన్నిడి తనపెడ చెవులం బెట్టి, యీయెతాఱలు మఱుమాట లిచ్చి యపహసించె దుర్యోధనుండు వేయుం జెప్పనేల ? ఉద్యో 4-76

వ. మమ్మ్ము నపహసించిన వారిలోం గురుకుల దాహకుం డొక్కరుండ తక్కె. శల్య. 1-395

అపహసితము సం. విశే. (అ. ఆ. అ.)

తిరస్కరింపంబడినది, నిరసింపంబడినది,

వ. ...అపహసిత శిలాసారోదారంబును గనక పట్టికా మండితంబును నైన గదాదండంబు. శల్య. 2-95

అపహారము సం. వి. అ. పుం.

నాశము, హాని.

ఆ. ప్రాణహాని వచ్చు పట్టున సర్వధనాపహార వేళయంద నడపు, సత్య మనృతమం ద్రసత్యంబు సూనృత, మని పరిగ్రహింతు రార్య జనులు. కర్ణ. 3-77

తే. చంపెం గురువిభు నాకు లజ్జాకరముగ, భీముం డదియు నధర్మ సంగ్రామ వృత్తి, నంతం బోవక వచ్చి ప్రాణాపహార, మాచరింపంగం బూని నన్నాక్రమించె. సౌప్తి. 2-72

సం. విశే. (అ. ఆ. అ.)

అపహరించునది.

వ. మఱియు నచేతనంబులయ్యును గిరిసరిత్సరోవరంబులు పుణ్యతీర్థంబులై జనులకు దురితాపహారంబులయిన కారణం బేమియని యడిగిన. అర. 2-308

అపహారి సం. విశే. (న్. ఈ. న్.)

దొంగిలించువాండు,

వ. ఆ రెకు లిమ్ముగ్గనిం గని రాజధనాపహారులయిన చోరులు నీయొద్దన పాఱి రెట పోయిరి. ఆది. 4-261

అపహారిణి సం. విణ. (న్-ణీ-న్)

అపహరించునది.

వ. అవ్విధంబున వచనంబుల తెఱంగున నాధివ్యాధులు గాత్రహానిం జేయ నామృత్యుదేవత ప్రాణాపహారిణి యగుటం బ్రాణంబులు దేహంబులం బాసి దేవాదిభావంబులం బొందుచు మగుడ మనుష్యత్వంబు నొందుచుండు. ద్రోణ. 2-175

అపహాసనము సం. వి. అ. న.

అపహసించుట.

మ. కులిశప్రస్ఫురణాపహాసన విభాగుచ్ఛంబులం గల్గి యాంకలిమై వచ్చు కృతాంతవక్త్రమున. కర్ణ. 3-368

అపహాసము సం. వి. అ. పుం.

గేలి, ఎకసక్కెము.

ఉ. ఆజ్ఞులు కొంద అప్పు డపహాసము సేయుచు, గూఢరూప రేఖాజ్ఞతలేమిఁ దద్విక్రృతకాయము మీఁదను దృష్టి నిల్పఁగా. విరా. 4-74

తే. చిఱునగవుతో నొండొరు చేతు లప్పళించి నిర్భర సంతోషలీల నొప్పి, రమ్మహీనాథుఁ డయ్యపహాస మెఱిఁగి. బొమలు ముడి వడఁ గమఁగవఁ బొడమఁ గెంపు. శల్య. 2-98

అపహాసి సం. విణ. (న్. సీ. న్.)

అపహసించునది.

వ. కైలాసశైల విలాసాపహాసి భాసుర గగనతలోల్లేఖి శిఖరరమ్య హర్మ్యతలంబులను. ఆది. 7-166

అపహూతము సం. వి. అ. న.

హోమ వ్యతిక్రమము, క్రమ పద్ధతి వదలి వేల్చుట.

క. క్రమయుక్తము యుక్తముగా, నమరగురు ప్రతిములైన యాజ్ఞి
కులు క్రియా,సముదయము నడపఁగా స్ఖలి, తములే కపహృతము
సారక తత్క్రతు వొప్పెన్. ఆశ్వ. 4-178

అపహృతము సం. విణ. (అ. ఆ. అ.)

1. అపహరింపఁబడినది.

వ. కపట ద్యూతంబున నపహృతంబులైన సకల ధనంబులు నలుఁగు
మొన మరల్చినవాఁడనై పాండవాగ్రజుని చింతవంత యంతయుఁ
బుచ్చివైచెద. శల్య. 1-378

2. విధ్వస్తము, నాశనము చేయఁబడినది.

క. అమిత బలంబగు బ్రహ్మాస్త్రముచే నయ్యస్త్ర మపహృతం బగు
టయు. కర్ణ. 3-347

3 తిరస్కరింపఁబడినది.

వ. వివిధ విశిఖజాలంబులఁ గాలు సేయార్వ రాకుండఁ గిప్పి యార్చిన
నప్పార్థుం డతనిచేతఁ దన విక్రమం బపహృతం బయ్యెనని తలంప.
కర్ణ. 2-291

అపహృష్టము సం. విణ. (అ. ఆ. అ)

అపహరింపఁబడినది.

క. అపహృష్టకమండలుఁడై, యపవిత్రుం డగుటఁజేసి. అర. 3-269
(అపహృత కమండలుండై — అని కొన్ని ప్రతులు)

అపాంగము సం. వి. అ. పుం.

1 కడకన్ను, నేత్రాంతము.

వ పరిభవానల సంతప్తయైన పాంచాలి నిజశయన స్థానంబున సంజ
నిత తల్పంబుపై మేనువైచి యపాంగములం దొరఁగు కన్నీరు
చెవుంగొలంకులు నిండ నెవ్వగలు నివ్వటిలం దలపోయుచుండె.
విరా. 2-168

2. నొసటఁ బెట్టుకొను బొట్టు, తిలకము.

వ. ...అరధికు చూపు కంఠంబు. చక్కటికిం గాక తప్పి యపాంగ

ప్రదేశంబు కొలంది యగుటంజేసి. కర్ణ. 8-316

అపాండవము సం. విణ. (అ. ఆ. అ.)

పాండవులు లేకుండుట గలది.

వ. అగ్గురునందనుండు...... బ్రహ్మశిరోనామకం బను దివ్యాస్త్రంబు దలంచి యొక్క యిషీకంబు పుచ్చికొని యుందయ్యస్త్రం బు నావహించి యపాండవం బయ్యెడుమని దారుణ భాషణంబులతోడ రోషప్రదీప్తుం డగుచుం బ్రయోగించిన. సౌప్తి. 2-58

అపాంతరతముఁడు సం. వి. అ. పుం.

వేదవ్యాసుఁడు.

వ. వేదంబులకుం బ్రవర్తకుండు నారాయణనందనుం డపాంతరతముం డను పేరం బ్రసిద్ధుం డగు వేదవ్యాసుఁడు సాంఖ్యంబునకుం గపి లుండును. శాంతి. 6-517

అపాకృతము సం. విణ. (అ. ఆ. అ.)

1. తొలఁగింపఁబడినది.

క. ఆ పూర్ణతేజుఁ డపగతపాపుఁ డపాకృత భవానుబంధుఁడు. (ఆస్తీకుఁడు) ఆది. 2-161

అపాటవుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

శక్తి చాలనివాఁడు, నేర్పు లేనివాఁడు.

వ. కడు భయమున మాతలి చేడ్పడి రథచోదనమునం దపాటవుఁ డైనన్. అర. 4-63

అపాత్రత సం. వి. ఆ. స్త్రీ.

అనర్హత.

క. మిత్రత్వము శత్రుత్వముఁ, బాత్రతయు నపాత్రతయును బరికించు సుచారిత్రుఁడు చిరతరగణనాసూత్రితముగ దాన నెల్ల శుభములు నొందున్. శాంతి. 5-289

అపాత్రము సం. వి. అ. న.

1. అనర్హుడు, అయోగ్యుఁడు, తగనివాఁడు.

ఆ. పాడి దప్పకుండఁ బడయు సొమ్ములకు న,పాత్రములకు నీగి, పాత్రములకుఁ, బెట్టకునికి, యనఁగ నెట్టన రెండు వి,ధములఁగీడు తొడరు ధరణినాథ. ఉద్యో. 2-43

2. అనర్హము, తగనిది.

కవిరాజ విరాజితము : అపాత్రపుఁజా వొనరించుఁ గురుపవరా.

స్త్రీ. 1-55

అపాత్రభూతుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

అనర్హుఁడైనవాఁడు.

తే. అడవి గోవులకై కాల్చు టధ్వరమునఁ, బశువుఁ జంపుట దాన మపాత్రభూతుఁ,డగు చెఱుంగక యిచ్చుట దగని బంటుఁ, బ్రోవ కుండుట గీడులు గావు వత్స. శాంతి. 1-302

అపానము సం. వి. అ. పుం.

1. మలమూత్రాదులను క్రిందుగాఁ ద్రోసివేయునట్టి యొకా నొక వాయువు (ఇది ప్రాణాది పంచవాయువులలో నొకటి. ఇది గుదస్థానమం దుండును.)

పంచవాయువులు : 1) ప్రాణవాయువు, 2) అపానవాయువు, 3) వ్యాన వాయువు, 4) ఉదానవాయువు, 5) సమానవాయువు.

శ్లో. అపానోపానగః శ్రోణి వస్తి మేఢ్రోరుగోచరః.

శుక్రార్తవ శకృన్మూత్ర గర్భనిష్క్రమణ క్రియః - వాగ్భటము - అపానవాయువు ముఖ్యముగా గుదస్థానము నాశ్రయించి పిఱుదులు, వస్తి, శిశ్నము, తొడలు వీనియందు సంచరించుచు, రేతస్సు, ఆర్తవము, మలము, మూత్రము గర్భము అనువానిని వెలివఱచుచుం డును.

మందాక్రాంతము : ప్రాణాపానహరణ నిపుణ ప్రాపణీయానుభావా

స్త్రీ. 2-184

సం. వి. అ. న.

గుదస్థానము.

ఉ. అతతమైన నాదగు నపానము నూఁదు మొకింతయున్ జుగు,ప్సా
తుర వృత్తి నీదు హృదయంబునఁ జొన్పరు. అశ్వ. 3-110

అపానుఁడు సం. వి. అ. పుం.

1. వ్యాసుని వలనఁ గల్గినవాఁడు. చూ. శాంతి. 6-307

2. అపానవాయువు.

క. విను సృష్టశోణితంబునఁ, బనుగొను శుక్లంబు వలనఁ బ్రాణుఁడు
దగ వర్తన మొందుఁ బ్రాణశుక్లము, లనూన హేతువులుగా
నపానుఁడు నడచున్. అశ్వ. 2-46

క. చనుఁ బ్రాణుఁ డధోగతి నూర్థ్వనిరూఢి నపాను డివ్విధము గల
యీ రెంటను నగ్నిమయోదానంబును వ్యానంబును సమాన
మనువర్తించున్. అశ్వ. 2-47

అపాయము సం. వి. అ. పుం.

1 చెఱువు, కీడు, హాని.

తే. రాగరస మగ్నుఁడయ్యె నైగంధ్రిఁ జూచి, యకట దీన నింకేమి
యపాయమగునొ. విరా. 2-62

అపాయము నేసిన నిందపుట్టదే. విరా. 2-95

2. విశ్లేషము, వేఱుపాటు.

ఉపాయాపాయకూబరంబును. శాంతి. 5-92

క. ఆపదయైనను ధర్మవ, ప్రాపుగ రక్షింపవలయుఁ బరమార్థము
ధర్మాపాయ ధార్మికులకు, నాపద జన్మాంతరమున నను గత
మగుటన్. ఆది. 6-218

అపారము సం. విశే. (అ. ఆ. అ.)

అవలి దరిలేనిది, మితములేనిది, అధికము.

ఉ. కూర్చుట నూత్నరత్నమునకుం గనకంబునకుం దగున్ జనాధ్య

ర్చితమైన భారత మపారకృపా పరతంత్ర వృత్తిమైఁ, బేర్చిన దేవదేవునకుఁ బ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి. విరా. 1-28

క. పాత్రము గాకుండుదే యపారశ్రీకిన్. శాంతి. 3-485

అపార్థకము సం. విణ. (అ-ర్థిక-అ)

అపార్థము, అర్థములేనిది, విరుద్ధార్థము గలది.

ఆ. ...హీను లధికు, లను వివేకమది యపార్థకంబగుఁ గాదె. అర. 4-128

అపార్థత సం. వి. అ. (స్త్రీ).

విరుద్ధభావము, తద్విపరీత యర్థము.

క. నీవును భీష్ముఁడు ద్రోణుఁడు, భూవినుత విశుద్ధ ధర్మబుద్ధుల రగుటన్, మీ వచనమున కపార్థత, గావింపఁగ నంత కార్యగతి మూఢుఁడనే. ఆది. 8-50

('అవజ్ఞత' అని కొన్ని ప్రతుల పాఠము)

శ్లో. భీష్మశ్శాంతనవో విద్వాన్ ద్రోణశ్చ భగవానృషిః,
హితం చ పరమం వాక్యం త్వం చ సత్యం బ్రవీషి మామ్
సం. భా. ఆది. 206-1 (వావిళ్ల)

ఇచ్చట 'అవజ్ఞత' మూలమును బట్టి చూడ యుక్తముగాదని తోఁచెడిని. 'సత్యం' అను పదమునకు 'అపార్థత గావింపఁగ' అనునది సరిపడునట్లు 'అవజ్ఞత' సరిపడదేమో విచారణీయము.

అపార్థీకృతము సం. విణ. (అ. ఆ. అ.)

విషయముగాఁ జేయఁబడనిది.

క. అర్థమ యనర్థమూలం, బర్థమ మాయా విమోహ నావహము నరుం, డర్థార్జన దుఃఖమున న,పార్థీకృత జన్ముఁడగుట పరమార్థమిలన్. అర. 1-28

అపావృతము సం. విణ. (అ. ఆ. అ.)

తెలుపఁబడినది.

క. సమరంబు రాజులకు నుత్తమ కర్మం బది యపావృత స్వర్గ

ద్వారము. భీష్మ 1-201

అపాస్తము సం. విశే. (అ. ఆ. అ.)

1. తొలఁగింపఁబడినది.

ఉ. ...అతండును మూర్ఛితుం డయ్యె వాని సం భ్రాంతిఁ దదీయ సారథి యపాస్తరణాంతరుఁ జేసె, జెచ్చెరన్. ఆర. 1-166

క. అన విని తెలిసి విడిచె న ర్జునకుఁడు భుజగము నపాస్తరోషుం డగుచున్. అను. 1-40

2. నిరసింపఁబడినది.

ఆ. ...కొండలు, లోనుగాఁగఁ బవనుచే నపాస్త మహిమ గలుగు చెలుఁగుమా. శాంతి. 3-387

అపిధానము సం. వి. అ. న.

1. మఱుఁగు, కవచము (రూపాం) పిధానము.

తే. ...దళిత, రథుని విగతాతపత్రు నిర్భగ్న శక్తి, ఖడ్గముద్గరకేతు విఖండితాపిధానుఁ జేసె నప్పార్షతుం డా నరేంద్రుఁడు. కర్ణ. 2-269

శ్లో. దుర్యోధనం తు విరథం ఛిన్నవర్మాయుధం రణే.

సం. భా. కర్ణ. 57-35

అపిహితము సం. విశే. (అ. ఆ. అ.)

కప్పఁబడనిది.

క. ప్రమద విషాదాదిద్వం, ద్వమలాపిహితాంతరంగ వాసా.

అను. 2-477

అపుడు దే. వి. ఔ. వ.

అప్డు, అప్పుడు. చూ. అప్పుడు.

తే. ...లాయమున నున్న యపుడు దౌడ కించుకయు లేని యట్లు గాఁగ, మాటిమాటికిఁ బరికించి మంథడీలు, కెల్ల నూఁబట యగుచు వర్తిల్ల నేర్తు. విరా. 1-95

క. మగతనము నాఁడు మీర్యున్నగువతనము నపుడు వీరు నాయం

దుదయం, బగుటను దోడంబుట్టువు, లగుదురు ధిర పంచి కుడువుఁ
డందఱు ననుడున్. అను. 1-292

అపుణ్యము సం. వి. అ. న.

1. పాపము.

క. ఉపరమముం బ్రాపించిన, యపుణ్యపుణ్యములు గలుగు నవి
శాంతులు. శాంతి. 2-30

అపుత్రకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కొడుకులు లేనివాఁడు.

వ. ....అక్కాంత కృతాంజలియై మా తండ్రి మద్రేశ్వరుం
డపుత్రకుఁ డతనికిఁ బుత్రశత లాభంబు గావలయు. అర. 7-240

అపుత్రస్య గతిర్నాస్తి

కొడుకులు లేనివానికిఁ ద్రోవలేదు. (కొడుకులు లేనివానికి పితరుల
ఋణము తీఱదు. పున్నామ నరక మనుభవింపక తప్పదు)

వ. అపుత్త్రిస్య గతిర్నాస్తి యను వేదవచనంబుం గలదు గావున
నే నపుత్త్రికుండ నేమిసేయుదు ననిన. ఆది. 5-70

అపుత్త్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కొడుకులు లేనివాఁడు.

వ. వదంపడి యేఁబండ్రు, గూఁతులుం బుట్టిన వారలనెల్ల దక్షుం
డపుత్రుండు గావునఁ బుత్రీకరణంబు సేసి. ఆది. 3-61

అపునరావృత్తి సం. వి. ఇ. (స్త్రీ).

1 మఱల జన్మము లేకుండుట.

క. తనుఁ దనయంద నిలిపి పేర్కనువున బుద్ధికడ వెలుఁగు నచ్యుతుని
సనాతను నగ్రాహ్యునిఁ జిన్మయు, ననుస్మరించునది యపునరా
వృత్తికినై. శాంతి. 4-247

అపూజితము సం. విణ. (అ. ఆ. అ.)

1. పూజింపఁబడనిది, గౌరవింపఁబడనిది.

వ. అతిథి బాంధవ విద్వజ్జన గురు మిత్ర భామినీ నివహంబు లపూజి
తంబులై యెగ్గుసేయును. అర. 1-81

అపూపము సం. వి. అ. పుం.

1. పిండితోఁ జేయఁబడిన భక్ష్యము, పిండి వంట.

సీ. ...అధ్వరములు పెక్కు లొనర్చి వేడుకఁ, బాయసమ్ములు నపూ
పములు మోద, -అ- కములు లోనుగాఁగఁ గల వంటకముల
నుర్వీసురావళులకుఁ బ్రీతిఁజేసి ద్రోణ. 2-206

అపూర్వము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఇదివఱ కెన్నఁడు గలుగనిది, క్రొత్తది.

అపూర్వ మనః ప్రమదంబు సేకుఱున్ విరా. 3-68

ఆ. ఇతఁ డపూర్వమనుజుఁ డెందుండి వచ్చెనో, యనుచు నుదరిపడ
లతాంగులెల్ల నాననములుడిగ్గి. అర. 2-39

2. అపురూపము, వింతయైనది.

ఉ. బ్రహ్మసదృశుడైన యొక్క కులపాంసను చేసిన దానఁ దత్కులం,
బెల్లను దూషితం బగుట యేమి యపూర్వము ఆది. 1-125

అపూర్వుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

క్రొత్తవాఁడు.

సీ. ...అపూర్వ సంబంధి సూరి, యాజితపోనిత్యులందు సత్పాత్రము,
లెవ్వార లనుటయు. అను. 2—36

అపేక్ష సం. వి. ఆ. స్త్రీ.

కోరిక, కాంక్ష.

వ. బ్రాహ్మణుండ భృగువంశ జాతుండ నస్త్రవిద్యాపేక్ష నిన్నాశ్ర
యింప వచ్చితి. శాంతి. 1-20; అర. 2-210

అపేక్షణము సం. వి. అ. న.

అపేక్ష, కోరిక.

సీ. మానిని త్రివిధముల్ మానస వాచిక, కాయికంబులఁ బాతకంబు
లందుఁ, బరధనాపేక్షణ పాపానుమోద ధర్మద్వేష ముఖములు
మానసంబులు అను. 5-174

అపేక్షించు సం. స. క్రి.

కోరు, వాంఛించు.

వ. హారీతుండను మునివరుండు విద్వజ్జనంబులు దనవలనం బ్రవ్రజ
నంబు సమీచీన ప్రకారంబుగా నెఱుంగ నపేక్షించిన.
శాంతి. 5-392

అపేతము సం. విశ. (అ. ఆ. అ.)

1. తొలఁగినది, పోయినది.

ఉ. .. అపేత కళంకులు వారు వారికే,లా తగవేది దైవము దలంచు
రణంబునఁ జేటు సంజయా. ద్రోణ. 4-185; శాంతి. 4-175

2. విరుద్ధము, వ్యతిరేకమైనది.

క. ద్యూతార్థము తత్కృతవాహూతుఁడ నై జూద మాడకుండుట
ధర్మాపేతం బని యభిముఖుఁడై, యాతనితో నలుఁడు జూద
మాడఁగడంగెన్. అర. 2-59

అపేయము సం. విశ. (అ. ఆ. అ.)

త్రాగఁగూడనిది, త్రాగఁదగనిది.

వ. అశ్వాదరాయణుతో నమ్మౌనిని రమణుం డపేయంబులు నభోజ్యం
బులు నెయ్యవి యపాత్రభూతపురుషు లెట్టివారు మహాపురుషా
యెఱింగింపవే యని యడిగిన నతం డిట్లనియె. శాంతి. 1-320

అపైశునత్వము సం. వి. అ. న.

ఇతరులకు హానిగలిగించు మాటలు పలుకకుండుట.

సీ. ...అపైశునత్వంబు సాధు, జనసంగమం బమృషా భాషణంబు.
శాంతి. 4-364

అపైశునము సం. వి. అ. న.

ఇతరులకు హానిగలిగించు మాటలు పలుకకుండుట.

క. అనసూయయు నక్రోధం,బును దమమును బ్రహ్మచర్యమును
ఋజుభావం,బును సత్యంబు నపైశున,ము నహింసయుఁ జూవె
యతికి ముఖ్యవ్రతముల్. అశ్వ. 2-178

అపోహము సం. వి. అ. పుం.

1. విరుద్ధమైన ఊహ, తప్పుటూహ.

క. ...సకలవేదో, హాపోహాతీతసార హరిహరనాథా. మౌస. 1

2. అతద్వ్యావృత్తి. ప్రతిపాదింపఁదగిన విషయమును ఇది యిట్టిది అని
తెలుపక దానికంటె భిన్నమగు దానినెల్ల అదికాదు అదికాదు అని
నిషేధించుట.

వ. నీవును శుశ్రూషాశ్రవణ గ్రహణ ధారణోహాపోహార్థ విజ్ఞాన
తత్త్వజ్ఞాన సమన్వితుఁడవు. అర. 1-38

అప్డు దే. వి. ఔ. ప.

ఆపుడు, అప్పుడు (చూ. అప్పుడు)

ఉ. అంబురుహాక్షి వచ్చు తెరువారయఁ గీచకవ ఖ్యుఁ డప్డు తె,ల్లంబుగఁ
జూచి. విరా. 2-113

అప్ప దే. వి.

1. 'అయ్య' అను నర్థమిచ్చుచుఁ బురుషనామాంతములకుఁ జేర్పఁబడును.
(నామాంతములందు దీని ద్విత్వము లోపించుటయుఁ గలదు)

ఆ. నిత్యసత్యవచను మత్యమరాధిపా,చార్యు సుజను నన్నపార్యుఁ
జూచి. ఆది. 1-9

2. అక్క, జ్యేష్ఠ సోదరి.

వ. ...సింహబలుండు తనయప్ప సుదేష్ణకు మ్రొక్కంజనువాఁడు.
విరా. 2-22

3 తనకన్నఁ బెద్దదియగు తోడికోడలు.

తే. గొంతి ప్రాణంబుతో నుఁడఁ గురువరేణ్య, యచ్చటికిఁ జని యొక
మరి యమ్మహాను,భావ దర్శింపవలవదె శావనప్ప, ననుసరించుచు
నెట్లున్న యదియొ సాధ్వి. అశ్ర. 2-22

అప్పగించు వై. స. క్రి.

1 ఒప్పగించు, అధీనపఱచు, వశమున నుంచు, వశముసేయు.

చ ...తనకూఁత విరాటుఁడు పిల్వఁబుచ్చె న, ర్తనమునకై బృహన్నలకుఁ దత్పరతం దగ నప్పగింపఁగన్, విరా. 1-243

వ. అని యిత్తెఱంగున నయ్యెరుపుర నొఁడొరులకు నప్పగించి వుచ్చిన యనంతరంబ. విరా. 1-255

సీ. ...మిమ్ము నెల్లభంగులఁ దన,పాలనంబునఁ బరమసుఖులఁ -అ- గానొనర్చువాఁడుగా నప్పగించిన, వాఁడ. ఆశ్ర. 1-93

అప్పటిఁగోలె (అప్పుడు + కోలె) క్రియా.

1. ఆ సమయంబున నుండి.

క. ...ప్రియంబున నినుఁ జూ,చిన యప్పటిఁగోలె నుగడు, మహోభవ సంపీడ్యమాన మానస నయితిన్. ఆది. 6-192

అప్పటి కప్డు (అప్పుడు + కిఁ + అప్పుడు)

ఏ సమయమున కా సమయము.

ఉ. ...సురవ్రజం, బప్పటికప్డు వింతయగు నచ్చొరు నొందఁగఁ బోరి రేపునన. శల్య. 2-260

అప్పటికి (అప్పుడు + కిన్) క్రియా.

ఆ సమయమునకు.

క మన మురియాడుచు నుండఁగఁ, దన కోరు లప్పటికిలేమి ధరణీశ్వరనం,దనుఁడు బృహన్నలఁ బిలువం, బనుచుట కొడఁబడిన వలుకు వలుకుటయుఁ దగన్. విరా. 4-24

అప్పనము వై. వి. (సం. అర్పణమ్. క. అప్పన)

1. రాజుచే ఇంతయని నియమింపఁబడక ప్రబలుగాని పాలెగాండ్రుగాని ఆయాకాలములయందు రాజునకు సమర్పించు కానుక.

ఆ. సాంగవేదవేది యగు పురోహితుఁ డెప్డు, నగర మెలఁగవలయుఁ దగవుఁ గృపయుఁ, జక్కటియును గలుగు సచివు నప్పనములు,

నరులు నరయఁబనుచు నది విభుండు. శాంతి. 2-298

2. కప్పము, పన్ను.

ఆ. మనుజభతుకుఁ డిది తనకు నప్పనముగా, నొరులవలని బాధ వొరయ కుండ, దీని గాచుచుండు నీనాఁటి రాజును, దలఁపఁ డసుర నొర్వ బలములేమి. ఆది. 6-266

తే. ....అప్పనంబు, పలుకుబడి దప్పికొనియెడు పతియు గోవు, ముక్కుఁ గుట్టెకువాఁడుఁ దన్మ్రుష్క ఘాతి, యగు నతండు నథో గతి కరుగువాఁడు. అను. 2-62

తే. దైవమానుష బలములు దఱిఁగియుండు, నెవ్వరికి నెప్పుడప్పుడ యెసకమెసఁగ, వైర మతనితోఁ బాటింపవలయుఁ జెఱచు, టప్ప నముఁగొను టర్హాత్వ మరసి నడవు. ఆశ్ర. 1-68

ఈ శబ్దము 'అర్పనమ్' అను శబ్దమునుండి పుట్టినది. అర్పణమునకు 'పొందించుట, ఇచ్చుట' అని అర్థములు గలవు గనుక అప్పనమనఁగా పొందించునది. ఇచ్చునది యని చెప్పవలెను. ఈ పొందించునది, ఇచ్చునది 1) అనియమితము, 2) నియమితము అని రెండు విధములు. అనియ మితమై స్వేచ్ఛా పూర్తిగా నిచ్చుదానికి 'కానుక' యనియు, నియ మితమై బలవంతము మీఁద నిచ్చుదానికి 'కప్పము, పన్ను' అనియు నర్థ ములు గలుగుచున్నవి. అప్పనమునకు 'కానుక' అనునర్థము భారతేతర గ్రంథములయందు స్పష్టముగాఁ గానిపించుచున్నది. అప్పనము, అరి యనునవి సమానార్థకములైనను రెండు నుపయోగించినపుడు, అప్ప నము = కానుక; అరి = పన్ను అని గ్రహింపవలెను. చూ. పై ఒకటవ ఉదాహరణము ఈ రెండును రాజులకుఁ బ్రజలనుండి రావచ్చును. సామంత రాజులనుండి రావచ్చును.

అప్ప్రళించు వై. స. క్రి. (సం. ఆస్ఫాల్ ప్రా. అప్ఫాల. క. అప్ప్రళిసు)

1. ఆస్ఫాలనము చేయు, చఱచు, తట్టు.

తే. అగ్గలించి నా యెదుర బాహాప్ఫళించి, కడఁగఁ జాలెడు మల్లుఁ గాన నెందు, విరా. 2-7

వానిఁ బప్పళించి. ద్రోణ. 5-287

ఉ. కందము లప్పళించి తురగంబుల నించుక నిల్పి. విరా. 5-69

(కీచకవధానంతరము ద్రౌపదిని జూచి)

తే. ...కరంబున నుదర మప్పళించి యమ్మరో రక్కసయించు నుల్ల, ములుకు వారునై పురజనంబులు దలంకి. విరా. 3-96

2. అదిమి పట్టుకొను.

క. పెలుకటి తాళంబీ మదిఁ దలఁచి యనువుగాక ధరణి తలముఁ గరతలం బల నప్పళించెడు వాఁడు. విరా. 2-19

ఉ. కొన్నిటి కంఠముల్ నులుపుఁ గొన్నిటి కాళులు ద్రుంచు నుగ్రతం, గొన్నిటి పక్షముల్ నఱకుఁ గొన్నిటి పొట్టలు పుచ్చుఁ బీనమైఁ గొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ నుఱుమాడు లిట్టుల, య్యన్నిటి నయ్యులూకము రయంబెసఁగన్ వధియించె భూవరా.

సౌప్తి. 1-18

3 సంతోషముతో నొకరి బుజ మొకరు చేతితోఁ జఱచు.

వ. ...అమ్మువ్వురు మునీంద్రులు సెప్పిన హితోపదేశంబుల దెస ననాదరంబు సేసి గాంధారేయుండు రాధేయుం గనుంగొని చే యప్పళించి నవ్వి వీర లింత వెఱ్ఱు లదుగురే యని పలికి వారల నవలోకించి. ఉద్యో. 3-324

తే. చిఱునగవుతోడ నొండొరు చేతు లప్పళించి నిర్భర సంతోషలీల నొప్పి, రమ్మహినాథుఁ డయ్యవహాస మెఱిగి, బొమలు ముడివడఁ గనుఁగవఁ బొడముఁ గెంపు. శల్య. 2-98

4. కొట్టు.

సీ. మట్టియ లొండొంటి బిట్టుదాఁకఁగ నేల, నందంద మునిగాళ్ల నప్పళించు. విరా. 2-250

5. ఆక్రమించు, క్రమ్ము.

వ తదవసరంబున నల్లనల్లన తెఱపి యిచ్చి యవుఁ పులం జను నంధ కారంబు ధ్రూరఁబుల యెందును లేకునికి వలనం గడ ల్లప్పళించి

నెరసి విరసినం బోలుచు కలుకట్టలుం బోని దిక్తటంబులును.
విరా. 2-240

6. ఉత్సహించు, తమకించు.

ఆ. అనుచుఁ జూచుఁ జేరు నమ్ముగ్ధ పలుకులు, వినఁగఁ గోరుఁ గేలు దనదుకేలఁ, గీలుకొలుపఁదలఁచుఁ గీచకాధముఁడు నిజానురక్తి దెలుప నప్పళించు. విరా. 2-45

తే. లలిత వివిధ విహారంబులకు లతాంగి, యెలసి సొలసిన యట్లైన నెలమిఁగలసి, యభిమతక్రీడ సలుపంగ నప్పళించి, వెదకి రిత్త బయల్ గని విహ్వలించు. విరా. 2-301

వ. ఇట్లు వికలేంద్రియుండై వైశ్వానరుం దమ్మునిపత్నులయందుఁ దగిలిన డెందంబు మగిడింపనేరక వారలం గదియ నప్పళించి గార్హపత్యకుండంబునం దావేశించి. అర. 5-196

అప్పు దే. వి.

ఋణము.

సీ. అనుదినంబును నంతకంతకుఁ బెరిగెడి యధిపతి మన్నన యప్పు దీర్ప. విరా. 4-205

ఇది 'అచ్చు' అను క్రియాపదము నుండి పుట్టిన కృదంతము. మెచ్చు-మెప్పువలె అచ్చు-అప్పు.

అప్పుడప్పుడు (అప్పుడు+అప్పుడు)

అప్పటికప్పుడే, తత్క్షణము.

తే. అప్పుడప్పుడ తలపడినట్టు లప్పు, డేచి విలసిల్లు మేనుల యెట్టి చెలువు, గలయఁబూచిన నడ మోదువులఁ దలంపఁ, బట్టుగానొప్పె నధిప నీ పట్టిదోయి. శల్య. 2-266

అప్పుడు దే. వి. కా. వ. (త. అప్పొఴుదు, అప్పోదు)

(దీని రూపాంతరములైన అపుడు, అప్డు అనునవి యితర విభక్తులతోఁ గూడి యుండవు.)

1. ఆ సమయము, ఆ కాలము.

వ. అవ్వేళనుం గనుంగొను నప్పుడు. విరా. 1-11

క. ముఱిముఱి చీఁకటి యప్పుడు. విరా. 3-195

వ. ఇట్టియప్పుడు జనులు దనమీఁదం జాలమి వెట్టకుండుటకుం గాదె కర్ణ. 2-96

అప్పుడు దొడంగి (అప్పుడు + తొడంగి)

అది మొదలుకొని.

వ. అప్పుడు దొడంగి యంతరంగంబు నిప్పులం బొరలిన నట్లయ్యెడి. శాంతి. 1-8

అప్పులు సం. వి. స్. స్త్రీ. బ.

నీళ్లు.

వ. అప్పుల వలన నగ్నియు బ్రాహ్మణుల వలన క్షత్రియ జాతియు నశ్మంబుల వలన లోహంబును నుద్భవించె. ఉద్యో. 1-185

అప్రకంపము సం. విశే. (అ. ఆ. అ.)

చలింపనిది.

క. ఇతరేతర శరకృత శోణిత ధారలు నిగుడ నపుడు నిర్భరదాన, ద్యుతు లడరఁ బొలుచు నగముల, గతిఁ బొలిచిరి వారలప్రకంపో న్నతులై. భీష్మ. 2-208

అప్రకాశత సం. వి. ఆ. స్త్రీ.

రహస్యము, ప్రచ్ఛన్నము.

సీ. ఆతని యున్నెడ కప్రకాశతఁ జన్న, నెఱింగి యమ్మహిమాత్ముఁ డెఱిఁగి. అను. 4-348

అప్రకాశము సం. విశే. (అ. ఆ. అ.)

1. ప్రకాశములేనిది, కాంతిలేనిది, ప్రసిద్ధిలేనిది.

క. కలరూపగుణద్రవ్యంబులు విక్రమవంతునందు భూవిదితములై, నిలుచు, నవిక్రమమునకు నవి, గలిగియు లేవిక్రియ నప్రకాశంబు లగున్. సభా. 1-128

2. రహస్యమైనది, రహస్యము.

తే. సాధు లింద్రియవిభ్రాంతి సంహరింతు, రఘము దెలిసి ప్రాయశ్చిత్త మాచరింతు, రప్రకాశంబుగా ధర్మ మాచరింతు, రఖిల భూతదయాళుత్వ మారఁగలదు. అను. 5–428

అప్రచలితము సం. విశే. (అ. ఆ. అ.)

కదలనిది, చలింపనిది.

వ. అప్రచలిత విద్యుల్లతా రుచిర మూర్తియైనదాని నొక్కకన్నియం గాని. అర. 5-178

అప్రతర్క్యము సం. విశే. (అ. ఆ. అ.)

తర్కింప నలవికానిది, ఊహింప శక్యముగానిది.

వ. ...ఇద్దేసకుం, జనిరన వశమే యద్భుత, మనిరూప్యం బప్రతర్క్య మది శ్రీరమణా. అను. 5–309

అప్రతికారము సం. విశే. (అ. ఆ. అ.)

ప్రతిక్రియ లేనిది, మాఱు లేనిది.

శా. క్రోధం బప్రతికారమై హృదయముం గుందింప. విరా. 2-275

అప్రతికారుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ప్రతీకారము లేనివాఁడు, మాఱుసేయుట లేనివాఁడు.

క. అవమానితులై ధరణీ, దివిజులు క్రోధాగ్నిశిఖలు దీపించి మహా, ద్రవిడద్వీపంబులతో, నవనినయినఁ బొడవడంతు రప్రతికారుల్. అర. 5-17

అప్రతిగ్రహము సం. వి. అ. పుం.

ప్రతిగ్రహము సేయకుండుట, దానము పుచ్చుకొనకుండుట.

సీ అధ్యాపనంబు, నప్రతిగ్రహమును... -ఆ- వత్స యాచరింప వలయునట్టివి. అను. 8–8

అప్రతిగ్రహుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ప్రతిగ్రహము చేయనివాఁడు, దానము పుచ్చుకొననివాఁడు.

తే. అతిథి శిష్టాన్నభోజులు నప్రతిగ్రహులును గంధ్రది సరకుసేయు
దునె యచట. అను. 4-63

అప్రతిగ్రాహకుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

ప్రతిగ్రహము చేయనివాఁడు, దానము పుచ్చుకొననివాఁడు.

సీ ...శ్రుతము సంపాదించి, యప్రతిగ్రాహకుఁడైన మద్య, మాంస
పరస్త్రీ సమాగమ వైముఖ్యమున. అను. 2-63

అప్రతిభుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

ప్రతిభ లేనివాఁడు, అప్పటికప్పుడు వికసించెడు బుద్ధి లేనివాఁడు.

తే. ...కొంత, ప్రజ్ఞగల వారలైన యప్రతిభులైన, జనులు దుఃఖార్తు
లగుట నిస్సంశయుంబు. శాంతి 1-190

అప్రతిమము

సాటిలేనిది.

ఉ. ...అవ్విభుం, గట్టెదఁ బట్ట మప్రతిమ కావ్య కవిత్వ మహావిభూతి
కిన్. విరా. 1-27

అప్రతిముఁడు సం. విశ. (అ. ఆ. అ.)

అసమానుఁడు, సాటిలేనివాఁడు.

క. ...మహేశ్వరుఁ, డని కొనియాడ వారుఁ దొప్ప నప్రతిముండై.
అను. 5-397

అప్రతివారణము సం. విశ. (అ. ఆ. అ.)

అప్రతిహతమైనది, అనివార్యమైనది.

వ దఁడధరుం డప్రతివారణంబైన దండంబు విధియుక్తంబుగా
నిచ్చిన. అర. 1-389

అప్రతిహతము సం. విశ. (అ. ఆ. అ.)

నిరాటంకము, అనివార్యము, అడ్డగింపఁబడినది.

వ. అట్లైన నప్రతిహతంబుగాఁ జతురంత భూచక్రం బాక్రమించి కీర్త
నీయులమై వర్తిల్లుదుము. విరా. 3-117

అప్రతిహతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఎదురు లేనివాఁడు, అడ్డు లేనివాఁడు.

తే. అతిరథుఁడు యుధిష్ఠిరుం డగ్నికల్పుఁ, డాహవంబున నప్రతిహతుఁడు. ఉద్యో 4-255

అప్రతిహన్యమానము సం. విణ (అ. ఆ. అ.)

అనివార్యమగునది.

చ. అమిత జరద్భయంకర విషాగ్నియు నప్రతిహన్యమాన వీ,ర్యము గల యట్టి సర్పములకు. ఆది. 1-127

అప్రతీకారము సం. విణ. (అ. ఆ. అ.)

అప్రతికారము, ప్రతిక్రియ లేనిది.

వ. అక్కర్ణుం డప్రతీకారంబులగు రోషవిషాదంబులఁ గన్నీరొలుక రథంబు డిగ్గి కవ్వడిదెసఁ గనుంగొనుచు నిట్లనియె కర్ణ. 3-350

అప్రతీఘాతము సం. విణ. (అ. ఆ. అ.)

ఎదురులేనిది.

ఉ. ఈతని పౌరుషం బరయ నెవ్వఁడు నమానుషకృత్య మప్రతీ,ఘాత మనేక మద్భుతము. అర. 6-210

అప్రతీతము సం. విణ. (అ. ఆ. అ.)

ఎఱుఁగఁబడనిది, అప్రసిద్ధము.

ఆ. అప్రతీత భంగియగు మందపవన విచేష్టితంబు గర మభీష్టమయ్యె. అర. 4-405

అప్రదక్షిణము సం. విణ. (అ. ఆ. అ.)

కుడిప్రక్క నుండి ఎడమ ప్రక్కకుఁ దిరిగినది.

సీ. ధృతరాష్ట్రవిభుని మందిరమున...యప్రదక్షిణముగా నయ్యె నలుక పాత, మపమేఘమై యున్న యంబరమున. సభా. 2-299

అప్రధృష్యము సం. విణ. (అ. ఆ. అ.)

ఎదుర్కొనరానిది, గెలువరానిది.

మ. అమరాహీంద్ర వియచ్చరాదుల కజేయం బప్రధృష్యం బభే,ద్యము ...నగ్గాండీవమన్ చాపర,త్నము. ఆది. 8-253

అప్రబుద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

1. మెలఁకువ లేనిది.

చ. సతతము దాల్చుటన్ వపువు సంకటపాటునఁ బెట్టు నార్య మ,చ్యుతమమలంబు దాను దను జూడక యక్షర మప్రబుద్ధమై. శాంతి. 6-17; 48

2. క్షరము (తెలిసికొనుట లేనిది)

వ. క్షరాక్షరంబు లప్రబుద్ధ బుధ్యమాన బుద్ధంబు లను నిర్దేశంబులు గలిగియుండు. శాంతి. 6-56

అప్రబుద్ధుఁడు సం. వి. అ. పుం.

అజ్ఞానము గలవాఁడు.

వ. అక్షరక్షరంబు లపర్యాయ నిర్దేశంబు లక్షరంబు నప్రబుద్ధులు గానరు. శాంతి. 6-35

అప్రబోధము సం. వి. అ. పుం.

అజ్ఞానము.

ఆ. ఇంత కాల మేని యెఱుఁగక సంగాభి,భూత యగుచు నప్రబోధ కలిత,యైన యట్టి ప్రకృతియే నంటి, శాంతి. 6-49

అప్రభేద్యము సం. విణ. (అ. ఆ. అ.)

భేదింప శక్యముగానిది.

చ. అహితుల కప్రభేద్యముగ నా పదుమూఁడగు నేడు మత్పితా మహులు చరించి రంతయు గ్రమంబున నా కెఱుఁగంగఁ జెప్పుమా. విరా. 1-44

అప్రమత్తము సం. విణ. (అ. ఆ. అ.)

సావధానుఁడు, ప్రమాదము లేనివాఁడు, ఏమఱుపాటు లేనివాఁడు.

క. గతహర్ష భయక్రోధుఁడు, ధృతిమంతుండు నప్రమత్తధీమహి

తుఁడు సంశ్రితధర్ముఁడు దాంతుఁడు నగు, నతఁ డవసాదంబు నొందఁ డతులవివేకా. శాంతి. 5-87

అప్రమత్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

సావధానుఁడు, ప్రమాదము లేనివాఁడు, ఏమఱుపాటు లేనివాఁడు.

వ. ఏను రాజరక్షణంబునకు నిలిచెద నీ వప్రమత్తుండవై యరుగు మనిన, ద్రోణ. 3-307, కర్ణ. 1-261

అప్రమాణము సం. విశే. (అ. ఆ. అ.)

1. ప్రత్యక్షాది ప్రమాణము లేనిది, నిరాధారము.

వ. దుర్యోధనుండు నిజపురంబునకుం జని చని నడుమ విడిసిన యెడం గర్ణశకునిదుశ్శాసనుల దుర్మంత్రంబుఁ బట్టి గాంగేయుని వచనంబు లప్రమాణంబులు సేసి. విరా. 5-367

2. అప్రమేయము, మేరలేనిది.

మాలిని. అపరిమిత విభూతీ అప్రమాణ స్ఫురితీ. శాంతి, 5-632

అప్రమాదము సం. వి. అ. పుం.

పొరపాటు పడకుండుట, ప్రమాదము లేకుండుట, జాగరూకత.

సీ. క్షమ క్రోధమునకు సంకల్పవర్జనము కా, మమునకు నప్రమాదము భయంబు,నకు... వైరులు. శాంతి. 5-612

అప్రమాదుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఏమఱుపాటు లేనివాఁడు, జాగరూకత గలవాఁడు.

వ. పరీక్షితుండు... ఆత్మరక్షయం దప్రమాదుఁడై. ఆది. 2-181

అప్రమేయత సం. వి. ఆ. స్త్రీ.

అమితత్వము,

క. వ్యాసాది మునిప్రోక్త మహాసందర్భాప్రమేయతారూఢ గుణోల్లాసా. ఉద్యో. 2-388

అప్రమేయము సం. విశే. (అ. ఆ. అ.)

1. మితిలేనిది, ఇంతయని పరిమితి యేర్పఱుప శక్యము కానిది,

వ. అప్రమేయప్రభావభావనాతీతుండయ్యు నప్పరమేశ్వరుం డాశ్రితు
లకు నత్యంతసులభుం డని. విరా. 1-19

2. ఇది యిట్టిదని నిశ్చయింప శక్యముగానిది.

వ. విష్ణుండు జగన్మూర్తి విష్ణుతనుభూతంబైన మహాభూత పంచకం
బప్రమేయంబు గాక తక్కునే. శాంతి. 4-88

అప్రమేయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మితిలేనివాఁడు, అప్రమేయమైనవాఁడు,

ఆ. పూజ్యుఁడవు పురాణపురుషుండ వీశుండ, వప్రమేయుఁడవు చరా
చరంబు,లయిన భూతరాసు లచ్యుత నీయంద, పుట్టు నిలుచు
లయముఁ బొందుచుండు. అర. 1-126

అప్రయత్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ప్రయత్నము చేయనివాఁడు.

వ. అప్రయత్నులకు నర్థంబు సిద్ధించుట గలుగు ధర్మపరులును నీతి
విదులునైన బలవంతులు బహుమార్గంబులగు సదుపాయంబుల
నర్థంబు లాకాంక్షింప సిద్ధింపకుండెడు. అను. 5-429

అప్రయోజకము సం. విణ. (అ. జీకా. అ.)

నిరుపయోగమైనది, నిష్ప్రయోజనమైనది.

చ. ఒకనిని జంపి యిట్లు చను నుజ్జ్వలశక్తి నెఱింగి కర్ణుఁ డే,టికి
నరు మీఁద దానిని గడింపక యిన్నిదినంబు లప్రయో,జకముగఁ
జేసెఁ గయ్యము. ద్రోణ. 5-240

అప్రయోజనము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రయోజనము లేనిది, నిష్ఫలము.

తే. వీని నేటికిఁ బట్టితి వీఁడు బ్రదికి, యిచట వర్తించి మనకు నెగ్గేమి
సేయు, నప్రయోజన మిది విడువు మనిన.
కల్య. 2-7; అర, 7-361

2. వ్యర్థము, ప్రయోజనము లేమి.

తే. ...బంధుమిత్ర,జనులు తెగటాఱి రప్రయోజనము గాఁగ.
కర్ణ. 3-61

అప్రవాసి సం. విణ. (న్. నీ. న్)

ప్రవాసమునం దుండనివాఁడు.

ఆ. అప్రవాసియైన యవనీసురుని యుద్ధశాలిగాని ధరణిపాలు నురగములు బిలాంధకారమున నడంచిన యట్లు, మెఱయనీక భూమి మ్రింగు నంద్రడు. అను. 2–159

అప్రశస్తము సం. విణ. (అ. ఆ. అ.)

శ్రేష్ఠము గానిది, ప్రసిద్ధము గానిది.

వ. కలియు నవ్విభీతక వృక్షంబు నాశ్రయించె నది మొదలుగా విభీతకం బప్రశస్తంబయ్యె. అర. 2-190

అప్రసక్తము సం. విణ. (అ. ఆ. అ.)

అసంగతము, అసందర్భము.

వ. అప్రసక్తంబైనను నీ యర్థంబు వినవలయునట్టిది. అను. 4–155

అప్రసిద్ధము సం. విణ. (అ. ఆ. అ,)

ప్రసిద్ధము గానిది, పొగడ్త కెక్కనిది.

చ. ...హరి భూరిపరాక్రమ మప్రసిద్ధమే. ఉద్యో. 2-310

అప్రాకృతము సం. విణ. (అ. ఆ. అ.)

అమానుషము, అసామాన్యమైనది.

వ. నీవప్రాకృతపరుఁడవు...నావుడుఁ బార్థుండు గర్జున కిట్లనియె. ఆది. 7–199

అప్రాప్తము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁబడనిది.

క. నానాశాస్త్రంబుల నర్థానేకత్వంబు గనుచు నప్రాప్త మవిజ్ఞాన పరినిష్ఠమగు మనమ్మనసముం దేర్పవే సమగ్ర వివేకా. శాంతి. 5–448

అప్రాప్యము సం. విణ. (అ. ఆ. అ.)

పొందరానిది.

క. విను పాణిగ్రహణము సే,యని వనితకుఁ బుణ్యలోక మప్రాప్యము.
శల్య. 2-210

అప్రార్థనము సం. వి. అ. న.

ప్రార్థనములేమి, ప్రార్థింపకుండుట.

క. అనహంకారము నప్రా,ర్థనమును విషయములఁ బెద్ద దగుఃమి యును మేఃః. శాంతి. 5-453

అప్రియము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రియము గానిది, అనిష్టము.

చ. ...రిపులఁ ద్రుంచి యశం బిల నించె పుత్రుఁ డె,క్కటి దివి చూర కోల్ ప్రియము కాకిది యప్రియమే తలంపగాన్. ద్రోణ.2-257

క. ఒరు లేమేమి యొనర్చిన, నరవర యప్రియము దన మనంబున కగుఁ దా, నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమ ధర్మ పదముల కెల్లన్. శాంతి. 5-220

అప్రీతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

సంతోషింపనివాఁడు.

వ. అనిన విని గురుం డప్రీతుండయ్యును గటకటం బడక యతనితో నిట్లనియె. ద్రోణ. 1-389

అప్సరస సం. వి. స్. స్త్రీ.

దేవవేశ్య, అచ్చర.

సీ. తురగఖురోద్ధూతధూళి యప్సరసల చిన్నిపువ్వుల తోడఁ జెలిమి సేయన్. భీష్మ 1-104

వ. (కశ్యపుని వలన) కపిల యనుదానికి నమృతంబును గోగణంబును బ్రాహ్మణులును ఘృతాచీ మేనకాదు లయిన యప్సరసలును బుట్టిరి. ఆది. 3-65

అప్సరస్త్రీ సం. వి. ఈ. స్త్రీ.

దేవవేశ్య, అచ్చర.

వ. దానికి భయంబందె నిలింపపతి యప్సర స్త్రీలఁ దత్తపోభంగంబు సేయుం డని నియమించి పంపిన. ఉద్యో. 1-117

అఫలత సం. వి. ఆ. స్త్రీ.

నిష్ఫలత్వము, వ్యర్థము.

తే. శరణు సొచ్చిన రక్షింపఁ జాలియుండి, కడపి పుచ్చిన నూర్ధ్వ లోకములు దప్పు, బుణ్య కర్మంబు లఫలతఁ బొందు. ఉద్యో. 1-161

అఫలితము సం. విణ. (అ. ఆ. అ.)

ఫలింపనిది.

వ. అప్పార్థివుం దొల్లి తాను ధన మర్థించి యఫలిత ప్రయత్నుండై తత్కాల జనిత వైరాగ్యంబునం దపస్వి యగుట. శాంతి. 3-168

అఫలము సం. విణ. (అ. ఆ. అ.)

ఫలములేనిది, నిష్ప్రయోజనము.

తే. అన్యవర్ణుండు దీనుఁ డీయనకు నెట్లు, గూఁతు నీవచ్చునని మదిఁ గుత్సపుట్టి, యీఁడ, ప్రార్థన మఫలమై యేగి యజ్ఞసమయ మున నగ్ని దనమూర్తి సంహరించె. అను, 1-55; అను. 5-149

అఫలీకరణము సం. వి. అ. న.

నిష్ఫలము అగునట్లు చేయుట.

చ. దొరకొని దివ్య బాణములు ద్రోణుఁడు బల్విడి నైంద్రమాదిగా, నరుపయినేయ నాతఁడు మనంబునఁ గొంకక తత్తదస్త్రముల్, వెర వున నేసి యేసి యఫలీకరణం బొనరించి పేర్చుఁ దద్వరశరజాల మున్ గురునినారితమై యడఁగుం బొరిన్‌బొరిన్. ద్రోణ 5-293

అఫల్గువు సం. విణ. (ఉ. ఉ. ఉ.)

అధికమైనది, అమోఘమైనది.

వ. అట్లు ఫల్గును నఫల్గు విద్యావిశారదుం జేసి శౌరి యతనితోడ. అశ్వ. 3-2

అబల సం. వి. ఆ. స్త్రీ.

ఆఁడుది.

సీ. తెలిగన్నుఁగవకాంతి పొలుపార నించుక, కనువిచ్చి చూచినఁ
గాదె యబల. విరా. 2-45

అబలము సం. వి. అ. న.

బలము లేమి.

వ ధర్మాధర్మంబులు... బలాబలంబులు... దండంబున సమ్యగసమ్య
క్ప్రకారంబులం గలుగు. శాంతి. 3-111

అబలుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

బలము లేనివాఁడు.

క. కలవాఁడు లేనివాఁడు సబలుఁ డబలుఁడు, మూఢబుద్ధి ప్రౌఢుం
డనఁగా, వలదెవ్వరికైన జనని, కలిమియు యత్యంత సౌఖ్యకరమై
యుండన్. శాంతి. 5-278

అబహుభాషి సం. విశే. (న్. జీ. న్.)

అధిక ప్రసంగము చేయనివాఁడు.

వ గురునకుఁ బ్రియకరుండయి వేదాధ్యయన మొనరించుచు...
యజ్ఞోపవీతియు నబహుభాషియు...(నై) వర్తించు బ్రహ్మచారి
అశ్వ. 2-168

అబాంధవుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

చుట్టములు లేనివాఁడు.

క. పంగుల మూకాంధుల విక,లాంగులను నబాంధవుల దయం బ్రోతె.
సభా. 1-44

అబాధ్యత సం. వి. ఆ. స్త్రీ.

బాధింపఁదగకుండుట.

క. ఓహో, యిట్లనుట జగద్ద్రోహం బిమ్మాట మఱవు; దూతత్వం
బున్, మాహాత్మ్యంబును ధర్మో,త్సాహంబును విను మబాధ్యతకుఁ

గారణముల్. ఉద్యో. 3-170

అబీజుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

కారణము లేనివాఁడు.

తే. ఇతఁ డబీజుం డదేహుం డనింద్రియుండు. శాంతి. 6-31

అబుద్ధిపూర్వకము సం. విశే. (అ-ద్వికా-అ)

తెలియక చేసినది, బుద్ధిపూర్వకముగాఁ జేయనిది.

వ. తొల్లి పరిక్షిత్తనయుండగు జనమేజయుం డను మహారాజు దన కబుద్ధిపూర్వకముగ బ్రహ్మహత్య వాటిల్లినం దత్కిల్బిషంబు వాపికొనియె. శాంతి. 3-344

అబుద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

జ్ఞానము లేనివాఁడు.

తే. ...విను ప్రబుద్ధుఁ, డన నబుద్ధుండు నా నొప్పు నతఁడు మఱియు. అను. 4-196

అబోధము సం. వి. అ. పుం.

తెలివి తొలఁగుట, మూర్ఛ,

క. ఆ ధర్మనందనుఁడు స, క్రోధాత్ముం డగుచు నేసెఁ గోదండము నుగ్గై ధరఁ దొరఁగఁ వాతఁ డబోధంబునఁ దేరి మీఁదఁ బొలుపఱి వ్రాలెన్.

తే— ఇట్లు మూర్ఛిల్లుటయుఁ గౌరవేశ్వరుండు. ద్రోణ 5-53;54

అబ్జగర్భునితార సం. వి. ఆ. స్త్రీ.

రోహిణీ నక్షత్రము.

అబ్జగర్భునితార మాసములు... మేలు దానమునకు. అర. 2-378

అబ్జభాండము సం. వి. అ. పుం. న.

బ్రహ్మాండము.

ఆ. అట్లు లోకకర్తయగు నంబుజాక్షుండు, పట్టఁగొమ్మ భావభవవి రుండు, హరుని యనుమతమున నఖలాబ్జ భాండంబు లట్టి పుట్టఁ

జేసి యడఁచుచుండు. ఆను. 1-334

ఈ పద్యము "వ్రాఁత ప్రతులలోనే లేదు" అని ఆనంద ముద్రణాము వారును, "పెక్కు తాళపత్ర ప్రతులలో లేదు" అని సం.ము వారును దెలిపిరి. సంస్కృత భారత ప్రతులయందలి ఆనుశాసనిక పర్వములో ఈ భావముగల శ్లోకమేలేదు. నిర్ణయసాగర ప్రెస్సుప్రతిలో ఈ అధ్యాయము గలదు గాని ఈ భావముగల శ్లోకములేదు. నీలకంఠీయ వ్యాఖ్య గల ప్రతిలో ఈ అధ్యాయమే లేదు. కావున ఈ పద్యము ప్రక్షిప్తము అనవలసి యున్నది.

అబ్జజుఁడు సం. వి. అ. పుం.

తమ్మిచూలి, బ్రహ్మ.

సీ. అబ్జజు వీడ్కొని యది దేవసభకుఁ బ్రదక్షిణం బొనరించెఁ దక్షుఁ డంబ. ఆది. 8-105

అబ్జనాభము సం. విణ. (అ. ఆ. అ.)

నడుమ పద్మము గలది. శ్రీకృష్ణుచక్రము.

సీ. ...అపరదినమునం దగ్నిదత్తంబు నబ్జనాభంబును, నైన కృష్ణుని చక్రమద్భుతముగ, -అ- నెగసి యఖిల జనులు వీక్షింప దివమున కరిగె. మౌస. 25

అబ్జనాభుఁడు సం. వి. అ. పుం.

బొడ్డునందు తామర గలవాఁడు. శ్రీ మహావిష్ణువు.

ఆ. ...రవి సహస్రనిభు హిరణ్యగర్భు, నబ్జనాభు. శాంతి. 4-216

అబ్జము సం. వి. అ. న.

పద్మము.

మాలిని- కమలభవ కిరీట గ్రామ పద్మావలీ సంగమ సుభగపదాబ్జా. విరా. 1-335

అబ్జముఖి సం. వి. ఈ. స్త్రీ.

పద్మము వంటి మోము గలది,

సీ. మానిని గరువంపు మాట పొందూపించు దళితాబ్జముఖి తిన్నఁ
దనము మెచ్చు. విరా. 2-292

అబ్జాక్షి సం. వి. ఇ. స్త్రీ.

పద్మమువంటి కన్నులు గలది- స్త్రీ

ఉ యడుఁ డెఱింగి వచ్చి యిటు లాఱడి చావఁగనేల చెప్పు మబ్జాక్షి
భవన్మనోరుజకు నౌషధమే నొనరించు. ఉద్యో. 4-385

అబ్జానన సం. వి. ఆ. స్త్రీ.

పద్మము వంటి మోము గలది. స్త్రీ

ఉ. ...ఇప్పుడ పోయి మట్టి యబ్జాననఁ బట్టి తెచ్చి హృదయం
బలరఁగ ననంగ తంత్ర విద్యానిపుణత్వ మేర్పఱిచెదం బ్రమ
దాంబుధి నోల లార్చెదన్. విరా. 2-298

అబ్జిని సం. వి. ఈ. స్త్రీ.

తామర సమూహము.

తే. అబ్జినీ తటాక తరుషండ పుష్పవాటముల నిలుతు. అను. 1-285

అబ్దకము సం. వి. అ. న.

సంవత్సరము.

తే. వనములందును బం డ్రెండు వత్సరమ్ము లలయ కజ్ఞాతవాస మే
కాబ్దకంబు, పూని నిర్విఘ్నవృత్తిఁ జల్పుదురు మీరు. ఆర. 4-88

అబ్దము సం. వి. అ. పుం.

1. సంవత్సరము.

వ. ఇమ్మహనీయ చాపంబు... సోముఁడు పంచ దశాబ్దంబులు...
గ్రమంబున ధరియించిరి, విరా. 4-122

2 మేఘము.

మ. ... నీ సేన యబ్జవితానఁబు మహా సమీరణ సిరస్తంభైన చందం
బునన్, ద్రోణ. 1-198

అబ్ధి సం. వి. ఇ. పుం.

సముద్రము.

మ. ...ద్రోణు వాహన సూతధ్వజ దేహముల్ పొదివె నిట్లస్త్రాబ్ధి నిరర్గళగ్నుఁ జేసిన హాహా నినదంబు లొక్క మొగిఁ బేర్చెన్ సర్వ సైన్యంబులన్. విరా. 5-187

అబ్బు అ. క్రి.

1. సిద్ధించు.

ఆ. ఆకట దినములోన నా సైంధవుని జంప, నబ్బకున్న నతని కగ్ని సొరఁగ,వలయు నాతఁ డనృతవాదిగాఁ డిక్కార్య, మెట్టులగునొ మనకు నేది గతియొ. ద్రోణ. 2-343

క. ఆపత్సమయంబున శౌ,చాపాదన మిట్టి భంగి నబ్బమి మలసం, లేపన గంధము వోవఁ గ్రి,యాపరుఁడయి చేయునది మృదాకల నంబున్. అను. 3-283

2. వశమగు, చిక్కు.

క. ...మోసంబుగాక ధర్మజుఁ డట్లబ్బినఁ బోనిచ్చుట రాధా తన యునకున్ బుద్ధి యగునె తప్పెం దప్పెన్. కర్ణ. 3-8

అభంగము సం. విశే. (అ. ఆ. అ.)

భంగము కానిది.

వ. ...ముందట నతి శాఖాబలాక వ్యూహసన్నాహ సమున్నతంబు లైన యభంగోత్తుంగ శృంగ సముదయంబుల నఖిల గగన క్రోడ పీడనంబు సేయుచున్న దాని ఋశ్యమూక శైలంబుఁ జేరి. అర. 6-368

అభక్ష్యము సం. విశే. (అ. ఆ. అ.)

తినఁగూడనిది.

వ. అభక్ష్యభక్షణంబును నన్యభామారతము మద్యపానంబు మొదలైన కృతులు కాయికంబులు, అను. 5-174

అభయకారి సం. విణ. (న్. జీ. న్,)

రక్షణము సేయువాఁడు, అభయ మిచ్చువాఁడు.

తే. అచలు సూక్ష్ము వరేణ్యు సహస్రశీర్షు, నభయకారి నశీర్షు నారా
యణుని. శాంతి. 4-217

అభయము సం. వి. అ. న.

1. రక్షణము.

సీ. ఓర్వక పెక్కండ్రు దుర్వీశు లొక్కటఁ బైనెత్తి వచ్చిన భండన
మున, వారి హేతిచ్ఛత్రవాహనధ్వజములు, నలికిన గడుగడు
నడిఁకి వార,లభయంబు వేఁడిన నందఱఁ గృపఁగాచి, యేలె
నీపెన్నెల యెల్లఁ దాన. ద్రోణ. 2-206

2. ప్రాణదానము.

ఆ. తనయు లార్వుర నలుకు మనియె నద్దేవి దక్కనుజులెల్ల వారి
కభయ మొసఁగు,మనిన నట్లకాక యని మమ్ము నలువురం, బట్టెఁ
గాని తెగడ ప్రాణములకు. శాంతి. 1-9

3. భయము లేమి.

వ. కృతయుగంబునం జార్వాకుం డను దైత్యుండు తపం బొనరించి
పద్మభవుండు ప్రత్యక్షం బైన సకల భూతంబుల వలనను నభయంబు
వేఁడిన. శాంతి. 1-269

4. అభయమను పేరు గల్గిన భార్యాభర్తృ సంవాదము. అశ్వ. 2-5

అభయహస్తము సం. వి. అ. పుం.

భయము లేదని సూచించుటకు అఱచేతివ్రేళ్ళను నిలువుగఁ బట్టి ముందఱికి
చాఁచిన చేయి.

తే. కాలు తక్కువ వారలు గలయఁ జెదరి వెనుకఁబడిపోవునెడఁ
దన్నుఁ గని భయమునఁ, బ్రాణదానంబు వేఁడినఁ బార్థుఁ డభయ
హస్తమిచ్చుచు దయ పెనుపారఁ బలుకు, విరా. 5-225

అభయుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. భయరహితుఁడు, నిర్భయుఁడు, భయము లేనివాఁడు.

తే. ...దమము, నాకృతులు వీనిఁ గల పుణ్యుఁ డభయుఁ డైహిక ము ల వలనను నాముష్మికము ల వలన, శాంతి మంగళవిధి బోధ సౌమ్యమూర్తి. శాంతి 4-364

2. కురుకుమారుఁడు, గాంధారి ధృతరాష్ట్రుల కొడుకులలో 87వ వాఁడు. ఇతఁడు ద్రోణుని నాలవనాఁటి యుద్ధమున భీమునితోఁ బోరి రౌద్రకర్మయను తమ్మునితోడను దుర్విమోచనుఁడు అను అన్న తోడను మరణించెను. ఆది. 5-102; ద్రోణ. 4-142

అభవము సం. విశే. (అ. ఆ. అ.)

పుట్టువు లేనిది,

అమృతము నభవము నజరము. శాంతి. 6-18

అభవుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. పుట్టుక లేనివాఁడు.

ఈశానుఁడు నభవుఁడు నమృతుఁడు నైన శివుని. శాంతి. 6-458

అభవ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

నిందితుఁడు, దుష్టుఁడు.

క. పరమ మునియగు నగస్త్యుఁడు, పరోపకారార్థకృతి నభవ్యుం డగునే. శాంతి. 3-296

అభావము సం. వి. అ. పుం.

1. లేకపోవుట, లేమి.

వ. కౌంతేయాగ్రజుండు సంతోషించి జీవనాభావంబైనచో క్షత్రియ కర్మానుష్ఠానంబునకు శక్తుండగు విప్రుం డెట్లు బ్రదుకు వాఁడని యడిగిన భీష్ముం డిట్లనియె. శాంతి. 2-348

2. నాశనము.

ఉత్సాహ : క్రో॰ శావిలత్వ ముఁధుపఁ ఖ్యాని యధుగుదెంచితిన్

సుతా, భావజనిత దుఃఖవార్ధి పారమెద్దు పుత్రికా. స్త్రీ. 1-66

3. అనిత్యము.

వ. అనేక వాక్యంబుల నాత్మకు నభావంబు శరీరమునకు భావంబును గలుగమి దెలిపి. భీష్మ. 1-196

అభావితము సం. విశే. (అ. ఆ. అ)

భావింపఁబడనిది.

క. నీవట్టిఁడ వగు టెఱుఁగవు, భావంబున సంశయమును భయమును బాల్యాఁ, బావేశింపఁగఁజేయ నభావిత నిశ్చయుఁడ వగుటఁ బరమ మునీంద్రా. శాంతి. 6-289

అభికాంక్షి సం. విశే. (న్. ణీ. న్.)

కోరువాఁడు.

చ. ...జనమేజయుఁడన్ జనపాలుఁ డుత్తమ, స్తుతమతి దీర్ఘసత్త్రి మఱితుం డొనరించె శుభాభికాంక్షియై. ఆది. 1-82

అభిఖ్య సం. వి. ఆ. స్త్రీ.

నామము, పేరు.

తే. ఇంతయును మన్మయంబ యే నిరువదియు, నాల్గునగు తత్త్వకోటికి నాథుడైన, పంచవింశకాభిఖ్యుండఁ బరమ పురుషుఁ డనియు నా వేరు మఱి పర మరయలేదు. శాంతి. 6-381

అభిగతి సం. వి. ఇ. స్త్రీ.

ప్రాప్తి.

తే. అఁకలేక యెవ్వాని జలాశయమున, మండువేసవి యందును మనుజకోటి, యవభృథస్నాన పానంబు లాచరించు, నతఁడు వొందఁడు విషమదుర్గాభిగతులు. అను. 2-386

అభిగమనము సం. వి. అ. న.

1 ఎదురుగాఁ బోవుట.

ఛ. అట్లఘోయిన జనఁబుల వలన వైచిత్రవీర్యుండు పౌళికజనికి వచ్చు

చున్నాఁడని విని తదభిగమనోన్ముఖుండై (అజాత శత్రుండు)
స్త్రీ 1-116

2. పోవుట.

వ. తీర్థాభిగమనంబున మహాభిష నాభాగ భరత భగీరథ ముచుకుంద మాంధాతృ సగర సార్వభౌమాష్టక రోమపాదుల యట్ల శత్రు జయంబును సర్వలోక సుఖంబులుఁ బడయుదురు. ఆర. 2-306

3 పొందు, సంభోగము.

అతిదూష్యంబగు పరదారాభి గమనంబు దగదు. అను. 2-172

అభిగమించు సం. స. క్రి.

పొందు, సంభోగించు.

వ. అపత్యార్థం బగస్త్యమహాముని లోపాముద్ర నభిగమించుటయు.
ఆది. 1-38

అభిగమ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁదగినవాఁడు, (పూజ్యుఁడను భావముతో ఇతరులు తన్ను సమీపించుటకుఁ దగినవాఁడు- పూజ్యుఁడు) సమీపింపఁదగినవాఁడు.

వ. కృష్ణుండు పాండవ కార్యార్థంబుగా మన యొద్దకు వచ్చుచున్న వాఁడు నేఁడు కుశస్థలంబున విడిసె. రేపిందులకు వచ్చునని వింటి మిట్టి యాశ్చర్యంబునుం గలదే సర్వలోకాభిగమ్యుఁడగు నమ్మహా మహానుభావునకు మన మభిగమ్యులమైతిమి. మన కింతకంటెను బెంపె య్యది. ఉద్యో. 3-149

అభిఘట్టనము సం. వి. అ. న.

సంఘర్షణము, ఒరయిక.

చ. సరభసవృత్తిఁ బాండుసుత సైన్యము లొక్కట నేచినం గడుం, దిరమయి నీ బలంబులు నుదీర్ణత సూపిన జాహ్నవీసము,ద్ధర యమునాభిఘట్టనముతో నెనవచ్చె. ద్రోణ. 3-117

అభిఘాతము సం. వి. అ. పుం.

వ్రేటు.

భీముగదాభిఘాతంబున దుర్యోధనుండు తొడలు విఱిగి పడిన.
ఆది. 1-52

అభిచారము సం. వి. అ. పుం.

శత్రుహింసార్థమై చేయు కర్మము. (శ్యేనయాగాదికము) మారణ కర్మము, పంపకము.

వ. అకాల ఫల సంయోగంబునఁ బుణ్యలోకంబులు వడయుదు; రందు నసూయాభిచార దర్ప పైశున్య విగ్రహ క్రోధ మద మత్సర భయ సంతాప వ్యాధి ప్రజాక్షయేంద్రియక్షయంబులు లేవు. అర 3-387

అభిజనము సం. వి. అ. పుం.

కీర్తి, గౌరవము.

క. సుత్రామపుత్రుఁ డభిజనపాత్రుండు విచిత్రవీర్య పౌత్రుఁడు శుభచారిత్రుఁడు డీ విజయుఁడు మత్పుత్త్రికి వరుఁడయ్యె నెట్టి పుణ్యోదయమో.
ఆది. 7-288

అభిజాత సం. విణ. (అ. ఆ. అ.)

1 పుట్టినది.

తే. హీనవంశాభిజాత, నైన పలి పత్నినగు నన్ను. విరా. 2-50

2. పూజ్యురాలు.

ఆ. యజ్ఞసేను కూఁతు నభిజాత నాతని యజ్ఞవేది నుదితయయినదాని, ననఘు విధి వివాహమయి పాండునందనుల్ మిగుల మిత్రబల సమృద్ధులయిరి.
ఆది. 8-15

అభిజాతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

గొప్ప వంశమునందుఁ బుట్టినవాఁడు, పూజ్యుఁడు.

మ. అభిజాతుండవు ధర్మశీలుఁడవు నీయందైన సంబంధ మిం దభి రమ్యం బనురూప మిష్టము.
ఆది. 8-52

అభిజిత్తు సం. వి. త్. పుం.

ఒకానొక నక్షత్రము- ఉత్తరాషాఢ చతుర్థ పాదము శ్రవణ ప్రథమ

పాదమును గలిసి యేర్పడు నక్షత్రము. ఉత్తరాషాఢ తుదిని పదియేను గడియలును శ్రవణము మొదట నాలుగు గడియలును గలిసి యేర్పడు నక్షత్రము అని కొందఱు. దీనితోఁ గలసి నక్షత్రము లిరువదియెన్మిది యగుచున్నవి. కొన్నిచట్ల యీ నక్షత్రమునకును పరిగణనము గలదు.

ఈ నక్షత్రము రోహిణి చెంత నుండును. ఇది చంద్రున కందఱకంటె తానే ప్రియవల్లభ గావలెనని తలఁచి తపస్సునకుఁ బోయెను. ఆ స్థానమునఁ గుమారస్వామి నిజ భర్తలచేఁ బరిత్యజింపఁబడిన వారును దనకు మాతృసములు నగు అర్వురు కృత్తికలను నిల్పెను.

అను. 3-169; అర. 5-244

అభిజ్ఞము సం. విణ. (అ. ఆ. అ.)

బాగుగాఁ దెలిసినది.

క. విజ్ఞానానందరసా,భిజ్ఞ హృదయ కమల హంస. విరా. 3-238

అభిజ్ఞానము సం. వి. అ. న.

1. గుఱుతు.

వ. పాంచజన్య రవాభిజ్ఞానంబు సవిశేషంబుగా నతనిచేత వినికొని తత్కాలంబున నాలంబులోనికి నరదంబు గొనివచ్చెద ననియె.

ద్రోణ. 2-356

2. ఆనవాలు.

సీ. ఆద్దేవిఁ గని యతం డట్లు చెప్పిన ముని,వల్లభ నా కానవాలు దెమ్ము, నృపుపాల ననియె న న్నెలఁత యుదంకుండు, సను దెఁచి విభు నభిజ్ఞాన మడిగె. అశ్వ. 3-95

3. నిదర్శనము.

వ. అట్లు నియోగుల కపటోపాయంబునం గాకి మృతంబగుట సాభిజ్ఞానంబుగా నెఱింగించి. శాంతి. 2-366

అభిజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

తెలిసినవాఁడు.

అఖిల ధర్మాభిజ్ఞుఁ డగు పరాశరాత్మజుండును.

అభితప్తము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి పరితపింపఁబడినది.

ఆ. భూతరాశి తొల్లి పుట్టి బుభుక్షాభితప్తమయిన. ఆర. 1-38

అభితప్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి తపింపఁబడినవాఁడు.

ఆ. పుత్రశోకాభితప్తుఁడైన యతఁడు గనలి. ద్రోణ. 5-71

అభితర్పణము సం. వి. అ. న.

తృప్తి నొందించుట, తృప్తి.

క. ఏను దపశ్చరణంబున, దానంబున గురుజనాభితర్పణమున ని,త్యానూన వ్రతశీలుఁడ, కర్ణ. 3 359

అభితర్పితము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి తృప్తి నొందింపఁబడినది.

సీ. అనవరతాన్నదానాభితర్పిత మునివిప్రజనాళిః పవిత్రమూర్తి. ఆది. 5-84

అభితాడితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

బాగుగాఁ గొట్టబడినవాఁడు.

వ. అట్లవ్వీరుండు విరథుం డగుటయుం దఱిమి యద్దనుజుండు గదాంతర పాతాభితాడితుం జేసిన. ద్రోణ. 5-228

అభిదారణము సం. వి. అ. న.

చీల్చుట, వ్రచ్చుట.

ఉ. ఘోరగదాభిదారణ విఘూర్ణిత శాత్రవ కుంభి కుంభముల్. (గదా విదారణ అని కొన్ని ప్రతులు) ఆర. 6-187

అభిధాన సం. విణ. (అ. ఆ. అ.)

పేరు గలది.

వ. పంచశిఖుం డను మునివరుండు మహిం దిరుగుచుండి మిథిలకుం

జనుదెంచె నతండు కపిలాభిధానయగు గురుకుటుంబిని చన్నుగుడిచి పెరిగిన వాఁడగుటం గాపిలేయుండు ననంబరఁగు.
శాంతి. 4-342

అభిధానకము సం. విశ. (అ. ఆ. అ.)

పేరు గలది.

పార్వత్యభిధానక మాధుర్యధుర్య. అశ్వ. 1-1

అభిధానము సం. వి. అ. న.

నామము పేరు.

వ. నేను సైరంధ్రీజాత సంభూత- నభిధానంబు మాలిని.
విరా. 1-318

అభినందనము సం. వి. అ. పుం.

పొగడ్త, ప్రశంస.

తే. లీల మూరిఁబో నచ్చెరలేమపిండు, బలసి యభినందనము సేయఁ బొలిచె.
శాంతి. 3-338

అభినందించు సం. స. క్రి.

1. పొగడు, ప్రశంసించు.

క. ధనదారాదికముల నెవ్వనికిని రక్షించికొనఁగ వసమే రక్షాఘనుఁడగు పతి గల్గినఁగా, కనఁడే శుక్రుండు సుమతు లభినందింపన్.
శాంతి. 2-191

క. కొందఱు కర్మకరణ మభినందింతురు వారలకు జనన మరణములం బొందక పోరాదు.
శాంతి. 5-126

అ. క్రి.

2. సంతోషించు.

వ. ...పాకశాసనుం డతని వివేకపాకంబున కచ్చెరువొంది యభినందించి యతని కిట్లనియె.
శాంతి. 4-448

అభినందితము సం. విశ. (అ. ఆ. అ.)

అభినందింపఁబడినది.

సీ. దివస ముఖాభినందిత చక్రయుగ్మకంబుల యనురాగంపుఁ బ్రోవ నంగ. విరా. 2-241; ఆది. 8-6

అభినందితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అభినందింపఁబడినవాఁడు.

వ. ఇట్లు పురంబు వెడలి యతండు కురుపతి కడ కేతెంచి ప్రీతుండగు నతనిచేత నభినందితుండై లోకంబు నవలోకించి. ద్రోణ. 1-27, అశ్వ. 3-165

అభినంద్య సం. విణ. (అ. ఆ అ.)

అభినందింపఁదగినది.

క. ...నీ, నందనులయందుఁ బౌత్త్రులయందును నభినంద్యవగుమ యని దీవించెన్. ఆది. 8-6

అభినంద్యము సం. విణ. (అ. ఆ. అ.)

అభినందింపఁదగినది.

తే. తప మనంగ వేఱొండె ధర్మాభినంద్య హృదయ. అను. 4-84

అభినయము సం. వి. అ. పుం.

తనయొక్కగాని యితరులయొక్కగాని భావములను దెలుపు శరీర చేష్టా విశేషము. ఇది నాలుగు విధములు. 1. ఆహార్యము- భూషణాదులచేఁ గలిగినది. 2. వాచికము- వాక్కుచేఁ గలిగినది. 3. ఆంగికము- అంగము చేతఁ గలిగినది. 4 సాత్త్వికము సత్త్వముచేతఁ గలిగినది.

క. విశ్రుత వాద్యంబులు మంజుశ్రుతి సంభావ్య గీత సుగతులు సద్భావాశ్రయములఁ దజ్జన్యరసాశ్రయములునైన యభినయంబు లెఱుఁగుదున్. విరా. 1-241

అభినవము సం. విణ. (అ. ఆ. అ.)

క్రొత్తది.

సీ. కలపంబు లభినవ గంధంబులుగఁ గూర్చి తనువున నలఁదుదు నమవు గాఁగ. విరా. 1-107

అభినిరతము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి ఆసక్తిగొన్నది.

ఉ. దయాభినిరతస్థితి నీవు... సర్పయాగ ముడిగింపుము

ఆది. 2-280

అభినుతము సం. విశే. (అ. ఆ. అ.)

పొగడఁబడినది,

తే. బంధుజనుల, నందఱను తత్తదౌచిత్య మభినుతము గ, నాదరించి.

అశ్వ 3-18

అభినుతి సం. వి. ఇ. స్త్రీ.

స్తుతి, పొగడ్త.

సీ. ...మనసు నిందాభినుతులు, హింసయు నాత్మ ప్రశంసయు లేవు.

శాంతి. 5-228

అభిన్నము సం. విశే. (అ. ఆ. అ.)

వేఱుగానిది, ఏకరూపము గలది

క. ...అఖిల జనదభిన్న రూపునకు భావనాతీతునకున్. విరా. 1-83

అభిపన్నము సం. విశే. (అ. ఆ. అ)

పొందినది

తే. ఒదవు వృత్రు రక్తమున బుద్బుదము లెసఁగి, పుట్టకొక్కులై
యవి జనభోజ్య భావ, మొంది విప్రాదిక ద్విజయోగ్యతాభిపన్న
ములు గావు ధర్మ సంపన్న చరిత. శాంతి. 5-488

అభిపూజితము సం. విశే. (అ. ఆ. అ)

లెస్సగాఁ బూజింపఁబడినది.

క. భూపాలక వల్లభాభిపూజిత చరణా. స్త్రీ. 1-173

అభిపూజితుఁడు సం. విశే. (అ. ఆ. అ)

లెస్సగాఁ బూజింపఁబడినవాఁడు.

వ. వచ్చి యభిపూజితుండై సమున్నతాసనంబున నున్న యమ్మహాత్మునితో నిట్లనుండు. శాంతి. 5-408

అభిప్రాయము సం. వి. అ. పుం.

తలంపు, ఉద్దేశము.

నా యభిప్రాయంబు వినుము. కర్ణ. 1-252

2. తాత్పర్యము, భావము

వ. పాండవాగ్రజా నీ మనంబున నెక్కొలుపు మిక్కథ యభిప్రాయంబు. అను. 1-83

3. వృత్తాంతము.

వ. నాకు ననవరతంబును శ్రీ మహాభారతమునందలి యభిప్రాయ బు విన నభిలాష పెద్దయై యుండు. ఆది 1-11

4. సమ్మతము, ఇష్టము.

క. మా యందు లేని గుణములు, మీ యనురాగమునఁ జేసి మిగిలి వెలింగెన్, మీ యనుగతి మాకు నభిప్రాయము వనవాస భర మోపుదు రే. అర. 1-4

అభిభవము సం. వి. అ. పుం.

పరాభవము, అనుమానము.

తే. ఏను (సిరి) వచ్చుటగోరి కాదే తపంబు, లాచరింతురు నన్నిట్టు లభిభవించు, టుఱవె మీ కన్న నధ్రువ మొల్లమనుట, యభిభవమె నీకుఁ బోలిన యచటి కరుగు.

క. అని గోవులు వలికిన సిరి, విని మీచే నిట్లు పరిభవింపఁగఁబడియేఁ, జనినను నెవ్వరునున్ గైకొనరు శరణ మడుగు వేఁడికొనియెద మిమ్మున్. అను. 3-114,115

అనుభవించు సం. స. క్రి.

పరిభవించు, అవమానించు. చూ. అనుభవము. అను. 3-114, 115

తే. పరఁగ నమ్మధుకైటభాసురుల సుతుఁడు, సుప్రౌ ధరణీశ ధుంధు

డన శూరవరుఁడు, వాఁడు వరగర్వమునఁ జేసి వాఁడి మిగిలి,
యమరపతిఁ దొట్టి వేల్పుల నభిభవించు. అర. 4-401

అభిభాషణము సం. వి. అ. న.

వచనము, సంభాషణము.

ఆ. అగ్ని దేవుఁ డనృతంబునకు విప్ర, శాపమునకు వెఱచి శాప
భయము, దీర్చుకొనఁగఁ బోలుఁ దీర్పరా దనృతాభిభాషణమున
నైన పాప భయము. ఆది. 1-129

అభిభూత సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁబడినది.

ఆ. ఇంతకాల మేది యెఱుఁగక సంగాభిభూత యగుచు నప్రబోధ,
కలితయైన ప్రకృతియేనంటె నిస్సంగ, బోధ మహిమ గానఁ బోల
దయ్యె. శాంతి. 6-49

అభిభూతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. వంచింపఁ బడినవాఁడు, అవమానింపఁ బడినవాఁడు.

వ. ధర్మతనయుండు పితామహుతో ధన తృష్ణాభిభూతుండగు పురుషుం
డేమిట సుఖి యగు, శాంతి. 4-39

3. ఆక్రాంతుఁడు

వ. శిపుఁడు దపంబు సేయఁ దదీయ సంవిత్సాన్నిధ్యం బనుభవించి
యయ్యనలంబు గడచి యరుగుచుండ నేను మ బధిశ్రమాభిభూతుండ
నగుచు విడువక వెనుకఁ బోవుచుండితి. అను. 1-356

అభిమంత్రించు సం. స. క్రి.

మంత్రముచే సంస్కరించు.

వ. దానిం బుచ్చికొని యభిమంత్రించి చండకౌశికుండు బృహద్రథున
కిచ్చి యీ ఫలంబువలన నీ కొక్క పుత్రుండుద్భవిల్లునని చెప్పిన.
సభా. 1-148

అభిమంత్రితము సం. విణ. (అ. ఆ. అ.)

మంత్రముచే సంస్కరింపఁబడినది.

వ. తేజోమయ మయిన మార్గణంబు పర్జన్య మంత్రాభిమంత్రితంబు గావించి మహీతలంబు గాఁడ నేసిన భాసురచ్ఛాయంబగు తోయంబు ధారారూపంబున దివ్యగంధరసోపేతంబయి యెగసిన.
భీష్మ. 3-429

అభిమతము సం. విణ. (అ. ఆ. అ.)

1. సమ్మతము, ఒప్పుకొనఁబడినది.

ఆ. నాకుఁ జూడ మత్స్య నరపతి సద్ధర్మ,వర్తి... యతని పాల నందఱుఁ దగ,వైన పనుల నిలుచు టభిమతంబు. విరా. 1-64

అభిమతార్థము సం. వి. అ. పుం.

కోరఁబడిన వస్తువు.

వ. కవిగాయక ప్రముఖ నిఖిల విద్వజ్జనంబులు పాఠక వాంశిక వైణికాది వినోద పాత్రంబులు నప్పరమేశ్వరుం గానవచ్చి ప్రొద్దుపుచ్చి యభిమతార్థంబు వడసి చనిరి ఉద్యో. 3-282

అభిమన్యుఁడు సం. వి. ఉ. పుం.

శ్రీకృష్ణుని చెల్లెలగు సుభద్రకును పాండురాజ పుత్రుఁడగు అర్జునునకును కుమారుఁడు.

భయములేనివాఁడును క్రోధముగలవాఁడను నగుటచే నితనికి అభిమన్యుఁడని పేరు వచ్చెను.

శ్లో. అభీశ్చమన్యు మాంశ్చైవ తత స్తమరిమర్దనమ్
అభిమన్యురితి ప్రాహురార్జునిం పురుషర్షభమ్.
సం. భా. ఆది. 247-68

వయోనిర్ణయము: అభిమన్యుని వయస్సు ఇంత యని నిర్కర్షగా వచించుటకు ఆంధ్రభారతమున నాధారము లేవియు గానరావు సంస్కృత భారతమున ఆదిపర్వము 6వ అధ్యాయమున అభిమన్యుని జననము గుఱించి చెప్పు సందర్భమున చంద్రుఁడు సురలతోఁ దన పుత్రుండైన వర్చుఁడు భూలోకమున దేవహితార్థ మర్జునుని కడుపున జన్మించుననియు నతనికిఁ బదాఱవ యేట యుద్ధము జరుగుననియు నా యుద్ధమున నసమాన ప్రతాపంబు వెలిబుచ్చి దుష్టసంహారం బొనరించి

యసువుల వదలుననియుఁ జెప్పెను. దీనిని బట్టిచూడ అభిమన్యుని యాయు ర్దాయము పదాఱు వత్సరములని స్పష్టపడుచున్నది.

అభిమన్యునకుఁ బదాఱు సంవత్సరములే యాయుఃపరిమితియైన యెడల వనవాసాజ్ఞాతవాసములు పదుమూఁడేండ్లును అజ్ఞాతవాసానంతరము యుద్ధారంభమునకు నాఱు మాసములును గడవఁగా వనవాసారంభము నకు ముందు నభిమన్యునకు రెండు సంవత్సరముల యాఱుమాసముల వయస్సే యుండవలయును, తరువాతనే యుపనయనాదులు జరిగియుండ వలెను, అర్జునుఁడు ధనుర్విద్యయు వనవాసమునందే నేర్పియుండవల యును. కామ్యకవనముఁదుఁ గొన్ని నెలలున్న వెంటనే సుభద్రాభిమన్యు లను గృష్ణుఁడు వెంట కొనిపోయెను, కావున వనవాసమునందు ధౌమ్యుచేఁ జౌలోపనయనాదులు కావింపఁబడుట అర్జునునిచే ధనుర్విద్య నేర్పఁబడి 'ప్రవీర వైరి పతాకినీ భేద మార్గములెల్ల నభేద్య విక్రమ సంప దన్' (ఆది. 8-227) నేర్చుట పొసంగనేరదు. అదియునుగాక ప్రతివింధ్యా దులు అభిమన్యుని జననానంతరము పుట్టినటులఁ గలరు. (ఆది. 8-228) ద్యూత సమయమునఁ గుమారులు గలరు. వారు నీతివిక్రమ స్థిరులని ద్రౌపది వాకొన్నది. (ఉ. 8-108) వారును యుద్ధమునందుఁ బాల్గొ నిరి. అభిమన్యునకుఁ బదాఱేం డ్లంగీకరించుచో ద్రౌపది యైదవ కొడుకు నకుఁ బదేండ్ల వయస్సు నంగీకరింపవలెను. అతఁడు యుద్ధము చేసియుండె గావున నదియుఁ బొసంగదు. వనవాసమునందు బ్రహ్మచర్య నిష్ఠలగు పాండవులకు సంతానము గలుగుటయుఁ జెప్పరాదు. (ఒక్క కారణం బున నుద్ధతులగు విరోధుల చేతం బతుల సన్నిధిం బ్రదలవట్టి యీడ్వంబడి వనంబున కరిగి వ్రతంబుమై వల్లభసహితంబుగా వన్యాహారంబులం గాలంబు గడుపుచు బ్రహ్మచర్యంబు నడపితి (విరా. 1-313). శ్రీమద్రా మాయణమునందుఁ గౌసల్య శ్రీరాముని వయస్సు గుఱించి చెప్పుచు ఉపనయనమును ప్రధానముగాఁజేసి చెప్పినట్లు ఇచ్చుటను ద్విజత్వారం భమునుండి పదునాఱు సంవత్సరములని గ్రహించుచో నొకవిధముగా సరి పడును. లేనిచో నాయా సందర్భములంగల కథలఁ జూడ నిది పొసఁగుట లేదు. అభిమన్యుఁడు సర్వధనుర్విద్యా కోవిదుఁడైన పిదప ఖాండవ దహన మర్జునునిచే జరిగినట్లున్నది. (ఆది. 8-227, 228) అట్లైన నా సమ

యమున నభిమన్యుని వయస్సు 13, 14 సంవత్సరములైన నై యుండ వలయును. మఱేమన ఉపనయనము కాని ధనుర్వేదాభ్యసనము జరుగదు. అస్త్రమంత్రము లభ్యసింపరాదు. క్షత్రియుల యుపనయన వయస్సు 11 వ సంవత్సరము.

శ్లో. గర్భాష్ట మేబ్దే కుర్వీత బ్రాహ్మణ స్యోపనాయనమ్
గర్భాదేకాదశే రాజ్ఞో గర్భాత్తుద్వాదశే విశః (మనుస్మృతి)

ఖాండవ దహనానంతరము మయసభ నిర్మించుటకు పదునాల్గు నెలలు పట్టినవి. పిదప రాజసూయము జరిగినది. తర్వాత నరణ్యావాసము, ఇవన్నియు జరుగుటకు ఖాండవ దహనము నుండి మూఁడు సంవత్సరముల కాలమైన పట్టక తప్పదు. అరణ్యవాసము పదిరెండు సంవత్సరములు. అజ్ఞాతవాసము సంవత్సరము. పిదప యుద్ధమారు నెలలకుఁ బ్రారంభము. ఇవన్నియుఁ జూడ నభిమన్యుఁడు యుద్ధకాలము నాఁటికి 30-31 సంవత్సరములవాఁడై యుండక తప్పదు.

ఖాండవ దహనమునకుఁ బూర్వమే అభిమన్యుఁడు చౌలోపనయనాదుల నొంది శస్త్రాస్త్రకోవిదుఁడయ్యెనని చెప్పిన వాదము త్రోసివేయునమా అట్లైన అభిమన్యున కివన్నియుఁ బాండవులు తొలుత కామ్యక వనమును వదలు నప్పటికి జరిగి యుండవలెను. అచ్చట కృష్ణుఁడు వచ్చి సుభద్రార్జునులఁ దీసికొని వెళ్ళినటులఁ గలదు. అభిమన్యుఁడు తండ్రి యొద్దనే ధనుర్విద్య నేర్చినట్లుండుటచే నావైన నది పొసఁగదు. తొలుతఁ బాండవులు కామ్యక వనంబునందుఁ గొన్ని నెలలే యున్నటుల ధర్మరాజు ద్వైత వనమున కరుగుచుఁ జెప్పిన కార్యముల వలనఁ దెలియుచున్నది. అట్టచో నభిమన్యుఁడా కాలమునకైనను పదునాల్గేండ్ల వయస్సు గలిగి యుండవలెను. అంతమాత్రము లేనిది విద్యాకోవిదత్వమబ్బదు. పైగా ధర్మరాజాదులు అద్వైత వనమున నున్న కొంత కాలమునకు బలరామకృష్ణ సాత్యకులు వచ్చిరి. అప్పుడు సాత్యకి "కేకయ సృంజయ పాంచాలవృష్ణి భోజాంధక వీరులుం గృష్ణాను మతులయి యుద్ధంబున ధృతరాష్ట్రి పుత్రులను భీష్మద్రోణ కర్ణాదులను వధియింతురు. ధర్మరాజు దమ్ములుం దానును సమయార్థంబులు సలిపి రాజ్యాభిషిక్తుండగు నంతకు నతిరథు నభిమన్యు నఖిలరాజ్య రక్షకుం జేసియుండుదము" (అర. 8-168) అనెను.

అతిరథుఁడయిన అభిమన్యుఁడప్పటి కెంత వయస్సువాఁడై యుండవలెనో. అట్లు చూచినను యుద్ధము నాఁటికి అభిమన్యుని వయస్సు 27, 28 సంవత్సరముల కే మాత్రము తక్కువ యుండదు. ధర్మరాజాదులు 72 సంవత్సరముల వారగుటచే వారికి ముప్పదేండ్ల యభిమన్యుఁడు బాలుఁడుగాక మఱెవరగును? ఏబదియైదేండ్లు నిండిన సహదేవుఁడు కుంతికి కడు పసిబిడ్డగాఁ గనఁబడెఁగదా. (విరా. 2-213.)

సంస్కృత భారతమునఁ జెప్పఁబడిన పదాఱు సంవత్సరముల గుఱించిన కథ యాంధ్రభారతమునఁ గానరాదు. అందుచే నది ప్రక్షిప్తమనియో లేక యగ్రాహ్యమనియో నన్నయభట్టారకుఁడు త్రోసివేసెనేమో యెఱుంగ రాదు.

అభిమానము సం. వి. అ. పుం.

1. ధనబల కులాధికారాదుల వలనఁ గలుగు దర్పము, గర్వము.

చ. ...వృథాభిమాన దుర్మద బహుభాషియైన కురురాజె చటం జను
చున్నవాఁడొకో. విరా. 4-245

2. ఆత్మ గౌరవము.

చ. ...భీష్ముఁ ప్రధనంబున నాతఁడు సంపఁ గౌరవుల్ మసరని
తోఁచె నాకు నభిమానముఁ గాచుటకై పెనంగెదన్.
ద్రోణ. 5-28

3. మమత, మమకారము, నాదియను భావము.

క. అరయ నధ్యాత్మ మహంకారం బధిభూత నామకం బభిమానం,
బారూఢయశః పరమో, దారా రుద్రుఁ డధిదైవతంబన నెగ
డున్. శాంతి. 6-93

అభిమాని సం. విశే. (న్. సీ. న్)

1 అభిమానము గలవాఁడు, గర్వి.

కీచకాగ్రజుండును రూపాభిమానియు. విరా. 2-22

2. మమకారము గలవాఁడు, ప్రేమ గలవాఁడు.

తే. వినుము దేహాభిమానికి వీని నెల్లఁ, దొలఁగ దొరకొన నెంత శాంతు
నకునైన. శాంతి. 4-284

అభిముఖము సం. విణ. (అ. ఆ. ఈ. ఉ.)

(ముఖము స్వాంగము కానప్పుడు స్త్రీలింగ మాకారాంతమే యగును)

1. ఎదురు ముఖము గలది.

వ. సమస్త జనంబులుం దదభిముఖులయి భక్తియుక్తిం బ్రత్యుత్థానంబు సేయం దానును గద్దియ డిగ్గి. విరా 1-187

2. ఎదురు.

వ. విరాట కన్యకల యాటం జూచు చందంబున నందుం బురందర నందనుం గనుంగొను నప్పాంచాలి నాలోకించి యతండునుం దారును దదభిముఖంబుగా వచ్చి యక్కన్నియ లిట్లనిరి. సభా. 3-48

అభిముఖి సం. విణ. (అ. ఈ. అ.)

ఎదురుగా నిల్చునది.

క. పురుహూతున కభిముఖియై, కరములు మోడ్చుటయు నతఁడు గారవమున. శాంతి. 5-7

అభిముఖుఁడు సం. విణ. (అ. ఆ, ఈ. ఉ.)

ఎదురుగా నిల్చునది.

క. పురుహూతున కభిముఖియై, కరములు మోడ్చుటయు నతఁడు గారవమున. శాంతి. 5-7

అభిముఖుడు సం. విణ. (అ. ఆ. ఈ. అ.)

(ముఖము స్వాంగము కానప్పుడు స్త్రీలింగ మాకారాంతమే యగును)

1. ఎదురు మొగమైనవాఁడు, సమ్ముఖుఁడు.

వ. వారల కభిముఖులై పాండునందను లందఱు నిట్లనిరి. విరా. 1-178

2. ప్రసన్నుఁడు.

వ. నిత్యనిపుణారాధనంబున ధృతరాష్ట్రు నభిముఖుం గావించి. ఉద్యో. 1-280

3. అనుకూలుఁడు (వ్యతి. విముఖుఁడు)

క. ద్యూతార్థము తత్కృతవ్యాహూతుఁడనై జూద మాడకుండుట ధర్మాపేతం బని యభిముఖుఁడై, యాతనితో నలుఁడు జూద మాడఁ గడంగెన్. అర. 2-59

అభియాతి సం. వి. ఇ. పుం.

శత్రువు.

చ. పలువురు రాజులం దునిమె బల్లిదుఁ, డాతఁడు పిన్న పాపఁడే, యలుగుల పాలు సేయ నభియాతులు పువ్వుల కోల సాఁతురే.

ద్రోణ. 2-149

అభియుక్తి సం. వి. ఇ. స్త్రీ.

1. కూడిక, పొందిక, కల్గియుండుట.

వ. దుర్యోధనుఁడు విచారాభియుక్తి నున్న యవసరమున. కర్ణ. 1-213

2. ప్రాప్తి.

అభిజిత్తునందు విద్యాభియుక్తి. అను. 3-169

అభియోగ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి యుక్తమైనవాఁడు

సత్ప్రతిభాభియోగ్య. ఆది. 1-9

అభిరక్ష సం. వి. ఆ. స్త్రీ.

అభిరక్షణము.

ఆ. ...ధర్మచరణ వేది,యై ప్రజాభిరక్ష యధ్వర కరణంబు, వలను మెఱసి నడపవలయు నధిప. అను. 4-124

అభిరక్షణము సం. వి. అ. న.

పూర్ణముగా రక్షించుట.

ఆ. ఆదిదేవుఁడైన యవ్విష్ణుఁ డఖిల లోకాభిరక్షణార్థమై జనించి.

ద్రోణ. 5-408

అభిరక్షితము సం. విణ. (అ. ఆ. అ.)

పూర్ణముగా రక్షింపఁబడినది.

భీమాభిరక్షితం బగు నబ్బలంబు. భీష్మ. 1-174

అభిరక్షితుఁడు సం., విణ. (అ. ఆ. అ.)

పూర్ణముగాఁ గాపాడబడినది..

వ. ధృతరాష్ట్ర పాండు విదురులు భీష్మాభిరక్షితులై. ఆది. 5-2

అభిరక్ష్యము సం. విణ. (అ. ఆ. అ.)

పూర్ణముగాఁ గాపాడఁదగినది.

క. భవదభిరక్ష్యములగు నీ, భువనంబుల యందు సర్వములు ద్రిమ్మరుటన్, దివిజాధిప నీ కెఱిఁగింపవలసె నీ యాజ్ఞ నాకుఁ బడయఁగ వలసెన్. ఆది 2-117

అభిరతి సం. వి. ఇ. (స్త్రీ).

మిక్కిలి ఆసక్తి.

సీ. ...ఇంద్రియముల పొందును విషయాభిరతియుఁ బరిహృతంబులు. శాంతి. 4-242

అభిరతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అత్యంతాసక్తి గలవాఁడు.

తాండవాభిరతుఁ డగు. భీష్మ. 2-318

అభిరామ సం. విణ. (అ. ఆ. అ.)

మనోహరమైనది.

సీ. ...శోభనాలంకరణమున నభిరామయైన పాంచాలి. శాంతి. 1-374

అభిరామము సం. విణ. (అ. ఆ. అ.)

1. అందము, సుందరము.

ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలు గట్టఁగూడదు. విరా. 1-123

2. మనోహరము, ఇంపయినది.

క. అభినందించిరి దేవప్రభుఁడును నారదుఁడు నపుడు పవనంబున్ను

సౌ.గభసుఖ సంస్పర్శంబుల, నభిరామంబగుచు వీచె నల్లన యచట
టన్. శాంతి. 5-14

అభిరాముఁడు సం. విణ, (అ. ఆ. అ.)

మనోహరమైనవాఁడు, ఒప్పుచున్నవాఁడు.

ఉ. ...అర్కుం డభిరాముఁడై పొడ వుఁ గొండపయిన్ వెలుఁగొందెఁ
జూడగన్. కల్యా. 1-114

అభిరూక్షము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి కఠినమైనది, అతికఠినమైనది.

క. ...ధర్మాత్మజుండు ప్రాకృత జనున, ట్లభిరూక్షతలంబున ని,ట్లభి
భూతుం డగునె నిద్ర నతిఖిన్నుండై. ఆది. 6-178

అభిరూపము సం. విణ. (అ. ఆ. అ.)

అనురూపము, తగినది.

సీ. ...ఆ, రూఢ యౌవను నభిరూపతేజు, అర. 6-195

అభిలషణము సం. వి. అ. న.

కోరిక, ఇచ్ఛ.

సీ విషయోపభోగాభిలషణ మింకను నాకు, వదలక పెరుగుచున్న
దియు. ఆది. 8-95

అభిలషితము సం. విణ. (అ. ఆ. అ.)

కోరఁబడినది.

ఆ. బ్రాహ్మణాభిలషితదాయి వగుట మేలు. ఆశ్వ. 4-187

అభిలాష సం. వి. అ. పుం.

కోరిక.

తే. అఖిల జనులకు పరమపదాభిలాష,వృత్తి సామాన్య. అన, 8-317

అభిలాషము సం. వి. అ. పుం,

కోరిక,

తన యభిలాషంబు తేటపడం బలికిన. విరా. 2-48

అభిలాషి సం. విణ. (న్. ఈ. న్.)

అభిలషించువాఁడు.

క. తాపసవరతీవ్రంబగు, పాపాగ్ని జ్వాలచయము పాలుపడి పరీ, తాపము నొందుచు ధర్మ, వ్యాపార ఒలాభిలాషినై యున్నాఁడన్. శాంతి. 3-354

అభిలీఢము సం. విణ. (అ. ఆ. అ.)

పూర్తిగాఁ దినబడినది, పూర్తిగా గ్రహింపఁబడినది.

వార్ధకాభిలీఢమైన మదీయ కాయమునకు. ఆశ్ర. 1-27

అభివందనము సం. వి. అ. న.

ప్రణామము, నమస్కారము.

క. అనవుడు నట్లుల చేసెద, మని వారలు భక్తియుక్తి నతనికి నభివందన మొనరించినఁ దగు దీవన లిచ్చె నతండు గాఢవాత్సల్యమునన్. విరా. 1-144

అభివంద్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

నమస్కరింపఁ దగినవాఁడు.

తే. ...పన్న్యాసకోవిదులును, దనకు నభివంద్యు లగుట యతండు సెప్పె. అను. 3-328

అభివర్ణనము సం. వి. అ. న.

పొగడుట.

క. నీ దానంబున విస్మితులై దైవత యక్ష సిద్ధు లభివర్ణన ము, త్సాదరమునఁ జేసెదరు. ఆశ్వ. 4-240

అభివర్ణించు సం. స. క్రి.

1. వివరించు, తెలుపు.

క. వర్ణాశ్రమ ధర్మము లభి,వర్ణింపుము వేర నిరత వత్సల యవి నా,

కర్ణములతో నఖలజన, కర్ణంబులఁ బొందె పుణ్యకర్తృత యొసఁ
గున్. అను. 4-445

2. పొగడు, స్తుతించు.

క. ...అగ్రాహ్యోంకారుండయి వెలుఁగు దయాకరు నప్పద్మనాభు నభి
వర్ణింతున్. శాంతి. 4-327

అభివర్ణితము సం. విణ. (అ. ఆ. అ.)

అభివర్ణింపఁబడినది.

వ. భవదీయ రాజ్యలక్ష్మి మధురభంగియయ్యును నధములగు వాని
యుక్తుల వలనం ఘోరజనసంవృతంబైన కావేరియుంబోలె నుప
యోగ్యగాకునికి యెఱింగి నీ కెఱిఁగించుటకై మిథ్యాభివర్ణితం
బైన కాకంబు నెపంబిడి వొచ్చితి శాంతి. 2-366

అభివర్ణ్యము సం. విణ. (అ. ఆ. అ.)

పొగడఁదగినది.

ధర్మములందెల్లను నభివర్ణ్యము లవి, శాంతి. 5-544

అభివర్ధనము సం. వి. అ. న.

అభ్యుదయము, వృద్ధి.

క. ధరణి నధార్మికులగు కాపురుషుల కభివర్ధనంబుఁ బుణ్యచరిత్రం,
బరఁగెడు ధార్మికులకు దుర్ధరమగునవి వర్ధనంబుఁ దగునె
మునీంద్రా- అర. 2-307

అభివర్ధిత సం. విణ. (అ. ఆ. అ.)

పెంపఁబడినది.

వ. ఏము దీనికి భయత్రాతల మగుటంజేసి గురుల మిదియును మాచే
నభివర్ధిత యగుటంజేసి హృదయానందనియైన కూఁతు రని కణ్వ
మహాముని యమ్మునిమలకుం జెప్పిన. ఆది. 4-50

అభివాంఛితము సం. వి. అ. న.

కోరిక.

క. ...అనింౘిత చరిత నీకు నభివాంఛిత మెయ్యది దానిఁ జెపుము చేయుదు ననినన్. ఆది. 1-109

అభివాదనము సం. వి. అ. పుం.

తన గోత్రనామములు చెప్పి పాదములకు నమస్కరించుట, అభివాదము.

వ. అమ్మహాదేవిం గాంచి కానీనుండు సంభ్రమ వినయంబులతోడం జేరి సూతగోత్రంబును రాధేయనామంబునుం జెప్పి యభివాదనంబు సేసి. ఉద్యో. 4-58

అభివాద్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అభివాదనము చేయఁదగినవాఁడు, నమస్కరింపఁదగినవాఁడు.

శచీపతి ముఖ్యానిమిషాభివాద్య. శల్య. 2-420

అభివిష్టము సం. విశే. (అ. ఆ. అ.)

కలిగినది.

చ. దురితము సేసి తాపమునఁ దూలిన నింకిటు సేయ నన్మతిం, బొరసిన ధర్మసంచరణ బుద్ధియ మేలని యూఁదినం గ్రియాపరుఁడయి మేలు సేసినను బాదము పాదముగాఁ గ్రమంబునన్, విరియు సమస్తముం దదభివిష్ట కళంకము నిర్భయంబుగన్, శాంతి. 3-368

అభివీక్షించు సం. స. క్రి.

చూచు.

తే. అతని నట్లుండనిమ్ము నా యనుజ తను జ; మిత్రజనములఁ బాంచాలపుత్త్రి నా కవశ్యమును నభివీక్షింప వలయుఁ జూపఁ బనుపు వారల యున్నెడ భవ్యచరిత. స్వర్గ. 11

అభివీక్ష్యమానుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

చూడఁబడుచున్నవాఁడు.

సీ. .. కడు వేడ్కతోఁ దన్నుఁ, జూచు ఖేచరసిద్ధసురభుజంగ, గరుడ గంధర్వకిన్నరకామినులచేత, మానుగా నభివీక్ష్యమానుఁ డగుచు ఆర. 4-312

అభివృద్ధి సం. వి. ఇ. స్త్రీ.

పెంపు.

ఉ ఏనును బ్రహ్మమంత్రముల నెంతయు నీ కభివృద్ధిఁజేసెదం, గాన. ఉద్యో. 1–187

అభివ్యక్తము సం. విశ. (అ. ఆ. అ.)

స్పష్టమైనది. తెల్లనైనది.

వ. కావుననే తత్స్వరూపం బభివ్యక్తంబుగా వివరింపవలసియుండు. స్త్రీ. 1-52

అభివ్యక్తుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

తెల్లమగువాఁడు, తెలుపఁబడువాఁడు.

మాలిని. అకలుష హృదయాభివ్యక్త సర్వోపయుక్తా. సౌప్తి. 2-135

అభివ్యాపించు సం. స. క్రి.

వ్యాపించు, ఆక్రమించు.

వ. ...ఇంద్రానుజుండవై త్రివిక్రమంబులం ద్రిజగంబుల నభివ్యాపించిన విశ్వరూప ధరుఁడవు. అర. 1-127

శ్లో. శిశుర్భూత్వా దివం ఖం చ పృథివీం చ పరంతప,
త్రిభిర్విక్రమణైః కృష్ణక్రాంతవానసి తేజసా.
సం. భా. అర. 12–26

అభిశంకిని సం. విశ. (న్. నీ. న్)

ఆధిక్షేపించునది, నిందించునది.

వ అని విధాతృని ధర్మవు నాక్షేపించు ద్రౌపదిం జూచి ధర్మరాజిట్లనియె నాస్తికుల యట్లు ధర్మాభిశంకినివై దైవదూషణంబు నేసెదు. అర. 1-228

అభిశోభి సం. విశ.

మిగులఁ బ్రకాశించునది.

తే. అతనిపై మకరంద ధారాభిశోభి, కుసుమ వర్షంబు పెల్లుగఁ

గురిసె నధిప. అశ్వ. 4-216

అభిశోభితము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి ప్రకాశ మొందినది.

వ. వారణావతంబు... వన జనకేళీ కందుక మృగయాది వివిధ విహార హారి ప్రదేశాభిశోభితము. ఆది. 6-132

అభిశోభితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి ప్రకాశ మొందినవాఁడు.

సీ. లోకజ్ఞు నుభయ భాషా కావ్యరచనాభిశోభితు... నన్నపార్యుఁ జూచి. ఆది. 1-9

అభిశ్రావ్యము సం. విణ. (అ. ఆ. అ.)

వినఁదగినది.

మాలిని. సుమహదుపనిషత్ప్రస్తుత్యభిశ్రావ్యసేవ్యా. మహా. 79

అభిషిక్తము సం. విణ. (అ. ఆ. అ.)

పట్టాభిషేకము చేయఁబడినది.

ఆ. ...అంతం బోక కురుదేశ రాజ్యాభిషిక్తమైన యతని శిరము దన్నె. సౌప్తి. 1-27

అభిషిక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పట్టాభిషేకము చేయఁబడినవాఁడు.

తే. మున్న చనుదెంచి ప్రీతిమై నున్నయట్టి, దుశ్శలకుఁ బెంపు గలుగఁ దత్పుత్త్రపుత్త్రు, సింధుదేశంబునకు నభిషిక్తుఁ జేసె, దోహలమున నజాతశత్రుఁడు నరేంద్ర. అశ్వ. 4-210

2. స్నానము చేసినవాఁడు.

వ. ...ఆ కౌశిక హ్రదంబున నంద ఱు నభిషిక్తులై. అన. 8-118

అభిషేకము సం. వి. అ. పుం.

పట్టాభిషేకము, ఒకనిని ఒక దేశమునకుఁగాని ఒక సేనకుఁగాని ఒక మహాకార్యమునకుఁగాని అధిపతిగాఁ జేయునపుడు చేయించు స్నానము.

తే. అంగరాజ్యాభిషేకార్థమైన శిరముఁ దడవె వెండియు హర్షాశ్రు
తతుల నొప్ప. ఆది. 6-58

వ. అట్టివానికి వాహినీ నాయకత్వం బిచ్చి యభిషేకింపవలయు.
ఉద్యో. 4-96

వ. అప్పు డద్దేవునకు దేవతలు విభవం బెసఁగఁ బురహననంబునకయి
యభిషేకంబు సేసి. కర్ణ. 1-281

2 తడపుట (జలతైలాదులతో)

వ. పరిమళ పరంపరాభాసిత నూతన తైల ధారాభిషేక ప్రదీపితంబు
లయిన కరదీపికా సహస్రంబులు వెలుంగ. భీష్మ. 3-169

3. భగవంతునకు మంత్రపూర్వకముగా చేయించు స్నానము.

చ. కలమెయిఁ బాల నేత నుదకంబులనేని వరాభిషేక మంగళము
నొనర్చి... లింగలసితమూర్తి యందు ననుఁ గాంచి భజించిన
ముక్తి సేకుఱున్. అను. 5-273

4 స్నానము.

వ. బలియను రాజు గంగాభిషేకార్థంబు వచ్చినవాఁడు. ఆది. 4-230

అభిషేకించు సం. స. క్రి.

1. అభిషేకము సేయు (రాజ్యమునకు- సేనకు-ఒక మహా కార్యమునకు)

వ పాండవాగ్రజుండు...పుండరీకాక్షుండు పనిచినట్లు పాంచాలనాథ
ప్రముఖుల నక్షౌహిణులకు నధిపతులుగా వేఱువేఱ యభిషేకించి,
చూ. అభిషేకము. ఉద్యో. 4-113

2. తడుపు.

వ. సత్యవతియుఁ బెద్ద కాలంబునకు వచ్చిన యా ప్రథమపుత్త్రు నతి
హర్షంబునం గౌఁగిలించికొని యవిరళ పయోధర పయోధారల
వానంద బాష్పధారలం జేసి యభిషేకించుచున్న నమ్మునివరుం
డును దల్లి బాష్పజలంబులు దుడిచి. ఆది. 4-240

వ. ఇట్లానతిఁ దగదు నాకుం బ్రసన్నుండ వగుమని నిజనేత్ర జలంబు
లం దదీయ చరణయుగళం బభిషేకించుచు. అర. 6-24

అభిషేచనము సం. వి. అ. న.

1. అభిషేకము.

తే. ...అఖిల సమర, పండితుల నేర్చి వారి నీ బలము లేదు, నడపఁ
జాలించి యభిషేచనం బొనర్పు. ఉద్యో. 4-107

2. స్నానము.

వ. ధర్మపత్ని నగ్నిహోత్రమునకు నగ్నులు విహరింపుమని పంచి
యభిషేచనార్థ మరుగ. ఆది. 1-128

అభిష్టుతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

స్తుతింపఁబడువాఁడు.

క. అనఘు యిది యోగపథ మిం, దనలసుఁడై చనఁగఁజాలు నతఁడు
కృతార్థుం, డనితర సులభ పదప్రాప్తినిరూఢుఁ డనామయుం
డభిష్టుతుఁ డెందున్. శాంతి. 6-122

అభిష్టుత్యము సం. విశే. (అ. ఆ. అ.)

పొగడఁదగినది, స్తుతింపఁదగినది.

క. ధర్మంబుఁ బరిజ్ఞానము, నిర్మలమతి నభ్యసించి నృప యనిశంబున్,
ధార్మిక సంగతి గలిగినఁ, బేర్మి యుభయలోకముల నభిష్టుత్య
మగున్. శాంతి. 6-74

అభిసంధి సం. వి. ఇ. పుం.

ఉద్దేశము, అభిప్రాయము.

ఆ. అశ్వమేధ మఖమునం దట్ల యనఘ యలోలుపత్వ గుణ విశాల
బుద్ధి, శాలివై ఫలాభిసంధిలే కకార్యము, ధర్మంగాఁ బొనర్పు
ధర్మతనయ. అశ్వ. 1-134

అభిసర్గము సం. వి. అ. పుం.

సృష్టి.

వ. ఆదికాలమునఁ బ్రజాభిసర్గమునకు నారాయణుఁడు నిజనాభిపద్మ
మున బ్రహ్మఁ గల్పింప. శాంతి. 6-520

అభిసూచనము సం. వి. అ. న.

సూచించుట, తెలుపుట.

మ. ...పాండవ కౌరవ్య గదావిఘట్టన మహాండ ప్రోత్థమై భావి పాండవ కౌరవ్య రణాభిసూచన పటిష్ఠంబయ్యె ఘోరాకృతిన్. ఆది. 6-13

అభిహతి సం. వి. ఇ. స్త్రీ.

దెబ్బ, ప్రేటు.

క. ...అన్యోన్యాభిహతిఁ జనిరి యమపురమునకున్. ఆది. 8-113

అభిహరణము సం. వి. అ. న.

1 దగ్గఱకుఁ దీసికొని వచ్చుట, సమర్పణము.

అర్ఘ్యాభిహరణంబు శిశుపాలవధ. ఆది. 1-323

2. తీసికొని వచ్చుట.

చ. అతఁడు సమిత్కుశాభిహరణార్థము గానకు నేఁగియుండఁగా. శాంతి. 2-81

అభిహితము సం. విణ. (అ. ఆ. అ.)

చెప్పఁబడినది, పలుకబడినది.

క. జననుత కృష్ణద్వైపాయన మునివృషభాభిహిత మహాభారత బద్ధ నిరూపితార్థ మేర్పడఁ దెనుఁగున రచియింపు మధిక ధీయుక్తిమెయిన్. ఆది. 1-16

అభీరుఁడు సం. వి. అ. పుం.

కాలాపుత్రుని యంశమునఁ బుట్టినవాఁడు. ఆది. 8-80

అభీష్టత సం. వి. ఆ. స్త్రీ.

కోరిక, అభీష్టము,

ఉ ...ఇత్తునేఁ, బేర్మిగఁ గౌరవేంద్రున కభీష్టత రాజ్య రమావిలాసమున్. ద్రోణ. 1-34

అభీష్టము సం. విణ. (అ. ఆ. అ.)

1. ప్రియము, ఇష్టము.

క. విను మివి యెయ్యవియును నా కభీష్టములు గావు.
ఆర. 7-359

2. కోరఁబడినది.

క. విని రోయు తీఁగగాళ్ళం, బెనఁగెం దాననుచుఁ బొంగి భీష్ముఁడు ద్రోణుఁ, ఘనభుజు నభీష్టపూజా ధనదాన విధానముల ముదం బునఁ దనిపెన్. ఆది. 5-220

అభేద్యము సం. విణ. (అ. ఆ. అ.)

భేదింపశక్యము గానిది.

చ. ...ఇంద్రు డిచ్చిన కిరీట మభేద్య మహోగ్ర సుస్థిరత్వ విభవ రూఢిమై జనులు దాన నన్నుఁ గిరీటి నామ సంస్తవన విశేష పాత్రముగ సమ్మతిఁ జేసిరి మాత్స్యనందనా. విరా. 4-148

అభేద్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

భేదింప శక్యముగానివాఁడు. తెలిసికొన శక్యము గానివాఁడు.

క. విని విననివాఁడపోలెం, గని కానని వాఁడపోలెఁ గావలయు విభుం, డొనరింపఁ దలంచిన పని, కనువగునంతకు నభేద్యుఁడై జనుల యెడన్. శాంతి. 3-273

అభోగము సం. వి. అ. పుం.

భోగము లేకుండుట,

క. అతనికి ...భోగాభోగ సుఖదుఃఖములు లేవధిపా. శాంతి. 5-594

అభోజ్యత్వము సం. వి. అ. న.

తినరానితనము.

క. విను సురతోఁ గూడఁగ దెచ్చిన యట్టిది యెద్దియును భుజింప రభోజ్యత్వ నిరూపణ నిపుణతగల, మనజోత్తము లఖిలలోక మాన్య చరిత్రా. శాంతి. 1-323

అభోజ్యము సం. విణ. (అ. ఆ. అ.)

తినరానిది,

వ. అబ్బాదరాయణునితో నమ్మేదినీరమణుం డపేయంబులు నభోజ్యంబులు నెయ్యవి యెఱిగింపవే యని... శాంతి, 1-320

అభ్యంగము సం. వి. అ. పుం.

తలంటు; ఒడలికి నూనె మొదలగునవి రాచుట.

సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁ బతి గమ్మ, నూనియ దెప్పించి మేను శిరము, నభ్యక్తములు సేయ నమ్మని సెడనాడి యంత క్షిప్తుం డయ్యె. అను. 2-303

అభ్యంతరజనము సం. వి. అ. పుం.

ఆంతరంగిక పరివారము.

వ. సుభద్రాభిమన్యులం బాంచాలి పాలికిం గొనిపోవ నభ్యంతర జనంబుల నియోగించి. విరా. 5-377

అభ్యంతర పరివారము సం. వి. అ. పుం.

ఆంతరంగిక సేవక జనము.

వ. ఇత్తెఱంగున నభ్యంతర పరివారంబు నెల్ల నియోగించి... వీడు కొలిపె. విరా. 1-115

అభ్యంతర మందిరము సం. వి. అ. న.

లోపలి గృహము.

వ రాత్రియగుటయుం దగిన యభ్యంతర మందిరంబున హంస తూలికా తల్పంబున భుజంగతల్పు నునిచి యతనికడ నుచితాసనంబున నుండి (విదురుఁడు). ఉద్యో. 3-232

అభ్యంతరము సం. విశే. (అ. ఆ. అ.)

1. లోపలిది.

ఉ. ...కీచకుం డహంకృతి ముంగలిగాఁగ మండపాభ్యంతర భూమిఁ జొచ్చె. విరా. 2-331

2. ఆంతరంగికము.

వ. సంజయుండునుం జని, యుపప్లావ్యంబు సొచ్చి, మాధవు ఘద్ది

రంబున కరిగి, యభ్యంతర వినోదంబుల నరసహితుండై యున్న యన్నారాయణునకుం దన రాక యెఱిగించిపుచ్చి ఉద్యో 1-272

సం. వి. అ. న.

3. లోపలి మందిరము.

క. ...రాజును నభ్యంతరమునకుం జనియె రాజతనయుండు బహిః, పరివారముఁ బొమ్మని మిత, పరిజనుఁడై యేఁగె నాత్మభవనం బునకున్. ఉద్యో. 4-27

4. నడిమిచోటు. మధ్యప్రదేశము, లోపల.

తే. ...సభక్తికముగఁ బర్ణశాలాభ్యంతరమున కతనిఁ, దోడుకొని పోయి. అశ్వ. 4-322

తే. ...మీరు, పగలు నిర్జింతు రాహవాభ్యంతరమున. ఆర. 4-98

అభ్యంతరావాసము సం. వి. అ. పుం.

లోపలి గృహము.

వ. సంతోషం బంతరంగంబు నిండి వదనంబున వెల్లిగొన నీ కొడు కభ్యంతరావాసమున కరిగె. కర్ణ. 1-59

అభ్యంతరుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అంతరంగికుఁడు.

వ. కృతవర్మాది యాదవులు లోనుగాఁగల యభ్యంతరులైన బలు మానుసులు పొదిగికొనిపోవ, ఉద్యో. 3-249

అభ్యక్తము సం. విశే. (అ. ఆ. అ.)

(తైలాదులచే) అంటఁబడినది. అభ్యంజనము చేయఁబడినది.

సీ. .. కమ్మ, నూనియ దెప్పించి మేను శిరము, నభ్యక్తములుసేయ. అను. 2-308

అభ్యర్చనము సం. వి. అ. న.

పూజించుట, పూజ.

వ. అత్తెఱంగున భుజంగంబుల యాపద దీర్చిన యస్త్రీకు నభ్యర్చనం

బున నత్యంత సంతుష్టునిం జేసి... స్వర్గ. 1-79

అభ్యర్చిత సం. విణ. (అ. ఆ. అ.)

పూజింపఁబడినది,

క. వనవాస పరిక్లేశం,బున కోపదు కుంతిదేవి భోజాత్మజ గా,వున నా గృహమున నుండెడు, ననవరతము భక్తితో మదభ్యర్చితయై. సభా. 2-281

అభ్యర్చితము సం. విణ. (అ. ఆ. అ.)

పూజింపఁబడినది.

ఆ. అందు నగ్నితోఁటి యట్టు లభ్యర్చితం,బయి వెలుఁగుచున్న... ఆది. 8-128

అభ్యర్చితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పూజింపఁబడినవాఁడు,

క. ...కనక మయోన్నత పర్యంకంబునందు నారాయణుఁ డూర్జిత మహిమనుండి యభ్యర్చితుఁ డయ్యెఁ దగంగ నతనిచే సత్కృతులన్. ఉద్యో. 3-210

ఆ. ...అమ్మహాధ్వరమున, నధముఁ డయ్యెఁ గడుఁ బ్రియంబున నభ్యర్చితుండ కాని వంచితుండు లేఁడు. సభా. 2-116

అభ్యర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

సమీపమున నున్నది, దాపైనది.

వ. గురుకృప గాంగేయులకుఁ జరణసమీప స్థలంబుల నిలువ రెండును గర్ణాభ్యర్ణ ప్రదేశంబులం జన రెండునుగా నాలుగేసి యమ్ము లేసిన నా సవ్యసాచిం జూచి యాచార్యుండు. విరా. 4-250

అభ్యర్థనీయము సం. విణ. (అ. ఆ. అ.)

యాచింపఁదగినది, కోరఁదగినది,

వ. అప్పరమ పతివ్రత వేఁడుదెలంగుల నభ్యర్థనీయంబులయిన వస్తువు లుపన్యసించిన నతం డవి యెవ్వియు నొల్లనమటయు. అను. 1-71

అభ్యర్థి సం. విణ. (న్. నీ. న్.)

యాచించువాఁడు, కోరువాఁడు.

క. వికార షోడశక మిది వివేకాభ్యర్థీ. శాంతి. 4-273

అభ్యర్థించు సం. స. క్రి.

ప్రార్థించు, వేఁడు.

వ. ...సమర సమయంబున నిరాకరించి పలికి కర్ణు చిత్తంబునకుం గలంక పుట్టించి పార్థు రక్షింపవలయు నకృత్యం బని యనుమానింపక మద్రాధ్యర్థనంబున నెల్లభంగుల నిర్విధం బనుష్ఠించువారలని యభ్యర్థించిన సమ్మతించి శల్యుఁడు. ఉద్యో. 1-110

అభ్యర్థితము సం. విణ. (అ. ఆ. అ.)

1. కోరఁబడినది.

వ. యాజ్ఞవల్క్య జనక సంవాద మితిహాసరూపంబునం బ్రవర్తిల్లు నది వినిన భవదభ్యర్థితంబైన యర్థంబు ప్రతిభాసించు. శాంతి. 6-80

సం. వి. అ. న.

2. కోరిక. వాంఛితము.

దండకము : సురాభ్యర్చితా నాకు నభ్యర్థితంబుల్ ప్రసాదింపు. అర. 1-325

అభ్యసనము సం. వి. అ. న.

1. అభ్యసించుట, అలవాటు సేయుట.

క. యమ నియమాద్యష్టాంగ, క్రమాభ్యసన నిర్మథిత వికార సుచేత, కమలామోదమయాత్మా. శాంతి. 2-448

2. నేర్చుట, కఱచుట.

క. ...వేదాభ్యసనంబులు సేయుచుండు నాతఁడు నియతిన్. శాంతి. 5-188

అభ్యసించు సం. స. క్రి.

నేర్చు, కఱచు, అలవాటు సేసికొను,

తే. ఒండు పనులకు సెలవు లేకునికిఁ జేసి, యభ్యసించితి శైశవ
మాదిగాఁగ, దండలాసక విధమును, గుండలియును. బ్రెక్క
ణంబు తెలుంగున బేరణంబు. విరా. 1-240

అభ్యసూయ సం. వి. ఆ. స్త్రీ.

గుణములయందుఁగూడ దోషారోపణము చేయుట, అసహనము.

చ. పరుసని పల్కు బొంకులగు పల్కులు... సతత ధర్మరతాభ్య
సూయయుఁ, గరినిభయాన ఘోరనరకంబున కేగెడివారి చిహ్న
ముల్. అను. 5-220

అభ్యస్తము సం. విణ. (అ. ఆ. అ.)

అభ్యసింపఁబడినది.

సీ. అభ్యస్త వేదవేదాంగులు విధిదత్త దక్షిణాప్రీణిత ధరణిదేవులు.
ఆది. 8-86

అభ్యాగతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. సమీపించినవాఁడు.

వ. మఱి యదియునుంగాక యతథ్యుం డను మునివరుని పత్ని
మమత యనుదాని గర్భిణి నభ్యాగతుం డయి బృహస్పతి దేవర
న్యాయంబున నభిలషించిన. ఆది. 4-226

సం. వి. అ. పుం.

2. తిథి పర్వము ఉత్సవము మొదలగు సందర్భములయందు ద్రవ్యా
పేక్షతో వచ్చినవాఁడు.

వ. తగువారును దానును వారల గృహంబుల కరిగి యభ్యాగత
పూజలు గైకొని వారిని సంభావించి విడిదలకుం జని.
ఉద్యో. 8-147

శ్లో. అభ్యాగతో జ్ఞాతపూర్వో హ్యజ్ఞాతోఽతిథి రుచ్యతే
తయోః పూజాం ద్విజః కుర్యాదితి పౌరాణికీ శ్రుతిః
చూ. అతిథి భార. అశ్వ. 101-5

అభ్యాసము సం. వి. అ. పుం.

1. నేర్చుట, కఱచుట,

సీ గురునకు భక్తుఁడై పరమాదరమున వేదాభ్యాస మెప్పుడు నాచ
రింతు. శాంతి. 4-107

2. అలవాటు, వాడుక.

క. తన గృహంబున నభ్యాసంబున మెలఁగెడు నందు చందమున
సంసారంబునఁ దిరుగు మూఢుఁ డెఱుఁగఁడు, వినుతంబగు మోక్ష
పదము విమల వివేకా. శాంతి. 5-532

3. సాధన.

సీ. నానాయుధాభ్యాస నైపుణంబునఁ బొల్చి. అను. 4-124

4. సేవించుట, భుజించుట (మందులోనగునవి)

తే. తపమునను బ్రహ్మచర్య వ్రతమున హితమితాశనమున రసాయ
నాభ్యాసమునను, బెరుగు నాయువు. అను, 5-131

5. ఆవృత్తి (మరల మరల చేయుట- చెప్పుట- మొ)

ఉ. వాసవనందనుండుఁ గుడువం గుడువం బటుమారుతాహతిం జేసి
చలించి దీపశిఖ చెచ్చెరఁ బోవుడు భోజనక్రియాభ్యాస వశంబునం
గుడిచి పన్నగ నిట్టుల విద్యలెల్ల నభ్యాసవశంబునం బడయ భారము
లేదని నిశ్చితాత్ముఁడై, ఆది. 5-228

అభ్యుదయము సం. వి. అ. పుం.

1. పుట్టుట.

మ. ...నానారసాభ్యుదయోల్లాసి విరాటపర్వము విరా. 1-7

2. ఉత్సాహము.

తే. విపినవాసంబు నజ్ఞాత విధము వర్తనంబు గడపి నవాభ్యుదయంబు
నొంది, రాత్రిఁ బుచ్చి తోతెంచు మార్తాండు మాడ్కిఁ. జూడ
నుజ్జ్వలుం డగుచు నర్జునుఁడు పొలిచె. విరా. 4-254

3. క్షేమము.

వ. అద్దేవి నహుషు కడకుం జని సముచితంబుగాఁ దదీయ సాంగత్య
మున కెడ వలికి కొనివచ్చునది, యటమీఁద మన మందఱముం
బురందరున కభ్యుదయంబగు తెఱం గాచరించువారము.
ఉద్యో. 1-162

4. శ్రేయస్సు, మేలు.

వ. సత్య పరాక్రములగు పాండవులు మనకుఁ బరమమిత్రులు విశేషించి మన మేనత్త కొడుకు లనీతిపరుల చేతం బరిభవింపఁబడిన వారు గావున వీరల కభ్యుదయంబు గలిగించుట నీకుం గర్తవ్యంబు. శల్య. 2-209

క. మానమున దృఢజ్ఞానము, దానంబున నభ్యుదయము ధర్మనిరత యాత్రా నిర్వహణంబున నరకానీకనివారణ సౌఖ్యమగు నంద్రుబుధుల్. శాంతి. 6-584

5. అభీష్టప్రాప్తి.

ఉ. కావున మీర లభ్యుదయ గౌరవ మొందుట యాత్మఁ గోరి యే, నే విధినైన నాపదల కెల్లను నోర్చెద దానికేమి. విరా. 2-228

అభ్యుదితము సం. విశే. (అ. ఆ. అ.)

ఉదయించినది (సూర్యుఁడు. మొ.)

సీ. ...ధర్మనందనునకుఁ ... గట్టెదురఁ దోఁచె -తే- నున్నతాసనాసీనుఁ డభ్యుదిత సరసిజాప్తసంకాశుఁ డమృతాశనాంగనాదివృతుఁడు వీరలక్ష్మి విరాజితుఁడు సతతయుక్త సుఖ సాధనుండు దుర్యోధనుండు. స్వర్గ. 8

అభ్యుదితుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అభివృద్ధి నొందినవాఁడు.

క. ఉగ్రరభిదాముఖమున నభ్యుదితుండై నిర్గమించె బుధనుతుఁడు కచుండు (అభ్యుదయముతో నిర్గమించెనని కొన్ని ప్రతులు) ఆది. 3-125

అభ్యుద్గత సం. విశే. (అ. ఆ. అ.)

గౌరవముతో లేచి యెదురు వచ్చినది.

ఉ. ఆతఁ డపూర్వ మనఁ జుఁ డెందుండి వచ్చెనో, యనుచు నదరిపడి లతాంగులెల్ల, నాసనములు డిగ్గి యప్పు డభ్యుద్గతలైరి మనములందు హర్ష మెసఁగ, ఆర. 2-39

అభ్యుద్గతుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

సీ. పాండవాలోకనపరుఁడై సహస్రాక్షుఁ, డమరగణంబుతో నమ్మ హాద్రి, కేతెంచెఁ బ్రీతి నయ్యైంద్రుని కందఱు, నంత నభ్యుద్గతు లైరి. అర. 4-44

అభ్రకము సం. వి. అ. న.

ఒక ఖనిజ పదార్థము. అగ్నిచేత విడువంబడిన దేహంబునందలి గోళ్ళ నుండి యిది పుట్టెను. ఇది ఇప్పుడు గనులలో దొరకును, ఇవి నాల్గు విధ ములు. 1) పినాకము 2) నాగము 3) మండూకము 4) వజ్రము- ఇవి ప్రత్యేకము తెలుపు, ఎఱుపు, పసుపు, నలుపు అను రంగులను బట్టి నాల్గు రకములు. వజ్రాభ్రకము శ్రేష్ఠమైనది. దానిని 'కృష్ణాభ్రకము' అని పిలుతురు. నిప్పులలో గాల్చినపుడు చిటపట మనక ఎగురక పొగరాక కాలునది కృష్ణాభ్రకము. దీనిని భస్మముచేసి యౌషధముగా వాడుదురు. అర. 5-172

అభ్రకుంజరము సం. వి. అ. పుం.

ఐరావతము.

క. ...విభవం బెసఁగ నభ్రకుంజరము పయిన్, వినువీథిఁ జనియె సురలును, మునులును వేష్టింప భూతములు వినుతింపన్. శాంతి. 4-452

అభ్రగజము సం. వి. అ. పుం.

దిగ్గజము, ఐరావతము.

తే. హస్తిపురిఁ బేరుగల మదహస్తి నెక్కి, కాలు కావలి రథములు గవియుదేర, నభ్రగజముపైఁ బర్జన్యుఁ డనఁగ నంప,వాన పరఁగ వికర్ణుండు వచ్చి తాఁకె. విరా. 5-192

అభ్రము సం. వి. అ. న.

మేఘము.

ఉ. ...ఉగ్రాకృతి కల్పసమయమహాభ్రము చందము నొందుచున్. విరా. 3-172

2. ఆకాశము.

ఘంటారవ మభ్రవీథి నిగుడ. ద్రోణ. 5-239

అమ వి.

(వృత్తియందు అమ్మ అను పదమునకు జడ్డ లోపించిన రూపము)

1. స్త్రీ.

క. ... ఈ యమతోడ. విరా. 2-100

వ. ...నీవ యీాయమ నడుగు మనుటయు, నయ్యనిమిషపతి యమ్ముద్దియ మొగంబు గనుంగొని మాకు నిన్నెఱింగింపు మన వుడు. శాంతి. 4-400

2. స్త్రీ నామాంతముల యందుఁ జేర్పఁబడును.

అన్నమాంబాపతి. విరా. 1-10

అమంత్రకము సం. విణ. (అ. త్రిక. అ.)

మంత్రము లేనిది

సీ. నరనాథ కాలహీనంబును నఱుచి సం,స్పృష్టంబుఁ బరిభుక్తశేషమును న,మంత్రకమును వీకతంత్రంబు కీటకే,శ ప్రదుష్టంబు రాక్షసులు గొంద్రు. అను. 2-56

అమంథరము సం. విణ. (అ. ఆ. అ.)

1. వేగము గలది.

మ. ...ఆచార్యునిపై, గంధవహ సుతుఁడు గవియ న,మంథరగతి నెవ్వఁ డాఁగు మన యోధులలోన్. ద్రోణ. 1-88

2, వక్రముగానిది, అవక్రము, దోషము లేనిది.

క. ... అ,మంథర భవదీయ కీర్తి మలినము గాదే. అర. 7-386

అమందత సం. వి. ఆ. స్త్రీ.

మందము కానితనము, వేగము

క. ఇందొక త్రాడు గఱచి యే, నొందంగాఁ గ్రుచ్చినట్లు యుండెద వీరి, క్రంమకొనుట మానంగ న,మందత నది యెడల విడిచి మడువు దఱిసెదన్ శాంతి. 3-194

అమందము సం. విణ. (అ. ఆ. అ.)

మందము కానిది, అధికము.

వ. ఇట్లు బహుప్రకారంబులగు మన్మథ వికారంబుల కగపడి వెగ
డంది యమంద సంతాపభరితాంతఃకరణుం డగుచు.
విరా. 2-302; కర్ణ. 2-103

అమత్రము సం. వి. అ. న.

పాత్రము, భాజనము.

క. చిత్రాంగదయు నలూపియు, ధాత్రీశ్వర వత్తు రెపుడు ద్రౌపది
తోడన్, గాత్రములు భూరివినయా,మత్రములుగ సుబలసుత
ప్రమదమునఁ గొలువన్.
ఆశ్ర. 1-5

అమత్సరము సం. విణ. (అ. ఆ. అ.)

1. మాత్సర్యము లేనిది.

ఉ. దాని నెఱింగి భూసురతఁ దాల్చి వెసం జనుదెంచి యర్కుఁ
డ, మ్మానితసంయమిం గని యమత్సరభావము దోఁప రోష
ముఁన్, మానుము నావుడు.
అను. 3-260

వి. అ. పుం.

2. దానధర్మముల యందు సంయమము.

క. సమతయుఁ దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు
ననసూయార్యత్వములు నహింసా దాన, క్షమాత్యజన సూనృత
ములు సత్యము మూర్తుల్.
శాంతి 3-417

అమధ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మధ్యము లేనివాఁడు.

తే. ఆదిమధ్యాంతరములు నాకు నరయలేమి,నై యనాది యమధ్యుఁ
డనంతుఁ డనఁగఁ, జెల్లు పేళ్ళులు శుచులు నా చెవుల కింపులగుట
మునులు శుచిశ్రవుఁ డంద్రు నన్ను.
శాంతి. 3-486

అమరగృహము సం. వి. అ. న.

స్వర్గము.

నిస్సంగవృత్తి యమరగృహము.
శాంతి. 4-25

అమరత సం. వి. ఆ. స్త్రీ.

దేవత్వము.

తే. అల్పపుణ్యుండు తొలితొలి యమరతాసుఖంబు గయికొని
మఱియు దుఃఖముల నొందు, భూరిపుణ్యుండు మునుమును ఘోర
నిరయ, యాతనల నొంది వెండి సౌఖ్యంబు లొందు. స్వర్గ. 39

అమరత్వము సం. వి. అ. న.

దేవభావము.

క. వానికి నిత్యామరత్వ వైభవ మొదవున్. అను. 5-307

అమర పర్వతము సం. వి. అ. పుం.

ఒకానొక పర్వతము. నకులుఁడు పశ్చిమ దిగ్విజయంబునకై చనినప్పుడీ పర్వత నివాసులను వశగతులం జేసుకొని వస్తువాహనంబుల బహుళ్కృతిగా గ్రహించెను. సభా. 1-166

అమరరాజు సం. వి. అ. పుం.

దేవేంద్రుఁడు.

ఉ. ...అమరరాజ తనూభవుఁ జూచి యిట్లనున్. విరా. 1-58

అమరాచలము సం. వి. అ. పుం.

మేరు పర్వతము.

వ. అమరాచలము పర్వతములలో... నెక్కుడు... అశ్వ. 2-162

అమరాధిపుఁడు సం. వి. అ. పుం.

దేవేంద్రుఁడు.

క. మాతలి పాణిగ్రహణం, బాతనిఁ జేయించి యున్న, నంతయు విని
తా, నేతెంచి గరుఁడు డతి కో,పాతురుఁడై రేఁగి పెలుచ నమ
రాధిపుతోన్. ఉద్యో. 3-283

అమరావతి సం. వి. ఈ. స్త్రీ.

దేవేంద్రుని పట్టణము.

ఉ. ...వి,ఐరావణ దంతి నెక్కి యమరావతికిం జని యింద్రుఁ డా శచీ
దేవియుఁ దాను మోదమునఁ దేలి రభీష్టవినోదలీలలన్.
ఉద్యో .1-205

అమరి సం. వి. ఈ. స్త్రీ.

దేవతా స్త్రీ

క. అమరీ మ్మూఁడలి పీచోపు లిడఁగ, నుండి గనుంగొనుచు నుండె నుజ్జ్వల భంగిన్. విరా. 4-241

అమరు దే. అ. క్రి.

ఒప్పు.

క. సిరి విడుచును బురుషుని విను, పురుషుఁడు సిరి దొరఁగు నిది యపూర్వమె ఫలమ్మూలరతుండై వాఙ్మయతిం, బొరసి యునికి యట్టిచోటఁ బురుషున కమరున్. శాంతి. 3-83

మ. ...మహాభారత పారిజాత మమరున్ ధాత్రీసుర ప్రార్థ్యమై. ఆది. 1-65

2. కుదురు, అనుకూలమగు.

ఆ. కచ్చ యమరఁబట్టి కాళ్ళును చేతులు, వ్రేల మత్తగజము లీల మెఱయ. విరా. 2-17

3. ఏర్పడు.

క. విరటు బలంబు దిగర్తేశ్వరు బలముం జెలఁగ నార్చి వడిఁ దాఁకె భయంకర నాదమేదురములగు, శరనిధు లొండొంటిఁ దాఁకు చందం బమరన్. చూ. అమర్చు. విరా. 3-158

4. అబ్బు, లభించు.

చ. చనుదెంచి పేడితనమును, వనితారూపంబు నమర వాసవసుతుఁ డా, మనుజాధిపునకు సభా, జనులకుఁ దనుఁ జూపి మందసంచార మునన్. విరా. 1-229

5. సిద్ధమగు.

సీ. ...తృణ మష్టిఁగొని వాఁడు వీఁచుడు, నం డగ్ని యుదయించి యతని వంట, లమరు నంతకు నింధనము లపేక్షింపక, యుడుగక మండుచునుండు. అర. 2-196

సీ. ...సంభారముల నెల్ల సంఘటించి, యజ్ఞాచరణమున కమరి

యున్నాఁడ నీ, వుపదర్శనంబు సేయుటకు రమ్మ. అశ్వ. 1-40

6. సరిపడు, తగు.

వేదికాస్థలి మణి కనకాత్మికయై ముప్పదాఱు యోజనముల దైర్ఘ్యము నంత యమరు విస్తారంబు గలుగఁగ నొనరించి క్రతువు సేసి. శాంతి. 1-240

7. ఊఁదు, ఆను.

ఆ. ఇట్లు సేసి శక్తి యెల్లను గరచన్న, నతఁడు నేల వ్రాలె నతి రయ మున, వచ్చి యమరఁబట్టి వాసవుఁ డక్కట, నీకుఁ జెప్పనయ్యె నెమ్మి నేను. అను. 1-99

8. పూన్చు, కట్టు.

సీ. ...హరి వసు, జల తారకములఁ గంబళము గుజ్జు లమరిన బండియు యవలు. అను. 2-379

అమరుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. చావు లేనివాఁడు.

క. అమరుఁడ వజరుఁడ వజితుఁడ, వమేయుఁడవు నీకు నమృతమది యేల ఖగో, త్తమ దీని నొరుల కిచ్చిన, నమరులకును వారసాధ్య లగుదురు పోరన్. ఆది. 2-110

2. నశించు శరీరమునం దుండియు నాశనము పొందనివాఁడు.

క. ఆమఖుం దవ్యయు డజరుం, డమేయుఁ డమలస్వభావుఁ డప్పురు షుఁడు దేహమున మహీజమునం దనలమున్న గతి నుండు మథన లక్ష్యుం డగుచున్. శాంతి. 4-278

సం. వి. అ. పుం.

3. దేవత.

ఉ. అమరరాజ తనూభవుఁ జూచి యిట్లనున్. విరా. 1-58

అమరుచు; అమర్చు దే. స. క్రి.. (అమరించు, అమరఁజేయు)

1. సిద్ధపఱచు.

ఉ. పొచ్చెము లేని బల్మిగలఁ బోరి కమర్చుము దర్ప మేర్పడన్.
విరా. 4-181

2. (ఆయుధములు మొదలగు వానిని) పూను, పట్టు.

తే. కవిసి వ్రేసిన గ్రక్కున గద యమర్చి, యూఁగి వజ్ర ప్రహారంబు ననుకరింప, ద్రుమపదస్కందనుఁ డడిచిన దునియలయ్యెఁ, బలక రెండవ వాటునఁ బగిలె శిరము.
భీష్మ. 2-194

3. (వస్తులు) ధరించు, తాల్చు.

ఉ. శృంగములేని నీలగిరి చెల్వునఁ గ్రీడి కిరీటహీనుఁడయ్యుం గను పట్టి వెల్లతల యొల్లియ మౌళి దృఢంబుగా సమర్చెం గురునాథ.
కర్ణ. 3-327

4. (ప్రతిమలను) నిర్మించు.

తే. వినయమున ద్రోణురూపు సమర్చి.
ఆది. 5-282

5. చూచు, సారించు.

క. పోవకు పోవకు మనుచు మహావీరుఁడు గద యమర్చి యమ్మణి మంతున్, లావఱఁగవైచె.
అర. 4-20

6. కావించు, చేయు.

ఉ. తూర్పరుణంబుగాఁ దొడఁగె దుష్టనిశాచర వేళయయ్యెడున్, మార్పుము కాలయాపన మమర్పక యప్పిశితాశిఁ బట్టి పాఁలార్పఁగ నేల నావుడు....
ఆది. 6-218

ఆ. మంత్రతంత్ర విధు లమర్చి యేమఱకుండునది.
ఆది. 2-180

7. కలిగించు.

క. నీ యొద్దకుఁ బత్తెంచిరి, మాయం దొక్కరు నభీష్టమతి వరియింపం, దోయజముఖిఁ బ్రార్థింపుము, మా యందఱకును బ్రియ మమర్పుము ప్రీతిన్.
అర. 2-45

8. పట్టుకొను.

చ. అన విని ధర్మసూనుఁడు కృతాంజలియై తగ భీష్మదాయ నల్లన చని కేలఁ బాదకమలంబు లమర్చి శిరంబు సోఁక వందన మొనరిం

చిన. శాంతి. 2-156

వ. ...మందరధరుండు మందస్మితంబుతో నందఱం గలయం గనుం గొని ధార్తరాష్ట్రి కరంబు గజంబు పల్లవం బల్లన తెమల్చు లీలం గేల నమర్చి. ఉద్యో. 3-221

9. ఉంచు.

ఉ. అప్పుడు శౌరి పార్థునకు నడ్డముగాఁ దన మేనమర్చి యున్నప్పెన లార వేరురమునన్ ధరియించిన నమ్మహాస్త్రము. ద్రోణ. 1-355

10. వ్యూహముపన్ను.

తే. చూడు మాచార్య నీదు శిష్యుండు ద్రుపదసుతుఁ డమర్చిన యది పాండుసుతుల సేన. భీష్మ. 1-178

వ. ...అన్నరపతి నిబిడ చారు సన్నాహంబుగా నుచిత వ్యూహం బమర్పుమని యతనికిం జెప్పిన. భీష్మ. 1-103

11. పెట్టుకొను, వహించు.

తే. ఇట్లు లంఘించిపోయి ప్రేతభూమి యొద్ద నలుదిక్కులును చూచి యొక్క యున్న తావనీజంబు వెతికి రౌద్రాతిరేక మడర భుజ శిఖరంబున యందమర్చి. విరా. 3-23

12. ఏర్పఱచు.

వ. ...అందఱు నప్పర్వతంబు దెచ్చి సముద్రంబులో వైచి దాని క్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించి యోక్త్రంబుగా నాసుకి నమర్చి. ఆది. 2-11

క. అమలమతిఁ గరముఁ గ్రోలుగ నమరిచి. అశ్వ. 1-21

అమరేంద్రుఁడు సం. వి. అ. పుం.

దేవేంద్రుఁడు.

సీ. అమరేంద్రు నర్ధాసనమునకునైన నర్హుం డెంతయును నను యూధి మాట. విరా. 2-204

అమర్త్యత్వము సం. వి. అ. న.

దేవత్వము, చావులేనితనము.

క. ఏను సుధ యడుగుటయు హరి, మానవులకు నేలయగు నమర్త్య
త్వము మేలైన తెఱఁ గొందు గోరుము, దానిం దగ నిచ్చెదన్
ముదం బారంగన్. అశ్వ. 3-61

అమర్త్యుఁడు సం. వి. అ. పుం.

వేల్పు, దేవత.

మ. ...ఆ, ముని బూజించె నమర్త్యనాథుఁడు మనోమోదంబు సంధిల్ల.
ఉద్యో. 1-208

అమర్యాద సం. వి. ఆ. స్త్రీ.

అతిక్రమణము, కట్టుబాటు నల్లఘించుట, మేర లేమి.

ఆ. మహి గలంగె, గడు నమర్యాద వర్తించెఁ, గమలజుండు విష్ణు
కడకుఁ జనియె శాంతి. 3-116

అమర్షణము సం. విశే. (అ. ఆ. అ.)

కినుక గలది, క్రోధము గలది.

మ. జనితామర్షణుఁ డంతఁ బార్థుఁడయిఁ బర్జన్యాస్త్ర మక్కర్ణుఁ
డేసె... ఆది. 6-39

అమర్షము సం. వి. అ. పుం.

1. అసహనము, ఓర్వలేనితనము,

క. అని గదఁ జేకొని నృప నీ, తనయుని మెడవట్టి యడిమి తల
గ్రమ్మఱఁ ద్రెన్నినఁ గని మును దన్నుట నెమ్మన మెరియు తద
గ్రజుం డమర్షముతోన్. శల్య. 2-287

2. కోపము,

క. నహుషుడు మహేంద్ర పదవీ, సహితుఁడు శచికిన్ వరింప జను
నాతని లోకహితంబుగాఁగఁ బుచ్చుము, మహాత్మ తచ్చిత్తమున
యమర్షం బడఁగన్. ఉద్యో. 1-156

అమలము సం. విశే. (అ. ఆ. అ.)

నిర్మలము, మలినము లేనిది.

క. అమృతం బచ్యుత మమలం, బమేయ మవ్యయ మనంత మవ్యై

లుఁగు యమూ,ద్యముల నలవడిన చిత్తము, శమాతిరేకమునఁ బొంద సంవేద్యమగున్. శాంతి. 4-201

అమలినము సం. విణ. (అ. ఆ. అ.)

నిర్మలము, మలినము లేనిది.

అంబరములు నిత్యామలినములు. అను. 5-217

అమలుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

దోషరహితుఁడు, నిర్మలుఁడు.

...శంకరుఁడు...సకలుం డమలుండు. ద్రోణ. 5-427

అమవస వై. వి. (సం. అమావాస్య, అమావస్యా- క. అమవాసె. అమాసె. త. అమావసి)

అమావాస్య.

క. అమవస గావున నేఁ డ,క్కమలజుఁ గొలువఁగ మహర్షి గణములు పితృ సం,ఘములును బోదురు బ్రహ్మాం డమునం గల వారలం దొడంగూడంగాన్. ఆది. 5-68

క. అమవస నమవస నా తీ,ర్థమునఁ గృతస్నానుఁడై సుధాకరుఁడు ప్రవృద్ధి మహితతనుఁ డగు. శల్య. 2-152

అమాంసభోజి సం. విణ. (న్. నీ. న్.)

ఎల్లప్పుడు మాంసము తిననివాఁడు; దేవపిత్రతిథి పూజావిధులయందు నివేదించియే మాంసము తినువాఁడు.

సీ. దేవపిత్రతిథి పూజావిధులం దిడి, మఱి నంజు పురుషుఁ డమాంస భోజి. శాంతి. 4-388

అమాత్యుఁడు సం. వి. అ. పుం.

1, మంత్రి.

చ. అమాత్యవర్గమునుగాఁ గల రాజ్య మితండ యేలు. విరా. 5-348

2. సహవాసి.

తే. వరదుఁ డగు విష్ణుఁ డిట్లనుఁ బరమ భక్తి, నిర్మలశ్రద్ధ యింద్రియ

నిగ్రహంబు, మన్మయ ధ్యానమునకు నమాత్య కోటి.
శాంతి. 4-311

అమానుషము సం. విణ. (అ. ఈ. అ.)

1 మనుష్య శక్తికి మీఱినది, అసాధారణము, మనుష్యులకు సంబంధింపనిది.

ఉ. మండలచారియై రథ మమానుష విక్రమ లీల నొప్పు.
విరా. 3-175

క. ...విభుం డమానుష తేజోధనుఁ డగు సహదేవుఁ గనుంగొని యిట్లను.
విరా. 1-97

2. దైవికము.

వ. అతం (దుర్యోధనుఁడు) దశక్తి దుర్జనత సేయం జూచిన నమానుషంబులగువానిం గొన్ని వెడమాయలం బన్ని పెక్కు పోకలం బోయితి.
ఉద్యో. 4-33

సం. విణ. (అ. ఆ. అ)

3. మనుష్యులు లేనిది, నిర్జనము.

క. హిమశైలకందరా భాగము కడ నిష్పురుషవనగము గల దచ్చో నీ, ద్రుమశాఖ విడువు మది దా, నమానుష మగమ్య మీశ్వరాదుల కైనన్.
ఆది. 2-77

అమావసువు సం. వి. ఉ. పుం.

ఊర్వశీ పురూరవుల కొడుకు.
ఆది. 3-92

అమావాస్యాముఖము సం. వి. ఉ. పుం.

అమావాస్యోదయము, అమావాస్యా ప్రారంభము.

వ. ...అమ్ముహూర్తంబు రౌద్రనామకంబయి సోమసూర్య సంగమ కారణం బయిన యమావాస్యాముఖంబై.
అర. 5-190

అమాహారుఁడు సం. వి. అ. పుం.

ధృతరాష్ట్రి సర్పజాతివాఁడు.

వ, ఇతఁడు జనమేజయు సర్పయాగమ్ములోఁ దన జాతివారితోఁగూడ

నగ్ని కుండమునఁ బడి మరణించెను. ఆది. 2-212

అమితము సం. విణ. (అ. ఆ. అ.)

మితిలేనిది, కొలఁది లేనిది, అధికమైనది.

తే. ఒక్కరుఁడు విశాలోరస్కుఁ డమిత బలుఁడు. విరా. 2-5

అమితేజుఁడు సం. వి. స్. పుం.

పాంచాలుఁడు.

ఇతఁడు కేతుమంతుని యంశంబున జన్మించెను. ఆది. 3-80

ఇతఁడు మహారథుఁడు పాంచాల కులప్రదీపకుడు. మహాభారత యుద్ధమునఁ బాండవ పక్షమునఁ బోరెను. ఉద్యో. 4-265

నిద్రా పరవశుఁడై యుండఁగా అశ్వత్థామ యితని జంపెను. సౌప్తి. 1-168. 169

అమిత్రుఁడు సం. వి. అ. పుం.

శత్రువు.

అమిత్ర ధ్వంసీ. భీష్మ. 2-124

అమిథ్య సం. అవ్య. అ.

సత్యము.

క. ...అతఁడు, మీకుం బ్రియశిష్యుఁ డగు యమిథ్యావచనా. ఆది. 5-240

అముత్ర సం. అవ్య.

(తెనుఁగున దీనికి వ్యస్తప్రయోగము గానిపింపదు- వ్యతి. ఇహ)

పరలోకమందు.

క. క్షత్రియ సంస్కారమునకుఁ, బాత్రముగా నీవు నన్నుఁ బాటింప నిహాముత్ర ఫలములకు నీకేఁ, బుత్తేఁడ నని వచ్చుటింకఁ బోసఁగనె చెప్పుమా. ఉద్యో. 4-62

అముష్కరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కుటిలుఁడు కానివాఁడు.

మ. అరయుం దప్పు కృతం బెఱులగు మదలోభావేశముల్ లేవము,ష్కరుఁ డాత్మ స్తుతి లేదు. శాంతి. 2-296

అమూర్ఛితుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

మూర్ఛ నొందనివాఁడు.

చ. ఇతఁడు సురేంద్రుఁ డొండెఁ బరమేశ్వరుఁ డొండెఁ ధనేశుఁ డొండెఁ గా,కతులబలప్రభావయుతుఁ డన్యుఁడుగాఁ డొరుడైన మద్భుజా, వితత ధనుర్విముక్త శరవేగము పోర సహించి యిట్టు లక్షతుఁడు నమూర్ఛితుండు నయి కంపముఁ బొందక యుండ నేర్చునే. అర. 1-312

అమూర్తరయుఁడు సం. వి. స్. పుం

గయుని తండ్రి.

సీ. అనఘుఁ డమూర్తరయః ప్రియపుత్రుండు, గయుఁ డను రాజర్షి క్రతువు లిందు, బ్రహ్మసరంబునఁ బరఁగంగ మును చేసె అర. 2-315.

ఈతని కుమారుఁడు గయుఁడు, ఇతని పేరనే గయ యను పుణ్యతీర్థము వెలసెను. చూ. గయుఁడు.

పూర్వ ప్రతులఁ గొన్నింట నిది 'అ'కారాంతముగానే యున్నది. "అమూర్తరయ ప్రియ పుత్రుండు.' కాని ఈతని పేరు అధూర్తరజుఁ డని మూలమునఁ గలదు.

శ్లో. అధూర్తరజసః పుత్రో గయో రాజర్షిసత్తమః సం. భా. వన. 93-20.

అమూర్తి సం. వి. ఇ. పుం.

ప్రకృతి సంబంధమైన దేహము లేనివాఁడు- శ్రీమహావిష్ణువు.

ఉ. ఆగమనునిం బాంధు నఖిల, జగద్భరణపరు నమూర్తి...గొలుతున్. శాంతి. 4-224.

అమూల్యము సం. విశ. (అ. ఆ. అ.)

విలువ లేనిది, మిక్కిలి వెలగలది.

చ మునులకు నేనుఁ గేటికి నమూల్యపుఁ గోవులఁ బుచ్చికొమ్మని. అను. 4-67

అమృత సం. వి. ఆ. స్త్రీ.

పూరువంశోద్భవుఁడైన కురునకుఁ బుత్రుఁడగు విదూరథుని తనయుఁడైన అనశ్వునకు భార్య. ఈమె కుమారుఁడు పరీక్షితుఁడు ఆది. 4-113

శ్లో. అనశ్వాంస్తు ఖలు మాగధీముపయేమేఽమృతాంనామ,
తస్యామస్య జజ్ఞే పరీక్షిత్. ఆది. 68-44

అమృతకరుఁడు సం. వి. అ. పుం.

చంద్రుఁడు.

అపరపక్ష చతుర్దశి యమృతకరుని కరణి నొప్పెడు కర్ణు మొగంబు. స్త్రీ 2-92

అమృతకిరణుఁడు సం. వి. అ. పుం.

చంద్రుఁడు

తే. అభ్రపటలంబు వాసిన యమృతకిరణ, పూర్ణమండలంబును బోలె. శాంతి. 5-190

అమృతత్వము సం. వి. అ. న.

1. మోక్షము.

క. అమలంబగు నీ యితిహాసము భక్తిఁ బఠించినం బ్రశాంతి యొలసి దుఃఖములం దొలఁగి మనుష్యుం, డమృతత్వావాప్తి మహితుఁడై వెలుఁగొందున్. శాంతి 4-360

2. చావు లేమి

క. అనఘా మృత్యువు నమృతంబును దేహమునంద కలవు మోహము మృత్యు,త్వ నిరూఢ మున్న రూపుం, గను టమృతత్వోపహితముగా నెఱుఁగుమీ. శాంతి. 5-384

అమృతము సం. విణ. (అ. ఆ. అ.)

1. నశింపనిది, శాశ్వతము.

వ. ఇప్పరమతత్త్వంబు వినుమవిజ్ఞేయం బవ్యయం బకలంకం బనామయం బమృతంబు. శాంతి, 6-10

సం. వి. అ. పుం.

2. సుధ.

దేవదానవులు క్షీరసాగరమును మథించునపు డందుండి జనించినది. దీని సేవనము వలన మృత్యువుగలుగదు. ఆది. 2-16; విరా. 1-12

దేవేంద్రునితో యుద్ధముచేసి దీనిని గరుడుఁ డపహరించి మఱల దేవేంద్రుని ప్రార్థనముపై నతని కప్పఁజెప్పెను. చూ. గరుఁడుఁడు.

శ్రీకృష్ణుడు దీనిని ఉదంకునికై పంపెను. ఆది. 1-118

3. మోక్షము.

క. నిను దనుఁగా నతినిగ్రహల, మనస్సమాధి ప్రకర్ష మగ్నత వలనం, గనఁగొని తద్రూప భజన, మొనరించు మహాత్ముఁ డమృత మొందుఁ బశుపతీ. ద్రోణ. 5-412

క. అమృతము మృత్యువు నన సత్యము మోహము గాన విను మహాత్మా యే సత్యమునన మృత్యువు గెల్చెద, సమదుఃఖుండ నగుచు శాంతిపరుఁడనై. శాంతి. 4-26

4. అన్నము.

సీ. ఆధిప యింకను విను మన్నంబు జలమును, నిచ్చుట యీవులకెల్ల నెక్కు, డగుట నేఁ జెప్పెద నమృత సుధా స్వధా నామముల్ సురలందు నాగకులము, నందును బితృకోటియందును వర్తిల్లు, నన్నంబునకు. అను. 2-405

5. యజ్ఞశేషము.

వ. కావున గృహస్థుండు సర్వసంతర్పకుండు గావలయుం గావునం బ్రతిదినంబును బక్షి కునక శ్వపచార్థంబు సాయంప్రాతస్సులయందు వైశ్వదేవంబు సేసి యమృతాశియు విఘసాశియుఁ గావలయు. అర. 1-31

6. దక్ష ప్రజాపతి కన్యయైన కపిలకును కశ్యపునకును జన్మించినది.

వ. కపిల యనుదానికి నమృతంబును గోగణంబును బ్రాహ్మణులును ఘృతాచీ మేనకాదులయిన యప్సరసలును బుట్టిరి. ఆది. 3-65

అమృతసూతి సం. వి. ఇ. పుం.

చంద్రుఁడు.

శా. ...సాత్యవతేయ ధీవనధిజన్మశ్రీమహాభారతాఖ్యానాఖ్యామృత
సూతి యెప్పు నిఖిలాఘధ్వాంత విధ్వంసియై. ఆది. 8-21

అమృతాంశుఁడు; అమృతాంశువు సం. వి. అ. పుం.

అమృతమయమైన కిరణములు గలవాఁడు; చంద్రుఁడు.

చ. ...ఉదయమై వెలింగె నమృతాంశుఁడు సేనకుఁ దన్ను సేయు
చున్. శాంతి. 2-126

సీ. వలఱమొయిల్ గప్పినఁ బాడఱి నునుఁగాంతి, గదలిన యమృ
తాంశు కలయుఁ బోలె. విరా. 2-124

అమృతాశనుఁడు సం. వి. అ. పుం.

అమృతము ఆహారముగాఁ గలవాఁడు, వేలుపు.

క. ...అమృతాశన గణ సమ్మద సంపాదనుఁ డగుచును (కుమార
స్వామి) శల్య. 2-188

అమృతాశి సం. వి. స్. పుం.

1. భృత్యులు తినిన పిదపఁ దినువాఁడు

తే భృత్యవర్గంబు గుడిచిన పిదపఁ గుడుచు, నాతఁ డమృతాశి
శాంతి 4-368

2. యజ్ఞశేషమును భుజించువాఁడు

ప్రతిదినంబును పక్షి శునక శ్వపచార్థంబు సాయం ప్రాతస్సుల
యందు వైశ్యదేవంబు సేసి యమృతాశియు, విఘసాశియుఁ గావ
లయు. అర. 1-31

3. అమృతము భక్షించినవాఁడు.

ఆ. ...అమృతాశి వగుట నీ, కభిమతార్థసిద్ధియయ్యె. ఆది. 1-118

అమృతుఁడు సం. వి. అ. పుం.

1. చావు లేనివాఁడు, శ్రీమహావిష్ణువు.

సీ. ...విష్ణుఁ బరమపురుషు, -గీ- అమృతు నచ్యుతుని... దలఁతు.
శాంతి. 4-216

2. జీవుఁడు, హంసుఁడు.

తే. విను నవద్వార పురమున వెలుఁగుచుండు, హంసుఁ డతనిన యతురుఁ డమృతుఁ డంద్రుడు, పరమ యోగులు శాంతి. 5-113

3. శివుఁడు.

క. నానారూపంబుల ని, ట్లేను బ్రవర్తింతు జనము లన్నింటను నీ, శానుఁడు నభవుఁడు నమృతుఁడు,నైన శివు గొలువు మర్జున యెపుడున్
శాంతి. 6-456

అమృష సం. అవ్య

అసత్యము గానిది, సత్యము.

సీ ...సాధు,జన సంగమం బమృషా భాషణంబు. శాంతి. 4-364

అమేధ్యము సం. వి. అ. న.

ఉమ్మనీరు, ప్రసవ జలము, జరాయువు.

తే. కలసి శుక్రశోణితములు కరుడుగట్టి, విను మమేధ్య మధ్యమునఁ బ్రవృద్ధి నొంది, కాలవశత నప్పిండ మంగంబులెల్లఁ, గలిగి శిశువయి మారుతగతి యెలర్పు. స్త్రీ. 1-36

పురీషము- మలము- అన్ని నిఘంటువులు కాని యా యర్థ మిక్కడ పొసఁగదు. స్త్రీ గర్భాశయము లోనికిఁ దల్లి మల మూత్రములు పోవ వీలులేదు శిశువు గర్భమునం దున్నంతవఱకు మలమూత్రములు వదలదు. ఇంక శిశువు నావరించి మల మెట్లుండును? నెలనెలకు బ్రవర్తించు ఋతు రక్తము గర్భాశయమున పిండమునకు- తర్వాత శిశువునకు తొమ్మిది నెలలు ఉమ్మనీరు (ప్రసవ జలము) గ జరాయువుగ (మావి) మాఱి క్రమ్ముకొని యుండును. ఇందే పిండము పెరిగి శిశువై పూర్ణావస్థను బొంది వాయు ప్రేరితమై వెలువడును. శిశు జననముతోఁ బాటు ఉమ్మ నీరును, మావియు వెలుపలకుఁ బడిపోవును.

శ్లో. మలాల్పత్వ దయోగాచ్చ వాయోః పక్వాశయస్య చ,
వాతమూత్ర పురీషాణి న గర్భస్థః కరోతి హి.

శ్లో. జరాయునా ముఖేచ్ఛన్నే కణ్ఠే చ కఫవేష్టితే,
వాయుర్మార్గ నిరోధాచ్చ న గర్భస్థః ప్రరోదతి
సుశ్రుత శారీరమ. ద్వితీయాధ్యాయము 52,58 శ్లో.

అమేయము సం. విణ. (అ. ఆ. అ.)

అపరిచ్ఛేద్యము, మితిలేనిది

తే. ...అతఁ డమేయ భల్ల, తతుల నన్నిటిఁ దునుమాడెఁ దరతరంబ.
భీష్మ. 2-177

క. అమృతం, బచ్యుత మమలం, బమేయ మవ్యయ మనంత మవ్వే.
లుఁగు. శాంతి. 4-201

అమేయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. మితిలేనివాఁడు.

ఉ. ...శివదేవు నెఱుంగుదు... నతండె...... భక్తికి విధేయుఁ
డమేయుఁడు కౌరవేశ్వరా. సౌప్తి. 2-109; శాంతి. 2-40

2. శరీర ధర్మమగు మితి లేనివాఁడు.

క. అమరుం డవ్యయుఁ డజరుం, డమేయుఁ డమలస్వభావుఁ డప్పురు
షుఁడు దేహమున మహీజమునం దన్నల మున్నగతి నుండు మథన
లక్ష్యుం డగుచున్. శాంతి 4-276

అమోఘము సం. విణ. (అ. ఆ. అ.)

1. వ్యర్థముగానిది, సఫలమైనది. 2. అఖండము.

తే. గోమయ ప్రభావ మూల మిట్టిది గోవు నమోఘ మహిమ
అను. 8-118

ఈతని వచనం బమోఘంబు. అర. 7-182

అమోఘుఁడు సం. వి. అ. పుం.

1. క్రోధుని కుమారుఁడైన కాముసకు కొడుకు. ఇతని కుమారుఁడు
ఉక్థుఁడు. అర. 5-159

2. ఒక యక్షశ్రేష్ఠుఁడు.

ఈశ్వరుఁడు కుమార సహితుఁడై భద్రవటంబు సేరునపు డతని

దక్షిణ పక్షంబున నితఁడు ప్రబల రక్షో యక్ష రక్షితుఁడై చనెను
అర. 5-264.

అమోహత సం. వి. అ. స్త్రీ.

మోహము లేకుండుట

క. .. నిన్ను భక్తిఁ దెలుతురు దురిత, వ్యూహమ్ముఁ బుణ్యచయ,
ముఁ న న,మోహత నిరసించు యోగి ముఖ్యులు కృష్ణా.
శాంతి. 4-287

అమ్మ దే. వి. (అమ) (సం. అంబా. ప్రా- అమ్మా- అనువాని వికృతి అని శబ్దసామ్యమునుబట్టి చెప్పుదురు. అట్లైన తెలుఁగు, వారికి అమ్మ లేదు; అయ్య లేఁడు కాఁబోలు)

1. కన్నతల్లి.

సీ. ఇట రమ్ము, నన్నుఁ గౌఁగిటఁ జేర్చు కొడుక మీయమ్మ నూరార్చ,
రావయ్య. శల్య. 1-18.

2. స్త్రీ నుద్దేశించి ప్రార్థనార్థక క్రియలకు అనుప్రయుక్తమగును.

క. అతివ తగునమ్మ నీ గృహ, మతి నిర్మల చరిత భరితమతి యీ,
యెడ మాతృతుల యసన్నిధినైనను, మతి నూఱట యున్న చోట
మన్నన దప్పన్. విరా. 2-94; అశ్వ. 4-66.

3 ప్రేమను, ఆదరణమును దెలుపును.

ఉ. కీచకకోటిచేత నొక కీడును బొందక వచ్చితమ్మ ని, న్నేచిన
దుర్మదుండు జమునిం గొలువం జనె నమ్మ యంతఁబో, కేచిన
సూతు నీ యెడలి నంత యపాయ మొనర్తు రమ్మ వే, కాచి
విరోధులం దునుమగా నిటు ముట్టుదురమ్మ నీ పతుల్. విరా. 3-44

(బ్రహన్నల ద్రౌపది నాలోకించి పల్కిన పలుకులు)

తడమి నా చేత దీవన వడయు మమ్మ. విరా. 2-214.

4. పూజ్యతను దెల్పును.

సీ. వినవమ్మ, తృణముష్టికి గొని వాఁడు వీచుడ, నం దగ్ని యుద
యించి యతని వంట, లమరునంతకు నింధనము లపేక్షి-షక

యుడుగక మండుచునుండు (కేశిని యను దూతి దమయంతితో)
అర. 2-196

౯. వాత్సల్యమును దెల్పును.

ఆ. ...అతిథి జనుల సంతతంబుఁ బూజింపు, మన్నదానమున ధరామ
రేంద్ర, వరులఁ దనుపు మఖిల వసుమతీ ప్రజలెల్లఁ, గరుణ
గలుగు మమ్మ కమలనేత్ర (కుంతి ద్రౌపదితో) ఆది. 8-4

౧౦. ఓదార్పు, సంతాపము మొదలగువానిని దెల్పును.

మత్తకోకిల. పుత్రి యిట్లగునమ్మ శోకముఁ బొంది కుందుచు నన్న నీ,
గాత్ర మొండొక కీడు పాటిలి కందుఁ. స్త్రీ. 1-188

అమ్మచెల్ల దే. అవ్య. అమ్మకచెల్ల; అమ్మచెల్లగా.

ఆశ్చర్య సంతాపాదులను దెల్పును.

ఆ. అమ్మచెల్ల యిట్టు లనకుము కొండలు, లోనుగాఁగఁ బవనుచే
నపాస్త, మహిమ గలుగు తెలుగు మా భూతముల చేష్టితములు
వాయువశగతములు గావె. శాంతి. 8-887

అమ్మరో దే. అవ్య.

భయమును సూచించును.

తే. ...కరంబున నుదర మప్పళించి యమ్మరో; రక్కసయంచు నుల్ల
ములుకువారునై పురజనంబులు దలంకి. విరా. 8-86

అమ్ము దే. వి.

అంబు (వృత్తియందు తరచుగా 'అంప' అగును)

1. బాణము.

వ. ఇప్పుడు నాకుఁ బ్రణామంబులుగాఁ బాదంబుల మొదలం బడ
రెండమ్మ లేసి. విరా. 4-252

దే. స. క్రి.

1. విక్రయించు,

వ. వాయునందనుఁడు వంటకు మిగిలిన మాంసంబు లమ్మ నెపంబున
నిచ్చలు సహోదరులకు నిచ్చుచుండు. విరా. 2-2

అమ్ముకొను దే. స. క్రి.

1. లంచమిచ్చు.

చ. క్రమమునవైన శాత్రవులఁ గ్రమ్మనవైనను జావఁజేఁత ధర్మము
విను పాపకర్ములగు రాజులతోఁ దగ సంధిసేఁతఁ దోషము
విభుఁ డుర్వి యమ్ముకొని సంగరముం దొలగింపఁ గూడునే,
సమరజితావనీభరణశాలితఁ బోలునె యొండు ధర్మముల్.
శాంతి. 1-178

2. విక్రయించు.

సీ. పాపాత్ముఁ డొక బోయ పక్షుల వధియించి, తినియును పెక్కమ్మి
కొనియు నదియ, బ్రదుకుగా దానికి బహు సాధనంబులు, సవ
రించుకొని మహాటవిఁ జరింప. శాంతి. 3-307

అమ్ములపొది దే. వి,

అంబుల పొది, అంపపొది, తూణీరము, బాణములుంచు పొది.

క. ఈ నెలఁతఁ గన్న మన్మథుఁడైన జిగురు గొడుగుఁ బువ్వుటమ్ముల
పొదులున్, లోనుగ సెజ్జలు సేయం, దా నియమించండె విరహ
తాపము పేర్మిన్. విరా. 2-28

అమ్లానము సం. విణ. (అ. ఆ. అ.)

1. వాడనిది.

వ. అమ్లాన కుసుమ మాలికా మనోహరులు. ఆది. 6-131

అయతి సం. వి. ఇ. పుం.

నహుషునకు ప్రియంవదయందు జన్మించినవాఁడు.

యయాతి తమ్ముఁడు. ఆది. 3-94

అయత్నము సం. వి. అ. పుం.

యత్నములేమి.

సీ. ...నీవు పెద్దలకును, బెద్దవ యత్న సంభృత జగత్ప్రియుఁడవు.
అను. 4-410

అయనము సం. వి. అ. న.

1. గతి, పోవుట.

వ భీమునకు మార్గనిరోధంబుగా మహావృషంబు లురలం ద్రోచి యే కాయన పదంబున కడ్డంబ శయనించి లాంగూలలీలాచాలనంబుఁ జేసిన. అర. 3-316

2. మార్గము.

క. శ్రీకరణ నిపుణ పదపద్మా కేవలసత్త్వసద్మ మాయావ్యవధూ త్యైకాయన గమ్యా. శల్య. 2-1

3. వర్తనము.

క. పరమాత్ముని నారాయణుఁ, జిరంతనుని భక్తశేముషీనిష్ఠా స్వీకరణైకాయనుని నమస్కరణంబునఁ దలఁతు నతుల షడ్విధ భూతిన్. శాంతి. 4-248

4. నెలవు, స్థానము.

క. నారము లనఁగా జలముల, పే రయనం బనఁగ నెలవు ప్రీతిగ నాకున్, వా రము లయనం బగుటను, నారాయణుఁ డండ్రు జనులు నన్నుఁ గిరీటీ. శాంతి. 6-421

5. సూరుని యొక్క దక్షిణోత్తరదిగ్గమనములకు పట్టు కాలము. అర్ధ సంవత్సరము (ఉత్తరాయణము, దక్షిణాయనము)

క. మాసర్త్వయనాబ్దమయోద్భాసిత రూపుఁడయి సృష్టిఁ బ్రళయంబు దగం జేసి పొలుపారు శౌరి. శాంతి. 2-85

6. సూర్యుఁడు దక్షిణోత్తర దిశలకుఁబోవుట.

క. అయన వశంబునఁ దేజో, వియుక్తుఁడై రవి ప్రతాప రహితుఁడగు.. శాంతి. 4-407

అయము సం. వి. అ. పుం.

1. భాగ్యము.

చ. ప్రియ మెసఁగం దగం బిలిచి పెట్టెడు కూడది తెప్పకూడు దక్కయ నయహీనతం దమకు నాపదయైనెడ నిట్టునట్టు నేమియు ననలేని కూడదియు, మేపడియై చను నీవు మా దేసం, బియుఁడవు గావు మాకు ధృతి పెంపఱ నాపద లేదొకింతయున్. ఉద్యో. 2-222

2 మంగళము, శుభము.

అయమహితా. శాంతి 4-6

3. పూర్వజన్మ సుకృతము.

అయ నయశాలి. ఆది. 4-250

అయశ్శంకుఁడు సం. వి. అ. పుం.

కేకయ రాజయి పుట్టినదానవుఁడు. ఆది. 3-80

అయశ్శిరుఁడు సం. వి. స్. పుం.

కేకయ రాజయి పుట్టిన దానవుఁడు. ఆది. 3-80

అయస్సు సం. వి. స్. న.

ఉక్కు, ఇనుము.

ధృతరాష్ట్రుం డిట్టివాఁడు గాఁగల వాఁడని తొల్లి యెఱింగి త్రికాలవేది యైన కృష్ణుం డయోమయంబుగా భీము ప్రతిరూపంబు సేయించి.

స్త్రీ. 1-126; అర. 1-209

అయాచకుఁడు సం. విణ. (అ. ఈ. అ.)

యాచింపనివాఁడు, అడుగనివాఁడు

చ. అడిగిన నిచ్చు కంటెను నయాచకుఁగాఁగ నెఱింగి యిచ్చు టెక్కుడు ఫలమిచ్చు. అను 2-348

అయాచనము సం. వి. అ. న.

యాచింపకుండుట, అడుగకుండుట.

వ. పాండవాగ్రజుండు యాచనా యాచనంబులలో నెయ్యది దానార్హం బగునని యడిగిన నతనికిఁ బితామహుం డిట్లనియె

అను. 2-342

అయిదు దే. (సంఖ్యా వాచకము)

ఐదు.

వ. తన తోఁబుట్టువు లేవురకు నిలువ తావు లయిదిచ్చిన సర్వశాంతి యగు. ఉద్యో. 1-377

అయిదూళ్లు దే. సమ.

పాండవులు సంధిప్రయత్నకాలమున దుర్యోధనుని ఇమ్మని కోరిన గ్రామములు 1. కుశస్థలము, 2. వృకస్థలము, 3. వాసంతి, 4. వారణావతము, 5. ఏదేని యొక్కటి.

వ. కుశస్థలంబును, వృకస్థలంబును, వాసంతియు, వారణావతంబును జాలుఁ గాదేని మఱియు నెందేనియు నొక్కటి యగునట్లుగాఁ దనతోడఁబుట్టువు లేవురకు నిలువ తావు లయిదిచ్చిన సర్వశాంతి యగు. ఉద్యో. 1-377

శ్లో. అవిస్థలం వృకస్థలం మాకన్దీం వారణావతమ్
అవసానం భవత్వత్ర కంచి దేకంచ పంచమమ్.
సం. భా. ఉద్యో. 31-19

శ్లో. అవిస్థలం వృకస్థలం మాకన్దీం వారణావతమ్
అవసానంచ గోవింద కంచి దేవాత్ర పంచమమ్.
సం. భా. ఉద్యో. 71-33

శ్లో. అవిస్థలం వృకస్థలం మాకన్దీం వారణావతమ్
అవసానం మహాబాహో కంచి దేకం చ పంచమమ్.
సం. భా. ఉద్యో. 31-7, 8

సంస్కృత భారతమునఁ జెప్పఁబడిన పై మూఁడు తావులంబట్టి చూడఁగా పాండవులు కోరిన గ్రామములు 1. అవిస్థలము, 2. వృకస్థలము, 3. మాకన్ది, 4. వారణావతము, 5. ఏదేని యొకటి.

ఆంధ్ర మహాభారతమునకు సంస్కృత భారతమునకు ఈ గ్రామనుల పేళ్లయందు భేదము గన్పించుచున్నది. సంస్కృత భారతమునందు గ్రామముల పేళ్లు చెప్పఁబడిన మూఁడు స్థలములలో మొదటి స్థలమునందు మాత్రము ఆంధ్ర భారతమునఁ బేళ్లు చెప్పఁబడియున్నవి. మిగిలిన తావులయందు వివరింపఁబడక.

క. ఇచ్చట బంధులు నీవును, నచ్చెరువడి వినుచునుండ నయిదూళ్లును మా,కిచ్చినను జాలునంటిని. ఉద్యో. 3-11

ఉ. .. తా,నంతన యూళులేవురకు నైదు సుయోధనుఁడిచ్చునొక్కొ
ఉద్యో. 3-101

అనిమాత్రము చెప్పఁబడియున్నది. సంస్కృతభారతములో నెచ్చటఁ జెప్పఁబడియున్నను సమముగానే యున్నది. కాని ఆంధ్ర భారతమున అవిస్థలమునకు మాఱుగా కుశస్థలము, మాకందికి మాఱుగా వాసంతి చెప్పఁబడియున్నవి. కొందరు (సూ-అ) అవిస్థలమే కుశస్థలమనియు ఇంద్రప్రస్థమనియుఁ జెప్పుచున్నారు. ఈ విషయమునకై చూ. కుశస్థలము- ఇంద్రప్రస్థము. మాకంది వాసంతియై నటులఁగూడ నెచ్చటఁ గనఁబడుటలేదు. చూ. వాసంతి.

వావిళ్లవారి సంస్కృత ప్రతిలో మొదటి తావున మాత్రమే (ఉద్యో. 80-19) కుశస్థలము అని ఉంది మిగిలిన రెండు తావుల అవిస్థలము అనియే గలదు. ఇది తెనుఁగు నుండి సంస్కృతమునఁ జేరిన ప్రమాదమై యుండును. అందును వాసంతి లేదు.

అయిన దే. అవ్య. ద్రు. (ఐన)

అను ధాతువు యొక్క చేదర్థకరూపము వికల్పముగాని పఠాంతరముగాని తెల్పును.

క. దయమాలి పోవనేటికిఁ, బ్రయత్నమునఁ బొదువ దైవబలమున మీకుం, బ్రియమెసఁగ బ్రదుకు బ్రదుకం, డయినను జుఱి పోవ రాదె యని చెప్పుటయున్. (ఇది పఠాంతరము) శాంతి. 3-373

చ ...ఇం,క నమరలోకమైన నరకంబయినన్ సరి మాకు నారయన్. కల్యా. 2-285

(వికల్పము)

(విన) అను ధాతువు యొక్క భూతార్థక విశేషణము.

వ. భవత్ప్రసాద భాజనంబులయిన వారికి దుర్లభంబులగు వస్తువులుం గలవే. ద్రోణ. 2-218

అయిపోవు దే. అ. క్రి.

సమగ్రముగా నగు.

చ. అడలున రాజధర్మములయందు జనించె నసూయ నీకు ని,ప్పుడు మును నిస్స్పృహాలుండ వయి పోవఁగఁ గన్నఁగులంబువారు ని,ప్పుడమి నృపాలురున్ బ్రదికి పోదురు. శాంతి. 1-62.

చ. చెవు లవిసెన్ దిశల్ దిరిగె చిత్తము నీఱయిపోయె నాకు నీ,రవ
మున. విరా. 4-177

అయుక్తము సం. విణ. (అ. ఆ. అ.)

1. కూడనిది, తగనిది.

క. ...తనలావున కధికమయిన పనిసేయుట యుక్తమును నపథ్యము
నగు భోజనములు హరించు నాయువు. అను. 5-132

అయుతము సం. వి. అ. న.

పదివేలు.

మ. ...నాగాయుతసామ్యకీర్తిత బలోదగ్రుం. ఉద్యో. 2-172

అయుతానీకుఁడు సం. వి. అ. పుం.

పూరు వంశోద్భవుఁడైన మహాభౌముని పుత్రుఁడు. ఇతని తల్లి ప్రసేన
జిత్తు పుత్రియైన సుపుష్ట (సుయజ్ఞ యని సంస్కృత భారతమున) భార్య.
పృథుశ్రవసుని కొమరితయైన కామ (భాస యని సంస్కృతభారతమున).
ఇతని కుమారుఁడు అక్రోధనుఁడు. ఆది. 4-2

పురుషమేధము కొఱకు పదివేల పురుషులను దెచ్చినవాఁడు గాన వీనికి
అయుతానాయి అని పేరు వచ్చెను.

శ్లో. యం పురుషమేధే పురుషాణా మయుతమానయ,
తత్తస్యాయుతానాయి. సం. భా. ఆది. 63-20

అయుతాయువు సం. వి. ఉ. పుం.

దుర్యోధన పక్షీయుఁడైన యొక క్షత్రియుఁడు. కళింగ దేశీయుఁడు.
శ్రుతాయువు సోదరుఁడు. ఇతని కుమారుఁడు నియుతాయువు.

ఈ అయుతాయువు ద్రోణుని నాలవనాఁటి యుద్ధమున అర్జునునితోఁ బోరి
మరణించెను. ద్రోణ. 3-96

ఇతనికి సంస్కృత భారతంబున అశ్రుతాయువు. అచ్యుతాయువు అను
పేళ్లు గలవు. అయుతాయువు అను పేరు గాన్పింపదు.

సం. భా. ద్రోణ 63-7-74

అయోగ్యము సం. విశే. (అ. ఆ. అ.)

అనర్హము, తగనిది.

చ. అవినయ బుద్ధివై హరికి నర్ఘ్యమయోగ్యమ యంటి నీవు మూర్ఖపు శిశుపాల. సభా. 2-24

అయోగ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అనర్హుఁడు, తగనివాఁడు.

తే. వధమునకు నయోగ్యుం డగు వాని జంపి,తే పరాజితుఁడై తెనీ తెఱఁగు సెపుమ. మౌస. 207

అయోధ్య సం. వి. ఆ. స్త్రీ.

కోసల దేశమునకు రాజధాని. ఉద్యో. 3-314

ఇది సరయూ తీరంబునందున్నది. దీనికి సాకేతమని మఱియొక పేరు గలదు. శ్రీరామచంద్రమూర్తి జన్మస్థలము. ఇప్పుడు Oudh. అయోధ్య అది కాదు. ఆనాటి అయోధ్య సముద్రమున మునిఁగిపోయినది. అయోధ్యా జీవకోటి యంతయు శ్రీరామునితో పరమపదము పొందెను. శత్రువులచే యోధింప శక్యముగానిది అయోధ్య.

అయోనిజ సం. విశే. (అ. ఆ. అ.)

యోని నుండి పుట్టనిది, స్త్రీ గర్భమునుండి రానిది.

వ. ఆ ద్రుపదుండు తనకూఁతు నగ్నికుండ సముద్భవయైన దాని నయోనిజ నగణ్య పుణ్యలావణ్యగుణసమన్విత. ఆది. 7-4

సం. వి. ఆ. స్త్రీ.

ద్రౌపది.

చ. పరమ పతివ్రతన్ సభఁ దపస్వినిఁ బాండవ ధర్మపత్ని ధర్మరత నయోనిజం బ్రకృతి మానవ భామినిగాఁ దలంచి...

సభా. 2-255

అయోనిజాతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

యోని నుండి పుట్టనివాఁడు.

వ. పలు యోనిజాతులు నయోనిజాతులును లోనుగా సద్ద్విజులును రాజవరులు నగుట గన్నదిగాదె కావున మునివరుల నృపవరుల

వలనం గలిగిన జన్మంబులెల్లను బీజప్రధానంబులై యతిశయిల్లు.
అను. 2-28

అయోనిజుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

యోని నుండి పుట్టనివాఁడు.

క. కృపుఁడును గురుఁడు నయోనిజు, లపరిమిత భుజబలాఢ్యులు.
ఉద్యో. 3-210

అయోమయము సం. విశ. (అ. ఈ. అ.)

ఇనుముతోఁ జేయఁబడినది.

వ. త్రికాలవేదియైన కృష్ణుం డయోమయంబుగా భీమ ప్రతిరూపంబు సేయించి.
స్త్రీ. 1-129

అయ్య దే. వి.

(సం. ఆర్యః.ప్రా. అయ్య ఓ, అజ్జపా, అయ్యో, తణయన్ అను వికృతిని అని శబ్దసామ్యమునుబట్టి చెప్పుదురు. అట్లైన తెలుఁగువారికి అమ్మ అయ్య లిర్వురు లేరేమో.) కన్న తండ్రి, జనకుఁడు.

సీ. ...మంత్రులాఁ,తనిఁజూపి యతని నందనుని రాజ్యమునకు బట్టము గట్టికొని రక్కమారుండు, దమయయ్య చేటు చిత్తమునఁదలఁచి.
అశ్వ. 1-18

క. మా యయ్యకుఁ బాయక పని,సేయుచు దీవించి ప్రియముసేయుచు నుండున్, మీ యయ్య.
ఆది. 8-137

వ. మాతలియు నర్జునుం జూచి... మహేంద్రుండు మీ యయ్య భవద్దర్శనం బపేక్షించి నిన్ను నమరావతికి రాఁబనిచె. అర. 1-346

2. తండ్రి వరుసవాఁడు, పెదతండ్రి, పినతండ్రి.

క. మీ యయ్య మీరు వనవా,సాయాసము నిస్తరించి యభ్యుదయమునన్, డాయుట విని ముదితాత్ముం,డై యిట పుత్తెంచె నన్ను నను మీ మొదలన్.
ఉద్యో. 1-261

3. వాత్సల్యమును దెలుపును.

తే. అయ్య నేము నీ పితరులము. అర. 2-322.

తే. కాని తెరువునఁ బోయినఁ గలుగునయ్య, బ్రదుకుచవి యెంత్రయైన నపథ్యములకు, వేడ్కసేయుదురయ్య వివేకులెవ్వి, తమున వాబుద్ధి వినవయ్య తమక మ్ముడిగి. విరా. 2-78

4. పూజ్యతను దెలుపును.

వ. అయ్యా, నీవు బ్రాహ్మణుఁడవు భృగువంశ సముత్పన్నుండవు. ఆది. 1-158

5. పురుషు నుద్దేశించిన ప్రార్థనమందు క్రియలపై ననుప్రయుక్తమగును.

ఆ. తండ్రి, నీకు నాకు దయతోడ నిచ్చిన, వరము చిత్తగించి వలయు తెఱఁగు, సమయ సముచితముగ సమకట్టుమయ్య యీ, రాకుమారు లవిధిఁబోకయుండ. విరా. 1-181

తే. నెయ్య మొనరంగ నెఱిఁగింపు మయ్య మాకు. ఆది. 8-224

6. పురుషుల నుద్దేశించి పలుకునపుడు అనుప్రయుక్తమగును.

చ. ...పోకడ మాలిన వారమయ్య యిద్దురిత శరీరముం దినఁగ దోసము మాకని వార లొల్లమిన్. శాంతి. 3-505

చ. ...అయ్యనఘుల పైతృకంబయిన యంశము మిన్నక వజ్రపాణికైనను గొనఁబోలునయ్య, కురునందన. ఆది. 8-86

7. ప్రశ్నార్థకమును దెల్పును.

ఆ. విను మసత్య లోభమున సిరియగునె యాఁ, కొని ముసిండి దినినఁ గ్రొవ్వు లావుఁ, గలుగునయ్య శకుని కర్ణ దుశ్శాసన, మంత్రితంబు గార్యతంత్ర మగునె. (ఇచట కాక్వర్థము) ఉద్యో. 3-383

ఆ. ...పుత్రవరులఁ, దగిలి కాచునట్టి తల్లి సర్పములకు. నేల యలిగి శాపమిచ్చెనయ్య. స్త్రీ. 1-170; అర. 2-148

8. పరిహాసమును దెల్పును.

క. వీరెవ్వరయ్య ద్రుపద మహారాజులె యట్లు కృపణులయి పట్టువడన్, వీరికి వలసెనె యహహా మహారాజ్య మదాంధకారమది వాసెనొకో. ఆది. 8-90

అయ్యది సర్వ. (ఆ + అది)

ఆయది.

ఉ. ...నాకు నింతయును నేర్పడఁగా నెఱిఁగింపుఁ డున్నరూ, పయ్యది నాపుడున్. విరా. 1-190

అయ్యము దే. వి.

ఆయన, ఆమె

చ. అయ్యమయుఁ బుణ్యుఁడు గృష్ణుఁడు కార్యపాదముత్, పతికెడు వార లిట్లు దెగఁ బాటిరి. ఉద్యో. 4-22

అయ్యయి సర్వ.

అయ్యై — ఆయా.

ఉ. ఆయ్యయిచోటుల నాచరింపరే. అను. 2-394

సీ. అయ్యయిబంధుల నందునందు, నందును నిలుచు నట్లొందు గనియ మించి. మౌస. 193

అయ్యు అవ్య. ద్రు.

1. ఐయియు, ఆయినప్పటికిని.

వ. అమ్మని వచనం బమోఘంబు గావున నీవు సర్వజ్ఞుఁడ డయ్యు మాలో నగ్రపూజ్యుఁడ వని యొడంబఱచి. శల్య. 2-195

క. అనఘా, యీ యజ్ఞము విధి, సనాథ ఋత్విక్ప్రయోగ సంపూర్ణం బయ్యును గడచననేరదు నడు,మన యుడుగును భూసురోత్తమ నిమిత్తమునన్. ఆది. 2-207

2. అయి.

ఉ. ....ధర్మని,స్తారకమయ్యు సత్య శుభదాయకమయ్యును దైవ ముండెడున్. ఉద్యో. 3-278

సీ. చక్రధరుండయ్యు జలరుహ నాభుండు, గాండీవధరుఁ డయ్యుఁ గాండవుండు, నఱది రవ్వనమున నుభయ పార్శ్వంబుల. ఆది. 8-261

అయ్యై సర్వ. అయ్యాయి, ఆయా

వ. ...వారి వారికి నయ్యై వేషంబుల కనుగుణంబులగు నంటాభరణ

మాశాఖ్యాద్యుపకరణంబులు సన్నిహితంబులయినం జూచి సంతసిల్లి
విరా. 1-184

క. అర్ఘ్య కర్మంబుల దెస, నెయ్యం బల్లదార. అను. 1-208

అరక్షణము సం. వి. అ. న.

కాపాడకుండుట.

సీ. శరణాగత,కారక్షణమును నధృతాశిరతియు. ద్రోణ. 1—221

అరగతి

సందేహము, జంకు.

చ. నరువకుఁ బూని పల్కుటి వినం జవిమాలిన దొడ్డపల్కులే, నరగతి
లేక బెట్టడరినప్పుడు సూడుము వన్ను నాతనిన్. కర్ణ. 2-28

అరణము వై. వి. (సం-హారణమ్)

1. వివాహకాలమందు వధూవరుల కిచ్చు ధనాదికము.

వ. సౌభద్రునకు భద్రసామజ సప్తశతియును లోకోత్తరతురంగ దశ
సహస్రంబును సలక్షణ గోపంచలక్షయు రథంబులు రెండువేలును
దాసదాసీజనము లక్షయు మఱియు నానా ప్రకారంబులగు ధనం
బులు నరణంబిచ్చె. విరా. 8-403

సీ. ...అగణ్య మహావస్తు, వాహనంబులు గొని వాసుదేవుఁ డనుజకు
నరణ మీ నర్థితోఁ జనుదెంచె. ఆది. 8-215

అరణి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. స్త్రీ.

త్రచ్చి నిప్పు పుట్టించెడు కొయ్య.

ఆ. అరణి నగ్ని వోలెను కరణి దేవకియందు, విప్రకర్మ యజ్ఞ వేద
గుప్తికై జనించె నెవ్వఁ డవ్వసుదేవ నందనుఁ భజింతు నేకతా
నిరూఢి. శాంతి. 2-28

అరణ్యము సం. వి. అ. న.

అడవి.

ప్రేతభూమి పరిసరారణ్యంబునందు. విరా. 1-161

అరణ్యవాసి సం. వి. న్. పుం.

వానప్రస్థుఁడు.

తే. ...ఏమి, వ్రతము ఫలిపినఁ శాపనిర్హరణ మగుటఁ, బుణ్యగతి కల్మి దప్పు దరణ్యవాసికి. అను. 5-22

అరతి సం. వి. ఇ. స్త్రీ.

ప్రియము లేమి.

తే. రతియు నరతియుఁ బవనంబు గతియు నుడిపి, ధారణా నిశ్చలుం డయి తన్నుఁ దాన, కనుచునుండెడి యోగి. శాంతి. 5-592

అరత్ని సం. వి. ఇ. పుం.

మోఁచేయి మొదలు చిటికెనవ్రేలి చివరవఱకు నుండు కొలఁత, మూర.

క. పదరత్ని ధనుర్ధరుఁ డై,య్యెడ నజితుఁడు గాన. ఆది. 7-15

అరదము వై. వి. (సం. రథః. త. ఇరదము)

రథము, తేరు.

క. శరములు శరాసనము న,య్యరదముపై డిగ్గ విడిచి యతిరథస మునన్, ధరణికి లంఘించి. విరా. 4-72

అరము సం. వి. అ. పుం. న.

1. బండికంటి యాకు.

వ. ద్వాదశార చక్రంబుం బరివర్తించుచున్న వారి నార్వుర గుమా రుల. చూ. అంచు. ఆది. 1-108

2. కోణము.

మాలిని. అసురదళన లీలా వ్యాప్తి దీప్తార శోచి,ర్లసిత. భీష్మ. 2-410

అరయవచ్చు దే. స. క్రి.

విచారించు.

తే. అరయ వచ్చినఁ దనమేను నెరవ తనకు, నొండు రూపులు దక్కఁ గ్రాక యునికి యరుదె. స్త్రీ. 1-33

అరయు (అరయు) దే. స. క్రి. (క్రి. అరయు. త. అరాయ్)

1. విచారించు, ఆలోచించు.

తే. తెనుఁగు భాస వినిర్మింప దివురటరయ, భవ్య పురుషార్థ తరు

పక్వఫలము గాదే. విరా. 1-18

2. పరిశీలించు.

క. వెనుc బోడవుc బలువు సొంపు,మ్మును గలయది దీన నెల్ల పురుషులకుc బ్రయోజన మొకcడు లేదు నేరం,బనc జూడcగ నరయ నెక్క సమకట్టంగన్. విరా. 1-165

3. పరామర్శించు.

ఆ. అకట యాcడుకూయి నాలకూయును లాcతి, వారికైన నరయ వలయు ననిన, నన్నుc గీచకుండు దన్నంగ నెట్టులు, నూడనేర్చె ధర్మసూనుc డపుడు. విరా. 2-177

4. పరీక్షించు.

చ. అనుడు విషణ్ణమైన హృదయంబున గారవ మొంద నైపుణంబున నుచితంబుమై నరసి పొచ్చెము లేమిc దదీయ నేవc గైకొనుటకు నిశ్చయించి తన కూcతు విరాటుcడు పిల్వcబుచ్చె న,ర్తనమునకై బృహన్నలకుc దత్పరతం దగ నప్పగింపcగన్. విరా. 1-248

5. వెదకు, అన్వేషించు.

క. దేవర యానతిc బాండవు, లేవురు ద్రౌపదియు నున్న యెడయే మరయంగా వెదలి. విరా. 3-80

ఆ. పరcగు పొదరు పొదరు పల్లంబు పల్లంబు, మ్రాను మ్రాను దుర్గమంపుcజోటు, దొనదొనగుహ యాదిగాcగ నెందు నరసియరసి. విరా. 3-82

6. చూచు, వీక్షించు.

మ. బలియుండా సొబగుండు భావభవ దర్పభ్రాంతుcడై వచ్చి ని,శ్చల సర్వాంగతనున్న నన్నరసి నీ చందంబుగాకున్న నా,కులతం బొందెడు. విరా. 2-281

7. ఏలు, పోషించు, కూడుగడ్డ యిచ్చి భరించు.

క. నీచము లయ్యెడు పనులకు, నా చాలమి యెఱిcగి మన్ననకుc బాత్రముగా, నీ చిత్తంబునc గైకొని, యాచారము దప్పకుండ

నరయుము నన్నున్. విరా. 1-318

తే. శత్రుశిబికయును నరి షష్ఠభాగ, మాహరించుటయును భృత్యు నరయుటయును. అను. 5-11

శ్లో. భృత్యానాం భరణం ధర్మః కృతే కర్మణ్యమోఘతా. సం. భా. అను. 208-128

8. కనిపెట్టు, జాగ్రత్తతోఁ జూచు.

తే. ఎప్పు డెయ్యెడ నేమిట నెట్టు లరయ, వలసె నెమ్మెయి నారయు మంసి దన్ని, వొచ్చియైనను నేమఱ కిచ్చఁ దలఁచి, తడమి నాచేత దీవన వడయుమమ్మ. విరా. 2-214

9. రక్షించు, కాపాడు, పాలించు.

క. రమ్మింద్ర పదవి నేకొని, మమ్మెల్లను నరయుమనిన మానవపతి నా, కమ్మహిమకుఁ దగు మాహాత్మ్యమ్ము గలదె నన్ను నేలా యలఁచెద రనినన్. ఉద్యో. 1-145, అర. 4-391

ఆ. కొడుకుఁబోలె నరయ గురుఁబోలెఁ గొలువంగ, నగ్నిఁబోలె నిష్ట నర్చితుఁడుగఁ, జేయవలయు విప్రు, అను. 1-160

శ్లో. పుత్రవచ్చైవ తే రక్ష్యా ఉపాస్యా గురువచ్చ తే, అగ్నివచ్చోపచార్యా వై బ్రాహ్మణాః కురుసత్తమ. సం. భా. అను.

10. ప్రతీక్షించు, నిరీక్షించు.

సీ. ...అర్కుని యుత్తరాయణము వచ్చు నంతకు దరసికొని యుండి నా కడ కరుగుదెమ్ము. అను. 5-442

11. తెలియు.

చ. కమఁగొని యప్డు గ్రొత్తయగు కౌతుకవృత్తి మునింగి వల్లటిల్లిన ధృతితో గ్రమం బరయలేని మనంబు చలింప విరా. 2-247

12. ఊహించు.

చ. పరి నమదెంచి గోగణముఁ బట్టి రనన్ విని పిన్నగాన మీఁ, దర యక రాజనందనుఁ డహంకృతి మైఁ బఱతెంచి సైన్య వి,స్ఫుర

అమ్మఁ జూచి భీతిఁ దవులుద్ది ధరణిం గినఁ గాలుఁద్రొచ్చె. విరా. 4-78.

13. యోగక్షేమములు విచారించు.

క. చూపుటయు నగ్గలంబగు, వేపునఁ గిమ్మీర వైరి యేన కలఁచెదన్, రూపు సెడఁగ నిమ్మెనలను, భూపతి నరయంగ నీవ పొమ్మని యెం నృపా. కర్ణ. 3-27

14. ప్రోగుచేయు.

ఆ. సాంగవేద వేదియగు పురోహితుఁ డెవ్వ, నగర మెలఁగఁ వలయుఁ దగవుఁ గృపయుఁ, జిక్కటియును గలుగు సచివు నప్పనములు, నరులు నరయ బనుచు వది విభుండు. శాంతి. 2-298

అరవాయి దే. వి.

వెనుదీయుట, శంక, బెంకు.

క. ఈ యెడ ననుఁగని వారణ, సేయుడు నిఠఁ డగ్గమైన చిచ్చుల పిడుగై, పోయి పయింబడు నీ వర, వాయించుకలేక పఱపవలయు రథంబున్. విరా. 5-14.

తే. ఇవ్విధంబున గురుసుతుఁ డేపు మిగిలి, చనఁగ, గృపుడును గృత వర్మయును దలిర్చు, కడక పతనితోడ నడచిరిగాని వారి, పఱన నించుకయును నరవాయి లేదు. సౌప్తి. 1-140

అరవాయిగొను దే. అ. క్రి.

1. వెనుదీయు.

వ. ఇట్లిరువాఁగు నరవాయి గొనక పెనంగుచుండ. విరా. 3-170

2. శంకనొందు, సందేహించు.

క. కురు సైన్యము నిస్సారం, బరయఁగ మనబలము లెల్ల నతి దృఢ ములు నీ, వరవాయి గొనక నడపుము, ధరణీశ్వర సేన మొగము దైవము నీకున్. ఉద్యో. 4-111

3. బెంకు, భయపడు.

వ. ...పాండవాగ్రజుండు ధృష్టద్యుమ్ముం గనుంగొని గురుని పురో భాగంబునఁ గౌరవసేన భీమసేనుండు దాఁకి తెరల్చుచున్నాఁడు.

సీ. .....నీవక్కుఁటెంకసంభవు సంరంభంబు మాన్పుము తద్వినాశం బాచ
రించుటకయి యనలంబున జనియించినవాఁడవు. శిఖండి ప్రముఖ
పాంచాల కుమారులంగొని యరవాయిగొనక యడరుమని పలికె.
ద్రోణ. 5-265

అరవిందగంధి సం. వి. ఈ. స్త్రీ.

స్త్రీ.

ఉ. అయ్యరవిందగంధి కులమేమి చరిత్రము చంద మెట్లు. విరా, 2-40

అరవిందనాభుఁడు సం. వి. అ. పుం.

శ్రీకృష్ణుఁడు.

వ. కొలువు వారెల్ల నత్యుత్సుకులై యెదురుచూడ రథోత్తమంబు
నవతరించి యరవిందనాభుండు. ఉద్యో. 3-247

అరవిందభవుఁడు సం. వి. అ. పుం.

బ్రహ్మ.

చ. ...నరుండు సిద్ధుఁడై, వినుతికి నెక్కుఁ బొందు నరవిందభవాం
తికవాససంపదన్. అను. 2-89

అరవిందము సం. వి. అ. న.

పద్మము.

అరవిందభవుఁడు నమరులుఁ జనుదెంచి ప్రార్థించి. అను. 4-483

అరవిరి దే. వి.

సగము వికసించిన పువ్వు.

సీ. అరవిరి నెత్తావి నడరించుచున్నిద్ర, విటపీటి సౌరభ వితతివోదలం.
ఉద్యో. 2-112

అరశోచి సం. వి. ఇ. పుం.

చక్రము.

(అరము = చక్రపుటాకు, అరములయొక్క ప్రకాశము గలది అరశోచి-
చక్రము)

మాలిని, అసురదళన లీలావ్యాప్తి దీప్తారశోచిర్లసిత పరశు గాఢా
లంకృత. భీష్మ. 2-419

అరసావు దే. వి.

సగము చచ్చుట, మూర్ఛ (అర + చావు)

చ. ...అతండు నీ మఱం,దికి నరసా వొనర్చె ఘనతీవ్ర సముజ్జ్వల మార్గణంబులన్. ద్రోణ. 5-178

అరాజకత్వము సం. వి. అ. న.

రాజు లేకపోవుట.

ఆ. ...అరాజకత్వ దోషజాతమైన దురిత బాహుళ్యంబు, గుతిలపెట్ట భూమి యతలమునకుఁ, బోవ. శాంతి. 2-89

అరాజకము సం. విణ. (అ. జీకా. అ.)

రాజులేనిది.

వ. ...అరాజకంబయిన రాజ్యం బకలంకంబుగాఁ బ్రతిపాలించుచున్న కొడుకు నఖిల ధర్మవిదు గాంగేయుం జూచి సత్యవతి యిట్లనియె. ఆది. 4-217

అరాతి సం. వి. ఇ. పుం.

శత్రువు

సీ. ...దుర్దమారాతి, మర్దన చాతుర్య మహితభుజుఁడు. విరా. 3-162

అరాతితనము మిశ్ర. వి.

శాత్రవము, శత్రుత్వము.

క. నెట్టన సభలో నేర్పార, కట్టెదుర నరాతితనము గాకెంతయు వా,రెట్టి తులువలో ద్రౌపది, నట్టు పఱిచెదిదె, జ్ఞాన మాడఁదె యెందున్. ఉద్యో. 1-344

అరాళము సం. విణ. (అ. ఆ. అ.)

1. వలయములుగా (చుట్లు చుట్లుగా) ప్రసరించు- అలలు అలలుగా ప్రసరించునది- కుదురుగా నిలబడక ప్రసరించునది.

ఉ. ...వచ,శ్రీలలితుండు వచ్చి నిలిచెన్ హరినీలవినీలవిగ్రహో, రాళ రుచుల్ వెలుంగఁగఁ బరాశరసూనుఁడు తల్లి ముందటన్.

(ఆరాః వేష్టనాని సంత్యస్యేత్యరాళం) ఆది. 4-239

శ్లో. అరాళం వృజినం జిహ్మమూర్మిమత్కుఞ్చితం నతమ్
అవిద్ధం కుటిలం భుగ్నం వేల్లితం వక్రమిత్యపి. అ. కో.

2. వంకరయైనది.

తరలము. ...లసన్మహోత్పలపత్త్రనేత్ర యరాళకుంతలవిభాసిని.
ఆది. 7-19

శ్లో. సుభగా దర్శనీయాంగి స్వసితాయతలోచనా
శ్యామా పద్మపలాశాక్షీ నీలకుంచితమూర్ధజా, సంభా. ఆది. 68-45
(ఇచ్చట పాఠాంతరము 'మదాలి కుంతల' అయుక్తము)

అరి[1] (క. త. అరి.)

కవ్వము, పన్ను.

క. అరి యని విప్రులచేతను, ధరణీశులు రూకయును మొదలుగాఁ గొన
రెవ్వరును. ఆది. 6-268

క. అరి యాఱవ పాలు గొనుచుఁ, గరుణ గలిగి ప్రజలఁ దండ్రిగతి
మధ్యస్థాం,చరణంబునఁ బాలించుట పరమపదముఁ జేర్పు విడుచు
భయ సంశయముల్. (చూ. అప్పనము).
శాంతి. 1-176; శాంతి. 2-298

అరి[2] దే. వి.

అల్లెత్రాడు, నారి, మౌర్వి.

గీ. అరిబలంబుపై నొక్క దివ్యాస్త్రమేయఁ, దఱచి యరిఁబోసి తిరిగి
యుదగ్రవృత్తిఁ, గవిసి. భీష్మ. 8-386

అరి[3] మతుబర్థకము.

కలది, కలవాఁడు అను నర్థమున వచ్చును.

చ. వెరవరి గాక వీఁడు కురువీరులకుం బొదసూపువాఁడె.
(వెరవు + అరి) విరా. 4-91

తే. ...తియ్యఁ,పండు వెస వాఁచికొనిన నేర్పరియుఁ బోలె.
(నేర్పు + అరి) ద్రోణ. 5-248

అరి[4] సం. వి. ఇ. పుం.

1. శత్రువు.

వ. నీకుం బోలిన భంగి రహస్య భంగంబు గాకుండ పరిభంగంబు సేయుము. హరి. 2-208

2. చక్రము (అరములు గలది) చక్రాయుధము.
మాలిని. స్ఫురదరి దృఢశూల మ్యాప్తి సంశ స్త్రహస్తా అను. 4-451

అరిందముఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. శత్రువుల నణఁచువాఁడు.
క. క్షత్రియులము పాండుప్రియ, పుత్రులఁ మేనగ్రజుండ భూనుతులు మురు,త్సుత్రార్జున యమము లమల చ,రిత్రులు నలువురను వీరరిందమ లెందున్. ఆది. 7-286

2. కామాద్యరిషడ్వర్గమును గెలుచువాఁడు.
క. తక్షకుఁడను పన్నగుఁడు ప,రీక్షిత్తుఁ గఱచునెలె నేఁ డరిందము నతనిన్, రక్షింపఁగ బోయెద. ఆది. 2-188

అరిబోఁయు దే. స. క్రి. (√అరి)

నఱకుముచేయు, వారి బిగించు, ఎక్కుపెట్టు.
సీ. .. దర్పంబున శిరము ద్రుంచు,టకు సరమరిఁ బోయుటయుఁ గృత వర్మ రెం,డమ్ముల విల్లు నయ్యమ్ముఁ దునిమె. ద్రోణ. 1-169

అరికట్టు దే. స. క్రి.

1. (దారులు) కట్టు, అడ్డగించు, నిరోధించు.
మ. వడి నడ్డం బరికట్టె నెట్టన హరి వ్రాతంబు వెన్ ద్రిమ్మఁకుఁ న్. అర. 7-99

2. చుట్టుకొను, పరివేష్టించు.
తే. అతని ముఖ గహ్వరంబుల నద్భుతముగ, నుగ్రదహన శిఖావళు లుద్భవించి, వేల్పు మూఁకల నరికట్టి వేల్వఁ దొడఁగె, నంత నెంతయు సంభ్రాంతు లగుచు సురలు. అర. 5-218

అరిగాఁపు దే. వి. (√అరి[1])

పన్ను చెల్లించువాఁడు, కప్పము చెల్లించు సామంతుఁడు.
సీ వైదేహ పాంచాలాది వసుధేశు లెవ్వని, కడిమి సొంపున నరిగాఁపు లైరి -ఆ- యట్టి కర్ణు డీల్గెనట్టె. కర్ణ. 1-211

సీ. పరువడి దక్షిణ పశ్చిమోత్తర పూర్వ, దేశస్థులయిన మహీశులెల్ల,
తే- నీక యరి గాఁపులై రిద్ధు. అర. 5-345

అరిగొను దే. స. క్రి.

పన్ను దీసికొను, కప్పము పుచ్చుకొను.

మహీపతుల చేత నరిగొని. సభా. 1-227

నీలుచేత నరిగొని. సభా. 1-260

క. పరుసధనము మెయి నరిగొనఁ, జొరఁ దగదది పొదుఁగఁగోయు
చొప్పగు. శాంతి. 2-299

అరిత్వము సం. వి. అ. న.

శత్రుత్వము.

క. అరిత్వము దొలంగి మైత్రి యలవఱుపు మదిన్. శాంతి. 3-205

అరిది దే. విశే. (క. అరిదు, అరుదు. త- అరిదు)

1. అసాధారణము, అపూర్వము, అపురూపమయినది.

చ. అరిది తపోవిభూతి నమరారుల బాధలు వొందకుండఁగా నురగుల
నెల్లఁ గాచిన మహోరగ నాయకుఁడు. ఆది. 1-105

క. అరిది విలుకాని యుజ్జ్వల, శర మొక్కని నొంచుఁ దప్పి చనినం
జను. ఉద్యో. 2-36

2. అద్భుతము, ఆశ్చర్యకరము.

తే. నెరయు కినుకఁ బెన్వెడఁదయై నిప్పులురులు, కన్నుఁగవ శల్యుఁ
జూచిన నన్న యునికి, నతఁడు నీఱు గాకుండుట యరిదియయ్యె,
మాకుఁ జూడంగ నప్పుడు మనుజనాథ... శల్య. 1-280

శ్లో. నిరీక్షితోఽసౌ నరదేవ రాజ్ఞా పూతాత్మనా నిర్హృతకల్మషేణ,
ఆసీన్నయద్భస్మ సాన్మద్రరాజ స్తదద్భుతం మే ప్రతిభాతి రాజన్.
సం. భా. శల్య. 17-40 (వావిళ్ల)

మిక్కిలి సాహసమైనది.

ఆ. రాజుఁ గూల్చి జయము దేజంబుఁ బొందిన, యత్యుదగ్ర విభవు

లైన యరుల, శిబిర మాక్రమింపఁ జిత్తంబులందుఁ డ్రెంపొదవి
మువ్వురట్లు గదియుఁ టరిది.   సౌప్తి. 1-98

4. అశక్యము.

క. మును మమ్ముఁ బొగడి పదపడి, యని వారల గెలువ నరిదియని
పొత్తుగఁ జెప్పిన మాటకు నే నొడఁబడ, విను సంజయ పక్షపాత
వృత్తి విడువుమీ.   ఉద్యో. 1-322

క. విను మంత్ర భేదమున వచ్చిన కీడున కనఘ శాంతిసేయ టరిది
గావున మంత్రులతో మంత్రావననియమం బూఁది చెప్పవలయుం
జుమ్మీ.   ఆశ్ర. 1-69

శ్లో. మంత్ర భేదే హి యే దోషా భవంతి పృథివీభృతామ్.
న తే శక్యాస్సమాధాతుం కథంచిదితి మే మతిః
దోషాం శ్చ మంత్రభేదస్య బ్రూయాస్తం మంత్రమండలే.
సం. భా. ఆశ్ర. 5-24; 25

5. దుస్సహము.

క. గురుపుత్రుఁడు తేజోనిధి, సురాసురులకైనఁ దేటి చూడ నరిది
సంగరమున నీతని.   విరా. 5-8

6. దుష్కరము.

క. జన రహితంబగు వనమున, ననుజన్ములు ద్రుపద భూవరాత్మజ
యును నీవును నింత కాల మలయక, యునికి కడున్ దుష్కరము
మహోదాత్తమతీ.

ఆ. దానికంటె నరిది తలపోయ నజ్ఞాత, వాస ముజ్జ్వలాంగ భాసమాను.
లైన మీకు.   ఉద్యో. 1-105, 106

క. బ్రదుకును జావును సుఖదుఃఖదములుగా జంతుకోటి గరుణా
మూర్తీ, మదిఁ దలఁచుఁ బ్రాణ లాభము, వసలు టరిదిగాన
యట్టివారి నడిగితిన్.   అను. 4-313

శ్లో. దుఃఖం ప్రాణపరిత్యాగః పురుషాణాం మహామృతే,
జానాసి త్వం మహా ప్రాజ్ఞ ప్రాణదానం సుదుష్కరమ్.
సం. భా. అను. 117-2

7. దుష్ప్రాపత్వము.

క. పాండవాగ్రజా తెలవల తెలం గెలింగితి వారి రక్షించుటయు నిట్టరిదియై యుండు. అను. 2-217

8. దుర్లభము.

క. తోడు దొనరేని యప్పటి, క్రీడి కోలఁది యట్టి దధిప కినియక వినుమేఁ, దోశ్రైదా నెదురుట గడుఁ, గీడు వలవదుడుగవయ్యా గెలుపరిధి సుమా. ఉద్యో. 3-340

9. అసంభవము.

అ. లావు గలిగి మొక్కలమ్మునఁ గీచకా,రాతి నొచ్చి ధార్తరాష్ట్రి వెరవు, వలన నొచ్చుచున్నవాఁడు గావున ధర్మ, సంగరమున నరిది జయము గొనుట.

వ. అన్యాయంబునం జంపువాఁడు. శల్య. 2-270, 271

శ్లో. భీమసేనస్తు ధర్మేణ యుధ్యమానో న జేష్యతి,
అన్యాయేన తు యుధ్యన్వై హన్యాదేవ సుయోధనమ్.
సం. భా. శల్య. 59-4

క. కను టరిది యొుండు మెయి విష్ణుని భక్తిం గనుము నీవు సువ్రత యద్దేవుని వినుము భక్తవత్సలుఁ, డను నామము గలిమి దృశ్యుఁ డగు భక్తులకున్. అను. 4-376

అరియుఁబెట్టు దే. క్రి.

కప్పము చెల్లించు.

తే. సఖ్య సంబంధములఁ జేసి చక్రధరుఁడు, ద్రుపదుడును దక్కఁ దక్కిన నృపతులెల్ల, నరియుఁ బెట్టని వారులే రఖిల జలధి, వలయిత క్షోణిలోఁ బాండవులకుఁ బ్రీతి. సభా. 2-106

అరివెట్టు దే. క్రి.

కప్పము చెల్లించు.

క. ...ధర్మజుఁడు నిరంతర ధర్మశీలుఁ డాతని కరివెట్టుము రమ్మా ప్రీతి నమ్మఖమునకున్. సభా. 1-233

అరివోయు దే. స. క్రి.

సజ్యముచేయు, ఎక్కుపెట్టు.

అప్పార్థుఁ డాగ్నేయాస్త్రం బరివోసి. కర్ణ. 3-287

(అరిఁబోయు- అని కొన్ని ప్రతులు)

అరిషడ్వర్గము సం. వి. సమ. అ. పుం.

అంతశ్శత్రువుల యాఱింటి సమూహము. అవి : 1. కామము, 2. క్రోధము 3. లోభము 4. మోహము 5. మదము 6. మాత్సర్యము

అరిషడ్వర్గము నేమిట నుదయించు. శాంతి. 3-410

అరిష్ట సం. వి. ఆ. స్త్రీ.

హంసుఁ డను గంధర్వ విభుని తల్లి - ఆ హంసుఁడే ధృతరాష్ట్రుఁడై పుట్టెను.

వ. అరిష్టా పుత్రుండయిన హంసుఁ డను గంధర్వవిభుండు ధృతరాష్ట్రుండై పుట్టె. ఆది. 3-80

ఈమె దక్షుని కూఁతురు, కశ్యపుని భార్య- హాహాహూహ్వాది గంధర్వులును, అలంబుసా ద్యప్సరసలును ఈమెకు జన్మించిరి.సం. భా. ఆది.66-46

అరిష్టనేమి సం. వి. ఇ. పుం.

1. సగరునకు ధర్మప్రకార ముపదేశించిన ఒక ముని.

ఆ. విను మరిష్టనేమి యనుముని నడిగె నీ, యడిగినట్ల సగరుఁడు.

శాంతి. 5-460

2. కశ్యపుఁడు, కుమారస్వామి భార్యయైన దేవసేనకు తండ్రి, మరీచికి పుత్రుఁడు.

వ. అయ్యా, నే నరిష్టనేమి యను ప్రజాపతి కూఁతుర దేవసేన యను దాన, దైత్యసేన చెలియల. అర. 7-182

శ్లో. మరీచేః కశ్యపః పుత్ర స్తస్య ద్వే నామనీ స్మృతే.

అరిష్టనేమి రిత్యేకే కశ్యపే త్యపరే విదుః.

సం. భా. శాంతి. 207-8

అరిష్టము సం. వి. అ. న.

1. కీడు, అశుభము.

ఉ. ...వారు బాహుబల ధీబల దైవబలంబు లొప్ప వ్యర్థిల్లుదు రమ్మహాత్ముల కరిష్టము లేమిట నెందు నేల వాటిల్లెడు. విరా. 3-99

ఆ. ఆ ధృష్టద్యుమ్ను దర్శనంబు దనకు నరిష్టం బగుటయు నగ్గురుం డొక్కింత విన్ననై యతని దిక్కు దేటి చూడంజాలక. ద్రోణ. 1-234

2. మరణ చిహ్నము, మరణ సూచకము.

వ. అని చెప్పి మఱియు నిట్లను నరిష్టంబుల తెఱం గెఱుంగవలయుం గావున నెఱింగించెద నాకర్ణింపుము.

సీ. ధ్రువ మండలమున నరుంధతిఁ గనుశక్తి, గంటికిఁ గలుగంగఁ గానకున్న, ముక్కున వలపటఁ జెక్క వాసిన యట్లు, దోఁచినఁ బూర్ణచంద్రుఁడు మలినుఁడై కానవచ్చిన నాయువు సంవత్సరంబున గడచను. శాంతి. 6-125; 126

అరిష్టుఁడు సం. వి. అ. పుం.

కృపాచార్యుని రథ రక్షకుఁడు.

ఇతఁడు అర్జునునిచే ఉత్తర గోగ్రహణ కాలమునఁ జంపబడెను. విరా. 5-148

అరిహుఁడు సం. వి. అ. పుం.

1. పూరు వంశీయుఁడైన క్షత్రియుఁడు, అవాచీనుని కుమారుఁడు.

ఇతని తల్లి విదర్భరాజపుత్రియైన మర్యాద. ఇతని భార్య అంగి. ఇతని కుమారుఁడు మహాభౌముఁడు. ఆది. 4-2

ఆంధ్ర భారతమునఁ గొన్ని ప్రతులయం దీ విషయము కుండలీకరణమునఁ గలదు. దీనికి సంస్కృతమున మూలము గానవచ్చుచున్నది. కాన కుండలీకరణ మనవసరము.

శ్లో. అవరాచీనస్తు ఖలు వైదర్భీం ప్రాప్య భారా ముపయేమే మర్యాదాం నామ, తస్యా మస్య జజ్ఞేఽరిహః. అరిహః ఖల్వాంగీ ముపయేమే.

తస్యామపత్యజజ్ఞే మహాభౌమః.   సం భా. ఆది 63-17, 18
అవాచీనుఁడే అపరాచీనుఁడు

అరుంధతి సం. వి. ఇ. స్త్రీ.

వసిష్ఠుని భార్య.

అరుంధతి కర్దమ ప్రజాపతి పుత్రి. ఆమె తల్లి స్వయంభువుమను పుత్రియైన దేవహూతి. ఆమె సోదరీలు 1) మరీచి భార్య 'కల' 2) అంగిరసుని భార్య 'శ్రద్ధ' 3) పులస్త్యుని భార్య 'హవిర్భుక్కు'. 4) పులహుని భార్య 'గతి' 5) క్రతువు భార్య 'క్రియ' 6. భృగుని భార్య 'ఖ్యాతి' 7) అంగిరసుని భార్య 'శాంతి' 8) అత్రి భార్య 'అనసూయ'.

ఈమె సోదరుఁడు కపిల మహర్షి. (సం. భాగ. 3-24)

ఈమె కుమారుఁడు శక్తియను మహర్షి.
ఆది. 3-36; సం. భా. ఆది. 11-42.

ఈమెకు అక్షమాల యను నామాంతరము గలదు. సం. ఉద్యో. 117-11.

ఈమెకు "ఊర్జ" యనియు నామాంతరము గలదు (సం భాగ. 4-1) (మత్స్య పురాణము 201).

ఈమె రూపమును ధరించుటకు స్వాహాదేవికి శక్తి చాలకపోయెను.
అర. 5-204; సం. భా. వన. 227-16.

ఈమె వసిష్ఠునకు ముందు నిలిచెనేని ఉత్పాతమును సూచించును.
సం భీష్మ. 2-31

ఈమె ఇనుప రేఁగుపండ్లను గుగ్గిళ్ళు వండిపెట్టెను. అందులకు శంకరుఁడు సంతసించి వర మొసంగెను.   సం. శాంతి. 41-83.

ఈమె నక్షత్ర రూపమును బొంది యాకాశమున వసిష్ఠ నక్షత్రము ప్రక్కన నుండెను. ఈ నక్షత్రము కనఁబడకపోవుట మరణమును సూచించును.   సం. భా. శాంతి. 302-9; 6-126.

అరుంధతీవటము సం. వి. అ. పుం.

ఒకానొక తీర్థము; సర్వసిద్ధికరము. అను. 2-271; సం. భా. వన. 82-41.

అరుగు దే. అ. క్రి.

1. చను, పోవు.

వ. అమర నగరంబున కరిగిన యెడ నూర్వశి నన్ను నపుంసకునిగా శపియించిన. విరా. 1—87

క. అరదములు సవరణలతోఁ, బరపై యొక్కొక్క యూరి పరపున నరిగెం, బరుసని పలుకుల నాకృతి, పరుసత నసురాలివోలె భటతతి మెఱసెన్. భీష్మ. 1-84

ఈ సందర్భమున గజము లొప్పె, తురంగములు వొలిచె, భటతతి మెఱసె, గంగాసుతుఁడు వెలిఁగె- అని చెప్పుచు అరదములు అరిగె అన్నప్పుడు అరదములు చనెను అని చెప్పుట సమంజసముగాఁ గన్పింపదు. మెఱయు, ఒప్పు, పొలుచు స్థానములో నిది వాడఁబడినది. పోనీ యతిస్థానమై వాడఁ బడివదా, అదికాదు. పాఠాంతరమును గానరాదు. బహుశః 'పరఁగె' అనునది తిక్కనగారి పాఠమై యుండునా? విచార్యము.

శ్లో. తత్ర నాగా రథాశ్చైవ జాంబూనద పరిష్కృతాః,
విభ్రాజమానా దృశ్యంతే మేఘా ఇవ స విద్యుతః
రథానీకాన్యదృశ్యంత నగరాణీవ భూరిశః
అతీవ శుశుభే తత్ర పితా తే పూర్ణచంద్రవత్.
సం. భార. భీష్మ. 16-67 శ్లో.

2. కడచు, గతించు.

క. ధన దానములను బ్రియ భోజన దానములను విశిష్ట సద్ద్విజ తతులం, దనుపుచునుండఁగఁ దత్పురమున షణ్మాసములు భరత ముఖ్యుల కరిగెన్. ఆది. 6-158

ఆ. అమరనాథునొద్ద నర్జునుఁ డుండ నేఁడు అరిగె నిట మహీ తలమున. అర. 1-369

3. ఉఱుకు, లంఘించు, మార్కొను.

సీ. హయములఁ జెండాడ నరుగుచోట్లను లేళ్ళగమిఁ గిట్టు కోల్పులి కరణి యొలయు, భటులకు నరుగుచోఁ బసలేని వెనుఁగాన, దరి కొనుచిచ్చు చందంబు గలుగు. శల్య. 1-282

ఆ. ...రక్కసునకు నరిగిన యగ్రజు, నలుక యెఱిగి వీరుఁ డర్జునుండు అర. 1-116

4. తొలఁగు, నశించు.

క. ధృతి విజ్ఞాన శ్రద్ధలు,నతివ యసమ్మోహమును దయయు హర్షము సంచిత సత్త్వవృద్ధిఁ బరివర్ధితంబు లగు సత్త్వ మరుగఁ దెరలుం దారున్. అను. 5-247

5. ప్రవర్తిల్లు, నెలకొను.

తే. వర్ణముల నాశ్రమంబుల వలను మెఱసి, యరసి చక్కని తెరువున నరుగఁజేసి, ధరణి పాలింపు. శాంతి. 1-192

శ్లో॥ చాతుర్వర్ణ్యం స్థాపయిత్వా స్వధర్మే
పూతాత్మా వై మోదతే దేవలోకే. సం. భా. శాంతి. 25-35

వెళ.

చను, పోవు

వ. జననీసహితులై దక్షిణపాంచాలంబున కరుగువారు. ఆది, 7-158

అరుగుదెంచు దే. అ. క్రి. (√అరుగు) అరుదెంచు.

1. వచ్చు.

తే. ...జగత్ప్రాణుఁ డొడలు, మనుపఁ జెలువంగ నొదయుండు సనుట మగుడ, నరుగుదెంచుట వింతగా దతని కెందు. ద్రోణ. 2-176

వ. అన్నాడిజంఘుండును జీవితుండై యెప్పటియట్ల యొప్పెడు నాకారంబుతో నరుగుదెంచుచున్న వాఁడు. శాంతి. 3-518

2. అరుగు, పోవు, వెళ్ళు (స్వార్థమున 'తెంచు')

వ. ...పాంచాలీ బంధమోక్షంబు గావించి యింక నిశ్చింతంబున సుదేష్ణ మందిరంబునకుం జను మని యవ్వేలంది వీడుకొలిపి తాను వేఱొక్క మార్గంబున మహానస గృహంబున కరుగుదెంచె.

విరా. 3-29

శ్లో. వైరంధ్రీ త్వం నగరం కృష్ణే న భయం విద్యతే తవ,
అన్యేనాహం గమిష్యామి విరాటస్య మహానసమ్.

సం. భా. విరా. 23, 33 శ్లో.

అరుచము సం. విశే. (అ. ఆ. అ.)

రుచిలేనిది.

క. పెరుఁగుట ప్రగ్గఁగ రుచులం, బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట పాపం, బెరయుట పాయఁ బదార్థో,త్కరముల నై జమది యెట్టు దప్పింపనగున్. స్త్రీ. 1-24.

అరుచికము సం. విశే. (అ. ఆ. అ.)

రుచి కలిగింపనిది.

వ. సర్వరుచికరం బైన యాహారంబు రోగాతురునకు నరుచికరం బైన యట్లు. అర. 1-58.

అరుణకిరణుఁడు సం. వి. అ. పుం.

సూర్యుఁడు.

వ. పదంపడి పద్మినీ ప్రమోద సంపత్కరుం డగు నరుణ కిరణుం డుదయించె. విరా. 1-35.

అరుణగభస్తి సం. వి. ఇ. స్త్రీ.

సూర్యుఁడు.

వ. అంత నరుణగభస్తియు స్తగిరిమస్తకాంతరితుండయ్యె. భీష్మ. 2-166.

అరుణత్వము సం. వి. అ. న.

ఎఱ్ఱఁదనము.

క. అరుణత్వము మెఱయఁ దరణి యపరాద్రి శిరః, స్ఫురణను నధికరజాలం,కరణం బొనరించుటయును. భీష్మ. 2-889.

అరుణమణి సం. వి. ఇ. పుం. స్త్రీ.

పద్మరాగము, కెంపు.

క. అరుణ మణిమాలికా విస్ఫురణంబున దంతి తనువు సూడఁగ నొప్పెన్. విరా. 5-195.

అరుణము సం. విశే. (అ. ఆ. అ.)

1. ఎఱ్ఱనిది.

క. అరుణాంబులును సకంటక, తరుభవములుఁ గటుక గంధధూమ్రమ్ములగు
హొనర్తురు శాత్రవాభిచారిక, కరణమున నథర్వ మాంత్రికతఁ
గుసుమంబుల్. అను. 4-7.

సం. వి. అ. పుం.

2. ఎఱుపు.

క. ఆ సమయంబున నరుణో,ద్భాసితగాత్రుండు దొలుతవట్టి యరుణుఁ
డ ల్లాసి యగుచు... అను. 1-178

సం. వి. అ. న.

3. నెత్తురు.

క. వీరుండు, క్షత్రియులఁ దన, దారుణ పరశువున జామదగ్న్యుఁడు
రౌద్రా,కారుఁడు వధియించి తదీ,యారుణమున నేను మడుపు
లాపాదించెన్. అర. 2-260

అరుణాంబుజము సం. వి. అ. న.

ఎఱ్ఱదామర.

సీ. అరుణాంబుజంబుల యంతర్దళంబుల, తళతళ యను జిగి దళము
వొప్పం. ఉద్యో. 2-144

అరుణాంశుఁడు (వు) సం. వి. అ. పుం.

సూర్యుఁడు (ఎఱ్ఱకాంతి గలవాఁడు)

ఉ. అంబుజములౌ సముద్యదరుణాంశుని గన్న విధంబునన్ విశా,సంబున
నుల్లసిల్లి. విరా. 1-256

అరుణానది సం. వి. ఈ. స్త్రీ.

కురుక్షేత్ర సమీపమునందున్న యొక నది. ఇందు స్నానముచేసిన సమస్త
పాపములు హరించును. శల్య. 2-172

చూ. వివ. శల్య. 2-168 మొ. 174 వరకు

అరుణితము సం. విశే. (అ. ఆ. అ.)

ఎఱ్ఱగాఁ జేయఁబడినది, ఎఱ్ఱనైనది.

అరుణుఁడు సం. వి. అ. పుం.

1. అనూరుఁడు, సూర్యుని సారథి, వినత పెద్దకొడుకు.

క. సారథ్య మ్మిమ్మతనికిఁ జేయు మినున కరుణుఁడు సాహాయ్యమ్మొనరిచినట్లుగ. కర్ణ 1-247

చూ. చరిత్ర. అను. 1-167 మొ. 178 వ.

2. సూర్యుఁడు.

వ. అరుణోదయ రాగపటలంబు నెనయు కెంజాయ రంజిల్ల. విరా. 2-240

అరుణోదయము సం. వి. అ. పుం.

సూర్యోదయమునకు ముందు నాల్గు గడియల కాలము. విరా. 2-240

"చతురస్రో ఘటికాః ప్రాత రరుణోదయ ఉచ్యతే"

అరుదారు దే. అ. క్రి. (√ అరుదు)

ఆశ్చర్యమగు, వింతయగు.

సీ. అరుదారు మేలుకట్లాయితంబై చూడ, నొప్పారి తనుపగు చప్పరములు. ఉద్యో. 1-93

అరుదు దే. వి.

2. ఆశ్చర్యము, వింత.

వ. నీవు కురుసైన్యంబుల జయించుట యరుదె గెలుపుకొనుము.

శ్లో. నైతచ్చిత్రం తవ కర్మాద్య భీమ,
యాస్యావహే జహి పార్థారిసంఘాన్. సం. భా. కర్ణ. 68-22

విణ.

2. అశక్యము.

ఆ. ఇంత దలర నేల యెమ్మెయినైనను, గొమ్మ నలవరించి కూర్చుటరుదె. విరా. 2-80

3. దుర్లభము.

తే. అరయ వచ్చినఁ దన మేను నెరవ తనకు, నొండురూపులు దక్కఁగ యునికి యరుదె. స్త్రీ. 1-33

4. అనివార్యము.

క. నిరుపద్రవ సుఖనిద్రా. నిరతాత్మకులలున వీరి నిద్రకు నస్మ, చ్చరణ
భుజ ఘాతశబ్దం, బరుదుగ విఘ్నంబు సేయునని వగచి మదిన్.
ఆది. 6-205

5. ఆశ్చర్యకరము, మిక్కిలి వింతను గలిగించునది, అద్భుతమైనది,

క. నరసిద్ధసాధ్యవిద్యాధరసురకన్యకలకంటె దమయంతియ సుం.
దరి దాని సుస్వయంవర, మరుదై వర్తిల్లుచున్న యది యప్డు
మదిన్. అర 2-31

క. అప్పుగ షుడు రవి యంద వెలుంగు, నరు దంతటికంటెం గలదే.
శాంతి. 6-603

అరుదెంచు దే. అ. క్రి. (√అరుగు - అరుగుదెంచు)

వచ్చు.

క. సమయం బరుదెంచెం దొంటి చందము గలదే. విరా. 4-193

వ. పితృదేవతలు నను చర సమేతులై యేతెంచిరి మూర్తిమంతం
బులై యోషధి సరిత్సముద్రపర్వతంబులు నరుదెంచె.
శల్య. 2-178

అరువు దే. వి.

ఏదేని జాగ్రత్తగాం గాపాడి మఱల నడిగినప్పుడు ఒప్పగించుట.

ఉ. ...మీ, చేతికి నిచ్చి యిట్లరువు సేసెర నిన్నరనాథు... కర్ణ.2-202

ఈ పదమునకు ఒక వస్తువును వెలకుం దీసికొని ఆ వెల మఱొకప్పుడు వడ్డితోడనో వడ్డి లేకుండనో చెల్లించుట- అను నర్థము నేంటి వ్యవహారమున నున్నది.

దీనికిం బాఠాంతరములు "ఇల్లడము-ఇల్లెరవు" అనునవి.

శ్లో. రాజాన మద్య భవతాం న్యాసభూతం దదాని వై
తస్య సంరక్షణే సర్వే యతధ్వం విగతజ్వరాః.
సం. భా. కర్ణ. 51-12

అరువుసేయు దే. స. క్రి.

ఏదేని జాగ్రత్తగాం గాపాడి మరల నడిగినప్పుడు ఒప్పగింపుమని దాంచ
నిచ్చుట. చూ. అరువు.

అరూపుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

రూపము లేనివాఁడు.

క. ...నే, సకలంకుఁడ నరూపుడఁ... శాంతి. 6-51

అరోగత సం. వి. ఆ. (స్త్రీ).

రోగము లేకపోవుట, ఆరోగ్యము.

ఆ, సాధుచరితులైన జనులు దుర్గతుల రోగములఁ దెగుదు రల్ప
కాలముసన, పాపపరులు లగ్గుఁ బరమాయువును నరోగతయు
సిరియుఁ బొందఁ గాంతు రెందు. అర. 4-294

అరోగుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

రోగము లేనివాఁడు.

క. అరోగుం, డనుగతరోగుం డనక యం,గన పతిఁ బాటింపవలయుఁ
గామధ్వంసీ. అను. 5-295

అర్కజుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

సూర్యుని పుత్రుఁడు, కర్ణుఁడు.

మ. ...అర్కజుని యుల్లం బెప్పుడుం గ్రోధదీ, ప్తము. ఉద్యో.4-57

అర్కుఁడు సం. వి. అ. పుం.

సూర్యుఁడు.

ఆ. వేదువ దర్కు నంశువిభవంబు చాడ్పున బోధలక్ష్మి. శాంతి.5-538

అర్గళ సం. వి. ఆ. (స్త్రీ).

అర్గళము, ఇనుపకడ్డీ.

సీ. పుండరీకాక్ష... భవదీయ మహనీయ బాహార్గళానిచ,యాపిహిత
ములయ్యె నన్ని దిశలు. అశ్వ. 8-50

అర్గళము సం. వి. అ. న.

1. ఇనుప కడ్డీ

వ. నిరర్గళ భుజార్గళ సంరంభ విజృంభణంబు శోభిల్ల. విరా. 5-2

2 ప్రతిరోధము, అడ్డంకి.

క. ...శివుండును నిజదివ్య నిరర్గళ చిత్త పథ విహారుం డయ్యెన్.
అను. 4-289

అర్ఘువు సం. వి. అ. పుం. (రూపాం) అర్ఘము
వెల.

చ. అవని యరాజకం బయినయప్పుడ... వృష్టిలే, దవు మఱి యర్ఘు
వుల్ దఱుఁగు నందురు. ఆది. 4-249

ఆ. అర్ఘులోలిఁ జెరిఁగె నవనీశు లెల్ల నీ, యనుజ వీర్య విజితులయి
త్వదీయ శాసనస్థులయిరి... (బహువచ.) అర్ఘులు. సభా. 1-271

అర్ఘ్యపాత్ర సం. వి. అ. న.
పూజాపాత్రము, పూజించుటకొఱకు ఉంపఁబడిన ద్రవ్యములుగల పాత్ర.

చ. శిరమున నర్ఘ్యపాత్రగొని చెచ్చెరవచ్చి ప్రియం బెలర్ప నగ్గురు
సుతుఁగాంచి. శాంతి. 6-266

అర్ఘ్యము సం. విశే. (అ. ఆ. అ.)
పూజ కొఱకైనది.

క. ...లలితాక్షతములఁ గుసుమంబులఁ బూజితుఁ జేసి యర్ఘ్యమును
గోవును నక్కులపతికి నిచ్చె. శాంతి. 6-267

అష్టార్ఘ్యములు:- పెరుఁగు, తేనె, నెయ్యి, అక్షతలు, గఱిక, నువ్వులు, దర్భ, పుష్పములు- అని కొందఱు. తెల్లయావాలు, అక్షతలు (పచ్చనివి) దర్భల కొనలు, నూవులు, యవలు, గంధము, ఫలము, పుష్పము— అని కొందరు.

శ్లో॥ సిద్ధార్థ మక్షతం చైవ కుశాగ్రం తిలమేవ చ,
యవం గంధం ఫలం పుష్పం అర్ఘ్యే ద్రవ్యాని నిక్షిపేత్.

సం. వి. అ. న.

పలు రకములగు ద్రవ్యములతో వొక గౌరవనీయునిగాని భగవంతునిగాని యర్చించుట.

సీ. ...పుండరీకాక్షుండు గృష్ణుం డవాదినిధనుఁ -గీ- డజ్ఞనాథుఁ
డుండ నర్ఘ్యంబునకు నిందు, నర్హు లొరులు గలరె. సభా. 2-8

వ. మాకు నొండు కార్యంబు గలుగుటం జేసి నీ యిచ్చు నర్ఘ్యంబు
గొన నొల్లమనిన జరాసంధుఁ డిట్లనియె. సభా. 1-184

అర్చ సం. వి. ఆ. స్త్రీ.

1. పూజ.

తే. ...మఱునాఁడ యేఁగుదెంచె, భార్గవుం డమ్మునీంద్రులు పరమ భక్తిఁ నర్చలిచ్చిరి వారో త్రవాహనుఁడు గనియె ఉద్యో. 4–298

2. దేవతాదుల ప్రతిమ, విగ్రహము.

వ ఎత్తెఱంగునం జేసినను బరమేశ్వరారాధనంబు సర్వార్థ సాధనం బగు నందును లింగంబునందుఁ బూజించుట యర్చయం దారాధిం చుటకంటె ననేక గుణంబు లెక్కుడు గావున లింగార్చనపరులగు వారల నర్చారాధకుండవగు నీకు నెట్లు జయింపవచ్చు. ద్రోణ. 5–418

అర్చకుఁడు సం. విణ. (అ. ర్చికా. అ.)

పూజించువాఁడు.

ఆ. పితృ సమర్చకులు... పూజ్యు లనఘ నాకు. అను. 2–183

2. భక్తుఁడు.

క. ఏను బ్రసన్నుఁడనై నం, గానిది లే దర్చకులకుఁ గావున మర్త్య, ధ్యానస్తుతి వందనముల, నానాభజనముల వలయు నైష్ఠికత శివా. అను. 5–266

అర్చన సం. వి. ఆ. స్త్రీ.

1. పూజ, పూజించుట.

వ. విదురుండు... గోవిందునకు దేవోపచారంబులం ననేక ప్రకారం బుల నర్చన లిచ్చి. ఉద్యో. 3–180

2. దేవతాది పూజనము.

క, పులగముఁ బాయస మట్టులు, బలలము నర్చనకుఁ గాక పక్వము లయినం, గలుగు నభోజ్యత్వము వి,చ్చలవిడి వంటకముచేసి చనదు భుజింపన్. శాం. 1–324

అర్చనము సం. వి. అ. న

పూజించుట, పూజ.

వ. వేదవ్యాసుండు విజయంచేసి యమ్మహీపతి సేయు నర్చనంబులం గైకొని. భీష్మ. 1-5

అర్చనీయము సం. విశ. (అ. ఆ. అ.)

పూజింపఁదగినది.

తే. త్రిభువనములందు నర్చనీయ సంక్రీడన మవిహితముగ సంచరించు మాహాత్మ్యంబు సంభవించు. అను. 2-125

అర్చనీయుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

పూజింపఁదగినవాఁడు.

సురార్చనీయ. శాంతి. 6-622

అర్చి సం. వి. స్. న. స్త్రీ. (అర్చిస్సు)

1. కాంతి, దీప్తి, కిరణము.

ఉ. ...ఉజ్జ్వల రోష మహానలార్చు లొండొండ మొగంబుపై నెగయ. ఉద్యో. 4-319

2. జ్వాల, మంట, అగ్నిజ్వాల.

వ. వహ్నులు కాలంబునం బుణ్య గంధంబులతోఁ బ్రదక్షిణార్చు లగుటయు. భీష్మ. 1-14

క. ఘృతమర్చి స్సంపదయయి, ఘృతార్చి రభిధాన మొందె. శాంతి. 6-435

అర్చించు సం. స. క్రి.

పూజించు

ఆ. ఆతఁ డెవ్వ డొక్కొ యమ్మహాత్మునిఁ గనుంగొనఁగఁ గొఁగిలింప వినయ మొప్ప, నర్ఘ్యపాద్య విధుల నర్చింప శక్తి సంయుక్తి నెపుడుఁ గొలిచి యుండవలయు. విరా. 5-300

అర్చితము సం. విశ. (అ. ఆ. అ.)

పూజింపఁబడినది.

చ. ...దేవతా, పితృనివహంబులం గరము ప్రీతియు భక్తియు నుల్లసిల్ల నర్చితములు సేయుము... అశ్వ 1-19

అర్చితుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

పూజింపఁబడినవాఁడు.

వైశ్వానరు నర్చితుం జేసి ఉద్యో. 1-184

అర్చిష్మంతుఁడు సం. వి. త్. పుం.

అగ్ని,

వ. ఆజ్య ధారాక్రాంతుఁడైన యర్చిష్మతుండునుంబోలె నుండి...
భీష్మ. 3-161

అర్చిష్మతి సం. వి. ఈ. స్త్రీ.

అగ్నికి అగ్రతనయుండైన యంగిరసునకు శివ యనుదానికిఁ గూఁతురు. ఈమెకు బృహత్కీర్తి, బృహజ్జ్యోతి, బృహద్బ్రహ్మ, బృహన్మనసుఁడు, బృహన్మంతుఁడు, బృహద్భానుఁడు బృహస్పతి నను నేడ్వురు సోదరులు భానుమతి, రాక, సినీవాలి, కుహువు, మహిష్మతి, మహామతి యను వార్వు రక్కచెల్లెండ్రు గలరు. అర. 5-158

అర్చిష్మత్త్వము సం. వి. అ. న.

1. కాంతి గలిగియుండుట.

శా. ...ఉదగ్రధ్వజార్చిష్మత్త్వాకలితంబు సైన్యము, విరా. 4-52

2. వేఁడిమి గలిగియుండుట.

క. గ్రీష్మాదిత్యుని క్రియ నర్చిష్మత్త్వము చూపి యడరె సేనలు దెర లన్. భీష్మ. 2-278

అర్జునకుఁడు సం. విశ (అ. ఆ. అ.)

1. తెల్లనివాఁడు.

అర్జునకనామము నీ కవదాత తంగికిం గావలదే. అను. 1-12

సం. వి. అ. పుం.

ఒకానొక బోయవాఁడు.

క. ఈ పాముఁ జంప బ్రదుకున్నె నా పుత్రుఁడు విడువు మర్జునక.
అను. 1-11

అర్జునము సం. వి. అ. పుం.

ఏఱుమద్ది, తెల్లమద్ది- ఏఱునందుఁ బుట్టునుగాన ఏఱుమద్ది యనియుఁ దెల్లగా నుండుసుగాన తెల్లమద్దియనియు దీనికి పేర్లు గలిగెను. "అర్జున" అని పేరుండుటచే నింద్రున కిష్టమైన వృక్షము. దీని కొమ్మ లతి విశాలములై దిక్కుల వ్యాపించును.

చ. కదలీ లవంగ పనస క్రముకార్జున కేతకీలతా,గరు ఘనసార సాల సహకార మహీరుహ రాజరాజి. ఆది. 8-78

(కరవీరము-గన్నేరు అను నర్థమును గలదు)

అర్జునుఁడు సం. వి. అ. పుం.

1. కుంతికిఁ బాండురాజునకు జన్మించినవారిలో మూఁడవవాఁడు.

దేవేంద్ర ప్రసాదంబున ఉత్తరఫల్గునీ ప్రథమ పాదమున నుదయించెను. ఆది. 5-122, 124

శ్లో. ఉత్తరాభ్యాం తు పూర్వాభ్యాం ఫల్గునీభ్యాం తతో దివా,
జాతస్తు ఫల్గునే మాసి తేనాసౌ ఫాల్గునః స్మృతః
సం. ఆది. 132-17

కార్తవీర్యుని కంటెను వీరుఁ డగుటచేత నీతనికిఁ అర్జునుఁ డని పేరుగల్గెను. చూ. అనుబంధము.

అర్ణవము సం. వి. అ. పుం.

సముద్రము.

అర్ణవముల్ ఘూర్ణవ మొంద. విరా. 2-284

అర్ణస్సు (ము) సం. వి. స్. న.

జలము, నీరు.

మ. .. దైత్య దానవ దేవ ప్రకరంబు వాత విధుతార్ణః పూరసంఘూర్ణితార్ణవ కుక్షిం బడియె. అర. 1-186

అర్థకము సం. వి. అ. న.

నిమిత్తముగాఁ గలది.

తే. వేద దేవతానిందలు వేతనార్థకముగ జ్యోస్యంబు నడపుట కల్మషములు. అను. 4-104

అర్థకరము సం. విశే. (అ. ఈ. అ.)

ధనమును గలిగించునది, లాభకరము, ఆదాయమును గలిగించునది.

చ. ...కోటివిధంబుల నాప్తసతులం, గని వన గోకులాకర నగ
క్రమశుభార్థకరంబు లారయుం, బనుచుచు... శాంతి. 2-283

అర్థకీలము సం. వి. అ. పుం.

ఒకానొక తీర్థము. ఇది దర్భినిర్మితము. ఇందు స్నానముచేసిన శూద్రులు బ్రాహ్మణు లగుదురు.

బ్రాహ్మణులు పరమసిద్ధు లగుదురు. చూ. దర్భి. అర. 2-267

ఈ తీర్థమునకుఁ జెప్పిన మాహాత్మ్యము సంస్కృత భారతమున బ్రాహ్మణ తీర్థమునకుఁ జెప్పఁబడియున్నది,

శ్లో. తతో గచ్ఛేత రాజేంద్ర బ్రహ్మణస్తీర్థ ముత్తమమ్.
తత్ర వర్ణావరః స్నాత్వా బ్రాహ్మణ్యం లభతే నరః.
బ్రాహ్మణశ్చ విశుద్ధాత్మా గచ్ఛేత పరమాం గతిమ్.
సం. అర. 83-113, 114

బ్రాహ్మణ తీర్థ ప్రశంస ఆంధ్ర భారతమునఁ గనుపట్టదు. అర్థకీలతీర్థము క్రింద సంస్కృత భారతమున ఈ విషయము స్పష్టముగా లేదు. బ్రాహ్మణుల విషయమే చెప్పఁబడినది.

శ్లో. అర్థకీలం చ తత్రైవ తీర్థం కురుకులోద్వహ,
విప్రాణామనుకం పార్థం దర్భిణా నిర్మితం పురా,
వ్రతోపనయనాభ్యాం చాప్యుపవాసేనచాప్యుత
క్రియా మంత్రైశ్చ సంయుక్తో బ్రాహ్మణస్స్యా న్న సంశయః
క్రియామంత్ర వినోహీఽపి తత్ర స్నాత్వానరర్షభ,
చీర్ణ వ్రతో భవే ద్విద్వాన్ దృష్టమే తత్పురాతనైః,
సముద్రాశ్చాపి చత్వారః సమానీతాశ్చ దర్భిణా,
తేషు స్నాతో నరశ్రేష్ఠో న దుర్గతి మవాప్నుయాత్.
సం. భా. అర. కర్ణ. 83-154 మొ 157 వ.

అర్థక్రియ సం. వి. ఆ. స్త్రీ.

డబ్బు సంపాదించుటకుఁ జేయు కృషి, వాణిజ్యాదికము.

క మనమునకు సుఖము గోరుడు, జనులకు నర్థక్రియా విశారద
ఖంగల్ పొనుపడ విడిచి ఖరము లే,కునికియ యూహించి చూడ
నుర వెబ్బంగిన్. శాంతి. 4-43

అర్థచింతకుఁడు సం. విణ. (అ. ఈ. అ.)

దబ్బును గుఱించి తదేకాలోచనమునం దుండువాఁడు.

తే. అలుక యెత్తినవానికి నర్థచింతకునకు, నాతురునకుఁ గామ గోచ
రాత్మునికిని, వచ్చునే విను నిద్ర. సౌప్తి. 1-66

అర్థజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కార్యస్థితి నెఱిఁగినవాఁడు.

అనర్థజ్ఞుల తోడి చింతనంబు. సభా. 1-56

అర్థదూషణము సం. వి. అ. వ.

ధనమును పాడుచేయుట. ఇది సప్తవ్యసనములలో నొకటి. సప్త వ్యసన
ములలో కామజములు 5; క్రోధజములు. 2; కామజములు 1
ద్యూతము 2. వేఁట 3. స్త్రీ 4. మద్యపానము 5. అర్థదూషణము.
క్రోధజములు 1. వాక్పారుష్యము 2. దండపారుష్యము. శాంతి. 2-285

అర్థనము సం. వి. అ. వ.

కోరిక.

క. నను మోక్షమూఁది చెలిచెద,నని యెవ్వఁడు దలఁచు వానియందే
మోక్షా,ర్థనమై యునికి నపథ్యుఁడ. అశ్వ. 1-130

అర్థము సం. వి. అ. పుం.

1. శబ్దార్థము (ఇది వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యము అని మూఁడు
విధములు)

ఉ. ఆదరణీయసార వివిధార్థగతి స్ఫురణంబు గల్గి. విరా. 1-6

క. ...నీవును, గనుగొను యేతద్వచోనికాయార్థంబుల్.
శాంతి. 4-367

2. ధనము.

సీ. కలయట్టి వివిధార్థములు నశేషంబుగఁ, దగ నొసంగుండు సత్పా
త్రములకు. ఉద్యో. 2-127

వ. తృష్ణాతురుం డర్థలోభంబునఁ గోటరస్థంబయిన యనలంబునంజేసి దగ్ధంబగు వృక్షంబునుం బోలె వినాశంబునం బొందు.

అర. 1-26; అర. 1-30

3. ధనధాన్యాదికము.

సీ. అర్థముల్ దుర్బుద్ధికైనను సిద్ధించు, నగుకాలమున నార్యు లయ్యుఁగాని, -ఆ- కాల మవి ఘటింపఁగా నేరదు. శాంతి.1-185

4. పదార్థము, వస్తువు.

వ. గాంగేయుండు వారించి వారికభిమతార్థంబు లిచ్చి వీడుకొల్పె.

భీష్మ. 3-425

5. విషయము.

వ. కొన్ని యర్థంబులు భరద్వాజుం డడిగిన భృగుండు సెప్పె.

శాంతి. 4-50

వ. అమ్మహాకావ్యంబు నర్థంబు సంగతంబు సేసెద. విరా. 1-37

6. నిమిత్తము, కారణము.

వ. కావున మీకు నప్రమాదార్థంబుగా నా నేర్చిన విధంబున నుపదేశం బవశ్య కర్తవ్యంబు. విరా. 1-120

7. కార్యము, ప్రయోజనము.

ఆ. ...నీతియుతులు సమరహతమ సాధనముగ నాడుదు రర్థసంసిద్ధిఁ బొందు తెఱఁగు సేయునెడల. విరా. 4-207

వ. అగుదేశకాల బలయుతముగఁ జేసిన పౌర నర్థములు. విరా. 4-208

8. నాలుగు పురుషార్థములలో ధనసంపాదన రూపమగు పురుషార్థము.

క. ...దా,మూదల ధర్మార్థ కామమోక్ష స్థితికిన్. విరా. 1-4

9 లాభము.

వ. ధర్మాధర్మంబులు, సుఖదుఃఖములు, నయానయంబులు నర్థానర్థంబులు, బలాబలంబులు, ప్రమాదాప్రమాదంబులు మొదలైన సకలావస్థలును దండంబున సమ్యగసమ్యక్ప్రకారంబులం గలుగు.

శాంతి, 3-111

10. భాగ్యము.

క. పొరి నర్థంబు ననర్థము, మరణము జీవితము సుఖసమాగమమును దు, స్తర దుఃఖ సంగమంబును, దొరకొను నే నెపుడు సమతతోడన నిలుతున్. శాంతి. 4-394

అర్థవంతము సం. విణ. (త్. వతీ. త్.)

ఫలవంతము, సార్థకమైనది, సఫలమైనది.

క. ...పాప, వ్యవసాయుల చెయ్వు లర్థవంతము లగునే. ఆది. 5-176

అర్థవంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.)

ధనము గలవాఁడు.

వ. అర్థవంతులకు రాజచోర స్వజన జలానలంబుల వలన భయంబు నియతంబు. అర. 1-26

అర్థశాస్త్రము సం. వి. అ. న.

నీతి విద్య. పదునెనిమిది విద్యలలో నొకటి.

పదునెనిమిది విద్యలు: 1. ఋగ్వేదము 2. యజుర్వేదము 3. సామవేదము 4. అథర్వణ వేదము (ఈ నాలుగు చతుర్వేదములు) 5. శిక్ష. 6. ఛందస్సు, 7. వ్యాకరణము 8. నిరుక్తము 9. జ్యోతిషము 10. 10. కల్పము (ఈ యాఱు వేదాంగములు) 11. పురాణములు 12. ధర్మశాస్త్రములు 13. న్యాయశాస్త్రము, 14. మీమాంసశాస్త్రము 15. వైద్యశాస్త్రము, 16. ధనుర్విద్య 17. గాంధర్వము 18. అర్థశాస్త్రము.

బ్రహ్మదేవుఁడు మూఁడు లోకముల హితము కొఱకు వీని నేర్పఱచెను. శాంతి. 3-119

అర్థసిద్ధి సం. వి. ఇ. స్త్రీ.

1. కార్యము నెఱవేఱుట.

ఉ. పోరితంబు లేకయ్యేఁడు నర్థసిద్ధి వెడఁగైనను నొల్లక యొండు సేయునే. ఉద్యో. 1-304

2. ధనము కూర్చుట.

సీ. ...విద్య వార్త, సేవకారుత యర్థసిద్ధికి మూలముల్. అను. 5-75

అర్థాంతరము సం. వి. అ. న.

ఒక యర్థమునకు మఱియొక యర్థము,

ఆ, అతఁడు వాసుదేవుఁ డన నాత్మయనఁగ వేదాంత కార్య బోధ్యుఁడై వెలుంగు, నరుల కప్పదములు నామాంతరంబు లర్థాంతరంబు లేని యట్టి వనఘ. అను. 4-367

అర్థాఢ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అర్థశాస్త్రము బాగుగా నెఱిఁగినవాఁడు,

సీ. ...అర్థాఢ్యుండు ప్రకట బుద్ధి, నెంతయు సంయమవంతుండు సహదేవుఁడు. సభా. 2-282

అర్థి సం. విణ. (న్. నీ. న్.)

1. కోరువాఁడు, ఇచ్ఛించువాఁడు.

వ. భవజ్జననీ జనకు లిప్పుడ వచ్చెదరని చెప్పిన నదీస్నానార్థియయి యరిగె. శాంతి. 2-69

2. ఆసక్తిగలవాఁడు.

చ. ...సూతుఁ డుద్గత భీతిం దొలఁగంగఁ దోలె రథముం దత్త్రాణ రణార్థియై. విరా. 5-29

వి. పుం.

౩. యాచకుఁడు, వేఁడువాఁడు.

సీ. ప్రీతార్థి జనుల సచేతన త్యాగ ధ్వజములుగా నన్ని దేశములఁ బఱపె. విరా. 5-320

వ. ధర్మనందనుండు దేశో విశేషంబున మహోజ్జ్వలత్వంబు శోభిల్లి మహీసురుల నాశ్రిత జనంబుల నర్థులం గృతార్థులం గావించి. (తెనుఁగున మాత్రమేగల యర్థములు.) శాంతి. 2-2

వి.

1. ప్రియము, కుతూహలము.

చ. ...కృష్ణుఁ డర్థితో, వినఁగఁ బురాతనంబయిన వృత్తము నీ విమ్మని సెప్పు టొప్పగున్. అను. 4-412

2. ప్రీతి.

తే. యర్థి గలవచ్చి వాత్సల్యమతిశయిల్ల. విరా. 1-10

వ. అమ్మహితాత్ముల కర్థితో మఱునాఁ డనుజ్ఞ యిచ్చిన. ఆశ్ర. 2-69

3. స్నేహము.

చ. వాక్య వి,స్తర చతురత్వ మేర్పడఁగ సల్లపనం బొనరించు నర్థి తోన్. విరా. 1-209

ఆ. మేలుగాక నీకుఁ బోలినట్లయిన నం, దరిగి యేము వారు నర్థిఁ బొంది, యుండునట్లుగాఁగ నొడఁబాటు గావింపు, మొక్కఁడంగి మనకు నదియ లెస్స. ఉద్యో. 3-83

శ్లో. యత్తుభ్యం రోచతే కృష్ణ స్వస్తిప్రాప్నుహి కౌరవాన్.

శ్లో. యథా సర్వే సుమనసః సహాస్యామసుచేతసః. ఉద్యో. 71-89-91

4. అభిలాష- కోరిక.

క. విహరింప మానవాకృతి, సహితంబుగ మహికి నర్థిఁ జనుదెంచిన పద్మహితుఁడొ హిమకరుఁడొ. విరా. 1-215

గీ. అర్థిఁ గణ్వమహాముని యాశ్రమంబు,నందు గాంధర్వ విధి వివాహమునఁ గరము, నెమ్మిఁ జేసితి దీనిఁ బాణిగ్రహణము. ఆది. 4-106

5. ఆసక్తి.

సీ. సఖులయి వేదముల్ చదివి ధనుర్వేద, మగ్నివేశులతోడఁ నర్థిఁ గఱచి. ఆది. 7-5

గీ. అనఘ ధర్మార్థ కామంబులందు నొకట, నర్థి దగిలిన మానవుం డధముఁ డొకటి, మాని వర్తించు నాతఁడు మధ్యముండు, నడపు నన్నింటి నుత్తమనాయకుండు. శాంతి. 3-461

6. ఆతురత.

తే. ... చూచి తమరు లర్థి, ననిమిషత్వంబు తమ కన్ను డచ్చు పడఁగ. విరా. 1-165

7. భక్తి.

సీ. ...బ్రాహ్మణులకు మన్ననగల్గి, యుండు వేనే మర్థి నొసఁగినట్టి
వృత్తులు సెల్లునే, ఉద్యో. 1-278

తే. ...మొదలుగ, నరుగుదెంచిరి యద్దేవు నర్థి గొలువ, మౌస. 77

అర్థించు సం. స. క్రి.

కోరు,

గీ. ...కృతి వ్రతిత్వ మర్థించి వచ్చితిఁ దిక్కశర్మ, విరా. 1-18

ఉ. ...నకులార్థిత ధర్మువు నాకు నన్మతిన్, వీనుల కింపుగా నకులు
వేఁడితి తద్విధ మెందుఁ గల్గునే. మహా. 1-63

అర్థిత్వము సం. వి. అ. న.

వ. అయినను నా యర్థిత్వంబునం జేసి నీ కెఱింగించెద, సభా. 1-106

అర్థిని సం. విశే. (న్. నీ. న్.)

కోరునది

వ. కృత్తిక లక్కుమారుం గని పుత్రార్థినులై యందఱు నొక్క
పెట్ట వీఁడు మా కొడుకని పలుకుచు, శల్య. 2-176

అర్థ్యము సం. విశే. (అ. ఆ. అ.)

కోరఁదగినది, వేడఁదగినది.

వ. పదార్థ్యంబులైన యొండు వస్తువులఁ బరిగ్రహింపక, ఆది. 7-238

అర్దితము సం. విశే. (అ. ఆ. అ.)

పీడింపఁబడినది.

నా యనుజులు దుఃఖార్దితులై యున్నారు. స్వర్గ. 28

క. ...నలుదేవి యుండె నెదఁ బతిఁ దలఁచుచు దుస్సహావియోగ
తాపార్దితయై, అర. 2-121

అర్ధచంద్రబాణము సం. వి. అ. పుం.

అర్ధచంద్రాకారము గలిగిన ముఖము గల బాణము.

వ. అర్ధమజుం డర్ధచంద్ర బాణంబునఁ దద్భాణాసనంబు దుండంబులు
సేసి. భీష్మ. 3-28

అర్ధచంద్రవ్యూహము సం. వి. అ. పుం.

అర్ధచంద్రాకారముతోఁ బన్నఁబడిన మొగ్గరము. కర్ణ. 1-69

చూ. వ్యూహము.

అర్ధచంద్రుఁడు సం. వి. అ. పుం.

సగము మాత్రము గనఁబడుచంద్రుఁడు. అరచందురుఁడు. సప్తమి అష్టమి. తిథులలోఁ గనఁబడు చంద్రుఁడు.

క. ...కురుధాత్రీరమణుఁ డర్ధచంద్రాకార శరము దొడిగి ధనువు త్రెక్కునఁ దునిమెన్. భీష్మ 3-125

అర్ధము సం. విశే. (అ. ఆ. అ.)

అసంపూర్ణము, ఖండము.

అవంతి దేశాధీశులగు విందానువిందు లర్ధరథులు. ఉద్యో. 4-328

క. (అర్జునుండు) మన మొనఁ గని ధృష్టద్యుమ్నున కిట్లనుఁ బన్నబంపు మోహార మర్ధేందుని చందంబున దుర్యోధను సైన్యముఁ బొదువు ననువు దలకొనవలయున్. భీష్మ, 2-97

వి. అ. పుం.

భాగము, అంశము.

క. మాయం దొక్కొక్కళ్ళ తురీయార్ధముఁ దాల్చి శుభచరిత్రుండై దీర్ఘాయుష్యుం డష్టమ వసు,వాయతభుజుఁ డుండు నీకు నాత్మోద్భవుఁడై. ఆది. 4-130

వి. అ. న.

అర, సగము.

వ. మదీయంబులయిన తేజోబలంబులం దర్ధంబు పుచ్చికొని మీరందఱుం గూడి యాదుష్టదైత్యుల మర్దించుట కార్యంబు. కర్ణ. 1-274

క. నిర్జరవరనందనుండు నిమిషార్ధమునన్, విరా. 5-37

అర్ధరథుఁడు సం. వి. అ. పుం.

రథికుని కంటె (సమరథుని కంటె) తక్కువ యోధి (అతిరథ మహారథుల కంటెఁ దక్కువవాఁడు. గుఱ్ఱముమీఁద నుండియే యుద్ధము చేయును

గాని సమరథునివలెఁ (బ్రావీణ్యత గలిగియుండఁడు) ఒక్క విలుకానితో
సరిగా నిలిచి పోరలేని యోధుఁడు (శ. ర)

రాధాసుతుం డర్ధరథుఁడు. ఉద్యో. 4-234

వ. అవంతి దేశాధీశులగు విందానువిందు లర్ధరథులు. ఉద్యో. 4-228

అర్ధరాజ్యము సం. వి. అ. న.

సగము రాజ్యము, దొరతనమునకు లోఁబడిన దేశమునందు సగము.

వ. మా తండ్రి సమయంబు పరిపాలించి యే మర్ధరాజ్యం బెట్లును
బడయుదుమని కృతనిశ్చయులమై పడితిమి. ఉద్యో. 3-272

అర్ధరాత్రము సం. వి. అ. పుం.

నడిరేయి.

వ. అర్ధరాత్రం బగుటయుఁ జండాలు రెల్ల నిండ్రింప. శాంతి. 3-288

అర్ధాసనము సం. వి. అ. న.

సింహాసనమునందు సగము భాగము. పీఠమున సగము భాగము. (సింహా
సనాధిపతితోఁబాటు సమానముగా నతని ప్రక్కన సింహాసనమునందుఁ
గూర్చుండుట.

సీ. అమరేంద్రు నర్ధాసనమునకునైన నర్హుం డెంతయును నను రూఢి
మాట. విరా. 2-204

అర్ధేందుఁడు; అర్ధేందువు సం. వి. ఉ. పుం.

క. ధృష్టద్యుమ్నున కిట్లనుఁ బన్నపంపు మోహార మర్ధేందుని
చందంబున. భీష్మ. 2-87

అర్పించు సం. స. క్రి.

ఒసఁగు, ఇచ్చు, అప్పనచేయు.

ఆ. ...ఆశవు, నాశ్రయించి యతని కాత్మోపహార మర్పించు వాఁడఁ
గాక పెక్కు తలఁపు, లేల నాకు. సౌప్తి. 1-112

అర్పితము సం. విశే. (అ. ఆ. అ.)

అర్పింపఁబడినది, ఈయఁబడినది.

ఉ. కర్మఫలంబు లర్పితములై తగ నీశ్వరునందుఁ జేత సద్ధర్మము.
శాంతి. 1-149

అర్భకుఁడు సం. వి. అ. పుం.

శిశువు.

గర్భములు నున్న యర్భకులను. శాంతి. 2-86

అర్మిలి దే. వి.

1 ప్రేమ, ప్రీతి.

చ. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షి నెమ్మొగము
మొగంబునం గదియ మోపుఁ గరాంగుళులం గపోల మింపుగఁ
బుడుకుం బొరింబొరి నపూర్వవిలోకన మాచరించుఁ గప్పగు
మృదుమౌళి నుజ్జ్వల నఖాంకురచేష్ట యొనర్చు నర్మిలిన్.
విరా. 1-247

సీ. పడతుల కర్మిలి బిడ్డల దెస కడుఁ బెద్ద అను. 1-304

2. స్నేహము.

క. తనకుం దా నెర వనినను, విను బంధులు సతమె యన్వివేకంబు
ననే, జనులపయిఁ జేయ నర్మిలి, నను వగవొంద దది కారణముగ
నరేంద్రా. శాంతి. 4-11

శ్లో. ఏవం పుత్రాశ్చ పౌత్రాశ్చ జ్ఞాతయో బాంధవాస్తథా
తేషాం స్నేహో న కర్తవ్యో విప్రయోగో ధ్రువో హి తైః.
సం. భా. శాంతి. 164-16, 17

అర్ము దే. వి. (రూపాం) అఱుము

ప్రతిఘటనము, మార్కొనుట.

ఉ. ఏటుల మొగ్గువారిఁ గని యించుక కొంకక యర్ము పెంపునం
బోటుల వాతఁ బోవు భటపుంగవులన్ మది మెచ్చుచున్.
విరా. 3-163

అర్ముపెంపు దే. సమ.

ప్రతిఘటించుట యందలి యతిశయము (లేక) ప్రతిఘటనాతిశయము.

ఉ. ఏటుల మొగ్గువారిఁ గని యించుక కొంకక యర్ము పెంపునం

జోటుల వాతఁబోవు భటపుంగవులన్ మదిమెచ్చుచున్.

విరా. 3-163

అర్యముఁడు సం. వి. న్. పుం.

1. అదితి కశ్యపులకుఁ బుట్టినవాఁడు. ద్వాదశాదిత్యులలో నొకఁడు-

వ. అదితి యనుదానికి ధాతృమిత్రార్యమ శక్రవరుణాంశు భగ వివస్వత్పూష సవితృ త్వష్టృవిష్ణు లనంగా ద్వాదశాదిత్యులు పుట్టిరి.

ఆది. 3-61

2. సూర్యుఁడు.

క. హిమకరుఁడు శైత్యమును న,ర్యముఁడు మహాతేజమును హుతాశనుఁ డుష్ణ,త్వము విడిచిరేని గుర్వ,ర్థము నా చేకొనిన సద్వ్రతంబు విడుతునే.

ఆది. 4-223

3. పరంబ్రహ్మము, పరంజ్యోతి.

తే. ఆ పరంజ్యోతి పేళ్లు లర్యముఁడు వరుణుఁ, డనిలుఁ డగ్ని.

అశ్వ. 2-243

అర్యముని తార

ఉత్తర అను నక్షత్రము, ఈ నక్షత్రమునందు పైతృక కర్మము నాచరించినఁ బెక్కు సంతానము పుట్టును,

తే. అర్యమునితారఁ బెక్కపత్యములు పుట్టు. అను. 3-163

అర్యుఁడు సం. వి. అ. పుం.

స్వామి, యజమానుఁడు.

వ. అత్రి నిమితో నిట్లను, శ్రాద్ధంబున నర్య వరుణ సోమాగ్నులకు భాగంబులు బ్రహ్మ కల్పించె.

అను. 3-192

దీనికి సరియైన తావులఁ వెచ్చుటఁ జూచినను సంస్కృత భారతమున అర్యునకు భాగము కల్పించినటులఁ గానరాదు.

శ్లో. తతోఽగ్నయేఽథ సోమాయ వరుణాయ చ నిత్యశః
విశ్వేదేవాశ్చ యే నిత్యం పితృభిః సహ గోచరాః
తేభ్యః సంకల్పితా భాగాః స్వయమేవ స్వయంభువా.

సం. భా. అను, 133-28, 29; అను. 91-23, 24

అర్వది (సంఖ్య)

ఆఱువది, ఆఱుపదులు.

చ. ...నా నృపాలుఁ డు,న్మదుఁ డయి మేటి వింట బలు మార్గణముల్
వెస నేసె మూఁడు న,ర్వదియును నద్ధరామరునిపై శినివంశకరుండు
దోడ్పడన్. కర్ణ. 2-25

అర్వావసువు సం. వి. ఉ. పుం.

రైభ్యుని పెద్దకుమారుఁడు.

వ. అందు రైభ్యుండు కృతాధ్యయన శూరులైన యర్వావసు పరా
వసులను తన యిద్దఱఁ పుత్రులతో విద్వత్పూజితుండై యున్న.
ఆర. 3-253

అర్హ సం. విశే. (అ. ఆ. అ.)

తగిన స్త్రీ.

తే. మాతృ పితృహీనయైనను భ్రాతృరహిత, భావ మొందిన నబ్బాల
పరిణయార్హ, వరణమున కర్హ గా దని కురుకులాగ్ర,గణ్య
చెపుదురు పరిణయ కల్పవిదులు. అను. 2-227

శ్లో. యస్యాస్తు న భవే ద్భ్రాతా పితా వా భరతర్షభ,
నోపయచ్ఛేత తాం జాతు పుత్రికా ధర్మిణీ హి సా. అను. 44-15

ఇచ్చట తిక్కనగారు మూలమునలేని 'తల్లి ని' గల్పిరి.

అర్హణీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

పూజింపఁదగినవాఁడు.

వ సహదేవోపనీతంబయిన యర్ఘ్యం బర్హణీయుం డయిన వాసుదేవు
నకు శాస్త్రదృష్ట విధానంబున ధర్మతనయుం డిచ్చిన. సభా. 2-7

అర్హత సం. వి. ఆ. స్త్రీ.

యోగ్యత-

సీ. ...రాక్షస యతు భూతభుజంగమాది, తర్పణంబులు నర్హతా
నిరూఢములుగా, నివి గొని యొనరించు. అను. 4-34

అర్హాత్వము సం. వి. అ. న.

తగియుండుట, యోగ్యత.

తే. అప్పనము గొను టర్హాత్వ మరసి నడవు. అర. 1-68

అర్హము సం. విణ. (అ. ఆ. అ.)

1. యోగ్యము, తగినది.

క. తగఁజొచ్చి తనకు నర్హం, బగునెడఁ గూర్చుండి. ఉద్యో. 1-121

2. వెల, విలువ.

సీ. ...వారు మహార్ఘంబులగు వివిధాన్న పానములు ఘటించి కుడువఁ బనిచిన. అను. 2-308

తే. ద్రోణ గాంగేయ భానుమత్సూను కృప సుశర్మ దుశ్శాసనులు సర్వసైన్యపతులు, నార్యజనములుఁ గొలువ మహార్హ కాంచ, నోన్నతాసనమునఁ గొలువున్నవాని. విరా. 3-76

అర్హుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. తగినవాఁడు.

వ. సత్యవ్రత నిష్ఠుండగు యుధిష్ఠిరుండు పొగడ్తకుం దగువాఁడుగాని దూఱువడ నర్హుండు గాఁడు. విరా. 2-182

2. సమర్థుఁడు.

వ. ఎక్కువ దక్కువలు నిరూపించి భీష్ములు దీనిని నిశ్చయింప నర్హులు. విరా. 4-185

మ. అనిలో నిల్వఁగలేని నీ విటుల కీడాడంగ నర్హుండవే. కర్ణ. 3-86

అఱ దే. వి.

1. సగము, అర్ధము.

క. నిన్న యఱ నచ్చిపోయితి, వున్న యఱయు నేఁడు దీర్చి యుడిపెద నీ గర్వోన్నతి. ఉద్యో. 4-341

2. సందేహము, అనుమానము.

క. అని పలికి మహారాజా, వినుమని ధృతరాష్ట్రుఁ దోడ వెండియుఁ

దానిట్లని చెప్పె వాసుదేవుఁడు, తనమది నలలేక కార్యదశ దెలి
యంగన్. ఉద్యో. 3-276

3. కీడు, ద్రోహము.

ఉ. దుర్ణయమున శకుని కర్ణ దుశ్శాసనుల్, గలపఁ బాండవులకు
నలయచేయఁ, గడఁగెఁ బాండవులును గడు ధార్మికులుగాన,
పొరయరైరి వారు దురితవిదులు. ఆది. 3-12

4. కొఱఁత, న్యూనత్వము.

చ. శివుఁడు ప్రసన్నుఁడైన నలచేయునె యెవ్వరికైన. సౌప్తి.2-108

5. కపటము, మోసము.

వ. పాండవుల గెలువ నలవిగాదని యెప్పుడు, నెప్పుడునైన నలలేక
నీకు జయంబు గోరి పోరెద వగవకుండుము. భీష్మ. 3-8

శ్లో. పరేన యత్నేన విగాహ్య సేనాం, సర్వాత్మనాహం తవ రాజ
పుత్ర, ఇచ్ఛామి దాతుం విజయం సుఖం చ, నచాత్మానం ఛాద
యేఽహం త్వదర్థే. సం. భా. భీష్మ. 82-8

ఇచ్చట ఓట, బర, ఓర అనునవి పాఠాంతరములు. "అల"యను పాఠాం
తరమే సంస్కృత పాఠమునకు దగ్గఱగా నున్నది.
ఆ బల్లకు అల లున్నవి. ఇచ్చట నొక యల యేర్పాటు చేసినారము
అని వ్యవహారము గలదు. అప్పుడు కప్పఁబడిన లేక మఱుగుపడిన తావు
అని యర్థము వచ్చును. అనఁగా ఉన్నది గానరాకుండఁ జేయుట. కప
టము మోసములోఁ గూడ అదే భావము స్ఫురించును. "న చాత్మానం
ఛాదయేఽహం" అన తన్ను తాను గప్పిపుచ్చను అనఁగా మోసము
చేయనని యర్థమేగదా.

అలకడ దే. వి.

స్కంధము, మూఁపు.

క. అలకడ నిడి ప్రాఙ్ముఖుఁడై, పఱచి జలధిలోనఁ బడలఁ బాఱెను
నెడ. ఉద్యో. 3-310

సీ. ఎఱిఁగి చెచ్చెరఁ దల్లి నలకడ నిడి ధర్మసుత విజయులఁ దన వితత
బాహు... ఆది 6-160

శ్లో. స్కంధమారోప్య జననీం యామానంకేన వీర్యవాన్
పార్థౌ గృహీత్వా పాణిభ్యాం భ్రాతరౌ సుమహాబలః"
సం. ఆది. 160-27

క. తఱియగు నంతకు రిపుఁ దన, యఱకడఁ బెట్టికొనియుండునది తఱి
యగుడుం, జెఱుచునది జాతి మీఁదను, పఱలఁగ మృష్టటము
నెత్తివైచిన భంగిన్. ఆది. 6-114

అఱకాలు దే. వి.

పాదతలము, పాదము క్రింది భాగము,

క. నాయంగంబులనెల్లన్, బాయన మతి భక్తిఁ బూసి పాదతలమునన్,
బూయవు గావునఁ గలుగు న,పాయం బఱకాల నీకు సవిలం
ఘ్యంబై. అను. 5-377; మౌస. 80

అఱచు దే. అ. క్రి.

1. మొత్తుకొను, మొఱపెట్టు.

క. నీవు బలిమాలి కొడుకుల, చావునకును జేటునకును జాలకయిమైత్రి
వావిడిచి యఱచినం గడు, నేవపడరె జనులు నిన్ను నే మన
నేర్తున్. ఉద్యో. 2-216

క. అఱచినఁ బఱచిన వ్రేళులు, గఱచిన నతఁ డించుకయును గరుణిం
పక యం,దఱ నులుము నేసె గుంపుల, కుఱికి యుఱికి ఖడ్గధారు
ణోల్లసనములన్. సౌప్తి. 2-7

సీ. శిరములు మేనులఁజేర్చి భావించి ని,జాస్యముల్ వ్రేసికొం చఱచు
వారు. స్త్రీ. 2-22

2. విలపించు, వడ్చు.

క. నెఱి దప్పంబడి పెల్లున, నొఱలెడి నరవాజికరుల యులి వళి
మన్న్యం, డఱిమఱిఁ బడుటకు వగ మదిఁ, బఱిగొన నిల పెలుచ
నఱచు భంగిఁ జెలంగెన్. ద్రోణ. 2-182

3. (పశుపక్ష్యాదులు) ధ్వనిసేయు,

ఆ. పులుఁగు మెకము లఱవ మేల్కాను చుండిరే యక్కటకట.
ఉద్యో. 3-183

తే. నక్క లఱచెడు చేరువ నక్కటకట. స్త్రీ. 2-69

క. కాకాయని చంచు దెఱవఁగా నఱచుచు నీ,రాకరంబున మునిఁగెదు నక్కాకి. కర్ణ. 2-79

ఉ. ...ఆ వఱచినట్లు... ఆది. 6-198

4. కేకలువేయు, బొబ్బలువెట్టు, గోలవెట్టు.

సీ. ...కొందఱు దంతవాతిఁ జేసి భిన్నాంగులై రి కొంద —గీ-ఱఱచి ప్రాణభీతిఁ బఱచి మహీజంబు లెక్కిరి. అర. 2-110

ఉ. ...అఱచెన్ వివిధ ప్రలాపుఁడై. ఆది. 6-168

స. క్రి.

ప్రేలు, వదరు, వాగు.

క. నను సుప్రసాద దృష్టిం, గనుఁగొను మే నివుడు గొన్ని కాఱులఱచితిన్, మనుజేంద్రు వానిఁ బెడ చెవు,లను బెట్టుము వేఱుగాఁ దలంపక దయతోన్. కర్ణ. 3-98

వ. అవ్వెంగలి విత్తు లఱచు పీఱిడి యఱపులకు వంకలొత్తి మాఱు సెప్పుటయు నొప్పకయుండు. ఉద్యో. 3-285

అఱచేతఁ బ్రాణములు పెట్టుకొను(ఇడు) (జాతీయము)

ప్రాణములు విడువ సిద్ధముగానుండు.

క. పిఱుఁదం గురుధరణీపతి, నఱచేతం బ్రాణములు ఘనారాతి బలం, బుఱని తెగువ ముందటఁ బె,న్గొఱలుట చిత్తమునఁ బెట్టుకొని విహరించెన్. స్త్రీ. 2-87

తే. ఇం కెడ,సేయ కనికి నడవుఁ డఱచేతఁ బ్రాణములిడి కడంగి. ఉద్యో. 2-127

అఱచేతికిఁదెచ్చు దే. స. క్రి.

1. వశము సేసికొను.

క. సకల భువనములు నఱచేతికి, దేరం జాలునట్టి ధీమంతుఁడు దేవకి కొడుకు గలఁడు ధర్మజు,నికి నాతం డెత్తిరాక నిలుచునె యధిపా. ఉద్యో. 2-182

అఱచేతిది; అఱచేతిలోనిది దే. వి.

1. అఱచేతి యందున్నది. బాగుగా నెఱింగినది, ముఖస్థమైనది(విషయము)

క. భూతలంబుల సంస్మరణము, భూతభవద్భావి కార్యములు గరమ్ము
సమ్ము,ద్యోతన భంగియు నీ యఱ,చేతివిగావె కురువంశశేఖర
జనాగ్ర. శాంతి. 2-101

2. అఱచేతియందున్నదానివలె వశమైనది, ప్రాపించినది.

క. ఇన శశి పావక భూమి గ,గన జల పవనాది వస్తుగతులెల్లను గా,లుని
యఱచేతి వనినఁ ద,క్కిన పని సెప్పంగ నేఁటికిని భుజగేంద్రా.
అను. 1-23

చ. జనవర, నీసుభాషల నసత్య మొకండును లేదు నీవు స,న్ముని
గణకీర్తనీయుఁడవు మోక్షము నీ కఱచేతిలోనిదై, యునికి
దృఢంబుగాఁ గనియు నొండొక చందము మాటలాడితిన్.
శాంతి. 6-217

అఱచేతిలోన నున్నయట్లు దే. జాతీ.

అఱచేతిలో నున్న వస్తు వెంత విస్పష్టముగాఁ గనఁబడునో అంత విస్పష్ట
ముగా.

తే. లోకమెల్లను నఱచేతిలోన నున్న,యట్లు గనికొని. శాంతి. 4-250

అఱచే(సే)యు దే. స. క్రి.

వంచనముచేయు, మోసపుచ్చు.

ఉ. ...పాండవుల్, సేపడిరేని చంప నఱసేయక చెప్పెద సవ్యసా
చిపైఁ, గోపము పెద్ద వాఁడు సమకూరిన బిట్టుఱఁ జంపుదుం
జుమీ. ఉద్యో. 4-68

"న వై త్వయ్యనృతం వదే" సం. భా. ఉద్యో. 145-18

అఱచేయి దే. వి.

హస్తతలము, చేతిక్రింది భాగము.

ఆ. కాంతమైన నొక్కకరము వాడమి యఱ,చేయి సాచుటయును
జిత్త మద్భు,తంబుఁ బొంద దాని దప్పక చూచి య,య్యధిపు
కాహావగుట నాత్మ నెఱిఁగి. అను. 8-128

అఱపీనుఁగు దే. వి.

1. మూర్ఛితమైన ప్రాణి.

ఉ ...విల్ద్రుంచి తురంగ వక్త్రములఁ దూపులు నించి యలంచి మేను నొప్పించినఁ దేరితోడ నఱపీనుఁగు నీడిచికొంచుఁ బాఱె నేవాంచల భూమికిం బెలుచ నత్తురగంబులు విహ్వలంబులై.

ద్రోణ. 2-74

2. కొఱప్రాణముతోనున్న ప్రాణి, కొనయూపిరితోనున్న ప్రాణి.

వ. ...పదంపడి యఱపీనుఁగు లొఱలుటయును దానవ కలకలంబు డిందుపడియె. సౌప్తి. 1-202

అఱపు దే. వి.

1. వ్యర్థభాషణము, తెలివిమాలిన మాట.

వ. ...తమ్మెఱుంగని దుష్టాత్ముల నడుమం గూర్చుండుటయు నవ్వెం గలివిత్తు లఱచు వీఱిడి యఱపులకు వంకలొత్తి మాఱుసెప్పుటయు నొప్పకయుండు. ఉద్యో. 3-235

2. అఱచుట.

క. ...వికృతపు, టఱపులతో రేఁగి కాకు లఱచుట గంటే.

కర్ణ. 2-116

అఱపొఱడు దే. వి. (√అఱ)

సగముగూను.

క. అఱపొఱడు కుఱుచ చేతులు, నొఱవ శరీరంబు గలిగి.

అర. 2-134

అఱవ దే. వి.

సాధువుగాని యావు.

క. అఱవులనైనను నలవున, వెరవున. విరా. 1-101

ఇది పాఠాంతరము.

అఱవఱలు దే. వి. బ.

ఖండఖండములు, ముక్కముక్కలు.

సీ. పటుభల్లనికరంబు పఱిగినఁ బఱియలై, యఱవఱలయ్యెడు నరద
ములును. ద్రోణ. 3-158

విణ.

భగ్నమైనది, ధ్వస్తమైనది.

సీ. ...దేవతల్ మునులు నతిప్రయత్నంబునఁ, గావించు దక్షయాగ
మున శివుని, మఱచిన నయ్యజ్ఞ మఱవఱలై పోదె. అను. 5-388

అఱవాయిగొను దే. అ. క్రి.

వెనుదీయు, జంకు.

సీ. ...తలలేటి యుర్వికి బలిఱొనర్తునని యదల్చినను వారఱవాయి
గొనక యప్పలుకులన్నియును రజ్జులుగఁ గొనుచుఁ.
మౌస. 1-185

'అరవాయి' అను పద మిక్కడతప్ప భారతమునందలి మిగిలిన ప్రయో
గములన్నియు లఘురేఫముతోనే యున్నవి. శబ్దరత్నాకర సూర్యరా
యాంధ్రనిఘంటు కర్తలు లఘురేఫము గల శబ్దమునే యిచ్చిరి. గాని
శకట రేఫయుక్త శబ్దము నొసంగలేదు. తి. ప. వ్ర. కోశమువారు మాత్ర
మిచ్చినారు. ముద్రణ ప్రమాదమా, సాధువా, విచార్యము.

అఱసచ్చిపోవు దే. అ. క్రి.

సగము చచ్చు.

క. నిన్న యఱ సచ్చిపోయితి, వున్నయఱయు నేఁడు దీర్చి యుడిపెద.
ఉద్యో. 4-341

అఱిగించు దే. అ. క్రి.

1. (తినిన పదార్థము) జీర్ణముచేయు.

సీ. ...దరిద్రపుజనంబు, లోకటం దిని ఱాలు నఱిగించుకొందురు,
భోజనసంపన్నులు భోజనంబుఁ -గీ- బూర్ణమునఁ జేయఁజాలరు.
శాంతి. 1-216

అఱిగించుకొను దే. అ. క్రి.

1. (తినిన పదార్థము) జీర్ణము చేసికొను.

చూ. అఱిగించు. శాంతి. 1-216

అటిముటి దే. క్రి. విశే. ద్రు.

1. అనాలోచితముగా.

క. వెలువక సంకేతించిన, తెఱఁగున నయ్యోధకు నరుగుదెంచు నొకో
కొంద ఱఁ దెచ్చునొకో వెడఁగై, యటిముటి వెలిపుచ్చునొకో
రహస్యం బెల్లన్. విరా. 2-277

2. తోడ్తో, వెంటనే, శీఘ్రముగా, వేగముగా.

చ. ...యుధిష్ఠిరుం, డటిముటిఁ జంపె సారథిఁ దదశ్వములన్ వర
బాణపాణియై. విరా. 3-215

శ్లో. యతో యుధిష్ఠిరో రాజా త్వరమాణో మహారథః సం. విరా. 33-37

సీ. ...ఉత్కట శోకంబు గదిరిన, నటిముటి మేదిని నొఱగువారు.
మౌస. 150

3. తఱచుగా, దట్టముగా.

చ. ఉఱుముచు నెల్లెడం బడుగు లుగ్రగతిం బడ ఘోరమూర్తియై
యటిముటి గప్పుదెంచు పిలయాభ్రము చాడ్పున. ద్రోణ. 1-89

వ. ...అశ్వశరీరంబులు గోసి పాఱవైచి, వాఁడిసేయుచు నుబ్బున
గుఱ్ఱంబుల కుటికి బడలువడ నటిముటి విసరిన నోరవోయిన
సురియం జెంది యవలీలం గాలుబలంబుల పైఁబడి చక్కం
జేయుచు భీష్మ. 2-71

4. ఉత్సాహముగా, పూనికగా.

చ. అటిముటి నీ కుమారవరు లత్తఱి నందఱు నా బకారిపై, నుఱక.
భీష్మ 2-298

క. ముటిముటి చీఁకటి యప్పుడు, నటిముటి భటులుడుగ కడరి యని
సేయంగా, నెఱసి తల మెల్లయెడఁ గ్రిక్కిఱిసిన మఱి పాసి నిలిచి.
రెంతను నంతన్. విరా. 3-195

5. తబ్బిబ్బుగా, తాఱుమాఱుగా, ఉచ్చావచముగా.

క. విఱిగి భవత్సుత నివహం, బటిముటిఁ గనుకనిఁ జనంగ ననిలా
సుతుం డే, డైఱ నెనచి వగచె నారం, దఱుఁ దనచేఁ జచ్చుటవుడు.

తప్పుటకుఁ గడున్. భీష్మ. 2-390

క. ...ఉక్కటి బహుళ సైన్య మఱిముఱిఁ, బఱచిన నాగంగఁ గాదు బలియురకైనన్. శాంతి. 3-16; ద్రోణ. 4-168

6. అత్యంతము, మిక్కిలి.

క. మెఱుమఱనుర్దండము గుణ, మఱుముఁగ విశిఖతతి దొరుఁగ నొకటం దఱచై, పఱవ రుధిరంపుఁ గాలువ, యఱిముఱి ఘనభుజుఁడు ద్రోణుఁ డడరె నరేంద్రా. ద్రోణ. 1-294

వ. అంచపిండు పేరాఁకలి నఱిముఱిం బెరికినఁ గుఱుకులు గట్టిన మృణాళనాళంబుల. విరా. 3-286

7. పూర్తిగా, నిండుగా.

క. తఱిమి తన మునుము సైన్యము, నుఱుమాడఁగఁ గని సుయోధనుఁడు మున్నుగ నే, డ్తెఱ నీ యోధులు మార్కొని, యఱిముఱి నొప్పించి పట్ట నమరి పొదివినన్. కర్ణ. 2-276

అఱు దే. అ. క్రి.

1. నశించు, క్షీణించు.

క. బలవంతుల బలమఱుఁగా. ఆది. 7-176

జన మఱియున్నన్. ఆది. 2-18

చ. కురుబల మేఁగుదెంచెనట గోవుల బట్టఁబట్ట. విరా. 4-20

చ. చిఱునగవొప్ప గాండివము చెచ్చెర సజ్యముసేసి సేన లుక్కఱ. విరా. 5-148

2. చెడు, తొలఁగు.

ఉ. పసులు మరలె శత్రుబలములు పీనుఁగు, వెంటబయ్యె రాజుఁ బెద్దదొరలుఁ, జీర లొలువఁబడిరి సిగ్గఱి బిరుదులు, వైచి రింక మగుడ వలదె మనకు. విరా. 5-222

శ. ఎఱుకలు విఱిగిన గురుడుని, తెఱఁగునఁ దేజంబు సెడిన దినకరు గతి నం,దఱు బంధులు దెగి విభవం, బఱి వెలవెలఁ బాఱుచునికి యది బ్రదుకగునే. స్త్రీ. 1-11

చ. ప్రియమతి యజ్ఞు నేనియు దరిద్రుని నేనియు విప్రుఁ గందఁ జేఁ, త
యుభయలోక సౌఖ్యములు దవ్వగఁ జేయు. అను. 5-6

అఱుఁదెవులు దే. వి.

క్షయరోగము, క్షీణింపఁ జేయు రోగము.

వ. అమ్మహాత్ముండు గోపించి యఱుఁదెవులు గొనుమని శాపంబిచ్చిన నయ్యోషధినాథుండ నానాఁటికిఁ గృశుండయ్యె. శల్య. 2-148

సీ. ...కష్టముగల తనువు నాతఁ, డఱుఁదెవుల్ గొన్నాతఁ డఖిల వస్తువులును నమ్మెడు నతఁడు... -తే- పంక్తిదూషకు లంద్రు పౌరవేంద్ర. అను. 3-175

అఱుగుఁదెవులు- అఱుఁదెవులు; అఱుగు = క్షీణించు; అఱుఁదెవులు-క్షీణింపఁ జేయురోగము, క్షయరోగము. (పై. ణ్యాత్ క్షయా)

అఱుగు దే. అ. క్రి.

1. అడఁగు, అణఁగు, నశించు.

సీ. అద్దిరా నీకుఁ గ్రొవ్వఱుగదేఁ జూతుఁగా, కని తల సూపక యడఁగువారు. విరా. 3-86

క. నీ, క్రొవ్వఱుగదేని దలపడు మెవ్విధి జనితేని ననుచు నెత్తిన క్షితిన్. విరా. 4-71; అను. 3-300

2. క్షీణించు, తఱుగు.

సీ. సత్యంబు నరులకు సంతుష్టమగు సత్యహాని నాయువు గడు నఱిగి పోవు, నాయువు తఱిగిన నల్పంబులగు విద్యలు. అర. 4-288

తే ...భీమసేనుచేఁ జచ్చి చచ్చి, బలము లఱుగ నా కర్ణుండు, చూ. అఱువు. ద్రోణ. 4-220

3. తినిన పదార్థము జీర్ణమగు.

ఉ. డక్కెను రాజ్యమంచు నకటా యిటు దమ్ముని భాగమీక నీ, వెక్కటి మ్రింగఁ జూచె దది యెట్లఱుగున్. ఉద్యో. 2-52

తే. ...అగ్నిమత్సహితులై కొనిన నఱుగఁ, జేయువాడ నాహార ముల్ సిద్ధ మిదియు. అను. 3-196

అఱుగమి దే. వ. క్రి. విశే.

తినిన పదార్థము జీర్ణము కాకపోవుట.

సీ. ఒక తఱి మునివర్యు లొక్కటఁ బెక్కండ్ర, శ్రాద్ధముల్ సేయు
భోజ్యములు పెక్కు, లనుభవించుటఁ దమ కఱుగమి పుట్టుట
యును పితృదేవతల్ సనిరి సోము కడకు. అను. 3-196

అఱుత వి. ఔ.

ఉపకంఠము, సమీపము.

వ. అమ్మడువు నఱుత నొక్క పఱపు గల పొద యీఱమిం దూఱి
పొంచియుండితి. శల్య. 2-46.

"ఱట్టు" శబ్దమునకు ఔపవిభక్తిక రూపము.

అఱుము స. క్రి.

ఒత్తిడిచేయు, బాధించు

వ. ...ఇప్పరుసునం బ్రతివీరుల నఱుముటయు నప్పుడు పతంగుండు
పశ్చిమాచల శృంగంబు మఱుంగుపడుటయుం జూచి గాంగే
యుండు. భీష్మ. 2-405.

అ. క్రి.

1. యుద్ధముచేయు.

(విరాటునితో నుత్తరుఁ డర్జునుని విషయమై తెల్పుట)

క. మొగమోడఁ డితఁడు కౌరవ, జగతీశుఁడు విఱిగినపుడు జవమున
వెనుకం, దగిలి యిది జూదమాడఁగ, నగు నెడగా దఱుమువలయు
ననియె నతనితోన్. విరా. 5-338.

2. విజృంభించు, చెలరేఁగు. (శ్రీకృష్ణుఁడు విదురునితో సంభాషించుట)

క. ఎఱుఁగుదు నేను సుయోధను, కొఱగామియు నతనితోడఁగూడిన
నృపులం, దఱుఁ బగ మనమున నిడికొని, యఱుముటయును సంధి
పొసఁగ దనియు మహాత్మా. ఉద్యో. 3-237

3. సాహసించు, తెగించు.

తే. ఎవ్వరికిఁ గాఁగ ధరణియు నెల్ల సుఖముల, గోరెదము వార

లందఱు వీరె వచ్చి, ప్రాణములు నర్థములు నొల్లఁబాటుసేసి, కయ్యమునఁ జావ నఱుముట గంటిగాదె. భీష్మ. 1-182

4. ప్రతిఘటించు, మార్కొను.

వ. పలినవాఁ డఱుముటయును దొరలు తెగి తిరుగుటయు. విరా 5-207

చ. .. అమరాపగాతనయుతోడి రణంబునకున్ దశాధినాథులు నఱుమంగఁ జాలరు. భీష్మ. 2-6

దే. వి.

ప్రతిఘటనము, ఎదుర్కొనుట, మార్కొనుట.

క. ఉఱక నరు డట్లు మైమఱు, వఱువుళ్ళుగఁ జేసి లీల నంగములెల్లం, బఱియలుగఁ జేయ వాతం, డఱు మెడలక మఱియు నేసె నధిక రయమునన్. భీష్మ. 2-306

అఱువది దే. సంఖ్యా. ఔ.

అఱ్వది, ఆఱుపదులు.

ఆఱువది శరముల నన్నరు నంగఱబులను, విరా. 5-103

తే. మున్నూట యఱువదింటఁ బెంప మానుషాబ్దంబులై పేర్చియుండు. శాంతి. 5-48

సీ. అమరనదీసూను నఱువదింటను నేసి. విరా. 5-66

అఱువదినాలుగు దే. స. ఔ.

ఆఱుపదులపయి నాలుగు,

అఱువది నాలుగు నారసముల నక్కిరీటి. భీష్మ. 3-51

అఱువదివేవురు దే. స.

ఆఱువదివేలమంది.

నివాత కవచుల నఱువది వేవుర నిర్జించితి. ఉద్యో. 2-150

అఱువదేను దే. స. ఔ.

ఆఱుపదులపయి నయిదు.

అఱువదేనేండ్లు ధరియించువం గలవాఁడు, విరా. 4-122

అలువదేవురు దే. స.

అలువదివయు నయిదుగురు.

దుర్జయులగు హిరణ్యపుర నివాసుల నలువది వేవుర దేవారాతుల వారాశితీరంబునం బరిమార్చిరి, పిరా. 4-148

(అలువదివేవురు- అని పాఠాంతరము)

అలువు దే. అ. క్రి.

పగులు, వ్రయ్యు.

చ. అని పలుకంగ గౌతమ మహాముని యచ్చటనుండి యంతయున్ విని కలుషించి యేల యిటు వీఁకను నోరలువంగఁ బ్రేలె దీనిన పతియే విధాతయును శక్రుఁడు నీశుఁడు నర్థకాంక్షివై, మనమున శంకలేక యొక మానవు నింత నుతింప నేటికిన్-

ఇది ఆనందవారి పాఠము. దీనికి పాఠాంతరముగా ఆనంద ప్రతిలోనే 'నోరెరువంగ' అని యిచ్చిరి. అకాడమి, సలము ప్రతులలో 'వీకున నోర లుగంగ'- అనియున్నది. సం. ము- 'వీకున' అనుదానికి 'వీకను' 'వీకున' అను బిందురహిత పాఠాంతరము లిచ్చిరేగాని 'అలుగంగ' అనుదానికి ఆనంద వారిచ్చిన పాఠముగాని పాఠాంతరముగాని ఈయలేదు. అనఁగా సం. ము 'అలుగంగ' అనుదానికి పాఠాంతరమేలేదు. మూలమును బట్టి ఈ పదమునకు ఆకరము కనఁబడుటలేదు. పరికించిచూడ "అలువంగ" అనుదానికన్న "అలుగఁగ" అనునదే సమయోచితముగానున్నది- "అలుగంగ" = అఱిగిపోవఁగా- ఒక వస్తువును ఎక్కువగా వాడిన దాని రూప మెట్లఱిగిపోవునో అట్లే అసంబద్ధ ప్రలాపములు చేయుటచే నోరు అఱిగిపోవునని భావము "నోరలుఁగంగ" అనునది తిక్కనగారి తెలుఁగు నుడికారము.

అలువుళ్లు దే. వి. బ. (అలువుడ - అలువుళ్లు)

ఖండములు, తునుకలు.

క. ఆమెయిన వివిధ వర్ణ, స్తోమం బలువుళ్ళు సేసి. విరా. 5-36

క. ద్రోణుఁడు గోపించి తనుత్రాణం బలువుళ్లు సేసి. భీష్మ. 3-288

క. చిలునగవుతోడ మైమఱువలువుళ్లుగఁ జేసి యతని యంగము.

దోఁగలి, బఱపె రుధిరంబు. కర్ణ. 3-300

ఏకవచన ప్రయోగము భారతమునందుఁ గానరాదు.

అఱువుళ్లు సేయు దే. స. క్రి.

ఖండించు, ముక్కలుసేయు.

క. ...చాపంబులు విఱుచుచు, మైమఱవు లఱువుళ్లు సేయుచు.
ద్రోణ. 4-176

అత్తాడు దే. అ. క్రి.

1. సమీపమునఁ దిరుగు, ఇటునటు తిరుగు, చుట్టిచుట్టి తిరుగు.

వ. ...అతండును సత్త్వహీనుండు గావున సత్వరుండై క్రమ్మఱిఁ ద్రౌపదియున్న యెడకుం జని యాసమీపంబున నత్తాడుచు నమ్మానవతితో నిట్లనియె విరా. 2-42

అత్తు + ఆడు = అత్తాడు.

అత్తావు దే. వి.

అడవియావు.

అత్తావులను నైన నలువున వెరవున విరా. 1-101

ఇది పాఠాంతరము,

అత్తు దే. వి. ఔ.

1. మెడ, కంఠము.

అట్లత్తెత్తి చూచి కర్ణుఁడు. కర్ణ. 3-127

వ. అమ్మద్రపతి యత్తెత్తి యాలోకించి. కర్ణ. 2-119

సీ. శక్తి యాచార్యుని శక్తి నూయించుఁ బొమ్మని చూపఱెల్లరు నత్తులెత్తిరి. ద్రోణ. 3-248

వ. అపగత ప్రాణంబై పడియున్న పాముం దన వింటికొప్పున నెత్తి యమ్మునిని యఱుతం దగులవైచి. ఆది. 2-167

తే. ...ఒక్క,వాఁడు తన యత్తుసాఁచి కాననములోన దీనుకొని మేయఁగాఁ బెనువాన వచ్చె. శాంతి. 3-88

2. పసువుల మెడ వంపు.

సీ. అరథికోత్తముఁ దచ్యుతుఁ జూచి ర,థ్యమ్ములు మేనుల నలుఁగు లుండ - తే- నురవడింపవు వీరల నరకుగొనక, వీనినిప్పుడ యట్లులు విడిచి తడవుము. ద్రోణ. 3-151

(ఔప విభక్తికములు పరమగునప్పుడు ఈ పదములోని క్రింది అకారము నకు నిత్యముగను ఇతరత్ర వైకల్పికముగను లోపము వచ్చును.)

అల దే. విణ. (రూపాం. అల్ల)

1. ప్రసిద్ధిని దెల్పును.

ఉ చిత్తము లుల్లసిల్ల నల సింహకిశోరము లొక్కమై మదోన్మత్త గజావళిం బొదువు మాడ్కి. ఉద్యో. 2-140

2. నిర్దేశమును దెల్పును.

చ. ...పార్థుఁ దాఁక కెటపోయితి నాఁ డల ఘోషయాత్రలో. కర్ణ. 2-82

అలంకరణము సం. వి. అ. వ.

1. అలంకరించుట.

వ. పట్టణాలంకరణ ప్రముఖ నిఖిల భద్ర విధానంబులు సేయించిరి. విరా. 3-287

క. తరణి యపరాద్రి శిరః, స్ఫురణను నధికరణాలం,కరణం బొన రించుటయును. భీష్మ. 2-319

2. భూషణము.

క. వివిధాలంకరణంబుల, నవకాంతి వహించి, విరా. 5-383

అలంకరించు సం. స. క్రి.

1. అలంకారము సేయు, కై సేయు, సింగారించు.

వ. ...రేపకడ వనలక్ష్మి పురశ్రీ నలంకరించు వడువున నెడపడక యెల్లెడల నిగుడు విభాత కుసుమ కదంబ పరిమళంబును. విరా. 2-240

2. అలంకారము గలదిగాఁ జేయు.

చ. ...యిట్టులను భ్రూకుటి ఫాల ముఖలంకరింపఁగన్. విరా. 3-208

3. (అలంకారముగా) పెట్టు.

క. ...నధిపు చుట్టల, నలంకరించిరి విభూషణాంశుచ్ఛటలన్.

ఉద్యో. 4-127

4. వహించు, పూను.

సీ. అనిమిషాసుర యుద్ధమున నసురావళి, సమయించి వర్ణాశ్రమముల

నేర్పరించి భూమి యలంకరించి. ద్రోణ. 2-205

5. అధిష్ఠించు.

వ. ...తదనంతరంబ యంబుజాప్తు డపరగిరిశిఖరం బలంకరించె.

శాంతి. 2-125

6. ప్రకాశింపఁజేయు.

వ. ...వార లధ్యాపన యాజన విశేషంబుల నశేష దేశంబులు నలం

కరించుచుండి రట్టిఘోడ. శాంతి. 6-303

అలంకారము సం. వి. అ. పుం.

1. భూషణము.

వ. హ్రీంకారమయ మనోజ్ఞాలంకా రోల్లాస నిత్య లాలిత్యునకున్.

విరా. 1-82

2. కావ్యాలంకారములలో నొకటి.

విషమ కావ్యంబునుం బోలె నస్పష్టాలంకారంబును. విరా. 2-325

ఇవి ; 1. శబ్దనిష్ఠమగు అనుప్రాసాదులు 2) అర్థ నిష్ఠమగు ఉపమానా దులు 3. ఉభయ (శబ్దార్థ) నిష్ఠమగు పునరుక్తవదాభాసాదులు- అని త్రివిధములు.

అలంకారుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అలంకారము గలవాఁడు.

అట్టి శౌర్యాలంకారు మహాత్ము. ఉద్యో. 2-145

అలంకృత సం. విశే. (అ. ఆ. అ.)

అలంకారము చేయఁబడినది.

వ. ...అమ్మహోత్సవంబున నలంకృతలై యున్న యంబయు నంబి

కయు నంకాలికయు ననుముద్దియల మువ్వురంబట్టి. ఉద్యో. 4-274

కన్యల నలంకృతలఁ జేసి... ద్రోణ. 2-202

అలంకృతము సం. విశే. (అ. ఆ. అ.)

అలంకరింపఁబడినది.

వ. కృష్ణుఁ డరిగి యలంకృతమైన నిజపురము సొచ్చునప్పుడు. అశ్వ. 3-119

అలంకృతి సం. వి. ఇ. స్త్రీ.

అలంకారము.

తే. లోకములకు మూఁటి, కుజ్జ్వలాలంకృతియుఁ బెంపు నొసఁగినట్టి యమలతరమూర్తి యగు దేవి. అను. 2-114

అలంకృతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. అలంకరింపఁబడినవాఁడు.

వ. ...వారలం దోడ్కొని చని... యంగ రాగ మాల్యాభరణంబుల నలంకృతులం జేసినం. విరా. 3-155

2. అలంకారము చేసికొనినవాఁడు.

వ. ...మత్స్య మహీనాథుండు... లగ్నం బాసన్నం బగుచు వచ్చెనని ధర్మతనయున కెఱింగింపం బనిచిన నతండు ననుజ సహితంబుగా నలంకృతుండై. విరా. 5-399

అలంక్రియ సం. వి. ఆ. స్త్రీ.

అలంకారము.

మత్తకోకిల. సంగరాంగణ భూమికిం దమ చారు భావ మలంక్రియా, సంగతిం గలిగింప. స్త్రీ. 2-144

అలంఘనీయము సం. విశే. (అ. ఆ. అ.)

ఉల్లంఘింపరానిది, దాటరానిది.

వ. .. ఇతని (వాసుదేవుఁడు) వచనం బవశ్యంబు నలంఘనీయం బనిన విని జనార్దనుండు సంజయున కిట్లనియె. ఉద్యో. 1-385

అలంఘితము సం. విణ. (అ. ఆ. అ.)

జవదాఁటఁబడనిది, అతిక్రమింపఁబడనిది.

ఆ. ధర్మరతులు సర్వనిర్మాణ చతురులు, లౌల్య రహితులును సలం
ఘితాజ్ఞులును సునీతి నిపుణులును గుణజ్ఞులు నగు, పరిజనములం
బెనుపుపతికి హితము. శాంతి. 2-189

అలంఘ్యము సం. విణ. (అ. ఆ. అ.)

1. జవదాఁటరానిది, ఉల్లంఘింపరానిది.

సీ. ఇట్టి రత్నము వీరికిఁ జాలుదునె మునినాయక నీవచనం బలంఘ్య
మగుట దీని నీకు నర్పించితిని. సౌప్తి. 2-78

2. లంఘింప నలవికానిది, దాఁట శక్యముగానిది.

స్రగ్ధర : ...దుర్వార వారోఘగంభీ, రాలంఘ్య ప్రాణవేగం బగుచు
బహుతరాయామ విస్తారమై బిట్టాలోకింపఁగ నుగ్రంబగు జలనిధి
నంతంతటం గంటి మంతన్. అర. 7-16

అలంబతీర్థము సం. వి. అ. న.

1. ఒకానొక పవిత్ర క్షేత్రము.

క. కనక వ్రతతీ తతులం, బెనఁగిన సురభూరుహములఁ బెద్దయు బెడఁ
గై, తనరిన యలంబు తీర్థం,బున కరిగె. ఆది. 2-70

వివరమునకై చూ. ఆది. 2-63 మొదలు 78 వఱకు.

అలంబసుఁడు సం. వి. అ. పుం.

బకుని తమ్ముఁడు.

అసురేంద్రు లగు నలంబస హలాయుధులును. భీష్మ. 1-95

వీనికి 'అలంబుసుఁడు' అనియుఁ బేరు గలదు. చూ. అలంబుసుఁడు.

అలంబుస సం. వి. ఆ. స్త్రీ.

ఒకానొక అప్సరస్త్రీ. చూ. వివరము. శల్య. 2-203

అలంబుసుఁడు సం. వి. అ. పుం.

1. బకాసురునకుఁ దమ్ముఁడు, కిమ్మీరుని తరువాతివాఁడు.

ఇతఁడు ఘటోత్కచునితోఁ బోరి మరణించెను. ద్రోణ. 3-259; 268

2. ఒకానొక రాజు, దుర్యోధను పక్షమువాఁడు, ఇతఁడు సాత్యకితో యుద్ధముచేసి యతనిచేఁ జచ్చెను. ద్రోణ. 4-252; 253

3. జటాసురుని కొడుకు, ఇతఁడు కురుపాండవ యుద్ధ సమయంబునఁ గురురాజుఁజేరి తనకుఁ బాండవులదెసఁ బూర్వవైరము గలదనియు నందుచే నతనికిఁ బ్రియంబుగా వారిని వారివారిని వధింతు చెరవనియుఁ బలికి యతని పక్షముఁజేరి ఘటోత్కచునితోఁ బోరి మరణించెను. ద్రోణ. 5-203

అలఁకి దే. వి.

ఒక విధమైన కుండ, భాండ విశేషము.

సీ. కలశములును, నల్కులుఁ గాఁగులు నాదిగాఁగల బాండములును. అశ్వ. 3-156

(శ-ర; సూ. ఆ. నిఘంటువులలో దీనియం దఱసున్న లేదు)

అలఁగు; అలంగు దే. అ. క్రి.

శ్రమపడు, అలయు.

ఉ. ఎండకు వానకోర్చి తన యిల్లు ప్రవాసపుఁ జోటునాక యా, కొండు నలంగుదున్ నిదురకుం దఱిదప్పెడు దప్పివుట్టె నొ, క్కండన యెట్లొకో యనక. విరా. 1-185

అలఁచు; అలంచు దే. స. క్రి.

1. శ్రమపెట్టు, వేధించు, పీడించు.

క. తమ్మింద్రపదవి సేకొని, మమ్మెల్లను నరయు మనిన మానవపతి నా, కమ్మహిమకుఁ దగు మాహాత్మ్యమ్ము గలదె నన్ను నేల యలచెద రనినన్. ఉద్యో. 1-145

వ. దుశ్శాసన వికర్ణ చిత్రసేనులతో సుభద్రాసూనునకు మహాయుద్ధం బయ్యె నందు వారల నందఱ నా సంక్రందనపౌత్రుండు విరథులం జేసి వృకోదరువచనంబులు దలంచి యలంచుచుండెం గాని సమయింపఁడయ్యె. భీష్మ. 3-46

2. కలంతపెట్టు:

క. పెరయీఁగల గతిఁ గవియుచుఁ, బోరిఁబోరిఁ గడుఁ దురుల పగిదిఁ బొడువుచు నెరకై, వెరవునఁ గాకులఁ గ్రోఁతులు, బరువడిఁ జీకాకు పఱుచు భంగి నలంచుచున్. ద్రోణ. 1-258

క. దైన్యము చిత్త మ్మలపంగఁ కురుక్షేత్రమ్మునకుం జనియె నరుఁడు ధరణీనాథా. మౌస. 1-189; స్త్రీ. 2-15

అలఁత; అలంత దే. వి.

1. దుఃఖము, బాధ.

సీ. కదిసిన యట్లైనఁ గౌఁగిలింపఁ గడంగి యరసి బొంకైనను నలఁత నొందు. విరా. 2-801

క. మున్నిట్టి తెఱఁగు శోకం, బెన్నఁడు దా ననుభవించి యెఱుఁగదకటనేఁ, డన్నెలఁత యేఁత పెల్లున, నెన్నియవస్థలకు వచ్చి యెట్ల య్యెడినో. సౌప్తి. 1-19

సీ. అనిమిషనాథుఁ డిచ్చిన శక్తి యర్జును, సమయింపఁ గర్ణుండు సంగ్రహించెఁ, నదియున్నదాన నయ్యాపద వాటిల్లనేని నయ్యలఁత సహింపవశమె. ద్రోణ. 5-281

శ్లో. తతో౽భవేత్తే వ్యసనమ్ ఘోరమ్ భరతసత్తమ. ద్రోణ. 184-62

2. ఆపద.

సీ. అమరుల యీలువు టాంౘ్రడను తెఱవట్టి తఖల లోకమ్ములకు నలఁత నేసి. అర. 7-61

అలఁతి; అలంతి దే. విణ.

1. సూక్ష్మము, చిన్నది, కొలఁదిపాటిది.

తే. ...పెక్కండ్రు రథిల దిశలఁ, బొదివి యతని కరకఁబునఁ బొలుచు చక్ర,మలఁతి తునియలుగా నేసి రాగ్రహమున. ద్రోణ. 2-116

ఆ. హరి సహస్రశీర్షుఁ బరము సహస్రాక్షు, వేదమయు సహస్రపాదు నలఁతులైన వారికంటె నలఁతి పెద్దలకును, జాలఁబెద్దయగు దయాళుఁ గొలుతు. శాంతి. 2-21

క. సరసన సాత్యకి రుచిరపు,టరదంబునఁ జనియె వెనుక నలఁతి రథ
ముపై, నరిగె సుభద్రయు. అశ్వ. 3-26

2. స్వల్పము.

క. ఇన్నగమునందు గాండివ,మున్నది యదిగాని మద్భుజోద్రేక విలా,
సోన్నతి కోర్వవు పెద్దయు, నన్నువ లీవెండ్లు గుఱుచ లలఁతి బలం
బుల్. విరా. 4-105

3. సన్నమైనది (కంఠస్వరము)

తే. నావుడు నునుసిగ్గు గదిరి యాననము వాంచి, యలఁతి యెలుఁగున
నిట్లను నా లతాంగి. అను. 1-50

4. వశము, శక్యము.

వ. ...పుత్రశోకం బడరి యలఁతిగాని యలఁతఁబెట్ట నూరకుండి
యక్కౌరవ రాజపత్ని పద్మనాభు దెసఁ గనుంగొని కోపోద్దీపితయై.
స్త్రీ. 2-158

వి.

అల్పమైన ప్రయత్నము.

ఆ. ధర్మపుత్రు భాగ్య మలఁతి బోవు నెట్లు. ద్రోణ. 1-91

5. అందుబాటులో నున్నవాఁడు, లోకువయైనవాఁడు.

చూ. చేయలఁతి

అలఁతిగానియలఁత దే.

భరింప శక్యముగాని బాధ.

వ. పుత్రశోకం బడరి యలఁతిగాని యలఁతఁబెట్ట నూరకుండి.
స్త్రీ 2-158

అలఁతిఁబోవు; అలఁతింబోవు దే. స. క్రి.

అల్పమైన ప్రయత్నముచేఁ జక్కఁబడు.

సీ. పరశురామునిచేతఁ బడసినవాఁడు బ్రహ్మాస్త్రంబు సర్పముఖాస్త్ర
మలఁతిఁ బోవునె. కర్ణ. 1-42

ఆ. ఆ ధర్మపుత్రు భాగ్య మలఁతిఁబోవు నెట్లు. ద్రోణ. 1-91

మానిని. ...యిప్పని యి,మ్మెదిని సేనలకుం గురుకోటికి మృత్యువుగాన
నిజం బలఁతిం,బోదని యాడరె. స్త్రీ. 2-31

సీ. మనసేన మున్న వమానపాటు, దుఃఖపాటు గలిగి తొడరంగ వచ్చిన,
వారుగాన యలఁతిఁబోదు ప్రాణ మాసపడక. ఉద్యో. 4-257

మ. అలఁతిం బోరు మహారథుల్ ద్రుపద మత్స్యాధీశులు.
ఉద్యో. 4-261

అలఁతినగవు; అలఁతినవ్వు; అలంతినవ్వు దే. వి.

చిఱునవ్వు, మందహాసము.

క. ...అలఁతి నగవు, నినుపారెడి చూడ్కి వారి నెమ్మొగములపై...
అశ్వ. 3-145

తే. ...అలఁతి నగవు చెలువు మొగమున కొ(ా)క క్రొత్త పొలుపొనర్ప.
ఉద్యో 3-364

అలఁతి నవ్వినుమడి చెలువు నొసఁగ. అను. 4-419

అలరు మొగంబున నలఁతి నవ్వుకాంతి దళుకొత్త శల్య. 2-339

అలఁతులఁబోవు; అలంతులఁబోవు; అలతులంబోవు దే. స. క్రి.

కొలఁది ప్రయత్నములచేఁ జిక్కబడు.

సీ. .. సాత్యకి యలఁతులఁ బోయెడువాఁడె. ఉద్యో. 1-268

అలంతులఁ బోక గలుగు నెట్టులు. ఉద్యో. 3-205

ఉ. ...యీ, కావరమైన కీచకుఁడు కామని పీడితుఁడై యలంతులం
బోవక. విరా. 2-228

వ. చూడం జిన్నవాఁడుగాని యలంతులం బోయెడువాఁడు గాఁడు.
ద్రోణ. 2-104

అలఁదు; అలందు దే. స. క్రి.

పూయు, రాచు.

సీ. కలపంబు లభినవ గంధంబులుగఁ గూర్చి. తనువున నలఁదుచు
ననుపుగాఁ విరా. 1-107

ఆ. నాఁడు దోర్దండముల చందనం బలంది,కుసుమదామముల్ సుట్టి.
ఆశ్ర. 1-19

అలఁదురు; అలందురు దే. అ. క్రి.

1. దుఃఖించు, పరితపించు, వగచు.

వ. వాని దెసం జింత యావంత వలన దమ్మాటలు విడువుమని యూఱడిల్లం బలికి దుర్దశల నలందురు నవ్వేలంది డెందంబు కుందు వాపం దలంచి యిట్లనియె. విరా. 2-288

చ. తలరు నలందురు నవయుఁ దాప భరంబున వెచ్చనూర్చు, విరా. 2-293

చ. ఇటు దగునయ్య కూరులకునెల్లను బోకడ యిట్లుకాదె యే,మిటికి నలందురన్. ద్రోణ. 2-257

2. కలఁతజెందు, క్షోభమునొందు.

ఆ. పట్టి యతఁడు దనదు పైచీర యాస్తరణంబు చేసి భూస్థలంబునందుఁ, బెట్టె మానసములు పెద్దయు నలదురి యర్జునాది సోదరాలి వోదిలె. అశ్వ. 1-4

లయగ్రాహి: ప్రోషితుల డెందము లలందురఁగ మందమలయానిలము మందగతి వీచెన్. ఆది. 6-139

3. కృశించు.

వ. ...కందర్ప దర్పంబున నలందురి వందురు ననిన. విరా. 2-68

అలక సం. వి. ఆ. స్త్రీ.

1. కుబేరుని పట్టణము.

ఆ. ...నాతఁ డతి రయమున ముట్టె నలకఁ గుబేరుండు, ననికి వెడలె నిజబలాన్వితముగ. శాంతి. 2-321

అలక(ము) సం. వి. అ. పుం. న.

(బహువచనము నందే దీనికిఁ బ్రయోగములు కనఁబడుచున్నవి)

నెఱివెంట్రుక, కుటిలకుంతలము.

సీ. ఖచరకాంతల యలకములందుఁగెం ధూళి యళులపై పుప్పొడి ననుకరించు. భీష్మ. 1-242

సీ. ...నుదుటి పెం పలకలఁ బొదువఁ బడఁగ. విరా. 1-228

అలక్షితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చూడఁబడనివాఁడు.

అన్యులచేత నలక్షితుండనై వచ్చితి. ఆర. 2-46

అలఘుఁడు సం. విణ. ఉ. పుం.

గొప్పవాఁడు.

చ. ...నేఁ, డలఘుఁడు గుంభసంభవుని నాఁగు భవత్పరిరక్షణార్థియై.
ద్రోణ. 1-227, శాంతి. 3-491

అలఘువు సం. విణ. ఉ. స్త్రీ. ఉ.

గొప్పది.

క. అలఘుతనుస్త్రీసనాథ హరిహరనాథా.
విరా. 1-40; అశ్వ, 4-155

అలజడి దే. వి.

1. బాధ, శ్రమము, క్లేశము.

సీ. కుంభసంభవునికై ఘోరదుర్గముల లో,పాముద్ర యలజడిపాలు గాదె. విరా. 2-284

క. నీ వలనను భక్తి స్నే,హావేశము గలిగి శూరుఁడై యలజడికిం, దా విసువని సత్కులజుం, గావింపుము సైన్య విభునిగాఁ గురుముఖ్యా. ఆశ్ర. 1-65

క. అలజళ్ళు దీని వలనం, గలిగెడు నో. అశ్వ. 4-155

2. హాని, నష్టము.

వ. ...ధర్మపుత్రుండు కురుక్షేత్రంబు దఱియంజొచ్చి ఋష్యాశ్రమంబులకు దేవతాయతనంబులకు నలజడి గాకుండం బరిహారంబు సేయుచు. ఉద్యో. 4-130

3. ఆపద, కష్టము.

ఆ. ఇదియ కాని చేయ నెద్దియే ననుచు ని,ర్బంధవృత్తి దలఁపు పట్టు కొనిన, నట్టివాని కెందు నలజడి వాటిల్లు. ఉద్యో. 3-305

క. కులశీలోన్నతియు విని,శ్చల కరుణారతియు ధర్మ సంగ్రహ-

మఱియుం, గల మనకు నివ్విధంబున, నలజడి వచ్చుటకు మూల మది యెయ్యదియో. అర. 7-381

అలజడిఁబెట్టు దే. స. క్రి. (√అలజడి)

బాధ నొందించు, క్లేశపఱచు.

వ. ...నా దగు శాంతియు దాంతియుఁ జెల్లించి నన్నలజడిఁ బెట్టక పోరిశంబుడిగి... ఉద్యో. 1-377

అలజడిపాటు దే. వి. (√అలజడిపడు)

అలజడిపడుట (ఇచ్చట నష్టము. కష్టము)

సీ ...కార్యమునఁ బరాక్రమమునఁ దా నలజడిపాటు దుష్కర్మ సరణిఁ బొరయకునికి. అను. 2-64

అలజడిపడు (పడు) దే. అ. క్రి. (√అలజడి)

అలజడినొందు.

సీ. ఏ వింట విజయుఁ డనేక యుద్ధంబుల నలజడి పడుట. అశ్వ. 4-152

అలబ్ధము సం. విశ. (అ. ఆ. అ.)

పొందఁబడనిది.

వ. అలబ్ధ ప్రతివచనయై మీ తల్లిదండ్రు లెవ్వరని యక్కుమారుల నడిగిన. ఆది. 8-184

అలబ్ధలాభాదిత్రితయము సం. సమ.

1. అలబ్ధ లాభము (లభింపనిది లభించుట) 2. లబ్ధవృద్ధి (లభించినది వృద్ధి పొందుట) 3. యథార్థార్థ ప్రతిపాదనము (ఈ రెంటి విషయమున తగిన రీతిని అర్థమును సమకూర్చుట)

వ. విప్రులచేత ననుశాసితుండయిన రాజునకు నలబ్ధ లాభాది త్రితయంబు సంపన్నంబగు. అర 1-202

"అలబ్ధ లాభాది చతుష్టయము" అని పాఠాంతరము కాని మూలమున త్రితయమే చెప్పఁబడినది.

శ్లో. అలబ్ధస్య చ లాభాయ లబ్ధస్య పరివృద్ధయే
అలబ్ధ లాభాయ చ లబ్ధవృద్ధయే యథార్థార్థప్రతిపాదనాయ.

అలమట దే. వి.

1. దురవస్థ, కష్టము, బాధ.

ఆ. పడుచు వీఁక టాఁడ్చి పట్టి యాఁడెడునట్టి పులుఁగు చందమయ్యెఁ దలఁప నా యవస్థ యెందుఁ జొచ్చువాఁడ నీ యలమట, దీర్ప నెవ్వ రింక దిక్కుగలరు. కర్ణ. 1-84

క. తిలకాదులఁ గంతులచే, నలమటఁ బడువారు. అను. 5-101; అను. 5-144; అర. 1-218

2. దుఃఖము.

క. తననారు పెక్కండ్రు వొలిసిన యలమట మునిఁగి, కర్ణ. 1-17

అలమటఁబడు; అలమటపడు దే. అ. క్రి. (√అలమట)

అలమటను బొందు.

తే. ...అనాథయై దీనికి నంతరంగ, మలదురక తల్లడిల్లక యారట మున, నుడుక కలమటఁ బడక యెట్లుండుఁ జెపుమ. ఆశ్ర. 2-168

అలమికొను దే. స. క్రి.

1. ఆక్రమించు.

క. ...సెజ్జపై మే నిడి యశ్రులు గ్రమ్మనున్న యవ్విభుఁ, డలమట గ్రొత్తయయి మనసు నలమి కొనంగన్, మౌస. 106

2. తెలిసికొను, అధిగమించు.

తే. వినుము ఘ్రాణాదికము లైదు మనసు బుద్ధి, యొక యధిష్ఠానమున నుండియును నెఱుంగ, యబల యొండొంటి విషయంబు నలమి కొనఁగ. ఆశ్వ. 2-27

అ. క్రి.

3. ఏకీభవించు, మిళితమగు.

క. అలమికొని యొండొరుల ప్రో,వులఁ బ్రావుల నెలమిఁ బొంది బహుజ్ఞాతులు నెమ్మిఁగూడి తామర, కొలని క్రియన సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై. ఉద్యో. 2-87

4. ప్రసరించు, వ్యాపించు.

మహాస్రగ్ధర. సాధ్యుల్, హాసిత స్వాంతంబులం బెల్లలమికొనఁగ

నత్యాదరోత్కర్ష ముల్. స్వర్గ. 34

ఆ. నారచీరయేని చారుచీనాంబరం, బైనఁ గట్టికొనిన యపుడు హృదయ్య, మొప్ప దొప్పు సనకయుండు రూపాదుల, నలవి కొనవు చతురాదికముల. శాంతి. 4-60

అలము దే. అ. క్రి.

వ్యాపించు, ప్రసరించు.

చ. సులభమొ దుర్లభంబొ యని చూడ నెఱుంగవు గన్నదానిపై, నలముఁదు కామమా. శాంతి. 4-51

అలయించు దే. స. క్రి.

నొప్పించు, కారించు.

ఆ. అంపగముల గురుని నలయించి కడచి యింద్రజుని కొడుకు మొగ్గరంబు సొచ్చె. ద్రోణ. 2-17

ఆ. పులుఁగుఁ ద్రాటఁబట్టి యలయించి యాడెడు, బాలునట్లపోలె బాణగురుఁడుఁ, గడఁగి కృష్ణ ననుజుఁ గారించుచున్నవాఁ, డతని బొదువుఁ డితని కడ్డు పడఁడు. ద్రోణ. 3-278

అలయు దే. అ. క్రి.

1. విసుగు, వేసారు.

ఉ. ఒల్లరు రాజు దేవులును నొడ్డులు రాచిన చందనంబు మే, నెల్లఁ జెమర్పఁగా నలయు కేను శ్రమంపడి నిల్చినిల్చి యుల్లలన మార్దవం బొనరునట్లుగ నెట్టకు నేని రాచి మీ, తల్లికి భక్తిఁబెట్టెడు విధఁబునఁ బెట్టుదు బ్రహ్మ దిట్టుదున్. విరా. 2-220

చ. అలయక నాఁడు నాఁటికి లతాంగి యపూర్వములైన భోజనం, బులు గడు భక్తిఁ బెట్టుచు. ఆది. 8-188, అర. 1-234

2. శ్రమపడు డస్యు.

చ. తలరు నలందురున్ నవయుఁ దాపభరంబున వెచ్చనూర్చు మే, నలయఁగ నొల్లఁబోవు వెగడందుఁ గలంగుఁ బరిభ్రమించు

విరా. 2-298

3. బడలికఁజెందు, అలసట పొందు.

తే. ఎప్పు డెయ్యెడ నేమిట నెట్టు లరయ,వలసె నమ్మెయి వాగయు
మలసి డస్సి, నొచ్చియైనను నేమఱ కిచ్చఁ దలఁచి, తడమి నాచేత
దీవన వడయుమమ్మ. విరా. 2-214

(ఇందు "అలసి" అనుదానికి మాఱుగా "అరసి" అని సం.ము. అకాడమి ప్రతి. సం.ము. న "అలసి" పాఠాంతరము. ఇది తిక్కనగారి స్వతంత్ర రచన. "అరసి, అలసి" రెండింటిలో ఏది స్వారస్యమగునో పాఠకులే నిర్ణేతలు).

4. తడయు, విలంబముచేయు.

ఉ. హాలధరునిం దలంచి మునులాడిన మాట తెఱంగు దప్పరం,
చలయక తత్ప్రదేశమున నారసికాంచి తదీయ దేహమున్, వలయు
తెఱంగునం బరమ వహ్నికి నాహుతి సేసెనయ్య మౌస, 172

5 సంభ్రమించు.

క. ...నీ, వరదము సననిమ్ము నేఁటియని కలయకుమీ. ద్రోణ. 4-63

శ్లో. నసంభ్రమో మే వార్ష్ణేయ విద్యతే సత్యవిక్రమ.

సం. భా. ద్రోణ. 119-18

6. కోపగించు.

క. అలుకఁదనంబున విప్రున, కలుగఁగాఁ దగదు గురుఁడునై
యున్నాఁ డం, చలయక కలంచితిఁ గా కిటు, నిలు మీ సీరణము
సేఁత నిజమగునేనిన్. ఉద్యో. 4-312

2. బాధపడు, నొచ్చు.

సీ. ...పేదలై పెంచుట కలయంగఁ బెల్లు పుట్టు,దురు ప్రజలెంతయు
సిరి గలవాఁడు గోరంగఁ బుట్టరు. శాంతి. 1-216

ఆ. అలయ విసువఁగాదు తలకొని యమనియ,మాదు లెనిమిదియును
నభ్యసింపఁగా విచార మెలయు, శాంతి. 4-127

3 వగచు, చింతిల్లు

వ. ...ఏను...గౌతముండ... శామలోలత్వంబున బోయత యిల్లా

లుగా బోయలం గలసియుండి వేదఱికంబునకు నలసి బేహారంబు వెంట నొక్కపాతుం గూడి పరదేశంబున కరగుచోట గిరి గహన దుర్గమ ప్రదేశంబున. శాంతి. 3-480

అలరారు దే. అ. క్రి. (√ అలరు)

1. కలుగు.

ఉ. తక్కటి వారలుం గని ముదం బలరారఁగఁ గౌఁగిలించుచున్. విరా. 5-265

2. ఒప్పు, శోభిల్లు.

వ. వేలువేల రథ కరి తురగ దాస దాసీజనంబుల నొసంగి పద్మనాభుండు పాండవులుం దానునుం గలసి సంతసంబున నలరారుచుండె. విరా. 5-379

అలరించు దే. స. క్రి. (√ అలరు, అలరుచు)

1. సంతోషపెట్టు.

క. శ్రౌత స్మార్త నిమిత్త, జ్యోతిర్విద్యలు వహించి యోగ్యసమయసంజాత ప్రాగల్భ్యుఁడనై, చాతుర్యము మెఱసి మానసం బలరింతున్. విరా. 1-70

2. కలిగించు.

శా. లీలం గేల నమర్చి మత్తగజకేళీ సుందరోల్లాస మా, భీలత్వం బలరింపఁ ద్రిప్పుఁ జదలం బృథ్వీస్థలిన్ వైచు. కర్ణ. 3-210

3. కనఁబఱచు (శల్య యుద్ధము)

ఉ. వాలి యతండు లాఘవవిభవం బలరించినఁ జేర్చి రౌద్రతం, గూలుగజంబులుం గెడయు గుఱ్ఱపు తండముఁ ద్రెళ్లు తేరులుం. శల్య. 1-155

అలరు దే. అ. క్రి.

1. సంతోషించు, ఆనందించు.

క. అని రచనా కౌతుకమున, మన మలరఁగ నీ ప్రబంధమండలికధినాథునిగా నే పురుషునిఁ జేర్కొనువాఁడనొ. విరా. 1-8

ఆ. పలువు రవనిపతులు, గవిసిరవుడు తేరుగములతో వడి భవ,త్పాత్రు
మీఁద నీదు పుత్రు లలర. ద్రోణ. 2-83

సీ. ...ఆశీర్వాదములు గ్రమమున, నర్మిలి పెంపున నలరు మనఃబులో
వేర్వేఱ నిచ్చె నా వీరజనని. అశ్వ. 2-143

2, (పుష్పము) విరియు, విచ్చు.

క. ఇమ్మెయిని నభిక పరితా,పమ్మునఁ బడు సూతు హృదయ పద్మం
బలరఁ, దమ్మికొలంకులు మొగుడ వ,నమ్మలు సోలంగ దివస
నాథుఁడు గ్రుంకెన్. విరా. 2-316

3. పూచు, పుష్పించు.

సీ. అతని మేను పెల్లలరిన మోదువు, తెఱఁగుగాఁ జేసిన. ద్రోణ. 3-219

శ్లో. స విద్ధో బహుభిర్బాణై ర్నీలాంజనచయోపమః
శుశుభే సర్వతో రాజన్ ప్రవుల్ల ఇవ కింశుకః. ద్రోణ 108-21

4. వికాసము పొందు, శోభాయుక్తమగు.

వ. ..హాలాయుధుండు సనుదెంచిన నెమ్మనము దెలివొందె మూఁపులు
దనరె మొగం బలరె నీదు తనయున కధిపా. శల్య 2-228

5. ఒప్పు, మెఱయు.

ఉ. ...అరిప్రకరంబులు వేరువేఱ యుద్దండ భుజాబలం బలరఁ
దాఁకిన. విరా. 3-168

క. ...శ,త్రుంతపుఁ డోసరిల కాజి దోహాల మలరం, గాంగేయు
తోడఁ దలఁపడి, విరా. 5-75

క. త్రైలోక్యంబును దనకు వశగతంబు సేసె ధర్మం బలరన్.
శాంతి. 3-132

6. కలుగు, ఉదయించు.

క. ...అవ్వనజాతు లెట్టి నెరలొప్ప నతని వీక్షించి యార్చి బరవస
మలరన్. ద్రోణ. 3-178

వ, నీవు నగర రక్షకై నిలువు మని నెయ్యం బలర విదుర సమేతం
బుగా నిలిపి. అశ్వ. 3-139

7. స్పష్టపడు, బోధపడు.

తే ...అమ్మహాను,భావ యిట్లని చెప్పెఁ దద్భావ మలర. అను. 3-335

8. ప్రజ్వరిల్లు, వెలుగొందు.

గీ. ...హోమ, మాచరించిరి యాజకు లగ్ని యలర, అను. 5-469

వి.

పుష్పము.

క, విను మలరునఁ దేనియఁ గొను గతి. శాంతి, 3-460

అలరుఁదేనియ దే. వి.

పూఁదేనె,

సీ. అలరు తేనియ గ్రోలి యన్నసోలంబుల, మరియు తేఁటుల నమ
ప్రమోఁత యింపు. అను. 1-192

అలరుఁబోఁడి దే. వి. (√అలరు) బ. అలిరుబోడులు, అలరుబోండ్లు.

అలరు బోండ్లు. అలరుబోణి, స్త్రీ. పుష్పమువలె మనోజ్ఞురాలగు స్త్రీ.

తే. ...సైరింప నోపఁ బచ్చ, విలుతు తూవుల తాఁకున కలరుఁబోఁడి. విరా. 2-53

అలరు విలుతుఁడు దే. వి.

పుష్పధన్వుఁడు-మన్మథుఁడు. (పూవు బాణముగాఁ గలవాఁడు)

ఆ, అలరువిలుతుని పూవు టమ్మువోలె. విరా. 1-245

అలర్కుఁడు సం. వి. అ. పుం.

ఒకానొక రాజు.

చూ. వివరము. అశ్వ. 2-81

అలవడు దే. అ. క్రి.

1. అభ్యస్తమగు, అబ్బు, పట్టువడు.

చ. నృపనయవిద్యకుం దగిన నేర్పలవడ్డది కొంతకొంత.

విరా. 1-197

సీ. సత్యంబు దాంతియు శౌచంబు శాంతియు నలవడి యెవ్వని

యందు వెలయు. శాంతి. 2-151

2. స్వాధీనమగు, వశమగు.

క. నరనాథుఁ గొలిచి యలవడఁ దిరిగితి నాకేమి యనుచు. విరా. 1-122

3. ఏరుపడు.

వ. ...తదనుగ్రహంబునఁ బాండవాగ్రజుం డున్న యునికిన సన్న్యాస రూపం బలవడి ధాతుపటదండకమండలుకృతమూర్తి యయ్యె. విరా. 1-184॥ శాంతి. 1-360

4. ఒప్పు.

క. వలపలి దిక్కున కించుక, మలగంగాఁ దఱిమిడి కఱుమాపుడుఁ బుట్టం, బలవడఁ గట్టి జరఠ వల్కలమున నెవ్వీఁగుఁ జన్నగవఁ గప్పి తగన్. విరా. 1-291

క. తల చక్క ముడిచికొని ద్రిం, డలవడ బంధించి పోరి కమరినిలువు. శల్య. 2-106, ఆశ్ర. 2-27

5. సరిపడు, అర్హమగు, తగు.

ఆ. అంతిపురము చరిత కలవడ మెలఁగుచు, నుండె నవ్వధూటియును ముదమున. విరా. 1-330

క. విను నా కీర్తి జగంబులఁ, బొనుగునదియె నీవు భువనపూజిత వృత్తిం, బనుపడితి గానఁ దగు నీ, యనల పదవి నీక నాకు నల వడ దింకన్. అర. 5-152

6. ఉండు.

క. పిలుచుటయు నతఁడు బాష్పము, లొలుకఁగ గాండివము బెట్టి యొయ్యన చనినం, దలగడ తూపులు సెజ్జకు, నలవడఁ బెట్టుమని భీష్ముఁ డాతని బనిచెన్. భీష్మ. 3-421

7. సిద్ధించు, నెఱవేఱు,

క. ...మనం,బుల జనియించు మనోరథ, మలవడుటయు... కర్ణ. 2-140

సీ. ...నేమ నియతి, నాత్మావలోకన మాచరించెదనని తొడఁగుదు

నని యలవడదు నాకు. శాంతి. 6-550

8. కలుగు, లభించు.

వ. ...అందు మీ రెవ్వరెవ్వ రెక్కడ నే రూపంబునం జరియింపం గోరిన నయ్యై రూపంబు లలవడియెడు.

శాంతి. 4-268, అర. 7-465.

క. దివ్య బోధంబున నలవడునట్టి పెంపుఁ బొందుమనిరి. శాంతి.2-124

9. అలవాటు పడు, చాలు

క. ...కాంభోజులును మధుర చుట్ల దేశంబులవారును గుఱ్ఱపు బర వంబులకు నలవడియుందురు, శాంతి. 3-11

10. స్థిరపడు.

క. వెఱ పెట్టిదియో యెన్నఁడు, నెఱుఁగని నీ యట్టివాని కెవ్వరొకో యీ,పిఱికితన మింత యలవడఁ, గఱపినవా రనుచు శౌరి కలకల నవ్వెన్. ఉద్యో. 3-57

క. అమృతం బచ్యుత మమలం, బమేయ మవ్యయ మనంత మవ్వే లుఁగు యమా,ద్యముల నలవడిన చిత్తము, శమాతిరేకమునఁ బొంద సంవేద్యమగున్. శాంతి, 4-201

11. కూడు, చేరు, కలియు.

క. పురికొనుచుం దెరలుచు నో,హరిసాహరి నొక్కచోట నలవడు నొకచో, విరియు నొకచోటఁ దిరుగుం, దిరుగక యొకచోట రెండు దెఱఁగులు నొచ్చున్. భీష్మ, 2-178

అలవరించు దే. స. క్రి. (√అలవడు) అలవడఁజేయు, అల్వరించు, అలవఱచు.

1. అభ్యసించు, నేర్చు.

సీ. ...గాంధర్వంబుఁ గామతంత్రంబు లోనుగ శాస్త్రములనెల్లఁ దగిన భంగి నలవరించి అను. 4-124

సీ. ...తన వర్తనము విన్న మునిజనంబులనైన నలవరించికొనంగ వలయువాఁడు. విరా. 2-208, విరా. 1-95

2. అభ్యసింపఁజేయు, నేర్పు.

సీ. వాద్య నైపుణ మనవద్య శిక్షావిధి నలవరించుచు బృహన్నల
యనంగ,బరఁగు నీతండు వీక్షిత్సుండు. విరా. 5-338

3. లోఁబఱచుకొను, వశము చేసికొను.

తే. ...పైఁ బడుచు నింతి, వింతభంగుల కెలయించి వెకలిఁజేసి, యఖి
మత క్రీడనములకు నలవరింతు. విరా. 2-310

4. అనుకూలపఱచు.

ఆ. ఇంత దలరనేల యెమ్మెయినైనను, గొమ్మ నలవరించి గూర్చు
టరుదె. విరా. 2-80

5. పట్టుకొను, పూను.

వ. గాండీవంబుఁ బుచ్చికొని యెక్కుపెట్టి ముష్టి నలవరించి గుణధ్వని
నేసిన. విరా. 4-168

సీ. ...పకాద,శాస్త్రంబు లొక ముష్టి నలవరించి. ద్రోణ. 5-175

6. ధరించు, తాల్చు.

వ. ...విరాట తనయుండు నిజాయుధంబులు గైకొని రథికుండయి
వచ్చునట్లుగాఁ జేసి తొంటి చందంబునం దలచీర యలవరించికొని
సారథియై సవ్యసాచి నొగలెక్కె. విరా. 5-231

తే. విను పతివ్రతా తిలకమై వెలయునట్టి, యయ్యరుంధతి రూపంబు
నలవరింప, నెట్టు నేరదకాని యయ్యింతి యున్న, యువిద లార్వుర
రూపులు నొనరఁ దాల్చె. అర. 5-204

7. సంపాదించు.

క. వీరలు దిగ్విజయంబుఁ జేసి యలవరించుకొన్న పదం బగుటయు.
ఉద్యో. 1-17

శ్లో. యత్తు స్వయం పాండుసుతై ర్విజిత్య,
సమాహృతం భూమిపతీన్ నిపీడ్య. సం. భా. ఉద్యో. 1-17

8. కూర్చు.

వ. ఆ పగ్గంబులు శిలఃబను వెరవుతో నలవరించి తద్రథ వేగం బార్యు

ఉడుపుదురు. స్త్రీ. 1-61

శ్లో. శీలరశ్మిసమాయుక్తస్థితో యో మానవే రథే. స్త్రీ. 7-34

9. పాదుకొలుపు, నెలకొలుపు, నిలుపు.

వ. ఇందలి యర్థంబులు నీ చిత్తంబున నలవరింపుము. శాంతి, 1-191

వ. ...నారాయణ ప్రణీతంబై యతి ప్రదర్శకంబైన యిత్తెఱంగుఁ జిత్తంబున నలవరింపు మని దేవవ్రతుండు ధర్మనందనునకుం జెప్పె. శాంతి. 5-629

క. ...విద్వన్నుత నీవును నలవరింపు మీ మనమున నివ్వాక్యముల యర్థముం దత్పరతన్. శాంతి. 4-202

10. పొందు.

క. మనుజు డెవ్వని దలంచి మహనీయ నిరంజన సిద్ధిఁ బొందఁగనునే, యనువు దలఁపు నలవరించునని యుడుగుటయున్.

శాంతి. 4-207. స్త్రీ. 1-33

11. నడపు, నెరపు, జరపు.

తే. అరులు మిత్త్రు లుదాసీను లనుచు సంధి, విగ్రహాది షడ్గుణముల వెరవు లోకరుఁ, డలవరించుచు విజయంబు నాసపడుచు, మందు నలెు ముక్తి తెఱఁగిటు లున్నె యరయు. శాంతి. 6-197

12. ఒడఁగూర్చు.

సీ. హారముల్ మెఱయ నొయ్యారంబుగా గ్రుచ్చి, యందంబు వింతగా నలవరించు. విరా. 1-107

13. పర్పఱచు.

తే. అర్జునుఁడు వెట్టె సీతని కంపపాన్పు,నకుఁ దగంగ నిశాత బాణముల మూఁట, నలవరించిన తలగడ. స్త్రీ. 2-115

14. చేకూర్చు, లభింపఁజేయు.

వ. ...నివ్వచ్చుందు...యప్పుడా వహిల్లిన రుధిరసాగరంబునకు రక్షాకరత్వం బలవరించె. విరా. 1-133

15. ఆచరించు, చేయు.

వ. ఇది సూక్ష్మకర్మానుష్ఠాన ప్రకారంబు దీని నీ వలవరింపుము.
ఆది. 1-114.

అలవఱచు; అలవఱుచు దే. స. క్రి.

1. అలవడఁజేయు, అభ్యస్తమగునట్లు చేయు.

క. అజగర చరితము దనకును, నిజముగ నలవఱుపనేర్చు నిర్మల మతికిన్, వృజిన భయ మన్యుశోకము, లజేయములుగావు మోక్ష మాయత్తమగున్. శాంతి. 4-66

2. పూను, వహించు.

క. ఉరిత్రెవ్వఁగొఱకి యిప్పుడ, వెరవారఁగ నీకు నేను విడుగర సేయం, దొరకొనుట నీదు భాగ్యం, బరిత్వము దొఱంగి మైత్రి యలవఱుపు మదిన్. శాంతి. 3-205

క. ...అయ్యతిథి పనుపుసేయక క్రోధము తలం పలవఱుచుఁ జేయఁ జూచుం దలఁచున్. అను. 1-72; శాంతి. 1-327

3. అలవాటు పఱుచు.

క. క్షమయును సత్యంబును శౌచమును సుధర్మములు బ్రహ్మచర్యం బత్యుత్తమ ధర్మము వానికిఁ జిత్తము నలవఱుపంగ వలయు ధైర్యము పేర్మిన్. శాంతి. 4-299

4. నెలకొలుపు, నిలుపు.

క. శివమును బరమబ్రహ్మము, నవికృతియు సనాతనంబు నగు పదమును ధ్యానపర యెఱిఁగించితి నిర్భయుఁడవు గమ్మలవరుపు మిది దృఢంబుగ నాత్మన్. శాంతి. 6-64

క. ఆ వణిజుఁడు ధర్మస్థితి, దేవతలును మెచ్చునట్లు దెలియఁగఁ బలికెన్, వీ వీ వాక్యము లన్నిట, భావం బలవఱచి కనటు వాపుము వత్సా. శాంతి. 5-258

క. మనంబు కలఁక విడిచి యీ జ్ఞానం బలవఱుపుము. శాంతి. 6-70

5. అభ్యసించు.

క. మలమూత్రంబుల కాలంబుల భుక్తి కనంతరమున భూవరయోగం
బలవరుచు రెండు మార్గంబులును నిషిద్ధంబు లండ్రు పూర్వా
చార్యుల్. శాంతి. 6-87

6. కలిగించు.

క. వెలిపగఱ గెలుపు గెలుపే, యలఘుమతిన్ గెలువవలయు నభ్యం
తర శత్రులఁ దద్విజయము మోక్షము, నలవరుపం జాలు నొంట
నమ్మేలగునే. అశ్వ. 1-124

7. సమకట్టు.

చ. ...నే, ర్వలవడ వాహనంబులు మహాస్త్రములున్ సమకట్టి
క్రమ్మరుండు... -ఆ- అనినఁ బోక నిల్చి యాహితోత్సాహులై,
సకల వాహనాస్త్రశస్త్రచయము, లలవరించి పేర్చి యార్చి
తాఁకిరి వసురుద్ర సాధ్యముఖ మరుత్ప్రవరులు.
అర. 5-271; 272

అలవాటు దే. వి. (√ అలవడు)

అలవడుట, సిద్ధి.

తే. ఎట్టి కృత్యంబు మేలో యే నెద్ది సేసి, కృతపరాయణ ధర్మతా
స్థితి వహింతు,నొక్కో యని చింత, బొందుచునుండు నాత్మ,నిష్ఠ
యలవాటు కాంక్షించి నృపవరేణ్య. శాంతి. 6-547

అలవి దే. వి.

1 కొలఁది, పరిమితి.

క. వెలిలి బలరిపుఁడు చలమునఁ, గలహమునకుఁ జొచ్చె వృత్రు ఘన
బాహుబలం, బలవికి మీఱెను దండ్రి వి,మల తపమునఁజేసి సురల
మనములు దలఁకన్. ఉద్యో. 1-126

క. ...మెయికలి కర్ణుం, డేటలవికిఁ గవిసె ధను,ర్జ్యాటంకృతి సెలఁగఁ
పాండవాగ్రజుఁ బెలుచన్. కర్ణ. 2-187

2. రీతి, విధము.

తే. రథములను సామజములఁ దురంగమముల, సుభట నైత్రుచేతుల

సీ.దితటియ నడిచి, పోరి రేటును వ్రేటును బోటు నొక్క యలవిఁ
తెలఁగఁ గ నుభయ సైన్యములవారు. భీష్మ. 3-225

3. శక్తి, సామర్థ్యము.

చ. అలవి యెఱుంగ నేరక మహాత్ములి లోకము తోడిపాటిగాఁ, దలఁ
చితి బేలనైతి. భీష్మ. 2-6

చ. అలవి యెఱుంగ కిమ్మెయి దురాశఁ దలంచిరి గాక ధార్త
రాష్ట్రులు ద్రోణ 1-121

విణ.

శక్యము, సాధ్యము.

క. బలహీనుఁడైన వానికి, నలవియె మోపెట్టి తివియ నక్కార్ముక
ము౦, గులహీనున కస్త్రతాస్త్రిక, కలవియె యా లక్ష్య మేయ
నశ్రమలీలన్. ఆది. 7-232

సీ. ధర్మైక నిరతుఁ డాకం డొక్కరుఁడ చూవె, యనఁ జన నొరులరు
నలవి యగునె. విరా. 2-199

వ. భీమగదాభీషణుండైన భీమసేనుం డెవ్వరికి నలవి గాకయుండు.
ద్రోణ. 1-96

అలవు దే. వి.

1. బలము, శక్తి, సామర్థ్యము.

చ. ...పోటరులైన భర్త వేవురు గలరంటి వారి యలవుం బలముం
గడకంటి విరా. 2-257; కర్ణ. 1-136, 137

2. ఉపాయము, నేర్పు.

క. పులివాతి కండఁ గొనుగతి, నలవునఁ బాంచాలతనయు నయ్యో
డరునకుం, దొలఁగించిన సాత్యకిపై, నలుకవొడమకుండు నెట్టు
లాచార్యునకున్. ద్రోణ. 3-127

క. తలపడి వాలమ్ములపై, నల వేర్పడ నినుచుటయును నలుక
పొడమినం, దల దునిమివైచె నాతని, బలసూనుఁ డొక్క పటు
భల్లమునన్. విరా. 5-80

3. అవలీల, అనాయాసము.

చ. ...ఎల్లవారు నే, ర్పలవడ వాహనంబులు మహాస్త్రములున్ సమ
కట్టి క్రమ్మఱం, దలవునఁ దున్మివైవుడు దురాత్ముల దైత్యుల.
అర. 5-271

అలవుంజలము; అలవుఁజలము దే. (అలవును చలమును)
సామర్థ్యమును, పౌరుషమును.

క. నా యలవుఁ జలము నీ వెఱింగి తంటియచాలున్. కర్ణ. 1-186

తిక్కనగారు ఈ రెండు పదములను జంటగా 15, 16 తావుల వాడి
యున్నారు.

అలవోక క్రి. విశే. ద్రు.

1. యాదృచ్ఛికముగా, దైవికముగా.

సీ. విను మకంపనుఁ డను మనుజేంద్రుఁ డాత్మజుఁ, డాహవంబున
మృతుండైన వగవు, గదురంగ నుండి నారదు నలవోక వచ్చిన
వాని గని.
శాంతి. 5-202

శ్లో. యదృచ్ఛయా శాంతిపరో దదర్శ భువి నారదమ్.
సం. భా. శాంతి- 257-9

గీ. పొంది నారదముని యలవోక యచటి, కరుగుదెంచిన వినతుఁడై.
శాంతి. 6-327, శాంతి. 5-456

2. ఆకస్మికముగా, హఠాత్తుగా.

సీ. అలవోకఁ గనుఁగొని యంతరంగము బిట్టు, బెదర మాఱుమొగంబు
వెట్టువారు.
విరా. 3-36

అలవోకవోలె క్రి. విశే. అలవోకవలె, అలవోకయునుబోలె, అల
వోకయును బలె.

1. అనాదృతముగా, నిర్లక్ష్యముగా.

సీ అజగవ్యాఘ్రుల నలవోకవోలెఁ గన్గొని దక్షిణమునకుఁ జన.
ద్రోణ. 2-166

2. యాదృచ్ఛికముగా, దైవికముగా.

వ. ...ఇట్లు వివాదంబైన సమయంబున నలవోకవోలె నుపరిచరవసు

వయ్యేడకుం జనిన. శాంతి. 6-372

అలస సం. విణ. (అ. ఆ. అ.)

మందురాలు, శ్రాంతిగలది.

ఉ. వామవిలోచన లంగజన్మ లీ,లాలసలై. అర. 7-345.

అలసత సం. వి. అ. (స్త్రీ).

1, నెమ్మది, మెల్లన.

క. నమ్ముము కైదువు మోపగు, జమ్మి వెసం బ్రాఁకి విడిచి చాపము నా కం, దిమ్మనుడుఁ జేయునది లే, కమ్మగ్గుం డమ్మహీజ మలసత నెక్కెన్. విరా. 4-112.

2. బడలిక, మాంద్యము.

తే. అసురనాథుండు నలసత యడర నీల్గి, యావులించిన. ఉద్యో. 1-125.

3. ఆలస్యము, జాగు.

క. ...అమ్మూషిక మయ్యురిచేరులు గొఱు, కక యలసత నల్ల నల్ల గఱచుచు నుండెన్, శాంతి. 3-210.

4. నిద్రవలనఁ గలుగు మాంద్యము.

క. తలఁపులు గ్రందుగఁ బొడముట, గలగను చేమఱుట భ్రమము గదురుట జాడ్యం, బలసతయను నిభావం,బులు దామసకోటియంద్రు బుధులు నరేంద్రా. శాంతి. 4-352.

అలసము సం. విణ. (అ. ఆ. అ.)

మందమైనది, మెల్లనైనది, సౌమ్యమైనది (నడక)

క. బలువిడి మన దివ్యాస్త్రం,బుల చవి సూపంగ వలయుఁ బోనిమ్ము రథం, బలసగతి నతని దెస కని, పలికిన. విరా. 5-168.

చ. అలసవిలాసలాలసరసాన్వితలైన నితంబినీజనుల్. అర. 7-359.

2. అజాగ్రత్త, ఏమఱుపాటు-

తే. అనియు (ఉష్ట్రము) పరగర్వమున సహాయంబు నొల్ల, కలస

ళావంబులోనుండి వలచి యొక్క, నాఁడు తన యట్టుపాఁచి కాన
నములోన, దీసుకొని మేయఁగాఁ బెనువాన వచ్చె. శాంతి. 3-83

అలసమూర్తి సం. విణ. (ఇ. ఇ. ఇ.)

జడత్వము గలిగిన యాకారము గలది.

(రావణ వధానంతరము శ్రీరామచంద్రుని పలుకులకు సీతామహాదేవి)

ఆ. మొదలు నఱక నొఱగు కదళి చందంబున, నెలత దల్లడమున నేల
వ్రాలె.

తే. పడతి యల్లన మఱికొంతవడికిఁ దెలిసి, యలసమూర్తియై
దండడి నశ్రు లురలఁ, గేలు మొగిడించి వసుమతీపాలుఁ జూచి.
అర. 7-158, 160

అలసుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. మెల్లని నడక గలవాఁడు, మందగమనుఁడు.

క. అనిన విని పూని గ్రక్కునఁ, జనుదేరమి నతఁడు డస్సెఁ జాలండని
నెమ్మనమున నెఱింగి యాతని, యనుజన్మునిఁ బనిచె నతఁడు
నలసుం డయినన్. విరా. 1-152

2. పాటుపడనివాఁడు, సోమరి.

క. అలసులు ధనహీనులునై, సొలసి క్రియలు విడుతు రడవిసూత్రత
దానఁ, గలదే సద్గతి వేదం,బులు విడిచి యఫలంబు పరతఁ బోవలె
తండ్రీ. శాంతి 5-314; 454

3. ఉపేక్ష వహించినవాఁడు,

తే ఏమి క్రొత్తగఁ బుట్టిన నించుకేని, నలసుఁడవుగాక దాని నీ
వరసి తీర్పు, మిట్టి తెఱఁగుల కిఁ బ్రొద్దు లింతవట్టు, నర్హములు
కౌరవక్షితిపాగ్రగణ్య. ఆశ్ర. 1-62

అలాతకము సం. వి. అ. న.

కొఱవి.

సీ ...తోమర ముద్గరాలాతక ముసల శూల, శర శతఘ్నిముఖ
సాధనోపేతమై. అర. 7-57

అలాతము సం. వి. అ. న.

కొఱవి.

వ. ప్రదీప్తాలాత శాత శర చక్ర తోమర పరశు పాశాంకుశ కూటంబు లును. ఆర. 1-158

అలాబువు సం. వి. ఉ. ఊ. (స్త్రీ).

సొఱ, అనుఁగు.

వ. వైదర్భికి నొక్క యలాబూఫలంబును శైబ్యకు నసమంజసుండను కొడుకునుం బుట్టిన... ఆర. 3-58

అలాభము సం. వి. అ. పుం.

1. కీడు.

వ. గురు సమాశ్రితులగు వార లెద్దానివలన సుఖదుఃఖంబులు లాభా లాభంబులుఁ బ్రియ ద్వేషంబులు నాదిగాఁ గల ద్వంద్వంబులం బడక బ్రదుకుదురు. ఉద్యో. 2-106

అలాయుధుఁడు సం. వి. అ. పుం.

బకాసురుని తమ్ముఁడు.

ఈ అలాయుధుఁడు తన యన్నయగు బకుని జంపినందులకు భీమునిపై వైరము చాల కాలము హృదయమును దహింప ద్రోణుని నాలవనాఁటి నిశాసంగ్రామమునకు ససైన్యముగా వచ్చి దుర్యోధనుం జూచి యతనితో భీముని నతని సోదరులతోడను సుతుల తోడను మ్రింగెదననియుఁ బలికి ప్రతినపట్టి మహాఘోరయుద్ధంబుచేసి ఘటోత్కచుని చేతిలోఁ జచ్చెను.

ద్రోణ. 5-209 ము. 228 వఱకు.

అలి[1] దే. అవ.

వృత్తియందు 'అందు, ఇందు, ఎందు' అనువానిపై వచ్చు ఆగమము.

ఉ. ఆటు రసంబులం జవుల యందలి క్రొత్తలుపుట్ట. విరా. 1-77

అలి[2](ళి) సం. వి. న్. ఇ. పుం.

తుమ్మెద.

సీ. ఇంపైన ప్రియ కాన నిచ్చి నిల్చిన మధు, వాదట నాను మత్తాలి విభుని. విరా. 2-306

అలింగ సం. విశే. (అ. ఆ. అ.)

నిత్యానుమేయ (అనుమాన ప్రమాణముచేఁ గనుఁగొనఁదగినది)

చ. ప్రకృతి యలింగ తజ్జనిత భంగులు లింగములట్టులయ్యు రం,జక
గుణలీల లింగచయ సంగతిఁ దాను సలింగయయ్యె. శాంతి. 6-32

అలింగుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. స్త్రీ పున్నపుంసకమూర్తి కానివాఁడు, ఆత్ముఁడు,

క. ...అమ్ముని, మదాత్మకుం దేటపఱిచె మహనీయ కృతిన్.
శాంతి. 6-69

2. సన్న్యసన బ్రహ్మచర్యాది చిహ్నములు లేనివాఁడు.

అ. అనఘ దానపాత్ర మగుట విప్రుఁడు లింగియైననో యలింగుడై
చరించుటనో యెఱుంగఁ జెప్పు మనవుడు. అను. 2-31

3. బుద్ధ్యాదులచే నెఱుఁగఁబడువాఁడు, జ్ఞానస్వరూపుఁడు.

సీ. అవ్యక్త నామకం బగు తత్త్వ మరయ స,లింగంబు పురుషుఁ డలిం
గుఁడు. అశ్వ. 2-159

అలికిడి దే. వి.

మనుష్య సంచారాదుల వలనఁ గలిగిన ధ్వని- కాళ్ళ చప్పుడు.

సీ. ఆలికిడి మేల్కను నతని ధృష్టద్యుమ్నుఁ బట్టిన క్రియ.
సౌప్తి. 1-169

అలిగించు దే. స. క్రి. అల్గించు

కోపము వచ్చునట్లు చేయు, రెచ్చఁగొట్టు.

తే. పల యాశీవిషంబుల నెఱిఁగి యెఱిఁగి మూర్ఖవై యలిగించెదు.
సభా. 2-204

వ. అప్పాండవుల కెంతలగ్గుసేసియు హితుల మయ్యెద మె యాశీవిషం
బుల నలిగించి కంఠసమీపంబున విడుచునట్లు వారల విడిచిపుచ్చి
కర్జంబు దప్పితిమి. సభా. 2-272

క. వలవని ప్రేలరి మాటల, నలిగింపకు నన్ను నేమియాడిన నింకం,
దల్ల దెప్ప నేయుదుం గురు, బలమదె పురణించె ఒడలు పఱతుము
రమ్మా. చూ. అల్గించు. ద్రోణ. 5-370

అలుఁగు దే. వి.

1. బాణాగ్రము, ములికి, పిడిగాక మిగిలిన ఆయుధాంశము.

క. తనువున విఱిగిన యలుఁగుల, ననువునఁ బుచ్చంగవచ్చు నతి నిష్ఠురతన్, మనమున నాటిన మాటలు, విను మెన్నియుపాయములను వెడలునె యధిపా. ఉద్యో. 2-62

సీ. ...రథ్యమ్ములు మేనున నలుఁగు లుండఁ నురవడింపవు. ద్రోణ. 3-151

తే. అలుఁగుటమ్ములు దాఁకిన నలిగి భద్ర, కుంభి రౌద్రంబు సొంపారఁ గాలిపె నతఁడు. ద్రోణ. 1-349

2. బాణము.

సీ. కోల నక్కజంబుగ నలుఁగుల మొన ఘటియించి యమ్ముల దాని కిల్లుగట్టి. ద్రోణ. 3-168

వ. ...తత్సైనికోత్తములు చతురంగ బహుబలంబులతోఁ గలిసి కవ్వడిం జుట్టుముట్టి యలుఁగుల సోనలు గురిసిన. ద్రోణ. 3-209

3. ఖడ్గము, కత్తి.

గీ. వలక పఱియలుగాఁ జేసి యలుఁగు దునిమి, యొడల వాలంప పొది నింప. భీష్మ. 3-23

శ్లో. చర్మాచ్ఛిన దసిం చాస్య ఖండయామాస సంయుగే. సం. భా. భీష్మ. 83-34

అలుఁగుటమ్ము దే. వి. (అలుఁగు + అమ్ము)

కత్తివాతియమ్ము, (కత్తి పదనువంటి పదనుగల బాణము)

తే. అలుఁగుటమ్ములు దాటిన నలిగి భద్ర, కుంభిరౌద్రంబు సొంపారఁ గాలిపె. ద్రోణ. 1-349

అలుక[1] దే. వి. (√అలుగు)

1. కోపము.

క. పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రు లనరు రాజు లాజ్ఞ మిగిలిన చోటన్, శత్రుల కాఁ దమ యలుకకుఁ, బాత్రము సేయుదురు

నిజశుభస్థితి పొందెన్. విరా. 1-124

తే. అలుక యింద్రునిపైఁ బొడమిన నమ్మహాత్ముఁ, డప్పురుషుఁ జూచి మగుడ నీ వరుగు మార్య. చూ, అల్క. స్వర్గ. 27, విరా. 5-80

అలుక[2] దే. విశ.

గౌరవహీనుఁడు, అల్పుఁడు.

సీ. గాని నంతయు భీమసేనుండు విని... పురుషున కెందును నిర తంబు మిక్కిలి, తేజంబు కర్మంబు దీని విడిచి... —అ— యలుక గాఁడె పురుషుఁడని కోపఘూర్ణిత రక్తనేత్రుఁడై. సభా. 2-269

అలుకఁదనము దే. వి.

అమర్యాద, అగౌరవము, నిర్లక్ష్యము, పలుచదనము.

క. అలుకఁదనంబున విప్రున, కలుగంగాఁ దగదు గురుడు నై యున్నాఁడు. ఉద్యో. 4-312

అలుకు[1] దే. అ. క్రి. అల్కు

1. భయపడు, వెనుదీయు, జంకు.

తే. ఈతఁ డింతకు మీకుఁ దన్నెఱుఁగఁ జెప్ప, వలవదని నియమించినఁ దెలియఁ బలుక, నలికి యొక దేవసన్నిభుం డంటిఁ గాని, నిన్న యంతయుఁ దాఁ గదా నిర్వహించె. విరా. 5-335

తే. ధార్తరాష్ట్రులు నడికిన ధర్మమునకు, నలుక రెన్నఁడు విడువు దైన్యంబు. ఉద్యో. 3-35

క. తనయులఁ దెగటార్చి వడిం, దనమీఁదం గవిసినం బ్రతర్దను శౌర్యం బున కలికి వీతహవ్యుం, డనయము వెసఁ బాఱె భృగువు నాశ్ర మమునకున్. అను. 1-124

(ధర్మరాజు సాత్యకితో)

క. హరి యొకఁడు నీ వొకండవుఁ, బరమాప్తులు గలిమి నరుఁడు భారవుఁ బనికిఁ, జొర నలుకఁడు నీ కూరిమి, పొరపొచ్చెము గాక యుండఁ బోవఁగవలదే. ద్రోణ. 3-285; ఉద్యో. 3-92

2. అనృతమగు. వ్యర్థమగు.

వ. శృంగి యిట్లనియె.

క. అలుక మెయి మున్న పలికితి, నలుకని నా పలుకు తీక్ష్ణమై
యింతకు ను,జ్జ్వల దహనాకృతిఁ దక్షకుఁ, దలరఁగఁ బ్రేరేపకేల
తా నెడ నుడుగున్.

వ. నా వచనం బమోఘం బనిన. ఆది 2-177, 178. 179.

శ్లో. నై వాన్యథేదం భవితా పతరేష బ్రవీమి తే
నాహం మృషా బ్రవీమ్యేవం స్వైరేష్వపి కుతః శపన్.
సం. భా. ఆది. 42-2 (నిర్ణయ).

వి.

3. భయము, వెఱపు, జంకు.

క. తల బ్రయ్యలైనఁ బ్రాణం,బులును గృపాణంబు విడిచి భువిఁ
ద్రెళ్లె నతం, డలుకొంది కురుబలం బా,కులతం బొందంగఁ గొండ
గూలిన భంగిన్. భీష్మ. 2-195.

మ. ...ద్రోణుఁ డు,ద్ధతి బ్రహ్మాస్త్రము మౌర్వితో నియతమంత్ర
స్ఫూర్తి సంధించినన్.

తే. అంతరంగంబు నందొక యింతయేని, యలుకులేక తనర్చి బ్రహ్మా
స్త్రమునన, వేడుకకు మరలించిన విధము దోఁప, నద్భుతంబుగ
వారించె నర్జునుఁడు. ద్రోణ. 5-297, 299.

అలుకు² దే. స. క్రి.

1. (పేడ మున్నగువానితో నేల మున్నగునవి) రాచు, లిప్తముచేయు.

క. కలువడములు మణితోరణ,ములు గట్టిరి క్రముకకాండ మోచా
స్తంభం,బులు నాటిరి కుంకుమమునఁ, గలయనలికి ముగ్గులిడిరి
కర్పూరమునన్. విరా. 5-182.

క. అలుకుఁడు మృగమదమున ము,గ్గులు పెట్టుఁడు గప్పురమున.
ఉద్యో. 3-152.

2. చల్లు.

క. తలపై జాహ్నవి వాలుక, యలికికొనిన ఫాలతటిఁ దదంతర్మృ
త్స్నఁ, కలితముఁ జేసినఁ బాపం,బులు దొలఁగు సుపర్ణుఁ గనిన భుజ
గముల క్రియన్. అను. 2-208; శాంతి. 1-355.

అలుకుఁడు; అల్కుడు దే. వి. (అలుకుడు - అలికిడి)

మనుష్య సంచారాదుల వలనఁ గలిగిన ధ్వని, చప్పుడు.

చ. వెడవెడ నిద్రవొంది కనువిచ్చిన పాంథుల మీఁద దాడివోఁ, దడఁబడ
నొండొరుం బిలుచు దర్పకు పంపు బలంబులోని య్యల్కుడు కర
ణిం జెలంగె శుకకోకిలభృంగతతుల్ వనంబులం, దెసనెడఁ బల్కఁ
గూయ సొగియింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్.

ఉద్యో. 2-111

అలుకొందు దే. అ. క్రి.

భయపడు, వెఱచు.

క. అలుకొందు మనముతోడన, బలముం బురికొలిపి పొదివి భగదత్తుని
న్నమ్ముల్గఁ గప్పె నతఁడు. ద్రోణ. 1-319

అలుగు దే. అ. క్రి. అల్గు

1. కోపపడు.

తే. మదిర వోయింపుఁ డద్దేవి యెదురుచూచు, నలుగుఁ దడవైన
మగుడఁ బోవలయు ననిన. విరా. 2-120

మత్త :- ఏమి కారణమయ్యె పాములకేల యల్గితివీవు. ఆది. 1-151

క. ...నా సుతునకు సుశ్లోకా యలుగం దగునే, నీకు సుఖ జేయు
మీతనిం గృపతోడన్. శాంతి. 5-474

ఆ. అయ్యజాతశత్రుం డలుగుట నీళ్లం, నగ్ని పుట్టినట్టిదయ్యె.

ఉద్యో. 2-125

2. ద్వేషించు, పగగొను.

క. అలుగుదు పాండవులకు వారలు నాకుం బ్రాణములు ధరావల్ల
భ యిట్లలముగఁ దమప్రాణము లకు, నలుగు జనులు పగతు రగుట
యనుమానంబే ఉద్యో. 3-223

ఉ కపటములేక వైభవము గప్పక యొండొరు మీఁద రాజువై,
నపరిమిత ప్రియం బెసఁగ నల్గకయుండు ముదంబుఁ బొంది యే,
వృపు విషయంబునం బ్రజ విసర్మలవృత్తతఁ బుత్రుభంగి వ నృప

నృపు డంద్రుగా కితరునిం దగువా రెద నియ్యకొందురే.
చూ. అల్గు. శాంతి. 2-190, 2-270

అలుగులపడు దే. అ. క్రి. (అలుగులము+పడు)

వ్యాకులతనొందు, సంక్షోభమునొందు.

క. నీవలుగుల పడుటకు దుఃఖావేశము వొంగనే నిరర్థకమగు ని, య్యే
వవుఁ బుట్టువు పుట్టిన, నావగ పెవ్వరికి నెక్కు నళినదళాక్షీ.
విరా. 3-50; కర్ణ. 1-147

క. అలుగులపడి ఖాండవమునఁ, గల యాశీవిష మహోరగములెల్ల
విషాగ్నులు గ్రక్కుచు. ఆది. 8-267

అలుగులము దే. వి.

సంక్షోభము, వ్యాకులత, క్లేశము.

చ. అలుగుల మంది యందుల మృగావలియున్ విహగంబులున్ భయా,
కులగతిఁబొంది మూగలును గుంటులుఁ జీకులునైన యట్టులై.
అర. 1-301

అలుచ దే. వి.

అల్పుఁడు, నీచుఁడు.

క. అలుచైనను బగతుని దెసఁ, దలపు గలుగవలయు. విరా. 3-107

అలుపము వై. విశ.

అల్పము, కొంచెము.

సీ. ఈ వెండ్రుకలు వట్టి యీడ్చిన యాచేయి, దొలుతగాఁ దోరిలో
దున్నసేఁత, తను వింతలింతలు తునియలై చెదరి రూపఱియున్నఁ
గని యుఁడు కాలుఁగాక, యలుపాలఁ బొనుపడునట్టి చిచ్చె యిది.
ఉద్యో. 3-117

(అలుపాలన్ = అలుపములచేత, అల్పకార్యములచేత)

అలుపుఁడు వై. విశ.

అల్పుఁడు

ఆ. అనుడు నకులు డిట్టు లనుదేవ తమతమ, నేర్చు పనుల వెంట

నెగడి బ్రదుక,వలయుఁ గాక నగరఁ దలము దప్పిన మేలం,కువల
కలువు లియ్యకొనుట దగునె. విరా. 1-286

("మెలంకువల కొలువు లియ్యకొనుట"- అని కొన్ని ప్రతులు)

అలుప్తత సం. వి. ఆ. (స్త్రీ).

లోపించుట, లేకపోవుట.

ఉ. ...మ్మా,లోన నొకఁడఁ గల్గితి నలుప్తత వారలయందుఁ గల్మి
లో,కానుమతంబుగాదె నకులార్థిత ధర్మవు నాకు, మహా. 68

అలుప్తము సం. విణ. (అ. ఆ. అ.)

లోపింపనిది, కొఱంత వడనిది.

క. విను సత్యభామలోనగు, వనితాజను లధిక నియతి వనములకుఁ
దపం, బొనరింపఁ బూని కొండలు, చని రవ్విధమున నలుప్త.
సత్కర్మంఁడై. మౌస. 205; మౌస 153

అలుబ్ధుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

లుబ్ధత లేనివాఁడు, లోభబుద్ధి లేనివాఁడు.

సీ. నిజకర్మనిరతులు విజితేంద్రియులు, సర్వభూత హితులు నలుబ్ధు
లును శుచులు... వారి కిచ్చుట వంశ విస్తారకంబు. అను. 2-50

అలువు[1] దే. వి. అలుగు

జల నిర్గమన మార్గము, చెఱువు మున్నగువానిలో ఎక్కువగానుండు
నీరు పోవుటకు ఏర్పఱచిన దారి, నీటి తూము.

గీ. అంతరంగంబు నిండి రెండలువులందు, వెడలు సంతోషపూరంబు
విధము దోఁపఁ, గన్నుఁగవ సమ్మదాశ్రులు గడలుకొనుచు.
విరా. 5-240, అశ్వ. 3-196

అలువు[2] దే. అ. క్రి.

అలుగు, కోపించు.

చ. వినుము నరేంద్ర విప్రుఁ డలివెన్ జమదగ్ని సుతుండు శాప
మిచ్చెన్. శాంతి. 1-85

అలేపత్వము సం. వి. అ. న.

అంటులేమి, తగులమి.

క. సత్త్వాశ్రయమునఁ బురుషుఁడు, దత్త్వాశ్రయమునను సత్త్వతత్త్వములవివేకిత్వాలేపత్వము లన, విత్త్వము జిత్త్వంబు నొందు విశ్వాధారా. అను. 4-227

అలోకము సం. విణ. (అ. ఆ. అ.)

1. లోకము నతిక్రమించినది

వ. వృష్ణి కుమారలోకం బలోకసామాన్యంబు. ద్రోణ. 1-96

2. కనఁబడనిది, చూడఁబడనిది.

క. లోకాలోకంబున నచలుఁడు గావలయున్.

శాంతి. 4-316, ఆది. 3-119, శాంతి. 5-37

అలోకసామాన్యము సం. విణ. (అ. ఆ. అ.)

లోక సామాన్యము గానిది, ప్రపంచమునం దెవ్వరికి సాధారణము కానిది.

ఉ. ...రౌద్రరసం బలోప సామాన్యము గాఁగ. భీష్మ. 1-261

అలోలుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

లోలత్వము లేనివాఁడు.

క. వినుత త్రివర్గ నిరతులు, నవహంకార మమకారు లగు జనులు సువర్తనయుతులు నలోలురు లో,ధనులు నమస్కార్యు లద్రిధర నాకున్. అను. 3-134

అలోలుపత సం. వి. ఆ. (స్త్రీ).

లోలత్వము లేమి.

తే. లోకయాత్ర వాటించు చలోలుపతయు, శమముఁ గల్గి వర్తించుట శౌచ విధము. అను. 2-45

అలోలుపత్వము సం. వి. అ. న.

లుబ్ధత లేకుండుట.

ఆ. ...అలోలుపత్వ గుణ విశాల బుద్ధిశాలివై ఫలాభిసంధి లేక.

ఆశ్వ. 1-134

అలోలుపభావము సం. వి. అ. పుం.

లోభము లేకుండుట.

క. శీలంబు మైత్రి కరుణ య,లోలుపభావము తితిక్ష లోనగు ముని
లో,కాలంబనీయ సద్గుణజాలంబు. శాంతి. 3-408

అలోలుపము సం. విణ. (అ. ఆ. అ.)

లోభ రహితము.

సీ. సుర యక్ష గంధర్వ గరుడోరగాదుల,లోన నెవ్వఁడు గాఁ డలోలు
పాత్ముఁడు. శాంతి. 6-610

అలోలుపుఁడు సం. వి. అ. పుం.

ధృతరాష్ట్రుని నూర్వురు కొడుకులలో నొకఁడు.

ఇతఁడు కవచి, నిషంగి, పాశి మొదలగు తన తొమ్మండ్రు సోదరులతోఁ
గలసి యప్పుడే దుశ్శాసను వధించియున్న భీమునిపై కుఱికి యతనిచే
మరణించెను. కర్ణ. 3-224, ఆది. 5-107

అలౌల్యము సం. వి. అ. న.

లోలత్వము లేకపోవుట, ఆసక్తి లేకపోవుట.

క. నీ విజయోత్సాహమునకు, లావునకు జవంబునకు నలౌల్యము
నకు స,ద్భావమునకు మెచ్చి వరం, బీ వచ్చితి వేఁడు మెద్ది
యిష్టము నీకున్. ఆది. 2-105

అల్క దే. వి. (√అలుగు)

అలుక, కోపము.

ఉ. ...భూజనులు నింద యొనర్పఁగ నే నొనర్చు నీ, చివ్వకు నీవు
నల్క మెయిఁ జేసిన యీ పని. విరా. 2-286, శాంతి. 4-396

చూ. అలుక.

అల్కు దే. వి.

అలుకు.

ఉ. నెయ్యము దప్ప నొండొకటి నీచెవి సోఁకెనె నాదు పల్కులం,
దియ్యెడ సంజయా యనికి నిమ్మెయి నల్కెడు.

చూ. అలుకు. ఉద్యో. 1-304, కర్ణ. 3-298

అల్కుఁడు దే. వి. చూ. అలుకుడు

అల్గించు దే. స. క్రి. అలిగించు

కోపము వచ్చునట్లు చేయు.

మ. ...లసత్తూత్కార శరాగ్ని దుస్సహుని నగ్గాండీవి నల్గించి యొ,
క్కరణిన్ మానధనాఢ్యులై బ్రతికిపోవన్ వచ్చునే యేరికిన్.
చూ. అలిగించు. అర. 6-177

అల్గు దే. అ. క్రి. అలుగు

చూ. అలుగు.

తే. ...విరాట విభుఁడు, వరవునకు నల్గినట్టుల సరకుగొనక, యతుల
రభసాతిరేకత నతని దాఁకె.

విరా. 3-185, మౌస. 109, అను. 5-338

అల్పకము సం. విణ. (అ. ల్పికా, అ.)

అల్పము, కొంచెము.

క. కుడిచేతఁ బిదప డాచేఁ, గడిగి పొరిన్ సప్తమృత్తికాకలనమునం,
గడగునది కరయుగము మఱి, కడుగవలయు గుహ్య మల్పక
మృదాకలనన్. అను. 8-280

అల్పబుద్ధి సం. విణ. (ఇ)

నీచమతి.

క. నీ కొడుకు లొండు సుఖములు, సేకొన రవ్వీర సుఖమ చిత్త
ములఁ గరం, బాకాంక్షింతు రలంతులఁ, బోక గలుగు నెట్టు లల్ప
బుద్ధులె వారల్. ఉద్యో. 3-205

అల్పము సం. విణ. (అ. ఆ. అ.) అలుపము.

1. కొంచెమైనది, తక్కువది.

శా. ...నాకుఁ బరమోత్సాహంబు సంధిల్ల దు,స్సాధంబైన విరుద్ధ
కార్య మిటు లాసన్నంబుగా సంఘటించితే ధర్మాత్మజుఁ డాత్మ
మెచ్చఁ దగ సాధింపంగఁ గా నల్పమే. విరా. 2-275

తే కొంచెమైనను దగఁ బంచి కుడుపు మేలు, పనులయెడ దుఃఖ

మోర్చి యల్పంబు సుఖము; ననుభవించుట హితము శత్రునకు
నైన, నిచ్చుటయ తెన్న యడిగినయెడ నృపాలం. ఉద్యో. 2-47

2. అల్పకార్యము.

వ. తమవారిన్ సిరికై వధించు టిది సద్ధర్మంబె యక్లేశకృత్యమె తాఁ
గయ్యము ద్రోణ భీష్మ కృప కర్ణాటోపముల్ మాన్చు టల్ప
ములం దీయనె యందు నర్జుని యుల్లంబు... ఉద్యో. 4-57

(అల్పము = అల్ప కార్యములు)

3. సంక్షిప్తము.

క. కౌరవ సభఁ దా వాడిన, గౌరవ వాక్యములఁ గార్యఖడ్గక్రమ
వా, క్ప్రారములు సుయోధను దుష్ప్రారంభము నల్ప వచన
పద్ధతిఁ జెప్పెన్. ఉద్యో. 4-10

అల్పీయము సం. విణ. (న్. యసీ. న్.)

అల్పతరము, మిక్కిలి కొంచెమైనది.

వ. అల్పీయంబైన కార్యంబు సాహసారబ్ధంబైనను దోషంబు లే దిది
మహాకార్యంబు సాహసక్రియా సాధ్యంబు గాదు. అర. 1-269

(అల్పోపాయంబైన కార్యంబు- అని కొన్ని ప్రతులు)

శ్లో. మహా పాపాని కర్మాణి యాని కేవల సాహసాత్
ఆరభ్యంతే భీమసేన వ్యథంతే తాని భారత
సుమంత్రితే సువిక్రాంతే సుకృతే సువిచారితే,
సిధ్యంత్యర్థా మహాబాహో దైవం చాత్ర ప్రదక్షిణమ్.
సం. భా. అర. 36-6, 7 శ్లో.

మూలమునకు "అల్పోపాయము" కన్న "అల్పీయమే" దగ్గఱగాఁ గను
పించుచున్నది.

అల్పుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కొద్దివాఁడు, తక్కువవాఁడు.

సీ. కవ లగ్రజన్ములకంటె నేమిటఁ గీడు, ద్రుపదుఁ డల్పుండె తత్పు
తులు బాహుగర్వ సమగ్రులు గారె. ఉద్యో. 1-268

అల్ల[1] దే. అవ్య. (అల్లవాఁడు - అల్లదె) (రూపాం. అల)

అ - అదిగో (నిర్దేశ వాచకము)

చ. అల్ల గట్టి మొనఁ గ్రాలుచున్న త్రిగర్తనాథు కేతనము.

(అల్ల కంటె అని కొన్ని ప్రతులు) విరా. 3-180

వ. అల్లవాఁడె నరుండు. ద్రోణ. 5-161

తే. మల్లయుద్ధంబు సేయుచు నల్లచోట, నున్నవాఁడు. ఆది. 6-211

వ. చూడవె యల్ల యతి ధవళంబైన యశ్వంబునందు. ఆది. 2-81

వ. అల్లదె దాక్షిణాత్య సేన. ద్రోణ. 4-12

అల్ల[2] వై. విణ. (సం. అలసః)

1. మందము కొంచెము. (కర్మధారయమునందు దీనికి "నిగాగమము" వికల్పము.

మ. ...అల్లని నవ్వొప్పఁగ నా సమీరణుఁడు హేలాస్ఫారుఁడై యిట్లనున్. శాంతి. 3-391

సీ. అల్లఁ దనంబున ననువు మైకొనఁ జూచు, నడపు కాంతికి వింత తొడవు గాఁగ. విరా. 1-245

క్రి. విణ. ద్రు.

2. మందముగా, మెల్లగా, నెమ్మదిగా క్రమక్రమముగా.

ఉ. తమ్ములు ధౌమ్యుఁడున్ సతియుఁ దా నరదంబులతోడఁ గ్రోశ మాత్ర మొక్కచోటి కల్లఁ జని ధర్మతనూభవుఁడు. విరా. 1-58

గీ. సర్వ సంకల్ప వర్జనశాలి యగుచుఁ, బరమశాంతి చిత్తంబునఁ బట్టుకొల్పు, నతఁ డనింధనానలమున ట్లల్లఁబొందు, వికృతి వర్జిత యైన నిర్వృతిఁ గృతాత్మ. అశ్వ. 1-205

అల్లఁదనము వై. విణ.

కొఁచెపుఁదనము, మందత్వము.

సీ. అల్లఁదనంబున యనువు మైకొనఁజూచు నడపు కాంతికి వింత తొడవు గాఁగ. శాంతి. 1-247; విరా. 1-245

అల్లన క్రి. విశే. ద్రు.

మందముగా, మెల్లఁగా, నెమ్మదిగా.

తే. ...అజాతవైరి యల్లన నకులుని వలను సూచి, నెమ్మనంబున నుమ్మలికమ్ము గదుర, నెలుఁగు చందంబు వేఱుగా నిట్టులనియె.
విరా. 1-91

వ. ...ఆ వ్యాతి పదంపడి యల్లన సురిఁగి ధేనుకాశ్రమంబున కరిగి యత్యంత దీర్ఘకాలంబు ఘోర తపంబుసేసి... శాంతి. 5-207

క. దక్షిణ మారుత మల్లన వీతెంచె... ఆది. 4-40

అల్లనల్ల క్రి. విశే. (అల్ల+అల్ల)

మెల్లమెల్లఁగా.

ఆ. వచ్చి కొలువుసొచ్చి నెచ్చెలిపిండు నంతంత నిలువఁబనిచి యల్ల నల్లఁ, గదిసి ప్రౌఢవనిత కైవడి ముద్దియ, ముద్దుపట్టఁ దనకు మ్రొక్కుటయును.
విరా. 1-246

అల్లనల్లన క్రి. విశే. (అల్లన+అల్లన)

మెల్లమెల్లఁగా.

చ ...అల్లనల్లన వెడభీతి దోఁప జనులన్ వెగడయ్యెడు దృష్టిఁ జూచుచున్.
విరా. 1-276

అల్లలనాడు అ. క్రి.

అల్లాడు, చలించు, కదలు.

చ. అనియని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ దల్లడించు.
విరా. 2-31

మ. భీముఁడా సూతసూతి రథం బల్లలనాడ దాని పయికిం దెంపొప్ప లంఘించినన్.
ద్రోణ. 4-235

అల్లల్లన క్రి. విశే. (అల్ల+అల్లన)

మెల్లమెల్లఁగా.

క. అనుటయు నాతం డందఱకును మెలవునఁజెప్ప వగలఁగుందుచు నల్లల్లన తమ నిలయంబులకును, జనిరి మఱియు నేడ్చుచుండె సంజయుఁ డలఁతన్.
శల్య 1-12

అల్లాడు అ. క్రి. అల్లలనాడు

1. కదలు, చలించు, వడకు.

మ. అవనీ చక్రము పాదఘాతహతి నల్లాడంగ. ఆది. 6-18.

మ. అవని చక్రము సంచలింపఁగ దివం బల్లాడ. విరా. 2-284.

సీ. పాలిండ్లు దనువెడ బ్రాలింపఁ జెవ్వొందు నవఁదుగొందిఁగె యల్లాడుచుండి. విరా. 4-26.

2 భయాదులచే తొట్రుపడు, కలఁతజెందు.

శా. కూడంబాటి సముద్ధతిం గడఁగి తద్గోపాలకుల్ మూఁక లల్లాడం దాఁకి నిశాత సాయక పటు వ్యాపార ఘోరంబుగా, నీడంబోక పెనంగినం గని త్రిగర్తేశుండు. విరా. 3-132.

అల్లార్చు స. క్రి.

1. కదలించు, చలింపజేయు.

సీ. ...ఒక్కమున్నెఁ గేతు వల్లార్చి పేర్చి. కర్ణ. 1-99.

2. ఆడించు, ఊపు.

సీ. చూడు మిమ్మిద్దియ సుతుఁ జూచి వదన మల్లార్చుచు బ్రాణేశు నాననంబు; పైఁ జూడ్కి యడరించి పాణితలంబున, నందంగ నెమ్మొగ మడిచికొనుచు. స్త్రీ. 2-45.

3. పారించు, త్రిప్పు.

వ. ...అమ్మహోబలనందనుండు గండతలంబునం దొరుగు నెత్తురను మదంబున మత్తకరి ననుకరించుచుఁ దుండంబు చందంబునం జెలుపొందు గద యల్లార్చి పేర్చి వ్రేటుగొనిన. శల్య. 2-267.

అల్లు దే. స. క్రి.

(జడ, చాప, మాటలు మొ.) కూర్చు. అల్లికవేయు.

క. గారవమున నిజ దేహాచారము మై నల్లియున్న జడయగు కబరీ, భారంబు విచ్చి తిరముగ, సైరంధ్రీజాతి వేష సముచితభంగిన్. విరా. 1-290.

అల్లుఁగుఱ్ఱ దే. వి.

అల్లుఁడు, మేనల్లుఁడు.

క. గతి నీవే నాకు మత్స్వం,తతికని నీ యల్లుఁగుఱ్ఱ తనయుఁడు పుట్టెన్
మృతుఁడై క్రూరుండగు గురు,సుతుని యిషీకాస్త్రవహ్నిఁ జూడిన
కతనన్. అశ్వ. 2-169

అల్లుఁగుఱ్ఱ తనయుఁడు మిశ్ర. వి.

మేనల్లుని కొడుకు.

చూ. అల్లుఁగుఱ్ఱ. అశ్వ. 2-169

అల్లుఁడు దే. వి. (బహు. అల్లురు, అల్లుండ్రు)

1. మేనల్లుఁడు, మేనల్లుని వరుసవాఁడు (తల్లి యక్కచెల్లెండ్రకు తల్లి యన్నదమ్ములకు తండ్రి యన్నదమ్ములకు సంబంధించి [illegible] వరుసయైనవాఁడు.)

సీ. ...శల్యుఁ డతిరథుఁడు —ఆ— వాసుదేవుతోడి యాసువాఁ డల్లుర
విడిచె నిన్నుఁ గూడి. ఉద్యో. 4-221

తే. వారికి నీ యల్లుఁ డడ్డుపడియె. ద్రోణ. 2-67

సీ. ఇతఁడు మీ యల్లుని సుతుఁ డన్న న ప్పార్థుఁ డప్పుడు నా యల్లుఁ
డెచట నున్నవాఁ డని యడిగిన. అశ్వ. 4-45

క. ఏ నమ్మహానుభావుల మేనల్లుఁడ విరా. 4-128

2. జామాత, కూఁతు మగఁడు.

(సంజయుఁడు ధృతరాష్ట్రునితో జెప్పిన వాక్యములు)

తే. చిత్తమున వరగర్వంబు చిగురు లొత్తఁ, బాండుపుత్రుల దుర్దాంత
బాహుబలము, మొనల పెల్లున సరకుగాఁ గొనక యేచి, యూర్చి
వారికి నీ యల్లుఁ డడ్డపడియె. ద్రోణ. 2-26, అను. 1-108

(సంబంధము అల్లువాఁడు గాన అల్లుఁడు)

అవ అవ.

సంఖ్యావాచకములపై పూరణార్థకమున వచ్చును.

దీని పూర్వ రూపము అగు, అవు. చూ. అగు.

సీ రెండవ యేట నొక్కం దధిమాసము. విరా. 4-232

వ. బలంబున నాలవపాలు గొని. విరా. 4-237

సీ. ఆయంబునందు నాలవ భాగమొండె మూఁడవ భాగమొండె నందర్థ
మొండె, గాని మిక్కిలి సేయఁగాదు వ్యయము. సభా. 1-46

అవ సం. అవ్య.

ఇది సమాసమునందు పూర్వపదముగానే యుండును. ప్రత్యేక ప్రయోగము లేదు.

1. వ్యతిరిక్తము, విరోధము.

చ. వినుము సుయోధనాదులగు వీరు... బంధుకోటికిన్, మనసలు
నొవ్వఁగా నవగుణంబులకుం బయిలోదరేమియున్. ఉద్యో. 3-261

అవగుణము = విరుద్ధగుణము, దుర్గుణము.

అవమానము. విరా. 1-118; అవకార్యము. కర్ణ. 1-224

2. అనాదరణమును దెల్పును.

అవకర్ణించు. ఆది. 2-210

3. అగౌరవమును దెల్పును.

అవజ్ఞ. ఆది. 2-177

4. ఆధారమును దెల్పును.

అవలంబనము. ఆది. 4-219

5. పరిశుద్ధిని దెలుపును.

అవదాతము. ఆది 4-170

6. వంగుటను దెలుపును.

అవనతము. శాంతి. 1-364

7. కొన్నిచోట్ల నిరర్థకముగానే యుండును.

అవాప్తి- ఆప్తి. శాంతి. 4-119

అవరుద్ధము, రుద్ధము. ద్రోణ. 1-308

8. దీని తొలి యక్షరము కొన్నిఁటియందు వైకల్పికముగా లోపించును.

అవతంసము. ఆది. 3-129, వతంసము. ఆది. 5-141

అవంతి సం. వి. ఇ. ఈ. స్త్రీ. (రూపాం) అవంతిక

ఒకదేశము.

భారత కాలమున దీనికిఁ బ్రభువులు విందుఁడు, అనువిందుఁడు అను నిర్వురు సోదరులు (చూ. అనువిందుఁడు) భారత యుద్ధమున వీరిర్వురు చెరియొక యక్షోహిణి సేనతో వచ్చి దుర్యోధనుని పక్షమునఁ జేరిరి. చూ. అవంతిక. ఉద్యో. 1-225

అవంతిక సం. వి. అ. స్త్రీ.

అవంతి- ఒకదేశము.

వ. ...మాళవ నేపాళ ఘూర్జర కుంతలావంతికానూపాది జనపదంబులు సమస్త వస్తు సంపత్సంపాదనంబు లయిన గుణ విశేషంబుల వెలసి. భీష్మ 1-40

భారత కాలమున మాళవదేశము అవంతిదేశము వేఱువేఱుగ నున్నను పిదప అవంతిదేశము మాళవ దేశములోఁ జేరిపోయి మొత్తమంతయు మాళవ దేశముగనే వ్యవహరింపఁబడినది. దీనికి ముఖ్యపట్టణము ఉజ్జయిని. ఇది మోక్షదాయికములగు సప్తపురములలో నొకటి.

శ్లో. అయోధ్యా మధురా మాయా కాశీ కాంచీ అవంతికా,
పురీ ద్వారవతీ చైవ సప్తైతా మోక్షదాయికాః.

ఈ పట్టణపు సరిహద్దులలో సుప్రసిద్ధమైన మహాకాలాలయము గలదు.

అవంతీశ్వరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అవంతిదేశపు రాజు. (విందుఁడు - అనువిందుఁడు) ఉద్యో. 1-225

అవంధ్యము సం. విణ. (అ. ఆ. అ.)

అమోఘము, సఫలము.

మత్త :- ...అవంధ్యవిక్రమ మేర్పడన్; భూరివీరరణం బొనర్తము. అర. 2-222

అవకర్ణించు సం. స. క్రి.

విను- అనాదరముతో విను- పెడచెవినిబెట్టు.

వ. ...అనిన వాని వచనం బవకర్ణించి రాజనియక్తులయి చ్యవనకుం

విఖ్యాతుండైన చండభార్గవుండు హోతగాఁ బింగళుం డధ్వర్యుం డుగా శార్ఙ్గవుఁడు బ్రహ్మగా. ఆది. 2-210

అవకలితము సం. వి. అ. న.

గ్రహింపఁబడినది, తీసికొనఁబడినది.

సీ. అంగనాజనుల యుత్తుంగ సంగత కుచ కుంకుమ చందన పంకము లయు, వారివ ధమ్మిల్ల భారావకలిత దివ్యామోద నవపుష్ప దామములయు. ఆది. 3-156

అవకార్యము సం. వి. అ. న.

దుష్కార్యము, చెడ్డపని.

క. దుర్యోధను చేసిన యవకార్యంబున వచ్చినట్టి కష్టంబులు, కర్ణ. 1-324; శల్య. 2-78

అవకాశము సం. వి. అ. పుం.

1. ఎడము, చోటు.

క. సవరణల నొప్పి యనిఁ బాండవ బలముల మార్కొనం గడం గుచు నత్యుత్సవమునఁ బేర్చిన సేనల కవకాశము లేదు విడియ హస్తిపురమునన్. ఉద్యో. 1-228, అర. 4-221

2. అవశ్యకత.

తే. అనఘ నాయందు నీవు నీయందు నేనుఁ, గలము నీకు నీ సర్వ లోకంబు గలదు, చింత కవకాశ మెద్ది నిశ్చింతభావ, మొందు మనియె నా దండకూకోత్తముండు. శాంతి. 6-616

3. ప్రవేశము, విశ్రమించు తావు.

వ. ...అయ్యా, నిన్ను నతిశ్రాంతుంగా నెఱింగితిఁ గొండొకసేపు విశ్రమింపవలతేని నవకాశం బిచ్చెద నా శరీరంబు ప్రవేశించి సుఖంబున శయనింపుము. అర. 4-256

అవకీర్ణత్వము సం. వి. అ. న.

వ్యాపించుట, నిండుట.

మహాస్రగ్ధర. దనుజవ్రాతంబు కాంతాతతియును బ్రజలుం దారు

నానావిధో గ్రధ్వను లాకాశావకీర్ణత్వ మహిమఁ బొరయం...
సౌప్తి. 1-201

అవకీర్ణి సం. వి. న్. పుం.

స్త్రీ సంగమాదులచే వ్రతభ్రష్టుఁడైన బ్రహ్మచారి.

సీ. పరిణయంబునకు మున్ సురతి సుఖము ననుభవించిన నవకీర్ణి యందురు. అను. 4-105

"అవకీర్ణీ భవే ద్గత్వా బ్రహ్మచారి తు యోషితమ్".
యజు. 8-280

అవకృష్టము సం. విశే. (అ. ఆ. అ.)

తొలగింపఁబడినది, బహిష్కరింపఁబడినది.

సీ. సరస్వతీ సత్త్రంబున నవకృష్టోత్తరా సంగుండవయి. అర. 1-127

"అవకృష్ణ" యని కొందఱ పాఠము. అవకృష్ణము అను పాఠమే యుక్తముగాఁ గనిపించుచున్నది. చూ- అవకృష్ణము.

అవకృష్ణము సం. విశే. (అ. ఆ. అ.)

తొలఁగింపఁబడినది, బహిష్కరింపఁబడినది.

సీ. సరస్వతీ సత్త్రంబున నవకృష్ణోత్తరా సంగుండవయి. అర. 1-127

ఆనందవారి పాఠాంతరమును అకాడమి సం శ్లో. ము. పాఠమునయిన "అవకృష్ణ" యే యుక్తమైన పాఠము.

శ్లో. అవకృష్ణోత్తరాసంగః కృశో ధమని సంతతః,
ఆసీః కృష్ణ సరస్వత్యాం సత్రే ద్వాదశవార్షికే.
సం. భా. అర 12-15 శ్లో.

అవక్రము సం. విశే. (అ. ఆ. అ.)

అకుంఠితము, అడ్డులేనిది.

వ. అవక్రవిక్రములగు కర్ణార్జునులును. ఉద్యో. 2-89

అవక్రీతుఁడు సం. వి. అ. పుం.

భారద్వాజుని పుత్రుఁడు. చూ. చరిత్ర. అర. 3-252 మొ. 283 వఱకు.

అవగతము సం. విశే. (అ. ఆ. అ.)

తెలియఁబడినది, జ్ఞాతము.

వ. ఇవ్విధంబునఁ బార్థున కుపనిషదర్థజాతం బవగతంబు సేసి.
భీష్మ. 1-228

అవగతి సం. వి. ఇ. స్త్రీ.

తెలిసికొనుట, జ్ఞానము.

క. ధృతి యారోగ్యము నొసఁగును, ధృతి యుజ్జ్వల లక్ష్మిఁ దెచ్చు
ధృతి కీర్తిసమున్నతిఁ జేయుఁ గాలగత్యవగతి గలిగినఁ గలుగు
ధృతి వికార విదూరా. శాంతి. 4-421

అవగమము సం. వి. అ. పుం.

జ్ఞానము, తెలివి.

తే. అట్లు గృహమేధి ధర్మతత్త్వావగమము, దనకుఁ గలుగంగఁ జేసిన
తాత కెఱఁగి అను. 4-3

అవగమితము సం. విణ. (అ. ఆ. అ.)

తెలిసికొనఁబడినది.

మాలిని. అవగమిత రహస్యాష్టాంగ సమ్యక్ప్రకారా ఉద్యో. 4-428

అవగమ్యము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁదగినది.

క. సాత్యవతేయాది మహామత్యవగమ్యప్రకార. స్త్రీ. 1-188

అవగమ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁదగినవాఁడు.

ఉపనిషదవగమ్యా. శాంతి. 5-632

అవగాఢము సం. విణ. (అ. ఆ. అ.)

1. దుశ్శక్యము, దుస్సాధ్యము.

క. రవి శశి గతు లుడుగుడు నిది, దివ మిది రాత్రి యని వసుమతీజను
లకు న, ద్దివిజమునివరుల కెఱుఁగఁగ, నవగాఢం బయ్యె నంధ
మయ్యె జగంబుల్. అర. 3-25

2. చేటు గలిగించునది, ప్రమాదకరమైనది.

ఉ. ఆ కమలాయతాక్షి రూపమహిమాతిశయంబు మనోహరంబు

భో,గైక పరాయణుల్ పురుషు లంగజుఁ డప్రతికారచేష్టిత, స్వీకృతలోకుఁ డట్లగుట చేతు పురంబున వారి కెప్పుడుం, గా కెటులుండు నిట్టి యవగాఢవుఁ బొత్తు మనంగవచ్చునే
విరా. 3-32

అవగాహనము సం. వి. అ. న.

1. స్నానము.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయు,చుండి యాచేరువ నోర్తు తడుపుగట్టక సిగ్లాడఁగాఁ జూడఁ దనదు శుక్లము నిర్గమించిన.
శల్య. 2-160

2. మునుఁగుట.

తే. బాహుదా నదియం దవగాహనంబు, సేయఁ బ్రభవించె నాతని చేతు లపుడు. శాంతి. 1-170

3. ప్రవేశము, లోపలఁజొచ్చుట.

సీ. సాత్యవతేయుండు జాహ్నవీ సలిలావగాహన మొనరించి గారవ మున, నింపారు నెలుఁగున నిందు రం డనవుడు. ఆశ్ర. 2-118

అవగాహము సం. వి. అ. పుం.

అవగాహనము.

క. కమనీయ హంసకుల సం,గమ శోభితమైన యొక్క కమలాకరముం, బ్రమదమున దాన నవగా,హము సేయుచు నున్న తన్ను నచటం గంటిన్. అను. 1-370; అర. 6-285

అవగుణము సం. వి. అ. పుం.

1. అకార్యము, చెడు పని.

చ. ...బంధు కోటికిన్, మనసులు నొవ్వఁగా నవగుణంబులకుం బుయి లోడ రేమియున్. ఉద్యో. 3-261; శాంతి. 1-329

2. దోషము, నేరము.

క. స్త్రీరతు సూతు నీవ, ల్లెరూపుననైన వంశహీనత మమ్మున్, జేరక యుండం దగఁ బరి,హారము సేసి తదియేల యవగుణ మయ్యెన్. అను. 2-216

3. దుర్గుణము.

తే. ...ఇచ్చుచోట,నైన నవగుణ మెక్కుడై కానఁబడిన నిందితా
త్ముల కిచ్చుట నిష్ఫలంబు. శాంతి. 1-329

అవగ్రహము సం. వి. అ. పుం.

అనావృష్టి, వఱపు.

వ. ...ధర్మంబు నడవక యవగ్రహాది దురితంబులు దుస్తరంబులయిన
నాహారంబుల దొరకొనని యట్టిచో ద్విజాతు లేమిథంగిం బ్రాణం
బులు రక్షించుకొనువారు. శాంతి. 3-278

అవచయము సం. వి. అ. పుం.

క్షీణత, తగ్గుదల, క్షయము.

ఆ. అర్థ కర్మలోప మవచయ మొనరించు. అశ్వ. 1-168

అవజితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

గెలువఁబడినవాఁడు, నిర్జితుఁడు.

క. అవినీతులయి మహాత్ముల, కవమానము సేసి మును జయద్రథ
దంభో,ద్భవ కార్తవీర్య లనువా, రవజితులయి రోరులచే మహా
బలులయ్యున్. సభా. 1-190

అవజ్ఞ సం. వి. ఆ. స్త్రీ.

అవమానము, తిరస్కారము.

ఆ. ఉద్ధతియు నసూయయును నవజ్ఞయును నెఱుంగఁడు.
శాంతి. 5-82, ఆది. 2-177

అవజ్ఞత సం. వి. ఆ. స్త్రీ.

అవమానము,

సీ. ఆసపాటును నవజ్ఞతయు నెందును లేక సర్వధర్మతంత్రతలోలుం
డును. అశ్వ. 1-208

అవడు దే. విణ.

నీచము.

ఉ. పాయక తొమ్మునం దవడుఁ బాములమోవను వారికిం జమల్,

సేయను నేమి కారణము సెప్పుము. ఆది. 2-48

అవతంసము సం. వి. అ. పుం. న.

[శ్రేష్ఠవాచకము.

మహీదేవకులావతంస. ఆది. 3-129

అవతరణము సం. వి. అ. న.

1. (తీరాదుల నుండి జలాదులయందు) దిగుట.

వ యాజ్ఞసేనీ పురస్సరంబుగాఁ బుణ్యనదీతీర్థావతరణంబు సేసి. విరా. 1-180

2. (రథాదుల నుండి క్రిందికి) దిగుట.

వ. పురంబున కరుగుదెంచి రాజమందిరద్వారంబుఁ జొచ్చి రథావతరణంబు సేసి. విరా. 4-4

3. తొలఁగించుట, నివారించుట.

వ. అఖిల భారావతరణార్థంబు నారాయణుండు యదువంశంబున నుదయించుటయు. సభా. 2-2

వ. నరనారాయణులు జగదుపకారులు జగతీ భారావతరణ కారణులై. అర. 1-375

4. క్రిందికి దిగుట.

వ. దిలీపుండును దన పితామహులైన సాగరు లధోగతులు గాకుండ గంగావతరణంబునందు యత్నంబు సేసి యశక్తుం డయ్యె. అర. 3-78

అవతరించు సం. అ. క్రి.

1. అవరోహించు. దిగు.

తే, ...గ్రక్కున విమాన, మవతరించి యాసన్నుడై యతివ యొద్దకి శాంతి. 5-6; అశ్వ. 4-24.

2 భగవంతుఁడుగాని దేవతలుగాని మనుష్యాకారముతోఁ బుట్టు.

వ. యాదవ కులంబునం బుట్టి పురందరనందనుండై యవతరించిన నరుండు దోడ్పడ. శాంతి. 6-338

క. లోకేశ నీవు ధర్మశ్రీ కావలిగాఁగ నవతరించుట విద్వల్లోకంబు
సెప్పు నమ్మూర్తాకృతి యెట్లుండునో దయాత్మకమూర్తీ.
శాంతి, 6-351

3. (పశులు మొదలగునవి) వాలు.

వ. హంసావళి యవనీతలంబున కవతరించిన. అర. 2-11

అవతారము సం. వి. అ. పుం.

1. భగవంతుఁడు లేక దేవతలు మనుష్యాకారముతోఁ బుట్టుట.

సీ. అదితి గర్భంబున నవతారమై వామనాకారమున హరి యడుగుట
యును, విరా. 1-54

సీ. ...వరాహావతారలీల యఖిళయిల్ల. శాంతి. 6-437, మౌస. 219

2. ప్రాదుర్భావము.

వ. దేవదైత్యదానవుల యంశావతారంబుల వివరించెద. ఆది. 3-73

3. రూపము, ఆకారము.

క. తరుణావతారధరణీ సురవర సురభూజ. సభా. 2-320

అవతీర్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

దిగినవాఁడు.

దివ్యరథావతీర్ణుండై. అర. 1-358, అర. 7-390

అవదాతము సం. విణ. (అ. ఆ. అ.)

1. తెల్లనిది.

తే. దుర్లభమగు నవదాత వర్ణంబు గలుగుట నర్జునుఁ డంద్రుడు.
విరా. 4—146, ఆది. 2-31

అవదానము సం. వి. అ. న.

2. దోషరహితము.

వ. ఈ రెండవదానంబులు నీవును గొంత యెఱుంగుదు. శాంతి. 1-34

అవద్యత సం. వి. ఆ. స్త్రీ.

నింద్యత- నిందింపఁబడఁదగి యుండుట.

క. ఉద్యోగము ప్రియవాదిత, విద్యాపరినిష్ఠ సంధి విగ్రహ విహారా,
పద్యత దీనానాథ విపద్యాపన మార్జ్ఞ వెరవు వాటించుఁ దగన్.
ఆను. 5-49

అవద్యము సం. వి. అ. న.

దోషము, పాపము.

తే. తగియె మునివర వాహనత్వంబు నమ్మ్రపాద్యతికి వేయు నేల
యవద్యరహిత. అను. 4-36

సం. విశే. (అ. ఆ. అ.)

నిందింపఁదగినది.

క. ...బ్రహ్మహత్యావద్యము మొదలైన పాపవర్గం బెల్లన్.
స్వర్గ. 1-86

అవధరించు సం. స. క్రి.

1. విను, ఆలకించు.

వ. ...నీవు తొల్లి రచియించిన పద్యంబు గాఢాదరంబున నవధరించి
భక్తవత్సలుండగు హరిహరనాథుండు నీదెస దయాళుండై.
విరా. 1-11

2. దయతో విను, చిత్తగించు.

వ. రామగ్రంథి యనువాఁడ నాకు పశ్వవిషయంబయిన విచక్షణత్వం
బెల్లను గల దవధరింపు మని యిట్లనియె. విరా. 1-262

3. సెలవీయు, సెలవిచ్చు.

వ. బహుప్రదేశంబులు రోసి కౌంతేయులం గానక సంకేతస్థలంబునం
గూడికొని మా వర్తించిన తెఱంగు దేవరకు నెఱింగించి యట
దివ్య చిత్తంబున నవధరించినభంగి సేయువారమై చనుదెంచితిమి.
విరా. 3-87

4. తలఁచు, ఊహించు.

వ. అతండు మీదివ్యచిత్తంబున నవధరించిన దానిం గాదన నెట్లు
వచ్చు. ద్రోణ. 2-185

వ. అనినం దపననందనుం డది యట్లుండె నాకు సహజంబైన కవచంబు నొలిచి యచ్చిన మదీయ దేహంబు గరంబు వికృతంబగునది యేమని యవధరించి తనిన. అర. 7-373

5. ఎఱుఁగు, తెలిసికొను.

సీ. ఆయంబువందు పాలవ భాగ మొండె, మూఁడవ భాగమొండె నం దర్ధమొండె, గాని మిక్కిలి సేయఁగాదు వ్యయం బని యవధరించితె బుద్ధి నవనినాథ. సభా. 1-48

6. చూచు, కనుఁగొను.

సీ. శోకాగ్ని దనికిన సొగయు నీతమ్ముల నుపపన్న వాక్యామృతోపయుక్తిఁ, దేర్పుము గానలం ద్రిమ్మరునాఁడు వీరాయాసములఁ బడు టవధరించి, సనుయ కాలము సన్నఁ జని సుయోధనుఁ జంపి భోగంబులను బహుత్యాగములను, యాగంబులను సద్విహారముల్ సలుపుదు మని యూఱడింపవే. శాంతి. 1-89

7. దయతోఁజూచు, అనుగ్రహించు.

తే. ...ఆతండు సితసరోజ, రేఖ దలకొనఁగా నలవరించెఁ గన్ను లవధరించెను నను లోచనాంచలముల. అర. 4-255

అవధానము సం. వి. అ. న.

1. ఏకాగ్రత, మనస్సు ఇతర విషయములనుండి మరలి యొకే విషయముపై నిలిచియుండుట.

క. ... ఉన్నరూపు చెప్పెద, విను మవధానంబుతోడ. ఉద్యో. 2-51

2. ఏకాగ్రతతో వినుట.

చ. ...సంయమి, స్తవన కథావధాన పరదర్పక దర్పహారా. ద్రోణ. 2-364

3. ఎచ్చరిక.

సీ. బ్రాహ్మణుఁ డొకనికి భార్యలిద్దఱు గల, రందొక భామిని యతని హితము, నడపెడు నవధాన మెడలి యాతఁడు పంప, కయుఁ దాన మరపితృకార్యవరత, నడచు. అను. 5-287

వ. యుయుత్సుం గనుంగొని విదుర సంజయుల నాలోకించి మీర లను
దినంబును నవధానంబు గలిగి రాచవారి యోగక్షేమంబు లే
నెట్లట్ల నిర్వహింపవలయు, శాంతి. 1-378

4. శ్రద్ధతోఁ జేయు పని.

తే. ఎవ్వఁ డిమ్మహాసురు వధియించు పనికిఁ, బూను నతనికి నాత్మీయ
భూరి శక్తి, యిచ్చి జయమిత్తు నని యానతిచ్చె నధిప, యాదరం
బున నాకు జక్రాయుధుండు,

వ. కావున.

చ. అతులిత విష్ణుశక్తి సముపాహితమూర్తివి గమ్ము లెమ్ము సం,తత
భుజశక్తి నిట్టి యవధాన మొనర్పఁగ నీవకావి యీ,క్షితి నిత
రుండు లేఁడు. అర. 4-385, 386, 387

5. శ్రద్ధ, జాగ్రత్త.

క. నీవును నవధానముతో, గోవుల మన్నింపు పాత్రకోటి కొసఁగు
స,త్పావిత పుణ్యచరిత్రము, లావెరవునఁ బోల వెన్ని యైనఁ
గుమారా. అను. 2-478

క. ...నవ్విపులుఁడును జిత్తం,బున నవధానము దృఢముగ, వనితం
గాచికొనియుండె వసుధాధీశా. అను. 2-190

అవధాయకుఁడు సం. విశే. (అ. యికా. అ.)

ఏకాగ్రత గలవాఁడు, ఏక విషయమునందే మనసు నిలుపువాఁడు.

క. ఆయతికాఁడు కావలయు నర,నాయకునకు వాని కెల్ల నరులుం
జేటుం, జేయఁ దలంతురు దా నవ,ధాయకుఁడై కావవలయు ధర
ణిపుఁ డతనిన్. శాంతి. 2-363

అవధి సం. వి. అ. పుం.

1. మేర, హద్దు, మొదలుకొని వఱకు, అనునర్థములం దుపయోగించును.

వ. అపత్యార్థియై యిక్ష్వాకుండును నయ్యుంకువునకు భార్యయగుట
పుత్రజన్మావధిగా నొడివి. ఉద్యో. 3-316

2. (సమాసాంతముల) సమాప్తమగుట, వఱకు అనువర్తము నిచ్చుట.

ఉ. ...కా,లావధియయ్యెఁ గావలయు నక్కట వారికి వారివారికిన్. ఉద్యో 3-398

3. వేళ.

సీ. ...రణమొనర్చినఁగాదె మరణ,మెయ్యది యవధి యిందెల్లవారును దెగు,వార కాలది గడవంగ వశముగాదు. స్త్రీ. 1-25

అవధిఁబోవు అ. క్రి.

కష్టపడు, శ్రమపడు. విరా. 1-181

(సం. ము, పాఠాంతరముగా నీయఁబడినది. పాఠము అవిధిఁబోవు — అని పాఠము) చూ. అవిధిఁబోవు.

అవధీరణ సం. వి. ఆ. స్త్రీ.

అవధీరణము, తిరస్కారము, అనాదరము.

చ. ...అట్లునేయ కవధీరణ చేసితియేని వజ్రముం, బనుచు నతండు నీవయి సభాసదులున్ వినఁ జాటి చెప్పితిన్. అశ్వ. 1-89

అవధీరితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అవమానింపఁబడినవాఁడు, పరాభవింపఁబడినవాఁడు.

చ. ...పవమాన తనూజుని చెయ్దిఁబెద్దొడన్, విటిఁగి ధరిత్రీభర్త యెడ వేగమె వచ్చి శిరంబుఁదన్నె నే, త్తైఱగల యప్పు శత్రు నవధీరితుఁ జేయుట యొప్పుఁగాక యే,పఱినఁ బరాభవించిన జనావళి నవ్వదె నొవ్వదే మదిన్. కర్ణ. 2-387

అవధూతము సం. విణ. (అ. ఆ. అ.)

1. కదల్పఁబడినది.

మ. అవనీ చక్రము సంచలింపఁగ దివం బల్లాడ నాశాచయం, బవధూతంబుగ గోత్ర శైలనికరం బాకంపముం బొందఁ. విరా. 2-284

2. వెడలఁగొట్టఁబడినది.

క. సదసత్ప్రకార నిత్యం,బది దాని తెఱంగెఱుంగు నాత్మజ్ఞుఁడు విజ్ఞాన దశావధూతగుణుఁడై. అశ్వ 2-133

3. ఎగురఁగొట్టఁబడినది.

వ. వాతావధూతంబైన పతాకయుంబోలె. సభా. 2-317

4. వంగఁగొట్టఁబడినది.

వ. మఱియు నక్కుమారుం డొక్క యెఱ్ఱని ఫలంబు దన దక్షిణపాణి తలంబున నందంద చలఁచుచు నది నేలంబడి యెగయం బోయిన వలనికిఁ బ్రాలుచు వాతావధూతంబైన బాలవృక్షంబునుం బోలె నొప్పుచున్న నమ్మునిపుత్రునందు నా హృదయంబు దద్దయుం దగిలినయది. అర. 3-106

అవధూతి సం. ఇ. స్త్రీ.

నిరసనము, త్యాగము.

క. శోకమదాద్యవధూతి, వ్యాకోశ వివేకభవన హరిహరనాథా. అను. 5-1

అవధ్యత్వము సం. అ. న.

చంపరానితనము.

వ. ...సత్యవతీ వివాహం బొనర్చుటకు మా తండ్రి మెచ్చి యవధ్యత్వంబును స్వచ్ఛంద మరణంబును నిచ్చినవాఁడు భీష్మ. 3-415

అవధ్యము సం. విశే. (అ. ఆ. అ.)

చంపఁబడనిది.

వ. ...అతనికి నక్షయ తూణీరంబులు నగ్నిదేవుం డిచ్చిన యభేద్య రథంబును నవధ్య రథ్యంబులుం గలవు. కర్ణ. 1-235

అవధ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

చంపఁదగనివాఁడు.

(కృష్ణుఁడు ధర్మరాజుతో)

వ. క్రూరాత్ములగు కౌరవులెల్ల వారికి వధ్యులుగాఁదగుదురు. నీకేల యవధ్యులైరి, పాపాత్మకులగు హింసకులం బాముల నెట్లట్ల నిర్విచారంబుగా వధియించుట కర్తవ్యంబు. ఉద్యో. 3-37

2. చంపశక్యము గానివాఁడు.

వ. అమ్మహాదేవికి నద్దేవుం డిట్లను దైత్యులు సుందోపసుందు లను

నిర్వురు గలరు. వారల వార్యభుజ వీర్యశౌర్య సంపన్నులు నస్త్ర,
శస్త్రవిధుర్యులు. అను. 4-425

అవనత సం. విణ. (అ. ఆ. అ.)

వంగినది.

అతి ఘనలజ్జావనతయగు నక్కన్య. ఆది. 8-88

అవనతము సం. విణ. (అ. ఆ. అ.)

వంపఁబడినది, వంగినది, క్రిందికి వంపఁబడినది.

లజ్జావనతాననుం డగు సుశర్మ. విరా. 3-286

వ. ఇట్లు పుట్టంబనియేమి యను వచనంబులతోఁ దిరుగుడు వడిరి. ధర్మ
నందనుండు లజ్జావనత వదనుండై యూరకుండె. శాంతి. 1-364

అవనతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

వంగినవాఁడు, క్రిందికి వంగినవాఁడు.

వ. వినయావనతుండనై లలాటోపరిభాగంబున నంజలిపుటంబు ఘటి
యించి. విరా. 1-18; శల్య, 2-297; అను. 1-377

అవనము సం. వి. అ. న.

రక్షణము, కాపాడుట.

మాలిని. త్రిజగదవన నిత్యక్రీడనోద్యత్ప్రమోదా.
విరా. 3-239; అను. 3-347

అవని సం. వి. ఇ. స్త్రీ.

భూమి, నేల.

సీ. బలు విడి వాఁడు పై, నడరిన జరగక యవనిఁ గ్రుంగి నిలుచు.
విరా. 2-15

అవనిజము సం. వి. అ. పుం.

1. చెట్టు.

క. చనియెన్ రోమశుఁడు నవనిజముపైకి వెసన్. శాంతి. 8-221

2. వృక్షము- బ్రహ్మవనమునందలి వృక్షము- మహదహంకార పంచ

తన్మాత్రాది సంఘాతరూపమైన దేహములే వృక్షములుగాఁ జెప్పఁబడినవి.

తే. కొన్నిటికిఁ బంచవర్ణముల్ గుసుమ ఫలము,లందుఁ గొన్నిటి కేక
వర్ణాంచితంబు, లవనిజములు గొన్నిటికి నవ్యక్త వర్ణ,కములు
సౌరభ్యమాధుర్య సమధికములు అశ్వ. 2-56

అవనినాథుఁడు సం. వి. అ. పుం.

రాజు. విరా. 2-7

అవనిపుఁడు సం. వి. అ. పుం.

రాజు. సభా. 2-24

అవనిభృత్తు సం. వి. త్. పుం.

కొండ, పర్వతము.

ఉ. నీ వలమూఁపు లావు మును నేల వహించిన నాగకూర్మ గో,త్రా
సనిభృద్దిశావరుల కారయ నూఱటపట్టుగాదె. విరా. 2-193

అవనీకాంతుఁడు సం. వి. అ. పుం.

రాజు. విరా. 2-20

అవనీజము సం. వి. అ. పుం. అవనిజము.

చెట్టు. విరా. 3-23; శాంతి, 1-68

అవనీనాయకుఁడు సం. వి. అ. పుం.

రాజు. విరా. 3-181

అవనీవల్లభుఁడు సం. వి. అ. పుం.

రాజు. విరా. 2-12

అవనీశుఁడు సం. వి. అ. పుం.

రాజు. విరా. 2-158

అవబోధము సం. వి. అ. పుం.

1. మేలుకొనియుండుట, 2. జాగరణము, 3. తెలివి, 4, వివేకము.

క. సమవబోధ నిరంతరావిదాత్మాధీనా. శాంతి. 1-393

5 తెలిసికొనుట.

వ. ధర్మంబు బహుప్రకారంబై యుండుఁ దదీయ సూక్ష్మగతి దురవబోధంబు గావున శ్రుతిప్రమాణంబుల వలనను వృద్ధాచార నిదర్శనంబులను నెఱింగికొనునది. అర. 5-61

అవభృథము సం. వి. అ. పుం.

1 యజ్ఞము కడపట న్యూనాతిరిక్త దోషపరిహారార్థముచేయు కర్మము, 2. యజ్ఞమునకు అంగమై దాని కడపటఁ (యజ్ఞానంతరము) జేయు స్నానము, 3. యజ్ఞ సమాప్తియందు యాజకుఁడును యజ్ఞపరికరములును స్నానముచేత నొందు శుద్ధి.

ఉ. ...పంకజనాభ యొకండు రాజసూయావభృథంబునందు శుచియై వెనుపొందిన వేణి వట్టి యీ యేవురుఁ జూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన నిట్లొనర్తురే. ఉద్యో. 3-110

తే. అఁక లేక యెవ్వాని జలాశయమున, మందు వేసవి యందును మనుజకోటి, యవభృథస్నాన పానంబు లాచరించు, నతఁడు వొందఁడు విషమదుర్గాభిగతులు. అను. 2-386

ఉ. ...రాజసూయావభృథంబునందు వసుధామర మంత్ర పవిత్ర వారిధారావళిఁ జేసి పావనములైన శిరోజములం దెమల్చి పాపావహుఁ డీడ్చి తెచ్చె; సభా. 2-216

అవమతి సం. వి. ఇ. స్త్రీ.

అవమానము, తిరస్కారము, అనాదరము.

క. మన్నన కుబ్జక యవమతి, దన్నొందిన ప్రుక్కఁబడక ధరణీశుకడన్, మున్నున్నయట్ల మెలఁగిన, యన్నరునకు శుభములొదవు నాపద లడఁగున్. విరా. 1-133; శాంతి. 1-18

అవమతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అవమానింపఁబడినవాఁడు.

క. ...పవిత్ర చారిత్రులైన పరమద్విజు లి ట్లవమతులై కోపించిన, నవనీశుల కేలకల్గు నాయువు సిరియున్. విరా. 5-276

అవమము సం. విశే. (అ. ఆ. అ.)

తక్కువయయినది, అధమము.

క. అవమానానహమగు నీయవమ క్షత్త్రియ కులంబునం దిం కిట
పుట్టువు గాకుండెడు సత్త్వమ,మవు బ్రాహ్మణ కులము నంద
యయ్యెడు నాకున్. ఆర. 1-284

అవమానపడు అ. క్రి.

అవమానము పొందు.

తే. ...అన్నాతి పలుకుఁ దద్ద యవమానపడితి శాంతనవుచేత,నపర
జన్మంబునందైన నతని జంపఁ నేను జాలుటకై యిట్టిదాన నైతి.
ఉద్యో. 4-368

అవమానపాటు వి. (√అవమానపడు)

అవమానపడుట.

సీ. ...మున్నవమానపాటు -గీ- దుఃఖపాటు గలిగి తొడరంగ వచ్చిన.
వారు గాన యలఁతిఁబోరు. ఉద్యో. 4-257

అవమానపెట్టు స. క్రి.

అవమానించు, భంగపఱచు.

సీ. ...ఇప్పొల్తిఁ దలవట్టి యీడ్చి తెచ్చి, సభలోన నట్టు దుశ్శాసనుం
డవమానపెట్టంగ నచ్చట పెద్దలెల్లఁ, బలుకకయుండ.
అశ్ర. 1-168; స్వర్గ. 5

అవమానము సం. వి. అ. పుం.

1. తల వంపు. అగౌరవము.

తే. మీ రొండొక నరునిఁ గొలిచి, మసలి వర్తిల్లి మానావమానము
లకు, నోర్చి యడకువతోడన యునికి యరిది.
విరా. 1-118; శాంతి. 5-267

2. పరాభవము.

క. తానును నన్నయు నయ్యాస్థానమ్మున నుండి పవన తనయుఁ
డసహ్యాం,బై వ మనోవల్లభ యవ,మానము నా సింహబలుని మద
జృంభణమున్. విరా. 2-132

అవమానించు సం. స. క్రి.

1. అవమానపఱచు, పరాభవించు.

క. ఆ నరుఁ డెప్పుడు మము నవ,మానించుచు నునికిఁజేసి మనుజేశ్వర కో,పానలము సంతతము మా, మానసములఁ బొదువ నతని మార్కొను కడఁకన్. ద్రో. 1-219

2. న్యూనత యొనర్చు, తక్కువ పఱచు.

వ. ...తన తపోభిమానంబున మహర్షుల తపంబు లవమానించి పలికిన నయ్యయాతి గర్వంబునకు సహింపక యింద్రుం డలిగి.
ఆది. 3-211

అవమానింపఁబడు స. క్రి. కర్మ. ప్ర.

పరాభవింపఁబడు.

వ. అట్లంగి నవమానింపంబడినవాఁడు గావున ధార్తరాష్ట్రకులధూమకేతువగు కపికేతువు దోఁచె. విరా. 4-195

అవమానిత సం. వి. ఆ. స్త్రీ.

చ. ఇది యుచితంబు గాదనక యిక్కురుముఖ్యులు సూచుచుండ దు,ర్మదుఁడయి వీఁడు నన్ను నవమానితఁ జేసెడి. సభా. 2-219

అవమానితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అవమానింపఁబడినవాఁడు.

(భీముఁడు) తే... కర్ణు,చేత నవమానితుండయి చిన్నఁబోయి.
ద్రోణ. 4-286, ఆది, 5-219

అవమాన్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. అవమానింపఁబడినవాఁడు.

ఉ. ...సా,మమ్మున నెల్లవారి నవమాన్యులఁ జేసె నమాన్యుఁ డంచు రూ,తమ్మున భీష్ముఁజూచి బలగర్వితుఁ డిట్లని పల్కె నల్కతోన్.
సభా. 2-89

2. అవమానింపఁదగినవాఁడు.

మ. అవమాన్యున్ సభలోన మాన్యుఁడని సౌహార్దంబునం గౌరవ,

స్థవిర ప్రేరణ నిన్నుఁ బాండుతనయుల్ తప్పంగఁ బూజించిరి.
సభా. 2-63

అవయవము సం. వి. అ. పుం.

1. శరీరములోని భాగము (కరచరణాది)

వ. ఏనును... లలా టోపరిభాగంబున నంజలిపుటంబు ఘటియించి నయనంబులు నవయవంబులును ప్రమద బాష్ప సలిల నిలులితంబులును బులక పటల పరికలితంబులునుంగా నంతంత నిలిచిన నద్దేవుండు... విరా. 1-13

2. ఒకదానిలోని భాగము.

వ. బద్ధ పరికర కూబరాక్షయుగాద్యవయవంబును. విరా. 3-144

వ. ప్రాకార గోపుర ప్రాసాద ప్రముఖ వివిధావయవంబులు.
కర్ణ. 1-263

వ. ...సంధివిగ్రహ యానాసన ద్వైధీభావ సమాశ్రయంబులును మొదలుగా వలయువానికిం బ్రబోధంబులగు నానావయవంబులుం గలిగి. శాంతి. 2-208

అవరజ సం. వి. ఆ. స్త్రీ.

చెల్లెలు.

క. భువనైకదీపకుం డగు, సవితృనకుఁ దనూజ మఱియు సావిత్రికి నే, నవరజ నవినయ వర్జిత, నవనీశ్వర వినుము తపతి యను సుర కన్యన్. ఆది. 7-80

అవరజుఁడు సం. వి. అ. పుం.

తమ్ముఁడు, అనుజుఁడు.

వ. అనిన విరాటుండు పాండవావరజున కిట్లనియె. విరా. 1-28

అవరతము సం. విశే. (అ. ఆ. అ.)

అఁగినది, ఉడిగినది.

క. ...అచల స్థిరుఁడై పరము ధ్యానావరతేంద్రియ వృత్తి నున్న వాని శమీకున్. ఆది. 2-171

అవరుద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

వ. ఇట్లు పాండవబలంబులు జలధిరంబులు శైలంబు గప్పు కరణిం గుంభసంభవుం బొదివిన దృష్టపథం బవరుద్ధం బగుటయు నతండు దెగియె నను దిగులు మనవారికిం బుట్టు నట్టియెడ ద్రోణ 1-308.

అవరూథి సం. విణ. న్. (న్. నీ న్.)

కవచము ధరించినవాఁడు (వ్యతి-వరూథి)

చ. రణశూరుతోడ ధీరునకు వరూథితోడ నవరూథికి సజ్జనుతోడఁ గష్ట దుర్జనునకు నెయ్యంబునను సఖ్యము దా నొడఁగూడనేర్చునే. ఆది 5-204

అవరోధించు సం. స. క్రి.

ముట్టడించు

వ. దుర్యోధన యుయుత్సు దుశ్శాసన వికర్ణ జలసంధాదులైన ధార్తరాష్ట్రు లనేకనృపకుమారసహితులై పాంచాలపురం బవరోధించిన. ఆది. 6-69

వ కామగమనంబయిన తన సౌంభకంబను నగరంబుతో సన్నద్ధుండయివచ్చి ద్వారవతీపురంబు నవరోధించి అర. 1-150

అవర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

రంగులేనిది.

క. జనవర శుక్లము లోహితమును గృష్ణము నైన వర్ణముల నశురమొందును సత్త్వరజస్తమముల, యనుసారంబున నవర్ణమయ్యును నవికృతమై. శాంతి. 6-14

అవర్ధనము సం. వి. అ. న.

కీడు, దుఃఖము.

ఆ. ...నీచ దుర్యోధనాదులకు వర్ధనమును నలఘులైన, పాండునందనులకు దండితారుల కవర్ధనము నిట్లు సేయఁదగునె విధికి. అర. 8-162

అవల దే. వి.

(దేశ్యమునందు అనంతరము)

క. వాలమ్ములు దాఁకి ధరన్, వ్రాలు భటులఁ జూచి యొడలు వడఁకఁగ మేనుల్, దూలఁగఁ దముఁ దాఁకియును, నాలము సొలించి కొంద అవలఁ జనంగన్. విరా. 5-62

ఆ. ఇవుల మూఁడి కవల నవల యమ్మూఁడికి, నివల. (వేఱుచోటు–ఇతర స్థలము) భీష్మ. 1-21

క. కవదొనలును గాండీవము, నవల నిడం బనువు ముందరరదము డిగు మేన విదప డిగియెద, కల్కి. 2-333

అవలఁద్రోఁచు దే. స. క్రి.

తిరస్కరించు, ధిక్కరించు, త్రోసివుచ్చు.

సీ. కేతనంబుల మణివ్రాతంబు రోచులు రవి కిరణంబు లవలఁ ద్రోవ. భీష్మ. 1-104

అవలంబనము సం. వి. అ. న.

1. చేపట్టుట, పూనుట.

వ. (అర్జునునకు) అతనికి రణోత్సాహంబునకుం గారణంబైన స్వకర్మావలంబనంబు వదలం దగమి దెలియుటకు వలయు వాక్యంబులు పెక్కు లుపన్యసించి. భీష్మ, 1-200

2. ఆధారము, ప్రాపు, ఆశ్రయము.

చ. ...అనఘ యెఱుంగు దున్నత గుణాఢ్యుఁడవున్ భరతాన్వయావలంబనుఁడవు నీవ నిన్నొకఁడు వంచెదఁ జేయుము మత్ప్రియంబుగన్. ఆది. 4-219

అవలంబనుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఆధారమైనవాఁడు, ప్రాపైనవాఁడు.

భరతాన్వయావలంబనుఁడవు. ఆది. 4-219

అవలంబము సం. వి. అ. పుం.

ఆధారము, ప్రాఁపు, ఆశ్రయము.

వ. అగ్నిదేవుఁడు గరంబు సంతసిల్లి కమలజు వచనం బవలంబంబుగాఁ బెద్దకాలం బుండి. ఆది. 2-250

అవలంబించు సం. స. క్రి.

1. పట్టుకొను.

వ. .. అంతకుమున్ను సన్నిహితులై యున్న కృతవర్మ కరంబును సాత్యకి హస్తంబును నవలంబించి యూరక వెడలె. ఉద్యో. 8-411

వ. తచ్చరణంబులు గరంబుల నవలంబించి ప్రణతి యాచరించి కేలు మొగిచియున్న. అశ్వ. 1-168, సౌప్తి. 2-48

2. ఊఁతగాఁగొను, ఆధారముగా గ్రహించు.

వ. అ య్యసురవరుండు దశవిశిఖంబులు రయంబున నురంబున గ్రుచ్చిన మూర్ఛవచ్చి యమ్మేటి జోదు కేతుదండం బవలంబించె.

వ. అలోవన తెలిసి... ద్రోణ. 5-150, 151; ఆది. 2-74

3. పూను.

వ. తత్కాలజనితంబయిన ఖేదంబునం దొరఁగ సమకట్టు బాష్పజలంబులు మగుడ నింకించుచు నిట్టూర్పు లడంచి ధైర్యం బవలంబించి యిట్లనియె. విరా. 1-73

వ. పొనుఁగు వడ్డ యగ్గి వేఁడిమి వోని వాఁడిమితో దుర్యోధనుండు ధైర్యం బవలంబించి. కర్ణ. 1-17, శాంతి. 3-423

4. గ్రహించు, చేపట్టు.

వ. ఆచార పరిపాటి యవలంబించి యి ట్లుపాధ్యాయ వరణంబు సేసి... శాంతి. 6-255

వ. తపంబు ననేక యోగసమాధి నవలంబించి. అను. 1-354

వ. ఎప్పాటి ధర్మంబగు మార్గం బవలంబించి రాజ్యతంత్రంబు నడపి యశుభంబునం దొడరక జయింతు. శాంతి. 1-885, అశ్వ. 2-187

5. ఆశ్రయించు.

వ రజస్తమోదూషితంబుగాక కేవల సత్త్వాధిష్ఠితంబయిన జ్ఞానంబున నన్నవలంబించునది. అను. 1-879

అవలిప్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పూయఁబడినవాఁడు, లిప్తుఁడు.

అవలీఢము సం. విశే. (అ. ఆ. అ.)

లీఢము.

అవలీల సం. వి. ఆ. స్త్రీ.

చులకన, అనాయాసము.

క. వివిధము లగు లక్ష్యంబుల నవలీలం దునియ నాట నవియఁగ నేయున్. విరా. 5-19

సీ. ఏచి ధృష్టద్యుమ్నుఁ డేడ్తెర ద్రోణుపై, నడరిన నవలీల నాతఁ డతని, ఘన శరాసనముఁ ద్రిఖండంబుగాఁ జేసి. భీష్మ. 1-256

క. భవవర్ధన నిలయంబుల, నవలీలన పరుస బ్రహ్మయన విష్ణుఁడనన్, శివుఁ డన నిర్వర్తింతును, భువనంబుల నేన చూవె భూరిమహిమలన్. అశ్వ. 3-42

అవలుంచించు సం. స. క్రి.

పెఱుకు, ఉత్పాటనము సేయు.

వ. ...ఒక్క జట యవలుంచించి వేల్చిన. అర. 3-267

అవలేపము సం. వి. అ. పుం.

గర్వము, పొగరుబోతుఁదనము

సీ. ... మత్సముఁ లెవ్వరును నెందు లేరని యత్యవలేప యుక్తి నాడిన. అను. 5-338

అవలోకనములు సం. వి. అ. న.

చూచుట.

వ. బహుప్రకార పాదప గుల్మ లతావలోకనంబులను... వినోదించుచు... విరా. 1-147

అవలోకించు సం. స. క్రి.

1. చూచు.

వ. అట్లు సంభావించి పాఁడవాగ్రజు నవలోకించి. విరా 3-221

2. పరికించి చూచు.

వ. ...అతండును ననిలసుతుండునుం బరస్పర మూర్తుల నవలోకించి

యుద్ధరంగంబు మన్ను ఫాలప్రదేశంబుల ధరియించి. విరా. 2-14

అవశిష్టము సం. విణ. (అ. ఆ.ఁఅ.)
శిష్టము. చూ. శిష్టము.

అవశేషము సం. వి. అ. పుం.
మిగులు, శేషము.

క. ప్రళయాంతకుండు బడబానలమును మృత్యువును నెదిరినం గొలఁ
తవడన్, నిలిపినను నిలుపు మార్కొని, చెలఁగిన నరుశరముల నవ
శేషము సేయున్. విరా. 4-186

అవశ్యంభావి సం. విణ. (న్. నీ. న్.)
తప్పక సంభవించునది.

అవశ్యము సం. విణ. (అ. ఆ. అ.)
అనివార్యము, తప్పనిది, మానఁగూడనిది.

చ. ...అధర్మవునందుఁ జిత్తముం, దగులదు నాకు నెన్నఁడును ధర్మ
వవశ్యము నట్లు కావునన్. ఆది. 7-250

క్రి. విణ.
నిశ్చయముగా, తప్పకుండఁగా.

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు
విరా. 4-284

వ. ఇతని వచనం బవశ్యంబు నలంఘనీయంబు. ఉద్యో. 1-385

అవష్టంభము సం. వి. అ. పుం.
అవలంబనము, ఊఁత.

శా. నీవున్ ధర్మవిరోధులైన జనతానిందాత్ములం బుణ్యమార్గావ
ష్టంభము దేజరిల్ల నృపవంశాచార మొప్పార... శాంతి. 1-268

అవసన్నము సం. విణ. (అ. ఆ. అ.)
సమర్థము గానిది, శక్తిలేనిది, అవదనొందినది.

చూ. అవసన్నుఁడు.

అవసన్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

సమర్థుఁడు గానివాఁడు, శక్తి లేనివాఁడు, ఆపద పొందువాఁడు.

వ. అతిహామానుండయి దైవపరుండయినవాఁడు నీరిలోని యాన పాత్రంబునుంబోలె నవసన్నుం డగుం గావున. అర. 1-286

అవసరజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చూ. అవసరము.

అవసరము సం. వి. అ. పుం.

1. తఱి, సమయము.

వ. అవసరోచితంబులగు వినోదంబులం బ్రమోదంబు పుట్టించుచు.
విరా. 1-73, ఉద్యో. 1-309, ఆది. 1-115

2. అవకాశము.

సీ. ధనిక గృహద్వారమునఁ బ్రతీహారి త,మ్మాగంగముండి దైన్య మున దుఃఖ, -తే- పదుజనంబులు బోగై కపరతఁ దొల్లి, మాన నీయుల కవసరమీనివారు. అను: 5-107

(అవసరమీనివారు = తమ్ముఁ గలిసికొనుటకు అవకాశము గల్పింపనివారు)

అవసాదము సం. వి. అ. పుం.

1. తుదముట్టు, ముగియుట. 2. నాశము.

అవసాదితము సం. విణ. (అ. ఆ. అ.)

తుదముట్టింపఁబడినది.

క. వాదైన యాశ్రితత్వము, నీదగు చిత్తమునఁ గల్మి నియతమ యేనిన్, సాదరఫణితుల నన్నవసాదిత సమ్మోహుఁగాఁ బ్రసాదింపు తగన్. అర. 4-268

అవసానము సం. వి. అ. న.

తుది, అంతము, ముగియిక.

వ ధార్తరాష్ట్రులకుం గాలావసానంబైన యట్లు సమయ కాలావసానంబయ్యె. విరా. 2-235

అవసాయకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

నశింపఁజేయువాఁడు.

ఉ. ...ఘోరసంసార దురామయాపదవసాయక. భీష్మ. 2-408

అవసితము సం. విణ. (అ. ఆ. అ.)

ముగిసినది, సమాప్తము.

సీ. ...పుణ్య మవసితమగుడు మర్త్యత్వమొందవత్తురు. అను. 5-18

అవస్థ సం. వి. ఆ. (స్త్రీ).

1. స్థితి.

క. అనుచుం దొరఁగెడు నశ్రుల, మునిఁగిన మోముతని వక్షమునఁ జేర్చిన నవ్వనిత యవస్థయ తాల్చుచు, ననిలసుతుం డడలె డెంద మలమటఁబొందన్. విరా. 2-222

2. దుస్స్థితి, దురవస్థ.

వ. కాల పర్యాయంబునఁ గౌరవులకుఁ గడవరాని యవస్థ వచ్చె. ఉద్యో. 2-198; శాంతి. 5-397

క. మున్నిట్టి తెఱఁగు శోకం, బెన్నఁడు దా ననుభవించి యెఱుఁగ దకట నేఁ, డన్నెలఁత యలఁత పెల్లున, నెన్నియవస్థలకు వచ్చి యెట్లయ్యెడినో. సౌప్తి. 2-19

3. పర్యావస్థలు.

అవస్థాద్వయము : 1. సుఖము 2. దుఃఖము.

అవస్థాత్రియము ; 1. జాగ్రదవస్థ 2. స్వప్నావస్థ 3. సుషుప్తావస్థ.

అవస్థాచతుష్టయము (వేదాంతము) : 1. జాగ్రత్తు 2. స్వప్నము 3. సుషుప్తి 4. మోక్షము (వైద్యము) 1. బాల్యము 2. కౌమారము 3. యౌవనము 4. వార్ధక్యము.

(పంచదశ పర్యంతం బాల్యమ్, ఆత్రింశద్వర్షం కౌమారమ్. ఆపంచాశద్వర్షం యౌవనమ్, తత ఊర్ధ్వం వృద్ధత్వమ్)

అవస్థాపంచకము (యోగము) : 1. అవిద్య 2. అస్మిత 3. రాగము 4. ద్వేషము 5. అభినివేశము.

అవస్థాషట్కము : 1. పుట్టుట 2. ఉండుట 3. పెరుగుట 4. మాఱుట 5. క్షీణించుట 6. నశించుట.

(జాయతేఽస్తి వర్ధతే విపరిణమతేఽపక్షీయతే నశ్యతి) (నిరుక్త)

అవస్థాసప్తకము : 1. గర్భము 2. జన్మము 3. బాల్యము 4. యౌవనము 5. ముసలితనము 6. మరణము 7. నరకము.

అవస్థాష్టకము : 1. కౌమారము 2. పౌగండము 3. కైశోరము 4. యౌవనము 5. బాల్యము 6. తారుణ్యము 7. వృద్ధత్వము 8. వర్షీయస్త్వము.

(కౌమారం పంచమాబ్దాంతం పౌగండం దశమావధి,
కైశోర మాపంచదశాత్ యౌవనం తు తతఃపరమ్,
అషోడశాద్భవేద్బాలస్తరుణస్తత ఉచ్యతే,
వృద్ధస్తు సప్తతేరూర్ధ్వం వర్షీయాన్ నవతేః పరమ్- స్మృతి)

అవస్థాదశకము (అలం) : 1. దర్శనము 2. మనస్సంగము 3. సంకల్పము 4. జాగరము 5. కార్శ్యము 6. అరతి 7. అలజ్జ 8. ఉన్మాదము 9. మూర్ఛ 10. మరణము.

(జ్వరము, సంతాపము కలిసి ద్వాదశావస్థలని కొందఱు)

క. స్వాపావస్థం బ్రకృతిక,దీపిత వాటిల్లునపుడుఁ దెలి వెడలక తా, దీపించుఁ బురుషుఁ డిమ్మెయి, చూపు ప్రబోధంబు పరమసూక్ష్మత పుత్రా. శాంతి. 4-326

తే. అని జపించి సర్వావస్థలందు నను వి,శిష్టభక్తి ననుస్మరించిన యతండు, సకల పాపంబులను బాసి శాంతినొంది, యవ్యయానంద పదమున నతిశయిల్లు. శాంతి. 4-249

అవహస్తము సం. వి. అ. పుం.

అపహస్తమః, హస్తపృష్ఠ భాగము, చేతి వెనుకవైపు.

చ. ...భీముఁడును...సారథిం జఱచెఁ దా నవహస్తమునన్ వసుంధరా, తలమునఁ ద్రెళ్లె సారథియు. ఆది 5-177

అవహిత సం. వి. ఆ. స్త్రీ.

ఏకాగ్రచిత్తురాలు, సావధానము గలది.

వ. శివుండు శైలేంద్ర తనయతో ధర్మంబులు మఱియు నెఱింగించెద
నవహితవై యాకర్ణింపు మని యిట్లనియె
అను. 5-29; అశ్వ. 2-98

అవహితము సం. విణ. (అ. ఆ. అ.)

ఉంపఁబడినది, సావధానముగ నున్నది.

క. అనిమిషనాథున కిత్తఱి, ననుగ్రహము సేయవలయు నవహిత
బుద్ధిన్. ఉద్యో. 1-181; ద్రోణ. 1-10

అవహితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. సావధానము గలవాఁడు.

వ. ధృతరాష్ట్రుం డవహితుండై యడుగఁ దా నయ్యుధిష్ఠిరునకుం
జెప్పిన భంగులు నతండు వానికెల్ల నుత్తరం బిచ్చిన తెఱంగును
నెఱింగించి. ఉద్యో. 2-117

వ. అవహితుండవయి యాకర్ణింపుము. శాంతి. 3-360

2. ఏమఱుపాటు లేనివాఁడు.

క. ధృతరాష్ట్రకుమారులు నవహితులై పాంచాలు మీఁద నేసిరి
సాంద్రాయత బాణప్రకర తిరోహితమై రవికిరణజాల మేర్పడ
కుండన్. ఆది. 6-72; శాంతి. 5-117; అశ్వ. 4-174

అవాఙ్మనసగోచరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

వాక్కునకును మనస్సునకును విషయము కానివాఁడు, చెప్పను, దలంపను శక్యము గానివాఁడు.

వ. అనేక ప్రకారంబుల నవాఙ్మనస గోచరుండగు నప్పరమేశ్వరుఁ
బ్రస్తుతించి. ద్రోణ. 2-368

అవాచీనుఁడు సం. వి. అ. పుం.

జయత్సేనునకు వైదర్భియైన సుశ్రవసునకుఁ బుట్టినవాఁడు. ఇతనికి విదర్భరాజ పుత్రియైన మర్యాదకు నరిహుండు పుట్టెను. ఆది. 4-2

అవాచ్యము సం. విణ. (అ. ఆ. అ.)

చెప్పుటకు శక్యముగానిది.

వ. బ్రహ్మవిద్యా విషయంబు మాబోటివారికి నవాచ్యంబై యుండు.
ఆర. 5-82

అవాప్తము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రాపించినది, పొందఁబడినది.

క. అనఘ భవత్సుకృతంబున, ననిమిష లోకాభిగమ మవాప్తంబయ్యెం
జనుదెమ్మి విమానము చయ్యన నెక్కుము. ఆర. 6-127

అవాప్తి సం. వి. ఇ. స్త్రీ.

ప్రాప్తి, పొందుట.

క. గురు శుశ్రూషయును బ్రహ్మకుల భజనము న్యాయురవాప్తిం
జేయు. శాంతి. 4-119

అవాప్యము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁదగినది.

సుసంవిదవాప్య. శాంతి. 6-622

అవారణ సం. వి. ఆ. స్త్రీ. (అవారణము)

అడ్డులేనిది, నిరాటంకము.

చ. ...నీ, వదన సరోజ సౌరభ మవారణ నన్నును గ్రోలనిమ్మి.
విరా. 2-121

అవారితము సం. విణ. (అ. ఆ. అ.)

1. అడ్డగింపఁబడనిది, వారింపఁబడనిది.

చ. వనజభవ ప్రభావుఁ డగువాని వసిష్ఠు నపత్య శోక మ, వ్వననిధి
లోకన ముంచిన యవారితసత్త్వుఁడు. ఆది. 4-87

2 అధికము.

క. భూరిభుజుం డర్జునుఁ డతి, శూరుఁడు దన యస్త్రవిద్యఁ జూపఁగ
తంగ, బ్రారంభుఁడయిన నతని న,వారితముగఁ బొగడు . జన
రవం బిది యధిపా. ఆది. 6-22

శ్లో ఇత్యేవంతుములా వాచః శుశ్రువుః ప్రేక్షకేరితాః,
తేన శబ్దేనమహతా పూర్ణ శ్రుతిరథాబ్రవీత్
కిమేష సుమహాధ్వనిః

శ్లో. ఏష పార్థో మహారాజ ఫాల్గునః పాండునందనః,
అవతీర్ణ స్స కవచ స్త్రత్రైస్ష సుమహాస్వనః.
సం. భా. ఆది. 135, 13, 14, 15, 16

సీ. ...అనేక విప్ర... -తే- ...వరుల కతిథిజనులకు నవారితముగఁ
దండ్రి పని నిష్టమృష్టాన్నదాన మొనరఁ జేయుచున్న దుర్వాసుఁ
డన్ సిద్ధమునియు, వచ్చె నతిథియై భోజన వాంఛఁజేసి...
ఆది. 5–17

అవార్యత సం. వి. ఆ. (స్త్రీ).

అనర్గళత్వము, వారింప నలవి కాకుండుట.

చ. వినుము కుమార విప్రు భుజవీర్య మవార్యతఁ దేజరిల్లెడుం...
కర్ణ. 1-156

అవార్యము సం. విణ. (అ. ఆ. అ.)

వారింపనలవిగానిది, అడ్డగింప శక్యముగానిది.

ఆ. మత్స్య నరపతి సద్ధర్మవర్తి సుజనహితుఁ డవార్య బాహు
బలుఁడు. విరా. 1-64

ఉ. ... ఈ, వంటలవాని చేసిన యవార్యపరాక్రమ మొండు
చోటులం, గంటిమె. విరా. 3–228, మహా. 58

అవార్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అడ్డగింపఁబడనివాఁడు, వారింప నలవి కానివాఁడు.

చ. ...ఎవ్వ రక్కడ నవార్యులు గ్రీడికి సారథిత్వముం, దలకొని
నీ వనూన శుభదంబగు వర్తన మాచరింప... ద్రోణ. 2–355.

శా. ...అవార్యుం డయ్యెఁ గర్ణుం డనిన్. శాంతి. 1-31

అవి[1] దే. సర్వ. బహు

అది యొక్క బహువచన రూపము.

నా కవి యెల్లనేల. చూ. అది. విరా. 1-222

భక్తి మెయిం దలంప నవి వచ్చెన్, విరా. 4-164.

అవి² సం. వి. ఇ. పుం.

1. సూర్యుఁడు.

క. ...అవి,కల్పుఁడు కృతవర్మ పనియె గాఢసూ ర్తిన్. భీష్మ 1-97

2. గొఱ్ఱె.

చ. ...అజావిగోమహిషవర్గములన్. ఆది. 5-39

అవింధ్యుఁడు సం. వి. అ. పుం.

ఒక వృద్ధ దైత్యుఁడు- ఇతఁడు రామహితాన్వేషియై సీతాదేవి నాశ్వాసింపఁ ద్రిజటను బంపెను అర. 6-894

వ. అద్దేవి నా కిట్లనియె నన్నా నిన్నెఱింగితి నది యెట్లనిన రామహితాన్వేషియగు వాఁ డవింధ్యుండను వృద్ధ రాక్షసుండు మున్న యింతయుం ద్రిజటచేత నా కెఱింగించె అర. 7-32

ఇందు మొదటి సంఖ్య క్రింద సంస్కృత మూలమున "అవధ్యుఁడు" అని యుండెను రెండవ సంఖ్య క్రింద అవింధ్యుఁడు అనియే యుండెను. మొదటిది ప్రమాదజనితము గానోపు.

అవికలము సం. విణ. (అ. ఆ. అ.)

1. అవయవ వైకల్యము లేనిది.

క- శ్రోత్రియు లరోగు లవికల గాత్రులు పాత్రములు పైతృకములకు. అను. 5-208

2. అవిఘ్నము.

క. జగతీశ్వర నీ, వినుతోపదేశమున భవ, దనుయుక్తులెల్ల నడచు నవికలం భంగిన్. ఆశ్ర. 2-51

3. దృఢము.

క. సారథి తురంగముల మెల,పారంగాఁ బూన్చి తేర్చి యవికలముగు నా, తే రల్లఁ దేర సాత్యకి, బీరము వొలివోవకుండఁ బ్రియమున నెక్కెన్. ద్రోణ. 1-325

4. వికలత్వము లేనిది.

క. అవి యెల్లను బైఁ గురియఁగ, నవికలమూర్తియగు ననిమిషాధిప

తనయుం, డవిరళ వర్షము మీఁదం, గవియంగా నొప్పు నగము కరణిం బొలిచెన్. భీష్మ. 2-35

అవికంపితము సం. విణ. (అ. ఆ. అ.)

చలింపనిది.

చ. కని యభిమన్యు ముఖ్యు లవికంపిత వృత్తిఁ గడంగి ధేసివం. భీష్మ. 2-240

విషయావికంపితాత్మ. శాంతి. 6-291

అవికల్పము సం. విణ. (అ. ఆ. అ.)

వికృతి నొందనిది.

చ. ఘనముగ నీవు నీ పదము గైకొనవే యవికల్ప భావనన్. అర. 5-150

అవికల్పుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. సూర్యునితో సమానుఁడు.

క. ...అవి,కల్పుఁడు గృతవర్మ సనియె గాఢస్ఫూర్తిన్. భీష్మ. 1-90

2 వికృతి నొందనివాఁడు.

ఉ. సర్వలోక రక్షాకర తైకబుద్ధి నవికల్పుఁడ నయ్యెదఁ గట్టు పట్టమున్. అర. 5-231

అవికారము సం. విణ. (అ. ఆ. అ.)

మార్పులేనిది, వికారము లేనిది.

శా. ఆ రూపం బవికార మా భుజబలం బత్యంత నిర్గర్వము. విరా. 2-209

చ. అవికార నిగూఢ నిజ ప్రకారుఁడై. విరా. 2-282

అవికృతము సం. విణ. (అ. ఆ. అ.)

వికారము పొందనిది, విడ్డూరము గానిది.

క. తగఁ జొచ్చి తనకు నర్హ్మం, బగునెడఁ గూర్చుండి రూప మవికృత వేషం,బుగ సమయ మెఱిఁగి కొలిచిన, జగతీవల్లభున కతఁడు సమ్మాన్యుఁ డగున్. విరా. 1-121

అవికృతి సం. విణ. (ఇ. ఇ. ఇ.)

పరిణామము లేనిది, వికారము లేనిది.

క. శివమును బరబ్రహ్మము, నవికృతియు సనాతనంబు నగు పదమును
భూధవ యెఱిఁగించితి. శాంతి. 6-64

అవికృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

వికారము నొందనివాఁడు.

క. అలఘుండగు నసురపతియు నవికృతుఁ డగుచున్.
శాంతి. 3-491, అను, 2-261

అవిక్రముఁడు సం. విణ. (అ. ఆ. అ.)

క. కులరూపగుణద్రవ్యంబులు విక్రమవంతునందు భూవిదితములై,
నిలుచు నవిక్రమునకు నవి, గలిగియు లేని క్రియ నప్రకాశంబు
లగున్. సభా. 1-128

అవిక్షిత్తు సం. వి. త్. పుం.

కరంధముని కొడుకు. అశ్వ. 1-32

అవిచలితము సం. విణ. (అ. ఆ. అ.)

కదలనిది, సుస్థిరమైనది.

క. అమరాధిపుఁ డమృతముగొని, యమరావతి కరిగి తొంటియట్టుల
సుస్థానమున నవిచలిత రక్షాక్షముఁడై రక్షించుకొని సుఖస్థితి
నుండెన్. ఆది. 2-121

అవిచారత సం. వి. ఆ. స్త్రీ.

ఆలోచనలేమి.

ఉ. ...పార్థునిఁ దాఁకెడు బుద్ధి గ్రమ్మఱన్, సాహసవృత్తిఁ జేసి
యవిచారతఁ బోయితిమేని వాఁడు పూర్ణాహుతిసేయఁడే మనల
నందఱ నొక్కట మార్గణాగ్నికిన్. విరా. 5-219

క. ...కౌరవపతి యపుడు సంధి గావింపక హింసారుచినై తినవుట
యవిచారత నృపవంశ కలితజనియగు నీకున్. శాంతి. 1-160

అవిచారము సం. విణ. (అ. ఆ. అ.)

మంచిచెడ్డలు ఆలోచింపనిది, వివేచనము లేనిది.

మ. అవిచారం బని పల్క నోడెదము. ఆది. 8-198

అవిచారితము సం. విణ. (అ. ఆ. అ.)

చక్కఁగా ఆలోచింపఁబడనిది, గుర్తెఱుఁగఁబడనిది.

క. ఇట్లు పేర్చిన కోపాటోపంబున నవిచారిత సమయ వర్తనుండయి వృకోదరుండు కీచకుని గీటడంగింపం జూచి, విరా. 2-185

అవిచారుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆలోచనము లేనివాఁడు.

చ. ముని విదురుండు సెప్పె నతి మూర్ఖమనోగతియైన యీ సుయో ధను చరితంబు గీ దఖిల ధాత్రి జనంబులకుం బొనర్చు నాశన మని దానిఁ గొంద అవిచారులు పాటిగఁ బట్టరైరి.

శల్య. 1-86, శాంతి. 1-268

అవిచింత్యము సం. విణ. (అ. ఆ. అ.)

వితర్కింప సాధ్యము గానిది.

చ. ...అవిచింత్య భూరి బలసత్త్వ సమన్వితు దీప్తహవ్యవాహన సము వైనతేయుని. ఆది. 2-74

అవిచింత్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

వితర్కింప నలవి గానివాఁడు.

తే. ...పురాణ, పురుషుఁ డచింత్యుఁ డచలుండు పుండరీక, లోచ నుండు సద్భక్తులఁ గాచు నధిప. శాంతి. 8-47, అను. 5-265

అవిచేష్టితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చేష్ట లుడిగినవాఁడు.

చ. ...నీ పెనుమూఁక పాయ విచ్చి నిలిచి చూచుచుండె నవి చేష్టితులై రి బలాధినాథులున్. ద్రోణ. 2-68

అవిచేష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చేష్టలు తొలఁగినవాఁడు.

క. నయనములు వా కుఁ బవనత,నయ విజయులు మనము కమల
నాథుఁడు వీరిం, బ్రియహితులఁ బాసి నిమిషం,బయినను నెట్లుండ
నేర్తు నవిచేష్టుఁడనై. సభా. 1-168

(ఇచ్చట చేష్టలు తొలఁగనివాఁడు- జీవించినవాఁడు అనియుఁ జెప్పవచ్చును).
(అ + వి + చేష్టుఁడు = చేష్టలు తొలఁగినవాఁడు కానివాఁడు)

అవిచ్ఛిన్నము సం. విశే. (అ. ఆ. అ.)

తెంపులేనిది, ఎడతెగనిది.

వ. దుష్టారిష్ట వికృతులయి యా సుకృతు లవిచ్ఛిన్నాత్మానుసంధా
నబునం దదీయ దురవస్థం బ్రోవఁ జాలుదురు. అను. 4-281

అవిజయ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

క. అవిజయ్యులు వారిఁ దొడర నగునే తనకున్. ద్రోణ. 4-208

అవిజితము సం. విశే. (అ. ఆ. అ.)

జయింపఁబడనిది.

తే. అవిజితేంద్రియ బల కుత్సితాత్మ నీచ. అను. 2-201

అవిజేయము సం. విశే. (అ. ఆ. అ.)

జయింప శక్యముగానిది.

సీ. అంగభూవిభుఁడును, భూరిశ్రవుఁడు, మద్రభూమిపతియు, నాదగాఁ
గల వీరు లవిజేయవిక్రములు. అర. 1-269

అవిజేయుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

జయింప శక్యము గానివాఁడు.

సీ. బ్రహ్మ విద్వేషంబుఁ బరికించి కోపించి, యవిజేయుఁడైన సహస్ర
బాహుఁ, బరిమార్చి. శాంతి. 1-244, ఆది. 6-208

అవిజ్ఞాతగతి సం. వి. ఇ. పుం.

అనిలుఁడను వసువునకు శివయను దానికిఁ బుట్టినవాఁడు. వీని యన్న
మనోజవుఁడు. ఆది 3-67

అవిజ్ఞేయము సం. విశే. (అ. ఆ. అ.)

తెలిసికొనఁబడనిది, తెలియ శక్యముగానిది.

వ సంచవిశతితమంబై యతరం బనం బరగు నిప్పరమతత్త్వంబు
విను మవిజ్ఞేయం బవ్యయం బకలంకం బనామయం బమృతంబు.
శాంతి. 6-10.

అవితథము సం. విణ. (అ. ఆ. అ.)

1. అసత్యము కానిది, నిజమైనది.

క. వృథ యనఁగఁ బలుకదునే యవితథ వచనుండైన ధర్మతనయు
ననుఁజుడన్. విరా. 4-148.

2 అమోఘము, వ్యర్థముగానిది.

క. సమవిషమ వినిమ్నోన్నత, సమీప దూర స్థలములు సర్వశము
లుగఁ జిత్తను క్రియ నవిహతగతులను, సమరమహిం గ్రీడి
రథము సను నవితథమై. విరా. 5-46.

అవిదితము సం. విణ. (అ. ఆ. అ.)

తెలియనిది.

సీ. లోకత్రయంబున మీకు నవిదితంబు లేదు త్రికాల సంవేదులార,
అను, 4-410

అవిద్య సం. వి. ఆ. (స్త్రీ).

1 విద్యకు విరోధి. సాత్త్విక రాజస తామస వికారంబుల ప్రిప్పలం
బడుచు ధర్మం బాచరింపక భావశుద్ధిలేకయుండుట. దీనిచే దూషితుండైన
వాఁడు విష్ణు నెఱుంగఁజాలడు. ఉద్యో. 2-330

2. లోభమోహములు దోష సంసేవనము సేయఁగా మిక్కిలి గాఢయగు
ఈ అవిద్య భూమియై పలు రకములైన కర్మబీజములకు అంకురాది
శక్తు లిచ్చును. శాంతి. 4-344.

3. అజ్ఞానము. ఇది ఆవరించినవారు కర్మల నాచరింతురు. ఇది తొలఁగిన
విద్య. అది మోక్షము నిచ్చును. మాయ యని అద్వైతులు చెప్పు
దురు. ఈ మాయ చేతనే నిర్విశేష చిన్మాత్రమును సత్యమును అగు
బ్రహ్మమునందు మిథ్యయగు జగత్తు తోఁచుచున్నది అని వారి
వాదము. తత్త్వజ్ఞానము లేకపోవుట అని విశిష్టాద్వైతులు చెప్పు
దురు. చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు- అను మూఁడు తత్త్వములకుఁ

గల పరస్పర సంబంధము తెలియకపోవుట. దీనిచేతనే ఆత్మలు బద్ధావస్థ నొందుచున్నవి. ఈ యజ్ఞానము తొలఁగుటకు లక్ష్మీనారాయణుల యనుగ్రహమే కారణము. క్షణికములను స్థిరముగాఁ దలఁచుటయని బౌద్ధుల వాదము. జ్ఞానము లేకుండుట అని నైయాయికులు ప్రవచింతురు జ్ఞాన మింకను రాకున్న నవస్థయని సాంఖ్యాదులు చెప్పుదురు. శాంతి. 5-127

దీనికి క్షేత్రము, అవ్యక్తము, ప్రకృతి, ప్రధానము, అవేద్య, చలము అని పేరులు గలవు. శాంతి. 6-44, 140; అర. 1-88

అవిధి సం. వి. ఇ. పుం.

నియమ విరుద్ధము.

ఆ. తండ్రి నీకు నాకు దయతోడ నిచ్చిన, వరము చిత్తగించి వలయు
తెఱఁగు, సమయ సముచితముగ సనుకట్టుమయ్య యీ, రాకు
మారు లవిధిఁ బోకయుండ. విరా. 1-181

అవిధిఁబోవు అ. క్రి.

నియమము తప్పి చరించు. చూ. అవిధి. విరా. 1-181

అవిధేయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

విధేయత లేనివాఁడు, విధేయుఁడు కానివాఁడు, దుర్మార్గుడు.

సీ. బ్రహ్మ విద్వేషంబు పరికించి కోపించి, యవిధేయుఁడైన సహస్ర
బాహుఁ, బరిమార్చి. ద్రోణ. 2-212

అవిద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

గాయపడనిది, నొవ్వనిది.

క. ...నొప్పిం, బొరయక యవిద్ధగాత్రుని కరణి సుఖాత్ముఁడవు
గమ్ము కౌరవనాథా. శాంతి. 2-122

అవినయము సం. వి. అ. పుం.

1. దుర్నయము, చెడు నడవడి.

క. నీ కా, దుర్యోధను నవినయ మని, వార్యం బని యెఱుఁగరామి
వలనో వెడఁగో... ఉద్యో. 1-318, ద్రోణ. 4-22; అను. 4-825

2. దోషము.

వ. స్వతంత్రవై నీవు చేసిన యీ యవినయంబున నెయ్యది వాటి ల్లిన నది నీయంద నిలుచుంగాక యని పలికి. శాంతి. 6-183

అవినాభవత్ సం. శత్ర.

ఐక్యమును పొందుచున్న. అభేద భావమును బొందుచున్న.

ఉ శాంతబోధ సం,పత్త్యవినాభవన్మహిమ భాసుర. ద్రోణ. 1-395

అవినీత సం. వి. ఆ. స్త్రీ.

నీతి మాలినది దుర్మార్గురాలు.

వ. ఇట్లు వికలాంగుండై పుట్టిన యనూరుఁడు వినతకు నలిగి నన్ను సంపూర్ణ శరీరుం గానీక యేఁడం బలియించిన యవినీతవు కావున నీవు నీ సవతికి దాసివై యేనూఱేం డ్లుండుమని శావం బిచ్చి. ఆది. 2-7

అవినీతత సం. వి. ఆ. స్త్రీ.

దుర్మార్గము, అవినీతి.

క. దివిజారి దొల్లి యట్టేఁడ, యవినీతత నిపుడు బ్రాహ్మణాసూయ మెయిన్. శాంతి. 4-403

అవినీతి సం. వి. ఇ. స్త్రీ.

1. దుర్మార్గము, అయుక్తము, తగవుగాని పని.

మ. నను నీ వప్పుడు సూతు మందిరమున న్మద్యంబుఁ దెమ్మన్నఁ బోయిన నాతం డవినీతి సేసినను జేయీ కేను...
విరా. 2-185, ఉద్యో. 2-64

2. తెలివి తక్కువదనము.

సీ. ...వృష్ణి కుమారులు విధి వశమున, మనముల నవినీతి జనియింప సాంబున, కంగనాలంకార మమరఁజేసి. మౌస. 5

అవినీతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

నీతి మాలినవాఁడు, చెడు నడవడి గలవాఁడు,

వ కురురాజు నొద్ద నవినీతులు నీతిమంతులు సత్త్వసంపన్నులు దురహంకారులు బెరసి యుండుదురు, ఉద్యో. 1-283

వ. బాహ్లికులకంటె మద్రదేశజాతు లవినీతు లని యార్యులు సెప్పుదురు. కర్ణ. 2-109

అవిప్లుతము సం. విణ. (అ. ఆ. అ.)

చలింపనిది, భంగములేనిది.

వ. అవిప్లుత బ్రహ్మచర్యులయిన బ్రహ్మచారులును. ఆది. 8-221

అవిభావ్యము సం. విణ. (అ. ఆ. అ.)

భావింపఁదగనిది

శా. కాల స్వైర విహార భంజన కళా కౌతూహల స్తవ్య, దుష్కాలాంతఃకరణా విభావ్యకరణా శ్రీమందిరాపాంగ మంత్రాశీర్వాచ్య... సంసార నిస్తారణా. మాన. 224

అవిభేదత సం. వి. ఆ. స్త్రీ.

భేదములేమి.

ఉ. ...సుహృజ్జన, ప్రీతియు మున్నపోలె నవిభేదత యొప్పఁగ నిర్వహించితిన్. శాంతి. 6-377

అవియనడుచు దే. స. క్రి.

పగులఁగొట్టు, పగులుచు.

క. తన సవతియైన కద్రువ, గని వగవును మత్సరంబు గదిరెడు మదితో, వినత గడున్ వేగిరపడి, యనీతి యొకయండ మవియ నడిచె నరేంద్రా. అను. 1-168

అవియించు దే. స. క్రి.

పగులుచు.

చ. ఇరువుర మేము పుట్టెద మహీనవు మేనులతో మహా బలస్ఫురణ వెలుఁగ నప్పెనువుఁ బొందఁగనీ కవియించి తిట్లు.

అను. 1-172, ఆది. 2-7

అవియు దే. అ. క్రి.

పగులు, భేదిల్లు, బద్దలగు.

చ. చెవు లవిసెన్ దిశల్ దిరిగె, జిత్తము నీఱయిపోయె నాకు.

విరా. 4-177, భీష్మ. 1-287

వ. ...ప నూఱేండ్లకుఁ గద్రూ గర్భాండంబులు తరతరంబ యవిసిన నందు శేష... మహోదరు లాదిగాఁగల వేవురు నాగముఖ్యులు పుట్టిరి. ఆది. 2-4

2. విరియు, ఉబుకు, పొంగు.

క. ఆతతబలుఁ డగు భీష్ముని, చేతి బలువు ద్రోణు నంపసెల లవియుఁ టయుం, బూతు రటు రండు కృష్ణుని, చేతన సకలంబుఁ జక్కఁ జేసికొనుండీ. ఉద్యో. 4-192

క. గొడుగునను వింటి కొమ్ముల, సిడమున నరదంబునందు సెల లవిసి కడున్, వడి నిగిడెదు చాడ్పున న, వ్వడిముడిదెస నమ్ము లడరె వసుధాధీశా. ద్రోణ. 4-222

3. భేదిల్లు, నశించు

క. వివిధములగు లక్ష్యంబులఁ, నవలీలం దునియ నాట నవియఁగ నేయున్, భువనైకధన్వి నత్యుగ్ర విచేష్టితు నోర్చెఁ బరశురాముం బోరన్. విరా. 5-19

4. తెగు, గండిపడు.

క. చెఱువు నడు మవిసినను బెను, వెఱ మెకములు సెదరినను వివేకనిధి యుక్కఱి బహుళ సైన్యక మఱిముఱిఁ, బఱచిన నాగంగ రాదు బలియురకైనన్. శాంతి. 3-16

5. నొగులు, నొచ్చు, బాధపడు.

క పవనజుఁడు మూఁడు శరముల, దివిజనదీసూను నేసి దృఢగతిఁ గృపు మే, నవియ నొకటఁ గృతవర్మని యవయవతతి నెనిమిదింట నార్చుచు నేసెన్. భీష్మ. 1-277

అవిరతము సం. విణ. (అ. ఆ. అ.)

1. విరామము లేనిది, ఎడతెగనిది.

క. ...అధమమగు లోకము ధర్మోదూర జనులు వొందుదు, రవిరత బహుదుఃఖ నియమమది విప్రవరా, శాంతి. 4-114, మౌస. 166

2. విచ్ఛిత్తి పొందనిది, అవిచ్ఛిన్నమైనది.

క. ధృతి నీ యనుజుండై వి, శ్రుతుఁడైన విచిత్రవీర్యు సుక్షేత్రము లన్, సుతులం బడయుము కుల మవి,రత సంతతి నెగడ దేవర న్యాయమునన్. ఆది. 4-244

అవిరతి సం. వి. ఇ. స్త్రీ.

వదలకుండుట.

క. రవిబింబము రాహువుపయిఁ, గవిసినఁ జాసినను దోఁపకయుఁ దోఁచియు నుం,డు విధమ యజ్ఞానంబున, యవిరతి విరతుల యధీనుఁ డగు టాత్మునకున్. శాంతి. 4-184

అవిరళము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఎడము లేనిది.

క. వివిధాస్త్రంబుల నంబర, మవిరళముగఁ బొదువఁ బడుట నద్భుత భంగిన్. విరా. 5-97

2. విస్తారము, అధికము.

చ. అవిరళ దివ్యమార్గణ దురాసదు ద్రోణుని జూచి.
ద్రోణ. 1-302. శాంతి. 1-348, శాంతి. 5-69

అవిరుద్ధుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

విరుద్ధము గానివాఁడు, విరోధము గానివాఁడు, వ్యతిరేకము గానివాఁడు

తే. ...వర్గత్రయావిరుద్ధు,లైన జనుల కెంతయు నొప్పు నప్పురంబు.
ఆది. 8-74

(ఇది సం.ము అకాడమీ ప్రతుల పాఠము. 'అనురుద్ధుఁడు' అని ఆనంద వారి పాఠము. చూ. అనురుద్ధుఁడు.)

అవిరోధము సం. వి. అ. పుం.

విరోధములేమి, నెయ్యము.

మ. అవిరోధంబున జానకీసహితుఁడై యాబద్ధ రత్నప్రభా, నవపుష్పం బగు పుష్పకంబు విమానం బెక్కి యర్కాన్వయ, ప్రవరుం డమ్ముల నేఁగె. అర. 7-165

అవిరోధి సం. విణ. (న్. సీ. న్.)

ప్రతికూలము గానిది.

తే. కరము నియతుఁడై కొంతేసి కాలముల శ,రీరధర్మావిరోధిగాఁ
 జేయుఁబగలు, ప్రాణసంయమనము నడపఁగ వలయు.
 శాంతి. 6-115

అవిలంఘ్యము సం. విణ. (అ. ఆ. అ.)

తొలఁగ శక్యముగానిది.

క. నాయంగంబుల నెల్లం, బాయన మతిశక్తిఁ బూసి పాదతలమునం,
 బాయవు గావున గలుగు న,పాయం బటుకాల నీకు నవిలం
 ఘ్యంబై. అను. 6-377; మౌస. 80

అవిలంబితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

జాగులేనివాఁడు.

క. జాంబవతేయు బృహద్విశి,ఖంబులకున్ బెదర కెదిరి ఘనుఁ డేసె
 రణాగ్రంబున నాతనిపైన వి,లంబితుఁడై క్షేమవృద్ధి లక్షశరం
 బుల్. అర. 1-156

అవివర్ధనము సం. వి. అ. న.

క్షీణత, పెంపులేమి.

క. ధరణి నధార్మికులగు కా,పురుషుల కభివర్ధనంబుఁ బుణ్యచరిత్రుం,
 డిరఁగెడు ధార్మికులకు దు,ర్ధరమగు నవివర్ధనంబుఁ దగునె
 మునీంద్రా. అర. 2-307

అవివేకము సం. విణ. (అ. ఆ. అ.)

వివేకము లేనిది, తెలివిలేనిది.

క. కాలంబైనం బోవక, యీ లోకమునందు నిలువ నెవ్వరి వశ
 మి, ల్లెల యవివేకజనముల, పోలిక శోకానలమునఁ బొగులుచు
 నుండన్. ద్రోణ. 2-327

వి. అ. పుం.

వివేకము లేమి, తెలివి లేమి.

క. బాలత్వంబున నవివేకాలోలత శుచియు నశుచియైనదియు సమం,బై
 లీల జుగుప్సిత విధి,శీలత నొందంగ దుర్విచేష్టలఁ దిరుగున్. స్త్రీ. 1-39

అవివేకి సం. విణ. (న్. నీ. న్.)

వివేకి కానివాఁడు, వివేకము లేనివాఁడు, అజ్ఞాని.

ఉ. .. వా, వృద్ధియ కోరుదేని నవివేకివి నీవని నన్ను నిట్లసం, బద్ధము
లైన వాక్యములు నల్కఁగ వే పిలిపింపు కోమలిన్. విరా. 2-76

చ. ...చచ్చిరి మీ యవివేకు లందఱున్. కల్య. 1-394

అవిశిష్టము సం. విణ, (అ. ఆ. అ.)

వేఱుగానిది.

తే. భూతములను నీవు నేనును సర్వగతావిశిష్ట విధములను.
శాంతి. 6-617

అవిశేషము సం. వి. అ. పుం.

పంచతన్మాత్రలు, బుద్ధి.

క. పొరిఁబొరి భూతముల గుణో,త్కర మవిశేషాన్వితముగఁ గనుఁ
గొను సంవి,త్పరు దుఃఖంబు సుఖముచే, విరియుఁ దరణిచేతఁ
దమము విరిసిన భంగిన్. శాంతి. 5-192

"విశేషా విశేషలింగమాత్రా లింగాని గుణపర్వానీతి యోగేక్షేషు గుణావయవేషు, విశేషాః స్థూలపృథివ్యాదయ ఏకాదశేంద్రియాణి చ, అవిశేషః పంచతన్మాత్రాణి బుద్ధిశ్చ లింగమాత్రం మహత్తత్వం. అలింగ ప్రధానం తత్ర పూర్వ పూర్వ త్యాగేన ఉత్తరముత్తరం ప్రతిపద్యమానో యోగీ గుణానపి త్యజతిఁ తత్రావిశేషాణి భూతానీతి పంచతన్మాత్రాణి గుణా ఇతి మహదవ్యక్తం చ జహతో మునేస్త్యజతా మునినా దుఃఖం సంసారాఖ్యం మపోహ్యతే.

శ్లో. అవిశేషాణి భూతాని గుణాంశ్చ జహతో మునేః,
సుఖేనాపోహ్యతే దుఃఖం భాస్కరేణ తమో యథా.
సం. భా. శాంతి. 251-21

అవిశ్లేషము విం. విణ. (అ. ఆ. అ.)

ఎడఁబాటు లేనిది.

క. రోషముఁ గామము రాగ,ద్వేషములును లేక భక్తి దిరమై యేకా,
శ్లేషితగాఁ గొలుతు రవి,శ్లేష మనోనిలయవృత్తి సిద్ధులు విన్నన్.
శాంతి. 4-235

అవిశ్వాసము సం. వి. అ. పుం.

నమ్మకములేమి.

క. అని పలికి యవిశ్వాసము, మనమున నెలకొల్పి. శాంతి. 3-264

అవిషయము సం. విశే. (అ. ఆ. అ.)

పొందశక్యముగానిది, చొరశక్యముగానిది.

వ. అనాహితాగ్నులకు నతీర్థసేవకులకు ననృతవాదులకు వేదవిరుద్ధాచారులకు మాంసాహారులకు రణపరాఙ్ముఖులకు నవిషయంబైన దాని నమరావతిం జొచ్చి. అర. 1-349

క. నలుఁగాన మివ్వనంబునఁ, గల వెప్పుడుఁ గాంతు ముగ్రకరులను సింహాంబుల ఋక్షంబుల నిది మర్త్యుల కవిషయ మాతపంబు దూఱదు దీనన్ అర. 2-106

అవిషహ్యము సం. విశే. (అ. ఆ. అ.)

సహింపరానిది, దుస్సహము.

చ. ...ప్రబలుం డనఁగాఁ జరియించుచుండు విచ్చలవిడి భీముఁ డీతఁ డవిషహ్య పరాక్రమ దర్దముం డనిన్. విరా. 5-328

అవిహతము సం. విశే. (అ. ఆ. అ.)

1 ఆటంకము లేనిది, అడ్డులేనిది,

క. సమ విషమ నిమ్నోన్నత, సమీప దూర స్థలములు సదృశములుగఁ జిత్తము క్రియ నవిహతగతులను, సమరమహిం గ్రీడి రథము సను నవితథమై. విరా. 5-46, అర. 3-27

2. అప్రతిహతము, కొట్టఁబడినది

చ. ...క్రోధ దీప్తుఁడై, యవిహత భంగి భూరిగద నాతఁడు వైచినఁ గూలె వాఁడు. భీష్మ 2-63

అవిహితము సం. విశే. (అ. ఆ. అ.)

అయుక్తము,

క. ఒక యల్ప మనుజు క్రియ సోమ కులోత్తమ నీకు నిట్లు మహనీయ సుఖప్రకృతియగు నిజ శరీరంబు కట విడువఁ దలఁప

నగునె యవిహితబుద్ధిన్. అర. 6-23

("అవహితము" అని పాఠాం. అప్పుడు నిదే యర్థము)

అవు దే. అ. క్రి. అగు

1. సిద్ధించు, నెఱవేఱు.

ఉ. నీ వొనరింపఁ బూనిన పనిం గమలోదర కిడువుట్టువే, కావనినట్లు యుండి యవుఁ గార్యములు. ఉద్యో. 3-73

2. అగు

ఉత్తరాయణ మవునంతకు. చూ. అగు. భీష్మ. 3-423

అవుంబొమ్ము దే. అ. క్రి.

అవుఁగాక, కానిమ్ము.

ఇది తగ నవుం బొమ్మనుచున్. ద్రోణ. 5-319

అవుఁగాక దే. (అగుఁగాక)

సరియే.

క. నీ మాటకు దుర్యోధనుఁ, డా మెయిఁ దాఁ ద్రుళ్ళిపడక యవుఁ గాకని నాఁ, డే మేనిఁ గొంత యక్కట, భూమి యొసఁగెనేని నింత పుట్టదు సుమ్మీ.

శల్య. 2-371, అను. 1-353, అను. 5-292

అవుడుగఱచు దే. క్రి.

పెదవి గొఱకు (కోపసూచకము)

ఆ. అలిగి యవుడు గఱచి యన్నరుఁ డాన్నృపు, తురగములును సూతుఁ దునిమివైచి. ద్రోణ. 3-208, భీష్మ. 1-267, భీష్మ. 3-222

అవుఁదల దే. వి.

ఔదల, శిరము, తల, ముందల.

క. అవమానంబులు సేసిన, యవినీతుల దుస్ససేనుఁ డాదిగఁ గలవారి వధించి యడుగు పగతుని; యవుదల నిడితింత వార లవనిం గలరే.

శల్య. 2-319

అవుదానికి దే. ద్రు.

కాఁగలదానికి, భవిష్యత్తునకు.

ఆ. ...వనితయైన, యతనిఁ జూచి యింక నవుదాని కిట్టుల, యుండుఁ
గాక యని విభుండు పలికె. ఉద్యో. 4-394.

అవురు దే. వి. ఔరు

ఔరుగడ్డి, వీరణము.

వ. ...మీ పట్టిన యవురుగంట వేళ్లెల్లం గాలుండు మూషికవ్యాజం-
బునం దరతరంబ కొఱికిన. ఆది. 2-148.

అవుల దే. వి. ఆవల

వేఱుచోటు, ఇతర స్థలము.

నవ్వుచు నవుల నిలిచి. ద్రోణ. 3-168.

వ. అచ్చటనున్న రక్షకాది జనంబుల నవులం బోవం బనిచి యతనితో-
నిట్లనియె. భీష్మ. 3-440

(వెనుక వైపు)

వ. పతంగుండు పశ్చిమాచలంబు నవులకుం జనిన. ద్రోణ. 1-387

వ. అంశుమంతుం డపరగిరి యవులకుం జనుటయు. కర్ణ. 1-209.

(కాలమునందు అనంతరము)

తే. ఇవుల నేడుదరంబుల నవుల నేడు, దరములను బితృవర్గంబు నరుఁడు
గంగ, నాడి శుచిఁ జేయు. అను. 2-110.

(దేశమువందు అనంతరము)

సీ. ...వారియవుల నున్నవారు మిత్రులగుదురు, ఆశ్ర. 1-66.

విణ.

(ఆవతలిది, అన్యము, ఇతరము)

ఆ. ఇవుల మూఁటి కవులనవుల యమ్మూఁటికి, నివులఁ దేఁజరిల్లు దివిజ-
నగము. భీష్మ. 1-21

ఆ. విభుని సకల ధర్మవృత్తి నత్తఱి కృత, యుగముఁ బోలు ధర్మ-
యుక్తి మాత్ర, లరయు విభుల కెట్టులయ్యె నయ్యె తలు,లవుల
యుగము లట్లయగు నృపాల. శాంతి. 2-294.

క. ...బ్రాహ్మణ్య మవుల జాతులు మూటఁటన్, జనియించిన వానికి దొరకొనునొకో. అను. 1-85

అవులం(ద్రోయు దే. స. క్రి.

వెనుకకుఁ ద్రోసివేయు.

సీ. బృంహిత ధ్వనులును భృథుల ఘంటావలీ, రవములు దిక్కుల నవలఁ ద్రోవ. విరా. 3-167

తే. ...ఎన్నఁడో మరలి యింద్రియముల నిర్జించి సత్త్వాదు లవులఁ ద్రోచి, యేను శాంతిసుఖంబున కెలయు టనఘ. శాంతి. 5-395

అవులం(బెట్టు దే. స. క్రి.

పోఁద్రోచు, పరిత్యజించు,

తే తెలియ మేల్కని యుండుట కలలు నిద్రయను నవస్థాత్రయం బును నవులఁ బెట్టఁజాలు విజ్ఞాన నిర్మల సత్యబోధరూప నిర్భ రానంద స్వరూపుఁ డనఘ. శాంతి 4-327

తే. ...గర్భంబు దాల్చియున్న, యపుడు వాచవులెల్లను నవులఁబెట్టి, దాని కెయ్యవి పథ్యముల్ వానిఁ గొందు. అను. 4-361

అవులవుల దే. వి.

దూరదూరము.

తెలుపి యిచ్చె యవులవులం జను నంధకారంబు. విరా. 2-240

అవేక్ష సం. వి. ఆ. స్త్రీ.

అవేక్షణము, పరిపాలనము, కాచుట.

తే. విషయములు నంత విరసతావేక్షణమున, నిత్యసంతోషమున లోభ నిరతి కృపన, ధర్మ ముచితకృతావేక్ష ధర్మమవులఁ ద్రోవనేర్చుట ముక్తిఁ ద్రోవ యధిప. శాంతి. 5-369

అవేక్షణము సం. వి. అ. న.

చక్కఁగా ఆలోచించుట, జాగరూకతతోఁ జూచుట.

సీ. ...అఖిల —తే— విషయములు నంత విరసతావేక్షణమున... అవులంద్రోవ నేర్చుట ముక్తికిఁ ద్రోవ యధిప. శాంతి. 5-369

అవేద్యము సం. వి. అ. న.

ప్రకృతి.

వ. విద్యావిద్యా వేద్యావేద్యాచల చలంబులును శబ్దంబులు వరుసం బురుషునకుం బ్రకృతికిని వాచకంబులు. శాంతి. 6-140

అవైకల్యము సం. వి. అ. న.

వైకల్యము లేకుండుట.

వ. ...తనకు సమకట్టిన సమస్త వస్తువుల యవైకల్యంబునకు కలుష్యండు సంతుష్టాంతరంగుండై. ఉద్యో. 1-94

అవైదికము సం. వి. అ. న.

వేద విరుద్ధము.

క. విను తృష్ణా రాహిత్యం,బున నాలవు నాశ్రమంబుఁ బొందుదురు మహా,జను లది యుపనిషదుక్తం, బనక యవైదిక మనంగ నగునే నీకున్. శాంతి. 5-388

అవ్యక్తము సం. విణ. (అ. ఆ. అ.)

తెలియబడనిది, స్పష్టముగానిది.

తే కొన్నిటికిఁ బంచవర్ణముల్ గుసుమ ఫలమ్ము,లందుఁ గొన్నిటి కేక వర్ణాంచితంబు, లవనిజములు గొన్నిటికి నవ్యక్త వర్ణ,కములు సౌరభ్య మాధుర్య సమధికములు. అశ్వ. 2-56, ద్రోణ. 2-367

వి. అ. న.

1. ప్రకృతి, క్షేత్రము.

సీ. క్షేత్రంబునాఁగఁ బ్రకృతి యనంగ, నవ్యక్తమునకు నామాంతరములు. అశ్వ. 2-159

2. వ్యక్తముగాని కారణము, జగత్కారణమగు ప్రధానము- మూల ప్రకృతి.

క. భూతము లవ్యక్తంబున, జాతములగు నంద పెరుఁగు సమయఁ దదీయ, స్థితత్వమునన పురుషుం,డే తద్విధ సాక్షితానమిద్ధుఁడు వత్సా. శాంతి. 4-278

3. చిదాత్మ, నిర్గుణము (సుషుప్తి వంటిది)

తే. వ్యక్త మవ్యక్తమును రెండు నవగతములు గాక, మోక్ష మార్గంబు గానరాదు. శాంతి. 4-328

4. అమృతము.

తే. వ్యక్తమది మృత్యు వవ్యక్త మమృత మనియె, నతుల విజ్ఞాన ఘనుఁడు నారాయణుండు. శాంతి. 4-328

5. నివృత్తి లక్షణముగల ధర్మము.

క. అనఘా విను మవ్యక్తం, బనునది త్రైలోక్యమునకు నాధారము దా,ని నివృత్తి లక్షణంబగు, ననుపమ ధర్మమని చాటు నాగమ ఫణితుల్. శాంతి. 4-329

అవ్యక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. తెలివి లేనివాఁడు, అజ్ఞాని.

క. ...అవ్య,క్తాగోచరుఁ డధిక సులభుఁ డమలాత్ములకున్.

వి. అ. పుం.

2. యోగులకుఁ బ్రత్యక్షమయ్యును మూఢులకుఁ దెలియఁబడనివాఁడు. నారాయణుని సహస్రాంశమున జన్మించినవాఁడు.

సీ. నారాయ,ణుం డవ్యయుం డనంతుండు భూత, సృజనంబు దలఁచి మున్ సృజియించెఁ దనదు సహస్రాంశకమున నవ్యక్తుఁ డనఁగ, -తే- మనసునన యజరామరు ననుపమాను, నతనివలన మహత్తత్త్వ మావహిల్లె, నతఁడు దివ్యతేజోమయంబైన పద్మ,మొకటి గలిగింపఁ బ్రహ్మ యం దుద్భవించె. శాంతి. 4-81

3. శ్రీమహావిష్ణువు.

సీ. అవ్యక్తు శాశ్వతు నఖిల ప్రభవ భూమి, భక్తవత్సలు విష్ణుఁ బరమ పురుషు, నక్షయుఁ బ్రాంజలియై యాశ్రయించెద. శాంతి. 4-216

అవ్యగ్రము సం. విణ. (అ. ఆ. అ.)

స్థిరమైనది, తొట్రుపాటులేనిది.

సీ. .. పితృక్రి -తే- యలకు శౌచ మక్రోధ మవ్యగ్ర భావ మర్హ.

ములు. అను. 5-203

అవ్యపనయము సం. వి. అ. పుం.

తొలఁగుట.

క. నవ్యత్వ పురాణత్వ ద,శావ్యపనయ దుర్నిరూపసౌందర్యా. ఆశ్వ. 1-232

అవ్యయత్వము సం. వి. అ. న.

మోక్షము.

క. జలమున మీను నుదుంబర, ఫలమున మశకములుఁ బోలెఁ బ్రకృతిం దాని.మ్ముల నునికి దెలిసి వేర్పా, టలవడిచిన పురుషుఁ డవ్య యత్వము నొందున్- అను. 4-232

అవ్యయము సం. విణ. (అ. ఆ. అ.)

1. నాశనము లేనిది, శాశ్వతము.

నిశ్చలావ్యయదీపా. విరా. 3-288

తే. అవ్యయానంద సంప్రాపణంబు, గురుపదాబ్జ సమారాధకుండు గాంచు. శాంతి. 3-43, శాంతి, 4-28, శాంతి. 4-233

ఉ. ...నీకు నుదార సౌఖ్య మ,త్యంతము నవ్యయంబు నగు.... మహా. 66

2. పరిణామము లేకుండుటచే నిత్యము.

సీ. ప్రభవం బనంగ నవ్యయ.మన శాంతి నాఁ, దేజంబు నా నెందుఁ దేజరిల్లు. శాంతి. 5-345

అవ్యయుఁడు సం. వి. అ. పుం.

1. నారాయణుఁడు.

నారాయణుం డవ్యయుం డనంతుండు భూత సృజనంబు దలఁచి. శాంతి. 4-81

2. శంకరుఁడు.

సీ. స్థాణు రుద్రుని శివు... నవ్యయు శ్రీకంఠు... శంకరు నాశ్ర యించి. సౌ. సి. 1-112

(వ్యు) ఆదిమధ్యాంతములు లేనివాఁడు, పరమ పురుషుఁడు.

క. ఆదియు మధ్యము నంతము, నా దేవేశునకు లేమి నవ్యయుఁ డతఁ
డీ, వేదములకు నానావిధ, వాదములకుఁ జేరుగడ భవత్తేపి
నృపా. శాంతి. 4-198, శాంతి. 4-276

అవ్యవహితము సం. విణ. (అ. ఆ. అ.)

వ్యవధానము లేనిది.

మాలిని. విజ్ఞానసారా, వ్యవహిత పరమానందానుభూ తేశ్వరా భూపా.
ఉద్యో 4-428

అవ్యవసితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అంగీకరింపనివాఁడు, సమ్మతింపనివాఁడు.

క. తనయుల నలువురఁ గ్రమమునఁ, బనిచెన్ జమదగ్ని దనదు భార్య
వధింపన్, జననీ ఘాతము పాతక, మని వారలు పలుకకుండి
రవ్యవసితులై. అర. 3-140

అవ్యాకీర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

చెదరుటలేనిది, భేదింపఁబడనిది,

శా. ...అవ్యాకీర్ణగజాదియై మెఱయు సైన్యశ్రేణిఁ బాలించి.
ద్రోణ. 1-74

అవ్యాకులము సం. విణ. (అ. ఆ. అ.)

కలఁత నొందనిది.

క. ...వీ వుండఁగ న, వ్యాకుల భవత్ప్రతాప నిరాకృతులు ధరిత్రి
లోని రాజులు నీకున్. సభా. 2-98

అవ్యాజము సం. విణ. (అ. ఆ. అ.)

1. కారణములేనిది, నిర్హేతుకము.

క. తేజోరూపము బ్రహ్మము, ప్రాజాపత్యం బనంగఁ బరఁగి పురు
షుఁ డు, భ్రాజిష్ణు సత్వ నిత్యావ్యాజ మహిమ వెలుఁగుచుండు
నకలంకమతిన్. శాంతి. 5-68

2. కపటములేమి, మోసములేమి.

క. భూజన పరివాదం బవ్యాజంబునఁ బరిహరింప వలయును మన

కన్, వ్యాజము నధర్మ లోపం, బాజీ జయా పరిహరింతురయ్య మహాత్ముల్. ఆది. 8-123.

అవ్యాపన్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆపద నొందనివాఁడు, సుఖి.

వ. పదమూఁడగు నేఁ డజ్ఞాతవాసంబు సలుపవలయుట నిట వచ్చి మన పీట నవ్యాపన్నులై యున్నవారు. విరా. 4-183.

అవ్యాప్తి సం. వి. ఇ. (స్త్రీ).

వ్యాప్తిలేమి, నాశము.

సీ. విను మీ ధర్మం బహింసనమున నెడలు ధర్మంబు సంకల్ప వర్జనము చేత, నవ్యాప్తిఁ బొందు. శాంతి 6-320.

అవ్యాహతము సం. విణ. (అ. ఆ. అ.)

అప్రతిహతము, అడ్డగింపఁబడనిది.

వ. దివ్యాస్త్రవేదియు నవ్యాహత విక్రమోద్దాముండను నగు నశ్వత్థామ శల్య. 1-78, సౌప్తి. 2-52, అను. 1-820.

అవ్యాహతి సం. వి. ఇ. (స్త్రీ).

అడ్డులేమి, నిరాటంకము.

క. ...ఇతఁ, డవ్యాహతి నాచరించు నకార్యంబులన్. అశ్వ 8-222

అవ్రణము సం. విణ. (అ. ఆ. అ.)

దోషరహితము.

ఆ. అజము లవ్రణంబు లక్షయంబు లతీంద్రియములు ప్రకృతి పురుషు లనఁగఁ బరఁగు రెండు తత్త్వములు. శాంతి 6-141

అవ్వ దే. వి. (క. అవ్వ. త. అవ్వై)

1. అమ్మ, పెద తండ్రి భార్య.

సీ. ...చిత్తమ్మునఁ, బాలి గాంధారి శాపంబు తెలఁగుఁ —తే- దలఁచి యయ్యవ్వయతఁ గతంపుఁ జోట, నరయ దిక్కెవ్వరును లేని యట్టి తెగులు, నొందఁగల వాఁడుగాఁ బల్కె నొద్దనుండి, వింటి వకట నిప్పును తెద లంటునొక్కొ. మౌస. 157

2. తల్లి, తల్లి వరుస స్త్రీ, పినతల్లి, పెదతల్లి మొ,

సీ. ఆనందభరితాత్మయై రాజమాత య, క్కమలాక్షిఁ బ్రీతితోఁ
గౌఁగిలించి,కొని తల్లి నీవు నా కూఁతుర వేమ నీ, జననియుఁ
జేర్చె దశార్ణ రాజతనయుల మదియు విదర్భేశుపతి యయ్యె,
నే వీరబాహుని కిఁతినైతి ననిన నయ్యవ్వకు నతి వినయంబుతోఁ,
నలుదేవి మ్రొక్కె. అర. 2-150

3. పూజ్యురాలు, ఆర్య.

వ. హిడింబ ధర్మరాజుకుం గుంతీదేవికిని మ్రొక్కి యేకాంతంబు
కుంతికి నిట్లనియె నవ్వా సర్వప్రాణులకు సామాన్యంబయ్యును
మనోజరాగంబు వనితల కసహ్యంబయి విశేషంబయియుండు.
ఆది. 6-219

శ్లో. ఆర్యే జానాసియ ద్దుఃఖ మిహ స్త్రీణా మనంగజమ్.
సం. భా. ఆది. 167-9

అవ్వ నీవ వేల్పవగుదని కొందలు మొగిన కేలు మొగిచి మ్రొక్కి
రంత. అర. 2-102, అర. 2-117

4. వృద్ధ స్త్రీ.

సీ. అయ్యిద్దఱకును గృష్ణ నట్లొప్పఁ దోడ్కొని, చని యొక్క ముదు
సలి పాని కపుడు, మ్రొక్కి యక్కన్యను మ్రొక్కించి మఱి
యొక్క, గౌరవర్ణుఁడు వంపఁ గడఁకతోడ, నలువురు భూసుర
నాథ గృహంబుల, కరిగి భైక్షము దెచ్చి యంత గూడు, నొగిన
నయ్యవ్వకు నొప్పించియున్న నయ్యవ్వయు ద్రౌపది నర్థిఁ బిలిచి—
ఆది. 7-221, ఆది. 7-233

5. అమ్మ (గౌరవార్థకము- ఆదరార్థకము)

వ. అవ్వా నీ ప్రశ్నంబునకు మ త్తరం బయ్యుధిష్ఠిరుండు సెప్పవలయు.
సభా. 2-245

క. అమ్మనుజులు దమయంతిం జూచి యచ్చెరువడి యవ్వా నీ వెవ్వరి
దానవు. అర. 2-97

6. సామాన్య స్త్రీ వాచకము.

తే. అవ్వ నీ తల్లి దండ్రుల కాత్మజులకు, బంధుజనులకుఁ గుశలంబు
ఖామ నీదు, కుశల మెఱుఁగునంతకు వంతగూరి వగచుచున్న
వారు. అర- 2-'44

వ. అవ్వా నీ వెవ్వరి కూఁతుర వెవ్వని భార్యవని యడిగిన.
అర. 3-184

వ. అర్భాలకు రోదన ధ్వని విని యంతిపురంబున నున్న ముదుసలి
యవ్వ లెల్లం బఱతెంచి. సభా. 1-149

7. ఇల్లాలు, కుటుంబిని.

వ. అందొక్క పుణ్యగృహంబు వాకిట నిలిచి భిక్షాందేహి యనుటయు
నా యింటి యవ్వయు నతి సంభ్రమంబున భిక్షయిడుటకుం బాత్ర
శోధనంబు సేయునెడ. అర. 5-9

"శౌచం తు యావత్కురుతే భాజనస్య కుటుంబినీ"
సం. భా. అర. 205-9

8. స్త్రీతో మాట్లాడునప్పుడు అమ్మ శబ్దమువలె క్రియలమీఁద వచ్చును.

ఆ. బలియు నిట్టి భీము బ్రాహ్మణార్థముగాఁ నసురవాతఁ ద్రోతు
రవ్వ యిట్లు. ఆది. 6-287

అవ్వల దే. వి. ఆవల
(దేశ్యమునందు అనంతరము)

వ. యుధిష్ఠిరుఁడు కుండాల మాలికాభిలంబుగా మధ్య ప్రదేశం
బలంకరించె నవ్వల సాత్యకి మొదలుకొని యోలిన కవలును
ద్రౌపదేయులు నభిమన్యుఁడు ఘటోత్కచుండుఁ గేకయపతులుం
బన్నిరి భీష్మ. 2-98

వ. కురు నందనుం డా హార్దిక నందనుని నిజస్యందనంబున నిడు
కొని యవ్వలికిం గొనిపోయె. శల్య. 1-291

విణ.

ఆ వైపుది.

వ. అవ్వలి సైనికు లడలఁగ, నవ్వుచు మనవార లార్వ. ద్రోణ. 2-313

అవ్వి దే. సర్వ. బహు.

అవి (ఆది యొక్క బహువచన రూపము)

అవ్వి వుచ్చుకొనకయున్న (అవి- అని పాఠాం.) అను. 3-218

మధ్యాక్కర : ఎదురను దవ్వులఁ జూచిన పొడవులెల్లఁ దక్షణమ, కదియఁగా నవ్వి యెంతయును దవ్వయి కనఁబడ, అర. 2-169

అశంక సం. వి. ఆ. స్త్రీ.

సందేహము లేమి, నిస్సందేహము,

శా. ...రౌద్రరే,ఖా ఘోరాకృతి యేన చూపెద నశంకం జూడుఁడీ యేర్పడన్. విరా. 4-202

అశంకితము సం. విణ. (అ. ఆ. అ.)

సందేహింపఁబడనిది. అనుమానింపఁబడనిది.

క. అనినం జలమునఁ గుంతీ, తనయాగ్రజుఁ డిట్టులనియె దరహాసం బా,ననమున ముసుఁగు వడఁగ నజ్జనవాయకుతోడ ని ట్లశంకిత భంగిన్. విరా. 5-256

అశంకితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. సందేహింపఁబడనివాఁడు.

వ. మఱియుం దన యొద్దకు వచ్చి యశంకితులయి తద్రితోచితంబులైన మహార్హాసనంబుల నున్నవారల రాజపుత్రులగా నెఱింగి, ఆది. 7-285

2. భయముపొందనివాఁడు, నిర్భయుఁడు.

వ. దమయంతి నివేశంబు ప్రవేశించునపుడు ని న్నెవరు వారింప నోడుదు రనిన శత్రు వచనంబుల నశంకితుండయి నలుం డప్పుడ. అర. 2-88

అశక్తదుర్జనత సం. వి. ఆ. స్త్రీ.

చేతగాని దౌర్జన్యము.

మ. అదె కౌరవ్యు లశక్తదుర్జనత సేయం బూని పైఁ జాలఁ జూచెదు

రమ్మొ ఒమచేతఁ దీఱునె జయశ్రీ కాంతు దైశ్యాంతకుం,
బొద్దువం దారు దలంచు చెల్ల. ఉద్యో. 3-396

అశక్తుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

అసమర్థుఁడు, శక్తిలేనివాఁడు.

ఉ. మహి నేల నశక్తుఁడు కాంతు నేయునే.

కర్ణ. 3-57. ఉద్యో. 1-244, శాంతి. 2-348

అశక్యము సం. విశ. (అ. ఆ. అ.)

తే. ఇట్లు దమ్మొ నిరూపింప నితర జనము,లకు నశక్యంబుగాఁగ,
సల్లాపరసము, ననుభవించుచు. విరా. 3-42, అను. 1-102

అశక్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

అలవి గానివాఁడు, సాధ్యము గానివాఁడు.

వ. ఇక్కుమారుండు మేరుగిరి శృంగంబునుంబోలె నా కెత్తుకొన
నశక్యుం డయ్యె. సభా. 1-151

అశరుఁడు సం. వి. అ. పుం.

శరుఁడు కానివాఁడు

మ. ...అశరుఁ డస్త్రాలోలుఁ డక్రోధనుండు. శాంతి. 2-296

అశనత్వము సం. వి. అ. న.

భుజించుట.

సీ. తపం బనఁగా నియతాశనత్వము. అను. 4-82

అశననిగ్రహము సం. వి. అ. పుం.

ఆహారమును జయించుట. నియతమైన యాహారమును మితిగాఁ దీసికొనుట, తపము

క. వినుమ మశననిగ్రహము తప, మును నభిధానంబు గం మహా
ధర్మము. శాంతి. 3-414

అశనము సం. వి. అ. న.

1. తినుట, భుజించుట.

సీ. కపాలంబున, నెత్తి భైక్షాన్న మేకకాల, మశనంబు గొనుచు.
శాంతి. 1-304

2. అన్నము.

సీ మాన్యులఁ జంపుట మగపాడిగాదు భిక్షాశనంబైన నత్యంత సుఖము. భీష్మ. 1—198

3 ఆహారము, ఆహారపదార్థము.

క. మనలోఁ గయ్యం బేటికి, నని ధర్మసుతుండు సెప్పె నది మీ పతి కైకొనఁ డయ్యె రోగి పథ్యాశనమునకుం జొరని భంగి సంజయ యెట్లున్. కర్ణ. 1-88 అర, 4-505

వ. ఆ రక్కసున కే నశనం బయ్యెద మీరు వగవకుండుఁడు. ఆది. 6-252

అశనముగొను మి. స. క్రి.

భుజించు

సీ. కపాలంబున నెత్తిన భైక్షాన్న మేకకాల, మశనంబు గొనుచు. శాంతి. 1-304

అశని సం. వి. ఇ. పుం. స్త్రీ.

1. పిడుగు

సీ ఆశని కల్పము లివి యర్జును బాణముల్, గాని శిఖండిని గావు సుమ్మ. భీష్మ. 2-408, శాంతి. 4-88

2 వజ్రము, వజ్రాయుధము.

క. గిరిమై పఱతేర నశని, శరమును మేఘత్వమొంది సాయకవృష్టిం గురిసిన. ద్రోణ. 5-76

అశబ్దము సం. వి. అ. పుం.

శబ్దము లేనిది.

క. అసమాలంబ మశబ్దము, రస గంధ స్పర్శ రూప రహిత మగుణ ముల్లసిత గుణమగు వెలుఁగు న,శ్యపన నియతిపరుఁ డొకండు వడయుం బుత్రా. అశ్వ. 1-204. శాంతి. 1-174

అశమము సం. వి. అ. పుం.

శమము లేనిది.

క. పలు చాయల నొప్పిన యా, బలము లొకటి కొకటి కెదురఁ

బల్లవ పుష్ప,వలి గల వనముల క్రియ ని,శ్చలత నిలిచి పాలిచె
నశమసమధైర్యమునన్. భీష్మ. 1-150

అశరీరత్వము సం. వి. అ. న.

శరీరములేకుండుట.

క. తత్త్వ మనశ్వర మశరీ,రత్వంబున(బరగు భూతరాశి నియత
నా,శిత్వంబు హింసకత్వము, తాత్త్వికమై లేదు దేహ దశమునను
నృపా. అశ్వ. 1-121

అశరీరవాణి సం. వి. ఈ. స్త్రీ.

సీ. అర్జును పుట్టిన యప్పుడు వీ(డు లోకములెల్ల గెల్చు పొగత్త
మొగులు -తే- ముట్టినట్టిదయగు రణమున జయించు(, గౌర
వుల సోదరులు(దాను భూరిరాజ్య, గౌరవము(బొందునని
యశరీరవాణి, పలికెనది దిట్టుపడు(గాక వలయునేని.

ఉద్యో. 3-195. శాంతి. 5-365; ద్రోణ. 5-349

అశరీరి సం. వి. న్. పుం.

ఆకాశవాణి.

వ. దానిం జూచి సాత్వతి యద్భుతచిత్తయై యశరీరి పలుకు లప్పుడు
దలంచి, సభా. 2-58

అశర్మము సం. వి. న్. న.

దుఃఖము, కీడు.

మ. ...అతి క్రూరకర్మములం దుద్యతులైనవారికి నశర్మప్రాప్తి
గాకుండునే. ఆది. 7-135

అశాశ్వతము సం. విశే. (అ. ఆ. అ.)

శాశ్వతముగానిది, నశించునది.

క. ఇవి యెల్ల నశాశ్వతములు, భవమరణాకలితములును. అను. 3-308

అశి సం. విశే. (ఇ. ఈ. ఇ.)

భుజించువాడు, తినువాడు.

అతిథిశిష్టాశి. అశ్వ. 2-169

అశిక్షితము సం. విణ. (అ. ఆ. అ.)

అభ్యసింపఁబడినది.

వ. సువర్ణష్ఠీవి యశిక్షితాస్త్రుిండును నకృతవివాహుండును.

ద్రోణ. 2-222

అశీతము సం. విణ. (అ. ఆ. అ.)

శీతముగానిది, చల్లగా నుండనిది,

క. ఓంకారవాచ్యము... నిష్పంక మశీత మనుష్ణము. అను. 4-189

అశీతి సం. వి. ఇ. స్త్రీ.

ఎనుబది.

కృతవర్మ నశీతి సాయకంబులను.   ద్రోణ. 2-94

అశీర్షుఁడు సం. వి. అ. పుం.

విష్ణువు, నారాయణుఁడు.

తే. అచలు సూక్ష్మువరేణ్యు సహస్రశీర్షు, నభయకారి నశీర్షు నారాయ

ణుని.   శాంతి. 4-217

అశీలత్వము సం. వి. అ. న.

శీలత్వములేమి, చెడునడత.

క, లోభ క్రోధాశీలత్వ కామ భయములఁ దేలు జనుఁడు కాలవృత్తి

తెలుఁగు నెఱుఁగునే.   శాంతి. 4-444

అశుచి సం. విణ. (ఇ)

1. అపవిత్రమైనది, పరిశుద్ధి లేనిది.

క. బాలత్వంబున నవివే,కాలోలత శుచియు నశుచియైనదియు సమం,

బై లీల జుగుప్సిత విధి, శీలత నొందంగ దుర్విచేష్టలఁ దిరుగున్.

స్త్రీ. 1-89

2. మలినమైనది, మఁటికిగలది.

ఆ. పాదరోగు లశుచి పదముల దేవాలయముల మెట్టుటయును నసదు

వారిఁ, దప్పులేక క్రొవ్వి తన్నుటయును దొలుపుట్టునందుఁ గలిగి

నట్టివారు.   అను. 5-102

3. అపవిత్రుఁడు.

చ. అశుచియుఁ గష్టుఁడున్ లఘువునైన నిజాగ్రజుమేనితోడ ని,త్య
శుచియుఁ బుణ్యశీలయు నుదాత్తయు నాఁ బను నింతిఁ గొంచుఁ
గ,ర్కశమతిఁ గీచకుల్. విరా. 3-17, కర్ణ. 1-295

4. శౌచము లేనివాఁడు.

క. యాగంబునందు శ్రద్ధా,యోగము గల యశుచి శ్రద్ధ యొనరని
శుచి పు,ణ్యాగమ సంపదఁ దుల్యులు,గా గణుతించిరి నిరూపకత
నమరవరుల్. శాంతి. 5-247

అశుచిత సం. వి. ఆ. (స్త్రీ).

అశుచిత్వము, శుచి లేకపోవుట.

తే. పలుదెఱంగుల వంటకంబులఁ బ్రమాద,జాతమై యశుచిత్వంబు
సంభవించి,నప్పు డసురులు గొంద్రు క్రియాఫలంబుఁ, దిలలు పైఁ
జల్ల నశుచిత దొలఁగునండ్రు. అను. 3-178

అశుచిత్వము సం. వి. అ. న.

మృతాశౌచము, సూతకము.

వ. ఇట్లు చని గంగాస్నానం బాచరించి యమ్మహీపతి మొదలగు
నర్థిజనంబులు ధృతరాష్ట్రునకు గాంధారికిం గుంతికిం దిలోదక
ప్రదానంబులు నిర్వర్తించి నివృత్తులై యశుచిత్వం బపనయించు
టకుం బుర బహిరంగణంబునఁ బట కుటీర ప్రకరంబుల వసియించిరి.
ఆశ్ర. 2-169, శాంతి. 1-2

2. అపవిత్రత.

క. వినుకాలిన కొఱవి తెఱం,గున నల్లఁదనంబు మిగులు కుఱుచ
యొడలు, నెఱ్ఱని కన్నులునై యశుచి,త్వ నిరూఢుం డొకఁడు
పుట్టె ధర్మతనూజా. శాంతి. 2-206, అను. 3-178

అశుద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

శుద్ధముకానిది, అపవిత్రము.

వ. ఆశుద్ధాన్నంబు పెట్టినవాఁడవు. ఆది. 1-99

అశుభత్వము సం. వి. అ. న.

హాని.

ఉ. నిమిత్త శుభాశుభత్వ నిర్ధారణమున్ మదిం గని హితం బెఱింగిం చుట నీతి... కర్ణ. 2-52

అశుభము సం. వి. అ. న.

1. కీడు.

క. మీరేమి సేయుదురు దై, వారంభము గాక శుభము నశుభంబును సం,సారులఁ దనతన తఱి నని,వారణఁ బొందంగ మాన్పవచ్చునె వానిన్. విరా. 2-227

సీ. విష్ణు నామంబులు వేయును నిత్యంబు, వినినఁ బఠించిన మనుజుఁ డిహాము,నందుఁ బరమునైన శుభంబు నొందక... అను. 5-326

2. దుర్నిమిత్తము. అపశుకునము

వ. అనేక దుర్నిమిత్తంబులు పుట్టె.....అయ్యశుభ సూచకంబులకు ధార్తరాష్ట్రులు దలంకక తూర్యంబులు మొరయింప నియో గించిన... భీష్మ. 1-145

అశుభసూచకము సం. వి. సమ. అ. న.

అపశకునము సూచించునది.

వ. అనేక దుర్నిమిత్తంబులు పుట్టె.....అయ్యశుభసూచకంబులకు ధార్తరాష్ట్రులలుక లంకక తూర్యంబులు మొరయింప నియోగిం చిన. భీష్మ. 1-145

అశేషము సం. విశే. (అ. ఆ. అ.)

మిగులులేనిది, సమస్తము.

చ. .. అశేషబలంబులు నర్తెసల్ భయ,ద్రుతగతిఁ బాఱినన్. విరా. 3-201, శాంతి. 1-71, శాంతి. 3-442

వి. అ. పుం.

శేషములేమి, మిగులు లేమి

వ ...దదీయానుజ్ఞ నడసి తద్దయాలబ్ధ ప్రజ్ఞావిశేషండనై యశేషం బును వివరింప. స్వర్గ. 75

సీ. కలయట్టి వివిధార్థములు నశేషంబుగఁ దగ నొసంగుఁడు సత్పాత్ర
ములకు. ఉద్యో. 2-127

అశోకము సం. వి. అ. పుం.

అశోక వృక్షము.

ఆ. అంత నుదయశైల మను నశోకద్రుమ, సమితియందుఁ గాంతి
చారు భంగి, నెఱయ విరసి తొలుత నెగసిన యుజ్జ్వల, స్తబక
మనఁగఁ బద్మసఖుఁడు వొడిచె. ఉద్యో. 2-118, ఆర. 6-385.

అశోక వృక్షములో రెండు జాతు లున్నవి. ఒకటి రామఫలపు చెట్టు ఆకులను బోలి పండిన నారింజపండు రంగుగల పూలగుత్తులు కలిగి యుండును. మఱొకటి మామిడి ఆకులను బోలిన యాకులు గలిగి తెల్లని పూలగుత్తులు గలిగియుండును. మాఘఫాల్గుణ మాసములలో దీని పూత యారంభమగును. వైశాఖ మాసమున పండ్లు పండును. కాయలు ముదిరినప్పుడు నీలపురంగును బాగుగా పండినప్పుడు ఎఱ్ఱని రంగును గలిగియుండును. చిగురు ఎఱ్ఱగా నుండును. పూలయందు తేనెయుండును. ఇది మిక్కిలి గుబురుగా వ్యాపించియుండును. శోకమును చెఱచునుగాన దీనికి అశోకము అని పేరువచ్చినది. వంజుళము అని నామాంతరమును గలదు, కొందఱు నరమామిడి కంకేళి యందురు. కాని యది వేఱు అశోకము వేఱు. ఇది దక్షిణ దేశమున అందును మలయాళదేశమున విరివిగా నుండును. మామిడి ఆకులవంటి ఆకులు గలిగిన అశోకము చెట్టు పట్టను స్త్రీల ప్రదరరోగములకు వాడుదురు.

విశే. (అ. ఆ. అ.)

దుఃఖము లేనిది.

క. ...మీర లశోక స్థితి నుండుఁ డనుచు సురనది కరుణన్.

ఆది. 4-128

అశోకవనము సం. వి. అ. న.

అశోక వృక్షములు గలతోఁపు, ఇచ్చట నారదుఁడు నివసించును.

. అనుచు వినతుం డగుటయు నమ్మౌని (నారదుఁడు) తనదైన

యశోకవనమునకుఁ జనియె. చూ. అశోకము. ద్రోణ. 2-181

అశోకుఁడు సం. వి. అ. పుం.

అశ్వుని యంశమునఁ బుట్టినవాఁడు.

అశ్వుం డను వాఁ డశోకుండై పుట్టి. ఆది. 3-80

అశ్మంతకదేశము సం. వి. అ. పుం.

ఒకానొక దేశము.

ఇది భారత కాలంబున సమస్తవస్తు సంపత్సంపాదనంబులయిన గుణ విశేషంబుల వెలసి పురుషార్థంబులగు ధర్మార్థకామంబులకుం గారణంబై కమనీయం బగుచుండెను. భీష్మ. 1-40

అశ్మంతకుఁడు సం. వి. అ. పుం.

మగధ రాజు కుమారుఁడు, ఇతఁడు దుర్యోధనుని పక్షమునఁ బోరాడి యభిమన్యునిచేఁ జచ్చెను.

తే. మగధపతిసూనుఁడైన యశ్మంతకుండు, శాలుఁ డయ్యును బ్రౌఢ
దోర్బలము మెఱయఁ, దాఁకుటయు సూతు తలయు రథ్యముల
తలలు, నతని తలతోన యభిమన్యుఁ డవనిఁ గూల్చె. ద్రోణ. 2-97

అశ్మకి సం. వి. ఇ. స్త్రీ.

ప్రాచీశుని భార్య, సంయాతి తల్లి. ఆది. 4-2

అశ్మకుఁడు సం. వి. అ. పుం.

1. ఒక బ్రాహ్మణుఁడు. ఇతఁడు జనకునకు నీతి బోధించి వివేక పరిపాకము గలిగించెను. చూ. వివరము. శాంతి. 1-210 మొ.

2. దుర్యోధను పక్షమునఁ బోరిన యోధుఁడు.
ఇతఁడు అభిమన్యునిచేఁ జంపఁబడెను. చూ. ద్రోణ. 2-80, 81

3. కల్మాషపాదుఁ డను రాజర్షికి భార్యయైన మదయంతికి వసిష్ఠునివలనఁ బుట్టినవాఁడు. ఆది. 5-89
చూ. వివరము. ఆది. 7-129, 130, 131

అశ్మము సం. వి. న్. పుం

ఱాయి, శిల.

అశ్మంబుల వలన లోహంబును నుద్భవించె.
ఉద్యో. 2-185, అర. 7-98

అశ్మరి సం. వి. ఈ. స్త్రీ.

ఒకానొక మూత్ర రోగము. ఈ రోగమునందు మూత్రము వాతపిత్త శ్లేష్మములతోఁ గూడికాని శుక్రముతోఁ గూడికాని అర్చివేయబడి వస్తి (మూత్రపు తిత్తి) యందు కల్లు (ఱాయి) గట్టును. మూత్రము అతి కష్టముమీఁద వెల్వడుచుండును. అప్పుడప్పుడు ఱాళ్లు మూత్ర ద్వారమున కడ్డుపడి మూత్రమును వెలికి రానీయక చాల బాధ పెట్టును. ఈ ఱాళ్ళే చిన్నచిన్న ముక్కలుగా నున్నచో "శర్కర" వ్యాధి అనియు సన్నని పలుకులుగానైనచో సికతా రోగమనియు నందురు. చూ. శర్కర.

సీ. ...కోశ మశ్మరిని శర్కరను బాధితుఁ డగు నరుఁ డన్య సలిలి గన్య -ఆ- మహిషి గోవుఁ దురగి మదవాతురత మున్న, గవిసినాఁడు. అను. 5-99

అశ్రమము సం. వి. అ. పుం.

శ్రమలేమి; అనాయాసము, అవలీల.

తే. తొలుత నీవు నన్నడిగిన దొడ్డ విల్లు, గాండివము ఫల్గునన కేడు గడయు నడియ, సమరమున దేవ దానవ సమితినైన, గెలుచు నశ్రమమున దాని వలన నతఁడు. విరా 4-120

సీ అశ్రమంబున గెల్వనగు నాకు. కల్యా. 2-242, అను. 1-123

అశ్రాంతము సం. విణ. (అ. ఆ. అ.)

అవిరతము, ఎడతెగనిది; తెంపులేనిది.

క శ్రీ శ్రితవక్షస్థలగౌరీశ్రిత వామాంగ సుభగరేఖా సంప, త్త్ర్యశ్రాంత తనూ లలిత. శాంతి. 4-1

తే తాను దెగునేని బాంధవ దారపుత్ర, మిత్త్రు లను సజ్జనంబు లేమిటికి విగత, చింతుఁడై గుహ సొచ్చి యశ్రాంత బుద్ధిఁ, దడవి కానంగవలె దె తన్నుఁ దాన. శాంతి. 6-233

అశ్రి సం. వి. ఇ. ఈ. స్త్రీ.

ఆయుధముయొక్క పదునైన అంచు.

ఉ. ...ఉగ్ర దై,త్యారుణ రంజితాశ్రి. అర. 5-179

అశ్రుకణము సం. వి. సమ. అ. పుం.

కన్నీటి బొట్టు.

సీ. తోయజ దళముల తుది మంచు దొరగెడు, గతిఁ గమ్నగవ నశ్రు
కణము లురుల. విరా. 2-138

అశ్రుతము సం. విశే. (అ. ఆ. అ.)

విననిది.

వ. నీ పలుకు ధర్మవిరుద్ధం బన నోడుదు నయినను లోకంబున నిది
యశ్రుతపూర్వంబు దీని నింక నీవును నేనును గుంతీదేవియును
ధృష్టద్యుమ్నుండును విచారించి యెల్లి నిశ్చయింతము.

(అశ్రుత పూర్వము = మున్నెన్నఁడు విననిది) ఆది. 7-243

అశ్రుధార సం. వి. సమ. ఆ. స్త్రీ.

కన్నీటి చాలు.

వ. దీని వృత్తాంతం బంతయు వినుమని యమ్మానినిం గానిపించిన
నదియును-

చ. కనుఁగవ నశ్రుధార లొలుకం బరతానతయైన రాముఁ డిట్లను.
ఉద్యో. 4-294, 295

అశ్రుపూరము సం. వి. సమ. అ. పుం.

కన్నీటి ప్రవాహము.

క. దలదండి దొరఁగం, జనుదెంచు నశ్రుపూరము, కనుఁగవలో
మ్రింగుకొనుచుఁ గామిని పలికెన్. విరా. 2-79

అశ్రుబిందువు సం. వి. సమ. ఉ. పుం.

కన్నీటిబొట్టు, కన్నీరు.

వ. మృత్యువ వ ప్రజలఁ బ్రబల దుర్బల భేదంబులేక సంహరింపుమను
టయు నవ్వనిత వదనం గన్నీరొలుక -అశ్రుబిందువులు దోయిటం
బట్టి యద్దేవుం డమ్ముద్దియతో. శాంతి. 5-205

అశ్రువు సం. వి. ఉ. న.

కన్నీరు.

అమ్మాధవ ధనంజయులఁ జూచునప్పుడు నాకు హర్షాశ్రుపులక
లును దదనంతరంబ భయంబును బుట్టె నట్టియెడ.

ఉద్యో. 2-12, విరా. 2-79

(బహు) కన్నీళ్లు

ఉ ...కుంతి సహదేవుని నిల్లడవెట్టి నాకు న,మ్మాత్ర నిను నమ్మి చాల
విషమం బగు నీ వ్వనవాస మీతఁడుం, బూనఁగ నియ్యకొంటి.

విరా. 2-211

అశ్లథము సం. విణ, (అ. ఆ. అ.)

శిథిలముగానిది, దృఢమైనది.

మ. ...సంగ్రామార్హ చాపంబు ల,శ్లథ వర్మంబులు వీరి కిమ్ము.

విరా. 3-154

అశ్లేషము సం. వి. అ. పుం.

దేనితోడను సంబంధము లేకుండుట,

క. రోషము శోకము రాగ,ద్వేషము లభిమాన దర్ప వేగానలసా,
శ్లేషము లజ్ఞాన మని మ,నీషిజనము సెప్పు మాననీయ చరిత్రా.

శాంతి. 3-401

అశ్వకము సం. వి. అ. పుం.

అశ్వము, గుఱ్ఱము.

తే అవుల మూఁటను గృష్యవృద్ధశ్వకాయువులు శుచి శ్రాద్ధ
కర్తకుఁ గలుగు నధిప. అను, 3-169

అశ్వక్రంతుఁడు సం. వి. అ. పుం.

దేవేంద్రుని భటుఁడు.

క. తలరఁ గరేణు క్రథన, ప్రలిహ ప్రరుజాశ్వక్రంత పద నఖులను
ర,తులఁ గులిశనిశాన నఖా,వలిఁ బఙేంద్రుఁడు వచ్చి వందఱ
లాడెన్. ఆది, 2-100

(రేణుక క్రథన అనియుఁ బాఠము గలదు. అప్పుడ 'క్ర' తేలఁ బలుక
వలయును)

అశ్వజ్ఞానము సం. వి. అ. న.

అశ్వము యొక్క మనోగతభావమును దెలుపు జ్ఞానము, అశ్వహృదయము.

క, వారి కెక్కుడరయ మద్రేశ్వరుఁ డశ్వజ్ఞానమున నసంశయము.
కర్ణ. 1-289

అశ్వతరుఁడు సం. వి. అ. పుం.

కద్రువ కొడుకు. ఆది. 2-4

అశ్వతీర్థము సం. వి. అ. న.

గంగా తీరమున కన్యాకుబ్జమునకు సమీపమున నున్న తీర్థము.
చూ. వివరము, అను. 1-106, అర. 3-132

అశ్వత్థము సం. వి. అ. పుం.

రావిచెట్టు.

వ. ఆ ప్రలంబవైరి ప్రమోద భరితుండగుచు మెలంగి యశ్వత్థ మధూకామ్ర బిల్వాది భూరుహోపశోభితంబైన నిజ పూర్వాశ్రమంబు గనుంగొని. శల్య. 2-218

వ. ఋతుకాలంబున నీ తల్లి యశ్వత్థంబును నీ వుదుంబరంబును నాలింగనము సేసి భక్తితో మీమీ చరువు లుపయోగించునది.
అను. 1-110, అర. 3-135

అశ్వత్థామ సం. వి. న్. పుం.

1, మాళవేంద్రుఁడైన యింద్రవర్మ యేనుగు. భీముఁడు దీనిని సంహరించెను. దీని నాధారము చేసికొనియే యుధిష్ఠిరుఁడు అశ్వత్థామ సచ్చె నని యెలుంగెత్తియు ద్రోణుని చెవికి వినరాకుండఁ గుంజరమనియుఁ బలుకఁ గలిగెను. ద్రోణ. 5-316

క. భీమునిచే నని నశ్వత్థామ యనం బరఁగు భద్ర దంతి వడిన.
ద్రోణ. 5-307

వ. మాళవేంద్రుండగు నింద్రవర్మ వారణం బశ్వత్థామ యను పేరిటిది ద్రోణ. 5-311

2. ద్రోణుని కొడుకు.

చూ. వివరము అనుబంధము. విరా. 4-4, ద్రోణ, 5-349, ఆది 3-79

అశ్వనది సం. వి. ఈ. స్త్రీ.

కుంతిభోజ పురమునకు సమీపము నందలి యొక నది. ఈ నదియందే కర్ణుని బెట్టెయందుంచి కుంతి వదలెను.

వ. ...ఇయ్యనుం దానును గొని చని పురసమీపగతం బయిన యశ్వనదీ ప్రవాహంబున విడిచి కుంతి యెంతయు సంతాపంబున నిట్లని విలాపంబు సేసె. అర 7-240

అశ్వనీతీర్థము సం. వి. అ. న.

ఒకానొక పుణ్య జలాశయము. పుణ్యనదీజలము.

ఇందు స్నానం బాడినవారు రూపవంతు లగుదురు. అర. 2-259

అశ్వపతి స. వి. ఇ. పుం.

మద్రదేశపు రాజు, సావిత్రి తండ్రి

వ. ...అయ్యశ్వపతియును సావిత్రీ ప్రసాదంబున నిజధర్మపత్ని యయిన మాళవియందు సావిత్రియను కూతుం గని, అర. 7-170

అశ్వము సం. వి. అ. పుం.

గుఱ్ఱము.

అశ్వకలిత శకటము అను. 2-379

ఉ ...అశ్వములం బరికించియున్కి యింపేని దురంగశాలలకు నెల్లను ముఖ్యుఁడనై ... విరా. 1-272

అశ్వముఖము సం. వి. అ. న.

గుఱ్ఱపు ముఖముతోనుండు ఔర్వాగ్ని-ఇది సముద్రమునం దుండును. బడబాగ్ని

వ. ఔర్వుండు పితృదేవతాదేశంబునం దనకోపానలంబు సముద్రంబులో వైచిన నది యౌర్వానలంబునా నశ్వముఖంబున నబ్ధి జలంబులు ద్రావుచుండు... ఆది. 2-148

అశ్వమేధదత్తుఁడు సం. వి. అ. పుం.

జనమేజయుని (పరీక్షిత్తు కుమారుఁడు) కుమారుఁడైన శతానీకునకు వైదేహివలనఁ బుట్టినవాఁడు... ఆది. 4-117

అశ్వమేధపర్వము సం. న్. న. పుం.

భారత భాగములలోఁ బదునాల్గవది. చూ. మహాభారతము

అశ్వ. 1-288

అశ్వమేధము సం. వి. అ. పుం.

అశ్వమును పశువుగాఁజేసి సార్వభౌముఁడు చేయు యాగ విశేషము సర్వపాపనాశనమునకై దీనిని జేయుదురు. ఉద్యో. 1-168; అర. 2-274

శ్లో. "సర్వ పాప్మానం తరతి, తరతి బ్రహ్మహత్యాం యోఽశ్వమేధేన యజేత"—అని శ్రుతివాక్యము.

'రాజా సార్వభౌమోఽశ్వమేధేన యజేత'-అని స్మృతి.

ఈ యజ్ఞము చైత్ర పూర్ణిమనాఁ డారంభింప వలయును. ప్రథమ సంవత్సరమున అనఁగా యజ్ఞారంభపు మొదటి సంవత్సరమున చైత్రపూర్ణిమనాఁడు సాంగ్రహణము అను పేరు గల యొక యజ్ఞమును జరిపించి మరునటి దినమున బ్రహ్మౌదనము, మేధ్యాశ్వబంధనము, స్నాపనము, ప్రోక్షణము మొదలగు క్రియల నొనరించి అశ్వమును వదల వలయును. ఆయజ్ఞాశ్వము మొదటి సంవత్సరము స్వేచ్ఛా విహారము చేయుచుండ రాజపుత్రులు, ఉగ్రరాజులు సూత గ్రామణులు క్షత్త సంగ్రహీతలు అను వారొక్కొక్కరు నూఱేసి మందిగా వెరసి నన్నూరు మంది దాని సంరక్షణార్థమై వెంబడి పోవలయును. వారు దానిని మరలింపఁ గూడదు. అది యట్లు తిరుగుచు, దుదకుఁ దాను గృహమునకు మఱలి వచ్చును. ఇట్లా అశ్వము వదలిన సంవత్సరమున పదునొకండు మాసములు గడచిన పిదప దానిని తోలుకొని వచ్చి సదస్సునకుఁ దెచ్చి రావిచెట్ల తోపులో బంధింపవలయును.

యజ్ఞాశ్వము తిరిగి వచ్చునటకు సార్వభౌముఁడు ప్రతిదినము శ్రుత్యుక్తక్రమముగ సావిత్రాది కర్మములు చేయుచుండవలయును. యజ్ఞారంభమునకుఁ బూర్వము శ్రుత్యుక్తముగ ఋత్విగ్వరణముచేసి ఉపాంగముగఁ గొన్ని యజ్ఞములు చేయవలసి యున్నది.

పదునొకండు మాసములలో యజ్ఞాశ్వము తిరిగి వచ్చిన పిదపఁ బన్నెండవ మాసమున యజ్ఞములకు వలసిన సామగ్రులను సంపాదించుకొని యా సంవత్సరము కడపటి ఫాల్గుణామావాస్యనాఁడు ఋత్విక్కులతో యజ్ఞశాలను బ్రవేశించి రెండవ సంవత్సరము ప్రథమ దినమగు పాడ్యమి మొదలు అశ్వమేధయజ్ఞమారంభింపవలయును. పదుదినములు హోమము చేసి పూర్ణాహుతి చేయవలయును.

అశ్వమును బ్రహ్మ, అధ్వర్యుఁడు, హోత, ఉద్గాత అను నలువురు ఋత్విక్కులు రథకారుని గృహమున బంధించి దాని నాలుగు పాదములయందు "ఇహ ధృతి స్స్వాహా" ఇత్యాదులగు మంత్రములఁజెప్పి హోమము చేయుదురు.

పిమ్మట సోమలతారాజమునకు నభివర్ధకములగు కొన్ని క్రియలు జరపి సోమపానము చేయుదురు.

అశ్వమేధి సం. వి. న్. పుం.

అశ్వమేధ యాగము చేసినవాఁడు.

క. నాకదియేల యశ్వమేధుల పదమని యెంచితి. అను. 4-72

అశ్వమేధేశ్వరుఁడు సం. వి అ. పుం.

రోచమానుఁడు అను పేరుగలవాఁడు.

రాజసూయయాగ కాలంబున పూర్వదిగ్విజయంబుసేయు భీమునిచేతఁ దమ్ములతోఁగూడఁ జచ్చెను. సభా. 1-241

అశ్వవిద్య సం. వి. ఆ. స్త్రీ.

అశ్వలక్షణాదికమును దెల్పు విద్య, అశ్వహృదయము.

క. తురగంబులఁజూచు విధం,బరయఁగ నితఁ డశ్వవిద్యయందు నిపుణతా,స్ఫురణము గలవాఁడు. విరా. 1-259

అశ్వశాల సం. వి. ఆ. స్త్రీ.

గుఱ్ఱపుసాల, మందుర.

వ. ఒక్కరమ్య ప్రదేశంబున రాజమందిరంబును నుచితస్థానంబులసమస్త జననివాసంబులునై రమణీయ బంధురంబును సింధురాశ్వశాలా మాలికా మనోహరంబునుంగా వీడెల్ల విడిసె ఉద్యో. 4-132

అశ్వశిక్షకుఁడు సం. వి. సమ. అ. పుం.

గుఱ్ఱములకు విద్య నేర్పువాఁడు, గుఱ్ఱముల నలవఱచువాఁడు, గుఱ్ఱములను బరిపాలించువాఁడు.

ఆ. అశ్వశిక్షకుఁడనై మత్స్యభూవిభుఁ గొలుచువాఁడ గుఱ్ఱములకు వలయు; తెఱఁగులెల్లఁ జాలనెఱుఁగుదు రూపుగా, నరయనేర్తు వాని ననుదినంబు. విరా. 1-94

అశ్వశీర్షుఁడు సం. వి. అ. పుం.

తక్షకుని కొడుకు, అర్జునుఁడు ఖాండవ దహనముసేయు సమయఁబున నితఁడు అగ్ని శిఖలకు వెఱచి తల్లిని దనతోఁకను గఱచి వట్టుకొనునట్లు చేసికొని ఆకాశమున బర్విడుచుండ నర్జునుఁడు వాని తోఁకం దెగఁ గొట్టెను. ఆ తోఁక తోడ తల్లియగ్నిఁబడి నశించెను. వెంటనే పార్థుఁడు అశ్వసేను నేయ సమకట్టిన నింద్రుఁడు మోహిని యను మాయగావించి యాయశ్వసేను విడిపించెను. ఆది. 8-272, 273, 274

అశ్వహృదయము సం. వి. అ. పుం.

గుఱ్ఱము యొక్క మనోగత భావమును దెలుపు విద్యావిశేషము.

వ (దుర్యోధనుఁడు శల్యునితో) కృష్ణునకు నశ్వహృదయ జ్ఞానంబున నీవధికుఁడవు. కర్ణ. 1-252

మత్తాక్కర: (కర్కోటకుఁడు నలునితో) అతనికి (ఋతుపర్ణునకు) నశ్వహృదయ మనెడి విద్య యిచ్చి, వెలయ నతనిచేత నక్షహృదయ మన్విద్యఁ జేకొనుము. అర. 2-128

అశ్వి సం. వి. న్. పుం. (ద్వివచ) అశ్వులు

అశ్విని పుత్త్రులగు దేవవైద్యులు

తే. అశ్విపితృ శశానందులు నందు వెలుఁగు,చంద్రు. శాంతి. 6-124

సీ ...పరమాహ్లాదమునఁ జను,దెంచి గంధర్వులు దేవమునులు మర దశ్వివసువులు మహితాదరంబున. మహా. 67; అను. 5-313

అశ్విని సం. వి. ఈ. స్త్రీ.

ఇరువదేడు నక్షత్రములలో మొదటి నక్షత్రము. ఈ నక్షత్రమున తిల దానము శ్రేష్ఠము. అను. 2-379

అశ్వేతము సం.విశే. (అ. ఆ. అ.)

తెలుపు కానిది, నల్లనిది.

సీ. పలువురఁ గొడుకులఁ బడయంగ వలయునం, దొక్కరుఁడయినను నేపి గయకు, నరుగునో యనియును నశ్వమేధం బొప్పఁజేయునో యనియు నశ్వేతమైన, యాఁబోతు విడుచునో యనియును గోరు దురు. అర. 2-274

అష్ట సం. విణ. న్. సంఖ్య.

ఎనిమిది (ఇది తెనుఁగున సమాస పూర్వకముగనే యుండును)

అష్ట వైడూర్యములు. విరా 4-80

ఆ అమరులకు నజయ్యులగు నష్టసంశప్తకులు. కర్ణ. 2-275

ఇది ఇతర సంఖ్యావాచకములతోఁ జేరినపుడు తఱచుగా 'అష్టా' అను రూపముగా మాఱును. చూ. అష్టాదశము.

అష్టకము సం. విణ. అ. ష్టికా. అ.

ఎనిమిది పరిమితి గలది.

నిశిత బాణాష్టకమున. విరా. 5-168

పాదాష్టకంబును. శాంతి. 3-109

అష్టకుఁడు సం. వి. అ. పుం.

విశ్వామిత్రునకు మాధవి వలనఁ బుట్టినవాఁడు; యయాతి దౌహిత్రుఁడు.

క. (విశ్వామిత్రుఁడు) మునివరుఁ డష్టకుఁ డనియెడు, తనయు, బడసి శిష్యునకు సుదతి (మాధవి) నొప్పించెన్.

ఉద్యో. 3-321; ఆది 3-218

అష్టగుణము సం. విణ. (అ. ఆ. అ.)

ఎనిమిదియైనది, ఎనిమిది విభాగములు గలది, ఎనిమిది రకములు గలది.

క. అష్టగుణంబగు నైశ్వర్యంబు నొందియు. సౌప్తి. 1-116

(అష్టైశ్వర్యములు)

అష్టచక్రము సం. విణ.

ఎనిమిది చక్రములు గలది, విష్ణుని తేరు.

వ. అష్టచక్రంబును, బ్రభూత భూత యుక్తంబును మనోజవంబును నగు మహనీయ శకటంబున వినోదపరాయణుండైన నారాయణుండు వికుంఠనిధానుం డగుచు వైకుంఠాభిధానంబున విఖ్యాతుండై విహరించుచుండు. భీష్మ. 1-37

అష్టమత సం. వి. ఆ. స్త్రీ.

ఎనిమిదవది యగుట..

క. విను మై దింద్రియములకును, మనంబు షష్ఠంబు సప్తమత్వము బుద్ధిం, బను గొను భవ్య క్షేత్రజ్ఞునియం దష్టమత గల్గు సుగుణా భరణా. శాంతి. 5-165

అష్టమము సం. విణ. (అ. ఈ. అ.)

ఎనిమిదవది.

క. ...అయ్యష్టమ యామిని నుదిత పటువిషాదుం దగుచున్.

క. గురువిభుఁడు నగరు సొచ్చియు. భీష్మ. 3-164, 165

అష్టమి సం. వి. ఈ. (స్త్రీ).

1. ఎనిమిదవదియైనది (స్త్రీ).

క. యష్టమియగు దేవత నేఁ, గష్టాత్మత యసురులందుఁ గని విడిచితి. శాంతి. 5-13

2. పక్షములో ఎనిమిదవ తిథి.

ఉ. మానవుఁ డోపి యాశ్వయుజమాసము రెండవ యష్టమిం దగం, బూని దినత్రయంబు. అను. 3-16

అష్టముఁడు సం. విణ. అ. పుం.

ఎనిమిదవవాఁడు.

ఆ. ...ఎప్పటి, యట్ల నెమ్మినుండు నంతఁ బుట్టెఁ, దనయుఁ డష్టముండు తల్లిదండ్రుల కతి ప్రీతియును ముదంబుఁ బెరుఁగుచుండ. ఆది. 4-150

అష్టమూర్తి సం. వి. ఇ. పుం.

శివుఁడు.

అష్టమూర్తులు:-పంచ భూతములు-5, సూర్యచంద్రులు-2, యజ్ఞముచేసిన పురుషుఁడు 1.

వ. ఇట్లు ప్రళయకాల తాండవంబునం బ్రచండమూర్తియగు నష్టమూర్తియుంబోలె విజృంభించిన భీష్ము మార్కొను మగలులేక. భీష్మ. 1-271

అష్టశోభనము సం. విణ. (అ. ఆ. అ.)

ఎనిమిది విధములైన యలంకారములు గలది; ఎనిమిది విధములైన

మంగళకర వస్తువులు గలది, అవి : 1. సింహము 2. వృషభము 3. గజము, 4. కలశము 5. వ్యజనము 6. వైజయంతి 7. భేరి 8. దీపము

వ. పరమ సంతుష్ట హృదయులై చంద్రుతోఁ గూడిన రాత్రియుం బోలెఁ బతిఁ గూడి యొప్పుచున్న దమయంతిం జూచి సంతసిల్లి తన పురంబునం దష్ట శోభనంబులు దేవ గృహంబులయందు విశేష పూజలు సేయించె. అర. 2-220

వ. పాంచాలపతియును నగరం బనురాగంబుగఁ బురం బష్టశోభనంబు సేయించి (ద్రౌపది వివాహమునకు) సభా. 1-153

అష్టాంగము సం. వి. అ. పుం.

1. యోగ విశేషము. దీని యంగములు : 1. యమము 2. నియమము 3 ఆసనము 4. ప్రాణాయామము 5. ప్రత్యాహారము 6 ధారణ 7. ధ్యానము 8. సమాధి.

మాలిని. అవగమిత రహస్యాష్టాంగ సమ్యక్ప్రకారో త్సవ గురు కరుణావిస్తార గాఢ ప్రకాంతి, ప్రణవ హృదయ పద్మోద్భాసి విజ్ఞానసారా. ఉద్యో. 4-428

2. ఆయుర్వేదము. దీని యంగములు : 1. కాయచికిత్స 2 కౌమార భృత్యము 3. భూతవిద్య 4. శాలాక్యము 5. శల్యము 6. అగద తంత్రము 7. రసాయనతంత్రము 8. వాజీకరణము.

క. అనిశము సేవింతురె ని, న్ననఘా యష్టాంగమైన యాయుర్వేదం బున దక్షులైన వైద్యులు. సభా. 1-33

అష్టాకపాలము సం. వి. అ. పుం.

ఎనిమిది మట్టిపాత్రములలో సంస్కరింపఁబడిన పురోడాశముతోఁ జేయు నొక విధమైన యజ్ఞము.

వ. దక్షిణాగ్ని ప్రముఖులయిన వహ్నులు వాయుహతింజేసి యన్యోన్య సంస్పృష్టంబు లయ్యెనేనియు రజస్వలాదీ సంకరంబులం బొరసె నేనియుఁ దత్ప్రాయశ్చిత్తార్థంబై యష్టాకపాలేష్టి సేయ వలయు. అర. 5-167

అష్టాదశ సం. విశ. న్.

పదునెనిమిది(ఇది తెలుఁగున సమాస పూర్వపదముగనే ప్రయుక్తమగును)

ఉ. అ,ష్టాదశపర్వ నిర్వహణ సంభృతము. విరా. 1-6

అష్టాపదము సం. వి. అ. పుం. న.

ఎనిమిది ధాతువులయందును ప్రతిష్ఠ గలది- బంగారము.

ఉ. కళింగుఁ డ,ష్టాపద దీప్త పుంఖ నవశాత శరంబులు నాటనేసినం. భీష్మ. 2-73

అష్టావక్రము సం. వి. అ. న.

తీర్థవిశేషము. ఇందు స్నానముచేసిన మర్త్యుఁడు బ్రహ్మభావ మొందును. అను. 2-85

అష్టావక్రుఁడు సం. వి. అ. పుం.

మునికుమారుఁడు.

చూ. చరిత్ర. అను. 2-3 మొ. 25 వ.

ఎనిమిది వంకలుగల శరీరము గలవాఁడు. ఏకపాదుని కుమారుఁడు.

చూ. చరిత్ర. అర. 3-286 మొ. 250 వ.

అష్టాశీతి సం. వి. ఇ. స్త్రీ.

ఎనుబది యెనిమిది.

వ. ఊర్ధ్వరేతసులయిన యష్టాశీతి సహస్రములును. సభా. 1-80

అసంఖ్యకము సం. విశ. (అ. ఆ. అ.)

సంఖ్యలేనిది, లెక్కింపరానిది.

క ప్రకృతి దన యిచ్చఁ గ్రీడా,ర్థకముగ సత్త్వాది గుణవితానము
నానా, వికృతులఁ బొందింప నసం,ఖ్యకవిధమై వరఁగుచుండు
నది మనుజేంద్రా. శాంతి. 6-98

అసంఖ్యము సం. విశ. (అ. ఆ. అ.)

సంఖ్యలేనిది, లెక్కింపరానిది.

క. అసురవరుఁ డీ హలాయుధుఁ, డసమానబలుండు సమరధాగ్రణి
విను పాండుసుతుల యెడ రోషము గలఁ, డసంఖ్య మాయాబల

మున నరులఁ గలంచున్. ఉద్యో. 4-231

2, త్రవ్వితండము.

ఆ. భక్తిఁ బ్రస్తుతించి ప్రణుతుల దేల్చి త,త్కరుణ వడసి పసిఁడి త్రవ్వి తండములు నృపాల పెక్కు మోపులు దెత్తము, రమ్ము ఖాత వహులఁ దెమ్ము చాల.

క. అని పలికి యమ్మహాత్ముఁడు, గొనిపోవఁగఁబోయి శివు నకుంఠిత కరుణం, గనక మసంఖ్యము మోపులు, గొనివచ్చె నతండు మంచుకొండ యివులకున్. అశ్వ. 1-62, 63

అసంఖ్యాతము సం. విణ. (అ. ఆ. అ.)

ఇన్ని యని లెక్కింపరానిది, బహుసంఖ్యగలది.

వివిధ విశేష వికృతి స్వరూపులగు నసంఖ్యాత ప్రమథులు,
సౌప్తి. 1-116

అసంఖ్యులు సం. విణ. పుం. బహు

అనేకులు.

చ. ఇటు తగునే సుయోధన మహీవలయంబున నిట్టి దైన్య మెచ్చట వివఁ జూడఁ గల్గెనె యసంఖ్యులు రాజులు నీకుఁగాఁగఁ బచ్చుట యును. శల్య. 2-54

అసంగత సం. వి. ఆ. (స్త్రీ).

తగులమి, సంబంధములేమి.

క. ధర్మారాముఁడు సంతత, ధర్మసుఖుఁడు నైయసంగతానిష్ఠమతిన్, నిర్మలుఁ డగువానికి నిష్కర్మతాత్వానందసిద్ధి గలుగు మునీంద్రా.
శాంతి. 5-286

అసంగతము సం. విణ. (అ. ఆ. అ.)

కూడనిది. పొనఁగనిది, యుక్తముగానిది.

చ. ఇతఁ డిది యేల క్రొవ్వి ధరణీశుఁడ వంచు వృథాభిమానియై, గత మునఁ బోయె. ఉద్యో. 3-376

క. మానవులకు దలఁపఁగ నజ్ఞానము నట్టి పగ లేదసంగత కృత్యాధీ

నుండై రూపుసెడు న,దానం గావున నుదాత్త ధర్మవిధిజ్ఞా.
శాంతి. 5-32

అసంగతుఁడు సం. వి. అ. పుం.

విరోధి.

క. అనిమిషవరుఁ డివ్విధమున, జనియింపఁగఁ జేసెఁ బగ యసంగతులై
వా,గును దెగి యొండొరువులతో, నని బెట్టుగఁ జేసి చచ్చి రందఱు
నధిపా, అర. 1-298

అసంగము సం. వి. అ. పుం.

సఁబంధములేమి, విషయాదులయందు భోగాసక్తిలేమి.

ఆ. అరయ మే లసంగ మంచిత జ్ఞానంబు. శాంతి. 5-525

తే. ప్రకృతి సేసెనె యీ యపరాధ మరయ, నా యదియగాక
వేఱొకండే యసంగ, కలితుఁ డగు నేను దానితోఁ గలయ నేల,
కలిగె బహురూపముల దానఁ గాదె నాకు. శాంతి. 6-52

అసంగుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

విషయ సంగము లేనివాఁడు, దేనితోడను సంబంధము లేనివాఁడు.

సీ. అమ్మౌనపతి యసంగులుఁ గృతాత్ములు వ్రతాచరితమతులు
నధ్యాత్మ నిరతులు నందుఁ (బ్రహ్మలోకము) బోదురుగాక యిచ్చ
టుగా నశక్యంబె నాకు. అను. 4-74

వి. అ. పుం.

విష్ణువు.

సీ. వరుఁ డసంగుఁడు ధర్మపాలుండు... సంగుప్త మంత్ర మనఁగ,
-తే- బరఁగు పేళుల వొప్పి యధ్వర మయాత్ముఁడైన విష్ణుండు.
శాంతి. 3-110

అసంతానుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

బిడ్డలు లేనివాఁడు.

తే. ...యసంతానుఁ డగుట గర్భ,దాసుఁ డగుట దరిద్రత్వతపుఁ
డగుట, చెందుఁ దూఁడుల కట్ట మ్రుచ్చిలిన కష్ట, నరుని కని
పల్కెఁ బకుసఖ నాముఁ డధిప. అను. 3-245

అసందిగ్ధము సం. విణ. (అ. ఆ. అ.)

అనుమానము లేనిది, నిస్సంశయము.

క. అసందిగ్ధము మన కాజి యగుట దీనికి దగఁగన్. విరా. 4-88.

అసంబద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

1. పొందికలేనిది, అతుకనిది, అయుక్తము, (వాక్యము)

ఉ. ...నా, వృద్ధియ కోరు దేని నవివేకివి నీవని నన్ను నిట్లసంబ-
ద్ధములైన వాక్యములు పల్కక వే సిలిపింపు కోమలిన్.
విరా. 2-76.

ఉ. ...రాజ్యసంసిద్ధి నిజాగ్ర జన్మునకుఁ జేయు తలంపును గల్గు ని-
వసంబద్ధములైన వాక్యములు పల్కుట యొప్పునె కీచకాంతకా.
ఉద్యో. 3-55.

2. అసత్యమైనది, హాని కలిగించునది (మాట).

వ. సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

క. వృద్ధని జాత్యంధుం డని, బుద్ధివిహీనుఁ డని నన్నుఁ బుత్త్రుఁడు-
బలదర్పోద్ధతుఁడై మెచ్చ డసంబద్ధంబులె కాని వినఁడు పలికిన
పలుకుల్. అర. 1-888.

అసంబద్ధుఁడు సం. విణ. అ. పుం.

అయోగ్యుఁడు, అపాత్రుఁడు, హితము విననివాఁడు.

ఉ. బద్ధునిఁ జేయఁ జూచె ననుఁబట్టి సుయోధనుఁ డింక నయ్యసం-
బద్ధునితోడి సంధికి నుపాయము నా మదిఁ దోఁప దెమ్మెయిన్.
ఉద్యో. 4-88.

అసంభవము సం. విణ. (అ. ఆ. అ.)

సంభవింపనిది, కలుగనిది, అసంగతము, పొసఁగనిది.

ఆ. ద్రుపద తనయుఁ డట్టి ద్రోణుని తలఁ గోయు, వాఁడు విధికనెట్టి-
వారి నెట్టి, తెలుఁగు సేయరాదు దీనికి నేమను, వార మిది-
యసంభవంబుగాదె. స్త్రీ. 1-122.

2. లభింపనిది, దొరకనిది.

వ. ...హింస దలంపక నిత్యంబును నొక్కొక్క వనస్పతియందు నొక్కొక్క వన్యఫల భిక్షగొని యసంభవంబయిననాఁ డుపవాసంబు సేసి. ఆది. 5-49

అసంభృతము సం. విశ. (అ. ఆ. అ.)

చక్కఁగాఁ బొందఁబడనిది.

తే. అర్థధర్మంబు లితరేతరాశ్రయములు, గాన వానిలో నొకఁ డూఁదు మానవేంద్రు, జగము పోకలఁ బుచ్చు నసంభృతార్థుఁడైన వానికిఁ గామ మప్రాప్య మరయ. శాంతి. 3-457

అసంభ్రముఁడు సం. విశ. (అ. ఆ. అ.)

సంభ్రమము లేనివాఁడు, తొట్రుపాటు లేనివాఁడు.

ఉ. ఆ సభ కేకవస్త్ర యగునట్టి ననుం గొనివచ్చి నొంచు దుశ్శాసనుఁ జూచుచుం బతు లసంభ్రము లై తగు చేష్టలేక నాయాసలు మాని చిత్రముల యాకృతి నున్నయెడన్. ఉద్యో. 3-111

క. అవి గనియు వినియు నులుకక, సవరణ లొప్పార నపు డసంభ్రములై యుండవులు. మౌస. 28

అసంశయము సం. విశ. (అ. ఆ. అ.)

సంశయములేనిది, నిశ్చితము.

ఉ. ...మదీయ బాహుబల హీనబలుండయి నీకుఁ బ్రీతిగాఁ జచ్చు నసంశయం బిది విచారము లన్నియు నింక నేటికిన్ విరా. 2-279

అసడ్డ వై. వి (సం. అశ్రద్ధా. ప్రా. అసడ్ఢా. క. అసడ్డె. త. అసట్టై)

తిరస్కారము, తృణీకారము, నిరసనము, ఉపేక్ష

(ఇంద్ర బలి సంవాదము) ఆ. సరకుసేయ నను చసడ్డమాటలుగొన్ని యాడినంత నేమియయ్యె నింద్ర నీదు శక్తి వింతయే దైవ వశమున, నెట్టిపాటివారు నెట్లుగారె. శాంతి. 4-426

(అసడ్డమాటలు = తృణీకరించి పలుకు మాటలు)

అసతి సం. వి. ఈ. స్త్రీ.

కులట, అంకుటాలు,

క. పలుమాఱుం దల వాకిట, మెలఁగుట యసతీజనైక మిత్రత
కలహాంబుల కెలయుట సగు పలుకులఁ, బెలుచనగుట నాకుఁగాని
వేరివి మగువా. ఆర. 5-302

అసత్తు సం. విణ. (త్. తి. త్.)

1. లేనిది, అసత్యమైనది.

మాలిని. సదసదుపచితాత్మా సంభృతానందవర్త్మా. ఉద్యో. 1-335

2. చెడ్డది, దుష్టమైనది

చ. హితు లెంత చెప్పిన, న్వినక బహు ప్రకారముల నిందకు నోర్చి
పరాభవించె సజ్జనులగు పాండుపుత్రుల నసత్పథ వృత్తికి సేటు
దప్పునే సౌప్తి. 1-37, శాంతి. 5-291

నపుం.

ప్రకృతి.

సీ. అలవడ సదసద్ద్వయంబును నా యందు, ననుపేతమై యున్కి
సత్యుఁ డనియు. శాంతి, 6-482

అసత్యత సం. వి. ఆ. స్త్రీ.

అసత్యము, అనృతత్వము.

క. హరివచనంబు లసత్యతఁ బొరయఁగ నేర్చునొకొ. శల్య. 1-205

క. అనుటయుఁ బెలుచని యెలుఁగున, ఘనమూల ప్రబల శాఖికా
దుర్జయు నన్నును దాఁకిన నతని ప్రభంజనుఁడను నామంబునకు
నసత్యత వచ్చున్. శాంతి. 3-333

అసత్యత్వము సం. వి. అ. న.

అసత్యము, అబద్ధము.

క. గెలువుము శల్యుని నీవని, పలికి ముకుందుండు నన్నుఁ బనిచిన
వాఁ డప్పలుకులకు నసత్యత్వము, గలుగఁగ నేర్చునొకొ దైవ
ఘట బలమునన్. శల్య. 1-263

అసత్యము సం. వి. అ. న.

అనృతము, అబద్ధము, బొంకుమాట.

క. సత్యంబు నహింసయును నను, నత్యుత్తమ ధర్మయుగళ మందు నహింసన్, సత్యముగాచుట ధర్మ మసత్యమున నహింసఁ గావఁ జనునండ్రు బుధుల్. కర్ణ. 8-78. విరా. 2-160

అసత్యసంవాదిని సం. విణ. (న్. నీ. న్.)

అసత్యము మాట్లాడువది, కల్లమాటలు చెప్పునది.

ఉ. ...కేకయ రాజపుత్రి యత్యాదర వృత్తితో ననునయం బొన రించిన నయ్యసత్యసంవాదిని పూన్కి పాండుసుతవల్లభ యాలము సేసి యిట్లనున్. విరా. 2-160

అసదు దే. విణ.

1. తక్కువది, అల్పము, దుర్బలము, స్వల్పము.

తే. పాండవులు కౌరవులతోడి పగకు నోల్ల, రఖిల భూప్రజా నాశన మగుటఁ జేసి, వారలసదని తలఁపంగ వలవ దధిక, ధర్మపరులైన కతమునఁ దగవు నడచె. ఉద్యో. 1-234

చ. అసదుగఁ దాఁకి మేనఁ దఱచై పొరి నెత్తురు గ్రమ్మఁ బోటులన్. విరా. 3-134

తే. ...భీష్మాదులెల్ల విచ్చుఁ బోలు, నెక్కుడగుఁగాని యసదు గాఁ డీతఁ డనిరి. (అభిమన్యుని) భీష్మ. 1-272

అ. పాదరోగు లశుచిపదముల దేవాలయములు మెట్టుటయును నసదు వారిఁ దప్పులేక క్రొవ్వి తన్నుటయును దొలుపుట్టునందుఁ గలిగి నట్టివారు. అను. 5-102

చ. మా. కడిమియు లావు నీ వసదుగా గణుతింపకు. ద్రోణ. 2-208

2. అయుక్తము, తగనిది.

(కృష్ణుఁడు) క. మానుషయోని జనించితిఁ, గాన మదీయమగు బుద్ధి గౌరవము దదీయానుగుణత్వోపహితముగా నెఱుఁగుఁడు మీకు చెప్పు కత విను టసదే. అను. 4-411

3. కొద్దివాఁడు, బలహీనుఁడు

సీ. విరాటుండు, నాతని తమ్ములు నాత్మజులును నసదులే. ఉద్యో. 1-269

(దుర్యోధనుఁడు భీమునితో) శా. వ్యూహాభావము సూచి నన్నసదుగా నూహించెదో భీమ. శల్య. 2-248

4. కృశము, సన్ననిది.

అసదుఁ గొఁ దీఁగె యల్లాడుచుండఁ... విరా. 4-26

అసదుఁగోటు దే. వి.

దుర్బలమైన కావు.

క. మూలబలము సంతుష్టం, బై లాలితమగుచు నున్న యప్పు డసదుఁ

జోటాలోకించి నడవ భూ, పాలకునకు దండ మతికుతం బొనరిం

చున్. శాంతి. 2-418

అసదువాఁడు

కొద్దివాఁడు; అల్పుఁడు.

ఆ. పాదరోగు లశుచిపదముల దేవాల, యములు మెట్టుటయును

నసదువారిఁ, దప్పులేక క్రొవ్వి తన్నుటయును దొలు,పుట్టు

నందుఁ గలిగినట్టివారు. అను. 5-102

అసదృశుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అసమానుఁడు.

(భీష్ముఁడు కర్ణునితో) క. నీ యుదయము దైవికగ, ర్భాయత్తము

నీకు మర్త్య లసదృశులు గాం, తేయుఁడవుగాని విను రా, ధేయుం

డవుగావు నీవు ధీరవిచారా. భీష్మ. 3-443

అసదృశము సం. విశే. (ఆ. ఈ. అ..)

సాటిలేనిది, అసమానము.

(అర్జునుఁ డుత్తరునితో) చ. అసదృశ లీల బొల్చు రథికావలి మీఁదఁ

జనంగ వెట్టినే. విరా. 4-57

క. పావనమిది యసదృశకంబు పౌరవముఖ్యా. శాంతి. 6-589

అసదృశుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. సాటిలేనివాఁడు.

క. ...ధనుశ్శాస్త్ర పరిజ్ఞాన ఘనుఁ డసదృశుఁడు శక్తిన్. విరా. 5-6

2. పోలనివాఁడు, తగనివాఁడు.

క. పొడువునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిది బలంబునను జూడఁగా నసదృశు నీ, కొడుకని యీతని నెంతయు, నెడమడుగుగఁ జూప దెత్తెయిందఱు నగఁగాన్. ఆది. 4-100

అసద్భావము సం. వి. అ. పుం.

1. నిర్గుణత్వము.

క. కావున గుణములు ప్రకృతివ; యే విధమునఁ జూచినను మహేశ్వరుని గుణత్వావేశము పొరయదసద్భావము సద్భావమగునె భరిత వివేకా, శాంతి 6-33

2. చెడ్డస్వభావము,

క. వావిరి మాటలఁ దేలక, భావంబునఁ గీడు మేలుఁ బరికించి యసద్భావుని సద్భావుని నవనీవర యేర్పఱుప నెఱుఁగ నేరఁగవలయున్. శాంతి. 3-81

అసద్భావుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చెడ్డ స్వభావము గలవాఁడు, దుర్మార్గుఁడు.

క. వావిరి మాటల దేలక, భావంబునఁ గీడు మేలుఁ బరికించి యసద్భావుని సద్భావుని నవనీవర యేర్పఱుప నెఱుఁగ నేరఁగవలయున్. శాంతి. 3-81

అసన్నిధి సం. వి. అ. పుం.

పరోక్షము.

(ద్రౌపది సుదేష్ణతో) క. అతివ తగునమ్మ నీ గృహ, మతినిర్మల చరిత భరిత మని యీయెడ మత్పతుల యసన్నిధినైనను, మతి నూఱడి యున్నచోట మన్నన దప్పన్.

విరా. 2-94, ద్రోణ. 4-290, అశ్వ. 2-77

అసన్మార్గము సం. వి. అ. పుం.

దుర్మార్గము.

ఆ. అధిప పాండుసుతుల క్షయయంగ నతి కాంక్ష, లేదు లబ్ధబుద్ధి నీదు సుతుఁడ, శకుని కఱపు విని యసన్మార్గ వృత్తికిఁ, జొచ్చి యిట్టి యెడరు దెచ్చికొనియె. భీష్మ 1-30.

అసభ్యము సం. విశే. (అ. ఆ. అ.)

సభకుఁ దగనిది. అశ్లీలము (ప్రసంగము మొ॥)

(భీముఁడు శల్యునితో) ఇద్దురాత్ముఁడు (కర్ణుఁడు) సభలోన నసభ్యంబు లగు మాటలు ద్రౌపది నుద్దేశించి యాడినను ద్దీపించిన కోపం బజాత శత్రునకు ప్రియంబుగా నడంచికొనియుండితి. కర్ణ. 2-214.

అసమంజసుఁడు సం. వి. అ. పుం.

సగరుని కొడుకు. చూ. శాంతి. 2-188.

అసమము సం. విశే. (అ. ఆ. అ.)

సాటిలేనిది.

సీ. దామగ్రంథి యసమ సంగ్రామకేళీ గాఢ కౌతుకుండు విరా. 3-152.

అసమర్థము సం. విశే. (అ. ఆ. అ.)

శక్తి చాలనిది.

(దుర్యోధనుఁడు ద్రోణునితో) భీష్మ పరిపాలితంబయిన యీ సైన్యంబు పెద్ద యసమర్థంబై తోఁచుచున్నయది. భీష్మ. 1-174.

అసమర్థుఁడు సం. విశే. అ. పుం.

1. శక్తి చాలనివాఁడు.

క. అప్పుడ యసమర్థుండగు, నప్పుడ దుఃఖియగు శూన్యమై తోఁచు జగం, బప్పుడ మాతృవియోగం, బెప్పుడు వాటిల్లె నపుడ యంతయుఁ దూలున్. శాంతి 5-277

2. బయటఁబడి యే పనియుఁ జేయఁజాలనివాఁడు.

ఆ. నైషధేశ్వరుండు నలుఁ డిప్పు డసమర్థుఁ, డగుటఁజేసి తన్ను నమ్ము

తెలియఁగ కుండ మండుఁ గానయును సభాంతరముల, కరిగి నిట్టు
లనుడు వరుస మీర. ఆర. 2-156

మూలమునందు అసమర్థ శబ్దమే గలదు.

శ్లో. యది వాసౌ సమృద్ధస్స్యా ద్యదివా పృథనో భవేత్
యద వాప్యసమర్థస్స్యాత్ జ్ఞేయ మస్య చికీర్షితమ్.
సం. భా. ఆర 69-47

అసమాన సం. విణ. ఆ. (స్త్రీ).

తే. మహిత లావణ్యమున నసమాన యనఁగఁ, జనిన పౌలోమి యా
నహుషునకు నయిన, మార్గగోచరయగుటయు. ఉద్యో. 1-149

అసమానము సం. విణ. (అ. ఆ. అ.)

సమానము లేనిది, సాటిలేనిది.

ఆ. అధిక విభవ మెసఁగ నసమాన శక్తి స, నాథుఁ డగుచు నున్న
నహుషుఁ డిప్పుడు. ఉద్యో. 1-200

అసమానుఁడు సం. విణ. అ. పుం.

సమానము కానివాఁడు.

క. సమశీల శ్రుతయుతులకు, సమధనవంతులకు సమసుచారిత్రులకుం,
దమలోన సఖ్యమును వివా,హమునకుఁ గాకగు నె రెండు నసమా
నులకున్. ఆది. 5-205

అసమాలంబిత సం. వి. ఆ. (స్త్రీ).

గ్రహింపఁబడనిది.

మ. ...చతుః ప్రభృ,త్యసమాలంబితఁ దేజరిల్లు పరమాత్మాఖ్యంబు.
అను. 5-254

అసమాలంబము సం. విణ. (అ. ఆ. అ.)

ఆధారము లేనిది, ఆశ్రయము లేనిది.

క. అసమాలంబ మశబ్దము, రసగంధ స్పర్శరూప రహితం బగుటం,
బ్రసరించు నింద్రియములకు, వసఁబుగా దొందఁ బరమవస్తువు
పుత్రా. శాంతి. 4-174; ఆశ్వ. 1-204

అసమీచీనము సం. విణ. (అ. ఆ. అ.)

తగనిది, అపాత్రము.

క. దాన విధి యరయ నసమీచీనం బగునేని కీడుసేయుం గురు ధాత్రీనాథ మఱియుఁ బాత్రం, బైనను గొన్నతని కిచ్చు నతనికి నెట్లున్. శాంతి. 1-383

అసము దే. వి.

1. అహంకారము, గర్వము, దర్పము.

ఉ. ఆసమున మీఁ దెఱుఁగక మహాగ్రహ వృత్తిఁ గడఁగి చెచ్చెరఁ, బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపఁడు కౌరవసేన యేడ యొం, టిగనట యేడ... విరా 5-234

క. మునిశాపము వారలమది, ననయము నస మెక్కఁజేయ నందొకఁ డైనన్, విను మరలుట దెరలుట లే, కని బెట్టుగఁజేసి రధిప యార్పులు సెలఁగన్. మౌస. 59

2. ఉత్సాహము.

వ. (కౌరవులు) ఇట్లు సన్నద్ధులై వెడలి యస మెడలిన బలంబులం గూర్చికొనుచుండి. విరా. 1-18

క. మీ రెల్లఁ జూచుచుండఁగఁ, గౌరవ నికురంబమునకుఁ గన్నాకై యొ,ప్పారిన భీష్ముఁడు వడియెను, మేరు వొఱఁగినట్టు లసము మిగుల నరుదకున్. ద్రోణ. 1-81, భీష్మ. 2-148. ద్రోణ. 2-104

అసమెక్కు దే. అ. క్రి.

1. ఉత్సాహముపొందు.

క. యాదవ కేకయ పాంచాలాదులు వాఱుటలు సూచి యస మెక్కి జయోన్మాదంబునఁ గురు సైన్యము, లే దిక్కునఁ దామ యగుచు నేత్తెఱఁ బొదివెన్. భీష్మ. 2-148

2. గర్వము గలిగించు, మదము గలిగించు, అహంకారము గలిగించు.

క. మునిశాపము వారల మది, ననయము నసమెక్కఁ జేయ న దొకఁ డైనన్, విను మరలుట దెరలుట లే,కని బెట్టుగఁ జేసి రధిప

యార్పులు సెలఁగన్ మౌస. 59

అసమ్మతము సం. విణ (అ. ఆ. అ.)

సమ్మతము కానిది, ఇష్టము కానిది.

(శకునితో దుర్యోధనుఁడు) చ. ...ఉన్నతమగుచున్న పాండు నరనాథ సూనుల లక్ష్మి నా కసమ్మతమయి సూవెలింగె. సభా. 2-98

అసమ్మితము సం. విణ. (అ. ఆ. అ.)

అపరిమితము, మితిలేనిది.

ఉయగ్రాహి ...అహీన ముసలమ్ములును జక్ర నివహమ్ములును లోనగు నసమ్మిత మహోగ్రాస్త్రమ్ములును. స్త్రీ. 2-7

అసరు దే. వి. (√పసరు)

పసరు.

సీ. ...విను మొక్కనాఁ డత్తపస్వి వేల్మాటి దర్భ -ఆ- గంటిఁ గూర యసరు గాఱిన నర్తించె, నతఁడు తపము సిద్ధి కాత్మఁ బొంగి. శల్య. 2-160

శ్లో. పురామంకణస్సిద్ధః కుశాగ్రేణేతి విశ్రుతమ్
క్షతః కిల కరే రాజంస్తస్య శాకరసోఽస్రవత్.

శ్లో. స వై శాకరసం దృష్ట్వా హర్షావిష్టః ప్రణృత్తవాన్,
తతస్తస్మిన్ ప్రణృత్తే వై స్థావరం జంగమంచ యత్.

సం. భా .శల్య. 40-39,40

అసలారు దే. అ. క్రి.

అధికమగు, అతిశయిల్లు.

క. ...వసియించు నమ్మదితఁ బ్రియ, మసలారఁగఁ గాంచి వచ్చు నప్పుడు. అను. 2-6

అసహత్త్వము సం. వి. అ. న.

ఓర్వలేమి

ఉ. ...జగత్పావను ధర్మనందను సభాస్థితుఁ జూచి ముదంబుసెంది రింద్రావరజాది మిత్త్రు లసహత్వముఁ బొందిరి ధార్తరాష్ట్రులున్. సభా. 2-73

అసహాయత్వము సం. వి. అ. న.

1, సహాయత్వములేమి, తోడు లేకుండుట.

సీ. ఆలస్యమును నసహాయత్వమును నొప్ప, వవిలేని పతి సుఖియై చరించు. శాంతి. 3-83

2. ఏకాకిత్వము.

వ (దమయంతి) ప్రాణ సమానురాలవయిన నిన్నవశ్యంబును విడువ నని పలికితి సత్యప్రాతిపాలనంబు సేయుమని ప్రలాపించుచుం దన యేకాకిత్వంబునకు నబలా భావంబునకుఁ బ్రతిపదన్యాస జాయమాన కంటక మృగ పన్నగ భయంబునకు వగవక నిజనాథు నసహాయత్వంబునకు దుస్సహక్షుత్పిపాసా శ్రమాకులత్వంబునకు వగచుచు. అర. 2-83

అసహాయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

తోడు లేనివాఁడు, సహాయులు లేనివాఁడు.

క. మున్నె నసహాయుఁడనై, చన్న కడం జనఁగనైన చందం బయ్యెన్, వెన్నుఁడు తోడు గలఁడు వెఱ, పెన్నండును వలవదింక నేమిటి కైనన. ఉద్యో. 4-178

అసహిష్ణుఁడు సం. విణ. (ఉ)

ఓర్వనివాఁడు, సహింపనివాఁడు,

వ. ...కృష్ణుం డిట్లని చెప్పె నీ యజ్ఞంబున నర్ఘ్య నిమిత్తంబున నసహిష్ణుం డయిన శిశుపాలుండు నాచేత నిహతుండగుట విని వాని తమ్ముండు సాల్వుం డనువాఁడు. అర. 1-150

అసహ్యాపడు అ. క్రి (√అసహ్యము)

1. అసూయపడు.

క. పరుల ధనమునకు... అసహ్యాపడు న, న్నరుఁడు దెవులులేని వేదనం బడు నధిపా. ఉద్యో. 2-58

2. ఏవగించు.

వ. దానికిఁ గొంద అసహ్యాపడి పాండవ పక్షపాతంబున బ్రతికూల

వచనంబులు వలికిన నవి కృష్ణునకుఁ బ్రియంబులై యుండె.

ఉద్యో. 1-80

8. చూపోపమిపొందు, ఓర్వలేకపోవు.

వ. భవదీయ సభ యొప్పునకును రాజసూయంబు చెల్లిన యుల్లాసంబునకును నట్లసహ్యపడి ధృతరాష్ట్రునితో (దుర్యోధనుఁడు)

శాంతి. 8-129

అసహ్యము సం. విశే. (అ. ఆ. అ.)

1. సహింపరానిది.

(ధర్మరాజు కర్ణునిజననము విని కుంతితో) వ. అవ్వచనంబులు దనకు ననహ్యంబులైనం గటకటం బడి యద్దేవి నాలోకించి భవదీయ మంత్రకార్యగోపనంబునం గాదె యింతవుట్టె.

శాంతి. 1-40

తే. ఈ నెలవులు బృందారకాధీన మిదియు, మనకు రావలసిన చోటనిన నతం డ,నహ్య దుర్గంధ ఘోర దర్శనత నచోటు, చిత్తమతి దుఃఖితంబుగఁ జేయుటయును.

స్వర్గ. 10

చ. ...కడు దీర్ఘములై నిదాఘ వా,సరములు సర్వజీవుల కసహ్యములయ్యెను దారుణంబులై.

ఆది 8-280

2. భరింప శక్యముగానిది.

క. తామును నన్నయు నయ్యా,స్థానమ్మునుండి పవనతనయుఁ డసహ్యం,బైన మనోవల్లభ యవ,మానము సింహబలుని మద జృంభణమున్.

విరా. 2-132

క. చింతించు నతనితో భూ,కాంతుం డిట్లనియె మఱియు గాఢత రాశా,క్రాంతత దుర్లభ ఫలమగు, టింత యసహ్యమగునయ్య యెడఁద మునీంద్రా.

శాంతి. 3-159

సీ. విను తొల్లి ధర్మవర్తనము లసహ్యంబు,లైన దానవులు మహాగ్రహమున, నరులయం దెలసిన నరవర వారలు దర్పరోగముల నధర్మవృత్తిఁ, దగిలినఁ గలఁగె వేదములును...

శాంతి. 5-496

అసాక్షిక భోజనము సం. వి. సమ. న.

పంక్తిని రెండవవాఁడు లేకుండ భోజనము చేయుట, ఒక్కఁడే కూర్చుండి తినుట.

వ. ఆత్మార్థంబుగా నన్నపాకంబును నసాత్త్విక భోజనంబును వృథా పశుఘాతంబును బాప హేతువుల్లు. అర. 1-81

అసాధనము సం. వి. అ. న.

సాధనము కానిది, సాధించుటకుఁ గారణముకానిది.

ఆ. కయ్యమునకు యెపుడుఁ గాలు ద్రవ్వెదు కార్యగతికిఁ జొరవు నీతియుతులు సమర,హత మసాధనముగ నాడు దురర్థ సం,సిద్ధిఁ బొందు తెఱఁగు సేయునెడల. విరా, 4-207

ఇచ్చట పాఠాంతరమైన అధమ సాధనమే యుక్తము.

శ్లో. యుద్ధంతు పాపిష్ఠం వేదయన్తి పురావిదః. సం. భా. విరా. 49-2

అసాధుత్వము సం. వి. అ. న.

అసాధుభావము, మంచి నడత లేకుండుట.

తే. విప్రుఁ డేమిట దేవత్వ విభవమొందు, నేమికతమున సాధుత్వ మెసక మెసఁగు, వ్రతని కెద్ది యసాధుత్వ మావహించు, మానుషుం డగు నెద్దాన మహితమూర్తి. శాంతి. 5-566

అసాధువు సం. విణ. (ఉ. ఊ, ద్వి. ఉ.)

1. సాధువుగాని వాఁడు, మంచి నడత లేనివాఁడు. చెడ్డవాఁడు.

చ. ...జనం బసాధు నాఁజనుఁ బరివాదశీలమున. శాంతి. 5-567

2. తన్నంత తానుగాని సదుపదేశము వలనఁగాని ధర్మము తెలిసికొనని వాఁడు.

సీ. తమ యంత నెఱుఁగరు ధర్మంబు సదుపదేశముననను గాన రసాధుజనులు. అను. 5-425, 426

అసాధ్యము సం. విణ. (అ. ఆ. అ.)

సాధ్యముగానిది, అశక్యము.

మ. ...మాధవుఁ డా దిక్కులె పాండవేయుల కసాధ్యం బెద్దియుం గల్గునే. ఉద్యో. 1-240

అసాధ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

సాధ్యము గానివాఁడు, శక్యము గానివాఁడు.

చ. అన్నదమ్ములును బొందిన నేరి కసాధ్యులట్లుగా కెరవయి నిల్చినం
గెలని కెల్లిదమై పటివోదు రెంతయున్. ఉద్యో. 2-88

అసారము సం. విణ. (అ. ఆ. అ.)

1. సారములేనిది, మంచిదికానిది.

క. ఈ రెంటియందు నరసి య,సారం బిది గాఢసార సహితంబిది నా,
నేరవలయు. ఉద్యో. 1-357

2. చేవలేనిది, దుర్బలము.

క. అరయఁ గదళీ గర్భా,సారము సంసారము. శాంతి. 5-580

అసింహము సం. విణ. (అ. ఈ. అ.)

సింహములులేనిది.

మ. ధృతరాష్ట్రేంద్రుఁడు మ బుత్త్రులున్ వనము గుంతీనందనుల్ సింహ
ముల్, మది నూహింప నసింహమైన వనముల్ మర్దింతు రెందున్
వనా,వృత వృత్తంబులుగాని సింహములకున్ వేగంబ చేటొందుఁ
గా,న తగం బొందుట కార్య మీ యుభయము న్సంతుష్టిమై
నున్కికిన్. ఉద్యో. 1-358

అసి సం. వి. ఇ. పుం.

1. ఖడ్గము, కత్తి.

ఆ. ...అసిముద్గరా,ద్యాయుధములుఁ గూడ నతఁడు గట్టె.
విరా. 1-172

ఉ. వచ్చినఁ దత్పదాంబురుహ వందనపూర్వము గాఁగఁ బద్మజుం,
డిచ్చెఁ గృపాణ మవ్విభుఁడు... అటు లయ్యసిఁ గైకొని మేను
పెంచుచున్, శాంతి. 3-446

2. విష్ణుని పేరు, దండనీతియైన విష్ణునకుఁ బేరు.

సీ. ...దురాసదుఁ డసి సత్యగుండు నిత్యగుఁడు శాస్త,... సంగుప్త
మంత్ర మనఁగఁ -తే- బరఁగు పేళుల నొప్పె యధ్వరమయాత్ముఁ,
డైన విష్ణుండు దండమై యావహిల్లు, శాంతి. 8-110

3. ఖడ్గముయొక్క యెనిమిది పేరులలో ఒకటి. శాంతి. 3-449

అసితపక్షము సం. వి. అ. పుం.

కృష్ణపక్షము.

వ. వారణావతంబును... నవసుధా ధౌత సౌధ సుధాకర నికర ప్రభాపటల ప్రధ్వంసిత్తాసితపక్ష దోషం బనియును... ఆది.6-182

అసితపథుఁడు సం. వి. అ. పుం.

అగ్ని.

మాలిని అసితపథుఁడు విప్రుండై ... డాయవచ్చెన్ వసునిభులగు వారిన్ వాసవిన్ వాసుదేవున్. ఆది. 8-234

అసితము సం. విశే. (అ. ఆ. అ.)

నల్లనిది, తెల్లనిది కానిది

ఉ. ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మన విడ్చి వెండ్రుకల్, దా వలచేఁత బూని యసితచ్ఛవిఁ బొల్చు మహాభుజంగమో, నా విలసిల్లి వ్రేఁగ. ఉద్యో. 3-114

వ. సితాసితంబులగు మూషికంబు లమ్మహీరుహంబు మూలంబు నలుకుచుండ. స్త్రీ 1-47, అను. 1-104

అసితుఁడు సం. వి. అ. పుం.

ఒకముని. జనమేజయుని సర్పయాగంబున సదస్యుఁడు గానున్న వాఁడు. ఆది. 2-210

అసిద్ధత సం. వి. ఆ. స్త్రీ.

నిష్ఫలత్వము.

తే. పెద్దకాలంబు యత్న సంపీడ నొంది, నెల్లఁజేసిన పనియుక్క పొల్ల పగతు,చే నసిద్ధతఁ బొందుట వీన నొకటఁ,గా ర్యపాందు రత్యంబులు గలుగు ననఘ. అను. 4-386

అసిద్ధి సం. వి. ఇ. స్త్రీ.

సిద్ధింపమి, సంప్రాప్తిలేమి, అప్రాప్తి.

ఉ. కావున సిద్ధ్యసిద్ధుల వికారముఁ బొందక ద్రోహమెయ్యెడ, న్వావిరిఁ జేయ కేలు భువనంబు.

శాంతి. 1-150, శాంతి. 4-979, శాంతి. 5-223

అసిధారావ్రతము సం. వి. అ. న.

1. కత్తివాతి మీఁద శయనించుటవలె దుష్కరమగు వ్రతము- ఎలజవ్వనితో యువకుఁడు కలసిమెలసి యుండియు దానితోడ రతిని సలుపకుండుట.

2. అసిధారతోఁ జేసెడు వ్రతము. దంపతు లిర్వురు ఏక శయనమునఁ బరుండి వారి నడుమ కత్తి పెట్టుకొని బ్రహ్మచర్యమును జరుపుట.

3. అసిధారావ్రతము వంటి దుష్కర కార్యము.

క. జనవర యసిధారా వ్రత, మనఁ దగియెడు ధారణా నియతి పను పడు నెవ్వని చిత్తంబున నాయ్యాగ నిరూఢున కరిదియైన కార్యము గలదే, శాంతి. 5-598

అసిపట్టిక సం. వి. ఆ. స్త్రీ.

ఖడ్గము, కత్తి.

వ. ...రుధిరానులేపనంబున నాభీలంబగు నసిపట్టిక ఘోరాకారయైన రాక్షసి పగతుర గిటడంగించుటకుఁ దనకుం దోడు -వచ్చిన తెఱంగున మెఱయ. సౌప్తి. 1-177

అసిపత్రవనము సం. వి. అ. న.

నరక విశేషము.

(ఇందలి చెట్లయాకులు కత్తులవలె నుండును, ఇందలి జలములు సలసల గ్రాగిన నూనియవలెఁ దెరలుచుండును. ఇది వాడియైన మొనలు దేలిన యినుప మేకులతో దుస్స్పర్శమై యుండును. స్వర్గ. 1-18

అసిపుత్రిక సం. వి. ఆ. స్త్రీ.

చిన్నకత్తి.

చ. ...శిబి తత్క్షణంబ యసి పుత్రిక నాత్మశరీర కర్తనం, బనఘుఁడు సేసి చేసి తన యంగములంగల మాంస మెల్లఁ బెట్టెను. అర. 3-235

అసిలోముఁడు సం. వి. అ. పుం.

దనువు కశ్యపుల కొడుకు. ఆది. 3-63

అసుదు దే. వి.

అసదునకుఁ బాఠాంతరముగా నీయఁబడిన పదము. చూ. అసదు.
శల్య. 1-91, శల్య. 2-248, శాంతి. 2-413, విరా. 4-26.

అసుర సం. వి. అ. పుం.

(ఈ పదము సంస్కృత సమాసాంతమున నుండదు)

అసురుఁడు, రాక్షసుఁడు.

క. కీచకుఁడు వ్రేటువడి తన, నీచపు దెస యొరు లెఱుంగనేరక యుండన్, లేచి వెనుకఁ జని విస్మయ, గోచరుఁడై యసుర కతనఁ గుందితుఁ డయ్యెన్. విరా. 2-130, భీష్మ. 3-86.

తే. ...అరువది వేలు దివ్యాబ్దములును మహాతపం బొనరించె నీ యసుర.

శాంతి. 5-425, శాంతి. 6-479, ఆది.6-252, ఆది. 6-294, 295.

అసురుఁడు సం. వి. అ. పుం.

రాక్షసుఁడు.

ఉ. ...మహాసురప్రతతి దర్ప మడంచి ప్రియం బొనర్చి యాఖండలుఁ డున్న గద్దియ సగంబున నుండె. విరా. 1-85.

అసువులు సం. వి. ఉ. పుం. బహు

ప్రాణములు, ఉసులు.

క. శాతఘనశరము వే కొని, యా తల వెడలంగనేసి యసువులఁ బాపెన్. విరా. 5-77, శాంతి. 3-377.

అసూయ సం. వి. ఆ. స్త్రీ.

1. ఇతరుల గుణములయందు దోషము నారోపించుట, ఓర్వలేని తనము. (మృత్యుదేవత బ్రహ్మదేవునితో) వ. లోభంబును గ్రోధంబును నీర్ష్యయు ననూయయు జంతువుల శరీరంబుల వికృతిం బొందింప వలయు ననవుడు నతం డట్ల యయ్యెడు మదియునుంగాక.

ద్రోణ. 2-175.

(ధర్మజు శపింపఁ బూనిన గాంధారితో వ్యాసుఁడు) సీ ...పాండ
వాగ్రజుపై నల్క మానుము... -ఆ- ...ధర్మపరుల కాఁగ
వలయుఁ బాండుతనూజు లసూయలేని బుద్ధిఁ జూడు మెట్లు.
స్త్రీ. 1-151

2. క్రోధము, కోపము.

ఉ. మ్రొక్కెద వాసుదేవునకు మోడ్చెద చేతులు సవ్యసాచికిం,
దక్కటి మిత్త్రబాంధవ హితప్రియ మంత్రి వయస్య కోటికిన్,
ప్రక్కుచు విన్నవించెద నసూయలు దక్కఁ యనుజ్ఞ సేయుఁడీ,
యిక్కరుణాకరున్ శరణ మే నిదె వేఁడెదఁ గ్రోధశాంతికిన్.
ఉద్యో. 1-302

3 ద్వేషము.

(యుద్ధానంతరము దుఃఖించుచున్న ధర్మజుతో భీముఁడు)

చ. అడలున రాజధర్మములయందు జనించె నసూయ నీకు నిప్పుడు
ముమ నిస్పృహుండవయి పోవఁగఁగన్న గులంబువారు నిప్పుడమి
నృపాలురున్ బ్రదికిపోదురు నెమ్మది నట్టులైన నే, ముదుగుదు
మస్త్ర జీవన సముద్ధతిఁ జొత్తుము భైక్ష వృత్తికిన్. శాంతి. 1-62

అసృక్కు సం. వి. జ్. న.

రక్తము, నెత్తురు,

నవాసృగ్రక్త నేత్రుల్. ఆది. 2-213, అర. 4-65

అసేవ్యము సం. విణ. (అ. ఆ. అ.)

1 ఫలపుష్పచ్ఛాయాదులచే ననుభవింపఁ దగనిది, అనుభవింపఁ దగనిది,
సేవింపఁదగనిది.

మ. వలలుం డెక్కడఁ జూచె నొండెడ నసేవ్యత్మాజముల్ పుట్టవే,
ఫలితంబై వరశాఖ లొప్పఁగ ననల్ప ప్రీతి సంధించుచున్, విలస
చ్ఛాయ సుపాశ్రితప్ర తతికిన్ విశ్రాంతి గావింపఁగాఁ, గల యీ
భూజము వంటకట్టియలకై ఖండింపఁగా నేటికిన్. విరా. 2-186

2. ఆచరింపఁదగనిది.

క. ఏఁయుఁ దలఁప నసేవ్యము, గా దాశ్రమ సమితిలోనఁ గావున

శుచులై, యే దాన నున్న సంసారోదధి యా దరికిఁ బోవ నోపు
దురు బుధుల్. శాంతి. 5-340

అసౌఖ్యము సం. వి. అ. న.

సౌఖ్యముగానిది, కష్టము, కష్టమైనది.

చ. ...అసౌఖ్యపుఁ జోటని సమ్మతించితిన్. అను. 2-481

అసౌమ్యము సం. విశే. (అ. ఈ. అ.)

ఒప్పిదముగానిది, తిన్ననైనది కానిది, మనోజ్ఞము కానిది.

క. సౌమ్యాసౌమ్య బలులు విను, సౌమ్యాసౌమ్య ప్రకార జన
కృత్యంబుల్, సౌమ్యనృపోత్తమ యయ్యెఁ, గామ్యముఁ దత్త
త్ప్రపూజ్య కరణిం జేయున్. అను. 4-31

అసౌమ్యుఁడు సం. వి. అ. పుం.

అయోగ్యుఁడు.

క సౌమ్యు లసౌమ్యుల భంగి న,సౌమ్యులు సౌమ్యుల విధమున జన
వర చిత్తాగమ్యతఁ దోఁతురు వారిని, సమ్యఙ్నిశ్చయతఁ గాంచు
చందము సెపుమా. శాంతి. 3-52

అస్ఖలము సం. విశే. (అ. ఆ. అ.)

తొలఁగనిది, స్థిరమైనది.

సీ. ...ఉంచవృత్తి మహీసురోత్తముం, డస్ఖలనియముండు...
శాంతి. 6-610

అస్ఖలిత సం. విశే. ఆ. స్త్రీ.

సీ. (ధర్మరాజు) నిత్యసత్యవ్రతంబుగా సత్యంబు పాలించు నిష్ఠ యస్ఖ
లితగా నెఱపె నితఁడె. శాంతి. 1-357

అస్ఖలితము సం. విశే. (అ. ఆ. అ.)

1. చలింపనిది, స్థిరమైనది.

చ. (దుశ్శాసనుఁడు దుర్యోధనునితో) వలవదు రోయఁ బాండవుల
వారొక యూఱట లేని త్రిమ్మటన్, బలమఱి వన్యసత్త్వముల
పాల్పడి చచ్చినచోటఁ బూరియు, నొమ్మెలవదె యింతకింకిట మనో
ముద మస్ఖలితంబుగాఁగ విచ్చలవిడి రాజ్యలక్ష్మిఁ దగు చంద

మునం గొనియాడు మున్నతిన్. విరా. 3-95

2. చ్యుతిలేనిది.

ఉ. ...నిష్పంద నిరంజనాస్ఖలిత శాశ్వత నిర్మల వైభవా. ద్రోణ. 4-335

3. ప్రమాదములేనిది, ఏమఱుపాటు లేనిది.

సీ. ...భవత్సతియుఁ బవిత్ర యస్ఖలిత చరిత... అను. 1-80

4. విడువనిది.

క. ఫలమూలౌషధి శాకంబులుఁ బశుమృగ తతులు భక్ష్యములుగా భూతంబుల కఱుఁడు సేసె నవి యస్ఖలితంబుగ ప్రోయు ప్రకృతు లఁ గాదనవశమే.(అస్ఖలితంబుగ = మానక, విడువక) అర. 5-54

అ_స్తమయము సం. వి. అ. పుం.

(సూర్యాదులు) అ_స్తమించుట, క్రుంకుట, కనఁబడకుండుట.

క. అ_స్తమయమునకు మును రిపు, మ_స్తకముం దునుమవలయు మన కిది సాలన్, దు_స్తరము నగు న_స్త్రవ్య_స్తం బగునేని నాకు వగవు గదిరెడున్. ద్రోణ, 2-308, ఉద్యో. 3-147

అస్తమించు స. అ. క్రి.

1. క్రుంకు.

క. ఇనుఁ డ_స్తమింపకుండఁగ, మును సైంధవుఁ జంపువాఁడ. ద్రోణ. 2-352

సీ. ...ఇంక నొక్కించుక, ప్రొద్దాఁగి పెనఁగినఁ బ్రొద్దు దాను, న_స్తమించెడును నీ యట్టి జోదునకు... ద్రోణ. 4-291

ఆ. అధిప భీష్మభానుఁ డ_స్తమించె... భీష్మ, 1-47

2. మరణించు.

వ. అతం డ_స్తమించిన ధాత్రి య_స్తమిత సుధాగభ_స్తి యగు రాత్రియుం బోలె నగు.... శాంతి. 2-15

వ అట్టి వ్యుషితాశ్వుండు కాక్షీవతియైన భద్రయను తన భార్య యందు ననవరత కామాసక్తిం జేసి యక్ష్మరుజాక్రాంతుండయి య_స్తమించిన. ఆది 5-80

అస్తమితము సం. విణ. (అ. ఆ. అ.)

అస్తమించినది.

వ. ఆతం డస్తమించిన ధాత్రి యస్తమిత సుధాగభస్తియగు రాత్రియుం బోలె నగు. శాంతి. 2-15

అస్తమితుఁడు సం. వి. అ. పుం.

అస్తమించినవాఁడు.

తే. ధర్మచే నస్తమితుఁ డగుఁ దపనుఁ డమ్మ,హాత్మునకు సత్యమాధార మండ్రు బుధులు. అర. 7-423

అస్తము సం. విణ. (అ. ఆ. అ.)

క్షిప్తము, ద్రోయఁబడినది, నశించినది.

క. అన విని తెలిసి విడిచె న,ర్జునకుఁడు భుజగము నపాస్తరోషుండగుచున్ ఆను. 1-40

వి. అ. పుం.

(సూర్యాదులు) అస్తమించు కొండ.

క. అస్తశిఖరికి జేరెం, దోయజ మిత్రుఁడు. భీష్మ. 2-252

అస్తవ్యస్తము సం. విణ. (అ. ఆ. అ.)

తాఱుమాఱైనది, వ్యత్యస్తము.

క. అస్తమయమునకు ముని రిపు, మస్తకముం దునుమవలయు మన కిది సాలన్, దుస్తరమును నగు నస్త,వ్యస్తంబగు నేని నాకు వగవు గదిరెడున్. ద్రోణ. 2-303

వ. కొందఱు నెఱయ మేల్కనని భ్రమను భయంబునను బాదంబులు గుదివడఁ బాఱలేక నెల వెడలిన యెలుంగుల నస్తవ్యస్తపు మాట లాడ. సౌప్తి. 1-197

అస్తాద్రి విం. వి. ఇ. పుం.

అస్తమయ పర్వతము (శ్లే అస్తగిరి మొ)

క. దర్పోజ్జ్వలుఁడౌ భీష్ముఁ డ,హర్పతి యస్తాద్రి సేరునట్లునఁ బడి యెన్. భీష్మ. 3-412

అస్తికుఁడు సం. వి. అ. పుం.

ఆస్తీకుఁడు, జరత్కారుని కొడుకు. చూ, అస్తీకుఁడు.

వ. అయ్యుధిష్ఠిరానుజ పుత్త్ర పౌత్త్రుఁ డత్తెఱంగున భుజంగంబుల యాపద దీర్చిన యస్తీకు నభ్యర్చనంబున నత్యంత సంతుష్టునిం జేసి... స్వర్గ. 79

అస్తోకము సం. విణ. (అ. ఆ. అ.)

అల్పముకానిది, అధికము.

శా. దుర్వారోద్యమ బాహు విక్రమ రసాస్తోక ప్రతాప స్ఫుర, ద్గర్వాంధ ప్రతివీర నిర్మథన విద్యాపారగుల్ మత్పతుల్.
విరా. 2-55, శాంతి. 6-558

అస్త్రగురుఁడు సం. వి. ఉ. పుం.

ద్రోణాచార్యుఁడు.

తే. అందఱ కన్ని రూపులై మహారణ మొనరించె నస్త్రగురుఁడు.
భీష్మ. 3-245

అస్త్రము సం. వి. అ. న.

1. బాణము.

మ. అనుచుండం ద్రిదశేంద్రసూనుఁడు రయం బత్యంతఘోరముగా, ఘనశాతోజ్జ్వల దుర్నివార విలస త్కాండంబులన్ ద్రోణు వా,హన సూత ధ్వజదేహముల్ వొదివె నిట్లస్త్రాళి నిమగ్నుఁ జే,సిన హాహా నినదంబు లొక్క మొగిఁ బేర్చెన్ సర్వసైన్యంబులన్. విరా 5-137

క. కనుఁగొని శిఖండి వెస మా,ర్కొని భీష్ముని నేసె మూఁడు క్రూరాస్త్రములన్. భీష్మ. 3-320

2. మంత్రచోదితమైన బాణము.

శా. ...అప్పార్థుఁ డా,గ్నేయాస్త్రం బరిఁబోసి దారుణ మహాగ్ని జ్వాలికల్. కర్ణ. 3-337, కర్ణ. 3-289, కర్ణ. 2-46, ద్రోణ. 5-402

3. ఆయుధము.

ఆ. అస్త్రదర్పనాగ శాఖల క్షత్రియ వైశ్య శూద్ర వివిధ వర్ణజనుల

కలకలంబు. అది. 6-7

తే. వీఁడె కృతహస్తుఁ డఖిలాస్త్ర విద్యలందు, వీఁడె యగ్రగణ్యుఁడు ధర్మవిదులలోన, వీఁడె భరతవంశం బెల్ల వెలుఁగఁ గుంతి, కడుపు చల్లగాఁ బుట్టిన ఘనభుజుండు.

వ. ...'దాఖడ్గాది వివిధాయుధ దక్షతం జూపి యర్జునుండు.
అది. 6-18, 27

అస్త్రవిద్య సం. వి. ఆ. స్త్రీ.

1. విలువిద్య, అస్త్ర ప్రయోగోపసంహారములను దెలుపు శాస్త్రము.

శా. జామదగ్న్యకలిత శ్రేష్ఠాస్త్ర విద్యాఢ్యుఁ డీ, రాధేయుఁడు.
విరా. 5-11

క. .. నిన్నున్, వాడిఁ మగఁ డనుట యుడుపుదు, వేఁడిమి సొంపె సఁగ నస్త్రవిద్య మెఱయుదున్. భీష్మ. 3-325

2. ఆయుధ విద్య.

తే. వీఁడె కృతహస్తుఁ డఖిలాస్త్ర విద్యలందు. అది. 6-18

అస్త్రీలోలుఁడు సం. విశ. అ. పుం.

స్త్రీలకు వశముగానివాఁడు.

మ. ...అశఠుఁ డస్త్రీలోలుఁ డక్రోధనుం, డరి నొవ్వంగొనఁ డన్యాగ్రక్షగను రా అత్యంత దీప్తుం డగున్. శాంతి. 2-296

అస్థి సం. వి. ఇ. న.

ఎముక.

వ యుధిష్ఠిరాను జాతి నిష్ఠుర భల్లభజ్యమాన బలవదరాతి ఖరాస్థి నిస్వనంబులను. విరా 5-60

తే. రక్తమాంస మేదోస్థి మస్తిష్క మయతఁ జూడ. ద్రోణ, 3-158

అస్థిబంధము సం. వి. అ. పుం.

కీలు.

సీ ...రవిసుతు రథ్యసారథుల నొంచి, వర్మమంతయుఁ ద్రుంచివైచి మర్మాస్థి బంధములు భేదించి విక్రమము నెఱపి. విరా. 5-66

అస్థిమాల సం. వి. ఆ. స్త్రీ.

ఎముకలదండ.

శ్లో. కిమస్థిమాలాం కిము కౌస్తుభం వా, పరిష్క్రియాయాం బహు మన్యసే త్వమ్, కిం కాలకూటః కిము వా యశోదా_స్తన్యం తవ స్వాదు వద ప్రభో మే" యని నీవు తొల్లి రచించిన పద్యంబు గాఢాదరంబున నవధరించి. (చూ. కిమ్) విరా. 1-11

అస్థిమాలిక సం. వి. ఆ. స్త్రీ.

ఎముకలదండ.

క. ఆ స్తికచేత స్సహితా, కౌస్తుభ రత్నాస్థి మాలికా శబలిత వక్షస్థల. ద్రోణ. 4-336

అస్థిర సం. విశే. ఆ. స్త్రీ.

చంచలమైనది, స్థిరముకానిది.

సీ. ...అక్షరక్షర భేద, మీవు సెప్పితి బుద్ధి యెంతయేని నస్థిర గాన యయ్యవబోధమను మానె. శాంతి. 6-85

అస్థిరత సం. వి. ఆ. స్త్రీ.

అశాశ్వతము.

ఆ. భావములు నిజస్వభావంబునన తోఁచు, నడఁగు నట్లుగాన యస్థిరతకు, నెలవు లని యెఱుంగ నేర్చిన భావంబు, లందుఁ దగులు నెట్లు డెంద మనఘ. శాంతి. 4-375

అస్థిరత్వము సం. వి. అ. న.

అశాశ్వతము.

సీ. భూతాస్థిరత్వంబు బుద్ధిగానమి లోభ మనఘ జనించుఁ గాంచిన నడంగు. శాంతి. 3-421

తే. అర్థముల యనిత్యత యెఱిఁగినఁ గలదె వికృతి. శాంతి. 5-398, శాంతి. 5-347

అస్థిరము సం. విశే. (అ. ఆ. అ.)

1. అశాశ్వతము

క. తునిఁ బోయి క్రూర కర్మాశ్రపదమగు తెఱఁగునకుఁ జొచ్చు

బంధుల గురులన్, వెదకి వధియించు సౌఖ్యం, బది యేటికి నార్య
నింద్య మస్థిర మరయన్. ఉద్యో 1-332

తే అర్థవంతుఁడై భోగంబు లనుభవించుచున్న యప్పుడ యిది యిట్టు
లుండనేర, దస్థిరమ తాను లోనగా నని యెఱుఁగు, నతఁడు
వగఁ బొందఁ డేది యెట్లైన నధిప. శాంతి, 3-27, శాంతి. 4-316

2 చంచలము, నిలుకడలేనిది.

తే అస్థిరేంద్రియ సలిలమయంబుఁ గామ, రోష దారుణ గ్రాహదూషి
తంబు, నైన సంసారసాగర మతులధైర్య పోతపాత్రిక నిస్తరిం
పుము కుమార. శాంతి. 6-228

అస్థిసారము సం. వి. అ. న.

ఎముకలలో నుండు చమురు పదార్థము, మజ్జ. మూలగ. (దీని నుండియే శుక్రము జనించును.)

సూ. ఆ. నిఘంటువున అస్థిసారమునకు అస్థికృత్తు అనియు అస్థికృత్తునకు మజ్జ, మూలగ అనియు నున్నది. అస్థికృత్తు మేదస్సుగాని మజ్జ కాదు.

శ్లో. రసాద్రక్తం తతో మాంసం మాంసా న్మేద స్తతోఽస్థి చ,
అస్థ్నో మజ్జా తత శ్శుక్రం శుక్రా ద్గర్భః ప్రజాయతే.
అష్టాంగహృదయము-శరీర-3 అధ్యా. 62, 63 శ్లో.

వ. మొక్కలు వోయిన నస్థిసారంబులగు నశ్వశరీరంబులు గోసి పాలు
వైచి- భీష్మ. 2-71

[ఇక్కడ అస్థిసారము=ఎముకల యొక్క చేవ (మజ్జ) యని యర్థము మజ్జ అఱిపోయిన ఎముకలు నిస్సారములగును. మజ్జ ఎంత ఎక్కువగా నున్న ఎముక లంత పటిష్ఠముగా నుండును. వ్యవ:- ఎముకలలో సున్నము లేకుండ తన్నెదను.]

అస్థిభూతము సం. వి. అ. న.

ఎముకల చేనైనది. (ఎముకలు మాత్రము మిగిలినది)

వ. సంయాతి యప్పుడా పుట్టయొద్దకు వచ్చి యందుఁ దపఃక్లేశత్వ

గస్థిభూత శరీరు నతివృద్ధు భార్గవుం గని నమస్కరించి.
ఆర 3-180

అస్థైర్యము సం. వి. అ. న.

అస్థిరత్వము.

మ. ...అర్కేందు భూ,జల తేజః పవనాంబరంబులకు నస్థైర్యంబు గాకుంట ని,శ్చల శక్తి స్థితి నిగి. ఆర. 5-225

అస్పందము సం. విణ. (అ. ఆ. అ.)

చలింపనిది, నిశ్చలము.

ఆ, అస్పందబోధఘను ముకుందుఁ దలఁతు. శాంతి. 2-49

అస్పందితము సం. విణ. (అ. ఆ. అ.)

తొలఁగనిది, చలింపనిది.

ఉ. ...నన్నుఁ బతివ్రతాగుణా,స్పందిత వర్తనం బరమసాధ్వి ననిందిత శీలఁ గీచకుం, డెందును నెట్టి యంగనల నెవ్వరుఁ జేయని యట్లు, సేయఁగా... విరా. 2-142

అస్పందితుఁడు సం. విణ. అ. పుం.

క. అతి దృఢీకృత శిలా స్పందితుఁ డగుము. శాంతి. 5-17

అస్పర్శనము సం. విణ. (అ. ఆ. అ.)

తాఁకకుండుట.

క. భూతంబుల దర్శింపమి, భూతాస్పర్శనము భూతములయెడ సంభా,షాతరలత నొందమి సూ,రేతెరువు విమోహసుఖ గరిష్ఠత వడయన్. శాంతి 6-314

అస్పష్టము సం. విణ. (అ. ఆ. అ.)

స్పష్టముగానిది.

వ. విషమ కావ్యంబునుండోలె నస్పష్టాలంకారంబును. విరా. 2-325

అస్ఫీతము సం. విణ. (అ. ఆ. అ.)

అల్పము.

ఉ. .. అ,స్ఫీతము లైన భారవహ జీవనముల్ దలపం గనిష్ఠముల్. ఉద్యో. 2-71

అస్ఫురత్ సం. శ[త.

కాంతి విహీనమగుచున్న, అస్పష్టమగుచున్న

చ. ....వచ్చి చొచ్చి ర.జ్జనము:లునుం బరితీతు:డు సామజపట్టన-
మస్ఫురద్గతిన్. మహా. 21

(ఇది తెను:గున సమాసపూర్వ పదముగానే వాడ:బడును.)

అస్మత్ సం. స.

(ఇది తెలు:గున సమాసపూర్వపదముగనే యుపయుక్తము.)

1. నా యొక్క.

క. నను: గుచ్చితంపు:బనులకు:, బనుపక యెంగిలికి లోనుపఱుపక తగు-
మ.న్ననతోడి నరయు వారల, కనురాగము నెఱపి నడతు రస్మ-
త్ప్రతులున్. విరా. 1-329

2 మా యొక్క.

([బాహ్మణులు పాండవులతో)

వ. అస్మత్పోషణోపాయ చింత సేయ వలదు. వన్యమూల ఫలంబుల
నేమ తెచ్చికొని యుపయోగించు:చు జపహోమాది పుణ్య[క్రియల
మీకుం [బియంబు సేయుచు నుండెదము. ఆర. 1-17

3. మనయొక్క

శా. ...అస్మత్సేనపై వీ:డె వ:చ్చెం గుంతీసుత మధ్యముండు సమరస్థే-
మాభిరామాకృతిన్. విరా. 4-95

అస్మదీయము సం. విణ. (అ. ఆ. అ.)

1. నాది, నా సంబంధమైనది.

తే. ...అస్మదీయ [పణామంబు నాదరించి, తుష్టి దీవించి కరుణార్ద్ర-
దృష్టి: జూచి, యెలమి యిట్లని యానతి యిచ్చె నాకు.
విరా. 1-10

క. అనిన విని బూరు విట్లను, ననిలుని బల మస్మదీయమైన బలముతో,
నెన గాదేర్పడ విను, పదునెనిమిది యగు నంశమునకు నెనయ దర
యఁగన్. శాంతి. 3-385

2. మా సంబంధమైనది.

క. నా చిత్తము శాస్త్రకులకు, గోచరమే యస్మదీయ కులజన సంశీ, లాచార మహిమ యట్టిది,యే చెప్పకు తద్విధాతిహీనవచనముల్ విరా. 1-327

3. మన సంబంధమైనది.

ఉ. ఈతనితోడి కయ్యమున కియ్యకొనం దగువార లస్మదీ,యాతత సేనలోఁ గలుగు టారయ సంశయము. విరా. 1-96

అస్మాదృశుఁడు సం. విణ. (అ. ఈ. అ.)

నావంటివాఁడు, మా వంటివాఁడు.

సీ. అస్మాదృశులకు ధర్మానుబంధుల కిట్టి క్రోధంబుదాల్చుట గుణమె చెపుమ. అర. 1-222

అస్మేరము సం. విణ. (అ. ఆ. అ.)

నిగూఢము, గంభీరము.

సంత తాస్మేరమతీ. అర. 6-1

అస్రగంధము సం. వి. అ. పుం.

నెత్తురుకంపు.

వ. ...పవనతనయుం డట్లు సని మహానస మందిరంబు పరిసరంబున శరీరప్రక్షాళనంబు సేసికొని యనులేపనంబున నస్రగంధం బుడిపి కొని. విరా. 3-2

"అసృగ్గంధము" అని కొన్ని ప్రతులు. సం.ము వారు "విస్రగంధము" పాఠాంతరముగా నిచ్చినారుగాని "అస్రగంధము" ఈయలేదు.

"రుధిరేఽసృగ్లోహి తాస్రరక్తక్షతజశోణితమ్" అని అమరము.

(అనులేపనే-చర్మము తెగిన మాత్రమునఁ బ్రవహించునది)

అస్రము సం. వి. అ. న.

నెత్తురు. చూ. అస్రగంధము.

అస్వతంత్రత సం. వి. ఆ. స్త్రీ.

అస్వాతంత్ర్యము, స్వాతంత్ర్యము లేమి.

సీ. ...మంత్రులుఁ బ్రేమపాత్రతరుణులు నస్వతంత్రతఁ జేయ...

శాంతి. 6-200

అస్వప్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

నిద్రపోనివాఁడు, పగటిపూట నిద్రపోనివాఁడు.

వ. సదోపవాసియు సదాబ్రహ్మచారియు నమాంసభోజియు విఘసాశనుండును నమృతాశియు నస్వప్నుండునుం గావలయుఁ దత్స్వరూపంబు లెట్టివంటేని-

సీ. దివసంబునందు నిదురవోని పుణ్యుఁ డస్వప్నుఁడు.

శాంతి. 4-867, 868

అస్వాతంత్ర్యము సం. వి అ. న.

స్వేచ్ఛ లేకపోవుట, పారతంత్ర్యము.

తే. పుత్రభావ మస్వాతంత్ర్యమునకు నెలవు. శాంతి. 5-267

అస్వాస్థ్యము సం. వి. అ. న.

వ్యాకులత, క్షోభము, సౌఖ్యము లేమి.

వ, ఆట్టివి దేవదేవుని దివ్యలీల లతండు కోపించిన భువనంబు లస్వాస్థ్యంబును బ్రసన్నుండైన సుఖిత్వంబును గను. సౌప్తి. 2-188

అస్వేదుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఒంటికిఁ జెమట పట్టనివాఁడు.

వ. శ్వేతద్వీపంబునం దనాహారులు, నింద్రియ వృత్తి రహితులు, నస్వేదులు, సుగంధి శ్వేతాంగులు నగు పురుషులం గాంచె.

శాంతి, 6-853

అహఃపతి సం. వి. ఇ. పుం.

సూర్యుఁడు.

క. ...అహఃపతి నా మీఁదఁ గృపాసంగతమగు తన చూడ్కి వోలయఁగా వత్సలుఁడై, శాంతి. 6-609

అహంకరణము సం. వి. అ. న.

అహంకారము, గర్వము.

చ. వెరవరిగాన వీఁడు కురువీరులకుం బొడసూపువాఁడె యచ్చెరు

వొక బ్రామానివేర నిటనేరఁగ వచ్చుచు నున్నవాఁ డహం,కరణము
కాని యొండొకటి గానఁడు. విరా. 4-91; శాంతి. 5-98

అహంకరించు సం. అ. క్రి.

అహంభావముతో నుండు, గర్వించు, దురభిమానమొందు.

సీ. పతులాత్మ నొఁడొక్క పడఁతులఁ గలసిన, నలుగ నెయ్యెడల
నహంకరింప. అర. 5-300

అహంకారము సం. వి. అ. పుం.

1. నేను అనెడి అభిమానము, గర్వము.

క. ఇది యేమి కంక నీవు,న్మదవృత్తిని శంకదక్కి నాగద్దియపైఁ, బవి
లంబుగఁ గూర్చుండితి, వదియునుగా కిపుడు డిగవహంకారమునన్
విరా. 5-318

క. కృష్ణ విజయులలో నొ,క్కని బోరిపుచ్చెదఁ జూడుం, డనుచు
జనున్ సూతుసుతుఁ డహంకారముతోన్. ద్రోణ. 5-287

2. మహత్తత్త్వము వలనఁబుట్టి పంచ తన్మాత్రలకుఁ గారణమైన తత్త్వ
భేదము (ఇది మహత్తు వలనఁ బుట్టెను. దీనివలన ఆకాశము పుట్టెను.)

క. చైతన్య శక్తిఁ బురుష స,మేతత్వ విశేషమున వహించుఁ బ్రకృతి
త,జ్జాతయగును బుద్ధి తదు,ద్భూత మహంకార మదియుఁ
బోరయుట జిత్తున్. శాంతి. 4-270

క. కలిగె విను మహంకారము, వలన నభము దానఁజేసి వాయువు
గ్రమ సం,కలిత జననములఁ దేజము, జలము నిలయుఁ దత్త
దాత్తజన్యత్వమునన్.

వ. బుద్ధికి మహత్తను తత్త్వ నిర్దేశనంబునుం గలిగియుండు.
శాంతి. 4-270, 271, 272

అహంకారి సం. విణ. (న్. జే. న్.)

అహంకారము గలవాఁడు.

క. ఆ రాజన్యు నెడ నహం,కారిత మమకారితయును గర్తవ్యముగా
దేరికి. శాంతి. 6-260

అహంకారిత సం. వి. ఆ. స్త్రీ.

అహంకార భావము. చూ. అహంకారి.

అహంకృతి సం. వి. ఇ. స్త్రీ.

1. అహంకారము.

చ. అకుటిలుఁ డార్య సమ్మతుఁ డహంకృతి దూరుఁడు గొంతి ముద్దు
సేయు కొడుకు. విరా. 1-98, శాంతి. 2-232

2. మదము, గర్వము.

(సుశర్మ దుర్యోధనునితో) ఉ. ...అతనిం (విరాటుని) జెఱుపం దఱి
యయ్యె ముట్టిస,ప్తాంగముఁ జూఱ దెచ్చెద న హంకృతి యెల్ల
నడంచి వచ్చెదన్. విరా. 3-119

అహంకృతి పురుషుఁడు సం. వి. అ. పుం.

అహంకారాభిమానియైన మహారుద్రుఁడు.

వ. ప్రళయ ప్రకారంబు వినుము రాత్రియగుటయు నవ్యక్తం బహం
కృతి పురుషు బోధించిన నతండు పండ్రెండు మూర్తులు గై కొని.
శాంతి. 6-88

అహంత సం. వి. ఆ. స్త్రీ.

అహంభావము.

క. త్వంతాహంతా నిరసన, శాంతాంతఃకరణ యోగిజన విజ్ఞేయా,
చింతా సాగరమగ్న, భ్రాంతజనాధ్యేయ వరమశక్తి విధేయా.
స్త్రీ 2-185

అహంయాతి సం. వి. ఇ. పుం.

ప్రాచీనుని మనుమఁడు సంయాతికి వరాంగికిఁ బుట్టినవాఁడు.
ఆది, 4-2

అహము సం. వి. స్. న.

దినము, రేయుంబవలు.

సీ. అధిప రజస్వల నంటుట కల్మష మాచరితస్నానయైన సతిఁ జతుర్థ
దినంబున దోషాసమయమునఁ జెందంగఁ దగు నంద్రు గొంద
ఱార్య, లేనవవాఁ డొంద నింతియు షష్ఠాహమునఁ బొంద మగ

వాఁసు బుట్టు, అను. 4-128

సీ. ...సప్తాహములలోన, నా పరీక్షితుఁడు నా యలుకఁజేసి, తక్షక
విషమున దగ్ధుఁ డయ్యెడు. ఆది. 2-180

పగలు.

ఉ. అతనిఁ గన్నులారఁగ నహర్నిశముం గనుఁగొంచునుండు వా,రే
తప మాచరించిరో యుపేంద్రుని నాశ్రితవత్సలున్. ఉద్యో.2-380

అహర్నిశము సం. వి. అ. న.

పగలును, రేయును, ఎల్లప్పుడు.

ఉ. అతనిఁ గన్నులార నహర్నిశముం గనుఁగొంచునుండువా,రే తప
మాచరించిరో యుపేంద్రుని నాశ్రితవత్సలున్... ఉద్యో. 2-380

అహర్పతి సం. వి. ఇ. పుం.

సూర్యుఁడు.

క. దర్పోజ్జ్వలుఁ డా భీష్ముఁ డ,హర్పతి యస్త్రాద్రి సేరునట్లుగఁ బడి
యెన్ భీష్మ. 3-412

అహల్య సం. వి. ఆ. స్త్రీ.

గౌతమ మహర్షి భార్య.

సీ. అహల్యకై యింద్రుండు, గౌతము డలిగిన గాసిఁబడఁడె.
చూ॰ అనుబంధము. అను, 5-340

అహల్యాహ్రదము సం. వి. అ. పుం.

గౌతమ వనమునందలి యొకానొక తీర్థప్రదేశము.

ఇందు స్నానము చేసినవారు అశ్వమేధఫలంబుఁ బడయుదురు.
అర. 2-275

అహస్సు సం. వి. స్. న.

పగలు.

క. మితభోజియై వివిక్త, క్షితి సావిత్రీ జపంబుసేయు నది యహస్స్థి
తియు నిశాసీనత్వము, మతి నేమము కట్టులైన మాను నఘంబుల్.
శాంతి. 1-317

తే. అందు మూఁడేసి ఋతువుల కయన నామ,కంబులగు నుత్తరాఖ్య
మొకండు దక్షి,ణాభిదాన మొక్కటియు గుణాభిరామ, యవి యహ
స్సును రాత్రియు ననఁగ బరఁగు, శాంతి. 5-41

అహస్సుదినములు సం. వి. అ. పుం. న. బహు.

ఈ తీర్థములందు స్నానము చేసినవారు సూర్యలోకప్రాప్తు లగుదురు.
అర.2-268

అహహ దే. అవ్య.

అధిక్షేపమును. ఆశ్చర్యమును దెలుపును.

క. వీరెవ్వరయ్య ద్రుపద మ,హారాజులె యిట్లు కృపణులయి పట్టు
వడన్, వీరికి వలసెను యహహా మ,హారాజ్య మథాంధకార మది
వాసెనొకో. ఆది. 6-88

అహార్యము సం. విణ. (అ. ఆ. అ.)

హరింపఁదగనిది, హరింప శక్యము గానిది.

బలారికైనను నహార్యంబు. అర. 1-287

(అవార్యము అని ఆనందపాఠము)

అహి సం. వి. ఇ. పుం.

1. పాము.

క. భూనాయకుఁడు మరలి పటుకో,పాయత్తతఁ ద్రొక్కఁబడ్డ
యహిగతిఁ గవిసెన్. విరా. 5-208, కర్ణ. 2-45

2. నాగజాతివాఁడు.

శా. దేవా యేను సమస్త దేవ పితృ దైతేయాహి గంధర్వ రక్షో
విద్యాధర యక్షజాతులకు నక్షోభ్యుండఁగా. అర. 6-280

అహింస సం. వి. ఆ. (స్త్రీ).

1. హింససేయమి, హింసలేమి.

(సంజయుఁడు ధర్మరాజుతో) ఉ. నీ విభవం బహింసయు ననింద్య
చరిత్రమ కాక యన్యమే.

ఉద్యో. 1-328, శాంతి. 1-111, కర్ణ. 3-78

2. సర్వభూతములకును మనోవాక్కాయ కర్మముల ద్రోహము తలంప కుండుట, శమము దమము హృదయమునకు నెప్పుడు నలవడఁజేయుట

అ. విను మహింస శమదమములు హృదయంబున నెప్పు నలవడంగఁ జేత యండ్రు బుధులు. శాంతి. 5-511, శాంతి. 3-412

అహింసకత్వము సం. వి. అ. న.

హింస సేయకుండుట.

ఆ. ...ప్రజల వలనఁ గరుణ, గలిగి వారిఁ గీడు గదురకయుండంగఁ, గావు పతి కహింసకత్వ మనఘ. శాంతి. 5-299

అహింసకుఁడు సం. వి. (అ. సికా. అ.)

హింసచేయకుండువాఁడు.

తే. అన్న రేంద్రుం డహింసకుం డగుటఁజేసి, పశువిశసనంబు లేకుండఁ బరమ నిష్ఠ, నాతఁ డారణ్యకోద్గీతమైన వాక్య, సంచయము విష్ణు గుఱిచి పఠించె నధిప, శాంతి. 6-362

అహింసనము సం. వి. అ. న.

1. హింసింపకుండు పని.

క. అనిన విని జనక భూవిభుఁ, డనఘ యహింసనములైన యవి యెయ్యవి యప్పను తెలుఁగఁ జెప్పవే నా కనుడు. శాంతి.5-510

2. అహింస, హింస చేయకుండుట.

శమపుణ్యులు సూవె యహింస నాత్మకున్. అను. 5-55

సీ. విను మధర్మం బహింసనమున నెడలు ధర్మంబు సంకల్పవర్జనము చేత నవ్యాప్తిఁ బొందు. శాంతి. 6-320

అహికేతనుఁడు సం. వి. అ. పుం.

సర్పము ధ్వజమున గుర్తుగాఁ గలవాఁడు, దుర్యోధనుఁడు.

క. అహికేతను పల్కులకు మహాహ్లాదమునన్. విరా. 3-128

అహికేతువు సం. వి. ఉ. పుం.

సర్పధ్వజము, దుర్యోధనుని ధ్వజము.

వ. అయ్యుధిష్ఠిరుండు నిజసారధి నాలోకించి యహికేతు మహితంబై

వచ్చుచున్న ధృతరాష్ట్రనందన స్యందనంబునకు సమ్ముఖంబుగా
మన రథంబు నడుపుమనుటయు. కర్ణ. 1-191

అహిచ్ఛత్రము సం. వి. అ. పుం.

1. దుర్యోధనుని దండు విడిసినచోటు.

వ. ఇత్తెఱంగునం గురుజాంగలంబున రౌహితకారణ్యంబున మరు
దేశంబున నహిచ్ఛత్రంబునఁ గాలకూటంబున గంగాకూలంబున
వారణావతంబున వటస్థానంబున విచ్చలవిడి విడిసి. ఉద్యో. 1-228

2. అర్జునుఁడు ద్రుపదుని జయించినపుడు ద్రోణున కిచ్చిన యొక దేశము.
అని సంస్కృత భారతమునఁ గలదు.

శ్లో. పుత్రజన్మపరిప్సన్ వై పృథివీ మన్వసంచరత్,
అహిచ్ఛత్రం చ విషయం ద్రోణ స్సమభిపద్యత.

శ్లో. ఏవం రాజ న్నహిచ్ఛత్రాపురీ జనపదాయుతా,
యుధి నిర్జిత్య పార్థేన ద్రోణాయ ప్రతిపాదితా.

సం. భా. ఆది. 1-38, 76; 77 శ్లో.

అహితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రియముగానిది, ఇష్టముగానిది, ప్రతికూలము, విరుద్ధమైనది.

వ. అగ్గోమాయువు దదీయ హితాహితంబు లరసి బుద్ధి సాచివ్యంబు
సేయు తెఱంగును జూచి. శాంతి. 3-61

వి. అ. న.

చెఱుపు, హాని, కీడు

వ. ఎఱింగి కూడుకొని గోవుల కడకువచ్చి వానితో నగ్ని దాఁచుట
యఖిల జగజ్జనంబులకు నహితంబు సేయుటగాదె.

అను. 3-102 అను. 1-294

అహితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

శత్రువు.

చ. అహితుల కప్రభేద్యమగు నా పదమూఁడగు నేఁడు మత్పితా,
మహులు చరించి రంతయుఁ గ్రమంబున నా కెఱుఁగంగఁ
జెప్పుమా. విరా. 1-44

అహిభంజనుఁడు సం. వి. అ. పుం.

కాళింగుని మర్దించినవాఁడు. శ్రీకృష్ణుఁడు.

(అర్జునుఁడు) క. ...అహిభంజన తేరు నడపు గురుబల, విని పాతన పాటవమున విహరించుటకున్. భీష్మ. 3-158

అహిమద్యుతి సం. వి. ఇ. పుం.

సూర్యుఁడు.

క. సద్యోగర్భంబున నహిమద్యుతితేజుండు వేదమయుఁ డఖల మునీంద్రాద్యుఁడు వేదవ్యాసుం, డుద్యత్జ్ఞానంబుతోడ నుదితుండయ్యెన్. ఆది. 3-44

అహిర్బుధ్న్యుఁడు సం. వి. అ. పుం.

ఏకాదశరుద్రులలో నొకఁడు.

వ. వారల నేకాదశరుద్రులుగా నెఱుంగుము.

తరువోజ. అనఘాత్మ యజపాదుఁ డన నహిర్బుధ్న్యుఁ డనఁ గడు విలసిల్లి. అను. 8-57, 58

అహీనత సం. వి. ఆ. స్త్రీ.

ఆధిక్యము.

సీ. ...జగతి నెందు నితనికిబోలె నహీనత మెఱయునే, యెవ్వరికైనను నిట్టి పుణ్యుఁ గుత్సితదశ యెట్లొకో. మహా. 38

అహీనము సం. విశ. (అ. ఆ. అ.)

తక్కువకానిది, ఎక్కువదైనది, అధికము.

ఉ. ...అహీన పరాక్రమశాలి యర్జునుఁడు.

ఉద్యో. 1-253, ద్రోణ. 4-337

అహీనుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

అధికుఁడు, గొప్పవాఁడు.

ఉ. ...పరమేశ విక్రమాహీనులఁ బాండునందనుల నేవుర సైన్యయుతంబుగా ననిం,బాని జయించునట్టి వరముం గృపసేయుము నాకు నావుడున్. అర. 6-255

అహుఁడు సం. వి. అ. పుం.

అష్టవసువులలో నాలవవాఁడు. చూ. ఆది. 3-57.

అహైతుకము సం. విణ. (అ. ఆ. అ.)

కారణము లేకుండఁ గలిగినది.

ఆ. ...అయ్యవ్యక్త, మణువు నిత్య మేక మక్రియం బహైతుకంబు
చతురాదుల కగ్రాహ్య, మది ప్రధాన మనఁగ నతిశయిల్లు.
అను, 5—245

అహోరాత్రము సం. వి. అ. పుం.

పగలును రేయును.

తే. మూఁడుపదులు ముహూర్తమున్ మోహదూర, యగు నహో
రాత్ర మట్టివి యన్నిగూడ, మాసము. శాంతి, 5-40

అహోరాత్రములు సం. వి. అ. పుం. బహు

పగలును, రేయును.

వ. అమ్మిథునం బహోరాత్రంబు లయ్యార్యార్వారు ఋతువులు.
అను. 2-218

అహోరాత్రవిదుఁడు సం. వి. ద్. పుం.

బ్రహ్మయొక్క పగలురాత్రి ప్రమాణము ఎఱిఁగినవాఁడు,

తే. ఆ యుగంబులు నాల్గు మహాయుగంబు, నాఁగఁ జనుఁ దత్సహ
స్రంబు నలువపగలు, దాని కొలఁదియ రేయును దీని నెఱుఁగు,
ప్రౌఢజనములు సు మ్మహోరాత్రవిదులు. శాంతి. 5-54

అళకము వై. వి. (√అలర్కము)

ఒకజాతి కీటకము.

గీ. అళకమనియెడు నొక కీట మద్దినేంద్రతనయు క్రిందొడఁ దొలిచె
సత్వరముగాఁగ. శాంతి. 2-21

శ్లో. దదర్శ రామ స్తం చాపి కృమిం సూకరసన్నిభమ్.

శ్లో. అష్టపాదం తీక్ష్ణదంష్ట్రం సూచీభిరివసంవృతమ్
రోమభిస్సన్నిరుద్ధాంగ మలర్కం నామ నామతః.
సం. భా. శాంతి. 12-13

అళి సం. వి. న్. పుం. (అలి)

తుమ్మెద.

సీ. ఉభయ పార్శ్వంబుల నిభఘట లేలకో చను దేవు సమదాళి సమితి
మొరయ, విరా. 1-186

క. విను మళి యలరునఁ దేనియ గొను గతి. శాంతి. 3-460

అళిని సం. వి. ఈ. స్త్రీ. (అలిని)

ఆఁడు తుమ్మెద.

చ. ...సంపత దళినీ నినాద మృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్.
ఆది. 4-17

అళుకు దే. అ. క్రి.

వెఱచు, భయపడు.

తే. పాపమయ్యెఁ గాకుండె నప్పనిఁ దలంచి, యళుకుచుండుదు
మధ్భయ మపనయింపుఁడు... ఆశ్ర. 2-105

ఆ

ఆ[1] దే.

కొన్ని పదాంతములకు సంబోధమునందు విభాషను ఆదేశముగావచ్చును.

క. చేరఁ జనుదెంచి పాండవవీరుఁడు మత్స్యాధిపునకు వినతుండై
దేవా రాజవాహనములగు, వారువముల నరయనేర్తు వల
నేర్పడఁగన్. విరా. 1-261, విరా. 2-91

(ఆ. అనుడు నకులుఁ డిట్టు లను దేవ తమతము నేర్పు పనులవెంట
నెగడి బ్రదుకవలయుఁగాక. విరా. 1-266 దేవా, దేవ)

ఉ. న్యాయవిధియా యని దైవము దూఱు,

విరా. 2-104, శాంతి. 4-395.

ఆ² దే.

తచ్ఛబ్దార్థము.

1. కంటి కెదురుగాఁ గనఁబడుచున్నదానిని దెల్పును.

సీ. దుర్వారగర్వోద్ధతి, నగ్నిప్రభఁబగు నారథంబు పటురయంబున నెక్కి (కర్ణుఁడు) ద్రోణ. 1-38

వ. అతండు ప్రీతుండై యభినందింప నా సూతనందనుం గలసి తల కడచి హిడింబానందనుం దాఁకిన. ద్రోణ. 5-203, ద్రోణ.3-19

2. దూరముగానుండి గోచరమగుచున్నదానిని దెలుపును.

సీ. ఆ సేనమీఁద నైంద్రాస్త్ర మక్కిరీటి నవ్వుచు వేయ నాటోప మున. కర్ణ. 2-238

వ. మార్గణోజ్జ్వలంబగు దక్షిణ కరంబున నా ఫల్గునుఁ బిలిచి హాస భాసిత ముఖుండగుచుఁ గుపితుండగు నతని కిట్లనియె. కర్ణ.2-285

3. పూర్వము నిర్దేశింపఁబడినదానిని దెలుపును.

ఉ. ఆ సభ కేకవస్త్ర యగునట్టి ననుం గొనివచ్చి. ఉద్యో, 3-111

వ. ఆ నియమాచరణంబుకు నింద్రుఁడు శంకించి. శల్య. 2-208

తే. ఆ విధమున నది భ్రమించుచునుండు. అశ్వ, 1-197

4. ప్రసిద్ధిని దెలుపును.

తే. శాంత మానవుఁడైన యాశాంతనవుఁడు విస్మయావహచరితుండు వినుము వలసినపుడు విడుచుటకై ప్రాణ మాఁగినాఁడు, గాదె యొరు లంతవా రెందుఁ గలరె నరులు. శాంతి. 1-339.

వ. ఇట్లు చతుర్విధాహారంబుల నందఱం దృప్తులం జేసియున్న యా నందినిం జూచి విశ్వామిత్రుండు విస్మితుండయి. ఆది. 7-97

[దీనికి ఆమ్రేడితమున అయ్యయి (అను. 2-394, మౌస. 198) అయ్యై (విరా. 1-184) (అను. 8-306) అనురూపములు గలవు.

౯. నిర్దేశ్యమును దెల్పును.

శా. ఆ రూపం బవికార మా భుజబలం బత్యంత నిర్గర్వ మా, శూర
త్వంబు దయారసానుగత మా శుంభ త్క్రియాజ్ఞాన మా, ర్యారంభ
ప్రతికూలవాద రహితం బా యోగి సమ్మాన విస్తారోదాత్తము
మాద్రి పిన్నకొడు కేతన్మాత్రుఁడే చూడఁగన్. విరా. 2-209

౧౦. విభక్తి వివక్షించునపుడు 'ఉన్న, కల, న' వర్ణకములపై మహత్తునకు
రెండు వచనములయందును మహతికి బహువచనమునందును
వచ్చును.

తే. శాంతమానసుఁడైన యా శాంతనవుఁడు, విస్మయావహచరి
తుండు వినుము వలసినపుడు విడుచుటకై ప్రాణమాఁగినాఁడు,
గాదె యెరు లంతవా రెందు గలరె నరులు. శాంతి. 1-339

తే. చనునె యిన్మాటలాడ సజ్జనుల కాఁడుఁ, బుట్టువులతోడ నీవును
బుట్టినాఁడ, వట్లుఁ గాకయు హీనవంశాభిజాతనైన పతిపత్నినగు
నన్ను నడుగఁదగునె. విరా. 2-50

అ[3] దే. అవ్య.
ప్రశ్నార్థకము.

ఉ. అమ్మని శిష్యుఁ డయ్యువిద యంగము వాసి నిజాంగవర్తియై
యమ్మరుదీశుతో మఱచితా మును మూఁడిన యబ్జగాంకితత్వ
మ్మొక భంగి నీఁగు టిది దైవత సంయమి సేవనీయ భావమ్మ
గలట్టి నీకుఁ దగవా యిసిరో యని పల్కి వెండియున్.
అను. 2-200

ఉ. ...అస్త్రశస్త్ర విద్యానిపుణుండు క్రీడి సుఖయా.
ఉద్యో 3-186

క. భవదీయ తేజోధనహానికిఁ గరుణపుట్టదా యెవ్వరికిన్.
శాంతి. 3-298

క. ధరణీరాజ్యము నాకును, నరవర సౌఖ్యంబుఁ జేయునా.
ఆశ్ర. 1-30 ఉద్యో. 2-204

(మూఁడు నాలుఁ గుదాహరణములందు కాక్వర్థము)

2. ఆశ్చర్యార్థకము.

చ. ...తేరికి బృహన్నల సారథియైన దీని న,వ్వరె పురిలోన నింత కఱవా రథచోదకు లింత యేటికిన్. విరా. 4-20

3. సంప్రార్థనమున మధ్యమ పురుష "ము:వర్ణక" "(డు" వర్ణకములకు అనుప్రయుక్తమగును.

చ. నిక్కము సెపుమా తనూజ భుజగర్వవిహీనతఁ బొంచెఁ జిత్తమున్ కర్ణ. 1-187

క. మనలోన నెవ్వఁ డెమ్మెయి, పనివెంటను విరటు మనము వడయుడ మదియెల్లను నేర్పరించి యందఱుఁ, దనతన మదియున్న తెఱఁగు తథ్యము చెపుఁడా. విరా. 1-65

ఆ[4] సం. అవ్య.

తఱచుగా ఈ క్రింద యర్థములను దెలుపును. తెలుగున దీనికిఁ బ్రత్యేక ప్రయోగములేదు.

1. మర్యాద, అభివిధి (మొదలుకొని వఱకు అనునర్థమున 'వఱకు' అర్థమున)

ఆపాదమస్తకము : విరా. 1-311 (పాదమునుండి తల వఱకు)

ఆబాలవృద్ధము. ఉద్యో, 3-175, శాంతి. 1-354

ఆబాలగోపాలము. కర్ణ. 2-48

2. ఒక్కొక్కప్పుడు మొదలుకొని యనియు వఱకు అనియు మాత్రమే తెలుపును.

ఆకర్ణాంతము. (చెవి చివరవఱకు) ఆది. 7-196

3. అంతట.

కీర్ణము (వ్యాపించినది) ఆకీర్ణము (అంతట వ్యాపించినది)విరా. 1-62

ప్లావితము : అశ్వ. 1-175, అప్లావితము : కర్ణ 3-19,

ఛాదనము- అచ్ఛాదనము ఆది. 3-169

4. మిక్కిలి.

పూరితము (నిండినది) ఉద్యో. 2-127 అపూరితము = మిక్కిలి నిండినది. శాంతి. 6-306

శ్రితము (ఆశ్రయించినది) ఆది. 5–39
ఆశ్రితము (మిక్కిలి ఆశ్రయించినది) విరా 4–170
రూఢము. విరా. 2-1, ఆరూఢము. ఉద్యో. 2-333,
నతము. భీష్మ. 3-173, ఆనతము. స్త్రీ. 1—176.

5. ఈషదర్థకము (ఇంచుక)
కంపము (వణకు) విరా. 2-33 ఆకంపము (ఇంచుకవణకు) విరా. 2-284

6. ఒక్కొక్కప్పుడు స్వార్థమునందును వచ్చును.
రావము (ధ్వని) విరా. 3-159, ఆరావము (ధ్వని) కర్ణ. 1—78
లోలత. ఉద్యో. 2-52 ఆలోలత. స్త్రీ. 1-39
శోభితము. ఉద్యో 4-426 ఆశోభితము, శాంతి. 2-1
లేపనము. స్త్రీ. 2-16, ఆలేపనము. మౌస. 29.
వాసము. విరా. 1-63, ఆవాసము. శాంతి. 4-305.

7, గమనాద్యర్థక ధాతువులకు ముందువచ్చి ధాత్వర్థమునకు వ్యతిరేకార్థమును దెలుపును.
గమనము = పోవుట. భీష్మ. 3-455, ఆగమనము = వచ్చుట, రాక. శాంతి. 6-594; దానము = ఇచ్చుట. విరా. 4-149, ఆదానము = తీసికొనుట. శాంతి. 5-523, ముక్తము (వదలఁబడినది) విరా. 5-544. ఆముక్తము = ధరింపఁబడినది. అర. 5-221.

అంగరిష్ఠుఁడు సం. వి. అ. పుం.
ఒకానొక రాజు. శాంతి. 3-123

అంగి సం. వి. ఈ. స్త్రీ.

1, పూరుని వంశము రాజైన అరిహుని భార్య- మహాభౌముని తల్లి. ఆది. 4-2

2. అంగదేశ స్త్రీ- అంగరాజు పుత్రిక ఈమెకు సుదేవ యను పేరుగలదు. పూరుని వంశీయుఁడైన ఋచీకుని భార్య, ఋక్షుని తల్లి. ఆది. 4-2

ఆంగికము సం. విణ. (అ. ఈ. అ.)

దేహావయవ సంబంధమైనది.

ఆంగికంబులైన శుభ సూచకంబులు గైకొనుచు. ఉద్యో. 3-132

ఆంగిరసము సం. వి. అ. న.

1. అథర్వ వేదములోని యొక సూక్తము.

వ. సరస్వతి యత్తపస్వి శన చేరువ నొకప్పుడు జపయుక్తుండై యుండం గూలాపహారణంబు సేసి వటుత నమ్మహాత్ముం గొని పోయిన నతం డాంగిరస మంత్రంబుల నత్తరంగిణిం బ్రణుతించె. శల్య. 2-170

2. అశ్వత్థామవంశము.

(అశ్వత్థామ శివున కాత్మోపహార మీయ నిశ్చయించి)

క. ఆంగిరసకుల జనిత మీ, యంగము శిఖయందు దీని నాహుతిగాఁ, జేయంగంటి భవద్భక్తి సు,సంగత మతితోఁ గృతార్థజన్ముఁడ నైతిన్. సౌప్తి 1-123

ఆంగిరసి సం. వి. ఈ. స్త్రీ.

ఒక బ్రాహ్మణుని భార్య. చూ. వివరము. ఆది. 7-129

ఆంగిరసుఁడు సం. వి. అ. పుం.

1. బృహస్పతి.

వ. ఆంగిరసభార్గవాదులను పెద్దలిట్లని చెప్పిరి. శాంతి. 2-284

వ. విష్ణుండు దండనీతిశాస్త్రంబు సకలంబు నాంగిరసున కిచ్చె నాంగిరసుం డింద్ర మరీచులకు మరీచి భృగునకు భృగుం డనేక మునులకు నిచ్చె. శాంతి. 3-120

వ. మదీయాధ్వరంబున నాంగిరసు నుపాధ్యాయుంగా వరియింపఁ బోయితి నద్దేవగురుండు నన్ను దూషించి. అశ్వ. 1-42

2. ఆంగిరసుని కొడుకు, (ఆ యర్థమున బహు. ఆంగిరులు, ఆంగిరసులు)

వ. మాంధాతృనకు వాంగిరసుం డగు నుతథ్యుండు సెప్పిన హిత వాక్యము లుపన్యసించెద. శాంతి. 2-400

తే. ఆంగిరస వంశ సంభవుం డగు నుచథ్యుఁడు. చూ. అను. ౯-340
ఇక్కడను మూలమున ఉతథ్యుఁ డనియే కలదు.

శ్లో. శృణు రాజ న్నుతథ్యస్య జాతస్యాంగిరసే కులే.
సం. భా. అను. 154-9

ఆంజనేయుఁడు సం. విణ. అ. పుం.

హనుమంతుఁడు, అంజనాదేవి కొడుకు.

అంజనేయుండు రాఘవునకు నభిజ్ఞానార్థంబుగా నొక్క పల్లవదామంబు
నలుతఁ బెట్టె. ఆర. 6-385

ఆంతరము సం. విణ. (అ. ఈ. అ.)

మనస్సంబంధమైనది.

సీ. ఆత్మయం దగ్ని సమారోపణము నేసి యజనమాంతరముగ
నకృత సంధి విగ్రహుం డగుచు. శాంతి. ౯-142

ఆంతరయాగము సం. వి. అ. పుం.

1. మానసిక యజ్ఞము, 2. మానసిక పూజ.

సీ. ...తదీయ మధ్యవర్తిత నొప్పు మహనీయ వహ్నియు, దానంబు
దాని నిర్ద్వంద్వభావ, మాంతరయాగ విద్యాప్రవీణులు గంద్ర.
అశ్వ. 2-49

ఆంత్రము సం. వి. అ. న.

అంత్రము, ప్రేగు.

వ. అంత్ర ఫేనయు, భేరీ మండూకయు, హేతి మీనయు, గళకళేబర
పులినయు నగు నమరపుణ్యనదికి నవభృథస్నానంబు నేసి. శాంతి. 2-443

ఆందోళిక సం. వి. ఆ. స్త్రీ.

ఆందోళము, అందలము.

పాండవాగ్రజుండు పాండురాజాగ్రజు నతని దేవిం బ్రభూతాందో
ళికా రూఢులంజేసి... చూ. అందలము. శాంతి. 1-850

క ఆందోళికాదివాహన, సందోహంబున నిశాంతచారుత్వము చెన్నొం
దఁగ సమలంకృత లగు, సుందరు లేతేర విభవ శోభిత భంగిన్.
మాస. 32

ఆందోళితము సం. విణ. (అ. ఆ. అ.)

1. ముందు వెనుకలకుఁ గదలింపఁబడినది.

వ. ఆందోళిత రక్తాంబర యుగళాంచలుండును. విరా. 4-73

2. ఊఁపఁబడినది.

వ. మందమారుతాందోళితంబగు మందారంబు చందంబు దోఁప నర్తించుచు. ద్రోణ. 5-287

ఆంధ్ర కవిత్వము సం. వి. అ. న.

తెనుఁగు కైత.

ఉ. ...అం,దాదిఁ దొడంగి మూఁడు కృతు లాంధ్ర కవిత్వ విశారదుండు. విరా. 1-6

ఆంధ్రదేశము సం. వి. అ. పుం.

తెనుఁగువారు నివసించు దేశము.

(ఈ దేశమువారు కౌరవుల పక్షమునఁ జేరి పాండవులతోఁ బోరాడిరి.)

వ. యవన యుగంధరాంధ్ర సింధు చేది... అవంతికానూపాది జనపదంబులు... భీష్మ. 1-40

వ. రాధేయునకుఁ బ్రాపయి పుళింద బాహ్లిక వేంకటాంధ్ర భోజానీకంబు గవిసినం గౌంతేయ బలంబునకు భరంబగుటయు.

కర్ణ. 2-317

వ. ధనంజయుండు... పౌండ్రాంధ్ర ద్రవిళ కేరళ కర్ణాట దేశాధీశుల ననాయాసంబున వశగతులం గావించికొనియె.

అశ్వ. 4-113

శ్లో. తత్రాపి ద్రవిడై రాంధ్రై రౌద్రై ర్మాహిషికై రపి,
తథా కోలగిరేయైశ్చ యుద్ధమాసీ త్కిరీటినః.

శ్లో. తాంశ్చాపి విజయో జిష్ణు ర్నాతితీవ్రేణ కర్మణా.

సం, భా. అశ్వ. 83-10, 11

వ. అంగ వంగ బంగాళ గౌడాంధ్ర కేరళ కోసలాధిపతులు.

సభా. 2-113

ఆంధ్రము సం. విశే. (ఆ. ఈ. అ..)

1. ఆంధ్రదేశమునకు సంబంధించినది, (భాషాదికము)

అంధ్రకవిత్వ విశారదుండు. విరా. 1-6

వి. అ. పుం.

2. ఆంధ్రదేశము, తెనుఁగు దేశము. చూ. ఆంధ్రదేశము.

ఆంధ్రుఁడు సం. వి. అ. పుం.

1. ఆంధ్ర దేశపువాఁడు, తెనుఁగువాఁడు.

ఉ. ...ఆంధ్రావళి మోదముం బొరయునట్లుగ... రచియించెదం గృతుల్. విరా. 1-30

2. ఆంధ్రదేశపు రాజు.

అంగ వంగ బంగాళ గౌళాంధ్ర కేరళ కోసలాది మహీపతుల. సభా. 2-113

ఆంబాలికేయుఁడు సం. వి. అ. పుం.

అంబాలిక పుత్రుఁడు, పాండురాజు.

మహాస్రగ్ధర. కానఁగావచ్చి సకల జగత్సేవ్యమానుల్ మహేంద్ర, ప్రతిముం గౌరవ్య వంశ ప్రభు నఖిల మహీపాలు రాంబాలి కేయున్. ఆది. 5-38

ఆంబికేయుఁడు సం. వి. అ. పుం.

అంబికపుత్రుఁడు, ధృతరాష్ట్రుఁడు.

క. తగుమాట లాంబికేయుం, డగు నని కైకొనునె యెన్నఁడైనను గొడుకున్, మగటిమి గలఁ డనియెడు న,మ్మిగఁ జూచుచునుండు విషము ద్రిమింగెనయేనిన్. ఉద్యో. 1-315

ఆఁక దే. వి.

అడ్డు, విరోధము,

గీ. ఆఁక లేక యెవ్వాని జలాశయమున, మందువేసవియందును మనుజ కోటి, యవభృథస్నానపానంబు లాచరించు. అను. 2-386

ఆఁకగొను దే. అ. క్రి.

ఆఁగు, నిరోధమొందు,

క. తాఁకినఁ బోఁగడంగ దగియెడు, పీఁకం బటి ద్రోణు బాణవృతుఁ జేయ నతం, డాఁకగొనక యతని ధనువు, ద్రేఁకని భల్లమునఁ ద్రుంచి వెస దగ్గఱియెన్. ద్రోణ. 1-201

గీ. గురుని దర్పంబుచే నాఁకగొనివ ధర్మసూను సైన్యంబు లెట్లయ్యె సూతతనయ. ద్రోణ. 3-235, ద్రోణ. 5-29

ఆఁకటుందిని ఊాలు నఱిగించుకొను దే. లోకోక్తి

ఆఁకలి బాగుగా నున్నపుడు ఊాలు దిన్నను అఱిగిపోవు ననుట.

సీ. ...దరిద్రపు జనంబు, లాఁకటం దిని ఊాలు నఱిగించుకొందురు, భోజ్యసంపన్నులు భోజనంబు -తే- బూర్ణముగఁ జేయఁజాలరు. శాంతి. 1-216

శ్లో. ప్రాయేణ శ్రీమతాం లోకే భోక్తుం శక్తి ర్న విద్యతే,
కాష్ఠాన్యపి హి జీర్యంతే దరిద్రాణాం చ సర్వశః.
సం. భా. శాంతి. 28-29

ఆఁకటిప్రొద్దు దే. వి. సమ.

ఆఁకలియైన సమయము.

చ. ...తనకుంగల యాఁకటి ప్రొద్దెఱుంగఁడు. విరా. 2-218

ఆఁక తోఁట దే. వి.

పరులు రాకుండ కట్టుపాటు చేసిన తోఁట,

సీ. నీవును వాలియు నేఁడును నాఁడుఁ బ్రియంబునఁ బాటించు నాఁక తోఁట, మధువనం బదె. అర. 7-9

ఆఁకరము దే.

ఆగ్రహము, చలము.

క. పీఁకఁ బఱతెంచి నలుగడఁ, దాఁకినఁ గడు నలిగి ఘోరతర శర హతి న,మ్మూఁకలు విరియఁగ నర్జునుఁ, డాఁకరమున నేసె నుగ్రుఁ డయి రణభూమిన్. ఆది. 8-200

ఇది "అహంకారము" యొక్క వికృతి యందురు. అహంకారమున కీ యర్థము గన్పింపదు. వికృతియం దర్థభేదము వచ్చినదనియు తెలుఁగు పదముల సాహచర్యమును బట్టి బిందువు వచ్చినదనియు నందురు; ఇది ముడిపెట్టుగాఁ గన్పించును.

ఆఁకలి దే. ఔప

క్షుత్తు.

ఆ. అనఘ నీరువట్టు నాఁకలియును నెవ్వు, బొరయకుండు నట్టి భూరి
శక్తి నీకుఁ గలుగ నేను నెమ్మనంబున దలంచితిఁ దదీయ పీడఁ
జెందకుండు. శాంతి. 2-128

చ. ఫలము దళంబునుం దొడిమఁ బాయుట రాలినవాని గొంచు
నాఁకలి కెరనేసి గోరసము కార్యము నట్టుల నిర్వహించి.
అను. 5-55, విరా. 2-240, ఆశ్ర. 1-29, అను. 2-212

ఆఁకిడు దే. స. క్రి. (√ఆఁక)

అడ్డగించు.

క. ఆ కొలువువారు గర మచ్చ,లాకృతి నొక పలుకులేక యందఱు
వింజం, బాఁకిడిన కరణి నవశము,దాకారిత చిత్తవృత్తులై
యుండంగన్. ఉద్యో. 3-255

ఆఁకొను దే. అ. క్రి.

ఆఁకలిగొను, క్షుత్తునొందు.

ఆ. విను మసత్య లోభమున సిరియగునె యాఁ,కొని ముసిండి దినినఁ
గ్రొవ్వు లావుఁ, గలుగునయ్య. ఉద్యో. 3-333

వ. అమ్మహాత్ముండు దేవాసుర మనుష్య తిర్యగాత్మక భూతంబుల
సృజియించిన నాఁకొని యవి దక్షప్రజాపతి భక్షింపఁ గవిసిన.
శాంతి. 2-112

ఉ. ఎండకు వాన కోర్చి తన యిల్లు ప్రవాసపుఁజోటు నాక యాఁ
కొంఁడు నలంగుదున్ నిదురకుం దఱి దప్పెడు. విరా. 1-185

ఆఁగఁబడు దే. స. క్రి.

1. నిలుపఁబడు, ఉంచఁబడు, నెలకొల్పఁబడు.

సీ. భవదింద్రియములు మనము,నం దాఁగఁబడ్డవి. శాంతి. 2—8

శ్లో. ఇంద్రియాణి ప్రసన్నాని మనసి స్థాపితాని తే.
సం. భా. శాంతి. 46-28

2. నిషేధింపఁబడు-

అ. వేదవిహితవిధుల నాదరించుట, యూర్ధ్వగతికిఁ దెరువు విధులఁ గడచి యెందు, నాఁగఁబడిన వాని లోఁగకచేయుట, యధమ గతికి మార్గ మనిరి మునులు. ఆది. 8-220

ఆఁగికొను దే. స. క్రి.

అడ్డగించు, నిరోధించు.

దే. మద్రవిభువారి నమ్మెయి మార్తురాఁగి, కొనఁగ మనకు నుపేక్షింపఁ జనునె యనుఁడు, నతఁడు నామాట వినక వా రరిగి రేమి, సేయువారము చెప్పు మౌచిత్య మనియె. శల్య. 1-287

ఆఁగు దే. స. క్రి.

1. అడ్డగించు, నిరోధించు, ఆటంకపఱచు, అరికట్టు.

క. దవ్వుల వితిగినఁ జోరులు, నవ్వుదురకట మేలుమేలు నను నాఁగకుసీ, క్రొవ్వరుగ దేనిఁ దలపడు, మెవ్విధిఁ జనితేని ననుచు నెత్తిన భీతిన్. విరా. 4-71

సీ. సైంధవుఁడు మ,మ్మాఁగినఁ దోడ్పడ నను వు దప్పె. ద్రోణ. 2-147

2. నిలుపు, ఆఁపు-

తే. శాంతమానసుఁ డైన యీ శాంతనవుఁడు, విస్మయావహచరితుండు వినుము వలసి,నపుడు విడుచుటకై ప్రాణమాఁగినాఁడు, గాదె యొరు లంతవా రెందుఁ గలరె నరులు శాంతి. 1-389

సీ. (శుభాంగి స్వయంవరమున) కురుపతిఁ గడచిపోయె, నతం డల్గి యచ్చపలాక్షిఁ బోనీ కాఁగిపట్టి రథంబుపై బెట్టఁ బనిచి -ఆయేఁగుచున్న. శాంతి. 1-80

3. మరలించు, వెనుకకు త్రిప్పు.

ఉ గోవు నెట్టులాఁగితి పకుంఠిత విక్రముఁడైన రాజరాజు, జేవిధిమానభంగమున కెల్లను నోర్చె. విరా. 5-283

క. చెలువు నడు మవిసినను జెను, వెలు మోఃములు నెదరినసు వివేక

సిధీ యక్కటి బహుళ సైన్య మటిముటిఁ, బఱచిన వ్రాఁగంగరాదు
బలియురకైనన. శాంతి. 3-16

౪. నిగ్రహించు, అణచు, అదుపులోఁబెట్టు

ఆ. విమము తన్ను గెలుచు టన వేటొకండె పంచేంద్రియములఁ
దూలనీక కొలఁది, నాఁగుటయా. శాంతి. 2-277

ఆ. బుద్ధిఁగొని మనంబు వోనీక నిలిపి మనోభియుక్తి నింద్రియముల
నాఁగి. శాంతి. 4-314

తే ఎల్లకడలకు వెలువడు నింద్రియముల, బాలపుత్రులఁ దంద్రియుఁ
బోలె నాఁగుము. శాంతి. 5-179

౫. ఉడిగించు, పోఁగొట్టు.

క, భగదత్తు నేనుఁ గడరిన, వైగడునఁ బాండవుల మొనలు విఱుగు
టయు మహానగమేటి వేగమాఁగిన, వగిది ఘటోత్కచుఁడు దాని
వరు వుడిగించెన్. భీష్మ. 3-35

౬. నిషేధించు.

ఆ, వేదవిహిత విధుల నాదరించుట యూర్ధ్వగతికిఁ దెరువు విధులఁ
గడచి యెందు, నాఁగఁబడిన వాని లోఁగక చేయుట, యధమగతికి
మార్గ మనిరి మునులు. ఆది. 3-220

అ. క్రి.

నిలఁబడు, ఓపికపట్టు.

సీ. కైనేయుఁడును భీమసేనుఁడు నిరుదెస, రా నర్జునుఁడు సింధురాజు
దెసకు, నేడ్తెఱఁ దఱిమెడు నింక నొక్కించుక, ప్రొద్దాఁగి పెనఁ
గినఁ బ్రొద్దు దాను నస్తమించెడును. ద్రోణ. 4-291

ఆఁచికొను దే. స. క్రి.

నాఁచికొను, అపహరించు.

ఇది 'ఆఁచికొను శబ్దమా? నాఁచికొను శబ్దమా?' ప్రయోగములను
బట్టి నిర్ణయింప వీలుగాకున్నది. భారతేతర కవి ప్రయోగములందు
ఆచికొను, నాఁచికొను, రెండును స్పష్టముగాఁ గనిపించుచున్నవి.

ఆ. చావులేని మందు చక్కఁగ మనకబ్బె,ననుచుఁ గడవ నసురు లాఁచి
కొనిన, వెఱచి సురలు. భాగ. 8-297

సీ. పురిలోనఁ జొచ్చి విస్ఫురిత గేహంబుల, యర్థసంచయమును
నాఁచికొనుఁచు. హరి. ఉద్యో. 6-126 (సూ. ని.)

చ. .. హుమ్మని నోరికండ నాఁచికొనిన మ్రోఁగు బెబ్బులి విశేషము
దోఁపఁగఁ బార్థుపట్టి సాయకముల నొంచినం దెరలి రందఱు వేఱుల
పెండు నాకృతిన్. ద్రోణ. 2-25; శాంతి. 5-547

ఆఁచికోలు దే. వి.

నాచికోలు — అపహరణము.

చూ. నాఁచికోలు.

ఆఁటది దే. వి.

ఆఁడుది, స్త్రీ.

క. విను మాఁటది వోలెం దన, తనువున కడ్డంబుగాఁగఁ దగిలిచి కొన్నా
డనఘ. ద్రోణ. 8-201

"స్త్రీవదేవ బిభర్త్యేతాం యుక్తాం కవచ ధారణమ్."
సం. భా. ద్రోణ. 103-16

ఆఁడు దే.

(దీనికి వ్యస్తప్రయోగము లేదు)

స్త్రీ — చూ. ఆఁడకట్టు, ఆఁడుకూఁయి, ఆఁడుచందము, ఆఁడుదనము,
ఆఁడది, ఆఁడువేడ, ఆఁడుఁబుట్టువు, ఆఁడుమొత్తము.

ఆఁడుఁబుట్టువు దే. వి.

ఆఁడుది, అఁక్కబిడ్డ, అక్కసెల్లెండ్రు లోనగువారు.

తే. చనునె యిమ్మాటలాడ సజ్జనుల కాఁడుఁ,బుట్టువులతోడ నీవును
బుట్టివాఁడవు. విరా. 2-50

ఆఁడుకట్టు దే. వి.

ఆఁడుదాని కోక కట్టు, ఆఁడువాండ్ర వస్త్రధారణము.

సీ. కాళ్ల యొప్పిద మాఁడు కట్ట నుజ్జ్వలము నేయఁగ సంకుల
బాహులంద మెడల. విరా. 1-228

ఆఁడుకూయి దే. వి.

ఆఁడుదాని మొఱ.

ఆ. అకట యాఁడుకూయి న లకూయును లాఁతివారికైన నరయ
వలయుననిన, విరా. 2-177

ఆఁడుచందము దే. వి.

ఆఁడుదానికుండు విధము.

మ. వనితావేషము గల్గియున్నయది చెల్వం బాఁడుచందంబు గాదు.. విరా. 1-231

ఆఁడు చందంబు పురుష సమాకృతియును గలిగియున్నది. విరా. 4-75

ఆఁడుదనము దే. వి.

స్త్రీత్వము.

ఉ. ఆఁడుదనంబు నిక్కమున కారసి చూచిన లేదు. విరా. 1-288

ఆఁడుది దే. వి.

స్త్రీ.

తే. అకట నా పోల్కి యాఁడుదాని వెదకియు నెయ్యెడనైన నీకుఁ
బడయవచ్చునె యెఱుఁగక పలికితిట్లు. విరా. 2-387

ఆ. ఆఁడుదానిఁ జంపి నతఁ డేకవింశతి దూష్యనరకవాసదుఃఖ
మొందు. అను. 4-265

ఆఁడుపేడి దే. వి.

నపుంసకుఁడైన ఆఁడుది, ఆఁడుకొజ్జా. మాచకమ్మ.

(ఆఁడుదాని విధమున నుండును, పురుషునితో సమానమైన ఆకారము గలిగియుండును. రూపమున ఆఁడుది రొమ్మును మీసములు మగవానివి)

చ. ...బృహన్నలం యన నాఁడుపేడివయి నాన యొకింతయు లేక
నీవు నగ్గలమగు దైన్యమొందె. ఉద్యో. 4-200

ఆఁడుమొత్తము దే. వి.

స్త్రీ సమూహము

సీ. ...ధర్మతనయుండు ధృతరాష్ట్రి వినయ మొప్ప, మున్నిడుకొని
యాఁడు మొత్తంబుఁ దోడ్కొని. స్త్రీ. 2-178

ఆఁడువారు దే. వి. బహు.

స్త్రీలు.

అఁడువారు వెరవుతో మృదువచోరచనఁ జెప్పు టరయ నుచితవృత్తి.
విరా. 3-31

ఆఁపు దే. స. క్రి.

ఆఁగఁజేయు, నివారించు, అడ్డగించు.

వ. ...అధర్మంబు నాఁపనినాఁడు. సభా. 2-243

ఆఁబెయ్య దే. వి.

ఆవుపెయ్య.

అయ్యెడకు నొక్క యాఁబెయ్య యుఱికి. కర్ణ. 2-90

ఆఁబోతు దే. వి.

ఆలపోతు, అచ్చుఎద్దు, యథేచ్ఛముగాఁ దిరుగుటకై అచ్చువేసి విడిచిన యెద్దు

వ. ...నేనగునని కైకొనిన యాఁబోతు పంచితంబు మూర్కొని
నను, బైగాలి వీచినను గొడ్డున కైనం జూలు నిలుచు.
విరా. 1-286

క. బలితపు వెస నాఁబోతుం, బులి గొనినం బసులు వాఱు పోలికి.
కర్ణ. 3-372

ఆకంపము సం. వి. అ. పుం.

వణకు, ఇంచుక వణకు.

గోత్ర శైలనికరం బాకంపముం బొంద. విరా. 2-284

ఆకరము సం. వి. అ. పుం.

1. నిలయము, స్థానము.

ఉ. ...పు, బ్యాకరమూర్తివైన నిను నాతని గొల్చినయట్ల కొల్చె
దన్. విరా, 1-222, శాంతి. 4-277, అను. 2-364

2. పుట్టుకచోటు, ఉత్పత్తిస్థానము.

వ. మృణాల నాళంబుల నొప్పు కమలాకరోద్దేశంబులఁ బ్రగేణిసేయు ప్రదేశంబులును. విరా. 3-236

ఉ. ...పరిపక్వ దయాకరచిత్త మాధవా, శాంతి. 2-144

ఆకర్ణనము సం. వి. అ. న.

వినికి, వినుట.

వ. పఠికుల ప్రకరానేక భంగి విరుతాకర్ణనంబులను. విరా. 1-47

తే. ...తాను, నున్నవాఁడుగా నాకర్ణనోత్సుకుండు, నక్క లఱచెడి చేరువ నక్కటకట. స్త్రీ. 2-69. శాంతి. 4-88

ఆకర్ణాంతము సం. అవ్య. అ. న.

చెవివఱకునైనది,

శా. చాపంబు లాకర్ణాంతంబులుగా వడిం దిగిచి. ఆది. 7-196

ఆకర్ణించు సం. స. క్రి.

విను.

అను పలుకు లాకర్ణించి కర్ణుఁడు కటకటంబడి. విరా. 4-97

ఆకర్ణించు కౌతుకంబు నా మనంబున నెసకం బెసఁగెడు.

అశ్వ. 2-225

ఆకర్షణము సం. వి. అ. న.

1, ఆకర్షించుట, లాగుట.

క. కరి హస్తాకర్షణ విధ్వస్తంబులగు రథంబులును. భీష్మ. 2-295

క. కర్షితరిపు లన్యోన్యాకర్షణ సంకర్షణాపకర్షణముల సామర్షులయి పెనఁగిరాహవహర్షంబునఁ బవనసుత బృహద్రథ పుత్రుల్, సభా. 1-208

2. ఈడ్చుట, లాగుట.

(వారి, నాగలి, జుట్టు మొదలగువానిని బట్టుకొని)

ఆ, నీకఁ బ్రాడ ముష్టి నెలవు నాకర్షణ, గాఢతయును శాణగతియుఁ దోఁట్ప్రయత్నా తొండు భంగిసైె తోఁచెనో నాకు, నున్న రూపు

చెప్పవన్న పార్థ. ద్రోణ. 3-198.

వ మహోలాంగలాకర్షణములయందు. అర. 1-84.

వ. విరథుండగు నమ్మహీవిభుం గేశాకర్షణంబున నేలం బడవైచి. అర. 5-401.

ఆకర్షించు సం. స. క్రి.

1. ఆకర్షణముచేయు, లాగు, వశముసేసికొను.

వ. నన్ను నాకర్షించి కొలిపించికొని వీఁడె విజయంబు సేయుచున్నవాఁడు. విరా. 1-11.

2. తిగుచు, తీయు, హరించు.

వ. (బ్రహ్మ మృత్యుదేవతతో) సర్వజీవుల యెడం గామరోషంబు లుడిగి జీవంబుల నాకర్షింపుము. ద్రోణ. 2-175.

3. రప్పించు, వచ్చునట్లుచేయు.

వ. ...అవ్వీరద్యుమ్నునకుం గరుణించి యతని కొడుకు భూరిద్యుమ్నుం దన తపోమహిమ నాకర్షించి వీడుకొలిపె. శాంతి. 3-168.

ఆకలనము సం. వి. అ. న.

1. ఒనరించుట, చేయుట.

క. లోకోత్పత్తిస్థితి విలయాకలన వినోద. భీష్మ. 2-264. శాంతి. 1-2.

2. కూర్చుట.

సీ. పలవించి పలవించి బహుశిష్యు లయ్యతిరథవర్యు (ద్రోణుని) నస్త్ర, శస్త్రములు రథము నవయవంబులును జితాకలనంబు సేయుచు స్త్రీ. 2-123, శాంతి. 6-155.

3. పొందుట, ప్రాప్తి.

క. ...స్వర్గత్యాకలనంబు సరియ తదుభయములకున్. శాంతి. 5-573, శాంతి. 6-549.

ఆకలితము సం. విణ. (అ. ఆ. అ.)

1. కల్పింపఁబడినది.

ఉ బాంధవ శాత్రవాకలిత భావభవా... విరా. 1–338

2. కూడినది.

శా. ఉదగ్రధ్వజాగ్రచ్ఛిష్మత్యాకలితంబు సైన్యమిది. విరా. 4-52

క. కులమును శీలము విద్యయుఁ, గలవానిం బిలిచి ప్రీతిఁ గన్నియ నీఁగా, వలయు నుదక ప్రదానా, కలితంబుగ బ్రహ్మకర్మగతి యిది యధిపా. అను. 2-221

3. గ్రహింపఁబడినది, తెలిసికొనఁబడినది.

క. నిత్యనిధి సద్వివేకము, సత్యవ్రతశీల ధర్మసారజ్ఞ భవ, న్మత్యాకలితమయ్యెనని, నిత్యంబును వృద్ధ సేవ నిష్ఠఁ జలుపుమీ. ఆశ్ర. 1-79

4. పొంగఁబడినది.

ఉ. సంగవిదూరితా కలిత శాంతరసస్ఫుట రోమాదిద్ద బో, థాంగ సమాశ్రితాపదుదయజ్వలన ప్రశమప్రవర్తకా. కల్య. 1-408

క. ప్రాకట తపోబలంబున, నాకలిత విలోచనుండవై యున్న నినున్ లోకేశ చూడఁగంటిమి.

ఆకల్పము సం. వి. అ. పుం.

1. ధరించుట, వహించుట, అలంకరింపఁబడినది, వహింపఁబడినది.

శా. రథ దంతి ఘోటక భట శ్రేణీ సముద్దాంత సే, నాకల్ప ధ్వజ విభ్రమంబున. విరా. 3-145

2. భూషణము.

గుణరత్నాకల్ప. భీష్మ. 2-264; గుణాకల్పా. అను. 5-175, అశ్వ. 4-2, మౌస. 204.

ఆకల్పితము సం. వి. అ. న.

అలంకరణముగాఁ జేయఁబడినది.

క, హరిహారనాథునకు మరు, త్సరిదాకల్పిత మనోజ్ఞ చరణ శిర స్సుందరమూర్తికి. విరా. 1-86

ఆకసము వై. వి. (సం. ఆకాశః; ప్రా. ఆకాసో)
ఆకాశము, మిన్ను.
తే. సాంద్రనాయక తతి నాకసంబు గప్పె. విరా. 5-168

ఆకాంక్ష సం. వి. అ. స్త్రీ.
కోరిక.
మ. ...పోరి రు,త్కట దర్పోద్ధతులై పరస్పర జయా,కాంక్షం బ్రచం
డంబుగన్. విరా. 3-187

సీ. ...ఫల మూల నీరమారు,తాహారుఁడగు ముని యాకాంక్ష సేయఁ
డు, ప్రాప్తంబుగాని పదార్థములకు. శాంతి. 6-610

ఆకాంక్షించు సం. స. క్రి.
వాంఛించు, కోరు, అపేక్షించు.
క. నీ కొడుకు లొందు సుఖములు, నేకొన రవ్వీరసుఖము చిత్తములఁ
గరం, బాకాంక్షింతు రలంతులఁ, బోకగలుగునెట్టు లల్పబుద్ధులె వా
రల్. ఉద్యో. 3-205; అను. 5-429

ఆకారత సం. వి. అ. స్త్రీ.
ఆకారత, ఆకారము గల్గియుండుట.
శా. ఛటచయం బత్యంత చూర్ణీకృతా, కారత్వంబు భజింపఁ గేళి సలి
పెం గాంతేయ సైన్యంబునన్. కర్ణ. 3-14

ఆకారము సం. వి. అ. పుం.
1. రూపము.
సీ. అదితిగర్భంబున నవతారమై వామనాకారమున హరి యడగుట
యును. విరా. 1-54

2. విధము, స్వరూపము.
వ. ఇది యనన్యసామాన్యాకారంబగు పరమ ధర్మ ప్రకారంబు.
విరా. 1-29

క. ...సు,శ్లోకుఁడు పరాశరుఁడు ధ,ర్మాకారము తెలుఁగఁ జెప్పె
నంచిత చరితా. అను. 3-270

3. హృదయమునందలి భావములను వెలికి సూచించు వికారము. (బొమముడిపాటు మొ. చేష్టలు)

ఆ. న్యాయశాస్త్ర వేదియై యింగితాకార చేష్టలెఱిఁగి. శాంతి. 1-175

4. సౌందర్యము, చక్కని రూపము.

వ. ...వేదవేదాంగ ధనుర్వేద పారగుండును నగు పరమాకారవంతుఁ డుదయించె. శాంతి. 2-207

ఆకారవంతుఁడు సం. విశ. (త్. వతి. త్.)

సౌందర్యము గలవాఁడు, చక్కని శరీరము గలవాఁడు.

పరమాకారవంతుం డుదయించె. శాంతి. 2-207

ఆకారితము సం. విశ. (అ. ఆ. అ.)

ఆకారము గలదిగాఁ జేయఁబడినది.

శా. ధ్వాంతాకారిత కుడ్యకుట్టిమ ఘనస్తంభావరీ రూపముం. విరా. 2-327

ఆకాశగంగ సం. వి. ఆ. స్త్రీ.

మందాకిని, మిన్నేఱు.

క. ఆకాశ గంగ యిదె పుణ్యాకృతి యున్నది. స్వర్గ. 47

ఆకాశము సం. వి. అ. పుం.

1. సూర్యాది గ్రహములు ప్రకాశించు ప్రదేశము. అనసము, మిన్ను.

వ. ఆకాశంబున నుండి యొక్క దేవదూత యిట్లనియె. ఆది. 1-150

2. ఆకాశతత్త్వము (దీని గుణము, శబ్దము)

తే. శ్రోత్ర మాకాశమునఁ గ్రమ సూత్రితముగఁ బొందఁ జేసి గోవింద యానంద మిమ్ము. శాంతి. 4-242

ఆకాశవాణి సం. వి. ఈ. స్త్రీ.

ఆకాశము నుండి పుట్టినట్లు వినఁబడునట్టి యదృశ్య దేవాదుల వాక్కు -- అశరీరి వాక్కు.

తే. మ్రోసె నాకాశవాణి, ధర్మపరుఁడైన యత్తులాధారుఁ డింత, యోడఁ డిట్లాడనేలని యద్భుతముగ శాంతి 5-221

ఆకీర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

1. క్రిక్కిరిసినది.

వ. కురు జనపదంబు చుట్టుం బాంచాల చేది మత్స్య సాళ్వ విదేహ బాహ్లిక దశార్ణ శూరసేన కళింగ మగధ దేశంబులు సుభిక్షంబులు జనాకీర్ణంబులు. విరా. 1-62

2 అంతయు వ్యాపించినది

శా. గ్రీష్మాదిత్య పటు ప్రతాపవిసరాకీర్ణంబు. విరా. 4-52

3, నిండినది.

సీ. అశ్వమేధములు జాహ్నవి పొంత శిష్ట జనాకీర్ణములుగఁ త్రైశాఖ చరించె. ద్రోణ. 2-200

ఆకు దే. వి.

1. పర్ణము, పత్త్రము.

క. నరపతులనెల్ల భీష్ముని, కెరగా నొప్పింపఁజాల నే నడవులకున్, మరలం బోయెద నచటం, దిరిగెదఁ గూరాకు గోసి తినియెద ననఘా. భీష్మ. 2-8

తలిరాకు. భీష్మ. 2-49, తామరపాకు. ద్రోణ. 4-309.

కాయలాకులు నీళ్లును గాలి యనుభవించి. శాంతి. 1-24

కొందఱాకు లెండినవి యేఱికొని. అను. 5-28

2. ఱెప్ప (కన్ను)

కౌరవ నికురంబమునకుఁ గన్నాకై యొప్పారిన భీష్ముఁడు. ద్రోణ. 1-31

తమతమ మొనలకుఁ గన్నాకులగుచు మునుకొని. భీష్మ. 2-291

ఆకుంచితము సం. విణ. (అ. ఆ. అ.)

ముడువఁబడినది.

వ. ఉన్నతంబులగు నపసవ్యకరంబుల నాకుంచిత సవ్యశాఖాతలంబుల నప్పళించు చప్పుళ్లు గలన యొక్కరుఁడు మల్ల చఱచిన చందంబున వీతెర. విరా. 2-14

ఆకుజొంపము దే. వి.

ఆకుల గుబురు.

సీ. శ్యామంబు లగునెడ లాకు జొంపంబు లనుకరింప. విరా. 4-50

ఆకులత సం. వి. ఆ. స్త్రీ.

వ్యాకులత్వము గలిగియుండుట, సంక్షోభము.

మ. బలియుం డా పొలగుండు భావభవ దర్పభ్రాంతుండై వచ్చి
నిశ్చల సర్వాంగత నున్న నన్నరసి నీ చందంబుగాకున్న నా,
కులతం బొందెదు. విరా. 2-280, భీష్మ. 1-291

ఆకులపడు వి. అ. క్రి.

ఆకులమగు, కలఁగు.

క. లోకము గాలముచే నిట్లాకుల పడుచునికిఁ గాంచి. శాంతి. 6-286

ఆకులము సం. విశ. (అ. ఆ. అ.)

వ్యాకులము, కలఁగినది.

మ. ...ఆకులమయ్యెన్ గ్రహతారకాకులము సంక్షోభించె నవ్వేధ—
విరా. 4-172, సౌప్తిక. 2-122

ఆకులితము సం. విశ. (అ. ఆ. అ.)

ఆకులపఱుపఁబడినది.

వ. ఇట్లు వృత్రారి బ్రహ్మహత్య వాయుటయె కాని నహుషునంత
బలంబు లేమిం జేసి భయాకులితచిత్తుండై. ఉద్యో. 1-168

ఆకుల్యము సం. వి. అ. న.

ఆకులత్వము, క్షోభము.

క. నీ కఱపుల నిక్కురుకుల, మాకుల్యముఁ బొందుటెమి యాశ్చ
ర్యము. ఆది. 8-41

ఆకృతము సం. విశ. (అ. ఆ. అ.)

ఆకారము గల్పింపఁబడినది.

తే. వికృత వేషాకృతంబులై వెలయ కితఁడు, నివులు గవిసిన మెఱ
యని నిప్పువోలె. విరా. 4-75

ఆకృతి సం. వి. ఇ. స్త్రీ.

1. ఆకారము, రూపు.

చ. మహిత సముజ్జ్వలాకృతులు మానధనుల్ జనమాన్యులు.
విరా. 1-44

సీ. పుణ్యోజ్జ్వలాకృతియగు నొక్కవనిత.
విరా. 3-88; శాంతి. 4-364

2. దేహము.

క. శ్రీమత్కీర్తిమదత్యయి, రామాకృతి సద్గుణాభిరతి. స్త్రీ. 2-1

3. ఆయా సమయములయందు రాజులు గనఁబఱచు ప్రీతిని ప్రకటించు విహారాకారము.

ఉ. రాజగృహంబు కంటె నభిరామముగా నిలుగట్టఁగూడ దే, యోజ
నృపాలుఁ డాకృతికి నొప్పగు వేషము లాచరించు నే, యోజ
విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే, యోజ
విదగ్ధుఁడై పలుకు నొద్దులకుం దగదట్లు సేయఁగన్. విరా. 1-123

4. విధము.

మ. ...నొండొరున్, మిగులంజాలక కొంతసేపు వడి మేమేఁ బోరి
రుగ్రాకృతిన్. విరా. 2-348

ఆకృష్టము సం. విణ. (అ. ఆ. అ.)

లాగఁబడినది.

క. కర్ణుని మెయి నాలోనన, కర్ణాంతాకృష్టచండకాండములు.
కర్ణ. 3-308

ఆకృష్టి సం. వి. ఇ. స్త్రీ.

ఆకర్షణము.

స్రగ్ధర. మౌళిప్రసక్సంగరంగ న్మధుకర పటలీ మానసాకృష్టి విద్యా
శాలి స్ఫారాబ్జ రేఖాంజలి పుటఘటనా... రుచి స్ఫీతు నాగేంద్ర
కేతున్. విరా. 3-77

ఆకృష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆకర్షింపఁబడినవాఁడు, ఊర్ధ్వఁబడినవాఁడు.

తే ...కలిచేత నాకృష్టుఁడైన నలుఁడు, విగత కరుణుఁడై దమ
యంతి విడిచి చనియె. అర. 2-79

ఆక్తము సం. విశే. (అ. ఆ. అ.)
తడుపఁబడినది.
ఆ. ...ఉల్లసిత లోహితాక్తలాజములను, సురను బలియొనర్చ.
అను. 4-80

ఆక్రందనము సం. వి. అ. న.
ఏడ్చుచు మొఱపెట్టుట.
క. పితృవనము దెసకుఁ జన నయ్యతివ భయభ్రాంతచిత్తయై బాష్ప
జలోద్గతి మొగము గప్ప నిట్లని, యతిరామముగా నొనర్చె
వాక్రందనమున్. విరా. 3-18

ఆక్రందము సం. వి. అ. పుం.
పెద్దయేడ్పు, ఆక్రందనము.
క. నారదుఁ డుపశమ ఫణితులఁ గౌరవసత్తమునిఁ దేర్పఁ గ్రమమున
నాక్రందారవము లుడిగె. ఆశ్ర. 2-159

ఆక్రందించు సం. అ. క్రి.
1. ఏడ్చు.
క. కొడుకుల దెస నెవ్వగఁ జేడ్పడి వందిరి యుధిష్ఠిరున్న యా నృపాలు
నడుగులం బడి భీష్మపాటు నెప్పుచు, నడలి కరుణ నాద మెసఁగ
వాక్రందించెన్,
వ. అయ్యేడ్పుతో నిట్లని విలాపంబు సేయు. భీష్మ. 1-45, 46

2. మొఱపెట్టు.
వ. ఆ సైన్యంబు జనంబులు హాహాకారంబు లెసంగ దీనదశం బొంది
ముకుంద పురందర నందనులం జేరొక్కని యాక్రందించి.
కర్ణ. 3-15

3. పెద్ద పెట్టున ధ్వనిసేయు, బొబ్బరింత పెట్టు.
తే. అడవి దరమిడి నఱుకంగ నంచుఁగల విహంగమంబులు గలగొన
నఱచు తెఱఁగు, దోఁదె వ్రాతఋషు రాధులఁ దున్నుమఁ గలగి,

యన్యజనము లాక్రందించునప్పు డధిప. సౌప్తి. 2-6

ఆక్రమము సం. వి. అ. పుం.

1. నిర్బంధము.

క. జ్ఞాతుల పోరితమును గో, వ్రాతము నాక్రమము విప్రవర్గము చన వున్, నాతుల కారించుటయును, బ్రీతిం జననిచ్చు నతని పెంపొప్పు నృపా. ఉద్యో. 2-86

2. ఆక్రమించుట, క్రమ్ముట.

తే పెరిఁగి పాండవాంబుధి వెల్లివిరిసినపుడు, నిలువ నిమ్మగు దీవిగా నిన్నుఁ దలఁచి, యుండ నత్యంత తుచ్ఛ శిఖండి పల్వ,లాక్రమం బున మునిఁగితే యకట తండ్రి. భీష్మ. 1-58

3. ఎదుర్కొనుట, ఢీకొనుట.

తే. ...చేదిశ పౌరవుల స,మాన ఘోరపరాక్రం బొప్పె మారుతాత్మ, జుండు రారాజు సేనిక పిండుఁ జదిపె భీష్మ. 3-370

4. పరాక్రమము, విజృంభణము.

తే అట్లు భీషణమగు నర్జునాక్రమంబు, ఘోరమైన మురారి శంఖా రవంబు, నధిక భయసంభ్రమంబుల నావహింప, నధిప నలుగడఁ బఱచె సైన్యంబు గలఁగి. ద్రోణ. 3-211; కర్ణ. 1-273

5. వినాశము.

ఉ. ...దే,వావలికైన నత్తెఱఁగు నాక్రమ లీలలు సెల్లనేర్చునే. సౌప్తి. 1-211

6. శత్రు సంహారము.

ఆ. కర్ణు మనము పెద్దగాఁ గొనియాడుదు, మతనికంటె శల్యుఁ డధికుఁ డందు, రతఁడు నతఁడు నిట్టి యాక్రమంబున నాకుఁ బ్రియము సేయఁజాలిరే మహాత్మ. సౌప్తి. 1-236

ఆక్రమించు సం. స. క్రి.

1. బలాత్కారముగాఁ బట్టుకొను.

ఆ. మీరు గలుగ నాక్రమించి, నన్నుఁ గట్టె సూతనందను లిమ్మెయి,

వెఱపులేక భంగపఱచువారు. విరా. 3-19

2. అదిమిపట్టుకొను.

ఉ. దాని నెఱింగి యెంతయు నుదగ్రత వాలక వైరి గ్రక్కునన్, వాని నడంగఁబట్టి పడవైచి మహోగ్రత నాక్రమించెఁ బం,చానన మేణముం బొదువునట్లు. విరా. 2-350

3. వశము సేసికొను.

వ. వారలం గ్రమ్మఱం బండ్రెండు వత్సరంబులు వనవాసంబు సలుపం బుత్త మత్తైన నప్రతిహతంబుగాఁ జతురంత భూచక్రం బాక్రమించి కీర్తనీయులమై వర్తిల్లుదుము.

విరా. 3-117, శాంతి. 1-378

4, ఓడించు, జయించు.

వ. నహుషునకుఁ దేజోహాని లేమింజేసి యతని నాక్రమింపరాదయ్యె ఉద్యో. 1-197, ఆది 7-205

5. కవియు.

ఆ. సత్యశౌచధర్మశాలి దయాపరుం, డట్టి ధర్మపుత్రు నాక్రమింప, మనము దలఁచుటెల్ల మంటలో మిడుత లు,దగ్రవృత్తి నుఱుకఁ దలఁచునట్లు. ఉద్యో. 2-200

6. చుట్టుముట్టు, పొదుపు.

వ. ...వివ్వచ్చుం డలిగి సజ్యశరాసనుండై యాధనురాచార్యుం బటు బాణ విసరవేగంబున నతిక్రమించి కెలంకుల బలంబుల నాక్రమించిన. ద్రోణ. 3-61

7. అతిశయించు, పరాక్రమించు, ఉరవడించు.

వ. అయ్యదువీరుం డాక్రమించి బాహ్లిక తనయుం గొప్పుపట్టి యొఱుగఁ దిగిచి యనుకంప పెంపునం జంపనొల్లక తన్ని విడిచిన. ద్రోణ. 4-275, ద్రోణ 4-28

8. విజృంభించు, చెలరేఁగు.

చ. ...ఇంక నెమ్మెయిం దెగఁడను భీతి యోధుల మదన్ జనియింపఁగ

నాక్రమించినన్. ద్రోణ. 5-227; సభా. 1-195.

9. ఎదుర్కొను, మార్కొను.

తే. చంపెఁ గురువిభు నాకు లజ్జాకరముగ, భీముఁ డదియు నధర్మ సంగ్రామవృత్తి, నతఁడోపక వచ్చి ప్రాణాపహార, మాచరింపఁగఁ బూని నన్నాక్రమించె. సౌప్తి. 2-74.

చ. ...పురాణ పురుషులైన కృష్ణులు రణంబున శాత్రవు లాక్రమించుటం, గుపిత మనస్కులైన నిలకున్ బ్రదు కెమ్మెయిఁ గల్గ నేర్చునే. కర్ణ. 3-251.

10. పూను, ఆవేశించు.

క. నలుఁ దొల్లి యాక్రమించిన, కలి కర్కోటక విషంబు గ్రక్కుచు నొడలన్, వెలువడి నలునకు విహితాంజలియై తన్నెఱుఁగఁ జెప్పె చంచలుఁ డగుచున్. ఆది. 8-178.

11. భంగపఱుచు, అవమానించు.

వ. తన్ను నాక్రమించి తనతోఁబుట్టువు రుక్మిణిం గొనివచ్చిన యాకృష్ణు సన్నిధిన సిగ్గులేక యాడిన మాటలు విని చిఱునవ్వునవ్వుచు.
ఉద్యో. 4-175.

ఆక్రాంతము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఆక్రమింపఁబడినది.

క. ఇంత యెఱుంగవు సైన్యము, లింతవడిం దలలు చీర లెఱుఁగక మోహాక్రాంతంబులయ్యె. విరా. 5-215.

2. అణఁపఁబడినది.

ఉ. ...అద్దెసఁ గల్గు యోధు లాక్రాంత విరోధి దర్పుఁడు పురందర నందను కల్మి నిశ్చింతత నుల్లసిల్లెదరు. శల్య. 1-50.

ఆక్రాంతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆక్రమింపఁబడినవాఁడు.

వ. ...కొంతసేపు చింతాక్రాంతుండై యమ్మహీకాంతుండు.

మంత్రులం జూచి. విరా. 3-89

ఆక్రోశము సం. వి. అ. పుం.

1. చాటింపు, ప్రకటన.

తే. తలరి యమ్మునిఁ దెగఁ జూచి ధర్మరహితుఁ, డగుట యెవ్వరు నెఱుఁగని యట్లు గాఁగ, నేఁడు గాలఁబు గడపిన నెఱిఁగి భూత, గణము లాక్రోశ మొనరింపఁగా నతండు.

వ. తన దుష్కర్మంబు ప్రకటం బగుటకు రోసి, ఉద్యో. 1-119, 120

2. (రక్షణమునకు) బిగ్గఱగా నఱచుట, కేకలువేయుట.

తే. ...చచ్చె వాఁడు, దాది యాక్రోశమున నార్తనాద మెసఁగ.
శాంతి 1-289, ఆది 6-116

ఆక్రోశించు సం. స. క్రి.

1. నిందించు.

వ. ...ఉతథ్యుం డను మునివరుని పత్ని మమత యనుదాని గర్భిణి నభ్యాగతుండయి బృహస్పతి దేవర న్యాయంబున నభిలషించినఁ దదీయ గర్భస్థుండయిన పుత్రుం డెఱింగి ధర్మవిరుద్ధంబని యాక్రోశించిన వానికి నలిగి బృహస్పతి. ఆది. 4-226

అ. క్రి.

2. (రక్షణముకొఱకై) కేకలువేయు, బిగ్గఱగా నఱచు.

వ. గవాధ్యక్షుండు రథంబు దోలికొని యాక్రోశించుచుం బురంబున కరుగుదెంచి. విరా. 4-4

3. విలపించు, ఏడ్చు.

వ, అని దీనవదనుండై యాక్రోశించువానికి నాకాశంబుననుండి యొక్క దేవదూత యిట్లనియె ఆది, 1-150

ఆక్షిప్తము సం. వి. (అ. ఆ. అ.)

కలఁత పెట్టఁబడినది. సంక్షుభిత మైనది.

మహాస్రగ్ధర :- భయాక్షిప్తయోధ వ్రజంబున్. సౌప్తి. 2-9

ఆక్షేపము సం. విణ. అ. పుం.

1. త్రోసివేయుట, చిమ్మివైచుట.

శా. ...బాణజ్వాలా పాతంబునఁ దూలనేసి చటుల వ్యాపార ఘోరా
నిలాక్షేప క్షోభిత వారివాహచయభంగిం జూపె నేపారఁగాన్.
ద్రోణ. 3-229

2. త్రోసికొని పై కెగయుట.

వ. పలువురు రక్కసులు గ్రక్కున నవ్వాలి నందనుం బోదువం బట్టిన బిట్టెగసి మార్తాండశిఖరంబు పైకి దాఁటుటయుఁ దదాక్షేప వేగం బున నన్నిశాచరులు ధరణీతలంబున జర్జరిత శరీరులై పడిరి.
అర. 7-63

ఆక్షేపించు సం. స. క్రి.

1. నిందించు

వ. అని యిట్లు పుండరీకాక్షుండు దన్ను నాక్షేపించుట యాకర్ణించి కౌరవేశ్వరుండు. శల్య. 2-324

వ. అని విధాత్రుని ధర్మువు నాక్షేపించు ద్రౌపదిం జూచి.
అర. 1-228; సభా. 2-50

2. దెప్పు, దూషించు.

వ శిశుపాలుం డుపాలంభనపరుండయి యధోక్షజు నాక్షేపించుచు ధర్మరాజున కిట్లనియె. సభా. 2-7

3. ధిక్కరించు.

(చిత్రాంగదుఁడు) అతండును నతివ్యాలోలుండై గర్వంబున నెవ్వరి నుఱక సుర దనుజ గంధర్వాదుల నాక్షేపించుచున్న వాని కలిగి చిత్రాంగదుండను గంధర్వపతి యుద్ధార్థియై వచ్చినం గురుక్షేత్రంబునందు. ఆది. 4-195

4. నిరసించు, తక్కువగాఁ జేయు.

సీ. నీలజీమూతంబు లీల నాక్షేపించి నల్లనై తోఁతెంచు నల్లగృహము.
ఆది. 6-210

5. కాదని త్రోసిపుచ్చు, త్రోసిరాఁజను.

వ. అని పలికిన నాగ్రుధవచనంబు లాక్షేపించి యజ్ఞంబుకంబు వారల నుద్దేశించి. శాంతి. 3-371

ఆఖండలసూతి సం. వి. ఇ. పుం.

దేవేంద్రుని కొడుకు, అర్జునుఁడు.

ఉ. ఖాండవ మేర్చునప్పుడు దగన్ రథచోదకవృత్తి సల్పి యా,
ఖండలసూతికిన్ జయముగల్గ నొనర్చినయట్టి బుద్ధియున్.
విరా. 4-37

ఆఖండలుఁడు సం. వి. అ. పుం.

ఇంద్రుఁడు (వ్యు. శత్రువులను ఖండించువాఁడు)

ఉ. ...ఆ, ఖండలుఁ డున్న గద్దియ సగంబుననుండె. విరా. 1-85

ఆఖ్య సం. వి. ఆ. స్త్రీ.

పేరు.

శా. శ్రీ మహాభారతాఖ్యానాఖ్యామృతసూచి యొప్పు. ఆది. 3-21
రావణాఖ్యా నిరూఢుఁడ. అర. 6-888

ఆఖ్యము సం. విశ. (అ. ఆ. అ.)

పేరుగలది.

శా. ...భారతాఖ్యమగు లేఖ్యంబైన యామ్నాయమున్. విరా. 1-8

గీ. ఉత్తరాఖ్య మొకండు. శాంతి. 5-41

ఆఖ్యానకము సం. వి. అ. న.

చిన్నకథ.

మ. అమితాఖ్యానక శాఖలం బొలిచి, ఆది. 1-75

ఆఖ్యానము సం. వి. అ. న.

1. కథ.

క. ఈ యాఖ్యానము విని భూ, నాయకుఁ డెవ్వండు. శాంతి. 3-122

క. నారాయణీయమగు నీ, పారాఖ్యానంబు వినినఁ జదివిన.
శాంతి. 6-541

2. పూర్వవృత్త కథనము.

తే. పుత్త్రి శోకాపహంబును బుణ్యతమము, నైన యాఖ్యానమున
వాదు మానసంబు, కలఁక యంతయుఁబాసె (షోడశరాజ చరిత్ర

మును నారదుఁడు చెప్పుట) ద్రోణ. 2-217

3. చెప్పుట, వినిపించుట.

వ. కృష్ణ ద్వైపాయనుండు వైశంపాయన మునిం జూచి శ్రీమహా భారత కథాఖ్యానం బాద్యంతం బితనికి సవిస్తరంబుగాఁ జెప్పుమని పంచిన. ఆది. 3-6

4. పూర్వచరిత్ర ప్రతిపాదక గ్రంథము— ఇతిహాసము.

శా. ...శ్రీ మహాభారతాఖ్యానాఖ్యామృతసూతి యొప్ప.

ఆది. 3—21, ఆది. 3-11

5. ఆర్ష మహాకావ్యముల నడుమ వచ్చెడు కథావిశేషము,

వ ఉదాహరణంబైన యీ గృధ్రజంబుకోపాఖ్యానంబు. శాంతి. 3-381

సీ ఇన్నిలోపాఖ్యాన మెప్పుడు దత్తావధానులై వినువారు. అన. 2-230

ఆగంతుకుఁడు సం. వి. అ. పుం.

అతిథి.

తే. పద్ముఁ డనుపేరి య న్నాగపతి... ఆగంతుక ప్రియతముండు. శాంతి. 6-558

ఆగడము దే. వి.

1. దౌర్జన్యము, దౌష్ట్యము.

సీ. వేశ్యయొకత దొల్లి విద్యాంసు నొకరుని, ముచ్చని తలవరుల్ మోఁదఁ జూచి, -తే- యితఁడు మావాఁడు మీరిది యేటి కాగ, డంబు సేసెద రని మోక్షణంబు సేసి. అను. 5-812

2. వంచన, మోసము.

సీ. ...వృష్ణికుమారులు... సాంబున, కంగనాలంకార మనురఁజేసి... యమ్మహాముని వర్గమునకు... వందన మొనర్చి యీ భామిని బభ్రుని భార్య ప్రజలఁ —తే- గనునె యిదియని యడిగినఁ గౌర వేంద్ర, యత్తపోధనవర్యు లయ్యాగడమున, కాత్మఁ గందుఁ గ్రోధా నల మగ్గలముగ, నెలయ నక్కుమారులతోడ నిట్లనిరి:—

మౌస. 3, ఉద్యో. 4-376, అను. 1-261

ఆగతము సం. విశే. (అ. ఆ. అ.)

1. వచ్చినది, ఆయాతము.

ఉ. బహుళోగ్రమహాస్త్ర గతాగతంబులన్. భీష్మ. 1-250

వి. అ. న.

2. ఆగమనము, రాక.

తే. వినుము బ్రహ్మోదితంబు ప్రవృత్తిధర్మమది గతాగత వ్యాప్తులు నావహించు.... శాంతి. 4-329

గతాగత భ్రమణంబుల నలయం దొడంగి. అర. 4-170

ఆగతి సం. వి. ఇ. స్త్రీ.

1. ఆగమనము, రాక.

క. దండనీతి సమారంభము నడపుఁ గృతయుగాగతి నధిపా. శాంతి. 2-288

2. ప్రాప్తి.

చ. ...విక్రయింపఁగా, దనుమతి యూఁది వైశ్యకృతినైనను విప్రున కాపదాగతిన్... శాంతి. 2-344

ఆగతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

సీ. ఆగత నృపాలుఁ డచ్చెరువొంది. అశ్వ 4-140

ఆ. అస్త్రదర్శనాగతాఖిల క్షత్రియ వైశ్య శూద్ర వివిధ వర్ణజనుల కలకలంబు. అది. 6-7

ఆగమనము సం. వి. అ. న.

1. రాఁక, వచ్చుట

క. స్వాగతమే మీ యిద్దఱు, యాగమనంబునకు హేతువగు కోర్కి యను,ద్వేగంబున వెలిఁగింపుఁడు. ద్రోణ. 2-362, శాంతి 6-594

2 ప్రాప్తి.

వ. మేము నిద్రాగమనంబున జడులమై యున్నవారము. సౌప్తి 1-65

ఆగమము సం. వి. అ. పుం.

1. వచ్చుట, రాక.

క ...దుర్వినీతుల, కగు ననిమిత్తాగమంబు లయిన భయంబుల్.
ఆది. 1-85.

వ అట్టి శారదాగమనంబున. అర. 4-148.

2 ప్రాప్తి, పొందుట.

ధనధాన్యాది సంపదాగమంబులు.

భీష్మ. 1-88, శాంతి. 5-848, శాంతి. 5-247, శాంతి. 1-189.

3. వేదము.

క. నారదముని త్రైలోక్య సమారాధ్యుం, డతని పలుకు లాగమ.
వాక్యోదారము లు వినుము. ఉద్యో. 4-854.

సీ. ఆగమత్రయంబును నగ్నిత్రయంబును. శాంతి 3-48.

4. దేవపూజా విధానమును తత్సంబంధిత విషయములను దెలువు పొంచ.
రాత్రాదికము.

చ. ...జగత్పరిపూజ్యములైన యీశ్వరాగమములయందు నిల్పితే.
ప్రకాశముగా హృదయంబు భక్తితోన్. ఆది. 1-10.

5 జనప్రవాదము.

సీ ఈ క్రమంబు లోకాగమంబులందు విరుద్ధము.
ఆది 8-98, ఆది. 8-11.

6. శాస్త్రము.

క. జననీజనకులచే నగు, జననం బాగమము తను విషయం బని.
చెప్పున్. అను. 4-140.

ఆగమిష్యమాణము సం. విణ. (అ. ఆ. అ..)

రానున్నది.

ఆ. మానితాగమిష్యమాణ చైత్రమాస పౌర్ణమాసి మహితాశ్వమేధ.
కాలంబు. అశ్వ. 4-98.

ఆగస్సు సం. వి. స్. న.

దోషము, అపరాధము, తప్పు.

ఆ. మీరు నాకు నేను మీకు నెన్నండు మున్నహిత మాచరించినదియు.

లేదు, మీకు నేల నే నమిత్రుఁడనైతి ని, రాగసుఁడ సద్గుణాన్వి
తుఁడ. సభా. 1-185

ఆగామి సం. విణ. (న్. నీ. న్.)

ప్రాప్తించునది, ప్రాపింపనున్నది.

వ. ఆగామి నిజప్రాదుర్భావంబుల తెలంగెల్ల నెఱింగించె.
శాంతి. 6-467, ఆది. 7-164

2. వచ్చునది, రానున్నది.

వ. ఆగామియయిన చైత్రంబు పున్నమనాఁ డన్నరేంద్ర చంద్రు
నశ్వమేధయాగంబున కనురాగం బెసఁగ రమ్మి. అశ్వ. 4-128

ఆగారము సం. వి. అ. న.

అగారము, ఇల్లు

క, ...క్రీడాగారములు గట్టఁ దొడఁగుడు. అర. 5-331. మౌస. 77

ఆగ్నికము సం. విణ. (అ. ఆ. అ.)

అగ్ని సంబంధమైనది.

సంగ్రామాగ్ని కాజ్యాహుతుల్, గా వైరిక్షతజంబు ద్రేల్చి.
శాంతి. 1-181

ఆగ్నీధ్రుఁడు సం. వి. అ. పుం.

అగ్నీధ్రమునందుండు ఒకానొక ఋత్విజుఁడు.

(అగ్నీధ్రము = యజ్ఞవేదికలో ఉత్తరభాగ మందుండు స్థాన విశేషము
ఇతని పని యజ్ఞమునందు నిప్పు రగుల్చుట)

వ. ...వీరల పుత్రశిష్యగణంబులు క్రమంబున మైత్రావరుణుం
డును... బ్రాహ్మణాచ్ఛంసియు నాగ్నీధ్రుండు... సుబ్రహ్మ
ణ్యుండునగా- సభా. 1-292

ఆగ్నేయము సం. విణ. (అ. ఈ. అ.)

1. అగ్నికి సంబంధించినది, అగ్ని దేవతాకము.

అశ్వత్థామ యాగ్నేయాస్త్రంబు సంక్షీణం బగుటయు.
ద్రోణ. 5-403

2. తీక్ష్ణము, వేడిమిగలది రౌద్రము.

సీ. సౌమ్యాగ్నేయ యోగ కలిత మఖల జగంబు. అను. 4-441

సీ. ఆగ్నేయ భావరూధమైన యాకృతి లోకహితార్థముగ వహించి నాఁడ. అను. 4—441

3. తగులఁబడునది

క. ఈ గృహ కుడ్యంబులు లా,క్షాగర్భము లాజ్యతైల గంధులు మఱి శ,స్త్రాగార సమీపము మా,యాగృహ మగు నిది యవశ్య మాగ్నేయంబై. ఆది 6-150

ఆగ్నేయాస్త్రము సం. వి. అ. న.

అగ్నిదేవతాకమైన యస్త్రము, అనలాస్త్రము.

వ. అతనిపై నాగ్నేయాస్త్రంబు ప్రయోగించిన. ద్రోణ. 1-388

ఆగ్నేయుఁడు సం. వి. అ. పుం.

కుమారస్వామి.

సీ. గాంగేయుఁ డన మఱి కార్తికేయుఁ డన, నాగ్నేయుఁ డన రౌద్రుఁ డనఁగ శరవణోద్భవుఁ డన గుహుం డుద్భవిల్లెఁడె. ఆది. 6-59

ఆగ్రయణుఁడు సం. వి. అ. పుం.

భానుఁడను వహ్నికి సోమపుత్రియైన బృహద్భాసయందుఁ బుట్టినవాఁడు. అగ్నులలోఁ జేరినవాఁడు. చూ. అర. 5—167

ఆగ్రహము సం. వి. అ. పుం.

1. ఆక్రమణము.

ఉ. ...సమగ్రకో,పాగ్రహ బుద్ధి మాదెస ననార్యుఁడు కార్యము నందు భర్తరా,ష్ట్రాగ్రజుఁడు. విరా. 5-15

2 ఒత్తిడిపెట్టుట, నిర్బంధపఱచుట.

(ధర్మజుఁడు భీష్మునితో) వ. ఆగ్రహంబున నే మేనియును నడుగుచున్నవానినిగా నన్నుం దలంపవలదు. శాంతి. 6-221

3 కోపము,

చ, మనకు నజాతశత్రుని సమంచిత మార్దవమూఁది సంధిసేయ

మచితమైన కాలమిది యాగ్రహముం జూర నీకు చిత్తమున్.
శల్య. 1-54

ఉ. భీముఁడు ధార్తరాష్ట్రకుల భీషణరోషుఁడు చిత్త మెప్ప డెత్తై మద మెత్తునో యతని యాగ్రహ వృత్తికి లోనుగాక మీ రే మెయినైన వంచన వహించి తొలంగుట మత్సమీహితం, బేమఱకుండఁ గావలయు నిర్విషమార్గములోన నాతనిన్.-విరా 1-177

(ఈ యర్థము సంస్కృతమునఁ గానరాదు. తెలుఁగు గ్రంథములయందును వాడుకయందును గనిపించుచున్నది)

ఆగ్రహించు సం. అ. క్రి.

కోపించు.

ఆ. ...భీష్మ పలుకు లవి కర్ణశూలంబు, లయినఁ జేదినాథుఁ డాగ్రహించి...

ఉ. ...ఇట్లని పల్కె నల్కతోన్. సభా. 2-38, 39

2 చలపట్టు, మాత్సర్యముగొను.

క. ...కర్ణుఁ డమ్మువ్వుర సంపిహిత శరీరులఁ జేసెను బహువిధ బాణములఁ జలము బలమును మెఱయన్.

చ. కనుఁగొని శల్యుఁ డిట్లనియెఁ గర్ణునితో నిది యేల ధర్మనందను పయి నాగ్రహించెదు కర్ణ. 2-338, 339

ఆఘాటము సం. వి. అ. పుం.

ఎల్లసీమ

వ ఇట్లు కృతప్రతిజ్ఞుండై క్షత్రియులనెల్ల వధియించి దిగ్దంతి దంతాగ్రశాఘాట మహీచక్రంబు సాధించి. అర. 3-155

ఆఘాతము సం. వి. అ. పుం.

1. వధ, సంహారము.

శా ...త్రిగర్తేశుండు చే వీచుడుం, గ్రీడాఘాత నిరూఢి నాశ్వికులు వారిం దున్మిఁతూఁటాడిసన్. విరా. 3-132

2. వ్రేటు, దెబ్బ.

తే. ...కేక,యులును మాత్స్యపాంచాలురు నొక్క పెట్ట,కవిసి విరిసిరి తచ్ఛరాఘాతభీతి: ద్రోణ. 1-299, అను. 5-100

ఆఘోషణము సం. వి. అ. న.

1. చాటింపు.

తే. ...గురుప్రతిన యెల్లెడఁ జాటించె రాజరాజు.

వ. ఇట్లు శిబిరంబునను సేనాస్థానంబునను గలయ నాఘోషణంబు సేయించిన. ద్రోణ. 1-114; 115

2. పెద్ద మ్రోత.

(కుమారస్వామి) ఆఱుముఖంబుల నొక్కపెట్ట యార్చినం బ్రళయ భైరవారావభీషణంబైన తదాఘోషణంబున.., అర. 5-207

ఆఘ్రాణము సం. వి. అ. న.

వాసన చూచుట, మూర్కొనుట.

వ. ఆ ఘటోత్కచుండు ధర్మవందనను కళివందనంబు సేసిన నతండు సంతుష్టాంతరంగుండై యాలింగనంబును మూర్ధాఘ్రాణంబును జేసి యగ్గించె. ద్రోణ. 3-268

2. వాసనపీల్చుట.

వ. తదీయవిస్రగంధాఘ్రాణంబునను యోధులు వీతచేతస్కులైరి. శల్య. 1-341

ఆఘ్రాణించు సం. స. క్రి.

మూర్కొను, చూచుచు.

వ. అశ్వవపాహోమంబునం బరఁగు గంధం బాఘ్రాణించి ధర్మనందనుండు. అశ్వ. 4-184

వ. (శంతనుఁడు) ఒక్కనాఁడు యమునా తీరంబున వేఁటలాడుచుఁ గ్రుమ్మరువాఁ డపూర్వసురభిగంధం బాఘ్రాణించి. ఆది. 4-169

ఆచమనము సం. వి. అ. న.

ఉపస్పర్శము, ఆచమించుట.

వ ...కృష్ణుఁడును జిష్ణుతోన దదీయ సదనంబునకుం జని విమల జలంబులం గృతాచమనుండయి. ద్రోణ. 2-389

తే. గరగ లోనఁగిన నరుఁడు భూసురులొనర్చు, నాచమనముఖకర్మలందు షష్ఠభాగఫలమొందు. అను. 2-388

ఆచమించు సం. స. క్రి.

ఆచమనము చేయు.

వ. పూర్వాభిముఖుండయి శుద్ధోదకంబులం బ్రక్షాళిత పాణిపాదవదనుండయి యాచమించి పౌష్యానుమతంబున నద్దేవి యొద్దకుం జనిన. ఆది. 1-97

ఆచరణము సం. వి. అ. న.

1. ఒనరించుట, చేయుట.

వ. అనిన విని ధర్మాచరణంబున కింత పట్టి పెనంగవగునె. ఉద్యో. 4-308

వ. పురుషుం డేమిటఁ బాపాచరణమునకుఁ జొచ్చు. శాంతి. 5-368

2. కృత్యము, కార్యము.

క. విరటుఁడు సంభ్రమమును నాదరమును భక్తియును నాత్మఁ దలకొనఁ బూజాపరుఁడై సమయ సముచితాచరణంబులు నిర్వహించె సమ్మదలీలన్. విరా. 5-390

వ. పాంచాలి సుదేష్ణ మందిరంబునం దానుచితాచరణంబున నునికియు. విరా. 2-274

3. అనుష్ఠానము.

వ. ఇటమీఁద నియమాచరణంబునకు నొక్క సంవత్సరంబు గొలంతగలదు. విరా. 1-313

ఆచరణీయము సం. విణ. (అ. ఆ. అ.)

ఆచరింపఁదగినది.

వ. కావున గృహస్థ ధర్మంబ యాచరణీయం బట్లు గాక. శాంతి. 1-77; అను. 3-338

ఆచరించు సం. స. క్రి.

1. చేయు, కావించు.

ఆ. పనులు పట్టువడిన పదపడి నరుఁ డెద్ది, యాచరించెఁ గౌరవాధి
నాథుఁ డేమి చేసె. విరా. 4-278

వ. శమీవృక్ష సమారోహణం బాచరించి.

విరా. 1-178; శాంతి. 5-210; కర్ణ. 1-298

2. ధరించు (వేషము మొ.)

ఉ. ...ప, యోజ నృపాలుఁ డాకృతికి నొప్పగు వేషము లాచరించు.

విరా. 1-123

ఆచరితము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఆచరింపఁబడినది, చేయఁబడినది.

వ. దైవంబు దుఃఖభాజనత్వం బొనర్చుటం బూర్వజన్మాచరితంబైన
సుకృతంబు లేమి. స్త్రీ. 1-14

క. అనదియం దాచరితస్నానుండై. శాంతి. 5-5

2. నిర్మింపఁబడినది, కూర్పఁబడినది.

వ. ఇచ్చుటయు బుచ్చుకొనుటయును నివి దైవాచరితంబులు మీకుం
బనిగాదు. శాంతి 4-159

ఆచారము సం. వి. అ. పుం.

1. నియమము.

క. ఆరయ నెంమను గౌరవ, భారం బెడలంగనీక పాతివ్రత్యా,చా
రముమై వర్తింతురు, సైరంధ్రీజాతివారు సౌజన్యమునన్.

విరా. 1-112

2. ఆచరించుట, అనుష్ఠించుట.

వ. నీతిశాస్త్ర సముద్భవం బెఱింగించి దీని నధిగమింపను దదీయాచా
రంబు నడపను శక్తుండగువాని నొక్కరుని నిర్దేశింపవలయు నని.

శాంతి. 2-205, శాంతి. 3-163

3. ధర్మము.

క. నీచము లయ్యేడు పనులకు, నాచాలమి యెఱిఁగి మన్ననకుఁ

శాస్త్రముగా, నీ చిత్తంబునఁ గైకొని, యాచారము దప్పకుండ నరయుము నమ్మన్. విరా. 1-318

క, నాచిత్తము శాద్రుశులకు, గోచరమే యస్మదీయ కులజన సంశి, జాచార మహిమ యట్టిది,యే చెప్పకు తద్విధాతిహీనవచనముల్. విరా, 1-327

వ. ...ధర్మాకారంబు నిర్దేశించితి వృత్తమాచార ప్రకారం బెఱింగిం పవే. శాంతి. 5-221

తే. వేద మాచారములఁ జెప్పు వివిధ గతుల, సకల హితమగునట్టి యాచార మరయ, ననఘ వేఱొండు గలదె మహాత్మ లెద్ది, యాచరించిరి దానిఁ జేయంగ వలయు. శాంతి. 5-222

4. శీలము.

శా. సారాచార నిరూఢుఁడైన ధనురాచార్యున్ వధింపంగ. సౌప్తి. 1-68

క, ఆచారనేమియుఁ బ్రాణయుగంబును. శాంతి. 5-92

5. నడవడి, ప్రవర్తనము.

క, అనిన విని ధర్మజుఁడు శాంతనవునితో జనుల కెవ్విధము నాచారంబున నెట్టిపాటి శీలంబున నే విద్యను మహాత్మ ముక్తి దొరకొనున్. శాంతి. 5-18

మ. హరి మేనల్లుఁడు బాహువీర్య పటుశౌర్యస్ఫూర్తి త్రైలోక్య సుందరుఁ డాచారపవిత్రుఁడు. విరా. 5-363

6. విధి, కృత్యము.

వ. గీతవాద్య నృత్తంబులును నాదిగాఁగల వివిధ శుభాచారంబులం బ్రవర్తింప నియోగింపవలయు ననిన. విరా. 3-286

వ. ఇట్లు సూర్యోదయం బగుటయు ధృతరాష్ట్రుండు దశాకాలోచితాచారంబులు నిర్వర్తించి. ఉద్యో. 2-115

7 సంప్రదాయము, గురువులు పెద్దలు మొదలగు వారినుండి పరంపరగా వచ్చు వాడుక.

సీ. సజ్జనులం దురాచారవంతుల. శాంతి 4-117

వ. ఆచార పరిపాటి యవలంబించి యిట్లుపాధ్యాయ వరణంబు సేసి.
శాంతి. 6-255

ఆచారవంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.)

ఆచారము గలవాఁడు, సదాచార సంపన్నుఁడు.

వ. సజ్జనులం దురాచారవంతుల. శాంతి. 4-117

ఆచారి సం. విణ. (న్. ణీ. న్.)

ఆచారము గలవాఁడు.

వ. ...ఆసమంచితాచారులతోడ నాశ్రమ ప్రకారంబు లెఱింగించెద.
అశ్వ. 2-167

ఆచార్యకము సం. వి. అ. న.

1. ఉపాధ్యాయత్వము, గురుత్వము,

క. ...కృపాచార్యుఁడు మత్పితృసఖుఁ డాచార్యక మొనరించె మాకు శైశవము తఱిన్. విరా. 5-9

2. ఉపదేశము, శిక్ష.

వ. ...నీ కొడుకుం దోడ్కొని ద్రోణుని కడకుం జని జయద్రథుండు దనకు నర్జునునకు ధనుర్విద్యా విభవంబు నందలి వాసి యెట్టిదని యడిగిన నతండు నీకును నతనికి నాచార్యకంబు సమప్రకారంబ యవ్వీరుండు వివిధశ్రమంబుల యలజడి కోర్చి యలఘు ప్రయోగంబులు పెక్కులు సాధించుటంజేసి నీకంటె నధికుండైయుండు.
ద్రోణ. 2-296

ఆచార్యుఁడు సం. వి. అ. పుం.

1 శిక్షకుఁడు, ఉపాధ్యాయుఁడు, గురువు.

ఆ. సకల కురుకుమార చాపశిక్షాచార్యుఁడు.
విరా. 5-118; ద్రోణ. 1-158

2. బృహస్పతి.

వ. జంభారి కర్తవ్యం బెయ్యది యని యడిగిన నాచార్యుం డితం డెఱింగినను విస్పష్టంబుగా నహుషు వృత్తాంతంబంతయు వివరిం

చెదం గాక యని తలంచి యిట్లనియె. ఉద్యో. 1-191

3. ద్రోణుఁడు.

క. సూర్యోదయావసరమునఁ, దుర్యోధను బలము ప్రబల దోర్బల లీలా,ధుర్యగతి నడచె భీష్మా,చార్య రవిసుతాది యోధ సంఘో ద్భటమై. విరా. 4-8

4, మహా మంత్రోపదేష్ట- తత్త్వోపదేష్ట.

క. జననీ జనకులచేఁ నగు, జననం బాగమము తను విషయమని చెప్పన్, విను మాచార్యు వలన నొం,దిన పుట్టు జరామరంబు దివ్యంబు నగున్.

వ. కావున గౌరవంబున నాచార్యుండు సర్వాధికుండు. అను. 4-140, 141

క. విను మాచార్యులు నూర్వురు, జనక నృపాలునకు వారు సంతతంబును న,జ్జనపతి వినిపింతురు త,త్త్వ నిరూపక శాస్త్రములు పృథగ్విధములుగన్. శాంతి. 4-340

5. ఆటితేటినవాఁడు, ఉపదేష్ట.

శా. భక్తాంభోరుహ బాలసూర్య దనుజ ప్రధ్వంసనాచార్య. శాంతి. 1-398

ఆచితము సం. విశ. (అ. ఆ. అ.)

కప్పఁబడినది.

క, వడి సవ్యసాచి శ,రాచిత దేహులుగఁజేసె నందఱఁ గడిమిన్. ద్రోణ. 1-158

ఆచుంచితము సం. విశ. (అ. ఆ. అ.)

తాఁకఁబడినది.

ఉ. ...ప్రకటస్ఫుట భూషణ రత్నరోచిరా,చుంబిత దిగ్విభాగ, అర. 4-216

ఆచ్ఛాదనము సం. వి. అ. న.

వస్త్రము.

తే. గ్రాసమాచ్ఛాదనంబు దక్కంగ నెవ్వఁ డర్థి నెయ్యది యిచ్చిన నందక... అశ్వ. 2-172

వ. (యయాతికి) శర్మిష్ఠం జూపి యిది వృషపర్వుని కూఁతురు దీనికిం బ్రియంబున నన్న పాన భూషణాచ్ఛాదన మాల్యానులేపనాదుల సంతోషంబు సేయునది. ఆది. 3-179

ఆచ్ఛాదితము సం. విణ. (అ. ఆ. అ.)

కప్పఁబడినది.

సీ. అయ్యుధిష్ఠిరుఁడు నానాస్త్రంబు లేసిన, నాచ్ఛాదితం బయ్యె నంబరంబు. కర్ణ. 1-192

ఆజగరము సం. వి. అ. న.

అజగర చరిత్ర. ఆది. 1-32

ఆజగవము సం. వి. అ. న.

మాంధాతృని ధనుస్సు.

వ. ...అమ్మాంధాతృండు... యజగవంబను ధనువును దివ్యాస్త్రం బులు నభేద్య కవచంబును ధరియించి. ఆది. 3-205

ఆజానేయము సం. వి. అ. పుం.

1. అజానేయ దేశమునకు సంబంధించినది మేలుజాతి గుఱ్ఱము)

వ. ...ఆజానేయ తురంగారూఢులైన యాశ్వికులు. ఆది. 4-10

2. ఒక దేశము.

ఆ. ఆజానేయ బాహ్లిక వానాణ పారసీక దేశంబులం గల హయంబుల. సభా. 2-118

ఆజామీఢుఁడు సం. వి. అ. పుం.

అజామీఢుని వంశస్థుఁడు, యుధిష్ఠరుఁడు

శా. రాజత్కీర్తులు వచ్చి కాంచి రనఘుల్ రాముండుఁ గృష్ణుండు న,య్యాజామీఢు నజాతశత్రు... గాంగేయాగ్రజున్ ధర్మజున్. ఆది. 7-215

ఆజి సం. వి. ఇ. స్త్రీ.

యుద్ధము.

సీ తన బంటుతన మాజిఁ గనిన మార్తురకైనఁ బలుమాఱు నగ్గింప

వలయువాఁడు. విరా. 2-208

ఆజీవి సం. వి. (న్. సీ. న్.)

ఒకదానిని ఆశ్రయించి బ్రతుకువాఁడు, ఒకదానిని వృత్తిగా బెట్టుకొని బ్రదుకువాఁడు. ఉపజీవి.

క. విను మర్థార్జకులను గా,ర్యనిపుణ మానసులు నాయుధాజీవులు ద,క్కనుగల పనుల జనులు గలరు. శాంతి. 3-38

(ఆయుధాజీవులు = ఆయుధములు ధరించి వానిమీఁద జీవించువారు- సైనికులు, రాజభటులు మొ.)

ఆజీవిక సం. వి. ఆ. (స్త్రీ).

జీవనార్థమగు వ్యాపారము, బ్రతుకుతెరువు, జీవనము

క. రాజునకు ధర్మము శస్త్రోపజీవిక యొకఁడ. శాంతి. 5-494

ఆజీవిత సం. వి. ఆ. (స్త్రీ).

బ్రదుకుట

క. ధృతవేసత్యజనానల, వితతి వృథా త్యాగ సోమ విక్రయ వృష లీ, పతితా దుర్గ్రాహ మాజీ,వితలు బిసస్తేయ కష్టవృత్తికి నెనయే. అను. 3-240

ఆజ్ఞ సం. వి. ఆ. (స్త్రీ).

ఉత్తరువు, ఆదేశము.

క. ఆజ్ఞాభంగం బయినం బ్రాజ్ఞేతరుసట్లు దుఃఖపడియుండఁడె. ఉద్యో. 1-207

మ. భవదాజ్ఞా దృఢబంధసంయమిత కుంభద్వేగమై కాక నాఁ, డవ లీలన్ మన యర్జున ద్విపము... కౌరవ్యాంబుజ శ్రేణిఁ జిక్కు వడం జేయదె. విరా. 1-56

ఆజ్ఞాపనము సం. వి. అ. న.

1. ఆజ్ఞాపించుట, ఆదేశించుట.

వ. సాత్యవతేయ మునిపతి కురుపతి పాలికిం జనుదెంచి నేఁడు మొదలునంతునకుం దొడంగుము... సమస్త శుభంబులు నావహిల్లునని ఆజ్ఞాపనంబు సేయుటయు. అశ్వ. 4-171

2. నియమనము- నియోగించుట.

సీ. ...అమ్మహానీయుఁ డట్లగు టంబుజా,సనుని యాజ్ఞాపనమున.
ఆర్ర. 2-77

ఆజ్ఞాపరిపాలకుఁడు సం. వి. అ. పుం.

ఉత్తరువులను నెరవేర్చువాఁడు- ఆజ్ఞలనుబట్టి పరిపాలించువాఁడు.

వ. ...తత్సంబంధ (కీచక సంబంధి) బద్ధుండును నాజ్ఞా పరిపాలకుం డును గావున మత్స్యపతి. విరా. 2-135

ఆజ్ఞాపించు సం. స. క్రి.

ఆజ్ఞవెట్టు, నియోగించు.

వ. భృత్యులకు జీవితంబులు వెట్టుటకుఁ గర్మకలాపంబులు సేయించు టకు నకులు నాజ్ఞాపించి. శాంతి. 1-378. స్వర్గ. 77

ఆజ్ఞాపితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

ఆ. అవనిప ధుచేత నాజ్ఞాపితుండయి సూతనందనుండు ప్రాతికామి.
సభా. 2-206

ఆజ్యపాత్రము సం. వి. అ. న.

నేతిగిన్నె- హోమమునకై తీసియుంచిన నేయి గల గిన్నె.

తే. ...స్రుక్స్రువాజ్యపాత్ర దండకమండలు దాత్రములును.
అశ్వ. 3-156

ఆజ్యము సం. వి. అ. న.

నెయ్యి, ఘృతము.

ఆజ్యముద్గపాయసాపూపముల్ ముఖ్యకోటి. అను. 5-202

ఆట దే. వి. (√ఆడు)

1. క్రీడ.

వ. అచ్చెరువం జరియించు మునికుమారులతోడి యాటపాటలు మరిగి లోకంబుతోడిపాటిదై. శాంతి. 6-257

సీ. ...ప్రాణ -ఆ- మోటుపడిరె నె త్తమాటకు నీతండు.
స్త్రీ. 2-186

2. నృత్యము.

క. నిన్నుఁ గొల్వవంగ వచ్చితిఁ, గన్నియలకు నాట గఱపఁగా నోపుదు. విరా. 1-283

వ. ఇమ్మగువ నీకు నాట గఱపం దగు పాత్రం బగునే యని యడిగి. విరా. 1-248

3. పలుకుట.

ఆ. ...మీకుఁ గాననవాస, మెల్ల భంగిఁ గలుగునేని నేనుఁ, దగిలి తోన వత్తుఁ దగు మాటగా నాట, గాదు నాదు హృదయగతియు నిట్ల, ఆశ్ర. 1-34

క. అని తగు నుల్లస మాటకుఁ గినిసి... విరా. 5-182

4. కొన్ని శబ్దములకు అనుప్రయుక్తమై వచ్చును.

పోరాట. ఉద్యో. 3—7. మోదులాట. మౌస. 1-95

ఆటపట్టు దే. వి.

1. క్రీడాస్థలము, విహార స్థలము.

తే. ఆతనికి బ్రహ్మలోకాదు లాటపట్టు. అను. 4-308

2. నివాసస్థానము.

ఆ. యతికి మోక్షవీథి యాటపట్టు. అను. 5-43

ఆటపాట దే.

ఆడుట, పాడుట, నృత్యము, గీతము.

చ. అనుటయు నాటపాట గల యప్పటికిన్ ననుఁ గోరి పిల్వఁ బంచినఁ దగుఁగాక. విరా. 4-35

ఆటు దే. వి.

అడుచుట, దెబ్బ, వ్రేటు.

సీ. దానత్వమొంది యదల్పుల, దిట్టుల నాటులఁ బడుచుండునట్టి నీచులు. అను. 5-107

ఆటుఁబోటు దే.

అడుచుట, పొడుచుట వలనఁ గలిగిన దెబ్బ,

(గదదెబ్బ, కత్తి, బాణముదెబ్బ)

ఆ. అట్లు దివిసిపోయి యాటుఁబోటు నొడళ్ళఁ గలయఁ గలిగి.

కర్ణ. 1-213

ఆటోపత సం. వి. ఆ. స్త్రీ.

సంరంభత్వము.

మ. ...నిమ మెచ్చించుం దుదిన్ సైంధవుం, దనువానిం దెగటార్చి వేర్చు రిపు ధైర్యక్షేపణాటోపతన్. ద్రోణ. 3-15

ఆటోపము సం. వి. ఇ. పుం.

1. వేగిరపాటు, సంభ్రమము.

వ. ఇట్లు వేర్చిన కోపాటోపంబున నవిచారిత సమయవర్త నుండయి వృకోదరుండు... విరా. 2-135

2. సంరంభము.

మ ...వాఁ, డనుమానింపక బెట్టనల్చికొని కోపాటోపదీప్తాంగుఁడై. విరా. 2-340

3. విజృంభణము.

క. ...వీర వినోదము నప్ప దధిక రథసములగు మ,ద్విధాటోపము లకుఁ జాలవు విల్లది నూఱువేల లావరయంగన్. విరా. 4-106

4. గర్వము, గరువము.

వ. అమ్మేటి మగండు నాటోపంబుగా దేవ నిన్ను నొప్పించిన యప్పాపకర్ము మత్కార్ముకముక్త శిలీముఖంబులం బొలిపుచ్చి యిదె వచ్చెద. కర్ణ. 3-112

ఆడంబరము సం. వి. అ. పుం.

1. సంరంభము, వేగరపాటు.

క. వేడుకమైఁ దలపడి పోరాడిరి ద్రుపద భగదత్తు లస్త్రబలము శౌర్యాడంబరమును నెలుఁగులుఁ, జూడను వినఁ జిత్రములుగ శుంభద్భంగిన్. ద్రోణ. 1-168

2 దర్పోన్నతి, విజృంభణము.

మ. ...భారత కథావిఖ్యాతికిం గారణం బును దద్భారత విస్తరోక్తి

విభవంబుం బాండవాడంబరం,బును భీష్మాది కురు ప్రవీర చరితంబుం జెప్ప ముద్యన్మతిన్. (ఇచ్చట పరాక్రమము అనునర్థము స్ఫురించును) ఆది. 1-74

3. అతిశయము.

ఉ. ...శారద చంద్ర చంద్రికా,డంబరచారుమూర్తి...అర. 4-216

ఆడించు దే. స. క్రి.

1. నాటు, గ్రుచ్చుకొనునట్లు చేయు.

క. తోడన కోదండము దును,మాడెను సూతు మెయిగ్రుచ్చె నాటుమ్ముల సం,క్రీడయ పోలెను ముప్పది, యాడించెను మఱియుఁ దూపు లనిలజు మేనన్. కర్ణ. 8-201

2, పలికించు.

సభలో నులూకుని బంచి యాడించిన పరుసములును గక్కించి. భీష్మ. 2-297

ఆడు దే. స. క్రి.

1. ఆటలాడు.

క. నెచ్చెలుల తోడ నెంతయు, మచ్చికఁ దన యిచ్చ నాడమరిగిన యదిరైయై, విచ్చలవిడి నింతకుమ్మ, న్నిచ్చేడియ మెలఁగు శిశు వెఱుఁగద సుమ్మీ. విరా. 1-250

2. ఆటయాడు (జూదము. మొ.)

వ. ధర్మసూనుండు... నొక్కొక్కమాటు మధుర ప్రసంగంబుగా నాడిన నెత్తంబున గెలిచిన విత్తంబులు. విరా. 2-2

తే. జూద మిచ్చట నాడంగరాదు సుమ్ము. విరా. 5-204

3. క్రీడించు.

ఆ. పడుచు లీక లూడ్చిపట్టి యాడెడునట్టి, పులుఁగు చందమయ్యెఁ దలఁప నా యవస్థ. కర్ణ 1-84

గీ. తుంగమడువున నాడు మాతంగవిభుని, భంగి భవదీయ సైన్యంబు బడలువడఁగ, భీష్మ. 2-222

4. నృత్యము చేయు, నర్తించు.

సీ ...నలువుర నేవుర నాటు నవియు -తే- నైన శరములు గనుఁ
గొని యాడియాడి, నారదుఁడు పిచ్చలింపంగ వీరకేళి సలిపె.
విరా. 3-161

చ ...తన కుంచెయుఁ గృష్ణ మృగాజినంబునుం, బలుమఱు వీచుచుం
గలహాబంధుఁడు నారదుఁ డాడె వేడుకన్.
సభా. 2-51, అర 2-264

5. స్నానము చేయు, మునుఁగు

క. సరస్వతి చేరువ నడచి తదీయ సకలదీర్థంబు లాడుచు.
శల్య. 2-146

సీ. నర్మద నాడి భూనాథ నందనుఁ డగు. అను. 2-87

ఆ. గంగ నాడ వచ్చి నీవుఁ ఆది. 7-41

6. తిరుగు, సంచరించు, విహరించు.

తే. అడరి కురుసేనపై గ్రద్దలాడఁ జొచ్చె, భీష్మ. 3-354

7 కదలు, చలించు.

మత్తకోకిల. వాలు కాడకయుండి య,ద్దెవి యూర్చు నిగిడ్చె.
స్త్రీ. 1-175

ఉ. ...మే, యాడక నిద్రవోయె శిశిరానలముల్ పయి వీఁచుచుండఁ
గన్. ఆది. 5-170

8. (అవయవాదులు స్వకార్యములందు) ప్రవర్తించు,

క. వెఱవారినెల్లఁ దరమిడి నఱకుదుఁ బాండుతనూజ నందనులను
రూపఱనేయం జేయాడదు, దఱుమరు నా మీఁద నత్యుదగ్రత
వారున్. ఉద్యో. 4—150

సీ. ...అక్కటా బాలుని నబ్జవదను, నిట వైచిపోవఁ గా ళ్ళెట్లాడె.
శాంతి. 3-369

తే ఏల తెంపు వాటిలుఁ జేతు లెట్టు లాడు. శాంతి. 4-279

స. క్రి.

1. పలుకు, వచించు, చెప్పు.

తే. చనునె యిమ్మాటలాడ సజ్జనుల కాఁడుఁ,బుట్టువులతోడ నీవును బుట్టినాఁడవు విరా. 2-50, భీష్మ. 1-68

క. విఱుఁగుట నొచ్చుట మనదెసఁ దఱచుగ నాడెదవు. భీష్మ. 1-31

తే. నారి వీక్షించి ఖచరులు పోరు లెందుఁ, జూడమే దీని కెనయని యాడఁగలదె, కలుగ వింకను వీరల బలముఁ జలము, నలువు వెరవు నిట్లుండునే యనుచునుండ. కర్ణ. 1-107

ఉ. నిక్కమపోలె నవ్వు డొక నేరిమిమై ననుఁ ద్రోచిపుచ్చఁగా, నక్కమలాతీ పొందు దగ నాడి తుదన్ నిజ మేది నేఁటి రే, యిక్కకు రాక తక్కిన సహించునె నన్ మరుఁడు. విరా 2-296

2. నాటు, గ్రుచ్చు.

ఆ ...వేఱొక్క వింట వ్రజంబుఁ బోని నారసంబు దొడిగి, రాజరాజు వెస నురం బాడనేసిన, మూర్ఛవచ్చి యతఁడు మ్రొగ్గ నధిప. భీష్మ. 2-288

సీ. అర్జున భీష్మచాపాచార్య భీమ కర్ణాదుల మహిత దివ్యాస్త్ర వితతు లాడిన నొఁడొక కీడు రానేరమి. స్త్రీ. 2-14

క. మహోత్తల్ల మురస్థ్సలమ్మున నాడఁగ నేసెన్. ద్రోణ. 4-229, 189

ఆ. ఎఱుకు నన్ను నుఱక యేసిన సరములు, నెఱుకులాడి నాకు నిశిత దివ్య, విశిఖతతుల యట్ల వేదన గావించు, టిది యపూర్వ మితఁ డెవ్వఁ డొక్కొ. అర. 1-314

3. దూఱు, నిందించు.

మత్తకోకిల. తాన చుట్టుఁ దగిల్చి యగ్ని యుదగ్రతం దరికొన్నఁ దా, సానుభూతికి నోర్వఁ జాలక యప్రయోజన వాక్యసం,తాన శోషితపక్షుఁడై యతి దైన్యమొందెడువాని యస్థైన నీదు విలాస మన్యులఁ గాడఁ బట్టగు భూవరా. స్త్రీ. 1-21

చ. గురులను బంధుమిత్రులను గ్రూరశరంబులఁ గూల్చె నుగ్రతన్, నరుల ననేక కోటుల రణంబునఁ దాఁ దెగటార్చెఁ గాన యిక్కురుపతి నీ సమతమునకుం గదియం బుయిలోడెదుం గృపా, విర

హిత కార్యకర్మతుఁడు వీఁడని యాడునొ యన్ తలంపునన్.
శాంతి. 2-153

4. ఆచరించు, చేయు, ఒనరించు.

సీ. (పార్వతి) తమిస్మితేకుల నుల్లసమ్మాడు తన మృదు కరయుగ్మము మునకు శంకరుని నేత్ర -ఆ- యుగ్మ మల్ల మూసియున్నంత.
అను. 4-419

ఱంక మే లాడవు కౌరవేంద్ర. కల్య. 2-402

5. ఇది పెక్కుపదముల కనుప్రయుక్తమై విశేషార్థములు కలిగియును లేకయును ఉండును. వాని యర్థములు సకర్మకత్వాకర్మకత్వముల రెంటను సందర్భానుసారముగ గ్రహింపనగును.

వాయించియాడ. విరా. 2-134, తన్నియాడ. విరా. 2-134, త్రిప్పియాడి. కల్య. 1-317, తూలాడు. విరా. 5-185.

ఆఢ్యము సం. విశే. (అ. ఆ. అ.)

కూడినది, కలిగినది, కలది,

తే. నిష్కళంక శుద్ధహేమంబు నిర్మలోజ్జ్వ, లాష్టవైడూర్యములుఁ దురగాఢ్య రథముఁ, గరటి శతకంబు నొక యూరుఁ బురము నొచ్చి,నపుడ యిచ్చెద నీ కను నార్తుఁ డగుచు. విరా. 4-80

ఆ. తమకు ధనము లేక తగు భోగముల కెవ్వ,రైన నడపమను సుఖాఢ్యజనులు, దొల్లి పేదవార లుల్ల మర్థుల కెడ్డుఁ బెట్టఁ గోరు చుండినట్టివారు. అను. 5-90

ఆఢ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

కలవాఁడు, సమృద్ధిగాఁగలవాఁడు.

శోభాఢ్యుఁడు. విరా. 1-85, మధ్యాహ్నస్నాయత్త్వభాఢ్యుఁడు. కర్ణ. 2-224, అలఘునయాఢ్యులు. అను. 5-91

ఆణి దే. వి.

1. (ముత్యముల) వట్టువదనము, గుండ్రదనము.

గీ. ...చందనమునఁ బరిణయాగార మలుకఁగఁ ఞాణి యాణి;గలుగు ముత్తియముల ముగ్గుగా నొనర్పఁ, జతుర పుణ్యాంగనాజనతతిఁ

బొనర్చె. విరా. 5-386

2. శూలముయొక్క చివరిభాగము, శంకువు

వ. .. శీలంబువలన నమ్మునిం (మాండవ్యుని) బాచుచో నది పుచ్చ రాకున్న దాని మొదలు మెత్తన తునిమించినం దత్కంఠ పార్శ్వంబునందు శూలశేషం బంతర్గతంబై యుండె దానంజేసి యాణి మాండవ్యుఁడు నాఁ బరగుచు. ఆది. 4-287

ఆతంకము సం. వి. అ. పుం.

1. అడ్డు, అడ్డుగలది.

క. భూతముల తారతమ్యము, చేతోగతమైన యట్టి శిష్టజనము ప్రద్యోతితుఁ డగు పురుషుఁ గని నిరాతంకావ్యయ పదంబు ప్రాప్తింపఁ గనున్. అశ్వ. 2-197

2. సందేహము.

క. పంకజభవ సన్నిభుఁ డఘ, పంకక్షాళన మహాతపస్సలిలుఁ డనా, తంకమతి పైలశిష్యుఁ డు,నంకుం డను మునివరుండు దద్దయు భక్తిన్. ఆది. 1-91

3. భయము.

శా. ...కల్పాంతసంజాత ప్రోద్ధత బాడబానలశిఖా శంకాధికాతంకమై. ఆది. 1-111

4. ఆధి, మనోవ్యథ.

క ఆతని రాజ్యంబున నుర్వీతలము ప్రజాసమృద్ధి వెలసి రుజా శోకాంతక భయ శంకాపేతంబై ధర్మచరితఁ బెరుగుచు నుండెన్. ఆది. 4-9

ఆతండు, ఆతఁడు సం. సర్వ. ఏ.

వాఁడు, అతఁడు.

ఇది 'ఆ' శబ్దమునకు మహదర్థకమున వచ్చు ప్రథమైక వచన రూపము.

మ. ఆతం డవినీతి సేసినను. విరా. 2-158

వ. రమ్మని నియోగించిన నాతండు నట్లచేయుటయు. విరా. 4-169

క. ఆతఁడు తనమదిఁ బ్రియమందె, విరా. 1-278

ఆ. నరుఁడు సేనగూల్చి యాతని భంగపెట్టె. ఉద్యో. 3-287

ఆతనికిన్, ఉద్యో. 3-68, అతనిచేన్. కర్ణ. 2-46.

అతనిచేత. స్త్రీ. 2-56, ఆతనితో. శల్య. 2-94.

ఆతనితోడన్ విరా. 1-55, ఆతనిని. కర్ణ. 1-110.

ఆతనియందు ఉద్యో. 1-22 మొ.

ఆతతము సం. విణ. (అ. ఆ. అ.)

1. విరివియైనది, విస్తారము-

ఉ. ఈతనితోడి కయ్యమున కియ్యకొనం దగువార లస్మదీ,యాతత సేనలోఁ గలుగు టారయ సంశయము. విరా. 4-96

2. విశాలమైనది.

క. హావ్యము, లాతతహస్తములఁ గొందు రగ్నిముఖమునన్. ఆది. 5-79

ఆతతాయి సం. విణ. (న్. నీ. న్.)

చంపనుద్యుక్తుఁ డైనవాఁడు, ఆతతాయులు ఆఱుగురు.

శ్లో. అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః,
క్షేత్రదారాపహారీ చ షడేతే ఆతతాయినః- (వసిష్ఠుఁడు)

సీ. కూరులు ధృతరాష్ట్రసుతులు దుర్యోధనా,దులు దురాధర్షు లం
దొఱును మనకు, నాతతాయులు. అర. 1-269

ఆతతాయులు : 1. అగ్నిదుఁడు = నిప్పు ముట్టించువాఁడు-లక్క యిల్లు కాల్చినారు 2. గరదుఁడు = విషము పెట్టువాఁడు. భీమునకు విషము పెట్టినారు. 3. శస్త్రపాణి = చేతియందు ఆయుధము లు గలవారు, మహాస్త్రములు, మహాస్త్రములు గలవారిని గలవారు. 4. ధనాపహుఁడు = ధనమపహరించువాఁడు; జూదము నెపమున ఐశ్వర్య మపహరించినారు. 5. క్షేత్రాపహారి = ఆస్తి కాఁజేయువాఁడు - జూదమున రాజ్య మపహరించి 6. దారాపహారి = ఒకని భార్యను అపహరించువాఁడు - ద్రౌపదికి సభలో మానభంగము చేయఁ బూనినవారు.

ఆతపత్త్రిము సం. వి. అ. న.

1. ఎండనుండి రక్షించునది- గొడుగు.

సీ. ధవళాతపత్త్రముల్ దఱచుగా నేలోకో పట్టరు మౌక్తిక ప్రభలు వెలుఁగ. విరా. 1-186

2. యోధుల బిరుదచ్ఛత్త్రము.

చ. అనుగుణమైన యానమును నాసనమున్ రుచిరాతపత్త్రమున్. విరా. 1-220

వ. దుశ్శాసన దుర్మర్షణ వివింశతి వికర్ణాదులగు సోదరులు వాహన చ్ఛత్త్రంబులు మెఱసి మెఱుఁగారు తమతమ సిడంబు లుల్లసిల్ల. భీష్మ. 1-96

3. వెల్లగొడుగు.

వ. పతితాతపత్త్ర హంసంబులనుం బోలుచునట్టి నదీప్రవాహంబులు వఱపె. కర్ణ. 2-157

ఆతపము సం. వి. అ. పుం.

1. ఎండ.

వ. శీతాతపవర్ష పరిహారంబుగా నాయుధంబులం బొదివించి. విరా. 1-180

2. వెలుతురు, ప్రకాశము.

నిరతిశయ సాంద్ర చంద్రాతపస్నపన శీతల సమీరవాహ్యమాన వినిద్ర కుముద కేదార సౌరభ్య నిర్భరంబులు. అర. 7-2

ఆతల దే. వి. అవతల

1. ఆవలి ప్రదేశము.

క. ఆతలకు నేమఁ జని వి,ఖ్యాతంబుగ నీదు వినయ మభివర్ణింతున్. ఉద్యో. 3-38

ఉ. నీవు సైన్యావలియైనఁ జేప్పడక యాతలం కెద్యుట లేదు నేని యున్. విరా. 4-192

చ. ఆతల వేఱొక కొంత సేన యల్లదె. విరా. 4-245

2. ఆవైపు, ఆ పక్షము.

మంగళమహాశ్రీ... ధర్మం, బేతల నమానమగు సిద్ధజయ మాత లకు నెట్లయిన సిద్ధమగు నంటిన్. స్త్రీ, 2-29

ఆతిథ్యము సం. వి. అ. న.

అతిథికిఁ జేయు సత్కారము.

క. నను దగియెదు నతిథింగా, మనంబునఁ దలంచి నీవు మన్నించెద వే,నిని వచ్చెద నీ పాలికి, ననఘా సంగ్రామ మొసఁగు మాతిథ్యము గన్. కర్ణ. 2-286

క. నారదుఁడు వచ్చి నరునిన్, నారాయణుఁ గాంచి భక్తినమ్రుం డైనన్, వారతనికి నాతిథ్యము, గారవమున నడిపి యడుగఁగా వారలతోన్. శాంతి. 6-463

విశే. (అ. ఆ. అ.)

అతిథి కొఱకైనది (భోజనాది)

వ. అంతకు నియ్యాతిథ్యంబుఁ గయికొను మని రుచిమంతంబు లగు మందాకినీ మీనంబులు సుపక్వంబులుసేసి మధురంబులగు వన్య ఫలంబులు దెచ్చి తృప్తి యగునట్లుగా నతనికి నాహారవిధి యొనర్చె. శాంతి. 8-488

ఆతుర సం. విశే. (అ. ఆ. అ.)

1. పీడింపఁబడినది, బాధ పెట్టఁబడినది.

క. నీతోడి పరిచయములే, దేతలపోయఁగ ననింద్య వెందును నీ వి,ట్లాతురవగుటకె నా మది, నేతాపము లేదు నైజమెఱుఁగవు గంటే. విరా. 3-51

2. పరితాపము గలది.

క. నాతోడి ప్రేముడిం గడు, నాతురవై యెదురుచూచు నంబకుఁ జేతః, ప్రీతిగఁ జని యాయమఁ బొడఁ,సూతుం బోసీఁగదే విశుద్ధ చరిత్రా. విరా. 4-81

ఆతురత సం. వి. ఆ. స్త్రీ.

1. పీడ, బాధ.

క. ఆనపాయుషు వలన నాపద, రానీ నాతనికి నాతురత గావింపం, బూని యొనర్చెద వేలిమి, దానను మునివాహనత గతస్థైర్యుం డగున్. ఉద్యో. 1-188

2. పరితాపము.

క. విరథుఁడయి మాత్స్యపుత్త్రుఁడు, గరవాలముగొని రథంబు గ్రక్కున డిగి యాతురత సురరాజనందను, నరదము మాటునకు నతి రయంబున నరిగెన్. భీష్మ. 1-291

3. తమకించుట, సంభ్రమమొందుట, వేగిరపాటు, తొట్రుపాటు.

చ. గురుదెస వంత నాతురతఁ గూరెద వైరిఁ దలంచి దోషసం,భరితుఁడ నయ్యెదన్ సమరభంగి నిరూపణ చింత నొందెదం, గురుపతికిం బ్రియం బెసఁగఁ గోరుట నుత్తలపాటు నెందెదం, బురుషవరేణ్య యే నిదుర వోవఁగ నెమ్మెయినేర్తుఁ జెప్పుమా.
సౌప్తి. 1-68

క. గురువిభుఁడు నగరు సొచ్చియుఁ, జొరమిన గాంధారవిభుని సూత తనూజుం, ద్వరితముగఁ బిలువుమని యాతురతం బలుమాఱుఁ జెప్పె దుశ్శాసనుతోన్. భీష్మ. 3-165

4. దుఃఖము, శోకము.

మ. హరియుం బార్థుఁడు నట్లు నేర్పుగల బాహాశక్తిమైఁ జొచ్చుచో, దొరలున్ సేనలుఁ జెల్లుగూలుటకు నా దుర్యోధనుం డెంత యాతురతం బొందెనొ దంతి ఘోటక పదాతుల్ సాత్యకిస్ఫూరదో, స్స్ఫురణన్ మ్రగ్గుట కెట్లు దాను ననుజుల్ శోకించిరో యక్కటా.
ద్రోణ. 4-20

ఆతురత్వము సం. వి. అ. న.

ఆతురత.

1. వ్యథ.

తే. వానితోడిద లోకమై యేను బోవ, నైతిఁబోఁ గన్నఁ బుత్త్రశోకాతురత్వ,మున నితాంత వివర్ణతఁ బొందుచుండఁ, జూడకుండెడి వాఁడ నర్జుని మొగంబు. ద్రోణ. 2-143; శాంతి. 1-227

2. దుఃఖము.

సీ. ...యివ్వనితా జనంబు,నందు దైన్యముతోడి యత్యంత శోకసమా కులత్వము దోఁచె నస్మదీయ,మగు చిత్తమున వీరి యాతురత్వము గన్న, యంతన కొందల మతిశయిల్లె. మౌస. 104

ఆతురము సం. విశే. (అ. ఆ. అ.)

వేగిరపాటు గలది.

క. కార్యాతుర విప్రోపేతా, నీతి విసము లపహరించు నిపుణత యరయన. అను. 3–284

ఆతురుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. తమకించువాఁడు, వేగిరపడువాఁడు, ఉత్కంఠితుఁడు.

క. గురుభీష్మాదుల మనములు, దురమునకుం జొరకయుండ దుర్యోధనుఁ డాతురుఁడై యొడఁబఱుపఁగ నిప్పురుసున నెరవైన యిచ్చ పడు బలమెల్లన్. ఉద్యో. 1–58

2. ఆపదయందున్నవాఁడు.

క. మరలుపుఁడు పట్టుఁ డిటుఁ దెం, డరదమునకు వేగవేగ యడ్డము సనుఁ డాతురు డయ్యెను సాత్యకి సెచ్చెరఁ జొరుఁ డను నులివు వారిసేనఁ జెలంగెన్. భీష్మ. 2–299

3. వ్యాధిగ్రస్తుఁడు, రోగి.

తే. అలుక యెత్తినవానికి నర్థ చింత,కునకు నాతురునకుఁ గామగోచ, రాత్మునికిని వచ్చునే విను నిద్ర నీవు నెఱుఁగు, దెఱిఁగి యుండి యిట్లేటికి నేఁప నన్నుఁ. సౌప్తి. 1–66

4. పీడింపఁబడువాఁడు, బాధపడువాఁడు.

చ. జ్వరమున గుల్మపీడ నతిసారమునన్ బలుపుండులన్ మహోదరమున వాతపిత్తకఫ దారుణ రోగములన్ నిరంతరాతురులగు వారు నిర్దయతఁ దొల్లి వినోదముగాఁగఁ జీమలం, దరమిడి చంపినారు గురుఁ దల్లడ పెట్టినవారుఁ బార్వతీ. అను. 5–103

క. భూతదయయు ననహంకా,రాతిశయముఁ గలుగు విమలుఁ డప్రా

యశ్చి,త్తాతురుఁడు సూవె విధులు సు,నీతములై నను దృఢాత్మ
నిష్ఠకతమునన్. శాంతి. 5-384

ఆతోద్యము సం. వి. అ. న.

వాదిత్రము, తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము అనెడి వాద్యచతు
ష్టయము.

మాలిని :– హృద్య విద్యాధర పటు పటహాతోద్యమంబులు.
ఆది. 5-127

ఆత్తము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁబడినది.

మ. ...సుకర్మతం గలుగు నాకం బాత్తవీర ప్రతా. శాంతి. 1-138

క. తత్తద్విధాత్త నైపుణుఁడైనన్. శాంతి. 5-502; విరా. 3-1

ఆత్మ సం. వి. న్. పుం.

1. జీవుఁడు.

ఆ ఆత్మఁ దగులు నాత్మ౦డు నారాయణుఁడు.
శాంతి. 5-603; అను. 5-157

2. దేహము.

క. నావుడు మహాత్మ బ్రాహ్మణ,తా విద్వత్తాస్పదంబు దానికిఁగా
నే, నీ విధి యొనరించుట పాపావేశము లేదు దీని కడ్డపడకువే.
శాంతి. 3-297

3. స్వరూపము.

జని మృతి ఖిషగాత్మా. ద్రోణ. 2-383

4. హృదయము.

క. రాజునకుఁ బ్రజ శరీరము, రాజు ప్రజకు నాత్మ గాన రాజుం
బ్రజయున్, రాజోత్తమ యన్యోన్య వి,రాజితులై యుండవలయు
రక్షార్చనలన్. శాంతి. 2-223

5. మనస్సు.

ఆ. జున్న డెప్పరంపుఁ జోకైన చటిమన్నఁ, జూచి విఱుగఁబడుటఁ

జూడ కాత్మ(, దీపు(గోరి యుఱుకు తిందికాం(డునుబోలె, నయిత
వగచు టింక ననుచితంబు. స్త్రీ. 1-19, శాంతి. 1-213

మహితాత్ము(డు నన్నయభట్టు దక్షతన్. విరా. 1-6

6. బుద్ధి.

తే. ఇంద్రియంబులు దమ యిచ్ఛ విట్టునట్టు(, దిరిగెనేనియు దుఃఖ
ముల్ దెచ్చు నవియ, కట్టువడి సుఖ మొనరించు(గాన యాత్మ(
గావవలయు నింద్రియ చోరగణము వలన. శాంతి. 4-184

7. క్షేత్రజ్ఞుడు.

ఆ. వ్యక్తసప్తధార మవ్యక్తనాభంబు, షోడశకవికార సుపరిమండ
లంబు ధ్రువ మధిష్ఠితం బాత్మ చేత(జక్రంబు దిరుగుచుండు(గాల
వశత. శాంతి. 4-279

8. అదృశ్యము, ప్రత్యక్షమత్వము నగు మనస్సు.

తే. అనఘ యింద్రియములు విషయములు మనసు, బుద్ధియును
నాత్మయును గ్రమంబునన యెక్కు, డాత్మ బుద్ధి యనంగ నల్పాంత
రంపు, వస్తువులు బుద్ధి యిన్నింట విస్తరిలుట. శాంతి. 5-168

9. (1) జీవు(డు, జీవాత్మ 2) పరమాత్మ బ్రహ్మము. 3) స్వరూపము
4) దేహము, మనస్సు.

క. హరి యాత్మ యర్జునున కా, హరి కర్జును(డాత్మ హరియు నర్జును(
డును నానిరువురగుట క్రీడార్థం, బరయ(గ నదియొక్క వెలు(గ
యతులం బెందున్. ద్రోణ. 1-39

10. తన తన సంబంధమైన, తమ తమ సంబంధమైన, నిజ.

ఉ. ఆత్మ తురంబుల కెల్లను. విరా. 1-267

ఉ. సంపద సేయుదు రాత్మభర్తకున్. శాంతి. 3-468

ఆత్మకము సం. విణ. (ఆ. త్మికా అ.)

1. స్వరూపముగా(గలది.

(ఇది సమాసాంతములనే యుండి వికారమైనది, పరిణమించినది,

స్వభావమునకు సంబంధించినది, గుణమునకు సంబంధించినది, అనునర్థము లో (గూను) యజ్ఞాత్మక. విరా. 3-238

వి. అ. పుం.

ఆత్మగానైనది, ఆత్మగాఁగలది.

వ. అగ్నిహోత్రం బస్మదాత్మకంబు అర. 4-215

ఆత్మగతము సం. విణ. (అ. ఆ. అ.)

మనస్సునందున్నది.

వ. ఫల్గునుం డాత్మగతంబున. భీష్మ. 3-326 (తనలో)

వ. ఋతుపర్ణుం డప్పురంబున స్వయంవరంబను శబ్దంబు మొదలుగా వినం గానక ఆత్మగతంబున. అర. 2-183 (తనలో)

క. కడు లజ్జయు దైన్యంబును, నడరి ముసుఁగు వడఁగ నాకు నాత్మ గతమునఁ, బుడమి వివరంబులేదే, యడిగెద నన్నట్టిదయ్యె నప్పుడు కర్ణా. అర. 6-14 (నాలో)

ఆత్మగుణము సం. వి. అ. పుం.

నిస్సీమ జ్ఞానవైరాగ్యైశ్వర్య ధర్మాత్మకము. ఈయది చంద్రాఖ్యమైన సమష్టి మనస్సు యొక్క గుణముగాఁ జెప్పఁబడినది.

ఆ. ఆకసమును మనసు హరియించు గంధాది, యగు గుణాళితోడ నఖిల భూతములును నిట్లు లయముఁ బొందిన గ్రసియించు, మనసు నాత్మగుణము నెనసి విభుఁడు. శాంతి. 5-75

ఆత్మఘాతము సం. వి. అ. పుం.

ఆత్మహత్య.

ఆ. అమ్మహాత్ముఁ డిట్టులనుఁ బెక్కు దివసంబు, లుపవసించి యునికి తపము చొప్పె, దాన విను తపస్వి గానేరఁ డది యాత్మఘాత మగుట నరుఁడు కౌరవేంద్ర. అను. 3-205

ఆత్మజ సం. వి. ఆ. స్త్రీ.

కొమరిత, కూఁతురు.

ఉ. ద్రుపద క్షితిపాత్మజ. విరా. 4-194

ఆత్మజన్ముఁడు సం. వి. న్. పుం.

ఆత్మజుఁడు, కొడుకు.

క. మదీయాత్మజన్ముఁ డాతం డరయన్. స్త్రీ. 3-175

ఆత్మజుఁడు సం. వి. అ. పుం.

కుమారుఁడు, ఆత్మజన్ముఁడు.

వాసవాత్మజుఁడు. విరా. 1-155

ఆత్మజ్ఞానము సం. వి. అ. న.

ఆత్మయొక్క స్వరూపస్వభావాదులు తెలిసికొన్నవాఁడు. తన్నుఁ దానెఱింగినవాఁడు.

వ ప్రవచనశీలురయం దాత్మజ్ఞు లధికులు. శాంతి. 5-99

ఆత్మతంత్రత్వము సం. వి. అ. న.

స్వాతంత్ర్యము.

సీ ఆత్మతంత్రత్వంబు నీ కెగ్గు లేదు. అర. 7-237

ఆత్మతంత్రము సం. వి. అ. న.

తన యధీనమైనది, తనకు వశమైయున్నది.

తే, కర్మఫల మాత్మ తంత్రంబు గాకయుండు అర. 5-68

ఆత్మధారణము సం. వి. అ. న.

ఆత్మయందు నిలుపుట,

సీ. వినుమందు సమము వివిక్తంబు నగుచోటఁ, బ్రాఙ్ముఖాసీనుఁడై వరమ యోగ,రతిఁ బద ప్రభృతి గాత్రములఁ గ్రమంబుగ నాత్మ ధారణము సేయంగ. శాంతి. 6-327

ఆత్మనింద సం. వి. ఇ. స్త్రీ.

తన్ను దాను నిందించుకొనుట.

క. కడుకొని కడు దుఃఖములై, నెడ నుచితమె యాత్మనింద యెయ్యెడల మనం, బడలక యేకాకృతి నెప్పుడు నుండుట నూవె పురుష పురుషార్థ మిలన్. అర. 4-114

ఆత్మప్రశంస సం. వి. ఇ. స్త్రీ.

తన్నుఁ దాను పొగడుకొనుట.

వ. ఆత్మప్రశంస సేయు మది మరణం బని పెద్దలు సెప్పుదురు.

కర్ణ. 3-90

ఆత్మభవుఁడు సం. వి. అ. పుం.

స్వయంభువు- తనకుఁ దానే కలుగువాడు.

ఆ. నృసింహాత్ము, నాత్మభవుని భక్తి నాశ్రయింతు, శాంతి. 2-42

ఆత్మభావనము సం. వి. అ. న.

తనవలెఁ దలంచుట.

క, శాంతికవిధు లప్పట్టున నొనరించి రాత్మభావనపరులై.

అర. 5-209

ఆత్మవత్త్వము సం. వి. అ. న.

జితేంద్రియత్వము.

తే. ఆర్జవంబు ప్రసన్నత యాత్మవత్త్వ, మప్రమాదంబు వృద్ధసేవాభి
నిరతి, మేలుసేయుఁ బ్రజ్ఞాశాంతిశాలి యగుట, కాలపాకంబుతోఁ
దాన కలుగు ననఘ. శాంతి. 4-333

శ్లో. అర్జవేనాప్రమాదేన ప్రసాదేనాత్మవత్తయా.

సం. భా. శాంతి. 222-34

ఆత్మవధము సం. వి. అ. పుం.

ఆత్మహత్య.

సీ. జ్ఞాతుల నందఱఁ జంపితి మది యాత్మవధము కాదే. శాంతి. 1-45

ఆత్మవిద్య సం. వి. ఆ. స్త్రీ.

ఆత్మయొక్క యథాస్వరూపమును దెలుపు విద్య.

ఆ. చిత్తశుద్ధి మాత్రఁ జేసెనేనియు నవి,ద్యాత్మకంబ చూవె యరయఁ
గర్మ, మది దొలంగు టంచితాత్మ విద్యాత్మక, ధర్మ మదియ
మోక్షదంబు సుమ్మ. శాంతి. 5-127

ఆత్మస్తుతి సం. వి. ఇ. స్త్రీ.

తన్నుఁ దాను బొగడుకొనుట.

మ. అరయుం దప్పు కృతం బెఱుంగు మదలోభావేశముల్ లేవము.
ష్కరుఁ డాత్మస్తుతి లేదు సేయు నియతిం గార్యంబులు,
శాంతి. 2-29

ఆత్మానుసంధానము సం. వి. అ. న.
పరమాత్మను తనయాత్మయందు చింతించి తెలిసికొనుట.
వ. అటలు మరిగి లోకంబుతోడి పాటిదై యాత్మానుసంధానంబు
సేయలేక మెలంగుచున్నం జూచి. శాంతి. 6-257

ఆత్మారామత్వము సం. వి. అ. న.
ఆత్మానందము.
క. తేజోమయతత్త్వము నాత్మారామత్వంబున నిరంతరంబును
జూతున్. శాంతి. 4-231

ఆత్మారాముఁడు సం. విశే. (అ. ఆ. అ.)
ఆత్మయందే రమించుచు దానియందే తృప్తుఁడై యుండువాఁడు(యోగి)
వివరమునకై చూ. శాంతి. 6-893

ఆత్మార్థము సం. విశే. (అ. ఇ. ఉ.)
తన నిమిత్తమైనది.
వ. ఆత్మార్థంబుగా నన్నపాకంబును నసాక్షిక భోజనంబును.
అర. 1-81

ఆత్మికము సం. విశే. (అ. త్మికా. అ.)
చూ. ఆత్మకము 1. అర్థము.
సీ వేదికాస్థలి మణికనకాత్మికయై. ద్రోణ. 2-208

ఆత్మీయము సం. విశే. (అ. ఆ. అ.)
తనది.
ఆ. అరిన్నృపాలు పెంపు నాత్మీయశక్తియు నెఱిఁగి. శాంతి. 3-90
తే. అతిథులకు నెడమిచ్చి యాహారములను, భక్తి నాత్మీయముల లోనఁ
బంచిపెట్టి. అశ్వ. 2-170; విరా. 1-384; అశ్వ. 1-141

ఆత్ముఁడు సం. వి. న.
ఆత్మ. జీవుఁడు.

క, ...ఆత్ముం, డకుటిల తేజో రూపతఁ, బ్రకృతియు వికృతియును
గాక ప్రస్ఫురితుఁడగున్. శాంతి. 5-602; 603

2. పరమాత్ముఁడు.

క. విను మాత్ముఁడు క్షేత్రజ్ఞుం డన భూతాత్ముఁ డనఁ బురుషుఁడనఁ
బరమేశుం, డన బుద్ధిసాక్షి యన నంజన రహితుం డనంగఁ బరఁగు
శాంతిప్రవణా, శాంతి. 4-122

ఆత్మోపహారము సం. వి. అ. పుం.

శరీరమును బలిపెట్టుట.

సీ. ...అథవు -ఆ- వాశ్రయించి యతని కాత్మోపహార మర్పించు
వాఁడఁ. పా. స్తి. 1-112

ఆత్యంతికము సం. విణ. (అ. ఈ. అ.)

1. అత్యంతముగాఁ గలిగినది, సమృద్ధము, పూర్ణము.

వ. కుంభకర్ణుం జూచి వరం బడుగుమనిన వాఁడును దైవోపహతుండై
తనకు నాత్యంతికంబై నిద్ర యడిగిన నట్లయగునని. అర 6-281

ఆత్రేయుఁడు సం. వి. అ. పుం.

ఒకముని, జనమేజయు సర్పయాగంబున నొక సదస్యుఁడు. ఆది. 2-210

2. వామదేవుని శిష్యుఁడు. చూ. వివరము. అర. 4-341

ఆదట దే. వి.

1 ఆసక్తి, అపేక్ష.

ఉ. తక్కటి వారలుం గని ముదం బలరారఁగఁ గౌఁగిలించుచున్,
మ్రొక్కుచు నాదటం దనదు మోముపయిం దనివోవ చూడ్కు-
లం, గ్రిక్కిఱియించుచుం బోదివి. విరా. 5-265

సీ. ...గుండెకాయ లాదట మెయిఁ గబళించుచును. స్త్రీ. 2-9

సీ. అంతంతఁ జనుదేర నాదట గనుఁగొను, శౌరికిఁ బ్రాణంబు జల్లు
నంగఁ. ద్రోణ. 4-258

2. ప్రీతి, ప్రేమ.

సీ. ఇంపైన ప్రియు కానరిచ్చి నిల్చిన మధు వాదట నాను మత్తాలి

విభుని — విరా 2-306

వ. అప్పు డప్పదనొకం ద్రుము బ్రమోదంబునం బయోజ షండంబు సొచ్చి.

తే. బిసము లాదట నందఱుఁ బెఱికి రొంపి, వోవ నీటఁ దెముల్చి. — అను. 3-223

3. స్త్రీ పురుషుల యనురాగము.

సీ. ఇంపారు చోఁకున నిగురొత్తు చిత్తంబు, తెలసి యొండొరులపైఁ బొలయు చూడ్కు, లాదట నుపకరణావలి వెడవెడ యాదరించుట రాగ మడరఁ దొడరు — విరా 2-268

సీ. తఱివేచి చనఁబోయి తడఁబడి మార్గతి నడి చూపు లాదట బయలు పఱుప. — విరా. 5-402

చ. అతివలు దన్నుఁజేరుటకు నాసపడుం బోరిఁ జేరుచోట నాయత విలసచ్ఛిఖాగ్రముల నల్లన వారల నంటుఁ గౌతుకం, బతిశయమై తదంగలత లాదటఁ గౌఁగిటఁ జేర్పఁగోరు. — ఉర. 5-197

4. శ్రద్ధ, భక్తి.

ఉ. ఆదటఁ బూర్వశాస్త్రముల యర్థము లారయఁగఁ గ్రోలి. — శాంతి. 1-141

చ. ...అకురుతితిపుఁ డాదటఁ గోరఁగ మీర లిందు వచ్చిన కరుణామయాదర విశేషము కంటెను మేలుఁ గల్గునే. — ఆశ్ర. 2-84

5. తనివి, తృప్తి

చ. అనఘుఁడు దాని చిత్తమున నాదట వోవక చూచెఁ బ్రీతితోన్. — ఆది. 4-144

ఆదటువోవు దే. అ. క్రి.

తృప్తినొందు, తనియు.

చ. అనఘుఁడు దాని చిత్తమున నాదటవోవక చూచెఁ బ్రీతితోన్. — ఆది. 4-144

"పిబన్నివ చ నేత్రాభ్యాం నాతృప్యత నరాధిపః" — సం భా. ఆది 103-54

ఆదమఱచు దే. అ. క్రి.

ఒదలు మఱచు, హాయిగా నిశ్చింతమై యుండు.

క. లే దింకం బగ యని ధను,ర్ధరాదుల దెస వాహనములయందును సంత్య,క్తాదరులై పగతురు నేఁ, డాదమఱచి నిద్రవోదు రది తలఁపోదువన్. సౌప్తి. 1-51

శ్లో. అద్య స్వప్స్యంతి పాంచాలా విశ్వస్తాజిత కాశినః,
విముక్తయుగ్య కవచా హర్షేణ చ సమన్వితాః॥
జయం మత్వాత్మనశ్చైవ శ్రాంతా వ్యాయామకర్శితాః,
తేషాం నిశి ప్రసుప్తానాం స్వస్థానాం శిబికే స్వకే.
సం. భా. సౌప్తి. 8-24, 25

ఆదరణము సం. వి. అ. న.

1. మన్నన, లక్ష్యము చేయుట

క. ఆదవుసిరి యాసపడం, గాదని విదురుండు సెప్పఁగా నప్పుడు కర్ణాదుల పలుకులు విని పతి, యాదరణము సేయకున్న నంతన తీరున్. ఉద్యో. 1-316

2 ప్రేమ, అనురాగము

చ. వెరవున లావునం గృషికి వేయు విధంబుల మేలొనర్చినన్, దొరకొనునే ఫలంబు దరిలోఁ దగు వర్షము లేక యున్న నె,వ్వరుసన లెస్స సేసినను పౌరుషముల్ ఫలియించు టెల్ల నా,దరణమునం బ్రసన్నమగు దైవము చేతన చూవె ఫల్గునా. ఉద్యో. 8-82

ఆదరణవంతుఁడు సం. విశ. (త్. తీ. త్.)

ఆదరణము గలవాఁడు.

వ. ఈ విద్యయం దత్యంతాదరణవంతుండ వగుటం జేసి దీని వలన వెలసితివి. శాంతి. 2-449

ఆదరణీయము సం. విశ. (అ. ఆ. అ.)

ఆదరింపఁదగినది, పాటింపఁదగినది, లక్ష్యము సేయఁదగినది.

ఉ. ఆదరణీయ సార వివిధార్థ గతిస్ఫురణంబు గల్గి. విరా. 1-6

వ. మీకు శోకోపశమనంబుగ నిప్పుడు శౌరి సెప్పిన వచనంబు లాదర

ణీయంబులు నుండి. కల్య. 2-377

ఆదరణీయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పూజింపఁదగినవాఁడు, గౌరవింపదగినవాఁడు.

వ. అని పలికి పరమాదరణీయులగు సాత్యవతేయ దేవకీ నందనుల వాక్యంబు లాదరింపక పాండు సంతాన సకల గర్భవిషయంబుగా నస్త్రపు మోచనంబు సేసిన నుపలక్షించి వాసుదేవుం డతనితో నిట్లను. సౌప్తి 2-88; శాంతి. 5-99

ఆదరము సం. వి. అ. పుం.

1. మన్నన, గౌరవము.

వ. అని నీవు దొల్లి రచించిన పద్యంబు గాఢాదరంబున నవధరించి. విరా. 1-11

సీ. ఇట్లనియె నాచతురాస్యుఁ డాదరమున ఉద్యో. 2-147

2. పూనిక, ప్రయత్నము.

క. భూదేవోత్తము నాశీర్వాదంబులఁ బ్రీతిఁబొంది వారలు ప్రస్థానా దరపరులగుటయు స్వమోన్మాదావహ పుణ్యకర్మముల కుద్యతుఁడై. విరా. 1-145

3. ప్రేమ, అనురాగము.

ఉ. ...ఆదరార్ద్రంబగు చూడ్కితో బ్రియహిత స్థిర భాషల నూఱడింపవే. విరా. 1-183

క. ఆదరము సంభ్రమంబును, మోదంబును దన మనమున మఃప్పిరిగొన నా, భూదయితుఁడు వివిధ ప్రియ,వాదంబుల గౌరవించె వారల నెల్లన్. విరా. 3-220

4 పరిగ్రహము, స్వీకారము.

క. కా దిది విక్రమకాలము, లే దిప్పుడు నాకు నలుక లీలాత్మక రో,షాదరము గలిగినను నిను, నీ దగు పరిజనముఁగూల్ప వే పెడ చేతన్. శాంతి. 4-438

క. వరుసఁ గృత త్రేతా ద్వాపర కలియుగములఁ దపంబు భవ్యజ్ఞాన, స్ఫురణము యజనము దోషా, దరమును మానవులకుఁ బ్రధానతఁ

గలుగున్. శాంతి. 5-52

5. పాటించుట, లక్ష్యము సేయుట.

తే. బ్రాహ్మణుఁడవయ్యు నిట్లు క్రూరతను రోయ, కస్మదీయ వాక్యం బుల నాదరంబు సేయ కీ పాపకర్మంబు సేసినాఁడ, వచ్యుతుఁడు పల్కినట్టులన యగుము నీవు. సౌప్తి 2-87

ఆదరించు సం. స. క్రి.

1. సమ్మానించు, గౌరవించు, మన్నించు

ఉ. రాజులనెల్ల నుగ్రసమరంబుల వ్రేల్మిడి నోర్చి పేర్చి యీ, భూజన కోటి నాదగు విభుత్వ సమగ్రత నాదరించి. విరా. 2-254

వ. అమ్మహీవల్లభుండు సంతసిల్లి తదవసరంబునఁ బ్రవేశించి కాంచిన యాబ్రాహ్మణుల నాదరించి నిజనందను నాలోకించి యిట్లనియె. విరా. 5-278

ఉ. సారమతిం గవీంద్రులు ప్రసన్నకథా కలితార్థయుక్తి లో, నారసి మేలునా నితరు లక్షరరమ్యత నాదరింప నా,నా రుచిరార్థసూక్తి నిధి నన్నయభట్టు. ఆది 1-26

(ప్రశంసింప అని భావము)

2. పాటించు, లక్ష్యముసేయు, లెక్కసేయు.

వ. అని చెప్పి యప్పాటం బరమ హితోపదేశంబు సేసిన భీష్మద్రోణుల పలుకు లాదరింపక వారికి సదుత్తరంబు లీయక. ఉద్యో. 2-167

ఆ. అనిన బాహ్లికాదులగు కురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణు నాద రింప, కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచిపోయె సంచలించెఁ గొలువు. ఉద్యో. 3-378

వ. అప్పుడు తన్నుఁ దొడరవచ్చు శల్యు నాదరింపక ధర్మతనయుండు. భీష్మ. 3-58

తే. ఆఁకలియు నీరువట్టును నాదరింప, కేను విప్రుల పనిచేసి యిట్టి మహిమ గంటి. అను. 4-84; ద్రోణ. 2-308; శాంతి. 3-267

3. స్వీకరించు, గ్రహించు.

వ. నీ వాహారంబు గొనక నిలువం దొడంగిన నాఁటికి నేఁడాఱవ

దినంబయ్యె నే మతిథిపూజాపరులము మాకు ధర్మవిరోధంబు
గాకుండ మా చేయు నాతిథ్యంబు నాదరింపుము శాంతి. 6-568

ఆ. మేన భసిత మలంది మాననీయ తపఃప్రయుక్తి నాదరించియున్న
ద్రోణ తనయుఁ గాంచి. సౌప్తి. 2-57

తే. అనఘ దేహంబుకంటె వేఱయిన దేహి, సూక్ష్మరూపము శాస్త్రోక్త
సుకృతములఁ బ్రశాంత జనములు గాంతురు సాధనములు నాద
రింపరు దర్శనానంతరమున. శాంతి 6-195

4. సేవించు, అనుభవించు.

చ. కమలవనంబు పొంత నునుగా డొ్ౕకయించుక యాదరించుఁజి, త్తము
నకుఁ దానఁ దల్లడము దన్కుటయుం జని గౌరవంపుఁ జా, తము
కడ నిల్చె. విరా. 2-303

5. అంగీకరించు, ప్రేమతో అంగీకరించు.

ఆ. అనుదు నతఁడు కర్మ మఖిలంబు సీడఁబో, విడుచు టొప్ప దం(డ్రు
వేదవిదులు, దాని నాదరింపఁ దగదొకో సంయమి, ప్రవర్త సంది
యంబు నాపవలయు. శాంతి. 1-134

గీ. అస్మదీయ ప్రణామంబు నాదరించి. విరా. 1-10

6. తెలిసికొను,

తే. ......తియ్యపంటి పరువ, మాదరించి తదుపచార మాచరించు,
వెరవు గలయట్టి జనముల విధము దోఁప. అను. 5-424

2. ఆశ్రయించు, ఆధారముగాఁగొను.

క. తమ తమ కలవడు విజ్ఞానముల తెరువు లాదరించి నానాగతులన్,
సుమతులు ధర్మము దెలిపిరి, దమము పరాయణము ధీరతమ
యన్నిటికిన్. శాంతి. 3-405

శ్లో. ధర్మస్య విధయో నైకే యే వై ప్రోక్తా మహర్షిభిః,
స్వంస్వం విజ్ఞానమాశ్రిత్య దమస్తేషాం పరాయణమ్.
సం. భా. శాంతి. 160-6

8. అనుగ్రహించు, మన్నించు.

వ. కృప నాదరింపుము. శాంతి. 5-221

వ. నాకుంగా లోకంబులఁ గరుణాలోకంబున నాదరింపు మనిన.
ద్రోణ. 2-168

శ్లో. ప్రసీద భగవన్ సర్వం రోషోన స్యాద్వరో మమ. ద్రోణ. 58-10

(ఆవరించు - అని సం.ము పాఠము. చూ. ఆవరించు)

ఆదర్శము సం. వి. అ. పుం.

అద్దము, దర్పణము.

వ. మంగళప్రకారంబున నలంకరించి నిజాకృతి యాదర్శంబునందు దర్శించి శాంతి. 1-129; అను. 4-118

ఆదాత సం. విణ. (బు. త్రి. బు.)

గ్రహించువాఁడు, పుచ్చుకొనువాఁడు.

క. కావున విను పాత్రము మే, లై విహితాచరణ సౌమ్యమగు దానము ధా, త్రీవర దాత్రా దాతలఁ, దా వెలయించు భువనద్వితయరంజకతన్. శాంతి 2-384

ఆదానము సం. వి. అ. న.

1. గ్రహించుట, తీసికొనుట, పొందుట.

క. దానములఁ బుణ్యతీర్థ, స్నానంబుల నతిథి పూజనంబులను ఫలా, దాన నిరతుఁడు గాక, మానుష్యము గారవించు మతి నిత్యుఁడగున్. శాంతి. 5-523

2. తీసికొని పచ్చుట

సీ. వసుధ యిత్తఱి వసుహీనయై యున్నది దానఁజేసి, భూదేవ నిహిత ధనాదాన మావశ్యకం బయ్యె. అశ్వ. 3-187

ఆది సం. విణ. (ఇ. పుం.)

1. మొదటిది, ప్రథమము, మూలము.

ఉ. ఆదికి నాది లోకముల కన్నిటికిం బ్రభుఁడు...అంబాదయితుండు. ద్రోణ. 5-426; శాంతి. 4-232

2. మొదలుగాఁగల, మొదలయిన, మొదలుగాఁగలవాఁడు.

మ. మహిషవ్యాఘ్రగజాది సత్త్వచయమున్.

విరా. 2-18; శాంతి. 6-8

తమవోజ:- ఏ నేడ నింద్రాదు లేడ. అర. 2-47

3. మొదలు.

క. ఆదియు మధ్యము నంతము, నా దేవేశునకు లేమి నవ్యయుఁడు.
శాంతి. 4-198

ఉ. ......అం,దాదిఁదొడంగి మూఁడు కృతు లాంధ్ర కవిత్వ విశార
దుండు. విరా. 1-9; శాంతి. 5-175

4. తొల్లి, పూర్వము,

వ. నీకుం బుండరీకాక్షుం డిప్పుడు సెప్పిన యాదిరాజ విషయంబులగు
శోకోపశమన వచనంబులు సెప్పి. శాంతి, 1-268

ఉ. పూరువంశో త్తరుఁ డాదిరాజగుణయోగి. అశ్వ. 3-166; ఆది. 1-6

ఆదిఁదొడంగి సం. మి.

మొదటిది, మొదలుకొని.

ఉ. ......అం, దాది దొడంగి మూఁడుకృతు లాంధ్ర కవిత్వ విశార
దుండు, విరా. 1-6

ఆదికము సం. వి. అ. న.

చ. అనిమిషదానవాంబరచరాదిక జాతుల. విరా. 1-168

ఆ. ......రూపాదుల, నంమికొనవు చక్షురాదికములు.
శాంతి. 4-60

ఆదికర్త సం. విణ. (బు. స్త్రీ. బు.)

మూల కారణుఁడు.

తే. బాలు నభిమన్యు నొక్కని బహురథికులఁ, బనిచి చంపించె మీ
సుయోధనుఁడు దలఁపఁ, గాని యిప్పాపముల కాదికర్త వీవ,
యిన్ని యెడలను నీ పాడి యెందుఁ బోయె. కర్ణ. 3-356

ఆదికారణము సం. వి. అ. న.

మొదటి కారణము, మూలహేతువు.

ఉ. ......గణుతింపఁగ నేమియొ యిమ్మహాద్భుత, ప్రక్రియ కాది
కారణము, పాపనిరూఢుఁడు నీతిఁ గాంచునే, సౌప్తి. 1-107

ఆదికొను దే. అ. క్రి.

సూటిగాఁ బరుఁగిడు, మీఁదికిఁ గవియు, లంఘించు.

వ. ఇవ్విధంబున వృషభంబున కాదికొను బెబ్బులియునుంబోలె రాధేయు దెస నడచు కవ్వడిం గని. వి రా. 5-73

ఆదిగ, ఆదిగా. అవ్య. ద్రు.

తొట్టి, మొదలుకొని.

చ. ......బాల్యము నాదిగ దుష్టభావనం, బెరిఁగితి నీ నిమిత్తమునఁ బెద్దయు దుఃఖితులైరి పాండవుల్. సభా. 2-255

మ ధ్యాక్క అ......అది యాదిగాఁగ శతద్రునామయై యన్నది యొప్పె. ఆది. 2-120

వ. తార్కికులు నాదిగాఁ గలుగు విద్వజ్జనంబులు. ఆది. 1-8

వ. కుండోదర మహోదరు లాదిగాఁగల వేవురు నాగముఖ్యులు పుట్టిన ఆది. 2-4

(కడపటి రెండు ప్రయోగములందును 'ఆదిగాఁగల' = 'మొదటివారు గాఁగ, మొదలయిన' అను నర్థములు)

ఆదిగర్భేశ్వరి సం. విణ. ఈ. స్త్రీ.

జన్మప్రభృతి గొప్ప యైశ్వర్యముగలది.

ఆ. కలుకు దర్భపూరి పలవులు భిక్షాన్న, మశన మట్టివారి నతిముదమున, నాదరించెఁ బ్రీతి నాదిగర్భేశ్వరి, యయ్యు నేవగింపదయ్యెఁ గృష్ణ. ఆది. 7-224

ఆదిగొను దే. క్రి. ఆదికొను

ఎదుర్కొను, మార్కొను.

వ. రాజులగములకు నాదిగొను నప్పుడు, ద్రోణ. 5-308

ఆదిజుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మొదటఁ బుట్టినవాఁడు.

క. యాదవ వంశంబున జగ దాదిజుఁ,డగు విష్ణుదేవు నంశంబున నుత్పాదితుఁడై కృష్ణుఁడు. ఆది. 3-74

చ. ఆదిజుఁడైన బ్రహ్మయుదయంబున కాస్పదమైనవాఁడు.

సభా. 2-18

ఆదిత్యకేతుఁడు సం. వి. ఉ. పుం.

కురుకుమారుఁడు- ఎనిమిదవనాఁటి యుద్ధమున భీమునిచే జచ్చెను.

భీష్మ. 8-78

ఆదిత్యతీర్థము సం. వి. అ. న.

ఆదిత్య మను పేరుగల పుణ్యస్థలము, చూ. వివరము. శల్య. 2-200

ఆదిత్యాశ్రమము సం. వి. అ. పుం. న.

ఇదియొకవనము, ఇందు నాదిత్యుంబూజించి యాదిత్యలోకగతు లగుదురు.

అర. 2-267

ఆదిత్యుఁడు సం. వి. అ. పుం.

1. సూర్యుఁడు.

సీ దుదోశ్రీధవ గ్రీష్మాదిత్య పటుప్రతాపవిసరాకీర్ణంబు. విరా. 4-52

2 వేల్పు, దేవత.

మాలిని :-పద్మజాదిత్య సత్ప్రేక్షణ చతురదయా విస్ఫారితాలోక.

విరా. 4-277

3. ద్వాదశాదిత్యులలో నొకఁడు.

క. ఆదిత్యమరుద్వసురుద్రాది దివిజగణము లెల్ల. శాంతి. 2-37

ద్వాదశాదిత్యులు 1. ధాత 2, మిత్రుఁడు 3. అర్యముఁడు 4. శుక్రుఁడు 5. వరుణుఁడు 6. అంశువు 7, భగుఁడు 8. వివస్వంతుఁడు 9. పూషుఁడు 10. సవితృఁడు 11. త్వష్ట 12. విష్ణువు. ఆది. 3-61

4. ఊష్మపులలో నొకఁడు. చూ. వివ. అను. 3-192

ఆదిదేవుఁడు సం. వి. అ. పుం.

విష్ణువు.

ఆ. ఆదిదేవుఁడైన యవ్విష్ణుఁ డఖిల లోకాభిరక్షణార్థమై.

ద్రోణ. 5-408

ఆదిపర్వము సం. వి. న్. న.

మహాభారతమందలి తొలిపర్వము. ఆది. 1-35

ఆదిమగృహస్థుఁడు సం. వి. అ. పుం.

శివుఁడు.

వ. తొండొక కాలంబునకు నయ్యాదిమ గృహస్థుని తేజం బాపరమ గృహిణి నిమిత్తంబుగా రేతోధాతు రూపంబునం బ్రస్కన్నంబై యమ్మహేశ్వరు మానస వృత్తింజేసి యగ్నియందు నిలిచియుండు. అను. 3-142

ఆదిమధనుర్ధరుఁడు సం. వి. సమ. అ. పుం.

శివుఁడు,

వ. అట్టి పరమేశ్వరుండు నీకు వరదుండై సన్నిధిసేసె...అయ్యంధకాసురభంజనుకతంబునం గడింది పగ అడంగుదు రయ్యాదిమ ధనుర్ధరుం డివ్విధంబున వైరివధం బాపాదింప నీకు గెలుపుగొనుట సుకరంబయ్యె. ద్రోణ. 5-423

ఆదిమము సం. విశ. (అ. ఆ. అ.)

1. మొదలుగాఁగలది.

సీ. అగ్నిహోత్రాదిమ యజ్ఞ వాజివేయ ఫలము లోలి నాయన కగు.. అను. 3-380

2. మొదటిది.

అయ్యాదిమ రథికుండు. కర్ణ. 1-292

ఆదిమరథికుఁడు సం. వి. అ. పుం.

శివుఁడు.

వ (త్రిపురాసుర సంహార కాలమున) అత్తేరాపురంబుల కదరిన నయ్యాదిమరథికుండు. కర్ణ. 1-292

ఆదివిష్ణుఁడు సం. వి. ఉ. పుం.

శ్రీమన్నారాయణుఁడు.

ఉ ప్రభవిష్ణుండగు నాదివిష్ణుఁడుగదా యాకృష్ణుండు. ఉద్యో. 3-302

ఆదిష్టుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

ఆదేశింపఁబడినవాఁడు, ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

పి వాసవాదిష్టుఁడై వసుధకు నేతెంచి, పేర్మితో నవ్విశ్వకర్మపురము నిర్మిచె. ఆది. 6-20

ఆదీపము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రజ్వరిల్లునది, ప్రకాశించునది.

మాలిని. మోహ వ్యతికర తిమిర ప్రధ్వంసనాదీపరూపా.

ద్రోణ. 4-337

ఆదృతము సం. విణ. (అ. ఆ. అ.)

ఆదరింపఁబడినది, మన్నింపఁబడినది.

క. పరిధాన ప్రాపరణీకరణాదృత పీతవసనగజచర్మ.

ద్రోణ. 3-309

(ఇచ్చట ఉపయోగింపఁబడినది యను నర్థము స్ఫురింపఁజేయుమ.)

ఉ. సర్వలోకాదృత దివ్యబోధ మహిమాతిశయం బుదయింపఁ జేయుచున్. శాంతి. 2-62

ఆదేశము సం. వి. అ. పుం.

ఆజ్ఞ, పంపు.

వ. తత్ప్రసాదంబునఁ గుండలంబులు వడసి తదాదేశంబున నత్తురంగంబు నెక్కి. ఆది. 1-117

ఆదేశించు సం. స. క్రి.

1. చెప్పు.

వ. ఒక్కనాఁ డశరీరవాణి వీఁడు (సైంధవుఁడు) సంగ్రామంబున నేమఱి తల దునుమంబడునని యాదేశించిన. ద్రోణ. 4-328

(అమర కన్యకలు అర్జునునితో) తే. నీ పరాక్రమ బలమున నిఖిల ధరణి, రాజ్యభారంబు నీ ధర్మరాజు దాల్చు, రఘుకులాధీశ్వరుం డైన రాముకీర్తి, యట్ల నీ కీర్తి త్రిజగంబులందుఁ బర్వు.

క. అనియాదేశించి దేవకన్యకలు వోయిన అర. 4-99-100

(యముఁడు సావిత్రితో) చ...అ,య్యనిమిషకోటి కెల్లను నిజాన్వయ మౌళి విభూషణుండగున్.

వ. అని యాదేశించి యాతం డంతర్హితుండయ్యె. అర. 2-250;251

వ. దుర్యోధనుండు జనియించినప్పుడు మును లిప్పాపాత్ముండు నిఖిల

క్షత్రియ క్షయ హేతువగునని యాదేశించిరిగాదే యనిన నర్జునుం డతని కిట్లనియె.

తే. అమ్మహాత్ములు సెప్పినయట్ల యయ్యె   శల్య. 1-358, 359

2. అజ్ఞాపించు.

వ. ఆ జగత్కర్త బలిష్ఠ భూతంబులకు దుర్బల భూతంబులు భక్ష్యం బగుంగాక యనియు నాదేశించె.   సౌప్తి. 2-114

ఆద్య సం. వి. (అ. ఆ. అ.)

మొదటిది.

క. ప్రకృతులు పెక్కన్నింటికి నకృత యనం బనిన యదియ యాద్య   అను. 1-311

ఆద్యంతము సం. వి. శ్రే. న.

మొదటినుండి చివర వఱకుఁ గలది.

క. ఆద్యంతంబును నీయనవద్యకథ వినంగఁ గనిన వారికి.   స్వర్గ. 86

ఆద్యతిథి సం. వి. ఇ. పుం. (స్త్రీ).

ప్రతిపత్తిథి-శుక్ల పక్షమునందును కృష్ణ పక్షమునందును పాడ్యమితిథి.   అను 4-202

ఆద్యపురుషుఁడు సం. వి. అ. పుం.

బ్రహ్మ.

క. ఆద్యపురుషోపలాలిత, ముద్ద్యోతిత రోచిరుగ్రమోగ్రం బరిని, ర్వేదవ్యము దివ్యజనన మన,పద్యంబని కార్ముకైకవరము గుమారా. విరా. 4-121

ఆద్యము సం. విణ. (అ. ఆ. అ.)

1. మొదటిది.

క. విను కర్షకులును వణిజులు, ననఘా గోరక్షకులు ధరాధీశునకున్, ధన మొదఁ గూడెడు చోటుల, ననేక విధములకు నెల్ల నాద్యస్థల ముల్.   శాంతి. 2-391; అను. 3-162

2. మొదట గలది.

క, కామ క్రోధాద్యములగు, నీ మానస వికృతు లుడిపి శాంతి. 4-80

3. మొదలుగాఁ గలది.

క. అమృతం బచ్యుత మమలం, బమేయ మవ్యయ మనంత మవ్వెలుఁగు యమూ ,ద్యముల నడవడిన చి, త్తము శమాతిరేకమునఁ బొంద సంవేద్య మగున్ శాంతి. 4-201

ఆద్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

1. మొట్ట మొదటివాఁడు.

క. గుణములకు నాదియై ని,ర్గుణమ్ములకు నాద్యుఁడగు నరూపుని లక్ష్మి ప్రణయపరము నజు సూక్ష్మని, బ్రణుతింతుఁ బ్రసన్నుఁగాఁ బరము సర్వగతున్. శాంతి. 4-232 ఆది. 1-2

2. సనాతనుఁడు

చ. అనంతు నాద్య విష్ణుని... శాంతి. 5-406

ఆధానము సం. వి. అ. న.

1. ఉత్పాదనము, కలిగించుట

వ. గర్భాధాన వేళయందును, పిండావస్థయందును, ప్రసూతి మాత్రంబున బాల్యంబునను యౌవనంబునం బ్రౌఢత్వ సమయం బునను వార్ధకంబునం గర్మానురూపంబగు నాశంబు శరీరంబునకు సంప్రాప్తంబగు. స్త్రీ. 1-85

వ. అశుభ నిరాసనంబును, శుభాధానంబును బొనర్చుచు. శాంతి. 2-285 శాం. 4-100

2. పుట్టినది, కలిగినది.

క. శ్రీ నిత్యత్వ ప్రమదా,ధానకుతూహల నిరూఢతాస్తవ్యా స్వర్గ. 76

3. ఉంచుట, కలగించుట

క. శ్రీ ధర్మ కామ హృదయ స,మాధానా ధానకారకాంఘ్రిసరోజా మౌస. 1

ఆధాయి సం. విశ. (న్. నీ. న్.)

కలిగించువాఁడు.

భరతవంశ మహిమాధాయీ మౌస. 1-74

ఆధారభూతము సం. విశే. (అ. ఆ. అ..)

ఆధారముగా నైనది.

క. ప్రకృతి యనఁ బురుషుఁ డనగా, వికృతు లనం బరఁగుచున్న వీవికి నెల్లన్, సకలాత్మక నీ విభవము, యకృత్రిమాధారభూతమై యుండు శివా. ద్రోణ 2-366

ఆధారము సం. వి. అ. పుం.

1. ఆదరువు, ప్రాపు, ఆశ్రయము

సీ. ఆత్మయోధుల కెల్ల నాధారమగునట్టి, తనకు నస్త్రంబు లాధార మయ్యె. భీష్మ. 1-47; శాంతి 4-329

వ. అప్పర్వతంబు దెచ్చి సముద్రంబులో వైచి దాని క్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించి యోక్త్రంబుగా వాసుకి నమర్చి ఆది. 2-11

2. ఆలవాలము, పాదు.

సీ. విమ మోహబీజ సంజనితంబు గామద్రుమంబు ప్రమాదజలంబు దనకుఁ బరిషేచనంబుగఁ బెరుఁగు నజ్ఞాన స్థిరాధార కలితమై అను. 5-199

ఆధారుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఆధారమైనవాఁడు

మానసేజ్యాధారా. శల్య 2-421

ఆధి సం. వి. ఇ. పుం.

మనోవ్యధ (మనస్సునకు సంబంధించిన రోగము)

క. ...శరీరము లాధివ్యాధి జరా,సమన్వితము లగుటఁ జేటు సహజం బరయన్. ఉద్యో. 2-92

ఆధిక్యము సం. వి. అ. న.

అతిశయము, హెచ్చు, ఎక్కుడు.

మ. ...సంతీర్ణంబులై యుర్వి నిల్చి గుణాధిక్యముఁ బొందు బీజములుఁ బోలెం గౌరవుల్. ద్రోణ. 1-49

వ. శుకుండు మొదలుగాఁగల యే మేవురమును వేదవిషయ ప్రఖ్యాతి

నెల్లవారికంటె నెక్కుడు గావలయు మమ్ముంబోలె నొడ్ల నాద రాధిక్యంబున భరంపడి సవిశేషంబుగా నధ్యయనంబు సేయకుండుట మాకు వరంబు. శాంతి. 6-297

అధిపత్యము సం. వి. అ. న.

1. ప్రభుత్వము, దొరతనము.

(శ్రీకృష్ణునితో కర్ణుడు) తే. ధర్మతనయుండు దాను నా తమ్ముఁ డగుట, యెఱిఁగె నేనియు సామ్రాజ్యమేల పూను, నట్టి ధార్మికుఁ డాధిపత్యంబుఁజేయ, వలపదే శాశ్వతంబుగ వసుధయెల్ల. ఉద్యో. 4-44

2. నాయకత్వము.

సీ. ...ఎవ్వరును ద్రోణుఁ, -తే- తనిన గాదన రాతండ యర్హుఁ డాధిపత్యమునకు నాచార్యుండు బ్రాహ్మణుండు, వివిధరణ కోవి దుఁడు వయోవృద్ధుఁ డధిక,బలుఁడు శూరుండు గట్టుము పట్ట మతని. ద్రోణ. 1-62

అధిరాజ్యము సం. వి. అ. న.

అధిరాజత్వము. అధిపత్యము, దొరతనము.

ఆ. బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాసములకుఁ జిత్తశుద్ధి ఫలజలంబు, లాహరించి యునికి కాధిరాజ్యము పత్త్రి భక్షతకు దివంబు ఫలము లభిప. అను. 1-148

అధివ్యాధులు సం. వి. సమ. బహు.

మనోరుగ్మతయు శరీరరుగ్మతయు.

వ. అవ్విరించి వచనంబుల తెఱంగున నాధివ్యాధులు గాత్రహానిం జేయ నా మృత్యుదేవత ప్రాణహారిణి యగుటం బ్రాణంబులు దేహంబులం బాసి. ద్రోణ. 1-175

అధూర్తరయసుఁడు సం. వి. స్. పుం.

అధూర్తరజసుని పుత్రుఁడు, గయుఁడు.

వీనితండ్రి అమూర్తయుం డని ఆంధ్ర భారత ప్రతుల యందు (అర. 2-318) గలదు అక్కడనే మూలమున అధూర్త రజసుఁడని గలదు

(చూ. అమూర్తరయుఁడు) కొన్ని వ్రాఁతప్రతులయందును ముద్రణ ప్రతులయందును అధూర్తరయః ప్రియపుత్రుఁడు అని (అర. 2-318) కలదు. 'అధూర్తరజః' శబ్దమే 'అధూర్తరయః' గా వాడఁబడినట్లును 'అమూర్తరయః' శబ్దము యుక్తముగానట్లును తోఁచెడివి అర. 2-318లో 'అమూర్తరయః' శబ్దమిచ్చిన ప్రతులు గూడ ఇక్కడ అధూర్తరయ శ్శబ్దమిచ్చినవి.

వ. తొల్లియాధూర్తరయసుండై ప గయిందు చూ. అర. 3-178

ఆధ్యేయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ధ్యానింపఁ బడువాఁడు.

క. చింతాసాగరమగ్న, శ్రాంత జనాధ్యేయ పరమభక్తి విధేయా. స్త్రీ 2-185

ఆన వై. (సం. ఆజ్ఞా, ప్రా. ఆణా)

ఒట్టు, తోడు

తే. వానిఁ దెగఁజూడ వైతేని వాయుపుత్ర, నీవు గనుఁగొన నురినైన నీరనైన, నగ్నినైన విషంబునవైన నేను, మేను దొఱఁగుదు నెట్టు నీయాన సుమ్ము. విరా. 2-229

ఆ. గురుని యలవుఁ జలము నెరవును గలఁచి నీ, యాన గాండివంబు వాన దివ్య శరములాన యెల్లి సైంధవుతల యెల్లభంగిఁ దునిమి వైతుఁ బగలు దలఁక. ద్రోణ. 2-311

చ. ఆనవుడు నమ్మహీపతికి నర్జునుఁ డిట్లను నేఁడు కర్ణునే, ననిఁ బడవైతు నీ యడుగులాన. కర్ణ. 3-111

ఆనంత్యము సం. వి. అ. న.

అంతములేమి, తుదిలేమి. నాశములేమి, మేరలేమి, అమృతత్వము. మోక్షము.

క. దాని నెఱింగి గృహంబున, మానితమగు చదువునందు మనసు గొలుప కెం,దేనిఁ జని చదువుదురు శ్రుతు, లానంత్యమునకు దపస్వులగుదురు విప్రుల్. అను. 2-160

ఆనందనము సం. విణ. (అ. ఈ. అ.)

ఆనందింపఁజేయునది, సంతోషము గలిగించునది.

క. దుందుభినిస్వనములు నానందన మృదు మధుర గీతనాదములుం
జెవిం బొందె. ఆను. 1-360

సీ. ఆనందనములగు గానములను. అశ్వ 4-179

ఆనందము సం. వి. అ. పుం.

1. సంతోషము, సుఖము.

తే. నామనంబు నానందమగ్నముగఁ జేయ నెలమి సన్నిధిసేసె సర్వేశ్వ
రుండు. విరా 1-12

వ. శబ్దస్పర్శరూపరసగంధ వక్తవ్య కర్తవ్య గంతవ్య విసర్గానందంబులు
వావిస్సులు. అశ్వ. 2-13

2. అవ్యయానందము.

శా. ...మహానంత చిత్సత్యానంద విభు స్వభావమహితా.
ఉద్యో. 2-332

3 అవ్యయసుఖము.

తే ఘ్రాణజిహ్వాలు మహి నుదకముప దృక్కు, త్వక్కు దేజంబునందును
వాయువునను, శ్రోత్ర మాకాశమునఁ గ్రమసూత్రితము గఁ బొంద
జేసి గోవింద యానందమిమ్మ శాంతి. 4-242

ఆనందించు సం. అ. క్రి.

సంతోషించు.

వ. ఇవ్విధంబున సుహృజ్జన హృదయంబు లానందింప ధర్మనందనుండు.
శాంతి 1-375

స. క్రి.

1. ఆనందింపఁజేయు, సంతోషపెట్టు.

సీ. రోదసీ కుహరంబు రుచిరాంశు తతిఁజేసి యర్కుండు వెలిఁగించు
నట్టు లమృత, సందోహ నిష్యంద చంద్రికఁజేసి, శీతాంశుఁ డానం
దించునట్లు. సభా. 2-6

2. అభినందించు, పొగడు.

సీ. ...నా వివేకంబున కానందింపఁ గవిన యంగన యెట్లు నిలువునఁ

ప్రాఁగఱుండు. విరా. 2-335

ఆనందితము సం. విణ. (అ. ఆ. అ.)

సంతోషించినది.

క. ఆనందిత మాగధ సుగీత నాదంబుల ద్రోణ. 2-6

ఆనకదుందుభి సం. వి. ఇ. పుం.

1. వసుదేవుఁడు, కృష్ణుని తండ్రి.

ఉ. ఆనకదుందుభిప్రభృతి యాదవులు. ఆది. 8-217

(ఇతని జన్మకాలమున దేవతలచేత ఆనకములును, దుందుభులును వాయింపఁబడినవి. "అస్య జన్మకాలే దేవతాభి రానకశ్చ దుందుభయశ్చ వాదితా ఇత్యానక దుందుభిః" అని అమరకోశము)

2. ఈ. స్త్రీ.

పెద్ద ఢక్క.

వ. శంఖానకదుందుభిప్రభృతి మంగళ తూర్యంబులు గంభీర నాదంబు లం జెలంగె. శాంతి. 1-375

ఆనత సం. విణ. (అ. ఆ. అ.)

నమస్కరించినది.

చ. కనుఁగవ నశ్రుధార లొలుకం జరణానతుఁడైన రాముఁ డిట్లను. ఉద్యో. 4-295

ఆనతి వై. (సం. ఆజ్ఞప్తి. ప్రా. ఆణత్తి.)

ఆజ్ఞ, సెలవు.

క. దేవర యానతిఁ బాండవు, లేవురు ద్రౌపదియు నున్నయెడ మే మరయంగా వెడలి వారు సనిన మహావిపినంబులకుఁ దొలుత నరిగితిమి వెనన్. విరా. 3-80

మోక్షము తెరు వానతి యీవే దయామయా. శాంతి. 4-261

ఆనతిచ్చు; ఆనతియిచ్చు స. క్రి.

1. సెలవిచ్చు (గొప్పవారు తక్కువ వారికి) చెప్పు.

క. ...చీ, తల్లఁ పెయ్యది యానతిమ్ము ధరణీనాథా. విరా. 1-224

తే. ...కార్యనిశ్చయంబు ధర్మతనూభవుం డానతిచ్చె, వాఁడు మన మెల్లఁ గావించువార మదియు. విరా. 5-365

తే. ఎలమి నిట్లని యానతి యిచ్చె నాకు. విరా. 1-10

2. ఆజ్ఞయొసఁగు, ఆజ్ఞాపించు.

తే. అమృతమయమగు నల్లపద్మాకరమున, నాదు బాణాసనంబు బాణములు నున్న, యవి దృఢవ్రతులార మీ రచటి కరిగి, వానిఁ దెండిచ్చుటికి నని యానతిచ్చె. ద్రోణ. 2-368

క. బరవసము మైఁ ద్రిగర్తేశ్వరుఁ డిట్లను టుచిత మింక జననాయకుఁ డెప్పుడుసున నానతి యిచ్చెన, దొర లేమని రట్లు చేయఁ దుదిఁ గార్య మగున్. విరా. 3-122

ఆనతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. వంగినవాఁడు.

వ. ...అతం డంజలిపుటంబు ఫాలంబున మోపి యానతుం డయ్యెఁ. స్త్రీ. 1-178

2. నమస్కరించినవాఁడు.

ఉ. వానికి నమ్మహీశ్వరుఁడు వత్సలుఁడై పొడసూపి యాప్తితం బైన ది వేఁడు మన్న నతఁ డానతుఁడై పరమేశ. అర. 6-255

3. అణఁపఁబడినవాఁడు, లోఁబఱుపఁబడినవాఁడు.

ఉ. ఆనతవైరి యిట్టు లను హంసము వారలతోడ. శాంతి. 5-560

ఆననము సం. వి. అ. న.

మోము, మొగము.

వ, కొమ్మనామాత్యు నాననం బాలోకించి తనమనమతి వడసి యిట్లంటి. అను. 1-19

ఆనమత్ సం. శత్ర.

మ్రొక్కుచున్న (దీనికి తెనుఁగున ప్రత్యేక ప్రయోగములేదు)

తరలము. ...నిరంతరా, నమదశేష నృపాల మౌళి పినద్ధ ముగ్ధమణి ప్రశాం[క]మ సమర్చిత విస్ఫుర త్పదకాంతి నిర్జిత పంకజా. అర. 7-475

ఆనయనము సం. వి. అ. పుం.

తోడి తెచ్చుట, తీసికొని వచ్చుట.

ఉ. ...భూమి దే,వానయనాది కృత్యపరులైన జనంబుల గారవించు చున్. విరా. 5-584

వ. అభిషేచనిక ద్రవ్యానయనంబునకుం దగువారిం బనిచి. శాంతి. 1-371

ఆనయము సం. వి. అ. పుం.

ఆనయనము, తీసికొని వచ్చుట.

చ. ...సురాపగానయ సమర్థ తపోగుణయుక్తు నుత్తమున్. అర. 3-74

ఆనయించు సం. స. క్రి.

తెప్పించు.

ఉ. రాజులఁ బిల్వఁబంపుము ధరాసుర సంఘము నామతింపు వే, రోజ నుదాత్త యజ్ఞగృహ యూపతతుల్ సమకట్టఁ బంపు వి,భ్రాజిత భక్ష్యభోజ్య విధి భవ్య పదార్థము లానయింపు మ,వ్యాజవిభూతిమై నమరవల్లభు చాడ్పునఁ జేయు జన్నమున్. అర. 6-70

ఆనర్తకము సం. వి. అ. పుం.

దేశ విశేషము, ఈ పేరుతోఁగొన్ని దీవులు గలవు. వాని యన్నింటికి ముఖ్య పట్టణమైనది ద్వారక- సౌరాష్ట్రి మని సూ. ఆ. ని.

వ. ఇంద్రప్రస్థ పురంబున కభిముఖుండై యానర్తక దేశంబులకుం జని యందు ముందఱ ముకుంద ప్రేషితులయిన దాశార్హ వీరులతో నగరాజ్యారణ్యంబులు గడచుచు, ఆది. 6-209

ఆనవాలు దే. వి.

అభిజ్ఞానము, గుఱుతు.

గీ. ఆద్దేవి గని యతం డట్లచెప్పిన ముని,వల్లభ నాకానవాలు దెమ్మ, నృపు పాల ననియె నన్నెలఁత యుదంకుండు, సనుదెంచి విభు నభి జ్ఞాన మడిగె. అశ్వ. 3-95; అశ్వ. 3-98

ఆనీతము సం. విశే. (అ. ఆ. అ.)

తేఁబడినది, తీసికొని రాఁబడినది.

వ. తత్కాలోపగత సముచిత పరిజనానీత జలంబుల ముఖప్రక్షాళ నంబు సేసికొనిరి. కర్ణ. 3-109; అను. 5-51

అను దే. స. క్రి.

1. త్రాగు.

క. వాసిత రాజన్మదిరా రసమానఁగ నాహ్లాదయంబున వేడ్కన్ యెసక మెసఁగెడుఁ దరుణీ.

విరా. 2-88; విరా. 2-306; విరా. 2-98

ఉత్సాహ వృత్తము. ...మధురధార లెల్ల ప్రొద్దునుఁదొరఁగుచుండ నతఁడు వాని దోహలమున నానుచుం, బొరయ జెప్పఁ దృప్తి.

స్త్రీ. 1-48; శాంతి 5-181

2. ఆక్రమించు, క్రమ్ము.

ఉ. వైదిక బ్రహ్మచారి జనవత్సల నీమదిఁ బట్టుకొన్న యున్మాదము హీనమానవు మనంబునఁ బుట్టిన వెట్టివోలె నస్వాదులఁ దీర్పు టొప్పదు నిజానుజ వర్గము మీఁదగల్గు నత్యాదర సాంద్రసార కరుణామృత మానఁగ నిమ్ము నెమ్మదిన్. శాంతి. 1-101

ఉ. తేరుల యొప్పు మోడు పడఁదేఁకువ లేని పదాతికోటి నుగ్ర రుధిరంబులో మునుఁగ నానిన యేనికసిందు. ద్రోణ. 1-278

3. తిను, భుజించు.

వ. జక్కవలు గలసిపొలసి నవి రేఁగి చెలంగుచు రేయింటి యాఁకటి వెల్లున గొందగొని కమిచి చంచువులం దిగిచి త్రుంచి యానుచు.

విరా. 2-240

వ. ఇవ్విధంబున వివిధ వికారాననంబులు బహుళభంగిక కరపాదంబులు గలుగు నపరిమిత క్రవ్యాదులు గవిసి మేదోమాంస మస్తిష్క మజ్జంబు లానుచుం జవిదైన వానిఁ బుత్త్రమిత్త్ర కళత్రాదుల కొసంగుచు. సౌప్తి. 1-202

శ్లో. మేదోమజ్జాస్థిరక్తానాం వసానాం చ భృశాశితాః
పరమాంసాని ఖాదంతః క్రవ్యాదా మాంసజీవనః.
సం. భా. సౌప్తి. 8-139; ఆది. 5-188

4. విను, ఆలకించు.

క. శివనారాయణ యచ్యుత, భవదీయములైన మధుర భాషణములు నా, చెవులానిన నమృత రసప్లవనంబును బోలెఁ బ్రమదభరితుఁడ నైతిన్. శాంతి. 2-118

5. చుంబించు, ముద్దాడు.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి, కెమ్మోవి యాని యెక్కింతుఁ గాయ్యు విరా. 2-310

6. ఆస్వాదించు, అనుభవము.

క. సంతోషామృతము నాని సంశుద్ధుఁడగున్. శాంతి 5-419

లోచనము లమృతం బానినమాడ్కి సమ్మదంబునఁ దేలన్. ఉద్యో. 3-254

ఆనుకూల్యము సం. వి. అ. న.

అనుకూలముగా నుండుట, తగియుండుట, ఒద్దిక, సాహాయ్యము.

క. ఆనలం బించుకయైనఁ బవనుచే వెలుఁగొందు మాడ్కి వర్ధనముం బొందును సత్కర్మాచరణంబున దైవము నానుకూల్యము గురుప్రవరా. అను. 1-138; అను. 1-137

వ. దైవానుకూల్యంబు లేక మానుషం బెంతయయ్యు నేమిసేయు. ఆది. 8—12

ఆనుగము దే. వి.

సొరకాయ.

ఆ. (శ్రాద్ధమునకు) మునగ యుల్లి యడవి మునగ దుర్మాంసము, లానుగమ్ము మలినమైన యుప్పు,కటియ జీలకఱ్ఱ, కటివేము కురుజ యింగువ ప్రవర్జనీయ కోటియగుట. అను. 3-189

ఆనువు సం. వి. ఉ. పుం.

యయాతికి శర్మిష్ఠయందుఁబుట్టిన ముగ్గురు కొడుకులలో రెండవవాడు. ఆది. 3-94

ఆనుశాసనికపర్వము సం. వి. న్. న.

మహాభారతమునందలి పదుమూఁడవ పర్వము.

చూ. మహాభారతము. అను. 1-389

ఆనృశంస్యము సం. వి. అ. న.

అక్రూరభావము, నిష్ఠురత్వములేమి, కపటములేమి, మోసములేమి.

వ. (భీష్ముఁడు శరీరంబు విడుచు సమయంబున) అందఱఁ గౌఁగిలించు కొని యానృశంస్యంబును సత్యంబును నిత్యంబులుగాఁ బాటించి బ్రదుకుం డని చెప్పి. అను. 5-468

ఆన్వీక్షికి సం. వి. ఈ. స్త్రీ.

పర్యాలోచన ప్రయోజనముగాఁగలది, రాజు విద్య.

వ. ఆన్వీక్షికీ త్రయీవార్తా దండనీతులను రాజవిద్యలయందును బ్రవీణులగు సహాయులతోడం గూడి. శాంతి. 1-182

ఆపగ సం. వి. ఆ. స్త్రీ.

1. నది, ఏఱు

తే. అనిన ధృతరాష్ట్రుఁ డాపగాతనయు భక్తి, ననునయించి రాధేయునిఁ గినిసి ప్రియము దోఁపఁదా నిట్టులనియె. ఉద్యో. 1-255

2. ఒక తీర్థము, ఆదియు నది.

వ దాని తూర్పున (మానుష తీర్థంబునకుఁ దూర్పున) నొక్క యిరవున నాపగయను మహానదిం బితృతర్పణంబు నేసి పితృదేవోద్దేశంబున నొక్క బ్రాహ్మణునకుం గుడువం బెట్టినఁ గోటిబ్రాహ్మణులు గుడిచిన ఫలంబగుఁ బితృదేవతలు దృప్తియు నొందుదురు. అర. 2-263

ఆపగా తనయుఁడు సం. వి. అ. పుం.

భీష్ముఁడు. చూ. ఆపగ.

ఆపగేయుఁడు సం. వి. అ. పుం.

భీష్ముఁడు.

చ. అనుటయు నాపగేయుఁడు. శాంతి. 2-169

ఆపణము సం. వి. అ. పుం.

అంగడి, దుకాణము.

క. ...నిర్వృతి పణ్యాపణ పదారవింద వికాసా. విరా. 2-364

ఆపతనము సం. వి. అ. న.

ప్రాప్తి, సంభవము.

స్రగ్ధర. ...వదనోత్కీర్ణ కీలాల ధారా,వంక ప్రాగ్భార మగ్నాప
తన విఘటిత ప్రాణుఁడై యాహవోర్విన్. అర. 7-91

ఆపత్తు సం. వి. ద్. స్త్రీ.

విపత్తు, ఇడుమ

ఉ. ...ఘోరసం,సారదురామయాపదవసాయక. శ్రీవ్య. 2-408

ఆపద సం. వి. ద్. ఆ. స్త్రీ.

1. ఆపత్తు, విపత్తు, కష్టము

క. ఒకనాఁ డేమును నాపద,లకు విడుమరఁగాంచి విప్రులం జుట్టలఁ
బెట్టుకొని సుఖముండఁ బడయుదు, మొకో. విరా. 1-49

క. శిఖిచోరాది ముఖ్య విషయాపదకున్. శాంతి 4-34

2. కోపంబును లోభంబును, నేపారి మనంబు గలఁప నెప్పుడుఁ జింతా,
లాపంబునొంచు సధనుం, డాపదగా కవ్విధము సుఖావహ మగునే.
శాంతి. 4-35

ఆపద్ధర్మము సం. వి. అ. పుం.

ఆపదయందు అవలంబింపఁ దగిన ధర్మము.

సీ. కాయంబు వికృతులఁ గాల పర్యాయముల వచ్చు నాపద్ధర్మ వర్తన
ములు. అను. 5-216 శాంతి. 1-385

ఆపన్నుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆపదయందున్నవాఁడు, విపత్తునొందిన వాఁడు

తే. ...ఆపన్నుఁడ, వైన నిన్నుఁ, జూచి దుఃఖోపహార మనస్కుండ
నైతి. అర. 1-147

ఆపస్తంబసూత్రము సం. వి. అ. న.

ఆపస్తంబ మహర్షి చెప్పిన నియమశాస్త్రము.

సీ. ఆపస్తంబ సూత్ర పవిత్ర శీలుఁడు. విరా. 1-10

ఆపస్తంబసూత్రుఁడు సం. వి. అ. పుం.

ఆపస్తంబ మహర్షి చెప్పిన నియమావళి ననుసరించి ప్రవర్తించువాఁడు. (నన్నయభట్టు-తిక్కన మొ.)

సీ. పాత్రు నాపస్తంబసూత్రు ముద్గల గోత్రజాతు సద్వినుతావదాత చరితు. ఆది. 1-9; విరా. 1-10

ఆపస్తంబుఁడు సం. వి. అ. పుం.

యజుర్వేద విహితకర్మములను సూత్రముగఁజేసిన యొక మహర్షి. విరా. 1-10; ఆది. 1-9

ఆపాతము సం. వి. అ. పుం.

హఠాత్తుగాఁ బైఁబడుట (బాణములు మొ.)

శా. ఆయోధ్యాధులన్ బాణజాలాపాతంబునఁ దూలనేసి. ద్రోణ. 3-229

2. పడునట్లు వేయుట.

వ. దూరాపాత విశిఖంబుల జయద్రథు రథ్యంబులం బడనేసిన. అర. 6-243

ఆపాతనము సం. వి. అ. న.

ఆహతము, పడునట్లు వేయుట.

(జమదగ్ని) ఒక్కబయల నయ్యంపపొది నిలువ వైపించుకొని దూరాపాతనం బాచరింప నక్కుసుమకోమలి సని యమ్ముల్లేటికొని వచ్చి యిచ్చుచుండు. అను. 3-265

ఆపాదకము సం. విశ. (అ. దికా అ.)

కలిగించునది.

క. జూదమునఁ గయ్యమున సీ,కేదురితంబులు నితాంతహృదయ క్లేశాపాదకములు వాటిల్లె న,నాదృతములు సేయు వాని నన్నిటి ననఘా. స్వర్గ. 1-9

ఆపాదనము సం. వి. అ. న.

ఉత్పాదనము, కలిగించుట.

క. వేదములు దాంభికత్వా, పాదనములుగాఁగ యతులు పలుకుదురవి
సర్వాదరణీయంబులు నీ, కాదర పాత్రముగావో యని పలుకట
యున్. శాంతి. 6-308; కర్ణ. 1-245; అను. 2-476; మౌస 9

ఆపాదమస్తకము సం. సమ. అవ్య. అ. న.
పాదమునుండి తలవఱకు.
క. ఆపాద మస్తకము తద్రూపము వీక్షించుచుం గుతూహల మడ
రన్. విరా. 1-311

ఆపాది సం. విశే. (ఇ. ఇ. ఇ.)
కలిగించునది.
మ. ...వీరనిమిషస్తోమాద్భుతాపాదియై. కర్ణ. 1-86
మానిని. అమరగణ విరోధి వ్యాపదాపాదికోపా. మౌస. 226

ఆపాదించు సం. స. క్రి.
1. కలిగించు, కలుగఁజేయు, సమకూర్చు.
క. నా పలుకు నమ్మి మర్జునుఁ, డాసాపాత్మకుని నెల్లి యనిఁ జంపి
ముదం, బాపాదించుం గులమున, కీ పెంపున కెలమి వొందుఁ డీవును
నతఁడున్. ద్రోణ. 2-330
క. పాపక్షయమున బోధం, బాపాదింపఁబడి మెఱుఁగుటద్దము కరణిం,
జూపునకు వచ్చుఁ దనుఁదా, నా పురుషుఁడు గాంచు పనికిపై
తన్మయుతన్. శాంతి. 4-187; అను. 5-354; ద్రోణ. 3-96
2. ఒనరించు, చేయు.
వ. కవలు నీకు చక్రరక్షకులుగా లోకసామాన్యంబులైన చాప
కృపాణ గదాదులగు నాయుధంబుల విరోధివధం బాపాదించి
వేవేగ విరాటు విడిపింపుము. విరా. 3-207
వ. నీ వాపాదించిన పాపంబులకెల్ల మూలంబైన కర్ణునరదంబు ధరణిం
గ్రుంగిన. శల్య. 2-328; అర. 3-14

ఆపాదితము సం. విశే. (అ. ఆ. అ.)
సమకూర్పఁబడినది.

ఉ. ...నృపపుంగవ నీవు ననేక భూసురా,పాదిత సర్పయాగమున
భస్మము సేయుము. ఆది 1-124

ఆపానము సం. వి. అ. న.

కల్లు సారాయముల దుకాణము,

వ. ప్రేతపత్యనుభూతోజ్ఝితంబైన యాపాన భూభాగంబు సనుక
రించు కురుక్షేత్రంబు దఱియు సమయంబున శాంతి, 2-64

ఆప్పుఁడు సం. వి. అ. పుం.

ఒక అగ్ని. చూ. అను 4-168

ఆపూరణుఁడు సం. వి. అ. పుం.

కద్రువ కొడుకు ఆది. 2—4

ఆపూరితము సం. విణ. (అ. ఆ. అ.)

నిండింపఁబడినది, మిక్కిలి నిండింపఁబడినది.

భువనమంతయు నాదాపూరితముఁ జేసె. శాంతి. 6-306

ఆపోవు దే. అ. క్రి. (ఆదట+పోవు అని శ. ర.)

తృప్తి నొందు.

క. కోపము నుబ్బును గర్వము, నాపోవక యునికియును దురభిమాన
ము ని,ర్వ్యాపారత్వము నను నివి, కాపురుష గుణంబు లండ్రు
కౌరవనాథా. ఉద్యో. 2-32

వ. ఇట్లు సిద్ధ స్వరూపదీపితుండైన యతని నాపోవక చూచుచు
శంకరుండు, శల్య. 2-185

క. శ్రీపతి గడు నెయ్యంబున, నాపోవక పార్థు నొద్ద నా రాత్రి
ప్రియా, లాపములఁ దగిలియుండెను, దీపమణుల్ వెలుఁగ భువన
దీపుఁడు దానున్, ఆది. 8-172

ఆపోశనముగొను మి. స. క్రి. (√ఆపోశనము)

ఆక్రమించు, వశపఱచుకొను.

వ. పరదేశం బాపోశనంబు గొనం దమకించు తన బలంబు గజిబిజి

యుడిపికొని. విరా. 3-181

(ఆపోశనము = భోజనాదియందును భోజనాంతమందును పుడిసిట జలము పోసికొని మంత్రపూర్వకముగాఁ బుచ్చుకొనుట, అట్లు పుచ్చుకొను జలము)

ఆప్తచరుఁడు సం. వి. అ. పుం.

ఆప్తుడైన గూఢచారి (గూఢచారులలో దనకు విశ్వాస పాత్రుడైన వాఁడు)

వ. తద్వృత్తాంతంబతయుఁ గుంతి తన యాప్తచరులవలన విని శిథిలీకృత సంతాపయయి యుండె. అర. 7-356

ఆప్తత సం. వి. ఆ. స్త్రీ.

హితము

సీ. అతనిఁ దొఱఁగి మదాప్తత మెఱయు పెక్కాడంగనేటికి. అశ్వ. 1-38

ఆప్తము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రాప్తము, పొందఁ బడినది.

తే. ఆప్తసర్వవిధైశ్వరుఁడు. స్వర్గ. 1-80

ఆప్తి సం. వి. ఇ. స్త్రీ.

1. పొందుట

చ. పరమపదాప్తి హేతువగు భారత సంహిత- స్వర్గ. 1-94

2. యథార్థమును జెప్పుట

తే. నీవి వేకంబు నాప్తియు నెఱపి తీవు, తల్లిదండ్రుల మాడ్కిహితంబు సెప్పి, తేను నా రాక తెఱఁగెల్ల నేర్పడంగఁ, జెప్ప విని యేమి సెప్పినఁ జేయువాఁడ. ఉద్యో. 3-236

శ్లో. ధర్మార్థయుక్తం తథ్యం చ యథార్థత్వయ్యుపపద్యతే
తథా వచనమక్తోఽస్మి త్వయైత త్పితృమాతృవత్.
సం. భా. ఉద్యో. 92-2

చ. నా యాప్తియును గార్యవివేకంబు కలిమియు నమ్మి మదీయోపదేశంబు నాదరింపుము. శాంతి. 2-366

ఆప్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. కావలసినవాఁడు, ముఖ్యుడు.

క. తానెంత యాప్తుఁడైన మ,హీనాయకు సొమ్ము పాము నెమ్మలుగా లో, నూనిన భయమునఁ బోరయక, మానినఁగా కేం కలుగు మానము బ్రదుకున్. విరా. 1-186

2. సుహృదయుఁడు, హితుఁడు, స్నేహితుఁడు.

వ. సేనజితుండను రాజు పుత్రశోకార్తుండయి యున్నయెడఁ దదాప్తుండగు విప్రుం డతని కిట్లనియె. శాంతి. 4-7

తే. దుష్పథంబులఁ జోరనీక తొలఁగఁ దివుచు, రాప్త జనములు దగ వశ్యులైనవారి, నందుఁ బుణ్యంబు దొలఁగని యతఁడు దొంగుఁ, దొలఁగ నేరఁడు భాగ్యంబు దొలఁగువాఁడు. సౌప్తి. 1-79

3. విశ్వసింపఁదగినవాఁడు.

చ. జనకుఁడుఁ బోలె నర్మిలిఁ బ్రజం బరికించుచు షష్ఠభాగముం, గొనునది వారిచేత నరిఁ గోటి విధంబుల నాప్తదతులం, గని నవ గోకులాకరనగ ప్రముఖార్థకరంబు లారయం, బనుచుచు నన్నిటన్ ధరణిపాలుఁడు గన్నిడి యున్నఁ బెంపగున్. శాంతి. 2-288

4. మేలు గోరినవాఁడు.

మ. జనకుండున్ గురు భీష్ములుం దగిన కర్జం బాప్తులై నీకుఁ బ్రీతి నెఱింగించు తెఱంగుగాదు. ఉద్యో. 3-372

5. పొందినవాఁడు.

క. ఈగతి యెఱింగి చేసిన, యాగము సోమాప్తుఁజేయు నప్పురుషుని. శాంతి. 2-348

ఆప్యాయనము సం. విణ. (అ. ఆ. అ.)

1. ప్రీతి గలిగించునది, తనివి కలిగించునది.

వ. అంతకుమున్న సాత్యకియుఁ గృతస్నానుండై యాప్యాయన మధు పానంబున నెలమిం బొంది. ద్రోణ. 3-307

వి. అ. న.

2. తృప్తి, ప్రీతి.

క. ఖర కిరణ తాపమున నురుతర దవదాహమున శోషితములైన వనాంతరతరుతతి కాప్యాయన కరమైన వర్షాగమంబు గదు బెడఁ గయ్యెన్. అర. 4-134.

ఆప్యాయిత సం. విణ. (అ. ఆ. అ.)

తృప్తి నొందింపఁబడినది, సంతుష్టి పొందింపబడినది.

వ. శీమునందు జాత సస్యయైన వసుధ తోయసంప్రాప్తి నాప్యాయిత యైనట్లు జ్ఞాత చర్యుండైన తన పతిం బడసి పరమ సంతుష్ట హృదయయై చంద్రుతోఁ గూడిన రాత్రియుం బోలెఁ బతిం గూడి యొప్పుచున్న దమయంతిం జూచి సంతసిల్లి. అర. 2-220

ఆప్యాయితము సం. విణ. (అ. ఆ. అ.)

బలియఁ జేయఁబడినది.

వ. చంద్రుం డా తీర్థంబునకుఁ జని తదీయ జలస్నానంబున నాప్యాయిత శరీరుండై. శల్య. 2-158

ఆప్యాయితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

తృప్తి నొందిరపఁబడినవాఁడు, సంతోష పెట్టఁబడినవాఁడు.

వ. ...సర్వ యజ్ఞంబులను మానవులు మాననీయంబులుగా నడప మీ కెల్లను నయ్యాగంబుల భాగంబులు గలిగి తద్భాగంబుల నాప్యాయితులై యుపబృంహణంబు నొందువారలు. శాంతి. 6-410

ఆప్లావితము సం. విణ. (అ. ఆ. అ.)

అంతటను తడుపఁబడినది.

వ, అనిన నతండు గన్నీరొలుక నన్నపాదంబులపైఁబడిన నప్పాండవాగ్రజుండును బాష్పప్లావితముఖుండగుచు నతనిమీఁద నొఱఁగె. కర్ణ. 8-109

ఆప్లుతము సం. విణ. (అ. ఆ. అ.)

ఆర్ద్రీభూతము, తడుపఁబడినది.

చ. క్షతమున ముక్కునం జెవులఁ గన్నుల నొల్కెడు రక్తమంగ మా,
ప్లుతముగఁ జేయఁగా నతఁడు బోరగిలం బడియెన్ ధరం....
శల్య. 1-285

ఆబద్ధము సం. విశే. (అ. ఆ. అ.)

బాగుగాఁ గట్టఁబడినది, కూర్పఁబడినది.

వ. ...ఆబద్ధ మరకత వజ్ర వైడూర్య పద్మరాగ ప్రవాళ ప్రభావ
ప్రకర వ్యతికర విరచితాపూర్వ సురచాప చారుగౌరవంబై -
ప్రేక్షాగారంబున నున్న. ఆది. 6-4

ఆబాలగోపాలము సం. సమ. అవ్య. అ. న.

బాలుని మొదలు గోపాలుని వఱకు (చిన్నవాని నుండి పెద్దవాని వఱకు)

సీ. క్షత్రియాధమ నీచ కలదు లోకంబున నాబాలగోపాలమైన వాక్య,
మతికుటిలుండు సంగతుండు గాఁడేమిటఁ, జెలికిఁ గీడొనరించుఁ
జెట్టవలుకు కర్ణ. 2-47

ఆబాలవృద్ధము సం. సమ. అవ్య. అ. న.

బాలుని మొదలు వృద్ధుని వఱకు (ఎల్లరు)

వ. అనుచు నతికుతూహలంబున నవలోకింప నాబాలవృద్ధంబగు పౌర
లోకంబు. ఉద్యో 3-176; శాంతి. 1-354

సీ. పౌరజనంబు లాబాలవృద్ధంబుగా వచ్చి రకుృరువంశవరులఁ జూడ.
మహా. 20

ఆబ్దికము సం. విశే. (అ. ఈ. అ.)

సంవత్సరమునకు నగునది.

క. హీననరునట్ల గుట్టము, నేనుఁగును మనుష్యవధ మనేకాబ్దిక భి,
క్షానిరతి ప్రభృతి సుకర్మానుష్ఠానములఁగాని. అను. 3-299

ఆభము సం. విశే. (అ. ఆ. అ.)

ఇది సమాసోత్తరముగా నుండి 'సదృశము' అను నర్థము నిచ్చును.

తే. ...ధర్మపరత్వంబు వాసవాభవై భవము నయ్యెడుమ నీకు.
అను. 2-287

ఆభరణము సం. వి. అ. న.

భూషణము, తొడవు.

క. వనమాలికా భుజంగాభరణా. విరా. 1-88

ఆభాసితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశింపిబడినది, ప్రకాశించినది.

క. ఈ సర్వము దేహాత్మ్యా,భాసిత మిది దేహియైన పరమాత్ముని వి,
వ్యాసమునకుఁగా నొదవి యు,పాసించుం గరణరూపమై యా
కర్తన్. శాంతి. 4-274

ఆభిచారికము సం. విణ. (అ. ఈ. అ.)

అభిచారమునకు శత్రుమారణ వశీకరణాదులకు సాధనమైనది(మంత్రాది)

క. అరుణంబులును సకంటక, తరుభవములుఁ గటుకగంధ ధామములు
నొన,ర్తురు శాత్రవాభిచారిక, కరణమున నధర్వమాంత్రికతఁ
గుసుమంబుల్. అను. 4-7

ఆభిజాత్యము సం. వి. అ. న.

1. కులీనత, గొప్ప వంశమునఁ బుట్టుట.

వ. అని చెప్పి యిది మరుత్తుని యాభిజాత్యంబును దదీయ విత్త విశే
షంబును నెఱింగించుట యవ్విత్తం బతనికి దొరకొనిన తెఱంగును
నెఱింగించెద. అశ్వ. 1-82, ఆది. 7-60

2. మనోజ్ఞము, సౌందర్యము.

సీ. ...కన్యారత్నమయిన యా దమయంతి, యత్యంత కాంతి
రూపాభిజాత్య. అర. 2-9

ఆభిజితము సం. వి. అ. న.

అభిజిత్తు సంబంధమైన కాలము. ముప్పది ముహూర్తములుగల దినములో
ఎనిమిదవ ముహూర్తము అభిజిత్తు అనఁబడును. సూర్యోదయానంతరము
సుమారు 6 గంటల కిది ప్రారంభమగును. సూర్యుఁడాకాశమున నట్టనడి
యెత్తుననుండు సమయము.

ఉ. శాత్రవశైత్రతేజమున సర్వదిశల్ వెలుగంగ నైంద్ర న,క్షత్ర

యతుడుగా శశి ప్రకాశ జయోన్నతమైన యష్టమిన్ మిత్ర
ముఖ గ్రహప్రతతి మేలుగ నాభిజితోదయంబునం, బుత్రుఁడు
ధర్మువంశమునఁ బుట్టి నతిస్థిరధర్మమూర్తియై ఆది. 5-94

శ్లో. ఐంద్రే చంద్రసమాయుక్తే ముహూర్తేఽభిజితేఽష్టమే,
దివా మధ్యగతే సూర్యే తిథౌ పూర్ణేఽతిపూజితే.
సమృద్ధయశసం కుంతీ సుషావ ప్రవరం సుతమ్.

సం. భా. ఆది. 123. 6, 7 శ్లో.

అభిజితోదయము సం. సమ. వి. అ. పుం.

అభిజిత్కాలము పుట్టుట, అభిజిత్తు సమయము. చూ. అభిజితము.

అభిషేచనికము సం. విశే. (అ. ఈ. అ.)

పట్టాభిషేకమున కుపయోగించునది (పదార్థము)

వ. రాజ్యాభిషేక శోభనం బనుభవింపు మని పలికి యాభిషేచనిక
ద్రవ్యానయనంబునకుం దగువారిం బనిచి. శాంతి. 1-371

అభీరము సం. వి. అ. పుం.

ఒక దేశము.

వ. సింహళాభీర శూరసేన కేకయ ప్రముఖులు మెడయును.

ద్రోణ. 1-222

వ. పాంచాల పాండ్య బర్బర...పుళింద పుండ్రక పాండ్యాభీర సౌవీర
సౌరాష్ట్ర...జనపదంబులు. భీష్మ. 1-40

ఇచ్చట పాండ్య శబ్దము రెండుసార్లు కనఁబడుచున్నది. సంస్కృతము నందలి యీ ఘట్టమున నిచ్చినవానికి వీనికిఁ కొన్ని భేదములు గనఁబడుచున్నవి. అక్కడ 'పాండ్య' శబ్దము గానరాదు. ఇది పుష్కరారణ్యము నందలి యొక దేశము. సం.మున. 'పాంచాల పాండ్య బర్బర' అన్నచోట పాండ్య శబ్దము వదలఁబడినది. 'పాండ్య' ఉన్నట్లు పాఠాంతరము గూడ నీయలేదు. సం.ము. పాఠమే సరియైనదిగాఁ గన్పించుచున్నది.

అభీరుఁడు సం. వి. అ. పుం.

పుష్కరారణ్యవాసి, గొల్లవాఁడు, చెంబడివాఁడు

మూలమునందలి పాఠమునకు ఈ పాఠమునకు ఇంచుక భేదము.

గన్పించుచున్నది, అందు 'శూద్రాభీర' అనియు వారు సరస్వతీ నది ప్రాంతము వారనియుఁ దెలియుచున్నది.

"పునశ్చ పరివృత్యాథ పుష్కరారణ్యవాసినః
గణానుత్సవసంకేతాన్ వ్యజయత్పురుషర్షభః
సింధుకూలాశ్రితా యేచ గ్రామణీయా మహాబలాః
శూద్రాభీరగణాశ్చైవ యేచాశ్రిత్య సరస్వతీమ్
వర్తయంతి చ యే మత్స్యైర్యేచ పర్వతవాసినః

సంభా. సభా. 32-8, 9, 10 శ్లో.

ఈ 'శూద్రాభీర' శబ్దమే సంస్కృత భారతమున భీష్మపర్వమునందును గనఁబడుచున్నది.

శ్లో. శూద్రాభీరాశ్చ దరదాః కాశ్మీరాపత్తిభిస్సహ,
ఖశీరాశ్చాంతచారాశ్చ సహవాగిరిగహ్వరాః

సంభా. భీష్మ. 67 శ్లో.

ఏమైనను ఈ "ఆభీరులు" అడవులయందు నదీ ప్రాంతముల పల్లెలలో నుండు వారనియు నాలవజాతికిఁచెందిన వారనియు ఈ పల్లెల కన్నింటికి వారిలో నొకఁడు ప్రభువుగా నుండి స్వతంత్రుఁడై (రామాయణమునందు గుహునివలె) పరిపాలించుచుండుననియు నదిని దాట వేయు పని గూడ వీరిదే యైయుండుననియు నూహింపనగును.

వ. ఇట్లు రౌద్రాకారంబున మాద్రేయుండు మహాసేనాన్వితుం డయి యరిగి మహాసేన రక్షితంబైన మహితకవిషయంబున దత్తత మయూరకాది శూద్రులతోఁ గయ్యంబుచేసి కురు మాళవ బర్బర కర్పర శైరీషక దాశార్ణదేశంబుల రాజుల జయించి పుష్కరారణ్య నివాసులైన యాభీర గణంబులను సరస్వతీ సింధు కూలాశ్రితులైన గ్రామణీయులను బంచనదామరపర్వత నివాసులను వశగతులం జేసికొని. సభా. 1-268

అభీలత సం. వి. అ. (స్త్రీ).

భయంకరత్వము.

క. ...ప్రాండవజ్వలనం బాభీలత మండం దొడరిన. విరా. 1-119

ఆఖీలత్వము సం. వి. అ. న.

భయంకరత్వము, వెఱపు గొల్పువది.

శా లీలం గేల నమర్చి మత్తగజకేళీ సుందరోల్లాస మాఖీలత్వం బల రింపఁ ద్రిప్పు. కర్ణ. 3-210; భీష్మ. 1-56

ఆఖీలము సం. విశే. (అ. ఆ. అ.)

భయంకరము, వెఱపు గొలుపునది.

తే. ...ఆఖీల భుజగ చండమూర్తి శమితరుచక్రవర్తి. విరా. 1-162

ఆఖీలుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

భయంకరుఁడు

క. శస్త్రప్రకార నిపుణుం, డస్త్రవిదుఁడు దూరపాత నాఖీలుఁడు.

విరా. 5-6

ఆభోగము సం. వి. అ. పుం.

చక్కని సుఖాద్యనుభవము.

క. యోగీంద్ర చిత్త కమలాభోగ మధుపవిభుఁడు ప్రకృతి పురుషాత్ముఁడు. ద్రోణ. 5-426

2. వైశాల్యము.

సీ. పర్వతాభోగనిభంబులైన మేనిపెంపును గల దాని. మౌస. 76

3. ప్రాంత ప్రదేశము.

క. గిరిశిఖరాభోగ బృహ, త్పరభుజగ శరీర వేష్టిత శరీరుండై.

ఆర. 4-116

ఆభ్యంతరము సం. విశే. (అ. ఈ. అ.)

లోపలిది, హృదయ సంబంధమైనది.

సీ. ఆభ్యంతరము బాహ్యము ననఁగా శౌచ మిరుదెఱఁగై యుండు.

అను. 5-181

ఆమంత్రణము సం. వి. అ. న.

ప్రయాణాదులయందు బంధువులు లోనగువారి యనుజ్ఞ పొందుట, వీడుకొనుట, వీడ్కోలు.

వ. ఆనిన విని దుర్యోధనుండు దాని కియ్యకొని సవినయంబుగా బల దేవుని వీడ్కొని వాసుదేవు నామంత్రణంబుసేసి కృతవర్మ పాలి కిం జనీ. ఉద్యో. 1-84; స్త్రీ. 1-117; శాంతి. 6-618

వ. అప్పటిదేవు దీవించి యామంత్రణంబుసేసి. అను. 1-881

ఆమంత్రణముసేయు మి. స. క్రి.

వీడ్కొను.

వ. ధృతరాష్ట్ర విదురుల నామంత్రణంబుసేసి యద్దేవముని యంతర్ధా నంబు నొందె. చూ. ఆమంత్రణము. ఉద్యో. 2-108

ఆమంత్రించు సం. స. క్రి.

పోయివచ్చెదనని చెప్పి యనుజ్ఞతీసికొను, వీడ్కొను.

వ. అంత ననుద్యూతపరాజితులయిన పాండవులు దమరాజ్యోపభోగం బులు విడిచి...వనంబునకుంబోవ సమకట్టి భీష్మ ధృతరాష్ట్ర విదుర కృప ద్రోణాచార్యుల నామంత్రించిన. సభా. 2-280

ఆమంత్రితము సం. విశే. (అ. ఆ. అ.)

ఆమంత్రణము చేయబడినది. వీడుకొలుపఁబడినది.

సీ ...ధృతరాష్ట్ర మేదినీపతి తపస్విగణము సవినయంబుగా నిజస్థాన యానమునకు నామంత్రితముగఁ జేసి. ఆశ్ర, 2-130

ఆమంత్రితుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. ఆమంత్రణము చేయబడినవాఁడు, వీడుకొల్పఁబడిన వాఁడు.

వ. ఇవ్విధంబునం బాండునందనులందఱును గోవిందునకు వలయు మాటలు సెప్పి యతని గౌఁగిలించుకొని యథోచిత ప్రకారంబున వీడుకొని వలగొని మగిడిరి. తక్కిన వారలు నర్హంబులగు తెఱంగుల నామంత్రితులై మరలిరి. ఉద్యో 8-145

వ. ...భవదీయ కృపావిశేషంబునకుం గృతార్థుండ నైతినని యతని నామంత్రితుం జేసిన. ఆశ్ర. 2-132; శాంతి. 1-222

2. వీడుకొనఁబడినవాఁడు.

క. వేగిన నామంత్రితుఁడై, యా గుణనిధి వీడుకొలిపి యతఁడు

ప్రయాణో,ద్యోగంబు సమీచీనవి,ధాగరిమ ప్రౌఢవృత్తి దగ
నొనరించెన్. శాంతి. 6–562; అను. 1–269

ఆమడ దే. వి.

యోజనము, నాలుగు కోసుల దూరము.

వ ...అచటికి రెండామడయగు సరస్వతి పొంతం బయలికి బలంబులం
గొని చని. శల్య. 1–74

శ్లో. తతో వాహాన్ సమాశ్వాస్య సర్వే యుద్ధాభినందినః
ఉపద్వియోజనే గత్వా ప్రత్యతిష్ఠంత కౌరవాః.

సం. భా. శల్య. 5–50

సీ. ...ఈ, ప్రోలికి నామడనేల నల్ల, యమునానది గహ్వరమున
బకుండను రక్కసుం డుండు. అర. 6–264

(ఇక్కడ మూలములో)

శ్లో. సమీపే నగరస్యాస్య బకో వసతి రాక్షసః సం.భా. ఆది. 160–3

(ఆమడ ఇప్పటి లెక్క ప్రకారము సుమారు 8 మైళ్లు లేక 13 కిలో
మీటర్లుండును)

ఆమతించు వై. స. క్రి.

1- ఆమంత్రణము చేయు, నియంత్రణమొనరించు – పితృకార్యములందు
భోక్తగా నియమించు.

క. వినుము సపిండీ కరణ,మ్మైన నేకోద్దిష్టమునను భోజనవిధివ,ర్జన
మొప్పు నామతింపక, చన దామెత(గుడువ(బోవ. అను. 4-122

శ్లో. అనిమంత్రితో న గచ్ఛేత యజ్ఞం గచ్ఛేత దర్శకః
అనర్చితే హ్యనాయుష్యం గమనం తత్ర భారత.

సం. భా. అను. 105. 143, 144

2. పిలుచు, ఆహ్వానించు.

ఉ. రాజుల(బిల్వ(బంపుము ధరాసుర సంఘము నామతింపు.
అర. 6–70

ఆమ్రద్రవ్యము సం. వి. అ. న.

పచ్చి వస్తువు-అగ్నిదగ్ధముగాని పదార్థము.

క. ఆమద్రవ్యము మణియును, రామయు శుచులగుట గాదె రామా
రత్నా, రామత దగవగు దుష్కృల,మై మెచ్చుమి దోఁచెనేని ననిరి
మునీంద్రుల్. శాంతి. 4-434

ఆమము సం. విణ. (అ. ఆ. అ.)

పచ్చది, వండనిది, అగ్నిదగ్ధముగానిది.

చూ. ఆమద్రవ్యము.

ఆమయము సం. వి. అ. పుం.

రోగము, తెవులు.

కం. ...లోకామయ నిర్వారణ నిపుణ హరిహరనాథా. విరా. 2-1

ఆమర్దితము సం. వి. అ. న.

మర్దింపఁబడినది, నలఁపఁబడినది.

ఆ. అతని కరతల ద్వయామర్దితంబులై, కందియును మహాసుగంధ
కుసుమ,తతులు దొంటి యట్ల తమ కంపు విడువక,యుండు నతని
తేజ మున్నతంబు. అర. 2-196

ఆమర్శము సం. వి. అ. పుం.

చక్కఁగా స్పృశించుట.

క. .. సంకల్పామర్శ రహితమగు చేతోముద్రం దాల్తు నేను దుది
యది నీకున్. శాంతి. 4-45

ఆమలకము సం. వి. అ. పుం.

ఉసిరిక కాయ.

క. ఆతనికెల్ల ధర్మముఁ, గరస్థ లామలక సన్నికాశం బధిపా.

శాంతి. 1-337; 4-448

ఆమిషము సం. వి. అ. పుం. న.

1. ఆశగొలుపు వస్తువు, లోభనీయ వస్తువు, వాంఛితార్థము.

చ. ...భూజనుల నేలుట మేలని పల్కెదా త్రికా,స్పదమని రార్యు
లామిషముపైఁదగు లిమ్మహియెల్ల నేలినం, దుది నరకం బొకండ.

శాంతి 1-128

ఉ. అసదృశలీలఁ బొల్చు రథికావళి మీఁదఁ జనంగ వెట్టినే, మసలక

యామిషంబు గొని మార్గము పట్టిన తుచ్ఛసైన్యమున్.

విరా. 4-57

(ఇచ్చట మూలమునందును 'ఆమిషము' అనియే గలదు)

క. దుర్మతు లామిషగతమగు, కర్మము వాటించి బంధకలితులగుదురు.

శాంతి. 1-125

2. మాంసము.

ఉ. డక్కెను రాజ్యమంచు నకటా యిటు దమ్ముని భాగమీక నీ, వెక్కటి మ్రింగఁజూచె దది యెట్లులుగున్ విను మీను లోలతన్, గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పుసూవె. ఉద్యో. 2-52

3. ఆహారము, భక్ష్యము.

వ. అమ్మహాజగరం బామిషార్థియై భీముం బట్టికొని.

ఆ. ఎదురఁబడిన వాని వదలక శార్దూల, శరభ సామజాది సత్త్వతతులఁ బట్టి తినుచునున్నయట్టి నాకిప్పుడు, భక్ష్యమైతి వీవు పాండుపుత్ర.

అర. 4-106, 111

4. ఆహుతి, అగ్నిహోత్రమునందు వేల్చు పదార్థము.

క. హోమవిధులఁ దన్మాంసము, లామిషములుగాఁగ నొసఁగి.

అను. 5-72

ఆముక్తము సం. విణ. (అ. ఆ. అ.)

ధరింపఁబడినది.

సీ. ఆయ్యగ్ని సంభవు నాయతోన్నత బాహు, నాముక్త కవచుఁ దేజో మహిష్ఠు.

అర. 5-221, 414; అర. 7-108

ఆముష్మికము సం. విణ. (అ. ఈ. అ.)

పరలోకమందుఁ గలుగునది.

వ. ఎయ్యది యాచరించి పురుషుం డైహికాముష్మిక సుఖంబులం బొందు ననిన మందాకినీనందనుం డతని కిట్లనియె.

శాంతి. 3-42, 310

ఆమెత వై. వి.

పితృకార్యమ నందలి భోజనము.

క. వినుము సపిండీకరణ,మ్మున నేకోద్దిష్టమునను భోజనవిధి వర్జన
మొప్పు నామతింపక, చన దామెత(గుడువ(లోక సజ్జనవినుతా.
ఆను. 4-122

ఆమోదము సం. వి. అ. పుం.

1. దూరముగా వ్యాపించెడు పరిమళము, పరిమళము.

తే. శ్రుతి శిరోభాగముల(దన సుభగచరణ, సరసిజామోదమును
గూర్చు చతుర(డిత(డె. ఉద్యో. 3-175

2. సంతోషము, ఆనందము.

క. యమనియమా ద్యష్టాంగ, క్రమాభ్యసన నిర్మథితవికారసుచేతః,
కమలామోద మయాత్మా. శాంతి. 2-444

ఆమోదితము సం. విశ. (అ. ఆ. అ.)

సంతోష పెట్ట(బడినది.

క. ...సంపత్త్యామోదిత భక్తలోక హరిహరనాథా. స్త్రీ. 2-1

ఆమ్నాయము సం. వి. అ. పుం.

1, వేదము.

శా. ...భారతాఖ్యమగు లేఖ్యంబైన యామ్నాయమున్.
విరా. 1-8

2. సమూహము.

ఉ. ఆయత కీర్తితో వివిధ యాగములన్ సురధారుణీ సురా,మ్నా
యము నాహితాహుతి సమంచిత దక్షిణ లిచ్చి తన్పుచుం.
ఆది. 1-89

3. వంశము.

మ. అమితౌజుం డగువాని(జూచి కృతవీర్యామ్నాయజ క్షత్రియా,
ధములెల్లన్ హృతదృప్తులై. ఆది. 7-135

క. ...పాపమతివై భరతా,మ్నాయులగు పాండవేయుల, శ్రీ
యిమ్మెయి(గొనిన నిన్ను(జీ యనరె యొరుల్. సభా. 2-185

ఆమ్రము సం. వి. అ. పుం.

మామిడిచెట్టు, చూతము.

వ. అశ్వత్థమధూకామ్రబిల్వాది భూరుహోపశోభితంబైన నిజపూర్వా
శ్రమంబు గన్గొని. కల్యా. 2-218

ఆమ్రేడితము సం. విణ. (అ. ఆ. అ.)

పెక్కుమాఱులు పలుకఁబడినది, అధికము చేయఁబడినది.

ఉ. ...సజ్జనామ్రేడిత కీర్తి నిమ్మనిని నమిత్రనిషూదను నాశ్రయించె
దన్. అర. 4-358

ఆయతత్వము సం. వి. అ. న.

ఔన్నత్యము.

క. ...ఓహో చాలు భూనభోమధ్యవ్యాపితమయ్యె భవద్దేహాయ
తత్వ ముపసంహరింపు మనవుడుఁ గపియున్. అర. 3-344

ఆయతనము సం. వి. అ. న.

శాల.

వ. యజ్ఞాయతనంబున నానాదేశగతులైన రాజులకు సన్నివేశంబులు
సేయించి. సభా. 1-281

2. ఇల్లు, గృహము.

క. ధృతరాష్ట్రి నగ్నిహోత్రాయతనంబున నలచె వఱకు లగ్నులు
శాంతద్యుతులయ్యెన్. సభా. 2-251

3. స్థానము, ఆశ్రయము, ఉనికి పట్టు.

క. ఈ యాఱును మంచి తెరువులై యుండు నహింసయున్న దైయిదిం
టికిఁ బవిత్రాయతనము. అను. 4-279

వ. ఆ సంయమ చతురునిచే సర్వాయతన సన్నిరుద్ధంబై - యాత్మ
మూర్ధంబు భేదించి. అను. 5-468; శాంతి. 2-50; అను. 3-254

ఆయతము సం. విణ. (అ. ఆ. అ.)

1. విస్తృతము, విరివియైనది.

సీ. పాయు తొలంగు మం చాయత వేత్రహస్తులమొత్త మేలోకో తోడు
రాదు. విరా. 1-186

2. విశాలము.

చ. కమలాయతాక్షి. విరా. 1-247; సభా. 1-18

3. దీర్ఘము, నిడుపైనది.

ఉ. ఆయత బాహులున్ వెడఁదయైన సమున్నత వక్షమున్.
విరా. 1-294

వ. కనకాయత కుశాసనంబులం గవల నిరుపక్కంబుల నునిచికొని కుంతీ మహాదేవియు.
శాంతి. 1-371

వ. అందు రౌహిణంబను పాదపోత్తమంబు గరుడునిం గని సంభావించి శతయోజనాయతంబైన మదీయ శాఖపై నుండి యుగ్గజ కచ్ఛపంబుల భక్షించి పొమ్మనిన,
ఆది. 2-71

4. నియతము.

తే. సాక్షియును ధర్మదర్శియు సాక్ష్యవిధులు, దప్పఁగాదు తప్పినను నధర్మయుక్తి, వరుణపాశసహస్రంబు వానిఁగట్టి, పాయు నేఁటేఁట నొక్కొక డాయతముగ.
సభా 2-242.

ఆయతి[1] దే. వి.

ఆయము, రాబడి.

క. వినికి కలిగి రక్షించుచు, ననువున దయతోడిపాడి నాయతు లెల్లం, గొనుచుఁ దగ నేలి పొగడొం,దిన రాజున కుర్వి గామధేనువుగా దే.
భీష్మ. 1-41

క. వినుమొక కుంచెడు ధాన్యము, దన కాయతి గల్గు నతఁడు దానికొసఁగినన్, ధనకోటి గల్గువాఁ డర్థన మొసఁగిన నొక్కరూప తత్తత్ఫలముల్.
అను. 5-211

ఆయతి[2] సం. వి. ఇ. స్త్రీ.

1. రాఁబోవు ఫలితము.

క. ధృతిఁబూని బ్రహ్మచర్యవ్రత మున్నతిఁ దాల్చితిని ధ్రువంబుగ ననపత్యతయైనను లోకము లాయతిఁ బెక్కులు గలవు నాకు ననుభావ్యములై.
ఆది. 4-189

2. కార్యము, పని.

చ. ...విధిరృష్ట విశిష్ట పూజనాయతికి నసర్హు నర్హుడని యచ్యుతు నర్చితుఁజేయఁ బాడియే.
సభా. 2-10

ఆయతికాఁడు దే. వి. (√ఆయతి[1])

రాజాదాయమును రక్షించువాఁడు, కోశాధ్యక్షుఁడు.

క. ఆయతికాఁడు వలయు నర, నాయకునకు వాని నెల్ల నరులుం
జేటుం, జేయఁ దలంతురు దా నవ, ధాయకుఁడై కావవలయు
ధరణిపుఁ డతనిన్. శాంతి. 2-363

శ్లో. రాజకోశస్య గోప్తారం, రాజకోశవిలోపకాః,
సమేత్య సర్వే బాధంతే సవినశ్యత్యరక్షితః. సం. భా. శాంతి. 82-4

ఆయత్తత సం. వి. ఆ. స్త్రీ.

వశము, ఆధీనత్వము.

క. భూనాయకుఁడు మరలి పటుకో, పాయత్తతఁ ద్రొక్కఁబడ్డ యహి
గతిఁ గవిసెన్. విరా. 5-206

మ. ...పతెంచె దుర్యోసుఁడన్, యతి యమ్మార్గలు పాలికిం బటు
బుభుక్షాయత్తతం దూలుచున్. అర. 6-118

ఆయత్తము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఆధీనము, వశమైనది.

(కీచకుఁడు) కామాయత్త చిత్తుండును గర్వోన్మత్తుండును గావున జన
సమూహంబు సరకు సేయక రహస్యప్రకాశ విభేదంబు దక్క-
విరా. 2-120

క. మోక్ష మాయత్త మగున్. శాంతి. 4-66

క. విధి యధీనంబులు గా, కారయ విత్తంబులు పురు, షారంభాయత్త
ములె. శాంతి. 4-873

2 జాగరూకము.

క. నీయందు వారియందుం, జేయంగల మానసుల విశేషంబులఁ
జిత్తాయత్తంబుగఁ జెప్పుము, నీ యెఱుఁగని యవియు లేవు.
ఉద్యో. 4-218

ప్రణవ వృత్తము. నీ యుల్లం బొక నియతిం గార్యం, బాయత్తంబుగ
ననుసంధింపం, జేయంజాలవు స్త్రీ. 1-145

3. చేయఁబడినది.

స్రగ్ధర :- కుముదవనీ కాంతవాయత్త చంద్రశ్రీలీలా. విరా. 3-77

4. సిద్ధము, పొందఁబడినది.

క. ...నిష్ఠుర నినాదా,యత్త మయి నభము పిడుగుల, ముత్తంబులు
వడియె నగరమున నెల్లెడలన్. ఉద్యో. 4-160

ఆయన దే. సర్వ. ఏక (ఆ + అన)

అతఁడు,

క. ...అతని, కాయన సెప్పిన విధంబు నభివర్ణింతున్.
భీష్మ. 2-261; ఉద్యో. 3-48; అను. 3-380; స్వర్గా. 14

ఆయమ దే. సర్వ. ఏక. (ఆ + అమ)

ఆమె.

ఉదకప్రదాన సమయంబున నాయమచేత వింటిని.
శాంతి. 1-7; ఉద్యో. 4-276; శాంతి. 1-9

తే. గొంతిఁ గాంచి యాయమ యడుగులకు నెఱఁగి. అశ్వ. 4-168

ఆయము[1] వై. వి. (సం. ఆయుః. త. ఆయం. క. ఆయ)

1. ఆయువు పట్టు, మర్మస్థానము.
తే. ఆయముల్ నొంచి దోర్లీల నెఱపి. విరా. 2-347

ఆయము[2] సం. వి. అ. పుం.

1. రాబడి, ఆదాయము.
తే. ఆయములును వ్యయంబులు నరసి కోశ,సంపదలు గాంచి యునికి
రాజన్యగుణము. శాంతి. 8-107

2 గ్రామములనుండి వచ్చు శిస్తు.

"గ్రామేషు స్వామిగ్రాహ్యో భాగ ఆయః శ.కా. మృచ్ఛకటిక.

ఆయవ్యయములు సం. వి. (ఆయము + వ్యయము)

రాబడియు పోబడియు - ఆదాయ వ్యయములు.

వ. వలయు పనులు వెనుక ముంద రరసి యొఱింగించుటకును నాయ

వ్యయంబు లెఱిఁగించుటకును సంజయుం బోనిచి.

శాంతి. 1-378, ఆశ్ర. 1-60

ఆయసకంటకము సం. వి. అ. పుం. న.

ఇనుప ముల్లు, సూది మొనవంటి మొనదేలిన యినుప శలాక.

వ. ...అరంబ్రగాఁగిన నూనియ వోలెం దెరలుచున్న జలంబులు గలిగి యాయసకంటక దుస్స్పర్శంబగుచుఁ దటంబున నిశితాసిపత్త్రి వనంబు శోభిల్ల వైతరణి యనుపేరఁ బరఁగిన యేఱును.

స్వర్గా. 18

ఆయసము సం. విశే. (అ. ఈ. అ.)

ఇనుముతోఁ జేయఁబడినది, లోహమయము.

సీ. ...గురుతల్పగుం డనలప్రతప్తమైన -ఆ- అయసాంగనాంగ మాలింగనముసేసి,యైనఁ గోసి కరమునందు మేహనము ధరించి యంబరముఁజూచు చరిగి యే,నియును జచ్చి యఘము నిస్తరించు

శాంతి. 1—307

చ. అనిలజుమేని చందమగు నాయసరూపము చూర్ణితంబు సేసిన బలమావనీయుఁడు.

ఆశ్ర. 1-41

ఆయసరూపము సం. వి. అ. న.

లోహమయమైన ఆకారము.

చూ. ఆయసము రెండవ ఉదా. ఆశ్ర. 1-41

ఆయాతము సం. వి. అ. న.

ఆగతము, రాక.

క. ...రుక్మి వృథా, యాతాయాస విషణ్ణుం,డై తన పురంబునకు మగుడ నరిగెం బెలుచన్. ఉద్యో. 4-180

ఆయాతి సం. వి. ఇ. పుం.

యయాతి తమ్ముఁడు.

వ. అట్టి నహుషునకుఁ బ్రియంవద యను దానికి యతి యయాతి సంయాత్యాయాత్యయతిధ్రువులనంగా నార్వురు పుట్టిరి.

ఆది. 3-24

ఆయామము సం. వి. అ. పుం.

1. దైర్ఘ్యము, నిడుపు.

వ. ...ఒక్క మహాపర్వతంబు శృంగంబులు...యనేక యోజనాయామ నిస్తారంబులు గలిగి మార్గంబున కడ్డపడియుండె.
శాంతి. 6-330

సీ. మహోద్భుతాయామంబు. అను, 4-429; సభా. 1-68.

2. వ్యాపించుట, పఱవు.

వ. ...శాస్త్రవిహిత ప్రమాణోపేతవృత్తాయామంబును. ఆది. 6-4.

ఆయాసపడు మి. అ. క్రి. (ఆయాసము + పడు)

శ్రమపడు, కష్టపడు.

తే. అని సహోదరు లాజి నాయాసపడుట కోర్వమియు.
ఉద్యో. 3-53; శాంతి. 3-330; అను. 2-267

ఆ. ...ఒకట నాయాసపడి యున్నదాని నీరు గోప్రదానవిదులు.
అను. 2-402

శ్లో నవ్యం గాం న పరిశ్రాంతాం దద్యాద్గాం బ్రాహ్మణాయ చ.
సం. భా. అను. 66-58

ఆయాసము సం. వి. అ. పుం.

1. శ్రమము, బడలిక.

క. మీ యయ్య మీరు వనవాసా యాసము నిస్తరించి యభ్యుదయమునన్, డాయుట విని ముదితుండై. ఉద్యో. 1-261; శాంతి. 1-89

2 క్లేశము, వ్యథ, కష్టము.

క. దాంతుఁడుఁ బ్రజ్ఞావంతుఁడు, శాంతుఁడు నగువాని మానసంబాయాస, శ్రాంతము గా దెమ్మెయి నిశ్చింతుఁడనై యుండుదును విశిష్టాచారా.
శాంతి. 4-381

క. మాయారహితుఁ డహంకారాయత్తతఁ జావె పుట్టువను చెఱఁబడి నానా యాసంబులఁ బడునా, జ్ఞాయుతుఁడై యాత్మఁ డింత చర్చింపు మదిన్.
అను. 5-158

3. ఉత్సాహము, పూనిక.

క. అనిన విని పార్థునకు ని,ట్లనియె నినాత్మజుఁడు దుర్బలాయాస
క్షే,పనిబంధమ్ములు వలుకక, ఘననిశితా,స్త్రములఁ బలుకఁగడ
గుము నాతోన్. ఆది. 6-36

ఆనంద వారి ప్రతిలో 'దుర్బలాశ్వాసాక్షేప' అని పాఠాంతర మీయఁ
బడినది. అకాడమి సం. శో. ము-ప్రతులందు 'దుర్బలాశ్వాసక్షేప' అని
పాఠముగా నీయఁబడినది. దానికి బలముగా పుట క్రింద

"కిం క్షేపై ః దుర్బలాశ్వాసై ః శరై ః కథయ భారత"

అని మూలమిచ్చినారు. కాని వావిళ్లవారి సంస్కృత భారతమున
'కింక్షేపైర్దుర్బలాయాసై ః శరై ః కథయ భారత" (ఆది. 136-20) అని
యున్నది. ఏ పాఠము గ్రాహ్యమో పాఠకులే నిర్ణేతలు.

ఆయాసితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

బడలికఁ జెందినవాఁడు, శ్రమమొందినవాఁడు.

వ. ఇవు డజ్ఞాతవాసాయాసితుండగు నతని నాకు ననుసరింప వెరవుం
గామింజేసి చేయునది లేక చింతిల్లుచున్నదాన. విరా. 2-215

ఆయితము దే. విణ. (క. అయిత, ఆయత. త. ఆయత్తం)

1. సిద్ధమైనది.

క. సమరమునకుఁ దగు ను,ద్యోగమునఁ బ్రవర్తిల్లి రెలమిఁ గౌంతే
యులు మ,త్స్యమహీనాథుఁడు సన్నా,హముసేసెన్ ద్రుపద
విభుఁడు నాయితమయ్యెన్. ఉద్యో. 1-49

2 సిద్ధపఱుపఁబడినది.

క. ...శకటంబు లాయితంబుసేయుఁడు మీరల్. మౌస. 132

సీ. అరుదారు మేలుకట్లాయితంబై చూడ, నొప్పారి తనువగు చప్ప
రములు ఉద్యో. 1-93

వి.

సన్నాహము, సిద్ధమగుట.

వ అటమున్న నకులుం డొక్క యరదం బాయితంబు సేసికొని యుం
డుట. కర్ణ. 3-4

వ. వివిధాయుధంబులు రవణంబులుగా నాయితంబులు సేయఁ బ్రవర్తించు పదాతివర్గంబుల సంరంభంబునను. ఉద్యో. 4-186

వ. కర్ణుండు దన మొన యెట్లాయితంబు సేసెఁ గౌంతేయ ముఖ్యసైన్య సన్నాహం బెట్టిది. కర్ణ. 2-148

ఆయుధము సం. వి. అ. పుం.

శస్త్రము, ఖడ్గాది యుద్ధసాధనము.

వ. ఆయుధంబులు నిక్షేపించుటయ కర్జంబుగాఁ బలికి యోగ్యస్థల నిరూపణంబునకు నలుదిక్కులుం బరికించి.

విరా. 1-161; కర్ణ. 1-268; శాంతి. 2-380

ఆయుధవంతుఁడు సం. విశ. (త్. తి. త్.)

ఆయుధము ధరించినవాఁడు.

క. శాంతుఁడు గాకని నాయుధవంతుండై కవియు విప్రు వసుధేశుఁడు వేదాంతివయిన హింసించుట, యెంతయు ధర్మంబు శ్రుతులు నిట్లని చెప్పున్. శాంతి. 2-175

ఆయుధాజీవి సం. వి. న్. పుం.

ఆయుధముచేత జీవించువాఁడు, శస్త్రోపజీవుఁడు, యోధుఁడు.

క. విను మర్థార్జకులను గార్యనిపుణ మానసులు నాయుధాజీవులుఁ దక్కును గల పనుల జనులుఁ గలరనఘా యొక్కొండ్ల వారలైన జనంబుల్. శాంతి. 3-38

ఆయుధీయుఁడు సం. వి. అ. పుం.

ఆయుధాజీవి, ఆయుధముచేత జీవించువాఁడు, శస్త్రోపజీవుఁడు, యోధుఁడు.

వ. ఆయుధీయ సురక్షితంబైన రాజగృహం బెట్లు సొరనగునని శంకింపవలదు. అర. 2-83

ఆయుర్వేదము సం. వి. అ. పుం.

వైద్యశాస్త్రము- ఇది అష్టాంగ పరిపూర్ణమైనది. చూ. అష్టాంగము.

"ఆయుః విందతి వేత్తి అనేన ఇతి ఆయుర్వేదః" ఆయుః పరిమాణమును దెలిసికొనుటకును ఆయువును వృద్ధి పొందించుటకును సాధనభూత

మైన శాస్త్రము. ఇది ఋగ్వేదాథర్వణ వేదములయందు చెప్పబడి యున్నది. ఇది ముఖ్యముగా రెండు విభాగములు 1) కాయ చికిత్స:- వ్యాధులు రాకుండ దీసికొనవలసిన జాగ్రతలు వ్యాధులు వచ్చిన నివారించు మార్గములు ఇందు చెప్పబడును. 2) శల్య చికిత్స:- ఇది కేవల శస్త్ర చికిత్స (సర్జరి Surgeory) కు సంబంధించినది. అష్టాంగము లీ రెంటియందంతర్భూతములు.

క. అనిశము సేవింతురె నిన్ననఘా యష్టాంగమైన యాయుర్వేదంబున గతులైన వైద్యులు. సభా. 1-88

ఆయువు సం. వి. ఉ. పుం.

1. ఆయుర్దాయము, జీవిత కాలము, ఆయుస్సు.
(ఇది సాంతమైనపుడు 'ఆయుస్సు' అని యగును. అప్పుడది నపుంసక లింగము)

శరీరేంద్రియ సత్త్వాత్మ సంయోగో ధారి జీవితం
నిత్యగశ్చానుబంధశ్చ పర్యాయైరాయు రుచ్యతే-

—చరకము- సూత్రస్థానము.

శరీరము, ఇంద్రియములు, సత్త్వము (మనస్సు) ఆత్మ(జీవుడు) వీని కలయికయే ఆయువు. వీని యెడబాటే మరణము.

సీ. వీని యాయువు దెగటార్చె. శల్య. 2-242

సీ. అవయవ లక్షణం బాయుః ప్రమాణంబు.
విరా. 1-263; శాంతి. 3-382

2. ఊర్వశీ పురూరవుల కొడుకు, నహుషుని తండ్రి. ఆది. 3-92

3. మండూక నాయకుడు. చూ. వివరము. అర. 4-335

ఆయుష్మంతుడు సం. విణ. (త్. ష్మతీ. త్.)

దీర్ఘాయువు గలవాడు, చిరకాలము బ్రతుకువాడు.

వ. దుర్యోధనాదు లాయుష్మంతులగు వారకాక యనిపల్కి.
ఉద్యో. 2-146

ఆయుష్మత్త్వము సం. వి. అ. న.

ఆయువు కలిగి యుండుట, చిరకాలము బ్రతికియుండుట.

క. శ్రీమత్త్వాయుష్మత్త్వ సుధీమత్త్వప్రద కటాక్ష. ద్రోణ. 4-1

ఆయుష్యము సం. విణ. (అ. ఆ. అ.)

ఆయుర్వృద్ధికరము.

సీ. ఇక్కథ...పుణ్య మాయుష్యము భూతిప్రదము. అను. 1-382

ఆయుష్యం బితిహాస వస్తుసముదాయంబు. ఆది. 3-11

వి. అ. న.

దీర్ఘాయుర్దాయము, చిరకాలము బ్రదుకుట-

మ. జనులు నిత్యాయుష్యులే చెప్పుమా.

శాంతి. 1-225; ఆర. 3-260

వ. నీ యాయుష్యంబునం దర్ధం బిక్కన్యక కిమ్మనిన రురుం డట్ల చేయుదు ననితన యాయుష్యంబునం దర్ధం బక్కన్యక కిచ్చిన.

ఆది. 1-150

(ఇక్కడ శేషించిన ఆయువు అని స్ఫురించును)

ఆయోజితము సం. విణ. (అ. ఆ. అ.)

కూర్పఁబడినది, చేర్పఁబడినది.

క. వాయువుల నియతవృత్తి మనో యంత్రణ బొమల నడుమ
నూల్కొలిపి విచేష్టాయిత శరీరుఁడై మూర్ధాయోజితములుగఁ
జేసి యత్నంఁజేర్చెన్. శాంతి. 4-165

ఆయోధనము సం. వి. అ. న.

యుద్ధము.

క. ఆ యిరువురు నొకతలయై, యాయోధనమునకు నడచునట్టిద
యేనిన్, వేయేల మనకకా దెదుర్రై యే త్తెఱఁ దాఁక హరునకై
నను వశమే. ఉద్యో. 2-151

ఆర అవ.

ఆరా - సంబోధనమునందు బహువచనమున వచ్చు ఆగమము.

క. మునులార నన్ను విధియేమని పుట్టించె నట్టు లయ్యెడుఁగాక.

ఉద్యో. 3-315

చ. నృపులార చూచితిరె శల్య. 2-294; ఆర. 5-177

ఆరంభకుఁడు సం. వి. (అ. భికా. అ.)

ఉపక్రమించువాఁడు. యత్నించువాఁడు.

క. సర్వారంభక. భీష్మ. 1-305

ఆరంభణము సం. వి. అ. న.

ఆరంభము, ఉపక్రమము.

క. బహు యజ్ఞారంభణ మాచరింపు మఖిలహితముగన్.

శాంతి. 1-105

ఆరంభము సం. వి. అ. పుం.

1. ఉపక్రమము.

శా. ఆకుంఠక్రియాజ్ఞాన మాత్మారంభ ప్రతికూలవానరహితంబు.

విరా. 2-209; ఉద్యో. 4-66

2. ఉద్యమము, ప్రయత్నము.

క. ...అరయ విత్తంబులు పురుషారంభాయత్తములె.

శాంతి. 4-378

క. ఆరంభ రహితుఁ బొందునె, యారయ సంపదలు హీనుఁడయ్యును బురుషుం, డారంభశీలుఁడయి యక్కృతారంభుల నోర్చు నెంత యధికుల నయినన్. సభా. 1-122

3. పని, కార్యము.

క. మీరేమి సేయుదురు దైవారంభముగాక శుభము నశుభంబును సంసారులఁ దనతన తఱిన నివారణ బొందంగ మాన్పవచ్చునె వానిన్. విరా. 3-227

క. నారాయణ గోపాలుర, భూరిపరాక్రములఁ గురువిభుఁడు గొన సంగ్రామారంభ రహితు నన్నుం, గోరికొనుట నీకు మేలగునె తలపోయన్. ఉద్యో. 1-85; శాంతి. 6-318

వ. అని యందఱుఁ దమలో విచారించి యధర్మారంభంబునకు సుముఖులు గాకయున్నఁ గద్రువ కోపోద్దీపిత ముఖయై ఆది. 2-35

ఆరంభించు సం. స. క్రి.

మొదలుపెట్టు.

క. ...కిరాతబలము సమగ్రాటోపమునఁ గవిసి వివిధధనాపహరణ
మాచరింప నారంభించెన్. మౌస. 1-184

ఆరక్తము సం. విణ. (అ. ఆ. అ.)

ఎఱ్ఱనైనది.

సీ. శ్యామాంగు నారక్తజలరుహానేత్రు. అర. 7-456

ఆరగించు దే. స. క్రి.

తిను, భుజించు.

సీ. ...పుండరీకాక్షుండు, దమ్ముండుఁ దాను నుత్సవ మెలర్ప.

తే. సరసరంజక మహనీయ సంప్రయోగ, మగు చతుర్విధహృద్యాన్న
మారగించె. ఉద్యో. 3-229

ఆ. ఏమి సేయఁ దలఁచితేని నీ వక్కట, యారగించి చేయుమయ్య
యనుడు. ఆశ్ర. 1-54; ఆశ్ర. 1-44; అర. 3-108

ఆరచితము సం. విణ. (అ. ఆ. అ.)

చక్కఁగా నిర్మింపఁబడినది.

వ. హిమపదచల కందరా రచిత రత్నవేదికా తలంబున సింహాసనా
సీనుండయి. ఆది. 7-270

ఆరటపెట్టు దే. స. క్రి.

తపింపఁజేయు, బాధపెట్టు.

చ. ...విషమెత్తి క్రోలి యఁది యంగము వారటపెట్ట నన్యుం, గినిసిన
యట్లు మీఁదు పరికింపక యమ్మెయి నీవు పాండునం,దనులకుఁ
జెట్టవై హృదయతాపము వచ్చినఁ బల్కి దొందులన్.
ద్రోణ. 4-209

ఆరటము దే. వి.

1. పరితాపము, సంతాపము, బాధ.

లయగ్రాహి :...వారలును బోరఁబడి నెత్తురులఁ, గూరటఁ గరం
బెడఁద కారటము సేయన్. స్త్రీ 2-6

తే. ఎగ్గతంబునఁ గారగ్గిఁ గాలె,నశె యనాథయై దీనికి నంతరంగ,
మలఁదురక తల్లడిల్లక యారటమున, నుడుక కలమటఁబడక

యెట్లుండు చెపుము. ఆశ్వ. 2-168

2. లభింపని వస్తువునకై పొందు బాధ.

సీ. తనికెడు నారటంబున నంతకంతకు, వెమ్మచు నునికికి విడుమర యును. విరా. 2-315

అరణేయము సం. వి. అ. న.

1. సంస్కృత భారతమునందలి 100 పర్వములలో 48వ పర్వము. ఆది. 1-32

2. అరణి వృత్తాంతము, అర. 7 గద్యము.

అరణేయుఁడు సం. వి. అ. పుం.

అరణియందుఁ బుట్టినవాఁడు, శుకుఁడు.

వ. ...అయ్యారణేయుండు నిజాశ్రమంబున నున్న తండ్రిపాలికిం జను దెంచి. శాంతి. 6-257

అరణ్యకము సం. వి. అ. న.

అరణ్యమునందుఁ బఠింపఁదగిన వేదభాగము. చూ. వేదము.

తే ......అతఁడారణ్యకోద్గీతమైన వాక్యసంచయము విష్ణుగుఱిచి పఠించె నధిప. శాంతి 6-632

అరణ్యపర్వము సం. వి. న్. న.

మహాభారతమునందలి మూఁడవ పర్వము. ఆది. 1-39

చూ. మహాభారతము.

అరణ్యము సం. విశ. (అ. ఆ. అ.)

1. అడవికి సంబంధించినది.

సీ. అరణ్యదేశ సంచారశీలి. శాంతి. 3-177

వి. అ. న.

సంస్కృత భారతమునందలి 100 పర్వములలో 78వ పర్వము. ఆది. 1-32

(పాండవారణ్య గమనమును గూర్చిన కథ)

అరబ్ధము సం. విశ. (అ. ఆ. అ.)

అరంభింపఁబడినది, మొదలు పెట్టఁబడినది,

క. కారణముల వలనఁ గృత,ప్రారంభంబైన కర్మ మంచితగతికిం,
గారణమే కర్తవ్యత్వారబ్ధ క్రియల యట్టు లనఘచరిత్రా.
శాం. 5-287

క. ఆక్రందారవములుడిగె బంధు జ,నారబ్ధములైన యనునయా
లాపములన్. ఆశ్ర. 2-159

ఆరభ్యమాణము సం. విణ. (అ. ఆ. అ.)
ఆరంభింపఁబడుచున్నది.

సీ. ఆరభ్యమాణ మహాధ్వరు మనుచరిత్రు. ఆది. 8-82

ఆరయు దే. స. క్రి. అరయు (క. ఆరయు. త. అరాయ్)

1. వెదకు

ఉ. ... కీచకుఁ డహంకృతి ముంగలిగాఁగ మండపా, భ్యంతరభూమిఁ
బొచ్చి తఱియంజని యారసి సెజ్జ గాంచి య, త్యంతముదావహం
బగుడు నందు రయంబునఁ గేలుసాఁచినన్. విరా. 2-331

ఉ. అంబురుహాంబులం గలయ నారసి చొచ్చి యొకండు నాళసూ
త్రంబున నున్న యింద్రుఁ గని.
ఉద్యో. 1-188; మౌస. 172; ఉద్యో. 3-291

క. ...దాని యగ్రవిటపం బెక్కి నీరారయుచున్నంత ననతిదూరం
బున ఆది. 6-171

2. ఆలోచించు, విచారించు, పరిశీలించు.

క. భూరి భవత్కారుణ్య, క్షీరాంబుధి నాదు తుచ్ఛ చిత్తంబున విస్తార
మహితముగ నునిచితి, వారయ నచ్చెరువు గాదె యఖిలాండపతీ.
విరా. 1-20

క. వారెల్లను భవదీయ, స్ఫారబలము గారణముగ సౌఖ్యంబున ను,
న్నారమని పలుకుదురు నిజ,మారయఁగా నట్లు కాదె యది జన
నాథా. ఉద్యో. 2-26

ఉ ...భూవర రెండు దెఱంగులందు నీ, కారయఁ బథ్య మేది యగు
నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా. ఉద్యో. 3-284

చ. అరులను మిత్రులం దెలియ నారయు టెంతయు సూక్ష్మ కృత్య,మ
వ్వెర వతిదుర్లంభంబు. శాం. 3-227

ఉ. సారమతిం గవీంద్రులు ప్రసన్న కథా కలితార్థ యుక్తి, లో నారసి
మేలునా. ఆది. 1-25; ఆది. 6-236

3. కాపాడు, కనిపెట్టి చూచు.

చ. ... నీ గురువుఁ బ్రొత్తి తగం గొనియాడు మెట్లు నె,ప్పె నటుల
భక్తిమై నడవు పెంపెసలారఁగఁ గూడు గూర చం, దనకుసుమాదు
లున్ నడపి తప్పక యారసి గారవింపుమా. విరా. 1-252

క. దయ నీచే నుద్వాదితు, లయిన సుతులు దమ్మెతుంగునంతకు
భీష్ముం, డయనయశాలి సమర్థుం, డయి చేకొని రాజ్యభార
మారయుచుండున్. ఆది. 4-250

4. యోగక్షేమములు విచారించు.

క. ...కిమ్మీరవైరి యేన కలఁచెదన్, రూపుసెడఁగ నిమ్మోనలను,
భూపతి నరయంగ నీవ పొమ్మనియె నృపా. కర్ణ. 3-27

క. ద్వారవతి నుండియును నిట, యారసియుండునది దానవాంతక
లోకా,ధార సమీపస్థుండవ, దూరంబున నుండియుం జతుర్భుజ
మాకున్. సభా. 2-82

5. కనుఁగొను, తెలిసికొను.

వ. ప్రహ్లాదుండొక్కయెడ నొక్కరుండ యాసీనుండై యుండ నింద్రుం
డతని యంతరంగం బారయ వేడి చేరంబోయి.

శాంతి. 4-369; శాంతి. 1-215; శాంతి. 5-342

ఉ. అంబురుహాక్షి వచ్చు తెర నారయఁ గీచక ముఖ్యుఁ డప్డు దెల్లం
బుగఁ జూచి. విరా. 2-113

6. పరీక్షించు, శోధించు.

క. అరయ నెందును గౌరవ,భారం బెడలంగనీక పాతివ్రత్యా,చారము
మై వర్తింతురు, సైరంధ్రీ జాతివారు సౌజన్యమునన్.

విరా. 1-112

ఉ. ఆఁడుదనంబు నిక్కమున నారసి చూచిన లేదు పుంస్త్వముం,
బోడిమి దప్పియున్నది. విరా. 1-238

చ. అనవుడు బ్రాహ్మణ ప్రవరుఁ డల్లన నవ్వుచు నిన్ను వారయ,
న్మనమున వేడ్కవుట్టి నరనాయక వచ్చితి నేను ధర్మజుఁడన్.
అశ్వ. 2-95

7. అడుగు, ప్రశ్నించు.

క. మీ రెఱిఁగినఁ జెవు డీతని, పే రెఱుఁగనియట్టులైనఁ జెంపారంగా,
జేరంజని యల్లన యొకఁ, డారసి యెఱుఁగంగ వలయు నను సమయమునన్. విరా. 1-260

8. పాటించు, లెక్కసేయు.

చ. అన విని యింద్రుఁ డిట్లనియె నగ్నికి నిమ్మరివోయి చెప్ప మ,జ్జన
పతితోడ నా పలుకు సమ్మతిఁ జేయక తక్కనేని నేఁ, బనిచెద వజ్ర
మున్ జమునిపాలికి నన్నరనాథు వేగమే, యనుచుట కింత యెల్లి
దమె యాతనికిన్ మనయాజ్ఞ యారయన్. అశ్వ. 1-81

ఆరవము సం. వి. అ. పుం.

ధ్వని.

తే. కాకఘూకారవస్ఫూర్తి. విరా. 1-162

ఆరా అవ్య

ఆర. సంబోధనమునందు బహువచనమున వచ్చు రూపము.

వ. ...వారలెచ్చోటనుండి రచ్చోట యేను బుణ్యలోకంబుగాఁ దలం
చెద నయ్యెడ కనిచి పుచ్చుం డనిమిషవర్యులారా యని పలికిన
నప్పాండవాగ్రజుతో నద్దేవమును లిట్లనిరి. స్వర్గ. 15

మహిత బోధనులారా. స్వర్గ. 87

సంయమీంద్రులారా. స్వర్గ. 89

ఆరాధకుఁడు సం. విశే. (అ. ధికా. అ.)

ఆరాధించువాఁడు, పూజించువాఁడు.

వ. ...లింగమునందుఁ బూజించుట యర్చయందారాధించుట కంటె

ననేక గుణంబు లెక్కుడు గావున లింగార్చనపరులగు వారల నర్చా
రాధకుండ వగు నీకు నెట్లు జయింపవచ్చు.

ద్రోణ. 5-418; శాంతి. 3-1

ఆరాధనము సం. వి. అ. న.

1. పూజ (దేవతాదులకు)

వ. అని పూని యీ దృశంబులగు పుణ్యప్రబంధంబులు దేవసన్నిధిం బ్రశంసించుటయు నొక్కయారాధన విశేషంబు. విరా. 1-81

వ. కృష్ణుండు భక్తపరతంత్రతం జేసి యత్కృప్ట చరితుల యారాధ నంబునకు భాజనంబయి భోగమోక్షంబులు గరుణామయ కటా క్షంబుల నొసంగు. శాంతి, 4-206

2. సంతోష పెట్టుట, తృప్తిపఱచుట, గౌరవము.

వ. (పాంచాల మహీవల్లభు పంచిన భూదేవుఁడు) వారివారి మందిరం బులకుం జని కని సముచితాలాపంబులం బ్రసన్నచిత్తులం జేసి దుర్యో ధను సందర్శనంబును నిర్వర్తించి నిత్యనిపుణారాధనంబున ధృత రాష్ట్రు నభిముఖుం గావించి. ఉద్యో. 1-280

ఆరాధనీయము సం. విశ. (అ. ఆ. అ.)

ఆరాధింపఁదగినది,

సీ. ...నారాయణుండను మునీంద్రు, బదరికాశ్రమముల భక్తిమెఁ
గొలిచి నారదుఁడెద్ది సిద్ధికారాధనీయ మానతి యిమ్మన్న.

శాంతి. 6-849

ఆరాధించు సం. స. క్రి.

1. సంతోషపఱచు.

వ. అమ్మువారి చిత్తం బారాధించి యర్జునుండు. ద్రోణ. 2-320

వ. యుధిష్ఠిరుండు వరిష్ఠ ప్రభువుల చిత్తంబు లారాధించి సర్వజన సమ్మతంబుగా సమరోత్సాహంబు నేసి.

ఉద్యో. 4-115; ఉద్యో. 2-106; ఉద్యో. 3-232

2. అర్చించు, పూజించు.

వ. నిశాసమయంబున నుపశ్రుతి నారాధించిన. ఉద్యో. 1-171

వ. ఋగ్యజుస్సామంబుల నాత్రిధాముఁ బ్రస్తుతించి మనంబుల నారాధించితిమి. శాంతి. 6-416; ఉద్యో. 2-262

తే. యజ్ఞశీలు నారాధించునట్టి విష్ణుడిష్టదాయి. శాంతి. 4-222; శాంతి. 1-247

3. నుతించు, స్తోత్రముసేయు.

వ. పార్థివుండును న్ముందదనురూపంబులగు నాలాపంబుల నారాధించినం బ్రసన్నుండై సనత్సుజాతుండు. ఉద్యో. 2-106

వ. అని మఱియు నత్యంత వినయవాక్యమ్ముల నారాధించుచుండె నిట్లు కృతాహారుండైన వారికి. ఉద్యో. 3-222; శాంతి. 6-269

4. అనుగ్రహము సంపాదించు.

సీ. ప్రబలుని జేరి యారాధించి యాతని సేనతోడుగ నరిఁ జెఱుప వలయు. శాంతి. 3-86

5. కొలుచు. సేవించు

క. విను భక్తియు వెఱపు గలిగి, యనుజన్ములు పెద్దవాని నారాధింపన్, జనవర యతండు దమ్ములఁ, గొనియాడన్ సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై అను 4-182

సీ. అతని వారాధించు టస్మదీయ -ఆ- చిత్తముపకుఁ బ్రియము. అశ్ర. 1-10

ఆరాధితుఁడు సం. విశే. (అ. ఆ. అ..)

ఆరాధింపఁబడినవాఁడు.

క. వారలు దుర్యోధనుచే, నారాధితలు. అర. 1-279

ఆరాధ్య సం. విశే. (అ. ఆ. అ.)

ఆరాధింపఁదగినది, పూజ్యురాలు.

క. లోకోత్తరచరితుండగు, నాకావ్యవ్రతనూజ నీకు వారాధ్యమునే, ప్రాకట భూసురకన్యక,నీ కట్టినమైల గట్టనేర్తునె యనినన్. ఆది. 3-135

ఆరాధ్యము సం. విశే. (అ. ఆ. అ.)

ఆరాధింపఁదగినది, పూజింపఁదగినది.

క. ...భారతమను పేరఁబరఁగు పంచమవేదం, బారాధ్యము.
విరా. 1-17; శాంతి. 6-349

ఆరాధ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

పూజింపఁదగినవాఁడు, పూజ్యుఁడు.

క. లోకారాధ్యుఁడు సెప్పె. శాంతి. 6-538; విరా. 1-32

క. మీరలు నా పితృదేవత, లారాధ్యులరేను మీకు నాత్మజుఁడ.
ఆది. 2-146

ఆరామత సం. వి. ఆ. స్త్రీ.

ఆరామత్వము, రమించుట.

ఆ. వేత్తలైనవారు వివరించి యన్యోన్య, బోధకత్వమునఁ బ్రభూత సౌఖ్యు, లగుచు సంతతము శివారామతా నిరూ,ఢాత్ములై చరింతు రధిపముఖ్య. అను. 5-400; శాంతి. 3-484

ఆరామము సం. వి. అ. పుం.

1. ఉపవనము, తోఁట, ఉద్యానవనము.

వ సింహబలుండు......మనోవేదనాపనోదనార్థంబు మందిరారామ భూమికిం జని. విరా. 2-302

2. వనము.

వ. అది సుహోవాత నిహత విటపంబైన యారామచందం బయ్యె.
కర్ణ. 2-279

3. క్రీడనము, విహరణము.

క. కామక్రోధాద్యతులగు, వీమానసవికృతు లుడిపి యేకాంతగువా రాముఁడవై నిను వెదకుట, సూ మేలు. శాంతి. 4-30

ఆరాముఁడు సం. విశే. (అ. ఆ. అ.)

విహరించువాఁడు.

క. ధర్మారాముఁడు సంతతధర్మసఖుఁడు. శాంతి. 5-285

ఆరావము సం. వి. పుం.

ధ్వని, మ్రోత.

భుజాస్ఫాల నారావములతోడ. కర్ణ. 1-78

ఆరికబియ్యము దే. వి. (పాఠాం)

చూ. ఆరుగబియ్యము. అను. 3-194

ఆరు[1] దే. అ. క్రి.

1. కలుగు, జనించు.

ఉ. కౌరవకోటి నేఁ బొదివి క్రందుగఁ గయ్యముసేయఁ గర్ణుఁ డా, భూరమణున్ వడిం గదిసి భూరిశరంబులు మేన నింప నొవ్వాఁటుట యుం దొలంగె నతఁ డాహవ రంగమునందు లేఁడు కర్ణ. 3-21

క. కౌరవులుసేయు నవమతి, కారణముగఁ గోపమెత్తు కర్ణుని వద నాంభోరుహము గనుఁగొన శమ, మారున్ వావశముగాక యుంతన బుద్ధిన్. శాంతి. 1-18

(భీముఁడు గాంధారితో)

సీ. తలపోసి చూడంగ ధర్మమయ్యె నధర్మమయ్యె నేఁ బ్రాణభయంబు కతన, నట్లు సేసితిఁ గృపయారఁ సైరింపుము. స్త్రీ. 1-157

2. ఒప్పు, ప్రకాశించు.

మ. ధవళాశ్వంబులఁబూని కేతన కపీంద్రస్ఫూర్తి మార్తాండమూ, ర్తి విడంబింపఁగఁ జక్రగాండివధరుల్ దేజోమయాకార వైభవ మారం దనపై వెలుంగ నతిదీప్తంబైన తేరొప్పె. ద్రోణ. 1-124

తే. ధరణి దుర్లభమగు నవదాత వర్ణ, మారఁ గలుగుట నర్జునుఁడంద్రు నన్ను. విరా. 4-146

చ. పరశు విపీతిమై నెఱిఁగి బాంధవమారఁగ నల్ల నిట్లనున్, గరుఁ డుఁడు అను. 1-209; అను. 5-126; అను. 5-128

3. అతిశయిల్లు

మ. తనకోదండము ఖండితం బగుడుఁ గ్రోధంబార మందాకినీ, తన యుం డప్పు విరా. 5-178

క. ద్రుపద నృపాలుని దవళా, తపత్ర మన్త్రుంబు లెచ్చొట్టుఁ దాఁకక ఱిగియాఁరి పొలిచె శారదచంద్రుం, డుపమాపాత్రంబుగాఁగ నుర్వి

యను దివిన్. ౖస్త్రీ. 2–147

4. నిండు, పూర్ణమగు.

క. అసి తను నుల్లసమాటకుఁ, గినిసి యినతమాఱుఁ దేను గ్రిడి నిచట మాౖరొకుఁను ఫీఁకఁ గన్నులారం, గనుఁగొనుమీ నిలచి యనుచుఁ గవిసెం దెలుచన్. విరా. 5–182

క. వినుము తెలియంగ శ్లేష్మం,బను దోషం బారఁ బరఁగి యవయవములు జాౖడ్యనిరూఢంబులుగాఁ జే,యును లోపలి బయలునెల్ల నొయ్యన కప్పున్. అశ్వ. 1–171

5. తనియు, తృప్తినొందు.

ఉ. కావున భారతామృతము కర్ణపుటంబుల నారఁ గ్రోలి.
విరా. 1–30

క. మున్నను నేఁ గారణముగ, నన్నియిడుమ లనుభవించి రనుజులు వీరిం, గన్నారఁ జూతుఁగాని జగన్నుత భీష్మునకుఁ గోలుగానీఁ జాలన్. భీష్మ. 3–279

ఉ. నా మనమార దీనిఁ గని నందముఁ బొందితి నింత సాలు.
సౌప్తి. 2–99

6. తీఱు, ఫలించు.

క. నారాయణ సౌహార్ద్రో,దారత్వవిభూతి మున్న తనకుఁ గలిమి న,న్నారాయణుని మనోరథ, మారం బూరించె శంకరాంబికల కథన్. అను. 4–414

(సందర్భానుసారముగ దీని తుమున్నంతరూపము నిశ్శేషముగా, నిండుగా, చక్కఁగా, బాగుగా, సమృద్ధిగా మొదలగు నర్థములనిచ్చును.)

ఆరంగన్ :– (1) నిశ్శేషముగా.

సీ. ఉదధిలో నున్న యత్యుగ్ర నిషాదుల నారంగ మ్రింగిన ఘోరవీర వరుఁడు. ఆది. 2–83

2. ప్రియముగా, సంప్రీతిగా.

క. ద్వారవతి కేగి యర్జునుఁ, డారంగ సుభద్రఁ బెండ్లియై వచ్చి.
ఆది. 8–16

అరఁగూరు, అరఁగూరు. 1. నిండుగా.

ఉ. ఇట్లుక్కివుఁడైన నీకొడుకు నుల్లము నున్నటు లారఁగూరునే
(నిండుగా నెలవేలు) ఉద్యో. 2-52

2. బాగుగా.

తమ్మునిదెస కూరిమి నారంగూరిన వగపెంపున.
ద్రోణ. 2-137; శాంతి. 3-346
(బాగుగాఁ గలిగిన) శల్య. 1-387; స్త్రీ. 2-150

3. పూర్తిగా

పౌరులు వంత నారఁగూరి. ఆశ్ర. 2-13

అరం(గాగు; అరఁ(గాగు పూర్తిగా బాగుగా

వ. ...అరం(గాఁగిన నూనియవోలెం దెరలుచున్న జలంబులు గలిగి.
స్వర్గ. 18

అరంబండు; అరఁబండు 1. పూర్తిగా, బాగుగా

అరఁబండిన పండ్లుగని. శాంతి. 1-160

2. సమృద్ధిగా.

తే. ...ఉత్తర కురుభూము లారఁబండియున్నయవి. ఆశ్వ. 4-265

(ఇది కొన్నిపట్ల నర్థవిశేషము లేకయుఁ గొన్నిపట్ల నర్థవిశేషము కలిగి యును గొన్ని పదములతోఁగలిసి శబ్దపల్లవమగుసు).

పొంగారు = పొంగు. ఉద్యో 4-206; తనరారు = తనరు విరా. 1-169; చెలువారు = చెలువొందు. ద్రోణ. 2-187; ఎసలారు = అతిశయించు విరా. 2-55; తెగటారు = చచ్చు, నశించు. శల్య. 1-39

అరు² దే. వి.

రోమావళి, నూగారు.

సీ వెడవెడ నూఁగారి వింతయై యేర్పడు దేరని వళులలో నారు నిగుడ. విరా. 1-245

అరుగ దే. వి.

ధాన్యవిశేషము, అరిక.

క. ఉఅవగు నారుగపంటలు, గొఱియల పాడియును దఱచగుం బురు
షులకుం, దెఱవల చుట్టము లయ్యేఁగ, రెఱచియ భుజియింతు రర్థి
నెల్ల జనంబుల్. (ఆరిక అని పాఠాం) ఆర. 4-295

ఆరుగబియ్యము దే. వి.

అరుగ ధాన్యము నుండి వచ్చిన బియ్యము– ఆరిక బియ్యము.

ఆ. పూరి పంట ప్రాలు నారుగబియ్యంబు, జంబువున ఫలంబు శ్రాద్ధ
కృతికిఁ, గావు తుమ్మ నేద్వఁ గాదు శ్రాద్ధ క్రియాఽచరణ సమయ
ములఁ బ్రశాంతి వలయు. అను. 3-194

(ఆరిక బియ్యము – పాఠాం)

ఆరుణి సం. వి. ఇ. పుం.

ధృతరాష్ట్రుని సర్పజాతివాఁడు. ఆది. 2-212

ఆరూఢ సం. విణ. (అ. ఆ. అ.)

1 అధిరోహించినది.

క. మద్ర రాజపుత్రి పతితోడన చితారూఢయై యగ్నిశిఖల నధిగత
ప్రాణయయ్యెఁ. ఆది. 5-146

2. చేర్పఁబడినది, కూర్పఁబడినది. అను. 3-209

ఆరూఢత సం. వి. ఆ. స్త్రీ.

నిరూఢి.

క. ఘోరాస్త్ర శస్త్రవిద్యల, నారూఢత మిగుల నిపుణులైరి కుమా
రుల్, మీరలు వీరల విద్యాసారము సను తెలుఁగ వలయు భవ
దీయ సభన్. ఆది. 6-8

(ఇది అకాడమి సం.ము ప్రతి పాఠము) చూ. ఆరూఢము.

ఆరూఢము సం. విణ. (అ. ఆ. అ.)

1. రూఢియైనది.

క. వ్యాసాది మునిప్రోక్త మహాసందర్భాప్రమేయ తారూఢ గుణో,
ల్లాసా. ఉద్యో. 2-338

2 మిక్కిలి ప్రసిద్ధము.

క. ఆరూఢయశః పరమోదారా. శాంతి. 6-93

3. పొందింపఁబడినది, చేర్పఁబడినది.

క. మేరువు మణులును, వారిధి వారికణంబులును నెన్నువడువగు
గంగా,స్ఫార గుణంబులు దగు సం,ఖ్యారూఢంబులుగఁ జేత
యతుల వివేకా. అను. 2-122

4. సంప్రాప్తము, పొందఁబడినది.

వ. అట్టి విచిత్రవీర్యు నారూఢయౌవనుం జూచి. ఆది. 4-197

5. ఆరోహింపఁబడినది, ఎక్కఁబడినది (రథము మొ.)

వ. తొల్లి తారకాసుర సంగ్రామంబున నింద్రారూఢం బయినదాని
నింద్రువలన వసువసురాజు వడసె వాని వలన బృహద్రథుండు
వడసె నని తద్దివ్యరథ ప్రభావంబు సెప్పుచు. సభా. 1-216

వి. అ. న.

ఆరోహణము (వాహనాదులు)

క. ఘోరాస్త్ర శస్త్రవిద్యల, నారూఢములందు నిపుణులైరి కుమా
రుల్. ఆది. 6-8

(ఇది ఆనందవారి పాఠము. అకాడమి సం.ము పాఠము అరూఢత-
చూ. ఆరూఢత)

ఆరూఢుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. అధిరోహించినవాఁడు, ఎక్కినవాఁడు.

అనేక యోధవీరులు వివిధ వాహనారూఢులై. విరా. 3-149

2, పొందినవాఁడు.

క. వారలు లింగాధిష్ఠా,నారూఢుంగా నొనర్చి యర్చించిరి శ,ర్వా
రాధనపరులై మును, గౌరీపతి వతులవియమకల్పన వెలయన్.
ద్రోణ. 5-417

ఆరూఢి సం. వి. ఇ. స్త్రీ.

నిరూఢి.

మహాస్రగ్ధర :- కంఠస్రుతటన విలసనారూఢి నవ్విప్రుఁ డొప్పెన్.
పాప్తి. 1-189

ఆరెకుఁడు వై. వి. (సం. ఆరక్షః, ఆరక్షికః ప్రా. ఆరక్ఖో పా. ఆరక్ఖికో)
గ్రామరక్షకుఁడు, తలారి
వ. అయ్యాశ్రమంబులో డాఁగినవారి వెనుదగిలి వచ్చిన యారెకులమ్మునిం గని రాజధనాపహారులైన చోరులు నీయొద్దన పాఱిరి. ఆది. 4-261

ఆరోగ్యము సం. వి. అ. న.
రోగము లేకపోవుట, నీరోగము, స్వాస్థ్యము.
క. శ్రీవాగ్విభవారోగ్య, ప్రావీణ్య ప్రాభవానుభావ మహితపౌ ఖ్యాపహా పదస్మరణ. ఉద్యో. 3-1

ఆరోపించు సం. స. క్రి.
ఆరోపణము చేయు.
వ. అచ్చితియం దాశవంబు నారోపింపం బనిచి. మౌస. 1-146

ఆరోపితము సం. విణ. (అ. ఆ. అ.)
ఆరోపింపఁబడినది, చేర్పఁబడినది.
ఆ. అగ్ను లాత్మయందు యారోపితములుగఁ జేసి. శాంతి. 6-272

ఆరోహకుఁడు సం. విణ. (అ. హికా. అ.)
అధిరోహించువాఁడు, ఎక్కెడివాఁడు.
గజారోహకులు. భీష్మ. 1-267; ద్రోణ. 1-280

ఆరోహణము సం. వి. అ. న.
అధిరోహించుట, ఎక్కుట.
వ. ...రథారోహణంబు నేసి. విరా. 4-49; శాంతి. 4-140

ఆరోహము సం. వి. అ. పుం.
ఎక్కుట
వ. ...తపోదాన ధర్మ శమ దమ రహితులైన జనులకది దురారోహణంబు అర. 3-95

ఆరోహించు సం. స. క్రి.
ఎక్కు.

వ స్వర్గం బారోహించి యెప్పట్టి నెలవుల నిలిచిరి. స్వర్గ. 2

ఆర్చీకపర్వతము సం. వి. అ. పుం.

చ్యవనుని తపోమహత్త్వము ప్రకాశించు ఒక కొండ. చూ. అర. 3-197

ఆర్చు[1] దే. అ. క్రి. అఱుచు

1. అఱచు, బొబ్బపెట్టు, ఘోషించు.

చ. ...త్రిగర్తు లెంతయున్, రయమున గోవులంబొదివి రక్షకులొక్కట
నార్చి తాఁకినన్, భయదమహాస్త్రశస్త్రపటుపాతపరంపరఁ దుస్సి
యుద్ధతిన్. విరా. 3-186

ఉ. ఆతఁడు ఖండనం బనిన నార్చిన మూరెడు నేర్చు. ఉద్యో. 2-225

క. కలయ నసిముసలదండంబులు గొని కాంపిల్య నగరమున జను
లెల్లన్, వలిరేఁగి యార్చి కౌరవబల సుభటులఁ బొడిచి రాజీఁ
బడలు పడంగన్. ఆది. 6-71; కర్ణ. 3-274

2. అపహసించుచుఁబలుకు.

క. వసులని యార్చుచు మము నుల్లసమాడిన ధర్మహీనులను నృప
ధర్మం బెసఁగఁగ నేమిదె యివ్వుడు వసులని యార్చెదము మగుడ
బంధుద్రోహి. శల్య. 2-280

శ్లో. గౌర్గౌరితి పురా మంద ద్రౌపదీ మేకవాససమ్
యత్సభాయాం హసన్నస్మాం స్తదా వదసి దుర్మతే.
తస్యావహాసస్య ఫల మద్యత్వం సమవాప్నుహి. శల్య. 60-4-5

ఆర్చు[2] ఆరుచు. దే. స. క్రి. (√ఆడు) ఆడఁజేయు

1. చలింపఁజేయు, కదలుచు, విదలించు.

(భీష్ముపాటు చూచి)

తే. కాలుసేయార్చుటలు లేక కన్నుఁగవల, నశ్రులొలుకంగఁ జిత్తంబు
లడలఁ బాండునూనులతిఁ జూచుచుండిరి గాని యించుకయును
గడఁగరు మనవారు గయ్యమునకు. భీష్మ. 3-416

వ ఇవ్విధంబున వివిధ విశిఖజాలంబులఁ గాలుసేయార్పరాకుండఁ గప్పి
కర్ణ 2-291

తే. అపుడు నేయార్చి శౌరిలీలఁ గొందఱు. కర్ణ. 2-229

2. ప్రవర్తిల్లఁ జేయు.

క. రాగ విరాగతల హృదయ రంగమునకుఁ గేళి గతులఁ దెచ్చి యార్చుచు, యోగి యనుభవించు శాంతి. 5-584

3. నర్తింపఁ జేయు, ఆడించు.

క. నేర్పరి పెక్కు విధంబుల, నార్పఁగ బొమ్మలు గడంగి యాడెడు చందం, బేర్పడఁ గాన్పును. శాంతి. 1.288

చ. పలవ దాయుధ మార్చుట భీష్మ. 1-148

చ. చలమున దుస్ససేనుఁడును సౌబలుఁడున్ మిముఁబట్టి యార్పఁ బో, మ్మలక్రియ నాడుచుండుదురు. ఉద్యో 2-11

4. ద్యూతాదులను ఆడజేయు, ఆడించు.

చ మది మది నుండ నీ సుతుఁడు మంత్రులు సౌబలు జూద నూర్చి. ఉద్యో. 3-280; కర్ణ. 3-197

5. పలికించు, చెప్పించు

సీ. కెంగేలు గేలితోఁ గిలించి నెయ్యంపు మాటలఁ దగు మఱు మాటలార్తు. విరా. 2-310

ఆర్చు[3] అఱుచు[3] స. క్రి. ఆఱఁజేయు

1 ఉపశమిల్లఁజేయు.

వ. ...నీవిఁక డప్పి యార్చికొమ్మ... కర్ణ. 3-179 మౌస. 1-155

2. చల్లఁబఱచు, చల్లార్చు.

వ. తన మనంబున దరికొను తృష్ణానలం బార్ప నొరు లడ్డంబు సొరమిం జేసి... ఉద్యో. 1-377, ఉద్యో 1-222

3. (దీపాదులను) పోఁజేయు, చల్లార్చు.

మ. ...భూపాల యేపారి మంత్రునె యాఱంగల దీపమ ట్లతఁడు మఁడుంగాక యే నార్చెదన్. కర్ణ. 3-49

అర్జకుఁడు సం. విణ. (అ. ర్జికా. అ.)

సంపాదించువాడు, గడించువాఁడు.

క. విను మర్త్యార్జకులను గ్యాకర్యనిపుణ మానసులు నాయుధా జీవులు
దక్కుఁను గల పనుల జనులుఁ గలరు, శాం. తి. 3-38.

అర్జనము సం. వి. అ. న.

అర్జనము, సంపాదనము, గడన.

సీ. కీర్తిధనార్జన క్రీడనంబు గలిగి. విరా. 1-67

వ. పాడితోడి యార్జనంబునం దమకుఁ గల కలిమి యనుభవించుచు.
ఉద్యో. 1-348; శాంతి. 2-225.

ఆర్జవము సం. వి. అ. న.

1. ఋజుత్వము, పరిశుద్ధ ప్రవర్తనము, కపటము కామి.

క. భక్తియు నార్జవమును సంయుక్తములై యున్న యట్టి యుల్లంబున
నాసక్తి నిలుతు నిం దొకఁడు యుక్తంబైనను వసింప నుర్వీనాథా
శాంతి. 2-115.

2. సరళత్వము, ఎగుడు దిగుడు లేకుండుట.

చ. అరుదుగ సర్వశైలముల యంత తనర్పును నార్జవంబు సుస్థిర
తయు నోషధీరస విశేషతయుం గల దుత్తమంబు మందర
కుధరంబు. ఆది. 2-10.

ఆర్జవుఁడు సం. వి. అ. పుం.

శకుని తమ్ముఁడు, ఇరావంతునిచేఁ జచ్చెను. భీష్మ. 3-41

ఆర్జించు సం. స. క్రి.

సంపాదించు, గడించు

సీ. విభవ మార్జించుచోఁ బ్రజల నొప్పింపని వశమ పుణ్య కర్మంబునకు
మెచ్చి. ద్రోణ. 2-200

ఆర్జితము సం. విశే. (అ. ఆ. అ.)

సంపాదింపఁబడినది, గడింపఁబడినది.

ఉ. ...విద్విషదీశకర మద్భుజార్జితము పెంపొనరంగ భుజింతు దిక్పతీ.
శాంతి. 2-325

సీ. న్యాయార్జితంబైన యర్థంబు వేదవిత్త్వము శాంతి మొదలగు
వరగుణములు. అను. 5-138.

ఆర్జుని సం. వి. ఇ. పుం.

అర్జునుని కొడుకు, అభిమన్యుఁడు.

తే. అర్జునియు సింధురాజుఁ బఞాభిరామ, సింహశార్దూలగతి విలసిల్లి రథిప... ద్రోణ. 1-171

ఆర్త సం. విశే. (అ. ఆ. అ.)

దుఃఖిత.

ఉ. నన్నిటు లాదురాత్ము సదనంబునకుం జనుమన్న జంత కీ, బన్నము లన్నియుం దెలిపి పైఁ బ్రియుడనే యని పోయె నార్తయై.

విరా. 2-154

ఆర్తత్వము సం. వి. అ. న. దైన్యము

వ. చతురాననుండు సన్నిహితుండై 'మార్తోభవ' యని పలికి యతని యార్తత్వం బుడిపి. అను. 8-52

ఆర్తము సం. విశే. (అ. ఆ. అ.)

దుఃఖము నొందినది.

చ. ...అందియిచ్చు కాంచనచషకంబు పుచ్చికొని చారువిలోచన యార్తమూర్తియై. విరా. 2-102

ఆర్తి సం. వి. ఇ. స్త్రీ.

దుఃఖము.

ఆ. కర్ణకర్ణ వచ్చికావు మనాథుల, మైతి మను నెలుంగు లగ్గలముగ, బలములోన నెల్లఁ గలయంగ పిలెంచె, నార్తి దెల్లముగ ననాథ నాథ. ద్రోణ 1-18

మాలిని;- సకృపలసదపాంగోత్సార్యమాణాశ్రితార్తీ. అను. 2-478

ఆర్త్విజ్యము సం. వి. అ. న.

ఋత్విజుని భావము, ఋత్విజుని పని.

క. ఈతఁ డనవరత యజన, ప్రీతుం డీతనికి దురిత భీతునకు మనః, ప్రీతిగ నార్త్విజ్యమ్మ మ్మహాతేజోధికుఁడ చేయు మని దయఁ బంచెన్ ఆది. 8-246

ఆర్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. దుఃఖితుఁడు

తే. ... పురము సొచ్చినపుడ యిచ్చెద స్వీకను నార్తుఁ డగుచు.

విరా. 4-80

2. రోగగ్రస్తుఁడు

చ. వల నధికంబుగాఁ గలుగు వైద్యులు శాస్త్రము లభ్యసించి మందుల
నొడఁగూర్చ నేర్చి తనుదోషములారయు బుద్ధి గల్గి యార్తుల
కుఁ జికిత్స సేసెదరు. శాంతి. 1-215

వ మఱి యార్తునకు శయనంబును భీతున కభయంబును దృషితునకు
జలంబును బుభుక్షితునకు నన్నంబును శ్రాంతునకు నాసనంబును
నిచ్చుట సనాతనంబైన యుత్తమ గృహస్థ ధర్మంబు. అర. 1-81

ఆర్ద్ర సం. వి. ఆ. స్త్రీ.

అశ్వన్యాదులగు నిర్వదియేడు నక్షత్రములలో ఆఱవ నక్షత్రము. ఈ నక్షత్రమున గోదానము చేసిన నూర్ధ్వలోకములు లభించును.

చూ. అను. 2-378

ఆర్ద్రత సం. వి. ఆ. స్త్రీ.

మెత్తఁదనము.

మ. చెప్పె శివు నుల్లం బార్ద్రతఁ బొందఁగన్. శాం. 2-438

క. ...అన విని మొగమోట మనము నార్ద్రతఁ బెనుపన్ అను 2-279

ఆర్ద్రపాదుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

తడికాళ్ళు గలవాఁడు.

ఆ. ప్రాఙ్ముఖుండు నార్ద్రపాదుండునై భోజ, నంబుల నేఁత మేలనంగ
వింద. అను. 4-99

ఆర్ద్రము సం. విణ. (అ. ఆ. ఆ.)

1 తడిసినది, క్లిన్నము.

తే. తుష్టి దీవించి కరుణార్ద్ర దృష్టిఁ జూచి. విరా. 1-10

(కరుణార్ద్రము- కరుణరసము చేతఁ దడుపఁబడినది)

2. మెత్తనైనది, ద్రవించినది, కరఁగినది.

ఆ. ...నాదు, హృదయమతులు దీని యెడఁ గడు నార్ద్రమై, యుండఁ గాన చెప్పకుండ రాదు. విరా. 1-249

ఉ. ...చూడఁగాఁ దోవు తలఁపు పుట్టెడుఁ బ్రభూతగుణున్ బలదేవు వత్సలన్, దేవకి నార్ద్రచిత్తు వసుదేవుని ఆశ్వ. 1-146

చ. కని మఱి తల్లి పాదములఁ గ్రందుగఁ జేర్చిరి మస్తకంబు ల, వ్వని తయు నందఱం జొదివి వత్సలతన్ మన మార్ద్రభావ మొం,ద నురలు నశ్రుబిందువుల దంపడిఁ జిక్కగఁ గౌఁగిలించి వా,రి నయనవారిచేఁ దుడిచి ప్రీతిగ దీవన లిచ్చె భూవరా. ఆశ్ర. 2-85

3. పచ్చిది, ఎండనిది, శుష్కముగానిది.

వ. అది యెయ్యది యనిన నార్ద్రంబగు దానను శుష్కంబైన సాధనంబునను దారువునం బాషాణంబున శస్త్రాస్త్రంబులం దివంబున రాత్రియందును నేను వధ్యుండఁ గాకుండవలయు ననిన. ఉద్యో. 1-187

వ. అగ్ని జలంబుల నార్ద్రంబునను శుష్కంబునను. ద్రోణ. 5-414

ఆర్ద్రీకృతము సం. విణ. (అ. ఆ. అ.)

తడుపఁబడినది, తడిగాఁ జేయబడినది.

సీ. ...మలయజ మృగమదావిలసలిలంబునఁ నిమ్మగా నార్ద్రీకృతమ్ములయిన -తే- యంగళుల నొప్పె. ఆది. 9-148

ఆర్ద్రీభూతము సం. విణ. (అ. ఆ. అ.)

తడిగానైనది, ఆర్ద్రమైనది, కరఁగినది.

శా. భావం బేకముఖంబుఁ జేసికొని యాపద్ధ్వాంతభానున్ మహా,దేవుం బర్వతకన్యకాప్రియు దయార్ద్రీభూత చేతస్కు. శాంతి. 1-109

ఆర్ద్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. మెత్తఁబడినవాఁడు, మార్దవము గలవాఁడు.

తే. అని సహోదరు లాజి నాయాసపడుట, కోర్వమియుఁ గౌరవులఁ జంపనొల్లమియును, గలుగునెయ్యంబు పెంపునఁ గరుణనార్ద్రుఁ, డైన పవనజుఁ బిరికొల్పు నాత్మఁ దలఁచి. ఉద్యో. 3-58

2. దుఃఖితుఁడు.

సీ. ...అమ్మహీశాత్మునందుఁ గరమును నార్ద్రుఁడగుచు, గౌరవంబున వారిఁ గలయఁ గనుంగొని, యంతరంగంబు శోకాగ్ని వెరయ.
మౌస. 1-128

ఆర్ద్రుఁడు సం. వి. అ. పుం.

విశ్వకుని కుమారుఁడు. యువనాశ్వుని తండ్రి. చూ. అర. 4-380

ఆర్పు (దే. వి. √ అర్చు1)

1. అఱుపు, కేక.

సీ. అనుచుండ సైన్యంబు లార్పులుఁ బెడబొబ్బలును దూర్యనాదంబు లుల్లసిల్ల. విరా. 5-168; భీష్మ. 1-47

2. గర్జనము.

తే. యూథపతితోడి దంతి సముత్కరంబు వెనుకఁదగిలెడు సింగంబు విధముదోఁప, నార్పునాదంబుగా నరుఁ డంటదాఁకె. విరా. 5-197

ఆర్పు దే. స. క్రి. (అర్చు3)

1. చల్లార్చు, నశింపఁజేయు.

క. బలుగాలిఁ బేర్చు దావానల మొక్కరుఁ డార్పఁబోయినమ దిఱునె. విరా. 4-214; శాంతి. 3-276; ఉద్యో. 2-73

2 తీర్చు, పోఁగొట్టు.

చ. అలఘువిచార నాయలఁత యార్పుము నన్ గడతేర్పు మెమ్మెయిన్. ఉద్యో. 3-201

(ఇది అర్చు3యొక్క క్త్వార్థక తుమున్నర్థకా ద్యసమాపక క్రియల యందు కృదంతమునందును మధ్యమపురుషయందును వచ్చురూపము. అర్థములకై చూ. అర్చు3.)

ఆర్య సం. వి. ఆ. స్త్రీ.

1 పార్వతి.

ఆ. వారుఁడు కరుణఁజూడ వాహిమవన్నగ, దావ ముడిగి శోభిత త్త్వ మొలసె, నార్య పరమ విస్మయముఁబొంది యాసర్వ, భువనకర్త

తోడ సవినయముగ. అను. 4-421

2. కుమారమాతృకలు పదుగురిలో ఆఱవది. చూ. అర. 5-245

ఆర్యకుఁడు సం. వి. అ. పుం.

భుజంగరాజు, చిరకుని తండ్రి, సుముఖుని తాత.

చూ. విర. ఉద్యో. 8-291

ఆర్యత్వము సం. వి. అ. న.

1. పెద్దఱికము.

క. దుర్యోధను నింటం దగు, కార్యమునకు ఖడ్గమునకుఁ గలవాఁడై చాతుర్యంబు మెఱయు కర్ణుని, యార్యత్వము సెల్లుచున్న యది యేమెమ్మిన్. ఉద్యో. 1-231

2 జీవకోటికి శుభము గలిగించుట.

క. సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు ననసూర్యత్వములు నహింసాదానం, క్షమాత్యజన సూనృతములు సత్యము మూఁడుల్. శాంతి. 8-417

ఆర్యమిత్రుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

పూజ్యులకు స్నేహితుఁడు, ఆర్యమిత్రుఁడు, గౌరవాన్వితుఁడు, పూజ్యుఁడు.

క. ఏనమ్మహాను భావుల, మేనల్లుఁడ వారలార్య మిత్రులు శత్రుఘ్నా నాయక గర్వత మోహానులు బంధురహిత కార్యపరతంత్రాత్ముల్.

విరా. 4-128

ఆర్యమూర్తి సం. విశ. (ఇ. ఇ. ఇ.)

సుందరమైన, మనోజ్ఞమైన, అనుత్తమమైన ఆకారము గలది.

వ. ...లోలత్వరాహిత్యంబున నత్యుదాత్తుం డగుచుం జని యభ్యంతర మందిరంబున వివిధ రత్నరశ్మి విరాజితంబైన పర్యంకంబున నార్యమూర్తియు ధవళవ నాంగరాగయు రుచిరాభరణ భూషితయుఁ బ్రౌఢవయస్కయు నగు నొక్క వనితం గని. అను. 2-10

ఆర్యావృత్తము సం. వి. అ. న.

సాధువర్తనము.

సీ. భార్య పుత్రకుఁ డల్లుఁ డార్యావృత్తములేమి, అను. 4-846

ఆర్యాత్మ్ముఁడు సం. వి. అ. పుం.

పూజ్యమైన మనస్సు గలవాఁడు.

ఇంద్రవజ్ర :— చింతా పరత్వంబునఁ జెందు దుఃఖా,క్రాంతత్వ మూర్వీ శ్వర కాన గీడుం, జింతింపఁ డార్యాత్ముఁ డచింతనుండై, యంత, పరీతాపము నొర్వఁ, జాలున్. స్త్రీ. 1-29

ఆర్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

1. పూజ్యుఁడు, గౌరవనీయుఁడు.

చ. అకుటిలుఁ డార్యసమ్మతుఁ డహంకృతిదూరుఁడు. విరా. 1-98

క. ధుర్యత నవాగతములగు, కార్యము లూహించి పని తగం జేయు నయా,చార్యుఁడు సౌఖ్యముఁ బొరయును, నార్యస్థితి దీర్ఘదర్శి యను మీనుక్రియన్. శాంతి. 3-201: స్త్రీ. 1-29

2. మంచివాఁడు, సాధువు.

సీ. భార్య పుత్రకుఁ డల్లుఁ డార్య వృత్తము లేమి. అను. 4-346

3. కులీనుఁడు, విశ్వసనీయుఁడు, వినీతుఁడు.

తే. ద్రోణ గాంగేయ భానుమత్సూను కృప సు,శర్మ దుశ్శాసనులు సర్వసైన్యపతులుఁ గొలువ మహార్హ్యకాంచ, నోన్నతాసనమునఁ గొలువున్నవాని. విరా. 3-74

4. కర్మఠుఁడు, కర్మనిష్ఠుఁడు, కర్తవ్యము నాచరించుచు అకర్తవ్యము విసర్జించుచుఁ బ్రకృతాచారమున వర్తించువాఁడు.

క. ఆర్యులుఁ బ్రవృత్తి లక్షణ, కార్యంబులచేతఁజేసి గ్రాహ్యము నగు త,ద్ధుర్యత్వమందు విడువ ర,నార్యములగు మదనమద భయ క్రోధాదుల్. శాంతి. 4-288

ఆర్యోక్తి సం. వి. ఇ. స్త్రీ.

సామెత, పెద్దల వాక్యము.

సీ. ఇట్లుండు నార్యోక్తి నృపనీతి, దురితంబు సేయునే యొరుఁడు వెట్టి- -ఆ- గుడువ నృపతిమాత్రకునకును గాదన్నఁ. గౌరవాన్వయాగ్ర గణ్యుఁడైన నీకుఁ దగునె. శాంతి. 1-152

ఆర్వురు దే. సర్వ.

1. ఆఱుగురు

ఉ. ...అహీన పరాక్రమశాలి యర్జునుం,డొక్కఁడ యార్వురన్ మనల
నుగ్రరణంబున గెల్చె నిన్న. ఉద్యో. 1-258

తే. ...నీకుఁ దనయు లార్వు రనకు మనితెు. శాంతి. 1-9

2. షడృతువులు.

వ. మఱియు మార్గంబున నార్వురు జూదమాడుచుండ. అను. 2-210

ఆర్షము సం. విణ. (అ. ఈ. అ.)

1. ఋషి సంబంధమైనది.

క. హర్షంబును మానంబు న,మర్షము నపరాధమును సమదశావ
ముల ను,త్కర్షాపకర్ష చింతలు, నార్షసమాచారమున నిరస్త
గుణంబుల్. శాంతి. 5—24.

వి. అ. పుం.

2. అష్టవిధ వివాహములలో నొకటి (ధర్మార్థము వరుని వలన ఒకటిగాని రెండుగాని గోమిథునములు పుచ్చుకొని కన్యక నిచ్చి యథాశాస్త్ర ముగాఁజేయు వివాహము) చూ వివాహము.

సీ. బ్రాహ్మంబు దైవంబుఁ బరఁగ నార్షంబుఁ బ్రాజాపత్యమును
రాక్షసంబు నాసు,రంబు గాంధర్వంబు రమణఁ బైశాచంబునను
నెనిమిది వివాహములయందు. ఆది. 4-54.

ఆర్ష్టిసేనాశ్రమము సం. వి. అ. పుం. న.

అర్ష్టిసేనుని యాశ్రమము. ఇచ్చట ఉజ్జానకను తీర్థభూమి గలదు. ఇందు స్నానముచేసిన మర్త్యుఁడు అఖిల పాపంబులం దొలంగును.
అను. 2-88

ఆర్ష్టిషేణుఁడు సం. వి. అ. పుం.

ఒక రాజర్షి- ఇతని యాశ్రమమున ధౌమ్యద్రౌపదీ ప్రభృతులం బెట్టి కుబేరునితో యుద్ధముఁజేయఁబోయిన భీముని జూడఁబోయెను. అర. 4-22
54)

కుబేరుఁడు ధర్మరాజాదుల నితని యాశ్రమంబున నొకపక్షము వసియించునది యని యాదేశించెను. అర. 4-34

పాండవులితని యాశ్రమంబున నొక్కమాస ముండిరి అర. 4-39

ధర్మరాజాదు లీతని యాశ్రమమునం దుండఁగనె దేవలోకమున కంత మున్నరిగియున్న యర్జునుఁడు వచ్చెను. అర. 4-40

శ్లో. ఆర్ష్టిషేణస్య రాజర్షేరాశ్రమం దదృశుస్తథా.

సం. భా. అర. 158-108

ఆర్ష్టిసేనుఁడు సం. వి. అ. పుం.

ఒక మహర్షి. ఇతని యాశ్రమమున ఉజ్జానకమను తీర్థస్థలము గలదు. ఇచ్చట స్నానముచేసిన సమస్తపాపములు నశించును.

శ్లో. ఉజ్జానక ఉపస్పృశ్య ఆర్ష్టిసేనస్య చాశ్రమే,
పింగాయాం చాశ్రమే స్నాత్వా సర్వపాపైః ప్రముచ్యతే.

సం. భా. అను. 25-54

పై ఆర్ష్టిషేణుఁడు ఈ ఆర్ష్టిసేనుఁడు ఒక్కఁడే యో కాకాదా అని నిర్ణయింప వీలుకాకున్నది. మూలములోఁగూడ ఈ రెండుచోట్ల రెండు విధములుగనే కన్పించుచున్నది.

ఆర్షేయము సం. వి. అ. న.

ఋషిప్రోక్తము. ఋషులచేఁ జెప్పఁబడిన విధము.

వగయయందు నక్షయ వటంబున నార్షేయంబైన విధానంబునం జాతుర్మాస్య క్రతువులు సేసి. అర. 2-814

ఆఱడి వి.

నాశనము.

సీ. నీవు ధరిత్రి యీనేర్చినఁ గురుకులంబునకు నిట్లాఱడిఁ బొందనేల.

శల్య. 2-74

2. చావు, మృత్యువు.

తే. పరశురాముని నోర్చిన బల్లిదుండు, కాశిరాజు కన్యకలకుఁగాఁగఁ బరమి, నరపతులనెల్ల గెలిచిన బిరుదు గలన, నాఱడియపడు

టూహింప నడలుగదురు. శాంతి. 1-196

3. నింద, అట్టు, అపవాదము.

క. విను మొకనినేల భవదను,జుని పుత్రులనెల్లఁ జంపఁ జొప్పడినను నీ,తనయులు మగుడఁగ వత్తురె, యనయము పాపంబు సేసి తాలగఁబోవన్. స్త్రీ. 1-189

విశే.

అపరాధము చేయనిది.

ఉ. అక్కడ లోకమెల్ల నగ నాలడి కప్పలఁజంప దీన నీ,కెక్కడి పెంపు గల్గుఁ బృథివీశ్వర కోపము డింపు కప్పలం, జక్కని మాడ్కిఁజూడు మిది చాల నధర్మము నా వుఁడున్. అర. 4-388

శ్లో. మా రాజన్ క్రోధవశంగమః ప్రసాదం కురు పార్థివ ... మండూకానా మనపరాధినాం వధం కర్తుమితి శ్లోకాంచాత్ర భవతః
సం. భా. అర. 192-20

క్రి. విశే.

1. నిష్కారణముగా.

క. ఇది విధివశత్వమున నై,నదియని శోకంబు దొలఁగునట్టి వివేకం, బొదవదు ఫల్గున యాలడి, యదువంశంబెల్ల సమసె నను వగ పేర్మిన్. మౌస. 1-118

ఉ. యక్షుఁడెఱింగి వచ్చి యిటు లాలడి చావఁగనేల చెప్పు మ,జ్ఞాతి భవన్మనోరుజకు నౌషధ మే నొనరింతునన్న. ఉద్యో. 4-385

తే. అభిమన్యువీరుని నతని తమ్ముఁ,గుఱ్ఱలను గర్ణు నాలడిఁ గోలు పోయి, యొంటి వడిశి మనియుఁ గడు నుమ్మలంపు, మాటలాడుదు ర్పరిజనుల్ మఱుఁగుచుండ. ఆశ్ర. 2-15

2. వ్యర్థముగా, నిష్ప్రయోజనముగా.

చ. అనుటయు నాతఁ డిట్లనియె నాలడి విప్రుల కేల యశ్వముల్.
అర. 4-349

ఉ. చచ్చిన పిమ్మటం గడిఁది శత్రుల నోర్వఁగవచ్చునే శుభం. బిచ్చునె

చావు లెందును నరేశ్వర యాఱడి చత్తునంట దా, మెచ్చుగునయ్య. అర. 6-58

4. దీనముగా.

చ. నినుం బొఱలు సంపఁగ గావఁగలేని మీ బలాధిపతుల దూఱు సాత్యకి యతిశ్రమ మొందినచోటఁ దాఁకి కష్టపఱచి చంపె దీ వోఁడు సచ్చునె యాఱడి యేను గల్గఁగాన్. ద్రోణ. 4-270

ఆఱడి(బుచ్చు; ఆఱడిపుచ్చు దే. స. క్రి. (√ఆఱడి)

వ్యర్థముచేయు.

ఉ. ఆలము నేసి నాతగుల మాఱడి పుచ్చఁగనేల బేల న,న్నేలి యనంత భోగముల నిచ్చు మెయిన్ విహరింపు. విరా. 2-253

ఆఱడి(బోక; ఆఱడిపోక దే. వి. (√ఆఱడిపోవు) ఆఱడిపోవుట

నిష్ఫలమగుట, వ్యర్థమగుట.

ఉ. ఆఱడి పోకయున్ ఫలమునందుటయుం గని పల్కనేరమిన్. ఉద్యో. 3-100

ఆఱడి(బోవు; ఆఱడిపోవు; ఆఱడివోవు దే. అ. క్రి.

1. వ్యర్థమగు, నిష్ఫలమగు.

చ. ...అతి దుష్కరమైన తపంబు సంచితం,బనఁదగు బ్రహ్మచర్యము నాఱడి(బోవె కటా శపించినన. అశ్వ. 3-35

చ. అనవుడుఁ గృష్ణుఁ డిట్టులను నాఱడి(బోయెఁ బ్రయత్నమెల్ల. అశ్వ. 3-59

2. చెడు, భగ్నమగు.

క. ...చొరుమం,చనుమానింప శతనిఁ జొరు,మనరు గదా మీ యుపాయ మాఱడిపోవన్. ద్రోణ. 2-284

3. నశించు, చచ్చు.

వసంత తిలక :- హా,పుత్రవర్గ మిటు లాఱడి(బోవ. స్త్రీ. 1-10

ఆ. ...అడరి వెలుచ నేడ్చె నాఱడి(బోయిన ప్రజల పేరుఁగ్రుచ్చి పనవి పనవి. మౌస. 1-107, 208

ఆ. అవ్విధమునఁ గర్ణుఁ డాఁడి(బోయిన, నాదు మానసంబు వోదు
నూఱు,పఱియలై. ఆశ్ర. 1-154

4 నిందపడు.

క. విను మొకనినేల భవ్యదను,జుని పుత్రులనెల్లఁ జంపఁ(జొప్పడినను
నీ,తనయులు మగుడఁగ వత్తురె, యనయము పాపంబు సేసి యాఁడిఁ
బోవన్. స్త్రీ. 1-139

(కొన్ని ప్రతులయందు 'ఆడడిపోవు, ఆఱడివోవు' అనియు గలదు)

ఆఱాఱు దే. సర్వ.

రెండు ఆఱులు — పండ్రెండు

ఆ. ...కూర్చె మెఱుఁగు వాలారుతూపు లాఱాఱు నిగుడఁజేసి
యద్భుతముగ. ద్రోణ 4-211

ఆఱు[1] దే. అ. క్రి.

1. తీఱు, ఉపశమిల్లు, నశించు.

క. ...నిను మద్ఘోర శరనిహతిఁ బడఁగ,న్నారఁ గనుంగొనక కోప
మాఱునె యొంటన్. కర్ణ. 1-124

క. కాఱడవిఁ బఱచు మృగముల, నూఱడకం దిగిచి డస్సియున్నతని
శ్రమం, బాఱఁగ నెడఁ బరితాపము, దీఱఁగఁ బైవీచె నన్నదీపవ
నంబుల్. ఆది. 4-19; అర. 6-210

ఉ. నెట్టన యిట్టి యల్క మది నిల్పితి రక్కసతాల్మిఁ జిచ్చొప్పెడిం, గట్టిన
యట్ల పెద్దయును గాలము దీనికి నాఱు దెన్నడుం, బుట్టదు.
ఉద్యో. 3-118

2. నిర్జీవమగు, ఎండిపోవు.

సీ. వెలవెలఁ బాఱుచు వెగడొందుఁ బెదవులు తడియాఱ నెంతయుఁ
దల్లడిల్లు. విరా. 4-80

3 (దీపాదులు) పోవు, మలుగు, చల్లారు.

మ. భూపాల యేపారి మం,డునె యాఱంగల దీపమట్లతఁడు మండుం
గాక యేనార్చెదన్. కర్ణ. 3-49

ఆ. ...ఆడరు శోకవహ్ని యాఱనేర, దింద్రపదవి సేరె నేనియుఁ
గావున, ఖండనంబు సేయకుండువాఁడ. భీష్మ. 1-198

మ. నిరాకృత శీలుండగు నా సుయోధనుఁడు సంక్షీణంబు సేసెం
గులం, బతనిం జంపఁగ దీపమాఱె మది శోకాక్రాంతమయ్యెం
దుదిన్. శాంతి. 1-46

4. చచ్చు.

క. అడవుల దవశిఖ దరికొను, వడువున నిట్టరిబలం బవారణఁ బొడిగా,
నడరి యతఁ డాఱె ద్రుపదునికొడుకు కార్వ నుభయ జనములకున్
వగ మిగలన్. ద్రోణ. 1-77

శ్లో. ఏతాని చాన్యాని చ కౌరవేంద్ర
కర్మాణి కృత్వా సమరే మహాత్మా,
ప్రతాప్య లోకా నివ కాలసూర్యో
ద్రోణో గతస్స్వర్గ మితో హి రాజన్, సం. భా. ద్రోణ. 8-29

ఆఱు² దే. సర్వ. సంఖ్యా. వ. (జౌత. ఆఱు. క. ఆఱు)
ఐదునొకటి.

ఉ. ఆఱు రసంబులం జవుల యందలి క్రొత్తలువుట్ట నిచ్చలున్, వేఱొక
భంగిఁ శాకములు విన్ననువొప్పఁగఁ జేసి చేసి. విరా. 1-77

క. తురగముల నాలుగిట నుత్తరు నాఱిట నెనిమిదిట రథముఁ బది
టన వ్యానరు నఱువది శరముల నన్నరు నంగంబులను బెలుచ
నాఁటగ నేసెన్. విరా. 5-108

తే. ఇంద్రియంబుల నాఱింటి నిట్లు విషయములకు నొలయక యుం
డంగ నిలువరించి. శాంతి. 5-181

వ. సంజయుం డాఱవ దివసంబు నాహవంబు తెఱంగెఱింగించె
భీష్మ. 2-405

2. సంధి, విగ్రహ. యాన, ఆసన, ద్వైధీభావ, సమాశ్రయములు.

తే. ఒకటి గొని రెంటి నిశ్చల యుక్తిఁజేర్చి, మూఁటి నాల్గింటఁ గదు
వశ్యములుగఁజేసి, యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగియేను.

విడిచి వర్తించువాఁడు వివేకధ ...   ఉద్యో 2-87

చూ వివరమునకై ఒకటి

ఆఱునూఱు దే. సర్వ. సంఖ్యా.

ఆఱు వందలు.

వ ...ఇయ్యాఱు నూఱు గుఱ్ఱంబులను గురునకు సమర్పింపుము.
ఉద్యో. 3-818; కర్ణ. 2-91

ఆలంపుగోల వి.

(ఆలము + గోల)

యుద్ధమునందు వీరులు చేయు కలకలము, ఆఱుపు, బొబ్బరింత.

సీ హారుల నాల్గిటఁ జంపి యాలంపు గోలతో, నొగలు మూఁడమ్ములఁ
నుగ్గుసేసి.   విరా. 5-150

ఆలంపుఁ వెలుఁగు వి.

(ఆలంపుగోల కిది పాఠాంతరము) (ఆలము + ఎలుగు)

యుద్ధమునందు వీరులుచేయు కలకలము, ఆఱుపు, బొబ్బరింత.

సీ. హారుల నాల్గిటఁ జంపి యాలంపు వెలుఁగుతో, నొగలు మూఁడ
మ్ముల నుగ్గుసేసి.   విరా. 5-150

ఆలంపుఁగేలి వి.

(ఇది అకాడమి సం.ము పాఠము) (ఆలము + కేలి)

యుద్ధక్రీడ, యుద్ధమునందు వీరులొండొరులు చేసికొను పరిహాస వాక్య
ము లు

సీ. హారుల నాల్గిటఁ జంపి యాలంపుఁగేలితో నొగలు మూఁడమ్ముల
నుగ్గుసేసి.   విరా. 5-150

ఆలంబనము సం. వి. అ. న.

1. ఆశ్రయముగాఁ గొనుట, ఆధారముగాఁ గొనుట

క. శ్రీత్త్వశివాత్మాలంబన తత్త్వశ్లేషాత్త.   విరా. 3-1

2 ఊఁత, ప్రాపు, ఆధారము, ఆశ్రయము.

వ. ...అయ్యారణేయుండు నియ్యత్యధిక మారుతం బెక్కుడిది యని.

యడిగిన నఖిల భూతవేదియగు వేదవ్యాసుఁడు దేవయానంబున
విష్ణుఁడును బితృయానంబున భానుండును నూర్ధ్వాధోగమన
పర్యాయ రూపంబునం బ్రవర్తిల్లుదు రది పవనాలంబన కృతంబై
చెల్లు. శాంతి. 6-307; శాంతి. 4-447; శాంతి. 6-77

ఆలంబనీయము సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయింపఁదగినది.

క. శీలంబు మైత్రి కరుణ య,లోలుప భావము తితిక్ష లోనగు
మునిలో,కాలంబనీయ సద్గుణ,జాలంబు దమంబు రూప సంపద
యధిపా. శాంతి. 3-408

ఆలంబము సం. వి. అ. పుం.

ఆధారము, ప్రాపు.

క. శ్రీగిరిజా సమవాయ మ,హాగురుతర శుభగ సంపదాలంబ సదా,
యోగిజనక్షేమ సమీ,హాగర్భిత దివ్యచిత్త. కల్యా. 1-1

ఆలంబి సం. విణ. (న్. నీ. న్.)

1. పట్టుకొనునది, గ్రహించునది.

తే. చిత్తమున గాఢరాగంబుచేతఁ జూపు, తెలుఁగుదోఁప గెంపారెడు
తీఁగబోఁడి,మృదులపాణిఁ గుమారుండు మెలపుమై గ్ర,హించెఁ
బల్లవాలంబి మత్తేభలీల. విరా. 5-400

2. ఆశ్రయించినది.

క. మేలర్థింపను గీడును, జాలింబడి తొలఁగఁ ద్రోవ సరిఁ దూష్ణీం
భా,వాలంబి మనస్కుఁడనై, యాలంబుగఁజేసి నడతు నయ్యెరు
తెఱుఁగున్. శాంతి. 4-58

ఆలంబించు సం. స. క్రి.

అనుభవించు.

క. మును మే మాలంబించిన, వెనుకఁగదా నీకు ననుభవింప వశం బో,
మనసా నీ వెంగిలి కాఁదను మా యవ్విషయ మెక్కు డయ్యెడు
మనలోన్. అశ్వ. 2-36

ఆలంబ్యమానము సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయమగుచున్నట్టిది.

క. ...లక్ష్మీరమణత్వ శివాప్రియతా, సమవాయాలంబ్యమాన సౌం
దర్యనిధీ. కర్ణ. 1-821

ఆలంభము సం. వి. అ. పుం.

చంపుట, యజ్ఞమునందు పశువును విశసించుట.

వ. ...సర్వ పశుప్రశపణంబు లాచరించి ఋత్విగ్గనంబు లశ్వాలంభ సమ
యంబున యాజ్ఞసేని సన్నిహితం జేసి. అశ్వ. 4-184

ఆలకించు సం. స. క్రి.

విను.

వ. అట్లు ధర్మనందనుం డేతెంచు కలకలం బాలకించి. శల్య. 2-43

ఆలకూయు దే. వి.

ఆవుల యఱపు, ఆవుల యార్తధ్వని.

ఆ. అకట యాఁదుకూయి నాలకూయును లాఁతి,వారికైన నరయ
వలయు ననిన, వన్నుఁ గీచకుండు దన్నంగ నెట్టులు, సూడనేర్చె
ధర్మసూనుఁ డపుడు. విరా. 2-177

ఆలక్ష్యమాణము సం. విణ. (అ. ఆ. అ.)

చూడఁబడుచున్నది.

వ. తొల్లి వార్ష్ణేయుండు తెచ్చిన రథంబునందు నిజహయంబుల వాలక్ష్య
మాణ శుభలక్షణంబులు మనోవాయు వేగంబులు నైన వానిం
బుచ్చుకొని. అర. 2-166

ఆలనేయి దే. వి.

ఆవుల పాలనుండి తీసిన నేయి.

తే. ఆలనేయి ముఖ్యము మహిషాది మేష, జనిత ఘృతములుఁ దైలంబు
మనుజనాథ, మధ్యమములగు మేదోస్థి మాంసరసము, లరయ
నింద్యములో దీపసమర్పణమున. అను. 4-22

ఆలపనము సం. వి. అ. న.

ఆలాపము, సంభాషణము.

చ. అతఁడు మందహాస సహితాలపనంబును సత్యభాషణ వ్రతమును ...గల్గి శాంతి 2-263

ఆలపుటాలము వి. (ఆలము + ఆలము)

యుద్ధమునందు ఉపేక్ష- యుద్ధమును త్రోసిపుచ్చుట, యుద్ధమునందు అనాదరము.

సీ. ద్వారకా నగరంబు చేరువ ఘోటక మరుగంగఁ బ్రీతులై యదు కుమారు, లాలవుటాలంబు నమువున నయ్యింద్రనందనుఁ గని పూజ నం బొసర్చి. అశ్వ. 4-114

ఆలమంద దే. వి

ఆవుల సమూహము.

ఆ. ...అతఁ డాలమందలు, పరపురైన యెడల కరిగి యరిగి. అను. 1-254

ఆలము[1] వై. వి. (సం. హారః = యుద్ధము)

యుద్ధము.

క. వాలమ్ముల దాఁక ధరన్, వ్రాలు భటులఁజూచి యెడలు వడఁ కఁగ మేనున్, దూలఁగఁ దముఁ దాఁకకయును, వాలము సాలించి కొంద ఱవలఁ జనంగన్. విరా. 5-62

తే. పెచ్చుపెరిగి, యాలమెడసేసి యనిలజ వ్రేలె దిట్లు. కల్య. 2-245

ఆలము2 దే. విశ.

1. అలక్ష్యము, ఉపేక్షితము, అనాదృతము.

క. మే లర్థింపను గీడును, జాలిఁబడి తొలఁగఁ ద్రోవ నరిఁ దూష్ఠిం శా,వాలంబ మనస్కుఁడనై, యాలంబుగఁజేసి నడతు నయ్యరు తెఱఁగున్. శాంతి. 4-68

ఉ. ఆలము సేసి నా తగుల మాఱడి పుచ్చగనేల బేల న,న్నేలి యనంత భోగముల నిచ్చమెయిన్ విహరింపు విరా. 2-258

ఉ. ...అయసత్యసం,వాదిని పూన్కి పాండుసుతవల్లభ యాలముసేసి యిట్లనున్. విరా. 2-160

వ. అని పలికి వాని యాలాపంబు నాలంబువేసి యభిమన్యుండు
వెలుచం దఱిమిన. ద్రోణ. 2-16

శ్లో. తతోఽభిమన్యుస్తామ్ వాచమ్ కదర్థీకృత్య సారథేః
సం. భా. ద్రోణ 36-8

వి.

ఉపేక్ష.

సీ. యదుకుమారు.లాలంపు టాలంబు ననుపున నయ్యింద్ర నందనుం
గని పూజనం బొనర్చ అశ్వ. 4-114

ఆలయము సం. వి. అ. పుం.

1. ఇల్లు

తే. ఒక్క నాఁడు, సృంజయునిఁగాంచి యతఁడు విశిష్టభక్తి, నర్చనము
సేసినను భవదాలయమువ, ననఘ వసియింతుమే కొన్ని దినము
లనిరి. శాంతి. 1-286

2. నిలయము, మందిరము.

ఉ. మాలని రాకచూచి భయమర్దితమైన మనంబుతోడ న,శ్కాలము
నందు నీకుఁ జనఁగావయున్ వెస బ్రామనిపైకి వా, యాలయముం
బొరన్ సమయ మప్పుడ నాకుసుగాన యత్తటి,న్మె లొనరింతు
నమ్ము మిది నిక్కము గర్జము నే నెఱుంగనే శాంతి. 3-215

ఆలరి దే. విణ.

అవివేకి, కొంటె.

ఉ. ...ఒక్క తన్, బాలికఁ దొల్లి యేవురకు భామినిగా సృజియించి
యున్న య,య్యాలరి బ్రహ్మచెయ్ది పరమార్థముగా కది యేల
యొండగున్. ఆది 7-211

ఆలవట్టము వై. వి. (సం. ఆలావర్తమ్. ప్రా. ఆలావట్టం. త..
ఆలవట్టం)

వస్త్రముతోఁ జేయఁబడిన గుండ్రని విసనకఱ్ఱ (ఇది రాజాద్యుపచారము
నకై వినియోగపడును.)

గీ. కనక బహురత్నమయ పీఠమున మృగాక్షు, లాలవట్టంబులిడఁ
దెలువమరునట్టి కౌరవేంద్రుండు వెనుసేలఁ గంకపక్షు, పవన
హతుఁడయ్యెఁ జూచితె పద్మనాభ. స్త్రీ. 2-38

వ. భీమసేనార్జునులు ధవళచామరంబు లిడిరి యుయుత్సుం డుత్తమ
చ్ఛత్రంబు పట్టె వృద్ధలగు కౌరవస్త్రీ లాలవట్టంబులు వట్టిరి,
ధౌమ్యుండు క్రియాకలాపంబు నడపె నట్లు పొద నేర్చి దేవవ్రతుని
దేహంబు క్రౌతాగ్ని కాహుతిసేసి అను. 5-478

ఆలవాలము సం. వి. అ. న.

కుదురు, పాదు.

ఉ. ...నిత్య లక్ష్మీలతికాలవాలమగు జీవనమంతయు నీమొగంబకాఁ,
జాలనసేయు మిప్పురము భామినులెల్లను నిన్నుఁ గొల్వఁగన్-
విరా. 2-258

సీ. ...అది ధర్మబుద్ధికి నాలవాలం బగు. శాంతి. 5-865

ఆలస్యము సం. వి. అ. న.

1. సోమరితనము, కార్యనిర్వహణమునందు చురుకుదనము లేకుండుట.

వ ఇట్లుత్తమంబైన విప్రుం డుత్తమమంత్రోపాశ్రితంబులగు విహిత
కర్మంబులు నడవుట రత్నకాంచన సాంగత్యంబునుం బోలె సంస్తు
త్యంబై యుండు నాలస్యంబునఁ గ్రోధంబున శోకంబునఁ దదనుష్ఠా
నంబు విడుచుట పాతకంబు. శాంతి. 1-72

క, తాలిమి లేని జనంబులు, మేలెఱుఁగక యట్టివాని మీఁదను జాడ్యం
బాలస్యం బిదియని దోషాలోచన మాచరింతు రది మతియగునే.
శాంతి. 5-268

2. జాగు, విలంబము.

క. అరయఁగ నయ్యేడు తెఱఁగుల, నరయుట కార్యంబు వారి నాల
స్యము లే, కరయునది పెక్కుభంగుల, నరసినఁ దోచెదరు గాక
యది యట్లుండెన్. విరా 3-105

3. ఏమఱుపాటు, జాగరూకత లేమి.

వ. విచ్చిపోయె సమస్త దేశంబులుం గలయం గ్రుమ్మరి కొండొక

యు నుపేక్ష లేక పరుపు తోడిదకా పరికించుచు బయటను నాల స్యంబు దక్కి యోలంబునట్లు శోధించుచు.

విరా 2-87; శాంతి. 3-80

4 నిర్లక్ష్యము:- ఇతరుల వలన భయములేమి, నితరులను తిరస్కార పూర్వకముగా నాత్మనిర్ణయమును ప్రకటించుట

వ. అని మెత్తన యియ్యకొని గర్జించి గజాలస్యంబున నంగణంబుసొచ్చి

విరా. 2-14

5. అజ్ఞానము.

వ. అని యడిగిన నతం డేను మధ్యదేశీయుండ గౌతముండ నొక్క మహనీయ చరిత్రుని పుత్త్రుండ నాలస్యంబున వేదాధ్యయనాది విప్రకర్మ విరహితుండనయి కామలోలత్వంబున బోయిత యిల్లాలుగా బోయలం గలసియుండి.

శాంతి. 8-480

6. ఆలసత, మాంద్యము, మత్తు.

వ. ...అద్వైత్యునకు నావులించునట్టి యాలస్యం బావహించిన.

తే. అసురవాథుండు నలసత యడర నీల్గి, యావులించిన నత్తఱి నమర విభుఁడు, దనశరీరంబు సంకుచితంబు సేసి, కడుజవంబునఁ గుప్పించి వెడలనుటికె.

ఉద్యో. 3-124, 125

ఆలాతకము సం. వి. అ. న.

కొఱకచ్చు, కొఱవి, ఆలాతము.

సీ. ...తోమర ముద్గరాలాతక ముసల శూల, శర శతఘ్నిముఖ సాధనోపేతమై-

అర. 7-57

ఆలాతము సం. వి. అ. న.

కొఱవి, కొఱకచ్చు, ఆలాతకము.

వ. ఇట్లు గవిసినం బ్రాకార రక్షకులైన రాక్షసవీరులు వారలం జేరనీక శిలా శూల పరశు తోమ రాలాత ప్రముఖంబులు ప్రయోగించినం.

అర- 7-70

ఆలాపము సం. వి. అ. పుం.

1. మాట.

క. అనుటయు మోఱకు చందం,బున మో మడ్డము గదల్చి భూవిభుఁడు సభా,జనులు విన ననిలసుతుఁ డి,ట్లనియెం బ్రస్ఫుట నిరర్గళాలాపములన్. విరా. 1-221

2. వచనము.

వ. ...ఏమేని నెపంబున నొండొరులమేలు కాన్పు రమణ రమణీ జనంబుల నర్మాలాపంబులన్ బెరయు దరహాసంబుల కాంతిఁ దెలుపెక్కునట్లు వెలరారు దీపంబులును. విరా. 2-240

క. పరమ సుఖము ధృష్ణయుడుగు, టరయఁగ నిట్లగుట పింగళాలాపములం బరిబోధితమగు. శాంతి. 4-15

3. సంభాషణము.

వ. అని పలికి వాని యాలాపంలు వాలాపంబు సేసి యభిమన్యుండు. ద్రోణ 2-16

4. పలుకుట.

క. కోపంబు లేమి సత్యా,లాపము నిజదార పరవిలాసము శుచితా, గోపన మద్రోహం బవ,నీపాలక సర్వవర్ణ నియత గుణంబుల్. శాంతి. 2-221

ఆలి[1] సం. ఇ. ఈ. స్త్రీ. (ఆళి)

పంక్తి, వరుస, శ్రేణి, సమూహము.

మ, ...పౌరాలి దీవన లిచ్చెం... విరా. 4-68

క. ...మధుశ్రీ లాలితాస్పద వా,క్యాలీకలనమున నాకు నానతియీవే. అను. 4-424

ఆలి$_2$ దే. వి.

1. పరిహాసము, గేలి. చూ. ఆలిగొన.

2. హీనము, నీచము. చూ. ఆలితనము.

ఆలింగనము సం. వి. అ. న.

ఉపగూహనము, కౌఁగిలింత.

ఆ. ప్రీతి నలుమడింప భీముని఼ గవల నాలింగనము సేసి. విరా. 5-341

వ. అమ్మునివరుండు దనయుని గాఢాలింగనంబును మూర్ధాఘ్రాణం బునుం జేసి. శాంతి. 5-287

ఆలింగితము సం. విణ. (అ. ఆ. అ.)

కౌఁగిలింపఁబడినది, స్పృశింపఁబడినది, తాఁకఁబడినది.

వ. సర్వాలింగాలింగితమహీతలంబగు నమస్కారంబుచేసిన నజ్జగన్నాథుండు. విరా. 1-22; అర. 1-328

ఆలింగితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కౌఁగిలింపఁబడినవాఁడు.

వ. ఇవ్విధంబున నాలింగితుండయి భూమింజయుండు. విరా. 5-272

ఆలించు దే. స. క్రి.

1. ఆలకించు (విను)

ఆ. అనదనైతి నిచట నాలికుయ్యాలింపుఁడు. విరా. 3-19

వ. ...అట్లయ్యిరువురు వివాహంబుసేయుట యాలించి.

కర్ణ. 2-115; భీష్మ. 3-228; శాంతి. 3-330

(ఆలించి విను) శ్రద్ధతో విను.

తే. ...నల్రజ, ఘోరనాదంబు నీకోర్వఁగొలఁది యగునొ కాదొ నీవ యెఱుంగుదు మేదినీశ,యనుటయును నృపుఁ డాలించి విని భయమున. అశ్వ. 1-90

2 స్మరించు, మనసునకుఁ దెచ్చికొను.

ఆ. ఇంకనైన నన్ను నేల యాలింపవు, నాకు శరణమగుము నాథ. అర. 2-37

శ్లో. కథం భవిష్యసి పునర్మామనుస్మృత్య నైషధ,
కథం భవాన్ జగామాద్యమాముత్సృజ్య వనే ప్రభో.
సం. భా. అర. 63-24 శ్లో.

ఆలికుయ్యి దే. వి.

భార్యమొర.

ఆ. అనదనైతి నిచట నాలికుయ్యాలింపుఁ డకట. విరా. 3-19

ఆలిగొను దే. స. క్రి.

పరిహసించు, గేలిసేయు, తక్కువ పఱచు,

గీ. అకట సైరంధ్రి నన్ను నిట్లాలి గొనఁగ,నేల చక్కఁగఁ గనువిచ్చి
యేను జేడిఁ, జూడ రోయుదు రణమున సూతకృత్యభరము
దాల్చుట కెమ్మెయిఁ బనుచువాఁడ. విరా. 4-18

ఆలితనము దే. వి.

హీనత్వము, నైచ్యము.

ఉ. .....పాటిగఁబట్టుము వాదుమాట లి,య్యాలితనంబు వాపెదఁ
బ్రియం బొనరించెద నీకుఁ దంద్రికిన్. కల్యా. 2-85

ఆలిప్తము సం. విణ. (అ. ఆ. అ.) పూయఁబడినది చూ. ఆలిప్తి

ఆలిప్తి సం. వి. ఇ. స్త్రీ.

పూయఁబడుట, పూఁత.

తే. సారచందన హృద్యకస్తూరికాది, లేపనాలిప్తి నుండెడి భూప
పర్య,లకట శోణిత పంక దిగ్ధాంగులగుటఁ, గనుట కోర్వరా
దయ్యెడుఁ గమలనాభ. స్త్రీ. 2–16 (ఆలిప్తము-అని పాఠాం)

ఆలీఢము సం. విణ. (అ. ఆ. అ.)

గ్రసింపఁబడినది, ఆక్రమింపఁబడినది.

తే. వేఁగు పెద్దెననోడ వారిధిఁ దరింప, లేని భంగి మనోభవాలీఢ
వృత్తి, యగుచు నుండు జీవుండు భవాబ్ధి యుత్తరింపలేఁ డిది
నిజము గరిష్ఠచరిత. శాంతి. 5-584

ఆలీఢుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

గ్రసింపఁబడినవాఁడు, ఆక్రమింపఁబడినవాఁడు.

క. విను మలసుండును గర్వియు, ననర్థభాషియును మత్సరాలీఢుఁడుఁ
గ్రోధనుఁడును గావలవదు శక్త్యనురూపతఁ జేయవలయు నాతి
థ్యంబున్. శాంతి. 5-464

ఆలీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అంటియున్నవాఁడు, సంగతుఁడు.

క. శాలగతి గనుట శాంతికి, మూలంబై యంతరంగమున కాత్మమ యు,త్యాలంబనంబు నిచ్చుఁ ద,నాలీనుండైన పురుషుఁ డక్షోభ్యుఁ డగున్. శాంతి. 4-447

ఆలు దే. వి. స్త్రీ. (బ. ఆండ్రు. ఆండ్రురు)

భార్య.

క. ఆలును బిడ్డలు బంధులు, శైలిఁ జరించుచుమ గృహస్థుఁడు ద త్తల్లోలత్వరహిత చిత్తత, మేలుగ నలవఱుపవలయు మీఁద దెఱిఁగి నృపా. శాంతి. 1-327

సీ. ...చతురులు నా నెందును నుతికి నెక్కె -తే- యున్నగంధర్వు లేవురు నన్ను నిట్టు, లోకఁడు వఱుపంగ నూరక యునికి సూడ నచ్చెరువుగాదె యెవ్వరి యాండ్రు రింకఁ, బరిభవంబునఁ బొందక బ్రదుకువారు. విరా 2-160

సీ. నాలుగు జాతుల నాతులు విప్రున కాండ్రుగాఁ గై కొనఁదగు. అను. 2-27

వ. జూదరి యాలికి గఱువతనం బెక్కడి యది. విరా. 2-153

క. వెడపనికి నాలిఁ బంపం గొడుకుఁ బనిచి వచ్చినాడ. శాంతి. 5-281

ఆలుబిడ్డ దే. వి. (ఆలు+బిడ్డలు) (ఆలు+బిడ్డ)

భార్యాపుత్రులు.

ఆ. ఆలుబిడ్డ లేని యట్టి బ్రతిమ్మరియగు, కొయ్యగాక కుదుటఁ గూడు వెట్టి, కుడుచువార లిట్టి క్రొవ్విదంబులు సేయఁ,జొచ్చు టచ్చ గించి చూతురయ్య. ఉద్యో 2-9

ఆ బలము నీవ నాకు భక్తుండ నీయెడ. నాలుబిడ్డ లేని యట్టివాఁడ. అను. 5-463

తే. ఆలుబిడ్డనక యతిథి, పూజనం బిట్లు నడపిన పుణ్యమునకు. అశ్వ. 4-144

ఆలుబిడ్డలు దే. వి. బహు. (ఆలు+బిడ్డలు)

భార్యాపుత్రులు.

ఆ. ఆలుబిడ్డ లొంటులై లేమిఁ గుందుచుఁ, దెవులుచేతఁ బడుచు

నవయ జనులు, మున్ను క్రోధలోభముల నాస్తికతఁ బర,పీడనంబు
సేసి పేర్చినవారు, అను. 5-98

ఆలేపనము సం. వి. అ. న.

మైపూఁత.

తే మాల్యములును ధూప,ణములు నాలేపనములు వస్త్రములు వింత,
చెన్ను సేయఁ జేష్టలు విలసిల్లుచుండ. మౌస. 29

ఆలో అవ్య. ద్రు.

అంతలోపల, అది జరుగులోపల.

క. ఆలో ధర్మజు సారథిఁ గూలఁగఁ గృపుఁ డేయ. శల్య. 1-261

క. ...మద్రసుతుఁ డాలోఁ దెలిసి లేచి శోభిల్లెఁ గడున్.
ద్రోణ. 1-190

ఆలోకదానము సం. వి. అ. న.

దీపదానము, దేవుని సన్నిధియందు దీపారాధనము (దీపము వెలిగించుట)
చేయుట.

క ఆలోకదాన మన భూ,పాల పరఁగు దీప మీగి. అను. 4-18

ఆలోకనము సం. వి. అ. న.

1. చూచుట, దర్శనము.

వ. ...ఒక్కనాఁడు యయాతి యశోకవనికాలోకన తత్పరుండై.
ఆది. 3-178

క. ...నా కొసఁ,గు తదీయాలోకనంబగు తెలుంగు కృపన్.
శాంతి. 6-352

2. చూపు, దృష్టి.

క శ్రీమదపాంగాలోకనధామ. విరా. 2-1

3. నేత్రము, కన్ను.

వ ...కృష్ణుండు ధనంజయుం దనచేరువ నునిచికొని చిరకాల దర్శ
నోల్లాసితంబులైన యాలోకనంబుల నతని యాకారం బత్యాదరం
బున నభినందించుచు. అర. 4-153

ఆలోకనీయము సం. విణ. (అ. ఆ. అ.)

చూడఁదగినది.

వ. ...తత్ప్రకారంబునం గరదీపికాలోకం బాలోకనీయం బయ్యె.
ద్రోణ. 5-144

ఆలోకము సం. వి. అ. పుం.

1. చూపు, దృష్టి.

మాలిని- పదన్మజాదిత్య సత్ప్రపుణ చతుర దయావిస్ఫారితాలోక.
విరా. 4-277

2. దీపము.

క. ఆలోకదాన మన భూపాల పరఁగు దీప మీగి. అను. 4-18

3. కాంతి.

వ. ...తత్ప్రకారంబునం గరదీపికాలోకం బాలోకనీయం బయ్యె.
ద్రోణ. 5-144

ఆలోకించు సం. స. క్రి.

1. వీక్షించు, చూచు.

వ. కొమ్మనామాత్యు నాననం బాలోకించి తదనుమతి వడసి.
విరా. 1-10; శాంతి. 3-427

2. ఆలోచించు, విమర్శించు.

క. ఈ లోకము నిస్సారం, బాలోకింపఁగ ననఁటియట్లుల. స్త్రీ. 1-82

క. ఏకాంత జనంబులు సుశ్లోకుండగు హరిమనంబులో నుండుదు
రాలోకింప వారి కతనికి, నేకత్వము గలదు తెల్లమిది వేదములన్.
శాంతి. 6-509; అను. 4-368

ఆలోకితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చూడఁబడినవాఁడు.

క. నాకుఁ గల సొమ్ము లెల్లను, నీకిచ్చెద ననుఁ బ్రసాదనిరత కటాక్షా,
లోకితుఁ జేయు మనుఁడు నతఁడి కాలులు మానుమనుచు నేగెం
బెలుచన్. కర్ణ. 2-98

ఆలోచనము సం. వి. అ. న.

1. ఆలోచించుట, యోజించుట.

క. అని యూఱడించిన నరుఁ డొ, డ్కొని ధర్మసుతమాఱు నొద్దకుం బ్రియ మెసఁగం, జనుదెంచెం గార్యాలో, చనమును దగఁ జేయు బుద్ధి. శౌరి గడంకన్. ఉద్యో. 1-90

2. విచారణము, చర్చ.

క. తాలిమిలేని జనంబులు, మేలెఱుఁగక యట్టివాని మీఁదను జాడ్యం, బాలస్యం బిదియని దో, షాలోచన మాచరింతు రది మతి యగునే. శాంతి. 5-263

ఆలోడించు సం. స. క్రి.

చక్కగా విమర్శించు, చర్చించు.

అ. సర్వశాస్త్ర వాక్యసమితి నాలోడించి. అను. 4-368

(సూ. ని. ఇచ్చిన పాఠము. దీని స్థానమున ఆలోకించి అని ఆనంద అకాడమి సం.ము. ప్రతుల పాఠము. తి.వ.ప్ర.లో. ఈపదము కానరాదు)

ఆలోన దే. అ. ద్రు. (ఆలోనన్ + అ—ఆలోనన)

ఆలో, అంతలో, అంతలోపల, అది జరుగులోపల, త్రుటి కాలములో.

వ. ఆలోన సైంధవుండు సంభ్రమంబున. ద్రోణ. 1-170

వ. వధియించు సాధనం బన్వేషించు నాలోన వంచించి. శల్య. 2-170

క. ఆలోనం గురుధరణీపాలుఁడు. శల్య. 2-275

సీ. అరదంబుపై ప్రాలి యాలోనఁ దెలిసి. విరా. 3-170

వ. ...అతని కాలోన నచటి కేఁగుదేర సమకూరిన విధంబున. శల్య. 2-144

వ. ఇవ్విధంబున నేనుంగు పీనుంగైన వికర్ణుండు వెలుచ అచి పటువి వివింశతి రథంబెక్కి వాలోనన యట్టి నారాచంబున శారాజు నురంబు నోనాట నేసిన. విరా. 5-196

ఆలోలత్ సం. శత్ర.

ఆసక్తి గొలుపుచున్న.

శా. ...కర్ణాఖ్యున్ జగత్కర్ణ పూర్ణాలోలద్గుణుఁ జూచి చూపఱు
ప్రఘూతాశ్చర్యులై రచ్చటన్. ఆది. 6-30

ఆలోలత సం. వి. ఆ. స్త్రీ.

వ్యామోహత.

క బాలత్వంబున నవివేకాలోలత రుచియు నరుచి యైనదియు.
స్త్రీ. 1-39

ఆలోలము సం. విశ. (అ. ఆ. అ.)

కదలునది. చలించునది.

సీ. ఆలోల పవన వాచాలితకల్లోల, రసిత మృదూక్తులు నెసఁగుచుండ.
అర. 3-83

సీ గాలి నవ్విట సమాలోల మగుడు. అశ్వ. 3-105

ఆవ దే. వి.

ఆవగింజ. చూ. ఆవంత

ఆవంత దే. వి.

ఆవగింజంత, మిక్కిలి కొంచెము.

క. నీ వింత యలుగ నేటికి, నా వంతయుఁ బౌరజన మనఃఖేదము నొ,
క్కావంత ద్రిక్కకుండఁ గ,లావంతులు మత్పతులు గలరు పగ
దీర్పన్. విరా. 2-161

ఆ. ...మనముల నావంత, శంక లేదు సంతసంబు ఘనము.
సౌప్తి. 1-52

ఉ. ...మనంబులో నా, వంతయు శంకలేక. కర్ణ. 3-288

ఆవము దే. వి.

కాల్చుటకై పేర్చినకుండలు ఇటికలు మొదలగు వాని దొంతర

సీ. ...కడవకు...తే. ఎత్తియొకచోట డించిన నెడలుటయును, నెండి
యవియుటయును నావమిడినఁ బగిలి, పోవుటయు వాడు జనులచేఁ
బొలియుటయును, గలుగు గతి మేని కెట్లును గలుగుఁజేటు.
స్త్రీ. 1-34

ఆవరణము సం. వి. అ. న.

ఆచ్ఛాదనము, కప్పు, కవచము.

ఉ. ...కృపాణచ,ర్మావరణాది భాసిత మహోభుజ విక్రములైన వార
లన్. సభా. 2-278

చ. స్ఫురదరుణాంశు రాగరుచిఁ బొంపిరివోయి నిరస్త నీరదా,వర
ణము లై దళత్కమల వైభవ జృంభణ ముల్లసిల్ల...వెలిగె వాసర
ముఖంబులు శారదవేళఁ బాడఁగన్. అర. 4-158

అవరించు సం. స. క్రి.

క్రమ్ము, కప్పు.

వ. నాకుంగా లోకంబులం గరుణాలోకంబున నావరింపు మనిన.
ద్రోణ. 2-168

ఇది సం.ము పాఠము. ఆనందవాణి పాఠము అదరించు. సం.ము 'అవ
రించు' అనుదానికిఁ బాఠాంతరమేమియు నీయలేదు. 'అవరించు' కన్న
'అదరించు' పాఠమే యర్థస్ఫూర్తి గలదిగఁ గన్పించుచున్నది.

"శ్లో. ప్రసీద భగవన్ సర్వం రోషేనస్యాద్వరోమమ" ద్రోణ. 58-10

చూ. అదరించు, 8వ అర్థము. (అవరించు పద మీ యొక్క తావుననే
కన్పించుచున్నది)

అవర్జితము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఆకర్షింపఁబడినది.

ఉ. అర్జునుఁ డప్పు భీష్ముఁగని యగ్గలికన్ గుణరావసంగమ,స్ఫూర్జిత
దేవతత్తరవ శోభితుఁడై రణకేళి కౌతుకా,వర్జిత చిత్తవృత్తి నని
వార్య పరాక్రమలీలఁ దాఁక న,తూర్వర్జిత రౌద్రమయ్యె బహు
శోగ్ర మహాస్త్రగతాగతంబులన్. భీష్మ. 1-250

2. వంపఁబడినది, వశము సేసికొనఁబడినది.

ఉ. ...విక్రమా,వర్జితవైరి భీముఁడును వారికిఁ దోడుగ నేగుటెల్లో కో
ద్రోణ. 4-129

అవర్తనము సం. వి. అ. న.

1. ఆవృత్తి, జనన మరణ రూపమైన తిరుగుట.

క. పునరావర్తన రహితుం, డనఘా పరమాత్మునెందినట్టి పురుషుఁడు:
శాంతి. 5-619

2. సుడి తిరుగుట, మరలుట.

క. అంగములు హోమకాలంబున నానావిధాత వర్ణములతోడ శిఖల్,
మను తేశ్వర నామావర్తన మొందఁగ నుగ్రగంధ రౌద్రంబు లగున్
మాన. 1-20.

ఆవర్తము సం. వి. అ. పుం.

1. నీటి సుడి

వ. ... రక్తాంబు తురగావర్తిక కరి గిరి కలితంబైన సమరాంగణ
సాగరంబు. ద్రోణ. 1-280.

వ. ... తృష్ణావర్తంబును నానా ప్రీతి రత్నంబును సత్యతీర్థంబును
నగు సంసార సాగరంబు. శాంతి. 5-618; సభా. 2-175.

2. మరలినది, కొనగలది.

ఆ పరిగృహీతులైన బ్రాహ్మణుల్ పంక్తిపావనపరిష్కులగుట వారి
కిడిన, దర్భ విస్తరములు దక్షిణావర్తంబులగుటఁ గ్రియలు దిల
సమగ్రలగుట. అను. 3-182.

3. తిరిగినది, చుట్టినది.

ఉ. ప్రదక్షిణావర్త శిఖాగ్రహస్తముల వహ్ని. ఆది 2-228.

ఆవర్తి సం. విణ. (న్. నీ. న్.)

చుట్టు తిరుగునది,

క. ఈ జన్న మొనర్చియకా, దే జగదావర్తికీర్తి దీపితులైయ, వ్యాజ
సురలోక సుఖముల, బ్రాఁజిల్లిరి రఘు యయాతి భరతాది నృపుల్
ఆర. 6-89.

ఆవర్తించు సం. స. క్రి.

త్రిప్పు, మరలుచు.

క. నీ వడిగి పనుం ప్రాణముఁ, గావఁగ మాయంద బోధకంబగు
ద్రవ్యం, బావర్తింపఁగఁ జేయుట, గావించును నీకుఁ దెలివుఁ గని
కొను మిదియాన్. అశ్వ. 2-37.

ఆవర్తితము సం. విణ. (అ. ఆ. అ.)

ఆవృత్తి నొందినది.

క. వితత ప్రదక్షిణావ, ర్తిత దీప్త శిఖానలమున ధృతి వేల్చెఁ బురో,
హితుఁడగు ధౌమ్యుఁడు బుధస, మ్మతుఁడు వివాహ ప్రయుక్త
మంత్రాహుతులన్. ఆది. 7-288

అవలఱచినట్లఱచు దే. జాతి.

ఆవు అఱచిన విధముగా నఱచు, పెద్ద పెట్టున ఏడ్చు.

ఉ. బాధిత శత్రువర్గులగు పాండుకుమారుల దుఃఖవార్త...విని దుఃఖ
తాత్ముఁడై, యాధృతరాష్ట్రుఁ డావలఱచిన ట్లఱచెన్ వివిధ ప్రలా
పుఁడై. ఆది. 6-168

అవల దే. ప్రా. అనొ. (అ+వలను)

అవ్వల, అవల, అవుల.

1. దేశ కాలములయందు అనంతరము, అవతల.

(దేశమునకు) సీ. హిమాచలంబును నావల హేమకూటంబును నట
నిషధంబు నొప్పు. భీష్మ. 1-21

సీ. రౌరవంబనఁగ ధరాస్థలి క్రింద మహారౌరవంబన నవుల దాని
కావల విను కంటకావనంబునుంశు. అను. 5-170; అర. 6-368

(కాలమునకు) ఉ. ఆవల వచ్చునాపదల కన్నిటికోర్చి లతాంగిఁగూర్చి
కాకిపెడమాటలన్ మరలఁ దెన్ని విధంబులఁ జూపి చెప్పినన్.
విరా. 2-78

చ. అకట నిశాంతలోభమున నావలఁ బాటిలు కీడు గానఁజాలక.
భీష్మ. 1-186

2. ఆ వైపు.

క. చావును నోవును మనయో,ధావలికిన్ గెలుపు నుబ్బు నావలికిని
స్కీచే వినియెదఁ దుదినెట్టులు, శ్రీవిభవము పాండవులకుఁ జేపడున
ఁ దే. భీష్మ. 2-199

విణ.

అవలిది. అన్యము, ఇతరము.

క. విను నూతి కప్పు విధమున, నను నీవ యెఱుంగు దెఱుఁగ నేరవు
గర్వం, బున నావలికొలఁది రణం, బున నొకమరి పట్టుపడక

పోనేర్చెదవే. ఉద్యో. 4-196

ఆవలి(ళి) సం. వి. ఇ. ఈ. స్త్రీ.

సమూహము, గుంపు.

ఉ. కావున భారతామృతము కర్ణపుటంబుల నారఁ గ్రోలి యాం

ధ్రావలి మోదముం బొరయునట్లుగ. విరా. 1-30

ఉ. చిత్తము ఉల్లసిల్ల నల సింహకిశోరము ళొక్కమై మదోన్మత్త

గజావళిం బొదువు మాడ్కి. ఉద్యో. 2-140

సీ. కుల పర్వతావళి కులిశ భయంబున బెదరి వాపోవున బ్లెదురు

సెంగె. విరా 4-116

తే. ...కమల, ముఖుల తాలవృంతానిలముల సుఖించు, ప్రభువె

కంక గృధ్రావలీపక్షవాయు. వడర నిలఁబడి యున్నవాఁ డకట

టకట. అశ్వ. 3-161

ఆవశ్యకము సం. విణ. (అ. ఆ. అ.)

అవసరమైనది, ముఖ్యమైనది. తప్పనిది

సీ. ... వసుధ యిత్తఱి వసుహీనయై యున్నది, దానఁజేసి భూదేవ

నిహిత ధనాదాన మావశ్యకంబయ్యె అశ్వ. 3-187

ఆవసథము సం. వి. అ. పుం.

వాసస్థానము. ఉనికిపట్టు, ఇల్లు

చ. ...కుక్కలకు నావసథంబు ప్రవిష్టపంబునం, గలుగునె...

మహా. 54

మత్తకోకిలము : దేవతాయతనంబులున్ జగతీసురావసథంబులుం,

బావనాశ్రమ భూములుం జెడి పాడగున్. అర. 4-305

ఆవహము సం. విణ. (అ. ఆ. అ.)

1. కలిగించునది.

వ. మహాభారతంబు సమస్త దురితాపహంబును నఖిమత శుభావహంబు

నుం గావున. విరా. 1-48

క. నీ కూరిమి పౌ,భాగ్యావహ మఖిల జగములకు.

ద్రోణ 5-21; శాంతి. 1-63

వి. అ. పుం.

2. కలది.

క. ...వీ,రావహునిఁ గర్ణు నోర్వంగా వచ్చినఁగాదె నాకుఁ గడుఁ బ్రీతి యగున్. ద్రోణ. 5-9

ఆవహించు సం. స. క్రి.

1. కలిగించు, ఆవహిల్లఁజేయు.

వ ...కెంపు సొంపు సంపాదించి యకాలసంధ్య నావహించిన. విరా. 5-60

క. ఆది నాయది యను మూఁత,న్మది నెయ్యది పట్టుకొల్పినను వాసి తమై, తుదిఁ జేటునొందు వానికి, నది శోకము నావహించు నత్యంతంబున్. శాంతి. 4-18; శాంతి. 5-292; 570

2. రప్పించు.

క. కని యిది కన్యక దోషం, బని తలఁపక బాల్యసంభృతాజ్ఞానము వేడ్క నొనర్చ నావహించితి, మునిమంత్రబలమున సూర్యు మునినాథవరా.

తే. ఆవహించిన నద్దేవుఁ డాశసమున, నాత్మమూర్తి వర్తింపమూర్త్యంతరంబు, దాల్చి నాకడ కేతెంచెఁ దక్షిణంబ,నాదుచిత్త మాశ్చర్య మగ్నంబుగాఁగ. ఆశ్ర. 2-98, 99

3. ఆవాహనము చేయు, మంత్రాదులచే ప్రవేశపెట్టు.

వ. ...ఒక్క పసిఁడి కత్తళంబునం దాశక్తి యావహించి యిచ్చిన. ద్రోణ. 3-116

తే. శుభ్రమగు మృత్తిక సురుచిరఁపుఁ, బ్రతిమ గావించికొని యందుఁ బరము నావ,హించి పూజా విశేషంబు లెల్లఁజేసి, నీవు దొలుమేనఁ గొలిచితి నిష్ఠతోడ. ద్రోణ. 4-416; శాంతి. 6-184

4. ఆవేశించు.

వ. ... రౌద్రం బావహించిన యయకాలరుద్రుని సంక్రీడనంబు చందంబు దోఁచె శల్య. 1-211

5. మార్పు నొందించు, ప్రవర్తింపఁ జేయు.

తే. నాకు నివ్వర మిమ్మని నమ్రయగుదు; వీఁడు బ్రాహ్మణుఁ డగుఁ గాక వీని కొడుకు,నందు రాజత్వ సంపద యతిశయిల్లు, వనిరోఁ గరుణార్ద్రచిత్తుఁడై యత్తపస్వి.

వ. అట్లమ్మునిని యావహించుట కతంబున సత్యవతీ పుత్ర పౌత్రులైన జమదగ్ని పరశురాములు క్రమంబున బ్రహ్మక్షత్రతేజోవిరాజితు లయిరి గాధి భార్యకు జనియించి విశ్వామిత్రుఁడు.

అను. 1-116, 117

6. కల్పించు.

తే. బ్రహ్మఁ గల్పించి దానికిఁ బతిఁగఁ జేయ, నమ్మహాత్ముఁ డహంకార మావహించి, మనసుఁ బది యింద్రియములు బుద్ధిని ఘటించి, చదలు మొదలగు భూతపంచకముఁ జేయు. అను. 1-324

ఉ. అత్తకు భక్తిగల్గి మది నాయమ సెప్పిన మాడ్కి జీవితా, వృత్తము లావహింతు. అర. 5-304

7. ప్రతిష్ఠించు.

వ. ... అత్తపోధనుండు దన నందనుం డగు జమదగ్నియందు సమస్త ధనుర్వేదంబును నావహించు నవ్విశేషంబు తత్పుత్రునందు ఫలియించు. అను. 2-331; శాంతి, 2-69

8. ధరించు, పూను.

చ. భువనము లొక్కపెట్ట మృతిఁ బొందిన జీవము లావహింపనేర్తు వలచినట్టులైన గుణరూఢుఁడు మేనమఱందిపౌత్రుఁ జావ విడుతె. ఆశ్వ. 3-177

అ. క్రి.

9. కలుగు, సంభవించు.

ఆ. అగ్ర పుస్తకంబు లర్చించి చూచుచుఁ, బరమనియతిమై నుపశ్రుతు లకుఁ, బోవుచును శుభంబు లావహించుటఁ గాంచి, చెలఁగి యొండొరులకుఁ జెప్పికొనుచు ద్రోణ. 2-345

ఆవహిల్లు సం. అ. క్రి.

1. కలుగు, ఉండు.

వ. అప్పు డావహిల్లిన రుధిరసాగరంబునకు రత్నాకరత్వం బలవరించె. విరా. 5-188

గీ. అఖిల సిద్ధులు నలచేత నావహిల్లు. శాంతి. 3-415

2. పుట్టు, జనించు.

వ. అందు దుర్నయంబు లాచరించిన వమ్మునిని కోపించి విజహోమధేనువు వాలోకించి నీ బలంబు పనుపుమనిన నది దన మాహాత్మ్యంబున నచట నావహిల్లిన ఘోరాకారులగు వీరులం బనుప వారలా రాజు వరూథిని మడియించిన. కల్కి. 2-165

3. పరిణమించు, ఏర్పడు.

సీ. ఎయ్యవి సుఖము లొక్కింతకాలమునకు నవియ దుఃఖంబు లై యావహిల్లు. శాంతి. 4-172

ఆవహుండు సం. వి. అ. పుం.

సప్తవాయువులలో నొకండు. శాంతి. 6-307

వీరు 1. ప్రవహుండు 2. ఆవహుండు 3. ఉద్వహుండు 4. సంవహుండు 5. వివహుండు 6. పవహుండు. 7. పరావహుండు.

ఆవళి సం. వి. ఇ. ఈ. స్త్రీ. ఆవలి

చూ. ఆవలి

ఆవాప్తము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁబడినది.

తే. చాల దుస్తరమైన యజ్ఞాతవాస, వత్సరంబు భవద్గర్భవాస గుప్తి, వలన గడపితి మతిసుఖావాప్త చిత్త,వృత్తి నేము నిర్భయులమై విందులట్లు. విరా. 5-344

ఆవాప్తి సం. వి. ఇ. స్త్రీ.

ప్రాప్తి, పొందుట.

క. దేవతలకైన నొక్కొక,చో వలయునకాదె శత్రు సూదనవిధి కా,

లావాప్తికి మును దమ స, ద్భావంబు లడంచి యుడుగఁబడి యుండంగన్. విరా. 1-58; శాంతి. 4-860; శాంతి. 5-248

ఆవాసత సం. వి. అ. స్త్రీ.

ఉండుట, నివాసము.

క. అవిభుఁడు రాజ్యసుఖలీ,లా విముఖత వెడలి బంధులం దొలఁగి యత్తేష్టావాసత బ్రుంగుడువడి, పోవుట. విరా. 1-268

ఆవాసము సం. వి. అ. పుం.

1. ఉండుట, ఉనికి.

మ విపినావాసము గూఢచర్యయును గావింపం దలం పొప్పదే. విరా. 1-7

క. ఆవాసము శుక్లమునకు నఖిలాంగకముల్. శాంతి. 4-805

2 నివాసము, మందిరము, ఇల్లు

క. దేవవ్రతుఁడు గీర్వాణావాసంబునకుఁ జనిన. స్త్రీ. 2-117

క. ...అర్జునుండు భాసురమగు న, మ్మాణవ్రగేసరముగ యజ్ఞా,తావా సంబునకు వచ్చె నంచిత లీలన్. అశ్వ. 4-166

ఆవాసి సం. విణ. (న్. సి. న్.)

నివసించువాఁడు.

క ... పరదేశావాసుల మగుదుము. అను. 1-195

ఆవాహనము సం. వి. అ. న.

ఆహ్వానము, పిలుపు, అస్త్రాదులయందు మంత్ర పూర్వకముగా శక్తిని బ్రవేశపెట్టుట. ఒకస్థలమునందుఁగాని ప్రతిమయందుఁగాని మంత్ర పూర్వకముగా దేవతాదులఁ బ్రవేశపెట్టుట.

తే. మోహనాస్త్రంబు సంచితావాహనంబు సేయుటయును. ఉద్యో. 5-347

వ. కుబేర మాణిభద్ర ప్రభృతి భూత యక్ష జనంబులను సభక్తికావాహన కలితులం గావించి పూజనంబు లాచరించి. ఆశ్వ. 3-150

ఆవి దే. వి.

ఊపిరి, శ్వాసము

గీ. అనుయోధను ముక్కవ వావిగలుగఁ, బడమి నీ కేఁడు.

ఉద్యో. 3-41

ఆవిద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

కొట్టఁబడినది, గాయపఱుపఁ బడినది.

క. ఆ విజయుఁడు గర్ణుని విల్లు, వావిరిఁ దునుమాడి విపుల వక్షము నవక్రా, దా విద్ధము సేసి యతని, జీవము గొనునట్టి ఘనవిశిఖ మేసె వడిన్

ద్రోణ. 4-300

ఆవిద్ధుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. గాయపఱుపఁ బడినవాఁడు, కొట్టబడినవాఁడు

మ. విరథుండున్ వినికృత్తచాపుఁడు శరావిద్ధుండునై మేదినీ, వర నీ పుత్రుఁడు.

శల్య. 1-145

2. పీడింపఁబడిన వాఁడు

సీ. దమయంతిఁ జూచి కందర్ప శరావిద్ధుఁడయ్యె నలుండు.

అర. 2-39

ఆవిర్భవత్ సం. శత్ర.

పుట్టుచున్న.

మందాక్రాంతము : వీణానాద ప్రతినిగమావిర్భవ త్సార పుణ్య, శ్రేణీ సంపాదిత విమలతా స్థైమ నిర్లేప చిత్త, త్రాణక్రీడాకలన సంతతోత్సాహవద్దివ్యభావా

స్త్రీ. 2-184

ఆవిర్భవించు సం. అ. క్రి.

ప్రభవించు, పుట్టు

వ. ... ఆ లోకపితామహు లలాటంబున...నావిర్భవించి.

శాంతి 2-203; అను. 5-276

ఆవిర్భావము సం. వి. అ. పుం.

పుట్టుక, కలుగుట

క, ...నాకై, నిర్భర విధ్వంసదశా, విర్భావము దెచ్చికొనుట వెరవై యున్నే.

విరా. 1-322

ఆవిర్భూతము సం. విణ. (అ. ఆ. అ.)

పుట్టినది, వెలువడినది

మ. వెరవే సంపదఁ గోరి గాండివగుణావిర్భూత బాణాలి కి, ల్లైరమై వచ్చుట. ద్రోణ. 3-185

ఆవిర్భూతి సం. వి. ఇ. స్త్రీ.

ఆవిర్భావము.

మ. ... భారతకథావిర్భూతికిం గారణంబును ఆది. 1-74

ఆవిలత సం. వి. ఆ. స్త్రీ.

1. (రక్తాదులచే) కలుషత్వము, మలినమగుట.

క. ప్రోవులు గట్టిన గుఱ్ఱపుఁ, బ్రేవులు నేనుఁగుల తలచుఁ బీనుంగులు ర,క్తావిలత వెల్లచీరలు, గావులు నై భటనికాయ కాయంబులునై భీష్మ. 2-289

2. నష్టము

క. ... సంక, ల్పావిలతకు నలుగుట పితృ దేవతలకుఁ గలుగుఁ బొమ్మ దిగ్గున ననుడున్. అశ్వ. 4-281

ఆవిలత్వము సం. వి. అ. న.

కాలుష్యము.

ఉత్సాహవృత్తము :...పను శో,కావిలత్వ ముడుపఁబూని యరుగుదెంచి తిన్. స్త్రీ. 1-66

ఆవిలము సం. విణ. (అ. ఆ. అ.)

1. కలఁగఁబాఱినది. (చిత్తము మొ.)

ఉ. ...ఈతఁ డ,త్యావిలచిత్తుఁ డయ్యెను నుహృదాప్తమృతిన్ దుర టల్లు నెవ్వగం, బోవఁగఁద్రోవు నీదయిన పుణ్యతపస్ఫుట వాక్య పద్ధతిన్. శాంతి. 2-109

2. కలుషమైనది, పాపము గలది.

ఉ. ...కా,మావిల బుద్ధిగాక యుచితాగత సౌఖ్యము లాచరించు చున్, భూవిభుఁ డెవ్వ భూమిసతిఁబొంది రమింప మహోన్నతుం డగున్. శాంతి. 3-125

ఉ. కావున నన్నదానమునఁ గాకెటులుండు మహాప్రమోద శుద్ధా
విల చిత్తుఁడైనను మహత్తర దానమునన్ విశుద్ధ సద్భావత
నొందు నిక్కమని పల్కె. అను. 4-358

ఉ. ...శుద్ధావిల భావముం దపము నగ్గలికం బెడఁబాపు.
అర. 2-181

3. కలాపిగాఁ జేయఁబడినది.

సీ. మలయజ మృగమదావిల సలిలంబుల నిమ్ముగా నార్ద్రీకృతమ్ము
లయిన -గీ- యంగళులవొప్పె. ఆది. 6-146

ఆవిస్ఫురణము సం. వి. అ. న.

పరాక్రమము.

క. ...అత్తరుణిం గాచుటకు నత్యుదగ్ర భుజావిస్ఫురణాఢ్యు నొక్క
రక్కసు...గ్రక్కునఁ బనిచెన్. విరా. 2-170

ఆవిష్టము సం. విణ. (అ. ఆ. అ.)

1. (దయ మొదలగువానిచే) గ్రసింపఁబడినది.

వ. ఇట్లు చేసి పరమకృపావిష్ట హృదయుండై తపోవనంబునకుం
జనియె. శాంతి. 2-84

2 చొచ్చినది, నివిష్టము.

క. ఏ విధము కాంతనైనను, దా విహరణమునకు నెపుడు దార్చఁడు
తనయం. దావిష్టము భార్యావ్రత, మా వెర వడ్డం బుపస్థ యను
వాకిటికిన్. శాంతి. 5-320

3. ఆవేశింపఁబడినది.

సీ. ...పురహరునకు, నంతయు నెఱింగింప నతఁడు త్రిశూలంబుఁ
బనుపదై శ్యావిష్టభావ మడఁచె. శాంతి. 5-495

4. కలిగినది, ఏర్పడినది.

క. నీ వలనన కలిగి కురుధర్మావలయం బేలునట్టి జనపతు లన్యోన్యా
విష్టరోషులై రణసేవనమునఁ గులము తఱచు నెఱుతురు వత్సా.
శాంతి. 6-526

ఆవిష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. (భయక్రోధాదులచే) గ్రసింపఁబడినవాఁడు.

వ. ...అయ్యాచార్యసుతుం జూచి రోషావిష్టుండై ధృష్టద్యుమ్నుండు దాఁకె. ద్రోణ. 5-127

2. నిండినవాఁడు, వ్యాపింపఁబడినవాఁడు.

సీ. పీతంపురోమంబు చేత నొప్పార నావిష్టుండగుట శిపివిష్టుఁడనియు. శాంతి. 6-482

3. ఆవేశింపఁబడినవాఁడు.

సీ. రాక్షసావిష్టుఁడై నడ్పు రాజ్యలీల, విడిచి తన్నెఱుంగక తదాదేశ రహితుఁడైన యప్పుడు రాజ్య కార్యంబులందు, బద్ధబుద్ధియై కల్మాషపాదుఁ డుండె. ఆది. 7-113

ఆవు దే. వి. (బహు. ఆవులు-ఆలు)

వృత్తియందు అంత్యవర్ణలోపము వికల్పముగ నగును. ఉదా: ఆవు పెయ్య-ఆఁబెయ్య. మొ. కర్ణ. 2-90

గోవు, మొదవు.

ఉ. ఆ ధృతరాష్ట్రుఁ డావఱచిన ట్లఱచెన్. ఆది. 6-168

చ. అనుటయు భీతి వేఁడికొని యావులు వేయును నెడ్లనాఱునూఱును. కర్ణ. 2-91

ఆవులనేయి దే. వి.

ఆలనేయి, ఆవుల పాలనుండి తీసిన నేయి.

తే. ఆవుల నేయి విప్రులకు నీగఁ దాని ప్రేల్చుట ద్రావు టుదాత్త తరము. అను. 8-48

ఆవులించు దే. అ. క్రి.

ఆవలించు, జృంభించు.

వ. ఇట్లు ప్రమింగినం ద్రిదశ గణంబులు దక్షిణంబ యాదైత్యునకు నావులించునట్టి యాలస్యం బావహించిన. ఉద్యో. 1-124

తే అసురనాథుండు నలసత యడర నీల్గి, యావులించిన నత్తఱి నమర
విభుఁడు, దనశరీరంబు సంకుచితంబుసేసి, కడుజవంబునఁ గుప్పించి
వెడల మఱికె. ఉద్యో. 1—125; అర. 7-95

ఆవులింత దే. వి. (√ఆవులించు)

ఆవలింత, ఆవులించుట.

ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు గుప్తవర్తనములుగాఁగఁ,
జలుపవలయు. విరా. 1-137

ఆవృతము సం. విణ. (అ. ఆ. అ.)

1. కప్పఁబడినది, మఱుగు పఱుపఁబడినది.

ఉ. కావున దీనియం దిడుట కార్యము గైదువులెల్లఁ గేశచర్మావృత
సంచయంబుగ శవాకృతిగా నొనరించి కట్టినం.
విరా. 1-166; శాంతి. 5-559; అర. 3-369

2. చుట్టఁబడినది.

తే జగతిఁగల జనపతులు నీ చరణపీఠ, మర్థిఁ గొలువ సముద్రవేలా
వృతోర్వి, యెల్ల నేలుట యొప్పదే. ఉద్యో. 3-265

3. ఆక్రమింపఁబడినది.

సీ. ...నక్షత్ర గణావృత గగన సదృశు. శాంతి. 2-8

4. గుప్తము, సురక్షితము.

మత్తకోకిల: (అభిమన్యుఁడు) ఆదిఁగోలెను గృష్ణుచే దయ నావృతుం
డయి ధౌమ్యుతో, వేద మంగయుతమ్ముగాఁ జదివెన్.
ఆది. 8—227

ఆవృతి సం. వి. ఇ. (స్త్రీ).

ఆవరణము.

ఉ. ...పుష్పితవల్లి వేల్లితోర్వీజవనావృతిన్......రమ్యమగు రైవత
కాచల కందరంబునన్. ఆది. 8-171

ఆవృతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చూ. ఆవృతము.

ఆవృత్తి సం. వి. ఇ. స్త్రీ.

1. జనన మరణ రూపమైన తిరుగుడు.

క. ...చిన్మయు, ననుస్మరించునది యపునరావృత్తికినై.
శాంతి. 4-247

2. ఒక వంకనుండి మఱియొక వంకకుఁ ద్రిప్పుట.

వ. (అర్జునుఁడు) ఈ శరీరంబుతోడన నమరావతికి నరిగి యందమ రేంద్రు నాచార్యుఁగా వరించి తత్ప్రసాదంబున దివ్యాస్త్రంబుల ప్రయోగంబును నుపసంహారంబును నావృత్తియుఁ బ్రాయశ్చిత్తంబును బ్రతిఘాతంబులును నేర్చిన వాఁడు సంతోసిల్లి సురేంద్రుఁ డిట్లనియె.
అర. 4-52

ఆవేదించు సం. స. క్రి.

తెలుపు, ఎఱిఁగించు.

వ. ...సత్యవతీ నందనుం డాగామి శుభంబు లావేదించి చనిన.
ఆది. 7-164

ఆవేదితుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

(తెలుపుడు సేయుట) కలవాఁడు, విన్నవింపఁబడినవాఁడు, విజ్ఞాపితుఁడు.

వ. ...పుత్రశోకార్తుఁడగు నప్పాండురాజ పుత్రుండు పుత్రశోకార్తిం బొగులు విచిత్రవీర్యపుత్రుకడకుం జని తత్పార్శ్వవర్తుల చేత నావేదితుం డగుచు నాభూవల్లభు పాదంబులకుం బ్రణతుం డగుటయు.
స్త్రీ. 1-124

ఆవేశము సం. వి. అ. పుం.

1. ప్రవేశము, చొచ్చుట.

క. కావునఁ గామక్రోధము, లావిర్భూతములు గాని యట్లుగఁ దత్సత్త్వావేశంబున నూన్పుము, భావం బివ్విధము విష్ణుపరత గుమారా.
అను. 1-313

2. ఆవేగము, చిత్తసంభ్రమము.

క. నీ వలుగుల పఱుటకు దుఃఖావేశము వొందనే నిరర్థకమగు ని, య్యే

వపుఁ బుట్టువు పుట్టిన, నావగ నెవ్వరికి నెక్కు నళినదళాక్షీ.
విరా. 3-50

3. అభినివేశము, చలము.

వ. ...అప్పార్థుండు రెండు బలంబులయందు నున్న సోదర సుత మాతులాచార్యాదులగు బంధు శిష్ట జనంబుల నాలోకించి పరమకృపావేశంబున నత్యంత విషాదంబు నొంది. భీష్మ. 1-180

క. యౌవనమున విషయ పరత్వావేశము దుఃఖకారియై యలరఁగ నానావిధ దుర్వినయములకుఁ, దావలమై మెలఁగు నిందిత ప్రక్రియలన్. స్త్రీ. 1—40

4. ఉద్రేకము, విజృంభణము.

క. వినుము శుక్లావేశము సంకల్పజ, మావాసము శుక్లమునకు నఖిలాంగకముల్. శాంతి. 4-305

5. కలుగుట, ఏర్పడుట.

వ. (జ్వరము) మనుష్యులకు జనన మరణాదుల యెడ వేదనా వేశంబునుంగా విభజించె. శాంతి. 5-448

6. (పిశాచరాక్షసాదులు) సోఁకుట.

వ. అని చెప్పిన వినుచు మున్నురాక్షసావేశంబునంజేసి నీచపరాక్రమంబు లాచరించి తదనంతరంబ తెలిసి యారథికవరులు వగంబొగులుచున్నవారు. సౌప్తి. 1-204

7. సంరంభము.

శా. విద్వత్సంస్తవనీయ భవ్యకవితావేశుండు విజ్ఞాన సంపద్విఖ్యాతుఁడు. విరా. 1-3

ఆవేశించు సం. అ. క్రి.

ప్రవేశించు, చొచ్చు.

వ. ...అతం డెఱుంగకుండ, తేజోరూపంబున నతని తనువున నావేశించె. సౌప్తి. 1-184

క. ఆవేశించెద యోగ, ప్రావీణ్యంబున మునీంద్రు శార్యం దప్పె,

యావిర్భుతాత్మ మనమున, కీ విజ్ఞానంబు దోఁచునే వెలుపేలా ?
ఆను. 2-192; శాంతి. 6-289; అర. 5-262

ఆవేశితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రవేశపెట్టఁబడినది, ఉంచఁబడినది.

క. దేవా జనమేజయ జగతీవరుఁడు గుతూహలము మదిన్ మొల
తేరంగా వైశంపాయన వదనావేశిత దృగ్విలాసుఁడై యిట్లని
యెన్. స్త్రీ. 1-2

ఆశ సం. వి. ఆ. స్త్రీ.

1. ఆస, కోరిక, తృష్ణ, ఉత్కంఠ.

శా. చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గర్ణుఁ
డున్, భూపశ్రేష్ఠుఁడుఁ దారు మున్నెఱుఁగరే పోరెట్లుఁ గయ్యంబు
లాశాపాశంబులు చుట్ట లా వెఱఁగియుం జావేఁడి మార్కొందు రిం,
తే పో తమ్ముఁ గపిధ్వజప్రభల యంధీభూతులం జేయవే.
ఉద్యో. 1-321

2. దిక్కు.

మహాస్రగ్ధర : వితతజ్యానాద మాశా వితతి నినిచి. సౌప్తి. 1-189

ఆశంక సం. వి. ఆ. స్త్రీ.

1. భయము.

క. పితృగణ హితార్థముగ సత్క్రతు వొనరింపంగ బుద్ధిగలదు ప్రజా
సంహ్రాతి తత్క్రతువున నగు నని, మతి నాశంకయును గలదు
మానుగ నాకున్. సభా. 1-95

2. సందేహము, అనుమానము

క. ఇవవంశోత్తముఁ డిప్పుడ, చనుదెంచుఁ బ్రియంబు నొందు జల
జానన నావిని జానకి లక్ష్మణునెడ, జనితాశంకయయి క్రోధసం
భ్రాంతమతిన్. అర. 6-388

ఆశంసనము సం. వి. అ. న.

కథనము, చెప్పుట, తెలుపుట.

క. జనవరతీర్థ విధాశంసనమగు నీపుణ్య వాక్యచయము పవిత్రం-
బనుపమము మాననీయం, బనిమిష పదవీప్రదము రహస్యము సుమీ.
అను. 2-94

ఆశపడు వి. అ. క్రి. (ఆశ + పడు)

కోరు; అపేక్షపడు.

తే. నాకుఁ బ్రజగతి నిచ్చు ననంగ వలవ, దేన ప్రజనయి పొదమెదఁ
గాన యేను, నన్నుఁ గనుచున్న నది మోక్షణంబు సేయు, నాశపడ
నట్టులగుటఁ బ్రజాళియుక్తి.
శాంతి. 4-27

ఆశయము సం. వి. అ. న.

1. స్థానము, పట్టు.

క. సలిలాశయములు సేసిన, నలఘు ప్రియమందుఁ దిత్పృచయములు.
అను. 3-381

2. మనస్సు, చిత్తము, హృదయము.

క. ప్రియవస్తు శెడలుటయు న, ప్రియంబు వాటిల్లుటయుఁ బరిజ్ఞాన
వినిశ్చయ హీనులైన యల్పాశయులకు దుఃఖంబుఁ జేయు జగతీ-
నాథా.
స్త్రీ. 1-80

క. ...శుద్ధాశయ సంభజన మహిత హరిహరనాథా.
సౌప్తి. 2-1

ఆశాచక్రము సం. వి. అ. న.

దిగ్వలయము.

సీ. చాఁగిన శాఖ లాశాచక్రముల కొలందులు వారవెట్టంగఁ దొలుచు-
దాని.
విరా. 1-162

ఆశాసించు సం. స. క్రి.

1. ఆశీర్వదించు.

వ. ...అమ్మనుజపతి దనకు జయం బాశాసింపుమని యభ్యర్థించిన-
నయ్యాచార్యుండు నీకుం గృష్ణుండు మంత్రియైయుండ నోరుల-
జయం బాశాసింపు మననేల.
భీష్మ. 1-161

2. కోరు.

తే. (ధృతరాష్ట్రుఁడు) వారలకు శ్రీయు నాయువు వైరిజయము-

మానసమున నాశాసించు మానవేంద్ర (వారలకు : పాండవులకు).
ఆశ్ర. 1-14.

ఆశి సం. విశ. (న్. నీ. న్.)

(తఱచు సమాసాంతమందు వచ్చును) తినువాఁడు.

ఉ. మార్పుము కాలయాపన మమర్పక యప్పిశితాశిఁ బట్టి పాలార్పంగ నేల. **ఆది. 8-218.**

ఆశీర్వాదము సం. వి. అ. పుం.

దీవన.

క. భూదేవోత్తము నాశీర్వాదంబులుఁ బ్రీతిఁ బొందెి. విరా. 1-145.

ఆశీవిషము సం. వి. అ. పుం.

కోఱలందు విషముఁగలది, పాము.

తే దారుణాశీవిషముల బారి దప్పుట. ద్రోణ. 8—175.

ఆశీస్సు సం. వి. స్. స్త్రీ.

మంగళాశాసనము, దీవన.

సంశ్రితాశీఃప్రవృష్టి. ఉద్యో. 1-385.

ఆశుక్రియ సం. వి. అ. స్త్రీ.

మందు పుచ్చుకొనుట, ఔషధ సేవనము.

వ. వ్యాధిశ్రమానిష్ట సంస్పర్శనేష్ట వివర్జనంబులను నాల్గింటం బుట్టు శారీరదుఃఖంబు లాశుక్రియాది ప్రతియోగంబుల నుపశమిల్లు.
అర. 1—22.

ఆశుగము సం. వి. అ. పుం.

బాణము.

వ. ......ఫల్గునాశుగ సంతాడనవికీర్ణ శత్రుశేఖర వజ్రవజంబుల వలనను. విరా 5-60.

ఆశువు సం. విశ. (ఉ. ఉ. ఉ.)

వేగము గలది.

తే. రాముఁనందును గార్తవీర్య ఉతీశునందు నరునఁదు భీష్మునిః

యందుఁ దక్కఁ, గలుగునే యెందు నీయస్త్ర బలము వీని, యాతు
విక్రమ మద్భుతంబయ్యెఁ జూడ. ద్రోణ. 3-184

ఆశోభితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశించినది.

క. .. శక్తిత్రయ సమయు,క్త్యాశోభిత రూపహేల హరిహరి వాథా.
శాంతి. 2-1

ఆశ్చర్యము సం. విణ. (అ. ఆ. అ.)

అద్భుతము, అచ్చెరువు.

మ అనినం గేకయరాజనందన ప్రభూతాశ్చర్యయై యిట్లనున్.
విరా. 1-321

ఆశ్రమము సం. వి. అ. పుం. న.

1. మునిపల్లి, మునులు నివసించు చోటు.

వ. ...అవ్విప్రవరుండును నొక్క పుణ్యాశ్రమంబున వసియించె.
విరా. 1-147

2. బ్రహ్మచర్యాది.

(ఇవి నాలుగు: బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము)

క. ద్విజుఁడఁ గురువిషయ జాతుఁడ, సుజనప్రియుఁడైన ధర్మసుతు
సఖుఁడఁ బరి, వ్రజనాశ్రమ కలితుండ. విరా. 1-195; అను. 1-15

ఆశ్రమవాసపర్వము సం. వి. న్. న.

ఆంధ్ర మహాభారతమునందలి 18 పర్వములలో 15వ పర్వము.

చూ మహాభారతము. ఆశ్ర. 1-187

ఆశ్రమస్థుడు సం. విణ. (అ. ఆ. అ.)

బ్రహ్మచర్యాదులలో నేదేని ఒక యాశ్రమమునం దున్నవాఁడు

సీ. ఆశ్రమస్థులఁ దనకులంబు -తే- వారి భరియించినను. ఆది. 2-63

ఆశ్రయణము సం. వి. అ. న.

ప్రాపు, ఆశ్రయించుట, అండఁగొనుట, అవలంబించుట.

చ. ...రక్షణ క్రియాశ్రయణ విలాసబాసుర. శాంతి. 3-529

ఆశ్రయణీయము సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయింపఁదగినది, అండఁగొనఁదగినది.

సీ. ...ఆశ్రమములకెల్ల నాశ్రయణీయమై గృహస్థత్వమొప్పు. అను. 1-15

ఆశ్రయణీయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయింపఁదగినవాఁడు, అండఁగొనఁదగినవాఁడు.

క. నీవాశ్రయనీయుండవు, గావే భోగపరము గాకున్నది మద్భా
వం బటుగావున నా, కీ వచనము లింపుసేయ విద్ధగుణాఢ్యా. శాంతి. 3-58

ఆశ్రయత సం. వి. ఆ. స్త్రీ.

ఆశ్రయత్వము.

కవిరాజ విరాజితము: ఉదాత్తగుణాశ్రయమహితా. స్త్రీ. 1-51

ఆశ్రయము సం. వి. అ. పుం.

1. ఉనికిపట్టు.

క. విశ్రుత వాద్యంబులు మంజుశ్రుతి సంభావ్యగత సుగతులు సద్భా,
వాశ్రయములుఁ దజ్జన్య రసాశ్రయములు నైన యభినయంబు
లెఱుఁగుదున్. విరా. 1-242

2. అండ, ప్రాపు.

తే ఇతని యాశ్రయమున మనమెల్ల బ్రదికి,యున్నవారము గావున
నుగ్రరిపుల, పాలుపడకుండ వినిపింపఁ బాడి యితని, నెయిదు
మెయిదుము రథరయ మెసక మెసఁగ. విరా. 3-203

సీ —గృహస్థ ధర్మ ముత్తమం బని చెప్పు నుర్వీశ పశుపక్షులాదిగా
జీవుల కాశ్రయంబు. శాంతి. 1-156

3. రక్షణము, నిలువనీడ.

తే. ...ఆశ్రయంబు, దీనులకు నిచ్చినను హింస మానినను క్షమించిత
స్వర్గలక్ష్మి సిద్ధించు నండ్రు అను 2-63

ఆశ్రయానుఁడు సం. వి. అ. పుం.

కురుకుమారుఁడు. చూ. ఆది. 5-107

ఆశ్రయించు సం. స. క్రి.

1. సేవించు, అండఁగొని బ్రదుకు.

చ. అకుటిలుఁ డార్యసమ్మతుఁ డహంకృతి దూరుఁడు నీతినిర్మలా,త్మకుఁ డనవద్యశీలుఁడు సధర్ముఁడు దాంతుఁడు గొంతి ముద్దుసే,యు కొడుకు మేను లేత దనయుల్లము మెత్తన యిట్టి యాతఁడె, ట్లొకొ యొరు నాశ్రయించు విధియోపదె యెవ్వరి నెట్లు సేయఁగన్ విరా. 1-98

2. శరణుసొచ్చు.

ఉ. ...భార్గవరాము నాశ్రిత, శ్రీకరుఁగాను మాపదలు నొందఁగనీఁడతఁ డాశ్రయించినన్. ఉద్యో. 4-289

3. ప్రార్థించు, వేఁడికొను.

ఉ (భీష్మునితో ధర్మరాజు)....నీకృప నాశ్రయింపఁగా, వచ్చితి మెవ్విధిన్ గెలువవచ్చు మహాత్మ యెఱుంగఁ జెప్పవే.
భీష్మ. 3-299

4. ఉపాసనపూర్వకముగాఁ బ్రయోగించు.

వ. ఆ వృద్ధ క్షత్త్రియుండు శమంతక పంచక సమీపంబున నుండు నీవమ్మహనీయాస్త్రంబు నాశ్రయింపు మనవుడు నర్జునుం డట్లకాక యని భక్తియుక్తంబుగా నియతమతిం దత్ప్రయోగం బాచరించిన.
ద్రోణ. 4-330

5. చేరు.

వ. ...కృపాచార్యుండు కరిపురి కేతెంచెఁ గృతవర్మ నిజపురంబునకుం జనియె నశ్వత్థామ కృష్ణద్వైపాయనాశ్రమంబు నాశ్రయించి గ్రక్కునం దపస్వియయ్యె. స్త్రీ. 1-116

శ్లో. జగామ హాస్తినపురం కృప శ్శారద్వత స్తదా,
స్వమేవ రాష్ట్రం హార్దిక్యో ద్రౌణిర్వ్యాసాశ్రమం యయౌ

ఏవం తే ప్రయయుర్వీరా వీక్షమాణాః పరస్పరమ్.

సం. భా. స్త్రీ 11-21, 22 శ్లో.

వ. తొల్లి కన్యాకుబ్జంబున గాధిపుత్రుండు విశ్వామిత్రుండను రాజు నిరమిత్రంబుగా ధాత్రినేలుచు నొక్కనాఁడు మృగయార్థం బరిగి యపారబల సమేతుండయి ఘోరారణ్యంబునం గ్రుమ్మరి వడవడ కడుడస్సి వసిష్ఠు నాశ్రమం బాశ్రయించిన. ఆది. 7-95

శ్లో. వ్యాయామ కర్శితస్సోఽథ మృగలిప్సుః పిపాసితః,
ఆజగామ నరశ్రేష్ఠ వసిష్ఠస్యాశ్రమం ప్రతి.

సం. భా. ఆది. 175-5 శ్లో.

ఆశ్రయుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయమైనవాఁడు.

వ. ...అవ్విరించి పలుకులు మనస్కరించి మహాదేవుండు నిజప్రభావంబు దండంబుగాఁ గల్పించి దండనీతి కాశ్రయుండై పరఁగుచుండె. శాంతి. 8-118

ఆశ్రితము సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయించినది, మిక్కిలి యాశ్రయించినది

వ. (అర్జునుఁడు) తదనంతరంబ యగ్నిదేవుం దలంచిన నతండును దనవరంబున మున్న కలిగి విశ్వకర్మ నిర్మితంబును మాయామయంబును వానరాకారంబును నగు మహోగ్ర కేతనంబును తదాశ్రితంబులైన వికృతాఖిల నానావిధ భూతంబులనుం బుత్తెంచిన.

విరా. 4-170

ఆశ్రితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయించినవాఁడు.

వ. అప్పరమేశ్వరుం డాశ్రితులకు నత్యంత సులభుండు. విరా. 1-19

2. ఆశ్రయింపఁబడినవాఁడు, ఆధారముగాఁ జేసికొనఁబడినవాఁడు.

మ. నన్నుఁ గుటిలాలాపంబులన్ వెట్టఁజేసిన నీకైనది యేమి యాశ్రిత గుణశ్రేష్ఠుండు వంచించునే. ద్రోణ. 1-388

3. అనుజీవి, ఆశ్రయించి బ్రదుకువాఁడు.

ఆ. అమర వల్లభుండు నమృతసేచనమున, భూజమునకుఁ దొంటి
పొల్పుకంటె, మిగుల నెలమిసేసె మేలియాశ్రితు లిట్ల, మనుత
రధిపుఁ గురుకుమారవర్య. అను 1-158 (చూ. అను. 1-152)

ఆశ్లేష సం. వి. ఆ. స్త్రీ.

అశ్విన్యాది యిరువదేడు నక్షత్రములలోఁ దొమ్మిదవ నక్షత్రము- ఈ నక్షత్రమున వెండి దానము చేసిన నూర్ధ్వలోకములు గల్గును. అను. 2-378

ఆశ్లేషము సం. వి. అ. పుం.

1. చేరిక, సంయోగము, కూడిక.

క. శ్రీత్వ శివాత్మాలంబన, తత్త్వాశ్లేషాత్త శబలతా సంగత.
విరా. 3-1

2. సంపర్కము, ఒకదాని నంటుకొని సంబంధము గల్గియుండుట.

క. రోషము, శోకము, రాగ, ద్వేషము లభిమాన దర్ప వేగాలస్యా,శ్లే
షము లజ్ఞాన మని మ,నీషిజనము సెప్పు మాననీయచరిత్రా.
శాంతి. 3-401

ఆశ్లేషిణి సం. విశే. (ఇ. ఈ. ఇ.)

విశ్లేషము లేనిది, సంయోగము గలది.

క. రోషముఁ గామము రాగ,ద్వేషములును లేక భక్తి దిరమై యేకా,
శ్లేషిణిగాఁ గొలుతు రవి, శ్లేష మనోనిలయవృత్తి సిద్ధులు నిన్నున్.
శాంతి. 4-235

ఆశ్వమేధికము సం. వి. అ. న.

1. సంస్కృత భారతమునందలి నూఱు పర్వములలో 91వ పర్వము. ఆంధ్ర భారతమునందలి 18 పర్వములలో పదునాలుగవ పర్వము.
ఆది. 1-32

ఆశ్వయుజము సం. వి, అ. పుం.

అశ్వినీ నక్షత్రమునకు సంబంధించిన నెల, చైత్రాది మాసములలో ఏడవ నెల.

ఉ, మానవుఁ డొపి యాశ్వయుజ మాసము రెండవు నష్టమిం దగం,

బూని. అను. 3-16

ఆశ్వాసము సం. వి. అ. పుం.

1. పర్వములోని యొకభాగము. విరా. 1-366

2. ఓదార్పు, ఊఱట.

వ. ...వలయు వాక్యంబుల వారికి నాశ్వాసంబు గావించి. శల్య. 2-377

వ. ...పరమానందంబు నొందుమని యిట్లు గోవిందుండు ధర్మనందనునకు నాశ్వాసం బొనరించె. సౌప్తి. 2-188; మౌస 99

క. ...దుర్బలాశ్వాస తీవ్రప నిబంధమ్ములు పలుకక. ఆది 6-36 (చూ. ఆయాసము 3వ అర్థము)

ఆశ్వాసవచనము సం. వి. అ. న.

1. ఓదార్పు మాట.

వ. అనిన విని వారలు వెనుకయై యాశ్వాస వచనంబులు పలుకుచుం బోవం బోవుచున్న యన్నరేంద్రు నెలుంగెత్తి పిలిచి పార్థుం డిట్లనియె. విరా. 5-202

ఆశ్వాసించు సం. స. క్రి.

1. ఊరార్చు, ఊఱడించు, ఓదార్చు.

వ. అని డగ్గుత్తిక పెట్టి దుఃఖ పరవశుం డగుటయు నమ్మహీసురవరులుం దమ్ములు నతని నాశ్వాసించుచుండఁ దత్పార్శ్వంబున నున్న ధౌమ్యుండు దదీయ విషాదాపనోదంబు సేయం దలంచి యిట్లనియె. విరా. 1-50; ఆది. 2-222

2. సుఖముగా నిశ్వసించు, మనస్సునకు ఊఱట పొందు.

వ. ...గాండీవిం గనుంగొని జలాశయంబు వెలువడి సుస్థలంబు సేరిన నట్లాశ్వాసించుచున్న నచ్యుతుం డయ్యోధవరు నాలోకించి నరు నుద్దేశించి. ద్రోణ. 4-255

3. ధైర్యము చెప్పు.

వ. ...పవురు నక్కోమలిం బట్టుకొని భయపడకుండ నాశ్వాసించు

చున్నంత. అర. 1-107

4. ఉత్సాహపఱచు, సంతుష్టి పఱచు.

వ. ...అర్జున దుర్యోధనులు ద్వారకా నగరంబునకుం జని శ్రీకృష్ణు నిం గని సహాయత్వంబునకుం బ్రార్థించుటయు, నారాయణుండు వారి నాశ్వాసించి నారాయణ గోపాల బలంబుల నిరూపించి వారలం గోరికొం డనుటయు. ఆది. 1-42

ఆశ్వాసిత సం. విణ. (అ. ఆ. అ.)

ఊఱడింపఁబడినది, ఓదార్పఁబడినది (స్త్రీ)

సీ. హృదయేశుఁడైన తన్నెప్పుడు విడుచునో, నలయ కాశ్వాసిత యైన దాని. అర. 2-49

ఆశ్వికుఁడు సం. వి. అ. పుం.

గుఱ్ఱపు రౌతు.

శా. క్రీడాఘాత నిరూఢి నాశ్వికులు వారిం దున్మి తూఁటాడినన్. విరా. 3-182

ఆశ్వినులు సం. వి. అ. పుం. ద్వి.

అశ్వినీ దేవతలు, దేవవైద్యులు.

వ. ఆదియునుంగాక ధర్మదేవతయు వాయుదేవుండును వాసవుండును నాశ్వినులును వారలకుఁ బాండురాజుతోడివారలు వారి కొక కీడును బొరయకుండ రక్షింతురు. ఉద్యో. 2-258; అను. 5-848

వ. సవితృనకు బడబా రూపధారిణియైన త్వాష్ట్రికి నాశ్వినులు పుట్టిరి. ఆది. 3-69

బ్రహ్మాండ పురాణమున వీరి జన్మమును గూర్చి యిట్లు కలదు :

సూర్యుని భార్యయైన సంజ్ఞాదేవి యాయన తేజస్సును సహింపఁజాలక బడబ (ఆఁడుగుఱ్ఱము) రూపమున నుత్తర కురుదేశమున నుండగ నచ్చటకు అశ్వరూపమున సూర్యుఁడు వెళ్లెను. ఆమె తన భర్తను గుర్తించెను. సూర్యుఁ డశ్వరూపముతోడనే యామెను రమించెను. అపుడు వారికిఁ బుట్టిన సంతానమే (అశ్వినులు) ఆశ్వినులైరి. నాసత్యుఁడు దస్రుఁడు అని వారికి పేర్లు.

ఆశ్వినేయులు సం. వి. అ. పుం. ద్వి.

అశ్వినీ దేవతలు, అశ్వినులు.

సీ. రూపమున నాశ్వినేయుల సరియనఁ దలిర్చు. ఆర. 7-179

ఆషాఢము సం. వి. అ. పుం.

ఆషాఢా నక్షత్రమునకు సంబంధించిన మాసము. చైత్రము మొదలుకొని నాలవ మాసము.

తే. అధిప యాషాఢ ముఖ్యంబులైన నెలలు, నాలుగింటను.

అను. 4-301

ఆషాఢుఁడు సం. వి. అ. పుం.

క్రోధవశ గణాంశ సంభవుఁడు. చూ. ఆది. 3-80

ఆస వై. వి. (సం. ఆశా)

1. అపేక్ష.

ఉ. అప్పుర మిచ్చుటచ్చ టను నాసల వచ్చితి నెంత దవ్వొకో.

విరా. 1-148

సీ. ...దుర్యోధను నాస మానె. కర్ణ. 1-81

వ ...రాజ్యంబునం దాస విడిచి మడుపు నొచ్చిన వాని వెదకి వెలార్చి యొక్కటి కయ్యంబునకుఁ బిలుతురే. శల్య. 2-271

2. కోరిక, అభిలాష.

క. సమయంబు నడిపినను రాజ్యము భాగం బీరెయెట్లు నను నాస నరణ్యమున వసించితిగాక నిజమునకు నీయందు ధైర్యసారము గలదే. విరా. 5-94

క. ధరణిసురు నాస నెఱచిన. శాంతి. 6-588

వ. తద్ద్విజు నాసదీర్పఁ గోరుట వలదే. శాంతి. 6-584

ఆసంగము సం. వి. అ. పుం.

1. సంబంధము, కూడిక.

క. ...మిత్రాసంగ మొంది శత్రునిరాసం బొనరించి తమ్ము నరసెద మనుమీ. ఉద్యో. 1-368

2. సాంగత్యము.

మ. నిజదారైక పరత్వము౦...సుజనాసంగము...బం,కజ గర్భుండు
గృహస్థ ధర్మములుగాఁ గల్పించె సుర్వీశ్వరా. శాంతి. 2-231

వ. సరస్వతీ సత్త్రంబున నవకృష్ణోత్తరా సంగుండవై. అర. 1-127

ఆసక్తి సం. వి. ఇ. స్త్రీ.

1. అపేక్ష, కోరిక.

క. ...ని,జాసక్తి ఫలింపఁ గొలలు మథిమతకేళిన్- విరా. 2-81

2. తత్పరత్వము, సంబంధము.

క. భూసురులాదిగఁ గల జను, లీసుర సేవించిరేని యిది మొదలుగఁ
బా,పాసక్తిఁ బతితులగుదురు, చేసితి మర్యాద దీనిఁ జేకొనుఁడు
జనుల్. ఆది. 3-121

ఆసక్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఆసక్తి గలవాఁడు.

సీ. అట్లుగాకయు సురతాసక్తునను బల మొలయు అను. 4-304

సీ. శాంతి ననఘ విప్రు లాసక్తులగుదురు. అశ్వ. 4-258

ఆసగొను అ. క్రి.

ఆసగలిగి యుండు, అపేక్షించు.

వ. ఆలంబున నోల మాసగొనందు. ఉద్యో. 4-228

ఆసగొల్పు అ. క్రి. (√ఆసగొను)

ఆశపెట్టు.

వ. ఆసగొల్పి విప్రున కియ్యకున్కి యొప్పదు. అను. 5-275

ఆసత్తి సం. వి. ఇ. స్త్రీ.

పొందిక, యోగము, కూడిక

క. అఖిలజగద్రక్షాసత్తివినోద. శాం. 6-1

ఆసనము సం. వి. అ. న.

1. (కూర్చుండుటకు ఆధారమైన) పీఁట, చాఁప, కంబళము మొ. పీఠము.

ఆ. ఉత్తమాసనములు నుత్కృష్టవాహనం,బులును గరుణఁ దమకు
భూమిపాలుఁ, డీక తార యొక్క బెంతటి మన్నన,గలుగు వారి.
కైనఁ గార్యమగునె. విరా. 1-132; అను. 5-266

2 కూర్చుండుట.

క. ...విలా,సినుల సహాలాప సహా,సన సహాయానములు బంధసమ
ములుగావే. అరణ్య 3-111

3. దేశకాలాదులమబట్టి దండెత్తి పోక నిలుచుట (వ్యతి-యానము).

వ. ...సంధివిగ్రహాయానాసన ద్వైధీభావ సమాశ్రయంబులు
శాంతి. 2-208

"ప్రతిబద్ధశక్త్యోః కాలప్రతీక్షయా తూష్ణీ మవస్థానమాసనమ్,
పరస్పరస్యసామర్థ్య విఘాతా దాసనమ్ స్మృతమ్."

ఆసన్నత సం. వి. ఆ. (స్త్రీ).

కూడుట, చేరుట, ప్రాప్తించుట.

క. నన్నూఱులు మున్నూఱులు, నిన్నూఱులు నూఱుబును మహిత
వర్షము లే, య్యన్నియుగములకును గ్రమా,సన్నత సంధ్యలను
వాని సంధ్యాంశములన్. శాంతి. 5-60

ఆసన్నము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఉపస్థితము (దేశకాలములందు) సమీపమున నున్నది, దగ్గరనున్నది

శా. ...దు,స్సాధంబైన విరుద్ధకార్య మిటు లాసన్నంబుగా సంఘ
టించే. విరా 2-275

తే. ...గ్రక్కున విమాన, మవతరించి యాసన్నమై యతివయోర్తు.
శాంతి 5-6.

వ. అనుటయు నచ్యుతుండు భీష్మునకు కళ్యాసన్నుండై శారీర మానస
కుశలప్రశ్నంబుఁ జేసిన... శాంతి- 2-143.

వి. అ. న.

2. సమీపము

వ. ముందట నాసన్నంబునం గొలను కలుగవలయునని యుపలక్షించి.
అర. 3-318

ఆసపడు అ. క్రి.

1 ఆసగొను, అపేక్షపడు,

గీ. పాండవుల రాజ్యమున కాసపడక మున్న యరసి యెఱిఁగి.

విరా. 3-90

సీ పరుల పొమ్ముల కాసపడమి. శాంతి.5-218; అను. 8-297

2. అభిలషించు.

వ. ...సుయోధనుండును దోడాసపడి పుచ్చు నుచితపరు లగు నరపతులు దోలుతఁ జెప్పినవారి కసహాయత్వంబుఁ జేయం జూతురు.

ఉద్యో. 1-87

3. స. క్రి.

ఆశించు.

క. ధరణీశ పాండుపాలిత, ధరావలయ మాసపడుట దగదే నీకున్.

శాంతి. 1-112; ద్రోణ. 1-21

ఆసపఱుచు స. క్రి.

ఆసపడఁజేయు.

క. నీ వాసపఱుప ధనములఁ గావించెదఁ బో. శాంతి. 4-50

ఆసపాటు వి.(√ ఆసపడు)

అపేక్షపడుట, కోరిక.

సీ ...ఆసపాటును నవజ్ఞతయు నెందును లేక. అశ్వ. 1-208

వ. ...ఆసపాటు గదిరిన హృదయంబుతో దాస్యం బనాలస్యంబున నడపుచుండ. అను. 1-202

ఆసమాలు అ. క్రి. (√ఆస)

ఆశ లేడుగంటు, నిరాశుఁడగు.

చ. ...సూతసుతుఁ డోలుదు మంతట నాసమాలెడున్, ఉద్యో. 4-208

ఆసవము సం. వి. అ. పుం.

కల్లు, పక్వముగాని చెఱుకు రసముతోఁ జేయఁబడినది.

క. ఆసవమునకని నీదు ని, వాసమునకు దివములో నవశ్యంబును నే,

నా సుదతిం ఋత్తెంతు. విరా. 2-81; విరా. 2-98

"శీధు రిక్షురసైః పక్వైరపక్వైరాసవో భవేత్"

ఆసనే(చే)యు అ. క్రి.

ఆశపడు, అపేక్షపడు, కోరు.

సీ. మహావ్యాధి నిరాసంబు సేయంగ నాసనేయు నతఁడు.

అను. 2-59

ఆ. తాత్రమంత్రదు బుధులు గన్య పురుషుఁ గోర, నతఁడుఁ గన్యమీఁద నాసనేయ. అను. 2-222; అశ్వ. 2-172

ఆసాదితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రాప్తము, పొందఁబడినది.

వ. అని సకల బ్రహ్మప్రార్థనంబుసేసి తత్ప్రసాదాసాదిత కవిత్వ తత్త్వ నిరతిశయానుభావానంద భరితాంతఃకరణుండ నగుచుండి.

విరా. 1—2

ఆసారము సం. వి. అ. పుం.

మహావృష్టి, జడివాన.

వ. ప్రముఖ రథిక జనంబులు గోపాల వర్గంబు ననర్గళ ప్రసారంబగు శరాసారంబుసం గప్పినం గని. విరా. 4—4

ఆసాసలు వి. బహు. (ఆస + ఆస)

అధికాశ, పేరాస.

క. ఆసాసల వచ్చితి నన్నుఁగాసిం బెట్టి యద యడవిఁగలసెను.

శాంతి. 3-153

ఉ. ఆసాసల నొక్కరుండయను నాగ్రహవృత్తి బలంబు పైఁబడున్.

విరా. 5-280

మ. పఱచున్ దవ్వుగఁ జేయలంటి నిలుచుం బట్టీక యాసాసలం, బిఱు వోవుం. (ఆసాస అని పాఠాం) ఆర. 6-327

ఆసించు స. క్రి. (√ఆస)

అపేక్షించు, కోరు.

తే. ...నీ వింత సెప్ప, నేల సర్వలోకముల కధీశుఁడైన, నీ గురుం

డొరు నాసించునే మహేంద్ర. అశ్వ. 1-36

సీ. నీ సొమ్మునకు నొరుఁ డాసించుచుండఁగ, దానికిఁ దగ రక్షదలఁచు
చునికి. అను. 4-384

ఆసిక్తము సం. విణ. (అ. ఆ. అ.)

తడుపఁబడినది.

శా. ...శోణితాసిక్తాకారతఁ బొంది. విరా. 5-34

ఆసితము సం. వి. అ. న.

నిరర్థక ప్రయత్నము.

క. శతవర్ష వృద్ధుఁడవు నీ, వతికృశుఁడ వశక్యమైన యర్థమునం దా,
సిత మేలసేసి కడుదు,ర్మతివై తింకెన్నఁ డిది సమాప్తిం బొందున్.
అర. 3-258

శ్లో. కిమిదం వర్తతే బ్రహ్మన్ కించ తేహ చికీర్షితమ్
అతీవ హి మహాన్ యత్నః క్రియతేఽయం నిరర్థకః.
సం. భా. అర. 185-35 శ్లో.

"ఆస్థితి, ఆస్థల"అని పాఠాంతరములు. 'అస్థత' అని సం. ము. చూ
అస్థత.

ఆసీన సం. విణ. (అ. ఆ. అ.)

కూర్చుండినది.

క. అవ్విదేహపతికి నాసన్నంబగు నుచితాసనంబున నాసీనయై యుండి.
శాంతి. 6-171

ఆసీనత్వము సం. వి. అ. న.

కూర్చుండుట.

క. మితభోజివై వివిక్తక్షితి సావిత్రీ జపంబు సేయునది యహస్థ్సితి
యు నిశాసీనత్వము, మఱి నేమఱ కట్టులైన మాను నఘంబుల్.
శాంతి. 1-317

ఆసీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కూర్చున్నవాఁడు.

వ. ...బలదేవ సహితంబుగఁ దాను నాసీనుండయ్యె. శల్య. 2-232

ఆసురము సం. విణ. (అ. ఈ. అ.)

రాక్షస సంబంధమైనది, భయంకరము.

క. ఆసాత్యకి వేటొక వి, ల్లాసురగతి నెత్తి. భీష్మ. 3-210

క. ...విసివితి, ననఘా యే నింకఁ జాల నాసుర విధికిన్.

భీష్మ. 3-365; ఆశ్వ. 3-86

వి. అ. పుం.

1. రాక్షసు లాచరించు విధి.

ఆ. మునికుమారు నెగచికొని వచ్చి నిశితశూలాయుధమునఁ బొడిచి యాసురమున, రక్కసుండు చంపి యకాంతయును దాను, నరిగె రైభ్యు కడకు నాక్షణంబ. అర. 3-271

వ. ఇమ్మహీశుం డాసురంబున నాసురియం దనురక్తుండై.

ఆది. 3-187

2. అష్టవిధ వివాహములలో నొకటి.

క. వెలవన్నుట యాసురము చూవె పౌరవముఖ్యా. అను. 2-228

చూ. వివాహము.

ఆసురి సం. వి. ఈ. స్త్రీ.

1, అధర్మ ప్రవర్తనముగల స్త్రీ, రాక్షసులలో నొకతెగవారైన అసురుల యంశమునఁ బుట్టిన స్త్రీ.

సీ. పరమేశ యాసురి పైశాచి రాక్షసి,యను పేళ్లుగల వధర్మాంగన లకు, వ్యభిచార తత్పరత్వంబు వారికి నెల్లఁగల దసురాంశజ క్రౌర్యనిరత, దనయిచ్చఁ బొలియించు ధనధాన్యములు చల హృదయ భోగపరాత్మ ఈర్ష్యగలదు. అను. 5-299

2. రాక్షస స్త్రీ.

వ. ఇమ్మహీశుం డాసురంబున నాసురియం దనురక్తుండై పుత్ర త్రయంబు వడసి. ఆది 3-187

ఆసూత్రణము సం. వి. అ. న.

చొచ్చుకొని యుండుట, ప్రవేశము

క. క్షేత్రజ్ఞుం డనఁగ నిఖిల, గాత్ర వ్యాప్తత్వ మహిమ గలిగి సమీరా, సూత్రణమున జీవుండును, గోత్రమునై సర్వవర్తకుం డగు చుం డున్. శాంతి. 4-98

ఆసూత్రితము సం. వి. అ. న.

ఒకదానితో నొకటి కూర్పఁబడినది, అంటింపఁబడినది.

క. శ్రీ సంశ్రయ మంగళగౌరీసంగమ విభవ పుణ్యరేఖా సంపద్వ్యా సిత వక్షోవామాంగా సూత్రిత చిత్ర మహిమ హరిహరనాథా. ద్రోణ. 1-1

ఆసేకము సం. వి. అ. పుం.

1. పోయుట, క్రుమ్మరించుట,

వ. ....ఆత్తేజధనుం డాజ్యధారా చ్ఛటాసేకంబున నుద్రేకంబు నొందిన హుతవహుండునుం బోలె నుండె. కర్ణ. 3-352

2. చల్లుట. ఆది. 7-43

ఆసేవనము సం. వి. అ. న.

చక్కఁగా సేవించుట, మరల మరల సేవించుట

తే. త్రిపథగాసేవనమున సిద్ధించునట్టి, గతి జనములకు నియత కల్పితములయ్యు, నధ్వరంబును బ్రహ్మచర్యంబుఁ దపము, సంపరి త్యాగమును జేయఁజాల వనఘ. అను. 3-102

(ఇచ్చట పూజ సల్పి స్నానము చేయుట యని యర్థము)

ఆస్తరణము సం. వి. అ. న.

తివాచి, కంబళి, వస్త్రము మొదలగునవి పఱచుట.

వ. ...సమున్నతౌదుంబర పీఠంబునం బరమాస్తరణం బొనర్చి యంగపతి నందు నిలిపి కర్ణ. 1-56

ఆ. పట్టి యతఁడు దనదు పై చీర యాస్తరణంబుసేసి భూస్థలంబునందుఁ బెట్టె. అశ్వ. 1-4

కుశాస్తరణము. అను. 3-130

2. పఱచెడు చాఁప (కృష్ణాజినము మొదలగునది)

వ అక్కొకపలి యొక్కనాఁడు తన కుఱువు దలయంపిగాఁ గృష్ణాజి

నా స్తరణంబున నిజనాథుండు నిద్రితుండై యున్న యవసరమున
ఆది 2-157

ఆస్తికత సం. వి. ఆ. స్త్రీ.

ఆస్తికభావము, భగవంతుఁడు గలఁ డనియు, పరలోకము గల దనియు, నమ్మిక.

క. విను మాస్తికతా శ్రద్ధా, వినయంబులు గలుగువారు వీనికి నెల్లన్,
జననాథ యర్హులు. శాంతి 1-319

ఆస్తికుఁడు సం. విణ. (అ. ఈ. అ.).

దేవుఁడు కలఁడనియు, పరలోకము కలదనియు నమ్మువాఁడు.

క. ఆస్తికచేతస్సహితా. ద్రోణ. 4-336

ఆస్తికము సం. వి. అ. న.

సంస్కృత భారతమునందలి నూరుపర్వములలో మూఁడవ పర్వము. (ఆస్తీకుని చరిత్ర) చూ. ఆది, 1-32

ఆస్తీకుఁడు సం. వి. అ. పుం.

జరత్కారుని కొడుకు. ఈతఁడు జనమేజయుని సర్పయాగ మాపెను. చూ. వివ. ఆది. 2-220 మొ. 287

ఆస్తీర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

పఱపఁబడినది.

సీ. వేదాంత విదులను మోదించునట్టిది జపకర్మ మత్యంత శాచ
శాలి,యై కుశాస్తీర్ణ సమావనీతలమున. శాంతి 4-180

ఆస్థత సం. వి. ఆ. స్త్రీ.

అభిలాషత్వము, కోరిక, నిరర్థక ప్రయత్నము.

(ఇది ఆనందవారి ప్రతిలోని 'ఆసితము'నకు మాఱుగా సం.ము. పాఠము) ఆసితముకన్న ఆస్థతయే యుక్తముగా నున్నది. చూ. ఆసితము

ఆస్థాన మండపము సం. వి. అ. పుం.

సభామందిరము, కొలువు కూటము.

వ. ...ఆస్థాన మండపంబునకు వచ్చి. ద్రోణ. 3-7

ఆస్థానము సం. వి. అ. న.

కొలువు, రాజసభ.

వ. ...విరాటుండు వెడలివచ్చి బయలి కొలువిచ్చుటం జేసి తదా స్థానంబు సేరంబోవునప్పుడు. విరా. 1-184

ఆస్పందనము సం. వి. అ. న.

అదరుట.

వ. ...తన దక్షిణ భుజాస్పందనం బుపలక్షించి. అర. 4-115

ఆస్పదము సం. వి. అ. న.

1. తావు, చోటు.

ఉ. ...సాత్యవతేయు సంస్మృతి, శ్రీవిభవాస్పదంబయిన చిత్తము నోడ. విరా. 1-30; విరా. 1-301

(కొన్నిచోట్ల దీనికి మహద్వివక్షయుం గాన్పించుచున్నది)

మ. అయ్యా వివేకాస్పదులైన పాండవులు. సభా. 2-63

2. ఆధారము, ఆశ్రయము.

క. పదపడి దుర్యోధనుం డున్మదుండై తలుమంగ ధర్మనందనుండు జయాస్పదముగం బరికొల్పంగ బెట్టిదముగ నొండొంటిం దలపడియె సైన్యంబుల్. భీష్మ. 1-241

ఆస్పదీభూతుండు సం. విణ. (అ. ఆ. అ.)

ఆస్పదముగానైనవాండు,

మ. ...సత్స్వభలందు మెచ్చంబడునే హాసాస్పదీభూతుండై.

ఆది. 7-49

ఆస్పర్శనము సం. వి. అ. న.

తాంకుట.

వ. ...అప్పుడమితేండు సితకుసుమాక్షత కాంచన రజత రత్న గర్భా స్పర్శనం బాచరించె. శాంతి. 1-371

ఆస్ఫాలనము సం. వి. అ. న.

తాడనము, చలచుట, చలుపు.

వ అప్సరపతి కట్టెనుట నిల్చి భుజాస్ఫాలనంబుఁజేసి యిట్లనియె.
విరా. 2-6; శల్య. 1-102; కర్ణ. 1-73

ఆస్ఫురితము సం. విణ. (అ. ఆ. అ.)

జళిపింపఁబడినది, హఠాత్తుగా ఆడింపఁబడినది

చ. ...ఆస్ఫురిత మహాయుధోగ్ర రుచిపుంజ విజృంభణ ఘోరమయ్యె.
విరా. 5-28

క. ...అట్లాస్ఫురితాస్త్రిఁ శార్ఙ్గ నత్యుద్ధర బాణ సమగ్రుఁ డైన
ద్రోణుఁడు నొదివెన్ ద్రోణ. 3-66

ఆస్మేరము సం. విణ. (అ. ఆ. అ.)

వికసించినది.

క. ...సంతతాస్మేరమతీ అర 6-1

ఆస్యము సం. వి. అ. న.

1. ముఖము, మోము.

చ. ...నితాంతదంత పీడనరట దాస్యగంగ వికటభ్రుకుటీ చటుల
ప్రవృత్త న,ర్తనఘటనా ప్రకారభయదస్ఫురణా పరిణద్ధమూర్తియై
విరా. 2-133

2 నోరు.

ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునం దొకనాఁడుఁ గీడు పల్కఁ
గన్నఁడు లేదు. ఉద్యో. 2-63

ఆస్వాదనము సం. వి. అ. న.

ఆస్వాదించుట.

క. ...భక్తిరసైకా,స్వాదన సుకరానందో,త్పాదన దివ్యమతినగుచుఁ
దగ నెఱిఁగింతున్. భీష్మ. 1-69; శాంతి. 3-168

ఆస్వాదము సం. వి. అ. పుం.

త్రాగుట.

మ. ...నీ,యనుజుల్ మద్యవచనంబు గైకొనక తోయాస్వాదులై
యివ్విధం,బున ప్రాణచ్యుతిఁ బొందిరి.
(ఇచ్చట మహాద్వీపత) అర. 7-414

ఆస్వాదించు సం. స. క్రి.

రుచిచూచు, చవిచూచు.

వ. దుశ్శాసనుం జంపి భీముండు తద్వక్షోరక్తం బాస్వాదించుటయు.
ఆది. 1-48

వ ...బాహులకు వండిన నంజుళ్లు దెప్పించి యాస్వాదించి.
అర. 2-197

2. స్పృశించు, తాఁకు.

వ. ...ఘోరసమీర ప్రేరితంబై దుర్వార శిఖాజిహ్వాల నంబరంబు-
నాస్వాదించుచున్న యనలంబుం గని. ఆది. 2-101

శ్లో. నభస్స్పృశంతం జ్వాలాభిః సర్వభూత భయంకరమ్.
సం. భా. ఆది. 32-24

3. త్రాగు, పానము చేయు.

మ. ...దుశ్శాసనున్ లోకభీకర లీలన్ వధియించి తద్విపుల వక్ష
శ్శైలరక్తాంబు నిర్ఝర ముర్వీపతి చూచుచుండ నని నాస్వా-
దించు నుగ్రాకృతిన్. సభా. 2-288

క. కలహమున నిట్లు సురవీరులఁ బల్విర నోర్చి యొక్కరుఁడ య-
మృతముఁ దెక్కలికొని యాస్వాదింపక, యలోలుఁడగు వానిఁ
జూచి హరి యిట్లనియెన్. ఆది. 2-104

సీ అర్ధరాత్రమున నవ్వు డందుల కేతెంచె, గజయూథములు జల-
కాంతఁ జేసి, యంబుధి విమలతోయంబు లాస్వాదింపఁ జనుదెంచు
జలధరసమితి యట్ల. అర. 2-110

4. తిను, భుజించు.

వ. ...నీరస వన్యమృగ మాంసఖాదన జాత నిర్వేదనపరుండ నయి
పెద్ద కాలంబునకు మానవ మాంసం బాస్వాదింపఁ గంటి.
ఆది 6-185

ఆహతము సం. విణ. (అ. ఆ. అ.)

కొట్టఁబడినది.

సీ. ...దండాహతంబైన మహాహి వోలె కర్ణ. 3-331

చ. ....తద్రథచోదకు మార్గత్రయాహాతుఁడుగఁ జేయ.
కర్ణ. 1-117

ఆహతి సం. వి. ఇ. స్త్రీ.

వ్రేటు, దెబ్బ.

మ. వజ్రాహతింగూలు శైలనికాయంబన.
విరా. 2-75; విరా. 5-194

ఆహననము సం. వి. అ. న.

కొట్టుకొనుట, చంపుకొనుట.

చ. ...అట్టి బిడ్డల కకారణ రోషమునం బరస్పరాహననము గల్గి
చావలసె నందఱ క్కట కట దైవ మల్గినన్. మౌస. 1-109

ఆహరణము సం. వి. అ. న.

1. ఆకర్షించుట, లాగుట, పైకిఁదీయుట.
మందాక్రాంతము:- ... రణ నిపుణ ప్రాపణీయాను
భావా. స్త్రీ. 2-184

1. నాశనము చేయుట.

క. భూతాహరణంబు నిజ, ద్యోతనము దదీయవృత్తి దుర్ధశపుత్రా.
శాంతి. 5-161

3. ఆహరించుట, గ్రహించుట, స్వీకారము.

క. కమలా విధేయుఁడగు నా, హరి యతనికిఁ గానవచ్చు నట్టులుగాఁ
దెచ్చెర వచ్చి హవిర్భాగాహరణం బొనరించి చనుదు నతికుపి
తుండై. శాంతి. 6-363

4. తెచ్చుట, తీసికొనివచ్చుట.

చ. వినతకు దాస్యమొండె నొకవెంటఁ దదీయ నిరాసహేతువై,
యనఘ విచార నాకు నమృతాహరణంబు విధేయమయ్యె.
అను. 1-251

క. యమునా స్నానంబునకును, సుమతోయాహరణమునకు సువ్రతుఁ
డా సంయమి సనియె. ఆశ్ర. 2-88; అర. 3-96 ఆది. 4-47

5. అపహరించుట, కాఁజేయుట.

క. ...విప్రస్వాహరణము భూపాలవరున కాపదఁ దెచ్చున్ అను. 2-440; ఆది. 1-32

వ. కుండలాహరణంబు సవిస్తరంబుగాఁ జెప్పిన విని. అర. 7-374

ఆహరించు సం. స. క్రి.

1. అపహరించు, గ్రహించు.

వ. అఖిల జగద్ధన మాహరించి కొనవేల. అశ్వ. 4-268

ఆ. ...యాగముల భాగ, మాహరింతుఁగాన హరియు నంద్రు. శాంతి. 6-481

2 అరగించు, తిను.

ఆ. బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాస,ములకుఁ జిత్తశుద్ధి ఫల జలంబు, లాహరించి యునికి కాధిరాజ్యము పత్త్రి,భక్షతకు దివంబు ఫలము లధిప. అను. 1-143

3. ప్రోగుచేయు, సంపాదించు.

వ. ...మయుండు లోకంబులం గల యెువ్వలందెల్ల నుత్తమ సారం బులు తిలప్రమాణంబు లాహరించి యొక్క కామినిం గావించి తిలోత్తమ యను పేరిడి. అను. 4-425

4. తీసికొను.

గీ. శస్త్రజీవికయును నరి పన్న భాగ,మాహరించుటయును భృత్యు నరయుటయును, బ్రజలవాదంబు వినుచోటఁ బక్షపాతి,గామియును రాజులకుఁ గృత్యకర్మకోటి. అను. 5-11

5. తీసికొని వచ్చు.

వ. అయ్యుదంకుం డట్లు దన మహాతపంబు బలిమిం బరాక్రమించి యనన్య సులభంబులగు కుండలంబు లాహరించి గురుజన మనోరథ సిద్ధి గావించె. అశ్వ. 3-113

ఆహవనీయము సం. వి. అ. పుం.

అగ్నిహోత్రభేదము (ఇది దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయము అనెడి త్రేతాగ్నులలో నొకటి)

క. విను గార్హ్యపత్యమును న్యయ్యనలము విహరింపఁబడి తదాహవ
నీయం,బన వెలుఁగునట్లు వెలుఁగును, జనకుఁడు దాఁ బుత్రుఁడై
నిజద్యుతి తోడన్. ఆది. 4-86

ఆహవము సం. వి. అ. పుం.

యుద్ధము.

తే. దొరలు దలపడ్డ నాహవదోహలమున, నుభయ బలములు దమ
కించి యొర్వలేక. విరా. 3-190

అహా దే. వి.

ఆశ్చర్యము.

శా. అహా పుట్టెడు లాఁతి చూపఱకు హాహా పుట్టు మీ వారికిన్.
శల్య. 2-248

ఆహారత సం. వి. ఆ. స్త్రీ.

ఆహారమగుట.

క. ...ఖ్యాహారత నొందఁ దలఁపనగునె నరేంద్రా. శాంతి. 1-48

ఆహారము సం. వి. అ. పుం.

1. భోజన పదార్థము.

వ. వన్యాహారంబుల శరీర యాత్రలు నడపుచు. విరా. 1-147

2. భోజనము.

సీ. పదుమూఁడు వర్షముల్ పగలును రేయును, గర్ణు దర్పం బెట్లు
గడతునొక్కొ, యను చింతఁ జేసి యాహార నిద్రలు లేక, పరి
తాపమందితి. కర్ణ. 2-38

3. (పశువుల) మేఁత, తిండి.

సీ. (అశ్వములకు) దేశకాలోచితాహార ప్రయోగ భంగి.
విరా. 1-268

సీ ...ఆహారంబునకుఁ బిల్లి యచటఁ దిరుగఁబోయి శాంతి. 3-208

4. చతుర్విధములగు ఆహారములలో నొకటి. భక్ష్యము, భోజ్యము,
చోష్యము, లేహ్యము అనునవి చతుర్విధాహారములు.

వ. ఇట్లు చతుర్విధాహారంబుల నందఱం దృప్తులం జేసి యున్న యా నందినిం జూచి విశ్వామిత్రుండు. ఆది. 7-97

ఆహితము సం. విణ. (అ. ఆ. అ.)

1. స్థాపింపఁబడినది. ఉంపబడినది, పుట్టింపఁబడినది.

ఉ. ఆహిత గౌరవంబగు శుభాంగముఁ దేజముఁ జూడబుద్ధి సందేహముఁ బొందుచున్నది. విరా. 1-295

2. కలిగింపఁబడినది.

క. సితనీలాదిక వర్ణా, హిత వైకృత దూర. శల్య. 2-421

ఉ. సధర్మకోపాయసమాహితంబును. అను. 2-461

3. చేయఁబడినది.

క. శ్రీ మదరేఖవిషాదవి,రామాహితగాఢ శమధురా. విరా. 4-1

4. కూడినది.

క. అమృతము నభవము నజరము, నమలము నగు తన్ను మృతము నాహితభవమున్, సమధిక జరమును మలసహి,తముగా నతఁడు మమతఁ దలఁచు నరేంద్రా. శాంతి. 6-18

ఆహితాగ్ని సం. విణ. (ఇ)

అగ్నిహోత్రమును గృహమునం దెప్పుడును ఆధానవిధి పూర్వకముగా స్థాపించుకొని యుండువాఁడు.

ఆ. ఆహితాగ్నిఁ బుణ్యుఁ డను శ్రుతి జననియు, జనకుఁడును గురుండు సద్గతియును. శాంతి. 5-487

వ. అని పలుకుటయు ధర్మనందనుం డిట్లను నీ యఖిల జనంబులు నాహితాగ్నులయట్ల యగుం గాక. స్త్రీ. 2-172

ఆహుకుఁడు సం. వి. అ. పుం.

హార్దికుఁడు, కృతవర్మ తండ్రి.

(ఇతఁడు ఉగ్రసేనుని తండ్రి ఆహుకుఁడు కాదు)

వ. ఆహుకాత్మకు వలన నంత వృత్తాంతంబును వెతిఁగి. అర. 1-179

శ్లో. దృష్ట్వా శంకోపపన్నోఽహ మప్పృచ్ఛం హ్రాదికాత్మజమ్
ఏవముక్తస్స తు మయా విస్తరేణేదమబ్రవీత్,
రోధం మోక్షం చ సాల్వేన హార్దిక్యో రాజసత్తమ.
సం. భా. ఆర. 70-3, 4 శ్లో.

ఆహుకుఁడు (హ్రాదికుఁడు) ద్వారకకుఁ జెందిన యొకరాజు. ఈతఁడు ద్వారకను శత్రువుల నుండి కాపాడుచుండును.

శ్లో. ఏవం సువిదితా రాజన్ ద్వారకా భూరిదక్షిణా
ఆహుకేన సుగుప్తా చ రాజ్ఞా రాజీవలోచన.
సం. భా, ఆర. 15-28

శ్లో. రాజానమాహుకం చైవ తథైవానకదుందుభిమ్
సం. భా. ఆర. 20-7 శ్లో.

ఆహుతి సం. వి. ఇ. స్త్రీ.

(దేవతల నుద్దేశించి) అగ్నియందు మంత్రపూర్వముగా వేల్చుట.

మ. ...చటులాస్మదీయ విశిఖాగ్నిజ్వాలలం దాహుతుల్, వరుసం బెట్టుదు ధార్తరాష్ట్రితతి నైశ్వర్యం బవార్యంబుగన్.
ఉద్యో. 2-301

వ. ...ఈ పదింటిని గ్రమంబుగా నాహుతులు సేయు హోతలు.
అశ్వ. 2-18

2. హోమద్రవ్యము, హవిస్సు.

ఆ. ఇవ్విధమున నేరి యవ్వేదిలోపల, భాసమానుఁడైన పావకునకు, దేహ మొక్క యాహుతిగఁ జేయుటకుఁ దగు,నంత లేక యునికి నతఁడు సూచి.
సౌప్తి. 1-118

ఆహూతము సం. విశే. (అ. ఆ. అ.)

పిలువఁబడినది.

వ. అనుటయు విని మున్నాహూతంబైన హంసం బక్కాకంబు నాలోకించి.
కర్ణ. 2-62

వ. ...హేమకూటంబున నుపలంబుల వలన నెలువడు దహనంబున నాహూతంబులై వచ్చు మేఘంబులను జూచి విస్మయం బంది.
ఆర. 3-85

ఆహూతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

పిలువఁబడినవాఁడు, ఆహ్వానింపఁబడినవాఁడు

వ. అయ్యోగీంద్రుండు దేవేంద్రుని దేవతలనుం బిలిచె నమ్మహానీయ మంత్రశక్తి నాహూతులైన యప్పురుహూత ప్రభృతి బృందారకులు. అశ్వ. 1-98

వ. ...అనద్యూతార్థం బాహూతుండనై మగుడ నగునే యని. సభా. 2-278

ఆహృతి సం. వి. ఇ. స్త్రీ.

ఆహరణము, హరించుట.

చ జగత్త్రయీ విధాయక పరిరక్షక ప్రతి సమాహృతికారక చిత్ర వృత్తి భావక. కర్ణ. 8-399

ఆహ్నికము సం. వి. అ. న.

ప్రతి దినము నిర్ణీత కాలమునఁ జేయఁదగిన కర్మము.
(సంధ్యావందనాదికము)

వ. ...మధ్యాహ్నం బగుటయుఁ గృతాహ్నిక విధానుండై గ్రామంబున కరిగి. అర. 5-9

ఆహ్లాదనము సం. విశే. (అ. ఆ. అ.)

ఆనందము గలిగించునది, సంతోషపెట్టునది.

క. ...రత్నభూషిత రూపంబును గురుదేశాహ్లాదనంబును నగు నిజ కార్ముకంబు మోపెడలించెన్, విరా. 1-170

ఆహ్లాదము సం. వి. అ. పుం.

సంతోషము, ఆనందము.

వ. ...తెలియం జెప్పిన నతండు పరమాహ్లాదంబునం బొంది. విరా. 2-274

ఆహ్లాది సం. విశే. (న్. నీ. న్.)

సంతోషము గలిగించునది.

మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జితకథోపేతంబు నానా రసాభ్యుదయోల్లాసి విరాటపర్వము. విరా. 1-7

అహ్వాయము సం. వి. అ. పుం.

పేరు.

తే. ఫల్గునాహ్వాయ ముత్తరఫల్గుని వి,శిష్ట కాల సంజననత(జేసి కలిగె.

విరా. 4-146

అ. ...నరుని భార్య లులూపి చి,త్రాంగద యన(బర(గు నాహ్వాయ

ములు. అశ్వ. 2-48

అహ్వాయు(డు సం. వి. అ. పుం.

పేరు గలవా(డు.

తే. అతని యనుజుండు సూర్యదత్తాహ్వాయుండు. విరా. 3-147

అహ్వానము సం. వి. అ. న.

పిలుచుట, పిలుపు.

వ. నానా దేశాధీశులు పరస్పరాహ్వాన నాదంబులు...శెలంగ.

ద్రోణ 2-78

ఆళి సం. వి. ఇ. ఈ. స్త్రీ. (ఆలి)

సమూహము.

క. అతిపక్వతాల సుభగ ఫలాళీ,బంధురతరాలు. విరా. 3-229

ఇ

ఇ[1]

ఇ, ఈ, ఏ-ల మీ(ది 'కు ను, వు' క్రియావిభక్తుల యొక్క ఉకారమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా :- మానిసికిన్ ఉద్యో. 3-107; వారికిన్ ఉద్యో. 3-112; ఇంగిత. 58)

వేదివి, నెచ్చెలివి, సుకృతివి ఉద్యో. 1-153; వచ్చితిని అది. 1-95; వచ్చితిమి అది. 4-27; వచ్చితివి అది. 5-99; వచ్చితిరి అది. 7-2.

2. కొన్ని శబ్దములకు విభక్తి ప్రత్యయములు పరమగునపుడు ఆదేశముగా వచ్చు ఔపవిభక్తిక వర్ణము.

ఉదా :- నోరికిన్ విరా. 4-98; వారియందు ఉద్యో. 2-160

3. అలుక్సమాసమున 'చేత, తోడ, వలన'-ల అంత్యమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా :- అతని చేతిబలుపు భీష్మ. 2-322; అతని వలని వెఱపు శాంతి. 2-58; నీతోడి సఖ్యంబు అది. 7-51.

4. ఇ, ఏ-వర్ణములు కూడునపుడు అనాద్యమైన ధాతూకారమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా :- అరిగి విరా. 2-112; అరిగెను ద్రోణ. 2-231.

5. ఊష్మరేఫ భిన్నమును అసంయుక్తంబు నగు హల్లు పరంబగునపుడు వృత్తియందు సర్వనామమగు 'ఈ' శబ్దమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా :- ఈ విధము, ఇవ్విధము భీష్మ 1-166; ఈముని, ఇమ్ముని శాంతి. 3-95.

6. ఔపవిభక్తికములగు 'టి, తి' వర్ణములు పరమగునపుడు ఉకారమునకు ఆదేశముగా వచ్చునది.

ఉదా :- ఆఱిటిన్ ఉద్యో. 2-27; ఐదు, ఐదెంటిని అను. 4-279.

7 కొను ధాతువు అనుప్రయుక్తమగునపుడు యాంతధాతువులకు నిత్యముగను ఇతర ధాతువులకు వికల్పముగా వచ్చునది.

ఉదా :- పట్టికొను ద్రోణ. 5-312; తలంచికొను అను. 1-269; చేసికొని అది. 8-26.

8 క్రియలపై భూతంబున వచ్చునది.

ఉదా :- కావించితి అర. 4-68; కావించినవారు అది. 4-266; కావించినన్ అది. 6-158

ఇ[2] అవ్య.

ప్రశ్నార్థకమగు 'ఏ' శబ్దమునకు మహన్మహాత్వ్యర్థములందు అనుప్రయుక్తమగునది.

ఉదా :- ఏది విరా. 5-322.

ఇ[3] ప్ర.

1. కొన్ని ధాతువులపై వచ్చు కృత్ప్రత్యయము.

ఉదా :- చేయు + ఇ = చేయి విరా. 1-78; ప్రతిమ్మరు + ఇ = ప్రతిమ్మరి ఉద్యో. 2-9.

2. క్త్వార్థమున వచ్చు ప్రత్యయము.

ఉదా :- ఇచ్చి విరా. 5-378; పెట్టి అర. 1-119.

ఇంక దే. అవ్య. ద్రు. ఇఁక

1. ఇతఃపరము, ఈపైని, ఇందుమీఁద.

వ. ఒక్కయెడ నరదంబు లరిగిన చొప్పు గాంచి దానివెంబడిం జని చని.

క. కేవల సూతులతోడన, పోవుట గని వారిఁజేరఁబోపక యది యింక, కే వంకఁబోవునొకో యను, భావనఁ బోయితిమి దానివజ్జన యేమున్.
విరా. 3-83, 84

వ. చెప్పు మింక నప్పాండవు లేమిసేయువారనిన విదురుం డిట్లనియె.
అర. 1-45

క. పాముఁబొదివి పడఁదిగిచిన, చీమలగమి యట్ల ద్రోణుఁజిక్కువఱిచెఁ గా, కేమి బహుదేశ సైన్యము, లేమనఁగల దింక నూఁత యెవ్వరు మనకున్.
ద్రోణ. 1-85

ఆ. ఇంకనైన మమ్ము నెఱుఁగంగ నగునొక్కొ.
ఆది. 6-90

2. ఇంతకంటె వేఱు, ఏతదన్యము.

తే. (జమదగ్ని పరశురామునితో) సమరముడుగు నారాయణసఖుఁడు నరుఁడు, సవ్యసాచినా నింకొక జన్మమొంది, యితని వధియించుఁ గాని తక్కితరజనములకు నసాధ్యుండు భీష్ముఁ డాలంబులోన.
ఉద్యో 4-357

క. నరుఁ డొక్కరుండు దక్కఁగ, గురుఁడు గడగినపుడు మాఱుకొనఁ
జాపధరుం డొరుఁడు గలఁడె మఱి వెదకిన, హరుఁడు గలం డింకఁ
గలుగు ననరా దెందున్. విరా. 5-128

3. అంతకంటె నధికముగా.

వ. విదురు దిక్కు మొగంబై ధృతరాష్ట్రుండు నీ చెప్పిన నీతివాక్యం
బుల నామనంబు దనివోవ దింకను జెప్పుమనవుడు. ఉద్యో. 2-65

క. ధనమున విద్యను సంతతిఁ, దనిసిన వారెందుఁగలరె ధవళేక్షణ
కావున నాకింకను బలువురఁ, దనయులఁ బడయంగవలయు ధర్మువు
పేర్మిన్. ఆది. 5-119

4. మఱియు.

ఉ. ...నీకరుణ నిట్లు పదస్థుఁడనైతి నింకజ,న్మాంతర దుఃఖముల్
దొలఁగు నట్లుగఁజేసి సుఖాత్ముఁజేయవే. విరా. 1-21

ఆ. నీచేత, భంగపడితి మింకఁ బలుకులేల. భీష్మ. 2-121

తే. క్షరము నక్షరమును ననఁ గలుగు రెంటి, నేర్పఱించి మున్ను సెప్పితి
నింక నొకటి, సెప్పఁ గందు. శాంతి. 6-46: ఆశ్వ. 1-158

5. మఱి విచారింపఁగా.

తే. ఎవ్వరి యాంద్రురింకఁ, బరిభవంబునఁ బొందక బ్రదుకువారు.
విరా. 2-140

చ. వాఁ, డిల మన నింక వాండ్రకును నెవ్వరు భంగము నీఁగజాలు
వారు. విరా. 2-231

6. మరల, రెండవ పర్యాయము.

వ. ఆసంరంభము నూచి సుయోధనుం డశ్వత్థామతో నింకను నమ్మ
హాస్త్రంబు బ్రయోగింపుమనుటయు నతం డది పునఃప్రయోగంబున
కర్హంబుగాదు. ద్రోణ 5-390

7. ఇప్పటికిని

సీ. విషయోపభోగాభిలషణ మింకను నాకు వదలక పెరుఁగుచున్న
దియుఁ గాన. ఆది. 3-95

వ. చెట్టచేసి యింకనయినఁ జెచ్చెర సాంబ చారుదేష్ణు లున్న చోటికి సాల్వాభిముఖంబుగా రథంబు వఱపుము. అర. 1—172

ఇంకించు దే. స. క్రి.

ఇంకునట్లు చేయు, లోపల నణఁగునట్లు చేయు.

వ ...తత్కాల జనితంబయిన ఖేదంబునం దొరఁగ సముకట్టు బాష్ప జలంబులు మగుడ నింకించుచు. విరా. 1-78

ఇంకు దే. అ. క్రి.

1. (ద్రవపదార్థములు) నేల మున్నగు వానిలో నడఁగు, ఇరుగు.

క. మూత్ర పురీషాదులు తమ, గాత్రములం దింక వారు గారవ మెసఁగం, బుత్రుం డని సంవర్ధిత, గాత్రునిఁగాఁ జేసి రింతకాలము గూర్మిన్. ఉద్యో. 4-84

తే. ...రాజవిహితమైన, పుడమి జనులకు నింకిన మడువులోని, జల చరంబులు పడుపాటు సంభవిల్లు. శాంతి. 2-265

చ. ...నా వచనంబు దప్ప ది,వ్వననిధులేడు నింకిన. అర. 1-141

ఇంగలము వై. వి. (సం. అంగారః-ప్రా-ఇంగాలో)

నిప్పు, అగ్ని.

వ. ఆ పొంత పల్లియకు రయంబునం జని పుల్లతల సంగతంబైన యింగలంబు. శాంతి. 3-317

ఇంగితము సం. వి. అ. న.

1. హృదయమునందలి భావము, అభిప్రాయము.

సీ. అవయవ లక్షణం బాయుఃప్రమాణంబు, గర్భంబు లింగితాకారము లును. విరా. 1-268

2. హృదయమునందలి భావమును దెల్పు చేష్టావిశేషము.

క. ...ఇం,గితవేదివి నెచ్చెలివి సు,కృతి వట్లగుటన్. ఉద్యో. 1-58

వ. తదీయ భార్య దదింగితం బూహించి యతనితోడ. అశ్వ. 4-224

ఇంగువ వై. వి. (సం. హింగు)

రామఠము, ఒకానొక చెట్టుయొక్క జిగురు లేక పాలు

ఈ చెట్టు ఒక నిలువెత్తున పెరుఁగును. దీని ప్రమాణపట్ట అఱచేతి యంత దళసరిగా నుండును. వావిలి చెట్టువంటి యాకులు పూలు గలిగి యుండును. దీనిలోఁ గొన్ని వస్తువులను జేర్చి వంటచేసి యనేక విధము లైన యింగువను తయారుచేయు చున్నారు. దీనిని పులుపు గలిగిన పదార్థములలో నుపయోగింతురు.

ఆ. కటియ జీలకఱ్ఱ గఱివేము గురుజ యింగువ ప్రవర్ధనీయ కోట యగుట. అను. 8-189

ఇంగువు వై. వి. (సం. హింగు)

ఇది ఇంగువకు పాఠాంతరము. చూ. ఇంగువ.

ఇంచు[1] దే. అ. క్రి.

ఇంపగు, ప్రియమగు, రుచించు.

క. కర్ణుండు రేఁచిపెట్టఁగ, దుర్ణయపరులైన శకుని దుశ్శాసను లీ, నిర్ణయమె మేలనఁగ నీ, కర్ణములకు నించునెట్లు కార్యవచనముల్. ఉద్యో 2-248

తే. వస్త్రమాల్యానులేపనావసరములును, జతురతూర్యత్రయంబుల సమయములును, నేము వెలిగాఁగ మా తండ్రి కించునెట్లు, పుత్రులనపట్టి మమ్మేల పోవఁద్రోచు. ఉద్యో. 1-809

ఆ. తనియఁ బండ కుండమును గోసికొనఁ జవి, చేఁదుకాదు విత్తుచేటుఁ గలుగుఁ, బక్వమైనఁగొనిన ఫల మించుఁజెడదు బీ,జంబుఁ గార్యసిద్ధి చందమట్లు. ఉద్యో. 2-56; శాంతి. 6-226; ఆశ్ర. 2-128

ఇంచు[2] అవ్య.

సంస్కృత ధాత్వాదులకును కొన్ని తెనుఁగు ధాతువులకును స్వార్థమునందును, అన్ని ధాతువులకుఁ బ్రేరణార్థమునందును వచ్చు ఆగమము

ఉదా: భుజించు. శాంతి. 4-868; ఆలోకించు విరా. 1-19; పలవించు విరా. 3-5; శ్రావించు విరా. 4-28.

ఇంచుక దే. అవ్య.

1. కొంచెముగా.

తే. ...లాయమున నున్న,యపుడు దొసఁగించుకయులేని యట్లుగాఁగ, మాటిమాటికిఁ బరికించి. విరా. 1—95

ఉ. ఇంచుక యేని పాపమున కెన్నఁడు రోయక యెల్లవారి బాధించి. ఆది. 6-284

సీ. తెలిగన్నుఁగవ కాంతి బొలుపార నించుక కనువిచ్చి చూచినఁగాదె యఖిల- విరా. 2-45

2. కొంచెమైనను.

మ. రణనం ధించుక దోఁపలేద. విరా. 3-159

ఉ. పటుల ప్రమొగ్గువారిఁ గని యించుక కొంకక. విరా. 3-163

చ. అనఘ భవచ్ఛులంబునన యాపద యించుకలేక పాండునం,దనులు నిజాప్తబంధు సహితంబు సుఖస్థితి నున్నవారు ఉద్యో. 1-370

3. కొంచెము, స్వల్పము, సూక్ష్మము.

ఉ. ఎక్కడి మాట గొల్లతన మించుక యేనియు లేదు నీదెసం. విరా. 1-281

క. ...దురితముం, బొరయఁ డొకయించుకయు. శాంతి. 1-296

క, ...ఒకయించుక ముల్లయి,నను బాదతలమున నున్న నడవఁగ నగునే. ఆది. 6-115

(ఒక యించుక = అత్యల్పము - మిక్కిలి చిన్నది)

4 ఇంచుకసేపు, కొంచెమైన కాలము.

వ. ఇంచుక నిద్రించు సమయంబున. విరా. 1-89

ఇంచుకంత దే. అవ్య.

మిక్కిలి స్వల్పముగా, ఏ మాత్రమైనను.

ఆ. యత్న మించుకంతయయినను వలవదు. విరా 1—42

ఇంటిసిరి వి.

ఇంటియందున్న యైశ్వర్యము, గృహసంపద, గృహలక్ష్మి.

ఆ శీలవంతులైన సిరిఁ బొందుదురు ధర్మతనయ నింటిసిరికి నెనయు

నంగ, నెక్కుడనఁగ. శాంతి. 3–130

ఇంత సర్వ. ఔప. అనౌప

1. పరిమాణార్థకము, ఈ కొలఁదిది, ఈ పరిమితి గలది, ఉద్దేశించినంత.

(ఇది సందర్భానుసారముగా ఆధిక్యమును, అల్పత్వమును దెలుపును)

ఆధిక్యము :—

తే. ఇంత ప్రొద్దేల యిచ్చోటికేఁగుదేరఁ గారణంబేమి. విరా. 2–168

వ. అప్పాండవేయాగ్రజుండు వృత్రుని విజ్ఞానంబును విష్ణుభక్తియు నింత యొప్పునే యని యుగ్గడించి. శాంతి. 5–422

క. వెలపెట్టదిగో యెన్నఁడు, నెఱుఁగని నీయట్టివాని కెవ్వరొకో యీ పిటికితన మింత యలవడఁ, గఱపిన వారనుచు శౌరి కలకల నవ్వెన్. ఉద్యో. 8–57

వ. యోధవీరు లితం డింత పెఱచునే యనువారును. భీష్మ. 1–165

గీ. ఇంత పాపంబు సేయంగ నెత్తికొందుమయ్య. భీష్మ. 1–188

అల్పత్వము :—

చ. పొలఁతుక కాంతి యింత పొలివోవఁగ నీకెసలారు తారని,శ్చలత గడంగి క్రోలికొనఁ జాలుటఁ గీచకముఖ్య లోచనం,బులు. విరా. 2–85

చ. ...అతఁడుం, దెఱపి యొకింతఁ గాంచి ఘనతీవ్రశరంబున నారిఁ ద్రుంచి. విరా. 5–141

మ. అరయం దప్పొకయింత మావలన లేదు.

ఉద్యో. 3–358; ఉద్యో. 4–79

2. దీనికి బహువచన రూపముగూడఁ గలదు. చూ. ఇంతలు.

3. ఈ మాత్రము, ఇంతవట్టు.

తే. (కీచకుఁడు)...నా యతుల బాహు,బలముఁ జెనయంగ భవదీయ పతుల కారు, మూఁడు లోకంబులందు వెవ్వాఁడులేఁడు, నిక్కువం బింత నమ్ముము నీరజాక్షి. విరా. 2-56

తే. ఎలమిఁ బొందుము దీనికి నింతయేం.

విరా. 4-175; అను. 4-324; ఆశ్ర. 1-111

4. ఇదమర్థకము, ఇది యను నర్థము నిచ్చును (కొన్ని విభక్తులలో మాత్రమే యుపయోగించును.)

క. రాజధర్మం,బున కిడునఁజేసి యింత పుట్టఁగ వలసెన్.

విరా. 5-120

వ. ...ఇంతకంటెం బరమరహస్యం బొక్కటి చెప్పెద. భీష్మ. 1-238

క. ...అ,జ్ఞాయుతుఁడై యాత్మఁ డింత చర్చింపు మదిన్.

అను. 5-158

5. ఈ సమయము, ఇప్పుడు.

చ. ...గొంతి యింతకున్, బఱుగయి పాలలోఁబడిన బల్లి విధంబున నుండకుండనే. (ఇంతకున్ = ఈ సమయమునకు) ఉద్యో. 3-185

ఉ. ఇంతకు నేర్చు నీకు నొక యింతటిలోన మదీయ వాణిన,త్యంత విభూతిఁ బెంపెసఁగునట్టి నినుం గొనియాడఁజేత దా,నెంతటి పెద్ద. (ఒక యింతటిలోన = ఈ కొలఁది స్వల్పకాలములో) విరా. 1-21

చ. ఎఱిఁగి యెఱింగి నన్నడుగ నేమిటి కిప్పు డెఱిఁగి యింతకు,న్మఱ చుట గల్గెనే (ఇంతకున్ = ఈ స్వల్పకాలములో) విరా. 2-169

తే. ...అప్పు డమ్మగువ యమ్ము, లేటితేరంగఁబోయి యొక్కింత దడసి, యరుగుదెంచిన. (ఒక్కింత = కొంచెము సేపు)

అను. 3-256

6. ఈ సర్వము, ఇదియంతయు.

ఆ. ఏది కులము నామ మెయ్యది యెవ్వరి,దాన వేమి పనికిఁబూని యిప్పు డెచట బుద్ధిఁదలఁచి యేఁగెద వింతయు, నెఱుఁగఁజెప్పు మాకు మెఱుఁగుఁబోఁడి.

విరా. 1-312

క. ఇంతకు మూలము దృష్ణాతంతులతయ. శాంతి. 4-298

క. మీరును వారును జలమునఁ, బోరెదు నెడ నెద్దియెట్లువోయిన నెఱి నే, నూరకయుండుదుఁ దోడె,వ్వారికిఁ బో నింత వికృపం బెబ్బంగిన్, ఉద్యో. 1-88

తరువోజ. .. ఇంకెట్టు,లీ లోకపరివాద మే నుడిగింతు నింతకు నిం-
తయు నెఱుంగరె జనులు. ఆది. 5-28

7. విఱ్ఱ్ంఖణము, చెలరేఁగుట, ద్రోహము, కీడు.

ఉ. ...దీనికై, కీచక యింతసేసితి సుఖత్వముఁ బొందుదుగాక యింక
న,ల్లేచిన నిట్టుగా కుడుగునే. విరా. 2-356

చ. ...నాదు వల్లభకు వీం్రదును గ్రమ్మఱ నింతసేసిరే, యనుచు.
విరా. 3.22

అవ్య

1. అధికముగా, ఎక్కువగా.

సీ. ....అతని -తే- పలుకులకు నవ్వి యా బృహస్పతి మహాత్ముఁ-
డెఱుఁగనే నిన్ను నన్ను నీ వింత సెప్ప,నేల. అశ్వ. 1-33

వ విశేషించి నీవింత ప్రార్థించి పనుప నూరకుండుదునే.
ద్రోణ, 3-293

ఆ. ...వారి కేల యింత వగవ. స్త్రీ. 1-70

2. కొంచెముగా.

చ. ...ధర్మమువన కొకింతయుం దొలఁగఁ ద్రొక్కమి. శాంతి. 1-4

3. ఇంతటిలో, ఇఁకమీఁద, ఇది మొదలుగా.

సీ. ...రాజ్యమునకుఁ, బరునడి యే మింతఁ బాసిన మా పుత్రపౌత్ర
వర్గంబును బాయు. ఆది. 6-127

ఇంతంత

సమీపము.

వ. పరమైకాంతు లగువారి కింతంత నిలిచి శాంతి. 6-377

ఇంతంతలు

ముక్కలు ముక్కలు.

మ. ...తురంగమావయవ సంతానంబు లింతంతలై. ద్రోణ 4-83

(ఇంతింతలు — అని కొన్ని ప్రతులు).

ఇంతింతలు

చిన్న చిన్న ముక్కలు.

చూ. ఇంతంతలు.

ఇంతకు దే. క్రి.

1 ఈ స్వల్పకాలమునకు.

చ ఎఱిఁగి యెఱింగి నన్నడుగనేమిటి కిప్పు డెఱింగి యింతకున్, మఱచుట గల్గెనే. విరా. 2-169

2. ఈ వేళకు, ఇప్పటికి.

శా. .. ఇం,తిం గాముం డిట తేఁడె యింతకని యుద్వృత్తాంగ కోన్మాదుఁడై. విరా. 2-330

ఉ. ...నేఁ,బట్టిన యాయుధంబు వెడఁబాసినఁగాని వధింపఁ బోల ది,ట్టిట్టన కేగు మిప్పరుస యింతక కాలముగాదు దానికిన్. భీష్మ. 1-159

వ. ...నానా దేశాధీశులు నింతకుఁ జనుదెంతురు. ఆది. 7-160; విరా. 3-2

3. ఈవఱకు, ఈనాఁటికి.

వ. అవనభూమి నాతఁ డింతకుఁ జనునో నిలుచునో. మౌస. 161

క. నెచ్చెలులతోడ నెంతయు, మచ్చికఁ దనయిచ్చ నాడ మరిగిన యదియై, విచ్చలవిడి నింతకు ము,న్నిచ్చేడియ మెలఁగు నిట్టు యెఱుఁగదు సుమ్మీ. విరా. 1-250

ఇంతట క్రి.

1. ఈ మాత్రమునకు.

ఉ. ...ఇంతట సంతసింపరాదు. ఉద్యో 1-371

2. ఈ పిమ్మట.

క. ...ఇంతట నేఁటికి నని సొ,లింతము. భీష్మ. 2-40

ఉ. ...జగతీవర యింతటఁ బోయివచ్చెదన్. ఉద్యో. 3-400

(ఇంతక, అంతట పాఠాంతరములు)

ఇంతటిలో క్రి.

ఈ స్వల్ప కాలములో.

ఉ. ...ఒక యింతటిలోన మదీయవాణి న,త్యంత విభూతిఁ బెంపెసఁగు
నట్టి నినుం గొనియాడఁజేఁత. విరా. 1-21

ఇంతటి మానిసి మి. విణ.

ఇంత గొప్ప మనుష్యుఁడు.

క. అంతకుఁ జాలఁడె కర్ణుం, డింతకు మును దాన యిచ్చి యెన్నఁడు
బోంకం, డింతటి మానిసి యలిగినఁ, గౌంతేయుల కెట్లు బ్రదుకఁగా
వచ్చు ననిన్. ఉద్యో. 2-291; ఉద్యో. 2-158; భీష్మ. 8-17

ఇంతటివాఁడు సర్వ.

ఇట్టి గొప్ప శూరుఁడు, ఇంత గొప్పవాఁడు.

వ. ...పరశురాముఁ డింతటి వాఁడగునే. శాంతి. 2-97

ఉ. ...ఇంతటి వానిఁగాఁగ న,త్యాదరవృత్తి మీరు విజయాఖ్య నను
గొనియాటఁజేసి. ద్రోణ. 1-78

ఇంతనంత; ఇంతనునంత; ఇంతనంతలు

1. సమీపము.

తే. ...చంద్రకుండను గూబవులుఁగు, పాలికుఁడను ముంగియు నింత
నంతఁ దోఁచె. శాంతి. 3-208

వ. ...వసువు లక్కడ కేతెంచి యింతనంత నొక్కరేవునం దోఁచి
కృతస్నానులై. (ఇంతనంతలు-అని కొన్ని ప్రతులు) అశ్వ. 4-88

2. దూరదూరము.

వ. ధృతరాష్ట్రుం డేకతంబ యున్నయెడ వృకోదరుం డతనికి నింత
నంత నుండి గాంధారి వినుచుండ. ఆశ్ర. 1-18

వ. ...తమ మెల్లయెడఁ గ్రిక్కిఱిసిన మఱి పాసి నిలిచి రింతను
నంతన్. విరా. 3-195

ఇంతప్రొద్దు మి. వి.

1. ఇంత రాత్రివేళ, అర్ధరాత్రి సమయము.

తే. ఇంత ప్రొద్దేల యిచ్చోటి కేఁగు దేరఁ, గారణం బేమి.
విరా. 2-168

2. ఇంత కాలము, ఎక్కువ కాలము.

ఆ. ...ఇంత ప్రొద్దుఁ, బోరి తింక కాంతిఁబొందు టొప్పు.
అశ్వ. 4-127

ఇంతమాత్ర

ఈ చెప్పిన మాత్రము, ఈ మాత్రము.

తే. ఇతఁడు రాజగు రాజును నింతమాత్ర,గాదు మూర్ధాభిషిక్త
వర్గంబుఁ దనదుఁ, చరణయుగ్మంబు గొలిపింపఁజాలు సార్వ,భౌము
పదవికిఁ దగియెడు ఠంగివాఁడు. విరా. 1-186

ఇంతియ

ఈ మాత్రమే, ఇంతే.

వ. ఉన్మత్త ప్రలాపంబులు పల్కుచున్నవాఁ డింతియకాని.
ఉద్యో. 2-241

ఇంతయంత

చిన్నవాఁడు-పెద్దవాఁడు; బలహీనుఁడు-బలము గలవాఁడు; అల్పుఁడు-అధికుఁడు; చిన్నది-పెద్దది.

ఆ. ...దారుణాస్త్ర మింతయంత యనక యెదిరి నాహుతిఁగొను.
కర్ణ. 2-45

ఇంతయేని ద్రు. కళ.

ఏ మాత్రమైనను, మిక్కిలి కొలఁదిగానైనను.

తే. అంతరంగంబునం దొక యింతయేని యలుకులేక. ద్రోణ. 5-299

తే. ఇతని మది లేదు కలఁక యొక్కింతయేని. ఆశ్ర 1-51

ఆ. ఉటికి మంటలోన నుల్లంబు తెలివొక, యింతయేనిఁ గుంద కిద్ధ
మూర్తిఁ, దేజరిల్లనున్న ధీరవర్యునకుఁ బ్ర,త్యక్షమయ్యె శివుఁడు
దయదలిర్ప. సౌప్తి. 1-125

ఉ. ఓటమొకింతయేనియు సుయోధను చిత్తమునందు లేదు.
ఉద్యో. 3-104

ఇంతలింతలు (ఇంతలు+ఇంతలు)

1. ముక్కలు ముక్కలు, ఖండఖండములు.

సీ. ...దుస్ససేను తను వింతలింతలు దునియలై చెదరి.
ఉద్యో. 1-117

2. చిన్నచిన్నవి.

చ. ...ధరణిం బడియున్న శరీర మింతలింతలు శకలంబులై నెరయ.
ద్రోణ. 1-274

3. ఇంతంత గొప్పవారు, యోధానుయోధులు.

వ. ...ఇంతలింతలు మేటిమగలు మన కార్యంబునకై. కర్ణ. 3-380

ఇంతలు (ఇంత-బహువచన ప్రయోగము)

1. ఈ చెప్పిన పరిస్థితులు, ఇట్టి పరిస్థితులు.

క. ఇంతలు పుట్టిన చోటను, శంతమనంనన యహీనశాంతిపరుండై, కౌంతేయాగ్రజుం డాలము, పొంతం బో నొల్లం డనుము బుధు లియ్యకొనన్.
ఉద్యో. 1-375

వ. ...విరస వచనంబు లాడుచు నింతలు పుట్టించుట యది యర్జును నకుం గార్యంబు.
ఉద్యో. 2-298

2. ఇట్టి ఘోరములు, ఇట్టి హంతక కార్యములు.

ఉ. ...సుజనవత్సల నీ విటులంట వారు మ, మ్మీరసమెత్తి కడ్పుఅచి యింతలుసేసినదాన నీమదిం, గూరిన నొవ్వుసొంపునను గోపము పెంపునంగాదె యారయన్.
ఉద్యో. 3-74

ఉ. ...దుష్టచేష్టల సుయోధనుం డింతలుసేసె.
ఉద్యో. 3-47

ఉ. ...సుయోధనుండు సంభావనసేసి పాలొసంగు పాడియ కల్గిన బాల్యమాదిగా, నేవిధినైననుం జెఱుప నింతలు పాపము లాచరించునే.
ఉద్యో 3-83

సీ. ఇతరేతర ద్రోహమతిం దెగి యింతలుసేయుట గావించె నీయధర్మ పరత లోభంబు.
శల్య. 2-291

వ. ...కురుకులంబునకు గుద్దలిగొని దుర్ద్యూతంబు నీవ తొడరితి దాన నింతలు పుట్టె.
శల్య. 2-328

ఇంతవట్టు దే.

1. ఈ మాత్రము.

తే. ఎల్లభంగుల సైరంధ్రి నేను సింహబలునితోఁ జంపువారమై
తలఁచి నీకు, నెఱుఁగఁ జెప్పంగ వచ్చితి మీవు నింత,వట్టు మన్నన
మాకు నీవలయు ననిన. విరా. 3-14

చ. ...నినుఁ బ్రార్థనసేసెద నింతవట్టు నాచనువునఁ బోవనిచ్చి నృప
సత్తమ పోరికిఁ గర్ణుఁ బంపవే. భీష్మ. 3-171

చ. అతులిత విష్ణుశక్తి సముపాహితమూర్తివి గమ్ము లెమ్ము సం,తత
భుజశక్తి నిట్టి యవధాన మొనర్పఁగ నీవకాని యీ,క్షితి నితరుండు
లేఁ డధిక కీర్తియుఁ బుణ్యముఁ జేరు నిన్ను నూ,ర్జితగుణ యింత
వట్టు తగఁ జేయును గావుము లోకమంతయున్. అర. 4-387

2. ఇదియంతయు, సర్వము.

వ. ...నేనునుం బాండవులను వాసుదేవుని సవినయంబున వీడ్కొని
యింత వట్టును దేవరకు నెఱింగింప వేగంబ వచ్చితి.
ఉద్యో. 2-302

తే. ఇప్పు డీసభ పుట్టెన యింతవట్టు, మీకుఁ దెల్లంబుగాదె. ఉద్యో. 4-7

ఆ. విను మవిద్య గామమునకుఁ గామము గర్మ,మునకుఁ బుట్టఁబట్టు
లనఘ యింత,వట్టుఁ గారణముగ వచ్చుఁ బునర్జన్మ, మంద్రు
తత్త్వవేదులైన మునులు. శాంతి. 4-318

3. ఇది, ఈ విషయము.

క. అనుజులఁ దనుజుల మత్పరి, జనులకు సమయించి వారు సమరోల్లా
సం,బున మెఱయఁ జూడ నేర్తునె, జననాథున కింతవట్టు సంజయ
చెపుమా. శల్య. 2-14

శ్లో. అచక్షథాస్సర్వమిదం మాం చ ముక్తం మహాహవాత్.
సం. భార. శల్య. 30-58

ఇంతింత (ఇంత + ఇంత)

దరిదాపు.

సీ. ...పరమైకాంతు లగువారి కింతంత నిలిచి దుష్కర తపోనిష్ఠఁ
బూని. శాంతి. 4-377

ఇంతింతలు (ఇంతలు + ఇంతలు)

క. పలుకయు వాలును నింతిం,తలు దునియలుసేసె. విరా. 5-158

క. సంతత శరీరముల నన్నిటి, నింతింతలు శకలములుగ నేసె నతం
డున్. అర. 7-120

ఇంతి వై. వి. (సం. స్త్రీ. ప్రా. ఇత్థి ఆ, ఇత్థి)

1. ఆఁడుది, స్త్రీ.

ఉ. అల్లన యింతి యిట్లనియె. ఉద్యో. 1-165

మ. ...ఇంతులుం దగిలి నీపైఁ జూడ్కి నెక్కొల్పి నెమ్మనముల్ విస్మ
యమందఁ జూచెదరు భామా పల్కు లింకేటికిన్. విరా. 1-321

2. భార్య, ఇల్లాలు.

సీ. బ్రాహ్మణుఁ డొకనికి భార్యలిద్దఱు గల, రందొక భామిని యతని
హితము, నడపెడు నవధాన మెడలి యాతఁడు వంపకయ దాన
సురపితృ కార్యపరత, నడఁచుఁ దక్కటియింతి నాథుఁ బాటిం
చఁచుఁ దన్మతంబునఁ జేయు ధర్మవిధులు. అను. 5-287

ఇంతియ సర్వ. (√ఇంత)

ఇంతె, ఇంతయె, ఇంత మాత్రము.

మ. ...పెక్కండ్ర కిం,తియ కాలంబగునట్టి నీమనము శాంతిం బొందఁ
గా నేర్చునే. ఉద్యో. 4-47

వ. ...వాఁడు తగవు మాలిన పనిఁ జేయంజాలక పెనంగె నింతియ
కాని విరోధి గాఁడు. ఉద్యో. 4-360

చ. ...పరిచారము నీవును నీదు పత్నియున్, గొనకొని చేయఁగా
వలయుఁ గోరిన యింతయ తీర్పు మోపినన్. అను. 2-295

ఇందము అవ్య.

'ఇదిగో పుచ్చుకొమ్మ' అను భావమును దెలుపును.

సీ. బొమ్మపొత్తిక లడిగితి బొమ్మ, యింద మనుచు నిచ్చెఁ దాఁ
దెచ్చిన యంబరములు. విరా. 5-804

ఇందఱు సర్వ. బహు.

(ఇంత శబ్దమునకు మహన్మహత్త్వార్థక బహువచన రూపము)

1. ఇంత మంది.

ఉ. ఇందఱుఁ జూడఁగా నిచట నిమ్మెయి నన్ను. విరా. 2-142

2. వీరందఱు (ఈ యర్థమునఁ బ్రాయికముగా సముచ్చయముతోఁగూడ యుండును.)

క. ఇమ్మద్దియ నర్జునునకు, నిమ్మీవని బంధుజనుల కిందఱకుఁ గడున్,
సమ్మతము. విరా. 5-859

క. ...నీ, కొడుకని యాతని నెంతయు, నెడమడుగుగఁ జూపఁ దెత్తె
యిందఱు నగఁగాన్. ఆది. 4-100

ఇందలి విశే. (√ఇందు)

ఇందున్న.

వ. ...ఇందలి సుఖలేశంబునకై యొండొరులం జెఱుపను జంపను
జొచ్చి ధర్మపథంబు దప్పి యమకింకరుల చేతం బడుదుర.
స్త్రీ. 1-42

ఇందాఁక అవ్య. ద్రు. (√ఇంత)

ఇంతవఱకు, ఇంత పర్యంతము.

క. ఇందాఁక నీదుపలుకుల, డెందము తాపంబు కాంత డిందుపడియెఁ
ఉద్యో 2-54

క. ఇందాఁక విశ్రమించితి, మిందు నినుం దడవి కంటి మిప్పు డిచట.
శల్య. 2-66

ఇందిర సం. వి. ఆ. స్త్రీ.

లక్ష్మి.

క. ...శిరమై, యిందిర నీకడ వసించు నిభపురనాథా. శాంతి. 5-17

ఇందిరానందనుఁడు సం. సమ. వి. అ. పుం.

లక్ష్మీదేవి కుమారుఁడు, మన్మథుఁడు.

ఉ. ...ఇందిరానందను వాజ్ఞ యేచి. విరా. 2-26

ఇందిరాపతి సం. సమ. వి. ఇ. పుం.

లక్ష్మీదేవి భర్త - విష్ణువు.

సీ. ఇత్తలోదరి తీవిశేఖనకు ఇందిరాపతిసైన మెచ్చక పలుకఁజనదె. విరా. 2-27

ఇందీవరతీర్థము సం. వి. అ. న.

ఇందీవర తీర్థము అను పేరఁగల ఒకానొక నదియొక్క పవిత్రమైన రేవు స్థలము ఇందు స్నానము చేసినవారికి అశ్వమేధము చేసిన ఫలము లభించును. ఆర. 2-278

ఇందీవరనయన సం. విశే. ఆ. స్త్రీ.

నల్ల కలువలను బోలిన కన్నులు గలది- స్త్రీ.

క. అందొలఁగి కీచకుండా, యిందీవరనయన వాత్మ నిడి. విరా. 2-309

ఇందీవరము సం. వి. అ. న.

నల్ల కలువ.

చూ. ఇందీవర నయన.

ఇందు అవ్య. ద్రు.

1 దీనియందు, వీనియందు, ఈమెయందు, వీరియందు.

క. అనఘ యిది యోగపథ మిం, దనలసుఁడై చనఁగఁ జాలునతఁడు కృతార్థుండు. శాంతి. 6-122; విరా. 1-47

ఆ. ఎల్ల చుట్టములును దల్లియుఁ దోడును, జెలియుఁ బరిజనంబుఁ జెలువ నీకు, గురువ యింక నొక్క కొఱఁతయు లే దిందుఁ,జేరి బ్రదుకు బుద్ధి గౌరవమున. విరా. 1-253

వ. ...వేదంబు గర్మంబుల నాచరించుటయుం బరిత్యజించుటయుం జెప్పు నివ్విధంబులు పరస్పర విరుద్ధంబులై యున్నయవి యిందె ద్దాన నెట్టిగతి సిద్ధించు. శాంతి. 6-124

సీ. ఇక్కన్య యతిశీల యిందుదద్భవంబగు, దౌహిత్రలాభంబు దలుఁగ నెట్లు -ఆ- దీనిఁబుత్తు. ఆది. 6-248

ఉ. అక్కట కౌరవాన్వయము నింకెడునట్లు పుట్టి నిం,దొక్కరుఁడైన
 గేళవు హితోక్తికి మేకొనఁడయ్యె. ఉద్యో. 4-64

2 ఇక్కడ.

తే. ఇందు మీ యున్కి విని ప్రియ మెసక మెసఁగ. ఉద్యో. 1-278

సీ. ...ఇం,దున్నాఁడు చూచితె యొద్దు చక్క -తే- గా నమర్చుచు
 జాడ్కులు గలయ దెసలఁ, బొరి నిగుడ్చుచు ధృతరాష్ట్ర
 పుత్రుఁడు. శల్య. 1-368

ఆ. ఏల యెఱుకలేని యితరుల యట్ల నీ, వెఱుఁగ నముచుఁ బలికె
 దెఱిఁగి యెఱిఁగి, యేనకాని దీని నెఱుఁగ రిం దొరులవి, తప్పఁ
 బలుక నగునె ధార్మికులకు. ఆది. 4-78

3. ఇక్కడకు.

చ. ...ఇందురఁ,మ్మనవుడు నంత నంత ద్రుపదాత్మజ చేరి వినీతి నిల్చి
 నన్. విరా. 1-310

వ. కృష్ణుండు పాండవ కార్యార్థంబుగా మన యొద్దకు వచ్చుచున్న
 వాఁడు నేఁడు కుశస్థలంబున విడిసె రే పిందు వచ్చునని వింటిని.
 ఉద్యో. 3-149

4. ఈ లోకమున.

క. ఈ నామ నిర్వచనములు, మానవుఁడు పఠించినను సమాహిత
 మతియై, వీనుల నించిన సౌఖ్యము, నానందము నిందు నందు నత
 నికిఁ గల్గున్. అను. 5-401

ఆ. మాననీయ దేవయోనులు జననంబు, నొంది రిందు మనుజయోను
 లందు. ఆశ్ర. 2-110

సీ. పరమప్రియము లిందుఁ బరలోకమున సంభవించు. ఆశ్ర. 2-128

ఇందుఁడు సం. వి. ఉ. పుం.

చంద్రుఁడు.

క. ఇందు శిశిరమైన హృదయంబున. ఉద్యో. 1-298

ఇందుధరుఁడు సం. వి. అ. పుం.

చంద్రుని ధరించినవాఁడు, శంకరుఁడు.

వ. అయ్యిందుధరుఁడు మధురస్వరంబున నిట్లనియె. ఉద్యో. 2-361

ఇందునిభాస్య సం. వి. ఆ. స్త్రీ.

చంద్రునితో సమానమైన ముఖము గలది. స్త్రీ.

క. వేరేమి సెప్పు మిందునిభాస్యా. విరా. 2-48

ఇందుబింబము సం. వి. అ. పుం. న.

చంద్రమండలము

సీ. ఇందుబింబము మీఁది కందుచందంబున. విరా. 2-188

ఇందుమౌళి సం. వి. ఇ. పుం.

శిరస్సునందు చంద్రుని గలవాఁడు, శివుడు.

చ. వారుఁ బరమేశ్వరు...నిందుమౌళిఁ దత్పరమతి నాశ్రయించి
సౌప్తి. 2-107

ఇందుల (√ఇందు)

1 ఇందలి, దీనియందున్న.

క. ఇందుల తాత్పర్యము నీ,వెందము నొందించి. శాంతి. 5-17

సీ. .....బకుం డను రక్కసుం డుండు వాఁ డక్కజముగ, నిందుల-కాఁపుల నందఱఁ దొల్లి యిల్వరుస మ్రింగుచున్న. ఆది. 6-264

2. ఇచ్చోటు, ఇక్కడ.

క. వీనికి మార్కొనఁజాలెదు, దానికిఁ దగువాని ధర్మతనయుని పురిలో, నానా నియుద్ధలంపటు, నే నొక్కనిఁ గంటి నిప్పు డిందుల-నతఁడున్.

క. మన వాసిసిఁడు. విరా. 2-9, 10

క. ఎందుండి వచ్చి తిందుల, కెందుల కేఁగెదు మహామునీశ్వర.
ఆది. 4-281

ఉ. ఎయ్యది జన్మభూమి కులమెయ్యది యెయ్యది యున్నచోటు పేరెయ్యది మీరలిందులకు నిప్పుడు వచ్చిన దానికిం గతం,బెయ్యది.
విరా. 1-190

ఇందులాంఛనము

చంద్రబింబములోని గుర్తు.

తే. అర్కు నుదయాస్తమయములయందుఁ గృష్ణ,కాంతి ఘోరక
బంధంబుఁ గప్పఁజొచ్చె, నిందులాంఛన స్థితి తలక్రిందుగాఁగఁ,
దోఁచుచున్నది ప్రజయెల్ల ద్రుంగకున్నె. భీష్మ. 1–11

ఇందుశేఖరుఁడు సం. వి. అ. పుం.

నెలతాల్పు, శివుఁడు.

వ. శతానందుం డయ్యిందుశేఖరునితో. శాంతి. 5–448

ఇంద్రకీలము సం. వి. అ. పుం.

అర్జునఁడు తపస్సు చేయఁబోయిన యొకానొక పర్వతము ఇది హిమవ
త్పర్వతమునఁ జేరినది. చూ. వివ. అర. 1–287

ఇంద్రగోపము సం. వి. అ. పుం.

ఆరుద్ర పురుగు, మెఱుఁగుడు పురుగు.

వ. ఇంద్రనీలేంద్రగోప పిక చంద్ర మయూర కీర వర్ణ తురంగంబు
లును. సభా 2–118

ఇంద్రచాపము సం. వి. అ. పుం.

ఇంద్రధనుస్సు, మేఘమునఁ జిత్రవర్ణములతో ధమరాకారముగాఁ గనఁ
బడు సూర్యకిరణ సముదాయము. వఱదగూడు.

తే. గాండివం బింద్రచాపంబుకరణి నొప్ప.

భీష్మ. 1–108; కర్ణ. 1–134

ఇంద్రజాలము సం. వి. అ. న.

కనుకట్టు విద్య, మంత్రౌషధాదులచేత నొక విధమగు పదార్థమును మఱి
యొక విధముగాఁ జూపెడి విద్య, కనుమ్రాముట, మోసపుచ్చుట.

ఉ. మాయలు నింద్రజాలములు మాధవుఁ డిందును గొన్ని వన్నినన్.

ఉద్యో. 4–201

ఇంద్రజి సం.

ఇంద్రజిత్తు.

క. అంతఁ బటుతోమరంబుల, నెంతయు వెస నృపతమాజు నింద్రజితి
వైవన్. ఆర. 7-120

ఇంద్రజిత్తు సం. వి. త్. పుం.

రావణుని కొడుకు, ఇంద్రుని జయించినవాఁడు, మేఘనాదుఁడు

వ. అని కౌఁగిలించుకొని వీడుకొల్పిన నింద్రజిత్తు సత్వరుండై యరదం బెక్కి లంకాపురంబు వెలువడినం గని. అర. 7-114

ఇంద్రజుఁడు సం. వి. అ. పుం.

ఇంద్రుని కొడుకు, అర్జునుఁడు.

క. ...అద్దెస, కేచి భుజాబలము మెఱయ నింద్రజుఁ డరిగెన్.
విరా. 5-140

ఇంద్రతనయుఁడు సం. వి. అ. పుం.

ఇంద్రుని కొడుకు, అర్జునుఁడు.

వ. ...మె, త్తనిపలుకులఁ జెప్పె నింద్రతనయునితోడన్. విరా. 4-13

ఇంద్రతీర్థము సం. వి. అ. న.

ఇంద్రతీర్థమను పేరుగల పవిత్ర స్థలము, తీర్థస్థానము.

ఆ. ఇంద్ర తీర్థమునకు నేఁగె నా బలభద్రుఁ, డచట నూఱు క్రతువు
లాచరించి, యనిమిషేశ్వరుండు గనియె శతక్రతుఁ,డను ప్రసిద్ధి
తోడ నతులపదము. శల్య. 2-198

ఇంద్రతోయ సం. వి. ఆ. స్త్రీ.

ఒక పుణ్యనది, తీర్థస్థానము, గంధమాదన పర్వతమునందుఁ బ్రవహించు నది.

వ. గంధమాదన సంగతయైన యింద్రతోయయుం గురంగదేశ గత
యగు కరతోయయుం ద్రిరాత్రోపవాసోపేత స్నాతకులకు
నశ్వమేధఫలంబు గలుగంజేయు. అను. 2-78

ఇంద్రదైవత్యము సం. వి. అ. న.

ఇంద్రుఁ డధిదేవతగాఁ గలది, రేతస్సు, శుక్రము.

తే. అత్రి ముని యింద్రదైవత్యమని జనులకుఁ, దెలిపె నది కారణముగ
నింద్రియ మనంగఁ, బరఁగుఁజూచె నృబీజంబు పరమమెల్ల, ధాతు

వుల కడి విను పుత్ర దాని విధము. శాంతి 4-307

ఇంద్రద్యుమ్నము సం. వి. అ. న.

ఒక సరస్సు

వ. (పాండురాజు) హిమవంతంబునుం గడచి సురసిద్ధ సేవితంబయిన గంధమాదనంబునం గొండొక కాలం బుండి యింద్రద్యుమ్నంబను కొలనును హంసకూటంబును నతిక్రమించి. ఆది. 5-63

ఇంద్రద్యుమ్నుండను మహారాజు బహువిధ యజ్ఞ దక్షిణార్థముగ బ్రాహ్మణులకిచ్చిన గోగణముల గొరిజల త్రొక్కుడుచే పల్లముగానైన యేర్పడిన సరస్సు. ఇందు కూపారుండను కచ్ఛపము వసించుచుండెను. ఆది 4-364, 368

ఇంద్రద్యుమ్నుండు సం. వి. అ. పుం.

1. యమధర్మరాజు కొలువులోనుండు ఒక రాజఋషి. సభా. 1-68

2 స్వర్గవాసియైన యొక మహారాజు. చూ. విన. అర. 4-362 మొ 369

ఇంద్రధనువు(స్సు) సం. వి. స్. న.

ఇంద్రచాపము.

తే ఇంద్రధనువు చందంబున నెసక మెసగు, గాండివముపాటు గంటిరే. అశ్వ. 4-14

ఇంద్రధ్వజము సం. వి. అ. పుం.

భాద్రపద శుక్ల ద్వాదశియందు రాజు తన రాజ్యమందు సస్యవృద్ధికరమగు వాన కురియుటకై ఇంద్రప్రీతిగా నెత్తునట్టి ధ్వజము.

వ. ...అ ధ్వజం బింద్రధ్వజంబునుం బోలె. ద్రోణ. 4-267

ఇంద్రనీలము సం. వి. అ. పుం.

నీలమణి.

రుక్మబద్ధేంద్రనీలతుల్య. శాంతి. 2-2

ఇంద్రపర్వతము సం. వి. అ. పుం.

ఒకానొక పర్వతము. దీని సమీప ప్రాంతము నేడ్వురు కిరాతపతులు పాలించిరి. సభా. 1-243

ఇంద్రప్రస్థము సం. వి. అ. న.

యమునాతీరమున నున్న యొకానొక పట్టనము. అడవులకుం బోక పూర్వము పాండవులు ముఖ్య పట్టనముగాం జేసికొని పరిపాలించిన పట్టనము. ఆది. 8-15

మూలమున ఖాండవ ప్రస్థమని చెప్పంబడియున్నది.

శ్లో. నగరం ఖాండవప్రస్థం రత్నాన్యాదాయ సర్వశః,
తత్ర తే న్యవస న్పార్థాః సంవత్సరగణాన్ బహూన్.
సం. భా. ఆది. 61-౩౬ (నిర్ణయ)

ఈ యింద్రప్రస్థమును విశ్వకర్మ యింద్రుని పనుపున నిర్మించి యిచ్చెను. ఆది. 8-70

క. హరి యింద్రుం దలంచె నింద్రుండు, కర మనురాగమున విశ్వ
కర్మను బనిచెన్, సురపురమున కెనయగు పురమరుదుగ నిర్మింపు
ముర్వి నని కడుం బ్రీతిన్.

సీ. ద్వైపాయనుండును ధౌమ్యుండు నాదిగా,భూసురుల్ సూత్ర
విన్యాస మమరంజేసి శాంతికవిధుల్ సేయంగ సుప్రశ,స్తంబైన
రమ్యదేశంబునందు, వాసవాదిష్టుండై వసుధకు నేతెంచి, పేర్మితో
నవ్విశ్వకర్మ పురము, నిర్మించె నదియును నిరుపమలీలలం దనరి
యింద్రప్రస్థ మనంగ నింద్రు -ఆ- పురముతోం గుబేరు పురముతో
వరుణేంద్రు, పురవరంబుతోడ నురగరాజ,పుర విభూతితోడ నురు
విలాసంబుల, సరియనంగ నొప్పె ధరణిమీంద. ఆది. 8-70

ఇంద్రప్రస్థ వర్ణనమునకై చూ. ఆది. 8-70 మొ. 80 వరకు

సంస్కృత భారతమున నొకచోట ఇంద్రప్రస్థమనియు నొకచోట ఖాండవప్రస్థమనియుం గలదు. కావున ఇంద్రప్రస్థము ఖాండవప్రస్థము అను పేర్లతో ఆ పట్టనము పిలువంబడుచున్నదని యెఱుంగవలసి యున్నది.

శ్లో. విరోచమానం వివిధైః పాండురైర్భవనోత్తమైః, తత్త్రివిష్టప
సంకాశ మింద్రప్రస్థం వ్యరోచత. సం. భా. ఆది. 207-౩౬ శ్లో.

శ్లో. ధృతరాష్ట్రాభ్యనుజ్ఞాతాః కృష్ణయాసహ పాండవాః, రేమిరే
ఖాండవప్రస్థే ప్రాప్తరాజ్యాః పరంతపాః. సం. భా. ఆది. 208-౬

క. ...ఇంద్రప్రస్థం, బొండెను వేలొక పట్టణ,మొండెను మాకిచ్చి యనుచు టుచితమగాదే. ఉద్యో. 1-327

"ఇంద్రప్రస్థే భవతు మమైవ రాజ్యమ్"

సం. భా. ఉద్యో. 25-29 శ్లో.

వ. అని ధర్మరాజు నభిషిక్తుఁజేసి

క. నెమ్మిఁ జని ఖాండవప్రస్థమ్ము నివాసమ్ముఁజేసి శ్రద్ధయు ననురాగ మ్మెసఁగ నుండుఁ డందుఁ జిరమ్మగ నని పనిచెఁ బాండురాజాత్మజులన్. ఆది. 8-67

సంస్కృత భారతమునందును ఈ ఘట్టమున 'ఖాండవప్రస్థము' అనియే గలదు.

సూ. ఆ. ని-కారుఁడు 'అవిస్థలము' అను శబ్దము క్రింద ఇంద్రప్రస్థము, కుశస్థలము, అవిస్థలము ఒక్కటియని వ్రాసెను. కాని దానికి ఆధారము ఇందుఁ గానరాదు. చూ. అయిదూళ్లు - కుశస్థలము - 'అవిస్థలము' అను పేరు ఆంధ్రభారతమునఁ గన్పట్టదు.

ఇంద్రమతంగ సంవాదము సం. సమ. అ. పుం.

ఇంద్రునకు మతంగునకుఁ గలిగిన సంభాషణము.

చూ. వివ. అను. 1-88 మొదలు

ఇంద్రమార్గము సం. వి. అ. పుం.

ఒకానొక తీర్థస్థానము, ఇచ్చట స్నానముచేసిన వారలు అప్సరస్సమేత విమానవర్తను లగుదురు. అను. 2-72

ఇంద్రమాల సం. వి. ఆ. స్త్రీ.

ఇది కమలములు గ్రుచ్చిన మాలిక. దీనిని ధరించిన ఆయుధములు శరీరమునకు సోఁకవు. ఈ మాల యెన్నఁడును వాడదు. దీనిని ఇంద్రుఁడు ఉపరిచర వసువున కిచ్చెను. ఆది. 3-24

ఇంద్రము సం. వి. అ. పుం.

అధిపతి, శ్రేష్ఠము. చూ. ఇంద్రుఁడు 3వ అర్థము.

మృగేంద్రము. శాంతి. 3-74

ఇంద్రవర్మ సం. వి. న్. పుం.

మాళవరాజు, దుర్యోధనుపక్షమునఁ బోరాడెను. ఇతని ఏనుఁగు అశ్వత్థామ యను పేరు గలది ఇది భీమునిచేఁ జచ్చెను. ద్రో. 5-311

ఇంద్రసేన సం. వి. ఆ. స్త్రీ.

1. నాలాయని- మౌద్గల్యుని భార్య, ఈమెయే ద్రౌపదిగా జనించెను. చూ. కథ. ఆది 7-255 మొదలు చూ. ద్రౌపది

2. నలుని కూఁతురు. అర. 2-62

ఇంద్రసేనుఁడు సం. వి. అ. పుం.

1. ధర్మరాజు రథము తోలువాఁడు. విరా 1-115

2. నలుని కుమారుఁడు. అర. 2-62

ఇంద్రాణి సం. వి. ఈ. స్త్రీ.

ఇంద్రుని భార్య శచీదేవి.

వ. ...ఇంద్రాణియు మగుడం జనుదెంచె. ఉద్యో. 1-166

ఇంద్రాయితుఁడు సం. వి. అ. పుం.

ఇంద్రునివలె నున్నవాఁడు.

ఉ. ...ధర్మజునొద్ద నుండి మైత్రేయుఁడు ధీయుతుం డరుగుదెంచిన
నప్పుడ యమ్మసీంద్రు నింద్రాయితుఁ డాంబికేయుఁ డుచితస్థితిఁ
బూజితుఁ జేసె. అర. 1-92

ఇంద్రావరజుఁడు సం. వి. అ. పుం.

శ్రీకృష్ణుఁడు (విష్ణువు వామనావతారమున నదితికి జన్మించుటచే నింద్రునికిఁ దమ్ముఁ డయ్యెను.)

క. నరు నింద్రాత్మజు నింద్రావరజుఁ ఖున్.

ఆది. 6-17; సభా. 2-78

ఇంద్రియజిత్త్వము సం. వి. అ. న.

ఇంద్రియములను జయించుట.

తే. అజుఁడు మొదలుగ నతరోపాప్తియందుఁ జేయుదురు శాంతి
నింద్రియజిత్త్వమొంది. అశ్వ 2-8

ఇంద్రియము సం. వి. అ. న.

1. త్వగాది (ఇవి పది-త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వ ఘ్రాణము- ఇవియైదు జ్ఞానేంద్రియములు-వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థము- ఇవి యైదు కర్మేంద్రియములు. మనస్సుతోఁ గూడ ఏకాదశేంద్రియములగును).

శా. ...ఇంద్రియములన్ మర్దించు... శాంతి. 2-282; విరా. 2-35

2. జ్ఞానేంద్రియ కర్మేంద్రియ వ్యాపార శక్తి

సీ. పంచాత్మకంబైన పవనంబు నిగృహీతమైనది భవదింద్రియము మనము, నం దాఁగఁబడ్డవి యవియును నదియును బుద్ధియుం దొదిఁగించి. శాంతి 2-8

3. శుక్రము, రేతస్సు.

తే అత్రిముని యింద్రదైవత్యమని, జనులకుఁ దెలిపె నది కారణముగ నింద్రియ మనంగఁ, బరఁగుఁజూవె నృబీజంబు పరమమెల్ల. ధాతువుల కది విను పుత్ర దాని విధము. శాంతి. 4-307

ఇంద్రుఁడు సం. వి. అ. పుం.

1. సురపతి, వాసవుఁడు.

సీ. ...ప్రభావతి యనునది యింద్రుండు పతిగాఁగఁ గోరి.

కల్య. 2-196; అర. 5-161

2. ప్రభువు

మ. ...కొండల మందెం ద్రిదశేంద్రు పట్టణము పాతాళంబు ఘూర్ణిల్లె. విరా. 4-172

3. సమాసమునం దుత్తరపదమైనపుడు మహదముహాద్భావముల ననుసరించి ఇంద్రుఁడు, ఇంద్రము, అనురూపములతో నుండి శ్రేష్ఠము అను నర్థముల నిచ్చును,

మునీంద్రుఁడు. ఉద్యో 3-411; మృగేంద్రము. శాంతి. 3-74

ఇంద్రోత్సవము సం. వి. అ. పుం.

ఇంద్రుని గూర్చి రాజులు ఏటేటఁజేయు నుత్సవ విశేషము.

వ. (వసువు) ఏఁటేఁట నింద్రోత్సవం బను నుత్సవంబు సేయుచు నీశ్వ
రునకు నింద్రాది దేవతలకు నతిప్రీతి సేసె. ఆది. 8-24

ఇంధనము సం. వి. అ. న.

వంట కట్టియ.

క. జ్ఞానము యింధనముగ వి, జ్ఞానాగ్నిం బ్రబలఁ జేయ జరయు మరణ
మున్, నానావిధ దుఃఖములు, లేని యమృత మక్షరంబు లెస్సఁ
దోఁచున్. శాంతి. 4-817; విరా. 1-888

ఇంపారు దే. అ. క్రి.

1. ఇంపు గలిగించు.

సీ. లలితంబులగు మట్టియల చప్పు డింపార, నంచకైవడి నడ నల్ల
వచ్చి. విరా. 2-64

సీ. ఇరుగు జొంపంబుల నింపారు విరులను బలుపైన పొదలక్రేవలకుఁ
డార్చి. శాంతి. 3-837

2. తీపియగు, రుచి కలిగించు.

సీ. ఇంపారు పండ్లు,దెచ్చి యర్మిలి దాని కిచ్చుచో. శాంతి. 3-245

ఇంపు దే. వి. ఇంబు, ఇమ్ము (√ఇంచు -క- ఇంపు త. ఇన్బు.
ఇనిప్పు)

1. తీపి, మాధుర్యము, రుచి,

సీ. అమృతంబు నింపు కర్ణములకు నొసంగెడు, మాటలాకర్ణింపు.
సౌప్తి. 1-229

క. ...ఇం,పొదలించు నట్టివియుఁగాఁ, బదార్థములు. ఆశ్వ. 4-186

2. సంతోషము, ఆనందము.

చ. (విరాటుఁ డుత్తరను) కపోల మింపుగఁ బుడుకుం. విరా. 1-247

సీ. కుచము లురంబునఁ గుదియించి క్రమమున, నిఱిసిన కౌఁగిట
నింపొనర్తు. విరా. 2-810

తే. వారును మీరును దగ బాంధవమునఁ బొదలి, యింపు దళుకొత్తఁ
దామరతంపరైనఁ, జెలులుఁజుట్టలు గలిసి పేరెలమిఁబొంది, యుల్ల

సిల్లంగఁ గుల మెంత యొప్పునొక్కొ. ఉద్యో. 3-858

3. మనోజ్ఞత, విలాసము, అందము.

మృదుమధుర వాక్యంబుల నింపొదవెడుః చెలుపవ్వుతోడ.

శాంతి. 2-871

4. ఇచ్ఛ, ఆసక్తి, వలపు.

తే. ఆనితంబిని మక్కువ ననఁగి పెనఁగి, యింపు పొంపిరివోవ నన్నేలి కొనఁగఁ, దలఁచి పొందిన నది జన్మఫలముగాదె. విరా. 2-86

సీ. ...పొలఁతి యింపెసలారఁ బొందునొక్కొ. విరా. 2-295

క. మృగములుఁ బక్షులు లోనుగఁ దగు నాహారములు దెచ్చి తమ ప్రియులకు నింపుగ నిచ్చు. అశ్వ. 4-227

విశ.

1 ప్రియము, ఇష్టము.

తే. ఖండశర్కరతోడి దుగ్ధంబు లనుభవింపఁ బడవేయ నవి యింత యింపుగావు. కర్ణ. 3-216

గీ. ...జారపొందు, హృదయమున కింపుసేయమి నెఱుకగలుగు, వారు దీని సుఖంబుగాఁ గోర రెందు. విరా. 2-70

గీ. ఇంపు పుట్టంగఁ బలుకు మచట. ఉద్యో. 1-270

2. మనోజ్ఞమైనది, మనోహరము.

తే. శుచులు నా చెవుల కింపులగుట మునులు శుచిశ్రవుఁ డంద్రు నన్ను. శాంతి. 6-486

సీ. దీని నామాకృతిగా నోఁచి వడసిన, యింపగు వర్ణంబు లెవ్వి యొక్కొ. విరా. 2-80

ఇంబు విశ. ఇంపు, ఇమ్ము.

ప్రియము, ఇష్టము.

ఉ. ఇంబుగ సర్వలోక జనులెవ్వని యేని ముఖామృతాంశు బింబమున నుద్భవంబయిన భారత వాగమృతంబు కర్ణరంధ్రంబను నంజలిం దవిలి త్రావుదురు. ఆది. 1-76

ఇఁక అవ్య. ద్రు.

ఇంక.

క. కావున మన మిఁక వసికిం, బోవం బనిలేదు. కర్ణ. 8-54

ఇఁకమీఁద ద్రు.

ఇఁక.

క. ...ద్రోణుల, వేఁడిమి యిఁకమీఁద మునుము విక్రమమునకున్
(ఇది పాఠాంతరము- 'ఇట మనకు' పాఠము. విరా. 5-110

ఇఁడి ప్ర.

లేఁడి, లేనివాఁడు అను నర్థముల నిచ్చును.

వెరవిఁడి- (వెరవు లేనివాఁడు) స్త్రీ. 2-58; కల్య. 2-76

ఇక్క దే. వి.

1. స్థానము, సంకేత స్థలము.

సీ. పడఁతి న న్నొల్లఁడఁ బలికిన భంగిన, నిచ్చమై నిక్కకు వచ్చు నొక్కొ. విరా. 2-295

ఉ. అక్కమలాక్షిపొందు దగ నాడి తుదిన్ నిజమేది నేఁటిరే, యిక్కకు రాక తక్కిన సహించునె నన్ మరుఁడు. విరా. 2-296

2. నివాస స్థలము, ఇల్లు, ఆశ్రయము.

సీ. ఎలమి నమ్మెలఁత న న్నెలయింపఁ దివిరిన నెడఁద యానందంబు నిక్కగాదె. విరా. 2-86

ఉ. చుక్కలు తోఁడుతోఁడఁ దలచూపఁ దొడంగె మనోభవుండు విల్లెక్కిడె చక్రవాకముల యిక్కలు రోయఁగఁజొచ్చె. విరా. 2-319

ఉ. చయ్యన నేఁగి యంబుజ విశాల విలోచనఁగాంచి ప్రీతిమై, నియ్యకొనంగఁజేసి యొలయించెద నిక్కకుఁదార్చి నేర్పునన్, శయ్యకుఁ దెచ్చెదం గుసుమసాయకు పూవికి నేఁడ తీర్చెదన్. విరా. 5-245

3. ఉండుచోటు, ఉనికిపట్టు.

సీ. ...ఆమిషంబుల యిక్క లరసికొనుచు. సౌప్తి. 1-16

ఇక్కడ దే. వి. వి. (ఈ+కడ) (వ్యతి - అక్కడ)

ఈచోటు, ఇటువైపు.

ఆ. చెదరకుండఁ జనులఁ జోదివి యించుక మేర, యిక్కడరుగుదెంచి యెలమి మగిడి, కడచిపోవుచున్న కౌరవపతి ముట్టనడరినంత సేన లతనిఁ గూడె. విరా. 5-289; భీష్మ. 1-25

ఇక్కడక్కడ (ఇక్కడ+అక్కడ)

ఈవైపు; ఆవైపు; ఇటునటు.

వ. ఇట్టివలువంత నిక్కడక్కడ వడిఁ దిరిగి తిరిగి. విరా. 2-307

ఇక్కడక్కడఁబడు; ఇక్కడక్కడవడు దే. సమ. అ. క్రి.

ఇటునటుపడు, క్రిందుమీఁదులగు, సంక్షోభమొందు.

తే. ఇట్లు పాండవ సైన్యంబులెల్లఁ గలఁగి యిక్కడక్కడఁ బడుచుండ. భీష్మ. 1-297

ఇక్కడక్కడఁబెట్టు దే. సమ. స. క్రి.

తాఱుమాఱు చేయు, కలఁచు.

సీ. ఏడు సాగరములు నిక్కడక్కడఁ బెట్టి పలుచని రొంపి మైనలఁది కొనఁగ. విరా. 2-134

ఇక్షురసము సం. వి. అ. పుం.

చెఱకు రసము. చూ. ఇక్షురస సముద్రము. భీష్మ. 1-27

ఇక్షురస సముద్రము

చెఱకు పాలవంటి నీరుగలిగిన సముద్రము, ఇక్షు సముద్రము, ఇది సప్త సముద్రములలో నొకటి.

వ. లవణేక్షురససురాఘృతదధిక్షీరశుద్ధజలమయంబులయిన మహార్ణవంబులు (ఈ యేడును సప్తసముద్రములు) భీష్మ. 1-27

ఇక్ష్వాకుఁడు; ఇక్ష్వాకువు సం. వి. ఉ. పుం.

సూర్యవంశపు రాజులలో నొకఁడు. అయోధ్యాపతి, మనువుని కుమారుఁడు.

తే. ...అయోధ్యకుఁ జని తదీయనాథు నిక్ష్వాకుఁ గనిన. ఉద్యో. 3-314

వ. ...తీర్థయాత్రాపరుండైన యిక్ష్వాకుం డచ్చటి కేతెంచి.
శాంతి. 4-140

వ. క్షుతునకు నిక్ష్వాకుండు ప్రభవించె, నాభూపతికి నూర్వురు సుతు-
లుదయించిరి. ఆశ్వ. 1-17

ఇగిరించు దే. స. క్రి. (√ఇగురు) ఇగురఁజేయు

ఇంకించు, నశింపఁజేయు.

తే. ఆత్మకోపంబు పుచ్చి జలాశయమున, వైచి బాలేందుధరుఁడు దేవ
తల నాదరమున వీక్షించె నమ్మహోగ్రంపు రోష,మనల రూపమై
యిగిరించె నజ్జలముల. సౌప్తి. 2-180

ఇగిర్చినమాట దే. వి.

అంకురించిన మాట, పుట్టిన మాట.

సీ. మది నిగిర్చిన మాట మగువ నీ పెంపునఁ గునిసి నా నాలుక తుదికి
రాదు. విరా. 2-47

ఇగురు దే. వి.

చిగురు, పల్లవము.

సీ. ఇగురు జొంపంబుల నింపారు విరులను బలుపైన పొదల క్రేవలకుఁ
దార్చి. శాంతి. 3-882

ఇగురుఁబోఁడి దే. వి. (√ఇగురు)

చిగురువలె మనోజ్ఞురాలగు ఆఁడుది, ఆఁడుది.

ఆ. ...ఇంతయు, నెఱుఁగఁజెప్పు మాకు నిగురుఁబోఁడి.
(ఇది పాఠాంతరము) విరా. 1-312

ఇగురొత్తు దే. అ. క్రి.

1. అనురక్తమగు. (ప్రభాతవర్ణనము)

సీ. ...మలయపవను నింపారుబోఁకున నిగురొత్తు చిత్తంబు వెలసి
యొండొరులపైఁ బొలయు చూడ్కులు. విరా, 2-288

2. అంకురించు, కలుగు

ఉ. కౌరవనికాయముగర్వ మడంపుఁడన్న ధైర్య మ్మిగురొత్త వే
తిరిగిరా రథికుల్ మరలెన్ బలంబులున్. కర్ణ. 2-198

ఇగుర్చు దే. అ. క్రి.

అంకురించు, పుట్టు. చూ. ఇగిర్చినమాట.

మానిని. కూలియుఁ గాంతి యిగుర్పఁగ దేజము గుందక స్త్రీ. 2-12

ఇచటు నిర్దేశక స్థలవాచకావ్యయము చూ. అచటు

ఇక్కడ, ఈ ప్రదేశము.

ఇచట క్రియా.

ఈ ప్రదేశమునందు.

క. లే రిచట మగలు నీకును. ఉద్యో. 1-350

గీ. ...నే నిచటలేని, సమయమునఁ గాచు నీ వర్షకాల. అను. 4-55

ఇచోటు అవ్య.

ఇక్కడ, ఈ ప్రదేశము.

తే. ఇచోటు పుణ్యలోకము. స్వర్గ. 1-7

ఇచ్ఛ వై. వి. (సం. ఇచ్ఛా)

1. కోరిక

సీ. గుప్తమైయున్నది గుహాయందు వా కిచ్ఛ, పుట్టిన నిప్పుడు పొలిచి తోఁచు. శాంతి. 4-392; ఆది. 7-50

2. మనస్సు, చిత్తము.

ఉ. గుణహీనత విప్రునియందుఁ గల్మినా, యిచ్ఛఁగా దలంచితి. శాంతి. 3-502

ఆ. ...భూతకోటి మంచు, వోలెఁ దోఁచు విరియు బుద్ధిమంతులు దాని, కిచ్ఛ వగవరు. శాంతి 4-392

3. యథేష్టము, స్వేచ్ఛ, మనసునకు వచ్చినట్లు

క. నెచ్చెలుల తోడ నెంతయు, మచ్చిగఁ దన యిచ్ఛ వాడ మరిగిన యది విరా. 1-250

ఇచ్ఛకువచ్చు

మనస్సునకుఁ బ్రీతి గలిగించు.

ఉ. ఇచ్చకు వచ్చు పూజనల నెంతయు సంతసమంది. సభా. 1-152

ఇచ్ఛగించు అ. క్రి.

1. ఇష్టపడు, ఒప్పుకొను.

ఆ ఆలుబిడ్డ తేని యట్టి త్రిమ్మరియగు, కొయ్యగాక కుదుటఁ గూడు వెట్టి, కడుచువార లిట్టి క్రొవ్విదంబులు సేయఁ, జొచ్చుటిచ్ఛగించి చూతురయ్య. ఉద్యో. 2-9

తే. ధార్తరాష్ట్రు లున్మత్తులు దగినపలుకు, లేల విని సంధిసేయుట కిచ్ఛగింతురు. ఉద్యో. 4-78

ఉ. ...అ,చ్చోటన సంగరంబులగు చొప్పులు వుట్టినవైనఁ బాండవుల్, పోటున కిచ్ఛగింతురొకొ పోదురొ కోనలనుండ నచ్యుతా. ఉద్యో. 3-104

స. క్రి.

వాంఛించు, కోరు.

వ. ...ఎవ్వండేని మూఁడు లోకంబులం జూడ నిచ్ఛగించు నాతండు దన యిచ్చకుం దగ నివ్విద్య పెంపున సర్వంబునుం జూచు. అది 7-50

ఇచ్చట క్రి.

ఇచట, ఈ ప్రదేశమందు.

ఉ ఇచ్చట నేను నిల్చు టిది యెట్లు లెఱింగితి. ఉద్యో 1-173

క. ఇచ్చటికి మీరలందఱు, నచ్చిన పనియేమి భీష్మ. 3-294

ఇచ్చటచ్చట క్రి.

ఇక్కడక్కడ-ఇదిగో, అదిగో.

ఉ. అప్పుర మిచ్చటచ్చటను నాసల వచ్చితి. విరా. 1-148

ఇచ్చటచ్చోటు

ఈ ప్రదేశ మా ప్రదేశ మను విచక్షణ.

క. మనయింట నిచ్చటచ్చోటన కెచ్చటనైన నీ బృహన్నల మెలఁగం, జనియెదు మానిసి తన మన, మున కిమ్ముగునట్టి చరితమున వర్తించున్. విరా. 1-254

ఇచ్చసేయు స. క్రి.

1. కోరు.

ఆ. ఇంక నేమి వినఁగ నిచ్చసేసె దనిన. అను. 5-74

ఇచ్చ్చటు అవ్య. ఇచటు

చూ. ఇచ్చట ప్రయోగములు.

ఇచ్చు స. క్రి.

(ఇండు, ఈఁడు, ఈవుత మొ, విశేషరూపములు సిద్ధించును) (ఒకనిది మఱియొకని) అధీనము చేయు.

1. ఇడు, ఒసఁగు, ప్రసాదించు.

సీ పువ్వులు బహు విధంబులఁ గట్టి ముడి కొక్క భంగిగా నెత్తులు వట్టి యిత్తు. విరా. 1-107

తే. జనన మరణాదులైన సంసార దురిత,ములకు నగపడకుండఁగఁ దొలఁగు తెరువు, గనువెలుంగు నీ కిచ్చితి ననిన లేచి, నిలిచి సంతోష మెద నిండ నెలవుకొసఁగ. విరా. 1-24; ద్రో. 5-261

2. దానాది రూపముగా నొసఁగు.

సీ. ఇట్టి క్రూరుల యింటికిచ్చిన మనవారి నందుఁగాక. ఉద్యో. 3-195

క. రండని పిలువఁబనిచి, పాం,లిండని కొడుకులకుఁ జెప్పి యింద్రప్రస్థం, బొండెను వేఱొకపట్టన, మొండెను మా కిచ్చి యనుపు టుచితము కాదే. ఉద్యో 1-327; అను 5-191

క. నను నిచ్చుటకుం గర్తలు, జననియు జనకుండుఁగాక చనునే నాకున్, వనితాధర్మము విడువఁగ. అర. 7-331

3. వశపఱచు, అధీనము చేయు (చేతులలో నుంచు)

ఉ. ...అమ్మహాత్ములన్, ముచ్చులఁ జంపినట్టులు పరుల్ దెగటార్చిరి దైవమిచ్చినన్. శల్య. 1-27

4. (ధ్వని,పూజ, ప్రతిజ్ఞ, యుద్ధము మొ.) చేయు, కావించు, ఒనరించు.

ఉ. ...వెదకిచూచి ననుం గని యప్డు సంగరం, బిచ్చు. విరా. 2-279

ఆ. ఇట్లు సింహనాద మిచ్చిన భీముని, మారొ్కనంగ మగఁడు మన
బలమునఁ గలిగెనే. ద్రోణ. 4-157

ఆ. ...నా,యిచ్చు బాస కౌరవేంద్ర వినుము. ద్రోణ. 5-388

చ. తడయక సామభేదముల దానములన్ దయతోడ నమ్మఁగా, నొడి
వియు సత్య మిచ్చియుఁ జనున్ జననాథ కృతాపకారులం, గడఁగి
వధింపఁగా. ఆది 6-118

ఆ ప్రొద్దు నేఁడు పెద్దవోయె నిత్యము నిట, తెచ్చి యిచ్చు బలియుఁ
దెచ్చి యీఁగ, నొల్ల కెలుఁగు లిచ్చుచున్నవాఁ డమ్మను,బాధ
ముండు మెచ్చఁ డయ్యె ననుచు. అను. 6-290

5. (కృతి మొ.) అర్పించు.

ఉ. ...జనా, భ్యర్చితమైన భారత మపారకృపాపరతంత్ర వృత్తిమైఁ,
జేర్చిన దేవదేవునకుఁ బ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి. విరా. 1-28

6. కలిగించు.

తే. శోక భయ కారణంబులు లోకమున న,నేకములు దానఁ దలసూపు
శోకములకు, భయములకు బుద్ధి నెడయీఁడు పండితుండు,
మూఢుఁ డవి త్రోవనేరండు మునుఁగు వగల. శాంతి. 1-188

తే. కాలిదెసఁ జొరవచ్చుట గానిపించి, యుడుగు సీసానఁ బట్టియు
నుప్పతించుఁ, బోవనిచ్చు మగుడ నేచి పోరఁజేరు, నెడల నరిసే యనగు
తడవీక హత్తు. విరా. 2-15

సీ. ...ఇది దైవ,మిచ్చిన దురిత నిస్తారంబు. ద్రోణ. 5-261

7 త్యజించు, విడుచు, ఎడమీయు.

ఆ ఎట్టి రాజులును మహీసురోత్తము లెదు,రరుగుదెంచునప్పు డధిక
భక్తి, నెరఁగి ప్రియము వలికి తెరు విత్తు రిట్టిద, ధర్మ్మ వీవు దీని
దలఁపవెట్టు. ఆది. 7-111

8. (కొలువు) తీర్చు.

వ. ...విరాటుండు వెడలివచ్చి బయలు కొలువిచ్చుటంజేసి.
విరా. 1-184

9. అప్పగించు.

క. మీ పనిచినట్ల చేసెద,నేపారిన వైరిబలమునెల్లను బాహాటోప
మున నోర్చి మత్స్యమహీపతి విడిపించి తెచ్చి యిచ్చెద మీకున్.
విరా. 3-209

మ. ఇట్టి మగలు న్వేయేల నిన్నిత్తురే. ద్రో. 2-294

10. పలుకు.

తే. బహువిధంబులఁ బలుకు నాపలుకులెల్లఁ, జీదకన్నిడి తన పెద
చెవులఁబెట్టి, యీఅతాలలు మఱుమాటలిచ్చి యపహసించె
దుర్యోధనుఁడు వేయుఁ జెప్పనేం ఉద్యో. 4-76

11. తుమున్నర్థకములకు అనుప్రయుక్తమగునపుడు చేయు, అడ్డుపెట్ట
కుండు, సమ్మతించు, అంగీకరించు మొదలగు అర్థముల నిచ్చును.

(i) చననిచ్చు = చనఁజేయు - విడుచు.

క. జ్ఞాతుల పోరితమును గో, వ్రాతము నాశ్రమము విప్రవర్గము
చనవున్, నాతుల కారించుటయును, ప్రీతిం జననిచ్చు నతని పెం
పొప్పు నృపా. ఉద్యో. 2-86

(ii) పోవనిచ్చు = పోవఁజేయు - సమ్మతించు.

తే. కాలిదెసఁ బోరవచ్చుట గానిపించి, యుడుగు నీసానఁబట్టియు
నుప్పతించుఁ, బోవనిచ్చు. విరా. 2-15

(iii) ఉపేక్షను అనాదరమును దెలుపును.

వ. ...అది యట్లుండనిమ్ము నీచిత్తమ్మున వలవని వెఱపు గట్టుకొని
యెదవు. ద్రోణ. 3-295; శాంతి. 4-149

క. ......శుశ్రూషావశవర్తిత నడచితి, భూవర చిరకాల మింకఁ
బోనిమ్ము తగన్. ఆశ్ర. 1-46

ఉ. కావున నాకలోకపు సుఖం బటు లుండఁగనిమ్ము. మౌస. 1-59

(iv) శాపమిచ్చు = శాపము పెట్టు.

సీ. ...నీవిట్లు సనుదేర తక్కిన శాపమిత్తు. భీష్మ. 1-157

వ. వారు ముదియునంతకు నుండక జవ్వనంబున పంచత్వంబున కరుగు

వారునుం గా శాపం బిచ్చి. అది. 8-195

(v) వెన్నిచ్చు = వెనుదీయు.

న. ఆయ్యనిలతనయుండు పాథనవై కల్యంబున వెడంగు వడియుమ వెన్నిక. ద్రోణ. 4-286

ఇట్లు ఇచ్చుతోఁగూడి సందర్భానుసారముగా నిచ్చుపదములను ఆయా పదముల దగ్గఱ చూచునది.

ఇచో్చ అవ్య. ద్రు.

ఈ స్థలమునందు.

క. స్త్రీ సంతోషించు తెఱం, గానపడని మనసు గలుగునట్టి యధముఁ డిచ్చో్చ నడిగనుఁ జని యచ్చో్చ, గాసింబడు జముని భటులు గాఁటియ వెట్టన్. అశ్వ. 4-228; భీష్మ. 1-215

ఇచో్చటు అవ్య.

ఈ చోటు, ఈ స్థలము.

క. ఇత్తెఱఁగున సంభవించె నిచో్చటు సౌరన్. అను. 2-822

ఇచ్ఛ సం. వి. ఆ. స్త్రీ.

అభిలాష, కోరిక.

వ. అమ్మహానదియం దిచ్ఛానురూపస్నానపానంబు లాచరించి. శల్య. 1-74; శల్య. 2-170

ఇచ్ఛసేయు స. క్రి.

ఇచ్ఛించు, వాంఛించు.

వ. ...ఇంక నేమి విన నిచ్ఛ సేసెద వనిన. శాంతి. 4-2

ఇజ్య సం. వి. ఆ. స్త్రీ.

యజ్ఞము.

క. ...మానసేజ్యాధారా. శల్య. 2-421

ఇజ్యుఁడు సం. వి. అ. పుం.

గురువు.

ఉ. ...అతనిం, బుచ్చె సురేజ్యయుక్తముగ. అశ్వ. 4-270

ఇటు దే. ఏక.

1 ఈ చోటు, ఇక్కడ

వ. .. ఇట ధృతరాష్ట్రుండును. ఉద్యో. 1-258

క. .. ఇంకిట మనకుఁ గావింపవలయు కార్యము. ద్రోణ. 1-57

వ. ...ఆ శిష్యుం డరిగె నిట నిన్ను దర్శింపవచ్చితి. అశ్వ. 1-225

2 ఇక్కడకు, ఈ స్థలమునకు.

వ అజ్ఞాతవాసంబు సలుపవలయుట యిట వచ్చి. విరా. 4-133

ఉ నీ విట మున్ను వచ్చి తిరి నిక్కము. ఉ. 1-72

వ. ఆతం డట పోవ నే నిట వచ్చితిన్. కర్ణ. 3-32

వ. ఆ రా జిట వచ్చెను. అను. 1-127

3. ఈ లోకమున.

క ఉక్కఱి సురపతికైనను, ద్రొక్కము నృపధర్మమూఁది మొనఁ
తలఁబడినన్, మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ
బడయ నగుట నృపేంద్రా ఉద్యో. 3-360

4 ఈ విషయమున.

చ. పలవదు రోయఁ బాండవులఁ వారొక యూఱటలేని త్రిమ్మటన్
బలమటి వన్య సత్త్వముల పాల్పడి చచ్చినచోటఁ బూరియు,నొ్ౖమల
వదె యింతకింకిట మనోముద మస్ఖలితంబుగాఁగ వి,చ్చలవిడి రాజ్య
లక్ష్మిఁ దగుచందమునం గొనియాడు మున్నఁటన్ విరా. 3-95

ఇటమీఁద దే. ద్రు.

1. ఇప్పటినుండి, ఇటుపైని.

వ. ....ఇటమీద నియమాచరణంబునకు నొక్క సంవత్సరంబు
గొఱంత గలదు. విరా. 1-313

2. ఇఁకఁ జెప్పవలసిన దంతయు, ఈ పైనివిషయము.

వ. ఏ నప్పుడు నీకుఁజూపి యన్వయనామధేయంబు లుడిగిన యప్పొ
లఁటి వలనం జిక్కి చిత్తం బుత్తలపడుచున్న యది యిట మీఁద

శివ యెఱుంగుదు. విరా. 2-61

ఇటుముందఱ దే.

ఇంతకుమున్ను, ఇంతకుఁ బూర్వము.

క. పొందొందఁగఁ దలఁచితి నీ, వింద శ్రీరమైన హృదయంబున వా, రందఱకును సేమం బిట, ముందఱ లేకున్న నేఁడు మొద లుగఁ గలుగున్. ఉద్యో. 1-288

ఇటుమున్న దే. అవ్య.

ఇంతకుఁ బూర్వము.

క. వినుము మనము మధ్యస్థుల, మని నర్జును నెదిరి సంజయా యిట ము న్నె, వ్వనికి మానముఁ ప్రాణం, బును దగఁ దక్కించుకొనఁగఁ బోలెనె చెపుమా. ఉద్యో. 1-280

ఇటు యట సూచు దే. స. క్రి.

వెనుకముందులు విచారించు.

క. ...నీ, కొడు కిట యట సూడక య్యొక్కఁడు మగటిమి నుతికి పేరు గొనియెనె పోరన్. ద్రోణ. 2-246

ఇటువట్టి దే. అవ్య. (√ ఇట)

ఇది మొదలుకొని, ఇంతటినుండి.

ఆ. దివము కాని యింక భువనంబునం దిట, వట్టి రాత్రిలేని యట్టు గాఁగఁ, జేసె నొక్కొ విధి విశేషించి నాక కా, నేఁడ దివము సాఁగి నిలిచెనొక్కొ. (ఇటఁబట్టి - అని శబ్దరత్నాకరము) విరా. 2-813

ఇటు దే. అవ్య.

1. ఈ ప్రకారము.

ఉ. ....పేరునుం, బుట్టును మాలి యిప్పు డిటు ప్రుంగుడుపాటునఁ బొందఁ జూచి నా, కెట్టు మనంబు పట్టు ధృతి యెమ్మెయిఁ దూలక నిల్పు చెప్పుమా. విరా. 2-192

ఉ. తక్కెను రాజ్యమంచు నకటా యిటు దమ్మని భాగమీక నీ, వె క్కటి ప్రమింగఁజూచె దది యెట్లగున్. ఉద్యో. 2-52

చ. ఇటు దగునయ్య కూరులకు నెల్లను లోకడ యిట్లకాదె యే,మి టికి నలందురన్. ద్రోణ. 3-257

2. ఇక్కడ, ఇక్కడకు, ఈదిక్కు, ఈవైపు.

క. అలుకఁదనంబున విప్రుల, కలుగంగాఁ దగదు గురుఁడునై యు న్నాఁడం, చలయక తలఁచితిఁ గా కిటు, నిలుమీ నీరణముపేత నిజమగు నేనిన్ ఉద్యో. 4-312

ఉ. ...నా,చేసిన పుణ్య మెవ్వరును జేయరు నిన్నిటు సేరఁ దెచ్చుటం, జేసి. కర్ణ. 3-194

చ. అనుడు నెదిర్చి నీ తనయుఁ డాతని కిట్లను నేల రిత్తగర్జన ములు గానవే పటుభుజాకలితోగ్రగదా సముద్భటున్, నను నిటు రమ్ము నూవుము రణంబున నీదు బలంబుఁ జేవయున్, మనమిటు చేరనిల్చి వెడమాటలయాడుచునున్కి యొప్పునే. శల్య. 2-136

(వ్యవ) ఇటు రా నీ పని చెప్పెదను.

ఇటులు ఇటు

ఈ ప్రకారము.

ఉ. ఏ నిటు లంటినా వలపదు. ఉద్యో. 3-105

చ. నరుఁ డిటు లాడునే నృపగణంబు విననగ జయింపవచ్చునే, గురు కురు సేనలం దరణిఁ గ్రుంకకమున్న... ద్రోణ. 3-348

ఇటువంటి దే. విశే. (√ ఇటు)

ఇట్టి.

వ ...ధృతరాష్ట్రుండును దుర్యోధనునితో నిటువంటి కొంగాములు మనంబునం దలంచినప్పుడు సేయంగలవాఁడవు గావున దీనం జేటు వచ్చు నుడుగు మయ్య యని చెప్పి. ఉద్యో. 3-172

ఇట్టట్టను (ఇట్టు + అట్టు + అను)

1. ఈ మాట ఆ మాట పలుకు, అడ్డముచెప్పు, వేఱు విధముగా వొనరించు

ఉ. ...ఇంక నిట్టట్టనఁ జెట్టులైన హృదయంబున నెక్కడి శంక వాని కిన్. విరా. 2-278; శల్య. 2-134

2. చెనకు, ఎదిరించు.

ఉ. ...నన్ను నిట్టట్టన వచ్చునే సురలకైనను నొల్లవుగాక దివ్యకన్. ఉద్యో. 1-297

ఇట్టలము దే. విణ.

అధికము, మిక్కిలి

వ. ఒడవు దప్పిన మహానాగంబునుంబోలె నిట్టూర్పు నిగుడ నిట్టలంబగు కోపంబు పెల్లున మల్లడిగొనుచుండె. విరా. 2-181

చ. తలపడి పోర వారి యరదంబు లనేకము లొక్కపెట్ట యిట్టలపు రయంబునం బొదివి డాసె. విరా. 3-199

క. అలుగుదు పాండవులకు వారలు నాకుం బ్రాణములు ధరావల్లభ యిట్టలముగఁ దమప్రాణములకు, నలుగు జనులు పగతు రగుట యనుమానంబే. ఉద్యో. 3-228; శాంతి. 4-192

ఇట్టి దే. విణ. (ఇట్టు+ఇ)

ఈదృశమైన, ఇటువంటి.

వ. ...ననుబోటి బాలస్వభావునకు నిట్టి మహనీయమహిమ దొరకొనుటయుం గలుగున కాక యని తలంచుచు. విరా. 1-19

క ....లేడి కడుపునఁ బులి పుట్టునె యిట్టి దివ్యతేజంబువానిఁ దధమాన్వయమునఁ బుట్టునె చెపుమా. ఆది. 6-58

ఇట్టిఁడు దే. వి. (ఇట్టి+వాఁడు)

ఈదృశుఁడు, ఇటువంటివాఁడు, (బహువచనమున మహన్మహతీ వాచకముల రెండింటికి 'ఇట్టరు' అగును.)

తే. ...అర్జునుఁడొంటి భార్గవుఁడు వింట, నిట్టిఁడే యని పొగడంగ నెల్ల జనులు. ఆది. 5-280

చ. ...చూచి యొనెలుఁగ సురేంద్ర కన్యకలు నిట్టరె రూపవిలాస సంపదన్. ఆది. 7-78

క. భావితవత్సువు లిట్టరె. ఆది. 4-188

ఇట్టిక వై. వి.

ఇటిక, ఇటుక, ఇట్టుక- మట్టితోజేసి కాల్చిన రాయి (ఇది స్తంభము, గోడ మున్నగునవి కట్టుట కుపయోగించును.)

వ. పసిఁడి యిట్టికలం జతుశ్చిత్యంబు నష్టాదశ కరాత్మకంబును గరు
డాకృతియునుగా యజనం బొనర్చి. 4-180

(పసిడి యిట్టిక = మట్టికి బదులు బంగారము తీసికొని చేసిన ఇటుక)

ఇట్టిట్టను (ఇట్టు + ఇట్లు + అను)

ఇది కాదు అది-అది కాదు ఇది అనిపలుకు, మాఱుమాట పలుకు,

ఉ. ...నేఁ, బట్టిన యాయుధంబు వెడఁజాసినఁగాని వధింపఁబోల
దిట్టట్టన కేను మిప్పరుస యింతక కాలము గాదు దానికిన్.
భీష్మ. 1-159

ఇట్టిట్టి దే. విశే. (ఇట్టి + ఇట్టి)

ఈ యీ విధమైన.

వ. ...ఇట్టిట్టి గతిం బ్రాపించిరని నా చేతం జెప్పఁబడిన వారెల్లను.
స్వర్గ. 1-78

ఇట్టిట్టివారు సర్వ. బహు.

వీరువీరు-ఈ ఈ విధమైనవారు.

వ. ...ఇట్టిట్టివారి చేత నిట్టిట్టివారు దెగిరని యేర్పడ నెఱింగించిన...
కర్ణ. 1-17; అను. 2-458

(వ్యవ-ఫలాని ఫలానివాఁడు ఫలాని ఫలానివాని చేత)

ఇట్టిట్టివి సర్వ. బహు. (ఇట్టి + ఇట్టి + అవి)

ఇవి ఇవి-ఈ ఈ విధమైనవి.

వ. ...ఇట్టిట్టివి వారి సన్నివేశంబు లిచ్చటిచ్చట వని సాభిజ్ఞానంబుగా
విని. సౌప్తి. 1-148; ఉద్యో. 2-228; శాంతి. 2-110

ఇట్టిది సర్వ. ఏక. (బహు) ఇట్టివి

ఇటువంటిది.

ఉ. ... శుభాంగముఁ దేజముఁ జూడ బుద్ధి సం, దేహముఁ బొందు
చున్నది సతీజన మిట్టిదె యెజ్జగంబులన్. విరా. 1-295

మ. ...ఇవ్విధం బిట్టిదిం, గలదే వేఁడఁగ ధర్మంబుం డడుగఁ బోఁగాఁ
గృష్ణుఁ డా ధార్తరాష్ట్రులు పాలిక చలంబునం జెఱఁగ నిట్లుం
గూడు దీపయ్యెనే. ఉద్యో. 3-95

క. ...ఆ, పద లిట్టివి గలవె మనుజపతులకు నెందున్. శల్య. 2-8
కలవే యెందును నిట్టివి. ద్రోణ. 3-71

ఇట్టిపాటి దే. విశే.

ఈ పరిమాణముగల.

ఉ. ...కాదన కిట్టిపాటి యపకారముఁ దఱకుఁ దేకవిప్రవసం, బోధనఁ
జేసి చేసె. ... ఆది. 1-124

ఇట్టియందు దే. ద్రు.

ఇట్టిచో, ఇట్టి సమయమున.

ఉ. .. ఇట్టియం, దక్కట భీముఁడైన మన యర్జునుఁడైనను మాద్రి
పుత్రులం, దొక్కరుఁడైన నీ పగలు నుక్కడగింపరె యొక్క
వ్రేల్మిడిన్. ఉద్యో. 1-287

ఇట్టు దే. అవ్య.

1. ఈ ప్రకారము.

క. ఇట్టగు కొలుఁగల వచ్చితి, మెట్టో కో మన భంగి. విరా. 4-54

క. ఇట్టవునె మాద్రితోడం, బుట్టె వనక యితని ధర్మపుత్రునకుఁ గడుం,
బెట్టిదుఁడై చంపవలసెఁ, బుట్టపుఁదన మేల రాజసుతులకుఁ గలు
గున్. స్త్రీ. 1-108

సీ. వినుమని ముని యిట్టు లను. శాంతి. 5-136

2. ఈ వైపు.

ఆ. అలిగి యతఁడు సూతు తలఁదెగ నేసిన, నధిప వృష్ణివీరు నరద
మిట్టు,నట్టుఁ దిగిచె భీష్మ. 2-298
అడవి లోపల కొన్నిదినము కిట్టునట్టుఁ దిరుగన్. మౌస. 160

ఇట్టునట్టు దే.

1. ఈ వైపు-చూ ఇట్టు.

2. ఇటుది అటు, అటుది ఇటు, ఈ వైపుది ఆ వైపు, ఆ వైపుది ఈ వైపు.

క. తెప్పించి తొడుగు మీ వని, యొప్పించిన నిట్టునట్టు గోలవలుగా
మైఁగప్పికొని. విరా. 4-89

2. ఈవైపు అవైపు.

ఆ. అట్లు దిక్కు దప్పి యడవిలోపలఁ గొన్ని, దినము లిట్టునట్టుఁ దిరుగ
మౌస. 160

ఇట్టులు

ఈ ప్రకారము.

క. అనుమాటలు విని సంక్రందననందనుఁ డిట్టు లనియె దైవంబు
కతంబున నాకు నొక్కచందం, బనువైయున్నయది నేఁ గా
దనుఁడా విరా. 1-86

వసంతతిలక :- ఎట్లే కాలు సూర్యనిధు నిట్టులు డించి పోవంగా బుద్ధి
పుట్టునని కన్య మనంబులోవన్. ఆది 5-29

ఇట్లు ఇటులు

1. ఈ ప్రకారము

వ. ఒక్కనాఁ డిట్లని వితర్కించితి. విరా 1.2

తే. ...మీ జన్మములు నిట్లకావె వినఁగ. ఆది. 6-59

ఇట్లుగా = ఇటులు

ఆ. ...మహాతపంబు చేటు, లేని కృత్య మిట్లుగా నెఱుంగుట.
శాంతి. 5-525

2. దీనికి అర్థవిశేషము లేకయే పోలె మున్నగునవి యనుప్రయుక్తము
లగును.

చ. ననుఁ గని యొండు సత్త్వము మనంబున బెగ్గిలి పాఱునప్పు డీ
మ్మునివరుఁ డిట్లుపోలెఁ గృప మొక్కలమై శరభంబుఁ గాఁగఁ
జేయునొ... శాంతి. 8-95 (ఇట్టుపోలె, శ-ర-పా)

ఇడు దే. స. క్రి. (త. క. ఇడు)

1. ఉంచు

(క) పెట్టు.

చ. ...దుర్జనత్వమునఁ బల్కెడు వీరుల మస్తకంబుపై, నిడియెద
నంచు దాఁ జరణ మెత్తె సభన్ సహదేవుఁడు.
సభా. 2-80; కర్ణ. 1-89

(చ) తాల్చు, ధరించు.

తే. ...మైమఱు విడ తలిర్చు, నెలమిఁ గోదండ తూణీరములు ధరించె... భీష్మ. 1-169

క. ఉత్తరుఁడు సత్వరంబుగ, దత్తనువున మఱువుదొడిగి తానును హృద్యో,దాత్తంబగు కంకటమిడిఁ విరా. 4-40.

(ట) పడవైచు, వైచు, వేయు, త్రోయు.

సీ. ...కర్ణున కట్లుగా నున్నది యగుటఁజేసి, యేటిలో నాతని నిడి తీవు... ఆశ్ర. 2-137

ఆ. హారుఁడు దనదు వీర్య మగ్నియం దిడిన... కల్యా 2-175

(త) అలఁదు, పట్టించు, రాచు.

క. పలుకవలదు శౌచక్రియ, సలుపకమును సలుపునపుడు జలములు దొడలం, జిలుకుట యొప్పదు మృత్తిక, వలయు నపానంబునం ద్రివారంబు లిడన్. అను. 3-277

(ప) విత్తు, చల్లు, ఊడ్చు, నాటు, పాఁదు.

తే. ...అమిత్ర, దత్తమైనది భస్మహుతంబుఁ జేట, నిడిన విత్తునుబోలె నై చెడు నృపాల. అను. 3-181

ఆ. ...విధివిహితంబు గాని యట్టి ధర్మ మనుఘ, చవుట నిడిన విత్తు చాడ్పున రూపించి, చేయ నిహపరములఁ జెందు సుఖము. శాంతి. 5-218

(గ) ఉపయోగించు, వాడు.

ఉ. ...దుర్మతి పుట్టినయట్టి మర్త్యు వా,రే విధినైన మందు లిడి యెప్పటిబుద్ధి ఘటించు చాడ్పునన్. శాంతి. 6-198

(జ) నిలుపు, నెలకొల్పు.

క. ...పరమేశ్వరు మనమున నిడి... సౌప్తి. 1-124

క. అం దొలగి కీచకుం డా, యిందీవరనయన నాత్మ నిడి వేడ్క మెయిన్. విరా. 3-309

క. భ్రమగొని యద్దేవునిఁ జిత్తమునం దిడి శరణు శరణు దయగావుము నన్నమిత్రైశ్వర్య యనుడు. అను. 1-364

వ. ...ఇవ్విశేషం బారథికవరుని శక్తినైనది గా దది చిత్రంబున నిడఁ బనిలేదు. సౌప్తి. 2-183

(డ) అటుపెట్టు, త్యజించు.

సీ. ఆయుధం బిడినవానిని శూరు లేయ రెందు. కర్ణ. 3-351

శ్లో. శరణాగతే న్యస్తశస్త్రే యాచమానే తథార్జున. సం. భా. కర్ణ. 91-119

(ద) మోపు, ఆరోపించు.

చ. నెపమిడి యోహటించి యిటు నీవు దొలంగినఁ బోవవచ్చునే. ఉద్యో. 4-249

క. మతిమంతులైన వారికి, హితులగు వెరవుగలవార లెఱిఁగింతురు దు,స్థితి గాకుండఁగఁ గార్యము,గతి యొత్తియుఁ దప్పులిడియుఁ గడవఁ బలికియున్. సౌప్తి. 1-80

వ. ...సహస్రచిత్యుఁ డను మహారాజు తన పెద్దకొడుకైన శతచిత్యునందు రాజ్యభారం బిడి. ఆశ్ర. 2-4

(బ) (నిప్పు) అంటించు, (దీపము. మొ.) వెలిగించు.

సీ. ఎఱుఁగుదు మఱచితి నే లక్కయింటఁ జిచ్చిడి మిమ్ముఁ బఱచిన యిడుమ లవియుఁ కర్ణ. 3-197

తే. ఇంటఁ జిచ్చిడు చాడ్పున నిట్లు నేసి. శల్య. 2-398

క. బరులిచ్చిన దీపం బవ, హరించి తత్పాతకమున నంధుండగు భూ,వర రత్నాసథ గుడిమైఁ, గిరి దీపం బిడి విభూతికిం బాత్రమగున్. అను. 4-21

2. ఒసఁగు.

(క) అర్పించు, సమర్పించు,

వ. ...అగ్న్యాది దేవతలకు నాహుతు లిడునపుడు. అశ్వ. 4-184

(చ) నియమించు.

తే. ఎఱిఁగి యుపధా విశుద్ధ నిడు నమాత్య పదవికి. అను. 5-45

(ట) ఇచ్చు, పెట్టు.

క. పేరు పలలుండు గూడుం జీరయు నిడి సాకతంబు సేసిన జాలుం. విరా. 1-219

తే. ...గర్వులై బలియు భైక్షంబు లిడక. శాంతి. 5-11

(త) దానము చేయు.

వ. ...పితృకార్యాదులందు గొడుగులుఁ జెప్పులు నిడుట యుత్తమ ప్రకారంబు. అను. 3-255

(8) పెంచు, వేసి వృద్ధి పొందించు.

ఆ. ...(చెఱువు) కట్టఁ, దగిన తరువు లిడిన సుగతి గలుగు. అను. 8-830

4. నిర్మించు.

క. చనుఁడు వృకస్థలమునందుఁ జప్పరము లిడన్. ఉద్యో. 3-154

5. ఏర్పఱచు, నిర్ణయించు.

వ. ...దుశ్శాసనుండును వివింశతియును గద్దియ లిడ సాత్యకియుఁ గృతవర్మయుఁ గృష్ణుం గదిసి యిరువంకలఁ గూర్చుండిరి. ఉద్యో. 3-258

6. కోఁతగోయు.

సీ. వెస నంపమున నిడ్డ వసిగఁ గొన్నిటి నిసు,మంతలుగా నుఱుమాడి యాడి. విరా. 5-35

7. ప్రయోగించు.

క. ...పద్మభవుని మ్రాట దలంపవలయు నీపై, భిదురంబిడ దనుజనాథ ప్రియమందు మెదన్. శాంతి. 4-409

8. బిగించు.

క. ...వింట నిడియె గుణంబున్. సౌప్తి. 1-159

అఱిడు, బొబ్బిడు, ఎక్కిడు, వెన్నతోనిడు, చెవినిడు, కన్నిడు మొద లగు పదముల యర్థముల నాయా పదముల క్రింద గ్రహించునది.

ఇడుగడ దే. వి. (క. ఇడుగు. త. ఇడుక్కు)

అసూయ.

చ. తడయక మ్రొక్కియున్న వినతాసుతు నప్పుడు సూచి యాత్మలో, నిడుగడ సేయుచున్ గడు సహింపక కద్రువ. ఆది. 2-42

ఇడుమ దే. వి.

క్లేశము, కష్టము.

సీ. అకట మాతో మీరు నడవుల నిడుమలఁ బొందితి రొకభంగి బోరెుఁ గాలము. విరా. 1-47

తే. సొమ్ము గోరినయంతన సుఖము గలుగ, దది యుపార్జింపఁగా సిద్ధి యగుట నిజమె, కలిగెనేని యనేక చింతల నొనర్పుఁ, జెడుట చావుతోఁ దుల్య మయ్యిడుము యేల. శాంతి 4-47

క. కలవుపయిఁ గలవు వొరయుచు, వెలవు పయిన్ వెలవు దోఁప విడువని యిడుమం, దొలగమిపైఁ బురుషుఁ డిడుమఁ, దొలగమిఁ జేద్పడుచు నడచు దుష్కర్మములన్. శాంతి. 4-72

ఇడుమ గుడుచు దే. అ. క్రి.

క్లేశముపొందు, కష్టమనుభవించు.

తే అడవుల నిమ్మెయి నిడుమ గుడిచితేల... ఉద్యో. 1-381

తే. పాండవులు రాజ్యమున కాసపడకమున్న, యరసి యెఱిఁగి యరణ్యంబునందుఁ దొంటి, యట్ల యిడుమలఁ గుడువఁబో నడుప వలయు. విరా. 3-90

ఇడుమపఱచు; ఇడుమలఁబెట్టు దే. స. క్రి.

క్లేశపెట్టు, కష్టపెట్టు.

ఆ. (భీముఁడు ద్రౌపదిని, జూచి) ఏది కారణముగ నెవ్వరెచ్చోట నీ, కేమి కీడొనర్చి రెట్టిపాటి, సాహసికులొ వారిఁ జంపుదు నొంపుదు,

భంగపఱుతు నిడుమపఱుతుఁ జెఱుతు. విరా. 2-156

సీ ...ఇట్టి కష్టవు డిడుమలఁ బెట్టెడిదె. స్వర్గ. 1-28

ఇడుమఁబడు; ఇడుమలఁబడు; ఇడుమపడు దే. అ. క్రి.

క్లేశము నొందు, నష్టపడు.

క. నరసుతుఁడు దొల్లి నలుఁడను, ధరణీశుఁడు జూదమాడి తన విభవము పుష్కరుచేత నోటువడి యొక్కరుఁడుఁ గరం బిడుమఁ బడడె కాననభూమిన్. అర. 2-6

క. వా రిడుమలఁబడఁ దగియెదు, వారే పితృభాగ మేలు వారలు గారే. ఉద్యో. 1-268

క. దానికి నొచ్చిన మనముల,తో నడవికిఁబోయి బహుళ దుఃఖంబుల నట్లూని విరాటుపురింబడఁ,గాని యిడుమపడియు వారు గనలర కంటే. శల్య. 2-366

ఇతండు; ఇతఁడు దే. సర్వ.

ఈతఁడు.

ఉ. ఇతండు రుద్రునిం బ్రీతుని జేసెనా విసమె. విరా. 4-96

తే. ఇతఁడు పుట్టినకోలెను నెనక మెసఁగు దర్పమునన. విరా. 1-74

ఇతకరి వై. వి.

మేలు చేయునది, మేలు చేయువాఁడు, ఇచ్చకాలు మాట్లాడునాఁడు.

వ. ...వార లెఱుంగకుండ నపరకుమారులకడకు నేగి యితకరి మాటలమొత్తంబుల వారల చిత్తంబులను గలంచె. అను. 1-297

ఇతరము సం. విణ. (అ. ఆ. అ.)

1. అన్యము, వేఱైనది.

తే. ఇట్లు దమ్ము నిరూపింప నితరజనములకు నశక్యంబుగాఁగ. విరా. 3-42

2. వేఱు విధము గలది.

క. అమ్మర్గ యతని కిట్లను, నిమ్మాఁడు జగములు మీర నితరంబులుగాఁ, గ్రమ్మనఁ జేయఁగఁజాలుదు, రెమ్మెయినైనఁ గృపసేయరే

నా మీఁదన్. శాంతి. 2-70

ఇతరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. ప్రాకృత పురుషుఁడు, పామరుఁడు.

క. నీ యవినయంబు పెంపున, నీ యాపద సంభవించె నింక వగచినం, బాయునె యితరుల క్రియ శో,కాయత్తుఁడ వగుట నీకు నర్హమె యధిపా. ద్రోణ. 4-22

శ్లో. ఆత్మాపరాధాత్సంభూతం వ్యసనం భరతర్షభ, ప్రాప్యప్రాకృత వద్వీర మా త్వం శోచితు మర్హసి. సం. భా. ద్రోణ. 114-47

చ. వ్రతము ధరించి నిష్ఠ నుపవాస విధిం గొలుతున్ సముద్రు నా, కితఁడు ప్రియంబుతోడఁ దెరు విచ్చుట యంతన కల్గనేని మే,లిత రునిఁ గావనుం దలఁచెనేని యమానుష రోష వేష దీ,పిత శరవహ్ని నిజ్జలముఁ బీల్చెదఁ బ్రేల్చెద నొక్క వ్రేల్మిడిన్. అర. 7-47

2. అన్యుఁడు, వేఱైనవాఁడు.

ఆ. సుకృతు లమరలోక సురుచిర వాసులు నిట, దిగి చిరాయువులును నగుదు రితరు, లతిచిరముగ నరకగతు లయి తుది నాయు,వల్ప మగు మనుష్యు లగుట గలుగు. అను. 5-134

ఇతరేతరము సం. విణ. (అ. ఆ. అ.)

అన్యోన్యము, ఒండొకటి, పరస్పరము.

క. ఇతరేతర శరకృత శోణిత ధారలు నిగుడు.

భీష్మ. 3-208; ద్రోణ. 4-262; శల్య. 2-291; శాంతి. 6-454

ఇతవు వై. విణ. (సం. హితవు)

హితమైనది, ప్రియము.

క. పితృబూజనమని యెవ్వరి, కితవుగఁ జేయుదురు దీని నెఱిఁగింపు శినా. అను. 5-206

చ. ...ఇట్టివా, రితవులు తండ్రికిన్ సుతుల కేమననేర్తుము పెద్ద రాజులన్. (ఇతవులు = హితులు) ఉద్యో. 4-240

ఇతిహాసము సం. వి. అ. పుం.

1. పూర్వచరిత్రప్రతిపాదక గ్రంథము (భారతాది)

సీ. ఐతిహాసికు లితిహాస మనియు. ఆది. 1-31

వ. తొల్లింటి యితిహాసంబు సెప్పెద వినుము. ఉద్యో. 1-117

2. పూర్వరాజుల వృత్తాంతము.

వ. తొల్లి యిట్లు పుత్త్రమరణ శోకాతురుండైన యకంపనుం డను రాజు నారదమునిచేత మృత్యుప్రకారంబు దెల్లంబుగా విని యుపశమిత శోకుండయ్యె నని విందు మయ్యితిహాసంబు తెఱం గెఱింగించెద. ద్రోణ. 2-158; కర్ణ. 1-295

3. పూర్వకథ - కథ.

వ. ...కౌశికుం డను నొక్క విప్రుండు...సత్యవిభాగ విధిజ్ఞుండు గామిం జేసి తన కసత్యంబు వాటిల్లు నను శంక (జనులు) నీ గుల్మలతా గహనంబు సొచ్చిరని చూపి చెప్పిన నత్తైక్కలికాండ్రు వారలం జంపి ధనమ్ముగొని రమ్మని తద్వచన దోషంబున నరక ప్రాప్తుం డయ్యె నను నితిహాసంబు విందుము. కర్ణ. 3-78; స్త్రీ. 1-51

ఇది దే. సర్వ.

(ఈ+ది = ఈది, ఇద్ది, ఇది- అనునవి రూపాంతరములు- 'ఈది' ప్రస్తుతము భాషలో లేదు. క-త-ఇదు.)

1. (i) 'ఈ' అను దానికి మహత్యర్థమునందు (స్త్రీ వాచకమగునపుడు) ప్రథమైకవచనమున వచ్చు రూపము.

చ. ఇది గడుముద్దరాలు పనులేమియుఁ జేయఁగనేరదు. విరా. 1-108

క. ...సాధ్వి యిది మలీమస వృత్తం,బున పొంతఁబోవ దెన్నఁడు. విరా. 1-106

చ. ఇది మునికన్యయేని మఱి యేలొకో. ఆది. 4-30

(ii) అమహదర్థంబునందు (తిర్యగ్జడములను దెలుపునపుడు) ప్రథమైక వచనమున వచ్చు రూపము.

సీ. ...ఇది హోమ,ధేను వత్సంబు. కర్ణ. 2-90

సీ. ...ఈ భవ్యసారమేయ, మిది యట రావలదే. మహా. 1-52

వ. ...కీటంబుం జూపి యిచె దొలుఁచుచుండ మీ నిదుర సెడుటకుం జాలక కదలకుండితి ననిరొ. శాంతి. 1-22

వ. ...ఇది యెవ్వరి యాశ్రమంబు. కల్యా. 2-218

(iii) ద్వితీయాది విభక్తులలో ఏకవచనమున స్త్రీ తిర్యగ్జడ వాచకంబులకు రెండింటికిని 'దీని' అనురూపము వచ్చును.

సీ దీని జన్మంబున - దీని నామాకృతి - దీని వల్లభుఁడు. విరా. 2-30

క. ముని యశ్వముఁజూచి కరం, బనురాగముఁబొంది మేధ్య మగు నిది దీనిన్, వినుత విధానమున విడుతము. ఆశ్వ. 3-220

వ. .. ద్విజశ్రేష్ఠుండు దీని (చరువు) వలనం బుట్టు.
శాంతి. 2-69; విరా. 1-160

(iv) ద్వితీయాది బహువచనంబులందు తిర్యగ్జడ వాచకంబులకు 'వీని' అనురూపము వచ్చును.

తే. మర్దన మిదియని వీనిలోన నొకటి యందు నంగీకార మొలయదు. అశ్వ. 2-98

2 దగ్గఱగా నున్నదానిని దెలుపును.

చ. ఇది గడు ముద్దరాలు పను లేమియుఁ జేయఁగ నేరదు.
విరా. 1-103

క. ఇది కర్మభూమి భోగాస్పదము. శాంతి 4-110

చ. ఇది శతవృద్ధ మా జనని. విరా. 1-179

వ. వారలకందఱకు నిది ప్రాప్త కాలంబై యున్నయది.
ఉద్యో. 3-235

సీ. ఇది యాదిగా నతు లెన్నండుఁ బరపురుషార్థినుల్ గాఁ జనదు. (ఇది- ఈ కాలము) ఆది. 5-85

3. ఈ విషయము.

వ. ఇది యనన్య సామాన్యాకారంబగు పరమ ధర్మ ప్రకారంబు.
ఆది. 1-29; భీష్మ. 3-79

4. ఈ జరుగునది.

సీ. ఇది పదుమూఁడగు నేఁడు మాకజ్ఞాత, వాసంబు సలుపంగవలయు.
విరా. 1—47

5. ఈ చెప్పఁబడినది. ఈ రచింపఁబడినది.

వ. ఇది శ్రీమదుభయకవిమిత్ర...తిక్కన సోమయాజి ప్రణీతంబు.
విరా. 1—836

వ. ఇది జామదగ్న్యకోపంబు తెలుంగు. కర్ణ. 2—89

6. ఈ విషయములో, దీనిలో.

ఉ. ఉల్లము దల్లడిల్లఁ దనువుద్గత ఘర్మజలంబు దాల్చుచున్, డిల్లపడంగ వాకిది గడింది విచారము పుట్టె నందుఁ బో,నొల్ల ననంగ రా దచటి కూరక పోవనురాదు నేర్పు సం,ధిల్లఁగ దీని బాపికొను దీనుస మెట్టిది యొక్కొ దైవమా. విరా. 2—91

7. ఈ వచ్చినది.

వ. ...మందమందసంభాషణంబుల సంబోధించు పాంచాలి పాణిస్పర్శనంబున మేలుకని యిది యెవ్వ రనవుడు నే నను నమ్మానిని యెలుం గెఱింగి భీమసేనుండు. విరా. 2—167

8. పాదపూరణముగా నుపయోగింపఁబడును.

ఉ. కౌరవసేనఁ జూచి వడకం దొడఁగెన్ మదితోన మేను నీ,వూరక పోవుచున్కి యిది యొప్పునె. విరా. 2-136

ఇదిగాక దే. అవ్య.

ఇదియును గాక-ఇది కాకుండ.

ఉ. దానఁ గొఱంత లే దఖిమతం బదిగాకయుఁ గల్గెనేనియుం బూని యొనర్తు నన్నఁ గురుపుంగవుఁ డెంతయుఁ బొంగి. ఉద్యో. 1-98

సీ. అన విని గాంగేయుఁడు...వైరుల నిర్జింపు, మిదిగాకయును వరమెద్దియైన, నడుగుము నీకుఁగా నని సేయు టొక్కటి, దక్కంగ నావుడు ధర్మసుతుఁడు. భీష్మ, 1—157

ఇదిగో దే అవ్య.

ఈ కనఁబడునదే.

మ. ప్రమదాపాది పయఃప్రపూర్ణ మిదిగో పద్మాకరం బంచు.
ఆది. 6-172

('ఇదియో' అని ఆనందపాఠము 'ఇదియే'-అని అకాడమీ సం. ము. పాఠము. 'ఇదిగో' అనునది పాఠాంతరముగా సం. ము)

ఇది యది యనక

అనవసరపు మాటలాడక.

క. ఎదిరికి హితమును బ్రియమును, మది కింపుమ గాఁగఁ బలుకు మాటలు పెక్కై, యొదవినను లెస్స యటుగా, కిది యది యన కూరకునికి యెంతయు నొప్పున్.
ఉద్యో. 2—59

ఇదియో దే. అవ్య. (ఇది + ఓ)
ఇదిగో (చూ. ఇదిగో)

ఇదె దే. అవ్య. (ఇది + ఎ)

ఇదిగో.

మ. ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రింకెట్లొకొ.
విరా. 3-27

సీ. ...ధృతరాష్ట్రుని యాశ్రమంబు, సెలఁగివవారదె యిదె యంచుఁ బేర్కొని, చూపి చెప్పిన.
ఆశ్ర. 2-31

తే. అంతకుం డిదె యదె తోఁచెననఁగ నధిప.
మౌస 1-17

క. ఇదె పోయెదఁ గౌరవ్యులఁ, బదనికి రాఁబలికి సంధి పాటించెద.
(ఇదె = శీఘ్రముగా)
ఉద్యో. 3-69

ఇద్దలు దే. సర్వ.

(రెండు శబ్దములకు మహన్మహత్యర్థక బహువచన రూపము)

ఇరువురు.

క. ...అయ్యిద్దలు నెత్తుటఁ దోఁగి కడున్ వఱలిరి కల్పాంత నవ దివాకరులక్రియన్.
ద్రోణ. 4-216

సీ. భార్యలిద్దలు గలరు.
అను. 5-287

మ. ...ఇద్ధబలున్ భుజబలాటోపంబుమై. విరా. 2-343

క. ...ఇద్ధబల దిక్కుల సైన్యములును దలపడియె వడిన్.
భీష్మ. 1—289; కర్ణ. 3-258

ఇద్ధము సం. విశే. (అ. ఆ. అ.)

1. దీప్తము, కాంతివంతము.

ఆ. ...ఉటికి మంటలోన నుల్లంబు తెలివొంద, యింతయేని గుంద కిద్ధ మూర్తిఁ, దేజరిల్లనున్న ధీరవర్యునకుఁ బ్రత్యక్షమయ్యె శివుఁడు దయదలిర్ప. సౌప్తి. 1—125

2. ప్రజ్వలించునది.

ఆ. ఇద్ధమైన యగ్ని యింధన సంపద, నతిశయిల్లు నట్లులు.
శాంతి. 5-580

3. ప్రసిద్ధము.

తే. ధ్యానయోగ నిశ్చలమదు నంతరంగ, మెడల విడుచు గుణంబుల నిద్ధశాంత, మైన నిర్గుణ వస్తువునందుఁ గలయుఁ, బరమపద మది దానికిఁ బరము లేదు. శాంతి. 4-184

4. అప్రతిహతము, అనివార్యము.

మాలిని: ఇద్ధమాయా విలాసా. ఉద్యో. 1-385

మ. ...జాకుదగ్నిక్షేకలితాస్త్రిం డిద్ధతేజంబునన్, దొరసప్తార్చికి.
కర్ణ. 3-29

5. సత్యమైనది.

ఉ. ...ఇద్ధబో, ధాంగసమాశ్రితాపదుదయజ్వలనప్రశమప్రవర్తక.
కల్యా. 1-408

ఇధ్మము సం. వి. అ. న.

వంట చెఱకు.

క. ఆతం డిధ్మ ముండు నటవీస్థలికిం జనినయెడ. అను. 1-69

ఇధ్మవాహుఁడు సం. వి. అ. పుం.

తేజస్వి యను ఋషి, అగస్త్యుని మనుమఁడు, దృఢస్యుని కొడుకు.

వ. వానికిం (దృఢస్యునకు) దేజస్వి యను ఋషిపుట్టి పారంబైన యిధ్మభారంబు నహించుటం జేసి యిధ్మవాహుం డనం బరఁగె.
అర. 2—358

ఇనబింబము సం. వి. అ. పుం. న.

సూర్యమండలము.

క. అని పలికిన యవసరమున, నినబింబములోన నుండి యిది నిజ మిబ్భంగిన నెగడవన్న మేలగు,నను వాక్యము వెడలెఁ గర్ణుఁ డాకర్ణింపన్.
ఉద్యో. 4-60

ఇనసుతుఁడు సం. వి. అ. పుం.

కర్ణుఁడు.

క. ఇనసుతుఁ డిట్టు లను.
విరా. 4-216

ఇను దే. సర్వ. (వృత్తియందే దీనికిఁ బ్రయోగము)

రెండు.

క. ...కర్ణుం, డినుమా ఱొక శరము దొడుగునే పరులు నగన్.
కర్ణ. 3-317

ఇనుఁడు సం. వి. అ. పుం.

సూర్యుఁడు.

క. ఇనుఁడు తనకడకు నేతెంచిన రాగముఁబొందుటది యుచితమనఁగాఁ గెంపున మెఱసి పశ్చిమాశాంగన జన సంభావనముల గౌరవ మందెన్.
విరా. 2-318

ఇనుచు దే. స. క్రి.

పూను.

క. ...ఆర్యజనుల మహిమ హితవచనముల్, వీనుల వినుచుచు ధర్మము,లైనవి సేయంగఁ దప్ప కగుఁ దత్ఫలముల్.
శాంతి. 4-79

(ఊనుచు — అని పాఠాం)

ఇనుపగుండియ దే. వి.

ఇనుముతోఁ జేయఁబడిన గుండె- (ఇనుము ఎంత గట్టిగానుండునో అంత గట్టిగా నుండు గుండియ అని భావము.)

తే. ...ఇనుప, గుండియకుఁ జేటు పాటింకఁబుండరీక,నయన

స్త్రీ. 2-49

ఇనుపొడుపు మి.

సూర్యోదయము.

క. ఇనుపొడుపునఁ జెడని తమము నెందును గలదే. అను. 2-355

ఇనుమడి దే. విణ. (ఇను+మడుఁగులు)

ఇమ్మడి, ఇబ్బడి, రెట్టి, రెట్టింపు.

సి. చెలువంపు నెమ్మోము వెలమిసొం పినుమడి,గా నల్ల నవ్వినఁగాదె యింతి. విరా. 2-45; ఉద్యో. 4-414; భీష్మ. 1-27

ఇనుమడించు దే. అ. క్రి.

ఇమ్మడియగు, రెట్టింపగు, ఇంతనంతలుసేయు.

తే. తగు నినుమడింపఁ జూచు నత్తన్విఁ బొరిఁబొరిఁ గీచకుండు.

విరా. 2-250

తే. ఇమ్మహీపతి సమ్మదం బినుమడించె. అను. 1-294

సీ. కర్ణభూషణ మౌక్తిక ప్రకాండోలన మీక్షణ దీప్తుల నినుమడింప

విరా. 4-26

ఇనుమడుఁగు దే. వి.

రెట్టి, రెండింతలు.

క తన యెప్పటి రూపముఁజే, కొని దీనికి నినుమడుంగగుం బ్రతి బలముం, గనినప్పుడు నా రూపం, బనుపమముగ ననిన హనుమ కనిలజుఁ డనియెన్. అర. 3-345

ఇనుమాఱు దే. వి.

రెండు పర్యాయములు, రెండుమాఱులు

క. కర్ణుం, డినుమాఱొక శరముదొడుగునే పరులు నగన్.

కర్ణ. 3-317

ఇనుము దే. వి.

ఒక లోహము, కాలాయసము.

క. ఇనుమును రాగియుఁ దగరం,బును వెండియుఁ బసిఁడియుం బ్రభూ

తముల్తై వ్రేర్చిన సిరిఁజేయఁగ నొప్పెడు, ఖను లెడనెడఁ బెక్కు-
కలవు కౌరవనాథా. భీష్మ. 1-86; కర్ణ. 1-263; భీష్మ. 3-419

ఇన్నాళ్లు; ఇన్నాళ్లులు దే. వి. బహు. (ఇన్ని + నాళ్లు)

ఇన్ని దిములు.

తే. పెండ్లికని పిల్వఁబంచినఁ బ్రియముతోడ, నేఁగుదెంచితి మిన్నాళ్లు
నెల్లయొప్పి, దములఁ జూచితి మియ్యెడఁ దడవుఁగాఁగ, నిలువఁ
దీఱదు పోయి రావలయు మాకు. ఉద్యో. 1-42

వ. ...ఇన్నాళ్లు గాంగేయుఁ డెబ్భంగుల సంగరంబు సేసె.
భీష్మ. 1-64

శా. ...నారల యుపేక్షంగాక యిన్నాళ్లు లేలా వైరం బడగింపనీ
వయిన లీలన్ గెల్తు కౌంతేయులన్. కర్ణ. 1-58

ఇన్ని దే. సర్వ. బ. హు.

1. ఇంతశబ్దముయొక్క అమహదర్థక బహువచన రూపము. అధిక
సంఖ్యను దెలుపును.

తే. ఇన్ని తెఱఁగుల శ్రమము సేయింతుఁ జతుర,తా విహీనులైన
పాత్రములనైన, విరా. 1-242

వ. ... ఇన్ని సైన్యంబులు వొక్కలావున వర్తించు చందంబు సూచి-
కొనవలయు. ఉద్యో. 4-142

2. ఇవి యన్ని.

క. ... ఇమ్మెఁ, బూని వ్రతంబులు సలిపెదు, వానికి నిన్నియును
నిట్లు వలయునె చెపుమా. విరా. 1-205

క. ఇదె దేహం బిదె యర్థం, బిదె నా పరిజనసమూహ మిన్నిటిలో
నెయ్యవిన మాకిష్టము దానిన, ముద మొదవఁగ విత్తు గొనుఁ
డమోఘం బనినన్. ఆది. 5-148

ఇన్నిట. ఉద్యో. 3-108; ఇన్నింట. శాంతి. 5-168; శాంతి. 6-456
ఇన్నిటి. ఉద్యో 2-194; ఇన్నిటిని. శాంతి. 6-405; అను. 4-219;
ఇన్నిటికంటెన్. అను. 2-834; ఇన్నిటిలోన్. ఆది. 5-242; ఇన్నిటి-
లోనన్. అర. 2-70.

ఇన్నూఱు; ఇన్నూఱులు దే. సర్వ. ఔ. (√ఇను)

రెండు వందలు.

వ ఇన్నూఱు రథంబులు మూఁడుసేసంగులు. శల్య. 1-328

తే తనకు నిన్నూఱు కాని లే దనియె వారలు. ఉద్యో. 3-314

క. నన్నూఱులు మున్నూఱులు, నిన్నూఱులు నూఱులును.
శాంతి. 5-50; ఉద్యో. 3-317

ఇన్పవల దే. వి. సమ.

ఇనుముతోఁ జేయఁబడిన చిక్కము.

చ. .. ఇన్పవలలో నమృతంబు సురక్షిత స్థితిన్

క. ఉండు ననిన. అను. 1-216, 217

ఇన్మాఱు దే. సర్వ. వి.

రెండుసార్లు.

సీ. ఇన్మాఱు తిర్యగ్విధమున, నాస్యంబు దొడిసి. అను. 3-284

ఇన్మ దే. వి.

ఇనుము. చూ ఇన్పవల. అను. 1-216, 217

ఇపుడు దే. ఏక.

ఇప్పుడు, ఈ సమయము.

క. విగత భయవాసదయోగ్యం,బుగ నొక్కెడ సెప్పుఁ డిపుడ పోవఁగ
వలయున్. విరా. 1-68

ఆ. ...తద నుగ్రహంబు పడయ వలయున నఘయిపుడు.
ఉద్యో. 4-359

ఇప్పించు దే. స. క్రి. ప్రే.

ఇచ్చునట్లు చేయు.

వ. ...గోపాలురకుం గట్ట నిప్పించి కంకు నాలోకించి నెత్తం బొక
పలుక యాఁడుదమే యని యుబ్బుమై మాటగాఁ బలికిన.
విరా. 5-244

వ. ...వీని కర్ణ్యం బిప్పించి తదియునుం గాక. సభా. 2-42

వ. ...అమరులెల్లఁ బితామహుఁ బ్రార్థించి నాకు నవ్యయత్వంబును

సకల భయమోక్షణంబునుంగా వరం బిప్పించి రైనను.
ఆది. 2-129

(వరంబిచ్చిరైనను- అని ఆనందవారి పాఠము- ఇప్పించిరి- అకాడమి సం.ము పాఠము)

ఇప్పించుకొను దే. స. క్రి.

1. ఇచ్చునటులఁజేసికొను.

వ. ...మదీయ ధర్మపత్ని యక్కుండలంబులు దొడుగ నవసరంబై యున్నయది మద్వచనంబున వాని నిప్పించుకొమ్మనిన. ఆది. 1-95

2. కలిగించుకొను, పొందు.

ఆ. అతని నాశ్రయించి యవ్విర విప్పించుకొనిన మేలు వొందు ననియె భార్గవుండు. శాంతి. 3-135

ఇప్డు దే. ఏక.

ఇప్పుడు, ఇపుడు.

శా. ...మత్పుతు, శ్రీరాజ్యాణాకృతు లేవు రిప్డు నిను దోర్లీలన్, వెసం గిట్టి గంధర్వుల్ మానముఁ బ్రాణముం గొనుట తథ్యంబు. విరా. 2-55

ఇప్పుడు దే. వి. ఏక.

(ఇది ద్వితీయాది విభక్తులతోఁగూడియు నుండును. దీని రూపాంతరము లగు 'ఇపుడ, ఇప్డు' అను వానికి ద్వితీయావిభక్తి రూపములు లేవు.)

ఈ సమయము.

చ. ఇది శతవృద్ధ మాజనని యిప్పుడు మృత్యువుఁ బొందె. విరా. 1-179

ఉ. ...నీ,చెల్లి నెఱుంగు దిప్పు డెడ యిచ్చుట యుక్తము నాకుఁ జూడఁగన్. ఉద్యో. 1-135

ఉ. ఇప్పటి భంగి నొక్కడుగు నేఁగెడు దానికి నోర్వ నెమ్మెయిన్. విరా. 1-148

వ. ఎల్లభంగుల నిప్పటి కిదియె కార్యంబు. విరా. 3-117

మ. ...నీ చిత్తంబు పోరాటకుం, జొరవే నిప్పటికిం దొలంగి చని శల్య. 2-44

క. ...ఇప్పటి నీ,యునికియును జూచి నాకు నుమ్మల మయ్యెన్.
శాంతి. 4-390

వ. ...ఇప్పటియట్ల యెల్లపుడుమ గోవులవలన భక్తి. అను. 3-76

క. ...ఇప్పటి పదనున్, గడవఁబడుట ద్రాటఁ దప్పు కరణియచుమీ్మ.
కర్ణ. 3-278

వ. ...విన నిప్పుడుం జెప్పెద. ఉద్యో. 2-89

ఉ. ...అ,తండ మరల్చుఁగాక విరోధి నిప్పుడున్. విరా. 4-194

క. ...సౌగంధిక,ములుగొని యిప్పుడును దర్పమున. అర. 4-25

ఇభపురము సం. వి. అ. న.

హస్తినాపురము.

క. ...ఇభపురమున మాట పుట్ట దెట్లివు వినన్. ఉద్యో. 1-79

ఇభము సం. వి. అ. పుం.

ఏనుఁగు.

సీ. ఉభయ పార్శ్వముల నిభఘట లేలకో చనుదేవు. విరా. 1-186

ఇమి అప.

సీ. ద్రుచ్చిమియును అంకు నెచ్చోటనైన భూమి లోపల లేదు.
శాంతి. 2-341

మగటిమి శల్య. 2-125; పోడిమి శల్య. 2-148.

ఇమ్మడి దే. విణ. (√ఇను)

1. రెట్టింపు, ద్విగుణితము.

సీ. ...అగ్గోవిందు సందర్శనంబున నుత్సవోన్మత్త భావ, మిమ్మడియై
ప్రమోదమ్మనం దేలిరి. అశ్వ. 3-119

2. రెండవవాఁడు, సరిసమానుఁడు.

క. అమ్మేటి మగఁడు తనచా,పమ్మూఁతగనిల్పి పో లి పదపడి తెలి
వు,ల్లమ్మున నొలసిన నౌరా, యిమ్మడియని పొగడెఁ గొడుకు
నెంతయుఁ బ్రీతిన్. అశ్వ. 4-60

(ఇమ్మడి = తనకు రెండవవాఁడు, తనతో సరిసమానమైనవాఁడు)

ఇమ్ము దే. వి. (ఇంబు)

1. అనుకూల్యము, వీలు.

ఉ. ఎప్డు సం, క్రందనసూతి డగ్గఱియెం గయ్యము సేయుట కప్పు డిమ్మనన్. విరా. 4-184; విరా. 4-93

ఉ. లోకవిరుద్ధవృత్తి చపలుం డతం డిమ్మెఱుంగండ యేమియున్. కల్యా. 2-370

వ. ...గరుడుండు గగనంబునం బఱచి తనకు సూండ నిమ్మగు ప్రదేశం బెందును గానక. ఆది. 2-78

క. తన కిమ్మగు నంతకు దు,ర్జను,డిష్టుండ పోలె నుండి సర్పము పోలెం, దన కిమ్మగుడును గఱచును, ఘనదారుణ కర్మగరళ దంష్ట్రిల చేతన్. ఆది. 6-112

2. ఉపాయము.

క. నెమ్మి గలవారి నొల్లరు, త మ్మొల్లనివారి వెనుకం దగులు దుర ధిక,త్వ మ్మెఱింగి యెఱింగి తొడరుదు, రిమ్మెఱుంగని యట్టివార లిభపుర నాథా. ఉద్యో. 2-84

3. స్థానము, చోటు.

తే. పెరిగి పాండవాంబుధి వెల్లివిరిసినపుడు, నిలువ నిమ్మగు దీవిగా నిన్నుం దలంచి, యుండ నత్యంత తుచ్ఛ శిఖండి పల్వ,లాక్రమంబున మునింగితే యకట తండ్రి. భీష్మ. 1-58

4 పదిలము, క్షేమము.

వ. అయ్యమోఘవీర్యం బొక్క యజీర్ణ పర్ణ పుటంబున నిమ్ముగా సంగ్రహించి యొక్క డేగయఱతం గట్టి... ఆది. 8-28

సీ. ...పెఱ ధన మెల్లను నిధియుంగా, నిమ్మైన నెలవున నిడుచునుండి అశ్వా. 1-15

క. రథి కిమ్మగానియెడ సా,రథి ధృతిమెయిం గానవలయు. అర. 1-178

విణ.

1. అనుకూలమైనది, వీలైనది.

ఉ. ఇమ్మైదిరాతిఁ డస్సె మన కీ నడుమన్ విడియంగ నొండు బో, టిమ్మను గాదు. విరా 1-154

ఇ. ఎత్తికొని చనంగ నిమ్మగునట్లుగా, మెదలుచున్న వ్రయ్యలసమి రెంటిఁ, గూడఁబట్టె ననియుఁ గూడి యొండొంటితోఁ, జక్కనంటి రెండు నొక్కఁడయ్యె, సభా. 1-147

2. మనోహరము.

క. వనవపర్వం, బిదినా నుద్యోగపర్వ మిమ్మగు సభలన్ ఆది. 1-43

మానిని. వచి తనర్చి తలిర్చిన క్రోవుల నిమ్మగుతావుల జొంపములన్. ఆది. 4-20

3. ఇంపైనది, ఇష్టమైనది, అభీప్సితము.

క. మన యింట నిచ్చటచ్చోఁటన కెచ్చటనైన నీ బృహన్నల మెలఁగం, జనియెడు మానిసి తనమనమున కిమ్మగునట్టి చరితమున వర్తించున్. విరా. 1-254

క. ...రాజు మాటలకుం దేలని వెరవుతోడ నా పుత్త్రుని దన కిమ్మైన యెడకుఁ జనియెఁ గుమారా. శాంతి. 3-264

శ్లో. సైవముక్త్వా శకునికా బ్రహ్మదత్తం నరాధిపమ్, రాజానం సమనుజ్ఞాప్య జగా మాభీప్సితాం దిశమ్. సం.భా. 139-112 శ్లో.

ఇమ్ముగ క్రియా. (ఇమ్ము+కన్)

1. బాగుగా, చక్కఁగా.

వ. ...గర్భంబు లిమ్ముగా రక్షింపం బనిచిన. ఆది. 2-4

ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధించు విధంబున మంత్ర రక్షయ, త్నమ్మునఁ జేయఁగా వలయు. ఆది. 6-110; ఆది. 5-248

2. ప్రసిద్ధిగా.

క. ఇమ్ముగ సరస్వతీ తీరమ్మునఁ బన్రెండు వత్సరమ్ములు విధిమార్గమ్మున సద్గుణ సముదాయ మ్మెసఁగఁగఁ జేసె సత్త్రియాగము సిద్ధన్. ఆది 4-3

3. స్పష్టముగా, తెల్లముగా.

తే. వృక్ష శాఖాగ్రమున నున్న పక్షిశిరము, దెల్లముగఁ జూచితే. మహీవల్లభుండ, యనిన నిమ్ముగఁ జూచితి. ఆది 5-249

4. రుచ్యముగా.

వ ...సూపకారుండు వధ్యస్థానంబునకుం జని మనుష్యమాంసంబు దెచ్చి యిమ్ముగా వండిపెట్టిన. ఆది. 7-114

ఇమ్ముల (ఇమ్ము శబ్దము యొక్క ద్వితీయా బహువచనాంత రూపము)

సంతోషము, సుఖము, ప్రీతి (అగునట్లుగా)

ఉ. .. ధర్మతనూభవుఁ డందు నాఁటిరే, యిమ్ములఁ జల్పి వేగుటయు నీప్సిత కార్యము సేయఁగా విచారమ్మున నున్నచో.

విరా. 1-56; ద్రోణ. 2-285; సౌప్తి. 1-9

క. కులమునకు నఖిల లోకంబులకు నపాయంబుసేయు పురుషాధము ని,మ్ముల దూషించి జగంబును, గులమును రక్షించు టఱుదె కువలయనాథా. ఆది. 5-111

క. కులపాంసనులయి యహితం,బులు సేయుచునుండు చుట్టములఁ బొందక యి,మ్ముల నుండు వాఁడ పుణ్యుఁడు, వెలయఁగ గ్రామస్థి తైక వృక్షమపోలెన్. ఆది. 6-181

శ్లో. జ్ఞాతయో యస్య నైవ స్యు, ర్విషమాః కులపాంసనాః.
స జీవేత సుఖం లోకే గ్రామ ద్రుమ ఇవైకజః

సం. భా. ఆది. 151-31,32

ఇయ్యి[1] ఈయ.

వ. అట్లగుటం జేసి యాసగొల్పి విప్రున కియ్యకున్కి యొప్పదు.

అను. 1—275

ఇయ్యి[2] అవ్య.

అంగీకారమును దెల్పును.

మధ్యా:- ఒనర నాసుతునకు భార్యవగుమన్న వోడఁబడి యియ్యి

యనియె. ఆది. 4-141

క. చక్కనగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ బెఱిఁగి యియ్య యగు నిప్పుడు నీ, యుక్కును బీరముఁ జూచెద ఆది. 6-208

ఇయ్యకొను ఈయకొను, స. క్రి. (√ఇయ్య)

1. అంగీకరించు, సమ్మతించు, ఒప్పుకొను.

తే. అనిన నిది పోలు నని యియ్యకొని యజాతవైరి. విరా. 1-91

ఉ. ముందడియట్ల యింకఁ బదు మూఁడు దినంబుల మాత్రకున్ భవ, న్మందిరవాస మియ్యకొనినం గడతేఱు మదీయవాంఛ. విరా. 3-62

క. అక్కడి బంధులఁ జంపుచు, నిక్కడి బాంధవుల సచ్చు టియ్య కొనుచు సిం,దెక్కడి పెంపొందెదను. భీష్మ. 1-184

2. మెచ్చు.

తే. ఏమి కారణమున మెచ్చి తేకతమున, మెచ్చవైతి దానవుల నీ మెచ్చు చొప్పు, మాకు నెఱిఁగింపు మనిన న మ్మౌనసీయ,వాక్య యిట్లని చెప్పె న వ్యాసవునకు.

క. నానాధ్యయనాతిథిస,మ్మానాది విశిష్ట గుణ సమగ్రత కలిమిన్, దానవుల నియ్యకొంటిని, వాని విడిచి గర్వులగుట వారి విడిచితిన్. శాంతి. 5-8,9

అ. క్రి.

అంగీకరించు, సమ్మతించు.

ఉ. ఈతనితోడి కయ్యమున కియ్యకొనం దగ దేను. విరా. 5-7

ఆ పొడుతు నెట్లుఁ బాండుపుత్రులతోఁ గయ్య, మేను నీవు దీని కియ్య కొనుము. శల్య. 1-69; విరా. 1-160

ఇయ్యకొలుపు దే. స. క్రి. (√ఇయ్యకొను)

1. అంగీకరింపఁజేయు, సమ్మతింపఁజేయు, ఒప్పించు.

సీ. సముచితమగు మాటలఁ జక్కఁబడక, తక్కెనే నుక్కివుం డగు ధార్తరాష్ట్రుఁ, గ్రూరశరముల నే నియ్యకొలుపువాఁడ, నవని

కౌంతేయులకు నిచ్చునట్లు గాఁగ. ఉద్యో. 1-27

వ. ... అజాతశత్రుండు నీవు కరినగరంబున కరిగి కౌరవులతోడం దగిన మాటలాడి తెఱంగు సేయ వలయు నని ప్రార్థించి యతని నియ్యకొలిపి యిట్లనియె. ఉద్యో. 3-3

2 లోబఱచు, లొంగునటులఁ జేయు.

ఆ. కాలకేయ కులముఁ గాలుని ప్రోలికి,ననిచె నఖిల నృపుల ననికి నియ్యకొలిపెఁ గ్రీడి జగము గొనియాడనేక కోదండ చండపలసి తమునఁగాదె. కర్ణ. 1-211

సీ. కళ్యాలఁ బదిలంబుగాని గుఱ్ఱంబులఁ గ్రొత్తముట్టున కియ్యకొలుపు వెరవు. విరా. 1-95

ఇయ్యకోలు దే. వి. (√ఇయ్యకొను)

ఇయ్యకొనుట, అంగీకారము, సమ్మతి

చ. పెనఁకువ నాక యేల మన పెద్దల కెవ్వరి కియ్యకోలు గాదు. ఉద్యో. 2-246

ఇయ్యన

ఈయన.

క. అయ్యై కర్మంబుల దెస, నెయ్యం బెసలారఁ గలిగి నియమనిరూఢుం, డియ్యన యన సుకృతంబుల, నయ్యెడు సౌఖ్యంబు నిహమునందు బరమునన్ -తే- అనుభవించు. అను. 3-306, 307

ఇరవు దే. వి.

1 స్థానము, తగిన చోటు.

క. శరణాగతుండ భక్తుఁడఁ, బరమపదవి గోరెదను శుభంబుగ నన్నుం, బరికించి యేది మే లయ్యిరవు దొరకొనంగఁ దలఁపవే కమలాక్షా. శాంతి. 2-54

క. ...ధాత్రీదైవత సమ్మానము, నేదేశమునందుఁ గలుగు నిరవది నిబుపన్. శాంతి. 5-455

క. శిరమును నాభియు హృదయము, నురమును గర్ణములుఁ బార్శ్వయుగళము నాత్మాదరణీయ స్థానము లయ్యిరవుల గను యోగి

యాత్మ నిభపురనాథా. శాంతి. 5—589

2. సంపూ_ర్తి, సంపూర్ణము.

క. పరమంబగు వై_వస్వతు, చరితం బతిభ_క్తి వినినఁ జదివినను మహా; దురితంబు లడఁగు జనులకు, నిరవుగ సిద్ధించు నసఘ యిహ పర సుఖముల్. అర. 4-234

క. శరణం బని వచ్చిన భీకర శత్రుని నయినఁ బ్రీతి గావఁగవలయుం, గరుణాపరుల తెఱం గిది, యిరవుగ సరిగావు దీని కే ధర్మంబుల్. అర. 5-418

3. కుదురు, హాయి.

క. తురగంబులపై_ నాశ్వికు, లరదంబుల మీఁద రథికు లప్పుడు నిద్రం, బొరసిరి కొందఱు భూస్థలి, నిరవుగ సుఖనిద్ర సేసి రిట్లున్నంతన్. (ఇరవుగ = కుదురుగ, హాయిగా) ద్రోణ. 5-274

ఇరవొందు దే. అ. క్రి. (ఇరవు + ఒందు)

ప్రీతినొందు, సంతోషించు.

సీ. ...బిరుదై_న యెద్దు భూసురున కిచ్చి -ఆ- నరుఁడు ధేనుదశక మిర వొందఁ నిచ్చిన, ఫలము వడయు మఱియు వలువు లొసఁగి, చంద్ర లోకమునకు సంప్రీతుఁడై_ చనఁ,గనక మిచ్చి నాకమునకు నరుగు. అర. 4—212

ఇరావంతుఁడు సం. వి. త్. పుం.

అర్జునునకు ఉలూచియను నాగకన్యయందుఁ బుట్టినవాఁడు.

జననము చూ. ఆది. 8-128 మొ. 134 వఱకు.

భీష్ముని యెనిమిదవనాఁటి యుద్ధమున నితఁడు అలంబుసునితో యుద్ధము చేసి మరణించెను. చూ. వివరము. భీష్మ. 3-89 మొ. 105 వ.

ఇరు దే. సర్వ. (ఇను)

రెండు.

(హల్లు పరంబగునపుడు 'రెండు' అను దానికి వృ_త్తియందు వికల్పముగా వచ్చు ఆదేశము. 'ఇరుగురు - ఇరువురు' అను వానిలోఁ దక్క విడిగా దీనికిఁ బ్రయోగము లేదు.)

వ. అని యిత్తెఱంగున నయ్యేరువుర నొండొరులకు నప్పగించి పుచ్చిన యనంతరంబ నకులుండు. విరా. 1-255

క. ఇరుదెసల నున్న కవలఁ, న్నరపతి దురవస్థ సూచి. కర్ణ. 2-385

ఇరుగడ దే. వి.

రెండు ప్రక్కలు.

సీ. ఏనుంగు నెక్కి పెక్కేనుంగు లిరుగడ, రాఁ బురవీథులఁ గ్రాలఁ గలదె. విరా. 5-208

ఇరుగాలు దే. వి.

రెండు కాళ్లు.

వ. వాని వలచేయు నురంబును నిరుగాలం ద్రొక్కి. ద్రోణ 4-267

వ. ...ఉరంబును మెడయు నిరుగాలం ద్రొక్కిన. సౌప్తి. 1-158

ఇరుగెలను దే. వి.

రెండు ప్రక్కలు.

చ. ధరణిపు చక్కఁగట్టెదురు దక్కి పిఱుందును గాని యట్లుగా, నిరుగెలనం దగం గొలిచి. విరా. 1-129

ఇరుగేలు దే. వి.

రెండు చేతులు

క. ఖండనమున నిరుగేలను, గాండీవము దివియ నేర్పు గలిగిన నందుఁ, ద్దండమగు సవ్యకరము ప్రచండతఁ బరఁగుదును సవ్యసాచి యనం గన్. విరా. 4-145

ఇరుచేయి దే. వి.

రెండు చేతులు.

తే. శిరము గ్రోఁకంగఁ దగ దిరుసేత. అను. 4-102

సీ. ...ఇరుచేయి నెత్తి -తే- యలత నాక్రందనములు హాహారవము లతో నొనర్చువారును. మౌస. 151

ఇరుతేరు; ఇరుదేరు దే. వి.

రెండు రథములు.

చ. ...వడిం ద్రిగర్తనాథులు నిరుదేరుఁ దద్రథముతోఁ గదియించి
తదీయ సారథిన్, బలువిడిఁ గూల్చి. విరా. 3-199

(ఇరుతేరు – అని పాఠాంతరము)

ఇరుదెఱఁగు దే. వి.

రెండు విధములు.

సీ. అభ్యంతరంబు బాహ్యము ననఁగా శౌచ మిరు దెఱఁగై యుండు.
అను. 5-181

ఇరుదెస దే. వి.

రెండు ప్రక్కలు, రెండు వైపులు.

సీ. శైనేయుఁడు భీమసేనుఁడు నిరుదెస, రా నర్జునుఁడు.
ద్రోణ. 4-291

ఇరుపీనుఁగు దే. వి.

రెండు పీనుఁగులు, పీనుగుల జంట.

చ. మగధమహీశుఁ డేచి యభిమన్యుపైఁ గరిఁగొల్ప నుజ్జ్వలం,బగు
నొక నారసంబు దొడి యాతఁ డుదగ్రత ఫాలకుంభ సం,ధిగతము
గాఁగ నేయ నది దీనత గ్రుమ్మగ్గఁగ నప్పు డక్కజం,బుగ వెసమాగ
ధుం దునిమె భూస్థలి నయ్యెరు పీనుఁగుం బడన్. భీష్మ. 2-209

ఇరుప్రొద్దు దే. వి.

సీ. ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడఁ గుడువకయుండు నాతండు
సదోపవాసి. శాంతి. 4-368

ఇరుమూఁడు దే. సం.

రెండు మూఁడులు, ఆఱు.

చ. అమర తరంగిణీ తనయుఁ డర్జుననందను సూతుఁ గేతుదం,డము
నిరుమూఁడు దూపులఁ బడం గడు బెట్టిదమేసి. భీష్మ. 1-278

క. ...అతఁ డది యిరుమూఁడమ్ములఁ దునియలుసేయుడు.
కర్ణ. 3-160

ఇరుమెయి దే. వి.

రెండు ప్రక్కలు.

వ. ...ఇరుమెయిన్ గెలిచిన కుంతకుకు కాదులుకు.

భీష్మ. 1-267; విరా. 3-161

ఇరుమేను దే. వి.

రెండు శరీరములు.

తే. ఆటిమి సాత్యకి కృతవర్మఁ దాఁకె నతఁడు, నేచి మార్కొన నిరు
మేను పూచి యొప్పు, మిగులు మోదుగు మ్రాఁకుల పగిదిగాఁగ,
నడరె మార్కొన్న రెండు వాలంపగముల. భీష్మ. 1-251

క. వారుఁడు వినోదార్థంబుగా, నిరుమేనయి రణమొనర్చె.

ద్రోణ 5-295

ఇరువం్రడు దే. సం.

ఇరువది మంది.

వ. ముక్కడిమూఁక యిరువది నాలుగువేలు మున్నూట యిరు
వంద్రుఁ దెగిరి. స్త్రీ 2-167

ఇరువది దే. సం. (ఇరు + పది)

రెండు పదులు, ఇరువయి, ఇరువై, ఇర్వది.

క. ...నాకేశ సుతున్, ధనురాచార్యుం డిరువది, సునిశిత బాణముల
నేసె. విరా. 5-124; భీష్మ. 2-293

ఇరువదాఱు కర్ణ. 2-248; ఇరువది నాలుగు శాంతి 6-8;

ఇరువదినాల్గు అను. 4-178; ఇరువదిమూఁడు ద్రోణ. 5-395;

ఇరువదియేను భీష్మ. 3-75; ఇరువదియేవురు ద్రోణ. 3-277;

ఇరువది యొక్కటి అను. 2-302, ఇరువదిరెండు ఉద్యో. 4-320;

ఇరువదెనిమిది ద్రోణ. 3-196; ఇరువదేసేసి ద్రోణ. 3-78.

ఇరువటియ దే. వి.

రెండు చెక్కలు.

క. గురుసుతుఁడు క్రోధమయమగు, బగవసమాన నప్పుడా ద్రుపద
నందను మే, నిరువటియఁగాఁగ నేసెను.

సౌప్తి. 1-182; కర్ణ 1-95.

ఇరువాఁగు; ఇరువాఁగులు దే. వి.

ఉభయ సైన్యములు.

వ. ఇట్లిరువాఁగును నరవాయి గొనక పెనంగుచుండ. విరా. 3-170

క. ఇరువాఁగులుఁ బోరికిఁ బొచ్చె విరా. 3-198

ఇరువు దే. వి.

1. ఇల్లు.

క. శునకంబు రజస్వలయగు, వనిత పతితుఁ డంత్యజాతివాఁ డాక్రియ పట్టునకే డిరువులఁ జేరక, చనఁజేయుట నుగ్గడించి సంభావించెన్. అను. 8-190

2. ప్రక్క, పార్శ్వము.

క. మరణ జరా రోగము లగ్గిరి యేడిరువులను లేవఖిల గుల్మలతా, తరువులఁ గుసుమ ఫలంబులు, గర మొప్పచునుండు నెల్లకాలము లందున్. అశ్వ. 1-59

శ్లో॥ న జరా క్షుత్పిపాసే వా న మృత్యు ర్న భయం నృప, తస్య శైలస్య పార్శ్వేషు సర్వేషు జయతాంవర. అశ్వ. 8-10

ఇరువురు దే. సర్వ. బహు. (ఇర్వురు)

(రెండు అను దానికి మహన్మహత్యర్థక బహువచన రూపము)

ఇద్దఱు.

తే. వీర లిరువురు మాన్యులు (ద్రోణాచార్య కృపాచార్యులు) విరా. 5-10

వ. ...ఇత్తెఱంగున నయ్యిరువుర నొండొరులకు నప్పగించి పుచ్చిన (ఉత్తర, బృహన్నల) విరా. 1-255

క. విను శంఖుండును లిఖితుం, డన నిరువురు విప్రవర్యు లన్నయుఁ దమ్ముం,డును గలరు. (ఇచట విశేషణముగాఁ బ్రయోగము) శాంతి. 1-159

వ. అయ్యిరువుర శరనికరంబు లంబరంబు గప్పె. ద్రోణ. 1-169

ధర్మసుతున్ నయ్యిరువురుఁ దనయట్ల. ఆది. 5-68

ఇరువేయి దే. సర్వ.

క. ఇరువే యుద్భట రథములఁ బోరి గొనుటయు. ద్రోణ. 1-244

క. ...పొడిసేసెన్, వాయుసుతుఁడు రథముల నిరు, వేయిటి రథి రథ్య సూత వితథఁబులుగాన్. విరా. 3-212

ఇరుసు దే. వి.

బండియొక్క అక్షము.

క. అని పలికి యిరుసు లంతలు, సునిశిత బాణమ్ము లేయుచుం దతి మిన. ద్రోణ. 5-75

ఇర్లవారము దే. వి. (ఇరులవారము)

చీఁకటుల గుంపు.

ఉ. ...ఇర్లవారమును భానుఁడు దోఁచి సముజ్జ్వలాత్మతే, జమ్మున రూపుమాపు క్రియ. కల్య 2-86

ఇర్వురు దే. సర్వ. బహు. (ఇరువురు)

ఇద్దఱు.

వ. ...దైత్యులు సుందోపసుందు లన నిర్వురు గలరు. అను. 4-425

చూ. ఇరువురు.

ఇఱకటము దే. విశ. (ఇఱుకటము)

ఇఱుకైనది.

తే ఎత్తినప్పుడు విడియుచో నిఱకటంపుఁ, దెరువునందు నడపుసెడి తిరుగఁబడిన, యట్టియెడ నిద్రవోయెడు నవసరమున, శాత్రవుల బెట్టు పైఁబడి చంపవలయు. సౌప్తి. 1-25

వ. ...క్రంతల నిఱకటంపుఁజోట్ల మానవకోట్లు పీనుంగు తిట్టలగు చుండ. సౌప్తి. 1-197

వి.

ఇఱుకు చోటు.

వ. ఇవ్విధంబున నరదంబుల యిఱకటంబు గడచి యెడఁగలుగ నిలిచి. విరా. 5-318

శ్లో. తస్మా ద్విముక్తో రథబృంద మధ్యాత్. సం. భా. విరా. 66-18

ఈ రథబృందంబుల యిఱుకటంబు వెడలి నిలుతము విరా. 5-211

(ఇఱుకటము అని సూ ఆ. ని.)

ఇఱి దే. విణ. (√ ఇఱియు)

బిగువు, సందులేనిది. (ఇది వృత్తియందే కనఁబడుచున్నది)

ఉ. ఆరథికోత్తముం డధిక హర్షముఁ బొందుచు నమ్మహీశ్వరున్, గారవ మొప్పఁ గ్రుచ్చి యిఱిగౌఁగిటఁ జేర్చి. కల్య 2-416

ఇఱికికొను దే. స. క్రి.

ఇఱికించి పట్టుకొను, ఇముడ్చు.

క. చఱచి యొకచేతఁ గూర్మముఁ, బెఱచేత గజంబుఁ బట్టి పెనచి ఖగేంద్రుం, డిఱికికొని గగనవీథిఁ, బఱచె వియచ్చర విమాన పంక్తులు దూలన్. ఆది. 2-69

వ. గజకచ్ఛపంబులం గరంబుల నిఱికికొని గరుడుండు గగనంబునం బఱచి. ఆది. 2-73

ఇఱిగౌఁగిలి దే. వి.

బిగికౌఁగిలి, గాఢాలింగనము.

ఉ. ఆ రథికోత్తముం డధిక హర్షముఁ బొందుచు నమ్మహీశ్వరున్: గారవ మొప్పఁ గ్రుచ్చి యిఱిగౌఁగిటఁజేర్చి. కల్య. 2-416

ఇఱియు దే. అ. క్రి.

1. బిగియు, గట్టిగా నదుముకొను.

సీ ...అశ్వామిని వగచుచు నాతని నెత్తి తాఁగౌఁగిట నిఱియఁ జేర్చి ఆశ్ర. 2-34

క. పెద్దయునుం బ్రొద్దిఱియం గౌఁగిటఁ జేర్చిరి. మౌస. 1-163

సీ. ...కుచము లురంబునఁ గుదియించి క్రమమున, నిఱిసిన కౌఁగిట నింపొనర్తు విరా. 2-310

ఇఱుకటము దే. వి. (√ ఇఱుకు)

ఇఱుకు చోటు.

(ఇఱుకటము అని ముద్రిత ప్రతులన్నియు- సూ. ఆ. ని. లో ఇఱుకటము అని ఇఱుకటములోని చివరి రెండుదాహరణము తీయఁబడినవి. చూ. ఇఱుకటము.)

ఇఱుకు దే. స. క్రి.

బిగియఁబట్టు, రెంటి సందున ఒత్తిపట్టు.

క. వెరవునఁ దత్తనువుం దన, చరణంబుల నిఱికి యెత్తి చావుడిపి బలస్ఫురణంబు మెఱయ వీఁపున, ధరియించుచు వచ్చెఁ బక్షితతులు నుతింపన్. చూ. ఇఱికికొను. కర్ణ. 2-80

ఇఱ్ఱి దే. వి.

మగలేఁడి.

క. మనసిజరాగంబునఁ బెనఁగిన యిఱ్ఱిని లేఁడిఁ జూచి కృతహస్తుఁడు పెల్చన యేనమ్ముల నారెంటిని ద్రెళ్లఁగ నేసెఁ గడుఁ గఠినహృదయుండై. ఆది. 5-49

ఇల[1] సం. వి. ఆ. స్త్రీ.

భూమి.

సీ దీనివల్లభుఁ డనఁగా నిల సొబగు సొం, పెసఁగ వర్తిల్లు వాఁ డెవ్వఁ డొక్కొ. విరా. 2-80

క. ఈ యాఖ్యానము విని భూ, నాయకుఁ డెవ్వం డిలాజనంబుల నతుల, న్యాయంబునఁ బాలించు శాంతి. 3-122; శాంతి. 4-204

ఇల[2] సం. వి. ఆ. స్త్రీ.

వైవస్వత మనువు కూఁతురు చంద్రుని పుత్త్రుఁడైన బుధునకు భార్య. పురూరవుని తల్లి. ఆది. 3-89

ఇలాతలము సం. వి. అ. పుం. న.

భూప్రదేశము.

వ. ...అతండు పదియడుగుల కొలంది నిలాతలంబు చిక్కం ద్రొక్కి యాడిగిలఁబడి నిలువం బట్టె. భీష్మ. 2-159

ఇలావృత వర్షము సం. వి. అ. పుం. న.

నీలశైల దక్షిణదేశము, ప్రపంచము యొక్క 9 భాగములలో నిది.

యొకటి. 1) కురు, 2) హిరణ్మయ, 3) రమ్యక, 4) ఇలావృత, 5) హరి, 6) కేతుమాల, 7) భద్రాశ్వ, 8) కిన్నర, 9) భారత. భీష్మ. 1–25

ఇలాసురుఁడు సం. వి. అ. పుం.

బ్రాహ్మణుఁడు.

ఉ. ...దీనిచే, రాజు లిలాసురుల్ మఱి యరాతుల గెల్తురు విన్న యంతటన్. స్వర్గ. 89

ఇలిలుఁడు సం. వి. అ. పుం.

దుష్యంతుని తండ్రి

వ. ఆ త్రసునకుఁ గాళిందియను దానికి లిలుండు పుట్టె వానికి రథంతరి యను దానికి దుష్యంతుండు పుట్టె. ఆది. 4-5

సంస్కృత భారతమున నితనికి ఇలిలుఁడు, ఈలినుఁడు, ఇలినుఁడు అని మూఁడు పేరులు గనఁబడుచున్నవి.

"రాజా తాతాజగామేహ దుష్యంత ఇలిలాత్మజః" ఆది. 94-54

"ఈలినో జనయామాస దుష్యంత ప్రభృతీన్నృపాన్" ఆది. 88-16

"రాజర్షిస్తస్య పుత్రోఽహ మిలినస్య మహాత్మనః" ఆది. 92-11

ఇలు దే. వి.

ఇల్లు (చూ. ఇల్లు) గృహము.

ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలుగట్టఁగూడదు. విరా. 1-123

క. లక్కయిలు గాలినది మొదల, లక్కట మాతల్లి. ఉద్యో. 3-136

సీ ...లక్క యి ల్గాలిచి. ఉద్యో. 3-366

ఇలుగు దే. అ. క్రి. (√నీలుగు)

చచ్చు.

క. బలపిక్రమ ఘనులగు దొర,లిలిగిన మనసేన మేదినీశ్వర విను క, న్నులు సెడిన ట్లున్నది. శల్య. 1-51

ఇలువడి దే. వి.

1. కులీనత, మంచి కులమునఁ బుట్టుట.

చ. వలనుఁ గులంబు లేని పరివారము గోఱియు నేల నేర్పు న,గ్గలికయు శక్తిపెంపు మదిఁగల్గి సుహృజ్జన మిత్రమౌ బలం, బిలువడి గల్గెనేని నిలయెల్లను నేలఁగఁజాలు. శాంతి 3-103

2. మంచి నడత.

సీ. ...ఇలువడి ఘటశుద్ధి గలిగిన కాంతలందు -తే- నిల్తు వల్లభ ప్రతికూల నిష్ఠురాత్మ, నన్యమందిరగామిని నధిక నిద్రయైన మానినిఁ దొఱఁగుదు. అను. 1-285

ఇలువరుస; ఇల్వరుస దే. వి.

ఇంటి వంతు.

సీ. ఇందుల కాఁపుల నందఱఁ దొల్లి యిల్వరుస ద్రిమ్మింగుచున్న. ఆది. 6-264

వ. పెద్ద కాలంబునకు నీయిలు వరుస నేఁడు మాకు వచ్చిన. ఆది. 6-269

ఇలువాడు దే. క్రి.

ఇంటిని ఇంటిలోని వస్తువులను శుభ్రపఱచి గృహాలంకారాదులు చేసి గృహశౌచమును గాపాడు.

క. లలన యిలువాడి నాథుఁడు వలచిన చవివంటకములు వండి యిడి తనుం, గలయఁ దలంచిన మెయికొని, యెలమిం గైసేసి హృదయ మీవలయు శివా. అను. 5-290

శ్లో. మంగళం గృహ శౌచం చ సర్వోపకరణాని చ,సర్వకాల మవేక్షేత కారయంతీ చ కుర్వతి. సం. భా. అను. 250-8 (నిర్ణ)

సీ. ఇలు వాడి తలవాకి లెప్పుడు నెఱుఁగక. అను. 4-358

(సం.ము పాఠము ఈ సంఖ్యలో 'ఇలువడిఁదలవాకి లెప్పుడు నెఱుఁగక' అని యున్నది. అను. 5-290 లో మాత్రము 'ఇలువాడి' యనియే యున్నది. అను. 4-358 లో 'ఇలువడి'కి పాఠాంతరముగా 'ఇలువాసి, ఇలువాడి' అని కలవు. 'ఇలువాడి' అను దానిని పుటయడుగున పాఠాంతరములు చెప్పుపట్ల ఇలు+పాడి యగునని చెప్పిరి. రెండు తావుల 'ఇలువాడి' యను పాఠమే యుక్తముగాఁ దోఁచుచున్నది. మొదటి

దాని మూలమును దాసిని బలపఱచుచున్నది. వాడు = ఉపయోగించు; ఇలువాడు = ఇంటిని ఉపయోగించు- అనగా ఇంటిని ఉపయోగించుకొను స్థితిలోనుంచు- గృహశౌచమును గాపాడు అను నర్థము స్ఫురించును. సూ. ఆ. ని. ఇలువాడి శబ్దముగాని 'ఇలువడి' క్రింద పై ప్రయోగములు గాని ఇచ్చి యుండలేదు. ఆనంద వారిలోని 'ఇలువాడిఁ దలవాకిలెప్పుడు' పాఠము నందలి అర్థబిందువు 'వాడి' పాడియని స్ఫురింపఁజేయుటకేమో.)

ఇల్లడ దే. వి. (ఇల్లడము)

న్యాసము- జాగ్రత్తగాఁ గాపాడి మఱలఁ గోరినప్పుడు ఒప్పగించు పద్ధతిని ఒకరియొద్ద దాఁచిన ధనాదికము. ఇల్లడపెట్టిన వస్తువు వంటివాఁడు.

సీ. ఇల్లడ యిమ్మహానుభావు నిడితి మీకడ. ఆశ్ర. 1-98

శ్లో. ఏష న్యాసో మయా దత్తః సర్వేషాం వో యుధిష్ఠిరః
భవంతోఽస్య చ వీరస్య న్యాసభూతాః కృతా మయా.

సం. భా. ఆశ్ర. 10-15

సీ. ...తగు వడువునకు నీ, విల్లడ బ్రహ్మచే నిడఁగఁబడిన యిక్కన్య. ఆది. 6-248

ఇల్లడపెట్టు దే. స. క్రి. (ఇల్లడవెట్టు)

జాగ్రత్తగాఁ గాపాడి మఱలఁ గోరినప్పుడు ఒప్పగింపుమని దాఁపనిచ్చు.

ఉ. ...కుంతి సహదేవుని నిల్లడవెట్టె నాకు. విరా. 2-211

తే. నమ్మి యిల్లడవెట్టిన సొమ్ముగొనిన, మీనులోనగు నీచపు యోను
లందుఁ బుట్టు. అను. 4-267

ఇల్లడము దే. వి.

ఇల్లడ, చూ. ఇల్లడ.

ఉ. మీ, చేతికి నిచ్చి యిల్లడము సేసెద నిన్నరనాథు. కర్ణ. 2-202

(ఇది పాఠాంతరము - చూ. అరువు)

ఇల్లడయిడు దే. స. క్రి.

1. సంరక్షణమునకై యొసఁగు.

క. ...పాండు జనపతి నెమ్మిన్, క. కొడుకుల నిందఱ నిల్లడ,యిడి
పరలోకమున కరిగె నెడసేయక యి,ప్పుడ వీరలఁ గురువృద్ధుల,
కడకుం గొని పోవవలయు గజపురమునకున్. ఆది. 5-149

2. ఒకనిపై రక్షణ భారము వైచి తిరిగి యప్పగించుటకై యప్పగించు.

చ. (శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో) తడయక యేఁగి నీతిబల దర్పము
లొప్పఁగ వాని డాసి క,వ్వడియును నేను భీముఁడు;నవశ్యముఁ
బోర బృహద్రథాత్మజుం, గడిఁదిరిపున్ జయింతుము జగన్నుత
సన్నెద నమ్ముదేని యి,ల్లడయిడు భీము నర్జును నలంఘ్య బలా
ఢ్యుల నావశంబునన్. సభా. 1-168

శ్లో. యది భీమబలం వేత్సి యది తే ప్రత్యయో మయి, భీమసేనార్జునౌ
శీఘ్రం న్యాసభూతా ప్రయచ్ఛ మే. సభా. 20-7

ఇల్లడసొమ్ము దే. వి.

జాగ్రత్తగాఁ గాపాడి తిరిగి యప్పగించుటకై దాఁచి యుంచిన ద్రవ్యము

ఆ. కడఁగి యిల్లడ సొమ్ము లడఁచి కొంద్రు. అర. 4-294

ఇల్లాలు దే. వి.

భార్య, గృహిణి.

వ. ...కామలోలత్వంబున బోయత యిల్లాలుగా బోయలం గలసి.
శాంతి. 8-480

వ. పరానురక్తచిత్త యగు మగువ నిల్లాలిం జేయు వారుం గలరె.
ఉద్యో. 4-308

ఇల్లు దే. వి. ఔ. (బహు) ఇండులు, ఇండ్లు, ఇండ్లులు

ఇది హల్లుపరమగునపుడు వైకల్పికముగా 'ఇలు, ఇల్' అను రూపముల నొందును.

1. గృహము, ఉనికిపట్టు.

ఉ. ఎండకు వానకోర్చి తన యిల్లు ప్రవాసముఁ జోటు నాక.
విరా. 1-135

ఆ. సుగుణములకు నెల్ల నొచ్చి నిల్లు. శాంతి. 1-386

సీ. పాడిల్లును బోలెనై యున్నది. ద్రోణ. 2-387

ఉ. రాజ గృహంబుకంటె నభిరామముగా నిలుగట్టఁగూడ దే యోజ. చూ. ఇలు. విరా. 1-128

సీ. వారణావతంబున లక్కయిల్ గావించి. ఆది. 3-14

ఉ. ...ఇట్లు వంటయిల్, కుందెలు సొచ్చె. ఆది. 6-186

తే. ...దుర్మర్షణునియును దుర్ముఖునియు, నిండ్లు గవలకు సంప్రీతి నిచ్చె నృపతి. శాంతి. 1-336

చ. ...ఇట్లు దమయిండుల నుండినయట్లు మెచ్చకే, మఱి శయనింతు రే కడుఁ బ్రమాదము సేసిరి బుద్ధిహీనులై. ఆది. 6-194

2. వంశము, కుటుంబము.

మ. భవదీయాత్మజు నాత్మజుండు కురుభూభారోద్వహుండయ్యె యీ, దవ వంశోత్తరుఁడైన వజ్రునకు నింద్రప్రస్థ రాజ్యంబు గౌరవ దీప్తంబుగ నిచ్చినాఁడ సుచరిత్రా రక్షణీయంబులై,నవి యీ యిండులు రెండు నీవు దృఢధైర్యం బొప్ప రక్షింపుమా. మహా. 1-11

సీ. ...భరతాన్వయంబు,నందు నా యిల్ల యిల్లుగా నతిశయిల్లి. విరా. 3-216

సీ. ఇట్టి క్రూరుల యింటికిచ్చిన మనవారి నందుఁగాక. ఉద్యో. 3-253

ఇల్లురువు దే. వి.

ఇల్లడము. చూ. ఇల్లడ.

క. తన చేతికి నిచ్చిన వస్తునికాయము నిల్లురువున చొప్పున మగుడం, గొన వచ్చి భార్య పతి దెమ్మని నప్పుడ యిచ్చు టొప్పునకపట వృత్తిన్. అను. 5-293

ఇల్వరుస దే. వి.

చూ. ఇలువరుస.

ఇల్వలుఁడు సం. వి. అ. పుం.

ఒక రాక్షసుఁడు, వాతాపి యన్న. చూ. అర. 2-318 మో. 846 వ.

ఇవల; ఇవుల దే. వి. ౘా. అనౌ. ఇవ్వల, ఈవల

కొన్నియెడల అవ్యయముగాను కొన్నియెడల ఉపసర్గముగాను ప్రయో- గములు గలవు. చూ. ఇవుల.

1. ఇవతలి విభాగము.

అ. ఇవుల మూఁటి కవల నవుల యమ్మూఁటికి, నివలఁ దేజరిల్లు దివిజ నగము. భీష్మ. 1-21; అశ్వ. 1-68

2. ఇవతలి కాలము.

తే. ఇవుల నేడు దరంబుల నవల నేడు, దరములను బితృవర్గంబు నరుఁడు గంగ, నాడి శుచిఁజేయు. అను. 2-11

(ఇవల అనియుఁ గొన్నింట)

ఇవి దే. సర్వ. బహు.

ఇది శబ్దము యొక్క అమహదర్థక బహువచన రూపము. ద్వితీయావిభ- క్తుల యందు 'వీని' అను రూపము వచ్చును.

క. ఇవి దుస్ససేను ప్రేళ్లం దవిలి సగము ప్రెవ్విపోయి దక్కినయవి. చూ. ఇది. ఉద్యో. 3-116

ఇవురంబాఱు; ఇవురఁబాఱు దే. అ. క్రి.

సీ. గగనంబుతో రాయు కలఁడులు గల జలం బివురఁబాఱిన మహార్ణ వంబు కరణి. ద్రోణ. 2-126

క. ...బెడిదమైన యొండ దనుకఁగ నివురం,బాఱెను మడువు. శాంతి. 3-192

ఇవురు దే. అ. క్రి.

1 ఇంకు.

క నానాస్త్రశస్త్రచయ బడ, బానలముం గవియజేసి యత్యుగ్రతనే, నాళ్లస యప్పాండవ, సేనాసాగరము నివురఁజేయుదు నధిపా. ఉద్యో. 4-416

2. వట్టు, ఎండు, శుష్కించు.

సీ. కల్పాంత వాయుసఖ స్ఫురణంబున నివిరిపోయిన మహార్ణవము

కరణి. శల్య. 2-399

ఆ. ఇంద్రియములనెల్ల నివుఁగంగఁజేయుచు, నడరు శోకవహ్ని యాఱ
నేర, దింద్రపదవి నేరె నేనియు. భీష్మ. 1—193

3. చెడు, నశించు.

క. అధ్వరంబుకంటె నధికంబు దపము దపం బనంగ మేని ప్రసన్నఁ
దనము, నివురఁజేతగా దహింసయు సత్యవాక్యంబు దమము
దయయుఁ గాని యరయ. శాంతి. 3-348

4. అడఁగు, లీనమగు.

గీ. ఇంద్రియంబులు మనమునం దివురఁజేసి, మనసు దిగిచి.
శాంతి. 6-117

ఇవుల దే. వి. ఔ. అనౌ.

చూ. ఇవల.

ఇషిక(ము) సం. వి. అ. స్త్రీ.

కాశము, ఱెల్లు, వీరణ తృణము, అవురుగడ్డి, ముంజదర్భ మొక్కలోని
మొవ్వు.

వ. అగ్గురు నందనుండు...బ్రహ్మశిరోనామకం బను దివ్యాస్త్రంబు
దలంచి యొక్క యిషీకంబు పుచ్చుకొని యందయ్యస్త్రంబు నావ
హించి. సౌప్తి. 2—60

ఆ. అనఘ ముంజగర్భమగు నిషీక నిదర్శనంబుగాఁగఁ గనుఁగొనంగ
వలయుఁ, దనువు ముంజ మాత్మదదిషీక నిష్కర్ష, విధము సుమ్ము
యోగవిదుని వెరవు. అశ్వ. 1-207

వ. ఆ రుద్రుండు రౌద్రాకారంబున నయ్యజ్ఞంబు వెనుకొని నాప
యింగవిసిన నొక్క యిషీక పరశు రూపంబుగా నభిమంత్రించి
యతనిపయిం బ్రయోగించిన. శాంతి. 6-441

ఇషీకాస్త్రము సం. వి. అ. న.

మంత్రచోదితమైన అస్త్రము, ఆవహింపఁబడిన ఇషీకము.

వ. ...అగ్గురు నందనుండు...బ్రహ్మశిరోనామకంబగు దివ్యాస్త్రంబు

దలంచి యొక్క యిషీకంబు పుచ్చికొని యుందయ్యస్త్రంబు నావ
హించి యపాండవం బయ్యెడుమని దారుణ భాషణంబులతోడ
రోషప్రదీప్తుండగుచుం బ్రయోగించిన. సౌప్తి. 2-60

క. (కుంతి శ్రీకృష్ణునితో) గతి నీవె నాకు మత్సం,తతికిని నీ యల్లుం
గుఱ్ఱ తనయుండు పుట్టెన్, మృతుండై క్రూరుండగు గురు,సుతుని
యిషీకాస్త్రవహ్ని జూండిన కతనన్. అశ్వ. 3-169

ఇషువు సం. వి. ఉ. పుం. స్త్రీ.

బాణము.

ఉ. (మారుతి) చొచ్చి పితామహుం గని యిషుప్రచయంబునం గప్పె.
భీష్మ. 2-277

ఇష్టదాయి సం. విణ. (న్. నీ. న్.)

వరము లిచ్చువాండు.

తే. ....విష్ణుం, డిష్టదాయి ప్రసన్నుం డయ్యెడును నాకు.
శాంతి. 4-222

ఇష్టము సం. విణ. (అ. ఆ. అ.)

1. అభిమతమైనది, ప్రియమైనది.

వ. ...అట్టివి దైవకృతంబులు గావున నిష్టానిష్ట ప్రాప్తులకుం గార
ణంబులు గని కానలేవు. శాంతి. 1-217

వ. (శల్యుండు దుర్యోధనునితో)....నీ కెయ్యది యిష్టంబు గోను
మిచ్చెద ననిన. ఉద్యో. 1-94; విరా. 5-359

2. సమ్మతమైనది

క. (భీష్ముండు ద్రుపదు పంచిన భూదేవునితో) నీ వాక్యము విప్ర
స్వాభావికమై యిట్లు శ్రుతికిం బరుషంబై నన్, భావింపంగార్యమున
యం,దే విధమున సభకు నింత యిష్టం బగునే. ఉద్యో. 1-243

వి. అ. న.

కోరిక, వరము.

సీ. ...ఇచ్చెద నిష్ట మడుగు మనిన. శాంతి. 4-188

ఉ. పరతత్త్వముం గొల్చెద నిష్టసిద్ధికిన్. విరా. 1-1

ఇష్టాకృతము సం. వి. అ. న.

బ్రహ్మచేసిన వేయి సంవత్సరముల సత్రయాగము.

వ. ప్రజాపతి సహస్ర వార్షికంబైన యిష్టాకృతంబను సత్రయాగంబుఁ జేసె. ఆర. 3-221

ఇష్టి సం. వి. ఇ. స్త్రీ.

యాగభేదము.

సీ. అగ్నిహోత్రము నిష్టి యజనములును, గలవార లగుదురుగాక యన్నెల వొల్ల నని యాడె భూపతి. అను. 4-70

వ. (ధృతరాష్ట్రుఁడు) పాడ్యమినాఁడు రేపకడ ఋత్విక్సమేతుండై యిష్టి నడపి. ఆశ్ర. 1-187; ఆశ్ర. 2-165

ఇష్టుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

హితుఁడు, మిత్త్రుఁడు, ఆప్తుఁడు.

వ. ...వారలు మొదలుగాఁ గల యిష్టజనంబులు పరివేష్టింప. ఉద్యో. 3-245; ఉద్యో. 3-3

ఉ. ...నారాయణు నట్లు దానును ధరామర వంశ విభూషణుండు నారాయణ భట్టు వాఙ్మయ ధురంధరుఁడుం దన కిష్టుడున్. ఆది. 1-24

ఇసిరో దే. అవ్య. ఇస్సిరో, ఇస్సిరో.

ఏవగింపును, నిందను దెలుపును.

చ. ...కిరీటిచే నలుక శాంతత నొందిన సోమదత్తనందను తల ద్రుంపవే నుఱచితా యిసిరో యిది పోరిపాడియే. మౌస. 1-44; అను. 2-200

ఇసీ దే. అవ్య. ఇస్సీ.

ఏవగింపును నిందను దెలుపును.

చ. తలఁకెడు వానికిన్ మగఁడ తానలె నన్నిడికించువాఁ డిసీ, పలుకకు భీతున ట్లొదుఁగఁ జాఱునె శూరుఁడు నిన్ను నచ్చియే, కలనికి వచ్చితిన్. విరా. 5-25; శాంతి. 1-117

ఇసుక దే. వి. ఏక.

ఇసుము, సికత, వాలుక.

సీ. ...భూషణ,స్తోమాస్థి చయముల తమురు లిసుక గాఁగ.
ద్రోణ. 2-128; కల్యా. 1-180

ఇసుమంత దే. వి.

1. ఇసుక రేణువు పరిమితి.

సీ. శెస అంపమున నిడ్డ వసిగఁ గొన్నిటి నిసు,మంతలుగా నుఱుమాడి యాడి
విరా. 5-35

2. మిక్కిలి కొంచెము.

చ. ...సద్గురుం, డనియెడు కొంకుబుద్ధి నిసుమంతయుఁ బుట్టదు వీని గాల్పనే.
శాంతి. 1-361

ఇసుము దే. వి. ఏక.

ఇసుక.

సీ. ఇసుము చల్లుచు నమరేంద్ర పుత్రుఁడు వోయె. సభా. 2-301

ఇస్సిరో దే. అవ్య. ఇస్సిరో, ఇసిరో

ఏవగింపును నిందను దెలుపును.

తే. ...నివాౘలు నొకనిఁ, బొదివి రిస్సిరో పెక్కండ్రు ప్రోడ లిదియు మగటిమియె.
స్త్రీ. 2-76

ఇస్సిరో దే. అవ్య. ఇస్సిరో, ఇసిరో

ఏవగింపును నిందను దెలుపును.

శా. రారా జిస్సిరో చచ్చుచో, గాంభీర్యంబును ధైర్యమున్ విడిచి దోర్గర్వంబు బెండయ్యెనే.
కల్యా. 1-58; మౌస. 42

ఇస్సీ దే. అవ్య. ఇస్సీ

ఏవగింపును నిందను దెలుపును.

క. (భీముఁడు కీచకునితో) అనవుడు మనమున నిస్సీ,యని యుచిత నిగూఢ భంగులంగు భూషణముల్, దనప్రియ వినిపించుట కిట్లని

యెన్ మృదురీతి భీముఁ డాతని తోడన్.

విరా. 3-886; ద్రోణ 5-288

ఇహము సం. అవ్య.

1. ఈ లోకము.

క. విను విప్రశరీరము సుఖముననకే బహునియమ దుఃఖముల నిహా
మునఁ జెందను నిత్యసౌఖ్యముం బరమునఁబొందను బుట్టెఁగాక
బోధప్రవణా. శాంతి. 6-281; ఉద్యో. 2-94

2. ఐహిక సుఖము.

క. అని యతఁడు శౌరితో నిట్లను నిహముం బరము గలుగునట్టి
విధము నీవనఘా చెప్పితి నాకుం.

ఉద్యో. 3-328, ద్రోణ. 4-248; శల్య. 2-56; ఉద్యో. 8-35

ఇహలోకము సం. వి. అ. పుం.

ఈ లోకము, భూలోకము.

తే. పాడి గలిగిన నిహలోక ఫలము లెల్లఁ, జేరుటయ కాదు కీర్తియుఁ
జెందుఁ బురుషు. ఉద్యో. 2-67

ఇహాముత్రఫలము సం. వి. అ. న.

ఐహికాముష్మిక ఫలము, ఇహపరములందలి కర్మఫలము.

క. (కర్ణుఁడు కుంతితో) క్షత్రియ సంస్కారమునకుఁ, బాత్రముగా
నీవు నన్నుఁ బాటింప నిహాముత్ర ఫలములకు నీకేఁ, బుత్త్రుఁడ
నని వచ్చు టింకఁ బొసఁగునె చెపుమా. ఉద్యో. 4-62

ఇళ సం. వి. ఆ. (స్త్రీ).

ఇళ అను పేరుగల నాడి — ఇడ.

ఉ. శౌచము బ్రహ్మచర్యమను శాంతియు లఘ్వశనంబుకై యిళం
జూచుచు నంతరాత్మనెడ సొచ్చిన విఘ్నవిశేషమున్ ధృతిం,
ద్రోచుచు భక్తియుక్తికి గురుండు ప్రమోదమయుండు గాఁగ
దృగ్గోచరతం జరింపఁగ నకుంఠిత మోక్షసుఖంబు సొప్పడున్.

అను. 5-225

ఈ

ఈ[1] దే. ఇది యొక్క ప్రాతిపదికము
నిర్దేశార్థకము దగ్గఱనున్న దానిని నిర్దేశించును.
(దీనికి వృత్తియందే ప్రయోగము గలదు)

వ. ...ఈ శాపఫలంబు భవదజ్ఞాతవాస వత్సరంబున ననుభవించి.
విరా. 1-87; విరా. 2-78

ఈ[2]

ఇచ్చు ధాతువునకు వ్యతిరేకార్థక తుమున్నర్థక ప్రత్యయములు పరమగు నపుడు ఆదేశముగా వచ్చునది.

తే ఆ సుయోధను ముక్కున నావిగలుగఁ, బుడమి నీకీఁడు.
ఉద్యో. 3-41

తే. శోకములకు, భయములకు బుద్ధి నెడ యీఁడు పండితుండు.
శాంతి. 1-188

చ. అడఁగఁగనీక శంతనుని యన్వయముం గలిగించి తీవ
ఉద్యో. 1-373

వ ఇవ్విధంబున నశ్మ్రకుండు వడసఁ దెగలు బలంబుల మరలనీక పురి కొల్పుకొని.
ద్రోణ. 2-33

చ ఆగ్రహాముం జొరనీకు చిత్తమున్. శల్య. 1-54

క. అనుజులకు నడ్డపడి యేమిని జేయఁగ నీమిఁ జూచి మెచ్చితిఁగాక.
ఉద్యో. 3-18; శాంతి. 6-87

క. ...కౌంతేయులకుం, గల పాలీఁ దగుఁ దోడ్తో. ద్రోణ 4-247

క. సౌబలు నీతియుఁ గర్ణుభుజాబలమును గూడి తనకు సామ్రాజ్య మీఁగా బలసి వెలయువాఁడై. కర్ణ. 1-2

క. సీఁ రెయ్యె ననుచు నల్లన, యాతని శయనమున కరిగి యతఁ డెడు

యూఁగా, నా తల్పంబున నొకదెసఁ, బ్రీతహృదయయై శయించెఁ బృథ్వీనాథా. అను. 2-18

-ఈ అవ్య.

1. సంప్రార్థనంబున మధ్యమ పురుష 'ము, డు' వర్ణకంబులకు విధావశను అనుప్రయుక్తమగునది.

చ. అని యుచితంబుగాఁ బలికి యంగన హస్తముఁబట్టి తత్కరంబున గదియించి నీ గురువుఁ బొత్తి తగం గొనియాడు మెట్లు సెప్పె నటుల భక్తిమై నడవు పెంపెసలారఁగఁ గూడు గూర చందన కుసుమాదులన్ నడపి తప్పక యారసి గారవింపుమీ. విరా. 1-252

క. గురునట్టివారు పదివేవురు గాచిన నెల్లి సైంధవునిఁ బగలిటిలోఁ, బొరిగొనునట్లుగ నరునకు, వరమిఁడీ వేల్పులార వారని కరుణన్. ద్రోణ. 2-346

2. ప్రశ్నించునపుడు (కిమర్థమగు) 'ఏ' అను శబ్దమునకు అనుప్రయుక్తమై అర్థవిశేషమును దెలుపును.

క. ఓడితిమె మేము రణమునఁ, గ్రీడికిఁ గ్రేడించిరాక గెలుపే యతఁడేఁడీ డాఁగిపోయెనొకొ మాతోడి బవర మిట్లు దాను దొలఁగినఁ దెగునే. ద్రోణ. 1-374

-ఈఁత దే. వి.

ఈఁకె, పక్షి ఱెక్కలోని భాగము.

ఉ. తమ్ముఁడ నీవు నాకొలఁది తథ్యమెఱుంగక నాకు నీచభావమ్మగు భంగిఁ జేసితివి వాసవ యియ్యదితి ప్రసూత వంశ మ్మఖిలమ్ముఁ దాల్తు నొక సన్నపు టీఁకన. ఉద్యో. 3-298

ఆ. పడుచు లీఁక లూడ్చిపట్టి యాడెదునట్టి; పులుఁగు చందమయ్యెఁ దలఁప నాయవస్థ. కర్ణ. 1-84

-ఈఁగ దే. వి.

మక్షిక.

ఆ. ఈఁగ కాలియంత యేనియు వీసరపోవకుండ ధర్మమునను నడచి
శాంతి. 2-335

ఈఁగకాలియంత దే. జాతి.

ఈఁగ కాలి పరిమితి, మిక్కిలి కొంచెము, సూక్ష్మాతిసూక్ష్మము.

ఆ ఈఁగ కాలియంత యేనియుఁ బాపంబు, వీరివలనఁ గనుట వినుట గలుగ, దొక్కనాఁడు నట్టియుత్తములకు విధి, పాడిమాలి యిట్టి పాటు దెచ్చె. స్వర్గా. 26; శాంతి. 2-335

ఈఁగఁగరాని యప్పు దే. సమ.

తీర్చుటకు శక్యముగాని ఋణము.

ఉ. ...పాండువిభు కోడలు దవ్వుల నున్న నన్న 'గో,విందుఁడ కావు, మంచుఁ బలవించుట యీఁగఁగరాని యప్పుఁబో,లెం దల పోయ వ్రేఁగయి చలింపక యున్నది యెప్పుడున్ మదిన్.

ఉద్యో. 2-129

ఈఁగికొను దే. స. క్రి.

1. (అవమానము మొ.) పోఁగొట్టుకొను.

వ. .. కయ్యంబు కర్జంబుగాదటె భంగంబు నీఁగికొనం దగదటె.

ఉద్యో. 3-99

2 తొలఁగించుకొను.

వ. అత్తపస్వివర్యుండు దపోవిశేషంబున దోషంబు నీఁగికొని.

శాంతి. 3-303

ఈఁగు దే. స. క్రి.

1. తొలఁగించు, పోఁగొట్టు.

చ. జలజదళాక్షి కీచకునిఁ జంపుట కిమ్మెయి మొట్టఁబల్కఁగా, వల యునె యేను జూడనని వారణ నిన్నుఁ బరాభవించి వాఁ,డిల మన సింక నాంధ్రకును నెవ్వరు భంగము నీఁగఁజాలువారు

విరా. 2-231

2 తీర్చు, పోఁగొట్టు (ఋణము, పగ మొదలగు వానిని)

ఉ ...నా,నా విధవైభవంబులు మనంబుల వాంఛలకుం దగంగ నీ,కే విధి నీఁగువాఁడ ఋణమెయ్యది యేనియు వేఁడు డిచ్చెదన్.

విరా. 3-232; ఉద్యో. 2-129; ఉద్యో. 3-9

శా. ఏ నూఱేండ్లకుఁ బుట్టు నా యనుజుఁ డింకీయున్న యండంబు నె వ్వైనన్ ధైర్యము గల్గి కావుము ప్రయత్నాసక్తిమై వాఁడు దర్పానూనుండు బలాభిరాముఁడు మదీయస్ఫూర్తిమన్మూర్తి నీ కానందంబుగ నీఁగు దాస్యము త్రిలోకాశ్చర్య సంపాదియై.
అను. 1—175

ఈఁగు దే. స. క్రి.
వెనుదీయు, వెనుకకుఁ దగ్గు.
ఉ. ఒండొరుఁ బట్టుచుం దిగుచు నొండొరుఁ ద్రోయుచు వ్రేయుచున్ మహోద్దండత నొండొరుం దెరలఁ దాఁకుచు నీఁగుచు లోఁగుచుం జలంబొండొరు మీఱ నొండొరుల యుద్ధతి సైఁపగ వీఁకఁ బోరి రాఖండల భానుసూను లవిఖండిత చండభుజా ప్రకాండతన్.
అర. 6-383

ఈఁత దే. వి.
ఈఁదుట.
వ. గాంధారిఁ గుంతినిం గాంచి యీఁతకాఁడు తీరంబు గనిన చందంబుఁ బొంది.
అశ్వ. 4-167

ఈఁతకాఁడు దే.
చూ. ఈఁత.

ఈఁదీఱు దే. స. క్రి.
ఇచ్చుటకు వలనుపడు.
తే. తొంటి చవి గని యిప్పుడుఁ దోఁచి పాండుసుతులు రాజ్యంబు సేయంగఁ జూచు కలుచ నాకు నీఁ దీఱునే యింక నాఁటి చూఱ లెక్కడివి ద్రోణభీష్ముల దిక్కు సుమ్ము. ఉద్యో. 3-362

ఈఁదు దే అ. క్రి.
1 ఈఁతకొట్టు.
తే. ప్రళయకాల సముద్రము భంగిఁ బొంగి, కడుఁ భయంకరుఁడగు భీముఁ గడవనీఁద, వశమె నా పుత్రులకు విధివశము వొంది, యెదిరిఁ దమ్మను నెఱుఁగరు ముదముకతన.
ఉద్యో. 2-190; ఉద్యో. 4-65; భీష్మ. 1-54

2. తరించు, దాఁటు

చ. ...నిన్నుఁ దెప్పగాఁ,గొని పలుమాఱు నాపదలకున్ భయమొందక దుఃఖవార్ధి లీఁ, దినమున నెల్ల నిక్కొఁ అఁత దీర్చి సుఖాత్ములం జేయు పావనీ. ఉద్యో. 3-68

ఈక్షణము సం. వి. అ. న.

1. చూచుట, చూపు.

ఉ. ...పరస్పర వక్త్రవిలోకన క్రియా,వ్యాజమునం దదీక్షణ నివారితులై రతి మత్సరంబునన్. ఆది. 5-285; విరా. 4-26

2. కన్ను.

మదిరేక్షణ యంతటిలోఁ దలంచె. అర. 5-11

ఈక్షణశ్రోత్రము సం. వి. అ. పుం.

కన్నులే చెవులుగాఁ గలది, సర్పము.

ఉ. ...ఈక్షణ, శ్రోత్రవిభుండు తక్షకుఁడు. ఆది. 1-107

ఈక్షణశ్రోత్రవిభుఁడు సం. సమ. వి. ఉ. పుం.

సర్పరాజు, తక్షకుఁడు. ఆది. 1-107

ఈక్షించు సం. స. క్రి.

చూచు.

ఆ. అత్తపస్వి యీక్షించుచుండఁ గన్యలచె నిట్లు మగుడఁ దెలివినొంది. ఆను. 2-450

ఈగి దే. వి. (√ఇచ్చు)

ఇచ్చుట, దానము, త్యాగము.

ఉ. ధర్మసుతుండు....యీగియుఁ బ్రియంబును నాయెడ నాఁడు నాఁటికిం, బేర్మివహించుచుండ నడపెం దనతమ్ములలోని వానిఁగాన్. విరా. 1-267

సీ. నీ యీగి నేను భూనాయకుఁ డగు టొల్ల. శల్య. 2-74

ఈడంబోవు; ఈడఁబోవు దే. అ. క్రి.

1. వెనుదీయు, వెనుకకుఁబోవు

వ. ...అయ్యవనీకాంతుండు బోరింప శార్దూల శుండాలాదులతోడ నీడంబోక వెనంగి శంగంబునకుం దెచ్చి మెచ్చించుచుండు.
విరా. 2-20

క. ఆ చకయు నీడఁబోవక, కాంచనపుంఖ ప్రకాండ కాంతిస్ఫాయ, త్ప్రంచాశద్బాణంబులు, నించె నతఁడు మత్స్యమేదినీపతిమేనన్.
విరా. 3-189

2 పాఱిపోవు.

వ. ఇవ్విధంబున రాధేయుం తోడిపాఱిన నీడంబోవు మన సైనికులం గనుంగొని కురువిభుండు.
ద్రోణ. 5-115

శ్లో. ద్రవతస్తాన్ సమాలోక్య రాజా దుర్యోధనస్స్వయమ్.
సం. భా. ద్రోణ 159-68

3. ఓర్చు, సహించు.

క. కీడాడిన మేలాడుదుఁ, దాడన మొనరించిరేని దరహాసములో, నీడంబోదును గ్రోధోత్థిత వారయఁ జెప్పుదును మదీయ హృదయమున్.
శాంతి. 5-548

శ్లో. ఆకృశ్యమానో న వదామి కించిత్, క్షమామ్యహమ్ తాడ్యమానశ్చ నిత్యమ్.
సం. భా. శాంతి. 289-12

ఈడఁబోవిడుచు దే. స. క్రి.

పూర్తిగాఁ ద్యజించు.

ఆ. అనుడు నతఁడు కర్మ మఖిలంబు నీడఁ బో,విడుచు టొప్పదంద్రు వేదవిదులు, దాని నాదరింపఁ దగదొకో సంయమి, ప్రవర సంది యంబు వాపవలయు.

వ అనినం గర్మంబు విడువమియు విడుచుటయుం గలిగియుండుఁ దదీయ యోగ్యతా విశేషంబు లెఱింగించెద. శాంతి. 5-184,185

ఈడవిడుచు దే. స. క్రి.

పూర్తిగాఁ ద్యజించు, మొదలంట విడుచు.

తే. ధనము చేటున విసివి నామనము నిన్ను, నీడవిడిచె నో కామమ యేను శాంతి సత్య క్షమా భూతదయలఁ జెంది, నాఁడ లోభాదులొందవు నన్ను నింక.

తే కామసుఖ దివ్యసుఖములు కాంత దొఱఁగు, మేలి షోడశాంశం
బునఁ బోలలేవు, గాన కామము నిను శత్రుకరణిఁ జంపి, బ్రహ్మ
పురమున నుండెద రాజుఁబోలె శాంతి. 4-51, 52

సీ త్రివర్గేచ్ఛ యెవ్వనిచేత నీడ విడువఁబడు. ఆశ్వ. 1-208

ఈడిగిలంబడు దే. అ. క్రి.

ముందునకు రాదని వెనుకకు లాగుచుఁ జదికిలఁబడు.

వ అర్జును డు రయంబున రథంబు డిగ్గనుఱికి పఱచి పురుషోత్తము
పిఱిందిదెసం గ్రుచ్చిపట్టిన నతండు దీర్ఘబాహుండగు నతని నాయత
శాఖఁ బగు విపుల శాఖంగొనిపోవు మహావాతంబునుం బోలెఁ గొని
పోవ నాతండు పదియడుగుల కొలంది నిలాతలంబు చిక్కం
ద్రొక్కి యీడిగిలఁబడి నిలువంబట్టి యిట్లనియె.
భీష్మ. 2-159

ఈడితము సం. విణ. (అ. ఆ. అ.)

పొగడఁబడినది.

క. సురపతి విభవము మేరువు, హిరణ్యమును గిన్నరేశుఁ డీడిత సంప,
ద్గురుతయు నొసఁగిరి రథకరి, తురగభటావళులు దలఁపులో నొడఁ
గూడెన్. శాంతి. 2-212

క. వేడుక నాలుం గొడుకును, గోడలు నీవును బ్రభూతగుణ యెక్కు
ము సం,క్రీడ మెయి నివ్విమానము, నీడితగతి బ్రహ్మసభకు నేఁగఁగ
వలయున్. ఆశ్వ. 4-250

ఈడు దే. విణ.

1. సమానము, సాటి.

తే ఎందు గలుగునె యర్జును నీకు వాఁడు.

విరా 2-204; విరా. 5-60; అను. 2-106; విరా. 2-66

2. అనుగుణము, తగినది.

ఉ. ...ఎవ్వరున్, ధర్మజుపాటి గారనఁగ ధాత్రిఁ బ్రసిద్ధుఁడవైన యట్టి
నీ,పేర్మికి నీడె దుర్దశల పెల్లునకున్ దురపిల్లు టారయన్.
విరా. 1-51; ఉద్యో. 1-164; విరా. 2-30; విరా. 2-192

ఈడుచు; ఈడ్చు దే. స. క్రి.

లాగు, తిగుచు.

ఉ. ...తేరితోడ నఱపినుఁగునీడిచి కొంచుఁ బాఱె. ద్రోణ. 2-74

సీ. ఒక్కఁత యిలు పొచ్చి యువిదల నీడిచికొని పోవ. మౌస. 25

ఉ. ...ఏవురుఁ జూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన నిట్లొనర్తురే. ఉద్యో. 3-110

ఈడ్యము సం. విశే. (అ. ఆ. అ.)

పొగడఁదగినది.

ఉ. ...గంధవతియందుఁ బరాశరసంయమీశ్వరుం,డే పురుషోత్తముం బడసి యీడ్యతమోన్నతి నొందె లోకశీ,ఘ్రాపరు భారతాధ్యయన కారకుఁ గొల్చెద నమ్మహాత్మునిన్. శాంతి. 6-514

(వావిళ్ల వారి ప్రతి పాఠము ఈడ్వము – పాఠాంతరము ఈడ్యము)

ఈడ్వము సం. విశే. (అ. ఆ. అ.)

పొగడఁదగినది. చూ. ఈడ్యము.

(కొన్ని ప్రతులలో ఇది పాఠాంతరము – ఈడ్యము పాఠము)

ఈతండు; ఈతఁడు దే. సర్వ. ఏక.

ఇతఁడు, ఈ పురుషుఁడు, ఈయన.

ఉ. ...మహానుభావుఁ డీ,తం డొక మర్త్యుఁ జేరి యనుదాత్తత నెమ్మెయిఁ గొల్చువాఁడొకో. విరా. 1-85

ఉ. ...ఇట్టి యీతఁ డెట్లొకో యొరు నాశ్రయించు విధి యోపదె యెవ్వరి నెట్లు సేయఁగన్. విరా. 1-98

ఈతల దే. వి. బా.

ఇవతల (ఈవలి కాలము, పిమ్మట)

ఉ. ...ఈ, యాతత సేనయం దతని నారసి కానకయున్న వీరి నిం,క్లే తలఁడించి యా కడుపు నెయ్యఁగఁ బోదముగాక వ్రేల్మిడిన్. విరా. 4-247

ఈదృక్కు సం. విశే. క.

ఇట్టిది (రూపాం. ఈదృశము)

క. ఆది పురుషుఁడ వగుటను, వేదంబులు సెప్ప నవియు వెలుచుఁ బలు
కఁగా, నీదృక్ప్రకారుఁ డని దా, మోదర నీ పెంపెఱుంగ వొరుల
కలవియే శాంతి. 1-390

ఈదృశము సం. విణ. (అ. ఈ. అ.)

ఇట్టిది, ఇటువంటిది.

వ. అని పూని యీదృశంబులగు పుణ్యప్రబంధంబులు దేవసన్నిధిం
ప్రశంసించుటయు నొక్క యారాధన విశేషంబగుటంజేసి.
విరా. 1-31; భీష్మ. 1-208; శాంతి. 4-288

ఈనడుమ దే.

ఈ మధ్యప్రదేశమునందు.

ఉ. ఇమ్మదిరాక్షి డస్సె మన కీ నడుమన్ విడియంగ నొందుచో,
టిమ్మను గాదు. విరా. 1-154

ఈను దే. అ. క్రి. స. క్రి.

1. (తిర్యగ్జడములు) ప్రసవించు.

సీ. మానుషీక్షీరంబు నీనిన పదినాళ్లలోని ధేనువుల పాలును నవేయ
ములు. శాంతి. 1-322

క. ఎవ్వఁడు నచరాచరగురుఁ, డెవ్వని నాభీసరోజ మీనె విధాతన్.
శాంతి. 4-218

సీ. కుక్కలెల్లను బిల్లల నీను. మౌస. 1-19

2. కలిగించు.

సీ. రథ సమాగమన సంరావంబు మేరుగహ్వారములఁ బ్రతిరవోత్క
రము నీన. మహా. 48

సీ. ఎవ్వని కడకంట నివ్వటిల్లెడు చూడ్కి మానితసంపద లీనుచుండు.
విరా. 2-191

ఈప్సితము సం. విణ. (అ. ఆ. అ.)

పొందుట కిష్టమైనది.

ఉ. ....ధర్మశనూభవుఁ డందు నాఁటిరే, యిమ్ములఁ జల్పి వేగుటయు
నీప్సితకార్యము సేయఁగా విచా,రమ్మొన నున్నచో. విరా. 1-58

వి. అ. న.

కోరిక, అభీష్టము.

క. అతఁ డతనితోడ నవదీప్సితమెయ్యది నాకు నేం చెప్ప వనుఁడు.

ద్రోణ. 2-190

ఈము

ఇచ్చు ధాతువుయొక్క వ్యతిరేకార్థకోత్తమ పురుష బహువచన రూపము

తే. వినుము గాండీవమను నొకవిల్లు దాటి, పొడవు గలిగియుఁ గృష్ణుండు

పూని తోడు, గూడుకొని వచ్చుటయు నెఱుంగుదము పీని, కెల్ల

శంకించి భూమిపా లీముగాని. ఉద్యో. 4-198

ఈయన దే. సర్వ. ఏక. (ఈ + అన)

ఈతఁడు.

క. ఈయనతో రణ మిప్పుడు, సేయఁగ మది గొల్పదు. భీష్మ. 2-251

ఈయమ దే. సర్వ. ఏక. (ఈ + అమ)

ఈమె.

క. అని మఱియుఁ బెక్కుభంగులఁ, దనుఁ బ్రార్థింపంగ ద్రుపదతన

యకుఁ జిత్తంబున నింకఁ బెద్ద పెనఁగఁ, జన దీయమతోడ నను

విచారము పుట్టెన్. విరా. 2-100

ఈరణము సం. విశే. (అ. ఆ. అ.)

పురికొలుపునది.

క. తంత్రీపాలుం, డొక్కెడ పొలియించె నీరణోత్సాహమునన్.

విరా. 3-280

ఈరసము వై. వి. (సం. ఈర్ష్యా)

1. ఓర్వలేకపోవుట, అసహనము.

గీ. బుద్ధిమంతుల వలన దుర్బుద్ధు లధికు, వలన హీనులు రూపసివలనఁ

గొనటి, వా రసూయలు సేయుదు రీరసమున, నింత యెఱుఁగంగ

వలవదే యీవు కొడుక. శాంతి. 3-70

2. ద్వేషము, పగ.

క. పెక్కండ్రతోడ నీరస, మొక్కటఁ దటీన కొనక తఱిగియున్న పగ

తుతో, నుక్కాఁడి బంధుభావముఁ, దక్కటి పగలు యోకవలయుఁ
దా నెఱపంగన్. శాంతి. 3-25

క. ఆరాజకుమారుల మతి,నీరసము జనించునట్లు లెక్కఁడి జనకుఁ డేరికి
నేనియుఁ బుట్టిన, వారిం దోఁబుట్టువులుగ వల్వం జనునే.
అను. 1-296; ఉద్యో. 3-333

3. కోపము.

ఉ. ....సారథి...హితం బెఱిఁగించుట నీతిగాన నీ, వీరసమెత్తినోఁ
బలికి తేనియుఁ జెప్పుదు సూతనందనా. కర్ణ. 2-52

4. చలము, పట్టుదల, మాత్సర్యము.

సీ. ...అమ్మేది,నీశ్వరునితోఁ గర్ణుఁడిట్టు లనియె, నాకుఁ గృత్యంబు
లనేకముల్ గలిగె ము, న్నాధనంజయునకు నట్లు కాన, యీరసం
బున మాకు నిద్దఱ కొండొరు విడువక పెనఁగఁ జొప్పడద యింకఁ
...దలపడి పోరుదు మలవుఁ జలము నుల్లసిల్ల. కర్ణ. 1-229

ఈరసమెత్తు అ. క్రి.

1. అసూయ వహించు, ఈర్ష్యపట్టు.

ఉ. వేరిమి ధర్మజుం బరిభవించిన ద్రోహులు వధ్యు లన్న నె,వ్వారికిఁ
బోలదే సుజనవత్సల నీవిటు లంట వారు మ, మ్మీరసమెత్తి కీడ్ప
అచి యింతలు సేసినదాన నీ మదిం, గూరిన నొవ్వుసొంపునను
గోపము పెంపునఁ గాదె యారయన్. ఉద్యో 3-74

2. కోపించు, ద్వేషము పూను.

ఆ. గురుఁడవై సమగ్రకోదండ విద్యామ,హత్త్వ మిచ్చినాఁడ వలుగఁ
దగునె, కారణంబు లేక యీరసమెత్తి యి,ట్లనినఁ బరశురాముఁ
డాగ్రహమున. ఉద్యో. 4-306

3. పట్టుదల పట్టు, చలము వహించు.

ఉ. ...దు,ర్వారత నీ వచంబుగొను వాంఛ నవశ్యముఁగాన యింత
లో, నీరసమెత్తి వాని వధియింపుము చెచ్చెర విక్రమోన్నతిన్.
అర. 5-212

ఈఱెలుఁగు దే. వి.

హీనస్వరము, అల్పస్వరము.

క. కారణ మెయ్యదియగునొకో, వీరల దురవస్థ కనుచు వెలుఁగం దెఱు నా, భూరమణుఁడు సభయును విన, నీఱెలుఁగు దలంకఁ బల్కి రిట్లని గోవుల్. విరా. 3—185

ఈరితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రేరేపఁబడినది.

ఉ. ...ఇద్దఱ భూరిభుజారవంబు న,యిద్దఱ ముష్టిఘాత జనితేరిత దారుణ నిస్వనంబు. ఆది. 6-297

ఈఱు[1] దే. విణ.

అల్పము, హీనము.

ఈఱెలుఁగు. విరా. 3—185

ఈరు[2] సర్వ.

రెండు శబ్దమునకు వృత్తిలో అజాది సంఖ్యావాచకము పరంబగునపుడు ఆదేశముగా వచ్చునది.

ఈరేడు. విరా. 4-219; కర్ణ. 2-168

ఈరైదు. శల్య. 1-226

ఈరు[3] సర్వ.

'ఈవు'నకు బహువచన రూపము.

క. ...విపన్నుల, యెడఁ గృపసేయుటయు లెస్స యీరలుగకుఁడీ. విరా. 5-128

ఈరు[4] క్రి.

ఇచ్చు ధాతువునకు మహన్మహత్యర్థకమున వచ్చు వ్యతిరేకార్థక బహువచన రూపము.

ఉ. ...తండ్రి పాల్పీరని తెఱపుసేసి పయినెత్తిన నెత్తిరిగాక. ఉద్యో. 1-341; అశ్వ. 2-188

ఈరువు దే. వి.

ఎఱచి, మాంసము.

ఆ. నీవుఁ గొడుకు వారి నెఱి లేక పఱిచితి, రదియ చాలు నుచితమైన పాలు, పంచి యిందు పిల్లి పట్టిన యీరువు, సేసియున్న నేల చెల్ల నేర్చు. ఉద్యో. 2-25

(క. పాల యీరు వెఱచి నంజుడు, పాలసన నివి పరఁగు మాంసమునకు మహేశా. ఆం. సం. వి. 18- పిల్లి తననోటఁ గఱచిన మాంసమును చావునకైనను తెగించునుగాని తినువఱకు వదలదు. అట్లే దుర్యోధనుఁడు మొండిపట్టు పట్టియున్నాఁడని భావము.)

ఈరేడు సర్వ. (√ఈరు²)

పదునాల్గు.

తే. ఏను విల్లందుకొన్న నీరేడు భువనములును వడవడ వడఁకు. విరా. 4-219; కర్ణ. 2-168

ఈరైదు సర్వ. (√ఈరు²)

పది.

మ. ...ధర్మసుతుఁ డీరైదమ్ము లమ్ముద్ర నాయకులై. శల్య. 1-226

ఈర్ష్య సం. వి. ఆ. (స్త్రీ).

అసూయ, ఓర్వలేమి.

క. చెలులుం జుట్టలు సంబంధులు ఋత్విజులును బురోహితులుఁ దగు భృత్యతంబులు హింసాక్రోధేర్ష్యాదులు లేని జనంబులైన దురిత విదూరా. అను. 2-162

2. ఈసు, స్పర్ధ, ద్వేషము.

వ. ...లోభంబును గ్రోధంబును నీర్ష్యయు నసూయయు జంతువుల శరీరంబుల వికృతిం బొందింపవలయు. ద్రోణ. 2-175

ఈఱతాఱ దే. విణ.

1. తాఱుమాఱైనది, వక్రము.

తే. వంకయైన తలంపెల్ల వసుమతీశ, యరయ మృత్యుపదంబగు నార్జవాన్వితంబు బ్రహ్మపదంబింత తథ్యమేల, యీఱతాఱ తలంపులు దీఱువాఱ. అశ్వ. 1-108

2. పరుషము, కఠినము.

తే. చేఱుకోలల వ్రేటుల నీఱతాఱ, యదలువుల వాహనంబులు
సెదరిపఱచె. ద్రోణ. 3-48.

ఈఱతాఱలు దే. విణ.

తాఱుమాఱైనది, వక్రము.

తే. బహు విధంబులఁ బలుకు నాపలుకులెల్ల, జీఁదకనువడి తన పెద
చెవులఁబెట్టి, యీఱతాఱలు మఱుమాట లిచ్చి యపహసించెఁ
దుర్యోధనుఁడు వేయుఁ జెప్పనేల. ఉద్యో. 4-76.

ఈఱమి దే. వి.

తీఁగెలు, ఆకులు మొదలగువాని గుంపు.

వ. ...అమ్మడువునఱుత నొక్కపఱవు గల పొద యీఱమిందూఱి
పొంచియుండితి. కల్య. 2-46.

ఈలకఱచు; ఈలగఱచు దే. అ. క్రి.

ప్రాణములు బిగఁబట్టు.

క. పొడవునకు నెగసి యొప్పటి, పడమటిదెస నిగిడి పెలుచఁబఱచినఁ
గూడం, గడు రయమునఁ జని యంచం, గడవంగా కీల కఱచి
కాకము వాఱున్. కర్ణ 2-68

వ. నిలువందగు నెలవగుట నసము డింపక యీలగఱచుకొనియున్న
వాఁడ. ద్రోణ. 2-104.

ఈలుకఱచు; ఈలుగఱచు

పాఠాంతరములు. చూ. ఈలకఱచు.

ఈలువు

పాఠాంతరము. చూ. ఈరువు.

ఈలువు దే. వి.

పాతివ్రత్యము. చూ. ఈలువుటాలు.

ఈలువుటాలు దే. వి. బొ. (ఈలువు + ఆలు)

పతివ్రత, సాధ్వి.

సీ. అమరుల యీలువు టాండ్రను జెఱపటితి. అర. 7-61

ఈల్గు దే. అ. క్రి.

చచ్చు, మరణించు.

క. సుతుఁడీల్గిన మద్రమహీ,పతి శోకక్రోధవేగ భరితాత్మకుఁడై. శల్య. 1-166

ఉ. అమ్మెయి సూతుఁ డీల్గుటయు నగ్గలికన్. ద్రోణ. 1-180

ఈవి దే. వి. (√ఇచ్చు)

ఇచ్చుట, దానము, ఈగి.

ఉ. ఎందు నపాత్రవుటీవి యొప్పునే. కర్ణ. 2-38

ఈవు దే. సర్వ.

నీవు.

('నీవు'లో ఆద్యక్షరము లోపించిన రూపము)

చ ...పా,మెనసిన తోలు వాయుక్రియ నీవు దొలంగుదు పాపపుంజముల్. శాంతి. 5-189; విరా. 4-38

ఈశానుఁడు సం. వి. అ. పుం.

1. శివుఁడు.

వ. తనకు శరణ్యంబున నయ్యీశానుఁ డిచ్చిన వరంబున. ద్రోణ. 2-376

క. ఈశానుఁడు నభవుఁడు నమృతుఁడు,నైన శివుని నీవు గొలువు మర్జున యెపుడున్. శాంతి. 6-456

2 నారాయణుఁడు. (ఈశనశీలుఁడు - ఈశనము = ఐశ్వర్యము)

ఆ. ...ఆత్మవేద్యు నీశాను న,వ్యయుఁ దపఃఫలాత్ము నాశ్రయింతు.

వ. అని మఱియు ననేక ప్రకారంబుల నప్పరమ ముని యప్పుడు భావంబున నెలకొన్న నారాయణుం బ్రస్తుతించి. శాంతి. 6-415; 416

ఈశుఁడు సం. వి. అ. పుం.

1. ప్రభువు, రాజు.

తే. మేదినీశుండు హర్ష, నిర్భరాత్మకుఁడై. విరా. 3-152

2. శివుఁడు.

(శివుఁడు పార్వతితో) క. ఈశుఁడ, సనాతనుఁడ, నవ్యయుండ, సతాత్మ్యుండన్. అను. 5-265; భీష్మ. 8-79

3. ఉపమ్మవులలో నొకడు.

వ. దేవతలయందుఁ గోణంద ఉష్మపు లయిన మహాభాగులం బిత్పృత్వ నిర్దేశంబున నేర్పరించె నవ్విరించి వివరించిన నామంబులు సెప్పెద వినుము బలుండు...ధవుం డీశుండు...ప్రజుండు. అను. 8-192

ఈశ్వరి సం. వి. ఈ. స్త్రీ.

1. ప్రభ్వణి.

ఈ విశ్వంబునకు నీశ్వరివి. ద్రోణ 2-175

2. పార్వతి.

ఈశ్వరుం డీశ్వరుతో నిట్లనియె. అను. 5-110

ఈశ్వరము సం. వి. అ. న.

ఒక తత్త్వము.

వ. శ్రుతిపురుషు నమృతార్థతత్త్వం బనియు బ్రహ్మం బనియు నిర్దేశించి -తే- అన్ని తత్త్వంబులకు నమృతార్థ తత్త్వ,మెక్కు డది యీశ్వరంబు ననీశ్వరంబు, సత్యపాకంబు నతిరహస్యంబు దానిఁ గనిన మృత్యుజాలము చిక్కు గడవవచ్చు. అను. 4-188

ఈశ్వరుఁడు సం. విణ. (అ. ఆ. అ. స్త్రీ లింగమున ఈకారాంతమును)

1. ప్రభువు, రాజు.

క. విరటు బలంబు ద్రిగర్తేశ్వరు బలముం జెలఁగ నార్చి వడిఁ దాఁకె. విరా. 3-158

వి. అ. పుం.

1. శంకరుఁడు.

ఉ. ఖాండవమేర్చె దేవతలు గానని యీశ్వరుఁ గ్గాంచె. విరా. 1-85

వ. అన్ని యెఱింగించి యీశ్వరుం డీశ్వరితో నిట్లనియె. అను. 5-110

2. భర్త, మగఁడు.

వ. ...ఆ లక్ష్మీశ్వరుండు దన దివ్యరూపంబు సూపె   భీష్మ. 1-210

3 అంతర్యామి, భగవంతుఁడు, నారాయణుఁడు.

తే. అచలు సూక్ష్ము వరేణ్యు సహస్రశీర్షు, నభయకారి నశీర్షు నారా
యణుని సనాతను యోగమూర్తి లోకాతిరిక్తు, ధ్రువుని నీశ్వరు
వారిభక్తితోఁ గొలుతు   శాంతి. 4-217

4 దండదేవుని పేరు.

ఆ. పురుషుఁ డీశ్వరుఁడు శివుండు ప్రాణుఁ డక్షయుండు సత్త్వమనఁగ
నేడు పేరు లష్టమంబు ప్రజాపతి యనఁ బరఁగు దండదేవు పేరు.
శాంతి. 3-114.

5. ఉష్మపులలో నొకఁడు.

వ. దేవతలయందుఁ గొంద ఱుష్మపులయిన మహాభాగులం బితృత్వ
నిర్దేశంబున నేర్పరించె నవ్విరించిన నామంబులు సెప్పెద వినుము
బలుఁడు...నప్త యీశ్వరుండు...వరి వీరలు భాగార్హులు.
అను. 3-192

6. క్రోధగణాంశభవుఁడు.

వ. ...క్రోధవశగణంబు వలన మద్రక...మతి మదీశ్వరాదు లనేకలు
పుట్టిరి.   ఆది. 3-80

ఈసు వై. వి. (సం. ఈర్ష్య)

1. ఓర్వలేమి, అసహనము.

చ. ...విను చెప్పెద మీసు గలంక పోరితరం, బనునవి మత్సరంబు గల
యట్టి మనంబునఁ బుట్టు.   శాంతి. F-241

2. కోపము.

క. దుర్యోధనుఁ డవగుణ నీయెడ నీసున మాటలు వలుకవలసె సూత
తనూజా.   ఉద్యో. 4-247; శాంతి. 1-18

వ. అంతఁ బంక్తివదనుండు నిబిడజ్వాలలనుఁ శూలంబు రాఘవు
మీఁదం బ్రయోగించిన నతండును దానిఁ దునియలు సేసిన నీసునం

బెరిగి సురవైరి మఱియునుం దరతరంబ తోమరంబులు శరంబులుం బఱఁగించి. అర. 7-149

శ్లో. తతః క్రుద్ధస్య సర్వాణు దశగ్రీవశ్శితామ్ శరాన్.
సం. భా. అర. 289-22

3. ద్వేషము, పగ.

సీ. ...శల్యుఁ డతిరథుండు -అ- వాసుదేవునితోడి యీసువా డల్లర విడిచె. ఉద్యో. 4-221; శాంతి. 1-18

శ్లో. స్పర్ధతే వాసుదేవేన నిత్యం ఈహా వై రణే రణే.
సం. భా. ఉద్యో. 164-27

క. వాసవుఁడును నవ్విభుసెడ, నీసు గలిగి తన్ను మిగుల నీనని తచ్చిం, తాసక్తుండై మంత్రి ని,వాసమునకుఁ జనియెఁ బూరువంశప్రవరా ...చ...విరోధము దక్కి యధ్వరం,బున కిటువచ్చి దైవత విభుండు. అశ్వ. 1-84-95

4. మాత్సర్యము, చలము.

తే. అనిన గాంధారి కిట్లను జనవిభుండు, నీతనూజుండు దుర్మాని నీతిబాహ్యుఁ డుద్ధతుం డీసు మానినా బుద్ధి వినఁడు, వీఁడు సెడుఁ గాని బ్రదుకంగలేఁడు సుమ్ము.
ఉద్యో. 2-329; ద్రోణ. 3-68; అశ్వ. 1-14

5. నింద.

క. అనయము నీసు వొనర్చిన, విని యతనికి నిట్టులనియె వృత్రుఁడు విజయంబునకు నయి తపము సేయనె. శాంతి. 5-408

6. దుగ్ధ, విచారము.

క. ఈ రెంటియందు నరసియు, సారం బిది గాఢసార సహితం బిదినా, నేరవఱియు నదియను గా,కేరూపం బయ్యేనేని నీసేమిటికిన్.
ఉద్యో. 1-357

ఈహా సం. వి. అ. స్త్రీ.
కోరిక, వాంఛ.

క. ...గా థావాంతార మమత్వము, లిహాఁజెనువఁ బ్రకృతిఁబురుషుఁడే
నను చుండున్. శాంతి. 6-154; అశ్వ. 1-199

-ఈహితము సం. విణ. (అ. ఆ. అ.)
కోరఁబడినది.

ఉ. మీయెడ చింతవాయఁగ నమీహితబుద్ధి యొనర్పఁగోరి.
ఆశ్ర. 2-82

క. ఈహిత విధానముల లో, శాహిత దుస్సహానతేజుఁ డయి వాఁడు.
సభా. 1-154

ఉ

: ఉ[1]

1. హలంత సంస్కృత శబ్దములు తత్సమములగునపు డంతాగమముగా వచ్చు వర్ణము— వాక్-వాకు, దిక్-దిక్కు

క. వాకును మనసును గాయము, నేకాయనవృత్తి శౌచమెదలని తపముం, జేకొనునది. శాంతి. 4-388

వ. యోగ్యస్థల నిరూపణంబునకు దిక్కులుం బరికించి. విరా. 1-161

2. మహద్వాచకములగు బల్లిదాదుల యొక్కయు పెక్కు పుంలింగ మహద్వాచక తత్సమ శబ్దముల యొక్కయు తుది అకారమున కాదేశముగా వచ్చును: బల్లిదుఁడు, రాముఁడు.

తే. పరశురాముని గెలిచిన బల్లిదుండు, భీష్ముఁడు. ఉద్యో. 2-209

క. విరటుఁడుఁ బాంచాలుఁడును, హరియును, రాముండు వారి యనుజ తనూజుల్. ఉద్యో. 1-5

3. నామములు తుది ఇకారమునకు బహువచనము పరంబగునపుడు ఆదేశముగా వచ్చును: వారులు, విరులు.

ఆ. వారుల పేషితములు నమకూర్చు వాయు సకలభారములుయేను.
విరా. 4-188

తే. వేడి నిట్టూర్పు యన వెడలెం గ్రొత్తకావి సూనాతులు విచ్చు నెత్తమ్మి విరుల.
విరా. 2-286

4. ఇకారాంతములగు తెలుఁగు శబ్దముల యుపోత్తమేత్వమునకు బహువచనమున ఆదేశముగా వచ్చును. (ఉపోత్తము = రెంటి కెక్కువైన వానిలోఁ గడపటి దానికి ముందున్న యక్షరము) ములికి, ములుకులు.

ఆ. ఎఱుకు నమ్ము నఱక యేసిన ములుకులు.
అర. 1-314

(పందిరులు - వాకిళులు మొదలగు కొన్నిటికి రావు)

ఆ. ఏను వేఁదు అగుదు వాని నిర్వేదులు, పట్టఁ జదురు గలదె భ్రాంతి దొఱఁగి, యొంటికంబ మొప్పు నింటివాకిళులు దొమ్మిదియు నెఱయ మూసి నిదురవోదు.
శాంతి. 4-17

5. ప్రేరణార్థమున వచ్చు 'చు', 'పు' వర్ణములు పరమగునపుడు ధాతువులలోని ఇకారమున కాదేశముగా వచ్చును: తెలియు, తెలుపు.

క. మఱచినఁ దలఁపింపఁగనగు, నెఱుఁగని నాఁడెల్ల పాట నెఱిఁగింప నగున్, మఱి యెఱిఁగియెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపంగఁ గమలగర్భుని వశమే.
ఆది. 4-71

6. కృత్ప్రత్యయములు పరమగునపుడు కొన్ని యువర్ణాంత ధాతువుల తుది ఇకారమునకు ఆదేశముగా వచ్చును. కినియు-కినుక, కినుపు; బలియు-బలుపు; ముదియు-ముదుక, ముదుకఁడు.

క. ఒదవెడు కినుకం గడు బెట్టిదముగఁ బెనఁగిరి.
విరా. 2-348

క. అరుల కినుపడఁచి బ్రదుకవలయు.
ద్రోణ. 4-248

ఆ. ముష్టిబలుపు నెఱియ ముక్కున వాతను, నెత్తురొలుక మల్లు నెత్తివైచె. (బలువు అని పాఠాం)
విరా. 2-17

చ. ముదుకఁడనైన నాదు బలముం జలమున్.
ఉద్యో. 4-246

ఉ² అవ్య. ద్రు.

(ఉదంతేతరములకు పరమగునపుడు దీనికి నిత్యముగా యడాగమము వచ్చును. ఒకానొకచో నిందలి ద్రుతము మాత్రము మిగిలి ఉకార లోపము జరుగును. 'ను' సముచ్చయార్థకమనియు, ఉకారేతరములమీఁద 'యు' వర్ణపూర్వకముగా వచ్చుననియు ఆ 'యు' వర్ణము ఒకానొకచో లోపించుననియు పూర్వలాక్షణికుల మతము సూ. ఆ. ని)

1. అపిశబ్దార్థమును దెలుపును.

(క) సముచ్చయార్థమును దెలుపును.

మ. ఇవి యేనున్ సతతంబు నాయెడఁ గరం బిష్టంబులై యుండుఁ గావున భూదేవకులాభితర్పణ మహీయప్రీతియున్ భారత శ్రవణాసక్తియుఁ బార్వతీపతి పదాబ్జధ్యాన పూజామహోత్సవము మున్ సంతత దానశీలతయు శశ్వత్సాధు సాంగత్యమున్.
ఆది. 1-12

మ. ...భూవర మున్నిట్టివి చూడరున్ వినరు నెవ్వారుం ద్రిలోకంబులన్.
ద్రో. 3-162

(గ) విరోధమును దెలుపును (కూడ, సయితము, అయినప్పటికి, మున్నగు వాని యర్థముల నిచ్చును.)

క. ఎట్టి విశిష్ట కులంబునఁ బుట్టియు సదసద్వివేకములు గల్గియు మున్, గట్టిన కర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్.
ఆది. 5-58

సీ. ...వారలిగినఁ జెడుదు రయ్యమరులైన, నట్టివీరుల పోరి కగపడి యుండియు నేమియుఁగారైతి రీవుఁ బాండు -గీ- తనయులందఱు నీ కూర్మితమ్ముఁడును. (అగపడియుండియు = అగ్గమైయుండి కూడ)
స్త్రీ. 2-155

2. కిమర్థకములగు ఏ, ఏవఁడు, ఎప్పుడు మున్నగు పదములకును, ఒకఁడు మున్నగు కొన్ని పదములకును అనుప్రయుక్తమై సర్వార్థము నిచ్చును. (అప్పుడు వ్యతిరేకార్థక క్రియలతోడనే సంబంధించి యుండును.)

ఉ. ...చిచ్చోడిం గట్టిన యట్లు...దీనికి నాకు నెన్నఁడును బుట్టదు.
ఉద్యో. 3-118

క పాండవుల వలని కీడొక్కండును లే దధిప నీదుకొడుకులు ధర,ణీ
మండలమంతయు ద్రిమ్మంగిరి. పాండునృపతి భాగమునకుఁ బాపిరి
వారిన్. త్రి. 1-88

3. ఆనంతర్యము ను దెలుపును.

చ. అనుటయుఁ జిన్నినవ్వు నగి యంబుజనాభుఁడు పల్కె నెన్నఁడున్.
విన నివి భీముపాలఁ గడవింతలు వింటిమి మాటలు. ఉద్యో 3-52

4 వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును.

సీ. విషయ భోగాభిలషణ మింకిను నాకు వదలక పెరుఁగుచున్న
దయుఁ గాన ఆది. 8-95

ఉ₃ ప్ర.

కొన్ని ధాతువులపై వచ్చు కృత్ప్రత్యయము.

ఒప్పు + ఉ = ఒప్పు; పలుకు + ఉ = పలుకు.

తే. తాను దొచ్చిన కతన మత్స్యాధిపతికు,నింట నిమ్మెయిఁ గ్రొత్త
యొప్పెసక మెసఁగ, నమ్మహాదేవి యున్నెడ కల్లనల్లఁ బాండు
రాజతనూభవపత్ని యరిగె. విరా. 1-308

క. అనవుడు నప్పలుకులు విని విరా. 1-55

ఉంకించు దే. స. క్రి.

యత్నించు, పూను.

(ద్రౌపది) సీ లలి నుల్లసిల్లుచు లలితలోచనదీప్తు లడర నుంకించిన
నాఁగి యాఁగి. విరా. 8-55

తే. (దుర్యోధనుఁడు) రక్తసంసిక్తమైన ధరాతలమున, నార్తిఁ బొర
లుచు నూర్పు లందంద సంద,డింప జీవంబు వెడల నుంకింపఁ జేష్ట,
లొయ్యనొయ్యన యడఁగంగమున్న యధిపు. సౌప్తి. 1-213

ఉంకువ దే. వి.

కన్యార్థము మామకుఁగాని కన్యకకుఁగాని యిచ్చు ద్రవ్యము, కన్యా
శుల్కము, ఓలి.

సీ. ఆతని కీనొల్ల కప్పతి దన కూఁతున, కుంకువగాఁ జెప్పె నొక్క కర్ణ

-తే- మసితమై తెలుపారెడు హారులు వేయి. అన. 1-104

వ. (గాధి)...అచ్చెరువును సంతోషంబును శాపభయంబును ముప్పిరి గొనం దన పుత్త్రికి నుంకువగా నియ్యకొని. అను 1-106

ఉంకువు దే. వి.

ఉంకువ, కన్యార్థము మామకుఁగాని, భర్తకుఁగాని కన్యకకుఁగాని యిచ్చు ద్రవ్యాదికము, కన్యాశుల్కము, ఓలి.

వ. అపత్యార్థియై యిక్ష్వాకుండును నయ్యుంకువునకు భార్యయగుట పుత్త్రజన్మావధిగా నొడివి యశ్వంబుల నొసంగి కన్యకం బరిగ్రహించి. ఉద్యో. 3-316

తే. ఈలతాంగికి నుంకు వి ట్లీఁగనోపు,దేని. ఆది. 8-144

సీ. ఇట్టి గుణ్ణములు యిక్కన్యకు నుంకు వి,ట్లీనోపుదేని. అర. 182

(చివరి రెండును 'ఉంకువ' అని న. వ. ప్రకాశము. రెండవదియైన ఆది. 8-144 'ఉంకువ'గా సూ. అ. ని. మొదటి యుదాహరణమైన 'ఉంకువు' ఆనంద, అకాడమి, సం.ము మొ. వానియందుఁ బాఠములుగా నుండఁగాఁ బాఠాంతరము గూడ లేకుండ నుండఁగా సూ. అ. ని. 'ఉంకువు' పదమేలకో ఈయలేదు.)

ఉంగిడి దే. వి.

పశువులకుఁ గణుపువేయని జొన్న మొదలగునవి తినిన వచ్చు కంఠరోగము

వ. ఉంగిడి యదురుఁద్రిక్క యనువానికి నాపేరు సెప్పినం జాలు. విరా. 1-286

ఉంచు దే. స. క్రి. (√ఉండు)

ఉండునట్లు చేయు, ఉనుచు, ఉన్చు.

1. కూర్చుండఁబెట్టు.

చ. ...రత్నరుచిర కాంచనాసనమునం దగ నుంచి. శాంతి. 6-266; అర. 1-355

2. దాఁచిపెట్టు.

ఉ. వైరి వినాశన క్రియకు వాసవుఁ డిచ్చిననుంచియున్న యాఘో

రవు శక్తి. చూ. ఉనుచు. ద్రోణ. 5-229

ఉంఛవృత్తి సం. వి. ఇ. స్త్రీ.

క్షేత్రాది స్థానములందు రాలిన గింజలను ఏఱుకొని తిని బ్రదుకుట.

సీ. ...ఒక మహాద్విజుఁ డుంఛ వృత్తిమై నుండు. అశ్వ. 4-220

వ. ...కురుక్షేత్రంబున వసియించి యుంఛవృత్తి పరాయణుండై అర. 6-115

సం. విశ. (ఇ)

ఉంఛముచే బ్రదుకువాఁడు (ఉంఛము = క్షేత్రాది స్థానములయందు రాలిన గింజలను జీవనార్థమై ఏఱుకొనుట.)

వ. ...తత్సమీపంబున నొక్క శుష్కశవంబు నవలోకించి యిది యుంచవృత్తియైన మానవు కళేబరంబు గావలయు ననుచు. శవిరా. 1-180

ఉంటు దే. వి. (√ఉండు)

ఉండుట.

ఉ. ఇంటుతనంబు మాటలకుఁ బాటకుఁ బాండునృపాలు పాలు గై, కొంటయ చాలు నన్ను నృపకుంజరు పల్కుల కడ్డమాడ రాకుంట యెఱుంగవే మును. ఉద్యో. 3-59

ఉండి అవ్య. (√ఉండు)

1. ఉండు ధాతువునకు క్త్వార్థకరూపము.

వ అయ్యంతి యింత సేవు నీ చేరువ నుండి యిప్పుడెట మెలఁగె. విరా. 2-81

2. అపాదానార్థమందు (ఎడఁబాటును దెలుపునప్పుడు) వచ్చిన 'వలన' కున, దానికి వికల్పముగా నాదేశమగు ద్వితీయాసప్తములకును అనుప్రయుక్తమగును.

ఆ. విష్ణువలనఁ ద్రిపుర విజయి మౌళివలన, నుండి హిమనగమున నొలసె గంగ. అను. 2-118

క. ...వనజాయత నేత్ర కడకు వచ్చెను గగనంబున నుండి కమల మిత్త్రుఁడు, తనశీత్ర కరత్వ ముడిగి తరుణద్యుతితోన్. ఆది. 5-20

8. ప్రభృతి (మొదలుకొని) అను నర్థమును దెలుపును.

వ. పాండునందనులు పుట్టినంత నుండి నేఁడు దుదిగా నీయొక ధర్మ విరోధం బాచరింపరు. (పుట్టినంత నుండి = పుట్టినది మొదలు)
కల్య. 2-328; విరా. 5-118; ఉద్యో. 1-81

ఉండు దే. అ. క్రి.

ఉందురు, ఉంగ్రు, ఉంటివి, ఉంచిరి, ఉన్నను, ఉన్నది, ఉన్నె, ఉన్నే మొదలగు రూపము లాయాతావుల గ్రహించునది.

దే. (ఇది సంస్కృతమునందలి 'భూ' ధాతువు వంటిది.)

1. సత్తను (స్థితిని) తెలుపును.

క. ...కడవఁ బోవక యుండం, బోవలయు నడపడియెడు, దీవస మెదఁగలిగెనేని దేవర కడకున్. విరా. 3-137

వ. ...పరమ బ్రహ్మణ్యులైన పాండవులును బ్రాహ్మణ సమూహం బులో నుండి పాంచాలరాజు సమృద్ధినిం జూచి సంతసిల్లిరి.
ఆది. 7-166; సభా. 1-81

2. కలుగు, సంభవించు.

ఉ. కావున నన్నదానమునఁ గా కెటులుండు మహాప్రమోదము.
అను. 4-358

3. ప్రవర్తిల్లు.

తరలము :- నేను భార్యయు దారుణాటవిఁ గామభోగరతి నుండితి మిష్టచారిమృగ వ్రజంబులఁ బొత్తునన్. ఆది. 5-51

వ. పురుషుని వలన నివియెల్లనుం గలుగుఁ బురుషుం డింతకు నధిష్ఠా తయై యుండు. శాంతి. 6-41; సభా. 1-81

4. కాలము గడపు.

ఉ. మత్పాద నిరంతరస్మరణ తత్పరభావము కల్మినాత్మ స,మ్మో దముఁ బొందఁ గావ్యరసముం గ్రొత్తియాడుచు నుండుదెప్పుడున్.
విరా. 1-1

5. నివసించు.

తే. అధిప ధర్మజుపాల నున్నప్పు డతని వేడుకకుఁ దగఁ బెనఁగుడు.

విరా. 2-13

6. జీవించు.

క. దేవతలకైన పౌరో్యక, చో వలయున కాదె శత్రుసూదన విధి
కా,లావాప్తికి మును దమస,ద్భావము లడంచి యుదుగఁబడి
యుండంగన్. విరా. 1-58

తే. ఇంద్రులెందఱువో రింద్రువేల బ్రహ్మలుండుదురె తటితోఁదెగు
చున్నవారుగాక. శాంతి. 4-486; ఆది. 4-221; భీష్మ. 1-195

7. పరుండు.

వ. ఇట్లు పొచ్చి తటియంజని మధ్య ప్రదేశంబున విరాటనందన లీలా
పర్యంకం బరసికని దాని కనతిరూపంబునం బాంచాలి నోసరిల
నునిచి తానాతల్పంబున నుండె నంతం గీచకుండు. విరా. 2-328

శ్లో. శయానం శయనే తత్ర సూతపుత్రః పరామృశత్.

సం. భా. విరా. 22-434

8. కూర్చుండు.

ఉ. (అర్జునుఁడు)...అ,ఖండలుఁడున్న గద్దియ సగంబున నుండె.

విరా. 1—85

9. ఆఁగు, నిలుచు.

వ. ఇక్ష్వాకువృుండైన కణ్వమహామునీంద్రునకు నమస్కరించి వచ్చెద
నా వచ్చునంతకు నందఱు నిచ్చోటన యుండునది యని.

ఆది. 4-24

చ. వలయు నమాత్యులం దగినవారల నుండఁగ బంచి ధారుణీ,తల
విభుఁడొక్కరుండ చని. ఆది 4-25

10. తప్పు, తొలఁగు, మాను.

ఉ. ....అట్లగుటఁజేసి పురంబున వారికెప్పుడుం, గానెటులుండు నిట్టి
యవగాఢఁపుబొత్తు మునంగవచ్చునే. విరా. 3-82

11. కనఁబడు, తోఁచు.

సీ. రథఘోషమునఁ బ్రతిరవ మిచ్చు నద్రులు, భయమున వాపోవు భంగి నుండ. విరా. 3-156

12. ఊరకుండు.

సీ. ...వీఁడు విజయుఁ -అ- డొక్కొ యనుచు సంశయోపేత చిత్తులై యుండియుండ నోప కొక్కనాఁడు. ఆది. 8-185

13. తలఁచు, అనుకొను.

వ. ...ధనువునకు బాణంబులకు వైకల్యంబు వాటిల్లినయెడం బర వీర ప్రహరణంబునకు నాత్మత్రాణంబునకుం గృపాణంబు మేలని యుండుదు నా తలంపెట్టిదియో తెలిసికొనవలయు. శాంతి.3-441

14 శేషించు, మిగులు

క. నిన్న యఱ వచ్చిపోయితి, వున్నయఱయు నేఁడు దీర్చి యుడిపెద నీ గర్వోన్నతి యింకెటు పోయెదు. ఉద్యో. 4-341; అను. 1-82

15. తగు, ఒప్పు, తనరు.

వ. .. తొల్లి జాబాలియను మునికిఁ దులాధారుండను వణిగ్వరునితో సంవాదంబు గలిగె నది యితిహాసరూపంబునఁ జెల్లు నేతద్విషయం బయి యుండు దానిం జెప్పెద నాకర్ణింపుము. శాంతి. 5-228

వ. ...అది భవత్ప్రశ్నంబునకు నుత్తరంబై యుండు. శాంతి. 5-346

16. కొన్ని ధాతు జన్యములగు అవ్యయములకు అనుప్రయుక్తమగును.

ఉ. ఇంతకుఁబోరికి వచ్చుచుండుదురు. ఉద్యో 3-234

క. ...ఒండొరులతో లెస్సగఁ బొందియుండుదురు. శాంతి. 4-111

వ. రాజులెల్లం బ్రతివత్సరంబు నింద్రోత్సవంబు సేయుచుండుదురు. ఆది. 3-24

17. కొన్నియెడల తుమున్నంతములకు అనుప్రయుక్తమై భవిష్యదర్థము సూచించును.

క. ...నను న్ధర యేలింపఁగ నున్నారరు. ద్రోణ. 5-11

18. కొన్ని యెడల తుమున్నంతములకు అనుప్రయుక్తమై 'సిద్ధమగు', 'అభిముఖముగానుండు' అను నర్థ మిచ్చును.

తరువోజ :- ఇది యిట్టిదారుణ మిమ్మొయిఁజేయఁగా నున్న విధి యేల కడవంగనిచ్చు. ఆది. 6-247

ఆ. స్వజనములును దాను భుజియింపనుండి యాఁసక్తునతిథికిచ్చెఁ జనదె పొగడ. అశ్వ. 4-259

ఉంటి. స్త్రీ. 2-34; ఉంటివి. కర్ణ. 2-112; ఉంతు అశ్వ. 2-57;

ఉందును శాంతి. 3-441; ఉందుము ద్రోణ. 1-220;

ఉందరు ఆశ్ర. 1-3; ఉన్నది విరా. 4-75;

ఉన్నె విరా. 2-27; సభా. 1-55; ఉన్నే విరా. 4-107;

ఉన్నాడు శల్య. 1-568; ఉన్నాఁడు అను. 5-118;

ఉన్నారము ఉద్యో. 1-276; ఉన్నారరు ద్రోణ. 5-111;

ఉన్నారలు ద్రోణ. 2-264; ఉన్నారు విరా. 3-138; ఉద్యో. 1-259;

ఉన్నవాఁడు విరా. 1-185; అర. 1-374;

ఉన్నవారు ఉద్యో. 2-284; అర. 2-145;

ఉన్నవారము శల్య. 2-172; ఉన్నవారలు ఉద్యో. 2-288;

ఉన్నవి స్త్రీ. 2-20; ఉన్నావు (విచార్యము)

ఉన్న విరా. 2-47; ద్రోణ. 2-128;

ఉన్నయది ఆది 2-144; విరా. 4-177;

ఉన్నయవి సభా. 1-183; ఉద్యో. 2-15;

ఉండెదు ఆది. 8-149; ఉండెదునని ఆది. 6-159;

ఉండెద ఆది. 6-286; ఉండెదము అర. 1-17;

ఉండెదు అర. 3-244.

ఉక్కడంచు దే. స. క్రి.

1. అవమానపఱచు.

సీ. పొలపంబు మెఱసి దిక్కులఁ గాంతి పూరించు క్రొక్కారు మెఱు
నుల నుక్కడంచి. విరా. 2-88

2. చంపు

ఇక్కర్ణు నుక్కడంచి యక్కుంతీ సంభవు సంరంభంబు వారించెద.
ద్రోణ. 5-197

శ్లో. అహ మేవం వధిష్యామి మామ్ వైష మధుసూదన.
సం. భా. ద్రోణ. 174-35

ఉక్కడఁగించు దే. స. క్రి.

సంహరించు, చంపు

ఉ. ...ఇట్టియం, దక్కట భీముఁడైన మన యర్జునుఁడైనను మాద్రి
పుత్రులం, దొక్కరుఁడైన నీఁగఱ నుక్కడఁగింపరె యొక్క
వేల్మిడిన్. ఉద్యో. 1-287

ఉక్కడఁగు; ఉక్కడంగు దే. అ. క్రి.

1. దుర్బలమగు, నిస్సత్వమగు.

తే. వారలందఱు నొండొరుఁ బేరువేరఁ, బిలిచికొని వీఁడె చనుదెంచె
భీముఁ డీశఁ, డొంటి యగపడ్డచోటన యుక్కడంగఁ, బొదివి చంపు
దము. భీష్మ. 2-357

2. విహ్వలించు.

చ. అవనితలంబు వ్రస్సెనొ హిమాచల శృంగము వ్రయ్యలయ్యెనో,
శ్రవణ విదారణంబయిన శబ్దము దా నిదియేమి యొక్కొ భై,ర
వమయి విన్చె నంచును బురంబునవారు భయంబు నొంది రం,
దువిదలగర్భముల్ గలఁగె నుక్కడఁగెన్ మగధేశు సైన్యముల్.
సభా. 1-212

ఉక్కఱు దే. అ. క్రి.

1. గర్వము చెడు, మదమడఁగు.

క. పెక్కంద్ర నొక్కపోరను, నుక్కఱ భంజింతుఁ బంపు టుడుగుఁడు
రాజుం, దక్కటి చూపఱు లెంతయు, వెక్కసపడఁ జిత్రగతుల
విహరింతుఁ దగన్. విరా. 1-82

క. ఉక్కటి నరపతికై సను మ్రొక్కము. ఉద్యో. 3-360

2. బలహీనమగు.

క. ఎక్కడఁ జూచినఁ దానై, యక్కజమగు కడిమికలిమి నరిసేనఁ
గరం, బుక్కఱఁ దంత్రీపాలుం, డొక్కఁడ పాలియించె నీరణోత్సా-
హమునన్. విరా. 3-230

చ. మఱియు నరుండు సూతసుతు మర్మవిభేదన మాచరించిన, న్నెఱుఁ
గులు గ్రమ్మ నమ్మల వినిశ్చల ధైర్యము పేర్మి వాతఁ డు,క్క
ఱక పెనంగె కర్ణ. 3-304

3. గండుమీఱు

క. ఎఱుకలు గల కులశైలము, తెఱఁగు మెయిన్ రయము మెఱయ
దివికి నెగసి బె,ట్టుఱుము జలధరము క్రియ ను,క్కఱి తద్వనమెల్ల
నద్రువ నార్చుచు గడిమిన్. అర. 6-345

(ఈ యర్థమిక్కడ విచార్యము. ఉక్కు+అఱులో 'అఱు'నకు అతిశయార్థము గానరాదు. 'ఉక్కు'పైన మతుబర్థకము 'అరి' చేరినదన నిచ్చట శకటరేఫమున్నది. లఘురేఫముగాఁ దీసికొనెదమన్న శకటరేఫముతోఁ బ్రాస నడచినది.

శ్లో. సక్రోధోఽభ్యద్రవత్పక్షీ రావణం రాక్షసేశ్వరమ్
సం. రా. అర. 279-2 అని మూలము.

ఉక్కలుఁడు విశే.

బెట్టిదుఁడు, అసాధ్యుఁడు.

క. నలువురు పార్థుల నత్యు,జ్జ్వల శరవర్షముల ముంచి జలధరము,
క్రియం, బెలుచన గర్జిల్లుచు ను,క్కలుఁడయి తన విక్రమంబుఁ
గడఁకయుఁ జూపెన్. అర. 5-425

(ఉత్కల శబ్దభవమని సూ. ఆ. ని. 'మొక్కలుఁడు' అని కొన్ని ప్రతులు)

ఉక్కాఁడు దే. అ. క్రి. (√ఉక్కు)

బలము చూపు.

క. పెక్కంద్రతోడ నీరస, మొక్కతఱిన కొనక తఱిఁగియున్న పగ

తుతో, నుక్కాఁడి బంధుశావముఁ, దక్కటి పగఅయెడ వలయుఁ
దా నెఱపంగన్. శాంతి. 3-25

ఉక్కివము దే. వి.

మోసము, కపటము, కపటకృత్యము.

క. ఎక్కువ తక్కువ మాటలు, నుక్కివములు నెందుఁ గీడు లోఁదిం
చుటలుం, జెక్కు తన యన్నదమ్ముల, దిక్కుల నన్నియును సైఁపఁ
దేజము సేయున్. శాంతి. 2-359

ఆ. ఇట్టి కార్యమునకు నేనవశ్యంబును, నొడఁబడంగ నోప నుక్కివమున
సుతులతోడ నేలసుతులకు భేదంబు,సేయఁ గడఁగి తిరియఁ బెట్ట
యనక. సభా. 2-180

విణ.

కపటము గలది.

క. ఒకటి గలదు వత్తురు వ్యేఁటొక గర్భంబునకు మృతులు నుక్కివ
మౌ న్యక్కకు నేటి బుద్ధి పీనుఁగు,నకు బ్రదుకఁజెు గలుగునట్టి
నవ్వులు గలవే. శాంతి. 3-378

ఉక్కివుఁడు దే. విణ.

1. ఉక్కడు, మూర్ఖుఁడు, బుద్ధిహీనుఁడు.

తే. సముచితములగు మాటలఁ జక్కఁబడక, టెక్కునే నుక్కివుండగు
ధార్తరాష్ట్రిఁ, గ్రూరశరముల నే నియ్యకోలువువాఁడ,నవని
కౌంతేయులకు నిచ్చునట్లుగాఁగ. ఉద్యో. 1-27

ఉ. అక్కట వాసుదేవు పను పాదగణంబునఁ జేయరైరి పీ,రెక్కుడి
బుద్ధిమంతులని నిందును నందును లోకమెల్లఁ బేరుక్కున ద్రిమ్మ్గు
టం దలఁపనొల్ల కపాయము సేసిరట్టె యీ, యుక్కివు లెందునుం
గలరె యొప్పరువో ధృతరాష్ట్రినందనున్. ఉద్యో. 4-20

2. ఖలుఁడు, దుష్టుఁడు.

వ. ...భవత్ప్రతాపంబున నహుషునకుఁ బరాభవం బొనరించి నన్ను
రక్షింపక తక్కిన నుక్కివుండగు నతని పాపనిశ్చయంబున నాపద
వచ్చు. ఉద్యో. 1-174

ఉక్కస దే. వి.

దగ్గు.

క. ...వళీ, పలితంబులయ్యో వగరును, దలయేరును నుక్కసయును దల
కొను దెంచెన్. ఆది. 8-191

ఉక్కడు దే. వి. ఉక్కవుఁడు

మూర్ఖుఁడు.

ఉ. ఉక్కని మనంబు గీడు పరికించునె క్రొవ్వినఁ జేటు దప్పునే.
విరా. 3-7

ఉక్కు దే. వి.

1. ప్రతాపము, బలము.

ఉ. అక్కజమైన శౌర్యమును నద్భుత సంపదనొందు శక్తులుం, జక్కని
మేనులున్ మొనకుఁజెల్వగు కైదువులుం దగంగ ను, క్కెక్కిన
యట్టి మేటి మగ లించుక వారణలేక ఖేచరుల్, వెక్కసమంద
హెచ్చియుఁ జలింపక పోరిరి పెక్కుఁ ఖంగులన్. విరా. 3-168

క. చక్కనగుమనిన రక్కసుఁ,డక్కజముగఁ బెరిఁగి యియ్యెయగు
నిప్పుడు నీ, యుక్కను బీరముఁ జూచెదఁ, జిక్కన నిలుమనుచుఁ
గడు విజృంభించి వడిన్. ఆది. 6-208

2. గర్వము, పొగరు, మదము.

వ. విరోధివర్గం బుక్కుదక్కి వెక్కసపడి చూచుచుండ. విరా. 6-2

తే. పాండుపుత్రుల మాత్రకు భయము నాకు, నెక్కడిది వారి యుక్కు
మడఁతు. ఉద్యో. 4-216

3. పౌరుషము, పరాక్రమము.

క. ఉక్కను నస్త్రబలము మీ, కెక్కడియది పాలరైతి రిందఱు నని నీ,
వొక్కరుఁ గావఁగ మీరీ, తక్కువ కోర్చితిరి మిమ్ముఁ దక్కన
నేలా. ద్రోణ 2-286

4. అయస్సారము, కాచి శుభ్రముచేసిన యినుము.

వ. అభిమన్యుండు...అనేక యోధవీర విక్రమ సంకులంబునం, జిక్క

వడి యుక్కు మఱిసినట్లు నమసిʼ.

ద్రోణ 1-894; ఉద్యో. 2-176

ఉక్కుతునియ దే. వి.

ఉక్కుతుక్కవంటి వాఁడు, శూరుఁడు

గీ ద్రౌపదేయులు నాసుభద్రాసుతుండు, సుక్కుతునియలుగా రె
మి మ్మత్కుమార,వరులఁ గొని యోధ్యవాఁ డయి వచ్చు ధర్మ
పుత్రుఁ డిది నీకుఁ జూడంగఁ బోల దెట్లు. ఉద్యో 2-176

ఉక్కుదక్కు దే. అ. క్రి.

1. గర్వమడఁగు, మదమణఁగు.

వ ...విరోధి వర్గం బుక్కుదక్కి వెక్కసపడి చూచుచుండ

విరా. 5-2

2. నశించు, చెడు.

ఉ. ఒప్పదె కూడి మన్కి మన కొప్పనివారల యుక్కుదక్కఁగన్.

ఉద్యో. 1-871

3. నిస్తేజుగు, బలహీనమగు.

(భీముఁడు) అక్కుమారస ప్తకంబు సమవర్తి సమీపంబున కనిచినం
దక్కటికుమారు లుక్కుదక్కి వెఱఁగుపడి యంతంత నొదిగిన

భీష్మ. 3-78

ఉక్కుమడఁగు దే. అ. క్రి.

1. చచ్చు, నశించు.

చ. ఉఱకవిరోధి సైన్యముల నుక్కుమడంగఁగ నుల్లసద్గతిం, బఱప రథ
ద్విపాశ్వములు పాండవమధ్యము తేరి వీథి యం,దఱవఱలై పడం
గʼ. విరా. 5-61

2. మదమడఁగు, గర్వము చెడు, క్రొవ్వఱు.

వ. కౌంతేయాగ్రజుండు సైన్యసంతాన సమేతంబుగా నురవడించి
భుజాటోపంబు సూపిన నవి (విరోధి సైన్యములు) మడిసియుఁ
జడిసియుఁ జిక్కువడియు నుక్కుమడిఁగియు వెఱఁగుపడి చూచు
చుండ. ద్రోణ. 5-92

ఉక్కుమడఁచు దే. స. క్రి. (√ఉక్కుమడఁగు)

1. చంపు, నాశనము చేయు.

ఆ అని నివాత కవచు లను దానవుల నాతఁ డొక్కరుండ కాఁడె యుక్కుమడఁచె. నిరా. 4-210

తే (కర్ణుఁడు) పాండుపుత్రుల మాత్రకు భయము నాకు, వెక్కుడిది వ్రేల్మిడిన వారి యుక్కుమడఁతు. ఉద్యో. 4-216

2. ప్రతాపమణఁగించు.

తే. నృపు లనేకులు నామీఁద నిగిడి రేను, జిక్కువఱిచెదఁ జూడుమీ యుక్కుమడిచి. భీష్మ. 3-11

ఉక్కుమిగులు దే. స. క్రి. (√ఉక్కు)

ప్రబలు, అతిశయిల్లు.

క. రెండు బలంబుల వారలు, నొండొరువులకంటెఁ జాల నుక్కుమిగిలి యొండొండ కడంగుచు నుజ్జ్వల,చండస్థితి నొప్పి రపుడు జగతీనాథా. భీష్మ. 1-138

ఉక్కుమీఱు దే. అ. క్రి. (√ఉక్కు)

ఉక్కు మిగులు.

వ. సైంధవాది వసుంధరాపతులం జిక్కువడంజేసి యుక్కుమీఱిన మారుతియు. భీష్మ. 3-65

ఉక్కుముట్టు దే. స. క్రి. (√ఉక్కు)

ఉక్కు మిగులు.

సీ. ...ధృష్టకేతుండు సమర -తే- లంపటుండు శిఖండియు లావు వెరవుఁ గలరు నీయెడ ననురక్తి గలరు పాలఁ,బెంపు కల రుక్కుమట్టిన తెంపు గలరు, కోరి పతులుగఁ జేయు మక్షోహిణులకు. ఉద్యో. 4-109

ఉక్కుమురియు దే. అ. క్రి. (√ఉక్కు)

వ. అభిమన్యుండు.. అనేక యోధవీర విక్రమ సంకులంబునం జిక్కువడి యుక్కు మరిసినట్లు సమసిన. ద్రోణ. 1-894

ఉక్కుమెఱయు దే. అ. క్రి. (√ఉక్కు).

గర్వము వెలివడు, దర్పము అతిశయించు.

వ. సుషేణుండును నరిష్టుండును సుకేతుండును నుక్కుమెఱయ నొక్కటం దాఁకిన. విరా. 6–148

ఉక్కుసెడు దే. అ. క్రి. (√ఉక్కు)

బలము నశించు.

వ. శిశుపాల జరాసంధ శల్య కర్ణులు దర్పితులై తమతమ లావులు మెఱసి క్రమంబున నలువురు మాష యవ ముద్గ రోమ మాత్రంబులు దక్క గొనయం బెక్కించియు మోపెట్ట నశక్యంబయిన నుక్కుసెడి వెక్కస వారలం జూచి. ఆది. 7-178

ఉక్కెక్కు దే. అ. క్రి. (√ఉక్కు)

బలమతిశయించు.

ఉ. అక్కజమైన శౌర్యమును నద్భుతసంపద నొందు శక్తులుం, జిక్కని మేనులున్ మొనకుఁ జెల్వగు కైదువులుం దగంగ నుక్కెక్కిన యట్టి మేటిమగ లించుక వారణలేక ఖేచరు, ల్వెక్కసమంద నొచ్చి యుఁ జలింపక పోరిరి పెక్కుభంగులన్. విరా. 3-168

ఉక్కేదు దే. అ. క్రి.

బలము చెడు.

శా. మేనుక్కేది నీనందనుం, డెల్లం జూడఁగఁ బాటి యొండొక రథం బెక్కెం గురుగ్రామణి. కర్ణ. 1-146

ఉక్తము సం. విణ. (అ. ఆ. అ.)

చెప్పఁబడినది.

వ. ఇట్లు పూర్వోక్త ప్రకారంబున. విరా. 1-178

సీ. ...సత్య, మన్నది గన్నది విన్నది యున్నరూ, పున నుక్తమగుట.
అను. 5-181

ఉక్తి సం. వి. ఇ. (స్త్రీ).

1 పలుకు, మాట.

క చని వెడ వికసిల్లెదు నా, ననపద్మముతోడ ననిలనందనునకు నిట్ల

నిమోఁ జతురోక్తిరీతి య,తని గూఢక్రోధవహ్ని దరికొల్పంగన్.
విరా. 2-270

2. వచనము.

వ. అటోయ లట్లు కెలన నేమటి సల్లాపంబులు సేయుచున్న యన్నర
నాథుని యారథికవరుల వచనంబులు విని పూర్వాభ్యాసంబు వలన
నయ్యుక్తి ప్రత్యుక్తుల వరిపాటి దేటపడిన నన్నిటిలో నీకొడుకు
డాఁగియుండుట నిశ్చయించి శల్య. 2-86; శాంతి. 4-156

3 వాక్యము.

వ. ఇకఁదు దెలివొందునట్లుగా ధర్మార్థసమాధి యుక్తంబులగు సూక్తి
విశేషంబుల ననుగ్రహింపవలయు ననుటయు నద్దేవకీనందనునకు
దేవవ్రతుం డిట్లనియె. శాంతి. 2-117

ఉక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అర్హుఁడు, తగినవాఁడు.

క. శౌర్యము సత్యంబును సత్కార్యజ్ఞానమును భక్తితాత్పర్యము
గాంభీర్యముఁ గలిగినఁ గుడుకుల,వర్య కుఱంబేల సిరికి వాఁడుక్తుఁ
డగున్. శాంతి. 3-99

సీ. ...ఊర్ధ్వలోకాధివాసమునకు వారుక్తులు.
అను. 5-425; శల్య. 2-323; శాంతి. 2-142, 302, 330

ఉక్థుఁడు సం. వి. అ. పుం.

అమోఘుని కొడుకు. చూ. అర. 5-159

ఉక్షము సం. వి. న్. పుం.

వృషభము, ఎద్దు.

సీ. అప్పురుషుం డింద్రుఁ డయ్యుక్ష మైరావతంబు. ఆది. 1-118, 93

ఉక్షధ్వజుఁడు సం. వి. అ. పుం.

శివుఁడు.

క. ...విద్యాప్రాతు మహోక్షధ్వజుఁ బ్రత్యక్షముగావించె నుగ్రతప
మ్మున మెఱ్సిన్. ఆది. 3-49

ఉగ్గడన వై. వి. (సం. ఉద్ఘాటన)

ప్రకటనము, పైకిఁజెప్పుట.

తరల:- కొడుకు సద్గుణ కోటులెల్లను గోటిభంగుల నోలి న్యుగ్గడన
సేయుచు సత్యవంతునిఁ గానరే మునులార. అర. 7-269

ఉగ్గడించు స. క్రి.

1 పలుకు.

సీ. ఉచితంబుగా నెఱి నుగ్గడించిన మాట సభ యియ్యకొనమి
అను. 4-384

చ. అని యని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ దల్లడించు.
విరా. 2-31

వ. తమతమ పేర్లు బిరుదు నుగ్గడించుచు నగ్గలిక సొంపునను.
ద్రోణ. 5-142

2. ప్రకటించు, తెలుపు, చెప్పు.

ఆ. అక్కుమారి చతురయగుట శిఖండి వ్యర్థనము నెడఁ బ్రమాదమున
నెఱింగి, యుగ్గడింప నొల్ల కూరక యొఱుఁగనియదియపోలె నుండె
నాత్మ నొచ్చి. ఉద్యో 4-374

క. నగళుల లోపలి మాటలు, దగునే వెలి నుగ్గడింపఁ దన కేర్పడ నొం,
డ గడం బుట్టినఁ బతి విన,నగుపని చెప్పెడిదిగాక యాతని తోడన్.
విరా. 1-180

వ. ఇట్లు దలఁచుటయును దివ్యజ్ఞాన మానసీయుం డగు నమ్మౌని వరే
ణ్యుం డాక్షణంబ పొడసూపిన విదురుం డతని వచ్చుట యుగ్గడిం
చుచు వినయంబున నతని నెదుర్కొని దండనమస్కారంబు లాచ
రించి. ఉద్యో. 2-104

3. స్తుతించు, ప్రశంసించు.

సీ. ఒత్తారువొండుల వలనఁ బుట్టదుగదా కలకులందుఁ -తే- బుట్టి
నప్పుడు గాండీవిభుజ బలంబు, దలఁతురా భీమసేను గదావిహార,
ముగ్గడింతురె. ఉద్యో. 1-278

తే. సముచితంబుగఁ గూరలచంద ముగ్గడించి కుడుపు తెఱఁగు పుట్టించి

పలుకు నా సుయోధనునితో. ఉద్యో. 3-214

4. ప్రస్తావించు.

వ. అతనిచేత మున్న చావకయున్న ప్రతర్దనాదుల నుగ్గడించి. శాంతి. 2-84

ఉగ్గడువు విణ.

అధికము, ఎక్కువ.

క. నడురేయి తీవ్రభానుఁడు, పుడమి వెలసెనను తలంపు పుట్టించుచు నుగ్గడువగు తేజంబున వెలిఁగెడుఁ గర్ణుఁడు బాణరుచులు గిటికొన దెసలన్. ద్రోణ. 5-195

ఉగ్మలి దే. వి.

ఆఁడుది, స్త్రీ

క. చిడిముడి పడుచు నెదుకుసనఁ, గడగుచు హారములు చక్కఁగాఁ దోచుచు మల్లడిగొనుచు దుర్విలాసం, బొడలికి నొడగూర్చుచుండ నుగ్మలి యంతన్. విరా. 2-114

ఉగ్రకుఁడు సం. వి. అ. పుం.

కద్రువ కొడుకు, ఒక నాగముఖ్యుఁడ.

వ. కద్రూగర్భాండంబులు తరతరంబ యవిసిన నందు శేష...శబలార్య కోగ్రక కలశ పోతక.....మహోదరు లాదిగాఁగల వేవురు నాగ ముఖ్యులు పుట్టిన. ఆది 2-4

ఉగ్రత సం. వి. ఆ. స్త్రీ.

1. క్రోధము.

శా. ...ఆలోను నిశ్చింతుండై సతికేలు వట్టికొని చొచ్చెన్ భీముఁ డత్యుగ్రతన్. విరా. 2-327

2. భయంకరత్వము.

ఉ ...వార్తకున్, ముందఱఁ బోయి గోధనము ముట్టుకొనన్ వల యున్ మహోగ్రతన్. విరా. 3-126

చ. మనుగడ దప్పునొక్కొ మునిమాటలు గైకొననైతి నాబలం,బన

నది యెంత యుగ్రత మహాబలు రాకకు నోర్వఁజాల.

శాంతి. 3-394; కర్ణ. 3-229

ఉగ్రమయూఖుఁడు సం. వి. అ. పుం.

ఉ. నిగ్రహ మేది నన్ను ధరణీవర కూపము వెల్వరించునాఁ, డుగ్ర మయూఖ సాత్యముగ నున్నత దక్షిణపాణిఁజేసి భూ,పాగ్రణి నాదు దక్షిణ కరాబ్జము పట్టితి. ఆది. 3-160

ఉగ్రము సం. విణ. (అ. ఆ. అ.)

1. భయంకరమైనది, క్రూరమైనది.

ఉ. అదియునుగాక కోలుపులినైనను గారెనుపోతునైన న్మ,న్మదకరినైన నుగ్రమృగనాథునినైనను గిట్టిముట్టి బె,ట్టిదముగఁ గాలఁ గేలను గడించి మగంటిమి యుల్లసిల్లఁ బ,ట్టుదు. విరా. 1-88

2. ఉత్కటమైనది, మిక్కుటమైనది.

లయవిభాతి- అరయ నిది పెద్ద యని పరుల మొనఁ జిత్తమున, సరకు గొనకుగ్రమగు బరవసమెలర్చ. స్త్రీ. 2-72; ఉద్యో. 4-262

3. తీక్ష్ణమైన శక్తిగలది.

చూ. ఉగ్రమయూఖుఁడు. ఆది. 3-160

4. దీర్ఘము, నిడుదయైనది.

చూ. ఉగ్రశ్రవుఁడు స్వర్గ. 77

ఉగ్రశ్రవసుఁడు సం. వి. స్. పుం.

సూతుఁడు, రోమహర్షణుని కొడుకు

సీ. నైమిశారణ్య పుణ్యక్షేత్రమునఁ గుల,పతి శౌనకుండను పరమ మౌని....ద్వాదశ వార్షికోత్తమ సత్రయాగంబు, మొగిఁ జేయుచున్న నమ్మునుల కడకు, వచ్చి తానుగ్రశ్రవసుఁడను సూతుఁడు, రౌమహర్షణి సుపౌరాణికుండు -ఆ- పరమభక్తితోడఁ బ్రణమిల్లి యున్న న,క్కథకు వలన మునినికాయమెల్ల, వివిధ పుణ్యకథలు విను వేడ్క నతనిఁ బూ,జించి రపరిమిత విశేషవిధుల -వ- అక్కథకుండు వెండియు నమ్మౌని సంఘంబునకు నమస్కారంబు సేసి

యనేక పురాణ పుణ్యకథా కథనదక్షుండ వ్యాసశిష్యుండైన రోమహర్షణునకుఁ బుత్రుండ నావలన నెక్కథ వినవలతురనిన నమ్మును లతని కిట్లనిరి. చూ. ఉగ్రశ్రవుఁడు. ఆది. 1-27, 28

ఉగ్రశ్రవుఁడు సం. వి. స్. పుం.

1. సూతుని పుత్రుఁడు, రోమహర్షణుఁడు.

వ. సర్పయాగ సమయ ప్రవృత్తంబైన మహాభారతంబంతయుఁ దత్పభాగతుండైన రోమహర్షణ నామధేయుండును సాత్యవతేయ శిష్యుండును బండిత ప్రవరుండును నగు సూతునిపుత్రుండైన యుగ్రశ్రవుం డనియెడు కథకుండు సమ్యగవధానంబున నాకర్ణించిన వాఁడగుటను సమాశ్రితవత్సలుండైన యా కృష్ణద్వైపాయను ననుగ్రహంబునఁ దత్కథా సాకల్యవివరణ విశారదుండై యుండు నతండు నైమిశారణ్య పుణ్యక్షేత్రంబునందు శౌనకుం డను కులపతి...సత్రయాగం బాచరించుచుండ.

క. అమ్మహాత్ముల కతివిశదముగాఁగ నిమ్మహాకథ సెప్పెన్.

స్వర్గ. 77-78

“ఉగ్రస్య నృసింహస్య శ్రవః ఇవ శ్రవః యస్య సః— ఉగ్రశ్రవాః” (ఉగ్రుఁడైన నృసింహుని చెవులవంటి చెవులు గలవాఁడు ఉగ్రశ్రవుఁడు - లేక ఉగ్రశ్రవసుఁడు.)

ఆదిపర్వమునందుఁ జెప్పిన దానికిని (చూ. ఉగ్రశ్రవసుఁడు) స్వర్గారోహణ పర్వమునందుఁ జెప్పిన దీనికి భేదము గనఁబడుచున్నది. ఆదిపర్వమున శౌనకాదులకు సూతుఁడును రోమహర్షుని పుత్రుఁడును నగు ఉగ్రశ్రవసుఁడు భారతము వినిపించినట్లుండెను. స్వర్గారోహణ పర్వమున సూతుని పుత్రుండును రోమహర్షణ నామధేయుండును నగు ఉగ్రశ్రవుఁడు శౌనకాదిమునులకు భారతము వినిపించినట్లుండెను. దీనింబట్టి ఉగ్రశ్రవసుఁడు, ఉగ్రశ్రవుఁడు ఒక్కడే యని తేలుచున్నది. కాని ఉగ్రశ్రవసుండు రోమహర్షుని పుత్రుఁడు సూతుఁ డనువాఁడు (చూ. ఉగ్రశ్రవసుఁడు) ఉగ్రశ్రవుఁడు సూతపుత్రుఁడు రోమహర్షణుఁడే. ఇవి పరస్పర విరుద్ధములు- సంస్కృత భారతమున ఆదిపర్వమందు.

రోమహర్షణ పుత్ర ఉగ్రశ్రవాస్సౌతిః పౌరాణికో నైమిశారణ్యే శౌనకస్య కులపతేర్ద్వాదశవార్షికే సత్రే వర్తమానే- ఋషీనభ్యాగతానుపతస్థే పౌరాణికః పురాణే కృతశ్రమః- సకృతాంజలి స్తానువాచ.

సం. భా. ఆది. 3-1 అని కలదు.

స్వర్గారోహణ పర్వమున తిక్కన కవీంద్రుని పాఠమునకు ఆధారము గానరాదు.

సూ. ఆ. నిఘంటువునందు ఉగ్రశ్రవసుఁడు, ఉగ్రశ్రవుఁడు ఒక్కరే యనియు అతఁడు సూతుని కొడుకు రోమహర్షణుఁడనియుఁ గలదు. ఎట్లో తెలియకున్నది.

2. కురుకుమారుఁడు- ధృతరాష్ట్రుని కొడుకు. చూ. ఆది. 5-107

ఇతఁడు ద్రోణుని నాలవనాఁటి యుద్ధమున భీమునిచేఁ జచ్చెను.

ఉగ్రసేనుఁడు సం. వి. అ. పుం.

1. కంసుని తండ్రి స్వర్భానుని యంశమునఁ బుట్టినవాఁడు.

వ. స్వర్భానుం డుగ్రసేనుండై పుట్టె. ఆది. 3-80

2. పరీక్షిత్తు కొడుకు, జనమేజయుని తమ్ముఁడు.

వ. జనమేజయుని తమ్ములు శ్రుతసేనుఁడును భీమసేనుండును నుగ్రసేనుండును ననువారలు. ఆది 1-83

3. మునికిఁ గశ్యపునకుఁ బుట్టినవాఁడు, గంధర్వుఁడు.

దక్షుని కూఁతురుముని, ఆమె కశ్యపుని భార్య. చూ. ఆది. 3-61

వ. మునియను దానికి భీమసేనోగ్రసేనాదులయిన గంధర్వులు పదార్వురు పుట్టిరి. ఆది. 3-65

4 కురుకుమారుఁడు, ధృతరాష్ట్రుఁడు. చూ. ఆది. 5-107

ఇతఁడు పదునెనిమిదవనాఁటి భారత యుద్ధమున భీమునిచేఁ జచ్చెను.

ఉగ్రాయుధుఁడు సం. వి. అ. పుం.

1. పాంచాల కుమారుఁడు.

వ. అట్టియెడఁ బాంచాల కుమారులు వ్యాఘ్రకేతు సుశర్మ శుక్ల చిత్రోగ్రాయుధులును జయరోచమాన సింహసేనులును బలుదేరుల

మొత్తంబులోఁ దన్నుం గవిసినం గర్ణుం డయ్యైవమం|డవీరుల నెని
మిది భల్లంబులం దునిమి. కర్ణ. 2-272

2. ధృతరాష్ట్రుని కొడుకు, కురుకుమారుఁడు. చూ. ఆది. 5-107

ఇతఁడు భీమునిచేఁ జచ్చెను.

ఉగ్రుఁడు సం. వి. అ. పుం.

1. శివుఁడు.

ఆ. ధృష్టద్యుమ్నుఁ డుగ్రతేజుఁ డనికి నుగ్రునట్ల. ఉద్యో. 4-262

2. కురుకుమారుఁడు ధృతరాష్ట్రుని కొడుకు. చూ. ఆది. 5-107

భీష్మని చతుర్థదివస యుద్ధమున భీమునిచేఁ జచ్చెను. భీష్మ. 2-286

3. ఏకాదశ రుద్రులలో నొకఁడు.

తరువోజ. ...ఉగ్రుఁ డన విశ్వరూపుఁ డనఁ బేర్చి యా రుద్రు లర్చితు
త్తైరి. అను. 3-58

విశే. (అ. ఆ. అ.)

4. భయంకరుఁడు.

తే. ఉగ్రుఁడై దుస్ససేనుని యురము వ్రచ్చి, రుధిర ముగ్రతఁ ద్రావు
మరుత్తనూజు. కర్ణ. 3-229; విరా. 5-15

ఉచథ్యుఁడు సం. వి. అ. పుం.

అంగిరసుని వంశమువాఁడు.

తే. అంగిరస వంశసంభవుం డగు నుచథ్యుఁ, గోరి నిజపుత్రి సోముఁడు
గారవమున నిచ్చె. అను. 5-340

ఉచితపరుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

నీతి గలవాఁడు.

వ. ఉచితపరులగు నరపతులు దొలుతఁ జెప్పినవారిక సహాయత్వంబుఁ
జేయఁజూతురు. ఉద్యో. 1-87

ఉచితత్వము సం. వి. అ. న.

ఔచిత్యము.

వ. కయ్యంపు టుచితత్వంబునం గలసె. కర్ణ. 2-317

ఉచితము సం. విశే. (అ. ఆ. అ.)

1. తగినది, యుక్తము.

వ. మఱియు నవసరోచితంబులగు వినోదంబులం బ్రమోదంబు పుట్టించుచు. విరా. 1-78; విరా. 4-204

2. విధింపఁబడినది, నియమింపఁబడినది.

వ. అనినఁ బాంచాలి సుదేష్ణ మందిరంబునం దా నుచితాచరణంబున నునికియు. విరా. 2-274

3. న్యాయమైనది, నైతికము.

ఆ. అనుడు నతని కిట్టు లనుఁ బాండవాగ్రజుం డింద్రతనయుఁ డుచితమెఱిఁగి పలికె. విరా. 5-365; ఆది. 3-14

4. సమంజసము.

చ. అనుడు విషణ్ణమైన హృదయంబున గారవ మొంద నైపుణంబున నుచితంబుమై నరసి. విరా. 1-243

5. ఒప్పిదము.

క. ...ఇ, ట్లనియెం బాంచాలి యుచితమగు చందమునన్. విరా. 1-104

6. హితము.

తే. నీవు ధృతరాష్ట్రితో ధర్మనిష్ఠమైన, యుచిత మాడిన నందుఁ బో టోడ్డియున్న, దొరల భృత్యుల మనములు దిరుగఁబడవె. ఉద్యో. 1-57

ఉచ్చము సం. విశే. (అ. ఆ. అ.)

1. ఉన్నతము, ఎత్తైనది.

వ. కనకమయోచ్చాసనంబున నున్న వ్యాసభట్టారకు. ఆది. 3-4

2. పెద్దది, బిగ్గఱయైనది.

మ. ...అత్యుచ్చ భైరవ హుంకార రవంబునన్ వియదగారంబెల్ల భేదిల్ల. ఆది. 6-18

ఉచ్ఛ్రయము సం. వి. అ. పుం.

సమూహము.

క. ...బ్రల్కియయ్యము గురుని బలముతో, నయ్యె యుధిష్ఠిరబలోచ్ఛ్రయంబున కధిపా. ద్రోణ. 3-287

ఉచ్చరణము సం. వి. అ. న.

ఉచ్చరించుట, నోటఁబలుకుట.

క. సమర్థ పుణ్యాభిధాన సకృదుచ్చరణా. ఉద్యో. 4-427

ఉచ్చరించు సం. స. క్రి.

వాక్రుచ్చు, పలుకు, చెప్పు.

క. కురుకుల విభుఁడగు ధర్మస్థిరమతి యగు నీతఁ డనుచు ధృతిఁజేసి యుధిష్ఠిరుఁ డను నామముఁ దా నుచ్చరించె నాకాశవాణి జన వినుతముగాన్. ఆది. 5-97

ఉచ్చరితము సం. విశే. (అ. ఆ. అ.)

ఉచ్చరింపఁబడినది, పలుకఁబడినది.

చ. ...అర్జునుఁ బోలఁగ నెవ్వ రెందు లే, రను జనఘోష ముచ్చరిత మయ్యె. ఆది. 6-95

ఉచ్చారణము సం. వి. అ. న.

ఉచ్చరించుట, పలుకుట.

వ. ...శంకరు దర్శించి సప్రణవోచ్చారణంబుగా దండప్రణామంబు లాచరించి. ద్రోణ. 2-368

ఉచ్చిచను దే. అ. క్రి.

ఉచ్చిపోవు. చూ. ఉచ్చిపోవు.

ఉ. ...అప్పృషతాన్వయాగ్రగణ్యుం డడరించు నారసము లుచ్చి చనంగ. భీష్మ. 2-55

ఉచ్చిపోవు దే. అ. క్రి.

1. దిగఁబడి పైకి వెడలు.

క. తన దృష్టియు ముష్టియుఁ దగు, ననువున మున్నెత్తి యేయుతనఁ

డప్పుడు డించిన కాయముల సపాటంబునఁ బదియుఁ బదేను నుచ్చి
పోయెం గోలల్. విరా. 5–32; మౌస. 88

2. నాటుకొను, విచ్చిపోవు, విడిపోవు.

మ. ...మాయల్ పన్ను నేర్పింకఁ జెల్లదు నూ నీకని యా సుయోధ
నుని యుల్లం బుచ్చిపో నాడుమీ. ఉద్యో. 3-97

3. భేదిల్లు, చీలు.

తే. అలిగి యాతండు గడవైచి యక్కుమారు, ఘోటకంబుల సూతుని
గూల్చె నదియ, పట్టుకొనివైచె మగుడ నప్పాండుపౌత్రు,చేయి
వడి నుచ్చిపోవ నచ్చిత్రుఁ డధిప. కర్ణ. 1-69

"నిర్భిద్య దక్షిణం బాహుం, నిపపాత మహీతతే."

సం. భా. కర్ణ. 15-30

ఉచ్చు దే. అ. క్రి.

[దీనికి 'చను', 'పోవు – అను గమనార్థక ధాతువు లనుప్రయుక్తము
లయిన ప్రయోగములే యెక్కువగాఁ గన్పించుచున్నవి. తె. వ. ప్ర
కోశమువారు భీష్మ. 3-439 (అది. 431) విరా. 3–162 క్రింద 'ఉచ్చి'
యని ప్రయోగమిచ్చియున్నారు. భీష్మ. 3-431 లో 'ఉచ్చి'యను
పాఠము గనఁబడుచున్నది 'ఉచ్చి' పాఠాంతరముగాఁ గూడ సం.మున.
కానరాదు. విరా. 3-162 లో వీరిచ్చిన ప్రయోగమునకు మాఱుగా
"ఇరుమెయిఁ దొలిచి బెట్టిలఁ దూఱు నవియును'– అని ఆనంద, సం.ము.
అకాడమి ప్రతులలోఁ గానవచ్చుచున్నది.]

1. దిగఁబడి వెడలు. చూ. ఉచ్చిపోవు[1].

2. నాటుకొను, విచ్చిపోవు, విడిపోవు. చూ. ఉచ్చిపోవు[2].

3. భేదిల్లు, చీలు. చూ. ఉచ్చిపోవు[3].

4. పైకివచ్చు, ఉద్గతమగు.

మ. మును సౌరభ్యము నివ్వటిల్లఁగ మనోమోదంబునం దేఁటు లల్లన
యోలిన్ వెడలంగ రేకులు సముల్లాసంబునన్ బింకమెక్కనయం
బెక్కుచు గ్రద్దెపొం దెడలి వీఁకం గేసరంబుల్ గడల్కొనఁ

దోడ్కొమధువుచ్చి పేరెలమిఁ బొల్పొందెందె నంభోజముల్.
ఉద్యో. 2-110

(వుచ్చి, వుచ్చి- అనునవి పాఠాంతరములు- తి. ప. ప్ర. కోశము వారు ఈ పాఠ మీయలేదుగాని 'ఉచ్చ' క్రిందఁ పాఠాంతరము గుర్తుతో నిచ్చినారు.)

తే. ...కుంభజుండు గోపించి దొడ్డ,నారసం బేయ నమ్మత్స్యనాథ
తనయు నురము వడిఁ గాడి వీఁపున నుచ్చిపోయె. భీష్మ. 3–19

స. క్రి.

భేదించు, చీల్చు.

వ. అవ్వీరవరు నారాచాది నానావిధ విశిఖ వ్రాతంబులు హేతిసంఘట్టనంబున మండుచుఁ గరుల నుచ్చిపోవుచుఁ దేరుల విఱుచుచు.
ద్రోణ. 2-18

ఉచ్చైర్నాదము సం. వి. అ. పుం.

పెద్ద ధ్వని.

క. పాదంబులు వెట్టుడుఁ ద,త్పాదప ఘనశాఖ విఱిగి బల్లన నుచ్చైః,
ర్నాదమున దిక్కు లద్రువఁగ, భేదిల్లె విహంగతతులు భీతిం బఱవన్.
ఆది. 2-72

ఉచ్చైఃశ్రవము సం. వి. స్. పుం.

ఇంద్రుని గుఱ్ఱము.

తే. జన్మవేళన యాతఁ డుచ్చైఃశ్శ్రవంబు, భంగి హేషించెఁ బృథివి
గంపఁబు నొంద,నప్పు డతని కశ్వత్థామ యని యొసర్చెఁ, బేరు
జనములు విన నశరీరవాణి. ద్రోణ. 5—349

ఉచ్ఛిఖుఁడు సం. వి. అ. పుం.

తక్షక కులమునఁ బుట్టినవాఁడు.

వ. పుచ్ఛాండక....రణేశకోచ్ఛిఖ శరభ....మహాహన్వాదులయిన
తక్షకకులసంభవులును. ఆది. 2-212

ఉచ్ఛిష్టము సం. విశే. (అ. ఆ. అ.)

భుజింపఁగా మిగిలినది.

వ. అని తారతమ్య జ్ఞానహీనులగు నయ్యల్పబుద్ధులు సెప్పిన నుచ్ఛిష్ట దర్పితం బగునదియును (కాకి) కర్ణ. 2-57

వ. తొల్లి నాలాయనియైన యింద్రసేనయనం బరఁగిన పరమపతివ్రత మౌద్గల్యుండను మహామునికి భార్యయయి కర్మవశంబున నమ్ముని గుష్ఠవ్యాధిబాధిత త్వగస్థిభూత శరీరు వయోవృద్ధు...విశీర్యమాణ నఖత్వచుం బరమభక్తి నారాధించి తదుచ్ఛిష్టంబు గుడుచు చున్న.

తే కుడుచునెడ వాని పెనుఁ వ్రేలు కూటిలోన, దునిసిపడియున్న వ్రేల్ పుచ్చి తోయజాక్షి, యేవగింపక యుచ్ఛిష్ట మిష్టలీలఁ, దగిలికుడుచు చున్నంత నత్తరుణిఁ జూచి. ఆది. 7-255; 256; అర, 2-120

ఉచ్ఛేదము సం. వి. అ. పుం.

1. భేదించుట, చీల్చుట.

మ. ఘనపక్షాహతులం బ్రకాండ పరిఘా ఘాతంబులం దీవ్రశాత నఖోచ్ఛేదములం బ్రదీప్త శరవేధ క్రీడలం...తక్షగేంద్ర నిశాచుం ద్రుణపోరు సాధన సమర్థ్యస్ఫూర్తి నొప్పెంగడున్. అర. 6-847

2. నాశనము చేయుట, సంక్షోభ పఱచుట.

క. లోకోచ్ఛేదముఁ గర్మ,వ్యాకులతయుఁ గాక యుండవలయుటకై సు,శ్లోకా చతురాశ్రమములుఁ, గైకొని నడపిరి దృఢంబుగాఁ బూర్వమునుల్. శాంతి. 6-278

ఉచ్ఛ్రితము సం. విణ. (అ. ఆ. ఆ.)

1. పలుకెత్తఁబడినది.

ఉ. ...చటుల వేగసముచ్ఛ్రిత పుచ్ఛగుచ్ఛ వి,స్ఫోటిత దిగ్విభాగుఁ డగుచుం జనుదెంచె సుషేణుఁ డత్తఱిన్. అర. 7-87

2. ఎత్తైనది, మీఁదికిఁబోయినది.

చ. అతులితమై ద్వితీయ కనకాద్రియొకో యిది నా నిజాంగ ము,చ్ఛితముగఁ బెంచి పుచ్ఛమునఁజేసి దిగంతములందుచున్న యు,న్నతుఁ గపివాధుఁ జూచి కురునందనుఁడు. అర. 3-348

ఉజ్జగించు స. క్రి.

విడుచు, త్యజించు, విసర్జించు.

సీ. ...పోర నన్నొత్తి యెపుడుఁ, జెప్పుదు రేను నాచేసయినంతయుఁ
జేసితి నింక నిశ్చింతవృత్తి, సుగతికిఁ జనఁగోరి తగ నుజ్జగించెద, బా
ణాసనంబును బాణములును -తే- దెలివి గలిగి మనుం డని పలికి
(ద్రోణుఁడు) ద్రోణ. 5-322

తే. లజ్జ పాటించి మది వెఱ యుజ్జగించి, రయము మెఱయ నప్పాం
చాల రాజసుతుఁడు. శల్య. 1-320; శాంతి. 1-191

ఉజ్జానకము సం. వి. అ. న.

ఒకానొక తీర్థస్థానము.

వ. ఆర్ష్టిషేణాశ్రమంబున నుజ్జానకస్నాతుండై మర్త్యుం డఖిల పాపం
బులం దొఱంగు. అను. 2-88

ఉజ్జ్వలత్ సం. శత్ర.

దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.

ప్రకాశించుచున్న.

క. ధృష్టద్యుమ్నుఁడు నుజ్జ్వల, దష్టాపదపుంఖ మార్గణావళి నయ్యు,
త్కృష్ట గజఘటలఁ గలఁచె. భీష్మ. 2-210

ఉజ్జ్వలత సం. వి. ఆ. స్త్రీ.

ప్రకాశము, కాంతి.

క. కల్పిత దృఢ చతురంగా, నల్పంబై గండుమిగిలి యాదవ బల
మ్మాకలోజ్జ్వలతఁ గొలువ నవి,కల్పుఁడు గృతవర్మ సనియె
గాఢస్ఫూర్తిన్. భీష్మ. 1-90

ఉజ్జ్వలత్వము సం. వి. అ. న.

ప్రకాశము, కాంతి.

తే. గంధకారి వేషంబు కతన మూర్తి, యుజ్జ్వలత్వంబు మఱువడి
యుండఁ బాండుతనయ మహిషి. విరా. 1-294; శాంతి. 5-15

ఉజ్జ్వలము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశించునది.

చ. కప్పగు మృదుమౌళి నుజ్జ్వలనఖాంకురచేష్ట యొనర్చు నర్మిలిన్.
విరా. 1-247; విధా. 4-118.

సీ. ఉరగంబుఁ దునిమి వేమరలి కర్ణునిమీఁదఁ, బదియుఁ బం(డెండును
బటుశరములు, నిగిడించి యుజ్జ్వలంబగు దొడ్డనారసం బేసిన.
కర్ణ. 3-331.

ఉజ్జ్వలితము సం. విశ. (అ. ఆ. అ.)

వెలిగింపఁబడినది, జ్వలింపఁజేయఁబడినది.

క. ఉన్నతకరదీప నికర ముజ్జ్వలితముగాన్. ద్రోణ. 5-148.

ఉజ్జ్వలుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

1. ప్రకాశించువాఁడు.

వ. వెదలి వివిధ వాహనారూఢులయి పౌరు లపూర్వరువంశవరు ననుగమించి రిత్తెఱంగున మెఱయు మహిమ నుజ్జ్వలుం డగుచుం జని భాగీరథి యుత్తరించి పాండవోత్తముండు కురుక్షేత్రంబు ప్రవేశించి చనుచుండి. ఆశ్ర. 2-30; అశ్వ. 4-272; కర్ణ. 1-268.

తే. ...మార్తాండు మాడ్కిఁ జూడ నుజ్జ్వలుఁ డగుచు నర్జునుఁడు వొలిచె. విరా. 4-254.

2. శౌర్యము గలవాఁడు.

క. విను మవమానము వడి యిట్టునికిఁ బడయు పొగడు కంటె నుజ్జ్వలులై మాఁర్కొనినది లెస్స యెట్లయ్యినను వీరికిఁ బోటు మేలు నాకుం జూడన్. ఉద్యో. 1-342.

3. పెంపొందువాఁడు.

ఆ. పుత్రమిత్ర బంధు భూరిసేనా సమన్వితముగాఁగఁ గొలిచి నిన్ను రాజ్యభార వాహనమునకుఁ బట్టంబుఁగట్ట నుజ్జ్వలుఁడ వగుదు రమ్ము వారికడకు (శ్రీకృష్ణుఁడు కర్ణునితో ననిన మాటలు) ఉద్యో. 4-29.

ఉజ్ఝితము సం. విశ. (అ. ఆ. అ.)

విడువఁబడినది.

వ. ప్రేతపత్యనుభూతోజ్ఝితంబైన యాపానభూభాగంబు ననుకరించు.

కురుక్షేత్రంబు. శాంతి. 2-64

ఉట్టు దే. అ. క్రి.

కాఱు, స్రవించు.

ఆ. ఆర్చి నెత్తు రుట్ట నమ్మ స్తకము వట్టి, కొని యతం డుదాత్తఘోర భంగి. ద్రోణ. 5-205

చ. అరిపయి వీఁక నెత్తి చనునప్పుడుఁ దేనియ లుట్టునట్లుగా, నరపతి వానివారలు వినం బ్రియమాడుట మేలు. శాంతి. 8-21

ఉడించు దే. స. క్రి.

క్రుంగునటులఁజేయు, అణఁగించు.

క. తన దృష్టియు ముష్టియుఁ దగు,ననువున మన్నెత్తి యేయు నతఁ డప్పుడు డిం,చిన కాయముం సపాటం,బునఁ బదియుఁ బదేను నుచ్చి పోయెం గోలల్. విరా. 5-82

అప్పుడు + ఉడించిన - అని ఆనందవారి పాఠము

ఉడించు శబ్దము నిఘంటువులఁ గానరాదు. అవుడు + డించిన అని విడదీయుట సమంజసమని తోఁచెడిని. చూ. డించు.

ఉడికించు దే. స. క్రి. (√ఉడుకు)

1. కోపము వచ్చునట్లు చేయు.

క. రిత్తయుపచారముల నే, నుత్తముఁ డగు ధర్మతనయు నుడికించితి దుర్వృత్తులగు మత్సుతులకును, మిత్తియగుం ఘోర వగలు మిగులకయున్నే. ఉద్యో. 2-82

క. సమరమునకుఁ బురికొల్పుచు, మముఁ దలఁచిన నుల్లికుట్టు మాటలఁ దచ్చిత్తము లుడికించుచుఁ బాండవ, సమితిం గడగించువా రచట నెవ్వరొకో. ఉద్యో. 2-242

2. మనోవ్యథ పొందునట్లు చేయు, అంతస్తాప మొందఁజేయు.

క. పాంచాలురుఁ బాండవులు న్,దంచిత గర్వమున ననికిఁ దతిమి యొదలు మం,డించుచు నుండఁగ నిట్లుడి,కించెద వొకవలన నీవుఁ గిడు పలుకులన్. ద్రోణ. 5-35

(ద్రౌపది యుధిష్ఠిరునితో) సీ. ...అరిగణంబుఁ -తే- ద్రుంచిరాజ్యంబు సేకొంటి తొలఁగిపోదుఁగాక యని యిప్పు డుడికింప నీకుఁ దగునె శాంతి. 1-89

శ్లో. కథమద్య పునర్వీర వినివర్తసి మనాంసినః. సం. భా. శాంతి.14-12

ఉడిగించు దే. స. క్రి. (√ఉడుగు)

ఉడుగఁజేయు.

1. మానిపించు, ఆఁపు.

క. భగదత్తు నేనుఁ గడరిన, వెగడునఁ బాండవుల మొనలు విఱుగుటయు మహోన్నగ మేటి వేగ మాఁగిన,పగిది ఘటోత్కచుఁడు దాని పరు వుడిగించెన్. భీష్మ. 3-85

2 విడుచు, తొలఁగఁద్రోయు.

సీ. నినుఁ బ్రజాసంహారమునకునై కల్పించి, నాఁడఁ గావున నీ మనంబు నందుఁ, బోడము విచారంబు నుడిగింపుము. ద్రోణ 2-170

3. అణఁచు.

ఉ. ...వానినెల్లఁ ద్రెక్కించెద నీమదాంధ్య మడిగించెద నిప్పుడ శాలు ప్రోలి కేఁగించెద. ఆది. 6-294

ఉడిగిమడుఁగు; ఉడిగిమడఁగు దే. అ. క్రి.

అణఁగిమణఁగు.

క. వనమున ఫలమూలంబులు, దిని మునివై యుండఁగాక ధీరోద్ధతిమై, ననిసేయ నీకు వచ్చునె, చను మచటికి నుడిగిమడిఁగి శాంతుఁడ పోలెన్. (ఉడిఁగి మడఁగి - అని సం.ము) ద్రోణ. 4-241

ఆ. అనిన ధౌమ్యుఁ డిట్టు లనియె నీవత్సర, మొకఁడు నెట్టులయిన నుడిగి మడిఁగి, సంకటముల నోర్చి చరియించి యాపద, నిస్తరించి పిదప నెగడవలయు. విరా. 1-148

2. ఉపరతమగు, వ్యాపారము లడఁగు, నశించు.

తే. ఉపరతంబైన మనసుతో నుడిగి మడఁగు, నింద్రియములు పరమ మొందెనేని దాన, మనసు మగుడదు విషయతృష్ణన చరించు. శాంతి. 6-86

3. ప్రాణములు దక్కించుకొను, పాఱిపోవు.

(ద్రోణుఁడు దుశ్శాసనునితో) శ. ఏమి యువరాజ విభునకు, సేమమె సైంధవుని నేమిసేసె నరుఁడు నీ, వేమిటి. కిట్లీ రథిక, స్తోమముతో విఱిగి తెందుఁ, జొచ్చెద వింకన్.

క. అదుకులు దిన్నట్లగునే, కడుపునఁ గుట్టెత్తినపుడు గడుఁ బఱచితి వాఁ, డోడ లెఱుఁగక పాండుసుతుల, నుడిగి మడుఁగ వలసె నిప్పుడొక సాత్యకిచేన్. ద్రోణ. 4-88, 89

ఉడిచికొను దే. అ. క్రి.

ఉపసంహరించుకొను, మరలించు.

క. ధరణీ దిశా ప్రసారిత, గురుకర నికరంబు లుడిచికొని దీర్ఘనిరం, తరగతి ఖిన్నుఁడ పోలెను, వారిదఖ్యుఁడు విశ్రమించె నస్తాద్రి దరిన్. ఆది. 6—174

ఉడిపికొను దే. అ. క్రి.

మాన్చుకొను, పోఁగొట్టుకొను.

వ. అని వితర్కించుచుం గిరీటి యురియాడు చిత్తంబు నుత్తలం బుడిపి కొని నిశ్చయించి. విరా. 1-161; అశ్ర. 1-99; భీష్మ. 2-162

ఉడివించు దే. స. క్రి.

1. మానిపించు, ఆఁపు.

ఉ. ...మహోర్వీనుత సర్పయాగ ముడివింపుము కావుమ సర్పసంహతిన్. ఆది. 2-230

2. అణఁచు.

ఉ. వింతయె కాముశక్తి యుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్. ఆది. 7-58

ఉడివోక దే. వి.

విరమించుట, ఆఁగుట.

ఉ మండుచు వచ్చు దానిఁ బది మార్గణముల్ గొని వేగ మొప్ప నాఖండల నందనుండు గడిఖండలు సేసినఁ జూచి యప్పు డ్రౌతం బుడి

వోక లేక సమరంబున ఖడ్గము ఖేటకంబు ను,ద్దండత(గొంచు(
దేరు డిగి తా(గవిసెన్ రయ ముల్లసిల్ల(గన్. విరా. 5-151

ఉడివోవు దే. స. క్రి.

విరమించు, ఆపు
చూ. ఉడివోక. విరా. 5-151

ఉడుకాఱు దే. అ. క్రి.

మనస్తాపము తొల(గు, విచారముడుగు, మంట చల్లారు.

సీ ఈ వెంౘ్రుకలువట్టి యీడ్చిన యాచేయి దొలుతగా(బోరిలో
దుస్ససేను, తను వింతలింతలు తునియలై చెదరి రూ,పఱియున్న(
గని యుడు కాఱు(గాక, యలుపాల(బొనపడు చిచ్చే యిది.
ఉద్యో. 3-117

ఉడుకు దే. అ. క్రి.

పరితపించు, (భయదుఃఖాదులచే) తాపమునొందు.

సీ. విప్రులు పట్టరా వెఱనొచ్చి యొదిగెదు, గవయంబు చాడ్పున(
గర్ణభీతి, నుల్లల నుడుకుచు నుండుదు. కర్ణ. 3-33

తే. చూచు వారల యుల్ల ముడుక. స్త్రీ. 2-14

తే. మది(జింత నొనిపి యుడుకు లొక పెట్టి.
శాంతి. 1-282; శాంతి. 4-34

వి.

1. అంతస్తాపము, పరితాపము.

ఆ. ఒడి వచ్చినా(డ నుద్ధతి నాకేల, యుడుకుమాని నీవ యుర్వియేలు
గుఱ్ఱములు నేను(గులు లేని బయలు నీ,తలనె కట్టికొనుము ధర్మ
తనయ. శల్య. 2-72

శ్లో. హతబాంధవ భూయిష్ఠా హతాశ్వాహత కుంజరా, ఏషా తే పృథివీ
రాజన్ భుంక్ష్వైనామ్ విగతజ్వరః. సం. భా. శల్య. 32-52

తే. నేల(బొరలు,చున్న వారేమి సెప్పుదు నుడుకు పేర్మి.
స్త్రీ. 2-60; ఉద్యో. 3-117

2. బాధ, పీడ.

క. కడు(గ్రొవ్వి వా(డు లోకము, నుడుకుల(బెట్టంగ విసివి యుగ్ర

తపమునం, గొడుకుఁ బడసి. అను. 4-407

విశ.

వేఁడియైనది, ఉష్ణము.

తే. ఉడుకుఁ గన్నీరఁ దడియంగ నొలుగుచును విచేష్టయై. స్త్రీ. 2-45

ఉడుకువ వి. (√ఉడుగు)

విశ్రాంతి, విరామము, ఊఱట, తెఱపి.

చ. ఉడుకువ లేని కయ్యమున కోర్వఁగ వచ్చునె నాకు ఉప్పువుట్టెడు నొకమాటు వాగ్రహము డింపవు. విరా. 5—146

సీ. వావిరిఁ బొదివెడు వగల సందడిఁబడి, యురియుచు నునికికి నుడుకవయును. విరా. 2-815

ఉడుగఁబడియుండు దే. అ. క్రి.

ఒదిగిపడియుండు.

క. దేవతలకైన నొక్కొక, చో వలయునకాదె శత్రుసూదన విధి కాలావాప్తికి మును దమ సద్భావంబు లడంచి యుడుగఁబడి యుండంగన్. విరా. 1-58

ఉడుగు దే. స. క్రి.

1. మాను, విడుచు, త్యజించు.

క. పెక్కంద్ర నొక్క పోరను, నుక్కఱ ఖండింతుఁ జంపు టుడుగుదు రాజుం, దక్కటి చూపఱు లెంతయు, వెక్కసపడఁ జిత్రగతుల విహరింతు దగన్. విరా. 1-82

తే. నా బుద్ధి వినవయ్య తమక ముడిగి. విరా. 2-78

క. జనులకు నొడఁబాటగు విధమున నడచుచు లోకనింద్యముల నుడుగుచు మీఁదని యొక కలిమి కులుకక, మనుజులతోఁ బొంది పొసఁగి మను టొప్పు నృపా. ఉద్యో. 2-82

తే. నియత తపమును నింద్రియ నిగ్రహంబు, భూరివిద్యయు శాంతికిఁ గారణములు, వాని యన్నింటికంటె మేలైన శాంతి, కారణము లోభ ముడుగుట, కౌరవేంద్ర.

ఉద్యో. 2-84; శాంతి. 5-208, 561; ఆది. 2-130

అ. క్రి.

1. విరమించు, ఆఁగు.

క. కదియుచుఁ గాయుచుఁ బట్టుచు, నుదలుచుచుం బడుచు లేచు
చుడుగుచు వడిగొం, చొదవెఁడు కినుకం గడుబెట్టిదముగఁ బెనఁగిరి
చలంబు డింపక కడిమిన్. విరా. 2-348

క. ఉడుగుడఁగు మోహనాస్త్రము, విడువకు మను నెలుఁగుతోడ
వేగంబున సవ్యోడ కేఁగుదెంచి నారదుఁ, డెడపడు టించుకయు
లేక యిట్లను నాతోన్. ఉద్యో. 4-349

2. తప్పు, తొలఁగు.

ఉ. చూచుచుఁ జేరి వ్రేల్మిడుచుచుం దలయూఁచి విలక్షచిత్తయై,
యాచపలాక్షి ముక్కుపయి నంగుళముం గదియించి దీనికై,
గీచక యింత సేసితి సుఖిత్వము బొందుదుఁగాక యింక నవ్వేచిన
నిట్లుగా కుడుగునే యనుచున్ వెఱ నందుచుండఁగన్.
విరా. 2-356

ఉ. పైఁబడి పోయెఁగాక ధృతరాష్ట్రుఁడు గన్నది యేమి యాసభం
దా వలదన్నఁ గీ డుడుగదా. కర్ణ. 3-224

3. బింకము వదలు.

చ. ఎడపక యర్ఘ్య మచ్యుతున కిచ్చితి మిచ్చిన దీనికిం దొడంబడమని
దుర్జనత్వమునఁ బల్కెడు వీరుల మస్తకంబుపై, నిడియెదనంచుఁ
దాఁ జరణ మెత్తె సభన్ సహదేవుఁ డట్టిచో, నుడిగి సభాసదుల్
పలుకకుండిరి తద్దయు భీతచిత్తులై. సభా. 2-30

విశ.

మాను, విడుచు, త్యజించు.

తే. చేయుటెంతయు మేలైనఁ జేసి పిదప, వగచినట్టి దానము దనుఁ
బొగడికొన్న, దానవిధి నిష్ఫలంబులు గాన రెండు, నుడుగుదాత
మహాఫల మొందఁగాంచు. అను. 5-189

ఉడుచు స. క్రి.

ఉడిగించు, పోఁగొట్టు, తొలగించు.

ఆ క్రూరకర్ములయ్యు గోబ్రాహ్మణుల కగు, బాధ లుడుచు జనులఁ బాపచయము, వెట్టి యెడలఁ బొంద వింద్రనందన నీకు, సమయ భంగభీతిఁ జనఁగనేల. ఆది. 8-121

2. ఆఁపు, నివారించు.

వ. ...వారాశియుంబోలె బోరన మ్రోయుచున్న వాదిత్ర శబ్దంబు లుడిగి. ఆది. 6-15

ఉడుపతి సం. వి. ఇ. పుం.

చంద్రుఁడు, నక్షత్రములకు రాజు.

సీ. జిహ్వా, యధ్యాత్మకము రస మారయంగ -తే- దాని యధిభూత ముడుపతి దదధిదైవతంబు. ఆశ్వ. 2-148

ఉడుపము సం. వి. అ. పుం. న.

నీటినుండి రక్షించునది, తెప్ప.

వ. ...ద్రుహ్యువంశంబునవా రుడుపప్లవ సంతార్యంబైన దేశంబు నకు రాజులుగా. ఆది. 3-195

ఉడుపు దే. స. క్రి.

ఉడిగించు.

1. పోఁగొట్టు.

వ. ...అనులేపనంబున నస్రగంధం బుడిపికొని. విరా. 3-2

క. కామక్రోధాద్యములగు, నీమానస వికృతు లుడిపి. శాంతి. 4-30

క. విను తెవు లుడుపఁగ భేషజమునకుం దలకొనిన చందమున.

శాంతి. 4-386

2. ఆఁపు, నిరోధించు, అడ్డగించు.

తే. ఇట్లు శత్రుంతపునిఁ ద్రుంచి యివ్విధమున, నొక్కఁడొక్కఁడ తల పడు టుడుపఁ దలఁచి, వివిధ బాణపరంపర వెల్లిగొలిపె, భయ రసము వట్టుపెట్టునఁ బగలువాలు. విరా. 5-78

సీ. నరుఁ దేచి వాయుబాణమ్మున నమ్మొనఁ, దూలింపఁ గుంభజు శైల శరము -ఆ- వచ్చి యుడుప నలిగి. భీష్మ. 3-218; కర్ణ. 2-49

వ. వాఁడు పాండవ బలంబులకెదురుగా నరదంబు సముచితరయంబున నడప నమ్మద్రపతి సముద్ర సముద్రేకంబు చందంబైన యా సైన్యంబు సరభసత్వంబు చెలియలి కట్టయుం బోలి యుడుపుట యచ్చెరువై యుండె. శల్య. 1-135

3. అణఁగించు.

ఉ. ...వీటికిం, బోవవు శత్రునే పుడిపి పోయెడు వాడవుగావు నీవు సైన్యావలియైనఁ జెడ్పడక యాతలకెద్యుట లేదునేనియున్. విరా. 4-192

క. నిన్నయఅసచ్చి పోయితి,వున్న యఅయు నేఁడు దీర్చి యుడిపెద నీ గర్వోన్నతి యింకెట వోయెదు. ఉద్యో 4-341

4. చల్లార్చు.

వ. పెటిగివచ్చు కార్చిచ్చు నుడుపను బాషాణవర్షంబు వారింపను. ఉద్యో. 2-262

తే. త్రినయనుఁడు వచ్చి యాతనిఁ దేర్చి నాతఁ, డాతెఅంగెటిఁగించి యయ్యగ్ని నుడిపె, నపుడు పుట్టెఁ దదీయేంద్రియ వ్రజమున, నొక్కయంగన రక్తాక్షి యుజ్జ్వలాంగి. శాంతి. 5-204

5. మాన్చు, తీర్చు.

వ. ఇట్లయ్యిరువురు నొండొరులం బట్టుకొని యేడ్చి రచ్యుతుం డుడుప నుడిగి తత్కాలోపగత సముచిత పరిజనానీత జలంబుల ముఖ ప్రక్షాళనంబు సేసికొనిరి. కర్ణ 3—109

ఉడువు సం. వి. ఉ. స్త్రీ. న.

నక్షత్రము

వ. అకాలసంధ్య నావహించినం దదుచిత వ్యాపార పారంగతంబులై పొడసూపిన యుడుగణంబులుం బోలె. విరా. 5-60

ఉడ్కువ దే. వి.

ఉడుకువ.

చ. వారొక యుడ్కువ లేని త్రిమ్మటన్. విరా. 3—95
(పాఠాంతరము)

ఉతథ్యుఁడు సం. వి. అ. పుం.

అంగిరసుని కొడుకు, బృహస్పతి యన్న.

సీ. మఱి యంగిరసుఁడను మానసపుత్రున, కయ్యుతథ్యుండు బృహ
స్పతియును, సంవర్తుఁడును గుణాశ్రయ యోగసిద్ధి య న్నూఁ
తురు బుట్టిరి. ఆది. 8-66; శాంతి. 2-400

ఉత్కంఠ సం. వి. ఆ. స్త్రీ.

ఇష్టప్రాప్తికై పడయు వేగిరపాటు, విరహము వలనఁ గలిగిన విచారము.

క. కైసేసి మదవికారో,ల్లాసంబున మేనువొంగ లఘుగతి నుత్కం
ఠాసవపాన విధాన,వ్యాసంగతరంగి తాంతరంగుం డగుచున్.
విరా. 2-329

ఉత్కంపము సం. విణ. (అ. ఆ. అ.)

ఎక్కువ వడఁకునది.

మ. (హరి) ధరణీ చక్రము గ్రక్కునం గదల దిగ్దంతావళ శ్రేణి కం,
ధరముల్ మ్రొగ్గఁబడన్ దిశావలయ ముత్కంపంబుగా నీ బలం,
బురలం జాఁగ భీష్మపైఁ గవిసె. భీష్మ. 3-262

వి. అ. పుం.

వడఁకు.

మ. ...కౌరవులు గోవర్గంబుఁ గొంపోవఁగాఁ, గని యేఁ గ్రమ్మఱి
రిత్తవోదునె భయోత్కంపంబు నీ కేటికిన్. విరా. 4-68

మ. ...దిశావలయ ముత్కంపంబు నొందెన్.
సౌప్తి. 2-122; అర. 7-254

ఉత్కచము సం. వి. అ. న.

ఒక పుణ్యతీర్థము.

వ. గంధర్వుండు పెద్దయుం బ్రొద్దు విచారించి యిచ్చోటికిం గుఱంగట
నుత్కచంబను తీర్థంబునం దపంబు సేయుచున్నవాని ధౌమ్యుం
డను బ్రాహ్మణునిఁ బురోహితునింగాఁ బ్రార్థింపుఁడు.
ఆది. 7-156

ఉత్కటము సం. విణ. (అ. ఆ. అ.)

అధికమైనది, మిక్కుటము, అతిశయము.

ఉ. కీచక ముఖ్యుఁ డప్డు...నుత్కట సంభ్రమంబు హర్షంబుఁ బెనం
గొనంగ. విరా. 2-118; విరా. 2—226

వ. అని తన మనంబునం గదిరిన యనుజ వియోగతాపం బుత్కటం
బగుటయు వెండియు నిట్లనియె. విరా. 3-59; భీష్మ. 3-346

ఉత్కరము సం. వి. అ. పుం.

సమూహము, గుంపు.

సీ. భేరీధ్వనుల నింగి బీఁటలు వోకుండఁ, గరికర శీకరోత్కరము
దడుపు. భీష్మ. 1-119; విరా. 3-154

ఉత్కర్షణము సం. వి. అ. న.

పైకి లాగుట, పైకి ఎగఁబట్టుట.

వ. .. ఆ సభ విభవంబు సూచువేడుక నందుఁ గ్రుమ్మరువాఁడ హరి
నీలబద్ధ స్నిగ్ధమణి స్థలంబునందు జలబుద్ధిం జేసి పరిధానోత్కర్ష
ణంబుసేసి విమల శిలాతల బుద్ధి నుదక పరిపూర్ణంబయిన వాపి
సొచ్చి కట్టిన పుట్టంబు దడియం ద్రెళ్లిన నన్నుం జూచి వృకోద
రుండు నగియె. సభా. 2-140

ఉత్కర్షత్వము సం. వి. అ. న.

శ్రేష్ఠత్వము.

వ, అనిన విని జనకుండు వర్ణంబుల యుత్కర్షత్వాపకర్షత్వంబులకు
మూలం బెయ్యది. శాంతి. 5—508

ఉత్కర్షము సం. వి. అ. పుం.

1. అతిశయము, గొప్పతనము.

క. అని హర్షోత్కర్షంబున, మన మలరఁగఁ బల్కి. విరా. 1-227

వ. అట్టి మహామూర్తిం గనుంగొని ధనంజయుండు విస్మయరోమ
హర్షణ ప్రహర్షోత్కర్షంబుతో ప్రణామంబులు సేసి. భీష్మ. 1-210

2. ప్రాశస్త్యము, శ్రేష్ఠత్వము.

క. హర్షంబును మానంబు న, మర్షము నపరాధమును సమదభావము

సుత్కర్షాపకర్ష చింతలు, నార్షసమాచారమున నిరస్త గుణం
బుల్, శాంతి. 5-24

వ. అని పలికి స్వప్నంబున ఫాలలోచను వలనం బరమోత్కర్షంబు
వడసిన తెఱం గేర్పడం జెప్పిన. ద్రోణ. 8-19

సీ. దుర్యోధనాది సుతులకును దక్కను, గలుగు బంధులకు సుత్కర్ష
మెసఁగ. ఆశ్ర. 1-109

ఉత్కర్షించు సం. అ. క్రి.

అధికమగు.

క. తపమునల్లను కల్మషముల, నపగతములఁ జేయు విద్యకాస్పదమగు
నా, తపసి మహిత దానఁబున, నుపచితమగు విద్య దపము నుత్క
ర్షించున్.

క. కానఁ దపంబును విద్యయు, దానౌదాత్త్య ప్రవర్తితంబులు,
అను. 4-351, 352

ఉత్కలితము సం. విణ. (అ. ఆ. అ.)

కలిగింపఁబడినది.

చ. ఉరుతర దావపావక శిఖోత్కలితశ్వసనంబులున్. ఆది. 8-230

ఉత్కీర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

పైకిఁ జిమ్మఁబడినది.

స్రగ్ధర:- వదనోత్కీర్ణ కీలాల ధారాప్లవంక ప్రాగ్భాగమగ్నాపతన
విఘటిత ప్రాణుఁడై. ఆది. 7-91

ఉత్కృష్ట సం. విణ. (అ. ఆ. అ.)

శ్రేష్ఠురాలు.

వ. రూపలావణ్య గుణంబులఁ బ్రమదా జనంబుల యందెల్ల నుత్కృష్ట
యగుటంజేసి ప్రమద్వర యన నొప్పుచున్న కన్యక. ఆది. 1-145

ఉత్కృష్టత్వము సం. వి. అ. న.

గొప్పతనము, శ్రేష్ఠత్వము.

శా. ధృష్టద్యుమ్నునిఁ జూచుచున్ రణ సముద్రేకంబు బాహాబలా,

వష్టంభంబును శౌర్యనిర్వహణ గర్వస్ఫూర్తియుం దొంటి యు,
త్కృష్టత్వంబును దక్కి స్రుక్కి వగ బుద్ధిం బీఁకు వీఁకాదఁగాఁ,
జేష్టాహీనతఁ బొంది యగ్గురుఁడు సంతప్తాంగుఁడై యున్నెడన్.
ద్రోణ. 5-320

ఉత్కృష్టము సం. విణ. (అ. ఆ. అ.)

1. శ్రేష్ఠము, పశస్తము.

ఆ. ఉత్తమాసనములు నుత్కృష్ట వాహనంబులును గరుణఁ దమకు
భూమిపాలుఁ, డీక తార యెక్కు టెంతటి మన్నన, గలుగువారి
కైనఁ గార్యమగునె. విరా. 1-132

సీ. ధనము లుత్కృష్టంబులను ధనంజయు మాట పాటిగాఁగొనుము.
శాంతి. 1-144

క. పరుషత్వములే కంతఃకరణంబున శుద్ధి సాలఁ గలిగి ప్రియము
పొం, పొరివోవఁజేఁత దానము, పరమోత్కృష్టంబు పద్మపత్త్రి
నిభాక్షీ. అను. 5-212; భీష్మ. 1-117

2. మిక్కుటమైనది, అధికము.

క. ఒక తల సమస్తజగములు, నొకఁడ జనార్దనుఁడు నిలిచి యొక
తల యైనన్, సకలము నసార మాతం డొకరుని సారంబ చాల
నుత్కృష్టమగున్. ఉద్యో. 2-315

ఉత్కృష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

శ్రేష్ఠమైనవాఁడు, ప్రశస్తి పొందినవాఁడు, గొప్పవాఁడు.

తే. ధృష్టకేతుండు గౌరవోత్కృష్టుఁడైన బాహ్లికుని మాఱుకొని.
భీష్మ. 1-257

వ. తపోధృతి శమంబుల నుత్కృష్టుండగు ద్విజశ్రేష్ఠుండు దీనివలనం
బుట్టు నిది నీ వుపయోగింపుము. శాంతి 2-69

వ. మనుష్యులయందు జాతిధర్మప్రధారకు లెక్కుడు జాతిధర్మప్ర
ధారకులయందు విప్రు లుత్తములు విప్రులయందు వేదజ్ఞు లుదా
త్తులు వేదజ్ఞులయందు ప్రవచనశీలు రుత్కృష్టులు ప్రవచన శీలు
దరయం దాత్మజ్ఞు లధికులు. శాంతి. 5-99; ద్రోణ. 5-22

ఉత్కోచము సం. వి. అ. న.

ఒక పుణ్యతీర్థము. (పాఠాం) చూ. ఉత్కచము. ఆది. 7-156

ఉత్కోపము సం. వి. అ. పుం.

మిక్కిలి కోపము.

ఉ. చాపముఁ గేతువుం దునిమి సారథి నశ్వములన్ వధింప నుత్కోప వికారుఁడై యసుర క్రూరకృపాణము గొన్న. ద్రోణ. 5-166

ఉత్క్రమణము సం. వి. అ. న.

1. మీఁదికిఁగాని వెలికిఁగాని పోవుట.

సీ. నరనాథ యుత్క్రమణ ప్రదేశంబులు పాద జంఘా జాను పాయు గుహ్యము లు. శాంతి. 6-124

2. ప్రాణము పోవుట.

సీ. చేకురు నః వర్గ ముత్క్రమణ కాలంబున గంగఁ దలంచిరేని. అను. 2-113

ఉత్క్రమము సం. వి. అ. పుం.

ఉత్క్రమణము, వెలుపలికిఁబోవుట, మీఁదికిఁబోవుట.

తే. హృన్మయ పవన క్రమోత్క్రమముల నొందు నద్దైవతంబుల యోగి వరుఁడు. శాంతి. 6-124

ఉత్తంసము సం. వి. అ. పుం.

1. సిగబంతి, తలమానికము, శిరోభూషణము.

ఉ. ...నేను దుర్మాంసము గోయు వైద్యుని క్రమంబున నాతనిఁ ద్రుంచి యన్వయోత్తంసముఁ జేయనే జనకుఁ దద్విధ మొప్పదె మీరుఁ జేసినన్. ఉద్యో. 3-379

2. శ్రేష్ఠవాచకము.

కురుకులోత్తంసమవై. శాంతి. 1-121

ఉత్తంసీకరణము సం. వి. అ. న.

అలంకారముగాఁ జేయఁబడినది.

క. అంసప్రదేశ లలితో, త్తంసీకరణోపలాల్య ధరణీవలయా.

శాంతి. 3-426

ఉత్తమత సం. వి. ఆ. (స్త్రీ).

ఉత్తమత్వము, శ్రేష్ఠత్వము.

క. పురుషుఁడన వేఱొకండే, పురుషోత్తముఁడైన యేన పురుషోత్త

మతా,స్ఫురణకుఁ బురుషత్వంబను, మెరమెర గల దదియకాదె

మెయికొనుఁ గ్రియకున్.

భీష్మ. 1-199

ఉత్తమత్వము సం. వి. అ. న.

శ్రేష్ఠత్వము.

వ. తన చూపునం గపిలలయిన గోవులకుం దక్కిన వర్ణ బుల గోవుల

కంటె నుత్తమత్వంబు గలుగ వరంబిచ్చి విరించిని వీడ్కొలిపె.

అను. 2—25

ఉత్తమము సం. విశే. (అ. ఆ. అ.)

1. శ్రేష్ఠమైనది,

క. ఉత్తమ కన్యాజనులకు, నృత్తము గఱపంగ నాకు నేర్పు గలదు.

విరా. 1—88

వ. ధర్మార్థ కామంబులయం దుత్తమమధ్యమాధమత్వ నిరూపణంబు

సేయుఁడు చూతమని పల్కిన నవ్విభునకు విదురుం డిట్లనియె.

శాంతి. 3-452; ఉద్యో. 4-427

2. మిక్కిలి అనుకూలమైనది.

ఉ. ఉత్తర లోనుగాఁగల పయోజముఖుల్ పగతెల్లఁ బ్రీతితో, నృ

త్తముఁజేసి పోవ మహనీయ రహస్యవిధిన్ నిశిధినీ,వృత్తము

గోరు వారలకు వేడ్కకుఁ బట్టగుచుండు నాగృహం, బుత్తమ

మిత్తెఱంగునకు నొంటిమెయిం దగ నీవు వచ్చినన్. విరా 2-265

ఉత్తమాంగకము సం. వి. అ. న. (ఉత్తమాంగము)

శిరస్సు, తల.

చ. ఘనతర కంధరుండు దృఢకాయుఁడు దీప్తముఖుండు రక్తలో,చ

నుఁడు మహోత్తమాంగకుఁడు...సువర్ణుఁడు పుట్టె భూవరా.

అను. 1—77

ఉత్తమాంగము సం. వి. అ. న.

శిరస్సు, తల

వ. ఇవ్విధంబున ద్రుపదపుత్రి దురవస్థం బొందుచు...దినకరుం గనుం గొని వినయ వినమితోత్తమాంగయై నిజాంతర్గతంబున.

విరా. 2—107

ఉ. నీ,ముండు దదుత్తమాంగము సముద్ధతిఁ దన్నిన. సౌప్తి. 1-209

ఉత్తముఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. శ్రేష్ఠుఁడు.

వ. ...భూసురోత్తములు దమ్ముం బరివేష్టించియుండ. విరా. 1-46

2. యోగ్యుఁడు.

క. ఆరోగ్యము గల యుత్తముఁ, బౌరోహిత్యంబు నడపఁబనుచునది.

శాంతి. 2-311

ఉత్తమౌజుఁడు సం. వి. స్. పుం.

యుధామన్యుని సోదరుఁడు, ద్రుపదుని కొడుకు, ఇతడు మహారథులలోఁ జేరినవాఁడు. చూ. ఉద్యో. 4-265; ద్రోణ. 4-168, 169, 170, 171. నిద్రించునితని నశ్వత్థామ హత్య చేసెను. సౌప్తి. 1-168, 169

ఉత్తర సం. వి. ఆ. స్త్రీ.

1. విరాటరాజు కూఁతురు, అభిమన్యుని భార్య. విరా. 1-245

విరాటుఁడీమెను ఆటగఱుపుటకై బృహన్నల కప్పగించెను.

విరా. 1-243 మొ. 252

ద్రౌపది కోరికపై నుత్తర తన యన్నయగు నుత్తరుఁడు గోగ్రహణ సమయమున కురుసేనలపైకి యుద్ధము సేయఁబోవునపుడు బృహన్నలను సారథిగాఁ జేసికొనుమని యతనికిఁ జెప్పి యొప్పించి బృహన్నలను బిలిచి తెచ్చి యుత్తర సారథ్యంబున కంగీకరింపఁజేసెను.

విరా. 4-2 మొ 32 వ.

కురుసేన మీఁదికి నుత్తర సారథిగాఁ బోవుచున్న బృహన్నలను జూచి యీమె కురువీరులను గెలిచి వారి వస్త్రములలో జిత్రవర్ణ భాసురము

లును లోచనోత్సవకరము లగువానిని బొమ్మపొత్తికలుగాఁ దెమ్మని కోరెను విరా. 4-47 అర్జునుఁడట్లే తెచ్చి యిచ్చెను విరా. 5-804. విరాటుడు ఉత్తరను అభిమన్యున కిచ్చి వివాహము చేసెను

విరా. 5-889 మొ.

ఈమె భర్త యభిమన్యుని ద్రోణుని మూఁడవనాఁటి యుద్ధమున కర్ణుఁడు మొదలగు యోధులు వంచనచే వధించిరి. ద్రోణ. 2-122

శోకపరితప్తయగు నీమెను కృష్ణుఁ డోదార్చెను. ద్రోణ. 2-339

ఆ సమయమున కీమె గర్భిణిగా నుండెను, అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మశిరోనామకం బగు నస్త్రముచే నీమె గర్భము దగ్ధము గాకుండ, శ్రీకృష్ణుఁడు గాపాడెను. ఈమెకు పరీక్షితుఁడు అను కుమారుఁడు జన్మించెను సౌప్తి. 2-80 మొ.

2. ఉత్తరాషాఢా నక్షత్రము.

సీ ఉత్తరాఖ్యమైన యాషాఢమాక్షికార్ద్రాగ్నులంబు అను 2-379

ఉత్తరంగము సం. విశ. (అ. ఆ. అ.)

లేచినట్టి తరంగములు గలది, ఉప్పొంగినది.

వ దేవా జనమేజయుండు వైశంపాయనుతోఁద మత్పూర్వ పితామహులగు పాండవులును ధార్తరాష్ట్రులును స్వర్గం బారోహించి యెట్టెట్టి నెలవుల నిలిచి రెట్లు వర్తించిరి చెప్పవే తదాకర్ణనకౌతుకంబు మదీయ చిత్తంబున నుత్తరంగంబగుచున్నయది. స్వర్గ. 2

(ఉత్తలము అని పాఠాం)

ఉత్తరకుమారుఁడు సం. వి. అ. పుం.

విరాటరాజు కుమారుఁడు. చూ ఉత్తరుఁడు,

వ. అయ్యుత్తరకుమారునకు రథంబు గడప నియ్యకొని. విరా 4-29

ఉత్తరకురుభూమి; ఉత్తరకురుభూములు సం. వి. ఇ. స్త్రీ.

జంబూనది ప్రవహించు ప్రదేశములు జంబూనది నీరము సోఁకిన చోట్లెల్లను సువర్ణ బగునఁట. అందుచే ఈ యుత్తర కురుభూములు సువర్ణమయము లని చెప్పవచ్చును. భీష్మ 1-19 స్వర్గతుల్యములైనవి

అను. 2-322

ఇవి మేరువునకు నుత్తరమున నున్న ప్రదేశములగుటచే ఉత్తర కురు భూములని పేర్వడిసినవి. భూమిపై సంచరించువారి కెవ్వరికి ఇవి అగో చరములఁట. ఎవ్వరును ఆచ్చట సాధించి కైకొన్నది లేదఁట ఇందు 'హారివాసము' అను పుర మొక ముఖ్యనగరము. అర్జునుఁ డీ నగరముపై విడిసెను అచ్చట వారు అర్జునుని జూచి భయపడి రాజసూయమునకు రత్నాభరణములు ధనములు నిచ్చిరి. సభా. 1-236

క. ఉత్తర కురుభూమియు లోకోత్తరమగు నట్టి నాక మొకొ.
చూ. అనుబంధము తుది సంపుటము. అను. 2-322

ఉత్తరగతి సం. వి. ఇ. స్త్రీ.

ఊర్ధ్వలోకము.

చ. పరమ పవిత్రముల్ యజనభాజనముల్ దము విన్నఁ జూచినన్,
దురితచయంబులం దొలఁగఁ ద్రోవఁగఁ జాలుఁ బ్రదానకర్తకు,
త్తరగతి లాభవైభవము తంగెటి జున్నుగఁ జేయు గోవు లెవ్వరు
దగ వీని గొల్తు రనివారణఁజొత్తురు వారు నాకమున్. అను. 3-46

ఉత్తరణము సం. వి. అ. న.

దాఁటుట, అవ్వలిగట్టు చేరుట.

క. గిరివన దుర్గములందును, సరిదుత్తరణంబునపుడు శ్రాద్ధపథి సమా
చరణ సమయమున వీరిం, బరికీర్తించిన యతండు వడయుశుభం
బుల్. అను. 3-193

ఉత్తరపాంచాలము సం. వి. అ. పుం.

ఒకానొక దేశము.

వ ఉత్తర పాంచాల శూరసేన....మత్స్య దేశంబుల రాజులెల్లను
దద్భయంబునఁ దమతమ దేశంబుల విడిచియున్నవారలు
సభా. 1-112

ఉత్తరఫల్గుని సం. వి. ఈ. స్త్రీ.

అశ్విని మొదలగు వానిలోఁ బన్నెండవ నక్షత్రము.

సీ. ...చెలఁకుఁ దేనియ నుపాసితమైన —తే- భక్త ముత్తర ఫల్గుని.
అను. 2-378

తే. ఫల్గునాహ్వయ ముత్తరఫల్గునీ వి,శిష్ట కాల సంజనతఁ జేసి కలిగె.
విరా. 4-146

ఉత్తరమించు క్రి. మి.

ఉత్తరదిక్కు అధిగమించు, (ఉత్తరమించి = ఉత్తర దిక్కునుబట్టి)

మధ్యాక్కర :- ఏనేఁడు లగుదెంచె నర్జునుం డేగి యింత కేతెంచుఁ, బూని దివ్యాస్త్రములఁ వడసి యమ్మహా భుజు భూరిసత్త్వ,నానత రిపువర్గుఁ జూడఁ గాంతు మిందంచు బ్రాహ్మణుల,తోనేఁగె నుత్తర మించి ధర్మనిత్యుఁడు ధర్మజుండు. అర. 4—3

ఇది సం.ము పాఠము. వావిళ్ల ఆనంద అకాడమీల ప్రతుల పాఠము ఉత్తరము మించి- ఉత్తరము మించి యన్న ఛందోభంగమగును. ఈ మధ్యాక్కర 7 ఇంద్ర + 1 సూర్య + 7 ఇంద్ర + 1 సూర్యగణము లొక్కొక్క చరణమునకు గల్గియున్నది. కాన సం.ము పాఠమే సరియైనది. 'ఉత్తరా' అని ఆకారాంత స్త్రీలింగ శబ్దము 'ఉత్తరదిక్కు' అను నర్థములోఁ గలదు. "ఉత్తరాదిగుదీచీ స్యాత్"- అని అమరము.

ఉత్తరము సం. విణ. (అ. ఆ. అ.)

1 శ్రేష్ఠము, శ్రేష్ఠమైనది.

క. ఉత్తర కురుభూమియొ లో,కోత్తరమగు నట్టి నాకమొ.
అను. 2-822

క. ఇవి గమ్య భూము లుత్తమధిషణా. శాంతి. 5-348

2. తర్వాతిది, అనంతరమైనది.

తే. ఖండనంబునఁ దనయుం ము గం డడంగి,శోక విని తీవ్రఖేదంబుఁ బొంది యంబి,కా తనూభవుఁ డప్పు డా సూతపుత్రు, నడిగె నుత్తర వర్తన మాదరమున. భీష్మ. 3-3

3. ప్రధానము, ముఖ్యము.

క. ...బ్రహ్మ వచ్చి శివుఁ గని వినయో,త్తరముగ మ్రొక్కుచు.
శాంతి. 5—440

వ. ఇట్లు బ్రహ్మోత్తరంబుగాఁ బ్రజావృద్ధియు సస్యసమృద్ధియు నగుచుండ. ఆది. 5-5; అర. 2—7

4. మీఁదిది, పైది.

క. త్యాగ మొకనేఁవు శమసం, యోగం బుత్తరము దాని కూర్ధ్వము
సంతోషాగమము. శాంతి. 5-348

వి. అ. స్త్రీ.

5. ఉత్తరపు దిక్కు.

వ. దశార్ణ దేశంబున కుత్తరంబునఁ బాంచాల జనపదయామ్య దిగ్భా
గంబున సాళ్వశూరసేన విషయంబుల లోనం గాళింది దక్షిణ తీరం
బొరసికొని. విరా 1-141; కల్యా. 2-5

వి. అ. న.

6. సమాధానము, ప్రతివచనము.

వ. నేనును నా పోయిన కార్యంబు విన్నవించిన విజయుండు బలు
మొగంబుతో దానికి నుత్తరంబు పలుకం దొడంగిన వారించి వారి
జోదరుం డిట్లనియె. ఉద్యో. 2-123; ఉద్యో. 4-177

క. నీ తులువ పలుకులకు నీ, డై తోఁచిన యుత్తరంబు నదియో
దురాత్మా. కర్ణ. 2-329; శాంతి. 4-342; శాంతి. 5-540

7. లీనరూపమగు బుద్ధిచే సంప్రాప్యమగు తత్త్వము.

సీ. అవ్యక్తమనఁగ బ్రహ్మంబు నా నుత్తరమనఁగ శివంబన వినుతికెక్కి
-తే- అనామయ మన నొప్పి లీనరూప, బుద్ధిసంప్రాప్యమగు తత్త్వ
మునకు వేదమానిత బ్రాహ్మణులకు నమస్కరించు.
శాంతి. 5-845

8. పైభాగము, ఊర్ధ్వభాగము.

వ. సరస్వతీ సత్త్రంబున నవకృష్ణోత్తరాసంగుండవై నియమకృశీకృత
శరీరం బుతోఁ బండ్రెండు వర్షంబు లశేషవ్రతంబులు సలిపిన తపో
నిధానంబవు. అర. 1-127

వి. అ. పుం.

9. రాఁబోవునది, భవిష్యత్తు.

క. ఉత్తర కాలంబున లో, కోత్తరుఁడు వసిష్ఠ పౌత్రుఁ డుదితజ్ఞానో,

దాత్తుఁడు పరాశరుం డను, నుత్తమ సంయమికిఁ బుట్టి దుజ్జ్వల
తేజా. శాంతి. 6—526

ఉత్తరము ముట్టిన తూర్పు వి.

ఈశాన్య దిక్కు.

సీ. అనతిదూర,మై యుత్తరము ముట్టినట్టి తూర్పున నొక్క మడు
వున్న. శల్య. 2-5

ఉత్తరవేది సం. వి. ఇ. ఈ. స్త్రీ.

యజ్ఞమం దగ్నిస్థాపనార్థమై ఉత్తర దిక్కున వేసిన వేది. కురుక్షేత్రమందలి యొకానొక తీర్థము.

వ. అది ప్రజాపతి యుత్తరవేది యనియును సమస్త దేవతలు నందు
వరిష్ఠంబులగు సత్రంబు లాచరించి రనియును దానిఁ గురుం డను
రాజు దున్నుటంజేసి దానికిఁ గురుక్షేత్రం బను నామంబు గలిగె
ననియు నెఱింగించిన. శల్య. 2—215

ఉత్తరాషాఢ సం. వి. అ. స్త్రీ.

అశ్విని మొదలగు నక్షత్రములలో ఇర్వదాఱవది. ఇది రెండు నక్షత్రములు గలది.

సీ. పూర్వోత్తరాషాఢ పౌష్ఠాశ్విని భరణులందుఁ, -తే- గ్రొవ్వుగల
మేఁకనఁజుఁడు. అను. 2-379

ఉత్తరాయణము సం. వి. అ. న.

సూర్యుఁ డుత్తరపు వైపుగా నడచు ఆఱు నెలల కాలము. మకర సంక్రాంతి మొదలు కర్కాట సంక్రాంతి వఱకుఁ గల కాలము.

క. రవిఁ గొల్చి యుత్తరాయణ, మవునంతకు నంపపాన్పునం దిట్లు
మహోత్సవ లీల నిలుతు నాకి, దివసంబులఁ జేయవలయు దృఢ
రక్ష దగన్. భీష్మ. 3-423

ఉత్తరారణి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. స్త్రీ.

అరణి నుండి యగ్నిని బుట్టింపఁజేయు మఱొక యరటి.

(అరణి = త్రచ్చి నిప్పు పుట్టించెడు కొయ్య)

ఆ. అరణి బ్రాహ్మణుండు గురుఁ డత్తరారణి. అశ్వ. 2-97

4 మీఁదిది, పైది.

క. త్యాగ మొకనేఁవు శమసం,యోగం బుత్తరము దాని నూర్ధ్వము సంతోషాగమము. శాంతి. 5-343

వి. ఆ. (స్త్రీ).

5. ఉత్తరపు దిక్కు.

వ. దశార్ణ దేశంబున కుత్తరంబునఁ బాంచాల జనపదయామ్య దిగ్భాగంబున సాళ్వశూరసేన విషయంబుల లోనం గాళిందీ దక్షిణ తీరం బొరసికొని. విరా 1-141; శల్య. 2-5

వి. అ. న.

6. సమాధానము, ప్రతివచనము.

వ. నేనును నా పోయిన కార్యంబు విన్నవించిన విజయుండు బలు మొగంబుతో దానికి నుత్తరంబు పలుకం దొడంగిన వారించి వారి జోదరుం డిట్లనియె. ఉద్యో. 2-123; ఉద్యో. 4-177

క. నీ తులువ పలుకులకు నీ,కై తోఁచిన యుత్తరంబు నదియె దురాత్మా. కర్ణ. 2-329; శాంతి. 4-342; శాంతి. 5-540

7. లీనరూపమగు బుద్ధిచే సంప్రాప్యమగు తత్త్వము.

సీ. అవ్యక్తమనఁగ బ్రహ్మంబు నా నుత్తరమనఁగ శివంబన వినుతికెక్కి -తే- అనామయ మన నొప్పి లీనరూప, బుద్ధిసంప్రాప్యమగు తత్త్వ మునకు వేదమానిత బ్రాహ్మణులకు నమస్కరించు.

శాంతి. 5-345

8. పై భాగము, ఊర్ధ్వభాగము.

వ. సరస్వతీ సత్త్రంబున నవకృష్ణోత్తరాసంగుండవై నియమకృశీకృత శరీరం బుతోఁ బండ్రెండు వర్షంబు లశేషవ్రతంబులు సలిపిన తపో నిధానంబవు. అర. 1-127

వి. అ. పుం.

9. రాఁబోవునది, భవిష్యత్తు.

క. ఉత్తర కాలంబున లో,కోత్తరుఁడు వసిష్ఠ పౌత్రుఁ డుదితజ్ఞానో,

దాత్తుఁడు పరాశరుం డను, నుత్తమ సంయమికిఁ బుట్టి దుజ్జ్వల
తేజా. శాంతి. 6—525

ఉత్తరము ముట్టిన తూర్పు వి.

ఈశాన్య దిక్కు.

సీ. అనతిదూర,మై యుత్తరము ముట్టినట్టి తూర్పున నొక్క మడు
వున్న. శల్య. 2-5

ఉత్తరవేది సం. వి. ఇ. ఈ. (స్త్రీ).

యజ్ఞమం దగ్నిస్థాపనార్థమై ఉత్తర దిక్కున వేసిన వేది. కురుక్షేత్రమందలి యొకానొక తీర్థము.

వ. అది ప్రజాపతి యుత్తరవేది యనియును సమస్త దేవతలు నందు
వరిష్ఠంబులగు సత్రంబు లాచరించి రనియును దానిఁ గురుం డను
రాజు దున్నటంజేసి దానికిఁ గురుక్షేత్రం బను నామంబు గలిగె
ననియు నెఱింగించిన. శల్య. 2—215

ఉత్తరాషాఢ సం. వి. ఆ. (స్త్రీ).

అశ్విని మొదలగు నక్షత్రములలో ఇర్వదాఱవది. ఇది రెండు నక్షత్రములు గలది.

సీ. పూర్వోత్తరాషాఢ పౌష్టశ్వినీ భరణులందుఁ, -తే- గ్రొవ్వుగల
మేఁకనఁజుఁడు. అను. 2-379

ఉత్తరాయణము సం. వి. అ. న.

సూర్యుఁ డుత్తరపు వైపుగా నడచు ఆఱు నెలల కాలము. మకర సంక్రాంతి మొదలు కర్కాటక సంక్రాంతి వఱకుఁ గల కాలము.

క. రవిఁ గొల్చి యుత్తరాయణ, మువునంతకు నంపపాన్పునం దిట్లు
మహోత్సవ లీల నిలుతు నాకీ, దివసంబులఁ జేయవలయు దృఢ
రక్ష దగన్. భీష్మ. 8-428

ఉత్తరారణి సం. వి. ఇ. పుం. ఇ. ఈ. (స్త్రీ).

అరణి నుండి యగ్నిని బుట్టింపఁజేయు మఱొక యరటి.

(అరణి = త్రచ్చి నిప్పు పుట్టించెడు కొయ్య)

ఆ. అరణి బ్రాహ్మణుండు గురుఁ డుత్తరారణి. ఆశ్వ. 2-97

ఉత్తరాషాఢ సం. వి. ఆ. స్త్రీ.

అశ్విని మొదలగు ఇరువదేడు నక్షత్రములలో ఇరువదొకండవ నక్షత్రము.

సీ. ఉత్తరాఖ్యమైన యాషాఢ మాశ్రికార్థాశ్విన్యంబు. అను. 2-379

ఉత్తరాసంగము సం. వి. అ. పుం.

ఉత్తరీయము.

వ. సరస్వతీ సత్త్రంబున నవకృష్ణోత్తరాసంగుండవై నియమ కృశీకృత శరీరంబుతోఁ బండ్రెండేఁడు వర్షంబు లశేషవ్రతంబులు సలిపిన తపో నిధానంబవు. అర. 1-127

ఉత్తరించు సం. స. క్రి.

దాఁటు, కడపు.

వ. అకృతాత్ములకుం గడవరాని యట్టి లోభవాహిని సత్యతీర్థంబున నుత్తరించి. శాంతి. 5-184

తే. జీవుండు భవాబ్ధి యుత్తరింప లేఁడిది నిజము గరిష్ఠచరిత శాంతి. 5-585

సీ. కౌరవసైన్య సాగర ముత్తరింపంగఁ, గంటిమి. అశ్వ. 3-6; అర. 4-228

ఉత్తరీయము సం. వి. అ. న.

పై వస్త్రము (పురుషులు ధరించు పైబట్ట, స్త్రీలు ధరించు మేలి ముసుఁగు వస్త్రము లేక పైఁట)

తే. అనుమతి సేయుఁడు మీ దనుఁడు, వార లుత్తరీయంబులు వదన వినిహితములుగాఁ జేసికొని రోదనము రవంబు, లెసఁగఁ జేసిరి. ఆశ్ర. 1-96

వ. అన్నారీ రత్నంబును రయంబునం జేరి వ్రేటు గంటిం దొరంగు రుధిరంబుఁ దన యుత్తరీయంబున మెత్తనయొత్తి విరా. 5-260; అర. 6-155

ఉత్తరుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

శ్రేష్ఠుఁడు.

తే. ...అతఁడు కీర్తిధరుఁడు కరుణోత్తరుఁడు. విరా. 2-189

సీ. లోకంబులెల్లఁ గల్గుట నిల్చుటొదుగుట, తనయందయగు మహో
త్తరునిఁ గొలుతు. శాంతి. 2-20

వి.
విరాటుని కొడుకు, భూమింజయుఁడు, తల్లి సుదేష్ణ.

దీని నెఱింగింత ముత్తరునకు. విరా. 4-16; విరా. 5-288

ఈతఁడు బృహన్నలను సారథిగాఁ జేసికొని యుత్తర దిక్కునందలి గోవులను బట్టిన కౌరవుల మీఁదకు యుద్ధమునకుఁబోయి కౌరవసేనఁ జూచి వడవడ వడంకి పాఱిపోవుచుండ బృహన్నలయైన యర్జునుఁ డతనిని వెంబడించి రథముపై సారథికిగాఁబెట్టి తాను రథికుఁడై తమ ఆయుధ ములున్న జమ్మియొద్దకు వచ్చి యుత్తరుని చెట్టెక్కించి యాయుధముల కట్టు విప్పించి గాండీవము నందిపుచ్చుకొనెను. ఉత్తర సారథ్యముతో అర్జు నుఁడు కౌరవ సేనను జయించి గోవుల మరలించెను, విరాట చతుర్థా శ్వాసము - విరాటుఁడు తన కుమారుఁడే కౌరవులను జయించెనని యా నందపడుచుండఁ దాను గాదనియు నర్జునుఁడు జయించెననియు నుత్త రుఁడు తండ్రికిఁ జెప్పెను. విరా. 5-279 మొ, 303 వ.

ఉత్తరుని తల్లి సుదేష్ణపాండవుల తల్లియగు కుంతికిఁ జెల్లెలు కూఁతురు. ఆ సంబంధము వలన ఉత్తరుఁడు పాండవులకు మేనల్లుడు. విరా. 4-128 ఇతఁడు మహారథుఁడు ఉద్యో. 4-260; ఈతఁడు పాండవ పక్షమున శల్యునితో బోరి యతనిచే భీష్మని ప్రథమ దివస యుద్ధమున మరణిం చెను. భీష్మ. 1-283

ఉత్తరోత్తరము క్రి. విశ.
మఱిమఱి, క్రమక్రమము, ఎడతెగక.

వ. సువర్ణష్ఠీవి యను పేరిడి ప్రియంబునం బెనుచుచు వాని వలనం
గనకంబను దినంబు నుత్తరోత్తరాభివృద్ధి యగుచుండ సమృద్ధినొంది.
ద్రోణ. 2-191

ఉత్తరోలూకము సం. వి. అ. పుం.
ఉత్తరోలూకమను పేరుగల దేశము.

వ. (అర్జునుఁడు) ఉత్తరోలూక వామదేవ మోదాపుర సుదామ ససంకు

లంబులను దేశంబుల రాజుల జయించి. సభా. 1-285

ఉత్తలపడు దే. అ. క్రి.

1. పరితపించు, వగచు.

వ. అప్పాలంతి వలనం జిక్కి చిత్తం బుత్తలపడుచున్నయది. విరా. 2-61

క. పరిజనహీనత దీనతఁ, బొరసిన యెడ ముట్టుకొని రిపుప్రకరము నిష్ఠుర వాక్యమ్ముల నమ్మెయిఁ, బరితాపము సేయ నేమి భంగి నిలిచెనో.

వ. అనుటయు సంజయుం డమ్మనుజపతి కిట్లనియె నట్లు ధర్మతనయుండును దమ్ములుం గొడుకులును ద్రుపద పుత్రులును బొదువుకొని పలుకు పలుకులను జిత్తం బుత్తలపడ నాననంబు వల్లటిల్ల. శల్య. 2-83

2 క్షుభితమగు, కలఁగు.

క. ఇత్తఱి మనష్య భువనం, బుత్తల పడుచున్నయది మహోగ్రాసుర దుర్వృత్తముల నీవు కరుణాయత్తమతిం బుట్టవయ్య యదు వంశమునన్. భీష్మ. 2-267

వ. అనుచు నుత్తలపడు నయ్యవసరంబున నుత్తరుండు పుత్తెంచిన గోపాలురు పఱతెంచి. విరా. 5-288

3. త్వరపడు.

వ. భీష్ముదెసకుం జనుచున్నం గనుంగొని యమ్మహీవల్లభు తమ్ములును శౌరిసాత్యకులును బరమాప్తులగు ధరణీశులు నతని చేతోవృత్త మెఱుంగమి నుత్తలపడు చిత్తంబులతో వాహనంబులు డిగ్గి యతనిం గూడంజని యప్పుడు. భీష్మ. 1-168

4. కోపపడు, ఆగ్రహించు.

క. పలుమాఱును రామికి నుత్తలపడియెడు దాన నిట్టి దశ నతఁ డొందెన్. శాంతి. 3-516

"యదా బకపతీ రాజన్ బ్రహ్మాణం నోపసర్పతి.
తతో రోషాదిదం ప్రాహ ఖగేంద్రాయ పితామహః"
సం. భా. శాంతి 173-8

ఉత్తలపఱుచు దే. స. క్రి.

ఉత్తలపడఁజేయు (తపింపఁజేయు)

వ. పాంచాలి వలని తగులు చిత్తంబు నుత్తలపఱుపం దలరి.
విరా. 2-82

ఉత్తలపాటు దే. వి. (√ఉత్తలపడు) ఉత్తలపడుట

(కలఁత, సంక్షోభము)

క. అత్తఱి నీతనయుం డెలుఁగెత్తి రధికవరులతోడ విట్లను నీదు, ర్వృత్తుని బోదువుఁడు భీముని, యుత్తలపాటుకువు కడఁక నుడుపుఁడు గడిమిన్.
భీష్మ. 2-372

క. అనుడు నతఁడు దనచిత్తంబునఁ దోఁచిన విధము ధర్మపుత్రునితో నిట్లని చెప్పె నాతనికిఁ బుట్టిన యుత్తలపాటు గొంత డిందు పడంగన్.
విరా 1-99

ఉత్తలపెట్టు దే. స. క్రి. (√ఉత్తలము) ఉత్తలపడఁజేయు

1. పరితపింపఁజేయు.

వ అప్పు డశ్వత్థామోద్దామ మరణకరణ స్మరణంబు దన చిత్తంబుత్తల పెట్టఁ గోపంబు దీపింప నాసీనయై.
సౌప్తి. 2-30

క. మత్తుఁ బ్రమత్తుని విషయా, యత్తుని దుర్బలునిఁ జూచి యిట్టి పగతుపై, నెత్తునది శిఖి విషాదుల, నుత్తలపెట్టునది యతని యుర్వి కడంకన్.
శాంతి. 2-281

ఉ ...అత్యుత్తమతేజు భూరిగుణు నొప్పెడు మెత్తనిమేను వాని నెట్లుత్తలపెట్టిరో పలువు రుగ్రమనమ్కలు గూడి యక్కటా.
ద్రోణ. 2-3

ఉత్తలమందు దే. అ. క్రి. (√ఉత్తలము)

పరితాపపడు.

ఉ. ...నన్నుత్తల మందఁజేయుటకునో తలపోసి యెఱుఁగనయ్యెడున్.
విరా. 2-84

ఉత్తలము దే. వి.

1. పరితాపము.

వ అని వితర్కించుచుం గిరీటి యురియాడు చిత్తంబు నుత్తలం బుడిపి

కొని. విరా. 1-161; మౌస. 170; అను. 1-8

క. చిత్తంబునఁ బైకొనియెడు, నుత్తలమడఁచుచును ముఖపయో
రుహమునఁ దఃశ్కొత్తెడు వెదనవ్వునఁ బ్రియు, చిత్తంబిగురొత్తఁ
జనియెఁ జెలువ యడవికిన్. అర. 7-210

శ్లో. సహాభర్త్రా వాసంతీవ హృదయేన విదూయతా,
సం. భా, అర. 295-29

2. సంక్షోభము.

క. అప్పుడుఁ బరిజనములుఁ దనుఁ,దప్పక కనుఁగొనుచు నుండఁ దగ
వేది కరఁ,బొప్పని తమకము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబు
గదురఁగ నచ్చోన్. విరా, 2-36

3. త్వర, వేగము, క్షిప్రము.

చ. విలు దునుమాడి వెండియును విండులు నాల్గతఁ డెత్త నెత్త నుత్తల
ముగఁ ద్రుంచివైచె గదఁ దత్తురగంబుల సూతుఁ జూడ.
ద్రోణ. 5-154

శ్లో. తదప్యస్య ధనుః క్షిప్రం చిచ్ఛేద లఘుహస్తవత్,
ద్వితీయం చ తృతీయం చ చతుర్థం పంచమం తథా,
ఆర్తసూత్తం మహారాజ భీమస్య ధనురాచ్ఛినత్.
సం. భా. ద్రోణ. 167-51. 52

ఉత్సారణుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

తరింపఁజేయువాఁడు.

మ. ...నమ్రాపరుత్తారణా. శల్య. 2-420

ఉత్తారము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కుటమైన ధ్వని గలది.

మహాస్రగ్ధర :- తెలుచుగ నగు నుత్తారసల్లాపముల్ సేయు.
సౌప్తి. 1-201

ఉత్తాలము సం. విశే. (అ. ఆ. అ.)

1. గొప్పది, బలీయమైనది, భయంకరము, మిక్కిలి యురువైనది, మేలైనది, శ్రేష్ఠము, పొడువైనది.

సీ. తాలకేతువు మహోత్తాలమూర్తి. భీష్మ. 1-268

2. మిక్కిలి యెత్తైనది.

ఉ. ఆ లవణాబ్ధి మధ్యమునయందుఁ ద్రికూటనగంబుమీఁద నుత్తాల విశాలసాలమణిధామ సముజ్జ్వలమైన లంకయన్, ప్రోలిని గంటి. ఆర. 7-26

ఉత్తాలితము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి యెత్తు గావింపఁబడినది.

సీ. ఉత్తాలితాట్టాలకాఖీలమై. ఆర. 7-57

ఉత్తుంగము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి యెత్తైనది.

తే. అనపరాధుఁ దపోనిధి నధికశాంతి, యుక్తుఁ జంపిన పాపాత్ము నలుక వట్టి, మ్రింగజాలెదు వాని నుత్తుంగ దేహు, నేను సృజి యింతుఁ జూడుఁడీ యీక్షణంబ. ఉద్యో. 1-121; ఆది 2-30

2. ఉబికినది, విస్తరించినది, విరివి చెందినది.

క. గాంగేయుఁ డవష్టంభోత్తుంగతనుం డగుచు నిట్లు దూలిన కురు సేనాంగంబులఁ బురికొలిపి సుసంగతములు సేసె సమరసమ్ముఖ ములుగాన్, విరా. 5-67

ఉత్తుఁడు వై. వి. (సం. యుక్తః)

అర్హుఁడు, తగినవాఁడు, పాత్రుఁడు.

చ. ...నాదుసిరి కుత్తుఁడ వయ్యెదు రమ్మ ప్రీతితో. శాంతి. 3-224

ఉత్థము సం. విశే. (అ. ఆ. అ.)

1. పుట్టినది.

శా. పక్షివ్యాకులముం బరేతనిలయోపాంతోత్థమన్- ఈ శమీవృక్షంబు. విరా. 1-164

2. పై కెగసినది.

సీ రథ కరి తురగోత్థ పృథివీపరాగంబు, దెసల నాకసమున దీటు కొనఁగ. ద్రోణ. 1-189

ఉత్థానము సం. వి. అ. న.

లేచుట, పైకి లేచుట.

క. ఇమ్మెయి గుహ్యతలము శుద్ధమ్ముగ నొనరించి కేల్ పదంపడి జల ధౌతమ్ముగఁ జేసి సముత్థానమ్మున పిదపఁ బాదశోధనము సేయఁ దగున్. అను. 3-281

తే. జాపకులకు యోగులకును సమము పుణ్యగతి విశేషంబు ప్రత్యక్ష కలితమందు, జాపకులు నిర్భరోత్థానశక్తి వధికు,లనుచు వక్త్రింబు విచ్చి రమ్మనియె వధిప. శాంతి. 4-167

ఉత్థిత సం. విశ. (అ. ఆ. అ.)

1. లేచి నిలఁబడినది.

తే. అనినఁ గొండొక తెలివొందు నానపంబు,తోడ నుత్థితయైన యా తోయజాక్షి, ప్రభలు పర్యంగ నొప్పు నావద్మరాగ,రత్న మణిచేత నిడికొని రాజుఁ జూచి. సౌప్తి. 2-97; అశ్వ 3-180

2. ఉద్గమించినది, పైకి వచ్చినది.

సీ. ఉదకంబు లందుండి యుత్థితయై శోక,విహ్వలత్వంబున వికల గమన యగుచు. అను. 5.474

ఉత్థితము సం. విశ. (అ. ఆ. అ.)

1. కలిగినది, పుట్టినది.

చ...కరీంద్ర ఘంటికా, ధ్యుదిత నినాదమున్ రథవరోత్థిత ఘోషము నుత్కటంబుగన్. విరా. 5-89

చ. కనుఁగొని వృష్ణివీరులు నికామ సముజ్జ్వల రోషవహ్ని నెమ్మన మున నుత్థితంబుగ... మౌస 52

2. పూనినది, ఉద్యుక్తము.

సీ. అఖిల జగత్ప్రభునకు దేవదేవు ననంతునిఁ బురుషోత్తమాభిధాను నంచితనామ సహస్రకంబున సంస్తుతించుచు సంతతోత్థిత మన స్కుఁడై... అను. 5-820

ఉత్థితుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

1. లేచినవాఁడు, లేచి నిలువబడినవాఁడు,

వ. అనినం బ్రీతచేతస్కు లగుచు నుత్థితులై లలాటంబుల నంజలి పుటంబులు ఘటించి. ద్రోణ. 2-368

తే. మీ వగపెల్లఁ దీర్ప నిపుడ, యుత్థితుండగు నీ కౌరవోత్తముండు. ఆశ్వ. 4-82

2 ఉద్యుక్తుఁడు, పూనినవాఁడు.

క. అని పలికిన మీ మానంబుల, వనట సమస్తంబుఁ బుచ్చివై చెద నాతోఁ, జను దెండు మీరు గంగకుఁ, గనియెద రనిఁ దెగిన బంధుగణముల నచటన్-తే-అనుచు నుత్థితుఁడగుటయు. ఆశ్ర. 2-114-115

ఉత్పత్తి సం. వి. ఇ. స్త్రీ.

పుట్టుక, జననము.

క. లోకోత్పత్తి స్థితివిల,యాకలన వినోద, మునిగణార్చిత. భీష్మ. 2-264

వ. నీకుం బుత్రోత్పత్తి గావింపంజాలు చరువు సంపాదించెద. అను. 1-108

ఉత్పథము సం. వి. అ. పుం.

కాని త్రోవ, తప్పుదారి

సీ. దక్షుఁడై భూపతి దండనీతి నయింప,కున్న సన్న్యాసులు నుత్పథ ప్రవర్తను లగుదురు. శాంతి. 1-108

ఉత్పన్నుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

పుట్టినవాఁడు.

క. ఉన్నతటి వివిధదేశో,త్పన్నులు నద్భుతవిధాయి బలవిక్రమసం, పన్నులు నగు మల్లులు. విరా. 2-4

ఉత్పలగంధి సం. వి. ఇ. స్త్రీ.

స్త్రీ, (కలువ వాసనవంటి వాసన గలది)

ఉ. ఉత్పలగంధి నన్నడుగు మొల్లను బంపుము కల్లుదేర. విరా. 2-98

ఉత్పలదళాక్షి సం. వి. ఈ. స్త్రీ.

(కలువ ఱేకులవంటి కన్నులు గలది) స్త్రీ.

సీ. దంతమౌక్తిక రుచి దళకొన మఱుమాట, పలికినఁ గాదె యుత్పలదళాక్షి. విరా. 2-45

ఉత్పలమాల సం. వి. ఆ. స్త్రీ.

కలువ పూవులదండ.

క. ఆలోకన యారథికుని, ఫాలస్థలి నోలి నెనయఁ బది వారసముల్ గీలించిన నవి యచ్చట, నీలోత్పలమాలవోలె నెఱయం బొలిచెన్. ద్రోణ. 4-230

ఉత్పలము సం. వి. అ. న.

1. కలువ.

సీ. అసితోత్పలచ్ఛాయమై దంష్ట్రికా చతుష్టయమును. శాంతి. 3-109

2. నల్లకలువ.

వ. కమలకైరవోత్పలాకీర్ణం బగు కొలని నముకరించు ప్రదేశంబులును భీష్మ. 3-247

ఉత్పలాక్షి సం. వి. ఈ. స్త్రీ.

స్త్రీ (కలువఱేకుల వంటి కన్నులు గలది)

పృథ్వి :- తిలోత్తమ యనంగ నొక్క యువతీలలామంబు నుత్పలాక్షి సృజియించె. ఆది. 8-108

ఉత్పలావనము సం. వి. అ. న.

ఒక తీర్థస్థానము.

సీ. నెల వసించి, నైమిశంబునఁ బొందు నరవర పురుషమేధ ఫలంబు నట్టి విధంబ యుత్పలావనంబునఁ జేయఁగా. అను. 2-82

ఉత్పలిని సం. వి. ఈ. స్త్రీ.

ఒక నది, అర్జునుఁడు తీర్థయాత్రా సమయమున దీనిని జూచెను.

వ. ఉత్పలినియుఁ గౌశికియు, నందయు, నపరనందయు, గయయు, గంగయు, గంగాసాగర సంగమంబును జూచుచు. ఆది. 8-186

ఉత్పాతము సం. వి. అ. పుం.

1. అరిష్ట లక్షణము.

వ. అతనిం (అర్జునుని) గనుంగొని కౌరవ సైనికులు గలంగిన మనంబుల తోడ నివ్వెఱపడి యుండ వారలం గనుగొని తోఁచు నుత్పాతంబుల నాలోకించి గురుం డిట్లనియె. విరా. 4-85

వ. ఇది రాక్షసనాశంబునకుం దోఁచిన యుత్పాతంబు
శాంతి. 3-443; మౌస. 2

2. నాశము.

వ. చ్యవనుండు నిజవంశంబునకుం గుశిక కులంబు గారణంబుగా సంకరంబు గలుగఁగలయది యని యెఱిఁగి యక్కుశిక కులంబునకు నుత్పాతం బాపాదింపం గోరి కుశికభూపాలు పాలికిం జనిన.
అను. 2-291

ఉత్పాదనము సం. విశే. (అ. ఆ. అ.)

పుట్టించునది, కలిగించునది.

క. భక్తిరసైకా, స్వాదన సుకరానందో,త్పాదన దివ్యమతి నగుచుఁ దగ నెఱిఁగింతున్. భీష్మ. 1-69

వి. ఆ. న.

2. పుట్టించుట, కలిగించుట.

ఉ. ఇది సేయు నాయురుత్పాదన మిచ్చు సంతత శుభంబులు.
శాంతి. 4-570

ఉత్పాదము సం. వి. అ. పుం.

పుట్టుక, సంభవము, కలుగుట.

క. ఆదిత్యమరుద్వసురుద్రాది దివిజగణము లెల్ల నవయవ రూపోత్పాద కలితు రెవ్వానికి, నా దేవుని సంస్తుతింతు హరి దేవాత్మున్
శాంతి. 2-37

ఉత్పాది సం. విశే. (న్. నీ. న్.)

పుట్టించునది, కలిగించునది.

క. నీవగు తనువున దివ్యా, మోఘము సాంద్రమయి సోఁకు ముట్టెను

నత్యాహ్లాద మహైశ్వర్యసముత్పాది యగుచు నీ గతాగతములం
జెపుమా. అను. 2-452

ఉత్పాదించు సం. స. క్రి.

పుట్టించు.

వ. నా సేన నడచునప్పుడు వలసినచోట జలంబు లుత్పాదింపను జాలుదు
ఉద్యో. 2-262

వ. రక్తజలోద్రిక్తంబును నగు నదీ ప్రవాహంబు నుత్పాదించె.
ద్రోణ. 5-84

ఉత్పాదితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

పుట్టింపఁబడిన వాఁడు.

క. దయ నీచే నుత్పాదితులయిన సుతులు దమ్మెఱుంగనంతకు భీష్మం,
డయనయశాలి సమర్థుండయి చేకొని రాజ్యభార మారయు
చుండున్. ఆది. 4-250

ఉత్పాదిల్లు సం. అ. క్రి.

1. పుట్టు.

క... విష్ణుదేవుసంశంబున నుత్పాదిల్లెఁ గృష్ణుఁ డపగతఖేదుఁడు
వసుదేవ దేవకీదేవులకున్ ఆది. 8-74

2. కలుగు.

క. ...యుష్మద్వైరము నడఁజేసి యెగ్గుత్పాదిల్లు ధరిత్రిఁ బ్రజకు భయ
జననంబై. సభా. 2-135

ఉత్పీడ సం. వి. ఆ. స్త్రీ.

1. కలఁత.

క. కీడాడిన మేలాడుచుఁ జారన మొనరించిరేని దరహాసముతో,
నీడంబోదును క్రోధోత్పీడ వారయ దెప్పుడును మదీయ హృద
యమున్ శాంతి. 5-548

ఉత్పీడనము సం. వి. అ. న.

ఉత్పీడ, బాధ.

క. ప్రాణాయామము క్రమమునఁ, బ్రాణోత్పీడనముగాని భంగి నడుపుచున్, ఘోణాగ్రస్థితి విషయ, శ్రేణి దొలఁగియుండి యోగ సిద్ధతఁ బడయున్. శాంతి 6-118

ఉత్ఫుల్లము సం. విణ. (అ. ఆ. అ.)

1. విప్పారినది, మిక్కలి తెఱచినది (కన్ను)

వ. అమ్మారుతి మోదంబెసఁగ మోడ్పుగేలు ఫాలతలంబున మోపి కొనుచు నుత్ఫుల్లంబులగు లోచనంబుల నొప్పి నిజాగ్రజుం జేరం జని యిటకొనియె. శల్య 2-310; కర్ణ 3-254

2. వికసించినది (కన్ను)

వ. ఉత్ఫుల్లకమల కల్హార కేసర కరాళ కలిత కల్లోలమాలినియు. అర, 4-148

ఉత్సంగము సం. వి. అ. పుం.

1. ఒడి.

క. ఇక్కురువరు నాంధ్రురలో, నొక్కత యతి రమ్యమూర్తి యుత్సంగమునం, దక్కర మిడికొని పనవెడు, నెక్కుడు వగమాని యదె మహీధర కంఠే స్త్రీ. 2-182

2. తొడ.

ఉ. (గంగ) ప్రతీపవసుధాధిపుశాల విశాల దక్షిణో,త్సంగమునందు మన్మథవశంబున నుండెఁ గరంబు వీలతోన్. ఆది. 4-184

3. తీరభూమి, ప్రాంతప్రదేశము.

వ. అట్టి శారదాగమనంబున... అనేక మునిలోక సతత సంసేవ్య మాన విపుల పులినోత్సంగయు. అర. 4-148

ఉత్సర్పితము సం. విణ. (అ. ఆ. అ.)

పైకుబికినది, అతిశయించినది.

ఉ. శూర్పణఖా నిమిత్తమున శూరు లనేకులు రక్కసుల్ మహో,త్స ర్పిత రోషులై బహుళ సైన్యయుతంబుగ నెత్తి వచ్చుడున్. అర, 6-813

ఉత్సవము సం. వి. అ. పుం.

1. వేడుక.

చ. ... సంగరోత్సవో,ద్యమ రభసాతిరేకము బయల్పడు టించుక లేక. విరా. 2-324

ఆ. ఉత్సవంబుమీఁద నుత్సవ మందుచు, సుఖముమీఁద సుఖము నొప్ప డంగ. శాంతి. 4-74

2. సంతోషము.

ఆ. అతఁడు వచ్చెనేని నస్మచ్ఛిలీముఖ, వాత చలిత హృదయపద్ముఁ జేసి, వెగడు పఱిచి యోధవీరుల కెల్ల ను,త్సవ మొనర్తు బాహు దర్ప మొప్ప. విరా. 4-99

క. సత్సంగతి సజ్జనులకు, నుత్సవ మొనరించు నృగున కున్నతిఁ ద్రిజగ, ద్వత్సలుఁడగు కృష్ణుంచే న,ముత్సుకతం జేరఁజనుట యొసఁగిన మాడ్కిన్. అను. 2-442

3 ఆనందమును బుట్టించు కార్యము (పండుగ, వివాహము మొ)

వ. ఇవ్విధంబున రెండు దెఱంగుల చుట్టంబులునైన భూపతులు దమ తమ విభవంబులు మెఱసి వచ్చియుండ విరాటుండు పురంబున నుత్సవంబు పాటించిన. విరా. 5-381

వ. ఆది వీడుఁబట్టు గాఁదగియె నుపట్టని పలికి వాసుదేవుఁడు రేపకడయ వచ్చు నంతకుమున్న యింతయుం గావింపవలయు నని పనిచి పురంబున నుత్సవంబు పాటుం డని నియోగించి. ఉద్యో. 3-155

ఉత్సహనము సం. వి. అ. న.

మిక్కిలి ఓర్పు.

క. మహితాయుధ సంప్రహతులు, సహించు దృఢదేహ ధృతుల సడి సన్న మహో,త్సహనులు యాదవ వీరులు, నిహతులయిరి దుంగలను మనీషి ప్రవరా. మౌస. 209

ఉత్సహనుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

సహించు స్వభావము ఎక్కువగాఁ గలవాఁడు. మిక్కిలి ఓర్పు గలవాఁడు

చూ-ఉత్సహనము.

ఉత్సహించు సం. అ. క్రి.

1. ప్రయత్నించు, కడఁగు.

మ. ...వరిష్ఠంబగు నీదు కృత్యము ననుష్ఠింపంగ నీ వుత్సహింపవు నీకేమి కొఱంత. ఉద్యో. 1-189

వ. ...పగతురఁ దెగటార్చునెడ నన్యాయంబనక యుపాయం బెయ్యది దొరకొనిన దాన నుత్సహింప వలయుట శాస్త్రసిద్ధంబ కాదే. సౌప్తి. 1-24

తే. అనఘులార సంసిద్ధుల రైతి రింకఁ, దడయ నేటికి నిర్మలోదాత్త గతికి, నుత్సహింతురుగా కన్న మత్సరాది, బంధకంబులఁ బోఁ ద్రోచి బ్రాహ్మణుండు. శాంతి. 4-162

స. క్రి.

2. ప్రోత్సహించు, ఉత్సాహపఱుచు.

క. కావున మన సైన్యంబులు, సేవ సెడక సంగరంబు సేయు నటులుగా, నీవుత్సహించి నిజబాహావిభవము సూపు శక్తికను రూపము గాన్. ద్రోణ. 5-88

3. పూను, ధరించు.

సీ. ఏ యాయుధంబున నెమ్మెయిఁ బోరంగ నిష్టమయ్యెది యుత్సహింపుఁ డనిన. సభా. 1-197

ఉత్సాదనము సం. వి. అ. న.

సంహరించుట, నశింపఁజేయుట.

క. ఉత్సాహంబున శత్రుకులోత్సాదనవిధి యొనర్చి యున్నత సామ్రాజ్యోత్సవము నొందు పుత్రులఁ, నుత్సుకతం జూతుగాక యూఱడు మింకన్. ఉద్యో. 3-206

ఉత్సాదము సం. వి. అ. పుం.

నాశము.

క. మా కెమ్మెయి సామ్రాజ్యము, సేకుఱు నెబ్బంగి బహుళసేనోత్సాద, వ్యాకులత రాక తక్కుఁగం, జేకొని యత్నంబు కరుణఁ జెప్పఁగ వలయున్. భీష్మ. 3-298

ఉత్సాది సం. విశ. (న్. నీ. న్.)

నాశము చేయునది.

తే. సిల పింగళదేవా మాభీంభరంగి,కముగ నమ్మెయి వర్తించు జముం డు సకల, వృష్ణి భోజాంధ కోత్సాది విహారణమున, మునుల శాపంబు ప్రేరేప మన జనాథ. మౌస 1-18

ఉత్సాదించు సం. స. క్రి.

నశింపఁజేయు.

వ. దైవానుకూల్యంబు లేక మానుషం బెంతయయ్యు నేమి సేయుఁ జాండవు లేమి దైవసంపన్నులైరోయని వగచి యీయవసరం బున ద్రుపదు భేసెంచి పాండవుల నుత్సాదింపవలయు నెట్లనిన. ఆది. 8-12

ఉత్సారకము సం. వి. అ. న.

తొలఁగించునది. పోఁగొట్టునది.

శా॰ ...సంక్లేశోత్సారక దివ్యనామ. ఆశ్ర 1-184

ఉత్సారణము సం. వి. అ. న.

తొలఁగించుట, పోఁగొట్టునది.

మాలిని :- ఇందుబింబక్షరదమృతవికారోత్సారణానందరూపా. కల్య. 2-422

ఉత్సారి సం. విశ. (న్. ణీ. న్.)

పోఁగొట్టువాడు, తొలఁగించువాఁడు.

మాలిని... జననమరణ దుఃఖోత్సారి సర్వోపకారి. ద్రోణ. 1-397

ఉత్సార్యమాణము సం. విశ. (అ. ఆ. అ.)

పోఁగొట్టఁబడుచున్నది. నివారింపఁబడుచున్నది.

మాలిని: - సకృకలసదపాంగోత్సార్యమాణాశ్రితార్తి. అను. 2-478

ఉత్సార్యమాణుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

వెడలఁగొట్టఁబడుచున్నవాఁడు.

వ అనవుడు బృహద్ద్యుమ్న ప్రేరితులయిన జనులచేత నుత్సార్య మాణుండయి యర్వావసుం డసిఁయె. అర. 3-278

ఉత్సాహత సం. వి. ఆ. స్త్రీ.

కుతూహలత్వము.

ఉ. కౌరవ, వ్యూహము నోర్చి నీపచం నొక్కఁడుఁ దక్కకయుఁడ సత్వరోత్సాహతఁ దెచ్చెఁ గావలయుఁ దప్పదు నావలు కట్ల చూడుమీ. విరా. 5-257

ఉత్సాహము సం. వి. అ. పుం.

1. ప్రయత్నము, పూనిక.

వ. అశ్వత్థామ యుత్సాహం బమ్మహాత్మునకు (కృష్ణునకు) హృదయ గోచరం బగుటయు దిగ్గనలేచి పారాశర్య చరణంబులకు విన తుండై యవ్విభునకుం బ్రణమిల్లి యతనితో నిట్లనియె. శల్య. 2-374

సీ. మన వారిలోన నొక్కనినైనఁ బిల్వ కుత్సాహంబునేసిన సాహ సంబు. విరా. 2-360

2. కౌతూహలము.

తే. వత్సరంబునఁ గడచనువ్రతము నాకు,దాని నీపాలఁ జల్పి యుత్సా హవృత్తి, మెఱయ నాకుఁ గృతఘ్నత నెఱపి తొల్లి,యెగ్గు సేసిన వారి జయింపఁబోదు. విరా. 1-198

3 ఆస్థ, అభిలాష

శా. క్రోధం బప్రతికారమై హృదయముం గుందింప నత్యంత చిం, తాధూతుండనైన నాకుఁ బరమోత్సాహంబు సందిల్ల దు, స్సాధం బైన విరుద్ధ కార్యమిటు లాపన్నంబుగా సంఘటిం,తే ధర్మా త్మజుఁ డాత్మ మెచ్చఁ బగ సాధిపంగఁగా నల్పమే. విరా. 2-275

4. సంరంభము.

క. ఎక్కడఁ జూచినఁ దానై, యక్కజమగు కడిమి కలిమి నరిసేన గరం, బుక్కఱఁ దంత్రీ పాలుం, దొక్కఁడ పొలియించె నీ రణో త్సాహమునన్ విరా. 3-230

5. బలము.

క. తమకు బలంబెక్కిన తఱి, సముచితమగు విగ్రహంబు శత్రుల కు త్సాహము మీఱిపుడు కర్తవ్యము సంధియనంగ విందు మార్యు లచేతన్. శల్య. 1-56

6. పురుషకారము, మానవ ప్రయత్నము.

సీ. దైవంబొ కర్మవర్తనము జనంబు ను,త్సాహంబొ యనిన నతండు దైవ, మొపి కర్మంబు సేయుట లేమ...కృషివోలెనందుఁ బౌరుష గతి ...ఉద్యోగ రహితుఁ డైతెలంగున దైవ సమృద్ధిఁ బడయుఁ అను. 5-155

7. (రాజులకు వలయు) మంత్ర ప్రభుత్వోత్సాహ శక్తులలో నొకటి.

ఇవి 1) మంత్రము 2) ప్రభుత్వము 3) ఉత్సాహము.

శాంతి. 2-285; అశ్వ. 1-73

ఉత్సాహముసేయు అ. క్రి.

ప్రయత్న మొనరించు, ఉద్యమించు.

క. మది సుఖముగోరి దుఃఖం, బొదవంగల కార్యములకు నుత్సాహ ముసే,యుదు రొప్పని తృష్ణంబడి, చదురేమియులేనియట్ల జను లాతురులై, ఉద్యో 1-3.6

ఉత్సాహశక్తి సం. ఇ. స్త్రీ.

రాజున కుండవలసిన ప్రభుమంత్రోత్సాహ శక్తులలో నొకటి. అత్యధికమైన విక్రమచేష్ట.

సీ. ఉత్సాహ శక్తియు నుర్వీశ మంత్రశ,క్తియుఁ బ్రభుశక్తియుఁ గెలని వాని,కిని నీకు నిట్టివి యని తారతమ్యముల్, వెరవున బరికించి వేరమెత్త, వలయుట. అశ్వ. 1-73

ఉత్సాహి సం. విశే. (న్. నీ. న్.)

ఉత్సాహము గలది.

సీ. శరభంబు ధాటికిఁ జకితమైన నుదగ్ర శరభంబుఁజేసి యుత్సాహిఁ జేసె. శాంతి. 3-98

ఉత్సుకత సం. వి. ఆ. స్త్రీ.

తహతహ పాటు, అధికాసక్తి, ఉత్సాహము,

క. ఉత్సాహంబున శత్రుకులోత్సాదన విధి యొనర్చి యున్నత సామ్రాజ్యోత్సవము నొందు పుత్రుల, నుత్సుకతం జూతుగాక యూఱడు మింకన్. ఉద్యో 3-206

ఉత్సుకత్వము సం. వి. అ. న.

ఉత్సుకత, ఔత్సుక్యము.

క. దేవా జనమేజయ ధాత్రీవల్లభుఁ డుత్సుకత్వ రేఖా సౌమ్యశ్రీ విలసితుఁడై. శల్య. 1-2

ఉత్సుకము సం. వి. అ. పుం.

తహతహ, తమకము.

క. ప్రధనోత్సుక వృత్తి మహారథుఁడు జయద్రథుఁడు వొలిచెఁ బ్రస్ఫురితగతిన్. భీష్మ. 1-91

ఉత్సుకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. ఇష్టవస్తు ప్రాప్తికై త్వరపడువాఁడు తహతహపడుఁవాడు, ఉవ్విళ్ళూరువాఁడు.

వ. పౌరులకుఁ గన్నులపండు వగుచు రాజమందిర ద్వారంబు చేర నరుగునప్పటి యవిపునకుఁ గొలువు వారెల్ల నత్యుత్సుకులై యెదురుచూడ రథోత్తమంబు నవతరించి యరవిందనాభుండు. ఉద్యో. 3-247

2. ఇష్టార్థమునకై యత్నించువాఁడు, ఉబలాటపడువాఁడు.

ఆ. ఎఱిఁగి యెఱిఁగి నన్ను నేకార్థసముపేతుఁ బాడియయ్యె యిట్టి పనికిఁ బనుపఁ,ననిన నుత్సుకుండవై యేల చేసెద, నఁటి చేయకుండ నగునె నీకు. అర. 2-38

3. కౌతుకము గలవాఁడు.

వ. ధృతరాష్ట్రుండును గాంధారియు గొంతియుం బనుప నుత్సుకుండై యుయుత్సుండు విదురుం బురస్కరించుకొని యప్పాంచజన్యధరు నెదుర్కొని పరమభక్తిం దోడ్కొని వచ్చిన. ఆశ్వ 3-161

ఉత్సృష్టము సం. విణ. (అ. ఆ. ఆ.)

విడువఁబడినది.

సీ. అది యతిపరివ్యాఢ్ధ మగుటయు ధరియింప, నోర్వక సిద్ధిర పర్వ
తంబు, తటమున శరవణస్థఁబుగా గంగ యు, త్సృష్ట మొనర్చు.
అను. 8-150

ఉత్సృష్టి సం. వి. ఇ. స్త్రీ.

విడుచుట.

క. మూత్ర పురీషోత్సృష్టికి, రాత్రిపగలు దక్షిణో త్తర దిశాముఖతా,
నూత్రణము వలయు నది సం,ధ్యాత్రయమును నుత్తరంబ యగు
నప్పనికిన్. అను. 8-276

ఉత్సేకము సం. వి. అ. పుం.

ఉద్రేకము, అతిశయము.

శా. చింతా శల్యము వాసెనే భుజబలోత్సేకంబు నీ కెక్కెనే.
విరా. 2-358

ఉత్సేధము సం. వి. అ. పుం.

1. పొడవు.

వ. ఇట్లన్నయుం దమ్ముండును నన్యోన్య శాపంబులంజేసి యోజన
త్రయోత్సేధఁబు గలిగి దశయోజన వృత్తంబైన కూర్మంబును
షడ్యోజనోత్సేధఁబు గలిగి ద్వాదశ యోజన విస్తృతంబైన గజం
బును నై. ఆది. 2-63

2. గొప్పతనము. అర. 3-168

ఉదంకము సం. వి. అ. పుం.

మరుదేశమున వర్షించు మేఘముపేరు.

చ. అనఘ జలంబు నీవలసినప్పుడ మేఘము లీమరుస్థలం, బున నెపఁగున్
భవదృశము పొంపిరివోవ నుదంక మేఘనా,మనుతవిహారముల్
గలిగి మాన్యత నెప్పుడు నియ్యెడం జరిం,చును జలదంబు లింక.
అశ్వ 3-67

ఉదంకుఁడు సం. వి. అ. పుం.

1. గౌతముని శిష్యుఁడు. ఒక మహర్షి. అశ్వ. 3-28

2. పైలుని శిష్యుఁడు—ఒక మహర్షి—సంస్కృత భారతమున 'ఉత్తంకుఁడు' అని గలదు. ఆది 1-91

3. ఒక మహాముని. అర. 4-378

ఈ ముప్వురు ఒక్కరా? వేఱా? అనున దొక పెద్ద సందేహము. ఉదంకుని చరితము నన్నయ తిక్కన ఎఱ్ఱనలు ముప్వురును వ్రాసిరి. కథా విషయమున కొన్ని భేదములు కన్పించుచున్నవి.

వివరము :- ఆది పర్వము కథ 36 పద్యములలోను, అశ్వమేధపర్వ కథ 91 పద్యములలోను నడవఁగా అరణ్యపర్వ కథ మధుకైటభుల చరిత్ర ధుంధువధ పోను 19 పద్యములలోనే నడచినది. అరణ్య పర్వము నందలి విషయము ఆద్యశ్వమేధ పర్వములలో లేదుగాన అది విశేషము తెల్పుచున్న దనుకొనవచ్చును. మఱొక ఉదంకుని చరిత్రమని తలఁపఁ బనిలేదు. ఇఁక వచ్చిన విషయము ఆది పర్వమునందలి ఉదంకుఁడు అశ్వమేధ పర్వమునందలి ఉదంకుఁడు భిన్న వ్యక్తులా? ఒక్కరా యని ఎటు నిర్ణయింపలేని ఘట్టములు కొన్ని కనఁబడుచున్నవి. తొలుత రెండు కథలందుఁ గల సారూప్య వైరూప్యములను దిలకింతము.

సారూప్యము :- రెండు కథలయందు ఉదంకుఁడు తపస్సంపన్నుఁడు గురు శుశ్రూషాపరుఁడు. శీఘ్రకోపి, మహాగర్వి, నిగ్రహానుగ్రహ సమర్థుఁడు. విద్యుత్కుఁడు—గురుపత్ని కోరికపై కుండలములు తెచ్చుటకుఁ బోయెను. రాజు భార్య నడిగి కుండలములు తెచ్చుచుండ ఉదంకుని ప్రమాదవశమున తక్షకుఁడు కుండలముల హరించి నాగలోకముఁ జేరెను ఉదంకుడును నాగలోకముఁ జేరెను. ఆ లోకమును జూచుట తోడనే ఉదంకునకు నిరాశానిస్పృహలు జనించెను. అశ్వము దృగ్గోచరమయ్యెను. దాని అపానము నూఁదగా ధూమము వెడలి నాకలోకమంతయుఁ గ్రమ్మి సర్పములకు భయాందోళనములు గలిగించెను. (సంస్కృత భారతమునందు అపానమునందే ఊదినట్లుండఁగా నన్నయకు జుగుప్సగాఁ దోఁచె

గాఁబోలు చెవియందూదెనని చెప్పెను. తిక్కన యున్నది యున్నట్లే చెప్పెను) తక్షకుఁడు కుండలములు తెచ్చి యీయఁగా వానిని దెచ్చి యుదంకుఁడు గురుపత్ని కిచ్చి అభివందనములందెను.

వైరూప్యము

ఆది పర్వము	అశ్వమేధ పర్వము
1. ఉదంకుఁడు భృగువంశీయుఁడుగఁ జెప్పఁబడెను.	ఏ వంశీయుఁడైనది చెప్పఁబడలేదు
2. పైలుని శిష్యుఁడు. పైలుని భార్య పేరు లేదు.	గౌతముని శిష్యుఁడు అయన భార్య పేరు అహల్య.
3. కుండలములు తెచ్చుటకు 4 దినములు పట్టెను.	35 దినములు పట్టెను
4. తేఁబోవునపుడు పురుషుఁడు వృషభము కనఁబడుట గోమూత్రము గోమయము భక్షణము గలదు.	లేదు
5. కుండలము లడుగఁబోయినది పౌష్యుఁడను రాజును.	'మిత్రసహుఁడు అను నామాంతరము గల సౌదాసుని, ఇతఁడు మనుజాశి.
6. కుండలము లిచ్చిన దేవి పేరులేదు	కుండలము లిచ్చిన దేవి మదయంతి
7. కుండలములు నేలపైఁ బెట్టెను.	చెట్టునకు వ్రేలాడఁగట్టఁ గ్రిందఁబడెను.
8, దేవి తొలుత కనఁబడలేదు. కనఁబడినతర్వాత అభిజ్ఞానమడుగలేదు	తొలిసారిగనే కనఁబడినది అభిజ్ఞానమడిగినది.

ఆదిపర్వమునఁ బెచ్చు విషయములు :

1. కుండలములు తేఁబోవునపుడు ఒక పురుషుఁడు వృషభమునెక్కి కనఁబడుట, ఉదంకుఁడు గోమయ గోమూత్ర భక్షణము చేయుట, 2) పౌష్యుఁ డుదంకున కాతిథ్యమిచ్చుట- ఒండొరులు శపించుకొనుట,

3) పాతాళ లోకమున నాగకులమును స్తుతించుట. ఇద్దఱు స్త్రీలను, ఇద్దరు కుమారులను అతిప్రమాణతురంగము నెక్కిన వానిని జూచుట. 4) గుఱ్ఱముపై నెక్కి గురుకులముం జేరుట.

అశ్వమేధ పర్వమునం బెచ్చు విషయములు :

1) ఉదంకుండు శ్రీకృష్ణుని శపింపఁబూనుట శ్రీకృష్ణుని విశ్వరూప సందర్శనము 2) ఉదంకుడు వృద్ధాప్యమువఱకు గురువును సేవించుట 3) గుర్వనుగ్రహమునం బదాఱేండ్లవాఁడై గురుపుత్రికను వివాహమాడుట.

పెచ్చు విషయముల సంగతి యెట్లైన సరిపుచ్చుకొనవచ్చునుగాని అన్యోన్య వైరుధ్యములు మాత్రము బలవత్తరములు నున్నవి. ఇట్లని యిర్వురు వేఱు వేఱు ఉదంకు లనుటయుం బొసఁగకున్నది. సం.భా.న ఆది పర్వమున ఉదంకునికి మాఱుగా ఉతంకుండు, ఉత్తంకుండు అని కనబడు చున్నను అవి పర్యాయ పదములుగానే గ్రహింపవలెను. ఆంధ్రభారత మున నున్న విధముగనే సంస్కృత భారతమునను గలదు. ఆదిపర్వమున నున్న విధమున నన్నయ యనువదించెను. అశ్వమేధ పర్వమున నున్న విధమున తిక్కన యనువదించెను. ఇట్టివి భారతమునం గొన్ని కథలకు సహజములు.

ఉదంచత్ సం. శత్రు.

దీనికి వ్యస్త ప్రయోగము లేదు మిక్కిలి యతిశయించుచున్న, మిక్కిలి ఒప్పుచున్న.

శా. చంచత్తుంగ తరంగ సత్వరగతి స్ఫారీభవ త్కేతనో,దంచద్దీప్తులు ప్రజ్వరిల్ల. ద్రోణ. 1-150.

ఉదంచితము సం. విణ. (అ. ఆ. అ.)

1. విజృంభించినది.

శా. పుష్టోదంచిత సార వీరరస సంపూర్ణాంగముల్ భీష్మ. 1-117.

2. మిక్కిలి యతిశయించినది,

క. పాంచాలురుఁ బాండవులు ను,దంచిత గర్వమున ననికిఁ దఱిమి ద్రోణ. 5-35.

ఉదంసము సం. విణ. (అ. ఆ. అ.)

ఎత్తైన మూఁపు గలది- ఉన్నతమైన భుజశిరస్సు గలది.

క. మీయందీ కృష్ణు మదంసాయత భుజుఁ జూచి   ఆది. 7-161

ఉదకకర్మము సం. వి. న్. పుం. న.

చనిపోయిన వారికి నువ్వులు నీళ్ళు కలపి వదలుట తిలోదకప్రదానము.

వ. సురనదీనందనున కుదకకర్మం బాచరించి. ఆశ్వ 1-2; స్త్రీ. 2-182

ఉదకక్రియ సం. వి. ఆ. స్త్రీ.

తర్పణము. పితృదేవతాదులకుఁ జేయు జలాదితర్పణము.

క. రయమున నీ చే నిహతులయిన సురారాతులకు రణాంతరమున నీ, దయిన రుధిరమున నుదకక్రియఁ జేసెద బక హిడింబ కిమ్మీరులకున్.   అర. 3-392

ఉదకవిధి సం. వి. ఇ. పుం.

ఉదకక్రియ, ఉదకకర్మము.

క. అనుజన్మలు నంతఃపుర, వనితా జనములును నీవు వసుధేశ్వర వేచని నడుపుఁ డుదకవిధి నీ, జనకునకును దన బలకును జాహ్నవిలోనన్.   ఆశ్ర. 2-167

ఉదకప్రదానము సం. వి. అ. న.

ఉదకకర్మము — ఉదకవిధి

చ. ఘన భుజవిక్రమోన్నతుఁడు కౌరవకోటికిఁ బట్టుగొమ్మ మమ్మని మొనఁ దూల పుచ్చిన మహాత్ముఁడు గర్ణుఁడు గొంతి తొల్త చూలని యుదకప్రదాన సమయంబున నాయముచే వింటి నాతని కుదకంబు లిచ్చుటకుఁ దా మముఁ బంచుట గోరి చెప్పినన్.   శాంతి. 1-7

ఉదకము సం. వి. అ. న.

1. జలము నీరు.

క. క్షీరోదక గతిఁ బాండవ కౌరవు లొడఁగూడి మనికి కార్యంబు.   ఉద్యో 4-251; శాంతి. 5-527

2. జలతత్త్వము.

తే. ఘ్రాణ జిహ్వాలు మహి నుదకమును దృక్కు, త్వక్కు తేజంబునందును
వాయువునను, శ్రోత్ర మాకాశమునఁ గ్రమసూత్రితముగఁ, బొందఁ
జేసి గోవింద యానంద మిమ్ము. శాంతి. 4-242

ఉదక్కు సం. విణ. (చ్. దిచీ. చ్.)

ఉత్తరపుది, ఉత్తరపు వంకకుఁ దిరిగినది. చూ. ఉదఙ్ముఖత్వము. ఉదఙ్ముఖుడు

ఉదగ్రత సం. వి. ఆ. స్త్రీ.

1. భయంకరత్వము.

ఉ. దాని నెఱింగి యెంతయు నుదగ్రత నా బకవైరి గ్రక్కునన్.
వాని నడంగఁబట్ట పడవైచి మహోగ్రత నాక్రమించె.
విరా. 2-350

2 ఉద్ధతి.

చ. తఱియగునంతకున్ రిపు నుదగ్రత సైఁచుట నీతి. ఉద్యో. 1-176

3. ద్రఢిమ, దార్ఢ్యము.

చ. ఘనతర బాహుశక్తియును గాండివశక్తియు నస్త్రశక్తియు,
న్మనమున వచ్చి యప్డు మునినాథ కడంగితి నెట్టకేల కృద్ధనువు
గుణంబుఁ గూర్చితి నుదగ్రత బాహువు లేకయుండె నస్త్రనికర
మంత్ర తంత్రములు సంస్మృతిఁ బొందవ యేమి సెప్పుదున్.
మౌస. 211

4. ఆధిక్యము, మిక్కిలి పెరుఁగుట.

ఉ. నెత్తుటఁ దోఁగి మేను కమనీయరుచిం గొమరార బాణసంపత్తి
యుదగ్రతన్ మెఱయ భాస్వరుఁడై... కర్ణ. 3-339

ఉదగ్రము సం. విణ. (అ. ఆ. అ.)

1. గర్వించినవి, ఉద్ధతము.

తే. ఇతఁడు పుట్టిన కోలెను నెసకమెసఁగు, దర్పమునన వర్తిల్లు నుద
గ్రవ్యాదయుఁడు. విరా. 1-74; విరా. 2-148

2. భయంకరము.

శా. ...ఉదగ్రధ్వజా,ర్చిష్మత్త్వాకలితంబు సైన్య మిది యేఁ జేరంగ
శక్తుఁడనే. విరా. 4-62

3. వృద్ధము, మిక్కిలి పెరిగినది.

క. కోపించి యతఁడు దర్పా,టోప ముదగ్రముగ దళపటు ప్రదరము
లా, భూపాలుమేనఁ జొనిపిన. శల్య. 1-199

ఉదగ్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1, భయంకరుఁడు.

ఉ. ఉగ్రుఁ డనూనమాన మహిమోన్నతచిత్తుఁ డజయ్యవిక్రమో
దగ్రుఁడు హస్తలాఘవసమన్వితుఁ డేయునెడన్ సమగ్రకో,పా
గ్రహ బుద్ధి. విరా. 5-15

2. గర్వితుఁడు,

క. రక్కసుఁడో మానిసియో, నిక్క మెఱుంగము వధించె నృపసూ
నుని వీఁ, డొక్కరుఁ డుదగ్రుఁడై రథ,మెక్కి యరిగెడున్ దురా
త్మ నెయిదుఁడు కడఁకన్. సౌప్తి. 1-165; ఉద్యో. 2-172

3. సమర్థుఁడు, గొప్పవాఁడు.

ఉ. ...నీవ యొక్కఁడుం, దక్క నొరుండు దీర్పఁగ నుదగ్రుఁడు
బంధుఁడు లేమి వేఁడెదన్. ద్రోణ. 3-279

ఉదఙ్ముఖత్వము సం. వి. అ. న.

ఉత్తరమువైపు మొగము గలిగియుండుట.

ఆ. ... ఉదఙ్ముఖత్వ మొండెఁ బ్రాఙ్ముఖత్వ మొండెఁ బ్రాపించి
యిమ్మెయి నాచమనము సేయుటార్యమతము. అను. 3-284

ఉదఙ్ముఖుఁడు సం. విణ. (అ. ఇ. అ.)

ఉత్తరపు దిక్కు మొగము పెట్టినవాఁడు.

క. చనియె నుదఙ్ముఖుఁడై దివి, కనిమిషనాథుండు గౌరవాన్వయముఖ్యా
శాంతి. 4-410; శాంతి. 6-293

ఉదధి సం. వి. ఇ. పుం.

సముద్రము.

చ. ...వాడబ, బుదధిజలంబు ద్రాగెను మహోగ్రసముద్ధతి వాని
నన్నిటిన్. సౌప్తి. 1-93

ఉదపానము సం. వి. అ. పుం. న.

1 ఒకానొక తీర్థము.

వ. ...అరోహిణీనందనుం డరిగి చమసోద్భేదంబను తీర్థంబున నొక
రాత్రి వసియించి యుదపానంబునకుం బోయె.

తీర్థయాత్రలు సేవించు బలరాముఁడు దీనిని సందర్శించెను.

విశేషము:- త్రితుఁడు, ద్వితుఁడు, ఏకతుఁడు అను ముగ్గురు ఋషి పుత్రులు గలరు. వీరు రాజులచే యజ్ఞములు చేయించి గోసమూహమును గానుకగాఁబడసి నిజనివాసంబునకుఁ బోవుచుండిరి. త్రితుని వంచించి యేకత ద్వితు లాగోవులఁ దామే యపహరింపఁ దలఁచిరి పోవు సమయమున నొక తోఁడేలు వారి కెదురయ్యెను దానిఁ జూచి వారు భయపడి తొలఁగి పోవుచుండఁగా ప్రమాదవశమునఁ త్రితుఁడొక నూతఁబడియెను. అయ్యిరువురు వాని నుపేక్షించి ధేనువులఁ దోలుకొనిపోయిరి-త్రితుఁడు నీరులేని యానూతియందుండి సంకల్పరూపమున యజ్ఞసాధనంబునకుఁ బ్రతినిధులు సంపాదించుకొని క్రతువొనరించి సోమపానముచేసెను దేవతలు సన్నిధి సేసి హవిర్భాగంబులు గైకొనిరి. సరస్వతీ జలంబు తత్కూపంబున నుద్గతంబై యాసవనపతిని (త్రితుని) వెలికిఁ దీసి యుద్ధరించెను. అమరులు వరము కోరుకొనుమనిరి అందుల కా తపస్వి కుమారుఁడు ఆ కూపజలమున నాచమనము చేసినవారికి యజ్ఞముచేసి సోమపానము చేసిన ఫలమువచ్చు నటుల వరమీయుమని కోరెను. వార లట్లే యిచ్చిరి. ఆ కూపమునకే యుదపానము అని పేరు. శల్య. 2-153, 154. 155 156

ఉదయము సం. వి. అ. పుం.

1. ఉన్నతి, వృద్ధి, అతిశయము.

సీ. అంచితోదయము గృపాతిశయము...తే...కలుగు నక్షీణ పుణ్యో
దోహలుఁడు ధర్మసూనుఁ డున్న దేశంబున మానవులకు
విరా. 3-102

2. (సూర్యచంద్రాదులు) పైకి వచ్చుట

వ ...మార్తాండోదయంబు వెలుంగుటయుం గాలోచిత కృత్యంబులు

నిర్వర్తించి... భీష్మ. 2-21; శాంతి. 2-126

3. ఉద్గమము, వెడలుట.

వ. అరవిందంబులు వికాసంబు నొందెం బదంపడి తదీయప్రతాపోదయ సహావర్తి యగుచు. భీష్మ. 2-21

4. ఉద్భవము, పుట్టుక.

ఉ. ...ఇది సేయు నాయురు,త్పాదన మిచ్చు సంతత శుభంబులుఁ గీర్తి యొనర్చుఁ బుత్రపౌత్రోదయ మావహించు భరతోత్తమ తన్ వినినం బఠించినన్. శాంతి. 5-579

ఉదయశైలము సం. వి. అ. పుం.

తూర్పుకొండ, పొడుపుకొండ.

ఆ. అంత నుదయశైల మను నశోకద్రుమ సమితియందు. ఉద్యో. 2-118

ఉదయాద్రి సం. వి. ఇ. పుం.

తూర్పుకొండ, పొడుపుకొండ,

సీ. చిగురు టొంపము నును జిగి యొప్పు నుదయాద్రిఁ, బొలుపారు నవకల్పభూజ మనఁగ. ద్రోణ. 5-275

ఉదయించు సం. అ. క్రి.

పుట్టు, జన్మించు, కలుగు.

వ. అతనికి సూర్యుఁడును, అత్రికి సోముండును నుదయించి రాజ వంశంబులకుఁ గూటస్థులైరి. శాంతి. 4-206

వ. దానం బ్రబోధం బుదయించుటం జేసి యమ్మహామతికి బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ ధర్మంబులను నాశ్రమంబులు మూఁటను బుద్ధి రమింపదయ్యె. శాంతి. 6-257

2. (సూర్యచంద్రాదులు) పొడుచు, తోఁచు, ఉదయమగు.

వ. పదంపడి పద్మినీ ప్రమోద సంపత్కారుం డగు నరుణ కిరణుం డుదయించె. విరా. 3-35

ఉదరపోషణ; ఉదరపోషణము సం. వి. అ. న.

పొట్టపోసికొనుట, జీవనము చేయుట.

ఉ. ఏను మనంబు పెంపు సెడి యిప్పుడు నీచతరప్రచారగమం, బూని
నికృష్టనై యుదర పోషణకై తగవేని యెంతయున్, దీనతఁబొంది
యిమ్మెయి సుదేష్ణపనుల్ గనుఁగొనఁ జేయుచున్, హీనతనున్కి
మీకు వగ పేమియుఁ జేయద యేమి సేయుదున్. విరా. 2-218.

(ఉదరపోషణ-వ వర్ణలోపము)

ఉదరము సం. వి. అ. న.

1. కడుపు, పొట్ట.

(కీచక వధానంతరము ద్రౌపదిని జూచి) తే. కరమున నుదరముప్పళించి యమ్మరో రక్కెస యంచు నుల్ల, ములుకువాఱునై పుర జనంబులు దలంకి. విరా 3-86.

తే. శిశ్నము నుదరమును ధృతిఁ జేయఁ గాలుఁ, జూడ్కి వినికియు వినుమ విశుద్ధమానసమున మానస వాక్కుల విమలవిద్య, నవహితుఁడు రక్షించుఁ గళాగ్రగణ్య. శాంతి. 5-118.

2. గర్భము.

వ. తదనంతరంబ కాశీశ్వర కన్యాచైతన్యం బుదరంబు ప్రవేశించిన. ఉద్యో. 4-371

క. సురతటినీపుణ్యతమో, దరమున జన్మించినాఁ డుదాత్తవ్రతత, త్పరుఁ డతని కెల్ల ధర్మముఁ గరస్థలామలక సన్నికాశం బధిపా. శాంతి. 1-337

3. జలోదరాదిరోగము, ఉదరవ్యాధి.

చ. జ్వరమున గుల్మపీడ నతిసారమునన్ బలుపుండులన్ మహోదరమున వాతపిత్తకఫ దారుణ రోగములన్ నిరంతరాతురు లగువారు నిర్దయతఁ ద్రొల్లి వినోదముగాఁగ జీవులం, దరమిడి చంపినారు గురుఁ డల్లడపెట్టినవారుఁ బార్వతీ. అను 5-108.

ఉదరిండ్లు దే. వి. బహు.

ఇది పదరిలు అను పదమునకుఁ బాఠాంతరము. ఔక్కెము

సీ. గొడగులు నదరిండ్లు మడివడ. అను 4-388.

ఉదరిపడు దే. అ. క్రి.

హఠాత్సంభవములైన భయక్రోధాదులచే ద్రుళ్ళిపడు, చలించు అదరిపడు, ఉలికిపడు.

వ. అనిన విని ధృతరాష్ట్రుం డుదరిపడి విదురున కిట్లనియె. ఉద్యో. 2-391

వ. అమ్మహాధ్వని విని యుదరిపడి ధృతరాష్ట్రుం డిది యేమి రభసంబని విదురు నడిగిన వాతం డిట్లనియె. ఆది. 6-21

వ. అంత దేవతలెల్ల మహా వహ్ని శిఖాహతికి వెఱచి దేవేంద్రు పాలికిం బోయి ఖాండవంబున కైన యకాండ ప్రళయంబు సెప్పిన విని యుదరిపడి. ఆది 8-268

వ. అని యప్పుడ శకుని దుర్యోధనుం దోడ్కొని ధృతరాష్ట్రు నొద్దకుం జని యతని శరీర కార్శ్య వైవర్ణ్యంబులు సెప్పిన విని యుదరిపడి ధృతరాష్ట్రుండు. సభా. 2-101

(ఈ తావులనెల్ల సం.ము. అకాడమి ప్రతులపాఠము 'అదరిపడి' పాఠాంతరము 'ఉదరిపడి' సూ. అ. ని. ఉదరిపడు, ఉదరిపాటు అని శబ్దము లిచ్చినది. ఉసరిపడు క్రిందఁ బైని ఆది. 6-21 ఉదాహరణము గలదు.

ఉదరు దే. అ. క్రి. ('ఉదరిపలుకు' అనియే ప్రయోగము)

కోపించు, గద్దించు.

ఆ. అనుచు నుదరిపలుక హిడింబియుఁ గడు వెఱచి ఆది. 6-201

వ. నీతోడ బద్ధ సఖ్యంబుఁ జేసెద మఱి మమ్ముఁ బరమధార్మికులం బరమబ్రహ్మణ్యుల నేమి కారణంబున నుదరిపలికి తనిన గంధర్వుం డిట్లనియె. ఆది. 7-54

"కారణం బ్రూహి గంధర్వ కిం తద్యేన స్మ ధర్షితాః".
సం. భా. ఆది 170-59-(వావిళ్ళ)

ఉదలు స. క్రి.

విడుచు, వదలు (చూ. ఉదలుచు)

ఉదలుచు(లుచ్చు) స. క్రి. (స్వార్థమున 'చు')

వదలు, విడుచు.

క. కదియుచుఁ జాయుచుఁ బట్టుచు, నుదలుచుచుం బడుచు లేచు చుము
గుచు వడిగొం, చొరవెఱు కినుకం గడుఁ బెట్టిదముగఁ బెరఁగిరి
చలంబు డింపక కడిమిన్, విరా. 2-348

2 విదిలించు, విడిపించు.

ఉ. పాప వినిశ్చయుండు సతిపయ్యెదకొంగు కడంగి పట్టినన్, గోపము
తో నుదల్చికొని కోమలియున్ వెస వాని ద్రేయుడున్ అర.6-190

ఉదవాసము సం. వి. అ. పుం.

జలమందు నివసించుట, (తపస్సునకై) జలమందు నిలిచియుండుట.

చ. ...శశ్వదుదవాస మహావ్రత శీతపీడితా. చల మునిసౌఖ్యహేతు
విలసత్పడబాగ్ని శిఖాచయంబులన్, వెలిఁగెడు దానిఁ గాంచి
రరవిందనిభానన లమ్మహోదధిన్. ఆది. 2-28

ఉదస్తము సం. విణ. (అ. ఆ. అ.)

తిరస్కరింపఁబడినది- అవమానింపఁ బడినది.

వ. త్రిభువన వంద్యయైన శ్రీదేవియు, నిజ ప్రభాపటల పర్యుదస్త
ప్రభాకర గభస్తి విసరంబయిన కౌస్తుభంబును నారాయణు వక్ష
స్థ్సలంబున విలసిల్లె. ఆది. 2-16

ఉదాత్త సం. విణ. (అ. ఆ. అ.)

గొప్ప బుద్ధి గలది

చ. అశుచియుఁ గష్టుఁడున్ లఘువునైన నిజాగ్రజు మేనితోడ ని,
త్యశుచియుఁ బుణ్యశీలయు నుదాత్తయు నాఁజను నింతిఁ గోంచుఁ
గ,ర్కశమతి కీచకున్. విరా. 3-17

ఉదాత్తత సం. వి. ఆ. స్త్రీ.

1. గొప్ప తనము.

క. ఇతఁ డెవ్వఁడొకో రూపు ని,రతిశయమై మనమునకుఁ బ్రియం
బొసఁగెడుఁ జూచితిరే చిత్తంబు నుదా,త్తత గానఁగ నయ్యెడున్
వదనమున భంగిన్. విరా. 1-258; శాంతి. 2-149

2. ఔదార్యము.

ఆ. శౌర్యముననొ వృద్ధసంసేవవలననొ, తపముననొ యుదాత్తతాని

రూఢి, గలిగి మమ్మంసరకుగాఁ గొనకున్నాఁడ, వేమికతము దీని
నెఱుఁగఁ జెపుమ. శాంతి. 4-425

ఉదాత్తత్వము సం. వి. అ. న.

ఉదాత్తత, గొప్పతనము.

వ. అవ్విప్రుండు గలంకయుఁ గొందలంబును లేని డెందంబుతో నద్దా
నవు నాననంబు గనుంగొనిన నా ధైర్యధుర్యుం గనుంగొని తదీ
యంబగు నుదాత్తత్వంబునం జిత్తంబు రంజిల్లి. అను. 4-881

ఉదాత్తము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఉన్నతము, గొప్పది.

చ. ఇది యొక ముద్దరాలు పను లేమియుఁ జేయఁగ నేరదెంతయున్
మృధ వొక కీడుపాటునకు మేకొనఁజాల దుదాత్తచిత్త యొంటి
దిరుగు దాని కోర్వదు. విరా. 1-108

శా. ... ఆ యోఁగి సమ్మాన విస్తారోదాత్తము. విరా. 2-209

2. మనోజ్ఞము, ఒప్పిదము.

చ. మనమున నూఅడిల్లు మనుమానము మానుము నన్ను నేలు మే,
పనులు నదాత్త నాగరిక భంగుల నీమది కెక్కునట్లు నే,ర్పును
భయభక్తులన్ మెఱయ రూపునఁ జేసెద. విరా. 1-328

3. ఉదారమైనది, దయగలది.

చ. అనిన సుదేష్ణ యిట్లనియె నంతవునంతకు మద్గృహంబునం,దునికికి
సమ్మతించితి నిజోచిత వృత్తిఁ జరింపు వాదునం,దముల మదీయ
వల్లభు నుదాత్తమతిం బరికొంచుకొమ్మని నీ. మనమున కెట్టు
లూఱట సనుస్తము నట్టుల చేసెదం దగన్. విరా. 3-67

4 దృఢమైనది మేలైనది,

క. ఉత్తరుఁడు సత్వరంబుగ, దత్తనువున మఱువు దొడిగి తానును
హృద్యోదాత్తంబగు కంటక మిడి. చిత్రము పని గ్రమ్మఱింపఁ జిక్కి
మడి పడఁగన్ విరా 4-40

5 అందమైనది.

క. ఉత్తర నలంకరింప ను,దాత్తాభరణాది వస్తుతతి యొసఁగి

నరేంద్రోత్తముఁడు. విరా. 5-888

వి. అ. పుం.

స్వరభేదము (వ్యతి. అనుదాత్తము)

వ. ఒక్కనాఁడు బలి యను రాజు గంగాభిషేకార్థంబు వచ్చినవాఁడయ్యింధన బంధనంబున నుండియు నుదాత్తానుదాత్తస్వరిత ప్రచయ స్వరభేదంబు లేర్పడ సలక్షణంబుగా వేదంబులం జదువుచుఁ దరంగపుట్టనంబునం దన యున్న దరిఁ జేరవచ్చిన వానిఁ దీరంబు జేర్చి. అది. 4-230

"ఉచ్చై రుదాత్తః" పాణిని అష్టాధ్యాయి.

"తాల్వాదిషు భాగేషు స్థానేషూర్ధ్వభాగే నిష్పన్నోఽ అనుదాత్తః" —సిద్ధాంత కౌముది.

చూ, అనుదాత్తము.

ఉదాత్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

అధికుఁడు, గొప్పవాఁడు

క. అలఘు బలవిక్రమోదాత్తులకైనను బలము లేక దోర్గర్వముమై. గెలువఁగవశమె ఉద్యో. 1-15

ఉదానము సం. వి. అ. పుం.

ప్రాణాది పంచవాయువులలో నొకటి

సీ. మతి నపానమున సమానంబునందు నీ శానమిత్త్రాప్సరస్సమితులు.. అను. 4-196

ఉదానుఁడు సం. వి. అ. పుం.

ఒక వాయువు. సమానునివలనఁ గలిగినవాఁడు.

వ. పవనుల వినుము చెప్పెద సమానుండు దైవత సంఘ సంభవుండతనికి నుదానుండును నుదానునికి వ్యానుండును వ్యానునకు నపానుండును నపానునికి ప్రాణుండును జనియించిరి. శాంతి 6 807

శ్లో. తత్ర దేవగణాః సాధ్యామహాభూతా మహాబలాః,
తేషామప్యభవత్పుత్రః సమానో నామ దుర్జయః ॥
ఉదాన స్తస్య పుత్రోఽభూద్వ్యాన స్తస్యాభవత్సుతః,

అపానశ్చ తతో జ్ఞేయః ప్రాణశ్చాపి తతోఽపరః ॥
అనపత్యోఽభవ చ్ఛ్రాణో దుర్ధర్షశ్చ తుతాపనః.
సం.భా. శాంతి. 329-32, 33,34 (వావిశ్ర)

ఉదారత్వము సం. వి. అ. న.

ఔదార్యము.

వ. భవదీయ బాహావిహారంబు నుదారత్వం బిట్లుండునే యని యగ్గించుచు నరిగి. ద్రోణ. 5-13

ఉదారము సం. విశే. (అ. ఆ. అ.)

గొప్పది, అధికమైనది.

వ అపహసిత శిలోదారంబును, కనకపట్టికా మండితంబునునైన గదా దండంబు విపులాంసపీఠంబున నమర్చుకొని వెడలె. శల్య. 2-95

ఉదారుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. దాత.

సీ. అర్థికిఁ బ్రాణంబులైనను డాఁపక, తమకించి యిచ్చు నుదారులార
విరా. 3-21

2. గంభీరుఁడు, మనస్సునందలి వికారములు వెలికిఁ దెలుపనివాఁడు.

మ. హరి మేనల్లుఁడు బాహువీర్య పటుశౌర్యస్ఫూర్తి త్రైలోక్య సుందరుఁ డాచారపవిత్రుఁ డంచిత కళా దక్షుం డుదారుండు... వరించుగాక యభిమన్యుం డీ సరోజాననన్. విరా. 5-363

ఉదాసీనత సం. వి. ఆ. స్త్రీ.

1. అనాసక్తి, ఉపేక్ష.

వ. కడయిన నుదాసీనత యుడిగి మేలు చందంబున భావించుచు.
విరా, 3-37

2. అసంగత్వము. దేనియందును జోక్యము లేకుండుట.

క. విను మూర్ఖ నాభితంతువు, జనియింపఁగఁ జేసినట్లు సత్వము గుణ సంజనకం బగు నది పురుషుఁడు, గనుట యుదాసీనత నవికారము గలదే. శాంతి. 5-174

ఉదాసీనత్వము సం. వి. అ. న.

ఉపేక్ష, అనాదరణము.

వ. ఏ నాయుధవ్యాపారంబు వలన నుదాసీనత్వంబు నొందినను నన్ను జయింప సమకూరు. భీష్మ. 3-308

ఉదాసీనము సం. వి. అ. పుం.

ఏ జోక్యము లేకుండుట, ఉపేక్ష సేయుట.

క. దాసీ దాస జనముల కుదాసీనము గాకయుండఁ దడయక యే మిత్రాసంగమొంది శత్రుని,రాసం బొనరించి తమ్ము నరసెద ననుమీ. ఉద్యో. 1-368

ఉదాసీనుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

1. నిరపేక్ష గలవాఁడు.

వ. నరేంద్రత్వంబు దెస నుదాసీనభావంబు నొంది బ్రాహ్మణ్యంబునందు సస్పృహుండవైతి అను. 2-31

వి. అ. పుం.

శత్రువును మిత్రుఁడునుగాని రాజు.

వ అరిమిత్రోదాసీనాదిక ద్వాదశ రాజమండలంబును. శాంతి. 2-208

తే. అరులు మిత్రు లుదాసీను లనుచు సంధి, విగ్రహాది షడ్గుణముల వెరవు లోఁ రుఁ, డలవరించుచు విజయంబు నాసపడుచు, నుండు నట్లు ముక్తి తెఱఁగిటు లున్నె యరయ. శాంతి. 6-197; ఆశ్ర. 1-68

ఉదిత సం. విశ. (అ. ఆ. అ.)

పుట్టినది. జన్మించినది,

ఆ. యజ్ఞసేనుకూఁతు నఖిజాత నాతని, యజ్ఞవేది నుదితమయిన దాని, ననఘ విధి వివాహమయి పాండునందనుల్, మిగుల మిత్రబలసమృద్ధులయిరి. ఆది 8-15

ఉదితము సం. విశ. (అ. ఆ. అ.)

1. ఉదయించినది, పైకి లేచినది.

క. తదనంతరంబ ద్రోణుం, డుదితార్కునిఁ గేణిసేయు నుజ్జ్వల రథ మెల్లదిశలు వెలిగింపగఁ బెట్టిదముగ మును గవిసె మొన గడిమితోఁ గదియన్. ద్రోణ, 1-137

2, పుట్టినది, కలిగినది.

క. ...ఉదితనినదకోదండుఁడై విరా. 5-115

తే. స్మృతియు సంప్రీతియును బ్రసన్నతయు మఱియు, నీ దృశములును సత్త్వ గుణోదితములు. శాంతి. 4-288

ఆ. యజ్ఞసేనుకూఁతు నఖిజాత నాతని, యజ్ఞవేది నుదతయైన దాని ఆది. 8-15

3. చెప్పఁబడినది.

తే. యోగతంత్రంబు సకల శాస్త్రోదితంబు శాంతి. 5-598

వ. ...విశ్వా విశ్వంబులు...చలాచలంబులు ననునవి వేదోదితంబులు. శాంతి. 4-140

4. ప్రసిద్ధి కెక్కినది.

ఆ. అతని కోఘవంతుఁ డనువాఁడు జనియించె, నుదితయశుఁడు. అను. 6-62; శాంతి. 3-100

ఆ. ధర్మపుత్రుని తోడి పొందొప్పదయ్య నీకు నుదితశౌర్య. ఆది. 8-14

పి. ఉదిత సత్యరతుల, ఆది. 8-14

ఉదితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. ఉదయించినవాఁడు.

వ. నవోదితుండైన భానుండునుం బోలె. ... కర్ణ. 1-56

2. పుట్టినవాఁడు.

ఉ. ఆతత పక్షమారుతరయ ప్రవికంపిత ఘూర్ణ తాచల, వ్రాత మహార్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వల ప్రభా.ధూత పతంగతేజుఁ డుదితుండయి తార్క్ష్యుఁడు తల్లికిన్ మనః, ప్రీతి యొనర్చుచున్ నెగసె భీమజవంబున నభ్రవీథికిన్. ఆది. 2-38

ఉదిలకొను; ఉదిలగొను దే. అ. క్రి. (ఉదిల+కొను)

1. (భయాదులచే) చలించు, వణఁకు

అ ...బెదర వజ్రాయుధు, హృదయ ముదిలకొనఁగఁ బ్రిదశగణము.
ఆది. 2-21

క. పనరుఁడు మానసము ధృతి, నూన నుచితవృత్తి నుండు నుదిలగొనక
యెం,దైనను నెయ్యది యేనియు, వానికి దుర్లభములేదు వసుధా
ధీశా. శాంతి. 3-161; విరా. 2-24

2. కులుకు, మరియు.

గీ. తనలోచనములు వాదుమనసు నాఁచికొనఁగ నయ్యింతి ననుఁ
గనుఁగొనియె నాత్మ, గైకొనియె రాగరసమునఁ గడలుకొనియె,
మదన వికృతి బయల్పడ నుదిలకొనియె. విరా. 2-83

3. పరితపించు.

వ. మదనాగ్ని నుదిలకొని యగ్నిదేవుం డక్కాంతతో నేకాంతంబున
నిట్లనియె. అను. 1-49

ఉదీచ్యము సం. విణ. (అ. ఆ. అ.)

ఉత్తరపు దిక్కున నున్నది.

క. భారతవర్షముఁ దొడఁగి మ,హీరమణ యుదీచ్యములన యెక్కుడు
బలస,త్త్వారోగ్యాయుస్సుఖవు,దార్యారంభ గుణంబులంతకంతకు నర
యన్. భీష్మ. 1-25

ఉదీచ్యుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఉత్తర దిక్కువాఁడు.

చ. ....జయించె మహీశులం బ్రవర్ధిత యశుఁడై ప్రతీచ్యుల నుదీ
చ్యులఁ బ్రాచ్యుల దాక్షిణాత్యులన్. ఆది. 5-78

ఉదీర్ణత సం. వి. ఆ. (స్త్రీ).

ఉద్రేకము.

క. ఒక్కటఁ గడంగి శల్యునిఁ, బెక్కమ్ముల నొంచుటయును భీష్మ
ద్రోణుల్, గ్రక్కునఁ దఱిమిన నయ్యెరు, దిక్కుల సైన్యములు
నత్యుదీర్ణత బెరసెన్. భీష్మ. 1-243

2. ఆధిక్యము.

ఉ. ఒక్కఁడ చన్నవాఁడు విజయుండు మహీరజ మెక్కుడయ్యె న,
ద్దిక్కునఁ బాంచజన్యము యుదీర్ణత మ్రోయఁదొడంగె.
ద్రోణ. 3-129

ఉదీర్ణత్వము సం. వి. అ. న.

గొప్పతనము.

వ. ఇట్లు ప్రసిద్ధ బలపరాక్రముండైన కర్ణు నుదీర్ణత్వంబు సెఱుచుట
కునై కవచకుండలంబులు భిక్షించి. శాంతి. 1-84

ఉదీర్ణము సం. వి. అ. న.

1. గొప్పది.

ఆ. కురుబలంబు గెలిచి గోవులఁ గ్రమ్మఱఁ దెచ్చు టెల్ల నీ యుదీర్ణ
బాహుబలము కాఁగ నీవు పలుకుము వెలిఁబుచ్చు, టుడుగు మధిపు
పాల నొందు తెఱఁగు. విరా. 5-227

2 అతిశయించినది, అధికము.

ఆ. దివ్య పరిమళంబు నవ్యవికాసంబు, నల్లసిల్ల వచ్చి యుర్విఁ బడినఁ
గాంచి రుచి యుదీర్ణ కౌతుక చిత్తయై, దాని బుచ్చికొనియె
మానవేంద్ర. అను. 2-207

ఉ. మేలి మదావళంబులును మేటిహయంబులుఁ దమ్ము గ్రమ్మిపిండు నా,
ఖీలతఁ జుట్టి రాఁగ రథబృందముతోఁ గురురాజు కర్ణు దోర్లీలకుఁ
దోడ్పడం గడఁగె రేణు వుదీర్ణముగా నతండు పాంచాలబలంబు
పై నడరె శౌర్యసముద్భట బాహువీర్యుఁడై. కర్ణ. 2-156

3. గర్వించినది, ఉద్రేకము పొందినది.

తే. కర్ణనందనుఁ డిట్లత్యుదీర్ణభంగిఁ, బాండురాజ తనూజుల బలము
సెల్లఁ, గనువు గొట్టంగఁ జొచ్చినఁ గినిసి నకులు, నాత్మజుండు
శతానీకుఁ డతని దాఁకి. ద్రోణ. 1-196

ఉదీర్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఉద్రేకము పొందినవాఁడు.

వ. ...కోపంబు రూపంబు గైకొన్న కైవడి నదీర్ఘుండై యక్క
ర్ణుండు. ద్రోణ. 4-232; శల్య. 1-175.

ఉదుంబరము సం. వి. అ. పుం.

మేడిచెట్టు.

వ. ఋతుకాలంబున నీ తల్లి యశ్వత్థంబును నీ వుదుంబరంబును
నాలింగనముసేసి భక్తితో మీమీ చదువు లుపయోగించునది.
అను. 1-110.

నపుం.

మేడిపండు.

ఆ. తాను బ్రకృతి బ్రకృతి దనయందు నిల్చు నిల్చినను దాన వికృతిఁ
బొందకుండుఁ, బురుషుఁ డుదక మత్స్యముల యుదుంబర మశక
ముల సంగంబు కరణి గలుగ. శాంతి. 6-108.

ఉద్గతము సం. విణ. (అ. ఆ. అ.)

1. పుట్టినది.

ఉ. ఉల్లము దల్లడిల్లఁ దను వుద్గత ఘర్మజలంబు దాల్చుచున్, డిల్ల
పడంగ. విరా. 2-91; శాంతి. 3-281

2. పైకి వచ్చినది, ఊఱినది.

వ. సరస్వతీ జలంబు తత్కూపంబున నుద్గతంబై యా సవనపతి నుద్ధ
రించె. శల్య. 2-155

3. బయలు వెడలినది.

తే. అచ్యుతాననోద్గతము వేదార్థమయము, యోగసాంఖ్యాత్మకము
నైన వాగమృతము, గర్ణపుటపేయముగఁ జేయు గారవమున.
శాంతి. 6-389.

తే. సత్యభామ గోపఁ మడరి వనితా స్వభావోద్గతాశ్రు పూర,
యగుచు హరి యగ్రతలమున కరుగుదెంచె, మౌస. 45.

ఉద్గతి సం. వి. ఇ. స్త్రీ.

1. బయలు వెడలుట

క. ఫిశ్రూనము దెనకుఁ జన న,య్యతివ భయ్రాంతచిత్తయై కాష్ప జలోద్గతి మొగముఁ గప్ప నిట్లని, యతిరావముగా నొనర్చె నాక్రందనమున్. విరా. 8-18; కర్ణ. 3-38

2. పుట్టుక, ఉదయము.

క. ఘృతములు పైఁజల్లఁగ న,చ్చితిఁ బేర్చన సప్తజిహ్వ శిఖల రవము నూర్జిత సామగాన వాదో,ద్గతియును హాహారవంబుఁ గలసి చెలంగెన్. మౌస. 1-142

ఉద్గతుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

బయటకు వెడలినవాఁడు, పుట్టినవాఁడు.

వ. అప్పుడు తదీయ బ్రహ్మరంధ్రోద్గతుండును మహాజ్యోతిర్జ్వాలాకృతియుం బ్రాదేశమాత్రుండు నగు పురుషు నెదిర్కొని శాంతి. 4—166

ఉద్గమము సం. వి. అ. పుం.

1. పుట్టుక, కలుగుట.

దుర్గతి రోగోద్గమ చికిత్సకా. విరా. 2-364

2. పైకివచ్చుట, బయటకు వెడలుట, కాఱుట.

మహాస్రగ్ధర:- బాష్పోద్గమము వాదువు వక్త్రింబులన్, సౌప్తి. 1-214; అర. 8-264

ఉద్గమించు సం. అ. క్రి.

పుట్టు, కలుగు.

సీ. ఘోటకోత్తమరోమ కూపంబులం దెల్ల, నొక్కట ఘనధూమ ముద్గమించి. అశ్వ 8—112

ఉద్గాత సం. వి. ఋ. పుం.

యజ్ఞమునందు సామవేదతంత్రము నడపువాఁడు.

వ. కౌత్సుం డుద్గాతగా... యాజ్ఞికు లగ్నిముఖంబు సేసి వేల్వందొడంగిన. ఆది-2-210

ఉద్గారి సం. విణ. (న్. ఈ. న్.)

కాలునది, స్రవించునది, క్రక్కునది.

లయగ్రాహి :- దంతవలభీరభస దంశోద్గారి రుధిరా ధరు... అద్ద
నుజవీరుఁ గని అర. 7-96

ఉద్గీతము సం. విణ. (అ. ఆ. అ.)

1. చెప్పఁబడినది.

తే ఆతఁ డరణ్య కోద్గీతమైన వాక్య, సంచయము విష్ణుగుణించి
పఠించె నధిప. శాంతి. 6-362

2. పఠింపఁబడినది, పాడఁబడినది.

శా. ఉద్గీతామ్నాయుఁడు... పారాశర్యుండు. అర. 6-108

ఉద్గీతి సం. వి. ఇ. (స్త్రీ).

సామగానము చేయుట.

క. ధౌమ్యుఁ డరిగె వి, చారజ్ఞుఁడు రౌద్రయామ్యసామోద్గీతిన్.
సభా. 2-308

ఉద్దండ సం. విణ. (అ. ఆ. అ.)

క్రూరాత్ములైనవారు.

వ. శునస్సఖుండు దన యభిధానం బభివ్యక్తంబుగా నుగ్గడించినం గృత్తి
నీపేరు దెలియంజెప్ప విదియేమి యనవుడు నతండు తేటపడం
జెప్పి యుండం జెప్పవనియెద విట్లంట తప్పుగాదె యిట్టి యుద్దం
డవు మత్తిోదండంబుపాల వడుము. అను. 3-222

ఉద్దండత సం. వి. ఆ. (స్త్రీ).

1. భయంకరత్వము

ఉ. ... ఆ,తం డుడివోక లేక సమదంబున ఖడ్గము ఖేటకంబు ను,
ద్దండతఁగొంచుఁ దేరు డిగి తాఁ గవిసెన్ రయ ముల్లసిల్లఁగన్.
విరా. 5-151

క. చండ భుజబలమునై యు.ద్దండత నరుఁ డడర నెమరఁ దరమే
సికున్. ఉద్యో. 4-48

2. విజృంభణము.

క. పాండవుల దిక్కు వీరు ల,ఖండిత బలులైన వామొగంబునఁ బడి యు,ద్దండత చూపఁగ లేరు శి,ఖండిని నొక్కరుని జంపఁగాని కుమారా. ఉద్యో. 4-270.

ఉద్దండము సం. విణ. (అ. ఆ. అ.)

భయంకరమైనది.

ఉ. ... దోర్బలో,ద్దండ మహాసుర ప్రతతి దర్ప మడంచి ప్రియం బొనర్చి యా,ఖండలుఁ డున్న గద్దియ సగంబున నుండె.

విరా. 1-85.

ఉద్దండుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

భయంకరుఁడు.

శా. ... వీరకే,తుం దుర్గంబున దాఁకి యగ్గురుని సూతు న్నొంచి యేనమ్మ లు,ద్దండుండై తనువాడ నేయుటయు. ద్రోణ 4-97.

తే. కడఁగి వెనుకొన్న పాండవో,త్కరము నొకడ, నిలువరించె నుద్దండుఁడై నీ తనూజుఁడు. శల్య. 1-290.

ఉద్దవిడి దే. అవ్య. ద్రు.

శీఘ్రముగా, వడిగా, వెంటనే

ఆ. ఉద్దవిడిన పసుల నూఁచముట్టుగఁ దెత్తు, నతఁడు వెనుక వచ్చి యడ్డుపడిన,చోటఁ బాండురాజసూనుల నరయుదు.

విరా. 3-120, ఉద్యో. 3-389.

ఉద్దహనము సం. వి. అ. న.

కాల్చుట. తగులఁబెట్టుట.

శా. ...అప్పార్థుఁ డా,గ్నేయాస్త్రం బరఁబోసి... రా, ధేయాంగోద్దహనాభిలాష మెడఁదన్ దీపింప బెట్టేసినన్. కర్ణ. 3-287.

ఉద్దామత సం. వి. ఆ. స్త్రీ.

భయంకరత్వము.

క. భీముని ముందటి బల ము,ద్దామతఁ గాళింగ సేనఁ దలపడి.

భీష్మ. 3-61.

ఉద్దామము సం. విణ. (అ. ఆ. అ.)

1. అధికము.

శా. వీరాలాపముల్ వల్కి యుద్దామక్రోధ శిఖా కలాప వికటోద్య
ద్భ్రూకుటిస్ఫూర్తియై. విరా. 3-139

2 బెట్టిదము.

వ. ఉద్దామంబైన కామంబు విడుపు వడకున్నఁ జిత్తంబు నిర్వృతి
గలుగునే శాంతి. 4-44

3 భయంకరము.

క. ఈ మత్స్యపతి సహాయముగా మాకుం దీర్పరాని కార్యము గలదే,
సామాద్యుపాయపరుఁ డుద్దామ భుజా బలయుతుం డితఁడు
కేవలుఁడే. ఉద్యో. 1-30

ఉద్దాముఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. భయంకరుఁడు.

తే. భీమనాదుండు భీముఁ డుద్దాముఁ డప్రతర్క్య తేజోమయుఁడు.
శాంతి. 5-214

క. భీమార్జునులకు రణమున, నే మగలును బ్రతియె వీరు నేనను
సైన్యోద్దాములమై నడచిన నే,భూమీశులు నెదిరి బ్రతికిపోవం
గలరే. ఉద్యో 5-28

1. అధికుఁడు

వ. విభవోద్దామా. విరా. 2-1

ఉద్దాలకుఁడు సం. వి. అ. పుం.

1. ఒక ముని.

వ. ఉద్దాలకు నధ్వరంబున. శల్య. 2-159

2. ఒక ముని, శ్వేతకేతుని తండ్రి.

వ. ఉద్దాలకముని నిజతనయు శ్వేతకేతుని విప్రులయెడ మిథ్యోప
చారుం డని యెఱింగియుఁ బరిత్యజించె. శాంతి. 2-188

(వీరిర్వురు నొక్కరే యైయుందురు)

ఉద్దీపించు సం. అ. క్రి.

1. విజృంభించు, చెలరేగు.

మ. ...కన్నె కయ్యంబు న్వర్థి భవత్పుత్రుమీఁది కోపమున నుద్దీపింప నేతెంచి ర,య్యభిమన్యుండును ద్రౌపదేయులును మాద్రేయద్వంతి యాా భాకృతిన్. భీష్మ. 1-110

2. ప్రకాశించు, వెలుఁగొందు.

వ. సాత్యకి...కృతవర్మనిం దాకి యేసిన నతండునుం బోగలేని మంట చందంబున నుద్దీపించి సాయకజ్వాలలు నిగిడించిన నవి మగిడించి యాాశై నేయుండు. ద్రోణ. 4-82

3. ప్రజ్వలించు, మండు.

వ. ...ఇద్దురాత్ముండు సభలోన నసభ్యంబులగు మాటలు ద్రౌపది నుద్దేశించి యాడిన నుద్దీపించిన కోపం బజాతశత్రునకుఁ బ్రియంబుగా నడంచుకొని యుండిరి. కర్ణ. 2-214

ఉద్దీపితము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి ప్రజ్వలింపఁ జేయఁబడినది.

క. చూపులు మిఱుమిట్లు గొనఁగ. నేపారిన వానరేంద్రు నెసకంబున ను,ద్దీపిత మగుపడగ భయద రూపంబునఁ గ్రాలఁగా నరుఁడు దోతెంచెన్. ద్రోణ. 3-34

2. ప్రకాశింపఁజేయఁబడినది.

క. క్రేవులు దోరా దుర్గతిఁ, బ్రాపింపఁ గలార యిట్టి భావిచరిత ము ద్దీపిత బోధమునం గని, మీపై కృపఁ జెప్పవలసె మీకుం దెలియన్. అను. 3-20

ఉద్దీపితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. రెచ్చఁగొట్టఁబడినవాఁడు.

క. ఏపున హిడింబసుతుఁడును, ద్రౌపదిపుత్రులు సుభద్ర తనయుఁడుఁ గోపోద్దీపితులై. భీష్మ 3-180

2 ప్రకాశింపఁ జేయబడినవాఁడు.

క. నిత్యసత్యాత్మతోద్దీపితుఁడై. శాంతి 5-64

ఉద్దీప్తము సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి వెలుఁగొందినది, ప్రకాశించినది.

శా....శాస్త్రద్వావా సంవల్గనోత్కృష్ట స్యందనముం గనద్ధనువు నుద్దీప్త ధ్వజంబుం దగన్, ధృష్టద్యుమ్నుఁడు వాల్పె నైజ విలసత్తేజో విరాజద్గతిన్. భీష్మ. 1-117

ఉద్దీప్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

మిక్కిలి ప్రకాశించినవాఁడు, వెలుఁగొందినవాఁడు.

శా. మద్రేశున్ వెసఁదొందనేసె నతనిన్ మన్నించు జోదుల్ప్రతాపోద్రేకంబున నొక్కపెట్ట రథవేగోద్దీప్తులై తాఁకినన్. భీష్మ.1-279

తే. గగన మధ్యంబునకు వచ్చి ఖరకరుండు, దేఱి చూడంగరాక యుద్దీప్తుఁడగుచు, నెట్లు వెలుఁగొందు ద్రోణుఁడు నట్ల వెలుఁగు, చున్నఁ గనుఁగొని ధర్మజుం డురవడించి. ద్రోణ. 1-148

ఉద్దీప్యమానము సం. విశే. (అ. ఆ. అ.)

వెలుఁగొందుచున్నది.

సీ. రత్నయూపంబును రజత వరాహంబు నుద్దీప్యమాన మహోరగంబుఁ, గేతనంబుల నొప్పు ... భూరిశ్రవునకు సైంధవునకు రారాజునకు. ద్రోణ. 3-288

ఉద్దేశము సం. వి. అ. పుం.

1. ప్రదేశము.

వ. ప్రోవులు గొనియున్న ప్రేవుల మనలావుగల యంచపిండు పేరాఁకలి నటిమటిం బెటికినఁ గుటుకులు గట్టిన మృణాళనాళంబుల నొప్పు కమలాకరోద్దేశంబులఁ గ్రేణిసేయు ప్రదేశంబులును. విరా. 3-236

క. చలదళిపుంస్కోకిలకుల, కలరవ ముఖరిత లతాంత కర్మఫలాళీ, లలిత మహీరుహమాలా, మిళితోద్దేశముల విశ్రమించుచు లీలన్ అర. 4-6

వ జీవితేశ్వరు వామబాహువు నిజవామభుజంబుపయి నిడికొని దక్షిణ హస్తంబున నతని గ్రుచ్చి కౌఁగిలించి మందగమనంబున నాశ్రమో ద్దేశంబునకు మగిడె. అర. 7-267

2. లక్ష్యము, గుఱి, అనుసంధానము, గుఱిగాఁ జేయుట.

వ ...అవగయను మహానదిం బితృతర్పణంబుసేసి పితృదేవోద్దేశంబున నొక్క బ్రాహ్మణునకం గుడువం బెట్టినఁ గోటి బ్రాహ్మణులు కుడిచిన ఫలంబగు. అర. 2.268

3. ఉదాహరణములతో వివరించుట.

వ అని నిర్దేశించి యుద్దేశరూపంబునం గర్మంబుల తెఱం గెఱింగించి యింక నేమి యడుగవల తడుగు మనిన. అను. 5-122

4. ఊహ, అనుకొనుట, తలంపు.

వ సైన్యద్వయంబును రయంబునం గలయం బెరసినం బెందూళి యెగసి తఱితోఁ గవియుదెంచు తమంబునకుం దోడుపడి చూడ్కులు నిగుడ నీకున్నను దమకంబునం దమతమ పేళ్లు బిరుదులు నుగ్గడించుచు నగ్గరిక సొంపునను సన్నల నుద్దేశంబుల నద్దెస నిద్దెస వీరులు పోరుచుండ. ద్రోణ, 5-143

5. అభిప్రాయము.

క. జనకునకును స్వామిత్వము, తనయోద్దేశమునఁ గలిమి తథ్యము యది యజ్జనసికిఁ గలుగున కావున, జనుఁ బనిఁ బంపంగ నిన్ను జన నుత నాకున్. అది. 4-241

ఉద్దేశించు సం. స. క్రి.

1. గుఱించి

వ. గాంగేయుండు కౌరవేశ్వరు నుద్దేశించి ధర్మార్థ సంగతంబును, సువిహితంబునుగా నిట్లను విరా. 4-220

వ. అగ్రజు నుద్దేశించి బీభత్సుండు భీమసేనున కిట్లనియె. విరా. 5-305

వ. ద్రుపదుం డనపత్యుండగు తన మహిషి విషాదంబు దీర్పందివురటను గాంగేయు తోడి రోషంబునను శివుని నుద్దేశించి తపంబుసేసిన

నద్దేవుండు ప్రత్యక్షమై. ఉద్యో. 4-369; భీష్మ 3-320

2. భావించు, అనుకొను, తలఁచు

వ. ఇంద్రుండు వానియొద్దకు వచ్చి నీవేమి యుద్దేశించి యుగ్ర తపంబుఁ జేసెద వనిన. అర. 3-258; విరా. 1-175

ఉద్ద్యోతనము సం. విశే. (అ. ఆ. అ.)

ప్రకాశింపఁ జేయునది.

క. భూతంబుల సంసరణము, భూతభవద్భావి కార్యములు గర్మ సముద్ద్యోతన భంగియు నీయఱ, చేతివి కావె కురువంశ శేఖర జన్మా. శాంతి. 2-101

ఉద్ద్యోతమానము సం. విశే. (అ. ఆ. అ.)

ప్రకాశించుచున్నది.

తే. అర్జునుఁడు గవియించిన యంప మూడ, మంచు దళముగఁ గప్పిన మారణాంకు, జాలముల వెస విరియించె శాంతనవప్రశంగుఁ డుద్యోతమాన ప్రతాపలీల. విరా. 5-169

ఉద్ద్యోతితము సం. విశే. (అ. ఆ. అ.)

1. ప్రకాశము కల్పింపఁబడినది. ప్రకాశితము.

క. ఆద్యపురుషోపలాలిత, ముద్ద్యోతిత రోచిరుద్గమోగ్రం బరిని, ర్భేద్యము దివ్య జనన మన,వద్యంబది కార్ముకైకపరము గుమారా విరా. 4-121

2. బయవ్వెడలినది, బహిర్గతమైనది.

క. పాతాళమునకుఁ జని యం,చాతతమై ప్రణవరూపమగు నాదంబు, ద్ద్యోతితము సేసె నది యా, దైతేయులు విని పటుప్రతాపంబెసఁగన్. శాంతి. 6-485

ఉద్ధత సం. వి. ఆ. (స్త్రీ).

ఏడుగురు కుమార మాతృకలలో నొకతె - బాలగ్రహము. పది యాఱే డులు ప్రాయము వచ్చు వఱకు నరులను బాధించును. ఆ సమయ మున మ్రొక్కినను, కొల్చినను, వేఁడినను కనికరముతో వదలిపోవును. అర. 5-245 మొ. 250 వ

ఉద్ధతము సం. విణ. (అ. ఆ. అ.)

1. పెచ్చు పెరిఁగినది. అతిశయించినది.

తే. ఉఱక యేచి త్రిగర్తులు నుద్ధతముగఁ, జెలఁగి మార్కొని పొదివి సంకులముగాఁగ. విరా. 3-211

2. మదించినది.

సీ. ఒక మత్తకరిఁ జూచి యోటమైనొదఁగిన నుద్ధతకరిఁ జేసి యొసఁగె జయము, శాంతి 3-98

3. కఠినమైనది. ఉరువైనది.

మ. పిడుగుల్వోని మహోద్ధతాశ్మముల నాభీలంబుగా దైత్యు లి, ట్టడువన్. అర. 7-98

ఉద్ధతి సం. వి. ఇ. స్త్రీ.

1. గర్వము, దర్పము.

ఉ. నిర్మలా, తూర్జిత కీర్తికారణ రణోద్ధతి వెల్వెలఁబాఱ నేటికిన్. విరా. 4-186

క. నీసుతుఁడు సమర విషయో, ల్లాసంబున నంగకంబులం బొంగారం, గా సుస్వరమున నా కుం,తీసూనునిఁ బిలిచె నుద్ధతిన్ రణము నకున్. శల్య. 2-208

2. అహంకారము, అభిమానము.

క. మతి నెప్పుడుఁ దా ధర్మ, స్థితి నూహించుచును హితులు సెప్పెడి వెరవు, వృద్ధతిదక్కి యాచరించుచు, జితేంద్రియత గలిగి నడపఁ జెందు శుభంబుల్. సౌప్తి. 1-78

3. సంరంభము, ఆటోపము, వేగిరపాటు.

శా. ....శతా,నీకుం డుద్ధతి నేఁగు దెంచె నఖిలానీకంబు నుప్పొంగఁగన్. విరా. 3-145

4. ఔన్నత్యము. ఆధిక్యము.

ఉ. ... వన్యబల ముద్ధతిఁ గొల్చు మృగేంద్రురేఖ శోభిల్లుచు నుండ. విరా 3-148

5. ప్రకోపము, ఉల్బణము.

మత్తకోకిల :— వృద్ధుఁడై నతటిన్ బలంబును వీఁకయుం దఱుగంగ
దుర్బుద్ధి వాటిల ప్రమగ్గి యింద్రియముల్ విశక్తతఁ బొంద దో,
షోద్ధతిన్ రుజ లుద్భవింపఁగ నొందు రూపగు పాశసంబద్ధుఁ జేసి
జముండు దివ్వఁగఁ బాయు నబ్భవముం దుదిన్. స్త్రీ 1-41

ఉద్ధతిమాన్చు మి. క్రి.

గర్వమణఁచు, చంపు

ఉ. తక్కినవార లాతనికి దవ్వుల చోటుల వారు వాయుజుం,
డొక్కఁడ యింక సింహబలు నుద్ధతి మాన్చిన మాన్పువాఁ డతం,
డక్కడ నిల్చెఁ గావలయు నాసతి ద్రౌపదిగాఁగ నోపు వే,
ఱొక్కరుఁ డాజిఁ గీచకుల నోర్వఁగఁ జాలమి మీ రెఱుంగరే.
విరా. 3-115

ఉద్ధతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. గర్వముగలవాఁడు, అవినీతుఁడు.

వ అనిన విని యాజ్ఞసేని యిట్లను...ఒక్క కారణంబున నుద్ధతులగు
విరోధుల చేతం బతులసన్నిధిం దలవట్టి యీడ్వంబడి వనంబునకరిగి
విరా, 1-818

2. అహంకారి, స్వాతిశయము గలవాఁడు.

వ. ఇవ్విధంబున దుర్యోధనుం డుద్ధతుండై మఱియుం బెద్ద యెలుం
గునఁ బలుకుచుండ. శల్య. 2-113; విరా. 3-118

ఉద్ధరణము సం. వి. అ. న.

1 మీఁదికెత్తుట.

క అమృత మథనమున మంథనగము లీలోద్ధరణ కేలిఁ గైకొని
సురసంఘమునకుఁ బ్రియ మొనరించిన, యమేయుఁ గూర్మాత్మ
నంబుజాతుం గొలుతున్. శాంతి. 2-40

ఆ. ...కశ్యపుఁడు నిజోరువు నెఱి, గ్రుచ్చి దాఁపుగాఁగ నిచ్చియెత్తె

వ. అదికారణంబుగా ధరణియుర్వియనం బ్రసిద్ధి వహించె నయ్యుద్ధరణ
సమయంబునం గాశ్యపి గశ్యపుని వేఁడుకొని. శాంతి. 2-89-90

2. ఆపదనుండి తొలఁగించుట, రక్షించుట.

వ నీ వమ్మహారాజుచేత దండింపంబడుటం బుణ్యాత్ముండవును వంశో
ద్ధరణ సమర్థుండవు నైతివి సంతోషింపుము - సౌమ్యు
శాంతి. 1-169

వ నీగర్భంబున నున్నవాఁడు సూర్యానల సమ ప్రభుం డైన
పుత్రుం డుభయకుల దుఃఖోద్ధరణ సమర్థుండు సుమ్మీ నీవు
వగవక నీ యగ్రజువొద్ద నుండు మని జరత్కారువు నూరార్చి.
ఆది. 2-160

క- ధర్మతత్త్వోద్ధరణా. అను. 5-488

ఉద్ధరించు సం. స. క్రి.

1. పైకిఁదీయు, వెలువరించు.

వ. దేవయాని యను దానఁ బ్రమాదవశంబున నిమ్నూతం బడి వెలువడ
నేరకున్నదానను నన్నుద్ధరించి రక్షింపు మనిన. ఆది. 3-143

వ. ఇమ్మడువు మహామత్స్య సంకులంబు గావున నపాయంబు వొంద
కుండ నన్నుద్ధరించి యొండెడం బెట్టవే, యేను నీకుఁ బ్రత్యుప
కారంబు సేయనోపుదు ననిన. ఆర. 4-220

2. కాపాడు, రక్షించు, ఆపదనుండి తొలఁగించు.

వ. నీవింతకుఁ జాలుట యెవ్వరు నెఱుంగరే యెట్లును సంగరంబున
మమ్ముద్ధరింపు మనియె.
ఉద్యో. 2-244; శల్య. 2-155; కర్ణ. 3-179

3 (ముల్లు మొదలగు వానిని) వెలికిఁదీయు, ఊడఁదీయు.

వ. వినిద్రకరణంబయిన నా హృదయ శల్యంబు నుద్ధరింపుము.
ఆది. 6-180

4. తరింపఁజేయు, పుణ్యలోకప్రాప్తి గలిగించు

వ. లోకోద్ధారంబను తీర్థమాడి కులంబు నుద్ధరింతురు. అర. 2-268

ఉ. ఇక్కులల మెల్లను నుద్ధరింపఁగా, వచ్చిన పుణ్య దేవతవు.
సభా 1-152

ఉద్ధవుఁడు సం. వి. అ. పుం.

కృష్ణునకు హితుండైన యొకానొక యాదవుడు. ఆది. 8-176

ఇతఁడు యాదవులతోఁగలిసి రైవతకాద్రి మహోత్సవమునకేగెను.
యాదవ వినాశకాలమునఁ దపస్సు చేసికొనుట కడవికిఁబోయెను.
మౌస. 33

ఇతనిని గుఱించి శ్రీమదాంధ్ర భాగవతమున నిట్లు చెప్పఁబడినది.

క. సిద్ధవిచారు గభీరున్, వృద్ధవచో వర్ణనీయు వృష్ణిప్రవరున్, బుద్ధినిధి సమరగురుసము, నుద్ధవుఁ జూచి కృష్ణుఁ డొయ్యన పలికెన్.
భాగ. దశమ. 1483

ఉద్ధారుఁడు సం. విశే. (అ. రిణీ. అ.)

ధరించువాఁడు.

సీ అవ్వీరు లన్యశరాసనోద్ధారులై యతనిపైఁ బఱపిరి శితశరంబులు.
కర్ణ. 1-90

ఉద్ధురత సం. వి. ఆ. స్త్రీ.

1. ఆధిక్యము, అతిశయము.

క. నరనాథ యింక భీష్ముని, దురమునకుం దేకు మేను దోర్బలవిభవో, ద్ధురతం బాండుకుమారో,త్కరము ం దత్సేనలన్ మదంబడఁగింతున్.
భీష్మ. 3-167

2. దృఢత్వము, నేర్పు.

తే. గదగొని వైచె నుద్ధురత నతఁడు. ద్రోణ. 3-248

ఉద్ధురము సం. విశే. (అ. ఆ. అ.)

1. సమర్థమైనది, నిర్భరమైనది.

క. భరమువ నీ పోరెడు నెడఁ, బగమ విపాకంబు నీవు బలిమి మెఱపి యుద్ధురవృత్తి జయము గొనినం, బరితోషముఁ బొందు నన్ను భావించి మదిన్.
విరా. 2-198

2. అధికమైనది, దట్టమైనది.

క. శరవేగంబున సరుఁడు,ద్ధురమారుతచండభంగి దోఁపఁ దెరల్చెన్.
విరా. 4-270

సీ. ...పద్మనాభుఁడును దీవ్రకోపాగ్ని తనదు చిత్తమున నుద్ధురమై జనింపంగ.
మౌస. 61

ఉద్ధురుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1 ధీరుఁడు, బెట్టిసుఁడు.

క. పరిభవము రెండు దెఱఁగులఁ, దరుణీ తోఁచినది సాళ్వుఁ దగ దేర్తు నొ యుద్ధురుఁడగు భీష్మునిఁ దేర్చునొ, కరము ప్రియంబెద్ది వ్యా దయు గతముం జెపుమా. ఉద్యో. 4-297

2. సమర్థుఁడు.

చ. దురమున నర్జునప్రకట దోర్విభవంబు నెదుర్పఁజాలు నుద్ధురుఁ డొకరుండు గల్గునె. శల్య. 1-88; శాంతి. 8-174

ఉద్ధూతము సం. విణ. (అ. ఆ. అ.)

ఎగురఁగొట్టఁబడినది, పైకిఁ జిమ్మఁబడినది.

సీ. తురగ ఖురోద్ధూత ధూళి యప్సరసం చిన్నిపువ్వుల తోడఁ జెలిమి సేయ. భీష్మ. 1-104; ఆది, 2-238

ఉద్ధృతి సం. వి. ఇ. స్త్రీ.

ఆపద నుండి తప్పించుట, రక్షించుట, విమోచనము.

మ. యదువంశంబున వాసుదేవుఁ డనఁ గ్రీడార్థంబు జన్మించి... దేవ ముని సమ్మానోద్ధృతిన్ భూభరంబు దొలంగించిన చక్రి నంబురుహ నాభుం గొల్తుఁ గష్టాత్మునిన్. శాంతి. 2-47

ఉద్బద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

పైకిఁ గట్టఁబడినది.

వ. (ఘటోత్కచుఁడు) పింగళోద్బద్ధ జటాకేశకలాపంబును. ద్రోణ. 5-207

ఉద్భటము సం. విణ. (అ. ఆ. అ.)

1. అధికము, ఉద్ధతము.

మ. భవదాజ్ఞా దృఢబంధ సంయమిత శుంభద్వేగమై కాక నాఁ, డవలీ లన్ మన యర్జున ద్విపము క్రోధావేశ దుర్దాంత దర్ప విలాసో ద్భటభంగి నే పదరి కౌరవ్యాంబుజశ్రేణిఁ జిక్కువడం జేయదె. విరా. 1-56

2. భయంకరము.

సీ ఉద్భటాకార సముద్ధతి మనము లుత్తలపడఁ దోపంగఁ దల్లడిలుచు.
విరా. 4-243

ఉద్భటుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. ఉద్ధతుఁడు; గర్వి, శౌర్యము గలవాఁడు.

ఉ. ... (భీముఁడు)... ఆక్రమించె పంచానన మేణమం బోదువున ట్లతఁ డూర్జిత శక్తి నుద్భటుం, డై నెగసెన్ సమీరసుతు నల్కకుఁ బ్రాకిడిఁ ట్లు వీఁకతోన్, విరా. 2-350

2. భయంకరుఁడు.

వ. కర్ణుండు...కోపాటోపంబున నుద్భటుం డగుచు నమ్మహారథుని తేరికి సమ్ముఖంబుగాఁ దనయరదంబు వఱపించి.
కర్ణ. 3-247; అశ్వ. 4-68; విరా. 3-24

ఉద్భవము సం. వి. అ. పుం.

పుట్టుక, ఉత్పత్తి.

సీ. ఆవ్విభున కుద్భవమ్మయి కౌశికుఁ డిమ్మహి గాధినామమ్మునఁ బరగె. శాంతి. 2—68

తే. అతని తలఁపునఁ బ్రభవించె నాకసంబు, దానియందు జలంబు లుద్భవము నొందె. శాంతి. 4-82

ఉద్భవించు సం. అ. క్రి.

పుట్టు, జనించు.

వ. అప్పుల వలన నగ్నియు బ్రాహ్మణుల వలన క్షత్రియ జాతియు నశ్మంబు వలన లోహంబును నుద్భవించె. ఉద్యో. 1—185

ఉద్భవిల్లు సం. అ. క్రి.

పుట్టు- జనించు.

చ. ఉడుగక యొండొరుం జఱచి యొక్క బలంబుగ దేవదానవుల్, వడిగొని వార్ధి నిట్లు దరువం దరుపన్ విష ముద్భవిల్లి నల్గడలను విస్ఫులింగములు గప్పఁగఁ బర్విన. ఆది. 2-15

ఉద్భావన సం. వి. ఆ. స్త్రీ.

ఊహించుట, భావించుట.

క. మత్త్వాణ్యం కోద్భావన శ్రీకంఠుఁ డనఁగఁ బరగుము శర్వా.

శాంతి. 6-452

ఉద్భావితము సం. విణ. (అ. ఆ. అ.)

కలిగినది, ఏర్పడినది.

క. కావునఁ గుడువక పోలియదు, దేవాసురమునులకైన దేవీ కర్మో. ద్భావిత ఫలమీ యర్థము, నీ వలవఱపుము భవన్మనీషఁ దిరము గన్.

అను. 5-119

ఉద్భాసి సం. విణ. (న్. నీ. న్.)

మిక్కిలి ప్రకాశించువాఁడు.

వ. ఇట్లు భగ్నబల సమాశ్వాసనోద్భాసియగు భీష్ము భుజబలంబు ప్రాపున.

విరా. 5-68

2. ప్రకాశించునది, మెఱయునది.

మాలిని :— హృదయపద్మోద్భాసి విజ్ఞానసారా.

ఉద్యో. 4-428

ఉద్భాసితము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి ప్రకాశింపఁబడినది.

క ...సేవ్యపదారవింద యోగిక విద్యోద్భాసితమతిమూర్తిమయా.

విరా 5-1

ఉద్భాసితుఁడు

మిక్కిలి ప్రకాశింపఁబడినవాఁడు.

క. అనుకృతము గడయెయ్యి మహాసత్త్వాయోగ సేవనారామత నుద్భాసితుఁడ వగుచు నిష్కామ్యాసంగ విహారివగు మనామయ లీలన్.

శాంతి. 5-360

ఉద్భిజ్జము సం. విణ. (అ. ఆ. అ.)

భూమిని భేదించుకొని పుట్టునది.

ఆ. ఉర్విద నోఁకు నెఱుఁగు నుద్భిజ్జములు, స్వేదజముల కదియుఁ జూపు సంభవించు.

అను. 3—13

ఉద్భిదము సం. వి. అ. పుం.

మొక్క (చీల్చుకొని పైకి వచ్చునది)

వ. జంగమ స్థావరంబుల యందు జంగమంబులు లెస్స యని జరాయువు నండంబును నుద్భిదంబును స్వేదంబును నను జనకవిశేషంబుల జనియించి బహుపాదంబులు, ద్విపాదంబులును నైయుండు నందు మనుష్యులు మేలు. శాంతి. 5-99

ఉద్భూతము సం. విణ. (అ. ఆ. అ.)

పుట్టినది, కలిగినది.

క. చైతన్య శక్తిఁ బురుషసమేతత్వ విశేషమున వహించుఁ బ్రకృతి తజ్జాతయగును బుద్ధి తదుద్భూత మహంకార మఱియుఁ బోరయుం జిత్తున్. శాంతి. 4-270; కర్ణ. 2-165; అర. 1-182

ఉద్భూతి సం. వి. ఇ. స్త్రీ.

పుట్టుక.

తే ...మైత్రి సప్తపదకృతోద్భూతి యనియెడు పలుకు వినవె. కర్ణ. 2-102; శాంతి, 4-77

ఉద్భ్రుకుటి సం. విణ. (ఇ ఈ. ఇ.)

బొమముడి గలవాఁడు.

క. శకుని ప్రతివింధ్యుఁ దాఁకినఁ బ్రకటబలుం డా యుధిష్ఠిర ప్రియసుతుఁ డుద్భ్రుకుటి యగుచుఁ గవిసెను సింహకిశోరము గజముఁ బొదువున ట్లతనిపయిన్. భీష్మ. 1-268

ఉద్భేదనము సం. వి. అ. న.

భేదించుకొని వెలికి వచ్చుట, ఉల్లుట.

క. మయూరంబులకు పత్త్రోద్భేదనంబును. శాంతి, 5-442

ఉద్భేదము సం. వి. అ. పుం.

మొక్క (చీల్చుకొని పైకి వచ్చునది)

తే. స్వేద ముద్భేద మండమ స్వినఁ బుట్టు, నధమ మధ్యమోత్తమ దశలైన భూతరాసులు. అశ్వ. 2-144

ఉద్భ్రాంతము సం. విణ. (అ. ఆ. అ.)

సంక్షోభము చెందినది.

మ. ...ఉద్భ్రాంతంబులై యంబుధు, ల్వారలెం గట్టల మీఁద.

ద్రోణ. 5—377

ఉద్భ్రాంతి సం. వి. ఇ. (స్త్రీ).

మిక్కిలి భ్రాంతి, మిక్కిలి సంక్షోభము చెందుట.

మ. ...సప్తాశ్వ సప్తులు బిట్టుల్కి రథంబు నల్ దెసలకుం బోనీడ్చె నుద్భ్రాంతిమై.

అర. 5-203

ఉద్భ్రాజితము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి ప్రకాశింపఁబడినది.

క తేజోధనుఁడగు నరుఁ డుద్భ్రాజితగతి నడుమ మెఱసి.

విరా. 5-58

ఉద్భ్రాజిష్ణుఁడు(వు) సం. వి. ఉ. పుం.

మిక్కిలి ప్రకాశించువాఁడు.

క. తేజోరూపము బ్రహ్మము, ప్రాజాపత్యం బనంగఁ బరఁగి పురుషుఁడు, భ్రాజిష్ణు సత్యనిత్యా, వ్యాజమహిమ వెలుఁగుచుండు నకలంక మతిన్.

శాంతి. 5-33

ఉద్యత్ సం. శత్రర్థ. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

పుట్టుచున్న, కలుగుచున్న

శా. నానాగమ, క్షీరోద్యన్నవనీత లాలసిత నిశ్చిత్తత్త్వ సంభాసితా.

ఆశ్ర. 2-174

శా. ఉద్దామక్రోధ శిఖాకలాప వికటోద్య ద్భ్రూకుటిస్ఫూర్తియై.

విరా. 3-189

౨. అతిశయించుచున్న.

మ. ఉదయద్భ్రాజానృపద్యద్భటో, త్కరమున్ దిట్టినయట్లు గూలె.

విరా. 5-290

౩. ఉత్కృష్టమగుచున్న. శ్రేష్ఠమగుచున్న.

శా. ఉద్యద్గుణ శ్రేణీరమ్యులు. ఆది. ౭ 9

4. పైకెత్తుచున్న.

వ. ఉద్యద్గదాహస్తులయి. ఆది. 6-12

ఉద్యతము సం. విణ. (అ. ఆ. అ.)

1. పైకెత్తఁబడినది.

చ. ...అశ్రుతాయు వు,ద్యతగద నొప్పఁ బట్టి దనుజాంతకు వ్రేసె. ద్రోణ. 3-105

చ. ...అ,తనిపయి భీముఁ డుద్యతగదాస్ఫురణన్ నడచెన్ నరేశ్వరా. శల్య. 2-253

2. పూనినది, వహించినది.

చ. సురేశ్వరో,ద్యతకులిశంబుఁ బొందె హరి దత్సమయంబునఁ గౌరవేశ్వరా. శాంతి. 5-424; సభా. 2-51

3 ఉద్భవించినది, పుట్టినది.

స్రగ్ధర: ఆదివ్యాస్త్రమునం దుద్యతమయి ఘన ఘోరాగ్ని యర్చిర్వితానంబే దిక్కుం దానయై పెల్లెసఁగుచు. సౌప్తి. 2-61 అర. 4-246

4. సిద్ధమైనది.

వ. అఖిల లోకదహనోద్యతంబయిన నా కోపదహనంబు నిగ్రహీతంబయిన నన్ను దహించు నేమిసేయువాఁడ. ఆది. 7-148

చ. అతఁడు నివృత్తిధర్మము ప్రయత్నమునన్ వివరించె మోక్షుణో,ద్యత మది. అను. 5-81

ఉద్యతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

యత్నపడినవాఁడు, పూనినవాఁడు, సమకట్టినవాఁడు.

క. భూదేవోత్తమునాళి, ర్వాదంబులఁ బ్రీతిఁబొంది వారలు, ప్రస్థా, నాదరపరులగుటయు స,మ్మోదావహ పుణ్యకర్మముల కుద్యతుఁడై. విరా. 1-146

మ. నిశ్శంకం బతిక్రూరక,ర్మములం దుద్యతులైన వారికి నశర్మప్రాప్తి గాకుండునే. ఆది. 7-185

ఉద్యమత్వము సం. వి. అ. న.

సిద్ధమగుట.

మ. ...త, క్కిన దైత్యావలి విచ్చె నల్గడఁ బరిక్షీణోద్యమత్వంబునన్.
శాంతి. 2-442

ఉద్యమము సం. వి. అ. పుం.

1 పూనిక, యత్నము.

శా. దుర్వారోద్యమ బాహువిక్రమ రసాస్తోక ప్రతాపస్ఫుర, ద్గర్వాంధ ప్రతివీరనిర్మథన విద్యాపారగుల్, విరా. 2-55

2. సన్నాహము, సిద్ధమగుట.

శా. ...ధరిత్రీనాథుండు రణోచితోద్యమము సంధిల్లంగ శస్త్రాస్త్రవ, ర్మానీతిక్రమదక్షులం బనిచె నయ్యైవారికిన్ గ్రక్కునన్.
విరా. 3-142

క. అనుటయు నాతఁడు దగ నూఁ, ల్కొనిఁ దా నుదితనినద కోదండుండై, యనితర సులభోద్యమమున, ధనంజయుం డిట్టులను నతనితో మఱియున్. విరా. 5-155

ఉద్యానము సం. వి. అ. న.

1. ఆరామము, (విహారార్థము) తోఁట.

వ. ఇత్తెఱంగున నొక్కయెడ నయినను గాలూఁదక లీలోద్యానంబు గలయం గ్రుమ్మరుచు. విరా. 2-305

2. అడవి.

సీ. ఖాండవోద్యానంబుఁ గావనేరక సిగ్గుపడి చన్న నిర్జర ప్రభునికంటె
కర్ణ. 2-24

ఉద్యాపనము సం. వి. అ. న.

వ్రతసమాప్తి కాలమున వ్రతఫలమునకై చేయు కార్యము.

న. ...వ్ర, తంబున కుద్యాపనంబు సేయఁ, దలఁచి యర్థించునతఁడును.
అను. 2-59

ఉద్యుక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. సిద్ధమైనవాఁడు.

వ. అని పలికి మరణోద్యుక్తుండై జలాగ్ని విష ప్రాయోపవేశాదు లుగ్గడించిన విని సంజయుం డతని కిట్లనియె.
కర్ణ. 1-24; శాంతి. 6-568

2. ప్రయత్నించినవాఁడు.

ఆ. పాలకడవ పెక్కు పసులలో డించిన, యాతఁ డెట్లు దాని నరసి
కొనుచు, నుండునట్లు లోన నునిచిన మనసు నే,మఱక యాత్మ
వెదకు తెఱఁగు మేలు.

క. ఈ తెఱఁగున నుద్యుక్తుండై. అశ్వ. 1-220, 221

3. పరిశ్రమ చేయువాఁడు, కృషి సలుపువాఁడు, పాటుపడువాఁడు.

వ. అగస్త్యుండు దనతపశ్శక్తి జేసి పుత్త్రకాముండైన విదర్భరాజున
కొక్కకూఁతుం బుట్టించిన నది లోపాముద్రయను నామంబుతో
జలంబులయందు నలినియుంబోలె వినీతునందు లక్ష్మియుంబోలె
నుద్యుక్తునందు విద్యయుంబోలెఁ బెరిఁగి యౌవనంబు దాల్చి
రూపవతియై. అర. 2-328

ఉద్యోగత సం. వి. ఆ. (స్త్రీ).

ప్రయత్నము, పూనిక.

క. ఉద్యతులై కవలును ధృష్టద్యుమ్నుఁడుఁ గడఁగఁ దోన సౌభ
ద్రుండున్, మాద్యద్గతిఁ గవియుదు నే,కోద్యోగత ద్రౌపదీసుతో
త్కర మడరెన్. భీష్మ. 1-238

ఉద్యోగపర్వము సం. వి. న్. న.

భారతమునందలి యైదవ పర్వము. చూ. మహాభారతము.

ఉద్యోగము సం. వి. అ. పుం.

ఉద్యోగ పర్వము.

మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు నానారసా.
భ్యుదయోల్లాసి విరాటపర్వ మట యుద్యోగాదులుం గూడఁగా.
విరా. 1-7

2. ప్రయత్నము, పూనిక.

వ. ...ఎల్లభంగుల నిప్పటి కిదియె కార్యంబు మీకు నందఱకుంజూడఁ
బోలునేని దీని కనురూపంబగు నుద్యోగంబు సేయుండనిన.
విరా. 3-117; శల్య 1-58

3. యుద్ధప్రయత్నము.

ఆ. అనఘ నీవు చెప్పినట్టులు సేసెద, మున్ను పలికినాఁడ నన్న రేంద్రు కడిమి నాకుఁ బొలుగాఁబూని యుద్యోగ, వేళయందు నెల్ల వినుచు నుండ. శల్య. 1-98.

4. మానుషము, పురుషప్రయత్నము.

మ. విను ముద్యోగము రెంటియందుఁ బర మూర్వీనాథ యుద్యోగవం, తునకున్ దైవము దోడ్పడంగ ఫలసిద్ధుల్ సేకుఱున్ మానసం, బున కొక్కొక్కెడ సిద్ధి దప్పిన వగల్ వొందంగ రానీక య, ప్పని దైవోపహతంబుఁగా గనుట భూపాలార్హ వృత్తంబగున్. శాంతి. 2-167.

ఉద్యోగవంతుఁడు సం. విణ. (త్. తీ. త్.)

మనుష్య ప్రయత్నము సేయువాఁడు.

మ. విను, ముద్యోగము రెంటియందుఁ బర మూర్వీనాథ యుద్యోగవం, తునకున్ దైవము దోడ్పడంగ ఫలసిద్ధుల్ సేకుఱున్. శాంతి. 2-167.

ఉద్యోగి సం. విణ. (న్. నీ. న్.)

ప్రయత్నము చేయువాఁడు.

క. త్యాగ మొకనెలవు శమసం,యోగం బుత్తరము దీని కూర్ధ్వము సంతో,షాగమము మోక్షలాభో, ద్యోగికి నివి గమ్యభూము లుత్తమ ధిషణా. శాంతి. 5-343; ఆది. 1-42.

ఉద్యోగించు సం. అ. క్రి.

1. పూను, కడఁగు.

శా. ఏమీ నిక్కమె మొన్నెఱుంగండె త్రిగర్తేశుండు మద్గోధన, స్తోమంబుం గొనిపోవుతెంపునకు నుద్యోగించెనే మేలు మే, లామై తోడనె పోవుఁగాక యని వీరాలాపముల్ పల్కి. విరా. 3-139.

2. ఆయితపడు, సిద్ధపడు.

వ. ... అతండు పయనంబునకు నుద్యోగించిన.

ఆ. అతని వనుపనేఁగి యధికసంప్రీతి నే, తెంచునప్పు డయ్యధీశ్వరుండు. ఉద్యో 1-214, 215.

ఉద్ద్యోతితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశింపఁబడినది.

ఉ. ... భీమసేనుఁ డుద్ద్యోతితహేమభూషిత చతుర్దశమార్గణ విద్ధుఁ జేయుడున్ ద్రోణ. 4-200

ఉద్ద్యోతితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశింపఁబడినవాఁడు.

ఉ. అతఁడు చిత్రసేనుని శరాసన మేడ్తెఱఁ ద్రుంచి ఘోటక, వ్రాతము నొంచి మైమఱువు వ్రచ్చి శరంబులు మేన గ్రుచ్చి యుద్ద్యోతితుఁడైనఁ జూచి. భీష్మ. 2-316

ఉద్రిక్తము సం. విణ. (అ. ఆ. అ.)

అతిశయించినది.

వ. ... రక్తజలోద్రిక్తంబును నగు నదీప్రవాహంబు నుత్పాదించె ద్రోణ. 5-84

శా. రౌద్రోల్లాసము మూర్తిసంకలన ఘోరంబై పొరిం బోర్చె నా నుద్రిక్తంబగు నూత్నరక్తమున మగ్నోన్మగ్నతం బొల్చి. శల్య. 2-264; కర్ణ. 2-188

ఉద్రేకత సం. వి. ఆ. స్త్రీ.

విజృంభణము.

క. మద్రేశుఁ డంత నిలువక, రౌద్రంబున వాలు వెఱికి రయము మెఱయ నత్యుద్రేకత డాసి యుఱికి, భద్రకరిం గరముఁ దునిమి పడవైచె నిలన్. భీష్మ. 1-214

ఉద్రేకము సం. వి. అ. పుం.

1. విజృంభణము ; పెచ్చుపెరుగుట.

క ఇన్నగమునందు గాండివ, మున్నది యదిగాని మద్భుజోద్రేక విలాసోన్నతి కోర్వవు పెద్దయు. నన్నువ లీవిండ్లు గఱుచ లలఁతి బలంబుల్. విరా. 4-105; శల్య. 1-168; కర్ణ. 3-291

2. అతిశయము.

క. నాకొడుకు పోటుమాటలు, నీకేటికిఁ బొసఁగ నాడనేరవు మౌర్ఖ్య...

ద్రేకము నెం బలుకుచుండుట, మాకు సహింపంగరాదు మానుము విప్రా. విరా. 5-255

ఉద్రేకి సం. విణ. (న్. ఈ. న్.)

ఉద్రేకముగలవాఁడు.

తే- పాండవార్థమై యొక్కరుఁ బనుప మీక, భరము మీపలు కందఱ పలుకు మీరు, తెలుఁగు పలుపంగ మిగిలి,యుద్రేకులైన వార చెడువారు విమల విచార విభవ. ఉద్యో. 1-44

ఉద్రేకించు సం. అ. క్రి.

విజృంభించు, చెలరేఁగు.

వ. (ద్రౌపది భీమునితో) కావున మదీయ పరిభవాతిరేకంబునకు నీ వుద్రేకించిన జనంబులు మఱల భేదింతురు. నీకుం బోలినభంగి రహస్యభంగంబుగాకుండ నరిభంగంబు సేయుము. విరా. 2-203

ఉద్వహనము సం. వి. అ. న.

ఉద్ధరించుట.

వ. ... సత్యవతి కురువంశోద్వహనార్థంబు పారాశర్యుం దలంచుడు నాతఁడుఁబ. ఆది. 4-288

ఉద్వహుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. (వంశాదికము) ఉద్ధరించువాఁడు.

ఉ. ఈతఁ డజాతశత్రుఁడు ... కౌరవ కులోద్వహుఁ డార్యనికాయ సంతత, ఖ్యాతచరిత్రుఁ డీబలుతగద్దియకుం దగఁడే నరేశ్వరా.

విరా. 5.321; అశ్వ. 1-121; ద్రోణ. 5-419

2. మోచువాఁడు, వహించువాఁడు.

మ (యుధిష్ఠిరుఁడు సుభద్రతో) భవదీయాత్మజు నాత్మజుండు కురువంశోద్వహుం డయ్యె యాదవవంశోత్తరుఁడైన వజ్రునకు నింద్రప్రస్థరాజ్యరమ గౌరవదీప్తంబుగ నిచ్చినాఁడ మహా. 11

వి.

ఏ. సప్తవాయువులలో నొకఁడు

వ. ... ప్రవహుం డావహుం డుద్వహుండు సంవహుండు వివహుండు ప్రవహుండు పరావహుం డనం బవనులు సప్తసంఖ్య లతిబ్రుతు లఖిల భువనవ్యాప్తులై చరియింతురు. శాంతి. 6-307

4 క్రోధవశగణాంశమునఁ బుట్టినవాఁడు.

వ ... క్రోధవశగణంబువలన నుద్రక ... శ్రుతాయు రుద్వహామతి మదీశ్వరాదు లనేకులు పుట్టిరి. ఆది. 3-80

ఉద్వాసించు సం. స. క్రి.

వెలిపెట్టు, విసర్జించు.

తే. అప్పుడు యాజకజనము లయ్యగ్నిచయము, నడవిలోన నుద్వాసించి యరిగె. ఆశ్ర. 2-165

ఉద్వికాసుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

మిక్కిలి సంతోషించువాఁడు.

మాలిని : అమృతమయ విలాసా, యోగభోగోద్వికాసా. ద్రోణ. 5-483

ఉద్విగ్నము సం. విశ. (అ. ఆ. అ.)

వ్యాకులత్వముగలది, సంక్షోభించినది.

వ దుర్యోధన దుశ్శాసన కర్ణ శకుని సైంధవ ప్రముఖంబగు దుష్ట లోకంబు నధోలోకంబున కనుచునంతకు మదీయాంతరంగంబు చింతాభరభుగ్నంబును నవమానపంకమగ్నంబును గోపోద్విగ్నంబునునై వేగిరపడుచున్నయది.

విరా. 2-285; ద్రోణ. 3-186; శల్య. 2-277

ఉద్విజిత సం. విశ. (అ. ఆ. అ.)

(దుఃఖాదులచే) వ్యాకులత నొందినది.

క. ద్విజభామినికి నదర్శము, ప్రజ గాంచినపిదప నయ్యపత్యము శోకో,ద్విజితయుఁ బతిభక్తయునై, త్యజించి యనుమరణనియత యగుట మహేశా. అను. 5-301

ఉద్వృత్తము సం. విశ. (అ. ఆ. అ.)

1. నీతిని అతిక్రమించి నడచునది, చెడునడత గలది.

తే. చిగురుఁ దఱచునఁ గెంజాయ మిగిలి చెలువు, వడయు క్రొమ్మావి చాడ్పున భార్గవుండు.

క. నెత్తురు వడసిన మూర్తి, యత్తుంగై పొగయుటయును నాతనిఁ గని యుద్వృత్త క్షత్రియ దర్పోత్పాత్తంబగు తేజ మొల్లఁబాఱెఁ దోఁచెన్. ఉద్యో. 4-321; 322

2. మేర మీఱినది, మిక్కిలి అతిశయించినది.

శా. ఆ, రంగాగారము సేరవచ్చి మదిలో రాగంబు ఘూర్ణిల్ల నిం, తిం గాముం డట తేఁడె యింతకని యుద్వృత్తాంగజోన్మాదుఁడై. విరా. 2-380

తే. ...ఉద్వృత్త శౌర్యమాన తుంగ ప్రభద్రక మాత్స్యతతులుఁ, దోడ బలువిడిఁ దఱుమంగ ద్రోణతనయు, ముట్టి శస్త్రాస్త్రచయముల ముంచుటయును. సౌప్తి. 1-178; శల్య. 1-116

3. పై కుబికినది, పొంగినది.

వ. కోపావేశంబు నొంది యుద్వృత్త తారకంబుల వారలనెల్ల నాలోకించి. శల్య. 2-99; అశ్వ. 3-82

ఉద్వృత్తి సం. వి. ఇ. స్త్రీ.

గర్వము, చెడునడత.

క. (త్రిగర్తులు) పయుచుఁ బొడుచుచు వ్రేయుచు, డాయుచు నుద్వృత్తిఁ దఱుముటయుఁ బొడిసేసెను, వాయుసుతుఁడు రథముల నిరు, వేయిటి రథిరథ్యసూతవితతుఁబులుగాన్. విరా. 3-212

ఉద్వృత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

గర్వి, అహంకారుఁడు.

క. రిత్తలు రజ్జెడు వాఁడే, మత్తగజాయుతబలుండు మారుతియని యుద్వృత్తుఁడగు దుస్ససేనుని, నెత్తు రురము వ్రచ్చి త్రావు నీవుం జూడన్. ఉద్యో. 4-204; మౌస 46

ఉద్వేగము సం. వి. అ. పుం.

1. వ్యాకులత్వము, కలఁత.

మ. అనుచున్ గ్రక్కున లేచి రోషకలితం బౌ హాస మాసూతు నెమ్మన
ముద్వేగముఁ బొందఁజేయ బలసామగ్రీ సముజ్జృంభణంబున వానిం
దలపట్టి వంచుటయు నేపుం జేవయుం దోఁప వాఁడనుమానింపక
బెట్టుదల్చికొని కోపాటోపదీప్తాంగుఁడై. విరా. 2-340

2. భయము, వరఁకు.

క. అవమానమునకుఁ దృప్తుం, డవు నమృతము ద్రావినట్లు యంచిత
సమ్మానవిధికి నుద్వేగముఁ బొందు విషంబునఁ బోలె శమ
రతుఁడు మునినాథా. శాంతి. 5-25

3. దుఃఖము, పరితాపము.

సీ. ధర్మనందనుఁడు చిత్తమ్మున నుద్వేగ, మావహిల్లఁగ దైవమకట
యిట్లు, సేసెనే కిదేమిసేసిరొకో వీర, లిన్నరకమునకు నేఁగుదేర,
వలసిన యట్టిది. స్వర్గ. 24

ఉద్వేజితము సం. విణ. (అ. ఆ. అ.)

1. కలఁత పెట్టఁబడినది, సంక్షుభితము.

సీ. రుద్రనారాయణ రూపప్రవర్తిత మూర్తిద్వయము రణమునకుఁ
జొచ్చి, పరమ సంరంభంబు వాటింప నుద్వేజితము లయ్యె నఖిల
భూతములు శ్రుతులు. శాంతి. 6-444

2. వెఱపింపఁబడినది, భయపెట్టఁబడినది.

మత్తకోకిల: విక్రమోద్వేజితాహిత విష్ణుసన్నిభ విష్ణువర్ధన భూ
పతీ. ఆది. 8-323

ఉద్వేలము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కుటమైనది, అతిశయించినది.

శా. ...గీర్వాణుల్ మునుల్ సిద్ధులవ్వీరుం బ్రస్తుతిసేయుచుం బొదలి
రుద్వేల ప్రమోదంబునన్. అశ్వ. 4-42

ఉనికి; ఉన్కి దే. వి. (√ఉండు)

1. ఉండుట.

చ. అనిన నుదేష్ణ యిట్లనియె నంతవుసంతకు మద్గృహంబునం దునికికిఁ
సమ్మతించిరి. విరా. 3-67

ఉ. ఆ నరనాథుఁ డిట్లనియె సఖ్యములం బరికించి యున్కి యింపేని.
విరా. 1-272

2. జీవనము; బ్రదుకు.

వ. మాకుం జూడఁ బాండవులు పొడవడంగి లేకపోయిరి గాని యీ లోకంబున నునికి గలిగిన నగపడకుండ నేరరు. విరా. 8-87

ఉత్సాహవృత్తము : వగల ప్రోకయైన యట్టి దుస్తరపు టున్కి కొల్లఁబాటు దన్కఁ డించుకేనియున్. స్త్రీ 1-48

శ్లో. నచాస్య జీవితే రాజన్ నిర్వేదస్సమజాయత,
తత్రైవచ మనుష్యస్య జీవితాశా ప్రతిష్ఠితా. సం.భా. స్త్రీ. 5-2

క. అనునెడఁ గ్రీడి యితఁడు కృష్ణు నుపేక్షయ చెప్పెఁగాని శోక మడరియుం, బనవఁడు కృష్ణుని గావున, ననుమానము వలవ దమ్మహాత్ము నునికికిన్. మౌస. 1-114; ఆది. 4-182

3 స్థానము.

వ. ...బోయలు నీ కొడుకు మడువున డాఁగిన యునికిఁ జెప్పిన.
శల్య. 2-362

4. అవస్థ, దశ.

క. మనమునఁ గృప పుట్టెడు నట్లనయముఁ గీడైన యునికి శాతం డెమ్మైన్ర, గనియెను విదుమర దానిన్, వినవలతుం జెప్పవే వివేక నిరూఢా. స్త్రీ 1-50

ఉనికిపట్టు దే. వి.

నివాస స్థానము, ఉండుచోటు (తాత్కాలికము)

తే. ఉభయ సేనలు తమ తమ యునికిపట్ల కరిగె. భీష్మ. 1-302

(స్థిర నివాసము)

సీ. ఆగమసత్యధర్మాచారతపముల, కునికిపట్టులుగాఁగ వనజభవుఁడు, గలిగించె మును బ్రాహ్మణుల. శాంతి. 4-97; శాంతి. 4-287

(ఆశ్రయము)

ఆ. ...సాదుఁ దెరువరి కునికిప,ట్టొసఁగు టొసఁగుఁ దనుసుఖోదయ
ము లు. అను 5-196

ఉనిచికొను దే. స. క్రి.
కూర్చుండఁబెట్టికొను. (చూ. ఉనుచు)

క. భయశోకంబులు దనదు హృ,దయమునఁ బిరిగొన విరాట ధరణీ
నాథ,ప్రియ సంభావనసేసె వి,నయ పూర్వముగాఁగ ద్రుపదనంద
నకుఁ దగన్.

వ ఇట్లు సంభావించి యుత్తరుణిం దవ పరిసరంబున నునిచికొని తదీయ
వదనం బవలోకించి. విరా. 5-56; 57

ఉనుచు; ఉన్చు దే. స. క్రి. (√ఉండు)

1. ఉండునటులఁజేయు.

క. ఇట్లు సొచ్చి తతీయం జని మధ్య ప్రదేశంబున విరాటనందన లీలా
పర్యంకం బరసి కని దాని కనతిదూరంబునం బాంచాలి నోరిల
నునిచి తానాతల్పంబున నుండె. విరా. 2-328; స్త్రీ. 1-125

వ. అగ్రభాగంబున శిఖండి నునిచి. భీష్మ 3-191

2 కూర్చుండఁబెట్టు.

వ. సగౌరవంబుగాఁ దోడ్కొని చనుదెంచి సముచిత సమున్నతాసనం
బున నునిచి వినయావనతుఁడయి. విరా. 1-189

వ. గాఢాలింగనము సేసి కనకాసంబున నునిచి. ఉద్యో. 1-94

క. అమ్మునివరు నా పర్యం,కమ్ముపయిం బ్రీతి నునిచి...తత్పార్శ్వ
మునన్

వ. ...వేఱొక్క సెజ్జం గూర్చుండె. అను. 2-11, 12

3. ఊడిగమునకై నిలుపు.

ఆ. అనిన సంతసిల్లి యద్దేవి సైరంధ్రి, నూఱడిల్లఁ బలికి యునిచి
కొనియె, నంతిపురము చరిత కలవడ మెలఁగుచు, నుండె కృష్ణ
ధూటియును ముదమున. విరా. 1-330

4. దాఁచియుంచు.

సీ. కడుఁ బెద్దకాలంబు గంధపుష్పాదుల, నర్చించుచున్నాఁడ ననుదినంబు, -ఆ- దొనఁ గరంబు భక్తి నునిచిన యున్నది, యహిమయంబు దారుణాస్త్రము. కర్ణ 2-45

క. మీ తండ్రి కుటికి నటికిన, పేటియు నీ కొటకు నునిచి లిపుడ నరుకుదున్, నీ తులువ పలుకులకు నీ,కై తోఁచిన యుత్తరంబు నదియె దురాత్మా. కర్ణ. 2-329

5. నివసింపజేయు.

క. ఖలుఁడై ధృతరాష్ట్రుఁడు పుత్త్రులు దానును గూడి మమ్ము దూరస్థులుగా, నిలువెలువరించి లాక్షా, నిలయంబున నునిచెఁ బాపనిష్ఠిత బుద్ధిన్. ఆది. 6-80

6. నెలకొల్పు, నిలుపు, ఆఁపు.

తే. బ్రహ్మచర్య భిక్షాశన పరత గలిగి, జటిలయొండె ముండితయొండె సంభవించి, మనసు నాయందు తిరముగా నునిచి యొండు, వస్తువుల దెస నొల్లమి వర్తిలంగ. అను. 5-269

క. దేవుఁడుగా కితఁడు నరుఁడు,నా వచ్చునె నిష్ఠపెంపునం బ్రాణంబుల్, తావలసినపుడ విడువం,గా వేడుక నునిచినాఁడు గాదె తనువునన్. స్త్రీ. 2-112

వ... ఒక్క మోహరంబుగా నమర్చి యిందగ్రభాగంబునం దాను నిలిచి యిరుగెలంకుల నశ్వత్థామ సౌబలులమనిచి నడుకొన శల్యు నిలిపి. ద్రోణ. 5-142; భీష్మ. 3-414

7. స్థాపించు, అభిషేకించు.

క. వినుఁ డింద్రప్రస్థపురం,బునకు నధీశుఁడుగ వజ్రుఁ బోఁడిమితో నే, నునిచెద మీ రెల్ల నతఁడు, మనుపంగాఁ దొంటియట్ల మనుఁడ చ్చోటన్. మౌస. 1-131

8. అమరుచు.

వ. ...ఎల్లి నీవు మకరయరదంబు పన్ని కైబ్యసుగ్రీవ మేఘపుష్పవలా

వాకంబుల గనకమణి మాలికాలంకృతంబులం జేసి పూన్చి గరుడ
ధ్వజంబు సంఘటించి చక్రగదా ప్రముఖాస్త్ర శస్త్రంబులు దగు
తెఱంగున నునిచికొని మైమఱువు దొడిగి రమ్ము. ద్రోణ 2-364

9. నియమించు, ఏర్పఱచు.

క. అని కృతవర్మకు సారథి, నొనర్చి తనకృత్యమునకు నునిచి కడఁగి
యా, శినివరు వెనుకొన ధర్మ సు,తుని దొర లయ్యస్త్రగురుని,
దొడర నడరినన్. ద్రోణ. 4-24

క. ..జనకు నకుఁ గావలిగా, నునిచిన వాడయి నెమ్మదిఁ, జనిన హరికిఁ
జావు సెప్పఁ జనియెద నకటా. మౌస. 1-56

10. రక్షించు, పోషించు, కాపాడు.

క. మొదలఁ గలిగించి జగములఁ, బదిలంబుగ నునిచి వానిఁ బదపడి
తనయం, దొదిగించి మఱియు నెమ్మొయి, నుదారగతి నడపు చిన్మ
యుని గొలుతు హరిన్. శాంతి. 6-414

ఆ. మాఱుకొన్నవారి సీఱుసేయుము ప్రజ, నరసి మనుపు ధరణి
సురులఁ బ్రోవు, మఖిల బంధుజనుల నాశ్రితులను సుఖ, వృత్తి
నునుపు పెంపు వెలయ నధిప. శాంతి. 1-370

11. ఒదిగించు, అణఁగియుండునటులఁ జేయు.

క. మనమున నైంద్రియములు, నునిచి మనం బాత్మ నల్ల నొదిగిం
పఁగ నెక్కొని ప్రాణంబున పానం,బును వశ్యత నిలుచు యోగ
మున సిద్ధికై. అను. 5-257

12. (యజ్ఞము) నిర్వహింపఁ జేయు, ఊనుచు.

సీ. ఈతండ నిఖిలావనీతలేశుల నోర్చి, రాజసూయము ధర్మరాజు
నునుచు. ఆది. 5-124

క. పరచక్రపతులచే భీ,కరుఁడై ధనరాసు లదిమి కప్పము గొని చె,
చ్చెరఁ దెచ్చియిచ్చి నన్నును, భరతకులశ్రేష్ఠుఁ డునిచె బహుయజ్ఞం
బుల్. ఆది. 6-125

సీ. అగ్రజు రాజసూయాధ్వర మునిచిన, యధిక సమర్థున కర్జునునకు
ఆర. 1-378

13. తలఁచు, స్మరించు.

క. వినుమొకయించుకసేపై, నను నారాయణునిఁ దలఁచినను సుగతిఁ గనున్, మనుజుఁ డనిన మది నెప్పుడు, నునిచిన యాతనికి బ్రాఁతె యుత్తమధిపణా. అను. 4-371

ఉన్నట్లులు దే.

ఉన్నది యున్నవిధముగా, యథా ప్రకారము.

క. నన్నడుగ నేల నీవును, నన్నీచుఁడు నేమి మాటలాడితి రది నా, కున్నట్టు తెలుఁగఁ జెప్పుము, నిన్నే మెచ్చించువాఁడ నీరజ వదనా. విరా. 2-273

ఉన్నతము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఎత్తైనది.

తే. అట్ల చేయుఁడు రుచిరోన్నతాసనములు.

విరా. 1-200; ఆది 6-4

క. సమ విషమ వినిమ్నోన్నత, సమీప దూరస్థలములు సంశ్రమము లుగఁ జి, త్తము క్రియ నవిహతగతులను, సమరమహిం గ్రీడిరథము సను వివితథమై. (మెరకయైనది) విరా. 5-469;

2 ఎత్తఁబడినది.

వ. ఉన్నతంబులగు నపసవ్య కరంబుల నాకుంచిత సవ్యబాహుతలంబుల నప్పళించు చప్పుళ్లు గలసి యొక్కరుండ మల్లచఱచిన చందంబున నీతేర. విరా. 3-14

3. గొప్పది, అతిశయించినది.

క. విను బండారము పెరుఁగని, జనపతికి బలంబు మిత్త్రసంపదయును గ,ల్గునె బలమిత్త్రవిహీనున, కొనరునె రాజ్యంబు విభవమున్నత మగునే. శాంతి. 2-171

ఉ. ఉగ్రుఁ డమానమహిమోన్నతచిత్తుఁ డజయ్యవిక్రమో దగ్రుఁడు ....ధార్తరాష్ట్రాగ్రజుఁడు. విరా. 5-15

4. పొడవైనది.

వ. అనుచుఁ బురుషోత్తమునిఁ జిత్తమున నిలిపి యున్నతంబైన పూర్వ

కాయంబుతో మంద ప్రకారంబున మార్గణంబు లమ్మ్రదపతి దేహ
నిగిడింప... శల్య. 1-267

ఉన్నతి సం. వి. ఇ. స్త్రీ.

1. ఉచ్చస్థితి, వృద్ధి

చ. ...వి,చ్చలవిడి రాజ్యలక్ష్మిఁ దగుచందమునం గొనియాడు మున్న
తిన్. విరా. 3-95

మ. ...పది పంచిన వినిశ్చింతంబునం జేసి యు,న్నతిఁ బొందం గల
వారమై యునికి కృష్ణా నేఁడు గావచ్చెనే.
ఉద్యో. 3-80; శాంతి. 5-576; అను. 2-156

2. కీర్తి.

సీ. ...సకలజనముఁ, గొనియాడు సిద్ధులు, మునులు సేవింతురు
ధర్మనందనుఁ డిట్లుదాత్తుఁ డగునె,-తే-యతని కున్నతి గావించి
రనిలజుండు, గవలు నెంతయు నీచేతి గాండివంబు. అశ్వ. 1-144

ఉన్నతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

అధికుఁడు, గొప్పవాఁడు.

క. ...విభ,వోన్నతుఁడగు విరటుపాల నుద్భటవృత్తిన్. విరా. 2-4

క. అనవద్య ధర్మచరితం,బున మున్నతుఁడైన నహుషు పుత్రుఁడు,
ఆది. 3-24

ఉన్నద్ధము సం. విణ. (అ. ఆ. అ.)

ఉచ్చనది, పెరిగినది, అతిశయించినది,

శా. గీర్వాణ ప్రవిముక్త బాణపటల క్రీడా విలూనంబులై, గర్వోన్న
ద్ధ సురారి శీర్షములు వీఁకన్ డొల్లె. అర. 5-276

ఉన్నమత్ సం. శత్ర. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగములేదు)

పైకెత్తఁబడుచున్న.

చ. జలధి విలోలవీచి విలసత్కల కాంచి సమంచితావనీ, తల వహన
క్షమంబయిన దక్షిణ హస్తమునం దదున్నమ,ద్ఘనదురు ఘర్మవారి
కణ కమ్రకరాబ్జము వట్టి నూతిలో, వెలువడఁ గోమలిం దిగిచెఁ

విశ్రుత కీర్తి యయాతి ప్రీతితోన్. ఆది. 3-144

అతిశయించుచున్న.

శా. దూతవ్యాజమునన్ సభాంగణములో దుర్యోధనుం డట్లు దుర్నీ
తిం గూరి యొనర్చినట్టి యఘముల్ నిష్కంప ధైర్యోన్నమ,చ్చేత
స్సారుడవైన నీ కొకనికిం జెల్లెన్ సహింపంగ. అర. 4-157

ఉన్నయనము సం. వి. అ. న.

పైకెత్తుట పైకెగుర వేయుట.

వ శోభా ధ్వజోన్నయనంబును, విరా. 3-236

ఉన్నయునికి దే.

ఉన్నవాడున ట్లు (ఉన్నట్లే).

క. పాండవాగ్రజుం డున్నయునికిన సన్న్యాసిరూపం బలవడి
విరా. 1-184

ఉన్నరూపు దే.

యథార్థము, సత్యము- ఉన్న విధము.

ఉ. ...నాకు నంతయును నేర్పడఁగా నెఱిఁగింపుఁ డున్నరూ,పయ్యది
నావుడ న్నరవరాగ్రణి కయ్యతిముఖ్యుఁ డిట్లనున్. విరా.1-190

ఆ.వె నాకు, నున్నరూపు సెప్పవన్న పార్థ... ద్రోణ. 3-193

ఉన్నిద్రత సం. వి. ఆ స్త్రీ.

వికాసము.

మాలిని:- నతాంచహో,నిరసన చరణాబ్జోన్నిద్రతా రాజమానా.
కర్ణ. 3-401

ఉన్నిద్రము సం. విశే. (అ. ఆ. అ.)

1. నిద్రనుండి లేచినది.

సీ. అరవిరినెత్తావి నడలించు నున్నిద్ర,విట వీటి సౌరభ వితతివొదల
ఉద్యో. 2-112

2. జాగరూకత గలది. ఎచ్చరిక గలది.

మ. సతతోన్నిద్ర విశైక భక్తసులభా. శల్య. 2-420

3 విరవిరియైనది.

మాలిని:- నిరతిశయ సమత్వోన్నిద్రకారుణ్యభద్రా. శాంతి. 6-624

ఉన్నిద్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశించువాఁడు.

వ. ...అప్పాండవాగ్రజుండు యాగంబున కుద్యోగంబు సేయుట చారులు సెప్ప నాకర్ణించి కుతూహలోన్నిద్రుండై (కృష్ణుఁడు) అశ్వ. 3-161

ఉన్నేత సం. విణ. ఋ. పుం.

రాజసూయ యాగంబునం దొక స్థానము వహించువాఁడు చూ- పఞా. 1-292

ఉన్మగ్నత సం. వి. ఆ. స్త్రీ.

తేలుట.

శా. ఉద్రిక్తంబగు నూత్న రక్తమున మగ్నోన్మగ్నతం బొల్చి తద్ద్రుమాపోగ్రగదాయుగంబు...చెన్నవడసెన్. శల్య 2-264

ఉన్మగ్నము సం. విణ. (అ. ఆ. అ.)

తేలినది.

వ. అన్నియు నహంకార వ్యాప్తంబులయి యవ్యక్త సాగరంబున మగ్నోన్మగ్నంబు లగుచుండు. అను. 1-325; శల్య. 2-264

ఉన్మత్తము సం. విణ. (అ. ఆ. అ.)

మిక్కిలి మదించినది.

ఉ. చిత్తము లుల్లసిల్ల నల సింహకిశోరములొక్కమై మదోన్మత్త గజావళిం బొదువు మాడ్కి నరాతిబలంబు ముట్టి. ఉద్యో 2-140

ఉన్మత్తవేషిణి సం. విణ. (న్. ణీ. న్.)

పిచ్చిదాని వేషము ధరించినది.

తే జీర్ణమై కడు మాసిన చీరగట్టి, ధూళిధూసరాలకములు దూలుచుండ, నళిల యున్మత్తవేషిణియైన లచ్చి, కరణి నిట వచ్చుచున్నది కంటె దాని. అర. 2-115

ఉన్మత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఒడలు తెలియనివాఁడు, కైపెక్కినవాఁడు.

వ. కామాయత్త చిత్తుండును గర్వోన్మత్తుండును గావున జనసమూహంబు సరకుసేయక రహస్య ప్రకాశ విభేద విచారంబు దక్కి
విరా. 2-127

2. దుర్మార్గుఁడు, చెడునడత గలవాఁడు.

సీ. సన్మార్గరతయు నున్మత్త శిక్షయు నంచితోదయము గృపాతిశయము. విరా. 3-102

3. పిశాచాద్యావేశము గలవాఁడు.

వ. ఉభయసైనికు లున్మత్తులగతిం గవిసె. భీష్మ. 1-267

4. పిచ్చివాఁడు.

సీ. గోవు బ్రాహ్మణు బాలకుని వృద్ధు నంధుని సఖుఁ దోడబుట్టువు జడుఁ బ్రమత్తు, మత్తుని గురుని నున్మత్తుని సుప్తుని నంగన భీతుని నస్త్రశస్త్ర, విహీనుఁ నొప్పించుట విహితంబు గాదని యార్యులు సెప్పుదురు. సౌప్తి. 1-106

సీ భూపాల యతఁడు కాశీపురిఁ బాయక, వర్తించు నున్మత్త వర్తనమున అశ్వ. 1-45

5. మన్మథ వికారము గలవాఁడు, కామముచే మద మెక్కినవాఁడు.

సీ. అంతఁ బులోముండన్ వింత రక్కసుఁ డగ్ని, హోత్ర గృహంబున కొయ్యవచ్చి, యత్తన్విఁ జూచి యున్మత్తుఁడై యెవ్వరి, సతి యిది సెప్పుము జాత వేద... -ఆ- యనఁగ. ఆది. 1-129

ఉన్మథనము సం. వి. అ. న.

చంపుట.

చ. ...దేవతాసురపరిరక్షణోన్మథన శోభి కటాక్ష విహార
శాంతి 4-455

ఉన్మదము సం. విశే. (అ. ఆ. అ.)

1 మద మెక్కినది.

చ. అదియునుగాక కోలుపులినైనను గారెనుపోతునైనను, న్మదకరినైన నుగ్ర మృగనాథునినైనను గట్టి ముట్టి. విరా. 1-83

2. గర్వించినది.

మ. ఈ వచ్చు నున్మద వీరావళికిన్ భుజావిభవవిన్యాసంబు గానిపించి మా, న్పెద గర్వంబు మరల్పెదం బసుల నాచేఁ జిక్కు రా జెమ్మె యిన్. విరా. 4-263

3. చపలత్వము గలది.

మ. యదువంశంబున లోకరక్షణ పరుండై పుట్టి వ్రేపల్లె నున్మద బాల్యంబు నటించి కంసముఖ నానాదైత్యులం ద్రుంచి. ద్రోణ 1-97

ఉన్మదించు సం. అ. క్రి.

పిచ్చి మాటలు పలుకు

సీ. శయానుండయ్యు నాసీనుండయ్యుఁ బిశాచగ్రాణిఁ గని యున్మదించెనేని నది పిశాచగ్రహము. ఆర. 5-258

ఉన్మదుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. దురహంకారము గలవాఁడు, గర్వి

క. అది యట్టిద సంధానము, దుది నెమ్మెయి గల్గునెట్లు దుర్యోధనుఁ డున్మదుఁడు ధృతరాష్ట్ర భూవిభు, హృదయంబు తెఱంగు గొంత యెఱుఁగుదుమె కదా. ఉద్యో. 1-339; ఉద్యో. 2-218

1. ఉద్రేకము గలవాఁడు.

క. పదిటన్ ధృష్టద్యుమ్నునిఁ, బదియమ్ముల నతని సూతుఁ బటురయమున నున్మదుఁడై నొప్పించినఁ గెం, పొందవిన మోము గ్రాంతి నవ్వు నొప్పున నొప్పెన్. భీష్మ. 2-187; కర్ణ. 2-316

ఉన్మాదము సం. వి. అ. పుం.

1. మదము, మత్తు

క. అని పీడఁగఁ బల్కిన న, మ్మనుజాధము డంతఁ బోక మదనోన్మాదంబున దన్ను నెదిరి నెఱుఁగక, వనితకు నిట్లనియె గారవంపుఁ బలుకులన్. విరా. 2-51

2. వెఱ్ఱి.

ఉ. వైదిక ధర్మచారి జనవత్సల నీ మదిఁ బట్టుకొన్న యున్మాదము

హీన మానవు మనంబునఁ బుట్టిన వెఱ్ఱివోలె న,సాధ్యములఁ దీర్పు టొప్పదు. శాంతి. 1-101

3. అతిశయమైన ఉద్రేకము.

మ. మదిరాక్షుండు గడంగి యన్నకు బలోన్మాదంబు రెట్టింప విరా. 3-173

ఉన్మాది సం. విశే. (న్. సీ. న్.)

ఉన్మాదముగలవాఁడు, మిక్కిలి యుద్రేకము గలవాఁడు

శా. ...ఇత్తుం గౌంతేయుల కిమ్మహీ వలయమున్ దుర్దాంత చంచ ద్భుజా,సంగ స్ఫూర్జిత చక్ర విక్రమకళా సంక్రీడనోన్మాదినై. భీష్మ. 2-158

ఉన్మాదిని సం. విశే. (న్. సీ. న్.)

ఉన్మాదముగలది, పిచ్చిది.

సీ. ఆఁకలి తృష నిద్ర లను వీని నెఱుఁగక యున్మాదినియుఁబోలె నున్నదాని. అర. 2-102

ఉన్మార్గము సం. వి. అ. పుం.

తప్పుత్రోవ, చెడ్డనడత.

సీ .... దుర్వృత్తుల వధియించు రుద్రుని, గోవిందు వాసవు గుహునిఁ జూడు-తే-మా మహాత్ములు దక్క నున్మార్గ చరుల, దండితులఁ జేత వినమె... శాంతి. 1-108

తే. విభుల పంపు, సేయ కున్మార్గములఁ దమ చిత్తములకు, వచ్చినట్ల వర్తింతురు వనిత లధిప. మౌస. 1-19

ఉన్మార్గయానము సం. వి. అ. న.

దారితప్పించి నడచుట.

తరువోజ :— అతి దుర్గమగు నరణ్యప్రదేశమున, నవనీసురుం డొకఁ డరుగుచునుండ, మితిలేని ఘోరంపు మృగములు శరభ, మృగపతి ప్రముఖముల్ మిక్కిలి భయము, మతి కావహించుచు మార్గంబు నందు, మల్లడిగొనుడు నున్మార్గయానమున, ధృతి దూలఁ జన. స్త్రీ. 1-43

ఉన్మిశ్రితము సం. విణ. (అ. ఆ. అ.)

బాగుగాఁ గలుపఁబడినది

వ. మృగమదకర్పూర కుంకుమోన్మిశ్రిత సుగంధం బలఁది.

అర. 1-358

ఉన్మిషత్ సం. శత్ర. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

1. ప్రకాశించుచున్న.

ఉ. ఏమిట నిట్టులయ్యెనొకొ యమ్మహితాత్మకుఁ డంచు నున్మిష,
ద్ధామము లైన యంగములఁ దాఁ గలయం బరికించి. మౌస. 165

2. వికసించుచున్న.

చ. జలరుహనాభ గమ్యగిరిసానువనంబుల వేఁటలాడుచుం, జలువుదమీ
నిదాఘ దివసంబుల నీవును నేను నున్మిషన్నలిన రజస్సుగంధి
యమునాప్రహాద తుంగ తరంగ సంగతానిల శిశిర స్థలాంతర
వినిర్మిత నిర్మల హాస్య రేఖలన్. ఆది. 8-232

ఉన్మీలత్ సం. శత్ర. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు)

ప్రకాశించుచున్న.

శా. బాలార్కద్యుతి పుంజ పింజర జటాభారంబుఁ బ్రావృడ్ఘన, శ్రీ
లీలం బ్రవహించు నంగమును రోచిస్ఫారదండంబు ను,న్మీలన్నీల
మృగాజినాంబరమునై నిర్వాణ దానక్రియా, శీలుండైన పరాశ
రాత్మజుఁడు విచ్చేసెం గృపాలోలుఁడై. అశ్వ. 2-147; ఆశ్ర. 2-1

ఉన్మీలనము సం. వి. అ. న.

వికాసము.

మాలిని— నిజతను విభవత్వోన్మీల నాచ్ఛిన్ననాదా. విరా. 3-289

ఉన్మీలితము సం. విణ. (అ. ఆ. అ.)

1. వికసించినది, పుష్పించినది.

ఉ. ... వసంతవిభ్రమో, న్మీలితబాలవల్లి క్రియ మేలగుచూడ్కులు
మించి. అర. 6-148

2 విరివియైనది, విస్తృతమైనది

ఉ. వాలి యెలుంగు సూపి కృతవర్ముఁడు సైన్యము నిల్వరించి,

యున్మీలిత విక్రముం డగుడు మేమెయి నాతని దాఁకె నస్త్రవి,
ద్యాలసితుండు సాత్యకి శల్య. 1-322; ద్రోణ. 2-110

ఉన్ముఖము సం. విశే. (అ. ఆ. అ.)

ఉద్యుక్తము, సిద్ధమైనది.

వ. పాండవబలంబు సమయసముచితంబగు సమరవిరామంబునకు
నన్ముఖంబగుట యెఱింగియు. ద్రోణ. 1-387

ఉన్మూలనము సం. వి. అ. న.

వేళ్లతోఁ బెల్లగించుట.

వ. నదీప్రవాహంబులు వృక్షోన్మూలనంబు సేయునట్లు. సభా. 1-131

ఉన్మూలించు సం. స. క్రి.

1. వేళ్లతోఁబెల్లగించు, పెఱికివేయు.

తే. ఉదధి సుఖగోష్ఠి నున్నవు నదులతోడ, మీతటంబుల తరువులు
మీరు వొంగి, తఱిమి పాఱినఁ గూలు వేతసములేల, పెఱికిపోవవి
మీకేమి ప్రియమొనర్చె - వ - వాని నున్మూలింప మీకు శక్యం
బుగామింజేసిరో వానికిం జేటు వాటిల్ల దిదియేమి యనవుడు
గంగ యిట్లనియె. శాంతి. 3-57

2. నాశముచేయు.

మ. మునులం దిట్టుచుఁ బుణ్య వ్రతతతు లున్మూలించుచున్.
అర. 3-152

ఉన్మేషణము సం. వి. అ. న.

(కన్ను మొ) తెఱచుట.

వ. మఱియు నొకవరంబు భవదీయ నయనోన్మేషణ కారణంబయ్యె.
అర. 7-272

ఉన్మేషభూతము సం. విశే. (అ. ఆ. అ.)

అభివ్యక్తమైనది, స్ఫురితమైనది.

మాలిని— నిగమకుసుమ గంధోన్మేష భూతాభిధానా. విరా. 5-407

ఉన్మేషము సం. వి. అ. పుం.

1. అభివ్యక్తి, స్ఫురణము.

మ. నిజవంశోత్తమ వీరవృత్తమున కున్మేషంబుగా నాకపిధ్వజుఁ డు
త్సాహము సేయకున్న. ఉద్యో 4-16

మాలిని:— నిగమ కుసుమగంధోన్మేష భూతాభిధానా. విరా. 5-407

2. వికాసము, అభ్యుదయము

మ నిను మున్నెంతయు నమ్మి పాండవుల యున్మేషంబు నేఁ జీరికిం
గొన. భీష్మ. 3-170

క. ...మహోవిద్యోన్మేషగాత్ర. స్వర్గ. 1

3. విజృంభణము, పెచ్చుపెరుగుట.

శా. నీరుం బాయఁగఁ జల్లి రాక్షసుల యున్మేషంబు మర్దించి.
అను. 1—255

ఉప సం. అవ్య. (ఇది సమాస పూర్వపదముగానే యుండి తఱ
చుగా ఈ క్రింది యర్థములను దెలుపును)

1. ఆసన్నము, సమీపమున నున్నది

ఉపవనము. శాంతి. 6-262, ఉపనీతము. సభా 2-2;
ఉపగతము. కర్ణ. 3-109

2. సదృశము.

ఉపకీచకుఁడు. విరా. 3-9; ఉపపాండవులు. ఆది. 4-115.

3. అల్పము. చిన్నది.

ఉపపర్వము. ఆది. 1-66; ఉపాంగము. అర. 2-82, ఉపశాఖ.
హ. పి. 1-15; ఉపమహీధరము. భీష్మ. 1-35.

4. అధికము.

ఉపనయనము. ఆది. 5-3; ఉపబృంహణము. శాంతి. 6-410

5. కొన్నిచోట్ల నిరర్థకముగాఁ గూడఁ గనఁబడుచున్నది.

ఉపసంజనితము. అను. 1-155. ఉపజనితము. కర్ణ. 1-27
ఉపయుక్తి. అను. 3-282 ఉపభోగము. శాంతి. 5-501

6. కొన్నిచోట్ల అర్థవిశేషమును గలిగించును.

ఉపకృతి. ద్రోణ. 3-380; ఉపవాసము. అను. 1-148; ఉపహారము విరా. 1-308; ఉపచారము. విరా. 5-367; విరా 3-44

ఉపకంఠము సం. విణ. (అ. ఆ. అ.)

దాపైనది, దగ్గఱనున్నది.

వ ... ఋశ్యమూకశైలంబుఁ జేరి తదుపకంఠ ప్రదేశంబున విశ్రమించి యున్నంత. ఆర. 6-368; అను. 3-62

ఉపకరణము సం. వి. అ. న.

1. ఉపకరించుట, ఉపయుక్తమగుట.

క. తరణి శశినేత్ర జగదుప,కరణచణ చరిత్ర బోధగాత్ర. శాంతి. 3-580

2. సాధనము, పనిముట్టు, పరికరము.

వ. ప్రజాపతి ప్రజల సృజియించి పదంపడి సంహారంబు లేమించేసి భూమికిఁ దదీయభారంబు దుర్భరం బగుటయు ననుసంధించి చింతాక్రాంతుడై తత్సంహారంబునకు నుపకరణంబు గానక కటకటంబడిన. ద్రోణ. 2-160

వ. యుధిష్ఠిర భీమ నకుల సహదేవుల యరదంబులు దురంగాది పరికరంబు లిట్టిట్టి వని యేర్పడంబలికి విరాటద్రుపదాదులకు వలయు నుపకరణంబులు గొలంత లేమియు నెఱింగించిన. ఉద్యో. 2-228; అశ్వ. 1-31; ఆది. 4-84.

3. చిహ్నము, లక్షణము (వస్త్రాభరణ మాల్యాదులు)

వ. ... వారివారికి నయ్యైవేషంబుల కమగుణంబులగు నంబరాభరణ మాల్యాద్యుపకరణంబులు సన్నిహితంబులయినం జూచి సంతసిల్లి. విరా. 1-184

4. (రథ్యాదులకుపకరించు మైపూఁత మొదలగు) చిహ్నము, పరికరము.

సీ. మలయపవను నింపారు చోఁకున నిగురొత్తు చిత్తంబు, వెలసి యొఁడొరులపైఁ బొలయుచూడ్కి, లాదట నుపకరణావలి వెద వెడ, యాదరించుట రాగ మడరఁ దొడరి. విరా. 2-288

ఉపకారకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

మేలొనరించువాఁడు.

సీ. వణిజులు లోక ప్రవర్తనంబులకెల్ల నుపకారకులు. అను. 5-18

ఉపకారము సం. వి. అ. పుం.

1. ఉపకృతి, మేలు.

సీ. ... కృప నుపకారమునకు, బాత్రముగ నీవు సేసిన పురుషుఁ డా మేల్ దన, యలఘు పౌరుషమునఁ గలిగెననుట. అను. 4-382

2. ఉపయోగించునది.

వ. అనిన విని యాజగత్కర్త యోషధులును ఫలమూలాదిభక్ష్య సంపదుపకారంబులుగా వృక్షలతాగుల్మంబులును గల్పించి. సౌప్తి. 2-114

ఉపకారి సం. విణ. (న్. ణీ. న్.)

ఉపకారము చేయువాఁడు, మేలుచేయువాఁడు.

మాలిని :— సర్వోపకారీ. ద్రోణ. 1-392

వ. పరమోపకారియైన యీ బ్రాహ్మణునకు నేమి ప్రియము నేయ సమకూరునో యని. ఆది. ౮-240

ఉపకీచకుఁడు సం. వి. అ. పుం.

కీచకుని తమ్ముఁడు.

వ. ఒక్క యుపకీచకుండు నిజసహోదరులం జూచి, విరా. 3-9

(వీరు నూటయైదుగురు. కీచకుని శవముతో ద్రౌపదిని గట్టి శ్మశానమునకుఁ దీసికొనిపోవు సమయమున భీముఁడు వీరినందఱినిఁ జంపి ద్రౌపదిని విడిపించెను.

చూ. (విరా. 3-9 మొదలు 29 వఱకు)

ఉపకృతి సం. వి. ఇ. స్త్రీ.

ఉపకారము.

క. (ధర్మరాజు సాత్యకితో) త్వరితముగఁ జనుము సఖుఁడు, న్గురుఁడు గదా నీకు నర్జునుం డుపకృతి తత్పరులై నెగడెడు నుత్తమ పురుషులు వేచు తఱి వచ్చె భుజవీర్యనిధీ. ద్రోణ 3-280

ఉపక్రమము సం. వి. అ. పుం.

ఉపాయము నెఱింగి ప్రారంభించుట, ఆరంభము, మొదలు పెట్టుట,

క. రేపకడ యుభయబలములు, నేపును నెలమియును నెసక మెసఁగ వెడలి యన్యోన్యాటోపంబున రణపన్నా, హోపక్రమలీల మెఱయ నుజ్జ్వలభంగిన్. ద్రోణ 1-214

2. కార్యము, పని

వ. ... వారల సంవాద ప్రకారంబు హృషీకేశుం డెఱింగి వీఁడు సంయమివదు మాట గీటునంబుచ్చి తన వలసినట్లు నేయువాఁడయ్యె నిప్పాపాత్ము నుపక్రమంబునకు నడ్డపడి చూచెదఁ గాకున్నఁ దుది నాచేయు తెఱంగున్నదియ కాదె యని వితర్కించి. సౌప్తి. 2—79

ఉపక్రమించు సం. వి. అ. క్రి.

తొడఁగు, పూను, కడఁగు.

వ. ... సూర్య సంకాశుండవగు నీవు సూర్యోదయ సమయంబునఁ ప్రకాశ ప్రకారంబైన పరాక్రమంబున కుపక్రమింపు మనవుడు నశ్వత్థామ కృపాచార్యున కిట్లనియె. సౌప్తి. 1—82 అశ్వ. 1-64

వ. ... కృష్ణార్జునులు సంతసిల్లి సన్నద్ధులయి రథంబెక్కి యగ్ని దేవుం జూచి సురాసురపరివృతుండయి సురపతి వచ్చినను జయింతు మింక శంకింపక ఖాండవ దహనార్థం బుపక్రమింపుమనిన నగ్ని దేవుండు హర్షించి. ఆది. 8—254 ఆది. 6-276

స. క్రి.

వ. ... ఇప్పుడు మీరిందఱు నెఱుంగ నాయందకారణ వ్యతిక్రమం బుపక్రమించి యత్యంత శత్రుం డయ్యె. సభా- 2-66

ఉపగతము సం. విశే. (అ. ఆ. అ.)

సమీపించినది, దగ్గఱినది.

వ. ... తత్కాలోపగత సముచిత పరిజనానీతజలంబుల ముఖప్రక్షాళనంబు సేసికొనిరి. కర్ణ 3-109

ఉపగమము సం. వి. అ. పుం.

1. జ్ఞానము. ఎఱుక.

సీ. శాస్త్రోపగమము నస్ఖలితదమము. విరా. 3-102

2. ప్రాప్తి, పొందుట.

మాలిని...శ్లాఘనీయ క్రమోదన్యన్మరుదుపగమ లీలామధ్యమానేందు బింబ, క్షరదమృతవికారోత్సారణానందరూపా. శల్య. 2-422

ఉపగిరి సం. వి. ఇ. పుం.

ఒక దేశము, కొండ సమీపమునందున్న ఒక దేశము.

క. అతుల చతురంగసేనా, యుతుఁ డంతర్గిరి బహిర్గోపగిరుల భూపతుల నని నోర్చి శౌర్యోన్నతిఁగొనియెను వారిచేత నావాధనముల్. సభా. 1-234

ఉపఘాతము సం. వి. అ. పుం.

చోఁకు, బాధ

క. విను డెబ్బది యేండ్లగుదాఁక, నను మానవులకు గ్రహోపఘాతంబులు గల్గు ననంతరంబ గ్రహముల, పని వలవదు ముదిమియెల్ల పనులకుఁ జాలున్. అర 5-254

ఉపచరణము సం. వి. అ. న.

సీ. సంవర్తుఁ బిలిచి యాసన పాద్య ముఖ్యోపచరణముల్ నడిపించి. అశ్వ. 1-70

ఉపచరించు సం. స. క్రి.

1. గౌరవించు, సమ్మానించు.

వ. ... ఎవ్వరితోడ నెవ్విధంబునం బలుకం దగు ప్రణామ వినయ బాంధవమైత్రీ వాత్సల్యంబులకు నయ్యై ప్రకారంబుల మద్వచనంబులుగాఁ బలికి యుచితంబుమెయి నుపచరింపుము. ఉద్యో.1-367

2. సేవించు, పూజించు.

తరల...తల్లి వచ్చిన భక్తితో, నుపచరింపక లాఁతివై యిటు లూరకుండుట యుక్తమే. స్త్రీ 2-27

అ. క్రి.

3. దుఃఖోపశమన మొనరించు.

వ ఇవ్విధంబున నాలింగనంబు చేసి సాంత్వవచనంబుల నుపచరించె. స్త్రీ 1-126

వ. నందుసుల తనువుల మీఁద వదనంబు బాష్పాంబుధారాక్రాంతం బుగాఁ బ్రకటాక్రందనంబు సేయుచుఁ బలవించుచుండెఁ గృష్ణా ర్జునులును సముచిత భాషణంబుల బోధించిరి. తక్కటివారును దగుమాటల నుపచరించిరి. సౌప్తి. 2-22

4. ఉపకరించు, ఉపయోగించు,

సీ. (గోవు) తోఁట శృంగంబులు వాలంబు రోమచయము శకృన్మూ త్రము లఖిలవర్తనముల కుపచరించు. అను. 2-397

ఉపచారము సం. వి. అ. పుం.

1. ఇచ్చకము, ముఖప్రీతికై పలుకుమాట

వ. అని తారు మున్న విన్న కీచకవృత్తాంతంబున కనుగుణంబుగా నుపచారంబులు వలుకుచుండ నా బృహన్నల సైరంధ్రి కిట్లనియె. విరా. 3-45

2. పూజ.

వ. అతండును (విరాటుఁడు) ససంభ్రమ పరిజనసముపనీయమానం బులగు నానావిధోపకరణంబులం గౌంతేయులకు వివిధోపచారంబు లాచరించి మహార్హ మజ్జన భోజనంబులు పెనడ. విరా. 5-367

3. సేవ.

వ. వారలంజూవె దేవతలు బ్రాహ్మణు లింద్రు వా రెల్లవారికి నమస్కారాద్యుపచారాదరణీయులు. శాంతి. 5-99

4. ఉపయోగము, భుజించుట.

తే. ... తియ్య వంటిపరువ, మాదరించి తదుపచార మాచరించు వెరవుగల యట్టి జనముల విధము దోఁప. అను. 5-425

5. సాంత్వనము.

క. ప్రభువుల నుపచారంబుల, విభుఁ దనురాగిల్లఁజేసి. శాంతి. 2-317

6 నడవడి, ప్రవర్తనము.

సీ. ... అసతోప్యపచారంబు గహనదాహము ... పాపంబులందురు బుధజనములు. శాంతి. 1-293

శ్లో. అన్ృతేనోపవర్తిచ ప్రతిరోద్ధాగురోస్తదా. సంశా. శాంతి. 84-8

ఉపచితము సం. విణ. (అ. ఆ. అ.)

1. సంచితము, కూడఁబెట్టినది.

తే. పుణ్యకర్మముల్ సేయుచు భూసురులకు, వివిధధనములు ప్రీతితో వినయమొప్ప, నొసఁగుచుండెడువారు పూర్వోపచితము, లైన కిల్బిషములఁ బాతు రవనినాథ. శాంతి. 1—818

2. కుదురుపడినది.

మాలిని:— సదసదుపచితాత్మా సంభృతానందవర్మా. ఉద్యో. 1—385

ఉపచిత్రుఁడు సం. వి. అ. పుం.

కురుకుమారుఁడు, గాంధారీధృతరాష్ట్రుల కొడుకు. ఆది. 5-107

చూ. కురుకుమారుఁడు.

ఉపజనితము సం. విణ. (అ. ఆ. అ.)

పుట్టినది.

తే. శోక వారిధి పారంబు నాకుఁ బొంద, నేలవచ్చుఁ జిత్తంబునఁగీలుకొని యుసహ్యమై కర్ణమరణోపజనితమైన పరిభవంబను శల్య మాతఁ రతిఁజేయ. కర్ణ. 1-27

ఉపజీవకుఁడు సం. విణ. (అ. విశా. అ.)

ఒకగానివలన జీవనము గడుపుకొనువాఁడు.

సీ అబ్ధిసంచారలాభోపజీవకుం డుర్వీశసేవకుండు ... గీ ... పంక్తి దూషకు లంద్రు పౌరవేంద్ర. అను. 8-175

ఉపజీవనము సం. వి. అ. న.

1 జీవనాధారము, బ్రదుకుఁదెరువు.

సీ. ... పనితోపజీవనశీలు నన్నంబు నాడెదు పాడెదు నట్టివాని యన్నంబు ... నభోజ్యమంద్రు. శాంతి. 1-822

2. బ్రదుకుట, జీవించుట.

సీ. అన్యకర్మోపజీవన మకృతజ్ఞత ... నిరయహేతువులు,

3. ఒకరినాశ్రయించి బ్రదుకుట.

సీ. ... అన్యోన్యోపజీవనాచరణంబు గలిగి. అశ్వ 2-116

ఉపజీవి సం. విణ. (న్. నీ. న్.)

ఒకరి నాశ్రయించి లేక యొకదానిని వృత్తిగాఁ గొని జీవించువాఁడు.

వ. ...అద్దేవి విక్రమోపజీవులయిన ముచుకుందుండును సృంజయుండును నను తొంటి నరపతుల చరిత్రంబులు సెప్పి. ఉద్యో. 4-18

చ. వినుము నరేంద్ర సైనికులు విక్రమశీల నరాతిసేన సొచ్చినఁ బతిగావకున్న నుపజీవులు మెత్తురె.

కల్యా. 1-299; శాంతి. 6-222; అను. 8-287

ఉపజీవించు సం. స. క్రి.

ఆశ్రయించి బ్రదుకు.

వ. సకల భూతంబులుం దన్నుపజీవింపం బెంపారువాని. అను. 1-315

సీ. ... అమరు లింద్రు, ననిశమును నుపజీవించునట్లు బంధు, జనులు నిన్నుపజీవింప మనుము పేర్మి. సభా. 2-79

ఉపజీవిత సం. వి. ఆ. (స్త్రీ).

జీవనాధారము.

ఉ. ... వాని నుపజీవితఁ ద్రవ్వరె కందమూలముల్. శాంతి. 1-110

ఉపతాపము సం. వి. అ. పుం.

సంతాపము, వ్యధ, కీడు.

ఆ. సర్వభూతదయకు సత్యవాక్యము నకు, నుత్తమంబు ధర్మ వొండెదుఁ లుంగ, నొరుల నొప్పికోడ కుపతాప మొనరించు, నదియ కడు నధర్మ మనిరి బుధులు. ఆది. 3-219

ఉపతాయి దే. వి.

పల్లబంధ విశేషము (తల్లి విజ్ఞానము)

సీ. ఉపతాయిలోఁ దన కొదవిన తోరహత్తము సూపి. విరా. 2-15

ఉపదంశము సం. వి. అ. పుం.

ఊరుగాయ.

చ. ...హరి సన్నిధానమునఁ గ్రోలిరి యాదవు లంతరంగమోదన
కరణంబులైన యుపదంశములం గొనుచున్ మహేశ్వరా.
మౌస. 1-89

ఉపదర్శకుఁడు సం. వి. అ. పుం.

ఉపద్రష్ట – యజ్ఞాది కర్మముల యందలి గుణదోషములను కనుపెట్టి చూచువాఁడు-ఒకానొక ఋత్విక్కు.

తే. శమము దమమును సత్యశౌచములుఁ గలిగి, యజన శీలత
నశ్వమేధాధ్వరంబు, లంగిరసుఁ డుపదర్శకుండై నయింపఁ,
జెక్కఁ నర్చె లోకములు సంప్రీతిఁ బొగడ. అశ్వ. 1-27

ఉపదర్శనము సం. వి. అ. న.

యజ్ఞాద కర్మముల యందలి గుణ దోషములను కనుపెట్టి చూచుట ఉపద్రష్ట కార్యము

వ. ...పరశురాముం డత్యృత్వుండై ప్రాయశ్చిత్తంబుగా నయ్యెడఁ
గశ్యపు నుపదర్శనంబున రాజసూయంబులు నశ్వమేధంబులు
వాజపేయంబులు ననేకంబు లొనర్చి- శల్య- 2-199;
శాంతి. 6-861; అను. 2-188

ఉపదిష్టము సం. విశ. (అ. ఆ. అ.)

1. చెప్పఁబడినది.

క. నృపవర పూర్వాహ్ణంబును, నపరాహ్ణంబును దేవపితృ సమారాధ
న విధ్యుపదిష్ట కాలములు మధ్యపు సమయము మానుపాళ్ళ
నార్హం బరయన్. అను. 2-54

2. ఉద్దేశింపఁబడినదిఁ

వ పాండవాగ్రజా నీవును గురూపదిష్టంబులయిన యివ్వాక్యంబులు
భావగతంబులు సేసికొని. అను 3-17

3. నిర్దేశింపఁబడినది ఆజ్ఞాపింపఁబడినది

వ ధర్మరాజు రాజసూయంబు సేయ నుపక్రమించి సహదేవుం జూచి

నీవు ధౌమ్యోపదిష్టంబులయిన యజ్ఞోపకరణ ద్రవ్యంబులు దేవ నింద్రసేన ప్రముఖులను నర్జును సారథియయిన రుక్మను సమర్పించి. సభా. 1-281

ఉపదేశము సం. వి. అ. పుం.

1. హిత బోధనము.

వ. కావున మీకు నప్రదార్థంబుగా నానేర్చిన విధంబున నుపదేశం బవశ్య కర్తవ్యంబు రాజులం గొలిచి యెమ్మెయినయినను బ్రదుకు జనంబులు గీడునుం బొరయకుండునట్టి సాధారణ నీతి సంక్షేప రూపంబున నెఱింగించెద సావధానులరయి వినుండు. విరా. 1-120

2. బోధనము.

క. ...నీ, దివ్యమహిమ యాగమోపదేశము రుద్రా. ద్రోణ. 2-367; శల్య. 2-269; భీష్మ. 3-293

3. దీక్షా పూర్వకముగా మంత్రాదుల నుపదేశించుట.

సీ. హిమగిరిమీఁద ననేక ద్విజులు దపఁ మాచరింపంగ నయ్యాశ్రమమున కొక్క శూద్రుండు ధర్మోపేతుఁ డేతెంచి, యమ్మునులకు గురుఁడగు మునీంద్రుఁ గని కృప నుపదేశ మొనరింపవే తపో, వృత్తికైనా కని వేడుటయును. అను. 1-276; అర. 2-176

ఉపదేశించు సం. స. క్రి.

1. నిర్దేశించు, నిరూపించి చెప్పు.

వ. పితామహులం దుపదేశించిన లక్షణంబు లద్దేశంబునం గలిగి యుండు నని విందుము. పాండవులు ప్రచ్ఛన్నవేషంబున విరటుప్రోల వసియించినవారు గావలయు. విరా. 3-117

2. బోధించు.

వ. ...విచిత్ర వీర్యనందనుండు సూతనందనునితో నవ్యాసుదేవనామ నిర్వచనంబు నాకుఁ దేటపడం దెలిపి యతనిం బొందు నుపాయం బుపదేశింపవే యని యడిగిన. ఉద్యో. 2-326; శాంతి. 1-341 శాంతి. 2-164

3. హితబోధనము సేయు, ప్రబోధించు.

క. అచ్చెరువు సంపుటకుఁ దన,యిచ్చఁ జొరక కేలి సలిపె నిన్నాళ్లును వి,వ్వచ్చుఁడు హితమేఁ జెప్పినఁ, బొచ్చెముతే కంతరంగమున నిల్పె దగన్. శల్య. 2-347

క. ఏ నుపదేశించినతిననఁ, గా నొక పెంపెంచినాఁడు గాని తలంపన్, మానవనాథ సురేశ్వర, సూనుఁడు న్యాయట్టివాఁడచుమ్మే పవికిన్ శల్య. 2-346; 347; మహా. 28. మహా 10.

4. ఉపదేశము సేయు.

వ. ఇవ్విద్య నాకు నుపదేశింపవలయు నని యడిగిన ఋతుపర్ణుం డిట్లనియె. అర. 2-174

ఉపదేష్ట సం. విణ. (ఋ. ష్టి. ఋ.)

ఉపదేశించువాఁడు.

చ ఆతనిని యాకురుప్రవరుఁడమ్మునిని వల్లభుమోముఁ జూచి యి,ట్లను మహాత్మ మాకు గురుఁ డన్నను ధర్మవిధోపదేష్ట య,న్నను... నీవ ఆశ్ర. 1-47

ఉపదోహము సం. వి. అ. పుం.

పాలు పితికెడు పాత్రము,

సీ. కాంస్యోపదోహయుఁ గాంచన చారు శృంగయు...నయి తగు గోవు. అను. 2-333

ఉపద్రవము సం. వి. అ. పుం.

1. విపత్తు, ఆపద.

క. నిరుపద్రవ సుఖనిద్రా, నిరతాత్మకులయిన వీరి నిద్రకు. ఆది. 9-205

2. రోగోద్రేకమును సూచించు వికారము,

సీ. ...రోగములు నుపద్రవములు హితము మితంబుఁ గాల,యోచితంబు వగు భోజనంబున...తే...అవులఁ ద్రోవనేర్పుట ముక్తికిఁ ద్రోవ యధిప... శాంతి. 5-370.

ఉపద్రష్ట సం. వి. ఋ. పుం.

యజ్ఞాది కర్మముల యందలి గుణదోషములను కనిపెట్టి చూచువాఁడు ఒకానొక ఋత్విక్కు.

క. అనుజులు ఋత్విజులుగ నీ, పని యిటు సేయుమని నీ వుపద్ర ష్టవుగా, విను కురుకుమార పశువిశ,సనమున రణయజ్ఞమతఁడు సమ్మతిఁజేయున్. ఉద్యో. 4-45

ఉపధ సం. వి. ఆ. స్త్రీ.

1. మంత్రి మొదలగు వారి గుణములను పరీక్షించుట.

తే. ఎఱిఁగి యుపధా విశుద్ధుల నిడు నమాత్య,పదవికి, అను. 5-45

2. కపటము, మోసము, కూటకల్పన.

క. ఉపధాశుద్ధులఁ బాప, వ్యపగత బుద్ధుల వినీతవర్తుల సములన్, సుపరీక్ష నియోగించితె, నిపుణుల నర్థార్జనాది నృపకార్యములన్. సభా. 1-35

వ్ర. తాత (సీతుండై తల్పంబునకుం దిగువ యుపధానంబు వెట్టితని యతనిం గొనియాడి సకల పౌత్త్రులను ధాత్రీపతులను నవలోకించి. భీష్మ. 3-422; ఆది 7-223;

ఉపధారకుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆవలఁబించినవాఁడు. పూనినవాఁడు.

వ. మనుష్యులందు జాతి ధర్మోపధారకు లెక్కుడు. శాంతి. 5-99

ఉపధాశుద్ధుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కపటము లేనివాఁడు; మోసములేనివాఁడు.

క. ఉపధాశుద్ధులఁ బాప,వ్యపగత బుద్ధుల వినీతవర్తుల సములన్, సుపరీక్ష నియోగించితె, నిపుణుల నర్థార్జనాది నృపకార్యములన్. సభా. 1-35

ఉపనందకుఁడు; ఉపనందుఁడు సం. వి. అ. పుం.

కురుకుమారుఁడు, గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు

వ. నందోపనందక చిత్రబాణ. ఆది. 5-107

వ. నందుకును ఉపనందుడును రౌద్రంబుగా సౌభద్రుం బొదివిన.
భీష్మ. 2-399

వ. నందోపనందుల నొక్కపెట్ట పెక్కమ్ములం బొరిపుచ్చె.
కర్ణ. 2-216

కాన ఉపందకుఁ డన్నను ఉపనందుఁ డన్నను ఒక్కరేయని చెప్ప నగును. ఇతఁడు భీష్మని షష్ఠదివసయుద్ధమున అభిమన్యునితోఁ బోరెను. భీష్మ. 2-399. భీమునితోఁ బోరి యన్నయగు నందునితోఁ గూడ మరణించెను. కర్ణ. 2-216

ఉపనతము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁబడినది.

క. శర మఱిఁబోయుటయును దత్కరయుగ్మము బాణ కార్ముకం
బులతోఁ జెచ్చెర సంస్తంభము నొందుఁడు, నరనాథుఁడు విస్మ
యోపనతమానసుఁడై ఆర. 4-356

ఉపనయనము సం. వి. అ. న.

వేదపఠనార్థము బాలుని గురు సమీపమునకుఁ బంపుటకైన సంస్కారము- వడుగు.

వ. ధృతరాష్ట్ర పాండు కుమారులు భీష్మాభిరక్షితులై పెరుఁగుచు
నుపనయనానంతరంబున నధ్యయనం బొనరించి రాజ విద్యల
యందు జితశ్రములై యున్నంత. ఆది. 5-2

ఉపనిషత్తు సం. వి. ద్. స్త్రీ.

(బ్రహ్మవిద్యా ప్రతిపాదకమును వేదశిరోభాగమునగు) వేదాంతము ఇవి పది 1) ఈశము 2) కేనము 3) కఠము 4) ప్రశ్నము 5) ముండము 6) మాండూక్యము 7) తిత్తిరి 8) ఐతరేయము 9) ఛాందోగ్యము 10) బృహదారణ్యము - బ్రహ్మకైవల్యాదులు కలిపి నచో నూటయెనిమిది ఉపనిషత్తులగును.

వ. ఇవ్విధంబునఁ బార్థున కుపనిషదర్థజాతం బవగతంబు చేసి.
భీష్మ 1-228; శాంతి. 5-338

ఉపనీతము సం. విణ. (అ. ఆ. అ.)

1. తీసికొని రాఁబడినది.

వ. భీష్మవచనంబున నప్పుడు సహదేవోపనీతంబయిన యర్ఘ్యం బర్హ-
నీయుండైన వాసుదేవునకు శాస్త్ర దృష్ట విధానంబున ధర్మ
తనయుం డిచ్చిన. సభా. 2-7; అర. 3-71.

ఉపనీతి సం. వి.

ఉపనయనము.

సీ. జనియించి విప్రుడు జాతకర్మంబును జాలంబు నుపనీతి సంస్కృతి-
యును, బడసి యాచార్యులపాల నధ్యయనంబు చేసి.

శాంతి. 5-80.

ఉపనీతుఁడు సం. వి. అ. పుం.

ఉపనయనము సేయఁబడినవాఁడు.

తే. కామవైరి, యతని నుపనీతుఁ గావించె. శాంతి. 6-252.

ఉపనేత సం. వి. ఋ. పుం.

ఉపనయన సంస్కారము చేసినవాఁడు.

మధురాక్కర :- తనర జనకుండు, నన్నప్రదాతయును భయత్రాత-
యును నన౯గ నింతులకు ముప్వు రొగిన గురువులు వీర, లనఘ యుప
నేత మఱియు నిరంతరాధ్యాపకుండు, నన౯గఁ బురుషుని కియ్యేవు-
రనయంబును గురువులు. ఆది. 4-48.

ఉపన్యసించు సం. స. క్రి.

1. చక్కఁగా వర్ణించి చెప్పు.

వ. దీనిం బాండవులందు యం దెవ్వరు ధరియింతు రని మఱియు బహు-
విధంబులగు నాయుధంబులు పరీక్షించి వేఱువేఱ వాని చందంబు
లుపన్యసించి యివి యెవరెవ్వరివని యడిగిన. విరా. 4-119.

వ. అప్పరమపతివ్రత వేఱొండు దెఱంగుల నభ్యర్థనీయంబులయిన
వస్తువు లుపన్యసించిన నతఁ డవి యెవ్వియు నొల్ల ననుటయు
అను. 1-71.

2. బోధించు.

వ. అతనిని రణోత్సాహంబునకుం గారణంబైన స్వకర్మావలంబంబు-
వగలం దగమి దెలియుటకు వలయు వాక్యంబులు పెక్కు లుప-

న్యసించి. భీష్మ. 1-200, శాంతి 6-428

3. వివరించి చెప్పు

వ. అప్పుడు గొందఱు బ్రహ్మరాక్షసు లమ్మునులకుఁ బ్రణమిల్లి తమ చేసిన విప్రద్వేష గురుజనావమాన దుష్టాన్నభక్షణంబు లగు పాతకంబులు వేఱువేఱ యుపన్యసించి. శల్య. 2-172

4. తెలుపు

వ. రయంబున రాజసన్నిధికిం జని భవత్కర్మం బుపన్యసించి దండించుట వేఁడుమని పలికినం దెలిసి యట్లకాకయని లిఖితుండు. శాంతి. 1-161

వ. తీర్థయాత్రా పరుండయి గాధిగృహిణీ సమేతంబుగాఁ జనుదెంచిన సత్యవతియు నిజభర్త గావించిన చరుద్వయంబు మాతకుం జూపి తత్ప్రభావభేదం బుపన్యసించినఁ బ్రీతయై యద్దేవి. శాంతి. 2-69

5. పలుకు.

క. సులభాభిధానయగు నొక లలన

వ. నియమాచరణ కృశంబగు శరీరంబు యోగప్రభావంబున డాచి సుందరసుకుమారంబగు నాకారంబు వహించి జనకుం గాంచి భిక్షావృత్తిత్వ సూచకంబులగు వచనంబు లుపన్యసించిన.

శాంతి. 6-171

6. కీర్తించు.

సీ. వాసు, దేవాశ్రయుఁడు వాసుదేవ పరాయణుం,డను నగు మర్త్యుఁడవ్వినుతనామ -అ-కము లుపన్యసించి కల్మషంబుల నెల్ల, దొలఁగి దుర్గతులకుఁ దొలఁగి జన్మ, మరణములకు రోగ జరలకు నందని, పరమమైన బ్రహ్మపదము నొందు. అను. 5-327

7. ఉదాహరించు.

వ అశనివరుండు దను వారించిన వారల నుద్దేశించి యభిమన్యువధ ప్రకారం బుపన్యసించె ద్రోణ. 4-278

ఉపన్యాసము సం. వి. అ. పుం.

ఒక విషయమును విస్తరించి చెప్పుట; వర్ణించి చెప్పుట.

సీ. భరత వంశోత్తమ పౌరజనంబులు, తమ మాటలు భవత్సన్ని ధానమున న న్నుపన్యాస మొనరింపఁబంచిన, యట్టి భాషణము లేకాగ్రబుద్ధి నవధరింపుము. ఆశ్ర. 1-98; కర్ణ. 2-109

ఉపపన్నము సం. విశే. (అ. ఆ. అ.)

సీ. శోకాగ్ని దనికిన సొగయు నీ తమ్ముల, నుపపన్న వాక్యామృ తోపయుక్తి దేర్పుము. శాంతి. 1-90

ఉపపర్వము సం. వి. న్. న.

మహా పర్వములోని యంతర్భాగము.

క. ఇట్టి మహాభారతంబు ననేక విధ పదార్థ ప్రపంచ సంచితంబు నుప పర్వ మహాపర్వోపశోభితంబు. ఆది. 1-66

ఉపపాండవులు సం. వి. బహు.

పాండవులకు ద్రౌపదియందుఁ బుట్టిన కుమారులు. పాండవులవలె వీరు నైదుగురు. వీరు 1) ప్రతివింధ్యుఁడు- ధర్మరాజు కొడుకు 2) శ్రుత సోముఁడు-భీముని కొడుకు 3) శ్రుతకీర్తి-అర్జునుని కొడుకు 4) శతా నీకుఁడు-నకులుని కొడుకు 5) శ్రుతసేనుఁడు- సహదేవుని కొడుకు.

భారత యుద్ధము తుదివఱకు హోరాహోరినఁ బోరిరి. శిబిరమునందు నిద్ర వోవు సమయమున అశ్వత్థామ వీరిపై నుఱుక వీరు మేల్కాంచి యాతనితోఁ బోరి మరణించిరి సౌప్తి. 1-181 మొ. 190 వఱకు-

చూ, అనుబంధము చివరి సంపుటము.

ఉపపాద్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ప్రతిపాదింపఁ దగినవాఁడు

మాలిని :- సకలనిగమవేద్యా, స్వాత్మవిద్యోపపాద్యా. సౌప్తి. 2-136

ఉపప్లవము సం. వి. అ. పుం.

ప్రలయము (ప్రపంచ) నాశనకాలము.

క. సముదిత సూర్యసహస్రోపమ దుస్సహతేజు జగదుపప్లవ సమయా సమదీప్తి తీవ్రపావక,సముఁ జూచుచు నసుర భస్మసాతుఁడయ్యెన్ ఆది. 1-181; ఆది. 7-184

ఉపప్లావ్యము సం. వి. అ. పుం.

మత్స్య దేశమునందలి యొకానొక పురము. పాండవులు అజ్ఞాతవాసానంతరము పాండవులు విడిసిన నగరము. ఇక్కడనుండియే పాండవులు సంధి ప్రయత్నము జరిపి యుద్ధమునకు సిద్ధపడిరి. ఇది విరాటనగరమునకు సమీపమున నున్నది.

వ. ఇవ్విధంబునఁ బ్రకాశులై పాండునందనులు శమీవృక్షనిక్షిప్త సమస్త సాధనంబులుఁ బూజాపూర్వకంబుగాఁ దెచ్చుకొని యుపప్లావ్యంబున వసియించి మత్స్య మహీనాథుండు పెంపు సేయం బెంపు మిగిలి. విరా. 5-375; ఉద్యో. 4-72

ఉపబృంహణము సం. వి. అ. న.

చక్కఁగాఁ బెరుఁగుట.

వ. మీకెల్లను నయ్యాగంబుల భాగంబులు గలిగి తద్భాగంబుల నాప్యాయితులై యుపబృంహణంబు నొందు వారలు. శాంతి 6-410

ఉపభుక్తి సం. వి. ఇ. స్త్రీ.

తినుట.

చ. పలలవృథోపభుక్తి సభఁ బతుముపల్కుట. అను. 3-282

ఉపభోగము సం. వి. అ. పుం.

అనుభవము.

తే ఆనఘ సుఖదుఃఖములు వచ్చినపుడు మదవి,పాదములు లేక సంప్రాప్త సముపభోగ, రతుండు నప్రాప్యవాంఛా నిరాసకుండు, నగుట సారతపోరూప మంద్రు బుధులు.

శాంతి. 5-501; శాంతి. 5-604

సీ. విషయోపభోగాభిలషణమింకను నాకు, వదలక పెరుఁగుచున్నది యుఁగాక. ఆది. 3-95

ఉపభోగించు సం. స. క్రి.

రమియించు.

వ అనేకస్థానంబుల ననేక సహస్రవర్షంబులు నాలాయని యైన యింద్రసేన నుపభోగించి తృప్తుండై. ఆది. 7-257

ఉపమ సం. వి. ఆ. స్త్రీ.

సాదృశ్యము,

క. అపరాహ్ణసమయమున నట్లుపమాతీతాతిఘోరయుద్ధంబయ్యెన.
భీష్మ. 2-392; కర్ణ. 2-387

ఉపమము సం. విశే. (అ. ఆ. అ.)

సదృశము, సాటియైనది

(ఇది సమాసోత్తరపదముగా నేయుండును)

సీ. సాంధ్యరాగోపమచ్ఛాయంబులగు పట్లు, కిసలయోత్కరములఁ
గ్రేణినేయు, విరా. 4-50

ఉపమహీధరము సం. వి. అ. పుం.

చిన్నకొండ.

వ. మఱియు నుపమహీధరంబులనేకంబులు గలిగియుండు. భీష్మ. 1-35

ఉపమానము సం. వి. అ. న.

1. పోలిక, సాదృశ్యము.

క. ద్రుపదుఁడు వృషసేనుండును, నుపమానాతీతఘోరయుద్ధంబున
బాణపరీతశోణితప్లుత, వపురుజ్జ్వలులైరి కౌరవక్షితినాథా,
ద్రోణ. 5-168

2. దేనితోఁబోల్పఁదగునో యది.

సీ. ఓరాజకల్పవృక్షయోపమానంబగు కౌరవజాతి సంతయము చూడ,
కున్నాఁడ. స్త్రీ. 2-127

వ. అమృతోపమానంబులగు నన్నపానంబుల నతనిం దృప్తు నింగావించి.
అను. 2-21

ఉపమించు సం. స. క్రి.

1. పోల్చు.

ఉ. భావిపురాతనాద్యతన పార్థివలక్ష్ములు పాండవేయు లక్ష్మీవిభ
వంబుతోడ సనుపమింప మంబులు గావు. సభా. 2-114

2 పోల్చిచూచు.

ఉ. వీరలు దైవశక్తిఁ బ్రభవించినవా రగుటేమి సందియం, బీరమ

ణీయకాంతి నుపమింపఁగ వేల్పులకాక యిట్టి యాకారవిశేష-
సంపదఁ బ్రకాశిత తేజము పేర్మిఁజూడ సాధారణ మర్త్యులే.

ఆది. 5-151

ఉపమితము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపమింపఁబడినది, పోల్పఁబడినది.

క. ఫణిరాజోపమితాస్త్రంబు లతనియొడలం జొనిపెన్.

భీష్మ. 2-188

ఉపయాజుఁడు సం. వి. అ. పుం.

యాజోపయాజులలో నొకఁడుకవాఁడు, వానప్రస్థాశ్రమము నందున్న ఒక మహాతపస్వి.

వ. (ద్రుపదుఁడు) గంగాకూలంబునందు వానప్రస్థ వృత్తి నున్న యాజోపయాజులను వారినిద్దఱ ననవరతవ్రత వ్యాసక్తులం గాశ్యప గోత్రులం గని వారికి నమస్కరించి యందుఁ గొండుక యయ్యును దపోమహిమ నెవ్వరికంటెఁ బెద్దయైనవాని నుప-యాజు నుపాసించి యిట్లనియె.

ఆది. 7-8 చూ ఆది. 7-8 మొ. 12-వ.

ఉపయుక్తము సం. విణ. (అ. ఆ. అ.)

భుజింపఁబడినది;

వ. దాసుకానఁబుండగు నాసూతు నుపయుక్తాహారుం జేయుటయు.

ద్రోణ 3-305

ఉపయోగపడినది.

మాలిని :-అకలుషహృదయాభివ్యక్త సర్వోపయుక్తా. సౌప్తి. 2-186

ఉపయుక్తి సం. వి. ఇ. స్త్రీ.

కూడియుండుట; కూర్పబడినదియగుట.

సీ. ఉపపన్న వాణ్యమృతోపయుక్తిఁ దేర్పుము, శాంతి. 1-89

ఉపయుక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఉపయోగపడినవాఁడు.

మాలిని :- అకలుషహృదయాభివ్యక్త సర్వోపయుక్తా. సౌప్తి. 2-186

ఉపయోగము సం. వి. అ. పుం.

1. పుచ్చికొనుట. భుజించుట.

వ. ఆత్రంబయిన చరువు మీ తల్లి కిచ్చి బ్రాహ్మంబయిన దాని నీవు పుచ్చికొనుము ఋతుకాలంబున నీ తల్లి యశ్వత్థంబును నీవు ఉదుంబరంబును నాలింగనము సేసి భక్తితో మీమీ చరువులుపయోగించునది యని నియోగించె వారి యుపయోగంబు సమయంబున విధివశంబునం జేసి. అను. 1-110

2. వినియోగము, ప్రయోజనము.

వ. అధ్వరోపయోగంబు వడసిన గోగణంబులు గోలోకంబునకుం బ్రమోదంబునం బోయె, అను. 3-86

వ. అశ్వమేధయాగంబునం దుపయోగంబు నొందింపం గోరెన. అశ్వ. 3-208

ఉపయోగించు సం. స. క్రి.

1. ఆరగించు, భుజించు, తిను.

వ. ... ఆ కుంచెడు పేలపిండియుం జెటి మానెండు బంచుకొని యుపయోగించువారై యున్న సమయంబున.
అశ్వ. 4-221; శాంతి. 1-163, ఉద్యో. 2-123, ఉద్యో. 3-216, అశ్వ. 4-224.

2. ప్రయోగించు.

తే. అస్త్ర మస్త్రముతో శాంతమగుటం గోరి, నొలప కిట్లుపయోగింప వలసెంగాని. సౌ ప్తి. 2-69

3. ఉపయోగపఱచు, అనుభవించు.

వ. మేమొక్క భిక్ష దెచ్చితిమని తల్లికి నివేదించిన నెఱుంగక యెప్పటియట్లకా వగచి కుంతీదేవి సంతసిల్లి దాని మీరేవురు నుపయోగింపుండని కొడుకుల నియోగించి
ఆది. 7-208; ఆది. 7-209

వ. దుర్యోధనుండు దానుం దమ్ములును గర్ణునిం గౌగిలించుకొని నాతో బద్ధసఖ్యుండవయి నాకును బాంధవులకు హితంబుసేసి

నన్నుం గురు రాజ్యంబు నుపయోగింపుమనిన నట్ల చేయుదునని.
ఆది. 6-34

ఉపయోగ్య సం. విణ. (అ. ఆ. అ.)
సేవింపఁదగినది.

వ. భవదీయ రాజ్యలక్ష్మి మధురభంగియయ్యును నధములగు నా నియుక్తుల వలనం జోరజన సంవృతంబైన కావేరియుంబోలె నుపయోగ్యగాకునికి యెఱింగి నీ కెఱింగించుటకై మిథ్యాభి వర్ణితంబైన కాకంబునెపంబిడి జొచ్చితి. శాంతి. 6-366

ఉపయోగ్యత సం. వి. ఆ. (స్త్రీ).
ఉపయోగ్యత్వము, ఉపయోగమునకుఁ దగియుండుట.

వ. విశ్వలగు దేవతలు పితృదేవతలతోఁగూడం దక్షిణోప యోగ్యతం దోతురు. అను. 3-192

ఉపయోగ్యము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఆచరింపఁదగినది.

క. జననాథ మనోధారణ,యును బ్రాణాయామ విధియు నుపయో గ్యములై,చను నిర్గుణమును సగుణం,బును ననఁగా రెండు తంత్ర ములు యోగమునన్. శాంతి. 6-112

2. అనుభవింపఁదగినది.

వ. అజాతశత్రుండు శంతను పుత్రుతో నప్రయత్నులకు నర్థంబు సిద్ధించుట గలుగు ధర్మపరులును నీతి విదులునునైన బలవంతులు బహుమార్గంబులగు సదుపాయంబులనర్థంబు లాకాంక్షింప సిద్ధింప కుండెడుఁ గొందఱకు సిద్ధించియు నవి భోగంబుల కుపయోగ్యం బులు గాకుండు. అను. 5-429

చ. భవదుపయోగ్యమైన నృపభావము నాకు వహింప శక్యమే.
అర. 6-25

ఉపరతము సం. విణ. (అ. ఆ. అ.)

1. ఉపరతిపొందినది, వ్యాపారములుడఁగినది.

తే. మనసుచేతివ యింద్రియ మహిమలెల్ల, నుపరతంబైన మనసుతో

నడిగి మడఁగు, నింద్రియములు పరమమొందెనేని దాన, మనసు మగుడదు విషయ తృష్ణన చరించు. శాంతి. 6-86

2. ఉపశమించినది, నివారించినది.

ఉ. ...మదీయ బంధు సంతాన మనోజ్వరం బుపరతంబుగ నాకుఁ బ్రియంబుగా మహో,ర్వీనుత సర్పయాగ ముడివింపుము కావుము సర్పసంహతిన్. ఆది. 2-280

ఉపరమము సం. వి. అ. పుం.

1. మరణము.

క. అగలము శమించు చాడ్పున, ననఘు యతండు పరమోన్మ ఖాత్మ్యుండై తా, నను దలఁచె నింద్రియంబులు, మనమునఁ దగ నిగ్రహించి మహిత సమాధిన్. శాంతి. 2-18

2. నాశము, క్షయము.

క. ఉపరమముం బ్రాపించిన, యపుణ్యపుణ్యములు గలుగు నతిశాంతులు భవ్యపుగతిఁ బొందెదు నానందపురూపుని విష్ణు దలఁచెదను మోక్షాత్మున్. శాంతి. 2-80

3. విశ్రాంతి, విరమణము.

సీ. ... దివంబు, తే. రాత్రియును, యోగసేవానురతి నివాత దీపమును బోలె వెలుఁగు నాత్మీయమూర్తిఁ, గనుచు నెడనెడ నుపరసు కాలములున; నంగ వర్తించి యోగి యానందమొందు. శాంతి. 6-38

4. మోక్షము, విషయవైరాగ్యము.

వ. ... అయ్యుపరమపరుం డప్పారాశర్యుతో మోక్ష ప్రపంచయ్యాది దాని నెఱింగింపవే యనుటయు. శాంతి, 6-257

ఉపరి సం. అవ్య.

పైని, మీఁద.

సీ. విమలాస్య ముద్దుమొగంబులే మెఱుఁగుల మొత్తంబువరి చుట్టుముట్టి కొనఁగ విరా. 2-87

(సూ-ఆ.ని-లో 'ఇది తెనుఁగున సమాసపూర్వపదముగానే యుండును' అని కలదు. కాని ఇక్కడ కొన్ని ప్రతులు' 'మొత్తంబు + ఉపరి + చుట్టుముట్టికొన 'అనియుఁ గొన్ని ప్రతులు 'మొత్తంబు + పరిచుట్టుముట్టికొన' అనియుఁ బ్రయోగములు చూపించుచున్నవి. 'ఉప' వ్యస్తముగాఁ బ్రయోగాంతరములేమి నిట్లు విడఁదీసియుం దురా? విచార్యము)

ఉపరిచరవసువు సం. వి. ఉ. పుం. (ఉపరిచరుఁడు-వసువు)

ఒకానొకరాజు.

చూ. చరిత్ర ఆది. 3—28 మొ, 84 వఱకు శాంతి. 6—354 మొ, 375 వఱకు. చూ. అనుబంధము.

ఉపరితలము సం. వి. పుం. న.

పైభాగము.

క. కోపించి యాతఁ డొండొక, చాపముగొని నవనిశాతసాయకములు శా,ఖోపరితలముల నురమున,నేపున నాటుటయుఁ బార్థు డెల నవ్వాలయన్. ద్రోణ. 3-86

ఉపరిచరుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

1. ఆకాశమునందు సంచరించువాఁడు.

వ. దానం జేసి వసునామధేయుండైన యతం డుపరిచరుం డనంబరఁగె. శాంతి 6-359

2. వసువు, ఉపరిచరవసువు.

చూ. ఉపరిచరవసువు.

ఉపరిభాగము సం. వి. అ. పుం.

పై ప్రదేశము.

వ. లలాటోపరిభాగంబున నంజలిపుటంబు ఘటియించి. విరా. 1-18

ఉపరుద్ధము సం. విశే. (అ. ఆ. అ.)

అడ్డగింపఁబడినది. నిరోధింపఁబడినది.

సీ, వాసుకి ప్రభృతి నివాసభూము, లుపరుద్ధభావంబు నొందె. అశ్వ. 3-112

ఉపరోధి సం. విణ. (న్. నీ. న్.)

అడ్డగించునది, అడ్డగింపు.

వ. ... ఇవ్వనంబు శివచ్ఛిరనివాసంబుసంజేసి విరళఫలకుసుమపాద పంబై మృగకులోపరోధియై యొప్పుచున్నయది. అర. 1-276

ఉపరోధించు సం. స. క్రి.

అడ్డగించు.

మ. ... ఈ విపినం బుజ్జ్వల పుష్పపల్లవ ఫలావిర్భూతి నానాలతా,
గపరీతంబన విందుఁ గూడఁగ మదిం గౌతూహలంబయ్యె నన్ను
పరోధింపకు మింతవట్టు చన వీయుక్తుండ వెబ్భంగులన్,
అర. 7-208

ఉపలక్షించు సం. స. క్రి.

1. చూచు; కనుఁగొను.

వ. సవ్యసాచి సవితర్కంబును సవిషాదంబును సగౌరవంబునుంగా నతని నుపలక్షించి యిట్లనియె. విరా. 1-66

వ. ... (ధర్మజుఁడు) విదురునిం దమ్ముల నుపలక్షించి ధర్మార్థ, కామంబులయం దుత్తమమధ్యమాధమత్వ నిరూపణంబు సేయుఁడు చూతమని పల్కిన నవ్విభునకు విదురుం డిట్లనియె.. శాంతి 3-458

2. ఉద్దేశించు.

వ. అంబికేయుండు పుండరీకాక్షుం జేరి నిజతనూజుల నుపలక్షించి.

ఉ వీరుమ పాండుపుత్రులును వేరము దక్కి పొసంగి.
ఉద్యో. 4-2,3 శాంతి. 2-117

వ. అమ్మహోత్సవంబు వెండియు శల్యు కిట్లనుఁ గృష్ణుండు వినుచుండఁ గొందఱు బ్రాహ్మణు లతని నుపలక్షించి నాతో నిబ్బాలుండు యాదవుండైన వసుదేవునకుఁ గంసానుజయైన దేవకియందు జనియించినవాఁ డితని నీవు క్రతుపురుషుం డని కొనియాడుటకు గతంబేమి యని యడిగిన. అను. 1-164

3. కనిపట్టు.

వ. మదనాతురుండయి దుష్యంతుడు దనయం దకోమలి యనురాగం

బుపలక్షించి యిట్లనియె. ఆది. 4-51.

4. తెలిసికొను.

వ. అనిన విని నగుచు నబ్జనాభుం డర్జును నతిస్నేహంబునం గౌఁగిలించు కొని యెల్లవారి కుశలంబును నడిగి యాతని తీర్థాభిగమననిమిత్తం బును విని సుభద్రయందు బద్ధానురాగుండగుట నుపలక్షించి ద్వారకాపురంబునకుం దోడ్కొని యరిగి. ఆది. 4-170

5. ఊహించు.

వ. ఇట్లరుగువాఁడు నిజసింహనాదశ్రవణ పరిత్రస్తంబులై యెగసి పఱచు పక్షుల యార్ద్రపక్షంబులఁ జూచి ముందట నాసన్నంబునం గొలను కలుగవలయునని యుపలక్షించి యతిత్వరితగతిం జనిచని ... యొక్క సరోవరంబుఁ గని. అర. 3-318

ఉపలబ్ధము సం. విణ. (అ. ఆ. అ.)

పొందఁబడినది.

ఉ. ఘోర,రాజిముఖోపలబ్ధవిజయప్రమదాశ్రితబాహుదండ
ఆది. 1-161

ఉపలబ్ధి సం. వి. ఇ. (స్త్రీ).

1. పొందుట, ప్రాప్తి. అను 8-129

2. మహత్తత్వము.

సీ అవ్యక్తమునను మహత్తత్త్వ ముదయించు నది బుద్ధి మతి ధృతి ఖ్యాతి సంవి,దుపలబ్ధి నామంబు లొంది యొప్పుదును గని, విని చని గావించి విభుతనొప్పు. ఆశ్వ. 2-135

ఉపలము సం. వి. అ. పుం.

ఱాయి,

వ. అవ్వీరుండు ఘోరాకారుండయి గాండీవచండనిస్వనంబులొండొండ నిగుడ నిశితసాయకపరంపరలు గురిసి కపాలోపలంబును మేదో మాంసపంకంబును నస్థిచూర్ణసికతంబును నసుశోణిత నదీప్రక రంబును బఱపె. ద్రోణ .1-218; అను. 4-209

ఉపలాలన(ము) సం. వి. అ. న.

బుజ్జగి పు.

సీ. ఈ సుమధ్యమ యిమ్మహీశ్వరు బాహుతలంబున లలితోపలాలనంబు, నొంది రాగిల్లెడు నుల్లంబుతోనుండు. స్త్రీ. 2-47

తే. అనఘ మాతండ్రి యొక్కనాఁ డతిముదమున, నన్నునుపలాలనము సేసి. అర. 5-188

ఉ. యౌవనదర్పమంది జనమంతకునంతకు నగ్గలింప మై, లావధికంబు గాఁగ నుపలాలనసేయఁగ బద్మసంభవుం, డావిపహోత్తముండు. అను. 1-203

ఉపలాలించు సం. స. క్రి.

1. బుజ్జగించు, లాలించు.

వ ఇ వ్వధంబునం దన గాదిలికూఁతు నుపలాలించి బృహన్నల దెసం గను గొని. విరా. 1-248, శాంతి. 5-240

2. గ్రహించు, తాల్చు, వహించు.

క ఏనుఁగుల మదముతావియు. సైనిక నికరాను లేప సౌరభ్యములుం, దా నుపలాలించుచుఁ బవమానుం డనుకూలమృదుగమనమునఁ బొలసెన్. భీష్మ. 1-121

ఉపలాలితము సం. విణ. (అ. ఆ. అ.)

1. బుజ్జగింపఁబడినది.

వ. ... ఆతనిచేత సంతతోపలాలితయు ధర్మాధర్మనిదర్శనశీలయు నగు పాంచాలి. శాంతి. 1-88

2. ధరింపఁబడినది.

క. ఆద్యపురుషోపలాలిత, ముద్ద్యోతితరోచిరుద్గమోగ్రం బరినిర్వేద్యము దివ్యజనన మన,వద్యంబది కార్ముకైకవరము గుమారా. విరా. 4-121

ఉపలాలితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. బుజ్జగింపఁబడినవాఁడు.

వ. ఉపలాలితుండగు డింభకుండు దన తాలందియొలుంగక మహా పదా

ర్థంబు వేఁడు విధంబున బ్రహ్మానందస్థితిం గోరి. విరా. 1-22

2. మెచ్చుకొనఁబడినవాఁడు, పొగడఁబడినవాఁడు.

వ. దీనంబులగు నాననంబులతోడం గౌరవులు విడిదలకుం బోయిరి. పాండవులు బహుతూర్యనినదంబులు సింహనాదంబులుం జెలంగం బొంగారిన సముద్రంబు చందంబున నుల్లసిల్లు సైన్యంబు మగిడించుకొని నిశ్చితంబులగు నంతఃకరణంబులతోఁ గృష్ణోపలాలితు లగుచు నిజశిబిరంబులకుం జనిరి. ద్రోణ. 5-418

ఉపలాల్యము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపలాలింపఁదగినది.

ఉ. ... వాసవోత్సంగతలోపలాల్య పదసంస్కృతివారణ దైత్య దారణా. శల్య. 1-403

క. అంసప్రదేశలలితో, త్తంసీ కరణోపలాల్యధరణీవలయా. శాంతి. 3-426

ఉపరిలోకము సం. వి. ఉ. పుం.

ఊర్ధ్వలోకము, భూమికిఁ బైనుండు లోకము, స్వర్గము.

వ. అవ్వసువును దద్విమానారూఢుండై యుపరిలోకంబునం జరించుటం జేసి యుపరిచరుండు నాఁ బరఁగి. ఆది. 3-24

ఉపరివనము సం. వి. అ. న.

ఆరామము, పెంచినతోట.

వ. వచ్చునప్పు డెయ్యెడ నేపదార్థంబులఁ జూచినం జూడనివాఁడపోలె వచ్చె నిట్లు వచ్చి విదేహజనపదంబు సొచ్చి మిథిలాపురంబు నుపవనంబు దఱిసి చని. శాంతి. 6-267; అర. 4-326

ఉపవసించు సం. అ. క్రి.

1. ఉపవాసముచేయు, భుజింపకుండు, అహారముడుగు.

ఆ. పుణ్య దినమునందు భూసురాముల్లతో, నుపవసించి గోవులున్న మంద, కరిగి పరమనియతి నయ్యహోరాత్ర మ,గ్గోష్ఠమున వసించి నిష్ఠతోడ. అను. 3-7

2. వసించు, ఉండు.

వ. ఇత్తీర్థంబున దేవఋషి పితృతర్పణపరుండై యొక్కనాఁ డుప సించినవాఁడు పంచాశద్వత్సర పరిపూరణీయంబగు నైష్ఠికబ్రహ్మ చర్య ఫలంబు వడయువాఁ డని పలికి. శల్య. 2-214

ఉపవహుఁడు సం. వి. అ. పుం.

సప్తవాయువులలో నొకఁడు చూ. శాంతి. 6-307

ఉపవాసము సం. వి. అ. పుం.

భుజింపకుండుట, ఉపవాసవ్రతము.

ఆ బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాసములకుఁ జిత్తశుద్ధి ఫలజలంబు, లాహారించియునికి కాధిరాజ్యము పత్త్రి, భక్షతకు దివంబు ఫలము లధిప అను. 1-148

ఉపవాసి (సం. విణ. న్. నీ. న్.)

ఉపవాసము చేయువాఁడు.

సీ. ... భృగుతుంగ మను మహాప్రపాదమ్మున వాసరత్రయ ముప వాసియై బ్రహ్మవధంబు పాపంబు దొలఁగు. అను. 2-36

ఉపవిలోకనము సం. వి. అ. న.

చూచుట.

ఉ ద్రౌపదియున్ సుభద్రయును దక్కటికాంతలు భూపపుత్త్రి పౌత్త్రోపవిలోకనోత్సవము నొందుదుర. ఆశ్ర. 2-108

ఉపవిష్టుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కూర్చున్నవాఁడు.

వ. నారదుండు...ఏతెంచిన నెల్లవారలుం బ్రత్యుత్థాన ప్రణామంబు లాచరించి సుఖోపవిష్టుం జేసి పరివేష్టించిరి.

శల్య. 2-218; ఆశ్ర. 2-66

ఉపవీతము సం. వి. అ. న.

ఎడమభుజముమీదినుండి కుడిచేతి క్రిందుగా వ్రేలాడునట్లు ధరింపఁబడు జందెము.

సీ. ఉరగాత్మకములైన యుపవీతములు హారములు నంగదంబులుఁ
బొలుపుమిగులఁ సౌప్తి. 1-95

ఉపవేశనము సం. వి. అ. న.

ఉపవేశము–కూర్చుండుట.

సీ. మణిహేమపర్యంక మహితోపవేశను, సురుచిరాభరణ విస్ఫురిత
గాత్రు. శాంతి. 2–3

ఉపవేశము సం. వి. అ. పుం.

కూర్చుండుట,

చ. ...ఉపవేశనిశ్చలతఁ జూచినమే లఖిలప్రియంబుగన్. శల్య. 2-231

ఉపశమనము సం. వి. అ. న.

1. శాంతము, ఓర్పు.

వ. అమ్మునులు నాకడకుం జనుదెంచి యుపశమనవాక్యంబులు పలికి జామదగ్న్యతోడం దమయాడినమాటలు దేట పఱిచి.
ఉద్యో. 4-358

వ. పరిక్షితుండు పరిక్షీణహృదయుండై తనచేసిన వ్యతిక్రమంబునకు సంతాపించి శమీకు నుపశమనంబునకు మెచ్చి శృంగిశాపంబునకు వెఱచి. ఆది. 2-181

2. శాంతి.

వ. అట్లు క్రోధోపశమనం బాచరించుసమయంబున. ద్రోణ. 2-165

3. ఊఱట.

వ అని చెప్పి యిది యుపశమనప్రకారంబు నీతి తెలియంగింతతెఱఁ
నాకర్ణింపుము. శాంతి. 3-35

4. ఉడుగుట, విరమించుట.

వ. సహస్రపాదుండు రురునకు సర్పఘాతంబునం దుపశమన బుద్ధి పుట్టించె ననిన. ఆది. 1-158

ఉపశమము సం. వి. అ. పుం.

1. ఉపశమనము, శాంతి.

తే. అట్లుగావున నెఱిఁగింపు మఖిల కార్యజాతమును జిత్తతాపోప
శమముగాఁగ. ఉద్యో. 2-50

2. నాశము.

వ. స్నేహజంబులయిన మానసదుఃఖంబులు జలంబుల నగ్నియుపశమిల్లు
నట్లు విమలజ్ఞానంబునం జేసి యుపశమంబునం బొందు ఆర. 1-22

3. ఊఱట.

తే. అనరుండు, దద్ద యడలి దాదుకు భూషితములఁ దేఱి, యఖిలజను
లకు నుపశమ మావహించె మౌస. 1-151

ఉపశమించు సం. అ. క్రి.

1. శాంతించు.

వ. అని పలికి వారలకందు మాన్పి యిది యట్లు కాక యొండుదగునే
యనుచుఁ దక్కినవారి దెసయుం గనుంగొనిన నెల్లవారు నుపశ
మించిరి. విరా. 5-314

2. ఊఱడిల్లు.

వ, ... ఎవ్వరు నేమిసేయుదురు కాలవశంబున నవశ్యభావియైనది
యయ్యె నుపశమింపుమని పలికె. స్త్రీ. 1-186 విరా. 2-48

3. అడఁగు, తొలఁగు, నశించు.

వ. నీవు ధర్మాధర్మవిదుండవు నయానయజ్ఞుండవు నాకుం బ్రజాగరం
బొనర్చుచున్న సంతాపం బుపశమించునట్లు భవద్వచనామృతంబు
వాయుల్లంబున వెల్లిగొల్పుము. ఉద్యో. 2-80

ఉపశమించుకొను అ. క్రి.

ఊఱటచెందు.

వ. తన్నుందాన ఉపశమించుకొనియున్నం గనుంగొని కౌరవేశ్వరుం
డతనిక న్నెఱింగినవాఁడై దుశ్శాసనుతోనిట్లనియె. భీష్మ. 3-187

ఉపశమితము సం. విణ. (అ. ఆ. అ.)

శాంతిపొందింపఁబడినది, ఉపశమింపఁబడినది.

వ. తొల్లి యిట్లు పుత్త్రమరణశోకాతురుండైన యకంపనుండను రాజు

నారదమునిచేత మృత్యుప్రకారంబు దెల్లంబుగా విని యుపశమిత
శోకుం డయ్యెనని విందుము. ద్రోణ. 2-153; స్త్రీ 1-188

ఉపశమిల్లు సం. అ. క్రి.

ఉపశమించు, అడఁగు, నశించు.

వ. శారీరదుఃఖంబు లౌషధక్రియాది ప్రతియోగంబుల నుపశమిల్లు మఱి
స్నేహజంబులయిన మానసదుఃఖంబులు జలంబుల నగ్ని యుపశమిల్లు
నట్లు విమలజ్ఞానంబునం జేసి యుపశమంబునం బొందు. అర. 1-22

ఉపశాంతము సం. విణ. (అ. ఆ. అ.)

అడఁగినది, ఉడిగినది.

వ. ఇట్లు రాత్రియగుట దివాచరంబులైన జంతువు లుపశాంతవర్త
నంబులయ్యె రాత్రించరంబులైనవి సంచరింపఁ దొడఁగె.
సౌప్తి 1-15

ఉపశాంతి సం. వి. ఇ. స్త్రీ.

1. ఉపశమము.

వ. ఆసంయమికి ననేక ధేనువుల నొసంగి దురితోపశాంతి యొనర్చె.
శల్య. 2-164; శాంతి. 1-123

2. మనశ్శాంతి.

తే. దార ధన మిత్ర పుత్ర కాద్యంబులగు పదార్థముల సంగమునఁ
జిత్త మలఁతఁబొంది, విసివినప్పుడు నిర్మల విపుల తపము, గార
ణంబగు నుపశాంతి కలిమి కనఘ. శాంతి. 5-499

3. చేరుచోటు.

తే. వేదశాస్త్ర పురాణ సంవేదితంబులైన బహువిధ విజ్ఞానములకు,
నెల్ల నిది సేరుగడచూవె యేఱులకు సముద్రమునుబోలె నుప
శాంతి భద్రచిత్త. శాంతి. 5-623

ఉపశాఖ సం. వి. అ. స్త్రీ.

శాఖనుండి పుట్టిన శాఖ, చిన్నకొమ్మ.

వ. గురునందనుండు క్రోధాతిశయంబునం జేసి నిదురవోవక వటవిట
పంబు గలయంగనుంగొనువాఁడు తదీయశాఖోపశాఖల నానా

కాకంబులు నిలీనంబులై నిద్రించుచుండ నాలోకించె నయ్యవసరమున. సౌప్తి. 1-15; శాంతి. 5-199

ఉపశోభితము సం. విణ. (అ. ఆ. అ.)

ప్రకాశించినది, ప్రకాశింపఁజేయఁబడినది.

వ. అశ్వత్థ వధూకామ్రబిల్వాది భూరుహ శోభితంబైన నిజపూర్వాశ్రమంబుఁ గనుంగొని శల్య. 2-218

ఉపశోభితుఁడు సం. విణ. (అ. ఆ. అ)

ప్రకాశించినాఁడు. ప్రకాశింపఁజేయఁబడినవాఁడు.

ఉ. పాండవసైన్యసంఘు పరిపాలనసేయు నితండయంచుఁ గృష్ణుం డభిషేకసంపదుపశోభితుఁ జేయఁగ నాధిపత్యముద్దండతఁబూనితి. భీష్మ 3-15

ఉపశ్రుతి సం. వి. ఇ. స్త్రీ.

1. శుభాశుభములను గూర్చి ప్రశ్న వేయఁగా తద్దేవతావేశముగల బాలాదుల ద్వారమునఁజెప్పఁబడు నుత్తర వాక్యము. ప్రసంగ సమయమున దైవికముగా వినఁబడు శుభాశుభ సూచకమగు వాక్యము.

ఆ. అగ్రపుస్తకంబు లర్చించి చూచుచుఁ, బరమనియతిమై నుపశ్రుతులకుఁబోవుచును శుభంబు లావహించుటఁగాంచి, చెలఁగి యొండొరులకుఁజెప్పికొనుచు. ద్రోణ. 2-345

2. ఉపశ్రుతి కధిష్ఠానదైవము.

వ. నిశాసమయంబున నుపశ్రుతి నారాధించినఁ దదీయాధిదేవత సీసత్యంబువలన నీమగనిం గనుదని చెప్పి యనంతరంబు సాకారయై పొడసూపిన. ఉద్యో. 1-171

ఉపసంజనితము సం. విణ. (అ. ఆ. అ.)

కలిగినది, పుట్టినది.

చ. ... అతఁ డచ్చెరువంది పురాకృతోపసంజనిత విశేష మీ ఖగము జానుగ నన్ను నెఱింగె దీనికిన్. అను 1-156

ఉపసంహరించు సం. స. క్రి.

1. సంహరించు, వశింపఁజేయు.

వ. ఏమనుసంధించిన పనికి నీకు భయం బేల చతుర్విధ భూతకోట్ల నుపసంహరింపు మనిన. ద్రోణ. 2-175; శాంతి. 4-206

2. అణఁచు.

వ. స్వామీ కోపంబుపసంహరింపుము. శాంతి. 5-441; ద్రోణ. 2-165

3. మాను, విరమించు.

వ. ఇటు బహుప్రకారంబులం బోరుచుఁ బ్రొద్దుగ్రుంకినప్పుడు గణం బుపసంహరించుచు రేపకడ దొడంగుచు. ఉద్యో. 4-330

4. నివారించు, మరలించు.

వ. అగ్నిభట్టారకుండు నిఖిలలోకవ్యాప్తంబైన తనతేజోమూర్తి నుపసంహరించిన. ఆది. 1-189

వ. నిజవిశ్వరూపప్రపంచంబు నుపసంహరించి. ఉద్యో. 8-411

ఉపసంహారము సం. వి. అ. పుం.

ఉపసంహరించుట. మరలించుట. నివారించుట (వ్యతి. ప్రయోగము)

వ. ఏను మేలుకాంచి సంతోషించి తన్మంత్ర స్వరూపంబును బ్రయోగోపసంహారప్రకారంబులును జిత్తంబున నిలిపికొనుచు. ఉద్యో. 4-340

ఉపసంహృతము సం. విశ. (అ. ఆ. అ.)

ఉపసంహారము చేయఁబడినది. హరింపఁబడినది, నశింపఁజేయఁబడినది.

క. సంజనితసముపసంహృతమదనా. అను. 1-887

ఉపసక్తము సం. విశ. (అ. ఆ. అ.)

పొదువఁబడినది, కూర్పఁబడినది.

ఆ. రథికభూషణముల రశ్మిలఁ గేతనచ్ఛత్ర చామరోపసక్తములు, రుచులసుభటహేతిరోచులఁ బవలింటి, దివియచందమయ్యె దినకరుఁడు కర్ణ. 1-62

ఉపసుందుఁడు సం. వి. అ. పుం.

ఒక రాక్షసుఁడు. సుందుని తమ్ముఁడు.

చూ. చరిత్రకై. ఆది. 8-95 మొ. 113 వఱకు; అను. 4-425

చూ. సుందుఁడు.

ఉపసేవ సం. వి ఆ. స్త్రీ.

ఉపసేవనము.

క. సారమతిఁ జేసి మానస, శారీరరుజావళులకు సతతంబుఁ బ్రతీకార
ములు సేయుచుండుదె. యారఁగ వృద్ధోపసేవ నౌషధసేవన్.

సభా. 1-34; సభా. 2-285; అర. 3-322

ఉపసేవనము సం. వి. అ. న.

సేవించుట, పరిచర్యచేయుట.

వ. వృద్ధోపసేవనంబును ధర్మసంవేదనంబునుం గలవాఁడవని నన్ను నీవ
చెప్పితివి. ఉద్యో. 4-36; శాంతి 5-447

ఉపసేవి సం. విణ. (న్. నీ. న్.)

సేవించువాఁడు.

సీ. నీవు వృద్ధజనోపసేవివి ధర్మసంవేదివి తెలియంగ వినుము.

ఉద్యో. 4-29

ఉపసేవితము సం. విణ. (అ. ఆ. అ)

సేవింపఁబడినది.

ఆ. జనకువిడిచి యిట్లు సని సిద్ధచారణ, సముదయోపసేవితమును
యోగ, సేవనార్హవిధము నై వెలుఁగొందు కై, లాసశిఖరితట మలం
కరించె. శాంతి. 6-326

ఉపస్థము సం. వి. అ. పుం. న.

స్త్రీపురుషుల రహస్యావయము.

వ. వాక్పాణిపాదపాయూపస్థంబు లను కర్మేంద్రియంబులును.

శాంతి. 2-285

ఉపస్థానము సం. వి. అ. న.

1. డగ్గఱుట, దరిఁజేరుట.

వ. అవ్విధం బద్దివ్యాస్త్రవిలాసంబుగా నెఱింగి పాదప్రక్షాళనోపస్పర్శ
నంబు లాచరించి యమ్మహోరగంబుల కుపస్థానంబు సేసి వేదవిదు
లగు నమ్మహాత్ములు శతరుద్రీయంబు జపియించుచు.

ద్రోణ 2-372

2. ఉపాసించుట, ధ్యానము.

వ. అయ్యరదంబుఁ బూజింపం బురోహితు నియమించి తదీయమంగళ విధానానంతరంబ తాను నర్చించి కృతప్రదక్షిణుండై ప్రణమిల్లి భాస్కరోపస్థానం బాచరించి సవినయంబున శల్యునారోహణంబు సేయుమనుటయు కర్ణ. 1-317

3. అనుసంధానము, స్మరణము.

క. వ్యాసమహాముని లోకహితాసక్తిని శివునివిషయమై పత్యముగాఁ, జేసె నుపస్థాన మొకటి, యాసమధికపుణ్యవాక్చయము విను మధిపా. అను. 5-403

ఉపస్పర్శనము సం. వి. అ. న.

1. ఆచమనము.

వ. అతఁడును పాదప్రక్షాళనంబు నుపస్పర్శనంబు నాచరించి. ద్రోణ. 2-339; అశ్వ. 3-187; అశ్వ. 4-79

2. స్నానము.

తే. సుందరి కాహ్రదంబునను దగఁగ, సకృదుపస్పర్శనము సేసి చారు మూర్తియై జనించు. అను. 2-76

ఉపస్పర్శము సం. వి. అ. పుం.

ఆచమనము, స్నానము.

తే. వినుఁ డుపస్పర్శ మిందుఁ జేసినయతండు, వడయువాఁడు మహిత సోమపానఫలము, శల్య. 2-156

ఉపహతము సం. విశ. (అ. ఆ. అ.)

కొట్టఁబడినది.

సీ. ఇశఁ దళిలోభోపహతమానసుఁడు దీర్ఘ, దర్శిగాఁడు. స్వర్గ 5

2. చెడినది, దూషిత మైనది.

మ. ... మానుషంబున కొక్కొక్కెడ సిద్ధిదప్పిన వగల్ పొందంగ రానిక యప్పని దైవోపహతంబుగాఁ గనుట భూపాలార్హవృత్తం బగున్. శాంతి. 2-167

క. కాలోపహతచేతస్కుఁడు, మేలు తెరువువట్టునెట్లు. శల్య. 2-368

ఉపహతి సం. వి. ఇ. స్త్రీ.

అడ్డగింత, ప్రతిఘటనము.

తే. దైవోపహతిఁ జేటు మూఁడెనొక్కొ. కర్ణ. 1-42

ఆ. దైవోపహతి నింత, చిక్కువడితి నేమిసేయువాఁడ. అర. 7-262

ఉపహతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

చెడఁగొట్టఁబడినవాఁడు, దూషితుఁడు.

వ. మందబుద్ధియు లోభోపహతుండునునయి దురభిలాషంబున దుర్యోధనుఁ డింతసేసె. ఉద్యో. 2-198

ఉపహారము సం. వి. అ. పుం.

1. కానుక.

క. గురువునకు మాఱువల్కుటఁ, బొరసిన కల్మషము పాసిపోవునతనికిం బరితోషముగా వినయపు, వెరవున నుపహారమిచ్చి వినతుండయినన్. శాంతి. 1-311; విరా. 1-308

2. కానుకగా నిచ్చు ద్రవ్యము.

వ. పూజోపహార ప్రముఖ విధానంబుల నద్దేవు నారాధించుచుండి. కర్ణ. 1-296

3. దేవతాదుల కిచ్చు బలి

సీ. అభవు-ఆ-వాశ్రయించి యతనికాత్మోపహార మర్పించువాఁడ. సౌప్తి. 1-112

ఉపహితము సం. విణ. (అ. ఆ. అ.)

కూడుకొన్నది,

క. అనఘామృత్యువు నమృతం, బును దేహమునందకలవు మోహము మృత్యు, త్వనిరోధ మున్నరూపుం, గను టమృతత్వోపహితము గాఁగ నెఱుఁగుమీ. శాంతి. 5-384; శాంతి. 6-381

ఉపహితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కూడుకొన్నవాఁడు.

క. గుహాయందు నిహితమనియెడు, మహనీయబ్రహ్మపదము మహిత

ద మతోక్త్యుపహితుండగు వానికి సన్నిహితంబని చెప్పుదురు మనీషి-
జనంబుల్. శాంతి. 3-409

ఉపహృతుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

బలిగొనఁబడినవాఁడు, ఆత్మార్పణము చేయబఁడినవాఁడు.

క. అప్పరుసునఁ బెరిగిన నృపు, లిప్పుడు భారతరణోపహృతులై పల్లు
వుర్, గుప్పలు గొనఁబడి రనికిం, దప్పినవాఁ డొకఁడొకండ ధరనంతం
తన్. శాంతి. 2-96

ఉపాంగము సం. వి. అ, న.

అంగమునకు అంగముగా నుపయోగించునంతర్భాగము. వేదాంగసదృశ-
మైన మీమాంసాది, ఇవి నాలుగు 1 పురాణము, 2. న్యాయ
శాస్త్రము, 3. మీమాంస 4. ధర్మశాస్త్రము

"పురాణ న్యాయ మీమాంసా ధర్మశాస్త్రాణి చత్వార్యుపాంగాని."

క. వగవఁగ సాంగోపాంగము, లగు నాలుగు వేదములయు నధ్యయనము
పొ,ల్పున నొక సత్యముతో నెన, యగునె యెవ్వియును బోలవవె-
సత్యంబున్. అర. 2-42

ఉపాంతము సం. విశ. (అ. ఆ. అ.)

1. సమీపమునందున్నది.

ఉ. ... కల్పసంతు యమహా ద్రుమము చందమునొందుచున్ శతా, నీకుఁడు
దాఁకెఁ గఁటకమణిద్యుతివిద్యుదుపాంతశాంతియై. విరా, 3-171

వి. అ. పుం.

1. సమీపము.

క. అంతిపురము చుట్టటికం, బెంతయుఁ గీడంతకంబెనెగ్గు తదీయో
పాంత చర కుబ్జవామన, కాంతాదులతోడిపొందు సలిమిభట్టుతకున్
విరా 1-131

2. ప్రక్క, అంచు.

ఉ. కౌరవసేన గోగణముఁ గైకొనిపోవ నంతడు ముట్టి యం,చారసి
రాజుఁగ నక యుపాంతమునం బొలఁగించి వేగ నా తేరట దోలి
యడ్డపడి తీవ్రశరంబుల నబ్బలఁబు దు,ర్వారరయంబు మాన్చి

పళు వర్గము నిద్దెస వెల్చె నార్చుచున్. విరా. 5-288

ఉపాంశువధ సం. వి. ఆ. స్త్రీ.

రహస్యముగాఁ జంపించుట.

పృథ్వీ- ఉపాంశువధఁజేసి మధ్యము మదోద్ధతుంజంపి. ఆది. 5-168

ఉపాంశువు సం. అవ్య.

రహస్యము.

వ. ఉపాంశుప్రయోగంబుల భీము వధియించి వారల బలహీనులంజేయు దము. ఆది. 8-22; ఆది. 5-168

ఉపాఖ్యానము సం. వి. అ. న.

ప్రధానకథలో వచ్చెడి అవాంతర కథ.

క. సౌఖ్యంబులు నొందు జగ,త్ప్రఖ్యాతులుఁజెందుఁ దగఁ బురందర విజయో,పాఖ్యానము విన్నను ద.ద్వ్యాఖ్యానము సేసినన్ జనావలి కనఘా. ఉద్యో. 1-212; విరా. 1-43

ఉపాత్తము సం. విశ. (అ. ఆ. అ,)

పొందఁబడినది.

క. ...ఉ,ద్వృత్తక్షత్రియ ధర్మో,పాత్తంబగు తేజ మొల్లఁజాలై తోఁచెన్. ఉద్యో. 4-322; శాంతి. 1-155

ఉపాదానకారణము సం. వి. అ. న.

కారణవిశేషము, (కుండకు మన్ను ఉపాదానకారణము).

వ. ఇట్లు చరాచరాత్మకంబై తేజరిల్లు నత్తెరు వీక్షించి ఫాలాక్షుండు గ్రహమండిత వ్యోమమండలం బుపాదాన కారణంబుగా విశ్వకర్మ గావించిన కవచంబు దొడిగి శరాసనంబు ధరియించి కర్ణ. 1-288

ఉపాధి సం. వి. ఇ. పుం

చింత, ఆలోచనము.

వ. మోక్షోపాధి ప్రదంబులను వాక్యంబు లిట్లని యుపదేశించె. శాంతి. 4-842

ఉపాధ్యాయుఁడు సం. వి. అ. పుం.

1. విద్య నేర్పువాఁడు-గురుఁడు.

వ ఆచార పరిపాటి యవలంబించి యిట్లుపాధ్యాయవరణంబు చేసి.
శాంతి. 6-255

1. ఉపద్రష్ట.

వ. మదీయాధ్వరంబునకు నాంగిరసు నుపాధ్యాయుంగా వరియింపం బోయితి.
అశ్వ. 1-42

ఉపానయనము సం. వి. అ. న.

తెచ్చుట, పొందుట.

చ. ...కీర్త్యుపానయన కృతార్థ సేవకజనా.
శాంతి. 3-529

ఉపానహము సం. వి. హ. (స్త్రీ).

చర్మపాదుక, చెప్పు.

మ. నయమిట్లారంగ నాతపత్రము నుపానద్ద్వంద్వముం జూపి.
అను, 8-264

ఉపానీతము సం. విణ. (అ. ఆ. అ.)

తీసికొని రాఁబడినది.

క. ...తత్త్వాశ్లేషో, పానీత నిరంతర సాంద్రానంద ప్లావితాత్మ హారి హారవధా.
అశ్వ. 1-1

ఉపాయజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఉపాయము తెలిసినవాఁడు.

క. ...అన విని విహంగవిభుం డల్లన నగుచు నీవు పుత్రస్నేహో, ద్యుండవయి పలికితే బలి, యుండ నుపాయజ్ఞుఁడను మహోజ్జ్వలతేజా.
అను. 1-217

ఉపాయనము సం. వి. అ. న.

కానుక.

ఉ. ... ఆతనిం, జెచ్చెరఁ దా నెదుర్కొని విశిష్ట సమాదరమై యుపాయనం బిచ్చి తదీయ చిత్తమున కిం పెసలారఁగ కాద్య మిచ్చినన్.
శాంతి. 6-574

ఉపాయము సం. వి. అ. పుం.

1. యుక్తి, పన్నుగడ.

చ. ...ఏమి గతి సమ్యగుపాయ నిగూఢ వృత్తిమై, సహితుల కప్ర
భేద్యమగు నా పదుమూఁడగు నేడు మత్ప్రిశా,మహులు చరించి
రంతయుఁ గ్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా. విరా, 1-44

సీ. ఈ రెండు వీఁకుల తారతమ్యంబులు, నెఱుఁగుదు పోరైన నెవ్వ
రో త్తురది నిశ్చయింత మే యెందు నుపాయంబుఁ; బౌరుషంబు గల
వారు గలరు. ఉద్యో. 2-304

2. సాధనము.

తే. ఆతని బొందు నుపాయంబు నంతరంగ, నిగ్రహముకాఁగ నార్యు
లనుగ్రహింతు,రు. ఉద్యో. 2-327

3. పద్ధతి, మార్గము.

క. తనువున పఱిగిన యలుఁగుల, ననువునఁ బుచ్చంగవచ్చు నతినిష్ఠుర
తన్, మనమున నాటిన మాటలు, విను మెన్నియుపాయములను
వెడలునె యధిపా. ఉద్యో. 2-62

4. సామాది.

తే. ఆయుపాయముల్ మూఁటికి ననువుగాని, యట్టిపగతుని యెడ
భేద మాచరింప,పలయు రంధ్రముల్ దగవేమవలను గలిగి తత్ప
రతఁ జేయఁజాలు సాధకులఁ బనిచి. శాంతి. 2-416

ఇవి నాలుగు 1) సామము 2) భేదము 3) దానము 4) దండము
శాంతి. 2-412

(వీనితో 'ఉపేక్ష' చేర్చి అయి దుపాయము లని శుక్రుఁడు 'మాయ,
ఉపేక్ష, ఇంద్రజాలము' అను మూఁడింటిని జేర్చి పడని కొందఱు)

ఉపార్జకుఁడు సం. విణ. (అ. ర్జికా. అ.)

కృషివాణిజ్యాదులచే జీవించువాఁడు.

తే. యజ్ఞపరుఁడు రక్షకుఁడు నుపార్జకుండు, విప్రపశుశ్రూషకుఁడుగాని
విప్రరాజ, వైశ్యశూద్రులు దక్కటివాని నెట్టి, ధర్మములఁ జేసి
రేని నధర్మపరుల. శాంతి. 5-451

ఉపార్జనము సం. వి. అ. న.

గడన, సంపాదనము.

వ. కావున నర్థోపార్జనంబును బ ధుమిత్ర పరితోషణంబును భూపతు-
లకుం బరమ పురుషార్థం బదియునుం గాక. శాంతి. 1-53

ఉపార్జించు సం. స. క్రి.

గడన, సంపాదనము.

వ. పార్థివు లర్థంబు లుపార్జించి పర్జన్యాదులగు నాదిత్యుల నధ్వర
క్రియా జాతంబునం బ్రీతులఁజేసి, శాంతి. 1-55

తే. యశ ముపార్జింపఁ గ్రొత్త పెంపగునె నాకు, శాంతి, 2-146

సీ. ఐహిక సుఖము లుపార్జింపవలసిన వారికి.

అను, 5-370; అశ్వ. 1-68

ఉపార్జిత సం. విశే. (అ. ఆ. అ.)

సంపాదింపఁబడినది. పొందఁబడినది,

సీ. మునుమును పుట్టిన, సుతుఁడు ధర్మము పద్మజునకు దాని-తే-
పాక సంపద సుమతు లుపార్జింగ ను,పాసనము సేయుదురు తియ్య
పంటి పరుస, మాదరించి తదుపచార మాచరించు, వెరవుగల యట్టి
జనముల విధముదోఁప. అను. 5-424

ఉపార్జితము సం. విశే. (అ. ఆ. అ.)

గడింపఁబడినది, సంపాదింపఁబడినది.

ఉ. అర్జునుఁ డైననేమి సురలైనను నేయుగు విద్విషచ్చిరో, పార్జితమైన
గోధనముఁ బట్టితిమి. విరా. 4-183

ఆ. ధర్మ లబ్ధమైన ధనము పాత్రు యే), బహుళఫలము నిచ్చుఁ బాప
వృత్త్యుపార్జితంబు కోటియైన నిష్ఫల మంద్రు, దానశాస్త్ర
విదులు మానవేంద్ర. శాంతి. 5-492

ఉపాలంభనము సం. వి. అ. న.

నిందించుట, ఆక్షేపించుట;

వ. శిశుపాలుం డుపాలంభనపరుఁడయి యధోక్షజు నాక్షేపించుచు
ధర్మరాజున కిట్లనియె; సభా. 2-7

ఉపాలంభించు సం. స. క్రి.

నిందించుట, ఆక్షేపించు.

వ. ఏను గరోట్కటకుండను వాఁడఁ గర్మవశంబున నొక్క బ్రహ్మఋషి నుపాలంభించి తచ్ఛాపంబున నెక్కుడం గదలనేరకున్నవాఁడ. ఆర. 2-239

ఉపాశ్రయము సం. వి. అ. పుం.

1. ప్రాపు, అండ, ఆశ్రయము.

చ. ప్రకృతియు బుద్ధ్యహంకృతులు భావము భూతచయంబు నింద్రియ, ప్రకరముఁ గేశవా భవదుపాశ్రయ భావిత వర్తవంబులు. శాంతి. 4-288

2. ఊఁత, ఆస్పదము.

చ. సుమహదుపాశ్రయ ప్రమద శోభిత విశ్వజగన్మధుప్రతా. శాంతి. 4-426

3. ఆధారము

సీ. ...అన్నంబునకు నోలినట్లుగాక, యది ప్రాణ మండ్రు మహాత్ములు గావున, దానిఁ బెట్టుట ప్రాణదానసమము -తే- విను విశేషించి తత్పాకమునకు జల మువాశ్రయము చంద్రునకుఁ బుట్టఁ బట్టువయ్యె, జలము చంద్రుఁడు గాఁడె యోషధులఁ బ్రోచు, గావ యుత్తమ మన్నంబుకంటె జలము. అను. 2-405

ఉపాశ్రితము సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయింపఁబడినది. ఆశ్రయించినది.

వ. ఇట్లుత్తముండైన విప్రుండుత్తమ మంత్రోపాశ్రితంబులగు విహిత కర్మంబులు నడపుట రత్నకాంచన సాగర్భ్యంబును బోలె సంస్తుత్యంబై యుండు. శాంతి. 1-72

ఉపాశ్రితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఆశ్రయించువాఁడు, అండఁజేరువాఁడు.

మ. విలసచ్ఛాయ నుపాశ్రిత ప్రతతికిన్ విశ్రాంతి గావింపఁగాఁ, గల యీ భూజము వంటకట్టియలకై ఖండింపఁగా నేటికిన్. విరా. 2-136

ఉపాసనము సం. వి. అ. న.

మననము, ధ్యానము.

క. పరతత్త్వోపాసనత,త్పరుఁడై సంతుష్టిఁ గామ భావతనున్నం, బురుషు
సుఖమొందు వృద్ధిం,బొరయుచు నవు నమృతకిరణుఁ బోఁదిన
మాడ్కిన్. శాంతి. 5-191

ఉపాసించు సం. స. క్రి.

1. సేవించు, కొలుచు.

ఆ. తత్సమీపమునకు ధర్మనందనపుర,స్సరత నరిగి తొలుత సకల
మునులఁ, బ్రణతిఁ దెలచి కదిసి బలసి యుపాసించి, రన్నదీతనూజు
నధిక భక్తి. శాంతి. 2-136; శాంతి. 4-274; శాంతి, 1-2

2. ఆచరించు.

వ. ఎవ్వరు ధర్మంబు నెడ నసూయ సేయుదు రెవ్వరు దాని నుపా
సింతు రెటిగింపు వారివారి పొందుగతులును వినవలతుం జెప్ప
మనిన. అను. 5-428

3. పూజించు,

కుంతీదేవి గొడుకులుం దాను నవ్విప్రు ప్రీతి నుపాసించు.

ఆది. 7-2

4. ధ్యానించు.

క. అని పలికి దశరథాగ్రసూనుండు దానును దమ్ముండును నుప
వసించి దర్భశయనుఁడై జలధీంద్రు నుపాసించుచున్నంత సము
ద్రుండు. అను. 7-48

ఉపాసిక్తము సం. విశే. (అ. ఆ. అ.)

తడుపఁబడినది.

సీ. ...భగుం డధిదేవత యగుతారఁ, జెలుకుఁ దేనియ నుపాసిక్తమైన
భక్తము. అను. 2-378

ఉపాసితుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

సేవింపఁబడినవాఁడు.

వ. ...మహాధ్వర ప్రముఖ ధర్మకార్య ధుర్యులును సముపాసితార్యులును దయావిధేయులు నగు పాండవేయులు. ఆశ్ర. 1-2

ఉపాస్తి సం. వి. ఇ. స్త్రీ.

1. ఉపాసన.

వ. మఱునాఁ డరుణోదయంబునఁ గృష్ణుండు కాలోచిత కృత్యములు నిర్వర్తించి సూర్యోపాస్తిసేసి యన్న సమారాధనం బాచరించి.
ఉద్యో 3-130; అశ్వ. 3-110; అర. 7-357

2. సేవ, పూజనము.

వ. ఇట్లు ద్రుపదుండు ద్రోణుచేత విముక్తుండయ్యుఁ గోపపాశబద్ధుండయి యప్పరిభవంబునకుం బ్రతికారంబుసేయ సమకట్టి బ్రాహ్మణోపాస్తి సేయుచుండె. ఆది. 6-91

ఉపాస్యమానుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

కొలువఁబడుచున్నవాఁడు, సేవింపఁబడుచున్నవాఁడు.

వ ఇట్లుపాస్యమానుండయి చండకౌశికుండు బృహద్రథునకు మెచ్చి.
సభా. 1-189

ఉపాస్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.)

ఉపాసింపఁదగినవాఁడు.

తే. భక్తవత్సల పరమాత్మ పద్మనేత్ర, సర్వభూత మహేశ ఋక్సామయజురుపాస్య సాధు సంరక్షణపర విహార.
అను. 1-340; ఆశ్ర. 2-175

ఉపేంద్రుఁడు సం. వి. అ. పుం

1 విష్ణువు.

1) ఇంద్ర ముపగతః అనుజత్వా దుపేంద్రః- ఇంద్రునికి తమ్ముఁడు గనుక ఉపేంద్రుఁడు, 2) ఇంద్ర రక్షణాయ దత్సమీపే స్థితో వా- ఉపేంద్రః- ఇం దుని రక్షించుటకై అతనియొద్ద నున్నవాఁడు గనుక ఉపేంద్రుఁడ, 3. ఇంద్రలోకా దుపరి తిష్ఠతీతివా ఉపేంద్రః- ఇంద్రలోకమున కంటె పై లోకమునందుండువాఁడు గనుక ఉపేంద్రుఁడు.

సీ. ...క్రాంతి యుపేంద్రుని యందును నర్థంబునందు లోభమును.
శాంతి. 5-602

2. కృష్ణుఁడు.

ఉ. ...ఉపేంద్రుని వాశ్రితవత్సలున్ వినిర్ధూతకలంకు.
ఉద్యో. 2-330

ఉపేక్ష సం. వి. అ. స్త్రీ.

1. అశ్రద్ధ.

సీ. దేవి యుపేక్షయచూవె యీాయమకు నిప్పాటు వచ్చుట యని
ప్రందువారు. విరా. 2-147

2. నిరసనము.

ఉ. ఇప్పు డుపేక్షసేసి కృపయేమియు లేక విహీనవృత్తి వా. రొప్పమి
బొందఁ జూచు టిది యొప్పునె యింతట సంతసింపరాదు.
ఉద్యో. 1-371

3. ఉదాసీనత్వము, తగులులేకుండుట.

క. నరనాథ నీవుపేక్షాపరుఁడవయినఁ గౌరవులకఁ పాండవులక కాదర
యఁగ భూప్రజకెల్లను, దురితం బొనరించినట్లు తుదిఁ గీడు సుమీ.
ఉద్యో. 3-266

క. విని కాలవేది యగు నృవ్వనజాతుఁడు నియతినగు నవస్థకుఁ దలఁ
పం, జన దన్యథాత్వకరణం, బని యూహించుచు నుపేక్ష యాత్మ
నొలయఁగన్. మౌస. 1-11

4. ఆసక్తిలేమి.

సీ. నియత ధర్మము నీవు నిశ్శంక నడపుము, ప్రియము నప్రియము
నుపేక్షఁగూర్పు. శాంతి. 2-210

ఉపేక్షకుఁడు సం. విణ. (అ. -ఉకా- అ.)

1. అశ్రద్ధ చేయువాఁడు.

చ. అతని జయించునంచు మన మర్జును నెంతయు నమ్మియుండఁగా,
నితఁడును సంగరంబున నుపేక్షకుఁడయ్యె వృకోదరుం డొకం,
డ తటికిఁ జొచ్చి దోర్బలము దాఁపకపోరెడు నేమిసేయు నాకిత

నని పేక్షనిం దడవ నేటికిఁ గయ్యము బోలి మానెదన్.

భీష్మ. 2-7; సభా. 2-145

2. ఉదాసీనుఁడు.

సీ. ఆ సభఁ బాంచాలి గాసిసేయఁగ నుపేక్షకుఁ డయి చూచె.

ద్రోణ. 5-379, ఉద్యో. 3-40

ఉపేక్షించు సం. స. క్రి.

1. అశ్రద్ధచేయు, ఒప్పరికించు.

వ. అన్నదమ్ములు దమలోనం బోరఁ గృష్ణుండు వారింపక యుపేక్షించెఁ దనచేతఁ జక్కఁబడదా యని యజ్ఞులైన జను లాడుదురు.

ఆది. 2-220

2. మాను. విరమించు.

సీ. సమర ముపేక్షించి శాంతిమై నుండెద, నడచి పాళెటికి.

భీష్మ. 3-395

3. విడుచు, త్యజించు.

క. వాయుసుతుఁ బనిచి నేఁడటు, సేయింపక తక్కితేనిఁ జెప్పెద వినుమేఁ, బ్రాయోపదేశమున నీ, కాయత ముపేక్షింతుఁజుమ్ము కౌరవనాథా.

సౌప్తి. 2-33; శల్య. 2-155

4. నిర్లక్ష్యముచేయు,

క. దారుకుఁ డిట్లనియె మహా వీరు నుపేక్షింపఁదగునె వీనిని మాయా, ప్రారంభు నుపేక్షింప ర,పార పరాక్రములు పోరఁ బ్రాకృతునయినన్.

అర. 1-196

ఉపేక్షితము సం. విణ. (అ. ఆ. అ.)

ఉపేక్షింపఁబడినది.

తే. అహితవృద్ధి యుపేక్షితంబగుడు నల్పమగు మహావ్యాధియుబోలె నదియసాధ్యమయి యుపేక్షకు నిర్మూలితాత్ముఁ జేయుఁ గాన పాండవశ్రీ యుపేక్ష్యంబు గాదు.

సభా. 2-145

ఉపేక్షితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఉపేక్షింపఁబడినవాఁడు.

వ. విశ్వామిత్ర పౌత్రుండైన పరావసువను రాజు దుర్వినీతుండై గర్వోద్రేకంబునం బరశురాము నధిక్షేపించి రాజులకు వెఱచి డాఁగియున్న వాఁడవని పరిషజ్జనసన్నిధికిం బలికి బాలవృద్ధ భావంబున నుపేక్షితులై యతనిచేత మున్ను చావకయున్న ప్రతర్దనాదుల నుగ్గడించి. శాంతి. 2-84

(ఉపేక్షితులు = వదలిపెట్టఁబడినవారు)

ఉపేక్ష్యము సం. విణ. (అ. ఆ. అ)

ఉపేక్షింపఁదగినది.

తే. పాండవశ్రీ యుపేక్ష్యంబు గాదు. సభా. 2-145

ఉపేతము సం. విణ. (అ. ఆ. అ.)

కూడుకొన్నది.

మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు. విరా. 1-7

ఉపేతుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

కూడుకొన్నవాఁడు.

వ. నీవును ధర్మంబు విడువక యధర్మోపేతులైన నీ కొడుకుల వలని పక్షపాతంబు విడిచి తెఱంగు సేయుము.

ఉద్యో. 2-88; శాంతి. 6-466

ఉపేయము సం. విణ. (అ. ఆ. అ)

ఉపాయముచే సాధ్యమైనది, పొందఁదగినది.

వ విరోచను మహానుభావంబునం జేసి యోగ సాంఖ్య రూపోపాయ ప్రకారంబు దోఁచెఁ బదంపడి తదుపేయం బగు వేదవేద్యంబును నద్దేవుని కరుణా విశేషంబునం బ్రతిభాసించె. శాంతి. 6-140

ఉపోద్బలకము సం. విణ. (అ. త్రిశా. అ.)

బలపఱచునది, ధ్రువపఱచునది.

వ. కురుపతి యశ్వత్థామ కభిషేకంబు సేయించిన నా కృపాచార్యుండును, గృతవర్మయు గురుపుత్త్రు నుత్సాహంబునకు నుపోద్బలకం బగు నుద్యోగంబునం బొదలిరి. సౌప్తి. 1-4

ఉపోద్బలము సం. వి. అ. న.

తోడ్పాటు; ఊఁత.

వ. నేఁడు శిఖండి చందంబు వింతయయి యున్నయది. నదీనందనుండు సమయుటకు సమయంబైన దైవదత్తోత్సాహంబున నేచి పలికెం గావలయునని యూహించి యుపోద్బలంబుగా నతని కిట్లనియె. భీష్మ. 3-325

క. అతి తీవ్రమైన సిడగుఁ బ్రతిన కుపోద్బలముగాఁగఁ బరఁగిన ధీరో ద్ధత పాంచజన్యరవమున, ధృతి దూలకయున్నె కురువీరుఁ డింద్రసుతా. ద్రోణ. 2-283

ఉప్పతిల్లు అ. క్రి. (సం. ఉత్పత్. ప్రా. ఉప్పత)

కలుగు, పుట్టు, సంభవించు.

చ. గుణమున లస్తకంబునను గోటియుగంబునఁ గేలఁ దారకీపుణముగ నుప్పతిల్లి రభసంబున రేఁగిన మాడ్కిఁ దీవ్రమార్గణ నికరంబు లొక్కట నరాతిబలంబులఁ గప్ప. విరా. 5-80

ఉప్పరము వి.

ఆకాశము.

వ. ఆదివ్యాస్త్రంబు కల్పాంతజ్వలనంబునుం బోలె నాభీల జ్వాలా మాలా కరాళంబై యుప్పరంబెల్లను దవమయంబుగా నిగిడె. సౌప్తి. 2-64

ఉప్పరవీథి వి. (ఉప్పరము + వీథి)

ఆకాశమార్గము.

ఉ. ...రథం, బుప్పరవీథిఁ దోలికొని...

విరా. 3-176; విరా. 5-98; భీష్మ. 2-90

ఉప్పలవాయి దే. వి.

బొటనవ్రేలికిని చూపుడు వ్రేలికిని నడుమ నుండుచోటు.

తే. వలకేలి యుప్పలవాయి పైతృకంబుఁ దీర్థంబు తర్పణ కార్య మునకు. అను. 4-118

శ్లో. అంగుష్ఠస్య చ యన్మధ్యం ప్రదేశిన్యా చ భారత,
తేన పిత్రాణి కుర్వీత స్పృష్ట్వాపో న్యాయతః.

సం. భా అను. 1-61-110 (నిర్ణయ)

ఉప్పళించు దే. స. క్రి.

ఉప్పరించు, పై కెత్తు (మల్లయుద్ధక్రియా విశేషము)

తే. ...సీసానఁ బట్టియు నుప్పళించు, విరా. 2-15

ఉప్పు దే. వి.

లవణము, షడ్రసములలో నొకటి.

తే. అరులు మనమీఁద నురవడి నరుగుదేర, నేము సిడిముడి పడుచుండ
నిట్టు లనుట, యొప్ప దురిసిన పందుల నుప్పు వెట్టి దరయ దీని కి
న్నునేమందు వార్త. ద్రో. 5-358

ఉప్పొంగు దే. అ. క్రి.

1. మిక్కలి సంతోషించు.

క. మన్నన కుబ్జక యపమతి, దన్పొందిన స్రుక్కఁబడక ధరణీశు
కడన్, మున్నున్న యట్ల మెలఁగిన, యన్నరునకు శుభము
లొదవు నాపద లడఁగన్. విరా. 1-188

2. అతిశయించు.

మ. బొమలల్కన్ ముడివడ్డ రౌద్రరస మప్పొంగం దనర్పన్ భుజా,
గ్రము లిం దెవ్వఁడు నాకు మాఱనుచు శౌర్యస్ఫూర్తి శోభిల్ల.
ఉద్యో. 2-188

3. మిక్కలి పొంగు, మీదికి ఉబుకు.

సీ కాఁగిన యెసరుల కరణిఁ బొరింబొరి శరనిధు లుప్పొంగి పొరలఁ
బడియె. ఉద్యో. 4-116

ఉబ్బు దే. అ. క్రి.

1. అతిశయించు, విజృంభించు.

ఉ. అప్పుడు రెండు సైన్యములు నాహవకేళికి నుత్సహించి పెల్లొ
ప్పఁ జెలంగి యుబ్బిన సముద్ధతి. భీష్మ. 1-146

మ. అరులం గీటడఁగించి పాండుసుత సైన్యం బుబ్బి పైఁ గ్రమ్మినం
శల్య. 1-302

తే. ...వీరతతికి, సంభ్రమము వుట్ట సంభృతోత్సాహలీల, నుబ్బి భూత

భేతాళంబు లోలనాడ, నిట్టలంబగు నెత్తురు చేఱు వఱతె
ద్రోణ. 1-146

2. ఉప్పొంగు, పెరుగు.

క. అడవి దరికొనిన పావకు, వడ వున భీముండు గౌరవవ్యూహంబుం, బొడిసేయుచుఁ బేర్చెం దన, యొడలు మనము నంతకంత కుబ్బుచు నుండన్. భీష్మ. 2-220; విరా. 8-192

3. గర్వించు.

క. తను లోకము గొనియాడఁగ, విని యుబ్బఁడు సజ్జనుండు.
ఉద్యో. 2-48

క. మన్నన కుబ్బక యవమతి, దన్నొందిన స్రుక్కఁబడక ధరణీశుకడన్, మున్నున్న యట్ల మెలఁగిన, యన్నరునకు శుభము లొదవు నాపద లడఁగున్. విరా. 1-183

చ. గజిబిజి లేక యుబ్బక యఖండిత శౌర్యము శస్త్రవీర్యమున్, భుజబలముం బొగడ్తవడ. భీష్మ. 2-33

4. ఉత్సాహపడు, వేడుకపడు.

చ. ...కుల విశిష్టుని సువ్రతు పెద్ద సార్వ్య భీష్ముని నెపకొల్పి సేనలకు ముఖ్యుఁడ వీవని యుబ్బఁజేసి యీ,సునఁ దలపెట్టి చంపి కొనఁజూచె సుయోధనుఁ డింతనేమగున్. ఉద్యో. 4-207

కవిరాజవిరాజితము :- ...ముసలైన మహాత్మునిఁగని యుబ్బుచు సాత్యకి యేమనిత్రుంచె శిరంబు. స్త్రీ. 2-181; ద్రోణ. 1-146

5. సంతోషించు, మురియు.

వ. ధృష్టద్యుమ్నుండును ద్రోణులం దొడరం బడసితినని యుబ్బుచు వెడలి భీష్ముం దలపడఁగంటినని పొంగు శిఖండి దోడుగా రాజశాసనంబు నిర్వర్తించె... ఉద్యో. 4-210

ఆ. కౌరవులు ప్రకంప గాఢ విస్మయులైరి, పాండుసుతులు వారి బలము నుబ్బియార్చి సంకు లొత్తి రాజలంబుల నమ్మహాత్ముఁ దృప్తుఁ జేసె నర్జునుండు. భీష్మ. 8-480

6. విజృంభించు, చెలరేఁగు.

మ. అరులం గీటడగించి పాండుసుత సైన్యం బుబ్బి పైఁ గ్రమ్మినం
గురుభూనాయక సేన నొచ్చి కలయం గూలెన్ ధరన్ గుంపులై.
శల్య. 1-302

చ. ...మనంబు విక్రమోత్సవమున నుబ్బఁగాఁ బళువుఁ బంపెడు
చాడ్పునఁ బంపువేడుకన్. స్త్రీ. 1-162

7. పొంగిపోవు.

క. ఇందఱఁ బంపితి నని యుబ్బం దీఱద ద్రుపద తనయపట్టుల నభిమ
న్యుం దెగటార్చితి మఱఁదుల, నందఱ ద్రుంగితి పితూరియన
నీకెద్ది. స్త్రీ. 1-128

వి.

1. ఆధిక్యము.

వ. ఆపాండవ కౌరవసైన్యంబులలో నెయ్యది యుబ్బు గలిగియుండె
నని యడిగిన సంజయు డతని కిట్లనియె. భీష్మ. 1-187

2. ఉత్సాహము.

చ. ...నెమ్మనములన్ రణకౌతుక మావహిల్లు నాననము లు దోపఁ
దర్పవచనంబుల సేనకు నుబ్బొనర్చుచున్. శల్య. 1-78

క. నినుఁ దలపడఁ జూచిన యీతని యేర్తెఱ మంటనొరఁగఁ దలఁచు
మిడుతయుబ్బున కెనయై నాకుం, దోఁచినయది మ్రందింపు మితని
శితవిశిఖములన్. కర్ణ. 2-348

3. విజృంభణము.

ఉ. పాండు నృపాల నందనులు పావనిముఖ్యగ నేచి యడ్డు భీష్మం డు
గడంకమై నడచు చోటికిఁ జక్కటిగాఁగఁ ద్రోచి యొండొండ
కడంగి సేన తమ యుబ్బున కుబ్బఁగ నన్యసైన్య వేదండ ముఖాంగ
ముల్ దృణ వితానముగాఁ గొని నిర్వికారులై. భీష్మ. 1-284

వ. అయ్యతిరథవర్యుండు శౌర్యగరిమం గనిన బెబ్బులి యుబ్బు దోఁప
నలిరేఁగి యందఱ నుఱుమాడిన. ద్రోణ. 2-78

4. గర్వము, పొగరు,

సీ. ...కృపుని, హాయముల శరచతుష్టయతాడనమున నుబ్బడఁగించి. భీష్మ. 1-272

సీ. ...తన్నవ్వు దొడరు రాధా తనూజు,నుబ్బువాలమ్ముల డెబ్బది మూఁట వ్రా,రించి. కర్ణ. 2-168

5. సంతోషము.

సీ. మనమున నుబ్బమై మాట నాలుకకు రాఁగడఁగిన నాడక కడపి కడపి, విరా. 3-55

తే. ఏను గలుగంగ నీ కేమియొంమి వాహనముల కుబ్బగ సంబోధ నంబు సేయు. విరా. 5-114

క. కోపము నుబ్బును గర్వము, నాపోవక యునికియును దురభిమానము ని,ర్వ్యాపారత్వమునను నివి,కాపురుషగు ణంబులండ్రు కౌరవనాథా. ఉద్యో. 2-82

శ్లో. క్రోధో హర్షశ్చ దర్పశ్చ హ్రీ స్తంభో మాన్యమానితా,
యమర్థాన్నాపకర్షంతి స వై పండిత ఉచ్యతే.
సం. భా-ఉద్యో. 33-22 (వావిళ్ళ)

ఉభయకవి మిత్రుఁడు సం. వి.

తిక్కన సోమయాజి బిరుదము—ఆశ్వాసాంతగద్య.

(సంస్కృతాంధ్ర భాషలు రెండింటియందును కవిత్వము చెప్పుటలో ప్రచండుఁడు-సంస్కృతాంధ్ర భాషలు రెండింటియందు కవిత్వము చెప్పు వారికి మిత్రుఁడైనవాఁడు)

ఉభయభ్రష్టుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఇహ పరలోకములు రెంటికిఁ జెడినవాఁడు.

వ. అజ్ఞానులగు నర్థహీనులు సన్న్యాసకాల వివేకంబులేక వేగిరపడి యుభయభ్రష్టు లగుదురు. శాంతి 1-72

ఉభయము సం. సర్వ. (అ. ఈ. అ.)

1. రెండు.

సీ. ఉభయ పార్శ్వంబుల నిభఘటలేలొకో చనుదేవు సమదాళి సమితి మొరయ. విరా. 1-86

2. ఇహపరములు.

వ. ...అశుభ నిరాసనంబును, శుభాధానంబును నొనర్చుచుఁ బ్రజలం బాలించు భూపతి యుభయలోకసిద్ధులం బొందు. శాంతి. 2-265

ఉమ సం. వి. ఆ. స్త్రీ.

పార్వతి.

(1. ఉ ఇత్యనేన సంబోధ్య మా ఇత్యనేన తపసో మాత్రా నిషిద్ధత్వాదుమా ఉ-ఓబిడ్డా. మా-వలదు. అని యిట్లు తల్లిచేఁ దపస్సువలన నిషేధింపఁబడెను గనుక ఉమ 2 అవతీ త్యుమా రక్షించునట్టిది. అవ రక్షణే)

తే. ఉమయు నగ్నియు గంగయు నుండ నన్ను, గారవంబున నధికునిఁ గాఁ దలంచి, చక్కనా పాలి కేతెంచు నొక్కొ వీఁడు, సంభృతస్నేహభక్తి ప్రసంభుఁడగుచు. కల్యా. 2-179; అను. 4-865

ఉమాపతి సం. వి. ఇ. పుం.

శివుఁడు.

వ. శంకరుండు రుద్రుఁడు భవుండు స్థాణుం డుమాపతియను పేళ్ళఁ బరఁగు. శాంతి. 8-120

ఉమియు దే. అ. క్రి.

1. నిష్ఠీవనముచేయు, ఉమ్మివేయు.

వ. వాని సంవర్తుగా నెఱింగి యజ్ఞనపతి యతని పజ్జ చనం జననతండు మరలిచూచి పై ధూళిసల్లియు నుమిసియు వేదుఱు చందఁబు భావింప. అశ్వ. 1-47; అను. 4-116; అర. 4-31

2. క్రక్కు.

సీ. ఉగ్రవిషానలం బుమియుచున్న మహీంద్రుఁ గడగి నేఁ డెవ్వాఁడు గాలఁదన్నె. అర. 6-315

ఉముక; ఉముకలు దే. వి. ఊఁక.

తుషము, ధాన్యత్వక్కు, వడ్లపై పొట్టు.

ఆ. ఉముక దినుచు నిట్టులుండి నీ తొల్లింటి, లీలఁ దలఁచి యుమ్మలింతొ
లేదొ, యున్నరూపు సెప్పవన్న గార్దభరూప ధారణైక నిపుణ
దానవేంద్ర. శాంతి. 4-391

ఉ. గాడిదరూపు దాల్చి యుముకల్ దినుచుండఁగఁ జూచి యుల్ల
సం,బాడెదు శక్ర. శాంతి. 4-396

ఉమ్మడి దే. అవ్య.

ఒకే కాలము, యుగపదర్థకము, 'ఒక్క' శబ్దపూర్వకముగానే దీనికి తిక్కనగారి ప్రయోగము. నన్నయ ప్రయోగము కానరాదు.

ఒక్క యుమ్మడి. ద్రోణ 2-92; ద్రోణ. 1-132

చూ. ఒక్కుమ్మడి, ఒక్కయుమ్మడి.

ఉమ్మలము దే. వి.

సంతాపము, దుఃఖము.

ఆ. ఇంత తలర నేల యెమ్మెయి నైనను, గొమ్మ నలవరించి కూర్చు
టరుదె, యుమ్మలంబుడక్కి యూఱటతోడ నీ, వేగు మసలవలవ
దింక నిచట. విరా. 2-80

క. కనకమయ యూపమొప్పఁగ, ననూన విధమున నీవు యాగం
బొనరించిన యొప్పును నిప్పటి నీ, యునికియునుం జూచి నాకు
నుమ్మలమయ్యెన్. శాంతి 4-390

ఉమ్మలించు దే. అ. క్రి. (ఉమ్మలము + ఇంచు)

1. తపించు, దుఃఖించు, శోకించు

ఉ. అక్కట యేమి వేడ్కపడి యానెడు నాసవ మర్థిఁ దేరఁగా, నొక్క
నికృష్టుఁ బంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో,నెక్కఁగఁ జేసి
నిన్ను నతిహీన విధాననియుక్తుఁ జేతఁగా, నిక్కమ యుమ్మలించి
తిది నెయ్యము కల్మియె సఖి. విరా. 2-98

తే. చనిన నయ్యేలనాఁగయు సంభ్రమంబు, దెచ్చికొని తా నెఱింగని
తెఱఁగు దాల్చి, కార్యమున నుమ్మలించి పాంచాలితోడ, నెలుఁగు
వేఱొక భంగిగా నిట్టు లనియె. విరా. 3-155

2. విచారపడు, దీనత్వము నొందు.

వ. ఖిమ్మల గాంచి రట్లు సముచిత ప్రకారంబునం గని యతనిం బరివే

ష్టి చి యాసీన వై రప్పు డచ్యుతుం డమ్మహాత్ము నాలోకించి యుమ్మలించుచు నతనితోడ. శాంతి. 2–99

"శ్లో. కించిద్దీనమనా భీష్మమితి హోవాచ కేశవః"

సం. భా. శాంతి. 50-12

3. విచారించు, ఆలోచించు. తలంచు.

వ. విరూపాక్షుండు విశాలాక్షుండను నామంబున నావిర్భవించి యా గ్రంథం బధిగమించి దాని నభ్యసించుటకు మర్త్యుల కాయుర్బుద్ధులు సాలవనియు మ్మలించి యమ్మహానీయ తంత్రంబు సంక్షేప రూపం బునం బదివేలధ్యాయంబుల వైశాలాక్షంబన నిర్మించె.

శాంతి. 2-203

ఉమ్మలిక; ఉమ్మలికము దే. వి.

1. ఇమ్మహియెల్లను నీమది, యుమ్మలికకుఁ జాల నొచ్చె నుర్వీవర. ఉద్యో. 1-107

చ. ...ఉమ్మలికయు నుబ్బు నాదుమది మందునకైనను లేదు కేశవా. శాంతి 4–895

క. మునుముట్ట నెఱిఁగి శ్రాద్ధంబునకుం గైకొనుట మేలు భూసురు నిం గైకొని యరసి కాఁడనిన నాతని యుమ్మలికంబు సెఱచు ధార్మికునైనన్. అను. 3-182

2. కష్టము, ఇడుమ, బాధ.

సీ. నలుని పిలుపుండఁ గానల కేఁగి దమయంతి మనుజులు వడని యుమ్మ లిక వడదె. విరా. 2-234

వ. ఇవ్విధంబునఁ గృష్ణునితోడఁ దనయుమ్మలికంబు లన్నియుఁ ద్రవ్వి కొని శోకంబు వెల్లిగొన. ఉద్యో. 3-181

ఉమ్మలికించు దే. అ. క్రి. ఉమ్మలించు (ఉమ్మలిక + ఇంచు)

చ. ...భీష్ముఁడెఱింగి వారికిట్లను సురగలార కాలగతి నాత్మఁదలంచి యకాదె మేనిలో నునిచిన నాఁడఁ బ్రాణముల నుమ్మలికింపకుఁ డించుకేనియున్. భీష్మ. 3-15

సీ. క్షత్ర ధర్మంబునఁ గైకొంటి మేదిని. యుమ్మలికింపక లెమ్ము వత్స అశ్వ. 1-6

ఉయ్యాల దే. వి.

ఉయ్యెల.

సీ ఓహరిసాహరి నుయ్యాల చేరుగా వెనుకొంచుఁ దెరలుచుఁ బెనఁగు నెడలు. విరా. 3-164.

ఉయ్యాలచేరు దే. వి.

ఉయ్యెలకుఁ గట్టిన త్రాఁడు, ఉయ్యెలత్రాఁడు.

సీ. ఓహరిసాహరి నుయ్యాల చేరుగా వెనుకొంచుఁ దెరలుచుఁ బెనఁగు నెడలు. విరా 3-164.

ఉయ్యెల దే. వి.

ఉయ్యాల.

చ. నలుఁడు విమోహరజ్జులఁ బెనంగి గతాగత కారియైన యుయ్యెల యును బోలె నూఅడక యెంతయుఁ బ్రొద్దు వినిశ్చితాత్ముఁ డై. అర. 2-78.

చ. ...సమీరణుఁడన్ సఖుఁ డూఁచు చుండగా, నులియుచు మొల్ల గుత్తులను నుయ్యెల లొప్పఁగ నెక్కి యూఁగె దు,ల్లల దళినీ కులంబు. అర. 4-138.

ఉరగకేతనుఁడు సం. వి. అ. పుం.

సర్పము ధ్వజ చిహ్నముగాఁ గలవాఁడు, దుర్యోధనుఁడు.

వ వీరలలో నురగకేతనుండు లేఁడు. విరా. 4-250.

ఉరగనివాసము సం. వి. అ. పుం.

పాతాళలోకము.

వ. ఉరగనివాసంబుల ననుకరించు తలంబులును. విరా. 3-236.

ఉరగము సం. వి. అ. పుం.

1. ఱొమ్ముతోఁ బ్రాకునది, సర్పము,

మ. మహోరగంబులం బెట్టియలం బెట్టి కట్టుచందంబున బంధించి విరా. 1-178.

2. దుర్యోధనుని ధ్వజచిహ్నము.

సీ. ...ఉద్దీప్యమాన మహోరగంబు కేతనంబుల నొప్పు ..రారాజు సకు. ద్రోణ. 3-288

3 ఒక పర్వతము.

సీ. ప్రాక్పయోనిధి ప్రాంతఁ బర్వతం బొక్కటి, ఘనశృంగ కబళితా కాశ మగుచు, నురగ నామంబున నొప్పు. అను 1-220

ఉరగుఁడు సం. వి. అ. పుం.

నాగజాతివాఁడు.

క. సురలును నసురులు యక్షులు, నురగులు గంధర్వులును.

ఉరము సం. వి. స్. న.

ఱొమ్ము, వక్షము.

సీ. ప్రథమాద్రిఁ దోఁతెంచు భానుబింబమునా నురమ్మునఁ గౌస్తుభ రత్న మొప్ప. విరా. 1-12; శాంతి 5-589

ఉరలంబాఱు దే. అ. క్రి.

విడిపోవు, చెదరు.

మ. ధరణీచక్రము గ్రక్కునం గదల దిగ్దంతావళశ్రేణి కంధరముల్ మ్రొగ్గఁబడన్ దిశావలయముత్కంపంబుగా నీటులం,బురలంబాఱఁగ భీష్మపైఁ గవిసె. భీష్మ. 3-262

ఉరలించు దే. స. క్రి.

ఉరలఁజేయు, ప్రవహింపఁజేయు.

వ. తలలు చిదుముచు నంకుశంబులు రాల్చుచు, నెత్తురు లురలించుచు దండలుసెక్కుచు. ద్రోణ. 2-18; ద్రోణ. 1-308, శల్య. 1-211

ఉరలు; ఉరులు దే. అ. క్రి.

(ఉరలు, ఉరులు పదములు విచక్షణలేకుండ ముద్రింపఁబడి యున్నవి. కొన్ని ప్రతులలో 'ఉరలు' చోట్ల 'ఉరులు' - 'ఉరులు' చోట్ల 'ఉరలు' గలదు. కావున కలిసియే యర్థమీయఁబడినది. నన్నయ

భారతమున 'ఉరలు' లేదు. తిక్కన భారతముననే యీ యస్త
వ్యస్త సముద్రణము)

1. స్రవించు, కాఱు.

వ. కరిహయతతిఁ బెల్లుగా నస్రు లురులఁ బొచ్చెను. భీష్మ. 1-9

వ. దమయంతి వానినెఱింగి తన పుత్రులఁ దల్లిదండ్రుల బాంధవులం
బ్రత్యేకంబ యడిగి యస్రుజలంబు లురుల నేడ్చుచున్నఁ జూచి.
అర. 2-145; సభా. 2-289

2 దొర్లు, జాఱిపడు.

ఆ. పొదివి పఱపు రేయఁ బొడువ వ్రేయఁగ భగదత్తుదంతి రక్తధార
లొప్పెఁ, జెలువు రెట్టిగాఁగ జేవులు సెలయేఱులున్న తాచల
మున నురలునట్లు. భీష్మ. 3-146

క. డెందము గలంగఁ గన్నీరందంద మొగంబుమీఁద నగ్గల మురు
లన్. మౌస. 196

3. పడు, రాలు.

క. అప్పుడు ధృష్టద్యుమ్నుఁడు, నిప్పు లురలు చూపులడర నిశితాస్త్ర
ములం, గప్పె గురుని. ద్రోణ. 1-156

వ మత్స్యయంత్రం బర్జునుం డస్రమంబున నురులనేసి
ఆది. 8-15; ఆది. 7-182

4. కూలు, విఱిగిపడు.

వ. బాహుకుండు విని వీని నెన్ని కాని నిశ్చయింపనేరనని తనరథంబు
నిలిపియా వృక్షుఁ బాహుబంబ యురులంద్రోచి యదియ్యేశాఖలంగల
యాకులుం బండులు నెన్నిన బుతుపర్ణుండు సెప్పినయన్నియయిన.
ఆది. 2-174

వ. భీమునకు మార్గనిరోధంబుగా మహావృక్షం బురులంద్రోచి.
అర. 3-316

క. గిరిగుహాంతర మురలన్. అర. 3-317

(గిరిగుహాముఖములకున్ - అని ఆనందవారి ప్రతి)

ఉరవడి దే. వి. (ఉరవు + వడి) ఉరవణి

1, మిక్కిలి వేగము.

సీ. ఉరవడి నేనలు దెరలఁ జైఁ దోఁతెంచు ధూళిపెల్లుఁజరిపఁ దూలపోక. విరా. 4-62

క. మోఁసి చనుదెంచు దుర్యోధన సేనా సముదయంబుఁ దఱియ సురవడిం, జననిమ్ము మనరథము నా, సునిశిత బాణముల సమయ జూచెద దీనిన్. శల్య. 1-348

2. శౌర్యము, పరాక్రమము.

క. తరువు వెసఁ బెఱికికొని నీ, వురవడిమైఁ గవిసితేని యుభయబలము న,చ్చెరు వందుచుఁ జూచి వృకో,దరుఁడవగుట యెఱుఁగకున్నె తద్విధమేలా? విరా. 3-206

క. కురుబలముఁ దొడరి గెలువఁగ, సురగణములకైన నరిది శూరోత్త మ నీ, వురవడి గెలిచితి భాగ్య,స్ఫురణంబును బాహుబలముఁ బొగ డం దగదే. ద్రోణ. 5-7; భీష్మ. 2-313

3. విజృంభణము.

వ. భయంకరంబగు నతిసంకులంబున సామజవాజిరథంబుల యురవడికి నోసరింపని కాలుబలంబులు. భీష్మ. 1-267

క, కురుపతి ధృష్టద్యుమ్నుని, యురవడి గద నిలువరించి యుద్ధతి మెఱయన్, శరపంచకమున నొంచెను. శల్య. 1-218

ఉరవడించు దే. అ. క్రి. (ఉరవణించు)

1. విజృంభించు, రేగు.

సీ. కసిమసంగిన మారి గడఁగి జీవులమీఁద నుగ్రతఁ గవియున ట్లుర వడించి. ఉద్యో 2-139

2. పరాక్రమించు.

వ. సాత్యకియు ధృష్టద్యుమ్నుండును గేకయ పంచకంబును విరా టుండు నతని కొడుకులుం దలకడచి యురవడించిన. భీష్మ. 1-280

3. వేగముగాఁ బరువెత్తు.

సీ. ... అచ్యుతుఁ జూచి రథ్యమ్ములు మేనుల నలుఁగు లుండ,గి.

నురవడింపవు వీరల సరకు గొనక, వీని నిప్పుడ యట్టులు విడిచి తడవు, మనుడు. ద్రోణ 3-151

4, లంఘించు. దూఁకు.

వ. కురుకుమారు లమ్మొరలిం జుట్టుముట్టి విశిఖంబులు నిగిడించినం గోపించి దుర్మదుని తేరి కురవడించి తురంగంబులం బొరివుచ్చి సారథిం జదిపిన. ద్రోణ. 5-68

ఉరవణి దే. వి.

ఉరవడి.

వ. అమ్మోహారం బా సూతనందను మొన యురవడి సరకుగొనక మార్కొనియె. కర్ణ. 2-149

ఉరవణించు దే. అ. క్రి.

1. పరాక్రమించు.

వ. సౌబలుండు వేఱొక్క విల్లెత్తి యత్తెఱపి నురవణించి పాండవ రథికులం గలంచె. కర్ణ. 1-151

చ. ... సంగరంబున, న్విదిత విభీతిమై నురపణించుటయున్ నృప ధర్మముల్. శాంతి. 2-224

శ్లో. నిత్యోద్యుక్తో దస్యువధే రణే కుర్యాత్పరాక్రమమ్.
సం. భా. శాంతి. 60-10

2 కవియు, దుముకు.

వ ప్రాణంబులు మీకింత నేఁడ య్యోనే యని పలికినను నిలువక పైపయి వారు రవణించిన. ఆశ్వ. 4-43

ఉరవు దే. వి. ఉఱవు

ఉచితము, అర్హము, తగినది.

క. అనఘా ! మర్త్యుల జీవన, మనిత్యమని యెఱింగి సుఖము నప్పుడు దుఃఖంబున యపుడు ధర్మ మేమఱకునికియ యొజ్జాతికైన నుర వూహింపన్. శాంతి. 5-489; శాంతి. 4-43; శాంతి. 2-381

ఉరస్థ్సలము సం. వి. అ. న.

వక్షః పీఠిక.

వ. గంధమాదనంబున నేను దపంబుసేయుచుండ నక్కాలంబునఁ గాలాంతకుండు దక్షునియజ్ఞంబున కలిగిన నిటలభీతిం బఱతెంచి నాయురస్థలంబునొందిన మదీయకేశంబులు ముంజనిభంబులగుటం జేసి ముంజకేశుండను పేరుగలిగె. శాంతి. 6-441

ఉరస్సు సం. వి. స్. న.

ఱొమ్ము

క. తమలోన మాటలాడెను, సమయంబున నొక్కరుఁడు విశాలో
రస్కుం, డమితబలుఁడు. విరా. 2-5

ఉరి దే. వి.

1 వాగుర, ఉచ్చు, పక్షులను మృగములను పట్టుకొను రజ్జువిశేషము.

తే. ద్రౌపదీ రూపమను నురిఁ దగిలి తనదు, హృదయమను మృగ
మత్తఱి నుదిలకొనుచుఁ, గాముఁడను బల్లిదపువేఁటకానిబారిఁ,
బడుట కెంతయు నాసింహబలుఁడు దలరి. విరా. 2-24

క. వల యురి యోపము గాలము, గలిగికదా మృగముఁ బక్షి,
గజము ఝషము దంతులు వట్టుదు రట్టుల తజ్ఞులు విజ్ఞానంబుకలిమిఁ
జూతురు పురుషున్. శాంతి. 4-81

ఆ. యోగబలము లేని యొక భంగి యోగి బల్, ద్రోఁపులేని మీను
నేపులేని, మృగము వలయు నురియుఁ దెగిపోవ నుఱుకంగ, లేని
యట్లు భవము లోన నడఁగ. శాంతి, 5-578; శాంతి. 8-208

2. కంఠపాశము, చనిపోవుటకై గొంతునకు వేసికొనెడి ఉచ్చు.

గీ. వానిఁ దెగఁజూడవైతేని వాయుపుత్ర, నీవు గనుగొన నురినైన
నీరనైన, నగ్నినైన విషంబునవైన నేను, మేనుదొఱఁగుదు.
విరా. 2-229

ఉరిపోయు దే. అ. క్రి.

ఉచ్చు తగిలించు.

సీ. ఉభయ పార్శ్వంబుల నురిపోసినట్లవి వ్రేలిచచ్చిన. శాంతి. 4-40

ఉరియాట దే. వి. (√ఉరియాడు) ఉరియాడుట

సందేహము, శంక.

తే .. ఇట్లు...మీరు సెప్పంగ నురియాట మేలె శాంతి. 1-275

శ్లో. న తే భిశంకే వచనమ్ యద్బ్రవీషి తపోధన,
అశరోఙ్మోహి తే ధర్మః సర్వధర్మవిదాంవర.

సం. భా. శాంతి. 32-10

ఉరియాడు దే. అ. క్రి.

1. కళవళపడు, కలంగెంచు

వ. అని వితర్కించుచుం గిరీటి యురియాడు చిత్తంబు నుత్తలంబుడిసి కొని. విరా. 1-161

వ. ఇట్లభినందించియున్న యన్నరేంద్రుం డమ్మద్రపతి మనం బురియాడునోయని శంకించి యతనితో మఱియు నిట్లను నివ్విధం బాచరించుటకు విచారంబు వలవదు. కర్ణ. 1-257

2 పరితపించు.

వ. పాండవులం బరిమార్చువని నేడచేయక మఱిచేసిన రారాజు నిర్గత ప్రాణుండైన వాకెలసం బెవ్వరి కెక్కెడుం జక్కటితోడి బవరంబున నబ్బుబుమగల గెలువరాదని యిట్లురియాడు నాచిత్తంబు చింతా పరంపర వాయ నీనక్షి విచేష్టితంబు లోచనగోచరంబయ్యె సౌప్తి. 1-24

3. తొట్రుపడు, చలించు.

ఆ. అన్నరేంద్రుపాణి యల్లన తనకరాబ్జమునం గీలుకొల్పి బహుళ బాష్పకలిత వదనుం డగుచు గళమున నెలుం గురియాడ, వగచి యమ్మురాంతకుండు శల్య. 2-361

4 డోలాయమానమగు, సందేహించు, వెనుకముందాడు.

క సతి దనపతి వచనంబులు, మతిం జొనుపుం దెంపుమాను మాన వెఱచు న,య్యతిథిసనుపు సేయగ త్రో,చు తలం పలవఱచుం జేయం జూచుం దలరున్

తే. ఇట్టు లురియాడు చిత్తంబు నెట్టకేని, నాథుచెప్పిన ధర్మంబునకుం జొరగ,నూలుకొల్పి నిర్ణయమునం గీలుకొన్న, లజ్జ వేగునం బోలె వ్రాలంగ మోము.

అను. 1-71,72; విరా. 2-102; ఉద్యో. 3-108

ఉరియు దే. అ. క్రి.

1. ఎరియు, కాలు, దగ్ధమగు, పరితపించు.

ఆ. ఇదియ, తల్లులార కరము తప్పయి తోఁచుట, నుల్ల మలఁత పేర్మి నురియుచుండు. మౌస. 201

క. సుకుమారుఁడశఁడు గోపాలక వృత్తిపహించి యడవులం గ్రుమ్మ రుచున్నికి నాక కాదు పగవారికినైనను నాట మన మురియదే పగలన్. విరా. 2–210

క. తనలేనిచోటఁ బలువురు, నినుఁ జుట్టుముట్టి యొక్కనింజేరి వధించిన వంచనకు ధనంజయుఁ మన మెమ్మెయి నురియనొక్కొ మన్మథమూర్తి. స్త్రీ. 2-78

2. రేఁగు, ఒరపిడి నొందు.

చూ. ఉరిసినపుండుల నుప్పుపెట్టు. ద్రోణ. 5-358

3. ఉడుకు, పచనమగు.

వ. పాకంబునకు రాకయుండ వెండియుఁ దన సవరించిన కాష్ఠంబులు గ్రమంబున నిడి యనలంబు ప్రబలంబుసేయఁ గాష్ఠంబులు సమసెఁ గాని యా రేఁగుఁబం డ్లురియవయ్యె. శల్య. 2-197

శ్లో. తస్యాః పచంత్యాస్సుమహాన్ కాలోఽగాత్పురుషర్షభ
సచస్మతాన్యపచ్యంత దినం చ క్షయమభ్యగాత్.
సం. భా శల్య. 49-21 (వావిళ్ల)

ఉరిసినపుండుల నుప్పుపెట్టు దే. జాతీయము

రేఁగి ఒరపిడినొందిన పుండుమీఁద ఉప్పుపెట్టు.

(సహజముగా పుండురేఁగి యొరపిడిపొంది మంటలు పోట్లు కలిగించు చుండు దానిపైని కోఁతగోసి మఱింత మంటలు పోట్లు పుట్టించు ఉప్పు గూరిన నెట్లుండునో అట్లు - ఏదో మనస్సున మిక్కిలి బాధపడుచుండ నెదుటివాఁ డేవేవో పొడువు మాటలాడి మన స్సును మఱింత బాధపెట్టునప్పుడీ జాతీయము నుపయోగింతురు)

తే. అరులు మనమీఁద నురవడి నరుగుదేర, నేము సిడిముడిపడుచుండ నిట్టులనుట, యొప్పు దురిసిన పుండుల నుప్పువెట్టె, దరయ దీనికి

నిన్ను నేమందుఁ బార్థ. ద్రోణ. 5-358

శ్లో. వపన్ వ్రణే క్షారమివ క్షతానాం శత్రుకర్మన।
విదీర్యతే మే హృదయం త్వయా వాక్శల్యపీడితమ్
సం. భా. ద్రోణ. 198-15

ఉరు దే. అ. క్రి. ఉఱు

1. మేలగు, శ్రేష్ఠమగు, అధికమగు.

క. ఈ లోకమ యురుఁ గొందఱు, కాలోకమ కొందఱకు నిహంబును బరమున్, మేలగుఁ గొందఱ కధిపా, యే లోకము లేదు వినవె యిలఁ గొందఱకున్. అర. 4-174

(ఉరున్ - మేలనిపోఁచును అని భావము)

2. తగు.

క. అన్నలుఁ దమ్ములు గలుగుట, యున్నతుఁ జేయు నృపునెంత యొఱపిల్లయినన్, మన్ననయు నీగియును సంపన్నంబులు గాఁగ వారిఁ బాటించుటురున్. శాంతి. 2-356

క. రసకర్మజ్ఞు డుదారము, పసిండి సేతకుఁ బ్రయత్నపరుఁడై శుద్ధత్వ సమగ్రము సేయు క్రియ, న్విసువక పరిశుద్ధి జీవునికిఁ జేయుటురున్. శాంతి. 5-417

ఉరులఁద్రోచు; ఉరులంద్రోచు దే. స. క్రి.

విఱిగిపడునట్లు పడవైచు.

వ. భీమునకు మార్గనిరోధంబుగా మహావృక్షంబు లురులం ద్రోచి యే కాయన పథంబున కడ్డంబు శయనించి. అర. 3-316

ఉరులంబడు; ఉరులఁబడు దే. అ. క్రి.

ఉచ్చులోఁ జిక్కుకొను, వలలో దగుల్కొను.

తే. దాయ లొడ్డిన మాయజూదంపుటురులఁ, బడి కులంబున కాతఁ డిప్పాటు దెచ్చె. విరా. 2-325

ఉరులంబఱతెంచు; ఉరులఁబఱతెంచు దే. అ. క్రి.

పైకి దుముకు, డీకొను.

వ. ధూమ్రాక్షుండు రోషతామ్రాక్షుం డగుచు నతి నిబిడ బలాహకానీక భీకరంబై కాచుకొనుచున్న నిశాచర చక్రంబుతో నురులం బఱతెంచినం జలించి బలీముఖ బలంబులు దుర్బలంబులై తొలంగిన. అర. 7-85

శ్లో. అభియద్రాప ధూమ్రాక్షో వేగేన మహతా కపీన్
తస్య మేఘోపమం సైన్యమాపత ద్భీమదర్శనమ్
దృష్ట్వైవ సహసా దీర్ణా రణే వానరపుంగవాః
సం. భా. అర. 285, 5, 6

ఉరులనేయు దే. స. క్రి.

ఛేదించు, పడఁగొట్టు.

వ. మత్స్యయంత్రం బర్జునుం డక్రమంబున నురులనేసి. ఆది. 8-15

ఉరులు దే. అ. క్రి.

చూ. ఉరలు.

ఉరువు[1] దే. స. క్రి.

మాను, విడుచు, త్యజించు.

ఆ. క్షరము నక్షరంబుఁ గానంగఁ బోలు వేదార్థ చింతనమున నమ్మిథునమునందుఁ బూర్వ మురివి యపరంబు చేపట్టి, నిలువ వలయు నధిక నిష్ఠఁ గలిగి. శాంతి. 6-144

గీ. ఊర్పు బొందువు వచ్చి ప్రేవురివి నంజుడంతయును బుచ్చి పాదుకగా నమరఁగట్టి. శాంతి. 3-499

చ. అన విని సంశయం బురివి యమ్మునితో వరణీకసూనుఁ డిట్లను.
శాంతి. 6-321; అర. 8-162

ఉరువు[2] సం. విశ. (ఉ. ఉ. ర్వీ. ఉ.)

1 మిక్కిలియైనది, అధికము.

మ ...అత్యురుతేజుండు వరించుఁగాక యభిమన్యుం డీ సరోజాననన్.
విరా. 5-368

ఉర్వర సం. వి. ఆ. స్త్రీ.

భూమి.

క. దారిద్ర్యముచే గుందుచు, నేరిని నడుగంగ బోవ కెంతయుఁ గృశ
తం, గూరిన విప్రున కుర్వర, వారని దయ సిరి ఫలము వాగ్గో
చరమే అను. 2-358; ఆశ్వ 4-5

ఉర్వశీకృత్తికాయోగసిద్ధకీర్తి

కృత్తికా నక్షత్రముగల దినమున లేదా కృత్తికా నక్షత్రముతోఁజేరిన పూర్ణిమ (కార్తిక పూర్ణిమ) యందు ఉర్వశీయను తీర్థమున స్నానము చేసి ఏ ఫలితము వచ్చునో ఆ ఫలితమువచ్చునని పేర్వడిసినది లౌహిత్య మను పుణ్యజలాశయమున కిది విశేషణము. చూ. 1) ఊర్వశీ 2వ యర్థము 2) ఊర్వశీ తీర్థము, ఉర్వశీ ఊర్వశీ యనునవి రెండు నొకటే. ఈ లౌహిత్యమను తీర్థము గంగానది సమీపమునం దుండెనేమో యనిపించు చున్నది.

ఉర్వశీ యని గంగకు పేరు.

శ్లో. తథా భాగీరథీ గంగా ఉర్వశీ చాభవత్పురా,
దుహితృత్వం గతా రాజ్ఞః పుత్రత్వ మగమత్తదా.
సం. భా ద్రోణ. 60-6

కృత్తికా నక్షత్రమున గంగయందు స్నానముచేసిన ఏ ఫలితము గలుగునో అట్టి ఫలితము నిచ్చునదియని యైనను చెప్పుకొనవచ్చును.

సీ. ...ఉర్వశీ కృత్తికా యోగసిద్ధకీర్తి,యైన లౌహిత్యంబునందు
సుస్నాతుఁడై, పుండరీకాధ్వరమున ఫలంబుఁబొందు.

శ్లో. ఉర్వశీం కృత్తికా యోగే గత్వా చైవ సమాహితం,
లౌహిత్యే విధివత్స్నాత్వా పుండరీక ఫలం లభేత్.
సం. భా. అను. 25-45

ఉర్వి సం. వి. ఈ. స్త్రీ.

భూమి, నేల

వ ...తమముపర్వి నర్విం దోడ్తోన్. విరా. 2-321

ఒకప్పుడు భూమి అరాజకత్వము వలనఁ గలిగిన దోషములచేఁ బుట్టిన దురితాధిక్యము పీడింపఁగా, పాతాళ లోకమునకుఁ బోయెను. అప్పుడు కాశ్యపుఁడు తన యూరువును గుచ్చి దానితో భూమినిఁ బైకెత్తెను. అదికారణంబుగా భూమి యుర్వియని ప్రసిద్ధికెక్కెను. శాంతి. 2-89,90

ఉరుత్వాదుర్వీ-ఘనమైనది గాన ఉర్వి; ఊర్ణూయతే పర్వతైరిత్యుర్వీ ఊర్ణుఞ్ ఆచ్ఛాదనే పర్వతములచేఁ గప్పబడునదిగాన ఉర్వి- అమ.

ఉర్వీమృత్తిక సం. వి. ఆ. స్త్రీ.

నేలమట్టి.

తే. శుభమగు నుర్వీమృత్తిఁ సురుచిరంపుఁ, బ్రతిమ గావించుకొని యందుఁ బరము నావహించి పూజావిశేషంబు లెల్లఁజేసి, నీవు దొలుమేనఁ గొలిచితి దక్షతోడ. ద్రోణ. 5-416

ఉర్వీజము సం. వి. అ. పుం.

వృక్షము.

సమీపోర్వీజముల్ ప్రాఁకియుం. విరా. 3-27

ఉర్వీతలము సం. వి. అ. పుం. న.

భూప్రదేశము.

వ. సర్వాంగ సంగతోర్వీతలంబగు దండప్రణామం బాచరించిన. విరా. 4-149

ఉర్వీధరము సం. వి. అ. పుం.

భూమిని ధరించునది, పర్వతము, కొండ.

సీ. ఉర్వీధరంబుల నొప్పెడు జేవుఱుఁ, జలధుల కాంతికి మునుమెఱుఁగు వెట్టి. ఉద్యో. 2-118

ఉర్వీభృత్తు సం. వి. త్. పుం.

1. కొండ.

శా. ...మహానిర్ఘాతపాతాపధూతోర్వీభృత్ప్రక్షన గండశైలములతో నూహింపఁ దుల్యంబులై. అర. 5-276

2. రాజు.

ఉర్వీరసము సం. వి. అ. పుం.

జలము, నీరు

వ. (సూర్యుఁడు) ఉత్తరాయణగతుండై యుర్వీరసంబు పరిగ్రహించి దక్షిణాయన గతిం బర్జన్యభూతుండై యోషధులం బడసి, అర. 1-89

ఉర్వీరుహము సం. వి. అ. పుం.

భూమియందు మొలచునది, చెట్టు.

క. ఉర్వీరుహ నివహముతోఁ బర్వతములు వెఱికి. ఆది. 4-7

ఉఱఁడు ఉఱు ధాతువునకు వ్యతిరేకార్థక మహదర్థక ఏకవచన రూపము.

చూ. ఉఱు².

ఉఱక ఉఱు ధాతువునకు వ్యతిరేక క్త్వార్థకరూపము.

1. చూ. ఉఱు².

అవ్య.

2. అవలీలగ, సునాయాసముగ.

చ. ఉఱక యురంబు బాహువులు నొక్కొకయమ్మున నొవ్వనేసి నీ వెఱఁగి యెఱింగి నన్ దొడరి తెక్కడఁ బోవఁగ వచ్చునంచు. ద్రోణ. 2-90

తే. పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి, కొలఁతగా నూఱుశరముల నుఱక నొంచె. శల్య. 2-31

3. నిర్భయముగా.

సీ. ...రారాజు ద్రోణ,తనయుండుఁ జుట్టిన తలచుట్లు నల్లని, యవి సూతపుత్రు శిరోంబరంబు, పచ్చనియది కుంభసంభవ కృపాచార్య యుష్ణీషములు వెల్లలుఱక నీవు, దెమ్మి తవట్టును. విరా. 5-210

4. పలుకక, మాటాడక.

క. వెఱచఱవ నింతకంటెం, దఱుచుగ బాణంబులేసి తడయక పఱఁ దెఱుతునని యిసుము చల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయో న్నతుఁ డరిగెన్. సభా. 2-305

5. వ్యర్థముగా, ప్రయోజనము లేకుండ, నిష్కారణముగా.

ఆ. నీవు సూచుచుండ నీ యిష్టుఁ డిమ్మణి,మంతుఁ డిపుడు వనమ మదముపేర్మి, నన్నునుఱక యుమిసె నా మీఁద నిట్టి యిద్ధనుజుఁ డీల్గు నొక్క మనుజు చేత. అర. 4-31

ఉఱదె ఉఱు ధాతువునకు వ్యతిరేక అహామదర్థకైకవచన రూపము తగదే - చూ. ఉఱు[1].

ఉఱవు విశే.

1. ఉచితము, యుక్తము.

ఆ. అంత తోడ నెల్ల యాపదలును దీఱ,వంశ మధిక గౌరవంబు నొందఁ, గూడి మనుట గలుగఁ గురు పాండవులకు ని, త్తెఱఁగు నూఁడ మీకు న ఱవ కాదె. ఉద్యో. 3. 380

2. తగవు, హితము

తే. శక్రుతేరైన నడపంగఁ జాలువాఁడ, నఱవుసెప్పెదు రథికునే నుఱఁగ నీను, గృష్ణసారథ్య ఘనుఁడగు క్రీడి గెలువఁ, దలఁచు నీకేను గడపుట దగు రథంబు. కర్ణ. 1-314

3. అధికము

క. పొడువఁగ వ్రేయఁగ నతఁడుం, గడునఱవగు నేర్పుకడిమి కలిమిం దనపైఁ, బడకుండఁ గృపాణమ్మునఁ, గడు జిత్రపుగతుల నడిసెఁ గైదువు లెల్లన్ భీష్మ. 3-96

క. ఉఱవగు నారుగపంటలు, గోఱియల పాడియును దఱచగుం బురుషులకుం, దెఱవల చుట్టము లయ్యెద, రెఱచియు భుజియింతు రర్థి నెల్ల జనంబుల్. అర 4-295

చ. ...ని,న్నుఱవుగ నేను వేఁడకొన యుక్తుఁడఁగాక మొఱంగి నన్ను న,క్కఱపడి నీవు వేఁడుటిది గర్జమె నిర్జితదైత్య చెప్పుమా ఆర. 7-366

ఉఱికిపోవు దే. అ. క్రి.

దుముకు, క్రిందికి దూఁకు.

ఆ. అసుశర్మ తేరియందున్న ఘనగదా, దండ మెత్తికొని యుదగ్రవృత్తి, జరఠదేహుఁడయ్యుఁ దరుణ వయస్కున,ట్లవని కఱికి పోయి యతని వ్రేసె. విరా. 3-217

ఉఱిది దే. విశే.

సాటి, సమానము.

సీ చంద్రదత్త వ్యాఘ్రదత్తులు, వినుము సేనాబిందుఁ డను నృపాలుఁ
డు రథోత్తముఁడు మారుతపుత్రు నెన యతం, డొక్కరుండును
వారి యఱిఁలావు. ఉద్యో 4-268

ఉఱు[1] దే. అ. క్రి.

1. తగు, ఒప్పు, ఉచితమగు.

చ ...నీ,యఱు కడకేగి తోడుపడు మొఁడ్లకు నెవ్వరినేని.
ఉద్యో. 4-179

క. కులమునకు నఖిల లోకం,బులకు నపాయంబుసేయు పురుషాధము
ని,మ్ముల దూషించి జగంబును, గులమును రక్షించు టుఱదె
కువలయనాథా. ఆది. 5-111

క. నరవర సరసాన్నంబులుఁ, బరిమళ సద స్తువులును బరమశయన
వి,స్తరములుఁ గలాధీనత, నరుఁ డొందుం బాయు వాని నమ్మ
మియ యుఱున్. శాంతి 1-214

క. శివలింగ స్థాపనముఁ ద్రి,భువనములం బరమహితము పొంచెం
గరుఁడున్, ధవళాక్షిచేసితిం ద,త్ప్రవిమల లింగమున నన్ను భావించు
టుఱున్. అను. 5-272

ఉ. .. ఒక నక్కనిచ్చి సింహమ్ముల విల్చికో లుఱదె.
సభా. 2-151; అను. 1-13; అను. 1-24; అను. 5-364

2. ఇష్టమగు.

క. తెలుపిగొని నీవు సొచ్చినఁ, బిఱుదనె చొచ్చెదము రిపులు పెల్లగిలఁ
నం,గఱమును మాకిది యొంతయు, నఱుఁట్టివరంబు దీని నొసఁ
గుము పుత్రా. ద్రోణ. 2-7

3. సరిపోలు, పోల్చు.

క. ఒకళులు సూచిన యదివా,రికిఁ బెట్టకనమలుటయును బ్రీతిం దనవం,
తికిఁ దెచ్చిన చుట్టలు వే ఱొక భంగిఁగుడువఁ గుడువు మఱు విష
భుక్తిన్. అను. 4-111

ఉఱు[2] (దీనికి వ్యతిరేకమునందే ప్రయోగములు కనఁబడుచున్నవి)

స. క్రి.

1. లక్ష్యపెట్టు, సరకుగొను, పరిగణించు.

క. పిఱుదం గురుధరణీపతి, ః అచేతం బాణములు ఘనారాతిబలం, బుఱుని తెగువ ముందటఁ బెన్గొఱలుట చిత్తమునఁ బెట్టికొని విహరించెన్. స్త్రీ 2-87

అ. క్రి.

ఉఱఁడు సురేంద్రుడైన బలియుండు ఆది. 6-194; ఆది. 7-271

2. మాను, విరమించు, ఆఁగు.

తే. అతఁడు దివ్యశాస్త్ర జాలంబు నతిశయంబు, నూప చతురంగ బలముల రూపుమాపి, యుఱక తఱిమి శిఖండికిఁ దెలిపినూప, వాఁడి తూపులు భీష్ము పై వాఁడు నిసిచె భీష్మ. 8-881

చ. ఉఱక విరోధి సైన్యముల నుక్కు మడంగఁగ నుల్లసద్గతి బలుప. విరా. 5-61

వ. పర్జన్య ప్రసాదంబున మహావృష్టి గొడకులంయిం గురిపించి యయ్యురగుల విగతపరితాపులంజేసి కద్రువగర్వంబున నుఱక గరుడుని వినతనుం బనులు గొనుచున్నంత. ఆది. 2-47

3. జంకు, వెనదీయు.

చ. తఱిమి సుశర్మఁగిట్టి యతిదారుణభంగి రణంబు సేయువాఁడుఱక నిశాత సాయకము లొక్కమొగిం బది మేనియందు గ్రిక్కిఱియఁగఁ జేసి. విరా. 3-215

క. కురుబలము పొలియుటకు మది,యెరియంగా నున్న నాకు నితఁడీ రాజున్, శిరము ఉఱక తన్ని యిమ్మెయిఁ, బరిభవమొందింప వగవు పాటిలకున్నే. శల్య. 2-308

ఉఱుకడ దే. వి.

తగిన స్థానము.

చ. నీ, యఱుకడకేగి తోడుపడు మొల్లకు నెవ్వరికేని ఉద్యో. 4-179

ఉఱుకు దే. అ. క్రి.

1. దుముకు.

క. ఎఱిఁగి పిలువనిన వెసఁ బై, కఱుకుదు సాళువము గాకినొడిసిన భంగిన్. విరా. 2-282

క. మఱియు నొకవిల్లు గొనున, త్తెఱపిన విరథుఁడు గఁ జేయ ధృతిఁ గర వాలంబు లకికొని విభుఁడు నేలకు నుఱికి యతనిమీఁద దపడరెను గ్రాకృతియై. భీష్మ. 3-27

సీ. ధనము లుత్కృష్టంబులను ధనంజయ మాటపాటిఁగాఁ గొనుము సోపానభంగి, నున్నది మార్గంబు యోగసమారోహణమునకు దానన నడచి కాక, వడి నుర్కిపడ నీకు వచ్చునే ధనసంగ్రహంబు భోగార్థకృతంబు దుష్టమగుటయుఁ గలదు యజ్ఞార్థకృతంబైన నదియ నిచ్చెన బ్రహ్మపదమునంద. శాంతి. 1-144.

సీ. నాగనాగతోఁ దాఁకి పగులంగ నరదంబుఁ, బఱపియా తేరిపై కుఱుకు వారు. విరా. 3-169; విరా. 4-218

2. పరుగెత్తు.

తే. ద్యూతమున గెల్పునెపమున నఱికి పుణ్యకాంతఁ దలవట్టికొని సభాభ్యంతరమున, కీడ్చి వలువలొలుచుటయు నెఱిఁగి సుతులఁ, జంపెనని భీముఁ జంపఁ దలంపనగునె. స్త్రీ. 1-146

3. తప్పించుకొనిపోవు, బయటపడు.

ఆ. యోగబలము లేని యొక భంగి యోగి బల్, ద్రోపులేని మీమ నేపులేని, మృగము వలయు నురియుఁ దెగిపోవ నుఱుకంగ, లేని యట్లు భవములోన నడఁగు. శాంతి. 5-578

4. పైపడు.

క. అరయ యుదమునుగాని యిమ్మో, హారమునకును డాపవించి యరదముఁ బోని. మ్మరవడి నతనిక యుఱికెద, నరుమగ నెబ్బంగి నెవ్వ రడ్డంబైనన్. విరా. 4-246

శ్లో. తస్యమూర్ధ్ని పతిష్యామి శ్యేనపతే పరాజితాః

సం. భా. విరా. 58-18

ఉఱుము అ. క్రి.

గర్జించు.

క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నలుగడలఁ బడ నవారిత వృష్టుల్. ఆది. 8-270

క. మెఱుమ ధనుర్దండము, గుణ ముఱుముఁగ విశిఖతతి దొరుఁగ నొక్కటఁ దఱుచై, పఱవ రుధిరంపుఁ గాలువ, లఱిముఱి ఘనభుజుఁడు ద్రోణుఁ డడరె నరేంద్రా. ద్రోణ. 1—294

వ. మహాంబుదంబు చందంబునఁ బదలం దోఁచి మెఱుముచు నుఱుముచు. ద్రోణ. 5-225

చ. ఉఱుముచు నెల్లెడం బిడుగు లుగ్రగతింబడ ఘోరమూర్తియై. ద్రోణ. 1-89

వి.

1. మేఘధ్వని, గర్జనము.

క. మొగిలులు లేకయు నుఱుములు, గగనక్షోభంబు నేసె. భీష్మ. 1-9

2. వీరహుంకారము.

క. ఒకమఱి కిరీటి కట్టెదిరికి నుఱుమునఁ బోయిరేని రెండవ మాఱియ్యకొనుట కోర్వఁగ లేరై, రొకళ్లుఁ గురు రాజుసేన యోధులందోనన్. విరా. 5-55

ఉలి దే. విశే. (ఇది వృత్తియందే కనఁబడుచున్నది)

అల్పము, చిన్నది. చూ. ఉలిగాలువ.

ఉలికిపడు దే. అ. క్రి. (√ఉలుకు)

(ఆకస్మికముగాఁ గలిగిన భయాదులచే) కంపించు, అదరిపడు, త్రుళ్లిపడు.

వ. ఏను సహస్రపాదుండను ముని ముఖ్యుండ నా సహాధ్యాయుండు ఖగముఖుం డను మునిముఖ్యుం డగ్నిహోత్ర గృహంబున నున్న నే నపహాసార్థంబు తృణమయ సర్పం బమ్మునిపై వైచిన నతం డులికిపడి నా కలిగి నీవు నిర్వీర్యంబైన యురగంబవగుమని శాపంబిచ్చిన. (అదరిపడి అని వావిళ్లవారి పాఠము.) ఆది. 1-166

ఉలిగాలువ దే. వి.

సన్నకాలువ, చిన్నకాలువ.

క. గురుఁడను జలనిధి గడచితి, నొరులును దలవంగ నాకు నులిగాలువ లీ, నరపతుల సరకుగొన నీ,వరదము సననిమ్ము నేఁటి యని కలయకు మీ. ద్రోణ. 4-68

ఉలియు దే. అ. క్రి.

మ్రోయు, ధ్వనించు, అఱచు (పశు పక్ష్యాదులు) కూయు, ధ్వని సేయు.

చ. పిడుగుల పిండు బిట్టులియు పెల్లునఁ బార్థుఁడు శంఖ మొత్తిన్. విరా 4-171

సీ. తమతమ నియమిత స్థానంబులం దోలి నుండిరి బోరన నులిసె భేరులు. ఆది. 6-7

చ. అలుగుల మందు యందుల మృగావలియున్ విహగంబులున్ భయాకులగతిఁ బొంది మూఁగలును గుంటులుఁ జీకులునైన యట్టులై, యులియక యున్నచో నడఁగియుండఁ. అర. 1-301

ఉలివు దే. వి.

1. శబ్దము, మ్రోఁత, కలకలము.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గోల దివియ ను, గోసుచు నులివు మిగులఁ గూడఁ బాటి, నృత్తశాలఁ జొచ్చి రత్తటి నా కల,కల మెఱింగి కీచక వ్రజంబు. విరా. 3-4

వ. కృతవర్మ సాత్యకు లొక్కరథంబునను దుర్యోధనాది చతుష్టయం బొక్క రథంబునను బార్శ్వంబుల రాఁ బౌరులకుఁ గన్నులపండు వగుచు రాజమందిర ద్వారంబు సేర నరుగు నప్పటి యులివునకుఁ గొలువు వారెల్ల సత్యుత్సుకులై యెదురుచూడ రథోత్తమంబు నవతరించి యరవిందనాభుండు. ఉద్యో. 3-247

వ. అట్టి యవసరంబున బోరవ మ్రోయు జనుల యులివును వాదిత్ర నాదంబును వారించి. ఆది. 7-168; ద్రోణ. 5-178

2. ఉత్సాహము.

క. మొగమునఁ గయ్యపువేడుక, చిగురొత్త నుదాత్తమూర్తిఁ జెలు వొందు గురుం, దగు రాజులు గొంవులును, బొగడి యులివు మిగుల,

ప్రమదపూర్ణ హృదయులై. ద్రోణ. 1-55

3. చలనము.

ఉ. ఆ నినదంబు సాంద్రముగ నాకసమంతయు నిండఁ బర్వుడున్,
మానసముల్ గలంగి యభిమానము ధైర్యముఁ దూల విద్విష,
త్సేన నితాంత నిశ్చలతఁ జిత్రసమర్పిత మూర్తియో యనం,గా
నులివేది యుండియును గ్రమ్మఱఁ దేటిరవంబు మానఁగాన్.
ద్రోణ. 1-239

(ఉలివు + ఏదు = చలనము వదలు)

శ్లో. తేన ఘోషేణ సంత్రస్తా సంశప్తక వరూధినీ,
నిశ్చేష్టావస్థితా సంఖ్యే హ్యాశ్మసారమయీ యథా.
సం. భా. ద్రోణ. 18-9

ఉలివేదు దే. అ. క్రి.

చలనము లేకుండు.

చూ. ఉలివు. ద్రోణ. 1—239

ఉలుకు; ఉల్కు దే. అ. క్రి.

1. భయపడు, బెదరు.

తే. ...కరంబున నుదర మప్పళించి యమ్మరో రక్కసయంచు నుల్ల
ములుకువారునై పురజనంబులు దలంకి. విరా. 3-86

చ, ధర్మనం,దను గరువంపుఁ బల్కుల విధంబునకున్ మదిలోన నుల్కు
చున్. ఉద్యో. 1-290

క. అలయుచుఁ బులుగుల యెలుఁగుల, కులుకుచు నుగ్రాతపమున
కోపక వృతుం,బుల నీడల నిలుచుచు నెలుఁ,గులఁ బులులం జూచి
భయము గొని వగచుచున్. అర. 2-84

2. ఉడుకు, అనూయపడు.

క. జనులకు నొడఁబాటగు విధ,మున నడచుచు లోకనింద్యముల నుడు
గుచు మీఁ,దని యొకని కలిమి కులుకక, మనుజులతోఁ బొంది
పొసఁగి మమటొప్పు నృపా. ఉద్యో. 3-31

వి.

భయము.

క. ఉలుకును వెక్కసపాటును, దలకొను నెమ్మనము తోఁద ధాత్రీ రమణుం, డలఘుభుజ విపుల వక్షస్స్థల రేఖాకాంతిఁ బరవశత్వముఁ బొందెన్. విరా. 1-218.

తే. ఉలివు విని యుల్లమునఁ గడు నులుకుపుట్టి. అను. 4-318.

ఉలుము దే. వి.

కుష్ఠరోగము.

ఆ. ఉలుము గొన్నవాఁడు దొలుమేన నాభూత, బంధనముల నొరులఁ బ్రసన్నఁదవము, సెలిచినాఁడు. అను. 5-100.

ఉలూకము సం. వి. అ. పుం.

1. గుడ్లగూబ.

తే. అచటి బయలెల్లఁదానయై యక్కజంపుఁ, జందమును ఘోరమైన నిస్వనముఁ జండగతియు భూతవితాన భీకరముగా నులూక మొకటి వచ్చె భూలోకనాథ. సౌప్తి. 1-16; శాంతి. 3-210.

2. ఒక దేశము.

యుధిష్ఠిరుఁడు రాజసూయము చేయుటకు అర్జునుఁ డుత్తర దిగ్విజయంబు సేయనేగి జయించిన దేశము. దీనికా కాలమున రాజు బృహంతుఁడు.

వ. మఱియు నులూక దేశాధిపతియగు బృహంతునిఁ బరాజితుం జేసి. సభా. 1-285.

ఉలూకుఁడు సం. వి. అ. పుం.

1. శకుని కొడుకు.

ఇతనిఁ జంపుట నకుల సహదేవుల వంతుగ ధర్మరాజు నిశ్చయించెను. ఉద్యో. 2-230

ఈతఁడు కృష్ణుని మీఁదఁ బార్థునిమీఁద బాణములు ప్రయోగించెను. ద్రోణ. 5-188.

ఈతఁడు పర్వత ప్రతిముఁడు. ఈతనితో యుయుత్సుఁడు పోరాడెను. కర్ణ. 1-141 ము. 147 వఱకు

ఈతఁడు నకుల సహదేవుల నెదిరించి పోరాడెను. సహదేవుఁడు ఈతని తండ్రియగు శకుని సమక్షములోనే యితని శిరస్సు ఖండించెను.

శల్య. 1-886

2. ఇతనిని దుర్యోధనుఁడు పాండవులం గని వాసుదేవ సన్నిధిని పాంచాల విరాట ప్రముఖులు వినఁబలుకుమని పరుసని మాటలు గఱపి పుచ్చిన నతండును వెళ్లి యట్టులనే యక్షరము బీఱువోకుండ మాటలాడెను. ఇతఁడు శకుని పుత్రుఁడా మఱొకఁడా నిర్ణయించుటకు సాధ్యము గాకున్నను అర్జునుఁ డితనిని "కితవసుతా" (ఉద్యో. 4-206) అని సంబోధించుట చేతను సం. భా. ఉద్యో. 159-6 లో "ఉలూక గచ్ఛ కైతవ్య" యని యుండుట చేతను, ఇతఁడు కితవపుత్రుఁడని తేలుచున్నది. 'కితవుఁడు' అను పేరుగల వ్యక్తి భారతమున గానరాఁడు. 'కితవుఁడు అన వంచకుఁడు, మోసగాఁడు జూదరి యను నర్థములు గలవు. ఈ లక్షణములన్నియు శకునియందుఁ గలవు గాన ఇతనిని 'కితవసుతా' యని అర్జునుఁడు వ్యాఖ్యానించి యుండవచ్చును. దానింబట్టి ఈ రాయబారిగాఁ బోయినవాఁడు శకుని కొడుకే. శకుని కొడుకు గాకున్న నింత ధైర్యముగాఁ గృష్ణ పాండవ సమక్షంబున మాటలాడువాఁ డొకడుండఁడు.

ఉద్యో. 4-187 మొ. 210 వ.

ఉలూచి పం. వి. ఈ. (స్త్రీ).

ఉలూపి - అర్జునుని భార్య - నాగకన్యక ఇరావంతుని తల్లి. ఈ యులూచి కథ మహాభారతమునందు ఆదిపర్వమునం దొక చోటను అశ్వమేధ పర్వమునం దొకచోటను గన్పించుచున్నది. రెండు చోటుల, జెప్పఁబడిన వారొక్కరే యయినను ఆంధ్ర భారతమున ఆదిపర్వ కథయందు ఉలూచి యనియు అశ్వమేధ పర్వత కథయందు ఉలూపి యనియుఁగలదు... ఆదిపర్వ కథయందు ఉలూపి శబ్దము లేదు. అశ్వమేధ పర్వ కథయందు ఉలూచి శబ్దము లేదు. సంస్కృత భారతమునందు రెండుతావుల ఉలూపి శబ్దమే యున్నది.

ఈమె యైరావత కులసంభవుండైన కౌరవ్యుని కూఁతురు. తీర్థ యాత్రలకై వచ్చిన అర్జునుని నాగలోకమునకుఁ దీసికొనిపోయి వివాహము

చేసికొనెను. సద్యోగర్భమున ఇరావంతుఁడను కుమారుఁడు జనిృం-
చెను. చూ. చరిత్ర. ఆది. 8-124 మొ. 184 వఱకు.

బభ్రువాహనుని ప్రేరేపించి అర్జునునితో యుద్ధము చేయించెను. కుమా-
రునిచే హతుఁడైన నర్జునుని సంజీవని మణిచే బ్రదికించెను. అశ్వమేధ
కాలమున హస్తిపురము చేరెను.

చూ. అశ్వ. 4-58 మొ. 95 వఱకు.

పాండవుల మహాప్రస్థాన సమయమున ఈమె జనకుని కడకు భుజంగ
లోకమునకుఁ బోయెను. మహా. 1-28

ఉలూపి సం. వి. ఈ. స్త్రీ.

చూ. ఉలూచి.

ఉల్క సం. వి. ఆ. స్త్రీ.

1. ఆకాశము నుండి రేఖాకారముగాఁ బడు తేజఃపుంజము - (ఇది అగ్న్యుత్పాదములలో నొకటి)

తే. అడరి కురుసేనపై గ్రద్ద లాడఁ జొచ్చెఁ, బడుచునున్నవి యుల్క
లిక్కడ. భీష్మ. 8-854

2. మంటలేని నిప్పు కణిక. (ఉల్కాస్యాన్నిర్గత జ్వాలా - అమరము)

వ. ఆ సంయమి చతురునిచే సర్వాయతన సన్నిరుద్ధంబై యాత్మ
మూర్ధముఁ జేదించి మహోల్కాకారంబున నాకసంబున కెగసి
కొంత దవ్వరిగి యంత నంతర్హితంబయ్యె. అను. 5-468

ఉల్కము ఉల్క

(ఉల్కా శబ్దము 'అ' కారాంతముగాఁ గానరాదు. ఆనంద వారి ప్రతిలో 'ఉల్కము' పాఠముగను 'ఉల్కికలు' పాఠాంతరముగను ఈయఁబడినది. మిగిలిన ప్రతులలో 'ఉల్కికలు' పాఠము. ఉల్కము పాఠాంతరము. చూ. ఉల్కిక.

ఉల్కిక సం. వి. అ. స్త్రీ.

ఉల్క.

ఆ. రత్నకేతనములు రాజిత శేఖరంబులును రుచిరఘంటికలును
వార్థు, బాణనిహతిఁ దునిసిపడుఁ గౌరవుల చేటు దెలుప దుల్లు
నుల్కికలును బోలె. విరా. 5-50. చూ. ఉల్క. ఉల్కము.

ఉల్కాపాతము సం. వి. అ. పుం.

ఆకాశము నుండి రేఖాకారమగు కాంతిపుంజము పడుట.

వ. ఆ సమయంబున మనదెస నుల్కాపాత శర్కరా వర్షాదులగు నుత్పాతంబులు గలిగె. శల్య. 1-387

ఉల్కు దే. అ. క్రి.

చూ. ఉలుకు.

ఉల్ల దే. సర్వ.

నాతిదూరము నాతిసమీపము గాని దానిని తెల్పును. ('ఈ' యని యర్థము)

తే. వా సఖుండు విరూపాక్షు నామధేయుఁ, డతని పురము మధుప్రవణ మదియు మూఁడు, యోజనము లిచ్చటికి దాని కుల్ల తెరువు, వట్టి వే చని యాదైత్య భర్త గనుము. శాంతి. 3-486

శ్లో. గచ్ఛ సౌమ్య పథాఽనేన కృతకృత్యో భవిష్యసి.
సం. భా. శాంతి. 170-14

తే. ఉల్ల కాంచన రథముపై నున్నవాఁడు, ఘనుఁడు క్షేమంకరుండు త్రిగర్తవిభుఁడు, మఱియు నినుఁ జూచుచున్నాఁడు మగువ వాఁడె, దీప్తభుజుఁడు కళింగధాత్రీపరుండు. అర. 6-153

శ్లో. అసౌ తు యస్తిష్ఠతి కాంచనాంగే రథే హుతోఽగ్నిశ్చయనే యథైవ, త్రిగర్తరాజ్ఞః కమలాయతాక్షః క్షేమంకరో నామ సపవ వీరః సం. భా. అర. 254-7 (వావిళ్ల)

తే. ఉల్ల పద్మాకరము పొంత నుండి నిన్ను, మెచ్చి కనుఁగొనుచున్న యున్నిలితాక్షుఁ, డుత్పలాక్షు యిక్ష్వాకు వంశోద్భవుండు, సురథ భూపతి పుత్రుండు సుభగుఁ డతఁడు. అర. 6-154

శ్లో. అసౌ తు యః పుష్కరిణీ సమీపే. సం భా. అర. 254-8.

('ఒనర' అను పాఠాంతరము యుక్తముగాఁ గన్పింపదు) (వావిళ్ల)

వ. అయ్యురగవల్లభు వచ్చునంతకు నుల్లవనంబున నిలిచెద.

శాంతి. 6-563.

ఉల్లంఘించు సం. స. క్రి.

నిరసించు. త్రోసిపుచ్చు, మీఱు, జవదాటు.

వ. నీవిట వచ్చుట వినినయప్పుడు ధార్తరాష్ట్రులందఱుం గూడం జాటి తమలో నిశ్చయించిన తెఱంగు నీశాసనం బుల్లంఘింపంగల వారు పాండునందనులకు నేమియు నీకుండువారు ... అగుటం జేసి. ఉద్యో. 3-185.

వ. నీకు విజయంబుగోరి హితంబుపదేశించు నీ గోవిందు వాక్యం బుల్లంఘింపక. ద్రోణ. 5-311

వ. ఇంత ప్రమాదంబు నీవు గలిమిం దెలిసితి మేంటయ్యె మాతులాని యాజ్ఞ యుల్లంఘింప. కర్ణ. 2-214

ఉల్లతెరువు దే. వి.

ఈదారి. చూ. ఉల్ల.

ఉల్లము దే. వి.

1. హృదయము.

వ. అద్దివ్య వచనామృతంబు నా యుల్లంబున వెల్లిగొనినం బునఃపునః ప్రణామంబు లాచరించి. విరా. 1-19

2. ఇచ్ఛ. అభిలాష,

ఉ. చిత్తము మెచ్చి నావలనఁ జిక్కెఁగ వెండియు నాలతాంగి యుచ్చొత్తినయట్లు నాకుఁ దన యుల్లము దెల్లము సేయకున్కిఁదా, నత్తఱిఁ గ్రొత్తకావుగుట నడ్డము వచ్చిన సిగ్గుపెంపు నన్నుత్తల మందఁజేయుటకునో తలపోసి యెఱుంగనయ్యెడున్. విరా. 3-4

ఉల్లల దే. వి.

ఉడుకుట (పరితపించుట) యందలి ధ్వని కనుకరణము.

సీ. విప్రులు వట్టరా వెఱనొచ్చి యొదిఁగెదు, గవయంబు దాఁపునఁ గర్ణ భీతి, నుల్లనుడుకుచు నుండుదు. కర్ణ. 3-33

క. ధనము గలవాఁడు మృత్యు వ,దనమున నున్నట్లు భయము దన చిత్తమునం, దనుకొనఁగ నుల్లల నుడుకును, విను శిఖ చోరాది మూఖ్య విషయాపదకున్. శాంతి. 4-38

ఉల్లలనుడుకు దే. అ. క్రి.

మిక్కిలి పరితపించు (పరితాపముచే) తుకతుక మఱఁగిపోవు

చూ. ఉల్లల.

ఉల్లలత్ సం. శత్ర.

చలించుచున్న, ఎగురుచున్న (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగములేదు)

క. లలితాచ్ఛ స్ఫటిక శిలా,తలములపైఁ బాఱు విమలతరనిర్ఝరిణీ జలపూరములను తారో,ల్లల దురుహారాలి నుజ్జ్వలం బగుదానిన్. అర. 3-283; అర. 4-188

ఉల్లవనము

ఈ వనము.

వ. అయ్యవరగ వల్లభు వచ్చునంతకు నుల్లవనంబున నిలిచెద. శాంతి. 6-568

శ్లో. అనేన నిశ్చయే నాహం సాధ్వి సంప్రాప్తవానిహ, ప్రతీక్షన్నాగమం దేవి వత్స్యామ్యస్మిన్ మహావనే. సం. భా. శాంతి. 357-10

ఉల్లసత్ సం. శత్ర. (దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగములేదు)

ఉల్లసించుచున్న, ప్రకాశించుచున్న.

శా. ...సాంద్రకుసుమ శ్రేణీ వికాసోల్లస,ద్రక్తాశోక తరుప్రవాళముల క్రియన్ రంజిల్లి యొప్పెంగడున్. విరా. 5-38; విరా. 5-279

ఉల్లసనము సం. వి. అ. న.

1. ప్రకాశము, వెలుఁగు.

ఉ. అప్పుడు శంఖుఁ డెంతయుఁ బ్రియంబునఁ బెండ్లికిఁ బోవునట్లు మో, మొప్పఁగ నస్త్రశస్త్రముల యుల్లసనంబున శత్రునేత్ర ముల్, గప్పఁగ. విరా. 3-176

2. వికాసము, స్ఫుటత.

మహాస్రగ్ధర :- వసురుద్రాదిత్య గంధర్వ గరుడ భుజగ వ్రాతముల్ వైభవం బుల్లసనం బొందంగ సిద్ధుల్మనముల ముదము లుప్పొంగ సాధ్యుల్, హసిత ధ్వాంతంబులం బెల్లలమిగొనఁగ వత్సాదరోత్కర్షముల్. స్వర్గా. 1-34

3. విహారము, విహరణము.

క. అఱచినఁ బఱచిన వ్రేళులు, గఱచిన నతఁ డించుకయును గరుణిం పక యం,దఱ నుఱుము సేసె గుంపుల,కుఱికి యుఱికి ఖడ్గధారు ణోల్లసనములన్. శా ప్తి. 2-7; మౌస. 57

4 సంతోషము.

చ. ... సముదీరితోల్లసన కందళిత ప్రహసద్దయాలతా, సుమహా దుపాశ్రయ ప్రమదశోభిత విశ్వజగన్మధువ్రతా. ఉద్యో. 4-426

ఉల్లసమాట వి. (√ఉల్లసమాడు)

ఉల్లసమాడుట, పరిహాసము చేయుట.

క. అని తను నుల్లసమాటకుఁ, గినిసి యినతనూజుఁ డేను గ్రీడి నిచట మా.రొ్కను వీఁకఁ గన్నులారం, గనుఁగొనుమీ నిలిచి యనుచుఁ గవిసెం బెలుచన్. విరా. 5-182

ఉల్లసమాడు సం. అ. క్రి.

1. ఎత్తిపొడుచు, పరిహసించు, మర్మము దూఱనాడు.

సీ. ఈ యొడ్డు భేదింప నే మెవ్వరము నేర, మర్జునుండుచు నీవు నచ్చ్యు తుండుఁ, బ్రద్యుమ్నుఁడును దక్కఁ గార్ష్ణుండు మనల నుల్లస మాడకుండ నీలావు మెఱసి, భేదించి మా కెల్లఁ బ్రియము మొనర్పు కుమార. ద్రోణ. 2-6

2. అపహసించు, గేలి సేయు.

సీ. తమ్మిరేకుల నుల్లసమ్మాడు తన మృదు,కర యుగ్మమునను శంక రుని నేత్ర -ఆ- యుగ్మమల్లమూసి. అను. 4-419; శల్య. 2-215

ఉల్లసము దే. వి.

ఎత్తిపొడుపు, పరిహాసము, ఎత్తిపొడుపు మాట. సొల్లుంతన వాక్యము.

క. పరదోషము సెప్పఁగ నే,ర్తురుగా శాత్మీయమైన దోషంబు మదిం, బరికింపఁగ నధములు నే,ర్తు రె తలఁపక యుంటి పలుకతో నుండ కుమీ. కర్ణ. 2-112, 113

వ. అని యుల్లసంబాడి మఱియును.

ఉ. గాడిద రూపుదాల్చి యుముకల్ దిన్చుచుండఁగఁ జూచి యుల్లసం

వాడెదు శక్రకాంతి సమయం బగుటన్ విను మింకఁ గొన్ని నీ,
వాడిన నాదు చిత్తమున నల్క యొకింతయుఁ బుట్టదు.
కల్య. 2-215

ఉల్లసములాడు దే. అ. క్రి.

ఉల్లసమాడు.

తే. వాసమై వీరరథికులు బలసి యెలమి, నొండొరుల గరువంబుగ
నుల్లసంబు, లాడుచును జేరి వడతేర నత్యుదార,గతి శిఖండియు
నడచిరి కౌరవేంద్ర. భీష్మ, 1-112

ఉల్లసితము సం. విణ. (అ. ఆ. అ.)

1. ప్రకాశించినది.

ఆ. అర్చివెలుచ నట్టహాసంబు సేసిన, నలిగి యతఁడు భల్లముఁల
దదీయ, భూరికంకటంబు పొలుపఱ నఱికి యు,ల్లసిత మకుట కుండ
లములు డుల్చె. కర్ణ. 3-388

2. గర్వించినది.

వ. సౌభద్రుండు రౌద్రరసోల్లసితమూర్తియై. ద్రోణ. 2-18

3. ఉద్రిక్తమైనది, రేకెత్తినది.

క. రాగ పరిలిప్తమానస,యోగంబున నింద్రియంబు లుల్లసితములై,
భోగులగుట యుడిపిన నప,రాగత సంసార దుర్నివారము సేయున్
శాంతి. 4-296

మ. మదిఁ గారుణ్యము సేసి విప్రవరుఁ డీ మంత్రంబు నాకిచ్చె నే,నిది యే
చందమొ చూతునంచు నొకనాఁ డిచ్చన్ ఋతుస్నాతయై, సుదతీ
రత్నము పూర్వశైలతటిపై శోభిల్లు తిగ్మాంశుఁ జూ,చి దళత్పం
కజ భంగి నుల్లసితమై చిత్తంబు రాగిల్లఁగన్. అర. 7-324

4. ప్రసిద్ధము, ప్రఖ్యాతము.

క. వినుతమగు లోకరచన,మున నన్ను విరించుఁడంద్రు బుధనుత
రవియం, దనుపాధిక విద్యాస్థితి, ననికిం గపిలాభిదాన ముల్లసిత
మగున్. శాంతి. 6-488

ఉల్లసితుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

1. ప్రకాశించినవాఁడు, గర్వించినవాఁడు.

ఉ. తెల్లని జోడు వెట్టుకొని తీవ్రగతిం జనుదెంచె మత్స్య భూవల్లభు నగ్రనందనుఁడు వైరిమదాపహ విక్రమ ప్రకారోల్లసితుండు వన్యబలం ముద్ధతిఁగొల్చు మృగేంద్ర రేఖతో, భిల్లుమనుండ శంఖుఁడు విభీషణ శంఖనినాద మొప్పగన్. విరా. 3-148

2. సంతోషించినవాఁడు.

ఉ. గాండివముక్త బాణమునఁ గర్ణుఁడు గూలుటయుం దలంకి శల్యుం డరదంబు డోలుటయు నొక్కమొగిన్ భవదీయసేన లోం, డొండ కలంగి పాఱుటయు నుల్లసితుండయి చూచి వాయు పుత్రుండు మహావిరావమున రోదసి పిక్కటిలంగ నార్చినన్. కర్ణ. 3-374

3. ఉత్సహించినవాఁడు. శల్య. 2-262

ఉల్లసిలు; ఉల్లసిల్లు సం. అ. క్రి.

1. సంతోషించు.

ఉ. అంబుజముల్ సముద్యదరుణాంశునిఁ గన్న విధంబునన్ వికాసంబున నుల్లసిల్లి జనచారు విలోచనముల్ నిజోజ్జ్వలాంగంబున కర్థిమై నభిముఖంబులుగాఁ జనుదెంచి దైవయోగంబున భూ విభుండు దురగంబులఁ దేరఁగఁ బంచి చూడఁగన్. విరా. 1-256

తే. ...ధర్మువు దప్పి యుధిష్ఠిరుండు, వడయ నోడఁబడఁ డయ్యింద్ర పదవినైన, నుచితగతి నెండవడసిన నుల్లసిల్లు. ఉద్యో. 1-11

2. ఒప్పు, ప్రకాశించు.

ఆ. తనదు బాలబింబమును వమేయప్రభాపటలం జటిల గగన భాగ మగుచు, నుల్లసిల్లి జగములెల్లను విలసిల్లఁ, బూర్వశిఖరి మీఁదఁ బొడిచె నినుఁడు. ఉద్యో. 2-114

తే. ఇట్లయిదును నుల్లసిలుట, ననఘ భూజంబు పంచభూతాత్మకంబు. శాంతి. 4-88

చ. ...మనోజ్ఞ సితచ్ఛవి నుల్లసిల్లు సుందరతురగోత్తమంబు దవు దవ్వులఁ గాంచిరి చారులోచనల్. అను. 1-188

3. స్ఫుటమగు, వ్యక్తమగు.

చ. అదియును గాక కోలుపులినైనను గారెనుపోతునైన ను,న్మదకరి
నైన ను,గ్రమృగనాథుని నైనను గిట్టిముట్టి బె,ట్టిదముగఁ గాలఁ
గేలను గడింపిమగంటిమి యుల్లసిల్లఁ బ,ట్టుదు నడఁగంగ.
విరా. 1-88

4. విజృంభించు, చెలరేఁగు.

తే. ఆడఁగఁ బొదువుచు నలుక యంతంత కగ్గలించి యాయముల్
నొంచి దోర్లీల నెఱపి, యుల్లసిల్లిన ప్రసక్కకొండొరుల రౌద్ర,
వృత్తినొంచు చోండొరులను వెక్కసముగ. విరా. 2-347

5. దిక్కులందన బాణంబులు, పిక్కటిలఁగ నుల్లసిల్లి భీష్ముఁడు నరు తే,
రక్కడ డించి ద్రుపదవిభుఁ, డుక్కఱఁ తత్సేన మీఁద నురవడి
గవిసెన్. భీష్మ. 1-292

6. కలుగు, పుట్టు.

చ. మనుజవరేణ్య నావలని మన్నన యట్టిదకాదె శత్రు మ,ర్దన మొన
రించి మత్స్య నగరంబున కుత్సవ ముల్లసిల్ల నీ, చనుటయ నాకుఁ
దేజమును సంపదయున్ గరిమంబుగాక. విరా. 3-225

సీ. ఉద్భట క్రోధ సముద్రేకములఁ జూడ్కు,లం దుల్లసిల్లెడు నరుణ
రుచుల. శల్య. 2-255

7. ఉండు, నిలుచు.

వ మనవారును వెడలి భీష్ముం దగ్రభాగంబున నుల్లసిల్ల నీ కుమారు
అమ్మహాత్ముఁ బరివేష్టింప. భీష్మ. 3-315

8. ప్రవర్తిల్లు.

ఆ. ఆదిదేవుఁడగు మహాదేవు మీఁద నెఃవ్వాని మనసు భక్తివై భవమున,
నుల్లసిల్లు వతని నెల్లకార్యముల డ,గ్గఱవు సూవె గ్రహ వికార
కృతులు అర. 5-257

9. పెంపొందు, వర్ధిల్లు.

వ. అట్టియెడఁ దక్షకు నపత్యంబై తత్సోదరుండగు నైరావతుండు
పెనిచి యుపలాలింప నుల్లసిల్లిన యశ్వసేనాభిధానుం డగు వాగ

కుమారుండు సర్పముఖ శరాకారంబు గైకొని తనయొద్దనుండ.
కర్ణ. 3-816

తే. ఒక్కఁ డుజ్జ్వల తేజోమయుండు దోఁచి, జరయు మరణంబు లేక
యసురల సురల,నోర్వఁజాలిన బలముతో నుల్లసిల్లు,మని వరం
బిచ్చె నిచ్చిన నధికశక్తి. అను. 1-851

ఉల్లాసనము సం. విణ. (అ. ఆ. అ.)

ఉల్లసింపఁజేయునది.

వ. మిత్రోల్లాసనంబును త్రిగుణమణిజాంబూనదమయంబును జన
ప్రస్తుతి పాత్రంబును హస్తికక్ష్యాత్మకంబును నగు నతని కేత
నంబు గనకపుంఖ ప్రభా భాసితంబైన భల్లంబునఁ బడనేసిన.
కర్ణ. 3-357

(మిత్రోల్లాసనము = మిత్రులకు సంతోషము గలిగించునది)

క. శ్రీ సంక్రామణ నిపుణ, విలాసకటాక్ష విప్రవృత్తిలంపట చిత్తో,
ల్లాసన రక్షా వేద,వ్యాసవచో విభవలక్ష్య హరిహరనాథా.
శాంతి. 1-1

ఉల్లాసము సం. వి. అ. పుం.

1. ప్రకాశము.

క. హ్రీంకార మయమనోజ్ఞా,లంకా రోల్లాస నిత్యలాలిత్యునకున్.
విరా. 1-32

2. ఆహ్లాదము, సంతోషము.

క. కైసేసి మదన వికారో,ల్లాసంబున మేనువొంగ లఘుగతి మత్కుం,
తాసవపాన విధాన, వ్యాసంగ తరంగితాంతరంగుం డగుచున్.
విరా. 2-329

వ. చూచి తన్నప్పుడు గ్రమ్మఱ జన్మించిన వానిఁగాఁ దలంచి యాప
దలకుం బాసి సంపదలకు భాజనంబనైతినని యూఱడిల్లి యుల్లా
సంబున మరలె నిట్లు కర్ణ సాగరంబు గడవనీదిఁ పాండునందనులు
పరమానందంబు నొందిరి. కర్ణ. 3-396

3. వికాసము, స్ఫుటత.

వ. అనిన విని సంక్షోభహర్షోల్లాసవిస్ఫురితాననుండై మత్స్య మహీనా

ధుండు. విరా. 5-258

4. ఉత్సాహము.

క. తమ తమ యొద్ది బలంబులు, క్రమ విరళములైన దొరలు గాండి
విపైన్వుగ్రముగఁ దఱుముటయు నాతఁడు, సమరోల్లాసమున
దివ్య శరతత్పరుఁడై, విరా. 5-65

5. విజృంభణము.

ఉ. ... వాస విశర ప్రతతిం దొరఁగించి ద్రోణునుల్లాసము మాన్పి
కౌరవ బలంబులు నెత్తురు వెల్లిఁదేలఁగాఁ, జేసినఁ గర్ణ కర్ణమముఁ
జేకొనవే యనుచున్ భయంబునన్. ద్రోణ. 1-382

వ. అతని వధంబునకై పాంచాల విభుని వేలిమిం బుట్టినవాఁడగుట
నప్పార్షతుండు దత్సమయ జనితోత్సాహ రోష విశేషాయత్త
చిత్తుండగుచు నమ్మహీసురవరు మీఁదం గవిసి యేసిన ననికి నొల్లని
యుల్లంబునం బరుని యల్లాసంబు సహింపలేవి తేజంబునం బురికొని
యతండు వోరం దొడంగిన దివ్యాస్త్రంబులు ప్రతిభాసింపక
యుండె. ద్రోణ 5-321

6. సౌష్ఠవము

శా. వ్యూహాభావము సూచి నన్నసదుగా నూహించెదో భీమ మద్బాహా
చండిమ సారదుర్దమగదాదండంబు దృప్యద్భవద్దేహోల్లాసము
నెట్టు దీనదశకుం దే నోపునో చూడుమీ, యాహోపుట్టెడు లాఁతి
చూపఱకు హాహాపుట్టు మీ వారికిన్. శల్య. 2-248

7. విస్ఫురణము.

శా. నిద్రాసక్తునిఁ గొంత మేల్కనినవానిన్ సుప్రబుద్ధాత్ముఁడై
యుద్రేకంబున శౌర్యసాగమును బాహూల్లాసముం జూపఁ జం,
చద్రేఖం దిరమైనవానిఁ దను నుత్సాహోగ్రతం దాఁకి యున్ని
ద్రస్వైర సముద్ధతిన్ బొలయు వానిం దున్మె నే కాకృతిన్.
సౌప్తి. 1-178

8. వైభవము.

వ. భవదీయసభ యొప్పునకును రాజసూయంబు చెల్లిన యుల్లాసంబు

నకు నల్లసవ్యాపడి శాంతి. 3-129

9. చేష్ట, వ్యాపారము, కర్మము.

క. జాతుఁడు మృతుఁడగుట ధ్రువము, ఘూతోల్లాసము లనిత్యములు వినుసద్యః, పాతియగు శరీరంబున, కై తొలఁగునె ధర్మపథము నార్యుం డడునఘా. శాంతి. 5-519

10. ఉద్రేకము.

క. నదిరయము వారణేంద్రుఁడు, గుదియించినయట్లపోలెఁ గురువర దైన్యా, స్పదమగు విషయోల్లాసముఁ గుదియించును యోగసిద్ధి గురుహృద్బలుఁడున్. శాంతి. 5-582

ఉల్లాసి సం. విశే. (న్. నీ. న్.)

ఉల్లాసము గలవాఁడు.

మ. నరసింహుం డసురేంద్రువచ్చు కరణి న్రౌద్రం బుదగ్రంబుగా, నురమత్స్యగ్రత జీరి క్రమ్మె రుధిర మ్ముల్లాసియై దోయిట, న్వెర వారం గొని త్రావు మెచ్చుఁ జవికి న్మేనున్ మొగంబున్ భయం కరరేఖం బొరయంగ జల్లికొను నక్కౌరవ్యుఁ జూచుం బోరిన్.

కర్ణ. 3-214; విరా. 1-7; విరా. 5-368; అను. 1-178

ఉల్లాసితము సం. విశే. (అ. ఆ. అ.)

ఉల్లసింపఁ జేయఁబడినది.

క. శ్రీసాంగత్య విధాయి వి, కాసోల్లాసిత కటాక్ష కరుణామయ మూర్తీ. స్త్రీ. 1-1

ఉల్లి దే. వి.

ఉల్లిగడ్డ, ఉల్లిపాయ ఇది 1) నీరుల్లి (పలాండువు) 2) వెల్లుల్లి (లశునము) అని రెండు విధములు.

ఆ. మునగయుల్లి యడవిమునగ దుర్మాంసము, లానుగమ్మె మలిన మైన యుష్ప, కఱియ జీలకట్టి కరివేము గురుజ యింగువ ప్రవర్జ నీయకోటి యగుట. అను. 3-189

ఉల్లికుట్టు దే. వి. (√ఉల్లి)

ఎత్తిపొడుపు, పోల్లింతవము.

చ. వినుమరిఁ జంపనుం దెలుప వేచుట లెస్స ప్రతాప భాషణం,బున
వెడ నుల్లికుట్టులను బొంకుల వానిఁ గలంగఁ జేసి రేఁ,చినఁ దన
పూఁపు, దప్పునలఁ సేయని చందము నమ్మియున్న చా,ఋ్పను మెఱ-
యంగఁ బల్కుచుఁ గడున్ మది నమ్మక యుండఁగాఁదగున్.
శాంతి. 3-20

ఉల్లికుట్టు మాటలు దే. వి. (√ఉల్లి)

ఎత్తిపొడుపు మాటలు, సోల్లుంఠ వచనములు.

క. సమరమునకుఁ బురికొల్పుచు, మముఁ దలఁచిన నుల్లికుట్టుమాటలఁ
దచ్చి, తము లుడికించుచుఁ బాండవ, సమితిం గడఁగించు వార
చట నెవ్వరొకో — (ఉల్లకుట్టు - ఉల్లము + కుట్టు - అని-శ ర.)
ఉద్యో. 2-242

ఉల్లిఖితము సం. విణ. (అ. ఆ. అ.)

రాచుకొనఁబడినది, రాపిడి చేయఁబడినది.

స్రగ్ధర :— లీలం గల్లోల భాగోల్లిఖిత గగనమై. అర. 7-16

ఉల్లేఖి సం. విణ. (న్. నీ. న్.)

రాపిడి చేయునట్టిది, తాఁకునట్టిది.

వ. కైలాసశైల విలాసాపహాసి భాసుర గగనతలోల్లేఖి శిఖరరమ్య
హర్మ్యతలంబులను. ఆది. 7-166

ఉవిద వై. వి. (సం. యువతి)

1 స్త్రీ, ఆఁడుది.

వ. అన్నారాయణుండునుం శోకసంతాపితాంతఃకరణుండగుచు నుచిత
వచనంబుల నయ్యువిదల నెట్టకేలకు నూరార్చి. ద్రోణ. 2-339

2. భార్య.

తే. ... బుచీకుఁదధిక, సమ్మదమున గృహస్థ ధర్మమ్ము నడుపు,
చుండి సంతానకాంక్ష నయ్యువిదతోడ. అను. 1-107

ఉవ్విళులూరు; ఉవ్విళ్లూరు దే. అ. క్రి.

1. త్వరపడు, తమకించు, తహతహపడు.

ఉ. వీనుల దియ్యమెక్క మును విన్కిఁ బరస్పర రాగవృత్తి లో, నూనినఁ జూచు వేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబులు.

విరా. 3-393

చ. పిలిచిన రాజులున్ మునులు ప్రీతి యెలర్ప బలోత్కరంబు శిష్యులుఁ దమతోడరా మనము లువ్విళు లూరఁగ యజ్ఞ వర్తనంబులు గనుగొంటకై సకల భూవలయంబునఁ గల్గునట్టి వార్తలు సనుదెంచిన.

ఆశ్వ. 4-185

మ. అనినం గేకయ రాజనందన ప్రభూతాశ్చర్యయై యిట్లనున్, విను నీ రూపము సూచి మా నృపతి యువ్విళ్లూరు.

విరా. 1-321

ఉ. ... ఇక్కడకుఁ దార్చి నేర్చునన్, కయ్యకుఁ దెచ్చెదం గుసుమ సాయకు పూనికి నేఁడ తీర్చెదన్.

క. అని యువ్విళ్లూరుచు వెసఁ జని.

విరా. 2-245; 246

ఉవ్వెత్తుగొను దే. స. క్రి. (ఉవ్వు+ఎత్తు+కొను)

నిశ్శేషముగా చంపు, నశింపఁజేయు.

ఆ. కవల వారుఁ గొడుకు గమియుఁ బాంచాల వర్గంబు వృష్ణి వరులుఁ గడఁగి రేని, యొక్క మాత్రలోన నువ్వెత్తు గొనరె దుర్యోధ నాది శతము నుద్దవిడిన.

ఉద్యో. 1-29

క. ఆఱువది కోటులు గపివరు, లుఱక జగత్త్రియము నొకట నువ్వెత్తు గొనం, దఱిగొన్నయట్లు నడవఁగ, నెఱసి కుముదుఁ డరుగుదెంచె నృపవరుఁ గనియెన్.

అర. 7-36

ఉశీనరుఁడు సం. వి. అ. పుం.

ఒకానొక రాజు, అష్టవసువైన ప్రభాసుని భార్యకు ప్రియసఖయైన జితవతి తండ్రి.

వ. మర్త్య లోకంబున నుశీనరపతి కూఁతురు జితవతి యను కోమలి నా ప్రియసఖి.

ఆది. 4-159

ఉష్ట్రము సం. వి. అ. పుం.

ఒంటె, లొట్టియ.

సీ. విను తొల్లి యొక యుష్ట్రి మనితరసాధ్యతపంబు సేయఁగ
మెచ్చి బ్రహ్మ వచ్చి యర్థించినది యేమి యనిన—
శాంతి. 3–83; అశ్వ. 3–157

ఉష్ట్రి సం. వి. ఈ. స్త్రీ.
ఆఁడు లొట్టియ.
క. తురగియు నుష్ట్రియు ఖరియును, గురిసిన దుగ్ధములు నిండ్యకోటి
గణితముల్, ధరణీసురాది జను లప్పారువునఁ బోయిన నఘంబుఁ
బొందుదు రధిపా. శాంతి. 1–321

ఉష్ణము సం. విశే. (అ. ఆ. అ.)
వేఁడియైనది.
చ. దినమునవెల్ల నుష్ణకరదీప్తులు పర్వి రసంబుఁ బీల్చి.
శాంతి. 2–126

ఉష్ణకరుఁడు సం. వి. అ. పుం.
సూర్యుఁడు, (వేఁడియైన కిరణములు గలవాఁడు.)
సీ. ... చంద్రముని నుష్ణ, కరుని జక్రంబులుగాఁబెట్టి. కర్ణ. 1–282

ఉష్ణత్వము సం. వి. అ. న.
వేఁడిదనము.
క. హిమకరుఁడు శైత్యమును నర్యముఁడు మహాతేజమును వాలుతా
శనుఁ డుష్ణత్వము విడిచిరేని గుర్వర్థము నాచేకొనిన సద్వ్రతంబు
విడుతునే. ఆది. 4–223

ఉష్ణినాభుఁడు సం. వి. అ. పుం.
ఉష్మపులలో నొకఁడు. చూ. ఉష్ణపులు. అను. 3–192

ఉష్ణిగంగ సం. వి. ఆ. స్త్రీ.
ఒక తీర్థప్రదేశము. ఇచట స్థూలశిరసుని ఆశ్రమము గలదు. ఇచ్చట మానక్రోధ త్యాగము ముఖ్యము ఇందు స్నానముచేసిన వారు కృతార్థులగుదురు. బహుశః ఇది ఉష్ణపు గుండముగల గంగానదీ ప్రదేశమేమో,

తే. ... నీ యుత్తమ నాయకత్వ, మెఱిఁగి నినుఁ గొనియాడనే
నెంతదాన. విరా. 2-361

తే. నాథుల దూఱంగఁ గాదు వినుము, సతికిఁ దానెంత వడియును
సభల లోన. విరా. 2-148; ఉద్యో. 4-886

3. ఎంత కాలము.

క. ఎంతకుఁ గృతకార్యుండగు, నంతకుఁడీ రంతకును భయం బందక
ని,శ్చింతమున నుండుఁడు. ఆది. 7-266

4. ఎంతకు లేదు - ఎంతకుఁ గాదు. ఎంతకైననుఁ దగును.

క. పారాశర్యాది మునులు, నీరాజన్యులును వినికి యెంతకు లేదీ,
గారాము నాకుఁ బరమో,దారపదావాప్తి గాదె ధర్మతనూజా.
అను. 4-394

5. సంబంధ సర్వనామము.

చ. మన బలమెంత యంతయు సమగ్ర సముద్యమ దుర్దమంబుగా,
మును మును గూర్చి. విరా. 3-108

ఎంతదవ్వు దే. వి.

1. ఎంత దూరము.

తే. ... ఎంత దవ్వు, సనిన నడవికిఁ గడలేమియును మృగ వ్ర,జంబు
పొదుపుటయును గొందలంబు సేయు. స్త్రీ. 1-46

2. అసంభవము.

తే. ద్రోణ కర్ణ దివ్యాస్త్రముల్ క్రూర భంగిఁ, గవియు నప్పుడు
మము నీవు గావకున్న, బ్రదుకు టెంతదవ్వధిక శుభంబులను
భ,వత్ప్రసాదంబు గని, కాదె వాసుదేవ. శల్య. 2-889

ఎంతదాఁక అవ్య. ద్రు. (√ఎంత)

ఎంత వఱకు, ఎంత పర్యంతము.

గీ. ఇలయు గిరులును శరధులు నెంత దాఁకఁ, గలుగు నంత కాలం
బును వెలయుచుండు, శుకుని కీర్తియు. శాంతి. 6-341

శ్లోకములు వెనుక ముందగుట మాత్రమే కన్పించుచున్నది గాని పేర్లలో భేదములేదు. ఈ మాత్రమునకే తిక్కనగారు నిర్ణయసాగర ప్రతిని అనుసరించినారనుటకు వీలులేదు.

ఉష్మము సం. వి. అ. న్. పుం.

వేసఁగి, గ్రీష్మము.

సీ. ...శత్రుప్రతాపోష్మ సమయంబు,గా మిత్రు బర్హికేకారవంబు,
లెసఁగంగఁ దోఁతెంచి యింద్రనందన మహోజలధరంబు.

ఆర. 6-186

ఉసులు దే. వి.

ప్రాణము.

క. ఉసులు సచ్చినవారలు వత్తురె. ద్రోణ. 2-185; శల్య. 2-56

ఉసులుగొను దే. అ. క్రి.

ప్రాణముఁదీయు. చంపు.

క. ...ఈ, పిన్నాతని ప్రాణంబులు, గొన్నది యిది దీని యుసులుగొని
యెద ననియెన్. అను. 1-7; ద్రోణ. 5-135

ఊ

ఊఁకించు దే. అ. క్రి.

ఉంకించు, ఉత్సహించు, పూను.

శా. నీ తోడ్పాటున వేఁ త్రివిష్టపములన్ గెల్వంగ నూఁకింతు.

కర్ణ. 3-130

ఊఁకువ దే. వి.

విశ్రాంతి, ఊఁకుట, తెఱపి, విరామము.

చ. వలవదు రోయఁ బాండవుల వారొక యూఁకువలేని త్రిమ్మటన్,
బలమతి వన్యసత్త్వముల పాల్పడి చచ్చినచోటఁ బూరి యు,న్నొం
పదె యింత కింకిట మనోముద మస్ఖలితంబుగాఁగ వి,చ్చలవిడి
రాజ్యలక్ష్మిఁ దగు చందమునం గొనియాడు మున్నతిన్.
విరా. 3-95

"ఊఁకుట" అనునది పాఠము. "ఊఁకువ" యను నది పాఠాంతరము.

ఊఁకొను దే. స. క్రి.

1. ఊఁకొట్టు, మనస్సున పెట్టక విను, వినియు విననట్లు విను.

ప. మీరును వారును నొక్కటియై యున్న మీదిక్కు దేవతలకుం దేఱి
చూడరాదనిన నమ్మాటలు వెడవెడ యూఁకొని ధృతరాష్ట్రుండు
విదురున కిట్లనియె. ఉద్యో. 2-49

ఉ. రక్కెపమాట లాడెదరు రాజును దమ్ములు వానిలోన నీ,వొ
క్కటి యైనఁ గాదనగ యూఁకొనుచుండుట యంతకంటె మేలు.
ఉద్యో. 3-94

2. విను, ఆలకించు.

చ. ... కార్య మల్పబు,ద్ధుల వెడమాట లూఁకొనకు దోషము
సేగియు వచ్చు నెమ్మెయిన్. ఉద్యో. 3-331

ఊఁగు దే. అ. క్రి.

ఉయ్యలనూఁగు. చూ. ఊచు. అర, 4-138

ఊఁచముట్టు దే. క్రి. విశే.

(అరటి పొరలను దూఁట తగులు వఱకు వొలిచినట్లు); నిశ్శేషముగా,
మూలముట్టుగ.

ఆ. ఉద్దవిడిన పనుల నూఁచముట్టుగఁ దెత్తు. విరా. 3-120

ఊఁచముట్టుగొను దే. స. క్రి. (ఊఁచముట్టు + కొను)

నిశ్శేషముగాఁ జంపు, చంపు.

గీ. కొడుక తమ్ములుఁ దోడ్పడఁగడఁగి శత్రు,వరుల గెల్పెదవంటి
వొక్కరుఁడు దక్క, కుంద నీతమ్ముఁ గుఱ్ఱల నూఁచ ముట్టు,గొని
యెనే విధి యేగతిఁ జనుదుఁ జెవుమ. శల్య. 1-28

ఊఁచికొను దే. స. క్రి.

ఊగించుకొను, ఊఁగునట్లు చేసికొను.

ఉ శాతనఖాగ్రఖండిత లసన్మదకుంజర కుంభముక్త ము,క్తాతత శైల కందర గుహాంతర సుప్తమృగేంద్ర కేసర, వ్రాతము వేడ్క నూఁచికొన వారక చేరులు గాదె క్రోధ నిర్ఘాత మహోగ్రు భీముఁ జెనకం దలపోయుట నీకు నెమ్మయిన్.

అర. 6-176

ఊఁచు దే. స. క్రి. (√ఊగు) ఊఁపు

ఊఁగఁజేయు.

చ దళిత నవీన కందళ కదంబ కదంబక కేతకీరజో, మిళిత సుగంధ బంధుర సమీరణుఁడన్ సఖుఁ డూఁచుచుండఁగా, నులియుచు మొల్ల గుత్తులను మయ్యోల లొప్పఁగ నెక్కి యూఁగె నళ్ళల దళినీకులంబు మృదుల ధ్వని గీతము విస్తరించుచున్,

చూ. తలయూఁచు. అర. 4-188

ఊఁటు దే. స. క్రి.

పొడుచు.

సీ. చేతి సమ్మెటలను జేరుకోలల నేని యంకుశంబుల నూఁటి యతి రయమున, వాహనంబులఁ దోలువారును. భీష్మ. 8-284

ఊఁదు దే. అ. క్రి.

(దీనికి మూలరూపము తమిళమున 'ఉన్దు' - తమిళమున రేఫమునకు 'ఉ' కారోచ్చారణ ముండుటను గాన 'ను' లోపించి 'ఊఁదు' అయినది రేపము లోపించి 'ఊను' అయినది 'ఊఁదు, ఊను' (సమానార్థకములు) చూ. ఊఁదుకొను.

ఊఁదుకొను ఊఁదు (స్వార్థమున 'కొను' ప్రత్యయము)

నాటు, గ్రుచ్చు, దిగబడు.

వ. కాలుబలంబుల పీనుంగుపెంటలమీఁద నూఁదుకొనం గూలిన ఘోటకంబులును. ద్రోణ 2-60

(ఇది 'ఊఁదుకొను' అను పాఠమునకు పాఠాంతరము)

ఊఁత దే. వి. (√ఊఁదు)

1. ఆధారము.

క. చనుటయు ద్రౌపది యతనిం, గనియుం గానని విధంబు గైకొని చిత్తం,బున బెదరక తన ముందటి, పని వెరపున నుండె భీము పలుకుల యూఁతన్. విరా. 2-248

2 ప్రాపు, ఆశ్రయము.

వ (ధృతరాష్ట్రుఁడు) డప్పి యెక్కుడు గదిరిన గాంధారి తనువున మేను సేర్చి మూర్ఛిల్లుటయు నార్తి నొంది యక్కుంతీనందనా గ్రజుం డిట్లని పలవించె.

క. కరిదళ సహస్ర బలవి,స్ఫురితుఁడగు విచిత్రవీర్యపుత్త్రుఁ డొక తలో,దరి నూఁతగొనియె విధి, య్యెవ్వరి హీనులఁజేయఁ డకట వక్రుండై నన్.

చ, అనిలజు మేని చందమగు నాయసరూపము చూర్ణితంబు సేసిన బలమాననీయుఁ డొక చేడియ నక్కట యాశ్రయించె. ఆశ్ర. 1-39,40,41

3. అవలంబనము.

చ. అరయఁగ రాజధర్మము సమాశ్రయమై నడపుం ద్రివర్గమున్. గురుతర మోక్ష ధర్మమునకుం దలఁపం దన ప్రాప యూఁత. శాంతి. 2-158. ద్రోణ. 1-358

సీ. అవశమై యొఱగిన యంగవల్లిక బొంత,మున్న భూమీరుహం బూఁతగాఁగ, అర. 7-28

4. భావము; తలంపు.

క. ఇది నాయదియను నూఁత, న్మది నెయ్యది పట్టుకొల్పినను నాసి తమై, తుదిఁ జేటు నొంది వానికి, నది శోకము నావహించు నత్యంతంబున్. శాంతి. 4-18

శ్లో. కించిదేవ మమత్వేన యదా భవతి కల్పితమ్.
తదేవ పరితాపార్థం సర్వం సంపద్యతే తదా.

సం. భా. శాంతి. 174-44,45

వ. అడుగున వెడల్పుగను పైని సన్నముగను నుండునట్లు రెండు వైపుల మూఁత లేకుండ వెదురు వేళ్లతో అల్లిన మత్స్యగ్రహణ సాధనము.

క. వెరవున నూఁతల నెత్తెలఁగరముల మత్స్యములఁ బట్టి కడుసంతస
మునం, బొరయుచుఁ ద్రాళ్లం గ్రువ్వఁగ, గరమూహించి మదిఁ
బ్రాప్త కాలజ్ఞుండున్. శాంతి. 3-193

ఊఁతకోల దే. వి. (ఊఁత + కోల)

అవలంబముగాఁ బట్టుకొనెడు కఱ్ఱ, అవలంబము.

తే. అంధులకు నూఁతకోలగా నకట యొకని, నైన నిలుపక నూర్వుర
నదయ వృత్తి, మ్రింగి తందెవ్వఁడేనియు మీకు నెగ్గు, లాచరింపని
వాఁడు లేఁడయ్యెనయ్య. స్త్రీ. 1-170

ఊఁతగొను దే. స. క్రి. (ఊఁత + కొను)

ఆశ్రయించు, ఆధారము చేసికొను.

వ. ఆకపిధ్వజుండు నిజధ్వజదండం బొక్కింత యూఁతగొనిన.
ద్రోణ. 3-96; ద్రోణ. 1-40

ఊఁదిచెప్పు దే. స. క్రి.

నొక్కి పలుకు.

క. అతిథి నినుఁ గోరెనేనిని, మతిఁ గింకిరిపడక యోల మానగొనక నీ
పతనికిఁ బ్రియంబు సల్పుము. సతికిం బతి పనుపు సేయఁ జను
నెల్లదియున్.

క. అనియూఁది చెప్పి. అను. 1-69,70

క. విను మంత్ర భేదమున వచ్చిన కీడున కనము శాంతి సేయు టరిది
గావున మంత్రులతో మంత్రావన నియమం బూఁది చెప్పవలయిం
జుమ్మీ. ఆశ్ర. 1-59; శాంతి. 1-188

ఊఁదిపట్టు దే. స. క్రి.

పడకుండ గట్టిగా ఆని పట్టుకొను.

చ. కనుఁగొని ఫల్గునుండు దురగంబుల వాగెలువట్టి యెత్తి తత్తను
వులు నూల్కొనన్ నివిరి తత్పరతం దగ మత్స్యభూమిభృత్త
నయుని నూఁదిపట్టి వికృతంబగు రూపము చక్కఁజేసి నెమ్మన

మొకఖంగిఁ దేర్చి నరిమంబుగఁ గౌఁగిటఁ జేర్చి యిట్లనున్.
విరా. 4-174

ఊఁదు దే. స. క్రి.

1. ఆధ్మానము చేయు, అగ్ని ప్రజ్వలనము మున్నగువాని కొఱకు నోటితో గాలి విడుచు, నోటిగాలితో (నిప్పు) రేఁగఁ జేయు.

సీ. అల్లన యూఁదెడు నప్పు డక్కొమ్మ్రకా,తెఱతావి ధైర్యంబుఁ దిప్పుకొలుప. అను. 1-48

క. పటు విశిఖపంక్తి యత్యు,త్కట రయమున నిగుడఁ జేయఁగా నవ్విధ మూఁ,దుటయైన నుండె దీప్తో,త్కట భంగిఁ గృపానలంబు బలములు వొంగన్. విరా. 5-147

2. గ్రహించు, స్వీకరించు.

సీ. ...నీతులు వారుప,దేశింప వాని నూఁదిన మనంబు, గలిగి వర్తింపుము. అశ్ర. 1-56

3. పట్టుకొను.

క. ఉరగపతి తలలవల నురు,తరజవమున నసురులూఁది తత్పుచ్ఛము ని,ర్జరపరు లూఁది మహోమ,త్సరమున వడిఁద్రచ్చి త్రచ్చి జవనుతి యున్నన్. ఆది. 2-18

ఆ. వినఁగ నిష్టమేని వినుమని ద్రుపదుచే, యూఁది యింటిలోని కొనర నరిగి. ఆది. 7-245

4. ఆశ్రయముగాఁ జేసికొను, ప్రాపుగాఁ జేసికొను, ఆశ్రయించు.

చ. తన భుజశక్తిలేక యొరు దర్పమయూఁది పరాక్రమింప వచ్చిన నదిసెల్లునే... ఉద్యో. 4-207

శ్లో. పరవీరం సమాశ్రిత్య యస్సమాహూయతే పరాన్.
సం. భా. ఉద్యో. 162-4

సీ. పొంఁదు నూనులతోఁడి పగకోర్చె నెవ్వని యుత్సాహమూఁది మయోధమండు. కర్ణ 1-21

వ. వచ్చి యవ్విటపంబు నూఁది యశ్యాకంబుల నాలోకించి.
సౌప్తి. 1-12

5. ఆధారముగాఁ గొను.

ఉ. మానుషశక్తి యొల్లఁడు సమంచిత దైవము యూఁదియుండు.
ఉద్యో. 2-8

చ. మనకు సజాతశత్రుని సమంచిత మార్దవ మూఁది సంధిసేయ నుచితమైన కాలమిది యాగ్రహముం జొరనీకు చిత్తమున్.
శల్య. 1-54

ఉ. ...నన్నుఁ దనయంతటి మానిసిఁజేసి యుండ నే,నే తగవూఁది యాకురుకులేశ్వరుఁ డాయుదు ముట్టవచ్చినన్. ఉద్యో. 4-39

6. గట్టిగా అనుకొను.

చ. కనఁగొని ఫల్గునుండు దురగంబుల వాగెలువట్టి యెత్తి త,త్తనువులు నూల్కొనన్ నిలిచి తత్పరతం దగ మత్స్యభూమిభృ,త్తనయుని నూఁదిపట్టి వికృతంబగు రూపము చక్కఁజేసి
విరా. 4-174

7. ప్రమాణముగా గొను.

ఆ. ధర్మమొదలఁ గృపణ కర్మంబుఁ గోరి త,ద్ధంబు నువ్వె సకల ధర్మ,శాలి, యొడమి లేనివాఁడ నడపీనుఁగను నహుషోక్తి వినమె దాని నూఁద వలదె. శాంతి. 1-49

ఉ. ...లోకసం, భావితకీర్తి వయ్యెదు నృపాలక నా పలుకూఁదు పాటిగాన్. శాంతి. 1-221

చ. సమయము యూఁది పాండవుల శక్తుల చాడ్పున నిందు నాఁడు బన్నముపడి చన్న దైన్యము. ఉద్యో. 1-244

చ. ...సజ్జన మనోజ్ఞవచో మహనీయ నీవు సె,ప్పిన పలుకూఁది యాక్రతువు ప్రీతి నొనర్చెద నెల్ల భంగులన్. అశ్వ. 1-13

8. అను, నిలుపు, మోపు.

తే. ... రాజ్యలోభంబున నఖల బంధు, జనుల వధియింపఁ దొడఁగితి మని రథంబు మీఁద గూర్చుండబడియెఁ జేయూఁది కొనుచు.
భీష్మ. 1-188

వ. ఇత్తెఱంగున నొక్కయెడ నయినను గా లూఁదక లీలోద్యానంబు

గలయం గ్రుమ్మరుచు. విరా. 2-305

9. ఒత్తు. నొక్కు.

చ. పవనతనూజు శాఖాపువులు పాణియుగంబునఁ బట్టి వీఁకమైఁ నవని
పయిం బడం దిగిచి యంగము జానుల నూఁదినం గడున్, జవమున
దండతాడితభుజంగముభంగి సముత్థితాంగుఁడై.
విరా. 2-342

క. అని యూఁదఁజెప్పి యొకనాఁడు. ఆను. 1-68

10. వహించు, పూను.

చ. ఇటు దగునయ్య శూరులకు నెల్లను బోఁకడ యట్ల కాదె యేమిటికి
నలందురన్ మొనలు మేకొని యాయుధజీవనంబు నూఁదుటయు
నెఱుంగవే రిపులఁ ద్రుంచి యశం బిల నించి పుత్త్రుఁ డెక్కటిదివి
చూఱకోల్ ప్రియము కాకిది యప్రియమే తలంపఁగాన్.
ద్రోణ. 2-257

క. ఉక్కటి సురపతికైనను, ద్రొక్కుము నృపధర్మమూఁది మొన
తలఁ బడినన్, మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ
బడయ నగుట నరేంద్రా. ఉద్యో. 3-360

11. పట్టుదల పట్టు.

మ. గురుపుత్త్రుండ సురాంతకున్ విజయునిం గ్రూరాస్త్ర సంతాన
నిష్ఠురపాతంబున నొంప నాహరి దదాటోపంబు సైరింప కన్న
రుతో నౌషధ మూఁది చేసి తెవులున్మర్దింపకున్నం దుది, న్నురమై
యుండుదె యే పడంపుము రిపు న్సంరంభివై నావుడున్.
కర్ణ. 2-307

12. విశ్వసించు.

ఉ. ఆతనిఁ గానఁ బొమ్ము ప్రచురాదరణంబున వీడు కోర్కి సం
ప్రీతిగఁ దీర్చు నా గుణగరిష్ఠుఁడు నాపలు కూఁదుమన్న మో
దాతిశయంబు నొంది భృగుఁ డా ధరణీసురవర్యుతో మహా
త్మా తెలివొందె నా మనము తావక పావన వాక్య సంపదన్.
శాంతి. 6-559, శాంతి. 2-369

13. పొందు.

క. అగుణంబయ్యును నిమ్మెయిఁ, బ్రగుణతఁ బ్రాపించు నక్షర మహం
కార, స్థగుణంబూఁదిన విడిచిన, దెగు నన్నియు నిర్వికార దీప్తంబు
నగున్. శాంతి. 6—15

క. అని పుత్రుం డుపదేశించిన జనకుం డట్లచేసి చెందె సుఖంబున్.
మనుజేంద్ర యవ్విధముఁ గని, కొని యూఁదుము సత్యధర్మ కుశ
లత్వంబున్. శాంతి. 4-31

క. నరనాథ సుఖము దుఃఖముఁ, బరుసడి మెయిఁ బొరయుఁగాక
పన్నుగ నరునిం, బొరయునె యందొక్కటి యవి, పొరసిన వల
దూఁద మోదమును ఖేదంబున్. శాంతి. 4-12; శాంతి. 2-244

14. అలవఱుచు.

క. క్షరమును నక్షరమును ద, త్పరమును నెఱిఁగితివి శోకభయ
మోహాఁడనై, కురువర యానిశ్శ్రేయస, కర ప్రబోధంబు
నూఁదు గాఢాదరతన్. శాంతి. 6-71

15. అనుభవించు.

ఉ. అయ్యమలాత్మతోడఁ బవనాత్మజుఁ డిట్లను ధర్మపుత్త్రి నీ
వెయ్యది యుక్త హేతువుగ నిమ్మెయిఁ బాసెను నీదు పన్నునం,
గయ్యము సేసి భూపతినికాయములం బరిమార్చెఁ దల్లి నీ,
కియ్యన లక్ష్మినూఁది చరియింపక యిప్పుడు వాయఁ బాడియే.
ఆశ్ర. 1-159

శ్లో. ప్రసీద మాత ర్మాగా స్త్వం వన మధ్య యశస్విని,
శ్రియం యాధిష్ఠిరీం మాత ర్భుంక్ష్వ శావద్బలార్జితమ్. ఆశ్ర. 16-28

16. గ్రుచ్చు, నాటు, దిగఁబడు.

వ. కాలుబలంబుల పీనుంగు పెంటలమీఁద నూఁదుకొనం గూలిన
ఘోటకంబులును. ద్రోణ. 3-60

అ. క్రి.

ఉండు, నిలుచు.

వ. అందు రౌహిణంబను పాదపోత్తమంబు గరుడునిం గని సంభా వించి శతయోజనాయతంబైన మదీయశాఖపై నుండి యిగ్గజ కచ్ఛపంబుల భక్షించి పొమ్మనిన గరుడుండు నట్ల చేయుదునని యమ్మహాశాఖపై నూఁద సమకట్టి యందు. ఆది. 2-71

ఊఁదుకొను దే. స. క్రి. (స్వార్థమునందు 'కొను' ప్రత్యయము)

1. గ్రుచ్చుకొను, నాటుకొను, దిగఁబడు.

వ. కాలుబలంబుల పీనుంగు పెంటలమీఁద నూఁదుకొనం గూలిన ఘోటకంబులును. ద్రోణ. 2-60

2. పట్టుకొను.

వ. ఇట్లు మూర్ఛిల్లి కొండొక సేపునకుం దెలిసి గాంధారి పరిచారిక లూఁది కొనిపోవ నప్పుత్రశవంబు కడకుఁ బోయి. స్త్రీ. 2-26

ఊచు దే. స. క్రి. ఊడ్చు

దులుచు, రాలుచు.

క. అందంద మెడయుఁ దలయు న,మందాటోపమునఁ బెక్కు మాఱు లడిచి చా,వుం దెలియఁ జూచి యలరెదు, డెందముతో నీఁకలన్నిటిని వెస నూచెన్. శాంతి. 3-498

తే. ఊచి బొండువు వ్రచ్చి. శాంతి. 3-499

('ఊడ్చు' - నకు ఇది పాఠాంతరము)

ఊట దే. వి. (√ఊరు)

ఊరిన ద్రవము.

సీ. ... ఎముక యూట, చవిగొని యానుచు. స్త్రీ. 2-9

ఊటాడు దే. అ. క్రి.

ఊగాడు, గ్రక్కదలు.

వ. కలఁగెం దోయధి సప్తకంబు గిరివర్గంబెల్ల నూటాడె సం,చలతం బొందె వసుంధరావలయ మాశాచక్ర మల్లాడె విరా. 4-172

ఊడు దే. అ. క్రి.

వీడు, వదలు, సడలు.

క. గరుడాస్త్రం బేసిన న,చ్చెరువుగ గరుడములు గవిసి చీరెం జంచు, స్ఫురణము మెఱయఁగ వెస న,య్యురగాత్మక బంధ మూడ నర్వీనాథా. కర్ణ 2—285

ఆ. ... అతని మౌర్వి యూడనేసె. కర్ణ. 3-298; కర్ణ. 3.348

ఊడుకొను దే. అ. క్రి.

1. మూఁగు, కవియు.

క. అరదంబులు మొదలగు ను,ద్ధుర వాహనకోటి డిగ్గి దుర్దాంతగతిం, దురగంబులపై హరిపై, నరుపై నూడుకొనఁబడిరి నలి నార్పుల తోన్. ద్రోణ. 1-260

2. నాటుకొను, గ్రుచ్చుకొను.

వ. మిగిలిన మాతంగంబులు పెనంగిన కనకలి ప్త కాండంబు లూడు కొనం, దాటిన వెరగల్లు వోవు కొండలకై వడి బొలుచునవియు. కర్ణ. 2-227

ఊడ్చు దే. స. క్రి. ఊడుచు

1 తొలఁగించు, తీసివేయు.

వ. ఆప్పౌరవోత్తముండు నవ్వుచు మన మనువులు సాలునని పలికి సర్వాభరణంబులు నూడ్చి వల్కలాజినంబులు ధరియించినం దమ్ములు ద్రౌపదియు నట్ల చేసిరి మహా. 19

వ. అప్పుడు కౌరవులుం దారును దమవారును మైమఱువు లూడ్చి యాయుధంబులు వెట్టి గాంగేయుకడకుం బోయిరి. భీష్మ. 3-419

వ. గోదండంబు నెక్కుడించి కంటకంబూడ్చి నిద్రింపుము సౌప్తి. 1-65

2. విప్పు.

క. ఆయుధము విడిచియుండఁగ, సాయక గురు మీరు నూడఁ ఇంపిన కష్టోపాయుని ధృష్టద్యుమ్నుని, మాయించియకాని తొడిన మఱువే నూడ్పన్. కర్ణ. 2-130

తే. సమర కౌతుకియైన యజాతశత్రుఁ, డొప్పు మిగిలెడు మైమఱు వూడ్చి యాయు,ధములతోఁ గూడఁ దనయరదమునఁ బెట్టి, యిల మడిగి మౌనియై కరంబులు మొగిడ్చి. భీష్మ. 1-152

3. త్యజించు, విడుచు, ఉజ్జగించు.

వ. తోలూడ్చు మహానాగంబునుం బోలెఁ గరవాలంబు దాన యొఱ
వెలికి నిగుడుచున్నయది. ఉద్యో. 2-146; శాంతి. 5-252

సీ. సుగతికిఁ జనఁగోరి తగ నుజ్జగించెద,బాణాసనంబును, బాణము
లును -తే- తెలివిగలిగి మనుండని పలికి శర శ,రాసనము లూడ్చి
తేరిపై నసఘమూర్తి యొప్పఁ గూర్చుండె. ద్రోణ. 5-322

శా. తానున్ భార్యయు నేఁగుఁ బేరడవికిం దా నొక్కఁడై నం జనున్.
శాంతి. 2-282

4. పెఱుకు, ఊడఁదీయు.

ఆ. పదుచు లేఁక లూడ్చి పట్టి యాడెడినట్టి, పులుగు చందమయ్యెఁ
దలఁప నా యవస్థ. కర్ణ. 1-34

క. ఈ కలన్నిటిని వెస నూడ్చెన్ - తే - ఊడ్చి బొందువు ద్రచ్చి.
శాంతి. 3-498; శాంతి. 3-499

ఊనము సం. విణ. (అ. ఆ. అ.)

హీనము, తక్కువైనది. కొఱవడినది.

క. అనవుడు శినిపుంగవుఁ డొక్కింత చింతించి పార్థుపజ్జం బోవుట
బఁటుతనంబున కూనంబుగాదు. ద్రోణ. 3-300

క. నీ వడిగి తేను నిచ్చితి, భూవల్లభ యింక సత్యమున కూనముగా,దే
వరియింపమి. శాంతి. 4-148

ఊను దే. స. క్రి.

1. పొందు.

ఆ. ... ఏమి సంభవించె, నేని దానఁ దృప్తినూనుట దప్పిన, పనికి
వగవ కునికి భవ్యగుణము. శాంతి. 5-23

తే. మునుల మానసంబులు సంప్రీతి నూన. అను. 4-444

క. పనుంగు వడిన నచ్చటి, సేనలు దెగలుటయు రాజసింహుఁడు
దన్నుం, దాన పురికొల్పుకొని వెఱపూనక దానవుని యెదుర
నొక్కఁడ నిలిచెన్. భీష్మ. 3-116

క. హీనప్రజ్ఞుఁ డకార్యము, లైనవి సేసి తుది వగచు నతుల ప్రజ్ఞా,
సానుమదారూఢుఁడు వగ, నూనఁడు దురితమును వఱితి కోడక
యునికిన్. శాంతి. 3-852; శాంతి. 4-31

2. ఊఁదు, మోపు.

వ. జంభాంతక సూనుండు సరభసంబుగా రథంబు డిగ్గనుఱికి వెన్ను
వెనుక నెయిది కరంబుల గ్రుచ్చి పట్టిన నతండును దిగిచికొని
వెండియుం బోవం బోవఁ బది యడుగుల కొలంది నా కౌంతే
యుండు పదస్థైర్యంబును బాహావీర్యంబును మెఱయ మహీతలం
బూని మెట్టి నిలువంబట్టి నిట్టూర్పు నిగిడించుచు నద్దను జమర్ధ
మునితో నిట్లనియె. భీష్మ. 3-267

3. పూను, వహించు, అవలంబించు.

తే. ఒండొరువుల లేఁజెమటల నూని ప్రేఁగు, వడిన చాడ్పున నవయవ
భంగులందుఁ, దగిలి మఱపునఁ దడయు నిద్దఱ విశాల, నయన
దీప్తులు నెఱకువ బయలువడఁగ. విరా. 5-395

తే. కూటికై ద్రోణ భీష్ములు గుఱుతియనక, యనుసరింతురు ధృత
రాష్ట్రుఁడును దనూజు, తృష్ణ నూనినవాఁడు రాధేయుబోటి,
తులువలెల్లను నతని సద్బుద్ధియండ్రు. ఉద్యో. 1-86

క. మానిత ముని యొకఁడు సుఖా,సీనుండై యున్న నతని శిష్యుఁడు
వినయం, బూని నిలిచి మోక్షము తెరు, వానతి యీవే దయా
మయా నా కనుచున్. శాంతి. 4-261

క. మానవ నాయక యగ్రజుఁడైనను ననుజన్ముఁడేని నన్యాయంబుం,
బూని సహోదరులకుఁ గీ,డైన, నతఁడు దండ్యుఁడండు రవనీ
నాథా. అను. 4-186; స్త్రీ. 2-182

4. కీలుకొను, తగులు, నెలకొను.

క. అని పలికి యగ్ని వలగొని, తన దేహము దానిలోనఁ దడయక
యిడినం, గని బోయ విస్మయంబున, మనమూనఁగఁ గొంత సేపు
మ్రాన్పడి యుండెన్. శాంతి. 3-328

సీ. ... ప్రీతి సంతాప మోహాదు, లొదవినఁ దత్తద్గుణోదయ ములఁ గని యుపేక్షించుచు మనము నూనఁగనీమి కార్యంబు ధర్మార్థ కామములకు. అను. 5-256

క. తన మదిఁ గదిరిన తమకం,బునఁ జిడిముడి పడుచు ద్రుపద పుత్రిక పై నూ,నిన వేడ్క దిగువ నొకటియుఁ, గనుఁగొన వినలేక మదనకంపితుడగుచున్. విరా. 2-243; అశ్వ. 1-69

6. ఆధారముగాఁ దీసికొను, ప్రమాణముగాఁ దీసికొను.

క. దానము ధర్మము దప మిం,జ్యానిష్ఠ యనంగఁ గల్గు సత్క్రియ లెల్లన్, మానవనాథ యహింసా,నూనాకృతు లండ్రు శ్రుతుల నూనిన పెద్దల్. అను. 4-288

7. ధరించు, తాల్చు.

మ. అనుచున్ సంయమిశాపజాత ముసలాత్యంతాద్భుత స్ఫూర్జ శక్తి నిరూఢంబుగ నూనినట్టి నిజనిస్త్రింశంబు శీఘ్రంబునం గొని తద్దీధితి రాజిచే నతని చూడ్కుల్ విహ్వలత్వంబు నొంద నుదగ్రోద్ధతిఁ ద్రుంచెఁ దద్గళము రక్తౌఘంబు ప్రసారంబుగన్. మౌస. 1-48

అ. క్రి.

1. కలుగు, పుట్టు.

ఉ. వీనులఁ దియ్య మెక్కు మును విన్కిఁబరస్పరరాగవృత్తి లో,నూనినఁ జూచు వేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబులు. విరా. 5-393

క. తానెంత యాపుదైన మ,హీనాయకు సొమ్ము పాము నెమ్ము లుగా లో,నూనిన భయమునఁ బొరయక, మానినఁ గాకేల కలుగు మానము బ్రదుకున్. విరా. 1-186

క. ... ఇ,ట్లను వారి చిత్తంబులోన నడలూనంగాన్. ద్రోణ 2-256

తే. ... వారలు నాత్మఁ బ్రీతి, యూనఁ జలిపిరి పావన స్నానవిధులు శల్య. 2-171

వ. ఇట్లు పెక్కం డ్రొక్కపెట్ట పెల్లేసినం గినుకనూనిన నవ్వు రౌద్ర రసంబు నలంకరింప. ద్రోణ. 3-225

3. స్రవించు.

ఉ. ... వృకోదరార్జునులు బొంగులుగాఁ బెడచేతఁ గన్నునీ, రూనఁగ నొత్తుకొంచుఁ జని యుగ్రవనంబున దుఃఖమగ్నుఁడై.
ఉద్యో. 3-281

4. నాను.

ఆ. మూత్రమునఁ బురీషమున నూనుచును గర్భమునఁ బ్రవర్త నమ్ముఁ బొంది.
శాంతి. 2-292

5. అనుభవించు.

క. దానికి నొచ్చిన మనముల, తో నడవికిఁబోయి బహుళ దుఃఖంబుల నట్లూని విరాటుపురిం బడఁగాని యిడుమ వడియు వారు గనలర కంటే.
కల్యా. 2-366

ఊను; ఊన్చు దే. స. క్రి.

1. చేర్చు, తగిలించు.

సీ. నాభి యూరులు జఘనము మెత్తమెత్తన యొత్తి ముదంబున నుల్ల మూన్చు.
స్త్రీ. 2-138

2. ఉంచు, మోపు.

క. ఒలసి మనో వాక్కాయంబుల ద్రోహభావ మఖిల భూతముల యెడం, గలిమి విను శీల మది మే, లొలయించును దాన నుల్ల మూన్పుము పుత్రా.
శాంతి. 3-147

క పూని మను సాత్త్వికమునను, మానస మూన్పంగ వలయు మహనీయ ధృతిన్.
శాంతి. 4-289

క. కావునఁ గామ క్రోధము, లావిర్భూతములు గాని యట్లుగఁ దత్స, త్త్వాదేశంబున నూన్పుము, భావం బివ్విధము విష్ణుపరత గుమారా.
అను. 1-313

ఊరక దే. అవ్య. (యత్నము, కారణము, ఫలము, ప్రతీకారము మున్నగు వాని అభావమును దెలుపును)

1. యత్నము లేక.

ఉ. అక్కజమైన చెల్వమున నాత్మకు వేగయి పొల్చు పొత్తిపై
నెక్కొను చూడ్కిఁ గ్రమ్మఱుపనేరక యూరక నిల్చె.
విరా. 2-28

క. కలదో లేదో యని యెదు, తలపోఁతయ కాని నిశ్చితము గాదు
సురాదులకుఁ బునర్జన్మంబున, కలిమియు లేమియును నరులు
గానమి దప్పె.

క. కలదది యూరక కానఁగ, నలవియె శ్రుతివాక్య సమితి యర్థంబు
లపై, నిలిచిన శ్రద్ధం గ్రమమునఁ, దెలివొందినఁ గాక యెట్టి
ధీమంతులకున్. అను. 5-162, 168

2. కారణము లేక, వ్యర్థముగా.

చ. ... భీష్మపై, కులికనఁగాక మాకు సగమూరక యిత్తురె మీరు
మేదినిన్. ఉద్యో. 2-142

3. మానక.

ఉ. కౌరవ సేనఁ జూచి వడకం దొడఁగెన్ మదిలోన మేను నీవూరక
పోవుచున్కి యిది యొప్పునె. విరా. 4-55

4. వివరణము చేయక.

క. విను విధికృత్యము లూరక, కనుగొనుచును సిద్ధ్యసిద్ధి కల్పిత
సుఖ దుఃఖ నిరూఢిఁ బొందకుండఁగ, మనముం దొలగించు వేరవు
మహనీయమగున్. శాంతి. 4-379

5. ఉపేక్షించి, ఉపేక్షాభావముతో.

తే. గంధర్వులేవురు నన్ను నిట్టు లొకుఁడు పట్టుపంగ నూరక యునికి
నూడ, నచ్చెరువు గాదె. విరా. 2-140

ఉ. ... ఇచ్చో నను దన్నఁ గీచకువిఁ జూచియు నూరక యున్కి
పాడియే. విరా. 2-143

ఉ. ... చిత్తములుం గలుషంబు లమ్మెహో, వీరుల కీ నృపాలునెడ వీరికి
నూరక యున్కి గర్జమే. విరా. 3-106

క. తవ చేతన సూతసుతుం, డనుముదు గాకనుచు నలుకతోడ
రయమునం, జనితెదు ధర్మసుతుం డీ, తని నూరక చూచుచునికి
తగునే మనకున్. ద్రోణ. 5-258

క. మీరును వారును జలమునఁ, బోరెదునెడ నెద్ది యెట్లు వోయిన నెఱి నే, నూరకయుండుదుఁ దోడె,వ్వారికిఁ బో నింత నిక్కువం బెఱ్ఱంగిన్. ఉద్యో. 1-83

6. పలుకక, మాటాడక.

క. ఊరక యుండక పలుపుర, తో రవ మెసఁగంగఁ బలుకదొడఁరుపక మదిం, జేరువ గల నాగరికులుఁ, దారుఁ గలిసి పలుకవలయు ధర ణీశుకడన్. విరా. 1-127

చ. ... మీఁదు పరికింపక యమ్మెయి నీవు పాండు నం,దనులకుఁ జెట్టవై హృదయ తాపము వచ్చినఁ బల్కఁదొండులన్.

వ. ఊరక బవరంబు తెఱుగు వినుము ద్రోణ. 4-209, 210

వ. కినియించి గదం దలవగుల ప్రేటువడక యూరక తేరువో ని మ్మనపుడు మద్రపతి యతని నవలోకించి.

కర్ణ. 2-60, అశ్వ. 1-185

చ. ... పురుషోత్తముఁ డింత యొప్పఁ బల్కనె మఱుమాటలాడ నయకోవిదుఁ డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁ డిం, దనువరి యెవ్వఁ డంచు నచలాకృతులై నెఱి నూరకుండఁగన్. ఉద్యో. 3-285

7. నిర్భయముగా, నిర్లక్ష్యముగా.

ఉ. ఉల్లము దల్లడిల్లఁ దను పుద్గత ఘర్మజలంబు దాల్చుచున్, డిల్ల పడంగ నా కిది గడింది విచారము పుట్టె నందుఁ బో,నొల్ల ననంగ రా దచటి కూరక పోవను రాదు నేర్పు సం,ధిల్లఁగ దీని తాపికోను దీమస మెట్టిది యొక్కొ దైవమా. విరా. 2-91

8. ఏమియుఁ జేయక, నిర్వ్యాపారముగా, చేష్టలుడిగి.

వ. ఇట్లుభయ సైనికులు సాంద్ర సంతమసంబునం జేయునది లేక సంగ్రామంబు దక్కి తమకంబెక్క నొక్కింతసే పూరకున్నంత. విరా. 3-196

క. మొనఁ గలయఁ జూచి యూరక, చను టధిపతి నరసి తానిచటఁ గానక యాతని వజ్జ నరుగు తెఱఁ గగు, ననుమానము లేదు క్రోధ మగ్గలము మదిన్. విరా. 4-259

ఆ. తిండిపోతఁ నీకు ఖండనంబేటికిఁ, గదవఁజేరి మనసు కాంతు దీఱ, నోపు కొలఁది మ్రింగి యూరక నీ వింటి, కడన యుండు మింక నడచి పడక. ద్రో. 4-239; ద్రో. 3-245

9. ప్రతీకారము చేయక.

వ. సమస్త జనంబులు ధృతరాష్ట్రు నిందించుచు మీరు బలవంతులరయి యుండియు సత్యంబు పాటించి యూరక పోక చూచి యచ్చెరు వాటుతో నుమ్మలించుచుండిరి. ఉద్యో. 3-32

శా. సారాచార నిరూఢుఁడైన ధనురాచార్యున్ వధింపంగఁ గన్నారం జూచితి వీవుఁ దత్పరిభవం బట్లుండె భగ్నోరుఁడై, రారాజెంతయు దీనవృత్తిఁ జెవులారం బల్కఁగా విన్న యే, నీరే యూరక నిద్రవోదునటె యిట్లేలంటి వీరోత్తమా. సౌప్తి. 1-69

10. మాఱుపలుకక, సమాధానము చెప్పక.

వ. అని ప్రార్థించినం బార్థుని పలుకులకుం బ్రియంబంది ముకుందుం డూరక నురలె. భీష్మ 3-268

క. అనవుడు నీవి ట్లడిగిన, విని యూరక యుండఁదగదు విను మేర్పడు నెల్లను నున్నరూపు సెప్పెద, మనవారల వారివారి మానము లధిపా. ఉద్యో. 4-219

11. కొన్ని పట్ల నిది వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును.

క. నారాయణాభిధానులు, వారలు గయ్యంబు సేయువా రొక్కెడ నే, నూరక నిరాయుధ వ్యాపారతమై నుండువాఁడ బర మావుఁడనై. ఉద్యో. 1-74

ఆ. అక్కుమారి చతురయగుట శిఖండి వ్రతనము నెడఁ బ్రమాదమున నెఱింగి, యుగ్గడింపనొల్ల కూరక యెఱుఁగని, యదియ పోలె నుండె నాత్మ నొచ్చి. ఉద్యో. 4-374

ఊరార్చు దే. స. క్రి.

ఊఱడించు, ఓదార్చు.

క. చని మదవాగ్ని జ్వాలలు, దనుకఁగ నిట్టూర్పు గాడ్పు దండడి

నిగుడం, దను నూరార్పఁగ సఖ దొరఁ, కొనమికి వెనుఁబడుచుఁ
గిచకుం డా సతితోన్. విరా. 2-60

క. వినుము ధనంజయుఁ డప్పుడు, తనుఁ దాఁ దేర్చుకొని యెల్ల తరు
ణుల నూరార్చె నతనిఁ దోడ్కొని వారి జన, కునికడకుం జనియె.
మౌస. 104

గీ. కాలుఁడొక్కండు కొండొకకోల పేతఁ, బట్టికొని యేను రక్కసుఁ
గిట్టి చంపి, చులుకఁగా వత్తు మీ రేడ్వవలవ దనుచుఁ, గలయ
నూరార్చెఁ దన తొక్కఁ బలుకు లొప్ప. ఆది. 6-360

క. ఊరార్చి యింక నుచితా,చారంబులు నడపుటయ యిచటఁ
గృత్యము. మౌస. 209, అర. 3-160

ఊరు[1] దే. వి. జా.

(కొందఱు 'పూర్' శబ్దభవమని యందురు కాని దేశ్యమనుటయే యుక్త
ముగాఁ దోఁచెడిని)

(బహు – ఊళులు. ఊళ్లు, ఊళ్లులు - ఊరులు, ఊర్లు అను రెండు రూప
ములు భారతమునఁ గానరాకున్నవి.)

తే. కరటి దళకంబు నొక యూరుఁ బురము నొచ్చి, నపుడ యిచ్చెద.
విరా. 4-80

క. అరదములు నవరణలతో, బరపై యొక్కొక్క యూరి
పరపున నరిగెం. భీష్మ. 1-84

తే. వీనికి వగఁబొందు టూరివారి. కొలయు నెదరుల కెల్లఁ దానమ్మ
లికము, గట్టికొని కుందు నట్టులు గాదె వత్స శాంతి. 6-320

(ఊరివారు – గ్రామ ప్రజలు)

క. అయిదూళ్లును మా,కిచ్చిననుఁ జాలునంటివి.
ఉద్యో. 3-11; ఆది 6-267

ఉ ... తా, నంతన యూళు లేవురకు నైదు సుయోధనుఁ డిచ్చు
నొక్కొ. ఉద్యో. 3-101

ఆ. వెఱచి కాదె యేమాళ్లు నైనను, దమకుఁ జాలు ననియె ధర్మ
సుతుఁడు. ఉద్యో. 2-219

ఊరు[2] దే. అ. క్రి.

లోపల నుండి (ద్రవము) పైకి వచ్చు.

వ. ఎక్కువ దక్కువలు విచారింపక వలవని వెఱపు గట్టికొని ముక్కూరి వగచుచున్న వాఁడవు (ముక్కూరు = ముక్కున నీరుగాఱు). ఉద్యో. 2-222

ఊరుకాండము సం. వి. అ. పుం. న.

బోదియవంటి తొడ.

క. తునిపి చిక్కువడి యున్న యూరు కాండంబుల వలన మద గజం బులు సొచ్చిన కదలీవనంబులం బోని యెడలును. విరా. 3-236

ఊరుపు దే. వి.

శ్వాస. ఊపిరి.

వ. అంతఁ గొంత యూరుపు వోయినం జిఱునవ్వు నవ్వి కవ్వడి కమల నాభున కిట్లనియె. కర్ణ. 2-230

ఊరుపువోపు దే. అ. క్రి.

ఊపిరి పుచ్చుకొనుటకు అవకాశము చిక్కు.

క. అంతఁ గొంత యూరుపు వోయినం జిఱునవ్వు నవ్వి కవ్వడి కమల నాభున కిట్లనియె. కర్ణ. 2-230

ఊరుమూలము సం. వి. అ. న.

తొడ మొదలు రహస్య స్థానము.

తే. ఊరుమూల మేర్పడఁగ నయ్యువిదవలువు, దొలఁగె ననిలంబు చేత విధూతమగుచు. ఆది. 4-122

ఊరువు సం. వి. ఉ. పుం.

తొడ

సీ. జనని యూరు ప్రదేశంబున నతినిగూఢంబుగా నొర్వెందు డాఁగుటయును, విరా. 1-54

ఊర్చు; ఊరుచు దే. అ. క్రి.

ఊపిరి విడుచు. విశ్వసించు.

చ. తలరు నలందురున్ నపయుఁ దాపభరంబున వెచ్చ నూర్చు.
విరా. 2-293

వ అనిన విని సంజయుండు వెచ్చ నూర్చి ఆచ్చపడి.
ఉద్యో. 2-169; సభా 2-310

ఊర్జితము సం. విశే. (అ. ఆ. అ.)

1. గొప్పది, ఉదారము.

ఉ ... ము, చ్చిచ్చును నేర్చునట్టులుగఁ జేసెఁ దదూర్జితసేన.
భీష్మ. 2-277

చ. ఒరులకు నందరాని పద మూర్జితపుణ్యని రూఢిఁ బొందఁగా, దొర
కొని యున్కి నీ విక్రృతదూరమనస్కృతఁ గాదె. మౌస. 73

మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు. విరా. 1-7

2. దృఢము, బలముగలది.

ఉ. ... అతఁ డూర్జితశక్తి నుద్భటుండై నెగసెన్ సమీరసుతు నల్కకు
బ్రాఁకిడి నట్లు వీఁకతోన్. విరా. 2-350

3. వృద్ధి గలది, పెంపొందినది.

ఉ. ... నిర్మలా త్యూర్జిత కీర్తి కారణ రణోద్ధతి వెల్వెలఁబాఱ
నేటికిన్. విరా. 4-186

4. వృద్ధి చేయబడినది, పెంపొందింపఁబడినది.

ఉ. అర్జునుఁ డప్డు భీష్ముఁ గని ... అనివార్య పరాక్రమలీల దాఁక
న త్యూర్జిత రౌద్ర మయ్యె బహుళోగ్ర మహాస్త్ర గతాగతంబు
లన్. భీష్మ. 1-250

ఊర్జితుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఉత్సాహము గలవాఁడు.

వ. ఇట్లు నిర్జర వరుం నెల్ల నిర్జించి యూర్జితుండై గరుడుండు.
ఆది. 2-101

ఊర్ణనాభి సం. వి. ఇ. పుం.

సాలెపురుగు

క. విన మూర్ణనాభి తంతువు, జనియింపఁగఁ జేసినట్లు సత్త్వము గుణ

సం,జనకంబగునది పురుషుఁడు, గనుట యుదాసీనతన వికారము గలదే. శాంతి. 5-174

ఊర్ణనాభుఁడు సం. వి. అ. పుం.

కురు కుమారుఁడు గాంధారీ ధృతరాష్ట్రుల నూర్వురు కొడుకులలో నొకఁడు. వికటానన సునాభుల నడిమివాఁడు. ఆది. 5-107

ఊర్ధ్వగతి సం. వి. ఇ. స్త్రీ.

ఊర్ధ్వ లోకములగు స్వర్గాదులకుఁ బోవుట.

వ. ... మాధవీ పుత్రులగు నన్నలువురు దౌహిత్రుల కతంబున నూర్ధ్వ గతి గనియె. ఉద్యో. 3-322; శాంతి. 1-279

సీ. ... అయ్యవిదలు వెన్నుఁ డూర్ధ్వగతి కేగు టెఱిఁగి.

మౌస. 1-192

ఊర్ధ్వబాహుఁడు సం. విశే. (ఉ. ఊ. ఉ.)

చేతులు పైకెత్తిన వాఁడు.

తే. ధర్మతనయురథ్యంబుల ధరణిఁ గూల్చి, ధనువుఁ గేతువుఁ దునుమాడి తనువు నొంప, నాతఁ డరదంబు డిగ్గి నిరాయుధుఁడు, నూర్ధ్వ బాహుండునై యూరకుండె నధిప.

ద్రోణ. 3-245; ద్రోణ. 5-409

ఊర్ధ్వము సం. విశే. (అ. ఆ. అ.)

మీఁదిది, పైది, ఉపరితనము.

సీ ... ఊర్ధ్వంబు దిశల ... నెక్కుడు. అశ్వ. 2-162

క. త్యాగమొక నెలవు శమసం,యోగం బుత్తరము దానికూర్ధ్వము సంతోషము. శాంతి. 5-348

ఊర్ధ్వరేతసుఁడు; ఊర్ధ్వరేతుఁడు సం. విశే. స్.

అధఃపతనము లేని రేతస్సు గలవాఁడు.

క. సుతు లనఘులు వేవురు దమ,యుతులై యుదయించి సాంఖ్య యోగాభ్యాసోన్నతిఁ జేసి ముక్తులై భూరితేజు లందఱును నూర్ధ్వరేతసులైనన్. ఆది. 3-60

తే. ఉత్తమాశ్రమ నిష్ఠితుఁ డూర్ధ్వరేతుఁ, డైన కణ్వమహాముని యనఘ చరితుఁ, డట్టి మునికెట్లు గూఁతురవై తి. ఆది. 4-82

ఊర్ధ్వలోకము సం. వి. అ. పుం.

1. స్వర్గము.

మ. అనుమానింపకు తోడఁబుట్టువులు గారా తున్మి తూఁటాడె నెం,దును గ్రొన్నెత్తురులేఱులై పఱవ నింద్రుం డుగ్రతన్ దైత్యు లన్, మును లద్వీరు ఖజింపరే క్రతువు లామోదంబుతో నమ్మహా, త్ముని జేయింపరె యూర్ధ్వలోక మది కాదో యేలఁదో నాకమున్. శాంతి. 1—282

2. పైనుండు లోకము.

తే. శరణు సొచ్చిన రక్షింపఁ జాలి యుండి, కడపి పుచ్చిన నూర్ధ్వ లోకములు దప్పు, ఉద్యో. 1-161

ఊర్ధ్వశ్వాసము సం. వి. అ. పుం.

ఎగరొప్పు, పైశ్వాస, శ్లేష్మ రోగము.

క. కుత్తు కకు నడ్డపడు నూ,రొప్పి త్తిలి పోనీక యాఁగు నూర్ధ్వశ్వాసం, బెత్తఁగఁ జేయును జీవుం, డత్తనువున నుండనేర కంతట వెడలున్. అశ్వ. 1-178

ఊర్ధ్వాలకములు సం. వి. అ. పుం. న. బహు.

తల వెంట్రుకలు

సీ. పాంసుజాలముఁలు పై, బ్రాఁకినఁ గరము రూక్షములగు నూర్ధ్వాల కముల దాని. అర. 2-102

ఊర్పు దే. వి.

ఊపిరి.

ఉ. ... మీ, ముక్కున నూర్పు గల్గ నొక మూర్ఖుని చేఁబడితిన్ సభాస్థలిన్. విరా. 2-296; భీష్మ. 2-118, శల్య. 1-357

2. నిశ్శ్వాసము.

వ. అవి భంగించి యూర్పులు సందడింప మొగంబు బిగువారం గ్రోధ శోకంబులు మనంబునఁ బెనంగొనం గన్ని రొలుక నూరకున్న.

నెల్లవారు నతనికి మాఱు పలుకను దేఱి చూడను వెఱచి యుండిరి. ద్రోణ. 2-289

ఊర్పుగాడ్పు దే. వి.

నిశ్శ్వాస వాయువు, నిట్టూర్పు గాలి.

తే. ... తఱుచు, టూర్పు గాడ్పుల పరిమళ ముల్లసిల్ల.

విరా. 2-288

ఊర్పువోవు దే. అ. క్రి. (ఊర్పు + పోవు)

ఊపిరి యాడు.

వ. అంబుదు జగంబులు సృజియింప జంతు సంతానంబు పెరిగి సమ్మర్దం బధికంబై యూర్పువో వని యట్లైన. శాంతి. 5-209

ఊర్మి సం. వి. ఇ. పుం. స్త్రీ.

1. అల

క. పీరాస్థి శర్కరా ఘన,భేరీమండూక కవచ పృథు లోర్మి రథ, స్ఫారావర్త గజ మకర, ఘోర మహిమ రక్త నదులకుం దగియె నృపా. ద్రోణ. 1-295

2. బుభుక్షాది షడూర్ములు- 1) బుభుక్ష, 2) తృష్ణ, 3) శోకము, 4) మోహము, 5) జర. 6) మరణము.

క. దుర్మతు లామిషగత మగు, కర్మము వాటించి బంధ కలితులగు దు ర,ద్యోర్మి గడచి సువిచారులు, నిర్మమతను ముక్తి వడయ నేర్తురు వత్సా. శాంతి. 1-125

ఊర్మిమాలిని సం. వి. ఈ. స్త్రీ.

పుణ్య తీర్థమైన ఒక నది.

సీ. సప్త దినంబులు చంద్ర భాగను విత,స్తమ నూర్మిమాలినిఁ దగ వసించి, యాహార విరహితుండై యుండ మునిసమానుం డగు. అను. 2-27

ఊర్వశి సం. వి. ఈ. స్త్రీ.

ఉర్వశి, ఒకానొక అప్సరస, స్వర్గ వేశ్య.

ఈమె పురూరవుని భార్య, పురూరవుని వలన ఈమెకు 1) ఆయువు

2. ధీమంతుఁడు, 3. అమా వసువు, 4. దృఢాయువు, 5. అనాయువు, 6. శతాయువు అను నార్వురు కొడుకులు పుట్టిరి. ఆది 3-92

అర్జునుఁ డమరలోకమును దర్శింపఁబోయినపు డీమె యర్జునుని వరించి రమింప నిర్బంధము పెట్టెను. అర్జునుఁడు తల్లిగా భావించి నిరాకరించినందున నపుంసకుఁడుగా శపించెను. ఆ శాప మర్జునునకు అజ్ఞాత వాసమున నుపకరించెను. అర. 1-358 మొ 368 వ.

2. ఒకానొక పుణ్య జలాశయము. చూ. ఉర్వశి అను. 2-85

ఊర్వశీ తీర్థము. అర. 2-275

ఊర్వశీతీర్థము సం. వి. అ. న.

ఒకానొక పుణ్య జలాశయము — ఇందు స్నానము చేసిన వారు సర్వపూజార్హు లగుదురు. అర. 2-275

ఊఱట దే. వి.

విరామము.

సీ. కోలుమసంగెడు కోర్కులు వెనువెంటఁ దాఱుచు నునికియు నూఱటయును. విరా. 2-315

2. విశ్రాంతి.

చ. వలవదు రోయఁ బాండవుల వారొక యూఱటలేని శ్రిమ్మఁటన్, బలమఱి వన్యసత్త్వముల పాల్పడి చచ్చినచోటఁ బూరియు, న్నొలవదె. విరా. 3-95; విరా. 2-195

3. స్వాస్థ్యము, మనశ్శాంతి.

ఆ. ఇంత దలరనేల యెమ్మెయినైనను, గొమ్మ నలవరించి కూడ్చుటరుదె, యమ్మలంబు దక్క యూఱటతోడ నీ, వేఁగు మసలవలవ దింక నిచట. విరా. 2-80

4. ప్రీతి, ఇష్టము.

చ ...నీ, మనమున కెట్టు లూఱట సమస్తము నట్టుల చేసెదం దగన్, విరా. 3-67

5. ఓదార్పు, ఉపశాంతి.

ఉ. ...అంతలు సేసి పోనడచి యక్కడ సంఱయుచేత చెప్పి వు, త్రెం

తురె యిట్టి యూఱట మదిం బ్రియమంది యుధిష్ఠిరుండు.
ఉద్యో. 3-101

చ. ...మా దెస గప్ప యెలుంగుఁ ఖామవై,యునికి యెఱుంగ వచ్చె
నటు లూఱటగా వరమిచ్చినాఁడవో. ద్రోణ. 3-107

విణ.

విశ్రాంతి నిచ్చునది. సహాయము.

తె. మాటిమాటికిఁ బరికించి మందడీల కెల్ల మూఱట యగుచు వర్తిల్ల
నేర్తు. విరా, 1-95

ఊఱటపట్టు దే. వి.

విశ్రాంతినిచ్చు తావు.

ఉ. నీవలమూఁపు లావు మును నేల వహించిన నాగకూర్మ గోత్రా
వనిభృద్దిశాకరుల కారయ నూఱటపట్టుగాదె. విరా. 2-193

ఊఱడంబలుకు దే. అ. క్రి.

మనశ్శాంతి గలుగు నటుల మాటాడు. చిత్తస్వాస్థ్యము గలుగ మాటాడు.

వ. కృతవర్మ పాలికిం బోయి యాతం డొక్క యక్షౌహిణితోడఁ
దన్నుం గలయ వచ్చువాఁడయి యూఱడం బలికినఁ బ్రియంబంది,
ఉద్యో. 1-84

ఊఱడించు దే. స. క్రి.

ఊఱడఁ జేయు.

1. ఓదార్చు.

ఉ. ...అతి వత్సలభావముఁ బొంది యాదరార్ద్రింబగు చూడ్కితోఁ
బ్రియహిత స్థిర భాషల నాదరింపవే. విరా. 1-188

వ. అతని యంతరంగంబునకుం దెలివును నంగంబునకు డప్పితేకుని
కియు వొసంగి విష్ణు ప్రసాదంబునఁ బ్రత్యాపన్నుండ వగు దని
యూఱడించి యరిగిరి. శాంతి. 6-374

ఆ. ...మత్స్య నందనయు, నూఱడింపఁ బడియె నొకనాఁడు నీ చేత
అశ్వ 3-170

సీ. సమయ కాలము సన్నఁ బని సుయోధనుఁ బంపి, భోగంబులను

బహు త్యాగములను, యాగంబులను సద్విహారముల్ సలుపుద
మని యూఱడింపవే. శాంతి. 1-89

2. చిత్త స్వాస్థ్యము గల్గించు.

క. అనినఁ గిరీటికి హరియిట్లను నీ దగు కోర్కి దీర్చుటకె నాకు
వ్రతం, బనఘా తగ సారథ్యం, బొనరించెద నీకు నసమ యుద్ధ
క్రీడన్. క. అని యూఱడించి నరుఁదోడ్కొని ధర్మ తనూజు నొద్ద
కుం బ్రియ మెసఁగం, జను దెంచె. ఉద్యో. 1-89, 90

వ. ...(భీష్ముఁడు) ఏసీ రాత్రి యేకాంతంబున దర్భశయనంబున
నుండి భూసురవర్గంబులం దలంచి భక్తిం బ్రణామంబులు చేసి
పరశురాముని జయింపరాదయ్యెడు దినంబులు పెక్కులు సనియె
నతని నాజి జయించుట గలుగునేని మీరు నాకుం దోఁచి యూఱ
డింపవలయునని ప్రార్థించి నిద్రించుచుండ. ఉద్యో. 4-388

ఊఱడిలు; ఊఱడిల్లు దే. అ. క్రి.

1. ఉపశాంతి నొందు.

వ మదీయ తేజో విశేషంబున పురుహూతున కుత్సాహంబు సంభవింపం
గల యది యప్పుడనాయాసంబునఁ బగతు వధియింప నగునని
గదాధరుం డూఱడిలం బలికిన బలసూదన ప్రముఖ నిఖిల సుర
లోకంబును సంతసిల్లె. ఉద్యో. 1-133

వ. వానిదెసం జింత యావంత వలన దమ్మాటలు విడువుమని యూఱ
డిల్లం బలికి దుర్దశల నలందురు నవ్వేలంది కుందు వాపం దలంచి
యిట్లనియె. విరా. 2-283

(అకాడమి ప్రతి ఊఱడిల్లు-సం. ము. ఆనంద—ఊఱడిల్లు)

క. అని యూఱడిలఁగఁ బలికిన, విని యంకిలి దేఱు చిత్తవృత్తి గలుగు
నంగన. ఉద్యో. 2-125

ఆ. అనిన సంతసిల్లి యద్దేవి సైరంధ్రి నూఱడిల్లఁ బలికి యునిచి
కొనియె. విరా. 1-330

3. స్వస్థమగు, స్వస్థచిత్తమగు.

ఆ. పగయ కలిగెనేనిఁ బాముున్న యింటిలో, నున్నయట్ల కాక యూఱ

డిల్లియుండు నెట్లు చిత్త మొకమాటు గావున, వలవ దధిక దీర్ఘ
వైర వృత్తి. ఉద్యో. 3-20

క. అని యూఱడిల్లఁ బలికిన, విని యతఁడు గలంకు దేఱి విభుఁడుం
దానుం, జని సంగ్రామోత్సాహం బునఁ బొదవిరి తూర్య ఘోష
ములు దివి ముట్టన్. ద్రోణ. 3-22

ఆ. ఏను నిలిచినట్లుగా నూఱడిల్లు నీవున్న నన్న రేశ్వరోత్తముండు.
ద్రోణ. 3-23

3. రాణించు, శోభిల్లు.

ఆ క్షుద్ర జంతువులకు గురులకు నెమ్మెయిఁ, దలఁప నొక్కరూప
తల్లి వలయు, నూఱడిల్లఁగలదె యొండు చోటుల సువస్తువు నివాస
మైన చోటఁగాక. శాంతి. 5-276

ఊఱడు దే. అ. క్రి. ఊరడిల్లు

1. విరమించు, ఊరకుండు.

క. కాఱడవిఁ బఱచు మృగముల, నూఱడకం దిగిచి ఆది. 4-19

వ. కృతవర్మ యతనిం దాఁకి

క. ఆఱమ్ము లతని మేనం, దూఱంగా నేసి నాల్గు తురగాంగములన్
గీఱించి నఁ గని ద్రోణుం, డూఱడి ధర్మజుని దెసకు నున్ముఖు
డయ్యెన్. ద్రోణ. 4-12,13

2. ఉపశాంతి నొందు.

క. అనినఁ గడు లెస్సయని నెమ్మనమున నూఱడి విభుం డమానుష
తేజో, ధనుఁడగు సహదేవుఁ గనుం,గొని యిట్లను. విరా. 1-97

క. అతివ తగునమ్మ నీగృహా, మతి నిర్మల చరిత భరిత ముని యీ
యెడ మత్పతులయసన్నిధినైనను, మతి నూఱడి యున్నచోట
మన్నన దప్పున్. విరా. 2-84

3. స్వస్థమగు, స్వస్థచిత్తమగు.

క. ఉత్సాహంబున శత్రుకు, లోత్సాదన విధి యొనర్చి యున్నత
సామ్రాజ్యోత్సవము నొందు పుత్రుల, నుత్సుకతం జూతుగాక
యూఱడు మింకన్. ఉద్యో. 3-206

క. పొంతకు వచ్చిన వానిన్, కాంతునిఁగాఁ గొనుచు నొరునిఁ గాంతుం
పతి యే నెంతయు నూఱడి మనమునఁ, జింత యొకఁడు లేకయున్నఁ
జెందు సుఖంబుల్ శాంతి. 4-18

క. అన్న సహదేవ నీవును, నన్నలతో నరిగెదయ్య యట యడవులకీ,
వున్నను సుతులందఱు నిం,దున్నట్టుల నాకుఁ జిత్త మూఱడి
యుండున్ సభా. 2-289

ఊఱార్చు దే. స. క్రి. (ఊరార్చు)

ఓదార్చు.

వ. అయ్యాక్రందనధ్వని విని సంభ్రమించి సోమకుం డంతఃపురంబు
నకుం జని కొడుకు నూఱార్చి. ఆర. 3-210

ఊష్మ; ఊష్మము సం. వి. అ. న్. పుం.

1. వేడిమి.

శా. ...శస్త్రాస్త్రజా, లోష్మస్ఫార చతుర్విధోజ్జ్వల బలాత్యుగ్రంబు
విరా. 4-52

క. గండున రాధా తనయుఁడు, రెండు దినంబులు పెనంగి గ్రీష్మ
సమయ సూర్యుండుంబోలె వెలింగెడు, గాండివధరు శరకరోష్మఁ
గ్రాఁగె నరేంద్రా. అశ్వ. 3-124

2. ఉమ్మ, ఉక్క.

సీ. ...అతని నా,హాయమును గనుగొను నప్పు, డగ్గలంపు సందడి
నూష్మ జనింప నాజనంబులు. అశ్వ. 4-3

ఊష్మలత సం. వి. ఆ. స్త్రీ.

తేజస్సు, పరాక్రమము.

క. పావన శాంతత్వము నిజ,భావంబున నూష్మలతయుఁ బ్రకటంబు
లుగా, నా విధుఁడు మనుజ వేషుం,డై వచ్చెనొ శిఖశరీరి యయ్యెన్
నొ యనఁగన్. విరా. 1-274

తే. ఆఁడుఁ జందఁబుఁ బురుష సమాకృతియును, గలిగియున్నది
యొప్పు నూష్మలత సొంపు, వికృత వేషాకృతంబులై వెలయ

కితఁడు, నివులు కవిసిన మెఱయని నిప్పువోలె విరా. 4-75

ఊష్మలత్వము సం. వి. అ. న.

పరాక్రమము.

క. అనిన విని యింద్రాంశ సంజనితత్వ కలిత తేజోధనుఁడగు నర్జునం జయుఁడు దన యూష్మలత్వంబున నవ్వాక్యంబులు దుస్సహంబులై నం బదరి దరస్మితంబున దద్వికారంబుఁ గప్పి యప్పుడమిఱేని కిట్లనియె శాంతి. 1-47

శ్లో. దర్శయ న్నైంద్రి రాత్మాన ముగ్ర ముగ్రపరాక్రమః.
సం. భా. శాంతి. 8-3

ఊష్మలము సం. విణ. (అ. ఆ. అ.)

వేండ్రమైనది తీక్ష్ణమైనది.

వ. ఉదాత్త బ్రాహ్మణ నిధియైన భార్గవాన్వయంబునం జిత్రతర క్షాత్ర చరిత్రుండగు పరశురాముండు జనియించుటయు, నుత్తమ క్షత్రియత్వ మహోష్మలంబైన కుశిక వంశబునం బరమ బ్రాహ్మణ్య విశ్రుతుడైన విశ్వామిత్రుం డుదయించుటయును నది యెట్లొకో. అను. 2-291

ఊష్మలుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

వేఁడిమి గలవాఁడు.

క. భీష్ముని గర్వం బడిపి మహోష్మలుఁడై కౌరవేంద్రు యోధుల కెల్లన్, గ్రీష్మాదిత్యుని క్రియ నర్చిష్మత్త్వము నూపి యడరె నేలు దెరఁన్. భీష్మ. 2-278

ఊష్మాయితము సం. విణ. (అ. ఆ. అ.)

ఉష్ణకరమైనది వేఁడిమి కలిగించునది.

క. వాయువు చేష్టారూపము, వ్యోముమునెడ నభంబు ద్రవము మునికర జలమూ,ష్మాయితమనలము గ శృన్యాయితము ధరిత్రి యిటులైదు దెలుగుల్. శాంతి. 4-86

ఊహ సం. వి. ఆ. (స్త్రీ). (ఊహము)

అపూర్వార్థము నుత్ప్రేక్షించుట. ఊహించుట, ఏదేని విమర్శించి నిర్ణయించుట.

వ. నీవును శుశ్రూషా శ్రవణ గ్రహణ ధారణోహాపోహార్థ విజ్ఞాన తత్త్వజ్ఞాన సమన్వితుండవు. అర. 1-38

ఊహము సం. వి. అ. పుం.

వితర్కము, అపూర్వార్థము నుత్ప్రేక్షించుట, ఊహించుట.

క. ...సకలవేదో, హాపోహాతీత సార హరిహరనాథా మహా. 1

ఊహించు సం. స. క్రి.

1. వితర్కరించు, ఆలోచించు.

క. పారాశర్యుని కృతియయి, భారతమను పేరఁ బరఁగు పంచమ వేదం, బారాధ్యము జనులకుఁ దద్గౌరవ మూహించి నీ వఖండిత భక్తిన్.

తే తెనుఁగు బాస వినిర్మింపఁ దివురుట. విరా. 1-17, 18

క. మన శస్త్రాస్త్రంబులు దక్కిన యవి యొక్కభంగి వీటికిని గాండి వముం,గొని పోయితిమేని సుయోధనునకు నగపాటు నిశ్చితం బూహింపన్. విరా. 1-158

2. తెలిసికొను.

వ. ఇట్లు దాన తమకంబున వడిగొనుచు నప్పుడయ్యంగన యింగితం బూహింప వెరవు మాలి మఱియును. విరా. 2-46

3. తలఁచు.

వ. అయిన నా నేర్పుకొలందిఁ దగిన తెఱంగున వారించి చూచెదం గాక యని యూహించి యిట్లనియె. విరా. 2-63

4. అనుమానించు.

క. భరమున నీ పోరెడు నెడఁ, బరమ విషాదంబు నీకు బలిమి మెఱసి యుద్ధుర వృత్తి జయముఁగొనినం, బరితోషము బొందు నన్ను భావించి మదిన్.

వ. ఊహించి సుదేష్ణయుఁ దత్పరిజనంబులుం దమలోన

క. వలలుని దెస మాలిని చూడ్కులు తెఱఁ గెడపొందుఁ దెలిసెదుం గంటిరె వీరలు వచ్చిన సమయంబును, దలఁపఁగ నొక్కటియ

యిప్విధం బెట్టోకొ్కం. విరా. 2-198, 199, 200

"శ్లో. క్రుద్ధ్యంతీ మాం చ సంప్రేక్ష్య సమశంకత మాం త్వయి"

సం.భా. విరా. 19-12.

5. ప్రశంసించు.

వ. అవ్విధంబునఁ గవ్వడి యాదుర్నివార సాధనంబు వారించుట నాలో కించి యమ్మునీశ్వరు లమ్మాహాత్మ్యం బూహించిరి. సౌ ప్తి. 2-78

6. మనస్సునఁ జాదుకొల్పు, దృఢబుద్ధి సేసికొను.

తే. మాతృపితృ దారపుత్రక భ్రాతృ శతసహస్రకంబులు సంసృతి ననుభవింపఁ, బడియె నిందులో నెవ్వరి కడలునాఁడు, నరుఁ డనిత్యత యూహించు టరయ నఃఅవు. శాంతి. 1-218.

7. పాటించు.

క. సంపద లేమికి మది శోకింపపు శత్రువుల చేఁకిని లోనగు టూహింపవు నిను నూరకునికి, పెంపని పాటించె దిట్టి బేలవుగద వే.

శాంతి. 4-370

ఋ

ఋక్కు సం. వి. చ్. స్త్రీ.

ఋగ్వేదము.

వ. ఋగ్యజుః పఠన రవంబులును సామగాన నాదంబులును.

స్త్రీ. 2-172

ఋశ సం. వి. త. స్త్రీ.

అజమీఢుని ముగ్గురు భార్యలలో నొకతె. ఆది. 4-101

ఋక్షము సం. వి. అ. పుం.

ఎలుఁగు గొడ్డు.

వ. పౌర వాన్వయ ప్రభవుండగు విదూరథ సుతుండు ఋక్షవత్పర్వ తంబున ఋక్షంబులు చేత రక్షితుండగుటయు. శాంతి. 2-92

ఋక్షవంతము సం. వి. అ. పుం.

కుల పర్వతము.

ఆ. మలయ మనఁగ శక్తిమంతంబు నా వింధ్య, మనుఁగ బారియాత్ర మన మహేంద్ర, మనఁగ ఋక్షవంతమన సహ్యమన నిందు, గుల నగంబు వేడు వొలుచు నధిప, భీష్మ. 1-84

ఋక్షవత్పర్వతము సం. వి. అ. పుం.

ఋక్షవంతము అను కులపర్వతము. చూ. ఋక్షవంతము,

ఋక్షుఁడు సం. వి. అ. పుం.

ఋచీకునకు ఆంగిరాయైన సుదేవయను దానివలనఁ బుట్టినవాఁడు. ఆది 4-2

ఋగ్వేదము సం. వి. అ. పుం.

నాల్గు వేదములలో మొట్టమొదటి వేదము.

సీ. వినుము ఋగ్వేదాది వేదముల్ వాలుగు. శాంతి. 3-119

ఋచీకుఁడు సం. వి. అ. పుం.

ఒక మహర్షి - ఈయన భార్య గాధిరాజు అని పేర్వడసిన కౌశికుని కుమార్తెయగు సత్యవతి. కుమార్తుఁడు పరశురాముని తండ్రియగు జమదగ్ని

ఈయన చరిత్ర ఆదిపర్వమునందును, శాంతి పర్వమునందును అను శాసనిక పర్వమునందును గలదు. ప్రధాన కథాంశములన్నియు సరిపోవుట చేత ఈ మూఁడు తావులఁ జెప్పఁబడిన వాఁడొక్కఁడే యనుటకు సందియము లేదు. ఆది. 3-70; శాంతి. 2-68 మొ. 71- వఱకు; అను. 1-104 మొ. 118 వఱకు.

సీ. విగతాఘుఁడైన యాభృగునకుఁ బుత్రుఁడై, చ్యవనుండు పుట్టె భార్గవ వరుండు, జనవంద్యుఁ డతనికి మను కన్యకకుఁ బుట్టె, నూర్వుల సౌర్వుండు భూరికీర్తి, యతనికి నూర్వురు సుతులు

ఋచీకాదు, లుదయించి రఖిల భూవిదిత తేజులందు ఋచీకున
కొందంగ జమదగ్నియను ముని పుట్టెనాతనికిఁ బుట్టి-అ- రలఘు-
మతులు సుతులు నలువురు వారిలోఁ, బరశురాముఁ డాది పురుష
మూర్తి. ఆది. 3-70

దీనినిబట్టి చ్యవనుని కొడుకు ఔర్వుఁడు. ఔర్వుని కొడుకు ఋచీ
కుఁడు, కాన ఋచీకుఁడు చ్యవనుని పౌత్రుఁడు.

ఆ. చ్యవన నందనుండు సత్యవతీ గర్భ,భంగి సూచి యకట బ్రాహ్మ
ణుఁడు, గాఁడు తరుణి నీదు కడుపులోపలిబిడ్డ, క్రూరుఁడైన
రాచకొడుకు గాని. అను. 1-118

దీనినిబట్టి ఋచీకుఁడు ఆదిపర్వకథలోవలె చ్యవనుని మనుమఁడు గాక
కొడుకు అని తెలియుచున్నది. ఒకదాని కొకటి అసంగతముగ నున్నది.
సంస్కృత భారతమునందుఁ గూడ ఈయసంగత మిట్లే కలదు.

శ్లో. అన్యముత్పాదయామాస పుత్రం భృగు రనిందితమ్॥
చ్యవనం దీప్తతపసం ధర్మాత్మానం యశస్వినమ్॥
య స్సరోషాచ్చ్యుతో గర్భాన్మాతు ర్మోక్షాయ భారత।
ఆరుషీతు మనోః కన్యా తస్య పత్నీ మనీషిణః॥
ఔర్వ స్తస్యాం సమభవ దూరుం భిత్వా మహాయశాః,
మహాతేజా మహావీర్యో బాల ఏవ గుణై ర్యుతః॥
ఋషిక స్తస్య పుత్రస్తు జమదగ్ని స్తతోఽ భవత్।
జమదగ్నేస్తు చత్వార ఆసన్ పుత్రా మహాత్మనః॥
రామ స్తేషాం జఘన్యోఽభూ రజఘన్యై ర్గుణై ర్యుతః॥
సం. భా. ఆది. 66-46,47,48,49,50

ఇందు 'ఋషికుఁడు' అని చెప్పి యున్నను అతఁడు ఋచీకుఁడు తప్ప
మఱొకఁడు గాఁడు, కొన్ని సంస్కృత ప్రతులలో ఋచీకుఁడనియుఁ గలదు.

శ్లో. కుశిక స్యాత్మజః శ్రీమాన్ గాధి ర్నామ జనేశ్వరః
అపుత్రః । సవేనార్థీ వనవాసముదావసత్॥
కన్యా జ సుతా తస్య వనే వివసతస్సతః।
నామ్నా త్యవతీ నామ రూపేణాప్రతిమా భువి॥
తాం వవ్రే భార్గవః శ్రీమాంశ్చ్యవన స్యాత్మసంభవః।
ఋచీక ఇతి విఖ్యాతో విపులే తపసిస్థితః॥
సం. భా. అను 4-6, 7, 8 శ్లో

శ్లో. దృష్ట్వా గర్భ మనుప్రాప్తాం భార్యాం స చ మహాతపాః
ఉవాచ తాం సత్యవతీ దుర్మనా భృగుసత్తమః॥ అను. 4-36 శ్లో.

మూలము నందున్న వ్యత్యాసమే ఆంధ్రీకరణమునందును గనఁబడు చున్నది. ఎవరిపాటికి వా రున్నదున్నట్టు లాంధ్రీకరించిరి.

ఋజువు సం. విణ. (ఉ. ఉ. జ్వీ. ఉ.)

సరియైనది, తగినది, యుక్తమైనది, కపటము లేనిది.

క. ఇమ మీ తంత్రంబు లకెల్లను నరయఁ బరాయణం బలఘుతర సంవి,
త్తముఁడగు నారాయణుఁడ యతనిఁ బొందఁగ ఋజువులగు
పథము లివి యధిపా. శాంతి. 6-516

ఋణము సం. వి. అ. న.

1. అప్పు-ఇది ధనరూపముననే గాక ఉపకారమునను నుండవచ్చును

ఉ. ఏ విధి నీఁగువాఁడ ఋణ మెయ్యది యే,వియు వేఁడు డిచ్చెదన్.
విరా. 3-232

(భీష్ముఁడు దుర్యోధనునితో)

క మును పదివేవురఁ జంపుదు,నని యిచ్చిన బాస వచ్చె నవనీశ్వర నీ,
మనిచిన ఋణంబు దీర్చితి విను లావిటమీఁదఁ దలఁగు విధమై
తోఁచెన్. భీష్మ. 3-319; శాంతి. 4-245

2. దేవఋణము, పితౄణము, ఋషిఋణము అని మూఁడు విధములు.
శాంతి 5-80.

ఋణములు అయిదు.

1. దేవఋణము = ఇది యజ్ఞములు చేయుటచేఁ దీఱును 2. ఋషిఋణము = ఇది వేదాధ్యయనమువలనఁ దీఱును. 3. పితౄణము = ఇది శ్రాద్ధములు పెట్టుటవలనఁ దీఱును 4. అతిథి ఋణము = ఇది అతిథ్యభ్యాగత పూజలవలనఁ దీఱును 5. నరఋణము = ఇది సద్వ్రతములు ఆచరించుటచేఁ దీఱును. శాంతి 5-484

శ్లో. దేవతాతిథి భృత్యేభ్యః పితృభ్య శ్చాత్మన స్తథా,
॥ ఋణవాన్ జాయతే మర్త్య స్తస్మాదనృణతాం వ్రజేత్.
శ్లో. స్వాధ్యాయేన మహర్షిభ్యో దేవేభ్యో యజ్ఞకర్మణా,
పితృభ్యః శ్రాద్ధదానేన నృణా మభ్యర్చనేన చ॥

శ్లో. వాచా శేషావహార్యేణ పాలనే నాత్మనోఽపి చ, యథావద్భృత్య వర్గస్య చికీర్షేత్కర్మ ఆదితః సం. భా. శాంతి. 293-9,10 11

వర ఋణమే ఆత్మఋణము. పూర్వజన్మ సంచిత కర్మఫలము సద్ర్వతాచరణముచే తక్కువ సేసికొనవచ్చును.

ఋతము సం. విశే. (అ. ఆ. అ.)

1. పూజింపఁబడినది, లీనరూపమైన బుద్ధిచే సంప్రాప్యమగు తత్త్వము,

సీ. వేసె తవ్యంబన విదితంబునా ఋతంబనఁగ సత్యంబన నతిశయిల్లు. శాంతి. 5-845

2. సత్యమైనది. (వ్యతి-అన్నృతము)

క. వారికి ధర్మువు దప్పని, వారికి ఋతవచనులైన వారికి. ఆర, 1-879

ఋతుకాలము సం. వి. అ. పుం.

స్త్రీ వెలుపలఁ జేరిన దినము మొదలు పదాఱవదినము వఱకుఁ గల కాలము ఇది గర్భధారణమునకు యోగ్యమగు కాలము.

["ఋతుస్తు ద్వాదశ రాత్రం భవతి దృష్టార్తవః అదృష్టార్తవాప్యస్తీత్యేకే భాషన్తే। (సుశ్రుతము శారీరస్థానము, తృతీయాధ్యాయము 5 సూ] దృష్టార్తవయగు స్త్రీకి ఋతుస్నానము చేసిన దినము మొదలు పండ్రెండు దినములు ఆర్తవము (ఋతు రక్తము, రజస్సు) కనఁబడు చుండును. కావుననే యా పండ్రెండు దినములు ఋతుకాల మనియెదరు.

'ఋతు ష్షోడశ రాత్రయః -' అని గ్రంథాంతరమునఁ గలదు. మొదటి మూఁడు దినములును చివరి పదునాఱవ దినమును రజస్సు కనఁబడు చున్నను గర్భ ధారణమున కనర్హము లైన దినము లగుటచే ఋతు కాలము పండ్రెండు దినములని సుశ్రుతుఁడు నిర్వచించెను. ఆ కాలమున రజస్సు ఒకప్పుడు కనఁబడక పోవచ్చును. కనఁబడ కున్నను అది ఋతు కాలమే యగును.

శ్లో. ద్వాదశాద్వత్సరా దూర్ధ్వ మాపంచాశత్సమా స్త్రియః
మాసి మాసి భగద్వారా ప్రవృత్త్యై వార్తవం స్రవేత్ ॥
ఆర్తవస్రావదివసా దృతుష్షోడశరాత్రయః।
గర్భగ్రహణ యోగ్యస్తు స ఏవ సమయస్స్మృతః ॥

సర్వాసామేవ చతుర్వర్ణ స్త్రీణాం సర్వవాది సమ్మతః పూర్వోక్త
స్సమయః

(భావ ప్రకాశ - పూర్వ ఖండము — ద్వి.ప్ర 1, 2 శ్లో)

పండ్రెండు సంవత్సరముల వయస్సు దాటిన తర్వాత ఏబది సంవత్సరముల వఱకు స్త్రీకి ప్రతిమాసమునందు భగద్వారము నుండి స్వాభావముగనే ఆర్తవము స్రవించు చుండును (పదాఱేండ్ల లోపు గలుగుట అస్వాభావికము) ఆర్తవ స్రావ దినము మొదలు పదునారు రాత్రుల వఱకు ఋతు కాలము. ఈ కాలమే స్త్రీ గర్భమును ధరించుటకు యోగ్యమగు కాలము. ఈ పదునాఱు రాత్రులును నాల్గు వర్ణముల వారికి ఋతు కాలమని సర్వ సమ్మతమైనది.

గ్రంథాంతరే తు విశేషః, తద్యథా - స్నానదివసా దూర్ధ్వం ద్వాదశ రాత్రావధి బ్రాహ్మణ్యాః, దశరాత్రావధి క్షత్రియాయాః, అష్ట రాత్రావధి వైశ్యాయాః; షడ్రాత్రావధి శూద్రాయాః, గర్భధారణే శక్తిః (భావ ప్రకాశ).

అత ఊర్ధ్వం ఋతు ర్ద్వాదశాహం బ్రాహ్మణానామ్, ఏకాదశాహం క్షత్రియాణామ్, దశాహం వైశ్యానామ్, నవరాత్ర మితరాణామ్ - ఋతుర్బీజకాల మవేక్షత ఇత్యాహు ర్మహర్షయః - (కౌమారభృత్య తంత్రము - ప్రథమాధ్యాయము.)]

సీ. ఋతుకాలమున నాత్మసతియందు రతి సల్పు భవ్యశీలుఁడు సద్ధా
బ్రహ్మచారి. శాంతి. 4-368; అను. 1-110

ఋతుపర్ణుఁడు సం. వి. అ. పుం.

అయోధ్యాపుర రాజులలో నొకఁడు - ఇతని యొద్దనే నలుఁడు బాహుకుఁడను పేరుతో వంటలవాఁడుగ నుండెను. ఇతఁడు నలునకు అక్ష హృదయము నుపదేశించి యతని వలన అశ్వ హృదయమును బడసెను.

మధ్యాక్కర - ఇలఁ బ్రసిద్ధుఁడు ఋతుపర్ణుఁ డనెడు మహీశుఁ
డిక్ష్వాకు, కులమందు నీకు సేవ్యుండగు. అర. 2-123-220

ఋతుపుష్పరసము సం. వి. అ. పుం.

ఋతురక్తము, ఆర్తవము, రజస్సు.

వ. గర్భ యోని యందు ఋతు పుష్పరస సంయుక్తం బగుచు రేతంబు గాదు చేతం బ్రేరితంబయి కలసిన ఆది. 3-221

ఋతుమతి సం. వి. ఈ. స్త్రీ.

1. ఋతుకాలము నందలి స్త్రీ - ముట్టుతయైనది మొదలు పదాఱవ రాత్రి వఱకు కాలము గడపు స్త్రీ

సీ. అధిప రజస్వల నంటుట కల్మష, మా చరిత స్నానయైన సతిఁ జతుర్థ దినంబున దోషాసమయమునఁ జెందంగఁదగు నంద్రు గొంద ఱార్యులు - తే. ... ఋతు శక్తి యెడల కుండ, నెట్టి కార్యము గల్గిన ఋతుమతీ సమాగమము దప్ప నీకున్న నాయు వెక్క.
అను. 4-126

2. ముట్టుతయై స్నానము సేసి పదాఱవ రాత్రి లోపం కాలము గడుపు స్త్రీ.

వ. ఋతు మతియై యున్న తన దేవి సుదేష్ణ యను దాని సమర్పించిన (చూ. ఋతుకాలము) ఆది. 4-232

3. పుష్పవతి, రజస్వల.

సీ. ఋతుమతి గాక శుద్ధతయుఁ గల్గిన యింతి, కన్య. అను. 5-285

ఋతువు సం. వి. ఉ. పుం.

1. రెండు నెలల కాలము. (ఋతువులు ఆఱు. 1. వసంత ఋతువు, 2. గ్రీష్మ ఋతువు, 3. వర్ష ఋతువు, 4 శరదృతువు, 5. హేమంత ఋతువు, 6. శిశిర ఋతువు.)

వ. అయ్యార్వురు ఋతువులు. అను. 2-218

తే. దినము రాత్రియు ఋతువులు మనుజుచేయు, సుకృతమును దుష్కృతమును జూచుచుందు. అను. 2-214; కర్ణ. 1-281

2. ఆఱు అను సంఖ్య.

తే. ఋద్వయర్తు గుణంబులు. శాంతి. 5-46

8. స్త్రీ రజస్సు. అను. 4-126

తే. ... ఇట్టులు షోడశంబు దాఁక నెల్ల నాఁడును ఋతుశక్తి యెడల కుండ. అను. 4-126

ఋతుస్నాత సం. వి. ఆ. స్త్రీ.

ఋతుస్నానము చేసిన స్త్రీ, రజస్వలయై నాలవ దినమున స్నానము చేసిన స్త్రీ.

మ. మదిఁ గారుణ్యము నేసి విప్రవరుఁ డీ మంత్రంబు నాకిచ్చెనే, నిది యే చందమొ చూతునంచు నొకనాఁ డిచ్చన్ ఋతుస్నాతయై, సుదతీ రత్నము. అర. 7-324

ఋత్విక్కరణము సం. వి. అ. న.

ఋత్విక్కు చేయు కార్యము.

వ. అమ్మరీచ్యాది సప్తసంఖ్యులును మఱియునుం దత్సములగు మహానుభావులును ఋత్విక్కరణంబు లాచరించిరి. శాంతి. 6-661

ఋత్విక్కు సం. వి. జ్. పుం.

ఋత్విజుఁడు, చూ. ఋత్విజుఁడు.

సీ. ... దేవతలకుఁ దృప్తి, యగు నట్లుగా ఋత్వి గర్చన మొప్పఁగాఁ గావించునది. అను. 5-198; అశ్వ 4-187

ఋత్విగాధ్యుఁడు సం. వి. అ. పుం.

ఋత్విక్కులలో ప్రధాన నిర్వాహకుఁడు.

క. విను ఋత్విగాధ్యుఁ డగు న, మ్మునిపతి యట్లు కురువంశముఖ్యా. డొసఁగ మేదిని సంప్రమోదమునఁ గై,కొని యిట్లను వానరేంద్ర కుంజరుతోడన్. అశ్వ. 4-186

ఋత్విజుఁడు సం. వి. జ్. పుం.

యాజకుఁడు.

(యజ్ఞకర్తచేత దక్షిణ పుచ్చుకొని) యజ్ఞము చేయించు బ్రాహ్మణుడు (హోత, ఉద్గాత, అధ్వర్యువు, బ్రహ్మ-అను వీరు నలువురు వీరిలో ఒక్కొక్కనికి మగ్గురు చొప్పున బ్రాహ్మణాచ్ఛంసి, ప్రస్తోత, మైత్రా

వరుణుఁడు, ప్రతిస్థాత, పోత, ప్రతిహర్త, అచ్ఛావాకుఁడు, నేష్ట, ఆగ్నీధ్రుఁడు. సుబ్రహ్మణ్యుఁడు, గ్రావస్తుతుఁడు, ఉన్నేత-అని పండ్రెండు గురు సహాయ ఋత్విజులు)

క. జనజులు ఋత్విజులుగ నీ,పని యిటు సేయుమని నీ పుష్పదష్ట వుగా, విను కురుకుమార పశుపి.సనమున రణయజ్ఞ మతఁడు సమ్మతిఁ జేయున్. ఉద్యో. 4-45

సీ. ...అగ,స్త్యుండు పండ్రెండేండ్లు స,వతాళి, రతిఁజేయు మహితాధ్వరమునకు దివ్యానుభావంబుగల యట్టి పరమమునులు, వేడ్క ఋత్విజులయి వెలయ. అశ్వ. 4-261; శాంతి. 3-116; సభా. 2-4

ఋద్ధి సం. వి. ఇ. స్త్రీ.

వృద్ధి, పెంపు

క. మహర్ద్ధి భక్త సమాజా. శాంతి. 4-456

ఋభువు సం. వి. ఉ. పుం.

వేల్పు, దేవత

క. ఋభువిభు విలోచనాంబుజ, శుభ దరవిశ్వా హారిత్వ సుభగ హారత్వా శాంతి. 6-628

ఋశ్యము సం. వి. అ. పుం.

మనుఁబోతు, ఒక జాతి మృగము దీని పాదములు తెల్లగనుండును.

ఆ. వాయు తనయు ఋశ్యవర్ణాశ్వముల మ,ద్ర,పతి ధరిత్రిఁ గూల్చె. శల్య. 1-161

ఋశ్యమూకము సం. వి. అ. పుం.

పంపా సరస్సునకు దగ్గఱనున్న యొక పర్వతము. సుగ్రీవుఁడు నివసించిన కొండ. ఇచ్చట శ్రీరామ సుగ్రీవమైత్రి జరిగెను.

వ. పంపాభిధానంబయిన సరోవరంబు గలదు. దాని యావల ఋశ్య మూకంబను శైలంబునందు వాలి సహోదరుండు సుగ్రీవుండను వానరుండు సచివచతుష్టయ సహితుండై యుండు. అర. 6-368

(సంస్కృత భారతమునందు 'ఋష్యమూకము' అని గలదు.

శ్లో. ఏషా పంపా శివజలా హంస కారండ వైర్యుతా, ఋష్యమూకస్య
శైలస్య సన్నికర్షే తటాకినీ. సం. భా. అర. 2-78. 44 శ్లో.

శ్లో. తా వృష్యమూక మభ్యేత్య బహుమూల ఫలద్రుమమ్
సం. భా. అర. 279-9

ఋశ్యశృంగుఁడు సం. వి. అ. పుం.

ఒక ముని ఋశ్య మృగము కొమ్మగలవాఁడు.

విభాండకునికి ఋశ్యమృగి (మను బెంటి) యందుఁ బుట్టినవాఁడు. ఇత నికి నెత్తియందొక కొమ్ముగలదు. ఇతని భార్య అంగరాజైన రోమపా దుని కూఁతురు. శాంతయను పేరుగలది. చూ-చరిత్ర.

అర. 8-87; మొ. 118 వఱకు

శాంత దశరథుని కూఁతురు, తల్లిపేరు తెలియదు. దశరథుఁడు తన కూఁతురగు శాంతను తనకు మిత్రుఁడును అంగరాజు నగు రోమపాదు నకుఁ బుత్రిగా నిచ్చెను. శ్రీమద్రామాయణము బాలకాండ. 11 వ సర్గ.

సంస్కృత భారతమున ఋశ్యశృంగుఁడు అని కలదు-శ్రీమద్వాల్మీకి రామాయణమున ఋశ్యశృంగుఁడు అని కలదు.

ఋషభకూటము సం. వి. అ. పుం. న.

ఒక పుణ్యతీర్థ ప్రదేశము. ఋషభుఁడను మహర్షి నివాసస్థలము ఇచ్చట దేవ ఋషులు యజ్ఞముచేసిరి. యజ్ఞ భూములయందుఁ గుశాకారంబు లైన దూర్వాంకురములు యూపాకారంబులైన వృక్షంబులు గానం బడును. దీనికి హేమ కూటమనియుఁ బేరు గలదు. అర. 8_85

సరి. భా అర. 110. అధ్యా.

ఋషభము సం. వి. అ. పుం.

1. ఒకానొక పర్వతము౦ జరాసంధుని పట్టణమైన గిరివ్రజమును చుట్టుకొని యున్న యైదు పర్వతములలో నొకటి సభా. 174

చూ. ఋషిగిరి.

2. ఎద్దు.

వ. (కృష్ణ భీమ పార్థులు) చైత్యక గిరి శృంగంబున కరిగి యందున్న మూఁడు భేరులం జూచి తొల్లింటి మాగధులు మానుపాదంబను

ఋషభంబు వధియించి దాని చర్మంబున దీనిని నిర్మించిరి.

సభా. 1-175

ఋషభుఁడు సం. వి. అ. పుం.

ఒకముని ఋషభకూటము నందుండు వాఁడు.

ఆ. ...ఋష, భాఖ్యుఁడైన తపసి. శాంతి. 3-151

క. ఋషభుండు సుమిత్రుని చిత్తంబు మృగయాశాయత్తంబు గాకుండునట్లుగా బోధించె. శాంతి. 3-168 చూ. వివ, అర. 3-85

ఋషి సం. వి. ఇ. పుం.

ముని జ్ఞానముచే సంసార సాగరమును తరించినవాఁడు విరా. 3-150

సప్తర్షులు:- 1. మరీచి. 2. అత్రి, 3. అంగిరసుఁడు, 4. పులస్త్యుఁడు, 5. పులహుఁడు, 6. క్రతువు, 7. వసిష్ఠుఁడు. మఱియొక్కమన్వంతరమున

1. కశ్యపుఁడు, 2. అత్రి, 3. భరద్వాజుఁడు, 4. విశ్వామిత్రుఁడు, 5. గౌతముఁడు. 6. జమదగ్ని, 7. వసిష్ఠుఁడు.

వీరు దేవర్షులు, బ్రహర్షులు, రాజర్షులు అని మూఁడు తెగలు.

మఱియొక క్రమమున 1. మహర్షి, 2. పరమర్షి, 3. శ్రుతర్షి, 4. కాండర్షి - అని నాలుగు తెగలు.

ఋషికుఁడు సం. వి. అ. పుం.

అర్కుని అంశమునఁ బుట్టిన వాఁడు.

వ. అర్కుండు ఋషికుండై పుట్టె. ఆది. 3-80

శ్లో. అర్క ఇత్యభివిఖ్యాతో యస్తు శాపపుంగవః। ఋషికో నామ రాజర్షి ర్బభూవ నృపసత్తమః॥

సం. భా. ఆది. 67-33,34 శ్లో.

ఋషికుల్య సం. వి. ఆ. స్త్రీ.

ఒక తీర్థ ప్రదేశము - దీనిని సేవించిన దురితంబులు పోవును.

అర. 2-271

ఇది ఒక నది. అతి ప్రాచీన తీర్థ ప్రదేశము అని సం. భా.

ఋషిగిరి సం. వి. ఇ. పుం.

ఒక పర్వతము. జరాసంధుని పట్టణమైన గిరివ్రజమును చుట్టుకొని యున్న యైదు పర్వతములలో నొకటి.

క. గోరథమును ఋషభము వైహారము ఋషిగిరియు, చైత్య కాద్రియు ననఁగా, భూరి గిరు లేను దీనికి, శూర భటుల వోలెఁ గాచి చుట్టున నుండున్. సభా. 1-174

ఋషితర్పణము సం. వి. అ. న.

ఋషుల నుద్దేశించి చేయు జల తర్పణము.

వ. వాసవ సుతుండు ... ఒక్కనాఁడు ప్రభాతంబ విధిపూర్వకంబు నం గృతాభిషేకుండయి దేవర్షి పితృ తర్పణంబులు సేసి. ఆది. 8-127

ఋషితీర్థము సం. వి. అ. న.

ఋషుల కొసఁగు తీర్థము.

కుడిచేతి వ్రేళ్లను గుప్పిలిగా సగము వంచి అంగుష్ఠము తర్జని యను వ్రేళ్ల మధ్య నుండి చిటికెన వ్రేలి దిగువఁగాఁ బడునటుల విడుచు జలము.

తే. అంగుళాగ్రముల్ సిటికెనలందు మొదలు, లనఘ దేవర్షి తీర్థము లనఁగ బరఁగు, వరుస వలకేలి యుప్పలవాయి పైతృకంపుఁ దీర్థంబు తర్పణ కార్యమునకు. అను. 4-118

ఎ

ఎ[1] ప. అవ్య.

1. అవధారణార్థకము.

చ. ... పెన్నొడకా, విఱిగి ధరిత్రిఁ బడ్డ యొడ వేగమె వచ్చి శిరంబుఁ దన్నె. కల్య. 2-887; విరా. 3-134

శా. ... మే, లామై తోఁదనె పోవుఁగాక యని వీరాలాపముల్ పల్కి. విరా. 3-139

2. నిర్దేశమును (చూపుటను) బలపఱచును.

చ. ఇదె యొక పిన్నవాఁ డడరి యెక్కుడు మూఁకల క్రింద దోలెడున్. ద్రోణ. 2-11

ఆ. కర్ణు కేతనంబు గ్రాలెడు నల్లదె. విరా. 5-70

ఆ. వీఁడె వచ్చు చున్న వాఁడు పార్థుఁడు మన మేమి సేయు వారము విరా. 5-181

వ. అదె యంగ సైన్యంబల్లదె దాక్షిణాత్య సేన. ద్రోణ. 4-12

3. ఆధిక్యమును (ఎక్కువను) తెల్పును.

క. అమరనదీ తనయుఁడు సింహము గాక నరుండె. శల్య. 1-24

ఎ² అవ్య.

1. ప్రశ్నార్థకము. (ఇది సందర్భానుసారముగా ఆక్షేప పరిహాసాశ్చర్యాదులను గూడఁ దెలుపును.)

(ఆక్షేపము)

క. అతి గర్వపమున్నత మగు, నతని శిరము వాని వారలందఱు చాపోన్నతితో, జూడఁగ సమర, క్షితి డొల్లెనె విజయ నీదు శిత భల్లమునన్. కర్ణ. 3-37

క. జనసుత యాత్మమానిని నన్నును మఱి నీ భ్రాతృవరులనుం జూచితె నీ, వవపుడుఁ జూచితి నన్నిటి, ననఘా వృథమున నున్న యవ్విహగము తోన్. ఆది. 5-250

క. పారమతిఁ జేసి మానస, శారీర రుజావళులకు సతతంబుఁ బ్రతీకారములు సేయుచుందుదె, యారఁగ వృద్ధోపసేవ నౌషధసేవన్. సభా. 1-31

(పరిహాసము)

క. వీరెవ్వరయ్య ద్రుపద మహారాజువె యిట్లు కృపణులయి పట్టువడన్, వీరికి వలసెనె యహహా మహారాజ్య మదాంధకార మది హానేనో? ఆది 6-89

(ఆశ్చర్యము)

సీ. అనవుడు రాక్షసుం డట్టహాసంబుతో, నెట్లెట్టు నీయుండె యీతఁ
డేమి, పుణ్యమో వీని నెప్పుడు సంపఁగాంతునో, యని యున్నచోఁ
దాన యరుగుదెంచె. అర. 1-116

వ. అచ్చిత్రము సూచి యచ్చోటం గల యట్టి.

క. ఎల్ల జనులు నిర్వీరుం, డొల్లఁడుగా కుత్తమాంగ మూర్వి నిటుల వే,
డొల్లఁగ నేయఁడె వలసినఁ, దెల్లంబో యితని కరుణ చెలువిట్లున్నే.
అశ్వ. 4-120

(పరిహాసము – అవమానము)

క. వీరెవ్వరయ్య ద్రుపద మహారాజులె యిట్లు కృపణులయి పట్టు
వడన్, వీరికి వలసెనె యహహా మహారాజ్య మదాంధకార మది
వాసెనొకో. ఆది. 6-89

సీ. ... సాత్యకి కృతవర్మని, వదనంబు గనుఁగొని మగ మెలర్చు,
నొద్ద నిల్చున్న ప్రద్యుమ్ను చే సఱచుచు, నవమాన మేర్పడు
నట్టి భంగిఁ, బెలుచ నవ్వి యరాతి బృందంబు నిద్రావ, శత్వంబుఁ
బొందుటఁ జావు వోని – తే-దుష్టదశ నొంది యుండంగఁ దుచ్ఛుఁ
డెని, నడరి వధియింపఁగా జొరఁ డనిన రాజతనయుఁ డంత
పాపంబు సేయునె యితండు, పొడిచెనటె యిప్పరో యిట్టి పోటుఁ
బోటె. మౌస. 42

(కాకువర్థమును – ప్రశ్నించిన విషయము యొక్క వ్యతిరేక నిశ్చయ
మును – తెలుపును)

తే. ఒక్కరుని కివి యెల్లను నిక్క మట్టె, యెుందుఁగలుగునె యర్జును
నీడువాఁడు. విరా. 2-204

క. ... పాండవులకుఁ, జేసిన కీడెల్ల భంగిఁ దెలుపదె మిమ్మున్.
ద్రోణ. 5-31

తే. ... భూసురులకు, నొసఁగినట్టి భగీరథుం డున్నవాఁడె.
శాంతి. 1-284

క. ... నేఁ, బ్రాకట భూసుర కన్యకని కట్టిన మైల గట్ట నేర్తునె.

యనినన్. ఆది. 3-185

2. ప్రార్థనార్థకములగు మధ్యమ 'ము,' 'ఁడు' - లకు అనుప్రయుక్త మగుచు.

తే. అర్థములు బంధువులుఁ గల్గినపుడు తద్వి, యోగ మైనట్టి యెడను మర్త్యునకు నెద్ది, తలఁపుమై నున్న మద విషాదంబు లడర,కుండఁ జెప్పవె యది కృపాయుక్తి ననఘ (చెప్పుము + ఎ = చెప్పవె) శాంతి 1-211; శాంతి. 3-449

వ. ఎల్లవారికి ననుష్ఠింప నయ్యెడు నట్టి పుణ్య కర్మంబెయ్యది యుప దేశింపవే యనుటయు (ఉపదేశింపుము + ఎ = ఉపదేశింపవె.) అను. 4-160

వ. మానవులకుం గర్మభూమి కృతంబులైన సదసత్కర్మంబులం జూవె దేవతలును గీటంబులు నగుట వాటిల్లెడు. అను. 4-326

(చూడుము + ఎ = చూడవె)

ఎ[3] సర్వ.

సమాస పూర్వ పదముగా నున్న యత్కిమర్థక మగు 'ఏ' అను దానికి కొన్ని చోట్ల వచ్చెడి యాదేశము.

క. మన మొక యేవుగ మీయం,గనయుం దో నరుగు దేరఁగా నెయ్యెడఁ బో,యిన నెఱుఁగ కుందుదురె (ఏ + యెడ = ఎయ్యెడ.) విరా. 1-59

తే మీకెప్పని నడపవలయు—(ఏ + పని = ఎప్పని.) శాంతి. 2-208

చ. ... ఎప్పరుసున లెస్స చేసినను. ఉద్యో. 3-82

ఎంగిలి దే. విణ.

1. నోటికిఁ దలిగి అపవిత్ర మైనది. ఉచ్ఛిష్టము, తినఁగా మిగిలినది.

సీ. పీత వికారమై వీరయోధ, చారు శరీర సంచయ ముండఁగా దీనిఁ, గంక శివాగృధ్ర కాక కులము, లాదిగాఁ గలుగు క్రవ్యాద ముల్ పీఁకు పీఁకాడుఁట నెంగిలి యయ్యె. స్త్రీ. 2-14

సీ. ... ఎంగిలి వర్జించి యిలువడి, ఘుటశుద్ధి గలిగిన కాంతబందు- గి - నిల్తు. అను. 1-285

వ. ఆ కోమటి కొడుకుల యెంగిలి కూటం బెరిఁగిన యక్కాకంబు.
కర్ణ. 2-81

క. నను(గుచ్ఛితంపుఁ బనులకుఁ, బనుపక యెంగిలికి లోనుపఱుపక
తగు మన్ననతోడ నరయు వారల, కనురాగము నెఱపి నడతు
రస్మత్పతులున్. విరా. 1-329

2. అనుభవింపఁబడినది.

క. మును మేమాలంబించిన, వెనుకఁ గదా నీకు ననుభవింప వశంబో,
మనసా నీ వెంగిలి కాఁ,దనుమా యవ్విషయ మెక్కడయ్యెడు
మనలోన్. అశ్వ. 2-36

శ్లో. "భోగా నపూర్వా నాదత్స్వ నోచ్ఛిష్టం భోక్తు మర్హసి.
సం. భా. అశ్వ. 22-28

వి.

1. తినఁగా మిగిలిన పదార్థము.

వ. కురకుమారుల యెంగిళులు గుడిచి క్రొవ్వి యెక్కుడు వారల
ధిక్కరించెదవు. కర్ణ. 2-81

క. విను మడుగులపైఁబడి యైనను నెంగిలి గుడిచియైన నరులకుఁ బగ
లోఁ,గాని యరుల కినుపడఁచి బ్రదుకనవలయు నిహమ్ముఁ బరము
గలుగునె చెడినన్. ద్రోణ. 4—248

2. భుక్తశేషము తినుట వలనఁగాని స్పృశించుట వలనఁ గాని కలుగు
దోషము.

సీ. ... గోవుల, కెంగిలి లే దిందుఁ డెట్టు లమృత, మొసఁగు నట్టుల
గోవు లొసఁగు దుగ్ధంబులఁ, దద్వత్స పీత దుగ్ధంబు శుచియ కాన
కోపము దక్కి వర్తింపుము. అను. 8-24

ఎంచు దే. స. క్రి.

ఆరోపించు.

క. ఏ నుపదేశించితి ననఁ,గా నొక పెంపెంచి వాఁడు గాని తలంపన్,
మానవనాథ సురేశ్వర,సూనుఁడు నాయట్టివాఁడ చుమ్మె
పనికిన్. శల్య. 2—347

ఎండ దే. వి.

1. సూర్యుని ప్రకాశము, ఆతపము.

ఉ. ఎండకు వాన కోర్చి తన యిల్లు ప్రవాసము నాక. విరా. 1-186

2. కాంతి.

సీ. సమర విశాసంబు చెమట నొప్పఁ అకుండ హేతి దీధితులు రే యెండ నొందుచు. భీష్మ. 1-119

ఎండకన్ను వానకన్నును నెఱుంగని దే. జాతి.

రాణివాస మందుండి బయటికి రాని, ఎండ మొగము వాన మొగముఁ జూడని.

ఆ. వచ్చి రెండ కన్ను వాన కన్నును నెఱుం, గని పురంధ్రు వెల్ల - అక్కురువృద్ధుఁ జూడ. ఆశ్ర. 1-148

ఎండమావులు దే. వి. బ.

(ఎండ + మావులు = ఎండలో గుఱ్ఱము వలె చలించుచుఁ గనఁబడు చాయలు.)

మట్ట మధ్యాహ్నమున బయళ్లయందు నీటివలెం దోఁచెడు చాయలు. మృగతృష్ణ.

క. మతిఁ దలఁపఁగ సంసారం, బతి చంచల మెండ మావు లట్టుల సంపత్తృప్తి తతు లతిక్షణికంబులు, గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్. ఆది. 5-159

ఎండయెక్కు దే. అ. క్రి.

ప్రొద్దగు, ఎండ తీక్ష్ణమగు.

క. కడు నెండ యెక్కు నంతకు, నుడుగక యచ్చునుప గడచి. అర. 2-108

ఎండిపోవు దే. అ. క్రి.

శుష్కించు.

చ. అనయముఁ బండు చుండు నెద నాశ్రయ మొప్పిన నిల్చి యెండి పోయినఁ దడిఁ బాసి పోక తగ వెట్లు కృతఘ్నత గాదె అను. 1-155

ఎండు దే. అ. క్రి.

1. శుష్కించు, నిస్సారమగు.

ఉ. సూనృత మూఁది బన్నములు సూడక లోన నడంచి నట్టికో,పానల మెండి యున్న నిబిడాటవిపైఁ బచరించు తీవ్రదా,వానలుఁ బోలి. ఉద్యో. 2-187

2. ఆఱిపోవు, తడిలేకుండఁ బోవు.

క. శరవేదన సర్వాంగము, నెరియఁగ నాకిపుడు పెదవు లెండెడుఁ దృష్ణా,భర ముడుపఁదగిన నీళులు, వెరవునఁ దేనేర్తు వీవ వే తెమ్మనఘా. భీష్మ. 3-428

ఎంత దే. బా. అనో.

1. ఏ పాటిది, ఏ కొలఁదిది (ఈ యర్థమున 'లు' వర్ణాంత రూపమును ఆమ్రేడిత రూపమును గలవు.)

ఉ. ఇంతకు నేర్చు నీకు నొక యింతటిలోన మదీయ వాణి న,త్యంత విభూతిఁ బెంపెసఁగు నట్టి నినుం గొనియాడఁజేసె దా,నెంతటి పెద్ద. విరా. 2-194

చ. మన బలమెంత యంతయు సమగ్ర సముద్యమ దుర్దమంబుగా, మునుమును గూర్చి. విరా. 3-108

చ. అలఘు తపంబులం బ్రకట యాగములన్ ముని బోధిత వ్రతం,బుల మహనీయ దానములఁ బుణ్యచరిత్రములన్ మహాత్ము లెం,తలు రమణీయ విశ్రుత పదంబుల కేగుదు రంతకంటె ను,జ్జ్వల మగు సద్గతిం బడయు. ద్రోణ. 2-388

2. సందర్భమును బట్టి అధికత్వమును అల్పత్వమును సూచించును.

క. తానెంత యాప్తుఁడైన మ,హీ నాయకు సొమ్ము పాలు నెమ్ములుగా లో,నూనిన భయమునఁ బొరయక, మానిన గాకేల తలుగు మానము బ్రతుకున్. విరా. 1-186

చ. ఎంత లెం,తలు వడి వాని నీఁగ వలదా?

ఉద్యో. 3-201 (పాఠాంతరము)

తే. ... నీ యుత్తమ నాయకత్వ, మెఱిఁగి నినుఁ గొనియాడ నే నెంతదాన. విరా. 2-361

తే. నాథుల దూఱంగఁ గాదు వినుము, సతికిఁ దానెంత వడియును సభల లోన. విరా. 2-148; ఉద్యో. 4-386

3. ఎంత కాలము.

క. ఎంతకుఁ గృతకార్యుండగు, నంతకుఁడీ రంతకును భయం బందక ని,శ్చింతమున నుండుఁడు. ఆది. 7-266

4. ఎంతకు లేదు - ఎంతకుఁ గాదు. ఎంతకైననుఁ దగును.

క. పారాశర్యాది మునులు, నీరాజన్యులును వినికి యెంతకు లేదీ, గారాము నాకుఁ బరమో,దారపదావాప్తి గాదె ధర్మతనూజా. అను. 4-394

5. సంబంధ సర్వనామము.

చ. మన బలమెంత యంతయు సమగ్ర సముద్యమ దుర్దమంబుగా, మును మును గూర్చి. విరా. 3-108

ఎంతదవ్వు దే. వి.

1. ఎంత దూరము.

తే. ... ఎంత దవ్వు, సనిన నడవికిఁ గడలేమియును మృగ వ్రజంబు పొదువుటయును గొందలంబు సేయు. స్త్రీ. 1-46

2. అసంభవము.

తే. ద్రోణ కర్ణ దివ్యాస్త్రముల్ క్రూర భంగిఁ, గవియు నప్పుడు మము నీవు గావకున్న, బ్రదుకు టెంతదవ్వధిక శుభంబులను భ,వత్ప్రసాదంబు గని కాదె వాసుదేవ. శల్య. 2-389

ఎంతదాఁక అవ్య. ద్రు. (√ఎంత)

ఎంత వఱకు, ఎంత పర్యంతము.

గీ. ఇలయు గిరులును శరధులు నెంత దాఁకఁ, గలుగు నంత కాలం బును వెలయుచుండు, శుకుని కీర్తియు. శాంతి. 6-341

ఎంతయు విశ. ప్రదు. (√ఎంత)

అధికము, మిక్కిలి.

క. ఎలమియు వచ్చెరువును సరి, నెలసి పొదలు మానసమున కెంతయుఁ బ్రొద్దేఁ, గలలోనఁ గన్న చందము, దలఁచుచు నుండితిని భక్తి తాత్పర్యమునన్. విరా. 1-25

గీ. సుతుల విద్యాప్రవీణతఁ జూచు వేడ్క, నెంతయును సంతసంబునఁ గుంతిదేవి, రాజసన్నిధి గాంధారరాజపుత్రి, కెలనమండె. ఆది. 6-6

క్రి. విశ. ప్రదు.

మిగుల, అత్యంతముగా.

క. మాతృవియోగం, బెప్పుడు వాటిల్లె నపుడ యెంతయు దూలున్. శాంతి. 5-277; శాంతి. 6-202

సీ. ... తత్తపమున, కెంతయు వెఱచి. ఆది. 4-86

ఎంతేసి దే. అవ్య. (ఎంత + ఏసి)

ఎంత చొప్పున.

సీ. పాండవుల బలమంతయు సమయింపఁ జాలుదు రెంతేసి కాల మానమున. ఉద్యో 4-420

ఎంతవట్టు దే. అవ్య.

ఎంతవఱకు.

క. నీ విషయ మెంత వట్టది,యే విని పరవిషయమునకు నేఁగెద. అశ్వ. 2-88

ఎందఱు సర్వ. బ. (√ఎంత శబ్దమునకు మహన్మహత్వార్థకరూపము)

ఎంత మంది.

చ. ... వెఱచితిరేని నిల్వుఁడొక పేరున కొక్కఁడు చాలుఁ గాక యెందఱు వలయుం. విరా. 4-201

ఉ. అందు వృకోదరార్జునుల నాహవ రంగమునందుఁ ద్రేణి వేయువా, రెందఱొ యెన్నుమా యచట నీ గురు భీష్ములుఁ ద్రేణి వేయువా, రెందఱొ. ఉద్యో. 3-264

ఎందాఁక (√ఎంత)

ఎంత దాఁక.

గీ. ధరణిఁ బొగడిత యెందాఁకఁ బరఁగు నంత, కాలమును బుణ్య
లోకము గలుగు నంద్రుడు. ఉద్యో. 2-67

గీ. ధరణి యెందాఁక నుండు సుస్థిరత నీదు, కీర్తి యందాఁక నక్షయ
స్ఫూర్తిఁ దాల్చి, నడవఁగల యది. శాంతి. 2-148

ఎందు అవ్య. ద్రు. (ఇది సందర్భమును బట్టి దేశము విషయము మొదలగు వానిని దెలుపును.)

1. ఏ చోట నైనను, ఏ తావునందు.

ఉ. ఎందున నిట్టి రూపు నరు లెవ్వరుఁ గాంచిరె నాక శాదు సం,
క్రందనసూతికిం దగిలి కన్గొనఁ జాలదె. విరా. 2-26

వ. ఇక్కుమారున కెందు వివాహంబు సేయుద మని విదురునితో
విచారించుచుండె. ఆది. 5-16 (ఎందు = ఏ తావున)

2. ఏ విషయము నందు.

క. అరయ నెందును గౌరవ, భారం బెడలంగ నీక పాతివ్రత్యా,
చారముమై వర్తింతురు, సైరంధ్రీజాతివారు సౌజన్యమునన్.
(ఎందు = ఏ విషయము నందు) విరా. 1-112

ఆ. ఎల్లదాని నేన యెఱుఁగుదు నెందు వా, రర్ఘ్య దాన యోగ్యుఁ
డయ్యెఁ జెపుమ. సభా. 2-41

3. ఎల్ల యెడల, అన్నిచోట్ల.

ఆ. పరఁగు పొదరు పొదరు పల్లంబు పల్లంబు, మ్రాను మ్రాను దుర్గ
మంపుఁ జోటు, దుర్గమంపుఁ జోటు దొన దొన గుహ గుహ, యాది
గాఁగ నెందు నరసి యరసి. విరా. 3-82

వ. ఎందునుం జరియించు వారొక్క నాఁడు జమదగ్ని యాశ్రమంబు
నకుఁ బోయి. శాంతి. 2-78

వ. నారదుం డెందునుం జరించుచుండి పంచచూడ యను నచ్చర
వేమ నొక్కెతం గాంచి. అను. 2-166; ద్రోణ. 1-78

4. ఎవ్వరి యందైనను.

క. ఈ నలువుర భుజశక్తుల,తో నెనయఁగఁ జాలునట్టి దోర్బల మెందుం, గానము గావున వీరల, లోనన యొకఁడొరుల కని గెలుపు సమకూరున్. విరా. 3-114

5. ఎప్పుడైనను.

క. అనుడు నుపేంద్రుఁడు మనుజేంద్రుదున కిట్లను దూత లెందుఁ దొలి తొలిగుడువం, గొనఁ గట్టఁ దొడఁగుదురె వచ్చిన కార్యము దీర్చి పిదపఁ జేయుం డెల్లన్. ఉద్యో. 3-249

(దీనికిఁ గొన్ని విభక్తులు చేరుటయుఁ గలదు)

ఎందుండి

ఎచట నుండి.

క. ఎందుండి యేమి పనికై, యెందుల కరిగెదవు. శాంతి. 3-479

వ. అమ్మహీపతి మహాభాగ యెందుండి రాక యే దేశంబులఁ జరించితిరి. ఆశ్ర. 2-145

ఎందును

1. అన్నిటి యందు.

క. అని పలికి భీష్ముఁ డిట్లను, విను మెందుమదీప దాన విధి మే లని శం,బునఁ జేయ నూర్ధ్వ లోకం,బును గ ర్తకుఁ బరమ దివ్య బోధము నిచ్చున్. అను. 4-40

ఆ. ... అమర, భావమున సుఖంబు జీవింతురచె దీని, నేలఁ గనిన వాఁడ యెందుఁ బెద్ద. ఆది. 4-158

2. అంతట, సర్వత్ర.

మహాస్త్రసద్గర - వజ్ర నిర్ఘోష మెందుం, జెలఁగం జొచ్చెన్, సౌప్తి. 2-65

ఎందేని

1. ఎక్కడకో.

వ. వృత్రారి ... నహుషునంత బలంబు లేమిం జేసి భయాకుల చిత్తుండై.

క. ఎందేనిఁ జనియె. ఉద్యో. 1-169,170

2 ఎచ్చటి కైనను.

క. దాని నెఱింగి గృహంబున, మానిత మగు చదువునందు మనసు గొలుప కెం,దేనిఁ జని చదువుదురు శ్రుతు, లానంత్యమునకుఁ దపస్వు లగుదురు విప్రుల్. అను. 2-159

ఎందేనినుండి

ఎక్కడ నుండి యో.

వ. శర్మిష్ఠ లజ్జావనత వదన యయి యిట్లను నెందేనినుండి యొక్క మహాముని నిఖిల వేద వేదాంగ పారగుండు వచ్చి ఋతుమతి నై యున్న నన్నుం జూచి నాకుఁ బుత్రోత్పత్తిఁ బ్రసాదించె. ఆది. 3-181

ఎందేనియు

ఎక్కడకో.

వ. సైంధవుండు దన చారులచేత నీ యాడినమాట విని వెఱచఱచి కురురాజు గొలువున్న చోటికిం జని సిగ్గఱి నన్ను నగ్గించి నీ ప్రతిన యెఱింగించి యతం డరిగిన మీరు గావలేరని పలికి తా నెం దేనియుం బోయెద ననిన. ద్రోణ. 2-304

ఎంపనుగ్గులు దే. వి. బ.

ఎముకల ముక్కలు.

ఉ ... పోరి రుద్రగుత్రై గదల్, మండగ నెత్తురుల్ సెదర మాంసము పిండిగ నెంపనెగ్గు లొం,డొండధరిత్రిపైఁ దొరఁగ. ద్రోణ. 2-122

ఎంపపొడి దే. వి.

ఎముకల చూర్ణము.

క. ... బకమర్దనుఁడా ... యా,తనిమీఁద నుఱికి క్రొమ్మెర్వ గనుకని నెరెప పొడి సెదరఁ గాలం గేలన్. ద్రోణ. 5-62

ఎఁడు ప్ర.

పరిమాణార్థకము.

గీ. అతఁడు పుడిసెఁడు నీ రన యప్పు డతనిఁ దెలచి. అశ్వ. 1-84; భీష్మ. 8-410 – శల్య. 6-115

ఎకవెక్కు దే. అ. క్రి.

వైకవెక్కి వెక్కి యేడ్చు.

సీ. అనవుడు నెకవెక్కి యా బిడ్డ వైచి పోయెను వారలకు.
(పాఠాంతరము) శాంతి. 3-377

ఎక్కఁబాఱు దే. స. క్రి.

అధిరోహించు

ఆ. విరథుఁడై యతండు వృషసేను రథమెక్కఁ బాఱుటయును
గలఁగ బాఱె సేనలు. ద్రోణ 4-161

శ్లో. హతాశ్వాత్తు రథాత్తూర్ణమవప్లుత్య విశాంపతే, స్యందనం వృష
సేనస్య సమారోహ న్మహారథః. సం. భా. ద్రోణ. 129-30

ఎక్కటి సర్వ. వి.

1. ఒక్కఁడు, అసహాయుఁడు, పరాపేక్ష లేనివాఁడు.

ఉ. దక్కెను రాజ్యమంచు నకటా యిటు దమ్ముని భాగమీక నీ,
వెక్కటి మ్రింగఁ జూచెదది యెట్లగున్, ఉద్యో. 2-52

క. ఒక్కరుని నీవు సంపక, తక్కిన నంతటనె ప్రతిన దప్పితి విభవం,
బెక్కఁగ మీరున్న నతం, డెక్కటి రాజ్యంబు సేయ నీఁడె కుమారా.
స్త్రీ. 1-171

ఉ. ఒక్కరుఁడైనఁ గేశవు హితోక్తికి మేకొనఁడయ్యె నర్జునుం,
డెక్కటి దాన చాలుఁ దమునందఱఁ దీవ్రశరాగ్నిఁ గాల్చు.
ఉద్యో. 4-54

క. ఇక్కురువంశంబున నీ వొక్కరుఁడవ యున్నవాఁడ వుర్వీరాజ్యం,
బెక్కటి సేకొని తేజము, దిక్కుల వెలిగింపు సంతతియుఁ బడయు
మొగిన్, ఆది. 4-230

2. ప్రత్యేకమైనది, మఱొకదానితోఁ గలియనిది.

క. ఎక్కటి యట్టివి దోషము, లొక్కొకట మరి రెండు మూఁడు నొదవి
పెరయుఁదా, నక్కడు సన్నిపాతం,బు. అశ్వ. 1-174

3. పాటిలేనిది.

ఉ. ఎక్కటి గాండివంబు మది కెక్కి వెలుంగుట. ఉద్యో 2-194

4. కూరుఁడు.

చ. రిపులఁ ద్రుంచి యశం బిల నించి పుత్రుఁ డెక్కటి దివి చూఱకోరఁ
ప్రియము కాకిది యప్రియమే తలంపఁగాన్. ద్రోణ. 2-257

5. దురాశ, పేరాస.

క. ఇక్కాఱగాములలోపల, నొక్కటి నీ చిత్తవృత్తి నొందెనొ యొరు
నొ, మ్మెక్కటి గుడువఁ దలంచితొ, నిక్కము గతమేమి సెపుము
నిద్ర సెడుటకున్. ఉద్యో. 2-22

శ్లో. కచ్చిచ్చ పరవిత్తేషు గృధ్యన్నపరితప్యసే.

సం. భా. ఉద్యో. 32-14

ఎక్కటికయ్యము దే. వి.

ఒకనితో ఒక్కఁడే చేయు యుద్ధము, ద్వంద్వ యుద్ధము,

మ. ... ఫాలాక్షు నెక్కటి కయ్యంబునఁ గన్న ఫల్గును భుజా
గర్వంబు. ఉద్యో. 2-174

ఎక్కటి కార్యము వి.

ఒక్కఁడు చేయుపని, తోడులేని పని.

ఆ. మమ్ము పేలు పెట్టి యెక్కటి కార్య, మాచరించువాఁడ వగుట
దగునె. సౌప్తి. 1-89

ఎక్కటిపోరు దే. వి.

ఎక్కటి కయ్యము.

వ. కౌంతేయాగ్రజుండు రౌహిణేయుతో నన్నదమ్ముల యిరువుర
యెక్కటి పోరు నూడుమని పలికి. శల్య. 2-141

వ. అప్పగ మనంబునఁ బెట్టికొని పదంపడి జరాసంధుం డక్కమల
బంధు పుత్రు నెక్కటి పోరికిం బిలిచినం బోయి. శాంతి. 1-31

శ్లో. ఆహ్వాయ ద్వైరథే నాజౌ జరాసంధో మహీపతిః.

సం. భా. శాంతి. 5-1

ఎక్కటిబవరము దే. వి.

ఎక్కటి కయ్యము.

సీ. బహు దివ్య శరములు వడయఁడే యెక్కటి బవరాన మెప్పించి శివునిచేత. భీష్మ. 3-177

ఎక్కసెక్కటి (ఎక్కటి + ఎక్కటి)

ఒకనితో నొకఁడు.

చ. నరవర యెక్కసెక్కటి పెనంగఁగ భీమునినైనఁ బన్నఁగాదు. శల్య. 2-116

ఆ. ఏను నర్జునుండు నెక్కసెక్కటి దలవడక యున్న నగరె పుడమి జనములు. ఉద్యో. 4-41

శ్లో. యదివ్యాద్యన గచ్ఛేయం ద్వైరథం సవ్యసాచినా
అకీర్తిస్స్యాద్ధృషీకేశ మమ పార్థస్య చోభయోః
సం. భా. ఉద్యో. 140-18

గీ. ఎక్కసెక్కటి పెనఁగిన యింత వట్టు, పెనఁకువలు నిట్టు లేచునే పృథివి నింక, జనము లీకురుపాండవ సంగరంబు, సెప్పికొండ్రు మనంబు లచ్చెరువునొంద. ద్రోణ. 1-178

ఎక్కడ దే. వి. (ఏ + కడ - వృత్తియందు ఔపవిభక్తికము - ఎక్కడి మాట)

1. ఏ చోటు, ఏ ప్రదేశము

క. మానవపతి నన్నెక్కడి, దానవు నీవనియెనేని. విరా. 1-90

వ. ఎక్కడఁ జూచినం దానయై. భీష్మ. 2-187

ఉ. ఎక్కటినుండి యెక్కడకు నేఁగెడినో.
విరా. 1-308; అను. 1-197

2. అత్యంత తారతమ్యమును దెలుపును.

క. ఇతఁ డెక్కడ మద్రమహీ, పతి యెక్కడ నితని కతఁడు పాటియె. ఉద్యో. 2-238

వ. ఏను రాజను నీవు వేద పాఠుండవు నాకును నీకును నెక్కడి సఖ్యంబు. ఆది. 5-219

3. అసంగతత్వము, పొసఁగమిని దెల్పును.

ఉ. ... సుయోధనుం, డెక్కడ భూమిలోన సగ మిచ్చుట యెక్కడ.
ఉద్యో. 3-94

4. అనాదరమును దెల్పును.

ఉ. ... నా, కెక్కడి ప్రాణ మేటి తను వెయ్యది నిల్కడ యేమి వేయుదున్. విరా. 2-296

వ. పో పొ మ్మెక్కడి వాఁడ వని యదల్చి. కర్ణ. 3-70

క. ఎక్కడి తండ్రివి నీవే, నక్కౌంతేయులకుఁ గొడుక. ద్రోణ. 5-74

5. లోక వైపరీత్యమును దెలుపును.

ఉ. అక్కట వాసుదేవు పను పాదరణంబునఁ జేయరైరి వీ,రెక్కడి బుద్ధిమంతులు. ఉద్యో. 4-20

ఉ. ఎక్కడి మాట గొల్లతన మించుక యేనియ్ను లేదు నీ దెసం.
విరా. 1-281

6. ఆశ్చర్యమును దెల్పును.

మ. వలలుం డెక్కడఁ జూచె నొండెడ న సేవ్యత్మాత్మజముల్ పుట్టవే.
విరా. 2-136

ఉ. ... నీ బలం, బెక్కడఁ బోయె సైన్యపతులేలకొ యిక్కడఁ ద్రారు.
శల్య. 2-401

7. ప్రశ్నార్థకమైన వ్యతిరేకార్థము నిచ్చును.

చ. ... నీ, వెటఁగి యెటింగి నన్ దొడరి తెక్కడ బోవఁగవచ్చు.
ద్రోణ. 2-90

వ. జూదరి యాలికి గరువతనం బెక్కడియది. విరా. 2-153

8. ఎప్పుడు, ఆకస్మికముగా నను నర్థమిచ్చును.

వ. ... ఎక్కడ వచ్చి నెవ్వరినేమి సేయునో యనుచు మేనులు వడంక. ద్రోణ. 5-225

9. సంబంధ వాచకముగా నుపయోగించును.

క. ఎక్కడ నడచును సత్యం, బెక్కడ ధర్మంబు పరఁగు నెక్కడఁ

గలుగుం జక్కటి నిలుచుం గృష్ణుం; డక్కడ నతం డున్నకడన యగు
జయ మధిపా. ఉద్యో 2-317; ద్రోణ. 1-248

10. పలుధకములుగా నుపయోగపడును.

సీ. నామీఁద గృపయుఁ బ్రియము నెక్కడవోయె. కల్య. 1-18
(ఎక్కడవోవు = కానరాకుండఁ బోవు)

తే. ఇంక నాఁటి చూఱ లెక్కడివి. ఉద్యో. 3-362

వ. ప్రముక్కడి మూఁకలు పని యెక్కడెక్కడ వని తలపడిన
(ఎక్కడెక్కడ – అదలింపు మాటలు) విరా. 4-4

ఎక్కించు దే. స. క్రి. (ఎక్కునట్లుచేయు)

1. అధిష్ఠింపఁ జేయు, నిలుపు, మోపు.

క. ... పృథివీపతి నీ, తలన తన కార్య ఖడ్గం,బుల మోపెక్కించె,
విరా. 5-23

వ. నీ గౌరవంబంతయు నెఱింగి కాదె వహ్ని సమానుండైన యీ
మహాముని నారాధించుటకు నీయందు భారం బెక్కించెద.
అర. 7-315

2. అధిరోహింపఁజేయు.

మ. ఇఁ తేజుం డతిభక్తి గాంచనరథం బెక్కించి యక్కన్యఁ దోడ్కొని
తెచ్చెన్. ఆది. 4-191

సీ. ...ధర్మ,సుత విజయులఁ దనవితతజావాలుయమళంబు నెక్కించి.
ఆది. 6-160

వ. ... కుంతీదేవిని ద్రౌపది నొక్క రథంబెక్కించి తోడ్కొని.
ఆది. 7-233

3. కలిగించు.

క. ధర్మనందనున్నిఁ దగం, గను మతఁడు రాజనని తన, మనమున
నెక్కించు కొనఁడు మదగర్వంబుల్. కల్య. 1-59

ఆ. ఇక్కరంబు నెయ్య మెక్కింప నేరంగఁ, దగిలి సంతతంబుఁ దలఁ
చుట్టి, తండ్రిమైలయ్యుఁ గీడు వఱుపంగఁ గొన్నియూధ, వలఁతి నీలు
పేయవలనె దీని. స్త్రీ. 2-133

4. అధికముచేయు, అతిశయింపఁజేయు.

సీ. అంగుళంబుల నల్ల నలకలు గబళించి, కెమ్మోవి యాని యెక్కించుఁ
గాయ్వు. విరా. 2-310

4. (వారి) విగించు.

గొనయం బెక్కించియు మోపెట్ట నశక్యంబయిన. ఆది. 7-178

6. ఉంచు, తూఁచు.

క. తక్కిన మూఁడాశ్రమములు, నొక్కదెస గృహస్థ ధర్మ మొక దెసఁ
దుల యం, దెక్కింప వానితో న, య్యొక్కటి సరితూఁగె నందు
రుర్వీశబుధుల్. శాంతి. 1-76

ఎక్కించుకొను దే. స. క్రి.

1. (రథముపై) కూర్చుండఁ బెట్టుకొను, అధిరోహింపఁజేయు.

వ. గోవిందుండు కర్ణుదెసం గనుంగొని నన్నునిచి వత్తుగాని రమ్మని
కరంబు సాఁచి చెయివట్టి తన యరదం బెక్కించుకొని.
ఉద్యో. 4-19

2. ధావించుకొను, మీఁద మోపుకొను.

వ. జామదగ్న్యుం డదియెల్ల నెఱింగి యోటమి యెక్కించుకొని.
ఉద్యో. 4-355

3. ఆరోహించుకొను.

వ. నీవు గొందలు నర్జించితినని దుర్జయత్వం బెక్కించుకొనకు.
ద్రోణ. 5-127

4. కలిగించుకొను.

వ. ...ధర్మనందనునిఁ దగం, గను మతఁడు రాజనని తన, మనమున
నెక్కించుకొనఁడు మదగర్వంబున్. శల్య. 1-59

5. పూసుకొను.

వ. ...పోలెక్కించుకొనని వానిమీఁదం బ్రయోగించినవానిన మరలి
వధియించు. ద్రోణ. 3-88

శ్లో. అయుధ్యతి నమోక్తవ్యా సా త్వయ్యేవ పతేదితి,
హావ్యాదేషా ప్రతీపం హి ప్రయోక్తారమపి ప్రభో.
సం. భా. ద్రోణ. 92-51

ఎక్కిడు దే. స. క్రి. (ఎక్కుపెట్టు)

1. సజ్యముచేయు, నారితొడఁగు.

ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపదొడంగె మనోభవుండు విల్లె
క్కిడి చక్రవాకముల యిక్కలు రోయఁగఁ జొచ్చె. విరా. 2-3. 9

వ. తేరెక్కి యెక్కిడిన విల్లును మెచ్చువచ్చు నమ్ములును దొడలపైఁ
బెట్టికొని. ద్రోణ. 3-305

ఎక్కు దే. అ. క్రి.

1. సంతోషకరమగు, ఇష్టమగు, నచ్చు.

తే. అకట యొరుచిత్తమున కెక్కునట్లుగాఁగ, మెలఁగి యేమి విధం
బునఁ గొలుచువాఁడు. విరా. 1-74

క. ...ఇ,య్యేవపుఁ బుట్టువు పుట్టిన, వావగ పెవ్వరికి నెక్కు నళిన
దళాక్షీ. విరా. 3-50

వ. పాండవులం బరిమార్చు పని నేఁడ చేయక మఱచేసిన రారాజు
నిర్గతప్రాణుండైన నాకెలసం బెవ్వరి కెక్కెడు. సౌప్తి. 1-24

క. ...దుర్వినీతకోటి ధనంబుల్, దన కెక్కినట్టి తప్పులఁ గొని సుజనుల
కీగి నృపతి గుణమంద్రు బుధుల్. శాంతి. 2-186

2. సమ్మతియగు.

క. అడుగకున్నను, నేమి వినుము చెప్పెదను మునీంద్రుల కెక్కన్.
శాంతి. 1-57

3. అధికమగు, అతిశయించు, హెచ్చు.

క. తమకును బలమెక్కిన తఱి, సముచితమగు విగ్రహంబు శత్రుల
కుత్సా,హము మీఱినపుడు కర్తవ్యము సంధియనంగ విందుమా
ర్యుల చేతన్. శల్య. 1-56

వ. అట్లడరు నయ్యిద్దఱు నాళినివరుండు గినుక యెక్కిన యేత్తెఱం
బిక్కువఱిచె. ద్రోణ. 5-177

క. ఎక్కుడు దినముల శుభములు, నెక్కునళిల వైభవములు నెక్కు

దినమునం, దక్కక యుండెడు కాలము, నెక్కు మహాత్మతయు నెక్కు నిభపురనాథా. ఆను. 4-149

ఉ. ...వా,రేమయిరేమి మాకెలన మెక్కె నెఱింగుము మమ్ము మువ్వురన్. సౌప్తి. 1-231

5. కలుగు, సంభవించు.

ఉ. ...గో,నెక్కఁగఁజేసి నిన్ను నతిహీన విధాన నియుక్తఁజేతగా, నిక్కము యుమ్మలించి తిది నెయ్యము తియ్యము కల్మియే సఖీ. విరా. 2-98

క. మహాత్మతయు నెక్కు. ఆను. 4-149

6. ప్రకటమగు, తెలియు.

వ. అతని లావును బీరంబును లోకంబున నెక్కియున్నయవి. విరా. 4-204

క. నినుఁ గీడు వొరయకుండఁగ, జనులకు నానెక్క మెక్క జననాయక నే,ననలంబుఁ జొచ్చి వెడలెదఁ, గనుగొను మిచ్చనువు నాకుఁ గరుణింపు దగన్. ఆర. 7-160

7. మార్కొను, ఎదుర్కొను

సీ. ఒక్కఁడు పెక్కండ్ర కెక్కిన విచ్చియుఁ, బొదివి చెయ్యొక పోటు వొడుచు నెదలు. విరా. 3-164

వ. ఇట్లుక్కుమిగిలి యెక్కిన యర్జుననందనుం గనుంగొని శకుని తమ్ములు. భీష్మ. 3-91

క. పటురయమున నాశ్వను లొక్కటఁ బెక్కండ్రెక్కి రథనికరములు ఝుటితి, త్రుటితాకృతులుగ విహరించుట యెక్కుడు వేడ్కసేయు సురగణమునకున్. శల్య. 1-123

8. ప్రీతి గలిగించు, మెప్పువచ్చు.

(భీముఁడు ద్రౌపదితో) శా. చింతాశల్యము వాసెనే భుజబలోద్రేకంబు నీ కెక్కెనే, శాంతిం బొందెనె రోషపావకుఁడు దుశ్చారిత్రునిం జూచితే. విరా. 2-358

క. పతిమదికి నింత యెక్కిన, యతివ గదా పుణ్యవతి. శాంతి. 3-311

9. ఎచ్చు, అదనమగు.

సీ. రెండవయేఁట నొక్కం దధిమాస మి,ల్లెక్కిన యన్నెలలెల్లఁ గూర్చి,కొనఁ బదుమూఁడు హాయనములు దప్పక, నిన్నటి తోడన నిండె. విరా. 4-232

తే. ... రెండును మూఁడు నాల్గు, నీ క్రమంబున నోపిన లెక్కనట్టి, దినము వెడ పెట్టి కుడుచుచు ధృతి నొకేఁడు, నడపు వారల తెఱఁగు లేర్పడఁగ వినుము. అను. 4-148

10. కడచు, గతించు.

క. ప్రొద్దు జామెక్కుటయున్. శాంతి. 3-500

11. వృద్ధి పొందు.

తే. ... షోడశంబుదాఁక, నెల్లనాఁడును బుతుశక్తి యెడల కుండఁ నెట్టి కార్యము గల్గిన బుతుమతీ స,మాగమము దప్పనీకున్న నాయు వెక్కు. అను. 4-126

12. వచ్చు, చేరు, లగించు.

చూ. కీర్తి కెక్కు, నుతికెక్కు ప్రసిద్ధి కెక్కు.

స. క్రి.

1. అధిష్ఠించు, ఆశ్రయముగాఁ గొను.

క. వల్లెయని రాజనందను, లెల్లను సమకట్టి రథము లెక్కి దిశల్ భే, దిల్లఁగ గర్జిల్లి నిశా,తోల్లసిత కృపాణ కార్ముకోద్యతకరులై. ఆది. 6-64

2. ఒందు, పొందు.

ఉ. ... నేల కెం,పెక్కుచు వచ్చె. విరా. 2-319

సీ. బిగి యెక్కి యేర్పడంగఁ దెలుపును గప్పును వెలయంగ మెఱుఁ గెక్కు. విరా. 1-245

3. క్రమముగాఁ బొందు, ప్రాఁకు.

ఆ. నేతికుండ మోచి యే తెలివున నొంట,నాలు ప్రాకు నైపుణంబు

గలుగు, పురుషునట్లు యోగ శరీరతుండును నాత్మ, నేమలుక విముక్తి కెక్క వలయు. శాంతి. 5-587

క. తేనియ కుండఁ గొనుచు నో,పానము లేమలుట లేక ప్రాఁకిన క్రియ నా,త్మానందరసం బొక కణ,మైనఁ జిలుకనీక తుదికి నాతం డెక్కున్. శాంతి. 6-121

4. (చెట్టు మొదలగు వానిని) ఆరోహించు.

ఆ. ... పలుచి మహీజంబు, లెక్కి రందుఁ గొంద ఱుక్కడంగి.
అర. 2-110; అర. 3-112; ఆది. 1-109. అర. 3-244

క్రి. విశే.

1, తగు, అర్హమగు.

చ. ... సురేశ్వరుఁడు సుదర్శనంబనఁ బ్రశంసకు నెక్కు విమాన మెక్కి యంబరగతి వచ్చె. విరా. 4-234

2 అధికమగు.

క. ఎక్కుడు దినముల శుభములు, నెక్కు నళుల వైభవములు నెక్కు దినమునం, దక్కక యుండెడు కాలము, నెక్కు మహాత్మతయు నెక్కు నిభపురనాథా. అను. 4-149

వి.

సజ్యము, జ్యాసంధానము, నారి కూర్చుట.

వ. ... గాండీవంబుఁ బుచ్చుకొని యెక్కువెట్టి ముష్టి నలవరించి:
విరా. 4-168

వ. కోదండంబు నెక్కుడించి కంకటం బూడ్చి, సౌప్తి. 1-65

ఎండ యెక్కు; కీర్తి కెక్కు, నుతికెక్కు మొదలగు పదముల నాయా తావులందు, జూడనగును.

ఎక్కుడించు దే. స. క్రి.

వింటి నుండి నారిని సడలించు.

వ. ఎక్కుడించిన పాండవాగ్రజుండు.

క. ధనుజకులత్రాసకరంబును రిపు భంజనము రత్న భూషిత రూపం

బును గురుదేహాప్లావన,మును నగు నిజకార్ముకంబు మోపెడ లించెన్. విరా. 1-169-170, సౌప్తి. 1-65

ఎక్కుఁడు దే. విశే.

1. ఉత్కృష్టము, శ్రేష్ఠము.

తే. రాజు సర్వోత్తముఁడు ధర్మరాజి యందు, రాజధర్మంబ యెక్కుడు. శాంతి. 2-289

ఆ. అర్థసిద్ధికంటె వరయ నెక్కుడు ధర్మసిద్ధి. శాంతి. 2-408

2. అధికమైనవాఁడు, గొప్పవాఁడు.

ఉ. ... ఇట్లు శత్రు దోశ్చండిమ కోహటించితి నిజంబునకున్ నరుఁ డింత యెక్కుడే. విరా. 4-98

3. అధికముగా నాదరింపఁదగినది.

చ. ... నిను రాజరాజు యి,మ్మడువున కిడ్చి తెచ్చె విధి మానము ప్రాణము కంటెఁ జాల నె,క్కుడగుట సెప్పఁగా వినవొకో కడు నీచతఁ బొంది తక్కటా. శల్య. 2-57

4. హెచ్చైనది.

చ. చిడిముడిపాటు లేక యతిశీఘ్రమునన్ ఘనకీర్తి నాతఁ డె,క్కుడు ముద మొప్ప నానృపతిఁ గూలఁగ వైచె సురల్ నుతింపగాన్. ద్రోణ. 3-250

5. స్థితికి మించినది, స్తోత్రమైనది.

ఉ. ... గెల్పునుతింపఁగ రాజపుత్రుఁ డ,య్యెక్కుడుమాట కోరువక యిట్లను నర్హజనంబుతోఁ దగన్. విరా. 5-265

6. స్వాహంకారపూరితము.

ఉ. చిక్కని పోటు మానిసి విసీ విను వారలు నవ్వ నేమిగా, నెక్కుడు మాటలాడెదవు. ఉద్యో. 1-258

7. తన్నుఁ దాఁ బొగడుకొనుటకు సంబంధించినది. ఆత్మశ్లాఘనమైనది

సీ. సంజయుతో మీరు శంకతే కాడి,న యెక్కుడు మాటలు పెక్కు గలవు. ఉద్యో. 4-191 - చూ. ఎక్కుడు మాటలు.

8. ఒకదాని కన్న నొకటి పెచ్చు.

క. ఎక్కుడు దినముల శుభములు నెక్కు. అను. 4-149

9. మించినది.

వ. సహదేవుం డా కైనేతు నుద్దేశించి మిమ్మును పాంచాలురం గడచిన బంధువులు మాకును మమ్మును మిమ్మును మిగిలిన బాంధవులా పాంచాలురకును వారకంటె మాకంటె నెక్కుడు సుహృజ్జనులు మీకును లేకునికి. ద్రోణ. 5-371

10. ముఖ్యము, ప్రధానము.

(మనస్సు ఇంద్రియములతో)

వ. నిజంబుగా నేను దొలంగితేని.

ఆ. అప్రయోజనంబులై యుండు నాటిన, నిప్పులట్లు శూన్య నిలయములును, బోలె మీ స్వరూపములు గాన మనలోన, నెక్కు డేన చూవె యింత నిజము. అశ్వ. 2-32.33

క్రి. విశ.

అధికముగా, మిగుల.

వ. అప్పటి కప్పటి కెక్కుడొదవు మదంబునం ద్రిగర్తాదులగు నమ్మార్తురు పైపయిం గ్రమ్మె. కర్ణ. 2-317

క. కడు నమ్మియునికియును నెక్కుడు నమ్మమియును సుశీల కులత గా దెయ్యెడనైనను. శాంతి. 2-187

ఎక్కుడుపడు దే. అ. క్రి.

పైకెగయు.

చ. నడవ మహాత్మ యగ్ని యయి నావదనంబున నిర్గమించి యెక్కుడుపడి పద్మగర్భుకడకుం జనె. అను. 4-408

ఎక్కుడుమాట దే. వి. ఏక.

ప్రాగల్భ్యము.

ఉ. ... రాజపుత్త్రుఁ డెయ్యెక్కుడు మాట కోరువక యిట్లను నర్హజనంబులొద్దఁ దగన్. విరా. 5-265

ఎక్కుడు మాటలు దే. వి. బహు.

1. స్వాహంకార పూరిత వాక్యములు.

ఉ. చిక్కని పోటు మానిసి విసీ వినువారలు నవ్వ నేమిగా, నెక్కుడు మాటలాడెదవు. ఉద్యో. 1-253

2. తన్నుఁ దాను పొగడుకొను మాటలు, ఆత్మశ్లాఘన వచనములు.

సీ. సంజయుతో మీరు శంకలే కాడిన, యెక్కుడు మాటలు పెక్కు గలవు. ఉద్యో. 4-191

"శ్లో" యదేత త్కత్థనా వాక్యం సంజయో మహద బ్రవీత్ సం. భా. ఉద్యో. 159-8

ఎక్కుపెట్టు; ఎక్కువెట్టు దే. స. క్రి.

సజ్యము సేయు.

తే. ఒక్క విల్లెక్కు పెట్టంగ నుఱక. భీష్మ. 3-368

వ. గాండీవంబుఁ బుచ్చుకొని యెక్కు వెట్టి ముష్టి నలరించి. విరా. 4-198

తే. ఇట్టి యేఁ దేరుగడవంగ నెందు మఱికి,నెక్కు గాండీవ మే త్రాటి నెక్కువెట్టి, రెండు దొనలను బూని కిరీటి యనికి, వచ్చు నేఁ డెల్లి యెందు బోవచ్చు మీకు. ఉద్యో. 2-180

ఎక్కువ దే. వి. (√ఎక్కు)

ఆధిక్యము, హెచ్చు.

క. హరి సత్త్వాది గుణంబులఁ, బోరిఁబోరిఁ గలిగింపఁ బెంపఁ బొలి యింపఁగ భూవర యవి యెక్కువఁదక్కువఁ, బొరయుచుఁ బరి వర్తనంబుఁ బొందుచు నుండున్. శాంతి. 6-490

చ. పతి దెస కూర్మి వాపుటకుఁ బట్టుగ నెక్కువ తక్కువంచు ను,న్నతు లగు మేదినీశులకు నానగఁ బల్కుటగాక. ఉద్యో. 4-240

ఉ. ...రాజపుత్త్రుఁ డ,య్యెక్కువమాట కోరువక యిట్లను నర్హ జనంబుతోఁ దగన్. విరా. 5-266 (ఇది పాఠాంతరము)

ఎక్కువ తక్కువ దే. వి.

ఎచ్చు, తగ్గు

("ఎక్కువ, తక్కువ"-అను రెండు పదములు కలిసి ఏకపదముగను ద్వంద్వ సమాసమున బహువచనమునను మాత్రమే ప్రయోగములు గనంబడుచున్నవి. శాంతి. 6-490 లో ప్రత్యేక ప్రయోగముగాం గనంబడుచున్నను రెండు నవ్యవధిగనే ప్రయోగింపఁబడినవి)

చ. పతిదెస కూర్మివాపుటకుఁ బట్టుగ నెక్కువతక్కువంచు మున్నతులగు మేదినీశులకు వానగఁ బల్కుటగాక. ఉద్యో. 4-240

(ఎక్కువంచు, తక్కువంచు)

క. వినుఁ డెక్కువ తక్కువలే, కనయము నెనసిన గుణత్రయంబుమ ('ఎక్కువదక్కువ' అనియుఁ బ్రయోగము) అశ్వ. 2-182

విశే.

క. ఎక్కువదక్కువ మాటలు, మిక్కువములు బందిగీడు లొందించుటలుం, బెక్కు దన యన్నదమ్ముల, దిక్కున నన్నియును సైఁపఁ దేజము సేయున్. శాంతి. 2-359

ఎక్కువదక్కువలు దే. వి. బ. (ఎక్కువ+తక్కువ)

ఎచ్చుతగ్గులు.

వ. కావున నెక్కువదక్కువలు నిరూపించి. విరా. 4-185

వ. ఈ యెక్కువదక్కువలు విచారింపక. ఉద్యో. 2-222

వ. ఇత్తెఱంగున నెక్కువతక్కువలు లేక యక్కజంబుగాఁ బోరువారి భీష్మ. 2-46

వ. ఇట్లెక్కువ తక్కువలు లేక పోరిపోరి. ద్రోణ. 5-207

ఎగఁద్రోచు దే. స. క్రి.

పైకెత్తి పట్టు.

వ. నీలాశ్మరశ్మి స్థగితంబైన విమల మణిస్థలంబు జలాశయంబుగా నెగచి పరిధానం బెగఁద్రోచికొని. సభా. 2-86

ఎగచు

ఇది పొగచువంటిది. కాని నిర్ధారక ప్రయోగములులేవు "ఎగయు" యొక్క ప్రేరణార్థకమైన 'ఎగయించు' దీనికర్థము అని సూ. ఆ. ని.

ఈ 'ఎగచు' ప్రయోగము భారతము ముద్రితప్రతులలో 15 తావు లందున్నది. కాని కొన్ని ముద్రిత ప్రతులలో 'ఎగచు' ఉండటయు లేక పోలేదు. మనము చూచి నిర్ణయించు వ్రాఁతప్రతులు కవిత్రయమువారి స్వహస్త లిఖితములు కావుగదా. తొట్టతొలుత ముద్రిత ప్రతియు వ్రాత ప్రతినుండి వచ్చినదే కదా—'ఎగుచు ఎగచు' అని రూపాంతరముగా గ్రహింపనగును. అట్టివి మఱికొన్ని గలవా అను ప్రశ్న నిరాధారము. 'ఎగయించు' అని చెప్పుకొనుటకు ప్రేగణముక్రింద గానరావు. పైగా అకర్మకముగాఁ గూడ దీనికిఁ బ్రయోగము గలదు.

అ క్రి.

1. విజృంభించు.

వ. ఇత్తెఱంగునందునిమి తఱుము నతని దోర్విలాసంబు దుస్సహం బగుటయుం బాండవబలంబులు దెరలినం గురుసైనికులు నలుగడ లకు నెగచి రట్లు విజృంభించిన కుంభసంభవు నెదుర్కొని.
ద్రోణ. 1-298

స. క్రి.

1. వెంబడించు, తఱుము.

క. వెనుకొని విఱిగిన సైన్యము, గనుకనిఁ కాఱంగఁజేసి క్రౌర్యో ద్రేకంబున ధృష్టద్యుమ్నుండును, దనకెలనం దఱుమ వాయుతన యుం డెగచెన్.
భీష్మ. 2-112

శ్లో. తతస్తాం కౌరవీం సేనాం ద్రవమాణాం తతస్తతః,
నిఘ్నన్ భీమశ్శరై స్తీక్ష్ణై రనువవ్రాజ పృష్ఠతః
సం. భా. భీష్మ. 58-19

చ. ...ఎంతయున్, భరమున నీ మొనల్ గలఁగి పాఱ నరేశ్వర వారి సైన్యసంచయమెగచెన్ మహీతలము సంభృతకంపము గాఁగ నల్గడన్.
కర్ణ. 3-9

వ. ...ఒక్కనాఁడు మహాగహనంబులఁ బెక్కుమృగంబుల నెగచి చంపి తనచేత నేటువడి పాఱిన మృగంబు వెంటం దగిలి.
ఆది. 2-165; ఆది. 5-48

ఆ. వీరసేనసుతుఁడు వీరుండు హంసల, నడబెడంగుఁ జూచి నగుచు

వాని, నెగచి యెగచి యందు నెగయకుండఁగ నొక్కి, హంసఁ బట్టుకొనియె నతిరయమున. అర. 2-12

క. నలి భగదత్తుఁడు గదుపుల, వెలుచు పసులవాని యట్ల విలసద్గతి న బ్బలము నెగవ ధూళియు నా,కుల సంరావంబు గగనకుహరము నిండెన్. ద్రోణ. 1-382

1. ద్రోలు (రథము మొదలగు వానిని)

తే. ...సారథి తొలఁగంగ నెగచె రథము. ద్రోణ. 5-164

చ. అనవుడు సూతుఁ డెంతయురయంబునఁ దేరు వృకోదరాంతికం, బున కెగవంగ. కర్ణ. 1-149 చూ. ఎగుచు.

ఎగయించు దే. స. క్రి. (√ఎగయు) ఎగయఁజేయు

ఎత్తు.

చ. అనునెడ వాని యుగ్ర సముదాకృతియుం బటువాక్యవృత్తియుం, గని విని మల్లురెల్ల భయకంపితమూర్తులు దాల్చి మాఱువల్కను గనువిచ్చి చూడను మొగం బెగయింపను జాలకున్న విరా. 2-8

సీ. అతఁడు ఱెప్పల నెగయించి యప్పాండవోత్తముఁ దప్పక చూచి. ఆశ్ర 2-60

క. ...ఇంచుకవడి మౌనము దగం దాల్చియుండి నతవదనుండై.

వ. పదంపడి నిట్టూర్పువిగిడించి మొగంబెగయించి భూపాలు వాలోకించి. భీష్మ. 3-173,174

ఎగయు అ. క్రి. నెగయు

1. పైకిపోవు, ఎగురు.

సీ. ప్రమథులు గాసి సేయుచును రక్తములు సల్లి, యార్వంగ మృగ రూపమై గగనంబున కెగసె నధ్వరము. శాంతి. 5-439

సీ. వెలఁది కటాక్షముల్ విభునిపైఁ బ్రగమమున, నెగసి మోమునఁ జోఁకి మగిడివచ్చు. విరా. 5-395

వ. అట్టియెడ మున్ను తురంగమఖురాదలం దూలిన కెందూళియుం బ్రయి నెగయఁ బరబలంబు నెత్తురు జొత్తిల్లుచు. విరా. 5-82

2. లేచు, ఉత్థితమగు.

సీ. మంకినాఁ బరఁగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై సత్రించు శిఖింప వలయునట్టి, గుజ్జు దోయిని జట్టిగొని ప్రీతి లంకించియుండ లంకియ తోన గండమీఱి, పాఱె నకోఁ-డియల్ పడియున్న గనప లొట్టై నుంగుపై నది యెగసె పఱవ, నుభయ పార్శ్వంబుల నురిపోసిన ట్లవి వ్రేలి చచ్చినఁ జూచి విప్రుఁ డడలి. శాంతి. 4-40

3. కలుగు, పుట్టు, ఉద్భవించు.

ఆ అన్ని వెడఁదవాఱి యమ్ము లద్భుతముగ నొక్క- ముష్టిఁ దొడిగి గ్రక్కు-నంగ, నతఁడు లీలఁ దునిమె నందఱ తలలును, ఘోరభంగి రక్తధార లెగయ. విరా. 5-149

వ తమ విడిసిన విప్రగృహంబున నున్నంత, నందొక్క-పెట్ట యార్త ధ్వని యెగసిన విని కుంతీదేవి. ఆది. 6-239

4. వ్యాపించు, క్రమ్ము.

ఉ. బందొక విల్లుపుచ్చుకొని యుజ్జ్వలరోష మహానలార్చు లొంగొండ మొగంబుపై నెగయ నుర్వి చలింప. ఉద్యో. 4-819

క. చిచ్చెఱ కన్నదరు లెగయ, విచ్చినఁ గపిలత్వ మొందె విబుధ ప్రకరం, బచ్చెరు వందుచు గన్గొన, నచ్చెరువ సౌరభేయు లమల చరిత్రా. అను. 3-22

క. దరికొని దహనుం డెగసెను. వరుసను సహదేవు సకల వాహిని మాద్య, శక్కు-రులపయిఁ దురగము లపయి, వరరథములపయిఁ బదాతి వర్గములపయిన్. సభా. 1-250

5. వెడలు, ఉద్గతమగు.

తే. రథము మీఁదికిఁ జను దెంచి పృథుల సైన్య, హర్ష ఘాషణ ధ్వనులుఁ దూర్యస్వనములు, నెగసి దివిముట్టు మైమఱువిడి తలిర్చు నెలమిఁ గోదండ తూణీరములు ధరించె, భీష్మ 1-169

విణ.

పుట్టు, కలుగు.

క. విని యా విప్రునితో ని,ట్లను నయ్యేలనాఁగ మన మనకు ప్రేరే
పం,గనెఁగయు వాక్కు దదను వ,ర్తనము మనంబునకు నెవ్విధం
బునఁ గలుగున్. అశ్వ. 2-15

ఎగవంజను దే. స. క్రి.

తఱుముకొని పోవు

క. మును సహదేవుండెగ వం,జని నప్పుడ యొండు దేరు నవరించు
కొనం, గనుట నది సేర్చి యతనిం,గొని పోయెను సంగరము
నకుం దొలఁ గంగన్. కర్ణ. 2-367

ఎగవు దే. వి.

ఆవలి భాగము.

ఆ. ... పాండవేయుఁ డా ర్తిఁ, గూరి నిలువలేక కూర్చుండఁబడి
సూతుఁ, నరద మెగవు తొలఁగ ననియె నధిప. కర్ణ. 2-381

ఎగవెక్కు దే. అ. క్రి.

పై వెక్కిళ్లతో పడు.

సీ. అనవుడు నెగవెక్కి యాబిడ్డ వైచిపోయెదు వారలకు నడ్డ
పడుచు నక్కి. శాంతి. 3-777

ఎగుచు దే. స. క్రి.

1. త్రోలు.

వ. ఇట్లు దుశ్శాసనుండు సోలి ప్రాలుటయు.

క. సారథి యరదము భీష్ముని, తేరి వెనుక కెగిచె. భీష్మ. 3-344

2. పైకొను; కవియు.

క శాల హరిణములఁ బట్టెడు, లీలను విషమాటవీ చలిత కేసరి
శా,ర్దూలేభ శరభములఁ దన, బాలత్వమునంద యెగిచి పట్టుచు
మఱియున్. ఆది. 4-6

3. వెంబడించు, తఱుము.

చ. అనిలజుఁ డుగ్రుఁడై ... వేద దు,ర్మనుజులఁ జంపనేల యని
మానుగ గోవుడు గోగణంబులన్, గొనకొని రొప్పునట్టు లధికుం
డెగిచెన్ బృథునందనుం హస్తుఁడై. ఆది. 6-78

క. నలిరేఁగి కలఁగి తద్బల,ములు విశ్వామిత్రు సైన్యముల కేను
మదుం,గులు పెరిఁగి మూడు యోజన,ములు వాఱఁగ నెగిచె
నొక్క మొగిఁ బ్రతిబలమున్. ఆది. 7-107; ఆది. 7-194

వ. ... ఇంద్రుడు శ్యేనంబైన నగ్ని కపోతంబై శ్యేన భయంబునఁ
బఱతెంచి శిబి మఱువునొచ్చిన దాని నెగిచికొని వచ్చి శ్యేనంబు
శిబి కిట్లనియె, ఆర. 8-287 చూ ఎగచు

ఎగురు దే. అ. క్రి.

ఉఱుకు, లంఘించు.

వ. అప్పాంచాల వరుండు.

తే. ...తలగోయుట కప్పళించి, యెగిరె నగ్గురు తేరిపై కేపు మెఱయ.
ద్రోణ. 4-100, 101

ఎగువఁబడు దే. అ. క్రి.

నిరోధింపఁబడు, అడ్డగింపఁబడు.

ఆ. అగ్ని నేను నాకు నాహారమయ్యెంద్రు, ఖాండవంబు దీనిఁ గాల్పఁ
గడఁచి యెగువఁబడితి ముంద,రింద్రు పంచిన మహా,దారుణాంబు
ధరశతంబు చేత. (ఎగువఁబడితి = అని పాఠాం) ఆది 8-288

ఎగ్గతము వై. విణ. (సం. ఏకాంతః)

ఏకాంతమైనది, నిర్జనమైనది.

(గాంధారి శ్రీకృష్ణుని శపించుట)

గీ, ...ఆయవ్వ యతఁ డెగ్గతంపుఁజోట, నరయ దిక్కెవ్వరును లేని
యట్టి తెగుట, నొందఁగలవాఁడుగాఁ బల్కె నొద్దనుండి వింటి.
మౌస. 157

వి.

ఏకాంత స్థలము, ఒంటరిగా నుండుచోటు.

తే. ఎగ్గతంబునఁ దానుఁ గారగ్గిఁ గాలె, నటె యనాథయై దీనిత్త
నంతరంగ మలదురక ...యెట్లుండుఁ జెపుము. ఆశ్ర. 2-168

ఎగ్గాడు దే. అ. క్రి.

నిందించు.

మ. పరిహాసంబునఁ దేలి భృత్యులయెడం బ్రహ్లాదముం బొందు భూ,
వరు నాజ్ఞం జన రీగిమెచ్చరు పనిన్ వంచింతు రెగ్గాడఁబో,త్తురు
కౌతూహల వేషభాషణములం దుల్యత్వముం బొంది యే, తురు
వారెల్ల పదంబు వేడుదురు సింతుర్ భూమి మాఱొడ్డులన్.
శాంతి. 3–180

ఎగ్గు దే. వి.

1. కీడు, హాని.

సీ. ధార్తరాష్ట్రులు సూతతనయ సౌబలులును, తెలుపన వేతురు
చిన్నసన్న. – ఆ. యెఱిఁగి రేనిఁ జాల నెగ్గు వాటిల్లు. విరా. 1-47

సీ. ...నీ జనించిన యది యాదిగా,నుడుగక పాండవేయులకుఁ జాల
నెగ్గుసేసితి విషమిడి పెనుఁబాములఁ గఱపించి నీరిలోఁ గట్టి ద్రోచి
లక్క యిల్ గాలిచి. ఉద్యో. 3-367

ఆ. అ,పాండవులను గుఱిచి బహువిధంబులగు నిమిత్తములు నయం
బునఁ జూచితి, నెగ్గులేదు వారికెల్ల లగ్గు. ఆది. 7–28

2. తప్పు, నిషిద్ధమైన పని.

క. కావునఁ గౌరవ పాండవు లీ వసుధకునై పెనంగుటెగ్గే దైవం,
బేవంక వ్రాలె వారిక, పోవుం గాకిది నరేంద్ర పొగలకుమింకన్.
భీష్మ. 1–48

క. చేతఁగొని యుప్పునములుట, రాతివయిని నుప్పుగొమట రాత్రి
దధి మధూ,పేతంబుగఁ గుడుచుట ధ,ర్మేతరములు రేయి సక్తు లెగ్గ
నరేంద్రా. అను. 4–110

(కర్ణుఁడు శల్యునితో)

ఆ. హావిలేక యెల్లవనితలుఁ బురుషులుఁ, గలయ మీరు నెగ్గుగాక
యుండు, మున్నుగల్లు పిదపఁ జన్నుఁబాలై పెరుఁ గుదురు సెప్ప
నేల గుణముఁ లింక. కర్ణ. 2–47

3. దోషము, అపరాధము.

శా. ...అట్టి శౌర్యాలంకారు మహాత్ముఁ దా సరకుసేయం దచ్యు

తున్ మమ్మరతం,డేలా కై కొను నాసుయోధనునియం దెగ్గెది
యూహింపఁగన్. ఉద్యో. 2-145

సీ. అల్లన నవ్వుచు నయ్యింతి యతనితో, నాథ నీయం దొకనాఁడు
నెగ్గు, గలదె. అశ్వ. 4-87

ఆ. ధాత్రి శంతనుఁడు విచిత్ర వీర్యుఁడుఁ బాండు,రాజు నెట్టు లట్ల
రాజరాజు, ప్రజకు సంతసముగఁ బాలించె నీయందు, నతనియందుఁ
గలదె యధిప యెగ్గు. ఆశ్ర. 1-100

4. నింద,

చూ. ఎగ్గాడు.

క. కడు ననురక్తియు నేర్పును, గడఁకయుఁ గలవారి నుఱక కడ
వఁగ నెగ్గుల్, నొడివెడు వివేక శూన్యుల,కడ నుండెడు నంతకంటెఁ
గష్టము గలదే ఆది. 3-149

5. చెడుశకునము, అశుభచిహ్నము.

క. ఖలుఁ డీ దుర్యోధనుఁ డెగ్గులతోడన యుద్భవిల్లె గోమాయురుతం,
బులు వించె దుర్నిమిత్తం,బులు వెక్కువుట్టె వీని పుట్టిన వేళన్.
సభా 2-178

6 చావు, అంగవైకల్యము.

ఉ. అగ్గిసొరం దలంచునటు లర్జును నెక్కటిదాఁకఁ గోర్కి నీ,కెగ్గిది
మాను మీ పలుకు లెవ్వరుఁ జెప్పఁగలేరు రూపఱ,న్మగ్గఁగఁ గాల
మయ్యెనొకొ నావచనంబు లొకింత కర్ణము,ల్డగ్గఱనిచ్చి యోధులు
బలంబులుఁ దోడుగఁ బోరు టొప్పగున్. కర్ణ. 2-36

విశ.

1 కీడైనది, హానికరమైనది.

క. అంతిపురము చుట్టఱికం, బెంతయుఁగీ డంతకంటె నెగ్గు తదీయో,
పాంత చరక బ్జవామన, కాంతాదుల తోడి పొందుకలిమి. శటు
నకున్. విరా. 1-181

2. ఏవగింపు పుట్టించునది, అసహ్యమైనది.

ఆ. అవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవ,నంబు గుప్తవర్తనములు గాఁగఁ,

జలుపవలయు నృపతి గొలువున్న యెడల బాహిరములైనఁ గెలని
కెగ్గులగుట. విరా. 1-187

ఎగ్గుగొను దే. స. క్రి. (√ఎగ్గు)

ఎగ్గుగా భావించు.

క. కావునఁ బ్రభుత్వ సంపద, నీవిభుఁ డాడినది యెల్ల నెగ్గుగొనక సా,
చేవినుము నీదు ప్రతినకు, నేవిధినేయనగు దానినేర్పడ ననఘా.
కర్ణ. 3-88

ఎగ్గులగ్గు దే. వి. ద్వం.

కీడును మేలును.

ఆ. బుధుఁడు సూక్ష్మవిమలబుద్ధి నప్పురుషుని, నరసి కాంచి యతని
యందు మనసు, డిగ్గవిడిచి యెగ్గులగ్గును బొందక, శుద్ధశాంతిఁ
బరమ సుఖముఁ బొందు. శాంతి. 4-96

ఎగ్గులాడు దే. స. క్రి.

నిందించు.

వ నా కట్టిన పుట్టంబు నీకుం గట్టంగాదు గాకేమి యని గర్వంబున
నెగ్గులాడి దేవయాని నొక్క నూతం ద్రోచి శర్మిష్ఠ. ఆది. 3-138

ఉ. ధీయుత యంచు ధర్మజ నదీసుత కృష్ణుల నెగ్గులాడుచుం, బోయె
సదంబు వెల్వడి సపుత్త్రిబలుండయి చైద్యుఁ డల్కతోన్.
సభా. 2-15

ఎగ్గులుపట్టు; ఎగ్గులువట్టు దే. స. క్రి.

తప్పులుపట్టు, తప్పులుగాఁ దీసికొను.

క. జనవల్లభ యొకసమయము, విను మీతనితోడ నేను విచ్చలవిడిఁ
దోఁచిన మాటలెల్ల నాడుదు, నను నెగ్గులు పట్టకుండినం బోఁదో
నరున్. కర్ణ. 1-255

ఎగ్గులుపలుకు; ఎగ్గులుపల్కు దే. స. క్రి.

ఎగ్గాడు, నిందించు.

క. అలిగిన పలుగక యెగ్గులు, పలికిన మఱి విననియట్లు ప్రతివచనం
బులె, పలుకక విన్నము వడి యెడఁ దలఁపక యున్నతఁడచూవె

ధర్మజ్ఞుఁ డిలన్.   ఆది. 3-147

చ. ఇతనికి నిట్లు నన్నుఁ అక యెగ్గులు వల్కఁగఁ బోలెఁగాక.

సభా. 2-61

ఎచటు ఎచ్చోటు

తే. ధర్మదేవత నీదు సత్కర్మమునకు, మెచ్చి యెంతయు ప్రీతిమై నిచ్చినట్టి, వరము గలుగంగ మనమేమి వర్తనమున, నెచట మన్నను నొరులకు నెఱుఁగ నగునె.   విరా. 1-61

ఆ. ఏది కులము నామమెయ్యది యెవ్వరి, దాన వేమి పనికిఁబూని యిప్పు డెచటు బుద్ధిఁదలఁచి యేఁగెద వింతయు, నెఱుఁగఁజెప్పు మాకు మెఱుఁగుఁబోఁడి.   విరా. 1-312

ఎచోటు ఎచ్చోటు

క. ద్రుపదనృపాలుని ధవళాతపత్ర మత్త్రంబు లెచోటు దాఁకక జిగి యారి పొలిచె,   స్త్రీ. 2-147

ఎచ్చటు ఎచ్చోటు

క. మనయింట ఇచ్చ టచ్చోటన కెచ్చటనైన నీ బృహన్నల మెలఁగం, బసియెడు మానిసి.   విరా. 1-254

క. వచ్చితి ననవుడు విని జను, లచ్చెరువును సందియంబు నడరెడు మదితో, నిచ్చెలువ కడుపు కూటికి, నెచ్చటనే నిలుమనట్టె యిది పలుకగునే.   విరా. 1-299, కల్య. 2-54

ఎచ్చొటు ఎచ్చోటు

తోటకము – గరుపాఱఁగ మేను ప్రకంపమునం, బొరిఁ దొట్రువడం బదముల్ దొలఁగం, బోర నెచ్చోటు లేమి ననువ్యయ భీ, భర మొందినఁ జేడ్పడు భావము తోన్.   స్త్రీ. 1-45

ఎచ్చో క్రియా. ఎచ్చోటు

1. ఏ ప్రదేశమునందు.

ఉ. ... ఎచ్చో వసియించినం బిదపఁ జొప్పడుఁ గ్రమ్మఱ వచ్చి

కై కొనన్. విరా. 1-166

సీ. ... అతఁడెచ్చో నున్న, వాఁడో కోయనుదు నవ్వారిజాక్షి. శాంతి. 4-887

ఎచ్చోటు దే. వి. ఏ.

ఎచటు, ఎచోటు, ఎచ్చటు, ఎచ్చోటు.

(ఏ + చోటు—చూ. అచటు)

ఏతావు, ఏచోటు.

క. ఏచ్చోట నున్న వాఁ డతఁ డిచ్చోటికి నేఁల రాఁడొ. విరా. 5-301

తే. ... ఎచ్చోట నెదురుగా మెలఁగి రచట, మన రథం బల్లనల్లన చనఁగ నిమ్ము. విరా. 5-10

ఎటు దే. వి. ప.

ఎచ్చోటు, ఎక్కడ.

వ. అయ్యింతి యింత నేపు నీ చేరువ నుండి యిప్పు డెట మెలఁగె. విరా. 2-61

క. ఇటు గర్వించుట నీచత, యెట వోయెదొ పొమ్ము. శాంతి. 4-398

వ. విధి వశంబున నన్నుం బాసి హృదయేశ్వరుం డెట యేనియుం బోయినఁ దదన్వేషణా సక్త చిత్తనై విపిన పరిభ్రమణంబు సేసెద. ఆర. 2-99

(ఎటయేనియున్ = ఎచ్చటికో) శాంతి. 5-266

క. వానెట నీవెట సుతుఁ డెట. ఆది. 4-99

(ఇట సంబంధము లేమిని దెల్పును.)

ఎటు దే. అవ్య. ఎట్లు

1. ఏవైపు, ఏదిక్కు.

చ. ... ఏమనునో యెటు సూచునో క్కో యెవ్వరి దెస చెప్పడే తలఁపు వచ్చునో యాతని కంచు. విరా. 1-129

2. ఏప్రకారము, ఏవిధము.

వ. ధృతరాష్ట్రుండు సంజయునితో నిత్తెఱంగునం బన్ని బహులతిమి

రంబున సమరం బెటు సేసి రని యడిగిన. ద్రోణ. 5-142

చ. ... తత్ప్రమయంబున రెంటిఁ గూడ నీ, వెరవున యూఁది చిత్తమున వేగిర పాటెటు లేక పొంచుమీ. అను. 1-272

(ఎటు=ఏ విధముగా నైనను)

ఎటులు దే. అవ్య. (√ఎటు)

ఏ ప్రకారముగా.

ఉ. . . , నీవు, స, మ్మానము సేసి నాకిటు లమాత్యుఁడవైన పదంబు కంటె మే, లై నుతికెక్కఁ గోర్కి యెటు లారసి చూచిన నొండుఁ గల్గునే. ఉద్యో. 1-98

ఉ. . . . క, య్యమ్మ తెలుంగు సెప్ప మెటులయ్యెఁ బదంపడి సూత నందనా. ద్రోణ. 2-86

ఎట్టకునేని అవ్య. (ఎట్టకున్ + ఏని) ఎట్టకేని

చాల సేపటికి, చిట్ట చివరకు, అతి ప్రయాసమున, చాల కష్టము మీఁద.

ఉ. ఒల్లరు రాజు దేవులును నొడ్డులు రాచిన చందనంబు మే, నెల్లఁ దెమర్పఁగా నలయ కేను శ్రమంపడి నిల్చి నిల్చి య, ల్లల్లన మార్దవం బొనరు నట్లుగ నెట్టకు నేని రాచి మీ, తల్లికి భక్తిఁ బెట్టెదు విధంబునఁ బెట్టుదు బ్రహ్మఁ దిట్టుదున్. విరా. 2-220

ఎట్టకేని అవ్య. (ఎట్టకున్ + ఏని) ఎట్టకేని

చాలసేపటికి, చిట్ట చివరకు, అతి ప్రయాసమున, అతి కష్టము మీఁదఁ.

తే. ఇట్లు ప్రార్థించి పాంచాలి యెట్టకేని, సింహబలు మందిరం బల్లఁ జేర నరిగి, యొల్లఁ బోవుచు బెబ్బులియున్న పొదరు, సొచ్చు లేడి చందంబునఁ జొచ్చుటయును. విరా. 2-112

వ. . . . ఇక్కార్యంబున దోషంబు లేదు విని ద్రకరణంబయిన నా హృదయ శల్యంబు నుద్ధరింపుమని ధృతరాష్ట్రు నెట్టకేనియు నొడంబఱిచి దుర్యోధనుండు. ఆది. 6-180

ఎట్టకేనియు దే. అవ్య. ద్రు.

ఎట్టకేని.

వ. ఈ దేవియును (కుంతి) బతితోడన పోవ సమకట్టినం బుత్త్రరక్ష ణార్థంబు మునిగణ ప్రార్థితయై యెట్టకేనియు ధృత ప్రాణ యయ్యె. ఆది. 5-156

ఎట్టకేలకు దే. అవ్య. ద్రు. (ఎట్టకున్ + ఏలకు)

ఎట్టకేని.

చ. అనుటయు నెట్టకేలకు ధరాధిపుఁ డట్టుల కాక యంచు. విరా. 1-287

చ. ఒకరుఁడ తాను భీతి వెగడొందెడు రెండవ కన్ను నెట్ట కేలకు దగఁ దేర్చునప్పుడు బలంబులతోఁ గురురాజు సూడ. విరా. 5-886

ఎట్టి దే. విశ. (ఎట్టు + ఇ)

ఎటువంటి.

ఆ. ఎట్టి సాధ్వులకును బుట్టిన యిండ్లమ బెద్దకాల మునికి తద్ద తగదు. ఆది. 4-65

తే. యోగి యెట్టి యాహారంబు లుడుగపలయు. శాంతి. 5-591

(ప్రశంసాదులను దెల్పును.)

ఉ. ఎట్టిలా వెట్టి పరాక్రమస్ఫురణ మెట్టి రయంబని పిచ్చలింపఁగన్. భీష్మ. 1-260

ఎట్టిపాటివారు దే. సర్వ. బహు.

ఎంతటి వారు.

ఆ. దైవ వశమున, నెట్టిపాటివారు నెట్లుఁగారె. శాంతి. 4-426

ఎట్టిండు; ఎట్టిఁడు దే. సర్వ. ఏక. (ఎట్టి + వాడు)

ఎటువంటి వాఁడు.

క. తిరిరి సుత జన్మం బెట్టిం,డవు నొకో దేవరుఁడు నాకు ననుచుం. ఆది. 4-252

క. ఇతఁడెట్టిఁ డైన నేమగు, నతనికి సఖుఁడెట్టె బక మహాత్తర సఖ్యం, బితనిం బాత్రముఁ జేయదె. శాంతి. 3-492; శాంతి. 4-418

ఎట్టు దే. అవ్య. ఎటు

ఏ విధము, ఏ ప్రకారము.

ఉ. ... ఇప్పు డిటు బ్రుంగుడుపాటునఁ బొందఁ బూచి నా, కెట్టు
మనంబు పట్టు ధృతి యెమ్మెయిఁ దూలక నిల్చుఁ జెప్పుమా.
విరా. 2-192

ఎట్టులు దే. అవ్య. ఎటు, ఎటులు
ఏ విధముగా, ఏ ప్రకారముగా.

ఆ. అనిన ధౌమ్యుఁ డిట్టులనియె నీ వత్సర, మొకఁడు నెట్టులయిన
నుడిగి మడిగి, సంకటముల కోర్చి చరియించి యాపద, నిస్తరించి
పిదప నెగడవలయు: విరా. 1-143

తే. ఎప్పు డెయ్యెడ నేమిట నెట్టులరయ, వలసె నెమ్మెయి నారయు,
మలసి డస్సి నొచ్చియైనను. విరా. 2-214

ఎట్టులొకో (ఎట్టులు + ఒకో)
ఏవిధముగాఁ గానున్నదో - ఏ విధముగాఁ బరిణమించునో.

ఆ. ... ఇమ్మని, యేల సైఁచు నింక నెట్టు లొకో. అర. 2-327

ఎట్టెట్టు (ఎట్టు + ఎట్టు)
ఏమేమి (ఆశ్చర్యమున్ను దెలుపును.)

సీ. అనవుడు రాక్షసుం డట్టహాసంబుతో, నెట్టెట్టు భీముండ
యాతఁడేమి. అర. 1-116

ఎట్లొకో ఎట్లొకో
ఏ విధముగాఁ బరిణమించునో.

క. ఇట్టగు టెఱుఁగక వచ్చితి, మెట్టొకొ మన భంగి పేరలిందఱును
గడున్ బెట్టిదులు. విరా. 4-54

ఏపట్టున నైనను, ఎట్టి పరిస్థితి యందైనను.

ఆ. ఎట్లనియేని గూర్తు రింతులు మాకని, విశ్వసించు వారు వెడఁగు
లెందు. అర. 2-164

ఎట్లు ఎటులు, ఎట్టులు
1. ఏ ప్రకారము.

వ. తత్ప్రకారంబు నడపెద నది యెట్లనిన. విరా. 1-48

2. ఏ ప్రదేశము, ఏ తావు.

(భీష్ముఁడు కర్ణునితో)

చ. నెపమిడి యోహటించి యిటు నీవు దొలంగినఁ బోవ వచ్చునే-
కుపిత మనస్కుఁడై నరుఁడు గూల్చఁ గ్రమంబున దొడ్డలెల్లఁ జూ
వ్వ పిదప నెట్లుఁ జొచ్చెదు. ఉద్యో. 4-249

(ఎట్లుఁ జొచ్చెదు = ఏ తావునకుఁ బోయెదవు)

ఇది సం. ము అకాడమీ ప్రతుల పాఠము. ఎట్లుఁజచ్చెదు పాఠాంత రము - అనంద ప్రతి ఎట్లుఁ జచ్చెదు—పాఠము ఎట్లుఁ జొచ్చెదు పాఠాంత రము. ఎట్లుఁ జచ్చెదు = ఏ విధముగా నైనను జచ్చెదవు.)

3. ఇది వ్యతిరేక క్రియలపై 'ఏల' అను నర్థముతోఁ బ్రయోగింపఁబడి యుక్తార్థమునందు నిశ్చయమును దెల్పును.

ఆ. ... ఇట్లు పడిన వీరలు పదపడి, తమకు నగ్గమైన తటి జయింప
రెట్లు - (నిశ్చయముగా జయించిరి.) విరా. 1-56

4. అన్ని విధముల.

ఆ. రాజు నొద్దఁ బలుపురకు సంకటముగాఁగఁ దిరుగు పనుల కెంత
తేజమయిన, వాని బుద్ధి గలుగు వారొల్లర మీఁదఁ జేటు దెచ్చు
టెట్లు సిద్ధమగుట. విరా. 1-126

5. సంబంధ సర్వనామముగా నుపయోగించుట.

ఎట్లు - అట్లు

వ. మీతండ్రి నీకును దమ్ములకును వాసుదేవునకు నెట్లు ప్రియంబట్లు
సేయు వాఁడ కాక. ఉద్యో. 1-377

ఎట్లుచెప్పిన; ఎట్లుసెప్పిన దే. అ. క్రి.

ఏ విధముగా అనుకొనినను, ఏ ప్రకారముగా ఆలోచించినను.

చ. ఇది వెను కాము చందమున నేరతయు భీషణమై జనంబులన్, బెద
రఁగఁ జేయు; నట్లగుటఁ బెట్టి చనన్ వలయుం దలంచి నా, హృద
యము దీనిఁ గాయుటకు నియ్యకొనం జొరదెట్లు చె. (ప్పె), న్పినం
దుది నొకచోట వైచుటయ తోఁచిన కార్యము నయ్యెడుం గటా.
విరా. 1-160

ఎట్లాకా, ఎట్లాకో, ఎట్లాకా్ర, ఎట్లాకో్ర, ఎట్లా-

క. ముని నాయక మృత్యువు ప్రభు, వని విందుము లోకమువకు నది యెట్లా కా. ద్రోణ. 2-159 (ఏ ప్రకారమో)

క. ... హారు లి, త్రటి సీథులు ద్రావక తెప్పిటి లెట్లాకా శత్రు సైన్య భీకర మూర్తి.
ద్రోణ. 3-160 (ఏమి కారణమో) ద్రోణ. 5-46.

ఎట్లాకో

1. ఏమగునో, ఏది జరుగునో.

ఉ. ఎండకు వాన కోర్చి తన యిల్లు ప్రవాసపుఁ జోటునాక యొ్కొ కొండు నలంగుడున్ నిదురకుం దఱిదప్పెడు దప్పిపుట్టె నొ,క్కం డన యెట్లాకోయనక. విరా. 1-185.

2. ఏమి కారణమో,

సీ. శుభ లక్షణాంగి యీ సుందరి సైరంధ్రి, యగు టెట్లాకో యని వగచు వారు. విరా. 2-146; శాంతి. 6-398

3 ఎందులకు జరుగఁ గూడదు, జరుగ వచ్చును అని భావము.

చ. ... ఈ బలం,బుల కధినాథుగా ద్రుపద భూపతి బట్టముఁ గట్టు టెట్లాకో. ఉద్యో. 4-99.

ఉ. ... విక్రమా,వర్జిత వైరి భీముఁడును వారికిఁ దోడుగ నేఁగు టెట్లా కో. ద్రోణ. 4-129.

3. ఎటుల సాధ్యపడునో.

వ. మునుల వలన శూద్ర జాతి భామలందుఁ బ్రభవించిన వారికి బ్రహ్మర్షిత్వంబు గల్గుటది యెట్లాకో యని వితర్కించి.
అను. 2-26

వ. బ్రాహ్మణునకు శూద్రజాతియందు భార్యా పరిగ్రహంబు సేయం దగు నని విందు నతనికి భార్యలు మువ్వురని నిర్దేశించితి రది యెట్లాకో యనుటయు. అను. 2-280.

ఎట్లాకా్ర

ఏమగునో, ఏది జరుగునో.

మ. ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొనిరిం కెట్లొకొ యంచున్
భయం బొదవం. విరా. 3-27

ఎట్లొకో

ఎట్లు జరుగునో, ఎట్లు సాధ్యపడునో.

క. ఏము నిను మత్స్యరాజ్య, శ్రీమహిమకు నెల్ల యుక్తుఁ జేయఁ
దలంపం,గా మా మనోరథమునకు, నీ మాట విరుద్ధ మయ్యె నిది
యెట్లొకో. విరా. 1-286

ఎట్లో

సంభవము కామిని సూచించును.

క. మేలు దొరకొను విధమెట్లో. శాంతి. 3-133

ఎడ[1] దే. వి.

1. స్థానము, చోటు.

తే. ఇట్లు దమదమ వర్తిల్లు నెడల సకల, జనములకు హృదయాను
రంజన మొనర్చి. విరా. 2-8

క. మన మొక యేవుర మీ యం,గనయుం దోనరుగు దేరఁగా
నెయ్యెడఁ బో,యిన నెఱుఁగకుందురు రె. విరా. 1-59

వ. సరిగా రెండెడలకు, నరులు సనుటఁ గోరి మనమునన్.

అను. 5-160

ఆ. ... పార్థు, నరిగి నెడక మనము నరిగి యతని యున్నచోన ప్రీతి
నుండుద మిందుఁడ, నేల యనుచుఁ బౌరులెల్లఁ దెరలి,

ఆది. 6-142 అర. 2-178

2. ఎడము, అంతరము.

వ. అంత నంకుమంత్సుందు శాంతనుం డగుచు వచ్చె నట్టి యెడం గదిసి
కవ్వడి గాంగేయుపైఁ గ్రూర నారాచ నికరంబులు నిగిడించి
పరం ద్రోచిన. భీష్మ. 3-411

వ. యోధవీరులుం గుమారులు నొక్క పెట్ట ధృష్టద్యుమ్నుం జొరి
విన నతండు ద్రోణ దత్త ప్రమోహాస్త్ర బాణంబున వారినందఱ
నిశ్చేష్టితులం జేసినప్పుడు దప్పి దీర్చికొన నెడగని యనిలనందనుం

డొక్క మడవున మధుర శిశిర జలంబులఁ బానంబుచేసి.

భీష్మ. 2-378

3. అవకాశము, వ్యవధానము.

వ. ఇవ్విధంబునం గృపాశ్వత్థామ శల్యవృషసేనులు దెంపుసేసి సైంధవున కడ్డంబైనం జూచి యాసవ్యసాచి యతనిఁ దెగఁజూడ నెడగొనక యవుడుగఱచుచుఁ బ్రొద్దుదిక్కు గనుంగొనినఁ గేశవుం డిట్లనియె. ద్రోణ. 4-311

క. కొండొక యెడఁగని శాంతనవుం డాఖండల తనూభవుని డాయూఁ పుద్దండ భుజబలము మెఱయఁ బ్రచండాస్త్రహతముసేసె

విరా. 5-175

తే. శోకభయ కారణంబులు లోకమున ననేకములు దానఁ దలసూపు శోకములకు, భయములకు బుద్ధినెడయీఁడు పండితుండు, మూఢుఁ డవి ద్రోవనేరండు మునుఁగు వగల. శాంతి. 1-188

ఉ. నాకెడ యిమ్ములెమ్మి కురునాథు మనఃప్రియ ధర్మపత్ని నే, నేకత మెట్లులుండుదు మహీపతితోడనపోదు. ఆది. 5-144

తే. తేరు డిగ్గి పారించెఁ గ్రీడి గాండివ గుణంబు.

చ. ఎడగని యబ్బలంబు గడు నేర్తెఱఁ గిట్టి మహాస్త్రశస్త్రముల్గడు వడిఁ గుప్పఁగూరగఁ జలంబునబైఁ దొరగింప.

ద్రోణ. 3-151, 152

శ్లో. ఇదం ఛిద్రమితి జ్ఞాత్వా ధరణిస్థం ధనంజయమ్.

సం. భా. ద్రోణ. 99-42

4. సమయము.

క. అమరనగరంబున కరిగినయెడ నూర్వశి నన్ను నపుంసకుంగా శపియించిన. విరా. 1-87

వ. అదియును నిలిచి మార్కొన్న యప్పుడును నడచు నెడనుగాదు.

శల్య. 2-305

శ. గెలుపు నెడనేయు నెడవడిఁ బఱచునెడం బెనఁగునెడ నపారబలంబుల్, మెఱయునెడ భీమునకు నంద్రొటుఁ గిద్పడఁ దొడఁగి రుద్ధ

తులు రాజసుతుల్. ఆది. 5-164

సీ. ఇతని విక్రమ మాశ్రయించియశాదె య,య్యెడ లక్కయిల్లు వెల్వ
డఁగఁ గంటి,మి. ఆది. 6-278; అను. 2-195

5. గడువు, వ్యవధి.

వ. ...అర్ధేని వహింపకడకుం ఆని సముచితంబుగాఁ దదీయ సాంగ
త్యంబున కెడవలికి గొనివచ్చునది. ఉద్యో. 1-162; ఉద్యో. 1-166

(ఎడవలికి = గడువుగా మాటాడుకొని అని తాత్పర్యము)

ఉ. అల్లన యింతి యిట్లనియె నారసి వాసవు కల్మిలేమియుం, దెల్లము
గా నెఱింగికొని తేఁకువ వేకిట వచ్చుటొప్పు నా, యుల్లము శంకి
తం బగుచు నుండఁగ వేగిరపాటు మేలె నీ,వెల్ల నెఱుంగు దిప్పు
డెడ యిచ్చుట యుక్తము నాకుఁ జూడఁగన్. ఉద్యో. 1-165

సీ. పలుకుల కెడలేదు బాణాసనము గొని,చను దెమ్ము నా తోడ.
ఆది. 8-118

6. విరామము, విచ్ఛిత్తి.

తే. పుత్త్రి వినుమేను దక్షుని పుత్త్రి నన్నుఁ, జావకున కిచ్చె మా
తండ్రి బాల్యమునను, నన్ను నతఁ డంత యొల్లఁడు నాకుఁ బలికి,
నెపుడు నెడలేని పొందుగా నీవొనర్పు. అర. 5-259

7. తెఱపి, తీఱిక.

ఆ. వేగ జాముగలుగ నెడనిద్రఁ బొందుదు,గాని రాజ్యభారకార్య
యుక్తి, సజ్జనయన నాకు నాహారనిద్రల, కెడయు లేదు సువ్వె
యెల్లప్రొద్దు. అర. 5-303

8. మధ్యము (నడిమి ప్రదేశము)

సీ. ...నూత్నముక్తాదామముల తోడఁ, గుసుమమాలిక నెడ గ్రుచ్చి
ప్రేలఁ గట్టించి. విరా. 5-386

తే. ...మీ తండ్రి క్రీడపై నడర నడుమఁ, జొచ్చె సాత్యకి యన్న దీసు
తుఁడు శక్తి,వైవ మెయివాల్చి యది పట్టి వైచె మగుడ, నాతఁడా
భీష్ముఁ డెడఁ దుమ్ముమాడె నధిప. భీష్మ. 3-285

క. కదిసి శరాసనగురు డిరు,వది యేను శరంబులేయఁ బార్థుఁడు వా
నిం, గుదియించి విశాలాస్య, ప్రదరము లడరింపఁ గుంభభవుఁ
డెడఁ ద్రుంచెన్. ద్రోణ. 3–75

క. అని మామఁ బలుకు పలుకులు, విని యశ్వత్థామ క్రోధవివశుం
డయి గ్ర,క్కున వాలు వెఱికికొని క,ర్ణుని దెసకుం గవియ భూవ
రుం డెడ సొచ్చెన్. ద్రోణ. 5–106

9. ప్రవేశము, చొరవ.

వ. ...పృథివి శాసింప భవదీయ విభవం బుజ్జ్వలంబై యొరుల కెడ
లేక చెల్లుచున్న నెంత యొప్పగునో యటు విచారింపుము.
ఉద్యో. 2–89

10. స్థితి, సందర్భము.

వ. విప్రుని దండించు నెడలునుం గలవు శుక్రుండును జెప్పిన వాఁడు
వినుము. శాంతి. 2–174

వ. పద్మవ్యూహంబు సంఘటించునెడ వివిధ దేశంబుల రాజులు దళం
బులును. ద్రోణ. 2–4

11. వీలు, అనుకూల్యము.

చ. ఎడగని వాలు బల్లెమున నేసె వెసం దునియంగ ద్రోణుఁడు.
ద్రోణ. 2–112

క. ఇవి మీ కన్నియుఁ జేయఁగ, నవునని తలఁపకుఁడు భూసురాహుతి
మంత్రో,ద్భవ దారుణ దహనశిఖల్, గవిసిన నెద్దియును జేయఁగా
నెడ గలదే. ఆది. 2–182

12. దూరము.

చ. తడ వగుదెంచె బమ్మికిఁ బ్రదక్షిణ వృత్తిగఁ దేరువోవ ని,మ్మెడ
గలుగంగఁ బోయెఁ బసులిప్పుడ కూడుదమన్న. విరా. 4–171

(ఎడగలుగంగ = దూరముగా)

క. వేత్ర హస్తులు దొలంగు తొలంగుం డని యెడ గలుగ బడియ
(ఎడ గలుగంగ = దూరముగా నుండునట్లు.) భీష్మ. 3–169

వ. పవమానసూనుం డవమాన పూర్వకంబున నీవెందులదాన వింత ప్రొద్దేల వచ్చి తెట వోయెదెడ గలిగి పొమ్మనిన విని హిడింబ యిట్లనియె. ఆది. 6-191

సీ. అడవిలో నిద్రావశాత్ములమై యున్న, మన నిద్రఁ దెలుపఁగా దని హిడింబ, యెడ గల్గఁ గొని పోయి యెక్కటి సంపిన. ఆది. 6-278

చ. ... అచ్చటన్, జను లెడయేట గాంచు నెలిసాలక. విరా. 2-247

13. అలస్యము, విలంబము.

క. ధరణీసురులకుఁ గడు, నెరగై నెడ నెఱిఁగి యెడయుఁ జేయుదురె మహా,పురుషులని నరుఁడు విలుగొని. (ఎడయున్ = అలస్యమును) ఆది. 8-119

14. విధము.

సీ. ... అబోయల సమద వృత్తి, నెట్టకేలకు నొకయెడ మాన్చి. మౌస. 1-188

(ఒక యెడ = ఒక విధముగా — అతి కష్టము మీద—అని భావము.)

15. అడ్డు.

వ, అనిన విని కుటిలం బగు నతని యభిప్రాయంబునకు రోసి యస్త్ర గురుఁ డవ్వరంబునకు నేమేనియు నెడపెట్టి యిచ్చు వాఁడుగా నూహించి. ద్రోణ. 1-112

శ్లో. సత్య జిహ్మమభిప్రాయం, జ్ఞాత్వా ద్రోణోర్థ తత్త్వవిత్.
తం వరం సాంతరం తస్మై దదౌ సంచిత్య బుద్ధిమాన్.
సం. భార. ద్రోణ. 12-19

విశే.

16. అధికము, మిక్కిలి.

చూ. ఎడదప్పు.

అవ్య. ద్రు.

17. అందు, విషయమున.

తే. ... తల్లి ప్రజల, యెడ విరోధంబు వాటించు టెంత మేలు.
ఉద్యో. 3-265

క. మా తండ్రియెడం జేసిన, పాతకము కతంబుగాఁగఁ బాంచాల నికృష్టతుని మెద నిను. కర్ణ. 2-327

క. ... సజ్జన సేవ్య యన్నదానము, మును లధికంబండ్రు పాపములఁ బాపు నెడన్. అను. 4-270

ఎడ2 వై. వి. ఎడఁద, ఎడ్ద, ఎడ్డ, ఎడ. (సం. హృద్)

హృదయము.

తే. దీని కెడ నియ్యకొని వేడ్క నూని కృతిప, తిత్వ మర్థించి వచ్చితిఁ దిక్కశర్మ. విరా. 1-18

క. ... కుమ్మరి కోలను సారెం బోలితిం దలఁచి చూడు మెడన్.
అను. 1-16

తే. ... బెట్టులూకుఁ, డడరి యన్న కులానుజు నంపవెల్లి, ముంప నతఁడేచి పటు ఖల్లమున శిరంబుఁ, ద్రుంచె నన్నల యెడలు సంతోష మొంద. శల్య. 1-386; విరా. 5-62

ఎడ3 విణ.

స్వల్పము.

ఆ. కర్షకునకు నేల కాల మెఱుంగుట, యట్టి కాని కేది సంభవించె, నందు విలువ మొదలనగు లాభమును నెడ, వ్యయము గల్గుటయు శివప్రదములు. అను. 5-75

ఎడఁగాంచు దే. స. క్రి.

దూరమునఁ జూచు.

మత్త:—మహామునీంద్రుల యాశ్రమం బెడఁగాంచె నంభోరుహాక్షి పురా సమార్జిత పుణ్యకర్మ ఫలంబునన్. అర. 2-96

ఎడఁజొచ్చు దే. అ. క్రి.

1. నడుమఁ జొరఁబడు.

ఆ. అప్పు డర్జునుండు దప్పక చూచి యా, బలము పసుల కడ్డపడక యుండ, నెడ సొరంగ వలయు నిట యెద్దు కొనుమని పనిచె.

మత్స్యభూమిపాల మతుని. విరా. 4-267

క. ఎడఁజొచ్చి చిత్రసేనుఁడు, వడముడిపై నేయ. భీష్మ. 3-57

2 అడ్డుపడు.

క. ద్రోణాచార్యుండు సుత,త్రాణ పరత్వమునఁ గృష్ణు తమ్మునిపై, నక్షీణోద్ధతిఁ గవియుడు గీ,ర్వాణాధిప సుతుఁడు వచ్చి వడినెడఁ జొచ్చెన్. భీష్మ. 3-218

ఎదఁద వై. వి. ఎద్ద, ఎడ్డ, ఎద[2] (సం. హృదయము)

హృదయము, మనస్సు.

తే. వికట విస్ఫురదసిచర్మ వివిధ చిత్ర, గతులు చూపఱ యెదఁద కద్భుతము సేయ. ద్రోణ. 1-171

తే. ఎడఁద సొగయించు మాటల నెలమి మిగుల. విరా. 2-64

ఎడఁబడు దే. అ. క్రి.

ఊఱట గొను, విశ్రాంతిపొందు, తెంపు అగు.

క. ఎడఁబడక యహోరాత్రులు, వడిఁగొని చదివింప నిట్లు వలయునె. అర. 3-238

ఎడఁబాయు దే. అ. క్రి.

విడుచు, త్యజించు, పాయు.

ఉ. హా యను ధర్మరాజ తనయా యను నన్నెడఁబాయ నీకుఁ బన్నె యను. ద్రోణ. 2-242

ఎడగను దే. అ. క్రి.

వ్యవధి పొందు, అవకాశము పొందు, వీలు చూచుకొను.

చ. ఎడగని వాలు బల్లెమున నేసె వెసం దునియంగ ద్రోణుఁడు. ద్రోణ. 2-112

క. రేయును బగలును విదురుఁడు, నీయొద్దన యునికిఁ జేసి నేరము పలుకన్, మా యిష్టం బెఱిఁగింపఁగ, ధీయుత యెడఁగంటి మిన్ని దివసంబులకున్. ఆది. 8-18

ఎడగర దే. వి.

చిత్త స్వాస్థ్యములేమి, నిద్రలేమి వలనఁ గలుగు వేగిరపాటు లేక తొట్రుపాటు.

చూ. ఎడగరపడు.

ఎడగరపడు దే. అ. క్రి.

చిత్తస్వాస్థ్యము లేకుండు. నిద్రలేమి వలనఁ గలుగు వేగిరపాటు లేక తొట్రుపాటును బొందు.

సీ. ...నీవు డస్సి,యున్నవాఁడవు నిద్రయును లేకయున్న నీ,వెడ గర పడితి యీ యడవిలోన. సౌప్తి. 1-61

శ్లో. చిరం తే జాగ్రత స్తాత స్వప తావన్నిశామిమామ్
విశ్రాంతశ్చ వినిద్రశ్చ స్వస్థ చిత్తశ్చ మానద.
సం. భా. సౌప్తి. 4-4, 5 (వావిళ్ల)

ఎడగలయు; ఎడగలుగు దే. అ. క్రి.

1. దూరముగాఁ జేరు, దూరముగా నుండు.

క. నిలిచిన సకల జనులు నెడ,గలిగి బలసి నిలిచిరపుడు. కల్యా. 2-280

(ఎడగలసి — అని సం.ము పాఠము అప్పుడు నిదియే యర్థము)

వ. వేత్రహస్తులు బొలంగు తొలంగుండని సందడి నెడగలుగ జడియ. భీష్మ. 3-169

వ. ధృతరాష్ట్రుండు గొండొక యెడకలుగం జనియె. ఆశ్ర. 1-157

2. వ్యవధియుండు, సావకాశము చిక్కు.

క. ఇవి మీ కన్నియుఁ జేయఁగ, నవునని తలఁపకుఁడు భూసురాహుతి మంత్రో,ద్భవదారుణ దహనశిఖల్, గవిసిన నెద్దియును జేయఁగా నెడగలదే. ఆది. 2-182

ఎడతెంపి దే. వి.

వ్యవధానము.

చ. ...భయంపడి యిద్దెస వచ్చెనేని న,త్తఱగయిపోమె యంచు నెడ తెంపిగఁ గొందఱు వాయఁబాఱఁగన్. విరా. 5-61

(ఎడతెంపు-అని పాఠాం)

ఎడతెంపు దే. వి.

చూ-ఎడతెంపి.

ఎడతెగు దే. అ. క్రి.

ఎడపడు, విచ్ఛిన్నమగు.

క. ద్రోణుఁడు రయమున వేసిన, బాణము లెడతెగక యొక్కబాణమ పోలెన్, శ్రేణియయి వోవఁ బార్థుఁడు, రేణువు గావించుఁ గంటిరే చిత్రగతిన్. విరా. 5-129; విరా. 5-41

క. జనవినుత యగ్నిహోత్రం,బును సంతానమును వేదములు నెడ తెగఁగాఁ, జన దుత్తమ వంశజులకు. ఆది. 4-181; ఆది. 4-221

ఎడత్రెవ్వు దే. అ. క్రి.

ఎడతెగు, విచ్ఛిన్నమగు.

క. వెనకువ యెడత్రెవ్వక పదు, నెనిమిది దివసములు సెల్లె. కల్యా. 1-848

క. మడు వింకఁగఁ బాఱెడు నీ,రెడ త్రెవ్విన నొండుచోటఁ జేఁగఁగ రాదె,ప్పుడు నింకని నీఝ్ఝరులుగల, మడువునకుం బోవవలదె మనకిట్టి యెడన్. శాంతి. 8-186

ఎడదవ్వు దే. వి.

మిక్కిలి కాలవ్యవధి, చాలాకాలము గడచుట.

క. ఎఱుఁగఁడొకో నన్ను నెఱిఁగియు, నెఱుఁగని యట్లుండు నొక్కొ యెడ దవ్వగుటన్, మఱచెనొకో ముగ్ధు లధిపులు, మఱవరె బహుకార్యభారమగ్నులు గారే. ఆది. 4-68

ఎడదాఁటు దే. అ. క్రి.

లంఘించు, ఉఱుకు.

చ. కరిపతి జిట్టుఁగం దిరిగి క్రమ్మఱ నూల్కొని వృష్ణి వీరు నుద్ధుర రథ ముద్ధతింబెనఁచి తొండమునన్ వెసనెత్తి వీచివై,చె రయము మైనతం డిలకుఁ జిత్రముగా నెడదాఁటి పోయె. ద్రోణ. 1-824

ఎడనుడుగు దే. అ. క్రి.

నడుమమాను, మధ్యలో విరమించు.

క. ...తక్షకుఁ, దలరఁగఁ బ్రేరేపకేల దానెడ నుడుగున్. ఆది. 2-178

ఎడనెడ దే. వి.

అః క్రీడక క్రీడ.

వ. పశ్చిమాభిముఖ ప్రయాణంబుల నెడనెడ వన్యాహారంబుల శరీర యాత్రలు నడుపుచు. విరా. 1-147

2. అప్పుడప్పుడు.

వ. తమకంబు నెడనెడ నతిముఖీం ప్రథంబు దెసకు నతఁడు వాఱ విడిచిన విశిఖంబులు నూఱు గలవు. ద్రోణ 2-228

3. మధ్యమధ్య, నడుమనడుమ.

సీ. కజ్జబులును బండ్లు గంధమాల్యంబులు, ధృతరాష్ట్రి సుతుఁడు పుత్తెరఁ బ్రీతి, నెడనెడఁ గొనివచ్చి యిచ్చిన వానినెల్లను వేడ్క నను భవించిన విధంబు-తే. సలిపి యనుభవ మొల్లక చనఁగ. ఉద్యో. 3-173

సీ. ఇరుప్రొద్దుగుడుచుచు నెడనెడఁ గుడువక యుండు నాతండు సదోప వాసి. శాంతి. 4-368

ఎడపక దే. అవ్య. (ఎడపు ధాతువుయొక్క వ్యతిరేక క్త్వార్థకము)

1. తొలఁగక, వీడక, వదలక.

వ. ...చలం బెడపక నీమఱంది యన్న కులానుజుల గిట్టి. శల్య. 1-380

ఆ. ...వాని, నడపకయు సిష్టయెడప కతఁడు. శాంతి. 2-222

క....అయ్యేవురు పతులందు ధర్మి వెడపక యుండుం, గావున. ఆది. 7-262

2. వారు, వీరు అను భేదము లేకుండ.

క. అడవులు నేఱులు నవి నీ, పడసిన యవియట్టె పుణ్యభాగీరథి యుప్పు :మిఁగల జనులకెల్లను, నెడపక సేవ్యంబ కాక యది నీయదియే. ఆది. 7-40

మవః పూర్వకముగా.

చ. ఎడపక యర్ఘ్యమచ్యుతున కిచ్చితిమి. సభా. 2-30

శ్లో. మతిపూర్వ మిదం సర్వం చేదిరాజ మయా కృతమ్.
తన్మే నిగద స్తత్త్వం కారణాన్త్ర మే శృణు.
సం. భా, స భా. 42-2

ఎడపడు దే. స. క్రి. (√ఎడ)

1. విడివడు, వీడు.

వ. రేపకడవన లక్ష్మి పురశ్రీ నలంకరించు వడువున నెడపక యెల్లెడల నిగుడు విభాతకుసుమ కదంబ పరిమళంబునై యున్నంత.
విరా. 2-240

2. ఒకటి వెంట నొకటి వచ్చు.

ఆ. బ్రదుకు చేటు పొగడు వడుట దూఱొందుట, యీగి వేఁడుకొనుట యిట్లు మఱియుఁ, గలుగు సౌఖ్యదుఃఖములు వచ్చునెడపడి, వాని కింత యేల వగవ నధిప.
ఉద్యో 2-79

శ్లో సుఖం చ దుఃఖం చ భవాభవౌ చ, లాభాలాభౌ మరణం జీవితం చ, పర్యాయశః సర్వమేతే స్పృశన్తి త స్మాద్ధీరో నచ హృష్యేన్న శోచేత్
సం భా, ఉద్యో. 35-47

3. ఆలస్యమగు, జాగగు, తడయు.

క. ఉనగుడుగు మోహనాస్త్రము, విడువకు మను నెలుఁగుతోడ వేగంబున న,య్యెడ కేఁగుదెంచి నారదుఁ, డెడపడు టించుకయు లేక యిట్లను నాతోన్.
ఉద్యో 4-349

4. దూరమగు.

సీ ముక్తకామస్థితి నమ్మూఁడు మార్గములను, నడచి పరంబున కెడపడకుండుదు ముక్తి వైరాగ్యకమూలనూవె.
శాంతి. 6-174

ఎడపు దే. స. క్రి. (√ఎడయు)

1. విడుచు, వీడు, త్యజించు.

సీ. తొడఁగిన పని చలం బెడపక యతిదుష్కరంబైనఁ గడతేర్చు ప్రభువులార.
విరా. 3-21; శాంతి. 2-222

వ. ఇట్లు దన తురగసముదయంబు సమయుటయుఁ జలం బెడపక నీ మఱంది యన్నకులానుజుం గిట్టి
శల్య, 1-880

2. తొలఁగించు.

క. నా కిడు దలఁపనేరక, శ్రీకినెడపి పాడి యింత సేయక పుత్త్రా, నీక సుహృద్బాంధవులం, బోకార్చితి బ్రతుకుటింకఁ బొసఁగునె చెపుమా
స్త్రీ. 1–18

3. తప్పించు.

క. ...కిలెడసిన జంత్రము, వడుపునఁ బడనేసె నతని వాసవి యధిపా.
ద్రోణ. 3-79; ద్రోణ. 1-371

ఎడపెట్టు; ఎడవెట్టు దే. స. క్రి. (√ఎడపడు)

1. విడుచు, విడిచిపెట్టు.

గీ. దినము లెడపెట్టి కుడుచుచు. అను. 4–148

క. గెలుపును నోటమియుననిఁ, గలుగవె యెడపెట్టి యెట్టి ఘనులకు నిమ్మెఁ, బలుకుదురే తగువారిం, తులువా నీకులము గుణముఁ దోఁచెం బ్రజకున్. ద్రోణ. 4–289

(ఎడపెట్టు = ఒక దానిని విడిచి యొకటి ఒకటి తరువాత నొకటి ఎడుపడి అని భావము).

2, అడ్డుగాబెట్టు, మితిగాఁ బెట్టు.

ఆ. గురుని ప్రతిన వింటె వెరవున లావునఁ జేసి దీని బొంకు సేయవలయు నెఱుఁగు మతఁడు నిన్ను నెడవెట్టి పలికిన, వాఁడు గానఁ జెప్ప వలసె నీకు. ద్రోణ. 1–116

వ. అనిన విని కుటిలంబగు నతని యభిప్రాయంబునకు రోసి యస్త్ర గురుం డవ్వరంబునకు నేమేనియు నెడవెట్టి యిచ్చువాఁడుగా నూహించి. ద్రోణ. 1–112

శ్లో. తస్య జిహ్మ మభిప్రాయం జ్ఞాత్వా ద్రోణోఽర్థ తత్త్వవిత్, తం వరం సాంతరం తస్మై దదౌ సంచిత్య బుద్ధిమాన్.
సం. భార-ద్రోణ. 12–19

ఎడపొందు దే. వి.

మనసు తగిలియుండుట.

క. వలలుని దెస మాలిని చూడ్కుల తెఱఁ గెడపొందుఁ దెలిపెడుం
గంటిరె పిరలు వచ్చిన సమయంబును, దలఁపఁగ నొక్కటియ
యవ్విధం బెట్లొకొ. విరా. 2-200

ఎడమ దే. విశే.

సవ్యము, డాపలిది.

ఉ. ధర్మము మాని యూరులు గదం బొడిసేసిన యంతఁ బోక దుష్క
ర్ముఁడు వాయుజుం డెడమకాల శిరంబంటు దన్నె. సౌప్తి. 1-221

ఎడమడియు దే. అ. క్రి.

సమయము దాఁటిపోవు, అదనుచెడు.

క. కురుపతికి జయము గోరెడు, గురుపుత్త్రుఁడు మున్న యేలొకొ
యిటు తఱికిం బోరక యెడమడిసినను మఱి, వెరవుం జేవయును
జూప వేడుకవడియెన్. సౌప్తి. 1-207

ఎడమడుగు; ఎడమడువు క్రి. విశే. (ఎడమ + అడుగు)

1. వ్యత్యస్తము, తాఱుమాఱైనది.

క నడిపింపఁగఁ బోఁపింపఁగ, నెడమడువై కలఁగినప్పు డేర్పఱుపఁగ
నేఁ, గడుసేర్తుఁ బేర్చునాదగు, కడిమియు నీ సైన్యమునకు గొనెన
గాదే. ఉద్యో. 4-214

2. విపరీతము, విరుద్ధము,

క. పొడవునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁది బలంబునను జూడఁగా
ననదృశు నీ కొడుకని యాతని నెంతయు, నెడనుడుగుగఁ జూప
దెత్తె యిందఱు నగగాన్.

వ ఇట్టి లోకవిరుద్ధంబులకే మోడుదు మయుక్తంబులయిన పలుకులు
పలుకక. ఆది. 4-100, 101

ఎడమిచ్చు దే. అ. క్రి.

అవకాశమిచ్చు.

తే. అతిథులకు నెడమిచ్చి యాహారములను, భక్తి నాత్మీయములలోనఁ
బంచిపెట్టి. ఆశ్వ. 2-170

(ఎడమిచ్చి = ఆతిథ్యమిచ్చి అని ఇక్కడ భావము)

ఎడము దే. వి.

1. నడిమి భాగము, మధ్య ప్రదేశము.

సీ. కవట లొండొంటితోఁ గదియుచు నెడములు ద్రిమ్మరి ప్రబ్బఁగ
సొంపు మిగులు వాని. విరా. 1-162

2. చోటు, స్థలము, అవకాశము.

ఆ. అనఘ నీ ప్రయత్నమున నా శరీరంబు, పొదలె నిందు నాకు మొ
దల నెడము, సాలనట్లుగాన మేలుగ నొండొక యెడకుఁ గొంచుఁ
బొమ్ము కడఁగి నన్ను.

వ. అనిన నతం డాజలచరంబులఁ గైకొనిపోయి యొక్క బావి
యందు విడిచిన నది యెప్పటి యట్ల యక్కజంబుగాఁ బొదలి
తనకు నవ్వాపియందు నవకాశంబు పర్యాప్తం బగుటం జెప్పి
యతనిచేత గంగమడువున విడువంబడి కాలక్రమంబున నచ్చోటఁ
దిరుగం బట్టు చాలకున్న నతం డెత్తికొనిపోయి సముద్రంబునం
బెట్టిన నది వాని కిట్లనియె. అర. 4—221, 222

శ్లో. అథ మత్స్య మనుం దృష్ట్వా పునరేవాభ్యభాషత,
భగవన్ సాధు మేఽద్యాన్యత్ స్థానం సంప్రతిపాదయ,
సం. భా. అర. 147-14

సీ. గరుసులు గడవంగఁ గదలి యల్లల్లన, యెత్తుచు నెడముల నుత్త
రించి. అర. 4-228

ఎడమేను దే. వి.

వక్షస్థలము.

సీ. ఎడమేని నెత్తావి సుడియంగఁ బయ్యెద, సగము దూలించి పై
మగుడ దిగిచి. విరా. 2-64

ఎడయుగు దే. అ. క్రి. (√ఎడ)

దూరమగు.

చ. జను లెడయాటగాంచు నెటిసాలక. విరా. 2-247

ఎడయాట దే. వి.

సమీపమునఁ దిరుగాడుట.

చ. జను లెడయాట గాంచు నెటి సాలక. విరా. 2-247

(ఇది పాఠాంతరము)

ఎడయిచ్చు దే. అ. క్రి.

1. గడువొసఁగు, వ్యవధి యిచ్చు.

ఉ. ...న్యాయుల్లము శంకితం బగుచు నుండఁగ వేగిరపాటు మేలె నీ వెల్ల నెఱుంగు దివ్వు దెడయిచ్చుట యుక్తము నాకుఁ జూడగన్. ఉద్యో. 1-165

2. అవకాశ మొసఁగు.

క. వగపున కెడ యీకుము న్యెవ్వగఁ గుందిన మానవుండు వైరుల చేతం, దెగుగాని తనదు కార్యముఁ, దగ నొనరింపఁగ లేఁడు తగు నే వగవన్. ద్రోణ. 2-357; ఆది. 5-144

3. తావొసంగు, చోటిచ్చు.

క. సీతయ్యె ననుచు నల్లన, యాతని శయనమున కరిగి యతఁ డెడ యీఁగా, నా తల్పంబున నొకదెసఁ, బ్రీత హృదయయై శయించెఁ బృథ్వీనాథా. అను. 2-13

ఎడయుడుగు దే. అ. క్రి.

నడుమ విరమించు, విశ్రాంతి తీసికొను.

వ. భీమజరాసంధు లెడయుడుగక యొండొరులం బట్టియుఁ గిట్టియు నడిచియుం బొడిచియుఁ దాచియుం ద్రోచియు మహాయుద్ధంబు సేయుచు. సభా. 1-206

ఎదరు దే. అ. క్రి.

విఱుగు, భగ్నమగు.

చ. తడయక ఘోరదర్శన సుదర్శనపావకుచే దహింపఁగాఁ బడి పరమేశ్వరోగ్రశరపావకదగ్ధ పురత్రయాభమై, యెదిరి ధరిత్రిమీఁదఁ బడియెం జెడి సౌంభక మంత సాల్వుఁడుం, బడయె మదీయ చక్ర పటుపాతరయంబున రెండు వ్రయ్యలై. అర. 1-198

వి.

1. భంగము, అవమానము.

చ ...మానినికిం దనుఁదాన కాచికో, లొదవిన దానఁజేసి సభనొచ్చెము
దక్కినఁ బాండునందనుల్, బ్రదికిరి గాక యయ్యెడరు రాచకొ
మారుల కోర్చునట్టిదే ఉద్యో. 1-848

2. కీడు, హాని.

క. ఈనలుపురుదక్కఁగ మన,వేనల నొక్కొరునికైనఁ జేడ్పడని
భటుం, గానం జెవి కెడరైనం, బూని తలఁగు నతఁడచూవె పురుషుం
డెందున్. విరా. 2-231

ఆ. పుత్రదార బంధుమిత్ర సక్తుఁడు రోంపిఁ, బడిన గజమునట్ల యె
డరు నొందు, భోగజాలపరుఁడు వాగురాజాల సం,పతిత మృగ
ఝషముల భంగిఁ దలరు. శాంతి 6-318

3. యుక్త సమయము, అదను, తఱి.

ఆ. తలఁపఁ గ్రూరమతులు దార్తరాష్ట్రులు గడు, నెగ్గు సేయఁ జూతు
రెడరు వేచి. అర· 6-194

4. ఆపద

వ. ఇట్లు విరథుండును వికల హస్తుండునునై విషణ్ణుండగు నన్నర
నాథుఁడు వెడంగగుటం గటకటంబడి యాకంకటంబు నిష్ఫలంబను
బుద్ధింబుచ్చివైచి యొండొక కవచంబు దొడిగె నయ్యెడరు గనుం
గొని శీఘ్రంబునం దత్సైనికోత్తములు చతురంగ బహుబలంబు
లతోఁ గలిసి కవ్వడిం జుట్టుముట్టె. ద్రోణ. 3-209

శ్లో. తం కృచ్ఛ్రామాపదం ప్రాప్తం దృష్ట్వా పరమధన్వినం,
సమావేతుః పరీప్సంతో ధనంజయ శరార్దితమ్.
సం.భా ద్రోణ. 108-32

ఎడలు వి. ఎడ

1. తావు, చోటు.

వ తనయొద్దంగల యోధవీరు లెయ్యెడల లేమి దెల్లంబయినను
మాకుఁ జేదోడు ధర్మంబు గలదు. ఉద్యో. 1-877

వ, మీరెల్లను వలయునెడల నిలిచి భీష్మునకుఁ గావలిగావలయు.
భీష్మ. 1-174

సీ. ఉన్నతంబులయి నెడలెక్కుచు. ఆర. 3-312

తే. నాలుగే నెడల మాత్రఁ గన్నదానం దృప్తుండనై యున్నమేలు. శాంతి 1-58

క, నాయట్లువడిన యంగన లేయెడలం గలరె. శాంతి. 1-58

ఆ. జలములున్న యెడలు వెలయఁజూచి, యననువస్థలంబులని జను లెఱుఁగక, యుండునట్లుగా మయుండు సేసె. సభా. 1-12

2. సమయము.

తే. పఱియ వావంగఁ దునియఁగా విఱువ వలయు, నెడలఁ గాళ్లలఁ జేతులఁ దొడలఁబట్టి, కడఁగి యనువుగఁజేసి ప్రొయ్యెదుడుఁ గాని, కత్తిగొడ్డలి యడుగ నేఁ గట్టియలకు. విరా. 1-78

ఆ. అవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు గుప్తవర్తనములు గాఁగఁ, జలుపవలయు నృపతి గొలువున్న యెడల శాస్త్రహారముతైనఁ గెలని కెగ్గులగుట. విరా. 1-187

విణ.

అధికము.

క. దుర్జనునకు సంపద లెడలయ్యెను నాతని, మొదలిటి సంపదలతో సమూలంబు చెడున్. సభా. 2-202

ఎడల అవ్య. ద్రుత. ఎడ[1]

విషయమున, సందర్భమున.

ఆ. కథ జగత్ప్రసిద్ధ గావునఁ బూర్వపర్వార్థ యుక్తిసేయునట్టి యెడల, యత్నమించుకంత యయినను వలవదు. విరా. 1-42

క. శిలచేవ మ్రానుదెప్పగ, జలనిధిఁ గడవ దొరకొనిన చాడ్పునఁ బాత్రంబులు గాని యెడల దానంబులఁ బాపము నిస్తరించు బుద్ధి దలఁచినన్. శాంతి. 1-330

ఎతలఁద్రోచు దే. స. క్రి.

ఎతలించు, తొలఁగద్రోయు, పరిత్యజించు

తే. మేలు గడువేగ చేయరు కాలపాశబద్ధులై యేమరుటఁజేసి పడఁతి

మనుజు,లింత యెఱుఁగుట సంసార మెడలఁ ద్రోచు,నట్టి విసువుటఁ బుట్టించు నది హితంబు. అను 5-289

ఎడలించు దే. స. క్రి. (√ఎడలు) ఎడలఁజేయు

1. తొలఁగించు, ఊడఁదీయు.

క. బంధుశతంబులు శౌర్యమ,దాంధములై శక్తిసంపదాభీలతమై, సింధుర సదృశత నున్నను, సంధుల సంధు లెడలించి చంపుదు రతనిన్. విరా. 1-325

వ. ఇట్లుత్తరుండు సమారూఢ శమీవృక్షుం డగుటయు నరదంబు పయి నిలుచుండి పాండవ మధ్యముండు వేవేగ విడువు మనవుడు నతండు నాయుధసంచయ బంధం బెడలించిన. విరా. 4-118

వ. ...ధర్మతనయుండు దన నికేతనంబున కరిగి యచట నిఖిల పరిజనంబులుం దాను సన్నాహంబు లెడలించి శూన్యాకారులై యున్న సమయంబునం దమ్మునిడస కూరిమి నారం గూరిన వగ పెంపున ధైర్యంబు సొంపటి వివర్ణ వదనుం డగుచు నిట్లనియె. ద్రోణ. 2-187

2. త్యజించు, విడుచు.

సీ. పన్నిన పగలపై సన్నాహమంతయు, నెడలించి నడచుట యెట్టు లొక్కొ. భీష్మ. 1-154

తే. తాను గ్రోధాదు లెడలించుఁగాని ముక్తి,దెచ్చి యీదొక థంగి ముక్తికిఁ బథంబు,నగుట ననపాయమగు నుపాయం బనంగ, వలసె నీ నేర్పు పేరిందువంశవర్య. శాంతి. 5-371

3. వదల్చు.

సీ. కీలుకాఁ డెడలింపఁ గెడసిన బొమ్మల, కైవడిఁ బటుతురంగ వ్రజంబు. ద్రోణ. 3-62

ఎడలు దే. అ. క్రి.

తొలఁగు.

సీ. ...ద్రుపద, తనయా సుభద్రలు ధర్మజుం డనుజు లాశువు సంజీవితుఁ జేయకున్న -ఆ- బ్రదుక రవ్వయమున కుదక పిండప్రదా,

నంబు లెడలు. అశ్వ. 3-170

చ. అలసత యొప్పఁగాఁ దరుణి యమ్మునివల్లభు బ్రోల నున్న నా,
మిళిత సుగంధ బంధురసమీర వశంబునఁ దూలి చాలపై, వలువెడ
లన్ బయల్పడియె వల్దకుచంబులుఁ గతుయుగ్మమున్, లలిత కృశో
దరంబుఁ దరళత్రివళీయుత రోమరాజియున్. ఆది. 4-43

2. పడలు.

వ. పయింబడిన వీరులం గీలెడలిన యంత్రంబులం బోలె నేలంగూల
నేయుచు. భీష్మ. 3-137

క. ఆరయ నెందును గౌరవ, భారం బెడలంగనీక పాతివ్రత్యా, చారము
మైవర్తింతురు, సైరంధ్రీ జాతివారు సౌజన్యమునన్.
విరా. 1-112

3. తగ్గు, క్షీణించు, నశించు.

సీ. కాళ్లయొప్పిద మాఁడుకట్టునుజ్జ్వలము సేయంగ సంకుల బాహు
లంద మెడల, విరా. 1-228

క. గురునలుక నాకు నస్త్రస్ఫురణ మెడలెనంద్రు జనులు బొంకది.
ఉద్యో. 2-266

క. దగ్ధములై నట్టులు సమ్యగ్దైర్యము లెడలె మండె నాయుధ చయ
మున్. విరా. 4-88; విరా. 5-208; విరా. 1-294

4. విఱుఁగు, తునుఁగు.

సీ. ...చాపము సిడమెడల రెంట, నేసిన. భీష్మ. 3-19

5. చెడు.

క. అంబయు నట సాళ్వునికడ, కుం బోయిన నతఁడు భీష్ముకొనిపోయిన
దా, నిం బరచుం గైకొన ధర్మం బే కన్యాత్వ మెడలె మగువా
నీకున్. ఉద్యో. 4-278

6. విభిన్నమగు.

(భీష్ముఁడు) క. కురువంశ మెడల వచ్చినఁ, బరమోపాయమున
మగుడఁబడసెన్. స్త్రీ. 2-111

7. ఛిన్నాభిన్నమగు.

క. సేనాపతిత్వమునకుం, బూని యొకఁడు నడపకున్నఁ బొడవడఁగదె
యీ, సేనయనిఁ గర్ణధార వి,హీనంబగు కలము జలధి నెడలిన
భంగిన్. ద్రోణ. 1-60

8. వికలమగు.

చ. తనువు ఘనాస్త్రశస్త్రములు తాఁకిన నొప్పిని దప్పిపుట్టెనా,తునము
వశంబు గా కెడలె మాటల చందము చూడ మీరు ద,స్సినయటు
లున్న వారలు. శల్య. 2-33

9. పగులు, ఛిన్నమగు.

సీ. ...నృప విను కడవకు సారిసై, నమర మృత్తిక యిడునపుడు విరి
యు,టయు వెరవారఁ బట్టఁగరాక చెడుటయు, వాని యెత్తెడు
నెడ వ్రయ్యుటయును -తే- నెత్తియొకచోట డించిన నెడలుట
యును, నెండి యవియుటయును నావమిడినఁ బగిలి,పోవుటయు
వాడు జనులచేఁ బొలియుటయును గలుగు గతిమేనికెట్లును గలుగుఁ
జేటు. స్త్రీ. 1-34

10. వృథయగు, వ్యర్థమగు.

వ. ...అవ్వాలమ్ము,లు నమ్మెయిన వమ్మైన విషాదంబున వాసుదేవుం
డు వాసవి కిట్లనియె.

క. మున్నెన్నఁడు నివ్విధమేఁ, గన్నదిగా దమ్ములెడలె గాండీవములా,
వు స్నీ భుజముల శక్తియు, మిన్నకపోఁ జిత్రమిది యమిత్ర
ధ్వంసీ. ద్రోణ. 3-197

11. భేదమును బొందు,

తే. ఈగి మన్ననఁ గలఁగంగనీక పొదిలి, యధికముగ గణముఖ్యుల
నాదరించి, పనులు గొనువది తమలోనఁ బాయకుండఁ, బ్రోవు
నెడలిన రాజ్యంబు పొలుపుదప్పు. శాంతి. 3-40

12. చచ్చు.

ఆ. గొడ్డు బడుగుఁ దెవులుగొంటుఁ బ్రగే పెడలిన, దాని నెచ్చ చేసి

నూనమైన, యట్టిదాని నొకట నాయాసపడియున్న, ద్దాని నీరు గో ప్రదాన విదులు. అను. 2-402

క. కదుఁగూర్తుఁ గవ్వడికి న, య్యెడలు గలుగ నేను బ్రదికియుండు దుఁగా కె,క్కడి బ్రదుకు నాకు నాతం, డెడలిన వప్పార్థుఁగాతు నెల్ల విధములన్. ద్రోణ. 2-349

సీ. శరణన్న మ్రొక్కినఁ దురగాళి యెడలిన నోరుతోడఁ బోరుచు నున్న నెట్టి -అ- పగతునైనఁ జంపఁదగదు. శాంతి. 2-420

13. విఘ్నమగు, భంగపడు.

ఆ. ఏను గర్తననుట యెఱుఁగమి దాఁగర్త, యేని నేమిఫలము నెడల కుండి, నఖిల కర్మములును నాచరించుచు నున్న, వాఁడె కాన కర్తగాఁడు దాను. శాంతి. 4-376

14 లయించు, హరించు.

క. అతనిఁ బొడువు సంకల్పం, బతుల జ్ఞానంబు దాని నడచును విజ్ఞా, నితఁ దద్బలముఁ బురుషదే, హితనుం గాలంబు వరుస నెడలం జేయున్. శాంతి. 5-76

స. క్రి.

విడుచు.

శా. ఉద్యద్విక్రములైన యీ ద్రుపద మత్స్యోర్వీపతుల్ నిన్ను సం, పద్యోగోజ్జ్వలుఁ జేయఁబూని కడఁక ప్రాణంబు లీ నున్న ని,ట్లు ద్యోగం బెడలంగ నేమిటికి నీ కుర్వీశ. భీష్మ. 2-18

తే. క్రియ లహంకారమునఁ గల్గుఁ గ్రియలవలన, దేహసంబంధ మెడ లక తిరుగవలయు. శాంతి. 4-291

క. ... ఆ తం, డబు మెడలక మఱియు నేనె నధికరయమునన్. భీష్మ. 2-308

ఆ. ... మా, తలి ప్రతోద మెడలి ధరణిఁబడియె. అర. 4-68

ఎడసేయు దే. అ. క్రి.

1. నిరాకరించు, అలక్ష్యము చేయు.

(కీచకుఁడు సుదేష్ణతో)

ఉ. బుద్ధులు సెప్పు చెల్లఁ గటువో విడు మెమ్మెయి నైన సౌఖ్యసంసిద్ధి
యొనర్పు నాకు నెడసేసినఁ దాపము రూపుమాపు నా. వృద్ధియ
కోరుదేని నవివేకివి నీవని నన్ను నిట్లసంబద్ధము లైన వాక్య
ములు పల్కఁగ వే పిలిపింపు కోమలిన్. విరా. 2-76

క. కొడుకుల నిందఱ నిల్లడ, యిడి పరలోకమున కరిగె నెడసేయక
యిప్పుడ వీరలఁ గురువృద్ధుల, కడకుం గొనిపోవలయు గజ
పురమునకున్. ఆది. 5-148

వ. పుత్త్రమిత్త్ర బాంధవ బలసంపన్నుం డైన ద్రుపదు నొద్దఁ బాండవు
లుండ వా రైన వారలం గృష్ణ బలదేవులు యదువృష్ణి భోజాంధక
వర్గంబులతో వచ్చి కూడిన నెవ్వరు సాధింప నోపరు గావున నెడ
సేయక ద్రుపదుండు పాండవుల విడుచునట్లుగా భేదింతము.
ఆది. 8-22

2 తప్పించుకొను.

వ. సత్పాత్ర దానక్రియ నిర్వర్తించి తత్ఫలంబు మున్ను దనకు
గోదాన ఫలంబిచ్చిన యతని కిచ్చు వాఁడయిన నతండును గొను
వాఁడయి యుండి కొనక యెడసేసి తిరుగందిరుగ.
శాంతి. 4-156

తే. అమరి యున్నాఁడ నా బారి కగ్గమైతి, పడుదు గాకింక నీకు
నెక్కడకుఁ బోవ, ఎచ్చు ననవుడు నిదియేల పెచ్చు పెరిఁగి,
యాల మెడసేసి యనిలజ ద్రేపెఁ దిట్లు. శల్య. 2-248

స. క్రి.

3. పరిత్యజించు.

క. తమియింప వలయు నొకఁ డెఱుఁగమి నీమే నన్ననంతఁ గటకటఁ
బడి ఘోరమణుని కార్యస్థితి చిత్తములం దెడసేయునట్టి తర మే
మీరల్. విరా. 4-225

4. ఉపేక్షించు.

ఆ. పెల వృద్ధరాజు లెడసేసిరో పార్థు, నరిగి నెడక మనము నరిగి
యతని, యున్నచోన ప్రీతి నుండఁద మిందుండ, నేల యనుచుఁ

బౌరులెల్లఁ దెరలి. ఆది. 6-142

5. త్రోసిపుచ్చు, తిరస్కరించు.

వ. కావున నిక్కార్యం బెడ సేయక యొక్కరుం బనుపవలయు. ఉద్యో. 1-20

చ. కురువంశ వర్య నీవలుగక విన్ము శుక్కలకు నావసథంబు త్రివిష్టపంబునం, గలుగునె నీకు నిష్ఠురత గల్గదు దీనిఁ బరిత్య జించినం, జలము కొనంగ నేల శుభ సంగమనం బెడ సేతఁ గృత్యమే. మహా. 1-54

ఎడసొచ్చు దే. అ. క్రి.

1. జాగగు, ఆలస్యమగు.

ఉ. వీనులఁ దియ్య మెక్క మును విన్కిఁ బరస్పర రాగవృత్తిలో, నూనినఁ జూచు వేడుకల మవ్విళులూరెడు నెమ్మనంబు లంచొ నొక యింత సేపు నెడసొచ్చుట కోర్వక యుండ నున్న యమ్మా నినియుం గుమారుఁడును మారవికారము లంకురింపఁగన్. విరా. 5-398

2. అడ్డపడు, అడ్డము వచ్చు.

వ. అప్పాంచాలసూనుండు సురనదీసూను మార్కొనుటయు మద్ర నాథుం డెడసొచ్చి మహానలాస్త్రంబు ప్రయోగించిన. భీష్మ. 3-55

క. అని మామఁ బలుకు పలుకులు, విని యశ్వత్థామ క్రోధ వివశుండయి గ్రక్కున వాలు వెటికికొని కర్ణుని దెసకుం గవియ భూవరుండెడ సొచ్చెన్. ద్రోణ. 5-106

ఆ. నృపతి తోడఁ గూడి కృపుఁడును నెడసొచ్చె. ద్రోణ. 5-107

ఎడు అవ.

తద్ధర్మార్థముల యందు ప్రథమైకవచన 'ను' వర్ణకము పరమైనపుడు ఆగమముగను, తద్వర్ణ కార్థమునందు ప్రత్యయముగను వచ్చును.

1, వర్తమాన కాలమును దెలుపును.

క. ఖగ్గజములు మిన్నకయును, మ్రొగ్గెడు నుత్తమ తురంగములు

బాష్పజలం, బగ్గలము విడుచుచున్నవి, తగ్గెదుఁ గారణము లేక
తడబఁడి పడగన్. విరా. 4-87

2. తాచ్ఛీల్యమును దెల్పును.

క. కడు ననురక్తియు నేర్పును, గడఁకయుఁ గలవారి నులుక కడనఁగ
నెగ్గుల్, నొడివెదు వివేకశూన్యుల, కడ నుండెదు నంతకంటె
గష్టము గలదే. ఆది. 3-149

3. భవష్యత్కాలమును దెలుపును,

వ. ...నాగముఖ్యులనెల్ల వాసుకి చెలియలైన జరత్కారువునకు జర
త్కారుండను మహామునికిం బుట్టెదు వాఁడధికతేజస్వి యాస్తీ
కుండను మహాముని జనమేజయ సమారబ్ధ సర్పకుల ప్రళయంబు
వలన రక్షించును; ఆది. 2-137

4. భూతకాలమును దెల్పును.

సీ. కరుఁల ద్రుంచెడువేళ గిరుల దున్మాడు సం,క్రందను కైవడి గాన
వచ్చు శల్య. 1-232

క. తడఁబడఁబడియెదు రవమును, బడి కాలెదు రవముఁ గాలి పలు
దెఱఁగుల ద్ర,స్సెదు రవమును దిగ్వలయము, గడుగొని
ప్రమోయించె నురగకాయోత్థితమై. ఆది. 2-215

ద్రు.

5. ఆశీశ్శాప సంప్రార్థనములందు క్రియా ప్రత్యయములకు వచ్చు ఆదే
శము. దీనికి అచ్చుపరమైనచో 'మ' వచ్చును. ఆశీస్సునకు.

క. ...యయాతికి నీకును నయిన యీ వివాహమునం దపక్రమ
దోషంబు లేకుండెదు మని వరంబిచ్చి. ఆది. 3-169

శాపమునకు.

క. పతిహీనలైన భామిను, లతి ధనవతులయ్యుఁ గులజలయ్యును
ననలంకృతలయ్యెదు మాంగల్య రహిత లయ్యెదుఁ గృపణ
వృత్తి నితి మొదలుగాన్. ఆది. 4-229

ఎద్ద ఎడఁద

హృదయము.

క. వికచ ముఖుఁడగుచు శాత్రవు,లకు హితులగునట్టి వారలం గని
ధూపా,లకుఁ డెడ్డ కత్తెరయు నా,లుక బెల్లమునై మనంబులుం
గన వలయున్. శాంతి. 3-268; శాంతి. 6-835

తే. వీఁడు దనకంటెఁ బ్రాజ్ఞుండు లేఁడుజగతి, నెందునని సంతతమ్ముఁ
దానెడ్డఁ దలఁచుఁ, దాన నిట్టయ్యెనంచు బ్రేపా నిరూఢ,బుద్ధి
నరుగుచునుండె నప్పురుష వరుఁడు. మహా. 1-36

ఎడ్డ ఎడఁద

హృదయము.

ఉ. ఏనొక పాపభావమును నెడ్డఁ దలంపకయుండు నట్లుగా,
అర. 2-215

ఎత్తించికొనిపోవు దే. స. క్రి. (√ఎత్తు)

మోయించుకొని పోవు.

వ. అచిరకాలంబునకు విష్ణుండు విహాగపతిం బుత్తెంచి యెత్తించి
కొనిపోయి. శాంతి. 6-374

ఎత్తించు దే. స. క్రి. (√ఎత్తు)

1. పైకిలేవదీయించు (పతాకము మొ.) పైకి నెగురఁ జేయు.

వ. సన్నాహ సౌందర్యము నొంది తాలధ్వజం బెత్తించి మెఱసె.
విరా. 4-237; శల్య. 1-193

2. నాటించు. (డేరాలు మొ.) వేయించు.

వ. ...విశాల రమణీయంబైన బహిరంగణంబునం బటకుటీరం బెత్తించి
విడిసి. ఉద్యో. 3-147

ఎత్తికొను దే. అ. క్రి. (√ఎత్తు)

పూను, సిద్ధపడు. యత్నించు.

తే. ఇంత పాపంబు సేయంగ నెత్తికొంటి, మయ్యొ రాజ్యలోభంబున
నఖిలబంధు, జనుల వధియింపఁ దొరఁగిరి మని రథంబు, మీఁదఁ
గూర్చుండఁ బడియెఁ జేయూదికొనుచు. భీష్మ. 1-188

"శ్లో॥ అహో బత మహాత్పాపం కర్తుం వ్యవసితా వయమ్."
సం. భాం భీష్మ. 1-45

ఆ. ఎట్టికష్టుఁడైన నిట్టి పాపము సేయ, నెత్తికొనునె ధరణి నీవుదక్క — అర. 6-252

స. క్రి.

1. గ్రహించు, పట్టుకొను.

క. వేఱొక్క విల్లెత్తికొని — విరా. 5-102

ఆ. అనుశస్త్రమ్ము తేరి యందున్న ఘనగదా, దండ మెత్తికొని యుదగ్ర వృత్తి, బరతదేవుఁ డయ్యెఁ దరుణవయస్కుఁడన, ట్లవని కుఱికి పోయి యతని వ్రేసె. — విరా. 3-217

2. వహించు, మోయు.

గీ. వాయువేగంబులైన తద్వాహనముల, భీష్ము తేరెత్తికొని పాఱెఁ బృథివి యద్రువ. — భీష్మ. 2-82

(భీముఁడు ఘటోత్కచునితో)

తే. అబల యిది శవన్మాత్ర నిత్యార్థ్యగమన, యన్నదియెవది గజరాజ ఖేలగమన, దీని నీ వెత్తికొని చనుదెమ్ము మా సమీపమున నని సుతు నియమించె నపుడు. — అర. 3-306

వ. వాఁడు పిత్రువచన చోదితుండై యిమ్మార్గం బతిపరుష శిలా విషమంబు పాదచారుల కగమ్యంబు గావున మిమ్ముండఱ నెత్తికొని యశ్రమంబున నరిగెదనని ధౌమ్య పాండవ ద్రౌపదులం దా నెత్తుకొని బ్రాహ్మణుల నెత్తికొనం దన రాక్షస బలంబులం బంచె. — అర. 3-307

3. నెత్తి బుజములు మొదలగు వాని మీఁదఁ బెట్టుకొను.

క. మహనీయ బహుళ పూజా, సహితంబుగ భోజనంబు సంతృప్తిగ న,మ్మహితాత్ముండు నడపి దుర్వహ భారముగాఁగఁ గనకరాశియు మణులన్.

చ. కుడిచిన పళ్ళెరంబున నకుంఠిత హర్షముతోడ నిచ్చినం, గడు ముదమంది యెత్తికొని గాఢభరంబునం మార్చి మోవఁగా, మెడయును వీఁపు మూఁపులును మిక్కిలి నొవ్వఁగఁ గొంకుపోవ నెఱకుఁడు

వెస నేగు దెంచెఁ గని కొక్కెర సమ్మదమంద మట్టికిన్.
శాంతి. 3-494; 495

4. చేతులతోఁ దీసికొను, చేతులలోనికిఁ దీసికొను

వ. అని యంత సిలువని వలవంత పెంపున శాలశవంబు నెత్తికొని యంకతలంబున నిడికొని తదాననం బాలోకించి అశ్వ. 3-188

వ వజ్ర ఘనఘటిత శరీరుండై యిక్ష్వాకుమారుండు మేరుగిరి శృంగంబు లోలె నాకెత్తికొన నశక్యుండయ్యె సభా 1-151

సీ ...ఆశిఖరి సతరు-తే-వల్లరి గుల్మకము గ సువర్ణమయత, వెలుగ బాలుఁడై వెలిఁగె నవ్వీర గర్భ, మచ్చటికి వచ్చి కృత్తిక లాయ్వె యని మృకియ పుత్త్రికుఁ డనుచు నెత్తికొని రనఘ.

వ. ఇ తెలు గుంగున నొక్కట నెత్తికొనుటయు నక్కుమారుండును షణ్ముఖుడై యొక్కపెట్ట సకలకృత్తికాస్తన్యపానం బాచరించె
అను. 8-150-151; ఆది 4-47

5 చంకఁ బెట్టికొను.

వ. అని దాని నతిప్రీతిం బూజించి కొడుకు నెత్తికొని దేవిద్వయంబునకు నిచ్చి జరయను రాక్షసిచేత సంధింపఁబడిన వాఁడు గావున జరాసంధుఁడను పేరిడి. సభా. 1-158

వ. అబ్బాలకు రోదనధ్వని విని యంతిపురంబున నున్న ముదుసలి యవ్వలెల్లం బఱతెంచి మహాహర్షంబుతో వాని నెత్తికొనిరి.
సభా. 1-149

6 నాచికొను; అపహరించు, దొంగిలించు.

లయగ్రాహి :- తఁతులగు దుర్వచన, వృతులను నొండొరుల నెత్తికొని మాంసం, బత్తి తినుటన్. స్త్రీ. 2-8

క. ఆ యసుర నన్ను సూకరమై యప్పుడ యెత్తికొని రయంబునఁ జనుచోన్, ఆది. 1-133

ఎత్తికోలు దే: వి. (√ఎత్తికొను)

1. పూనిక ప్రయత్నము.

వ. ఇట్లు పితామహు నెత్తికోలునకుఁ జిత్తంబు వికసిల్ల ననుజ సహితం బుగా నితనిం బరివేష్టించి, భీష్మ. 1-108

క. తరతరమ ప్రజలఁ దునిమెఁదు, నరునప్పటి యెత్తి కోలునకు సుర విద్యాధరఖేచరులును భీతిం, బొరసిరి తమదెసకు నేమి పుట్టునొ యనుచున్. (ఇట 'విజృంభణము' అని భావము) విరా. 5-64

2. సంకల్పము, ఇచ్ఛ.

ఉ. ...గద పందువు వేయఁగోరు నా, దయ్యపు నెత్తికోలు దుది దాఁకుట గాదె భుజంగ భంజనా. ఉద్యో. 3-67

క. పదివేలఁ బంపఁగా నో,పుదు నేనను నెత్తికోలు పుట్టిన యది నీ; పదునొకఁ డక్షోహిణులను, బదురున నడిపింతు నెదిరి సైన్యము గలతున్. ఉద్యో. 4-406

వ. అలసి డస్సి యెప్పుడెని మీర లడ్డమాడుదు రప్పుడ శపింతు నిట్టిద నా యెత్తికోలు. అను. 2-381

3. పొందుట.

ఉ. ...నీ, కిసరమెత్తికోల్ గలిపి యిప్పుడు కార్యము దప్పఁజూచు నీ, వారలు ముట్టవచ్చిన నవశ్యము వంతకు జాలరుంజుమీ. ఉద్యో. 3-335

ఎత్తిచను దే. అ. క్రి. (√ఎత్తు)

దండయాత్రకుఁ బోవు.

సీ. చిగురులతో సంధిసేసి యంబుజముల, పైకెత్తి చనునట్టి పదతలములు. విరా. 2-67

ఎత్తినడుగులనుండు దే. జాతి. (√ఎత్తు)

ఎత్తిన పాదములనుండి, మునివ్రేళ్ళమీఁద నిలఁచు (ప్రయాణమునకు సంసిద్ధముగా నుండు)

తే. గొంతి కోండ్రడు రెల్లను గురువరేణ్య, యెత్తి నడుగుల నున్న వార త్తపస్వి నీవరిష్ట దర్శింపఁగఁ బోవఁగోరి, యనియె నట్టు లయ్యిరువురు నాడుటయును. ఆశ్ర. 2-25

శ్లో. అగ్రపాద స్థితం చేమం విద్ధి రాజన్ వధూజనమ్.

సం.భా. అశ్వ. 24-17

ఎత్తిపట్టు దే. స. క్రి. (√ఎత్తు)

క్రిందఁ దగులకుండులాగున పైకెత్తియుంచు.

క. పార్థుం డల్ల చేయుదునని గాండివంబు పుచ్చుకొని మఱియు ననుజ్ఞ-గొని మూఁడు వాలమ్ము లభిమంత్రించి పెడతలఁదాఁకి యెత్తి-పట్టుకొని పుంఖంబులు భూమి మోచినిలుచునట్టుగా నేసినం దాత ప్రీతుండై. భీష్మ. 3-412

ఎత్తిపెట్టు దే. స. క్రి. (√ఎత్తు) దెప్పిపొడుచు

తే. ...అబ్బంగిఁ బల్కి తి ముకుందు తోడ నేను మీ రెమ్మెయి రూఢి కెక్కి, వెలుఁగఁ గోరుట కతమునఁ దలఁచి దాని,ననిలసుతుఁడెత్తి పెట్టె నేమనఁగఁ గలదు. అశ్వ. 1-168

ఎత్తిపోవు దే. అ. క్రి. (√ఎత్తు)

దండు వెడలు, యుద్ధమున కరుగు.

వ. అతనిపయి నెత్తిపోయి గోధనంబుల గ్రహించిన. విరా. 3-117

ఎత్తివచ్చు దే. అ. క్రి. (√ఎత్తు)

తే పట్టి యీతనిఁ జెఱఁబెట్టి పాండవులకుఁ దిగులు పుట్టింత మంతట-దెగక యెత్తి, వచ్చి రేసియు నిర్జింపవచ్చు. ఉద్యో. 3-391

ఎత్తివిడియు దే. అ. క్రి. (√ఎత్తు) దండెత్తి చనుదెంచు

దండుదిగు, యుద్ధమునకు సిద్ధపడు.

తే. ఎత్తి విడిసిన వారని యొల్లతప్పుఁ, బాండవులమీఁదఁ బెట్టిన బ్రదుకు గందె. ఉద్యో. 3-369

ఎత్తివైచు దే. స. క్రి. (√ఎత్తు)

పైకెత్తి క్రిందఁ బడవైచు.

ఆ. కచ్చయమరఁబట్టి కాళ్ళును జేతులు, వ్రేల మత్తగజము లీల మెఱయ, ముష్టిబలువు నెఱయ ముక్కున వాతను, నెత్తురొలుక మల్లు నెత్తివైచె. విరా. 2-177

ఎత్తిచె(సె)ప్పు దే. స. క్రి. (√ఎత్తు)

ఉద్ఘాటించు, వెల్లడిచేసి చెప్పు.

వ. ...పాండవాగ్రజుండు వాని ప్రతిజ్ఞావచనంబు లెత్తి చెప్పి మొగ మోడ కదల్చిన. భీష్మ. 3-55

ఎత్తు దే. అ. క్రి.

1. కలుగు.

సీ. కొలువులోపల నిన్న కోపమట్లెత్తిన, దలఁపక నిలిచిన ధైర్య మహిమ. విరా. 2-360

మ, అతులైశ్వర్య విభూతినొప్పు భవదీయంబైన రూపంబు సూ,చు తలం పెత్తెడుఁ బోలునేని దయఁ జతుః ప్రీతిఁ గావింపవే. భీష్మ. 1-206

క. ఆఁకలు దిన్నట్లగునే, కడుపునఁ గుట్టెత్తినపుడు. ద్రోణ, 4-89

క. కౌరవులు సేయు నవమతి, కారణముగఁ గోపమెత్తుఁ గర్ణుని వదనాం, భోరుహముం గనుఁగొన శమ,మారున్ వావశము గాక యంతన బుద్ధిన్. శాంతి. 1-18

2. (పోరుటకు) పూను, కడగు.

శి. నీ యనుజులు దివిజులకు న,జేయులు ధృతరాష్ట్రసుతులఁ జెలుచుట వేఁగే, తోయజ నాశము గజము లీలాయత్తము గాదె యెత్తు మాహవమునకున్. ఉద్యో. 4-112

3. దండెత్తు, పోరుటకై బయలుదేఱు.

ఉ. కౌరవసేన గాదు త్రిజగంబులు వొక్కట యెత్తి వచ్చినం,దేరు బృహన్నలా వశగతిం జరియించిన గెల్వవచ్చు. విరా. 4-22

క. బలవంతుఁడు పైకెత్తిన, బలహీనుఁడు ధనముగోలుపడిన యతఁడు ప్రము,చ్చిల వేచువాఁడుఁ గామా.కుల చిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా. ఉద్యో. 2-21

తే. ఎవ్వరిఁ గొని యతండు, కౌరవులమీఁద నెత్తి రాఁగలుగువాఁడు. ఉద్యో. 2-168

సీ. వానయు సీతును వర్జించి మండు వేసవి గాక మున్న సస్యములపంటు,
లోదవెడు తటి నెత్తునది శత్రుపయి. శాంతి. 3-3

4. అతిశయించు, ఎక్కువవు.

క. దవ్వున విటిగినఁ జౌరులు, నవ్వుదురచె మేలుమేలు నను నాఁగకు
నీ, క్రొవ్వటుగ దేనిఁ దలవడు, మెవ్విధి ఐనితేని నన్నుచు నెత్తిన
క్షితిన్. విరా. 4-71

ఉ. ఎత్తిన వేడ్కఁ గంధరమ్ము లెత్తి మొగంబులు సాఁచి...చిత్తజు కేళిఁ
దేలె విలసిల్లుచు ఐక్కువదోయి వేకువన్. ఉద్యో. 2-109

స. క్రి.

1. లేవదీయు, పైకిఁదీయు.

క. అన్ని మనమునఁ దలపోయుచుఁ, దనతమ్ముని నల్ల నెత్తి దండడి
దొరఁగం,జను శ్రేంచు నశ్రుపూరము, కనుఁగవలో గ్రమింగికొను
చుఁ గామిని పలికెన్. విరా. 2-79

క. పెనురొంపిలోపలను గ్రుంగిన ధేనువు నెత్తుపోలికిని.
కల్యా. 1-158

ఉ. పంబిన శోకభారమునఁ బ్రాణవిమోక్షము గోరి కంఠదేశంబున
రాయి గట్టికొని సన్మనినాథుఁడు నిశ్చితాత్ముఁడై, యంబుధిఁ
జొచ్చినం గడు భయంపడి వార్ధి లసత్తురంగ హస్తంబుల నెత్తి
పెట్టెఁ దపసైకతతీరముఁ జేర నమ్మునిన్.
ఆది. 7-119; విరా. 4-174

2. ఉన్నమితము చేయు, ఊర్ధ్వముగా నుండునట్లు చేయు.

వ. తమ కందువలు రోసి యెత్తిన మెడలును. విరా. 2-240

క. హయములఁ బూన్పుము రథమున, రయమున సిడమెత్తుము,
విరా. 5-42

ఉ. ఎత్తిన వేడ్క కంధరము లెత్తి మొగంబులు సాచి ... ఐక్కువ
దోయి వేకువన్. ఉద్యో. 2-109; విరా. 5-82

3. పైని పెట్టు, మీఁద నుంచు.

అ. నూత పుత్ర యితఁడు వాతల బెద్దమో. పెత్తి నమ్మియున్న

ఘుట్టచోటఁ, గ్రంధుసేయ నాకుఁ గాదని సైరించి, యున్న
బ్రతికి తింక నూరకుండు. ఉద్యో. 4-251

శ్లో॥ సముద్యతోయమ్ భారో మే సమహాన్ సాగరోపమః
సం. భా. ఉద్యో॥, 167-30

4. (అర్ఘ్యము, హవిస్సు మొదలగు వానిని) ఇచ్చు. సమర్పించు.

క॥ అమ్మంత్రము దన్దగు వ్యాసయమ్మునన సక్కన్య నిలిపి యాదిత్యున కర్ఘ్యమెత్తి నాకు నిష్టప్రియమున నీయట్టి కొడుకు నంబ జమ్మితా. ఆది. 5-9

వ॥ దివ్యధిషణుండగు ధిషణుండు గన్నిరోంక నన్నరపతితోఁ దనకై యెత్తిన పురోడాశ భాగంబు విష్ణుదెల్ల వేలుపులుంబోలె నాకు దర్శన గోచరుండై కొనక యదృశ్యుండై కొనియె.
శాంతి 6-364

5 ఇచ్చు. ఒసఁగు.

ఆ॥ అట్టి యవసరమున నమ్మహీపతి నన్నుఁ, దలఁచె నప్పుడేను బల విరోధి, మది నిరోధ ముడిపి మసలక వచ్చి యర్ఘ్యాలు ప్రాణ మెత్తి ప్రమద మెసఁగ. శాంతి 1-271

6. చావు మొదలగు వాని నుండి ఉద్ధరించు, ఉజ్జీవింపఁ జేయు.

క. ... విగతాసులఁ దన, మృదు వచన ప్రశ్న మను నమృతమున నెత్తెన్. ఆది. 6-262

7. మోయు, వహించు.

వ. ... కృష్ణునిచేసన్న నర్జుని వసువునం గనకరత్నమయంబగు నతని పాదపీఠం బతండు ప్రేల్చిన కాళ్లు దిగిచికొన నద్దఱు ముద్దియ యెత్తి తెచ్చి నాకుం బెట్టిన నేనును దానిం గరతలంబున నంటుచు, ధరణీతలంబునఁ గూర్చుండి. ఉద్యో. 2-121

8. తీసికొను, గ్రహించు.

సీ. ఘన శరాసనముఁ ద్రిఖండంబుగాఁ జేసి, నారాచ మొక్కటి వాల్మై మేన, వేఱొక విల్లెత్తి వైసఁ బదునాలుగు, శాత బాణములఁ

బా-చాల సుతుఁడు, గలశజు వేసె. భీష్మ. 1-256

చ. ...విషమెత్తి క్రోలి యదియంగము నారట వెట్ట నన్ని ్యలం గినిసిన యట్ల. ద్రోణ. 4-207

9. చేతఁబట్టుకొను, కైకొను.

వ. అఁటికేయుండు ప్రసన్నవదనుండగుచుం బ్రతిష్ఠితంబులయిన కల శంబులలో నుజ్జ్వలం బగు నొక్కటి ధౌమ్యుం డంది యానెత్తి యా భూపోత్తము నభిషేకించె శాంతి. 1-376

10, చేతులతోఁబట్టి పైకి లేవఁదీయు.

సీ. అనియె నప్పుడు పరమాహ్లాదమునఁ జను,దెంచి గంధర్వులు దేవ మునులు, మరుదశ్వి వసువులు మహితాదరంబున, ధర్మ్మెండు నింద్రుండుఁ దారు నమ్మహాత్మ్మని నెత్తి రథారూఢుఁగాఁ జేసి. మహా. 67

11. పూను, వహించు.

ఆ కారణంబు లేక కౌంతేయులకు బాల్య, మాది గాఁగఁ గీడె యాచ రింతు, పుణ్యపరులు దోడఁ బుట్టువు లార్యులు, వైర మెత్తఁ దగునె వారి తోడ. ఉద్యో. 3-227

ఉ. ... అతం (భీముఁడు) డలుక నెత్తిన యాగద కాలదండ ము, ద్దామ విలాసుఁడై కురుకదంబము లో విహరింపకుంశునే, ఉద్యో. 2-185

సీ. ... తారతమ్యముల్, వెరవునఁ బరికించి వేర మెత్త, వలయుట నెటిగ్గి పలుకక యుండంగఁ, దగుట యూహించు టుత్తమంబు. ఆశ్ర. 1-78; ఉద్యో 2-69; ఉద్యో, 2-218

12. సంకల్పించు, తలఁచు.

సీ. ... తద్విపుల గుణోన్నతి సైఁపక, దుర్యోధనుండు దుష్కార్య మెత్తి - ఆ - దుర్ణయమున శకుని కర్ణ దుశ్శాసనుల్, గటపఁ బాండవులకు నలయ చేయఁ గడఁగె. ఆది. 3-12

13. పెట్టు. (తినిపించు.)

వ. శజ్జులైన పరిచారకు లత్తు రంగంబుల నీరికిందిగిచి ఖాణంబెత్తి

తడవి. ద్రోణ 3-305

శ్లో. పితోపవృత్తాన్ స్నాతాంశ్చ జగ్ధాన్నాన్ సమలంకృతాన్.
సం. భా. ద్రోణ 112-56

14. పట్టి తీసికొని పోవు.

సీ. ఘన కాయ జవ సత్త్వ గజ కచ్ఛపముల నా,క్కెత్తున లీలమై
నెత్తె నితఁడె. అను. 1-270

15. అపహరించు.

తే కామ రసమున నతి తృష్ణుఁడై మనుష్యుఁ, డర్థ తృష్ణా పరి
తాంతరంగుఁడైన, గొఱియ నడవిలో నెత్తెడు కోలుపులియుఁ,
బోలె మృత్యు వాతనిఁ గొనిపోవు దేవి.
అను 5-285; శాంతి, 6-229

16. (కంఠస్వరము) హెచ్చు చేయు (ఈ యర్థమున ఎలుఁగు, గొంతు
మున్నగు శబ్దములతోనే కూడి యుండును.)

క. అత్తఱి సీతనయుం డెలుఁగెత్తి రథికవరులతోడ నిట్లను.
భీష్మ 2—372

17. (దీపము మొదలగు వానిని) వెలిగించు.

సీ. దివియలోఁబడుఁ బ్రువ్వు దివియ యెత్తినవారిఁ బాపంబు వొం
దునే. అను 5-58

18. ప్రయోగింప నుద్యమించు.

క. గురుసుతుఁడు భీమునకు నై,పరమాస్త్రం బెత్తె. అశ్వ. 3-172

19 తూచు,

తే ధనము కలిమియు లేమియుఁ ద్రాసునందు, నిలిపి యెత్తంగ మఱల
నూపె నిర్ధనత్వ, మెక్కుడై దాని దిక్కున నెట్టులన్న.
శాంతి. 4-83

శ్లో. అకించన్యం చ రాజ్యంచ తులయా సమతోలయన్.
సం. భా శాంతి 176-10

20 (భిక్ష) యాచించు, అడుగు.

తే. తగు వేళఁ బర్ణశాలలకు నరిగి, యెత్తగా భిక్ష. శాంతి. 1—58

వి.

1. మారు, తడవ, పర్యాయమ్ము (ఈ యర్థము 'ఒక్క' శబ్దపూర్వకము గనే యుండును.)

ఆ. ఇట్లు దళిమెనేవి నిప్పుడ యాతఁడి, ద్దిక్కువారినెల్ల నొక్కయెత్తు గాఁగఁ బిలుకుమార్చు. ద్రోణ. 5-198

వ. దుశ్శాసన దుష్ప్రహ దుర్ముఖ వివింశతి వికర్ణ చిత్రసేనాదులగు నీ కొడుకు లొకొండొకఁడ జగంబులెల్ల జయింపఁ జాలుదు రందఱు నొక్కమొగంబై త్రోచి నడచిన సవ్యసాచి నొక్కరునిన కాదు పాండవులనెల్ల నొక్కెత్తునవైచి కొననోపుదురు. ఉద్యో. 2—282

సీ. ఘనకాయ జవసత్త్వ గజకచ్ఛపముల నొక్కెత్తున లీలమై నెత్తె నితఁడె. అను. 1-270

2. పన్నుగడ, ఎన్నిక, యుక్తి.

ఉ. ఎత్తునఁ గొందుఁ గౌరవుల నెల్లను మారొగ్గనిరేని గోవులం, దెత్తు ముహూర్తమాత్రమున. చూ. ఎత్తునఁగొను. విరా 4-9

విణ.

సమానమ్ము, సమమ్ము.

వ. దివిజ దానవ గంధర్వాది సమస్త భూతంబులు నాతోడి యెత్తు రాకుండెడినట్టి దోర్వీర్యంబున వెలసి వర్తిల్లుదు.

శ్లో. దేవ దానవ గంధర్వ మనుష్య పతగోరగాః
నసమా మమవీర్యస్య శతాంశేనాపి పిండితాః

సం. భా. శాంతి. 12—17

క. ఈ యున్న రాజులందఱు, వాయుసుతున కొక్కయెత్తు.
ఉద్యో. 3-387, అను. 2-48

ఎత్తుదెంచు దే. అ. క్రి. (√ఎత్తు)

దండెత్తి వచ్చు.

వ. ద్రుపదుపయి నెత్తుదెంచిన ద్రుపదుండును భీతుండై బ్రాహ్మ ణులు మఱుమ్మనిచ్చె. ఆది. 7—191

ఎత్తునఁగొను దే. స. క్రి.

నైపుణ్యముచే జయించు.

చదరంగములోఁ గాయనడపుట యెత్తనఁబడును. అట్టి యెత్తుల చేతనే ఆ యాటల్లో జయము కలుగును. అటులనే చదరంగములో నెత్తు వేయుటకుఁ జూపునట్టి యుక్తిఁజూపి (కౌరవులనెల్ల) తన వశముచేసి కొందునని యుత్తరుని వచనము.

ఉ. ఎత్తునఁ గొందుఁ గౌరవుల నెల్లను మార్కొనిరేని గోవులం,దెత్తు ముహూర్త మాత్రమున. విరా. 4-9

(ఎతెల, ఎత్తల, ఎత్తుర, ఎత్తెర, ఎత్తర, ఇత్తెర) అనునవి పాఠాంతరములు

ఎత్తులువట్టు దే. స. క్రి.

(పూలదండలు) సరిపడునో లేదో యని ఉరువు నెత్తులగు వానిని సరి చూచు

సీ. పువ్వులు బహువిధంబులఁ గట్టి ముడికొక్కభంగిగా నెత్తులు వట్టి యిత్తు. విరా. 1-107

ఎత్తువచ్చు దే. అ. క్రి.

సరితూగు, సమమగు, సాటియగు.

వ. వారెల్లఁ దేజోధైర్య పరాక్రమోపాయ విచారవివేకంబుల నా యెత్తువత్తురె. ఉద్యో. 2-265

ఎత్తెదుచోటు దే. వి.

దండు వెడలు ప్రదేశము.

వ. సుశర్మయు...వేగిరంపుఁ బయనంబులయ్యును బ్రజల నోలాకు పడనీక యెత్తెదు చోట్లను విడిదల యందును లోనుగా నిస్సాణాదులయిన యుద్భట చిహ్నంబులు బ్రకటింపక. విరా. 3-131

ఎత్తెల దే. వి.

చేపలను బట్టుకొనెడి యొకానొక సాధనము.

క. వెరవున నూఁతల్లి నెత్తెలఁ, గరముల మత్స్యముల్లఁబట్టి కడ సంతసముం, బొరయుచుఁ ద్రాళ్లం గ్రువ్వఁగ, ఖరమూహించి మఱిఁ బ్రాప్తకాలజ్ఞుఁడున్. శాంతి. 3-198

ఎత్తెలగొను దే. స. క్రి.

వలతోఁ జేఁపలను బట్టినట్లు అనాయాసముగా (శత్రువులను) పట్టుకొను లేక వశము సేసికొను

ఎత్తెల = చేఁపలను బట్టువల - వలవేసి పెక్కు చేఁపల నొక్క పర్యాయము అనాయాసముగాఁ బట్టిన చందమునఁ గౌరవులనెల్ల నొక్కెత్తునఁ బట్టుకొందును. అని యుత్తరుని బింకపుమాట.

ఉ. ఎత్తెలఁగొందుఁ గౌరవులనెల్లను మార్కొనిరేని గోవులం, దెత్తు ముహూర్త మాత్రమున. విరా. 4-9

(ఇది ప్రాత ప్రతి పాఠము అని సూ. ఆ ని. ఇప్పటి ప్రతులలోనిది పాఠాంతరము) చూ. ఎత్తునఁగొను.

ఎద వై. వి. ఎడఁద

హృదయము, మనసు.

తే. ...సంతోష మెదనిండ నెలవుకొనఁగ. విరా. 1-24

క. ...అన్నాకపతియు సిగ్గెదఁ గదురన్. ఉద్యో. 1-118

క. వాలమ్ములు దాఁకి ధరన్, వ్రాలు భటులఁజూచి యెదలు వడఁకఁగ మేనుల్, దూలఁగఁ దముఁ దాఁకకయును, నాలము సాలించి కొంద అవలఁ జనంగన్. విరా. 5-62

ఎది దే. సర్వ.

ఏది.

సీ. ...ఏకాదశేంద్రియానీక మీక, డింది సందడిఁబడి కుందక యందెదియుం జేనిఁ దనవంక కీడ్వఁజాలు, బుద్ధితత్త్వము గల్గు శుద్ధాత్మకుఁడు. అశ్వ. 2-144

ఎదిరి దే. విశే. (√ఎదురు)

1. అన్యుఁడు ఇతరుఁడు.

క. ఎదిరికి హితమును బ్రియమును, మదికింపును గాఁగఁబలుకు మాటలు పెక్కై, యొదవినను లెస్స యటుగా, కదియది యన కూరకుండి కొంతయు నొప్పున్. ఉద్యో. 2-59

2. ఎదుట నున్నవాఁడు, ఎదుట నున్నది.

క. అని పీడఁగఁ బల్కిన న,మ్మనుజాధముఁ డంతఁబోక మదనోన్మా
దం,బునఁ దన్నెదిరి నెఱుఁగక, వనితకు నిట్లనియె గారవంపు
బలుకులన్. విరా. 2-51

వి.

ప్రతిపక్షుఁడు, విరోధి.

క. మమ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు, నెమ్మి యెఱుఁగు దర్థసిద్ధి నెఱి
యెఱుఁగుదు వా,క్యమ్ముల పద్ధతి నెఱుఁగుదు, పొమ్మెవ్వఁడ
నేను నీకు బుద్ధులు సెప్పన్, ఉద్యో. 3-34

ఎదిరివాడు దే. వి.

ప్రతిపక్షుఁడు, విరోధి.

ఆ. ఎల్లభువనములను నేలుటకైనను, నిట్టి క్రూరకర్మ మెట్లు సేయ,
వచ్చుఁగడఁగి యెదిరివారేమి సేసిన, మాఱుసేయ నాకు మనసు
రాదు. భీష్మ. 1-185

ఎదురఁబడు దే. అ. క్రి.

ఎదుటఁ గనఁబడు, చేఁజిక్కు, వశమగు, యాదృచ్ఛికముగా లభించు.

ఆ. ఎదురఁబడినవాని వదలక శార్దూల,శరభ సామజాది సత్త్వతతులఁ
బట్టి తినుచునున్న యట్టి నాకిప్పుడు, భక్ష్యమైతి వీవు పాండు
పుత్ర. అర. 4-111

ఎదురీఁదు దే. అ. క్రి.

నీటి ప్రవాహమునకు ఎదురుగా ఈఁతకొట్టు, బెట్టిదములగు కష్టములు
డీకొని వానిని తరించుటకు ప్రయత్నించు.

చ. ...వారిజనాభుండు లేని దీనతం,బొరసి కృపైక భాజనతఁ బొం
దిన యప్పురిఁజూచి మానసం, బెరియఁగఁ జొచ్చె నేటికెదురీఁదిన
చాడ్పున నేమి సెప్పుదున్. మౌస. 1-88

ఎదురు దే. అ. క్రి.

మార్కొను, ప్రతిఘటించు.

క. కావున నీ యుద్భట రథి,కావలి నివ్విభునిఁ గాచునట్లుగఁ బనుపం

గావలయు మీరలందఱు, నేవలఁజూచిన శిఖండి కెదురుం జెప్పుదున్. భీష్మ. 1-81

క. పదివేవురు రాజులు దన, కెదిరి పొలిసిరా శిఖండి యేమిటివాఁడై తుదిఁబోయి తన్ను నాజిం, గదియుచుఁ బొలియించె నియతిఁ గడపఁగ వశమే. భీష్మ. 1-48

తే. నకులుఁడును దదనుజుఁడు సాత్యకియు వా సుభద్ర కొడుకును నెదిరిన బలము నెల్ల, బెదరఁజెదర బడల్పడఁజెల్లు సావఁజేయఁగని కౌరవులు సంధి సేయువారు. ఉద్యో. 2-139; ఉద్యో. 3-303

వి. బొ.

పురోభాగము, ముందు, సమక్షము.

ఆ ...ఇందఱు, యెదుర నీవు గోరి తివ్విధంబు. శాంతి. 4-160

తే నేలనాలుగు నెలఁగుల నృపుల కొలువు,లందు నేను వర్తించితి నవనినాథ, యగ్గలించి నాయెదుర బాహాప్పళించి, కడఁగఁ జాలెడు మల్లులఁ గాననెందు. విరా. 2—7

వ నీచహృదయుండగు కీచకుండు దనయెదుర నప్పుడాడిన కర్ణశూలంబులగు మాటలమీఁద. విరా. 2-108

విణ.

1. ముందఱ నున్నది.

వ. అన్నరుం డరగని కతంబునకుఁ గవియు గరుడుని కైవడి నద్దెస కడరె నట్లడరుట యాలోకించి తన కట్టెమటి మొనబెట్టు దాఁకె. కర్ణ. 3-155

2. అన్యుఁడు, ఇతరుఁడు.

తే. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ దేటి, పువ్వుఁదేనియఁగొని యెడుపోల్కి నెదురు, గందకుండఁగఁ గొనునది కార్యఫలము, బొగ్గులకుఁబోలె మొదలంటఁ బొడువఁ జనదు. ఉద్యో. 2-57

క. పదపడి దుస్తరమగు నీ,పదు మూఁడవయేఁడు గడపఁబడుట యెరిది త,మ్మెరు లెఱుఁగమికై యాపద, లొఁదవిన నైరించి రిట్టి యునికియొఁ గలదే. ఉద్యో 1-9

3. అభిముఖుఁడు (ఎదురు మొ మైన వాఁడు) అభిముఖ, అభిముఖ.

క. ఎదురున్న రూపు వలుకఁగ, దుఃఁ గటగటబడవు. ఉద్యో. 1-368

వ. కొంద ఱెదురుగాఁ జనుదెంచిన వారిది యేమి యని యడుగ నశ్వత్థామ వచ్చి పొడుచుచున్న వాఁడనిన సౌప్తి. 1-197

సీ. ఎదురుగా వచ్చిన నెత యేలియు దవ్వు, గలుగ వేతొక త్రోవ దొలఁగు వారు విరా. 2-36

4. ఎదుర్కొన సమర్థమైనది, ప్రతిఘటింపఁ జాలినది-సాటి, సమానము.

క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గాఁరుక్మక విద్యా ప్రౌఢిమై నిరూఢు లయిన యీ,శకుని జయద్రథ దుర్ముఖ, వికర్ణ కర్ణాది యోధ వీరుల కెదురే. విరా. 4-63

తే. ...ఈ వీట నాబల్లిదునకు, నెదురు రథికునిఁ గాన,ననేక హేతి, నిపుణ శార్దూల విక్రమ నీవు దక్క. శల్య. 1-91

వ నీకై మీ తండ్రి యిట్లు నేయఁడయ్యెనేని వారి కెదు రెవ్వరు. ద్రోణ 5-289

5. మారు, బదులు.

సీ. కుల పర్వతావళి కులిశ భయంబున, బెదరి వాపోవు నల్లెదురు సెలఁగె ఉద్యో. 4-116

క్రి. విశ.

1. ఎదురుగా, అభిముఖముగా.

ఎ. నీ కెదురై జయంబు గొనరాదు. ఉద్యో. 1-87

2. సమానముగా.

వ. సుయోధనుఁడు...భీష్ము కడకుంజని శోక గద్గద కంఠుం డగుచు నతనితో నిట్లనియె.

వ. అనిన విని నదీసూనుండు దాను నెదురు శోకించి యతని కిట్లనియె. భీష్మ. 3-76,78

ఎదురుకొ(ర్కొ)ను దే. స. క్రి. (√ఎదురు)

1. మార్కొను, తలపడు.

వ. సుశర్మ తానుం దమ్ముండు సగడంబుగాఁ గోత్తల సేసి రథ సమూహంబుతో విరాట వ్యూహంబు నెదురుకొని. విరా. 3-182

ఉ. శాంతనవుండు నప్డు నిజశంఖము కౌరవ రాజ సైన్యముల్ సంతస మంద నొత్తుచు ససంభ్రమలీల నెదుర్కొనంగ.
విరా. 5-164

క. గురుఁడవు గాక పగతుఁడవె, దురమునఁ గుపితుడగు నిన్నెదుర్కొన నా కొ,క్కరునకు శక్యమె యాపుర,హరున కగుంగాక యనుచు నరుగుచు నుండెన్. ద్రోణ. 3-73

2 ప్రత్యుద్గమించు.

క. హయములఁ బూన్పుము రథమున, రయమున సిడమెత్తు మిపుడ రావలయును గో,చయముగొని యస్మదీయ విజయ మభినందింపఁ బురము జనులెదురుకొనన్. విరా. 4-42

శా. చాటంబంపుఁడు పేర్మి నుత్తరు జయాశ్చర్యంబుఁ బుణ్యాంగనా, కోటిం బుచ్చుఁ డెదుర్కొనంగ.
విరా. 5-242; 389, ఉద్యో. 3-176

ఉ. ...అభుజగేశ్వరు పత్ని యాతనిం, జెచ్చెరఁ దానెర్కొని.
శాంతి. 6-574

అ. క్రి.

అభిముఖమగు, తారసిల్లు.

వ ఆసుకృతి నట సూర్యుండు దనరశ్ముల వహించినడప పద్మతంతు సన్నిభంబైన మార్గంబు ప్రవేశించి చనంజన నూతుస్మండును శీతలుండును సుగంధియు సుఖస్పర్శుండును సప్తమారుతశ్రేష్ఠుండును నగు పవనుం డెదుర్కొని. శాంతి. 5-618

ఎదురుగాలి దే. వి.

ఎదురుగా వీచునట్టి గాలి.

క. వఱకులు మన చేరువఁ బెల్లఱచుట బెట్టెదురు గాలి యడరుట గ్రద్దల్, తఱచయి యాడుట వికృతవు, టఱపులతో రేఁగి కాకు లఱచుట గంటే. కర్ణ. 2-116

ఎదురుచను; ఎదురుసను దే. అ. క్రి.

1. ప్రతిఘటించు.

క. గురుఁడను నురుతరగిరి నిష్ఠుర శృంగిం బుట్టి వచ్చు సునిశిత బాణోత్కర చండ వేగనదికి నెదురు చన రాదయ్యె నపుడు ద్రుపదసుతునకున్. భీష్మ. 2-57

2. ఎదురుగాఁ బోవు.

వ. అని సమస్త జనంబులుఁ దదభిముఖులయి భక్తియుక్తిం బ్రత్యుత్థానంబు సేయం దానును గద్దియ డిగ్గి యెదురు చని నమస్కరించి యతని యాశీర్వాదంబులు గైకొని సగౌరవంబుగాఁ దోడ్కొని చనుదెంచి సముచితసమున్నతాసనంబున నునిచి. విరా. 1-189

క. చిడిముడి పడుచు నెదురు సనఁ గడఁగుచు హారములు చక్కఁగాఁ ద్రోచుచు మల్లడి గొనుచు దుర్విలాసం బొడలికి నొడఁగూర్చుచుండ నుగ్మలి యంతన్. విరా. 2-114

ఎదురుచు; ఎదుర్చు దే. అ. క్రి. స. క్రి.

ప్రతిఘటించు, మార్కొను.

క. పొదలెడు నప్పుడు శారోత్కృష్టుఁడగు నయ్యనిల తనయు మార్గణములు బెట్టిదముగఁ గవియుఁడు నోటఱి యెదురుపలేరైరి కురుకులేంద్రుఁడు వారున్. కర్ణ. 2-164

ఆ. అనఘ నీ కెదిర్చి యని సేయువాఁడనై మున్న సజ్జఁ గొనఁగ నిన్నుఁగాన నెమ్మి వచ్చినాఁడ. భీష్మ. 1-166

క. విను సైంధవుఁడు మహారథుఁ డని బోక పెనఁగు నతని నా ద్రౌపదికై పెనుపఱఁ బఱచిరి కుంతీ తనయులు వారల కెదుర్పఁ దపముం జేసెన్. ఉద్యో. 4-222

క. పొదువుచు విచ్చుచు బలువిడి నెదురుచు బాఱుచును మఱి మహీభాగము గ్రక్కదలం గార్ముక విద్యావిదుఁడగు గురుతోడఁ బోరె వివిధ బలంబుల్. ద్రోణ. 1-144

చ. అనిలజవంబునం బఱచు నమ్మెరవనాగ మెదిర్చి క్రమ్మెఱించి,చిన
పరికాఁడ పోలె. ఆది. 4-206

చ. దురమున నర్జున ప్రకట దోర్విభవంబు నెదుర్చఁజాలు నుద్ధురుఁ
డొకరుండు గల్గెనె. శల్య. 1-88

ఎదురుచూచు దే. అ. క్రి.

ప్రతీక్షించు, నిరీక్షించుకొని యుండు.

వ. (కీచకుఁడు) అమ్మెదిరాక్షీరాక కెదురు చూచుచుండె.
విరా. 2-87

క. హాయముల మరల్పమీ తల్లియు బంధులు నెడలు సంచరింప
గుమురు గట్టియెదురు సూతురు వాటికిఁ, బ్రియముగ శీఘ్రమ్మ
నం బురికిఁ బోవలయున్. విరా. 5-224 విరా. 4-81

ఎదురునడుచు దే. అ. క్రి.

అభిముఖముగా వచ్చు, మార్కొనవచ్చు.

క. చరులఁ బనిచి యరుల తెఱంగరయుచు వారెదురు నడచునట్టి
దయిన దెప్పరపుం దెరువున దప్పిం, బోరసిన యెడ విడియుచోటఁ
బోడుచు టురవగున్. శాంతి 3-4

ఎదురుపడు; ఎదుర్పడు దే. అ. క్రి.

ఎదురువచ్చు మార్కొను.

క. కురుపతికిఁ జిత్రసేనుఁడుఁ, బురుమిత్రుఁడు వేల్పుచేటి పుత్రుఁడుఁ
బ్రాపై, యురపఁడి దఱిమిన వారికి, నరనందను డెదురుపడె గుణ
ధ్వని సెలఁగన్. భీష్మ. 2-313

ఆ. అరినృపాలు పెంపు నాత్మీయ శక్తియు, నెఱిఁగి మూర్ఖవృత్తి
నెదురుపడక, యుచితవృత్తి నతని యుద్ధతి మేవడిఁ, గడపి హీన
బలుఁడు సెడక నిలుచు. శాంతి. 3-90

వ (గరుత్మంతుఁడు) అవ్వృత్రవైరిని సూరెల మున్నసురలను ముసు
లను గలయుం గనుంగొని.

చ. ...తల్లి దాసియగు టోర్వక శత్రుడియుమజ్జ మీ కెదుర్పడిన దురు
ద్ధతిన్ మఱచి బాంధవ సత్కృతి నాదరింపుఁడీ అను. 1-265-266

ఎదురుపలుకు దే. అ. క్రి.

మాఱుపలుకు, ప్రత్యుత్తర మొసఁగు.

క. ఏనొల్లఁగాక ధర్మము,గా నిమ్మంజూతునే వికారియనుడుం, దానె
దురు పలుకకంత,ర్థానము వెసఁజేసె నతఁడు ధరణీనాథా.
అను. 2-208

ఎదురువచ్చు దే. అ. క్రి.

అభిముఖముగాఁ బోవు, వచ్చెడివారికి ఎదురుగాఁ బోవు.

వ. శల్యుండు నుపప్లావ్యంబునకుం జని స్కంధావారంబు దఱియం
జొచ్చె ధర్మనందను నివాసంబున కరిగిన నతండు దమ్ములుం
దానును ద్రౌపదీ సుభద్రలు నభిమన్యు ప్రభృతి పుత్రవర్గంబును
నెదురువచ్చి కృత ప్రణాముండై. ఉద్యో. 1-104

వ. కమల నాథుండు గదలిపోయి సూర్యాస్తమయ సమయంబునఁ
గుశస్థలంబు సేరం జనునప్పు డందలి విప్రు లెదురువచ్చి, కాంచి.
ఉద్యో. 3-147

తే. భవ్య విభవంబుతో నుపప్లావ్యపురము, సొచ్చి సంభ్రమమునఁ
బాండుసుతులు దనకు, నెదురువచ్చిన నాహ్లాద మొసక మొసఁగ
విరా. 5-378; సభా. 1-179

ఎదురువోవు దే. అ. క్రి.

1. వచ్చువారికి ఎదురుగాఁబోవు, అభిముఖముగాఁ బోవు.

వ. ధర్మనందనుం డొక్కఁడుపోయం బోడఁగని దుర్యోధనుండు దొలఁ
గెం జెట్టుచేమల నడంగి యుండునో మీరు మెలంగునెడల నరయ
వలయుననిన వాఁడును వృకోదరుని మృగయులలోని వాఁడగుటఁ
దమ వారికి నెదురువోయి యమ్మాట తెలంగెఱింపుటలు జేసి.
శల్య. 2-86

2. ప్రత్యుత్థాన మొనరించు ఎదురుగా బోవు.

సీ సత్యవతి కొడుకందుల, కేతేర నందఱు నెదురువోయి. ఆశ్ర. 2-71

ఎదురుశోకించు దే. అ. క్రి.

దుఃఖించువానిని జూచి తామును వానితో సమానముగా దుఃఖించు.

వ. అనిన విని నదీసూనుండు దాను నెదురు శోకించియతవి కిట్లనియె.
భీష్మ. 3-78

ఎదురుసేయు దే. స. క్రి.

ప్రత్యర్థిగా నిలుపు.

క. శౌర్యాటోపంబున దోశ్శౌర్యంబున నస్త్రశస్త్ర విత్త్వమునను మాత్సర్యంబు సేయు నాకును, దుర్యోధనుఁ డెపుడు దన్నెదురు సేయంగన్. విరా. 6-12

ఎదురెదురు దే. వి. భా.

ఎట్ట యెదురు.

క. ఎవ్వరు వినినను దీనికి, నవ్వుదురని యెఱుఁగఁ డకట నా యెదురెదురన్, నివ్వచ్చుఁ జూపి సేనలు, గ్రొవ్వఁ బలుపలుకు లిట్లు ద్రోణుఁడు పలికెన్. విరా. 4-189

ఎదురేచు దే. అ. క్రి.

ప్రతిఘటించు, పోరికిదిగు.

క. పాండవులు శౌర్య మొల్ల ర,ఖండితనీతి ప్రకార కార్యము మెచ్చై, యుండుదు రెదు రేచినఁ దుదిమం,డుదు రార్వంగరాదు మరి యెవ్వరికిన్. ఉద్యో. 2-73

ఎదురేయు దే. అ. క్రి.

ప్రతిఘటించి బాణ ప్రయోగము చేయు.

వ. ముందటి పుట్టువున నంగనయగుట వాని కెదురేయకుండుదు.

భీష్మ. 3-302

ఎదురొడ్డు దే. స. క్రి.

ప్రతిఘటింపఁ జేయు, డీకొనఁ జేయు.

మ. మహిషవ్యాఘ్రమృగజాదిసత్త్వచయమున్ మల్లవ్రజంబుం గృపారహితుండై యెదురొడ్డుచున్ వరుసఁ బోరం జూచు. విరా. 2-196

ఎదుళ్లుచూచు దే. అ. క్రి.

వ. కుంభసంభవ ప్రముఖులైన మాన్యులును జని మాధవుతోడ మా యిండ్ల నెల్లను గానిక లాయితంబులు నేసికొని నీవు విజయం చేయుటకు నెదుళ్లు చూచుచున్నవారమని పల్కి ప్రార్థించిన.

ఉద్యో. 3-228

ఎద్ది దే. సర్వ.

ఏది.

క. ... ఇ, ద్దినములు గడపంగ నెద్ది తెఱఁగయ్యెడినో. విరా. 1-59

ఎద్దు దే. వి. (బహు) ఎడ్లు

సీ. అనఘ విశాఖ నెద్దు. అను. 2-379

తే. బలము లేఁ బ్రాయమును రూపుఁ గలుగునట్టి, గవప యెద్దు సద్ధర్మ విప్రునకు విచ్చి, నతఁడు సద్విధి గోదాన మాచరించి, నతని పడసిన గతిఁ గాంచు ననఘ చరిత. అను. 2-460

చ. అనుటయు భీతి వేడికొని యావులు వేయును నెడ్లనాలు నూ,ఱును రథముల్ శతంబును. కర్ణ. 2-91

తే. కడఁక నెడ్లను దఱిమి రొప్పెడు నరాలి, యులివువిని యుల్లమున గడు నులుకు పుట్టి. అను. 4-318

ఎద్దుఁబట్టు దే. స. క్రి. (√ఎద్దు)

ఎద్దును బీజములు లేని దానిని గాఁజేయు, ముష్క హీనముచేయు.

సీ. పొలఁతి నపుంసకుల్ పూర్వభవంబున, నెద్దుఁ బట్టిన వారు. అను, 5-105

శ్లో. యే పురా మనుజాః భూత్వా ఘోర కర్మరతా స్తథా।
పశు పుంస్త్వోపఘాతేన జీవంతి చ రమంతి చ॥

సం. భా. అను. 221-31 (నిర్ణయ)

(ఎద్దు పట్టు - అని.సూ.ఆ.ని. అన్యప్రయోగము.)

ఎన దే. విశే.

సాటి, సమానము.

సీ. ఇత్తన్వి కెనలేమి కెదిరి పన్నిదము భాఁషా విభుతోనైనఁ బలుక రాదె. విరా 2-27

చ. ... మాతలియుం దలంప నీతని నెనరాఁడు. కర్ణ. 1-315

క. అతిరథుఁడు బాహ్లికుఁడు విను, మతులిత బలుఁ డితని యట్ల యాత్మజుఁడును విక్రమశక్తి సోమ దత్తుం, డితనికి నీతనికి సమర మెన పెండిలికిన్. ఉద్యో. 4-230; స భా. 1-78

వి.

సామ్యము, పోలిక.

చ. ... వారల చెప్పెడు ధర్మ వృత్తి నిచ్చెనయుఁగ నూఁది సత్పథముఁ దొలఁగుట కెక్కుడు పాత్రినూలి ప్రవృత్తి నెనయుఁ గాక బంధకుఁ డవుం దన కర్జుఁడు దాన యమ్మెయిన్. శాంతి. 6-127

ఎనమండ్రు; ఎనమండ్రురు దే. సర్వ. బహు. (√ఎనిమిది)

ఎనిమిది మంది (ఎనిమిదికి మహన్మహాత్మ్యార్థక రూపము.)

వ. అయ్యెన మండ్రను దక్కిటి దొరలను గనుంగొని. ఉద్యో. 4-113

క. ... వసువుల, నెనమండ్రం గాంచి యెంతయుఁ బ్రీతిన్. ఆది. 4-125

క. వారల్ఁ బోదువనడరు బలు, తేరుల మొత్తముల మిగిలి దీప్తపటురథో, దారులగుచు నెనమండ్రురు, వీరులు దఱిమిరి నితాంత వేగోజ్జ్వలులై. ద్రోణ. 3-216

ఎనమన్నూఱు దే. సర్వ. బొ. (ఎనిమిది+నూరు)

ఎనిమిది వందలు.

వ. అత్తపోధనవర్యుం డశ్లేని శుద్ధ ధవళ వర్ణంబులై యొక్క కర్ణంబు నీలంబైన యుత్తమాశ్వంబు లెనమన్నూఱు దెచ్చి యిమ్మని పలికిన. ఉద్యో. 3-306

వ. ఇరువది యొక్క వేయు నెనమన్నూట డెబ్బది రథంబులు. ఆది. 1-81

ఎనయిక దే. వి. (√ఎనయు) ఎనయుట

పొందిక, ఒకదానితోనొకటి చేరుట.

క. అనఘ యనులోమమునఁ దోఁ, పును బ్రతిలోమమున లయము పొందుటయును గల్గను సర్వతత్త్వముల కవి, యొనయిక బ్రహ్మమును గలయు నేకత్వమగున్. అను. 4-184

ఎనయు దే. స. క్రి.

1. పోలు.

చ. ఎనయుదే నీవు పౌరుష విహీనుఁడ వర్థివిశేంద్ర నందనున్. కర్ణ. 2-23

తే. ఉదయ ధరణీధరంబుపై నొప్పు దివసనాథు నెనయుచు సిం
హాసనంబు మీఁదఁ, బొలిచె లీలావతీ కర కలిత చామరములు
వాలయంగ నుచిత జనములు గొలువ.
ద్రో. 3-5; శాంతి. 5-75

2. పొందు.

క. పరమ మగు యశము నీకును, ధరణింగలిగింపఁ బూని తాత్పర్యము
నం, బురుషవర నాదు బుద్ధి, స్ఫురణము నీ మనమునందుఁ జొని
పితి నెనయన్. శాంతి. 2-147; శాంతి. 4-276; శాంతి. 5-75

క. జని సాత్యవతేయుఁడు గృప, నెనసి సుధాధారఁ బోలు నీక్షణముం
ద, తనువున నిగిడించిన న,మ్మునిపతిఁ గీర్తించె భూతములు
ప్రీతములై. అను. 5-330

3. ఛేదించు, వ్రచ్చు.

క. ఆలోనన యారథికుని, ఫాలస్థలి నొల్లి నెనయఁ బదినారసముల్,
గీలించిన నవి యచ్చట, నీలోత్పల మాలవోలె నెఱయం బొలిచెన్.
ద్రో. 4-230

శ్లో. తే లలాటం విభిదస్య సూతపుత్రస్య మారిష,
వివిశు శ్ఛేదితా స్తేన వల్మీకమివ పన్నగాః.
సం. భా. ద్రో. 189-7

(స్థలమోలినేయ-అను పాఠాంతరమే సమంజసమేమో)

అ. క్రి.

1. సరియగు, సమానమగు.

క. ఈ నలువుర భుజశక్తుల తో, నెనయఁగఁ జాలునట్టి దోర్బల
మెందుం, గానము. విరా. 3-114

క. నెల్లుఁడు యమ తనయునితో, నెల్లగుణంబులను జాల నెనయుదు
నని తా, నుల్లమున నిశ్చయించుం, గెల్లంబో పోరఁ బగఱచే
నిట్లయ్యెన్. స్త్రీ. 2-104

2. కలుగు, సంభవించు.

క. కోకిల కుల గంధర్వా, నీక ధ్వను లెనసి శెరసి నిగుడఁగ నమరి,

లోక భ్రమరీ మండలి, శాకలి కల నాదములును గలసి చెలంగన్.
అను. 4-417

3. వ్యాపించు, ప్రసరించు.

సీ. తునిసిన నెత్తురు నెవడును నెమ్ములు, నెఱచియుఁ గండలు నెనసి
సమర - తే. - తలము ఘోరంబుగాఁ గపిధ్వజము ధవళహారులు
కోవిల్ల. ఉద్యో 2-144

4. ఏకమగు, కూడుకొను.

ఆ. అతఁడు కాలకలితమైన కర్మమున సంసార వర్తనంబు సలుపు
చుండు, స్వప్న సంప్రవృత్తి సలిపెడునరు మాడ్కి, నింద్రియ
ముల తోడ నెనయ బెరసి. శాంతి. 4-295

తే. కేళి సలిపిరి భవన దీర్ఘికల తమ్మి, విరుల నెత్తావి నెనయంగ బెరసి
చెమట, పొడవు మేను లతని కంపు ప్రోచి తఱచు, టూర్పు
గాడ్పుల పరిమళ ముల్లసిల్ల. విరా. 2-288

5. సంగమించు, రమించు

క. వనితకుఁ బురుషునకుం దన, తన యంతన రూపాకం డొదవఁ
జేయఁగ విన్ననువు గలుగ దొండొరువుల, నెనయుటఁ గాని శ్రుతి
మతము నిట్లు మహాత్మా. శాంతి. 6-22

6. ఒప్పు.

క. అని యొక గుదిమీల నడుమ, నెనయంగాఁ దూటి కఱచి యిరు
దౌడలఁ ద్రాడొనరంగఁ బట్టుకొని క్రుచ్చిన చందము దోఁప
మూర్ఛఁ జెందిన భంగిన్. శాంతి. 8-196

7. కప్పు, ఆవరించు.

చ. ... పా, మెనసిన తోలు వాయుక్రియ నీవు దొఱంగుదు పాపపుంజ
మున్. శాంతి. 5-188

8 సఖ్యము సేయు.

తే ... అన్నదమ్ముల, లేమి విధమునఁ దమలోన నెనసి నడచు, వార
లెఱిఁగింపు మనుటయు గౌరవమున. అను. 4-130

ఎనవచ్చు దే. అ. క్రి. (√ఎన)

పాటివచ్చు, సమానమగు.

క. ధైర్యధనుఁ డితఁడు ద్రోణా,చార్యుల కెనవచ్చు దివ్యశర విదుఁడు కృపా,చార్యుఁడు. విరా. 5-9

ఎనిమిది; ఎన్మిది దే. సర్వ. బొ.

ఏడు నొకటి.

వ. కౌరవపతి యరదంబున నెనిమిది సునిశిత విశిఖంబులు గ్రుచ్చి పేర్చిన. కర్ణ. 3-190

అ. ఎనిమిదింట ద్రౌణిని. ద్రోణ. 3-227

క. ఎనిమిదిటఁ జేకుఱుక్కన నక్కురున్నృపాలు నొడలం గ్రుచ్చెన్. ద్రోణ. 4-42

క. విను నుల్లేచి నకులుఁ బొది, వెనుదగ్ర ధ్వని ననేక వేదం డనులం, దెనిమిదిటిఁ గూల్చె బాణము, లెనిమిది యొనిమిములఁ దమ్ముఁ డేశ్రైల నధిపా. కర్ణ. 2-345

వ పదునెనిమిదవ పర్వంబై స్వర్గారోహణము నాఁబరఁగె. ఆది. 1-64

సీ. ఐదు నెన్మిదియును నాలు శల్యుఁడు. ద్రోణ. 2-80

ఎనుపోతు దే. వి. (√ఎనుము)

దున్నపోతు, మహిషము.

చ. ...కోలు, పులినైనను గారెనుపోతునైన...పట్టుదు. విరా. 1-83

వ నిత్యంబు నెలు వరుస నొక్క మానిసి రెండెనుపోతులం బూనిన శకటంబున నపరిమిత భక్ష్య పిశిత మిశ్రాన్నంబు నించుకొని పోయిన దానిని వానిని నయ్యెనుపోతులను భక్షించుచు. ఆది. 6-265

ఎనుబోతు దే. వి. (√ఎనుము)

దున్నపోతు, మహిషము.

చ. వలసిన నేలు మేను బలవంతుఁడఁ గారెనుబోతు దంతి బెబ్బులి మృగనాథునిం దొడరి పోరుదు. విరా. 1—223

(తి.వ. ప్ర.కోశమున ఈ తావున 'ఎనుబోతు' అని సబిందుకముగా నున్నది, వారు అనఁగా అకాడమి వారు ముద్రించిన భారత ప్రతి యందు ఇచ్చట నిర్బిందుకము గాఁగలదు సంశోధితము నందును ఈ యొక్క తావుననే 'ఎనుబోతు' అని నిర్బిందుక ప్రయోగము గలదు. మిగిలిన తావున ఎనుపోతు అనియే గలదు. ఈ సంఖ్యలో ఆనందవారి ప్రతి యందు 'ఎనుపోతు' అనియె కలదు. సూ.ఆ.ని. వారు 'ఎనుఁబోతు' గాని ఎనుబోతు గాని ఈయలేదు. విచార్యము.)

ఎనుబది దే. సర్వ. బొ.

ఎనిమిది పదులు, అశీతి.

తే. ఎందు మెనుబది నాలుగు వేల యోజనంబులని హేమధాత్రీ
ధరంబు పొడవు. భీష్మ. 1-22

ఎన్నండు; ఎన్నఁడు దే. వి. బొ. ఏనాఁడు

1. ఏదినము, ఏకాలము.

క. నీ పసులఁ గావఁబెట్టుము, భూపాలక నన్ను నేను బూని యరసినన్,
గోపంక్తులు రుజవడ వోరు, చేపడ వెన్నఁడును దప్పఁ జేడ్పడ
వెచటన్. విరా. 1-278

ఆ. ఒలసి యెంత కాలముండిన నేను మీ, దానఁ గాన యొరుల
ధనము నన్ను, నెన్నఁ డయిన నొరుల కిచ్చుచో నసురకు, భోజ
నముగ నిచ్చి పుచ్చుఁ డిపుడ. ఆది. 6-257

2. ఎప్పుడును, ఎల్లప్పుడు.

(ఈ యర్థమునఁ దఱచు ద్రుతాంతముగా నుండును.)

క. కని కొలువు సేసికొని మాలిని నాఁ జని సాధ్వి యిది మలీమస
వృత్తంబున పొంతఁబోవ దెన్నఁడు, నను ద్రేఁకఁదనంబు దోఁచు
నట్లు చరింతున్. విరా. 1-106

సీ. ...మఱి, పాండు నందను లేక పత్నియంద, కరమనురక్తులు
గావునఁ దమలోన, నేలశేటిల్లరు రెన్నఁడయ్యు -అ- నొక్క
సతికిఁ బతులు పెక్కండ్రు గగుటిది, సతుల కొక్కఁ గాన యతివ
కృష్ణ యంత తాంగి వారి యంతటల యపరక్త, యగు.

(ఎన్నఁడయ్యు = ఎల్లప్పుడును) ఆది. 8-2

తే. (బలరాముఁడు) ఇట్టి దాని కోర్వక యెన్నఁడేనిఁ, గృష్ణు తోడనేఁ
జెప్పితిఁ గినిసి యిరు దెఱంగు వారికిఁ దగఁ జెప్పి సంగతంబు,
సేయుమని యెంత సెప్పినఁ జేయఁడయ్యె. ఉద్యో. 4-168

(ఎన్నఁడేని = ఎన్నఁడో, ఏనాఁడో.)

మత్తకోకిల :- మదీయ భాషిత మెన్నఁడున్నేని మోఘము గాదు
దిగ్ధరణి రవీందు లెఱుంగఁ గాన్. ఆది. 7-141

(ఎన్నఁడున్నేని = ఏనాఁడైనను, ఎప్పటికిని.)

ఎన్నఁడో చచ్చినయట్లు దే. జాతి.

ఎంతకాలము క్రిందనో చచ్చినట్లు,

క. అని యతని జత్రు దేశంబున నొక వాలమ్ము వక్షమునఁ జెక్కను
గ్రుచ్చినఁ ద్రెళ్లి యెన్నఁడో చచ్చిన యట్లు రథంబు మీఁదఁ
జేష్పడి యుండెన్. ద్రోణ. 2-51

ఎన్నాళ్లు(లు) దే. వి. బ. (ఎన్ని + నాళ్లు)

ఎన్ని దినములు.

సీ. ...ఇంక నెన్నాళ్లు లుండెడి, గొంతి వనంబునఁ గూరదినుచు.
ఆశ్ర. 2-15

ఎన్ని దే. సర్వ. ఔ.

(ఎంత శబ్దమునకు అమహదర్థక బహు వచన రూపము సంఖ్యా వాచకము.)

1. ఎంత సంఖ్య గలవి (ప్రశ్నార్థకము.)

సీ. నెఱి నిట్టిదని యింతి నెమ్మనం బెన్ని, భంగుల నరసినఁ బట్టువడదు.
విరా. 2-47

క. భూవర నాకుం జూడంగా విష్ణుఁడు దైవ మట్లు గావున నతనిన్,
భావించు పెల్లవారికిఁ, గావించును మోక్షమయ సుఖము లెన్నిం
టన్. శాంతి. 5-509 (ఇది పాఠాంతరము.)

2. యావదర్థకము (ఇది తావదర్థకము నపేక్షించును)

వ. పాపాత్ముఁడైన సుదేష్ణ దనకు మదిరారసంబు దేరం గీచకనివా
సంబునకు నన్నుం బనిచినం బోవుట కొడఁబడక యెన్ని సెప్పిన

నన్నింటికి నన్ని సెప్పి నిర్బంధించినం బెద్ద పెనంగ నొల్లక.
విరా. 2-178

ఎన్నియేన్ స్త్రీ. 1-140; ఎన్నియేనిన్ ఉద్యో. 3-41; ఎన్నియేని యున్ ద్రోణ. 2-199; ఎన్నియేనియును మౌస. 5

ఎన్నికొను దే. స. క్రి.

లెక్కపెట్టుకొను.

తే ఎన్ని కొనుచుండఁ జనుచుండ నేండ్లు లివ్విధమున నాయువు దోడ్తోడఁ దఱఁగి జీవహాని వాటిల్లఁగా. శాంతి. 6-224

వ. అడుగు లెన్ని కొనుచు నరిగి పదియగు నడుగు నప్పు డప్పాముచేత దష్టుండై తన రూపంబు విడిచి వికృత రూపంబుతో నున్న నన్న లునకు. అర. 2-127

ఎన్ను దే. స. క్రి.

1. లెక్కించు. లెక్కపెట్టు, పరిగణించు.

క. శత్రుంతపాదులగు గృప, పుత్రులుఁ బేరుగల యోధ పుంగవులు మదచ్ఛిత్ర శరనిహతి సంగర, ధాత్రిఁబడిరి నారి నెన్నఁ దడలై యుండఁగన్. విరా. 5-91

చ. అమలిన తారకా సముదయంబుల నెన్నను ... భారత భారతీ సముద్రముఁ దఱియంగ నీఁదను విధాతృనకైనను నేరఁబోలునే. ఆది. 1-19

ఉ. అందు వృకోదరార్జునుల నాహవరంగము నందు మీఱు వాఁరెం దఱొ యెన్నుమా. ఉద్యో. 3-264

వ. వీని నెన్నికాని నిశ్చయింప నేరను. అర. 2-174

2. ప్రసంగించు, చెప్పు.

తే. అల్పులకు ద్రింగఁ జేరైన హాలహాలము, థంగిఁబొంగెదు కోపంబు ద్రింగి కొనఁగ, సిలగళు నెన్ని నిన్నెన్నఁ బోలునట్టి, సీవుసాలినఁ గాకేల నెగడఁజేరు. ఉద్యో. 1-838

వ. మనసేనానాయకులం జెప్పెద నిమ్మను భీష్ముని నెన్ననేల కృపాచార్యుం డశ్వత్థామ శల్యుండు వికర్ణుండు భూరిశ్రవసుండు

మఱియుం బెక్కండ్రు రథికులుం గలరు. భీష్మ. 1-174

సీ. వినుము ధర్మములెల్ల వినుత కృత్యంబుల, తపమెన్ని యెప్పఁగా
ధర్మమెందుఁ గలదు. అను. 4-82; అర. 5-115

ఎపుడు (ఎప్డు) ఎప్పుడు

ఎల్లప్పుడు.

క. సన్న్యాసి వేషమున రాజన్యునిఁ గని యెపుడుఁ గొలిచి సభ్యత్వ
మునన్, మాన్యుఁడనై పుణ్య కథా, విన్యాస మొనర్తు నతనివేడు
కకుఁ దగన్. విరా. 1-69

జ. ...ఎప్డు నంగనా, జనములు నన్నుఁజూచి మరుసాయకముల్
దమ చిత్తవృత్తు లేఁచినఁ గొని వచ్చి యిత్తురు విశిష్ట ధనంబులు
నాకు లంచముల్. విరా. 2-884

ఎప్పటి అవ్య. (√ఎప్పుడు)

ఎప్పటివలె, యథాప్రకారముగా (మరల, తిరిగి అని తాత్పర్యము.)

వ. విశ్వరూపా యీ రూపం బుపసంహరించి నీదగు నెప్పటి యాకా
రంబు గైకొనవే యనిన. అశ్వ. 3-51

చ. ... తగం దొలంగఁగాఁ, ద్రోవఁగ జాడ బంధులకు దుర్మతి పుట్టిన
యట్టి మర్త్యు వా, రెవిధినైన మందులిడి యెప్పటి బుద్ధిఘటించు
చాడ్పునన్. శాంతి. 6-198

ఎప్పటిచందము

యథాప్రకారము.

వ. కుంభ సంభవ, వారికిం దప్పించుకొని పోయినం బోపొమ్మని పలికి
డెందం బెప్పటి చందంబగుటయు నిశ్చల భావంబొందె.
ద్రోణ. 5-321

ఉ. ఎప్పటి చందముల్ విడిచి యేత్తెఱఁ దక్కిన చూడ్కులు.
ద్రోణ. 1-14

ఎప్పటిచొప్పు

యథాప్రకారము.

న. మున్ను నిద్రించు ప్రక్క దక్కి యొండు ప్రక్క నిద్రించు భార్గవు నట్లు గాంచి సంతోషించి పరిశ్రాంతి దిగఁద్రావి యెప్పటిచొప్పున నడుగు లొత్తుచుండ మఱియు దినంబు లిరువది యొక్కటి సనినం బ్రబుద్ధుండై. అను. 2-307

ఎప్పటియట్టులు; ఎప్పటియట్లు

యథాప్రకారము.

సీ. దనుజేంద్రు నిలుచుట గని సైన్యమెప్పటి, యట్టుల పురికొని. భీష్మ. 3-86

వ. దామోదరుండు ధృతరాష్ట్రునభిమతం బొడఁగూడ నతని కన్ను లెప్పటియట్ల కావించి నిజ విశ్వరూప ప్రపంచంబు నుపసంహరించి. ఉద్యో. 3-411

ఎప్పటివారలు

పూర్వమెవరుండిరో వారు.

వ ధృతరాష్ట్రిందును మగిడి కొలువు కూటంబునకు వచ్చి యెప్పటి వారలు పరివేష్టింప నుండె. ఉద్యో. 4-21

ఎప్పుడు ఎపుడు, ఎప్డు

వి. ప. ఔ.

(దీని రూపాంతరములగు 'ఎపుడు' 'ఎప్డు' అనునవి ద్వితీయాది విభక్తులతోఁ గూడి యుండవు.

1. ఏ వేళ, ఏ సమయము.

చ. ... ఎవ్వరికైన వెప్పుడే తలఁపు వచ్చునో యాతని కంచుఁ జూడ్కి సుస్థిరముగఁ దన్ముఖంబునన చేర్చుచు నుండుట నీతి కొల్పునన్. విరా. 1-129

2. యదార్థకము (ఇది 'అప్పుడు' అను దాని నపేక్షించును.)

ఆ. ఒడలితోడ నీకు నూర్ధ్వలోకమునకు, నరుగవచ్చు నెప్పు డరుగు తలఁపు, దోఁచె నప్పు డిదియుఁ దోడదయై ప్రీతినరుగు దెంచు ననియెఁ గురువరేణ్య. అను. 1-80; ఆశ్ర. 1-68

3. ఎల్లప్పుడు, అన్ని వేళల.

(ఈ యర్థమునఁ దఱచు సముచ్చయముతోఁ గూడియే యుండును)

ఉ. ఎప్పుడుఁ దాను బల్కు నెలుఁ గేర్పడ ద్రౌపదితోడ నిట్లనున్. విరా. 2-147

క. నీ మాట మెయిన చేయుదు, మేమెయ్యదియైన నెందు నెప్పుడు మాఁకున్, దామోదర యశుభస్థితి, లేమి శుభము కలిమి నీదు లీలయ కాదే. భీష్మ. 2-9

4. పూర్వము, మునుపు.

వ. ఎప్పటి పొలికలనికిం బోవుదమనిన నతం డాద్వైపాయనప్రాడం, బాసీమలోనిది గామియెఱుంగుం గావున నన్నూర్మటకియ్యకొని. శల్య. 7-229

5. మొదటి నుండియు, చాల కాలము నుండియు.

క. గదఁగయ్య మెన్నఁడొకో చేయుదు భీమునితోడ ననుచు నుల్లంబునఁ గోరుదు నెప్పుడు నిప్పుడు నాకది యొదవెన్ విధికృతిం గృతార్థుఁడనైతిన్.

శ్లో. చిరకాలేప్సితం దృష్ట్వా హృదయస్థమిదం మమ,
త్వయా సహగదాయుద్ధం త్రిదశైరుపపాదితమ్.
సం. భా. శల్య. 57-40

ఎముక దే. వి. ఎమ్మ్మ

అస్థి, బొమిక, బొఁకె.

ఉ. కొన్నిటి నప్పళించుకొని కోవెముకల్ నుఱుమాడు. సౌప్తి 1-18

వ. ఆ భూవల్లభుం డతని బరియెముకల గల ద్రేసిన, శల్య. 2-267

ఎముకయూటు దే. వి.

మజ్జ, మూలగ, ఎముకలయందుఁ బుట్టు నొకానొక జిగురు పదార్థము. దీని నుండియే సంతానోత్పత్తి కారణభూతమగు శుక్రము పుట్టును.

సీ. ఎముక యూటి, చవిగొని యానుచు. స్త్రీ. 2-9

ఎముకు దే. వి.

ఎముక.

సీ. చతురంగములును జర్జరితంబులై యవయవ భేద మెఱుఁగని యట్లుగాఁగ, దుసిసిన నెత్తురు నెనడును నెమ్ములు, నెఱచియుఁ గండలు నెనసి సమరతలము ఘోరంబుగా. ఉద్యో. 2-144

ఎంపనుగ్గు దే. వి.

ఎముకల పొడి.

ఉ. ఎంప నుగ్గు లొం,డొండ ధరిత్రిపైఁ దొరఁగ. ద్రోణ. 2-122

ఎంపపొడి దే. వి.

ఎముకల పొడి.

క. కినిసి ఒక మర్దనుఁడు... క్రుమ్మెం, గనుకని నెంప పొడిసెదరఁ గాలంగేలన్. ద్రోణ. 5-62

ఎయిదించు దే. స. క్రి.

ఎయిదఁజేయు.

తెలుపు, ఎఱిఁగించు

క. చని యక్కుమారుఁడేమయ్యెనొ యత్తెఱఁగెఱిఁగి మనకు నెయిదించుము పుట్టిన కార్యమునకుఁ దగియెడు, పనియట విధిగెలువ వసమె బ్రహ్మకునైనన్. విరా. 5-287

ఎయిదికొను దే. అ. క్రి.

1. కూడుకొను, ఒక చేటికిఁజేరు.

వ. మనుజపతి కనుజసహితుండై సహస్ర స్యందనంబుల తోడ వెన్నుదన్ని నిలిచెనంతఁ దక్కటి బలంబులు నెయిదికొని యమ్మెయిన్న దళంబుగాఁ గవిసిన. విరా. 5-2

2. డగ్గఱు, సమీపించు.

వ. పాంచజన్య రవం బాకర్ణించి నప్పుడ వేగం బయెదుకొనుమనిన దారుకుండు. ద్రోణ. 2-354

3. మార్కొను, డీకొను.

వ. అట్టియెడ నర్జునుండు శిఖండి నాలోకించి.

తే. నీవు భీష్మున కలికినఁ బోపదేను, గలుగ నెఱపెం యతనిపైఁ

గవియు మెయిది,కొని మదీయ బాణంబులఁ గుప్పఁగూరఁ బఱపి కూల్చెద నీతనిఁ బటురయమున. భీష్మ. 3-333, 334

ఎయిదు దే. స. క్రి.

1. వెంబడించు, వెన్నాడు.

వ. అట్టి యెడ ధర్మతనయుం డనిలనందను నవలోకించి సత్వరంబగు చిత్తంబుతో మత్స్యవిభుని వంను సూపుచు నిట్లయె.

తే. ఇతని యాశ్రయమున మనమెల్ల బ్రదికి, యున్నవారము గావున నుగ్రరిపుల, పాలువడకుండ విడిపింపఁ బాడి యితని, నెయిదు మెయిదుము రథరయ మెసక మెసఁగ. విరా. 3-202, 203

2. తఱుము.

వ. ...సువర్మ లోనైన బంధుజనంబులు వాదిగాఁ గల పరివారంబు పలాయన పరాయణం బగుటయు వెనుకొని యెయిది గోధన వర్గంబు మరల్చి. విరా. 3-219

3. అందుకొను, చిక్కించుకొను.

ఆ. ఇట్లు వఱచుటయును నెంతయు రయమున, నమ్మృగంబు వెనుక నరిగి యరిగి, యెయిద లేక ధాముణీఘుండు సారథిఁ, బదరి తేరు వేగ పఱపు మనియె. అర. 4-337

4. చేరు, సమీపించు.

వ. ఆలోన సైంధవుండు సంభ్రమంబున వాత కృపాణ చర్మంబులు గొని రథంబుడిగ్గ నుఱికి రయంబున నెయిది యదల్చినంగని జనక ద్వేషియగు నతని రోషంబగ్గలింప వాపురందర పౌత్రుండు పార వుని విడిచి యద్దెసకు లంఘించి కవిసె. ద్రోణ. 1-170

వ. నిరామిషంబైన యీ పేరతో ననిసేయుం బనిలేమ. వీర లేయిది యడ్డపడి తడవు సేయకుండు నట్లుగా ముట్టికొని పసులంబెట్టించి దొరయును నెలగడవంబోవక యుండఁ బోదువవలయు.

విరా. 4-250

5. పొందు.

క. ఎఱిఁగి పిలుసనిన వెసఁ బై కుఱుకుదు సాళువము గాకి నొడిసిన భంగిన్, వెఱచఱవం బొదువుదుఁ బట్టి పట్టి సేయుదు నీదు పూన్కి పారం బెయిదన్. విరా. 2-282

క. నగరి సరకు, లయినది యిట్టట్టి భంగినక్షీణము లై, యెయిదం గలవారలఁ గని, పయనము తెఱఁగు సమకట్టుపని మఱవకుఁడీ. మౌస. 136

6. కవియు, తాఁకు.

క. అన విని ధృతరాష్ట్రుం డిట్లను సంజయుతోడ భీషణాటోపత నర్జునుఁ డిట్లెయిదిన భగదత్తుని కతనికి నేమి భంగి దురమయ్యె నాకో.

ఉ. నావుడు నాతఁడా ధరణి నాథున కిట్లను నట్లు దాఁకినన్. ద్రోణ. 1-347; 348; కర్ణ. 2-216

అ. క్రి.

1. వెడలు, బయలుదేఱు.

క. అతిరయమున గురుఁడు భవ, త్సుతుఁడుమ బాహ్లికుఁడు నెయిది తోడ్తో బలసంతతి గూడికొనఁగఁ బటుబృంహిత హేషా నేమి రవము లెసఁగం దఱుచై. భీష్మ. 2-168

క. కడువడి నీవరుగఁగ వడముడియును నీవెంక శీఘ్రమున నెయిదుం గవ్వడి కుశలియైన విజయుం, బొడఁగూడుదును మనకు దీని కొడఁబడుము మనస్థా. ద్రోణ. 3-297

2. పోవు, చను.

క. అనిన నట్లకాకయని శౌరి యరదంబు, ద్రిప్పి యాత్మసేన దిక్కు వోవ, నిచ్చుటయును వెనుక నెయిది సంశప్తకు, లార్చి పేర్చి కురిసి రస్త్రసమితి. ద్రోణ. 1-338

వ. ఆ సమయంబున దుర్యోధనుండును ద్రోణ జయద్రథులును నెయిది శాత్రవ సముద్రంబున మునుంగ కుండ నారాధేయు నుద్ధరించిరి. ద్రోణ. 1-384

ఎయ్దు దే. స. క్రి.

ఎయిదు.

1. పొందు.

ఉత్సాహ వృత్తము: ... వను శో,కావిలత్వముదుపఁబూని యరుగు దెంచితిన్ సుతా, ఖావజనిత దుఃఖా వార్ధి పారమెయ్దు పుత్రకా. స్త్రీ. 1-66

2. పైకెత్తు.

ఉ. అంతకు భీమసేనుఁడు రయంబెసఁగన్ గద నెయ్ది పట్టి య,త్యంత రయంబుమైఁ బిఱిఁది కాతని ద్రోచిక నద్గదాపరి, భ్రాంతి వెలుంగ నిల్చిన. ద్రోణ. 1-181

3. చేరు, సమీపించు, డగ్గఱు.

ఉ. అతఁడు సిక్కెనేని బలమంతయు విచ్చు మరల్పవచ్చు గో,వ్రా తము నట్లయైన సుకరంబుగ నంతట నెల్లఁదీఱు నీ, యాతఁ నేన యందలని నారసి కానకయున్న వీరి ని,ట్లేతలడించి యాకదువు నెయ్దఁగఁ బోదముగాక వేల్మిడిన. విరా. 4-247

అ. క్రి.

1. తప్పించుకొని పోవు.

ఉ. ధరణీశ్వర యింతకు మున్ను వీటికిం, బోవవు శత్రునే పుడిపి పోయెదు వాఁడవు గావు నీవు సై,న్యావలి యైనఁ జేడ్పడక యాతల కెయ్దుట లేదు నేనియున్. విరా. 4-192

2. తోడ్పడు.

(అభిమన్యుని మరణమునకు దుఃఖించుచు అర్జునుఁడు.)

చ. పలువురు సుట్టు ముట్టికొని బాణ కృపాణముఖాస్త్ర శస్త్ర పం, క్తులఁ గడు నొంపఁగా దనకుఁ దోడ్పడువారలు లేక నన్ మదిం, దలఁపఁడ యత్తఱిన్ రిపువధంబున కెయ్దుము తండ్రి యేను గొం, దలమునఁ బొందకుండనని తాఁ బలుమాఱును జీరకుండునే. ద్రోణ. 2-247

3. చను, పోవు, వెళ్లు.

చ. సచివులఁ జూచి యిప్పుడు వెసన్ మన మెయ్దక తక్కినం బళు,

ప్రచయము దప్పిపోవుఁ దుది భంగము సేగియు వచ్చు.
విరా. 3-140

క. విను పాంచజన్య పటునిస్వనము దెయిది మఱది యెదరు సైరిం
పక కృష్ణుని రణము సేయు రథసంఘని తలఁచెద నెద్దియు మెద్దియు
మధికరయమునన్. ద్రోణ. 4-141

శ్లో. గచ్ఛ గచ్ఛేతి గురుణా సోఽనుజ్ఞాతో వృకోదరః.
సం. భా. ద్రోణ. 1-127, 26

ఎయ్యుకొను దే. స. క్రి.
తలిమికొను.

ఆ. అప్పు డర్జునుండు తప్పక చూచి యా, బలము పసుల నడ్డపడక
యుండ, నెడ సొరంగవలయు నిట నెద్దియుకొనుమని, పనిచె మత్స్య
భూమిపాలసుతుని. విరా. 4-267

ఎయ్యది దే. సర్వ. (ఏ+అది) ఏయది, ఏది, ఎది, ఎద్ది
1. ప్రశ్నార్థకము,

ఉ. ఎయ్యది జన్మభూమి కుల మెయ్యది యెయ్యది యున్నచోటు
పే, రెయ్యది మీర లిందులకు నిప్పుడు వచ్చిన దానికిం గతం,
బెయ్యది నాకు నంతయును నేర్పడఁగా నెఱిఁగింపుడు.
విరా. 1-190

2. కాక్వర్థము ('లేదు' అను తాత్పర్యమిచ్చును)

వ. ఇంతకంటెను పెంపెయ్యది (పెంపులేదు అని తాత్పర్యము)
ఉద్యో. 3-149

ఆ. శోకమునకు నెయ్యది తుది (తుదిలేదు అని తాత్పర్యము)
స్త్రీ. 1-6

3. యచ్ఛబ్దార్థకము (ఇది తచ్ఛబ్దార్థకము నపేక్షించును)

వ. ఎవ్వరికి నెయ్యది యిష్టం బయ్యదియెల్లం దనమాయాబలంబున
మయుం డొదవించుచుండు. కర్ణ. 1-263

క. మన మండలమును ధృతరాష్ట్రుని కడకుం బోయి కార్యసూత్ర
మతనిచే, వినవలయు వాతఁడెయ్యది, గని పలికిన నదియ మనకుఁ
గర్తవ్యమగున్. సౌప్తి. 1-41

ఎయ్యేని ప[1] (ఏ+ఏని) యచ్ఛబ్దార్థకము (తచ్ఛబ్దార్థకము నపేక్షించును)

వ. ఎయ్యేనివేల్పు నావ్హానంబు సేసెద నవ్వేల్పు సనుదెంచి నీ వశంబున నుండు. అర. 7-828; ఆది. 5-18

2. ఏదియో, ఎవరో - అని నిర్దేశార్థమును సూచించును.

వ ఇతండు కిరాతరూప ప్రచ్ఛన్నుండైన యెయ్యేని యొక్క దివ్య పురుషుండు గావలయు. అర. 1-315

వ. ఏము వసిష్ఠ మునివరు శాసనంబునం జేసి మర్త్యలోకంబునం దెయ్యేనియు నొక్క స్త్రీయందు జన్మింపం బోయెదము. ఆది. 4-127

వ. ఇవి యెయ్యేనియు నొక్క ధనుర్వేదవిదుం డయిన బ్రాహ్మణు నపత్యం బగునని శంతనునకుం జూపిర. ఆది. 5-188

ఎర దే. వి.

1. (భూతాదులకు వేయు) బలి, ఆహుతి.

క. నరపతుల నెల్ల భీష్మున, కెరగా నొప్పింపఁజాల నే నడవులకున్, మరలం బోయెద. భీష్మ. 2-8; ద్రోణ. 3-185

2. పశుపక్ష్యాదుల యాహారము, మేఁత.

తే. భయము దక్కి యచ్చోటన పలితు దెరకుఁ, గ్రుమ్మరఁగ. శాంతి. 3-203

వ. ఎరలకై వచ్చి యట్లు దోఁచిన వయ్యేలుక. శాంతి. 3-204

వ. ఎరకుఁ జెనంగు డేగల చందంబునఁ జిత్రగతులం బోరి పోరి. ద్రోణ. 3-268

క. ...ఎరకై, వెరవునఁ గాకులుఁ గ్రోఁతులుఁ, బరువడిఁ జీకాకు పఱుచు భంగి నలఁచుచున్. ద్రోణ. 1-258

3. ఆహారము.

చ. ఫలము దళంబునుం దొడిమఁ బాయుట రాలినవానిఁ గొంచు నాఁ, కలికెరనేసి గోరసము కార్యము నట్లుల నిర్వహించి. అను. 5-56

4. వ్యసనము.

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరు పాముల రోసిరోసి వి,స్ఫు
రతర దీర్ఘదండమున ద్రొల్లఁగ వ్రేయుచు వచ్చివచ్చి య,య్యెర
నొక డుండుభంబను నహిం గని వ్రేయఁగ దండమెత్తఁడున్, హరి
హరి యంచు డుండుభ మహాహి భయంపడి పల్కె భార్గవున్.
ఆది. 1-152

ఎరఁగు దే. అ. క్రి. ఎఱఁగు

1. క్రిందికి దుముకు, దిగ్గనుఱుకు.

క. సహదేవుండును గదగొని, మహి కెరఁగినయప్పు డొప్పె.
ద్రోణ. 1—161

2. ఉఱుకు, లంఘించు.

సీ. మృగంబు పై కెరఁగు సింగము పోలెఁ గిట్టి సత్యేషుని గిటడంచి.
కల్య. 1—379; కర్ణ. 3-256

3. నమస్కరించు.

ఆ. ఎట్టి రాజులును మహీసురోత్తము లెదు,రరుగుదెంచునప్పు డధిక
భక్తి, నెరఁగి ప్రియము పలికి తెరువిత్తురు. ఆది. 7-111

ఎరగలి దే. వి.

ఉల్క. ఆకాశమునుండి రేఖాకారముగాఁ బడు తేజఃపుంజము.

చూ. ఎరగళువోవు

ఎరగలిచిచ్చు వి.

దావాగ్ని, కార్చిచ్చు. అగ్ని.

ఉ. ఎరగలిచిచ్చు కాఱడవి యెల్లను, బెల్లున నొక్క పాయగా, దరికొని
రూపడంచిన విధంబున. భీష్మ. 2—5

వ. ఇట్లెరగలిచిచ్చు గవిసి చుట్టుముట్టిన నమ్మనుజనాథుండును
నన్నాతులు నిరాహారులై యునికిం జేసి యొక్కచోటఁ దఱియ
ముటికి తొలంగిపోవ లేరైరి. ఆశ్ర. 2-152

ఎరగళ్లువోవు

ఉల్కలు పడి [illegible].

వ. మిగిలిన మాతంగంబులు పెనంగిన కనక లిప్తకాండంబు లూడు కొనం దాఁకిన నెరగఱ్ఱవోవు కొండల కైవడిం బోలుచు నవి యును. కర్ణ. 2-227

శ్లో. శరైః కనకపుంఖైశ్చ చిత్రా రేజు ర్గజోత్తమాః
ఉల్కాభి సంప్రదీప్తాగ్రాః పర్వతా ఇవ భారత.
సం. భా. కర్ణ. 52-17

ఎరగొను దే. స. క్రి. (ఎర + కొను)

1. ఎరగాఁగొను, ఆహారముగాఁగొను, ఆహుతిగాఁగొను.

తే. కురుకుమారులు దమయంతిఁ గుడిచి క్రొవ్వి, మీఁ దెఱుంగరు మాకేమి మేలుకాక, నాలుకలు గ్రోయు నర్జునానలము దఱిసి, యెరగొనం గని సంతృప్తి యెసక మెసఁగ. ఉద్యో. 4-12

2. మేఁత మేయు.

సీ. చలనంబు లేక జాజలి తపోనిష్ఠ నాసీనుఁడై యుండఁ బిచ్చికలు గూఁడు, గావించెఁ దన్మస్తకంబున నమ్మిథునము గారణముగ నండములు గలిగి, పిల్లలై వర్తించి యొల్లెడ కెరగొన నరుగుచు.
శాంతి. 5-224

ఎరవగువాఁడు దే. సర్వ.

భేదబుద్ధి గలవాఁడు, అన్యుఁడు.

క. వైరుల దూతలు నెరవగు, వారు నిరాకృతులుఁ బాపవర్తులుఁ దమకుం, జేరువగా వర్తించుట, నేరమి తుదఁబోయి చేటునిందయు వచ్చున్. విరా. 1-138

ఎరవలి దే. వి.

ఎరగలి, కార్చిచ్చు, దావాగ్ని.

తే. కనక భూషణ జాలంబు కతన గజము, లెరవఱుల ప్రోవు కొండల వెనసియొప్పె, వల్గనంబుల పేషల వల్లన నబ్ధి, ఘనతరంగంబులను దురంగములు వోలిచె. భీష్మ. 1-88

('ఎరవఱులు వోవు' - అని పెక్కు ప్రతుల పాఠము)

ఎరవఱ్ఱవోవు దే. అ. క్రి.

ఉల్కలు పడి మండు.

చూ. ఎరవి ('ఎరవకులపోవు' - అని కొన్ని ప్రతుల పాఠము)

ఎరవు దే. వి.

కొంతకాలము వాడుకొని తిరిగి యిచ్చుటకు అడిగి తెచ్చుకొను సొమ్ము.

క. ఇమ్ము నరేశ్వర మాతుర, గమ్ముల నీ కార్యమయ్యెఁగాదె కదు
లో, భమ్మున నొండ్లవి సొమ్ములు, రమ్మనగన్ వచ్చునే యెరవు
సతమగునే. ఆర. 4-347

క. తన యొడ లెరవని నను మను, జునకును బంధుతతి సతమె శోకించిన
న, చ్చునె చచ్చిన జంతువు నె, మ్మన మధికము నొచ్చెఁగాక మ
హిత వివేకా. శాంతి. 1-220; స్త్రీ. 1-88

(ఇక్కడ 'ఎరవువంటిది, అనిత్యము' అని భావము)

2. భేదము, అరమరిక.

క. గురుభీష్మాదుల మనములు, దురమునకుం బోరకయుండ దుర్యో
ధనుఁ డా, తురుఁడై యొడఁబఱుపఁగ ని, ప్పరుసున నెరవైన బిచ్చ
పడు బలమెల్లన్. ఉద్యో. 1-58

విశ.

1. ఎరవయినది.

చ. హరి గలుగంగ నేటికి భయంబున వచ్చితి నీదుగాండివం, బెరవుగ
నిచ్చి నీవు నొగలెక్కి హరిన్ రథిఁజేయఁగన్న ని, ష్ఠురభుజ విక్ర
మోగ్రుఁడగు సూతతనూభవుఁ దత్సహాయులం, బోరిగొనఁదే
సుయోధనుని పోడిమి దూలఁగ నొక్కమాత్రలోన్. కర్ణ. 3-65

2. అన్యము, లాఁతి, తనదికానిది.

వ. మమ్మెరవుగాఁ దలంచి యియ్యెడ నిట్టట్టన వలవదు పురంబున
కరిగి యయ్యెడ నీకెట్లు ప్రియం బట్ల మన్నింపుమని రందుఁ
గంకుండు మఱియు నిట్లనియె. విరా. 3-284

క. తనకుం దా నెరవని నను, విను బంధులు సతమె యన్వివేకంబుననే
జనులవియఁ జేయ నర్మిలి, విను వగనొందదది కారణముగన
రేంద్రా. శాంతి. 4-11

శ్లో. ఆత్మాపి చాయం న మమ సర్వా వా పృథివీ మమ
యథా మమ తథాన్యేషా మితి చింత్య న మే వ్యథా.
సం. భా. శాంతి. 174, 14

క. వరనాయక నీ యేలెడు, పురమున భూమిని మమత్వబుద్ధి గల్గుగకి, క్లైరవై యుండుటకుఁ గతం,బరయఁగ నెద్ది వినుపింపుమది విశదము గన్. ఆశ్వ. 2-91

ఎరవుపడు దే. అ. క్రి. (√ఎరవు)

కలహించు, భేదపడు, ద్వేషించు.

వ. అట్టియెడ సహదేవుం డాశ్వైనేయు నుద్దేశించి...మీలో మీరెరవు పడం దగునే యలుకదక్కు మను నెడ. ద్రోణ. 6—371

ఎరవుమాట దే. వి.

ద్వేషపుఁబలుకు.

వ సురనదీసూను దిక్కు మొగంబై సుయోధనుండు నీకుం గోపింప నగునే నన్నును గార్యభారంబునుం జూచి నా బ్రదుకునకై సర్వం బును సహింపవలయునని తేర్చి యంగరాజుం గనుంగొని మీ రిద్దఱు నొక్కటియై భరంపడి యిప్పని సక్కంజేసి కాక మీలోన నిట్టి యెరవు మాటలేల యని పొదివి పలికి. ఉద్యో. 4-253

ఎరవుసేయు దే. స. క్రి.

తనది కాని దానిని గాఁజేయు, ఎరవు వస్తువుగాఁజేయు.

క. ధనములు బంధులు భోగము,లనియెడు నస్థిరములెల్ల నాత్మకెరవు సేసిన శాంతి యలవడును మన,మున శాంతిశ్రీ సమృద్ధి మోక్షము నిచ్చున్. శాంతి. 4-846

ఎరసేయు దే. స. క్రి.

1. ఎరగాఁజేయు, బలియిచ్చు.

చ. అతని శిఖండి బాణముల కల్లెరసేసితి. కర్ణ. 8-120

క. ...అప్పాంచాలో, త్తరు నొక నారసమునకు, నెరసేసె. శల్య. 1-214

2. ఆహారముగా నొనరించు.

చ. ఫలము దళంబునుం డొడిమఁ బాయుట చాలినవానిఁ గొంచు నాఁ,
కలి కెరసేసి గోరసము కార్యము నట్టుల నిర్వహించి. అను. 5-55

ఎరియించు దే. స. క్రి.

తపింపఁజేయు, పీడించు.

వ. బకునితోడంబుట్టువగు నలాయుధుం డను నసురేంద్రుండు వడ ముడివలనివైరంబు పెద్దకాలంబేనియు మనం బెరియింపం దఱి వేచికొని యుండి యన్నిశా సంగ్రామంబునకు ససైన్యంబుగాఁ జనుదెంచి దుర్యోధనుం గని తన్నెఱిగించుకొని యతనితో నిట్ల నియె. ద్రోణ. 5-209

ఎరియు దే. అ. క్రి.

1. దగ్ధమగు, మండు, కాలిపోవు.

సీ. మతియొక్క- నెవ్వగ మనమున జనియించె, వాంఛికేయుండు గారగ్గి నెరిసె. అ.క్ర. 2-165

క. గురు కర్ణుల యస్త్రాగ్నుల, నెరసిన యరిమున్ను దీని నిటుగాకుం డం, భరపడి రక్షించితి సం,గరము దెగివఁ దొలఁగి యిపుడు గాల విడిచితిన్. శల్య. 2-337

శ్లో॥ అస్త్రైర్బహువిధైర్దగ్ధః పూర్వమేవాయ మర్జున,
మదధిష్ఠితత్వాత్ సమరేన విశీర్ణః పరంతప,
ఇదానీం తు విశీర్ణోఽయం దగ్ధో బ్రహ్మాస్త్ర తేజసా.
సం.భా. శల్య. 63-18-19

2. పరితపించు, బాధపడు.

క. పరుల ధనమునకు విద్యా, పరిణతికిం దేజమునకు బలమునకు మనం, బెరియఁగ నసహ్యాపడు న,న్నరుడు దెవులు లేని వేదనం బడు నధిపా. ఉద్యో. 2-58

క. శిరవేదన సర్వాంగము, నెరియఁగ చాకిపుడు పెదవు తెండెడుఁ దృష్ణాతర ముదుపదగిన నీతులు, వెరవునఁ దే నేర్తు పీవ వే తెమ్మనఘా. భీష్మ. 3-428; ద్రోణ. 4-286

8. నశించు, చచ్చు.

క. కౌరవులు దమదురితమునఁ, దా రెరిసిరి కల్మషంబు దానఁ గలదే భూ,భారము వహింపు బహు యజ్ఞారంభణ మాచరింపు మఖిల హితముగన్. శాంతి 1-105

తోటక వృత్తము: తమతమ తప్పులఁ దా రెరియంగా, విమలమతీ యిటు వీరికినై శో,కమున దహింపఁగఁ గాదు మనంబున్, సము చిత మిత్తఱి శాంతము సుమ్మీ. స్త్రీ. 1-81

శ్లో. ఆత్మాపరాధాత్పుత్రాస్తే వినష్టాః పృథివీపతే,
మా తాన్ శోచస్వ రాజేంద్ర న హి శోచకే స్తికారణమ్.
సం. భా. శాంతి. 8-35

ఎఱ దే. విశ.

ఎఱ్ఱనిది, అరుణము.

క. నిలిచి మహాస్త్రిం జెఱమం,టలు గ్రమ్మఁగ నేయుటయు.
భీష్మ. 3-117

ఉ. నెత్తుటఁ దోఁగి నేల యెఱనింగి తెఱంగున నుండె నక్కుమా రోత్తముఁ డందుఁ జంద్రుక్రియ నొప్పె. ద్రోణ. 2-127

ఎఱుంగు; ఎఱఁగు దే. అ. క్రి.

1. వ్రాలు, దిగు.

ఆ. దానిమీఁద నుండి వాని రెంటిని భుజం,పంగ మదిఁ దలంచి పంచ యోజ,నములు నిడుపు గల్గు రమణీయ శాఖపై, గరుడుఁ డెలమి నెఱఁగెఁ గురువరేణ్య.

క. ఎఱఁగిన యప్పెను వ్రేఁగున విఱుగుటయును. అను. 1-236, 237

వ. కొలంకుల చందంబు నొంద వాని కెఱఁగెడు కొదమతుమ్మెద పదువుల పగిదిఁ దొరఁగు నాఖండలతనయు ఖండిత పరవీర కాలాయస నారాచశకలంబుల వలనను. విరా. 5-60

2. పడు, రాలు,

వ. శ్రుతవర్మ శిరంబు ఖల్లంబునం ద్రుంచిన నది ముఖకాంతి మెఱయం జంద్రమండలంబు మహి కెఱఁగు తెఱంగుఁ దోపం బడియె.
కర్ణ. 2-216

8. నమస్కరించు.

క. మహోదారుఁడు గుంతీ చరణాం, భోరుహముల కెఱఁగి వినయ భూషణుఁ డగుచున్. ఉద్యో. 4-9

సీ. అనఘు సుఖాసీనుఁడైన వసిష్ఠ సంయమిఁ గాంచి భక్తిఁ బాదముల కెఱఁగి. శాంతి 6-8

వ. వేదవ్యాస మునివరు పాదంబుల కెఱంగి. అశ్వ. 1-137

వ అన్నరపతి చరణంబుల కెఱంగి. అశ్వ. 3-139, ద్రోణ. 5-428

ఎఱక దే. వి.

పక్షి ఱెక్క.

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, తెఱచుచు వేఁగడరి సొగసి త్రెళ్లి విపక్షుఁడై, యఱచిన నోడకు మని హరి, నెటి సక్కఁగఁ ద్రోచి యొత్తె నెగయంగఁ గృపన్.

ఉద్యో. 8-301; విరా. 2-240 కర్ణ, 2-72

('ఎఱకలు' — అని బహు వచనమునందే ప్రయోగము.)

ఎఱచి దే. వి.

మాంసము.

సీ. ...నెనడును నెమ్ములు నెఱచియుఁ గండలు నెనసి సమర -తే- తలము ఘోరంబుగా. ఉద్యో. 2-144

క. ఉఱవగు నారుగ పంటలు, గొఱియల పాడియును దఱచగుం బురుషులకుం, దెఱవలు చుట్టము లయ్యెద, రెఱచియ భుజియింతు రర్థి నెల్లజనంబుల్. అర. 4-295; ఆది. 5-58; స్వర్గ. 82

ఎఱింగించు; ఎఱిఁగించు దే. స. క్రి.

ఎఱుఁగఁజేయు.

1 ప్రకటించు.

సీ హాయ మదద్విరద రథా రూఢ దక్షత, బ్రకటించువారును బ్రాస శక్తి, కుంత తోమర గదా కుశలత్వమెఱిఁగించు,వారునుగా నిట్లు వసుధలోన -ఆ- రాజసుతులతోడ రమణఁ బాండవ ధృత

రాష్ట్రసుతులు వృద్ధ రాజులొద్దఁ, దద్దయును ముదమునఁ దమ
తమ విద్యలు, మెఱసి రెల్ల జనులు మెచ్చి పొగడ. ఆది 6-11

క. కుంతీ తనయులు సమయము, శాంతతమై నడపి తమ భుజాబల
మును దుర్దాంతోద్యమ శౌర్యము నెఱిఁగింతుమనుచు నున్న
వారు గినుకెఁద గదురన్. విరా. 1-13

2. తెలియఁజేయు.

క. అన విని తగుమాటల నాతని కొందలపాటు పాండు తనయుండు
గ్రమంబున డిందుపఱచి యరదము, సనఁగా నెఱిఁగించి పట్టె
శంఖము మఱియున్. విరా. 4-178

తే. ఊర్ధ్వగతి కేఁగు మానవు లుండునట్టి, నెలవు లార్యులు శాస్త్రను
నిశ్చయమునఁ, గని యెఱింగింతు రవి నీవు వినుము నీకుఁ, దెలియు
నట్లుగఁ జెప్పెద ధీసమగ్ర. ఆశ్వ. 1-182

ఎఱఁగఁబడు దే. స. క్రి.

తెలిసికొనఁబడు, కనఁబడు.

ఆ. వివిధ దుర్నిరూప వేషముల్ గైకొని, నిఖల దిశల యందు
నిపుణ వృత్తి, నెఱుఁగునట్లుగా ననేకులఁ బుచ్చిన, నెల్ల నేఁటిలోన
నెఱుఁగఁబడరె. విరా. 8-93

ఎఱుఁగమి; ఎఱుంగమి దే. వి.

అజ్ఞానము, అవివేకము.

క. ఎఱుఁగమి చీఁకటి నీ పెద్దఱికంబు దలంప నేమి తప్పు గలిగినన్,
మఱచి దయఁజూడు మిట్లుం దఱ నీకుం బనులు సేయఁ దగుదురు
వీరల్. విరా 5-357

చ తన మును పడ్డ బన్నములుఁ దమ్ములనిపైఁగల కూర్మి పేర్మి నీ,
జనపతి సైపకున్నె యది సక్కని రాజ్యము పాలు లేక తీఱున
కొడఁబాటు గల్గిన నెఱుంగమి వెట్టరె చాలరైరి వీరన రాకొ
నానలేమి యని యాడరె లోకము వారు కేశవా. ఉద్యో. 3-102

ఎఱుంగు; ఎఱుఁగు దే. స. క్రి.

1. తెలియు, గ్రహించు.

వ. తన దివ్యచిత్తంబునం గల యక్కారుణ్యంబు తెఱం గెఱుంగు నట్టి శక్తిం బ్రసాదించి. విరా. 1—11

వ. అని యుపలాలితుండగు డింభకుండు దనకొలంది యెఱుంగక మహాపదార్థంబు వేఁడు విధంబున. విరా. 1-22

క. ధర్మం బెఱుఁగుచు నెఱిఁగిన దానిని, మఱవ కనుష్ఠించునది సమం జసబుద్ధిన్. ఆది. 3-208

2. అభ్యసించు, నేర్చు.

శా. దేవా నాలవజాతివాఁడ నిను నర్థిం గొల్వఁగా వచ్చితిన్, సేవా దక్షత యొందుమై నెఱుఁగ నీ చిత్తంబునన్ మెచ్చున, ట్లేవండం గడునేర్తు బానసమునం దిచ్చోటనే కాదు న,న్నెవ్వీటన్ మిగులంగ నెవ్వఁడును లేఁ డెబ్బంగులం జూచినన్. విరా. 1—218

3. కనుఁగొను.

క. కీచకుఁడు ప్రేటువడి తన, నీచపుదెస యొరు లెఱుంగనేరకయుం డన్, లేచి వెనుకఁజని విస్మయ, గోచరుఁడై యసురకతనఁ గుం ఠితు డగుచున్. విరా. 2—180

4. గుర్తుపట్టు.

వ మంద మంద సంభాషణంబుల సంబోధించు పాంచాలి పాణిస్పర్శ నంబున మేలుకని యిది యెవ్వరనవుడు నేనను నమ్మానిని యెలుం గెఱింగి భీమసేనుండు. విరా. 2-167; అర. 1-327

5. జ్ఞప్తియందుంచుకొను.

క. కృతమెఱుఁగుదు రుపకార,వ్రతమున వర్తింతురెవుడు వదలరు కరుణా,న్వితు లీవరపతికి శుభ,ప్రతిపాదకులగుదు రేమి భంగుల నైనన్. విరా. 3-63

6. వెదకి తెలిసికొను.

ఆ. వివిధ దుర్నిరూపవేషముల్ గైకొని, నిఖిల దిశలయందు నిపుణ వృత్తి, నెఱుఁగునట్లుగా ననేకులఁ బుచ్చిన, నెల్లనేఁటిలోన నెఱుఁ గఁ బడరె. విరా. 3-93

7. విచారించు.

తే. వాలి యజ్ఞాతవాస సంవత్సరంబు, నిండకుండంగ మున్న పార్థుండు బయలు, మెఱసి సమయంబుదప్పె నీవెఱిఁగి దీని,కేది దగు నది సేయుము మేదినీశ. విరా. 5-368

8. అనుభవముచే గ్రహించు, అనుభవించు.

క. హరి కులిశక్షతి యెఱుఁగని, గురుతర పక్షములతోడి కులగిరి వోలెన్, గరుడుండు గగన గతి నురు, తరజవమున నరుగుదెంచి తల్లికి మ్రొక్కెన్. ఆది. 2-41

ఉ. ...వీఁడు నీ, చేతుల లావెఱుంగఁడు విశిష్టశుభం బిది నీకు ఫల్గునా. ద్రోణ. 3-183

9. క్త్వార్థకముపై వ్యతిరేకార్థక క్రియారూపమునఁ జేరి 'లేదు' అను నర్థము నిచ్చును,

వినియెఱుఁగఁడు = వినలేదు; చూచి యెఱుఁగఁడు = చూడలేదు.

క. ...ఇట్టి సభన్, మానవ లోకేశ్వరులం, దెన్నఁడుఁ జూచి వినియు నెఱుఁగ ధరిత్రిన్. సభా. 1-58

చొచ్చియెఱుఁగఁడు = చొచ్చుట యెఱుఁగఁడు - ప్రవేశించినవాఁడు కాఁడు - ప్రవేశింపలేదు.

క. బాలుఁడు సుకుమారుఁడు పె,క్కాలములం జొచ్చి యెఱుఁగడనక మొనసొరం, జాలుదు చొరుమని పనిచితి. ద్రోణ. 2-141

ఎఱిఁగి ఎఱిఁగి = బాగుగా దెలిసికొని.

ఆ. ఎఱిఁగి యెఱిఁగి నన్ను నేకార్థసముపేతుఁ,బాడియయ్య యిట్టి పనికిఁ బనుప. అర. 2-36; అర. 3-321

ఎఱుక దే. వి. (√ఎఱుఁగు)

1. జ్ఞానము, తెలివి.

తే. క్రీడ దెసఁ గౌతుకం బరియాడ రతుల, చవులు గొనియాడ వారు దీని సుఖంబుగాఁ గోరరెందు. విరా. 2-70

తే. ఏన నీవను నైక్యంబు నెఱుక వోడముఁ,గాత గమనాగమనములు

గ్రాఁగిపోవ. శాంతి. 4-248

2. స్మృతి.

ఆ. ఎల్లవారు నెఱుక లెడలి చొక్కి న్నిద్రాతిశయము గూరినట్టు లైరి. విరా. 5-208

3. ప్రజ్ఞ.

వ. వనట యనియెడు నగ్ని నెఱుక యనియెడు నీట నార్పుము. స్త్రీ 1-92

శ్లో. పుత్రశోక సముత్పన్నమ్ హుతాశం జ్వలితం తథా।
ప్రజ్ఞాంభసా మహాభాగ నిర్వాపయ సదాప తవ॥ స్త్రీ. 8-49

4 ఆత్మానాత్మ వివేకము.

సీ. తారు గొందఱకు బాధకులయి నడచుట నరులచే బాధలఁ బడుట గలుగు, నివి కాలభావ్యంబు లెఱుక గల్గిన వారుఁ బఱిచితి వారు నిచేఁ బడితి ననుచుఁ, బురుషుండు ప్రియశోకమునఁ బొందఁడు. శాంతి. 1-188

5. ప్రసిద్ధి.

సీ. పాండు కుమారులు...భూసురవరుల వలన, వేదంబులును ధనుర్వేదాది విద్యలుఁ, గఱచుచుఁ గడతేని యెఱుకఁ దనరుచున్నఁ దద్విపుల గుణోన్నతి సైపక. ఆది. 8-12

ఎఱుకచే(సే)యు దే. స. క్రి.

తెలియఁజేయు, తెలుపు.

ఆ. ద్వారపాలు రచట వారింప శాంతిమై, నూరకున్నఁజూచి వారు వెఱచి,లోని కెఱుకచేసి లోఁగుచు వారు దన్నుపనరిగె నృపగృహాంబు సేర. శాంతి. 6-288; ద్రోణ. 4-188

ఎఱుకపడు దే. అ. క్రి. (√ఎఱుక)

1. తెలియు, బోధపడు, స్పష్టపడు, ప్రకటితమగు.

క. హరి పలికిన విధమెంతయు, నెరవై యున్నయది వింటె యిమ్మాటలెఱం, గరయుదము తొలుత నీ వెను,వరి చందం బెల్ల నెఱుకపడియెడుఁ బిదపన్. ఉద్యో. 3-214; స్త్రీ. 2-167

ఆ. శాపమిచ్చువాఁడు జనని యుత్సంగంబునందు నిద్రపోయినట్ల
యుండి, యమరవరుల కజునకైన యన్యోన్య సంభాషణంబు
లెఱుకపడఁగ వింటి. ఆది. 2-131

2. అనుభవించుచున్నట్లు తెలియఁబడు.

గీ. అధిక దుఃఖరోగార్తున కౌషధంబు, సురచిరంబుగ సౌఖ్యంబు
చూవె యెందు, నొనర భార్యాసమేతుఁడై యున్న వాని. కెంతల
య్యును నాపద లెఱుక పడవు. అర. 2-78

ఎఱుకు దే. వి.

కిరాతుఁడు, నిషాదుఁడు.

తే. పఱప నోపకయున్న మైమఱచి పెంటిఁ, బెనఁగియున్నను బ్రసవింప
మొనసియున్నఁ, దెవులుగొని మృగములఁ దివిరి యేయ, రెఱచి
యాహారముగ మను నెఱుకులయిన. ఆది. 5-58

క. ఎఱుకని యెఱుఁగక నిన్నున్, మఱుకువ నెదిరితిని దీని మఱవుము
నన్నుం, గఱకంఠా క్షమియింపుము, నెఱి నెవ్వరి కెఱుఁగ నగునె
నీ చరితంబుల్. అర. 1-327

ఎఱుకువ దే. వి. (√ఎఱుఁగు)

అనురాగము, ప్రేమ.

తే. అవయవ భంగులందుఁ, దగిలి మఱపునఁ దడయు నిద్దఱ విశాల,
నయన దీప్తుల నెఱుకువ బయలువడఁగ. విరా. 5-395

క. ఎఱిఁగినఁ జేరఁడు చేరుట, యెఱుకువమై మనకు దైవ మిచ్చినసిరి
యిట్లఱిమిన యాలోఁ గ్రక్కున,నఱకు మిత్రుఁడు దెగిన మన మనః
పీడ దెగున్. ద్రోణ 3-181

ఎఱుగలి దే. వి.

పెరుగుట, పెంపు.

సీ. ...దమంబెఱుఁగలి యధికంబైన, స్రోత స్సధోముఖస్రుతి రజస్సు,
ఆ-పెరిగినపుడు మధ్యసరణి సత్త్వము వృద్ధిఁ బొంద సూర్ధ్వ
వృత్తిఁ బొందు. అశ్వ. 2-125

ఎఱ్ఱ దే. వి.

ఎఱుపు, ఆరుణ్యము.

సీ. ...పల్లవముల కట్టెఱ్ఱకుఁ బన్నునొసఁగి. విరా. 2-114

విణ.

ఎఱ్ఱనైనది.

క. నరుఁడలుక వొడమియును సుస్థిరుఁడై తన యెఱ్ఱనెరల చెలువునఁ గెంద్రా,మరలం దెగడెడు కన్నుల నరుణచ్ఛవి నెఱయ...
విరా. 2-132; కల్య. 2-268

ఎఱ్ఱఁదనము దే. వి.

ఎఱుపు రంగు.

సీ. ఎఱ్ఱఁద నంబుఁ దనరిన మూఁపులు, నాయత స్ఫీతంబులైన బాహు వులు వెడఁదయురంబునై పొలుచు నితఁడు భీముఁడు. ఆశ్ర.2-40

ఎఱ్ఱన దే. విణ. (ఎఱ్ఱ)

ఎఱ్ఱనిది

సీ ఱభోజవతిమీఁదఁ గడు నెఱ్ఱనైన క్రేఁగంటి చూడ్కి, నిగిడించి.
మౌస 1-45

ఎఱ్ఱనవ్వు; ఎఱ్ఱని నవ్వు దే. వి.

కోపముచేఁ గలుగు నవ్వు.

చ హాయములమీఁద సూతుపయి నాతని యంగములందు నస్త్ర సంచయ మడరించినం గమల చారుముఖంబున నెఱ్ఱనవ్వు చె, న్నయి విలసిల్ల భల్లమున నన్నరమానుఁడు ద్రుంచె విద్విష,న్నయ దవిలాస బాహు సముదగ్రత వాని శిరంబు గ్రక్కునన్.
ద్రోణ. 2-54

క. ఆ వ్యసునాధిపు డెఱ్ఱని, నవ్వొలయఁగ మాఱుకొనె ఘృణా రహితుడై. కల్య 1-248 (పాఠాం)

ఎఱ్ఱనార్యుఁడు వి.

ఎఱ్ఱ కవి- కవిత్రయములో మూఁడవవాఁడు.

సీ ఘన్నుఁడు ధర్మైకతత్పరాత్ముఁ-తే-డెఱ్ఱనార్యుడు
(చూ. అనుబంధము -వివరింపుటకు) అర. 7-470,471

ఎఱ్ఱని చూడ్కి దే. వి.

కోపముగల చూపు, కోపదృష్టి.

ఉ. క్రోధవేగ సముదగ్రత నెఱ్ఱని చూడ్కిఁజూచి. విరా. 5-193

ఎల దే. విశే.

(వృత్తియందు 'ఎలమి'లోని 'మి' వర్ణము లోపించిన రూపము).

1. లేఁతది, కోమలము. చూ. ఎలదీఁగ.

2. అభినవము, నూతనము. చూ. ఎలజవ్వనము.

3. స్వల్పము. చూ. ఎలనవ్వు.

ఎలచన్నుఁగవ వి.

లేఁతచన్నుల జంట- బిగుతుగల చన్నులజంట.

సీ. మారేడుపండుల గారాము నెఱచు నీ, యెలచన్నుఁగవ వేడుకల నొనర్చె. అను. 1-5,

ఎలజవ్వనము దే. వి.

నూతన యౌవనము.

తే. శ్రమములేదు ప్రతోదవ్రణములులేవు, నాటియును నేను నెల జవ్వనంబుఁ గంటి, మిది మహాద్భుతతర మందు మే భవన్మహాను భావత్వ మేమి సేయదు మునీంద్ర. అను. 2-314; ఆది. 3-27

ఎలదీఁగ; ఎలదీఁగె; ఎలదీవ దే. వి.

లేఁత తీఁగె.

సీ ఎలదీఁగఁ గప్పిన లలిత పరాగంబు, క్రియ మేన మేదినీరేణు వొప్ప విరా. 2-138

సీ. సోలెడు నెలదీఁగెలీలఁ గ్రాలుచు వింత, చెలువంబు దలకొనఁ జేరి నిలిచి (సం.ము ప్రతి, అకా-ప్రతి) విరా. 2-64

సీ. మావి క్రొమ్మొకల నెలదీవలఁ జెన్నొందు తోఁటలకడ నలి తోడఁ జెందె. శాంతి. 3-332

ఎలదేఁటి దే. వి.

కొదమతుమ్మెద.

సీ. మకరంద రసపాన మదవిలోలంబులై, క్రాలెడి యెలదేఁటిగముల
యులివుఁ. ఆర. 7-212

ఎలనవ్వు దే. వి.

చిఱునగవు, కొద్దినవ్వు.

క. తలచుట్టుచుట్టెఁ గుండలములు పెట్టెను ద్రిండు గాఢముగఁగట్టెఁ
గరంబుల వలయంబులు గనుఁగొని, యెలనవ్వొలయంగ నెక్కె
నేత్రైఱ రథమున్. విరా. 4-165

ఎలనాఁగ దే. వి.

యువతి, స్త్రీ.

వ. కావున నా యెలనాఁగ నేమి యుపాయంబుననైన వన్నుం జేర్చ
వైతేనిఁ గందర్ప దర్పంబున నలందురి వందుదుననిన. విరా. 2-68

తే. ...ఆయ్యెలనాఁగయు సంభ్రమంబు, దెచ్చికొని తా నెఱుఁగని
తెఱఁగు దాల్చి, కార్యమున నుమ్మలించి పాంచాలితోడ, నెలుఁగు
వేఱొక భంగిగా నిట్టులనియె. విరా. 2-155

ఎలపఱుచు దే. స. క్రి.

తేలిక చేసి అవమానించు.

క. నెట్టన సభతో వేవురఁ కట్టెదుర నరాతితనముగా కెంతయు వా, రెట్టి
తులువలో ద్రౌపది, నట్టెలపఱిచెడిరె జూద్రమాడ్దరె యెందున్.
ఉద్యో. 1-344 (సం.శో.ము. ఆకా. ప్రతులు)

ఎలప్రాయము వి.

జవ్వనము.

క. ఎలప్రాయ మిచ్చితిని సీ, కలఘుమతీ యిచ్చెదను మదాత్మజ నుల్లం,
బలరఁగఁ జెండిలిగమ్మనిఁ పలికి మఱియు నాతపస్విపతి యిట్లని
యెన్. అశ్వ. 3-76 (చూ. 79)

ఎలమామిడి దే. వి.

లేమామిడి, లేఁతదైన మామిడి చెట్టు.

ఉ. ...సుయోధనుం డదె యహీనబలంబులఁ గూర్చెఁ గర్ణుతో,
మత్తగజంబు లీల నెలమామిడిఁ గూర్చిన భంగిఁ బాండుపుత్రో
త్తమ వీనిఁ గూల్చు మతఁ డొంటిగ రాజ్యము నీకు జేకుఱున్.
కర్ణ. 2-350

ఎలమావి దే. వి. ఎలమామిడి

లేమామిడి (తియ్యమామిడి అని సూ. అ ని)

వ. అన్నరపతులు నఱుకుడువడిన యెలమావి తోంపంబుల చందం
బగుటయు ద్రోణ, 2-85

ఎలమి దే. వి.

1. సంతోషము.

క. ఎలమియు నచ్చెరువును సరి, నెలసిపొదలు మానసమున నెంతయుఁ
బ్రొద్దేఁ, గలలోనఁ గన్నచందము, దలఁచుచు నుండితిని భక్తి
తాత్పర్యమునన్. విరా. 1-25 (చూ. 28)

తే. ఇవ్విధంబున నభిషేక మెలమిఁ జేసి. ఉద్యో. 4-159

2 ప్రేమ, అనురాగము.

సీ. ఎలమి నమ్మెలఁత నన్నెలయింపఁ దివిరినఁ నెడఁద నానందంబు
నిక్కఁగాదె. విరా. 2-86; 1-10

3. అనుగ్రహము, దయ.

తే నామనంబు నానంద మగ్నమునఁ జేయ, నెలమి నన్నిధిపేసె సర్వే
శ్వరుండు. విరా. 1-12

4. వికాసము.

క. అని పలికి గాఢనిశ్చయ,మున వదనం బెలమిఁబొంద మును కలఁ
గిన నీ,మొనలెల్ల నొక్క మొగమున, నొనరిచి తలకొలిపె
భూసురోత్తముఁ డనికిన్. ద్రోణ. 5-42

క. ఎలమియు వాఁడుటయుమ దన, వలచినయట్లవి యెఱుంగ వావిధి
చరితం,బులు బలవంతంబులగుట, వందె వివేకంబు పెద్ద వారికి
నింద్రా. శాంతి. 4-397

4. పెంపు, అతిశయము, వృద్ధి.

క. అలుచైనను బగతుని దెసఁ, దలఁపు గలుగవలయుననిన దర్పోజ్జ్వల దోర్బలులగు కౌంతేయుల మన, మెలమికలిమి వచ్చి లేయిట్టుమట నగునే. విరా. 3-107

క. హీనస్థానమున విభవహీనత నిట్లుండి రిపుల యెలమిఁగనియు నీ మానసమున శోకింపమి, దానవకులనాథ యెవ్విధంబునఁ గలిగెన్. శాంతి. 4-423

6. ఉత్సాహము.

తే. ఇవ్విధంబునఁ దమతమ యెఱుఁగు లందఱును జెప్ప విని మరునంద నుండు, దగవిచారించి కార్యంబు తెగువగాంచి, యెలమి వారలఁ గనుఁగొని యిట్లనియె. విరా. 3-112

క. సమరమునకుఁ దగు నుద్యోగమునఁ బ్రవర్తిల్లి రెలమిఁ గౌంతే యులు మత్స్యమహీ నాథుఁడు సన్నాహము సేసెన్ ద్రుపద విభుఁడు నాయిత మయ్యెన్. ఉద్యో. 1-49

7. ధైర్యము.

తే. శంఖ భేరీరవంబులు సామజముల, బృంహితంబులు వింతలే పృథుల సైన్య, పరిచయోదాత్తులగు నరపాలసుతుల, కెలమి బొందుము దీనికి నింతయేల. విరా. 4-175

8. క్షేమము, సౌఖ్యము.

ఉ. పనన వేఱ యొక్కెడనె యిట్లనఁగాఁ దగునయ్య యిమ్మెయింఁ గానన దేశవాసములఁ గాఱియ కోర్చి యడంగియుండి మీ పూనిక దీర్చి మీరెలమిఁ బొందుట యెల్లను బుణ్యదేవతా, నూన దయాసమృద్ధి నను నొందుట గాదె సురేంద్రనందనా. విరా. 5-346

9. సౌందర్యము.

క. వివిధాలంకరణంబుల, నవకాంతి వహించి పట్టణంబు వివాహో, త్సవ మాధవ లక్ష్మికి లలితవనంబై యెలమికలిమి తావల మయ్యెన్. విరా. 5-188

10. తెవులులేమి, ఆరోగ్యము.

సీ. నైజంబులైన-తే-కుసుమధూపాది గంధముల్ గొనుట నెలమిఁ దాల్చునని చెప్పు దరువులోరంబు ఘ్రాణ, ముర్వీశ క్తి యిట్లయి. దును నెల్లసిలుట, వనము భూజంబు పంచభూతాత్మకంబు.

శాంతి. 4-88.

11. విలాసము, శోభ.

క. అని తలఁచి నీరుకలుకలు, విని మెచ్చితి వరముగోరు విహగోత్తమ నీ, వనిన శుకంబు మహీజం,బునకుం బేరెలమి వేఁడె భూపవరేణ్యా. అను. 1-157

ఆ. అమర వల్లభుఁడు నమృతసేచనమున, భూజమునకుఁ దొంటిపొల్పు కంటె, మిగుల నెలమిసేసె మేలియాశ్రితు లిట్లు, మనను రధిపుఁ గురుకుమారవర్య. అను. 1-158

12 తోడ్పాటు, రక్షణము

(భీముని అర్జున సాత్యకులకు సహాయముగాఁ బంపుట.

తే. పెక్కుచోటుల నెఱిఁగిన యుక్కులావు, గలుగు నీతనిఁ బనుచుట కలకనేల, యితఁడు గలయ నయ్యిరువుర కెలమివచ్చుఁ, బనితు నేఁటు శోకంబు వాయలయు. ద్రోణ 4-131

శ్లో. ఇతోఽగతే భీమసేనే సాత్యకం ప్రతి పాండవే,
సనాథా భవితారౌ హి యుధి సాత్వత ఫాల్గునౌ.
కామం త్వశోచనీయౌ తే రణే సాత్వత ఫాల్గునౌ,
రక్షితౌ వాసుదేవేన స్వయంచాస్త్రవిశారదౌ
సం. భా. ద్రోణ. 126-28, 24

ఎలయించు దే. స. క్రి.

1. కౌఁగిటఁ జేర్చు, కౌఁగిలించు.

సీ. ఎలమి నమ్మెలఁత నన్నెలయింపఁ దివిరిన, నెడఁద కానందంబు నిక్కగాదె. విప్రా. 3-86

2. వశమగునట్లుచేయు, లోఁబఱచు.

ఉ. చయ్యన నేగి యంబుజవిశాల విలోచనఁ గాంచి ప్రీతిమై, నయ్యెడ

నేకతంబ హృదయం బలరం దగఁ బల్కి యొక్కమై, నియ్యకొనంగఁ జేసి యెలయించెద నిక్కకు దార్చి వేర్పునన్, కయ్యముఁ దెచ్చెదన్ కుసుమ సాయకు పూనికి నేఁడ తీర్చెదన్.

విరా. 2-245.

క. విను విషయ జ్ఞానమునకు, ననయంబును మనసు మూలమది కామ క్రోధనిరూఢమగుచుఁ బురుషుని, ననిశము నెలయించు నింద్రియార్థంబులకున్. అర. 5-80

3. ఉన్ముఖమగునట్లు చేయు.

తే. ...ఇంతి, వింతభంగుల కెలయించి వెకలిఁ జేసి, యభిమత క్రీడనములకు నలవరింతు. విరా. 2-310

4. కలిగించు, సమకూర్చు.

క. మానుషము దైవమును సరి, నేనేనని కార్యసిద్ధి నెలయింపఁగ నీ, త్యానందుఁ డయ్యె ధర్మజుఁ,డీ నిర్మల భాగ్యమహిమ యేరికిఁ గలదే. ఆశ్వ 4-162

5. తీసికొనిపోవు.

వ. ఇట్లతిదూరంబుగా నెలయించి యలయించిన నది రాక్షసమాయగా నూహించి రాఘవుం డమోఘబాణంబు దొడిగి తదయక యమ్మృగంబు నేసిన. అర. 6-328

ఎలయు దే. అ. క్రి.

1. అర్హమగు, తగు, భాజనమగు.

తే. రాజభావంబు తొడుసున గ్రుచ్చుకొన్న, మనసుతో నుండ కెన్నఁడో, మరచి యింద్రియముల నిర్జించి సత్త్వాదు లవుఁ ద్రోచి, యేను శాంతిసుఖంబున కెలయు టనఘ. శాంతి 5-396

2. సిద్ధపడు.

తే. ...శోణిత ప్రసరణంబు, నిరతిశయమైన వెడసోలి నిలిచి గదలు. వామకరముల్ల నూఁదియు వారు మగుడఁ, బోరి కెలయుట నిర్భరాద్భుతము చేసె. శల్య. 2-262

3. ప్రవేశించు, ఆవేశించు.

సీ. విను తొల్లి ధర్మవర్తనము లసహ్యంబులైన దానవులు మహోగ్రవ
మున,నరులయం దెలసిన నరవర వారలు దర్పరోషముల నధర్మ
వృత్తిఁ, దగిలినఁ గలఁగె వేదములు క్రతువులు శాంతి. 5-496

4. వర్తించు, మెలఁగు.

క. విను సత్త్వరజస్తమముల, యనుసరణము వలన వివిధమగు
యోని గణంబున నెలసిన యాత్మత్త్వము, దనుఁ బొడగ లేక
యవియ తానని యుండున్. శాంతి. 6-12

5. కలుగు, పుట్టు.

క. ఎలమియు నచ్చెరువును సరి, నెలసి పొదలు మానసమున నెంతయు
ప్రొద్దేఁ, గలలోనఁ గన్నచందము, దలఁచుచు నుండితిని భక్తి
తాత్పర్యమునన్. విరా. 1-25

చ. ...హోయని కిన్నర యక్షసిద్ధ సాధ్యులు దివినుండి యార్చు
చును దూర్యరవంబు సెలంగ నద్భుతం, బెలయఁగఁ బుష్పవృష్టి
గురియించిరి కర్ణుపయిం బ్రియంబునన్. ఆర. 7-378

6. ప్రవణమగు, ఉన్ముఖమగు.

సీ. ఇంపారు లోఁకున నిగురొత్త చిత్తంబు, లెలసి యొండొరులపైఁ
బొలయు చూడ్కు, లాదట నుపకరణావళి వెడవెడ, యాదరిం
చుట రాగమడరఁ దొడరి. విరా. 2-238

వ. వాఁడు (ఘటోత్కచుఁడు) నాకు భక్తుండేనును (యుధిష్ఠిరుఁడు)
సహదేవు కంటెను వానికిఁ గూర్తునట్టి పట్టిలేకున్న నాకు శోకంబు
గాకుండునే యని తత్ప్రతివీరుని దెసకు నెలసిన యంతరంగంబు
రోషాక్రాంతంబగుటయు. ద్రోణ. 5-257

సీ. పోటులనొచ్చి మేనును దప్పి గూరి చిత్తంబును బోరి కెలయ-తే-
కునికిఁ జేసియుఁ దొలఁగితి నొదిగి సేద, దేర్చుకొని రణమునకు
నుదీర్ణ వృత్తి వచ్చువాఁడను: శల్య. 2-64: అను. 3-136

7. లోనగు, వశమగు

కి. లలిత వివిధ విహారంబులకు లతాంగి యెలసి సొలసిన యట్లైన

నెలమిఁగలసి, యభిమత క్రీడ సలుపంగ నప్పళించి, వెదకి రిత్తబయల్ గని విహ్వాలించు విరా 2-301

సీ. ఇంద్రియార్థంబుల కెలసిన పురుషుండు, గాఢ రాగంబునఁ గరఁగుచుండు. అర. 5-81

8. ఒలయు, వ్యాపించు, ప్రసరించు.

క. ఎలసి పయివారి దంత ఘ,టల మదముల రాహువెట్టుటయుఁ గౌరవ సే,నల యేనుంగుల మద ధారలు డొంకెం బొలయు మధకరము లుబ్బడఁగన్. భీష్మ. 1—141

వ. అని యిట్లు శరణాగత రక్షణ ఫలవిశేష ప్రకటనంబగు లుబ్ధకపోతాఖ్యానంబు సెప్పిన విని యప్పితామహుని మీఁదం బ్రీతి వినయ విస్తారవిలోకనం బెలయ నప్పాండవాగ్రజుండు.

శాంతి. 3-342

9. ఉండు.

చ. శలభము వహ్నిమీఁదఁ జను చందము గాదె నృపాలుఁ దర్జునుం, దలపడఁబోక యాతని శితప్రదరంబుల బారి కగ్గమై, యెలసినఁ గావఁగావశమె యీతని నీవును నేను నుండి మొ,క్కలమునఁ బోవనీఁదగదు గ్రమ్మన పెద్దయాము నిల్పు మవ్విభున్,

ద్రోణ 5-119

సీ. మృతిఁబొంది వేగ జన్మించినఁ బూర్వ దైహికములన్నియు బుద్ధి నెలయు వాఁడు, జాతి స్మరుం డనఁ జను. అను 5-151

10. చేరు, ముసరు.

సీ. ఏనిక మదమున కెలయు తేఁటుల మొత్త మ లు వెలిగొడుగుల చెలువుగొలుప. భీష్మ. 1-104

11. నెలకొను, నిలుచు.

శరతల్పగతుండ నైతిఁ దే, శరణంబుగ నాశ్రయించి సద్భావ వాక్ప్రతిరతుండగుటను వినుత,శ్వగత నతనియందు నాదు భావం బెలసెన్.

శాంతి. 2-14

12. సక్తమగు.

తే ఇంద్రియములెల్ల నట్టివ యెలసి యుండు, వలన మనసున్న దమ తమ వర్తనముల, నిగుడనేరమి దెల్లంబు నృపవరేణ్య. యిట్టి లగు టట్టులకు నైన నెఱుఁగవచ్చు. శాంతి. 6-85

13. పొందు

సీ. వినుము మూర్ఖునఁ జవిగొన దర్శన స్పర్శనము లాచరింప వినంగ నెలయు, నేమి సంకల్పంబు నెడఁజేర్చ నిష్టార్థములను ననిష్టార్థములను గోర,టయును నొల్లక. అశ్వ. 2-64

సీ. నెలయేఱులందలి తెలిసీటఁ దనుపునొంపెలసిన గిరుల తెప్పలకుఁ జేర్చి. శాంతి. 8-382

14. చను, పోవు

సీ. (రాజులకు) వేటకు నెలయు టఘము, గాదు. అను. 5-66

ఎలరారు దే. అ. క్రి. (√ఎలరు + అరు)

1. అతిశయించు, అధికమగు.

క. ఇవ్విధమున నాయితమై. క్రొవ్వెలరారంగ నిలిచి కురుపాండ వులం,దెవ్వరు మును గడగిరి. భీష్మ. 1-282

2. ప్రకాశించు, ఒప్పు.

క. మునివర నాదగు చిత్తం,బునఁ గౌతూహలము సాల మొలతెంచె. తలి,మ్పన నెలరారెడు నేర్పడ, వినిపింపుము మీఁది కథ సవిస్తార ముగన్. అను. 4-447

ఎలరు దే. వి.

1. అతిశయము, 2. ప్రకాశము. చూ. ఎలరారు, ఎలర్చు, ఎలర్పు.

ఎలర్చు దే. అ. క్రి.

1. అతిశయించు.

ఉ. ఇట్టి నన్న నీ, విమ్మెయిఁ దూలవుత్తె యని యాతఁజరోచుతఁ గెంపెలర్పఁగన్. ఉద్యో. 3-298

ఉ. ...పాండవ బాహు సంపదల్, పేర్చు నెలర్చు నింకఁ గురుబృం-

దము లెల్లను దల్లడిల్లఁగన్. ద్రోణ. 1-42

చ. ... నీ భుజ, స్థిరత యేలర్వ నయ్యనిలదేవు బలంబును నీ బలంబు భా,సురముగ నూకుఁ జూపుము విశుద్ధయశోనిధి మూరు తాత్మజా. సభా. 1-207

2. ఒప్పు

ఉ. కేసరి విక్రముండు కపికేతనుఁ డత్తతి నైరివీరసం,త్రాసకర ప్రకారమగు దర్ప మెలర్పఁగ. విరా. 4-82

3. ప్రకాశించు, శోభించు.

తే. ...కపిధ్వజము ధవళ,హారులు శోభిల్ల నొగలపై హరి యెలర్ప. ఉద్యో. 2-144

4. సంతోషించు

క. గురుఁడును గృపుఁడును లోనగు, గురులను మోదింప బాహ్లికుండు మొదలుగాఁ, గురుజాతి యెలర్పఁగ న,న్నరపతి భీష్మాభిషేచనం బొనరించెన్. ఉద్యో. 4-158

ఉ. మీయెడ చింత వాయఁగ సమీహిత బుద్ధియొనర్పఁ గోరియే, నీ యెడ కిప్డు వచ్చితి నభీష్టము వేఁడుము శంకదక్కి భూ,నాయక యొల్లభంగిని మనః ప్రియమందగ నిత్తునన్నఁ గొం,తేయుఁ లెలర్చి రవ్వసుమతీపతి మోదము పొంది నెంతయున్. ఆశ్ర. 2-82

5. ప్రేరేపించు, ప్రేరణముచేయు.

తే. కలసి శుక్ల శోణితము లు కరుడుగట్టి, విను మమేధ్యమధ్యమునఁ బ్రవృద్ధిఁ బొంది, కాలవశత నప్పిండ మంగంబు లెల్లఁ, గలిగె శిశు వయి మారుగతి యెలర్ప.

క. వెడలునెడ గాఢపీడం బడి. స్త్రీ: 1-86; 87

ఎలర్చు దే. వి. (√ఎలర్చు) ఎలర్చుట

అతిశయము

ఉ. వచ్చిన సంభ్రమంబు గురువంపు టెలర్పున నుల్లసిల్లి. శాంతి. 6-574

ఎలుఁగించు (ఆనందవారి పాఠము)

ఎలుఁగిచ్చు (సం.ము అకా. పాఠము) (విరా. 4-268 లో)

ఎలిఁగించు (పాఠాంతరము) దే. స. క్రి. అ. క్రి.

1. బిగ్గరగాఁ బలుకు.

క. పనిచిన నాతఁడు నమ్మెయిఁ, జనఁచ్చె రథంబు గోపసంఘము దిరమై, కొని పొండు పసులనోడక, యని తానెలుఁగించి వీటికై నూల్కొలిపెన్. విరా. 4-268

2. కేకపెట్టు, పిలుచు.

క. పనుఁరము వ్రచ్చి నెత్తురు దేనియ యిదె ద్రావెదం గదిసినను గడిమిన్ మానుప దిక్కుగలిగిన, నావి మ్మెలుఁగింపు మీమొనం గల వారిన్. కర్ణ. 3-212

3. ధ్వనించు, (పక్షులు) కూఁతకూయు.

సీ చంచులఁ జిగురాకుఁ జించియూఁచుచు నలి, నెలుఁగించు గండుఁ గోయిలల సొంపు. ఆము. 1-181

ఎలుంగిచ్చు; ఎలుఁగిచ్చు దే. స. క్రి. అ. క్రి.

పిలుచు, సంబోధించు, కేకవెట్టు.

వ దుర్యోధన కృప దుశ్శాసనులు నశ్వత్థామ శకుని కృతవర్మలుం బై కొని యాధర్మనందను సైన్యంబు సమయింప నదిచ్చిన నెలుంగిచ్చి పోనీక నిలిపి భీమ నకులు సహదేవ ధృష్టద్యుమ్న శిఖండి ద్రౌపదేయులు గడంగి కౌరవ సైనికులం గనుపుగొట్టం దొడంగిన. కర్ణ. 8-172

ఎలుంగు1; ఎలుఁగు దే. వి.

1. కంఠస్వరము.

సీ. కలకంఠములచేతఁ గఱచిన విద్య పీఁణల కిచ్చునట్టి తిన్నని యెలుంగు. విరా. 2-67

తే. అనిననిది వోలునని యియ్యకొని యజాత, వైరి యర్జున నకులుని

వలను సూచి, నెమ్మనంబున నుమ్మలికమ్మ గదుర, నెలుఁగు చందంబు వేఱగా నిట్లులనియె. విరా. 1-91

2. పక్షుల అఱపు, పక్షికూఁత.

వ. చీఁకటి వాసినం బ్రభాతంబను వింత మానిసి మెలంగి ముసుంగు వుచ్చినట్లు మేలుకని యెలుకలు వోడల విదిర్చి కూర్చికొని కల గొనం బలుకు పులుఁగుల యెలుంగులవలన నొండొంటిం దెలుపు కరణి నొప్పు ధరణీరుహంబులును. విరా. 2-240

3. ధ్వని.

ఉ. చిట్టులఁబోయి యక్కొలువు తేఁకువవారలలోని కింతిఁదా, నట్టులు దుస్ససేనుఁ డదయాకృతి ముందలవట్టి యీడ్వఁగా, నెట్టుసహించె మామ సతి యేడ్పు లెలుంగున కెట్టులోర్చెనీ, పట్టున నేమ మూర యఁగ నంచుట కెట్టులు నేర్చెఁ గ్రమ్మఱన్. ఉద్యో. 1-347

చ అని పలవించు నయ్యెలుఁగు లాపవమాన తనూఁజు డేర్పడన్, విని విరా. 3-22

ఎలుఁగు² దే. వి.

ఎలుఁగుబంటు, భల్లూకము.

క. అలయుచుఁ బులుఁగుల యెలుఁగుల, కులుకుచు మృగాతపమున కోపక వృక్షంబుల నీడల నిలుచుచు నెలుఁగులఁ బులులం జూచి భయముగొని వగచుచున్. అర 2-84

ఎలుంగు చలించు; ఎలుఁగు చలించు దే. అ. క్రి.

ఎలుఁగురాల్పడు, డగ్గుత్తిక పడు.

ఉ. పంబిన కోపమున్ సమయ భంగభయంబును నగ్గలించి యుల్లంబు పెనంగొనంగఁ బతులం దగ సభ్యులఁ జూచుసూడ్కి రూక్షం బగు చూడ్కి నాద్రుపదుకన్నియ నూచి సభాజన ప్రతానంబును మత్స్యనాథుఁడు వినంగ నెలుంగుచలింప నిట్లనున్. విరా. 2-139

ఎలుంగు రాలుపడు; ఎలుంగు రాల్పడు దే. అ. క్రి.

డగ్గుత్తికపడు.

వ. అనుచు నెలుంగు రాలువడ నేడ్చిన యాజ్ఞసేనిం గృపాయత్త
చిత్తుండయి నారాయణుం డూరార్చి కూర్చుండ నియమించి.
ఉద్యో. 3-119

వ. వారలలోన సుభద్రాసూనుండు లేమియుం జూచి సవ్యసాచి
యడుగులు దొట్రుపడ నక్కొలువులోనికిం బోయి కలయం గనుం
గొని యెలుంగు రాల్పడ నిట్లనియె. ద్రోణ. 2-282

వ. కొండొకసేపునకు మూర్ఛదేఱి యన్నరపాలుం డెలుంగు రాల్పడ
నిట్లనియె. సౌప్తి. 2-12; అర. 4-336

ఎలుంగెత్తి దే. అ. క్రి. క్త్వార్థకము

బిగ్గరగా, ఉచ్చైస్స్వరముతో.

వ. సంశప్తక సమితితోడం దమకించి పోరిపోరి కౌరవ సైనికుల సింహ
నాదంబులు వింటి నప్పు డెలుంగెత్తి యుయుత్సుం డాడిన మాటలు
నాకర్ణించితి. ద్రోణ. 1-253

తే. వలయు కొలఁది నెలుఁగెత్తి వర్ణసమితి, యచ్చుపడఁగ నశ్వత్థామ
సచ్చెననియె,నని పదంపడి యల్లన యతని చెవికి, వినఁగ రాకుండఁ
గుంజర మనియె నధిప. ద్రోణ 5-16

ఎలుఁగెత్తిచెప్పు; ఎలుగెత్తి పల్కు దే. స. క్రి.

బిగ్గరగాఁ బలుకు, ఉచ్చైస్స్వరములోఁ బలుకు.

చ. కనుఁగొని సైన్యముల్ విఱిగి క్రందుకొనన్ వెనఁ బాఱ నాపగా,
తనయుఁడు సేననాఁగి యివి దైత్యుల మాయలుగాని బొంకు బొం,
కని యెలుఁగెత్తి చెప్పఁగ భయంబున నమ్మక పోయె నట్లువో,యిన
జనదేఁచెఁ గౌరవ మహీశుఁడు దీనత భీష్ముపాలికిన్.
భీష్మ. 3-135

ద. అని యెలుగెత్తి పల్కునలి నాడు మహోద్ధతిఁ ద్రుళ్లు
కర్ణ. 3-217

ఎలుగుఁగుత్తిక దే. వి.

డగ్గుత్తిక.

తే. .. ధర్మనందనుని యాననంబు వీక్షించి నిర్జరనాథ తనయుఁ,

డెలుఁగు గుత్తికఁ దగులంగ నిట్టులనియె. ద్రోణ. 2-252

ఎలుఁగుపెంపు దే. వి.

పెద్ద కంఠధ్వని

తే. వెనుక నరుగుచునున్న యవ్వేదమూర్తితోడ సిద్ధ చారణులు
దత్సుతుఁడు శైలశృంగ విధ్వంసియైపోక సెప్ప నెలుఁగు, పెంపు
మిగుల శుకా యని పిలిచె నతఁడు. శాంతి. 6—388

ఎలుఁగురియాడు దే. అ. క్రి.

ఎలుఁగు చలించు, డగ్గుత్తిక పడు.

ఆ. అన్న రేంద్రు పాణి యల్లన తన కర్ణాబ్జమునఁ గీలుకొల్పి బహుళ
బాష్పకలిత వదనుఁడగుచు గళమున నెలుఁ గురియాడ వగచి
యమ్మురాంతకుండు. శల్య. 2—361

ఎలుఁగు (ఎలుంగు) నూలుకొనంజేయు

చలించు కంఠస్వరమును పదిలము చేయు.

వ. తత్ప్రదేశంబువనున్న కనక కలశ జలంబుల ముఖ ప్రక్షాళనంబు
నేసి యెలుంగు నూలుకొనం జేసి యిట్లనియె. శల్య. 2-362

ఎలుఁగులిచ్చు దే. స. క్రి.

పిలుచు.

ఆ. తెచ్చియచ్చు బలియుఁ దెచ్చియీఁగ, నొల్ల కెలుఁగు లిచ్చుచున్న
వాఁ డమ్మనుజాధముండు మెచ్చఁడయ్యె ననుచు.
ఆది. 6-290 (చూ. 289)

ఎలుఁగువదఁకు దే. అ. క్రి.

కంఠస్వరము చలించు, డగ్గుత్తికపడు.

ఆ. అనిన పలుకులకు బృహన్నలఁ గనుఁగొని, యెలుఁగు వదఁక
నాతఁ డిట్టులనియెఁ, బసుల దయ్యమెలుఁగుఁ బడతుల సంతోష,
మేల నాకు ననికిఁ జాల నేను. విరా. 4-59

ఎలుఁగుసూపు దే. అ. క్రి.

1. గట్టిగా ఒఱ్ఱు, పెద్దకేక వేయు.

జే. ఏచి దుర్యోధనుఁడు చేపీచి యెలుఁగు, సూపి పురికొల్ప నెంతయు
నేపు మిగిలి, మన బలంబులు పాండుకుమార సైన్య, సమితితోఁ
దాఁకె నత్యంత సంకులముగ. భీష్మ. 2-28

2. కంఠధ్వని వినిపించు.

ఆ. ఎచ్చట నున్నవాఁడవే మైత్రి ప్రాణానఁ, గలవె యేను నిన్నుఁ
గానకునికిఁ, దలఁకుచున్నవాఁడ ధైర్యధౌరేయ నీ, యెలుఁగు
సూపవే సురేంద్రతనయ. ద్రోణ. 1-262

3. పలుకు, మాటాడు.

ఆ. వచ్చి పర్ణశాల వాకిట నిల్చి య, త్తన్విఁ బిల్చె నతిథి దాని నల్లఁ
నూరకుంతు మనియె నువిదయు భూసుర, శాపభీతి నెలుఁగు సూప
కుండె. అను. 1-75

ఎలుఁగెత్తు దే. అ. క్రి.

చూ. ఎలుంగెత్తి, ఎలుఁగెత్తి చెప్పు, ఎలుఁగెత్తి పలుకు.

ఎలుక; ఎల్క దే. వి.

మూషికము.

సీ. అడవిలో నొకమఱ్ఱి యడుగున లాఁగలఁ బవితుండునా నొక్క
యెలుక యుండు. శాంతి. 3-203

క. నరనాయక శిశ్నోదర, పరాయణుండగుచు నొందు పరికింపని
దు,ర్నరుఁ డెలుకఁ బిల్లి వొదిలిన, పరుసున జరవొదువ ముక్తి బడ
యక పొలియున్. శాంతి 5-514

చ. అనుటయు నెల్క యిట్టులను. శాంతి. 3-218

ఎలువు దే. వి. ఎలుఁగు^{2}

ఎలుఁగుబంటు, భల్లూకము.

సీ. ...పిశాచముల్ పూనుతేరు, లెక్కి కప్పారెడు నెలువు చర్మపుఁ
గత్తళములతో ఖరనిస్వనములు నెలఁగ -తే- నసురవల్లభులగు
వలంబున ఘటోత్క,చులు సముద్ధతిఁ దొడరి. ద్రోణ 1-163

ఆ శతసహస్ర కోటి సంఖ్యల యెలుఁగులు, గొలువ నీలదనీల ఘోర
మూర్తి, జాంబవంతుఁ డతులసత్త్వుఁడై చనుదెంచె. అర. 7-39

ఎల్ల[1] దే. వి.

హద్దు, సీమ, పొలిమేర, అవధి.

క. విను విప్రులు పేదలగుట, మనుజేంద్రుని బుద్ధిలేమి మాతా పితృ
భావన నతఁడు వారిఁ బ్రోచిన,గను మేలున కెల్లగలదె కౌరవ
నాథా. శాంతి 3-438

ఎల్ల[2] అవ్య. ద్రు.

సర్వశబ్దార్థకము (వృత్తియందు ద్రుతము లోపించును. ఎల్లది, ఎల్లరు, ఎల్ల
యందు, ఎల్లవలన—అని విభక్తితోఁ గూడిన ప్రయోగములునుగలవు)

1. అంతయు, సమస్తము:

సీ. తెల్లంబుగాదె మీ కెల్లసుయోధను, చేసిన కుటిల విచేష్టితంబు.
విరా. 1-47

2. అన్ని.

వ. మన యగ్నిహోత్రంబులనెల్ల ధౌమ్యులు రక్షించువారు.
విరా. 1-115

క. నీ వడిగిన పని యేర్పడఁ,గా వినుమే నొక్కనెలఁ దెగంజేయుదు
నా,నావిధ దివ్యాస్త్రంబుల, లావున నప్పాండవుల బలంబుల
నెల్లన్. ఉద్యో. 4-411

మత్తకోకిల...ఈతని (వికర్ణుని) బుద్ధి మీ,రేవగింపక చేకొనుం డిది
యెల్లయందును ధర్మ సద్భావమొక్కని నేర్పరింపఁగ బ్రహ్మకైై
నను బోలునే సభా. 2-286

[అన్ని- అన్నితావుల—(స్థలవాచకము)]

3. అందఱు.

ఆ. అనఘ నీవు నాకు నాచార్యునట్టుల, నేడగడయుఁగాన హితము
సెప్పఁ, దగు బలాధినాథుఁడుగఁ జేయ నర్హుని, నెల్ల వినఁగ నిశ్చ
...పవలయు. శల్య. 1—77; అను 2—282; భీష్మ. 2-322

దడిల, కెల్ల మాఱట యగుచు వర్తిల్ల నేర్తు విరా. 1-86

(ఎల్లన్—అందఱకు)

4. ప్రతి, ఒకొక్కక్క.

చ. ఒకరుని చేతి ప్రోవును దదున్నతి ప్రాపును గాంచి యెల్లవెం,ట
కును గొఱంత లేక పొగడందగు సంపదవొంది. ఉద్యో. 2-77

ఎల్లది; ఎల్లయది సర్వ. (ఎల్లన్ + అది)

సమస్తము.

క. సతికిం బతిపనువు సేయఁ జను నెల్లదియు. అను. 1-68

తే ఎల్లయందును దావసియించు నెల్ల, యదియుఁ దనయందు పసి
యించుటం బ్రడు వాసు, దేవుఁడను పేరి కర్థంబు. ఉద్యో. 2-326

ఎల్లనాఁడు వి.

ప్రతిదినము.

తే. ...ఇట్టులు షోడశంబు నాఁక నెల్లవాఁడును ఋతుసక్తి యెడల
కుండ, నెట్టి కార్యము గల్గిన ఋతుమతీస, మాగమము దప్పనీ
కున్న వాయువెక్కు. అను. 4-26

ఎల్లప్పుడు వి. ఔ. (ఎల్లన్ + అప్పుడు)

సర్వకాలము.

క చుట్టము పగతును భేదం, బెట్టిబనులవలనఁ దగుల దెల్లప్పుడు
నె,ప్పట్టున సద్దానను మదిఁ, బుట్టదు సంతోషహాని బుద్ధాత్మున
కున్. శాంతి. 5-26; ఆశ్ర. 1-74

ఎల్లప్రొద్దు

ఎల్లప్పుడు

ఉత్సాహవృత్తము- ధరణినాథ వినుము మధువుధారలెల్ల ప్రొద్దునుం,
దొరఁగుచుండ నతఁడు దాని దోహాలమున నానుచున్.

స్త్రీ. 1-48

ఎల్లభంగులు

అన్నివిధములు. సర్వథా.

క. అనుడు బృహన్నల యిట్లను, జనపాలక నందనుండు జయలక్ష్మిం
జే,కొనుమనెడు చీరలు దెచ్చుట పనియే యటుసూడుఁ డెల్లభంగులఁ
దెత్తున్. విరా, 4-48

ఎల్లయందు క్రియా.

సమస్తమునందు, ప్రతి వస్తువునందు.

తే ఎల్లయందును దావసియించు నెల్ల, యదియుఁ దనయందు వసియిం
చుటం డ్రదు వాసుదేవుఁడను పేరి కర్థంబు. ఉద్యో. 2-326

ఎల్లయెడ క్రియా.

అన్ని తావుల, ప్రతిచోట.

క. ముఱిముఱి చీఁకటియప్పుడు, నఱిముఱి భటులుడుగ కదరి యని
సేయంగా, నెఱసి తమ మెల్లయెడఁ గ్రిక్కిఱిసిన మఱిపాసి నిలిచి
రింతను నంతన్. విరా. 8-195

ఎల్లవలన

క. నీ పనుపు ననే బ్రదికెద, నేపునహాం కృతియు విడిచి యెల్లవలన మే
లాపాదించుచు విపుల, శ్రీపాదము లాశ్రయించి చెందెద శాంతిన్.
అను. 5-354

ఎల్లవాఁడు సర్వ.

సీ వెరవిట్టి తెఱఁగిది వెంగలితనమని యెల్లవాఁడును దన యెఱిఁగి
నట్టి. తెఱఁగున నిజకార్యదృష్టియ కయికొను, నొరుల నేర్పులు
పట్ల నొల్లఁడు, సౌప్తి. 1-45

ఎల్లవారు; ఎల్లవారలు సర్వ. బహు.

అందఱు.

చ. వడిగొని గోగణంబుఁ బోదువం బరతెంచితి రెల్లవారు.
విరా. 4-200; కల్యా. 2-11

క. ఆలోనన భోజపతిన్, వాలమ్మునఁ బొదివి రెల్లవారలు దానం,
దూలి కతఁడు బలువిలుగొని, క్రాలుచు నాళీముఖ్యు రథికుల
నొంచెన్. ద్రోణ 4-29; కల్యా 2-141

ఎల్లవి వి. బహు.

సమస్తము.

తే. ...నే.దట్టఁడసైతి నెల్లవియుఁ దెల్లముగా వినవేర్తు సంజయా.
భీష్మ.1-45; అను. 4-241

ఎల్లి[1] దే. వి.

ఛత్రము, గొడుగు.

ఉ. అల్లదె కంటె పాండుతనయాగ్రణి తేరు సితాశ్వయుక్తమై, తెల్లనియెల్లి నొప్పినది. శల్య. 1-138

క. ...మణిమయంపు టెల్లులు మెఱయం, గా నీ వేతెంతువు. శాంతి 4-339

ఎల్లి[2] వి. ఏ. ఔ. అనౌ.

1. నేటికి మఱుసటి దినము, రేపు.

తే. ఎల్లియెల్లి విధంబుల నెందుఁ జొచ్చె, నేని నా ధర్మతనయుండు తాన వచ్చి, యడ్డపడెనేని నీవ పెంపారు కరుణఁ, గాచితేని నాచేఁ బడుఁ గీచకుండు. విరా. 2-282

వ. నీ నక్షత్రంబు రోహిణిగాఁ గా యెల్లి రేవతి నీకుఁ జంద్ర తారాబలంబులు గలవు. గమనంబునకు రేపకడయ మేలు. ఉద్యో. 3-130; అర. 2-168

2. సమీపములో జరుగనున్న దానిని సూచించుటకు ప్రయుక్తమగును.

క. మొనతలఁబడియెడు నీఁచెప్పిన యట్టుల తడవుతేదు విరుదులరై నీవును వీరు నిలువుఁడిదె భండన మెల్లియ వచ్చె నూఱటలు గనుఁడింకన్. ఉద్యో. 3-365

ఎల్లిదము దే. విణ. ఏలిదము

1. లఘువు. తేలికయైనది. చులకనయైనది. గౌరవములేనిది.

చ. ...అన్నదమ్ములును బొందిననేరి కసాధ్యులట్లుగా, కెరవయి నిల్చినం గెలని కెల్లిదమై పఱివోదు రెంతయున్. ఉద్యో. 2-88

ఉ. భూమిసురేంద్రులన్ దివిజపుంగవుఁ డాదిగ భక్తిఁ గొల్చుచో, నేమిట నొక్కొ వారు గడునెల్లిదమై రిటు నీకు నిచ్చటన్. అర. 5-16; ఆశ్వ. 1-81; ఆది. 6-292

2. అగౌరవ పఱుచునది. అవమానకరము.

తే. వేడఁ దొడివూసి కట్టి యవ్విరటుఁ దుత్తరుండు దోఁజనుదేరఁ గొల్వుండు బుద్ధి,నచటి కేతెంచి కని విస్మయంబు వొంది, యెల్లి

దంబుగఁ దలఁచుచు నిట్టులనియె. విరా. 5-317

వి.

8. పరిహాసము.

క. మృదుభాషణముల దుర్జన, హృదయము ప్రసన్నతా మహిమఁ బొందునె యెల్లిదముగఁ గాని యంతంతకు, మదమెక్కుం గాక దురభిమానము పేర్మిన్. ఉద్యో. 2-34

ఎల్లినేఁడు దే. వి. ఔ. అనౌ.

రేపు, ఈదినము.

ఆ. ఎల్లి నేఁటిలోన నెఱుఁగఁ బడరె. విరా. 3-98

తే. నరుఁడువచ్చు, నిందు మీ పంపుసేఁతకై యెల్లినేఁడు. మౌస. 69

ఎల్లుండి దే. వి. ఔ. అనౌ.

రేపటి కావలి దినము.

వ. ...దమయంతీ స్వయంవరం బెల్లియో యెల్లుండియో యయ్యెడు. అర. 2-168

ఎల్లెడ; ఎల్లెడలు దే. వి. (ఎల్ల + ఎడ)

అంతట, అన్ని తావులు.

సీ. దమమును సత్యంబు క్షమయును నెల్లెడ వినుతింపబడు. శాంతి. 5-540

చ. ...అంతనం,త నడరి చింతు మెల్లెడలు దారుణ విక్రమణ క్రమం బునన్. ద్రోణ. 2-8

తే. ...గురుని, ప్రతిన యెల్లెడఁ జాటించె రాజరాజు. ద్రోణ 1-114

క. అనుమానము లేక తిరిగె నతఁ డెల్లెడలన్. ఉద్యో. 1-180

ఎవఁడు దే. సర్వ.

కిమర్థకము (ప్రశ్నమును దెల్పును)

సీ. ఆరాము, డెవనితోఁ బోరాడి యిరువది, మూఁడు దినములకు వాఁడి దఱిఁగె. శాంతి 2-12

(ఆశ్వా. ప. ప్ర.కో—ఆనందహారి పాఠాంతరము సం.ములో ఈ పాఠాంతరము లేదు)

ఎవరు దే. సర్వ. బహు. (√ఎవఁడు)

కిమర్థకము. (ప్రశ్నమును దెలుపును.)

క. ఆ యిరువుర నోర్వ నెవరికైనను వశమే కర్ణ. 1-41

వ. ఇది యెవరి ఘోషంబని గోపాలకుల నడిగిన వార లిట్లనిరి. అర. 3-118

ఎవ్వఁడు దే. సర్వ. (ఏ+వాఁడు) ఎవ్వాఁడు. (బహు) ఎవ్వరు (మహతీ వాచకముఁగూడ నగును)

1. యచ్ఛబ్దార్థకము.

క. మనలోన నెవ్వఁడెమ్మెఁయి, పనివెంటను విరటు మనము వడయుద మది యెల్లను నేర్పరించి యందఱుఁ, దనతన మది నున్న తెఱఁగు తథ్యమ చెప్పుఁడా. విరా. 1-65

వ. ఎవ్వనియేని వీర్యంబున నిక్కన్య యుద్భవిల్లె నట్టి యుపరిచరుం డను రాజర్షి. ఆది. 4-188

2 తచ్ఛబ్దార్థము నపేక్షించును. సంబంధ సర్వనామము.

క నాయనుచరులం దెవ్వఁడు, మీ యెడ భయభక్తిలేక మిగిలి మెలఁగె నే, నా యధముని దండితుఁగాఁ, జేయుదు నతఁడెంతయుం బ్రసిద్ధు డయినన్. విరా. 1-102

ఆ. ఏనుగట్టువాలు దాన నాకెవ్వరు, గడుపు కూడు వెట్టి కట్టఁ జీర, యిచ్చి సాకతమున నేలుదు రట్టివా,రలకఁ బనులు నేసి మెలఁగు బుద్ధి. విరా. 1-298

3. కిమర్థకముః (ప్రశ్నమును దెలుపును)

వ. మఱియు దుశ్శాసనుండు వీరులందఱును గొడ్డువోయిన వారలు పౌరుషంబుగల మానిసి యిం దెవ్వం డనియె. ఉద్యో. 1-352

క. ...కురుపాండవులం, దెవ్వరు మును గడఁగిరి. భీష్మ 1-282

వ. అనుచు మందమంద సంభాషణంబుల సంబోధించు పాంచాలి పాణి స్పర్శనంబున మేలుకని యిది యెవ్వరనవుడు.

విరా. 2-167; శాంతి. 5-7

(ఎవ్వరు-ఎవ్వత-అని మహిళీవాచకైక వచనమునఁ బ్రయోగము)

క. ఇదియొక చాపము విస్మయ, మొదవించుచుఁ గొండ చిలువ యొకో వాఁ దగియున్నది ఖచిత కనకకమలం స,ముదయద్యుతి సముపగూఢ నోజ్జ్వల మగుచున్

వ. దీనిం బాండవులయం దెవ్వరు ధరియింతురని. విరా. 4-118,119

(ఎవరు = ఎవ్వఁడు-గౌరవార్థక బహువచనము)

వ. వా రెవ్వరంటేని. ద్రోణ. 3-217

4. ఎంతటివాఁడు, ఏ పాటివాఁడు-ఎట్టివాఁడు

క. మమ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు, నెమ్మి యెఱుఁగు దర్థసిద్ధి నెఱి యెఱుగుదు వా,క్యమ్ముల పద్ధతి నెఱుఁగుదు, పొమ్మెవ్వఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్. ఉద్యో. 3—34

క. క్షమియింప నెవ్వరము ధూఁరసుతుని కార్యమున కెవ్వరము ద్రోణుల చి,త్తము శాంతి బొందఁజేయుట, మముఁ దెలుచుట యిట్టులేల మాకొలఁదులకున్. విరా. 4-227

ఉ. ...ఎవ్వరున్. ధర్మజు పాటిగారు. విరా. 1-61

(ఎవ్వరు = ఎంతటి గొప్పవారైనను)

5. ఎల్లవాఁడు (ఈయర్థమున బహువచనముననే ప్రయుక్తము)

వ. తపోమహిమ నెవ్వరికంటెఁ బెద్దయైనవాని నుపయాజు నుపాసించి ఆది. 7-8

వ. సురపతి గురుడైన బృహస్పతి చేసిన నీతిశాస్త్ర రహస్యంబులం దెవ్వరికంటె విదురుం డెంతయు విశారదుండు. సభా. 2-125

వ. ఆయుధీయ సురక్షితంబయిన రాజగృహం బెట్టు సొరనగునని శంకింపవలవదు దమయంతీ నివేశంబు ప్రవేశించు నపుడు నిన్నెవ్వరు వారింప నోడుదురు ఆర. 2-88 (ఎవ్వరు = అందఱు)

ఎవ్వత - ఎవతె, ఎవ్వతె

(శిఖండి భీష్మునితో)

క. ఏయొ మొకనేరుమై ని,ల్లేయక క్రేడించి యరుగు మెట్లయినను

మ,త్సాయకముల నినుఁ గూల్చెదఁ, జూ యెవ్వతనై తినెమి సూచెదు నన్నున్. భీష్మ. 3-324

వ. ఇవ్వనిత యెవ్వత. శాంతి. 4-400; స్త్రీ. 2-81; అర. 7-348

ఎవ్వరివాఁడు

ఎవ్వరికి సంబంధించిన వాఁడు, ఎక్కడనుండువాఁడు.

వ. అమ్మహీపతి నీ వెవ్వరివాఁడవని యడిగెనేని పాండవాగ్రజునకు శాసనంబు సేయుదు ననంగలవాఁడ. విరా. 1-84

ఎవ్వాఁడు సర్వ. (ఏ+వాఁడు) (బహు) ఎవ్వారు, ఎవ్వారలు ఎవ్వఁడు.

1. యచ్ఛబ్దార్థకము.

తే. అనుడు నతఁడిట్టు లనియె నాయతుల బాహు, బలముఁ జెనయంగ భవదీయ పతులుకారు, మూఁడు లోకంబులందు నెవ్వాఁడు లేఁడు. విరా. 2-56

తే. వైష్ణవియుఁ గల్మష ప్రజ ధ్వంసినియును,నైన యీయను స్మృతి ప్రాజ్ఞుఁడైన నెవ్వాఁడు పరియించు యజ్ఞదాన, సమయ ముల వాఁడు తత్ఫలశతము పడయు. శాంతి. 4-250

ఉ. సారవు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ, బారముఁ బొంగలేక చెడఁబాటినదైన యవస్థ దఘులె,వ్వార లుపేక్షసేసి రది వారల చేటగుఁ గాని ధర్మని,స్తారకమయ్యె సత్యశుభ దాయక మయ్యెను దైవముండినన్. ఉద్యో. 3-278

2. కిమర్థకము.

తే. కౌరవులలోన నిప్పుడెవ్వారితోడ, ననికిఁ గడఁగుదునో చూచి కొనఁగ వలయు. భీష్మ. 1-179

ఎవ్వి[1] ఏది బహువచన రూపము.

చూ. ఏది.

ఎనఁగు దే. అ. క్రి.

1. అతిశయించు, ఒప్పు.

సీ. తన్వంగి మవ్వాపుఁ దనులత నెసఁగెడు, నునుఁగాంతి వెల్లువ మునుఁగఁ జాలఁ. విరా. 2-37

క. భూతాత్మకమైన యఖిల. ధాతు చయము వెలిగలేదు తను వా మొత్తం,బాతత జీవవ్యాప్తి స,మేతముగాకున్నఁ జేష్ట నెసఁగదు వత్సా. శాంతి 6-388

క. వసునిభుండు పైతృకంబగు, వసుధా రాజ్యంబు భీష్మవచనమున గత, వ్యసనుఁడయి తాల్చెఁ దేజం, బెసగంగ విచిత్రవీర్యుఁ డిద్ధయశుండై. ఆది. 4-196

2. కలుగు.

క. ఊరకయుండక పలువుర,తో రవమెసఁగంగఁ బలుకఁ దొడరుపక మదిం, జేరువగల నాగరికులుఁ, దారు గలసి పలికవలయు ధరణీశు కడన్. విరా. 1-127

సీ. ధర్మాభిసంరక్షితంబైన భూప్రజ కెంతయు నభివృద్ధి యెసఁగు చుండె. ఆది. 5-8

3, జనించు, పుట్టు,

సీ. ప్రళయ కాలంబున జలముల విష్ణుండు యోగనిద్రారతి నొంది మేలు,కాంచి లోకంబులు గావింపఁదలఁప నహంకార మెసఁగెఁ బ్రహ్మాభిధాన, కలితమైత న్నాభికమలంబునం దిట్లు జనియించి యా బ్రహ్మ. శాంతి. 6-479

తే. ఒదవు వృత్రు రక్తమున బుద్బుదము లెసఁగి, పుట్ట కొక్కులై యవి జనభోజ్యభావ, మొంది విప్రాదిక ద్విజయోగ్యతాభి, పన్నములుగావు ధర్మ సంపన్న చరిత. శాంతి. 5-488; ఆది. 3-51

4 క్రమ్ముకొను, వ్యాపించు.

క. దగ్ధములైనట్టులు స,మ్యగ్దైర్యము లెడలె మండె నాయుధ చయముల్, దిగ్ధూమం బెసఁగె నసం,దిగ్ధము మనకాజియగుట దీనికిఁ దగఁగన్. విరా. 4-88

6. సంతోషించు, ప్రీతిచెందు.

క ఇమ్మగ సరస్వతీ తీ,రమ్మునఁ బంన్డ్రెండు వత్సరమ్ములు విధి

మా.ర్గమ్మున సద్గుణ సముదా,య మ్మెసఁగఁగఁ జేసె సత్త్రి
యాగము నిష్ఠన్. ఆది. 4-8

(ఎసఁగఁగ-అని న. ప. ప్ర-కోశము-ఇది పాఠాంతరముగ సం. ము మొ-
వానిలోఁ గానరాదు.

ఎసకము దే. వి.

1. విజృంభణము.

క. ఆ పన్నిద్దఱు సైన్యా, టోపసమేతముగఁ గవియుడును బాంచాల, క్ష్మాపాల సుతుఁడు భీముఁడు, నేపారిరి నీదుసేవ యెసకం బడఁగన్. భీష్మ. 2-378

2. అతిశయము, పెంపు.

తే. ...ఎంతయు వంతఁబొందుఁ, జింత యెసకంబు వడిగొని చిక్కువఱుప. విరా. 2-292; శాంతి. 1-56

3. అవలీల, అనాయాసము.

ఉ. కావలి వారిఁ దోలి యెసకంబున గోవులఁ బట్టికొంటినం,...వెడ మాటలేల ధరణీశ్వర. విరా. 4-192

4. విధము.

అ. అంతఁ దెలిసి రాముఁ డతికుపితాత్ముడై యేఱు వాఱతెంచు నెసక మెసఁగ, నప్రమేయ శరము లడరించె నవి సత్వరముగ నేను ప్రతిహతములు చేసి ఉద్యో. 4-324

5. ఒప్పు.

క. ఈదేశము ప్రజ ధర్మజ్ఞు, నాదరసంభావనముల నాజ్ఞానిరతిన్, యాదవ వీరుల కలనాఁ, దేది తెఱంగట్టి మనికి యెసకం బారున్ మౌస. 184

విశే.

1. అధికము, హెచ్చైనది.

క. స్వాతిగతుండగు శుక్రుం, డే తెఱఁగునఁ బరఁగఁజేయు నెసకపు వర్షం, బా తెఱఁగున సాయక వర్షాతిశయం బావహించె నతఁడు

నరేంద్రా. కర్ణ. 8-42

2. ప్రియము.

ఉ. అంధక వృష్ణి భోజ కుకురాన్వయ భూపరులెల్ల నీదెసన్, బాంధవ సౌహృద ప్రణయభక్తి విశేషము లొప్ప నీ మనో, గ్రంథియడంగఁ జేయ నెసకంబునఁ బూనినవారు. అర. 4-160

ఎసకమెసఁగు దే. అ. క్రి. ఎసఁగు (ఎసకము + ఎసఁగు)

1. అతిశయించు.

తే. ఇతఁడు పుట్టిన కోలెను నెసక మెసఁగు, దర్పమునను వర్తిల్లు. విరా. 1-74

తే. తాను జొచ్చిన కతన మత్స్యక్షితీశు, నింట నిమ్మెయిఁ గ్రొత్త యొప్పెసక మెసఁగ, నమ్మహాదేవి యున్నెడ కల్లనల్ల, పాండురాజ తనూభవ పత్నియరిగె. విరా. 1-308

2. అభివృద్ధినొందు, వర్ధిల్లు.

క. పలువురు క్రీడింతురు భూ,వలయాధిప యరయ మంచివారును గలరఁ,కుక్షల ధర్మవతుల కతమున, నిల నిరపాయత్వ మొంది యొసకం బెసఁగున్. అను. 2-218

3. కలుగు.

తే. తాను జొచ్చిన కతన మత్స్యక్షితీశు, నింట నిమ్మెయిఁ గ్రొత్త యొప్పెసక మెసఁగ, నమ్మహాదేవి యున్నెడ కల్లనల్లఁ, పాండు రాజ తనూభవ పత్నియరిగె. విరా. 1-308

తే. విప్రుఁడేమిట దేవత్వవిభవ మొందు, నేమి కతమున సాధుత్వ మెసఁక మెసఁగు, నతఁడికెద్ది యసాధుత్వ మావహించు, మానుషుం డగు నెద్దాన మహితమూర్తి. శాంతి. 5-566

4. పారమెయ్యు, అత్యుచ్చదశ పొందు.

క. ఒదవెడు తృపవెల్లిదమున, వదనము వడువట్లు వట్టె వాసితరాజ న్మదిరారసమానఁగ వా,హృదయంబున వేడ్క యెసక మెసఁగెడుఁ దరుణి. విరా. 2-88

తే. సహజమైన యలంకారమహిమ నతిశ,యిల్లి మహనీయ వైభవ
మెసక మెసఁగ, వఱలు నరపతి మందిర ద్వారభూమి, నేర నరిగి
యా వేగులవారు ప్రీతి. విరా. 8-74

5. ముఖ్యమగు, ప్రధానమగు.

తే. సారమతిఁ బరికింపఁగఁ బౌరుషంబు, కంటె దైవంబు ముఖ్యంబు
గార్యసిద్ధి, కెచట నేనియుఁ బౌరుష మెసక మెసఁగె, నేని యది
దైవ దత్తంబ యంత నిజము. శాంతి 4-41

6. పొందు పడయు.

క. పరమజ్ఞానుల యొద్దను, బరఁగిన నజ్ఞుఁడును బోధ భరితుఁడగు నిరం,
తర మేరుసమీపస్థితి, హిరణ్యరుచిఁ గాక మెసక మెసఁగిన పగిదిన్
అను. 8-325

శ్లో. సత్సంనికర్షే పరివర్తితవ్యం విద్యాధికాశ్చాపి నిషేవితవ్యాః,
సువర్ణతాంగచ్ఛతి సన్నికర్షాన్నిలఃఖగో మేరు మివాశ్రయన్వై
సం భా. అను. 152-30 (నిర్ణయ)

ఎసకొల్పు దే. స. క్రి.

పురికొల్పు, ప్రేరేపించు, ప్రోత్సహించు.

చ. కుల విశిష్టుని సువ్రతు వృద్ధు నార్యు భీష్ముని నెసకొల్పి సేనలకు
ముఖ్యుఁడ వీవని యుబ్బఁజేసి యీ,సునఁ దలపెట్టి చంపికొనఁ
జూచె సుయోధనుఁ డింతయే మగున్. ఉద్యో. 4-207

సీ. నీకుఁ బ్రెగ్గడయునై వెయ్యంపుఁ జెలియునై, కయ్యంబునకు
నెప్పుఁగాలు ద్రవ్వఁ, బాండు పుత్రులతోడి పగకు నిన్నెసకొల్పుఁ,
గొలువున రజ్జులు పలుకునట్టి, రాధాసుతుం డర్ధరథుఁడు.
ఉద్యో. 4-234

శ్లో. ఉత్సాహయతి రాజం స్త్వాం విగ్రహే పాండవైస్సహ.
సం. భా. ఉద్యో. 167-3

ఎసరు దే. వి. బొ.

వంటకై కాఁగఁ బెట్టిననీరు, పచనయోగ్య జలము.

సీ. కాఁగిన యెసరుల కరణిఁ బొరిపొరి శరనిధు లుప్పొంగి పొరలఁ

బడియె. ఉద్యో. 4-116

ఎసలారు దే. అ. క్రి. (ఎసలు + ఆరు)

ఒప్పు, అతిశయించు.

ఉ. ...నా పయిం, గ్రొవ్వెసలార నీవు శరకోటి వెసం బరఁగించితేని నే
సవ్వదుఁ గాని కోపము మనంబునఁ బుట్టదు సూ శిఖండినీ.
భీష్మ. 3-321

ఉ. ...ఆ భుజగేశ్వరు పత్నియాతనిం, జెచ్చెరఁ దానెదుర్కొని విశిష్ట
సమాదరయై యుపాయనం, బిచ్చి తదీయ చిత్తమున కింపెసలా
రఁగఁ బాద్య మిచ్చినన్. శాంతి. 6-574

క. అయ్యై కర్మంబుల దెస, నెయ్యం బెసలారఁ గలిగి నియమ
నిరూఢుం, డియ్యన యన సుకృతంబుల, నయ్యెడు సౌఖ్యంబు
నిహమునందుఁ బరమునన్.
ఆను. 3-806; విరా. 2-85; స్వర్గ. 51

ఏ

ఏ[1] అవ్య.

1. అవధారణార్థకము.

క. నా వలని రాగముననే నీ విట్లైతి. శాంతి 6-184

మ. ...వి, తెరువై నం దన యిచ్చతోఁ బడియె నింతేగాక యేఁ
బాటయే. ఉద్యో. 3-358

చ. పనిచెద వజ్రమున్ జముని పాలికి నన్నరనాథు వేగమే, యనుచు
ట కింత యెల్లిదమె యాతనికిన్ మన యాజ్ఞ యారయన్.
అశ్వ. 1-81

2. నిర్దేశము (చూపుటను) బలపఱచును.

క. నాచేతి బలువుగని సీ,యాచార్యుం డోడి తొలఁగి యరిగెను నీవే, త్రోచి యెట వోవువాఁడవు. ద్రోణ 4-9

ఏ[2] అవ్య.

1. ప్రశ్నార్థకము (ఇది సందర్భానుసారముగా ఆశ్చర్య ప్రశంసాదులను గూడఁ దెల్పును)

శా. ఈ దుర్యోధనుఁ డింత గర్వియగునే యీ యున్నవారెల్ల నా,చే దైన్యంబునఁ బొందు టొప్పదని చర్చింపండ, ఉద్యో. 3-378

(ఇట ఆశ్చర్యమును దెలుపును)

వ. నాయాడిన మాటలకు నయ్యుధిష్ఠిరుండు వలికిన వచనంబు లంత యొప్పు నేయని యగ్గించిన. ఉద్యో. 2-117; సభా. 1-7

(ఇట ప్రశంసను దెలుపును)

తే వారు కందమూలంబు లాహారంబులుగఁ, బొదలఁ బుట్టలఁ బడి యుండి పులుఁగు మెకము,లఅప మేల్కానుచుండిరే యక్కటకట. (ఇట దుఃఖమును దెలుపును) ఉద్యో. 3-188

ఏ[3] సర్వ.

1. యచ్ఛబ్దార్థకము (ఇది తచ్ఛబ్దార్థము నపేక్షించును)

క. ...అచ్యుతుఁడే దిక్కునకుండు నెమ్మినా దిక్కునకు జయము గల్గునని యకుంఠిత కరుణన్. శల్య. 2-341

క ఏ నరుఁడు మానసము ధృతినూన నుచిత వృత్తినుండు నుదిలగొనక యెం,తైనను నెయ్యది యేనియు, వానికి దుర్లభములేదు వసుధాధీశా. శాంతి. 3-161; ద్రోణ. 2-161

2. కిమర్థకము (ప్రశ్నార్థకము)

మ. ఏ జనులు నిత్యాయుష్యులే చెప్పుమా. శాంతి. 1-225

వ. ఈ ప్రబంధమండలి కథినాథునిగా నే పురుషునిఁ జేర్కొను వాఁడనో. విరా. 1-8

ఏ⁴ సర్వ. అవ్య.

ఏమియొక్క లుప్తశేషము.

సీ. ఏ కారణమున నేనుయ్యెనో. శాంతి 3-310

(ఏ కారణము = ఏమికారణము)

క. ఏ పాపమేని లేనిది, కాపురుషత నొకనిమీద గలిగించిన

(ఏపాపము = ఏమి పాపము) శాంతి. 3-489.

క. విను పాణిగ్రహణము సేయని వనితకుఁ బుణ్యలోక మప్రాప్య

ము గావున నేయుపాయమున నైన నను దగియెడు వరు వరింపు

నలినదళాక్షీ. శల్య. 2-210; విరా. 3-51

ఏ. అన్ని అను నర్థమునిచ్చును.

చ. ...ఏ పనులు నుదాత్త నాగరికభంగుల నీమది కెక్కునట్లు

నేర్పును భయభక్తులున్ మెఱయ రూపుగఁ జేసెద

(ఏ పనియైనను సరియే) విరా. 1-328

వ. (భీష్ముఁడు) ఏదిక్కు సూచినం దానయై రథికులను హాస్తికులను

నాశ్వికులను దునిమిన. భీష్మ. 3-248

2. ప్రార్థనార్థకములగు మధ్యమ 'ము', 'డు'లకు అనుప్రయుక్తమగును.

వ. అమ్మహాత్ము మొగంబు సూచి నాకు ధర్మంబు లుపదేశింపవే యని

యడుగ నేర్తునే. శాంతి. 1-341

(ఉపదేశింపవే-ఉపదేశింపుము అని ప్రార్థనము)

3 క్రియలపైఁజేరి 'అవును', 'కాదు' అనునర్థముల నిచ్చును.

వ. అడుగ నేర్తునే (అడుగనేరను-అని యర్థము) శాంతి. 1-341

చ. అనఘ యతఁడు దాఁ బిదప నవ్యయ సౌఖ్యవిభూతి నొందఁడే.

శాంతి. 2-408

ఏఁకటి దే. వి.

అపేక్ష

సీ. నెలఁత చీటిన యెఱకల నెఱిఁదీర్చు జక్కవలు చెందొవల కేఁకట

యొసర్చ. ఉద్యో 2-112

ఏఁగించు దే. స. క్రి. (√ఏగు)

ఏఁగఁజేయు, వెళ్లఁజేయు, పంపు

ఉ. ...ఇప్పుడ కాలుఁ బ్రోలి కేఁగించెదఁ జక్కనై నిలుము గిట్టి రణం
  బున రాక్షసాధమా. ఆది 6-294

క. ...అంతకుపురి కేఁగించితిఁ బౌలోమ కాలకేయాసురులన్.
ఆర. 4-86

(ఎక్కడ కోపఁగించుకొనిపోయినాఁడు - అని వ్యవహారము)

ఏఁగు దే. అ. క్రి.

1. పోవు, వెళ్లు.

క. కొలువుగొన నొల్లకుండుట, గలిగినఁ బొమ్మనుట యంతకంటెను
  మేలే, వలసినకడ కేగెద నీ, తలఁపెయ్యది యానతిమ్ము ధరణీ
  నాథా. విరా. 2-224

క. ...ఇంకఁ దడయం, జనదని ద్రౌపదికిఁ జెప్పి చయ్యన నేఁగెన్.
విరా. 2-361

తే. ఊర్ధ్వగతి కేఁగు మానవు లుండునట్టి నెలవులు. అశ్వ. 1-182

2. నడచు.

ఉ. ఇప్పటి భంగి నొక్కఁడుగు నేఁగెడు దానికి నోర్వ నెమ్మెయిన్,
విరా. 1-148

3. ప్రవేశించు. చొరఁబడు.

ఆ. ...పెట్టు నతనిఁ జేయొడ్డెడు, వానిఁ దలఁప నందు వరుఁడు పెట్టు
  వాఁడ యగుట నిక్కువం బింతనూడక, యిట్లు దీనవృత్తి కేఁగ
  దలఁతె. శాంతి. 1-138

ఏఁగుదెంచు దే. అ. క్రి. (√ఏఁగు)

1. వచ్చు, ఏతెంచు.

(ఇట 'తెంచు' ధాతువు వ్యతిరేకార్థకమును దెలుపును)

క. ...వేగంబున న, య్యెడ కేఁగుదెంచి నారదుఁ, డెడపడు టించు
  కయు లేక యిట్లను నాతోన్. ఉద్యో. 4-349

చ. కురుబలు మేఁగుదెంచెనట గోవుల బిట్టఁబట్ట. విరా. 4-20

ఏఁచు దే. స. క్రి.

(సూ. ఆ ని. లో ఈ క్రింది విధమునఁ గలదు -త- ఏఙ్గు = బాధి పడు, కష్టపడు, ఈ ద్రావిడ పదమును బట్టియు శ. ర. ను బట్టియు, సబిందుకముగా గ్రహింపఁబడినది. నిర్ధారక ప్రయోగములు కనఁబడ లేదు. అని) బాధించు.

చ. ...అంగనా, ఆనములు నన్నుఁజూచి మరుసాయకముల్ దమచిత్త వృత్తు లేఁచినఁ గొనివచ్చి యిత్తురు విశిష్ట ధనంబులు నాకు లంచ మున్. విరా. 2—334

కాని ఈ సంఖ్యయందలి 'ఏఁచిన' అని చూపఁబడిన సబిందుక ప్రయోగము ఆనంద వారి ప్రతిలోను, సంశోధిత ముద్రణములోను నిర్బిందుక ముగనే కాన్పించుచున్నది. సబిందుకముగా పాఠాంతరముగాఁ గూడ లేదు. తి. వ. ప్ర. కోశము గూడ నిర్బిందుకముగనే తెల్పినది. ఈ యర్థ మునఁ గాక 'విజృంభించు' అను నర్థములో ఆనంద వారి ప్రతియందును సంశోధిత ముద్రణమునందును అకాడమి ప్రతియందును తిక్కన పద ప్రయోగ కోశమునందును ఈ క్రింది తావుల ఈ పదము గానవచ్చు చున్నది.

విజృంభించు, చెలరేఁగు.

క. నకులాదులు నా దైత్య, ప్రకరంబుఁ దెరల్చి రేఁచి రాధేయుఁడు నేఁకుఁ గోలకుఁ దెచ్చెను సోమకుల శిఖండ్యాది రథిక మర్దనుఁ డగుచున్ ద్రోణ. 5—216

సీ. సమధిక బలుఁడు గీచకుని యేఁచినయెడఁ, బూనిన విక్రమ స్ఫూర్తి తోడ. సౌప్తి. 2—89

ఏఁడీ దే. స.

ఎక్కడనున్నాఁడు.

క. ఓడితిమె మేము రణమునఁ, గ్రీడికిఁ గ్రేడించిరాక గెలువే యతఁ డేఁడీ డాఁగిపోయె నొకో. ద్రోణ. 1—874

ఏఁడు దే. వి. ఔ. (బహు. ఏఁడులు, ఏండ్లు, ఏండ్లులు)

సంవత్సరము.

చ. అహితుల కృపభేద్యమగు నాపదమూఁడగు నేఁడు మత్పితా,
మహులు చరించి రంతయుఁ గ్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా.
విరా. 1-44

వ. ...ఏఁ టేట నింద్రోత్సవంబు సేయుచు. ఆది. 8-24

మ. తుది రాజ్యమ్ము సగమ్ము గొమ్మడవియందుం బేరువంచించియుం,
బదుమూఁడేఁడులు నీవునుం దిరిగి రా పాలీకపోవచ్చునే.
ఉద్యో. 3-97

వ. వాసదప్పక తారును పాంచాలియు నొక్కటఁ బండ్రెండేండ్లు వనంబున వసియించి. విరా. 4-138

తే. ఎన్ని కొనుచుండఁ జనుచుండ నేండ్లు వివ్విధమున నాయువు
దోడ్తోడఁ దఱిఁగి జీవహాని వాటిల్లఁగా ఖుత్రయనవధాన, నిద్రమో
హితుఁడైయున్కి నీకుఁ దగునె. శాంతి, 6-224

ఏఁడుకాలము; ఏఁడుగాలము దే. వి.

సంవత్సరము.

వ. ఇట్లు పాండవులు పాంచాలీ సహితంబుగా విరాటు నగరంబున వర్తించుచుఁ గతిపయదినంబులు గొఱంతగా నేఁడు కాలంబు గడపిన సమయంబున. విరా. 2-22

సీ. ఏడుకాల మయ్యతుల వ్రతము సల్పి,యఖల భూలోక సౌఖ్యములుఁ ద్రిదివ-తే-మోదమును గంద్రు. అను. 4-148

తే. కుడుపునకు ముందరొద్దుల గోవునకు స,మంచిత గ్రాసముష్టి
నిత్యంబు నేఁడు,గాల మిచ్చిన నతఁడెల్ల కామ్యములును, బ్రాహ్మ
ణుల కర్థి నొసఁగిన ఫలమువడయు.

అను. 2-416; ఉద్యో. 1-119

ఏఁపు స. క్రి.

(సూ.ఆ.ని-లో ఈ క్రింది విధమునఁ గలదు-'ఏఁచు'నుబట్టి సబిందుకముగా గ్రహింపఁబడినది. కాని నవనాథ, వి.పు. ప్రయోగములు నిర్బిందుకములనుటకు సాధకములుగా నున్నవి. ఇంకను విచార్యము—నవనాథ విష్ణుపురాణాది భారతేతర గ్రంథముల యందలి ప్రయోగములు చూపి

నారు. భారతమున ఈ క్రిందిప్రయోగము ఆనందప్రతి, సంశో. ప్రతి, అకా. ప్రతి.తి ప.ప్ర.శో-లలో సబిందుకముగాఁ గన్పించుచున్నవి. నిర్బిందుకమైన ఏపుశబ్దము భారతమున విశేష్యముగనే వాడఁబడినది)

పీడించి, బాధించు.

తే. అలుక యెత్తినవానికి నర్థచింత,కునకు నాతురునకుఁ గామ గోచ
రాత్మునకిని వచ్చునే విను నిద్ర నీవు నెఱుఁగు, దెవిఁగియుండి
యిట్లేటికి నేఁప నన్ను. సౌప్తి. 1-66

ఉ. ...అటవీస్థలికేఁగుదెంచి యే,కాంతమ యున్నవాఁడ నియమాభి
రతున్ నను నేఁపనేటికిన్ శాంతి. 6-569

చ. అనవుడుఁ గీచకుండు హృదయంబునఁ బొంగి లతాంగితోడ ని,ట్లను
ధృతిఁ గోలుపుచ్చెఁ గుసుమాయుధుఁ డేటి విచార మిట్టులేఁ,వ
నగునె. విరా. 2-268; ద్రోణ. 2-241; శాంతి. 4-104

ఏఁబం[డు దే. సర్వ. బహు. (ఏను + పది - ఏఁబది - దీనికి మహన్మ
హత్వార్థక రూపము)

ఏఁబదిమంది.

వ. పదంపడి యేఁబండ్రు గూతులుం బుట్టినఁ అది. 3-61

వ. అతండుఁ దదనుచరుల నేనూట యేఁబం[డు వీరరథికులం బిలుకు
మార్చి. కర్ణ. 2-218

ఏఁబది దే. సర్వ. ఔ. అనౌ. (ఏను + పది)

అయిదు పదులు.

ఉ, వేయును నేల పార్థులును విప్రులు నేఁబదివేలు వచ్చినం, జేయుదు
మేము గయ్యమొక చీరియు సంపదఁ బంచియిత్తుమే.
ఉద్యో. 4-201

తే. ...నప్పుచు నేఁబది దూపుఁలురము,నందు నాటినం. ద్రోణ. 2-36

ఏకకుండలుఁడు సం. వి. అ. పుం.

బలరాముఁడు

వ. ...అచ్చోటు గదలి హలాయుధుండు రామతీర్థంబునకుం బోయె

అందుండి యయ్యేకకుండయందు యామునంబునకుం జనియె.

కల్య. 2-199

ఏకచక్రపురము; ఏకచక్రాపురము సం. వి. అ. పుం. ఆ. స్త్రీ.

ఏక చక్రము అను పేరుగల ఒక పట్టణము పాండవులు లాక్షా గృహము నుండి తప్పించుకొని వచ్చిన పిమ్మట బ్రాహ్మణవేషధారులై యిక్కడ భిక్షుక వృత్తిఁ గడపిరి-ఇక్కడనే భీముఁడు బకాసురుని జంపెను.

సీ. ఏకదైత్యుఁ దొడరి యాభంగి రూపఱఁజేసి, రక్షించె నేకచక్రా పురంబు. విరా. 1-74

వ. భీమసేనుండు హిడింబాసురుంజంపి వాని చెలియలి హిడింబను వివాహంబై యేకచక్రపురంబున కేగి యందు బకాసురుంజంపి విప్రులం గాచె. ఆది. 8-15

సీ. కడుఁ గ్రొవ్వి యేకచక్రంబున వారల, కేనింత యెల్లిదమేల నైతి. ఆది. 6-292

ఏకచక్రము సం. వి. అ. పుం.

ఏక చక్రపురము (లేక) ఏకచక్రాపురము.

సీ. కడుఁగ్రొవ్వి యేక చక్రంబున వారల, కేనింత యెల్లిదమేల నైతి. అది. 6-292

ఏకచరుఁడు సం. విణ. (అ. ఈ. అ.)

ఒంటరిగా సంచరించువాఁడు.

వ. సర్వసంగ వర్జితులయి యేకచరులయి యనేకనికేతనులైన యతులును. అవి. 3-222

ఏకచారి సం. విణ. (న్. ఈ. న్.)

ఏకచరుఁడు, ఒంటరిగా సంచరించువాఁడు.

వ. మాండవ్యుండను బ్రహ్మర్షి దొల్లి మహీవలయంబునం గల తీర్థంబులెల్ల నేకచారియయి సేవించి. ఆది. 4-261

ఏకడ దే. వి. ఏ.

ఎక్కడ.

ఉ. ...నీ, కెక్కడ డాఁగవచ్చు గద నే నని సేయుటకుం గడంగినన్. కల్కి. 2-249

ఏకత సం. వి. అ. స్త్రీ.

1. ఏకత్వము, ముఖ్యము.

ఉ. ...మహానందరసైకతాత్ములు యవక్రమనిష్కల బోధపుష్కలా. ద్రోణ. 4-335

2. ఏకాగ్రత్వము.

అ. ...అవ్వసుదేవనందనుభజియింపు నేకతానిరూఢి. శాంతి, 2-28

3. ఒక్కటియగుట, ఐక్యభావము.

క. జనన ప్రళయంబులఁ దనకు బహుత్వంబు నేకతయు శోభిల్లున్. శాంతి. 6-42

ఏకతము వై. వి. (సం. ఏకాంతమ్ - ప్రా. ఎక్కంత)

ఒంటరిపాటు, ఒక్కరుగానుండుట.

ఉ. చయ్యన నేఁగి యంబుజ విశాల విలోచనఁ గాంచి ప్రీతిమై, నియ్యకొనంగఁ జేసి. విరా. 2-246

తే. కోలుమసఁగి గురుండు పాంచాలసేన, నేలకును గోలకును దెచ్చె నీవు గడఁగి, కౌరవులఁ కాయవఅపు మేకతమయ్యెన. నతనిఁ బరిమార్చుఁ జేకొని యబ్బలంబు. ద్రోణ. 5-301

ఏకతుఁడు సం. వి. అ. పుం.

1. ఒక ఋషికుమారుఁడు. వీని సోదరులు ద్వితుఁడు, త్రితుఁడు.

క. త్రితుఁడనఁగా ద్వితుఁడన నే, కతుఁ డనఁగఁ దపస్విసుతులు గలరా విప్ర, త్రితయము భూపాలురక్తున్యగ్రత్తుదీక్షలొనర్చి ధేనుగణమ్ముం బడసెన్. కల్కి. 2-154

(వీరే ప్రజాపతి పుత్రులుగ ఈ క్రింది సంఖ్యయందుఁ గలదు. కాని వరుస క్రమమున భేదము గలదు. పైది కనిష్ఠానుపూర్వకముగాఁ క్రిందిది జ్యేష్ఠానుపూర్వకముగాఁ జెప్పఁబడినదని యనుకొనవలయును)

వ. ప్రజాపతి పుత్రులగు నేకతుండును ద్వితుండు ద్రితుండును ననూ

మునిసత్తములు సదస్యులైరి. శాంతి. 6-361

శ్లో. ఆసన్ పూర్వయుగే రాజన్ మునయో భ్రాతరస్త్రయః,
ఏకతశ్చ ద్వితశ్చైవ త్రితశ్చాదిత్యసన్నిభాః
సర్వే ప్రజాపతి సమాః ప్రజావంతస్తథైవ చ.
సం. భా. శల్య. 37-8,9 శ్లో.

శ్లో. ప్రజాపతిసుతాశ్చాత్ర సదస్యాశ్చాభవంస్త్రయః
ఏకతశ్చ ద్వితశ్చైవ త్రితశ్చైవ మహర్షయః.
సం. భా. శాంతి. 337-6 శ్లో. చూ. ఉదపానము

ఏకత్వము సం. వి. అ. న.

1. ఒక్కటియగుట, ఐక్యభావము,

వ. అమ్మురహర పురహరుల యేకత్వంబు మనంబునం గొనియాడి ద్రోణ 2-268

క. అనఘ యమలోమమునఁ దోఁపును బ్రతిలోమమున లయము వొందుటయును గల్గును సర్వగత్వముల కవి, యెనయిక బ్రహ్మా మును గలయు నేకత్వమగున్. అను. 4-184

2 ఒకఁడుగా నుండుట.

క. ఏకత్వం బన్యత్వ మనేకత్వము గలుగు నీ మహిమ చందం బాలోకింప నిపుణులగు సు, శ్లోకులకుం బరమపదము సులభము శార్ఙ్గీ
శాంతి. 4-286

ఏకపాద సం. వి. ఆ. స్త్రీ.

అశోక వనమున సీతాదేవికి కావున్న రాక్షసస్త్రీలలో నొకతె.

వ. అమ్మగువ కావున్న దనుజాంగనలు త్ర్యక్షియు, లలాటాక్షియుఁ, ద్విస్తనియు నేకపాదయు దీర్ఘజిహ్వాయుఁ ద్రిజటయు నేకలోచనయు మొదలయినవారు. అర. 6-391

ఏకపాదుఁడు సం. వి. అ. పుం.

1. ఏకాదశ రుద్రులలో నొకఁడు.

వ మఱియు స్థాణునకు మానసపుత్రులైన మృగవ్యాధ శర్వ నిరృత్యైకపా దహిర్బుధ్న్య పినాకి దహనేశ్వర కపాలి స్థాణుభర్గులందు

గా నేకాదశరుద్రులు పుట్టిరి. ఆది. 8-66

2. ఒక ముని, అష్టావక్రుని తండ్రి.

వ. తొల్లి యేకపాదుండను మునివరుండు తన విద్యావిభవంబున సుజాత యను దాని వివాహంబై వనంబున ఘోరతపంబు చేయుచు ననవరతంబును శిష్యుల వేదంబులు చదివించుచున్న.

ఆర. 3-237; ఆర. 3-236

ఇతఁడు ఉద్దాలకుని శిష్యుఁడనియు ఇతని పేరు కహోళుఁ డనియు మూలమునఁ గలదు.

శ్లో. ఉద్దాలకస్య నియతః శిష్య ఏకో నామ్నా కహోళ ఇతి విశ్రుతో ఽభూత్. సం. భా. ఆర. 132-6

3. సాగర ద్వీపనివాసి-సహదేవుఁడు రాజసూయయాగ సందర్భమున దక్షిణ దిగ్విజయ యాత్రకుఁ బోయినపుడు వీరిని జయించెను.

వ. సహదేవుండు దక్షిణ దిక్కున కరిగి...సాగర ద్వీపవాసులైన నిషాదులం బురుషాదుల నేకపాదులం గర్ణప్రావరణుల ... వశగతులం జేసి. సభా. 1-260

విశే. (అ. ఇ. అ.)

ఒంటి కాలివాఁడు.

వ. అప్పుడు ప్రదీప్త వదనులుఁ బ్రజ్వలిత నేత్రులు నేకపాదులుఁ గరి తురంగ సింహ సూకరానన సమాన ముఖులును. సౌప్తి. 1-116

ఏకపుత్త్రుఁడు సం. విశే. (అ. ఆ. అ.)

ఒక్కఁడే కొడుకు గలవాఁడు.

క. వినవయ్య యేకపుత్త్రుఁడు ననపత్యుఁడు నొక్కరూప యని ధర్మవులన్, విని నీకుఁ దొడుపుత్రుం, ననఘా పడయంగ నిష్ట మయినది నాకున్. ఆది. 4-180

ఏకభక్తి సం. వి. ఇ. స్త్రీ.

నిశ్చలభక్తి, ఏకాంతభక్తి, అవిచ్ఛిన్నభక్తి, అనన్యభక్తి.

చ. ...మదీయదివ్య పరమాకృతి పేర్చిన యేకభక్తి భావనమునఁ

దోఁచు దీని జనవర్గము గానదు నీక చూపిదిన్. భీష్మ. 1-220

తే. అచరములును జరంబులునైన భూత, సముదయంబులు మణులు సూత్రమున నున్న, కరణి నీ యంద యున్నవి గాన సమత, నేక భక్తి నే, గొలెద నిమ్ము దేవ. శాంతి. 4-240

ఏకభుక్తము సం. వి. అ. న.

పగలు రెండుజాములు దాఁటిన తరువాత ఒకపూట మాత్రమే తినుట.

సీ. ఏకభుక్త వ్రత మెంతయు నిష్ఠ మాసం బెల్ల నడపిన సద్విజుండు. అను. 4-48

ఏకమతము సం. విశ. (అ. ఆ. అ.)

ఒక్కటే తలంపు గలది.

ఉ. అందఱము నేకమతంబగు నిశ్చయంబుతోన్. అర. 7-18

ఏకము సం. విశ. (అ. ఆ. అ.)

1. ఒకటి (ఈ యర్థమున నిత్యైక వచనము)

వ. విశ్వావసుండు పంచవింశక తత్త్వంబునకుం బరంబు గలుగుటయు నది రూపింప నేకంబగుటయు నారద జైగీషవ్య దేవల కపిల శుక సుమంతు పైల్యాదులైన పరమమునుల గోష్ఠి విశేషంబుల విందు. శాంతి. 9-148

క. ఏక ద్వి త్రి చతుర్వ్యూహాకారతఁ దోఁచుచుండు హారిభక్త జనాలోకమున వాసుదేవా, ద్యాకృ ప్రాప్తముగఁ దత్తదుచిత స్ఫూర్తిన్. శాంతి. 6-500; శల్య. 2-1; విరా. 4-160

2. ముఖ్యము.

సీ. ధర్మైకనిరతుఁ డాతం డొక్కరుఁడ చూవె. విరా. 2-189

ఏకముఖత్వము సం. వి. అ. న.

ఒకటిగా నుండుట, ఒకే యుద్దేశముతో నుండుట.

వ. పవమానసూనుండు సోదర భుజబలంబు లేకముఖత్వంబున నెప్పుడుం గలుగు మనోబలంబు వలనం జలింపకుండె. శల్య. 2-297

ఏకముఖము సం. విశ. (అ. అ. ఈ. అ.)

1. ఒకవైపుననే యున్న ముఖము గలది. ఒకటే యుద్దేశముగలది.

వ. సేనయు నొక్కుమ్మడి నద్దిక్కు దఱిమినం గని కృష్ణార్జునులు నిజ సైన్యంబు సమస్తంబు నేకముఖంబుసేసి మార్కొనిరి.

శల్య 1-231; అర. 7-14

2. ఏకాగ్రత గలది.

శా. భావం బేకముఖంబుఁ జేసికొని యాపద్ధ్వాంత భానున్ మహా, దేవుం...భక్తి ప్రౌఢతం గొల్చెదన్. సౌప్తి. 1-109

3. ఏకాధిపత్యము.

ఉ. నాకును నీకు నేటికి రణం బొనరింపఁగ నేను బంప నీ,వేకముఖం ముగా ధరణి యేలుము. శాంతి, 2-335

ఏకరాత్రము సం. వి. అ. న.

1. ఒకానొక తీర్థము.

వ. ఏకరాత్రంబను తీర్థంబున నేకరాత్రోపవాసంబు సేసి బ్రహ్మ లోకంబు వడయుదురు. అర, 2-267

2. ఒక్క అహోరాత్రము, ఒక రాత్రి.

వ, ఏకరాత్రంబను తీర్థంబున నేకరాత్రోపవాసంబు సేసి బ్రహ్మ లోకంబు వడయుదురు. అర. 2-267

[తీర్థయాత్రలు చేయువారు ఒంటిపూఁట భోజనము సేయుట విధిగాన రాత్రులయం దెటుల నుపవాసము చేయుచునే యుందురు గాన ఇక్కడ అహోరాత్రము (ఒక పవలు + ఒకరాత్రి) అని చెప్పుటయే సమంజసము.]

ఏకలవ్యుఁడు సం. వి. అ. పుం.

హిరణ్యధన్వుఁడను ఎఱుకురాజు కొడుకు, ద్రోణుని పరోక్ష శిష్యుఁడుం క్రోధవశగణ సంభవుఁడు. ఆది. 3-80

చూ. చరిత్ర ఆది. 5-282; మొ. 245 వరకు; ద్రోణ. 5-239

ఇతని కొడుకు అశ్వమేధ హయరక్షణార్థము వచ్చిన అర్జునునితోఁ బోరాడి యోడిపోయెను. అశ్వ. 4-111,112

చూ. అనుబంధము చివరి సంపుటము.

ఏకలోచన సం. వి. ఆ. స్త్రీ.

అశోకవనమునందున్న సీతాదేవికి కాపున్న రాక్షస స్త్రీలలో నొకతె.
చూ. ఏకపాద. అర. 6-381

ఏకవర్ణము సం. విణ. (అ. ఆ. అ.)

ఒకేరంగు గలది (ఇక్కడ సుఖము అని భావము)

తే. కొన్నిటికిఁ బంచవర్ణముల్ గుసుమఫలము, లందు గొన్నిటి కేక
వర్ణాంచితంబు, లవనిజములు గొన్నిటికి నవ్యక్త వర్ణ,కములు
సౌరభ్యమాధుర్య సమధికములు. అశ్వ. 2-56

ఏకవస్త్ర సం. వి. ఆ. స్త్రీ.

ఒక్కటే వస్త్రముగలది, ముట్టుత,

ఉ. అక్కోమలి ప్రాతికామ పిలుంద నేక వస్త్రయు నధోనీవియు
నవిరళ గళితనయనోదక బిందు సందోహ పరిపీడ్యమాన పీన స్తన పరి
ధానాంతరయు. సభా. 2-212

వ. (దుశ్శాసనుఁడు) అనుచు డాయ వచ్చిన నేను రజస్వలను ముట్ట
కుండు మేక వస్త్రను నయియున్నదాన మఱి గురుబంధు జనాధి
ష్ఠితంబైన సభకు నెట్లు రానేర్తుననిన నీ వేక వస్త్రవైతే నేమి
విగతవస్త్రవైతేనేమి నిన్నెట్లుం దోడ్కొని పోదునని బలాత్కా
రంబున. సభా. 2-215

శ్లో. ఏకవస్త్రా అధో నీవీ రోదమానా రజస్వలా,
సభామాగమ్య పాంచాలీ శ్వశురస్యాగతోభవ...
సం. భా. సభా. 66-18

శ్లో. సాకృష్యమాణా నమితాంగ యష్టిః
శనైరువాచాథ రజస్వలాస్మి,
ఏకం చ వాసో మమ మందబుద్ధే
సభాం నేతుం నార్హసి మా మనార్య.

శ్లో. రజస్వలా వా భవ యాజ్ఞసేని
హ్యేకాంబరా వా ప్యథ వా వివస్త్రా,
ద్యూతే జితా చాసి కృతాసి దాసీ
దాసీషు వాసశ్చ యథోపజోషమ్ సం. భా. సభా. 66-31, 33

స్త్రీలు ముట్టయిన మూఁడు దినములు ఒకే వస్త్రము ధరింపవలెను. అనఁగా రజోదర్శనమైనది మొదలు స్నానపర్యంతము వస్త్రము మార్చరాదు. పోఁకముడి క్రిందికి వేయవలెను-స్నానము చేయరాదు-అని ధర్మశాస్త్రము, వైద్యశాస్త్రమునే గాక సనాతనాచారమును.

కావున ఏకవస్త్రపదము రజస్వలకుఁ జెల్లినది. ఈ సమయమున ఆంధ్రస్త్రీలు వాఁడు పైటచెఱఁగు ఔత్తరాహులువాడు మేలు ముసుఁగు నుండదు-"అవిరళగళితనయనోదకబిందు సందోహ పరిషిచ్యమాన పీనస్తన పరిధానాంతయు"-అనునది నన్నయగారి కల్పన.)

ఉ. ఆసభ కేకవస్త్రయగునట్టి ననుం గొని వచ్చి నొంచు దుశ్శాసను
జూచుచుం బతు లసంభ్రములై తగు చేష్టలేక నాయాసలు మాని
చిత్రముల యాకృతి నున్నయెడన్. ఉద్యో. 3-111

(మూలములో ఈ తావున ఏకవస్త్ర పదప్రయోగములేదు. భీష్మపర్వములోఁ గలదు.

శ్లో. యచ్చైవ ద్రౌపదీ కృష్ణా ఏకవస్త్రా రజస్వలా,
శ్లో. సభామానీయ దుర్బుద్ధే బహుధా క్లేశితా త్వయా.
సం.భా. భీష్మ. 92-27,28 శ్లో.

విణ. (అ. ఆ. అ.)

2. ఒక్కటే వస్త్రముగలది.

వ. ఇట్లేకతంబ యేకవస్త్రయై యోడ నెక్కివచ్చు వారి నిరీక్షించు
చున్న సత్యవతిం జూచి యామునివరుండు దానియందు పరవ
శుండై, ఆది. 3-77

(ఇక్కడ 'ముట్టుత' అను నర్థము పొసఁగదు, ముట్టయి నావ నడపుట, ముట్టుకాలమున గర్భోత్పత్తియయి నిలిచి శిశువుపుట్టుట అసంభవము.)

సూ. తత్ర ప్రథమే దివసే ఋతుమత్యాం మైథునగమనమనాయుష్యం పుంసాం భవతి, యశ్చ తత్రాధీయతే గర్భః స ప్రసవమానో విముచ్యతే. ద్వితీయేఽప్యేవం సూతికాగృహేవా, తృతీయేఽప్యేవ మసంపూర్ణాఙ్గోఽల్పాయుర్వా భవతి.

సుశ్రుతము శారీరస్థానము. ద్వితీయాధ్యాయము 30 సూ.

పరాశర మహర్షి ముట్టుతను ఆసించెనని చెప్పుటయు గర్హ్యము. సత్యవతి దాశవనిత. దాశవనితలు వివాహమునకు బూర్వము ఏకవస్త్రలుగా నుండుట ఆచారమైయుండవచ్చును. ఇప్పటికిని మళయాళ దేశమున ఏకవస్త్ర ధారణాచారము సనాతన మార్గావలంబులలోఁ గనఁబడుచున్నది. నేఁడును కొన్ని కులములందు మగపిల్లలు మేనమామ ధోవతులిచ్చువఱకు పంచెకట్టని యాచారమున్నది. ఇప్పటివఱకు అన్నిజాతులయందును ఆఁడపిల్లలకు వివాహకాలమున మేనమామలు తలఁబ్రాలుచీరె వల్లెవాటు వస్త్రము నిచ్చు నాచారము విధిగాఁ గలదు. దీనినిబట్టి కన్యలు వివాహమగువఱకు ఏకవస్త్రలు అని రూఢియగుచున్నది. దాశకన్య రజస్వలాసిద్ధి పొందినను వివాహము కాలేదుగాన ఏకవస్త్రము ధరించియుండును. ఏకవస్త్రత్వము అవివాహితత్వ సూచకము. రజోదర్శన దినము మొదలు పదాఱవ దినమువఱకు ఋజోదర్శనావకాశముండుటచే సంతానయోగ్య అని సూచించుటకైనను ఏకవస్త్ర శబ్దముపయోగించి యుండవచ్చునేమో. ఇది నన్నయగారి స్వకీయ పదప్రయోగము. మూలమునం దీ శబ్దమీ తావున గానరాదు

ఏకవస్త్రధరణము సం. వి. అ. న.

ఒకే వస్త్రమును ధరించుట, దీక్షా వస్త్రమును ధరించుట.

ఆ. అనిన లెస్సగాకయని ధర్మసుతుఁడేక వస్త్రధరణనియతి వఱల నెల్ల
వారు నట్ల యేఁగు దేరఁగఁ బౌరులు, బలసి చనఁగఁ జనియెఁ బౌర
వేంద్ర. ఆశ్ర. 2-168

ఏకవస్త్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఒకే వస్త్రము ధరించువాఁడు పైనియుత్తరీయము లేనివాఁడు.

(దమయంతినలు నన్వేషించుట) వ. అంతనుండియు నమ్మహానుభావు
నేకవస్త్రునని కేతను నన్వేషించుచు సైరంధ్రీ వృత్తంబు సేకొని.
అర. 2-118

ఏకవారభోజి సం. విణ. (న్. నీ. న్.)

దినమున కొకసారి భుజించువాఁడు.

తే. గ్రాసమాచ్ఛాదనంబు దక్కంగ నెవ్వఁ డర్థి నెయ్యది యిచ్చిన
నేకవారభోజియగుచు నమస్కార సఖ్య,నుతి నిరాకృతి యహి

తుఁడై యతివెలుఁగు. అశ్వ. 2-172

ఏకవారము సం. వి. అ. న.

ఒక పర్యాయము. చూ. ఏకవార భోజి.

ఏకవింశతి సం. వి. ఇ. స్త్రీ.

ఇరువది యొకటి.

మ. క్షితి నెందుం జరియించి భూపతుల నిశ్శేషంబుగా నేకవింశతి
వారంబులు ద్రుంచి యాతఁడు తుదిన్ శాంతత్వముం బొందె.
శాంతి. 2-66

ఏకవీరుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ప్రముఖుఁడైన వీరుఁడు, యోధాను యోధుఁడు.

వ. అప్పుడు గగన మధ్య భాగంబున భాసమానుండయిన మార్తాండు
రెండవ మూర్తియుం బోలె నయ్యేకవీరుండు వెలింగె.
ద్రోణ. 2-60

ఏకశృంగుఁడు సం. వి. అ. పుం.

విష్ణుమూర్తి.

ఆ. ఒక్క శృంగమునన యుర్వియెత్తితి వరాహావతార లీల యతిశ
యిల్లి, నట్లులగుటఁ జేసి యార్య జనప్రియ, నాకు నేకశృంగనామ
మయ్యె. శాంతి. 6-437

ఏకాంతము సం. విణ. (అ. ఆ. అ.)

1. రహస్యమైనది. ఇద్దఱకంటె నెక్కుడు జనములేనిది (చోటు)

వ. ...అమ్మహాదేవింగాంచి శాసీనుండు సంభ్రమ వినయంబులతోడం
జేరి సూత గోత్రంబును రాధేయ నామంబునుం జెప్పి యభివాద
నంబు సేసి నీవు విజయం చేసిన కారంబేమి నాకుఁ జేయం గలపని
యెయ్యది యానతిమ్మనినఁ గుంతి యేకాంతంబుగా నిట్లనియె.
ఉద్యో. 4-58; శాంతి. 1-18

వ. పిలిచి యేకాంతంబున నతని కిట్లనియె. అను. 2-184

2. ఏకాగ్రము.

ఐక్య విషయమునే గురిగాఁ జేసికొనినది.

క. కామ క్రోధాద్యములగు, నీ మానస వికృతు లుడిసి యేకాంత గుహా,రాముఁడవై నను వెదకుట, సూ మేలొండెల్ల నుడుగు సులభ వివేకా. శాంతి. 4-80

శా. ...లోకాగమ,న్యాయమైకాంత గృహంబునాఁ బరఁగి నానావేద వేదాంత వి,ద్యాయుక్తంబగు దానిఁ జెప్పఁ దొడఁగెం తద్భార తాఖ్యానమున్. ఆది. 3-11

3. కేవలము, ముఖ్యము.

తే. తగిలి నిత్యంబు నేకాంత ధర్మనిరతుఁ, డగుట యుక్తమె పురుషుఁ కట్టి వాని,వెలయ వెలయ ధర్మకామంబులు విడుచుఁ బ్రాణ, విగతు సుఖదుఃఖములు రెండు విడుచునట్లు. అర. 1-244

ఏకాంతస్థలము సం. వి. అ. న.

ఒంటరి ప్రదేశము, రహస్యప్రదేశము.

వ. అట గీచకుండు కందర్ప దర్ప గోచరుండై పరిజనంబుల వంచించి యేకాంత స్థలంబున. విరా. 2-291

ఏకాంతి సం. వి. న్. పుం.

ఏకాగ్రచిత్తుఁడు, విష్ణుభక్తుఁడు

క, ఫలములు గోరక కర్మం,బులు నడపుచు వాని విమల బోధాగ్ని హాతి, బొలియించుచు నిర్ద్వంద్వత, నెలకొను నేకాంతి జనులు నినుఁ గంద్రు హరీ. శాంతి. 4-236; శాంతి. 6-86,88,76

ఏకాంతికము సం. వి. అ. న.

ఏకాంతము గలది.

వ. సాంఖ్యయోగ యుక్తులు బహిర్దర్శనులై నిశ్చయ రహితులై రేని నాఃమ్రదియ తత్త్వంబు గాననేర రది మోహపంక మగ్నులగువారికి నుపవాసంబుల నియంబుల వ్రతంబుల నెఱుంగ శక్యంబుగా దేకాంతికధ్యానపరుల కెఱుంగుట గలదు. అను. 1-379

ఏకాంతికుఁడు సం. వి. అ. పుం.

1. విష్ణుభక్తుఁడు.

తే. వికృతులందును సత్త్వస్థ విధము మేలు, దాన హరిఁ బొందవచ్చు నతండు నడపుఁ, దత్త్వకారులకు శలంపుఁ దంద్రమెల్ల, వార కాంతికులు పెఱవారి వినుము. శాంతి. 6–506

2. శ్వేత ద్వీపవాసి (విష్ణుభక్తుఁడు.)

వ. శ్వేత ద్వీపంబునకుం జని....ఏమయ్యెడ వేకాంతికజనుల కింత నంత నున్నంత....జయ పుండరీకాక్ష జయ హృషీకేశ జయ విశ్వ భావన నమస్తే నమస్తే యను నెలుంగులు నింగిముట్టం గొల్చిరి. శాంతి. 6–367,370

ఏకాకారుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఒక్కటే విధముగా నుండువాఁడు.

సీ. మనమునఁ జెయ్వులమాటల భక్తి నేకాకారుఁడై ఆది. 8–110

ఏకాకి సం. విణ. (వ్. సీ. న్.)

ఒంటరి.

సీ. సారహీనములగు సంసారసుఖములు విడిచి యేకాకినై యడవికేగి శాంతి. 1-58; శల్య. 2-5; శాంతి. 5-142

ఏకాకిత్వము సం. వి, అ. న.

ఒంటరితనము.

వ. (దమయంతి) తనయేకాకిత్వంబునకు నబలాభావంబునకుఁ బ్రతిపద న్యాస జాయమానాన కంటక మృగ పన్నగ భయంబునకు వగవక. అర. 2-83

ఏకాగ్రత సం. వి. ఆ. స్త్రీ.

ఏకాగ్రభావము, చిత్తసమాధానము (మనస్సు) ఒకదానియందే నిలుపుట.

మ. మన సేకాగ్రతఁ బొందఁజేయ. శాంతి. 5-121; శాంతి. 6-85

ఏకాగ్రము సం. విణ. (అ. ఆ. అ.)

ఒక విషయమునందే లగ్నమైనది (చిత్తము. చూపు మొ.)

వ. ....ఁబద్దేవు నాశ్రయింపు మతం డేకాగ్రచిత్తులై యారాధించిన వారికిఁ జేరువయగు. ఉద్యో. 2-825

వ. తెగ వాపుటయుం దదీయ స్థానకంబును ముష్టి ప్రకారంబును నేకాగ్రదృష్టిం గనుంగొను గాండీవికి, ద్రోణ. 2-314

ఏకాదశ సం. విణ. (న్)

పదునొకండు, పదునొకండవ,

(ఇది తెనుఁగున సమాన పూర్వపదముగనే యుండును.)

క. వారల నేకాదశ రుద్రులంగా నెఱుంగుము. అను. 8-57

వ. మెచ్చి భద్రమూర్తులైన రుద్ర విరించులు సన్నిధిసేసినం బెన్నిధి గన్న పేదచందంబున సంభ్రమించు నాకుం గరుణించి కృష్ణుండను నేకాదశనామంబును నప్రతిహతబాణంబులు నొసంగిరి. విరా. 4-149

ఏకాదశరుద్రులు సం. వి. బహు.

పదొకండుగురు రుద్రులు—వీరు 1) అజపాదుఁడు 2) అహిర్బుధ్న్యుఁడు 3) త్ర్యంబకుఁడు 4) వృషాకపి 5) శంభుఁడు 6) కపాలి 7) రైవతుఁడు 8) హరుఁడు 9) బహురూపుఁడు 10) ఉగ్రుఁడు 11) విశ్వరూపుఁడు. అను. 8-57; 58.

ఏకాధిష్ఠితము సం. విణ. (అ. ఆ. అ.)

ఏకచ్ఛత్రాధిపత్యమైనది.

క. ఈ కార్యసిద్ధియగుడును, నీకతమున నఖిల ధారుణీ రాజ్యము నా, కేకాధిష్ఠిత మగు నిది, నీకుమ సితోప్యభోగనిలయమ కాదే. ఆది. 6-140

ఏకాయనము సం. విణ. (అ. ఆ. అ.)

ఏకాగ్రము, ఒక విషయమునందే లగ్నమైనది.

క. వాకును, మనసును గాయము, నేకాయన వృత్తి కాచ మెడలం తపముం, జేకొనునది యది లోక,శ్రీకి ఘృతంబునకు వెన్న క్రియ జనకమగున్. శాంతి 4-388

ఏకార్థము సం. వి. అ. పుం.

ఒకే ప్రయోజనము, ఒకే కార్యము.

ఆ ఎఱిఁగి యెఱిఁగి నన్నే నేకార్థసముపేతుఁ, బాడియయ్యె యిట్టి పనికిఁ బనుప. అర. 2-36

ఏకార్థుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఒక్కటే కోరికగలవాఁడు, ఒకే ప్రయోజనము గలవాఁడు.

వ. వారిం గూడిన రాజులెల్లను దిగ్విజయంబునాఁడు పాండవుల చేత భంగపడిన వారు గావునఁ గర్ణుతో నేకార్థులమై చత్తుము గెలుతు మింతియకాని యొండులేదని నిశ్చయించుకొని యున్నవారు. ఉద్యో. 3-285

వ. శునస్సఖుండను పరివ్రాజకుండు ఎచ్చిన వారిం గని వందనంబు సేసిన వారలభినందించి రతండు నమ్మునులంగలసి యేకార్థులై సంచరించె అను 3-220

ఏకాఖ్యానము సం. వి. అ. న.

ఒకటే యాఖ్యానము గలది

గద్యము - మహాప్రస్థానిక పర్వంబు సర్వంబు నేకాఖ్యానము
మహా 80; మౌస. 227

ఏకాశ్లేషిణి సం. వి. ఇ. స్త్రీ.

ఒక దానియందే చేరినది. ఏకాగ్రమైనది.

క. రోషముఁ గామము రాగ,ద్వేషము లును లేక భక్తి ధీరమై యేకా, శ్లేషిణిగాఁ గొలుతు రవి,శ్లేషమనోనిలయవృత్తి సిద్ధులు నిన్నున్. శాంతి. 4-235

ఏకాసనత సం. వి. ఆ. స్త్రీ.

ఒకే పీఠముపైఁ గూర్చుండుట.

క. పతి దనకు వేమి యిచ్చిన, నతిముదమునఁ బొందవలయు వాఙ్మయము లై వలన్, మఱిఁ గొంకక యేకాంత,స్థితి నేకాసనత నున్కి సెట్ట ప్రమదకున్. అను, 5-294

ఏకీభూతము సం. విణ. (అ. ఆ. అ.)

ఒక్కటిగా అయినది,

వ. కృష్ణద్వైపాయనుండను బ్రహర్షి తొల్లి వేదంబు లేకీభూతంబులై యేర్పడకున్న ఋగ్యజుస్సామాథర్వంబులుగా విభాగించి తన శిష్యులయిన పైల వైశంపాయన సుమంతు జైమినులం బంచి క్రమంబునం జతుర్వేద సూత్రంబులం జేయించి. ఆది.1-80; ఉద్యో.4-261

ఏకోత్తరము సం. విణ. (అ. ఆ. అ.)

ఒకటి ఎక్కువగాఁ గలది.

వ. ఈ రెండు వంశంబులవలన నేకోత్తరశత వంశంబులయ్యె (ఏకోత్తరశతము = నూట ఒకటి) సభా. 1-109

ఏకోద్దిష్టము సం. వి. అ. న.

ప్రేతము నుద్దేశించి మరణదినము మొదలు పదునొకండవదినమునఁ జేయు శ్రాద్ధము.

క. వినుము సపిండీకరణమ్మున నేకోద్దిష్టమునను భోజనవిధి వర్జన మొప్పు నామతింపక, చన దామెతఁ గుడువఁబోవ సజ్జనవినుతా. అను. 4-122

ఏగురు దే. సర్వ. (ఏను + గురు - ఏను శబ్దమునకు మహన్మహత్యర్థక రూపము)

అయిదుగురు.

వ. కురురాజు మొదలగు నేగురు రథికులు పెలుచనేసిరి ద్రోణ. 5-177; ఆది. 7-213

ఏచు దే. అ. క్రి.

1. విజృంభించు, చెలరేఁగు.

క. భుజబలదుర్జయుఁ డింద్రుం డజయ్యుఁడవు నీవు నీకు నతనికి మీఁదో, విజయము దక్కదు మీరేచి జగంబులు నొవ్వ రణము సేయఁగ నేలా. ఉద్యో. 1-133

ఉ. ఏచిన యాపురత్రయము నేకశరంబున రూపుమాపఁగాఁ, జూచినఁ బోవుఁగాని పెలుచొప్పునఁ బోవదు. కర్ణ. 1-286

ఉ. ...ఈ,కావరమైన కీచకుఁడు కామనిపీడితుఁడై యలంతులం, బోవక యేచి పట్టుకొనఁబోయినఁ దూలెదఁగాక యిమ్మెయిన్. విరా. 2-228

2. మదించు.

తే. ఏచి మున్నీరు సేయూంత నీద నగ్ని, నుఱుక వాసుకి కోఱలు
వెలుఁగఁ గడఁగినట్లు గాదె రాధేయనీ వర్జునునకుఁ, బోర నెక్కటి
మాఱొక్కనఁ బూను టరయ. విరా. 4-213

ఆ. అధిక దర్పయుక్తమై బలీవర్దంబు, నగముదరి విదారణంబు
సేయఁ, గాలు ద్రవ్వునట్లు గడుబలాఢ్యుల తోడ, నేచి పీఁడు విగ్ర
హింపఁ దొడఁగె. సభా. 2-188

3. అధికమగు, అతిశయించు.

మ. ...పౌత్రుని భూరిశ్రవసుం గనుంగొనుచు నింద్రుం డ్రేణిసేయం
గ నేచిన పెంపొప్పఁగ బాహ్లీకుం డరిగె నిశ్చింతంబునం దోరికిన్.
భీష్మ. 1-94

తే. ఎక్కుటెక్కటి పెనఁగిన నింతపట్టు, పెనఁకువలు నిట్టు లేచునే
పృథివి నింక, జనము లీ కురు పాండవ సంగరంబు, సెప్పికొంద్రు
మనంబు లచ్చెరువు నొంద. ద్రోణ. 1-178

4. పెరుఁగు, బలియు.

సీ. నెగసిన కొనలేచి నింగి యంతంతకు, నవులఁ ద్రోవఁగఁ దనరారు
దాని (శమీతరు చక్రవర్తి) విరా. 1-162

మానిని :–ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల నిమ్మగు తావుల జొంపములం
బూచిన మంచి యశోకములన్. ఆది. 4-20

క. ఏచిన పొదలఁ బొరల్పడఁ ద్రోచుచు, అర. 2-85

5. ఉత్సహించు.

చ. మనసుల నూలుకొల్పి యనుమానము లెల్లను బాచి యేచి వాహ
నములు నాయుధంబులును నాయితమయ్యెడు భంగిఁ జేయుచున్.
విరా. 4-187

స. క్రి.

కలఁత పెట్టు, పీడించు.

చ. ...ఎడ్డు నంగనాజనములు నన్నుఁ జూచి మరుసాయకముల్ దమ

చిత్తవృత్తులే, చినఁగొని వచ్చి యిత్తురు విశిష్ట ధనంబులు నాకు లంచముల్. విరా. 2-334

('లంచములిత్తురు'-అనునది తిక్కనగారి భావము)

ఏటికి దే. క్రి. (ఏమిటికి -ఏమిలోని మివర్ణము లోపించి వచ్చిన రూపము)

ఎందులకు.

మ. భామా పల్కులింకేటికిన్. విరా. 1-321; విరా. 3-225

ఏటికెదురీఁదు దే. జాతి.

ఏటి యందలి నీటి ప్రవాహమునకు ఎదురుగా ఈఁదు.

(నీటివాలున ఈఁదుట సులభము సుఖకరముం ఉద్దేశించిన తావు చేర వచ్చును. ఎదురుగా ఈఁదుచున్నచో మిక్కిలి శ్రమగలిగి యెప్పుడు నీట మునుఁగుదునో యని మానసిక బాధ యేర్పడును. తలకుమించిన కార్యము చేయ సాహసించినప్పు డీ జాతీయము నుపయోగింతురు. ఇక్కడ-ఏటికెదు రీఁదునప్పుడు పడు మానసిక బాధ అనుభవించు. అని యర్థము).

చ. ...వారిజనాభుఁడు లేని దీనతం, బొరసి కృపైక భాజనతఁ బొందిన యప్పురిఁ జూచి మానసం. బెరియఁగఁ బొచ్చె నేటి కెదు రీఁదిన చాడ్పున నేమి సెప్పుదున్. మౌస. 93

ఏటికోళ్లు దే. వి. బ.

నమస్కారములు.

క. ...వరమిండీ వేల్పులార వారనికరుణన్.

వ. అని ప్రార్థించుచు దైవంబుల కేటికోళ్లు నిరూపించుచు బహు ప్రకారంబులం బలుకుచుండిరి. ద్రోణ. 2-346, 347

ఏటిది దే. వి.

ఎటువంటిది, ఎంతమాత్రపుది.

చ. ....ఇట్లనఁదగునయ్య యే నిచట నైనది యింత యేటికిన్.

విరా. 3-225

క. యదుఁ డగ్రతనూజుఁడు నా, హృదయసముద్భవుఁడు వాఁడయిన మద్వచనం, బదియేటిది యని కడుదు, ర్మదుఁడై చేయక కృతావమానుం డయ్యెన్. ఆది. 8–198

ఏటిమడ దే. వి.

ఏటి యొడ్డు.

సీ. అనఘుఁ డౌద్దాలకియను మహాముని దన, తనయుని బిలిచి యిధ్మములు దర్భ, కట్టయు జలపూర్ణ కలశంబుఁ బువ్వులు మఱచి వచ్చితి నేటిమడఁ గుమార, కొనిరమ్ము వేగంబ చని. అను. 2–446

శ్లో. ఇధ్మా ధర్భాః సుమనసః కలశశ్చాభితో జలమ్, విస్మృతం మే తదానీయ నదీతీరాదిహ వ్రజ. సం భా. అను. 71–5

ఏటిమాట దే. వి.

ఎక్కటిమాట, వృథావచనము, అనవసరపు మాట.

చ. ...అ, వ్వనిత దరస్మిత స్ఫురిత వక్త్రముతో నిదియేటి మాట నన్నల్లని యెడ గానగాదె తెమలం బలుకం బనియేమి నావుడున్. అను. 1–186

క. ధృతరాష్ట్రుఁడును బుత్త్రులు, నతిలోకంబునఁ బ్రజాక్షయము సేసిరి ధర్మతనూజు గెలువవచ్చునె, మతిలేరై రింక నేటి మాటలు మనకున్. భీష్మ. 8–227

ఏటు దే. వి.

బాణ ప్రయోగము, బాణపు దెబ్బ.

ఉ. ఏటుల ప్రెమ్ముగ్గువాఱగని యించుక కొంకక. విరా. 8–168

వ. అని యివ్విధంబున నతం డేటు దప్పిన జోహారు వెట్టుటయు (ఏటు దప్పు = బాణప్రయోగము నిలిచిపోవు).

ఏటులాడు దే. అ. క్రి. (ఏటులు + ఆడు)

బాణములతోఁ బోరు, పోరు.

క. ఆటిముటి నడరిన రథికుల, తలఁచునకు సుతద్రకొడుకు దలఁకక

తా నందఱ కన్ని రూపులై యే, త్తెఱ నవ్వుచు నేటులాడె ధీరత
మెఱయన్. భీష్మ 2-88; ద్రోణ. 3-267

ఏట్లాడు దే. అ. క్రి.

ఏటులాడు.

బాణములతోఁ బోరు, పోరు.

వ. ఇవ్విధంబున నేట్లాడుచుం గదిసి గాండీవి గర్జున కిట్లనియె.
విరా. 5-87; ద్రోణ. 3-180

ఏడ దే. వి. ఏ (ఏ^2 + కడ) ఎక్కడ

(అసంగతము-పొసఁగమి తెల్పును.)

చ. అసమున మీఁదెఱుంగక మహోగ్రహ వృత్తిఁ గడంగి చెచ్చెరఁ
బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపఁడు కౌరవసేన యేడ
యొంటి ననుట యేడ వానికిది కడింది విచారము పుట్టె.
విరా. 5-234.

తరువోజ :- ఏనేడ నింద్రాదులేడ వారలకు నెప్పుడు మ్రొక్కుదు.
అర. 2-47

ఏడిక వి. (సం. ఏడః)

మేఁక, గొఱ్ఱె.

సీ. శరభసింహవ్యాఘ్ర సత్త్వచయంబుల నేడికలెల్లెట్ల యెక్కియాడు.
ద్రోణ. 2-210

ఏడు దే. సర్వ.

1. ఆఱునొకటి.

సీ. ఏడు సాగరములు నిక్కడక్కఁబెట్టి, పలుచని రొంపియై నలఁది
కొనఁగ. విరా. 2-134.

క. విన నేడగు పర్వము మేలనఁగా ద్రోణాభిషేక మాదిగఁ గల
య,య్యేనిమిది పర్వములను. ఆది. 1-47

2. సప్తవ్యసనములు. ఇవి 1) ద్యూతము 2) వేఁట 3) స్త్రీ 4) మద్య
పానము 5) అర్థదూషణము (ఇవి కామజములు) 6) వాక్పారుష్యము
7) దండ పారుష్యము (ఇవి క్రోధజములు).

తే. ఒకటి గొని రెండు నిశ్చలయుక్తిఁ జేర్చి. మూఁటి నాల్గింటఁ గడు వశ్యములుగఁ జేసి, యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు, విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు.

ఉద్యో. 2-87 చూ- వివరణమునకై 'ఒకటె'

ఏడుగడ దే. విశ. ఏడుగడయు

భారత ప్రయోగములన్నియు 'యు' వర్ణకము తోడనే కన్పించుచున్నవి రెండును ఇంచుమించు సమానార్థకములుగనే యున్నవి. 'యు' వర్ణము సముచ్చయముగా భావించిన ఏడుగడ విశేషణము అగును, కానిచో అవ్యయమగును.

రక్షకుఁడు.

ఆ. కాలకేళిమీఁది భరము గ్రమంబున, విడువఁ గళలయందు వేడ్క నొసఁపి, నయముతోడ నర్తనంబుల శిక్షింపు, నెలఁత కేడుగడయు నీవకాదె.

విరా. 1-251

తే. తొలుత నీవు నన్నడిగిన దొడ్డవిల్లు, గాండివము ఫల్గునున కేడు గడయు నదియ, సమరమున దేవదానవ సమితినైన, గెలుచు నస్త్రమమున దానిసలన నతఁడు.

విరా. 4-120

ఆ. అనిన నట్లకాక యఖిల ధర్మజ్ఞాన, ఘనుఁడు మనకునేడుగడయుఁ దాన, శౌరి నిశ్చయింప సంశయం బేటికి, సంఘటింపుఁ డుగ్రసమర విధము.

ఉద్యో. 4-93

ఏడుగడయు అవ్య. ద్రు.

1. సర్వము, సమస్తము.

ఆ. ఎట్టిసాధ్వులకును బుట్టిన యిండ్లను, బెద్దకాలమునికి తద్ద తగదు, బతులకడన యునికి సతులకు ధర్మవు, సతుల కేడుగడయుఁ బతుల చూవె.

ఆది. 4-65

2. శరణ్యము, గతి.

వ. నీవు ప్రాజ్ఞుండవు ప్రబలుఁడవు విశేషించి నాకేడుగడయు నీవ కావున నీకును మదియె హితం బవశ్య కర్తవ్యంబు. కర్ణ. 1-54

శ్లో. భవాన్ ప్రాజ్ఞతమో నిత్యం మమచైవ పరాగతిః-
సం. భా. కర్ణ. 11-23

ఆ. అనఘ నీవు నాకు నాచార్యునట్టుల, నేడుగడయుఁ గాన హితము
సెప్పఁదగు బలాధినాథుఁడుగఁ జేయ నర్హుని, నెల్ల వినఁగ నిశ్చ
యింపవలయు. శల్య. 1-77

శ్లో. గురుపుత్రోఽద్య సర్వేషా మస్మాకం పరమాగతిః,
భవాం స్తస్మాన్ నియోగాత్తే కోఽస్తుసేనాపతిర్మమ.
సం. భా. శల్య. 6-18

ఏడునూఱు దే. సర్వ. (√ఏడు)

ఏన్నూఱు, ఏడువందలు.

తే. ఏడునూఱు రథంబుల నేపుమాపె. విరా. 8-214

ఏడుమ్రొక్కులు దే. వి.

నమస్కారములు.

ఆ. అనఘ యేడు మ్రొక్కు లాబృహస్పతికి మ్రొక్కెద నతండు
నన్ను నదయవృత్తి నపహసించి తాను యాజకత్వమునకు, నెట్లుఁ
జొరకయున్న నేను బోయి. అశ్వ 1-75

(ఏడు మ్రొక్కులు = అనేక నమస్కారములు)

(వేయు మ్రొక్కులు అని—పాఠాం)

శ్లో. సంవర్తోఽయం యాజయితా ద్విజోమాం
బృహస్పతే రంజలిరేష తస్య,
నచైవాహో యాజయిత్వా మహేంద్రం
మర్త్యం సంతం యాజయ న్నద్య శోభేత్. అశ్వ 9-16

శ్లో. మరుత్తో బృహస్పతే రంజలిం ప్రాహిణోత్సః, అశ్వ. 9-22

ఏడ్చు దే. అ. క్రి.

రోదనము సేయు, శోకించు.

సీ. ...ఒక్కరుఁ బలువురిట్లు, సంపిలి రిది మీకు సంతోష కాలమే
యేడ్తురుగా కార్వనేల చెపుడ. ద్రోణ. 2-254

సీ. ఎలుఁగు గద్గదికఁ దొట్రిల నేడ్వ, విరా. 4-80

ఏత్తెఱ దే. వి.

1. అతిశయము.

ఉ. ఇమ్మహనీయ రూపమున యేత్తెఱఁ గన్గొని వేడ్కనీకు యోగ్య మ్మగు భంగిఁ జెప్పితిమి గాని నరోత్తమ యొండుగాదు. విరా. 1-226

ఉ. రోహిణి యొండె నొండెను నరుంధతి గాక మనుష్య జాతియే, యీహరిణాక్షి చెల్వమున యేత్తెఱ చూడ్కులనాఁచి కోలకాదు విరా. 1-295

2. ఏపు, చేవ, విజృంభణము.

చ. మఱియు నొకండు వించె పవమానతనూజుని చెయ్యిఁ బెన్గదల్, విఱిగి ధరిత్రిఁబడ్డయెడ వేగమె వచ్చి శిరంబుఁదన్నె నే, త్తెఱ గల యప్పు శత్రు నవధీరితుఁజేయుట యొప్పుఁగాక యే, పఱిసఁ బరా భవించిన జనావళి నవ్వరె నొవ్వరే మదిన్. శల్య. 2-387

సీ. అక్కుమారుఁడు దరహాసాభిరాముడై భల్లమొక్కటి దొడ్గి విల్లు దునిమి యేత్తెఱ నిరుపదియేను దూపులు వడి నతరింప శల్య. 1-254

మ. తఱికిం జొచ్చి కడంగిపోరు విజయున్ దారవ్వాలం జూచి యేత్తెఱఁ బాంచాల సుతుండు సత్వరగతిం దేరద్దైన్ సారథిం, బలుపం బంచి. భీష్మ. 2-253

క. నినుఁ దలపడఁ జూచిన యీతని యేత్తెఱ మంట నొరఁగఁ దలఁచు మిదుతయ్యబ్బన కెనయైనాకుం దోఁచిన యది క్రమందింపు మితని శిత విశిఖములన్. కర్ణ. 2-348; కర్ణ. 2-368

3. వడి, వేగము, రయము.

క. కేకయులేవుర బలములు, నాకులతం బొంద మార్గణాసారమునం, జీకాకు పఱిచె భీష్ముఁ డనేకగతులఁ దన రథంబు నేత్తెఱ మెఱయన్. భీష్మ. 1-201

క. చక్కఁడవి కడఁగి రథికులు, పెక్కండ్రు విశాత విశిఖ భీమాకృతిఁ

వే,రుక్కునఁ బోడివిరి నరు నతఁ,డెక్కుడు మదమొలయఁ జేతి
యేడ్తెఱ సూపెన్. (ఏడ్తెఱ = లాఘవము) ద్రోణ. 3-42

4. హానిక.

మ. విరథుండై పాలివోని వీరమునఁ బృథ్వీభాగ సంచారియై, శరజాలం
బుల భీమసేనసుతుఁ డాశ్చర్యంబుగా నీ మఱం,ది రథం బేడ్తెఱగప్పె
కర్ణ. 1-149

5. శక్తి, సామర్థ్యము, నేర్పు.

చ. ...రూఢికి నెక్కిన సూతవృత్తిమై, నని నడిసన్న యేడ్తెఱ బృహ
న్నలకుం గలదంబుజాననా. విరా. 4-15

చ. ...ఎల్లెడల నాశసి బాహుబలాఢ్యుఁడైన యొక్కని రథమేడ్తెఱం గడపఁగా నియమింపుము రాజనందనా. విరా. 4-35

6. పరాక్రమము

ఆ. ఇట్లు దొరలు నొవ్వ నేడ్తెఱఁ దనచేతి, కోలఁది సూపి క్రీడి నెలఁగి
దేవదత్త మొత్తుటయు. విరా. 5-67

ఉ. ...తమునిందఱఁ దీవ్రశరాగ్నిఁ గాల్పఁ బెం,పెక్కిన పాండునంద
నుల యేడ్తెఱఁ దొల్లియుఁ దారెఱుంగరే. ఉద్యో. 4-54

7. తేజస్సు, కాంతి.

ఉ. ...నేల,కెం,పెక్కుచు వచ్చు దివియల యేడ్తెఱ సోయగమందెఁ.
విరా. 2-319

ఉ. అప్పుడు భీష్ములేమి హృదయంబుల నమ్మలికంబు గూఁడగా,
నెప్పటి చందముల్ విడిచి యేడ్తెఱఁ దక్కిన చూడ్కులొండొరు,
న్నెప్పల మాటునం బొలయ నీ సుతుపాలికి వచ్చు రాజులం,
దిప్పు దళండు రావలవదే యని కర్ణుఁ దలంచి రందఱున్.
ద్రోణ. 1-14

8. ఉత్సాహము.

క. తలచుట్టు చుట్టెఁ గుండలములు పెట్టెను ద్రిండు గాఢముగఁ
గట్టెఁ గరంబుల వలయంబులు గనుఁగొని, యొలన వ్రాలయంగ
నెక్కె నేడ్తెఱ రథమున్. విరా. 4-165

సీ. అంత శల్యుండును శాంతనవుండును, నతనికిఁ దోడ్పడి యదరి భీము
ఆ-వేయఁ దొడఁగుటయును నేత్తైల ద్రౌపదేయులును దానుఁ
గవిసి యుగ్రగతిలఁ, బటు రయమున్మై సుభద్రాసుతుండు ద్వారాక
నిశితతుల వారిఁ బొదివె. భీష్మ. 2-284

ఏడ్పు దే. వి.

రోదనము.

ఉ తిట్టులఁబోయి యక్కొలువు తేఁకువ వారలలోని కింతిఁదానట్టులు
దుస్ససేనుఁడదయాకృతి ముం దలవట్టి యీడ్వఁగా, నెట్టు సహించె
మామ సతి యేడ్పుచెలుంగున కెట్టు లోర్చె.
ఉద్యో. 1-347; ద్రోణ. 4-194

ఏణము సం. వి. అ. పుం.

పెద్దకన్నులుగల నల్లయిఱ్ఱి.

ఉ. ...ఎంతయు నుదగ్రగత నా బకవైరి గ్రక్కునన్, వాని నడంగ
బట్టి పడవైచి మహోగ్రగత నాక్రమించెఁ బంచానన మేణముం
బొదువునట్లు. విరా. 1-350; శాంతి. 5-362; మౌస. 82

ఏతద్ సం. సర్వ. (ద్)

ఈ (ఇది సమాస పూర్వపదముగానే తెనుఁగున నుపయుక్తము)

వ. జనక సులభా సంవాదం బను నితిహాసంబు గలుగు దాన నేతత్సం
శయంబు వాయు దానిం జెప్పెద వినుము. శాంతి. 6-169

వ. ఏతద్వ్రతానుష్ఠానంబు. అశ్వ. 4-79

వ. ఏతత్ప్రయోజనంబు.
శాంతి. 3-53; శాంతి. 4-387; శాంతి. 5-228

ఏతదీయము సం. విశే. (అ. ఆ. అ.)

దీనిది.

వ. నాఁడు రథస్థుండ వయిన నిన్ను నేతదీయంబయిన యర్థజాతంబు
వినిపించితినని యప్పురుషవరుతోడం బురుషోత్తముండు వెండియు
నిట్లనియె. అశ్వ. 1-226

ఏతన్మాత్రుఁడు సం. విణ. (అ. ఆ. అ.)

ఇంతమాత్రమువాఁడు, సామాన్యుఁడు.

శా. ...మాద్రి పిన్నకొడుకేతన్మాత్రుఁడే చూడఁగన్.

విరా. 2-209

ఏతాదృశము సం. విణ. (అ. ఈ. అ.)

ఇటువంటిది, ఈ విధమైనది, ఇట్టిది.

క. మహితాత్మక యేతాదృశ, మహిమంబు సువర్ణమది సమంచిత తేజో,మహనీయము తద్దానము, మహత్త్వ మా శివుఁడ యెఱుఁగు మాకుం జూడన్. అను. 8-152; అర. 6-192

ఏతెంచు దే. అ. క్రి.

ఏఁగుదెంచు.

1. చనుదెంచు, వచ్చు.

తే. వేడ్క దొడివ్రూసికట్టి యవ్వీరటుఁ డుత్త,రుండు దోఁ జనుదేరఁ గొల్వుండు బుద్ధి,నచటి కేతెంచి కని విస్మయంబు నొంది, యెల్లి దంబుగఁ దలఁచుచు నిట్టులనియె. విరా. 5-317; విరా. 2-318

2. తీసికొనివచ్చు.

సీ. ...యాదవేంద్రుఁ, శవము సుస్నాతంబుఁ జందన చర్చా స,మేతంబుఁ జీనాంబరాతిశోభి -తే- తంబు నాభరణ స్ఫురితంబు మాల్య,యోజితంబును గాఁ జేసి యాజక ప్ర,యుక్త మంత్రతంత్ర స్ఫుట యోగమిం పొ,నర్ప నేతెంచె సామగానంబు సెలఁగ.

మౌస. 141

ఏది సర్వ. ఏది ($\sqrt{}$ ఏ[3] - ఏ శబ్దమునకు అమహన్మహత్యర్థక ప్రథమైక వచనము) బహు. ఏవి (అమహదర్థకము)

1. ప్రశ్నార్థకము.

ఆ. ఏది కులము నామమెయ్యది యెవ్వరి,దానవు. విరా. 1-312

ఆ. దీనికేది తుది యుపేంద్ర. స్త్రీ. 2-44

క. ...సంజయ, కై వారము సేసె దీవు కౌంతేయుల వా,రేవిరణ సాధనమ్ములు,గా వెఱవక నడచువారు కౌరవుల పయిన్.

ఉద్యో. 2-227

ఆ. ఏది కారణముగ నెవ్వరెచ్చోట నీ, కేమి కీడొనర్చిరి. విరా. 2-156

2. యచ్ఛబ్దార్థకము.

'అది' అను దానితో అన్వయము నపేక్షించును.

తే. ...పార్థుండు బయలు మెఱసి సమయంబు దప్పె నీ వెఱిఁగి దీని, కేది దగు నది సేయుము మేదినీశ. విరా. 5-868

మ. ...హితము ధర్మంబున్ విచారించి చూచి తగుం బొమ్మని యేది పంచి తది నిశ్చింతంబునం జేసి యున్నతిఁ బొందంగల నారమై యునికి కృష్ణా నేఁడుగా వచ్చెనే. ఉద్యో. 3-80

3. కాకువును దెల్పును.

శా. బాలక్రీడ మహాసుర ప్రకరమున్ ఖండింపఁడే యెప్పుడుం, దైత్రి లోక్యంబును భక్తియుక్తిఁ దగ నారాధింపడే యట్టి శౌర్యాలం కారు మహాత్ముఁ డా సరకు సేయం డచ్యుతున్ మమ్మతం, డేలా కైకొను నా సుయోధనుని యందెగ్గేది యూహింపఁగన్. ఉద్యో. 2-145

ఎగ్గేది = ఎగ్గులేనేలేదు. అనఁగా అన్నియు ఎగ్గులే అని భావము.

ఏదు[1] అ. క్రి.

1. చెడు, తప్పు, తొలఁగు, నశించు.

క. అప్పుడుఁ బరిజనములుఁ దనుఁ, దప్పక కనుఁగొనుచు నుండఁ దగ వేది కరం బొప్పని తమకము చిత్తముఁ గప్పికొనుట మత్త లంబు గదురఁగ నచ్చెన్. విరా. 2-86

సీ. ఘోష యాత్రావిధిఁ గురురాజుఁ జెఱవట్టి, మానమేదిన చిత్రసేను కంటె. కర్ణ. 2-24

శా. పెంపేదం దమకిట్టి తక్కువలు రూపింపంగనేలా ? ఉద్యో. 3-108

తే. తన కులంబునఁ బుట్టిన ధార్తరాష్ట్రి, లన్నదమ్ములతో విగ్ర హంబు గొనుట, కుమ్మలించి వివర్ణత వొందినట్లు. గంది యెంత యుఁ జెలు వేదెఁ జందురుండు. ఉద్యో 2-107; శాంతి. 4-112; శల్య. 2-228 (సం.ము)

2. ఉడుగు.

మ. ...స,త్వరతన్ నల్గడఁ బాఱ నవ్విభుఁడు గర్వంబేది వెల్వెల్లఁగన్.
కల్కి. 1-302

ఆ. చలన మేది పుట్టుఁ జావునుం బిరువెట్టి, యామిషార్థిజనుల నపహ
సించు, చెలమి తోడలేమి కలిమి వాటింపని రమణునికి యజగర
వ్రతఁబు. శాంతి. 4-62

సీ. వెగడునఁ జెయ్యేది వేగంబ తేఱి సం,శప్తకు లర్జును సాయకముల.
(ఇది స. క్రి. యు నగును) కర్ణ. 2-229

3. లేనిదగు, పోయినదగు.

క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం, డిట్టట్టరుగంగ నుపాయ మేది యొక
నిచే, బట్టువడెఁ దనదు డెందము, పట్టువదలి చకిత వికల భావేం
ద్రియుఁడై. శాంతి. 3-198

స. క్రి.

పొందు.

శా. పాండుక్ష్మావరసూను సైన్యములు దర్పంబేదుడున్.
ద్రోణ 4-9-7

ఉ. ప్రల్లదమేది యిట్లు శిశుపాలుఁడు వజ్రహతాద్రితుల్యుఁడై, త్రె
ళ్లుడు. సభా. 2—69

ఏదు² దే. వి.

ముండ్ల పంది.

వ. ఇట్లు విరథుండును విశిఖక్షత దేహుండునునై యతఁ డేదు వెరిగి
నట్లు నీదు మఱందియగు వృషకు నరదంబుమీఁది కరిగె.
భీష్మ. 3-80

ఏదువెరుఁగు; ఏదువెఱుగు దే. అ. క్రి.

ముండ్లపంది విజృంభించు.

వ. ఇట్లు విరథుండును విశిఖక్షత దేహుండునునై యతం డేదువెరిఁగి
నట్లు నీదుమఱందియగు వృషకు నరదంబు మీఁదికరిగె.
భీష్మ. 3-80

వ. సుభద్రా తనయుం డతని రథ్యంబులను సారథినిం జదియమోఁది మనజోదుల యమ్ముల నేదు వెఱిగిన చందంబున సౌబలుని దెసకు నడచి యాతనికి నడ్డపడిన. ద్రోణ. 2-119

శ్లో. శరాచితాంగస్సౌభద్రః శ్వావిచ్ఛ్రత్పత్య దృశ్యత. ద్రోణ. 49-6

వ. అయోధ్యాధవరుండు దురగసారథి సహితంబుగా రథంబు శకలం బులుసేసి యతని తను వేదు వెఱిగిన తెఱంగుగా మెఱుంగుటమ్ము లు గిరికొల్పినం గెరలి యన్నిశాచర నాథుండు (ఘటోత్క చుండు) ద్రోణ. 5-207

శ్లో. సోఽదృశ్యత ముహూర్తేన శ్వావిచ్ఛ లలితో యథా.
సం. భా. ద్రోణ. 176-55

సీ. ...అతఁడొండొక చాపమెత్తి తఱచుటమ్ముల నేదు వెఱిగిన చం దంబు, నేసె రయంబునఁ జిత్రసేను. కర్ణ. 1-97

(ఏదు వెఱిగిన - అని సం.ము)

ఈ ప్రయోగములలో మొదటి ప్రయోగమునందు మాత్రమే ఆనంద, సం.ము లందు లఘురేఫము గన్పించుచున్నది. వెఱుగు = విజృం భించు అర్థములో శకటరేఫమే నిఘంటువులఁ గానవచ్చుచున్నది.

ఏనగు; ఏనవ దే. విణ.

ఐదవ.

వ. ద్రుపదు నేఁటికి డెబ్బదియేనగు దివసంబునం బౌషమాసంబున శుక్లంబున నష్టమియు రోహిణివాఁడు స్వయంవరం బని ఘోషిం పం బంచి. ఆది. 7-24

వ. ఏనవనాఁటి రాత్రి సనుటయుం దెల వేగునప్పుడు ధనంజయుండు సేనాపతి రావించి మకర వ్యూహంబు సంఘటింపుమని నియ మించిన. భీష్మ. 2-344

ఏనస్సు సం. వి. స్. న.

పాపము.

క. మానసముల నింద్రియముల, నేనియుఁ జేయంగబడిన యేనఃపుంజం

సీ. నిర్మలేతిహాసము, వీనుల నొక్కింత సిలుక విరియు సకలమున్.
స్వర్గ. 88

ఏనాళ్లు దే. వి. బ. (ఏను + నాళ్లు)
అయిదు దినములు.

క. నానాస్త్ర శస్త్రచయ ఖడ, ఖానలముం గవియఁ జేసి యత్యుగ్రగ
త నే, నాళ్ళన యప్పాండవ, సేనా సాగరము నిపురఁజేయుదు
నధిపా. ఉద్యో. 4-416

ఏని; ఏనియు నేని (ఏన్ అనునది 'ఏనియున్' అను దాని సంక్షిప్త
రూపము)

1. (చేదర్థకము.)

(క) పక్షాంతరమును దెల్పును.

వ. నా వలనం బ్రయోజనంబు గొనవలయునేని నొండుమాటలు
దక్కి పనులం బరికింప నియోగింపుము. విరా. 1-286

(కొనవలయునేని = కొనఁదలఁచిన పక్షమున)

ఆ. ఎఱిఁగి రేనిఁ జాల నెగ్గు వాటిల్లు (ఎఱిఁగిన పక్షమున) విరా 1-47

మ. అది గాదేఁ దెగి బంటవై యయుబము (కాదేన్ = కానిపక్షమున)
ఉద్యో. 3-93; విరా. 3-3; కల్యా. 1-48

ఆ. సభకు వచ్చి ధర్మసందేహ మడిగిన, నెఱిఁగి చెప్పకుండిరేని సత్యు.
లనృతదోష ఫలమునం దర్ధ మొందుదు, రనిరి ధర్మవేదులైన
మునులు. (చెపకుండిరేని = చెప్పని పక్షమున) సభా. 2-237

(గ) వికల్పమును దెలుపును.

క. మానవ నాయక యగ్రజుఁ, డైనను నమజన్ముఁ డేని నన్యాయంబుం
బూని సహోదరులకుఁ గీ, డైన నతఁడు దండ్యుఁ డండు రవ నీపతికిన్
అను. 4-136

(అగ్రజుండు గాని యనుజన్ముఁడు గాని) అర. 1-54

చ. సందేహములేమిని దెలుపును. -తే- పాండుపుత్రుల కేను దప్పని

మనంబు, గలుగు దానన యేని నొకమలమిత్ర, కీచకుని దెస నన్నొక
కీడు తెరువు, వొరయకుండంగ రక్షింపు కరుణతోడ.

విరా 2-109

2. అప్యర్థకము.

(క) ఉత్కర్షమును దెల్పును. (ప్రాశస్త్యమును దెలుపును.)

మ. వనితావేషము గల్గియున్నయది చెల్వం బా(డుచందంబుగా, దు
నిరూపింప మహానుభావశయు నిర్దోషత్వమున్ రాజసంబును శోభి
ల్లెడు నెవ్వ(డేనొక జగత్పూజ్యుండు గ్రీడార్థమిట్లాకరం దాల్చిన
రూపుగావలయు మీరూహింపు(డా యట్లగున్. విరా. 1-231

(ఎవ్వరేన్ = ఎవ్వరో యొకమహాత్ము(డు)

ఆ. ఆడరు శోకవహ్ని యాఱనేర, దింద్రపదవి నేరె నేనియు(గావున,
ఖండనంబు సేయకుండువా(డ. భీష్మ. 1-198

(గ) అపకర్షమును దెలుపును (నికృష్టతను దెలుపును)

ఆ. ఎవ్వరేని యింటి కెద్దియే నొకటికి, నన్ను(బంప(దగునె నన్నువా(డ
కొలుచునెడ ననుజ్ఞగొననె నీచములగు, పనులకేను జాలకునికి
నెప్పి. విరా. 3-96

(ఎవ్వరేని = ఒకానొకనికృష్టుని- ఎద్దియే నొకటికి = ఏదియో యొక
నికృష్టమైన పనికి) శాంతి 2-288

శా. ఎచ్చోనైనను నిల్చు నా(కటికి నేమేనిం గొనున్ రాత్రియైనచో
నెమ్మి శయించు నగ్నిపరిచర్యం బాసి వర్తించు (ఏమేనిన్ = ఏది
చిక్కిన అది)

చ. ...ప్రతీపు(డిట్లనియె నంబురుహానన యగ్నిసాక్షికం, బున(బరిణీత
వైన పతి(బోల్పగ నొక్కతె(గాని యన్యులన్, మనమున నేనియుం
దలపవు మానిని. ఆది. 4-137

(చ) వివక్షింప వీలుగామిని దెలుపును

చ. అధిపుమఱంది సింహబలు(డప్పుకు క్రొమొక్క(గవచ్చి నన్ను న,త్యధిక
మనోజరాగమతియై కను(గొంచు(గడంగి యెన్నియేన్, విధము

లఁ బల్కి నాకుఁ దనవిన్నను వెల్లను జూపి చెప్పి మ్రానధనవిహీనతం జెనకినం గడు నేవము పుట్టి యయ్యేడన్. విరా. 2-170

(ఎన్నియేన్ = ఇన్నియని వివరించి చెప్పుటకు వీలులేనన్ని)

3. నిర్ధారణము లేమిని సూచించును.

క. వచ్చితి ననవుడు విని జను, లచ్చెరువును సందియంబు నడరెడు మదితో, నిచ్చెలువ కడుపుఘూటికి, నెచ్చటనే నిలుచునట్టె యిది పలుకగునే. విరా. 1-299; ఆది. 1-150; ఆది. 5-188

(ఎచ్చటనేని = ఈచోటాచోటు అనకుండ ఎచ్చటనైనను)

క. అట్టియెడం గొందఱు, జననిఁ దొఱఁగి యెక్కడేనిఁ జనిరి (ఎక్కడకో-ఇదమిత్థమని చెప్పుటకు వీలులేదు.) అను. 1-196

వ. అది యెట్లని యడిగిన శర్మిష్ఠ లజ్జావనత వదనయయి యిట్లను నెందేని నుండి యొక్క మహాముని సకల వేదవేదాంగ పారగుండు వచ్చి ఋతుమతినై యున్న నన్నుం జూచి నాకుఁ బుత్రోత్పత్తిఁ బ్రసాదించె ఆది. 8-181

(ఎందేనినుండి-ఎచ్చట నుండియో - ఇచ్చటనుండి యని చెప్పుటకు వీలు లేదు.)

4. వాక్యాలంకారముగ నుపయోగించును.

శా. మనకుఁ బాండురాజ తనయ వర్గమునకుఁ, గయ్యమయ్యెఁ బెద్ద కాలమేని, నెదురుచూచుచుండ నొదవె నివ్విధ మిందుఁ, బూనిచేయ వలయు దాని వినుము. భీష్మ. 1-75

(పెద్దకాలమేని = పెద్దకాలము)

ఉ. ఇంబుగ సర్వలోకజను లెవ్వనియేని ముఖామృతాంశుబింబంబున నుద్భవంబయిన భారత వాగమృతంబు కర్ణరంధ్రంబను నంజలిం దవిలి త్రావుదురట్టె మునీంద్రలోక వంద్యుం బరముం బరాశర సుతుం బ్రణమిల్లి కరంబు భక్తితోన్. ఆది, 1-76

(ఎవ్వనియేని = ఎవ్వని)

('పని' కళగాఁ గూడఁ గొన్ని ముద్రితప్రతులఁ గానవచ్చుచున్నది)
ఎటయేని పోయెదన్. ద్రోణ. 2-288 సం ము

ఏనిక వి.

ఏనుఁగు.

సీ. ఏనిక బదమున కెలయు తేఁటుల మొత్తములు. భీష్మ. 1-104

ఏనికపోరు వి.

ఒక యేనుఁగు మఱొక యేనుఁగుతోఁ జేయు యుద్ధము.

వ. తమ్ముఁ జేన లేనికపోరు సూచునట్లు సూడం బోరి పోరి

ద్రోణ. 4-262; శల్య. 1-171

ఏనికలావు వి.

ఏనుఁగు బలమంత బలము గలవాఁడు.

క. నీ నమ్మిన భూరిశ్రవు, డేనిక లావు. శల్య. 1-26

ఏను[1] నేను (బహు. ఏము)

వ. ఏనును భక్తిమయంబగు సాష్టాంగదండప్రణామం బాచరించి.

విరా, 1-13

ఉ. ...వంకమాట లే, నేర. ఉద్యో. 3-96

సీ. ఏము సంపితిమని యించుకేనియు నహంకారంబు వారికిఁ గలుగదు. అను. 5-58

ఏను[2] సర్వ. బొ.

1. అయిదు.

తే. రాధాసుతుం డేసె నిరువదియేను నారాచములు. కర్ణ. 2-212

ఉ. ...తదీయ దేహముల్, ధీరుఁడు సూచెఁ దాళసముదీర్ణ తఁ బొల్చినవాని నేనిటిన్. ఆది. 7-376

2. పంచజ్ఞానేంద్రియములు. 1) త్వక్కు 2) కర్ణము. 3) చక్షువు (కన్ను) 4) జిహ్వ. 5. ఘ్రాణము (ముక్కు.)

తే. ఒకటిఁ గొని రెంటి నిశ్చలయుక్తిఁ జేర్చి, మూఁటి నాల్గింటఁ గడు వశ్యములుగఁ జేసి, యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు, విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు. ఉద్యో. 2-37

చూ. వివరమునకై 'ఒకటి'

ఏనుంగు; ఏనుఁగు వి.

గజము, దంతి.

ఆ. వసుమతీశుపాల వర్తించు నేనుంగు, తోడనైన దోమతోడనైన, వైరమగు తెలుంగు వలవదు. (ఏనుంగు = మిక్కిలి గొప్పవాఁడు)
విరా. 1-189

క. ....తామర, కొల నేనుఁగు పొచ్చినట్లు గురువుగఁ జొచ్చెన్.
విరా. 3-188

క. ఆ తే రయ్యేనుఁగెత్తె నాకసమునకున్. శల్య. 1-316

ఏనుఁగుకయ్యము వి.

ఏనుఁగుమీద నెక్కి చేయుయుద్ధము-ఏనిక కయ్యము.

వ. అక్కురునాథుం డేనుఁగు కయ్యంబునకు నెరవుగల గళింగ వంగాంగ మగధ సుహ్మ పౌండ్రాది దేశంబుల బలంబుల గవియించిన. కర్ణ. 1-342

ఏనుఁగుకొమ్ము వి.

అస్త్ర విశేషము.

క. అమ్ముల నేనుఁగు కొమ్ములను, నమ్మత్తగజమ్ము నొంచి.
భీష్మ. 2-246

ఏనుఁగునకు సిడులు నూపినట్లు; ఏనుఁగునకు సిళ్లునూపినట్లు

జాతీయము.

ఏనుఁగునకు అంకుశములు చూపిన విధముగా, అంకుశములను జూచి యేనుఁగు విజృంభించినట్లు విజృంభించి-అని భావము 'సిడులు' అను బహువచన ప్రయోగము ఏనుఁగు విజృంభణాతిశయమును దెల్పును.

క. కనుఁగొని సాత్యకి యేనుంగునకు సిడులు నూపినట్లు కోపంబున భీష్ముని మీఁదఁ గవిసి యుజ్జ్వల, సునిశిత భల్లంబు నేసె సురలు నుతింపన్. అను 2-267

తే. అపుడు రాధేయుఁ డిమ్మెయి ననుజుపాటుఁ, జూచి యేనుంగునకు సిళ్లు నూపినట్లు, గవిసి హయముల మత్స్య భూకాంతు తనయు,

నేసి పండ్రెండు శరముల నేసె నరుని. విరా. 5-81

ఏనుఁగు మొగసాల వి.

యామకుంజరములుండెడి ముఖశాల, మొదటి మొగసాల (యామకుంజరములు=మూఁడుగంటల కాలము కావలి కాచు ఏనుఁగులు.)

వ. నారాయణుండు సమ్మర్దమందగమనంబునం జని మణి తోరణసుందరం బగు రాజమందిర ద్వారంబు ప్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి యేనుంగు మొగసాలఁ జొచ్చి యరదంబు డిగ్గి.

ఉద్యో. 2-176; ద్రోణ. 3-7; శాంతి. 1-360

ఏనూఱు దే. సర్వ. (ఏను² + నూఱులు)

అయిదు వందలు.

వ. జయద్రథుండు రౌద్రం బెసంగు వేగంబు మెఱసి మెఱుంగుటమ్ము లేనూ ఱతనిపై నడరింప. భీష్మ. 3-56

ఏపడఁచు దే. స. క్రి. (√ఏపు)

1. గర్వమడఁచు—అణఁచు.

మ. ...ఏపడంపుము రిపు న్సంరంభివై. కర్ణ. 2-307

2. చంపు

క. విను మేను గల్లసారెలు, గొని కపటవు నెత్తమాడు కుశలతఁ గ్యాదోఁ పునివారి నేపడంచుట, ఘనశౌర్యము సైర కేళి గాని దురాత్మా. శల్య. 2-281

ఏపడరు దే. అ. క్రి.

విజృంభించు.

మ. ...మన యర్జునద్విపము క్రోధావేశ దుర్దాంత దర్ప విలాసోద్భట భంగి నేపడరి కౌరవ్యాంబుజ శ్రేణిఁ జిక్కు, వడం జేయదె యొక్క వ్రేల్మిడిన నీకున్ వేడ్క సంధిల్లఁగన్ విరా. 1-56

ఏపఱు దే. అ. క్రి.

ఉత్సాహము చెడు, గర్వమడఁగు.

వ. అట్టియెడఁ దమమీఁది మామసులు వడినం జెడి తిరిగెడు హాయగజ

స్యందనంబులు దురంగ మాతంగ స్యందనంబులు రూపఱిన నేపఱి
మెలంగు నయ్యె యారోహకులునై.

భీష్మ. 2-91; భీష్మ 3-289

క. మఱియును శరశతము మెయిన్, గిఱిగొలిపిన వృష్ణి వరుఁడు
గినియఁగలే కే,పఱియున్నఁ జూచి యార్చుచు, మెఱసిరి నీ తనయు
లుబ్బుమిగిలి నరేంద్రా. ద్రోణ. 3-271

ఏపారు దే. అ. క్రి. (ఏపు+అరు)

విజృంభించు, చెలరేఁగు

క. చాపాచార్యుఁడు సాత్యకి, చాపము దునుమాడి సూతు సమ్మూ
ర్ఛితుఁగా నేపారి యేయ రథవ్యాపారము దాన నడపి యతఁ
డని సేసెన్. ద్రోణ. 4-52

క. అపస్నిద్ధులు సైన్యాటోప సమేతముగఁ గవియుడును బాంచాల,
క్ష్మాపాలసుతుఁడు భీముఁడు, నేపారిరి నీదుసేవ యెసకం బడఁగన్.
భీష్మ. 2-378

2. అతిశయించు, ఎక్కువగు

క. ఏపారి తొల్లి త్రేతా, ద్వాపరముల సంధి నొక్క వఱపుఁ ధరిత్రీ
తాపంబుఁ జేసె జనముల, పాపంబున వత్సరములు పండ్రెం డధిపా.
శాంతి. 3-279

ఆ. దైవ విహిత మగుటఁ దప్పింపరాకున్న, యట్టి యల్పదుఃఖ మను
భవించి, తింక నిట సుఖంబు లేపార నాతోడ, విహరణం బొనర్పు
విమల చరిత. స్వర్గ. 42

శా. ఈడం బోవక పీఁకమైఁ బొడువఁగా నేపారు ఘోరాజి.
ఆది. 1-69

3. శోభిల్లు, ప్రకాశించు.

సీ. దీని వసించుటఁ దా నొప్పి పెంపున నేపారు మందిరం బెద్దియొక్కొ.
విరా. 2-30

సీ. కిసలయహస్త కెంగేల నేపారు క్రొమ్మించను లేయెండ మిగులఁ
బర్వ. విరా. 2-37

4. ఒప్పు.

శా. ...శ్లేమంగేమఁగుఁ దాఁకునట్లు సమరంబేపారఁగా నయ్యెడన్.
విరా. 5-191

5. అధికముగాఁ గలుగు.

మ. ...అద్దు మండపము సంక్షోభింపఁగా నేతుఁ గట్టలుకన్ బెబ్బులి
గోల వేసినటు లుగ్రాకార మేపారఁగన్. విరా. 2-281

ఏపు దే. వి.

1. ఔద్ధత్యము, గర్వము.

సీ నేలయు నింగియుఁ దాళములఁ గాఁ జేసి, యేపునరేఁగి వాయించి
యాడ. విరా. 1-184

శా. ఈ కౌరవ్యుల నెల్లఁ గాచికొవవే యేపొప్ప రెందుం దుదిన్, శోకం
బొందక వేగమైఁ గదలి కృష్ణుంగూడఁబోవే నృపా. ఉద్యో. 4-24

2. పరాక్రమము.

క. .. నరుఁ డేపున ముట్టిన నతని పొంతఁ బోదుమె యధిపా.
విరా. 4-198

3. బలము, శక్తి.

ఆ. యోగబలము లేని యొకతఁగి యోగి బల్, ద్రోపులేని, మీను నేపు
లేని, మృగము వలయుఁ మరియు దెగిపోవ ములుకంగ, లేనియట్ల
శవము లోన వడఁగు. శాంతి. 5-578

4. అధిక్యము, అతిశయము.

సీ. వకారణంబున నేమయ్యెనో వానయేపునఁ దెగియెఁగా నోపు
నకట. శాంతి. 8-810

ఉ యుద్ధముమీఁది వేడ్కయు మహోగ్ర విరోధుల నల్కఁజేయు ధ
ర్మోద్ధతియున్ సుయోధనుని యున్నతి నైపని యేపు.
ఉద్యో 3-65

5. ఉత్సాహము.

ఉ. అప్పు దేపడంగి యన్నిసేవలు భీష్ముగరథము పొంత, కొదిగె.
విరా, 5-154

తే. ఏచి దుర్యోధనుండు చేపీచి యెలుఁగు, చూపి పురికొల్ప నెంతయు నేపు మిగిలి, మనబలంబులు పాండుకుమార సైన్య, పఙ్క్తితోఁ దాఁకె నత్యంత సంకులముగ. భీష్మ 2-28

తే. అఁట వృత్తాంత మరయంగ ననుదినంబుఁ, దగిన, వారలఁ బుచ్చుచుఁ దలఁకుచుండు, నేను నదియాదిగాఁ జింత నేపుదక్కి, స్రుక్కియుండియు రాజుల నడుక్క మడఁతు. ఉద్యో. 4-161

6. విజృంభణము.

ఉ. ఆ పరమేశ్వరుం డితని కప్పుడు దివ్యరథోత్తమంబునుం, జాపము నస్త్రకోటియుఁ బ్రసన్నత నిచ్చి రణంబునందు నీ,యేపున కోర్వ దేవతల కేనియు దైత్యులకేని రాదు పొ,మ్మోపగ ఫని గెల్వుము మహిం జరణం బిడకుండ మాటలోన్. శాంతి. 2-437

7. విధము.

ఉ. ఇమ్మెయిఁ దమ్మునిం దునుము నేపు గనుంగొని యోహటించి యుగ్రమ్మునఁ జెంపఱం దొలఁగెఁ గర్ణుఁడు. ద్రోణ. 2-55

మ. ...కుంభజుండు విలసద్దోర్దండ చండాకృతిం, దెరలం బైఁ జను దెంచు నేపు మనలం దీర్పంగ నోపుం దుదిన్. ద్రోణ 5-303

8. అనురక్తి.

క. పాపంబులు కర్జము లతి,యేపునఁ జేయంగ నవియు నింపగు ధర్మ, వ్యాపారంబు లకార్యము,లై పరిణతిఁ బొందెనేని నట్టుల చెల్లున్. ఉద్యో. 2-69

9. వాఁడిమి.

వ. ...కృపాచార్యుల తూపుల యేపు రథ్యంబుల నొంచి సారథి గ్రొవ్వడంచి యాద్రుపద నందను తనువు నెత్తుటం దోఁచి యుల్లంబు గలంచె. కర్ణ. 1-155 (చూ-కర్ణ. 1-168)

10. శ్రమము.

తే. చేసినది సేయుచున్నది సేయవలయు,నది యనంగల కార్యంబు లందుఁ దగులు. వాని మృత్యు నేపునఁ దనవశముఁ జేయుఁ, గాన

కాలంబు నేమనఁగాదు తండ్రి. శాంతి 4-28

సీ దుఃఖంబు సుఖమును దోడివ సంసారమునకుఁ దద్వశగతిఁ బోవు నరుని, యాత్మ నంబుదము గాడ్పపహరించిన విధంబునన నవి సెలుచు నేపున. శాంతి. 1-219

శ్లో. తదస్య చేతసామాశు హారత్యభ్రమివానలః. సం. భా. శాంతి. 28-6

ఏపుటడవి వి. (√ఏపు + అడవి)

ఘోరారణ్యము.

సీ అరులునేసిన మహా పరిభవక్లేశంబు, వాపంగ నోపక యేపుటడవి, నురు దుఃఖితుల సహోదరుల నందఱఁ బెట్టి, చను దెంచి మిన్నక చనిననన్నుఁ, దగువారు జగములోఁ దెగడరే. అర. 1-294

"భ్రాతౄన్ త్రస్తాన్ విపినే త్యక్త్వా" సం. భా. 37-86

(నార్పంగ కడగి యీయడవిలోన - అనుపాఠాంతర మే సరిపోవు చున్నది).

ఏపుడుపు దే. స. క్రి. (√ఏపు + ఉడుపు)

జయించు, నిర్జించు, త్రుంచు.

ఉ. ...శత్రు నేపుడిపి పోయెదు వాఁడవు గావు. విరా. 4-192

ఏపుమాపు దే. స. క్రి. (√ఏపు + మాపు)

1. గర్వమడఁచు, త్రుక్కించు.

సీ. పడింట సాత్యకి యేపుమాపి ద్రోణ. 1-205

2. చంపు, సంహరించు.

వ. ఇట్లింద్రపౌత్రుండు గోసలేంద్రునిం దెగఁజూచినఁ జూచి యేచి తదీయ బంధుభూపతు లొక్కమొగి నురవడించిన నతండు వారల యేపు మాపి. ద్రోణ. 2-98

ఏపురేఁగు దే. అ. క్రి.

విజృంభించు, చెలరేఁగు.

ఆ. తండ్రి పుత్త్రుఁ డన్నదమ్ముఁడునాక య్యయ్యెర దెఱంగు వారు

నేపు రేఁగి, మఱియు మోఁదఁ గాలిఁబఱు గ్రమాఁకుగముల తె,ఱంగు దోఁచెనే మనంగఁ గలదు. మౌస. 5-8

ఆ కౌరవేంద్రుఁ డాదిగాఁగల భూపతు, లెల్ల నలిగి కలయ నేవు రేఁగి ఆది. 7-198

ఏప్రొద్దు వి.

ఎల్లప్పుడు, ఏనాఁడు.

క. సౌబలు నీతియుఁ గర్ణుభు, జాబలమును గూడి తనకు సామ్రాజ్యం బిఁ,గా బలసి వెలయువాఁడై, యాశే లూఱడు మనంబునం దే ప్రొద్దున్. కర్ణ. 1-222

ఏమఱు దే. స. క్రి.

1. మఱచు

ఆ. ...వాదుపతులు వెరపు లావు, నలఘు విక్రమంబుఁ గలుగు గంధ ర్వ శే,మఱరు నన్ను నొక్కమాత్రమైన. విరా. 1-328

2. ఉపేక్షించు, అలక్ష్యము చేయు.

సీ, ...చేరు నృపులకు వైరబంధ-ఆ-మెట్లు గలుగు దాని నేమఱకుం డుము. వారి యపులనున్నవారు మిత్త్రిలగుదు రెల్లభంగి నధిప యుదాసీను,లట సమీప వర్తులైన విభులు. ఆశ్ర. 1-66

ఉ. భీముఁడు ధార్తరాష్ట్రికుల భీషణ రోషుఁడు చిత్తమెప్పు డెల్లై మదమెత్తువో యతని యాగ్రహ వృత్తికి లోనుగాక మీ,రేమెయి నైన వంచన వహించి తొలంగుట మత్సమీహితం, బేమఱకుండఁ గావలయు నిర్విషమార్గములోన వాతనిన్. విరా. 1-177

క మఱచు నొకొ మఱవకుండియు, నెఱుఁగక యుండునొకొ యనలు డెఱిఁగియు నెడ నే,మఱునొకొ పుత్త్రిలఁ గావఁగ. ఆది. 8-314

అ. క్రి.

ప్రమాదపడు, మైమఱచు, జాగ్రత్త లేకుండు.

క. మన వంశంబున వృత్తం,బును తెంపును గానఁజాలు పుణ్యాసలివిదు, ర్జనులగు తులువం తలఁపుల,గన్గొని యేమఱక మెలఁగఁగాఁ వలయుఁజుమీ. విరా. 1-112

తే. మఱగి నీమూర్తిపైఁ గన్నుమనముఁ దగిలి,యుండనేమతి యుండి యొకొక్కమాటు, దలఁచికొని వారిదెస మదినిలుపు నప్పు,డెఱుఁగ నగువారు తెలఁగెఱుఁగు టెల్ల. విరా. 2-202

చ. ...ఏ,మతి శయనింతురే కడుఁబ్రమాదము సేసిరి బుద్ధిహీనులై. ఆది. 6-194

ఏమి దే. సర్వ. ఏ. ఔప. అనౌ.

(ఇది వాక్యముచివర నున్నపుడును దీనికి హల్లుపరమైనపుడును వైకల్పికముగా 'మి' లోపించును)

1. యత్కిమర్థకము, ఏది, ఏ.

సీ. ...తానుబరుల...గీ...దిక్కు పలుకక దివియెల్లఁ బిక్కటిలఁగఁ, దానయున్నట్లు గనుచు నేమేని గుడిచి. శాంతి. 5-142

క. ఏమి కులంబున వాఁడొకో, వామం బెద్దియగు నొక్కొ. విరా. 1-216

క. చీఁకటి రేయొదవ నేమిసేసెదొ చెప్పుమా. విరా. 2-271

క. నన్నడుగనేల నీవును, నన్నిచుఁడు నేమి మాటలాడితిరి. విరా. 2-278

ఉ. అయ్యరవిందగంధి కులమేమి చరిత్రము చందమెట్లు పేరెయ్యది. విరా. 2-40

ఆ. తనది యనక యేమి ధనమునఁ బ్రియమందు, నెద్ది కుడువకుండ నెసఁగు దృప్తి. శాంతి. 5-198

క. పురుషుం డేమిట సుఖియగు. (ఏమిట = దేనిచేత) శాంతి. 4-89

వ. అట్టియెడ లొక్క మొగిఁ దెక్కొనం దునిసిపడి యేడింటి యంగంబులో యను సందేహంబునకుం బట్టయి యున్న పదాతి గాత్ర ఖండంబులును. (ఏమిటి = ఎవరెవరి) ద్రోణ. 1-877

క. మనకడకు నేమిటికి వచ్చితొకో. విరా. 1-187

(ఏమిటికిన్ = ఎందులకు - అని భావము)

ఉ. ఏమిటికర్ణ భీము నటు లేటికిఁ దిట్టితి. ద్రోణ. 4-288

(ఏటికిన్ = ఎందులకు - అని భావము)

సీ. అర్థముల్ దుఃఖదోషాకరంబులు విను మేమిటిపై నాశ తెమిఁజేసి, పొరయవు నను దుఃఖములు మునినాయక మిథిల గాలంగ నేమి యును నాకుఁ, గాలని యట్లుండె. శాంతిః 5-875

(ఏమిటిపై = దేని మీఁదను అని భావము)

2 ఎట్టిది, ఎంతటిది.

క. ఏమి తపం బొనరించితి, భూమీశ్వర. ఆది. 8-208

(ఏమితపము = ఎంత యుత్కృష్టమైన తపము)

క. పదివేవురు రాజులు దన, కెదిరి పొలిసి రాశిభండి యేమిటివాఁడై, తుదిఁబోయి తన్ను నాజిం, గదియుచుఁ బొలియించె నియతిఁ గడ వఁగ వశమే. భీష్మ. 1-48

(ఏమిటివాఁడు = ఎంతటివాఁడు అనఁగా కొఱగానివాఁడు స్వల్పుఁడు అని భావము)

సీ. ఏమిటివాఁడవై యిచ్చితి పుడమి నీకనియెడు మాట యిట్లాడె దిపుడు. శల్య. 2-74

(ఏమిటివాఁడవు = ఏమి యధికారము గలవాఁడవు - ఏమి మార్గము పట్టినవాఁడవు)

ఉ. (కర్ణుఁడు దుర్యోధనుం జూచి యిట్లనియె) కర్ణము దప్పె నీ యెదురఁ గష్టపు మాటలకేల యోర్తు రీ, దుర్జనుఁడైన శాంతనవు దోర్బల మేటిది. ఉద్యో. 4-242; విరా. 8-225

(ఏటిది = ఏమాత్రపుది - ఎందుకుఁ గొఱగానిది)

3. సందర్భానుసారముగా దీని తర్వాత నుండదగిన విశేష్యము అధ్యాహారమగును.

క. నరనాథుఁ గొలిచి యలవడఁ, దిరిగితి నాకేమి యనుచుఁ దేఁకువ లేమిన్, మరియాదదప్ప మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని పుట్టక యున్నే. (ఏమి = ఏమి భయము) విరా. 1-122

ఉ. ...ఈతఁ డొక్కఁడున్, వర్జితుఁడైన నేమి ఉద్యో. 4-242

(ఏమి = ఏమి తక్కువ)

సీ. (అర్జునుఁడు) రామకృష్ణులు తపోరతులై ప్రవర్తించు, వనభూమి యారసికొని తదీయ సందర్శనమునకుఁ జనియెదనని వారి, నామంత్రితులఁ జేసి యేమి యనుచు-అ-టకుమ శోక మార్చుటకును దారుకుఁడాది,యయిన తగిన వారి నర్హ వచన, రచన మెఱయఁ బనిచి యుచితాప్త కతిపయ, జనులు దోడరాఁగఁ జనియె నధిప.
మౌస. 156

(ఏమి యనుచుటకును. ఏది కావలసిన నది పంపుటకు)

అవ్య.

ప్రశ్నార్థకము.

1. (ప్రశ్న).

వ. కురువంశ నిస్తారకా, నీరాకకుం గారణమేమి. అశ్వ 4-89

వ. మహాత్మా నీతలం పేమి యని యడిగిన. శాంతి. 3-288

2. 'లేదు' అని అర్థము.

క. మును లోకము ధర్మపరుం, డనఁ బరఁగినవాడ విట్టి లనుచిత కృత్యం,బునకుఁ జనుదగునె దీనం, గనియెడు ఫలమేమి దూష్య గర్వఁ బేలా. కల్యా. 2-289 (ఫలములేదు అని భావము)

ఉ. వైరివడిపోయెఁగాక ధృతరాష్ట్రుఁడు గన్నదియేమి (కన్నది లేదు అని భావము) కర్ణ. 3-224

3. నిర్లక్ష్యమును దెల్పును.

ఉ. అర్జునుఁడైన నేమి సురలైనను నేమగు విద్విషచ్చిరో, పార్జితమైన గోధనముఁ బట్టితిమి, విరా. 4-186

4. అవసరములేమిని దెల్పును.

వ. ఇది సేసిరేమి సేయరైరేమి యమ్మహాత్ము నెడ నీ యపకారంబు విచారించిన దుష్టాత్ములు నష్టాత్ములకాక యని పలికి.
ఉద్యో. 3-172

5. ప్రశంసను దెలుపును.

ఉ నీవును జూచి తట్టిసభ నేని వినంబడ దేయుగంబులన్, భూవలయం

బులో నదియపూర్వము సర్వమనోజ్ఞ మిష్టభో,గావహ మే|క్రియం
బడసె నయ్య మహాత్ముఁడు దానవేమి సం,భావిత భాగ్యుఁ
డయ్యెను |బభాకర తేజుఁడు ధర్మజుం డిలన్. సభా. 2-95

(ఏమి భాగ్యుఁడు = వింత |ప్రశంసనీయమైన భాగ్యముగలవాఁడు)

క. ఏమితపంబొనరించితి, భూమీశ్వర పుణ్యలోక భోగంబులఁ దే,జో
మహిమ ననుభవించితి. ఆది. 8-208

(ఏమి తపంబు = ఎంత |ప్రశంసనీయమైన తపస్సు).

6 ఆశ్చర్యమును దెలుపును.

వ. ధృతరాష్ట్రిం డిది యేమి రభసంబని విదురు నడిగిన.
ఆది. 6-21; విరా. 5-272

7. ఏ మా|త్రమును అను నర్థము నిచ్చును.

ఉ. భీముఁ దలంచినన్ మనము భీతిఁ గలంగుచునుండు నాకురే, తేమి
యు ని|ద్ర రాదు ఉద్యో. 2-185

క. అనుజులకు నడ్డపడి యే,మినిజేయఁగ నేమిఁజూచి మెచ్చితిఁ గాక.
(ఏమియు = ఏ మా|త్రమును, ఏ కొంచెమైనను.) ఉద్యో. 2-13

8. విధి ఆశీరాద్యర్థకంబగు 'కాక' |ప్రత్యయంబుపైఁ జేరి కార్యసిద్ధి
యందు నిశ్చయ భావమును దెలియఁజేయును. నిశ్చయార్థద్యోతకము

క. అయైశ్వర్యము |గమ్మఱ, మాయుటకుం గారణంబు మాన్యచరిత
తే,దే యొక్క దుష్కృత మది యటు, సేయుంగాకేమియేల
చింతింపంగన్. (సేయుంగాక—సేయును)
శాంతి. 5-204; |ద్రో. 1-85

ఏమని

ఏమి కారణము చెప్పి. ఏ కారణమున.

క. ఎవ్వరు నెఱుఁగక యుండఁగ, నివ్వనమున దపముచేఁత యిది
నిర్దయ మే, నెవ్వారికడకు నేమని, యెవ్విధిఁ బోనేర్చుదాన నేటికి
బంధుల్. ఉద్యో. 4-287; (ఇట లజ్జను సూచించుచు)

ఏమిగ; ఏమిగా ఎట్లుగా, ఎట్లు

చ. ...ఈతనిఁ బంపకుండ నేమిగ సమయంబు సేసితి. కల్య. 2-125

చ. ...వార్తలేమిగాఁ, ఖురవరఁ బొక్కుచున్ వినఁగ బుద్ధిఁ దలం
చెద. ద్రోణ. 1-102

ఉ. చిక్కని పోటుమాన్సిసి వినీ విను వారలు నవ్వ నేమిగా, నెక్కుడు
మాటలాడెదవు. ఉద్యో. 1-253

ఏమిర ఓరి

ఉ. ఏమిర కర్ణ శీము నటు లేటికిఁ దట్టితి, ద్రోణ. 4-288

క. ఏమిర పసులని యార్వవు కర్ణ. 3-221

ఏమీ ఏమి. సర్వ. (ఏమి + ఈ)

కిమర్థకము.

1. ప్రశ్నమును దెలుపును,

క. తామరసనేత్ర నీ పే, రేమీ యెవ్వరి తనూజ విశ్లేల మహా, వ్యా
మోహితవై తనవుడుఁ, గోమలి సురరాజపుత్రకున కిట్లనియెన్.
ఆది. 8-129

2. సందేహమును సూచించును.

శా, ఏమీ నిక్కమె మున్నెఱుంగఁడె త్రిగర్తేశుండు మద్గోధన స్తోమం
బుం గొనిపోవు తెంపునకు నుద్యోగించెనే. విరా. 3-189

3. కౌతుకమును దెలుపును.

క. ఏమేమీ యని గోప, స్తోమముఁ బలుమాఱు నడుగుచున్ మెయి
వొదలన్, భూమీశుఁ డవుడు మంత్రుల, మోములు గనుఁగొని సగ
ర్వమున నిట్లనియెన్, విరా. 5-241

4 మేల మాడుటను (పరిహాసమును) దెలుపును.

శా. ఏమీ పార్థుఁడు నీవు దండిమగలై యీవచ్చు కౌరవ్యసంగ్రామ
శోభము, శాహుదర్పమునఁ దీర్పం బెద్ద మిత్తెక్కి మి. మ్మెమెల్లన్
వెఱఁగందె భూచేదముగాక. ఉద్యో. 3-65

5. అనాదరమును దెలుపును.

క. ఏమీ తగనుతు ధర్మము, వీమనమున నేఁడ పుట్టెనే గర్వము ను,
ద్దామ దురభిమానము, లా భుజబలి కర్ణ భూచలం బెట్టు
వోయెన్. కర్ణ. 3-358

6. క్రోధమును సూచించును.

క. ...ఏమేమీ నొంచెనె, యినుఁడు నినుం దత్ఫలంబు నిప్పుడ కుడువం,గనియెడుఁగా కప్తాసినల,మునఁ బొదివెర నతని నసియె ముని గోపమున్. అను. 3-259

ఏమొ; ఏమొకొ; ఏమొకో (√ఏమి)

ఊహను దెలుపును.

క. వెడ తంత్రీపాలుం డనఁ, గడుహీనత విరటు పసులఁ గాచితి నౌ నీ, పుడమిగలదేమొ యను మ్మా,నడి కోర్చితిగాక నీకు శౌర్యము గలదే. ఉద్యో. 4-201 (పాఠాం)

క. ఇట్టివి యెల్లను గనుఁగొను, కట్టడితన మొందునట్లుగా నేమొకొ తొ,ల్పుట్టువునం జేసితి నీ,చుట్టల నిటు సూడకుండఁ జొప్పడ దయ్యేన్. స్త్రీ. 2-24

సీ. ... మోదమ గ్గలమయి మీయందుఁ గానఁబడియెఁ - తే. గారణం బేమొకోయని గారవమున, వాతఁ డడిగిన. అను. 4-348

ఏమో (√ఏమి)

1. సందేహమును దెల్పును.

క. ...మీ,లో నభిమన్యుఁడు లేఁడే,మో నాకుం జెప్పఁడేల యూరక యుండఁన్. ద్రోణ. 2-283

2. ఎందుచేతనో.

క. సైనికులు నన్నుఁ గనుఁగొని, యాననములు వాంచి తొలఁగి యరిగెద రదియే,మో నేఁడు వేణువీణా,గాన స్వనములును వీటఁ గలుగవు కృష్ణా, ద్రోణ. 2-228

ఏయది ఏది (ఏ+అది)

క. ఏయది భవదీప్సితార్థ మెఱిఁగింపవనా. శాంతి. 3-315

ఏయించు దే. స. క్రి.

1. బాణములచేఁ గొట్టించు.

వ. ...శిఖండింబురికొల్పికొని మీ తండ్రి నేయించుచు నతం డెన్ని
విండ్లెత్తిన నన్నింటిం దోడ్తోన తునుమాడుచుండె. భీష్మ. 8-394

2. చంపించు

క. భూరిశ్రవుం డొక్కనితోం బోరంగ నేయించితి. శల్య. 2-326

ఏయు దే. స. క్రి.

1. (బాణాదులను) ప్రయోగించు.

సీ సారథి నొచ్చిన తేరును గడపుచు, నేయుచుం గయ్యంబు సేయు
వారు విరా. 3-170

2. (బాణములతో) కొట్టు.

క. తదవసరంబున నొక్కండ, బదియమ్ములు దొడి త్రిగర్తపతి వక్షం
బున్, వదనంబు నేసి విరటుండు, మదమునం దురగముల నేసె
మఱియుం బదింటన్. విరా. 3-188

ఏయూరికింబోవు దే. జాతీ.

ఎక్కడకుంబోవు, (కనంబడకుండం బోవు, నశించిపోవు అని భావము)

ఉ. శూరుండ వంద్రుడు నీన్ మదువు నొచ్చుట శౌర్యము చొప్పె
మాన మే, యూరికింబోయె. శల్య. 2-55

శ్లో. సతే దర్పో నరశ్రేష్ఠ స చ మానః క్వ తే గతః॥
సం. భా. శల్య. 32-20

ఏరి

ఎక్కడనున్నారు.

వ. ఇచ్చటను ధర్మతనయుండ యేని భీమార్జున నకుల సహదేవులుం
బాంచాలియు నేరి యని యడిగిన. (పాఠాం) విరా. 5-322

ఏరు దే. వి.

నొప్పి

క. తలయేరును నుక్కిసయు నుదల కొను దెంచెన్.
ఆది 8-191 అర. 7-270

ఏరునేల దే. వి.

రెండుకోసుల దూరము.

ఆ. ఏరు నేల కోలఁది నెడనెడ విడియుచు, బోవవలసియుండె భూమి
భార,వహుల దప్పి యెఱుఁగువాఁడగు నాధర్మ,నందనునకు ధరణి
నాధవర్య. అశ్వ. 3-158

శ్లో. గోరుతే గోరుతే చైవ న్యవసత్పురు షర్షభః,
సా పురాభిముఖా రాజన్నువాహ మహతీ చమూః
కృచ్ఛ్రాద్ద్రవిణ భారార్తా హర్షయంతీ కురుద్వహాన్,
సం. భా. అశ్వ 65-21,22

(ఒకనాగటితో దున్నఁదగిన నేల-అని సూ.ఆ.ని)

ఏర్చికూర్చు దే. స. క్రి.

పఱిపఱి ఒకచోటికి చేర్చు, వేఱుచేసి యొకచోఁ జేర్చు.

సీ. చందురు నునుఁగాంతి కందేర్చికూర్చి భాగునకుఁ దెచ్చిన యట్లు
గోమరు మిగిలి. విరా. 2-52

ఏర్చికొను దే. స. క్రి.

ఎన్నికొను, ఏఱి తీసికొను (కావలసిన దానిని)

ఆ. మనము పూఁచిపట్టి మొనలేర్చికొన పోవఁ, బాండురాజ సుతుల
బలము గవిసి, గాసి చేయు. భీష్మ. 3-5; ద్రోణ. 2-270

ఏర్చు[1] దే. స. క్రి.

1. మండఁజేయు.

ఉ. ...అతఁడుం, జిచ్చున నేయి వోసిన విశేషము దోపఁగఁ భీమునొంచి
ము,చ్చిచ్చును నేర్చునట్టులుగఁ జేసెఁ దదూర్జిత సేన.
భీష్మ. 2-277

2. దహించు, కాల్చు.

ఉ. ఖాండవ మేర్చె దేవతలు గానని యాశ్వరుఁ గాంచె. విరా. 1-85

క. కార్చిచ్చు గవిసి మృగతతి, నేర్చు కరణి నేఁడు భీష్ముఁ డేచిన కడి
మిం, బేర్చి మనసేనఁ బొదివె. భీష్మ. 3-277; విరా. 4-37

క. రయమున మ్రింగుడు గాలము,క్రియ నెవ్వఁడు కంఠబలము
క్రిందికిఁ జన క,గ్నియపోలె నేర్చుచుండును. ఆది. 2-90

3 ధ్వంసముచేయు, నాశనముచేయు.

తే. వినుము ప్రాగ్జ్యోతిషాధీశుఁ డనుపమాన, శక్తి యీ భగదత్తుండు సమరంభుండు, గజముఁ నెక్కి తా నేనికకయ్యమైన, నేర్చు నైరావణము మీఁద యింద్రుఁబోలి. ఉద్యో. 4-232

ఏర్చు2 దే. స. క్రి. (ఏఱు)

1. (కావలసిన దానిని) ఏఱు, ఎన్ను, నిర్ణయించు.

సీ. గోడిగ జాతిలోఁ గొదమపెంటుల నేర్చి, మావుల హత్తించు మార్దవంబు. విరా. 1-95

2. తీసికొను, కూర్చికొను.

క. అనుమాటకుఁ గాలానలు,మును బోలెను మండి కయ్యమున కాయితమై, మొనలేర్చి వేగ యిచటికిఁ, జనుదెమ్మని భార్గవుండు సంరంభమునన్. ఉద్యో. 4-310

శ్లో. గృహాణ సర్వం కౌరవ్య రథాది భరతర్షభ.

సం భా. ఉద్యో. 179.48

3. (వ్యూహముగా) పన్ను, నిర్మించు, ఏర్పఱచు.

ఉ. అంగలు నింతకున్ వెనుకనై మొనలేర్చుచనంగ. విరా. 4-184

చ. ...భూ,వర భవదీయమైన బలవర్గము నొడ్డన మేర్ప వీకమైఁ, బుఱి కొలుపంగ నిర్భయతఁ బోరెడు నట్లుగఁ దాను ముందరై, తిరముగఁ జేయఁజాలు నొకధీరు నొనర్చుము సైన్యనాథుగన్.

శల్య. 1-75

తే. భీష్ముఁ డొడ్డన మేర్చిన బెడఁగు సాల, నొప్పెఁ గౌరవయోధులయుబ్బు మెఱసె. భీష్మ. 3-11

5. వేఱుసేయు, తొలగించు.

సీ చందురు నునుఁగాంతి కందేర్చి కూర్చి బాగునకుఁ దెచ్చిన యట్లు గొమరు మిగిలి. విరా. 2-52

6. పొందు, చెందు.

వ, విను దుఃఖంబులఁ దెగఁద్రోఁచిన పురుషుఁడు సౌఖ్యాసక్త చిత్తుఁడు

గాకారిన వైరాగ్యము తెందిన, ననుపమమగు పరమపదము నమ్మెయి నేర్చున్. శాంతి. 4-105

ఏర్పడు దే. అ. క్రి.

1. తేటపడు, స్పష్టమగు.

ఉ. ....నీ, విట్టి తెఱంగు సేయుమని యేర్పడఁ జెప్పిన వానికత్తఱిం, బుట్టిన సంతసంబుననువుం బరికించియు కాదె. విరా. 2-278

వ. అని యేర్పడం బలికిన. విరా. 2-159

క. జననుత కృష్ణ ద్వైపాయన ముని వ్యాసభాషిహిత మహాభార తీయుక్తిమెయిన్. ఆది. 1-16

2. కంటికిఁ గనఁబడు.

ఉ ఎక్కడనుండి యెక్కడకు నేఁగెడినో యిది యొక్కకాంత రూ, పెక్కుడు పెంపుసొంపు మనకేర్పడుచున్నది. విరా. 1-303

క. వడిఁబడియెఁ బిడుగు లుడుగక, వడఁకె మహీతలము పాంసువర్షము గురిసెం, గడునెల్లదెస్సెయ్యు దిశ లేర్పడకుండె వినుండు తిమిరపటలా వృతుఁడై. అర. 3-369

తే. ఊరు మూల మేర్పడఁగ నయ్యువిద వలువు, దొలఁగె ననిలంబు చేత విధూతమగుచు, నమరులెల్లఁ బరాఙ్ముఖులైరి దాని, సాభిలా షుఁడై చూచె మహాభిషుండు. ఆది. 4-122

3. తెలియు

క. ... కీచకుఁడు వచ్చిన పిమ్మటఁ బుట్టినవిశేషము లెల్లన్, విను వేడుక మన మలరెడు, ననఘా యేర్పడఁగఁ జెప్పుమనుటయుఁ బ్రీతిన్, విరా. 2-362

సీ. అభిలాష మేర్పడు నట్లుండఁగా బల్కు, వేడ్కతో మఱుమాట వినఁగఁ దివురు. ఆది. 8-88

వ అక్కీచకునిం జూచి యిక్కుమారు లిద్దఱు నా కొడుకునుం గూఁతు నుం బోలిన వీరి నెత్తికొని దుఃఖించితి నని తన్నేర్పడకుండం బలికి దాని కిట్లనియె. అర. 2-199

4, వాసన గొలుపు, పరిమళించు.

వ. దాని శరీర సౌగంధ్యంబు యోజనంబునం గొలె జనులకు నేర్పడు నట్లుగాఁ బ్రసాదించిన నది గంధవతి యనియు యోజన గంధి యనియుఁ బరఁగి. ఆది. 3—41

5. ప్రకటితమగు, బయల్పడు.

క. అడరిపడి రథచతుశ్శతి, పొడిసేసి పరాక్రమం బపూర్వంబై యే, ర్పడఁ గరి హాయ నర నికరము, బడలువడం దఱిమె నలి నభశ్చరులార్వన్. విరా, 3-174

వ ఇల్వలుండును మునివరు శక్తికి భయంపడి విషణ్ణుండయ్యును బ్రసన్నుండ పోలెఁ దన వంచన యేర్పడకుండఁ గృతప్రణాముండై తదాగమన ప్రయోజనం బడిగిన వానికి నగస్త్యుం డిట్లనియె. అర. 2-343

6. కలుగు సంభవించు.

చ, ...కౌతుక, స్ఫురణఁ గరంబు దత్కరముఁ బొంద నయంబునఁ జెర్చి వాక్య విస్తర చతురత్వ మేర్పడఁగ సల్లపనం బొనరించు నర్థితో. విరా. 1-209

వ. గర్భయోని యందు ఋతుపుష్పరస సంయుక్తం బగుచు రేతంబు గాడ్పుచేతం బ్రేరితం బయి కలసిన నందుఁ బంచతన్మాత్రలు పొడవయి క్రమంబున నవయవంబు లేర్పడి లబ్ధజీవులయి యుద్భవిల్లి. ఆది. 3-221; శాంతి. 6-209

7. ఒప్పు.

క. రాజవాహనములగు, వారువముల నతయ నేర్తు వల నేర్పడఁగన్ విరా. 1-261

8. సందేహము తీఱు, అనుమానము తొలఁగు.

ఆ. అనిన నీ తలంచినట్ల కాదేర్పడ, వినుము నాదుపతులు వెరవులావు నలఘు విక్రమంబుఁ గలుగు గంధర్వు లేమఱరు నన్ను నొక్క మాత్రమైన. విరా. 1—328

9. వేఱుపడు, వేరుగాఁ గనఁబడు.

వ. కృష్ణ ద్వైపాయనుం డను బ్రహ్మర్షి తొల్లి వేదంబు లేకీభూతం బులై యేర్పడకున్న ఋగ్యజుస్సామాథర్వంబులుగా విభాగించి. ఆది. 1-30

10 ప్రతిబింబించు.

వ. తన విమల విజ్ఞానమయంబైన వాగ్దర్పణంబునం దేర్పడ వెలుఁగు చుండు ఆది. 1-30

ఏర్పడుదెంచు దే. అ. క్రి. ఏర్పడు (ఏర్పడు + తెంచు, స్వార్థమున 'తెంచు')

1. స్పష్టపడు

సీ వెడవెడ నూఁగారి వింతయై యేర్పడు దేరని వళులలో సారు నిగుడ. విరా 1-245; శాంతి 1-248

2. కలుగు

వ. ...వసంత సమయంబు నఖిల జీవలోకానంద జననంబై యేర్పడు దెంచిన. ఆది 5—187

ఏర్పరించు దే. స. క్రి. (√ఏర్పడు) ఏర్పఱచు

1. నిరూపించు, నిర్ణయించు.

క. మనలోన నెవ్వఁ డెమ్మెయి, పనివెంటను విరటు మనము వరయుద మతియొల్లను నేర్పరించి యందఱుఁ, దనతన మదినున్న తెఱఁగు తథ్యమ చెపుడా. విరా. 1-65

క. వినుమా భూతం బిట్టిది, యని కల రూపేర్పరింప నమరులకు వశం, బె నరేంద్ర తదాకృతిఁ, గనుఁ గొనినన్ భేదిల్లవలయుఁ గొండకునైనన్. సౌప్తి 1-96

ఉ. ... బంధు సంఘమ్ముల నిందుఁ దెత్తమొ విశార విదూర యుపేంద్రు భవ్యదే, వామ్మట గొంచుఁబోదమొ సమర్థా ఫిధం బొకఁ డేర్పరింపుమా. మౌస. 167

2 విభజించు, వేర్పఱచు

క. తను నేర్పరించి కేవలమును శాంతమునైన తత్త్వమును సంత

తముం,గనుచున్నఁ దమ్ము నెఱుఁగం, గనుఁజీఁకటిఁ బాపు వెలుఁగు గలుగుం బుత్రా. అశ్వ. 1-224

3. వివరించి చెప్పు.

తే. విధివశంబున మృతిఁ బొందు వివిధజంతు, నిచయమం దనహంకార నిష్ఠుఁ డైనఁ, బురుషుఁ గల్మష మేమియుఁ బొందనేర, దెట్టులం టేని విను మది యేర్పరింతు. అను. 6—57

4. విమర్శించు, యోజించు.

మత్తకోకిల. ఈ వికర్ణుఁడు బాలుఁడయ్యును నేర్పరించి యథా విధిన్, దేవమంత్రియ పోలె ధర్మపుఁ దెల్పె. సభా. 2-286

5. ఎఱుఁగు, గుర్తుపట్టు.

సీ. నలువురు వేల్పులు నలుఁదొట్టి యప్పు డే,కాకారులై యున్న నందు నలుని, నేరర్పింపఁగ నేర కింద్రాదులను నలు, నెఱుఁగు నుపాయ మింకెద్ది యొక్కొ. అర. 2-58

ఏర్పఱచు దే. స. క్రి. ఏర్పరించు

1. విభజించు.

తే. క్షరము నక్షరమును ననఁ గలుగు రెంటి, నేర్పఱచి మున్ను సెప్పితి నింక నొకటి సెప్పఁ గలదు. శాంతి. 6-46

2. నిర్ణయించు, స్థిరపఱచు.

క. మొగమొప్పదు వాదెవ నీ, జగతీనాథునకు నే విచారించియు నుం, దగ దీనికిఁ గారణ మిది, యగునని యేర్పఱుపనేరనయ్యెద నెట్లున్. విరా. 5-306

3. కనఁబఱచు, చూపు, తెలియఁబఱచు.

ఉ. ... అజ్ఞానను బట్టితెచ్చి హృదయం బలరంగ ననంగతంత్ర విద్యానిపుణత్వ మేర్పఱిచెదం బ్రమదాంబుధి నోలలార్చెదన్. విరా. 2-298

4. చక్కఁబఱచు.

క. నడిపింపఁగఁ బొడిపింపఁగ, నెడమడుపై కలఁగినవ్వి దేర్పఱుపఁగ

నేఁ, గడునేర్తుఁ బేర్చునాదగు, కడిమియు నీ సైన్యమునకు గొనెన గాదే. ఉద్యో. 4-214

5 (వ్యూహము) పన్ను.

క. ... మొనలేర్పఱచెఁ గౌరవాన్వయముఖ్యా. భీష్మ, 2-28 (పాఠాం)

(పన్ఫఱిచె — అని పాఠము)

6. పంచు.

వ వారల జీవనంబునకుఁ గొన్ని యలంతి పల్లియలైనను దుర్యోధను నొడంబఱచి యేర్పఱచి తెఱంగు పఱచిన లెస్సయని చూచెదు. ఉద్యో. 2-91

ఏఱు² దే. స. క్రి.

1 మంచివిగాఁ జూచి గ్రహించు.

చ. వనిత మనోహరంబులగు వస్తువులెల్లను వేడ్కనేఱి పీ, కని నియ మించి తెచ్చితి, విరా. 2-384

2. ప్రోవుసేయు.

వ. అక్కుసుమకోమలి సని యమ్ములేఱికొని వచ్చి యిచ్చుచుండు. అను. 3-255

3. (క్రింద నుండి గింజలు మున్నగు చిన్నచిన్న వస్తువులను)ఒక టొకటిగా ఎత్తు.

గీ. వారు నలువురుఁ జని తృణధాన్య మల్ప, మేఱికొని వత్తురాఁకలి దీఱకుండు. అశ్వ. 4-220

సీ. ... కొంద ఱాకులెండినవి యేఱికొని అను. 5-28

4. (కావలసిన వానిని) ఎన్ను, ఎంచు, గ్రహించు.

తే. ఏఱికొను మీవు నొకని మాయేవురందు, వాఁడు నీతోడఁ దగఁ బోరువాఁడు వానిఁ, జంపి మహి యేలు వానిచేఁ జచ్చి త్రిదివ, సౌఖ్య మొందుము చేసితి సమయ మేను. శల్య. 2-108

వ. మన బలంబులలో మేలేఱి పదునాలుగు వేలేనుంగులును......

గై కొనుండు, ద్రోణ. 3-31

5. ఎంచి ఖండించు, నఱకు, భేదించు,

(ఈ యర్థమున 'తలలు' అను పదముతోఁగలసియే ప్రయోగములఁ గన్పట్టుచున్నది.)

సీ. ... అడియాన దొద్దకుఁ జొచ్చినఁ, దలలేటి యుర్వికి బలియొసర్తు. మౌస. 185

సీ .... మనమోపి సర్వ పాండవులను జంపితిమేనిఁ బ్రచండ చక్ర, ధారఁ గౌరవకోటి తలలేటి రాజ్యంబు గోవిందు డీకున్నె గొంతి కయిన. ద్రోణ 1-111

ఏఱు$_2$ దే. వి. బొ.

నది.

క. అనదతనంబును బెడిదపుఁ,దనమును లేకుండఁ బరఁగి దరియొత్తెడు, నేఱును బోలె నొత్తవలయును, మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా. శాంతి. 3-24; శాంతి. 4—356

ఏఱుపఱుచు; ఏర్పఱుచు దే. స. క్రి.

ఏర్పరించు, ఏర్పఱచు.

1. వేఱుసేయు, విభజించు.

తే. అర్జునుం డను పర్జన్య నస్త్రవృష్టిఁ, బల్లమును మిట్టునని యేఱు పఱుపరాక, యుండ నెత్తురువెల్లు లొండొండ పెరిఁగె, నుబ్బి భూత బేతాళంబు లోలలాడ. ద్రోణ. 3-103

2. కల్పించు, కూర్చు.

క. విను మా బీజము పిండము, తనువునఁ జైతన్యరూపతం బరఁగి శిరంబును గేలుఁ గాలు నుదరం,బు నురము వెన్ను నంగముల నేర్పఱుచున్. అశ్వ. 1-188

శ్లో॥ తతః స్పందయతేఽంగాని సగర్భశ్చేతనాన్వితః.

సం. భా అశ్వ. 18-8

సూ. తం చేతనావస్థితం వాయుర్విభజతి తేజ ఏనం పచతి ఆపః క్లేదయన్తి పృథివీ సంహన్తి ఆకాశం వివర్ధయతి, ఏవం వివర్థితస్స యదా

హస్తపాద జిహ్వా ఘ్రాణ కర్ణ నితంబాదిభి రంగై రుపేత స్తదా శరీర మితి సంజ్ఞాం లభతే.

సుశ్రుతము - శారీరస్థానము - పంచమాధ్యాయము 2వ సూత్రము.

8. నియమించు.

సీ. అమరాధిపతి దొల్లి యాగంబు సేయంగఁ దొడఁగ మహాముని ప్రోమములును, సురసంఘములుఁ గూడి కురుముఖ్య ఋత్విగ్గణ ముల నేర్పఱచి నొంపడర వేదిఁ గల్పించి. అశ్వ. 4-255

ఏఱుపాటు దే. వి.

విభజనము, స్పష్టపడుట.

వ. కాలు చేయి తల డొక్క యని యేఱుపాటు లేక వండం దఱిగిన యట్లున్న యొడలును. భీష్మ. 3-248

ఏల[1]; ఏలా దే. అవ్య. ఎందులకు

1. ఏకారణముచేత.

శా. ... నీవ పాండు సుతులం గుందింపఁగా సత్యముం, బాడిం దప్పు దొకప్పుడుం గినియరా బంధుత్వ మే లొల్లవో.

ఉద్యో. 3-384

క. ... మీ, లో నభిమన్యుఁడు లేఁ డే,మో నాకుం జెప్పఁ డేల యూరక యుండన్. ద్రోణ. 2-283

వ. వారలట యెవ్వలనికిం జని రేల మగిడిరి. స్త్రీ. 1-3

2. వలదు, కూడదు, అనావశ్యకము మున్నగు భావములను దెల్పును.

ఉ. కావలివారిఁ దోలి యొసకంబున గోవులఁ బట్టికొంటినం, చీవెడ మాట లేల ధరణీశ్వర యింతకు మున్న పిటికిం, బోవవు.

విరా. 4-192

ఉ. కర్ణుఁడు దుస్ససేనుఁడును గల్గఁగ నాకొరు లేల సద్భటా, కీర్ణ విరోధి సైన్యముల గెల్వఁగఁ జాలుదు మేము. ఉద్యో. 2-295

క. జనములకు స్మృతిఁ జదువఁగ, విని మ్రొక్కిన యంత్యజునకు విశ్రుత గతి గ,ల్గుననిన సద్భక్తి జపిం,చిన యుత్తమ జాతిజునకుఁ

తెప్పుఁగ వేలా, శాంతి. 4-258

3. ఏమి, ఏమిప్రయోజనము.

తే ఇంత ప్రొద్దేల యిచ్చోటి కేఁగుదేరఁ, గారణం బేమి యెవ్వరుఁ గానకుండ, నట్లుగాఁ జనుదెంచితె. విరా. 2-168

ఉ ... పతిసెప్పెదు వారల బుద్ధి వాఁడ మన్నింపఁడ యింక నేల యగు నీ వడియాసల ఎచ్చి రిత్తగా, రింపక సూమము.
ఉద్యో. 1-314

ఆ. నీచేతఁ, భంగపడితి మింకఁ బలుకు లేల. భీష్మ. 2-121

తే. ఎవ్వరికిఁగాఁగ రాజ్యంబు నెల్ల భోగ, ములును గోరుదు రక్కు-మారులును నాదు, తమ్ములును లేరు తురగరథద్విపప్రహీన యయ్యె నీక్షోణియు నేల పెనఁగ. శల్య. 2-68

ఉ. ఈమునిపల్లె నుండుటిదియేల కరంబనురాగ మొప్పఁగా, భామిని నాకు భార్యవయి...సౌఖ్యముల మేలుగ నందుము ఉద్యో. 4-58

4. ఎట్లు.

తే. కొయ్య, కోలఁద్రవ్విన మాత్రఁ బాతాళయాన, మేల సిద్ధింప నేర్చు. అశ్వ. 3-105

ఏల2 సం. వి.

ఏలకి, ఏలకుల తీఁగె.

మ. వివిధోత్తుంగ తరంగ ఘట్టన చలద్వేలా వనైలావలీ, లవలీలుంగ లవంగసంగతలతాలాస్యంబు రచించుచున్.
ఆది. 2-30; సభా. 2-110

ఏలకో దే. అవ్య. (√ఏల)

ఎందులకో.

క. కురుసతికి జయముగోరెడు గురుపుత్త్రుఁడు మున్నయేలకో యిటు తలికిం జొరక. సౌ. 1-207

వ. ఏడ్చుచున్నం జూచి యేలకో యిప్పుడు సైరంధ్రి యేడ్చుచున్న యది. అర. 2-145

ఏలాపుత్రుఁడు సం. వి. అ. పుం.

నాగరాజునకు తమ్ముఁడు.

వ. అనిన విని నాగరాజానుజుండైన యేలాపుత్రుం డిట్లనియె. ఆది. 2-188

ఏలించు దే. స. క్రి.

పరిపాలింపఁ జేయు.

క. గురుఁడును నీవును మద్రేశ్వరుఁడును గర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు ననున్,ధర యేలింపఁగనున్నా, రరు. ద్రోణ. 5-111

ఏలిదము దే. వి.

ఎల్లిదము.

ఉపేక్ష, నిరసనము.

క. బాలుఁడని నమ్మి రిపుతో,నే పథమునఁ గలసియునికి యిది కార్యమె. ఆది. 6-116

శ్లో. బాలవత్కురుతే మూలం బాలః శత్రురుపేక్షితః,
గహనేఽగ్నిరి వోత్సృష్టః క్షిప్రం సంజాయతే మహాన్. ఆది. 168-103

ఏలినది (√ఏలు)

యజమానురాలు, ప్రభ్వి.

వ. ఇన్నాటిం దక్కటి యెలనాఁగ లేలినదానిఁబోలెఁ బొదవికొని యున్నవారు, స్త్రీ. 2-185

ఏలినవాఁడు వి. (√ఏలు)

ప్రభువు.

వ. సుశర్మయు నేలినవాని పనిఁబూని. విరా. 3-131

ఏలినాతఁడు వి. (√ఏలు)

ఏలిక, రాజు.

ఉ. ...ఏలినా,తండొక చాయ చూపినను దత్పరతం బనిసేయు టొప్పగున్. విరా. 1-185

ఏలిమాట దే. వి.

1. స్తుతి వాక్యము పొగడ్త.

సీ. పాలు పంపని యాక యేలిమాటల న,మ్మెలుక దీర్చెదరు.

ఉద్యో. 1-6

చ. కురుపతి నిర్జితుండగుటకుం బవనాత్మజ యేను బూంట పో,టరితన మెల్లఁ జూపుము కడంగుము నీవని యేలిమాట మై,నరవర ధర్మ సూనుఁడు వినన్ విజయం బొనఁగెన్ మఱందికిన్.

శల్య, 2-129 (మేలుమాట అని పాఠాం)

ఏలు దే. స. క్రి.

1. (రాజ్యాదికము) పాలించు, శాసించు.

తే. ఏలు మీలోక మెల్ల నీకేల రాధకొడు కితండను తక్కువ కొడుకుఁ గుట్టి.

ఉద్యో. 4-59

ఆ. ... జనులనేలఁ గాని యెన్నండును, నొరులఁ గొల్చి తిరుగ వెరవులేని, యట్టి నీవు.

విరా. 1-97

క. ...జగమెల్లను నేలఁగఁదగు సముజ్జ్వలత యూహింపన్.

విరా. 4-258

ఆ. దీని పాలు ద్రావి మానవుల్ పదియువే,లేండ్లు జరయు రుజయు నెఱుఁగ కమర, భావమున సుఖంబు జీవింతురఱ దీని, నేలఁగనిన వాఁడ యెందుఁ బెద్ద. (స్వామ్యమున నుంచుకొను) ఆది. 4-158

2. పరిగ్రహించు, చేకొను.

తే. అనితంబిని మక్కువ ననఁగిపెనఁగి, యింపు పొంపిరి వోవ నన్నేలి కొనఁగఁ, దలఁచి పొందిన నది జన్మ ఫలముగాదె. విరా. 2-86

(ఏలు = భర్తగాఁ గైకొను)

క. అని హార్షోత్కర్షంబున, మనమలరఁగఁ బల్కి మత్స్య మనుజాధీశుం, డనిలసుతు నేలె. (ఏలు = సేవకునిగాఁ గైకొను) విరా. 1-227

క. ఉత్తమ కన్యాజనులకు, నృత్తము గఱపంగ నాకు నేర్పు గలదు తద్వృత్తమునకు నన్నేలుము, చిత్తమునకు నెక్కఁ బనులు సేసెద నందున్. (ఏలు = సేవకునిగాఁ గైకొను) విరా. 1-88

చ. మనమున నూఱడిల్లు మనుమానము మానుము నన్ను నేలు మే, పనులు నుదాత్తనాగరికభంగుల వీమది కెక్కునట్లు నేర్పును

భయభక్తులున్ మెఱయ రూప్రగఁజేసెద. విరా. 1-328

(ఏలు = సేవకురాలుగాఁ గైకొను)

3. సేవచేయించుకొను, పనిగొను

ఆ. పను గట్టువాలుదాన వాకెవ్వరు. గడుపు కూడు వెట్టి కట్టఁజీర, యిచ్చి సాకతమున నేలుదు రట్టివా,రలకుఁ బనులుసేసి మెలఁగు బుద్ధి. విరా. 1-298

4. పోషించు.

తే. భార్యయును దాను బుత్రులఁ బంచికొన్న, వాఁడు పసులశెక్కటి నేలువాఁడు కపట, కృత్యముల ముచ్చిమిని శిల్పకృతుల బ్రదుకు వారు, పంక్తిదూషకు లండ్రు పౌరవేంద్ర. అను. 3-175

ఏలుకొను దే. స. క్రి. (√ఏలు)

లోఁబఱచుకొను, వశముచేసికొను.

తే. ఇట్లు నీ వొక్కతెవె నన్ను నేలుకొంటి,గాక మాటలింకేటికిఁ గమల వదన. విరా. 2-335

ఏలుతీపు దే. వి. (√ఏలు)

పాలింపవలయునను పేరాస.

వ. అవినీతులైన నీ కొడుకులు పుడమియెల్లను దార యేలుతీపుఁ జూచెదరు. ఉద్యో. 2-279

ఏలుదెంచు దే. స. క్రి.

జయించు, అణఁచు.

సీ. కేలిమై నొక్కట లీలఁ గ్రేళ్ళుఱికెడు వాలుగు సోగల నేలుదెంచి. విరా. 2-83

ఏలొకొ, ఏలొకో, ఏలొకోన్, ఏలొక్కొ దే. అ. (√ఏల)

ఎందులకో.

క. నన్నెఱిఁగి యెఱిఁగి యిట్లనఁ, జన్నె నీజిహ్వ వెక్కు శకలములై పోఁకున్నది యేలకొ. కర్ణ. 3-82

చ. ఇది మునికన్య యేని మఱి యేలొకొ యీలలితాంగి యందు

నా, హృదయము దద్దయుం దవిలె. ఆది. 4-30

సీ. కరచరణాద్యంగకంబు లేలొకో రత్న, భూషణ ప్రకరంబు పొందు దొలఁగె...ఏలొకొ చనుదేవు... ఏలొకొ తోడురాదు... ఏలొకో పట్టరు. విరా. 1-186

తే. ఏలొకోయిప్పుడీ విప్రునింట నార్త, రవము పీతెంచె ఆది. 6-289

తే. విభుఁడ వజ్జనుల కిట్టు,లేలొకో నన్య చరితంబు లెన్న నీకు. కర్ణ. 2-111

మ. ...ఇతం డేలొక్కొ యత్యంతవిస్మర కారోన్నతి నిస్సుఁ దాఁకఁ దలఁపం జోద్యంబు. ద్రోణ. 3-185

ఏవగించు దే. అ. క్రి.

రోఁతపడు, అసహ్యపడు.

తే. చందనార్ద్ర కుట్టిమములఁ జరణతలము, లొందుటకు నేవగించు నయ్యువిద లిపుడు, నెత్తురుల శేవ మెక్కిన నేల బొరలుచున్న వారేమి సెప్పుదు నుడుకు పేర్మి స్త్రీ. 2-50; శాంతి. 1-363

గీ. కూడి లోనఁ దునిసిపడి యున్న వ్రేల్ పుచ్చి తోయజాక్షి, యేవ గింపక యుచ్ఛిష్ట మిష్ట లీలఁ, దగిలి కుడుచుచున్నంత త త్తరుణిఁ జూచి. ఆది. 7-256

2, రోషపడు.

సీ. ఆయ్యలఘు భుజుఁడు, ద్రోణ భీష్ములు తనతోఁబాటి యను పలుకున కోర్వఁ డచ్యుతార్జునులు తనకు, నెక్కుడు నా విన్న నేవగించుచునుండు. కర్ణ. 2-318

3. తిరస్కరించు, త్రోసివైచు.

మత్తకోకిలము :— ఈ వికర్ణుఁడు బాలుఁడయ్యును నేర్పరించి యథా విధిన్, దేవ మంత్రియపోలె ధర్మువుఁ దెల్పె నీతని బుద్ధి మీ, రేవ గింపక చేకొనుండు. సభా. 2-286

ఏవపడు దే. అ. క్రి.

రోతఁజెందు, అసహ్యించు.

ఆ. కిల్బిషంబు గోశకృన్మూత్రములం కేవ,పడుట. అను. 8-82

క. నీవు బలిమాలి కొడుకుల, చావునకును జేటునకును జాలక యిమ్మై,
వావిడిచి యఱచినం గడు, నేవపడరె జనులు నిన్ను నేమననేర్తున్.
ఉద్యో. 2-216

ఏవము వి.

జుగుప్స, రోఁత.

చ. అధిపు మఱంది సింహబలుఁ డప్పరు బ్రొక్కఁగ వచ్చి...మాన
ధన విహీనతం జెనకినం గడునేవము పుట్టి యయ్యెడన్.
విరా. 2-170

విశే.

1. నీచమైనది, నికృష్టమైనది.

చ. ... పేరు కంకుఁ డేవపుఁగొలువైన వాకు నిలువన్ మదిగొల్పదు.
విరా. 1-197

2. రోఁత గలిగించునది, అసహ్యమైనది.

క. నాయున్నజాము దలఁపవ, యీ యొడ లీ చీర యిట్టి యేవపుఁ
జందం, బోయన్న మదన వికృతిం, జేయుననుట యెంతయును
నిషిద్ధము కాదే. విరా. 2-49; విరా. 8-50

తే. ప్రయతులై పుట్టి యేవంపుఁ బనులఁ గడువుఁ, బ్రోచికొను
వా రహంకారమునకు గర్వ, మాన మద దంభములఁ దొల్లి
మాన్యజనులఁ, బరిభవించిన తుచ్ఛులు పద్మనయన. అను. 5-106

ఏవల దే. వి. కొ. అనొ. ఎవ్వల (ఏ + వలను)

ఏప్రక్క, ఏవైపు.

క. ... మీరలందఱు, నేవలఁ జూచిన శిఖండికెదురుం డెపుడున్.
భీష్మ. 1-81

ఏవాఁడు దే. సర్వ.

ఎవ్వఁడు.

క. ఏవాఁ డెమ్మెయిఁ జెప్పిన, నావసుధాధిపుఁడు దాని ననుమోదిం
చున్. శాంతి. 4-341

ఏవురు దే. సర్వ. ఏగురు

అయిదుగురు.

క. మనమొక యేవుర మీ యం,గనయుం దో నరుగు దేరఁగా
నెయ్యేఁడ బో,యిన నెఱుఁగ కుండుదురె విరా. 1-59

ఏష్ట సం. వి. ఋ. పుం.

యజ్ఞమునందలి యొకానొక ఋత్విక్కు స్థానము.

వ. ... వరల పుత్త్రి శిష్య గణంబులు క్రమంబున మైత్రావరు
ణుండును...ప్రతిస్థాతయు, నేష్టయు, నున్నేతయు, సుబ్రహ్మ
ణ్యుండునుగా. సభా. 1-292

ఏసి దే. అవ్య.

1. వంతున.

తే. అందు మూఁడేసి ఋతువుల కయన నామం బగు.

శాంతి. 5-41; ద్రోణ. 3-78

2. పరిమాణమును దెలుపును.

మ. తలఁపం గూడునె యింతలేసి దొర లీద్దైన్యంబు చుట్టంబులుం,
జెలులుం దిట్టరె ఉద్యో. 3-95

ఐ

ఐ

ఒకానొక యక్షరము.

(తత్సమేతర పదములం దెందుఁ బెక్కు తావుల 'ఐ' కారము 'అయి'
గాను 'అయి' 'ఐ' గాను వికల్పముగా మాఱును.)

ఐదు — విరా. 2-27; అయిదు-ఉద్యో. 1-377

కై కొను - విరా. 1-114; కయికొను - విరా. 2-12

పైచీర - విరా. 1-211; పయిచీర. కల్య- 2-874

ఐ అవ్య. అయి.

1. అగుధాతువు యొక్క క్త్వార్థకరూపము.

క. నిర్భర విధ్వంస దశా, విర్భావము దెచ్చికొనుట వెరనై యున్నే. విరా 1-322

వ. అర్జునుఁడును ప్రీతుండై. విరా. 5-96

వ. క్రోధాయత్తచిత్తులై యున్నం గనుంగొని ఉద్యో. 4-202

2. చతుర్థీ విభక్త్యర్థములగు, 'కి', 'కు'-లు చివరగల పదములకు అను ప్రయుక్తమగును. (సూ. ఆ. ని)

గీ. నేను వారలందఱును మఱచునట్లు సేయుదు నరునకునై కుమార. (నరునకునై = నరుని నిమిత్తము.) ద్రోణ. 5-250

ఆ ధాత నిన్ను నేమి ధర్మంబు నడుపుటకై సృజించె దాని నాచరించి, యుండు నీవు నీకయొడయుండవే ధాత్ర్నోదిత ప్రవర్తనుఁడవు గాక. (నడపుటకై = నడపు నిమిత్తము) శాంతి, 1-209

విరాటుఁడు పిల్వఁబంచె నర్తనమునకై. విరా. 1-248

అతనికై వగపేటికి. స్త్రీ. 2-35

ఉత్తమగతికై తార చనుదేర వికసించుచు శాంతి. 1-241

3. తనంతట తాను, స్వయముగా.

క. దుర్భరవగు నినుఁ గర్కటి, గర్భము ధరియించునట్లు గైకొని నాకై, నిర్భర విధ్వంసదశా,విర్భావము దెచ్చికొనుట వెరవై యున్నే. విరా. 1-822

(నాకై = నాయంతట నేను-స్వయముగా)

క. ఏనై మేల్కొను నంతకు, ఘూనాయకవర్య నన్ను బోధింపకుఁడీ. (ఏనై = నాయంతట నేను) అను. 2-301

ఐందవము సం. విశే. (అ. ఈ. అ.)

చంద్రునకు సంబంధించినది.

ఉ. గుమ్మడిపువ్వుఁ దేనియయుఁ గూపము నైందవరేఖ కాంతియుం,
ఋమ్మరయంగఁ గర్మ్మఫల శోభన సంపద. కాంతి. 5-128

ఐందవాతపము సం. వి. అ. పుం.

చంద్రుని కాంతి.

సీ. ... పరమ ధర్మ — అ - మన్నరేంద్రునందు వా పూర్ణతర శర-
దైంద వాతపంబునందుఁ బ్రీతి, సమమగా సమస్త జనుల చిత్తంబు-
లా,నంద రసభరంబు నొందఁ దాల్చె. ఆది. 8-82

ఐంద్రము సం. విశ. (అ. ఈ. అ.)

ఇంద్రునకు సంబంధించినది.

వ. నివాత కవచు లనియెడు దైతేయుల మాతలి సారథికంబగు
నైంద్రస్యందనం బెక్కి యొక్కండన మూఁడు కోట్ల నిర్జించితి.
విరా. 4-149

వి. అ. పుం.

జ్యేష్ఠానక్షత్రము

సీ. ... ఐంద్ర, మనఁ బ్రభుత్వము పెంపు. అను. 8-169

ఐంద్రాస్త్రము సం. వి. అ. న.

ఇంద్రుఁడు అధిదేవతగాఁగల యస్త్రము.

(అర్జునుఁడు) ఐంద్రాస్త్రంబు ప్రయోగించిన నది నానాప్రకార
క్రూర శరకలాప రూపంబునం గవిసి కౌరవసైన్యంబు నొప్పింప.
భీష్మ. 2-164

ఐకాత దే. అవ్య.

అయి కాక, అగుట చేతఁగాని (లేకపోయినచో అని భావము)

మ. భవదాజ్ఞా దృఢ బంధ సంయమితకుంభద్వేగమై కాక నాఁ డవలీ
లన్ మనయర్జునద్విపము కౌరవ్యాంబుజ శ్రేణిఁ జిక్కువడం
జేయదె. విరా. 1-56

ఐక్యము సం. వి. అ. న.

ఏకమగుట, ఒక్కటి యగుట.

చ. ...నేఁ, బరువడి, దెల్పి నైక్యపరిభావ నిరూఢముగాఁగఁ జేసి

నన్. కల్మ. 2-346

తే. ఏన నీవన్న నైక్యంబు లెఱుకవోడముc, గాన గమనాగమనములు గ్రాcగిపోవ. శాంతి. 4-248; శాంతి 5-110

ఐతిహాసికుcడు సం. వి. అ. పుం.

ఇతిహాసము (పూర్వచరిత్రము) తెలిసినవాcడు.

సీ. ఐతిహాసికు లితిహాస మనియు. ఆది. 1-31

ఐదు దే. సర్వ. ఔ.

1. అయిదు. నాలుగును ఒకటియును గలసిన సంఖ్య.

తే. కుసుమబాణుని బాణముల్ గూడ నైదు, గరcగి నేరిమి వాటించి కరువు గట్టి, పోసి చేసి చైతన్య సంపుటము దిగ ఘటించిరో కాక యిట్టి. చేడియలు గలరె. విరా. 2-27

క. సూతుc బదింటను నైదిట, నాతని యంగంబు నొంచి. విరా. 5-77

2. 'యే యజామహే'-అను నైదక్షరములు గల మంత్రము.

గీ. నాలుగింటను వెండియు నాలుగింట, రెంట నైదింట మఱియును రెంట వేల్చి, యజ్ఞశీలు రారాధించునట్టి విష్ణుc, డిష్టదాయి ప్రసన్నుcడయ్యెడును నాకు. శాంతి. 4-222

వివరమునకై చూ-నాలుగు

3. కామము, క్రోధము, భయము, నిద్ర, లోభము.

తే. అనఘ విను కామమును గ్రోధమును భయంబు, నిద్రయును లోభమును జాల నింద్రితములు, యోగిజనులకుc గావున నుడుగ వలయు, వీని నైదింటి నచలావధాన వృత్తి. శాంతి. 5-116

4. జ్ఞానేంద్రియములు, 1) శ్రోత్రము (చెవి) 2) త్వక్కు (చర్మము) 3) చక్షువు (కన్ను) 4. జిహ్వ (నాలుక) 5. ఘ్రాణము (ముక్కు).

తే. ఇంద్రియములతో నొక్కటి యేనిc బట్టు, వడక వెడలిన నాగండిc బ్రజ్ఞగాలు. నట్లు గావున మనసు మున్నాcగి వినికి, యాదియగు నైదుc గ్రమమున నాcగవలయు, శాంతి. 5-119

ఐన విణ.

అనుధాతువు యొక్క భూతార్థక విశేషణము. అయిన.

వ. నిశ్శంకంబైన యంతఃకరణంబుతోడ. విరా. 1-179

వ. జీర్ణంబులైన వస్త్రంబులు విడిచి. భీష్మ. 1-196

ఆ. ఉచితమైన పాలు, పంచియిందు. ఉద్యో. 2-25

అవ్య. ద్రు.

అగుధాతువు యొక్క చేదర్థక రూపము.

1. అయిన యెడల.

తే. ...అద్దేవి యెదురుచూచు, అలుగుఁదడవైన మగుడఁ బోవలయు
నవిన. విరా. 2-120

సీ. ...చక్కటితోడి కయ్యమైన, లీల మిమ్మందఱ నేల పాలుగఁ
జేయవే. శల్య. 2-325

2. అయినప్పటికిని

తే. ...భవదీయ దేహమునకు, నింత వెలయన వచ్చునే యేరికైన. అను. 2-275

వ. తీరునకుం బొచ్చియున్నవారి నైనం గాచికొనుటకో యని
యూహించుచు. ద్రోణ. 4-156

క. తానైన నపుడు వక్రుండై నీతిపథంబు విడిచె నక్కట పతి
మమ్మైనను జక్కని తెరువునఁ, బోని నడపుడనుచు నిపుడు బుద్ధులు
చెప్పెన్. ఉద్యో. 1-311

(తానైన = తాను మాత్రము) (మమ్మైనను = మమ్ముమాత్రము.)

3. కాని, ఏని (వికల్పమును దెలుపును.)

ఉ. ... జనంబు లిట్టియం,దక్కట భీముఁడైన మన యర్జునుఁడైనను
మాద్రి పుత్రులం, దొక్కరుఁడైన నీ పగఱ నుక్కడగింపరె
యొక్క క్రేళ్మిడిన్. ఉద్యో. 1-287

ఆ. పరమ కరుణవైన బంధు భావంబున, నైన భుజబలంబు నతిశయ
మున, నైన నెల్లభంగి నర్జును రక్షింపఁ బోవఁదగు మహానుభావ

నీకు. ద్రోణ. 3-286

తే. అన్నమున దుగ్ధమునఁ బండ్లనైన మూల,కోటినైనను దగుఁ బారు నీటనైన, నిత్యమును జేయునది పితృకృత్య మోపి, వైశ్వ దేవ మవశ్య నిర్వాహ్య మనఘ. అను. 3-337

(ఇచ్చట పూర్వపూర్వము ప్రాధాన్యము గల వికల్పము.)

4. పూర్వోత్తర కార్యములకుఁ గల విరుద్ధ భావమును దెలుపును.

ఉ. వారు మహాబలుల్ మఱియు వారికిఁ బ్రాపు గలండు వారలం, బోర జయింప రామియును బుద్ధి నెఱుంగుదు నైనఁ గౌరవ, మ్మారమణుండు సేయు తగు మన్ననలెల్లఁ దలంచి చూచినన్, భూరి వివేక యే విడిచిపోవుట ధర్మమె వీరకర్మమే. భీష్మ. 3-446

క. తనుఁ దాన చెప్పికొను టొ,ప్పని పనియగు నైనఁ దండ్రి పరిభవ మునకుం, గనలు గదిరి యిట్లంటిని, విను మేనేమనిన నేమి వృథవో దధిపా. ద్రోణ. 5-340

వ. ఇట్టి సంబంధ మెవ్వరికిఁ బడయనగు.

క. విను మైనను పాపత్వం,బను దోషము కలదు ఆది. 4-183; 189

5. ఆధిక్యమును దెలుపును.

క. ఒక్కటి సురపతికైనను, బ్రొక్కము నృపధర్మమూఁది మొన తలఁ బడినన్, మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ బడయవగుట మహేంద్రా. ఉద్యో. 3-360

క. గురు పుత్త్రుఁడు తేజోనిధి, సురాసురులకైనఁ దేఱి చూడన రిది. విరా. 5-3

6. హైన్యమును దెల్పును.

ఆ. మత్స్యజనపాలపుత్త్ర యే, నట్టిదైనఁ బనుతునయ్య నిన్ను. విరా. 4-111

7. నిర్ధారణము లేమిని దెల్పును. (ఈ యర్థమున 'ఏ', ఎవఁడు ఎవతె) మొదలగు వానితో సంబంధించి యుండును.

ఉ. నేఁడు పోరికిం, గవ్వడి రాకయుండఁ దొలఁగం గొని పోవఁగ

జాలు వారి నీ, వెవ్వరి నైనఁ బంపుము. ద్రోణ. 1-391

క. తాన సుతుఁడగుట తెలియం, గానగు మును లాత్మ వీర్యకలనం

బెచ్చో, నైనం జేయఁగ ముని భా, వానూనత బుత్త్రకృంగుఁ డా

దిగఁ గమటన్. శాంతి. 5-505

ఐరావణము సం. వి. అ. పుం.

ఐరావతము. ఇంద్రుని యేనుఁగు.

ఉ. ... ఐ, రావణ దంతి నెక్కి యమరావతికిం జని యింద్రుఁ డా

శచీ దేవియుఁ దాను మోదమునఁ బ్రదేలె. ఉద్యో 1-205

ఐరావతము సం. వి. అ. పుం.

1. ఐరావణము, ఇంద్రుని యేనుఁగు.

వ. ఇంద్రుం డై రావతారూఢుం డై లీలం డై త్రిలోక్యంబును జరించు

చుండి. శాంతి. 4-422

2 దిగ్గజము, తూర్పు దిక్కున నుండు ఏనుఁగు.

వ. ఐరావత సుప్రతీకంబు లను దిగ్గజంబు లయ్యగ్ని భవుమీఁదం

బఱతెంచిన. అర. 5-307

ఐరావతవర్షము సం. వి. అ. పుం. న.

ఉత్తర సముద్రమునకు శృంగ వంతంబునకు మధ్యగల భూభాగము.

వ ఉత్తర సముద్రంబు శృంగవంతంబు మధ్యమం బై రావత వర్షం

బన నొప్పు. భీష్మ 1-25

ఐరావతుఁడు సం. వి. అ. పుం.

1. తక్షకుని కొడుకుమ బెంచినవాఁడు, తక్షకుని తమ్ముఁడు.

వ అట్టి యెడఁ దక్షకు నపత్యంబై తత్సోదరుండగు నై రావతుండు

పెనిచి యుపలాలింప నుల్లసిల్లిన యశ్వసేనాభిధానుండగు నాగ

కుమారుండు. కర్ణ. 3-316

2. నాగరాజు.

వ. కుండలంబులు గొనిపోయిన భుజంగం బై రావతాపత్యం బనిన

విని యమ్మునిశిష్యుండు. అశ్వ. 3-106

ఐరావతి సం. వి. ఈ. స్త్రీ.

ఒక నది, పంజాబు నందలి రావి యనునది (సూ. ఆ. ని.)

సీ. కాళింది నర్మద ... పెన్న యైరావతి యనఁగ బ్రసిద్ధంబు లయిన నదులు. సభా. 1-71

ఐలుఁడు సం. వి. అ. పుం.

పురూరవుఁడు, వైవస్వత మనువు కూఁతురైన ఇలకును చంద్రపుత్రుఁడైన బుధునకును బుట్టిన వాఁడు.

ఇతని కార్గురు కొడుకులు గలరు. ఇతని వంశీయులు 'ఐలులు' అని పిలువఁబడిరి.

వ. తొల్లి యైలుండను పురూరవుండు వసుధ విప్ర క్షత్రియులం దెవ్వాని ధనంబై యుండునని వాయుదేవు నడిగిన శాంతి. 2-302

ఐలులు సం. వి. బహు.

కౌరవులు, పాండవులు (ఇలా పుత్రుఁడైన పురూరవుని వంశమువారు. చూ ఐలుఁడు.)

క. వీ రైలులుఁ బౌరవులును, భారతులును గౌరవులును బాండవులు నవన్, వీరులయి పరఁగిరి ఆది 4-118

ఐశ్వర్యము సం. వి. అ. న.

1. సంపద.

తే. ఆయురైశ్వర్య కీర్తుల నపహరించు, పరసతీ సంగమము.

విరా. 2-69; శాంతి. 5-404

2. ప్రతిష్ఠ.

మ. కురు సైన్యంబుల ముట్టి గెల్చి యెలమిన్ గోవర్గముం దెచ్చె ను. త్తరు బాహాబల శౌర్య సారము లుదాత్తంబుల్ గదే యెందు నె. వ్వరు నెక్కాలము నిట్లు సేసిరె కులైశ్వర్యం బవార్యంబుగన్. విరా 5-247

3. శక్తి, సామర్థ్యము, పరాక్రమము.

మ ... చటులాస్మదీయ విశిఖాగ్ని జ్వాలలం దాహుతుల్, వరుసం

బెట్టుదు ధార్తరాష్ట్రితతి నైశ్వర్యం బవార్యంబుగన్.
ఉద్యో. 2-301

ఐషీకము సం. వి. అ. న.

సంస్కృత భారతము నందలి సౌప్తిక పర్వమందలి అవాంతర పర్వము.

వ. సౌప్తిక పర్వం, బైషీకంబు - అను శతపర్వంబులు గలిగి.
ఆది. 1-32

ఐహికము సం. విణ. (అ. ఈ. అ.)

ఇహలోక సంబంధమైనది.

వ. ఎయ్యది యాచరించి పురుషుం డైహికాముష్మిక సుఖంబులం బొందు.
శాంతి. 3-42

ఒ

ఒ అవ్య. ఓ.

1. ప్రశ్నార్థకము.

చ. (అశ్వత్థామ దుర్యోధనునితో) ... హరికల్మి సారథికు దోర్బలన్న లీల నడంగిపోరె, యచ్చలమొ ఫలంబొ యింకయిన సంధి యొ ర్చుట మేలు వారితోన్.
కర్ణ. 3-260

క. పవనకుమ నీకును బాంధవము గలదొ యతఁడు నిన్ను దయ రతింపన్, సవినయ వృత్తిని బ్రతికితొ, చెవులకు నింపెసఁగ నిజము చెప్పుము నాకున్.
శాంతి. 3-384

ఉ. సందియమేల సర్వగుణ సంపదఁ జూడఁగ బాహుకుండు భూవందితుఁడైన నైషధుఁ డవశ్యముఁ దానగు నా మనంబు హ్లానందముఁ బొందుచున్నది ఘనంబుగ వాఁడిట వచ్చువాఁడొ యే నందులకేగు దానవొ రయంబున నాతని నిశ్చయింపఁగన్.
అర. 2-202; అర. 2-98

2. సందేహమును దెలుపును.

క. విహరింప మానవాకృతి, సహితంబుగ మహికి నర్థిఁ జనుదెంచిన పృథ్వహితుఁడో హిమకరుఁడో శచీ, గృహమేధియొ కాక యితఁడు కేవల నరుఁడే విరా. 1-215

క తంతందు గాలిపో త్రుఁడో, మాతలియో నలుఁడో యొరులు మానవులు జవో, పేతముగ నిట్లు రథహాయ, నీతి యొఱుంగుదురె ధారుణీవలయమున్, అర. 2-171

3. సంభావన (ఊహ)ను దెలుపును

క. నిమిషాంతరమున నిట్లు, క్రమమున మర్త్యులకు నేయ సమకూరునె యుత్తముఁ డితఁడు బ్రాహ్మణ రూపమున సురేశ్వరుఁడో హరుడో భానుఁడో గుహుఁడో. ఆది. 7-184

4. ఆశ్చర్యమును దెలుపును.

క. తలఁకక మును సౌగంధిక,ములు గొని యిప్పుడును దర్పమున నిందుల పువ్వులుగొని మణిమత్సృశృతులఁ, బలువుర వధియించె నెట్టి బలియుఁడో యనుచున్. అర. 4-25

5. నిశ్చయమును దెల్పును.

ఉ. ... లఘుసారు లధీరు లసాహసుల్ నిరుత్సాహులు ద్రోహులై యెదిరి చత్తురో మందురో మానవేశ్వరా. ఆది. 8-46

(చత్తురు = చచ్చెదరు)

6. అనాదరమును దెలుపును.

ఆ. వరదుఁడైన యీశు వరమున నిది యొక్క, వదరు పుట్టె నెట్టి వరమొ యనుచు, దానిఁ బాఅవైవఁ గానున్న నాశాశ, వాణి యిట్టు లనియె వసుమతీశ. అర. 5-6

7. కాశ్వర్థకము.

ఉ. — లఘుసారు లధీరు లసాహసుల్ నిరుత్సాహులు ద్రోహులై యెదిరి చత్తురో మందురో మానవేశ్వరా. ఆది. 8-46

(మందురో = మనరు-బ్రదుకరు అని యర్థము)

ఒంటమి దే. వి. (√ ఒంటు)

పగ, వైరము.

క. ఒంటమిని లేని యొంటర, మింటరమ్ములు పలుకుటుచితమే యర్థ
రథుండ్రటి నను నేమి తక్కువ, గంటి చెపుమ దీని నీవు గన్నది
గలదే. ఉద్యో 4-287

శ్లో॥ పితామహ యథేష్టం మామ్ వాక్శరై రుపకృంతసి,
అనాగసం సదా ద్వేషా దేవమేవ పదేపదే. సం భా. ఉద్యో. 167-11

ఒంటరమింటరములు దే. వి. బ.

ఎక్కువ తక్కువ మాటలు, పరుషవచనములు.
చూ. ఒంటమి. ఉద్యో. 4-287

ఒంటి దే. విణ. (√ ఒండు)

ఒంటరి, తోడులేనివాఁడు, ఏకాకి.

చ. అసమున మీఁదెఱుంగక మహాగ్రహ వృత్తిఁ గడంగి చెచ్చెరం,
బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాష్పఁడు కౌరపసేన యేడ
యొంటి సనుటయేడ. విరా. 5-284

చ. ఇది గడు ముద్దరాలు పనులేమియుఁ జేయఁగ నేర దెంతయున్,
మృదు వొక కీడుపాటున్నక్కు మేకొనఁజాల దుదాత్తచిత్త యొంటి
దిరుగు దాని కోర్వఁడు. విరా. 1-103

విణ.

ఏకాకిత్వము, ఒంటరితనము, తోడులేమి.

క. ఒంటిమెయిఁ దాఁక నా ముక్కంటికి వశమగునె కృష్ణ గాండీవుల
కర్ణ. 2-85

వ. ఎల్లవారిం గలయంగమంగాని క్రమంబున నొంటిమైఁ జనుదెండని
నియోగించి యతండు. విరా, 1-184

ఒంటికంబము వి.

అవిద్యా రూపమైన స్తంభము, అవిద్య యొక్క ఆధారము చేతనే శరీ
రము నిల్చుటచేత అవిద్య శరీరమను ఇంటికి ఒక్కటే స్తంభముగాఁ
జెప్పఁబడినది.

క. ఏను వేదు అగుడు వాని నీవ్వేదుల, పట్టఁ బదురుగలదె భ్రాంతిం
దొలఁగి, యొంటికంబ మొప్పు నింటి వాకిళులు దొ,మ్మిదియు
నెఱయ మూసి నిదురవోదు. శాంతి. 4-17

ఒంటికిఁజూచు దే. అ. క్రి.

వేఱొక విధమునకుఁ బూనుకొను.

క ఏచి చలంబున నొంటికిఁ, జూచిన నప్పటికి మనకుఁ జూడం గార్యం,
బేచందమునం దెలఁగగు, నా చాలుట కోర్వవలయు నది యట్లుం
డెన్. విరా. 3-110

ఒంటివడు దే. అ. క్రి. (√ఒండు)

ఏకాకియగు, సహాయము లేనివాఁడగు.

తే. ... అభిమన్యు వీరుని నతని తమ్ముఁ, గుఱ్ఱలను గర్ణ నాఱిడిఁ
గోలు పోయి, యొంటి వడితి మనియుఁ గడు నుమ్మలంపు మాట
లాడుదు ద్వరిజనుల్ మఱుఁగు చుండ. ఆశ్ర. 2-15

ఒండను దే. స. క్రి. (√ఒండు)

1. నిందించు.

ఉ. పాండవ పక్షపాతమునఁ బల్కుదు నోరికి వచ్చినట్లు ని,న్నొండన
రామిఁజేసి యిది యొప్పునె. విరా 4-98

2, వేఱు మాట పలుకు.

చ. .... మనం, బనవరతానురాగముగ నంగజకేళి భజింపు మింక
నొం,డని యొడనేసితేని కుసుమాస్త్రుఁడు సైపఁడు నన్నుఁ బావకా.
అర. 5-201

ఒండు సర్వ. పొ. (బహు) ఒండులు, ఒండ్లు

1. ఇతరుఁడు (ఈ మహదర్థమున బహువచనమునందే ప్రయోగములు
గన్పించుచున్నవి.)

చ. విరటుఁడు దక్షిణంబునకు వీరుల సారథులన్ నిజాజికై, పురిఁగల
వారినెల్లఁగొని పోయిన నొండులు లేమిఁజేసె యు,త్తరుఁ డిట వచ్చు
చుండి యరదంబు దగం గడపంగ నెవ్వరుం, దొరకొనకున్న దా
నితనిఁ దోడ్కొని వచ్చినవాఁడు సూడగన్. విరా. 4-77

చ. ... తగ నొండులం గొలువఁగా వెర వెమ్మెయిఁగల్గు నక్కటా.
విరా. 1-108

వ. ఇట్లు సృజియించి యవ్విరించి యతని (దక్షుని) నాలోకించి ప్రజల సృజియింపుమని పంచిన నతండు పెద్దవా రొండ్లు లేరై రేనియు సృజియించెద ననిన నప్పరమేష్ఠి...పెద్ద లెవ్వరునులేరు సృజియింతువు గాక యనవుడు, సౌప్తి. 2-112; ఉద్యో. 1-278

2. ఇతరము, అన్యము.

ఉ. (కర్ణుఁడు కుంతితో) నీ పలు కెంతవోలినను నిర్ణయమిట్టిద కాని యొండులే. దీపనిమీఁది భారమున నీవిట వచ్చితిగాన పాండవుల్, పేపడి రేనిఁ జంప నఱ సేయక చెప్పెద సవ్యసాచిపైఁ, గోపము పెద్ద వాఁడు సమకూరిన బిట్టుఁ జంపుదుంజుమీ, ఉద్యో. 4-68

క. యోగంబుఁ దపంబుఁ బరి, త్యాగంబును గాక యొండులగునె హితంబుల్, రాగము సరి దుఃఖంబును, ద్యాగముఁ బోలెడి సుఖంబు నరయం గలవే. శాంతి. 5-386

తే. ... సంశయిత సంవేదనంబు, మనసు కృత్యంబ యికార్యము నకు నొండ్లు, సొరవు. అశ్వ, 2-29; శాంతి. 6-163

క. ఈ వ్యాధి యొంటఁ దీఱదు, దివ్యౌషధ యుక్తమైన దివిజ వనంబున్, హవ్యాశన భక్షింపు మ,హావ్యాధిశమంబు దాన నగు నీ కనినన్. ఆది. 8-248

ఉ. ... మీ, రొండు విధంబు సేయు టిది యుక్తమె బ్రహ్మనియుక్తి యుండఁగన్. ఆది. 2-87; ఆది. 4-85

సీ. భూసుర ప్రవరులు భూతబలుల్ దెచ్చి, పెట్టు నీవారాన్న పిండ తతులు - తే - గడఁగి భక్షింప నొక్కటఁ గలసి యాడుచున్న యెలుకలుఁ బిల్లులు నొండు సహజ, వైరి వర్గంబులయు సహవాస మపుడు, సూచి మునిశక్తి కెంతయుఁ జోద్యమంది. ఆది, 4-23

(ఒండు = ఒక్కట అని యర్థము)

3. ఒకటి.

వ. ...అప్పుడాతి వర్గంబులు దివియలు దెచ్చిన నద్ధరణీవరుండు రథం

బునకై దును గరికి మూఁడును దురంగంబున కొండును నియతం
బుగాఁ బట్టించి. ద్రోణ 5-144

క. విను జీవముతో నన్నుం, జననిచ్చుట యొండుదక్క సమరంబువఁ
గోరిన యది నీకొసగెద నిం,తన చెడియెనె యకట యన్న
నమ్మెల కూర్మిల్. శల్య. 2-110

4. ప్రతి వచనము.

ఆ. ...అతఁడు వేఁడెడుఁగానకు, నేఁగుచుండి మనల నిప్పుడింత,
సూడవలదె యొండులాడక యప్పని, నలువు టొప్పు బాహుశాలి
నీకు. ఆశ్ర. 1-111

క. అనిన విని యొండు పలుకక, దనుజాధీశ్వరుఁడు వోయె దక్షిణ
దశకుం, జనియె సుదఖ్ముఖుఁడై దివి, కనిమిష నాథుండు గౌర
వాన్వయముఖ్యా. శాంతి. 4-410

ఒండుమెయి, ఒండుమై దే.

వేఱు విధము, మఱి యొకరీతి.

తే. వినుము నృపసత్త్వమును రజస్సును దమస్సు, ననఁగ గుణములు
ముప్పిరి గొనుచు నాత్మఁ,జుట్టుకొను నొండు మెయిఁదెగ నిట్టల
ముగ, నొలయు వైరాగ్యమను కొడవలిన కాని. శాంతి. 4-162

శా. దేవా నాలవజాతి వాఁడ నిను నర్థిం గొల్వఁగా వచ్చితిన్, సేవా
దక్షత యొండుమై నెఱుఁగ నీ చిత్తంబునన్ మెచ్చున,ట్లే వంశం
గడు నేర్తు. విరా. 1-218

ఒండె అవ్య. ద్రు.

పక్షాంతరమును దెల్పును.

వ. ...ఇది మనము మోహంబునం గానమి నొండె వారు లోభంబున
వచ్చుట నొండె నగు. విరా. 4-185

సీ. ...గుప్త నివాసమొండె, మాఱువు మీఁదొండె మాటులేని
యరణ్య, తలమొండె మంత్ర విధానమునకు నర్హముల్.
ఆశ్ర. 1-58

వ. ఎడసేయక ద్రుపదుండు పాండవులను విడుచునట్లుగా భేదింత

మొండెవలను గల వారలం బంచి కౌంతేయ మా|ద్రేయులను దమలో విరక్తులగునట్లుగాఁ జేయింత మొండె నతిలలిత ప్రమదా జనంబులఁ బ్రత్యేకంబ యేవ్వరకుం బ్రయోగించి ద్రౌపదివలన విరక్తిఁబుట్టింత మొండె నేవ్వరకు నొక్కటియు యాలగుట కష్టంబు. ఆది 8-22

సీ. అయంబునందు నాల్గవ భాగమొండె మూఁడవ భాగమొండె నందర్ధమొండెఁ,గాని మిక్కిలి సేయఁగా దువ్వయంబు.

సభా. 1-46

ఒండొంత దే. అవ్య. (ఒండు + ఒండు + అ)

1. వరుసగా, యథాక్రమముగా, క్రమక్రమముగా.

సీ. గాండివ గుణరవం బొండొంత చెలఁగంగ శరపరంపర లాకసంబు గుప్పఁ. ఉద్యో. 2-144

తే. అర్జునుండును పర్జన్య నస్త్రవృష్టిఁ, బల్లమును మిట్టునని యేటు పటుపరాక, యుండ నెత్తురు వెల్లువ లొండొంత పెరిఁగె. నుబ్బి భూత బేతాళంబు లోలలాడ, ద్రోణ. 3-108

క. పాండవుల విభవమటియా,ఖండలు విభవంబుకంటెఁ గడు మిక్కిలిఁయై, యొండొంత పెరిఁగి దిక్కులు, నిండెఁ దదీయ ప్రతాప నిర్మల రుచితోన్. సభా. 2-104

2. తోడ్తో, వెంటనే.

సీ. వెలువక ననుఁ జూచె వీఁడని యెదఁ గలు,మించివ నొండొంత చెమట వొడమ. విరా. 2-38

వ. ...నెత్తురొండొంత పరఁగి పరశురాము శరీరంబుఁ జోకిన నతండు మేల్కని. శాంతి. 1-22

వ. ...సముదిత సాంద్రసంరావంబు రోదసీ కుహరంబు నిండిన నొండొంత మట్టలెత్తుకొని నేలమట్టవియుచు నద్రువం బసులు వెసం దిరిగి మున్ను పివ్వచ్చుందు వచ్చిన జాడం గైకొని.

విరా. 4-265

ఒండొండు దే. సర్వ. బ౦ (ఒండు + ఒండు)

అన్యోన్యము, పరస్పరము.

సీ. కవట లొండొంటితోఁ గదియుచు నెడములు, గ్రమింగి ప్రబ్బఁగ
సొంపు మిగులు దాని. విరా 1-162

సీ బహుళపదాతి దుర్ధర ఖారమదరిన, మరగ మార్గంబు లొండొం
టిఁ బొంద, విరా. 3-156

సీ. ధర్మ విదుండవై ధర్మార్థ కామంబు లొండొంటి బాధింపకుండ
నుచిత,కాల విభక్తముల్గాఁ జేసి. సభా. 1-25; శాంతి. 2-314

ఒండొక సర్వ. (ఒండు + ఒక)

మరియొక, వేఱొక.

తే. కౌరవాన్వయ సంజాతులై గారవమునఁ, బెఱిఁగినట్టి మీ రొండొక
నరునిఁ గొలిచి, మసలి వర్తిల్లి మానావమానములకు, నోర్చి యడఁ
కువతోడన యునికి యరిది విరా, 1-118

క. మనకేటి రాజ్య మొండొక, జనపదమున నేగి భైక్ష చర్యా విధి
జీవనము నడపికొని యుండుదము. శాంతి. 1-48

క. దీపంబువలన నొండొక. దీపము పుట్టించినట్లు. ఆది. 4-89

ఒండొకటి సర్వ. (ఒండు + ఒకటి)

1. ఇతరము, మఱియొక్కటి.

ఉ. నెయ్యము దప్ప నొండొకటి నీ చెవిఁ జొన్పఁ గనె నాదు పల్కులం
దియ్యెడ సంజయా. ఉద్యో, 1-304

2. వేఱు విధము, విపరీత పద్ధతి.

చ. అని శిశుపాలుఁ డొండొకటి నప్రియముల్ వారిఁ బల్కుచున్న చో.
సభా. 2-68

ఒండొకండు; ఒండొకఁడు దే. సర్వ. (ఒండు + ఒకఁడు)

1. ఇతరుఁడు.

శా. రాధేయుండును దుస్ససేనుఁడును ఘోరం బ్రాపుగాఁ బాండవ
క్రోధజ్వాలల నార్తు నొండొకఁడు నాకుం దోడె నీ వింక నన్
బాధం బెట్టకు. ఉద్యో. 2-251

ఉ. వేర్చిన మూఁక గూడ నడపింపఁగ నొత్తిలి నేయుఁ ద్రిపటా,టా
ర్పుల మార్చులంటుల రయంబున నీఱుగఁ గాల్చ నాజినీ, నేర్చిన
భంగి నొకఁడొకఁడు నేర్చునె ద్రో. ౨ 1-42

2. ఇతరము, మఱియొకటి (ఈయర్థమున ఔపవిభక్తికము)

తే. దినము పంధ్యంబు గాకుండఁ దివిరి యన్న,పానదానంబు లొదవిన
భంగిఁ జేసి, మఱి భుజించుటఁ బోలెదు మహితధర్మ, కార్య
మొండొకఁ డెందును గలదె యర్థయ్య. అను. 4-278

చ. ...ఉద్ధవుండు ధ్యానలఘు తపం బొనర్చుటకు నై విపినంబున కేఁగు
వాఁడుగాఁ, బలికిన దాని కొండొకఁడుఁ బల్కఁడ కృష్ణుఁడు,
కాల వేదితన్, మౌస. 1-38

వ. అవ్వనిత యవ్వనం బెట్టిదని యడిగిన నమహాద్విజుం డిట్లనియె.

ఉ. అంతకుఁ బిన్నలున్ వెదక నంతకుఁ బెద్దలులేవు దుఃఖ మ,త్యంత
ముఁజేయ సౌఖ్యమెసలార నొనర్పఁగ నొండొకంటి యం,దంతటి
నేర్పులేదు. ఆశ్వ. 2-54, 55

ఒండొకరుండు దే. సర్వ. (ఒండు + ఒకరుండు)

మఱియొకఁడు.

ఉ. ...మత్సరిభూమిభృ, ద్దేహములందుఁ బేర్చియనఁ గీర్చడి యుండెనొ
క్కాక యీ కురు,వ్యూహముతోడి కయ్యమున కొండొకరుం డిటు
లొంటి వచ్చునే. విరా. 4-76

ఉ. ...వీరలకాక వీరితో, నొండొకరుండు మార్కొనఁగ నోపునె.
భీష్మ. 2-47

(భూరిశ్రవుఁ డర్జునునితో)

ఉ. నీ దెసఁ జూడ నొండొకరునిం దగ మార్కొని పోరుచుండఁ బెం,
పేద వినీచకర్మమున కియ్యకొనం దగునే భవాదృశుండు.
ద్రోణ. 4-268

ఒండొరుండు దే. సర్వ. (ఒండు + ఒరుండు)

అన్యోన్యము, పరస్పరము.

(ప్రథమైక వచనాంతముగకు మాత్రము ప్రయోగము కానంబడదు)

ఉ. ఒండొరు మీఱు కోర్కి మెయి నొక్కట బాసలవారు సొచ్చినన్. విరా. 3-166

ఉ. ఒండొరు మీఁద సాయకము లొక్క మొగిం బఱఁగింతు రేపుమై,
నొండొరు బాణముల్ నఱకి యుర్విపయిన్ నెఱయింతు రుగ్రులై
యొండొరు మేనులన్ శరము లుచ్చిచనన్ నిగిడింతు రిట్టులుద్దం
డతఁ దోరి రాజనిమదంబుల నొండొరు మీఱు నాసలన్. ద్రోణ. 4-218

వ. ...అమ్మహా వీరులు దలపడువారై వీరోద్రేకంబునం జేసి యతి
లోకంబగు నవష్టంభంబున విజృంభించి యొండొరుల నవలోకించి రట్టి
యెడ. శల్య. 2-188

వ. అని యిట్లు గంగావసువు లొండొరులు సమయంబు సేసికొని చనిరి. ఆది. 4-188

క. ఒండొరులకు రక్షకులై యుండుదురు. శాంతి, 2-200

వ. ఉబ్బునందలపడ్డిన బెబ్బులుల క్కరణి నొండొరుల మేనులు నెత్తుట
జొత్తిల్లం జేసి. ద్రోణ. 3-268

ఒండొరువుఁడు దే. సర్వ.

ఒండొరుఁడు.

తే. ఘోరేణువు కతన రాత్రిగాక మున్న యొండొరువులఁ గానరైరి విరా, 3-190

చ. అరదము మీఁదఁ మున్ బొలుచునాతఁడొ యిప్పటి యాతఁడో
దివాకరుఁడను సందియంబు భుజగంబుల చిత్తములందుఁ బుట్టి
యొండొరువులతోడ వారు కడు నొయ్యనఁ బల్కఁగ. శాంతి. 6-608

క. అనిమిషవరుఁ డివ్విధమున, ననియింపఁగ జేసెఁ బగయ సంగతులై
వారును దెగి యొండొరువులతో, నని పెట్టుగఁ జేసి చచ్చిరందఱు
నధిపా. అను. 1-298

క. ఇరువురు నొండొరువులఁ గడు, సురుచిరమ్ముగఁ జూచి వాఁడి
చూడ్కులు దనకున్, శరములుగాఁ గొనియేసెను; మరుఁడయ్యిరు
వుర మనోభిమాన చ్యుతిగాన్. ఆది. 4-146

ఒందించు దే. స. క్రి. ఒందఁజేయు

1 కలిగించు.

క, తానును గాంధారియునెవ్వానిం గార్యంబుగాఁగఁ దలఁచి పనిచి-
నన్, దానికిఁ గాదనవలదు, వాని యనుష్ఠింత మదియ పొగడొం
దించున్. సౌ ప్తి. 1-48

2. పొందించు,

సీ. ...వసంతంబు తాముని చాడ్పునఁ దగియెడు పాటితో ధరణి
ప్రజల,నుచిత వర్తనముల నొందించునది యిది, రాజ ధర్మములకు
రాజసుమ్ము. శాంతి. 2-178

క. ఇందుల తాత్పర్యము నీ,డెందము నొందించి యతి దృఢీకృత శీలా,
స్పందితుఁడవగుము తిరమై, యిందిర నీకడవసించు సితపురనాధా
శాంతి. 517

వ. నీవ యేల వివాహంబు నొందించికొనియెదవు- అను. 1-97

ఒందు దే. అ. క్రి.

కలుగు, ఏర్పడు.

క. వేగిన గౌరవ సేనలు, వేగమ కై సేసి యనికి వెడలెంద్రోణ,ద్యోగత-
భీష్ముని మున్నిడి, సాగరములు మేరదప్పు చందం బొందన్.
భీష్మ. 2-274

చ, అనుడు విషణ్ణమైన హృదయంబున గారవమొంద.
విరా. 1—243; అను. 1-25

వ. అవిలఁ బప్పురిఁ బౌరచిత్తముల కత్యానంద మొందంగ నం,దిని
యన్నేటితరంగలం బెనఁగుచున్. ఆది. 8-79

శ్లో. నదీ చ నందినీ నామ సా పురీ ముపగూహతే

అను మూలమునుబట్టి "నందిని యన్నేటి తరంగల" అను పాఠమే
యుక్తముగా నున్నది, "అర్థిని మిన్నేటి" అను పాఠాంతరము పొసఁగదు.

"విలసత్కూల ఘనవల్లి, యన్నిష్టసఖి నూఁది యున్నదాని.
ఆది. 8-140

"వృత్రుఁడన్నసుర గర్వించి" అర. 3-3 వలెనే ఇచ్చట 'అన్నెటి తరంగల' గ్రహించునది.

2. ఒప్పు (ఈ యర్థమున గొన్నిపట్ల వాక్యాలంకారముగా నుపయోగింపఁబడును)

సీ. ...అయ్యయి బంధుల నందు నిందు, నందును నిలుచున ట్లొందఁగ నియమించి...(వాక్యాలంకారము) మౌస. 198

సీ. అందు బుచీకున కొందంగ జమదగ్నియను మునిపుట్టె. ఆది. 3-70

ఉ. ...వారలఁ బంపి తెచ్చి నా, కొందఁగ వండిపెట్టుము రసోత్కట మానవ మాంసఖండముల్. ఆది. 6-186

స. క్రి.

1. పడయు, పొందు.

క. మన్నన కుబ్జక యవమతి, దన్నొందిన స్రుక్కుఁబడక ధరణిశు కడన్, మున్నున్నయట్ల మెలఁగిన, యన్నరునకు శుభము లొందవు నాపద లడఁగున్. విరా. 1-138

క. ఘృత మర్చిస్సంపదయయి, ఘృతార్చి రభిధాన మొందె. శాంతి. 6-485; శాంతి. 5-607; స్వర్గ. 89

2. తాఁకు, అంటు, స్పృశించు.

తే. పద్మాక్షుఁ డవ్విరూపాక్షునకు ధరాతలము జామపాటి శిరంబు లొంద, మ్రొక్కి నిలుచుండి. ద్రోణ. 5-406

క. పద్మపత్రంబు నీరంబొందని యట్లు. అర. 1-24

3. జనించు.

ఆ. సకల జీవరాశి సుకృత దుష్కృత ఫల,మెఱిఁగి నడపుచున్న యట్టి ధర్ముఁ,డొంద శూద్రయోనియందు మాండవ్యుచే, శప్తుఁడై యదేల సంభవించె. ఆది 4-260 (చూ. 258)

శ్లో. కిం కృతం కర్మధర్మేణ యేన శాపము వేయివాన్,
కస్య శాపాచ్చ బ్రహ్మర్షేః శూద్రయోనావజాయత.

సం.భా. ఆది. 107-1

(రతియందు) కలియు. కూడు.

సీ. ఏనవ నాఁడొంద నింతియు షష్ఠాహ్నమునఁ బొంద మగవాఁడుఁ బుట్టు. అను. 4-126

వ. ...అట్లొందిన యయ్యైరుపురకునుం బ్రభవించిన సౌరభేయీ కులం బాకమలాసను నిర్దేశించినట్టిదై సురాసుర ప్రముఖ నిఖిల జనం బులకు నమస్కారర్యంబును సపర్యాభాజనంబును నయి రాజిల్లు. అను. 3-52

5. చేరు.

క. తనుఁ గాచి వెనుకవచ్చిన, దనుజ మహాబలము తనదు తను వొంది న నాతనిచే విదిల్చి రథసంబునఁ దన్మందిరము ద్రుపద పుత్రిక వెడలెన్. విరా. 2-126

6. ఊను, పూను.

ఉ. ...మహాకవిత్వ దీక్షా విధినొంది పద్యమున గద్యములన్ రచియించెదం గృతుల్. విరా. 1-30

ఒక సర్వ. (సం. ఏక)

(వ్యుత్పత్తియందుఁ బ్రత్యయము లోపించిన రూపము)

1. ఏకార్థము.

చ. వెలచితి రేని నిల్వఁడొక వీరుని కొక్కఁడ చాలు. విరా. 4-201

క. ఉడిగి మడుగవలసె నిప్పు డొక సాత్యకిచేన్. ద్రో. 4-89

చ. నుతజల పూరితంబులగు నూతులు నూటికంటె సూనృత, వ్రత యొకబావి మేలు. ఆది. 4-93

2. ఒకానొక.

ఉ. తమ్ములు ధౌమ్యుఁడున్ సతియు దా నెరదంబులతోడఁ గ్రోశ మాత్ర మ్మొక చోటి కల్లఁ జని. విరా. 1-58

క. విలువిద్య నొరులు నీకెగ్గలముగ లేరనిడ నిమ్మఁ గఅపుడు నని మున్, పలికితిరి నాకు కాదే, త్రిలోకముల కధికుఁ జూచితిమి యొక యెఱుకున్, ఆది. 5-289

3. సామాన్యము, సాధారణము.

ఉ. ...ఆ,ఖండలుఁ డన్న గద్దియ సగంబుననుండె మహానుభావుఁ డీ,తం డొక మర్త్యుఁ డెరి యనుదాత్తత నెమ్మెయిఁ గొల్చువాఁడొకో

విరా 1-85

క. నరుఁ డొక రథికుని యనుమతిఁ, దొరఁ దలఁచునె మనుజసేన సుర బలమైన,నైరలిచికొని నిచ్చల విడి, నరుగుం దన వలచినెడకు నది యట్లుండెన్.

ద్రోణ. 4-147

తే. యోగబలములేని యొక భంగి యోగి బల్, ద్రోపులేని మీను నేపు లేని, మృగమువలయు నవియఁ దెగిపోవ నుతుకంగ,లేని యట్లు భవములోన నడఁగు

శాంతి. 5-578

4. అన్యము. వేఱైనది.

ఉ. ఏ నిటులంటినా వలవ దింకను నీవును రాజుఁ దమ్ములుం, గా నుచి తంబు సూచి మన కార్యము మీసుజనత్వముం దెడం,గా నొక భంగి నేయక తగుం గురువర్గముతోడి సంధి మీ,కై నె తెఱంగుననే వలచినట్టుల చేయుఁడు నేర్పు లేర్పడన్.

ఉద్యో.3-105

(ఒకభంగి = కాని విధము, భిన్నమైన పద్ధతి)

గీ. ...భీముఁడెచట నున్నాఁడు నాయొడలెట్లు ప్రాణ, సహితమై యుండు నతఁడొక చందమైన, నేమిగతిఁ బోదు నక్కట యొటుఁ గఁ జెపుమ. (ఒక చందమైన = మరణిచిన)

భీష్మ 2-265

5. అనిర్వాచ్యము, ఇంతయని వివరించి చెప్పుటకు వీలులేనిది.

తే. అనిన విని కిన్కఁబూనిన యలఁతినగవు, చెలువు మొగమున కొక క్రొత్తపాలు పానర్పఁ, బుండరీకాక్షుఁడను చెల్లఁ బోయి యప్పు, డరుణ కమలాక్షుఁడగుచు మురాంతకుఁడు.

ఉద్యో. 3-364

6. తెగలు తెగలుగా విభజించునప్పుడు మొత్తమునకు వాడఁబడునది.

క మన మొక యేపుర మీ యం,గనయుం దో నరుగుదేరఁగా నెయ్యో డఁ బో,యిన నెఱుఁగకుండుదు రె.

విరా. 1-59

7. కొంచెము, అల్పార్థము.

చ. ఇది కడుముద్దరాలు పనులేమియుఁ జేయఁగనేర దెంతయున్. మృదు వొక కీడుపాటునకు మేకొనఁజాలదు విరా. 1-108

చ. ...అక్కట యింతకుమునుం దేమియున్, మనల నెఱుంగఁ డవ్విభుని మాటునఁ బూనిక దీర్చికొంటి మా, శనికొక యెగ్గుసేతఁ యుచితంబె విరా. 5-313

8. కొన్నిపట్ల వాక్యాలంకారముగా నుపయుక్తము.

చ. నలవదు రోయఁ బాండవుల వారొక యూఱటలేని ద్రిమ్మరటన్, బలమఱి వన్యసత్త్వముల పొల్పడి చచ్చినచోటఁ బూరియు, న్మొలవదె. విరా. 3-95

క. వెలివిరిసి వచ్చు జలనిధి, పొలుపునఁ దోఁతెంచు ధర్మపుత్రుని బలుగో, త్రల నిలువరింప నీవొక, చెలియలి కట్టవయి మమ్ముఁ జేకొనుమిచటన్. భీష్మ. 3-241

ఒకండు; ఒకడు సర్వ. ఒక్కఁడు (ఇది అమహదర్థకమున ఔపవిభక్తికము)

1. ఒకటి.

ఆ. అనిన ధౌమ్యుఁ డిట్టులనియె నీవత్సర, మొకఁడు నెట్టులయిన నుడిగిమడిగి, సంకటముల కోర్చి చరియించి యాపద, నిస్తరించి పిదప నెగడవలయు. విరా. 1-148

తే. అతఁడు నీ బొమ్మ ద్రొక్కిన యపు డొకండుఁ, జేయఁజాలవ యగ్గురు సాయకములఁ, బాండవానీకములు విచ్చి పాఱ నెన్ని, యెడల మార్కొంటి వాతని నెఱుఁగ వెట్లు. ద్రోణ. 5-389

తే. అందు మూఁడేసి ఋతువులం కయన నామ, కంబులగు నుత్తరాఖ్య మొకండు దక్షిణాభిధాన మొక్కటియు గుణాభిరామ, యవి యహస్సును రాత్రియు ననఁగఁ బరఁగు. శాంతి. 5-41

గీ. ఒకటనైనను వారియం దొకరిలోని, చిదురపాలును బోండు.

చ. ఒకటను మేలుసేయని సుయోధనుఁడు. స్వర్గ. 25

(ఒకటను = ఒక విషయమందైనను)

2. అన్యుఁడు, ఇతరుఁడు.

ఉ. ...నన్నిమ్మఱఁగ జానసీని నొకనిం బురిఁగానని యట్లుగాఁగ మేన్, గాఱియ వెట్టిదైన నొడికంబుగ వందురు నెల్లగూరలున్.
విరా. 1-77

3. ఒకానొక పురుషుఁడు, అల్పుఁడు.

సీ. ...ఎందు నుతికినెక్కి —తే— యున్న గంధర్వు లేవురు నన్ను నిట్టు లొకఁడు పఱచంగ నూరక యునికి సూడ, నచ్చెరువుగాదె యెవ్వరి యాండ్రురింకఁ, బరిభవంబునఁ బొందక బ్రదుకువారు.
విరా. 2-140

ఉ. ...ఇట్టి ననుఁ బంకజనాథ యొకండు రాజసూ,యావభృథంబు నందు శుచియై వెనుపొందిన వేణి వట్టె యీ, యేవురుఁ జూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన నిట్లొనర్తురే. ఉద్యో. 3-110

4. ఒక పురుషుఁడు.

(అర్జునుఁ డుత్తరునితోఁ గర్ణుని జూపి)
క. వీఁడొకఁడు కురుబలంబున, వాఁడి మగండనఁగఁ జాలువాఁ డిబ్బంగిం, బోడిమిసెడియెను ద్రోణుం, వేడిమి యిట మనకు మునుము విక్రమమునకున్. విరా. 5-110

5. ఏకీభూతుఁడు, కలిసినవాఁడు.

ఉ. ఏ మును బాండునందనులు నేక కులంబునఁ బుట్టి యొక్కచో, నే మొకఁడైనఁ జేసి గెడనెప్పు చరించిన యట్టి వార ము,ద్దామ బలంబు శౌర్యమును దర్పము వారిక కల్గివారసం, గ్రామమునన్ జయింతు రనఁగా నొక నిశ్చయమెట్లు గల్గెదున్. ఉద్యో. 2-239

6. ఒక వ్యక్తి (ఎంతటి గొప్పవాఁడైనను లేక ఎప్పుఁడైనను అను భావము సూచించును)

ఉ. వారిని వారి వారి నిటువర్ణన సేసెదుగాని మమ్ము మా, వారిఁ దలంప విప్పుడమి వారికిఁ బాయను మాకు నంతయుం, జేరను మున్ సృజించె విధిసిద్ధము దీని నొకండు మాన్పఁగా, నేరఁ డకారణంబ మది నెవ్వగ లేటికిఁ బట్టుకొల్పఁగన్. ఉద్యో. 2-240

7. కీడు, హాని.

క. అది యొకఁడుఁ జేయఁజాలక, విదళితశైలమగు తనదు వీలస మచటం, గుడియుట దనకుం దెలిసిన, మదమతి గిరిభేది కడక మగుడం జనియెన్. అను. 1-25

ఒక కాలము వి.

ఏ కాలమందును, ఎప్పుడును.

(ఇది ఈ యర్థమందు సముచ్చయము గలిగి వ్యతిరేకార్థకముతోఁ గూ యుండును.)

చ. ...నరేంద్ర యప్డు సంగరమతి ఘోరమయ్యె నొక కాలము నట్టి చూడ మెయ్యెడన్. ద్రోణ. 3-11

శ్లో. కదాచిన్నాస్మాభిర్దృష్టం తాదృఙ్న చ శ్రుతమ్.

సం. భా. ద్రోణ. 95-

ఒక కొండ వి.

మిక్కిలి గొప్ప పదార్థము (ఆలంకారికము)

చ. కుడువఁగఁ బంధులకుఁ గోటి విధంబులఁ బెట్ట జన్నముల్నడప ననేక ధర్మ ధులం బొగడొందఁగఁ జాలు నట్టియొక్కఁడు సి యిచ్చి పేర్మి నొకకొండగ మన్చిన వీవు సావఁగా, నొడ లిటు లో మితిం గురుకులోత్తమ యేనొక నేవకుండనే. సౌప్తి. 1-22

ఒకటు; ఒక్కటు అవ్య. ద్రు.

ఏక కాలమున, ఒక్కమాఱుగా.

క. ఒంటిమెయి నుండఁగా ముక్కంటికి నాకచ్ఛపంబు గౌరుం బట్టఁ గంట యరిది యొక్కొకటన, రెంటిం బొరువంగవలయు రేవె వారన్, అను. 1-22

ఒకటి సర్వ. ఒకటి (సం. ఏకః)

1. ఏకము, ఏకత్వ సంఖ్యాకము.

తే. మణిగణోజ్జ్వలమైన విమానమొకటి, యంబరంబునఁ గాంచి.

భీష్మ. 2-28

క. ... ఇతిహాసమొకటి సెప్పెద వేడిపా. శాంతి. 3-47

2 ఒక సంగతి, ఒక విషయము.

ఆ. పను బుట్టి వేయు నిన్నూఱు మున్నూఱు, గలవు వత్సరములు గాన నెందు, బాలు యౌవనస్థుఁ బ్రౌఢుని వృద్ధుని, జచ్చిపోయి మగిడి వచ్చువాని.

క ఒకటి గలదు వత్తురు వేఁటొక గర్భంబునకు మృతులు.
శాంతి. 3-375, 376

ఆ. ఒకటి దెసను దృష్ణ యొలయదు గావున. శాంతి. 1-127

చ. కడు పనిబిడ్డ వీఁడొకటి గాదవునా నెఱుంగఁడు. విరా. 2-218

క, తన మదిఁగదిరిన తమకంబున జిడిముడి పడుచు బ్రదుపన పుత్రిక పై నూ, నిన వేడ్క దిగువ నొకటియుఁ, గనుఁగొన వినలేక మదన కంపితుఁ డగుచున్. విరా. 2-243

(ఒకటి = ఒక వస్తువు, ఒక విషయము).

3. తిన్యము, భిన్నము, వేఱైనది.

క. వెలుగఁ గనినం బ్రకృతికిఁ, జాఱవిడిచి నట్ల తనదు సుజ్ఞానము న్సక్కాఱు విడిచి తన కంటెను, మీఱ నొకటి లేమి,గాన్పు మెయి కొన వలయున్. అను. 4-207

వ. మిత్రుని కోరిన యది యిచ్చుచుండి దానికి మాఱుగా నొకటి పుచ్చుకొనుట పురుషార్థంబు తెరువే. సౌప్తి. 2-48

4. ఒక పని.

చ. —యొంటి దిరుగు దానికొర్వ దొకటిం దనుదా సవరించు చొప్పెఱుం,గదు తగనొండొరులం గొలువఁగా వెరవెమ్మెయిఁ గల్గు నక్కటా. విరా. 1-108

5 బుద్ధి

తే ఒకటిఁ గొని రెంటి నిశ్చలయుక్తిఁ జేర్చి, మూఁటి నాల్గింటిఁగడు వశ్యములుగఁ జేసి, యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు. ఉద్యో. 2-37

ఒకటిన్ = బుద్ధిన్; కొని = గ్రహించి, పూని; రెంటిన్ = పుణ్యము పాపము అనువాని రెండింటిని, నిశ్చలయుక్తిన్ చేరి = అచంచలముగా

బుద్ధియందు నిలుచు నటులఁజేసి అనఁగా ఏది పుణ్యము ఏది పాపము అను విషయము నెల్లప్పుడు బుద్ధియందు విచారణలో నుంచి; మూఁటిన్ = శత్రువులు, మిత్రులు, బాంధవులు అను ముగ్వురను; నాల్గింటిన్ = సామము, దానము, భేదము, దండము అను నాలుగు ఉపాయములను; కడువశ్యములుగన్ + చేసి = తనకు మిక్కిలి స్వాధీనములో నుండునట్లు చేసి అనగా శత్రుమిత్ర బాంధవులు తనకెప్పుడు మిక్కిలి లోఁబడియుండు వారుగను సామభేద దండోపాయములను బాగుగా నెఱిఁగి వాని వానిని ఆయా సమయములందు ఉపయోగింపవలసినంత వఱకు ఏమఱక ఉపయోగించి; ఏనిటిని గెల్చి = పంచ జ్ఞానేంద్రియములను (1. త్వక్కు, 2. చక్షువు, 3. శ్రోత్రము, 4. జిహ్వా, 5. ఘ్రాణము) జయించి; ఆఱింటిన్ + ఎఱిఁగి = సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయము అను నాఱు విషయముల యందు సంపూర్ణ జ్ఞానము గలిగి యాయా సందర్భముల యందు వానివాని ప్రయోగించుచు. ఏడు + విడిచి = సప్తవ్యసనములను. 1) ద్యూతము, 2) వేఁట, 3) స్త్రీ, 4) మద్యపానము, 5) అర్థదూషణము, 6) వాక్పారుష్యము, 7) దండపారుష్యము అను వానిని పరిత్యజించి; వర్తించువాఁడు = ప్రవర్తించువాఁడు; వివేకధనుఁడు = విజ్ఞానమను ధనము గలవాఁడు..

6. హాని, కీడు, ఉపాయము.

క. హితుఁడగు మంత్రిం గుటిలుల, యతి కపటోపాయములకు నగపడి
చెఱుపన్, మఱి దంతురె వతి సుపరీక్షితంబు గావింప కొకటి
నేయం దగునే. శాంతి. 3-73

వ. కుశలంబున కొకటి పుట్టినం బ్రసిద్ధులరు గావున నది మీ తలన
నిలుచు నట్లగుటం జేసి. విరా. 4-224

ఆ. వాసవాత్మజుండు వసుధేశ నందను, ముట్టికొనిన నొకటి పుట్టె
నేని, మన ప్రయోజనంబు మఱియేమి పనులవి, యేటికొండు
ధనము లెల్ల నేల. విరా. 4-261

7. మేలు, ఉపకారము.

చ. అన విని నన్నుఁగాంచితి ప్రయత్నమునన్ వినిపింపు మీవు వచ్చిన

పని వాకు నీ కొకటి సేసితినే యిటు వృథమూల వ్యాసుని క్రియ
లేచిపోక తగు చొప్పగునే థవదీయనాంఛ నెప్పిన నది యేను
దీర్తు మఱి పెంపెసఁగం జను భూసురోత్తమా. శాంతి. 6-613

8. ఒక విధము.

క. అనవుడు భీష్ముఁడు ధృతరాష్ట్రున కిట్లను నీవుమం గొడుకు
నేమే నిచ్చిన నొకటి యీగి లేకున్నను వేఱొక్కటి దలఁచు వా
కేశవుఁడున్. ఉద్యో. 3-165

9. ఒకానొకటి.

క. ఒకవాఁడు గోవొకటి లేఁగకుఁ జన్నిచ్చుచును దానిఁ గనుఁగొని
నీ విం కకటా యెక్కడఁ జేరెద, వకృపులు వచ్చెదరు చంప నని
పల్కుటయున్. అను. 3-85

క. శకట పథంబునఁ గీటం, బొకటి వెసం బాఱఁ గాంచె యోగీం
ద్రుఁడు జంతుకలాప మానస దశా ప్రకార సంవేది బాదరాయ
ణుఁ డధిపా. అను. 4-316

క. ...బనను, వినినది కథ యొకటి నీకు వినిపింతుఁ దగన్.
అను. 2-181

ఒకటియగు; ఒక్కటియగు అ. క్రి.

1. అన్యథా యగు, వేఱొక విధముగా నగు.

క. అతఁ డొకటి యైన నేనే, గతిఁ బోదుం జెపుమ యెల్లకార్యంబులలో,
నతనికిఁ దోడ్పడఁ బోవుట, యతిముఖ్యము దానిఁ జేయు మనఘ
విచారా. (ఒకటియగు = మరణించు అనిభావము) ద్రోణ. 3-287

2. ఏకమగు.

వ. శాంతిప్రకారంబునం గార్యంబు నడపి యొక్కటియై మనుట
యొడఁగూర్చి రమ్ము. ఉద్యో. 1-272

వ. మీరును వారును నొక్కటియై యున్న మీ దిక్కు దేవతలకుం
దేఱి చూడరాదు. ఉద్యో. 2-49

ఒకత వి.

ఒకతె.

క. నీ వొకత వేలఁ బదివేవురనే వలచి పట్ట వెరకిన నడ్డంబై వచ్చి
వలదు వా నిం, దేవాఁడు మగండు. విరా. 2-256

క. పని పంపఁగాని యొకత్తకుఁ, బనిసేయ నెఱుంగ నన్నుఁ బనిగొను
నెడఁ బాం, దుని యగ్రమహిషి గొంకుచుఁ, బనిగలు పెదు చందము
నన పనుచు టెఱుఁగవే. విరా. 2-219

ఒకతల; ఒక్కతల వి.

1. ఒకవైపు, ఒక పక్షము.

క. ఆ యిరువురు నొకతలయై, యాయోధమునకు నడచు నట్టిద
యేనిన్, వేయేల మనక కాదెదు, రై యెత్తెఱఁ దాఁక హారున
కైనను వశమే. ఉద్యో. 2-151

2. ఒక ఎత్తు.

క. ఇది యెల్లను నొకత్తల యీ, పదుమూఁడేఁడులును నాకు బావ
కొడుకుచే, నదయమగు కూడు గుడుచుట, యది యొకతల
యయ్యోనేమి యనఁగల దనఘా. ఉద్యో. 3-192

సీ. ఇది యెల్ల నొకతల యేపు మీఱఁగ నన్నుఁ జెనకుట యొకతల
చెప్పనేల. అర. 7-61

3. ఒక మొత్తము, ఒక గుంపు.

వ. ...అయ్యెడకు వచ్చు కౌంతేయులతో వీరెల్ల నొక్క తలగా
వెడలి వేదుక జూడం జనుదేర. కల్యా. 2-352; కల్యా. 1-100

ఒకనాఁడు; ఒక్కనాఁడు వి.

1. ఎప్పుడైన ఒకప్పుడు.

క. ఒకనాఁడైనను నాపద, లక్కు విడుమర్రఁగాంచి విప్రులం జుట్టలఁ
బెట్టుకొని సుఖముండఁ బడయుదు, మొక్కొ యిప్పాటెందుఁ గలదె
యొరు లెవ్వరికిన్. విరా. 1-49

2. ఒకానొక దినము.

సీ. అరయంగఁ దప్పులేదంటి నీవలనఁ గ్రీడొక నాఁడు సేసియు నొక్క
నాఁడు సేయవె. ఉద్యో. 3-366

సీ. ఒకనాఁడు పెనువానయును గాలియును ముట్టి సకల జీవులకు నాశంబు పుట్టు,నట్టిదియై. శాంతి. 3-307; శాంతి. 3-392

క. అనవిని యొకవాఁ డొక్కెడఁ గనుంగొంటి గృష్ణు మౌస. 1-161

వ. ఒకనాఁడ కక్కొరవేశ్వరు పేరోలగంబున సమస్త సేనాపతులం గలయం గనుఁంగొని. ఉ. 1-230

3. ఏ దినమునందును, ఎప్పుడును.

(ఈ యర్థమందు ఇది సముచ్చయమ్ము గలిగి వ్యతిరేకార్థముతోఁ గూడియుండును.)

ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునం దొకనాఁడుఁ గిడుప, ల్కొక్కఁడు లేదు. ఉద్యో. 2-68

సీ. అల్లనవ్వుచు నయ్యింతి యతనితో నాథ నీయందొకనాఁడు నెగ్గు, గలదె ఉద్యో. 4-87

చ. అతిశయ రూపయౌవన గుణాధిక సుందరమైన యాసతి, ద్వితయమునందు సంతతగతిన్ వివశుండయి రాజకృత్యముల్, మఱి యొకనాఁడుఁ జేయక. ఆది. 4-104

ఒకపెట్టు; ఒక్కపెట్టు విణ.

1. ఒక్కసారి, ఒక పర్యాయము.

చ. అనిన సుయోధనుండు దమయయ్యకు నిట్లను నిట్టగంబు లన్నిని యొకపెట్ట మ్రింగినను నెట్టన సర్వముగాచె నేనియు, న్వినుము ముకుందుఁ డర్జునుని నెచ్చెలినాఁ తెపులార వించు నింక నతని నొక్కశాముననుఁగా ధృతి పెంపఱ నాశ్రయింతునే ఉద్యో. 2-322; విరా. 3-181

2. ఆకస్మికము.

వ. అందొక్కపెట్ట యార్తధ్వని యెగసిన విని కుంతీదేవి యెంతయు సంతాపించి ఆది. 6-240

ఒక పోఁకకుఁ బోవు జాతి.

ఎందుకుఁ గొఱకాకుండు

చ. వినయము విద్యయుం గలుగు విప్రునియందును గోవునందు నొ.
వ్వు నెఱయు హస్తియందు నొకపోఁకకుఁబోవని కుక్కయందుఁ
దా,ని నడిచి తెచ్చి వండి తిను నీచపు మానిసియందు దుల్యదుర్శ
నులు దదంతరాత్ముని నిరంజనునిం గనునట్టి పండితుల్.
శాంతి, 5-109

ఒక భంగి వి.

ఒక విధము.

సీ. అకట మాతో మీరు నడవుల నిడుములఁ బొందితి రొకభంగి బోయెఁ
గాలము. (ఒక భంగిన్ = ఒకానొక విధముగా, సామాన్యముగా)
విరా. 1-47

క. మన శస్త్రాస్త్రంబులు దక్కిన యవియొక భంగి వీటికిని గాండీ
వము,గాని పోయితిమేని సుయోధనునకు నగపాటు నిశ్చితం
బూహింపన్. (ఒకభంగి = ఒక విధమైనవి ఎక్కువగాఁ బరిగణింపఁ
దగినవి కావు) విరా. 1-158

ఆ. యోగబలములేని యొకభంగి యోగిబల్, ద్రోవులేని మీను నేవు
లేని, మృగమువలయు నురియుఁ దెగిపోవ నుఱుకంగ,లేని యట్ల
భవములోన నడఁగు. (ఒకభంగియోగి = శక్తిచాలని యోగి).
శాంతి. 5-578

ఒక మందు వి.

ఒక యుపాయము.

చ. అని మొన దేవదానవులకైనను గెల్వ నశక్య మిమ్మహాత్ముని
నొకమందు నెవ్వాద సుతున్ హతుఁడయ్యెననంగ విన్నయం, తన
యితఁ డాయుధంబు దిగద్రావి యచేష్టతఁ బొందునప్పు డీ,తనిఁ
బరిమార్పవచ్చు నిది దప్పనుపాయము గల్గ దెమ్మెయిన్.
ద్రోణ. 5-805

ఒకమాటు వి.

ఒక్క పర్యాయము, ఒక్కసారి.

చ. ...వారలెల్ల నెమ్మనమున శంకలేక యొకమాటును నిక్కడఁ
జేరరెవ్వరున్. శల్య. 2-403

('ఒకమాటను'-అనందవారి పాఠము ప్రమాదపతితమేమో)

ఒకమొగి; ఒక్కమొగి వి.

1. ఒకే పర్యాయము-ఒక్కట (యుగపదర్థకము)

క. ఒకమొగి నలువది యమ్ములఁ, బ్రకట బలుండైన పరశు రాముఁడు నాయంగకములు దాఁకఁగఁ నశ్వ, ప్రకరము వానాట నూతుపైఁబడనేసెన్. ఉద్యో. 4-317

చ. ...వాఁడు అలక నిశాతసాయకము లొక్కమొగిం బది మేని యందుఁ గ్రిక్కిఱియఁగఁ జేసి. విరా. 3-215

2. ఐకకంఠ్యము, ఏకగ్రీవము.

వ. ....ఆవిప్రులందఱు నొక్కమొగిన మీ తలంబునకు దైవంబను కూలంబుగాపుతమని పాండుపుత్రుల దీవించి. విరా. 1-57

ఒక యింత; ఒకింత సర్వ. ఔ. అనౌ.

1. కొంచెము సేపు.

ఉ. ఇంతకు నేర్చు నీకు నొకయింతటిలోన మదీయ వాణి నత్యంత విభూతి బెంపెసఁగునట్టి నినుం గొనియాడఁజేత దా, నెంతటి పెద్ద. విరా. 1-21

చ. ఉఱక నరుండు ద్రోణసుతుయుగ్యములన్ వెస నొంచె నాతఁడుం దెఱపి యొకింత గాంచి ఘనతీవ్రశరంబున నారిఁ ద్రుంచి. విరా. 5-141

2 కొంచెము.

మ. అరయం దప్పొకయింత నా వలన లేదు. ఉద్యో. 3-358

ఆ. ...నీకు నరయఁ గీడొకింతయైన లేదు. అను. 2-326

వ. ఇట్లుభయసైనికులు సాంద్ర సంతమసంబునం జేయునది లేక సంగ్రామంబు దక్కి తమకం బెక్క నొక్కింతసే పూరకున్నంత. విరా. 3-196

ఒకింతయేని క్రి. విశే.

చూ. ఇంతయేని.

ఒకరు సర్వ.

('ఒక్కఁడు'-నకని మహన్మహత్వర్థక ఏకవచన రూపాంతరము. బహు 96)

వచనమునందుఁ బ్రయోగము గానరాదు. ఏకవచనమందైనను ఈ
క్రింది తావునందు మాత్రమే కన్పించుచున్నది.)

ఒకఁడు, ఒకతె.

తే. ఒకటనైనను హారియం దొకరిలోని, చిదురపాలును బోలందు
సిగ్గులేక, పాండవుల గెల్తు నేనని పలుకుచుండు, వీని రజ్జులు దులు
వలు విండ్రుదు తగిలి. ఉద్యో. 2-160

ఒకరుఁడు; ఒక్కరుఁడు సర్వ. బహు. ఒకళులు, ఒకళ్లు
(ఇవి మహాత్మ్యర్థకములు కూడ నగును)

1. ఒక పురుషుఁడు, ఒకానొకఁడు.

తే. అరులు మిత్రు లుదాసీను లనుచు సంధి, విగ్రహాది షడ్గుణముల
వెగవు లొకరుఁ, డలవరించుచు విజయంబు నాసపడుచు, నుండు
నటె ముక్తి తెఱఁ గిటులున్నె యరయ. శాం 6-197

క. కడుఁదడవు నిద్రవోయితి, బడఁతీ నన్నుఁ దెలుపవలదె బలియుఁ
డొకరుఁ డెక్కడు జవమునఁ బట్టి బలం, బెడలఁగ నన్నుఁ దిగిచె
నాతఁ డెవ్వఁడు సెప్పుమా. అర. 7-25

క. తమలోన మాటలాడెదు, సమయంబున నొక్కరుండు విశాలోర
స్కుం, డమిత బలుఁడు పంచానన, సమమూర్తి స్ఫూర్తి యధిక
సంరంభమునన్.

సీ. రాజ్యాధిపత్య సంపూజ్యత్వమున ధృతరాష్ట్రు పాండు సుతాం
తరంబు గాన, రొకళులు జానపదోత్కరముఁ బౌర, వర్గంబు
నందును వసుమతీశ. ఆశ్ర. 1-16

క. ఒక మణికిరీటి కట్టెదిరికి నుఱుమునఁ బోయిరే రెండవ మాటి,
య్యకొనుట కోర్వఁగలేరై, రొకళ్ళుఁ గురురాజసేన యోధులలో
నన్. విరా. 5-65; మహా 1-20

2. అన్యుఁడు.

చ. ఒకరుని చేతి ప్రోవుము దదున్నతి ప్రావుమ గాంచి యెల్లవెంటకును
గొలంతిలేక పొగడందగు సంపదనొంది. ఉద్యో. 2-77

ఒక విప్రుఁడు వి.

చూ. సముద్రము.

ఒక వెంటన్

1. ఒక విధముగా.

ఉ వీరులు పెద్దద్రవ్య కొక వెంట నొడంబడి శేలి శాంతులై, కౌరవ కోటిఁ గూడి మనఁగా మది గోరుట పెంపుఁదాల్మియుం, గారుణి కత్వముం దగవు గాదె. ఉద్యో. 1-341

వ. వినతకు దాస్య మొందె నొకవెంటఁ దదీయ నిరాసహేతువై, యనఘవిచార వాకు నమృతాహారణంబు విధేయమయ్యె. అను. 1-251

2. ఒకానొకపని మీఁద-పదియేని కార్యార్థమయి.

చ. నరుఁ డొకపెంట నెన్నఁడు ప్రవాసగతుండగు నాఁటగోలె నవ్వు రుషుఁడు వచ్చునంతకును బూవులు పూఁతలు మేలి చీర లాభర ణము లెక్కుడుం జవుల పాక విశేషము లాదరింప అను. 4-359

శ్లో. ప్రవాసం యది మే యాతి భర్తా కార్యేన కేనచిత్...

సం.భా. అను. 186-19 (నిర్ణ)

ఒకళ్లవారు సర్వ.

ఒకరిపై పక్షపాత బుద్ధి గలవారు.

వ. కావున వారొకళ్ళ వారుం గా రట్లుగాక పక్షపాతులై వూని పత్తురయేని నదిదేవత్వంబుగా దట్టి దేవత్వంబున నర్జునుండు సుర క్షితుండు గానేరఁడు. ఉద్యో. 2-262

ఒకళులు; ఒకళ్లు

చూ. ఒకరుఁడు.

ఒకళ్లొకళ్లు

ఒకరొకరు.

వ. గాండీవి గాంగేయు లొండొరుల చండ బాణంబులఁ ద్రుంచుచు వర్మంబులు సించుచు నొకొళ్ళొకళ్ళ పెలి మావులం బడగలం దాఁక నేయుచుం జేరి పోరు సమయంబున. భీష్మ. 2-42

వ. మన మొకళ్ళొకళ్ళకుఁ బ్రాపగుచు నేపారి పోరినం జుల్కన గెల్పు గొనవచ్చు. శల్య. 1-101

ఒకొ; ఒకో అవ్య.

1. సందేహమును దెల్పును.

క. వెఱవక సంకేతించిన, తెఱఁగున నయ్యెడకు నరుగుదెంచునొకొ కొం,దఱఁ దెచ్చునొకో వెడఁగై, యఱిమిఁతి వెలివుచ్చునొకొ రహస్యంబెల్లన్. విరా. 2-277

క. ఒకనాఁడేమిమ నాపద,లకు విడుమరఁ గాంచి విప్రులం జుట్టలఁ బెట్టుకొని సుఖముండఁ బడయుదు, మొకొ యిప్పాటెఱుఁ గలదె యొరు లెవ్వరికిన్. విరా. 1-49; ద్రోణ. 2-229

2. ప్రశ్నను దెలుపును.

తే. పాండు సుతులు శిఖండియుఁ బండశక్తి, మెఱయ నొక్కటఁ బైఁబడ్డ వెఱచి తాత, విడిచి నా పుత్రులందఱు విఱిగి యడవిఁ, గలసి రొకొ యాతనికిఁ బడవలసె నకట. భీష్మ. 1-58

క. అనవుడు దుర్యోధనుఁ డా,తని మీరు వధింపమికి గతంబేమి యొకో, వినఁదగునేనిం జెపుఁడా, యనుటయు నిట్లనియె భీష్ముఁ డతనికి నెమ్మిన్. ఉద్యో. 4-271

3. ఊహను దెలుపును.

ఉ. ...మీ,యన్న పరాక్రమంబు వలదన్ననొకో దయమాలి తక్కటా. విరా. 2-166

క. ....కర్ణుఁడు పుట్టె సూర్యమం,డలమొకొ భూతలంబున బెడఁగయి దీప్తి సహస్రకంబుతో, వెలిఁగెడు నా నిజద్యుతి సవిస్తర లీల వెలుఁగుచుండఁగన్. ఆది. 5-39

4. వ్యతిరేకార్థము నిచ్చును.

చ. మనుజులు సేయ నెవ్వరు సమ మునీశ్వరు నాజ్ఞ జెల్లెడు, న్విను ము కుఠారపాణి ధరణీరుహము నఱకంగఁ బాప మొ్యదునొకొ కుఠారమున్. (ఒందునొకొ = ఒందదు) శాంతి. 1-277

చ. ...నీవు సమాధిఁ బ్రాణరోధనము మనోలయంబు సుకృతంబు
లుగా నొనరించి వెండి యోగనిరతిఁ బొందెద తెలుఁగు గాదొకో
హింస. (కాదొకో = అవును) ఆశ్వ. 2-73

౬. నిశ్చయార్థమును దెలుపును.

వ. కొడుకులు జయింప నోపుదురొకో యను నా సంజయు దిక్కు
మొగంబు సేసి. ఉద్యో. 1-256

ఒకొండు సర్వ.

ఒకటి.

వ. నాలుగు వేలున్ మున్నూట పదునొకండు శ్లోకములు గలిగె.
ఆది. 1-36

చ. ... మీర లీ, యొనరిన సైన్యమున్ పదునొకొంటికి,
ఉద్యో. 4-140

ఒకొఁడు సర్వ.

ఒకఁడు.

క. ఉరు శస్త్రవృష్టి నాపైఁ గురిసినఁ దక్షణమె యొక్కొకొని పయి
నేనున్, వరుసఁ బదినేసి బాణము, లరుదుగ నేసితి మహాభయంకర
భంగిన్; అర. 4-61

ఒక్క- ఒక

1. ఏకార్థము, ఒక్కదానిని దెల్పును.

వ. నియమాచరణంబునకు నొక్క సంవత్సరంబు గొలంత గలదు;
విరా. 1-318

2. ఒకానొక, నిర్దేశము లేమిని దెలుపును.

సీ. అగ్గోపు లవ్విభు నధ్వరంబునకుఁ బో,నుత్సహించుటయు నందొక్క
గోవు, మనము సుమిత్రుని ధనమాతఁ దనుమతి, సేయక యెట్లు
పోఁ జెల్లు ననిన. అను. 3-74

3. ఏకీభూతము.

ఉ. ఉడుగక యొండొరుం బటుచి యొక్క బలంబున దేవదానవుల్;
వడిగొని వార్థి నిట్లు దరువం దరువన్ విష ముద్భవిల్లి. ఆది. 2-15

4. అన్యము, వేఱైనది.

వ. మఱియు నొక్కమహనీయ కార్ముకంబు గొని కర్ణుండు గడంగె.
కర్ణ. 1-129

5. అనిర్వాచ్యమైనది, చెప్పుటకు వీలుగానిది.

వ. ఏమయ్యెడ నేకాంతిక జనుల కెంత నంత నున్నంత భానుసహస్ర ప్రభా భాసితంబగు నొక్క దివ్య తేజోరూపంబు వారి యగ్రభాగంబునం దోఁచిన.
శాంతి. 6-367

6. వాక్యాలంకారము.

సీ. అజుఁ డధ్వరంబు సేయంగఁ దలంచి ఋత్విజు నాత్మసదృశుని వెదకి యెందుఁ, గానక తానొక్క గర్భంబు ధరియించి వెయ్యేండ్లకును దుమ్మి వెలువరించె.
శాంతి. 8-116

(ఇది పెట్టు,మాటు, మొగిన్, ఉమ్మడి మున్నగు శబ్దములకు ముందు చేరి యుగపదర్థకమగును. ఆయాపదముల నాయాతావులఁ జూచునది.)

ఒక్కమహాద్విజుండు

ఒక గొప్ప బ్రాహ్మణుడు.

చూ. దండక విషయము.
అర. 5-16

ఒక్కంత(లు) (ఒక్క+అంత)

1. సమానము, ఒకేరీతి.

క. సంతోషామృత సుఖిత, స్వాంతుండగు నేని నట్టివాఁడు గృహంబుం గాంతార దేశమును నొక్కొంతగ నిశ్చింత వృత్తి నక్షోభ్యుఁ డగున్.
శాంతి. 5-387

క. విని పృథివియును సరస్వతియును గోవును దానవిధికి నొక్కంతలుగా, వినియుండుదు పీనిం బోలిన దాతవ్యములు నొండు లేవని విందున్.
అను. 2-411

2. కొంచెము.

ఉ. స్వాంతము శాపగర్వ ఘనసంతమసాంధముగాఁగ శంక యొక్కంతయు లేక కీచకుఁ డహంకృతి నుంగలిగాఁగ మండపాభ్యం

తర భూమిఁ జొచ్చి. విరా, 2-331

3. ఒక మొత్తము.

వ. శిశుపాలు సేనాపతి సునీథుం డనువాఁ డతిరోష పరుషవచనుం డగుచు స్వాంతు క్షత్రియులనెల్ల నొక్కంతం జేర్చికొని శిశుపాలు ననుమతంబున యుద్ధ సన్నద్ధుండయి యున్న సమయంబున. సభా. 2-32

ఒక్కఁడు; ఒక్కండు సర్వ. (√ఒక్క. చూ. ఒండు - అమహ దర్థమున ఔపవిభక్తికము) బహు. ఒక్కండ్రు

1. ఒకటి.

వ. మఱియు నొక్కండాకర్ణింపుము భువనప్రవర్తకుం డయిన కృష్ణుండు సారథ్యంబు సేయుట నపార్థు పరాక్రమం బసాధ్యంబై యుండు. కర్ణ. 1-237

వ. గురువాస గృహవాస వనవాస పరులగు బ్రహ్మణుల కెల్లను శ్రేయః ప్రాప్తికిం దెరు వొక్కండ. అశ్వ. 2-96

సీ. ...నీ నాలుక యొక్కఁడయ్యుఁ. ఆ. వ్రయ్యవలయు నూఱు వ్రయ్యలుగాఁగ, నట్లైనఁగాని చాల వతనిఁ బొగడ సభా. 2-41

వ. ఎదిరిన రూపంబులం బెక్కింటి నొక్క బాణంబునం బెక్కు బాణం బుల నొక్కంటి గూర్చి కేళి సలుపుచు భీష్మ. 2-187

మ. గురుపుత్త్రుండు గడంగి...శర మొక్కంటన మూర్ఛవుచ్చి వెస ధృష్టద్యుమ్ను ఫాలంబు నిష్ఠుర నారాచహతంబు వేయుటయు వాఁడుం దేరిపై సోలినన్. ద్రోణ. 5-397

వ. పాండవ పుత్రులైన పదునొక్కండ్ర యందును వంశకరుండైన యభిమన్యునకు విరాటపుత్త్రియయిన యుత్తరకుం బరీక్షితుండు పుట్టె. ఆది. 4-116

2 అభిన్నము. ఏకీభూతము. సమానము.

చ. అహవభరులైన భోజులును నంధక వీరులు నొక్కఁడై దెసల్ సెవుడు పడంగ నార్చి యతితీవ్రత సాత్యకిఁ జుట్టుముట్టిరి. మౌస. 1-50

క. మనో బుద్ధులు వా,రరయఁగ నొక్కండ యందు రదియట్లుండెన్.
అను. 4-174

సీ. వీరుల పలుకులు వేల్పుల మతమును నొక్కండ. అది. 7-254

3. ఒకానొకఁడు. నిర్దేశము లేమిని దెలుపును.

క. ఆపదఁబడి యొక్కఁడు స్వర్వ్యాపారముగాఁగఁ జూచి దాని నడపు. సౌ ప్తి. 1-46

ఆ. ఎటిఁగియైన నెఱుఁగకేనియు నొక్కని, భంగపెట్టి పిదప సంగతుఁ డుగఁ, జేసికొనుట మేలె, శాంతి. 3-78

4. ఒంటరివాఁడు, ఏకాకి.

చ. ...ఒ,క్కండన యెట్లొకోయనక కార్యముముట్టినచోట నేలినా, తఁడొక చాయ చూపినను దత్పరతం బనిసేయు టొప్పగున్.
విరా. 1-184; విరా. 2-279

5. ఒక పురుషుఁడు.

క. ఈ నెలవులఁ దోచును వారి,దా నొక్కఁడ యింద్రియ ప్రతతి కందందు. శాంతి. 6-502

తే. ఒక్కఁడై వెలిఁగెడు పురుషోత్తమాభిధాన వాచ్య విభ్రమ వాత్స ల్యకల్య. శాంతి. 2-10

సీ. శాస్త్ర యొక్కండ తచ్ఛాసనంబునన యేఁ, జరియింతు నొక్కండ. ఆశ్వ. 2-553

ఒక్కట ఒకట అవ్య. ద్రు. (√ఒక్క)

1. ఒకే పర్యాయము, ఒక్కమాఱు

సీ. కేలిమై నొక్కట లీలఁ గేల్దలికెడు, వాలుగు సోగల నేలుదెంచి.
విరా. 2-83

తే. పాండుసుతులు శిఖండియుఁ జండశక్తిఁ మెఱయ నొక్కటిఁ జైఁ బడ్డ. భీష్మ. 1-58

సీ. ద్రోణుండు మఱి పృషతున కుద్భవించిన ద్రుపదుండు నొక్కటఁ దొడఁగి యిష్ట సఖులయి వేదముల్ సదివి. అది. 7-5

2. కూడ, కలిసి.

వ. ...బాస తప్పక తారును బాంచాలియు నొక్కటఁ బంౘరెండేడ్లు వనంబున వసియించి. విరా. 4-188

వ మీరును వారి గూడ వచ్చెద రేని యొక్కట బోదము రండు. ఆది. 7-160; ఆది. 8-12

3. ఏకత్ర, ఒకచోట.

తే. కడఁగి భక్షింప నొక్కటఁ గలసియాడు,చున్న యెలుకల పిల్లల యొందు సహజ, వైరివర్గంబులయు సహవాస మపుడు. ఆది. 4-28

ఒక్కటి ఒకటి సర్వ. ఏ. (√ఒక్క - చూ. ఒండు)

1. ఏక సంఖ్యావాచకము.

వ. ...ఒక్కనాఁడు పెక్కుమృగంబుల నెగచి యొక్కటి నేనియు నేయం గానక. ఆది. 5-48

వ. ...శాదేని మఱియు నెందేనియు నొక్కటియగునట్లుగాఁ దనతోడఁ బుట్టువులేవురకు నిలువ తావులయి దిచ్చిన సర్వశాంతియగు ఉద్యో. 1-877; విరా. 2-200

2. అభిన్నము. ఏకీభూతము,

క. దేవాసురవరు లొక్కటి,యై వచ్చినఁ జిక్కువఱచు నాహవమున నా, దేవవ్రతుఁడు. భీష్మ. 1-51

వ. ...మీరును నారును నొక్కటియైయున్న మీదిక్కు దేవతలకుం దేఱి చూడరాదనిన. ఉద్యో. 2-49

3. ఒకానొక్కటి.

సీ. గ్రద్ద యొక్కటి వచ్చి. శాంతి. 8-866

4. ఒక సంగతి, ఒక విషయము.

వ. నాకు నొక్కటి వినుటకుం గుతూహలం బెప్పుడుం గల్గియుండు. అను. 2-291

ఒక్కటియగు అ. క్రి.

ఏకమగు, ఐకమత్యమును బొందు.

వ. శాంతి ప్రకారంబునం గార్యంబు వడసి యొక్కటియై మనుట యొడఁ గూర్చి రమ్ము ఉద్యో. 1-272; ఉద్యో 2-49

ఒక్కత ఒక్కతె. సర్వ.

ఒక స్త్రీ.

వ. సుర గరుడ ఖచర విద్యాధర కిన్నర యక్ష సిద్ధ తరుణులలో నీవరయఁగ నొక్కతవగు దివ్యపురికిం జనుదేరఁ గతము లొంకక చెప్పుమా, విరా. 1-314

ఒక్కతి ఒక్కతె సర్వ.

ఒక స్త్రీ.

ఆ. ...ఏకాంతమునఁ బిల్చి, యొక్కతియును గొల్వ నూరకుండె. ఉద్యో. 4-381

ఒక్కతె సర్వ. ఒక్కత

ఒక స్త్రీ.

క. తరుణుఁల నజాతపక్షులఁ, జరణంబులు లేనివారి శార్ఙ్గేయుల నల్పుర నొక్కతె యెట దోడ్కొని, యరుగంగా నేర్చు జరిత యాపద గడవన్. ఆది. 8-313

ఒక్కనాఁడు

చూ. ఒకనాఁడు.

ఒక్కపెట్ట

చూ. ఒకపెట్ట.

ఒక్కమాటు వి.

ఒకప్పుడును, ఎల్లప్పుడు.

ఆ. ధీరుఁడై యభేద దృష్టియ పాటించుచుండునట్టి పురుషు నొక్కమాటు, విడువ దర్కు వంశు విభవంబు చాడ్పున బోధంబున్న పెంపు ఘూవవర్య. శాంతి. 5-588

ఒక్కమెయి; ఒక్కమై

1. ఒక విధము.

ఉ. ఇచ్చ్చదలంచి యొక్కమెయి నిత్తఱిఁ బొందగు చేఁత యందగున్
(ఒక్క మెయిన్ = పదియో ఒక్కవిధముగా) విరా. 4—234

2. ఒకేసారి, హఠాత్తుగా.

ఉ. చిత్తము లుల్లసిల్ల నల సింహకిశోరము లొక్కమై మదో,న్మత్త
గజావళిం బొదవు మాడ్కి నరాతిబలంబు ముట్టి. ఉద్యో. 2-140

ఒక్కమొగము వి.

ఏకీభూతము, కలసికట్టు.

వ. అందఱు నొక్క మొగంబై త్రోచి నడచిన సవ్యసాచి నొక్కరునిన
కాదు పాండవుల నెల్ల నొక్కొత్తున వైచికొన నోపుదురు.
ఉద్యో. 2-222

ఒక్కమొగి

చూ. ఒక మొగి.

ఒక్కయుమ్మడి; ఒక్కుమ్మడి వి.

ఏకకాలము, ఒకేసారి, ఒక్క మొగి (యుగపదర్థకము.)

చ. గగన తలంబు నెత్తురులు గండలు నెమ్ములు నొక్క యుమ్మడిన్.
మొగిళులు లేకయుం గురిసె, ద్రోణ. 1-182; ద్రోణ. 2-92

వ ఇవ్విధంబున విరాటుండు దానును సేనయుం జేయంగల వారును
బరవసంబు సేసి యొక్కుమ్మడి నడరుటయు. విరా. 3-182

ఒక్కరు సర్వ.

('ఒక్కడు'-నకు మహన్మహత్యర్థక ఏకవచన రూపాంతరము. బహు
వచనమున నిందుఁ బ్రయోగములు గానరావు.)

ఒక్కఁడు.

చ. ...కుంభజుఁడు బాలుని నొక్కరుఁ బంచలాత్మ వెం,గలిఁ గడు
బెద్దఁ జేయుచుఁ బొగడ్తకుఁ జొచ్చె. ద్రోణ. 2-45

క. ...మాయం దొక్కరు నభీష్టమతి వరియింప, దోయజముఖిఁ
బ్రార్థింపుము. అర. 2-46

తే. మేలుసేసిన రొక్కరిమెచ్చి వారి, కోర్కి దీర్చుట పెద్దల గుణము

కాదె. ఉద్యో. 1-108

ఒక్కరుఁడు సర్వ. (బహు. ఒక్కళులు, ఒక్కళ్లు - ఇవి మహత్వర్థకములు గూడ నగును.)
చూ. ఒకరుఁడు.

1. ఒక్క పురుషుఁడు.

చ. విరటుఁడు సూచుచుండ నను వేవురముందట నట్లు ద్రోవ నొక్కరుఁడును గాదు గూడ దనఁగల్గెనె పోటరులైన భర్త లేవురు గలరంటి, విరా. 2-257; విరా. 2-5

క. కడవఁగ నొకళ్లు పసరము, నడచిన నొక్కళులు బెయ్యి నడువ వలయునే. ఉద్యో. 3-91

2. ఏకాకి, ఒంటరి.

మ. ...ఒక్కరుఁడున్ గోవులలోనఁ జొచ్చు పలుసింగం బొక్కనా నట్లు సొచ్చి రయంబార ననేకవీరశిరముల్ చెండాడె నుద్దండుఁడై (చూ. ఒక్కొక్కరుఁడు) ఉద్యో. 2-188

ఒక్కర్తు సర్వ. ఒక్కతె

తే. బాలనొక్కర్తు నిక్కాన పాలుసేసి, నిష్ఠురుండనై యేనెట్లు నేర్తుఁ బోవ. అర. 2-79; అర. 3-266

ఒక్కరూపు వి.

1. సమానము,

క. వారలును వీరలును నా, కారయఁగా నొక్క రూప హైనను గార్యం, బీరెటిఁగింప వలయునని, కౌరవపతి నన్ను నడిగెఁగాన నతనికిన్. విరా. 3-100

క. సరసాన్నముఁ బిణ్యాకము, సరిగాఁగ భుజింతు మృదుల శయ్యాతలమున్, ధరణియు శయనరుచికి నాకరయంగా నొక్క రూప యసురప్రవరా. శాంతి. 4-59

2. ఒక్క ప్రాణి, ఒక్క వ్యక్తి.

వ. వారివారి బలంబులను మాత్స్యసేనిక ప్రభృతి సైన్యంబులను

నొక్కరూపేనియుఁ ద్రిక్కకుండ నొక్కరుండవ రెండు జాము
లలో నేలం గలిపితి. సౌప్తి. 1-106

ఒక్కరొకరుఁడు

ఒకరినొకరు—అన్యోన్యము.

అ. ...ఒక్కరొకరుని నొంపను ఁజంప, జూతము. కర్ణ. 1-229

ఒక్కళులు

చూ. ఒక్కరుఁడు.

ఒక్కళ్లు

చూ. ఒక్కొక్కరుఁడు.

ఒక్కించుక అవ్య.

మిక్కిలి కొంచెము.

తే. చెలువ యింక నొక్కించుక సేపు నీ వ,నాదరంబున నెప్పటియట్ల
యున్న. విరా. 3-47

ఒక్కిండ్లవారలు సర్వ.

పరిజనముల యందలి గణములైనవారు. చూ. గణము.

క. విను మర్థార్జకులును గా.ర్య నిపుణ మానసులు నాయుధాజీవులుఁ
ద,క్కను గల పనుల జనులుఁ గల, రనఘా యొక్కిండ్ల వార
లైన జనంబుల్. శాంతి. 3-88

ఒక్కింత సర్వ. ఔ. అనా.

చూ. ఒక యింత.

ఒక్కింతసేసికొను

కొంచెము మూటట గల్గించుకొను.

వ. అనిన విని సంజయుండు వెచ్చనూర్చి ఱిచ్చవడి మూర్ఛవోయిన
చందంబున డెందంబు మగుడం జేష్టలు దక్కియుండి కొండొక
సేపునకుఁ జిత్తం బొక్కింత సేసికొని. ఉద్యో. 2-169

ఒక్కుమ్మడి వి.

చూ. ఒక్క యుమ్మడి.

ఒక్కెడ వి. (ఒక్క+ఎడ)

1. ఒక్క సమయము.

ఉ. అక్కట మోసపోయి యడియాసలఁ జావక యున్నదాన ము,న్నొ క్కెడ నే దురంత దురితోత్కట బాధలఁ బెట్టియున్న.

విరా. 2-226

2. ఒక చోటు.

తే. నీవుఁ దమ్ములు నొక్కెడ నిలిచి చూచు,చుండుఁడని పల్కుటయు

విరా. 3-205

ఒక్కెత్తు వి. (ఒక్క+ఎత్తు)

ఒకే పర్యాయము, ఒకేమాఱు.

వ. అందఱు నొక్క మొగంబై ద్రోచి నడచిన సవ్యసాచి నొక్కరునిన కాదు పాండవుల నెల్ల నొక్కెత్తున వైచికొన నోపుదురు.

ఉద్యో. 2-222

క. మన సేనల నొక్కెత్తునఁ, గొనఁదలఁచి కడంగివచ్చు గురుపుత్రుని మార్కొన ధృష్టద్యుమ్నునిఁ గా, వనుశక్యమె నీకు నిచటి వారికి నధిపా.

ద్రోణ. 5-355

ఒక్కెఱ క్రి. విణ.

హఠాత్తుగా, ఆకస్మికముగా.

క. వెఱ చఱవ నీరిలో నొ,క్కెఱగా నొకమొసలి చూడ్కికి నగో చరమై, వఱతెంచి కుంభ సంభవు, చిఱుదొడ వడిఁ బట్టుకొనియె శిష్యులు బెదరన్.

ఆది. 5-256

చ. వఱలఁగ రాముఁ డంత ననవద్యుఁడు వచ్చి విహ్వప్రలాపయై, యఱచుచు నున్న తల్లిని గృతాంత వశస్థితుఁడైవ తండ్రి నొ,క్కెఱఁ గని తీవ్రశోక పరిఖేదహతుండయి.

అర. 3-153

ఒకొ్క1 ఒక

చూ. ఒక్కమొగి.

ఒకొ్క2; ఒకో్క ఒకో

1. సందేహమును దెలుపును.

సీ. కర్ణార్జునుల యందు ఘనుఁ డెవ్వఁడగు నొకొక్క, యను జనంబుల సందియంబు మాన్ప. విరా. 4-205

సీ. పడతి నన్నాఁ అడఁ బలికిన భంగిన, నిచ్చమై నిక్కఁకు వచ్చునొకొక్క- పొందునొకొక్క - నిక్కమొకొక్క - విడుచునొకొక్క - అనుచు నొకొక్క. విరా, 3-294

క. మా మనోరథమునకు, నీమాట విరుద్ధమయ్యె నిదియెట్లొకొక్క. విరా. 1-286

2. ఊహను దెలుపును.

ఆ. దివసు కాని యింక భువనంబు సందిట, నట్టి రాత్రిలేని యట్లు గాఁగఁ, జేసెనొకొక్క విధి. విరా. 2-318

క. శంకర నిభుఁడగు విప్రుభ,యంకర కోపాగ్ని యొకొక్క యనుచును జాతా,తంకుడయి. ఆది. 1-112

3. ప్రార్థనమును దెలుపును.

చ. ...దీనికిన్ నిష,వ్యపగతమైన జీవనుది వచ్చు నుపాయము చేయ రొకొక్కనా, తపము ఫలంబు నధ్యయన దానఫలంబులు నిత్తు వారికిన్. ఆది. 1-149

ఒకొక్కండు ఒకఁడు (√ఒకొక్క[1])

1. ఒకటి.

క. పాండవుల వలని కీడొకొక్కండును లే దధిప నీదు కొడుకులు ధరణీ, మండల మంతయు గ్రమింగిరి. స్త్రీ. 1-83

ఆ. కమలభవుఁడు వారి కమరత్వ మొకొక్కండు, దక్కఁ గోర్కెలెల్ల నక్కజముగఁ గరుణ నిచ్చె. ఆది. 3-94

2. ఒక్క, పురుషుడు.

క. పాండు నృపసుతులలో నొ,కొక్కండైనను వొప్పఁ డింతకును. కర్ణ. 1-225

ఒకొక్కక; ఒకొక్కక్క (ఒక్క+ఒక) (ఒక్క+ఒక్క)

ఒకానొక.

త. దేవతలకైన నొక్కొక, చో వలయునకాదె శత్రుసూదన విధి
కార్యలావాప్తికి మును దమప్రభావంబులడంచి యుడుగఁ బడి
యుండఁగన్. విరా. 1–63

వ. ధర్మసూనుండు...ఒక్కొక్కమాటు మధుర ప్రసంగముగా నాడిన
నెత్తంబున గెలిచిన విత్తంబులు దమ్ముల కొసంగుచుండు.
(ఒక్కొక్కమాటు = అప్పుడప్పుడు అని భావము) విరా. 2-2

ఒక్కొక్కరుఁడు (బహు) ఒక్కొక్కళ్లు

ఒక్కొక్కఁడు, ఒక్కఁడొక్కఁడు,

వ. ...అయ్యష్టమ పుత్రుండు వసువులయం దొక్కొక్కళ్ళ చతుర్థా
ర్థంబులు చాల్చి సకల ధర్మమూర్తియయి పుట్టినవాఁడు.
(ప్రతివాని యొక్క అని భావము) ఆది. 4-116

ఒక్కొకొఁడు

ఒక్కొక్కఁడు, ఒక్కఁడొక్కఁడు

క. ఉరు శస్త్రవృష్టి నాపైఁ, గురిసినఁ దక్షణమె యొక్కొకొని వయి
నేనున్, వరుసఁ బదినేసి బాణము,లరుదుగ వేసితి మహాభయంకర
భంగిన్. (ప్రతివానియొక్క అని భావము) ఆర. 4-61

ఒక్కొట ఒకట (√ఒక్కొ)

ఏక కాలమున, ఒకేసారిగా.

క. ఇట పాండవ కౌరవు లొక్కొట నందఱు గురునను జ్ఞగొని మృగ
యాలంపటులై వనమున కరిగిరి. ఆది. 5-288

చ. ...ఇట్లు లొక్కొటఁ బడియెన్ హరార్జునుల ఘోరశరంబులు
పందిపై. ఆర. 1-305

ఒకుకటి ఒకటి (ఒక్కొ[I])

ఏకము.

సీ. హరిహరబ్రహ్మ మహానుభావంబు లొక్కొటిగాఁగఁ గరఁగిన
గుటికయనఁగ–తే–భానుబింబము పుర్వాదిపై వెలింగె,
(ఒక్కటి అని సం.ము. ఒక్కటఅని వావిళ్ళ ప్రతి) విరా. 2–141

ఒకొ్కమొగి

ఏక పర్యాయము—ఒక్కసారిగా.

మ. ....రారాజు సైన్యంబు లొకొ్కమొగిం బెల్లగిలంగ బెట్టదరే
సక్రోధాంతరంగంబులతోన్. కర్ణ 2-352

ఒగి అవ్య. క్రి.

1. క్రమముగా, వరుస ప్రకారము.

క. ఆదిత్య దైత్యదానవు, లాదిగఁగల భూతరాశి ననుసంభవమున్,
మేదినిఁ దదంశముల మర్త్యోదయములు నాకుఁ జెప్పు మొగి నేర్ప
డఁగన్. ఆది. 3-58; ఉద్యో. 1-72

మధురాక్కర- తనర జనకుండు నన్నప్రదాతయును భయత్రాత,
యును ననఁగ నింతులకు మువ్వు రొగిన గురువులు. ఆది. 4-48

శ్లో. శరీరకృత్ప్రాణదాతా యస్య చాన్నాని భుంజతే,
క్రమేణైతే త్రయో ప్యుక్తాః పితరో ధర్మశాసనే.
సం. భా. ఆది. 98-25

2. పూనికతో, పట్టుదలతో.

తే. అస్త్రవిద్యలు గఱచి నా కైన యిష్ట, మొగిన తీర్పంగ నిం దెవ్వఁ
డోపుననినఁ, బాయ మొగమిడి కౌరవుల్ పలుకకుండ, నేను దీర్చెద
నని పూనె నింద్రసుతుఁడు. ఆది. 5-224

3. వెంటనే, తత్క్షణము.

సీ. ....నాకుఁ....ఆ. గలశభవుఁ డగస్త్యుఁ డలిగి యత్యుగ్రాహి, వగు
మనియును శాప మొగిన యిచ్చె. అర. 4-119

4. చక్కఁగా, తెస్సగా.

ఆ. దార సంగ్రహంబు ధరణీశ రతిపుత్రి, ఫలము శీలవృత్తఫలము
శ్రుతము, దత్తభుక్తఫలము ధనము వేదము లగ్నిహోత్ర ఫలము
లనియు నొగి నెఱుఁగు. సభా. 1-51

5 కొన్ని యెడల వాక్యాలంకారముగా నుపయుక్తము.

క. ఘనముగ నయ్యింద్రోత్సవ, మొనరించు మహీపతులకు నొగి వా-

యుర్వ్యర్ధనమునగుఁ బెరుగు సంతతి, యనవరతము ధరణిఁ బ్రజకు
నభివృద్ధి యగున్. ఆది. 8-25

ఒచ్చెము దే. వి.

అవమానము, పరాభవము.

క. అని విదురు చెప్పినట్టిద, తుదిఁ గృష్ణుఁడు పాండుసుతులతో వేఱ
గునే, పదనే యీగికి నిచ్చిన, బెఱి రనరె యొచ్చెమొదఁ బిస్మట
నగరే. ఉద్యో. 3-163

శ్లో. అవమానశ్చ యత్ర స్యాత్ క్షత్రియస్య విశాంపతే,
న తత్కుర్యాత్ బుధః కార్యమితి మే నిశ్చితామతిః
సం. భా. ఉద్యో. 87-4

చ.....మానిఁ కిం దనుఁదాన కాచికో,లొదవిన దానఁజేసి సభ నొచ్చెము
దకి. నఁ బా డునందనుల్, బ్రదకిరిగాక యయ్యెడరు రాచకొమా
రులు కోర్కునట్టిదే. ఉద్యో. 1-348

ఒజ్జ వి.

(ఉపాధ్యాయ శబ్దభవమని నైఘంటికులు అక్షర సామ్యము అర్థ పరి
పూర్ణతలేని 'ఉపాధ్యాయ' శబ్దము 'ఒజ్జ'కెట్లు ప్రకృతియో యొజ్జ
లకే యెఱుక.)

1. ఒజ్జ వంటిది,

సీ. ఎవ్వని చారిత్ర మెల్ల లోకములకు, నొజ్జయై వినయంబు నొఱవు
గఱవు. విరా. 2-.91

2. ఉపాధ్యాయుఁడు.

తే మదనుఁ డింతికి నొజ్జయై మతకములును, నదను నెఱిగించి నాకడ
కనుచు నొక్కొ. విరా. 2-295

3. గురువు.

చ. పలుకులు వింటిరే ధనువువట్టెడి వారికనెల్ల నొజ్జ ద్రోణుల విది
తుండు గుంభజుఁడు. ద్రోణ. 2-45

4. ఉపదర్శకుఁడు, ఉపద్రష్ట.

చ. విని ధీవడుం డమర్త్యులకు విన్నను వొప్పఁగ్రతు ప్రయోగముల్,

మనము దలిర్పఁగా నడపి మర్త్యునియాగము నొజ్జఁగాఁగ జా,లనిది నిజంబ యింక ననులాప మొనర్పక పొమ్ము వేఱ యొ,క్కని మప దర్శనంబునకుఁ గైకొను మారసి నీవు నావుడున్. ఆశ్వ. 1-41

5. బుత్విజుఁడు.

ఆ. భక్ష్యభోజ్య లేహ్యపానీయముల మీఁద, సదములోని విప్రజనుల మీఁద, వెగడు పడఁగఁ బాటి వెలిపింత మొజ్జలు, తత్ప్రయోగ విధులు దప్పి పలవ. ఆది. 2-131

ఒజ్జతనము వి.

ఒజ్జనము, ఉపాయత్వము, ఉపదర్శనము.

ఆ. అన్న నాకు మాన్యుఁ డాతండు ననుపంగ, నాచరింతు నీదు యాగ మునకు, నొజ్జతనము వేగ మూర్విశ యగ్గురుఁ, గని యనుజ్ఞ వడ యుము. ఆశ్వ 1-54

ఒట్టిడు దే. అ. క్రి.

శపథముచేయు, ఒట్టుపెట్టు.

వ. అందొకం డేనట్లుసేసితినేనిం బరలోకంబున విపులునిచన్న గతికిం జనుదునని శపథంబు సేసిన నమ్మాట వినుచు విపులుం డట సనం జన మఱియు మార్గంబున నార్వురు జూదం బాడుచుండ వారైన నొకం డట్ల యొట్టిడిన. అను. 2-210

ఒట్టినమంట దే. వి.

ప్రజ్వలించిన యగ్ని.

ఉ. పెట్టనికోట నీకు హరి భీముఁడు నర్జునుఁడున్ రణంబునం,దొట్టిన మంట లా కొలఁది యోధుల సాత్యకియున్ విరాటుఁడున్.

ఉద్యో. 1-297

ఉ. అర్జునుం,డొక్కఁడ వైరిసేనలకు నొట్టిన మంట. ఉద్యో. 2-194

ఒట్టు దే. అ. క్రి.

ప్రజ్వలించు, మండు.

చూ. ఒట్టినమంట.

స. క్రి.

ఉంచు, పెట్టు.

ఉ. ఇట్టిది క్రూరకర్మమని యించుకకొంకక లక్కయింటఁ జిచ్చొట్టితి.
కల్యా. 2-184

వి.

శపథము, ప్రతిజ్ఞ.

వ. మార్గంబున నార్వురు జూదం బాడుచుండ వాదై న నొకం డట్లు యొట్టిడిన.
అను. 2-210

ఒడంగూడు; ఒడఁగూడు దే. అ. క్రి.

1. కలసి మెలసియుండు, స్నేహముచేయు.

క. క్షీరోదక గతిఁ బాండవ, కౌరవు లొడఁగూడి మనికి కార్యంబది నీ,వారసి నడపుము వారన,వీరనఁ గురుముఖ్య నీకు వేఱుం గలదే
ఉద్యో. 8-258

తే. అనుజతనుజులఁ జెలులు వియ్యములు నడుగు, మాలిపోదురు నీకుఁగా మనుజనాథ, దొరకుఁ గులనాశనుండను దూఱు మేలె, పాండవులతోడ నొడఁగూడి మనుము.
ఉద్యో. 8-847

సీ. తద్దయు శాంతుఁడై తక్కువ కోర్చి శత్రుని గని యొడఁగూడి మనఁగవలయు.
శాంతి. 3-33

క. ధృతరాష్ట్రి నెయ్యమున సం,తతహర్షితులగుచుఁ బాండు తనయులు వినయాన్వితులు కుమార క్రీడా,రతులయి యొడఁగూడి ధార్తరాష్ట్రులతోడన్.
ఆది. 5-168

2. కలుగు, సిద్ధించు; లభించు, ప్రాప్తించు.

క. కడువడి నీవరుగఁగ వడ,ముడియును నీ వెనుక శీఘ్రమున నెయిదుం గ,వ్వడి కుశలిత్రైన విజయం, బొడఁగూడును మనకు దీని కొరబడు మనఘా.
ద్రోణ. 3-297

ఉ. అట్టిద యేల చేయు ననయంబు నయం బొడఁగూడఁ బల్కి నీ,విట్టి తెఱంగుసేయుమని యేర్పడఁ జెప్పినవాని కర్తలం, బుట్టిన సంతసంబు ననువుం బరికించితి కాదె.
విరా. 2-218

వ. అనవుడు సంజయుండు దేవా నీ చిత్తంబున నిది దీని నింతం గొని యాడినఁ గర్జం, బొడఁగూడునే యనిన వాసుదేవుం డిట్లనియె. ఉద్యో. 1-345

క. ఒడఁగూడిన సామ్రాజ్యము, నడలున దిగద్రావి చనిన కఖిలజనులు నిన్, గడుఁ బేదమనసువాఁడని, చెడ నాడుదురనిన మము నిసీ యనుటదుదే. శాంతి. 1-117

శా. (గరుఁడుఁడు)...దుర్వారస్వైర విహారమొప్ప నమృత గ్రాహం బొడం గూడుడుం, దారావీథిఁ జనం దొడంగె నుగడన్ దర్పం బెలర్పన్ వడిన్. అను. 1-255

3. వర్తిల్లు, ఉండు.

క. నడవడియను మున్నింటిం, గడవం బెట్టంగ నొడకరణిం దగి తా, నొడఁగూడు ననిన సత్యము, గడచిన గుణ మింక నొండు గలదే యరయన్. ఉద్యో. 2-89

4. సమావేశమగు; ఒకచోటికిఁ జేరు.

క. అమవస గావున నేఁడ, క్కమలజుఁ గొలువంగ మహర్షి గణములు పితృ సంఘములును బోదురు బ్రహ్మం, డమునంగల వారలం దొడ గూడంగాన్, ఆది; 5-66

ఒడఁగూరు దే. అ. క్రి.

సిద్ధించు, కలుగు, లభించు, ప్రాప్తించు.

క. పడియేడ్చినఁ గృష్ణుఁడు తగు, నుడువుల నూరార్చితన మనోరథ మిమ్మై, నొడఁగూడిన మానుషమగు; నొడలు విడిచి నిజపదంబు నొందుట కరిగెన్. మౌస. 85 (పాఠాం)

ఒడఁగూర్చు దే. స. క్రి. (√ఒడఁగూడు) ఒడఁగూడఁజేయు

1. లభింపఁ జేయు.

క. ఆపదఁ గడవం బెట్టఁగ, నోపి శుభంబైన దాని నొడఁగూర్పను మా, కిపుట్టువునకుఁ బాండు, క్ష్మాపాలుఁడు నిన్నుఁ జూపి చనియె మహాత్మా. ఉద్యో. 3-6

క. రాజు యుధిష్ఠిరుఁడై హరి, దా జయ మొడఁగూర్ప మన్న తత్రై

న్యమురా,రా జిట్లు సరకుసేయమి, నా జన్మము దుఃఖ భాజనం బగుటం జూమీ. ఉద్యో. 2-286

ఉ. ....భ క్తజనాభిమత ప్రదాన వి,ద్యాదయితత్వ మేర్పడ జయం బొడుగూర్పుము. కల్య. 1-275

2. సిద్ధపఱచు, అమర్చు,

వ. ....వాసుదేవుండు రేపకడయ వచ్చు నంతకుమున్న పురంబున మత్సవంబు సాటుండని నియోగించి వివిధ గంధమహిత మాల్యం బులు సంపాదింపను మణిభూషణ చిత్రాంబరంబులు సమకట్టను సరసాన్న స్వాదుపాన ద్రవ్యంబు లొడఁగూర్పను నేర్పరులగు తజ్ఞుల నియమించె. ఉద్యో. 3-155

సీ. మణిగణోజ్జ్వలమైన మన యరదంబున, జవనాశ్వములఁ బూన్చి చాపబాణఖడ్గాది సాధనోత్కర మొడఁగూర్పుము.
ద్రోణ. 1-38

సీ. ఆఁకొని యొడఁగూర్చి యన్నంబు తళియకు వచ్చిన గుడువని వాని ఖంగి. శాంతి. 1-64

చ. వల నధికంబుగాఁ గలుగు వైద్యులు శాస్త్రము లభ్యసించి మందుల నొడఁగూర్చ నేర్చి తను దోషములారయు బుద్ధిగల్గి యార్తులకుఁ జికిత్స సేసెదరు. శాంతి. 1-215

3. సిద్ధింపఁజేయు, నెఱవేర్చు.

చ. ...వ్రయనువున నెప్పు డెయ్యెడ నిజాభిమతం బొడఁగూర్తు చెప్పుమా. విరా. 2-268

క. ప్రార్థితమై యిద్ధఱ యోగ్యమనంబునకు హేతువని కోర్కి యను,ద్వేగంబున నెఱిగింపుదు, వేగమ యొడఁగూర్తు నెల్ల విధ ములు దానిన్ ద్రోణ. 2-362

4. సమకూర్చు, కలిగించు.

క. చెదిముదిపడుచు నెదురుసనఁ గడఁగుచు వారములు చక్కఁగాఁ ద్రోచుచు మ,ల్లడిగొనుచు దుర్విలాసం, బొడలికి నొడఁగూర్చు

చుండ నుగ్మలి యంతన్. విరా. 2-114.

వ. శాంతి ప్రకారంబునం గార్యంబు నడపి యొక్కటియై మనుట యొడఁగూర్చి రమ్మి. ఉద్యో. 1-272.

ఒడంబడు; ఒడఁబడు దే. అ. క్రి.

1. అంగీకరించు, అనుమతించు, ఒప్పుకొను.

సీ. ఒడఁబడ్డయట్లైన నడరి పైకొనఁజూచి, చెన్నటి యగుట నిశ్చేష్టఁ బొరయు విరా. 2-301; విరా. 4-24

క. కడువడి నీ వరుగఁగ వడఁముడియును నీ వెనుక శీఘ్రమున నెయిదుం, గవ్వడి కుశలియైన విజయం, బొడఁగూడును మనకు దీని కొడఁబడు మనఘా ద్రోణ. 3-297

క. ...మేను వెలిగ నట వో, నొడఁబడనని పలికె బ్రాహ్మణోత్తముఁ డధిపా. శాంతి. 4-189; శాంతి. 3-167

చ. ఎడపక యర్ఘ్యమచ్యుతున కిచ్చితి మిచ్చిన దీనికిం దొడంబడమని దుర్జనత్వమునఁ బల్కెడు వీరుల మస్తకంబుపై, నిడియెద నంచుఁ దాఁ జరణమెత్తె సభన్ సహదేవుఁడు. సభా. 2-80; సభా. 2-9

2. సంతోషించు.

మాలిని: తమ్ములుఁ దానుమ ధర్మతనూజుఁడు ... అమ్మునిభాధ వరేణ్యునకున్ వినయమ్మున మ్రొక్కి సమున్నత పీఠమ్మున నుంచి యథావిధి పూజ లొడంబడఁ జేసి... ఆది. 8-91

3. మైత్రి సేయు.

చ. కడుఁ జనువాఁడునై పురుషకారియు దక్షుఁడునైన మంత్రి పెంపడరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁ జేసి వారితో, నొడఁబడి పక్షమేర్పడఁగ నుండఁడుగా. సభా. 1-31

(మైత్రేయుఁడు దుర్యోధనునితో)

వ. వారికి వాసుదేవ ధృష్టద్యుమ్నులు సంబంధ సహాయులు జరామరణవంతులైన మనుజులు వారిం జెనకి యెట్లు జీవింతురు నీవు వారితో నొడంబడియుండు మిది కార్యంబు. అర. 1-103

స. క్రి.

సహించు, ఓర్చు.

ఉ. అక్కట మందభాగ్యునకు నట్టి తనూభవ రత్నమెవ్విధిన్, దక్కు విధాత నిర్దయుఁ డొడంబడునే కడుమేలి వస్తువుల్, పెక్కు దినం బు లున్కి. ద్రోణ 2-240

ఒడంబఱచు; ఒడఁబఱచు దే. స. క్రి. (√ఒడఁబడు) ఒడఁబడఁ జేయు

ఒప్పించు, ఆమోదింపఁజేయు.

వ. ఆ మొన్మఱకుల నెమ్మెయి నయినను.

క. ఒడఁబఱచి మాకు వారికిఁ, బుడమి సగము గాఁగఁజేసి పొందు పొసఁగి యుండెడు నట్టి తెఱఁగు సేయుట, కడుమేలది గౌరవము సుఖంబును జేయున్. ఉద్యో. 3-77, 78

క. అనుజుం దతనికి నను పెను, పొనరిన పంవర్తు భక్తి నొడఁబఱచి తగం, గొనివచ్చితి మత్క్రతుయాజన మీ యోగీశ్వరుండ చాలుం జేయన్. అశ్వ. 1-76

ఒడంబఱుచు; ఒడఁబఱుచు దే. స. క్రి. (√ఒడఁబడు) ఒడఁబడఁ జేయు

ఒప్పించు, ఆమోదింపఁజేయు.

తే. వాకుఁ గర్తవ్యమగు పని నీకుఁ జేయఁదగవు గావున నెల్లవిధములఁ బూని, పాండవార్థంబు ధృతరాష్ట్రు పాలి కరిగి, నేర్పు వాటించి కార్యంబు దీర్పవలయు.

వ. అని చెప్పి యొడంబఱచి యతనితో మఱియు నిట్లనియె ఉద్యో. 1-54, 55

క. ఒడఁబఱిచి మాకు వారికిఁ, బుడమి సగము గాఁగఁజేసి పొంది పొసఁగియుండెడు నట్టి తెఱఁగు సేయుట, కడుమేలది గౌరవము సుఖంబును జేయున్. ఉద్యో. 3-78

వ. ...దుష్యంతుండు గాంధర్వ వివాహ స్వరూపంబు సెప్పి శకుంతల నొడంబఱిచిన. ఆది. 4-58

("ఒడఁబఱచు" - "ఒడఁబఱుచు" అను రెండు రూపములు భారతమునందుఁ గనఁబడుచున్నని. సూ. అ. ని. వారు "ఒడఁబఱచు" ఈయ లేదు, ముద్రిత ప్రతులయందు ఒడఁబఱచు ఒడఁబఱుచు - అను పదములు విచక్షణ లేకుండ నుపయోగింపఁబడినవి. కొన్నిట 'ఒడఁబఱుచు' ఉన్న తావుల 'ఒడఁబఱచు' కనుపట్టుచున్నవి)

ఒడఁబాటు దే. వి. (√ఒడఁబడు)

1. సమ్మతి, అంగీకారము.

క. అనుచు నొడఁబాటు లేకు,న్నను నయ్యుత్తరుని నొగల నడుకొన నిడి తా,నును రథమెక్కి రథికుఁడయి, చనియె నరుఁడు జమ్మి చేర సమ్మదలీలన్. విరా. 4-84

వ. ...అక్కుంతి సంభవుండును వసిష్ఠుండును శ్రేష్ఠులగుట రాజుల కొడఁబాటు గాదో కదే యనినను బలుకకున్న యన్నరపతి తోడం బవమానుండు మఱియు నిట్లనియె. అను. 5-346

2. ఒప్పుదల, ఒడంబడిక.

మ. జననీ నీవమృతంబు దెమ్మనిన యాసత్యోక్తి పాటించి యేఁ, జని నానావిధ కర్మకర్మఠుఁడనై సాధించి తెచ్చితిన్, విను నా నీ యొడఁబాటు సెల్లజనులన్ విన్పించితిం దెల్లగా, వినతం దోడ్కొని పోయెదన్ మనమునన్ విభ్రాంతి లేకుండుమీ. అను. 1-268

3. సంధి.

ఆ. మేలు గాక నీకుఁబోలి నట్లయిన నం, దరిగి యేము వారు నర్థిఁ బొందియుండు నట్లుగాఁగఁ నొడఁబాటు గావింపు, మెల్లభంగి మనకు నిదియ లెస్స. ఉద్యో. 3-38

క. అనినను వెండియు నొడఁబా,టునకుఁ బోరని దానికిం గొడుకు తోడఁ గడుం, గినిసి ధరణీశ్వరుం డి,ట్లనుఁ గొలువుననున్న వార లందఱు వినఁగన్. ఉద్యో. 2-283

ఒదమి దే. వి.

ధనము, సౌమ్ము, సంపత్తు.

ఆ. ఒడమి లేనివాఁడ నడపీనుఁగను నహంపోక్తి వినమె దాని నూఁద
వలదె. ('ఒడమె' - అనియు సూ. ఆ. ని.) శాంతి. 1-48

ఒడయఁడు దే. వి.

1. ప్రభువు, రాజు.

తే. శేషజనరత్న కొడయని జేయవచ్చు, వాసుదేవుని మనుమని వజ్ర
దేవు. మౌస. 158

2. అధిపతి, ఆజ్ఞాపకుఁడు.

సీ. నీవు రాజువుగాక నీకేను రాజనే, గురుని మహారాజుఁ గురువ
రేణ్యు, నిటు సేయుమని పంప నే నొడయండనే. ఆశ్ర. 1-84

తే. ఇవ్విధంబున నభిషేక మెలమిఁ జేసి, పరమభక్తి నక్షౌహిణీపతులఁ
జూపి, వీరికిని సైన్యములకును మీఁగ యొడయ, లనుచుఁ బట్టంబుఁ
గట్టె శంతనుతమాజు. (ఒడయఁడు = సేనాధిపతి) ఉద్యో 4-159

3. కర్త.

తే. ...జగత్ప్రాణుఁ డొడలు, మనుపఁ జెలుపంగ నొడయండు సనుట
మగుడ, నరుగుదెంచుట వింతగా దతని కెందు. ద్రోణ. 2-176

4 అర్హుఁడు, యుక్తుఁడు, తగినవాఁడు.

ఆ. అందు నెంరవాళ్లు, లున్నవరుఁడు ముక్తి కొడయ డంద్రు.
అను. 2-83

సీ. ...నీవు దక్కఁగ నాకు హితము సెప్ప, నొడయఁ డెవ్వఁడు భవ
దుపదిష్ట పథమున, నిష్టమై నడచెద. ఆశ్ర. 1-80

తే. ధర్మజుఁడు మాకుఁ బ్రభుఁడె యాధర్మతనయు, నాజ్ఞనే మేల
మొనరింతు మనిమిషేంద్రుఁ డొక్కరుఁడ మమ్ము శాసింప
నొడయఁ డన్యు, లెందు నెవ్వరైనను భయమేమి మాకు.

(శాసింపనొడయఁడు - 'శాస్తా' అని మూలము)

ఒడయుఁడు; ఒడయుండు దే. వి. ఒడయఁడు

రాజు, ప్రభువు.

వ. వికృతవేషులగు పురుషు లిరువురు దమలో వివాదంబు సేయుచు

వచ్చి యవ్విభుండు మనల శాసింప నొడయుండు పొమ్మనుచు నిత్యాకు ముందఱ నిలిచిరి. శాంతి. 4-154

శ్లో. ఇహాస్తి నౌ వివాదోఽయ మియమ్ రాజాఽనుశాసక:
సం. భా. శాంతి. 198-85

ఉ. ఐనను మత్స్యదేశమున యాజ్ఞ కితం డొడయుండు గాన నా,కీనరనాథు దూఱఁదగు. విరా. 2-148; కర్ణ. 2-109

2. స్వామి, యజమానుఁడు.

ఆ. ...గృహా,యుక్తుఁ డోవధులకు నొడయుఁడగుట. శాంతి. 5-312
(గృహాయుక్తుఁడు = గృహస్థుఁడు)

3. ఆజ్ఞాపించువాఁడు, శాసించువాఁడు.

ఆ. ధాత నిన్ను నేమి ధర్మంబు నడవుట, కై సృజించె దాని నాచరించి యుండు నీవు నీక యొడయుండవే, ధాతృచోదిత ప్రవర్తనుఁడవు గాక. శాంతి. 1—209

వ. ఉత్తమక్షితిపతు లనేకు లీ కయ్యంబున మృతులైరి నిజప్రాణంబునకు నొక్కరుఁడు నొడయండు లేక తక్కె. శాంతి. 5—201

4. కర్త.

తే. ...జగత్ప్రాణుఁ డొడలు మనుపఁ జెలుపంగ నొడయుండు సనుట మగుడ, నరుగుదెంచుట వింతగా దతని కెందు. శాంతి. 5-214

(ఈ పద్యము ద్రో. 2-176 గాఁ గూడఁ గలదు. అక్కడ 'ఒడయండు' అని యున్నది.)

తే. ...విను గ్రహాచారంబు హేతువులుగ, నశుభములు శుభములు నరుఁ డాచరించు, గ్రహము సేయించునే తాన తానిచేత, కొడయుఁ డతె గాన ఫలములు గుడవ వలయు. అను. 5-128

5. హక్కు గలవాఁడు, అధికారి.

సీ. బ్రాహ్మణు నర్థంబు పదిపాళ్లుగాఁజేయ నాలుగు బ్రాహ్మణి నందనుండు, క్షత్త్రియాత్మజుఁడు భాగములు మూఁడును వైశ్యతనయుండు రెండు శూద్రాతనూజుఁడొకపాలు గొనుటకు నొడయులు.
అను. 2-285; అను. 5-285

ఒడయురాలు దే. విణ. (√ఒడయుఁడు)

స్వామిని, యజమానురాలు.

సీ. ...తల్లిదండ్రులును బాంధవ జనులును, గారు నిన్నిఁగికిఁ గర్తలు
వినుము నీవ యొడయురాలవు. ఆర. 7-337

ఒడలు దే. వి. ఔ. బహు. ఒడళులు, ఒడళ్లు

దేహము.

క. నా యున్న కాము దలఁపవ,యీ యొడ లీచీర యిట్టి యేవవుఁ
జందం, బోయన్న మదన వికృతిం, జేయుననుట యెంతయును
నిషిద్ధముగాదే. విరా. 2-49

తే. సగము చచ్చిన యొడళులు జలచరములు, రక్తపూరంబు దో
యంబు ప్రచుర మాంస, పటలి పంకంబుగాఁగల బహునదీ ప్ర,వా
హములు వాఱె సంగరావని నృపాల. భీష్మ. 2-185

వ. ప్రొద్దెక్కిన నెండ కాఁకను రేయింటి యలజడియు నప్పటి యాఁక
రియు నొడళ్లు డిల్లపడం జేసినను మొగంబులు వెడంగు పఱపినను
బొలివోని పౌరుషంబుల నయ్యిరువాగునుం గడంగి కలయన్ బెరసి
పెనంగె. ద్రోణ. 5-286

ఒడి దే. వి.

ఒడిపైఁ గట్టుకొను బట్ట, వస్త్రపుటి.

ఉ. నెట్టన యిట్టి యల్కమది నిల్పితి రక్కెప కాల్చిఁ బిచ్చోడిం,
గట్టిన యట్లు పెద్దయును గాలము. ఉద్యో. 3-118

(ఒడి = తొడ పైభాగము, పొత్తికడుపు పైభాగము)

ఒడికము దే. విణ.

1. మనోహరము, రుచికరము, కమ్మనైనది.

ఉ. ...న,న్నిమ్మఱఁగ బానసీని నొకనిం బరిఁ గానని యట్లుగాఁగ మేన్,
గాఱియ వెట్టయైన నొడికంబుగ వండుఁదు నెల్లగూరలున్.
విరా. 1-77

2 సుఖకరము, హాయి గొల్పునది.

చ. కుడిచిన పిమ్మటం గుసుమ కోమలి విస్తృత సంస్తరంబుగా, నొడి

కపు సెజ్జసేసి ప్రియుఁ డొయ్యన యందు శయింప. ఆర. 5-11

ఒడియు దే. స. క్రి.

1. హఠాత్తుగాఁ బట్టుకొను.

సీ. ఘోరగృధ్రము సుకుమార నాగాంగనఁ బటుగతి నొడియంగఁ

బాఱుకరణి. విరా. 2-128

2. ఒడుపు వేసి పట్టుకొను, తఱిమి పట్టుకొను.

క. ఎఱిఁగి పిఱుచచిన వెసఁ బై కుఱుకుదు సాళువము గాకి నొడిసిన

భంగిన్, వెఱచఱవం బొదువుదు. విరా. 2-281

వ. కర్ణుండు శక్తివైవ మలంగి వెరవున నొడిసికొని దానిన యవ్వడ

ముడి యతనిపై వైచిన.

(ఒడిసికొని = ఒడుపు వేసి పట్టుకొని — కొను స్వార్థము)

ఒడుచు దే. స. క్రి.

1. ఓడించు, జయించు, గెలుచు.

ఆ. అమరులకు నజేయులగు కాలకేయుల, నొక్కరుండ కాడె యొడి

చెఁ గర్ణ. విరా. 4—209; కర్ణ. 2-24

చ. ...పన్నిదము గెల్చిన క్రదువ వేను మాటమై నొడిచితి.

అను. 1-266

గీ. మదముఁ గామంబుఁ గ్రోధంబు మత్సరంబు, లోభమును మోహ

మును నములోని సహజ, వైరివర్గంబు నొడిచినవాఁడ యొడుచు;

నశ్రమంబున వెలుపలి యహిత తతుల. ఆది. 3-206

క. కడు నధికుతోడఁ దొడరినఁ. బొడిచిన నొడిచినను బురుషు పురుష

గుణం బేర్పడుఁగాక హీను నొడుచుట, కడిఁదియె పౌరుషము

దానఁ గలుగునె చెపుమా. సభా. 1-123; ఆది. 8-256

2. అడఁచు, నశింపఁజేయు.

సీ. ...పుణ్యపాప బంధంబుల నోపి బంధింపంగఁ బడక మనోవృత్తి

నొడిచి. ఆది. 5-60

3. వధించు, చంపు.

తే. అతిథులకెల్లఁ దలదండ్రి యట్టివాఁడ, యసురవిభుఁడు ఘటోత్క

చుం డాహిడింబ కొడుకు మాయా బలంబున నొడుచుఁ బగలు
నతనికడ దానవానీక మగ్గలంబు. ఉద్యో. 4-268

4. బలాత్కారముగా గ్రహించు, అపహరించు.

తే. నా తనూజులు దుర్బుద్ధు లీ తెఱంగు, నీవుఁ దలఁపవు యాళ్ళక్తి
నీరజాతుఁ డొడిచి కొనియెనె మొఱకు చేమన్న తియ్యఁపండు
వెస నాఁచికొనిన నేర్పరియుఁబోలె. ద్రోణ. 5-248

సీ. గాండీవ మాదిగాఁగల యాయుధావలు, లుక్కివంబున నప్పు
డొడిచి కొనఁగ, మఱచిన వాఁడయ్యు మందాత్ముఁ డాధార్త
రాష్ట్రుఁడు గాంధార రాజతనయు, వచనముల్ విని యక్షవతి
నెపంబున వానిఁ గష్టుఁడై కొన సమకట్టి మనల, మగిడింపఁగా
దుష్టమతిఁజేసి విదురుఁ బుత్తెంచె. అర. 1-55

5. గెంటు, పూనిత్రోయు, పడఁద్రోయు.

వ. ...మల్లయుద్ధ సన్నద్ధులై కిట్టుచుం బట్టుచుఁ దాయుచు వ్రేయుచు
నొడుచుచుం బొడుచుచు మఱియు ననేక ప్రకారంబుల వీరత్వం
బును విశారదత్వంబు సేనలకు వెఱఁగు పుట్టింపం బోరాడిరి.
ద్రోణ. 3-268

6. కలిగించు, ప్రసరింపఁజేయు.

సీ. సమర వికాసంబు చెమట నొప్పఱకుండ హేతిదీధితులు రేయెండ
నొడుచు భీష్మ. 1-119

ఒడుపు దే. వి. (√ఒడయు)

పట్టుకొనుట యందలి యనుకూలస్థితి.

వ. ఒడుపు దప్పిన మహానాగంబునుం బోలె నిట్టూర్పు నిగుడ నిట్టలం
బగు కోపంబు పెల్లున మల్లడి గొనుచుండె. విరా. 2-181

ఒడ్డగెడవు దే. విణ.

- ౯ కొఱగి మఱియొక ప్రక్క పైకి లేచినది, తలక్రిందైె

...ొడ్డ గెడవయి గజవాజియుతముగాఁ గడంగి
ముఖముం మొరఁగఁ దివురు మూర్ఖత మాన్చుట,

యధికమైన పుణ్య మునఘచరిత. ఉద్యో. 3-288

శ్లో. పర్యాప్తాం పృథివీం సర్వాం సాశ్వాం సరథకుంజరామ్.

ఆ. కెడసె హయములొడ్డ గెడవయ్యె రథములు, చాపకట్టు వడియె సామజములు, భీష్మ. 2-165; భీష్మ. 3-319

వ. కొండొక క్రుంగిన చక్రంబు కుంఠమునుంగం దిగఁబడిన నొడ్డ గెడవై యరదం బేటునకు ననువీక తక్కిన నుక్కఱ యక్కర్ణుండు. కర్ణ. 3-350

ఒడ్డనము దే వి. (√ఒడ్డు)

1. వ్యూహము.

వ. ఒక్క యక్షోహిణి యొడ్డనంబు దీర్చి. ఉద్యో. 1-221

క. అనురూపములగు మా యొడ్డనముల్ ప్రస్ఫురితములు ధృష్టద్యుమ్నులుగాఁ దీర్చినఁగాక తెఱంగగునే, యని మొనలేర్పఱిచెఁ గౌర వాన్వయముఖ్య భీష్మ. 2-26 భీ. 3-12.

సీ. అనఘ సంశప్తకహననంబునకు నీవు, సనిన నొడ్డన కడంగి, వడచి ద్రోణునిఁ దలపడితిమి. 2-270.

2. ఒడ్డుట, అడ్డుపెట్టుట.

క. చేరి బహు చిత్రగతులం బోరంగా నొడ్డనములఁ బొలిసెం బంకల్. కర్ణ. 1-94.

మ. ఒకదిక్కుద్ధతిఁబూన్చి యొండుదెస వ్రేయన్ మేను వంచించి వ్రేఁకతకు దప్పన్ వడి వ్రేయు నొడ్డనమునం దప్పించి వేగంబుగుం, దక నొప్పించు. శల్య. 2-57.

3. చక్రాకార ఫలకాస్త్రము, ఒకరకమైన డెక్కెము.

(ఈ యర్థమున తద్భవము. సం. అడ్డనమ్)

సీ... క్రమ్మఱంగదిసి పలకలు పడియలు గావించి యలుఁగుల నొడ్డనంబుల నంగవంచనంబులను వ్రేటు పోటుల నవరింపకుండం గాచి గాచికొనునోజ మెఱయుచుండిరి. ద్రోణ. 4-262.

శ్లో. అసిభ్యామ్ చర్మణీ చిత్రే శతచంద్రే నరాధిప
నికృత్య పురుషవ్యాఘ్రౌ బాహుయుద్ధం ప్రచక్రతుః.
సం. భా. ద్రోణ 142-40

ఒడ్డారము దే. వి. (√ఒడ్డు)
పంతము. పోటీ.
సీ. ...అవ్వధూటి, కేవల ధవళంబు నా విని యొడ్డారమునకు నేనదౌ
నల్లఁదనము కంటె...తే... వెనుకదెస నన్నువాదయ్యె.
అను. 1-198

ఒడ్డిమి దే. వి. (√ఒడ్డు)
జూదమునఁ బందెముగాఁ బెట్టిన వస్తువు
వ. ఆ శకుని యాడి యుధిష్ఠిరుఁ డొడ్డిన యొడ్డిమియు గెలుచుచు
వచ్చిన. ఉద్యో. 1-22

ఒడ్డు[1] దే. స. క్రి.
1. (వల మున్నగువానిని) ఒగ్గు. పఱచు, పన్ను.
తే. ఇందఱకు నిన్ని తంగుల నిడుమ గుడువవలసె ధర్మతనూభవు
వలనఁజేసి. దాయలొడ్డిన మాయజూదంపు టురులఁ,బడి కులంబున
కాతఁ డిప్పాటు దెచ్చె. విరా. 2-225
వ. అప్పు డా భీషణారణ్యంబున నేదిక్కు చూచినను దఱచుగా
నొడ్డిన యురులు దోఁచె, స్త్రీ. 1-47; శాం. 3-203
2. పందెముగాఁ బెట్టు, పెట్టు.
తే. అనఘ మామామ శకుని నాకై కడంగి, జూదమాడెడి సితోడఁ
గాదు నాక, యాతఁడొడ్డిన ధనరాసు లెవ్వియైనఁ, బోఁడిగా నీకు
నీఁగలవాఁడ నేను. సభా, 2-174
ఆ. జూదమాడి ధర్మసూనుండు రాజ్యంబు, ననుజులను బ్రియాంగనను
పణంబు గాఁగనొడ్డి యాడికాఱియఁ బడఁడె య,ట్లగుట దీని
తోడి యర్థిగీడు. విరా. 5-245
3. అడ్డముగాఁ బెట్టు.
క. నా కోలఁది విచారింపక, నీకిట్లనఁదగునె మిన్నునేలయు నిమ్మైత్రఁ,

గాక తిరుగంగఁబడినం, బోకే ముంజేతు లొడ్డి పోవఁగఁ ద్రోతున్.
ఉద్యో. 3-60

క. కౌరవనాయక పాండుకుమారులు నీతోడి పొత్తు మనియెద మనఁగా, శ్రీరామోఁకాలొడ్డిన వారి విధమునాదె నీవు వలదనుటెల్లన్. ఉద్యో. 3-343

వ. అయ్యనిల తనయుండు సాధనవైకల్యంబున వెడంగు వడియును వెన్నికమున్న విన్నవచ్చుచేతం జచ్చిన సామజంబుల హాయంబులఁ బుచ్చికొని డాచేత నొడ్డుకొనుచు వలచేత వైచుచుఁ జెనంగె.
ద్రోణ. 4-236

4. గుఱిచేయు, బలియిచ్చు.

క. అనిమిషనాథుం డిచ్చిన, ఘనశక్తికి నసురనొడ్డి గాండివిఁ దొలఁగించిన హరివంచన పదపడి, మనమెల్లను దెలియ వినమె మనుజాధీశా. కర్ణ. 1-218

5. ఏర్పఱచు, అమర్చు, సిద్ధపఱచు.

సీ. విను మట్టి ధృతరాష్ట్రతనయులు గారె యీ, యొడ్డిన మొనలలో నున్నవారలు. భీష్మ. 1-198

6. (ధనాదికము పుచ్చుకొనుచుటకు) హస్తాదికము చాచు, పట్టు.

తే. అసిన నాతఁడు భయమంది యాత్మలోన, నొరుల యీఁగికి సకటచే యొడ్డకుండు, నట్టి నాకిది వలసెనే యనుచుఁ గరము, సాఁచె నవ్విప్రు దెసకు నిశ్చయము తోడ. శాంతి. 4-158

7. (చెవి) ఒగ్గు

ఆ. ఇట్టు లాడఁదగునె యిది నీక పోలు ని, న్నేమనంగనేర్తు నిత్తెఱంగు, పాడిగాఁగఁ బూని పలుకంగఁ జెవి యొడ్డి, యాదరించు వారి నందుఁగాక. ఉద్యో. 1-28; స్త్రీ. 1-23

8. (యుద్ధమునకు) పూను.

తే. పుడమిపాలు పాండవులకు నడుగఁబోయి, నీవు ధృతరాష్ట్రుతో ధర్మనిష్ఠమైన, యుచితమాడిన నందుఁ బోటొడ్డియున్న, దొరల

భృత్యుల మనములు దిరుగఁబడవె ఉద్యో. 1-57

(పోటొడ్డు = యుద్ధమునకు సిద్ధపడు)

వి.

1 పందెముగాఁ బెట్టిన సొమ్ము.

వ. విరోచనుండును నంగిరసుండను విప్రుని కొడుకు సుధన్వుండును దమతమ ప్రాణంబు లొడ్డుగా నొడ్డి యొక్క ధర్మసందేహంబునకు సన్నిదంబు సల్పి వచ్చి ఉద్యో. 2-88

క. గురు డొడ్డుగఁ దమకంబునఁ, గురువీరులు పాండుపుత్రకుల యోధులు నిర్భర సమద్యూత కళా, విరతిం గ్రీడించి రుగ్రనిపుణత మెఱయన్. ద్రోణ. 1-367

క. మనకును నితనికి సైంధవుఁ, డను నొడ్డున నయ్యె జూదము. ద్రోణ. 3-182

2. వ్యూహము, ఒడ్డారము

ఉ. ఱెక్కలు సాఁచి కంఠమున ఱేకులువాపి శిరంబు ప్రచ్చిపే, రుక్కునఁ గ్రౌంచచందమగు నొడ్డు గలంగఁగఁ జేసి భీష్ముఁ డే, దిక్కున దానయై. భీష్మ. 2-80

సీ. వారట మున్నర్ధచంద్రాకృతిగ నొడ్డు సంఘటించి. ద్రోణ. 1-285

వ. భారద్వాజుండు పద్మవ్యూహంబు గావించినం గౌంతేయాగ్రజు ననుమతి నభిమన్యుఁ డయ్యొడ్డు భేదించి. ద్రోణ. 1-394

3. అడ్డుకొనుట, ఘటనము.

మ. పరిహాసంబునఁ దేవిభృత్యులయెడం బ్రహ్లాదముం బొందు భూవరు నాజ్ఞం జన రీగి మెచ్చరు పనిన్ వంచింతు రెగ్గాడఁ జొత్తురు కౌతూహల వేషభాషణములం దుల్యత్వముం బొందియేతురు వారెల్ల పదంబు వేడుదురు సింతుర్ భూమి మాటొడ్డులన్. శాంతి. 2-180

శ్లో. జర్జరం చాస్య విషయం కుర్వంతి ప్రతిరూపకైః। సం.భా. శాంతి. 56-51

ఒడ్డు2 దే. విశ.

పెద్దది, విశాలమైనది. అధికము.

వ. (సంజయుండు) మఱునాఁడు ధర్మతనయుం డొడ్డోలగంబున్న సమ
యంబు వేచి. ఉద్యో. 1-272

ఒడ్డు3 దే. సర్వ. బహు. ఒడ్డులు. ఒడ్లు

అన్యుఁడు, అన్యురాలు.

(బహువచనమునందే దీని ప్రయోగము)

ఉ. ...నృపాలుఁడు...ప్రయోజ విదగ్ధుఁడై పలుకునొడ్డులకుం దగదట్లు
సేయఁగన్. విరా. 1-128

తే. కుడుపునకు ముందరొడ్డుల గోవునకు సమంచిత గ్రాసముష్టి
నిత్యంబు నేఁడు, గాలమిచ్చిన నతఁడెల్ల కామ్యములును, బ్రాహ్మ
ణుల కర్థినొసఁగిన ఫలము వడయు. అను. 2-415

ఉ. ఉత్పలగంధి నన్నుడుగు మొడ్లను బంపుము కల్లుదేర.
విరా. 2-98; శాంతి. 2-302

ఒడ్డోలగము దే. వి. (ఒడ్డు + ఓలగము)

పేరోలగము, నిండుకొలువు.

సీ. మణిమయంబైన భూషణజాలముల నొప్పి, యొడ్డోలగంబున నుండఁ
గలదె. విరా. 5-204; ఉద్యో. 1-272

ఒత్తరించు స. క్రి. (సం. ఉత్తరము)

1. అతిక్రమించు. మించు.

సీ. వితత వీరాగ్రహావేశాతిదర్పిత,చిత్తులై యొండొరు నొత్తరించు
నుగ్రమహోద్ధతి నుద్భటాటోపతీవ్రములగు సమర విభ్రమము
లంగ, సంగతంబులుగాఁగ. శల్య. 2-263

2. ఉద్రేకించు.

క. ....అపల్గునుం బొదివిన నమ్మహాభుజుండు సారథుల సమయించియు
దత్సేనాతురంగంబుల బడలు వఱచియు నబ్బలుమగలం దెరల్చి
యొత్తరించి కెలనన దురంబు సేయు నమ్మరుత్తనయుం జేరంజని.
కర్ణ. 3-179

ఒత్తి దే. అవ్య. (√ఒత్తు) గట్టిగా

1. నిర్బంధ పూర్వకముగా.

క. అనుడు విదురుఁ డాతని కిట్లను నిమ్మెయి నన్ను నొత్తి యడిగినఁ జెప్పం,జను నున్న రూపు సెప్పెద, వినుమవధానంబుతోడ విమల విచారా. ఉద్యో. 2-51; శాంతి. 2-334; అశ్వ. 3-84

వ. నేను దైవాధీనతకతంబున బిడ్డల నొత్తి చెప్పను నియమింపనుం జాల. (ఒత్తిచెప్పు = నొక్కిచెప్పు) ఉద్యో. 2-198

2. హృదయ పూర్వకముగా.

ఉ. అత్తటి భీష్మముఖ్యులగు నచ్చటి వృద్ధజనంబునెల్ల నో,రెత్తక యూరకుండిరి మహీశ్వరు చిత్తమెఱుంగకున్కిఁ దా,నొత్తి కుమారులం గనియె నోపఁడ యక్కట. ఉద్యో. 1-346

ఒత్తికొను దే. స. క్రి. (√ఒత్తు)

1. ఆక్రమించు. వశము చేసికొను.

మ. ఒకనాఁడా తమ ముందటం బలుమఱున్ వాదోరాటమై నేలం దొ,త్తికొనంగా బవరంబులన్ గెలువఁగాఁ దెల్లంబుగాఁ జూచి పాం,డుకుమారాళి సహింపకుండుదురె. ఉద్యో. 1-279

వ. కొందఱు కొందఱ నివేశనంబు లధికాభిలాషంబున నొత్తికొనుట కారణంబుగా వివాదంబు పుట్టిన. మహా. 19; ఉద్యో. 2-204

ఒత్తిలి దే. అవ్య. (√ఒత్తిలు)

బిగ్గఱగాఁ, గట్టిగా.

ఉ. అందలివారలెల్లను జయంబునఁ బొంగుచుఁ బేరెలుంగు లం,దంద చెలంగఁగాఁ బలుక నార్వఁగ నొత్తిలి నవ్వ నాకసం,బందిన యట్టి మ్రోఁత విని యక్కడ వోవఁగ నుల్కి రప్డు. సౌప్తి. 1-5

ఒత్తిలు దే. అ. క్రి.

[illegible]

(శ్లేష్మము) క. కృత్తుకకు నడ్డపడు నూ,ర్పొత్తిలి పోనీక యూఁగు నూర్ధ్వశ్వాసం, బెత్తఁగఁ జేయును. అశ్వ. 1-173

ఒత్తు దే. స. క్రి.

1. అడుము, అణచు.

సీ. ఒత్తిన బెగ్గలం బొందక యొండొరు, బలువిడి నొత్తుచు నలవు మిగిలి. విరా. 2-347

2. నొక్కు, బలవంతపెట్టు.

క. అనుడు విదురుఁ డాతని కిట్లను నిమ్మెయి నన్ను నొత్తియడిగినఁ జెప్పం, జను నున్నరూపు సెప్పెద. ఉద్యో. 2-51; స్త్రీ. 2-157

3. (శంఖము మున్నగునవి) ఊదు.

చ. ...మనమునన్ రణకౌతుక ముల్లసిల్లఁగాఁ, బిడుగుల పిండు బిట్టులియు వెల్లునఁ శార్ఙ్గుఁడు శంఖ మొత్తినన్. విరా. 4-171

ఉ. శాంతనవుండు నవ్వు నిజశంఖము కౌరవరాజ సైన్యముల్, సంతస మంద నొత్తుచు. విరా. 5-164

తే. విడియుటకు సూచకంబుగ విష్ణుఁ డొత్తెఁ, బాంచజన్యంబు ధర్మజ పార్థులాది, గాఁగఁ దమదమ వీరశంఖంబులెల్ల దొరలు నొత్తిరి దివి మ్రోతఁ దూఁటుగట్ట. ఉద్యో. 4-131

4. అద్దు.

వ. అన్నారీరత్నంబును రయంబునం జేరి క్రేటు గంటిం దొరఁగు రుధిరంబుఁ దనయుత్తరీయంబున మెత్తన యొత్తి యచ్చేరువనున్న కనక కలశ జలంబులం గరతలంబులం దడిపికొని తుడుచునప్పుడు. విరా. 5-260

5. ఆక్రమించు, వశపరచుకొను.

తే. ...కవలు మహోగ్రరిపుల, భూము లంతంత కొత్తుట పొగడఁ బడునె. ద్రోణ 1-278

వ. కొందఱు కొందఱ నివేశనంబు లధికాభిలాషంబున నొత్తికొనుట కారణంబుగా వివాదంబు పుట్టిన. మహా. 19

సీ. గరుసులు గడవంగఁ గదలి యల్లల్లన్న యొత్తుచు నెడ్డము నుత్తరించి. అర. 4-228

6. చక్కఁజేయు.

ఆ. వెలరు వాలు దీవియల నల్లనల్లార్చు, పోర్ణగండ్లయందుఁ బొచ్చి
సుడిసి, తిరిగి వేఁగుఁబోక తెమ్మెర తెలదీఁగ, కొనలవంక లొత్తు
నవలఁ ద్రోచు. ఉద్యో. 2-112

7. పాదాదులు పట్టు, పిసుకు.

వ. ఏమింక వారి యడుగులొత్తను వాటివోవనుం జాలము.
ఉద్యో. 2-214

తే. వాని యూరులు జఘనము మెత్తమెత్తన యొత్తి ముదంబున
నుల్లమూన్చు. స్త్రీ. 3-188

తే. అతని చరణయుగము, గరయుగంబున నొత్తుచు.
శాంతి. 5-137; అను. 2-800; మౌస. 78

8. తుడుచు.

ఉ. దానికి నీవొడంబడితి ధర్మజుఁ డంతయుఁ జూచి సత్యముం,
బూని వృకోదరార్జునులు బొంగులుగాఁ జెడచేతఁ గన్నునీ,రూనఁగ
నొత్తుకొంచుఁ జని. ఉద్యో. 3—281

క. నరపతి యానందాశ్రులు, గరసరసిరుహముల నొత్తి కనుదని
యఁగ నయ్యిరువురఁ జూచుచు. ద్రోణ. 5—17; ద్రోణ. 5-384

శ్లో. పరిష్వజ్య తదా కృష్ణా వానందాశ్రుపరిప్లుతః.
ప్రమృజ్య వదనం శుభ్రం పుండరీకసమప్రభమ్. సం.ద్రోణ. 149-4

క. ....అశ్రులు మఱియును గ్రమ్మం గరతలమున నొత్తుచుఁజూచున్.
మౌస, 1-164; ఆది. 4-108

9. తఱుము, వెంటాడు, వెంబడిపడు.

ఆ. అతని కప్పు డెదుర నమ్మొనఁనెవ్వరుఁ, జాలరైరి సవ్యసాచి
యొకఁడ,నిశిత విశిఖపంక్తి నిగిడించి నొప్పించి, యొత్తి భీష్ము
సేనక కొదుఁగఁజేసె. భీష్మ. 3-378

శ్లో. అర్జునం ప్రాప్య గాంగేయం పీడయన్నిశితైశ్శరైః,
అభ్యద్రవత సమ్మత్తో వనే మత్తమివ ద్విపమ్.
సం.భా. భీష్మ. 117—51

10. ప్రశంసించు, అగ్గించు.

సీ. సంగరంబునఁ దన్వీసని శాంతిఁ బొందిన చిత్తంబుతోఁ దమసేన
దిక్కుఁ, గనుఁగొని పెలుచ నో కర్ణ యో కృప యో సుయోధన.
పోర నన్నొత్తి యెపుడుఁ, జెప్పుదు రేను నాచే నయినంతయుఁ
జేసితి. ద్రోణ. 5-322

11. మందలించు

మ. ....దుర్మద సంరంభ విశత్థనుండయిన కౌరవ్యాధముం డెట్లు,
నా, కెదురై ప్రాణముతోడఁ బ్రోవు నృపు నిట్లొత్తె నీమాత్ర
కున్. శల్య. 2-118

ఉ. నీకెనవచ్చు రాజరమణిన్ ధర నెందును గంటిమే నృపా, నీకము
వించునుండ సుతునిం దగు పల్కుల నంత యొత్తుదే, నాకది
సిక్కెఁ జిత్తమున. శల్య. 2-370

(ఒత్తు = కఠినముగా మందలించు; నిర్బంధించు అని సూ—ఆ—ని)

12. నిర్బంధించు.

క. మతి మంతులైన వారికి, హితులగు వెరవుగలవార లెఱిఁగింతురు.
దుస్థితి గాకుండఁగ గార్యము, గతియొత్తియుఁ దప్పులిడియుఁ
గడపం బలికియున్. శాంతి. 1-30

చ. ...వాకు భీష్ముఁడు, గ్గురుఁడును దోడుచెప్పిరి మునుల్ బహుభంగుల
నొత్తిరత్తఱిన్. అశ్వ. 3.31

13. తెగఁగోయు, ఒరసికొనిపోవు.

క. అనదతనంబును జెడినపుఁ, దనమును లేకుండఁ బరఁగి దతియొత్తె
డునేలును బోలె నొత్తవలయును, మనుజేంద్రుఁడు మార్తురం
గమంబున నధిపా. శాంతి. 3-24

14. రాపిడిపెట్టు, బాధించు, పీడించు.

క. అనదతనంబును జెడినపుఁ, దనమును లేకుండఁ బరఁగి దరి యొత్తెడు
నేలును బోలె నొత్తవలయును మనుజేంద్రుఁడు మార్తురం గమం
బున నధిపా. శాంతి. 3-24

అ. క్రి.

1. గ్రుచ్చుకొను, ఒత్తుకొను.

సీ. శయన తలంబున శయనించియును నిద్ర, వోవనియ్యది దప్పిఁబొంది
కటికి —ఆ— నేలఁ గండ్లు లొత్త నిద్రవోయిన యది. ఆది. 6-178

2. పుట్టు, జనించు, కలుగు.

తే. ఉత్తమం బెద్ది నీ చిత్తమొలయు వేఁదుఁ, బురుషుఁ డెయ్యది
గల్గినఁ బొందు నఖిల, కర్మబంధ మోక్షము నట్టి ధర్మమెఱుఁగఁ
జెప్పవే కరుణాత్మ చిగురులొత్త శాంతి. 6-642; ఉద్యో 1-326

వి.

1. ఒత్తుకొనుట వలనఁ గలిగిన ముద్ర, నొక్కు.

క. వెడలునెడ గాఢ పీడం,బడి సుడివడి యోగి నొత్తువడి యొక
భంగిన్, వెడలఁగ గ్రహభూతము లప్పుడు దొడఁగి యనేక దురి
తములు గల్పించున్. స్త్రీ. 1-87

2. పీడ, బాధ.

వ. కౌరవులుం బాండవులు నొండొరులకుఁ బ్రాపై పొదలిన నెవ్వరికి
నజయ్యు లగుదురు పరుల యొత్తులేని రాజ్యము పూజ్యమహిమం
బరఁగు. ఉద్యో. 2-89

ఒత్తుకాఁడు దే. వి. (√ఒత్తు)

సులిపోయువాఁడు.

వ. ...అతండును గుణధ్వని తంత్రీవాదంబుగా నాఖిండ్లవా రొత్తు
కాఁడుగా గాండీవంబు వీణగా వినోదంబు సలిపె. విరా. 5-78

ఒత్తుడు దే. వి. (√ఒత్తు)

పీడనము, బాధ.

సీ. ...ఒత్తుడు నొరువుల వలనఁ బుట్టుటకద్దా. ఉద్యో. 1-278

(పాఠాంతరము)

ఒత్తువడు దే. అ. క్రి. (√ఒత్తు)

పీడితమగు, రాపిడిచెందు.

క. వెడలునెడ గాఢపీడం,బడి సుడివడి యోని నొత్తువడి యొకళం
గిన్, వెడలఁగ గ్రహఘాతము లప్పుడు దొడఁగి యనేక దురిత
ములు గల్పించున్. స్త్రీ. 1-37

ఒత్తారవు; ఒత్తారువు దే. వి. (√ఒత్తు)

ఒత్తుడు, సంపీడనము, పీడనము, బాధ.

క. అత్తఱి సురఖచరాదుల, చిత్తములనిఁ జూచు వేడ్కఁ జిడిముడి
పడఁదా, నొత్తారవున నిరుదెఱఁగుల, నుత్తను వీరులును దాఁక
నుంకింపంగన్. భీష్మ. 1-151

సీ. ఒత్తారు వొందుల, వలనఁ బుట్టదుగదా. ఉద్యో. 1-278

ఒత్తారువు దే. వి.

మల్లబంధ విశేషము.

సీ. ఒత్తారువున వలచిన యప్పుడు, గొనిపోవు నవలీలఁ గూలవైచు.
విరా. 2-15

(మూఁడు తావులయందే యీ శబ్దము గలదు. (విరా. 2-15; ఉద్యో. 1-278; భీష్మ. 1-15) భీష్మ. 1-151 లో మాత్రము 'ఒత్తారవు' అని యున్నది. దానికి పాఠాంతరముగా ఒత్తారువు గలదు (సం.ము) మిగిలిన రెండు తావుల 'ఒత్తారువు' అనియే గలదు. 'ఒత్తారవు' పాఠాంతరముగాఁ గూడ లేదు సూ.అ.ని. 'ఒత్తారవు' అను శబ్ద మొక్కటియే చూపి భీష్మ. 1-151 ఉదాహరణమిచ్చెను.

ఒదరు దే. అ. క్రి.

1. విజృంభించు, చెలరేఁగు.

వ. దైత్య సైన్యంబులు నిలువనోర్వక నలుదెసలం జెదరిన నొదరి
యదల్చి మహిషాసురుం డొక్క మహాశైలంబు పెఱికి యురుగేం
నమర్చికొని యరుల మీఁదం గవిసిన. అర. 5-277

సీ. హుంకార ఘోరమై యొదరు బెబ్బులి మీస, లుఱక యెవ్వాఁడు
నేఁ దూఁచికొనియె. అర. 6-315

స. క్రి.

నిందించు.

వ. దుర్యోధనుండు విదురుం దూల నొదరి ప్రాతికామియను వానిం బిలిచి. సభా 2-205

శ్లో. ధిగస్తు క్షత్తారమితి బ్రువాణో దర్పేణమత్తో ధృతరాష్ట్రపుత్రః సం. భార. సభా. 66-1

ఒదవించు దే. స. క్రి.

కలిగించు.

సీ. లోని తోంపము పవలును బెనుఁ జీఁకటి నొదవించి పొదలంగ నొప్పుదాని. విరా. 1-162; కర్ణ. 1-268

ఒదవించుకొను దే. స. క్రి.

సంపాదించుకొను.

క. ఇది దప్పు నిప్పు డియ్యెడ, నొదవదు ప్రాణంబు గాన నొండొక డిడి యున్, మది నూహింపఁగ మ్రుచ్చిమి, నొదవించు కొనంగ వలసి యున్నది నాకున్. శాంతి. 3-286

ఒదవు అ. క్రి.

(ఉద్భవ శబ్ద భవమని సూ.ఆ.ని. అక్షర సామ్యముచేఁ గాఁబోలు)

1. కలుగు, పుట్టు, జనించు.

క. అతనితో వాక్యాక మరి, కౌతూహల వృత్తి క్రింద గందొడఁగి మృదు, ద్యూతంబునఁ గ్రీడింతుం, జేతో ముద మొదవ నతులశిల్ప ప్రౌఢిన్. విరా. 1-71

క. ఒద వెడు తృష పెల్లిదమున, వదనము వఱువట్లు వట్టె. విరా. 2-88

క. వనితకుఁ బురుషునకుం దన, తనయంతన రూపొకం డొదవఁ జేయు గ విన్ననువు గలుగ దొండొరువుల, నెనయుటఁగాని శ్రుతిమతము నిట్లు మహాత్మా. శాంతి. 6-22

2. ప్రాప్తించు, లభించు, దొరుకు.

క. మన్నన కుబ్బక యవమతి, దన్నొందిన సుక్కఁబడక ధరణీశు కడన్, మున్నున్నయట్ల మెలఁగిన, యన్నరునకు శుభము లొదవు నాపద లడఁగున్.

(కుక్క మాంసమును జూచి విశ్వామిత్రుఁ డనుకొనిన మాటలు),

క. ఇది దప్పు నిప్పు డియ్యెడ, నొదవదు ప్రాణంబుగావ నొండొకండు.
శాంతి. 3-286

సీ. భరతకులోత్తమ ఫలమూలముం నుప,యోగింపు మెసఁగెద మెదవి తమకు, నెయ్యది యాహారమయ్యె నాతిథ్యంబు, దానన నడవుట ధర్మసరణి.
అశ్ర. 2-65; మౌస. 191

3. వచ్చు,

తే. చాలఁగాలంబు వోవక చతురులైన, వృద్ధజనముల బుద్ధులు విందు గాక, ముదియ మతిదప్పి నోరికి నొదవినట్లు, పలుకు వెడఁగుల మాటలు పాటియగునె.
ఉద్యో. 4-243

క. ఎదురున్న రూపు వలుకఁగఁ, దుదిఁ గటకటఁబడవు నీవు దుర్నయమును నెట్టిదమును బెండును నను పలు, కొదవదు నీ నాలుకకు నయోన్నత యెపుడున్.
ఉద్యో. 1-368

క. నా కొఱఁతఁ దీర్చి వచ్చితి, నీ కొఱఁతయ యింక నూతునిందెగఁ బాడన్, లోకము వంచింపను దగు, చీకటియె యొదవ నేమి సేసెదు చెపుమా.
విరా. 2-271

4. తగు, యుక్తమగు, అర్హమగు.

వ. రథంబెక్కిన యవసరంబున నొదవ సపరివారంబుగా నరుగుదెంచిన సాత్యకిం దన రథం బెక్కించుకొని,
ఉద్యో. 3-182

వ. తేరు తత్కాలంబున నొదవం దెచ్చిన నయ్యచ్యుతుండు మెచ్చుచు.
ద్రోణ. 4-277; శల్య. 2-332; అను. 4-86

(ఒదవన్ = తగునట్లుగా, యుక్త మగునట్లుగా)

5. నెఱవేఱు, సిద్ధించు.

క. మనచేసిన సుకృతంబుల, వినుతఫలము నెల్ల నెల్లి వివచ్చుఁడు సింధునరేంద్రుఁ బంపునట్లుగ, నొనరి యొదవవలయునని దృఢోక్తిఁ బలుకుచున్.
ద్రోణ. 2-344

6. తోడ్పడు, ఆదుకొను.

ఆ. నిన్నుఁ దృణముఁజేసి నన్నా దురాత్ముండు, బంధుహీనుఁ బోలె,

బలువ వెడరు, దోఁచినప్పు డొదవి తొలఁగించు వానిఁగా, కన్య
నేల బంధుఁ డం|డు జనులు. కర్ణ. 8-44

7. పర్వడు.

క. ఈ సర్వము దేహాత్మాఁ,భాసిత మిది దేహియైన పరమాత్మని వి,
న్యాసమునకుఁగా నొదచి యు,పాసింతుం గరణరూపమై యా
క ర్తన్. శాంతి. 4-274

8. ఉద్గమించు, బయలువెడలు.

తే. ఒదవు వృత్రు ర క్తమున బుద్బుదము లెసఁగి, పుట్టుకొక్కులై రివి
జన భోజ్యభావ మొంది. శాంతి. 5-438

9. ఉపయోగపడు, ఉపయోగించు.

సీ. గోవులెక్కుడు తపోభావితాత్ములకంటె...వినుత హోమముల
కెల్లను పాలుఁ బెరుగు నేయును నిచ్చుఁ గర్ననంబునకు నొదవు.
అను. 2-307

10. చనుదెంచు, పతెంచు.

సీ. ...అమ్మ,హాత్ముఁ డందలఁ జూచి యానృపాలు, కేలు దెమల్చుచు
మేలునేసితి దైవయోగంబుగా దె నీ వొదవు టరయ.
అను. 5-458

శ్లో. దిష్ట్యా ప్రాప్తోఽసి కౌంతేయ సహామాత్యో యుధిష్ఠిర.
సంస్కా. అను. 278-26

11. కలపడు, పూను.

ఆ. అఖిల వానరేంద్రుఁడైన సుగ్రీవుతోఁ జెలిమి సేసి యిపుడు
శీఘ్రముననె. వీరవరుఁడు నిన్ను విడిపించు పనికినై, యొదవి
యుత్సహించి యున్నవాఁడు. అర. 6-394

12. పెరుఁగు, వృద్ధిపొందు.

క. క్రమమునఁ గామము రాగము, దనుమనముల నొదవఁగా మదం
బెక్కిన వి,భ్రమమొందుచు విచ్చలవిడి, విమార్గచరితముల వేద
విత్తులవుదురై. శాంతి. 2-201

13. అమరు, ఒప్పు

క. అదె పార్థుఁడు దన మునుముువ, కొదవిన సేనలఁ గలంచు నుతి వతఁ డితనిం, గడియఁగ రాకుం డిక మును, పొదవుద మే సాత్య కిం బ్రభూతబలముతోన్. ద్రోణ. 5-178

ఒదిఁగించు దే. స. క్రి.

1. ప్రక్కకుఁ దొలఁగించు.

క. తక్కటి రథికజనులు వేఱుక్కున నయ్యిభచయంబు నొదిఁగించి యునుం, జిక్కువఱచియుం దునిమియు, నెక్కుడు ముద మొప్ప, మెఱసి రిభపురనాథా. కర్ణ. 3-236

2. ప్రవేశింపఁజేయు, చొనుపు, చొప్పించు.

సీ. పంచాత్మకంబైన పవనంబు నిగృహీతమైనది భవదింద్రియములు మనము, నందాఁగఁబడ్డ యవియును నిదియును బుద్ధియం దొదిఁ గించి. శాంతి. 2-8

శ్లో. వాక్సత్త్వం చ గోవిన్ద బుద్ధే సంవేశితాని తే.

సం.భా శాంతి. 46.4

3. లీనముచేయు.

సీ. ఇల జలంబుల జలంబులు శిఖ శిఖ వాయువున వాయు వంబరంబు నను నంబరంబు చిత్తమునఁ జిత్తం బహంకృతి నహంకృతి బుద్ధిఁ దగ నొదిగించి. శాంతి. 4-243; శాంతి. 6-414

4. లయముచేయు.

క. మనసుగొని మనసుబుద్ధిం,గొని బుద్ధి నిదర్శనంబుగొని దర్శనమున్, విను క్రమమున నొదిఁగించినఁ, గను బుధుఁ డక్షరుని విష్ణు ఘన బోధమయున్. శాంతి. 4-200

ఒదిఁగిలు దే. అ. క్రి.

ప్రక్కకొఱఁగు, ఒత్తగిలు.

సీ. (కుంభకర్ణుఁడు) యొదిగిలి కనువిచ్చి హాయని బిట్టావులించి కొండొకదేటి లేచి నీల్గి. అర. 7-85

ఒదుఁగఁబాఱు ఒదుఁగు

తొలఁగిపోవు.

చ. తలకెడు వానికిన్ మగఁడ తానవె నన్నడకించువాఁ డిసీ పలుకకు
భీతున ట్లొదుఁగఁబారునె శూరుడు. విరా. 3—25

చ. పలికిన బ్రాహ్మణుం డొదుగఁ బాఱక నిల్చి. అను. 3-261

ఒదుంగు; ఒదుఁగు దే. అ. క్రి.

1. అడకువతోఁ బ్రక్కకుఁ దొలఁగు, అవయవములు ముడుచుకొని యో
సరిల్లు.
తే. ముట్టఁబడి మేనఁ గంపంబు పుట్టి నొదిఁగి, యుండునారుఁ గరం
బున నుదరమప్పళించి యమ్మరో రక్కెసయంచు నుల్ల ములుకు
వారు నై పురజనంబులు దులంకి. విరా. 3-36

2. తొలఁగు, వెనుకకుఁ దొలఁగు, వెనుదీయు.
చ. శినిమనుమండు నర్దనుజు శీఘ్రమున నాలుగు నారసంబులన్, వెనుక
కొదుంగఁ జేసి... భీష్మ. 2-228; భీష్మ. 3-78

క. ఏలినవాని ధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికిన దిన
ముల్, బ్రేలారిచి తిండ్రాతని, యోలముగని పిదప భీతి నొదు
గుదు రాజిన్. విరా. 4-217; విరా. 5-154

మ. హరియుం బాండవులున్ మదీయపటుబాణాశక్తిదివ్యాస్త్రనిర్భర
సంతాప పరీతులై యొదుఁగ...విజృంభించెన్. ద్రోణ. 5-339

3. డాఁగియుండు.
వ. త్రిగర్తపతి మొదలయిన యమ్మహీపతులుం దెరలి తమతమ
సైన్యంబులు సన్ననెలవులకుం జని యొదుంగుటయు గాంగే
యుండు గదంగుటయుం గని. భీష్మ. 3-16

వ. అతండు కేతనంబునకుం గుదురుగాఁ బెనుపొనరం గావించిన పీఠం
బు నడుమన నొదింగినం దేరిపయి నతనిం గానక భీమసేనుండు.
ద్రోణ. 4-286; కర్ణ 3-188

వ. ...చిత్తంబు గలంగినం జనం జాలక యరదంబు డిగ్గి యచ్చట
నొక్కయెడ నొదిఁగి నిలిచెదనని వారలకుం జెప్పి యమ్మడుమ

నతుత నౌక్రపలఅవుగల పొద యీూలమిం దూటి పొంచియుండితి.
కల్క. 2-46

4. లీనమగు.

క. మొదలఁ గలిగించి జనములఁ, బదిలఁబుగ నునిచి వానిఁ బదపడి
తన యం,దొదిగించి మఱియు నెమ్మెయి, నుదారగతి నడపు చిన్మ
యుని గొలుతు హరిన్. శాంతి. 6-414; శాంతి. 4-243

5. పాఱిపోవు, యుద్ధము నుండి తొలఁగు.

క. ఎటు వోవవచ్చు నిను ముం,దట నిడుకొని పోదమన్న తగు రాజుల
నె,క్కటి దోలెడి సాత్యకి నీ,వట దఱుముదుగాక యొదుఁగ
నగునే నీకున్. ద్రోణ. 4-94

6. అడఁగు, నశించు.

సీ. లోకంబు లెల్లఁగల్గుట నిల్చుకొదుఁగుట, తనయంద యగు మహో
త్తరుని గొలుతు. శాంతి. 2-20; శాంతి. 5-120

తే. స్వస్థతయు దుఃస్థతయు జడత్వమును గ్రమవి,గణన సత్త్వరజస్త
మో గుణము లవి సమీరితము లగు టడఁగుట యింద్రియంబు,
లడరు టొదుగుట బుద్ధికృత్యములు పుత్ర. శాంతి. 5-167

ఒద్ద దే. వి. టొ. అనౌ.

సమీపము, దాపు, దగ్గఱ.

ఆ. రాజునొద్దఁ బలువురకు సంకటముగాఁగఁ, దిరుగు పనుల కెంత
తేజమయిన, వాని బుద్ధిగలుగు వారొల్ల రది మీఁదఁ జేటు దెచ్చు
టెట్లు సిద్ధమగుట. విరా. 1-126

తే. యాజకులు దార యక్కురు రాజు శక్తి, యుక్తి నొద్దనుండ గ
నగ్నిహోత్ర హోమ,మాచరిఁతు రొక్కొక మరి యతఁడు పర్ణ
శాల వెడలి శూన్యాటవి సంచరించు. ఆశ్ర. 2-149

తే. ఒక్క పుణ్యాశ్రమంబున యొద్ది యేట,విడిసి దివస ప్రవర్తన
విధులు నడిపి. ఉద్యో. 3-146

ఒద్దివారలు వి. బ.

సమీపమున నుండువారు.

వ. మత్స్యజనవిభుండు తన యొద్దివారితో నిట్లనియె
ఉద్యో. 1-230

ఒనఁగూడు దే. అ. క్రి.

సిద్ధించు, నెఱవేఱు.

ఉ. భారత మర్థితో వినిన భక్తిఁ బఠించిన శ్రీయు నాయువున్, భూరి యశంబునుం బ్రమదమున్ దృఢవిద్యయుఁ గల్గువారికే, కోరిక లైన వేగ మొనఁగూడు. స్వర్గ. 90.

(నిర్బంధకముగ శ. ర. సూ. ఆ. ని.)

ఒనఁగూర్చు దే. స. క్రి. (√ఒనఁగూడు) ఒనఁగూడఁజేయు

సిద్ధింపఁజేయు, పొందఁజేయు.

వ. ధర్మనందనుండు మద్రపతిం బ్రస్తుతించి ... సంభావించి యతనికి సముచితంబులగు మజ్జన భోజనంబు లొనఁగూర్చి. ఉద్యో. 1-214

(పాఠాంతరము)

ఒనరించు దే. స. క్రి. ఒనరుచు, ఒనరఁజేయు

1. కావించు, చేయు.

క. ...వ బృహన్నల, యను నామముతోడఁ 'గన్యకాంతఃపురవ, ర్తన మొనరించుచు లాసిక,తనమున నిపుణుండనై యతని మెచ్చింతున్.
విరా. 1-89

చ. ...శిశుపాలుఁ డెంతయును భక్తిపరుండయి రాజసూయ మున్నతి నొనరింపనున్న యమునందను యత్నమెఱింగి రత్నశో,భిత ధన రాసు లిచ్చె. సభా. 1-242

2. నిర్మించు.

ఉ. ....కై దువు లెల్లఁ గేశ చ,రాస్థివృత సంచయంబుగ శవాకృతిగా నొనరించి కట్టినం, గోవరు దీని దిక్కొరుదు. విరా. 1-166

క. ...నొనరించిన ... జలంబులోనున్న పులుఁగు చాడ్పున బురుషవర జీవముండుట, పరికింపక యేమఱంగఁ జాడిరె
శాంతి. 6-228

డసిన యాదైత్యవరులు దమకుఁ, బురము లొనరింప

దానవ పూజ్యమయుని, వేఁడికొనుటయు. కర్ణ. 1-262

3. సిద్ధపఱుచు, సిద్ధము చేయు.

క. ముదమునఁ గృష్ణుఁడు గుంతీసదనమునకుఁ జనియె నవుడు సమ్మదమున నవ్విదురుం డోగిర మొనరించెదనని తన్నాదుగ నట్లు చేయుం దనుచున్. ఉద్యో. 3-181

వ. అనిన విని కీచకుండు ముదిత హృదయుండయి నిజసదనంబునకుం జని వివిధ మధురసంబు లొనరించి సముచిత ఖాద్యంబులు సమకట్టి విరా. 2-83

4. కలిగించు.

తే. అర్జునునకు ఖాండవ దహనాదులైన, విక్రమము లాబృహన్నల వెరవు లావుగాదె జయ మొనరించె లోకంబు లెఱుఁగ.

విరా. 4-16; ఉద్యో. 1- 37

5. పూను, వహించు.

క. ధైర్యధనుఁ డితఁడు ద్రోణాచార్యుల కెనవచ్చు దివ్యశరవిదుఁడు కృపాచార్యుఁడు మత్పితృసఖుఁ డాచార్యక మొనరించె మాకు శైశవము తఱిన్. విరా. 5-9

6. పర్పులుచు, నియమించు.

క. అనఘుల శాస్త్ర విధిజ్ఞుల నను రక్తులఁ బితృపితామహాక్రమమున వచ్చిన విప్రుల మంత్రులఁగా నొనరించితె కార్యసంప్రయోగము పొందెన్. సభా. 1-26

క. ఇతని సమయింప నచ్యుతుఁడు ననుం బంచె నాకు నొనరించిన పాలితఁ డని తలంచి మొగ ముగ్రత నొందఁగ శక్తిమీఁదఁ గను దో యొలయన్. శల్య. 1—274

7. కల్పించు.

ఆ. తనకుఁ దాన బంధ మొనరించుకొనియెడు, పొత్తి నూలికాయ పురువు భంగి. శాంతి. 6—19

వ. ఒనఁగూర్చు, చేయించు

వ. ధర్మతనయానుమతంబున సంజయునకు సపరివారంబుగా సము
చిత ప్రకారంబున మజ్జన భోజనంబు లొనరించి మాల్యాను లేప
నా ద్యుపచారంబులు సేయించి. ఉద్యో. 1-380

ఒనరు దే. అ. క్రి.

1. కలుగు.

ఉ. ఒల్లరు రాజు దేవులును నొద్దులు రాచిన చందనంబు మే,నెల్లఁ
జెమర్పఁగా నలయ కేను శ్రమంపడి నిల్పి నిల్పి య,ల్లల్లన మార్ద
వం బొనరు నట్లుగ నెట్టకునేసి రాచి మీ, తల్లికి భక్తిఁ బెట్టెడు
విధంబునఁ బెట్టుదు బ్రహ్మఁ దిట్టుదున్. విరా. 2-220

ఆ. ఇట్టు లాడఁదగునె యేనేమి సేసితిఁ, గొలిచి కుడుచు పాడి నలవుఁ
జలముఁ బలుకుచెందు నెగ్గ పతికిఁ బుత్రులకును, మనుమలకు
హితంబ యొనర నడతు. ఉద్యో. 2-157

క. సిను బండారము పెరుఁగని, జనపతికి బలంబు మిత్త్రి సంపదయును
గ,ల్గునె బలమిత్త్రి విహీను న,కొనరునె రాజ్యంబు విభవమున్నత
మగునే. శాం. 3-171

క యాగంబునందు శ్రద్ధా, యోగము గల యతని శ్రద్ధ యొనరని
శుచి పు ణ్యాగము సంపదఁ దుల్యులు,గా గణియించిరి నిరూపకత
నమరవరుల్. శాంతి. 5-247; శాంతి. 4-82

2. పొసఁగు, అనుకూలపడు.

మ. జనకుండన్ గరు భీష్ములుం దగిన కర్జం బాప్తులై నీకఁ శ్రీ.తి
నెటి గించు తెలుంగుగాదు తమ బుద్ధింబోయి సంధాన మిట్లొనరం
జేయక యున్నఁ గృష్ణునకు నిన్నొప్పించు వారింత వ,ట్టు నిజం
బిచ్చుట నింక నీ యునికి నెట్లుం గిడువుట్టుంజుమీ. ఉద్యో. 3-373

3 ప్రోగగు, కూడు, ఒకచోటికిఁ జేరు.

వ. ఉ. అందఱ నిల్వఁగఁ బంచి వారితోనని పని మాటలాడి విన
యంబునఁ బ్రార్థనసేసి మీరలి, యొనరిన సైన్యముల్ పదునో
కొంటికిఁ బ్రాభవ మాచరింపఁ జొచ్చిన సకలంబు నొప్పు నభిషే

కము గై కొనుఁ డుత్సవంబుగన్. ఉద్యో. 4-140

4. దృఢమగు, దిటవగు, పదిలమగు.

క. అని యొకగుదిమీల నడుమ, నెనయంగా దూతికయిచి యిరు దౌ
డలఁ ద్రా, డొనరంగఁ బట్టుకొని క్రుచ్చిన చందము దోఁప
మూర్ఛఁజెందిన భంగిన్. శాంతి. 3-195

5. ప్రస్తుతికెక్కు, కీర్తిపొందు.

క. ఒనర జరత్కారు మునీంద్రునకు జరత్కారునకు సుతుండైన
మహామునివరు నాస్తీకుని ముదమునఁ దలఁచిన నురగ భయముఁ
బొందదు జనులన్. ఆది. 2-236

6. ఒప్పు.

(ఇది 'ఒప్పు' వలెనే కొన్ని యెడల వాక్యాలంకారముగా నుండును)

క. ఒనరుఁ ద్రయోదశ పర్వంబనఁగా - అనుశాసనికపర్వ మిలన్.
ఆది. 1-59

క. ...నా మేల్కను నంతకు నుండక యినుఁ డొనరఁగ నస్త్రాద్రికేఁగ
నోడఁడె చెపుమా. ఆది. 2-159

సీ. (యయాతి కొడుకులం జూచి) తన జవ్వనంబు నా కొనరంగ
నెవ్వఁడీనోపు నాతండ నదీన సకల ధారుణీ సామ్రాజ్య భార
యోగ్యుఁడగు. ఆది. 3-95; ఆది 4-123

మ. ...ఎవ్వడే నొక జగత్సామ్రాజ్యందు గ్రీడార్థ మిట్లొనరం దాల్చిన
రూపు గావలయు మీరూహింపుఁడా యట్లగున్. విరా. 1-281

7. లభించు, ప్రాప్తించు.

సీ. ...అనావృష్టి దోప -తే- మావహిల్లిన నతని కాహార మొనరఁ
జేసికొనుట దుర్ఘటమయి చెల్లుచుండ. అశ్వ. 4-220

ఒనరుచు; ఒనర్చు స. క్రి. ఒనరించు (√ఒనరు)

1. కావించు, చేయు.

క. సన్న్యాసివేషమున రాజన్యునిఁ గని యెవుడుఁ గొలిచి సభ్యత్వ
మునన్, మాన్యుఁడనై పుణ్య కథావిన్యాస మొనర్తు నతని వేడు

కఱుఁ దగన్. విరా. 1-69

క. కని భక్తిం బ్రణమిల్లుడు, ముని యాతిథ్యం బొనర్చ మోదంబున నా,తని పాల ధర్మఫణితులు, వినుచుండఁగ నొక్కధరణివిభుఁ డే తెంచెన్. శాంతి. 3-156

క. దీనికి సదృశముగా మఱి,యే నేమి యొనర్తు నీకు నిష్టం బనినన్, మానుగ నాతోఁ జెలిమి మ,హీనుతముగఁ జేయు మిదియ యిష్టము నాకున్. ఆది. 6-56

2. రచియించు.

ఉ. ...ఆం,ధ్రాదిఁ దొడంగి మూఁడు కృతు లాంధ్ర కవిత్వ విశారదుండు వి,ద్యాదయితుం డొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్. విరా. 1-7

3. నిర్మించు, కట్టు.

వ. పసిఁడి యిట్టికలం జతుశ్చిత్యంబు నష్టాదశ కరాత్మకంబును గరుడాకృతియునుగా యజనం బొనర్చి. అశ్వ. 4-180

4. ఇచ్చు, అర్పించు.

క. మునివరుడైన యగస్త్యుఁడు, సను దెంచిన శతముఖుండు సమ్మతి నుచితా,సనమిడి యర్ఘ్యముఁ బాద్యము నొనరిచి యిట్లనియె సవినయోక్తి నతనితోన్. ఉద్యో. 1-199

5. కలిగించు, తెచ్చిపెట్టు.

తే. అనిన విని కిన్క(బూనిన యలఁతినగవు, చెలువు మొగమున కొక్క క్రొత్తపొలు పొనర్పఁ బుండరీకాక్షుఁ డగుచెల్లఁ బోయి యప్పు డరుణ కమలాక్షుఁడగుచు మురాంతకుండు. ఉద్యో. 3-364

తే. సౌమ్ముగోరినయంతన సుఖముఁగలుగ, దది యుపార్జింపఁగా సిద్ధి యగుట నిజమొ,కలిగనేని యనేక చింతల నొనర్చుఁ, జెడుట చావుతోఁ దుల్య మయ్యెడుమ యేల. శాంతి. 4-47

క. మరతంబు గుప్తమగుటయు, గురుశుశ్రూషయును బ్రహ్మకుల భక్తిము వా,యురవాప్తిఁ జేయు లక్ష్మీకరంబులగు నూర్ధ్వలోక

గతియు నొనర్చున్. శాంతి. 4-116; విరా. 2-286

6 పర్పుఱచు, పంచు, విభజించు.

ఉ ...వాఁడి సూదిమొన యించుక మోపినయంత మాత్రయున్, భూమి యొనర్చి పాండునృపపుత్రుల కిత్తునె. ఉద్యో. 3-363

7. ఒసఁగు, పెట్టు, ఇడు.

వ. అతం డాసన పాద్యార్చనంబు లాచరించి మహనీయంబగు భోజనం బొనర్చిన సంతృప్తి బొంది యవ్విదేహపతికి నాసన్నంబగు నుచితా సనంబున నాసీనుడై యుండి. శాంతి. 6-171

8. సిద్ధముచేయు.

సీ. సమకట్టికొనుచు భోజ్యములు భక్ష్యంబులు, నానావిధముల నొనర్చి కొనుచు. మౌస. 29

ఉప్పగించు వి. అప్పగించు (సం. అర్పణమ్)

వశపఱచు, అధీనము చేయు.

వ. అక్కుమారుండు నీపేర సారస్వతుండనం బరఁగుఁ బదంపడి పండ్రెం డేం డ్లనావృష్టియైన నయ్యాపదఁ బొందకుండఁ బెక్కండ్రు మునుల రక్షించి వేదాధ్యయనంబులు నేయించునని చెప్పి యొప్ప గించిన సరస్వతి ప్రీతయై తనయుం గొని చనియె. శల్య. 2-208

ఉప్పనితనము దే. వి. (√ఒప్పు)

అపచారము, తప్పు.

క. .. ఇప్పని మనవారల యొప్పని,తనమున మూఁడె నని వంతఁ దలపోయకుఁడీ. మౌస. 12

ఉప్పనివాఁడు దే. వి. (√ఒప్పు)

1. శత్రువు.

ఉ. ఒప్పదె కూడి మన్కి మన కొప్పనివాతల యుక్కుదక్కఁగన్. ఉద్యో. 1-371

క. విను మేను గల్లసారెలు, గొని కపటపు నెత్తమాడు కుశలతఁగా ద్దొప్పనివారి నేపడంచుట, ఘనబాహాస్వైరకేళిఁ గాని దురాత్మా శల్య. 2-281; శాంతి. 1-54

2. కురూపి; చక్కఁదనము లేనివాఁడు.

క. ధని యధనుఁడు రూపసి యొప్పనివాఁడు వివేకి మూఢుఁడావుఁ
డరోగుం, డనుగతరోగుఁ డనక యం,గన పతిఁ జాటింపవలయుఁ
గామధ్వంసీ. అను. 5-295

ఒప్పమి దే. వి. (√ఒప్పు)

1. కీడు, కష్టము, ఆపద.

క. మన్నన మానిసివైనీ, వున్నం గడు మేల కాక యొప్పమి గలదే.
విరా. 1-288

ఉ. ఇప్పు డుపేక్షసేసి కృపయేమియులేక విహీనవృత్తి వా,రొప్పమిఁ
బొందఁ జూచుటిది యొప్పునె. ఉద్యో. 1-371

ఉ. ...గౌరిదేవి య,ట్లొప్పమి దంద్రికైనఁ గని యుల్లము బెగ్గిల నీశు
సంభ్రమలం, గప్పఁగమౌళి భూషణము కాంతి ప్రణామము సేసెఁ
జేసినన్. అను. 4-420; ద్రోణ. 3-206

2. ద్వేషము, పగ, వైరము.

తే. చుట్టములలోన నొప్పమి పుట్టినప్పు,డడ్డపడి వారితోడఁ గొట్లాడి
యైన, దాని మదుపంగఁ జొరకున్నవానిఁ గ్రూర, కర్ముఁడని
చెప్పుదురు కర్మకాండ విదులు. ఉద్యో. 3-242

శ్లో. జ్ఞాతీనాం హి మిథోభేదే యన్మిత్రం నాభిపద్యతే,
సర్వయత్నేన మాధ్యస్థం స తన్మిత్రం విదుర్బుధాః.
సం. భా. ఉద్యో. 62-15

3. అప్రియము.

సీ. ...మీ మహాన్వయంబున మహీ,విభులయం దొప్పమి వెదకియైనఁ
గానము. అర. 1-98

శ్లో. న జాత్వస్య చ వంశస్య రాజ్ఞాం కశ్చిత్కదాచన,
[illegible]ఽసీద్యః ప్రజాపాలః ప్రజానా మప్రియోఽభవత్.
(తప్పు, దోషము-అని సూరన-ని) సం.భా. అర. 11-15 నిర్ణయ)

సూ.

[illegible] నీవు గర్భుఁడును నాటిన మాటలు గొల్వులోపలం, జెప్పెదు-

నట్టివే కులము శీలముఁ గల్గిన పుణ్యకాంత క,ట్లొప్పమి సేయు
టెల్లఁ గనియున్న జనంబులు వించునుండఁగాఁ, ధర్మాకయింత
తేదను విధంబది సీక చనుం గుమారకా. ఉద్యో. 3-368

ఒప్పరికించు దే. స. క్రి. (√ఒప్పరికము)

1. ఉపేక్షించు

సీ. అదరి పోరాడక యన్నియక్షౌహిణు లొప్పరికించెనె యొకనిఁ
గలన. భీష్మ. 1-58

చ. కొడుకులఁ గానఁ రే నృపు లకుంఠిత తేజుల నెందు నిమ్మెయిం, జెడు
తెరువైనచోఁ దగవు సెప్పక యొప్పరికించి చూతురే.
ఉద్యో. 2-10

2. త్యజించు, విడనాడు.

ఉ. అప్పుడు నీవు సూడఁగ ననంతము లై ఖచరేంద్ర సైన్యముల్,
గప్పె ననేకసాయక నికాయములన్ వడి నన్ను నేనునుం, గుప్పనఁ
గూరలేసి రిపుకోటి వధించితి నంతలోన న,న్నొప్పరికించె సైన్యతతి
యొక్కఁడనై రణభూమి నొచ్చితిన్. అర. 6-7

ఒప్పులు దే. అ. క్రి. (√ఒప్పు)

1. చెడు.

సీ. సమర వికాసంబు చెమట నొప్పులకుండ, హేతిదీధితులు రేయెండ
నొడుచు. భీష్మ. 1-119

2. చేడ్పడు, వివశత్వమొందు.

ఉ. ...వారు వా,డొప్పరి తేర కూబరమ యూఁతగ వ్రాలఁగనేసి
యార్చినన్. భీష్మ 3-167

3 భంగపడు, వికలత్వము నొందు.

క. అప్పుడు ధృష్టద్యుమ్నుఁడు, నిప్పులురలు చూపులడర నిశితాస్త్ర
ములం, గప్పె గురునిఁ దతై,న్యా,ఁ బొప్పలి తన బెట్టిదంపు టురవడిఁ
దెరలన్. ద్రోణ. 1-156

4. భగ్నమగు.

ఉ. అప్పుడు చేకితానుఁడు శతాంగముల్ గురుమేన గ్రుచ్చి తేరా

వృజు సూతునొంచి తురగోద్ధతి మాన్ప. ద్రోణ. 4-125

5. మఱుఁగుపడు, కాంతి చెడు.

తే. నివుఱు గప్పిన నొప్పుఱు నిప్పువోలె కల్యా. 1-368

ఒప్పారు దే. అ. క్రి. (ఒప్పు+ఆరు)

ఒప్పు.

సీ. వీతంపురోమంబుచేత నొప్పార నా విష్టుం డగుట శిపివిష్టుఁడనియు
శాంతి. 6-432; ఉద్యో. 1-93; అను 2-318

శా ఆరూఢస్థితి నెల్ల దేశములు నొప్పారుం బ్రకాశంబుగన్.
అర. 4-318; చూ. ఒప్పు. ఆశ్ర. 2-88

ఒప్పించు దే. స. క్రి. ఒప్పగించు

1. స్వాధీనపఱుచు, అధీనము చేయు.

క. రుచిరమణిభూషణంబులు, నుచిత విహార ప్రకార యోగ్యాగార, ప్రచయము సుందరగణికా, నిచయము నొప్పించువాఁడ నీకుం దరుణీ. విరా. 2-128

2. ఒసఁగు, ఇచ్చు, అర్పించు.

క. (తనుత్రాణము) తెప్పించి తొడుగు మీవని, యొప్పించిన నిట్టునట్టు నొలవలుగా మైఁ, గప్పికొని యాబృహన్నల విరా. 4-39

సీ. ...అతఁడు (ఉచథ్యుఁడు) సర్వజలంబుఁ, ద్రావిన వరుణపురంబు ధూళిమయమైన భయమంది మానినిఁ గొనివచ్చి, యొప్పించి ప్రణమిల్లి తప్పు వాపికొని మునికృప గాంచి చనియె. అను. 5-345

మ. జనకుండన్ గురుభీష్ములుం దగిన కర్జం బాపుత్రై నీకుఁ బ్రీతి నెఱింగించు తెఱంగు గాదు తమ బుద్ధిం బోయి సంధాన మిట్లొనరం జేయక యున్నఁ గృష్ణునకు నిన్నొప్పించువారు.
ఉద్యో 3-372

శ్లో. న చేత్సంధాపయ్యతే రాజన్ స్వేన కామేన పాండవైః
బద్ధ్వా కిల త్వాం దాస్యంతి కుంతీపుత్రాయ కౌరవాః
సం. భా. ఉద్యో. 127-28

ఒప్పిదము దే. వి. (√ఒప్పు)

1. చక్కఁదనము, సౌందర్యము.

సీ. కాళ్ల యొప్పిద మాఁడుకట్ట సుజ్జ్వలము సేయంగ సంకుల వాహు లంద మెడల. విరా. 1-228

2 వేడుక, ఉత్సవము.

తే. పెండ్లి కని పిల్వఁబంపినఁ బ్రియము తోడ, నేఁగుదెంచితి మిన్నాళ్లు నెల్ల యొప్పిదములఁ జూచితి మియ్యెడఁ దడవుగాఁగ, నిలువ దీఱదు పోయి తావలయు మాకు. ఉద్యో. 1-47

3 విధము.

క. తదవసరంబున సాత్యకి, మదమునఁ గాంగేయుఁ గడచి మంత్రంబున బెట్టిదముగఁ బడవైచిన యొప్పిదమున శస్త్రమునఁ గూల్చె భీష్ముని సూతున్. భీష్మ. 2-80

చ. ఉదిత సమగ్రబోధుఁడగు యోగికి నిశ్చల దీపరూప సంపద సుఖ సుప్తి భంగి ఘన పంక్తులు లేని వియత్తలంబు నొప్పిద మొదవుం దరంగముల పెల్లునఁదాఁ జలితంబు గాని వార్ధిదళ నతం డకంపుఁడగు ధీపరివృత్తులు గల్గనేనియున్. శాంతి. 6-119

విశ.

1. యోగ్యము, తగినది.

క. బలిభిక్షము గడప కిడన్వలయును దేవపితృ పూజనంబుల కాలం, బులఁ బితి శుభమందుటఁ దత్ఫలంబుగాఁ గోరు టొప్పిదము సతికి శివా అను. 5-286

మ. ఇది యిట్లాలిని బంధులం దొలఁగి తానీ యగ్నిలోఁ గూలె నొప్పిదమై యుండఁగ నిట్టి తెంప యొలయం జెంపారు వైరాగ్య సంపద. శాంతి. 3-327

క. అది లేనివాఁడు నరకాస్పదుఁడగు నటుగాన ధర్మపముఁ డగుటయ యొప్పిదము మనుజునకు నేర్పెప్పెద మఱియును వలయు వాని ప్రీతి నడుగుమీ. అను. 4-252

2. ఒప్పునది, మనోహరము.

మ. మదిరాక్షుండు గడంగి యన్నకు బలోన్మాదంబు రెట్టింప స్వప్ర
దర జ్వాలతికా క్రియా సమభిహార క్రీడనం బప్పు డొప్పిదమై
యోగ వియోగసంధులు నిరూపింపంగ రాకుండఁ గర్ణ దళోపాం
తము వింత సేయ నడరెన్ రౌద్రంబు శోభిల్లఁగన్. విరా. 3-178

క. విదితంబై యుద్యోగము, మొదలుగఁ బదునొకఁడు పర్వములు
నెంతయు నొప్పిదమై యేనవ పర్వం బిదివా నుద్యోగపర్వ
మిమ్మగు సభలన్. ఆది. 1—48

ఒప్పు దే. అ. క్రి.

1. తగు, కూడు, ఉచితమగు.

మ. పదియేనింటఁ దెనుఁగుబాస జనసంప్రార్థ్యంబులై పెంపునం, దుది
ముట్టన్ రచియించు టొప్పు బుధసంతోషంబు నిండారఁగన్.
విరా. 1-7

క. అప్పుడు పరిజనములుఁ దమఁ దప్పక కనుగొనుచు నుండఁ దగ
వేది కరంబొప్పని తమకము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబు
గదురఁగ నచ్చోన్. విరా. 2-36

తే. తప్పు సేసితి రిట్టులు దగునె వీర, లేమిగతిఁ బల్కనను నదియెల్ల
మనము, సైకొన వలయుఁ గాకిట్లు గాదు గూడ దని నిషేధించు
టొప్పునె మనుజనాథ. విరా. 5-275

ఉ. శాంతనవుండు సర్వకురు సంతతికిం గలవాఁడు గాఁడె యత్యంత
హితంబు లీ పలుకు లాహవ మొప్పదు ధర్మసూతితో
ఉద్యో. 2-164

2. ఒప్పిదమగు, శోభిల్లు, ప్రకాశించు.

సీ. ప్రథమాద్రిఁ దోఁతెంచు భానుబింబమునా నురమ్మునఁ గౌస్తుభ
రత్న మొప్పు. విరా. 1-12

సీ. వక్షస్స్థలంబున వనమాల గ్రాలంగ, వెలిమావు గెడల వాగెలు
ధరించి, నౌకపై హరి యొప్ప నగచర కేతువు మెఱయంగ నర
దంబు మెఱుఁగు లడర. ఉద్యో. 4-125

క. తను నొప్పెడునది యౌవనము నూతన మిట్టి నీకుఁ బొలఁతీ
యోగంబున నింత చొరవ యెమ్మెయిఁ, బనుపడియెం జెపుమ
దాఁపఁ బనిలే దింకన్. శాంతి. 6—187; విరా. 2-136

3. ఉండు తనరు.

వ. చీఁకటి వాపినం బ్రభాతంబను వింత మానిసి మెలంగి ముసుంగు
పుచ్చినట్లు మేలుకని యెఱకలు వొదల విదిర్చి కూర్చికొని కల
గొనం బలుకు పులుఁగుల యెలుంగుల వలన నొండొటిం దెలుపు
కరణి నొప్పు ధరణీరుహంబులును. విరా. 2-240

శా. ద్రోణాచార్యు పిఱుంద నొప్పి కృతహస్తుల్ బద్ధగోధాంగుళి త్రా
ణుల్ ...రంగ మధ్యమున నంతన్ నిల్చి రుదగ్రధను, శ్రేణీరమ్యులు
ధర్మజ ప్రముఖులై జ్యేష్ఠానుపూర్వంబుగాన్.
ఆది. 6—9; విరా. 3-236

4. ప్రశస్తమగు, ఉత్తమమగు.

ఉ. ఆఱు రసంబులం బవుల యందలి క్రొత్తలు పుట్ట నిచ్చలున్, వే
ఱొక భంగిఁ బాకములు విన్నను నొప్పఁగ జేసిచేసి. విరా. 1-77

వ. అవ్వరుణాభిషేకంబు కంటె కుమారాభిషేకం బొప్పె.
శల్య. 2-183

తే. దీని కంటెను నొప్పెడి వాని నొక్క లతల మొదవుల నిచ్చెద నతు
యముగ. ఆది. 7-100

క. ఒప్పని గుణములఁ బరఁగెడు, నిప్పురుషాధములలోన నెల్లఁ గృత
ఘ్నుం, డొప్పఁడు. శాంతి. 8-470

(ఒప్పఁడు = అధమమగువాఁడు, నీచుఁడు అని భావము)

5. అందమగు, సుందరమగు.

ఉ. ఒప్పెడు మేనుఁ జెంపుగల యుల్లము నాగరికంపుఁ జందముం,
జెప్పక చూప కితని విశేషముఁ దెల్పెడు. విరా. 1-92

6. మెచ్చు, సంతోషించు.

ఉ. నారచీర యేనిఁ బారు చీవాంబరం, బైనఁ గట్టికొనిన యపుడు

హృదయ, మొప్ప దొప్పువనక యుండు రూపాదుల, నలమికొనవు
చతురాదికములు. శాంతి. 4-60

7. బాగుపడు, జీవించు.

ఉ అక్కట వాసుదేవు పను పాదరణంబునఁ జేయరైరి వీ, రెక్కడి
బుద్ధిమంతులని యిందును నందును లోకమెల్లఁ జే,రుక్కున గ్రమ్మటం
దలఁప నొల్ల కపాయము సేసిరట్టె యీ, యుక్కివు లెందునుం
గలరె యొప్పరువో ధృతరాష్ట్రనందనుల్. ఉద్యో. 4-20

8. ఒదవు, ఒడఁగూడు.

ఆ ఒంటిమైఁ గళింగు నురవడిఁ దలపడి, పుత్త్రసోదరాప్త భూరి
సైన్య,హీనుఁజేసి కౌరవానీకములు నూడ,నుఱక భంగపెట్టి
పలువుటొప్పె. భీష్మ. 2-84

9. తోఁచు, స్ఫురించు.

ఆ. పాదివి పలువు రేయఁ బొడువ గ్రవ్వేయఁగ భగ,దత్తుదంతి రక్తధార
లొప్పెఁ, జెలువు రెట్టిగాఁగ జేవురు సెలయేఱు, లున్నతాచల
మున నురలునట్లు. భీష్మ. 3-146

10. ఉప్పతిలు, కలుగు.

ఉ. తెల్లని జోడు వెట్టుకొని తీవ్రగతిం జనుదెంచె మత్స్యభూ,వల్లభు
నగ్రనందనుఁడు...శంఖుఁడు విభీషణ శంఖనినాద మొప్పఁగన్.
విరా. 3-148

11. అలవియగు. సాధ్యమగు.

ఉ. వైదిక ధర్మచారి జనవత్సల నీమదిఁ బుట్టుకొన్న యు,న్మాదము
హీనమానవు మనంబునఁ బుట్టిన వెట్టివోలె వ,స్యాదులఁ దీర్పు
టొప్పదు. శాంతి. 1-101

12. రాణించు.

వ. ...సుదేవుం డను బ్రాహ్మణుండు—రాజగృహంబు సొచ్చి...
దాని దమయంతిఁగా నెఱింగి...అపేత భూషణంబైన వనభూమి
యుం బోలె నొప్పకుండియుఁ దన పతివ్రతాగుణంబున నొప్పు
చున్నయది. అర. 2-141

13 ఇంపగు, ఇష్టమగు.

తే. ఒప్పుకున్నను నాత్మకులోక్త కర్మమూర్ధ్వగతిఁ జేర్చుఁ బరకర్మ
మొప్పెనేని, నార్యజనములు గిల్బిషమండ్రు దానిఁ గాననడపుము
నిజవంశకర్మ మధిప. శాంతి. 1-279

మ. ....ధర్మరతుండవైన యజాతశత్రునకు నింద్రప్రస్థ మిమ్మర్ధ
రాజ్యరమం బొందుము మీరు గొందఱయినం జాలకున్న నీకొప్పదే.
భీష్మ. 3-434

14. పూను, వహించు, పెట్టుకొను.

ఉ. ...అనవై, తప్పు ఘటించి నీవునొక తాలిమిగల్గిన వాఁడవై నెసం
బొప్పినఁ జెల్ల నీదు నిలుపోవును జాతముగాక యిచ్చటన్.
విరా. 5-98

15. (పెద్దలయెడ) మర్యాదగలుగు, సాధువగు.

వ. ...గురుకృపగాంగేయులకుఁ జరణ సమీపస్థలంబులం బడ రెండును
గర్ణాభ్యర్ణ ప్రదేశంబులం జనరెండునుగా నాలుగేసి యమ్ములేసిన
నా సవ్య సాచిం జూచి యాచార్యుండు పరిసరవర్తులగు
నాప్తజనంబులతో నల్లన యర్జునుం డింత యొప్పియుండునే యని
యగ్గించె వెండియు. విరా. 4-250

వి.

1. చక్కఁదనము, అందము, కాంతి, శోభ.

తే. తాను వొచ్చినకతన మత్స్యక్షితీశు, నింటనిమ్మెయిఁ గ్రొత్త
యొప్పెసక మెసఁగఁ నమ్మహాదేవి యున్నెడ కల్లనల్లఁ, బాండు
రాజతనూభవపత్ని యరిగె. విరా. 2-208

సీ. తన యొప్పెదురఁ గన్నఁ దగిలి యెవ్వరికైన మలఁగి క్రమ్మఱఁ
జూడవలయువాఁడు. విరా. 2-208

తే. దుఃస్థుఁడై యుండియును నొప్పు దొరుఁగకున్న, యన్నరేశ్వరుఁ
గనుఁగొని. కల్య. 2-399

మ.... పొల్చె దుర్యోధనుం,డను రాజవ్విభు నొప్పునర్మదకుఁ గామావే
శముం జేసినన్,వనితారూపముదాల్చి పొందె నతనిన్ వైదగ్ధ్య:

హృద్యంబుగన్. అను. 1-44; భీష్మ. 2-37

1 విధము, రీతి.

ఉ. ఆ, ముప్పుర తోడి జోడియగుమూర్తి యతీంద్రుని యొప్పు గంటిరే. విరా. 1-185

సీ. తలచుచాఁ దెగిపడ్డ ధవళచామరములు, డిండీరముల యొప్పుఁ బుండరీకములు పొలుపును గరవాలములు మీనభంగియు. ద్రోణ. 1-146

ఉ. తారక శోభితాంబర విధంబునఁ బొల్పెసఁగంగ వాగ్రమోదార తలంబు బంధు జనతాకలనంబునఁ దాను జందు నొప్పారవహించి విస్ఫురితుఁడై తనరెం గురు భర్త. అశ్వ. 2-38

(ఒప్పార = విధము పూర్తిగా)

3. మేలు,

తే. తగిన వేషంబు దనుఁదాన పొగడుకొనమి, నొచ్చియును గిడువలుకమి యిచ్చివగవకునికి దనకెంత నడవకయున్నఁ బథము, దప్పకుండుట నడువడి కొప్పుసేయు. ఉద్యో. 2-45

4 మర్యాద, గౌరవము.

సీ. అదరి పోరాటకు నదనైనచో నొప్పుపాలివోవఁ బోవుట వోలు నొక్కొ. భీష్మ. 1-154

5. అలంకారము.

క. కలిమికి నొప్పగు నీగియు, బలిమికిఁ దొడవైన యట్టి బలఁగము నైలోకుల చిత్తములకు బ్రేఁగను, కొలఁది మనన్ గొంతి పెద్ద కొడుకున కమరున్. విరా. 2-190

6. సుందర వస్తువు.

వ. మయుండు లోకంబులం గల యొప్పులందెల్ల నుత్తమ సారంబులు దిలప్రమాణంబు లాహరించి. అను. 4-425

ప్రధనము.

వినయమ్ము విద్యయుం గలుగు విప్రునియందును గోవునందు

నొప్పునెఱయు హస్తియందు నొకపోకకుఁ బోవని తుక్కయందు
దానిని నడిచి తెచ్చి వండి తిను నీచపుమాలని యందుఁ దుల్యదృ,
ర్శనులు దంతరాత్మని నిరంజనుని గమనట్టి పండితుల్.
శాంతి. 5-109

8. పెంపు

క. కనకమయ యూపమొప్పఁగ, నమాన విభవమున నీవు యాగం
బొనరించిన యొప్పును నిప్పటినీ, యునికియునుం జూచి నాకు
నమ్మల మయ్యెన్. శాంతి. 4-390

9 ఐశ్వర్యము.

తే. అతుల సౌభాగ్యభోగ సమగ్రమహిమ, నొప్పుచున్న నీ దేవుల
యొప్పుసూచి, ధృతి దక్కఁగి తన్నుఁదాన నిందించుకొనుచు,
హృదయమునఁ బాండవాంగన యెరియవలదె ఆర. 5-350

శ్లో. బంరాజాం తే శ్రియం దృష్ట్వా దీప్తామద్య జనాధిప.
సం.భా ఆర. 236-22

10. వాక్యాలంకారము.

సీ. కౌరవ సేనాముఖంబునఁ దిలకమై, యొప్పి రాధేయాది యోధవ
రులఁ, గొని పాండురాజనందనులసైన్యములతోఁ దొడరి.
ద్రోణ. 1-75

మ. ...వికటాకారఁబులై యుండ నొప్పి రణోర్వింబడియున్న భూప
తులఁ జూపెన్. కర్ణ. 3-379

విణ.

మంచిది, యుక్తమైనది.

ఉ. ...ఏలినా, తండొకచాయ చూసినను దత్పరతం బనిసేయు టొప్ప
గన్. విరా. 1-135

ఉ ...వారికొక యాపద పుట్టకయుండఁ గాచుటొప్పై ధరఁ గీర్తి
కెక్కదె యపాయము సేసిన నింతపుట్టదే. విరా. 2-95

ఒప్పుగందు దే. అ. క్రి.

అందము చెడు.

సీ. ప్రస్వేదమునఁ దోఁగి ఫాలంబుతో నంటి, యుగ్మలి నీకురు లొప్పు
గందె. విరా. 2-156.

ఒప్పుగొను[1] దే. అ. క్రి.

ఆరోగ్యమునుబొందు; రోగములేమినిఁ బొందు.

క. ఇంతకుమును సూచితి నతఁ, డెంతయు నొప్పుకొనియుండె నిదిగడుఁ
చిత్రం, బెంత వెసఁజచ్చెననుఁ దనుఁ, జింతింపఁడు జనుఁడు మూఢ
చిత్తత్వమునన్. శాంతి. 4-445.

ఒప్పుగొను[2] దే. స. క్రి.

స్వీకరించు, గ్రహించు.

ఆ. ఒప్పు గొనుము వీని నుర్వీశయని సుతు, నిచ్చి గంగ సనిన.
ఆది. 4-168.

శ్లో. గృహాణేమం మహారాజ, మయాసంవర్ధితం సుతం
సం.భా ఆది. 107-85.

వ. ధృతరాష్ట్రుండు ...యుధిష్ఠిరు రావించి నీవు సర్వసంపదలు స్వరా
జ్యంబును నొప్పుగొని యెప్పటియట్ల యింద్రప్రస్థపురంబున కరిగి
సుఖంబుండుము. సభా. 2-264

వ. ఇక్ష్వాకుమారుండు మేరుగిరి శృంగంబును బోలె నా కె త్తికొన నశ
క్యుండయ్యె వీని నొప్పుకొను మనిన విని బృహద్రథుండు ముదిత
హృదయుండయి దాని కిట్లనియె. సభా. 1-151

శ్లో. బృహద్రథ సుతస్సోయం మయా దత్తః ప్రగృహ్యతాం.
(ఒప్పుకొను—అని సూ.ఆ.ని) సం.భార. సభా. 17-50

ఒప్పుమిగులు దే. అ. క్రి. (√ఒప్పు)

ఒప్పారు.

తే. సమర కౌతుకియైన యజాతశత్రుఁ, డొప్పు మిగిలెడు మైమఱు
వూడ్చి. (ఒప్పుమిగులు = అందమతిశయించు) భీష్మ. 1-152

ఒప్పుమెఱయు దే. స. క్రి. (√ఒప్పు)

ఒప్పారు.

సీ చక్రవాకంబుల చందంబుగొని వచ్చి, కుప్పలుసేసిన ట్లొప్పుమెఱసి
(ఒప్పుమెఱయు = అందగించు) విరా. 2-52

ఒప్పెసఁగు దే. అ. క్రి. (√ఒప్పు)

ఒప్పారు.

క. తొమ్మిది ఖండములైన వర్షమ్ములసం జాల నొప్పెసఁగు జంబూ
ద్వీపమున్న. భీష్మ. 1-24

ఒయ్య దే. అవ్య. ద్రు.

మెల్లగా, తిన్నగా.

తే. ధర్మనందను పలుకులు దనకు హృదయతాప మొనరింప మోమున
దైన్యమొంద, నున్న పాంచాలి యిట్లని యొయ్యఁబలికెఁ, గనలి
తోరితో గద్గదకంఠి యగుచు. ఉద్యో. 3-100

చ. కృపుని శరీరమొయ్య నొఱగెన్ రుధిరచ్యుతి మూర్ఛ వచ్చినన్.
ద్రోణ. 5-5

తే. అవని బడనీక శాఖఁ జంచువునఁ బట్టి, పట్టి వారల సుస్థితుల్
పల్లటిలక, యండ వెరవున ధరియించి యొయ్య నెగయఁ, జూచి
యవ్వాలఖిల్యులు చోద్యమంది. అను. 1-238; అర, 7-393

2. శీఘ్రముగా.

సీ. అంతఁ బులోముఁడన్ వింత రక్కసుఁ డగ్నిహోత్ర గృహంబున
కొయ్య వచ్చి. ఆది. 1-129

ఆ. శల్యుఁడట్లు నేలఁద్రెళ్లి చెచ్చెర లేచి, యొడలు దుడిచికొనుచు
నొయ్య జనియె, వానిఁజూచి నగుచు మానుగా విప్రులు, భూరి
సత్త్వ భీముఁ బొగడి రంత. ఆది. 7-202

ఒయ్యన దే. అవ్య. ఒయ్య.

1. తిన్నగా, మెల్లగా.

క. పొందైన లెస్స విరసపుఁ గ్రందయ్యెడు చందమైన రాజులవెల్లన్
ముందఱ రావించి క్రమం, బొందఁగ మముఁ బిలువఁబంపు
డొయ్యన పిదపన్. ఉద్యో. 1-45

వ. (ద్రౌపది) అరుగుదెంచి యంతంత నవనీకాంతుఁగాంచి యధిక శోకాక్రాంతయై యార్తింగూరి యాక్రందనంబుసేయు నమ్మాద్రీ పుత్త్రుిం డొయ్యన యయ్యంగన నరదంబు డించె సౌప్తి. 2-28

క. జడనిధి చందంబున నిమ్మడు వొప్పఁగ నిప్పుడేమి మాఁడెనె యిమ్మెయి, నడచిపడ రిత్త నెవ్వఁగ, లుడుగుఁడు మఱి చూచికొంద మొయ్యన తఱితోన్. శాంతి. 3-189

క. కడుమేటటు సేయుదమని, యొడుకాటుం జలుకుపలికి యొయ్యన పిదపన్.

ఆశ్వ 1-151; ఆశ్వ. 1-171; ఆశ్వ 3-19; అర. 6-2,2

2. శీఘ్రముగా.

చ. ఇది ప్రళయాగ్ని వోలె దెసలెల్లను గప్పఁగ విస్ఫులింగముల్, వదలక వాయుసారథి జవంబునఁ దానిటవచ్చె నేమిసేయుదు సుతులార యీ బిలము నొయ్యనపోయి చొరుండు దీనిఁ గప్పెద ఘన పాంసు జాలముల నీను శిలావళి దాఁకకుండఁగన్ ఆది. 6-304

శ్లో. ఇదమాఖోర్బిలం భూమౌ వృక్ష స్యాస్య సమీపతః,
తథా విశధ్వం త్వరితా వహ్నేరత్ర నవోభయః

సం. భా ఆది. 156-16

ఒయ్యనొయ్యన దే. అవ్య.

మెల్లమెల్లగా క్రమక్రమముగా.

తే. రక్తసంసిక్తమైన ధరాతలమున, నార్తిఁ బొరలుచు నూర్పు లందందసంద,డింప జీవంబు వెడల నుంకింపఁ జేష్ట, లొయ్యనొయ్యన యడఁగఁగ నున్నయధిపు. సౌప్తి. 1-218

(ఒయ్యనొయ్యనన్-అని ద్రుతప్రకృతికముగా సూ.అ.ని. భారతేతర ప్రయోగములు చూపెను.)

ఒయ్యారము దే. వి.

విలాసము.

సీ. హారముల్ మెఱయ నొయ్యారంబుగా గుచ్చి యందంబు వింతగా నలవరించు. విరా 1-107

ఒర దే. వి.

సామ్యము, సాటి.

క. అప్పుడు మధ్యందినమున, నొప్పిన యినుతోడఁ జాల నొరవచ్చి గురుం, డప్పాండవ బలములపైఁ, దెప్పదొరలఁ గురిసె శరతతిం దీవ్రముగాన్. భీష్మ. 2-381

ఒరగు దే. అ. క్రి.

ప్రక్కకు వ్రాలు.

క. అందొరగి కీచకుం డా, యిందీవరనయన నాత్మనిడి వేడ్కమెయిన్, డెందము చని విచ్చలవిడిఁ, గందర్పుఁడు వెట్టిఁ జేయఁగా నిట్లని యెన్. విరా. 2-309

సం.ము. అకాడమి తి ప.ప్ర.కో.-పాఠములు లఘురేఫలు ఆనంద (ప్రతిపాఠము శకటరేఫము)

ఒరయు దే. స. క్రి.

1. ఎదుర్కొను, డీకొను.

ఆ. ఎలమిఁ గడచిపోవు బిలుచుఁ గ్రమ్మఱవచ్చి, ముక్కుముక్కుమీఁద మోపుఁ జుట్టు, నేచి తిరుగు నీఁక వీఁకలతో రాయుఁ, నొరయుఁ జిత్రగతుల మురియు నవ్వు. కర్ణ. 2-66

2. రాచు, సంఘర్షణము చేయు.

ఆ. వాని రసముపొంగి వాహినీమూర్తి నన్నగమునకుఁ బ్రదక్షిణంబు గాఁగ, నొరసికొనుచుఁ దిరిగి యుత్తరకురుభూము, లందుఁ జొచ్చి పారు నంబుధికిని. భీష్మ. 1-19; అర. 7-377

3. (ఒకరినొకరు) అతిక్రమించు, దాటు-తలకడచు.

సీ. మెఱయు తేజంబున మిఱుమిట్లుగొన నిద్ద, ఱచ్చట నొరసికొంచరుగఁ జూచి. ఉద్యో. 2-147

శ్లో. తేషాం మనశ్చ తేజశ్చాప్యాదదానా దివౌజసా,
పూర్వదేవౌ వ్యతిక్రాంతౌ నరనారాయణా నృషీ.
సం.భా. ఉద్యో. 48-5

ఒరలు దే. అ. క్రి.

అఱచు, విలపించు.

క. ...మనసై, న్యమ్మెల్లఁ జదియఁబఱచె భ,యమ్మున మొగ తిరిగి దిక్కు లద్రువ నొరలుచున్. భీష్మ. 2-246

ఒరుఁడు దే. సర్వ. (బహు.) ఒరులు

అన్యుఁడు, ఇతరుఁడు.

క. నరుఁడొక్కరుండు దక్కఁగ, గురుఁడు గడగినపుడు మాఱుకొనఁ జాపధరుం, డొరుఁడు గలఁడె. విరా. 5-128

సీ. ...ఒరుని, వనితఁ దొల్తనఁ జూచినవాఁడు అను. 5-89

క. నరులకు నాకుం దక్కఁగ, నొరులకు మీరూపు సూపకున్నది. విరా. 1-176

చ. ...ఇట్టియాతఁ డెట్లొకో యొరు నాశ్రయించు. విరా. 1-98

క. ఇప్పాటెందుఁ గలదె యొరులెవ్వరికిన్. విరా. 1-49

ఒరులు దే. సర్వ. ('ఒరుఁడు'-నకు బహువచన రూపము)

ఒక్కొక్కరు.

తే. శౌర్యవైభవ ప్రాభవశౌచములకు, నొరులకైనఁ గైవారమై యుల్లసిల్లు, నొక్కరుని కివి యెల్లను నిక్కమట్టె విరా. 2-204

ఒరువుఁడు దే. సర్వ. (బహు. ఒరువులు - బహువచనమునందే ప్రయోగము)

ఇతరుఁడు.

ఆ. ధనము గలిగి యుండి ధవళాతి యీడువక, కట్టుకుండు పరమ కష్ట జనము, 'లొరువులొత్తి చెప్పుడుపళారులై తొలుఁ,పుట్టునందు మనిన యట్టివాడు. అను. 5-89; అను. 5-89

ఒరువులవాఁడు దే. వి.

ఇతరులకు సంబంధించిన మనుష్యుఁడు.

క. నేఁడింక నెఱిఁగి యొరువుల, వాఁడఁగదా యనుచు నేను వారిఁ దొలఁగినం, బోడిమిసెడదే మదిఁ గడు, వాఁడిగలదె నాకు నకట వారిజనాభా ఉద్యో. 4-85

ఒఱ దే. వి.

ఖడ్గాది కోశము.

వ. కరవాలంబు దాని యొఱ వెలికి నిగుడుచున్నయది. ఉద్యో. 2-146

ఒఱగనాడు దే. అ. క్రి. (√ఒఱగు)

తొలఁగఁ ద్రోసికొనుటకై పలుకు.

క. నీవును మృత్యువుఁ బాప సమావేశితమతుల కొఱగ నాడిన యంతం బోవునె మీపై దోషము లే వెఱతునె యిట్టులనిన యింతన మీకున్. అను. 1-29

ఒఱగు దే. అ. క్రి. ఒరగు

1. వంగు, వ్రాలు, వ్రేలఁబడు, పడు.

సీ. తన యూర్పువెలుఁగునఁ దలఁకు వైరులు వ్రాంగ, నొఱలుచు నేలకు నొఱగె నేఁడు. భీష్మ. 1-47

మ. ...కరివ్రాతముల్, ధరదంతంబుల యూఁతగా నొఱగె నుద్యద్బాహు దృప్యత్స్ఫుటోత్కరముల్ డిట్టినయట్లు గూడఁ గలయం దద్బాణ పాతంబులన్. విరా. 5-290

క. అఱకడ నిడి ప్రాఙ్ముఖుఁడై పఱచి జలధిలోనఁ జదలఁ బాఱెడు నెరఁ జెయ్వాఱ దప్పి నిలువఁజాలక, యొఱిగిన గాలవుని డించె నొకగిరి మీఁదన్. ఉద్యో. 3-310; శాం. 4-335; కర్ణ. 2-39

2. క్రిందఁబడు, నేలకు వ్రాలు.

క. ద్విరదము లొఱగెడివియు నెత్తురు గ్రక్కుచుఁ గూలెడివి... యయ్యెఁ బవనపుత్రు మునుమునన్. భీష్మ. 2-213

క. మీరెల్లఁ జూచుచుండఁగఁ గౌరవ నికురుంబమునకుఁ గన్యాకై యొప్పారిన భీష్ముఁడు పడియెను, మేరువొఱగినట్లు లసముమిగుల నరునకున్. ద్రోణ. 1-31

ఆ. ఆయుధములు విడిచి యంగముల్ సోలంగఁ, దలలు మెడలుఁ జక్కనిలువ కొఱగ, నెల్లవారు నెఱుక వెడలి చొక్కెక్కి నిద్రా

తిరయము గూరినట్టులైరి. విరా. 5-208

3. పక్షపాతము వహించు, ఒకరిపై నభిమానము వూను

ఆ. ఒఱగఁ బలికి లేని నుండుదు ప్రజ లేఁగ, గనిన పులుఁగుపిండు కరుణిఁ జెదరు. శాంతి. 2-374

ఒఱటు దే. విశ.

మూర్ఖుఁడు, మొఱకు.

ఆ. అలు బిడ్డ లొఱటులై లేమిఁ గుందుచుఁ, దెవులుచేతఁ బడుచు నవయు జనులు, మున్ను క్రోధ లోభముల నాస్తికతఁ బర,పీడనంబు నేసి పేర్చినారు. అను. 5-98

ఒఱపిడి దే. విశ. (ఒఱపు + ఇడి)

అయోగ్యుఁడు.

క. అన్నలుఁ దమ్ములు గలుగుట, యున్నతుఁ జేయు నృపు నెంతయొఱపిళ్ళయినన్, మన్ననయు నీగియును సం,పన్నంబులు గాఁగ వారిఁ బాటించుటురున్. శాంతి. 2-356

ఒఱపు దే. వి.

1. నేర్పు, నైపుణ్యము.

క. వెఱవారలుఁ దమ మెలఁగెడు, తెఱఁగుల దొరకొన్న వింత తెరువుల నేర్పుల్, మెఱయుచుఁ బతిచిత్తము గొన, నొఱపు గలిగి మాన్యవృత్తి నుండుదురు దగన్. విరా. 2-21

2. పద్ధతి, విధము, రీతి. మార్గము.

సీ. ఎవ్వని చారిత్ర మెల్లలోకములకు నొజ్జయై వినయంబు నొఱపు గఱపు. విరా. 2-191

3. బాధ, తాపము.

సీ. అడవులఁ దిరిగెడునవుడు దుష్టదైత్యులచేత సైంధవునిచే నొఱపు లఁబడ్డ విషాదంబు. శాంతి 1-120

క. అఱపొఱడు కురుచ చేతులు, నొరవ శరీరంబు గలిగి యొరులకుఁ జూడం, గొఱగాకుండియు మన్మథు, నొఱపుల బడియెడు నితండు

యువతీ ప్రీతిని. అర. 2-134

4. ఉపాయము.

గీ. శక్రుకుతేరైన నడపంగఁ జాలువాఁడ, నొఱపు నెప్పుడు రథికు నేమఱఁగ నీమ. కర్ణ. 1-614; (పాఠాంతరము)

విణ.

యుక్తము.

క. మొసలొఱపుగఁ దీర్చికొనుఁడు, దనతన వాహనము లాయుధము లెల్ల ఙనం,బును నమువుచేసి కొనుఁడో,పిన యంతయు గాచి కొనుఁడు బెదరక పసులన్ విరా. 4-89

ఒఱలు దే. అ. క్రి.

అఱచు, విలపించు, ధ్వనిసేయు.

క. నెఱి దప్పంబడి పెల్లుగ, నొఱలెడి గరవాజి కరుల యులి వభిమన్యుం,డఱిముఱిఁ బడుటకు వగ మదిఁ, బఱిగొన నిలువెలుచ నఱచు భంగిఁ జెలంగెన్. ద్రోణ. 2-182

సీ. తనయార్పుచెలుఁగునఁ దలఁకువైరులు వొంగ, నొఱలుచు నేలకు నొఱగె నేఁడు. భీష్మ. 1-47

2. క్రిందఁబడు.

తే. భూరి రయమునఁ గూలు మహీరుహంబు; లెఱఁగు దోఁప నుదతీఁ ణుఁ డొఱలి కెడసె. ద్రోణ. 3-95; శల్య. 1-365

శ్లో. పపాతాభిముఖశ్శూరో యంత్రముక్త ఇవ ధ్వజః,
శేతేస్మ నిహతో భూమౌ. సం.భా. ద్రోణ. 92-72-73 శ్లో.

ఒఱవ దే. విణ

వక్రము, వికృతము.

ఆ. ...పంగు వొఱవగఁ గాలుసే, విఱిచి సాధుజనులఁ బఱిచినాఁడు. అను 5-100

క. అఱపొఱడు కులుచచేతులు, నొఱవ శరీరంబుఁ గలిగియొరులకుఁ బూడం, గొఱగాకుండియు మన్మథు,నొఱపులఁ బడియెడు నితండు యువతీ ప్రీతిన్. అర. 2-134

2. తాఖుమాఖు, వ్యత్యస్తము, తలక్రిందు.

క. తెప్పించి తొడుగు మీవని, యొప్పించిన నిట్టునట్టునొఅవలుగామైఁ, గప్పికొని యా బృహన్నల,యప్పుడు నగుపించె నచటి యబలా జనమున్. విరా. 4-39

శ్లో. ఊర్ధ్వముఖ్యస్య కవచం శరీరే ప్రత్యముంచత. సం.భా విరా. 38-35

ఒఅవతనము దే. వి.

వక్రత్వము, కుటిలత్వము,

తే. పితికితనము నేమఱుటయు నొఅవతనము, మెత్తఁదాటునఁ గార్యంబు నత్తెఱంగు, నేరమియు విషయంబులఁ గూరుటయును, గలుగు పతికి మండదు సిరి దొలఁగిపోవు. ఆర. 6-84

ఒఅవలువోవు దే. అ. క్రి.

వంకరలు వోవు.

వ ఉబ్బున గుఱ్ఱంబుల కతికి బదలువడ నటిము టి విసరిన నొఅవలు వోయిన సురియం జెరివి. (పాఠాంతరము) భీష్మ. 2-71

ఒలయించు దే. స. క్రి.

1. నిలువు, ప్రదర్శించు.

తే. అచలభక్తి నిత్యంబునా యందు నీకుఁ, గలిమిఁ జేసి నీయంతరంగమున నాదు, దివ్యరూపంబు వొలయించితిం బ్రమోద, భాజనంబైతి భీష్మ తపస్స్వరూప. శాంతి. 2-110

శ్లో. యతః ఖలు వరాభక్తిర్మయి తే పురుషర్షభ,
తతో మయా వపుర్దివ్యం త్వయి రాజన్ ప్రదర్శితమ్. సం.భా శాంతి. 50-10

2 కలిగించు, పొందించు.

క బలసి మనో వాక్కాయంబుల ద్రోహాభావ మఖిల భూతముల యెడం,గలిమి వినుశీల మది మేలొలయించును దాన నుల్లమూన్నము పుత్రా. శాంతి. 3-147

అనిన విని ప్రీతుఁడై యజ్ఞవిభుఁడు గృహస్థధర్మ సాకల్య

జ్ఞా,నని రూఢి నాదు చిత్తంబున నొలయింపు భవదీయ పుణ్యఫణి
తులన్. అను. 3-333

3. వైచికొను, వహింపఁజేయు.

క. పలుకువడి నతనిఁ బాపంబులు విడుచుం బలికి నతనిఁ బొందును
బాపంబులు నొరుపాపము దనపై, నొలయింపఁగ నేల నిందయుడి
గినఁగాదే. శాంతి. 5-558

ఒలయు దే. అ. క్రి.

ప్రకాశించు.

సీ. తెలిగన్నుఁ గవకు నెచ్చెలియై లేతఁన వ్వొలయంగ సరసంపుఁ
బలుకు పలికి. విరా. 2-64

సీ. అరదములన్ దెరలించునప్పుడు పఱమొగుల్ విరియించు బలు
గాడ్పు విధముమెఱయు, హయములఁ జెండాడ నరుగు చోట్లను
లేళ్ళఁగమిఁ గిట్టు కోల్పులికరణి యొలయు కల్య 1-232

2. కలుగు, జనించు.

చ. అనుడు విరాటు డుల్లమున నక్కటికంబొలయంగ నంగనం, గనుఁ
గొని కీచకుం గినియఁగాఁ దగు సత్త్వము లేమిఁ జేసి సాంత్వన
ములు పల్కి. విరా. 2-144

క. అని యిట్లొలయు వితర్కంబునెడ వ్యాపికేశుఁడైన పురుషో
త్తము దర్శనమును క్రమమున నెఱిఁగినఁ, మునివర్గము శిష్యవర్గ
మున్ బోధించున్ శాంతి. 4-323

ఆ. పౌర్ణమాసిఁ బూర్వపక్షాష్టమి చతుర్దశుల నుభయపక్షవశత వచ్చు
షష్ఠిఁ బంచమిని సునిష్ఠమై నుపవాసమున్న, వివిధ శుభము లొలయు
నంద్రు. అను. 4-147

వ. ఆతని తోయస్తంభన వైదగ్ధ్యం బెఱుంగుట నొలసిన యూఱటను
మున్నటి యట్లవారలతోడం జని చని. కల్య 2-46

3. అతిశయించు.

క. వేరుక్కునఁ బొదివిరి నరు నతఁ డెక్కుడు మద మొలయఁ జేతి

యే_త్తైఱ మూపెన్. ద్రోణ. 3-41

4. స్ఫురించు, తోఁచు.

తే మోక్షపరులు శుచిస్థానముగఁ బ్రశంస, సేయుదురు విజనత్వ విశేష మెఱిఁగి, కాన యింపై శ్మశానంబు మానసమున, నొలసెఁ గావున నయ్యెడ నునికి గలిగె. అను. 4-437

క. (సూతాత్మజుఁడు) మనమునఁ గుంతీ వాక్యంబును నొలసిన నేయుటుడిగిపోయి కదిసి నవ్వునమో మొప్ప నతనికిట్లను వింటం గదుపు లీల నల్లఁ బొడుచుచున్. ద్రోణ. 4-288

శ్లో. వ్యాయుధం వావధీచ్చైనం కర్ణః కుంత్యావచః స్మరన్.
ధనుషోఽగ్రేణ తం కర్ణః స్వభిస్పృశ్య పరామ్పృశత్.
సం.భా ద్రోణ. 139-87

4. వ్యాపించు, ప్రసరించు.

చ. అతని మొగంబుమీఁద నొలయన్ మధురంబగు చూడ్కి పార్వతీ పతి మృదురీతి నిట్లులను. సౌప్తి. 1-131

వ. అత్తపోధనవర్యుం డాదరమేదురావలోకనం బాభూపాలునిమీఁద నొలయ నిట్లను. శాంతి. 3-360

వ ఆ సర్వలోక శరణ్యుండు గారుణ్యామృత మయంబైన చూడ్కి నా మీఁద నొలయ నిట్లనియె. అను. 1-377

6. ఉన్ముఖమగు, ఇష్టపడు.

సీ చెప్పిన విని యుధిష్ఠిరుఁడు ప్రస్థానంబునకు మది యొలయ నన్న రుని తోడ. మహా. 4

7. పరివేష్టించు.

ఆ. ....(దమయంతి) సురసిద్ధ, సాధ్యకన్య లట్టి సఖులు నూర్వు, రొలసి తన్నుఁ గొలుచుచుండఁగ మహి నొప్పుచుండె, అర. 2-4

వ అభూపతులుఁ బాయక భక్తియుక్తులై, యొలసి నీ పనులు యెదురు పేర్మి. సభా. 2-102

8. కదలు, చలించు.

వ. దుశ్శాసనకరాకృష్ట వికీర్ణవేణి భరంబు వెనువెంట నొలయం బాంచాలి పంచపర్వతంబుల నడిమి నదియుం బోలెఁ బతులనడుమ భయవ్యాకుల చిత్తయైన. అర. 1-107

9. ఉండు, వర్తిల్లు.

తే. కరము నక్షరమును ననం గలవు రెండు, మూర్తులాత్మ కభూతములను బూర్వ,మొలయు మృతమన దివమున నుండు నమృత, మనఁగ నపరంబు రెంటిని గను బుధుండు. శాంతి.5-111

తే. అమల ధర్మార్థ కామ మోక్షముల గుఱిచి, యొలయు తెరువెద్ది యును నిందుఁగలుగు నదియ, యొండెడలఁ గల్గు దీన లేకుండు చొప్పు, దక్కొకంటను లేదు వేదజ్ఞులార. స్వర్గ. 82

శ్లో. ధర్మే చార్థే చ కామే చ మోక్షే చ భరతర్షభ,
యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న కుత్రచిత్.

సం. భా. స్వర్గ. 5-50

10. కలయు, కూడు, ఏకమగు.

తే. ఒలసి నీ పుత్రులెల్ల నొండొరుల తోడ, నెట్లొడంబడి యుండుదు రట్ల చేయవలయు. సభా. 2-181

ఆ. ఒలసి లోభమోహములు దోషసంసేవ,నం బొనర్పఁగా ఘనత్వ గాఢ,యగు నవిద్య భూమియై బహుకర్మ బీ,జముల కంకురాది శక్తు లొసఁగు. శాంతి. 4-344

క. అలఘులు రైభ్య భరద్వా,జులు దమలో సుహృదులై విశుద్ధత పో ని,శ్చలితమతు లివ్వనంబున, నొలసి తపంబొప్పఁ జేయుచుండిరి నెమ్మిన్. అర. 3-252

11. దిగు, అవతరించు.

ఆ. విష్ణుపదము వెలన విధుని వలన సూర్యు,వలన మేరు రూపకలితుఁ డైన, విష్ణువలనఁ ద్రిపుర విజయమౌళి వలన, నుండి హిమనగమున నొలసె గంగ. అను. 2-118

12. సిద్ధించు, సమకూరు.

తే. గోవులకు మేలు సేయంగఁగోరు నాదు,చిత్తమున మవ్వరంబున సిద్ధమైన, తెలుఁగ యొలసె దైవికమయి దీని పెంప, యావహించెదనని యిచ్చె నవ్వరంబు. ఆను. 8-128

13. వశమగు.

తే. ఇంద్రియంబుల వాటింటి నిట్లు విషయ,ములకు నొలయకయుండంగ నిలువరించి, తలఁపు లుడిగి తేనియఁ బ్రమదమున నాను, శంగిఁ దృప్తుఁడవై యుందు పరము గాంతు. శాంతి. 5-181

14. సక్తమగు, తగులువడు.

క. ధనమేటికి నీ విప్రుని, మన మొలయఁగవలయు ధర్మమార్గంబున జ్ఞానన సర్వసంపదలునగు, నని నిశ్చయ మొంది వినయ మతిశయమందన్. శాంతి. 5-348

శ్లో. ధర్మేఽస్య రమతాం బుద్ధిర్ధర్మం చైవోపజీవతు

సంభా. శాంతి. 271-26

తే. ఉత్తమంబెద్ది నీ చిత్త మొలయు నెందుఁ, బురుషుడెయ్యది గల్గినఁ బొందు నఖిల, కర్మబంధ మోక్షము నట్టి ధర్మమెఱుఁగఁ, జెప్పవే కరుణాలత చిగురులొత్త. శాంతి. 5-542

15. ఆవేశించు, ప్రవేశించు.

వ. తేజోరూపంబున నతని తనువున నావేశించె నిట్లు రుద్రుం డొలసిన యగ్గురునందనుఁ డమంద హర్షమయ మూర్తియై.

సౌప్తి. 1-184

శ్లో. అథావిష్టో భగవతా భూయో జజ్వాల తేజసా.

సం. భా. సౌప్తి. 7-66

16. ప్రతిష్ఠితమగు, స్థిరపడు.

క. నిర్మలమగు వేదాంతిక, ధర్మము నారాయణోదితంబై క్రియలం, గర్మఠుఁడగు బ్రహ్మమతిని, ధార్మికవర యొలసె నతఁడు దయ సిగురొత్తన్ శాంతి. 6-495

17. అలవడు.

క. ఏనును నిట్టుల మోహాధీనుఁడనై యాత్మఁగాంచు తెఱఁగొల యుటకం, బూని పడుదు నెయ్యది యోగానం దెరువా బుధప్రకట నంబునకున్. శాంతి. 6-551

18. విజృంభించు, చెలరేఁగు.

క. ...ఖేదము గలిగిన నలఁతు రోలసి దస్యులు ప్రజలన్. శాంతి. 2-815

స. క్రి.

1 పొందు.

క. ఆవలఁబగు నీ యితిహాసము భక్తిఁబఠించినం బ్రశాంతి యొలసి దుఃఖములం దొఱఁగి మనుష్యుం, డమృతత్వావాప్తి మహితుఁడై వెలుఁగొందన్. శాంతి. 4-860

తే. ...వినుము నాదు, బుద్ధి యనఁబడు నతఁడు ప్రబోధ మొలసి. అను. 5-858

చ. అనఁడు నజాతశత్రుఁ డిటు లన్నలు దమ్ములు లోనుగాఁగ దృష్ట నఖిల బంధుకోటులను జంపెడు తెఁపొలసెన్. శాంతి. 5-872

మధ్యాక్కర :- తిలలఁదుఁ దైలంబు శాస్త్రముల యందుఁ దిరముగా నగ్నిఁగలుగు తెఱఁగి యుపాయ పూర్వమునఁ గడగి తత్సిద్ధి, యలయక యుత్సాహవంతుఁడు వడయు నట్లనుత్సాహ, మొలసి దైవపరుఁడది వడయఁగను నోషనె యెందు. అర. 1-234

2. అభిలషించు, కోరు.

తే. శక్తి రాక్షస నిహతుఁడై చనిన శోకదహన హతుఁడై వసిష్ఠుండు దానిఁ దలఁచి, కడుఁ బ్రశాంతాత్ముఁ డయ్యు రాక్షస వినాశ, మొలసి మనమని వారింపకుఁడె నంత. ఆది. 7-149

ప్రహరణకలితవృత్తము :- ఇది యిటులగు టెఱుఁగి పలికెనా, పిదురుఁడు సభఁ గోపదల నొగడఁగా, నది వినియును నే నడపన దరితం, బొదవెఁ గలకనే టొలయ కుడుగునే. స్త్రీ. 1-185

3. కొన్ని యెడల వాక్యాలంకారముగా నుపయోగపడి 'ఇష్టపడు, సమ్మతించు, కలుగు' అను నర్థముల సూచించును.

క. ఒలయు జరావ్యాధి ప్రభృతులు శారీరములు గాఢశోకక శోకాదులు మానసములు. శాంతి. 4-103

క. ఒలసి మనోవాక్కాయంబుల ద్రోహాభావ మఖిల భూతముల యెడం, గలిమి విను శీలమది. శాంతి. 3-147

ఆ. ఒలసి యెంతకాల ముండిన నేను మీఁదానఁగాన యొరుల ధనమ నన్న, నెన్నఁడయిన వారుల కిచ్చుచో ననురకు, భోజనముగ నిచ్చి పుచ్చుఁ డిపుడ. ఆది. 6-257

తే. ...అడవిలోన, నొలసి పదునాల్గు వర్షంబు లుండ నానతిమ్మె రాముని. అర. 6-302

ఒలిపించు దే. స. క్రి. (√ఒలుచు)

(చర్మము, బట్ట మొ) ఊడదీయించు.

వ. సహదేవుం బనిచి ధర్మతనయుండు దాని చర్మం బొలిపించి. విరా. 1-160

తే. అన్నదమ్ములు నెత్తంబులాడి సతులఁ, దలలు వట్టి సభాస్థలంబులకు నీడ్చి, చీరలొలిపింతురే. ఉద్యో. 3-367

ఒలియు దే. అ. క్రి.

(చర్మము మొ) ఊడినదగు.

క. వదలక పెనఁగి పదుండ్రం, బదియేవుర నొక్కపెట్ట పట్టి ధరిత్రిన్, జెదరఁ బడవైచి పవనజుఁ, డదయుండయి వీఁపులొలియ నందఱ నీడ్చున్. ఆది. 5-165

ఒలుకు; ఒల్కు దే. అ. క్రి.

1, స్రవించు, కాఱు, ప్రవహించు.

ఆ. ...ముక్కున వాతను, నెత్తురొలుక మల్లునెత్తివైచె. విరా. 2-17

తే. ఉచ్చిపోయిన యేటుల నొలుకు శోణితమున సర్వాంగకంబులుఁ దడిసి యొప్పె. ఉద్యో. 4-321

చ. ...గజంబుల (వేసిన నెత్తురొల్కఁగాఁ, నతి పడె.

భీష్మ. 2-360; శల్య. 2-285; స్త్రీ. 1-77; ఆది. 2-24

స. క్రి.

చల్లు.

తే. ...విప్రులును వనితాజనంబు, సేసలొలుక సింహాసనాసీనుఁడయ్యె.

విరా. 1-232; ఉద్యో. 3-182

వ. ఉమా శ్రీ సరస్వతీ శచీప్రముఖులైన పుణ్యాంగనలు దీవనలతో సేసలొలుక.

శల్య. 2-183

వ. దాని నోడకుఁడుమని మునివరుండు హుంకారంబున రాక్షసు నారించి వానిపయి మంత్రపూతంబులైన కమండలు జలంబు లొలికిన.

ఆది. 7-125

ఒలుచు; ఒల్చు దే. స. క్రి.

1. (చర్మము, బట్ట మొ) ఊడఁదీయు, ఊడుచు.

ఆ. పసులు మరలె శత్రుబలముల పీనుంగు, పెంటలయ్యె రాజుఁబెద్ద దొరలుఁ, జీరలొలువఁబడిరి.

విరా. 5-222

శా. నారీరత్నము నట్లుదెచ్చి సభలో నవ్వారలుం జూడఁగాఁ జీరల్ ప్రోవులుగాఁగ నొల్చుటయు.

ఉద్యో. 1-232

వ. తగునుపాయంబు చింతించువాఁ డప్పుడ చంపి తిత్తొలిచి గాలి గొనవైచిన కుక్కుటడింబంబు గనంగొని.

శాంతి. 3-285

2. వెయుకు. పీకు.

సీ ...లోచన, గుళికల నొలిచి మ్రింగుచును.

స్త్రీ. 2-9

ఆ. ...గ్రద్ద లొలిచి తినంగ నీసుకృతపరుని నిట్లు సూడనలనె.

స్త్రీ. 2-125

3 (మనుష్యులను) దోఁచు (ధనాదులను) అపహరించు.

సీ ...వారణవాయి గొనక యప్పలుకు లన్నియును రజ్జులుగఁ గొనుచుఁ, జాముల నచట నచ్చట నొల్చికొనఁగ నాలోకించి యచ్చెర లొకవరుఁడు.

మౌస. 185

ఒల్లఁబాటు దే. వి. (ఒల్లమి+పాటు - అని శ. ర.)

ఒల్లమి, అపేక్షింపమి, ఉపేక్ష, నిర్వేదము.

ఉత్సాహ వృత్తము :- ధరణినాథ వినుము మధువు ధార లెల్లప్రొద్దు నుం, దొరఁగుచుండ నతఁడు వాని దోహలమున నానుచుం, జొరయఁడెప్డుఁ దృప్తి వగల ప్రోకయైన యట్టిదు, స్తరవు టునికి కొల్లఁబాటుఁ దక్కఁ డించుకేనియున్. స్త్రీ. 1-48

శ్లో. న చాస్య జీవితే రాజన్ నిర్వేదస్సముజాయత,
తత్రైవ చ మనుష్యస్య జీవితాశా ప్రతిష్ఠితా.

సం. భా. స్త్రీ. 5-20

తే. ఎవ్వరికిఁగాఁగ ధరణియు నెల్లసుఖముఁ, గోరెదము వారలందఱు వీరె వచ్చి, ప్రాణములు నర్థములు నొల్లఁబాటుసేసి, కయ్యమునఁ జావ నఱుమట గంటిగాదె. భీష్మ. 1-182

విణ.

అనపేక్షితము, ఉపేక్షితము.

క. ...ఉద్వృత్త క్షత్రియ ధర్మో,పాత్తంబగు తేజ మొల్లఁబాటై తోఁచెన్. ఉద్యో. 4-322

ఒల్లఁబోవు; ఒల్లంబోవు దే. అ. క్రి. (ఒల్లమి+పోవు - అని శ.ర.)

1. (దుఃఖ భయాదులచే) వివశత్వమును బొందు, ఒడలు తెలియమిని బొందు.

తే. ఇట్లు ప్రార్థించి పాంచాలి యెట్టకేని, సింహబలు మందిరం బల్లఁ జేరనరిగి, యొల్లబోవుచు బెబ్బులి యున్న పొదరు, సొచ్చు లేడి చందంబునఁ జొచ్చుటయును. విరా. 2-122; భీష్మ. 1-50

2. వైకల్యమును బోఁదు, వికలత్వమును బొందు.

చ. వెరవును లావునుం గలుగు వీరులు పోరులఁబడ్డ హీనతం, బొరసితి మస్త్రశస్త్రహతి భూవర చిక్కినవారు నొల్లఁబోయిరి.

శల్య. 1-45

తే. పలక పఱియలుగాఁజేసి యలుఁగు దునిమి, యొడల వాలంప పొదిసింప నొల్లఁబోక, ద్రుపదపుత్రుండు గరవాలు దునియ

వైవ, నడుమఁ బోడిసేసె నాచార్య నందనుండు. భీష్మ. 3-28

(ఒల్లఁబోక = వెనుదీయక - అని యర్థము)

3. మూర్ఛవోవు, స్పృహతప్పు.

చ. తలరు నలందురున్ సవయుఁ దాపభరంబున వెచ్చమూర్చ మే, నలయఁగ నొల్లఁబోవు వెగడందుఁ గలంగుఁ బరిభ్రమించుఁ గొం, దలపడుఁ దల్లడం బడరి ధైర్యముః దూలిన బెగ్గడిల్లు వి,చ్చలవిడిఁ బేర్చు నెవ్వగల సందడి డెందముగంది చేడ్పడున్. విరా. 2-298

ఆ. అడ్డపడి గురుండు దొడ్డనారసము వ,క్షంబు దూఱనేయ సవ్యసాచి, యొల్లఁబోయి తెలిసి పెల్లేసె నక్కుంభ, జన్ముమీఁద నిశిత సాయకములు. ద్రోణ. 3-68

ఒల్లమి దే. వి. (√వలచు)

1. ఇచ్చగింపకుండుట.

తే. అని సహోదరు లాజి నాయాసపడుట, కోర్వమియుఁ గౌరవులఁ జంపనొల్లమి యును,గలుగు నెయ్యంబు వెంపునఁ గరుణ నార్ద్రఁ, డైన పవనజుఁ బురికొల్ప నాత్మఁ దలఁచి. ఉద్యో 3-58

ఉ. అక్కట యున్న పాండవుల కల్గఁగ నొల్లమి సెప్పరైతిరే. భీష్మ. 2-118

చ. ...రాజసిలి యి,ట్లొడఁబడి చేయవచ్చి వధకొల్లమి యొప్పునె. ద్రోణ. 5-362

2. అనాదరము.

తే. బ్రహ్మచర్య భిక్షాశన పరత గలిగి, జటిలయొండె ముండితయొండె సంభరించి, మనసు నాయంద తిరముగా నునిచి యొండు, వస్తువుల దెస నొల్లమి వర్తిలంగ. అను. 5-269

ఒల్లియ దే. వి.

వస్త్రము, ఒట్టు, చీర.

ఉ. శృంగములేని నీలగిరి చెల్వునఁ గ్రీడి కిరీటహీనుఁడ.యుణ్యాం గను పట్టె వెల్లతలయొల్లియ మౌళి దృఢంబుగా నమ,ర్చెం గురునాథ (తలయొల్లియ = తలపాగ, తలగుడ్డ) కర్ణ. 3-327

ఒవ్వనిజనము

సరిపడనివారు, గిట్టనివారు, శత్రువులు.

సీ. ...రంధ్రమొవ్వని జనంబు-తే-వేచు. ఆశ్ర, 2-188

క. ద్యూతక్రీడకు గొండొక, నేతుం గపటమున నొవ్వని జనంబులు నా,చేతి ధనమెల్లఁ గొని పరి,భూతి యొనర్చిన విరక్తిపుట్టె నెడలిఁ దన్. విరా. 1-196

ఒవ్వనివాఁడు దే. సర్వ.

సరిపడనివాఁడు, గిట్టనివాఁడు, శత్రువు.

సీ. సంధిమై, నొవ్వని వారెల్ల నవ్వఁ దలఁలు, వంచి కౌరవులలో వర్తింపనేలని, వారితోడ నాడితి. ఆశ్ర. 1-166

క. ఒవ్వని వారల యెదురన, యవ్విధమున భంగపడితి. అర. 6-16

ఉ. ఒవ్వనివారు నవ్వ మహిమోదధి ధర్మసుతుండు. విరా. 2-286

ఒవ్వమి దే. వి. (√ఒవ్వు)

1. గిట్టమి, ద్వేషము.

ఉ. ఎవ్వతెనేని ధాత సృజియించెఁ దగన్ మగవానిఁ గాఁగనా, కొవ్వమిఁ జేసి యట్టి నిను నుగ్రమలి నేయఁగ నొల్ల నాపయిం, గ్రొవ్వెసలార నీవు శరకోటి వెసం బరఁగించితేని నే, నవ్వుదుఁ గాని కోపము మనంబునఁ బుట్టదు సూ శిఖండినీ. భీష్మ. 3-332

క. ఒవ్వమి, గౌరవులకుఁ గడుఁ, దవ్వయి మఱి విప్రవేషధారుల మయి మ. మ్మెవ్వరు నెఱుంగకుండఁగ, నివ్విధమున నున్న నెట్టు నెఱిఁగితి కిరల్. ఆది 7-217

ఒవ్వు దే. అ. క్రి.

(దీనికి వ్యతిరేకార్థముననే ప్రయోగములు గలవు.)

పరిపడు, గిట్టు, అనుకూలించు.

ఉ. ఒవ్వనివారు నవ్వ మహిమోదధి ధర్మసుతుండు దీనికి, న్నెవ్వగఁ బొంద (ఒవ్వనివారు = పగవారు) విరా. 2-286

సీ. ...కూర్చువా రొవ్వకుండు,వారని తనకు నెవ్వరును గల్గక త్రివర్గే

చ్చ యెవ్వని చేత నీడవిడువఁ-తే-బడు. అశ్వ. 1-208

ఒసంగు; ఒసఁగు దే. స. క్రి.

1. ఇచ్చు.

వ. (బృహన్నలకు) చిత్రంబులగు చీనాంబరంబులిచ్చి మణిమయంబు లగు నాభరణంబు లొసంగి విరా. 1-248

ఆ. అఖిల రత్నపూర్ణ యగు వసుంధరయెల్ల, నొసఁగితేని యొసఁగు యోగ్యతాభి,యుక్తిలేని వాని కొసఁగకు మీ విద్య, తగిన పాత్ర మైనఁ దడయ కిమ్ము. శాంతి. 6-66

ఉ. ...సుయోధనుండు సం,భావనసేసి పాలొసఁగు పాడియ కల్గిన కాల్యమాదిగా,వేవిధినైననుం జెలుప నింతలు పాపము లాచ రించునే. ఉద్యో, 3-83

2. అర్పించు.

వ. అప్పరమ పతివ్రత భక్తి ప్రీతి వినయంబులు మనంబున నంకురింప లుదంకునకు నక్కుండలంబు లొసంగినం బ్రమోదం బెసంగ నాశీర్వా దంబు సేసి యాసంయమివరుండు. అశ్వ. 3-98

వ. పాకరుండగు శిబి యాత్మాంగంబుల నౌరసపుత్రునిని బ్రాహ్మణా ర్థంబుగా నొసఁగె. శాంతి. 5-82

3. కలిగించు, కావించు, చేయు.

క. ఇతఁడెవ్వఁ డొక్కొ రూపు ని,రతిశయమై మనకును బ్రియం బొసం గెడుఁ జూచితిరే. విరా. 1-258

వ. అమ్మేటి విలుకాఁ డలుకమానిన యలంతి నవ్వుచెలువంబు మొగం బునకు వింత చెన్నొసంగ విజృంభించి. కర్ణ 1-176

ఓ

ఓ అవ్య.

1. సంబోధమును దెలుపును.

(ఇది సంబోధ్యవాచకమునకు ముందే ప్రయోగింపఁబడును)

క. ...ఇట్టి యేవపుఁ జందం,బోయన్న మదన వికృతిం, జేయుననుట
యెంతయును నిషిద్ధము గాదే. విరా. 2-49

సీ. ...ఓ కర్ణ యోకృప యో సుయోధన పోర నన్నార్తి యెపుడుఁ
జెప్పుదురు. ద్రోణ. 5—322

2. పిలిచినపుడు మాఱుపల్కుటయందు నుపయుక్తమగును.

వ. ...శుకుండు మృగపతిశైల సరిత్సరసీతరుగుల్మలతలం గలయం
గమంగొని మా తండ్రి నా వెనుకం జనుదెంచి నాదగు పేరం
బిలిచెనేని మీరెల్ల నో యనవలయుంజుండీ యనిన నవి యట్లచేసెద
మనియె. శాంతి. 6-330; శాంతి. 6-334; శాంతి. 6-335

సీ. పేర్కొని పలుమాఱు బిలిచి యోయనుట లేకున్న నయ్యింటిలోఁ
గన్నవఱపి. అను. 1—76

3. ఆర్తిని దెలుపును.

తే. ఒక్క దనుజాధముండు మొఱ్ఱోయనంగ, నన్నుఁజెఱగొని పో
యెడు నన్నలార, యెవ్వరిట విడిపింపరే యింత వట్టు,పుణ్యమునఁ
బోవరయ్య కారుణ్యబుద్ధి. అర. 5-177

(ఒక్క దనుజాధముఁడు మొఱయో కడంగి – అని ఆనంద వారి
పాఠము)

4. సందేహమును దెలుపును.

క. ఉపకారమొ బంటుతనమొ, కృపయో పెంపో సమగ్ర కీర్తి
ప్రియమో, రిపు దుస్సహమగు నీరణ, నిపుణతకుం గారణంబు
నెయ్యమొ యెఱుఁగన్. విరా. 3-227

ఆ. అతఁడు సమయకాల మంతయుఁ గడచిన వచ్చెనో యెఱుంగ
వలయు నిజము. విరా. 5-872

క. ...ముక్తి గలదో లేదో, జనకున కరసెదఁ గాని.
శాంతి. 6-214; సభా. 1-212

5. ప్రశ్నమును దెలుపును.

చ. ...ఏను జెచ్చెరఁజని కోటరంబు దగఁ జేయుదునో యటుగాక
పాడిమై, వరవుడ మోపి చేయుదునో వారికి మాధవ నిశ్చయిం
పుమా. ఉద్యో. 8—112

క. కర్ణు వినమో,యడి వీరవుఁదులవ గెలుచునకొ పాండవులన్.
ద్రోణ. 4-184

తే. అతివ సేమమె తగ దేవతాతిథి ప్రపూజనంబులు నడచునే పూర్వ
వృత్తి, యెడలి యేను లేకునికి నేమేమి వికల మయ్యెనో చెప్ప
మనవుడు నా మృగాక్షి. శాంతి, 6—576

6. కాక్వర్థము.

ఉ అప్పుడు ధర్మహానికి భయంపడి నిల్చితివో కడంకతో, నిప్పుడు వచ్చి
నాఁడవు. విరా. 5-93

7. ఊహను దెలుపును.

ఉ. ...నన్నుత్తలమందఁ జేయుటకునో తలపోసి యెఱుంగ నయ్యె
డున్. విరా. 2-84

ఉ. ...అసితచ్ఛవిఁ బొల్పు మహాభుజంగమో, నా విలసిల్లి క్రేలఁగ.
ఉద్యో. 8-114

వ. పరమోపకారియైన యీ బ్రాహ్మణునకు నేమి ప్రియము సేయ
సమకూరునో యని చింతించుచున్నచో. ఆది. 6-240

8. ఎంత, ఎన్ని - అను సర్వనామములతోఁగూడి పరిమాణాతిశయమును
తెలుపును.

ఉ. ...ద్రోణుని పాటుగాంచి యీ.నంతయు నాత్మలోనఁ దెలియండు
సుయోధనుఁ డెంత మూర్ఖుఁడో. శల్య. 1-352

ఉత్సాహవృత్తము :- శోకవహ్ని తాప మూర్ఛితముగాఁగ బంధు
జనుల చిత్త మెంతగుందునో. స్త్రీ. 2—152

9. ఎట్లు; ఏమి మొదలగు పదములతోఁగూడిన వాక్యములందు ప్రయుక్త మగును.

క. సైనికులు నన్నుఁ గనుఁగొని, యాననములు వాంచి తొలఁగి యరిగెద రదియే,మో నేఁడు వేణువీణా, గానస్వనములును వీటఁ గలుగవు కృష్ణా. ద్రోణ. 2-228

క. ...ఎమ్మెయి వ్రాలెదనో రిపులెట్టులు, గూలెదరో చూడు నాకుఁ గురుబల మెదురే. ద్రోణ. 2-350

క. ...పృథాసూనుల నెట్లు జయించెద,నో నమ్మము నా బలంబును గలితనంబున్. శల్య. 1-22

క. దానికి రోసి బృహస్పతితో నమరేంద్రుండు మేలు దొరకొను విధమె,ట్లో నావుడు భార్గవునిం, గానఁగఁ జను మతఁడు సెప్పుఁ గరుణాన్వితుఁడై. శాంతి. 3-133

వ. ఇది యేమియో కాని నీవుత్తమ క్షత్త్ర ధర్మంబున సముపార్జించిన యుజ్జ్వల శ్రీ సుస్థిరతం బొందెదుమని యతనికి నాశ్వాసం బొనర్చి. శాంతి. 1-366

10. ఆశ్చర్యమును దెలుపును.

తే. కరము లెయ్యవి శిరమేది గాళు లెచటఁ, జొచ్చె గంధర్వవరులచేఁ జచ్చువారెల్ల నిట్టుల యగుదరో యితనితోడి, యలుకఁజేసిరో యిది కడు నక్కజంబు. విరా. 3-8

ఆ. ఇతఁ డపూర్వమనుజుఁ డెందుండి వచ్చెనో, యనుచు నదరిపడి లతాంగులెల్ల, నాసనములు డిగ్గి యప్పు డభ్యుద్గత,లైరి మనములందు హర్ష మెసఁగ. అర. 2-39

11. కాలనిర్ణయము లేమిని దెలుపును.

క. అని యతని శత్రుదేశం,బున నొక వాలమ్ము వక్షముఁ జెక్కను గ్రు,చ్చినఁ ద్రెళ్లి యెన్నఁడో చ,చ్చిన యట్లు రథంబు మీఁదఁ జేడ్పడి యుండెన్. ద్రోణ. 2-51

(ఎన్నఁడో = ఎంత కాలము క్రిందటనో)

చ. .. ఇద్దురవస్థ యెన్నఁడో, తెగుటని సంతతంబును మదిం దలపో
యుదు నేమిసేయుదున్. విరా. 2-207

(ఎన్నఁడో = ఎంత కాలమునకో)

ఓంకారము సం. వి. అ. పుం. (అ+ఉ+మ్)

ఓమ్' అను ప్రణవాక్షరము - ఇది వేదపఠనమునకు ముందును చివరను ఉచ్చరింపఁబడును.

క. ఓంకారవాచ్యునకు నన,హంకార నిరూఢ భావనారాధ్యునకున్.
విరా. 1-82

ఓంకారవాచ్యుఁడు సం. వి. అ. పుం.

ఓంకారముచేఁ జెప్పఁబడువాఁడు, పరమాత్ముఁడు, సర్వేశ్వరుఁడు.

చూ. ఓంకారము.

ఓమ్ నమో భగవతే వాసుదేవాయ

ఇది ద్వాదశాక్షరీ మహామంత్రము (భగవంతుఁడైన శ్రీమన్నారాయణునకొఱకే నేను. నాకొఱకుఁగాదు. ఆయన కొఱకే సర్వకర్మముల నాచరించెదను. నా కొఱకుఁగాదు నాకు నేను రక్షకుఁడగాను. ఆయనయే నాకు రక్షకుఁడు - అని భావము)

వ. ఓన్నమో భగవతే వాసుదేవాయ నమః పురుషోత్తమాయ ...
నమో విష్ణవే ప్రభవిష్ణవే యని పఠించుట మహాజపంబు.
అను ౬—313

ఓకస్సు సం. వి. స్. న.

ఆశ్రయము, స్థానము, శరణము.

క. ఏక ద్విత్రిచతుర్వ్యాహృహాకారతఁ దోఁచుచుండు హరిభక్త జనా
లోకమున వాసుదేవా,ద్యోకః ప్రాప్తముగఁ దత్తదుచిత మూ
ర్తిన్. శాంతి. 6-500

ఓగిరము వై. వి. (సం. ఆహారః)

అన్నము, ఆహారము.

క. మొదమునఁ గృష్ణుఁడు గుంతీ, సదనమునకుఁ జనియె నపుడు సమ్మ
దమున నవ్విదురుం డోగిర మొనరించెదనని తన్నడుగ నట్ల

చేయుం డనుచున్. ఉద్యో 8-181

ఓఘమాల సం. వి. ఆ. స్త్రీ.

సరస్వతీనదిరూపము - సప్త సారస్వతములలో నొకటి,

చూ. సప్తసారస్వతము. శల్య. 2-159

వ. ఒకమఱి యాపరమేష్ఠి యజ్ఞంబున...సుప్రభయు...ఓఘమాలయు ...అను నామంబుల నారీవేషయుక్తయై సరస్వతి చని. శల్య. 2-159

ఓఘము సం. వి. అ. పుం.

1. సమూహము

మ. ...ఘోటకవ్రజము కుంభత్స్వందనౌఘంబు. ద్రోణ. 2-307

2. ప్రవాహము.

క. అలిగి నరుఁడు భీముఁడు సిరు,గెలఁకుల నయ్యస్త్ర గురునిఁ గిట్టి శరౌఘంబులఁ దేల్చిన. ద్రోణ. 5-132

ఓఘరథుఁడు సం. వి. అ. పుం.

ఓఘవంతుని కొడుకు.

ఆ. అతని కోఘవంతుఁ డనువాఁడు జనియించె, నుదిత యశుఁడు వాని కోఘరథుఁడు; నోఘవతియు ననఁగ నుదయించి రయ్యోఘ, వతికి నావిభుండు వరుని నరసి. చూ. ఓఘవతి. అను. 1-62

ఓఘవంతుఁడు సం. వి. త్. పుం.

ఓఘరథుని తండ్రి, ఈతని కూఁతురు. ఓఘవతి.

చూ. ఓఘవతి.

ఓఘవతి[1] సం. వి. ఈ. స్త్రీ.

ఓఘవంతుని కూఁతురు. సుదర్శనుని భార్య. కురుక్షేత్రమునఁ తపస్వి. భర్త్రాదేశము ననుసరించి యీమె తన భర్తయింట లేనప్పుడసైత మతిథి పూజనము చేయుచుండెను. ఒకనాఁడు సుదర్శనుఁ డాశ్రమమునందు లేని సమయమున ధర్మదేవత విప్రాకారము దాల్చి యోఘవతి వలన కోరెను. ఆమె వి పుఁడుగనే భావించి యాతిథ్యాదు లొసంగి తిథి యేదికోరిన దానిఁ గావింపుమని భర్తృ శాసనము.

ఈ మాయావిప్రు డీమె సంగమము కోరెను. అనుమానించియు, వెను కాడియు నామె భర్త్రాజ్ఞ దలంచి యంగీకరించినటులఁ గన్పించెను. కపట విప్రుఁ డామెను చేతులతో స్పృశించెను. ఇంతలో సుదర్శనుఁడు వచ్చి విషయము గ్రహించి భార్య యతిథి కభీష్టము తీర్చుటయే తన దీక్షయు సంతోషము నని పల్కెను. విప్రుఁడు వెలుపలికి వచ్చి తన నిజస్వరూప మును జూపి సుదర్శనుని యచంచలాతిథి సత్కారదీక్షా వ్రతమునకు మెచ్చుకొని మృత్యువును జయించు నటుల వరమిచ్చెను. ఓఘవతీ పతి వ్రతాత్వమునకు భంగము గామిని ప్రసాదించి ఆమె శరీరము నుండి ఓఘవతియనునదియై యాకురుక్షేత్రముఁ బ్రవహించుచుఁ దనయందు స్నానముచేసిన వారి సర్వవిధ పాపములు బోఁగొట్టి పవిత్రులను జేయు నటులను ఓఘవతి రూపముతోడ పరలోకమున సుదర్శనునకు సేవచేయు నటులను వర మొసంగి యంతర్హితుఁడయ్యెను.

సుదర్శనుఁడు అగ్నిహోత్రునకు సుదర్శనకుఁ బుట్టినవాఁడు చూ. సుదర్శనుఁడు.

తెలుఁగు భారతమున సుదర్శనుని కుమారుఁడు ఓఘవంతుఁడు అతని కూఁతురు ఓఘవతి — ఓఘవతి సుదర్శనుని భార్య.

క. అనలునకు సుదర్శనకును, జనియించె నుదాత్త గుణవిశాలుండు సుదర్శన నామధేయుఁ డాన్నృపు డనూన ధర్మమునఁదాల్చె నవనీ భరమున్ -వ- (ఆ సమయంబున) ఆ. అతని కోఘవంతుడను వాఁడు జనియించె, నుదిత యశుఁడు వాని కోఘరథుఁడు, నోఘ వతియు ననఁగ నుదయించి రయ్యోఘవతికి నావిభుండు వరుని నరసి. వ. ఒరుల మెచ్చక. క. అలేమ సుదర్శనునకు, నాలింగా నిచ్చె నర్థహీన నందనుఁడున్. లోలతఁగై కొని పరిణయ, కేలి నడపి విమల బుద్ధిఁ గృతనిశ్చయుఁడై. అను. 1-60, 61, 62, 63, 64

దీనిని బట్టి తాతకు మనుమరాలు పెండ్లామను అపభ్రంశత గానవచ్చు చున్నది- సంస్కృతమున నిట్లున్నది.

శ్లో. ప్రతిజ్ఞ గాహ చాగ్నిస్తు రాజకన్యాం సుదర్శనామ్,
విధినా వేదదృష్టేన వసోర్ధారామివాధ్వరే ॥

తస్యా రూపేణ శీలేన కులేన వపుషా శ్రియా
అభవత్ప్రీతిమానగ్ని ర్గర్భేచాస్యా మనో దధే
తస్యాం సమభవత్పుత్రో నామ్నాగ్నేయ స్సుదర్శనః
సుదర్శనస్తు రూపేణ పూర్ణేందుసదృశోపమః
శిశురేవాధ్యగాత్సర్వం ప్రరం బ్రహ్మ సనాతనమ్
అథౌఘవాన్నామ నృపో నృగస్యాసీ త్పితామహః
తస్యాథౌఘవతీ కన్యా పుత్ర శ్చౌఘరథో౽భవత్
తామోఘవాన్ దదౌ తస్మై స్వయ మోఘవతీం సుతామ్
సుదర్శనాయ విదుషే భార్యార్థే దేవరూపిణీమ్
సగృహస్థాశ్రమరత స్తయాసహ సుదర్శనః
సం. భా. అను. 2-35, 36, 37, 38, 39, 40 శ్లో.

దీనినిబట్టి సుదర్శనుని కొడుకుగాడు ఓఘవంతుఁడు. ఓఘవంతుఁడు నృగుని తాత.

ఓఘవతి² సం. ఈ. (స్త్రీ).

కురుక్షేత్రమందలి ఒక నది. అను. 1-82

చూ. ఓఘవతి

ఓచెల్ల దే. అవ్య.

సంతాపార్థకము.

క. నా చేసిన కీడునఁ గడు, నీచుండగు నా తనూజు నేరమి నిమ్మెయి,
వోచెల్ల పార్థులకుఁ బు, ణ్యాచారుల కెందులేని యాపద వచ్చెన్.
అర. 5-327

ఓజ వి.

విధము, పద్ధతి, రీతి, పోలిక.

శా. సింగం బాఁకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి మా,
తంగ స్ఫూర్జిత యూథదర్శన సముద్యత్క్రోధమై వచ్చు నో,జం
గాంతార నివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ,చ్చెం గుంతీసుత
మధ్యముండు. విరా. 4-95

క. తేజోధనుఁడగు నరుఁ డు,ద్భ్రాజితగతి నడుము మెఱసి బడబాగ్ని
దళం, బై జలనిధిఁ ద్రెక్కొనియెడు, నోజం గురుబలము పేర్మి

యుడిపెం దోడ్రోన్. విరా. 5-58

ఉ. రాజులకెందు నారయఁ బరాక్రమ జీవనవృత్తి దక్క నొం,డోజ
నిషిద్ధమంద్రు. ఉద్యో. 4-14

ఆ. మేలు దనకుఁ గోరు మేదినీశుఁడు మున్ను, దేవతలకు భూమి దేవ
తలకుఁ, బూజ యాచరించు నోజ యత్నముఁ జేయవలయు రెండుఁ
గార్య ఫలకరములు. శాంతి. 2-166

క. రాజోచిత ధర్మంబుల, యోజ విశదభంగిఁ జెప్పితి. శాంతి. 4-8

2. కౌశలము, నేర్పు.

వ. మఱియు ననేక గతుల యోజలు మెఱయుచుఁ గొండొక సేవ
విరాటునకు వినోదంబు సలిపి. విరా. 2-16

క. రాజునకుఁ దియ్య మెసఁగెడు, పూజావచనముల నెయ్యపుం బలు
కులఁ బేరోజమెయి బంధు మిత్ర సమాజములకు మేలములఁ
గుమారులకుఁ దగన్.

వ. ఇంపు పుట్టించుచు. ఉద్యో 3-179,180

3. ఉత్సాహము.

సీ. ...ముంద, రోజమై బ్రాహ్మణ భోజనం బొనరించి, సపరివార
ముగ విశాలరమ్య, పూత స్థలంబునఁ బుండరీకాక్షుడు, దమ్ముండుఁ
దాను నుత్సవ మెలర్ప. ఉద్యో. 3-229

తే. ఏనుండ వెఱపేల నాపగా తనూజుఁ బొదువుఁడు మీరని యోజఁ
జెప్పె, శక్ర తనయుండు తనయోధ జనులకెల్ల, భీష్మ. 3-406

క. రాజు గురుఁ డెల్లవారికి, రాజోత్తమ గురునియాజ్ఞ రంజిల్లఁగఁ
బేరోజం జేసిన కృత్యము, మూ జగములు రెంటియందు శోభన
మిచ్చున్. ఆశ్ర. 1-28

వ. హాలికుండెంతయు నోజతో దునఁగ సీరాగ్రంబునం జోకి ప్రాణు
లనేకంబులు పచ్చు. అర- 5-57

4. పాడి, నీతి, ధర్మము, తగవు.

సీ. ధైర్యంబు వచనమాధుర్యంబు శాత్య దైన్య క్రోధ లోభ నిరాస,

కత్వ-ఆ-మోజ యతనియందు నైజంబులు. శాంతి. 5-32

ఓజ[2] దే. వి.

ఉపాధ్యాయుఁడు. గురువు.

సీ. శకునిఁ జూచితె మురసంహార యితఁడు మాయాజాలములకు
నాఁ డోజ సకల, మాయలు నీచేత మడిసె. స్త్రీ. 2-136

ఓజస్సు సం. వి. స్. న.

బలము, శక్తి.

రసధాతువు మొదలు శుక్రధాతువు వరకుండు ధాతువులయొక్క ఉత్కృష్టమైన తేజస్సే ఓజస్సు, దీనివలన శరీరమునకు హృదయము నందుడి సర్వవ్యాపియై బలము స్థైర్యము శక్తి మొదలగు గుణములు గల్గును. శుక్రము యొక్క స్వచ్ఛత, ఆధిక్యమును బట్టి దీని బలాబలము లుండును.

సీ. శశితారకమున నోజః ప్రాప్తి. అను. 8-168

శ్లో. ఓజస్తు తేజో ధాతూనాం శుక్రాంతానాం పరంస్మృతమ్
హృదయస్థ మపి వ్యాపి దేహస్థితి నిబంధనమ్"

ఓట దే. వి. ఓటమి. ఓటము (√ఓడు)

1. భయము, వెఱపు.

(ముని కుక్కకు శత్రుజంతువుల వలన భయము లేకుండఁ దత్త్ద్రూపముల నిచ్చుట)

సీ. ఒక మత్తకరిఁ జూచి యోటమై నొదిఁగిన నుద్ధత కరిఁజేసి యొసఁగె
జయము. శాంతి. 3-98

2. వినయము.

ఆ. మాట పొందెటింగి యోటమై నల్లన, చేరి కౌరవేంద్రు చిత్త
వృత్తి, కనుగుణంబుగాఁగ నానతుండగుచుఁ బ్రార్థించి యడుగ
కున్నఁ దెఱఁగుపడదు. ఉద్యో. 1-21

3. అపజయము.

ఆ. ...అక్కిరీటి కోలుతలకు నోట లేక, దుష్కరంబు నేసి తుది గన్న

పుణ్యాత్మ, కలితగతుల మేలుగలుగు మాకు. ద్రోణ. 1-221

4. కొంకు, సంకోచము.

ఉ. ఓటయొకింతయేనియు సుయోధను చిత్తమునందు లేదు నీ,మాట లం బోవునే దురభిమానము యెక్కుడు పూనుఁగాక. ఉద్యో. 3-104

ఆ. వీఁడె వచ్చుచున్నవాఁడు పార్థుఁడు మన, మేమి సేయువార మీవు దక్క, నొరులు నిలువరింప నోపెడు వారులే రోట లేక తాఁకి యోర్వవలయు. విరా. 5-181

ఓటమి దే. వి. (√ఓడు)

1. అపజయము.

క. వినుము యుధిష్ఠిరు సైరణ, మనవారలు వెఱపుగా సమర్థింతురు డీ, కొనఁగాఁ దగరని వాసినఁ, గని యోటమి వెట్టినట్లు కౌరవ నాథా. ఉద్యో. 2-12; ఉద్యో. 4-355

క. గెలుపును నోటమియును ననిఁ గలుగవె యెడపెట్టి యెట్టి ఘను లకు. ద్రోణ. 4-289

2. భయము, వెఱపు.

ఆ. ఒరుల వలనఁ బుట్టు నోటమియును నెగ్గుఁ, బొరయకుండ నరసి పుత్త్రివరుల, దగిలి కాచునట్టి తల్లి సర్పములకు, నేల యలిగి శాపమిచ్చెనయ్య. ఆది 1-159

ఓటము దే. వి.

భయము, వెఱపు.

గీ. అశ్వమేధమునకు నర్చితంబైన యీ,యశ్వరాజు నిట్టు లపహరించి, ముచ్చుగొలక యీ సముద్ర దేశంబున, నోఁట మెడఁద లేక యున్నవాఁడు. అర. 8-68

ఓటఱు దే. అ. క్రి. ఓటాఱు

1. ఓడిపోవు, పరాజయ మొందు.

ఉ. ఇంతకుమున్న నీబనకుఁ డెంతయు నోటఱిపాఱె నీవునా, పొంతకు వచ్చి తింక నెటవో సగునంచు. ద్రోణ. 2-99

2 ఒక సంగతి, ఒక విషయము.

ఆ. ఏను బుట్టి వేయు నిమ్ముఁ్ణలు మున్నూఁ్ణలు, గలవు వత్సరములు గాన నెందు, బాలు యౌవనస్థుఁ బ్రౌఢుని వృద్ధుని, బుచ్చిపోయి మగిడి వచ్చువాని.

క ఒకటి గలదు వత్తురు వేఁఱొక గర్భంబునకు మృతులు.
శాంతి. 3-375, 376

ఆ. ఒకటి దెసను దృష్ణ యొలయదు గావున. శాంతి. 1-127

చ. కడు పనిబిడ్డ వీఁడొకటి గాదవునా నెఱుంగఁడు. విరా. 2-218

క, తన మదిఁగదిరిన తమకంబున జిడిముడి పడుచు ద్రుపద పుత్రికపై నూ, నిన వేడ్క దిగువ నొకటియుఁ, గనుఁగొన వినలేక మదన కంపితుఁ డగుచున్. విరా. 2-243

(ఒకటి = ఒక వస్తువు, ఒక విషయము).

3. అన్యము, భిన్నము, వేఱైనది.

క. వేలుగఁ గనినం బ్రకృతికిఁ, జాఱవిడిచి నట్ల తనదు సుజ్ఞానము న,క్కాఁలు విడిచి తన కంటెను, మీఱ నొకటి లేమి,గాన్పు మెయి కొన వలయున్. అను. 4-207

వ. మిత్రుని కోరిన యది యిచ్చుచుండి దానికి మాఱుగా నొకటి పుచ్చుకొనుట పురుషార్థంబు తెరువే. సౌప్తి. 2-48

4. ఒక పని.

చ. ...యొంటి దిరుగు దానికోర్వ దొకటిం దనుదా సవరించు చొప్పెఱుంగదు తగనొండొరులం గొలువఁగా వెరవెమ్మెయిఁ గల్గు నక్కటా. విరా. 1-108

5 బుద్ధి

తే ఒకటిఁ గొని రెంటి నిశ్చలయుక్తిఁ జేర్చి, మూఁటి నాల్గింటిఁగడు వశ్యములుగఁ జేసి, యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు. ఉద్యో. 2-37

ఒకటిన్ = బుద్ధిని; కొని = గ్రహించి, పూని; రెంటిన్ = పుణ్యము పాపము అనువాని రెండిఁటిని, నిశ్చలయుక్తిన్ చేర్చి = అచంచలముగా

వ. తదుత్సాహంబున కోటువడి యాసైన్యంబు జనంబులు హాహా కారంబు లెసంగ దీనదశం బొందె. కర్ణ. 3-15

ఉ. ...వారలు పోర వారి దోర్బలలీలలు సూచి కోటువడి రెండు బలంబుల యోధవీరులున్. శల్య. 1-322

3. మోహపడు, వలపుగొను.

వ అదియు నమ్మహీపతి రూపయౌవన సౌందర్య విలాసంబులు కోటువడి మహానురాగంబున వానిన చూచుచున్నంత. ఆది. 4-145

వ. సహజ కుడల కవచాభిరామం బయిన తదీయమూర్తి విభవంబున కోటువడి దేవా భవత్సమాన రూప సుందరుండగు నందనుం గరుణింపవేయని మనంబునఁ గోరుచు మంత్రోచ్చారణంబు సేయుచున్న. అర. 7-826; అర. 3-311

4. భంగపడు, వైఫల్యమునొందు.

క. త్వరితము సేయక కార్యము, చిరంతన విమర్శనముగఁ జేసి యొనర్పన్, ధరణీశ్వర యోటువడఁడు, పురుషుఁడు సిద్ధియును వానిఁ బొందు దృఢముగన్. శాంతి. 6-262

స. క్రి.

(ద్యూతాదులందు) కోలుపోవు, పోగొట్టుకొను.

సీ. (శకుని) అనియను జూదంబునందుఁ బ్రాణ, మోటు పడియె. స్త్రీ. 2-136

ఓడ వై. వి. (సం. హోడః ప్రా. వేడో, బేడో)

నావ, పడవ.

క నడవడియను మున్నీటం, గడవం బెట్టంగ నోడకరణి దగి జ్ఞానౌడం గూడు ననిన సత్యము, గడచిన గుణ మింత నొందు గలదే యరయన్. ఉద్యో. 2-39

క. వినుమయ్యోటులలో వాహనములె యోడలుగఁ జూడ నక్కాజమగు నున్మత్కున నుద్దామ విహారం, బొనరించిరి వీరయోధు లుర్వీనాథా. శల్య. 1-181; శాంతి. 1-585

ఓడరేవు వి. (√ఓడ)

సముద్రమునందుఁగాని నదియందుఁగాని ఓడలు నిలుచు రేవు.

చ. ...పరాశరుఁడమ్మునీంద్రుఁ డ,య్యతివఁ దలోదరిం గనియె నయ్యమునానది యోడ రేవునన్. ఆది. 3-36

ఓడసల్పు

పడవ నడపు.

ఉ. ఎందులదాన వేకతమ యియ్యమునానది నోడసల్పుచున్, సుందరి నీకు నున్కి యిది సూడఁగఁ దా నుచితంబె. ఆది. 4-172

ఓడి దే. వి.

రయము-వేగము.

సీ. బెడిదంపు వట్టోడిఁ బడిన పేరడవి చందంబున బహుళ పదాతి చయము.

(వట్టొడ్డి, దావాగ్ని మొదలగునవి పాఠాంతరములు)

ఓడిపోవు దే. అ. క్రి.

పరాజయమొందు.

ఆ. ఓడిపోయి డప్పినూని గట్టును జెట్టుఁ జేరి యొదిగియున్న వారిఁ గాఁగఁ, మనలఁ దలఁతు రరులు. సౌప్తి. 1-52; విరా. 5-205

ఓడు దే. అ. క్రి.

1. (యుద్ధాదులందు) అపజయమునొందు, పరాజితుఁడగు.

క. ...నిలువక వెల్ల,నుటికెం దన రథముమీఁది కోడితి పోపో,పిటికి యని పలికి నుఱుముగ,నటికెం దత్సేనఁ బార్థనందనుఁడు వడిన్.

ద్రోణ. 1-174; ద్రోణ, 1-301

క. పాండుకాగ్రజుఁ డయ్యర్జునుఁ జూచి వీని విడువుమ, యని నోడిన వాని హీను నయశోవిర్యున్. ఆది. 7-46

2. శంకించు, అనుమానించు, వెనుదీయు.

సీ. సుర నీమై చక్కఁ జూచుట కోడెదఁ, గనుఁబాటు వొరయనో యని తలంచి. విరా. 2-46

3. భయపడు, వెఱచు.

వ. నీ వోడకు మీ కూడిన కురుబలంబులం గెలిచి కర్ణ గాంగేయ కృప ద్రోణ ద్రౌణి దుర్యోధనులు గనుంగొనుచుండఁ గదుపులం ద్రిమ్మరించెద. విరా. 4-149

క. తనుఁ జూపి యోడ కోడకు, వినతాసుత యనియె. అను. 1-375

ఉ. అ న్నవవారివాహ నివహమ్ములఁ జూచి భయప్రపన్నుఁడై, యున్న హుతాశనున్ విజయుఁ డోడకుమంచును మారుతాస్త్రము, త్యున్నత చిత్తుఁ డేసె. ఆది 8-276

క. తన వెనుక కోడిపాఱిన, ఘనయోధులఁ జూచి బాహు గర్వ స్ఫూర్తిం, దనరుచు నోడకుఁ డోడకుఁ, డని పలుకుచుఁ దాఁకెఁ గర్ణుఁ డమరేంద్రసుతుసె. ద్రోణ. 1-388

శ్లో. తమాధి రథిరాక్రందం విజ్ఞాయ శరశైషిణామ్,
మా భైష్టేతి ప్రతిశ్రుత్య యయౌ వభిముఖోర్జునమ్.
సం. భా. ద్రోణ. 32-51

సీ ...వాసవి తోడి కయ్యంబున కితఁ డోడె నవరె. శాంతి. 1-9

శ్లో. భీతో రణే శ్వేతవాహో దిమాం మంస్యతే జనః
సం. భా శాంతి. 1-30

4. పాఱు, పరుగెత్తు.

తే. ధూళి పెల్లుగ నెగయంగ నేల గోడివడఁగఁ జమమూఁకఁ గని వడవడ వడంకి, పాఱుదేరంగ నమ్మహాభాగుఁ డప్పుఁ, డోడ కోడకుమని నన్నుఁ గూడవచ్చి. విరా. 5-286

5. లొంగు, వశుఁడగు.

ఉ. పాడియు సత్యమును గలరు పాండుతనూజులు నీదు పుత్త్రులం, బ్రాడికి నోడ రత్తెఱఁగు పాపము నేయఁగఁ జూచి తీవు నక్కిడిటు నేయకే లుడుగు గెల్వదె ధర్మము. భీష్మ. 2-260

6. కోపించు, కినియు, కలుషించు.

చ. కనుకనిఁగూడి దుర్జనులు గానక చూడక యేమొ హవ్యవాహ
నునకు నిన్నుఁగంటిమని యాడిన నందుల కోడి మమ్ముఁ జయ్యనఁ
బతు లుజ్జగించిరి ప్రియంబున నింకిట నీవు మాకు నందనుడవు
మమ్ముఁ బోవ విహితంబు గుమారక నీకవశ్యమున్. అర. 5-241

శ్లో. పరిత్యక్తా భర్తృభిర్దేవ సంమతైః,
అకారణా ద్రుషాతైస్తు పుణ్యస్థానాత్ పరిచ్యుతాః
సం. భా. అర. 229-8

7 తుమున్నంత ధాతురూపముల చివరఁజేరి వ్యతిరేకార్థమును సూచించును.

వ. ఎద్దానినేని తాల్చిన నాయుధంబులు దాఁక నోడునట్టి వాడని
వాజంబులు గలిగిన యింద్రమాల యను కమలమాలిక యును.
ఆది. 3-24

(తాఁకనోడు = తాకని, తాకుటకు చాలని అని యర్థము)

స. క్రి.

(ద్యూతాదుల యందు) కోల్పోవు, పోఁగొట్టుకొను.

క లేరిటట మగలు నీకును, వీరలు జూదమున నోడి విడిచిరి నిన్నున్,
వారిజలోచన నీవైఁ, గూరిమిగల మగని వెదకికొను మొరు
ననఁడే. ఉద్యో. 1-350; కర్ణ. 3-128

పిణ.

(వృత్తియందు మాత్రమే ఔపవిభక్తికముగాఁ గన్పట్టుచున్నది.)

ఓటిది బీటలు వాటినది.

తే పదునకు బిడ్డ నిచ్చిన చందమొందు, బూదిలో నేయి వేల్చుటఁ
బోలు నోటికడవ నీళ్లులు వెట్టిన కరణియగు నపాత్ర జనులకుఁ
బెట్టుట కౌరవేంద్ర. కర్ణ. 1-332

ఓదనము సం. వి. అ. పుం. న.

అన్నము, వంటకము.

క. మునిపతి విశ్వామిత్రుఁడు, దనయాఁకలి కెందు మెలఁగి ధైర్య
మెడలి యోఁదన మాంస మూలఫలంబులు, జనుల నడిగి యెందుఁ
బడయఁజాలక దప్పెన్. శాంతి. 3-288

క. ఘృత నదులును నోదన పర్వతములు దధికుల్యములు నవారిత రస,
పూరిత బహు విధోపదంశోన్నత పుంజంబులును తత్క్షణంబున
గురిసెన్.

ఆది. 7-96

ఓదము వి.

ఏనుఁగులను బట్టుకొనుటకై త్రవ్వెడు గొయ్యి, అవపాతము.

క. వలయురి యోదము గాలము, గలిగిగదా మృగముఁ బక్షి గజము
ఝషము దక్షులు వట్టుదు రట్టుల తజ్జ్ఞులు విజ్ఞానంబు కలిమిఁ
జూతురు పురుషున్. శాంతి. 4-181

ఓపమి దే. వి. (√ ఓపు)

అసామర్థ్యము.

వ. అర్జునుండు...యాదవ కళత్రంబులనెల్లఁ దోడ్కొని వచ్చుచో
గాండీవ దివ్య బాణంబుల శక్తి దఱిఁగిన వనచర భయంబు వలనఁ
దత్కళత్రంబుల రక్షింప నోపమియు.

ఆది. 1-64; అను. 4-884; ఆది. 1-64; అను. 4-884

ఓపిక దే. వి. (√ ఓపు)

ఓర్పు, తాలిమి, విసుగులేమి.

సీ. ...విప్రభిక్ష యోపికగల్గి పెట్టుచు వర్తించు. అను. 4-853

ఓపు దే. అ. క్రి.

1. చాలు, సమర్థమగు

మ. ...రణలీలా దక్షతన్ మన్మనోరథముం దీర్పఁగ వీర లోపుదురు
దోర్గర్వం బఖర్వంబుగన్. విరా. 154; విరా. 1-79

ఆ. శుక్లమునకు మనసు సూక్ష్మరూపము మనోబలము నివ్వరింపఁ
బక్వబుద్ధి, యోపుఁ దరుణవృద్ధు లోప రజ్ఞాన దౌర్బల్య మూఢ

వికలభావు లగుట. శాంతి. 4-308

ఉ. ...విప్రుఁ డోపు నోపఁ దతిశాంతుఁ డయ్యె నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్. ఆది. 1-100

2. ఇష్టపడు, సమ్మతించు.

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెదు నాసవ మర్థిఁదేరఁగా, నొక్క నిక్కృష్టఁబంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో, సెక్కఁగఁ జేసి నిన్ను నతిహీన విధాన నియుక్తఁ జేతగా, నిక్కమ యుమ్మలించి తిది నెయ్యము తియ్యము కల్మియే సఖీ. విరా. 2-68

సీ. ...నాదగు జరాభారంబు దగిలి తాల్చి, తన జవ్వనంబు నాకొన రంగ నెవ్వఁ డీనోపు నాతండ సదీప సకల, ధారుణీ సామ్రాజ్యభార యోగ్యుండగు. ఆది. 3-95; ఆది. 5-218

3. శ్రద్ధ గలుగు.

ఉ. ...యజ్ఞములుం దపంబులుం, జేసిన పుణ్యముఁ బడయఁ జేయుము దానము లోపి నిత్యమున్. అను. 2-347

ఉ. మానవుఁ డోపి యాశ్వయుజమాసము రెండవ నష్టమిం దగం బూని దినత్రయంబు పరిపూజిత గోష్ఠతలంబునన్ వ్రతా,ధీనతఁ జెంద యన్నమును ధేనువు మూత్రముఁ బాలుఁ బానముం, గా నియతిన్ వసించి బహుకామ్య ఫలంబులఁ బొందు భూవరా. అను. 3-16

4. ఏమఱుపాటు లేకుండు, అప్రమత్తతతో నుండు.

తే. అగ్ని యోపి రక్షింతు రహస్యమైన, దాని వెలిపుచ్చ గర్భంబు దాల్చియున్న, యపుడు వాచవులెల్లను నవులఁబెట్టి, దాని కెయ్యవి పథ్యముల్ వానిఁ గొందు. అను. 4-361

5. పనివడు, అక్కఱపట్టు.

కు రాఁబడుఁ బ్రువ్వు దివియయెత్తినవారిఁ శాపంబు వొం
కాపిదున్న, నాఁగేటి మొనఁ జచ్చు నానావిధ ప్రాణు-

అన్నరుఁ బొందునే యఘము. అను. 5-58

6. ఇది తుమున్నంతముల కనుప్రయుక్తమై తద్ధర్మాద్యర్థకమగును.

సీ. రాజ నామమునకు భాజనంబై మహాద్భుత చరిత్రుండగు పురుషుఁ డొకఁడు, గలిమికి మూలంబు ఘన విశేషము గల్గనోపుఁ గౌరవ కులదీపజనన. (కల్గనోపు = ఉండవచ్చును) శాంతి. 2-197

ఉ. ఆసతి ద్రౌపది గాఁగనోపుఁ. విరా. 2-115

(కాఁగనోపు = కావచ్చును)

స. క్రి. అ. క్రి.

సహించు, ఓర్చు, సైచు.

సీ. తెవులుగొంటులనైనఁ దీర్చు సంకటమున, కోపి ముందటి యట్ల రూపు సేయ. విరా. 1-101

తే. ఎన్నఁడును మున్ను వారల యేపునోపఁ, గాన మెట్లు సముద్రంబులోన బుట్టి,వైవఁ గొన్నంత గొనుఁగాక వారి గెల్వ,మాకు శక్యంబె చవిగాని మాటలేల. భీష్మ. 2-282

వి.

ఓపిక, బలము, శక్తి.

ఉ. ...అన్నవైఁ, దప్పుఘటించి నీవు నొకశాలిమి గల్గిన వాఁడవై నెపం,బొప్పినఁ జెల్లె నీదు నిలుపోపును జాతముగాక యిచ్చటన్. విరా. 5-93

శ్లో. యోత్స్యసే హి మయా పార్థ మత్ర పశ్యామి తే బలమ్. సం. భా. విరా. 58-56

ఓము దే. స. క్రి.

1 రక్షించు, కాపాడు, పోషించు.

చ. కొడుకులుఁ దమ్ములుం గలన ఘోరవుఁ జావులు సావఁజూచి యె,ట్లొడఁబడె నీదు బుద్ధి యొడ లోముటకై నిను రాజరాజ యిమ్మ డువున కిడ్చితెచ్చె విధి. శల్య. 2-57

ఆ. ధర్మసాధనంబు దనువు ధర్మము పరిజ్ఞానదాయి యట్లుగాన
తనువు, నోమవలయు మర్త్యుఁ డేమిట నేమఱ, కాత్మహితము గోరి
యనఘచరిత. అశ్వ. 1-164

సీ. ...పుత్త్రిల రాజ్యవైభవంబు విడిచి మేమోమక యడవికిఁ
బోయిన, తల్లి! వగచెద ధర్మసుతుఁడు, భీమసేనుండును బీభత్సుఁ
డును దన కడుపునఁ బుట్టిన కొడుకులట్టె. ఆశ్ర. 2—168

2. దాఁచు, వంచించు.

(భీష్ముఁడు దుర్యోధనునితో)
క. అనిన విని నవ్వి యతఁ డిట్లను నింతననేల నన్ను నని నాయొద
లోమిన చోటుఁ గలదె వెఱయోధనికాయంబైన నకట తలఁకదె
చెపుమా. భీష్మ. 3-7

3. నిలుపుకొను, ఆఁపియుంచు.

చ. ...నీవు పాపఁగా, వాడ లిటు లోమితిం గురుకులోత్తమ యేనొక
సేవకుండనే. సౌప్తి. 1-224

ఓయన దే. అవ్య.

ఒయ్యన, మెల్లగా, తిన్నగా.

క. ఈయగ్ని దేవుఁ డసురకు, నోయనఁ జెప్పుటయు విని మహోగ్రా
కృతితో, నాయసుర నన్ను సూకరమై యప్పుడ యెత్తుకొని
రయంబునఁ జనుచోన్. ఆది. 1-183

"భీతో ఒన్మతాచ్చ శాపాచ్చ భృగోరిత్యబ్రవీచ్ఛనైః"
సం. భా. ఆది. 5-33 (నిర్ణ)

ఓర అవ్య.

ప్రమత్తత, వెనుదీయుట.

ఆ. వీడె వచ్చుచున్నవాఁడు పార్థుఁడు మన, మేమిసేయు వార మీవు
దక్క, నొరులు నిలువరింప నోపెడువారు లేరోరలేక తాఁకి
తూర్పవలయు. విరా. 5-181 (పాఠాం)

ఓరగించు దే. స. క్రి. (√ఓర)

తిరస్కరించు.

చ. అని యని యుగ్గడించు ధృతి యల్లలనాడిసఁ దల్లడించుఁ బై,
కొను తలఁపోరగించు మదిఁ గోర్కులు పేర్చిన నప్పళించు.
విరా. 3-31

ఓరగిలు దే. అ. క్రి. (√ఓర)

1. ఒదుఁగు, తొలఁగు, వెనుదీయు.

గీ. కల్గు భూపాలకోటి మొగ్గరములెల్లఁ, గలఁగఁ దిరుగుడు వడ నోర
గిలఁగఁ బెల్లగిల్లఁ దల్లడపడ రణక్రీడ సల్పె. భీష్మ. 1-268

2. ఒఱఁగు. వ్రాలు, పడు.

వ. ఆయన్యయుం దమ్ముండును గపిబలంబు లడల ధరణీ తలంబునకు
నోరగిలి విలయకాలపతితులయిన సూర్యేందుల చందంబున
నున్నం గని. అర. 7-125

ఓరలువాఱు దే. అ. క్రి.

ప్రక్కలకు ప్రసరించు.

చ. లలిత తనూవిలాసముల లజ్జకతంబునఁ జేసి మున్నువిచ్చలవిడిఁ
బట్టఁగా వెరవుసాలక యోరలు వాఱు చూపులన్, లలిఁదలప్రాలు
వోయునెడలం దగవొందిన నూలుకొల్పి యిమ్ములఁ బచరింతు
రొండొరుల మోహనమూర్తులపై వధూవరుల్. విరా. 5-308

(ఓరలువాఱు చూపులు=క్రేగంటి చూపులు, వాలుచూపులు)

చ. ...నవ్వొదవెడు మోముతో నతని నోరలు వాఱఁగఁ జూచు
వాతఁడె,య్యది గత మొక్కొ నవ్వెనకు నంచు మదిం దలపోయు
భూవరా. అను 1-281

(ఓరలు వాఱఁగఁజూచు = ప్రక్క చూపులు చూచు)

ఓరవాఱు

కనుకొలఁకుల చివరల నుండి చూచు, కడగంటి చూపు చూచు.

వ. ఒక్కొక మరి వారి పిఱుంద నోరవాఱం దోఁచు జయద్రథు
నేయం దీఱకున్న. ద్రోణ. 3-228

(ఓరవాఱం దోఁచు = కొంచెము ప్రక్కఁగాఁ జూడఁగాఁ గనఁబడు)

ఓరవోవు దే. అ. క్రి. (√ఓర + పోవు)

1. ఒరగు.

తే. అతనిఁ గాంచితి నతఁ డశ్రులదర నడలు, చూడ్కి నామోము
చక్కఁగాఁ జూడ కోర,వోవఁ జూచుచు దీనతఁబొంది యునికి,గని
మనంబున శోకంబు గదుర నేను. శల్య. 2-9

2. వంకరపోవు.

ఎ. ఓరవోయిన సురియం జెరివి యావలిలం గాలు బలంబులపైఁ బడి
చక్కం జేయుచు. భీష్మ. 2-71

ఓరి దే. అవ్య.

నీచులను సంబోధించునపుడు ఉపయుక్తమగును.

తే. ఓరి ధాత్రీసురాధమ క్రూరకర్మ, కపటధార్మిక. సౌప్తి. 2-59

వ. కర్ణు కొడుకుం గని యోరి సుషేణా పోలిసితి పొమ్మనుచు.
కర్ణ. 2-169

ఓరోరి దే. అవ్య. (ఓరి + ఓరి)

నీచార్థక సంబోధనము.

సీ. కనుఁగొని జంభారి తనయుం డోరోరి యీ, ప్రజ కేనచుండు సంరక్ష
కుండ. మౌస. 185

ఓరుచు; ఓర్చు దే. స. క్రి. అ. క్రి.

సహించు, సైఁచు, తాళు.

తే. నీవు దుర్జాతిగామికి నీవసాతు, పరసతీ సంగమున వచ్చు పాపము
నకు, నోరుతునుగాని సైరింపనోపఁ బచ్చ, విలుతు తూపుల తాఁకున
కలరుఁబోఁడి. విరా. 2-58

క. ఒకమతి కిరీటి కన్నెదిరికి నుఱుమునఁ బోయిరేని రెండవమాఱి, య్యకొనుట కోర్వఁగ లేరై, రొకళ్లఁ గురురాజుసేనయోధుల లోనన్. విరా. 5-56

ఆ. ...నీవును నాపద, కోర్చి భంగపాటు దీర్చికొనుము.

సీ. ...తాఁ, కోర్తురు పరులకు నోర్వరాని కోల్తల గలరు.
ఉద్యో. 4-257

2. జయించు, ఓడించు.

సీ. సైంధవ యక్షపాంచాలత్రిగర్తుల, దీనన యోర్చితి మానధనుఁడ.
(దీనన = ఈ గాండీవముచేత) విరా. 1-172

ఉ. రాజులనెల్ల నుగ్రసమరంబుల వ్రేల్మిడి నోర్చి పేర్చి యీ, భూజన కోటి నాదగు విభుత్వ సమగ్రత నాదరించి. విరా. 2-254

వ. ...అర్జునుండు...సురగణంబులతో సురపతి నోర్చి ఖాండవ దహ నంబున నగ్ని దేవుం దనిపె. ఆది. 8-17

ఉ. పాండవ వీరులం గలన బాహుబలంబున నోర్చి యే సముద్దండత నీవు దోల్లి ద్రుపదక్షితిపాత్మజఁ గొల్వులోనికిం, దెండని పుచ్చి తద్దెసకుఁ దెచ్చుట సౌబలు నీతిఁగాదె యా,తండ మరల్పఁగాక సముదగ్రత వచ్చు విరోధి నిప్పుడున్. విరా, 4-164

క. మన బానసీఁడు వలలుం,డను శూద్రుఁడు వాకుఁ దెల్ల మధికబలుల నోర్చినవాఁ డనేకమల్లుల, నిను మెచ్చింపంగఁ జాలు నిజమది యధిపా. విరా. 2-10

3. అనుభవించు.

ఉ. ...పురాకృతకర్మఫలావ్య మె,వ్వాడును నేర్చునే తొలఁగవైవఁగ నోర్వకపోవ చ్చునే. విరా. 1-238

4. సంహారించు, చంపు.

తే. ...ఎక్కటి కాలకేయ వర్గములఁ బరిమార్చె నివాత కవచ,సంఘ ముల నోర్చె గంధర్వ సమితి గెలిచి, ధార్తరాష్ట్రాగ్రజుని దెలఁ

దలిగె నితఁడు. విరా. 5-388

ఆ. వనధివాసులగు నివాత కవచులను, దనుజులా పురందరు నజయ్యు,
లైన నతఁడు వనుప నర్జునుఁ డోర్చుటకు మెచ్చి యక్కిరీట మిచ్చె,
నధిప. కర్ణ. 3-324

తే. అర్జునుఁడు నన్ను నోర్చిన యట్టులైన, నెట్లు నెప్పుమ యనుడు
మద్రేశుఁ డేను, గృష్ణులిద్దఱ నొక్కటఁ గిట్టి తీవ్ర, బహుళ శరజాల
ములఁ బొలుపఱుతు ననియె కర్ణ. 3-258

శ్లో. యది పార్థో రణే హన్యాదద్యమామిహ కర్హిచిత్,
కిం కరిష్యసి సంగ్రామే శల్య సత్య మథోచ్యతామ్.
సం. భా. కర్ణ 38-108

5. తొలఁగించుకొను, నివారించు.

ఆ. ...పృథివి యిట్టులను విప్రసేవను, విప్ర పూజనమున, విప్రహిత
విధానమునను బాపత తినోర్చు మానవ, ప్రతతి యెందు నివి నృపాలు
పనులు. అను. 2-148

అ. క్రి.

1. సమకట్టు, సిద్ధపడు.

ఉ. (భూరిశ్రవుఁడు) నీదెసఁ జూడ నొండొకరునిం దగ మార్కొని
పోరుచుండఁ బెం, పేది వినీచ కర్మమున కియ్యకొనం దగునే భవా
దృశుం, డీ దురుపాయ మగ్గురుఁడొ, యింద్రుఁడొ, రుద్రుఁడొ
నీకుఁ జెప్పె దా, మోదరుఁ డింత పాపమున కోర్వఁగఁ జేయునె
నిన్ను నర్జునా. ద్రోణ. 4-268

ఉ. ...అ, యన్నయుఁ దమ్ములుం దమకు నయ్యె సగం బిల వేఁడి కాన
కి, ట్లున్నను వారి మార్కొనుట కోర్చుతి నేనొక బ్రాహ్మణుండనే.
ద్రోణ. 5-32

సీ. పాండునూనులతోడి పగకోర్చె నెవ్వని యుత్సాహ మూఁది
సుయోధనుండు కర్ణ. 1-21

ఉ. అవలవచ్చు నాపదల కన్నిటి కోర్చి లతాంగిఁ గూర్చి కా, కివెడ
మాటలన్ మరలఁ చెన్నివిధంబులఁ జూపి చెప్పినన్. విరా. 2-73

2. ఓపు, చాలు, సమర్థమగు.

క. సేనాధిపత్యమును దగఁ బూనెద నను మార్కొనంగఁ బురుషుల
మర్త్యులగాన గిరిదికి నొక్కని, కేనోర్వ నతండు శరము లెక్కు
డెఱుంగున్. ఉద్యో. 4-149

క. ఇన్నగమునందు గాండివ,మున్నది యదిగాని మద్భుజో[ద్రే]క విలా,
సోన్నతి కోర్వవు పెద్దయు. నన్నున లీవిండ్లు గుఱుచ లలఁతిబలం
బుల్. విరా. 4-105

చ. ...ఆ,య్యెడ కరుగంగ నోర్వక మహిం బెఱచోటఁ బలవించు
వారునై (ఓర్వక = ధైర్యసాహసము లేక-అవి భావము)
ఉద్యో. 3-5

3. నిలువరించు, నిబ్బరించు

తే. దొరలు దలపడ్డ నాహవదోహలమున, నుభయబలములుఁ దమ
కించి యోర్వలేక, కలయబెరసి ధూరేణువు కతన రాత్రి, గాక
మున్న యొండొరువులఁ గానరైరి. విరా. 3-190

4. సమ్మతించు, అంగీకరించు

చ. ...అ,చ్చలమున నీ సుయోధనుని చావున కోర్చుట కాదె యింత
యున్. ఉద్యో. 2-287

ఓర్తు దే. సర్వా. ఏ.

1. ఒక స్త్రీ.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయుచుండి యాచేరువ నోర్తు
తడువు, గట్టక నిశ్చాడఁగాఁ జూడ. శల్య. 2-160

తే. .. అద్దేవపతియు, మునిపతియుఁ జూచుచుండ [గ్ర]క్కున విమాన,
మవతరించి యాసన్నయై యతిపయోర్తు. శాంతి 5-6.

3. అన్యస్త్రీ.

ఆ ..విధవ దొంటి, జన్మమునయందు భర్తృవంచన మొనర్చి ధనము గూర్చిన యదియు మదంబు పేర్మి, నోర్తు మగని హరించిన యుగ్మలి యును. అను. 5-106

ఓర్పు దే. వి. (√ఓర్చు)

క్షమ, సహనము, నిబ్బరము.

సీ. ..రేయుఁబగులు నిద్రయు నోర్పు నెఱుఁగక దయమంతి నలుఁడను ధరణినాథు-ఆ-వంద బుద్ధి నిలిపి కందర్పబాధిత యగుచునున్న యది, అర. 2-28; అను. 5-215

ఓర్వమి దే. వి. (√ఓర్చు)

సహింపమి, సైఁపమి,

తే. అని సహోదరు లాజి నాయాసపడుట, కోర్వమియుఁ గౌరవులఁ జంప నొల్లమియును. ఉద్యో. 3-58

ఓల దే. వి.

జలక్రీడా సమయమున 'పట్టుకో చూతము' అని యితరుని, ప్రేరేచుటకై యుపయోగించు శబ్దము.

ఉ. రక్తనదులలోన రథయాన పాత్రముల్, వఱపి యోధవరులు బాహుబలము, వెలయ సమరకేళి సలిపిరి శూరత, నేచి కడఁగి యోల రాచిరాచి. భీష్మ. 2-395

ఓలగము దే. వి.

కొలువుకూటము, ఆస్థానమండపము.

(ప్రత్యేక ప్రయోగముగానరాదు. పేరోలగము, ఒడ్డోలగము అను ప్రయోగములు మాత్రము గలవు)

చూ. పేరోలగము, ఒడ్డోలగము.

ఓలమానగొను (ఓలము^{2}+ఆన+కొను)

దేహము నపేక్షించు, యుద్ధమునకు వెనదీయు.

వ. మాహిష్మతీ పతియగు నీలుం డతిరథుం డతనికి సహదేవునకుఁ దెగని పగయైయుండు దానం జేసి యాలంబున నోల మాస గొనండు. ఉద్యో. 4-223

వ. ఆ సూతనందన ధృష్టద్యుమ్నులట్లు దార్కొనిన నయ్యిరువాగు నందు నొక్కరుండైన నోలమాసగొనక కడంగినం జోరు ఘోరం బయ్యె. కర్ణ. 2-272

2. సందేహించు, వెనుదీయు.

క. అతిథి నినుఁ గోరెనేనిని, మతిఁ గింకిరిపడక యోలమాసగొనక నీ వతనికిఁ బ్రియంబు సల్పుము, సతికిం బతివనుపు సేయఁజను నెల్లది యన్. అను. 1-68

ఓలము[1] దే. వి.

1. రహస్య స్థానము, మఱుఁగు చోటు.

క. జనములు సూచుచునుండఁగ, జనదు మలము మూత్రమును విసర్జింపఁగ నృపునులకు శౌచాచరణంబున నవశ్యంబు నోలములుగా వలయున్. అను. 3-282; విరా. 2-321

2. చాటు, మాటు, మఱుఁగుపాటు.

తే. భావజున్మని పూనికి పారమెయ్యనన్ను బంటుగా నేలుము నలిన వదన, యింక నీ సిగ్గుదెర యోలమేల నీకు. విరా. 2-118

వ. (భీముఁడు) అర్జునాస్త్ర పతితంబులైన చతురంగంబుల తిట్టల యోలంబు సొచ్చిన. ద్రోణ. 4-236

3. ఆపద, కీడు, నాశము.

క. వలినవాని ధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికిన దిన ముల్, వ్రేలాచరిచి తింద్రదాతని, యోలముగని పిదప భీతి నొదుఁ గుదు రాజన్. విరా. 4-217

4. మూలము, జన్మస్థానము.

క. శోక శ్రమ తృష్ణలకున్, నీ కలిమియ యోలమగుట నీ కగపడు

వా<, డే కర్తవ్యము గానం, డో కామమ నిన్ను< దొలఁగియుండెద సుఖనై. శాంతి. 4-49

శ్లో. తృష్ణాశోకశ్రమాణాం హి త్వం కామప్రభవస్సదా.
సం.భా. శాంతి. 177-88

["మూలము"-అని పాఠాంతరము. ఆనంద (1915) ప్రతిలో 'మూలము' అనియే పాఠము గలదు]

ఓలము[2] దే. వి.

దేహము -చూ ఓలమూస గొను.

ఓలరాచు దే. అ. క్రి.

జలక్రీడయందు పందెము వేయు, ఓలశబ్దము ప్రయోగించు.

చూ. ఓల. భీష్మ. 2-395

ఓలలాడు దే. అ. క్రి. (ఓలలు + ఆడు)

జలక్రీడచేయు, ఈఁదు, మునిఁగి తేలు, స్నానముచేయు.

గీ. ...సంభృతోత్సాహ లీల,నుబ్బి భూత బేతాళంబు లోలలాడ, నిట్ట లంబగు నెత్తురు టేఱు వఱపె. ద్రోణ. 1-146; కర్ణ. 2-227

ఓలలార్చు దే. స. క్రి. (√ఓలలాడు)

ఓలలాడించు, ముంచితేల్చు, (నీరు మొదలగు వానియందు) విహరింపఁ జేయు, స్నానమాడఁ జేయు.

ఉ. ...అజ్ఞానసఁ బట్టి తెచ్చి హృదయం బలరంగ ననంగ తంత్ర విద్యా నిపుణత్వ మేర్పఱిచెదం బ్రమదాంబుధి నోలలార్చెదన్.
విరా 2-298

వ. రక్తనదీ ప్రవాహంబు భవదీయ సేనా మధ్యంబునం బఱపి బేతాళ క్రవ్యాదాది భూతంబుల నోలలార్చె. భీష్మ. 2-166

...ర్వర విహారస్థానంబుల ననవరత సురతకేళీ సౌఖ్యాంబుధి నోల ర్చు మనిన. అర. 1-368

ఓలాకు దే. వి.

క్షోభము, వ్యాకులత.

చూ. ఓలాకుపడు.

ఓలాకుపడు దే. అ. క్రి.

క్షోభపడు, వ్యాకులపడు.

వ. సుశర్మయు...గోగణంబుల యగపాటూహించి జవనంబుతో నడచు చుండియు వెసఁ గుందక వేగిరంపుఁ బయనంబులయ్యును బ్రజల నోలాకు పడనీక...వేగులవారి వలన విరాటు తొట్టిలున్న యెడ యెఱింగి కదుపులం గార్చిచ్చుచందంబునం బోదివి వెలిచిన.

విరా. 3-131

ఓలి వి. (సం. ఆళిః -ప్రా- ఓలీ)

1 వరుస, క్రమము, సొరిది

సీ ఏమేమయని యోలి నెత్తిన పరదేశిదొరల పావడములు తోరణ ముగ. విరా 3-74

సీ. బ్రాహ్మణాదికముగఁ బరఁగు నన్నాలుగు జాతుల యుజ్జ్వల చ్ఛాయ లోలి, సొంపారు దెలుపును గెంపును బసుపుచాయయుఁ గప్పునయ్యె నంబ్రదార్య వర్యులు. శాంతి. 4-97

మ. అమితోగ్రాటవిలోనఁ గ్రుమ్మరు వరాహవ్యాళ శార్దూల ఖడ్గ మదేభాదులఁబట్టి తెచ్చి ఘనుఁడై కణ్వాశ్రమోపాంత భూజ ములం దోలిన కట్టుచుం బలిమియై శాకుంతలుం డొప్పె.

ఆది. 4-63

ఉ. అమ్మెయి, పాపముల్ వోలియునంతకు దుఃఖములంది కీట జన్మ ములఁ బక్షియోనులఁ గ్రమంబునఁబొంది మృగత్వ మానుషత్వ మ్ములోలి వోలిఁ బొందుదురు వారిను మెంతయుఁ గ్రాఁగి కల్మషత్వ మ్ముదొలంగు మాడ్కి. అను. 5-172

2 వాక్యాలంకారముగా నుపయోగింపఁబడి కొన్నిపట్ల బాగు, పెల్లు, అధికము మున్నగు నర్థముల నిచ్చును.

మ. ధరణీచక్రము దిర్దిరందిరిగె మార్తాండుండు గుంటీభవ,త్కిరణుం
డయ్యె దిశావితానము పడంకెన్ మిన్ను దిర్చెన్ మహీ,ధర సంతా
నము లోలి గ్రక్కదలె. ద్రోణ. 5-377

సీ. తటిమి సుశర్మండు దాఁకి యర్జును నొంచి, కృష్ణుపై నమ్ములు
గీలుకొలుప, నలిగి యన్నరుఁడు వాలంప శాలువ లోలి నడరించు
టయు. భీష్మ. 8-234

క. ధరణియుఁ గాశ్యప వైశ్వానర మార్కండేయు లోలిన జగద్ధిత
వా,క్పరులైరి. అను. 2-88

చ. అవని యరాజకంబయిన యప్పుడ ఘూ ప్రజలందు సర్వధ,ర్మవులుఁ
దొలంగు దేవమునిముఖ్యులు వాయుదు రోలి వృష్టిలే,దవు మఱి
యర్షువుల్ దఱుఁగు నందురు. ఆది. 4-249

ఓషధి సం. వి. ఇ. ఈ. స్త్రీ.

1. మందున కుపయోగపడు వనమూలిక.

వ. ...మంగళ తరుత్వక్ప్రచయంబున మహౌషధి నిచయంబున
విహిత మంత్రంబుల నుచిత తంత్రంబుల ఋత్విక్పురోహిత సహి
తుండై తత్సంస్కార ప్రకారం బాచరించి. ఉద్యో. 4-157

2. ఫలించుట తోడనే నశించు మొక్కలు వరి మొ.

సీ. ...గోరూపయైన యవ్వసుమతి నమర గణముఁ, బంచి యోష
ధులను బహురత్నములుఁ బిదకించి జనంబుఁ బోషి చెఁ బృథుఁడు
ద్రోణ. 2-211

ఆ. ...గృహాయుక్తుఁ డోషధులకు నొడయుఁ డగుట. శాంతి. 5-312

3 వ తులతాదులు.

. ఓషధు లమృత మయ్యు త్తమ వస్తు సంతతిలోనఁ బప్పవంతము లు
మేలు. అను. 4 5

ఓషధినాథుఁడు సం. వి. అ. పుం.

వ. అమ్మహోత్సవంబు గోపించి యబ్బుఁదెవులు గొనుమని శాపంబిచ్చిన నయ్యోషధి నాథుండు నానాఁటికిఁ గృశుండయ్యె. శల్య. 1-148.

ఓషధీశుఁడు సం. వి. అ. పుం.

చంద్రుఁడు.

క. జనులకు నింద్రుఁడు గ్రహముల, కినుఁడును బితరులకు నోషధీశుఁడుఁ బోలెన్, మనుజోత్తమ కడునెక్కుడుఁ వినుము నదుల కెల్ల జాహ్నవి మహత్త్వమునన్. అను. 2-115

ఓష్ఠము సం. వి. అ. పుం.

పెదవి.

మ. ...చలద్విక్ర తోష్ఠద్వయుండు. విరా. 3-24

ఓసరించు దే. అ. క్రి.

1. ప్రక్కకుఁ దొలఁగు, తొలఁగు పోవు.

వ. భయంకరంబగు నతి సంకులంబున సామజ వాజి రథంబుల యురవడికి నోసరింపని కాలుబలంబులు. భీష్మ. 1-267

వ. తడసిన కర్ణుండు దప్పు నితనికి నోసరించి పోవలయు. ద్రోణ. 4-12

వ. శినివరుండు భూవరు విల్లు ద్రుంచి మేను గొంచిన నోహటించి యోసరించి డప్పి దీర్చికొని మగుడ నమ్మాధవానుజుం దలపడి. ద్రోణ. 5-300

2. పాఱిపోవు.

వ. ఆశ్వైనేయుండు దురంగంబులం జడిపిన నరదంబు డిగ్గమఱికి యోసరించి నగ్గాంధార విభుం గని యులూకుండు. కర్ణ. 2-168

ఓసరిలు దే. అ. క్రి.

1. ఒదుగు, దాగు, నక్కు.

వ. ఇట్లు సొచ్చి తఱియంజని మధ్యప్రదేశంబున విరాటనందన లీలా పర్యంకం బరసి దాని కనతిదూరంబునం బాంచాలి నోసరిల నునిచి

శాఖా తల్పంబున నుండె. విరా. 2-328

2. తొలఁగు, ప్రక్కకు తొలఁగు.

క. ఇంతయుఁ గనుంగొనియును శత్రుంతపుఁ డోసరిల కాజి దోహల మలరం, గౌంతేయులతోడఁ దలపడి, వింతలయిన కూర్మనఖర విశిఖము లేసెన్. విరా. 5-75

క. ఒసరిలిపరచు మృగముల, నేసియు డాసిన మృగముల నెగిచి భుజాసిన్, వ్రేసియుఁ జంపెను మృగయా, వ్యాసక్తి నపారఘోరవన్య మృగాలిన్. ఆది. 4-13

వ. (అశ్వత్థామ) కుంతిభోజతనూజు లొక్క పెట్ట పదుమువ్వు రతనిం బొదివినఁ బదుమూఁడు వేఁటితూపులం గీటడంచి కెరలి జము చందంబున గర్జిల్లి ఘటోత్కచుం గాల దండంబులోని కోలం దేరిపై వ్రేళ్ళ మూర్ఛిల్ల నేసిన నోసరిల నయ్యరదంబుఁ దోడన ధృష్టద్యుమ్నుండు గొనిపోవుటయు ద్రోణ. 5-84

శ్లో. తం హాతం పతితం జ్ఞాత్వా ధృష్టద్యుమ్నో మహారథః,
ద్రోణేస్సకాశాత్ రాజేంద్ర అపనిన్యే రథాంతరమ్.
సం. భా. ద్రోణ. 156-189

ఓహటించు దే. అ. క్రి.

1. వెనుదీయు.

చ. నెపమిడి యోహటించి యిటు నీవు దొలంగినఁ బోవ వచ్చునే.
ఉద్యో. 4-249

తే. ఆహవంబున నీవోహటించి, పోవసడివచ్చు సడికంటెఁ జావు మేలు శస్త్రజీవికిఁ బరలోక సౌఖ్య మనుభవింపు మమరత్వ సంపద వెలయు మంచి. స్త్రీ. 2-88

తృతీ ...యుద్ధ తంత్రములకు నోహటింప కుండెదు మదిఁ దేర్చి అను. 4-124

2. జంకు, బెదరు, వెఱచు, భయపడు.

ఆ. అనుచు సంచలించు నడియాసఁ గ్రమ్మఱ, బాసఁ దలఁచి ధృతికిఁ
బట్టువెట్టు. మరుని కోహటించి యురియాడుఁ దుదిముట్టఁ, గాన
నిశ్చయించుఁ గలఁగు దేఱు. విరా. 2-299

ఉ. (కర్ణుఁడు ద్రోణునితో)...కౌరవసేన కెల్ల నొక్కండవ మేటి వీ
బలము గర్వముఁ గుందఁగ నిట్లు శత్రుదోశ్చండిమ కోహటించితి
నిజంబునకున్ నరు డింత యెక్కుడే. విరా. 4-93

ఆ. మర్మభేదులైన మార్గణంబుల కోహ్యటించి సిగ్గుఁ జలము డిగ్గఁ
ద్రావి, యెల్లజనులుఁ జూడఁ బొల్లఁదనంబున, కోర్చి యక్క
మారుఁ డోడి పాఱె. కర్ణ. 1-188

వ. చిత్తంబులు గలంగ రాత్రి యుద్ధంబునకు నోహటించుటం జేసి మన
దొరలఁ బాండవ సైనికులు దఱిమినం దాల్మి వాటింపక తిరిగి
పోయిరి. కర్ణ. 1-206

శ్లో. తే త్రస్యంతో మహేష్వాసా రాత్రి యుద్ధస్య భారత
అపయానం తతశ్చక్రుస్సహితా సర్వయోధిభిః॥

సం.భా. కర్ణ. 31-39

3. భంగపడు.

క. గాంగేయుచేత నెంతయు, భంగపడితి మనుచు వగచు పార్థాదులు
దన్నుం గొలిచి చనఁగ విడి దలకుం గడు విన్ననయిపోయెఁ గురు
వంశనిధీ. వ. ఇట్లు పాండవ వ్యూహంబు లోహటించిపోయిన.
భీష్మ. 3-272; 274

4. అలయు, స్రుక్కు.

వ నిజ జనకునకు నర్జునుం జూపి యుత్తరుం డిట్లనియె

చ. తము నెఱిఁగించి యల్ల నుచితప్రియభాషలనున్న నూత కృత్య
మునకుఁ బొన్న నేను బ్రమదంబున నప్పటి కియ్యకొంటి లోకము
సమరంబు నట్లయని కయ్యము తీవ్రతకుం దగంగ రథ్యములఁ

జరింపఁజేఁత శరమై తుదిఁ బల్కులు నోహటింతిచిన్.

విరా. 6—334, 337

ఓహరిసాహరి దే. అవ్య. ద్రు.

అహమహమికతో, సాహంకారముగా.

వ. ...ఉభయ బలంబులుం బురికొని యోహరిసాహరిం బెనంగు చుండె. ద్రోణ. 3—140

సీ. ఓహరిసాహరి నుయ్యాల చేరుగా, వెనుకొంచుఁ దెరలుచు బెనఁగు నెడలు. విరా. 3-164

క. పురికొనుచుం దెరలుచు నోహరిసాహరి నొక్కచోట నలవడు నొకచో, విరియు నొకచోటఁ దిరుగుం, దిరుగక యొకచోట రెండు తెలఁగులు నొచ్చున్. భీష్మ. 2-173

(గుంపులు గుంపులుగా-అని భావము)

ఓహో దే. అవ్య. (అహో శబ్దభవమని కొందరు)

1. సంబోధమునందు వచ్చును.

వ. అద్దేవి దీవింపనొల్లక యుల్లంబు నిజతనూజుల మరణంబునకుం దాపంబునొంద శాపంబిచ్చు నదియై యజాతశత్రు నుద్దేశించిన నత్తెఱఁగు...సత్యవతీసూనుం డెఱింగి తత్క్షణంబ సన్నిహితుం డయ్యు నక్కోడలిం జేరి యోహో శపింపకు శమింపుమని పలికి మఱియు నిట్లనియె. స్త్రీ. 1-150

క. ...ఓ,హో తరుక క్రమ్మరుమని, యాతతభయుఁ గ్రమ్మఱించె నాస్తీకుఁ డెడన్. ఆది. 2-284

2. ఆశ్చర్యము, సంతాపము, ఆక్షేపము మొదలగు వానిని దెల్పును. (ఆశ్చర్యమునకు)

క. అతిభీషణ మిది యత్యద్భుత మోహో చాలు ఘనభోమధ్య వ్యాపితమయ్యె భవద్దేహో,యతత్వ ముపసంహరింపు మనవుడుఁ గపియున్. అర. 3-344; అర. 1-364

(సంతాపమునకు)

వ. అతి ఘోరంబగు నవ్విచారంబునకు నమాత్య సహితంబుగా సంతప్త చిత్తుండై వైచిత్ర వీర్యుండు గొందుకున కిట్లనియె.

క. ఓహో యిట్లనుట జగద్ద్రోహం బిమ్మాట మఱవు

ఉద్యో. 3-169, 170

వ. కౌంతేయాగ్రజుం డోహో యెంత బెట్టిదంబులైన యిడుమలం బడియెదరో వీరలని కారుణ్యం బొలయ నిలిచి.

స్వర్గ. 23; ద్రోణ. 2-184

(ఆక్షేపమునకు)

క. ఓహో యిట్టివిగలవే, బాహాదర్పమునం బరులం బరిమార్చి పదిన్, మాహాత్మ్యం బెడలంగ భిక్షాహారత నొందం దలంపనగునె నరేంద్రా. శాంతి. 1-48

ఔ

ఔ ఉభ - ఒకానొక యక్షరము

(కొన్నిపట్ల తత్సమేతర పదముల యందలి 'ఔ'కు అవు 'అవు'నకు ఔ వచ్చును.

ఔనా. శాంతి. 2-394; అవు. భీష్మ. 3-428

ఔడు. ఆది. 6-291; అవుడు. భీష్మ. 1-267

ఔ దే. అ. క్రి.

అగు.

సీ. ధర్మకామంబులు దఱుగంగ నర్థార్థియగువాఁడు పతితుఁడౌను.

అర. 1-245

ఔఁగాక అవునుగాక

సరియే (అంగీకారమును దెలుపును)

క. అనవుడు నందఱునౌఁగా,కని సంతసమంద నధిపుఁ డభిషేకించెన్,
జనులెల్ల సంప్రమోదం,బునఁ బొందఁగ నప్పు డతివిభూతిం ప్రభు
లన్.   ఉద్యో. 4-141

క. అనిన ధృతరాష్ట్రు పలుకులు, గొనియాడిరి సంతసిల్లి గురుఁడును
భీష్మం,డును నౌఁగాకని దుర్యోధనుఁడుం బరిచారక ప్రతతిఁ
బిలిపించెన్.   ఉద్యో. 3-150

ఔఁగాదను (ఔన్ + కాదు + అను)

తగును తగదు అని నిశ్చయించి చెప్పు.

క. అనుమాటలు విని సంక్రం,దన నందనుఁ డిట్టులనియె దైవంబుకతం,
బున నాకు నొక్క చందం,బనువైయున్న యది దీని నౌఁగా
దనుఁడా.   విరా. 1-86

ఉ. ...అ,త్యాదరవృత్తి మీరు విజయాళ్ నమం గొనియాటఁజేసి
యౌఁ,గాదన కియ్యకొంటిఁ దగఁ గౌరవనాథుని కోర్కి దీర్పఁ
గాన్.   ద్రోణ. 1-73

ఔచిత్యము సం. వి. అ. న.

1. ఉచితత్వము, యుక్తత్వము.

క. సత్య సరస్వతి వగు మౌ,చిత్య విశారద నీదు చిత్తము.

ఉద్యో. 1-95

వ. అయ్యిరువాఁగుం గదిసినప్పు డన్నియమంబు నడవక కయ్యంపు
టౌచిత్యంబున నొండు దెఱంగు సెల్లె.   కర్ణ. 2-151

2. తగవు, హితము.

తే. మద్రవిభు వారి నమ్మెయి మార్తు రాఁగి,కొనఁగ మనకు నుపే
క్షింపఁ జనునె యనుడు, నతఁడు నా మాట వినక హా రరిగి రేమి,
సేయు వారము చెప్పు మౌచిత్య మనియె.

వ. అని నన్ను నా పరివారంబును రక్షింపను దగ వెఱింగింపను నర్హుం
డ వీవకావే యను మాటలాడిన. శల్య. 1-297, 298

ఔటు దే. వి.

1. చేటు పొందుట, హాని చెందుట.

క. ధన మపహరించుటయు తన్నొనిశమ్మఁ బనిగాఁగ బ్రదుకు నతిలుబ్ధున
కున్, విను శత్రుచేత నౌటకు,మును దన బ్రజ చేసె చేటు మూఁడు
నరేంద్రా. శాంతి. 2-188

2. అగుట.

చ. ...అచ్చుటన్, జను లెడ యౌట గాంచు నెఱి సాలక.
విరా. 2-247; శాంతి. 6-446

ఔడు వి. (సం. ఓష్ఠః)

పెదవి, అధరము.

ఆ. అలిగి యౌడుగఱచి యాఁకటి పెలుచన, నిలువలేక.
ఆది. 6-291, ఆది 7-175

శ్లో. త్రిశాఖాం భ్రుకుటిం కృత్వా, సందశ్య దశనచ్ఛదన్.
సం.భా. ఆది. 168-8

ఔడుగఱచు క్రి.

(క్రింది) పెదవి గొఱకు,

చూ. ఔడు,

ఔతథ్యుఁడు సం. వి. అ. పుం.

దీర్ఘతముఁడు. ఉతథ్యుని కొడుకు, మమతకొడుకు మామతేయుఁడు నని

యు నందురు. ఈయన భార్య ప్రద్వేషిణి-చరిత్రకై చూ.
ఆది. 4-226; మొ 236 వఱకు.

ఔత్సుక్యము సం. వి. అ. న.

ఉత్సుకత్వము, ఉత్కంఠ, ప్రియస్మరణాదుల వలనఁ గాల విలంబనమున కోర్వలేమి.

క. అని యడిగిన వైశంపా,యనుఁ డమ్మనుజేంద్రచంద్రు నధికౌత్సు
క్యం,బున కలిమికిఁ దన హృదయం,బున గాఢాదరము భరితముగ
నిట్లనియెన్. విరా. 1-45

ఔదల దే. వి. (ఔ+తల)

ఆవుదల, తలముందటి భాగము.

సీ. ...మోడ్పుఁగే లౌదల, గదియించి మిమ్ము వేఁడెద. ఆశ్వ. 1-97

ఔదాత్త్యము సం. వి. అ. న.

ఉదాత్తమైనది, ఉదాత్తత.

క. సత్య సరస్వతి వగు మౌ,చిత్య విశారదము నీదు చిత్తము నియ
మౌ,దాత్త్యంబు మెఱయ నాకు న,మాత్యుఁడవై పూని నడవు
మత్యున్నయంబుల్ ఉద్యో. 1-95; శాంతి. 3-448; అను. 4-352

ఔదార్యము సం. వి. అ. న.

ఉదారత్వము.

సీ. ...అనివార్య శౌర్యంబు దోర్చలౌదార్యంబు మెఱయ.
ద్రోణ 1-76

ఔదుంబరము సం. విశే. (అ. ఈ. అ.)

మేడి చెక్కతోఁ జేయఁబడిన.

వ. సమున్నతౌదుంబర పీఠంబునం బరమాస్తరణం బొనర్చి యంగపతి
నందు నిలిపి. కర్ణ. 1-56

ఔద్దాలకి సం. వి. ఇ. పుం.

ఒకముని, శ్వేతకేతువు, అష్టావక్రుని మేనమామ, నాచికేతుని తండ్రి.

వ. ఇది యౌద్దాలకియైన శ్వేతకేతు తపోవనం బందు సరస్వతి మనుష్య
స్త్రీ రూపధారిణియై శ్వేతకేతుని సేవించె. అర. 3-237
విషయమునకై చూ. అను. 2-446; మొ. 462 వరకు

ఔధేయుఁడు సం. వి. అ. పుం.

ధర్మరాజునకు దేవికయను దానియందుఁ బుట్టినవాఁడు.

వ. ధర్మజునకు స్వయంవర లబ్ధయైన దేవికయను దానికి యౌధే
యుండు పుట్టె. ఆది. 4-115

ఔద్ధత్యము సం. వి. అ. న.

ఉద్ధతి.

క. సత్యపరాక్రముఁడగు నీ, సాత్యకి బాహాబలంబు సమర విహా
రౌద్ధత్యమునుఁ జూచెదుగాదే, యత్యాశ్చర్యంబు లితని యస్త్ర
విధంబుల్. భీష్మ. 2-12

ఔనది దే. వి.

భవిష్యత్కాలము, రాఁబోవు కాలము.

వ. ఇంక నౌదానికి నిట్టి కొఱగాములు సేయక బుద్ధిమంతుండవై
యుండు మనిన, నతండు లజ్జావనత వదనుం డగుచు నచ్చోటు
వాసి గంగాద్వారమున కరిగి యుండు. అర. 6-258
(ఔదానికిన్ = ముందుజరుగఁ బోవు కాలమునందైనను)

ఔపనిషదము సం. విశే. (అ. ఈ. అ.)

ఉపనిషత్సంబంధమైనది.

ఆ. శ్రుతులు నౌపనిషదసూక్తులు గోప్యరూపంబు లని సరోజభవుఁడు
సెప్పె. అను. 3-95

ఔపరిమికము సం. వి. అ. న.

ఔపరిమికము, నిరుపకరణము, సోమకరణము - అను సుకృతములలో
నొకటి—పాపవర్జనము (పాపములు చేయకుండుట)

ఔపరిమికము (పాపములను వదలిపెట్టుట) అనునది అజ్ఞానులు తెలిసికొనలేరు. దీనికి యత్నముతోఁ బనిలేదు. వ్యయమేమియులేదు, పరలోక భయముచేఁ బాపములను వదలిపెట్టినంత మాత్రమున సుగతి సౌఖ్యము చేకూరును-అది ఆత్మాధీనము అట్టిదాని యందలి సుకరత్వము తెలిసికొనఁ జాలక మానవులు నరకము పాలగుదురు. బుద్ధిశీలురు వేదము వలనను వృద్ధసేవవలనను ధైర్యముపూని యింద్రియముల నిగ్రహించి యీ యౌపరికమును బొందుదురు దీనివలన స్వర్గమును బడయవచ్చును.

అను. 5-178-179

ఔపాసనము సం. వి. అ. పుం.

గృహ్యాగ్నియందు ప్రాతస్సాయంకాలములలోఁ జేయు హోమము.

సీ. అగ్నిహోత్రములందు నౌపాసనాది సా,యంప్రాత రాహుతు లంత నుడిగె. ఆది. 1-140

ఔరసుఁడు సం. వి. అ. పుం.

ధర్మపత్నియందుఁ బుట్టిన కొడుకు.

వ. ...ఔశీనరుండగు శిబి యాత్మాంగంబుల నౌరసపుత్రునిని బ్రాహ్మణార్థంబుగా నొసంగె. శాంతి. 5-82

తే. పరమ సంస్కృతయగు నాత్మభార్యయందు, ధర్మవిధిఁ గలిగించిన తనయుఁ డనఁగఁ, దానయౌరసుఁడను నభిధాన మొప్పఁ, బరఁగు నుత్తముఁ డాతఁడు ప్రథముఁ డధిప. అను. 2-248

చూ. కొడుకు.

ఔర; ఔరా దే. అవ్య. అగుర, అవుర

1. ప్రశంసను దెలుపును.

తే. అంబకై పూని వచ్చి బలాధికుండు, జామదగ్న్యుండు సాధింపఁ జాలకున్న, వాని భీష్ముఁ బాండవులకై పూనివచ్చి, కడిమి సాధించె నౌర శిఖండి పోర. భీష్మ. 1-65

క. అమ్మేటి మగఁడు దనచాపమ్ముం దగ నిల్చి సోలి పదపడి తెలి వుల్లమ్మున నొలసిన నౌరా, యిమ్మడి యని పొగడెఁ గొడుకు నెంతయుఁ బ్రీతిన్. అశ్వ. 4-60

2. ఆశ్చర్యమును దెలుపును.

క. అతఁ డొండొక వి త్తె త్తిన, నతిరయమున నదియుఁ దునుమ నాతం
డౌర్వా, శతమఖనందన యనుచును; ధృతి వేఱొక వింట శరత
తిం బరఁగించెన్. భీష్మ. 3-257

ఔర్ధ్వదైహికము సం. వి. అ. న.

ఉత్తరక్రియ, పరలోకక్రియ.

వ. ఇంతయు నెఱింగి శాంతినొంది పుత్త్రాదిజ్ఞాతులకు నౌర్ధ్వ దైహి
కంబులు సేయించి సుఖివిగమ్మ. స్త్రీ. 1-61

వివ (అ. ఈ. అ)

ఊర్ధ్వదేహ ప్రాపకమైనది. చనిపోయిన వానికిఁ జేయు కర్మము మొద
లగునవి.

వ. దుర్యోధనాదులకు నంతకంటె విభవంబెసంగ ధృతరాష్ట్రిం డౌర్ధ్వ
దైహిక విధు లాచరించునట్లుగా నొనర్చి. శాంతి. 1-382

ఔర్వానలము సం. వి. అ. పుం.

బాడబము.

వ. ఔర్వుండు పితృదేవతా దేశంబునఁ దనకోపానలంబు సముద్రం
బులో వైచిన నది యౌర్వానలంబు నా నశ్వముఖంబున నబ్ధి జలం
బులు ద్రావుచుండు.

ఔర్వుఁడు సం. వి. అ. పుం.

భృగువునకుఁ గుమారుఁడు చ్యవనుఁడు చ్యవనునకు మనువుతనయ యగు
ఆరుషియందు నూరువులనుండి యుద్భవించినవాఁడు ఔర్వుఁడు.
ఊరువులనుండి పుట్టుటచే నీతనికి 'ఔర్వుఁడు' అని పేరు వచ్చెను. ఇత
నికి ఋచీకాదులు నూర్వురు సుతులు గలరు. ఋచీకునకు జమ
దగ్ని పుట్టెను-జమదగ్నికి పరశురాముఁడు జనించెను.

ఆది. 8-20; విరా. 1-54

చరిత్రకై చూ. ఆది. 7-132 మొ. 148 వరకు.

ఔశనము సం. వి. అ. న.

తీర్థ ప్రదేశము.

చూ. మాహాత్మ్యము. శల్య. 2-168

ఔశనస తీర్థము సం. వి. అ. న.

ఔశనము అను తీర్థము. ఇందు స్నానముచేసి పాపవిముక్తులయి బ్రహ్మలోకంబు వడయుదురు. అర. 2-265

చూ. శల్య. 2-168

ఔశనస వ్యూహము సం. వి. అ. పుం.

ఒక రకమైన వ్యూహము.

శ్రీరామునితోఁ బోరునపుడు రావణుఁడు పన్నిన వ్యూహము. దీనికిఁ బ్రతిఘాతముగా శ్రీరాముఁడు బార్హస్పత్య వ్యూహమును పన్నెను. అర. 7-74

ఔశీనరము సం. వి. అ. పుం.

'ఔశీనరము' అను పేరుగల ఒక దేశము ఉశీనరము.

క. ద్రవిడ కళింగౌశీనర, యవన శక పుళింద నృపతు లవనిసుర పరా,
భవమునఁ గాదే ధరణీ, ధవ పొందిరి తొల్లి శూద్రతా దైన్యం
బుల్. అను. 2-143

ఔశీనరుఁడు సం. వి. అ. పుం.

ఉశీనర దేశస్థుఁడు.

వ. ఔశీనరు లెల్లకైదువులకు నేర్చి సత్త్వవంతులై యుండుదురు. శాంతి. 8-11

వ. ఔశీనరుండగు శిబి యాత్మాంగంబుల నౌరసపుత్రునిని బ్రాహ్మణార్థంబుగా నొసంగె. శాంతి. 5-82

ఔశీనరి సం. వి. ఇ. స్త్రీ.

శూద్ర స్త్రీ. గౌతమునివలనఁ గాక్షీవాదులఁ గనెను. గిరివ్రజనివాసిని.

వ. దానఁజేసి యిప్పురంబు గిరివ్రజంబునా బరఁగె నిందుఁ దొల్లి గౌత
ముం డౌశీనరియను శూద్రయందుఁ గాక్షీవాదుల సృజియించె.
సభా. 1–175

ఔషధము సం. వి. అ. న.

మందు.

ఉ. యక్షుఁ డెఱింగి వచ్చి యిటు లాఁడి చావఁగనేల చెప్పుమ, క్ష్మాశి
ఖవన్మనోరుజకు నౌషధమే నొనరింతు నన్న. ఉద్యో. 4-385

మ. ...ఔషధ మూఁదిచేసి శెవులు నర్మర్దింపకున్నం దుది, స్ఫురమై
యుండదె. కర్ణ. 2-307

ఆంధ్ర మహాభారత నిఘంటువు

ప్రథమ సంపుటము

సంపూర్ణము